## నేడు జడ్పీ స్థాయీ కమిటీ సమావేశాలు

విశాఖపట్నం: జిల్లా పరిషత్తు స్థాయీ కమిటీ సమావేశాలు శనివారం ఉదయం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈఓ నారాయణమూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సమావేశాలు ప్రారంభమవుతాయని, సభ్యులు, అధికారులు నిర్ణీత సమయానికి హాజరుకావాలన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షత వహిస్తారన్నారు.

## నాగదేవతకు వందనం

గూడెంకాలనీలో నాగదేవత తీర్థం సందర్భంగా ఆలయంలోని నాగదేవతకు మూడురోజులపాటు పూజలు చేశారు. శుక్రవారం ముగింపు వేడుకల్లో క్రీడాపోటీలు, భజనగీతాలు, కోలాటాల పోటీలు నిర్వహించారు. సంప్రదాయ థింసా నృత్యంతో సందడి చేశారు - గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే

## ప్రొటోకాల్ ఎమ్మెల్సీగా గ్రీష్మ

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు నియోజకవర్గ ప్రొటోకాల్ ఎమ్మెల్సీగా కావలి గ్రీష్మ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. ప్రభుత్వం ఇటీవల ఎమ్మెల్సీలకు కొన్ని నియోజకవర్గాల బాధ్యతలు అప్పగిస్తోంది. ఈ నేపథ్యంలోనే గ్రీష్మకు పాడేరు బాధ్యతలు అప్పగించారు. ఇక నుంచి పాడేరు నియోజకవర్గంలో ప్రభుత్వపరంగా నిర్వహించే అన్ని అధికారిక కార్యక్రమాల్లోనూ ప్రొటోకాల్ ఎమ్మెల్సీగా ఈమె పాల్గొంటారు.


## పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

**నేడు, రేపు అన్ని కులాల సాఫ్ట్‌వేర్ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం**

■ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల సాఫ్ట్‌వేర్ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

■ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, ఫిబ్రవరి 21న), రేపు(ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

■ మరిన్ని వివరాలకు 9154918858, 8008621414 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం


# ఇప్పుడు కొనలేం!

### కాఫీ కొనుగోళ్లపై జీసీసీ వెనుకడుగు

చింతపల్లి, న్యూస్‌టుడే

గిరిజన రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే దిశగా అండగా ఉండాల్సిన గిరిజన సహకార సంస్థ (జీసీసీ) కాఫీ కొనుగోళ్ల విషయంలో రైతులకు అన్యాయం చేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో కాఫీ ధరలు అమాంతం తగ్గడంతో రైతుల నుంచి పంట కొనుగోలు చేయడానికి వెనకాడుతోంది. ఇప్పటికే నిలకడగా లేని ధరల కారణంగా వ్యాపారులు మన్యంలో గిరిజనులు పండించిన పంట కొనుగోలు చేయడానికి సంశయిస్తున్నారు. దళారులు, వ్యాపారులను నమ్మి మోసపోవద్దని.. గిరిజన రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామంటూ ప్రకటించిన జీసీసీ సైతం వ్యాపారుల బాటలోనే పయనిస్తూ కొనుగోళ్లకు విరామం ఇచ్చింది.

ప్రస్తుతం బెంగళూరు అంతర్జాతీయ మార్కెట్‌లో కేజీ పార్చిమెంటు ధర రూ. 450 నుంచి రూ. 460 నడుమ, చెర్రీ ధర కేజీ రూ. 236 నుంచి రూ. 260 వరకు ఉంది. వ్యాపారులు రైతుల వద్ద చెర్రీ రూ. 215 నుంచి రూ. 230 వరకూ కొంటున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ధరలు తగ్గుతుండటంతో వారూ గ్రామాలకు వెళ్లి కొనుగోలు చేయడం లేదు. జీసీసీ ముందుగా కేజీ కాఫీ గింజల ధర రూ. 270గా ప్రకటించినా ఇప్పుడు కొనుగోలు చేయడానికి ముందుకు రావడంలేదు. చింతపల్లి బ్రాంచి పరిధిలో ఈ ఏడాది కొనుగోలు లక్ష్యం 490 టన్నులు కాగా ఇప్పటివరకూ 321 టన్నులు కొనుగోలు చేశారు. గూడెంకొత్తవీధి బ్రాంచి పరిధిలో లక్ష్యం 300 టన్నులు కాగా ఇప్పటికి కేవలం 152 టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. కొయ్యూరులో 21 టన్నులకు ఇప్పటి వరకూ కేవలం 16 టన్నులు మాత్రమే కొన్నారు. సీజను ముగిసేనాటికి నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేస్తామని జీసీసీ అధికారులు అంటున్నారు. కానీ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని చేతులు కాల్చుకోవడం ఎందుకన్న భావనతో ఉన్నతాధికారులు తాత్కాలికంగా కాఫీ కొనుగోళ్లను ఆపినట్లు సమాచారం. ఇటు వ్యాపారులూ కొనక.. అటు జీసీసీ కొనుగోలు చేయక ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కాఫీ గింజలను ఇంటివద్ద ఆరబెడుతున్న మహిళ

### అప్పుడలా.. ఇప్పుడిలా..

■ అపెక్స్ కమిటీ నిర్ణయించిన ధరలను అనుసరించి ఏటా జీసీసీ రైతుల వద్ద కాఫీ కొనుగోలు చేస్తుంది. ఈ ఏడాది కేజీ పార్చిమెంట్ ధర రూ. 450.. చెర్రీ ధర కిలో రూ. 270గా ధరలు నిర్ణయించారు. ఈమేరకు జీసీసీ సిబ్బంది కొనుగోలు చేపట్టారు. చింతపల్లి డివిజన్ పరిధిలో గతేడాది 549 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. ఈఏడాది 490 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2024-2025 సీజనులో అంతర్జాతీయ మార్కెట్‌లో అరబికా చెర్రీ ధర రూ. 250 వరకు పలికింది.

■ మన్యంలో గిరిజన రైతులు ఎలాంటి రసాయనాలూ లేకుండా పండిస్తారు. దీంతో సేంద్రియ కాఫీగా గుర్తించి ఎంపిక చేసిన రైతుల వద్ద సుమారు 502 మెట్రిక్ టన్నులు కేజీ రూ. 330 చొప్పున కొనుగోలు చేశారు. ఇందుకోసం సంస్థ రూ. 16.60 కోట్లు వెచ్చించింది. సేంద్రియ కాఫీ అయినా తగిన నాణ్యతా ప్రమాణాలు లేకపోవడం, ఎక్కువ రోజులు నిల్వ ఉండటంతో ఈ సరకు కొనుగోలు చేసేందుకు ప్రైవేటు సంస్థలేవీ ముందుకు రాలేదు. సుమారు ఏడాది తరువాత తక్కువ ధరకు ఒక ప్రైవేటు సంస్థకు విక్రయించాల్సి వచ్చింది. ఈ వ్యవహారంలో జీసీసీకి అపార నష్టం ఏర్పడింది.

■ దీనిపై జీసీసీ ఉన్నతాధికారులు తాము లాభాపేక్షతో పని చేయడం లేదని... గిరిజన రైతులకు గిట్టుబాటు ధరల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామంటూ సమర్థించుకున్నారు. మరి ఇప్పుడు అదే మాటకు కట్టుబడి ఉండాల్సిన జీసీసీ ఇప్పుడు కొనుగోళ్ల విషయంలో మీనమేషాలు లెక్కిస్తోంది. అనధికారికంగా సంస్థ ఉన్నతాధికారుల నుంచి తాత్కాలికంగా కొనుగోళ్లు ఆపాలని ఆదేశాలు వచ్చినట్టు సిబ్బందే చెపుతున్నారు.

## నూకాలమ్మ ఆలయ పునఃప్రారంభం 8న?

### సీఎం చంద్రబాబు రాక

అనకాపల్లి, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు అనకాపల్లి నూకాలమ్మ ఆలయాన్ని వచ్చేనెల 8న పునః ప్రారంభించనున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు ఆలయ పరిసరాలను డీఎస్పీ శ్రావణి శుక్రవారం పరిశీలించారు. విశాఖ రహదారిలోని జలగలమదుం సమీపంలో ఉన్న హెలిప్యాడ్‌ను పోలీసులు చూశారు. ఆలయ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఆలయాన్ని రూ.12 కోట్లతో పునః నిర్మించారు. వచ్చే నెల 17న నూకాలమ్మ జాతర ప్రారంభమవుతుంది. ఆలయానికి నూతనశోభ వచ్చే విధంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సూచనల మేరకు తీర్చిదిద్దుతున్నారు. అంతరాలయం, గర్భాలయం, ప్రాకార మండపంతోపాటు మూడు రాజగోపురాలు నిర్మిస్తున్నారు. తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రధాన గోపురం నిర్మించారు. నూకాలమ్మ మూలవిరాట్‌ను యథావిధిగా ఉంచి మిగిలిన ఆలయాన్ని పునః నిర్మిస్తున్నారు. పెరిగే భక్తులను దృష్టిలో ఉంచుకొని గర్భగుడిని విశాలంగా నిర్మిస్తున్నారు. గర్భాలయం, అంతరాలయం, మండపం విస్తరించారు. అధునాతన రీతిలో విద్యుత్తు సౌకర్యం కల్పిస్తున్నారు. రద్దీ సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు దేవస్థానం ఛైర్మన్ పీలా నాగశ్రీను తెలిపారు.

పరిశీలిస్తున్న డీఎస్పీ తదితరులు

# పంచాయతీ నిధులు పక్కదారి!

ఈనాడు డిజిటల్, పాడేరు – అనంతగిరి, న్యూస్‌టుడే

పంచాయతీల్లో ప్రజోపయోగం కోసం ఖర్చు చేశామంటూ నిధులు లెక్కచూపుతున్నా.. అవి పక్కదారి పట్టడం పరిపాటిగా మారింది. తాజాగా అనంతగిరి మండలం మారుమూల పంచాయతీ పినకోటలో నిధులు గోల్‌మాల్ అయ్యాయంటూ పాలకవర్గం సభ్యులే జిల్లా యంత్రాంగానికి ఫిర్యాదు చేశారు. రెండేళ్ల కాలంలో మేజర్ పంచాయతీలకు మించి ఇక్కడ ఖర్చు చేశామంటూ లెక్కలు చూపించడంపై స్థానిక నాయకులతోపాటు, గ్రామస్థులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

★ పినకోట పంచాయతీ పరిధిలో 2024 ఆగస్టు నుంచి 2025 డిసెంబరు వరకు విద్యుత్తు సామగ్రికి రూ. 18 లక్షలు ఖర్చు చేసినట్లుగా లెక్కలు చూపిస్తున్నారు. 16 నెలల్లో పలు దఫాలుగా ఇంతమొత్తం కేవలం విద్యుత్తు సామగ్రి, నిర్వహణకే వెచ్చించినట్లు పేర్కొన్నారు. చుట్టుపక్కల ఏ ఒక్క పంచాయతీలోనూ ఇంతమొత్తం ఖర్చు చేసిన దాఖలా లేదని.. పినకోటలోనే అంతకు ముందు అయిదేళ్ల వ్యవధిలో ఇంతమొత్తం వెచ్చించలేదని పంచాయతీ పాలకవర్గ సభ్యుల్లో కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఫిర్యాదు చేస్తున్న పినకోట పంచాయతీ వాసులు

★ తాగునీటి పథకాల నిర్వహణ కోసమని రెండేళ్ల కాలంలో సుమారు రూ. 7.5 లక్షల వరకు నిధులు ఖర్చు చేసినట్లు రికార్డుల్లో పొందుపరిచారు. ఇందులోనూ నిధులు గోల్‌మాల్ అయ్యాయని వార్డు సభ్యులు చెబుతున్నారు. గ్రామంలో ఎక్కడా పనులు జరిగిన దాఖలాలు లేవని, పంచాయతీ కార్యదర్శి, గుత్తేదారు తదితరులు కలిసి ఈ సొమ్ము కాజేసినట్లు ఆరోపిస్తున్నారు.

★ పినకోట వచ్చే మార్గంలో రహదారిలో రోడ్డుకు ఇరువైపులా తుప్పల తొలగింపునకు రూ. 25 వేలు ఖర్చు చేసినట్లు చూపించారు. వాస్తవానికి తుప్పల తొలగింపు ఆటో యూనియన్ సభ్యులు, మరికొందరు స్థానికులు కలిసి చందాలు, శ్రమదానంతో చేపట్టారని ఉపసర్పంచి భవాని చెబుతున్నారు. పంచాయతీ మొత్తం మీద ఇటువంటి అవకతవకలు అనేకం ఉన్నాయని.. మొత్తంగా సుమారు రూ. 26 లక్షల వరకు ఈ విధంగా దుర్వినియోగం అయినట్లు తాము గుర్తించామని వార్డు సభ్యులు చెబుతున్నారు.

★ కార్యదర్శితో కలిసి సర్పంచి గణేష్ ఈ అక్రమాలకు పాల్పడ్డారంటూ ఉపసర్పంచితోపాటు వార్డు సభ్యులు నాగరాజు, నూకరాజు, మల్లీశ్వరి, దేముడమ్మ, తెదేపా నాయకుడు అప్పలకొండ, వైకాపా నాయకుడు నాగేశ్వరరావు జిల్లా కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (మీకోసం) ఫిర్యాదు చేశారు. విచారణ చేపడితే నిధులు ఎంతమేర దుర్వినియోగం అయ్యాయో తేలుతుందని పేర్కొన్నారు.

★ **ఆదేశాలేమీ అందలేదు:** నిధుల దుర్వినియోగం విషయమై స్థానికులు పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అక్కడి నుంచి ఆదేశాలు వచ్చిన అనంతరం విచారణ చేపడతాం. ప్రస్తుతానికి ఉన్నతాధికారుల నుంచి ఎటువంటి ఆదేశాలు నాకు అందలేదు. – **ప్రభాకర్ రావు, అనంతగిరి ఎంపీడీఓ**

# సందేహమున్నా.. సాయం కావాలన్నా!

### వాహనదారులు స్కాన్ చేస్తే చాలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: జాతీయ రహదారుల వెంట ప్రయాణించే వారికి ప్రాజెక్టుల వివరాలు తెలుసుకునేలా కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేస్తోంది. హైవేల పక్కన పట్టణాలను ఆనుకొని ప్రత్యేక బోర్డులపై క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేస్తే రహదారి నిర్మాణం, ఖర్చు, గుత్తేదారు, సమీపంలో ఉండే పట్టణం, నిర్వహణ అధికారి పేరు, ఫోన్ నంబర్లు తెలుస్తాయి. వీటితోపాటు సమీపంలో ఉన్న టోల్‌ప్లాజాలు, వాటి మేనేజర్ల పేర్లు, ఫోన్ నంబర్లు సమీపంలో ఉండే సదుపాయాలు, వైద్యసేవలు, ఛార్జింగ్ పాయింట్లు, మరుగుదొడ్లు, పోలీసుస్టేషన్, అధికారి ఫోన్ నంబర్, వాహనాలు నిలిపేస్థలం, వాహనాలు మరమ్మతులు చేసే ప్రాంతం, గాలి తనిఖీ కేంద్రాలు, అత్యవసర విభాగం అధికారులు ఫోన్ నంబర్, ప్రాజెక్టు మేనేజర్ పేరు, ఫోన్ నంబర్, ఆసుపత్రి వివరాలు, దేవాలయాలు ఇలా సమగ్ర వివరాలు తెలుసుకోవడానికి స్కాన్ చేస్తే సరిపోతుంది. సాంకేతిక మార్పు ద్వారా ప్రజలకు సులభంగా సమాచారాన్ని అందిస్తోంది. ప్రాజెక్టు సమాచారం పేరుతో తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో వీటిని ఏర్పాటు చేశారు. స్కాన్ చేసిన తరువాత సమాచారాన్ని తెలుసుకోవడానికి 23 భాషల్లో అవకాశాన్ని కల్పించింది. ప్రభుత్వం చేపడుతున్న రహదారి నిర్మాణాల్లో పారదర్శకత పెంచడంతోపాటు ప్రజలను వీటిలో భాగస్వామ్యం చేయడానికి ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ప్రాజెక్టులో ఎటువంటి తేడాలు ఉన్నా నేరుగా ఫోన్ చేసి అధికారులకు ఫిర్యాదు చేసే అవకాశాన్ని కల్పించారు.

జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన క్యూఆర్ స్కాన్ బోర్డు

# ఫిర్యాదుల పరిష్కారంపై శ్రద్ధ

పాడేరు, న్యూస్‌టుడే: మీకోసంలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సహాయ కలెక్టర్ సాహిత్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) నిర్వహించారు. ఈ సందర్భంగా 75 అర్జీలు అందాయి. సహాయ కలెక్టర్ మాట్లాడుతూ.. మీకోసం కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు ఉదయం 10.30 గంటల నుంచి 2 గంటల వరకు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అర్జీదారులకు నమ్మకం కలిగేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలన్నారు. ఇన్‌ఛార్జి ఆర్డీఓ లోకేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మురళి, జిల్లా భూగర్భ జల ఉప సంచాలకులు డి.శ్రీనివాస్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి మోహన్‌బాబు, స్వర్ణ గ్రామం- స్వర్ణ వార్డు నోడల్ అధికారి పి.ఎస్.కుమార్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, ఖజానాశాఖ అధికారి ప్రసాద్, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఝాన్సీ రామ్‌పడాల్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న సహాయ కలెక్టర్ సాహిత్, చిత్రంలో ఇన్‌ఛార్జి ఆర్డీఓ లోకేశ్వరరావు

## సంప్రదాయ హస్తకళలపై శిక్షణ

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు ఐటీడీఏతో పాటు గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ విభాగం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో సాంకేతిక విధానంలో సంప్రదాయ హస్తకళలపై గిరిజన మహిళలకు శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 9 నుంచి 10 వరకూ రెండు రోజుల పాటు పాడేరులోని కాఫీ హౌస్‌లో ఈ శిక్షణ ఉంటుందన్నారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన గిరిజన విద్యార్థినులు, స్వయం సహాయక సభ్యులు 30 మందికి శిక్షణ ఇస్తారన్నారు. మార్చి 5వ తేదీలోగా ఆసక్తికలిగిన వారు పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

### రంజాన్ వేళలు

ఇఫ్తార్: శనివారం సాయంత్రం 6:10 గం॥లకు

సహరి: ఆదివారం తెల్లవారుజాము 5:01 గం॥లకు

## 14న జాతీయ లోక్ అదాలత్

అరకులోయ, న్యూస్‌టుడే: వచ్చే నెల 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని అరకులోయ ప్రథమశ్రేణి న్యాయస్థానం ఇన్‌ఛార్జి న్యాయమూర్తి ఎ.రాము పేర్కొన్నారు. శుక్రవారం ఏపీపీ రమేష్, అరకు సీఐ హిమగిరి, ఎస్సైలు గోపాలరావు, సురేష్ తదితరులతో సమావేశం నిర్వహించారు. లోక్ అదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవచ్చన్నారు. న్యాయవాదులు పి.మురళీ, సింహాచలం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638


## గెడ్డలో మునిగి ఏకలవ్య విద్యార్థి మృతి

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల ఏకలవ్య పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న **కిల్లో ఫెలిక్స్ ఆల్బర్ట్** శుక్రవారం స్నానం చేయడానికి సమీప గెడ్డకు వెళ్లి ప్రమాదవశాత్తూ మృత్యువాత పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాలలో ఉన్న విద్యార్థి శుక్రవారం స్నానం చేసేందుకు స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని గెడ్డకు మరో ఇద్దరు విద్యార్థులతో కలిసి వెళ్లాడు. గెడ్డలో ముగ్గురు విద్యార్థులు ఈత కొట్టారు. ఈ క్రమంలో ఆల్బర్ట్ గెడ్డ మధ్యలోకి వెళ్లడంతో ఊబిలో చిక్కుకొన్నాడు. స్నేహితులు కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. మిగిలిన విద్యార్థులు భయంతో అక్కడి నుంచి వెళ్లి.. ముందుగా పాఠశాల సిబ్బందికి తెలిపారు. కుటుంబసభ్యులకు విషయాన్ని చేరవేసి పోలీసుల సమక్షంలో సాయంత్రం మృతదేహాన్ని వెలికితీశారు. పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి జి.మాడుగుల ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో చదువుకోవాల్సిన కుమారుడు విగతజీవిగా పడి ఉండడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. మృతికి గల కారణాలు తెలపాలని, దీనికి కారణమైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. తండ్రి కిల్లో నర్సింహమూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సాయిరాం పడాల్ తెలిపారు.

HUID హాల్‌మార్క్‌డ్ BIS బంగారు ఆభరణములు | సర్టిఫైడ్ డైమండ్ ఆభరణాలు | 925 స్టెర్లింగ్ వెండి వస్తువులు | లక్షలకు పైగా అలరించిన డిజైన్‌లు | ఆన్‌లైన్ షాపింగ్ | LIVE వీడియో షాపింగ్ | జీవితకాలపు ఆభరణాల మార్పిడి సదుపాయం

వైభవ్ జ్యుయలర్స్: విశాఖపట్నం, 0891 666 7777 | గాజువాక, 83677 34777
గోపాలపట్నం, 91009 82377 | మెయిన్ రోడ్, అనకాపల్లి, 90320 77277
కొత్తపేట,యలమంచిలి, 79977 11991 | రామారావుపేట, నర్సీపట్నం, 80961 16777
మరిన్ని వివరములకు 91774 03000

Manoj Vaibhav Gems 'n' Jewellers Limited
Shop online @ www.vaibhavjewellers.com

VAIBHAV® JEWELLERS
Relationships, By Design


(c) eenadu

## ఉద్యోగుల గ్రీవెన్స్ సద్వినియోగం చేసుకోండి

ఈ-ఆటోలను ప్రారంభిస్తున్న సహాయ కలెక్టర్ సాహిత్, ఇన్‌ఛార్జి ఆర్డీఓ లోకేశ్వరరావు తదితరులు

పాడేరు, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో ప్రతి నెలా మూడో శుక్రవారం సాయంత్రం మూడు గంటల నుంచి జరిగే ఉద్యోగుల గ్రీవెన్సును సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌ఛార్జి ఆర్డీఓ లోకేశ్వరరావు పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఉద్యోగుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఏవో కె. ప్రసాద్‌రావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాడేరు, న్యూస్‌టుడే: పంచాయతీల్లో ఇంటింటా చెత్త సేకరణ నిమిత్తం స్వచ్ఛ భారత్- స్వచ్ఛాంధ్రలో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి నాలుగు ఈ- ఆటోలు, 25 ట్రైసైకిళ్లు, ప్లాస్టిక్ చెత్తడబ్బాలు జిల్లాకు చేరాయని స్వర్ణ గ్రామం- స్వర్ణ వార్డు గ్రామ సచివాలయల నోడల్ అధికారి పి.ఎస్.కుమార్ తెలిపారు. శుక్రవారం పాడేరు ఐటీడీఏ ప్రాంగణంలో సహాయ కలెక్టర్ సాహిత్, ఇన్‌ఛార్జి ఆర్డీఓ లోకేశ్వరరావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. డీఎల్‌డీఓ జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

JOBS
హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ:18-20K
✆ 96404 68899, 96402 58899

## ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

దేవరాపల్లి, న్యూస్‌టుడే: కాశీపురంలో నూతనంగా నిర్మించిన నూకాంబిక అమ్మవారి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. భక్తులతో పాటు సర్పంచి వరలక్ష్మి, కాణిపాకం ట్రస్టు బోర్డు సభ్యురాలు చల్లా కృష్ణవేణి, మాజీ మంత్రి బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర రావు, తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# 'కట్టు'కథలెన్నాళ్లో!!

✦ సింహాచలంలో 'ప్రసాద్' పనుల్లో అంతులేని జాప్యం
✦ భక్తులకు అందుబాటులోకి రాని సదుపాయాలు

సింహాచలం, న్యూస్‌టుడే

సింహాచలం దేవస్థానంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సాగుతున్న 'ప్రసాద్' పథకం పనులు ఇంకా వివిధ దశల్లోనే కొనసాగుతున్నాయి. చందనోత్సవం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఆ పనులు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. గతేడాది ఏప్రిల్ 30న చందనోత్సవం రోజున గోడ కూలి ఏడుగురు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో కొన్ని నెలల పాటు పనులు నిలిచిపోయాయి. గుత్తేదారును బ్లాక్‌లిస్టులో పెట్టి.. కొత్త వారికి పనులు అప్పగించారు. వచ్చే ఏప్రిల్ 20న జరిగే చందనోత్సవం కంటే ముందే పూర్తయిన నిర్మాణాలను అప్పగించాలని దేవస్థానం అధికారులు ఇప్పటికే పర్యాటక శాఖను కోరారు.

**పథకం...వివరాలు ఇలా...**
- **కేంద్రం మంజూరు చేసింది:** రూ. 54 కోట్లు
- **ప్రారంభం:** 2023, డిసెంబర్
- **వర్చువల్ శంకుస్థాపన:** 2024 మార్చి 7న ప్రధాని మోదీ
- **గడువు:** 2024 డిసెంబర్
- **పొడిగింపు:** 2025 మార్చి వరకు

ఎన్టీఆర్ ఘాట్ సమీపంలో వ్యూపాయింటు నిర్మిస్తున్నారిక్కడ

రూ.5.40 కోట్లతో సింహగిరి రెండో ఘాట్‌రోడ్డు ప్రవేశం వద్ద 4 ఎకరాల్లో నిర్మిస్తున్న బస్ కాంప్లెక్సు నిర్మాణం 80 శాతం పూర్తయింది. ఫుడ్ కోర్టులు, దుకాణాలు, టాయిలెట్ల నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది.

500 మంది కూర్చునేలా నృసింహ మండపంలో నిర్మిస్తున్న యాంఫీ థియేటర్ పనులు ఇంకా మిగిలి ఉన్నాయి. ఉత్తర గోపురం ఎదురుగా పాత కల్యాణోత్సవం ప్రాంగణంలోని వార్షిక కల్యాణం నిర్వహణకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

సింహగిరిపై నృసింహ మండపం ఆవరణలో నిర్మాణ దశలో ఉన్న యాంఫీ థియేటర్

రూ.3.46 కోట్లతో చేపట్టిన పర్యాటక సమాచార భవనం, ఫుడ్‌కోర్టులు, సోలార్ విద్యుత్తు ప్లాంటు నిర్మాణాలపై దేవాదాయ శాఖ కమిషనర్ అభ్యంతరం చెప్పినా అప్పటి ఇంజినీరింగ్ అధికారులు పనులు కొనసాగించారు. సింహగిరి బస్టాండులోని ఈ భవనం ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. ఇప్పటి వరకు పూర్తయిన నిర్మాణాన్ని అప్పగించాలని దేవస్థానం కోరుతోంది.

రూ. 5.60 కోట్లతో సింహగిరిపై చేపట్టిన దుకాణ సముదాయాల నిర్మాణం ఇప్పటికే పూర్తికాగా వ్యాపారులకు అప్పగించి వినియోగంలోకి తీసుకొచ్చారు. దక్షిణం వైపున దేవస్థానం ఆధ్వర్యంలో ఇంకా మెట్ల నిర్మాణం జరగాలి.

✦ రూ. 7.70 కోట్లతో చేపట్టిన వివిధ పనుల్లో కొన్ని ఇంకా ప్రారంభం కాలేదు. త్రిపురాంతక స్వామి ఆలయం దరి క్యూకాంప్లెక్సు నిర్మాణం పూర్తయింది. ఇది అప్పగిస్తే చందనోత్సవం రోజున భక్తుల క్యూలైన్లు ఇక్కడే ఏర్పాటు చేయాల్సి ఉంది. ✦ ఎలివేటర్, పార్కింగ్ ప్రాంగణం ప్రారంభించ లేదు. ఆలయ ప్రాంగణంలో నిర్మించాల్సిన యాగశాల ఇంత వరకు ప్రారంభం కాలేదు. ✦ ఇవి కాకుండా రూ.3.75 కోట్లతో పాన్ ఏరియా అభివృద్ధి, ఆరు ఎలక్ట్రిక్ మినీ వ్యాన్లు, డిజిటల్ సూచిక బోర్డులు, బ్యాగేజీ స్క్రీనింగ్, సెక్యూరిటీ సిస్టం, మెటల్ డిటెక్టర్లు, తదితర సదుపాయాలు కల్పించాల్సి ఉంది. ✦ ఇటీవల పర్యాటక శాఖ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించిన ఈవో వెంకటరావు పూర్తయిన నిర్మాణాలను దేవస్థానానికి తక్షణమే అప్పగించాలని కోరారు.

రూ.4.78 కోట్లతో కొండ దిగువన చేపట్టిన పుష్కరిణి సత్రం రెండు బ్లాకుల నిర్మాణం చివరి దశలో ఉంది.

తొలిపావంచా వద్ద సగంలోనే నిలిచిపోయిన భవనం

రూ.3.80 కోట్లతో చేపట్టిన తొలిపావంచా, మెట్లమార్గం అభివృద్ధి పనులు సగంలోనే నిలిచిపోయాయి.

రూ.11.20 కోట్లతో హిల్‌టాప్ రహదారి మార్గంలో నిర్మించిన యాత్రికులు వేచి ఉండేందుకు జీ ప్లస్ 1 భవనం పూర్తయింది. తుది మెరుగులు దిద్దాల్సి ఉంది.

WALK-IN-INTERVIEW
MARGADARSI CHIT FUND PRIVATE LIMITED
REQUIRES DEVELOPMENT OFFICERS FOR OUR KURUMANNAPALEM BRANCH
Male Candidates Intermediate/ Graduation passed with pleasing Personality below 30 Years with 2/3 Years of experience. Candidates having valid two (2) wheeler driving licence are preferred. The above posts are mainly field oriented. Experience in chit fund/ financial Institutions will be given preference.
Freshers also can attend for Trainee position.
Interested candidates may please attend WALK-IN-INTERVIEW ON 22nd FEBRUARY, 2026 (SUNDAY) AT OUR KURUMANNAPALEM BRANCH from 10.30 A.M. to 3.00 P.M. alongwith latest Resume, xerox copies of certificates/ testimonials, Pan Card, Aadhaar card, Bank Passbook First page recent colour Passport size photograph at the following address:
The Senior Branch Manager,
MARGADARSI CHIT FUND PVT LTD.,
D.No. 31-12-1/3, 1st Floor,
Duvvada Railway Station Road,
Kurumannapalem, Visakhapatnam-46.
☎ Ph.No. 0891-2518873/ 2704493

## ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు గడువు 28

రైతులతో మాట్లాడుతున్న ఏవో శివరాంప్రసాద్

కొయ్యూరు, న్యూస్‌టుడే: రైతులంతా ఈనెల 28లోగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్ అన్నారు. డౌనూరులో జరుగుతున్న రిజిస్ట్రేషన్‌ను శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. రైతులకు పథకాలు వర్తించాలంటే తప్పనిసరిగా తమ వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. ఇప్పటివరకు మండలంలో 6,500 మంది రైతులు నమోదు చేయించుకున్నారని చెప్పారు. వీఏవో శశాంక్, రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అప్రమత్తం

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: జీనబాడు గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో విద్యార్థినులకు పినకోట పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకటేష్ శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. పథకం మేనేజర్ కిషోర్‌కుమార్ నేతృత్వంలో పరీక్షలు నిర్వహించి.. హెల్త్ కార్డులో వివరాలు నమోదు చేశారు. విద్యార్థినులు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ రవివర్మ, రామకృష్ణ సావిత్రి, వైద్య సిబ్బంది శివకుమార్, గ్రీష్మ పాల్గొన్నారు.

విద్యార్థినులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

## కార్పొరేట్ కంపెనీలకు అడవుల ధారాదత్తానికి కుట్ర

సీలేరు, న్యూస్‌టుడే: బాక్సైట్ తవ్వకాలపై ఏపీఎండీసీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికపై ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటన చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె.లోకనాథం డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స, జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు చిన్నయ్యపడాల్‌తో కలిసి జర్రెల పంచాయతీలో బాక్సైట్ ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించారు. గిరిజనులతో సమావేశమయ్యారు. లోకనాథం మాట్లాడుతూ.. గతంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అటవీ, పర్యావరణ అనుమతుల రద్దుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీలకు అడవులను ధారాదత్తం చేయడానికి కుట్ర జరుగుతోందని విమర్శించారు. సీపీఎం మండల కార్యదర్శి బుజ్జిబాబు, గిరిజన సంఘ నాయకులు సత్యన్నారాయణ, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులతో కలిసి మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథం, నేతలు

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction
అధీకృత అధికారి & కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం-530002.

శ్రీ. కొండవీటి శ్రీ కృష్ణ గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, దిగువ పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారు(ల)కు SARFAESI చట్టం యొక్క U/s 13(2) తేది.15.04.2024 న జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి తేది.15.04.2024 నాటికి రూ.5,93,09,712/- మరియు తేది.16.04.2024 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర చార్జీలు మరియు ఖర్చులుతో కలిపి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను తేది. 31.03.2026న ఉ॥ 11.00 గం. నుండి మ॥ 1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ముఖ్యంగా ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

అగ్రిమెంట్ నెం.NRTFEFA07E01653. ఋణగ్రహీత/హామీదారు(లు) పేరు మరియు చిరునామా : 1. కొండవీటి శ్రీ కృష్ణ, తండ్రి: కె రామారావు, ఫ్లాట్ నెం. పి-1, కల్పతరు అపార్ట్‌మెంట్స్, డాక్టర్స్ కాలనీ, విశాఖపట్నం-530017 (ఋణగ్రహీత) (ఋణగ్రహీత). 2. అల్ల వీర వెంకట సత్య సూర్య చంద్ర భీమ శేఖర్ బాబు, తండ్రి: అల్ల పట్టాభి రామారావు, డోర్ నెం. 49-54-8/5, సీతమ్మధార, బాలయ్య శాస్త్రి లేఅవుట్, విశాఖపట్నం-530013 (హామీదారు).

| స్థిరాస్తి వివరములు | ఇ-వేలం తేది & సమయం | సంప్రదించాల్సిన వ్యక్తి మరియు ఆస్తి తనిఖీ తేది. |
|---|---|---|
| అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్, డాక్యుమెంట్ నెం. 2176/2007 ప్రకారం కొండవీటి శ్రీ కృష్ణ పేరునగల స్థిరాస్తి వివరములు: ఆస్తి వివరములు: అనకాపల్లి మండలం, అల్లికసూదుపాలెం గ్రామం, సర్వే నెం. 108, పట్టా నెం.174 గల ఎ. 10.04 సెంట్లు విస్తీర్ణం లోని ఖాళీ భూమి. హద్దులు: తూర్పు: కె ఎస్ కృష్ణ భూమి మరియు కె అబ్బాయి మరియు టి ప్రగడ వరహాలు పంతులు భూమి, దక్షిణం: కొంతమేర కె. చెల్లయ్య భూమి మరియు పూడేరు గ్రామం సరిహద్దు, పడమర: ఎన్ నాగరాజు మరియు డి అప్పారావు భూమి, ఉత్తరం: బి అన్నపూర్ణమ్మ మరియు పి. సత్యనారాయణ రాజు భూమి. | తేది.31.03.2026 సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 01.00 గం.ల వరకు | Md. పరవరిష్, మొబైల్ నెం: 9000404168 వై. తాతాజీ, మొబైల్ నెం: 77806 27930 కస్టమర్ కేర్ నెం: 022-40081572 ఆస్తి తనిఖీ తేది: 28.03.2026, సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం. ల వరకు. |

రిజర్వు ధర : రూ.3,05,21,600/- (అక్షరాల మూడు కోట్ల ఐదు లక్షల ఇరవై ఒక్క వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)
ధరావత్తు (EMD): రూ.30,52,160/- (అక్షరాల ముప్పై లక్షల యాభై రెండు వేల నూట అరవై రూపాయలు మాత్రమే)
ధరావత్తు (EMD) జమచేయు వివరాలు : ధరావత్తు (EMD) సొమ్మును D.D ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట జమ చేయవలెను.
బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు (EMD) సమర్పించుటకు ఆఖరు తేది: 30.03.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల లోపు

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: శ్రీ గౌరవ్ నంబూదిరి, ఫోన్ నెం. 9833922941 ఇ-మెయిల్ : gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి ఎమ్‌డి. పరవరిష్, ఫోన్: 9000404168, వై. తాతాజీ, ఫోన్: 7780627930 నందు ఆఫీసు పనివేళల నందు సంప్రదించవచ్చును.
ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడగలరు.
గమనిక: "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" NCLT చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం శ్రీరామ్ ట్రాన్‌స్పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. తదనాంతరం 30-11-2022 తేదీనాటి పేరు మార్పునునుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.
తేది: 19.02.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## అడవుల పరిరక్షణ అందరి బాధ్యత

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: అడవుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని పాడేరు డీఎఫ్‌వో ఉమామహేశ్వరి అన్నారు. రేంజర్ లోకేశ్, అటవీ అధికారి సీతారాం తదితరులు డెక్కాపురం, రాజుపాక, దోన్నిమొర్రి గ్రామాల్లో పర్యటించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అడవుల వల్ల ప్రయోజనాన్ని వివరించారు. అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రాజుపాకలో గిరిజనులతో మాట్లాడుతున్న అటవీ అధికారులు

## విద్యార్థులకు సైన్స్ నమూనా పోటీలు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు సైన్స్ నమూనా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సైన్స్ సమగ్ర మహోత్సవ్ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఈనెల 22లోగా https///sciencesamgra.in/ వెబ్‌సైట్‌లో నమూనా అంశాన్ని, భాగస్వాములను నమోదు చేసుకోవాలన్నారు.

## విద్యుత్తు తీగలు తగిలి డ్రైవర్ మృతి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి మండలం బలపం పంచాయతీ ఇటుకబెడ్డలు గ్రామం వద్ద విద్యుత్తుషాక్‌కు గురై లారీ డ్రైవర్ మృతి చెందాడు. ఎస్సై వీరబాబు, స్థానికుల వివరాల ప్రకారం.. విశాఖపట్నంలోని గాజువాకకు చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాసరాజు(51) శుక్రవారం చింతపల్లి నుంచి చెరువూరు వద్ద వంతెన నిర్మాణ పనుల కోసం జేసీబీ యంత్రాన్ని లారీలో తరలిస్తున్నారు. బలపం ఘాట్‌రోడ్డు అనంతరం ఇటుకబెడ్డలు గ్రామ శివారుకు చేరుకున్న సమయంలో రహదారి పక్కన తక్కువ ఎత్తులోనున్న విద్యుత్తు తీగలకు పొక్లెయిన్ పైభాగం ప్రమాదవశాత్తు తగిలింది. దీంతో యంత్రం, లారీ విద్యుత్తుషాక్‌కు గురైంది. క్షణాల్లో మంటలు చెలరేగడంతో లారీ క్యాబిన్‌లోనున్న డ్రైవర్ శ్రీనివాసరాజు విద్యుత్తుషాక్‌కు గురై మంటల్లో చిక్కుకున్నాడు. వెంటనే గ్రామస్థులు డ్రైవర్‌ను బయటకు తీసి.. ఇసుకతో కాపాడి కోరుకొండ పీహెచ్‌సీకి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించి చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. మరో ఇద్దరు లారీపై నుంచి దూకి చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



డ్రైవర్‌కు సపర్యలు చేస్తున్న గ్రామస్థులు

ప్రమాదానికి కారణమైన లారీ, పొక్లెయిన్

# నక్కపల్లి దిశగా 'ఏలేరు' అడుగులు

**పనుల జోరు.. పరిశ్రమలకు నీరు**

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పరిశ్రమలకు ఏలేరు నీటిని చేర్చే పైపు లైన్ల నిర్మాణం జోరుగా సాగుతోంది. త్వరలో పనులు పూర్తిచేసే దిశగా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. నక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పార్కు, ఆర్సెలార్ మిత్తల్, నిప్పన్ ఉక్కు పరిశ్రమకు పైపులైను ద్వారా నీరు అందించనున్నారు.

★ విశాఖ - చెన్నై కోస్టల్ ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పథకంలో భాగంగా ఏపీఐఐసీ నక్కపల్లి క్లస్టర్‌లో కొలువు తీరనున్న పరిశ్రమల నీటి అవసరాలు తీర్చేందుకు పైపులైను ఏర్పాటు చేస్తున్నారు. నాతవరం మండలం శరభవరం సమీపాన ఏలేరు కాలువ నుంచి నక్కపల్లి మండలం డీఎల్‌పురం వరకు 53 కి.మీ. భారీ పైపులైను ఏర్పాటు చేస్తున్నారు. దీనికోసం రూ.331.80 కోట్లను వెచ్చిస్తున్నారు.

★ ఇప్పటికే ఏలేరు కాలువ పక్కన ఎం.బి.పట్నం వద్ద రెండు ఎకరాల్లో ఇన్‌టేక్ వెల్ పనులు జోరుగా సాగుతున్నాయి. దీని నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని సరఫరా చేయనున్నారు. ఇక్కడి నుంచి గన్నవరం మెట్ట మీదుగా కాకినాడ జిల్లాలోని కోటనందూరు, డి.పోలవరం వరకు పైపులైను పనులు పూర్తి చేశారు. డి.పోలవరం నుంచి తుని వరకు మరో 8 కి.మీ., పాయకరావుపేట నుంచి డి.ఎల్.పురం వరకు కొత్త పైపులైను ఏర్పాటు చేయాల్సి ఉంది. వీటికోసం భారీ సైజు పైపులను గుజరాత్ నుంచి తీసుకువస్తున్నారు. అక్కడి నుంచి నీటిని నిల్వ ఉంచేందుకు నక్కపల్లి మండలంలో ఏర్పాటు కానున్న స్టీల్‌ప్లాంట్ సమీపంలో మినీ రిజర్వాయర్ నిర్మించనున్నారు.

నందివంపు సమీపంలో పైపులు

**మరో ఐదు నెలల్లో పనులు పూర్తి..**

వచ్చే నెల 21న ఉక్కు పరిశ్రమ పనులకు శంకుస్థాపన చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. దీనిలో భాగంగా మరో ఐదు నెలల్లో పైపులైను నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గతేడాది జులై 10న ఈ పనులకు నాంది పలికారు. ఏది ఏమైనప్పటికీ నీటిని అందించేందుకు సన్నాహాలు చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.

## అడ్డురోడ్డులో అగ్నిప్రమాదం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: అడ్డురోడ్డు తిమ్మాపురంలో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. గ్రామంలో ఆమకలరి గోవింద్‌కు చెందిన రెండు అంతస్తుల భవనంలోని మొదటి అంతస్తులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి, దట్టమైన పొగలు వ్యాపించాయి. స్థానికులు గమనించి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఎలమంచిలి అగ్నిమాపక కేంద్రం నుంచి వాహనం స్థలానికి చేరుకుని గంటపాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. గోవింద్ కుటుంబ సభ్యులు బంధువుల ఇంటికి వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది.

## రాంబిల్లిలో కోకా కోలా కంపెనీ

**నాన్‌సెజ్‌లో 50 ఎకరాలు కేటాయింపు**

రాంబిల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో హిందుస్థాన్ కోకా కోలా కంపెనీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం వీఎల్ అగ్రహారంలో 50 ఎకరాలను కేటాయించింది. సుమారు రూ.1400 కోట్ల పెట్టుబడితో ఈ కంపెనీని ఏర్పాటు చేయనున్నారు. ఇది పూర్తయితే నాలుగువేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ కంపెనీకి కేటాయించిన భూములకు సరిహద్దులు నిర్ణయించే పనులను ఏపీఐఐసీ అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ సమయంలో కొందరు నిర్వాసితులు తమకు రావాల్సిన పరిహారం చెల్లించే వరకు పనులు చేపట్టవద్దని అడ్డుకున్నారు.

**సరిహద్దులు నిర్ణయిస్తాం..:** వీఎల్‌ఆగ్రహారం వద్ద కోకా కోలాకు ప్రభుత్వం 50 ఎకరాలు కేటాయించింది. ఆ భూముల చుట్టూ సరిహద్దులు నిర్ణయిస్తాం. ఈ కంపెనీ పూర్తయితే నిర్వాసితులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. నిర్వాసితులు, స్థానికుల సహకారంతో సకాలంలో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. - ఎస్.నరసింహారావు, జెడ్‌ఎం, ఏపీఐఐసీ

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: అడ్డురోడ్డులో వేగనిరోధకం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడిన ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. నక్కపల్లి మండలం బుచ్చిరాజుపేటకు చెందిన కొల్లి సురేంద్ర (19) ఈనెల 15న ద్విచక్ర వాహనంపై అడ్డురోడ్డులో స్నేహితుడిని కలిసేందుకు వచ్చాడు. తిరిగి ఇంటికి వెళ్తుండగా అడ్డురోడ్డు వద్ద వేగ నిరోధకం దాటే సమయంలో అదుపుతప్పి ద్విచక్ర వాహనం పడిపోయింది. ఈ ప్రమాదంలో సురేంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు అనకాపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు.

## పోగొట్టుకున్న నగదు అందజేత

బాధితురాలికి నగదు అందిస్తున్న ఎస్సై రుషికేశ్వరరావు

గొలుగొండ, న్యూస్‌టుడే: కొయ్యూరు మండలం బాలారంలోని తన తల్లిదండ్రుల ఇంటి నుంచి భర్త, పిల్లలతో బైక్‌పై స్వగ్రామం కొటవురట్ల వెళ్తున్న గొర్లె నాగమణి హ్యాండ్‌బ్యాగు చోడ్యం వంతెన వద్ద జారిపోయింది. వెనుక నడుపుకుని వస్తున్న బోడ్యాం గ్రామానికి చెందిన బద్దె లక్ష్మికి ఆ బ్యాగు దొరికింది. పోగొట్టుకున్న వారు తిరిగి వస్తారని వేచి చూసి సాయంత్రం కృష్ణదేవిపేట పోలీస్‌స్టేషన్‌లో బ్యాగ్ అప్పగించారు. ఎస్సై రుషికేశ్వరరావు బాధితురాలిని గుర్తించి శుక్రవారం స్టేషన్‌కు రప్పించి బ్యాగులో ఉన్న రూ. 59 వేలు పైబడిన నగదును నాగమణికి అప్పగించారు. డబ్బును ఆశపడకుండా నిజాయతీ చూపించిన లక్ష్మిని పలువురు అభినందించారు.

## చికెన్ ధరలు

(కిలో - రూ.లలో)

| | విశాఖ | [illegible] |
|---|---|---|
| ఫారం గేటు | 115 | 110 |
| లైవ్ | 142 | 130 |
| డ్రెస్డ్ | 206 | 230 |
| స్కిన్‌లెస్ | 234 | 240 |

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction
అధీకృత అధికారి & కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం-530002.

M/s. బెంజీ టైర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ నార్ల సుధాకర్ గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, దిగువ పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారు(ల)కు SARFAESI చట్టం యొక్క U/s 13(2) తేది.26.11.2022 న జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి తేది.26.11.2022 నాటికి రూ.1,87,79,649/- మరియు తేది.27.11.2022 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర చార్జీలు మరియు ఖర్చులుతో కలిపి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను తేది. 26.03.2026న ఉ॥ 11.00 గం. నుండి మ॥ 1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ముఖ్యంగా ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

అగ్రిమెంట్ నెం.VZGCTTF02250001. ఋణగ్రహీత/హామీదారు(లు) పేరు మరియు చిరునామా : 1. M/s బెంజీ టైర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ నార్ల సుధాకర్, తండ్రి: సీత రాంబాబు, డోర్ నెం. 50-121-57, వేణు రాయల్, ఫ్లాట్ నెం.203, నార్త్ ఎక్స్‌టెన్షన్, బాలయ్య శాస్త్రి లేఅవుటు, విశాఖపట్నం (ఋణగ్రహీత). 2. ఎస్. శ్రీధర్, తండ్రి : సత్య హరిచంద్ర ప్రసాద్, డి నెం.7-17-16/18, MVP కాలనీ, విశాఖపట్నం-530001 (హామీదారు).

| స్థిరాస్తి వివరములు | ఇ-వేలం తేది & సమయం | సంప్రదించాల్సిన వ్యక్తి మరియు ఆస్తి తనిఖీ తేది. |
|---|---|---|
| లంకెలపాలెం సబ్-రిజిస్ట్రార్, డాక్యుమెంట్ నెం. 3056/2011 ప్రకారం మెస్సర్స్. బెంజీ టైర్స్‌కి చెందిన స్థిరాస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా, లంకెలపాలెం సబ్-రిజిస్ట్రార్, పరవాడ మండలం, పాయకరావుబోనంగి గ్రామం పంచాయతీ పరిధిలో, పాయకరావుబోనంగి గ్రామం, పట్టా నెం.447, సర్వే నెం. 515/3 నందు మొత్తం ఎ. 1.66 సెంట్లు మెట్ట భూమిలో ఎ. 1.36 సెంట్లు / 0.549 హెక్టార్లు ఖాళీ భూమికి హద్దులు: స్థలానికి హద్దులు: తూర్పు: జాజులవానిపాలెం నుండి కలపాక పోవు రోడ్డు, దక్షిణం: సర్వే నెం.515/1 లోని తూర్పు ప్రకాశ రావు యొక్క భూమి, పడమర: సర్వే నెం.516/3, సర్వే నెం.516/2 లోని చల్లా కనకరావు & బి కన్నం నాయుడు యొక్క భూమి మరియు కొంతమేర సర్వే నెం.517 లోని ప్రభుత్వ భూమి, ఉత్తరం: సర్వే నెం. 515/3 లోని బండారు నూకరాజు కన్నం నాయుడు, దేముడు & తాతాలు యొక్క భూమి. | తేది.26.03.2026 సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 01.00 గం.ల వరకు | Md. పరవరిష్, మొబైల్ నెం: 9000404168 వై. తాతాజీ, మొబైల్ నెం: 77806 27930 కస్టమర్ కేర్ నెం: 022-40081572 ఆస్తి తనిఖీ తేది: 24.03.2026, సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం. ల వరకు. |

రిజర్వు ధర : రూ.76,16,000/- (అక్షరాల డెబ్బై ఆరు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు (EMD): రూ.7,61,600/- (అక్షరాల ఏడు లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)
ధరావత్తు (EMD) జమచేయు వివరాలు : ధరావత్తు (EMD) సొమ్మును D.D ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట జమ చేయవలెను.
బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు (EMD) సమర్పించుటకు ఆఖరు తేది: 25.03.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల లోపు

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: శ్రీ గౌరవ్ నంబూదిరి, ఫోన్ నెం. 9833922941 ఇ-మెయిల్ : gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి ఎమ్‌డి. పరవరిష్, ఫోన్: 9000404168, వై. తాతాజీ, ఫోన్: 7780627930 నందు ఆఫీసు పనివేళల నందు సంప్రదించవచ్చును.
ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడగలరు.
గమనిక: "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" NCLT చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం శ్రీరామ్ ట్రాన్‌స్పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. తదనాంతరం 30-11-2022 తేదీనాటి పేరు మార్పునునుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.
తేది: 19.02.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

## మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు: 89853 66570 | అరకులోయ: 63034 86346 | చింతపల్లి: 94404 07658

చింతపల్లి, న్యూస్‌టుడే: తమ్మంగుల నుంచి కిలిమిసింగి వరకూ మూడు కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం కోసం పిక్కరాయి వేసి వదిలేశారు. దీన్ని చదును చేయకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – రాంబాబు, కిలిమిసింగి, ✓ ప్రస్తుతం పంచాయతీరాజ్ ప్రాజెక్టు విభాగం ద్వారా తారురోడ్డు నిర్మాణ పనులు మొదలయ్యాయి. పిక్కరాయిని చదును చేయించి రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేస్తాం. – వెంకటేష్, పీఆర్ ప్రాజెక్టు జేఈ, చింతపల్లి



అనంతగిరి, న్యూస్‌టుడే: మా గ్రామంలో మంచి నీటి పథకం మోటారు కాలిపోవడంతో ప్రస్తుతం నీరు రావడం లేదు. నీటి కోసం గ్రామ వెలుపల ఉన్న కాలువను ఆశ్రయించాల్సి వస్తోంది. – వేణుగోపాల్, లింబగుడ, ✓ ఈ విషయాన్ని ఎలక్ట్రీషియన్‌తో మాట్లాడాను. మూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం. – పున్నమ్మ, సర్పంచి, కొండిబ

## జిల్లా రిజిస్ట్రార్‌గా నరసింహమూర్తి


నరసింహమూర్తిని అభినందిస్తున్న కార్యాలయ అధికారులు

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లా రిజిస్ట్రేషన్/స్టాంపుల శాఖ అధికారిగా సీహెచ్ నరసింహమూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నక్కపల్లి సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న ఈయన పదోన్నతిపై ఇక్కడ నియమితులయ్యారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి.. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. కార్ల రమేష్, ఉపేంద్ర, అమర్నాథ్, ప్రసాద్, కేజీ, గోపి తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## అందమైన రాత.. మారుస్తుంది భవిత!

పాడేరు, న్యూస్‌టుడే: ఏడాదిపాటు కష్టపడి చదివినా పరీక్ష రాసే రెండున్నర గంటలపైనే ఫలితం ఆధారపడి ఉంటుంది. చక్కని చేతి రాత విద్యార్థుల సొంతమైతే.. జవాబుపత్రం దిద్దేవారిని మెప్పించొచ్చని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఐటీడీఏ నిర్వహించిన అంతర్గత పరీక్షల్లో కొందరు ఎక్కువగా కొట్టివేతలు, గజిబిజి రాతతో మార్కులు పోగొట్టుకున్నట్లు తెలిపారు. మార్చి 16 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జిల్లాలోని 159 ప్రభుత్వ పాఠశాలల నుంచి 7804 మంది హాజరుకానున్నారు. చేతిరాతపై దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించేలా నిపుణులు సూచిస్తున్నారు.

### ఇదీ పరిస్థితి..

విద్యార్థులు పరీక్షల్లో నాలుగు రకాల తప్పులు చేస్తున్నారని నిపుణులు గుర్తించారు. మార్కులకు తగినట్టు సమాధానాలు రాయలేకపోవడం, వ్యాకరణ, అక్షర దోషాలు, చేతిరాత గజిబిజిగా ఉండటం. ఇందులో ఎక్కువగా మార్కులు గండి కొట్టేది దస్తూరేనని ఉపాధ్యాయులు స్పష్టం చేస్తున్నారు. సమాధానాలు రాసేటప్పుడు విరామ చిహ్నాలు మరిచిపోవడం తదితర తప్పులు చేస్తుండటంతో మార్కులు కోతపడే అవకాశం ఉంది. ★ పాడేరు ఐటీడీఏ పరిధిలోని 117 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక రూపొందించి ప్రతిరోజూ ఒక సబ్జెక్టుపై పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తున్నారు.

దస్తూరి సాధన చేస్తున్న విద్యార్థులు

### సాధన చేస్తే మేలు

పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు.. కేవలం చదవడం మీదే కాకుండా చదివిన సమాధానాలు రాయడంపై ప్రతిరోజూ కొంత నిర్దిష్ట సమయం కేటాయించి సాధన చేయాలి. ఏ ప్రశ్నకి గరిష్ఠ మార్కులు ఎన్ని అన్న విషయంతోపాటు చక్కని దస్తూరి మీద కూడా దృష్టిపెట్టాలి. – ఎం.శేషాద్రి, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, లోచలిపుట్టు

### పాయింట్ల రూపంలో రాయాలి

సమాధానాలు పాయింట్ల రూపంలో రాస్తే మార్కులు బాగా వస్తాయి. పేజీకి 18 నుంచి 20 లైన్లు రాయాలి. అర్థవంతమైన పదాలను వినియోగించడంలో జాగ్రత్తపడాలి. లేకుంటే దాని అర్థం పూర్తిగా మారిపోయే అవకాశం ఉంది. కొట్టివేతలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చెప్పాలనుకున్న విషయాన్ని సూటిగా రాయాలి. – ఆర్.శశికుమార్, అసిస్టెంట్ కమిషనర్(పరీక్షలు) అల్లూరి జిల్లా

### ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

చేతిరాత బాగా ఉంటే పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. బిట్ పేపర్‌లో సమాధానాలు గుర్తించేటప్పుడు మొదట తప్పు చేసి మళ్లీ దానిపై దిద్దడం, కొట్టివేసి పక్కన రాయడంతో మార్కులు కోల్పోయే అవకాశం ఉంది. హెడ్డింగ్‌లను పెన్నుతో అండర్‌లైన్ చేయాలి. కొట్టివేతలు లేకుండా పరీక్షల రాస్తే ఉత్తమ మార్కులు సాధించవచ్చు. – జీ.వి.ప్రసాద్, హెచ్‌ఎం, గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల, లోచలిపుట్టు

## సీపీఎస్ ఉద్యోగుల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల మండల సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. మండల నూతన అధ్యక్షులుగా పి.రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా ఎస్.సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా భానుమూర్తి, బాబూరావు, శంకరరావు, చిరంజీవి, కోటేశ్వరరావు, వసంతరాణి, రామచంద్రరావు, జయకృష్ణ ఎన్నికయ్యారు. సీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠ

అనంతగిరి (గ్రామీణం), న్యూస్‌టుడే: కాశీపట్నంలో కొలువుదీరిన ఉమారామలింగేశ్వర ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠ శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అన్న సమారాధన ఏర్పాటు చేశారు. కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రతిష్ఠించిన ధ్వజస్తంభం

## నిఘా నీడలో పాడేరు

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పాడేరు పట్టణమంతా సీసీ కెమెరాలను పోలీసుశాఖ ఏర్పాటు చేసింది. జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత జన సాంద్రతతోపాటు వాహన రద్దీ విపరీతంగా పెరిగింది. ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. దీని పర్యవేక్షణ పోలీసులకు సవాల్‌గా మారింది. వీటిని నియంత్రించే ఉద్దేశంతో నిఘా విభాగాన్ని పటిష్ఠం చేస్తున్నారు. పాడేరు పట్టణ పరిధిలోని అంబేడ్కర్ కూడలి, సినిమాహాల్ సెంటర్, ఆర్టీసీ కాంప్లెక్స్, [illegible] కూడలి, మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు అమర్చారు. ఎస్పీ కార్యాలయంలో కంట్రోల్‌రూం ఏర్పాటు చేసి వీటిని పర్యవేక్షిస్తున్నారు. – పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

కంట్రోల్‌రూంలో సీసీ ఫుటేజీల పర్యవేక్షణ

## చురుగ్గా పాఠశాల భవన నిర్మాణం

రేవళ్ల పంచాయతీ నిమ్మలపాలెం ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న భవనం విద్యార్థులకు సరిపోకపోవడంతోపాటు అది కారిపోతుండటంతో వారంతా ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని స్థానికులు గతంలో పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అదనపు తరగతి గది భవనం నిర్మాణానికి రూ.13.50 లక్షలు నిధులు మంజూరు చేసింది. వెంటనే పనులు ప్రారంభమై.. స్లాబు దశవరకు పూర్తిచేశారు. – కొయ్యూరు, న్యూస్‌టుడే

## గొంతెండుతోంది!

వేసవికి ముందే గిరి పల్లెల్లో దాహం కేకలు వినిపిస్తున్నాయి. గూడెంకొత్తవీధి మండలంలోని ఏర్రవరంలో స్థానికులు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. గతంలో నిర్మించిన కుళాయిలు, చేతిపంపులు పనిచేయడం లేదు. గ్రామంలో సుమారు వందకు పైగా కుటుంబాలున్నాయి. 500కు పైగా జనాభా ఉన్న ఏర్రవరంలో తాగునీటి సమస్య అధికంగా ఉంది. రెండు కిలోమీటర్ల దూరం కాలినడకన ఊటబావుల వద్దకు వెళ్లి బిందెలతో తాగునీటిని తెచ్చుకుంటున్నారు. అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. దీనిపై తాగునీటి సరఫరా విభాగం జేఈ కల్యాణ్‌బాబును వివరణ కోరగా.. ఇప్పటికే గ్రామంలో బోరు వేశామని, మరి కొద్దిరోజుల్లో పనులు పూర్తిచేసి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. – గూడెంకొత్త వీధి, న్యూస్‌టుడే

ఖాళీ బిందెలతో తాగునీటి సమస్యను వివరిస్తున్న స్థానికులు

## వంతెన.. నిర్మిస్తే సాంత్వన

గూడెంకొత్తవీధి మండలం ఏబులం పంచాయతీ కుమ్మరివీధి వద్ద వాగుపై వంతెన నిర్మించాలని గ్రామస్థులు విన్నవిస్తున్నారు. కుమ్మరివీధి నుంచి చాపరాతిపుట్టు వెళ్లే రహదారిలో వాగుపై వంతెన లేకపోవడంతో విద్యార్థులు, స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో ఈ వాగు పొంగి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని చెబుతున్నారు. ఈ విషయాన్ని పలుసార్లు అధికారులకు విన్నవించినా స్పందించలేదని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. – సీలేరు, న్యూస్‌టుడే

వాగుపై వంతెన నిర్మించాలని కోరుతున్న గిరిజనులు

## అంచు దాటితే అంతే

పెదబయలు మండలం గంపరాయి వద్ద ప్రధాన రహదారి కోతకు గురై ప్రమాదకరంగా ఉంది. సుమారు రెండేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నా ఆర్‌అండ్‌బీ అధికారులు కనీసం హెచ్చరిక బోర్డులు, కంచె ఏర్పాటు చేయలేదు. వాహనాలు ఇక్కడ అంచు దాటితే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఇటీవల గుత్తులపుట్టు సమీపంలో ద్విచక్రవాహనం అంచుదాటి ప్రమాదానికి గురై ముగ్గురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రక్షణగోడను నిర్మించాలని, లేని పక్షంలో హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. – పెదబయలు, న్యూస్‌టుడే

## బిల్లులు చెల్లించాలని వినతి

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: పీఎం జన్‌మన్ గృహ లబ్ధిదారులకు బకాయి పడిన బిల్లులు చెల్లించాలని పాడేరులో జరిగిన గ్రీవెన్స్‌లో ఆర్డీవో లోకేశ్వరరావుకు పీవీటీజీ గిరిజనులు వినతి పత్రం అందజేశారు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ.. సాగర పంచాయతీ బలియగుడలో 9 మంది లబ్ధిదారులు గృహాల నిర్మాణాలు ప్రారంభించారన్నారు. బిల్లులు సకాలంలో అందకపోవడంతో పనులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీను, రాధ, డొంబు, దాసు, మోహన్ దాసు, సద్దు పాల్గొన్నారు.

## మోదకొండమ్మ తీర్థంపై సమావేశం 22న

పాడేరు/పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు మోదకొండమ్మ తీర్థ మహోత్సవం కోసం ఈనెల 22వ తేదీన మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఆలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ ఛైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వరరాజు శుక్రవారం తెలిపారు. పాడేరు మేజర్ పంచాయతీ గ్రామపెద్దలు, రాజకీయ ప్రముఖులు, ఉద్యోగ, గిరిజన, వ్యాపార సంఘాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## అర్హులందరికీ జాబ్‌కార్డులు

కొయ్యూరు, న్యూస్‌టుడే: బకులూరు పంచాయతీ అంకంపాలెంలో జరుగుతున్న వీబీజీ రాంజీ పథక పనులను ఎంపీడీవో ప్రసాదరావు శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ పథకంలో కూలీల పని దినాలను 100 నుంచి 125 రోజులకు పెంచినట్లు తెలిపారు. అర్హులందరికీ జాబ్‌కార్డులు అందించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా ఉంటే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సర్పంచి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో ప్రసాదరావు

## నిందితులపై చర్యలు తీసుకోవాలి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: లంబసింగి (కొర్రుబయలు) గ్రామంలో కాఫీతోటలను ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన గిరి మహిళలు టొల్లల లక్ష్మి, కాకరి దేవి, రత్నకుమారి, చుక్కలక్ష్మి కోరారు. ఈ మేరకు శుక్రవారం భాజపా జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారికి వినతిపత్రం అందజేశారు. చింతా లక్ష్మి, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

శాంతకుమారికి వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

## బైకు అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: అరకు- పాడేరు జాతీయ రహదారిలోని నేరుడువలస మలుపులో బైకు అదుపు తప్పి ఇద్దరు యువకులు గాయాలపాలయ్యారు. అరకులోయ నుంచి డుంబ్రిగుడ వైపు వస్తున్న బైకు.. నేరుడువలస మలుపులో అదుపుతప్పి పడిపోయింది. అరకులోయ మండలం వర్ర పంచాయతీ తోకవలస గ్రామానికి చెందిన ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్‌లో క్షతగాత్రులను అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

## మలుపులో ముప్పు.. ఎప్పటికి కనువిప్పు?

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మన్యంలోని ప్రధాన గ్రామాలకు వెళ్లే రహదారుల్లో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్లున్నా రవాణా సదుపాయం లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పాడేరు నుంచి జోలాపుట్టు, డుడుమ వరకు ఉన్న 70 కి.మీ.ల రహదారిలో వందకు పైగా మలుపులు ఉన్నాయి. గంపరాయి, చుట్టుమెట్ట, అడుగులపుట్టు, కిలగాడ, బోంద్రుగుడ, పోలిపుట్టు, సంగడ గ్రామాలకు సమీపంలోని మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. కిలగాడ ఘాట్‌రోడ్డులో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. రక్షణగోడలు నిర్మించక వాహనాలు అదుపు తప్పి పడిపోతున్నాయి.

★ గుమ్మశిరగంపుట్టు నుంచి బరడ, లక్ష్మీపురం, బుంగాపుట్టు వరకు రూ. 4 కోట్ల ఖర్చుతో తారురోడ్డు నిర్మించారు. బరడ వరకు ఉన్న ఏడు కి.మీ.ల రోడ్డులో ఇరవై మలుపులు ఉన్నాయి. ఘాటీలో మలుపులు దగ్గరగా ఉండటంతో బుంగాపుట్టు వరకు ఆర్టీసీ బస్సు ఏర్పాటుకు పరిశీలించిన అధికారులు.. ఇక్కడ బస్సు తిరగక ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. కుమడ నుంచి జామిగుడ వరకు ఉన్న రహదారిలో డి.కుమడ ఘాట్‌రోడ్డు వంపులుగా, ప్రమాదకరంగా ఉంది. అక్కడి మలుపుల్లో రక్షణ గోడలు లేక వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. వనుగుమ్మ నుంచి రంగబయలు మార్గంలోనూ ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ఇక్కడ రోడ్డును విస్తరిస్తే.. వనుగుమ్మ, రంగబయలు ప్రాంతాలకు బస్సు సదుపాయం సమకూరుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.

డీంగుడ సమీపంలో ప్రమాదకరంగా మలుపు

### రాళ్లు తేలి..

కిలగాడ నుంచి దారెల, డీంగుడ గ్రామాలకు నిర్మించిన రహదారిలో మలుపులు ప్రమాదకరంగా తయారయ్యాయి. దారెల, కిలగాడ, పెదపేట మూడు రోడ్ల కూడలి వద్ద మలుపు వద్ద ముప్పు పొంచి ఉంది. రోడ్డు రాళ్లు తేలి, గుంతలమయంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డీంగుడ సమీపంలో మలుపు అత్యంత ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ సిమెంటు రోడ్డు వెడల్పు చేయకపోవడంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదకర మలుపుల వద్ద రోడ్డును విస్తరించాలని, రక్షణ గోడలు నిర్మించాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజల మనసు గెలవండి

అరకులోయ న్యూస్‌టుడే: ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని, వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వారి మనసు గెలవాలని ఆర్టీజీ రీజియన్ ఛైర్మన్ సియ్యారి దొన్నుదొర పేర్కొన్నారు. శుక్రవారం అరకులోయ క్యాంపు కార్యాలయంలో తెదేపా నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం కావాలన్నారు. అరకులోయ పార్లమెంట్ పార్టీ అధ్యక్షురాలు తేజోవతి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దొన్నుదొర

## గంజాయి రవాణా చేస్తే చర్యలు

సీలేరు, న్యూస్‌టుడే: గంజాయి, నాటుసారా రవాణాకు పాల్పడితే కేసులు తప్పవని సీలేరు ఎస్సై యాసిన్ హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఐటీఐ కూడలి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. రికార్డులు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.

## సమయాన్ని వృథా చేయొద్దు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఏటీడబ్ల్యూవో నాగ శిరీష అన్నారు. జి.మాడుగుల గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు పాఠ్యాంశాలను పునశ్చరణ చేసుకోవాలన్నారు. సమయాన్ని వృథా చేయకుండా, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చదవాలన్నారు. ప్రిన్సిపల్ వేణు, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ పారయ్య, వైద్యాధికారి ఇందిరా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూవో నాగశిరీష

## ఘాట్‌రోడ్లో రాకపోకలకు అంతరాయం

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు ఘాట్‌రోడ్లో శుక్రవారం మధ్యాహ్నం వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పాడేరు నుంచి విశాఖపట్నం వెళ్లే మార్గంలో 12వ మైలురాయి దాటిన తరువాత రాజుపురం వద్ద మలుపులో పాడేరు వైపు వెళుతున్న ట్యాంకరు సాంకేతిక కారణాలతో నిలిచిపోయింది. మలుపులో ఆగిపోవడంతో మిగతా వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఎదురైంది.

ఘాట్‌రోడ్లో ఆగిపోయిన ట్యాంకరు

## భూ వివాదాలపై విచారణ

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక(మీకోసం)లో వచ్చిన వినతులు, ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటున్నామని గూడెంకొత్తవీధి తహసీల్దారు అన్నాజీరావు అన్నారు. జర్రెల గ్రామంలో భూసంబంధ సమస్యపై వచ్చిన రెండు ఫిర్యాదులపై శుక్రవారం రెవెన్యూ సిబ్బందితో గ్రామానికి వెళ్లి విచారణ జరిపి సమస్యలను పరిష్కరించారు. ప్రభుత్వం పంపిణీచేస్తున్న రేషన్, భూమి పట్టాలు, రీసర్వే దరఖాస్తులు వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. వంచుల, మొండిగెడ్డ, దామనాపల్లి, రింతాడ గ్రామాల్లోనూ రెవెన్యూ సిబ్బంది అవగాహన కల్పించారు.

జర్రెలలో గిరిజనులతో మాట్లాడుతున్న తహసీల్దారు అన్నాజీరావు

## అన్ని అంశాలపైనా అవగాహన అవసరం

చింతపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థి దశనుంచే ప్రభుత్వ సంబంధ కార్యక్రమాలు, ప్రజలకు అందించే సేవలపై అవగాహన పెంచుకోవాలని చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.విజయభారతి అన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థులకు విజ్ఞాన యాత్రలో భాగంగా శుక్రవారం స్థానిక మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయాలతోపాటు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ కోర్టుల వద్దకు తీసుకువెళ్లారు. అక్కడ ప్రజలకు అందుతున్న సేవలు, పరిపాలనా పరమైన కార్యక్రమాలు, సిబ్బంది విధులు వంటి వాటిపై అవగాహన కల్పించారు. అధ్యాపకులు జగదీష్‌బాబు, నాగేశ్వరరావు, మయూరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయం వద్ద డిగ్రీ విద్యార్థులు

మాట్లాడుతున్న సహకార ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ప్రసాద్

## డిమాండ్లు నెరవేర్చేవరకూ సమ్మె

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జేవీఎస్ ప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల సంఘం ఐక్యవేదిక పిలుపుమేరకు ఈనెల 16 నుంచి ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పాడేరులో జరిగిన కార్యక్రమంలో ప్రసాద్ మాట్లాడారు. ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చేవరకూ సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రంజాన్ ఉపవాస ప్రార్థనలు

సీలేరు, న్యూస్‌టుడే: రంజాన్ మాసం సందర్భంగా సీలేరు మసీదులో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉపవాసాలు ప్రారంభించిన తరువాత మొదటి శుక్రవారం కావడంతో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. సాయంత్రం ఇఫ్తార్‌ను స్వీకరించారు.

ఇఫ్తార్‌ను స్వీకరిస్తున్న ముస్లిం సోదరులు

## మాస్టర్ అథ్లెటిక్స్‌లో పతకాలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: మధ్యప్రదేశ్‌లో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి భారత మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో ఏఎంఏఎల్ కళాశాలకు చెందిన కిల్లో శతృఘ్న నాలుగు పతకాలు సాధించారు. పరుగు పోటీల్లో బంగారం, జావలిన్ త్రోలో వెండి, డిస్కస్ త్రో, షాట్‌పుట్‌లో కాంస్య పతకాలు సాధించారు. ఈయన కళాశాలలో అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను అధ్యక్షులు శ్రీధరాల కృష్ణ పేర్రాజు, కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు, ప్రిన్సిపల్ జి.జయబాబు అభినందించారు.

## ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు

సీలేరు, న్యూస్‌టుడే: గుమ్మిరేవుల పంచాయతీ గుమ్మిరేవుల, చోడిరాయిలో గృహనిర్మాణ గ్రౌండింగ్ మేళాను శుక్రవారం నిర్వహించారు. గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. గృహనిర్మాణ సంస్థ అధికారులు విమలకుమారి, సూరిబాబు మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. లబ్ధిదారులు పనులు వేగవంతం చేయాలన్నారు. ఇంజినీరింగ్ సహాయకుడు యువరాజు, కూటమి నాయకులు నారాయణరావు, మాజీ సర్పంచి బాబూరావు, సొన్ను, రామచంద్రరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సిబ్బంది, నాయకులు

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు జెన్‌కో పరిధిలో ఒప్పంద కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఎస్‌ఈ జాకీర్ హుస్సేన్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. సీఐటీయూ బ్రాంచి గౌరవ అధ్యక్షుడు ఎస్కే సుభాన్ తదితరులు మాట్లాడుతూ.. ఒప్పంద కార్మికులకు జెన్‌కో ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, వసతి, తాగునీరు కల్పించాలని కోరారు. పనిభారం దృష్ట్యా కొత్త నియామకాలు చేపట్టాలన్నారు. ఈపీఎఫ్, ఈఎస్‌ఐ, బీమా సదుపాయాలు కల్పించాలన్నారు. విధి నిర్వహణలో మృతి చెందిన ఒప్పంద కార్మికుడు గణేష్ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని విన్నవించారు. సీఐటీయూ నాయకుడు చింతా రాంబాబు, బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, విష్ణుకుమార్, నేతలు బాపిరాజు, మేజబ్, డి.కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీజెన్‌కో ఎస్‌ఈ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

రింతాడలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

## తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని గూడెంకొత్తవీధి ఎంపీడీఓ రమణబాబు అన్నారు. శుక్రవారం రింతాడ సచివాలయంలో ప్రభుత్వ పథకాల అమలు, తాగునీటి పథకాల నిర్వహణపై సమావేశం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. డిప్యూటీ ఎంపీడీఓ జగదీష్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కల్యాణ్‌బాబు, ఈవోపీఆర్డీ బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి అరుణ్ పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దు

హుకుంపేట, న్యూస్‌టుడే: వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సాయి రమేష్ పేర్కొన్నారు. మండలంలోని జాతీయ రహదారిపై శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టారు. పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న వాహనాలపై కేసులు పెట్టారు. ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాడేరులోని ప్రైవేట్ పాఠశాలలకు ఆటోలో దాదాపు 20 మంది పిల్లలను తీసుకెళ్తున్నారని.. 8 మందిని మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. ద్విచక్రవాహనచోదకులు హెల్మెట్ ధరించాలన్నారు.

స్కూల్ పిల్లల ఆటోలపై కేసులు రాస్తున్న ఏఎంవీఐ సాయిరమేష్

### హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఘాట్‌రోడ్డులో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై శంకరరావు తెలిపారు. చిలకలగెడ్డ నుంచి శివలింగపురం వరకు మలుపుల్లో 8 చోట్ల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కో ఆప్షన్ సభ్యుడు మదీనా, రాంబాబు, పోలీసు సిబ్బంది వైకుంఠం, సూరి పాల్గొన్నారు.

మలుపు వద్ద బోర్డు ఏర్పాటు చేయిస్తున్న పోలీసులు

(c) eenadu

## పదో తరగతి పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి?

### విద్యార్థుల్లో సందేహాల నివృత్తికి అవకాశం

### 'ఈనాడు-ఈటీవీ-విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫోన్ ఇన్ నేడు

విద్యార్థి భవిష్యత్తుకు తొలిమెట్టు పదో తరగతి. తొలిసారి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల్లో ఒకింత ఆందోళన సహజం. అనుకున్నస్థాయిలో మార్కులొస్తాయా? అన్న ఒత్తిడికి గురవుతుంటారు. ప్రశ్నపత్రం ఎలా ఉంటుంది? ఏయే పాఠ్యాంశాలపై పట్టు సాధిస్తే మంచి మార్కులొస్తాయి? ఎలాంటి ప్రణాళికతో చదవాలి? ఏ యూనిట్ నుంచి ఎక్కువ ప్రశ్నలు వస్తాయి? సిలబస్ బయట నుంచి కూడా ఇస్తారా? ఇలా అనేక సందేహాలు. వీటన్నింటినీ నివృత్తి చేసేందుకు 'ఈనాడు-ఈటీవీ-విద్యాశాఖ' అవకాశం కల్పిస్తున్నాయి. ఫిబ్రవరి 21 శనివారం సబ్జెక్ట్ నిష్ణాతులతో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తున్నాయి. తెలుగు, ఆంగ్ల మాధ్యమ విద్యార్థులు ఫోన్ చేసి సందేహాలను తీర్చుకోవచ్చు.

- న్యూస్‌టుడే, గుంటూరు విద్య

| ఉపాధ్యాయులు | పాఠ్యాంశం | చరవాణి నంబరు |
|---|---|---|
| బి.ధర్మారెడ్డి | తెలుగు | 99497 94001 |
| షేక్ జిలానీబాషా | హిందీ | 94403 07545 |
| జీవీఎల్ నరసింహారావు | ఆంగ్లం | 94402 26931 |
| టి.సాంబశివరావు | గణితం | 94934 42223 |
| కె.నాగేశ్వరరావు | భౌతికశాస్త్రం | 84999 74064 |
| డి.శివశంకరరావు | జీవశాస్త్రం | 96189 54546 |
| ఎన్.కేశవరెడ్డి | సాంఘికశాస్త్రం | 85009 88743 |

**ఫోన్ చేయాల్సిన సమయం:**
**ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు**
**తేదీ: ఫిబ్రవరి 21, శనివారం**

## ప్రజా భాగస్వామ్యంతో స్వచ్ఛతా కార్యక్రమాలు

**కలెక్టరేట్, న్యూస్‌టుడే:** 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. అధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జీరో లిట్టర్ గవర్నెన్స్ థీమ్‌తో కార్యక్రమాలను మున్సిపల్, పంచాయతీ ఇతర శాఖలు ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో శుభ్రతను ప్రోత్సహించేందుకు, పూర్తిగా చెత్త లేని పరిసరాలను సాధించే లక్ష్యంతో ఈ కార్యక్రమం రూపొందించారన్నారు. విద్యాసంస్థలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

# జాగృతమైతే అమృతభాష

**అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నేడు**

మాతృ భాష అంటే ఏవో శబ్దాలు మాత్రమే కాదు. ఆయా సంస్కృతుల తరతరాల వారసత్వ నిధులు. వాటిని కాపాడుకుంటూ ఆయా జాతుల ఉనికి నిత్యనూతనంగా ప్రకాశిస్తుంటుంది. లేకపోతే భాష ఉనికి మసకబారిపోయి మరికొన్నాళ్లకు ఆ జాతి ఉందన్న విషయం అందరూ మరిచిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే మాతృభాష పదికాలాల పాటు మనగలిగేలా, ఎప్పటికీ అమృతభాషగానే మిగిలేలా కొందరు భాషా ప్రేమికులు, రచయితలు, సాహితీవేత్తలు, ఉద్యోగులు ఎవరికి వారుగా కృషి చేస్తున్నారు. అలా తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తున్న వారి గురించి తెలుసుకుందాం.

### తెలుగుకు వెలుగై....

తెలుగు ఆయన ఆశ.. శ్వాస. మాతృభాషా సాంస్కృతిక వైభవాన్ని కాపాడుకోవడానికి ఓ ఉద్యమంలా పని చేస్తున్నారు గుంటూరు నగరంలోని రాజేంద్రనగర్‌కు చెందిన పారా అశోక్‌కుమార్. గత 13 సంవత్సరాలుగా అపురూపమైన తెలుగు సాహిత్యం, చరిత్ర, పురాణాలు, నవలలు, పాత సినీ పాటలు... ఇలా అనేక విభాగాల పుస్తకాలు సేకరించి డిజిటలైజేషన్ చేస్తున్నారు. వీటిని భావితరాలకు అందివ్వాలన్నది ఆయన లక్ష్యం. ఉమ్మడి రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాలను సందర్శించి గ్రంథాలు, నవలలు, సాహిత్య రచనలు, చరిత్ర పుస్తకాలను వేలాదిగా సేకరించారు. ఇప్పటికి 1.75 లక్షల పుస్తకాలు, 3 కోట్ల పేజీల డిజిటలైజేషన్ పూర్తయింది. త్వరలోనే ఆన్‌లైన్‌లో కాపీరైట్ లేని పుస్తకాలన్నీ అందుబాటులోకి రానున్నాయి. తెలుగు సమాజం, భాషపై చెరగలేని ముద్ర వేసిన వ్యక్తులు, సంస్థల చరిత్రలు వెలికి తీసి నేటి తరానికి అందించాలన్న లక్ష్యం పెట్టుకున్నారు. అపురూపమైన 1.50 లక్షల వ్యాసాలను డేటా బేస్‌లో నిక్షిప్తం చేశారు. 1900 సంవత్సరానికి ముందు.. తర్వాత ప్రచురితమైన రచనలు, నాటి సంఘటనల వార్తలు, విశేషాలు కూడా సేకరించారు. నాటి అపురూప చిత్రాలెన్నో ఆయన వద్ద ఉన్నాయి.

### ఎందుకంత తిరస్కారం?

కొన్ని ప్రభుత్వ విభాగాల్లో మాతృభాష అమలు ఎంతంటే.. నేతిబీరలో నెయ్యెంత? జడ్పీలో పక్కాగా అమలవుతుంటే మిగిలిన శాఖల్లో అంతంతమాత్రంగానే ఉంటోంది.

- జిల్లా యంత్రాంగాలు అన్ని విభాగాల్లో తెలుగు అమలయ్యేలా చూడాలని ఏళ్ల కిందటే ప్రభుత్వం ఆదేశించింది. అధికారులు విఫలమైతే రూ.10 వేల జరిమానా విధించాలని జీవో 40 స్పష్టం చేస్తోంది.
- రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీ వంటి అతి తక్కువ శాఖల్లో మాత్రమే తూతూమంత్రంగా అంటే 30 శాతం వరకు మాతృభాష అమలవుతోంది. మిగిలిన శాఖల్లో అదీ లేదు.
- ఏ శాఖలో ఎంతవరకు మాతృభాష అమలవుతుందో గతంలో నెలవారీ నివేదికలు రూపొందించేవారు. కొన్నేళ్లుగా వివరాలు సేకరించడం లేదు.
- గ్రామ, వార్డు సచివాలయాల్లోనూ దస్త్రాలు ఆంగ్లంలోనే ఉంటున్నాయి. ప్రభుత్వ సేవల దరఖాస్తులు సైతం పరాయి భాషలోనే ఉంటున్నాయి.

### ఇంట్లోనూ ఇంగ్లీషే!

- ఎవరెన్ని చెప్పినా ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు తెలుగును విస్మరిస్తున్నాయి. పదో తరగతిలో పబ్లిక్ పరీక్షల్లో మార్కుల కోసమే రెండు మూడు నెలలు అభ్యాసానికి కేటాయిస్తున్నాయి.
- ఇంటర్‌లో ఐచ్ఛిక సబ్జెక్టుగా తెలుగుకు బదులు సంస్కృతం ఎంపిక చేస్తున్నారు.
- కార్పొరేట్ పాఠశాలల ఆవరణల్లో తెలుగులో మాట్లాడితే అపరాధ రుసుం వసూలు చేస్తున్నారు.
- ఇంట్లోనూ ఆంగ్లమే మాట్లాడాలని ఒత్తిడి తెస్తున్నారు. పిల్లలకు ఇచ్చే హోంవర్క్ దైనందినిలో పిల్లలు ఇంగ్లీష్‌లోనే మాట్లాడారా? లేదా? అన్న ప్రశ్నకు తల్లిదండ్రులు సంతకం చేయాలన్న నిబంధన పెట్టారు.

### తీర్పు మాతృభాషలోనే...

ఏకా పవన్‌కుమార్, పల్లగాని రాజశేఖర్

తీర్పులను మాతృభాషలోనే ఇవ్వాలి.. అప్పుడే ఎందుకు గెలిచామో.. ఎందుకు ఓడిపోయామో కక్షిదారులకు తెలుస్తుంది. అందుకే సాధ్యమైనంతవరకు న్యాయస్థానాలు తీర్పులను మాతృభాషలోనే ఇవ్వడం మంచిదన్న దేశ సర్వోన్నత న్యాయస్థానం సూచనలను ఆచరణలోకి తెచ్చేందుకు చొరవ చూపించాయి తెనాలిలోని న్యాయస్థానాలు. ఈ నెల 21న అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా మాతృభాషా వారోత్సవాలు నిర్వహించి, ఈ వారం రోజులు తీర్పులు తెలుగులోనే ఇవ్వాలని ఈ నెల 15న నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా తెనాలి ప్రధాన పౌర న్యాయమూర్తి ఏకా పవన్‌కుమార్ 8 తీర్పులు, 2వ అదనపు పౌర న్యాయమూర్తి పల్లగాని రాజశేఖర్ రెండు తీర్పులు తెలుగులో వెలువరించారు.

★ న్యాయమూర్తి ఏకా పవన్‌కుమార్ 2017 నుంచి వివిధ న్యాయస్థానాల్లో ఇప్పటి వరకు 46 తీర్పులను తెలుగులోనే వెలువరించారు.

★ న్యాయమూర్తి పల్లగాని రాజశేఖర్ తెనాలి నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

★ సుప్రీం కోర్టు సూచనలు, మాతృభాషపై మమకారంతో తెలుగులో తీర్పులిచ్చామని రానున్న రోజుల్లోనూ కొనసాగిస్తామని న్యాయమూర్తులు చెప్పారు.

### తెలుగులోనే దస్త్రాల రూపకల్పన

ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులు ఉత్తర, ప్రత్యుత్తరాలను తెలుగులోనే నిర్వహించాలని అధికార భాషా సంఘం ఉత్తర్వుల మేరకు జిల్లాపరిషత్తు కార్యాలయ సిబ్బంది మాతృభాషలోనే దస్త్రాలు రూపొందిస్తున్నారు. రేవులు, అతిథి గృహాలు, భూములకు సంబంధించి బహిరంగ వేలంలో నిర్వహణ హక్కులు దక్కించుకున్న గుత్తేదారులతో లీజు ఒప్పంద పత్రాలు సైతం మాతృభాషలోనే తయారుచేశారు. ఉద్యోగుల్లో 90 నుంచి 95 శాతం మంది తెలుగులోనే దస్త్రాలు రాస్తున్నారు. ఇ-ఆఫీస్ విధానంలోనూ అమ్మభాషలోనే దస్త్రాలను అప్‌లోడ్ చేస్తున్నారు.


తెలుగులో రాసిన దస్త్రం

**మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యత: జ్యోతిబసు, జడ్పీ సీఈవో**

మేం తెలుగులోనే దస్త్రాలు రూపొందిస్తున్నాం. ఇ-ఆఫీస్‌లోనూ తెలుగులోనే నవీకరిస్తారు. జిల్లాలోని 57 మండల పరిషత్తు కార్యాలయాల్లోనూ తెలుగులోనే దస్త్రాలు రూపొందించి ఉత్తర, ప్రత్యుత్తరాలు సాగిస్తున్నారు. కార్యాలయ పదకోశావళిని అనుసరించి వీటిని తయారు చేస్తున్నారు.

### తెలుగంటే అంతిష్టం

తెలుగు భాషలో ఉన్న మాధుర్యం.. మమకారం ఏ భాషలోనూ ఉండదన్నది వాస్తవం. చెణుకులు.. పదాల్లో శబ్ద గాంభీర్యం ఎంతో ప్రత్యేకం. మా అమ్మంటే ఎంతిష్టమో.. చిన్నతనం నుంచీ నాకు తెలుగన్నా అంతే ఇష్టం. ఇంటర్ వరకు తెలుగు మీడియంలోనే చదివా. అదే నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది. 2000 సంవత్సరంలో అమెరికా వెళ్లినా మాతృభాషను మరచిపోలేదు. రోజూ అప్తులు, ఆత్మీయులతో అమ్మ భాషలోనే మాట్లాడుతుంటా. పాఠశాలల స్థాయిలో తెలుగు కవితల పోటీల్లో ప్రథమ స్థానం నాదే. సభల్లో తెలుగు ప్రసంగాలను సొంతంగానే సిద్ధం చేసుకోవడానికి కారణం భాషపై పట్టు ఉండడమే. **- కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్**

న్యూస్‌టుడే - పట్టాభిపురం, నగరపాలక సంస్థ, జిల్లా పరిషత్తు, కలెక్టరేట్, గుంటూరు సాంస్కృతికం, తెనాలి టౌన్


మిర్చియార్డు పాలకవర్గంతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పక్కన నూతన ఛైర్మన్ అప్పారావు, మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తదితరులు

# మిర్చియార్డును గాడిన పెట్టాలి

- నాటి పాలకులు అవినీతి నిలయంగా మార్చారు: మంత్రి అచ్చెన్నాయుడు
- ఘనంగా పాలకవర్గ ప్రమాణస్వీకారం

బాధ్యతలు స్వీకరిస్తున్న అప్పారావు

**మిర్చియార్డు, న్యూస్‌టుడే:** గత వైకాపా ప్రభుత్వం మిర్చియార్డును అవినీతికి నిలయంగా మార్చిందని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. గుంటూరు మిర్చియార్డు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం స్తంభాలగరువులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి జ్యోతి వెలిగించారు. తొలుత యార్డు ఛైర్మన్‌గా కుర్రా అప్పారావుతో చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, మార్కెటింగ్ శాఖ సంయుక్త సంచాలకుడు కాకుమాను శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేయించారు.

సభకు హాజరైన కూటమి శ్రేణులు

అనంతరం వైస్‌ఛైర్‌పర్సన్ బిట్రగుంట మల్లిక, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అధ్యక్షత వహించారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, గళ్లా మాధవి, మహమ్మద్ నసీర్, భాష్యం ప్రవీణ్, తెనాలి శ్రావణ్‌కుమార్, జూలకంటి బ్రహ్మారెడ్డి, చదలవాడ అరవింద్‌బాబు, మేయర్ కోవెలమూడి రవీంద్ర, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బోనబోయిన శ్రీనివాసరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు డేగల ప్రభాకర్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, వడ్రాణం హరిబాబు మాట్లాడారు. మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, తెదేపా, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు రింగ్‌రోడ్డులోని సాయిబాబా రోడ్డు జంక్షన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన కుర్రా అప్పారావు భారీ ర్యాలీ నిర్వహించారు. కొరిటెపాడు, లక్ష్మీపురం, ఎన్టీఆర్ స్టేడియం మీదుగా చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణ వద్దకు చేరుకుంది. డీజేలు, పాటలతో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు హోరెత్తించారు.

★ 'గత ప్రభుత్వ ఉదాసీనత వల్ల అవినీతి, అక్రమాలు రాజ్యమేలాయి. లోపాలను సరిదిద్దాల్సిన బాధ్యత కొత్త ఛైర్మన్‌పై ఉంది. గతేడాది ధర పడిపోయిందని వైకాపా రాజకీయ చేసింది. ఈ ఏడాది ధర పెరిగింది. జగన్ వచ్చి ఎందుకు అభినందించలేదు? ధరలు ఎగుమతులు, పంట విస్తీర్ణం, దిగుబడిపై ఆధారపడి ఉంటాయన్న విషయం జగన్‌కు తెలియదు. మిర్చికోరుతో కొన్ని ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. యార్డును తరలించాలన్న ప్రతిపాదన ఎప్పట్నుంచో ఉంది. పాలకవర్గం దృష్టి సారిస్తే ప్రభుత్వపరంగా సహకారం అందిస్తాం. **- మంత్రి అచ్చెన్నాయుడు**

### యార్డులో మార్పులు తీసుకొస్తాం...

తొలి ప్రాధాన్యం రైతులకే. మంచి ధర దక్కేలా కృషి చేస్తాం. సదుపాయాల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి పెడతాం. మిర్చి అమ్మకాల్లో ఈ-నామ్ పక్కాగా అమలయ్యేలా చూస్తాం. రైతులకు నగదు చెల్లింపు వ్యవస్థను బలోపేతం చేస్తాం. పారిశుద్ధ్యం క్షీణించకుండా చర్యలు తీసుకోవడంతోపాటు భద్రత ప్రమాణాలు పెంచుతాం. **- నూతన ఛైర్మన్ కుర్రా అప్పారావు**

# దాచినా... దాగదులే!

- బినామీ పొదుపు సంఘాలు 150
- అక్రమాల విలువ రూ.7 కోట్లు

న్యూస్‌టుడే - పొన్నూరు

పొన్నూరు 20వ వార్డు శాంతినగర్‌లో సాయిజ్యోతి పేరుతో వైకాపా పట్టణ మహిళా అధ్యక్షురాలు మూకిరి అనీలకుమారి, ఆర్పీ తలశిల నాగేశ్వరమ్మ తదితరులు బినామీ పొదుపు సంఘాన్ని ఏర్పాటు చేసి.. బ్యాంకు నుంచి రూ.15 లక్షల రుణం తీసుకున్నారు. బినామీ గ్రూపుల లెక్క తేల్చే పనిలో భాగంగా వాటి జాబితా ఇవ్వాలని గతేడాది డిసెంబరులో పురపాలకసంఘ అధికారులు బ్యాంకులకు లేఖలు రాయగా.. ఒక బ్యాంకు అధికారులు సాయిజ్యోతి బినామీ సంఘం పేరును దాచిపెట్టారు. ఇదొక్కటే కాదు.. ఆయా బ్యాంకులు దాదాపు 50 బినామీ సంఘాల వివరాలు వెల్లడించలేదు.

గత వైకాపా పాలనలో వైకాపా మహిళా నేతలు, మెప్మా అధికారులు, ఆర్పీలు కుమ్మక్కై కోట్లాది రూపాయలు దోచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అధికారులతో సమీక్ష నిర్వహించి, బినామీల వివరాలు సేకరించాలని పురపాలక సంఘ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే అధికారులు లేఖలు రాయగా వివిధ బ్యాంకుల అధికారులు జాబితాలిచ్చారు. వీటిని పరిశీలించిన పురపాలక అధికారులు వంద బినామీ సంఘాలను రూ.6 కోట్ల ఆర్థిక అవకతవకలను లెక్క తేల్చారు.

వైకాపా మహిళా నేతలు, కొంతమంది మెప్మా అధికారులు, ఆర్పీలు.. బినామీ గ్రూపుల వివరాలు ఇవ్వొద్దని ఒక బ్యాంకు అధికారులను కోరడంతో వారు సమగ్ర వివరాలు ఇవ్వకుండా దాచినట్లు సమాచారం. అందులో భాగంగానే సాయిజ్యోతి సంఘం పేరు వెల్లడించలేదు.

'పొన్నూరు పరిధిలోని వివిధ బ్యాంకుల్లో సుమారు 50 వరకు బినామీ పొదుపు సంఘాల పేరిట రూ.కోటికి పైగా రుణాలు తీసుకుని ఎగ్గొట్టారు. ఈ వివరాలను మెప్మా అధికారులకు తెలియజేయలేదు. అంటే మొత్తం అక్రమాల విలువ రూ.7 కోట్ల పైమాటే.'

'రుణ బకాయిలు వసూలు కాకపోవడంతో బ్యాంకుల అధికారులు మెప్మాకు సమాచారం ఇవ్వకుండా నేరుగా కోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది.'

### వివిధ బ్యాంకుల అధికారుల్లో ఆందోళన

8వ వార్డులో బినామీ పొదుపు సంఘం పేరుతో వైకాపా నాయకురాలు అనీలకుమారి తదితరులు రుణం తీసుకుని ఎగ్గొట్టిన వ్యవహారంపై పొన్నూరు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేయడంతో బ్యాంకు అధికారులు ఆందోళన చెందుతున్నారు. సభ్యుల వద్దకెళ్లి కొంతవరకైనా బకాయి చెల్లించాలని ప్రాధేయపడ్డారు. తాము రుణం తీసుకోకుండా ఎలా చెల్లిస్తామని వారు నిలదీయడంతో ఏమీ చేయలేక వెనక్కి వెళ్లిపోయారు.

**వారిదే బాధ్యత..** బినామీ గ్రూపుల జాబితా ఇవ్వాలని బ్యాంకులకు లేఖ రాశాం. ఆయా బ్యాంకుల వారీగా జాబితాలు ఇచ్చారు. సమగ్ర సమాచారం ఇవ్వకపోతే ఆయా బ్యాంకుల అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది.
– ఎం.రమేష్‌బాబు, పురపాలక కమిషనర్

# బోధనకు బైబై.. తనిఖీలకు సైసై

### ఏఎన్‌యూలో కొందరు అతిథి అధ్యాపకుల అడ్డదారి

ఈనాడు - అమరావతి

వారికి తరగతులు వద్దంట... తనిఖీలకైతే సై అంటున్నారు. అధికారుల అండదండలతో పరీక్షల పరిశీలకులుగా వెళ్లేందుకు మొగ్గు చూపుతున్నారు. అక్రమ ఆదాయం మత్తులో నిబంధనలను గాలికొదిలేస్తున్నారు. ఓ పక్క నెలలుగా బోధకుల్లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే.. పరిస్థితిని చక్కదిద్దాల్సిన ఉన్నతాధికారులు ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోతున్నారు.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో వర్గపోరు.. అంతర్గత రాజకీయాలు.. విద్యా ప్రమాణాలకు విఘాతం కలిగిస్తున్నాయి. రెగ్యులర్ వీసీ లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. వీసీని నెలల క్రితమే నియమించినా.. ఇంకా బాధ్యతలు చేపట్టకపోవడం, ఉన్నతాధికారులు అనేక కారణాలతో పూర్తిస్థాయిలో దృష్టి పెట్టకపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

**అలా ఎలా ఇస్తారు?**

దూరవిద్య పరీక్షల్లో ఏటా మాదిరిగానే ఈసారీ అక్రమాలు చోటు చేసుకున్న విషయం బహిరంగ రహస్యం. మాస్ కాపీయింగ్, జవాబు పత్రాలు బయటకు తీసుకెళ్లడం.. ఇలా అనేక అక్రమాలు పరిశీలకుల కళ్లకు కనిపించలేదు. స్క్వాడ్‌లు అసలు ఏం చేశాయో తెలియని పరిస్థితి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక వ్యవస్థ గాడి తప్పుతోంది. ఎవరూ పట్టించుకోరన్న ధైర్యంతో అతిథి అధ్యాపకులు అడిగిందే తడవుగా అడ్డగోలుగా అనుమతులిస్తున్నారు. పరీక్షల విధులు, హాస్టల్ అటెండెన్స్, ఇన్వెంటరీ, ఇతర విభాగాల పనుల పేరుతో తరగతులకు గైర్హాజరవడం పరిపాటిగా మారింది.

**ఇదీ పరిస్థితి..** విశ్వవిద్యాలయంలో సుమారు 70 మంది టైం స్కేల్, 90 మందికిపైగా కాంట్రాక్ట్, 130 మందికిపైగా అతిథి అధ్యాపకులున్నారు. అనుబంధ కళాశాలల నుంచి వందలాది మంది అధ్యాపకులు అందుబాటులో ఉన్నప్పటికీ వర్సిటీలోని అధికారులు మాత్రం ఒకే వర్గానికి చెందిన కొంత మంది అధ్యాపకులపై అమితమైన ప్రేమ చూపిస్తున్నారు. జనవరి 20 నుంచి ఫిబ్రవరి 9 వరకు దూరవిద్య పరీక్షలకు పరిశీలకులుగా వెళ్లినవారే తిరిగి ఫిబ్రవరి 18 నుంచి ప్రారంభమైన పీజీ పరీక్షలకూ స్క్వాడ్స్‌గా నియమితులు కావడం గమనార్హం. అంటే రెండు నెలలుగా వీరు తరగతి గదులవైపు చూడడం లేదన్నమాట.

**విద్యార్థులకు వెతలు..** పరీక్షల ముసుగులో బోధకులు వెళ్లిపోవడంతో సిలబస్ పూర్తికాక విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ప్రధానంగా ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు.

**బెదిరించి.. బుజ్జగించి..** అన్నింట్లో ఆరి తేరిన కొందరు అతిథి అధ్యాపకులు.. బుజ్జగింపులు, బెదిరింపుల ద్వారా అధికారులను గుప్పిట్లో పెట్టుకుంటున్నారు. మామూళ్ల మత్తు ఎలాగూ ఉంది. పరీక్షల విధులకెళ్లిన సిబ్బంది పాత్రపై లోతైన విచారణ జరిపించాల్సి ఉంది. ప్రభుత్వం, వర్సిటీ పాలకమండలి స్పందించి అస్తవ్యస్త విధానాలకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది.

### రంజాన్ వేళలు



**ఇఫ్తార్: (శనివారం)**
**సాయంత్రం: 6.18**
**సహరి: (ఆదివారం)**
**ఉదయం: 5.13**

## నూతన కోర్సులకు ఆమోదం

**ఏఎన్‌యూ, న్యూస్‌టుడే:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన 170వ స్టాండింగ్ కౌన్సిల్ టు అకడమిక్ సెనెట్ సమావేశం నూతన కోర్సులకు ఆమోదం తెలిపింది. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య కె.గంగాధరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ కోర్సులకు చెందిన పలు అంశాలకు ఆమోదం తెలిపారు. న్యాయ విభాగంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ను నూతన సబ్జెక్ట్‌గా తీసుకోవాలని, పరిశ్రమలు, ఫైర్ సేఫ్టీ కోర్సుల్లో నూతన విధానాలకు అమోదం, ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్స్ విభాగంలో సాయంత్రం వేళ కోర్సు నిర్వహణ, బీటెక్‌లో నూతనంగా స్పేస్ టెక్నాలజీ, ఎంబీఏ లాజిస్టిక్ మేనేజ్‌మెంట్ కోర్సులకు ఆమోదం, సైకలాజికల్ విభాగంలో నూతన సిలబస్‌కు ఆచార్యులు అంగీకరించారు, ఎంబీఏ హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌లో మరో 30 సీట్లు పెంచాలని నిర్ణయించారు. తొలిసారి రెండు మూల్యాంకనా పద్ధతులకు శ్రీకారం చుట్టనున్నారు. మొదటి, మూడో సెమిస్టర్ పరీక్షా పత్రాలను బయటి విశ్వవిద్యాలయం వాళ్లతో, రెండు, నాలుగు ఏఎన్‌యూలో మూల్యాంకనం చేయాలని నిర్ణయించారు. ప్రవేశాలు తక్కువ ఉన్నందున రెండేళ్ల నానో టెక్నాలజీ కోర్సును రద్దు చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# 22 నుంచి మంగళగిరి నృసింహుని బ్రహ్మోత్సవాలు

### మార్చి 3న చంద్రగ్రహణం కారణంగా రథోత్సవం రద్దు

**మంగళగిరి, తాడేపల్లి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు (తిరునాళ్లు) ఈ నెల 22 నుంచి ప్రారంభం కానున్నాయి. ఆలయాన్ని రంగురంగుల దీపాలతో ముస్తాబు చేస్తున్నారు. వచ్చే నెల 5 వరకు ఉత్సవాలు కొనసాగుతాయి. అనంతరం మార్చి 6 నుంచి 18 వరకు ఆస్థాన అలంకారోత్సవాలు ఉంటాయి. 22న ఉదయం 7 గంటలకు పెండ్లికుమారుని ఉత్సవం, సాయంత్రం గ్రామోత్సవం 23న ధ్వజారోహణం, గరుడ పతక ఆవిష్కరణ, గరుడ ముద్దల ప్రసాదం పంపిణీ నిర్వహిస్తారు. 24న హనుమంత, 25న రాజాధిరాజ, 26న ఉదయం ముత్యాలపల్లకి, రాత్రి యాలి వాహనాలపై స్వామివారి ఊరేగింపు, 27న ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి సింహ వాహనం, 28న ఉదయం హంస వాహనం, రాత్రి గజ వాహనంపై గ్రామోత్సవాలు ఉంటాయి. మార్చి 1న ఉదయం కల్పవృక్ష, రాత్రి పొన్న వాహన సేవ ఉంటుంది. దీన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. 2న రాత్రి దివ్య కల్యాణ మహోత్సవం నిర్వహిస్తారు.

### రథంపై కొలువుదీర్చి దర్శనం..

మార్చి 3న చంద్ర గ్రహణం కారణంగా తెల్లవారుజామున 2 గంటలకే స్వామివారిని బంగారు గరుడ వాహనంపై కొలువుదీర్చి ఆలయ మాడ వీధుల్లో మాత్రమే ఊరేగిస్తామని సహాయ కమిషనర్ కోగంటి సునీల్ కుమార్ తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం జరగాల్సిన రథోత్సవాన్ని రద్దు చేసినట్లు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఉదయం 7 గంటలకే స్వామి, అమ్మవార్లను రథంపై ఆశీనులు చేసి భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు.

★ బ్రహ్మోత్సవాల సమాచారాన్ని భక్తులకు అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు శుక్రవారం క్యూఆర్‌కోడ్‌ను విడుదల చేశారు.

## గత పాలకవర్గ సభ్యుడు ఏడుకొండలు అరెస్టు

### డీసీసీబీలో అక్రమాల కేసులో

నిందితుని వివరాలు తెలుపుతున్న సీసీఎస్ డీఎస్పీ మధుసూదనరావు

**గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే:** జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (జీడీసీసీబీ)లో చోటుచేసుకున్న భారీ అక్రమాల కేసులో వైకాపా ప్రభుత్వ హయాంలో పాలకవర్గ సభ్యుడు, పల్నాడు జిల్లా మాచవరం గ్రామానికి చెందిన వెలిసెల ఏడుకొండలును అరెస్టు చేసినట్లు డీఎస్పీ మధుసూదనరావు తెలిపారు. శుక్రవారం సీసీఎస్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. నల్లపాడు బ్రాంచి పరిధిలో నిధుల దుర్వినియోగంపై 2025 నవంబరులో కేసు నమోదైంది. అప్పటి మేనేజర్ దేవరకొండ అరుణకుమారి, సీఈవో కృష్ణవేణి, బ్యాంకు ఛైర్‌పర్సన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, గత పాలకవర్గ సభ్యులు యర్రంశెట్టి ఈశ్వరప్రసాద్, నల్లపాటి రామయ్య, కోటా హరిబాబు, వట్టికొండ కోటేశ్వరమ్మ, దూమావత్ గోవిందనాయక్, వెలిసెల ఏడుకొండలు, కూనిశెట్టి శివనవీన్, పీటా వెంకటేశ్వరరావు తదితరులు మోసానికి పాల్పడినట్లు విచారణలో తేలిందని డీఎస్పీ చెప్పారు. ఏ10 నిందితుడు ఏడుకొండలు కదలికలపై నిఘా పెట్టి.. శుక్రవారం జీటీ రోడ్డులోని ఐటీసీ బస్టాప్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడికి కోర్టు రిమాండ్ విధించినట్లు చెప్పారు.

## నామినల్ రోల్స్‌లో తప్పుల సవరణకు అవకాశం

**నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే:** మార్చిలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల నామినల్ రోల్స్‌లో తప్పులుంటే శనివారం సాయంత్రం 5 గంటల్లోగా సరి చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ బి.లింగేశ్వరరెడ్డి ఆదేశించారు. విద్యాశాఖ సూచించిన లింక్ ద్వారా విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, ఆధార్ నంబరు, జెండర్ తదితర వివరాలను ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల యుడైస్ కోడ్ ద్వారా సరిచేయాలన్నారు.

## కాలువలకు 2,858 క్యూసెక్కుల నీరు

**ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు శుక్రవారం 2,858 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 502, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 2,212, గుంటూరు ఛానల్‌కు 144 క్యూసెక్కులు విడుదల చేశారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువ నుంచి కేఈబీ కాల్వకు 302, బందరు కాల్వకు 200 క్యూసెక్కుల చొప్పున ఇస్తున్నారు.


(c) eenadu

## బీసీల కుల గణనపై కమిషన్ ఏర్పాటు హర్షణీయం

మంగళగిరి గ్రామీణం, మంగళగిరి, న్యూస్‌టుడే: శాస్త్రీయంగా బీసీల కుల గణన జరిపి, బీసీ రిజర్వేషన్లను కచ్చితంగా అమలు జరిపేలా డెడికేటెడ్ కమిషన్ నియామకంపై ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు హర్షం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అగ్రవర్ణ పేదలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో పది శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన విధంగానే జనాభా ప్రాతిపదికపై బీసీ రిజర్వేషన్లు పెంచుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.


**91.9 FM Vijayawada ఈఎఫ్ఎం కార్యక్రమాలు**

శనివారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ. 5 - ఉ. 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ. 7 - ఉ. 11 |
| నువ్వా నేనా | ఉ. 11 - మ. 2 |
| సత్యభామ | మ. 2 - సా. 5 |
| కాలేజి స్టైల్ | సా. 5 - రా. 9 |
| ఈఎఫ్ఎం సరాగాలు | రా. 9 - రా. 11 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా. 11 - తె. 5 |

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297



**GOVERNMENT OF ANDHRA PRADESH**
**APEWIDC, GUNTUR DIVISION**

Tender invited from Contractors for NIT No.38/2025-26, Dt.20.02.2026 in Guntur District for work Cost Rs.40.00 Lakhs. Further details may be viewed at http://tender.apeprocurement.gov.in

Sd/- Executive Engineer, APEWIDC, Guntur.


## పనిచేయని పరికరం.. ఏదీ కనికరం..?

### పసుపు నాణ్యత నిర్ధారణకు ఇబ్బందులు

దుగ్గిరాల, న్యూస్‌టుడే

నిరుపయోగంగా పరికరాలు

దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు నాణ్యత నిర్ధారించేందుకు కొన్నేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వ నిధులతో పరికరాలు కొనుగోలు చేశారు. అవి కొద్ది రోజులు మాత్రమే పనిచేశాయి. దాదాపు రెండేళ్లుగా వృథాగా పడి ఉన్నాయి. వీటి ద్వారా సరకు నాణ్యత, తర్వాత పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అన్నదాతలకు ఓ అంచనాకు వచ్చే వీలుంటుంది. మొదట్లో పరీక్షలు చేసేందుకు ఒక వ్యక్తిని ఒప్పంద పద్ధతిలో నియమించారు. పాలిటెక్నిక్ కోర్సు పూర్తి చేసిన వారిని నియమించడంతో సరైన అవగాహన లేక నాణ్యత నిర్ధారణ ప్రక్రియను మమ అనిపించారు. కర్షకులు తెచ్చిన పంటలో ఉండే కర్కుమిన్ శాతాన్ని ఈ పరికరాలతో తెలుసుకుంటారని అప్పట్లో చెప్పారు. ఎయిర్ ఓవెన్, గాజు టెస్ట్‌ట్యూబ్‌లు ఇప్పుడు అలంకార ప్రాయంగా ఉన్నాయి. సాధారణంగా కుర్కుమిన్ 5 శాతం కంటే ఎక్కువ ఉంటేనే మంచి ధర పలుకుతుంది. ఒక వేళ ఎక్కువ ఉన్న సరకును రైతులు తెచ్చినా ఈ పరికరాలు పనిచేయకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వీటిని వినియోగంలోకి తెస్తేనే తమకు ప్రయోజనం చేకూరుతుందని రైతులు చెబుతున్నారు.

## జడ్పీ సర్వసభ్య సమావేశం నేడే

### వైకాపా సభ్యుల హాజరుపై సందిగ్ధత

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాపరిషత్తు సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు జడ్పీ సమావేశ మందిరంలో జరగనుంది. జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షత వహిస్తారు. అంతకుముందు ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు జడ్పీ ఒకటో స్థాయీ సంఘ సమావేశం నిర్వహిస్తారు. ఈనెల 7న నిర్వహించిన స్థాయీ సంఘ సమావేశాల్లో ఒకటో కమిటీ సభ్యులు జడ్పీ 2026-27 అంచనా బడ్జెట్ తీర్మానం ఆమోదించి 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రతిపాదించిన పనులను తిరస్కరించి డిసెంట్ నోటీసు ఇచ్చారు. దీంతో వాటిని ఆమోదింపజేసుకునేందుకు ఒకటో స్థాయీ కమిటీని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో తీర్మానం ఆమోదించిన తర్వాతే వాటిని జడ్పీ సర్వసభ్య సమావేశం అజెండాలో చేర్చి సభ్యుల ఆమోదం తీసుకోవాలి. అప్పుడే ఆ పనులు చేసే వీలుంటుంది. జడ్పీటీసీ సభ్యులు సూచించిన పనులకు ప్రాధాన్యం ఇవ్వకపోవడాన్ని వ్యతిరేకిస్తూ డిసెంట్ నోటీస్ ఇస్తున్నట్లు సభ్యులు తెలిపారు. ★ జడ్పీ ఛైర్‌పర్సన్ క్రిస్టినా... వైకాపా నుంచి తెదేపాలో చేరడంతో వైకాపా జడ్పీటీసీ సభ్యులు వ్యతిరేకించి అభివృద్ధి పనులు ఆమోదం పొందకుండా అడ్డుకుంటున్నారనే విమర్శలున్నాయి. గత ఏడాది 2025-26 బడ్జెట్‌ను ఇదేవిధంగా అడ్డుకోవడంతో ప్రభుత్వానికి పంపించి ఆమోదం తీసుకున్నారు. శనివారం నిర్వహించే సర్వసభ్య సమావేశంలో 2026-27 అంచనా, 2025-26 సవరణ బడ్జెట్‌లను జడ్పీ గణాంక అధికారి పి.శామ్యూల్‌పాల్ ప్రవేశపెట్టనున్నారు. వైకాపా సభ్యులు సమావేశానికి హాజరవుతారా? లేదా? అనే దానిపై సందిగ్ధత నెలకొంది. జడ్పీ సిబ్బంది.. ప్రజాప్రతినిధులు, జడ్పీటీసీ సభ్యులకు ఫోన్లు చేసి సమావేశానికి రావాలని కోరారు.


**అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు సువర్ణావకాశం**

**నేడు, రేపు సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం**

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (21 & 22 ఫిబ్రవరి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **92475 20500 & 95501 28306** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

**చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, 9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట, గుంటూరు**


## ఉగాది రోజున సామూహిక అక్షరాభ్యాసాలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఉగాది పర్వదినాన చిన్నారులకు దేవాలయాల్లో సామూహిక అక్షరాభ్యాసాలు చేయించేందుకు నిర్ణయించినట్లు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు(హెచ్‌డీపీటీ) ఛైర్మన్ దాసరి శ్రీనివాసులు తెలిపారు. ఇంద్రకీలాద్రిపై మల్లికార్జున మహా మండపంలో శుక్రవారం నిర్వహించిన దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారులు, అర్చకుల సమాఖ్య సభ్యులు, ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి గుంటూరు జిల్లాల హెచ్‌డీపీటీ కోఆర్డినేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉగాది రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్నామన్నారు. దీప, ధూప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలను గుర్తించి ప్రతిరోజు దీపం వెలిగించే కార్యక్రమాన్ని కూడా రూపొందించామన్నారు. రానున్న గోదావరి, కృష్ణా పుష్కరాలు దృష్టిలో పెట్టుకొని నదీతీరంలో దేవతావృక్షాలను నాటే కార్యక్రమం కూడా సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈవో శీనానాయక్ మాట్లాడుతూ.. హెచ్‌డీపీటీ చేపట్టే ప్రజాహిత కార్యక్రమాలకు తమ దేవస్థానం సంపూర్ణంగా సహకరిస్తుందని చెప్పారు. దేవస్థానం తరఫున ప్రచార రథాన్ని కూడా పంపేందుకు సిద్ధమని తెలిపారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్, పారిశ్రామికవేత్త వెలగపూడి గోపాలకృష్ణ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ చేపట్టే కార్యక్రమాలకు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో దుర్గగుడి స్థానాచార్య శివప్రసాద శర్మ, హెచ్‌డీపీటీ సమన్వయకర్త కొండలరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఛైర్మన్ శ్రీనివాసులు, పక్కన ఈవో శీనానాయక్, స్థానాచార్య శివప్రసాద శర్మ

## ఏఎన్‌యూ వద్ద స్వల్ప ఉద్రిక్తత

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాలకు వైఎస్ పేరు తొలగింపును నిరసిస్తూ ఆందోళన చేసేందుకు వచ్చిన వైసీపీ యువజన విభాగం నాయకులను శుక్రవారం తెలుగునాడు విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు హేమంత్ అడ్డుకున్నారు. ఇద్దరి మధ్య వాగ్వాదం నెలకొనడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. పెదకాకాని సీఈ నారాయణ స్వామి అక్కడకు వచ్చి విద్యార్థి సంఘాల నేతలతో చర్చించారు. టీఎన్ఎస్ఎఫ్ నేతలకు మద్దతుగా సీడీఈ సమన్వయకర్త ఆచార్య రామచంద్రన్, రాధాకృష్ణ, జవ్వాజి శ్రీనివాస్ ఏఎన్‌యూ ప్రధాన ద్వారం వద్దకు వచ్చారు. వైఎస్ పేరు తొలగింపులో ఎలాంటి రాజకీయం లేదని ఆచార్య రామచంద్రన్ పోలీసులకు చెప్పారు. గతంలో పనిచేసిన వీసీ అప్పటి వైసీపీ పెద్దల మెప్పుకోసం కళాశాలకు వైఎస్ పేరు పెట్టారని అధ్యాపకులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. వర్సిటీ వద్ద ఎలాంటి రాజకీయ కార్యక్రమాలకు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై వైసీపీ నాయకులు వినతిపత్రం ఇచ్చేందుకు ముందుగా అనుమతి తీసుకొస్తే ఎలాంటి అభ్యంతరం లేదని అధ్యాపకులు, ఉద్యోగులు చెప్పారు. శాంతిభద్రతల నేపథ్యంలో పోలీసులు ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించారు.

టీఎన్ఎస్ఎఫ్, వైసీపీ నాయకులతో చర్చిస్తున్న పెదకాకాని సీఐ నారాయణస్వామి

## 22న గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనం

### ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన సీపీఎంజీ శ్రీదేవి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా 9,100 బ్రాంచుల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్న డాక్ సేవకులు పోస్టల్ వ్యవస్థకు పునాది అని చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీదేవి అన్నారు. గుంటూరు శివారు బొమ్మిడాలనగర్‌లోని సత్యసాయి ఆధ్యాత్మిక సొసైటీ వేదికన ఈనెల 22న నిర్వహించనున్న గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. ఈనేపథ్యంలో అక్కడి ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. సీపీఎంజీ శ్రీదేవి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉత్తరాల బట్వాడా, పొదుపు ఖాతాల ప్రారంభం, పోస్టల్ బీమా వంటి సేవలను ప్రజలకు సమర్థంగా అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో పని చేస్తున్న డాక్ సేవకులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి, వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడమే ఈ సమ్మేళనం ముఖ్య ఉద్దేశమన్నారు. ఉత్తమంగా రాణించిన వారిని సన్మానించనున్నట్లు తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ యు.యలమందయ్య, సహాయ సంచాలకుడు ఎస్.వీరనారాయణ, విజయవాడ స్టోర్స్ డిపో సూపరింటెండెంట్ వై.వి.ఎన్.రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ శ్రీదేవి

## కేంద్ర పథకాలపై మాట్లాడే దమ్ము జగన్‌కు లేదు: షర్మిల

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడే దమ్ము వైకాపా అధ్యక్షుడు జగన్‌కు లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేగా చట్టాన్ని రద్దు చేసి.. [illegible] నరేగా చట్టం పరిరక్షణ యాత్రలో భాగంగా శుక్రవారం గుంటూరు జిల్లా తెనాలిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం భాజపా గుత్తేదార్లు, బినామీల కోసమే నరేగా చట్టాన్ని రద్దు చేసిందని ఆమె ఆరోపించారు. 11 ఏళ్లుగా కేంద్రం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకున్నా, పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించినా తెదేపా, వైకాపా, జనసేన ఎంపీలు ప్రశ్నించలేదన్నారు. కేంద్రం రాష్ట్రానికి ఇస్తున్న నిధులు మొత్తం అప్పుల కింద ఇస్తున్నట్లు గుర్తు చేశారు. ఇప్పటికే రాష్ట్రం రూ.11 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని చెప్పారు. రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని అయితే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తారని పేర్కొన్నారు. నరేగా రద్దు చట్టంపై కేంద్రానికి [illegible] ఆరోపించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన విషయంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాలర్ పట్టుకుని ప్రశ్నిస్తామన్న జగన్ అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించారన్నారు. రాష్ట్రంలోని 36 లక్షల ఎకరాల సాగుకు కోసం చేపట్టిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును కేంద్రం తగ్గించి నిధులు ఇస్తుంటే రాష్ట్రానికి చెందిన ఎంపీలు ఒక్కరూ అభ్యంతరం చెప్పలేదన్నారు. వైకాపా, తెదేపా, జనసేన పార్టీలకు కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడే సత్తా లేదని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న షర్మిల, పక్కన జేడీ శీలం

**బ్రాయిలర్ ధరలు** (కిలో కి రూ.లలో)

విజయవాడ: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 115, రిటైల్ ధర - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234. కృష్ణా జిల్లా: [illegible]: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.


**SHRIRAM Finance**

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ - 520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : విజయవాడ-3

**అనుబంధం - IV-A (రూల్ 8(6) r/W 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు తేది.26-03-2026న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

| ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు | తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు | డిమాండ్ నోటీసు తేది | ఆస్తి వివరాలు (శ్రీ బండ్లమూడి సందీప్ రాజ్ & శ్రీమతి బండ్లమూడి సౌమ్య రాజ్ గార్లకు చెందినది) | ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు | వేలం జరిగే తేది & సమయం | సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది |
|---|---|---|---|---|---|---|
| 1. సందీప్ రాజ్ బండ్లమూడి, తండ్రి : బి. నాగరాజు, వృత్తి : పియోనీర్ పాలిమర్స్, నివాసం : ఇ.నెం.54-19-21/5ఇ, ఫ్లాట్ నెం.4ఎఫ్-1, సౌమ్య ఎన్‌క్లేవ్, ఎల్‌ఐసి కాలనీ, జయ ప్రకాష్ నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా - 520008. 2. బి. మేరీ కుమారి, భర్త: బి. నాగరాజు, నివాసం : ఇ.నెం.54-19-21/5ఇ, ఫ్లాట్ నెం.4ఎఫ్-1, సౌమ్య ఎన్‌క్లేవ్, ఎల్‌ఐసి కాలనీ, జయ ప్రకాష్ నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా - 520008. 3. బి. సౌమ్య రాజ్ @ సౌమ్య రాజ్, తండ్రి : బి. నాగరాజు, నివాసం: ఇ.నెం.54-19-21/5ఇ, ఫ్లాట్ నెం.4ఎఫ్-1, సౌమ్య ఎన్‌క్లేవ్, ఎల్‌ఐసి కాలనీ, జయ ప్రకాష్ నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా - 520008. 4. బి. విజయ బాబు, తండ్రి : బి. హెబేలు, నివాసం : ఇ.నెం.9-1, పెదకాకాని (గ్రామం & మండలం), గుంటూరు జిల్లా - 522509 | చెల్లించాల్సిన మొత్తం రూ.56,61,639/- (అక్షరాల యాభై ఆరు లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) తో పాటు రుణ ఒప్పందం నెం. VIJA3TF1906150003 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు | 06-05-2022 ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు : తెలీదు భౌతిక స్వాధీనత తేది: 24-12-2025 | గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-రిజిస్ట్రీ, మంగళగిరి మండలం, కాజా గ్రామం మరియు గ్రామ పంచాయితీ ఏరియా వద్ద సరిహద్దు నెం.150/1 లోని ఎ.0.25 సెంట్లు లేదా 1210 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : సర్కార్ డొంక, దక్షిణం : బండ్లమూడి రవిచంద్ర గారి ఆస్తి, పడమర : రైల్వే పోరంబోకు భూమి, ఉత్తరం : రైల్వే పోరంబోకు భూమి. రిజర్వు ధర మొత్తం : రూ.65,34,000/- ఇఎండి మొత్తం : రూ.6,53,400/- బిడ్ పెంపుదల : రూ.25,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 25-03-2026, సమయం : ఉ॥ 10.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి | 26 మార్చి, 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు | సిహెచ్. లక్ష్మీ నారాయణ, 8367466865. కె.సిహెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 24-03-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు |

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది.26-03-2026లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము. ఆసక్తి గల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ లక్ష్మీ నారాయణచిరకాల, మొబైల్ నెం.8367466865 నందు సంప్రదించగలరు. బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https:// eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : విజయవాడ, తేది : 20-02-2026 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**SHRIRAM Finance**

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ - 520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : విజయవాడ-3

**అనుబంధం - IV-A (రూల్ 8(6) r/W 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు తేది.26-03-2026న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

| ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు | తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు | డిమాండ్ నోటీసు తేది | ఆస్తి వివరాలు (శ్రీ పాలకొల్లు రాజేశ్వరరావు మరియు పాలకొల్లు కృష్ణ పవన్ గార్లకు చెందినది) | ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు | వేలం జరిగే తేది & సమయం | సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది |
|---|---|---|---|---|---|---|
| 1) కె.పి.ఎస్టేట్ కెపి ఎస్టేట్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ పాలకొల్లు రాజేశ్వరరావు, పాలకొల్లు రాఘవయ్య, డి.నెం.5-91-8/5, 4వ లైన్, లక్ష్మీపురం, గుంటూరు జిల్లా-502007. వేరొక చిరునామా: డి.నెం.5-19-4, బ్రాడిపేట, 2/17 లైన్, బ్రాడిపేట, గుంటూరు జిల్లా. 2) పాలకొల్లు సుజాత, భర్త: పాలకొల్లు రాజేశ్వరరావు, డి.నెం.5-19-4, బ్రాడిపేట, 2/17 లైన్, బ్రాడిపేట, గుంటూరు జిల్లా. 3) పాలకొల్లు కృష్ణ పవన్, తండ్రి: పాలకొల్లు రాజేశ్వరరావు, డి.నెం.5-19-4, బ్రాడిపేట, 2/17 లైన్, బ్రాడిపేట, గుంటూరు జిల్లా, 4.పాలకొల్లు రాజ్‌కమల్, తండ్రి: పాలకొల్లు రాజేశ్వరరావు, డి.నెం.5-19-4, బ్రాడిపేట, 2/17 లైన్, బ్రాడిపేట, గుంటూరు జిల్లా, 5.పాలకొల్లు శ్రీరమ్య, భర్త: పాలకొల్లు కృష్ణ పవన్, తండ్రి: పాలకొల్లు రాజేశ్వరరావు, డి.నెం.5-19-4, బ్రాడిపేట, 2/17 లైన్, బ్రాడిపేట, గుంటూరు జిల్లా, 6.గంగుడు సుబ్బారావు, తండ్రి: వీరయ్య, ఫ్లాట్ నెం.14, 7/1, వెంకటేష్ టవర్స్, చంద్రమౌళి నగర్, గుంటూరు జిల్లా-522007 | చెల్లించాల్సిన మొత్తం రూ.1,56,39,808/- (అక్షరాల ఒక కోటి యాభై ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల ఎనిమిది రూపాయలు మాత్రమే) తో పాటు రుణ ఒప్పందం నెం. VIJA3TF1701200001 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు | 27-01-2023 ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు : తెలీదు భౌతిక స్వాధీనత తేది: 24-12-2025 | ఐటెమ్ నెం.1: పాలకొల్లు రాజేశ్వరరావు గారికి చెందినది: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పొట్టూరు గ్రామం, డి.నెం. 308లోని ఎ.9.86 సెంట్లులో ఎ.1.82 సెంట్లు భూమి అందు "ఐకాన్ సిటీ" "ఇమేజ్ పల్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గుంటూరు" పేరు క్రింద ఫైల్ నెం.ఇ2/1959/2008లోని ఎల్.పి.నెం.1/2009/ గుంటూరు ప్రకారం ప్లాట్లుగా విభజించబడిన ప్లాటు నెం.235లోని 1752 చ॥గ॥లు లేదా 1464.84 చ॥మీ॥ల ఖాళీ ఇంటి స్థలం. హద్దులు: తూర్పు : వేణుగోపాల స్వామి మణ్యం భూమి-116.5 అ॥లు, దక్షిణం : ఇతరుల భూమి- 167.5 అ॥లు, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు - 67.9 అ॥లు, ఉత్తరం : ప్లాటు నెం.236లోని స్థలం - 180.2 అ॥లు. పైన తెలిపిన విస్తీర్ణంలో ప్లాటు నెం.235లోని 1752 చ॥గ॥లు లేదా 1464.84 చ॥మీ॥ల ఖాళీ నివాస స్థలం. (డాక్యుమెంట్ నెం.6470/2014, యస్ఆర్ఓ నల్లపాడు ప్రకారం ఈ ఆస్తి కలదు). రిజర్వు ధర : రూ.67,80,000/-, ఇఎండి :రూ.6,78,000/- ఐటెమ్ నెం.2: పాలకొల్లు కృష్ణపవన్ గారికి చెందినది: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, పొట్టూరు గ్రామపంచాయితీ ఏరియా, పొట్టూరు గ్రామం, డి.నెం.451/ఎఫ్‌లోని ఎ.0.13 సెంట్లు, డి.నెం.451/జిలోని ఎ.0.73 సెంట్లు, డి.నెం.451/జెలోని ఎ.0.66 సెంట్లు, డి.నెం.452/1డిలోని ఎ.0.18 సెంట్లు మరియు డి.నెం.452/12లోని ఎ.0.30 సెంట్లు, మొత్తం కలిపి ఎ.2.00 సెంట్లు విజయవాడ, విజిటిఎం ఆమోదించిన ఫైల్ నెం.ఇ2/31/2011లోని ఎల్.పి.నెం.9/2012/ గుంటూరు ప్రకారం ప్లాట్లుగా విభజించబడిన ప్లాటు నెం.15 మరియు 14లోని 781 చ॥గ॥లు ఖాళీ ఇంటి స్థలం. హద్దులు: తూర్పు: 40 అ॥ల వెడల్పు రోడ్డు-34 అ॥లు, దక్షిణం : ప్లాటు నెం.14ఎలోని స్థలం- 53 అ॥లు, పడమర : ప్లాటు నెం.14ఎలోని స్థలం- 34 అ॥లు, మరల తూర్పు : ప్లాటు నెం.13లోని స్థలం-72.6 అ॥లు, మరల దక్షిణం: : పెరుమాళ్ళ రంగారావు గారి ఆస్తి-68.11 అ॥లు, మరల తూర్పు : ప్లాటు నెం.13లోని స్థలం-72.6 అ॥లు. ఉత్తరం : ప్లాటు నెం.16లోని స్థలం-124.3 అ॥లు. పైన తెలిపిన విస్తీర్ణంలో ప్లాటు నెం.15 మరియు 14లోని 781 చ॥గ॥లు లేదా 652.99 చ॥మీ॥ల ఖాళీ నివాస స్థలం. (డాక్యుమెంట్ నెం.12007/2012, యస్ఆర్ఓ నల్లపాడు ప్రకారం ఈ ఆస్తి కలదు). రిజర్వు ధర : రూ.45,68,000/-, ఇఎండి :రూ.4,56,800/- (ఐటమ్ నెం.1 & ఐటమ్ నెం.2) రిజర్వు ధర మొత్తం : రూ.1,13,48,000/-, ఇఎండి మొత్తం : రూ.11,34,800/-, బిడ్ పెంపుదల : రూ.25,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 25-03-2026, సమయం : ఉ॥ 10.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి | 26 మార్చి, 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు | సిహెచ్. లక్ష్మీ నారాయణ, 8367466865. కె.సిహెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 24-03-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు |

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది.26-03-2026లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము. ఆసక్తి గల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ లక్ష్మీ నారాయణచిరకాల, మొబైల్ నెం.8367466865 నందు సంప్రదించగలరు. బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https:// eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : విజయవాడ, తేది : 20-02-2026 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**EENADU e Classifieds**

**BUSINESS SERVICES**

**బంగారం కొనబడును.** బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

**బంగారం బ్యాంకులలో/** ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

**BUSINESS OFFER**

**Running 30 Bedded** Hospital Lease@ MiryalagudaTown, Nalgonda. For Obstetrics, Urology, Pediatrics, Ortho Physician. 9848231654

**REAL ESTATE**

**GENERAL**

**గుంటూరుసిటీ MG** ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేస్-1, ఫేస్-2, ఫేస్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా 8978056257.

**HOUSE FOR SALE**

**TENALI**

**Independent House.** South facing 250 Sq. Yards, Near Muthabavi, Gandhi Nagar, Nandulapeta, TENALI. Contact: 8790667557.

**Book your 5 lines Classified Colour Rs.770/-**
**3Ads Package Rs.1945/-**
**5 lines Classified B/W Rs.650/-**
**3Ads Package Rs.1625/-**
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

**GENERAL**

**HURRY** * Hurry 95 sq.y. House Sale. Only Rs.45Lakhs.(Negotiate) Middle of the Narasaraopet Town (Money Required) ✆ 99498 58727.

**House For Sale** చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్థుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు.✆ 91776 44898, 70933 21399.

**PLOT FOR SALE**

**GENERAL**

**NH-16 (బాపట్ల జిల్లా)** కనగాల బైపాస్ దాటాక గూడవల్లి మొదట్లో 707చ॥గ॥ (14.5సెంట్లు) కమర్షియల్ ప్లాటు అమ్మకానికి కలదు. గజం రూ.11,000/- మాత్రమే. సంప్ర: 70133 78115.

**మార్కాపురం (కుంట)** దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే. దొనకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

**మంగళగిరి మం** నవులూరు గ్రా 280Y క్లియర్ టైటిల్ ప్లాట్ అమ్మకానికి కలదు. @ కాంటాక్ట్: 9920063735

**SHOP FOR SALE**

**GENERAL**

**నరసరావుపేట అరండల్‌పేటలోని** వాజ్‌పేయి రహదారిలో గల 66 గజాల కమర్షియల్ షాపు అమ్మకానికి కలదు. సెల్ 94903 42266, 94949 52020.

**LEASE**

**GENERAL**

**గుంటూరు మిర్చి** యార్డ్ సమీపంలోని 720 స్క్వేర్ యార్డ్ భూమి లీజుకు ఇవ్వబడును, మరిన్ని వివరాల కొరకు: 98802 82281

**TO LET**

**Office Premises** is available in Sailok Complex 1st Floor at 6/1 Arundelpet, Guntur with fecilities of Ac, Lift & Both Room, Contact, Cell: 92484 94407.

**COMMERCIAL**

**బ్రాడీపేట 4/18వ** లైను 3 ఫ్లోర్స్ బిల్డింగ్ సెల్లార్ పార్కింగ్‌తో each ఫ్లోర్ 2300 sft ఎడ్యుకేషన్, జిమ్, సూపర్ మార్కెట్, ఆఫీసులకు అనువైన బిల్డింగ్ అద్దెకు గలదు. Ph 87907 77111, 63003 66306.

**JOBS**

**WANTED Experienced** Accountant in a Company at Auto Nagar, Guntur. Salary Package follows Experience. Ph.90631 83834.

**SARIPUDI Suzuki,** Guntur - Hiring Managers, Cashier, CRM, CREs and Service Advisors. Both Freshers and experienced Candidates can apply. Attractive Salary + Incentives. Interview on 23-02-2026. ✆ 7799960199, 149.

**EXP. Designers** with Security features in Printing for Parjanya paper production Guntur ✆ 96768 11066, 90594 05366.

**భారతదేశ అగ్రగామి** సంస్థలో పార్ట్ / ఫుల్‌టైం బిజినెస్ పార్టనర్‌గా చేరండి. అధిక కమీషన్ పొందండి. అః 10th, వ: 30-65 సం॥ ✆ 79892 46788.

**ప్రముఖ కన్‌స్ట్రక్షన్** కంపెనీలో పని చేయుటకు 5 సం॥ల కనీస అనుభవం కల్గిన సైట్ సూపర్‌వైజర్ కావలెను. నగర పరిధిలో నివసించే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్: 91338 30555.

**జయలక్ష్మి హోండా** టూవీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్ బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, Sr.అకౌంటెంట్స్, Jr.అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సర్వీస్ అడ్వయిజర్స్, PDI ఇంఛార్జ్, PDI మెకానిక్స్, మెకానిక్స్ కావలెను. 96144 55555, 91526 55555.

**గుంటూరు మాస్టర్ మైండ్స్** కాలేజీలో ఉద్యోగ ఖాళీలు: Senior బ్యాచ్ ఇన్‌ఛార్జిలు Gender: పురుషులు మాత్రమే. విద్యార్హత: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు: 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య ఉండవలెను. నెలకు జీతము: 16,000/- వరకు ఇవ్వబడును. సంప్ర: ఫోన్: 9248722246.

**హరేకృష్ణ హోంకేర్‌లో** వృద్ధులను/ పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం జీ: 18-20K ✆ 96404 68899, 96402 58899

**ప్రముఖ విద్యా సంస్థలో** పని చేయుటకు రిసెప్షనిస్ట్, టీచర్స్, టీమ్‌లీడర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి: 87126 18882. గుంటూరు.

**గుంటూరు మాస్టర్ మైండ్స్** కాలేజి నందు Senior Civil Engineersగా పని చేయుటకు పురుషులు కావలెను. జీతం: 50000/- నుండి 60000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: Civil Engineering, వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరాల కొరకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 89784 80429.

**గుంటూరు మాస్టర్ మైండ్స్** కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జీస్‌గా పని చేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం॥ల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్ నెం: 92487 33340.

**గుంటూరు మాస్టర్‌మైండ్స్** కాలేజి నందు స్టోర్‌కీపర్‌గా పనిచేయుటకు డిగ్రీ పుండి కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న పురుషులు కావలెను. జీతం: 15000/-, పర్కుచేయు ప్లేస్: గుంటూరు, పెదపలకలూరు. ఫోన్: 89784 80429.

**TATA AIA** లైఫ్ ఇన్సూరెన్స్ నందు పని చేయుటకు టీమ్‌లీడర్స్, మార్కెటింగ్ మేనేజర్స్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) రిటైర్డ్‌వారు, గృహిణులు, స్టూడెంట్స్ కావలెను. 9705313661.

**మెస్ ఇన్‌ఛార్జీలు** కావలెను. కనీసం మూడు సంవత్సరాలు హోటల్ మరియు కాలేజి మెస్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి. వంటకు ఉపయోగించే ఆధునిక పరికరాలు అయిన గ్యాస్‌స్టీమ్, తరిగే పరికరాలు, గ్రైండర్లు, చపాతి తయారీ యంత్రాలు వాడటం తెలిసి ఉండాలి. పనిచేయు ప్రదేశం: గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి, జీతం: 25000 వరకు ఇవ్వబడును. సంప్ర|| ఫోన్ నెం: 89784 80435.

**WANTED**
తాడేపల్లి, విజయవాడలోని ప్రముఖ 200 పడకల అడ్వాన్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కొరకు **నర్సింగ్ స్టాఫ్,** ఇతర **డిపార్ట్‌మెంట్ స్టాఫ్** కావలెను. ఇంటర్వ్యూ: ఫిబ్రవరి 25, 26, 27
✆ 9053 755 999

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

**తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..**
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: **8008510541**

# తెనాలి

●తెనాలి ●పొన్నూరు

## గుంతల దారితో ఇక్కట్లు!

పొన్నూరు పట్టణం నుంచి పెద్ద ఇటికంపాడు గ్రామానికి వెళ్లే రహదారి ఓ మలుపు వద్ద ఇలా కుంగిపోయింది. రహదారి ఎత్తు పల్లాలుగా ఉండడంతో వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోకముందే అధికారులు మేల్కొని తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

పెద ఇటికంపాడుకు వెళ్లే రహదారి

## 22న ఆనంద ఆదివారం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 22న సత్యనారాయణ పార్క్ వద్ద ఆనంద ఆదివారం కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిషనర్ రామ అప్పలనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, వ్యాయామ, నడక వంటి కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. పట్టణ వాసులు పాల్గొనాలని కోరారు.

## తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 8800
అత్యల్పం: 7200
సగటు: 8000

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

## మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పొన్నూరు వీవర్స్‌కాలనీలోని మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. -ఎ.గోపినాథ్ ✔ వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకుంటా. - పోతురాజు, ప్రజారోగ్య శాఖాధికారి – న్యూస్‌టుడే, పొన్నూరు

? తెనాలి ఐతానగర్ గోలీడొంకలో ఇంటింటి చెత్త సేకరణ సిబ్బంది సరిగ్గా రావడం లేదు. - స్థానికులు
✔ సంబంధిత సిబ్బందితో మాట్లాడతాను.
? తెనాలిలోని మారీసుపేట మెయిన్‌రోడ్డులో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. - ప్రసాద్, స్థానికుడు
✔ సమస్యను పరిష్కరిస్తాం. - పై ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు సమాధానాలు ఇచ్చారు. – న్యూస్‌టుడే, తెనాలి టౌన్

స్పందన: ✦ తెనాలి నాజరుపేటలో పైపులైన్లు పగిలి తాగునీరు వృథా అవుతుందన్న ఫిర్యాదుపై మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బంది మరమ్మతులు పూర్తి చేశారు.
✦ తెనాలి సిద్ధార్థ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదన్న ఫిర్యాదుతో మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బంది వాటిని బాగు చేయించారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్
✦ మేమున్నాం... మీకు తోడుగా శీర్షికన ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పట్టణ పరిధిలోని నిడుబ్రోలు పార్కురోడ్డులో పేరుకుపోయిన చెత్తను కార్మికులు తొలగించారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

## వైభవంగా కర్పూర హోమం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: లలితా అష్టోత్తర శత సహస్ర నామాలతో కర్పూర హోమం కార్యక్రమం పట్టణ గంగానమ్మ పేటలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతామూర్తులకు పంచామృత అభిషేకాలు, పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శారదా చలపతి, ముద్దు భక్తుని రమణయ్య, లక్ష్మి, షణ్ముఖ, రేవతి, కృష్ణప్రియ రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లి కుమారునిగా అలంకరణ

తెనాలి(కొత్తపేట): పట్టణ బాలాజీ రావుపేటలోని ప్రధాన అయ్యప్ప దేవాలయంలో శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల లో భాగంగా శుక్రవారం ఆయన్ను అర్చకుడు హరిబాబు పెండ్లి కుమారుడిగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తిలకించారు.

## అమ్మ భాష.. అక్షరమై వెలుగు

అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం నేడు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

అమ్మ భాష అందమైనది, కమ్మనైనది.. మారిన అవసరాలు, సామాజిక పరిస్థితులు, ప్రపంచీకరణ, ఆధునిక ఉద్యోగాలు, ప్రగతి కోసం ఇతర భాషలు నేర్చుకున్నా, అమ్మ భాష ప్రాముఖ్యం మరువలేనిది. నేడు అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం. ఈ నేపథ్యంలో పలువురు భాషా ప్రేమికులు, సేవకుల గురించి తెలుసుకుందాం..

### మధుర పదాలు.. మాటల విందులు

తెనాలికి చెందిన 'మహమ్మద్ సాబీర్' ఎంఎస్సీ, బీఈడీ చేశారు. 1995వ సంవత్సరం నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పిల్లలకు గణితం చెబుతున్నారు. ప్రస్తుతం దుండిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల్లో విధులు నిర్వహిస్తున్నారు. అమ్మ భాష ఉర్దూ అయినా తొలి నుంచి తెలుగు భాష అంటే ప్రాణం. విద్యార్థి దశలో తెలుగు నేపథ్యంగా నిర్వహించిన అనేక పోటీల్లో బహుమతులు అందుకున్నారు. అదే ఒరవడితో కొనసాగిన ప్రస్థానం రచయిత, కవి, సాహితీవేత్తగా భాషాభిమానులకు దగ్గర చేసింది. సాబీర్‌షా కలం పేరును పరిచయం చేసింది. తెలుగు చలన చిత్రాలు, టీవీ సీరియల్స్‌కు కథలు, మాటలు అందించిన సాబీర్‌షా తాజాగా మీర్జాగాలిబ్, గుల్జార్ స్ఫూర్తితో ఉర్దూ కవితల మాధుర్యాన్ని తెలుగు భాషాభిమానులకు అందించడానికి 'కవితాత్మ', 'యాదోంకీ బారాత్' పుస్తకాలను రాశారు.

మహమ్మద్ సాబీర్

### ప్రతి ఆదివారం.. తెలుగు వారం

తెనాలికి చెందిన 'పి.టి.అవధాని' విశ్రాంత గణిత ఉపాధ్యాయులు. తెలుగు భాషలోనూ నిష్ణాతులు. కవితలు, కథలు రాశారు. మాటల విరుపులు, మెరుపులతో సభా నిర్వాహకులుగా గుర్తింపు పొందారు. ఆంగ్ల భాష ఒరవడిలో మాతృ భాష తెలుగులో విద్యార్థులు వెనుకబడడం, సరిగ్గా మాట్లాడలేక పోవడం, రాయలేక పోవడాన్ని గుర్తించి సొంత భాషలో ప్రత్యేక తర్ఫీదు అవసరమని భావించారు. దానితో 'ప్రతి ఆదివారం....తెలుగు వారం' పేరిట కార్యక్రమాన్ని ప్రారంభించారు. తమ ఇంటిలోని ఒక గదిలో 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రతి ఆదివారం సాయంత్రం తెలుగులో ప్రత్యేక తరగతులను ఉచితంగా నిర్వహించడాన్ని ప్రారంభించారు. 2018వ సంవత్సరంలో మొదలై మూడు సంవత్సరాలు కొనసాగి 2021వ సంవత్సరంలో కొవిడ్ వల్ల నిలిచింది. తిరిగి ఇప్పుడు గత ఏడాది అదే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 50 మందికి పైగా విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారు

## అర్జీల స్వీకరణ

కొల్లిపర, న్యూస్‌టుడే: వివిధ రకాల పింఛన్లు కోరుతున్న లబ్ధిదారుల నుంచి స్వర్ణ గ్రామం సిబ్బంది శుక్రవారం అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వి.విజయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారుల సంఖ్య తెలుసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిపారు. అర్జీ తీసుకునే క్రమంలో అర్హతలను పరిశీలిస్తున్నామని చెప్పారు. వివరాలను నమోదు చేస్తున్నామని తెలిపారు. అర్హుల జాబితాలను ఉన్నతాధికారులకు పంపుతామని పేర్కొన్నారు.

## విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: దోమల నిర్మూలనా చర్యలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సబ్ యూనిట్ మలేరియా అధికారి ఉమాకాంత్ సూచించారు. ఆయన శుక్రవారం చినరావూరులోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఫ్రైడే-డ్రైడేపై అవగాహన కల్పించారు.

## మద్యపానంతో దుష్ప్రభావం

పుస్తకాన్ని ఆవిష్కరించిన కిషోర్ గురూజీ, యోగ సాధకులు

తెనాలి టౌన్: శ్రీఆంజనేయం ధ్యాన యోగ మండలి 21వ వార్షికోత్సవ వేడుక శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అల్పాహారం, దుస్తులు పంపిణీ చేశారు. వ్యవస్థాపకులు, యోగాచార్య కిషోర్ గురూజీ 'మద్యపానం... సమాజంపై దుష్ప్రభావం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. తెనాలిలో మొదలైన ఉచిత యోగ, ధ్యాన శిక్షణ ప్రస్థానం ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని వివిధ ప్రాంతాలకు విస్తరించిందని సాధకులు తెలిపారు. కిషోర్ గురూజీకి కృతజ్ఞతలు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో సాధకులు హాజరయ్యారు.

## అన్న క్యాంటీన్ పరిశీలన

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: అన్న క్యాంటీన్లో రాయితీ ధరకు అందిస్తున్న అల్పాహారం, భోజన సదుపాయాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రామ అప్పలనాయుడు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం ఏఎంసీ వద్ద క్యాంటీన్‌ను పరిశీలించారు. అల్పాహారం తీసుకుంటున్న వారి వద్దకు వెళ్లి ఆహార పదార్థాల ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

చెబ్రోలు, న్యూస్‌టుడే: అనారోగ్య కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ గుంటూరులోని ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. వివిధ గ్రామాలకు చెందిన నలుగురు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు రూ.6 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.

పెదకాకాని: అగతవరప్పాడు గ్రామానికి చెందిన పి.సుబ్బారెడ్డి అనారోగ్య సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం నుంచి ఎల్వోసీ ద్వారా రూ.1.5 లక్షల చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అందజేశారు.

## ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ

చేబ్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలులోని కొత్తరెడ్డిపాలెం చల్లావారి వీధిలో దాతల సహకారంతో శుక్రవారం నూతనంగా నిర్మించిన రామ మందిరంలో సీతాసమేత రామ, లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రెండు రోజులుగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు అన్నదానం చేశారు.

ప్రత్యేక అలంకరణలో దేవతామూర్తులు

## కూలీల నమోదులో కొట్టివేతలపై ఆగ్రహం

పెదకాకాని, న్యూస్‌టుడే : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలీల మస్టర్లు నమోదు చేసే రికార్డుల్లో కొట్టివేతలు ఉండటంపై డ్వామా పీడీ శంకర్, జిల్లా విజిలెన్స్ అధికారి హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెదకాకాని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2024-25 ఏడాదికి సంబంధించి 12 గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులపై చేసిన సామాజిక తనిఖీపై శుక్రవారం బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో వారు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులపై చేసిన ఆడిట్ రిపోర్ట్‌లో గుర్తించిన అంశాలను చదివి వినిపించారు. పెదకాకాని పంచాయతీలో రోడ్డుకు సంబంధించిన ఖాతాల్లో జమ చేసిన నిధుల వివరాలు సక్రమంగా లేవని గుర్తించినట్లు ఆడిట్ అధికారులు తెలిపారు. కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు మస్టర్ల విషయంలో అవకతవకలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఆడిటు అధికారులు గుర్తించిన అంశాలపై నివేదిక ఇవ్వాలని మండల స్థాయి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డక శిరీష, ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న అధికారులు

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శిస్తున్న వేదిక నాయకులు, కార్యకర్తలు

## దాడి చేసిన నిందితులను శిక్షించాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయ బాస్కెట్ బాల్ కోర్టు వద్ద ఆర్ఎస్ఎస్ శాఖ బృందంపై కొందరు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ హిందూ ఐక్యవేదిక తెనాలి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తెనాలిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలో ప్రదర్శనగా బయలుదేరి సబ్‌కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని నిరసన తెలియజేశారు. కారకులపై చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ లక్ష్మీకుమారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.మారుతీరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్, సామాజిక సమరసతా ఫౌండేషన్ తెనాలి కన్వీనర్ కె.సునీల్ కుమార్, బీఎంఎస్, వీహెచ్‌పీ, ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 22న కాపు వివాహ పరిచయ వేదిక

తెనాలి టౌన్: ఈ నెల 22 ఆదివారం తెనాలి గాంధీనగర్‌లోని సీనియర్ సిటిజెన్స్ భవనంలో కాపు వివాహ పరిచయ వేదిక కార్యక్రమం జరుగుతుందని నిర్వాహక ప్రతినిధులు కోటేశ్వరరావు, తన్నీరు శివశంకర్ శుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కడతామన్నారు.. కూలగొట్టారు..

కాలువ ప్రాంతంలోకి కూలిపోయిన రోడ్డు

అభివృద్ధి పేరిట తెనాలి పట్టణంలో చేపడుతున్న అనేక పనులు ప్రణాళికా రహితంగా సాగుతున్నాయి. క్షేత్ర పర్యటన, అక్కడి స్థితిగతుల పరిశీలన వంటివి ఏమీ లేకుండా దస్త్రాల్లో వివరాలు నమోదు చేసుకుంటూ చేపడుతున్న పనులు చివరికి ప్రజలకు ఇబ్బందులు తెస్తున్నాయి.

✦ తెనాలి పట్టణ తులసీరాం చౌక్, వంగర వెంకటప్పయ్య వీధిలో నూతనంగా కాలువలు నిర్మిస్తామంటూ నాలుగు రోజుల కిందట పనులు మొదలు పెట్టారు. తొలుత ప్రజలు తమ ఇళ్లలోకి వెళ్లడానికి ఏర్పాటు చేసుకున్న మెట్లను పగలగొట్టారు. ఆపై ఉన్న కాలువలను వెడల్పు చేయాలని జేసీబీతో తవ్వకాలు ప్రారంభించారు. ఈ క్రమంలో కాలువల కోసం తవ్విన గుంతల్లో రోడ్డు కూలిపోయింది. కేవలం కాలువల నిర్మాణానికి మాత్రమే నిధులు మంజూరు అయ్యాయని చెప్పిన అధికారులు.. ఇప్పుడు కొత్త పనులతో మరింత ఆందోళన చెందుతున్నారు. మరో పక్క కాలువ గుంతల్లో విద్యుత్తు స్తంభాలు ఉన్నాయి. అధికారులు ప్రణాళికలు వేసి పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

## సక్రమంగా మందులు వాడితే ఆరోగ్యంగా జీవించొచ్చు

పెదకాకాని, న్యూస్‌టుడే : సక్రమంగా ఎన్ఆర్‌టీ మందులు వాడితే ఆరోగ్యంగా జీవించొచ్చని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ నీలకంఠరెడ్డి తెలిపారు. పెదకాకాని మండలం అగతవరప్పాడులో హేపన్ స్వచ్ఛంద సంస్థ కొత్తగా నిర్మించిన షార్ట్ హోమ్‌ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. రోగులు రెండు రోజులపాటు ఉండేందుకు ఈ హోమ్ ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ సదుపాయం కల్పించిన డైరెక్టర్ టి.శ్రీనివాసులును ఆయన అభినందించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ సంధ్యావళి, ఏపీ శాక్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కామేశ్వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నీలకంఠరెడ్డి

విద్యార్థినులు, అధ్యాపకుల ప్రదర్శన

## పర్యావరణాన్ని కాపాడుకుందాం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, తడి పొడి చెత్త విభజన, స్వచ్ఛత నిర్వహణలో మనమంతా భాగస్వాములు అవుదామని విద్యార్థినులు, అధ్యాపకులు నినదించారు. తెనాలి జేఎంజే మహిళా కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. రోడ్లపై పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించారు. ప్రిన్సిపల్ సిస్టర్ శాంత, అధ్యాపకులు దాసరి విజయలక్ష్మి, అరుణ సుజాత పర్యవేక్షించారు.

## ప్రమాద బీమా తప్పనిసరి

మాట్లాడుతున్న జగదీష్‌కుమార్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఏడాదికి రూ.3 వేల ప్రీమియంతో రూ.60 లక్షల ప్రమాద బీమాను ఎస్‌బీఐ అందిస్తుందని ప్రాంతీయ అధికారి వి.వి.జగదీష్‌కుమార్ తెలిపారు. తెనాలి గాంధీ చౌక్‌లోని బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ. . 18 ఏళ్ల నుంచి 65 ఏళ్ల వరకు వయస్సు ఉన్న బ్యాంకు ఖాతాదారులందరూ ఈ పథకానికి అర్హులని చెప్పారు. బ్యాంకు సామాజిక బాధ్యతలో భాగంగా ఈ నూతన పాలసీ ప్రవేశ పెట్టినట్లు వివరించారు.

కుటుంబ సభ్యులకు ధ్రువపత్రం అందిస్తున్న తహసీల్దార్ గోపాలకృష్ణ

## అమర్‌బాబు కుటుంబానికి భరోసా

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: అవయవదానం చేసిన అమర్‌బాబు కుటుంబానికి ప్రభుత్వం తరఫున తోడ్పాటు అందిస్తామని తహసీల్దార్ గోపాలకృష్ణ హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యుల ధ్రువపత్రం కోసం దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో శుక్రవారం ఆయన పినపాడులోని వారి ఇంటికి స్వయంగా వెళ్లి అమర్‌బాబు తల్లి కోటేశ్వరికి ధ్రువపత్రాన్ని అందించారు. 35 కేజీల బియ్యం కార్డు కూడా మంజూరు చేశారు.

## ఐక్య పోరాటాల ద్వారానే హక్కుల రక్షణ

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: దేశంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయని, ఐక్య పోరాటాల ద్వారానే హక్కుల పరిరక్షణ సాధ్యమని ఐద్వా నాయకురాలు మీనా తివారీ పేర్కొన్నారు. తెనాలిలో శుక్రవారం జరిగిన మహిళా సదస్సులో ఆమె మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## 22న శివాచార్యుల జయంతి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కంఠ శివాచార్యుల జయంతి వేడుకలు 22 నుంచి స్థానిక ఓంకార ఆశ్రమంలో నిర్వహించనున్నట్లు ఈవో హరిప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సతీష్‌కుమార్

## ఆధునిక సాంకేతికతతో ఉద్యోగాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతికతతో అధిక ఉపాధి అవకాశాలు ఉన్నాయని ఈ మేరకు సాధన చేయాలని శిక్షణ నిపుణుడు సతీష్‌కుమార్ తెలిపారు. తెనాలి ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాల్లో శుక్రవారం క్లినికల్ రీసెర్చ్, డేటా మేనేజ్‌మెంట్, సాఫ్ట్‌వేర్ టూల్స్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటరమణ, కరస్పాండెంట్ అన్నాబత్తుని సత్యనారాయణ చౌదరి, అధ్యాపకులు పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు.

## ప్రమాదకరంగా వేగనిరోధకాలు

న్యూస్‌టుడే, పొన్నూరు

పట్టణ పరిధిలోని 1, 3, 7, 8, 9, 10, 11, 12, 13, 21, 22, 24, 26, 27 తదితర ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై ఎక్కడ పడితే అక్కడ వేగ నిరోధకాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇవి ఏర్పాటు చేసినప్పటికీ నిబంధనలు పాటించడం లేదు. వాటిపై రంగులు కూడా వేయడం లేదు. రాత్రి సమయంలో వాహనదారులు అతివేగంగా వచ్చి అవి కనిపించక, వాహనాన్ని నియంత్రించలేక ప్రమాదాల బారినపడుతున్నారు. ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వేగ నిరోధకాలు ఎత్తుగా వేయడంతో మహిళలు నడిపే వాహనాల అడుగుభాగం తగిలి వాహనాలు దెబ్బతింటున్నాయని వారు ఆవేదన చెందుతున్నారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వేగనిరోధకాలను వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

✦ పురపాలక సంఘ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో సమస్య మరింత ఇబ్బందికరంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. కొంత మంది భవన యజమానులు రహదారులపైకి ర్యాంపులు నిర్మించారు. రహదారికి రెండు వైపులా కొన్ని ప్రాంతాల్లో ర్యాంపులు నిర్మించడంతో రహదారులు సైతం ఇరుకుగా మారాయి. ప్రజల అవసరాల నిమిత్తం ఏర్పాటు చేసిన రోడ్లు కూడా ఆక్రమణల పాలవుతున్నాయి. ఇరుకు రహదారిలో వాహనాలు ఎదెరుదురుగా వచ్చిన సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

✦ దీనిపై పొన్నూరు పురపాలక సంఘం పట్టణ ప్రణాళిక విభాగం అధికారి రఘురాంను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వేగనిరోధకాలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

| | |
|---|---|
| పట్టణం : | పొన్నూరు |
| వార్డులు: | 31 |
| జనాభా : | 61,500 |

నిడుబ్రోలులో..

## అక్కడే చదువు.. పడక..

దశాబ్దకాలంగా తీరని విద్యార్థులు వెతలు

న్యూస్‌టుడే, తెనాలి (కొత్తపేట)

జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల భవనాల నిర్మాణానికి స్థలం లేక విద్యార్థులు తరగతి గదులనే పడకలుగా వాడుకుంటూ నానా ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు దశాబ్దం నుంచి విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

✦ గత తెదేపా ప్రభుత్వంలో అప్పటి సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి రావెల కిషోర్‌బాబు గిరిజన సంక్షేమ వసతి గృహాలను గురుకులాలుగా మార్పు చేశారు. ఈ క్రమంలో వాటికి ప్రత్యేకంగా స్థలం కేటాయించి భవనాలు నిర్మించనున్నట్లు ప్రకటించారు. అందాక వసతి గృహాల భవనాల్లోనే పాఠశాలలు నడపాలని ఆదేశించారు.

✦ ఉమ్మడి గుంటూరు జిల్లా విభజన జరిగిన తర్వాత జిల్లా కేంద్రంలో ఒకటి, తెనాలిలో రెండు గురుకుల పాఠశాలలు వసతి గృహాల భవనాల్లో నడుస్తున్నాయి. వీటిలో 200 మంది విద్యార్థులు చదువుతున్నారు.

✦ ఒక్కో పాఠశాలలోని 12 గదుల్లో 4 గదులు ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. మిగిలిన 8 గదుల్లో 3 నుంచి 10 తరగతులు నడుపుతున్నారు. వీరు రాత్రుళ్లు నిద్రపోవడానికి ప్రత్యామ్నాయం లేక వాటినే పడకకు వినియోగిస్తున్నారు.

✦ ఆటలు ఆడుకోవడానికి ఆటస్థలం లేక శారీరక వ్యాయామానికి దూరం అవుతున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్చేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇటీవల డీఎస్సీలో ఒక్కో పాఠశాలకు శాశ్వత ఉపాధ్యాయులు ఏడుగురిని నియమించి బోధకుల కొరత సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు.

✦ ఉపాధ్యాయులకు క్వార్టర్స్, ఆటస్థలం, గ్రంథాలయం, తరగతులు, పడకలకు వేర్వేరు గదులు ఉండేలా నూతన భవనాలు నిర్మిస్తారని పదేళ్లుగా వేచి చూస్తున్నారు. అయినా సమస్యలు పరిష్కరించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

✦ దీనిపై పాఠశాలల ప్రిన్సిపాళ్లను సంప్రదించగా.. పాఠశాలల భవనాల నిర్మాణానికి స్థలం ఇప్పించాలని సబ్ కలెక్టర్లను కోరి, వినతి పత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు.

పాఠాలు వింటున్న విద్యార్థులు, వెనుక భాగంలో వస్తువులు

## 28 నుంచి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

తుళ్లూరు: అనంతవరం కొండపై కొలువుదీరిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్నాయి. ఫాల్గుణ మాసంలో వచ్చే శనివారాల్లో స్వామి వారి తిరునాళ్లు వైభవంగా నిర్వహించడానికి తితిదే ఏర్పాట్లు చేస్తోంది. 28న అంకురార్పణ, 1న ధ్వజారోహణ, అశ్వ వాహనం, 2న శాంతి కల్యాణం, 3న చక్రస్నానం, గరుడ వాహనం, ధ్వజావరోహణం, 4న పుష్పయాగం కార్యక్రమాలను వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు తితిదే కార్యనిర్వహణాధికారి కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది.

## వైభవం.. పెండ్లికుమారుని ఉత్సవం

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరిలో భద్రావతి సమేత భావనారుషిస్వామి పెండ్లికుమారుని ఉత్సవాన్ని పట్టణ పద్మశాలీయ సంఘం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు రెండు రామమందిరాల వద్ద స్వామివారిని, భద్రావతి దేవిని పెండ్లి కుమారుడు, కుమార్తెలుగా అలంకరించి భక్తుల సమక్షంలో ఉత్సవాన్ని జరిపించారు. 21న 11:45 గంటలకు దివ్య కల్యాణం ఉంటుందని ఆ సంఘం అధ్యక్షుడు గుత్తికొండ ధనుంజయరావు తెలిపారు.

## 'చేనేత గర్జన' విజయవంతం చేయండి

మంగళగిరి: నేతన్న సమస్యల పరిష్కారం కోరుతూ మంగళగిరిలో ఈ నెల 22న జరిగే 'చేనేత గర్జన' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ చేనేత సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ప్రతినిధి ఆర్. పూర్ణచంద్రరావు కోరారు. శుక్రవారం పాత మంగళగిరిలో ప్రచారం నిర్వహించారు.

## కేంద్ర విధానాల్లో సామాజిక న్యాయం ఎక్కడ?

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కేంద్రం కార్పొరేట్లకు ఇచ్చిన రుణ మాఫీ, రాయితీల విలువ రూ.20 లక్షల కోట్లు కాగా.. దేశంలోని రైతాంగానికి ఒక్క రూపాయి అప్పు మాఫీ చేయలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొత్తపేటలోని కార్యాలయంలో 'సంపద పునః పంపిణీతో సామాజిక, ఆర్థిక న్యాయం' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం చెబుతున్న వికసిత్ భారత్, రూ. 20 లక్షల కోట్ల ఉద్దీపన పథకాలలో సామాజిక న్యాయం, పేదలకు స్థానం ఎక్కడ ఉన్నాయో చెప్పాలని ప్రశ్నించారు. జన విజ్ఞాన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ.. సామాజిక న్యాయం అమల్లో కేరళ రాష్ట్రాన్ని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన రాష్ట్రాలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.శంకరరావు, జంగాల అజయ్‌కుమార్, కోట మాల్యాద్రి, హనుమంతరావు, వైద్యులు అలా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

(c) eenadu

# మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

## వైభవం.. పెండ్లికుమారుని ఉత్సవం

**మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** మంగళగిరిలో భద్రావతి సమేత భావనారుషిస్వామి పెండ్లికుమారుని ఉత్సవాన్ని పట్టణ పద్మశాలీయ సంఘం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు రెండు రామమందిరాల వద్ద స్వామివారిని, భద్రావతి దేవిని పెండ్లి కుమారుడు, కుమార్తెలుగా అలంకరించి భక్తుల సమక్షంలో ఉత్సవాన్ని జరిపించారు. 21న 11:45 గంటలకు దివ్య కల్యాణం ఉంటుందని ఆ సంఘం అధ్యక్షుడు గుత్తికొండ ధనుంజయరావు తెలిపారు.

## పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు స్ఫూర్తిదాయకం

**పెదనందిపాడు, న్యూస్‌టుడే:** పాఠశాలలో వసతుల కల్పనకు సహకారం అందించడం అభినందనీయమని ఎంఈవో జాకబ్ అన్నారు. ఉప్పలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో కళావేదిక నిర్మాణానికి శుక్రవారం నిర్వహించిన భూమి పూజలో ఆయన గ్రామ పెద్దలతో కలిసి పాల్గొన్నారు. కళావేదిక నిర్మాణానికి ఉపాధ్యాయురాలు పి.పద్మావతి రూ.లక్ష ఇవ్వడం, పూర్వవిద్యార్థి సీహెచ్ కోటిరాజకుమార్ బల్లలు, గ్రామపెద్ద బొగ్గవరపు శ్రీనివాసరావు క్రీడామైదానం మెరకకు గ్రావెల్ సమకూర్చడం ఆదర్శనీయమని ఎంఈవో కొనియాడారు. హెచ్ఎం నజీర్ అహమ్మద్, గ్రామపెద్దలు చంద్రశేఖరరావు, బ్రహ్మానందం, శ్రీనివాసరావు, సీహెచ్ సుబ్బారావు, శ్యామల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

**స్పందన: న్యూస్‌టుడే, పెదనందిపాడు** ✦ అన్నపర్రు ఎస్సీ కాలనీలో సీసీ రహదారి పక్కనున్న మురుగు కాలువలో పూడిక చేరి నీరు ముందుకు వెళ్లడం లేదని దీంతో దోమలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం... మీకుతోడుగా' ద్వారా పంచాయితీ కార్యదర్శి కృష్ణకుమారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆమె స్పందించి సిబ్బందిని పంపి పూడికను తొలగించారు.
✦ **మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** ఆత్మకూరు గ్రామ గణపతి నగర్‌లో డ్రైనేజీ స్తంభించిందని తెలిపారు. స్పందించిన శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణ్ పూడిక తీయించి, బ్లీచింగ్ చల్లించారు. ✦ నీరుకొండ గ్రామ గంగానమ్మ పార్కు వద్ద డ్రెయిన్ పూడిపోయి దోమల బెడద ఎక్కువైంది. సమస్యను స్థానికులు పంచాయతీ అభివృద్ధి అధికారి సత్యసాయి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన పూడిక తీయించి.. దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. ✦ చినకాకాని చెరువు ప్రాంతంలో డ్రెయిన్ పూడిపోయి దుర్వాసన వ్యాపిస్తుందని స్థానికులు తెలుపగా.. శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ మోహన్ స్పందించారు. పూడిక తీయించి, బ్లీచింగ్ చల్లించారు.
✦ **తాడికొండ:** తాడికొండ గ్రామ శివారు జైభారత్ కాలనీ రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోందని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఇన్‌ఛార్జి కార్యదర్శి జానీ కార్మికులతో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు.
? చిలువూరు మాదిగ పల్లెలో ఆర్సీఎం స్కూలు ఎదురుగా మురుగు కాల్వ అంచులు సరిగా లేక ప్రమాదకరంగా ఉంది. **- నాగరాజు**
✔ దీనిపై త్వరలో బండ వేయిస్తాము. **- శరత్, పీడీవో**

## రూ.20 లక్షలతో డొంక రోడ్డు నిర్మాణం

**శృంగారపురం (దుగ్గిరాల), న్యూస్‌టుడే:** మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో ఉపాధి పథకం నిధులు రూ.20 లక్షలతో డొంక రోడ్డు నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. శృంగారపురం నుంచి పెదపాలెం, పేరుకలపూడి వెళ్లే డొంక రోడ్డు అధ్వానంగా ఉండడంతో కొన్నేళ్లుగా రైతులు అవస్థలు పడుతున్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, పెదపాలెం ఎంపీటీసీ సభ్యుడు పుతుంబాక సాయికృష్ణ, రావి రవీంద్రనాథ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## గోడు వినరు.. తోడు నిలవరు..

❑ రాజధాని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికుల కొరత

**తుళ్లూరు, న్యూస్‌టుడే**

పనిభారంతో పాటు స్వచ్ఛతపై ప్రభావం

రాజధాని గ్రామాల్లో మరికొంత మంది కార్మికులను నియమించి పని భారం తగ్గించాలని పారిశుద్ధ్య కార్మికులు కోరుతున్నారు. రాజధాని పరిధిలో తుళ్లూరు మండలంలోని 16 గ్రామ పంచాయతీలతో పాటు మంగళగిరి మండలంలోని నీరుకొండ, కురగల్లు, కృష్ణాయపాలెం గ్రామాలను ఒక క్లస్టర్‌గా ఒక ఏజెన్సీ ద్వారా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు. మొత్తం 19 గ్రామాల్లో సుమారు 200 మంది పని చేస్తున్నారు. గతంలో సుమారు 300 మంది వరకు పని చేశారు. ఆ తరువాత వైకాపా ప్రభుత్వంలో క్రమేపీ ఆ సంఖ్య తగ్గిపోయింది. ఇటీవల సుమారు 30 మంది వరకు కొత్తగా కార్మికులను ఏజెన్సీ నియమించింది. అప్పటికీ సరిపోక పోవటంతో కొన్ని గ్రామాల్లో విధుల్లో ఉన్న కార్మికులను కొరత ఉన్న గ్రామాలకు పంపుతున్నారు. దీంతో గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు ఏర్పడటంతో పాటు కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం పారిశుద్ధ్య పనుల నిర్వహణను మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించారు.

### సమస్యలు పరిష్కరించాలి..

రాజధాని గ్రామాల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రస్తుతం రూ.15 వేలు జీతం ఇస్తున్నారు. దాన్ని మున్సిపాలిటీల్లో ఇచ్చే విధంగా రూ.21 వేలకు పెంచాలని కార్మికులు కోరుతున్నారు. ఇటీవల ఇచ్చిన బ్యాటరీతో తీసుకువచ్చిన ఈ-ఆటోలను నడుపుతూ మహిళా కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆసక్తి ఉన్న మహిళా కార్మికులకు ముందుగా శిక్షణ ఇవ్వాలి. సాధ్యమైనంత వరకు పురుషులకు ఆటోలు నడిపేలా చూడాలని కార్మికులు కోరుతున్నారు. పనులు నిర్వహిస్తున్న ఏజెన్సీ తరపున ఐడీ కార్డులు, ఏకరూప దుస్తులు, కొబ్బరి నూనె, గ్లౌజులు, మాస్కులు, బూట్లు, టోపీలు, సబ్బులు వంటి రక్షణ పరికరాలు అందించాలని కోరుతున్నారు. పారిశుద్ధ్య సమస్యలను, కార్మికుల ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు.

తుళ్లూరులో పనులు చేస్తూ..

## ఏఐతో ఔషధ తయారీలో విప్లవాత్మక మార్పులు

**మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** ఔషధ తయారీ రంగంలో ఏఐతో విప్లవాత్మక మార్పులు వస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. 'ఔషధ రూపకల్పన, నానో పార్టిక్యులేట్ అభివృద్ధి' అంశంపై శుక్రవారం నిర్మలా ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ సెమినార్ జరిగింది. ఏఎన్‌యూ వీసీ గంగాధరరావు, రెవ. సిస్టర్ అగధ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డా.ఎం.విద్యావతి (తిరుపతి), డా.చంద్రయ్య గోడుగు (హైదరాబాద్) మాట్లాడుతూ..నానో టెక్నాలజీ, ప్రోటీన్ డోసేజ్ అభివృద్ధి, సుస్థిర ఔషధ రూపకల్పనలో ఏఐ ఆధారిత పరిణామాలు వివరించారు. సాంకేతికతతో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. వర్చువల్‌గా డా.నెబోయ్షాపావ్లోవిచ్(సెర్బియా) మాట్లాడుతూ.. పలు పరిశోధన అంశాలను ప్రదర్శించారు. కరస్పాండెంట్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ బి.పాముల రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె.గంగాధరరావు

## 'చేనేత గర్జన' విజయవంతం చేయండి

**మంగళగిరి:** నేతన్న సమస్యల పరిష్కారం కోరుతూ మంగళగిరిలో ఈ నెల 22న జరిగే 'చేనేత గర్జన' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ చేనేత సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ప్రతినిధి రామనాధం పూర్ణచంద్రరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం పాత మంగళగిరిలో ప్రచారం నిర్వహించారు.

## జడ్పీ పాఠశాలకు ప్రహరీ నిర్మాణం

**అనంతవరప్పాడు (వట్టిచెరుకూరు) న్యూస్‌టుడే:** అనంతవరప్పాడు జడ్పీ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని దశాబ్దాలుగా ప్రజలు కోరుతూనే ఉన్నారు. పాఠశాలకు రక్షణ లేకుండా పోయిందని 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు కూడా ప్రచురితమయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రహరీ నిర్మాణానికి రూ.5 లక్షలు వితరణ ఇచ్చేందుకు పర్చూరు భద్రయ్య ముందుకు వచ్చారు. అదే విధంగా మాజీ సర్పంచి ముప్పామోహన్‌మురళి, భద్రయ్య తదితరులు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులకు సమస్యను వివరించగా.. వారి చొరవతో సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.19.80 లక్షలు మంజూరు చేయించారు. వీటితో ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టారు.

## ఉద్యోగులకు వ్యక్తిగత నైపుణ్యాలు అవసరం

**తుళ్లూరు, న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరూ వృత్తిపరమైన పరిజ్ఞానం, వ్యక్తిగత నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలని సిటీ కార్డియాక్ రీసెర్చ్ సెంటర్ లిమిటెడ్ ప్రొఫెసర్, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ డా.ఎం.సి దాస్ పేర్కొన్నారు. రాయపూడి సమీపంలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం 'ప్రొఫెషనల్ ఎక్సలెన్స్' అనే ప్రేరణాత్మక శిక్షణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన దాస్ మాట్లాడుతూ.. వృత్తిలో విజయానికి 9 సూత్రాలు, వ్యక్తిగత సంతోషానికి 9 సూత్రాలను వివరించారు. విధులపై నిబద్ధత, సానుకూల దృక్పథం కలిగి ఉండాలన్నారు. ఏడీసీఎల్ డైరెక్టర్ డా.ఎస్ ఆర్ శ్రీనివాస్, సీఆర్డీఏ, ఏడీసీఎల్, పీజీఎస్, ఏంసీఎస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌కని వెళ్లాడు... కనిపించలేదు

**ప్రత్తిపాడు, న్యూస్‌టుడే:** ఇంటి నుంచి హాస్టల్‌కి వెళ్తున్నట్లు చెప్పిన విద్యార్థి కనిపించపోవడం చర్చనీయాంశమైంది. పోలీసుల తెలిపిన వివరాల మేరకు.. ప్రత్తిపాడుకు చెందిన బత్తుల నాగలక్ష్మి పెద్ద కుమారుడు బత్తుల వెంకట నాగ(17) పల్నాడు జిల్లా రాజుపాలెం జడ్పీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. అక్కడే వసతి గృహంలో ఉంటున్నాడు. శివరాత్రి పండుగ కావడంతో ఇంటికి వచ్చిన అతడు.. ఈ నెల 17న మధ్యాహ్నం 3 గంటల సమయంలో వసతి గృహానికి బయలుదేరి వెళ్లాడు. రాత్రి 8 గంటలకు తల్లి వార్డెన్‌కు ఫోన్ చేయగా.. బాలుడు రాలేదని చెప్పారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరహరి తెలిపారు.

వెంకట నాగ (పాత చిత్రం)

## బడికి అదనపు సాయం

ఉపాధ్యాయుల ఆదర్శ బాట

**తాడికొండ, ఫిరంగిపురం, న్యూస్‌టుడే:** ఇద్దరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. విధి నిర్వహణతోపాటు సొంత డబ్బు, సమయాన్ని వెచ్చించి విద్యాభివృద్ధికి తమ వంతు సాయం అందిస్తున్నారు.

### ఉచితంగా బోధిస్తూ..

తాడికొండ వెల్లంకి వెంకట పువ్వయ్య జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా మూడేళ్ల కిందట అడ్డగడ్డ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన గ్రామంలోనే ఒక అద్దె గదిలో నివాసం ఉంటున్నారు. గత మూడేళ్లుగా ఆదివారం మినహా మిగిలిన రోజుల్లో బడి సమయంలో కాకుండా ఉదయం, సాయంత్రం సుమారు 3 గంటల పాటు పదో తరగతి విద్యార్థులకు ప్రైవేటు క్లాసులు చెబుతున్నారు. పేద విద్యార్థుల చదువుకు ఏదైనా అవసరం ఏర్పడితే సొంత డబ్బులు ఖర్చుచేస్తూ పాఠ్యపుస్తకాలు, ఇతర విద్యాసామగ్రి కొనుగోలు చేసి ఇస్తున్నారు.

అడ్డగడ్డ ప్రసాద్

### ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది..

ఫిరంగిపురం మండలం రేగులగడ్డ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా రెండేళ్ల కిందట వల్లభాపురం శౌరీ బాధ్యతలు చేపట్టారు. ఆదివారం కూడా విద్యార్థులకు ఉచితంగా ప్రయివేట్ క్లాసులు చెబుతున్నారు. ఇటీవల సొంత డబ్బులు రూ.40 వేలు, తోటి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ద్వారా మరో రూ.15 వేలు విరాళం సేకరించి బడిలో చిన్నచిన్న మరమ్మతులు చేయించారు. సిమెంట్ పని చేయించి గోడలకు రంగులు వేయించారు. తరగతి గదులు, ఆరుబయట తెలుగు, ఆంగ్ల పదాలతో సూక్తులు రాయించారు. దీంతో బడి వాతావరణం ఆహ్లాదకరంగా తయారైంది.

ఫిరంగిపురం: రేగులగడ్డ ఎంపీపీ పాఠశాల ముఖద్వారం

## దాడి ఘటనలో నలుగురిపై కేసు

**మేడికొండూరు, న్యూస్‌టుడే:** స్థలం ఆక్రమించాలనే ఉద్దేశంతో తమపై దాడి చేశారని బాధితురాలి ఫిర్యాదు మేరకు గురువారం రాత్రి మేడికొండూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మేడికొండూరు ఎస్సీ కాలనీకి చెందిన చింతాబత్తిన నళిని కుటుంబీకులు చిల్లర దుకాణం నిర్వహిస్తున్నారు. ఆ ఇంటికి దగ్గరలోని వారికి చెందిన స్థలంలో నళిని బంధువైన విజయరత్నరాజు కుటుంబం ఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్నారు. అది పాడైపోవడంతో కొత్త ఇల్లు కట్టేందుకు ఈ నెల 17న నళిని కుటుంబ సభ్యులు గుంతలు తీస్తుండగా కొంతమంది వ్యక్తులు గొడవకు దిగారు. అడ్డుకున్న ఆమె అక్క కుమారుడు సంజయ్‌ను ఇద్దరు వ్యక్తులు కర్రలతో కొట్టారు. మరో ఇద్దరు మహిళలు తనపైనా దాడి చేశారని నళిని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ వ్యక్తులే 2025 నవంబర్‌లోనూ సదరు స్థలం విషయంలో తనపై దాడి చేశారని బాధితురాలు పేర్కొంది. ఘటనకు సంబంధించి ఫ్రాన్సిస్, అతడి భార్య, వారి కుమారులు అశోక్, పవన్ మొత్తం నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## 'విద్యుత్తు బస్సులను ప్రైవేటుపరం చేయొద్దు'

**మంగళగిరి, న్యూస్‌టుడే:** విద్యుత్ బస్సులను ప్రైవేటు ఆపరేటర్లకు అప్పగించకూడదని ఏపీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన మంగళగిరి బస్టాండ్ ఎదుట ప్రతినిధులు శుక్రవారం నిరసన వ్యక్తంచేశారు. ప్రస్తుతం 10,900 బస్సులు నడుపుతుండగా అవసరాలకు తగ్గట్టుగా 3 వేల నూతన బస్సులతోపాటు 10 వేల మంది సిబ్బందిని నియమించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందపాటి శంకరరావు కోరారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి నారాయణ, మంగళగిరి డిపో కార్యదర్శి వేముల నాగేశ్వరరావు, వేమూరి మనోజ్‌కుమార్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్‌రావు, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న యూనియన్ ప్రతినిధులు

## నిత్యం వెతలే..

గుంటూరు నుంచి పుల్లడిగుంటను కలుపుతూ పర్చూరు వైపు విస్తరించిన రోడ్డుపై మురుగు నీరు నిలుస్తోంది. ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి గాయాలపాలవుతున్నామని చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, పుల్లడిగుంట (వట్టిచెరుకూరు)**

## అధ్వాన దారి.. ముప్పుగా మారి..

ప్రత్తిపాడు నుంచి చినకొండ్రుపాడు జాతీయ రహదారికి వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు రాళ్లు తేలి ప్రమాదకరంగా మారింది. గత నవంబరు నెలాఖరులో కురిసిన వర్షాలకు నేల వంతెన కొంత భాగం కొట్టుకుపోయింది. కోత పడిన భాగాన్ని అధికారులు పూడ్చేశారు. కానీ ఇనుప చువ్వలను తొలగించలేదు. **-న్యూస్‌టుడే, చినకొండ్రుపాడు(ప్రత్తిపాడు)**

వంతెనపై ఇనుప చువ్వలు

## ఆదమరిస్తే అంతే..!

**గుంటూరు రూరల్:** అమరావతి రోడ్డులోని గోరంట్ల వద్ద పలు ప్రాంతాల్లో ఉన్న మ్యాన్‌హోల్స్ దెబ్బతినడం, సంపులు వద్ద నిర్మాణాలు ఎత్తుగా ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రాజధానికి వెళ్లే పలువురు ఉన్నతాధికారులు ఇటుగానే వెళుతుండడం గమనార్హం.

దెబ్బతిన్న మ్యాన్‌హోల్

## నీరు.. బేజారు

**మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** చినకాకాని గ్రామ దీన్ దయాల్ నగర్‌లో తాగునీటి బోరు పంపు తప్పుపట్టింది. దీంతో నీటిలో తప్పు చేరి నల్లగా మారుతుందని, చేసేది లేక వస్త్రాన్ని పంపు మూతికి కట్టి వడపోసి తాగుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అంతా మా ఇష్టం..

తాడికొండ అడ్డరోడ్డు ప్రధాన కూడలి వద్ద భారీ ఫ్లెక్సీలు కట్టడంతో తాడికొండ- గుంటూరు వైపు వెళ్లే వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి మలుపు వద్ద వచ్చే వాహనాలను గుర్తించలేకపోతున్నారు.

**- న్యూస్‌టుడే, తాడికొండ**

## భవనం పూర్తయ్యేనా?

యనమదలలోని పశువైద్య కేంద్ర భవన నిర్మాణంపై నిర్లక్ష్యం చోటుచేసుకుంది. 2013లో దీని నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేసింది. గుత్తేదారు పనులు చేపట్టి పునాది దశలో నిలిపేశాడు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని పాడి రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, యనమదల(ప్రత్తిపాడు)**

## నాణ్యత పెరిగేలా.. సమస్యలు తగ్గేలా..

### మంత్రి లోకేశ్ ఆదేశాలతో విద్యుత్తు శాఖ అధికారుల చర్యలు

**మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** వేసవి సమీపించిన నేపథ్యంలో మంగళగిరి పరిధిలో నాణ్యమైన విద్యుత్తు సరఫరా అందించడంపై మంత్రి నారా లోకేశ్ దృష్టిసారించారు. ఆయన ఆదేశాలతో ఆ శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టారు. గత వైకాపా హయాంలో పల్లెల్లో విద్యుత్తు సరఫరా మెరుగు చేపట్టిన చర్యలు శూన్యం. వీధి దీపాలు లేకపోవడం, పాత స్తంభాలతో జనం పడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. ఓల్టేజీ సమస్యలు కూడా అధికంగా ఉండేవి.

నూతనంగా ఏర్పాటు చేసిన స్తంభాలు

### రూ.47.70 లక్షల వ్యయంతో పనులు..

ప్రస్తుతం రాజధాని ముఖద్వారంగా ఉన్న మంగళగిరి అవసరాలకు అనుగుణంగా 23 అడుగుల సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేశారు. నవులూరు గ్రామంలోని అబద్ధయ్య కాలనీ 8 స్తంభాలు), ఎన్టీఆర్ కాలనీ 7, మక్కేవారి పేట 10, పుట్ట రోడ్డు 19 చొప్పున వీటిని ఏర్పాటు చేశారు. వీటితోపాటు అధునాత విద్యుత్ వైర్లను సమకూర్చారు. ఇందుకోసం రూ.16.10 లక్షలు వెచ్చించినట్లు ఏడీఈ సురేష్‌బాబు తెలిపారు. ❖ మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువు ప్రాంతంలో రూ.30 లక్షల వ్యయంతో 30 విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేశారు. ❖ మంగళగిరి రూరల్ పరిధిలోని పొలాలకు వెళ్లే మార్గాల్లో ఒరిగిన, దెబ్బతిన్న స్తంభాలను ఆధునికీకరించారు. పెదవడ్లపూడి, ఆత్మకూరు, చినకాకాని, నూతక్కి గ్రామాల్లో సుమారు రూ.1.60 లక్షల వ్యయంతో వీటిని ఏర్పాటు చేసినట్లు ఏ.ఈ మల్లికార్జున తెలిపారు. సుమారు వీటి కోసం లక్ష అరవై వేల రూపాయిలు వెచ్చించినట్లు పేర్కొన్నారు.

## విద్యార్థులు తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలి

**తాడికొండ, న్యూస్‌టుడే:** విద్యార్థులు మంచి ప్రవర్తనతో నడుచుకుని తల్లిదండ్రుల కలల నిజం చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సూచించారు. మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో శుక్రవారం 'జాతీయ స్థాయి ఉద్ఘోష్ - 2కే26' పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. బెంగళూరుకు చెందిన పైస్క్వేర్ టెక్నాలజీ సీఈవో శ్రీనివాస రాజు మాట్లాడుతూ ఏఐ రాకతో ఉద్యోగాలు తగ్గిపోతాయని భయపడాల్సిన అవసరం లేదని, కొత్త అవకాశాలు తలుపుతడతాయన్నారు. కళాశాల ఛైర్మన్ వైవీ.ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం వెలికితీసేందుకు ప్రతి ఏటా ఈ పోటీలు నిర్వహిస్తుంటామన్నారు. కళాశాల కరస్పాండెంట్ వై. సుజిత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు, ఆటలు, సాంస్కృతిక రంగాల్లో రాణించాలని సూచించారు. ముందుగా అతిథులు రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాలీబాల్, కబడ్డీ పోటీలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, అటానమస్ డిజాస్టర్ రెస్పాన్స్ సిస్టం, రోబోటిక్స్ తదితర నూతన ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కళాశాల డైరెక్టర్ విజయ్‌కుమార్, సుబ్బారావు, ప్రిన్సిపల్ కొల్లా నాగ శ్రీనివాసరావు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి, కళాశాల ఛైర్మన్ వైవీ ఆంజనేయులు, అధ్యాపకులు

## సచివాలయ సామగ్రి తరలింపు అడ్డగింత

**పెదనందిపాడు:** గొరిజవోలుగుంటపాలెం సచివాలయంలోని కంప్యూటర్లు, ఇతర సామగ్రిని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అబ్బినేనిగుంటపాలేనికి తరలిస్తుండగా శుక్రవారం గ్రామస్థులు ఆందోళనకు దిగారు. సామగ్రి తరలించే ట్రాక్టర్‌కు బైక్‌లు అడ్డుపెట్టారు. సర్పంచికి చెప్పకుండా సామగ్రిని ఎలా తీసుకువెళ్తారని ఎంపీడీవో లక్ష్మీదేవి, సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఎస్సై సత్యనారాయణ తమ సిబ్బందితో అక్కడికి చేరుకుని గ్రామస్థులకు సర్దిచెప్పారు.

## వీధి దీపాలకు మరమ్మతులు

**మేడికొండూరు:** పేరేచర్ల మూడో లేఔట్‌లో వీధి దీపాలు పట్టపగలు కూడా వెలుగుతున్నాయని ఈ నెల 18న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు కొత్త దీపాలు ఏర్పాటు చేశారు.

## కదలని తూడు.. పట్టించుకోరు

**మోరంపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే:** మోరంపూడి, ఈమని కాల్వల్లో పేరుకుపోయిన తూటాకు కారణంగా నీరు ముందుకు కదలడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిగువ పొలాల వాళ్లు నీరు కావాలని అడుగుతుండడంతో మూడు రోజుల క్రితం వరకు ఎక్కువ నీరు ఇచ్చారు. దీంతో నీరు ముందుకు సాగక తమ చేలల్లోకి వస్తున్నాయని ఎగువ పొలాల కర్షకులు చెబుతున్నారు. అక్కడక్కడ రైతులు కట్టల్ని బలహీనం చేయడం కూడా ఈ సమస్యకు కారణమవుతోంది. మొక్కజొన్న సాగు ఆరంభం నుంచి దీనిపై ఎక్కువ దృష్టి పెడితే బాగుండేది. ఇప్పుడు తూటాకు నివారణ మందు పిచికారీ చేయిస్తే పంటపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని, కార్మికులతో కాలువలను శుభ్రం చేయిస్తామని జలవనరులశాఖ ఏఈ లక్ష్మీనారాయణ చెప్పారు.

మోరంపూడి వద్ద తూటాకుతో పూడుకుపోయిన కాల్వ

అవీ ఇవీ

## మొక్కలను పరిరక్షించాలి

**మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే:** వెంకటరెడ్డి పాలెంలో ఏఎన్‌యూ ఇంజినీరింగ్, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మంగళగిరి రూరల్ తెదేపా అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. మొక్కల సంరక్షణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. నవులూరు స్మైల్ ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధాశ్రమాన్ని విద్యార్థులు సందర్శించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సునీత, రాధికా, సుమలత పంచాయతీ అభివృద్ధి అధికారి సరళా దేవి పాల్గొన్నారు.

## చోరీ ఘటనపై దర్యాప్తు

**చింతలపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే:** చింతలపూడిలో చాయ లక్ష్మణరావు ఇంట్లో గురువారం భారీ చోరీ జరిగింది. ఈ క్రమంలో పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. ఆ ఇంటి సమీపంలో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా గుంటూరుకు చెందిన వ్యక్తే చోరీ చేశాడని భావిస్తున్నారు. అతడు చిక్కితే ఇటీవల చింతలపూడిలో అప్పారావు ఇంట్లో చోరీ కేసు కూడా కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

## ఉత్తమ వైద్య సేవలందించాలి

**ప్రత్తిపాడు, న్యూస్‌టుడే:** వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు ఉత్తమంగా సేవలందించాలని జిల్లా వ్యాధినిరోధక విభాగ అధికారి శ్రావణబాబు అన్నారు. గొట్టిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ అంశాల ప్రగతిపై సమీక్షించారు. వైద్యురాలు మేరీ, ఎంపీహెచ్ఈవో చల్లమ్మ, పీహెచ్ఎన్ నిర్మలదేవి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణాలకు రక్ష

**మేడికొండూరు, న్యూస్‌టుడే:** రక్త దానం ప్రాణదానంతో సమానమని ఎన్ఆర్ఐఐటీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ శ్రీహరిరావు పేర్కొన్నారు. మండలంలోని ఎన్ఆర్ఐఐటీ కళాశాలలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం జరిగింది. గుంటూరుకు చెందిన శ్రీవెల్ఫేర్ బ్లడ్ బ్యాంకు సాకారంతో కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 76 మంది విద్యార్థులు రక్తం దానం చేశారు.

## వైభవంగా ఆలయ వార్షికోత్సవం

**తాడికొండ, న్యూస్‌టుడే:** పొన్నెకల్లులోని వేంకటేశ్వరస్వామి వారి ఆలయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ మెహర్ కుమార్, జిల్లా తెదేపా అధికార ప్రతినిధి గుంటుపల్లి మధుసూదనరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దివ్య కల్యాణం అనంతరం సాయంత్రం గరుడ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

## విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

**దుగ్గిరాల, న్యూస్‌టుడే:** విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం దుగ్గిరాల, చింతలపూడి గ్రామాల్లో సరఫరా ఉండదని మంగళగిరి గ్రామీణ డీఈఈ కె.అనిల్‌బాబు శుక్రవారం తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ సరఫరా నిలిపివేస్తారన్నారు.

## పన్నులు సకాలంలో చెల్లించాలి

**మేడికొండూరు, న్యూస్‌టుడే:** పన్నులు సకాలంలో చెల్లించాలని జిల్లా పంచాయతీ అధికారి(డీపీవో) నాగసాయికుమార్ సూచించారు. మేడికొండూరు మండలంలో శుక్రవారం ఆయన పర్యటించారు.

## 'విటోపియా- 2026' నేడు

**తుళ్లూరు, న్యూస్‌టుడే:** అమరావతిలోని ఏపీ వీఐటీ యూనివర్సిటీలో శనివారం నుంచి 'విటోపియా 2026' (స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఫెస్ట్) ప్రారంభం కానుంది. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల సంస్కృతులు తెలిపేలా విద్యార్థులు ప్రదర్శనలు ఇవ్వనున్నారు. వర్సిటీ యాజమాన్యం ఏర్పాట్లు పూర్తి చేసింది.

IDBI BANK
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్,
రిజిస్టర్డ్ ఆఫీస్: ఐడిబిఐ టవర్, డబ్ల్యుటిసి కాంప్లెక్స్, కఫ్ పెరేడ్, ముంబయి-400005.
వెబ్‌సైట్: www.idbibank.in, CIN NO. L65190MH2004GOI148838

**మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు ఐడిబిఐ బ్యాంకు వారికి కార్యాలయ ప్రాంగణము కావలెను**

ఐడిబిఐ బ్యాంకు వారికి కార్యాలయం కొరకు మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు దీర్ఘకాలము లీజు ప్రాతిపదికన ఆవరణ కావలెను. కనీసం **1500** చ॥అ॥లు కార్పెట్ ఏరియా కలిగి గ్రౌండ్ ఫ్లోర్ ప్రాధాన్యతతో మరియు ఈ ఆవరణ మెయిన్ రోడ్ నందు చక్కటి ప్రదేశముతో కన్పించునట్లుగానూ, తగినంత విద్యుత్ సరఫరా మరియు పార్కింగ్ సౌకర్యములు కలిగి, ఉన్నత వాణిజ్య స్థలముల మధ్య ఉండవలెను. తగిన ప్రాంగణాన్ని కలిగి ఉన్న ఆసక్తి గల పార్టీలు తమ దరఖాస్తులను ది జనరల్ మేనేజర్ & సీనియర్ రీజినల్ హెడ్, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నెం. 32-6-14/డి, 3వ అంతస్తు, కె-టవర్స్, విశాలాంధ్ర రోడ్డు, మొఘల్‌రాజపురం, విజయవాడ- 520010 వారికి 10 రోజుల (ప్రకటన తేదీ మినహా) లోగా పంపవలెను. **తేది: 04 మార్చి, 2026న సా. 06.00 గం॥లలోపు అందిన దరఖాస్తు మాత్రమే అంగీకరించబడును.** సంబంధిత దరఖాస్తు మరియు ఇతర పూర్తి వివరములు మా వెబ్‌సైట్ www.idbibank.in నుండి **నోటీసులు మరియు టెండర్ల నుండి డౌన్‌లోడ్ చేసుకోగలరు** లేదా మా ఏదైనా బ్రాంచి నుండి పొందవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది: 21 ఫిబ్రవరి, 2026
సం/- ది చీఫ్ జనరల్ మేనేజర్
హైదరాబాద్ జోన్

SBI భారతీయ స్టేట్ బ్యాంకు
తాడేపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా.

**బకాయిదారుల బంగారు నగలు బహిరంగ వేలం ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.. ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులకు తమ బంగారు ఆభరణాలు బ్యాంకు నందు కుదవబెట్టి తీసుకున్న అప్పులను మరియు ఇతర ఋణములను (రిజర్వు బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా) తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులను ఇచ్చిననూ అప్పులు తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **ది. 25-02-2026, బుధవారం సాయంత్రం గం॥ 4.30 ని॥లకు** బ్యాంకు ఆవరణ యందు బహిరంగ వేలము వేయబడును.

| క్ర.సం | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు | తండ్రి/భర్త | చిరునామా | మొత్తం బరువు (గ్రా॥) |
|---|---|---|---|---|---|
| 1. | 43203231166 | గురుజేపల్లి వీరకుమారి | ప్రసాద్ | 12-1447, రోడ్ నెం: 17, మహానాడు, తాడేపల్లి, గుంటూరు జిల్లా | 8.4 |
| 2. | 44093464467 | కొమ్ముల దాసు | పుల్లారావు | C/o కొమ్ముల పుల్లారావు, D.No:12-1239, రోడ్ నెం: 12, గొల్లపూడి ర్యాంపు దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా. | 20 |

**ముఖ్య నిబంధనలు:** 1) వేలం పాటలో పాల్గొనదలచిన వారు రూ.5,000/- ధరావత్తు చెల్లించవలెను. 2) బంగారు నగల నాణ్యతకు, బరువుకు బ్యాంక్ వారి పూచీ ఏ మాత్రం ఉండదు. 3) వేలం వాయిదా గానీ, రద్దు చేయుటకు గానీ, తిరస్కరించుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) వేలంలో పాట పాడిన వారు పాడిన మొత్తం చెల్లించి బంగారు నగలను తీసుకొని వెళ్ళవలెను. 5) వేలంలో పాల్గొనువారు తప్పనిసరిగా ఏదేని ప్రభుత్వ గుర్తింపు కార్డు మరియు జిరాక్స్ కాపీ సమర్పించవలెను. 6) గతంలో ఋణగ్రహీతలకు జారీ చేసిన నోటీసులకు (అవి ఏ కారణం చేతనైననూ తిరిగి వచ్చిననూ) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. 7) పైన ఖాతాదారులు ఎవరైనా మరణించిననూ వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియజేయడమైనదిగా భావించగలరు.

సం/- బ్రాంచి మేనేజర్,
తాడేపల్లి బ్రాంచి, సెల్: 80190 59888
తేది: 20-02-2026, ప్రదేశం: తాడేపల్లి

(c) eenadu

# గుంటూరు తూర్పు

## బీసీ సింహగర్జనను విజయవంతం చేయండి

**గోరంట్ల, న్యూస్‌టుడే:** బీసీలపై ఆధ్వర్యంలో జోడే రామచంద్రయాదవ్ ఈ నెల 22న తలపెట్టిన బీసీ సింహగర్జనను విజయవంతం చేయాలని బీసీ మండలం సేన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. అమరావతి రోడ్డులోని కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. సభకు హైకోర్టుకు వెళ్లి అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. బహుజన డెమొక్రటిక్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బిస్వాస్ రాయ్, బీసీ మహాజన సభ రాష్ట్ర అధ్యక్షుడు ఉగ్గం సాంబశివరావు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమరాజ్, కె.చాముండేశ్వరి, గుర్రం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

**మేమున్నాం.. మీకు తోడుగా..** 10 AM to 1 PM
94406 38515, 80085 73097

**స్పందన:** ★ వివేకానంద కాలనీ ప్రధాన రోడ్డులో చెత్త కుప్పలు రోజులుగా తీయకపోవడంతో వీధులు అపరిశుభ్రంగా ఉన్నాయని స్థానికుడు హనుమంతరావు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ ఆయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్త కుప్పలు తీయించి తరలించారు.
★ అమీన్‌నగర్ 3వ లైన్ మైదుకాలువల్లో చెత్త పేరుకుని మురుగునీరు ముందుకు కదలక దోమల వ్యాప్తి అధికంగా ఉంటోందని స్థానికుడు హుస్సేన్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సిబ్బందిని పంపి మైదుకాలువల్లో పూడికలు తీయించారు. - **న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

? సుద్దపల్లిడొంకరోడ్డు సెంటర్‌లో నిత్యం సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ నిలిచిపోతోంది. - **అన్సర్, పొన్నూరురోడ్డు**
✔ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం. **-అశోక్‌కుమార్, ట్రాఫిక్ సీఐ**
? చౌత్రాసెంటర్‌లో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు వెలిశాయి. పాదచారులకు ఇబ్బందిగా ఉంది. - **మణి, బారాయిమాంపంజా సెంటర్** ✔ కార్పొరేషన్ అధికారులతో కలిసి ఆక్రమణలు తొలగిస్తాం. - **శివప్రసాద్, లాలాపేట సీఐ**
? ఎన్టీఆర్ బస్టాండ్ సెంటర్ నుంచి బస్టాండు లోపలికి వెళ్లే మార్గంలో రోడ్లపై ఆర్టీసీ బస్సులు నిలుపుతున్నారు. దీనివల్ల వాహనాల రాకపోకలు తీవ్రంగా ఇబ్బంది. - **వెంకట్, మంగళ్‌దాస్‌నగర్**
✔ స్టాపింగ్ పాయింట్ల వద్దనే బస్సులు నిలిపేలా చర్యలు తీసుకుంటాం. - **సామ్రాజ్యం, జిల్లా ప్రజా రవాణా అధికారి**
? నందివెలుగురోడ్డులోని మెయిన్ డ్రెయిన్‌లో వ్యర్థాలు తొలగించటం లేదు. ✔ వాటిని తొలగించి మురుగునీరు కదిలేలా చేపడతాం. **-రత్నం, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
– న్యూస్‌టుడే, పట్నంబజారు

## ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.లో) టమాట 14, వంగ 20, బెండ 26, పచ్చిమిర్చి 46, కాకర 42, క్యాబేజీ 18, బీర 40, దొండ 45, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 35, చేమ 34, పొట్ల 25, దామ 23, గోంగూర 10, తోటకూర 15, చుక్కకూర 15, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 25, కీర 42, క్యాప్సికం 65, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 60, సొర 10, అరటి 8.. - **న్యూస్‌టుడే, పట్నంబజారు**

## డ్రెయిన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే నసీర్

**ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే:** అభివృద్ధి పనులకు తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ సూచించారు. క్యాంప్ కార్యాలయంలో ఆయన జీఎంసీ అధికారులతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి వివరాలు, పురోగతి గురించి ఆరా తీశారు. 16వ సంఘం నిధులు రాబట్టేందుకు డ్రెయిన్ల నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. మణిపురం బ్రిడ్జి నుంచి అమ్మవారి దేవాలయం వరకు ఇజ్రాయేల్‌పేట నుంచి వాసవి నగర్ వరకు వెంకటరమణ కాలనీ నుంచి మొండిగేటు వరకు, జియావుద్దీన్‌నగర్ నుంచి మొండిగేటు వరకు డ్రెయిన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. డీఎస్‌నగర్ స్ట్రోమ్ డ్రెయిన్ పూర్తి చేసేందుకు అంచనాలు రూపొందించాలని సూచించారు. ఇప్పటికే ప్రారంభించిన పనులను వేగవంతంగా, నాణ్యతగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే నసీర్ అధికారులకు సూచించారు.

# అక్షరాల తోటలో తెలుగు సేద్యం

న్యూస్‌టుడే – గుంటూరు సాంస్కృతికం, పట్నంబజారు

నిత్య జీవితంలో మాతృభాష పలచబడిపోతోంది. తరాలు మారేకొద్దీ అచ్చమైన తెలుగు పదాలు అదృశ్యమైపోతున్నాయి. పరాయి భాషా పదాలే పెదాలపై నాట్యమాడుతున్నాయి. తెలుగును బతికించుకోవడానికి.. అందులోని మాధుర్యాన్ని పదుగురికీ పంచేందుకు ఎంతోమంది కృషి చేస్తూనే ఉన్నారు. శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా భాషా సేవకుల గురించి తెలుసుకుందాం...

### పిల్లలకు తెలుగు పదాల సొంపు తెలియాలని..

వంగిపురపు శారదాదేవి

అమ్మ పాడే జోల పాటలో చక్కని తెలుగు పదాల సొంపు ఉండేది. లాలిపాటలు, ఆడపిల్లల పాటలు, సామెతలు, జానపదాలు అన్నింటిలోనూ చక్కటి తెలుగు ఉండి పిల్లలకు తెలిసి పెరుగుతుండేది. నేటి తరం తల్లులకు ఇలాంటివి రావు. అమ్మమ్మలు, నాయనమ్మల దగ్గర పిల్లలు పెరిగే పరిస్థితి తక్కువే. అందుకే మాతృభాష మాధుర్యం పిల్లలకు దూరమవుతోంది. ఈ విషయాన్ని గమనించిన ఉపాధ్యాయిని వంగిపురపు శారదాదేవి ముందు తరాల వారికి తెలుగు సరిగా అందాలన్న ఆశతో రచన వ్యాసంగం మొదలుపెట్టారు. ప్రస్తుతం ఆమె తక్కెళ్లపాడు జడ్పీ హైస్కూల్‌లో పని చేస్తున్నారు. ఆంగ్ల ఉపాధ్యాయిని అయినప్పటికీ తెలుగు భాష, సంస్కృతులపై ఉన్న మమకారంతో పాఠశాల స్థాయి పిల్లలకు కావాల్సిన కథలు, ఆటపాటలకు సంబంధించిన పాటలు, గేయాలు రాశారు. వీటిని బాలలకు చెబుతున్నప్పుడు.. వారు గ్రహించే తీరు ఆమెకు మరింత ప్రోత్సాహాన్నిచ్చింది. దీంతో మామిడి పిందెలు, చేతవెన్నముద్ద వంటి కథలు, పాటల సంపుటాలు ప్రచురించారు. ఆమె ఎక్కడ పని చేసినా ఆయా పాఠశాలల్లో వెసులుబాటు సమయంలో పిల్లలకు ఆ పుస్తకాలను చదివించి తెలుగు భాషపై ఆసక్తి పెంపొందేలా కృషి చేస్తున్నారు.

### తెలుగు ఉపాధ్యాయుడే స్ఫూర్తి....

సయ్యద్ జానీ బాషా

తెలుగు భాషపై మక్కువతో కవిత్వంలో పట్టు సాధించారు వాణిజ్య పన్నుల శాఖలో సీనియర్ అసిస్టెంట్ జానీ బాషా. అంతేకాదు.. మాతృభాషంటే ఆసక్తి ఉన్న వారికి సొంత ఖర్చుతో పుస్తకాలు కొనిచ్చి వారిని ప్రోత్సహిస్తున్నారు. ఏడో తరగతిలో ఉన్నప్పుడు తెలుగు ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి తెలుగును శ్రావ్యంగా చదువుతుండేవారని, ఆయన స్ఫూర్తితో తెలుగుపై మంచి పట్టు సాధించాలని నిర్ణయం తీసుకున్నానని జానీ బాషా చెప్పారు. అప్పటి నుంచి నిత్యం తెలుగు పదాలు, పద్యాలు చదవటం, రాయడం చేస్తూ వచ్చానన్నారు. తెలుగు భాషను శ్రావ్యంగా చదివి వినిపించడం ప్రాక్టీసు చేయటం దినచర్యగా చేసుకున్నానని చెప్పారు. ఒకవైపు వాణిజ్యపన్నులశాఖలో ఉద్యోగం చేస్తూనే మరో వైపు శతాధికమైన సాంస్కృతిక ఉత్సవాలు, కవి సమ్మేళనాల్లో తెలుగు సేవ చేస్తున్నారు. 2000 సంవత్సరంలో సత్తెనపల్లిలోని జాషువా కళాపరిషత్ నిర్వహించిన జిల్లాస్థాయి కవితల పోటీల్లో ప్రథమ స్థానం సాధించారు. 2003లో అరసం తెనాలిలో నిర్వహించిన జిల్లా స్థాయి కవితల పోటీల్లో ఉత్తమ బహుమతి కైవసం చేసుకున్నారు. 2004లో నెల్లూరు రచయితల సంఘం నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ బహుమతి సాధించారు. 2009, 2012 సంవత్సరాల్లో ఆయన కవితలు విజయవాడ ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసారమయ్యాయి.

## 3,4 తేదీల్లో ఉద్యోగినులకు ఆటల పోటీలు

**కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 3, 4 తేదీల్లో ఏపీ ఎన్జీఓస్ హోంలో ఉద్యోగినులకు ఆటల పోటీలు జరుగుతాయని సంఘ జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 7 వరకు ఉద్యోగినులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మార్చి 8న మహిళా దినోత్సవ సభ, పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం ఉంటుందని తెలిపారు.

మిర్చియార్డు పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా శుక్రవారం నగరంలో నిర్వహించిన ర్యాలీలో నూతన ఛైర్మన్ కుర్రా అప్పారావు, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, ప్రవీణ్, మేయర్ రవీంద్ర తదితరులు

## నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం

ధర్నాలో పాల్గొన్న జేఏసీ నాయకులు

**పట్నంబజారు, న్యూస్‌టుడే:** ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు సంస్థకు అప్పగించడాన్ని నిరసిస్తూ బస్టాండులో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా శుక్రవారం నాలుగో రోజుకు చేరింది. జేఏసీ డిపో కన్వీనర్ దత్తు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈయూ నెల్లూరు జోన్ నాయకుడు బాబు జాన్సన్ మాట్లాడుతూ విద్యుత్తు బస్సుల నిర్వహణ ఆర్టీసీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ఉద్యమించాలన్నారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి టీవీజీ రవిశంకర్, ఎన్వీ కృష్ణారావు, డీవీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు సాంకేతికతతో పరిష్కారం

ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో సలీంబాషా

**నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** సమాజంలో మన చుట్టూ ఉన్న వాస్తవ సమస్యలకు సాంకేతికతతో పరిష్కారాలు కనుగొనేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని డీఈవో సలీంబాషా పేర్కొన్నారు. శుక్రవారం పరీక్ష భవన్‌లో కంప్యూటర్ సైన్స్ టీచింగ్ ఎక్స్‌లెన్స్ కోడింగ్ (సీఎస్‌టీఈ) హ్యాక్‌థాన్ ఘనంగా నిర్వహించారు. మొత్తం 1,490 మంది ఉపాధ్యాయులు నుంచి ఎంపిక చేసిన 15 అగ్రజట్లు తమ ప్రాజెక్టులను ప్రదర్శించాయి. వీటిని డీఈవో పరిశీలించి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన జట్లకు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. ఈ హ్యాక్‌థాన్‌లో పాల్గొన్న అన్ని పాఠశాలలకు ల్యాప్‌టాప్‌లు ఇచ్చారు.

## అంతర వలయ రహదారి పనుల్లో వేగం

కాలువల నిర్మాణం కోసం జేసీబీతో తవ్వకాలు

**నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఇన్నర్ రింగురోడ్డు మూడో దశ పనులు వేగవంతమయ్యాయి. ఇటీవల పనులకు కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపన చేశారు. రహదారి నిర్మాణ పనులను ప్రజారోగ్య సాంకేతిక విభాగం చేపట్టగా రూ.48 కోట్ల వ్యయంతో పూర్తి చేయనున్నారు. స్వర్ణభారతినగర్ శిల్పారామం వద్ద నుంచి పలకలూరు వరకు 4.25 కిలోమీటర్ల మేర 80 అడుగుల వెడల్పులో అభివృద్ధి చేస్తున్నారు. తారు రోడ్డుతోపాటు సెంట్రల్ డివైడర్, లైటింగ్ ఏర్పాటు చేస్తారు. రహదారికి ఇరువైపులా వరదనీటి పారుదల డ్రెయిన్లను నిర్మించనున్నారు. ఈ పనులు పూర్తయితే అటు నరసరావుపేట, సత్తెనపల్లి వైపు నుంచి రాజధాని అమరావతి, విజయవాడ వైపు వచ్చే వాహనాలు గుంటూరు నగరంలోకి, చుట్టూ తిరిగి వచ్చే అవసరం లేకుండా పెదపలకలూరులో ఇన్నర్‌రింగు రోడ్డు నుంచి నేరుగా రాకపోకలు సాగించొచ్చు. గత ప్రభుత్వ హయాంలో రహదారి నిర్మాణాన్ని గాలి కొదిలేయగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రక్రియ ప్రారంభించి పనులు గాడినపడేలా చర్యలు తీసుకుంది. పనులు వేగవంతంగా సాగుతుండటంతో ప్రజలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

## అన్న క్యాంటీన్లకు ఆహార సరఫరాపై దృష్టి పెట్టండి

**నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** నగరంలోని అన్న క్యాంటీన్లకు సరఫరా అవుతున్న ఆహారాన్ని కమిటీ సభ్యులు పర్యవేక్షించి లోపాలు గుర్తిస్తే ట్రస్ట్ దృష్టికి తీసుకురావాలని ఏపీ అన్న క్యాంటీన్ ఛారిటబుల్ ట్రస్ట్ సీఈవో వంశీధర్ పోతుల కోరారు. కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశాల మేరకు శుక్రవారం అన్న కాంటీన్ల నిర్వహణపై కమిటీలతో కౌన్సిల్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. వంశీధర్ మాట్లాడుతూ మౌలిక వసతుల్లో లోపాలు గుర్తిస్తే స్థానిక అధికారులకు, ఆహారంలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎవరైనా పుట్టిన రోజు, ప్రత్యేక రోజుల్లో క్యాంటీన్లలో ఆహారానికి అయ్యే ఖర్చులు ఇచ్చేలా ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో నోడల్ అధికారి, ఉపాసెల్ పీవో సింహాచలం పాల్గొన్నారు.

### బస్సు షెల్టర్లు ఉన్నది ఇందుకా?

**ఆ**ర్టీసీ బస్టాండు పరిసర ప్రాంతాల్లోని బస్సు షెల్టర్లు ద్విచక్ర వాహనాల పార్కింగ్ కేంద్రాలుగా మారిపోయాయి. చుట్టుపక్కల ప్రాంతాల్లోని చిరు వ్యాపారులు తమ వాహనాలను షెల్టర్లలో నిలుపుతున్నారు. ప్రయాణికులు చేసేది లేక రోడ్లపై నిలబడాల్సిన పరిస్థితి. అప్పుడప్పుడూ వాహనాలు ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. - **న్యూస్‌టుడే, పట్నంబజారు**

### రోడ్డు ఇరుకై.. వాహనాలు ముందుకు కదలక..

**బ**స్టాండు సెంటర్ నుంచి రైల్వేస్టేషన్ వెళ్లే కొత్త రోడ్డులో తరచూ ట్రాఫిక్ నిలిచిపోతోంది. రహదారికి ఇరువైపులా ఆక్రమణల కారణంగా ఈ పరిస్థితి ఏర్పడుతోంది. కార్లను సైతం రోడ్డుపైనే పార్కింగ్ చేస్తుండడంతో దారి ఇరుకైపోతోంది. ట్రాఫిక్ పోలీసులు ఈ-చలానాలు రాస్తున్నా కొంతమంది తమ పద్ధతి మార్చుకోవడం లేదు. - **న్యూస్‌టుడే, పట్నంబజారు**

### వంతెన మరమ్మతులు హుళక్కేనా?

**పా**తగుంటూరు కొత్త మసీదు సెంటర్‌లోని వంతెన ప్రమాదకరంగా మారింది. ఇరవై ఏళ్ల నుంచి దీని బాగోగులు పట్టించుకోలేదు. ఇరువైపులా పగుళ్లిచ్చింది. భారీ వర్షాలు కురిసినప్పుడు వ్యర్థపు నీరు ఇళ్లల్లోకి చేరుతోందని స్థానికులు చెప్పారు. - **న్యూస్‌టుడే, పట్నంబజారు**

### చెత్త.. తొలగించరా?

**జీ**ఎంసీ కార్యాలయం పక్కగా ఉన్న పట్నంబజారు ప్రధాన రోడ్డులో వ్యర్థాలు భారీగా పేరుకుపోయాయి. నిత్యం రెండు మూడుసార్లు చెత్త తరలించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉండగా.. పారిశుద్ధ్య విభాగం పట్టించుకోవడం లేదు. ఉదయం 10 గంటలకు ఒకసారి మాత్రమే చెత్త తరలిస్తున్నారు. దీంతో మధ్యాహ్నానికి వ్యర్థాలు భారీగా పేరుకుపోతున్నాయి. - **న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

### సిల్ట్ తీసి.. అక్కడే వదిలేసి..

**కా**లువల్లో సిల్ట్ తొలగించాక వెంటనే తరలించకుండా రహదారి పక్కనే కుప్పలుగా పోస్తున్నారు. ఇందులోని చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు గాలికి ఎగిరి చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. గాంధీనగర్ ప్రధాన రహదారిలో రెండు రోజుల క్రితం సిల్ట్ తీసి పక్కనే వదిలేశారు. - **న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

## కూటమి నేతల ర్యాలీ

రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మల్లిక, దాసరి రాజామాస్టర్, కూటమి నాయకులు

**నెహ్రూనగర్, న్యూస్‌టుడే:** మిర్చియార్డు ఉపాధ్యక్షురాలిగా నియమితులైన బిట్రగుంట మల్లిక శుక్రవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి నెహ్రూనగర్‌లోని తన కార్యాలయం నుంచి ప్రత్యేక వాహనంపై ర్యాలీగా వెళ్లారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజామాస్టర్, జనసేన, భాజపా నాయకులు ఆమెకు దుశ్శాలువా కప్పి అభినందనలు తెలిపారు. నెహ్రూనగర్ 1వ వీధిలోని వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ర్యాలీలో యర్రగోపు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, త్రిపుర, పులిగడ్డ నాగేశ్వరరావు, గోపి, డేగల వెంకటేశ్వరరావు, రాంప్రభు, సాయి, వినోద్, హుస్సేన్, శంకర్ కూటమి నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గంలో మూడు పదవులు ఏకగ్రీవం

ఉపసంహరణ పత్రాలు స్వీకరిస్తున్న ఎన్నికల అధికారి శ్రీనివాస్

**నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** జీఎంసీ ఎన్టీఆర్ స్టేడియం స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గం ఎన్నికకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ శుక్రవారం ముగిసింది. కార్యదర్శి పదవికి ఇద్దరు, 14 మంది కార్యనిర్వాహక సభ్యుల (11 మంది పురుషులు, ముగ్గురు మహిళలు) స్థానాలకు పోటీలో ఉన్నారని ఎన్నికల అధికారి, డీసీ సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఉపాధ్యక్షుడిగా దామా మహేశ్వరరావు, సహకార్యదర్శిగా పాకనాటి ఉమామహేశ్వరరావు, కోశాధికారిగా కండె కాంతారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. మిగిలిన పదవులకు మార్చి 1న ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ ఉంటుందని, అనంతరం ఫలితాలు వెల్లడిస్తామని వివరించారు.

## పనిభారంతో మానసిక ఒత్తిడి అనుభవిస్తున్నాం

కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సచివాలయం కార్యదర్శులు

**నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమాన్ని పరిరక్షించాలని వార్డు కార్యదర్శులు ప్రభుత్వాన్ని కోరారు. అధిక పనిభారం, నిరంతర ఒత్తిడితో వ్యక్తిగత జీవన సమతుల్యత దెబ్బతిని అనేక మంది ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటూ శుక్రవారం నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమిషనర్ మయూర్ అశోక్, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసులకు వినతిపత్రాలు అందజేశారు. ఉద్యోగులు మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్నా ఒకే సమయంలో అనేక బాధ్యతలు అప్పగిస్తున్నారని, దీనివల్ల సమస్యలు వస్తున్నాయన్నారు. పనిగంటల తర్వాత సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు.

## బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే:** కృష్ణానగర్ ఒకటో లైనులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో ధనకుదరం సీతారామానుజాచార్యుల ఆధ్వర్యంలో 80వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. విష్వక్సేన పూజ, కలశారాధన నిర్వహించారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామికి విశేషాభిషేకాలు, లక్ష్మీనారాయణ హవనం, తిరుమంజన సేవ, విశేష హారతులు చేశారు.

## తూకాల్లో తేడాలు.. కొనుగోలుదారుల జేబుకు చిల్లులు

**పట్నంబజారు, న్యూస్‌టుడే:** నగరంలోని కొంతమంది చికెన్, మటన్ దుకాణాల నిర్వాహకులు తప్పుడు తూకాలతో మోసాలకు పాల్పడుతున్నారు. పాతగుంటూరు, పొన్నూరురోడ్డు, చౌత్రాసెంటర్, నల్లచెరువు, దర్గారోడ్డు, మణిపురం బ్రిడ్జి సెంటర్లలో పెద్దసంఖ్యలో ఈ దుకాణాలున్నాయి. కొంతమంది నిర్వాహకులు ఎలక్ట్రానిక్ కాటాలను తూకం తక్కువ వచ్చేలా మారుస్తున్నారు. దీనివల్ల కిలోకు 150 గ్రాముల నుంచి 200 గ్రాముల వరకు తరుగు వస్తోందని వినియోగదారులు వాపోతున్నారు. ఇంకొందరు వ్యాపారులు ధరలు తగ్గించి కాటాల్లో హస్తలాఘవం ప్రదర్శించి కొనుగోలుదారుల జేబులు కొల్లగొడుతున్నారు. నిబంధనల ప్రకారం ఎలక్ట్రానిక్ కాటాలను విధిగా ఏడాదికోసారి తూనికలు, కొలతలశాఖల అధికారులతో తనిఖీ చేయించాలి. దీన్ని చాలా మంది అనుసరించడం లేదు. తరుగుపై ఎవరైనా ప్రశ్నిస్తే అమ్మకందారులు గొడవలకు దిగుతున్నారు.

## కేంద్ర విధానాల్లో సామాజిక న్యాయం ఎక్కడ?

మాట్లాడుతున్న ఈశ్వరయ్య. పక్కన మాల్యాద్రి, రాధాకృష్ణమూర్తి, హనుమంతరావు, శంకర్‌రావు, లక్ష్మణరెడ్డి

**గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే:** కేంద్రం కార్పొరేట్లకు ఇచ్చిన రుణ మాఫీ, రాయితీల విలువ రూ.20 లక్షల కోట్లు కాగా.. దేశంలోని రైతాంగానికి ఒక్క రూపాయి అప్పు మాఫీ చేయలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొత్తపేటలోని కార్యాలయంలో 'సంపద పునః పంపిణీతో సామాజిక, ఆర్థిక న్యాయం' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం చెబుతున్న వికసిత్ భారత్, రూ. 20 లక్షల కోట్ల ఉద్దీపన పథకాలలో సామాజిక న్యాయం, పేదలకు స్థానం ఎక్కడ ఉన్నాయో చెప్పాలని ప్రశ్నించారు. జన విజ్ఞాన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ.. సామాజిక న్యాయం అమల్లో కేరళ రాష్ట్రాన్ని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన రాష్ట్రాలు ముందుకు రావాలన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, జంగాల అజయ్‌కుమార్, కోట మాల్యాద్రి, హనుమంతరావు, వైద్యులు అలా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కల్యాణ మహోత్సవం

**గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే:** మారుతినగర్‌లోని కంచి కామకోటి పీఠ మారుతీ దేవాలయం 40వ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం నిత్య హోమాలు, బాలసువాసిని పూజలు, లక్ష మోదక హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాజ్యలక్ష్మీ సమేత నరసింహస్వామి కల్యాణ మహోత్సవం జరిగింది. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా అభయ్ హిందూ సేన వ్యవస్థాపకులు రాధామనోహర్ దాస్ ఆధ్యాత్మిక ఉద్దీపన విశేషాలపై ప్రసంగించారు. కార్యక్రమాలను కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు. తొలుత గుంటూరు శ్రీపీఠం అధిపతి పరశివానంద భారతీస్వామి జ్యోతి వెలిగించి కార్యక్రమాలను ప్రారంభించారు.

## నిరుపయోగంగా స్కేటింగ్ రింక్

గుంటూరు నగరం, న్యూస్‌టుడే

ధ్వంసమైన రింక్

**యు**వత శిక్షణ కోసం కాసు బ్రహ్మానందరెడ్డి క్రీడా ప్రాంగణంలో రూ. 80 లక్షలకు పైగా నిధులతో నిర్మించిన స్కేటింగ్ రింక్ దారుణంగా తయారైంది. రాళ్లు పగిలిపోయినా పట్టించుకున్నవారు లేరు. నెలలు గడుస్తున్నా.. మరమ్మతులు చేయించకపోవడంతో సాధనకు ఎవరూ రాని పరిస్థితి. కొందరు ప్రైవేటు స్పోర్ట్స్ అకాడమీలను ఆశ్రయిస్తున్నారు. విశాలమైన ప్రాంగణం, వసతులు ఉన్నా నిర్వహణ సక్రమంగా లేకపోవడమే అసలు సమస్య. 2010లో ఆనం రామనారాయణరెడ్డి పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రూ. 1.84 కోట్లతో స్కేటింగ్ రింక్, ఈత కొలను నిర్మించారు. ప్రస్తుతం రింక్ మధ్యలో పగుళ్లు కనిపిస్తున్నాయి. చుట్టూ ఉన్న గోడలు బీటలు వారాయి. చెత్తచెదారం పేరుకుపోయింది. ప్రస్తుతం స్టేడియంలో పాత భవనాలను తొలగిస్తున్నారు. స్కేటింగ్ రింక్‌ను తొలగించి కొత్తది నిర్మించాలని క్రీడాకారులు కోరుతున్నారు.

## విద్యార్థులు.. తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలి

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి, కళాశాల ఛైర్మన్ వైవీ ఆంజనేయులు, అధ్యాపకులు

**తాడికొండ, న్యూస్‌టుడే:** విద్యార్థులు మంచి ప్రవర్తనతో నడుచుకుని తల్లిదండ్రుల కలల నిజం చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సూచించారు. మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో శుక్రవారం 'జాతీయ స్థాయి ఉద్ఘోష్ - 2కే26' పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. బెంగళూరుకు చెందిన పైస్క్వేర్ టెక్నాలజీ సీఈవో శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఏఐ రాకతో ఉద్యోగాలు తగ్గిపోతాయని భయపడాల్సిన అవసరం లేదని, కొత్త అవకాశాలు తలుపుతడతాయన్నారు. కళాశాల ఛైర్మన్ వైవీ.ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం వెలికితీసేందుకు ప్రతి ఏటా ఈ పోటీలు నిర్వహిస్తుంటామన్నారు. కళాశాల కరస్పాండెంట్ వై. సుజిత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు, ఆటలు, సాంస్కృతిక రంగాల్లో రాణించాలని సూచించారు. ముందుగా అతిథులు రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాలీబాల్, కబడ్డీ పోటీలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, అటానమస్ డిజాస్టర్ రెస్పాన్స్ సిస్టం, రోబోటిక్స్ తదితర నూతన ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కళాశాల డైరెక్టర్ విజయ్‌కుమార్, సుబ్బారావు, ప్రిన్సిపల్ కొల్లా నాగశ్రీనివాసరావు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకర్మ
అనురాగ అప్యాయతలను పంచి, మమ్మలను ఉన్నతులుగా తీర్చిదిద్దిన మీరు భౌతికంగా మా నుండి దూరమైనా... మీ జ్ఞాపకాలను ఎన్నటికీ మరువలేము. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య: ఆర్ల గన్నెమ్మ
కుమారులు: ఆర్ల శ్రీనివాసరావు, ఆర్ల జయశంకర్
మరియు కుటుంబ సభ్యులు
కీ॥శే. ఆర్ల రంగారావు గారు
SBI కాలనీ, గుంటూరు ★ మరణం: 12-2-2026
పెద్దకర్మ: ది.22-2-2026 ఆదివారం ఉ॥ 10 గం.లకు 'సూర్యదేవర కళ్యాణ మండపం', నవభారత్‌నగర్, రింగ్‌రోడ్, గుంటూరు నందు జరుగును. కావున తెలియజేయటమైనది.
సెల్: 89780 36659

# గుంటూరు పశ్చిమ

## 3, 4 తేదీల్లో ఉద్యోగినులకు ఆటల పోటీలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 3, 4 తేదీల్లో ఏపీ ఎన్జీవోస్ హోంలో ఉద్యోగినులకు ఆటల పోటీలు జరుగుతాయని సంఘ జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 7 వరకు ఉద్యోగినులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మార్చి 8న మహిళా దినోత్సవ సభ, పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం ఉంటుందని తెలిపారు.

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 14, వంగ 22, బెండ 26, పచ్చిమిర్చి 44, కాకర 46, బీర 40, క్యాలీఫ్లవర్ 26, క్యాబేజి 18, క్యారెట్ 27, దొండ 42, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుళ్లు 34, దోస 29, సొర 15, పొట్లకాయ 25, అరటికాయ 10, పెద్ద చిక్కుళ్లు 43, చామదుంప 22, బీట్‌రూట్ 28, మునగ 15, కీరదోసకాయ 40, బీన్స్ 65, క్యాప్సికం 60, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 55, అల్లం 75, వెల్లుల్లి 155, పండుమిర్చి 60. -న్యూస్‌టుడే, పట్టాభిపురం

**మేమున్నాం.. మీకు తోడుగా..** 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

? శ్రీనివాసరావుపేట 6లైన్‌లో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. - స్థానికులు, శ్రీనివాసరావు పేట
✔ పారిశుద్ధ్య సిబ్బందితో పూడిక తీయిస్తాం. -పాపారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, జీఎంసీ
? శ్రీరంగనాథ్ సైడ్ కాలువలో పూడిక చేరి దోమలు వ్యాప్తిస్తున్నాయి.
✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి తగు చర్యలు తీసుకుంటాం. - అంగడి రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్, జీఎంసీ

## సాంకేతికతతో సమస్యల పరిష్కారం

నగరపాలక సంస్థ: సమాజంలో ఉన్న వాస్తవ సమస్యలకు సాంకేతికతతో పరిష్కారాలు కనుగొనేలా కృషి చేయాలని డీఈవో సలీంబాషా పేర్కొన్నారు. శుక్రవారం పరీక్ష భవన్‌లో కంప్యూటర్ సైన్స్ టీచింగ్ ఎక్సలెన్స్ కోడింగ్ (సీఎస్‌టీఈ) హ్యాకథాన్ నిర్వహించారు. - న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

# అక్షరాల తోటలో తెలుగు సేద్యం

న్యూస్‌టుడే - గుంటూరు సాంస్కృతికం, పట్టాభిపురం

నిత్య జీవితంలో మాతృభాష పలచనైపోతోంది. తరాలు మారేకొద్దీ అచ్చమైన తెలుగు పదాలు అదృశ్యమైపోతున్నాయి. పరాయి భాషా పదాలే పెదాలపై నాట్యమాడుతున్నాయి. తెలుగును బతికించుకోవడానికి.. అందులోని మాధుర్యాన్ని పదుగురికి పంచేందుకు ఎంతోమంది కృషి చేస్తూనే ఉన్నారు. శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా భాషా సేవకుల గురించి తెలుసుకుందాం...

### పిల్లలకు తెలుగు పదాల సొంపు తెలియాలని..

వంగిపురపు శారదాదేవి

అమ్మ పాడే జోల పాటలో చక్కని తెలుగు పదాల సొంపు ఉండేది. లాలిపాటలు, ఆడవిడుపు పాటలు, సామెతలు, జాతీయాలు అన్నింటిలోనూ చక్కటి తెలుగు ఉండి పిల్లలకు తెలిసి పెరుగుతుండేది. నేటి తరం తల్లులకు ఇలాంటివేవీ రావు. అమ్మమ్మలు, నాయనమ్మల దగ్గర పిల్లలు పెరిగే పరిస్థితి తక్కువే. అందుకే మాతృభాష మాధుర్యం పిల్లలకు దూరమవుతోంది. ఈ విషయాన్ని గమనించిన ఉపాధ్యాయిని వంగిపురపు శారదాదేవి ముందు తరాల వారికి తెలుగు సరిగా అందాలన్న ఆశతో రచనా వ్యాసంగం మొదలుపెట్టారు. ప్రస్తుతం ఆదివి తక్కెళ్లపాడు జడ్పీ హైస్కూల్‌లో ఆమె పని చేస్తున్నారు. ఆంగ్ల ఉపాధ్యాయిని అయినప్పటికీ తెలుగు భాష, సంస్కృతులపై ఉన్న మమకారంతో పాఠశాల స్థాయి పిల్లలకు కావాల్సిన కథలు, ఆటవెలదులు సంబంధించిన పాటలు, గేయాలు రాశారు. వీటిని బాలలకు చెబుతున్నప్పుడు.. వారు గ్రహించే తీరు ఆమెకు మరింత ప్రోత్సాహాన్నిచ్చింది. దీంతో మామిడి పిందెలు, చేతవెన్నముద్ద వంటి కథలు, పాటల సంపుటాలు ప్రచురించారు. ఆమె ఎక్కడ పని చేసినా ఆయా పాఠశాలల్లో పిల్లలకు ఆ పుస్తకాలను పంచి తెలుగు భాషపై ఆసక్తి పెంపొందేలా కృషి చేస్తున్నారు.

### తెలుగు ఉపాధ్యాయుడి స్ఫూర్తితో....

సయ్యద్ జానీ బాషా

తెలుగు భాషపై మక్కువతో కవిత్వంలో పట్టు సాధించారు వాణిజ్య పన్నుల శాఖలో సీనియర్ అసిస్టెంట్ జానీ బాషా. అంతేకాదు.. మాతృభాషపై ఆసక్తి ఉన్న వారికి సొంత ఖర్చుతో పుస్తకాలు కొనిచ్చి వారిని ప్రోత్సహిస్తున్నారు. ఏడో తరగతిలో ఉన్నప్పుడు తెలుగు ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి తెలుగును శ్రావ్యంగా చదువుతుండేవారని, ఆయన స్ఫూర్తితో తెలుగుపై మంచి పట్టు సాధించాలని నిర్ణయం తీసుకున్నానని జానీ బాషా చెప్పారు. అప్పటి నుంచి నిత్యం తెలుగు పదాలు, పద్యాలు చదవడం, రాయడం చేస్తూ వచ్చారు. తెలుగు భాషను శ్రావ్యంగా చదివి వినిపించడం ప్రాక్టీసు చేయటం దినచర్యగా చేసుకున్నానని చెప్పారు. ఒకవైపు వాణిజ్యపన్నులశాఖలో ఉద్యోగం చేస్తూనే మరో వైపు కళాభారతి పేరుతో సాంస్కృతిక ఉత్సవాలు, కవి సమ్మేళనాల్లో తెలుగు సేవ చేస్తున్నారు. 2000 సంవత్సరంలో తెనాలిలో జరిగిన కళాభారతి కళాపరిషత్ నిర్వహించిన జిల్లాస్థాయి కవితా పోటీల్లో ప్రథమ స్థానం సాధించారు. 2008లో తెనాలిలో నిర్వహించిన జిల్లా స్థాయి కవితా పోటీల్లో ఉత్తమ బహుమతి కైవసం చేసుకున్నారు. 2004లో నెల్లూరు రచయితల సంఘం నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ బహుమతి సాధించారు. 2009, 2012 సంవత్సరాల్లో ఆయన కవితలు విజయవాడ ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసారమయ్యాయి.

## 1న ఏపీ ప్రభుత్వ వాహన డ్రైవర్ల కేంద్ర సంఘం ఎన్నికలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వ వాహనాల డ్రైవర్ల కేంద్ర సంఘం ఎన్నికలు మార్చి 1వ తేదీన జరగనున్నాయి. ప్రస్తుత కార్యవర్గం పదవీ కాలం ముగియడంతో ఎన్నికల నిర్వహణ చేపట్టనున్నారు. ఎన్నికల అధికారిగా ఆర్.కొండయ్య వ్యవహరిస్తారు. ఈ నెల 22న నామినేషన్లు స్వీకరిస్తారు. పరిశీలన, ఉపసంహరణ, పోటీలో తుది అభ్యర్థుల ప్రకటన అనంతరం మార్చి 1న ఎన్నికలు నిర్వహిస్తామని కొండయ్య తెలిపారు.

## కారుణ్య విధానంలో ఇద్దరికి ఉద్యోగాలు

జిల్లాపరిషత్తు: కారుణ్య విధానంలో ఇద్దరికి ఆఫీస్ సబార్డినేట్లుగా ఉద్యోగ నియామకపత్రాలను జిల్లాపరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అందజేశారు. జిల్లాపరిషత్తు క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు, డిప్యూటీ సీఈవో సీహెచ్.కృష్ణ, గణాంక అధికారి పి.శామ్యూల్‌పాల్, 'ఎ' విభాగం పరిపాలన అధికారి నిర్మలభారతి పాల్గొన్నారు.

## పనిభారంతో మానసిక ఒత్తిడి అనుభవిస్తున్నాం

కొవ్వొత్తుల ర్యాలీలో సచివాలయ కార్యదర్శులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమాన్ని పరిరక్షించాలని వార్డు కార్యదర్శులు ప్రభుత్వాన్ని కోరారు. అధిక పనిభారం, నిరంతర ఒత్తిడితో వ్యక్తిగత జీవిత సమతుల్యత దెబ్బతిని అనేకమంది ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటూ శుక్రవారం నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమిషనర్ మయూర్ అశోక్, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుకు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులు మాట్లాడుతూ ఒకే సమయంలో అనేక బాధ్యతలు అప్పగిస్తున్నారని, దీని వల్ల సమస్యలు వస్తున్నాయన్నారు. పనిగంటల తర్వాత సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు.

## అన్న క్యాంటీన్లకు ఆహార సరఫరాపై దృష్టి పెట్టండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని అన్న క్యాంటీన్లకు సరఫరా అవుతున్న ఆహారాన్ని కమిటీ సభ్యులు పర్యవేక్షించి లోపాలు గుర్తిస్తే ట్రస్ట్ దృష్టికి తీసుకురావాలని ఏపీ అన్న క్యాంటీన్ చారిటబుల్ ట్రస్ట్ సీఈవో వంశీధర్ పోతుల కోరారు. కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశాల మేరకు శుక్రవారం నగరంలోని అన్న కాంటీన్ల నిర్వహణపై కమిటీలతో కౌన్సిల్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. వంశీధర్ మాట్లాడుతూ రూ.5కే రుచికరమైన ఆహారం పేదలకు అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాటిని ప్రారంభించారన్నారు. మౌలిక వసతుల్లో లోపాలు గుర్తిస్తే సంబంధిత అధికారులకు, ఆహారంలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎవరైనా పుట్టిన రోజు, ప్రత్యేక రోజుల్లో క్యాంటీన్లలో ఆహారానికి అయ్యే ఖర్చులు ఇచ్చేలా ప్రోత్సహించాలన్నారు. దాతల పేర్లు క్యాంటీన్ బోర్డులో అందరికీ తెలిసేలా రాయించాలన్నారు. సమావేశంలో నోడల్ అధికారి, ఉపాసెల్ పీవో సింహాచలం పాల్గొన్నారు.

## బార్ తొలగించాలని వినతి

గోరంట్ల, న్యూస్‌టుడే: అమరావతి రోడ్డులోని అంబేడ్కర్ నగర్ మసీదు ఎదురుగా ఏర్పాటు చేస్తున్న బార్‌ను తొలగించాలని అంబేడ్కర్‌నగర్ మసీద్ ఎ మురాద్ అధ్యక్షుడు జోమామ్‌ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. బార్ అండ్ రెస్టారెంట్‌ను అక్కడ ఏర్పాటు చేయకుండా చూడాలని ఇటీవల అధికారులకు వినతిపత్రం అందించినట్లు చెప్పారు. విద్యాసంస్థలు, ప్రార్థన మందిరాలకు దూరంగా మద్యం దుకాణాలు ఉండాలని నిబంధనలు చెబుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్కడ ఏర్పాటు చేస్తున్న బార్‌ను తొలగించాలన్నారు.

## సభకు ఆటంకం కలిగించడానికే వైకాపా సభ్యుల రచ్చ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: నిరాధార ఆరోపణలు చేయడం, దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం వైకాపా నాయకులకే చెల్లిందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ధ్వజమెత్తారు. గుంటూరులో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎంతో పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసి పాపం మూటకట్టుకున్నారని, ఇదే విషయాన్ని సిట్ సైతం స్పష్టం చేసిందని తెలిపారు. ఈ అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి, సభలో చర్చలకు ఆటంకం కలిగించడానికి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి వైకాపా సభ్యులు రచ్చ చేస్తున్నారన్నారు. 35 ఏళ్లుగా ఎటువంటి మచ్చ లేకుండా నడుస్తున్న హెరిటేజ్ సంస్థపై జగన్ అక్కసును వెళ్లగక్కుతున్నారని మండిపడ్డారు. హెరిటేజ్‌కు, తితిదేకు ఎటువంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు.

## అంబటికి వైకాపా నేతల పరామర్శ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సిద్ధార్థనగర్‌లోని నివాసంలో మాజీ మంత్రి అంబటి రాంబాబును పలువురు వైకాపా నేతలు శుక్రవారం పరామర్శించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు లింగంశెట్టి ఈశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, నాయకులు దాసరి రాము పరామర్శించారు.

## రాళ్ల దారిలో రాకపోకలెలా?

విష్ణునగర్‌లో కంకర రాళ్లపైనే వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: విష్ణునగర్ నుంచి టెలికం నగర్‌కు వెళ్లే రహదారిపై ఉన్న కంకరతో వాహనదారులు, పాదచారులు పాట్లు పడుతున్నారు. సిమెంటు రోడ్డు వేసేందుకు ప్రతిపాదించడంతో గుత్తేదారు నెలల కిందట కంకర తోలి వదిలేశారు. పైన డస్ట్ వేయడంతో వాహనాలు వెళ్లేటప్పుడు బూడిదతోపాటు దుమ్ము పైకి లేచి వెనుక వచ్చే వారిపై పడుతోంది.

## ఒరిగిన స్తంభం.. వెళ్లాలంటే భయం

మహాత్మాగాంధీనగర్ 2వలైన్ గెలాక్సీ బార్ వెనుక రోడ్డు నుంచి కొత్తకాలనీకి వెళ్లేదారిలో విద్యుత్తు స్తంభం(92పి/40) ప్రమాదకర స్థితిలో ఒరిగింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు ఈ విద్యుత్తు స్తంభాన్ని సరిచేసి ప్రమాదాన్ని నివారించాలని స్థానికులు, వాహనచోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

## రోడ్డుపై గుట్టలు.. పట్టించుకునేవారేరి..!

కోదండరామయ్యనగర్ 2వ లైన్ నుంచి శ్రీనివాసరావుపేటకు వెళ్లేదారిలో భవన నిర్మాణ సామగ్రి, వ్యర్థాలను రహదారి వెంట నిల్వ చేశారు. ఈ మార్గంలో నిత్యం వందలమంది వాహనచోదకులు ప్రయాణిస్తుంటారు. రాత్రివేళ రాకపోకల సమయంలో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుంటూరు పశ్చిమ

## కల్వర్టు పైకి.. రోడ్డు దిగువకు..

అన్నపూర్ణనగర్‌లో కల్వర్టు పైన ఉంటే.. రోడ్డు దిగువన ఉండడంతో వాహనాలపై రాకపోకలకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కల్వర్టు నుంచి వాహనాలు కిందకు దిగేటప్పుడు, రోడ్డు నుంచి కల్వర్టు ఎక్కేటప్పుడు వేగ నియంత్రణకు ఇక్కట్లకు గురవుతున్నారు. రోడ్డు పల్లంలో ఉండడంతో గుంతలు పడి వాహనాలను నియంత్రించడం కష్టంగా మారింది. జీఎంసీ అధికారులు దృష్టి పెట్టి పరిస్థితిని చక్కదిద్దాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు(గుంటూరు)

## ఎన్‌సీసీతో క్రమశిక్షణ.. దేశభక్తి

క్యాడెట్ రవిని అభినందిస్తున్న బ్రహ్మం, ప్రిన్సిపల్ కామేశ్వరశాస్త్రి

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: ఎన్‌సీసీతో క్రమశిక్షణ, దేశభక్తి అలవడతాయని టీజేపీఎస్ కళాశాల పాలకమండలి అధ్యక్షుడు పోలిశెట్టి శ్యామ్ సుందర్ తెలిపారు. దిల్లీలోని గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న కళాశాల విద్యార్థి, క్యాడెట్ వేల్పుల రవిని శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో కార్యదర్శి, కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం, మేజర్ పి.కుమార్ రాజా, ప్రిన్సిపల్ బీవీహెచ్ కామేశ్వరశాస్త్రి, పీజీ కళాశాల ప్రిన్సిపల్ అనిత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మిర్చియార్డు పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా శుక్రవారం నగరంలో నిర్వహించిన ర్యాలీలో నూతన ఛైర్మన్ కుర్రా అప్పారావు, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, ప్రవీణ్, మేయర్ రవీంద్ర తదితరులు

## కేంద్ర విధానాల్లో సామాజిక న్యాయం ఎక్కడ?

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కేంద్రం కార్పొరేట్లకు ఇచ్చిన రుణ మాఫీ, రాయితీల విలువ రూ.20 లక్షల కోట్లు కాగా.. దేశంలోని రైతాంగానికి ఒక్క రూపాయి అప్పు మాఫీ చేయలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొత్తపేటలోని కార్యాలయంలో 'సంపద పునః పంపిణీతో సామాజిక, ఆర్థిక న్యాయం' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈశ్వరయ్య మాట్లాడారు.

## ఆక్రమణల చెరలో బస్‌షెల్టర్‌లు

పూలమార్కెట్ బస్ షెల్టర్ కూలిపోయి ఇలా..

గుంటూరు నగరంలో ప్రయాణికుల కోసం ఏర్పాటుచేసిన బస్‌షెల్టర్లు ప్రైవేటు వాహనాల పార్కింగ్ కేంద్రాలుగా మారాయి. ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉండేందుకు కాస్త చోటైనా లేకుండా వాహనాలతో నింపేశారు. దీంతో ప్రయాణికులు షెల్టర్‌లోకి వెళ్లే మార్గం లేకపోవడంతో రహదారిపై ప్రమాదకరంగా నిలబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఆర్టీసీ బస్టాండ్, ఎన్టీఆర్ కూడలి తదితర ప్రాంతాల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది. పూలమార్కెట్ వద్ద షెల్టర్ కూలిపోయినా పట్టించుకోవడం లేదు. నగరపాలక సంస్థ అధికారులు బస్‌షెల్టర్లు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఒరిగిన షెల్టర్‌ను పటిష్ఠపర్చాలని ప్రయాణికులు కోరుతున్నారు. - ఈనాడు అమరావతి

ఆర్టీసీ బస్టాండ్ బస్ షెల్టర్ వద్ద కిరాయి వాహనాల పార్కింగ్

## బ్రహ్మోత్సవాలు ప్రారంభం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కృష్ణానగర్ ఒకటో లైనులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో ధనకుదరం సీతారామానుజాచార్యుల ఆధ్వర్యంలో 80వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. విఘ్నేశ్వర ఆరాధన, విష్వక్సేన పూజ, కలశారాధన నిర్వహించారు. అనంతరం లక్ష్మీనరసింహ స్వామికి విశేషాభిషేకాలు, లక్ష్మీనారాయణ హవనం, తిరుమంజన సేవ, విశేష హారతులు చేశారు. సాయంత్రం హనుమద్వాహనంపై లక్ష్మీనారాయణుల తిరువీధి ఉత్సవం వైభవంగా సాగింది.

## వైభవంగా కల్యాణ మహోత్సవం

రాజ్యలక్ష్మీ సమేత నరసింహ స్వామి కల్యాణం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: మారుతినగర్‌లోని కంచి కామకోటి పీఠ మారుతీ దేవాలయం 40వ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం నిత్య హోమాలు, బాలసువాసిని పూజలు, లక్ష మోదక హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాజ్యలక్ష్మీ సమేత నరసింహస్వామి కల్యాణ మహోత్సవం జరిగింది. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా అభయ్ హిందూ సేన వ్యవస్థాపకులు రాధామనోహర్ దాస్ ఆధ్యాత్మిక ఉద్దీపన విశేషాలపై ప్రసంగించారు. కార్యక్రమాలను కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు. తొలుత గుంటూరు శ్రీపీఠం అధిపతి పరశివానంద భారతీస్వామి జ్యోతి వెలిగించి కార్యక్రమాలను ప్రారంభించారు.

## ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గంలో మూడు పదవులు ఏకగ్రీవం

నామినేషన్ ఉపసంహరణ పత్రాలు స్వీకరిస్తున్న ఎన్నికల అధికారి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ ఎన్టీఆర్ స్టేడియం స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గం ఎన్నికకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ శుక్రవారం ముగిసింది. కార్యదర్శి పదవికి ఇద్దరు, 14 మంది కార్యనిర్వాహక సభ్యుల (11 మంది పురుషులు, ముగ్గురు మహిళలు) స్థానాలకు పోటీలో ఉన్నారని ఎన్నికల అధికారి, డీసీ సీహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఉపాధ్యక్షుడిగా దామా మహేశ్వరరావు, సహకార్యదర్శిగా పాకనాటి ఉమామహేశ్వరరావు, కోశాధికారిగా కండె కాంతారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. మిగిలిన పదవులకు మార్చి 1న ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ ఉంటుందని, అనంతరం ఫలితాలు వెల్లడిస్తామని వివరించారు.

## 22న నగరానికి ముఖ్యమంత్రి చంద్రబాబు

పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 22న నగరంలో పర్యటించనున్న నేపథ్యంలో శుక్రవారం జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తపాల శాఖ ఉన్నత ఉద్యోగులతో కలిసి తపాలా శాఖ గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనంలో పాల్గొంటారన్నారు. కార్యక్రమానికి వచ్చే ఉద్యోగులకు పార్కింగ్, వేదిక నిర్మాణం తదితర అంశాలను తనిఖీ చేశారు. ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో కె.శ్రీనివాసరావు, ఏఎస్పీ జి.వి.రమణమూర్తి, డీఎస్పీలు అజీజ్, బి.శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సెమీస్‌కు చేరిన చందూస్ కప్

ఆటగాళ్లను పరిచయం చేసుకుంటున్న కిట్స్ కళాశాల ఛైర్మన్ సుబ్బారావు

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: కళాశాల అధ్యాపకుల కోసం జేకేసీ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న చందూస్ సిల్వర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ సెమీస్ దశకు చేరుకుంది. జేకేసీ, ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలల మైదానాల్లో జరిగిన పోటీల్లో విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, ఎస్ఆర్ఎం-బి, ఎస్ఆర్‌కేఆర్-ఎ, ఆర్కే ఇంజినీరింగ్ కళాశాల జట్లు ప్రత్యర్థులపై విజయాలు నమోదు చేసుకున్నాయి.

## విద్యార్థులు.. తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలి

బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి, ఛైర్మన్ వైవీ ఆంజనేయులు

తాడికొండ, న్యూస్‌టుడే: విద్యార్థులు మంచి ప్రవర్తనతో నడుచుకుని తల్లిదండ్రుల కలల నిజం చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సూచించారు. మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో శుక్రవారం 'జాతీయ స్థాయి ఉద్ఘోష్ - 2కే26' పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. బెంగళూరుకు చెందిన ఫైస్క్వేర్ టెక్నాలజీ సీఈవో శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఏఐ రాకతో ఉద్యోగాలు తగ్గిపోతాయని భయపడాల్సిన అవసరం లేదని, కొత్త అవకాశాలు తలుపుతడతాయన్నారు. కళాశాల ఛైర్మన్ వైవీ.ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం వెలికితీసేందుకు ప్రతి ఏటా ఈ పోటీలు నిర్వహిస్తుంటామన్నారు. కళాశాల కరస్పాండెంట్ వై. సుజిత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు, ఆటలు, సాంస్కృతిక రంగాల్లో రాణించాలని సూచించారు. ముందుగా అతిథులు రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాలీబాల్, కబడ్డీ పోటీలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, అటానమస్ డిజాస్టర్ రెస్పాన్స్ సిస్టం, రోబోటిక్స్ తదితర నూతన ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కళాశాల డైరెక్టర్ విజయ్‌కుమార్, సుబ్బారావు, ప్రిన్సిపల్ కొల్లా నాగ శ్రీనివాసరావు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సింహగర్జనను విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న ఆలా వెంకటేశ్వర్లు

గోరంట్ల, న్యూస్‌టుడే: బీసీవైపీ ఆధ్వర్యంలో బోడే రామచంద్రయాదవ్ ఈ నెల 22న తలపెట్టిన బీసీ సింహగర్జనను విజయవంతం చేయాలని బీపీ మండల సేన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. అమరావతి రోడ్డులోని కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గుంటూరులో నిర్వహించే సభకు హైకోర్టుకు వెళ్లి అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం తక్షణమే బీసీ జనగణన చేయాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో సంఘీయులకు తగిన ప్రాతినిధ్యం లేకుండా రాజకీయ పార్టీలు కుయుక్తులు పన్నుతున్నాయని, రాజ్యాధికారం దక్కేవరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా బీసీలంతా ఏకమై సింహగర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బహుజన డెమోక్రటిక్ పార్టీ జాతీయ అధ్యక్షుడు టెన్నిస్ రాయ్, బీసీ మహాజన సభ రాష్ట్ర అధ్యక్షుడు ఉగ్గం సాంబశివరావు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓర్సు ప్రేమరాజ్, బీసీవైపీ రాష్ట్ర మహిళా నాయకులు కె.చాముండేశ్వరి, వీవర్స్ వెల్ఫేర్ సమాఖ్య నాయకులు గుర్రం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ సీఈవో జ్యోతిబసుకు అభినందన

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖలో సీఈవోగా ఉద్యోగోన్నతి పొందిన జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసును జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, డిప్యూటీ సీఈవో సీహెచ్.కృష్ణ, గణాంక అధికారి పి.శామ్యూల్ పాల్‌తో పాటు 'ఎ' విభాగం పరిపాలన అధికారి నిర్మలభారతి అభినందించారు. జిల్లాపరిషత్తు కార్యాలయంలో శుక్రవారం విభాగాల ఏవోల ఆధ్వర్యంలో సిబ్బంది జ్యోతిబసును కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

**బహిరంగ ప్రకటన**

నా క్లయింటు గుంటూరు లోని బ్రాడీపేట 6/12వ లైను కాపురస్తులు ఆళ్లగడ్డ వెంకటేశ్వరరావు గారి కుమారుడు రామారావు గారి సంజాయిషి పొంది యావన్మందికి తెలియజేయడ మేమనగా.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ప్రప్రథమంగా తలతోటి జోసఫ్ గారికి విక్రయ దస్తావేజు నెం.571/1962రు ద్వారా సంక్రమించి అటుపిమ్మట వారి భార్య అయిన తలతోటి అన్నమ్మ గారికి సంక్రమింపజేసి 1966 సం॥లో స్వర్గస్తులైనారు. అటుపిమ్మట తలతోటి అన్నమ్మ గారు తన జీవిత కాలంలో ఒక రిజిష్టర్డు వీలునామాను వ్రాయించి ది.11.11.1998 న దస్తావేజు నెం.442/1998రుగా రిజిష్టరు చేయించి సదరు వీలునామా ద్వారా వారి యిరుపురు కుమారులైన పరిశుద్ధ వరప్రసాదరావు మరియు యేసుదేవ రాజు గార్లకు సదరు ఆస్తిలో చెరిసగం భాగం చెందజేసి సదరు వీలునామాకు ఎటువంటి మార్పులు, చేర్పులు, రద్దులు పరచకనే ది.24.09.2005న కాలం చేసియున్నారు. అటుపిమ్మట సదరు వీలునామా ద్వారా తన సగభాగం గురించి సదరు తలతోటి జోసఫ్ మరియు అన్నమ్మల గారి కుమారుడైన తలతోటి పరిశుద్ధ వరప్రసాదరావు తన జీవితకాలంలో ది.20.08.2011న ఒక వీలునామాను వ్రాయించి సదరు దస్తావేజును నెం.334/2011రుగా రిజిష్టరు చేయించి వారికి గల ఆస్తిలోని సగభాగం వారి సోదరుడైన యేసుదేవ రాజు సంక్రమింపజేసి సదరు వీలునామాకు ఎటువంటి మార్పులు, చేర్పులు, రద్దులు పరచకనే ది.24.09.2005న కాలం చేసియున్నారు. అటుపిమ్మట తలతోటి యేసుదేవ రాజు తనకు పై విధంగా సంక్రమించిన ఆస్తిని తన పేరుని మునిసిపల్ రికార్డులో నమోదు చేయించుకొని తన అవిచ్ఛిన్న స్వాధీన అనుభవంలో అనుభవించుచూ సదరు ఆస్తులను విక్రయించ దలచి సదరు ఆస్తిపై ఏటువంటి దావా, తగాద, పేచీలు, వగైరాలు ఏమియు లేవని చెప్పి నమ్మించి విక్రయించదలచగా నా క్లయింట్లు సదరు దిగువ షెడ్యూల దాఖల ఆస్తిని కొనుగోలు చేయదలచి సంప్రదింపులు జరుపుచున్నారు. కావున యావన్మందికి తెలియజేయడ మేమనగా యీ ప్రకటన వెలువడిన 7 రోజులలోపు ఎవరికైన దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి దావా, తగాదా, తనఖా, పేచీ లేదా ఇతరత్రా క్లయిములు వున్న యెడల సదరు విషయమునకు సంబంధించిన పత్రములతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు. ఒకవేళ ఎవరు సంప్రదించని యెడల సదరు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నిష్ప్రేఛిభరితమైన ఆస్తిగా పరిగణించి నా క్లయింటు సదరు ఆస్తి కొనుగోలు చేయు నిమిత్తం గురించి తగు నిర్ణయం తీసుకొనగలరు. అటుపిమ్మట వచ్చిన క్లయిములేమియు నా క్లయింటును గాని సదరు ఆస్తిని గాని బైండు చేయజాలవు అని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

**ఆస్తి షెడ్యూలు**

గుంటూరు డి॥ గుంటూరు సబ్.డి॥ గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన గుంటూరు సిటీ, బ్రాడీపేట పాత వార్డు నెం.2, క్రొత్త వార్డు నెం.2, బ్లాకు నెం.2, టౌన్ సర్వే నెం.67, 68రు,, ప్లాటు నెం.42, చ.గ.284.5లు స్థలము యిందులోని డోరు నెం.5-95-23/1రు, అసిస్మెంటు నెం.9566రు గల మేడ యిల్లునకు హద్దులు:- తూర్పు : మిసెస్ పి.ఇ.డానియల్ గారి నెం.46రు ప్లాటు హద్దు - అ.40లు. దక్షిణం: ఆర్.డి.జోసఫ్ గారి నెం.43రు ప్లాటు హద్దు - అ.64 లు. పడమర: రోడ్డు హద్దు - అ.40లు. ఉత్తరం: బూసి కృపానందం గారి నెం.41రు ప్లాటు హద్దు -అ.64 లు.

Date : 20-02-2026

జి.శాయికృష్ణ శ్రీనివాస్, టి.విజయ్ మోహన్
అడ్వకేట్స్, డోర్ నెం.5-50-88, 5/13, బ్రాడీపేట, గుంటూరు


(c) eenadu

## అజ్ఞాతంలోకి ఎమ్మెల్సీ అనంతబాబు దంపతులు

ఈనాడు, కాకినాడ: డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు మెడకు ఉచ్చు బిగుసుకుంది. ఇప్పటికే ఆయన భార్యను విచారించేందుకు సిట్ నోటీసు జారీచేసిన నేపథ్యంలో అరెస్టు చేస్తారేమో అని హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన ఆమె... పోలీసులకు కనిపించకుండా పరారీలో ఉన్నారు. మరోవైపు సిట్ అనుబంధ ఛార్జిషీట్ వేయడం, సుప్రీంకోర్టు వేగంగా ట్రయల్స్ చేపట్టాలని ఆదేశించడంతో ఎమ్మెల్సీ అనంతబాబు కూడా శుక్రవారం నుంచి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. గన్‌మెన్‌కు సమాచారం ఇవ్వకుండానే ఎక్కడికో వెళ్లిపోయారు. దీంతో వారు ఈ విషయాన్ని అల్లూరి జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం.

## నేడు వినుకొండలో సీఎం చంద్రబాబు పర్యటన

వినుకొండ, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా వినుకొండలో సీఎం చంద్రబాబు శనివారం పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 12.40 గంటలకు వినుకొండకు చేరుకుంటారు. పట్టణంలోని ఎన్ఎస్పీ మైదానంలో నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. స్వచ్ఛరథాలను ప్రారంభించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. మధ్యాహ్నం 3.05 గంటలకు తెదేపా కార్యకర్తలతో సమావేశమవుతారు. 4.35 గంటలకు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను పరిశీలిస్తారు. తిరిగి 5.15 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి ఉండవల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

## పలు జిల్లాలకు వర్ష సూచన

ఈనాడు, విశాఖపట్నం: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం స్థిరంగా కొనసాగుతోంది. దీని ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశమున్నందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతుందని అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శని, ఆదివారాల్లో వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడొచ్చని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రాష్ట్రంలో ఎండ తీవ్రత పెరుగుతోంది. పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి.

## లాసెట్-26కు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీ పీజీ లాసెట్-26కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లాసెట్ కన్వీనర్, మహిళా వర్సిటీ న్యాయవిభాగం ఆచార్యులు సీతాకుమారి తెలిపారు. 3, 5 సంవత్సరాల ఎల్ఎల్‌బీ, రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు అభ్యర్థులు వచ్చేనెల 12లోపు దరఖాస్తు చేసుకోవాలని, అపరాధ రుసుముతో మార్చి 28 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మే 4న ప్రవేశ పరీక్ష ఉంటుందని, వివరాలకు https://cets.apsche.ap.gov.in/ వెబ్‌సైట్‌ను పరిశీలించాలని ఆమె సూచించారు.

# నాడు నీరుగార్చి.. నేడు నిగ్గుతేల్చి..

### సుబ్రహ్మణ్యం హత్యకేసులో దాచేసిన 'అనంత' నిజాలు

ఈనాడు, కాకినాడ: కాకినాడకు చెందిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యాన్ని హత్యచేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన కేసు విచారణను వైకాపా హయాంలో పోలీసులు ఉద్దేశపూర్వకంగానే నీరుగార్చారు. ప్రధాన నిందితుడు, వైకాపా ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ (అనంతబాబు), ఆయన భార్య లక్ష్మీ దుర్గ అలియాస్ రోజాపై ఉన్న ఆధారాలు బయటపడకుండా చేశారు. హత్యలో ఇతరుల ప్రమేయం, కేసు నిరూపణకు సాంకేతిక సాక్ష్యాలను సేకరించలేదు. తాజాగా సిట్ విచారణలో ఇవన్నీ వెలుగులోకి వచ్చాయి. అప్పటి సీసీటీవీ ఫుటేజీలను సేకరించి విశ్లేషించారు. దీంతో నిందితురాలిగా అనంతబాబు భార్యను చేర్చి కేసులు నమోదు చేశారు.

**కేసు తారుమారు చేయాలని..**

2022 మే 19 రాత్రి పదిగంటల సమయంలో ఎమ్మెల్సీ అనంతబాబు తన దగ్గర డ్రైవర్‌గా పనిచేసి మానేసిన సుబ్రహ్మణ్యాన్ని కారులో తీసుకువెళ్లి తీవ్రంగా కొట్టి చంపారు. తొలుత రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని పన్నాగం పన్ని మృతుని తల్లిదండ్రులకు అదే చెప్పారు. సుబ్రహ్మణ్యం ఒంటిపై గాయాలు చూసి అది హత్యేనని వారు నిలదీయడం, ఎస్సీ సంఘాల ఆందోళనలతో సర్పవరం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేశారు. సాక్షుల విచారణ, శరీరంపై 31 గాయాలు, అంతర్గతంగా మరో మూడు తీవ్ర గాయాలున్నట్లు పంచనామా నివేదిక ఉన్నా.. తానే హత్య చేశానని అనంతబాబు ఒప్పుకొంటే తప్ప కేసు నమోదు చేయలేదు. ఎమ్మెల్సీకి ఇంకొందరు సాయం చేశారని,

అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గ అలియాస్ రోజా

వారిని అరెస్టు చేయాలని సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు ఫిర్యాదుచేసినా పోలీసులు పట్టించుకోలేదు.

**సీసీటీవీ ఫుటేజీలు మాయం**

హత్య జరిగిన మూడు రోజులకు గానీ కేసు నమోదు చేయలేదు. అప్పటికే అనంతబాబు నివాసముండే శంకర్ టవర్స్ అపార్ట్‌మెంట్‌లో కొన్ని సీసీటీవీ ఫుటేజీలను మాయం చేశారు.

★ గతంలో వివిధ ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల నుంచి 60 ఫుటేజీలు సేకరించారు. 18 మాత్రమే.. అవీ విజయవాడలోని ప్రాంతీయ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. దృశ్యాలు నాణ్యంగా లేకపోవడం, చీకటిగా ఉండడంతో పూర్తిస్థాయిలో విశ్లేషించలేదని, కొంత సమాచారమే ఇవ్వగలమని వారు తెలిపారు. ఆధునిక పరికరాలున్న సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపకుండా పోలీసులు నాన్చారు.

★ కేసు విచారణ, నిరూపణకు అవసరమైన సెల్ టవర్ డంప్‌లు, సీడీఆర్‌లు తీసుకోలేదు. లోపభూయిష్టంగా ఛార్జిషీట్ వేశారు.

**వందల గంటల వీడియోలు వడబోస్తే..**

కీలకమైన సీసీటీవీ ఫుటేజీలను సిట్ సేకరించింది. హత్యకు ముందు, తర్వాతి రోజుల దృశ్యాలన్నీ వందల గంటలుండగా నిశితంగా పరిశీలించి హైదరాబాద్, చెన్నై సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అనంతబాబు, ఆయన భార్య కలిసి హత్య జరిగిన ప్రదేశం, అనంతరం అపార్ట్‌మెంట్‌లో ఉన్నట్లు శాస్త్రీయ నివేదిక ఇచ్చింది.

**ఫోరెన్సిక్ అధికారులు ఏం చెప్పారంటే..**

★ సుబ్రహ్మణ్యం శరీరంపై చీలికలు, దెబ్బలున్నాయి. రెండు మూడు బలమైన వస్తువులతో దాడి చేశారు.

★ భుజం దగ్గర చేతి గోళ్ల రక్కులున్నాయి.

★ హత్యలో ఇద్దరు ముగ్గురు పాల్గొనే అవకాశం ఉంది.

★ తీవ్రగాయాలు, షాక్, భయం, ఒత్తిడి కలిసి మరణానికి దారితీసి ఉండొచ్చు.

**ఆది నుంచి నిర్లక్ష్యమే**

సుబ్రహ్మణ్యం హత్యకేసులో అప్పటి పోలీసులు ఆది నుంచి నిర్లక్ష్యంగానే వ్యవహరించారు. సుప్రీం కోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, డీఎస్పీ భీమారావు, సీఐ మురళీకృష్ణలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనే అంశం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. అప్పటి ఎస్పీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 'ఎమ్మెల్సీ అనంతబాబు గారు క్షణికావేశంలో సుబ్రహ్మణ్యాన్ని నెట్టడం వల్ల అపార్ట్‌మెంట్ డ్రైనేజీలో పడడంతో తలకు ఇనుపగ్రిల్ తగిలి చనిపోయాడు' అని నమ్మబలికే ప్రయత్నం చేశారు. మృతుని శరీరంపై గాయాలు ఎక్కువగా ఉండడంతో కుటుంబసభ్యులు, దళిత సంఘాల ఆందోళనలతో హత్యకేసుగా మార్చారు. ఇప్పుడు వాళ్లంతా చిక్కుల్లో పడ్డారు.

ప్లకార్డులతో ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, గ్రామస్థులు

# భారతి సిమెంట్ పరిశ్రమ వద్ద కాంట్రాక్టు ఉద్యోగులు, రైతుల ధర్నా

### న్యాయం చేయకపోతే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక

కమలాపురం, న్యూస్‌టుడే: భారతి సిమెంట్ పరిశ్రమ కోసం భూములు కోల్పోయిన రైతులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం న్యాయం చేయకపోతే సహించమని.. ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని గ్రామస్థులతోపాటు కాంట్రాక్ట్ ఉద్యోగులు హెచ్చరించారు. వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం మండలం నల్లింగాయపల్లె వద్ద ఉన్న భారతి సిమెంట్ పరిశ్రమ ఎదుట శుక్రవారం వారంతా ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములు కోల్పోయిన బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన వారికి డిపాజిట్ డబ్బులు ఇవ్వాలని.. దత్తత గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని ప్లకార్డులతో నినాదాలు చేశారు. నియోజకవర్గ తెదేపా నాయకులు మద్దతు తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్మికులు, రైతుల ఆందోళన కొనసాగింది. 2016 నుంచి 2025 వరకు పలు మార్లు ధర్నా చేసి పరిశ్రమ యాజమాన్యానికి వినతిపత్రాలు ఇచ్చినా సమస్యలు పరిష్కరించలేదని వాపోయారు. కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని యాజమాన్యానికి ఇటీవల డిమాండ్ నోటీసు ఇచ్చామని పరిష్కరించకపోగా పది మంది కాంట్రాక్టు ఉద్యోగులను సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు వైకాపా నాయకులు పరిశ్రమ యాజమాన్యానికి మద్దతుగా పరిశ్రమలోనికి వెళ్లేందుకు యత్నించగా కార్మికులు, రైతులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు జోక్యం చేసుకుని వారిని బయటకు పంపడంతో వ్యవహారం సద్దుమణిగింది. సమాచారం అందుకున్న పరిశ్రమ డైరెక్టర్ జేజే రెడ్డి అక్కడికి చేరుకుని కాంట్రాక్టు కార్మికులు, రైతులతో మాట్లాడారు. వినతిపత్రం స్వీకరించారు. పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో పరిశ్రమ మేనేజర్ భార్గవరెడ్డి. మండల కన్వీనర్లు రాఘవరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, గంగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మల్లారెడ్డి, మాజీ సర్పంచి బోగాది, నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు వేదికగా అమరావతి

### • 2వ అఖిల భారత పోలీస్ సౌత్‌జోన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభంలో హోంమంత్రి అనిత

క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న జట్ల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న హోంమంత్రి వంగలపూడి అనిత. చిత్రంలో డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, క్రీడల విభాగం ఐజీ కేవీ మోహన్‌రావు

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు వేదికగా నిలుస్తుందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. రాజధానిలో నిర్మించబోయే క్రీడా నగరం (స్పోర్ట్స్ సిటీ) వీటన్నింటికీ ప్రధాన కేంద్రం కానుందని పేర్కొన్నారు. 2వ అఖిల భారత పోలీస్ సౌత్‌జోన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్ మైదానంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనిత మాట్లాడుతూ.. నిత్యం శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో తలమునకలయ్యే పోలీసు, భద్రతా బలగాల సిబ్బందిలో క్రీడాస్ఫూర్తిని చాటడానికి, శారీరక, మానసిక ఉల్లాసానికి ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మహిళా పోలీసులకు కూడా ఇదే తరహాలో ప్రత్యేకంగా స్పోర్ట్స్‌మీట్ ఏర్పాటు చేయాలని డీజీపీకి సూచించారు. అనంతరం డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ.. పోలీసు దళాల ఐక్యత, క్రమశిక్షణకు ప్రతీకగా ఈ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ నిలుస్తుందన్నారు. ఈ పోటీలకు ఆతిథ్యమివ్వడం ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖకు గొప్ప గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొనబోయే జట్ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. కార్యక్రమంలో శాంతిభద్రతల విభాగం అదనపు డీజీ మధుసూదనరెడ్డి, క్రీడల విభాగం ఐజీ కేవీ మోహన్‌రావు, డీఐజీ అన్బురాజన్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

**మొత్తం 10 జట్లు.. 5 రోజులు పోటీలు**

★ ఈ క్రికెట్ పోటీల్లో మొత్తం 10 జట్లు పాల్గొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవుల పోలీసు జట్లు, ఎన్ఎస్‌జీ, ఐటీబీపీ విభాగాలకు చెందిన జట్లు తలపడనున్నాయి. మూలపాడులోని ఏసీఏ మైదానంలో ఈ నెల 24 వరకూ మొత్తం 5 రోజుల పాటు ఈ పోటీలు కొనసాగనున్నాయి.

★ తొలి రోజైన శుక్రవారం ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ జట్ల మధ్య జరిగిన మొదటి మ్యాచ్‌లో అండమాన్ నికోబార్.. కర్ణాటక, ఐటీబీపీ జట్ల మధ్య జరిగిన రెండో మ్యాచ్‌లో కర్ణాటక జట్లు గెలుపొందాయి.

# ఎవరికీ బర్డ్ ఫ్లూ సోకలేదు

- 54 నమూనాల్లోనూ నెగెటివ్ ఫలితమే
- వైద్యారోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడి

ఈనాడు, అమరావతి: చిత్తూరు, అన్నమయ్య జిల్లాలతోపాటు రాష్ట్రంలో ఎక్కడా మనుషులకు బర్డ్ ఫ్లూ సోకలేదని వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు. చిత్తూరు జిల్లాలో ఓ యువకుడికి బర్డ్ ఫ్లూ సోకిందనే ప్రచారం వాస్తవం కాదని, ఎవరూ ఆందోళన చెందొద్దని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆ వ్యక్తితో పాటు అనుమానిత లక్షణాలున్న 54 మంది నమూనాలను తిరుపతిలోని స్విమ్స్ వైరాలజీ ల్యాబ్‌లో పరీక్షిస్తే అన్నీ నెగెటివ్ అని ఫలితం వచ్చిందని వెల్లడించారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో కోళ్లకు వచ్చిన బర్డ్ ఫ్లూ మనుషులకు రాకుండా చర్యలు చేపట్టామన్నారు. ప్రభావిత ప్రాంతాల్లోని కోళ్ల ఫారాల్లో పనిచేసేవారికి మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ముందస్తుగా చిత్తూరు, మదనపల్లె ఆసుపత్రుల్లో ప్రత్యేక పడకలు సిద్ధం చేశామన్నారు. సరైన రీతిలో ఉడికించి వండిన కోడి మాంసం, గుడ్లు తినడం సురక్షితమేనని కమిషనర్ తెలిపారు.

# స్వచ్ఛ రథం వాహనాల ప్రారంభం నేడు

### వినుకొండలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

జిల్లా పరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 30 మండలాల్లో స్వచ్ఛ రథాల సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు 'స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఈనెల 21న శనివారం వినుకొండలో వీటిని ప్రారంభించనున్నారు. ఉమ్మడి జిల్లాలో 57 మండలాలకు 52 చోట్ల స్వచ్ఛ రథాల ద్వారా ఘన వ్యర్థాలు సేకరించేందుకు జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేయడంలేదు. తెనాలి, కొల్లిపర మండలాల్లో తర్వాత ప్రారంభిస్తారు. మిగిలిన 52 మండలాల్లో ఇప్పటికే 22 చోట్ల వీటిని వినియోగిస్తున్నారు.

**ఇక్కడ విజయవంతం కావడంతో..** గుంటూరు జిల్లా గ్రామీణ గుంటూరు మండలంలో 2025, జులైలో స్వచ్ఛ రథాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న పాత సామగ్రి, ఇనుము, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ సీసాలు, స్టీల్, అల్యూమినియం తదితర వస్తువులను స్వచ్ఛ రథం వాహనాల సిబ్బందికి అందజేస్తే వాటికి విలువ కట్టి సబ్బులు, టూత్‌పేస్టులు, ఉల్లిపాయలు, ఇతర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో జిల్లాలో దశల వారీగా మరో 21 మండలాల్లో అమలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పీఆర్ అధికారులను ఆదేశించడంతో కొన్ని జిల్లాల్లో ప్రారంభించారు.

**50 మండలాల్లో..:** సీఎం చంద్రబాబు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 30 మండలాలు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 20 మండలాల్లో స్వచ్ఛ రథాలను వినుకొండలో శనివారం ప్రారంభించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. జడ్పీ సీఈవో జ్యోతిబసు రెండు జిల్లాల నుంచి వాహనాలను వినుకొండ ఎన్ఎస్‌పీ గ్రౌండ్‌కు తీసుకొచ్చేలా చూడాలని చెప్పారు. ప్రజల నుంచి సేకరించిన పాత సామగ్రికి ఆపరేటర్లే ధర కట్టి వస్తువులు అందజేస్తారు.

**ఐదుగురికి సన్మానం:** ఉత్తమ పనితీరు కనబర్చిన స్వచ్ఛ రథాల ఆపరేటర్లను సన్మానించనున్నారు. పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి, దాచేపల్లి, గురజాల, వినుకొండ మండలాలతో పాటు కృష్ణా జిల్లా బాపులపాడు మండలం స్వచ్ఛ రథం ఆపరేటర్లను సన్మాన గ్రహీతల జాబితాలో చేర్చారు.

# సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తాం

సహకార బ్యాంకు కార్యాలయం వద్ద పీఏసీఎస్ ఉద్యోగుల నినాదాలు

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: ఏపీ వ్యవసాయ సహకార ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సహకార సంఘాల ఉద్యోగులు, ఐకాస నాయకులు సమ్మెలో భాగంగా బ్రాడీపేటలోని సహకార బ్యాంకు కార్యాలయాల వద్ద శుక్రవారం ఐదో రోజు నిరసన కొనసాగించారు. ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు మొవ్వా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఖజానాకు భారం కాని సమస్యలు పరిష్కరించడంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. నాలుగు నెలలుగా శాంతియుతంగా నిరసనలు, ధర్నాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం, అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం దారుణమన్నారు. జీవో 36, ఉద్యోగుల గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేయాలని, ప్రతి ఉద్యోగికి రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించాలని, 2019 తర్వాత సహకార సంఘాల్లో చేరిన సిబ్బందిని వెంటనే రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగినేని కిశోర్, బాషా, మెట్టు శేషగిరిరావు, జగదీష్, సభ్యులు పాల్గొన్నారు.

# ఆ సంతకం.. అసలైనదేనా?

### మునిరాజా అప్పు ఇచ్చినట్లుగా ఉన్న ప్రామిసరీ నోటుపై దృష్టి

ఈనాడు - అమరావతి:

అసెంబ్లీ కార్యాలయం సహాయ సెక్షన్ అధికారి (ఏఎస్‌వో) మునిరాజా కేసులో పోలీసులు వేగాన్ని పెంచారు. తన ఇంటిని దక్కించుకునేందుకు సహోద్యోగులతో కలసి కుట్రపన్నాడనీ, తన సంతకాన్ని సైతం ఫోర్జరీ చేశాడని బాధితురాలు పోలీసులకు అందజేసిన ప్రామిసరీ నోటుపై దృష్టి సారించారు. ఇందులో సాక్షులుగా రవిపాల్, హరిబాబు, జుబేదా సంతకాలు చేసినట్లు ఉంది. బాధితురాలు చెబుతున్నట్లు అది నకిలీదా? అనే కోణంలో లోతుగా విచారణ చేస్తున్నారు. అందులో మునిరాజా రెండు రూపాయల వడ్డీకి రూ.52 లక్షలు ఇచ్చినట్లు రాసి ఉంది. సంతకం అసలైనదా? కాదా? అని నిర్ధారించుకునేందుకు ఎఫ్ఎస్ఎల్‌కు పంపనున్నట్లు తెలిసింది. దీనిపైనా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిందితుడి నెల జీతం రూ.60-70 వేలు ఉంటుంది. అయినా ఇంత పెద్దమొత్తంలో అప్పుగా ఇవ్వడంపై నిజానిజాలను పరిశీలిస్తున్నారు. ఈ ప్రామిసరీ నోటును అడ్డం పెట్టుకుని నిందితుడు కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నట్లు బాధిత మహిళ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంత పెద్ద మొత్తాన్ని మునిరాజా నగదు రూపంలో ఎలా ఇచ్చాడనేది అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది. నిందితుడు ప్రభుత్వ ఉద్యోగి కూడా అయినందున ఈ కేసులో ఏసీబీ జోక్యం చేసుకుంటే మరిన్ని వివరాలు బయటకు వచ్చే వీలుంది.

☛ నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న నిందితుడు మునిరాజా అస్వస్థతకు గురయ్యాడు. గుండె ఆపరేషన్ చేయించుకోవడంతో జైలులో అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో జైలు అధికారులు భద్రత నడుమ తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నాడు.

## తుళ్లూరులో సీఆర్డీఏ ఉద్యోగ మేళా 26న

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ సమన్వయంతో ఏపీ సీఆర్డీఏ ఆధ్వర్యంలో ఈనెల 26న తుళ్లూరులో ఉద్యోగ మేళా జరగనుంది. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఈ మేళా ద్వారా ఐ.టి, డిజిటల్ మార్కెటింగ్, కన్‌స్ట్రక్షన్, బ్యాంకింగ్, ఎలక్ట్రానిక్స్ తయారీ, టెక్నికల్ ఫీల్డ్ సర్వీసెస్ వంటి విభాగాల్లో 500కు పైగా ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ★ పది, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. ఎంపికైన వారికి విజయవాడ, అమరావతి, గుంటూరు, మంగళగిరి, విశాఖపట్నం, హోసూరు, తమిళనాడు తదితర ప్రాంతాల్లో ఉద్యోగాలు ఉంటాయి.

★ ఆసక్తి ఉన్న అభ్యర్థులు నైపుణ్యం వెబ్‌సైట్‌లో ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంది. విద్యార్హత పత్రాలు, ఆధార్ తదితర గుర్తింపు పత్రాలు, బయోడేటాతో జాబ్ మేళాకు హాజరు కావాల్సి ఉంటుంది. పూర్తి వివరాల కోసం సీఆర్డీఏ ఫెసిలిటేటర్‌లను లేదా శ్రీకర్ 99634 25999 నంబరుకు కాల్ చేయవచ్చు.

## భావితరాలకు కాలుష్య రహిత జీవనాన్ని అందిద్దాం



మాట్లాడుతున్న కృష్ణయ్య

తుళ్లూరు, న్యూస్‌టుడే: పర్యావరణాన్ని రక్షించి భావితరాలకు కాలుష్య రహిత జీవనాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్ డా.పి.కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం అమరావతిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 'పర్యావరణ కాలుష్యం, పరిరక్షణ' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణయ్య వర్సిటీ ఉద్యోగులు, అధ్యాపకులు, ఇంజినీరింగ్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించి గాలి, నీరు, భూమి కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అమరావతి నిర్మాణంలో భారీ వృక్షాల సంఖ్య తగ్గి పోకుండా చర్యలు తీసుకోవాలని బయోడైవర్సిటీ విభాగం దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. వర్సిటీ చేపట్టిన పర్యావరణ హిత పరిశోధనలను వీసీ ఆచార్య సతీష్ కుమార్ వివరించారు. అనంతరం డా.కృష్ణయ్య, సీఈఈ రాజశేఖర్, పర్యావరణ విభాగం ఇంజినీర్ నజీమా బేగంలను సన్మానించారు.

## రజక వర్గీయుల సమస్యలు పరిష్కరించండి

నిరసన తెలుపుతున్న రజక సంఘీయులు, నాయకులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: రజక వృత్తిదారులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో అసెంబ్లీకి బయలుదేరడంతో పోలీసులు వారిని ఉండవల్లి కూడలిలో శుక్రవారం అడ్డుకున్నారు. తొలుత తాడేపల్లిలోని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరారు. ఉండవల్లి కూడలికి వచ్చేసరికి పోలీసులు వారిని అడ్డుకోవడంతో రహదారిపై బైఠాయించారు. తమ డిమాండ్ల సాధన కోసం అసెంబ్లీ ముట్టడికి వెళ్లాల్సిందేనంటూ రజక వృత్తిదారులు రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులకు, వృత్తిదారులకు వాగ్వాదం చోటు చేసుకుంది. రహదారిపై బైఠాయించిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రజకులకు సామాజిక రక్షణ చట్టం అమలు చేయాలన్న తమ డిమాండ్‌ను సాధించుకునేందుకు వెళుతుంటే అడ్డుకోవడం ఏంటని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాస్కరయ్య, అధ్యక్షుడు గుణశేఖర్, ఉపాధ్యక్షుడు వల్లభాపురం వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రజక కార్పొరేషన్‌కు బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించాలని కోరారు. 50 ఏళ్లు నిండిన రజకులకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత రమేష్‌కుమార్ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న సూపరింటెండెంట్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి గుంటూరులోని రాజేంద్రనగర్‌కు చెందిన ముప్పవరపు రమేష్‌కుమార్, మాధవీలత దంపతులు రూ.5,01,116 విరాళం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ సత్యనారాయణ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## తాళ్లాయపాలెం పీఠాధిపతిపై కేసు కొట్టివేత

నరసరావుపేట లీగల్: రాజధాని అమరావతి ప్రాంతంలోని తాళ్లాయపాలెంలో శ్రీశైవ క్షేత్ర పీఠాధిపతి శివస్వామిపై గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసు కొట్టివేస్తూ పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రధాన జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి గురువారం తీర్పు ఇచ్చారు. 2018లో మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ ఘాట్ రోడ్డులోని పార్కు వద్ద అన్యమతస్తుల చిహ్నాలు ఏర్పాటు చేశారని శివస్వామి, మరికొందరు ఆందోళన చేసి ప్రజలకు అసౌకర్యం కలిగించారని ఆయనతో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదైంది. విచారణలో నేరం రుజువు కాకపోవటంతో కేసు కొట్టివేస్తూ కోర్టు తీర్పు వెల్లడించినట్లు హిందూ లాయర్స్ ఫోరం కోఆర్డినేటర్ గుండా రాజేష్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా శ్రీనివాసరావు

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా కాకుమాను శ్రీనివాసరావును ప్రభుత్వం నియమించింది. మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడిగా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న ఆయనకు పదోన్నతి లభించింది. రైతులకు కనీస మద్దతు ధర కల్పించే అంశంలో కీలకమైన మార్కెటింగ్ శాఖలో అయిదేళ్లుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అయిదేళ్లుగా ఖాళీగా ఉన్న డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ పోస్టులో శ్రీనివాసరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## స్నేహితుడి వేధింపులు.. యువతి బలవన్మరణం

తాడేపల్లి: స్నేహితుడే ఆ యువతి పాలిట కాలయముడయ్యాడు. వ్యక్తిగతంగా ఉన్న ఫొటోలను మార్ఫింగ్ చేసి అందరికీ షేర్ చేస్తానని బెదిరిస్తూ వేధింపులకు పాల్పడ్డాడు. ఏం చేయాలో దిక్కుతోచని ఆ యువతికి లోకాన్ని వీడడమే మార్గంగా కనిపించింది. తాడేపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తాడేపల్లి పరిధిలోని పోలకంపాడులో ఉంటున్న మీనాక్షి (20) మంగళగిరిలోని ఓ డిగ్రీ కళాశాలలో బీఏ మొదటి ఏడాది చదువుతోంది. ఆమెకు అక్కడే చదువుతున్న యర్రబాలెం గ్రామానికి చెందిన రహీంతో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో తాను చెప్పినట్టు వినకపోతే ఇద్దరూ వ్యక్తిగతంగా దిగిన ఫొటోలు మార్ఫింగ్ చేసి అందరికీ షేర్ చేస్తానని మీనాక్షిని ఆ యువకుడు వేధిస్తున్నాడు. నెల రోజులుగా అతడి బాధను భరిస్తూ వస్తున్న ఆ యువతి తీవ్ర మనస్తాపానికి గురైంది. విషయాన్ని కొద్ది రోజుల కిందట మీనాక్షి తల్లిదండ్రులకు తెలపగా.. ఆందోళన వద్దని, ఆ యువకుడితో మాట్లాడతామని వారు భరోసా ఇచ్చారు. ఇంతలో సదరు యువతి ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఘటనా ప్రదేశాన్ని ఎస్ఐ సాయికుమార్ పరిశీలించి మృతదేహాన్ని మంగళగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## 'బీసీల ఐక్యత దెబ్బతీసేందుకు ప్రయత్నం'

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: బీసీల ఐక్యతను చూసి ఓర్వలేక ఈ నెల 22న తలపెట్టిన 'బీసీ సింహగర్జన మహాసభ' జరగకుండా పోలీసుశాఖను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం అనేక కుట్రలు చేసిందని బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ ఆరోపించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట బీసీ సింహగర్జన సభాప్రాంగణంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. సభకు అనుమతులు నిరాకరించేందుకు చివరి వరకు ప్రయత్నించారని, చివరికి హైకోర్టు జోక్యంతోనే అనుమతులు వచ్చాయన్నారు. బీసీ రక్షణ చట్టం, రాజధాని ప్రాంతంలో బీసీల అభివృద్ధికి 1000 ఎకరాల భూమి, బీసీ కార్పొరేషన్లకు నిధులు, సమగ్ర కులగణన, విద్య, ఉద్యోగ, చట్టసభల్లో 44శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్లతో సభలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించనున్నట్లు తెలిపారు. బీసీలలో ఐక్యతను దెబ్బతీసేందుకు ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు.



మాట్లాడుతున్న రామచంద్రయాదవ్

### మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

| | |
|---|---|
| వచ్చిన బస్తాలు: | 76,748 |
| అమ్మకాలు: | 85,937 |
| నిల్వలు: | 17,482 |

**నాన్ ఏసీ కామన్ వెరైటీ** (క్వింటా రూ..ల్లో)

| | |
|---|---|
| 334 | 13,500-20,000 |
| నంబర్ 5 | 13,500-22,000 |
| 273 | 14,000-23,000 |
| 341 | 14,000-23,000 |

**నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ**

| | |
|---|---|
| తేజ | 13,000-17,500 |
| బాడిగ | 14,000-24,000 |
| దేవనూరు డీలక్స్ | 15,500-24,500 |
| ఆర్మ్మార్ | 13,000-16,500 |

**ఏసీ కామన్ వెరైటీ**

| | |
|---|---|
| 334 | 13,000-19,500 |
| నంబర్ 5 | 13,000-20,500 |
| 341 | 14,000-22,500 |
| సూపర్ 10 | 13,500-22,500 |

**ఏసీ స్పెషల్ వెరైటీ**

| | |
|---|---|
| తేజ | 13,000-17,000 |
| బాడిగ | 14,000-23,000 |
| తాలు | 7,500-11,500 |

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

(c) eenadu

**రంజాన్ వేళలు**
ఇఫ్తార్: (శనివారం) సాయంత్రం: 6.16
సహరి: (ఆదివారం) ఉదయం: 5.10

## సూపరో.. సూపరు..

సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన సిద్ధార్థ-2026 ఆద్యంతం ఆకట్టుకుంది. ఆదిపుర్షలు, ఫ్లాష్‌మాబ్, యువత కేరింతల మధ్య కళాశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. - కానూరు, న్యూస్‌టుడే

## సేంద్రియ.. ప్రకృతిసాగు మేళాల ఏర్పాట్లపై సమీక్ష

**ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** ఈ నెల 21న ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెంలో సేంద్రియ మేళా, 22న విజయవాడ జెడ్పీ స్టేడియంలో ప్రకృతి వ్యవసాయ మేళా నిర్వహించనున్నారు. ఆర్గానిక్ రైతోత్పత్తుల ఏర్పాట్లపై కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం వర్చువల్‌గా సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయంపై విస్తృత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రైతు-నిపుణుల పరస్పర చర్చా వేదికల ద్వారా సందేహాల నివృత్తితో పాటు, మేధోమథనానికి అవకాశం కల్పించినట్టు వివరించారు. సమీక్షలో రెవెన్యూ, ప్రకృతి వ్యవసాయ విభాగం, ఉద్యాన తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాలువలకు 2,858 క్యూసెక్కుల నీరు

**ఎన్టీఆర్ కలెక్టరేట్:** ప్రకాశం బ్యారేజీ నుంచి పంట కాలువలకు శుక్రవారం 2,858 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. తూర్పు ప్రధాన కాలువకు 502, పశ్చిమ కాలువకు 2,212, గుంటూరు చానల్‌కు 144 క్యూసెక్కులు విడుదల చేశారు. తూర్పు కాలువ నుంచి కేఈబీ కాల్వకు 302, బందరు కాల్వకు 200 క్యూసెక్కుల చొప్పున ఇస్తున్నారు.

## సాగర్ జలాల విడుదలకు వినతి

**ఎన్టీఆర్ కలెక్టరేట్:** 'నాగార్జున సాగర్ ఎడమ కాలువ రెండు, మూడు జోన్లలో వేసిన ఆరు తడి పంటలు ఎండి పోతున్నాయి. తెలంగాణ నుంచి తక్షణమే సాగర్ జలాలు విడుదల చేయించి పంటలు సంరక్షించండి. రైతులను ఆదుకోండి' అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని ఎన్.ఎస్.పి. ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కొల్లి వీరబాబు, వైస్-ఛైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ తదితరులు కోరారు. నగరంలోని విడిది కార్యాలయంలో శుక్రవారం మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఆళ్ల మాట్లాడుతూ.. మూడో జోన్‌కు 14 టీఎంసీల నీటి కోటా ఉండగా, ఇప్పటి వరకు 3 టీఎంసీలను మించి రాలేదని అన్నారు. తీవ్ర నీటి ఎద్దడి దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ సరిహద్దు 101 కిలో మీటరు వద్ద 15 రోజులు నిరాటంకంగా 1800 క్యూసెక్కుల జలాలు విడుదల చేయించాలని కోరారు. రెండో జోన్‌లోని మధిర, బోనకల్, డీవీఆర్ బ్రాంచి కాల్వలకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయించి, వరి పంటను రక్షించాలని అన్నారు. దీనిపై మంత్రి స్పందించి సాగర్ జలాల విడుదలకు ఆదేశాలు జారీ చేసినట్టు ఆళ్ల తెలిపారు. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాలకు చెందిన డీసీ ఛైర్మన్లు గండ్ర ప్రసాద్, కఠారి కోటేశ్వరరావు, సీహెచ్.సుభాష్, ఇ.గోపాలరావు, ఆర్. చంద్రశేఖర్, ఇ.శోభన్‌బాబు, కానూరు హనుమంతరావు పాల్గొన్నారు.

# మత్తుకు చిక్కొద్దు.. చిక్కుల్లో పడొద్దు

### డ్రగ్స్, బెట్టింగ్స్, రుణ యాప్‌లతో జాగ్రత్త

ఈనాడు, అమరావతి
– కానూరు, న్యూస్‌టుడే

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఈగల్ ఎస్పీ నగేష్‌బాబు, ఇగ్నో డిప్యూటీ డైరెక్టర్, సైకాలజిస్ట్ బి.ప్రసాద్‌బాబు, కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి.భూలక్ష్మి, 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్.కె.కిశోర్‌కుమార్

**మా**దక ద్రవ్యాల బారినపడి యువత జీవితాలను కోల్పోతున్నారని ఈగల్ ఎస్పీ కె.నగేష్‌బాబు ఆందోళన వ్యక్తం చేశారు. తొలుత సరదాగా ఆరంభించి.. తర్వాత మత్తు నుంచి బయటకు రాలేనంతగా.. కూరుకుపోతున్నారన్నారు. కష్టపడి చదివి.. మంచి కొలువులు సాధించిన వాళ్లూ మత్తులో కూరుకుపోయి.. భవితే లేకుండా చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. 'ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో పోరంకిలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో.. 'మాదక ద్రవ్యాలు, బెట్టింగ్, రుణ యాప్‌లతో భవిష్యత్తు అంధకారం' అంశంపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈగల్ ఎస్పీ నగేష్‌బాబు, ఇగ్నో డిప్యూటీ డైరెక్టర్, సైకాలజిస్ట్ బి.ప్రసాద్‌బాబు, కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి. భూలక్ష్మి, 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సిహెచ్.కె.కిశోర్‌కుమార్ పాల్గొన్నారు. ప్రస్తుతం.. మాదక ద్రవ్యాలు, బెట్టింగ్, రుణ యాప్‌లతో విద్యార్థుల జీవితాలు ఎలా చిన్నాభిన్నం అవుతున్నాయి.. విద్యార్థులు, వారి కుటుంబాలు ఎలా కుంగిపోతున్నాయో వివరించారు.

**సరదాగా ఆరంభం.. జీవితాలు చిన్నాభిన్నం..**

★ జీవితంలో ప్రయత్నిస్తే ఏ అలవాటు నుంచైనా బయటపడొచ్చు కానీ.. మాదక ద్రవ్యాల బారినపడితే మాత్రం అంత తేలికగా బయటకు రాలేరు. డ్రగ్స్ అనేది భయంకరమైన అలవాటు. ★ మానవ వనరులతోనే దేశ, రాష్ట్ర పురోభివృద్ధి సాధ్యం. అందుకే.. యువతరాన్ని కబళిస్తున్న డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించాలని ప్రభుత్వం ఈగల్‌ను ఏర్పాటు చేసింది. ప్రతి కళాశాలలో విద్యార్థులతో ఈగల్ క్లబ్‌లను పెడుతున్నాం. ★ మంచి, చెడులపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత గురువులు, తల్లిదండ్రులదే. ★ 'ఈనాడు' ఆధ్వర్యంలో ఇలాంటి సదస్సులు చాలా అవసరం. ★ విద్యార్థులకు సరైన ఆలోచనా విధానం ఉండాలి. లేదంటే దారితప్పే వీలుంది. ★ ఏటా రూ.2 కోట్ల ప్యాకేజీతో కొలువు సాధించిన ఓ కుర్రాడు.. స్నేహితుల ప్రోత్సాహంతో సరదాగా డ్రగ్స్‌కు అలవడి.. జీవితాన్ని పాడుచేసుకున్నాడు. ఇలాంటి ఉదంతాలు చూస్తే.. చాలా బాధేస్తోంది.

కె. నగేష్‌బాబు
ఈగల్ ఎస్పీ

**చట్టాలు కఠినం..**

★ ఒకసారి డ్రగ్స్ కేసులో పేరు నమోదైతే.. జీవితాంతం వెంటాడుతుంది. ఉద్యోగాలు, పాస్‌పోర్ట్, వీసా రావు. డ్రగ్స్ విక్రయించే వారితోపాటు బంధువులు, స్నేహితుల ఆస్తులు, బ్యాంక్ ఖాతాలన్నీ సీజ్ చేస్తారు.

**ప్రతి విద్యార్థీ ఈగల్ అంబాసిడర్...**

★ ప్రతి విద్యార్థి ఈగల్ అంబాసిడర్‌గా మారాలి. ★ డ్రగ్స్ గురించి ఎలాంటి సమాచారం తెలపాలన్నా, ఎవరినైనా వీటి బారి నుంచి రక్షించాలన్నా.. 1972కు ఫోన్ చేసి తెలపండి. ★ సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయి. భయపడక్కర్లేదు.

**జీవితాలను కబళిస్తాయ్... భద్రం మిత్రమా..**

విద్యార్థులు తెలిసీ తెలియక బెట్టింగ్, రుణయాప్‌ల బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. స్నేహితులు, పరిసరాల ప్రభావం, హార్మోన్ల అసమతుల్యతతో బలహీనులై.. మత్తు, బెట్టింగ్స్, రుణ యాప్‌లకు అలవడుతున్నారు. ఒత్తిడి, ఆందోళనతో చివరికి మానసికంగా కుంగిపోతున్నారు. కొన్నిసార్లు పరిస్థితి విషమించి ఆత్మహత్యలకూ దారితీస్తోంది. విద్యార్థి దశలో డిప్రెషన్ ఎక్కువై.. చివరికి సంఘ వ్యతిరేక శక్తులుగా మారే ప్రమాదం ఉంది. అందుకే సరదాగానైనా.. మత్తు, బెట్టింగ్స్ జోలికి వెళ్లొద్దు. అవే జీవితాలను కబళిస్తున్నాయని గుర్తుపెట్టుకోండి.
– బి.ప్రసాద్‌బాబు, ఇగ్నో డిప్యూటీ డైరెక్టర్, సైకాలజిస్ట్

# హేళన మరిచి.. హేమాహేమీలుగా నిలిచి..

### సత్తాచాటిన కృష్ణా వర్సిటీ నెట్‌బాల్ జట్టు

న్యూస్‌టుడే, రుద్రవరం (మచిలీపట్నంరూరల్)

**ఆ**లిండియా స్థాయి నెట్‌బాల్ టోర్నమెంట్ అది. ఒక్క మ్యాచ్ కూడా గెలవలేరని హేళనలు.. కాకలు తీరిన క్రీడాకారిణులు లేరు.. ఆటలో నైపుణ్యానికి అప్పటి వరకు గుర్తింపే లేదు. ఈ పరిస్థితుల్లో బరిలోకి అడుగు పెట్టిన కృష్ణా యూనివర్సిటీ నెట్‌బాల్ జట్టు అదరగొట్టింది. జాతీయస్థాయిలో 60 యూనివర్సిటీల నుంచి పాల్గొన్న క్రీడాకారిణులతో తలపడి తృతీయ స్థానంలో నిలిచింది. ప్రవేశమే లేని ఆటలో రాణించి జాతీయ స్థాయిలో సత్తాచాటారు. గెలవాలనే కసి, రోజుకు 9గంటల సాధన వారికి గుర్తింపు తెచ్చింది.

కృష్ణా యూనివర్సిటీకి ఆలిండియా స్థాయిలో కబడ్డీ క్రీడలో మంచి గుర్తింపు ఉంది. క్రీడాకారులు జాతీయస్థాయిలో విజేతలుగా నిలిచే అవకాశం ఉంది. కబడ్డీ క్రీడ నిర్వహిస్తామని అడిగితే ఆలిండియా స్థాయి నెట్‌బాల్ పోటీలు నిర్వహించేందుకు అనుమతి లభించింది. జట్టును తయారు చేసుకోవటం, తర్ఫీదు ఇవ్వడం వంటి అంశాలతో పాటు నిర్వహణ బాధ్యత తలకెత్తుకున్నందుకు పోటీల్లో మెరుగైన స్థానం పొందడం సవాలుగా నిలిచింది.

నెట్‌బాల్ క్రీడను రాష్ట్ర విద్యార్థులు సీరియస్‌గా తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో తోటి యూనివర్సిటీల నుంచే హేళనలు ఎదురయ్యాయి. ఒక్క మ్యాచ్ గెలిచినా గొప్పే అంటూ పెదవి విరిచారు. కానీ అంచనాలను తలకిందులు చేస్తూ నాకౌట్‌లో నాలుగు జట్లపై, లీగ్‌లో రెండు జట్లపై విజయాలు సాధించిన కృష్ణా వర్సిటీ జట్టు జాతీయ స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచి విమర్శకులకు దీటైన జవాబునిచ్చింది.

జట్టును విజయాల బాట పట్టించడానికి కోచ్ శివరామ్ నడుం బిగించారు. తెల్లవారుజామున 5గంటల నుంచి ఉ.10గంటల వరకు మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7గంటల వరకు క్రీడాకారిణులకు కఠోర శిక్షణ ఇచ్చారు. శిక్షణతోనే శివరామ్ బాధ్యతలు తీరిపోలేదు. క్రీడాకారిణులకు అవసరమైన పౌష్టికాహారాన్ని అందించారు. గెలుపు కోసం వారిని మానసికంగా సిద్ధం చేశారు. చేరుకున్న స్థానంతో సంతృప్తి లభించినా జాతీయస్థాయి ఛాంపియన్ కావడం కష్టమేమీ కాదన్న ధైర్యాన్ని ఈ టోర్నమెంట్ నింపింది.

**రేయింబవళ్లు శ్రమించి..**

శివరాం, కోచ్

★ **క్రీడాకారిణులకు ఉజ్వల భవిష్యత్తు:** ఈ విజయంతో జట్టులోని కొందరు క్రీడాకారిణులకు ఖేలో ఇండియా జట్టులో చోటు దక్కుతుందని భావిస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపైనా రాణిస్తే వచ్చే గుర్తింపు వారి జీవితాంతం ఉపయోగపడుతుంది.

## అటైనా.. ఇటైనా.. ఏటిలోకే..

**ఆ** వంతెనకు రక్షణ గోడలు లేవు. కనీసం ప్రమాద సూచికలూ లేవు. ఆదమరిచారో తిన్నగా కాలువలోకే.. బాపులపాడు, నందివాడ మండలాలను కలుపుతూ ఆరుగొలను నుంచి రామాపురం వెళ్లే మార్గంలో అరిపిరాల వద్ద బుడమేరు కాలువపై ఉన్న పాత వంతెన ప్రమాదకరంగా మారింది. అక్కడ విద్యుద్దీపాలు లేవు. రాత్రివేళ వాహనాలు ఏమాత్రం పక్కకు వెళ్లినా కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి రక్షణ గోడలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. **-ఈనాడు, కృష్ణా**

## అద్దె ఖాతాల నిందితులకు 3 రోజుల కస్టడీ

**ఈనాడు - అమరావతి:** అద్దె ఖాతాల కేసులో నిందితులను.. కోర్టు కస్టడీకి ఇచ్చింది. ఈమేరకు నగరంలోని మూడో ఏజేసీజే కోర్టు శుక్రవారం ఉత్తర్వులిచ్చింది. ఇటీవల యనమలకుదురులో వెలుగుచూసిన మ్యూల్ ఎకౌంట్స్ వ్యవహారంలో అరెస్టయి రిమాండ్‌లో ఉన్న రవికుమార్ (ఏ1), స్టీవెన్ (ఏ2), బాజి (ఏ3), శివ దుర్గా ప్రసాద్ (ఏ4)లను సోమవారం నుంచి మూడు రోజులపాటు కస్టడీకి అనుమతించింది. నిందితుల నుంచి నేరానికి సంబంధించి మరిన్ని వివరాలు సేకరించాల్సి ఉందనీ, ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని ఇటీవల సైబర్ పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా దీనిపై న్యాయాధికారి తిరుమలరావు ఉత్తర్వులు ఇచ్చారు.

# స్పందిస్తే దాతలు... సమృద్ధిగా వసతులు

**ప్ర**భుత్వ పాఠశాలల విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలనేది విద్యా శాఖ లక్ష్యం. అందుకు ఉపాధ్యాయులను నియమించడంతో పాటు వసతులు కల్పించడమే కాకుండా వివిధ పథకాలు కూడా అమలు చేస్తోంది. ఇంకా కొన్నిచోట్ల మౌలిక సౌకర్యాల కొరత ఉంది. దాతల సహకారంతో ఆయా వసతులు కల్పించాలనే లక్ష్యంతో విద్యాంజలి-2 కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

**అందుబాటులో విద్యాంజలి పోర్టల్**

**సుమారు 2500 పాఠశాలలు...**

★ ఉమ్మడి కృష్ణా జిల్లాలో సుమారు 2500 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. దాదాపు రెండు లక్షల యాభై వేల మంది విద్యార్థులు చదువుతున్నారు.
★ బడులకు కావాల్సిన అదనపు గదులు, మరమ్మతులు, ఫర్నిచర్, సభా వేదికలు, క్రీడా మైదానాల అభివృద్ధి, వంట గదులు, సైన్స్ ల్యాబ్‌లు, సైకిల్ స్టాండ్ల నిర్మాణం, విద్యా సామగ్రి, టీవీ, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ఆర్వో ప్లాంట్లు తదితర వివరాలను ప్రధానోపాధ్యాయులు విద్యాంజలి పోర్టల్‌లో నమోదు చేయాలి.

ఇప్పటికే దీనిపై జిల్లా స్థాయిలో ఎంఈవోలు, విద్యా కమిటీ ఛైర్మన్లు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్‌పర్సన్లకు శిక్షణ ఇచ్చారు. వారంతా మండల స్థాయిలో ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

★ ముందుగా గ్రామస్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యా కమిటీ ఛైర్మన్లతో ప్రధానోపాధ్యాయులు సమావేశం నిర్వహిస్తారు. బడికి ఏ వసతులు కావాలి? ఆ పాఠశాలలో చదివి ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు ఎవరనేది గుర్తిస్తారు. వారితో మాట్లాడి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతారు.
★ ఎవరైనా స్పందిస్తే.. 'విద్యాంజలి' పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ కావాలి. వసతులు కల్పించడమే కాదు.. వివిధ రంగాల్లో స్థిర పడిన వారు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకోవచ్చు. దాతలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొనే అవకాశం ఉంటుంది.

**అందరూ భాగస్వాములే..**

పూర్వ విద్యార్థులు, దాతలు, ప్రవాసాంధ్రులను పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములను చేయాలన్నదే లక్ష్యం. ఫలితంగా మరిన్ని వసతులు సమకూరుతాయి. - ఎస్.అశోక్ బాబు, సమగ్ర శిక్షా ఏఎంవో

– విజయవాడ సిటీ, ఉయ్యూరు గ్రామీణం న్యూస్‌టుడే

# శిలాఫలకంపై.. కనిపించని ఎంపీ పేరు

✪ వివాదాస్పదంగా.. ఎస్పీ తీరు ✪ లోక్‌సభ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు..
✪ ఆగమేఘాలపై సాయంత్రానికి శిలాఫలకం తొలగింపు

**ఈనాడు, అమరావతి:** బాపులపాడు మండల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని హనుమాన్‌జంక్షన్‌లో శుక్రవారం ప్రారంభించారు. స్థానిక ఎంపీ వల్లభనేని బాలశౌరికి కనీసం సమాచారం ఇవ్వకపోగా.. ఆయన పేరు కూడా శిలాఫలకంపై రాయకుండా.. ప్రారంభోత్సవం చేసేశారు. కేవలం ఎమ్మెల్యే, ఎస్పీ, ఇతర పోలీసు అధికారుల పేర్లను మాత్రమే శిలాఫలకంపై ఏర్పాటు చేశారు. ప్రొటోకాల్ ప్రకారం కచ్చితంగా స్థానిక ఎంపీ పేరు శిలాఫలకంపై ఉండాలి. ఆయనకు సమాచారమిచ్చి.. కార్యక్రమానికి ఆహ్వానించాలి. కానీ ఇవేవీ చేయకపోవడంపై జనసేన శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కావాలనే ఎంపీ పేరును శిలాఫలకంపై వేయలేదని మండిపడ్డారు. ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు తీరు వివాదాస్పదంగా ఉందని నేతలు బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు.

**కలెక్టర్ బాలాజీకి తాఖీదు..** లోక్‌సభ ప్రివిలేజ్ కమిటీకి ఈ వ్యవహారంపై ఎంపీ వర్గీయులు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. జిల్లాలో ప్రొటోకాల్ సక్రమంగా అమలు జరిగేలా చూడాల్సిన కలెక్టర్ బాలాజీకి సైతం దీనిపై తాఖీదు వచ్చినట్లు సమాచారం. దీంతో ఆగమేఘాలపై శిలాఫలకాన్ని శుక్రవారం రాత్రి తొలగించారు. ఈ ఘటనపై రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను ప్రివిలేజ్ కమిటీ పిలిచి వివరణ కోరే వీలుంది.

ఎంపీ బాలశౌరి పేరు లేకుండా ఏర్పాటు చేసిన శిలాఫలకం

శుక్రవారం రాత్రి తొలగించారిలా..

**వేదికపైనే నిలదీసిన చలమలశెట్టి..**

జనసేన గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి చలమలశెట్టి రమేష్ ఈ కార్యక్రమం జరుగుతున్న వేదికపైనే ఎంపీ పేరు ఎందుకు లేదని.. పోలీసులను నిలదీశారు. ప్రొటోకాల్ పాటించకపోవడం సరికాదని స్పష్టం చేసి.. వేదిక దిగి వెళ్లిపోయారు. అనంతరం సమావేశం నిర్వహించి.. ఈ చర్యను ఎండగట్టారు. ఇలాంటి చర్యలు మానుకోవాలంటూ సూచించారు.

# ఉగాది రోజు అక్షరాభ్యాసాలు

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** ఉగాది పర్వదినాన చిన్నారులకు దేవాలయాల్లో సామూహిక అక్షరాభ్యాసాలు చేయించేందుకు నిర్ణయించినట్లు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు(హెచ్‌డీపీటీ) ఛైర్మన్ దాసరి శ్రీనివాసులు తెలిపారు. ఇంద్రకీలాద్రిపై మల్లికార్జున మహా మండపంలో శుక్రవారం నిర్వహించిన దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారులు, అర్చకుల సమాఖ్య సభ్యులు, ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి గుంటూరు జిల్లాల హెచ్‌డీపీటీ కోఆర్డినేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉగాది రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్నామన్నారు. దీప, ధూప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలను గుర్తించి ప్రతిరోజు దీపం వెలిగించే కార్యక్రమాన్ని కూడా రూపొందించామన్నారు. రానున్న గోదావరి, కృష్ణా పుష్కరాలు దృష్టిలో పెట్టుకొని నదీతీరంలో దేవతావృక్షాలను నాటే కార్యక్రమం కూడా సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈవో శీనానాయక్ మాట్లాడుతూ.. హెచ్‌డీపీటీ చేపట్టే ప్రజాహిత కార్యక్రమాలకు తమ దేవస్థానం సంపూర్ణంగా సహకరిస్తుందని చెప్పారు. దేవస్థానం తరపున ప్రచార రథాన్ని కూడా పంపేందుకు సిద్ధమని తెలిపారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్, పారిశ్రామికవేత్త వెలగపూడి గోపాలకృష్ణ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ చేపట్టే కార్యక్రమాలకు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో స్థానాచార్య శివప్రసాద శర్మ, హెచ్‌డీపీటీ కోఆర్డినేటర్ కొండలరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఛైర్మన్ శ్రీనివాసులు, పక్కన ఈవో శీనానాయక్, స్థానాచార్య శివప్రసాద శర్మ

## కొండపల్లి బొమ్మ పోటీతో కళాకారులకు ప్రోత్సాహం

**కొండపల్లి :** ఎన్టీఆర్ జిల్లా పరిపాలన, పర్యాటక శాఖ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సంయుక్తంగా కొండపల్లి బొమ్మల పోటీ- 2026 నిర్వహిస్తున్నారు. స్థానిక ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో జేసీ ఇలక్కియా మాట్లాడుతూ కళాకారులు 20, 21న దరఖాస్తులు సమర్పించాలని, 22 నుంచి మార్చి 8 వరకూ కళాకారులు రూపొందించిన బొమ్మలను అందజేయాలన్నారు. మార్చి 9న ఎంపిక చేసిన బొమ్మలను ప్రకటిస్తామని, బహుమతులు అందజేస్తామన్నారు.

# మొక్కవోని స్ఫూర్తి.. మురిపించే దీప్తి

రకరకాల మొక్కలతో ఉద్యానవనం

చెర్రీ

మియాజాకి మామిడి..

**జా**తీయ రహదారి పక్కన రెండెకరాల భూమి అంటే రూ.కోట్లలో విలువ ఉంటుంది. ఎవరైనా సరే దీనిని వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగించడమో, అద్దెకివ్వడమో చేస్తుంటారు. కానీ విశ్వహిందూ పరిషత్తు జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్‌కుమార్ మాత్రం ఈ స్థలం మొత్తాన్ని అరుదైన మొక్కలతో నందనవనంగా మార్చేశారు. ఖరీదైన చైనా రకం బోన్సాయ్ మొక్కల దగ్గర నుంచి మన ప్రాంతంలో అరుదుగా ఉండే రుద్రాక్ష, వాటర్ యాపిల్, అవకాడో, చెర్రీ, రామ, లక్ష్మణ ఫలాలు, అంజీర, ఈత, స్టార్ ఫ్రూట్, మియా జాకి మామిడి, జీడి మామిడి వంటి ఎన్నో రకాల మొక్కలు ఇక్కడ పెరుగుతున్నాయి. నాలుగేళ్ల కిందట దాదాపు 100 రకాలకు పైగా మొక్కలు ఇక్కడ నాటారు. ఇవన్నీ ప్రస్తుతం పెరిగి పెద్దవై కోతకు వచ్చాయి. కడియం నర్సరీతో పాటు, పుణె, కూర్గ్ ప్రాంతాల నుంచి సతీష్‌కుమార్ మొక్కలు తీసుకొచ్చి ఇక్కడ పెంచుతున్నారు. నేలకు తాకే మామిడి, పనస, బొప్పాయి, గుత్తులు గుత్తులుగా కాసే ఉసిరి, అంజీర, వాటర్ యాపిల్ ఈ ఉద్యానవనానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. చిన్నప్పటి నుంచి మొక్కల పెంపకమంటే తనకు అమితాసక్తని, అందుకే సహజ సిద్ధమైన ఎరువులతో అన్నిరకాల పండ్ల మొక్కలు పెంచుతున్నట్లు సతీష్‌కుమార్ తెలిపారు.
–ఈనాడు, కృష్ణా, న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్

నేలను తాకుతూ కాసిన పనస కాయలతో

విదేశీ బొన్సాయ్..

# ఆ సంతకం.. అసలైనదేనా?

### మునిరాజా అప్పు ఇచ్చినట్లుగా ఉన్న ప్రామిసరీ నోటుపై దృష్టి

ఈనాడు – అమరావతి

**అ**సెంబ్లీ కార్యాలయం సహాయ సెక్షన్ అధికారి (ఏఎస్‌వో) మునిరాజా కేసులో పోలీసులు వేగాన్ని పెంచారు. తన ఇంటిని దక్కించుకునేందుకు సహోద్యోగులతో కలిసి కుట్రపన్నాడనీ, తన సంతకాన్ని సైతం ఫోర్జరీ చేశాడని బాధితురాలు పోలీసులకు అందజేసిన ప్రామిసరీ నోటుపై దృష్టి సారించారు. ఇందులో సాక్షులుగా రవిపాల్, హరిబాబు, జుబేదా సంతకాలు చేసినట్లు ఉంది. బాధితురాలు చెబుతున్నట్లు అది నకిలీదా? అనే కోణంలో లోతుగా విచారణ చేస్తున్నారు. అందులో మునిరాజా రెండు రూపాయల వడ్డీకి రూ.52 లక్షలు ఇచ్చినట్లు రాసి ఉంది. సంతకం అసలైనదా? కాదా? అని నిర్ధారించుకునేందుకు ఎఫ్ఎస్ఎల్‌కు పంపనున్నట్లు తెలిసింది. దీనిపైనా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిందితుడి నెల జీతం రూ.60-70 వేలు ఉంటుంది. అయినా ఇంత పెద్దమొత్తంలో అప్పుగా ఇవ్వడంపై నిజానిజాలను పరిశీలిస్తున్నారు. ఈ ప్రామిసరీ నోటును అడ్డం పెట్టుకుని నిందితుడు కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకున్నట్లు బాధిత మహిళ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంత పెద్ద మొత్తాన్ని మునిరాజా నగదు రూపంలో ఎలా ఇచ్చాడనేది అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది. నిందితుడు ప్రభుత్వ ఉద్యోగి కూడా అయినందున ఈ కేసులో ఏసీబీ జోక్యం చేసుకుంటే మరిన్ని వివరాలు బయటకు వచ్చే వీలుంది.

☛ నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న నిందితుడు మునిరాజా అస్వస్థతకు గురయ్యాడు. గుండె ఆపరేషన్ చేయించుకోవడంతో జైలులో అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో జైలు అధికారులు భద్రత నడుమ తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నాడు.

## భోజనశాల నిర్మాణానికి రూ.10 లక్షల వితరణ

**పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే :** మండలంలోని పెనుగొలను జడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు అందించిన వితరణతో భోజనశాల నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ ఏడాది జనవరి 11న పాఠశాలలో 65 ఏళ్లుగా బడిలో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. తాము చదువుకున్న పాఠశాలలో శాశ్వత కట్టడం చేయాలని తీర్మానించారు. ఆ మేరకు రూ.10 లక్షలు వితరణగా అందించారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఊటుకూరు రామారావు(నాని), సర్పంచి సంగెపు లలిత, విద్యా కమిటీ ఛైర్మన్ ఆదూరి ఆంజనేయులు, హెచ్ఎం ఎం.దుర్గాప్రసాద్, పలువురు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

(c) eenadu

# తెలుగు గొప్పతనాన్ని చాటిచెప్పేలా.. ఆంధ్రగీతి

**విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే:** తెలుగు జాతికి నీరాజనాలు పలికేలా 'ఆంధ్ర గీతి' గ్రంథం ఉందని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ యు. దుర్గాప్రసాదరావు అన్నారు. శుక్రవారం విజయవాడ బెంజి సర్కిల్ సమీపంలోని సర్వోత్తమ గ్రంథాలయంలో వంద 'గాథలు', స్వీయ ఆంగ్లానువాదం, వర్ణ చిత్రాలతో కవితా (గాథాశతి) ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం, మండలి వెంకట కృష్ణారావు శత జయంతి మహోత్సవం సందర్భంగా జస్టిస్ యు. దుర్గాప్రసాదరావు, శాసన సభ్యుడు మండలి బుద్ధప్రసాద్ తదితరులు డాక్టర్ జి.వి.పూర్ణచందు రచించిన 'ఆంధ్రగీతి' తెలుగు భాషాజాగృత కావ్యం గ్రంథావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ.. . ఇంద్రధనస్సు చూసి ఎవరి అనుభూతికి తగ్గట్టు వారు ఆనందం పొందుతారని, ఆంధ్రగీతి చదువుతున్నప్పుడు కూడా అలాంటి అనుభూతినే పొందుతారని అన్నారు. తెలుగు భాష గొప్పతనాన్ని చాటిచెప్పేలా పూర్ణచందు గ్రంథం ఉందని అన్నారు. తల్లిదండ్రులు బాధ్యతగా పిల్లలతో ఈ పుస్తకం చదివించాలని సూచించారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగు భాష అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కవులు, రచయితలు తెలుగు భాష గొప్పతనాన్ని చాటేలా సాహిత్యాన్ని సృష్టించాలని అన్నారు. ఆంధ్రగీతి గ్రంథాన్ని తన తండ్రి వెంకట కృష్ణారావుకు అంకితం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. రచయిత పూర్ణచందు మాట్లాడుతూ... మెత్తనైన మాట తీరు, సేవా మూర్తి, ప్రజల మధ్య నిలిచిన దీప స్తంభ కీర్తి మండలి వెంకట కృష్ణారావు అని అన్నారు. గ్రంథాన్ని ఆయనకు అంకితం ఇవ్వడం ఆనందంగా ఉందని వెల్లడించారు. సభకు గుత్తికొండ సుబ్బారావు అధ్యక్షత వహించారు. కవి, విశ్లేషకుడు భూసురపల్లి వెంకటేశ్వర్లు, సాహితీ విశ్లేషకుడు గుమ్మా సాంబశివరావు, మినీ కవితా ఉద్యమ సారథి రావి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పూర్ణచందును సత్కరిస్తున్న జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తదితరులు

# సంప్రదాయ కళల పరిరక్షణ బాధ్యత అందరిది

**మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే:** సంప్రదాయ కళలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పద్మశ్రీ, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత దాలిపర్తి ఉమామహేశ్వరి అన్నారు. బందరు నగరంలోని జిల్లా గ్రంథాలయంలో భారతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఆమె ప్రసంగించారు. సంస్కృతం తరువాత సుసంపన్నమైన తెలుగులోనే ఎంతో మంది ప్రముఖులు కీర్తనలు రాసి గానం చేశారన్నారు. గురువు కృష్ణమాచార్యులు వద్ద సంస్కృత భాషలో హరికథా గానం నేర్చుకున్నానని పేర్కొన్నారు. తెలుగు, సంస్కృతంలో దేశవిదేశాల్లో హరికథాగానం చేసినట్లు వివరించారు. తెలుగు భాష ఔన్నత్యానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయ యోగావిభాగ ప్రధాన ఆచార్యులు డా.ఎ.రాధిక మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో యోగాని భాగస్వామ్యం చేయాలన్నారు. భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపీ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీమ్‌బేగ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఝాన్సీలక్ష్మీ, కవి మురళీకృష్ణ, హరికథకులు రాంబాబు భాగవతార్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్ తదితరులు ప్రసంగించారు. వివిధ సంస్థల ప్రతినిధులు, యోగా సాధకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమామహేశ్వరి


## పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
## అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదిక**గా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (21 & 22 ఫిబ్రవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

**మరిన్ని వివరాలకు: 95501 28306 & 92475 28829 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.**


# క్రీడల్లో మీరే మా..స్టారు
## రెండేళ్లలో 11 బంగారు పతకాలు

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే

తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ.. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు పామర్రులోని కంచర్ల రామారావు జడ్పీ పాఠశాల పీడీ గుమ్మడి మురళి. బీఎస్సీ బీపీఈడీ విద్యను అభ్యసించి 2003 డీఎస్సీలో ఆయన పీడీగా నియమితులయ్యారు. దాదాపు 20 ఏళ్ల తన ఉపాధ్యాయ వృత్తిలో పలు జడ్పీ పాఠశాలల్లో పీడీగా సేవలు అందించారు. ఎందరో విద్యార్థులను జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. విద్యార్థులకు వివిధ క్రీడల్ని నేర్పిస్తూ.. తాను సాధన చేస్తూ వాటిపై పట్టు పెంచుకున్నారు. దీంతో రెండేళ్లలో నాలుగు సార్లు జాతీయ, రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్నారు. 40 ప్లస్ కేటగిరిలో ఇప్పటి వరకు 11 బంగారు, 3 రజతాలు, 1 కాంస్య పతకాలను సాధించారు.

పాఠశాల క్రీడా మైదానంలో సాధన చేస్తున్న పీడీ మురళి

**సాధించిన బహుమతులు:** 2024లో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో, 2025లో గుంటూరు జిల్లా పాలపర్రులో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, హేమర్ త్రో, 4 x 100 రిలే పోటీల్లో బంగారు, కాంస్య పతకాలు సాధించారు. ★ 2025లో రాజస్థాన్‌లో, ఈ ఏడాది ఫిబ్రవరి 13,14,15 తేదీల్లో మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో జరిగిన జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పలు ఈవెంట్లలో పలు బంగారు పతకాలు సాధించారు.

పతకం అందుకుంటూ..

### అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించడమే లక్ష్యం - గుమ్మడి మురళి

చిన్నప్పటి నుంచీ క్రీడలంటే మక్కువ. ఈ కారణంగానే వ్యాయామోపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నాను. ప్రతిరోజు వ్యాయామం, ఆహార నియమాలు పాటిస్తుంటాను. పిల్లలతో పాటు పలు క్రీడల్లో సాధన చేస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పాల్గొన్నాను. అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో ఆడాలన్నది నా లక్ష్యం. రానున్న రోజుల్లో తప్పక ఆడతానన్న నమ్మకం ఉంది.

# 22న మంగళగిరిలో చేనేత గర్జన

**పెడన, న్యూస్‌టుడే:** చేనేత పరిశ్రమ ప్రగతి లక్ష్యంగా ఈ నెల 22న మంగళగిరిలో చేనేత గర్జన నిర్వహించనున్నట్లు రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక బంగ్లాస్కూలు వీధిలోని నార్త్ సొసైటీలో కమిటీ నేతలు శుక్రవారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. కేంద్ర బడ్జెట్‌లో చేనేతకు రూ.25 వేల కోట్లను మాత్రమే కేటాయించడాన్ని ఆక్షేపించారు. రాష్ట్ర బడ్జెట్‌లో కనీసంగా రూ.2వేల కోట్ల నుంచి రూ.3వేల కోట్లను కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాలకు చెల్లించాల్సిన రూ.203 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. పావలా వడ్డీ పథకాన్ని పునరుద్ధరించాలని, చేనేతలకు రుణమాఫీ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రధాన డిమాండ్లతో గర్జన చేపట్టామని, మంగళగిరిలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నుంచి నేతన్న సర్కిల్ వరకు ప్రదర్శన, ఆ తర్వాత బహిరంగ సభ నిర్వహిస్తామని అఖిల భారత వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు బండారు ఆనందప్రసాద్ తెలిపారు. కమిటీ నేతలు కట్టా హేమసుందరరావు, పిచ్చుక కోటేశ్వరరావు, ఆకురాతి జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పరిశ్రమ వర్గాలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న ఆనంద్ ప్రసాద్

# రూ.కోటితో ఆలయ నిర్మాణం.. ప్రతిష్ఠాపన నేడు

**ప్రొద్దుటూరు (కంకిపాడు), న్యూస్‌టుడే :** ప్రొద్దుటూరు పరిధిలో జాతీయ రహదారి సమీపంలో కొత్తగా నిర్మించిన శ్రీపసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రతిష్ఠాపనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం ఉదయం 10-44 గంటలకు దేవతా విగ్రహాలు, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన, అన్నప్రసాద సంతర్పణ జరుగుతాయని నిర్వాహక ప్రతినిధులు తెలిపారు. ● ప్రొద్దుటూరుకు చెందిన భీమవరపు శేషమ్మ(80) చిన్ననాటి నుంచి శ్రీవేంకటేశ్వరుని భక్తురాలు. 25 ఏళ్ల కిందట శ్రీవారి గుడి నిర్మించాలనే సంకల్పించారు. తనకు సంక్రమించిన సుమారు రూ.కోటి విలువైన 30 సెంట్ల స్థలంలో భర్త చంద్రశేఖరరెడ్డి జ్ఞాపకార్థం గత ఏడాది ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీనికిగాను అవసరమైన రూ.1.10 కోట్ల వ్యయాన్ని ఆమే భరించారు. కుటుంబసభ్యుల సహకారంతో ఆలయ నిర్మాణం పూర్తికాగా శుక్రవారం నిర్వహించిన పూజాదికాల్లో పాల్గొన్నారు.

విగ్రహ పూజలో నిర్మాణకర్త శేషమ్మ, భక్తులు

# నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి
## సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఉత్సాహంగా జాతీయ స్థాయి టెక్నో ఫెస్టివల్

**కానూరు, న్యూస్‌టుడే :** విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ఐబీఎం మాజీ డైరెక్టర్ జి.దేశ్‌ముఖ్ సూచించారు. శుక్రవారం సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన సృజన- 2026 కార్యక్రమాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిలోనూ ప్రతిభ దాగుంటుందని ... అన్నారు. డైనమిక్ వొల్లెగ్నల్ ఏరోస్పేస్ డైరెక్టర్ పీవీఎస్ సురేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు నేర్చుకునే తత్వం, ధైర్యం, విస్తృత దృక్పథంతో పనిచేయాలన్నారు. గ్లోబల్ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ డైరెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ.. నూతన ప్రాజెక్టులు చేసి పరిశోధనలు చేయాలన్నారు. ఈ సందర్భంగా టెక్నికల్ విభాగంలో వ్యర్థ పదార్థాలతో సృజనాత్మకత నిర్మాణం, వినూత్న ఆలోచనల పోటీ, గది నుంచి విముక్తి సవాల్, సాంకేతిక యాత్ర, విద్యుత్తు పోస్టర్ ప్రదర్శన, ప్రోగ్రామింగ్ పోటీ, యాంత్రిక విభాగాల ప్రదర్శనలు నిర్వహించారు. జాతీయస్థాయిలో వివిధ కళాశాలల నుంచి 2,500 పైగా విద్యార్థులు మొదటి రోజు పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణం మొత్తం విద్యార్థులతో కళకళలాడింది. కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య, కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ప్రో వీసీ రత్నప్రసాద్, బావినేని పాండురంగారావు, సివిల్ విభాగాధిపతి వి.మల్లికార్జున, రవిచంద్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించిన కార్యక్రమంలో ఐబీఎం మాజీ డైరెక్టర్ దేశ్‌ముఖ్, ఉప కులపతి వెంకటేశ్వరరావు తదితరులు

మెకానికల్ విభాగం విద్యార్థుల రోబో వారియర్స్ ప్రదర్శన

# ఆర్టీసీ నూతన ఎండీ బాధ్యతల స్వీకరణ

**విజయవాడ బస్‌స్టేషన్, న్యూస్‌టుడే:** విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో ఆర్టీసీ నూతన ఎండీగా ఎస్. బాల సుబ్రహ్మణ్యం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్తు బస్సులను తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్టీసీని లాభాల బాట పట్టించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రయాణికుల భద్రతే ముఖ్యమని.. వారికి అసౌకర్యం కలుగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కేఎస్ బ్రహ్మానంద రెడ్డి, ఎ.అప్పలరాజు, జి.వి.రవివర్మ, ఆర్టీసీ అధికారులు, వివిధ అసోసియేషన్ల నాయకులు పాల్గొన్నారు.

సంతకం చేస్తున్న బాల సుబ్రహ్మణ్యం

# ఉత్సాహంగా బైనరీ బ్రెయిన్స్ 2కె26

**రామవరప్పాడు, న్యూస్‌టుడే :** ఎనికేపాడులోని విజయ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న అంతర కళాశాల ఐడియాథాన్, హ్యాకథాన్ 'బైనరీ బ్రెయిన్స్ 2కె26' పోటీలు శుక్రవారం ముగిశాయి. కళాశాల సీఎస్‌ఈ విభాగం, ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు ఈ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా శాండ్ స్పేస్ టెక్నాలజీస్ ప్రాజెక్ట్ మేనేజర్ వసం అక్రమ్ మాట్లాడుతూ పరిశ్రమలకు ఉపయోగపడే పరిష్కారాలను రూపొందించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఈ పోటీల్లో ప్రతిభ చాటిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. సంస్థ ఛైర్మన్ బీఎస్ అప్పారావు, కార్యదర్శి బి.శ్రీకృష్ణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులను అభినందించారు. పారిశ్రామికవేత్తలు ఎం.సుధీర్, అష్రఫ్ అలీ, ఎస్ఆర్‌కే ఫౌండేషన్ డీన్ కె.రమేష్, ప్రిన్సిపల్ రాఘవలక్ష్మి, సీఎస్ఈ విభాగాధిపతి మాధవరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు పి.సుబ్బయ్య, రాగిణి తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

# ఉప కారాగారాన్ని సందర్శించిన బోర్డ్ ఆఫ్ విజిటర్స్

**మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే:** సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి జిల్లా న్యాయసేవాధికార సంస్థ(డీఎల్ఎస్ఏ) కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య నేతృత్వాన బోర్డ్ ఆఫ్ విజిటర్స్ శుక్రవారం మచిలీపట్నం ఉప కారాగారాన్ని సందర్శించారు. కారాగార స్థితిగతులు, ముద్దాయిలకు ఇస్తున్న సదుపాయాలు, వసతులు, కుల, మత విచక్షణకు సంబంధించిన విషయాలపై ఆరా తీశారు. ముద్దాయిలతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. కారాగారంలో శుభ్రత, ఆహారం, అందుతున్న న్యాయ సహాయంపై ప్రశ్నించారు. కారాగారంలో చేయించే పనుల విషయంలో ఏమైనా వివక్షత చూపుతున్నారా అన్న అంశంపై వాకబు చేశారు. ఖైదీలు అందరూ మంచిగా మెలగాలని సూచించారు. కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ విజిటర్స్ ఆర్డీవో పోతురాజు, డీఎంహెచ్‌వో యుగంధర్, పీఆర్ ఎస్ఈ రమణరావు, సాంఘిక సంక్షేమశాఖాధికారి షాహిద్‌బాబు, తదితర జిల్లా అధికారులతో పాటు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ ముసలయ్య, జైల్ సూపరింటెండెంట్ పిల్లా రమేష్, డిప్యూటీ జైలర్ మాలిబాబు పాల్గొన్నారు.

కారాగారంలో పరిస్థితులపై ఆరా తీస్తున్న కేవీఆర్ కృష్ణయ్య

# విద్యార్థికి ఫీజు తిరిగి చెల్లించాలి

**మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే:** విద్యార్థి చెల్లించిన ఫీజును తిరిగి ఇవ్వాలని శాశ్వత లోక్‌అదాలత్ శుక్రవారం తీర్పు చెప్పింది. లోక్‌అదాలత్ కార్యాలయం వెల్లడించిన వివరాల మేరకు.. నగరంలోని ఈడేపల్లికి చెందిన వై.సీతారామయ్య తన కుమారుడు అగస్త్యయ్యను ఇంటర్మీడియట్ కోర్సు నిమిత్తం విజయవాడ లబ్బీపేటలోని ఫిట్‌జి విద్యా సంస్థలో చేర్పించారు. కోర్సుతో పాటు ఇతర వసతులకు సంబంధించి మొత్తం రూ.89,500 చెల్లించారు. ఒకే గదిలో ఆరుగురు విద్యార్థులను ఉంచడం, భోజనం, అల్పాహారం లాంటి వసతులు సరిగ్గాలేవని చేర్చిన రెండు రోజులకే కళాశాలకు వెళ్లి తమ కుమారుడిని తీసుకెళ్లిపోతానని, రెండు రోజులకు అయిన ఖర్చులు మినహాయించుకుని తిరిగివ్వాలని అడగ్గా విద్యా సంస్థ ప్రతినిధులు స్పందించలేదు. దీంతో న్యాయవాది ద్వారా నోటీసు పంపించారు. అయినా ఫీజు వాపసు ఇవ్వకపోవడంతో శాశ్వత లోక్‌అదాలత్‌లో ఫిర్యాదు చేశారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన అనంతరం ఫీజు రూ.89,500ను వడ్డీతో సహా చెల్లించాలని, కోర్టు ఖర్చుల నిమిత్తం రూ.2వేలు కలిపి ఫిర్యాదికి ఇవ్వాలని ఆదేశిస్తూ శాశ్వత లోక్‌అదాలత్ ఛైర్మన్ ఓ.వెంకటనాగేశ్వరరావు, సభ్యులు ఎస్.నరసింహారావులు తీర్పు చెప్పారు.

# ఉద్యోగం ఇప్పిస్తానని రూ.2 లక్షలు టోకరా

**పెనమలూరు, న్యూస్‌టుడే:** సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తాననడంతో ఓ యువకుడు రూ.2 లక్షలు పోగొట్టుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణాజిల్లా తాడిగడపకు చెందిన మహ్మద్ ఫైజల్‌బేగ్ కొంతకాలంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఈ నేపథ్యంలో కొద్దినెలల కిందట ఇతడికి తన స్నేహితుడి ద్వారా చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన బత్తిన వేదప్రకాష్ పరిచయమయ్యాడు. తాను ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాని..తాను పనిచేసే కంపెనీ గానీ, మరో కంపెనీలో కానీ ఉద్యోగం ఇప్పిస్తానని ఇందుకు రూ.3 లక్షలు వ్యయం అవుతుందని నమ్మబలికాడు. తాను రూ.2 లక్షలు మాత్రమే ఇవ్వగలనని ఫైజల్‌బేగ్ తెలుపగా ఇద్దరి మధ్య అంగీకారం కుదిరింది. ఫైజల్‌బేగ్ తన తల్లి బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రూ.2 లక్షలు వేదప్రకాష్‌కు ఇచ్చాడు. ఎన్ని రోజులు గడిచినా వేదప్రకాష్ ఉద్యోగం ఊసెత్తకపోవడం, ప్రశ్నిస్తున్నా సమాధానం లేకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి శుక్రవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**బ్రాయిలర్ ధరలు** (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

# తీవ్ర నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్

**మచిలీపట్నం క్రైం, పెనమలూరు, న్యూస్‌టుడే:** జిల్లాలో తీవ్ర నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు హెచ్చరించారు. పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో నేరస్థుడు, గ్యాంగ్‌వార్‌లను ప్రేరేపిస్తున్న కొండూరి మణికంఠ అలియాస్ కేటీఎం పండుపై పీడీయాక్ట్ అమలుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. నేరాలు చేస్తూ జీవనం సాగిస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న అతనిపై 2020లో రౌడీషీట్ తెరిచారన్నారు. ఇప్పటివరకూ పండుపై హత్యానేరం, బెదిరింపులు, గంజాయి విక్రయం తదితర నేరాలకు సంబంధించి 18 కేసులు ఉన్నాయన్నారు. జిల్లాలో ఇదే తరహా నేరాలకు పాల్పడుతున్న 15 మందిని గుర్తించి వారిపై పీడీ యాక్ట్ అమలుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.


**తిరుమల తిరుపతి దేవస్థానములు - తిరుపతి** రెవిన్యూ సెక్షన్, తిరుపతి

Roc.No.REV 1-47022(32)/43/2025-Rev-TTD-TPT, dt: 20.02.2026

తిరుమల తిరుపతి దేవస్థానములకు సంబంధించిన వ్యవసాయ భూములు ఈ క్రింద తెలిపిన జిల్లాలయందు ఈ క్రింద తెలిపిన ప్రకారము 3 సంవత్సరములకు (డిసెంబర్ 2025 నుండి నవంబర్ 2028) లీజుకు ఇవ్వుటకు శ్రీ కార్యనిర్వహణాధికారి గారు, తిరుమల తిరుపతి దేవస్థానములు నిర్ణయించారు. వివరముల కొరకు తిరుమల తిరుపతి దేవస్థానములు అధికారిక వెబ్‌సైట్ https:www.tirumala.org లేదా ఫోన్ నెం.0877-2264246 పై సంప్రదించగలరు. టెండర్ సహిత వేలం ఈ క్రింద తెలిపిన తేదీల ప్రకారం ఉన్నవి.

**1) నెల్లూరు జిల్లా - జలదంకి** - తేదీ:09-03-2026 మధ్యాహ్నం **12.00 గం॥లకు, స్థలము:** గ్రామ సచివాలయము, జలదంకి. **2) అనంతసాగరం** - తేదీ:12-03-2026 మధ్యాహ్నం **12.00 గం॥లకు, స్థలము:** గ్రామ సచివాలయము, అనంతసాగరం. **3) పల్నాడు జిల్లా** - బోళ్లపల్లి గ్రామము - సరిగొండపాలెం మండలం - 12-03-2026న ఉదయం **11.00 గం॥లకు, స్థలము:** గ్రామ సచివాలయము, బోళ్లపల్లి గ్రామము. **4)** 24-03-2026న **మాచవరము గ్రామము, మల్లవోలు మండలము** నందు ఉదయం 11.00 గం॥లకు. **5)** 25-03-2026న **నకలికల్లు గ్రామము, గుల్లపల్లి మండలము** నందు ఉదయం 11.00 గం॥లకు. **6) ఏలూరు జిల్లా - వెంకటాయపాలెం మండలము, నూజివీడు** నందు 10-03-2026న 11.00 గం॥లకు. **7) ఎన్.టి.ఆర్ జిల్లా** - 10-03-2026న **విసన్నపేట** గ్రామము నందు **కొండపర్వ మండలము, ఎన్‌టిఆర్ జిల్లా** నందు మధ్యాహ్నం 12.00 గం॥లకు. **8) కృష్ణ జిల్లా** - 11-03-2026న **ఆగిరిపల్లి గ్రామము, సగ్గురు మండలము, కృష్ణ జిల్లా** నందు టెండర్లు కలవు.

TTD-40021/10/2025-PRO SEC (Adv.No.406), Dt: 20-02-2026. కార్యనిర్వహణాధికారి


# గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

**మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే:** జిల్లాలోని వివిధ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మచిలీపట్నం మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఏపీ ఆర్‌జేసీసెట్ జిల్లా కన్వీనర్ బేతపూడి రవి ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశం, 6, 7, 8 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 18 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని, మార్చి 31 లోపు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఏప్రిల్ 24న మచిలీపట్నంలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రవేశానికి కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, వివరాలు వెబ్‌సైట్‌లో ఉంటాయని, మచిలీపట్నంలోని మైనారిటీ గురుకుల విద్యాలయంలోనూ సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## 4 నుంచి తిరుపతమ్మ చిన్న తిరునాళ్లు

**పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే:** పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి చిన్నతిరునాళ్లు మార్చి 4వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ఆలయ ఈవో మహేశ్వరరెడ్డి తెలిపారు. పెనుగంచిప్రోలు ఆలయం వద్ద తిరునాళ్ల గోడప్రతులను ఈవో, అర్చకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈవో మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ దేవాలయంలో బుధవారం ఉదయం 6.19 గంటలకు అఖండ జ్యోతిస్థాపనతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. 8న ఉదయం నుంచి భక్తులు బోనాలు సమర్పిస్తారన్నారు. ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు, ఆలయం వద్ద భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఈఈ రమాదేవి, ఏఈవో జంగం శ్రీనివాసరావు, ఆలయ ప్రధాన అర్చకుడు మర్రెబోయిన గోపీబాబు, అర్చకుడు అంజి తదితరులు పాల్గొన్నారు.


**91.9 FM Vijayawada** 91.9 Mee FM
**ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు**
శనివారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉదయం | ఉ. 5 - ఉ. 7 |
| ఈ-మార్నింగ్ | ఉ. 7 - ఉ. 11 |
| నువ్వా నేనా | ఉ. 11 - మ. 2 |
| సత్యభామ | మ. 2 - సా. 5 |
| కాలేజ్ స్ట్రీట్ | సా. 5 - రా. 9 |
| ఈ-ఎఫ్ఎం సరాగాలు | రా. 9 - రా. 11 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా. 11 - తె. 5 |

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297



# EENADU eClassifieds

**BUSINESS SERVICES**

**బంగారం కొనబడును.** బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071

**బంగారం కొనబడును.** బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

**FOR SALE**

Sale- ఎలెక్ట్రోప్లేటింగ్ రెక్టిఫైర్లు, నికెల్ సొల్యూషన్స్, టైటానియం బాస్కెట్స్, కేబుల్స్. Cont: 94401 95400, 93476 80600

**FINANCIAL SERVICES**

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్, అన్ని తరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

**REAL ESTATE**

**FLAT FOR SALE**

**KANURU**

100% బ్యాంక్ లోన్‌తో కానూరు బల్లెంవారి వీధిలో Occupancyకి సిద్ధంగా ఉన్న న్యూ 2BHK & 3BHK తూర్పు ఫేస్ Flats అమ్మకం. ✆ 81214 07585.

**GENERAL**

Flat for Sale Vignesh Apartment D/No. 56-4-23/B, Block 2 G1, Ground Floor N.R. Rythubazar Patamata Vijayawada. ✆ 77024 44575.

**Paradise:** 2/3 BHK Flat at Paradise, Hayathnagar Near L.B. Nagar. Gated Community with Club House & Amenities 2BHK from Rs.52 Lacs onwards. Modi Builders. ✆ 76771 20120.

**విజయవాడ క్రీస్తు** Govt హాస్పిటల్ దగ్గర NTR కాలనీలో న్యూ 4BHK ప్రీమియం ఫ్లాట్, (3,200 Sft) ఫ్లోర్‌కి 1ఫ్లాట్ అమ్మబడును. ✆ 79957 29464.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹ 1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

**FOR SALE**

Sale of 3 BHK, Sri Vaibhav Villa, R.S.No. 334/2A, Gunadala (Behind Ayush Hospital) Vijayawada, NTR District, Andhra Pradesh, having Built up area of 1610 sft (Plinth Area of 1360 sq.feet sq ft, Common Area of 250 Sft) configuring with UDS of 54.40 Sq.yds in land and 150 sft of car parking on 26-02-2026, For further details call Mr. Ramesh Kumar on 8886112124, Mr. G.K.Raghu Ram (Mobile No. +91 989 927 6269)

**HOUSE FOR SALE**

**గుడివాడ** 200 గజాలు, నీలామహల్ దగ్గరలో సూరంవారి వీధి నందు రెండు అంతస్తుల ఇంటితో అమ్మకానికి కలదు. గజం-75వేలు. సంప్ర: 8106403490

**PLOT FOR SALE**

**SATYANARAYANAPURAM**

206 Yds. Plot incldng 39 Yds. Path to Street. 2 Story RCC Bldng in Sivarao St. Satyanarayanapuram. ✆ 88852 31087 No Broker.

**GENERAL**

**చిన్నఓటపల్లి పిన్నమనేని** మెడికల్ కాలేజీ వెనుక KVR ఎస్టేట్ Plot 41,42 ఖాళీస్థలం 533.33 గ. అమ్మబడును. ✆87124 58054, 83090 22578.

**హరివిల్లు గేటెడ్** కమ్యూనిటీలో డ్యూప్లెక్స్‌హౌస్, CCరోడ్స్‌తో విల్లాస్& విల్లా ప్లాట్స్ పెనమలూరు, గన్నవరం, గంటిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లి పరిటాలలో ✆ 99633 28823

**గజం11,999/-** బందర్‌రోడ్‌లో 80ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ స్పోర్ట్స్, స్విమ్మింగ్ పూల్, హౌసింగ్ 46L గవర్నమెంట్ ఆఫీసులకు దగ్గరలో ✆ 99495 05050

**శ్రీఆనూష రియల్‌ఎస్టేట్స్** గుంటూరు కంచికచర్ల మం, 60అ.రోడ్డుతో ఐకాన్‌సిటీ వెంచర్‌నందు ఓపెన్ ప్లాట్స్ కలవు. గజం 14000/- మా॥ ఈనెల ఆఖరిలోపు 1/4 వంతుతో ప్లాట్ బుక్ చేసుకున్నవారికి 8॥ ఫ్రీ॥. ✆ 63029 61665, 98499 64921.

**PLOT FOR SALE**

విజయవాడ, పోరంకి సీతాపురం కాలని వెనుక 1307 చ॥గ॥ (112 X 105) తూర్పుఫేస్ 33 అడుగుల రోడ్ గల ఖాళీస్థలం. ★నున్నబైపాస్, వెస్ట్‌బైపాస్ రోడ్ దగ్గరలో 1704చ॥గ॥ (100 X 155) 60 Ft. రోడ్ ఖాళీస్థలం మరియు ★గుంటూరు నవభారత్‌నగర్, 3వ లైన్‌లో 1000 చ॥గ॥ (65X134) తూర్పుఫేస్ స్థలం అమ్మకానికి కలవు. Contact : 81257 22450

**SHOP FOR SALE**

**విజయవాడ గాంధీనగర్,** శైలజ థియేటర్ రోడ్డులో, రవి పునుగులు ఎదురుగా 10x20 కొ॥ గల షాపులు-2 అమ్మకమునకు కలవు. ✆ 86606 77987.

**TO LET**

Vijayawada Eluru Road 2 & 1 Bed A/C Rooms with Full Amenities Available for Bachelors. WhatsApp: 98496 60272.

**COMMERCIAL**

విజయవాడలో హైవే ఫేసింగ్‌తో కమర్షియల్ / రిటైల్ స్పేస్ లీజు / అద్దెకు 10,500 చ.అ. మెజ్జనైన్ 2500 చ.అ., వెస్ట్‌సైడ్ ఎదురుగా, ఎనికెపాడు, విజయవాడ 9866 9966 44 8712 3355 77

**JOBS**

Wanted Female Telecallers, Counsellors & Male Class Incharges for a reputed College in Labbipet. Pay upto 15K + Incentives. Qual: Any Degree. Age: 25-45 Yrs. Min 2 Yrs Exp. Ph: 91542 10069.

Immediate openings for Customer Service Executives and Branch Managers in Cherukuri Group. Job Location: Andhra Pradesh. Quali: Min. Degree. Salary: Attractive Salary+ Incentives, Call: 98852 06666, E-mail ID: hr@cherukurigroup.org.

Wanted– Sr. Manager (Business Development) Reputed Tyre Retreading Materials Distributor requires experienced Sr. Manager to develop dealer & customer network in Andhra Pradesh. Experience in Tyres, Lubricants, Automobile field essential. Attractive Salary + Incentives. Ph: 9000 009122

**క్రాంతిరోడ్ ట్రాన్స్‌పోర్ట్** VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమస్తాలుగా పని చేయుటకు 10 ఆపై చదివి 30సం॥లోపు వయస్సు గల మేల్ అభ్యర్థులు కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు. సంప్ర: 81798 68999

**ప్రముఖ కార్పొరేట్** సంస్థలో పని చేయుటకు Business Associates కావలెను. Sal: 25K + Ins. ✆ 93921 06179, 91214 91729

**WANTED**
తాడేపల్లి, విజయవాడలోని ప్రముఖ 200 పడకల అడ్వాన్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కొరకు నర్సింగ్ స్టాఫ్, ఇతర డిపార్ట్‌మెంట్ స్టాఫ్ కావలెను. ఇంటర్వ్యూ: ఫిబ్రవరి 25, 26, 27 ✆ 9053 755 999

**మా CRDA** అప్రూవ్డ్ ప్లాట్లు సేల్స్ చేయుటకు ఉద్యోగులు, నిరుద్యోగులు, LIC ఏజెంట్లు, గృహిణులు, ఫ్రెషర్స్ కావలెను. మంచి కమీషన్ ఇవ్వబడును. ✆ 99082 27609.

**విజయవాడ నందు** ఆటోమొబైల్ & ఇండస్ట్రియల్ -సేల్స్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్-1 శాలరీ 18,000/- వ. 18-30సం॥లు, వేర్‌హౌస్ నందు పనిచేయుటకు హెల్పింగ్ బాయ్స్-3 శాలరీ 14,000/- వ.18-30సం॥గల పురుషులు కావలెను. ఆదివారం శెలవు. ✆ 91602 22389

**హరేకృష్ణ హోంకేర్‌లో** వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ:18-20K ✆ 96404 68899, 96402 58899

**VJA, బందరురోడ్డులో** ప్రముఖ 3స్టార్‌హోటల్‌లో పనిచేయుటకు అనుభవం ఉన్న ★ ఫ్రంట్‌ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ ★ కిచెన్ సూపర్‌వైజర్స్ ★ కంప్యూటర్ బిల్లింగ్ ★ రెస్టారెంట్ వెయిటర్స్ ★ బెల్ బాయ్ కావలెను. ✆ 99515 19777

**ప్రతాప్ హాస్పిటల్** ప్లాస్టిక్ సర్జరీ ఇన్‌స్టిట్యూట్‌కి విజయవాడకు ★ నర్సింగ్ స్టాఫ్, వీడియో ఎడిటర్, రిసెప్షనిస్ట్, సోషల్ మీడియా మేనేజర్ పోస్ట్‌లకు అర్హులైన అనుభవం ఉన్న అభ్యర్థులు కావాలి ✆ 77998 80139.

SAAVI GOLD & DIAMONDS
MARKETING Experience:Minimum 2 years Experience in Jewellery Industry
DRIVER Minimum Qualification 10th
GOLDSMITH Minimum of 3 to 4 years of Exp in Jewellery
PLEASE SEND YOUR CV OR CALL US ON 9885241372 hr@bombayjewellery.com
ON 24TH Feb, Tuesday. MG ROAD, VIJAYAWADA.

**ఆటోఫైనాన్స్ ఆఫీస్‌నందు** కంప్యూటర్ అనుభవంగల టెలీకాలర్స్(లేడీ) 15వేలు & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (డిగ్రీ, 2 వీలర్) 20వేలు ✆99495 58181, 81215 58181

**నర్సింగ్ హోమ్** నందు పని చేయుటకు నర్సులు (ANM) మరియు ల్యాబ్ టెక్నీషియన్లు కావలెను. ఉచిత వసతి కలదు. కానూరు, విజయవాడ. ✆ 96667 08089

**MARKETING/ SALES**

Wanted godown manager, helpers, telecaller cum office assistant, marketing staff 2 yrs exp. ✆ 9959632467

**MEDICAL**

Wanted Packing boys for Medical Agencies Srinivasa Drugs, Bhavanipuram, Vijayawada. Ph: 970407 1271.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.


(c) eenadu

# మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

## కొప్పల్లి చెరువుల లీజులపై ఫిర్యాదు

**పెడన, న్యూస్‌టుడే:** మండలంలోని కొప్పల్లి పంచాయతీలో చెరువులను లీజుకు తీసుకున్న వ్యక్తులు డబ్బులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొంటూ సర్పంచి పూరిళ్ల దుర్గాభవానీ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నలుగురు వ్యక్తులు లీజుల కింద రూ.4.80లక్షలు పంచాయతీకి జమ చేయాల్సి ఉందన్నారు. ఈ మొత్తాన్ని వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు సూచించినా వైఫల్యం చెందారన్నారు. దీనిపై చర్యలు తీసుకుని పంచాయతీకి నిధులు వచ్చేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఖజానాలో నిధులు లేక వీధి దీపాలు, శానిటేషన్ నిర్వహణ ఇబ్బందికరంగా మారిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ధర వరలు

టమాట 15, వంగ 20, బెండ 24, పచ్చి మిర్చి 48, కాకర 30, క్యాబేజీ 16, క్యారెట్ 26, దొండ 37, బంగాళదుంప 22, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 26, దోస 25, సొర 10, 08, అరటికాయ 7.6, చిక్కుళ్లు 26, బీర 24, చామదుంప 24, మునగ 08/10, కంద 40, బీట్‌రూట్ 26, కీరదోస 38, బీన్స్ 60, క్యాప్సికం 64, ఆలసందలు 24, చిలకడదుంప 30,కొత్తిమీర 12/06, పుదీనా 15/05. శనివారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలే వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తిని ఫోన్ 91823 61295లో సంప్రదించవచ్చు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

### సినిమాలు

రేవతి: నాజల్ కేప్
మినీ రేవతి: బాకీ
సిరిసంపద: మన శంకర వరప్రసాద్ గారు
సిరివెంకట్: హే బలవంత్

### మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

**స్పందనకు వందనం:**

సుకర్లాబాదలో ఫాగింగ్ చేస్తున్న కార్మికులు

★ నగరంలోని సుకర్లాబాద పరిసర ప్రాంతాల్లో దోమలదాడితో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫాగింగ్ కూడా చేయడం లేదని స్థానికులు సమస్యను మేమున్నాం మీకుతోడుగా ద్వారా అధికారుల దృష్టికి తీసుకురాగా సిబ్బందిని పంపి ఫాగింగ్ చేయించారు. ★ నగరంలోని జిల్లా కోర్టు సెంటరు నుంచి నాయర్‌బడ్డీ కూడలికి వెళ్లే రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగించకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా కమిషనర్ బాపిరాజుకు వివరించడంతో సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ★ నగరంలోని బస్టాండ్ సెంటరు నుంచి ఇంగ్లీషుపాలెం వెళ్లే ప్రాంతంలో అంతర్గత డ్రైన్ పూడిపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారింది. ఆ ప్రాంతవాసులు సమస్యను మేమున్నాం మీకుతోడుగా ద్వారా ప్రజారోగ్యవిభాగ ఉద్యోగులకు వివరించగా కార్మికులను పంపి పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

- మచిలీపట్నంకార్పొరేషన్, న్యూస్‌టుడే

★ గూడూరు మండలం ఆకులమన్నాడులో రోడ్డు వెంబడి పిచ్చిమొక్కలు అల్లుకుపోయి అధ్వానంగా మారడంతో గ్రామస్థులు సమస్యను మేమున్నాం మీకుతోడుగా ద్వారా సర్పంచి మహ్మదరఫీకి వివరించగా వెంటనే స్పందించి ఆయా ప్రాంతాల్లో వ్యర్థాలు, పొదలను యంత్రాలతో తొలగించి శుభ్రం చేయించారు. –గూడూరు, న్యూస్‌టుడే

? కరఅగ్రహారం జగనన్న కాలనీలో తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - **సురేష్, కరఅగ్రహారం**

✔ అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లాం. త్వరలో పరిష్కరిస్తాం. - **పి.శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి, కరఅగ్రహారం –మచిలీపట్నంరూరల్, న్యూస్‌టుడే**

? నందమూరు గ్రామ దాహార్తిని తీర్చడానికి శాశ్వత ప్రణాళిక రూపొందించండి. - **స్థానికులు** ✔ ఈ వేసవిలో నందమూరు గ్రామానికి ట్యాంకరు ద్వారా తాగు నీరు సరఫరా చేస్తాం. శాశ్వత ప్రణాళికను ఉన్నతాధికరుల ముందు ఉంచుతాం. **-ఎ.అరుణకుమారి, ఎంపీడీవో, పెడన**

**-పెడన గ్రామీణం, న్యూస్‌టుడే**

## పంచాయతీ కార్యదర్శుల సమావేశం నేడు

**పెడన గ్రామీణం, న్యూస్‌టుడే:** ఈ నెల 21న స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు స్వర్ణ పంచాయతీ పోర్టల్‌పై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఎ.అరుణకుమారి తెలిపారు. సమావేశంలో కొత్తగా ఏర్పాటైన పోర్టల్‌పై శిక్షణ, అభివృద్ధి కార్యక్రమాలు, సర్వేలపై సమీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

## పోలీసుస్టేషన్లకు చేరుతున్న ప్రశ్నపత్రాలు

**పెడన గ్రామీణం:** జిల్లాలో ఈ నెల 23 నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి ప్రశ్నపత్రాల్ని 18 పోలీసు స్టేషన్లకు చేర్చినట్లు జిల్లా ఇంటర్ పరీక్షల నిర్వహణాధికారి సరళకుమారి తెలిపారు. ఈ నెల 19న ప్రారంభమైన శిక్షణ కార్యక్రమం ఈ నెల 21తో ముగుస్తుందని పేర్కొన్నారు. 63 పరీక్షా కేంద్రాల సీఎస్‌లు, డీవోలు, కస్టోడియన్లు దగ్గరుండి పోలీసు స్టేషన్లలో ప్రశ్నపత్రాల్ని భద్రపర్చారని వివరించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపట్టినట్లు తెలిపారు.

## క్షయవ్యాధిపై అవగాహనతో ఉండాలి

**మచిలీపట్నం (గొడుగుపేట):** క్షయవ్యాధిపై అవగాహనతో ఉండాలని జిల్లా క్షయ నియంత్రణాధికారి ఎ.వెంకట్రావు అన్నారు. శుక్రవారం నగరంలోని లేడి యాంప్తిల్ పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయనతో పాటు వివిధ విభాగాల ఉద్యోగులు లక్ష్మణ్, నారాయణ తదితరులు క్షయ వ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలపై అవగాహన కల్పించారు. వివిధ అంశాలతో ముద్రించిన గోడపత్రికలను ఆవిష్కరించారు.

## రామాలయంలో సింహద్వార పూజలు

**వన్నారుకానూరు (మచిలీపట్నం రూరల్):** వన్నారుకానూరులో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయంలో సింహద్వారానికి అర్చకులు శుక్రవారం శాస్త్రోక్తంగా పూజలు చేశారు. రాముడు దేశానికి ఆదర్శమని, ప్రతి గ్రామంలో రామాలయం ఉండాలని గోపు సత్యనారాయణ ఆకాంక్షించారు.

పాల్గొన్న సత్యనారాయణ తదితరులు

## కొట్టుకో యాభై.. పెట్టుకో ఆపై..

న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట), గూడూరు, బంటుమిల్లి

**గొ**లుసు దుకాణాలకు అడ్డుకట్ట వేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నా క్షేత్ర స్థాయిలో ద్వితీయ శ్రేణి నాయకుల అండదండలు, అధికారుల ఉదాసీనతతో యథేచ్ఛగా సాగుతున్నాయి. బందరు, పెడన నియోజకవర్గాల్లో అక్కడక్కడా కొన్ని గ్రామాలు మినహా అన్ని చోట్ల దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్, పోలీసు అధికారులు అడపాదడపా దాడులు చేస్తున్నా తీరు మారకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

బెల్టు తీయరు.. మద్యం ఆపరు!

**ఎక్కడెక్కడ అంటే...** ✿ **పెడన పట్టణంలోని** బ్రహ్మపురం, రామలక్ష్మీకాలనీతో పాటు వివిధ ప్రాంతాల్లోని దుకాణాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారు. ఏళ్ల తరబడి ఇవి ఇలానే సాగుతున్నాయి. అధికారులు తనిఖీలు చేయడం, మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడం వీరికి షరామామూలే. ✿ **పెడన మండలంలోని** చెన్నూరు ప్రధాన కూడలిలోని ఓ దుకాణంలో ఏళ్లుగా గొలుసు దుకాణం నిర్వహిస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామంలో పాటు పక్కనే ఉన్న ఉప్పు...

**కాసులు ఇస్తే..** ఎక్కువ డిమాండ్ ఉన్నచోట మద్యం దుకాణదారులే రూ.50వేల వరకు పాటలు పాడి గొలుసు దుకాణాలకు సరకు ఇస్తున్నారు.

**తీర ప్రాంత గ్రామాల్లో అధికంగా..**

తీరప్రాంతమైన బందరు, కృత్తివెన్ను మండలాల్లో పదుల సంఖ్యలో గొలుసు దుకాణాలు ఉన్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు ఉన్నాయి. కృత్తివెన్ను మండలంలోని ఓ మద్యం దుకాణానికి అనుబంధంగా 20కిపైగా గొలుసు దుకాణాలు నిర్వహిస్తున్నారు. మాత్రం, చినగొల్లపాలెంతోపాటు అనేక గ్రామాల్లో దుకాణాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ✿ బందరు మండలం పెదపట్నం, కరగ్రహారం, తాళ్లపాలెం, పోలాటితిప్ప, కోనలోనూ ఇదే విధంగా నడిపిస్తున్నాయి. పెదపట్నంలో ఇటీవల ఎక్సైజ్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ద్విచక్ర వాహనంలో తరలిస్తున్న 49 క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

ఆకులగుంటకు చెందినవారు ఇక్కడకొచ్చి మద్యం తాగుతున్నారు. చేవెండ్ర, ఉరివిలోనూ ఈ సమస్య ఉంది. స్థానికుల ఫిర్యాదుతో చేవెండ్రపాలెంలో గొలుసు దుకాణాన్ని ఎక్సైజ్ అధికారులు కొంతకాలం సీజ్ చేశారు. ✿ **గూడూరు మండలం** పోలవరంలో బస్టాప్ సెంటరు చుట్టుపక్కల మూడు బెల్టు దుకాణాలు నడుస్తున్నాయి. గ్రామంలో మరో రెండున్నాయి. ఐదుగుళ్లపల్లిలో ఒక దుకాణం నిర్వహిస్తున్నారు. మల్లవోలులో మద్యం దుకాణం ఉన్నా ఆ పక్కనే గొలుసు షాపు నిర్వహించడం గమనార్హం. ✿ **బంటుమిల్లి మండలం** జాతీయ రహదారి నుంచి కొర్లపాడు వెళ్లే రోడ్డులో గొలుసు దుకాణం నిర్వహిస్తున్నారు. జయపురంలో నాలుగు ఉన్నాయి. పెదతుమ్మిడిలోనూ ఇంతే.

## విద్యతోనే వ్యక్తి ఉన్నతి

మాట్లాడుతున్న న్యాయమూర్తి కేబీఆర్ కృష్ణయ్య

**మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే:** విద్యతోనే వ్యక్తి ఉన్నతి సాధ్యమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేబీఆర్ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం నగరంలోని విజయవాడ రవీంద్రభారతి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించేందుకు కష్టపడి కృషి చేయాలన్నారు. చదువుతో పాటు చట్టాల గురించి తెలుసుకుంటే జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సులువుగా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ బసవయ్య, జోనల్ ఇన్‌ఛార్జి రమేష్, వివిధ విభాగాల ప్రతినిధులు కిరణ్మయి, ఉదయ తదితరులు ప్రసంగించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అప్రమత్తతతోనే సైబర్ నేరాల కట్టడి

సదస్సుకు హాజరైన విద్యార్థులు

**మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే:** ప్రతి విద్యార్థి రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఆర్‌పేట సీఐ ఏసుబాబు సూచించారు. నగరంలోని బాలల విద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. వివిధ రకాల నేరాలు, వాటి నుంచి రక్షణ పొందే తీరు గురించి వివరించారు. బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన విధానాలు, ఆత్మరక్షణ కోసం నేర్చుకోవాల్సిన ప్రాథమిక పద్ధతులపై అవగాహన కల్పించారు. అపరిచితుల ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించకూడదన్నారు. ఏదైనా సమస్య ఎదురైనా పోలీస్ లేదా మహిళా హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలన్నారు. విద్యార్థులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

## సహకార సంఘాల ఉద్యోగుల నిరసన

మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకుడు ఫిలిప్

**మచిలీపట్నం (గొడుగుపేట):** సహకార సంఘాల ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకుడు లింగం ఫిలిప్ అన్నారు. తమ డిమాండ్ల సాధనలో భాగంగా ఉద్యోగులు నగరంలోని ధర్నాచౌక్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం చేపట్టిన నిరసనలో వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఫిలిప్ నిరసన శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగులో ఉన్న వేతన సవరణలు చేపట్టడం, 2019 తరవాత నియమితులైన ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలన్నారు. జీవోనెం 36ను తక్షణం అమలు చేయడం లాంటి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.

## 1.25 కి.మీ.. రూ.80లక్షలు

**గూడూరు, న్యూస్‌టుడే:** గూడూరు మండలం తుమ్మలపాలెం నుంచి పల్లపాలెం వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైకాపా హయాంలోనే ఈ రోడ్డు నిర్మాణంపై ప్రజలు అనేకసార్లు అర్జీలు అందించినా పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో రోడ్డు క్రమేపీ రాళ్లు తేలి అధ్వానస్థితికి చేరింది. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో చిత్రకథనం ప్రచురితమైంది. ఎట్టకేలకు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ చొరవ తీసుకుని రూ.80 లక్షలు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం రోడ్డు నిర్మించడంపై స్థానికులతో పాటు ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## బీసీ సింహ గర్జనను జయప్రదం చేయండి

**గుడివాడ(నత్తనారాయణపురం), న్యూస్‌టుడే:** భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో 22న నాగార్జున యూనివర్సిటీ సమీపంలో జరిగే సింహ గర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు కోన నాగార్జున పేర్కొన్నారు. ముదినేపల్లి రోడ్డు వంకదారు కల్యాణ మండపం వద్ద బీసీవై పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం పోస్టర్‌ను ఆవిష్కరించారు. బీసీల హక్కుల సాధన కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు.

బాలికలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై బషీర్

## డ్రగ్స్ రహిత సమాజం.. అభివృద్ధిలో పురోగమనం

**పెడన, న్యూస్‌టుడే:** డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ సహకారాన్ని అందించాలని ఎస్సై-2 షేక్ బషీర్ విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ బాలికల భద్రత తదితర అంశాలపై శుక్రవారం స్థానిక జడ్పీ హైస్కూలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల సమాజంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని, తాజాగా మదనపల్లిలో బాలిక హత్యోదంతం దీనికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. విద్యా సంస్థలకు 100 మీటర్ల దూరం వరకు పొగాకు ఉత్పత్తులను విక్రయించకూడదని చెప్పారు. సదస్సులో హెచ్‌ఎం లంక ఇందిర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డ్రగ్స్ రహిత ఏపీకి తమ వంతు సహకారాన్ని అందిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

## వదిలేస్తే ఇలా.. కట్టేస్తే పనికొచ్చేలా..

**బం**దరు మండలం పెదకరగ్రహారంలో పంచాయతీ భవనం లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఓ దాత తనవంతుగా రూ.10 లక్షలు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 2005లో వాటికి కొంత ప్రభుత్వ నిధులు జత చేసి నిర్మాణం ప్రారంభించారు. రూ.లక్షలు వెచ్చించి రెండంతస్తుల వరకూ పిల్లర్లతో స్లాబు వరకూ పనులు పూర్తి చేసి వదిలేశారు. మిగిలిన పనులు పూర్తిచేస్తే భవనం వినియోగంలోకి వస్తుందని గ్రామస్థులు వాపోతున్నారు. **- మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే**

## అమ్మో పొగ.. దారుణమేగా..

**కా**లం చెల్లిన వాహనాలు, ఆటోల నుంచి వచ్చే పొగ కారణంగా నగరంలో కాలుష్యం పెరుగుతోంది. ఈ చిత్రంలో చూడండి ఒక్క ఆటో నుంచి వస్తున్న పొగ రోడ్డును ఎలా కమ్మేసిందో. ట్రాఫిక్ పోలీసులు ఇలాంటి వాహనాలపై దృష్టి సారించాలని నగరవాసులు కోరుతున్నారు. **- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే**

## బండి వచ్చేదెట్లా.. పోయేదెట్లా!

**మ**చిలీపట్నంలో ఇల్లు నిర్మిస్తున్నారంటే నిర్మాణ సామగ్రి అంతా రోడ్డుపైనే ఉంటోంది. ఆదర్శనగర్‌లో రోడ్డును దాదాపు ఆక్రమించిన ఇసుకగుట్టలు ఇందుకు నిదర్శనం. పాదచారులు వెళ్లేందుకు మాత్రమే వీలవుతుంది. అధికారులు చర్యలు తీసుకుని ఇసుకగుట్టలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

**-భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే**

## శిథిల భవనం.. కూలితే ప్రమాదం

**న**గరంలోని చెమ్మనగిరిపేట సచివాలయం సమీపంలో ఉన్న శిథిల భవనంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. పురాతన ఇల్లు పిచ్చిమొక్కలు ఆవరించి ఏక్షణాన కూలిపోతుందో అన్నట్లుగా తయారైంది. భవనం కూలకముందే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **-మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే**

## గుర్రపుడెక్క పాకింది..సాగునీరు ఆగింది..

**వంద** ఎకరాలకు సాగు నీరు అందించే కాలువ ఇది. వైద్య కళాశాల సమీపంలో ఇలా గుర్రపుడెక్క కమ్మేయడంతో సాగునీరు ముందుకు పారడంలేదు. తమ పంటలకు నీరు రావడంలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాలువలో గుర్రపుడెక్క తొలగించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

**-భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే**

## వేగం కాదు.. క్షేమమే ముఖ్యం బ్రో

ప్రమాదానికి గురైన వాహనం హెచ్చరికగా నిలబెట్టి..

**మం**డలంలోని గరిశపూడి పంచాయతీ అండర్ టన్నెల్ సమీపంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వాహన చోదకులకు ఒంట్లో గుబులు రేపుతోంది. ఇప్పటి వరకు జరిగిన భారీ ప్రమాదాలను ఫ్లెక్సీలో ఏర్పాటు చేయడం గమనార్హం. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఆదేశాల మేరకు కృత్తివెన్ను ఎస్సై ఎ.పైడిబాబు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు శుక్రవారం చేపట్టారు. ఇలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు గతంలో ప్రమాదానికి గురైన వాహనాలను అక్కడ ప్రదర్శనగా పెట్టారు. మాటలకంటే కళ్లకు కనిపించే హెచ్చరిక ప్రజల్లో ఎక్కువ ప్రభావం చూపుతోందని ఎస్సై తెలిపారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు పలు సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపవద్దని, శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడపవద్దని, సీటు బెల్టు లేకుండా కార్లు తోలవద్దని, వీటి వల్లే జరిగే అనర్థాలను ఎస్సై చోదకులకు వివరించారు. రాత్రి వేళల్లో జాగ్రత్తగా ప్రయాణించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల ప్రాణనష్టాన్ని నివారించవచ్చని ఎస్సై తెలిపారు. - **గరిశపూడి (కృత్తివెన్ను), న్యూస్‌టుడే**

## వేణుగోపాల స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ నేడు

విద్యుత్తు దీపాలంకరణలో ఆలయం

**ఘంటసాల, న్యూస్‌టుడే:** ఘంటసాలలో రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ, నూతన రాజగోపురం కలశాల ప్రతిష్ఠ శనివారం ఉదయం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు తుమ్మల వరప్రసాద్, వేమూరి దుర్గాప్రసాద్(శివయ్య) తెలిపారు. ఈమేరకు ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. ఈమేరకు శుక్రవారం గ్రామోత్సవం జరిపారు. శనివారం మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తలు పేర్కొన్నారు.

## అనుసంధాన దారి.. ఆనందమే మరి..

న్యూస్‌టుడే, పెడన

### రూ.6కోట్లతో ఉరివి-నేలకొండపల్లి రోడ్డు నిర్మాణం

**కృ**ష్ణా-ఏలూరు జిల్లాలను అనుసంధానం చేసే పెడన మండలం నేలకొండపల్లి-ఉరివి రహదారి పునర్నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. రూ.6కోట్ల మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్(ఎండీఆర్) నిధులతో చేపట్టిన ఈ పనులు త్వరలో పూర్తిచేసేందుకు ఆర్‌అండ్‌బీ చర్యలు చేపట్టింది. ఉరివి గ్రామానికి సరిహద్దున ఏలూరు జిల్లా వాడవల్లి గ్రామం ఉంటుంది. పెడన నుంచి నడుపూరు, నందిగామ, ఉరివిల మీదుగా వాడవల్లికి చేరుకుంటారు. ఆ తర్వాత మండల కేంద్రం ముదినేపల్లి వస్తుంది. ఇలా రెండు మండలాలు, రెండు జిల్లాలను అనుసంధానం చేసే ఈ ప్రధాన రహదారి నేలకొండపల్లి-ఉరివిల మధ్య అధ్వాన స్థితికి చేరుకుంది. ఫలితంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. ఈ మార్గంలో ఉన్న లంకలకలవగుంటకు సరిహద్దున బంటుమిల్లి మండలం కంచడం గ్రామం విస్తరించింది. ఈ గ్రామం నుంచి కూడా జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. ఇలా ప్రాధాన్యం కలిగిన ఈరహదారి గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైంది. మాజీ మంత్రి జోగి రమేష్ ఒకసారి శంకుస్థాపన చేసినప్పటికీ పనులు ప్రారంభంకాలేదు.

**అభివృద్ధి పనులతో హర్షం..** ఈ రహదారి ప్రాధాన్యాన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ చొరవతో రూ.6కోట్ల ఎండీఆర్ నిధులను విడుదల చేసింది. మొత్తం 8 కి.మీ ఈ రహదారిని రెండు ప్యాకేజీల కింద కి.మీ 7/7-15/6 వరకు బీటీ రోడ్డుగా 3.80 మీటర్ల వెడల్పున అభివృద్ధి చేస్తున్నారు. రహదారి నిర్మాణం సగం పూర్తయిందని, మార్చి నాటికి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఆర్‌అండ్‌బీ పెడన సెక్షన్ జేఈఈ సీహెచ్.కిశోర్ తెలిపారు. దీర్ఘకాలంగా ఉన్న తమ కష్టాలు తీరనున్నాయని గ్రామీణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారితో రెండు జిల్లాల మధ్య దూరం మరింతగా తగ్గి పంటల రవాణా సులభతరమవుతుందన్నారు.

## 24 మందికి సీట్లు సాధించే మార్కులు

**పెడన గ్రామీణం, న్యూస్‌టుడే:** జిల్లాలో మైలవరం మండలం కుంటముక్కల సాంఘిక సంక్షేమ గురుకుల ఐఐటీ అకాడమీలో 24 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్‌లో ఎన్ఐటీ సీట్లు సాధించే పర్సంటైల్ సాధించారని ఆ పాఠశాలల డీసీవో ఏ.మురళీకృష్ణ తెలిపారు. అకాడమీలో 91 మంది జేఈఈ మెయిన్ రాసినట్లు పేర్కొన్నారు. వీరుకాకుండా గురుకుల కళాశాలల్లో నరసాపురంలో ఒకరు, రంగాపురంలో ఒకరు, కుంటముక్కల గురుకులంలో ఇద్దరు జేఈఈ మెయిన్‌లో ఎన్ఐటీ సీట్లు సాధించే పర్సంటైల్ సాధించినట్లు వివరించారు. ఈ నెల 23 నుంచి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులతో సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా వీరాంజనేయస్వామి ఆన్‌లైన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక గురుకులాల్లో పక్కాగా జరుగుతున్నట్లు పేర్కొన్నారు.

## పతకాల భీముడు

**పవర్ లిఫ్టింగ్‌లో రాణిస్తున్న పెడన వాసి**

న్యూస్‌టుడే, పెడన

నేపాల్‌లో సాధించిన పతకాలతో భీమేశ్వరరావు

**పె**డనకు చెందిన వరదా భీమేశ్వరరావు(63) పవర్ లిఫ్టింగ్‌లో రాణిస్తున్నారు. వయస్సు పైబడుతున్నా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తూ పతకాలు సాధిస్తున్నారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో పలు పతకాలను సాధించిన ఈయన 2026 జనవరి నెలాఖరులో నేపాల్‌లో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన పోటీలకు వెళ్లి ప్రతిభ చూపించారు.

చేనేత కుటుంబానికి చెందిన భీమేశ్వరరావు తన 20వ ఏట నుంచి పవర్ లిఫ్టింగ్‌పై ఆసక్తితో సాధన చేస్తూ వివిధ స్థాయిల్లో జరిగే పోటీల్లో పాల్గొంటున్నారు. పెడనకు చెందిన కోచ్ పుచ్చల సుబ్రమణ్యం సూచనలతో మరింతగా రాణిస్తూ 2019 నుంచి వరుసగా ప్రతిభ చూపిస్తూ వస్తున్నారు. 2019లో ఒంగోలులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో (377.50 కిలోల విభాగం) స్వర్ణ పతకాన్ని సాధించారు. 2014లో జగ్గయ్యపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రజత పతకాన్ని, 2024లో హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో (345 కిలోల విభాగం) స్వర్ణ పతకాన్ని సాధించారు. జనవరి మొదట్లో బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో 365 కిలోల విభాగంలో ఒక రజతం, 3 స్వర్ణ పతకాలను సాధించారు.

**అంతర్జాతీయ స్థాయిలో..**

నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ఎనిమిది స్వర్ణ, ఒక రజత పతకాన్ని భీమేశ్వరరావు సాధించారు. ఫలితంగా పెడన నుంచి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన మొదటి వెయిట్ లిఫ్టర్‌గా రికార్డు సృష్టించారు. నేపాల్ నుంచి ఇటీవల స్వగ్రామానికి వచ్చిన ఆయనకు పుర ప్రముఖులు సాదర స్వాగతం పలికారు. అంతర్జాతీయ గుర్తింపుతో మరింతగా సాధన చేసి ఇతర దేశాల్లో జరిగే పోటీల్లో పాల్గొంటానని భీమేశ్వరరావు తెలిపారు.

## మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

**గుడివాడ, న్యూస్‌టుడే:** జాతీయ లోక్ అదాలత్‌ను మార్చి 14వ తేదీన రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో బీమా సంస్థలు, వివిధ ఫైనాన్స్ కంపెనీలు, బ్యాంకులు, పోలీసు అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సంస్థలు వారి అడ్వకేట్‌లతో మాట్లాడి రాజీ అయ్యే కేసులను లోక్ అదాలత్‌లో ప్రవేశ పెట్టాలన్నారు. జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి సహకరించాలని కోరారు.

**సర్టిఫికెట్స్ పోయినవి**

కుర్మా నవ్య, D/o. థామస్ పేరుతో గల 10th క్లాస్ మార్క్స్ సర్టిఫికెట్ నెం. 1213103711 రు & ఇంటర్మీడియెట్ సర్టిఫికెట్ నెం. 1425224139 రు గల ఒరిజినల్స్ తీసుకొని జిరాక్స్ నిమిత్తం తాళ్లపాలెం పంచాయతీలోని సత్తెనపాలెం నుండి బడ్డీల సెంటర్‌కు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పోయినవి. దొరికినవారు తెలుపగలరు.

✆ 84979 55896

**వేలం ప్రకటన**

మహారాజశ్రీ 9వ అదనపు జిల్లా జడ్జి, కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారి కోర్టులో
E.P. 313 of 2023 in A.O.P. 204/2022
Between:
M/s. శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ ... D.Hr
వర్సెస్
1.అబ్దుల్ రహమాన్, S/o. షరీఫ్ ... J.Dr1
D.No. 2-94/11, S.N. గొల్లపాలెం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
2.రుబీనా బేగం ... J.Dr 2
W/o. అబ్దుల్ రహమాన్, D.No. 2-94/11, S.N.గొల్లపాలెం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.

ఈ క్రింది తెలియపరచిన షెడ్యూలు దాఖలా 2వ J.Drకి సంబంధించిన ఆస్తి, ది. 18-03-2026వ తేదీన పై కోర్టు వారి ఎదుట వేలం వేయబడును. పాట పాడుకొనే పాటదారులు పై కోర్టు వారి యెదుట ది. 18-03-2026వ తేదీన ఉదయం గం. 10.30 నిలకు హాజరై పాట పాడుకొనవచ్చును.

**షెడ్యూలు:** కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా మచిలీపట్నం మున్సిపల్ వార్డు నెం.9, D.No. 9/305 R.S. No. 169/1, 2కు సంబంధించిన ఖాళీ స్థలము ఉన్నటువంటి 217.2 గజాల స్థలమునకు **హద్దులు: తూర్పు:** నిజాంపట్నం కనకదుర్గమ్మ స్థలము, **దక్షిణం:** 12 Feet జాయింటు దారి, **పడమర:** వల్లూరి హనుమయ్య గారి స్థలము, **ఉత్తరం:** జొన్నలగడ్డ జానకయ్య మరియు ఇతరుల స్థలం.

ఈ హద్దుల మధ్య మున్సిపల్ వార్డు నెం.9లో R.S.నెం. 169/1, 2, D. No. 9/305, ఖాళీ స్థలము 217.2 గజాల స్థలం.

D.Hr. విలువ Rs. 20,00,000/-
అమీనా విలువ Rs. 14,00,000/-
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు: గుంటూరు విజయకుమార్
D.Hr. తరవు న్యాయవాది.
మచిలీపట్నం ✆ 90309 28274

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

# పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

## వేగం వద్దు.. ప్రాణం ముద్దు

కంకిపాడు సమీప కొణతనపాడు అడ్డరోడ్డు వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన పోలీసులు

**కంకిపాడు, న్యూస్‌టుడే:** మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో సంభవిస్తున్న ప్రమాదాల నివారణలో భాగంగా కానూరు నుంచి గండిగుంట వరకు జాతీయ రహదారి పక్కన భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. వీటి ఎదుట ప్రమాదాల్లో ధ్వంసమైన వాహనాలు ఉంచుతున్నారు. కంకిపాడు సమీప కొణతనపాడు అడ్డరోడ్డు వద్ద స్థానిక పోలీసులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ప్రమాద దృశ్యాలను ప్రచురించారు. 'ప్రమాదాలకు గురికావద్దు..నెమ్మదిగా గమ్యం చేరండి', 'అతి వేగం వద్దు', 'జాగ్రత్తగా వెళ్లండి.. ఇంటి వద్ద కుటుంబసభ్యులు ఎదురుచూస్తూంటారు'..వంటి సందేశాలతో నినాదాలు రాశారు. ☛ గత ఏడాదికాలంలో పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో 24 మంది మరణించినట్లు కేసులు నమోదయ్యాయి. ఆకునూరు, గండిగుంట మధ్య జరిగిన రెండు వేర్ల ప్రమాదాల్లో ఆరుగురు యువకులు చనిపోవడం తెలిసిందే. అధికవేగం మొదటి కారణం కాగా, అజాగ్రత్తగా రోడ్డు దాటడం వల్ల మరణించినవారి సంఖ్య రెండో స్థానంలో ఉంది.

## ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి

మాట్లాడుతున్న డీసీపీ షిరీన్ బేగం

**రామవరప్పాడు, న్యూస్‌టుడే:** ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని డీసీపీ షిరీన్ బేగం అన్నారు. ఎనికేపాడులోని ఎస్‌ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. దీనికి ఆమె హాజరై ట్రాఫిక్ నిబంధనలను విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ రమేష్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, రామారావు, ఎస్సై సత్యనారాయణ, శేషబాబు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ఎమ్మెల్యే

**కానూరు, న్యూస్‌టుడే:** ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మానవత్వం చాటారు. శుక్రవారం కానూరు సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయం వద్ద ఎదురుగా వెళ్తున్న కారును తప్పించే క్రమంలో వేగం నియంత్రణ లేక బైక్‌పై నుంచి ముగ్గురు యువకులు రోడ్డుపై పడిపోయారు. అదే సమయంలో పోరంకికి వస్తున్న ఎమ్మెల్యే బోడేప్రసాద్ ఈ ప్రమాదాన్ని గమనించి వాహనం దిగి క్షతగాత్రులను పోలీసులు క్యాపిటల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వారికి వైద్యసేవలు అందించేలా చేశారు.

## విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**పెనమలూరు, న్యూస్‌టుడే:** పెనమలూరు సెక్షన్‌లోని గోసాల 11 కేవీ ఫీడర్ విద్యుత్తు లైన్ల మరమ్మతుల నేపథ్యంలో గంగూరులోని పవర్ ఆఫీస్ కట్ట, మహిత కాలనీ కట్ట, గోసాల వంతెన ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. **పోరంకి:** పోరంకిలో శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు బీబీనగర్, మహాలక్ష్మీనగర్, వసంతనగర్, విష్ణుపురంకాలనీ, సాయినగర్, లక్ష్మీపురంకాలనీ, గద్దెకెక్షినకాలనీ, సీతాపురం, శ్రీనివాసనగర్, టీటీఎస్‌ఏవీ ఆసుపత్రి, కృష్ణవేణమ్మ లేఅవుట్ రోడ్లలో విద్యుత్తు మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తామని విద్యుత్తు శాఖ ఈఈ హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## అవాంతరాలు తొలగిస్తాం.. ప్రయాణం సాగేలా చేస్తాం

### 'ఈనాడు' ఆధ్వర్యంలో ఫోన్‌ఇన్‌కు విశేష స్పందన

**రామవరప్పాడు, న్యూస్‌టుడే**

స్థానికంగా నివసిస్తున్న వారితో పాటు పలు ప్రాంతాల నుంచి నిత్యం ఎంతో మంది నగరానికి వస్తారు. ఈ క్రమంలో వారికి ఎదురయ్యే సమస్యలను మా శాఖతో పాటు ప్రభుత్వ విభాగాల అధికారుల సహకారంతో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామారావు తెలిపారు. విజయవాడ గ్రామీణ మండలంలోని రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి పరిధిలో ఎదురయ్యే సమస్యలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 'డయల్ యువర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. చరవాణిలో ప్రజలు తెలిపిన సమస్యలను ట్రాఫిక్ సీఐ రామారావు విని నమోదు చేసుకుని, వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.

చరవాణిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సీఐ రామారావు

**సమస్య :** రామవరప్పాడు మొదటి పైవంతెన దిగిన తర్వాత వాహనదారులు పలు కాలనీల్లోకి వెళ్లేందుకు యూటర్న్‌లు తీసుకుంటారు. ఆ సమయంలో నున్న వైపు వెళ్లే వాహనాలు వేగంగా రావడంతో రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. అక్కడ వీధి దీపాలు కూడా వెలగడం లేదు. **- సత్యనారాయణ, రామవరప్పాడు**

**సీఐ :** తాత్కాలికంగా బారికేడ్లు ఏర్పాటు చేస్తాం. బ్లింకర్ల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

? రామవరప్పాడు మొదటి వంతెనపై వీధి దీపాలు వెలగడం లేదు. **- రవి, రాఘవేంద్రనగర్**

✔ వీఎంసీ, విద్యుత్తు అధికారులతో మాట్లాడి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం.

? ప్రసాదంపాడు, ఎనికేపాడు వద్ద జాతీయ రహదారిపై గుంతలు పడి అధ్వానంగా మారింది. **- ప్రదీప్, నిడమానూరు**

✔ సమస్యను జాతీయ రహదారుల అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.

? జాతీయ రహదారిపై ఆటోలు ఇష్టానుసారంగా నడుపుతున్నారు. దీంతో వెనుక నుంచి వెళ్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. **- కిశోర్, ప్రసాదంపాడు**

✔ ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తాం.

? కరెన్సీనగర్ నుంచి రామవరప్పాడుకు వెళ్లే రోడ్డుపై ఆక్రమణలతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- శరత్, రామవరప్పాడు**

✔ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆక్రమణలు తొలగిస్తాం.

? రామవరప్పాడు రింగ్ సమీపంలోని బస్‌స్టాప్ వద్ద బస్సు ఎక్కేందుకు వీలు లేకుండా కార్లు, ఆటోలు పార్కింగ్ చేస్తున్నారు. **- నాగేశ్వరరావు, గుణదల**

✔ బస్‌స్టాప్‌ల్లో వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం.

## 27న వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

**కంకిపాడు (గ్రామీణం), న్యూస్‌టుడే:** మండలంలోని మంతెన గ్రామంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కల్యాణ మహోత్సవం ఈనెల 27న జరుపనున్నట్లు దేవాలయ అర్చకుడు, శ్రీరామ భక్త అయ్యప్ప సేవాసంఘ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. అన్నసంతర్పణ, శ్రీరామ ఘ్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.


**వేలం ప్రకటన**

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA
E.P. No. 39/2018 in O.S.No.226/2016

Between:
Madhu Venkata Amar Kumar ... D.H.R
AND
Janyavula Phani Kumar ... J.D.R

పై నెంబరు ఉజ్జీలు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని 16-03-2026 ఉదయం 10-30 ని.లకు [illegible]

[illegible]

డి.హెచ్.ఆర్. విలువ : రూ. 10,00,000/-
అమీనా విలువ : రూ. 20,00,000/-
ఇ.సి. ప్రకారం ఆస్తిపై ఎటువంటి తనఖాలు లేవు.
/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వేలం వాయిదా తేది: 16-03-2026
తదుపరి విచారణ : 23-03-2026

యం. రామనాథ్, న్యాయవాది
శేషాద్రి శాస్త్రి వీధి, గవర్నరుపేట,
విజయవాడ-02. ఫోన్: 9440150556



**పేరు మార్పు ప్రకటన**

నేను వద్ది ఉపేంద్రనాథ్ సాగిరాజు S/o సాగిరాజు భీమరాజు D.No:24-104, యనమలకుదురు, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520007. ఇకపై నా పేరు ఉపేంద్రనాథ్ గారపాటిగా మార్చుకున్నాను అందరికీ తెలియజేస్తున్నాను. భవిష్యత్‌లో నన్ను ఉపేంద్రనాథ్ గారపాటి గానే పరిగణించవలసిందిగా కోరుచున్నాను.

✆ 95500 01119



**CHANGE OF NAME**

I, Bhavisetti Phani Aruna (Old Name), Daughter of Bhavisetti Venkateswara Rao, Residing at D.No.29-130/1, Manikyamma Nilyam, Siva Parvathi Nagar-2nd Line, Yanamalakuduru, Vijayawada, NTR District, Andhra Pradesh-520007, declare that after marriage my name has changed to Jalla Phani Aruna. All my documents are in the name of **Jalla Phani Aruna** (New Name). I'm legally divorved and confirm that I shall contune as **Jalla Phani Aruna** for all future purposes. This Change is made to ensure uniformity of records and to avoid any future complications for my son **Jalla VINEEL VASAV**.


## ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని కేటాయిస్తాం

శిలాఫలకం వద్ద డీఎస్పీ శ్రీనివాస్, సీఐ రమేష్, ఎస్సైలు

**హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే:** గన్నవరం పోలీస్ సబ్ డివిజన్‌లో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా సమర్థ పోలీసింగ్ నిర్వహిస్తున్నామని డీఎస్పీ చలసాని శ్రీనివాస్ తెలిపారు. హనుమాన్‌జంక్షన్‌లో దాతల సాయంతో నిర్మించిన సీఐ కార్యాలయ భవనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. హనుమాన్‌జంక్షన్‌లో ట్రాఫిక్ సమస్య తమ దృష్టిలో ఉందని, ఈ ప్రాంతానికి త్వరలో ప్రత్యేకంగా ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. ఆత్కూరు పోలీస్ స్టేషన్ శాశ్వత భవన నిర్మాణం కోలిక్కి వచ్చిందని, వచ్చే నెలలో హోం మంత్రి, డీజీపీ, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. సీఐ ఎల్.రమేష్ మాట్లాడుతూ 32 ఏళ్లుగా అద్దె భవనంలో నడుస్తున్న కార్యాలయానికి ఎట్టకేలకు సొంత భవనం ఏర్పడిందన్నారు. అనంతరం భవన నిర్మాణానికి సహకరించిన దాతలను సత్కరించారు. ఎస్సైలు సురేష్, సత్యకళ, సత్యం సురేష్, లక్ష్మీనరసింహమూర్తి, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, సర్పంచి సరిపల్లి కమలాబాయి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి చలమలశెట్టి రమేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణానికి విరాళం

నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే బోడేప్రసాద్

**పెనమలూరు, న్యూస్‌టుడే:** పెనమలూరు మహిళా మండలి కట్టపై నిర్వహిస్తున్న మదర్సా భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బోడే ప్రసాద్ రూ.లక్షన్నర విరాళం అందజేశారు. 35 ఏళ్లగా మదర్సాను నిర్వహిస్తున్నా సరైన భవనం లేక చిన్నారుల ఖురాన్ అధ్యయనం, నమాజ్, కమిటీ సమావేశాల నిర్వహణకు ఇబ్బందిగా ఉందని మదర్సా కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన నగదును శుక్రవారం రాత్రి కమిటీ ప్రతినిధులు మాబు సుభాని, సయ్యద్‌బాజీలకు అందజేశారు. కార్యక్రమంలో ఆనంద్, భాస్కర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే అత్యున్నత స్థాయి

మాట్లాడుతున్న ఎంఈవో విజయ్

**హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే :** జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవడానికి విద్య ఒక్కటే దోహదం చేస్తుందని, పది విద్యార్థులు తుది పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఎంఈవో కొమ్మ విజయ్ సూచించారు. కానుమోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎంపీపీ నగేష్, జడ్పీటీసీ సభ్యురాలు గంగావాణి, సహకార సంఘం ఛైర్మన్ దన్నే దుర్గారావు, దాతలు సందాని శర్మ, కట్టిపల్లి నారాయణరావు, హెచ్ఎం పద్మజ పాల్గొన్నారు.

## మెగా జాబ్‌మేళా నేడు

**తాడిగడప, న్యూస్‌టుడే:** ఏపీఎస్ఎస్‌డీసీ సహకారంతో ఎమ్మెల్యే బోడేప్రసాద్ నేతృత్వంలో శనివారం ఉదయం తాడిగడప వందడుగుల రోడ్డులోని శ్రీకృష్ణవేణి డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెదేపా యువనేత బోడే వెంకట్రామ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు అవసరమైన ధ్రువపత్రాలు తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాల కోసం 79813 68429, 88851 59008 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కొండపావులూరులో గ్రామసభ

**గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే :** గన్నవరం మండలం కొండపావులూరులో శనివారం రీసర్వే గ్రామసభ నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వెంకటశివయ్య ఓ ప్రకటనలో తెలిపారు. రీసర్వే బృందం తయారు చేసిన ఎల్పీ నంబర్, భూమి విస్తీర్ణం ధ్రువీకరించుటకు, అభ్యంతరాలు, సందేహాలను తెలియజేసేందుకు స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగే సమావేశంలో రైతులు పాల్గొనాలని తహసీల్దార్ సూచించారు.

## జనసేనలో చేరికలు

**హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే :** గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా 200 మంది జనసేనలో చేరేందుకు వీలుగా ఆ పార్టీ నాయకులు ఏర్పాట్లు చేపట్టారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి చలమలశెట్టి రమేష్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన ఇతర పార్టీల కార్యకర్తలు జనసేన కండువాలు కప్పుకోనున్నారు. శనివారం సాయంత్రం స్థానిక ఓ కల్యాణ మండపంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.


**ప్రకటన**

నా క్లయింట్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా RACPC విజయవాడ వారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా.. కానూరు గ్రామ కాపురస్తురాలు శ్రీ ఓర్సు మల్లికార్జునరావు గారి భార్య శ్రీమతి ఓర్సు నాగమణి గారు కానూరు గ్రామమునందున ఆర్.ఎస్.నెం. 15/2C నందున చ.గ. 272.2లు రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు నెం.7529/2011 క్రింద షేక్ అక్తర్ ఉన్నీసా గారి నుండి క్రయం పొందినారని, తదుపరి ఓర్సు నాగమణి గారు సదరు స్థలమునందున శ్రీ వెంకటేశ్వర నిలయం పేరుతో ఒక గృహ సముదాయము నిర్మించుటకు బత్తుల గంగరాజు గారితో ఒక రిజిస్టర్డ్ డెవలప్‌మెంట్ కం జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు నెం. 1852/2025 వ్రాయించుకొనినారని తదుపరి సదరు స్థలమునకు లింక్ దస్తావేజు నెం. 8070/1981 గైర్వేర్యమవ్వగా పెనమలూరు పోలీస్ వారికి కంప్లైంట్ చేయగా వారు "Not Traced" సర్టిఫికెట్ జారీ చేసినారని, తదుపరి సదరు బిల్డింగ్ నందలి గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం.జి.ఎఫ్.-2 ను కొనుగోలు చేయుటకై శ్రీ పద్మనాభుని కుమార్ మణికంఠ గారు ఖరారుపడి సదరు ఫ్లాట్‌ను కొనుగోలు చేయుటకు నా క్లయింట్ బ్యాంకు వారిని ఋణము మంజూరు చేయమని కోరుచున్నారు. కావున సదరు దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి హక్కులుగాని, క్లైములు గాని, చట్ట ప్రకారం చెల్లదగిన అభ్యంతరములుగాని ఉన్న యెడల నాకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తెలియజేయవలెను. లేనిచో సదరు ఆస్తి నిర్వివాదమైనదని భావించి సదరు ఆస్తిని తనఖాగా ఉంచుకొని నా క్లయింట్ బ్యాంకు వారు ఋణము మంజూరు చేయుదురు. తదుపరి వచ్చు క్లయిములు గాని లేక అభ్యంతరములు గానీ లా ప్రకారం చెల్లవు మరియు నా క్లయింట్ బ్యాంకు వారిని బైండ్ చేయజాలవు.

**షెడ్యూలు:** యన్.టి.ఆర్. జిల్లా పటమట సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా కానూరు గ్రామ ఆర్.ఎస్.నెం. 15/2C దాఖలా చ.గ. 215.6లకు హద్దులు:- **తూర్పు:** కోవెలమూడి భాస్కరరావు గారి ఆస్తి, **దక్షిణం:** అ.33లు వెడల్పు గల రోడ్డు, **పడమర :** పులస అప్పన్న గారి తాలూకు ఆస్తి, **ఉత్తరం:** కాజా లక్ష్మీ గారి ఆస్తి.

ఇట్లు: **పాదర్తి పూర్ణచంద్రరావు** అడ్వకేట్
F.F-1, LRK టవర్స్, రామాలయం వీధి, కృష్ణలంక,
విజయవాడ-13. **Ph. 98482 30004.**



**ప్రకటన**

నా క్లయింట్ విజయవాడ 1 టౌన్ కాపురస్తులు శ్రీ వూటుకూరి గోపి శ్రీనివాసులు గారి కుమారుడు శ్రీ వూటుకూరి వెంకట నరేన్ గారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా.. కృష్ణా జిల్లా గోసాల గ్రామ కాపురస్తులు శ్రీ పర్వతనేని నాగభూషణం గారి కుమారుడు శ్రీ పర్వతనేని రామమోహన్ రావు గారు వారి జాయింట్ కుటుంబ స్థిరాస్తులను వారు మరియు వారి తండ్రి గారు పర్వతనేని నాగభూషణం గారు మరియు వారి సోదరులు చంద్రశేఖరరావు గారు, రామకృష్ణారావు గార్లు ఒక రిజిస్టర్డ్ పార్టీషన్ దస్తావేజు నెం. **2411/1975** ద్వారా పంచుకొనగా పర్వతనేని రామమోహనరావు గారికి గోసాల గ్రామము నందున రీ సర్వే నెం. 28-6A నందున య.0.62లు సంక్రమించినదని తదుపరి సదరు భూమికి పెనమలూరు తహసీల్దార్ గారు వారి పేరు మీద పట్టాదార్ పాసుబుక్ **No. 06J186K010** మంజూరు చేసినారని తదుపరి శ్రీ పర్వతనేని రామమోహనరావు గారు కొంత స్థలమును విక్రయించినారని మిగతా భూమి వారి స్వాధీనమందే కలదని నా క్లయింట్‌ను నమ్మించగా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థలమును శ్రీ పర్వతనేని రామమోహనరావు గారి నుండి క్రయం పొందుటకు నా క్లయింట్ ఖరారుపడి త్వరలో సక్రమమైన రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు ద్వారా స్వాధీనం పొందబోవుచున్నారు. కావున సదరు షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిపైన ఎవరికైనను ఎటువంటి హక్కులు గాని, క్లయిములు గాని, అభ్యంతరములు గాని ఉన్న యెడల నాకు 7 దినములలోగా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తెలియపరచగలరు. లేనిచో సదరు షెడ్యూల్ దాఖలా ఆస్తి నిర్వివాదమైనదని భావించి నా క్లయింట్ కొనుగోలు చేయుదురు. తదుపరి వచ్చు క్లయిములు గాని, అభ్యంతరములు గాని చట్ట ప్రకారం చెల్లవు మరియు నా క్లయింట్‌ను బైండ్ చేయజాలవు.

**షెడ్యూల్:-** కృష్ణా జిల్లా కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా పెనమలూరు మండలం గోసాల గ్రామము నందలి రీ సర్వే నెం. 28/6A దాఖలా షుమారు చ.గ. 684లకు హద్దులు:- **తూర్పు:** కోలవెన్ను కాలువ, **దక్షిణం :** పర్వతనేని స్వర్ణలత గారి భూమి, **పడమర:** పర్వతనేని రామకృష్ణారావు గారి భూమి, **ఉత్తరం:** కొండపల్లి శేషమాంబ గారి భూమి.

ఇట్లు: **పాదర్తి పూర్ణచంద్రరావు,** అడ్వకేట్
F.F-1, LRK టవర్స్, రామాలయం వీధి, కృష్ణలంక,
విజయవాడ-13. **Ph. 98482 30004.**


## పార్టీ ప్రతిష్ఠ పెంచేందుకు కృషి

శిరీషకు నియామకపత్రం అందజేస్తున్న చిన్నా

**పెనమలూరు, న్యూస్‌టుడే:** కృష్ణాజిల్లా మైనారిటీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా పెనమలూరుకు చెందిన షేక్ శిరీష నియమితులయ్యారు. ఈ మేరకు శిరీషకు నియామకపత్రాన్ని భాజపా మైనారిటీ జిల్లా అధ్యక్షుడు షేక్ చిన్నా పెనమలూరులో శుక్రవారం అందజేశారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మైనారిటీల్లోకి తీసుకువెళ్లి ప్రభుత్వ, పార్టీ ప్రతిష్ఠను పెంపొందించడానికి కృషి చేస్తానని శిరీష తెలిపారు. కార్యక్రమంలో షేక్ సైదాబీ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను వివరించాలి

సమావేశంలో రత్నకుమారి, ఇతర అధికారులు

**గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే :** ప్రభుత్వం పశు పోషకులకు అందిస్తున్న సేవలు, పథకాలను వారికి వివరించాలని ఆ శాఖ జోనల్ అదనపు సంచాలకురాలు డా.రత్నకుమారి తెలిపారు. గన్నవరం మండలం కేసరపల్లిలోని ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాలలో శాఖ ప్రగతిపై సమీక్షించి సమాలోచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.చిన్ననరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.


**శ్రద్ధాంజలి**

శ్రీ వీరంకి కుటుంబరావు గారు
తెలుగుదేశం పార్టీ నాయకులు, యనమలకుదురు.

మాకు అత్యంత ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, తెలుగుదేశం పార్టీకి విశిష్ట సేవలు అందించిన
శ్రీ వీరంకి కుటుంబరావు గారి
ఆకస్మిక మరణానికి చింతిస్తూ...
వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు
యనమలకుదురు

కార్యక్రమంలో అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

## లైంగిక దాడులకు అడ్డుకట్టేది?

**గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే :** చిన్నారులకు లైంగిక దాడులపై అవగాహన కల్పించేలా ముందస్తు చర్యలు చేపట్టడంతోనే సమాజంలో ఆయా దాడులను అరికట్టవచ్చని డీఎమ్‌హెచ్‌వో డా.యుగంధర్, ఆర్బీఎస్‌కే అధికారిణి డా.హిమబిందు సూచించారు. స్థానిక ఏపీ ఎన్జీవోస్ హోమ్‌లో లైంగిక వేధింపుల నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు తల్లిదండ్రులు, క్షేత్ర స్థాయి సిబ్బంది పూర్తి స్థాయి అవగాహన కల్పించాలంటూ పలు సూచనలు చేశారు.

## వైకాపా అధినేతతో బ్రహ్మానందం భేటీ

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సినీ హాస్య నటుడు బ్రహ్మానందం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బెంగళూరు వెళ్లేందుకు గుంటూరు జిల్లా తాడేపల్లి నుంచి విమానాశ్రయం చేరుకున్న జగన్‌మోహన్‌రెడ్డి.. లాంజ్‌లో వేచి ఉన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ వెళ్లేందుకు విమానాశ్రయానికి వచ్చిన బ్రహ్మానందం.. అక్కడ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నట్లు తెలుసుకొని మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు.

**- న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం**

## ఆలయ నిర్మాణానికి వితరణ

**హనుమాన్‌జంక్షన్:** బాపులపాడు ధర్మకోనేరు చెరువు వద్ద నిర్మిస్తున్న శ్రీహరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయానికి హనుమాన్‌జంక్షన్‌కు చెందిన అడబాల శివ కుమార్, యామిని దంపతులు రూ.50,116 విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ నిర్మాణకర్తలు గూడపాటి రత్నశేఖర్, గూడవల్లి చిన్నా, తమిరి రమేష్, తుమ్మల నారాయణలకు ఈ మొత్తాన్ని అందించారు.

## బీసీల అభ్యున్నతికి కృషి

**పెనమలూరు:** పెనమలూరు నియోజకవర్గ తెదేపా బీసీ సెల్ కమిటీ శుక్రవారం పోరంకిలో ఎమ్మెల్యే బోడేప్రసాద్‌ను కలిసి జ్ఞాపిక అందజేసింది. నియోజకవర్గంలోని బీసీల అభ్యున్నతి కృషి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అవగాహన కలిగించాలని ఎమ్మెల్యే కోరారు. బోడే వెంకట్రామ్, పీతా గోపీచంద్ పాల్గొన్నారు.

## గోడపత్రికల ఆవిష్కరణ

**హనుమాన్‌జంక్షన్:** బీసీవై పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 22న నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో నిర్వహించనున్న బీసీ సింహగర్జనను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోన నాగార్జున విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హనుమాన్‌జంక్షన్‌లో దీనికి సంబంధించిన గోడ పత్రికను ఆయన విడుదల చేశారు. నాయకులు కూచిపూడి వాసుదేవరావు, దన్నే రవిశేఖర్, తట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార ఉద్యోగుల ఆందోళన

**హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే :** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సహకార సంఘ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం హనుమాన్‌జంక్షన్ కేడీసీసీ బ్యాంకు వద్ద ఆందోళన కొనసాగించారు. సీఐటీయూ నాయకులు వీరికి సంఘీభావం తెలిపారు.

## యువకుడి దుర్మరణం

**పాయకాపురం, న్యూస్‌టుడే:** కండ్రిక కూడలిలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురెదురుగా ద్విచక్రవాహనాలపై వస్తున్న ఇద్దరు యువకులు ఒకరినొకరు ఢీకొన్నారు. ఘటనలో నున్న పాతపాడు గ్రామానికి చెందిన మాధవ కిశోర్ మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన మరో యువకుడిని ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


**సెయింట్. ఆంథోనీస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ - ఆత్కూరు**

అర్హత, అనుభవం కలిగిన టీచర్లు కావలెను

★ ఇంగ్లీష్ టీచర్ (TGT) ★ సైన్స్ టీచర్ (TGT)
★ కంప్యూటర్ టీచర్ (PRT)
★ డాన్స్ టీచర్ (Female)
★ కౌన్సిలర్ (Female)
★ కళ & క్రాఫ్ట్ (Arts & Craft)
★ మాథ్స్ టీచర్ (PRT)

ఇంగ్లీష్ పరిజ్ఞానం తప్పనిసరి
సంప్రదించండి: stanthonyatkur@gmail.com
✆ 79945 43626


## గుంతలు..చూడకపోతే ఇక్కట్లు

కాటూరు-రాజుపేట వెళ్లే రహదారిపై పలు చోట్ల గోతులు నెలకొన్నాయి. దీంతో రాకపోకలకు అసౌకర్యం కలుగుతోంది. వీటిని గమనించక రాత్రి సమయంలో ద్విచక్రవాహనదారులు, పాదచారులు పడిపోయి గాయాలపాలవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. వెంటనే మరమ్మతులు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**- న్యూస్‌టుడే, కాటూరు(ఉయ్యూరు గ్రామీణం)**

## వదిలేస్తే మానులవుతాయ్

విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిలో గండిగుంట వద్ద నిర్మించిన పై వంతెన గోడపై పిచ్చి మొక్కలు నెలకొన్నాయి. వీటి వేర్ల వల్ల గోడలు పగళ్లు ఇచ్చే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాటిని తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**- న్యూస్‌టుడే, గండిగుంట(ఉయ్యూరు గ్రామీణం)**

## గాయత్రీ దేవికి కుంకుమార్చనలు

**గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే :** విశ్వహిందూ పరిషత్, శ్రీగాయత్రీ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీగాయత్రీ దేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో శ్రీగాయత్రీ దేవి ఆలయ కమిటీ అధ్యక్షుడు కేవీఆర్ కిశోర్, కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

## మా ఇళ్లు తొలగించొద్దు..

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న స్థానికులు

**యనమలకుదురు, న్యూస్‌టుడే :** యనమలకుదురు కొండ వెనక ప్రాంతం గ్రామ కంఠం సర్వే నంబరు 14లో 30 ఏళ్లుగా స్థానికంగా నివాసం ఉంటున్నామని, శుక్రవారం రెవెన్యూ సిబ్బంది వచ్చి సర్వే పేరుతో తమ ఇళ్లను తొలగిస్తామని హెచ్చరించారని ఈ ప్రాంతం వాసులు వాపోయారు. తమ ఇళ్లను తొలగించవద్దంటూ నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బోడేప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లామని ఆయన శనివారం వచ్చి పరిశీలిస్తానని హామీ ఇచ్చారన్నారు. తమ ఇళ్లను తొలగించకుండా ఎమ్మెల్యేనే కాపాడాలని కోరారు.

## 200 మందికి వైద్య సేవలు

పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

**ఉయ్యూరు, న్యూస్‌టుడే:** కేర్ టు యాక్షన్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జనతాబజారులో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో సుమారు 200 మంది పేదలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమాన్ని ఐద్వా జిల్లా ప్రతినిధి బి.కీర్తి పర్యవేక్షించారు. ట్రస్ట్ సభ్యుడు లక్ష్మణరావు, ధనలక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు కూడా సేవలందించారు.


**ఈనాడు**

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
**Cell: 98496 97616**



ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులు. ప్రకటన 14:13

మా నాన్నగారైన
**శ్రీ కొడాలి జోసఫ్ గారు**
ది. 07-02-2026 శనివారం ప్రభువునందు మహిమ ప్రవేశము చేసినారు. కావున ది. 21-02-2026 శనివారం శ్రీనగర్ కాలనీ, మాదు గురవయ్య వీధి, గన్నవరంలోని మా స్వగృహము నందు ఉ॥ 10.30 ని॥లకు జ్ఞాపకార్థకూడిక జరుగును. కావున తెలియపరచుచున్నాము.

కుమారులు
**సంజీవ్ దీప్**
**పృథ్వీ దీప్**

**శ్రీ కొడాలి జోసఫ్ గారు**
జననం: 16-09-1955 మరణం: 07-02-2026



**అశ్రునివాళి**



శ్రీ కొడాలి జోసఫ్ గారు
జననం: 16-09-1955 మరణం: 07-02-2026

మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ..

**మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్**
**M.E.F., గన్నవరం నియోజకవర్గం**

| | |
|---|---|
| | **దేవరపల్లి విక్టర్‌బాబు** ప్రెసిడెంట్, M.E.F., కృష్ణా జిల్లా |
| **శ్రీమతి సౌజన్య & నాగేశ్వరరావు** సర్పంచ్, గన్నవరం | **దేవరపల్లి ఏసుబాబు** ప్రెసిడెంట్, M.E.F., గన్నవరం |
| **తిరువీధి వెంకయ్య** అడ్వకేట్, గన్నవరం | **దేవరపల్లి రాబర్ట్‌జాన్సన్** వైస్ ప్రెసిడెంట్, M.E.F., గన్నవరం |
| **పులపాక ఏసురత్నం** సెక్రటరీ, M.E.F., గన్నవరం | **ఉడుముల దుర్గారావు** వర్కింగ్ ప్రెసిడెంట్, M.E.F., కృష్ణా జిల్లా |
| **వడ్డేశ్వరపు ఎలీషా** సీనియర్ మెకానికల్ ఇంజినీర్ | **తోమండ్రు విజయ సారథి** అడ్వకేట్, హైకోర్టు, A.P. |
| **నల్లమోతు రమేష్** అడ్వకేట్, గన్నవరం | **వేమూరి దేవసుందరం** రిటైర్డ్ HM |
| **దేవరపల్లి జయరాజు** ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ | **కొత్రు వెంకటేశ్వరరావు** Rtd. A.S.I |
| **కొల్లూరు సతీష్ (AO)** పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్, కృష్ణా జిల్లా | **మునిపల్లి రత్నారెడ్డి** M.E.F., సీనియర్ నాయకులు, గన్నవరం |


(c) eenadu

# గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

## పద్య రచనకు ఆసక్తి, అవగాహన అవసరం

సత్యనారాయణను సత్కరిస్తున్న నిర్వాహకులు

గుడివాడ: పద్యరచన చేయాలంటే ఆసక్తి, అవగాహన అవసరం అని ప్రముఖ కవి బొలిశెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక సాహితీ మిత్రుల సంస్థ ఆధ్వర్యంలో విశ్రాంత బ్యాంకు అధికారి ముక్కపూడి రమణమూర్తి నివాసంలో గురువారం రాత్రి సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పద్య కవుల సమ్మేళనం నిర్వహించారు. సాహితీ మిత్రుల కన్వీనర్ వసంత, నాయకులు లంకా సురేంద్ర, కృష్ణ కిషోర్, మాధవరావు, డీఆర్‌బీ ప్రసాద్, రాధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ప్రశ్నపత్రాలు భద్రం

కూచిపూడి పోలీస్ స్టేషన్‌లో పరీక్ష పత్రాల బాక్సులు

కూచిపూడి, న్యూస్‌టుడే: ఈ నెల 23 నుంచి మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ సంవత్సరాంత పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు కూచిపూడి పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచారు. శుక్రవారం సెట్ 2 ప్రశ్నపత్రాలు రాగా వాటిని కూచిపూడి ఎస్సై సురేష్ పర్యవేక్షణలో సీల్ వేసి భద్రపరిచారు. గురువారం సెట్ 1 ప్రశ్నపత్రాలు వచ్చాయి. ఆ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ డా. సుధాకరరావు, డిపార్ట్‌మెంట్ అధికారి ఆదిసెట్టి పర్యవేక్షించారు.

## మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు: 80085 74684 అవనిగడ్డ: 80085 74679

❖ అవనిగడ్డ మండలం పాత ఎడ్లంకలో తాగునీటి సమస్యపై గ్రామస్థులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా ఈవో రోహిత్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లగా ఆయన స్పందించి సరఫరాను పునరుద్ధరించారు. ❖ అవనిగడ్డ-అశ్వారావుపాలెం ప్రధాన రహదారి లంకమ్మ మాన్యం మలుపు వద్ద పేరుకుపోయిన చెత్త చెదారాన్ని ఈవో తోట శ్రీనివాసరావు స్పందించి శుభ్రం చేయించారు. ❖ అవనిగడ్డ - నాగాయలంక ప్రధాన రహదారిపై వేకనూరు వద్ద రహదారి పక్కన పేరుకుపోయిన వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది తొలగించారు. – అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే

❖ గుడివాడ పట్టణం పాత ప్రభుత్వాసుపత్రి, సత్యనారాయణపురం రామాలయం రోడ్డులో కాలువలో పూడిక పేరుకుపోయి దుర్వాసన వస్తుందని 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన శానిటేషన్ సిబ్బంది పూడికను తొలగించారు.
– గుడివాడ (సత్యనారాయణపురం), న్యూస్‌టుడే

## అధ్వానంగా గుడివాడ- కంకిపాడు రహదారి

కంకర లేచి అధ్వానంగా..

గుడివాడ- కంకిపాడు రహదారి అధ్వానంగా ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పెదపారుపూడి నుంచి వానపాముల వరకు 4 కిమీ రోడ్డు పాడైపోవడంతో ప్రయాణం చేయలేకపోతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. గుడివాడ నుంచి పెదపారుపూడి వరకు గుడివాడ ఎమ్మెల్యే పరిధిలో ఉన్న రోడ్డు నిర్మించారు. మిగిలిన మచ్చగుర్తు ఎమ్మెల్యేల పరిధిలోని రోడ్డు నిర్మించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని రహదారి అభివృద్ధికి నిధులు మంజూరయ్యేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, పెదపారుపూడి

## ఉలవలపూడి మంచినీటి చెరువు తోడివేత

నీటికు ఇబ్బంది పడుతున్న జనం

ఉలవలపూడి(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని ఉలవలపూడి మంచినీటి చెరువు నీరు 10 రోజుల కిందట తోడివేయడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎండలు పెరుగుతున్న ఈ సమయంలో చెరువు తవ్వేందుకు ఇలా చేయడం సరికాదని, నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. 5 ఎకరాల మంచినీటి చెరువు లోతు ఎక్కువగా ఉన్నా తవ్వేందుకే ఇలా ఎండగడుతున్నారని వార్డు సభ్యురాలు పద్మటి గాజేశ్వరమ్మ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పదకొండు ముగ్గురు స్తుంభంతో చెరువులోని బురదను తవ్వి అమ్ముకునేందుకే సర్పంచ్ ఇలా చేశారని, దీంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని తెదేపా నేత అబ్దుల్ సత్తార్ ఆరోపించారు. చెరువు లోతు లేక నీరు అడుగంటిందని, రోజుకు 20 రోజులోల నీరు పెడతామని, గ్రామంలో ఇతర చెరువులు, బావులు, బోర్లు అందుబాటులో ఉన్నాయని సర్పంచ్ పామర్తి కన్యభూషన్‌రావు వెల్లడించారు.

ఎండిపోయిన మంచినీటి చెరువు

## పోలీసు అధికారుల డ్రిల్

గుడివాడ, న్యూస్‌టుడే: డీఎస్పీ ధీరజ్ వినీల్ ఆధ్వర్యంలో గుడివాడ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు ఆర్మీడ్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం పరేడ్‌లో పాల్గొని డ్రిల్ చేశారు. కార్యక్రమంలో సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన

నందివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: నందివాడ మండలంలోని తమిరిశలో శుక్రవారం విద్యార్థులకు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రత, బాలికల భద్రత, పోక్సో చట్టం, తదితరాలపై సూచనలిచ్చారు.

## ఇంటి పన్ను వసూళ్ల పరిశీలన

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్వర్ణపంచాయత్ కింద స్థానికంగా జరుగుతున్న ఇళ్ల పన్నుల వసూళ్లను డివిజనల్ పంచాయతీ అధికారిణి జి. సంపత్‌కుమారి పరిశీలించారు. వసూళ్లను వేగవంతం చేయాలని, ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన యాప్ ద్వారా పన్ను వసూళ్లు ఎలాంటి అవినీతికి తావులేకుండా సాగుతోందన్నారు. కార్యదర్శి నరసింహారావు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలివే..

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ మండలం దొండపాడు, మోటూరు విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో చేస్తున్న మరమ్మతుల కారణంగా ఈనెల 21వ తేదీన ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపు చేస్తున్నామని గుడివాడ డీఈఈ జి. బీ. శ్రీనివాసరావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నందివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: నందివాడ మండలంలోని పుట్టగుంట విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శనివారం మరమ్మతులు నిర్వహించనున్నందున పెదలింగాల, చినలింగాల, అరిపిరాల గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని మండల విద్యుత్తు శాఖ ఏఈ దేవదాసు తెలిపారు. మండలంలోని పెనమకూరు, కనకవల్లి, తోట్లవల్లూరు గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

## శ్మశాన వాటికలకు స్థలం కేటాయించాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుమార్ రాజా

పామర్రు, న్యూస్‌టుడే: దళితవాడలు, మైనార్టీ ప్రాంతాల్లో శ్మశాన వాటికల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రద్ధ వహించాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. శుక్రవారం శాసనసభలో పామర్రు ఎమ్మెల్యే, ఎస్సీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ వర్ల కుమార్ రాజా మాట్లాడారు. శ్మశాన వాటికల ఏర్పాటుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. సీఎం నాయకత్వంలో దళితులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అవసరమైన చోట నిధులు కేటాయించి స్థలం కొనుగోలు చేసి హిందూ శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని కోరారు.

## మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

గుడివాడ, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్‌ను మార్చి 14వ తేదీన రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశాలతో నిర్వహిస్తున్నామని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో బీమా సంస్థలు, వివిధ ఫైనాన్స్ కంపెనీలు, బ్యాంకులు, పోలీసు అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సంస్థలు వారి అడ్వకేట్‌లతో మాట్లాడి రాజీ అయ్యే కేసులను లోక్ అదాలత్‌లో ప్రవేశ పెట్టాలన్నారు. జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి సహకరించాలని కోరారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం

## తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం తగదు

గుడివాడ, గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: వేసవిలో ప్రజలకు తాగునీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం తగదని తక్షణమే చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ అధికారులను ఆదేశించారు. మున్సిపాల్టీ పరిధిలోని కార్మికనగర్, సాయినగర్, చెంచుపేట ప్రాంతాలలో శుక్రవారం పర్యటించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఎక్కడైనా మంచినీటి పైపులైన్లకు లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. కార్మికనగర్‌లో డ్రైనేజీ వ్యవస్థ, ప్రధాన పంటకాలువ, కాలువకు రక్షణగోడ నిర్మాణానికి వ్యయ అంచనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

## రైతులూ.. నమోదు చేయించుకోండి

మాట్లాడుతున్న ఏవో అనూష

ఘంటసాల, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందించే పథకాల ద్వారా లబ్ధి పొందాలంటే రైతులు 'ఫార్మర్ రిజిస్ట్రేషన్'ను రైతుసేవా కేంద్రాలలో నమోదు చేయించుకోవాలని ఏవో డి.అనూష తెలిపారు. శుక్రవారం ఘంటసాలలో రైతులకు అవగాహన కల్పించారు. ఆధార్ నంబరు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కు అనుసంధానమైన ఫోన్ నంబరుతో నమోదు చేయించుకోవాలన్నారు. ఆసామిరెండు భూమిని మినహాయించి సొంత భూములు ఉన్న రైతులు వీసీఏలో సాగుభూమి వివరాలతో పేర్లు నమోదు చేసుకుంటే 11 అంకెలుగల సంఖ్య వస్తుందన్నారు.

## నేడు కార్యదర్శులకు శిక్షణ

చల్లపల్లి: సొంత ఆదాయ వనరుల ఏర్పాటుపై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు శనివారం ఒక రోజు శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎం.ఎం.ఆనందకుమారి శుక్రవారం తెలిపారు. ఆయా సిబ్బంది తప్పక హాజరుకావాలని చెప్పారు.

అలంకరణలో అమ్మవారు

## ఘనంగా ఆలయ వార్షికోత్సవం

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి గ్రామదేవత శ్రీసంపతమ్మ అమ్మవారి ఆలయ 27వ వార్షిక మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. యువనేత మండలి వెంకట్రామ్(రాజా) పూజలు చేశారు. అన్న సమారాధన జరిగింది. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, మండల తెదేపా అధ్యక్షుడు మోర్ల రాంబాబు, మోర్ల శివ పాల్గొన్నారు.

## పెదకళ్లేపల్లిలో ముగిసిన ఉత్సవాలు

మోపిదేవి, న్యూస్‌టుడే: పెదకళ్లేపల్లిలో 9 రోజులుగా జరిగిన శ్రీదుర్గా పార్వతి సమేత నాగేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిసాయి. ముగింపులో భాగంగా అమ్మవార్లతో కూడిన స్వామి 12 ద్వాదశ ప్రదక్షిణలు, 19 రకాల పుష్పాలతో అలంకరణ జరిగింది.

విద్యుత్తు దీపాలంకరణలో ఆలయం

## నేడు వేణుగోపాలస్వామివారి విగ్రహ ప్రతిష్ఠ

ఘంటసాల, న్యూస్‌టుడే: ఘంటసాలలో రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ, నూతన రాజగోపుర కలశ ప్రతిష్ఠ శనివారం ఉదయం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తల తుమ్మల వరప్రసాద్, వేమూరి దుర్గాప్రసాద్(వంశీ) తెలిపారు. ఈమేరకు ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. ఈమేరకు శుక్రవారం గ్రామోత్సవం జరిపారు. శనివారం మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తలు పేర్కొన్నారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక మూడో వార్డులో వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం విశేష హోమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

హోమం చేస్తున్న దంపతులు

## అసంపూర్తి నిర్మాణం ఇంకెన్నాళ్లు!

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: జమీగొల్వేపల్లి సచివాలయం అసంపూర్తి నిర్మాణంతో దర్శనమిస్తోంది. నాలుగేళ్ల క్రితమే సచివాలయ నిర్మాణ పనులు 80 శాతం పూర్తయ్యాయి. రూ. 43.60 లక్షలతో నిర్మితమవుతున్న ఈ భవన పనులను గుత్తేదారుడు ఆపివేయడంతో రెండున్నరేళ్ల నుంచి నిర్మాణ దశకే పరిమితమైంది. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా కల్పించుకుని సచివాలయ నిర్మాణ పనుల పూర్తికి సహకరించాలని స్థానికులు కోరుతున్నారు.

నిర్మాణ దశలో ఉన్న భవనం

## 'కార్మిక నేత సూరిబాబు మృతి తీరని లోటు'

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ ఆటోనగర్‌లో కార్మిక హక్కుల కోసం పోరాడిన నాయకుడు కిలపర్తి సూరిబాబు మృతి కార్మిక సంఘాలకు తీరని లోటని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌సీపీ. రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సూరిబాబు మృతిపై సంతాపం వ్యక్తం చేసి శుక్రవారం బాపూజీ నగర్‌లో ఆయన ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. నేతలు రేపాని కొండ, గీత, బాలస్వామి, కరుణాకర్ పాల్గొన్నారు.

## నృత్య ప్రక్రియలకు తెలుగు వెలుగులద్ది..

కూచిపూడి, న్యూస్‌టుడే

కూచిపూడి నాట్య సంప్రదాయంలో యక్షగాన, నృత్య నాటక, నృత్య రూపక, కలాప, వ్యస్త నృత్యాంశాలపై డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి తెలుగులో వందలాది రచనలు చేశారు. అలంకార శాస్త్రానికి సంబంధించిన నాయక, నాయకి ప్రవృత్తులను ఆధారంగా చేసుకుని వందకి పైగా పదాలను, జావళీలను రచించారు. కూచిపూడి నృత్యానికి అనుగుణంగా ఉండేలా 200లకు పైగా కీర్తనలు రచించారు. ఈయన రచించిన పద్యాలు, శ్లోకాల్ని నేటి కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనల్లో కళాకారులు దేశ విదేశాలలో ప్రదర్శిస్తున్నారు. గోదావరి, కృష్ణా పుష్కరాల్లో రచించిన రూపకాలను వేలాది మందితో ప్రదర్శించారు. కూచిపూడి నాటక వికాసం, భావవ్యాసమంజరి, కూచిపూడి నాట్య సర్వస్వం, కూచిపూడి నృత్యనాటకాలు, కూచిపూడి కేళికలు, నాట్య కళాకారుల జీవిత చరిత్రలు అనే గ్రంథాలను కూడా రచించారు. ప్రఖ్యాత సంస్థల ద్వారా జీవితసాఫల్య, ఉగాది పురస్కారాలు, అవార్డులు అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నాట్యరత్న, ఆంధ్రరత్న, కళారత్న అవార్డులు ఆయనకు దక్కాయి. భామా కలాపం, గొల్ల కలాపం మాదిరిగా తాను ఉమా కలాపం రాసి ప్రదర్శించానని, వేల సంఖ్యలో పద్యాలు, శ్లోకాలు మాతృభాషలో రాశానని రామలింగశాస్త్రి నేడు మాతృభాషా దినోత్సవం సందర్భంగా పేర్కొన్నారు.


తెలుగు సాహిత్యంపై జీవిత సాఫల్య పురస్కారాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ నుంచి అందుకుంటున్న డాక్టర్ రామలింగశాస్త్రి (పాతచిత్రం)

## బీసీ సింహ గర్జనను జయప్రదం చేయండి

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో 22న నాగార్జున యూనివర్సిటీ సమీపంలో జరిగే సింహ గర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు కోన నాగార్జున పేర్కొన్నారు. ముదినేపల్లి రోడ్డు వంకదారు కల్యాణ మండపం వద్ద బీసీవై పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం పోస్టర్‌ను ఆవిష్కరించారు. బీసీల హక్కుల సాధన కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## కౌలు రైతుల ధర్నా జయప్రదం చేయండి

మోపిదేవి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సమస్యలపై విజయవాడలో 23, 24 తేదీలలో 30 గంటల ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కృష్ణాజిల్లా కౌలు రైతుల సంఘ కార్యదర్శి పంచకర్ల రంగారావు కోరారు. మోపిదేవిలో ఈమేరకు గోడపత్రికలను ఆవిష్కరించారు. మరీదు సురేష్, ఆవుల బసవయ్య, నాగేశ్వరరావు, తాత వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కోడూరులో రాష్ట్రస్థాయి ఎడ్ల పూటీ లాగుడు పోటీలు

కోడూరు, న్యూస్‌టుడే: కోడూరు మండలంలో మార్చి 8, 9 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో పూటీ లాగుడు ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పసుపులేటి రాము తెలిపారు. కోడూరు శివారు స్వతంత్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో పోటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదటి రోజు 8న న్యూ జూనియర్ విభాగం, రెండో రోజు 9న వ్యవసాయ విభాగం వారికి పోటీలు జరుగుతాయన్నారు. న్యూ జూనియర్ విభాగం పోటీల్లో గెలుపొందిన ఆరు ఎడ్ల జతలకు వరుసగా రూ.30వేలు, రూ.25వేలు, రూ. 20వేలు, రూ.15వేలు, రూ.10వేలు, రూ.8వేలు నగదు బహుమతులు ప్రకటించారు. వ్యవసాయ విభాగంలో గెలుపొందిన ఆరు ఎడ్ల జతలకు వరుసగా రూ.25వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు, రూ.8వేలు, రూ. 6వేలు బహుమతులు ప్రకటించారు. ఆసక్తిగల ఎడ్ల యజమానులు మార్చి ఒకటో తేదీలోపు పోటీల్లో పాల్గొనడానికి వారి పేర్లను నమోదు చేసుకోవల్సిందిగా కోరారు. వివరాల కోసం 98492 39793, 81878 74639, 73370 21167 చరవాణి సంఖ్యలకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవల్సిందిగా సూచించారు.

## జూదరుల అరెస్టు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలో బహిరంగ ప్రదేశంలో జూదం ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను వన్ టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నీలామహల్ రోడ్డులో బహిరంగ ప్రదేశంలో వీరు జూదం ఆడుతున్నారని, వారి నుంచి రూ.3700 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

యాకమూరు (తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సాంబశివరావు పేర్కొన్నారు. పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో సుధీర్ టింబర్ డిపో(యాకమూరు), వంశీస్ రాయల్ సిటీ(ఉయ్యూరు) వారి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 250 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న సాంబశివరావు, తదితరులు

## బహిరంగ వేలం పాట

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలో శ్రీసీతారామ స్వామి దేవస్థానానికి సంబంధించి భూముల్లో చేపల పెంపకంపై దేవదాయ శాఖ అధికారి వి.సుధాకర్, ఆలయ ఈవో జి.నాగమౌనిక పర్యవేక్షణలో శుక్రవారం బహిరంగ వేలం పాట నిర్వహించారు. 10.84 సెంట్ల భూమిని రూ.6,50,400లకు పాటదారులు పాడుకున్నారు. 1.93సెంట్ల భూమిని పాడేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో వాయిదా వేశారు. నాగేశ్వరస్వామి దేవస్థాన ఈవో ఎస్.శ్రీనివాసరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

## ఉప కారాగారంలో వసతులపై ఆరా

అవనిగడ్డ, న్యూస్‌టుడే: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం ఆరవ అదనపు జిల్లా జడ్జి పాండురంగారెడ్డి వివిధ శాఖల అధికారులతో కలసి స్థానిక సబ్‌జైలును తనిఖీ చేశారు. వసతులు ఎలా ఉన్నాయి, భోజనాలు రుచికరంగా ఉంటున్నాయా, తదితర వివరాలతోపాటు జైలులో కుల వివక్షత చూపిస్తున్నారా, వెట్టి చాకిరీ చేయిస్తున్నారా అనే అంశాలపై ప్రధానంగా రిమాండ్ ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఆర్డీవో పోతురాజు, ఇన్‌ఛార్జి తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎమ్మీవో శివశంకర్‌రావు, ఇన్‌ఛార్జి ఏఎస్‌డబ్ల్యూవో సుల్తానా బేగం, పీఆర్ డీఈ పి.సురేష్‌బాబు, జైలు సూపరింటెండెంటు వెంకటేశ్వరరావు, లీగల్ ఎయిడ్ అడ్వొకేట్ డి.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలు ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న న్యాయమూర్తి పాండురంగారెడ్డి, వివిధ శాఖల అధికారులు

## పాఠశాలకు స్మార్ట్‌టీవీ బహూకరణ

సింగలూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: సింగలూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దృశ్య శ్రవణ విద్యా బోధనకు వీలుగా దాతలు గుత్తికొండ వెంకటనాగరాము, చెరుకుమిల్లి వేణు 40 అంగుళాల క్యూలెడ్ స్మార్ట్ టీవీని శుక్రవారం హెచ్.ఎం ప్రత్యూష, ఉపాధ్యాయులు బేబీషామిలికి అందజేశారు. గ్రామ ప్రముఖులు నందం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టీవీని అందజేస్తున్న దాతలు

## పతకాలు సాధించిన ఉపాధ్యాయుడికి సత్కారం

కూచిపూడి, న్యూస్‌టుడే: పెదపూడి జడ్పీ పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయుడు నాగమల్లేశ్వరరావు ఈ నెల 13 నుంచి 15 వరకు మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో జరిగిన 45వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ 4×100 మీటర్ల రిలే అంశాలలో పాల్గొని 2 బంగారు పతకాలు, 400 మీటర్ల పరుగు పందెంలో రజతం, 400 మీటర్ల హార్డిల్స్‌లో కాంస్య పతకం సాధించారు. ప్రధానోపాధ్యాయులు కరుణాకర రెడ్డి, పలువురు ఆయన్ను సత్కరించారు.

శివనాగమల్లేశ్వరరావును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

## రూ.2.5 కోట్లతో శివాలయం నిర్మాణం

కొత్తమాజేరు(చల్లపల్లి), న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం కొత్తమాజేరులో శ్రీశివ పరివార ఆలయ నిర్మాణానికి దాదాపు రూ. 2.5 కోట్లతో గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు, పూర్వ నివాసితులు పూనుకొన్నారు. అరెకపూడి శంకరరావు కుమారుడు శ్రీనివాసరావు తన 55 సెంట్ల స్థలాన్ని ఆలయ నిర్మాణానికి అందజేశారు. ఆలయ నిర్మాణానికి శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. తలశిల చంద్రశేఖర్, బొర్రా అగ్గిరాముడు, కమ్మిలి వెంకటసుబ్బారావు, నామా వెంకట్రావు, వేమూరి రమేష్, బండి నాగార్జున, తుమ్మల బుచ్చిరామయ్య, వెనిగళ్ల మురళీకృష్ణ, వల్లభనేని వెంకట్రావ్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో స్థలదాత అరెకపూడి శ్రీనివాసరావు దంపతులు, గ్రామస్థులు

పరిశీలిస్తున్న ప్రత్యేక బృందం

## ప్రత్యేక బృందం పరిశీలన

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అడ్డాడ, జమీగొల్వేపల్లి, జమీదగ్గుమిల్లి, నిమ్మకూరు జడ్పీ పాఠశాలలను శుక్రవారం ప్రత్యేక బృందం సందర్శించింది. ఈ క్రమంలో పది విద్యార్థులకు విద్యాశాఖ వంద రోజుల ప్రణాళిక, దాని అమలు తీరుపై ఆరా తీసి సబ్జెక్టుల వారీగా విద్యార్థుల అభ్యాసనను గమనించారు. మొవ్వ ఎమ్మీవో శ్రీలక్ష్మి, పలు సబ్జెక్టుల ఉపాధ్యాయులు రామకృష్ణ, సోలంకి, అనురాధ, రాణి, శివకోటేశ్వరరావు, సుధారాణి, సుబ్బారావు, నిడుమోలు ప్రధానోపాధ్యాయిని అరుణ, సీఆర్పీలు దేవి, ప్రశాంతి పాల్గొన్నారు.

కూచిపూడి: ఉయ్యూరు సాంఘిక సంక్షేమ శాఖ డివిజనల్ అధికారి మోహనరావు ఆధ్వర్యంలో మొవ్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో శుక్రవారం 'ప్రగతి - ప్రేరణ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉయ్యూరు డివిజన్‌లోని కూచిపూడి, మొవ్వ, శ్రీకాకుళం ప్రత్యేక వసతి గృహాలలోని పది విద్యార్థులకు భవిష్యత్‌పై పలు సూచనలను ప్రగతి విద్యాసంస్థల అధినేత పూర్ణచంద్రరావు దంపతులు, ఎంఈవో 1 భాను ప్రకాష్, పీఎం శ్రీ మండవ కనకయ్య జడ్పీ పాఠశాల హెచ్‌ఎం ఉమశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొని అందించారు.

## అవనిగడ్డ కార్మిక శాఖ అధికారిగా రాజేష్

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక కార్మికశాఖ ఇన్‌ఛార్జి అధికారిగా రాజేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన విజయవాడ సహాయ కార్మిక కమిషనర్‌గా పని చేస్తూ అవనిగడ్డ కార్మికశాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. ఆయన గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం ఉంది. ఆయనను పలువురు కార్మికులు కలసి అభినందనలు తెలిపారు.

## 24న అండర్ 18 జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు

కోడూరు, న్యూస్‌టుడే: జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ఈనెల 24న మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ రోడ్‌లో 18 సంవత్సరాల బాలబాలికలకు సైక్లింగ్ పోటీలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి.సుధాప్రవీణ్ తెలిపారు. ఆసక్తిగల వారు పాల్గొనవచ్చున్నారు.

## నేడు చాగంటికి పురస్కారం ప్రదానం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ప్రవచన కర్త, ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా అవనిగడ్డ గాంధీక్షేత్రంలో సాయంత్రం 4 గంటలకు ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఈసందర్భంగా చాగంటికి మండలి వెంకట కృష్ణారావు తెలుగు వైభవ పురస్కారం ప్రదానం చేయనున్నారు.

(c) eenadu

**రంజాన్ వేళలు**
ఇఫ్తార్: (శనివారం) సాయంత్రం: 6.16
సహరి: (ఆదివారం) ఉదయం: 5.12

## వైద్య సిబ్బంది.. సమయపాలన తప్పొద్దు

రోగులు, వారి బంధువులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

**ఈనాడు, అమరావతి:** వైద్య సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యంగా ఉంటే ఉపేక్షించేది లేదని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ హెచ్చరించారు. రోగులకు అత్యవసర వైద్య సేవలను 24 గంటలూ సమర్థంగా అందించాలని.. రోగులతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాల శుభ్రత, భద్రత, ఔషధాల లభ్యత, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేశారు. ప్రతి రోగికీ సకాలంలో నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఓపీ, ఐపీ వార్డులు, ఎమర్జెన్సీ విభాగం, సూపర్ స్పెషాలిటీ బ్లాక్, డయాగ్నస్టిక్ ల్యాబ్‌లు, ఔషధ పంపిణీ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. రోగులు, వారి బంధువులతో మాట్లాడి సేవల తీరును తెలుసుకున్నారు. వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. మందుల కొరత లేకుండా చూసుకోవాలని ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ ఏడుకొండలరావుకు సూచించారు.

## అద్దె ఖాతాల నిందితులకు 3 రోజుల కస్టడీ

**ఈనాడు - అమరావతి:** అద్దె ఖాతాల కేసులో నిందితులను.. కోర్టు కస్టడీకి ఇచ్చింది. ఈమేరకు నగరంలోని మూడో ఏసీజేఎం కోర్టు శుక్రవారం ఉత్తర్వులిచ్చింది. ఇటీవల యనమలకుదురులో వెలుగుచూసిన మ్యూల్ ఎకౌంట్స్ వ్యవహారంలో అరెస్టయి రిమాండ్‌లో ఉన్న రవికుమార్ (51), స్టీవెన్ (52), బాజి (39), శివ దుర్గాప్రసాద్ (54)లను సోమవారం నుంచి మూడు రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. నిందితుల నుంచి నేరానికి సంబంధించి మరిన్ని వివరాలు సేకరించాల్సి ఉందనీ, ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని ఇటీవల సైబర్ పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా దీనిపై న్యాయాధికారి తిరుమలరావు ఉత్తర్వులు ఇచ్చారు.

**సూపరో.. సూపరు..**

సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన 'సృజ్ఞ- 2026' ఆద్యంతం ఆకట్టుకుంది. ఆవిష్కరణలు, ఫ్యాషన్‌షోలు, యువత కేరింతల మధ్య కళాశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. - కానూరు, న్యూస్‌టుడే

## సేంద్రియ.. ప్రకృతిసాగు మేళాల ఏర్పాట్లపై సమీక్ష

**ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** ఈ నెల 21న ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెంలో సేంద్రియ మేళా, 22న విజయవాడ ఐజీఎం స్టేడియంలో ప్రకృతి వ్యవసాయ మేళా నిర్వహించనున్నారు. ఆర్గానిక్ రైతోత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం వర్చువల్‌గా సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయంపై విస్తృత అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. రైతు-నిపుణుల పరస్పర చర్చా వేదికల ద్వారా సందేహాల నివృత్తితో పాటు, మేధోమథనానికి అవకాశం కల్పించినట్టు వివరించారు. సమీక్షలో రెవెన్యూ, ప్రకృతి వ్యవసాయ విభాగం, ఉద్యాన తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాలువలకు 2,858 క్యూసెక్కుల నీరు

**ఎన్టీఆర్ కలెక్టరేట్:** ప్రకాశం బ్యారేజీ నుంచి పంట కాలువలకు శుక్రవారం 2,858 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. తూర్పు ప్రధాన కాలువకు 502, పశ్చిమ కాలువకు 2,212, గుంటూరు ఛానల్‌కు 144 క్యూసెక్కులు విడుదల చేశారు. తూర్పు కాలువ నుంచి కేఈబీ కాల్వకు 302, బందరు కాల్వకు 200 క్యూసెక్కుల చొప్పున ఇస్తున్నారు.

# మత్తుకు చిక్కొద్దు.. చిక్కుల్లో పడొద్దు

### డ్రగ్స్, బెట్టింగ్స్, రుణ యాప్‌లతో జాగ్రత్త

ఈనాడు, అమరావతి
– కానూరు, న్యూస్‌టుడే

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఈగల్ ఎస్పీ నగేష్‌బాబు, ఇగ్నో డిప్యూటీ డైరెక్టర్, సైకాలజిస్ట్ బి.ప్రసాద్‌బాబు, కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి.భూలక్ష్మి, 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్.కె.కిశోర్‌కుమార్

**మా**దక ద్రవ్యాల బారినపడి యువత జీవితాలను కోల్పోతున్నారని ఈగల్ ఎస్పీ కె.నగేష్‌బాబు ఆందోళన వ్యక్తం చేశారు. తొలుత సరదాగా ఆరంభించి.. తర్వాత మత్తు నుంచి బయటకు రాలేనంతగా.. కూరుకుపోతున్నారన్నారు. కష్టపడి చదివి.. మంచి కొలువులు సాధించిన వాళ్లు మత్తులో కూరుకుపోయి.. భవితే లేకుండా చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. 'ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో పోరంకిలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో.. 'మాదక ద్రవ్యాలు, బెట్టింగ్, రుణ యాప్‌లతో భవిష్యత్తు అంధకారం' అంశంపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈగల్ ఎస్పీ నగేష్‌బాబు, ఇగ్నో డిప్యూటీ డైరెక్టర్, సైకాలజిస్ట్ బి.ప్రసాద్‌బాబు, కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి.భూలక్ష్మి, 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సిహెచ్.కె.కిశోర్‌కుమార్ పాల్గొన్నారు. ప్రస్తుతం.. మాదక ద్రవ్యాలు, బెట్టింగ్, రుణ యాప్‌లతో విద్యార్థుల జీవితాలు ఎలా చిన్నాభిన్నం అవుతున్నాయి.. విద్యార్థులు, వారి కుటుంబాలు ఎలా కుంగిపోతున్నాయో వివరించారు.

**సరదాగా ఆరంభం.. జీవితాలు చిన్నాభిన్నం..**

కె. నగేష్‌బాబు
ఈగల్ ఎస్పీ

★ జీవితంలో ప్రయత్నిస్తే ఏ అలవాటు నుంచైనా బయటపడొచ్చు కానీ.. మాదక ద్రవ్యాల బారినపడితే మాత్రం అంత తేలికగా బయటకు రాలేరు. డ్రగ్స్ అనేది భయంకరమైన అలవాటు. ★ మానవ వనరులతోనే దేశ, రాష్ట్ర పురోభివృద్ధి సాధ్యం. అందుకే.. యువతరాన్ని కబళిస్తున్న డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించాలని ప్రభుత్వం ఈగల్‌ను ఏర్పాటు చేసింది. ప్రతి కళాశాలలో విద్యార్థులతో ఈగల్ క్లబ్‌లను పెడుతున్నాం. ★ మంచి, చెడులపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత గురువులు, తల్లిదండ్రులదే. ★ 'ఈనాడు' ఆధ్వర్యంలో ఇలాంటి సదస్సులు చాలా అవసరం. ★ విద్యార్థులకు సరైన ఆలోచనా విధానం ఉండాలి. లేదంటే దారితప్పే వీలుంది. ★ ఏటా రూ.2 కోట్ల ప్యాకేజీతో కొలువు సాధించిన ఓ కుర్రాడు.. స్నేహితుల ప్రోత్సాహంతో సరదాగా డ్రగ్స్‌కు అలవడి.. జీవితాన్ని పాడుచేసుకున్నాడు. ఇలాంటి ఉదంతాలు చూస్తే.. చాలా బాధేస్తోంది.

**చట్టాలు కఠినం..**

★ ఒకసారి డ్రగ్స్ కేసులో పేరు నమోదైతే.. జీవితాంతం వెంటాడుతుంది. ఉద్యోగాలు, పాస్‌పోర్ట్, వీసా రావు. డ్రగ్స్ విక్రయించే వారితోపాటు బంధువులు, స్నేహితుల ఆస్తులు, బ్యాంక్ ఖాతాలన్నీ సీజ్ చేస్తారు.

**ప్రతి విద్యార్థీ ఈగల్ అంబాసిడర్...**

★ ప్రతి విద్యార్థి ఈగల్ అంబాసిడర్‌గా మారాలి. ★ డ్రగ్స్ గురించి ఎలాంటి సమాచారం తెలపాలన్నా, ఎవరినైనా వీటి బారి నుంచి రక్షించాలన్నా.. 1972కు ఫోన్ చేసి తెలపండి. ★ సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయి. భయపడక్కర్లేదు.

**జీవితాలను కబళిస్తాయ్... భద్రం మిత్రమా..**

విద్యార్థులు తెలిసీ తెలియక బెట్టింగ్, రుణయాప్‌ల బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. స్నేహితులు, పరిసరాల ప్రభావం, హార్మోన్ల అసమతుల్యతతో బలహీనులై.. మత్తు, బెట్టింగ్స్, రుణ యాప్‌లకు అలవడుతున్నారు. ఒత్తిడి, ఆందోళనతో చివరికి మానసికంగా కుంగిపోతున్నారు. కొన్నిసార్లు పరిస్థితి విషమించి ఆత్మహత్యలకూ దారితీస్తోంది. విద్యార్థి దశలో డిప్రెషన్ ఎక్కువై.. చివరికి సంఘ వ్యతిరేక శక్తులుగా మారే ప్రమాదం ఉంది. అందుకే సరదాగానైనా.. మత్తు, బెట్టింగ్స్ జోలికి వెళ్లొద్దు. అవే జీవితాలను కబళిస్తున్నాయని గుర్తుపెట్టుకోండి.
– బి.ప్రసాద్‌బాబు, ఇగ్నో డిప్యూటీ డైరెక్టర్, సైకాలజిస్ట్

# హేళన మరిచి.. హేమాహేమీలుగా నిలిచి..

### సత్తాచాటిన కృష్ణా వర్సిటీ నెట్‌బాల్ జట్టు

న్యూస్‌టుడే, రుద్రవరం (మచిలీపట్నంరూరల్)

**ఆ**లిండియా స్థాయి నెట్‌బాల్ టోర్నమెంట్ అది. ఒక్క మ్యాచ్ కూడా గెలవలేరని హేళనలు.. కాకలు తీరిన క్రీడాకారిణులు లేరు.. ఆటలో నైపుణ్యానికి అప్పటి వరకు గుర్తింపే లేదు. ఈ పరిస్థితుల్లో బరిలోకి అడుగు పెట్టిన కృష్ణా యూనివర్సిటీ నెట్‌బాల్ జట్టు అదరగొట్టింది. జాతీయస్థాయిలో 60 యూనివర్సిటీల నుంచి పాల్గొన్న క్రీడాకారిణులతో తలపడి తృతీయ స్థానంలో నిలిచింది. ప్రవేశమే లేని ఆటలో రాణించి జాతీయ స్థాయిలో సత్తాచాటారు. గెలవాలనే కసి, రోజుకు 9గంటల సాధన వారికి గుర్తింపు తెచ్చింది.

కృష్ణా యూనివర్సిటీకి ఆలిండియా స్థాయిలో కబడ్డీ క్రీడలో మంచి గుర్తింపు ఉంది. క్రీడాకారులు జాతీయస్థాయిలో విజేతలుగా నిలిచే అవకాశం ఉంది. కబడ్డీ క్రీడ నిర్వహిస్తామని అడిగితే ఆలిండియా స్థాయి నెట్‌బాల్ పోటీలు నిర్వహించేందుకు అనుమతి లభించింది. జట్టును తయారు చేసుకోవటం, తర్ఫీదు ఇవ్వడం వంటి అంశాలతో పాటు నిర్వహణ బాధ్యత తలకెత్తుకున్నందుకు పోటీల్లో మెరుగైన స్థానం పొందడం సవాలుగా నిలిచింది.

నెట్‌బాల్ క్రీడను రాష్ట్ర విద్యార్థులు సీరియస్‌గా తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో తోటి యూనివర్సిటీల నుంచే హేళనలు ఎదురయ్యాయి. ఒక్క మ్యాచ్ గెలిచినా గొప్పే అంటూ పెదవి విరిచారు. కానీ అంచనాలను తలకిందులు చేస్తూ నాకౌట్‌లో నాలుగు జట్లపై, లీగ్‌లో రెండు జట్లపై విజయాలు సాధించిన కృష్ణా వర్సిటీ జట్టు జాతీయ స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచి విమర్శకులకు దీటైన జవాబునిచ్చింది.

**రేయింబవళ్లు శ్రమించి..**

జట్టును విజయాల బాట పట్టించడానికి కోచ్ శివరామ్ నడుం బిగించారు. తెల్లవారుజామున 5గంటల నుంచి ఉ.10గంటల వరకు మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7గంటల వరకు క్రీడాకారిణులకు కఠోర శిక్షణ ఇచ్చారు. శిక్షణతోనే శివరామ్ బాధ్యతలు తీరిపోలేదు. క్రీడాకారిణులకు అవసరమైన పౌష్టికాహారాన్ని అందించారు. గెలుపు కోసం వారిని మానసికంగా సిద్ధం చేశారు. చేరుకున్న స్థానంతో సంతృప్తి లభించినా జాతీయస్థాయి ఛాంపియన్ కావడం కష్టమేమీ కాదన్న ధైర్యాన్ని ఈ టోర్నమెంట్ నింపింది.

శివరాం, కోచ్

★ **క్రీడాకారిణులకు ఉజ్వల భవిష్యత్తు:** ఈ విజయంతో జట్టులోని కొందరు క్రీడాకారిణులకు ఖేలో ఇండియా జట్టులో చోటు దక్కుతుందని భావిస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపైనా రాణిస్తే వచ్చే గుర్తింపు వారి జీవితాంతం ఉపయోగపడుతుంది.

## కొండపల్లి బొమ్మ పోటీతో కళాకారులకు ప్రోత్సాహం

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**కొండపల్లి, న్యూస్‌టుడే :** కొండపల్లి బొమ్మ పోటీ పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమం కళాకారులకు ఎంతో ప్రోత్సాహకరమని జాయింట్ కలెక్టర్ ఇలక్కియా అన్నారు. జిల్లా పరిపాలన, పర్యాటక శాఖ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సంయుక్తంగా బొమ్మల పోటీ- 2026 నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో శుక్రవారం దీనికి సంబంధించిన వివరాలను కళాకారులకు వివరించారు. జేసీ మాట్లాడుతూ పోటీలో పాల్గొనే కళాకారులు 20, 21న దరఖాస్తులు సమర్పించాలని, 22 నుంచి మార్చి 8 వరకూ కళాకారులు రూపొందించిన బొమ్మలను అందజేయాలన్నారు. మార్చి 9న అధికారుల కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన బొమ్మలను ప్రకటిస్తామని, కళాకారులకు బహుమతులు అందజేస్తామన్నారు. విభాగాల వారీగా గెలుపొందిన వారందరికీ కలిపి మొత్తం రూ.లక్ష విలువైన బహుమతులు ఉంటాయన్నారు. పలువురు అధికారులు, కొండపల్లి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సొసైటీ కళాకారులు పాల్గొన్నారు.

# స్పందిస్తే దాతలు... సమృద్ధిగా వసతులు

**ప్ర**భుత్వ పాఠశాలల విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలనేది విద్యా శాఖ లక్ష్యం. అందుకు ఉపాధ్యాయులను నియమించడంతో పాటు వసతులు కల్పించడమే కాకుండా వివిధ పథకాలు కూడా అమలు చేస్తోంది. ఇంకా కొన్నిచోట్ల మౌలిక సౌకర్యాల కొరత ఉంది. దాతల సహకారంతో ఆయా వసతులు కల్పించాలనే లక్ష్యంతో విద్యాంజలి-2 కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

**అందుబాటులో విద్యాంజలి పోర్టల్**

**సుమారు 2500 పాఠశాలలు...**

★ ఉమ్మడి కృష్ణా జిల్లాలో సుమారు 2500 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. దాదాపు రెండు లక్షల యాభై వేల మంది విద్యార్థులు చదువుతున్నారు.
★ బడులకు కావాల్సిన అదనపు గదులు, మరమ్మతులు, ఫర్నిచర్, సభా వేదికలు, క్రీడా మైదానాల అభివృద్ధి, వంట గదులు, సైన్స్ ల్యాబ్‌లు, సైకిల్ స్టాండ్ల నిర్మాణం, విద్యా సామగ్రి, టీవీ, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ఆర్వో ప్లాంట్లు తదితర వివరాలను ప్రధానోపాధ్యాయులు విద్యాంజలి పోర్టల్‌లో నమోదు చేయాలి.

ఇప్పటికే దీనిపై జిల్లా స్థాయిలో ఎంఈవోలు, విద్యా కమిటీ ఛైర్మన్లు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్‌పర్సన్లకు శిక్షణ ఇచ్చారు. వారంతా మండల స్థాయిలో ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

★ ముందుగా గ్రామస్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యా కమిటీ ఛైర్మన్లతో ప్రధానోపాధ్యాయులు సమావేశం నిర్వహిస్తారు. బడికి ఏ వసతులు కావాలి? ఆ పాఠశాలలో చదివి ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు ఎవరనేది గుర్తిస్తారు. వారితో మాట్లాడి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతారు.
★ ఎవరైనా స్పందిస్తే.. 'విద్యాంజలి' పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ కావాలి. వసతులు కల్పించడమే కాదు.. వివిధ రంగాల్లో స్థిర పడిన వారు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకోవచ్చు. దాతలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొనే అవకాశం ఉంటుంది.

**అందరూ భాగస్వాములే..**

పూర్వ విద్యార్థులు, దాతలు, ప్రవాసాంధ్రులను పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములను చేయాలన్నదే లక్ష్యం. ఫలితంగా మరిన్ని వసతులు సమకూరుతాయి. - ఎస్.అశోక్‌బాబు, సమగ్ర శిక్షా ఏఎంవో

– విజయవాడ సిటీ, ఉయ్యూరు గ్రామీణం న్యూస్‌టుడే

# ముక్త్యాల ఎత్తిపోతలకు నిధుల కానుక

ఈనాడు, అమరావతి

**మె**ట్ట ప్రాంత సాగు కష్టాలు తీర్చేందుకు వేగంగా నిర్మితం అవుతున్న ముక్త్యాల ఎత్తిపోతలకు తాజా బడ్జెట్‌లో కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. భూసేకరణ, పైపులైన్ల ఏర్పాటు తదితర పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించింది. దీంతో ప్రాజెక్టు వేగంగా అందుబాటులోకి రానుంది.

నిర్మాణ దశలోని పథకం

**ఆగస్టుకు దరిచేరనున్న ప్రాజెక్టు**

**రూ.50 కోట్లు పక్కా...**

★ తాజాగా కృష్ణా డెల్టాకు రూ.200 కోట్లు కేటాయించగా సింహభాగం నిధులు ముక్త్యాల ఎత్తిపోతలకు ఇవ్వాలని ప్రజాప్రతినిధులు పట్టుబడుతున్నారు. ఇతర ప్రాజెక్టులు కూడా ఉండడంతో రూ.50 కోట్లు తప్పక రావచ్చని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. ★ 21 కిమీ మేర పైపులైన్ వేయాలి. అందుబాటులోని భూమిలో 11 కిమీ మేర పైపులైన్ వేశారు. ఇంకా 50 ఎకరాల భూసేకరణకు రూ.20 కోట్లు అవసరం. తాజా కేటాయింపులతో భూసేకరణ పూర్తిచేయనున్నారు. మిగిలిన మొత్తంతో హెడ్‌వర్క్, పైపులైన్లు ఏర్పాటుచేస్తారు. ఆగస్టు నాటికి ప్రాజెక్టు సమకూరుస్తామని అధికారులు చెబుతున్నారు.

**30%**

రూ.312 కోట్ల అంచనా వ్యయంతో ఎత్తిపోతల పథకం నిర్మిస్తున్నారు. పెనుగంచిప్రోలు, వత్సవాయి, జగ్గయ్యపేట పరిధిలో 38,000 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యం. ఇప్పటికే 30 శాతం పనులయ్యాయి.

**అన్నదాతలకు ఊరట...**

ఉమ్మడి ఖమ్మం జిల్లా చెరువు మాధవరం నుంచి ఏటా వెయ్యి క్యూసెక్కుల నీరు డీవీఆర్ కెనాల్ ద్వారా రావాలి. ఈ నీటితో నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాలకు నీరందాలి. రాష్ట్ర విభజన తర్వాత 500 కూసెక్కులూ రాక వారి వేదన వర్ణనాతీతం. ఈ పథకం పూర్తి చేసి వేదాద్రి, ఇతర ఎత్తిపోతల పథకాలను అందుబాటులోకి తెస్తే నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాలకు నీటి సమస్య ఉండదు.

# దండిగా జీతాలు.. దండగ ఖర్చులు..

న్యూస్‌టుడే, పెనుగంచిప్రోలు, నందిగామ

**పె**నుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మ ఆలయ హోదాను 2023లో ఆర్‌జేసీ అధికారి నుంచి డిప్యూటీ కమిషనర్ స్థాయికి తగ్గించి మూడేళ్లు అయింది. ఖర్చులు తగ్గిపోతాయని దేవాదాయశాఖ అధికారులు ఈ మేరకు నిర్ణయించారు. ఇప్పటికీ ఆర్జేసీ స్థాయిలో క్యాడర్ స్ట్రెంత్ ఉద్యోగులు కొనసాగుతున్నారు. ఆ మేరకు అమ్మవారి ఆదాయం అదనంగా ఖర్చు అవుతోంది. ప్రస్తుతం దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలోని డిప్యూటీ కమిషనర్ మహేశ్వరరెడ్డి ఇన్‌ఛార్జి డీసీగా విధులు నిర్వహిస్తున్నారు.

**ఆవిరైపోతున్న తిరుపతమ్మ ఆదాయం**

★ ఇంజినీరింగ్ విభాగంలో అవసరానికి మించి అధికారులు, ఉద్యోగులు పని చేస్తున్నారు. ఆలయం వద్ద ప్రస్తుతం ఎటువంటి నిర్మాణ పనులు జరగట్లేదు. డీసీ స్థాయి ఆలయంలో డీఈ ఉంటే సరిపోతుంది. కానీ ఈఈ స్థాయి అధికారి పని చేస్తున్నారు. పలు విభాగాలు, ఆలయంలో ఆర్జేసీ క్యాడర్‌లో ఉద్యోగులు అవసరానికి మించి విధులు నిర్వహిస్తున్నారు. దీనివల్ల జీతాలకు ప్రతి నెలా రూ.లక్షల్లో ఖర్చు అవుతోంది.

**రాబడి పెంపుపై దృష్టి..**

ఆలయం స్థాయికి తగ్గట్లుగా ఉద్యోగులు ఉండేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. అదనంగా ఉన్న సిబ్బందిని తగ్గిస్తాం. ఆదాయం పెంపునకు చర్యలు తీసుకుంటాం. - మహేశ్వరరెడ్డి, ఈవో

**ఉచిత దర్శనాలతో..**

అమ్మవారికి ఆదాయం పెంచే మార్గాలపై అధికారులు దృష్టి సారించట్లేదు. 2022-23లో ఆదాయం రూ.14.74 కోట్లు ఉంది. 23-24లో రూ.15.62 కోట్లు వచ్చింది. ఈ ఏడాది జనవరి వరకు రూ.11.43 కోట్లు సమకూరింది. ఇక ఖర్చు ఏడాదికి సుమారుగా రూ.16కోట్ల వరకు అవుతోంది. వైకాపా ప్రభుత్వంలో అనాలోచితంగా మునేరు అవతల కల్యాణ మండపం తదితర నిర్మాణాలకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు రూ.14 కోట్లు తీసి ఖర్చు చేశారు. వీటిపై ఏడాదికి వడ్డీ రూపంలో వచ్చే రూ.కోటి ఆదాయం తగ్గింది. సిఫార్సు దర్శనాలతో టికెట్ల ఆదాయం తగ్గుతోంది. పలు వ్యాపారాలకు నిర్వహించే పాటల సమయంలో వ్యాపారులు సిండికేట్‌గా మారుతున్నారు. పాట ఖరారైన 72గంటల్లో డబ్బులు చెల్లించట్లేదు. ఏడాది చివరిలో చెల్లిస్తూ అమ్మవారి ఆదాయానికి గండికొడుతున్నారు.

# శిలాఫలకంపై.. కనిపించని బందరు ఎంపీ పేరు

✪ వివాదాస్పదంగా.. కృష్ణా జిల్లా ఎస్పీ తీరు ✪ లోక్‌సభ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు..
✪ ఆగమేఘాలపై సాయంత్రానికి శిలాఫలకం తొలగింపు

**ఈనాడు, అమరావతి:** కృష్ణా జిల్లా బాపులపాడు మండల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని హనుమాన్‌జంక్షన్‌లో శుక్రవారం ప్రారంభించారు. స్థానిక ఎంపీ వల్లభనేని బాలశౌరికి కనీసం సమాచారం ఇవ్వకపోగా.. ఆయన పేరు కూడా శిలాఫలకంపై రాయకుండా.. ప్రారంభోత్సవం చేసేశారు. కేవలం ఎమ్మెల్యే, ఎస్పీ, ఇతర పోలీసు అధికారుల పేర్లను మాత్రమే శిలాఫలకంపై ఏర్పాటు చేశారు. ప్రొటోకాల్ ప్రకారం కచ్చితంగా స్థానిక ఎంపీ పేరు శిలాఫలకంపై ఉండాలి. ఆయనకు సమాచారమిచ్చి.. కార్యక్రమానికి ఆహ్వానించాలి. కానీ ఇవేవీ చేయకపోవడంపై జనసేన శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కావాలనే ఎంపీ పేరును శిలాఫలకంపై వేయలేదని మండిపడ్డారు. ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు తీరు వివాదాస్పదంగా ఉందని నేతలు బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు.

**కలెక్టర్ బాలాజీకి తాఖీదు..** లోక్‌సభ ప్రివిలేజ్ కమిటీకి ఈ వ్యవహారంపై ఎంపీ వర్గీయులు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. జిల్లాలో ప్రొటోకాల్ సక్రమంగా అమలు జరిగేలా చూడాల్సిన కలెక్టర్ బాలాజీకి సైతం దీనిపై తాఖీదు వచ్చినట్లు సమాచారం. దీంతో ఆగమేఘాలపై శిలాఫలకాన్ని శుక్రవారం రాత్రి తొలగించారు. ఈ ఘటనపై రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను ప్రివిలేజ్ కమిటీ పిలిచి వివరణ కోరే వీలుంది.

ఎంపీ బాలశౌరి పేరు లేకుండా ఏర్పాటు చేసిన శిలాఫలకం

శుక్రవారం రాత్రి తొలగించారిలా..

**వేదికపైనే నిలదీసిన చలమలశెట్టి..** జనసేన గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి చలమలశెట్టి రమేష్ ఈ కార్యక్రమం జరుగుతున్న వేదికపైనే ఎంపీ పేరు ఎందుకు లేదని.. పోలీసులను నిలదీశారు. ప్రొటోకాల్ పాటించకపోవడం సరికాదని స్పష్టం చేసి.. వేదిక దిగి వెళ్లిపోయారు. అనంతరం సమావేశం నిర్వహించి.. ఈ చర్యను ఎండగట్టారు. ఇలాంటి చర్యలు మానుకోవాలంటూ సూచించారు.

# ఆ సంతకం.. అసలైనదేనా?

### మునిరాజా అప్పు ఇచ్చినట్లుగా ఉన్న ప్రామిసరీ నోటుపై దృష్టి

ఈనాడు – అమరావతి:

**అ**సెంబ్లీ కార్యాలయం సహాయ సెక్షన్ అధికారి (ఏఎస్‌వో) మునిరాజా కేసులో పోలీసులు వేగాన్ని పెంచారు. తన ఇంటిని దక్కించుకునేందుకు సహోద్యోగులతో కలసి కుట్రపన్నాడనీ, తన సంతకాన్ని సైతం ఫోర్జరీ చేశాడని బాధితురాలు పోలీసులకు అందజేసిన ప్రామిసరీ నోటుపై దృష్టి సారించారు. ఇందులో సాక్షులుగా రవిపాల్, హరిబాబు, జుబేదా సంతకాలు చేసినట్లు ఉంది. బాధితురాలు చెబుతున్నట్లు అది నకిలీదా? అనే కోణంలో లోతుగా విచారణ చేస్తున్నారు. అందులో మునిరాజా రెండు రూపాయల వడ్డీకి రూ.52 లక్షలు ఇచ్చినట్లు రాసి ఉంది. సంతకం అసలైనదా? కాదా? అని నిర్ధారించుకునేందుకు ఎఫ్ఎస్ఎల్‌కు పంపనున్నట్లు తెలిసింది. దీనిపైనా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిందితుడి నెల జీతం రూ.60-70 వేలు ఉంటుంది. అయినా ఇంత పెద్దమొత్తంలో అప్పుగా ఇవ్వడంపై నిజానిజాలను పరిశీలిస్తున్నారు. ఈ ప్రామిసరీ నోటును అడ్డం పెట్టుకుని నిందితుడు కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకున్నట్లు బాధిత మహిళ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంత పెద్ద మొత్తాన్ని మునిరాజా నగదు రూపంలో ఎలా ఇచ్చాడనేది అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది. నిందితుడు ప్రభుత్వ ఉద్యోగి కూడా అయినందున ఈ కేసులో ఏసీబీ జోక్యం చేసుకుంటే మరిన్ని వివరాలు బయటకు వచ్చే వీలుంది.

☛ నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న నిందితుడు మునిరాజా అస్వస్థతకు గురయ్యాడు. గుండె ఆపరేషన్ చేయించుకోవడంతో జైలులో అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో జైలు అధికారులు భద్రత నడుమ తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నాడు.

(c) eenadu

# తెలుగు గొప్పతనాన్ని చాటిచెప్పేలా.. ఆంధ్రగీతి

పూర్ణచందును సత్కరిస్తున్న జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తదితరులు

**విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే:** తెలుగు జాతికి నీరాజనాలు పలికేలా 'ఆంధ్ర గీతి' గ్రంథం ఉందని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ యు. దుర్గాప్రసాదరావు అన్నారు. శుక్రవారం విజయవాడ బెంజి సర్కిల్ సమీపంలోని సర్వోత్తమ గ్రంథాలయంలో వంద 'గాథలు', స్వీయ ఆంగ్లానువాదం, వర్ణ చిత్రాలతో కవితా (గాథాశతి) ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం, మండలి వెంకట కృష్ణారావు శత జయంతి మహోత్సవం సందర్భంగా జస్టిస్ యు. దుర్గాప్రసాదరావు, శాసన సభ్యుడు మండలి బుద్ధప్రసాద్ తదితరులు డాక్టర్ జి.వి.పూర్ణ చందు రచించిన 'ఆంధ్రగీతి' తెలుగు భాషాజాగృత కావ్యం గ్రంథావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ.. . ఇంద్రధనస్సు చూసి ఎవరి అనుభూతికి తగ్గట్టు వారు ఆనందం పొందుతారని, ఆంధ్రగీతి చదువుతున్నప్పుడు కూడా అలాంటి అనుభూతినే పొందుతారని అన్నారు. తెలుగు భాష గొప్పతనాన్ని చాటిచెప్పేలా పూర్ణచందు గ్రంథం ఉందని అన్నారు. తల్లిదండ్రులు బాధ్యతగా పిల్లలతో ఈ పుస్తకం చదివించాలని సూచించారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగు భాష అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కవులు, రచయితలు తెలుగు భాష గొప్పతనాన్ని చాటేలా సాహిత్యాన్ని సృష్టించాలని అన్నారు. ఆంధ్రగీతి గ్రంథాన్ని తన తండ్రి వెంకట కృష్ణారావుకు అంకితం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. రచయిత పూర్ణచందు మాట్లాడుతూ... మెత్తనైన మాట తీరు, సేవా మూర్తి, ప్రజల మధ్య నిలిచిన దీప స్తంభ కీర్తి మండలి వెంకట కృష్ణారావు అని అన్నారు. గ్రంథాన్ని ఆయనకు అంకితం ఇవ్వడం ఆనందంగా ఉందని వెల్లడించారు. సభకు గుత్తికొండ సుబ్బారావు అధ్యక్షత వహించారు. కవి, విశ్లేషకుడు భూసురపల్లి వెంకటేశ్వర్లు, సాహితీ విశ్లేషకుడు గుమ్మా సాంబశివరావు, మినీ కవితా ఉద్యమ సారథి రావి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది రోజు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు

మాట్లాడుతున్న ఛైర్మన్ శ్రీనివాసులు, పక్కన ఈవో శీనానాయక్, స్థానాచార్య శివప్రసాద శర్మ

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** ఉగాది పర్వదినాన చిన్నారులకు దేవాలయాల్లో సామూహిక అక్షరాభ్యాసాలు చేయించేందుకు నిర్ణయించినట్లు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు(హెచ్‌డీపీటీ) ఛైర్మన్ దాసరి శ్రీనివాసులు తెలిపారు. ఇంద్రకీలాద్రిపై మల్లికార్జున మహా మండపంలో శుక్రవారం నిర్వహించిన దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారులు, అర్చకుల సమాఖ్య సభ్యులు, ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి గుంటూరు జిల్లాల హెచ్‌డీపీటీ కోఆర్డినేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉగాది రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్నామన్నారు. దీప, ధూప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలను గుర్తించి ప్రతిరోజు దీపం వెలిగించే కార్యక్రమాన్ని కూడా రూపొందించామన్నారు. రానున్న గోదావరి, కృష్ణా పుష్కరాలు దృష్టిలో పెట్టుకొని నదీతీరంలో దేవతావృక్షాలను నాటే కార్యక్రమం కూడా సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈవో శీనానాయక్ మాట్లాడుతూ.. హెచ్‌డీపీటీ చేపట్టే ప్రజాహిత కార్యక్రమాలకు తమ దేవస్థానం సంపూర్ణంగా సహకరిస్తుందని చెప్పారు. దేవస్థానం తరపున ప్రచార రథాన్ని కూడా పంపేందుకు సిద్ధమని తెలిపారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్, పారిశ్రామికవేత్త వెలగపూడి గోపాలకృష్ణ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ చేపట్టే కార్యక్రమాలకు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో దుర్గగుడి స్థానాచార్య శివప్రసాద శర్మ, హెచ్‌డీపీటీ కోఆర్డినేటర్ కొండలరావు పాల్గొన్నారు.

# ఆవేదన వినండి.. అన్నదాతను ఆదుకోండి

ఏవో శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న రామకోటేశ్వరరావు, బాధిత రైతులు

**విజయవాడ (ఎన్టీఆర్ కలెక్టరేట్), న్యూస్‌టుడే:** ఉమ్మడి కృష్ణా జిల్లాలో 3,500.. రాష్ట్ర వ్యాప్తంగా 25,000 ఎకరాల ఇనాం భూములున్నాయి. సుమారు 5 లక్షల మంది బాధితులున్నారు. ఆ భూములు 22-ఏ-సీ నిషిద్ధ జాబితాలో ఉన్నాయి. ఫలితంగా వాటిని విక్రయించి పిల్లల చదువులు, ఆరోగ్య ఖర్చులు, వివాహాలకు వాడుకొనే వీలు లేదు. బ్యాంకు రుణాలూ ఇవ్వరు. ఫలితంగా యజమానులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. నిషిద్ధ జాబితా నుంచి తొలగించాలని కోరుతున్నారు. శుక్రవారం ఉమ్మడి కృష్ణా జిల్లా బాధితులు ఏపీ ఇనాం భూ బాధితుల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాటకొండ రామకోటేశ్వరరావు నేతృత్వంలో విజయవాడ ఎన్టీఆర్ కలెక్టరేట్‌కు వచ్చి నిరసన తెలిపారు. కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేశారు. బాధిత రైతులు సీహెచ్.వి.నరసింహారావు, గద్దె సుధీర్, అచ్యుత రామయ్య, ముక్కాల వెంకటేశ్వరరావు, భాగం సాయి ప్రసాద్, కొంగర సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.


## పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
## అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



**తె**లుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదిక**గా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (21 & 22 ఫిబ్రవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

**మరిన్ని వివరాలకు: 95501 28306 & 92475 28829 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.**


# నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి

## సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఉత్సాహంగా జాతీయ స్థాయి టెక్నో ఫెస్టివల్

జ్యోతి వెలిగించే కార్యక్రమంలో ఐఐటీఎం మాజీ డైరెక్టర్ దేశ్‌ముఖ్, ఉప కులపతి వెంకటేశ్వరరావు తదితరులు

మెకానికల్ విభాగం విద్యార్థుల రోబో వారియర్స్ ప్రదర్శన

**కానూరు, న్యూస్‌టుడే :** విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ఐఐటీఎం మాజీ డైరెక్టర్ జి.దేశ్‌ముఖ్ సూచించారు. శుక్రవారం సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన సుప్రజ్ఞ- 2026 కార్యక్రమాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వృత్తి విద్యారంగాల్లో ప్రతిభ కనబరిచేలా కృషి చేయాలన్నారు. డైనమిక్ వోల్డ్‌ల్యాండ్ ఏరోస్పేస్ డైరెక్టర్ పీవీఎస్ సురేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు నేర్చుకునే తత్వం, ధైర్యం, విస్తృత దృక్పథంతో పనిచేయాలన్నారు. గ్లోబల్ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ డైరెక్టర్ షిప్రాచబ్రా మాట్లాడుతూ.. నూతన ప్రాజెక్టులు చేసి పరిశోధనలు చేయాలన్నారు. ఈ సందర్భంగా టెక్నికల్ విభాగంలో వ్యర్థ పదార్థాలతో సృజనాత్మకత నిర్మాణం, వినూత్న ఆలోచనల పోటీ, గది నుంచి విముక్తి సవాల్, సాంకేతిక యాత్ర, విద్యుత్తు పోస్టర్ ప్రదర్శన, ప్రోగ్రామింగ్ పోటీ, యాంత్రిక విభాగాల ప్రదర్శనల పోటీల్లో జాతీయస్థాయిలో వివిధ కళాశాలల నుంచి 2,500 మంది విద్యార్థులు మొదటి రోజు పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణం మొత్తం విద్యార్థులతో కళకళలాడింది. కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య, కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ఏపీ రత్నప్రసాద్, బావినేని పాండురంగారావు, సివిల్ విభాగాధిపతి వి.మల్లిఖార్జున, రవిచంద్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ జలాల విడుదలకు వినతి

**ఎన్టీఆర్ కలెక్టరేట్ :** 'నాగార్జున సాగర్ ఎడమ కాలువ రెండు, మూడు జోన్లలో వేసిన ఆరు తడి పంటలు ఎండి పోతున్నాయి. తెలంగాణ నుంచి తక్షణమే సాగర్ జలాలు విడుదల చేయించి పంటలు సంరక్షించండి. రైతులను ఆదుకోండి' అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని ఎన్.ఎస్.పి. ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ జేట వీరాబులు, వైస్-ఛైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ తదితరులు కోరారు. నగరంలోని విడిది కార్యాలయంలో శుక్రవారం మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఆళ్ల మాట్లాడుతూ.. మూడో జోన్‌కు 14 టీఎంసీలు నీటి కోటా ఉండగా, ఇప్పటి వరకు 3 టీఎంసీలకు మించి రాలేదని అన్నారు. తీవ్ర నీటి ఎద్దడి దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ సరిహద్దు 101 కిలో మీటరు 15 రోజులు నిరంతరంగా 1800 క్యూసెక్కుల జలాలు విడుదల చేయించాలని కోరారు. రెండో జోన్‌లోని మధిర, బోనకల్, టేకులేర్ బ్రాంచి కాల్వలను పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయించి, వరి పంటను రక్షించాలని అన్నారు. దీనిపై మంత్రి స్పందించి సాగర్ జలాల విడుదలకు ఆదేశాలు జారీ చేసినట్టు ఆళ్ల తెలిపారు. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాలకు చెందిన డీసీ ఛైర్మన్లు గంధ్ర ప్రసాద్, కరారి కోటేశ్వరరావు, సీహెచ్.సుభాష్, ఇ.గోపాలరావు, ఆర్.చంద్రశేఖర్, ఇ.శోభన్ బాబు, కానూరు హనుమంతరావు పాల్గొన్నారు.

**బ్రాయిలర్ ధరలు** (కేజీ రూ.ల్లో)

నెక్‌వార్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.
**అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

# భోజనశాల నిర్మాణానికి రూ.10 లక్షల వితరణ

**పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే :** మండలంలోని పెనుగొలను జడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు అందించిన వితరణతో భోజనశాల నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ ఏడాది జనవరి 11న పాఠశాలలో 65 ఏళ్లుగా బడిలో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. తాము చదువుకున్న పాఠశాలలో శాశ్వత కట్టడం చేయాలని తీర్మానించారు. ఆ మేరకు రూ.10 లక్షల వితరణగా అందించారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఉటుకూరు రామారావు(నాని), సర్పంచి సంగెపు లలిత, విద్యా కమిటీ ఛైర్మన్ ఆధారి ఆంజనేయులు, హెచ్‌ఎం ఎం.దుర్గాప్రసాద్, పలువురు పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

# ఆర్టీసీ నూతన ఎండీ బాధ్యతల స్వీకరణ

సంతకాలు చేస్తున్న బాల సుబ్రహ్మణ్యం

**విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే:** విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో ఏపీఎస్ ఆర్టీసీ ప్రధాన కార్యాలయం ఆర్టీసీ హౌస్‌లో శుక్రవారం ఆర్టీసీ నూతన ఎండీగా ఎస్. బాల సుబ్రహ్మణ్యం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్తు బస్సులను తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీని లాభాల బాట పట్టించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రయాణికుల భద్రతే ముఖ్యమని.. వారికి అసౌకర్యం కలుగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కేఎస్ బ్రహ్మానందరెడ్డి, ఎ.అప్పలరాజు, జి.వి.రవివర్మ, ఆర్టీసీ అధికారులు, వివిధ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థికి ఫీజు తిరిగి చెల్లించాలి

**మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే:** విద్యార్థి చెల్లించిన ఫీజును తిరిగి ఇవ్వాలని శాశ్వత లోక్‌అదాలత్ శుక్రవారం తీర్పు చెప్పింది. లోక్ అదాలత్ కార్యాలయం వెల్లడించిన వివరాల మేరకు.. గూడూరులోని ఇంటిపల్లికి చెందిన వై.సీతారామయ్య తన కుమారుడు ఆస్ట్రేలియా ఇంటర్మీడియట్ కోర్సు నిమిత్తం విజయవాడ లబ్బీపేటలోని ఓ విద్యా సంస్థలో చేర్పించారు. ఇందుకోసం ఫీజు మొత్తం రూ.89,500 చెల్లించారు. ఒకే గదిలో ఆరుగురు విద్యార్థులను ఉంచడం, భోజనం, అల్పాహారం లాంటి వసతులు సరిగ్గాలేవని చెప్పిన రెండు రోజులకే కళాశాల వెళ్లి తమ కుమారుడిని తీసుకొచ్చేశారు. రెండు రోజులకు అయిన ఖర్చులు మినహాయించుకుని తిరిగివ్వాలని అడిగ్గా విద్యా సంస్థ ప్రతినిధులు స్పందించలేదు. దీంతో న్యాయవాది ద్వారా నోటీసు పంపించారు. అయినా ఫీజు వాపసు ఇవ్వకపోవడంతో శాశ్వత లోక్‌అదాలత్‌లో ఫిర్యాదు చేశారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన అనంతరం ఫీజు రూ.89,500ను వడ్డీతో సహా చెల్లించాలని, కోర్టు ఖర్చుల నిమిత్తం రూ.2వేలు కలిపి ఫిర్యాదికి ఇవ్వాలని ఆదేశిస్తూ శాశ్వత లోక్‌అదాలత్ ఛైర్మన్ ఓ.వెంకటనాగేశ్వరరావు, సభ్యులు ఎస్. నరసింహారావులు తీర్పు చెప్పారు.

# 4 నుంచి తిరుపతమ్మ చిన్న తిరునాళ్లు

వేడుకల గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఈవో మహేశ్వరరెడ్డి, అర్చకులు

**పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే:** పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి చిన్నతిరునాళ్లు మార్చి 4వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ఆలయ ఈవో మహేశ్వరరెడ్డి తెలిపారు. పెనుగంచిప్రోలు ఆలయం వద్ద తిరునాళ్ల గోడప్రతులను ఈవో, అర్చకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈవో మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. దేవాలయంలో బుధవారం ఉదయం 6.19 గంటలకు అఖండ జ్యోతిప్రజ్వలనతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. 5న రాత్రి 7.02 గంటలకు అమ్మవారి రథోత్సవం, 6న రాత్రి 10.02 గంటలకు 90 అడుగుల ఇనుప దివ్య ప్రభోత్సవం ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయిస్తారన్నారు. 7న అనిగండ్లపాడు అమ్మవారి వంశీకులు కొల్లా వారి ఇంటి నుంచి పసుపు-కుంకుమల బండ్లు బయలుదేరి పెనుగంచిప్రోలులోని ఆలయానికి వస్తాయన్నారు. అమ్మవారి పుట్టింటి వారు పసుపు, కుంకుమ సమర్పిస్తారని పేర్కొన్నారు. 8న ఉదయం నుంచి భక్తులు బోనాలు సమర్పిస్తారన్నారు. ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు, ఆలయం వద్ద భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఈఈ రమాదేవి, ఏఈవో జంగం శ్రీనివాసరావు, ఆలయ ప్రధాన అర్చకుడు మర్రెబోయిన గోపీబాబు, అర్చకుడు అంజి తదితరులు పాల్గొన్నారు.


**91.9 FM Vijayawada**

**ఈఎఫ్ఎం కార్యక్రమాలు** శనివారం

| కార్యక్రమం | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ. 5 - ఉ. 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ. 7 - ఉ. 11 |
| నువ్వా నేనా | ఉ. 11 - మ. 2 |
| సత్యభామ | మ. 2 - సా. 5 |
| కాలేజ్ స్టైల్ | సా. 5 - రా. 9 |
| ఈఎఫ్ఎం సరగాలు | రా. 9 - రా. 11 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా. 11 - తె. 5 |

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297



**తిరుమల తిరుపతి దేవస్థానములు - తిరుపతి** రెవిన్యూ సెక్షన్, తిరుపతి

Roc.No.REV 1-47022(32)/43/2025-Rev-TTD-TPT, dt: 20.02.2026

తిరుమల తిరుపతి దేవస్థానములకు సంబంధించిన వ్యవసాయ భూములు ఈ క్రింద తెలిపిన జిల్లాలయందు ఈ క్రింద తెలిపిన ప్రకారము 3 సంవత్సరములకు (డిసెంబర్ 2025 నుండి నవంబర్ 2028) లీజుకు ఇవ్వుటకు శ్రీ కార్యనిర్వహణాధికారి గారు, తిరుమల తిరుపతి దేవస్థానములు నిర్ణయించారు. వివరముల కొరకు తిరుమల తిరుపతి దేవస్థానముల అధికారిక వెబ్‌సైట్ https:www.tirumala.org లేదా ఫోన్ నెం.0877-2264246 పై సంప్రదించగలరు. టెండర్ సహిత వేలం ఈ క్రింద తెలిపిన తేదీల ప్రకారం ఉన్నవి.

1) **నెల్లూరు జిల్లా - జలదంకి -** తేదీ:09-03-2026 మధ్యాహ్నం **12.00 గం॥లకు, స్థలము:** గ్రామ సచివాలయము, జలదంకి. 2) **అనంతసాగరం -** తేదీ:12-03-2026 మధ్యాహ్నం **12.00 గం॥లకు, స్థలము:** గ్రామ సచివాలయము, అనంతసాగరం. 3) **పల్నాడు జిల్లా -** బొల్లపల్లి గ్రామము - సరిగొండపాలెం మండలం - 12-03-2026న ఉదయం **11.00 గం॥లకు, స్థలము:** గ్రామ సచివాలయము, బొల్లపల్లి గ్రామము. 4) 24-03-2026న **మాచవరము గ్రామము, మల్లవోలు మండలము** నందు ఉదయం 11.00 గం॥లకు. 5) 25-03-2026న **నకరికల్లు గ్రామము, గుల్లపల్లి మండలము** నందు ఉదయం 11.00 గం॥లకు. 6) **ఏలూరు జిల్లా - వెంకటాయపాలెం మండలము, నూజివీడు** నందు 10-03-2026న 11.00 గం॥లకు. 7) **ఎన్.టి.ఆర్ జిల్లా -** 10-03-2026న **విసన్నపేట** గ్రామము నందు **కొండపర్వ మండలము, ఎన్టీఆర్ జిల్లా** నందు మధ్యాహ్నం 12.00 గం॥లకు. 8) **కృష్ణ జిల్లా -** 11-03-2026న **ఆగిరిపల్లి గ్రామము, సగ్గురు మండలము, కృష్ణ జిల్లా** నందు టెండర్లు కలవు.

TTD-40021/10/2025-PRO SEC (Adv.No.406), Dt: 20-02-2026. కార్యనిర్వహణాధికారి



# విజయవాడ నగరపాలక సంస్థ
## 'ఈ' కొనుగోలు టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు

ఆర్.సి.యన్3-119292/2025/VMC/2025-26 Dt.20-02-2026

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఈ క్రింది తెలిపిన వివిధ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపులను వివిధ కేటగిరీల వారికి 3 సంవత్సరాల కాలానికి లీజుకు కేటాయించుట కొరకు ఈ-వేలం పోర్టల్ ద్వారా టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి (2nd call).

1) రహీమాన్ పార్కు షాపుల కాంప్లెక్స్: a) షాపు నెం.2 మరియు 7లను షెడ్యూల్ కులముల (SC) కేటగిరీ వారికి, b) షాపు నెం. 10ను షెడ్యూల్ తెగల (ST) కేటగిరీ వారికి c) షాపు నెం. 1, 3, 5 & 6లను జనరల్ కేటగిరీ వారికి.

2) సి.వి.ఆర్. కమర్షియల్ కాంప్లెక్స్: షాపు నెం. D44ను జనరల్ కేటగిరి వారికి.

3) గాంధీనగర్ వాటర్ రిజర్వాయర్ (తూర్పు) షాపింగ్ కాంప్లెక్స్: మొదటి అంతస్థు నందలి షాపు నెం. 21 ను జనరల్ కేటగిరి వారికి.

పై తెలిపిన షాపుల పూర్తి వివరముల కొరకు @https://konugolu.ap.gov.in వెబ్ సైట్ నందు వీక్షించవలసినదిగా తెలియజేయడమైనది.

| | |
|---|---|
| టెండర్ షెడ్యూల్ డౌన్లోడ్ & అప్ లోడ్ మరియు EMD ప్రారంభ, ఆఖరు తేది | ది. 21-02-2026 ఉ. 12.00 గం.ల నుండి ది. 07-03-2026 సా. 5.00 గం.ల వరకు |
| బహిరంగ వేలము నిర్వహించు తేది, సమయము | ది. 09-03-2026 ఉ. 12.00 నుండి 13.00 గం.ల వరకు |

యితర వివరముల కొరకు సత్యనారాయణపురంలోని సర్కిల్ II-కార్యాలయము ఆవరణలో గల ఎస్టేట్ సెక్షన్ నందు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

**గమనిక:** టెండరు తేది, సమయము, ప్రదేశము మార్చుటకు, టెండరు ఆమోదించుటకు, తిరస్కరించుటకు కమిషనరు గారికి అధికారము కలదు. మరియు సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

సం/- ఎస్టేట్ ఆఫీసర్



# శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ - 520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : జగ్గయ్యపేట

**అనుబంధం - IV-A (రూల్ 8(6) r/w 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు తేది.26-03-2026న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువపేయబడినవి :

| ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు | తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు | డిమాండ్ నోటీసు తేది | ఆస్తి వివరాలు (శ్రీమతి పూసల సీతారావమ్మ గారికి చెందినది) | ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు | వేలం జరిగే తేది & సమయం | సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది |
|---|---|---|---|---|---|---|
| 1. శ్రీ రాజ్యలక్ష్మి రోడ్ క్యారియర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నది పూసల పుల్లారావు, డి.నెం.7-339/ఎ, తొర్రగుంటపాలెం, జగ్గయ్యపేట, ఎన్‌టిఆర్ జిల్లా - 521175. 2. పూసల పుల్లారావు, తండ్రి : జగన్ మోహన్‌రావు, డి.నెం.7-339/ఎ, తొర్రగుంటపాలెం, జగ్గయ్యపేట, ఎన్‌టిఆర్ జిల్లా - 521175. 3. పూసల సీతారావమ్మ, భర్త : పుల్లారావు, డి.నెం.7-339/ఎ, తొర్రగుంటపాలెం, జగ్గయ్యపేట, ఎన్‌టిఆర్ జిల్లా - 521175. 4. గోళ్ళ రామకృష్ణ, తండ్రి : అనంతయ్య, డి.నెం. 7-173, తొర్రగుంటపాలెం, జగ్గయ్యపేట, ఎన్‌టిఆర్ జిల్లా - 521175. | చెల్లించాల్సిన మొత్తం రూ.28,96,341/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల తొంభై ఆరు వేల మూడు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే) తో పాటు రుణ ఒప్పందం నెం. JAGPTTF2203240005 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు | 05-12-2023 ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు : తెలీదు భౌతిక స్వాధీనత తేది: 24-12-2025 ముందస్తు అమ్మకం ప్రకటన తేది: 24-12-2025 | కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట సబ్ డిస్ట్రిక్ట్, జగ్గయ్యపేట మండలం, జగ్గయ్యపేట మున్సిపల్ పరిధిలో, జగ్గయ్యపేట టౌన్, ఆర్.ఎస్.నెం.369 లోని ఎ.10.81 సెంట్లు మరియు సబ్ డివిజన్ ప్రకారం ఆర్.ఎస్.నెం. 369/2 లోని ఎ.5.82 సెంట్లు మొత్తంలో ఎ.0.06 సెంట్ల 480 చ॥లింకులు లేదా 314 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం. (సమీప డోర్ నెం.6-1128) హద్దులు : తూర్పు: పల్లెంపాటి రాజ మోహన్‌రావు మొ॥ వారి స్థలం - 61 లింకులు, దక్షిణం : నోముల పుండరీకాక్షుడు మొ॥ వారి స్థలం - 104 లింకులు, పడమర : 30 అ॥ల వెడల్పు రోడ్డు - 59 లింకులు, ఉత్తరం : చేదే నాగలక్ష్మి గారి స్థలం - 112 లింకులు. పైన తెలిపిన విస్తీర్ణం ఎ.0.06 సెంట్ల 480 చ॥లింకులు లేదా 314 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం మాత్రమే. (ఈ ఆస్తి జగ్గయ్యపేట ఎస్ఆర్ఓ యొక్క డాక్యుమెంట్ నెం.5401/2017 ప్రకారం కలదు). రిజర్వు ధర మొత్తం : రూ.25,10,000/- ఇఎండి మొత్తం : రూ.2,51,000/-, బిడ్ పెంపుదల : రూ.10,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 25-03-2026, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి | 26 మార్చి, 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు | సిహెచ్. లక్ష్మి నారాయణ, 8367466865. కె.సిహెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 24-03-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు |

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు **తేది.26-03-2026**లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము. ఆసక్తి గల బిడ్డర్లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ లక్ష్మి నారాయణచిరకాల, మొబైల్ నెం.8367466865 నందు సంప్రదించగలరు. బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https:// eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : విజయవాడ, తేది : 20-02-2026 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



# EENADU Classifieds

**BUSINESS SERVICES**

**బంగారం కొనబడును.** బ్యాంకులలో ఇతరప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్వాప్‌క్యాష్ ✆81422 92071

**బంగారం కొనబడును.** బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

**FOR SALE**

Sale- ఎలెక్ట్రోప్లేటింగ్ రెక్టిఫైర్లు, నికెల్ సొల్యూషన్, టైటానియం బాస్కెట్స్, కేబుల్స్. Cont: 94401 95400, 93476 80600

**FINANCIAL SERVICES**

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్, అన్ని తరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

**REAL ESTATE**

**FLAT FOR SALE**

**KANURU**

100% బ్యాంక్ లోన్‌తో కానూరు బల్లెంవారి వీధిలో Occupancyకి సిద్ధంగా ఉన్న న్యూ 2BHK & 3BHK తూర్పు ఫేస్ Flats అమ్మకం. ✆ 81214 07585.

**GENERAL**

Flat for Sale Vignesh Apartment D/No. 56-4-23/B, Block 2 G1, Ground Floor N.R. Rythubazar Patamata Vijayawada. ✆ 77024 44575.

Paradise: 2/3 BHK Flat at Paradise, Hayathnagar Near L.B. Nagar. Gated Community with Club House & Amenities 2BHK from Rs.52 Lacs onwards. Modi Builders. ✆ 76771 20120.

**విజయవాడ క్రీస్తురాజపురం** Govt హాస్పిటల్ దగ్గర NTR కాలనీలో న్యూ 4BHK ప్రీమియం ఫ్లాట్, (3,200 Sft) ఫ్లోర్‌కి 1ఫ్లాట్ అమ్మబడును. ✆ 79957 29464.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

**FOR SALE**

Sale of 3 BHK, Sri Vaibhav Villa, R.S.No. 334/2A, Gunadala (Behind Ayush Hospital) Vijayawada, NTR District, Andhra Pradesh, having Built up area of 1610 sft (Plinth Area of 1360 sq.feet sq ft, Common Area of 250 Sft) configuring with UDS of 54.40 Sq.yds in land and 150 sft of car parking on 26-02-2026, For further details call Mr. Ramesh Kumar on 8886112124, Mr. G.K.Raghu Ram (Mobile No. +91 989 927 6269)

**HOUSE FOR SALE**

**గుడివాడ** 200 గజాలు, నీలామహల్ దగ్గరలో సూరంవారి వీధి నందు రెండు అంతస్తుల ఇంటితో అమ్మకానికి కలదు. గజం-75వేలు. సంప్ర: 8106403490

**PLOT FOR SALE**

**SATYANARAYANAPURAM**

206 Yds. Plot inclding 39 Yds. Path to Street. 2 Story RCC Bldng in Sivarao St. Satyanarayanapuram. ✆ 88852 31087 No Broker.

**GENERAL**

**చిన్నఔటపల్లి పిన్నమనేని** మెడికల్ కాలేజీ వెనుక KVR ఎస్టేట్ Plot 41,42 ఖాళీస్థలం 533.33 గ. అమ్మబడును. ✆87124 58054, 83090 22578.

**హరివిల్లు గేటెడ్** కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, CCరోడ్స్‌తో విల్లాస్& విల్లా ప్లాట్స్ పెనమలూరు, గన్నవరం, గండిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లి, పరిటాలలో ✆ 99633 28823

**గజం11,999/- బందరురోడ్‌లో** 80ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ స్పోర్ట్స్, స్విమ్మింగ్ పూల్, హౌసింగ్ 46L గవర్నమెంట్ ఆఫీసులకు దగ్గరలో ✆ 99495 05050

**శ్రీఅనూష రియల్‌ఎస్టేట్స్,** గుంటూరు కంచికచర్ల మం, 60అ.రోడ్డుతో ఐకాన్‌సిటీ వెంచర్‌నందు ఓపెన్ ప్లాట్స్ కలవు. గజం 14000/- మా॥ ఈనెల ఆఖరిలోపు 1/4 వంతుతో ప్లాట్ బుక్ చేసుకున్నవారికి రి॥ ఫ్రీ॥. ✆ 63029 61665, 98499 64921.

**PLOT FOR SALE**

విజయవాడ, పోరంకి సీతాపురం కాలని వెనుక 1307 చ॥గ॥ (112 X 105) తూర్పుఫేస్ 33 అడుగుల రోడ్ గల ఖాళీస్థలం. ★నున్నబైపాస్, వెస్ట్‌బైపాస్ రోడ్ దగ్గరలో 1704చ॥గ॥ (100 X 155) 60 Ft. రోడ్ ఖాళీస్థలం మరియు ★గుంటూరు నవభారత్‌నగర్, 3వ లైన్‌లో 1000 చ॥గ॥ (65X134) తూర్పుఫేస్ స్థలం అమ్మకానికి కలదు.
Contact : 81257 22450

**SHOP FOR SALE**

**విజయవాడ గాంధీనగర్,** శైలజ థియేటర్ రోడ్డులో, రవి పునుగులు ఎదురుగా 10x20 కొ॥ గల షాపులు-2 అమ్మకమునకు కలవు. ✆ 86606 77987.

**TO LET**

Vijayawada Eluru Road 2 & 1 Bed A/C Rooms with Full Amenities Available for Bachelors. WhatsApp: 98496 60272.

**COMMERCIAL**

విజయవాడలో హైవే ఫేసింగ్‌తో కమర్షియల్ / రిటైల్ స్పేస్ లీజు / అద్దెకు 10,500 చ.అ. మెజ్జనైన్ 2500 చ.అ. వెస్ట్‌సైడ్ ఎదురుగా, ఎనికేపాడు, విజయవాడ 9866 9966 44 8712 3355 77

**JOBS**

Wanted Female Telecallers, Counsellors & Male Class Incharges for a reputed College in Labbipet. Pay upto 15K + Incentives. Qual: Any Degree. Age: 25-45 Yrs. Min 2 Yrs Exp. Ph: 91542 10069.

Immediate openings for Customer Service Executives and Branch Managers in Cherukuri Group. Job Location: Andhra Pradesh. Quali: Min. Degree. Salary: Attractive Salary+ Incentives, Call: 98852 06666, E-mail ID: hr@cherukurigroup.org.

Wanted- Sr. Manager (Business Development) Reputed Tyre Retreading Materials Distributor requires experienced Sr. Manager to develop dealer & customer network in Andhra Pradesh. Experience in Tyres, Lubricants, Automobile field essential. Attractive Salary + Incentives. Ph: 9000 009122

**క్రాంతిరోడ్ ట్రాన్స్‌పోర్ట్** VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమస్తాలుగా పని చేయుటకు 10 ఆపై చదివి 30సం॥లోపు వయస్సు గల మేల్ అభ్యర్థులు కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు. సంప్ర: 81798 68999

**ప్రముఖ కార్పొరేట్** సంస్థలో పని చేయుటకు Business Associates కావలెను. Sal: 25K + Ins. ✆ 93921 06179, 91214 91729

**WANTED**
తాడేపల్లి, విజయవాడలోని ప్రముఖ 200 పడకల అడ్వాన్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కొరకు నర్సింగ్ స్టాఫ్, ఇతర డిపార్ట్‌మెంట్ స్టాఫ్ కావలెను. ఇంటర్వ్యూ: ఫిబ్రవరి 25, 26, 27 ✆ 9053 755 999

**మా CRDA** అప్రూవ్ ప్లాట్లు సేల్స్ చేయుటకు ఉద్యోగులు, నిరుద్యోగులు, LIC ఏజెంట్లు, గృహిణులు, ఫ్రెషర్స్ కావలెను. మంచి కమీషన్ ఇవ్వబడును. ✆ 99082 27609.

**విజయవాడ నందు** ఆటోమొబైల్ & ఇండస్ట్రియల్ -సేల్స్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్-1 శాలరీ 18,000/- వ. 18-30సం॥లు, వేర్‌హౌస్ నందు పనిచేయుటకు హెల్పింగ్ బాయ్స్-3 శాలరీ 14,000/- వ.18-30సం॥గల పురుషులు కావలెను. ఆదివారం శెలవు. ✆ 91602 22389

**హరేకృష్ణ హోంకేర్‌లో** వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ:18-20K ✆ 96404 68899, 96402 58899

**VJA, బందరురోడ్డులో** ప్రముఖ 3స్టార్‌హోటల్‌లో పనిచేయుటకు అనుభవం ఉన్న ★ ఫ్రంట్ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ ★ కిచెన్ సూపర్‌వైజర్స్ ★ కంప్యూటర్ బిల్లింగ్ ★ రెస్టారెంట్ వెయిటర్స్ ★ బెల్ బాయ్ కావలెను. ✆ 99515 19777

**ప్రతాప్ హాస్పిటల్** ప్లాస్టిక్ సర్జరీ ఇనిస్టిట్యూట్‌కి విజయవాడకు ★ నర్సింగ్ స్టాఫ్, వీడియో ఎడిటర్, రిసెప్షనిస్ట్, సోషల్ మీడియా మేనేజర్ పోస్ట్‌లకు అర్హులైన అనుభవం ఉన్న అభ్యర్థులు కావాలి ✆ 77998 80139.

SAAVI GOLD & DIAMONDS
MARKETING Experience:Minimum 2 years Experience in Jewellery Industry
DRIVER Minimum Qualification 10th
GOLDSMITH Minimum of 3 to 4 years of Exp in Jewellery
PLEASE SEND YOUR CV OR CALL US ON 9885241372 hr@bombayjewellery.com
ON 24TH Feb, Tuesday. MG ROAD, VIJAYAWADA.

**ఆటోఫైనాన్స్ ఆఫీస్‌నందు** కంప్యూటర్ అనుభవంగల టెలీకాలర్స్(లేడీ) 15వేలు & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (డిగ్రీ, 2 వీలర్) 20వేలు ✆99495 58181, 81215 58181

**నర్సింగ్ హోమ్** నందు పని చేయుటకు నర్సులు (ANM) మరియు ల్యాబ్ టెక్నీషియన్లు కావలెను. ఉచిత వసతి కలదు. కానూరు, విజయవాడ. ✆ 96667 08089

**MARKETING/ SALES**

Wanted godown manager, helpers, telecaller cum office assistant, marketing staff 2 yrs exp. ✆ 9959632467

**MEDICAL**

Wanted Packing boys for Medical Agencies Srinivasa Drugs, Bhavanipuram, Vijayawada. Ph: 970407 1271.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

# తిరువూరు

• తిరువూరు • మైలవరం

## వైద్య శిబిరం నిర్వహణ

మహిళలను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో వెస్ట్ మాధవరంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 'వైద్యానికి దూరం.. వెస్ట్ మాధవరం' శీర్షిక శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర వార్తకు అధికారులు స్పందించారు. మలేరియా ఇలాంటివి పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లను తీవ్రంగా హెచ్చరించారు.

## ఆటోక్యాడ్‌పై శిక్షణ తరగతులు

విద్యార్థినికి ధ్రువపత్రం అందిస్తున్న సమన్వయకర్తలు

మైలవరం, న్యూస్‌టుడే : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సివిల్ విభాగం ఆధ్వర్యంలో ఆటోక్యాడ్‌పై శిక్షణ తరగతులను ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆరు రోజుల పాటు నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అప్పారావు, విభాగాధిపతి వెంకట రమణ, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

**మేమున్నాం.. మీకు తోడుగా..** 10 AM to 1 PM
తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? వేమిరెడ్డిపల్లిలో ప్రధాన రహదారి వెంట విద్యుత్తు నియంత్రిక ఎత్తు తక్కువలో ఉంది. - గ్రామస్థులు
✓ రోడ్డు వేయడం వల్ల నియంత్రిక ఎత్తు తగ్గింది. కొత్తగా విద్యుత్తు స్తంభాలు వేస్తున్నాం. త్వరలో వాటిపైకి మారుస్తాం. - ఎస్. విజయ్ భాస్కర్, ఏఈ, విస్సన్నపేట - న్యూస్‌టుడే, విస్సన్నపేట

స్పందన: తిరువూరు 12వ వార్డులోని డ్రైనులో పూడిక పేరుకుందని స్థానికుడు అరవిందరావు సమస్యను 'ఈనాడు' 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన శానిటరీ అధికారి విజయ్ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు. ★ తిరువూరు 8వ వార్డులోని డ్రైనులో మురుగు పారడం లేదని స్థానికుడు మాధవరావు సమస్యను 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా మున్సిపల్ అధికారులకు తెలిపారు. దీనిపై స్పందించిన శానిటరీ అధికారి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి పూడిక తీయించి బ్లీచింగ్ చల్లించారు. - న్యూస్‌టుడే, తిరువూరు

## పొదలు తొలగించారు

జి.కొండూరు, న్యూస్‌టుడే : స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి మునగపాడు వెళ్లే బైపాస్ రహదారికి ఇరు వైపులా ముళ్ల పొదలు దట్టంగా పెరిగాయి. దీంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని 'ముళ్ల పొదలు తొలగించరూ..' అనే శీర్షిక ప్రచురితమైన చిత్ర వార్తకు అధికారులు స్పందించారు. సిబ్బందితో ముళ్ల పొదలను తొలగించారు.

## బూత్ పటిష్ఠతతో పార్టీ బలోపేతం

మైలవరం: బూత్ పరిధిలో కమిటీలను నియమించుకోవడం ద్వారా పటిష్ఠ పరచడంతో, దీంతో పార్టీ బలోపేతం అవుతుందని ఏఎంసీ మాజీ చైర్మన్ వజ్రాల కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధి చిలుకూరివారిగూడెంలోని ఆయన నివాసంలో బూత్ బలోపేత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మారుతున్న పల్లె రూపురేఖలు

### రూ.11.52 కోట్ల అంచనాలతో రెండో విడత పల్లె పండగ

మైలవరం, న్యూస్‌టుడే

మరోసారి పల్లెకు పండగొచ్చింది. సిమెంటు రోడ్లతో అంతర్గత రహదారులకు నూతన కళ తెచ్చింది. వైకాపా హయాంలో అంతగా ప్రాధాన్యం దక్కని సీసీ రోడ్ల ఏర్పాటుకు విడతల వారీగా కూటమి ప్రభుత్వంలో పనులు సాగుతున్నాయి. సీసీ రహదారులతో గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్ద పీట వేసినట్లేనని భావిస్తుండగా, అనుబంధంగా పక్కా మురుగు కాలువల నిర్మాణం సాగితే రోడ్ల నాణ్యత పెరుగుతుందని పలువురు చెబుతున్నారు.

మైలవరం దేవుని చెరువులో సీసీ రోడ్డు వేస్తున్న కూలీలు

### ఎమ్మెల్యే సూచనలతో..

మైలవరం నియోజకవర్గంలో గతేడాది పల్లె పండగ- 1.0లో పెద్ద ఎత్తున సీసీ రహదారుల అభివృద్ధి పనులు చేపట్టారు. దీంతో కనీస గ్రావెల్‌తోనూ అభివృద్ధికి నోచుకొని రోడ్లు కొత్త రూపు సంతరించుకున్నాయి. మొదటి విడతలో కేటాయించిన నిధులతో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సూచనలతో ఒక్కో మండలానికి సుమారు రూ.5 కోట్ల వరకు పనులు విభజించారు. దాంతో ఇబ్బందికరంగా ఉన్న రహదారులకు తొలి విడతలోనే మోక్షం కలిగింది. ఇప్పటికే గ్రామాల్లో ప్రధాన అంతర్గత మార్గాలు సీసీ రహదారులుగా మారగా, ఇరుకు రోడ్లకూ రెండో విడతలో విముక్తి కలుగుతుందని అధికారులు చెబుతున్నారు. అందులో భాగంగానే 2.0 లో ఒక్కో మండలానికి సుమారు రూ.1.50 కోట్ల వరకు నిధులు ఇచ్చి

| మైలవరం నియోజకవర్గంలో ఇలా.. బిల్లుల | |
|---|---|
| మొదటి విడత అంచనా | రూ.31.27 కోట్లు |
| మొదలు పెట్టిన పనులు | 227 |
| పూర్తి అయినవి | 214 |
| నిర్మాణ విస్తీర్ణం | 46.16 కి.మీ |
| రెండో విడత అంచనా | రూ.11.52 కోట్లు |
| పనుల సంఖ్య | 55 |
| నిర్మాణ విస్తీర్ణం | 10.75 కి.మీ |

చెల్లింపుల్లో కొంత జాప్యంతో, రెండో విడత నిదానంగా మొదలైనా ప్రస్తుతం ఆయా పనులు ఊపందుకున్నాయి.

### పనుల పూర్తికి చర్యలు

మొదటి దశ పనులు పూర్తి అయ్యాయి. అందుకు సంబంధించి దాదాపు 90 శాతానికి పైగా బిల్లులకు చెల్లింపులు చేశారు. రెండో విడత పనులు జనవరి నెలలోనే మొదలయ్యాయి. మార్చి చివరి నాటికి పనులన్నింటినీ పూర్తి చేయాలన్న లక్ష్యంతో కార్యాచరణ సిద్ధం చేశాం. - వెంకన్న, పంచాయతీరాజ్ డీఈ, మైలవరం

## సిమెంటు రహదారి నిర్మాణ పనులు ప్రారంభం

కార్యక్రమంలో లోకేశ్వరావు, ప్రసాద్ తదితరులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : విస్సన్నపేటలోని ఎన్టీఆర్ కాలనీలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సౌజన్యంతో చేపట్టిన రెండు సీసీ రోడ్ల నిర్మాణ పనులను కూటమి నాయకులు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గుమ్మెళ్ల లోకేశ్వరరావు, మునగల ప్రసాద్, సంజీవ్ నాగలక్ష్మి, వెంపటి మేనమ్, మేకపాం స్టాలిన్, ప్రభాకర్, సుధాకర్, నవీన్, షేక్ హుస్సేన్, రంగా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

మైలవరం, న్యూస్‌టుడే : నెలవారీ మరమ్మతుల్లో భాగంగా మండలంలోని చంద్రాల విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఈ నెల 21న విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రామ్మోహనరావు తెలిపారు. ఈ మేరకు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు సరఫరా ఉండదని ఆయన చెప్పారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు మేలు

మైలవరం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చేస్తున్న ఆర్థిక సాయం పేదలకెంతో మేలు కలుగుతుందని స్థానిక శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఆయన చెక్కులు అందజేసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైలవరం నియోజకవర్గ పరిధిలో రూ.13.65 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వివరించారు. పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మైలవరం: లబ్ధిదారులకు చెక్కులు ఇస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

విస్సన్నపేట, న్యూస్‌టుడే : మండలంలోని కలగర లక్ష్మీపురం గ్రామంలో ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను తెదేపా మండల అధ్యక్షుడు రాయల సుబ్బారావు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు పల్లబోని వెంకటేశ్వరరావు, నాయకులు గుమ్మెళ్ల బాస్కరరావు, పాగుట్ల రమేష్, బాణావత్ రాంబాబు, తుమ్మలపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

కలగర లక్ష్మీపురం: రాయల సుబ్బారావు ఆధ్వర్యంలో...

## సేంద్రియ ఉత్పత్తుల విక్రయశాల ఏర్పాటుకు చర్యలు

తిరువూరు, న్యూస్‌టుడే : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చడానికి కూటమి ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ డైరెక్టర్ శ్రీకాంత్ దేవదత్ తెలిపారు. తిరువూరు మండలం కాకర్ల గ్రామంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను ఆయన శుక్రవారం పరిశీలించారు. రైతులు సాగు చేస్తున్న సేంద్రియ పద్ధతులు, ఉపయోగిస్తున్న ఎరువులు, పంటల నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తిరువూరులో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల విక్రయించుకోవడానికి విక్రయశాల ఏర్పాటుకు మున్సిపల్ అధికారులతో మాట్లాడగా వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు. సంకర, కృష్ణమోహన్, నగ్గల్లి సుభాష్, చంద్రబోస్, నెక్కలపు మధుబాబు, తాళ్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.

పంట పరిశీలిస్తున్న దేవదత్, కూటమి నాయకులు

## జిల్లా స్థాయి సేంద్రియ మేళాకు సర్వం సిద్ధం

ఎ.కొండూరు: మండల పరిధి కృష్ణారావుపాలెం గ్రామంలోని నాగ సింధు స్పిన్నింగ్ మిల్లు ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సేంద్రియ మేళాను విజయవంతం చేయాలని తిరువూరు ఆర్డీవో కె.మాధురి, మండల తహసీల్దార్ అరవింద్, ఎంపీడీవో బి.శ్రీనివాసరావు కోరారు. అనంతరం ఆయా ఏర్పాట్లను వారు శుక్రవారం పరిశీలించారు. అక్కడున్న సిబ్బందికిసూచనలు చేశారు.

ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఆర్డీవో మాధురి, ఇతర అధికారులు

## మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం

గంపలగూడెం, న్యూస్‌టుడే : మత్తు పదార్థాలు తీసుకుంటే ఆర్థిక, ఆరోగ్య నష్టం కలుగుతుందని మానవత్వాన్ని కోల్పోతారని సీఐ కె.గిరిబాబు, ఎస్సై జి.అనిల్ స్పష్టం చేశారు. మండలంలో మూడు రోజులుగా జరుగుతున్న డ్రగ్స్‌పై దండయాత్ర శుక్రవారం ముగిసింది. చివరి రోజు రాజవరంలో సీఐ, ఎస్సై పర్యవేక్షణలో మహిళా పోలీసులు సైకిల్ యాత్ర జరిపింది. గ్రామస్థులు మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సైకిల్ యాత్రలో పాల్గొన్న మహిళా ఎస్సై కవిరి రేవతి, హెడ్ కానిస్టేబుల్ జి.హైమావతి, కానిస్టేబుళ్లు సీహెచ్. త్రివేణి, వి.ఉషారాణి, ఎస్‌కే జేబీ తెలజాను స్థానిక పోలీసులు సత్కరించారు. డ్రగ్స్ వ్యతిరేకంగా సైకిల్ యాత్ర చేస్తున్నందుకు అభినందించారు.

మహిళా పోలీసులను సత్కరిస్తున్న స్థానిక అధికారులు, సిబ్బంది

## వసతులు కల్పించాలని వినతి

కొండపల్లి, న్యూస్‌టుడే : ఏళ్లుగా నివాసం ఉంటున్నా ఎటువంటి మౌలిక వసతులు లేవని నెహ్రూనగర్ వాసులు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ వద్ద వాపోయారు. ఈ మేరకు శుక్రవారం అక్కడి వారంతా గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన్ను కలిశారు. తాము 1974 నుంచి కొండపల్లి రైల్వేస్టేషన్ సెంటర్ వద్ద ఉన్న ప్రాంతంలో ఉంటున్నామని తెలిపారు. దానికి నెహ్రూనగర్‌గా నామకరణం చేసుకున్నామన్నారు. సీసీ రహదారులు, ఇళ్ల పట్టాలు లేవని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మౌలిక వసతుల కల్పనకు చొరవ తీసుకోవాలని కోరారు.

## డేవిడ్ రాజు మృతి పార్టీకి తీరని లోటు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : తెదేపా నాయకుడు బల్లి డేవిడ్ రాజు మృతి పార్టీకి తీరని లోటు అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. పాత నాగులూరు గ్రామానికి చెందిన డేవిడ్ రాజు ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్యే ఆయన నివాసానికి శుక్రవారం వచ్చి డేవిడ్ రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కె.విజయబాబు, జె.వేణుగోపాల్‌రెడ్డి, ఎం.నాగేశ్వరరెడ్డి, పి.మోహన మురళీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పునరుద్ధరిస్తే మేలు

తిరువూరులోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలను కొన్నేళ్ల కిందట మూసేయడంతో స్థానిక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో దూర ప్రాంతంలోని బడికి వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి దీన్ని పునరుద్ధరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, తిరువూరు

## మురుగు.. రాకపోకలకు పాట్లు

మండల పరిధిలోని రేపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పక్కన డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో పలువురు విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఎ.కొండూరు

## జీవాల దాహం.. తీర్చాల్సిన సమయం

కొండపల్లి దామెర్ల వారి వీధి ప్రారంభంలో ఈ చిత్రం గురువారం కన్పించింది. ఒక ఆవు దూడలతో కలసి మంచినీటి కుళాయి వాల్వ్ వద్ద తన దాహాన్ని తీర్చుకుంటోంది. ఈ విధంగా మూగ జీవాలు దాహం తీర్చుకొనే సంఘటనలు పురపాలిక పరిధిలో అనేక దర్శనమిస్తుంటాయి. అధికారులు స్పందించి పురపాలిక ఆధ్వర్యంలో నీటి తొట్లను ఏర్పాటు చేసి జీవాల దాహం తీర్చాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, కొండపల్లి

## ఆధార్ సేవలు.. జనాలకు కష్టాలు

ఆధార్ ఆధునీకరణకు ప్రజలు నానా తిప్పలు పడాల్సి వస్తోంది. కొండపల్లి పురపాలిక ఇబ్రహీంపట్నం ఏ.కాలనీ తపాలా కేంద్రంలోనే అధికారిక ఆధార్ అప్‌డేట్ సేవలు ప్రజలకు కొంతకాలంగా అందుతున్నాయి. అయితే అక్కడ సర్వర్ మొరాయించడంతో రోజుల తరబడి ప్రజలు తిరగాల్సి వస్తోంది. అధికారులు స్పందించి తపాలా కార్యాలయంలోనే కాకుండా ఇతర చోట్ల ఆధార్ అప్‌డేట్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని పుర ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కొండపల్లి

## ప్రమాదకరంగా నియంత్రిక

చెరువు మాధవరం గ్రామంలో పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా మారింది. గ్రామంలో కేజీపై రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. దీంతో రోడ్డు పక్కన నియంత్రిక ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి దాన్ని మార్చితే మేలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, జి.కొండూరు

## తెలుగు భాష ఔన్నత్యంపై క్విజ్ పోటీలు

పెనుగొలను జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు

పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే : అంతర్జాతీయ మాతృభాషా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని పెనుగొలను జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషోత్సవం నిర్వహించినట్లు హెచ్ఎం ఎం.దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు మందపాటి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలుగు భాష ఔన్నత్యంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలైన బాలబాలికలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.

## విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

మైలవరం: పాఠశాల దశ నుంచే విద్యార్థులు కష్టపడి, క్రమశిక్షణతో చదువుకోవాలని ఎంఈవో ఎల్.బాలు సూచించారు. మండలంలోని కొత్తచంద్రగూడెం జడ్పీ హైస్కూల్‌లో పది విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా గడిపారు. ప్రధానోపాధ్యాయురాలు జి. శివపార్వతి, ఉపాధ్యాయులు గాంధీ, సుమిత్రాదేవి, రవికుమార్, సూర్య, రాజ్యలక్ష్మి, రమాదేవి, రామకృష్ణ, హర్షనందిని పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో బాలు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

## మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు

కొండపల్లి: పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా శుక్రవారం స్థానిక జామియా, షాబుఖారీ మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సాయంత్రం దీక్ష అనంతరం దీక్షాపరులకు ముస్లిం పెద్దలు గంజి పంపిణీ చేశారు. దీక్షాదారులకు హలీమ్ వంటి బలమైన ఆహారాన్ని అందుబాటులో ఉంచామని కూటమి నాయకుడు అప్సర్ తెలిపారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే : రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లింలు శుక్రవారం సాయంత్రం గంపలగూడెం మసీదులో సామూహికంగా ఇఫ్తార్ విందును స్వీకరించారు. మసీదులో మత గురువు ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజ్, ఖురాన్ సందేశం అందించారు.

గంపలగూడెం మసీదులో విందు ఆరగిస్తున్న ముస్లింలు

## పుట్టలమ్మ- మారెమ్మ విగ్రహాల ఊరేగింపు

ప్రతిష్ఠ పూజల్లో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్

కొండపల్లి, న్యూస్‌టుడే : స్థానిక పుట్టలమ్మ గట్టు ప్రాంతంలో పుట్టలమ్మ, మారెమ్మ విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు.

## ముత్యాలమ్మ గుడిలో శుభదుర్గ, కామాక్షి వ్రతాలు

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని గ్రామ దేవత ముత్యాలమ్మ గుడిలో శుక్రవారం భక్త బృందం ఆధ్వర్యంలో సామూహిక శుభదుర్గ, కామాక్షి వ్రతాలు, రామాయణ పఠనం నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు, అర్చన, పుష్పాలతో అలంకరణ చేయగా భక్తులు దర్శించుకున్నారు.

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా ఎన్నిక

తిరువూరు, న్యూస్‌టుడే : సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా తిరువూరుకు చెందిన దోనేపూడి శంకర్ ఎన్నికయ్యారు. పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయంలో దోనేపూడి శంకర్, తూము. కృష్ణయ్యను ఘనంగా సత్కరించారు. నాగుల్‌మీరా, వెంకటేశ్వరావు, త్యాగరాజు, ఉదయ్ పాల్గొన్నారు.

శంకర్, కృష్ణయ్యను సత్కరిస్తున్న తిరువూరు సీపీఐ శ్రేణులు

## సమస్య పరిష్కరించే వరకు దీక్షలు

కొండపల్లి, న్యూస్‌టుడే : క్రషర్, సిమెంటు లారీల ద్వారా వ్యాపించే దుమ్ము, ధూళి నుంచి కాపాడాలంటూ కొండపల్లి అరుణానగర్ వాసులు చేస్తున్న నిరసన కార్యక్రమం శుక్రవారం ఆరో రోజుకు చేరుకుంది. తమ సమస్యకు పరిష్కారం లభించే వరకూ ఈ నిరసన దీక్షలు ఆగవని స్థానికులు తెలిపారు. ఈ విషయమై మున్సిపల్ ఛైర్మన్ చిట్టిబాబు తదితరులు స్థానికులను కలిసి వారు తెలిపిన వివరాలను తెలుసుకున్నారు.

## 'డిమాండ్లు పరిష్కరించకుంటే సేవలు నిలిపేస్తాం'

జి.కొండూరు, న్యూస్‌టుడే : స్థానిక కేడీసీసీ బ్యాంకు ఆవరణలో మైలవరం నియోజకవర్గం పరిధిలోని సహకార సంఘాలు చేపట్టిన నిరసన దీక్షలో భాగంగా శుక్రవారం తక్షణమే తమను రెగ్యులర్ చేయాలని నినాదాలు చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే సహకార సంఘాల్లో పూర్తిగా సేవలు నిలిపివేస్తామని హెచ్చరించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో మానవహారం చేపట్టారు. జి.కొండూరు, మైలవరం, ఇబ్రహీంపట్నం ఆర్గనైజర్లు సీహెచ్ కిషోర్, సాంబశివరావు, సతీష్ పాల్గొన్నారు.

జి.కొండూరు : మానవహారంగా ఏర్పడిన ఉద్యోగులు

తిరువూరు: తిరువూరు నియోజకవర్గ స్థాయిలో సహకార సంఘాల ఉద్యోగులు శుక్రవారం నిరసన తెలిపారు. తిరువూరు కేడీసీసీబీ వద్ద నుంచి బోసుబొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. వీరికి సీపీఐ నాయకులు సంఘీభావం తెలిపారు. జేఏసీ నాయకులు బొల్లినేని. రఘురామ్, పుణ్యాపు మురళీకృష్ణ, గద్దె. ప్రసాద్, రామశేషు, నరసింహారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడిపై దాడి

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : జ్యోతిష్యం చెప్పించుకోవడానికి వచ్చి మిన్నయ్య అనే వృద్ధుడిపై దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదైంది. సూర్యారావుపేట పోలీసుల వివరాల ప్రకారం.. గొల్లపూడికి చెందిన కొండపల్లి మిన్నయ్య (60) చుట్టుగుంట విశాలాంధ్ర రోడ్డులో దుర్గాదేవి జ్యోతిషాలయం నిర్వహిస్తున్నారు. గత ఏడాది డిసెంబరు 3న ప్రేమ్‌కుమార్ అనే వ్యక్తి వచ్చి తన ఇంటికి వాస్తు సరిగా లేదని, అక్కడికి వచ్చి జాతకం చెప్పాలని కోరారు. దానికి మిన్నయ్య నిరాకరించడంతో మరో ఇద్దరిని తీసుకువచ్చారు. ముగ్గురూ కలిసి అతనిపై దాడి చేశారు. కిన్నెర శంకర్ తమను పంపాడని, అతని విషయంలో అతిగా జోక్యం చేసుకుంటే చంపుతామని బెదిరించారు. బాధితుడు భయపడి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చారు. ఇంతలో ముగ్గురూ అక్కడ నుంచి పారిపోయాడు. దీనిపై బాధితుడు మిన్నయ్య గురువారం రాత్రి సూర్యారావుపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం మత్తులో కారు నడిపిన యువకులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : ఎ.కొండూరు మండలం పాత రేపూడికి చెందిన యువకులు మద్యం మత్తులో కారు నడుపుతూ శుక్రవారం విస్సన్నపేటలో బీభత్సం సృష్టించారు. స్థానిక శ్రీరామ్ థియేటర్ దగ్గర నుంచి బస్టాండ్ సెంటర్ వరకు రోడ్డు పక్కన నిలిపిన వాహనాలను ఢీకొడుతూ దూసుకెళ్లారు. ఈ సంఘటనలో పట్టణానికి చెందిన తండ్రి, కుమారుడితో పాటు మరో పది మందికి స్వల్ప గాయాలయ్యాయి. పలువురికి ప్రాణాపాయం తప్పింది. ఈ నేపథ్యంలో కారును అడ్డుకునేందుకు ప్రజలు వెంబడించారు. అతి వేగంతో నూజివీడు రోడ్డులోని విద్యుత్తు స్తంభాలను ఢీకొట్టి కారు నిలిచిపోయింది. విస్సన్నపేట ఎస్సై అర్జున్ రాజు, సిబ్బంది విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మద్యం మత్తులో కారు నడిపిన ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

కారును స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

## బహిరంగ ప్రకటన

నా క్లయింటు విజయవాడ, భవానీపురం, ఉర్మిళనగర్ వాస్తవ్యురాలు దొండా సూరిబాబు గారి భార్య ధనలక్ష్మి గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా..... నా క్లయింటు దిగువ షెడ్యూలు ఆస్తిని విజయవాడ రూరల్ మండలం, రాయనపాడు, వాస్తవ్యులు కాటంనేని నాగరాజు గారి భార్య సాయిప్రియ గారి వద్ద నుండి కొనుగోలు చేయుటకు విక్రయ ఎగ్రిమెంట్ వ్రాయించుకున్నారు. దిగువ షెడ్యూలు ఆస్తిని కాటంనేని సాయిప్రియ గారు పోరంకి రాఘవ రాజు గారి వారసులైన పోరంకి రాఘవేంద్ర రాజు అలియాస్ రాఘవేంద్రరావు గారికి పార్టిషన్ దస్తావేజు ద్వారా సంక్రమించిన ఆస్తిని రిజిష్టరు దస్తావేజు ద్వారా కొనుగోలు చేశారు. కనుక దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైన ఏవిధమైన అభ్యంతరములు ఉన్నయెడల దిగువ అడ్రసుకు వ్రాత పూర్వకమైన తిరుగు రశీదు ద్వారా 15 రోజులు లోపుగా తెలియచేయగలరు. గడువు లోపుగ నా క్లయింటుకు గాని, ఈదిగువ అడ్రసుకు గాని ఎటువంటి ఆక్షేపణలు రాని యెడల దిగువ షెడ్యూలు ఆస్తి నిర్వివాద ఆస్తిగా పరిగణించి నా క్లయింటు సదరు ఆస్తిని కొనుగోలు చేయుగలరు. తదుపరి వచ్చిన ఆక్షేపణలు గాని, క్లయిములు గాని నా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు : యన్.టి.ఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ రిజిష్టారు వారి యిలాకా , విజయవాడ రూరల్ మండలం, రాయనపాడు గ్రామ పంచాయితీలో చేరిన రాయనపాడు గ్రాము రీసర్వే నెం: 25/1, అసెస్మెంటు నెం:33 డోర్ నెం: 1-39ర్లు , దాఖలా చ.గ116-16లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి రేకుల యింటి కట్టడములతో సహా గల స్థిరాస్తికి హద్దులు: తూర్పు: గుత్తికొండ ప్రసాదరావు గారి ఆస్తి కొంత మరియు దారుతమ్మ గారి ఆస్తి కొంత అ.21.00 దక్షిణం: పోరంకి వెంకన్న గారి స్థలం మరియు స్థిరాస్తి అ.52.0. పడమర: పంచాయితీ బజారు అ. 20.00, ఉత్తరం: కన్నెగంటి కృష్ణా కుమారి గారి ఆస్తికొంత వరకు, పి.వెంకన్నగా ఆస్తి కొంత వరకు, మరియు పోరంకి రాఘవేంద్రరాజు ఆస్తి కొంత వరకుఅ.53.60లు

ఇట్లు:-
యం. ఆదినారాయణరావు .
న్యాయవాది,
షాప్ నెం:6,అమ్మనా ఎస్టేట్స్, డోర్ నెం: 29-36-37.
మ్యూజియంరోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2.
మొబైల్ నెం: 984844 8131
విజయవాడ.
తేది:20-02-2026

(c) eenadu

# నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

## మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

✦ కొణతాలపల్లి బీసీ కాలనీలోని కాలువల్లో మురుగు పారక దుర్వాసన వస్తోందని స్థానికులు వీరస్వామి 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా గ్రామ కార్యదర్శి సాంబశివరావుకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన పారిశుద్ధ్య కార్మికులను పంపి కాలువల్లోని వ్యర్థాలను తొలగించి మురుగు పారేలా చేశారు.

✦ జుజ్జూరు ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా కార్యదర్శి మీర్జావలికి ఫిర్యాదు చేయగా, స్పందించిన ఆయన విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయించారు.

✦ అల్లూరు గ్రామం శివారు జుజ్జూరు వెళ్లే రహదారిలో చెట్లు పెరిగి 11కేవీ తీగలకు తగులుతున్నాయని స్థానికులు వాసు 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా విద్యుత్తు శాఖ ఏఈ కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన సిబ్బందిని పంపి చెట్ల కొమ్మలు నరికించి వేశారు. - న్యూస్‌టుడే, వీరులపాడు

**స్పందన:** ✦ కంచికచర్లలో నెలకొన్న పారిశుద్ధ్య అధ్వాన పరిస్థితులపై ఈ నెల 20న 'పారిశుద్ధ్యం ఇలా...పట్టించుకోకపోతే ఎలా' శీర్షికన ప్రచురితమైన వార్తకు పంచాయతీ అధికారులు స్పందించారు. కార్యదర్శి ప్రియాంక సిబ్బందితో రహదారి ఇరువైపులా ఉన్న చెత్తను శుక్రవారం తొలగించారు.

-న్యూస్‌టుడే, కంచికచర్ల

## నందిగామ ఏసీపీ తిలక్ బదిలీ

**నందిగామ, న్యూస్‌టుడే:** నందిగామ ఏసీపీ బాలగంగాధర్ తిలక్ బదిలీ అయ్యారు. ఆయనను మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో సీఐడీ విభాగానికి ఎటాచ్ చేశారు. విడదిన్న రా తిలక్ విధులు నిర్వహిస్తున్నారు. విజయవాడ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ కె. లతాకుమారి నందిగామ ఇన్‌ఛార్జి ఏసీపీగా నియమితులయ్యారు.

## పడవ నిర్వహణకు వేలం

**చందర్లపాడు, న్యూస్‌టుడే:** చందర్లపాడు మండలం పొక్కునూరు, పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం కోగంటివారిపాలెం రేవుల మధ్య కృష్ణానదిలో పడవ నిర్వహణ నిమిత్తం వేలం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పద్మజ్యోతి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు చేపట్టే కార్యక్రమంలో డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

## పలువురికి వైద్య పరీక్షలు

**జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** పట్టణంలోని శ్రీపద్మ నర్సింగ్ హోమ్‌లో శుక్రవారం ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్యులు గాంధీ మాట్లాడుతూ ఈ న్యూరోపతి వైద్య శిబిరాన్ని తిరుపతి టెక్స్ ద్వారా నిర్వహించామన్నారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రానుంది మహర్దశ

### కొనసాగుతున్న విలేజ్‌క్లినిక్ భవనాల నిర్మాణ పనులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

పల్లెల్లో వైద్యసేవలు మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గత వైకాపా ప్రభుత్వంలో మంజూరైన పలు భవనాలు సగంలో నిలిచిపోయాయి. ఈ భవనాలతో పాటు కొత్తగా విలేజ్‌క్లినిక్‌లు నిర్మించడానికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరుచేసింది. ఈ నిధులతో అసంపూర్తి, కొత్తగా మంజూరైన భవనాల నిర్మాణాలు ఊపందుకున్నాయి.

సోమవరంలో ముమ్మరంగా పనులు

**రూ.36 లక్షలు కేటాయింపు:** నియోజకవర్గంలో విలేజ్ క్లినిక్ భవనాలు కొత్తగా 14 మంజూరయ్యాయి. ఒక్కో భవన నిర్మాణానికి రూ.36 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో చందాపురం, రామాపురం, పల్లగిరి గ్రామాల్లో ఆయా భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. వీటితోపాటు గుడిమెట్ల, జుజ్జూరు, కొణతాలపల్లి, పొన్నవరం, కొత్తపేట, పరిటాల తదితర గ్రామాలకు వీటిని మంజూరు చేశారు. గతంలో సగం వరకు నిర్మించిన సోమవరం విలేజ్‌క్లినిక్ భవన నిర్మాణ పనులు చేపట్టగా పూర్తికావస్తున్నాయి. కంచికచర్ల, చందర్లపాడు, దొడ్డదేవరపాడు తదితర గ్రామాల్లో విలేజ్‌క్లినిక్ భవనాలను స్లాబు వరకు నిర్మించారు. వీటి పనులు పూర్తికావాల్సి ఉంది. ప్రస్తుతం సొంత భవనాలు లేక వైద్యసిబ్బంది అద్దె భవనాల్లో సేవలు అందిస్తున్నారు. ఈ భవనాల నిర్మాణం పూర్తయితే రోగులకు మెరుగైన సేవలు అందించడానికి వీలుపడుతుంది.

**మెరుగైన సేవలు..:** ఈ విలేజ్‌క్లినిక్‌ల ద్వారా రోగులకు బీపీ, షుగర్, క్యాన్సర్ పరీక్షలు, మందులు ఉచితంగా చేస్తారు. టెలీ మెడిసిన్ విధానంలో వైద్యనిపుణుల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తారు. వీటి ద్వారా 14 రకాల వైద్యపరీక్షలు, 105 రకాల మందులు ఇస్తారు. ప్రైవేట్ వైద్యశాలల్లో వేలాదిరూపాయలు ఖర్చుపెట్టలేని పేదలకు ఈ విలేజ్‌క్లినిక్‌లు ఎంతో వరంగా మారాయి. ప్రతి క్లినిక్‌లో సీహెచ్‌వో, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉంటారు.

### వేగవంతం చేస్తాం

విలేజ్‌క్లినిక్ భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేశాం. కొత్తగా 14 భవనాలు మంజూరు అయ్యాయి. గతంలో అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తిచేయిస్తాం. ప్రభుత్వం ఈ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరుచేసింది. - రమేష్, పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి డీఈఈ

## పేదలకు అండగా సీఎం సహాయనిధి

**జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తన నివాసంలో శుక్రవారం అందించారు. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన 25 మందికి మంజూరైన రూ.15.52 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. పేద ప్రజలకు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

## భక్తిశ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినం

కన్యకాపరమేశ్వరి విగ్రహానికి అభిషేకం చేస్తున్న ఆర్యవైశ్యులు

**జుజ్జూరు (వీరులపాడు), న్యూస్‌టుడే:** ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినం సందర్భంగా మండల పరిధి జుజ్జూరులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి కాంస్య విగ్రహానికి పంచామృతాభిషేకం చేశారు. మహిళలు లలితా సహస్రనామం, కన్యకాపరమేశ్వరి సహస్ర నామావళి పారాయణం చేశారు. ఆర్యవైశ్య సంఘం, వాసవి యువసేన సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### 'భక్తుల మనోభావాలు దెబ్బతీయొద్దు'

**నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే:** రాజకీయ నాయకులు తమ పంతాలు, పట్టింపుల కోసం తిరుమల శ్రీవారి పేరును ప్రస్తావించడం సరికాదని మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం ఐతవరం గ్రామంలోని ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కొంతకాలంగా రాజకీయపార్టీల నాయకులు తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీపై భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడడం తగదన్నారు. తప్పుచేసిన వారిని ఆ దేవుడే శిక్షిస్తారన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో నిత్యం ఇదే అంశాన్ని ప్రస్తావనకు తెచ్చి హైందవ ధర్మాన్ని కించపరచడం తగదన్నారు. నాయకులు భక్తుల మనోభావాలను కాపాడాలని ఆయన సూచించారు.

## క్రీడలతో మానసిక ఆరోగ్యం

విద్యార్థులతో డిప్యూటీఈవో గురునాథం, శ్రీధర్‌రెడ్డి

**నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే:** నందిగామ పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పలు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు స్థానిక డిప్యూటీఈవో యు.గురునాథం, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా మాజీ కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, నందిగామ, వీరులపాడు ఎంఈవోలు నాగేశ్వరరావు, వెంకయ్య బహుమతులు అందజేశారు. క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. ప్రధానోపాధ్యాయిని పి.విజయలక్ష్మి, ఎస్‌ఎంసీ ఛైర్మన్ ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల అమలుకు కూటమి కృషి

వీరాస్వామి

**నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే:** రిజర్వేషన్ల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వం విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ నియామకం చేయడం పట్ల ఆనందంగా ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి వీరంకి వీరాస్వామి అన్నారు. గత వైకాపా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తక్కువ శాతం రిజర్వేషన్ కేటాయించడంతో బీసీలు అనేక రాజ్యాంగబద్ధ పదవులు కోల్పోయారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రియాజ్

**నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ న్యాయ సామాజిక దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ అంబటిపూడి వెంకటరత్నం ప్రకాష్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, ప్రిన్సిపల్ వేమూరి దుర్గాభవాని, బార్ అసోసియేషన్ సీనియర్ కౌన్సిల్ సభ్యుడు వి.సత్యనారాయణమూర్తి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభలపై అవగాహన అవసరం

**పెండ్యాల (కంచికచర్ల), న్యూస్‌టుడే:** విద్యార్థులు భావి భారత పౌరులని, చట్ట సభలలో నిర్వహించే కార్యక్రమాలపై వారికి అవగాహన ఉండాలని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శుక్రవారం శాసనసభ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు అసెంబ్లీకి వెళ్లిన పెండ్యాల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో అసెంబ్లీ ఆవరణలో ఆమె కొద్దిసేపు ముచ్చటించారు. ప్రధానోపాధ్యాయుడు డి.శ్రీను, ఉపాధ్యాయులు ఉన్నారు.

### వసతులు కల్పించాలని వినతి

**కొండపల్లి, న్యూస్‌టుడే:** ఏళ్లుగా నివాసం ఉంటున్నా ఎటువంటి మౌలిక వసతులు లేవని నెహ్రూనగర్ వాసులు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ వద్ద వాపోయారు. ఈ మేరకు శుక్రవారం అక్కడి వారంతా గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన్ను కలిశారు. తామంతా 1974 నుంచి కొండపల్లి రైల్వేస్టేషన్ సెంటర్ వద్ద ఉన్న ప్రాంతంలో ఉంటున్నామని తెలిపారు. దానికి నెహ్రూనగర్‌గా నామకరణం చేసుకున్నామన్నారు. సీసీ రహదారులు, ఇళ్ల పట్టాలు లేవని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మౌలిక వసతుల కల్పనకు చొరవ తీసుకోవాలని కోరారు.

## నియామకపత్రం అందజేత

ఏజీపీ వెంకటరత్నంను సత్కరిస్తున్న విప్ సౌమ్య

**నందిగామ, న్యూస్‌టుడే:** స్థానిక జూనియర్, సీనియర్ సివిల్ కోర్టుల ఏజీపీగా సీనియర్ న్యాయవాది గుర్రాల వెంకటరత్నం నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం న్యాయవాదులతో కలిసి ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యను మర్యాదపూర్వకంగా కలవగా ఆయనకు నియామకపత్రం ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ..తన నియామకానికి సహకరించిన ఎంపీ కేశినేని శివనాథ్, విప్ సౌమ్య, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏడీజే కోర్టు ఏజీపీ బొందలపాటి రామకృష్ణ, న్యాయవాదులు షేక్ కరీముల్లా, మన్నెం నారాయణరావు, చాపల రామకృష్ణ, యార్డు ఛైర్మన్ కోగంటి బాబు, నాయకులు పాల్గొన్నారు.

## బాగుచేస్తే.. ఉపయోగమే

మండలంలోని కేతవీరునిపాడు ఎస్సీ కాలనీలో సామాజిక భవనం నిరుపయోగంగా మారింది. చుట్టూ ప్రహరీ లేక భవనం ఆవరణలో పశువులు సంచరిస్తున్నాయి. ప్రహరీ నిర్మించి భవనానికి మరమ్మతులు చేస్తే కాలనీ వేడుకలు నిర్వహించుకోడానికి వీలుపడుతుందని స్థానికులు చెబుతున్నారు.

-న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

## అడవుల్లా ఖాళీ స్థలాలు

కంచికచర్ల పంచాయతీ పరిధిలోని మోడల్ కాలనీ, అరుంధతీ కాలనీ, జుజ్జూరు రోడ్, ఇందిరా కాలనీ, ప్రణీత కాలనీల్లో ఖాళీ స్థలాల్లో కంప చెట్లు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి అడవులను తలపిస్తున్నాయి. స్థలాల యజమానులు వాటిని నిర్లక్ష్యంగా వదిలిపెట్టడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి శుభ్రం చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కంచికచర్ల

## గజిబిజి ప్రయాణం.. ప్రమాదం

కంచికచర్ల బస్ స్టాపు వద్ద..

కంచికచర్లలో ట్రాఫిక్ రాను రానూ గజిబిజిగా మారుతోంది. బస్టాపు, చెవిటికల్లు, పోలీస్ స్టేషన్ సెంటర్ల వద్ద రద్దీ సమయాల్లో ట్రాఫిక్ నియంత్రణ కొరవడడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో పాఠశాలలు, కళాశాలల బస్సులు వచ్చే సమయంలో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుంది. అధికారులు స్పందించి రద్దీ సమయాల్లో దృష్టి సారించాలని వాహనదారులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కంచికచర్ల

## మీరైనా పూర్తి చేయండి సారూ..!

గత వైకాపా ప్రభుత్వం నుంచి గుత్తేదారుకు సకాలంలో నిధులు విడుదల కాకపోవడంతో మండల పరిధి తాటిగుమ్మిలో చేపట్టిన హెల్త్ క్లినిక్ నిర్మాణం చివరి దశలో ఆగిపోయింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం స్పందించి ఆగిపోయిన భవన నిర్మాణాన్ని పూర్తిచేయడానికి నిధులు కేటాయిస్తే ఆరోగ్య సేవలు పూర్తిస్థాయిలో వినియోగంలోకి వస్తాయని గ్రామస్థులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, తాటిగుమ్మి(వీరులపాడు)

## ప్రజల అవసరాలు గుర్తించండి..!

నందిగామలో రామన్నపేట రోడ్డు బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్స్ నిరుపయోగంగా మారాయి. వీటికి నీటి వసతి లేకపోవడం, నిత్యం తాళాలు వేసి ఉండటం వల్ల ఎవ్వరికీ ఉపయోగపడట్లేదు. వీటిని ఇక్కడ నుంచి తొలగించి మొబైల్ టాయిలెట్స్‌లా మార్చాలని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అధికారులను ఆదేశించారు. కానీ మున్సిపల్ అధికారులు పట్టించుకోవట్లేదు.

- న్యూస్‌టుడే, నందిగామ

## క్రమశిక్షణ.. సమయపాలన అలవర్చుకోండి



విద్యార్థికి నగదు బహుమతి అందిస్తున్న జానకిరామయ్య

**చందర్లపాడు, న్యూస్‌టుడే:** విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకోవాలని ఇంపాక్ట్ ఇంటర్‌నేషనల్ సంస్థ ప్రతినిధి శాఖమూరి జానకిరామయ్య పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. అనంతరం పలు పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన ఆరుగురికి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయనను సత్కరించారు. ప్రధానోపాధ్యాయిని ఎన్.శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈ-నారీ యాప్‌తో ప్రయోజనం

మాట్లాడుతున్న వెలుగు ఏపీఎం రవీంద్రబాబు

**నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే:** మండలంలోని తొర్రగుడిపాడులోని డ్వాక్రా మహిళలకు ఈ-నారీ యాప్‌పై వెలుగు ఏపీఎం కె.రవీంద్రబాబు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ యాప్ ద్వారా జీవనోపాధి రుణాలు, ఉద్యోగాల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. 13 డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొనగా వారి ఫోన్లలో యాప్ డౌన్‌లోడ్ చేయించారు. డ్వాక్రా సంఘాల కమ్యూనిటీ కోఆర్డినేటర్ టి.వెంకటరమణ, సీఆర్పీ కె.సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్లు పరిష్కరించాల్సిందే

**కంచికచర్ల, న్యూస్‌టుడే:** తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని సహకార సంఘాల జేఈఎస్ జిల్లా కార్యదర్శి చంద్ర నరసింహారావు పేర్కొన్నారు. ఈ మేరకు కంచికచర్ల కేడీసీసీ బ్యాంకు ఎదుట శుక్రవారం ఆందోళన కొనసాగించారు. కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల పరిధిలోని ఉద్యోగులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో పెళ్లి బస్సు డ్రైవర్ మృతి

**నందిగామ, న్యూస్‌టుడే:** ఎన్టీఆర్ జిల్లా నందిగామకు పెళ్లి బృందంతో వచ్చిన ప్రైవేట్ బస్సు డ్రైవర్ గుండెపోటుతో మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా మార్టూరు మండలం ద్రోణాదల గ్రామానికి చెందిన డ్రైవర్ ఐనంపూడి బ్రహ్మేశ్వరరావు(39) గురువారం మధ్యాహ్నం ఇదే జిల్లాలోని తుమ్మలపాలెం నుంచి పెళ్లి బృందంతో నందిగామకు వచ్చారు. శ్రీకరం కల్యాణ మండపం వద్ద అందరినీ దించేశాడు. అనంతరం చందాపురం రోడ్డులో పెట్రోల్ బంకు సమీపంలో బస్సు పార్కింగ్ చేశాడు. అదే రోజు రాత్రి పెళ్లి బృందం తిరిగి వెళ్లేందుకు డ్రైవర్ కోసం ఎంతగా ప్రయత్నించినా ఆచూకి తెలియలేదు. బస్సు యజమాని ఫోన్ చేసినా డ్రైవర్ ఫోన్ పని చేయకపోవడంతో మరొకరిని బస్సు వద్దకు పంపించారు. ఈ క్రమంలో బస్సు పక్కన డ్రైవర్ అపస్మారక స్థితిలో ఉండడంతో 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది డ్రైవర్‌ను పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గుండెపోటుతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం పెళ్లి బృందం మరొక వాహనంలో స్వగ్రామానికి వెళ్లారు.

## భర్త అదృశ్యంపై ఫిర్యాదు

**కంచికచర్ల, న్యూస్‌టుడే:** కంచికచర్ల చాపవారి వీధికి చెందిన నాగిడి గోపీచంద్ కనిపించడం లేదని అతని భార్య భార్గవి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై పి.విశ్వనాథ్ తెలిపారు. గోపీచంద్ గొట్టుముక్కల రోడ్‌లోని ఒక పౌల్ట్రీ దుకాణంలో పని చేస్తున్నాడని, ఈ నెల 17న దుకాణానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని అతని భార్య ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## 22న శాప్ లీగ్ జిల్లా స్థాయి సైక్లింగ్ జట్ల ఎంపిక

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** జిల్లా క్రీడాప్రాధికార సంస్థ (డీఎస్ఏ)ఆధ్వర్యంలో నున్న నుంచి గుణదల వెళ్లే రోడ్డులో నాలుగు రోడ్ల కూడలి వద్ద ఈ నెల 22న శాప్ లీగ్ జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు తెలిపారు. అండర్-18 కేటగిరీలో బాలబాలికలకు వేర్వేరుగా మాస్ స్టార్ట్, టైమ్ ట్రయిల్ విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఒక్కో విభాగం నుంచి తొలి మూడు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు వ్యక్తిగత పతకాలు బహూకరిస్తామన్నారు.

## ఇనాం భూముల సమస్యలపై ప్రదర్శన

**జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** పట్టణంలో దేవదాయ శాఖ, ఇనాం భూముల బాధితులు శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. తమ భూములను నిషేధిత జాబితాలో చేర్చడంతో ఇబ్బందులు పడుతున్నామని బాధితులు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రంగాపురం నరసింహారావు, గద్దె సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న బాధితులు

## అభివృద్ధి పనులకు శ్రీకారం నేడు

ప్రారంభోత్సవానికి సిద్ధంగా కమ్యూనిటీ గోకులం షెడ్డు

**జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** మండలంలోని గండ్రాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ గోకులం షెడ్డుతో పాటు పంచాయతీ నిధులు రూ.70 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు శనివారం ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో జి.నితిన్ తెలిపారు. కార్యక్రమానికి ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం, విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు, పక్కన నరసింహారావు

**వత్సవాయి, పెనుగంచిప్రోలు(న్యూస్‌టుడే):** జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్ ఆధ్వర్యంలో వత్సవాయి మండలం భీమవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 687 మందికి పరీక్షలు చేశారు. వారిలో 387 మందికి నేత్ర పరీక్షలు చేయగా.. 199 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారు. వారందరికీ ఫౌండేషన్ తరఫున కళ్లజోళ్లు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. మరో 78 మందికి నేత్ర శస్త్రచికిత్సలు చేయాలని నిర్ణయించగా.. ఉచితంగా చేయిస్తామని సమన్వయకర్త కట్టా వెంకటనరసింహారావు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఇంజం రామారావు, జంగా నరసరాజు, సుంకర సాయిసుధాకర్, మజీద్, సొసైటీ అధ్యక్షుడు షేక్ హిదయతుల్లా, సర్పంచి కారుపాటి మాధురి, నీటి సంఘం అధ్యక్షుడు షేక్ హుస్సేన్, మాజీ సర్పంచి కొత్త వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** ఇటీవల ఇబ్రహీంపట్నం జగన్ పర్యటనలో గుండెపోటుతో మృతి చెందిన డి.రాంబాబు కుటుంబానికి వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి రూ.2.50 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ చెక్కును నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి చిన్నా పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

## ఇసుక కుప్పలకు మోక్షమెప్పుడు?

### ✤ తహసీల్దారు కార్యాలయమా.. ఇసుక డంపింగ్ యార్డా

రోడ్డు పక్కన వదిలేశారిలా...

**జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** పట్టణంలోని తహసీల్దారు కార్యాలయ ఆవరణ ఇసుక కుప్పలతో డంపింగ్ యార్డులా మారింది. దీంతో అధికారులు, ప్రజలు.. వాహనాలు నిలపడానికి వీల్లేకుండా పోయింది. పలు కేసుల్లో పట్టుకున్న ఇసుకను అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో నిల్వ ఉంచారు. ఏళ్లుగా ఉన్న ఇసుక కుప్పలకు ఆక్షన్ వేయకుండా జాప్యం చేస్తున్నారు. స్థానికులు ఇది తహసీల్దారు కార్యాలయమా.. లేక ఇసుక డంపింగ్ యార్డా అని ప్రశ్నిస్తున్నారు.

✤ దీనిపై తహసీల్దార్ మనోహర్‌ను వివరణ కోరగా.. 15 ఏళ్ల నుంచి పలు కేసుల్లో పట్టుకున్న 500 టన్నుల ఇసుక కార్యాలయ ఆవరణలో పేరుకుపోయిందని, ఆక్షన్ వేయడానికి ఏడీ మైన్స్‌కు లేఖ రాశామని తెలిపారు.

## త్వరపడాలి.. తొలగించాలి

మునేరు వంతెనపై ఇసుక, పెరుగుతున్న మర్రి మొక్కలు

**పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే:** పెనుగంచిప్రోలులో మునేరు వంతెనపై మర్రి మొక్కలు పెరుగుతున్నాయి. మునేరుపై కాజ్‌వే నిర్మించి 24 ఏళ్లవుతోంది. సుమారు 900 మీటర్ల పొడవునా 110 కానాలతో వంతెన ఉంది. వంతెన పిల్లర్లు, ఇతర ప్రాంతాల్లోనూ మొక్కలు మొలిచాయి. ఇవి పెరుగుతుండడంతో వంతెన దెబ్బతింటుంది. ఆర్‌అండ్‌బీ అధికారులు కాజ్‌వే నిర్వహణను పట్టించుకోవట్లేదు. మొక్కలు పెరుగుతున్నా పరిశీలించడంలేదు. మునేరు నుంచి ఇసుక భారీగా రవాణా చేస్తున్నారు. దీంతో ట్రక్కుల నుంచి ఇసుక కాజ్‌వేపై పడుతుండడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. రేగులగడ్డ బాట నుంచి పెనుగంచిప్రోలు వరకు ఆర్‌అండ్‌బీ రోడ్డు, కాజ్‌వే పైన ఇసుక పేరుకుపోయి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ట్రక్కుల నుంచి ఇసుక కింద పడకుండా పట్టాలు కూడా వేయట్లేదు. దీనిపై ఆర్‌అండ్‌బీ, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డుపైనే నిర్మాణ సామగ్రి

నిరంతరం రద్దీగా ఉండే విజయవాడ ఆర్‌అండ్‌బీ రోడ్డులోని పోలీసుస్టేషన్ సెంటర్‌లో ఇసుక, నిర్మాణ సామగ్రి వేయడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ప్రయాణికులతో ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ రహదారిపై ఇసుక, కంకర కుప్పలుగా పోసి వదిలేశారు. ఆర్‌అండ్‌బీ అధికారులు, పోలీసులు, పంచాయతీ అధికారులు వీటిని కన్నెత్తి చూడట్లేదు. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పెనుగంచిప్రోలు

(c) eenadu

# విజయవాడ తూర్పు

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ అధికారులు పేర్కొన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నమోదు చేసిన కేసులపై సర్కిల్-3 కార్యాలయంలో మొబైల్ కోర్టును శుక్రవారం నిర్వహించారు. ఎనిమిదో అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలి లెనిన్‌బాబు విచారణ జరిపారు. నిబంధనలు ఉల్లంఘించిన 15 మందిని విచారించి రూ.3,940 జరిమానా విధించారు. సహాయ వైద్యాధికారి గోపాల్ నాయక్, శానిటరీ సూపర్‌వైజర్ రమేష్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

**పటమట, న్యూస్‌టుడే:** తన భార్యకు పాత ఆసుపత్రిలో నర్సు ఉద్యోగం ఇప్పిస్తానని జీజీహెచ్‌లో పనిచేసే ఉద్యోగి రూ.4 లక్షలు తీసుకుని మోసం చేశారని మందా ఉదయ్ కుమార్ పోలీస్ కమిషనర్‌కు శుక్రవారం ఏసీపీ దామోదర్‌కు ఫిర్యాదు చేశారు. ఏడు నెలల క్రితం నగదు తీసుకుని ఉద్యోగం ఇప్పించకపోగా.. నగదు తిరిగి ఇవ్వమని అడిగినందుకు కులం పేరుతో దూషించి, దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఎస్టీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశామని, ఉద్యోగి నుంచి తమకు ప్రాణహాని ఉందని, పోలీసులు న్యాయం చేయాలని బాధితులు పేర్కొన్నారు.

**మేమున్నాం.. మీకు తోడుగా..** 10 AM to 1 PM
80085 74652

**స్పందన:** నాలుగో డివిజన్ వెంకటేశ్వర నగర్ ప్రధాన వీధిలో భూగర్భ డ్రైనేజీ పొంగుతోందని స్థానిక నివాసి సాంబశివరావు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు.
★ మూడో డివిజన్ కామినేని నగర్, గణేష్ నగర్ ప్రాంతాల్లో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానిక నివాసి ఆదిశేషగిరిరావు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల మందులు, పొగ పెట్టించారు. ★ మూడో డివిజన్ విజయలక్ష్మి కాలనీ 3-10/13 విద్యుత్తు స్తంభానికి ఉన్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి రత్నాకర్ రావు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

## పౌర రవాణా సమస్యలకు పరిష్కారం

### 'ఈనాడు ఫోన్ ఇన్'కు విశేష స్పందన

**న్యూస్‌టుడే, విజయవాడ సిటీ, పటమట**

నగరంలో ప్రజల రవాణాకు వివిధ రూపాల్లో ఎదురయ్యే సమస్యలను ఇతర ప్రభుత్వ విభాగాల అధికారుల సహకారం, సమన్వయంతో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామారావు తెలిపారు. తూర్పు నియోజకవర్గం పరిధిలోని పటమట, మాచవరం పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఎదురయ్యే సమస్యలపై 'ఈనాడు మీతోడు' ఆధ్వర్యంలో 'డయల్ యువర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్' కార్యక్రమానికి నియోజకవర్గవాసుల నుంచి శుక్రవారం విశేష స్పందన లభించింది. ప్రజలు తెలియజేసిన సమస్యలను సావధానంగా విన్న సీఐ వాటిన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

సమస్యలు వింటున్న సీఐ రామారావు

? కృష్ణలంక శ్రీనివాస టవర్స్ సమీపంలో చెన్నై- కోల్‌కత్తా జాతీయ రహదారి దాటాలంటే విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేస్తే బాగుంటుంది.
- కృష్ణంరాజు, ఉద్యోగి, కృష్ణలంక

సీఐ : ట్రాఫిక్ సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేస్తాం.

? లబ్బీపేట వైవీరావు హాస్పిటల్ రోడ్డు నుంచి ఫకీర్ గూడెం వైపు వెళ్లే చోట వాహనాలు వేగంగా వెళ్లకుండా నిరోధకాలు ఏర్పాటు చేయాలి. వాహనాలు పార్కింగ్‌తోనూ అసౌకర్యం కలుగుతోంది. - కృష్ణకుమార్, లబ్బీపేట

✔ నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వేగ నిరోధకాలు ఏర్పాటు చేస్తాం. వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం.

? ఎంజీ రోడ్డు నుంచి బెంజ్ సర్కిల్ ట్రెండ్‌సెట్ మాల్ వద్ద ఫ్రీ లెఫ్ట్ ఇస్తే నిర్మలా కాన్వెంట్ వైపు వెళ్లేవారికి సౌకర్యంగా ఉంటుంది.
- సునీత, న్యూ ఆర్టీసీ కాలనీ

✔ సూచన బాగుంది. అమలు చేస్తాం.

? నిర్మల సిగ్నల్ నుంచి పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డులోకి వెళ్లే క్రమంలో అక్కడ సిగ్నల్ వద్ద ఆగి ఉంటున్న వాహనాలను తప్పుకొని వెళ్లడం కష్టంగా ఉంటోంది.
-ఎం.రమేశ్‌బాబు, గాయత్రినగర్

✔ అక్కడ డ్రెయిన్‌పై నిర్మించిన కల్వర్టు వద్ద వాహనాలు నిలిపేలా చర్యలు తీసుకుంటాం.

? గుణదల విజయనగరం కాలనీలో వాహనాల వేగాన్ని నియంత్రించాలి. -మణికంఠ, గుణదల

? నిర్మల, పిన్నమనేని పాలీక్లినిక్, రమేశ్ హాస్పిటల్ సిగ్నల్స్ వద్ద సర్వీస్ రహదారిలో వాహనదారులు ఆగడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. -ఎన్.వి.ప్రసాద్, కె.పి.నగర్

✔ సమస్య పరిశీలించి పరిష్కరిస్తా.

? ఎన్టీఆర్ సర్కిల్ నుంచి వెళ్లే కృష్ణవేణి రోడ్డులో డీమార్ట్, తదితర ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌ల ఆక్రమణతో పాదచారులకు అసౌకర్యంగా ఉంది.
- వి.రమాదేవి, పటమటలంక

✔ నగరపాలక సంస్థ అధికారులు, ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో ఆక్రమణలను తొలగిస్తాం.

✔ వేగ నిరోధకాలు ఏర్పాటు చేయిస్తాం.

? క్రీస్తు రాజపురం- జయప్రకాశ్‌నగర్ రహదారిపై వాహనాలు నిలుపుతున్నారు. -శ్యామ్, జయప్రకాశ్‌నగర్

✔ వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటా.

? రామలింగేశ్వర నగర్‌లో పడవల రేవు వంతెన పక్కన ఆటోలు నిలుపుతున్నారు.
- శరత్, రామలింగేశ్వరనగర్

✔ చర్యలు తీసుకుంటాం.

? మహానాడు రోడ్డు సమీపంలోని గణేశ్‌నగర్‌లో రహదారిపై వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు.
- రంగారావు, గణేశ్‌నగర్

✔ ఆ ప్రాంతానికి సిబ్బందిని పంపిస్తా.




వంకాయలు-20/22, టమాటా-14, బెండ-24, పచ్చిమిర్చి-48, కాకర-30, బీర-26/24, క్యాలీఫ్లవర్-15/20, క్యాబేజి-14, క్యారెట్-26, దొండ-36, బంగాళదుంప-21, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుళ్లు-26, దోస-14/24, సొర-8/10, పొట్ల-30, అరటికాయ-7/6, చామదుంప-24, అల్లం-72, మునగ-10/8, ఆకుకూరలు (కట్ట)-2.50, కంద-40, బీట్ రూట్-26, కీర దోస-38, బీన్స్-60/70, క్యాప్సికమ్-64, చింతకాయలు-65, నిమ్మ (డజను)-36/48, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/25/30. (నిన్నటివి). నగరంలోని రైతు బజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. - న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు

## ఆక్రమణల తొలగింపు

**పటమట, న్యూస్‌టుడే:** వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని మాచవరం సీఐ డి.వి.రమణ అన్నారు. శుక్రవారం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా మెట్రో మాల్ రోడ్డులో పర్యటించారు. రోడ్లను ఆక్రమించి వ్యాపారుల నిర్వహిస్తున్న వ్యాపారులకు కౌన్సెలింగ్ నిర్వహించి ఆక్రమణలు తొలగించారు. ఎస్‌ఐలు శంకర్, దుర్గ మహేష్, భవానీ సంధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గణాంకాలు అన్ని శాస్త్రాలకు పునాది

సతీశ్‌తో ప్రిన్సిపల్ మెల్చియోర్, శ్రీనివాసరావు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** గణాంకాలు అన్ని శాస్త్రాలకు పునాదిని ఏర్పరుస్తాయని, కచ్చితమైన సమాచారాన్ని తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని జాతీయ గణాంక కార్యాలయం ఫీల్డ్ ఆపరేషన్స్ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి.సతీశ్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల గణాంకాల విభాగం ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు జరిగే 'సాంఖ్య-2కే26' కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్.మెల్చియోర్, గణాంక విభాగాధిపతి సున్నా శ్రీనివాసరావు, కె.ఎస్.వి.ఆర్.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## గాడిలో పడ్డ అభివృద్ధి, సంక్షేమం

ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్న గద్దె అనురాధ

**పటమట, న్యూస్‌టుడే:** గత తెదేపా పాలనలో చేసిన అభివృద్ధి తర్వాత అది కాలంలో వచ్చిన జగన్ పాలనా చేశారని. ప్రస్తుతం సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని అభివృద్ధి, సంక్షేమాన్ని ఘనంగా అమలు చేస్తున్నారని ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు. శుక్రవారం అశోక్‌నగర్‌లోని తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొస్తుంటే.. వైకాపా నేతలు మాత్రం వివాదాలు సృష్టించి పారిశ్రామికవేత్తలను భయపెట్టాలని చూస్తున్నారన్నారు. ప్రజలంతా చంద్రబాబు అభివృద్ధి ఆదరించి సంక్షేమానికి చేయూతనివ్వాలని కోరారు. ప్రజలు తమ సమస్యలను ప్రజాదర్బార్ ద్వారా తెలియజేసి పరిష్కారం పొందాలని సూచించారు.

## వీధుల పేర్లపైనే మక్కువ...

### కౌన్సిల్ చివరి సమావేశంలో ఆమోదానికి అధికార పక్షం యత్నాలు

**నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం శనివారం జరగనుంది. ప్రస్తుత పాలక వర్గానికి ఇదే చివరి సమావేశం కానుంది. దీంతో కొన్ని కీలకమైన అంశాలను కౌన్సిల్‌లో ఆమోదింపజేసుకునేలా అధికార వైకాపా పక్షం సిద్ధమవుతుండగా, అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. దీంతో కౌన్సిల్ సమావేశం రసవత్తరంగా జరిగే అవకాశముంది. ముఖ్యంగా నగరంలోని కొన్ని వీధుల పేర్లను మార్చే నిర్ణయంపై ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి. ఇష్టం వచ్చినట్లుగా వీధుల పేర్లను మార్చడం ఏమిటంటూ ప్రతిపక్ష సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సామాజిక భవనాలు, కొన్ని నగరపాలక సంస్థ కల్యాణ మండపాలు తదితర వాటికి కూడా పేర్లు పెట్టడంపై విమర్శలు వస్తున్నాయి. గుణదలలోని నగరపాలక సంస్థ ఉద్యోగుల ఇళ్ల స్థలాలు అంశం కూడా వివాదాస్పదంగా మారింది. పొరుగు సేవల విధానంలో అదనంగా కొందరు సిబ్బందిని తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు కార్పొరేటర్లకు తెలిసిన వారిని నియమించుకునే యత్నాలు జరుగుతున్నాయి. మాజీ మంత్రి సూచన మేరకు మేయర్ వ్యవహరిస్తున్నారని, ఆయన సూచించిన కొన్ని అంశాలను కౌన్సిల్ అజెండాలో ఉంచినట్లుగా కొందరు ప్రతిపక్ష కార్పొరేటర్లు విమర్శలు చేస్తున్నారు. కొన్ని కూడళ్లలో విగ్రహాల ఏర్పాటుపైనా చర్చ జరగనుంది. ★ ఒకటో డివిజన్ కార్పొరేటర్ సునీత పేరును రెండు వీధులకు, గుణదల- నున్న రోడ్డుకు మాజీ మంత్రి దేవినేని నెహ్రూ పేరు పెట్టాలని ప్రతిపాదించనున్నారు. మరో రహదారికి కూడా నెహ్రూ పేరు పెట్టాలని తీర్మానించనుంది. ★ కొందరు కార్పొరేటర్లు వారి పేర్లు, బంధువులు, కుటుంబ సభ్యుల పేర్లను వీధులకు పెట్టాలనే ప్రతిపాదనలు పెట్టారు. ప్రస్తుత కౌన్సిల్ ఎజెండాలో అభివృద్ధి పనుల కంటే పేర్ల పైనే ఎక్కువగా దృష్టి పెట్టినట్లు ఉంది.

## నీరు నిల్వ ఉండనీయొద్దు

**నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని నగరపాలక సంస్థ బయాలజిస్టు వి.కామేశ్వరరావు పేర్కొన్నారు. ప్రశాంతినగర్, ఎన్ఎస్ఎం రోడ్డు, ఆచార్యరంగానగర్, కృష్ణలంక, పసుపుతోట, తదితర ప్రాంతాల్లో డ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కూలర్లు, పూలకుండీల్లో నీటిని తరచుగా మార్చాలన్నారు. కొబ్బరిబొండాలు, పాతటైర్లు, ఖాళీ డబ్బాల్లో నీరు నిలిచి ఉండకుండా చూడాలన్నారు. వీధుల్లో ఫాగింగ్ నిర్వహించారు. కార్పొరేటర్ ఉషారాణి అధికారులు పాల్గొన్నారు.

**నిర్యాణము**

M/s లక్ష్మీ జనరల్ స్టోర్స్ (ప్రెసిడెంట్ రోడ్) వ్యవస్థాపకులు (లేట్) శిష్ట్లా లక్ష్మీపతి శాస్త్రి గారి పెద్ద కుమారుడు, మా తండ్రి గారు బ్రహ్మశ్రీ శిష్ట్లా వెంకట దుర్గానాగేశ్వర శాస్త్రి గారు ది. 12-02-2026 గురువారం, రాత్రి 10 గం.లకు స్వర్గస్తులయినారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.

కుమారులు:
శిష్ట్లా కుమార వెంకట కృష్ణ శాస్త్రి
శిష్ట్లా వెంకట బాలసుబ్రహ్మణ్య శాస్త్రి
శిష్ట్లా కుమార లక్ష్మీపతి శాస్త్రి

జననం: 01-06-1953 మరణం: 12-02-2026


## నేడు, రేపు 'పీబీ సిద్ధార్థ' పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ వేడుకలు

**మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే:** పీబీ సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం గోల్డెన్ జూబ్లీ వేడుకలను శనివారం, ఆదివారం కళాశాల ప్రాంగణంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ మేకా రమేశ్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు, సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య, కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు హాజరవుతారని పేర్కొన్నారు. ఆదివారం జరిగే వేడుకలకు రాజ్యసభ మాజీ సభ్యుడు, సుప్రీంకోర్టులో భారత ప్రభుత్వ అదనపు సొలిసిటర్ కనకమేడల రవీంద్రకుమార్, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలియజేశారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, సంఘం కార్యదర్శి ప్రశాంత్ తదితరులు మాట్లాడారు. అనంతరం ఆత్మీయ కలయిక వివరాలతో కూడిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ రమేశ్, వెంకటేశ్వరరావు, ప్రశాంత్ తదితరులు

## అన్న క్యాంటీన్‌లను సమర్థంగా నిర్వహించాలి

**భవానీపురం, న్యూస్‌టుడే:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లను సమర్థంగా నిర్వహించాలని అన్న క్యాంటీన్‌ల సీఈవో పి.వంశీధర్ పేర్కొన్నారు. నగరంలో అన్న క్యాంటీన్‌ల నిర్వహణపై నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సీఈవో వంశీధర్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేసి ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆకలితో బాధపడేవారు లేని ఏపీని నిర్మించాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జోనల్ కమిషనర్లు రమ్యకీర్తన, కె.ప్రభుదాస్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ముగిసిన 'గ్రాండ్ స్ప్రింట్ స్పోర్ట్స్ ఫెస్ట్'

అతిథుల నుంచి విన్నర్ ట్రోఫీ అందుకుంటున్న ఎస్‌డీఎం సిద్ధార్థ జట్టు

**విజయవాడ క్రీడలు:** స్థానిక ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాల మైదానంలో రెండు రోజుల పాటు జరిగిన 'యువతుల క్రీడా వికాసం- గ్రాండ్ స్ప్రింట్ స్పోర్ట్స్ ఫెస్ట్' శుక్రవారం ఉత్సాహంగా ముగిసింది. మ్యూజికల్ ఛైర్స్ పోటీలో విజయ ఇంజినీరింగ్ కళాశాల ప్రథమ, పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ద్వితీయ, విజయ ఫార్మాస్యూటికల్ కళాశాల తృతీయ, వాలీబాల్ పోటీలో ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాల ప్రథమ, ఆంధ్రా లయోల కళాశాల ద్వితీయ, పీవీపీ సిద్ధార్థ కళాశాల తృతీయ, బాస్కెట్‌బాల్ పోటీలో ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాల ప్రథమ, ఎస్ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల ద్వితీయ, ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల తృతీయ స్థానాల్లో నిలిచాయి. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో తరుణి తరంగాలు, సన్‌షైన్ క్లబ్, ఫోరం ఫర్ ఆర్టిస్ట్, స్పృహాప్తి, నిర్భయ క్రాంతి మహిళా మండలి, వన్ లైఫ్ వన్ ఎర్త్, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, రాయల్ మహిళా క్లబ్, తదితర సంఘాలు సంయుక్తంగా నిర్వహించాయి. పోటీల నిర్వహణ కమిటీ కన్వీనర్ కె.స్వరూపరాణి, కళాశాల పూర్వ డైరెక్టర్ టి.విజయలక్ష్మి పాల్గొని విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు బహూకరించారు.

## క్రీడా సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలి

జ్యోతి వెలిగిస్తున్న ఆచార్య కె.రత్న షీలామణి

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** విద్యార్థులు విద్యతోపాటు క్రీడా సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్‌పర్సన్ ఆచార్య కె.రత్న షీలామణి పేర్కొన్నారు. స్థానిక కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే వార్షిక క్రీడా సాంస్కృతిక మహోత్సవం 'స్కోప్స్ యుటోరియా-2026' కార్యక్రమానికి శుక్రవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటువంటి ఉత్సవాలు సమగ్ర విద్యకు ప్రతీకలని, నాయకత్వ లక్షణాలు, జట్టు సమష్టి భావనను పెంపొందిస్తాయన్నారు. ఆయుష్ ఆసుపత్రి ముఖ్య పరిపాలనాధికారి ఎం.జయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ప్రొఫెషనల్ జీవితంలో విజయవంతం కావాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, ఆత్మవిశ్వాసం కీలకమన్నారు. కళాశాల కన్వీనర్ చుక్కపల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ యుటోరియా వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, పోటీతత్వం, స్ఫూర్తి, బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచంటి సునీత అధ్యక్షత వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 25 కళాశాలల నుంచి వెయ్యి మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా అతిథులు జ్యోతి వెలిగించి ఉత్సవాలను ప్రారంభించారు.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

**మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే :** మొగల్రాజపురం సెక్షన్, 33కేవీ మహాత్మాగాంధీ ఇండోర్ విద్యుత్తు ఉపకేంద్రం, 11కేవీ కళానికేతన్ ఫీడర్ పరిధిలో విద్యుత్తు మరమ్మతులు, నిర్వహణ వల్ల శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు. గౌస్ వీధి, ఆదర్శ రోడ్డు, రఘురాం వీధి, పీవీపీమాల్ రోడ్డు, ఉడ్‌పేట, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో కరెంట్ ఉండదని వెల్లడించారు.

## వైకాపా ఎమ్మెల్సీల తీరు హేయం

**మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే :** శాసనమండలిలో వైకాపా ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరు అత్యంత హేయంగా ఉందని రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫరూక్ షిబ్లీ అన్నారు. మొగల్రాజపురంలోని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళ్లకు చెప్పులు వేసుకుని హిందువుల దైవం వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను ఊరేగించడం వైకాపా నేతల అహంకారానికి నిదర్శనమన్నారు. మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ దుశ్చర్యను నిరసించాలన్నారు.

## కల్తీ నెయ్యి అంశం దారి మళ్లించేందుకే..

**పటమట:** తిరుమల కల్తీ నెయ్యి అంశాన్ని పక్కదారి పట్టించేందుకే వైకాపా నేతలు ఉద్దేశపూర్వకంగా హెరిటేజ్ సంస్థపై దుష్ప్రచారం చేస్తున్నారని తెదేపా నాయకుడు మాదిగాని గురునాథం మండిపడ్డారు. శుక్రవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయనలో మాట్లాడుతూ స్వార్థ రాజకీయ లాభాల కోసం వైకాపా నేత బొత్స సత్యనారాయణ హెరిటేజ్‌పై బురద జల్లుతున్నారని ఆరోపించారు. శాసన మండలిలో వైకాపా నాయకులు చేస్తున్న ఆరోపణలు నిరూపించమంటే వాకౌట్ చేస్తూ బయటకు వెళ్లిపోతున్నారని ఎద్దేవా చేశారు.


**ప్రకటన**

మహారాష్ట్ర (5వ అదనపు) జిల్లా జడ్జి నూజివీడు వారి కోర్టులో
ఎ.ఎస్.నెం. 81/2023

[illegible]

గంగవల్లి రాంబాబు, M.A., B.L.,
సెల్: 85209 95988
తేది: 20-02-2026.

**ప్రకటన**

CHEETIRALA KALYAN CHAKRAVARTHY, S/o. CHEETIRALA KUMARA SWAMY

[illegible]

సెల్: 94401 74135

HDFC BANK We understand your world

**HDFC బ్యాంక్ లిమిటెడ్** — **డిమాండ్ నోటీసు**

**ప్రధాన కార్యాలయం:** HDFC బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబాయి, మహారాష్ట్ర- 400013.
**సమోదిత కార్యాలయం:** HDFC బ్యాంక్ లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్స్, బ్యాంక్ హౌస్, ఇంటి నెం.6-3-246 అండ్ 6-3-244/ఎ, 3వ అంతస్తు, రోక్సానా పల్లాడియం, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువుకోవల్సిన SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

HDFC బ్యాంక్ లిమిటెడ్ నుండి పొందిన రుణసౌకర్యాలను తిరిగి చెల్లించడంలో ఎగవేతకు పాల్పడిన మరియు 02.06.2025న రుణఖాతా నిరర్థక ఆస్తి (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడిన రుణఖాతాలు కలిగిన దిగువతెల్పిన రుణగ్రహీతలు, గ్యారంటర్లు మరియు తనఖా రుణగ్రస్తులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా HDFC బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) ప్రకారం సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద వివరిసారిగా తెల్పిన వారి చిరునామాలకు 22.01.2026న డిమాండ్ నోటీసు (సదరు నోటీసు)లను జారీ చేశారు. కాని అందులో కొన్ని నోటీసులు అందజేయబడక వాపసు వచ్చినవి. కావున దిగువతెల్పిన రుణగ్రహీతలు, గ్యారంటర్లు మరియు తనఖా రుణగ్రస్తులకు ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయబడుచున్నది.

| రుణగ్రహీత/ గ్యారంటర్ పేరు & చిరునామా/రుణ ఖాతా నెంబరు | డిమాండ్ నోటీసు తేది & NPA తేదీతో మొత్తం |
|---|---|
| 1. మెసర్స్ ఓంసాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.57-3-4, శ్రీరామ నిలయం, యాదవుల బజార్, వెంకటేశ్వరపురం, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ 520010, ఫోన్ నెం.8662476330, 8686888888, ఇ-మెయిల్: finance@opdss.in, hyderabad@opdss.com మరొక చిరునామా: మెసర్స్ ఓంసాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఇంటి నెం.8-2-293/82/ఎ/666, ప్లాట్ నెం.666, రోడ్ నెం.34, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ రాష్ట్రం, ఫోన్ నెం.8662476330, 8686888888, ఇ-మెయిల్: finance@opdss.in, hyderabad@opdss.com 2. శ్రీ పిల్లి ఫణి రాజ్, ఇంటి నెం.8-2-269/19/ఎస్/సి, శ్రీ లవకుశ రెసిడెన్సీ, షేక్‌పేట గ్రామం, ఎల్‌వి ప్రసాద్ ఐ హాస్పిటల్ సమీపాన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, తెలంగాణ 500034, ఫోన్ నెం.9848122222, 8686888888, ఇ-మెయిల్ ఐడి: phaniraj.opdss@gmail.com, 3. శ్రీమతి కనక లక్ష్మి పిల్లి భర్త పిల్లి కనకారావ్, డోర్ నెం.57-3-4, శ్రీ రామ నిలయం, యాదవుల బజార్, వెంకటేశ్వరపురం, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ 520010, ఫోన్ నెం.9848113777, 9959111346. ఇ-మెయిల్: finance@opdss.in, 4. శ్రీమతి గూడూరు లలిత రాణి భర్త గూడూరు శాంతి బాబు, ఇంటి నెం.45-58-16/4, హ్యాపి హోమ్-2, ఫ్లాట్ నెం.501, సాలగ్రామపురం, నరసింహనగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530024, ఫోన్ నెం.9848196210, ఇమెయిల్: vizag@opdss.com. | డిమాండ్ నోటీసు తేది: 22.01.2026. 31.12.2025 నాటికి డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం రూ.2,74,00,119.53 (రెండు కోట్ల డెబ్బై నాలుగు లక్షల ఒక వంద పందొమ్మిది రూపాయల యాభై మూడు పైసలు మాత్రమే) ప్లస్ 01.01.2026 నుండి అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరా. NPA తేదీ: 02.06.2025. |

| క్ర.సం. | స్థిరాస్తి వివరణ | తనఖా రుణగ్రస్తులు |
|---|---|---|
| 1 | **ఆస్తి -1 (ఎస్ఆర్‌ఓ, పటమట వద్ద నమోదైన డాక్యుమెంట్ నం.5263/2016 ద్వారా):** పటమట, విజయవాడ, పటమట సబ్-రిజిస్ట్రీ, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, క్రిష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఆర్.ఎస్.నం.111/1బి, కొత్త అసెస్మెంట్ నం.274559, పాత అసెస్మెంట్ నం.35537/ఎ, బి, డోర్ నం.57-2-14 గల 389.0 చ.గజాలు లేదా 325.24 చ.మీ. ల విస్తీర్ణం గల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 1325.0 చ.అడుగులు మరియు మొదటి అంతస్తులో 1679.0 చ.అడుగుల ప్లింత్ ఏరియా తో నిర్మించబడిన ఆర్.సి.సి.భవనం. శ్రీమతి పి. కనక లక్ష్మి మరియు శ్రీ పి.ఫణి రాజ్‌కు స్వంతమైనది. హద్దులు: ఉత్తరం: మునిసిపల్ కార్పొరేషన్ రోడ్: 66'.0". దక్షిణం: కోనేరు సత్యవతమ్మ ఆస్తి, 66'.9". తూర్పు: మునిసిపల్ కార్పొరేషన్‌రోడ్ 51'.6". పడమర: రావి రూన్నీరాణి ఆస్తి, 53'.9". | శ్రీమతి పి.కనక లక్ష్మి మరియు పి.ఫణిరాజ్. |
| 2 | **ఆస్తి-2 (ఎస్ఆర్‌ఓ తిరుపతి (ఆర్.ఓ) వద్ద నమోదైన డాక్యుమెంట్ నం.5155/2005 ద్వారా):** తిరుపతి సబ్‌రిజిస్ట్రీ, తిరుపతి జిల్లా రిజిస్ట్రీ, ఆంధ్రప్రదేశ్ సర్వే నం.12/1, వార్డు నం.13-6, తిరుపతి, పెద్దకాపు లే అవుట్ వద్ద డోర్.నం.13-6-600/44/202లోని 69.16 చ.గజాల విస్తీర్ణంగల స్థలంలోని 1928 చ.అడుగులు విస్తీర్ణం గల ఆర్.సి.సి.భవనంగా గల ఆస్తి. మెసర్స్ ఓం సాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు స్వంతమైనది. హద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు. దక్షిణం: కె.వెంకటస్వామి మరియు జి.వెంకటరామయ్య ఆస్తి. తూర్పు: సుబ్రమణ్యం ఆస్తి. పడమర: రామమోహన రావు ఆస్తి. | మెసర్స్ ఓం సాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్. |

ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుంచి 60 రోజులలోగా బకాయి మొత్తమును చెల్లించవలసినందిగా పై రుణగ్రహీత, గ్యారంటర్(లు) మరియు తనఖారుణగ్రస్తులు ఇందుమూలముగా కోరబడుతున్నారు, లేని ఎడల 60 రోజులు ముగిసిన తరువాత, SARFAESI చట్టం, 2002 సెక్షను 13 (4) ప్రకారం తదుపరి చర్య తీసుకోబడును. లభిస్తున్న సమయం దృష్ట్యా ఆస్తులను తిరిగి పొందుటకుగానూ, చట్టంలోని సెక్షను 13 సబ్-సెక్షను 8లోని ప్రొవిజనులను గమనించవలసిందిగా రుణగ్రహీత(లు)కు, గ్యారంటర్(లు)కు మరియు తనఖారుణగ్రస్తులకు సూచించడమైనది.
తేది 21.02.2026 — సం/- సుఖవాసి శ్రీకాంత్
స్థలం: హైదరాబాద్. — అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction
జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ - 520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : విజయవాడ-3

**అనుబంధం - IV-A (రూల్ 8(6) r/w 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు **తేది.26-03-2026**న **ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం.** మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

| ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు | తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు | డిమాండ్ నోటీసు తేది | ఆస్తి వివరాలు (శ్రీమతి బండ్లమూడి మేరీ కుమారి, శ్రీ బండ్లమూడి సందీప్ రాజ్ & శ్రీమతి బండ్లమూడి సౌమ్య రాజ్ గార్లకు చెందినది) | ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు | వేలం జరిగే తేది & సమయం | సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది |
|---|---|---|---|---|---|---|
| 1. సందీప్ రాజ్ బండ్లమూడి, తండ్రి : బి. నాగరాజు, వృత్తి : పియోనీర్ పాలిమర్స్, నివాసం : ఇ.నెం.54-19-21/5ఇ, ఫ్లాట్ నెం.4ఎఫ్-1, సౌమ్య ఎన్‌క్లేవ్, ఎల్‌బిసి కాలనీ, జయ ప్రకాష్ నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా - 520008. 2. బి. మేరీ కుమారి, భర్త: బి. నాగరాజు, నివాసం : ఇ.నెం.54-19-21/5ఇ, ఫ్లాట్ నెం.4ఎఫ్-1, సౌమ్య ఎన్‌క్లేవ్, ఎల్‌బిసి కాలనీ, జయ ప్రకాష్ నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా - 520008. 3. బి. సౌమ్య రాజ్ @ సౌమ్య రాజ్, తండ్రి : బి. నాగరాజు, నివాసం: ఇ.నెం.54-19-21/5ఇ, ఫ్లాట్ నెం.4ఎఫ్-1, సౌమ్య ఎన్‌క్లేవ్, ఎల్‌బిసి కాలనీ, జయ ప్రకాష్ నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా - 520008. 4. బి. విజయ బాబు, తండ్రి : బి. హెబేలు, నివాసం : ఇ.నెం.9-1, పెదకాకాని (గ్రామం & మండలం), గుంటూరు జిల్లా - 522509 | చెల్లించాల్సిన మొత్తం రూ.56,61,639/- (అక్షరాల యాభై ఆరు లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) కో పాటు రుణ ఒప్పందం నెం. VIJA3TF1906150003 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు | 06-05-2022 / ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు : తెలీదు / భౌతిక స్వాధీనత తేది: 24-12-2025 | గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-రిజిస్ట్రీ, మంగళగిరి మండలం, కాజా గ్రామం మరియు గ్రామ పంచాయితీ ఏరియా వద్ద సరిహద్దు నెం.150/1 లోని ఎ.0.25 సెంట్లు లేదా 1210 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : సర్కార్ డొంక, దక్షిణం : బండ్లమూడి రవిచంద్ర గారి ఆస్తి, పడమర : రైల్వే పోరంబోకు భూమి, ఉత్తరం : రైల్వే పోరంబోకు భూమి. రిజర్వు ధర మొత్తం : రూ.65,34,000/- ఇఎండి మొత్తం : రూ.6,53,400/- బిడ్ పెంపుదల : రూ.25,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 25-03-2026, సమయం : ఉ॥ 10.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి | 26 మార్చి, 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు | సిహెచ్. లక్ష్మీ నారాయణ, 8367466865. కె.సిహెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 24-03-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు |

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు **తేది.26-03-2026**లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము. ఆసక్తి గల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ లక్ష్మి నారాయణచిరకాల, మొబైల్ నెం.8367466865** నందు సంప్రదించగలరు. బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అదీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్ (**https:// eauctions.Samil.in/home**) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు **https://www.shriramfinance.in/auction** ను చూడండి.
గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.
ప్రదేశం : విజయవాడ, తేది : 20-02-2026 — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# విజయవాడ పశ్చిమ

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ అధికారులు పేర్కొన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నమోదు చేసిన కేసులపై సర్కిల్-3 కార్యాలయంలో మొబైల్ కోర్టును శుక్రవారం నిర్వహించారు. ఎనిమిదో అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలి లెనిన్‌బాబు విచారణ జరిపారు. నిబంధనలు ఉల్లంఘించిన 15 మందిని విచారించి రూ.3,940 జరిమానా విధించారు. సహాయ వైద్యాధికారి గోపాల్‌నాయక్, శానిటరీ సూపర్‌వైజర్ రమేష్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ నూతన ఎండీకి శుభాకాంక్షలు

సత్కారం అందుకున్న ఆర్టీసీ ఎండీ బాల సుబ్రహ్మణ్యంతో నాయకులు

**విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే:** ఆర్టీసీ ఎండీగా నూతన బాధ్యతలు చేపట్టిన ఎన్ బాల సుబ్రహ్మణ్యంను ఆర్టీసీ కార్మిక పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్వీ శేషగిరిరావు, వై.శ్రీనివాసరావు ఎండీని సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కోసూరి సురేంద్ర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ రాజేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి యార్లగడ్డ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో చోదకులకు ఎంపీ శివనాథ్ చేయూత

**విజయవాడ వన్‌టౌన్:** ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో ఆటోల పంపిణీ కార్యక్రమం చేపట్టామని విజయవాడ ఎంపీ శివనాథ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాతబస్తీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ముగ్గురు టీఎన్ టీయూసీ కార్యకర్తలకు ఉచితంగా సొంత నిధులతో ఆటోలు పంపిణీ చేశారు. రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్‌మీరా, ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయం ఛైర్మన్ ఎంఎస్ బేగ్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, తెదేపా రాష్ట్ర ముస్లిం మైనారిటీ విభాగం కార్యదర్శి ఎండీ ఫతావుల్లా పాల్గొన్నారు.

జెండా ఊపుతున్న తెదేపా నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

**స్పందన:** ★ కుమ్మరి వీధులు ఐదో లైన్లో పక్క కాలువలో పూడిక పేరుకుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కాలువలో పూడిక తీయించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**
? సితార సెంటర్ కూడలిలో రోడ్డు పక్కన మంచి నీటి పైపులైన్ లీకుతో నీరంతా వృధాగా పోతుంది. **- తిరుమలరావు, స్థానికుడు.** ✔మంచినీటి వృధా అరికడతాం. **- రామకృష్ణ, ఏఈ, మంచి నీటి విభాగం.** ? భవానీపురం లారీస్టాండ్లో పలువురు ప్రతి రోజు మద్యం తాగుతున్నారు. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- రవి, స్థానికుడు.** ✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- ఉమా మహేశ్వరరావు, సీఐ, భవానీపురం. - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

## సుజనా ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం నేడు

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** పాల ఫ్యాక్టరీ ఎదురుగా సయ్యద్ అప్పలస్వామి కళాశాల ప్రాంగణంలో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ల ద్వారా ఉచిత వైద్యశిబిరం శనివారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ ఇన్‌ఛార్జి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తామని తెలిపారు. ఆయా ప్రాంతవాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## పేరులోనే 'ఆదర్శం'.. తీరులో అసౌకర్యం

చిట్టినగర్, న్యూస్‌టుడే

వంటలు చేసేది ఇక్కడే.. తరగతి గది ఇదే..

కేఎల్‌రావునగర్ వీఎంసీ కాలనీ, కనకదుర్గమ్మ ఆలయం వద్ద పుచ్చలపల్లి లీలా సుందరయ్య మున్సిపల్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో అడుగడుగునా అసౌకర్యాలే పలకరిస్తున్నాయి. నాడు-నేడు పేరుతో పునాదుల వరకు నిర్మించి వదిలేశారు. తరగతి గదులు లేక వంట గదిలోనే తరగతులు నిర్వహిస్తున్నారు. రేకుల షెడ్ వర్షం వస్తే కారుతుంది. ఉన్న పాఠశాల ఒక్క భవనం శిథిలావస్థకు చేరుతుంది. అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్న ఈ పాఠశాల పేరుకే ఆదర్శ పాఠశాలగా మిగిలింది. పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం గోడల పక్కన నీడలో కూర్చొని తినాల్సిన దయనీయ పరిస్థితి ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లర్స్ వరకు ఉన్న భవనానికి పైకప్పు వేస్తే కొంతైనా పిల్లలకు ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

- ❖ విద్యార్థులు: 70 మంది
- ❖ ఉపాధ్యాయులు: 4 మంది
- ❖ ప్రాంతం: కేఎల్‌రావునగర్ వీఎంసీ కాలనీ

విద్యాధరపురం, న్యూస్‌టుడే:

మరమ్మతులకు నోచుకోని ఆర్వో ప్లాంట్

కుమ్మరిపాలెం సెంటరు కామకోటినగర్‌లోని దళవాయి సుబ్బరామయ్య మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు రక్షిత నీరు అందించేందుకు ప్రభుత్వం ఆర్వో ప్లాంట్‌ను కేటాయించింది. అది మరమ్మతులకు గురికావడంతో విషయాన్ని కార్పొరేషను అధికారులు, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయం దృష్టికి తీసుకొచ్చారు. టెక్నీషియన్లు లేకపోవడంతో విద్యార్థులు మున్సిపాలిటీ నీరే తాగుతున్నారు. మంచినీటి ట్యాంకులు కూడా సరిగా శుభ్రం చేయడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

- ❖ విద్యార్థులు: 487 మంది
- ❖ ఉపాధ్యాయులు: 23 మంది
- ❖ ప్రాంతం: కుమ్మరిపాలెం, కామకోటినగర్

## జక్కంపూడి కాలనీలో సౌకర్యాలు కల్పించాలి

పారిశుద్ధ్య కార్మికురాలితో మాట్లాడుతున్న కమిషనర్ ధ్యానచంద్ర

**భవానీపురం, న్యూస్‌టుడే:** జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీ వాసులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఈనెల 19న 'ఈనాడు' పశ్చిమ క్లస్టర్ పేజీలో 'ఇళ్లు కట్టారు..వసతులు మరిచారు..' శీర్షికన ప్రచురితమైన కథనానికి కమిషనర్ స్పందించారు. జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలో శుక్రవారం పర్యటించారు. స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాను ఏవిధమైన ఇబ్బంది కలగకూడదని, కాలువల్లో పూడికలు తొలగించాలని పేర్కొన్నారు. బుడమేరు కాలువలో పేరుకున్న గుర్రపుడెక్కను తొలగించి నీటి పారుదలకు ఏవిధమైన అవరోధం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రహదారుల మరమ్మతులను పూర్తి చేయాలని సూచించారు. సఫాయి మిత్ర సురక్ష శిబిరం ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహించాలని పేర్కొన్నారు.

## ర్యాంపులకు ఆటోలు అడ్డు లేకుండా చర్యలు

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** కొండ ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం, అంబులెన్స్, అత్యవసర పరిస్థితుల్లో ఇతర వాహనాలు రాకపోకలకు అనువుగా ర్యాంపులు నిర్మిస్తే వాటికి అడ్డంగా ఆటోలు పార్కింగ్ చేస్తున్న నేపథ్యంలో 'ఈనాడు'లో 'రోడ్లపై వాహనాల రాజ్యం' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి కొత్తపేట సీఐ చిన కొండలరావు స్పందించారు. లంబాడీపేట అడ్డ రోడ్డు ప్రాంతాన్ని సెక్టార్ ఎస్సై కరుణతో కలిసి శుక్రవారం సాయంత్రం పర్యవేక్షించారు. ఆటో చోదకులను పిలిపించి అవగాహన కల్పిస్తామని చెప్పారు. ర్యాంపులకు అడ్డంగా ఆటోలు పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని సీఐ తెలిపారు.

పార్కింగ్‌ను పరిశీలిస్తున్న సీఐ చిన కొండలరావు, ఎస్సై కరుణ

## విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

**భవానీపురం, న్యూస్‌టుడే:** విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా భవానీపురం హెచ్‌బీ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం ఐదు గంటల పాటు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీబొమ్మరోడ్డు, చర్చిరోడ్డు తదితర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి ఒంటి గంట వరకు సరఫరా ఉండదని చెప్పారు. వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

## దుర్గగుడికి పలువురి విరాళాలు

దాతలు రాధాకృష్ణ, రమేష్‌కుమార్‌ల కుటుంబ సభ్యులకు అమ్మవారి చిత్రపటం, విరాళం రసీదు అందజేస్తున్న ఏఈవో వెంకటరెడ్డి, సూపరింటెండెంట్ సత్యనారాయణ తదితరులు

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి శుక్రవారం దాతలు విరాళాలు అందజేశారు. నిత్యాన్నదాన పథకానికి గుంటూరులోని రాజేంద్రనగర్‌కు చెందిన ముప్పవరపు రమేష్‌కుమార్, మాధవీలత దంపతులు రూ.5,01,116, అజిత్‌సింగ్ నగర్, పైపుల రోడ్డు నివాసి అరికట్ల వెంకటేశ్వరరెడ్డి కుటుంబం నిత్యాన్నదాన పథకానికి రూ.1,01,121, ఉచిత ప్రసాద పంపిణీకి రూ.1,01,121, గోసంరక్షణ పథకానికి రూ.50,121, నిత్యాన్నదాన పథకానికి సికింద్రాబాద్ తార్నాకకు చెందిన యలమంచిలి రాధాకృష్ణ దంపతులు రూ.లక్ష విరాళం అందజేశారు. దాతల కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దేవస్థానం సూపరింటెండెంట్ సత్యనారాయణ, ఏఈవో వెంకటరెడ్డి, దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ వారికి విరాళం రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత వెంకటేశ్వరరెడ్డి దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఛైర్మన్ రాధాకృష్ణ

## జగన్మాత సేవలో హైకోర్టు న్యాయమూర్తి

**ఇంద్రకీలాద్రి:** ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాల కృష్ణారావు కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఏఈవో వెంకటరెడ్డి వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

జస్టిస్ గోపాల కృష్ణారావుకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో వెంకటరెడ్డి

## ఇంద్రకీలాద్రిపై భక్తుల సందడి

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో శుక్రవారం తరలి రావడంతో సందడి నెలకొంది. ఘాట్ రోడ్డు, కనకదుర్గనగర్ మెట్ల మార్గాల క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. జాతీయ రహదారిపై భక్తుల వాహనాలు నిలపడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. క్యూలైన్లో సర్వ దర్శనానికి మూడు గంటల సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు. 50 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని అధికారులు అంచనా వేశారు. ఘాట్ రోడ్డు మార్గంలో వాహనాలు నిలిపేందుకు అవకాశం లేకపోవడంతో జాతీయ రహదారిపై హెడ్ వాటర్ వరకు భక్తులు తమ వాహనాలను నిలిపి అమ్మవారి దర్శనానికి వెళ్లారు. దేవస్థానం ఈవో శీనా నాయక్ స్కానింగ్ పాయింట్ వద్ద ఉండి భక్తుల రద్దీ క్రమబద్ధీకరించారు.

క్యూలైన్లో బారులు తీరి..

## అలరించిన భక్తి రంజని

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** ఇంద్రకీలాద్రిపై ధర్మపథం కార్యక్రమంలో భాగంగా విజయవాడకు చెందిన ఎల్. మీనాక్షి శిష్య బృందం శుక్రవారం నిర్వహించిన భక్తి రంజని కార్యక్రమం భక్తులను అలరించింది. వారు ఆలపించిన భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాకారిణులు కల్యాణి, అభిజ్ఞ, మేధ పాల్గొన్నారు. వారికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## చెత్త తొలగింపు

లంబాడీపేట అడ్డరోడ్డులోని తాజోనోత్ రాములు వీధిలోని బోరు పంపు చుట్టూ చెత్త వేయడంతో నీళ్లు పట్టుకునే అవకాశం లేదు. ఈ సమస్యపై ఈనెల 20న 'ఈనాడు'లో 'చుట్టూ చెత్త.. నీళ్లు పట్టుకునేదెట్లా..?' చిత్ర కథనం ప్రచురితమైంది. దీనికి పారిశుద్ధ్యం విభాగం శానిటరీ అధికారి కృపాల్ ఆనంద్ స్పందించి బోరు పంపు చుట్టూ పేరుకు పోయిన చెత్త తొలగించి పరిశుభ్రం చేయించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

## అడుగు వేసేదెలా.. మెట్లు ఎక్కేదెలా..?

**భీ**మనవారిపేట భీమన జానకీరామయ్య వీధిలో మెట్ల మార్గానికి ఒకవైపు ర్యాంపు వేశారు. రెండో వైపు మెట్లు నిర్మించకుండా వదిలేశారు. పాదచారులు కొండ ఎక్కేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ర్యాంపు మీద నుంచి ఎక్కలేక, మెట్ల మార్గం నుంచి ఎక్కాలంటే దిగువన మెట్లు నిర్మించకుండా వదిలేయడంతో అవస్థలు తప్పడం లేదని చెబుతున్నారు. తాగునీటి కుళాయి కనెక్షన్లు ఉండటం వల్ల వదిలేసినట్లు అధికారులు చెబుతున్నారు. మెట్లు వేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

## కాలువలు శుభ్రం

పూడిక తొలగిస్తున్న కార్మికులు

**విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే:** పండిట్ నెహ్రూ బస్టేషన్‌లోని డ్రెయినేజీల్లో పారిశుద్ధ్య సిబ్బంది పూడికలను తొలగిస్తున్నారు. గత కొంత కాలం నుంచి పూడిక తొలగించకపోవడంతో నీరు నిలిచి రంగుమారి తీవ్ర దుర్గంధ భరితంగా మారింది. దీని వల్ల దోమలు విజృంభిస్తున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. దీనిపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. ఎట్టకేలకు స్పందించిన అధికారులు డ్రెయినేజీలో పూడికలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి

**భవానీపురం, న్యూస్‌టుడే:** భవానీపురంలోని ఎస్.ఎం.ఎ. ఖుద్దూస్ ఉర్దూ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో సుజనా ఫౌండేషన్, నగరపాలక సంస్థ సహకారంతో మరుగుదొడ్లను పూర్తి చేశారు. పాఠశాలలో గతంలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. గుత్తేదారు పనులను మధ్యలోనే ఆపేశారు. దీంతో ఈ సమస్యను విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే సుజనాచౌదరి దృష్టికి తీసుకు వెళ్లడంతో సుజనా ఫౌండేషన్ తరపున పనులను పూర్తి చేశారు.

## చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ

కార్యక్రమంలో నిర్వాహకులు

**పెజ్జోనిపేట, న్యూస్‌టుడే:** నవజీవన బాల భవన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు అభినందనీయమని ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ డి.ఫణికుమార్ అన్నారు. శుక్రవారం నవజీవన్ బాలభవన్‌లో నిరుపేద పిల్లలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో కీలకమని చెప్పారు. కార్యక్రమంలో జోసెఫ్ తంబీ, డాక్టర్ సుబ్బారావు, సామ్రాజ్యం, వసంతకుమారి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## వీధుల పేర్లపైనే మక్కువ... ఆమోదానికి అధికార పక్షం యత్నాలు

### నేడు విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ చివరి సమావేశం

**నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం శనివారం జరగనుంది. ప్రస్తుత పాలక వర్గానికి ఇదే చివరి సమావేశం కానుంది. దీంతో కొన్ని కీలకమైన అంశాలను కౌన్సిల్‌లో ఆమోదించుకునేందుకు అధికార వైకాపా పక్షం సిద్ధమవుతుండగా, అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. దీంతో కౌన్సిల్ సమావేశం రసవత్తరంగా జరిగే అవకాశముంది. ముఖ్యంగా నగరంలోని కొన్ని వీధుల పేర్లను మార్చే నిర్ణయంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇష్టం వచ్చినట్లుగా వీధుల పేర్లను మార్చటం ఏమిటంటూ ప్రతిపక్ష సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సామాజిక భవనాలు, కొన్ని నగరపాలక సంస్థ కల్యాణ మండపాలు తదితర వాటికి కూడా పేర్లు పెట్టడంపై విమర్శలు వస్తున్నాయి. గుణదలలోని నగరపాలక సంస్థ ఉద్యోగుల ఇళ్ల స్థలాలు అంశం కూడా వివాదాస్పదంగా మారింది. పొరుగు సేవల విధానంలో అదనంగా కొందరు సిబ్బందిని తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు కార్పొరేటర్లకు తెలిసిన వారిని నియమించుకునే యత్నాలు జరుగుతున్నాయి. మాజీ మంత్రి సూచన మేరకు మేయర్ వ్యవహరిస్తున్నారని, ఆయన సూచించిన కొన్ని అంశాలను కౌన్సిల్ అజెండాలో ఉంచినట్లుగా కొందరు ప్రతిపక్ష కార్పొరేటర్లు విమర్శలు చేస్తున్నారు. కొన్ని కూడళ్లలో విగ్రహాల ఏర్పాటుపైనా చర్చ జరగనుంది.

★ ఒకటో డివిజన్ కార్పొరేటర్ సునీత పేరును రెండు వీధులకు, గుణదల- నున్న రోడ్డుకు మాజీ మంత్రి దేవినేని నెహ్రూ పేరు పెట్టాలని ప్రతిపాదించనున్నారు. మరో రహదారికి కూడా నెహ్రూ పేరు పెట్టాలని తీర్మానంలో ఉంచారు.

★ కొందరు కార్పొరేటర్లు వారి పేర్లు, బంధువులు, కుటుంబ సభ్యుల పేర్లను వీధులకు పెట్టాలనే ప్రతిపాదనలు పెట్టారు. ప్రస్తుత కౌన్సిల్ ఎజెండాలో అభివృద్ధి పనుల కంటే పేర్లపైనే ఎక్కువగా దృష్టి పెట్టినట్లు ఉంది.

## కాంగ్రెస్ నేతల నిరసన శోచనీయం

**భవానీపురం, న్యూస్‌టుడే:** దిల్లీలో జరిగిన ఏఐ ప్రపంచ సదస్సులో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలపడం శోచనీయమని భాజపా ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వారధి కార్యక్రమంలో ఎమ్మెల్యే శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ దేశాల అధ్యక్షులు, గూగుల్ సీఈవో వంటి ప్రముఖ వ్యక్తులు పాల్గొన్న వేదికపై కాంగ్రెస్ నాయకులు నిరసన తెలపడం తగదన్నారు. మీడియా దృష్టిని ఆకర్షించడానికి ఆ విధంగా వ్యవహరించారని తెలిపారు. ప్రధాని మోదీ, భాజపా ప్రభుత్వాన్ని విమర్శించాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. భాజపా మీడియా బాధ్యుడు కిలారు దిలీప్, నాయకులు దేవానంద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

## విద్యార్థులకు సహకరించాలి

**విద్యాధరపురం, న్యూస్‌టుడే:** తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు రాణిస్తారని దళవాయి సుబ్బరామయ్య మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు బాలాజీ తెలిపారు. కామకోటినగర్‌లోని డీఎస్ఎం హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన సుమంత్ (578 మార్కులు), దుర్గాప్రసాద్(564 మార్కులు) విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకురాలు పులిపాటి కనకదుర్గ, ఉపాధ్యాయులు శివపార్వతి, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరిస్తున్న నిర్వాహకులు కనకదుర్గ, పక్కన ప్రధానోపాధ్యాయుడు బాలాజీ

## బీసీ ఉద్యోగుల సమస్యలపై వినతి

ఛైర్మన్ ఎం.ఎస్.బేగ్‌ను సత్కరిస్తున్న శేషగిరిరావు తదితరులు

**విద్యాధరపురం, న్యూస్‌టుడే:** బీసీ ఉద్యోగుల సమస్యలపై ఉమ్మడి కృష్ణా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎం.ఎస్.బేగ్‌కు ఏపీపీటీడీ బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శేషగిరిరావు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. జోజినగర్‌లోని గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బేగ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు తిరుపతి రావు, వెంకటేశ్వరరావుపాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకోవాలి

విద్యాధరపురం ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేస్తున్న ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

**విద్యాధరపురం:** విద్యుత్తు బస్సుల పేరుతో ఆర్టీసీని దశలవారీగా ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ప్రసాద్ అన్నారు. ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యాధరపురం ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు శుక్రవారం ధర్నా చేశారు. ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యాధరపురం, గుంటూరు-2 డిపోలను విద్యుత్తు ప్రైవేటు బస్సుల కోసం ఖాళీ చేయిస్తే గ్యారేజీ, వర్క్‌షాపులు నిర్వీర్యం అవుతాయన్నారు. రాష్ట్రంలోని 12 డిపోల ఆర్టీసీ విలువైన స్థలాలను ప్రైవేటు సంస్థలకు ఇచ్చేందుకు సిద్ధం కావడం సరికాదన్నారు. 12 డిపోల్లో 1050 ప్రైవేటు విద్యుత్తు బస్సుల కోసం సంస్థకు చెందిన బస్సులను ఖాళీ చేయించే ప్రతిపాదనలను విరమించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈయూ నాయకులు అనిల్, జి.ఎం.రావు, వెంకట్రావ్, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన బాలుర ఆచూకీ లభ్యం

### సూరత్‌లో పట్టుకున్న ఆర్‌పీఎఫ్ పోలీసులు

**భవానీపురం, న్యూస్‌టుడే:** అదృశ్యమైన భవానీపురానికి చెందిన దేవాసి ఉమారామ్(14), దేవాసి బెహ్రారామ్(13)ల ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. ఈనెల 18వ తేదీ సాయంత్రం వారిద్దరూ ట్యూషన్‌కు వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి బయటకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్లలేదు. దీంతో కంగారు పడిన తల్లిదండ్రులు భవానీపురం పోలీసులను ఆశ్రయించారు. వెంటనే సీసీ కెమెరా దృశ్యాలను జల్లెడ పట్టిన పోలీసులు విజయవాడ బస్టాండ్ వెళ్లి అక్కడి నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సు ఎక్కినట్లు తెలుసుకున్నారు. ఆ ప్రకారం హైదరాబాద్‌లో విచారణ చేస్తే వారిద్దరూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లినట్లు గుర్తించారు. అక్కడి నుంచి గుజరాత్ వెళ్లే రైలు ఎక్కినట్లు సీసీ కెమెరాల్లో నమోదైంది. ఈ విషయాన్ని ఆ మార్గంలోని ఆర్‌పీఎఫ్ సిబ్బంది దృష్టికి పోలీసులు తీసుకెళ్లారు. ఆర్‌పీఎఫ్ పోలీసులు సూరత్‌లో ఉమారామ్, బెహ్రారామ్‌లను శుక్రవారం మధ్యాహ్నం పట్టుకున్నారు. వారిద్దరిని నగరానికి తీసుకు వచ్చేందుకు స్థానిక ఎస్సై ప్రదీప్, సిబ్బంది సూరత్‌కు వెళ్లారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

## అన్న క్యాంటీన్‌లను సమర్థంగా నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న వంశీధర్

**భవానీపురం, న్యూస్‌టుడే:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లను సమర్థంగా నిర్వహించాలని అన్న క్యాంటీన్ల సీఈవో పి.వంశీధర్ పేర్కొన్నారు. నగరంలో అన్న క్యాంటీన్ల నిర్వహణపై నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సీఈవో వంశీధర్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేసి ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆకలితో బాధపడేవారు లేని ఏపీని నిర్మించాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జోనల్ కమిషనర్లు రమ్యకీర్తన, కె.ప్రభుదాస్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా శ్రీనివాసరావు

**మిర్చియార్డు, న్యూస్‌టుడే:** మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా కాకుమాను శ్రీనివాసరావును ప్రభుత్వం నియమించింది. మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడిగా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న ఆయనకు పదోన్నతి లభించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అయిదేళ్లుగా ఖాళీగా ఉన్న డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ పోస్టులో శ్రీనివాసరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## అనధికారిక నిర్మాణం తొలగింపు

**భవానీపురం, న్యూస్‌టుడే:** భవానీపురం క్రాంబ్వే రహదారి వెంట భవనం పార్కింగ్ ప్రదేశంలో నిర్మించిన దుకాణాల షెట్టర్లను నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది శుక్రవారం తొలగించారు. 'ఈనాడు' విజయవాడ పశ్చిమ పేజీలో 'అక్రమ నిర్మాణాలు నిర్మూలించండి' శీర్షికన ప్రచురితమైన కథనానికి నగరపాలక సంస్థ అధికారులు స్పందించారు. బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణనాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది అక్రమ నిర్మాణాన్ని కూలగొట్టి షెట్టర్లను తొలగించారు. అనధికారిక నిర్మాణాలను చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డ్వాక్రా రుణం చెల్లించడం లేదని ఫిర్యాదు

**భవానీపురం, న్యూస్‌టుడే:** డ్వాక్రా రుణం సొంతానికి వాడుకుని కట్టకుండా తప్పించుకుని తిరుగుతున్న మహిళపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. గొల్లపూడి నల్లకుంట సమీపంలో జయలక్ష్మి కుటుంబసభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆమె సభ్యురాలిగా ఉన్న డ్వాక్రా గ్రూపు నుంచి తాడంకి రేఖ అనే మహిళ రూ.2 లక్షలు కొన్నాళ్ల కిందట తీసుకుంది. ఆ డబ్బులను సొంతానికి వాడుకున్న రేఖ కట్టడం లేదు. దీంతో జయలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

# విజయవాడ మధ్య

## ముగిసిన 'గ్రాండ్ స్ప్రింట్ స్పోర్ట్స్ ఫెస్ట్'

అతిథుల నుంచి విన్నర్ ట్రోఫీ అందుకుంటున్న ఎస్‌డీఎం సిద్ధార్థ జట్టు

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** స్థానిక ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాల మైదానంలో రెండు రోజుల పాటు జరిగిన 'యువతుల క్రీడా వికాసం-గ్రాండ్ స్ప్రింట్ స్పోర్ట్స్ ఫెస్ట్' శుక్రవారం ఉత్సాహంగా ముగిసింది. శుక్రవారం మ్యూజికల్ ఛైర్స్ పోటీలో విజయ ఇంజినీరింగ్ కళాశాల ప్రథమ, పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ద్వితీయ, విజయ ఫార్మాస్యూటికల్ కళాశాల తృతీయ, వాలీబాల్ పోటీలో ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాల ప్రథమ, ఆంధ్రా లయోల కళాశాల ద్వితీయ, పీవీపీ సిద్ధార్థ కళాశాల తృతీయ, బాస్కెట్‌బాల్ పోటీలో ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాల ప్రథమ, ఎస్‌ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల ద్వితీయ, ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల తృతీయ స్థానాల్లో నిలిచాయి. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో తరుణి తరంగాలు, సన్ షైన్ క్లబ్, ఫోరం ఫర్ ఆర్టిస్ట్, స్ఫూహాప్తి, నిర్భయ క్రాంతి మహిళా మండలి, వన్ లైఫ్ వన్ ఎర్త్, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, రాయల్ మహిళా క్లబ్, తదితర మహిళా సంఘాలు సంయుక్తంగా నిర్వహించాయి. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో పోటీల నిర్వహణ కమిటీ కన్వీనర్ కె.స్వరూపరాణి, కళాశాల పూర్వ డైరెక్టర్ టి.విజయలక్ష్మి, తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు బహూకరించారు.

## నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలి

**నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** ఇంటి పరిసరాల్లో నీరు నిలిచి ఉండకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని నగరపాలక సంస్థ బయాలజిస్టు వి.కామేశ్వరరావు పేర్కొన్నారు. నగరంలోని ప్రశాంతినగర్, ఎన్‌ఎస్‌ఎం రోడ్డు, ఆచార్యరంగానగర్, కృష్ణలంక, పసుపుతోట, తదితర ప్రాంతాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కామేశ్వరరావు మాట్లాడుతూ కూలర్లు, పూలకుండీల్లో నీటిని తరచుగా మార్చాలని పేర్కొన్నారు. కొబ్బరిబొండాలు, పాతటైర్లు, ఖాళీ డబ్బాల్లో నీరు నిలిచి ఉండకుండా చూడాలన్నారు. వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి అధికారులు పాల్గొన్నారు.

ప్రదర్శనగా వెళ్తున్న అధికారులు, సిబ్బంది

## ఆక్రమణలు తొలగించకుండా.. అభివృద్ధి

### అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం

విజయవాడ, న్యూస్‌టుడే

నగరంలోని 30వ డివిజన్ రామకృష్ణాపురం పైవంతెన కింద గ్రీనరీ, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని 2022లో తీర్మానించారు. 2023-24 బడ్జెట్‌లో రూ.20 లక్షలు కేటాయించారు. టెండర్లు పిలిచారు. పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. దాదాపు 2 సంవత్సరాల తరువాత పనులు మొదలయ్యాయి. నిర్మాణ ప్రాంతంలో ఆక్రమణలు తొలగించకుండా పనులు చేపట్టడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకుల ఒత్తిడితోనే అధికారులు ఆక్రమణలు తొలగించకుండా పనులు చేస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు.

మొదలైన వాకింగ్ ట్రాక్ పనులు, అంతర చిత్రంలో తొలగించకుండా వదిలేసిన బడ్డీ కొట్టు

**రెండు నెలల కిందట శంకుస్థాపన..**

పైవంతెన కింద దాదాపు 150 మీటర్ల మేర స్థలాన్ని అభివృద్ధి చేసి పచ్చదనం పెంచాలని, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రెండు నెలల కిందట పనులకు శంకుస్థాపన చేశారు. పైవంతెన కింద ఉన్న తోపుడు బళ్లు, కార్లు, ఇతర వాహనాలు తొలగించారు. కానీ ఓ బడ్డీ కొట్టుని మాత్రం అలాగే వదిలేశారు. దానిని అలాగే ఉంచి ఇనుప కంచె వేయడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ ప్రాంతంలో ఉన్న తోపుడు, టిఫిన్ బళ్లను తొలగించిన అధికారులు ఒక్క దుకాణానికి మాత్రం వత్తాసు పలకడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. గతంలో తాము ఇక్కడే వ్యాపారం చేసుకున్నామని తమవి మాత్రమే తొలగించడం ఏంటని అడుగుతున్నారు. అందరికీ ఒకే న్యాయం ఉండాలని, అధికార పార్టీ నేతల అండదండలుంటే ఆక్రమణలు తొలగించకుండా వదిలేస్తారా అని ప్రశ్నిస్తున్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**నగరపాలక సంస్థ:** నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ అధికారులు పేర్కొన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నమోదు చేసిన కేసులపై సర్కిల్-3 కార్యాలయంలో మొబైల్ కోర్టును శుక్రవారం నిర్వహించారు. ఎనిమిదో అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలి లెనిన్‌బాబు విచారణ జరిపారు. నిబంధనలు ఉల్లంఘించిన 15 మందిని విచారించి రూ.3,940 జరిమానా విధించారు. సహాయ వైద్యాధికారి గోపాల్‌నాయక్, శానిటరీ సూపర్‌వైజర్ రమేష్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

**గాంధీనగర్:** విద్యుత్తు తీగల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు గాంధీనగర్ సెక్షన్ పరిధిలోని బావాజీపేట, దుర్గాపురం, రామకోటి మైదానం, పాపట్ల వారి వీధి, శారద కళాశాల, నోరి ఆస్పత్రి, పి.వి.రాజు వీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు శుక్రవారం తెలిపారు.

## 'ప్రభుత్వాలకు పట్టని సామాజిక న్యాయం'

**రాఘవయ్య పార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే:** పెరుగుతున్న అసమానతలకు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణమని పులె అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలోత్సవ భవనంలో శుక్రవారం పులె అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హక్కులు, చట్టాలపై సభ నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చెడు మార్గాల వైపు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సామాజిక న్యాయంపై చర్చించాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ట్రస్ట్ ఛైర్మన్ ఆంధ్ర మాల్యాద్రి మాట్లాడుతూ.. మహనీయుల స్ఫూర్తితో ఏర్పడిన ట్రస్ట్... సేవా కార్యక్రమాలతో పాటు ప్రజలను చైతన్యపరచడంతో పాటు, హక్కులు, చట్టాలపై నిరంతరం పని చేస్తుందని తెలిపారు. సభ్యులు జి.క్రాంతి కుమార్, డి.రమాదేవి, వై.వెంకటేశ్వరరావు, బి.తులసీరావు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్లు, టిఫిన్ బళ్ల పంపిణీ

**విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే:** ప్రజల్లో సేఫ్టీ కల్చర్ తీసుకువచ్చేందుకు సురక్ష కమిటీలను ఏర్పాటు చేశామని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు పేర్కొన్నారు. వాటి ద్వారా సేవా కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నామని తెలిపారు. సురక్ష కమిటీ కన్వీనర్ కె.వి.నరసయ్య, మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్స్‌లో 20 మంది మహిళలకు కుట్టుమిషన్లు, ఆరుగురు వృద్ధులకు టిఫిన్ బండ్లను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఇప్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు కొండపల్లి మొక్కలు పెరిగేలా 70 వేల విత్తనాలను డ్రోన్ ద్వారా చల్లించామని, తిరిగే అన్నదానానికి కూరగాయలు కూడా పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీపీ కె.జి.వి.సరిత, ఏఆర్ ఏసీపీ కె.కోటేశ్వరరావు, ఏఆర్ ఏసీపీ ప్రేమ్‌కుమార్, మెప్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళకు కుట్టుమిషన్ అందిస్తున్న సీపీ రాజశేఖరబాబు, డీసీపీ కె.జి.వి.సరిత, కె.వి.నరసయ్య తదితరులు

## వృత్తి విద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ

**గాంధీనగర్, న్యూస్‌టుడే:** క్యాంపస్ ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు ఉద్యోగాలు సాధించేందుకు ఉచితంగా వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్లు శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కుందా రామనారాయణ తెలిపారు. శుక్రవారం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాల స్థాయిలో ఎప్పుడూ లేని విధంగా తమ కళాశాలలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, సీఎస్ కోర్సుల్లోనూ అందిస్తున్న ఉచిత శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, ఎ.దుర్గాప్రసాద్, వి.నవీన్ పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

## ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

**గాంధీనగర్, న్యూస్‌టుడే:** నగరంలో వృద్ధుల వయోవృద్ధ ఛారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని మంత్రి నారాయణ అన్నారు. ట్రస్ట్ ఛైర్మన్ వల్ల హరికుమార్, మేనేజింగ్ ట్రస్టీలు బి.అర్జునరావు, పి.లక్ష్మీనారాయణ శుక్రవారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ట్రస్ట్ ఏర్పాటు చేసి 225 నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న వేడుకలకు మంత్రి నారాయణను ఆహ్వానించారు. ట్రస్ట్‌కు ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు సభ్యులు తెలిపారు.

## సమర్థంగా అన్న క్యాంటీన్‌ల నిర్వహణ

**భవానీపురం:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లను సమర్థంగా నిర్వహించాలని అన్న క్యాంటీన్‌ల సీఈవో పి.వంశీధర్ పేర్కొన్నారు. నగరంలో అన్న క్యాంటీన్‌ల నిర్వహణపై నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. సీఈవో వంశీధర్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేసి ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆకలితో బాధపడేవారు లేని ఏపీని నిర్మించాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జోనల్ కమిషనర్లు రమ్యకీర్తన, కె.ప్రభుదాస్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వంశీధర్

## నిత్యాన్నదాన పథకానికి విరాళం

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి అజిత్‌సింగ్‌నగర్, పైపుల రోడ్డు నివాసి అరిక్తల వెంకటేశ్వరరెడ్డి నిత్యాన్నదాన పథకానికి రూ.1,01,121, ఉచిత ప్రసాద పంపిణీకి రూ.1,01,121, గోసంరక్షణ పథకానికి రూ.50,121 చొప్పున శుక్రవారం విరాళం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దుర్గగుడి ఛైర్మన్ రాధాకృష్ణ వారికి విరాళం రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత వెంకటేశ్వరరెడ్డి దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఛైర్మన్ రాధాకృష్ణ

## ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

**అజిత్‌సింగ్ నగర్, న్యూస్‌టుడే:** ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లు, స్వయం ఉపాధి సాధనాలు, చిన్న వ్యాపారాలకు ఆర్థిక సహాయం తదితర సమస్యలపై 1200పైగా దరఖాస్తులు స్వీకరించామని తెదేపా కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు తెలిపారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని ఆయన కార్యాలయంలో సిబ్బంది ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అత్యవసర సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, మిగిలిన అంశాలను 30 నుంచి 40 రోజుల్లో పరిష్కరించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే ఆదేశించినట్లు సిబ్బంది తెలిపారు. కార్యాలయం సిబ్బంది భార్గవ్, ఘంటా కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా శ్రీనివాసరావు

**మిర్చియార్డు, న్యూస్‌టుడే:** మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా కాకుమాను శ్రీనివాసరావును ప్రభుత్వం నియమించింది. మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడిగా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న ఆయనకు పదోన్నతి లభించింది. రైతులకు కనీస మద్దతు ధర కల్పించే అంశంలో కీలకమైన మార్కెటింగ్ శాఖలో అయిదేళ్లుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అయిదేళ్లుగా ఖాళీగా ఉన్న డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ పోస్టులో శ్రీనివాసరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఆలయ అభివృద్ధికి వెంకయ్య కృషి

**గాంధీనగర్, న్యూస్‌టుడే:** ఐలాపురం వెంకయ్య దైవభక్తి పునీతుడని ఆలయ ట్రస్ట్ వేమూరు హరిప్రసాద్ గుప్తా అన్నారు. శుక్రవారం ఏలూరు లాకుల సెంటరులోని కోదండ దాసాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి వెంకయ్య ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పీవీడీ ప్రసాద్, గోపీకృష్ణమాచార్యులు, షణ్ముఖ శర్మ, భవానీ, శివప్రసాద్ పాల్గొన్నారు.

## యువకుడి దుర్మరణం

**పాయకాపురం, న్యూస్‌టుడే:** కండ్రిక కూడలిలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురెదురుగా ద్విచక్రవాహనాలపై వస్తున్న ఇద్దరు యువకులు ఒకరినొకరు ఢీకొన్నారు. ఘటనలో నున్న పాతపాడు గ్రామానికి చెందిన మాధవ కిశోర్ మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన మరో యువకుడిని ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వృద్ధుడిపై ముగ్గురి దాడి

**సూర్యారావుపేట, న్యూస్‌టుడే:** జ్యోతిష్యం చెప్పించుకోవడానికి వచ్చి మిన్నయ్య అనే వృద్ధుడిపై దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదైంది. సూర్యారావుపేట పోలీసుల వివరాల ప్రకారం.. గొల్లపూడికి చెందిన కొండపల్లి మిన్నయ్య (60) చుట్టుగుంట విశాలాంధ్ర రోడ్డులో దుర్గాదేవి జ్యోతిషాలయం నిర్వహిస్తున్నారు. గత ఏడాది డిసెంబరు 3న ప్రేమ్‌కుమార్ అనే వ్యక్తి వచ్చి తన ఇంటికి వాస్తు సరిగా లేదని, అక్కడికి వచ్చి జాతకం చెప్పాలని కోరారు. దానికి మిన్నయ్య నిరాకరించడంతో మరో ఇద్దరిని తీసుకువచ్చారు. ముగ్గురూ కలిసి అతనిపై దాడి చేశారు. కిన్నెర శంకర్ తమను పంపాడని, అతని విషయంలో అతిగా జోక్యం చేసుకుంటే చంపుతామని బెదిరించారు. బాధితుడు భయపడి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చారు. ఇంతలో ముగ్గురూ అక్కడ నుంచి పారిపోయాడు. దీనిపై మిన్నయ్య గురువారం రాత్రి సూర్యారావుపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రేమించకపోతే చంపుతానని బెదిరింపు

**మధురానగర్, న్యూస్‌టుడే:** అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ యువతిని చంపుతానంటూ బెదిరించిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. యువతి ఓ ప్రైవేట్ స్కూల్‌లో ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు. ఆమె తండ్రి లారీ డ్రైవర్. అతని వద్ద పొదిలి చెన్నయ్య పని చేసేవాడు. కొద్ది రోజుల తరువాత పని మానేశాడు. వారం రోజులుగా చెన్నయ్య ప్రేమించానంటూ యువతి వెంట పడుతున్నాడు. గురువారం ఉదయం స్కూలుకు వెళ్తుండగా నిలువరించాడు. ప్రేమించకపోతే చంపుతానంటూ బ్లేడ్ చూపించి బెదిరించాడు. దాంతో యువతి అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మధ్యవర్తిగా వచ్చి వివాహితపై కన్నేసి...

**విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే:** కుటుంబ వివాదంలో మధ్యవర్తిగా వచ్చి వివాహితపై కన్నేసి.. ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. న్యూరాజీవ్‌నగర్‌కు చెందిన వివాహిత విభేదాల కారణంగా మొదటి భర్త నుంచి విడిపోయారు. ఆ తరువాత భార్య నుంచి విడిపోయిన శివకోటి నాగబాబు అనే వ్యక్తిని వివాహం చేసుకున్నారు. నాగబాబుకు మొదటి భార్యతో విబేధాలున్నాయి. ఆమె సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. నాగబాబు, అతని రెండో భార్యపై కేసు నమోదు చేశారు. ఆ కేసు రాజీ చేస్తానంటూ కోటేశ్వరరావు అనే వ్యక్తి మధ్యవర్తిగా వచ్చాడు. రాజీ కుదిర్చాడు. అనంతరం పలుమార్లు వివాహితకు ఫోన్ చేసి అసభ్యంగా మాట్లాడగా.. ఆమె అతన్ని హెచ్చరించారు. గత ఏడాది అక్టోబరు 17న వివాహితకు ఫోన్ చేసి న్యాయవాది వద్దకు రావాలని చెప్పి కారు పంపించాడు. మధ్యలో కోటేశ్వరరావు కారు ఎక్కి ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీనిపై వివాహిత గురువారం రాత్రి మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

## రౌడీషీటర్ కేటీఎం పండుపై పీడీ యాక్ట్

**పెనమలూరు, న్యూస్‌టుడే:** రౌడీషీటర్ కొండూరి మణికంఠ అలియాస్ కేటీఎం పండుపై కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పీడీ యాక్ట్ నమోదు చేయాలంటూ పంపిన ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు గురువారం సంబంధిత జీవోను జారీ చేసింది. దీంతో పెనమలూరు పోలీసులు ఇతనిపై శుక్రవారం పీడీయాక్ట్ నమోదు చేశారు.

## అదనపు గదుల భవన నిర్మాణం పూర్తి

**మాచవరం, న్యూస్‌టుడే:** స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడంతో ఉదయం ఆర్ట్స్ గ్రూపులకు, మధ్యాహ్నం సైన్స్ గ్రూపులకు తరగతులు నిర్వహిస్తున్నారు. 2019లో కళాశాల పరిపాలనా భవనానికి ఆనుకొని ఖాళీగా ఉన్న స్థలంలో రూ.50 లక్షల నిధులతో జీ+2 భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు చేపట్టారు. తర్వాత కొవిడ్ కారణంగా పనులు నిలిచిపోయాయి. అప్పటికే భవనం రూపురేఖలు వచ్చాయి.. కానీ ఫ్లోరింగ్, ఇంటీరియల్, పెయింటింగ్ వంటి పనులు మిగిలిపోయాయి. అయిదేళ్ల తర్వాత ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి చొరవతో మిగిలిన పనులు పూర్తి చేశారు. ఏపీ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఈడబ్ల్యుఐడీసీ) ద్వారా జీ+2 భవంతి నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో సమావేశ మందిరం, పై రెండు అంతస్తుల్లో ఆరు తరగతి గదులు నిర్మించారు. కళాశాల విద్యా కమిషనర్ అనుమతులతో కళాశాల స్వయంప్రతిపత్తి పరీక్ష విభాగానికి చెందిన రూ.60లక్షల నిధులతో పనులు పూర్తిచేసి.. అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో విద్యార్థులకు కొంత మేర తరగతి గదుల కొరత తీరనుంది. ఉన్నతాధికారుల అనుమతితో త్వరలో ఈ భవనాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు.

## శరవేగంగా సీసీ రోడ్డు పనులు

**సూర్యారావుపేట, న్యూస్‌టుడే:** 23వ డివిజన్‌లోని చిరుగుడు వారి వీధిలో నూతన సీసీ రోడ్డు నిర్మాణం శరవేగంగా సాగుతోంది. సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయించగా.. నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. సీసీ రోడ్డును అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని స్థానిక కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బొండా ఉమా ఆధ్వర్యంలో 23వ డివిజన్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని తెలిపారు. గుత్తేదారు బాలాజీ, కోటి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

పర్యవేక్షిస్తున్న బాలస్వామి

## సామాజిక విలువలు పెంపొందించేవే.. నాటికలు

'చెరిగిపోని చిరునామా' నాటికలో ఓ సన్నివేశం

**విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే:** సామాజిక విలువలు పెంపొందించేవే.. నాటికలు అని హ్యాపీ రిసార్ట్స్ ఛైర్మన్ అంబటి మధుమోహన్‌కృష్ణ అన్నారు. గాంధీ నగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో శ్రీకృష్ణ తెలుగు థియేటర్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 26వ నాటకోత్సవాలు శుక్రవారం రెండో రోజు ఆకట్టుకునేలా సాగాయి. దివాకర్ బాబు మాడభూషి రచించి, పి.బాలాజీ నాయకుడు దర్శకత్వం వహించిన 'అగ్ని సాక్షి' నాటికను విశాఖ పట్నానికి చెందిన చైతన్య కళా స్రవంతి కళాకారులు ప్రదర్శించారు. సుఖమంచి కోటేశ్వరరావు రచన, దర్శకత్వం వహించిన 'మమ్మల్నీ బ్రతకనివ్వండి' నాటికను విజయవాడ సాంస్కృతిక సంస్థ, పి.టి.మాధవ్ రచన, అమృతవర్షిణి సోమిశెట్టి దర్శకత్వం వహించిన 'చెరిగిపోని చిరునామా' నాటికను హర్ష క్రియేషన్స్ ప్రదర్శించింది. దృశ్య వేదిక ఉపాధ్యక్షుడు దొంతాల ప్రకాష్, పోగర్తి నాగేశ్వరరావు, సంస్థ సహ కార్యదర్శి మక్కపాటి అవంతి, అధ్యక్షుడు రంగనాథం, ఉపాధ్యక్షుడు పోతుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీధుల పేర్లపైనే మక్కువ...

### నగరపాలక సంస్థ కౌన్సిల్ చివరి సమావేశం నేడు

**నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం శనివారం జరగనుంది. ప్రస్తుత పాలక వర్గానికి ఇదే చివరి సమావేశం కానుంది. దీంతో కొన్ని కీలకమైన అంశాలను కౌన్సిల్‌లో ఆమోదించుకునేందుకు అధికార వైకాపా పక్షం సిద్ధమవుతుండగా, అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. దీంతో కౌన్సిల్ సమావేశం రసవత్తరంగా జరిగే అవకాశముంది. ముఖ్యంగా నగరంలోని కొన్ని వీధుల పేర్లను మార్చే నిర్ణయంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇష్టం వచ్చినట్లుగా వీధుల పేర్లను మార్చటం ఏమిటంటూ ప్రతిపక్ష సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సామాజిక భవనాలు, కొన్ని నగరపాలక సంస్థ కల్యాణ మండపాలు తదితర వాటికి కూడా పేర్లు పెట్టడంపై విమర్శలు వస్తున్నాయి. గుణదలలోని నగరపాలక సంస్థ ఉద్యోగుల ఇళ్ల స్థలాలు అంశం కూడా వివాదాస్పదంగా మారింది. పొరుగు సేవల విధానంలో అదనంగా కొందరు సిబ్బందిని తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు కార్పొరేటర్లకు తెలిసిన వారిని నియమించుకునే యత్నాలు జరుగుతున్నాయి. మాజీ మంత్రి సూచన మేరకు మేయర్ వ్యవహరిస్తున్నారని, ఆయన సూచించిన కొన్ని అంశాలను కౌన్సిల్ అజెండాలో ఉంచినట్లుగా కొందరు ప్రతిపక్ష కార్పొరేటర్లు విమర్శలు చేస్తున్నారు. కొన్ని కూడళ్లలో విగ్రహాల ఏర్పాటుపైనా చర్చ జరగనుంది.

✤ ఒకటో డివిజన్ కార్పొరేటర్ సునీత పేరును రెండు వీధులకు, గుణదల- నున్న రోడ్డుకు మాజీ మంత్రి దేవినేని నెహ్రూ పేరు పెట్టాలని ప్రతిపాదించనున్నారు. మరో రహదారికి కూడా నెహ్రూ పేరు పెట్టాలని తీర్మానంలో ఉంచారు.

✤ కొందరు కార్పొరేటర్లు వారి పేర్లు, బంధువులు, కుటుంబ సభ్యుల పేర్లను వీధులకు పెట్టాలనే ప్రతిపాదనలు పెట్టారు. ప్రస్తుత కౌన్సిల్ ఎజెండాలో అభివృద్ధి పనుల కంటే పేర్లపైనే ఎక్కువగా దృష్టి పెట్టినట్లు ఉంది.

## 22న శాప్ లీగ్ జిల్లా స్థాయి సైక్లింగ్ జట్ల ఎంపిక

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** జిల్లా క్రీడాప్రాధికార సంస్థ (డీఎస్ఏ)ఆధ్వర్యంలో నున్న నుంచి గుణదల వెళ్లే రోడ్డులో నాలుగు రోడ్ల కూడలి వద్ద ఈ నెల 22న శాప్ లీగ్ జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు తెలిపారు. అండర్-18 కేటగిరీలో బాలబాలికలకు వేర్వేరుగా మాస్ స్టార్ట్, టైమ్ ట్రయిల్ విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఒక్కో విభాగం నుంచి తొలి మూడు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు వ్యక్తిగత పతకాలు బహూకరిస్తామన్నారు. తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన బాలబాలికలను జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28 నుంచి ఎన్టీఆర్ జిల్లా డీఎస్ఏ ఆధ్వర్యంలో జరిగే శాప్ లీగ్ రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలో తలపడతారని పేర్కొన్నారు. పాల్గొనే క్రీడాకారులు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని, లేదంటే 22న ఉదయం 9 గంటలకు పోటీల వేదిక వద్ద నమోదు చేసుకోవచ్చని డీఎస్‌డీవో కె.కోటేశ్వరరావు చెప్పారు.

## సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధిస్తే ఉద్యోగావకాశాలు

వార్షిక నివేదిక ఆవిష్కరిస్తున్న రాజశేఖర్, సునీత తదితరులు

**గవర్నర్‌పేట, న్యూస్‌టుడే:** పేద, దళిత వర్గాలు ఏఐపై అవగాహన కలిగి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధిస్తే.. ఉద్యోగావకాశాలు పొందుతారని విశ్రాంత ఐఏఎస్ అధికారి బుడితి రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం గవర్నర్‌పేటలోని ఓ హోటల్‌లో దళిత స్త్రీ శక్తి 20వ వార్షికోత్సవం నిర్వహించారు. 'న్యాయం, ఆత్మగౌరవం, సమానత్వం - 20 ఏళ్ల దళిత, ఆదివాసీ స్త్రీల హక్కులు' అనే అంశంపై ఆయన మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉంటే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించవచ్చని అన్నారు. చరవాణిలోనే సమస్త ప్రపంచం ఉందని వివరించారు. గ్రామీణ స్థాయిలో పేదలకు ప్రకృతి సేద్యంపై అవగాహన కలిగిస్తే మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రటరీ (ఈడబ్ల్యూఎస్) కాకి సునీత మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని తెలుగులోకి అనువదించడం వల్ల అనేక మందికి దానిపై అవగాహన పెరుగుతోందని వివరించారు. దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ అధ్యక్షోపన్యాసం చేస్తూ.. ఇంటికి, శ్రమకి, దోపిడీకి పరిమితమైన దళిత, ఆదివాసీ స్త్రీలను చైతన్యం చేసి సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమానత్వం సాధించేందుకు దళిత స్త్రీ శక్తి పని చేస్తోందని వివరించారు. సమావేశం పలు తీర్మానాలను ఆమోదించింది. దళిత యువతను విష సంస్కృతి నుంచి దూరం చేసేందుకు అవగాహన సదస్సుల నిర్వహణ.... దళిత, ఆదివాసీ బాలికలు, స్త్రీలపై జరుగుతున్న హింసను రూపుమాపేందుకు ఎఫ్ఐఆర్ నమోదు నుంచి తీర్పు వచ్చే వరకు బాధితులకు అండగా నిలవాలని నిర్ణయించారు. దళిత స్త్రీ శక్తి 20 ఏళ్ల నివేదిక విడుదల చేశారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు, ఐఏఎస్ అధికారిణి ఉదయలక్ష్మి, డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, రమాదేవి, డాక్టర్ తబిత, అనురాధ, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.


శారదా డిగ్రీ కళాశాల
BRTS రోడ్ దగ్గర, గాంధీనగర్,
విజయవాడ. Ph: 2430406
B.A., B.Com (General / Computers),
B.Sc. (Computers, ELE, VC,
Data Science, Artificial intelligence)

నిర్యాణము
M/s లక్ష్మీ జనరల్ స్టోర్స్ (బీసెంట్ రోడ్) వ్యవస్థాపకులు
(లేటు) శిష్ట్లా లక్ష్మీపతి శాస్త్రి గారి పెద్ద కుమారుడు, మా తండ్రి గారు
బ్ర॥వే॥ శిష్ట్లా వేంకట దుర్గానాగేశ్వర శాస్త్రి గారు
ది. 12-02-2026 గురువారం, రాత్రి 10 గం.లకు
స్వర్గస్థులయినారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
కుమారులు
శిష్ట్లా కుమార వెంకట కృష్ణ శాస్త్రి
శిష్ట్లా వెంకట బాలసుబ్రహ్మణ్య శాస్త్రి
శిష్ట్లా కుమార లక్ష్మీపతి శాస్త్రి
జననం: 01-06-1953 మరణం: 12-02-2026



శ్రద్ధాంజలి
మా ఆత్మీయులు, కుల బంధువు,
మా శ్రేయోభిలాషి
గా॥ శ్రీ ఐలాపురం వెంకయ్య గారి
ఆకస్మిక మరణానికి చింతిస్తూ..
వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని
భగవంతుని ప్రార్థిస్తూ..
వారి కుటుంబ సభ్యులకు
మా ప్రగాఢ సానుభూతి
తెలియజేస్తున్నాము.
ఐలాపురం వెంకయ్య గారు
మాజీ ఎంఎల్‌సి, ఛైర్మన్- హోటల్ ఐలాపురం, విజయవాడ
డా॥ మానేపల్లి వి.వి.ఎస్.ఎన్.మూర్తి
AIFC, DASC, Ph.D.
రాష్ట్ర ఉద్యోగుల సంక్షేమ సంఘం, విజయవాడ.
కేశన శంకరరావు
రాష్ట్ర అధ్యక్షులు
బి.సి.సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్

## నూకాలమ్మ ఆలయ పునఃప్రారంభం 8న?

### సీఎం చంద్రబాబు రాక

అనకాపల్లి, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు అనకాపల్లి నూకాలమ్మ ఆలయాన్ని వచ్చేనెల 8న పునః ప్రారంభించనున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు ఆలయ పరిసరాలను డీఎస్పీ శ్రావణి శుక్రవారం పరిశీలించారు. విశాఖ రహదారిలోని జలగల మదుం సమీపంలో ఉన్న హెలిప్యాడ్‌ను పోలీసులు చూశారు. ఆలయ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఆలయాన్ని రూ.12 కోట్లతో పునః నిర్మించారు. వచ్చే నెల 17న నూకాలమ్మ జాతర ప్రారంభమవుతుంది. ఆలయానికి నూతనశోభ వచ్చే విధంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సూచనల మేరకు తీర్చిదిద్దుతున్నారు.

అంతరాలయం, గర్భాలయం, ప్రాకార మండపంతో పాటు మూడు రాజగోపురాలు నిర్మిస్తున్నారు. తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రధాన గోపురం నిర్మించారు. నూకాలమ్మ మూలవిరాట్‌ను యథావిధిగా ఉంచి మిగిలిన ఆలయాన్ని పునః నిర్మిస్తున్నారు. పెరిగే భక్తులను దృష్టిలో ఉంచుకొని గర్భగుడిని విశాలంగా నిర్మిస్తున్నారు. గర్భాలయం, అంతరాలయం, మండపం విస్తరించారు. అధునాతన రీతిలో విద్యుత్తు సౌకర్యం కల్పిస్తున్నారు. రద్దీ సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు దేవస్థానం ఛైర్మన్ పీలా నాగశ్రీను తెలిపారు.

పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రావణి తదితరులు

## చెరకు రైతుల బకాయిలు చెల్లించండి

చోడవరం, న్యూస్‌టుడే: గతేడాది నుంచి గోవాడ చక్కెర కర్మాగారానికి చెరకు సరఫరా చేసిన రైతులకు నగదు బకాయిలు చెల్లించలేదు. దీంతో వారు సాగునకు తెచ్చిన రుణాలకు బ్యాంకు వడ్డీలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే చెరకు రైతులకు బకాయిలు చెల్లించేలా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నానంటూ .. స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు శుక్రవారం శాసనసభలో స్పీకరును ఉద్దేశించి మాట్లాడారు. మూతబడిన మా ఫ్యాక్టరీలో ఎవరైనా తీసుకొచ్చి ఇథనాల్, డిస్టిలరీ యూనిట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

## నిర్వహణ ఘోరం.. బకాయిల భారం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పల్లెల్లో వీధిదీపాల నిర్వహణ గాడి తప్పింది. దీపాలను ఆర్పాలనే ఆలోచనే పంచాయతీ సిబ్బంది మర్చిపోయారు. పగలూ, రాత్రి విద్యుత్తు దీపాలు వెలుగుతూ బిల్లులు తడిపిమోపెడు అవుతున్నాయి. వీటిని చెల్లించలేక పంచాయతీ అధికారులు చేతులెత్తేశారు. గతంలో సాయంత్రం వెలిగి ఉదయం 6 గంటలకే ఇవి వాటంతట అవే ఆరిపోయే వ్యవస్థ ఉండేది. ఇప్పుడు 24 గంటలూ వెలగడం వల్ల తక్కువ కాలానికే మూలకుచేరి పంచాయతీలకు అదనపు భారంగా మారాయి.

★ జిల్లాలో 24 మండలాల్లో 646 పంచాయతీలు, రెండు మున్సిపాలిటీలు, ఒక జీవీఎంసీ ఉన్నాయి. విద్యుత్తు సరఫరా మెరుగు పరచడానికి పల్లెల్లో ప్రత్యేకమైన సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్తు ఆదా కోసం 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఎల్‌ఈడీ దీపాలు అమర్చింది. వీటి నిర్వహణ బాధ్యతను నెడ్‌క్యాప్‌నకు అప్పగించింది.

★ 100 వాట్లతో ఉండే దీపాల స్థానంలో ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేయడంతో విద్యుత్తు ఆదా కావడంతోపాటు పంచాయతీలు చెల్లించాల్సిన బిల్లు సగానికిపైగా తగ్గిపోయింది. ఆదా అయిన మొత్తంలో 80 శాతం నెడ్‌క్యాప్, మిగిలిన 20 శాతం తిరిగి పంచాయతీలకు ఇచ్చేశారు. డ్యాష్ బోర్డు ద్వారా నిరంతరం పర్యవేక్షించారు.

పగలు వెలుగుతున్న దీపాలు

★ తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ సర్కార్ 2019-24 కాలంలో నిర్వీర్యం చేసింది. ఇప్పుడు రాష్ట్రంలో కూటమి పాలన వచ్చినా అధికారుల తీరులో మార్పురాక వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. దీని వల్ల పంచాయతీల్లో విద్యుత్తు బకాయిలు రూ. 106.51 కోట్లకు చేరాయి. బకాయిలు చెల్లించలేక, విద్యుత్తు వృథాను నివారించే వ్యవస్థలేక పంచాయతీ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఏ సాంకేతిక ఉపయోగించి వృథా నివారించాలని కోరుతున్నారు.

**వృథా నివారిస్తాం:** పంచాయతీల పరిధిలో విద్యుత్తు బిల్లులు చెల్లించాలని ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులు, డిప్యూటీ ఎంపీడీఓలకు ఆదేశాలు జారీచేశాం. పంచాయతీల్లో వృథాను నివారించడానికి చర్యలు తీసుకుంటాం. గత ఏడాది డిసెంబర్ నాటికి జిల్లాలో బకాయిలు రూ. 106.51 కోట్లు ఉన్నాయి. వీధి దీపాలు పగలు వెలగకుండా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలి. దీనిపై ప్రత్యేకంగా సూచనలిస్తున్నాం. – సందీప్, డీపీఓ

## అమ్మకు ఆపద

### పెరుగుతున్న హైరిస్క్ ప్రసవాలతో కలవరం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

తొమ్మిది నెలలూ కడుపున మోసిన బిడ్డను కళ్లారా చూసి.. ప్రేమతో దగ్గరకు తీసుకోవాలని ప్రతి మహిళా తపిస్తుంది. ప్రసవం సురక్షితంగా జరిగినప్పుడే ఈ కల నెరవేరుతుంది.

జిల్లాలో ప్రమాదకర ప్రసవాల సంఖ్య పెరుగుతుండటం కలవరం కలిగిస్తోంది. గర్భం దాల్చింది మొదలు ప్రసవమయ్యే వరకు మెరుగైన వైద్యసేవలు అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. కానీ మాతా, శిశు మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి. జిల్లాలో ఇప్పటివరకు ఎనిమిది మంది బాలింతలు చనిపోవడంపై స్వయంగా జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

గర్భిణుల్లో హైరిస్క్ కేసులు పెరగడానికి గల కారణాలను వైద్యాధికారులు అన్వేషిస్తున్నారు. గర్భం దాల్చినప్పటి నుంచి నెలలు నిండి ప్రసవం అయ్యేంతవరకు అందిస్తున్న చికిత్సను సంబంధిత వైద్యులు రికార్డులో నమోదు చేస్తున్నారు. ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి దీనికి తగ్గట్టుగా వైద్యం అందిస్తున్నారు. ఎక్కువగా రక్తహీనత వల్ల హైరిస్క్ కేసులు పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్లే ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. దీన్ని నివారించేలా మందులు అందిస్తున్నారు. చాలామంది మందులు వేసుకుంటున్నాం కదా అంటూ పోషకాహారం తీసుకోవడం లేదు. దీంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆరోగ్య కేంద్రాల నుంచి చివరి నిమిషంలో జిల్లా, ఏరియా ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు. ఇక్కడి నుంచి కేజీహెచ్‌కు పంపేస్తున్నారు. జిల్లాలో మృతిచెందిన కేసుల్లో ఎక్కువగా ఇలా జరిగినవే ఉన్నాయి.

ఆసుపత్రిలో చికిత్సకు వచ్చిన గర్భిణులు

| ఏడాది | గర్భిణులు | హైరిస్క్ | మరణాలు |
|---|---|---|---|
| 2023-24 | 24,904 | 5276 | 13 |
| 2024-25 | 24,113 | 4267 | 13 |
| 2025-26 | 18,807 | 3914 | 8 |

(ఫిబ్రవరి 17వరకు)

### ముందుగానే గుర్తించాలి

జిల్లాలో గర్భిణుల హైరిస్క్ కేసులను గుర్తించి దీనికి తగ్గట్టుగా వైద్య సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాం. దీనిపై వైద్యాధికారులకు శిక్షణ ఇస్తున్నాం, మాతా, శిశు మరణాలు అన్నవి లేకుండా చేయడమే ధ్యేయంగా సిబ్బంది పనిచేయాలి. ఆసుపత్రుల పరిధిలో మరణాలు సంభవిస్తే ఊరుకునేది లేదు. దీన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తాం. గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యేంతవరకు మెరుగైన వైద్యసేవలు అందించాలి. ఏమైనా ఇబ్బందులుంటే ముందుగానే గుర్తించి తగిన వైద్యాన్ని అందించాలి.

– డాక్టర్ హైమావతి, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి


## పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

**నేడు, రేపు అన్ని కులాల సాఫ్ట్‌వేర్ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం**

■ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల సాఫ్ట్‌వేర్ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

■ అవివాహితులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, ఫిబ్రవరి 21న), రేపు (ఆదివారం, ఫిబ్రవరి 22న) సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

■ మరిన్ని వివరాలకు 9154918858, 8008621414 నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్‌ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, విశాఖపట్నం


## నక్కపల్లి దిశగా 'ఏలేరు' అడుగులు

### పనుల జోరు.. పరిశ్రమలకు నీరు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పరిశ్రమలకు ఏలేరు నీటిని చేర్చే పైపులైన్ల నిర్మాణం జోరుగా సాగుతోంది. త్వరలోనే పనులు పూర్తిచేసే దిశగా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. నక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పరిశ్రమ, ఆర్సెలార్ మిత్తల్, నిప్పన్ ఉక్కు పరిశ్రమకు పైపులైను ద్వారా నీరు అందించనున్నారు.

★ విశాఖ - చెన్నై కోస్టల్ ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పథకంలో భాగంగా ఏపీఐఐసీ నక్కపల్లి క్లస్టర్‌లో కొలువు తీరనున్న పరిశ్రమల నీటి అవసరాలు తీర్చేందుకు పైపులైను ఏర్పాటు చేస్తున్నారు. నాతవరం మండలం శరభవరం సమీపాన ఎంబీపట్నం నుంచి నక్కపల్లి మండలం డీఎల్‌పురం వరకు 53 కి.మీ. భారీ పైపులైను ఏర్పాటు చేస్తున్నారు. దీనికోసం రూ. 331.80 కోట్లను వెచ్చిస్తున్నారు.

★ ఇప్పటికే ఏలేరు కాలువ పక్కన ఎం.బి.పట్నం వద్ద రెండు ఎకరాల్లో ఇన్‌టేక్ వెల్ పనులు జోరుగా సాగుతున్నాయి. దీని నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని సరఫరా చేయనున్నారు. ఇక్కడి నుంచి గన్నవరం మెట్ట మీదుగా కాకినాడ జిల్లాలోని కోటనందూరు, డి.పోలవరం వరకు పైపులైను పనులు పూర్తి చేశారు. డి.పోలవరం నుంచి తుని వరకు మరో 8 కి.మీ., పాయకరావుపేట నుంచి డి.ఎల్.పురం వరకు కొత్త పైపులైను ఏర్పాటు చేయాల్సి ఉంది. వీటికోసం భారీ సైజు పైపులను గుజరాత్ నుంచి తీసుకువస్తున్నారు. అక్కడి నుంచి నీటిని నిల్వ ఉంచేందుకు నక్కపల్లి మండలంలో ఏర్పాటు కానున్న స్టీల్‌ప్లాంట్ సమీపంలో మినీ రిజర్వాయర్ నిర్మించనున్నారు.

నందివంపు సమీపంలో పైపులు

### మరో ఐదు నెలల్లో పనులు పూర్తి...

వచ్చే నెల 21న ఉక్కు పరిశ్రమ పనులకు శంకుస్థాపన చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. దీనిలోభాగంగానే మరో ఐదు నెలల్లో జులై నాటికి పైపులైను నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గతేడాది జులై 10న ఈ పనులకు నాంది పలికారు. ఏడాది వ్యవధిలో నీటిని అందించేందుకు సన్నాహాలు చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.

## సందేహమున్నా.. సాయం కావాలన్నా!

### వాహనదారులు స్కాన్ చేస్తే చాలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: జాతీయ రహదారుల వెంట ప్రయాణించే వారికి ప్రాజెక్టుల వివరాలు తెలుసుకునేలా కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేస్తోంది. హైవేల పక్కన పట్టణాలను ఆనుకొని ప్రత్యేక బోర్డులపై క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేస్తే రహదారి నిర్మాణం, ఖర్చు, గుత్తేదారు, సమీపంలో ఉండే పట్టణం, నిర్వహణ అధికారి పేరు, ఫోన్ నంబర్లు తెలుస్తాయి. వీటితోపాటు సమీపంలో ఉన్న టోల్‌ప్లాజాలు, వాటి మేనేజర్ల పేర్లు, ఫోన్ నంబర్లు సమీపంలో ఉండే సదుపాయాలు, వైద్యసేవలు, ఛార్జింగ్ పాయింట్లు, మరుగుదొడ్లు, పోలీసు స్టేషన్, అధికారి ఫోన్ నంబర్, వాహనాలు నిలిపే స్థలం, వాహనాలు మరమ్మతులు చేసే ప్రాంతం, గాలి తనిఖీ కేంద్రాలు, అత్యవసర విభాగం అధికారులు ఫోన్ నంబర్, ప్రాజెక్టు మేనేజర్ పేరు, ఫోన్ నంబర్, ఆసుపత్రి వివరాలు, దేవాలయాలు ఇలా సమగ్ర వివరాలు తెలుసుకోవడానికి స్కాన్ చేస్తే సరిపోతుంది. సాంకేతిక మార్పు ద్వారా ప్రజలకు సులభంగా సమాచారాన్ని అందిస్తోంది. ప్రాజెక్టు సమాచారం పేరుతో తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో వీటిని ఏర్పాటు చేశారు. స్కాన్ చేసిన తరువాత సమాచారాన్ని తెలుసుకోవడానికి 23 భాషల్లో అవకాశాన్ని కల్పించింది. ప్రభుత్వం చేపడుతున్న రహదారి నిర్మాణాల్లో పారదర్శకత పెంచడంతోపాటు ప్రజలను వీటిలో భాగస్వామ్యం చేయడానికి ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ప్రాజెక్టులో ఎటువంటి తేడాలు ఉన్నా నేరుగా ఫోన్ చేసి అధికారులకు ఫిర్యాదు చేసే అవకాశాన్ని కల్పించారు.

జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన క్యూఆర్ స్కాన్ బోర్డు

### నేడు స్థాయీ కమిటీ సమావేశాలు

విశాఖపట్నం: జిల్లాపరిషత్ స్థాయీ కమిటీ సమావేశాలు శనివారం ఉదయం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈఓ నారాయణ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమయ్యే సమావేశాలకు ఛైర్‌పర్సన్ సుభద్ర అధ్యక్షత వహిస్తారన్నారు.

**రంజాన్ వేళలు**
ఇఫ్తార్: శనివారం సాయంత్రం 6:04 గం॥లకు
సహరీ: ఆదివారం తెల్లవారుజాము 5:04 గం॥లకు

## డ్వాక్రా సంఘాలకు రూ. 1424 కోట్ల రుణాలు

రావికమతం, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 10,543 డ్వాక్రా సంఘాలకు బ్యాంకుల ద్వారా రూ.1424 కోట్లు రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా.. ఇప్పటిదాకా రూ. 1,317 కోట్లు రుణాలు మంజూరు చేసినట్టు వెలుగు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (బ్యాంకు లింకేజీ) కుమార స్వామి చెప్పారు. శుక్రవారం రావికమతం వచ్చిన ఆయన రుణాలు పొందిన డ్వాక్రా మహిళలు వాటిని ఏవిధంగా ఉపయోగిస్తున్నది పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలాఖరు నాటికి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే విధంగా పనిచేస్తున్నట్టు చెప్పారు. ఈ మండలంలో ఇప్పటివరకు 1,704 మంది ఎస్సీ, ఎస్టీ మహిళా సభ్యులకు రూ.9.3 కోట్ల మేర రుణాలు అందించామన్నారు. ఏపీఎం ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంతంతమాత్రమే చికిత్స!

### రెవెన్యూ క్లినిక్‌లలో కానరాని చిత్తశుద్ధి

కలెక్టరేట్, న్యూస్‌టుడే

పేరుకుపోతున్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్ పేరిట ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గత ఏడాది డిసెంబరు 29న ఈ ప్రత్యేక వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు.. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ఈ కార్యక్రమం చేపడుతున్నారు. మండల రెవెన్యూ అధికారులను అందరినీ ఒకచోట కూర్చోబెట్టి అక్కడికక్కడే భూ సంబంధిత అర్జీలకు పరిష్కారం చూపడటానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

★ భూ సంబంధిత అర్జీలను స్వీకరించడానికి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ సెల్‌ను ఏర్పాటు చేశారు. నాలుగు కౌంటర్లలో ప్రత్యేక ఉప కలెక్టర్లు అన్ని రకాల భూసంబంధిత సమస్యలపై వినతులు స్వీకరిస్తున్నారు. ఒక్కో ప్రత్యేక ఉప కలెక్టర్ పరిధిలో ఆరు మండలాలకు చెందిన తహసీల్దార్లు పనిచేస్తున్నారు. వినతి స్వీకరించిన వెంటనే సంబంధిత మండల తహసీల్దార్‌తో మాట్లాడి పరిష్కారానికి చర్యలు ప్రారంభిస్తారు. ఇలా ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో 200 పైగా అర్జీలు వస్తున్నాయి. వీటిని పరిష్కరించడంలో అలసత్వం వహిస్తుండడంతో అర్జీలు పేరుకుపోతున్నాయి.

★ రెవెన్యూ క్లినిక్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఆరు సార్లు కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. వివిధరకాల భూ సంబంధిత సమస్యలపై 938 అర్జీలు వచ్చాయి. వీటిలో 404 మాత్రమే పరిష్కరించారు. 534 అర్జీలను పరిష్కరించలేదు. పూర్తి అర్జీల్లో సగం కూడా పరిష్కరించలేక పోయారు. ప్రతి బుధవారం కలెక్టర్ రెవెన్యూ క్లినిక్ అర్జీలపై సమీక్ష చేపట్టి పరిష్కారం శాతం పెంచాలని చెబుతున్న రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

అర్జీలు పరిశీలిస్తున్న ప్రత్యేక ఉప కలెక్టర్ రమామణి

రెవెన్యూ క్లినిక్‌కు అందిన దరఖాస్తుల వివరాలివీ..

| స్వభావం | అర్జీలు | పరిష్కరించినవి | పెండింగ్‌లో ఉన్నవి |
|---|---|---|---|
| నిషేధిత జాబితా | 194 | 133 | 61 |
| రీ సర్వే లోపాలు | 130 | 41 | 89 |
| ఆర్ఓఆర్ | 223 | 69 | 154 |
| ఆక్రమణలు | 72 | 25 | 47 |
| భూవివాదం | 24 | 9 | 15 |

★ రెవెన్యూ క్లినిక్‌లో వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో తహసీల్దార్లు బాధ్యత తీసుకొని పరిష్కరించాల్సి ఉంది. గరిష్ఠంగా అర్జీలకు సమస్య తీవ్రతను బట్టి 75 రోజులు గడువు ఇస్తున్నారు. అధికారులు, సిబ్బందికి ఇది సాకుగా మారింది. చాలా అర్జీలను సరైన పరిష్కారం చూపకుండానే ముగించేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రీ సర్వే భూ సరిహద్దు లోపాలు, ఆర్ఓఆర్, జాయింట్ ఎల్‌పీఎంలు, మ్యుటేషన్, వెబ్‌ల్యాండ్‌లో విస్తీర్ణం నమోదు, డి-పట్టా భూముల ఆక్రమణకు సంబంధించి అర్జీలు వెల్లువెత్తుతున్నాయి. వీటిని పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధి చూపడం లేదని అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన పరిష్కారం చూపకపోతే రెవెన్యూ క్లినిక్ ఎందుకని బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు.

## రాంబిల్లిలో కోకా కోలా కంపెనీ

### నాన్‌సెజ్‌లో 50 ఎకరాల కేటాయింపు

రాంబిల్లి, న్యూస్‌టుడే: రాంబిల్లిలో నాన్‌సెజ్‌లో హిందూస్థాన్ కోకాకోలా కంపెనీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం వీఆర్ అగ్రహారంలో 50 ఎకరాలను కేటాయించింది. సుమారు రూ. 1400 కోట్ల పెట్టుబడితో ఈ కంపెనీని ఏర్పాటు చేయనున్నారు. ఇది పూర్తయితే నాలుగువేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ కంపెనీకి కేటాయించిన భూములకు సరిహద్దులు నిర్ధారించే పనులకు ఏపీఐఐసీ అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ సమయంలో కొందరు నిర్వాసితులు తమకు రావల్సిన పరిహారం చెల్లించేవరకు పనులు చేపట్టవద్దని అడ్డుకున్నారు.

వీఆర్ అగ్రహారంలో కేటాయించిన భూములు

**సరిహద్దులు నిర్ణయిస్తాం:** వీఆర్ అగ్రహారం వద్ద కోకాకోలాకు ప్రభుత్వం 50 ఎకరాలు కేటాయించింది. ఆ భూములు చుట్టూ సరిహద్దులు నిర్ధారించాల్సి ఉంది. ఈ కంపెనీ పూర్తయితే నిర్వాసితులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. నిర్వాసితులు, స్థానికులు సహకరిస్తే సకాలంలో పనులు పూర్తయి ఉపాధి లభిస్తుంది.

– ఎస్.నరసింహారావు, జెడ్ఎం, ఏపీఐఐసీ

(c) eenadu

శత్రుఘ్నతో కళాశాల పాలకవర్గ సభ్యులు

## భారత మాస్టర్ అథ్లెటిక్స్‌లో పతకాలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: మధ్యప్రదేశ్‌లో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి భారత మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో ఏఎంఏఎల్ కళాశాలకు చెందిన కిల్లో శత్రుఘ్న నాలుగు పతకాలు సాధించారు. పరుగు పోటీల్లో బంగారం, జావలిన్ త్రోలో వెండి, డిస్కస్ త్రో, షాట్‌పుట్‌లో కాంస్య పతకాలు సాధించారు. ఈయన కళాశాలలో అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను అధ్యక్షులు శ్రీధరాల కృష్ణ పేర్రాజు, కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు, ప్రిన్సిపల్ జి.జయబాబు అభినందించారు.

## విద్యార్థులకు సైన్స్ నమూనా పోటీలు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు సైన్స్ నమూనా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సైన్స్ సమగ్ర మహోత్సవ్ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఈనెల 22లోగా https///sciencesamgra.in/ వెబ్‌సైట్‌లో నమూనా అంశాన్ని, భాగస్వాములను నమోదు చేసుకోవాలన్నారు. నిపుణుల నేతృత్వంలో వీటిని పరిశీలించి ఎంపికైన వాటికి జాతీయ సైన్స్ దినోత్సవం రోజున అవార్డులు ఇస్తామన్నారు. పదో తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అనుమతి లేదన్నారు.

## చోరీకేసులో 16.5 తులాల ఆభరణాల స్వాధీనం నిందితుడి అరెస్టు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మునగపాక మండలం గంటవానిపాలెంలోని ఇంట్లో ఈనెల 15న రాత్రి జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తుహిన్‌సిన్హా వివరాలు వెల్లడించారు. శివరాత్రి రోజున కరణం ఉమావతి ఇంటికి తాళం వేసుకుని గుడికి వెళ్లగా అనకాపల్లికి చెందిన కోన రాజేష్ తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించాడు. 17.5 తులాల ఆభరణాలు అపహరించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మునగపాక పోలీసులు ఈనెల 19న నిందితుడిని అరెస్ట్ చేసి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. రాజేష్‌పై గతంలో చోరీ కేసులు ఉన్నాయన్నారు. ఈ కేసును త్వరగా ఛేదించిన పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్,

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

ఎలమంచిలి సీఐ ధనుంజయరావు, మునగపాక ఎస్సై ప్రసాదరావు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఊళ్లకు వెళ్లేవారు ఎల్‌హెచ్ఎంఎస్ కెమెరాలను వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. విలువైన వస్తువులు బ్యాంకు లాకర్‌లో భద్రపరుచుకోవడం మేలన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జేసీ శౌర్యమాన్ పటేల్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్‌లో వివిధ సమస్యలపై 16 మంది నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి ఒక్కరి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి ప్రతి నెల మూడో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామన్నారు. న్యాయమైన, పరిష్కారానికి వీలుగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. రెవెన్యూ- 8, విద్యుత్తు- 3, వ్యవసాయ- 2, ఖజానా, విద్య, ఎన్టీఆర్ వైద్య సేవ, ఆరోగ్యశాఖల ఉద్యోగుల నుంచి ఒక్కో అర్జీ వచ్చాయి. పాలనాధికారి విజయ కుమార్, పీజీఆర్ఎస్ సెల్ పర్యవేక్షకుడు సురేష్‌నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగినితో మాట్లాడుతున్న జేసీ శౌర్యమాన్ పటేల్


# WALK-IN-INTERVIEW
## MARGADARSI CHIT FUND PRIVATE LIMITED

REQUIRES DEVELOPMENT OFFICERS FOR OUR KURUMANNAPALEM BRANCH

Male Candidates Intermediate/ Graduation passed with pleasing Personality below 30 Years with 2/3 Years of experience. Candidates having valid two (2) wheeler driving licence are preferred. The above posts are mainly field oriented. Experience in chit fund/ financial Institutions will be given preference.

Freshers also can attend for Trainee position.

Interested candidates may please attend **WALK-IN-INTERVIEW ON 22nd FEBRUARY, 2026 (SUNDAY) AT OUR KURUMANNAPALEM BRANCH from 10.30 A.M. to 3.00 P.M.** alongwith latest Resume, xerox copies of certificates/ testimonials, Pan Card, Aadhaar card, Bank Passbook First page recent colour Passport size photograph at the following address:

**The Senior Branch Manager,**
**MARGADARSI CHIT FUND PVT LTD.,**
D.No. 31-12-1/3, 1st Floor,
Duvvada Railway Station Road,
Kurumannapalem, Visakhapatnam-46.
☎ Ph.No. 0891-2518873/ 2704493


## పోగొట్టుకున్న నగదు అందజేత

గొలుగొండ, న్యూస్‌టుడే: కొయ్యూరు మండలం బాలారంలోని తన తల్లిదండ్రుల ఇంటి నుంచి భర్త, పిల్లలతో బైక్‌పై స్వగ్రామం కోటవురట్ల వెళ్తున్న గొర్లె నాగమణి హ్యాండ్‌బ్యాగు రోడ్డుపై జారిపోయింది. వెనుక నుంచి వస్తున్న గొలుగొండ మండలానికి చెందిన ఈర్లె లక్ష్మికి ఆ బ్యాగు దొరికింది. పోగొట్టుకున్న వారు తిరిగి వస్తారని చాలాసేపు ఎదురుచూసిన ఆమె గురువారం సాయంత్రం కృష్ణదేవిపేట పోలీస్‌స్టేషన్‌లో బ్యాగ్ అప్పగించారు. ఎస్సై రుషికేశ్వరరావు బాధితులను గుర్తించి శుక్రవారం స్టేషన్‌కు రప్పించి బ్యాగులో ఉన్న రూ. 59 వేలకు పైబడిన నగదును నాగమణికి అప్పగించారు. డబ్బుకు ఆశ పడకుండా నిజాయతీ చూపించిన లక్ష్మిని అభినందించారు.

బాధితురాలికి నగదు అందిస్తున్న ఎస్సై రుషికేశ్వరరావు

## అడ్డురోడ్డులో అగ్నిప్రమాదం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు తిమ్మాపురంలో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. గ్రామంలో అమలకంటి గోవిందుకు చెందిన రెండు అంతస్తుల భవనంలోని మొదటి అంతస్తులో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగి, దట్టమైన పొగలు వ్యాపించాయి. స్థానికులు గమనించి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఎలమంచిలి అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని గంటపాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. గోవింద్ కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి గుడికి వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఇంటిలోని టీవీ, వాషింగ్ మిషన్, ఫ్రిజ్, కిచెన్, తలుపులు, పలు సామగ్రి దగ్ధమయ్యాయి. సీఐ రామకృష్ణ, ఎస్సై విభీషణరావు ఇక్కడికి చేరుకుని ప్రమాదంపై ఆరా తీశారు. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని పోలీసులు, స్థానికులు అంచనా వేస్తున్నారు. ఆకస్మాత్తుగా భవనంలో నుంచి పొగలు రావడంతో చుట్టుపక్కల ఇళ్ల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇళ్లలో నుంచి బయటకు వచ్చారు. సుమారు రూ. 18 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు గోవింద్ తెలిపారు.

మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: అడ్డురోడ్డులో వేగనిరోధకం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడిన ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం, నక్కపల్లి మండలం బుచ్చిరాజుపేటకు చెందిన కొల్లి సురేంద్ర (19) ఈనెల 15న ద్విచక్ర వాహనంపై అడ్డురోడ్డులో స్నేహితుడిని కలిసేందుకు వచ్చాడు. తిరిగి ఇంటికి వెళ్తుండగా అడ్డురోడ్డు వద్ద వేగనిరోధకం దాటే సమయంలో అదుపుతప్పి ద్విచక్ర వాహనం పడిపోయింది. ఈ ప్రమాదంలో సురేంద్రకు తీవ్రమైన గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు అనకాపల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

### చికెన్ ధరలు

(కిలో - రూ.ల్లో)

| | [illegible] | [illegible] |
|---|---|---|
| ఫారం గేటు | 115 | 110 |
| లైవ్ | 142 | 130 |
| డ్రెస్డ్ | 206 | 230 |
| స్కిన్‌లెస్ | 234 | 240 |


# శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction

అధీకృత అధికారి & కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం-530002.

## M/s. బెంజీ టైర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ నార్ల సుధాకర్ గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**, దిగువ పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారు(ల)కు SARFAESI చట్టం యొక్క U/s 13(2) **తేది.26.11.2022** న జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి **తేది.26.11.2022 నాటికి రూ.1,87,79,649/- మరియు తేది.27.11.2022** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర చార్జీలు మరియు ఖర్చులుతో కలిపి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **తేది. 26.03.2026న ఉ॥ 11.00 గం. నుండి మ॥ 1.00 గం.** మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ముఖ్యంగా ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

**అగ్రిమెంట్ నెం.VZGCTTF02250001. ఋణగ్రహీత/హామీదారు(లు) పేరు మరియు చిరునామా : 1. M/s బెంజీ టైర్స్**, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ నార్ల సుధాకర్, తండ్రి: సీత రాంబాబు, డోర్ నెం. 50-121-57, వేణు రాయల్, ఫ్లాట్ నెం.203, నార్త్ ఎక్స్‌టెన్షన్, బాలయ్య శాస్త్రి లేఅవుటు, విశాఖపట్నం (ఋణగ్రహీత). 2. ఎస్. శ్రీధర్, తండ్రి : సత్య హరిచంద్ర ప్రసాద్, డి నెం.7-17-16/18, MVP కాలనీ, విశాఖపట్నం-530001 (హామీదారు).

| స్థిరాస్తి వివరములు | ఇ-వేలం తేది & సమయం | సంప్రదించాల్సిన వ్యక్తి మరియు ఆస్తి తనిఖీ తేది. |
|---|---|---|
| లంకెలపాలెం సబ్-రిజిస్ట్రార్, దాక్యుమెంట్ నెం. 3056/2011 ప్రకారం మెస్సర్స్. బెంజీ టైర్స్‌కి చెందిన స్థిరాస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా, లంకెలపాలెం సబ్-రిజిస్ట్రార్, పరవాడ మండలం, పాయకరావుపేటసంగి గ్రామం పంచాయతీ పరిధిలో, పాయకరావుపేటసంగి గ్రామం, పట్టా నెం.447, సర్వే నెం. 515/3 నందు మొత్తం ఎ. 1.66 సెంట్లు మెట్ట భూమిలో ఎ. 1.36 సెంట్లు / 0.549 హెక్టార్లు ఖాళీ భూమికి హద్దులు: స్థలానికి హద్దులు: తూర్పు: జాజులవానిపాలెం నుండి కలపాక పోవు రోడ్డు, దక్షిణం: సర్వే నెం.515/1 లోని తూర్పు ప్రకాశ రావు యొక్క భూమి, పడమర: సర్వే నెం.516/3, సర్వే నెం.516/2 లోని చల్లా కనకరావు & బి కన్నం నాయుడు యొక్క భూమి మరియు కొంతమేర సర్వే నెం.517 లోని ప్రభుత్వ భూమి, ఉత్తరం: సర్వే నెం. 515/3 లోని బందారు నూకరాజు కన్నం నాయుడు, దేముడు & తాతాలు యొక్క భూమి. | తేది.26.03.2026 సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 01.00 గం.ల వరకు | Md. పరపరీష్, మొబైల్ నెం: 9000404168 వై. తాతాజీ, మొబైల్ నెం: 77806 27930 కస్టమర్ కేర్ నెం: 022-40081572 ఆస్తి తనిఖీ తేది: 24.03.2026, సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం. ల వరకు. |

**రిజర్వు ధర : రూ.76,16,000/- (అక్షరాల డెబ్బై ఆరు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే)**

**ధరావత్తు (EMD): రూ.7,61,600/- (అక్షరాల ఏడు లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)**

ధరావత్తు (EMD) జమచేయు వివరాలు : ధరావత్తు (EMD) సొమ్మును D.D ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట జమ చేయవలెను.

**బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)**

**ధరావత్తు (EMD) సమర్పించుటకు ఆఖరు తేది: 25.03.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల లోపు**

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: శ్రీ గౌరవ్ నంబూదిరి, ఫోన్ నెం. 9833922941 ఇ-మెయిల్ : gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి ఎమ్‌డి. పరపరీష్, ఫోన్: 9000404168, వై. తాతాజీ, ఫోన్: 7780627930 నందు ఆఫీసు పనివేళల నందు సంప్రదించవచ్చును.

ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్** యొక్క వెబ్ సైట్ **(https://eauctions.Samil.in/home)** పై నిర్వహించబడును. టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్లో ఇవ్వబడిన లింకు **https://www.shriramfinance.in/auction** ను చూడగలరు.

గమనిక: "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "**శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్**" NCLT చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం శ్రీరామ్ ట్రాన్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. తదనాంతరం 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క పేరు "**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**" గా మార్చబడినది.

తేది: 19.02.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



# శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction

అధీకృత అధికారి & కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం-530002.

## శ్రీ. కొండవీటి శ్రీ కృష్ణ గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**, దిగువ పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారు(ల)కు SARFAESI చట్టం యొక్క U/s 13(2) **తేది.15.04.2024** న జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి **తేది.15.04.2024 నాటికి రూ.5,93,09,712/- మరియు తేది.16.04.2024** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర చార్జీలు మరియు ఖర్చులుతో కలిపి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **తేది. 31.03.2026న ఉ॥ 11.00 గం. నుండి మ॥ 1.00 గం.** మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ముఖ్యంగా ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

**అగ్రిమెంట్ నెం.NRTFEFA07E01653. ఋణగ్రహీత/హామీదారు(లు) పేరు మరియు చిరునామా : 1. కొండవీటి శ్రీ కృష్ణ**, తండ్రి: కె రామారావు, ఫ్లాట్ నెం. పి-1, కల్పతరు అపార్ట్‌మెంట్స్, డాక్టర్స్ కాలనీ, విశాఖపట్నం-530017 (ఋణగ్రహీత) (ఋణగ్రహీత). 2. అళ్ల వీర వెంకట సత్య సూర్య చంద్ర భీమ శేఖర్ బాబు, తండ్రి: అళ్ల పట్టాభి రామారావు, డోర్ నెం. 49-54-8/5, సీతమ్మధార, బాలయ్య శాస్త్రీ లేఅవుట్, విశాఖపట్నం-530013 (హామీదారు).

| స్థిరాస్తి వివరములు | ఇ-వేలం తేది & సమయం | సంప్రదించాల్సిన వ్యక్తి మరియు ఆస్తి తనిఖీ తేది. |
|---|---|---|
| అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్, డాక్యుమెంట్ నెం. 2176/2007 ప్రకారం కొండవీటి శ్రీ కృష్ణ పేరునగల స్థిరాస్తి వివరములు: ఆస్తి వివరములు: అనకాపల్లి మండలం, అల్లికనూడుపాలెం గ్రామం, సర్వే నెం. 108, పట్టా నెం.174 గల ఎ. 10.04 సెంట్లు విస్తీర్ణం లోని ఖాళీ భూమి. హద్దులు: తూర్పు: కె ఎస్ కృష్ణ భూమి మరియు కె అబ్బాయి మరియు బి ప్రగడ వరహాలు పంతులు భూమి, దక్షిణం: కొంతమేర కె. చెల్లయ్య భూమి మరియు పూడేరు గ్రామం సరిహద్దు, పడమర: ఎస్ నాగరాజు మరియు డి అప్పారావు భూమి, ఉత్తరం: బి అన్నపూర్ణమ్మ మరియు పి. సత్యనారాయణ రాజు భూమి. | తేది.31.03.2026 సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 01.00 గం.ల వరకు | Md. పరవరీష్, మొబైల్ నెం: 9000404168 వై. తాతాజీ, మొబైల్ నెం: 77806 27930 కస్టమర్ కేర్ నెం: 022-40081572 ఆస్తి తనిఖీ తేది: 28.03.2026, సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం. ల వరకు. |

**రిజర్వు ధర : రూ.3,05,21,600/- (అక్షరాల మూడు కోట్ల ఐదు లక్షల ఇరవై ఒక్క వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)**

**ధరావత్తు (EMD): రూ.30,52,160/- (అక్షరాల ముప్పై లక్షల యాభై రెండు వేల నూట అరవై రూపాయలు మాత్రమే)**

ధరావత్తు (EMD) జమచేయు వివరాలు : ధరావత్తు (EMD) సొమ్మును D.D ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట జమ చేయవలెను.

**బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)**

**ధరావత్తు (EMD) సమర్పించుటకు ఆఖరు తేది: 30.03.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల లోపు**

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: శ్రీ గౌరవ్ నంబూదిరి, ఫోన్ నెం. 9833922941 ఇ-మెయిల్ : gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి ఎమ్‌డి. పరవరీష్, ఫోన్: 9000404168, వై. తాతాజీ, ఫోన్: 7780627930 నందు ఆఫీసు పనివేళల నందు సంప్రదించవచ్చును.

ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్** యొక్క వెబ్ సైట్ **(https://eauctions.Samil.in/home)** పై నిర్వహించబడును. టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్లో ఇవ్వబడిన లింకు **https://www.shriramfinance.in/auction** ను చూడగలరు.

గమనిక: "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "**శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్**" NCLT చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం శ్రీరామ్ ట్రాన్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. తదనాంతరం 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క పేరు "**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**" గా మార్చబడినది.

తేది: 19.02.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



# EENADU Classifieds

## BUSINESS SERVICES

**లోకేష్ గోల్డ్** లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

## FOR SALE

**మంచి రన్నింగ్‌లో** ఉన్న బట్టలషాపు చీరలు, డ్రెస్సులు, మ్యాచింగ్స్, ఫర్నీచర్, ఐరన్‌రాక్స్ మొత్తంగా కానీ, విడిగా కానీ అమ్మబడును. సంప్ర: 7981369049.

## FINANCIAL SERVICES

**Govt. ఉద్యోగస్తులకు,** రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్, అన్నితరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

## HEALTH & CARE

## PILES

**పైల్స్, భగందరం,** ఫిషర్ స్పెషలిస్ట్: Dr.Prem Kumar, Mrs.Deepti వైజాగ్: సింగ్ హోటల్ జంక్షన్, జడ్జికోర్ట్ దగ్గర & గాజువాక: శ్రీహరిపురం చర్చ్‌డౌన్. సంప్రదించండి: 8309200608, 9866070593.

## REAL ESTATE

## FLAT FOR SALE

## JAGADAMBA

**3BHK Flats** For Sale in Dabagardens Behind Chennai Shopping Mall. Possession by May 2026. Contact: 9440190093.

## MADHURAWADA

**Madhurawada Chandrampalem** E/F 1160 Sft Furnished 2 BHK Car Parking 80Sft 10yrs. Old Flat Nr. NH-5 For Sale. ✆ 8125920193

## MVP COLONY

**Pre Launch** Commercial spaces and Residential Flats available for Sale at Lawsons bay Colony. Ph: 9391742173

**Premium Flats** available for Sale at MVP Colony and Siripuram. Contact: 8977612446.

## N A D

**2 BHK** Flat For Sale near NAD double road opposite to NSTL gate, Anilaya Souparnika Elegance. ✆ 9849710717

## PENDURTHI

**పెందుర్తి, చిన్నముషిడివాడ** E/F800Sft 26L, S/F930Sft 30L, E/F 1280Sft 38L 2 BHK సెకండ్ హ్యాండ్స్ ఫ్లాట్స్ అమ్మకం. 7075553377

## SIRIPURAM

**CBM Compound** 700 Mts from Siripuram Circle Vizag. 1225 Sft., 60 Sq.Yds. S/F 22 Yrs. Old G/F. 9505383366, 8919385856.

## SUJATHANAGAR

**3BHK wood** work E/F 1350 sft, 6Yrs. old 100sft Road, 50L & 2 BHK1060sft. W/F, 2yrs old, 38L. Sujatanagar ✆7997274447, 8639168165.

**Sale Sale** New 3BHK each Flr. (Total 515) 1990 Sft. Behind RK Function Hall 5Min. Walk to Main Rd. Sujathanagar. 6281051327.

## GENERAL

**3BHK, North** facing 1300 sft with car parking(USD-33.89)2nd floor, 9th sector, Opp.Samata College, MVP Colony. Cont: 9494576200.

**ఫ్లాట్ అమ్మకం**

విశాఖపట్నం, బక్కన్నపాలెం వద్ద "విరాట్ బ్లాక్" లోని "ఉత్కర్ష ఎబోడ్స్" యొక్క 4వ అంతస్తులో 1494 చ॥అ॥ల విస్తీర్ణంతో, కార్ పార్కింగ్‌తో సహా గల ఫ్లాట్ నెం.502 యొక్క కనీసపు ధర రూ.51,64,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.

99486 74546
92466 11933

## HOUSE FOR SALE

## SEETHAMMADHARA

**NEW BUILDING S+5 FOR SALE**

Newly Constructed Sophisticated Building Cellar +5 floors with occupancy certificate suitable for Hospital, Offices is for SALE or Lease in seethammadhaara contact: 9704646789

## VZM ROAD

**VZM JNTU** Jn. towards RK township Nr. Orissa Daba, E/F, 222 Sq.Y. (33.3x60) 3B/R Individual House for sale. Full residential area & vastu ✆: 9703116256.

## LAND FOR SALE

## ANAKAPALLI

**పెందుర్తి నుంచి** ఆనందపురం వెళ్లే లైన్లో నీలకుండీలు జంక్షన్‌కు అతిచేరువలో 8 ఎకరాలు అమ్మకానికి ఉంది. గూగుల్‌డేటా సెంటర్‌కి 7KM దగ్గరలో ఉంటుంది. Cont.: 9392478947, +91 9100682263.

## VZM ROAD

**మామిడితోట మరియు** జీడితోట మొత్తం ల్యాండ్ 18 ఎకరాలు దత్తివిలేజ్‌కి 1km దూరంలో ఉంది దత్తిరాజేరు మండలం, విజయనగరం జిల్లా ✆ 8877464748

## GENERAL

**పూసపాటిరేగ 'మం'** గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

## PLOT FOR SALE

## ANANDAPURAM

**Tarluvada Near** Google Data Center Premium Plots E/N/W Facing 193, 200, 500 Sq.Yds with Bank Loan. ✆ 8309646918.

**ఆనందపురం దగ్గరలో** 600 గజాలు గజం: 13,000. అయినాడ 5KM 1800 గజాలు గజం: 4500. రఘు ఇంజనీరింగ్ కాలేజ్ 6KM 600 గజాలు. E/F 50' రోడ్. గజం: 9500. 9912104143.

## BHOGAPURAM

**Icon Nest** Prakruthi near highway/ Bhogapuram, 4 plots measuring 222 sq.yards each 2 north 2 south square bits for immediate sale contact: 9848605355

**66 Cents** with Duplex Farm House Compound Wall East 40' Road & West Mango & Coconut Trees @ Majjivalasa Bhimili Mandal. From NH 2KMs towards Padmanabham Rd. around 10KM to Bhogapuram Airport. 9492826673.

**భోగాపురం హైవే** అనుకొని అప్రూవల్ లేఅవుట్‌లో కమర్షియల్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. గజం ధర రూ.14999/- మాత్రమే ✆ 8019863939, 8125091429.

## KOTHAVALASA

**కొత్తవలసలో రాయ్‌పూర్** హైవేను అనుకొని ల్యాండ్ కన్వర్షన్‌తో రెడీగా ఇళ్లు కట్టుకునేందుకు వీలుగా ఇండ్ల స్థలాలు అమ్మకంనకు కలవు. ✆ 9391996295.

## PENDURTHI

**పెందుర్తి BRTS** దగ్గరలో డ్వాక్రా ఆఫీస్ దరి N/F 117, 127, 140 చ॥గ॥ 3 బిట్లు లేదా మొత్తంగా అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 9985344833.

## TAGARAPUVALASA

**192.66 Sq.Yd.** VUDA aprd. Plot E/S Corner V.V. Infra Beside Peram Group, Tatituru(V), Tagarapuvalasa. ✆ 8341644611/ 9392320109.

## GENERAL

**VMRDA New** లేఅవుట్ తర్లువాడ, ఆనందపురం, భోగాపురం మార్కెట్ చేయుటకు ఆసక్తిగలవారు సంప్ర॥ బ్యాంకులోను కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. 9440123604.

## LEASE

## GENERAL

**SHED FOR LONG LEASE**

10000 Sft SHED, with 40HP Power Available for Long Lease Main Road Facing Autonager Gajuwaka Suitable for Automobiles and any other Show Rooms.

Cont : 9848190265

## WANTED

## GENERAL

**WANTED**

One Independent Building for School purpose or old School setup for Long Lease in front of big road within main city of Vizag or 800 to 1500 Sq.yds. Land for Purchase in Yendada or Rushikonda.

Contact Ph: 94408 78272

## LEASE/ RENT

## GENERAL

**LONG Lease/Rent** (under Construction) 6000 sft, 4 Floors, New Building at PM Palem, 2nd Bus Stop. ✆ 99593 90009, 98481 44028.

## TO LET

## MADHURAWADA

**3BHK Brand** New Flat 1660 Sft. Unfurnished 14th Floor Panoroma Hills, Madhurawada, VSP. ✆ 6281051327.

## GENERAL

**4BHK 2700** Sft. G/F 2 Car Parking. Suitable Office cum Res. LB Colony, Close to Beach Road. Contact: 9492826673.

## COMMERCIAL

## N A D

**2000 Sft.** First Floor Santhinagar, NAD Jn., Behind Old Spencers for Offices / Schools / Coaching Centers Lease / Rent. Rs: 25,000/- M. ✆ 8522936667.

## JOBS

**Wanted A/C** Tech Supervisor / Helpers Project Engineer Diploma Holders for VRV ✆ 9912796400, 9848196400.

**Computer Hardware,** Networking CCTV Technicians Freshers and Experienced Can Apply ITI, Diploma or and Degree Location Visakhapatnam. Contact Whatsapp 8333868686 email: info@serviceat365.com Date 21-02-2026 10:00 Am to 5:00 Pm.

**Wanted Exp.** Marketing Field Staff to Promote SS Kitchenware items. Two Wheeler is must. ✆ 9346519358, 7993640075.

**WANTED**
BTAH, Gajuwaka, Vizag.
1. OPERATORS for Loaders
2. OPERATORS for Excavators
3. SUPERVISORS Mechanical for dumpers
4. WELDERS
5. ELECTRICIAN For Dumpers
6. MECHANICS for Loaders & Excavators
7. SUPERVISORS (STORE) for Dupers Spares
7799506762

**WANTED**
For Office at Seethammadhara, VSP
• ADMIN MANAGERS'S
• SALES COORDINATOR'S
Age: 30Yrs & above
Saturday to Monday 9 AM to 6:30 PM
Whatsapp your Resume to 9553529529, 9133366051
GORLE RAMARAO-GM for Interview call

**3SBIS** looking for a Network & System Engineer. Shift Monday to Friday 7PM 4AM (Night Shift) @ Madhavadhara, Near RTO Office, Vizag. 9989366224.

**Required Sr.** Accountant (F) Experience in GST Filing and Tally & MS Office for our Granite Export Comp., VSP. 9908664521.

**ప్రముఖ కార్పొరేట్** సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైవ్స్, Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9704480659.

**కపిల్ చిట్స్ (కోస్తా)** ప్రై లిమిటెడ్ వైజాగ్ లీగల్‌సెల్‌లో పనిచేయుటకు కలెక్షన్ అసిస్టెంట్స్ రాజమండ్రి ప్రాంతం అభ్యర్థులు కావలెను. 30 సం॥లో వారు. ✆ 9912347892/ 9705909595.

**వైజాగ్‌లో ప్రముఖసంస్థకు** కొత్తగాబ్రాంచిలు ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥లు పైబడిన M/F హౌస్‌వైవ్స్/ రిటైర్డ్‌పర్సన్స్ మేనేజర్స్‌గా కావలెను. మంచిజీతం +Incen కలదు. 9550097707

**ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ**
SUBHAGRUHA
ఉద్యోగావకాశాలు
SALARY + INCENTIVES
8106863499
9010988707

**హరేకృష్ణ హోంకేర్‌లో** వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ:18-20K ✆ 96404 68899, 96402 58899

**హౌస్‌కీపింగ్స్ కావలెను.** జీతం: 10,000/--4 రోజులు = 11,300/- ASN PVR Inox చిత్రాలయ మాల్, సూర్యాబాగ్, వైజాగ్. ✆ 8978281938, 9440802456

**వాచ్‌మెన్ ఫ్యామిలీతో** సహా కావలెను. జీతం 23,000/- + ఉచిత వసతి, ఆశానివాస్ 5వ లైన్, ద్వారకానగర్, విశాఖపట్నం. ✆ 9440802452, 9348802456.

**ప్రముఖ రియల్** ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలీకాలర్స్ M/F కావలెను. భోగాపురంలో ప్లాట్స్ అందుబాటులో కలవు. సంప్రదించండి: ✆ 9014367399.

**టి.వి.యస్. షోరూమ్** మల్కాపురం నందు పనిచేయుటకు సేల్స్, డెమో ఎగ్జిక్యూటివ్‌లు, మెకానిక్‌లు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్ ఇవ్వబడును అనుభవంగలవారికి ప్రాధాన్యత ✆ 9951312909.

**ప్రముఖ FMCG** సంస్థలో పనిచేయుటకు ఫ్రెషర్స్ (M) సేల్స్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం, పెట్రోల్+ Inc. ✆ 9390918114, 8367797975.

## SECURITY GUARDS

**వైజాగ్ సిటీలో** అన్ని ఏరియాల్లో పనికి సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్, హౌస్‌కీపింగ్ స్టాఫ్, ఆఫీస్ బాయ్స్, లేడీస్ & జెంట్స్, రూమ్, భోజనం కలదు. జీతం: 18 వేలు, 36 వేలు. ✆ 6300071128.


**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

# అనకాపల్లి
• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

### తెరపై ఈనాడు

**అనకాపల్లి పట్టణం:** రాజా: హాయ్ బల్వంత్, రామచంద్ర: నిలవే వెంకటేశ్వర: స్వయం, చధా పద్మ సత్యనారాయణ (స్క్రీన్‌-1): అనగనగా ఒకరాజు, (స్క్రీన్‌-2): అల్హా పరిస్థితి: మన శంకర వరప్రసాద్‌గారు, షిరిడిసాయి: విశిష్ట
**అచ్యుతాపురం:** శ్రీవెంకటేశ్వర సినిమా (స్క్రీన్‌-1): కపుల్ ఫ్రెండ్లీ (స్క్రీన్‌-2): ఫంకీ

## తీరగ్రామాల్లో ఏఎస్పీ పరిశీలన

నక్కపల్లి: తీరప్రాంత గ్రామాల్లో అదనపు ఎస్పీ దేవప్రసాద్, స్టీల్‌ప్లాంట్ కంపెనీ ప్రతినిధులు శుక్రవారం పర్యటించారు. డి.ఎల్.పురం, చందనాడ, అమలాపురం ప్రాంతాల్లో స్టీల్‌ప్లాంటుకు కేటాయించిన భూములను డీఎస్పీ వి.శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. త్వరలో శంకుస్థాపన జరగనున్న నేపథ్యంలో ఇక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. తహసీల్దార్ శ్రీను, సీఐలు జె.మురళి, ఎల్.రామకృష్ణ, ఎస్సైలు కె.సన్నిబాబు, సాహెబా అంజుమ్ పాల్గొన్నారు.

## పోలీసు అధికారులకు సత్కారం

డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులను సత్కరిస్తున్న మత్స్యకార తెదేపా నాయకులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: రాజయ్యపేటలో నూకతాత జాతర, అమావాస్య పుణ్య స్నానాల నిర్వహణ విజయవంతం చేసినందుకు పోలీసు అధికారులను తెదేపా మత్స్యకార నాయకులు శుక్రవారం సత్కరించారు. వీరంతా నక్కపల్లి స్టేషన్‌కు వెళ్లి డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సీఐ జె.మురళి, ఎస్సైలు కె.సన్నిబాబు, సాహెబా అంజుమ్, కానిస్టేబుల్ బంగారిలను సన్మానించారు. కార్యక్రమంలో పిక్కి సత్తియ్య, పిక్కి గంగరాజు, పిక్కి కొండరావు, వాసుపల్లి శివాజీ, సిరిపల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెలో ఉద్యోగులు.. స్తంభించిన లావాదేవీలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సిబ్బంది, ఉద్యోగులు సోమవారం నుంచి సమ్మెలోకి సిబ్బంది వెళ్లడంతో కార్యాలయాల్లో లావాదేవీలు స్తంభించాయి. తమ సమస్యలు పరిష్కరించాలని పలు మార్లు ఉద్యోగులు, సిబ్బంది ప్రభుత్వం, ఆప్కాబ్, కమిషనర్‌ను కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. గతంలో వంటావార్పు వంటి కార్యక్రమాలు చేపట్టి 13 రోజులపాటు నిరసన గళం వినిపించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడంతో విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నారు.

ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో 98 పీఏసీఎస్‌ల పరిధిలో 380 మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. ఈ సంఘాల్లో పనిచేస్తున్న కార్యదర్శులు, క్లర్కులు, అటెండర్లు సమ్మె చేస్తున్నారు. ఈ సంఘాల పరిధిలో నిత్యం రోజుకు రూ.50 కోట్ల మేర లావాదేవీలు జరుగుతాయని ఉద్యోగులు చెబుతున్నారు. సమ్మె ప్రభావంతో లావాదేవీలపై ప్రభావం పడనుంది. వ్యవసాయ అవసరాల కోసం భూములను రుణాలకు దరఖాస్తు చేసుకున్నవారి రుణాలు నిలిచిపోయాయి. సకాలంలో చెల్లించాల్సిన వడ్డీలు అపరాధ రుసుముతో చెల్లించాల్సి వస్తుంది. సంఘాల నుంచి రాయితీపై విక్రయిస్తున్న ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల విక్రయాలు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట రుణాలు, దీర్ఘకాలిక, వ్యవసాయేతర రుణాలు ఎక్కువగా ఉంటాయి. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో సంఘాలు సమ్మెకు దిగడంతో అప్పుల వసూళ్లు, ఇతర లావాదేవీలపై తీవ్ర ప్రభావం పడింది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

అనకాపల్లిలో ఉద్యోగుల ఆందోళన

## రూ.20.07 కోట్లతో రహదారులకు కొత్తరూపు

**నేడు మంత్రితో శంకుస్థాపన**

పాయకరావుపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రోడ్లకు కొత్త రూపు తెస్తోంది. వైకాపా పాలనలో గుంతల్లో రోడ్లు వెతుక్కునే దుస్థితి నుంచి ఒక్కటి తారురోడ్ల నిర్మాణానికి కోట్లాది రూపాయలు కేటాయిస్తోంది. నియోజకవర్గంలో నక్కపల్లి మండలం ఉద్దండపురం నుంచి తిరుపతిపాలెం, రేవు పోలవరం నుంచి బంగారమ్మపాలెం, ఎస్.రాయవరం నుంచి పిట్టపాలెం రోడ్ల అభివృద్ధికి రూ.7.03 కోట్లు మంజూరు చేశారు.

వెంకటనగరం నుంచి పాల్మన్‌పేట వెళ్లే రోడ్డు

పాయకరావుపేట మండలం ఈదటం, పాల్మన్‌పేట నుంచి వెంకటనగరం వెళ్లే రోడ్డు, ఎస్.రాయవరం నుంచి బంగారమ్మపాలెం, ఈదటం నుంచి ఆనూరు వెళ్లే రహదారులకు కొత్తరూపు తెచ్చేందుకు రూ.5 కోట్లు కేటాయించారు. ఎస్.రాయవరం మండలం రేవు పోలవరం నుంచి నర్సీపట్నం రోడ్డు పనులు ఇప్పటికే మొదలు పెట్టారు. ఇందేశమ్మవాక వద్ద గోడ నిర్మాణం, నీలాద్రిపురం వద్ద రోడ్డు పనులకు రూ.4 కోట్లు, పెనుగొల్లు ధర్మవరం నుంచి ఎస్.రాయవరం రోడ్డుకు రూ.1.54 కోట్లు, పిట్టపాలెంలో కల్వర్టు నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేశారు. క్రోసూరుపట్నం నుంచి గిడుతూరు వెళ్లే రోడ్డును రూ.కోటితో, రాచపల్లి రోడ్డును రూ.1.20 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు.

**నేడు మంత్రి పర్యటన:** నక్కపల్లి: మంత్రి వంగలపూడి అనిత శనివారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. వెంకటనగరంలో రోడ్లన్నిటికీ ఒకే చోట శంకుస్థాపన చేస్తారు. రాజానగరం ఉన్నత పాఠశాలలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో పాల్గొంటారు. ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణం ఏర్పాట్లను పరిశీలిస్తారు. సారిపల్లిపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో దీనిపై అధికారులతో సమీక్షించనున్నారు.

## నిలువ నీడలేక నిట్టూర్పు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ పరిశ్రమలకు వేదికగా నిలిచే అచ్యుతాపురం కేంద్రంలో కనీస సౌకర్యాలు కానరావడం లేదు. సెజ్ ఏర్పాటు చేసి పుష్కరకాలం దాటినా సౌకర్యాలు కల్పనకు అధికారులు ముందుకురాలేదు. మండల కేంద్రంలో నాలుగు రోడ్లలో ఒక్క షెల్టర్ కూడా ఏర్పాటు చేయలేదు. అచ్యుతాపురం అతి తక్కువకాలంలో అభివృద్ధి చెందింది. రాంబిల్లి, అచ్యుతాపురం మండలాల పరిధిలో 210 పరిశ్రమలు విస్తరించాయి. ఒక్క బ్రాండిక్స్‌లోనే 22 వేల మంది మహిళలు ప్రయాణాలు సాగిస్తున్నారు. మిగిలిన పరిశ్రమలకు చెందిన కార్మికులు కూడా మండల కేంద్రానికి చేరుకొని ఆ తరవాత ఆటోలు, ద్విచక్రవాహనాలు, ప్రైవేటు వాహనాల్లో విధులకు హాజరవుతుంటారు. కళాశాలలు, పాఠశాలల పిల్లలు ప్రతిరోజు ఇక్కడ నుంచే ప్రయాణాలు సాగిస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే అచ్యుతాపురం కూడలిలో ఒక్క బస్ షెల్టర్ కూడా లేదు. మధ్యాహ్న సమయంలో ఎండ భరించలేక ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, చిన్నపిల్లలు రోడ్డుపై నిలుచోలేక అవస్థలు పడుతున్నారు. అచ్యుతాపురం, చోడిపల్లి పంచాయతీల్లో రూ. 80 లక్షల నుంచి రూ.కోటి వరకు నిధులు మూలుగుతున్నా కూడళ్లల్లో షెల్టర్లు ఏర్పాటు చేయడం లేదు.



మండుటెండలో దుకాణాల ముందు నిరీక్షిస్తున్న ప్రయాణికులు

## తాగునీటి ట్యాంకుల మెట్లకు మరమ్మతులు

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి ట్యాంకు మెట్లకు మరమ్మతు చేసేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నిధులు మంజూరు చేశారు. మండల పరిషత్ నిధులు సుమారు రూ.10 లక్షలతో అరట్లకోట, కుమారపురం గ్రామాల్లో ట్యాంకులను శుభ్రం చేసేందుకు సిబ్బంది పైకి వెళ్లేందుకు వీలుగా వీటిని నిర్మిస్తున్నారు. గతంలోనే మెట్లు సక్రమంగా లేకపోవడంతో ట్యాంకుల శుభ్రత పనులు సక్రమంగా జరిగేవి కావు. గ్రామస్థులకు నీటిసరఫరాలో ఇబ్బందులు ఉండేవి. స్పందించిన అధికారులు అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టారు. దీంతో పాటు ఆయా గ్రామాల్లో ట్యాంకుల మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. మంజూరైన వెంటనే మిగతా చోట్ల పనులు ప్రారంభిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఫణివర్మ తెలిపారు.

## నత్తనడకన జల్‌జీవన్ పనులు

కోటవురట్ల, న్యూస్‌టుడే: చిన్నబొడ్డేపల్లి పంచాయతీలో జల్‌జీవన్ మిషన్ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. చిన్నబొడ్డేపల్లితోపాటు శివారు గ్రామాలైన రాచపల్లి, కరణం కొత్తూరు, రెడ్డి కొత్తూరులో ఇంటింటికీ రక్షిత తాగునీరు అందించేందుకు రూ.75 లక్షలు మంజూరయ్యాయి. నాలుగు ట్యాంకుల నిర్మాణాలు, పైపు లైన్ల పనులు రెండేళ్లుగా సాగుతున్నాయని సర్పంచి శివరామ్ పేర్కొన్నారు. వేసవి నేపథ్యంలో పనులను వేగవంతం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## పొంచి ఉన్న మృత్యువు

నక్కపల్లి, న్యూస్‌టుడే: విద్యుత్తు స్తంభాల నిర్వహణలో నిర్లక్ష్యవైఖరి ప్రజల ప్రాణాలమీదకు తెస్తోంది. ఇలాంటి వాటితో ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు దృష్టి పెట్టడంలేదు. నక్కపల్లి నుంచి పెదబోదుగల్లం వెళ్లే మార్గంలో ప్రధాన రహదారిని ఆనుకుని ఓ విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. ఇక్కడి రిజిస్ట్రార్ కార్యాలయం దాటిన తర్వాత రోడ్డును ఆనుకుని ఉన్న స్తంభాల్లో ఒకటి మలుపు వద్ద వాలిపోయింది. నిత్యం ఈ మార్గంలో పునరావాస కాలనీలో జరిగే నిర్మాణాల నిమిత్తం సామగ్రితో భారీ లారీలు పరుగులు తీస్తున్నాయి. వీటి ఒత్తిడి, లేదా లారీలు తగిలినా స్తంభం నేలకూలే ప్రమాదం ఉంది. ఇదే మార్గంలో విద్యార్థులు, పలు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. దురదృష్టం వెంటాడి స్తంభం పడితే ప్రాణాపాయం తప్పదు. అధికారులు ఆదిలోనే గుర్తించి తగిన నివారణ చేపడితే ప్రమాదం నుంచి తప్పించే అవకాశం ఉంటుంది.

### చిన్నారులకు కంచాల పంపిణీ

పాయకరావుపేట: పట్టణంలోని పల్లివీధి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు కంచాలు పంపిణీ చేశారు. కేంద్రంలోని ప్రీస్కూల్ చదువుతున్న డి.పూజిత జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వీటిని అందజేశారు. సెక్టార్ సూపర్‌వైజర్ కె.లలిత, అంగన్‌వాడీ కార్యకర్త కె.ఎన్.ఎస్.కుమారి తదితరులు పాల్గొన్నారు.

### స్థానికులకు ఉపాధి కల్పించాలని వినతి

ఎలమంచిలి గ్రామీణం: పురుషోత్తపురం, పేటబయ్యవరం గ్రామాల పరిధిలో నిర్మించిన వైశాఖి మెరైన్ కంపెనీలో ఉపాధి కల్పించాలని స్థానిక యువకులు, కూటమి నాయకులు కోరారు. లక్కవరం, పులపర్తి, పురుషోత్తపురం, పేటబయ్యవరం గ్రామాలకు చెందిన యువకులు కంపెనీ ప్రతినిధులను కలిసి వినతిపత్రం అందజేశారు. జనసేన నాయకులు నానాజీ, శ్రీను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటి కుళాయి పనులు ప్రారంభం

నక్కపల్లి, న్యూస్‌టుడే: గొడిచెర్ల కొత్తూరులో ఇంటింటి కుళాయి పనులను శుక్రవారం మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు వైబోయిన రమణ ప్రారంభించారు. కూటమి నాయకులు రమణ, అప్పారావు, అమ్మాజీ, కృష్ణ పాల్గొన్నారు.

### పెదబోదుగల్లంలో తరగతి గది..

నక్కపల్లి: పెదబోదుగల్లంలో ఉన్నత పాఠశాలలో దాతలు, ఉపాధ్యాయుల సాయంతో నిర్మించిన తరగతి గదిని శుక్రవారం తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ప్రారంభించారు. సర్పంచి ఫాతిమున్నీసా, ప్రధానోపాధ్యాయిని జయశ్రీ పాల్గొన్నారు.

### నాలుగేళ్ల బాలుడి అప్పగింత

అనకాపల్లి పట్టణం: తప్పిపోయిన బాలుడిని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. పట్టణంలోని దిబ్బవీధికి చెందిన నాలుగేళ్ల బాలుడు శుక్రవారం ఉదయం పాఠశాలకు వెళ్లకుండా కూరగాయల మార్కెట్‌కు బాలుడు నడుచుకుని వచ్చాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు అప్పగించారు. విచారించి అనకాపల్లికి చెందిన తండ్రి కృష్ణకుమార్‌కు అప్పగించినట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

### ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరం

నక్కపల్లి: ప్రతి విద్యార్థినికి ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరమని చినదొడ్డిగల్లు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.బాలాజీ పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్యపై శిక్షణ శుక్రవారం ప్రారంభించారు. ఉపాధ్యాయులు వైవీ రమణ, షైనాజ్, శాంతి, శిక్షకులు రాజేశ్, సతీష్ పాల్గొన్నారు.

### సర్వేను అడ్డుకున్న రైతులు

మునగపాక, న్యూస్‌టుడే: ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పంటభూమిలో సర్వే చేస్తున్న సిబ్బందిని పాటిపల్లి, మంగవరపు పేట గ్రామస్థులు శుక్రవారం అడ్డుకున్నారు. జాతీయ సస్మిత్ ప్రాజెక్టు పీఆర్‌ఓ ప్రసాద్‌ను అడగ్గా ప్రభుత్వ ఆదేశాలతో సర్వే చేస్తున్నామని శనివారం తహసీల్దార్‌ను కలిసి వివరించి సర్వే చేస్తామని తెలిపారు.

### ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ వద్దు

అనకాపల్లి పట్టణం: ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ యోచనను విడనాడాలని అనకాపల్లిలో శుక్రవారం ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు ధర్నా చేపట్టారు. వీరికి సీఐటీయూ నాయకులు మద్దతు పలికారు. సంఘ అధ్యక్షులు బత్తిన అప్పారావు, పరమేశ్వరరావు మాట్లాడుతూ ఆర్టీసీ ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు.

### నాలుగు కెమెరాల ఏర్పాటు

పాయకరావుపేట: పేటలో నాలుగు హై డెఫినిషియన్స్ కెమెరాలు ఏర్పాటు చేశారు. గౌతమ్ కూడలి వద్ద, ఆర్టీసీ కాంప్లెక్సులోనూ శుక్రవారం వీటిని బిగించినట్లు సీఐ అప్పన్న తెలిపారు

## భూముల్లో చెట్లకు పరిహారం ఇవ్వాలి

రాంబిల్లి, న్యూస్‌టుడే: ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) కోసం సేకరించిన భూముల్లో చెట్లకు సంబంధించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, నివాసాలు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని నిర్వాసితులు డిమాండు చేశారు. ఏపీఐఐసీ భూసేకరణ విభాగం ఆర్‌ఐలు మురళీ, రమణ శుక్రవారం వి.ఆర్.అగ్రహారం నిర్వాసితులతో సమావేశమయ్యారు. చెట్లకు పరిహారం ఇవ్వలేదని, నివాసాలు కోల్పోయిన కొన్ని కుటుంబాలను పునరావాసానికి గుర్తించలేదని రైతులు తెలిపారు. సచివాలయం హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో నివాసాలు లేవని, అధికారులు అన్యాయం చేస్తున్నారని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో వాలంటీర్లు ఇష్టానుసారంగా సర్వే చేయడంతో లోపాలు చోటుచేసుకున్నాయని, వారు చేసిన లోపాలకు తమను బలి చేస్తే ఎలాగని లాలం రమణ, రంగాల రాము ప్రశ్నించారు. తమ డిమాండ్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు.

నిర్వాసితులతో సమావేశమైన అధికారులు

### పరిసరాల పరిశుభ్రతే కీలకం

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతకు అందరూ ముందుకు రావాలని జోనల్ కమిషనర్ చక్రవర్తి పేర్కొన్నారు. పట్టణంలోని పిల్లావారి వీధిలో శుక్రవారం డ్రైడే-ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ప్రతి రోజు చెత్త సేకరణకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు ఇంట్లో తడి, పొడి చెత్తను అందించాలన్నారు. వార్డు ఇన్‌ఛార్జి మాదంశెట్టి నీలబాబు, వార్డు అధ్యక్షుడు తలారి ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

### చిరుధాన్యాల వినియోగంతో ఆరోగ్యం

పాయకరావుపేట: చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలని కృషి విజ్ఞానకేంద్రం గృహ విజ్ఞానశాస్త్రవేత్త ఎస్.మీనాక్షి సూచించారు. పట్టణంలోని తాండవ రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో చిరుధాన్యాలతో ఆహార పదార్థాల తయారీ, ఆరోగ్య పరిరక్షణపై మహిళలకు శిక్షణ ఇచ్చారు. చిరుధాన్యాల వినియోగంతో ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవచ్చని వివరించారు. ప్రొటీన్ పౌడర్‌ను ప్రతిరోజూ వాడాలని చెప్పారు. రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంచుతుందని పేర్కొన్నారు. సంస్థ సీఈఓ జీవీవీ సత్యనారాయణ, డైరెక్టర్ పి.సూర్యనారాయణ, సమన్వయకర్త పీవీ కృష్ణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

### భూసమస్యలపై అలసత్వం వహిస్తే సహించం

వినతులు స్వీకరిస్తున్న పీలా

అనకాపల్లి, న్యూస్‌టుడే: భూసమస్యలపై అలసత్వం వహిస్తే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనకాపల్లి మండలం పాపయ్యపాలెంలో రహదారులు, కాలువలు నిర్మించాలని, కశింకోట మండలం జెట్టపురెడ్డితునిలో ఇంటిపై ఉన్న విద్యుత్తు తీగలు సరిచేయాలని వినతులు అందజేశారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, డాక్టర్ కె.నారాయణరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, బీఎస్ఎంకే జోగినాయుడు పాల్గొన్నారు.

### సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: జనసేన సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన నాయకులతో సమావేశం నిర్వహించారు. సభ్యత్వ తీసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించాలన్నారు. కార్యకర్తలు, ప్రజల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించారు.

### రాష్ట్రాల సంప్రదాయాలపై అవగాహన

వివిధ రాష్ట్రాల వేషధారణలతో విద్యార్థినుల నృత్యం

కోటవురట్ల, న్యూస్‌టుడే: మన దేశంలో ఉన్న వివిధ రాష్ట్రాల సంప్రదాయాలే కాకుండా విదేశాల కట్టుబాట్లపై తెలుసుకోవాలని ప్రధానోపాధ్యాయులు సత్యాడ సుకుమార్ విద్యార్థులతో అన్నారు. కోటవురట్ల పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పంజాబ్ రాష్ట్రంలో వేషధారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్, మణిపూర్, ఒడిశా, హరియాణా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వస్త్రధారణ, సంప్రదాయాలను వివరించారు. వేషధారణలో ఉన్న విద్యార్థులు నాటికలు, నృత్యాలు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, బీఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

### మసీదుల్లో ప్రార్థనలు

కశింకోట, న్యూస్‌టుడే: పవిత్ర రంజాన్‌మాసం తొలి శుక్రవారం కశింకోటలోని మసీదులలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. జామియా, నూరీ మసీదులో తరావి నమాజ్ చేశారు. ఇఫ్తార్ పూర్తైన తరవాత ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలకు హాజరయ్యారు. మతపెద్ద హాఫీజ్ మౌలానా ఖురాన్ పఠనం, ప్రవక్త బోధనలను వివరించారు. నూరీ మసీదు అధ్యక్షులు ఎస్‌కె.బాబర్, రబ్బానీ, ముస్తాఫా అలి తదితరులు పాల్గొన్నారు.

### నూకాంబిక విగ్రహ ప్రతిష్ఠ

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: వాకపాడు శివారు కాపుల వాతాడలో నూకాంబిక విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఆలయ పునఃనిర్మాణ పనుల్లో భాగంగా ఉదయం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. మహిళలు బోనాలు సమర్పించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. నూకాంబికను తెదేపా మండల శాఖ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, మాజీ అధ్యక్షుడు నల్లపరాజు వెంకటరాజు, కొరుప్రోలు పీఏసీఎస్ అధ్యక్షుడు రామకృష్ణ దర్శించుకున్నారు.

నెహ్రూచౌక్ (అనకాపల్లి): గవరపాలెం గౌరీ పంచాయతన దేవాలయంలో శుక్రవారం రాత్రి ఊంజల్‌సేవ నిర్వహించారు. మళ్ల అప్పారావు, అరుణ దంపతులు పూజలు చేశారు. గౌరీ సంఘం అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామసత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ పాల్గొన్నారు.

ఊంజల్‌సేవలో పాల్గొన్న భక్తులు

### విద్యార్థినులకు పరీక్ష సామగ్రి పంపిణీ

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోటవురట్ల పీఎంశ్రీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పూర్వ విద్యార్థులు అందించారు. 1986లో ఇదే పాఠశాలలో పదో తరగతి చదివిన అప్పలరాజు, కృష్ణ తదితరులు పరీక్షలు రాసే అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. పాత తంగేడులోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దుస్తులు అందించారు. హెచ్‌ఎం సుకుమార్, రమాదేవి పాల్గొన్నారు.

కోటవురట్లలో పరీక్షా సామగ్రిని అందిస్తున్న పూర్వ విద్యార్థులు

### పుస్తకాలతో స్నేహం చేయండి

కశింకోట, న్యూస్‌టుడే: విద్యార్థులు మాదక ద్రవ్యాలను వాడటం వలన భవిష్యత్తు నాశనం అవుతుందని సీఐ అల్లు స్వామినాయుడు హెచ్చరించారు. కశింకోట వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ఎస్సై కె.లక్ష్మణరావు, కళాశాల కరస్పాండెంట్ మళ్ల జగదీష్, మురళీ, ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు పుస్తకాలతో స్నేహం చేసి చెడుకు దూరంగా ఉండాలని ఎస్సై సుధాకరరావు కోరారు. డ్రగ్స్, సైబర్ మోసాలపై పూడిమడక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. స్మార్ట్‌ఫోన్లపై పూర్తి అవగాహనలేక చాలామంది డబ్బులు పోగొట్టుకుంటున్నారని, విద్యార్థులు తల్లిదండ్రులకు సైబర్ మోసాలపై చైతన్యం తేవాలన్నారు.

ఎస్.రాయవరం: అడ్డురోడ్డు శ్రీ ప్రజ్ఞ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ఎస్సై విభీషణరావు అవగాహన సమావేశం నిర్వహించారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలపై తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. పిన్సిపల్ రాపర్తి రాము పాల్గొన్నారు

అడ్డురోడ్డులో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ విభీషణరావు

### నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఎలమంచిలి గ్రామీణం: పోతిరెడ్డిపాలెం, రుక్మిణీపురం, రేగుపాలెం గ్రామాల్లో శనివారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్ తెలిపారు.

### కూటమి పాలనలో పల్లెల్లో ప్రగతి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: రామన్నపాలెం, ఆవరాజాం గ్రామాల్లో సర్పంచులు డ్రీమ్స్ నాయుడు, వియ్యపు నానాజీ శుక్రవారం రోడ్డు పనులను ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యులు లాలం శ్రీను, నాయకులు ధర్మిరెడ్డి సన్యాసినాయుడు, ధర్మిరెడ్డి నాయుడుబాబు, సత్తిబాబు, నాగేష్, ఉపసర్పంచి సత్తిబాబు పాల్గొన్నారు.


**IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT CHODAVARAM**
**OS.15/2024**

**Between:**
Smt. Thakasi Atchyutamba ....Plaintiff
**And:**
Smt. Garikipati Nookaratnam and others .... Defendants
**To**
**Defendant No.9:**
Donda Aruna,
W/o Tirumalareddy Bhaskar Sudheer Chandra,
Door No. 2-132, Vaddadi Post,
Vaddadi Village, Buchayyapeta,
Anakapalli - 531026

**NOTICE**

Please take summons that the above named Plaintiff has instituted the above suit against the defendant for recovery of amount due under the promissory note and for other reliefs, and the same stands posted to **27.2.2026** for your appearance on that day at **10-30 AM.** You should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, exparte.

**(N. SESHU KUMAR)**
Advocate
Flat No.203 &204
R.K. Towers,
Krishna Gardens,
Visakhapatnam



**IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT CHODAVARAM**
**I.A. 107/2024 in O.S.15/2024**

**Between:**
Smt. Thakasi Atchyutamba ....Plaintiff
**And:**
Smt. Garikipati Nookaratnam and others .... Defendants
**To**
**Respondent No.9:**
Donda Aruna,
W/o Tirumalareddy Bhaskar Sudheer Chandra,
Door No. 2-132, Vaddadi Post,
Vaddadi Village, Buchayyapeta,
Anakapalli - 531026

**NOTICE**

Please take summons that the above named Plaintiff has instituted the above suit against the defendant for recovery of amount due under the promissory note and for other reliefs, and the same stands posted to **27.2.2026** for your appearance on that day at **10-30 AM.** You should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, exparte.

**(N. SESHU KUMAR)**
Advocate
Flat No.203 &204
R.K. Towers,
Krishna Gardens,
Visakhapatnam


### మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని ధనిశెట్టినగర్, శీలానగర్‌లో వీధి కుళాయిలు ఏర్పాటు చేయాలి. తాగునీటి కొరత వేధిస్తోంది. ఇబ్బందులు పడుతున్నాం. **- టి.సుబ్రహ్మణ్యం, స్థానికుడు**, ✔: కుళాయిల ఏర్పాటుకు చర్యలు చేపడతాం. **- వై.సత్యనారాయణ, పంచాయతీ ఈవో**

ఎలమంచిలి, న్యూస్‌టుడే ఎలమంచిలి సైతారుపేట రోడ్డు మలుపులు ఎక్కువగా ఉండటం వల్ల ఇక్కడ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మలుపుల వద్ద వేగనిరోధకాలు వేయించాలి. **- బి.నాగేశ్వరరావు ఎలమంచిలి**, ✔: ఈ ప్రాంతాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం. వేగనిరోధకాలు వేయిస్తాం. ప్రమాదాలకు తావులేకుండా చేస్తాం. **- ఎన్.నర్సింహమూర్తి, డీఈఈ, రహదారులు భవనాల శాఖ**

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గోపాలపురం గ్రామంలో కాలువలు ఎత్తు, పల్లంగా ఉండటంతో మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. **- శ్రీనివాసరావు**, ✔: మురుగు నిలిచిపోకుండా పూడిక తీత పనులు చేపడతాం. **- రాము, డిప్యూటీ ఎంపీడీఓ**

కశింకోట, న్యూస్‌టుడే: జమాదులపాలెంలో ఎంపీపీ పాఠశాల వరకు రోడ్డును నిర్మించే క్రమంలో గుంతలు తవ్వి పనులు పూర్తి చేయకుండా వదిలివేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- శ్రీను, ఆర్.ఎం.పి. వైద్యులు, జమాదులపాలెం**, ✔: ఇటీవల రహదారి పనులు చేపట్టాం. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. **- రామ్మూర్తి నాయుడు, పంచాయతీ కార్యదర్శి**

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే అనకాపల్లి చాకలిపేటలో కల్వర్టు మరమ్మతుకు గురైంది. ఇబ్బందులు పడుతున్నాం. **- సాగర్, అనకాపల్లి**, ✔: కల్వర్టు మరమ్మతులు చేపడతాం. **- గోపాలకృష్ణ, జీవీఎంసీ ఈఈ, అనకాపల్లి**

### తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు

**స్పందనకు వందనం**

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలిలో దెబ్బతిన్న తాగునీటి పైపులకు మున్సిపల్ అధికారులు శుక్రవారం మరమ్మతులు చేపట్టారు. తాగునీరు వృథాగా పోకుండా చర్యలు చేపట్టారు. ఈనెల 19న 'ఈనాడు'లో 'దెబ్బతిన్న పైపులైన్.. వృథాగా తాగునీరు' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సిబ్బందితో పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టారు. ఏఈ గణపతిరావు ఆధ్వర్యంలో పనులు నిర్వహించారు.

### కాలువపై పలకల ఏర్పాటు

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నామవరం వద్ద జాతీయ రహదారికి అనుకుని ఉన్న డ్రైనేజీపై సిమెంట్ పలకలు శిథిలావస్థకు చేరుకోవడంతో తొలగించారు. వీటిని అమర్చాల్సిన అధికారులు మరిచారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన జాతీయ రహదారుల భద్రత అధికారులు కాలువపై సిమెంట్ పలకలు ఏర్పాటు చేయించారు. సమస్య తీరడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.


శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామివారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ ఆహ్వానం (తేది. 21-02-2026 శనివారం)
రాయుడుపేట, బట్లపూడి పంచాయతీ, అనకాపల్లి మండలం & జిల్లా

తేది. 21-02-2026 శనివారం ఉ॥ గం॥ 10.24 ని॥లకు రాయుడుపేట (బట్లపూడి)లో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామివారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుపబడును. కావున భక్తులు యావన్మంది పై కార్యక్రమంలో పాల్గొని, జయప్రదం చేసి, స్వామివారి కరుణ, కటాక్షములకు కృపకు పాత్రులు కాగలరని మనవి చేస్తూ...
అందరికీ ఇదియే మా ఆహ్వానం
పమిడి శ్రీబాలాజీ, అనకాపల్లి
ముమ్మన అప్పారావు
జనసేన నాయకులు
ఆలయ నిర్మాణ దాత, పెదతాడి గ్రామం


(c) eenadu

# నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

## అంగన్‌వాడీ భవన నిర్మాణానికి నిధులు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మంగళాపురం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనం నిర్మాణాన్ని పూర్తి చెయ్యడానికి నిధులు మంజూరయ్యాయి. నిధుల కొరతతో భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ప్లాస్టింగ్, గచ్చులు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి వంటి పనులు పూర్తి చెయ్యాల్సి ఉంది. స్థానికుల విజ్ఞప్తి మేరకు జడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు జిల్లా పరిషత్తు నుంచి రూ. 7.5 లక్షల నిధులు మంజూరు చేయించారు. శుక్రవారం పనులు ప్రారంభించారు. సర్పంచి కంటె సురేఖ, వెంకట్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

**తెరపై ఈనాడు**

**నర్సీపట్నం:** శ్రీకన్య **ఆడి1:** 100 డేస్ లవ్ స్టోరీ, ఒన్ ప్లస్ ఒన్ ఆఫర్, స్కై, అమరావతికి ఆహ్వానం, **ఆడి2:** యుఫోరియా, **ఆడి3:** ఫన్‌కీ, **ఆడి4:** ఓ రోమియో, క్రైం 101. **చోడవరం:** **సాయిలక్ష్మి:** హే భగవాన్, **శ్రీసాయి లక్ష్మి:** ఫిబ్-14, **పూర్ణా:** మన శంకర వరప్రసాద్ గారు

## సాగర సంగ్రామ దీక్షకు మద్దతు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: కాంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ, ఉద్యోగులు శనివారం విశాఖపట్నంలో చేపట్టిన సాగర సంగమ దీక్షకు మద్దతు ఇస్తున్నట్టు పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డీజీనాథ్ తెలిపారు. సీపీఎస్ రద్దు చేయాలని, లేదా ఆమోద యోగ్యమైన పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. పీఆర్‌టీయూ సభ్యులంతా ఆందోళనలో పాల్గొంటారని తెలిపారు. నాయకులు కురస రమణ, ఎ.వరహాలనాయుడు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

## అ-వీ-ఇ-వీ

### ● నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

రోలుగుంట, న్యూస్‌టుడే: స్థానిక విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో కొత్తగా 2 వీసీల నిర్మాణం, పెయింటింగ్ ఇతర పనులు జరుగుతున్నందున 3 హెచ్‌పీ వ్యవసాయ విద్యుత్తు ఉదయం 4 నుంచి 9 గంటల వరకు.. మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 గంటల వరకూ సరఫరా ఉండదని డీఈ ఎస్.రామకృష్ణ తెలిపారు. ఈ కారణంగా రోలుగుంటలోని 33 కేవీ కేంద్రం పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

చీడికాడ, న్యూస్‌టుడే: అప్పలరాజుపురం, ఖండివరం, వీరభద్రపేట, సిరిజాం, మంచాల, కోనాం పంచాయతీలోని అన్ని గ్రామాలకు శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు సరఫరా ఉండదని ఈఈ రామకృష్ణ, ఈఈ వెంకటరావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

### ● రైతులకు గిట్టుబాటు ధర చెల్లింపు

నాతవరం, న్యూస్‌టుడే: రైతుకు గిట్టుబాటు ధర చెల్లింపులు తక్షణం జరిగేలా కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతగా వ్యవహరించిందని జనసేన నియోజకవర్గ బాధ్యులు రాజాన సూర్యచంద్ర పేర్కొన్నారు. ఆయన కార్యకర్తలతో కలిసి చెల్లెలపాలెం, లక్ష్మీపురం గ్రామాల్లోని ధాన్యం పంటను పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులుంటే తెలపాలని కోరారు. కొనుగోలు కేంద్రాలను రైతులకు చేరువ చేయాలని, విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని కోరారు.

### ● సంపద కేంద్రాల్లో పచ్చదనం

మాడుగుల, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ పర్యవేక్షణలో జిల్లాలో సంపద కేంద్రాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రధానంగా ఎక్కడా చెత్త లేకుండా పరిశుభ్రతను మెరుగుపరుస్తూ తడి-పొడి చెత్త సేకరించి వర్మీకంపోస్టు తయారు చేస్తున్నారు. మండలంలోని 29 పంచాయతీల్లో నిర్మించిన సంపద కేంద్రాల్లో వివిధ రకాల పండ్ల చెట్లు, సువాసనలు వెదజల్లే మొక్కలు నాటుతున్నారు. వాటికి ప్రత్యేకించి నీరు పోయకుండా బిందు సేద్యం అమలు చేస్తున్నారు. ఎంపీడీవో కొంకి అప్పారావు తగిన సలహాలిస్తూ కేంద్రాలు మరింత ఆహ్లాదకరంగా తయారయ్యేందుకు కృషి చేస్తున్నారు.

### ● ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

దేవరాపల్లి, న్యూస్‌టుడే : ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమితోపాటు మనిషికి ఎంతో మేలు జరుగుతుందని మండల వ్యవసాయాధికారి వై.కాంతమ్మ పేర్కొన్నారు. వాలాబులో సర్పంచి పోడెల వెంకటలక్ష్మి అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయంపై శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం పూర్తిగా తగ్గిపోతుందన్నారు. ఆ ఎరువులతో పండించే పంట విషపూరితంగా మారుతుందన్నారు. సేంద్రియ ఎరువులతో పండించే పంట తింటే మనిషి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేసి ఇటు భూమితో పాటు మనిషి జీవితానికి భరోసా కల్పించాలని ఆమె కోరారు. నానిబాబు, బుజ్జి, మండల వ్యవసాయ విస్తరణాధికారి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ● ఆకట్టుకున్న లేగ దూడల ప్రదర్శన

నర్సీపట్నం, న్యూస్‌టుడే: చెట్టుపల్లిలో శుక్రవారం లేగ దూడల ప్రదర్శన ఆకట్టుకుంది. ఏడీ రాంబాబు దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి ప్రదర్శనల ద్వారా ఆరోగ్యవంతమైన మేలు రకపు లక్షణాల లేగ దూడలను గుర్తించవచ్చన్నారు. గ్రామ పెద్దలు గజాల సూరిబాబు, మట్లా సతీష్, ఇన్నం రమణ, వైద్యులు పాల్గొన్నారు.

## గ్రామీణ రహదారులకు మంచి రోజులు

### రూ.6 కోట్లతో నిర్మాణాలు

రావికమతం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రహదారులకు మంచి రోజులొచ్చాయి. ఇటీవల వరకు గోతులతో అధ్వానంగా ఉన్న గ్రామీణ రోడ్లు ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్నాయి. ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు వీటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు.

కొత్తకోట-జెడ్.కొత్తపట్నం రోడ్డు అభివృద్ధి పనులు

★ ఈ ప్రాంతంలో కీలకమైన ఆర్ అండ్‌బి పరిధిలోని రావికమతం - ఆర్ఈసీ రోడ్డుతోపాటు పలు గ్రామీణ రోడ్లను మెరుగుపర్చేందుకు వివిధ గ్రాంట్ల కింద రూ.ఆరు కోట్ల నిధులు మంజూరు చేయించారు. బుచ్చెయ్యపేట నుంచి మట్టవానిపాలెం మీదుగా ఆర్ఈసీ రోడ్డు అభివృద్ధికి రూ.2.75 కోట్లు, రావికమతం నుంచి గుడ్డిప వరకు ఆర్ఈసీ రోడ్డుకు రూ.3 కోట్లు, ఉపాధి హామీ పథకంలో రావికమతం నుంచి నాగన్నపాలెం రోడ్డుకు రూ. 50 లక్షలు, మరుపాక నుంచి నాగన్నపాలెంకు రూ.46 లక్షలు, కొత్తకోట నుంచి జెడ్.కొత్తపట్నం (రొచ్చు పనుకు రోడ్డు)కు నాబార్డ్ ఐఆర్‌డీఎఫ్ కింద రూ.70 లక్షలు నిధులు మంజూరు చేయించారు.

**ప్రజల కష్టాలు తీరినట్లే!**

రావికమతం నుంచి గుడ్డిప వరకు రూ. మూడు కోట్లతో ఆరు కి.మీల మేర చేపడుతున్న ఆర్ఈసీ రోడ్డు అభివృద్ధి పనులు ఇప్పటికే మొదలయ్యాయి. కొత్తకోట నుంచి జెడ్.కొత్తపట్నం ప్రత్యామ్నాయ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చినపాచిల నుంచి కొట్నాబిల్లి మీదుగా టి.అర్జాపురం వరకు తారురోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తి కాగా, ఆ రోడ్డుపై గిరిజనులు రాకపోకలు సాగిస్తున్నారు. బుచ్చెయ్యపేట నుంచి ఆర్ఈసీ రోడ్డు, రావికమతం నుంచి నాగన్నపాలెం, మరుపాక నుంచి నాగన్నపాలెం రోడ్డు పనులు త్వరలో మొదలు కానున్నాయి. అధ్వానగా ఉండే గ్రామీణ రోడ్లు తారు రోడ్లుగా అభివృద్ధి చెందనుండటంతో ఇన్నాళ్లు గ్రామీణ ప్రాంత పడిన కష్టాలు తీరినట్టే.

## కల్యాణ మండపం ఎప్పటికి పూర్తి?

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది వెంకటేశ్వరస్వామి కొండపై కల్యాణ మండపం నిర్మాణం అసంపూర్తిగా ఉంది. ఆరేళ్లు గడిచినా పనులు పూర్తి చెయ్యలేదు. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఆలయాల్లో వడ్డాది వెంకటేశ్వరస్వామి ఆలయం ఒకటి. ఇక్కడ ఏటా మార్చిలో స్వామి వారి వార్షిక కల్యాణోత్సవాలు వైభవంగా జరుగుతాయి. ఉమ్మడి విశాఖ జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తారు. భక్తులకు సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈనేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో కల్యాణ మండపం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రూ. 30 లక్షల నిధులు మంజూరు చేశారు. అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న కరణం ధర్మశ్రీ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. కాంక్రీటు స్తంభాలపై స్లాబు వేసి వదిలేశారు. మిగతా పనులు ఇప్పటివరకు పూర్తి చెయ్యలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు పలుమార్లు మండపాన్ని పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. అయినా పనులు పూర్తికాక పోవడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

వడ్డాది కొండపై అసంపూర్తిగా కల్యాణ మండపం

## ఒత్తిడిని నివారించి జ్ఞాపకశక్తిని పెంచుకోవాలి

రోలుగుంట, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే యోగా, ధ్యానం, క్రమశిక్షణ, స్వీయ గౌరవం, ధైర్యం వంటివి అలవర్చుకుంటే ఎన్నో సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ప్రతినిధులు సంజీవరావు, సత్యనారాయణ, విజయ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఆరు నుంచి తొమ్మిది తరగతుల విద్యార్థులకు ప్రత్యేక ధ్యాన తరగతులను నిర్వహించి పలు మెలకువలపై తర్ఫీదునిచ్చారు. తరచూ యోగాను అలవాటుగా మార్చుకుంటే ఏకాగ్రత పెరుగుతుందన్నారు. హెచ్ఎం శేషగిరావు, ఆంగ్ల ఉపాధ్యాయుని నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బాలుర నాటిక ప్రదర్శన

సంప్రదాయ దుస్తులతో బాలికలు

## సందడిగా వార్షికోత్సవం

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం వరహా [illegible] పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వార్షికోత్సవం సందడిగా జరిగింది. ప్రధానోపాధ్యాయుడు వరహామూర్తి ఆధ్వర్యంలో సాయంత్రం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. సంప్రదాయ నృత్యాలు, దేశభక్తి గీతాలు, నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల కమిటీ ఛైర్మన్ మిస్కా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం లెక్కింపు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: బలిఘట్టం బ్రహ్మలింగేశ్వరస్వామి శివరాత్రి హుండీ ఆదాయం శుక్రవారం లెక్కించారు. హుండీ ద్వారా రూ. 82,656, రుద్రాభిషేక టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.61,920, రూ.10 దర్శనం టిక్కెట్ల ద్వారా 24,200 మొత్తం 1,68,776 వచ్చినట్లు ధర్మకర్తల మండలి ఛైర్మన్ గుర్ల శ్రీను తెలిపారు. లెక్కింపులో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఉమాదేవి, ఈవో సాంబశివరావు పాల్గొన్నారు.

### తీరగ్రామాల్లో ఏఎస్పీ పరిశీలన

నక్కపల్లి: తీరప్రాంత గ్రామాల్లో అదనపు ఎస్పీ దేవప్రసాద్, స్టీల్‌ప్లాంట్ కంపెనీ ప్రతినిధులు శుక్రవారం పర్యటించారు. డి.ఎల్.పురం, చందనాడ, అమలాపురం ప్రాంతాల్లో స్టీల్‌ప్లాంటుకు కేటాయించిన భూములను డీఎస్పీ పి.శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. త్వరలో శంకుస్థాపన జరగనున్న నేపథ్యంలో ఇక్కడి పరిస్థితులు తెలుసుకున్నారు. తహసీల్దార్ శ్రీను, సీఐ జి.మురళి, ఎల్.రామకృష్ణ, ఎస్సైలు కె.సన్నిబాబు, సాహిరా అంజుమ్ పాల్గొన్నారు.

### ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ వద్దు

అనకాపల్లి పట్టణం: ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ యోచనను విడనాడాలని అనకాపల్లిలో శుక్రవారం ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు ధర్నా చేపట్టారు. సంఘ అధ్యక్షులు బత్తిన అప్పారావు, పరమేశ్వరరావు మాట్లాడుతూ ఆర్టీసీ ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

దేవరాపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని తెనుగుపూడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని దారపురెడ్డి సన్యాసినాయుడు సమకూర్చారు. ఉప సర్పంచి కె.పెదనాయుడు, ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు కె.వి.రమణ, ఉపాధ్యాయులు కొల్లి శ్రీను, ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, ఆంగ్ల ఉపాధ్యాయుడు పెద్దాడ వెంకటరమణతో పాటు సంతోష్, దేముడునాయుడు తదితరులు పాల్గొన్నారు.

దాత సమకూర్చిన పరీక్షా సామగ్రితో విద్యార్థులు

## సైబర్ నేరాలపై అప్రమత్తం

చోడవరం పట్టణం: సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జోగారావు తెలిపారు. స్థానిక విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు నేరాలపై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ వాట్సప్‌కు వచ్చే లింకులను ఓపెన్ చేసి మోసపోవద్దని సూచించారు. [illegible] ప్రిన్సిపల్ గోవింద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రావికమతం, న్యూస్‌టుడే: తోటకూరపాలెంలో రావికమతం పోలీసులు శుక్రవారం రాత్రి శాంతి భద్రతలు, గంజాయి, మత్తుపదార్థాల వినియోగం, సైబర్ నేరాలపై అక్కడి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. రఘు వర్మ మాట్లాడుతూ హానికర గంజాయి, మత్తు పదార్థాల జోలికి పోరాదని యువతకు సూచించారు. గ్రామంలో శాంతి భద్రతలకు ఎటువంటి భంగం కలగకుండా అందరూ సమన్వయంతో ఉండాలని సూచించారు.

## చిన్నతనం నుంచే పోటీతత్వం పెరగాలి

మాకవరపాలెం, న్యూస్‌టుడే: చిన్నతనం నుంచి విద్యార్థుల్లో పోటీ తత్వం పెరగాలని గౌతమి లలిత కళా శిక్షణ కేంద్రం వ్యవస్థాపకులు రంగారావు అన్నారు. శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఉగాది ముందస్తు ఉత్సవాలు శుక్రవారం ప్రారంభించారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో వివిధ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి శేషగిరి రావు తదతరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలో పాల్గొన్న బాలికలు

అధ్యాపకులతో కలిసి సందర్శనకు వెళ్లిన పీజీ విద్యార్థులు

## పీజీ విద్యార్థుల పరిశ్రమ సందర్శన

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: క్షేత్ర సందర్శనలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ చదువుతున్న విద్యార్థులు శుక్రవారం అచ్యుతాపురంలోని లోటస్ ఫార్మా కంపెనీని సందర్శించారని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. క్షేత్ర పరిశీలనలో ఉత్సాహంగా నేర్చుకుంటారని, అధ్యయనం ద్వారా నైపుణ్యాలు మరింత పెంచుకుంటారని వివరించారు. అధ్యాపకులు లోవరాజు, రమణమ్మ, రాజా పాల్గొన్నారు.

## ఘనంగా నూకాంబికా విగ్రహ ప్రతిష్ఠ

దేవరాపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని కాశీపురంలో నూతనంగా నిర్మించిన నూకాంబిక అమ్మవారి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. భక్తులతో పాటు సర్పంచి వరలక్ష్మి, కాణిపాకం ట్రస్టు బోర్డు సభ్యురాలు చల్లా కృష్ణవేణి, మాజీ మంత్రి బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయ ఛైర్మన్ పాత్రునాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, రావికమతం మండల తెదేపా పరిశీలకుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, తెదేపా సీనియర్ నాయకుడు చల్లా నానాజీ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

అమ్మవారిని దర్శించుకున్న భక్తులు, నాయకులు

### నేడు ఆలయ ప్రారంభం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: చౌడువాడలో రాజి వారి కల్లాల వద్ద నూతనంగా నిర్మించిన మోదమాంబ అమ్మవారి ఆలయం శనివారం ప్రారంభించనున్నారు. విశేష పూజలు, హోమాల అనంతరం విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని అర్చకులు కొర్రా శీనివాసరావు శర్మ తెలిపారు.

★ మేడిచర్లలో గుమ్మాలమ్మతల్లి ఆలయ నిర్మాణం జరుగుతోంది. పాత ఆలయం జీర్ణావస్థకు చేరడంతో రూ. 80 లక్షల మేర చందాలు సేకరించి శ్రమదానంతో కొత్తగా గుడి నిర్మిస్తున్నారు. ఈ పనులు చురుగ్గా జరుగుతున్నాయి.

### వీరాంజనేయ స్వామి తీర్థానికి ఏర్పాట్లు

మాడుగుల, న్యూస్‌టుడే: ఎం.కోటపాడు, ఎం.కె వల్లాపురం గ్రామాల్లో ఈనెల 24న వీరాంజనేయస్వామి తీర్థం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన, సాయంత్రం ఉత్తరాంధ్ర ఎడ్ల పరుగు పందాలు, మహిళలకు ముగ్గుల పోటీ, సైకిల్-బైక్ స్లో పందేలు నిర్వహిస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు.

### నేడు కల్యాణ మండపం ప్రారంభం

మాడుగుల, న్యూస్‌టుడే: మాడుగుల మోదకొండమ్మ ఆలయంపై నిర్మించిన ఏసీ కల్యాణ మండపాన్ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ప్రారంభిస్తారని ఆలయ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని కోరారు.

## శిథిల కల్వర్టులు.. కానరాని రక్షణ గోడలు

రావికమతం, న్యూస్‌టుడే: రహదారులపై శిథిల కల్వర్టులు ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. రావికమతం- కింతలి ఆర్అండ్‌బీ మార్గంలో గుమ్మళ్లపాడు పారమ్మ చెరువు, చినపాచిల పంచాయతీ కార్యాలయం సమీపంలోని భారీ మలుపు దగ్గర కల్వర్టుకు రెండువైపులా కట్టిన రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. దీంతో వాహనదారులు ప్రమాదాలు బారిన పడుతున్నారు. కవగుంట, బుడ్డిబంద, కేబీపీ అగ్రహారం దగ్గర కల్వర్టులు శిథిలమయ్యాయి. చినపాచిల- కొమిర రోడ్డులో ఎర్రిగెడ్డపై బ్రిడ్జి రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. దొండపూడి- కల్యాణపులోవ మార్గంలో జెడ్.కొత్తపట్నం, చీమలపాడు, ములకలాపల్లి, జెడ్.జోగింపేట తదితర ఎనిమిది కల్వర్టులు శిథిలావస్థకు చేరాయి. ఆర్ఈసీ రోడ్డు మార్గంలో పిల్లవానిపాలెం, గుడ్డిప, తట్టబంద తదితర చోట్ల కల్వర్టులు పాడయ్యాయి. కల్వర్టులకు ఇరువైపులా రక్షణ గోడలు ఏర్పాటు చేసి, ప్రమాదాలు నివారించాలని వాహన చోదకులు కోరుతున్నారు.

చినపాచిలలో కల్వర్టుపై కనిపించని రక్షణ గోడలు

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

గొలుగొండ, న్యూస్‌టుడే: ఏటిగైరంపేట శివారు ముంగ్ర రపాలెంలో శ్మశానానికి సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. అయిదు లక్షలు విడుదలయ్యాయి. ఏళ్ల తరబడి సరైన దారి లేక మృతదేహాలు తరలించేందుకు కుటుంబ సభ్యుల తోపాటు బంధు, మిత్రులు నరకం చూసేవారు. పల్లెపండగ సందర్భంగా స్థానికులు సమస్యను శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన నిధులు మంజూరు చేయించారు. కూటమి నేతలు శుక్రవారం పనులు ప్రారంభించారు. స్థానిక సర్పంచి రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు కాంతమ్మ పాల్గొన్నారు.

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం జైతవరంలో శుక్రవారం డ్రైనేజీ నిర్మాణ పనులను ఎంపీపీ కురచా జయమ్మ ప్రారంభించారు. రూ. 3 లక్షల నిధులతో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. సర్పంచి కోడూరు సత్యవతి, ఉప సర్పంచి చైతన్య, పాలసంఘం అధ్యక్షుడు రెడ్డి బలరాం, నాయకులు రామకృష్ణ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సహకార ఉద్యోగుల సమ్మె

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: పీఏసీఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ సహకార సంఘం ఐక్యవేదిక కన్వీనర్ జగన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చోడవరం శాఖ వద్ద బ్రాంచి పరిధిలో 13 సంఘాల సిబ్బంది సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసం గత ఏడాది డిసెంబరు ఆరో తేదీ నుంచి దఫదఫాలుగా నిరసనలు చేపడుతున్నట్లు తెలిపారు. ధర్నాలో డిమాండ్ల పరిష్కారం కోసం నినాదాలు చేశారు. ఇందిరాపార్క్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు.

చోడవరంలో ఉద్యోగుల దీక్ష

కె.కోటపాడు, న్యూస్‌టుడే: సహకార ఉద్యోగుల సమ్మె కొనసాగుతోంది. ఈ కారణంగా కె.కోటపాడు, చౌడువాడ, ములకలాపల్లి సహకార సంఘ కార్యాలయాలు శుక్రవారం మూతపడ్డాయి. తమ డిమాండ్లను నెరవేర్చేవరకు సమ్మె కొనసాగుతుందని ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. కె.కోటపాడు డి.సి.సి.బి. బ్రాంచి వద్ద శనివారం కె.కోటపాడు, దేవరాపల్లి, సబ్బవరం మండలాలకు చెందిన సహకార సంఘాల ఉద్యోగులు ధర్నా జరుగుతుందని సీఈఓ ఈశ్వరరావు తెలిపారు.

## భూ సమస్యలపై అలసత్వం సహించం

అనకాపల్లి, న్యూస్‌టుడే: భూసమస్యలపై అలసత్వం వహిస్తే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనకాపల్లి మండలం పాపయ్యపాలెంలో రహదారులు, కాలువలు నిర్మించాలని, కశింకోట మండలం జెట్టపురెడ్డితునిలో ఇంటిపై ఉన్న విద్యుత్తు తీగలు సరిచేయాలని వినతులు అందజేశారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, డాక్టర్ కె.నారాయణరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, బీఎస్ఎంకే జోగినాయుడు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న పీలా

## జనసేన నేత మృతి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పెదమదిన సర్పంచి కొల్లిమళ్ల ధనలక్ష్మి భర్త, జనసేన నాయకుడు వెంకటరమణ శుక్రవారం మృతిచెందారు. ఆయన కుటుంబం భువనేశ్వర్‌లో స్థిరపడింది. మొదట్లో వైకాపాలో ఉండేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇటీవల జనసేన పార్టీలో చేరారు. నెలరోజుల నుంచి భువనేశ్వర్‌లో కుటుంబం దగ్గర ఉంటున్న ఆయన అక్కడే ఆరోగ్య పరిస్థితి విషమించి చనిపోయారు. పెదమదినలో శనివారం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. కేవీఆర్ మృతిపట్ల చోడవరం జనసేన ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## కొనసాగుతున్న సహకార ఉద్యోగుల సమ్మె

## చిరు ధాన్యాల వినియోగంతో ఆరోగ్యం

పాయకరావుపేట: చిరు ధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలని కృషి విజ్ఞానకేంద్రం గృహ విజ్ఞానశాస్త్రవేత్త ఎస్.మీనాక్షి సూచించారు. పట్టణంలోని తాండవ రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో చిరుధాన్యాలతో ఆహార పదార్థాల తయారీ, ఆరోగ్య పరిరక్షణపై మహిళలకు శిక్షణ ఇచ్చారు. చిరుధాన్యాల వినియోగంతో ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవచ్చని వివరించారు. ప్రొటీన్ పౌడర్‌ను ప్రతిరోజూ వాడాలని చెప్పారు. రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంచుతుందని పేర్కొన్నారు. సంస్థ సీఈఓ జీవీవీ సత్యనారాయణ, డైరెక్టర్ పి.సూర్యనారాయణ, సమన్వయకర్త పీవీ కృష్ణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

| | |
|---|---|
| నర్సీపట్నం - 80085 74743 | చోడవరం - 80085 74732 |
| మాడుగుల - 80085 74740 | చీడికాడ - 80085 74742 |

గొలుగొండ, న్యూస్‌టుడే: ఆరిలోవ అడవికి సమీపంలో రాజులబాబు గుడి దరి ప్రధాన రహదారి మధ్య కల్వర్టుకు అప్రోచ్ ఓ వైపు కుంగిపోయింది. రాత్రిపూట ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు అప్రోచ్ గోతుల్లో ప్రమాదాలకు గురవుతున్నాయి. – **రాధాకృష్ణ, సామాజిక కార్యకర్త**

✔: వాహన చోదకుల ఫిర్యాదు మేరకు అక్కడ సమస్యను గుర్తించాం. ఇప్పటికే గోతులు పూడ్చే పనులు ఆరంభించాం. తక్షణమే అప్రోచ్ గోతులను కప్పించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడతాం. – **ప్రసాదరావు, జేఈ, ర.భ.శా.**

కె.కోటపాడు, న్యూస్‌టుడే: చోడవరం నుంచి కె.కోటపాడు, పాతవలస, కొత్తవలస మీదుగా విజయనగరం వరకు ఆర్టీసీ బస్సు నడపండి. – **రాధాకృష్ణ, కె.కోటపాడు**

✔: మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానించి ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తాం. – **రెడ్డి జగన్మోహన్, ఎంపీపీ, కె.కోటపాడు**

## స్పందనకు వందనం

### స్తంభం సరి చేశారు

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేట దరి వ్యవసాయ పొలాల్లో వాలిన విద్యుత్తు స్తంభంతోపాటు వేలాడే తీగలు ప్రమాదకరంగా మారాయి. పొలంలో పని చేసే సమయంలో ఈ తీగలు తగిలితే ప్రాణాలు పోతాయని రైతులు ఆందోళనలో ఉండేవారు. దీనిపై ఈ నెల అయిదున 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో చిత్రవార్త ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్తు శాఖ సిబ్బంది వాలిన స్తంభం, వేలాడే తీగలు సరిచేశారు.

## విద్యుదాఘాతంతో లారీ డ్రైవర్ మృతి

రావికమతం, న్యూస్‌టుడే: సరుగుడు లోడుతో వెళ్తున్న లారీకి మండలంలోని గొంప వద్ద విద్యుత్తు తీగలు తగలడంతో షాక్ కొట్టి డ్రైవర్ మృతి చెందాడు. శుక్రవారం ఈ ఘటన చోటు చేసుకుంది. మృతిచెందిన లారీ డ్రైవర్ నేపాల్ దేశానికి చెందిన **పారాదీప్** (55)గా పోలీసులు గుర్తించారు. ఎస్ఐ రఘు వర్మ, స్థానికుల కథనం ప్రకారం.. నేపాల్ దేశానికి చెందిన పారాదీప్‌కు వివాహం కాలేదు. చాన్నాళ్ల క్రితం పెందుర్తి వచ్చి సొంతంగా లారీ నడుపుకొంటున్న సాలాపు సముద్రం దగ్గర క్లీనర్‌గా చేరాడు. డ్రైవింగ్ నేర్చుకుని లారీని కూడా నడిపేవాడు. సరుగుడు కలప తీసుకెళ్లేందుకు శుక్రవారం లారీ యజమానితో కలిసి గొంప వచ్చాడు. చెట్టువాని చెరువు దగ్గర కూలీలు లారీకి సరుగుడు కలప లోడుచేశారు. లారీకి ఇరువైపులా సపోర్టుగా పెట్టిన సరుగుడు కర్రలు ఎత్తుగా ఉండటంతో తట్టబందలోని కోయిస్తానని చెప్పి లారీని చోరువులోంచి రోడ్డు పైకి తీసుకొస్తున్నాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న విద్యుత్తు లైన్‌లోని తీగలు తగలగా కిందకు దిగి వాటిని తప్పించే ప్రయత్నం చేశాడు. తీగలు తగిలి షాక్‌కు గురై మృత్యువాత పడ్డాడని ఎస్ఐ చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు. లారీ యజమాని సముద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వర్మ తెలిపారు.

## బాల్య వివాహాలతో అనర్థాలు

గొలుగొండ, న్యూస్‌టుడే: చిన్న వయస్సులో వివాహం చేయడం వల్ల బాలికల భవిష్యత్తుకు తీరని నష్టం వాటిల్లుతుందని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సత్యవతి అన్నారు. ఏటిగైరంపేట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించి కిశోర బాలికల తల్లులతో మాట్లాడారు. ఇటువంటి దురాచారం రూపు మాపేందుకు అందరూ సహకరించాలని కోరారు.

చినపాచిలలో అంగన్‌వాడీల ర్యాలీ

రావికమతం: బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రజలంతా సహకరించాలని కోరుతూ సీడీపీవో మంగతాయారు, సూపర్‌వైజర్లు సెక్టార్ల వారీగా పాఠశాల విద్యార్థులు, కిశోర బాలికలు, తల్లులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. రావికమతం, కొత్తకోట సెక్టార్ల సూపర్‌వైజర్లు రాజరాజేశ్వరి, బేగం ఆధ్వర్యంలో ర్యాలీలు చేశారు. చినపాచిలలో సచివాలయం కార్యదర్శి హరిప్రసాద్, మహిళలు పాల్గొన్నారు.

రోలుగుంట, న్యూస్‌టుడే: బాల్య వివాహాల సంస్కృతిని అరికట్టాలని ఐసీడీఎస్ సూపర్‌వైజరు ఎస్.కె. గౌహరున్నీసా పేర్కొన్నారు. బుచ్చెంపేట సెక్టారు పరిధిలో నిండుగొండ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవివర్మతోపాటు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరాపల్లి, న్యూస్‌టుడే : బాల్య వివాహాలను అరికట్టినప్పుడే బాలికల మనుగడకు భరోసా కలుగుతుందని మామిడిపల్లి సర్పంచి సూరినాయుడు పేర్కొన్నారు. మహిళలు, పెద్దలు ప్రతిజ్ఞ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎన్.కల్యాణి పాల్గొన్నారు.

చోడవరం గ్రామీణం: గవరవరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు ర్యాలీ నిర్వహించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఆడపిల్లలకు 18, మగవారికి 21ఏళ్లు వచ్చిన తరువాతే వివాహం చేయాలన్నారు. గ్రామ పెద్దలు అప్పలనాయుడు, పల్లా అప్పారావు, నానాజీ, శాంతిప్రియ పాల్గొన్నారు.

(c) eenadu

# పెందుర్తి

**తెరపై ఈనాడు**
లక్ష్మీకాంత్
స్క్రీన్-1: హే బల్వంత్
స్క్రీన్-2: ఆల్ఫా

## నేడు ఎమ్మెల్యే పర్యటన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలోని పలుగ్రామాల్లో శనివారం ఉదయం 9గంటల నుంచి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు పర్యటిస్తారని కూటమి నాయకులు బొద్దపు శ్రీనివాసరావు, నగిరెడ్డి చిన్నారావు తెలిపారు. రూ.4.40 కోట్లతో చేపడుతున్న జాజులవానిపాలెం-దళాయిపాలెం రహదారి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం లంకెలపాలెం పైవంతెన, లంకెలపాలెం-పెదముషిడివాడ రహదారి పరిశీలిస్తారన్నారు.

## ఏయూ ప్రతిష్ఠ.. అందరి బాధ్యత

అల్లిపురం, న్యూస్‌టుడే : ఏయూలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను శాంతింపజేసి, వర్సిటీలో ప్రశాంత వాతావరణం తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందని పలువురు వక్తలు సూచించారు. డాబాగార్డెన్స్ దరి అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం విద్యార్థి, యువజన, దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడారు. వర్సిటీలో జరిగిన గొడవలపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించాలని కోరారు. వెంటనే బాధ్యులపై చర్యలకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

**80085 74978** సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ-భరణికం మార్గంలో వీధిదీపాలు లేక రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. –నాయుడు, పరవాడ ✓: మీప్రాంతంలో త్వరలో వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు చేపడతాం. – మల్లికార్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో, పరవాడ

వేపగుంట, న్యూస్‌టుడే: ?: కృష్ణానగర్ ఎస్ఎస్ఎస్ కాలనీలోని కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్వాసన వెంటాడుతోంది. –శ్రీనివాసరావు. ✓: వెంటనే పరిశీలించి కాలువలు శుభ్రం చేయిస్తాం. – ప్రసాదరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

## మాతృ భాషను కాపాడుకుందాం..

పరవాడ, న్యూస్‌టుడే

**అమ్మ భాషను కాపాడుకోవడానికి అందరూ ముందుకు రావాలని పలువురు రచయితలు అంటున్నారు. అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా పలువురి మనోగతం వారి మాటల్లోనే..**

■ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నతస్థానాల్లో చూడాలనుకుంటారు. ఆ కల నిజం కావాలంటే ప్రాథమిక స్థాయిలోనే మాతృ భాష పట్ల గట్టి పునాదులు వేసుకోవాలి. అందుకే విద్యార్థులు సులువుగా నేర్చుకునేందుకు గతేడాది తెలుగు పదావళి పేరిట పుస్తకం రాశా. వెయ్యి పుస్తకాలు అచ్చు వేయించి సహచర ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉచితంగా అందించా. నేను పనిచేసే పాఠశాలల్లో విద్యార్థులకు శతక, నీతి పద్యాలు నేర్పించడమేకాక బారిష్టర్ పార్వతీశం వంటి ఏకపాత్రాభినయం వారితో చేయించా. మన పూర్వీకులు తెలుగుభాషకు ఎంతో ప్రాధాన్యమిచ్చారు. దాన్ని మనమూ కొనసాగించాలి. – కొరుపోలు గంగాధరరావు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, బావడుపాలెం

■ అన్యభాషా వ్యామోహంతో తెలుగు భాషకు ప్రాముఖ్యత తగ్గుతోంది. నేను సెకెండరీ గ్రేడ్ ఉపాధ్యాయినిగా పని చేసినపుడు అచ్యుతాపురం మండల కోఆర్డినేటర్‌గా విధులు నిర్వర్తించా. ఆ సమయంలో ఎన్నో స్వీయ రచనలతో పాటు విద్యార్థులతో బాల సాహిత్యాన్ని ప్రోత్సహించా. వారి రచనలు సర్వశిక్షా అభియాన్ బాలల కథల పుస్తకంలో ప్రచురితమయ్యాయి. ప్రస్తుతం రాంబిల్లి మండలం పంచదార్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నా. విద్యార్థులు మాతృ భాషపై పట్టు సాధించాలని తెలుగు రచనా ప్రవృత్తితో పద్య పఠనం, పాటలు, వ్యాసరచన, వక్తృత్వ, ఏక పాత్రాభినయం పోటీలు నిర్వహించా. వందలాది సాహితీ వేదికల్లో పాల్గొన్నా. నా కవితా రచనలకు పురస్కారాలతో పాటు కవితా శిరోమణి తదితర బిరుదులు అందుకున్నా. తెలుగు వెలుగులు జగతిలో నింపుదాం...కాపాడుదాం. – ఎన్.ఎన్.ఎస్.వరలక్ష్మి, ఆంగ్ల ఉపాధ్యాయిని

■ పరవాడ పీహెచ్‌సీలో పనిచేస్తున్నా. తెలుగుభాష అంటే ప్రాణం. సాహిత్యాంజలి సంస్థ ద్వారా ఎన్నో సాహితీ కార్యక్రమాలు, మాతృ భాష పరిరక్షణ ఉద్యమాలు చేపట్టా. తెలుగును విస్మరిస్తే తల్లిని మరిచినట్లే. ప్రయివేటు పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం బోధిస్తున్నందున అక్కడి విద్యార్థులు తెలుగుకు దూరమవుతున్నారు. తెలుగును అన్ని పాఠశాలల్లో తప్పనిసరి చేయాలి. గతంలో ప్రపంచ మహాసభలకు హాజరయ్యా. నన్నయ విశ్వవిద్యాలయం నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొన్నా. నా రచనలకు వేర్వేరు సంస్థల నుంచి కవితారంజని, సాహిత్యశ్రీ, కవితశ్రీ, సాహితీ కళారత్న, తెలుగుతేజం అవార్డులు లభించాయి. – ఎంఎస్ఎస్ సాయిరాం, సీహెచ్‌వో, పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

## అందుబాటులోకి ఉచిత అంబులెన్స్ సేవలు

వాహనాన్ని ప్రారంభిస్తున్న పీలా గోవింద సత్యనారాయణ, తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: స్థానిక సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్సు సేవలు శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. సంబంధిత వాహనాన్ని ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీయూఎఫ్ఐడీసీ) ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ట్రస్ట్ అధ్యక్షుడు దాడి శ్రీను ఆధ్వర్యంలో పేదలకు ట్రస్ట్ అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. డీఆర్‌సీ ట్రస్ట్ అధ్యక్షుడు దాడి రమణచిట్టి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.చంద్రశేఖర్, లయోలా వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు దొడ్డి ప్రకాశరావు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పైడిమాంబ ఉత్సవాలకు ఏర్పాట్లు

పరవాడ, న్యూస్‌టుడే: ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు జరగనున్న పరవాడ పైడిమాంబ అమ్మవారి వేడుకలకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. గ్రామంలో ప్రత్యేక దీపాలంకరణ చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో ఉత్సవాలకు తరలి రానుండడంతో ఆలయం వద్ద టెంట్లు, క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా పౌరాణిక నాటకాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వేడుకలను అందరూ విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులు కోరారు.

## అ వీ ఇ వీ

మాట్లాడుతున్న వైద్యాధికారిణి ఆశ

### వ్యాధులపై అవగాహన

సబ్బవరం, న్యూస్‌టుడే: బాలికల్లో వచ్చే వివిధ వ్యాధులపై సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్‌సీ వైద్య సిబ్బంది సహకారంతో ఈ సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి.శంకర్, పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ ఆశ మాట్లాడారు. విద్యార్థినులు ఆరోగ్యకరమైన జీవన శైలి పాటించాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

### డీఆర్పీ పోస్టులు అమ్మేశారా..?

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మెప్మా ఆధ్వర్యంలోని మహా విశాఖ నగర పాలక సంస్థ డీఆర్పీ (డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్) పోస్టుల నియామకం రహస్యంగా చేపట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నెలకు రూ.25 వేల వేతనం కావడంతో, ఒక్కో పోస్టును రూ.3 లక్షలకు విక్రయించినట్లు సమాచారం. జీవీఎంసీ పరిధిలో అర్హులు చాలా మంది ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా నియమించిన డీఆర్పీలకు జోన్లు కూడా కేటాయించారు. వాస్తవంగా ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసి, అర్హులైన వారికి పరీక్ష నిర్వహించాలి. కాని జీవీఎంసీ యూసీడీ విభాగంలో పని చేస్తున్న ఓ ఉద్యోగి మొత్తం వ్యవహారం నడిపి, డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఆయా నియామకాలపై కమిషనర్ విచారణ చేయించి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### ఏయూలో ఆగని నిరసనలు

ఏయూప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థుల మధ్య నెలకొన్న వివాదాలకు సంబంధించి నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. శుక్రవారం అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో ఏయూ పరిపాలన భవనం వద్ద, ప్రధాన గేటు వద్ద ఆందోళనలు నిర్వహించారు. ఈనెల 17న జరిగిన ఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్సిటీ వీసీతో పాటు, పలువురి ఆచార్యులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఏబీవీపీ ప్రతినిధులు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబును కలిసి వివిధ అంశాలపై ఫిర్యాదు చేసి, కొన్ని ఆధారాలు అందించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ... అన్ని అంశాలను డిసిప్లినరీ కమిటీతో చర్చించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకట గోపి మాట్లాడుతూ... ఏయూ ఆర్ట్స్ కళాశాలలో కరపత్రాలు పంపిణీ చేసిన 8 మంది విద్యార్థులను ఏయూ సెక్యూరిటీ డీన్ ఆశ ఇమ్మాన్యుయేల్ రాజు గుర్తించారని, వారిపైనా తగిన చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్‌ను కోరారు.

### చేపల వేటకు పాస్‌ల జారీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : సముద్ర జలాల్లోని ప్రత్యేక ఆర్థిక మండలి పరిధిలో చేపలవేట చేయడానికి వీలుగా కేంద్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో బోటు యజమానులకు యాక్సెస్ పాస్‌లు జారీ చేస్తున్నారు. గుజరాత్ రాష్ట్రంలోని వీరావల్ హార్బర్ ఏరియాలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాస్‌లు విడుదల చేశారు. కార్యక్రమానికి ఏపీ మరపడవల ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు హాజరై యాక్సెస్ పాస్ తీసుకున్నారు. సముద్ర జలాల్లో మత్స్యవేటకు సంబంధించి ఇటీవల కేంద్ర మత్స్యశాఖ కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టింది. ఆ మేరకు పాస్ ఉంటేనే వేటకు అనుమతి ఉంటుందని మత్స్యశాఖ విశాఖ జిల్లా జేడీ పి.లక్ష్మణరావు తెలిపారు.

## శిథిల ట్యాంకుతో భయం..భయం

పరవాడ, న్యూస్‌టుడే

పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ జాలరిపేటలో శిథిలావస్థలో ఉన్న మంచినీటి ట్యాంకు స్థానికులను భయపెడుతోంది. ఇక్కడి ప్రజలకు తాగునీరు సరఫరా చేసేందుకు రెండు దశాబ్దాల క్రితం దీన్ని నిర్మించారు. ఇది శిథిలావస్థకు చేరుకోవడంతో కొన్నాళ్లుగా నిరుపయోగంగా ఉంది. ట్యాంకు, మెట్ల మార్గం నుంచి పెద్ద ఎత్తున పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటకు దర్శనమిస్తున్నాయి. దీన్ని ఆనుకుని ఉన్న సామాజిక భవనం వద్ద పిల్లలు నిత్యం ఆడుతున్నందున స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీనితోపాటు నివాసాల సమీపంలో ఇది ఉండడంతో భయాందోళనకు తప్పడం లేదని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## సీఎస్ఆర్ నిధులతో చేపల మార్కెట్ షెడ్లు

పరవాడ, న్యూస్‌టుడే

మండల కేంద్రం పరవాడ సంతబయలు సులభ్ కాంప్లెక్స్ సమీపంలో చేపలమార్కెట్ కోసం చేపడుతున్న షెడ్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటివరకు ఇక్కడ సరైన షెడ్లు లేకపోవడంతో కొన్నేళ్లుగా వ్యాపారులు ఎండకు, వానకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటిని దృష్టిలో పెట్టుకుని షెడ్ల నిర్మాణానికి రాంకీ ఫౌండేషన్ యాజమాన్యం ముందుకొచ్చి సీఎస్ఆర్ నిధులు రూ.10లక్షలు వెచ్చించింది. ప్రస్తుతం ఆ పనులు చివరి దశకు చేరుకున్నాయి. కొద్దిరోజుల్లో వీటిని పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ శ్రీకాంత్, సర్పంచి సిరిపురపు అప్పలనాయుడు పేర్కొన్నారు.

## విద్యుత్ స్తంభం తొలగించకుండా నిర్మాణమా..

వేపగుంట, న్యూస్‌టుడే

జీవీఎంసీ ఇంజినీరింగు విభాగం ప్రణాళిక లేకుండా పనులు చేపడుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. పురుషోత్తపురం జీవీఎంసీ లేఅవుట్‌లో విద్యుత్ స్తంభాన్ని తొలగించకుండా రోడ్డు పనులు చేపడుతున్నారని కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి అసలు పర్యవేక్షణ ఉంటుందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ఈ రహదారికి మోక్షమెప్పుడో?

సబ్బవరం, న్యూస్‌టుడే

సబ్బవరం మండలం టెక్కలిపాలెం-నాయనమ్మపాలెం గ్రామాల మధ్య నిర్మించిన రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరింది. సుమారు పదేళ్ల క్రితం ఈ రహదారి నిర్మించారు. ఒక్కసారి కూడా మరమ్మతులు చేపట్టకపోవడంతో పూర్తిగా దెబ్బతిని పాదచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి వేళ ఈ మార్గంలో రాకపోకలు చేసేటప్పుడు స్థానికులు భయపడుతున్నారు. అధికారులు స్పందించి తగిన మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



## వేంకటాద్రిపై ప్రత్యేక పూజలు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువైన శ్రీనివాసుని ఆలయంలో శుక్రవారం విశేష వైదిక కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. అర్చకులు వేకువజామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు నిర్వహించాక పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో విశేష స్నపన తిరుమంజనం చేపట్టారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూపదీప సేవలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న ఫాల్గుణ పక్షోత్సవాలను పురస్కరించుకుని మహాలక్ష్మీ అమ్మవారికి శ్రీసూక్త సహిత కుంకుమార్చన చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక అష్టలక్ష్మీ స్తోత్ర పారాయణం చేశారు. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు భక్తులను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

శ్రీనివాసుడికి తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకుడు

సామూహిక పారాయణంలో పాల్గొన్న భక్తులు

## గుడి ప్రధాన ద్వారం ప్రతిష్ఠాపన

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట-పాతగోశాల బీఆర్టీఎస్ ప్రధాన రహదారిలో కొత్తగా నిర్మించిన కనకదుర్గమ్మ ఆలయానికి ప్రధాన ద్వారం ప్రతిష్ఠాపన కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, స్థానిక పెద్దల ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆలయానికి సుమారు రూ.8లక్షలతో గ్రానైట్ ద్వారాన్ని చేయించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో బల్ల శ్రీనివాసరావు దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ★ వేపగుంట సమీప వరలక్ష్మీనగర్ కొండపై గల శిరిడి సాయి ఆలయ ప్రాంగణంలో వారాహి మాత ఆలయ శంకుస్థాపన ఈనెల 21న జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది. ఉదయం 10.29 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## కనులపండువగా ఊరేగింపు

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణం నుంచి స్వామివారి శేషవాహన ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. 21న సుదర్శన హోమం తదితర కార్యక్రమాలు జరుగుతాయని అర్చకులు తెలిపారు.

## వేడుకగా అమ్మవార్ల తిరువీధి

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం అమ్మవార్ల తిరువీధి వేడుకగా జరిపారు. చతుర్భుజ తాయార్, స్వర్ణలక్ష్మి అమ్మవార్లను అర్చకులు శోభాయమానంగా అలంకరించి చిన్న తొళక్కియాన్ పల్లకిలో కొలువుదీర్చారు. పండితుల వేద పారాయణాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ బేడా మండపంలో తిరువీధి నిర్వహించారు. అనంతరం సింహవల్లీ తాయార్ సన్నిధిలో కుంకుమార్చన చేపట్టారు.

## హెల్మెట్‌తో ప్రాణాలకు రక్షణ

పరవాడ, న్యూస్‌టుడే: ద్విచక్రవాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని తద్వారా ప్రాణాలకు రక్షణ ఉంటుందని పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ అన్నారు. పరవాడ ఫార్మాసిటీలోని రక్షిత్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీలో శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ప్రాధాన్యతపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లికార్జునరావు, రక్షిత్ ఫార్మా జీఎం దొర, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ విష్ణుస్వరూప్

## 25న ఆలయ ప్రారంభోత్సవం

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్ పురం గ్రామంలో కొత్తగా నిర్మించిన అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం ఈ నెల 25న ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు వైదిక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. 22న విగ్రహాల తిరువీధి, 23న గోపూజ, హోమం, అధివాస పూజలు, 24న ధాన్యాధివాసం తదితర పూజలు జరుగుతాయన్నారు. 25న ఉదయం 10.06 గంటలకు విగ్రహాల ప్రతిష్ఠాపన జరుగుతుందని తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్నసమారాధన, రాత్రి 7గంటలకు గిరిజా కల్యాణం జరుగుతాయని వివరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## తానాంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం తానాం గ్రామంలో పరదేశిమాంబ ఉత్సవాలను పురస్కరించుకుని ఆర్.జి.కె.యూత్, తెలుగు యువత సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మండల స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఏర్పాటు చేశారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఈ పోటీలను ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు. తొలుత సీఐ మల్లికార్జునరావు, ఎమ్మెల్యే బండారు కాసేపు ఆడి యువతలో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రొంగలి గోపాలకృష్ణ, రొంగలి సునీత, చీపురుపల్లి శ్రీను, ధనలక్ష్మి, అట్టా సన్యాసిఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రిబ్బన్ కత్తిరించి పోటీలను ప్రారంభిస్తున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు

తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో ప్రేమకుమార్

## డీఈవో జడ్పీ పాఠశాల సందర్శన

వేపగుంట, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యారా? అని డీఈవో ఎన్.ప్రేమకుమార్ విద్యార్థులను ప్రశ్నించారు. వేపగుంట జడ్పీ పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ మేరకు పదోతరగతి విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై ఆరా తీశారు. ప్రధానోపాధ్యాయిని కమలకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నగర పరిశుభ్రతకు కృషి

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: 'ప్రామిస్ ఫర్ క్లీన్ వైజాగ్'పై శుక్రవారం నరవ జడ్పీ పాఠశాల ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సచివాలయ కార్యదర్శులు మాట్లాడారు. నగర పరిశుభ్రతకు సంబంధించిన వివిధ అంశాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణ

## 28 వరకు 'సెక్షన్-30' అమలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగరంలో ప్రముఖుల పర్యటన దృష్ట్యా ఎక్కడా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకుండా ఈనెల 28 వరకు సెక్షన్-30 (ఏపీ పోలీస్ యాక్ట్, 1861) అమల్లో ఉంటుందని ఏసీపీ కె.లక్ష్మణమూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్, జిల్లా పరిషత్, రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, ఏయూ, జగదాంబకూడలి, సిరిపురం తదితర ప్రాంతాల్లో ఎక్కడా అనుమతి లేకుండా ఊరేగింపులు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యుదాఘాతంతో లారీ డ్రైవర్ మృతి

మృతుడు పారాదీప్

రావికమతం, న్యూస్‌టుడే: సరుగుడు లోడుతో వెళ్తున్న లారీకి మండలంలోని గొంప వద్ద విద్యుత్తు తీగలు తగలడంతో షాక్ కొట్టి డ్రైవర్ మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడు నేపాల్ దేశానికి చెందిన పారాదీప్ (55)గా పోలీసులు గుర్తించారు. రావికమతం ఎస్ఐ రఘువర్మ, స్థానికుల కథనం ప్రకారం.. పారాదీప్‌కు వివాహం కాలేదు. చాన్నాళ్ల క్రితం పెందుర్తి వచ్చి లారీ యజమాని సాలాపు సముద్రం దగ్గర క్లీనర్‌గా చేరాడు. ఒంటరిగా ఉంటాడు. డ్రైవింగ్ నేర్చుకుని లారీ కూడా నడుపుతాడు. సరుగుడు కలప తీసుకెళ్లేందుకు శుక్రవారం లారీ యజమానితో కలిసి గొంప గ్రామానికి వచ్చాడు. చెట్టువాని చెరువు దగ్గర కూలీలు లారీకి సరుగుడు కలప లోడు చేశారు. లారీకి ఇరువైపులా సపోర్టుగా పెట్టిన కర్రల ఎత్తు ఎక్కువగా ఉండడంతో తట్టబందలోని తూనిక కాటా వద్ద వాటిని కోయిస్తానని చెప్పి లారీని చెరువులోంచి రోడ్డుపైకి తీసుకొస్తున్నాడు. ఆ సమయంలో అక్కడి విద్యుత్తు తీగలు తగిలాయి. వాటిని తప్పించే ప్రయత్నంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## నేటి నుంచి సౌత్‌జోన్ చదరంగం పోటీలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్(ఏఐయూ) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల చదరంగం పోటీలు నిర్వహించనున్నారు. గీతంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను గీతం క్యాంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్ కార్తిక్ వెల్లడించారు. దక్షిణ భారతదేశంలోని 80 యూనివర్సిటీల నుంచి 400 మంది క్రీడాకారిణులు పోటీల్లో తలపడతారన్నారు. అత్యధికంగా కర్ణాటక నుంచి 31 జట్లు, తమిళనాడు 19, ఆంధ్రప్రదేశ్ 19, తెలంగాణ 8, కేరళ 7, పుదుచ్చేరి నుంచి 2 జట్లు పాల్గొననున్నాయన్నారు. పోటీలకు చీఫ్ ఆర్బిట్రేటర్‌గా జి.వి.కుమార్ వ్యవహరిస్తారన్నారు.

### 22 నుంచి మండలస్థాయి వాలీబాల్..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పైడిమాంబ పండగ సందర్భంగా స్థానిక జడ్పీ అతిథిగృహం వద్ద ఈనెల 22వ తేదీ నుంచి మండలస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేత జట్లకు నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేస్తామన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 21వ తేదీ లోగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.



(c) eenadu

# నేటి నుంచి గవిమఠం ఉత్సవాలు

ప్రధాన వీధిలో ఏనుగు సందడి

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఆధ్యాత్మికంగా ఎంతో చరిత్ర కలిగిన ఉరవకొండ గవిమఠం చంద్రమౌళేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభం కానున్నాయి. ఏపీ, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు తరలి రానున్నారు. 21న శనివారం కంకణధారణ.. 24న వీరభద్రస్వామి చెన్నబసవ రాజేంద్రస్వామి అడ్డపల్లకీ ఉత్సవం, 25న బసవేశ్వర వాహనంపై చంద్రమౌళీశ్వరుడు భక్తులకు దర్శనం. 26న మహారథోత్సవం.. ఈ వేడుకలో కీలకమైన ఏనుగు గజలక్ష్మిని కర్ణాటకలోని తుమకూరు నుంచి తీసుకువచ్చారు. రథం ఎక్కడ ఆగినా ఏనుగు తోస్తుంది. 28న అశ్వ వాహనోత్సవంతో ముగుస్తాయి.

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో..

## జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు నేడు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాస్థాయి పాఠశాలల ప్రతిభాపాటవ పోటీలు శనివారం జరగనున్నాయి. అనంత నగరం ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఉన్న పీవీకేకే డిగ్రీ, పీజీ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభం కానున్నాయి. గత 4 నెలలుగా అనంతపురం, తాడిపత్రి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, హిందూపురం, ధర్మవరం, కదిరి, మడకశిర కేంద్రాల్లోని వివిధ పాఠశాలల్లో వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం, క్విజ్ విభాగాల్లో పోటీలు జరిగాయి. ఒక్కో విభాగం నుంచి ప్రాంతీయ స్థాయిలో ముగ్గురు చొప్పున 12 మంది విజేతలుగా నిలిచి.. జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. వారికి జిల్లాస్థాయి పోటీలు నిర్వహించనున్నారు.

ఉదయం 9 గంటలకు అనంతపురం లోని పీవీకేకే కళాశాల వద్దకు విద్యార్థులు చేరుకోవాలి


# ఈనాడు అనంతపురం

శనివారం ఫిబ్రవరి 21, 2026




# నష్టాల ఊబి దాటి

## గట్టెక్కుతున్న అరటి, చీనీ, దానిమ్మ రైతులు

### నాణ్యత అదరహో..

గతేడాది డిసెంబరులో అరటి టన్ను రూ.2 వేలు నుంచి రూ.4 వేల మాత్రమే పలకడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. నాణ్యత తగ్గిన వాటికి టన్ను రూ.వెయ్యి కూడా గిట్టుబాటు కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉత్తరాది వ్యాపారులతో దిల్లీ స్థాయిలో సమావేశాలు నిర్వహించి మంచి ధర లభించేందుకు చర్యలు తీసుకున్నారు. రైతులకు పంట సంరక్షణ (ఫ్రూట్ కేర్)పై శిక్షణతోపాటు రూ.10 వేల చొప్పున రాయితీలు అందించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. ఫలితంగా ఉత్పత్తి నాణ్యత పెరిగి ప్రస్తుతం అరటి ధర టన్ను రూ.22 వేల నుంచి రూ.25 వేల వరకు పలుకుతోంది.

★ అనంతపురం జిల్లాలో అరటి సాగు: 38979 ఎకరాలు
★ దిగుబడి: 9.74 లక్షల టన్నులు

తాడిమర్రిలో ఎగుమతికి సిద్ధం చేస్తూ..

ఈనాడు, అనంతపురం: రెండు నెలల కిందట ధరలు నేలచూపులు చూడటంతో తీవ్రంగా నష్టపోయిన ఉమ్మడి జిల్లా ఉద్యాన రైతులకు ఊరట కలుగుతోంది. మార్కెట్లో అరటి, చీనీ, దానిమ్మ వంటి ఉత్పత్తులకు మంచి ధర పలుకుతుండటంతో రైతులు నష్టాల నుంచి గట్టెక్కుతున్నారు. వాతావరణం అనుకూలించి దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో లాభాలు వస్తున్నాయి.

★ ఉత్తరాది రాష్ట్రాల్లో అరటి, దానిమ్మ పంట దిగుబడులు, నాణ్యత తగ్గిపోవడంతో ఇక్కడ పండిస్తున్న ఉత్పత్తులకు డిమాండ్ పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. ఫలితంగా వ్యాపారులు ఇక్కడి పండ్లను ఎగుమతి చేస్తున్నారు.

### ఊరిస్తున్న బత్తాయి

ఉమ్మడి జిల్లాలో 1.20 లక్షల ఎకరాల్లో చీనీ సాగవుతోంది. కొన్నేళ్లుగా వాతావరణం అనుకూలించకపోవడంతో తెగుళ్ల బెడద ఎక్కువై ఆశించిన మేర దిగుబడులు రావడం లేదు. ఈ ఏడాది దిగుబడితో పాటు పండ్ల నాణ్యత మెరుగుపడటంతో మంచి ధరలు లభిస్తున్నాయి. గతేడాది డిసెంబరులో టన్ను రూ.17 వేలుగా ఉన్న ధర ఇప్పుడు రూ.25 వేలకు చేరింది. వచ్చే నెలలో మరింత పెరిగి రూ.35 వేల వరకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు.

★ జిల్లాలో విస్తీర్ణం: 90190 ఎకరాలు
★ దిగుబడి: 7.21 లక్షల టన్నులు

### దానిమ్మ రికార్డు ధర

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఫ్రూట్ కవర్, ప్లాంట్ కవర్ విధానంతో దానిమ్మ పండ్ల నాణ్యత పెరిగింది.. ఫలితంగా వ్యాపారులు అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. గతేడాది డిసెంబరులో రూ.50 వేలు, నెల కిందట రూ.లక్ష నుంచి రూ.1.10 లక్షలుగా ఉన్న ధర ఇప్పుడు రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షలు పలుకుతోంది. హెక్టారుకు 16 టన్నుల దిగుబడి వస్తుండటంతో రైతులకు సగటున రూ.60 లక్షల వరకు ఆదాయం వస్తోందని రైతులు చెబుతున్నారు.

★ జిల్లాలో విస్తీర్ణం: 12713 ఎకరాలు
★ దిగుబడి: 2.03 లక్షల టన్నులు

గుత్తిలోని ఆర్‌అండ్‌బీ స్థలంలో దుకాణాలు

# అప్పనంగా.. దోచేస్తూ..

➤ యథేచ్ఛగా ప్రభుత్వ భూమి కబ్జా
➤ దుకాణాలు కట్టి అద్దె వసూలు

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలో అక్రమార్కులకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. ప్రభుత్వ స్థలం కనిపిస్తే చాలు గద్దల్లా వాలిపోతున్నారు. ఈకోవలోనే రూ.కోట్లు విలువ చేసే సుమారు ఎకరాకు పైన ఉన్న ఆర్‌అండ్‌బీకి చెందిన స్థలంలో దుకాణ సముదాయాలను నిర్మించారు. దీనికి సంబంధించి అద్దెలను ఏప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వ పెద్దలు దర్జాగా వసూలు చేస్తున్నారు. అటు పురపాలికకు, ఇటు ఆర్‌అండ్‌బీకి నయా పైసా ఇవ్వడం లేదు.

### అసలు కథ ఇదీ..

గుత్తి పట్టణ నడిబొడ్డున ఉన్న పాతహైవే పక్కనే ఆర్‌అండ్‌బీకి చెందిన సుమారు ఎకరానికి పైగా స్థలం ఉంది. ఏడేళ్ల కిందట ఓ నాయకుడు కన్నేశాడు. అప్పట్లో తన తల్లి అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఎన్నోఏళ్లనుంచి బంకులు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న చిరువ్యాపారులను ఆస్థలంలో నుంచి తప్పించాడు. అప్పటి పురపాలిక అధికారులతోనే ఇదంతా కానిచ్చేశాడు. తర్వాత పాత జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని రాత్రికి రాత్రే కూల్చివేయించాడు. ఆ స్థలంలోనే తన పేరుతో సొంత డబ్బులు ఖర్చు చేసి ఆరు దుకాణాలను నిర్మించాడు. అంతటితో ఆగకుండా ఆర్‌అండ్‌బీ స్థలంలో 41 దుకాణాలను నిర్మించాడు. ఇది వరకు ఆ స్థలంలో బంకులు ఏర్పాటు చేసుకొన్న వారితోనే రూ.లక్షల్లో డబ్బు వసూలు చేసి దుకాణాలు నిర్మించి వారికే అద్దెకిచ్చాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ప్రభుత్వ పెద్దలు ఒక్కో దుకాణానికి ఏడాదికి సుమారు రూ.5 లక్షల వరకు అద్దె రూపంలో వసూలు చేస్తూ జేబులు నింపుకొంటున్నారు. ఇక్కడ పురపాలికకు, ఆర్‌అండ్‌బీకి ఎలాంటి రాబడి లేకుండాపోయింది. ఇంత జరుగుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. ఆయా దుకాణాలకు సేవా పన్ను మాత్రమే వసూలు చేస్తూ చేతులు దులుపుకొంటున్నారు.

### తొలగించాలనుకుంటున్నాం..

-సత్యనారాయణ, డీఈఈ, ఆర్‌అండ్‌బీ, గుత్తి

దుకాణాలన్నీ పూర్తిగా ఆర్‌అండ్‌బీకి చెందిన స్థలంలోనే నిర్మించారు. అక్రమంగా నిర్మించిన దుకాణాలను తొలగించాలనుకున్నాం. అది ఎప్పుడు కుదురుతుందో తెలియడం లేదు. ఇప్పటి వరకు పైసా లీజు రావడంలేదు.

# వంక పొలాల్లో.. ఇసుకాసురులు

గుట్టుగా ఇసుక తవ్వకాలు జరిపిన ప్రదేశం

పెద్దవడుగూరు, తాడిపత్రి, న్యూస్‌టుడే : మండలంలోని గుత్తిఅనంతపురం సమీపంలో ఉన్న జింకలమిట్ట వద్ద వంకపొలాల్లో ఇసుక అక్రమ తవ్వకాలతో జోరుగా సాగుతున్నాయి. కొందరు రాత్రివేళల్లో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జేసీబీలతో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా గుత్తి, గుంతకల్లు, ప్యాపిలి ప్రాంతాలకు తరలిస్తున్నారు. పోలీసు, రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇది వరకు జింకలమిట్ట పొలాలను ఎస్సీలకు భూదానం కింద ఇచ్చారు. కొందరు సాగు చేసుకోలేకపోవడంతో స్వార్థపరుల కన్ను పడింది. సంబంధిత రైతులతో భూములను ఎంతో కొంత ముట్టజెప్పి ఇసుక దందా చేపడుతున్నారు. ఇక్కడ సుమారు వంద ఎకరాలు ఉండగా యాభై ఎకరాల్లో తవ్వకాలు చేపడుతున్నారు. దీన్ని కట్టడి చేయాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా ఉంటోందని, అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. తహసీల్దారు ఉషారాణి స్పందిస్తూ.. వంకల్లో ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతి లేదు, తవ్వకాలు జరిపిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# జూడోలో యువ కెరటం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: వయసు 14.. చదివేది 9వ తరగతి.. ఆడే ఆట జూడో.. గత మూడేళ్లలో జాతీయస్థాయిలో 5 సార్లు పాల్గొని పతకాలు కైవసం చేసుకొని అందరిచేత శభాష్ అనిపించుకుంటోంది గవ్వల యువసంధ్యా. ధర్మవరం పట్టణానికి చెందిన గవ్వల పెద్దన్న, నాగవేణి దంపతుల కుమార్తె. తండ్రి మేస్త్రీ పనులు చేస్తూ ముగ్గురు ఆడపిల్లలకు క్రీడల్లో శిక్షణ ఇప్పిస్తున్నారు. యువసంధ్యా చిన్నప్పటి నుంచి ఆటలపై మక్కువ చూపడంతో కోచ్ ఇనాయత్‌బాషా వద్ద ప్రత్యేక తర్ఫీదు ఇప్పించారు. వేదిక ఏదైనా బాలిక సత్తాచాటుతూ ప్రశంసలు అందుకుంటోంది.

● రాష్ట్రస్థాయిలో సబ్‌జూనియర్ విభాగంలో పలు పతకాలు కైవసం చేసుకోవడంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ● 2023లో ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో జరిగిన పోటీల్లో కాంస్యం, కేరళలోని త్రిసూరులో జరిగిన పోటీల్లో బంగారు పతకం సాధించింది. ● 2024 సెప్టెంబరులో చెన్నైలో జరిగిన సబ్‌జూనియర్ విభాగంలో పోటీపడి జాతీయస్థాయిలో ద్వితీయస్థానంలో నిలిచి ట్రోఫీ కైవసం చేసుకుంది.

# 13 మందికి పదోన్నతి రద్దు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా 'రెవెన్యూ' శాఖలో పని చేస్తున్న 13 మంది గ్రేడ్-1 వీఆర్‌ఓలకు సీనియర్ సహాయకులుగా (ఎస్‌ఏ) కల్పించిన పదోన్నతిని రద్దు చేశారు. ఫీడర్ కేడర్ (వీఆర్‌ఓ) స్థానానికి వెనక్కి పంపుతూ కలెక్టర్ ఆనంద్ ఉత్తర్వు జారీ చేశారు. ఉమ్మడి అనంత జిల్లా పరిధిలో 34 మంది గ్రేడ్-1 వీఆర్‌ఓలకు సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ 2022 మార్చి 11న ఉత్తర్వు జారీ చేశారు. జీవో ప్రకారం కొన్ని షరతు, నిబంధనలకు లోబడి ఈ తాత్కాలిక పదోన్నతిని కల్పించారు. రెండేళ్ల కాల వ్యవధిలో రెవెన్యూ పరీక్షలు 1, 2, 3, సర్వే శిక్షణలో 42 రోజులు, పంటనమూనా సేకరణ, అకౌంటెంటు పరీక్షతోపాటు ఏపీపీఎస్సీ నిర్వహించే కంప్యూటర్ పరీక్షలోనూ ఉత్తీర్ణత పొందాల్సి ఉంది. 21 మంది ఉత్తీర్ణత పొందగా. తక్కిన 13 మంది ఫెయిల్ అయ్యారు. నిబంధనల ప్రకారం వీరికి పదోన్నతిని రద్దు చేశారు.

వీరిలో బి.వన్నూరప్ప, కె.శ్రీనివాసులు, హెచ్‌ఎస్ రామకృష్ణ, కె.ఉమా మంజునాథ్‌రావు, సి.జయప్రకాశ్, వి.శ్రీనివాసరెడ్డి, వి.సత్యనారాయణ, కె.హరిప్రసాద్ శ్రీసత్యసాయి జిల్లాలో పని చేస్తున్నారు. వై.శ్రీనివాసులు, టి.వెంకటేసులు, జె.లక్ష్మీదేవి, ఎన్.రామ్మూర్తి, పి.గోవిందరెడ్డి అనంత జిల్లాలో పని చేస్తున్నారు.

# నా కేరాఫ్ హిందూపురం: బాలయ్య

పూజల్లో ఎమ్మెల్యే బాలకృష్ణ, ఆయన సతీమణి వసుంధర

హిందూపురం, న్యూస్‌టుడే: నా కేరాఫ్ హిందూపురమే.. అంటూ ఎమ్మెల్యే బాలకృష్ణ శుక్రవారం హిందూపురం పట్టణం వన్నమ్మ కాలనీలో సొంతింటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఉదయం శాస్త్రోక్తంగా నిర్వహించిన క్రతువులో ఎమ్మెల్యే బాలకృష్ణ, సతీమణి వసుంధరతో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తండ్రి నందమూరి తారకరామారావును నియోజకవర్గం ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని మూడు పర్యాయాలు శాసనసభ్యుడిగా గెలిపించి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం కల్పించారన్నారు. ఆయన కుమారుడిగా, వారసుడిగా తనను మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని అలాంటి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఈ సొంతింటి నిర్మాణానికి పూనుకొన్నానని పేర్కొన్నారు.

# సదా సమాజ సేవలో..

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: అత్యవసర సమయంలో రక్తం కావాలన్నా.. గాయపడిన మూగజీవాలకు చికిత్స అవసరమైన వేళ.. తీర్థాలు, ఆలయాల పరిసరాల్లో శుభ్రత వంటి ఏ పనైనా మేమున్నామంటూ.. ముందుకొస్తున్నారు శ్రీలక్ష్మీనృసింహ సేవా సమితి సభ్యులు. కదిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి సేవకులు ఆరుగురితో ప్రారంభమైన ఈ సమితి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 50కి చేరింది. లక్ష్మణ్ కుటాల, కార్తీక్ దాసరి, సాయియాదవ్ మరికొందరితో కలిసి ఏడాది కిందట సమితి ఏర్పాటు చేసి సామాజిక సేవలో ముందుంటున్నారు. చిరువ్యాపారాలు చేసుకుంటున్న వీరంతా తమ సంపాదనలో కొంత మొత్తాన్ని సేవ కోసం కేటాయిస్తున్నారు.

కదిరి క్షీర తీర్థంలో పూడిక తొలగిస్తూ..

సభ్యుల సేవలను గుర్తించిన కదిరి ప్రాంతీయ వైద్యశాల అధికారులు అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం రోజు సత్కరించారు. ఆవులు, ఎద్దులు, కోతులు, కుక్కలు గాయపడితే చికిత్స చేయించడంతోపాటు పూర్తిగా కోలుకునే వరకు వాటి కదలికలను గమనిస్తుంటారు. గోవులు, కోతులు మరణిస్తే ఖననం చేస్తుంటారు. ఇప్పటి వరకు 45 మూగజీవాలకు చికిత్సలు అందించినట్లు సమితి సభ్యులు తెలిపారు. కదిరిలోని కుంతి తీర్థం, క్షీర తీర్థం (పాలబావి) చుట్టూ ఉన్న వ్యర్థాలు, పూడికను తొలగించి శుభ్రం చేశారు. తీర్థాల చుట్టూ రంగులు వేయించారు. లఘువమ్మ కొండవద్ద గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు దాతల సాయంతో సౌకర్యాలు కల్పించడంలోనూ సభ్యులు కీలకంగా వ్యవహరిస్తున్నారు.

### రంజాన్ వేళలు

| | ఇఫ్తార్ (సా॥) | సహర్ (ఉ॥) |
|---|---|---|
| అనంతపురం | 6.27 | 5.24 |
| గుంతకల్లు | 6.30 | 5.21 |
| తాడిపత్రి | 6.28 | 5.17 |

# తాగునీటికి అల్లాడి.. జనావాసాల్లోకి

➠ బురదలో కూరుకుపోయి చిరుత మృతి..
➠ మరో ఘటనలో ఆవుదూడపై దాడి

చిరుత కళేబరాన్ని పరీక్షిస్తున్న డీఎఫ్‌వో చక్రపాణి, తదితరులు

రాయదుర్గం, న్యూస్‌టుడే: వేసవిలో నీటి కొరత అటవీ జంతువుల ప్రాణాల మీదకు వస్తోంది. తాగునీటికి విలవిల్లాడుతూ జనావాసాల్లోకి వస్తుండటంతో ప్రజల భయాందోళనలకు గురవుతున్నారు. పలు జాగ్రత్తలు చేపట్టాలనే ఆవశ్యకతను ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు చెప్పకనే చెబుతున్నాయి. రాయదుర్గం కొండపై ఏనుగుల బావిలో తాగునీటి కోసం వెళ్లిన చిరుత బురదలో కూరుకుపోయి ఊపిరాడక మరణించిందని శవపరీక్ష జరిపిన రాయదుర్గం పశువైద్యాధికారి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం కొందరు యువకులు నీటిలో తేలి యాడుతున్న చిరుత కళేబరాన్ని చూసి అటవీశాఖ డీఆర్వో దామోదర్‌రెడ్డికి సమాచారం అందించటంతో అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి బయటకు తీయించారు. చిరుత వయసు మూడేళ్లు ఉంటుందని, రెండు రోజుల క్రితం మరణించి ఉంటుందని డీఆర్వో వివరించారు. ఏనుగుల బావిలో పూడిక తొలగించక పట్టించుకోకపోవటంతో బావిలో పూడిక పెరిగినట్లు గుర్తించారు.

### కళ్యాణదుర్గంలో..

బ్రహ్మసముద్రం: మండలంలోని మామడూరు శివారులో ఓ వ్యవసాయ తోటలోని ఆవుదూడను చిరుత గురువారం రాత్రి సమీపంలోని వంకలోకి లాక్కెళ్లి దాడి చేసి చంపినట్లు బాధిత రైతు కృష్ణమూర్తి తెలిపారు. రూ.15 వేలు నష్టం జరిగినట్లు తెలిపారు. ఫారెస్టు సిబ్బంది శుక్రవారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. చిరుత స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# గుంతలో వ్యర్థం.. సమస్య జటిలం!

నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే గుంతకల్లు-బళ్లారి రహదారి దారుణంగా మారింది. గుంతలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. కల్వరి టెంపుల్ సమీపాన భారీ గుంత ఏర్పడింది. ఒకే సారి రెండు వాహనాలు అటుగా వస్తే ఒకటి ఆగాల్సిందే. ఈక్రమంలో కొందరు స్థానికులు రెండు రోజులు కిందట గుంతల్లో భవనాలకు సంబంధించిన భారీ వ్యర్థాలను వేశారు. సరి చేయకుండా అలాగే వదిలేయడంతో వాహనదారుల అవస్థలు ఎక్కువయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సంబంధించి మరమ్మతులు చేపట్టాలని వాహనచోదకులు కోరుతున్నారు. - ఈనాడు, అనంతపురం

# ఏకాంతోత్సవం

శయనిస్తున్న స్వామివారు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో గత 11 రోజుల నుంచి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. రామలింగేశ్వరుడు, రాజరాజేశ్వరి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం స్వామిని ప్రత్యేకంగా అలంకరించి ఏకాంతోత్సవం నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# గడువు 8 రోజులు..

## ప్రతి రైతుకూ విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

'న్యూస్‌టుడే'తో అనంత జేడీఏ ముదిగల్లు రవి

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: ప్రతి రైతుకూ విశిష్ట గుర్తింపు సంఖ్య కార్డు అందించేందుకు కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. వ్యవసాయ సంబంధిత పథకాలకు ఈ కార్డే ప్రామాణికం. భూమి ఉండి పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతుకు గుర్తింపు కార్డు తప్పనిసరి తీసుకోవాలి. సొంత భూములున్న వారితోపాటు కౌలు, ఇనాం, డీపట్టా భూముల్లో సాగు చేసే రైతుకు కూడా ఈకార్డు పొందేలా ప్రభుత్వం అవకాశం కల్పించింది. తద్వారా పీఎం కిసాన్, పంటల బీమా, రాయితీలు, బ్యాంకు రుణాలు పొందవచ్చని వ్యవసాయ సంయుక్త సంచాలకులు ముదిగల్లు రవి 'న్యూస్‌టుడే' ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

**న్యూస్‌టుడే :** విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుకు ఆఖరి గడువు ఉందా?

**జేడీఏ :** జిల్లాలో 326 రైతు సేవా కేంద్రాల పరిధిలో ప్రక్రియ కొనసాగుతుంది. ఈనెల 28లోపు పూర్తి చేయాలని ఆదేశాలు వచ్చాయి. సాంకేతిక చిక్కులు ఏమీ లేవు. జిల్లాలో 3,64,079 రైతులుంటే.. 2,85,221 మందికి కార్డులు జారీ చేశాం.

**న్యూ:** జిల్లాలో యూరియా కొరత ఉందా? పంపిణీ చర్యలు వగైరా?

**జేడీఏ :** జిల్లాలో 800 రసాయన ఎరువుల దుకాణాలున్నాయి. ప్రతి దుకాణంలో యూరియా నిల్వలు, ధరలు, అమ్మకాలను బోర్డులో ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నాం. రైతుసేవా కేంద్రాలు, సొసైటీలు, ప్రైవేటు డీలర్ల వద్ద 6,206 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచాం.

**న్యూ:** ప్రభుత్వం రైతుల కోసం ఏపీఏఐఎంఎస్ ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చింది. రైతులకు అవగాహన లేక యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడంలేదు.

**జేడీఏ :** ఏపీ వ్యవసాయ సమాచార నిర్వహణ వ్యవస్థ (ఏపీఏఐఎంఎస్) పేరుతో రైతుకు ప్రత్యేక యాప్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ప్రతి రైతు డౌన్‌లోడ్ చేసుకోవాలి. పథకాల వివరాలు, చీడపీడలు, దిగుబడులు, ఉత్పత్తుల ధరలు, యంత్రపరికరాలు, అద్దెలు, డ్రోన్ నిర్వాహకుల వివరాలు, సలహాలు తెలుసుకోవచ్చు.

**న్యూ:** పప్పుసెనగ పంట కొనుగోలు కేంద్రాలు ఇప్పటికీ ఏర్పాటు చేయలేదు?

**జేడీఏ :** జిల్లాలో రబీలో 58,678 హెక్టార్లలో సాగు చేశారు. పంట కోత, నూర్పిడి దశలో ఉంది. రైతు సేవాకేంద్రాల్లో పేర్లు నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. ప్రభుత్వం క్వింటాకు రూ.5,875 మద్దతు ధర కల్పించింది. 15 రోజుల్లో కేంద్రాలు ప్రారంభిస్తాం.

(c) eenadu

## ఉచితంగా రోబోటిక్ యూరాలజీ శస్త్రచికిత్సలు

జ్యోతి వెలిగిస్తున్న ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్

**పుట్టపర్తి, న్యూస్‌టుడే:** అత్యాధునిక రోబోటిక్ యూరాలజీ శస్త్రచికిత్సలు ప్రేమతో ఉచితంగా రోగులకు అందించడం జరుగుతుందని ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ పేర్కొన్నారు. శుక్రవారం సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రెండు రోజుల పాటు జరిగే సమ్మేళన కార్యశాల ప్రారంభమైంది. ఈ సందర్భంగా రత్నాకర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అత్యాధునిక రోబోటిక్ యూరాలజీ శస్త్రచికిత్సతో సహా దాదాపు 50 అధునాతన యూరాలజికల్ విధానాలు, అత్యంత నిష్ణాతులైన వైద్యనిపుణులు పాల్గొన్నారు. సత్యసాయి సంస్థల్లో ఉత్తీర్ణులైన వ్యక్తులు ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్నారని, అందులో ఒకరు యూరాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు నాయకత్వం వహించడం సంతోషంగా ఉందన్నారు. నూతన సాంకేతిక రోబోటిక్ యూరాలజీ శస్త్రచికిత్సలపై చర్చించారు. సదస్సులో ఆసుపత్రి డైరెక్టర్ గురుమూర్తి, యూరాలజీ విభాగం హెచ్‌వోడీ దీలీప్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కుళాయి కనెక్షన్ల సంగతేంటి?

**గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ఉరవకొండ, న్యూస్‌టుడే:** ప్రధాన పట్టణాల్లో అనుమతులు లేని కుళాయిలకు కట్టడి లేకుండా పోతోంది. వీటి కారణంగా పన్ను వసూలు లేకపోవడం ఒక వైపు.. నీటి సమస్య మరోవైపు ఉత్పన్నమవుతోంది. కొందరు స్వార్థపరులు స్వయంగా, మరికొందరు అవినీతి ఉద్యోగుల కారణంగా పురపాలికలు, పట్టణాల్లో కుళాయి కనెక్షన్లు తీసుకుంటున్నారు. వీరంతా నీటి పన్ను చెల్లించడం లేదు.

### రాజకీయ ఒత్తిళ్లతో..

గుంతకల్లులో అనుమతులు లేకుండా వేసుకున్న కుళాయిలను గుర్తించారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించిన వారిని సస్పెండ్ చేశారు. గతంలో ఒక కుళాయికి కనెక్షన్ తీసుకొని మరికొన్నింటి దొంగగా తీసుకొని కాలం గడుపుతున్నారు. ఈక్రమంలో ప్రత్యేకంగా రెండు వార్డుల్లో పర్యటించి 140 వరకు కుళాయిలను తొలగించారు. తదుపరి రాజకీయ ఒత్తిళ్లతో ఆ చర్యలను అప్పటికప్పుడు విరమించుకున్నారు. గుంతకల్లులోనే గడిచిన 20 ఏళ్లలో రూ.5.76 కోట్ల వరకు పన్ను రూపేణా నష్టపోవాల్సి వచ్చింది. ఇక్కడ అధికారికంగా 23 వేలు కనెక్షన్లు ఉండగా, అనధికారికంగా 2 వేలకు పైగా ఉన్నాయి.

● గతంలో కౌన్సిలర్లు వారి వార్డుల్లో మంచిపేరు పొందాలని, తద్వారా ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవాలని ఇళ్లకు అక్రమంగా కుళాయిలు వేయించినట్లు విమర్శలున్నాయి.

### చోద్యం చూస్తున్న అధికారులు

● గుత్తిలో 200, తాడిపత్రిలో 800, ఉరవకొండలో 300 వరకు అక్రమ కుళాయిలు ఉన్నట్లు బహిరంగ సమాచారం. అధికారులు ఇంటింటా తనిఖీలు చేస్తే కుళాయిల బండారం బయటపడే అవకాశం లేకపోలేదు. వీటి కారణంగా పన్ను చెల్లిస్తున్న వారికి నీటి కొరత ఉంటోంది. తద్వారా గొడవలకు ఆస్కారం ఉంటోంది.

### పరిశీలించి చర్యలు తీసుకుంటాం

గుంతకల్లులో అక్రమ కుళాయిలను గుర్తించి వాటిని తొలగించడానికి అవసరమైన చర్యలు చేపడతాం. గతంలో జరిగిన అక్రమాలను నిలువరించడానికి అన్నివిధాలా కృషి చేస్తాం. దీనిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడానికి ప్రణాళికతో ముందుకెళ్తాం.

**- లక్ష్మీదేవి, మున్సిపల్ కమిషనర్**


పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

బెస్త/ గంగపుత్ర అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బెస్త/గంగపుత్ర అవివాహిత వధూవరులకు

**ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్**

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', బెస్త/గంగపుత్ర అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, ఫిబ్రవరి 21న), రేపు (ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం.ల వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.



EENADU Classifieds

AGRI BUSINESS

**అనంతపురం నగరంలోని** రుద్రంపేట, ఆలమూరు సమీపంలో అన్ని సదుపాయాలతో కూడిన 55x125 సైజుగల విశాలమైన గొర్రెల ఫారం లీజుకు ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్ర।। 9133399861

BUSINESS SERVICES

BUSINESS OFFER

**బంగారం, వెండి,** డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని ✆ 7382114647.

EDUCATION

COACHING CENTRES

**ఉచిత శిక్షణ** & ఉద్యోగావకాశం 10th పాస్/ ఇంటర్/ డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయినా విద్యార్థి విద్యార్థినులకు In-store Demonstrator/ MS-Office / Soft Skills కోర్సుల నందు ఉచిత హాస్టల్ & భోజనం సదుపాయాలతో కూడిన ఉచిత శిక్షణకై సంప్ర: Sun Skills ట్రైనింగ్ సెంటర్, 2nd ఫ్లోర్, Agisam Complex, డ్రస్ సర్కిల్ ఎదురుగ, కమలానగర్, అనంతపురం. ✆ 6304081005.

REAL ESTATE

**హిందూపురం** రైల్వేస్టేషన్‌కి 3kmలో అద్భుతంగా డెవలప్ చేసిన ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204

FLAT FOR SALE

**East Facing** 2BHK Flat, 1300 SFT, with Good Interiors, Geyser, Fans, Chimney Free, 9 years old, Suvida Sadan Apartment, 3rd Cross, Maruthi Nagar. Contact: 8328453431

JOBS

**ప్రొద్దుటూరు శ్రీ** వాసవి పారామెడికల్ కాలేజి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qua: డిగ్రీ సెల్: 8341041767, 9885837730.

**హరేకృష్ణ హోంకేర్‌లో** వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ: 18-20K ✆ 96404 68899, 96402 58899

**అనంతపురం టౌన్** గుత్తి రోడ్‌లో మాంటిస్సోరి స్కూల్ పక్కనగల JK Enterprises నందు పనిచేయుటకు Tally Billing ఆపరేటర్ కావలెను. 8008803109

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును


## నేడు కోర్టు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

**అనంతపురం(మూడోరోడ్డు), న్యూస్‌టుడే:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ(డీఎల్ఎస్ఏ) ద్వారా నిర్వహిస్తున్న కోర్టు ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భాగంగా నేడు(శనివారం) ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు, డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజశేఖర్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జనవరిలో వెలువడిన నోటిఫికేషన్‌లో భాగంగా ఇప్పటికే రాత పరీక్షలు నిర్వహించామన్నారు. పరీక్ష ఫలితాలు కూడా వెబ్‌సైట్‌లో పొందుపరిచామని చెప్పారు. ఫ్రంటు ఆఫీసు ఉద్యోగానికి ఐదుగురిని, రికార్డు అసిస్టెంట్ ఉద్యోగానికి ముగ్గురు అభ్యర్థులను ఎంపిక చేసి వారికి మౌఖిక ఇంటర్వ్యూలు శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని వెల్లడించారు. అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు, గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన రెండు జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని సూచించారు.

## వైభవంగా సిద్ధేశ్వర బ్రహ్మరథోత్సవం

ప్రత్యేక అలంకరణలో సిద్ధేశ్వరస్వామి

**అమరాపురం, న్యూస్‌టుడే:** అమరాపురం మండలం హేమావతి సిద్ధేశ్వరాలయంలో స్వామివారి బ్రహ్మరథోత్సవం వైభవంగా జరిగింది. 300 ఏళ్లనాటి పురాతన బ్రహ్మరథాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని రథంలో ఉంచి పూజలు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కరేగౌడ్, ఈవో నరసింహరాజు, సీఐ రాజ్‌కుమార్, గ్రామపెద్దలు రథానికి పూజలు చేసి ప్రారంభించారు. హరహర శంభో శంకర అంటూ వందలాది మంది భక్తులు రథాన్ని ఆలయం నుంచి బస్టాండు వరకు లాగారు. సాయంత్రం 5గంటలకు ప్రారంభమైన రథోత్సవానికి నియోజకవర్గంలోని గ్రామాల నుంచేగాక కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. రథంపై పూలు, పండ్లు, బొరుగులు వేసి మొక్కు తీర్చుకున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి సంఘటనలు జరక్కుండా రథోత్సవం సాఫీగా జరిగింది.

స్వామి రథోత్సవంలో భక్తజనం

## ఆలయాల సమాచారం

**కదిరి, న్యూస్‌టుడే:** శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి దర్శనం నేటి (శనివారం) ఉదయం ఆరు నుంచి 6.45 గంటల వరకు ఉంటుంది. ఖాద్రీశునికి 7గంటల నుంచి 9 గంటల మధ్య అభిషేక, స్వర్ణకవచ సేవలు. తర్వాత 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సర్వదర్శనం ఉంటుంది.

**గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే:** కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ఉదయం 5.30 నుంచి 6గంటల వరకు స్వామి నిజరూప దర్శనం. ఉదయం 6 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు ఉంటాయి. రాత్రి 7.30 గంటలకు సీతారామచంద్రులకు వెండి రథోత్సవం, ప్రాకార సేవ ఉంటుంది.

## చెరువుకాదు.. రహదారే

తడకలేరు సమీపంలో రేగడికొత్తూరుకు వెళ్లే ప్రధాన రహదారి పొలాల గుండా వచ్చే నీటితో చెరువును తలపిస్తోంది. ఎందుకంటే ఎక్కడికక్కడ గోతులు ఉండటంతో వాటిల్లో నీరు నిలబడిపోతోంది. బుక్కరాయసముద్రం నుంచి గోవిందపల్లి మీదుగా రేగడికొత్తూరు, పొడరాళ్ల, వడియంపేట గ్రామాల ప్రజలు ఈ దారిలోనే రాకపోకలు సాగిస్తున్నారు. ఎంపీడీవో సాల్మన్‌రాజు స్పందిస్తూ జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

**-న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం**

## డిగ్రీ పరీక్షల్లో పది మంది డిబార్

**ఎస్కేయూ, న్యూస్‌టుడే:** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో నిర్వహిస్తున్న మొదటి సెమిస్టర్ పరీక్షల్లో శుక్రవారం 10 మంది విద్యార్థులు డిబార్ అయ్యారు. హిందూపురం బాలయేసు డిగ్రీ కళాశాలలో ఒకరు, బాలాజీ విద్యామందిర్‌లో ముగ్గురు, కళ్యాణదుర్గం జ్యోతిర్మయి మహిళా డిగ్రీ కళాశాలలో 5 మంది, అనంతపురం నగరంలోని చైతన్య డిగ్రీ కళాశాలలో ఒకరిని డిబార్ చేసినట్లు పరీక్షల విభాగం సంచాలకులు ఆచార్య జీవీ రమణ తెలిపారు.

## 22న హాకీ బాలికల జట్టు ఎంపిక

**ధర్మవరం పట్టణం:** పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 22వ తేదీన శ్రీసత్యసాయి జిల్లా సబ్‌జూనియర్ విభాగంలో బాలికల జట్టును ఎంపిక చేస్తామని హాకీ జట్టు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా సెక్రటరీ సూర్యప్రకాశ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారిణిలు 1-1-2010 తరువాత జన్మించి ఉండాలన్నారు. క్రీడాకారులు ఆధార్, పుట్టిన తేదీ తెలిపే పత్రాలను వెంట తీసుకురావాలన్నారు.

## రైలులో బంగారు ఆభరణాల చోరీ

**గుత్తి, న్యూస్‌టుడే :** గుత్తి రైల్వేజంక్షన్‌లో శుక్రవారం తెల్లవారుజామున రైలులో మహిళా ప్రయాణికురాలి బంగారు నగలు చోరీకి గురయ్యాయి. మైసూర్ నుంచి కాచీగూడకు వెళుతున్న ఎక్స్‌ప్రెస్‌లో కిటికీ వద్దనే కూర్చొని ఉన్న అరుణ అనే ప్రయాణికురాలి మెడలోని బంగారు నగలు లాక్కొని దుండగుడు పారిపోయాడు. హైదరాబాద్‌కు చెందిన అరుణ బెంగళూరుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఉండగా ఈఘటన జరిగింది. దొంగ అనంతపురం రైల్వే స్టేషన్‌లో ఎక్కి గుత్తిలో రైలు ఆగినప్పుడు పథకం ప్రకారం బంగారు ఆభరణాన్ని లాక్కొని పారిపోయాడు. అదే రైల్లో ఎస్కార్టు నిర్వహిస్తున్న గుత్తి జీఆర్‌పీ పోలీసు కర్నూలులోని జీఆర్‌పీ పోలీసు స్టేషన్‌లో బాధితురాలితో ఫిర్యాదు తీసుకున్నాడు. రైల్లో ప్రయాణికులకు భద్రత కరవు అవుతుండటంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో భాజపా ఆందోళన

కార్యాలయంలోకి చొచ్చుకెళ్లడానికి ప్రయత్నిస్తున్న భాజపా నాయకులు

**అనంతపురం (ఉమానగర్) న్యూస్‌టుడే:** దిల్లీలో జరుగుతున్న ఏఐ సమ్మిట్‌లో యువజన కాంగ్రెస్ నాయకులు చేసిన ఆందోళనకు వ్యతిరేకంగా నగరంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద భాజపా, యువజనమోర్చా నాయకులు శుక్రవారం ఆందోళన చేశారు. రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. గేట్లు ఎక్కి కార్యాలయంలోకి చొచ్చుకుపోవడానికి ప్రయత్నించారు. ఫ్లెక్సీలను చించివేశారు. కోడిగుడ్లు, టమాటాలు కార్యాలయంపైకి విసిరారు. ఈ నేపథ్యంలో పోలీసులు, భాజపా నాయకుల మధ్య తోపులాటకు దారితీసి ఉద్రిక్త పరిస్థితికి దారితీసింది. భాజపా, యువజన మోర్చా నాయకులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నాయకులు, మేధావులు పాల్గొన్న సమావేశంలోకి యువజన కాంగ్రెస్ నాయకులు చొరబడి ఏఐ సమ్మిట్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శివతేజేశ్వర్‌రెడ్డి, రాజేశ్వరరెడ్డి, కాపు రామచంద్రరెడ్డి, సూర్యప్రకాష్; మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

**దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి:** భాజపా, యువజన మోర్చా నాయకులపై చర్యలు తీసుకోవాలని ఇండియా కూటమి నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కార్యాలయంపై బాజపా నాయకుల దాడిని ఖండిస్తూ ఇండియా విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు దాదాగాంధీ, సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి ఫిర్యాదు చేశారు.

## క్రికెట్ లీగ్ పోటీల్లో రాప్తాడు, ధర్మవరం జట్లు విజయభేరి

**అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే:** జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ క్రికెట్ లీగ్ పోటీల్లో భాగంగా శుక్రవారం జరిగిన పోటీల్లో రాప్తాడు, ధర్మవరం జట్లు విజయభేరి మోగించాయి. అనంత క్రీడాగ్రామంలో బాలికల విభాగంలో జరిగిన పోటీలో ధర్మవరం హిందూపురం జట్టుపై 27 పరుగుల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన ధర్మవరం జట్టు 30 ఓవర్లలో 5 వికెట్లకు 230 పరుగులు చేసింది. జట్టులోని కె.కాత్యాయని (64), ఎం.చైత్ర (64) బ్యాటింగ్‌లో రాణించడంతో భారీస్కోరు నమోదైంది. అనంతరం బ్యాటింగ్ చేసిన హిందూపురం జట్టు 30 ఓవర్లలో 8 వికెట్లకు 203 పరుగులు మాత్రమే చేసి పరాజయం మూటగట్టుకుంది. ఎం.చైత్ర 3 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి ఓటమికి బాటలు వేసింది. బాలుర విభాగంలో జరిగిన మరో పోటీలో రాప్తాడు జట్టు ధర్మవరం జట్టును 2 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. మొదట బ్యాటింగ్ చేసిన ధర్మవరం జట్టు 40 ఓవర్లలో 7 వికెట్లకు 169 పరుగులు చేసింది. వేదవ్యాస్ (50), జావిద్ (31), డి.చరణ్ (30)లు బ్యాటింగ్‌లో రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన రాప్తాడు జట్టు 37.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేధించింది. శనివారం కూడా ఈ పోటీలు కొనసాగుతాయని జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి యుగంధర్‌రెడ్డి తెలిపారు.

## జలవనరుల సీఈగా కబీర్‌బాషా

**అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే:** జిల్లా జలవనరుల శాఖ ఎఫ్ఏసీ ముఖ్య ఇంజినీరుగా(సీఈ) కబీర్ బాషా నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం కర్నూలు సీఈగా పని చేస్తున్నారు. శుక్రవారం ఆ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వు జారీ చేశారు. ఇక్కడి సీఈ నాగరాజు జనవరి 31న పదవీ విరమణ పొందిన సంగతి తెలిసిందే. మరో వైపు సీఈ నాగరాజుకు సంబంధించిన సర్వీసు పొడిగింపు ప్రత్యేక దస్త్రం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

## గంజాయి విక్రేత అరెస్టు

**అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే:** అనంతపురం ఎక్సైజ్ అధికారులు శుక్రవారం గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు. అతని నుంచి కిలోకు పైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈఎస్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జయనాథరెడ్డి, అనంతపురం ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో రూరల్ మండలంలోని ఎన్టీఆర్ కాలనీ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా షికారి కాదన్న అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై గంజాయిని తరలిస్తూ తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఎక్సైజ్ సిబ్బంది దాడి నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. అతను టీవీ టవర్ పరిసర ప్రాంతాల్లో గంజాయిని విక్రయించడానికి తీసుకెళ్తున్నట్లు విచారణలో అంగీకరించాడు. నిందితుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై జయనరసింహ, సిబ్బంది మురళి, మధుసూదన్‌రెడ్డి, రఘునాథ్, నాగలింగమయ్య పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రతిభా పోటీలు

జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు

**కొత్తచెరువు, న్యూస్‌టుడే:** ప్రత్యేక అవసరాల పిల్లల్లో ప్రతిభను వెలికితీసి వారిలో ఆత్మస్థైర్యం నింపడమే జిల్లా స్థాయి ఆర్ట్స్, కల్చరల్ పోటీల లక్ష్యమని జిల్లా విద్యాశాఖ ఏడీ శ్రీనివాసరావు, డైట్ కళాశాల ప్రిన్స్‌పల్ రామకృష్ణ పేర్కొన్నారు. కొత్తచెరువు మైనారిటీ షాదీ మహల్‌లో శుక్రవారం సమగ్రశిక్షా ఆధ్వర్యంలో జిల్లా సహిత విద్య సమన్వయకర్త డాక్టర్ పుల్లన్నతో కలిసి ఈ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభ పోటీల ద్వారా వెలుగు చూస్తుందన్నారు. మొదటి రోజు డ్యాన్స్, పాటలు పాడటం, డ్రాయింగ్, పెయింటింగ్, క్రాఫ్ట్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని జ్యూరీ సభ్యులు ఎంపిక చేశారు. శనివారం పోటీల అనంతరం ప్రతిభావంతులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని తెలిపారు. జిల్లాలోని 16 మండలాల నుంచి 200 మంది ప్రత్యేక అవసరాల పిల్లలు, తల్లిదండ్రులు, ఐఈ ఆర్‌టీలు, సిబ్బంది పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank

భారత ప్రభుత్వ రంగ సంస్థ | A Government of India Undertaking

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501.
ఫోన్ : 7901626759, 9901574353

**వేర్‌హౌస్ నుండి స్టాక్ తొలగించాలని కోరుతూ బహిరంగ ప్రకటన**

O.A. నెం.312/2021 లో RP నెం.328/2024 కేసులో DRT హైదరాబాద్ II జారీ చేసిన ఆదేశాల ప్రకారం వారెంట్‌ను అమలు చేయడం ద్వారా M/s PPS రాజ్‌కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్ గోడౌన్‌ను బ్యాంక్ వారు తేది.07.02.2026 న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది. గోడౌన్ లోపల పరి నిల్వలు నిల్వ చేయబడ్డాయి.

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా గౌరవనీయులైన జాయింట్ కలెక్టర్ నంద్యాల వారి ఆదేశాల మేరకు, సిరివెళ్ల తహశీల్దార్ నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలోని PPS రాజ్ కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్ హౌస్ నందు రైతులు/థర్డ్ పార్టీలు ఉంచిన రైస్ బ్యాగులను విడుదల చేయడానికి సమన్వయం చేస్తున్నాము. సదరు గోడౌన్‌లో స్టాక్ ఉన్న ఎవరైనా వెంటనే చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ డాక్యుమెంట్లతో తహశీల్దార్, సిరివెళ్లను సంప్రదించి వెంటనే వారి స్టాక్‌ను తీసివేయాలని కోరుతూ ప్రజలకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాము.

తేది : 20.02.2026 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం: తిరుపతి | కెనరా బ్యాంక్


## షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపిక

అభిలాష్

**బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే:** ఏప్రిల్‌లో బిహార్ రాష్ట్రంలో నిర్వహించే సబ్ జూనియర్ షూటింగ్‌బాల్ క్రీడా పోటీలకు సిద్ధరాంపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి అభిలాష్ ఎంపికైనట్లు పీడీ నాగరాజు శుక్రవారం తెలిపారు. తాజాగా పల్నాడు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అభిలాష్ అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని నీరజ, ఉపాధ్యాయులు నాగేంద్రప్రసాద్, కోటప్ప, బాలకృష్ణ, ఆదినారాయణ అభిలాష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## 'ఆర్టీసీలో పీపీపీ విధానం తగదు'

ధర్నా చేస్తున్న నేతలు, ఉద్యోగులు

**అనంతపురం ఆర్టీసీ:** ఆర్టీసీలో ప్రభుత్వం పీపీపీ విధానం ప్రవేశపెట్టాలని నిర్ణయిస్తే ఒప్పుకోబోమని ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశ పెట్టాలని నిర్ణయించిన విద్యుత్తు బస్సుల ఒప్పందానికి వ్యతిరేకంగా శుక్రవారం అనంతపురం ఆర్టీసీ డిపో వద్ద ధర్నా నిర్వహించారు. ఉద్యోగులకు ఇబ్బంది కలిగే అంశాలను చేస్తే కార్మికుల ఆగ్రహం చవిచూడాల్సి ఉంటుందన్నారు. పీపీపీ విధానం ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని చెప్పారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు నబిరసూల్, జోనల్ అధ్యక్షుడు పీఎస్.ఖాన్, డిపో అధ్యక్షుడు ఎస్‌హెచ్‌ఆర్ ఖాన్, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల పరిధిలోని ఏడు డిపోల నాయకులు పాల్గొన్నారు.

## టైరు పేలి.. కారు అదుపుతప్పి..

నగేష్

**వజ్రకరూరు:** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం ఉదయం వజ్రకరూరు మండలంలో చోటుచేసుకుంది. వివరాలిలా.. ఉరవకొండ నుంచి కారులో భార్యతోపాటు నంద్యాల జిల్లా డోన్‌కు పెళ్లికి వెళ్తుండగా తట్రకల్ వద్ద కారు టైరు పగిలిపోవడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొంది. ఉరవకొండకు చెందిన టైలర్ నగేష్ (47) అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య రేణుకకు తీవ్రగాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆమెకు చికిత్స చేశారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటనా స్థలాన్ని చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.






## సరకులు తీసుకొనిరావడానికి వెళ్లి మృత్యువాత


నరసింహారెడ్డి

**కొడికొండ చెక్‌పోస్టు(చిలమత్తూరు), న్యూస్‌టుడే:** మండల పరిధిలోని కొడికొండ చెక్‌పోస్టులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాలిలా.. కోడూరు పంచాయతీ కోట్లోపల్లి గ్రామానికి చెందిన నరసింహారెడ్డి(60) ఇంటికి కావాల్సిన సరకులను తీసుకురావడానికి ద్విచక్రవాహనంలో చిలమత్తూరు బయలుదేరాడు. ద్విచక్రవాహనం కొడికొండ చెక్‌పోస్టు సమీపంలోకి రాగానే బెంగళూరు వైపు వెళ్లే గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో నరసింహారెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హిందూపురం గ్రామీణం సీఐ జనార్దన్, చిలమత్తూరు ఎస్సై మునీర్‌అహ్మద్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును గమనించారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## పంక్చర్ దుకాణాన్ని ఢీకొట్టిన కారు.. ముగ్గురికి తీవ్రగాయాలు

**కొడికొండ చెక్‌పోస్టు(చిలమత్తూరు), న్యూస్‌టుడే:** కారు అతివేగంగా వచ్చి పంక్చర్ దుకాణాన్ని ఢీకొన్న ఘటనలో అందులోని ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు.. బెంగళూరు చెందిన వన్నారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఉరవకొండలోని తమ బంధువుల ఇంటికి కారులో బయలుదేరాడు. కొడికొండ చెక్‌పోస్టు సమీపంలోకి రాగానే నిద్రమత్తులో ఉండి రోడ్డు పక్కన ఉన్న పంక్చర్ దుకాణాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో పంక్చర్ షాపు యజమాని కిష్టప్పతోపాటు నరసింహమూర్తి, రఫిక్‌లు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే వచ్చి వారితోపాటు కారులో ఉన్న ఆరుగురిని బయటకు తీశారు. కారులోని వారికి ఎలాంటి గాయాలు కాలేదు. క్షతగాత్రులను ఆటోలో బాగేపల్లి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం బెంగళూరు ఆసుపత్రికి తరలించారు.

# రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

## రైల్వే వంతెనలు పూర్తి చేయండి: కాలవ


మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, న్యూస్‌టుడే:** రాయదుర్గం పట్టణంలో రైల్వే వంతెనలను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు. శుక్రవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ గత తెదేపా పాలనలో రాయదుర్గం నుంచి అనంతపురం, కణేకల్లు వెళ్లే మార్గంలో చేపట్టిన రైల్వే వంతెనల నిర్మాణ పనులు ఆగిపోయాయన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో వాటిని పట్టించుకోకపోవడంతో ఈ దుస్థితి వచ్చిందన్నారు. త్వరితగతిన పూర్తి చేయాలని గతంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రికి విన్నవించామన్నారు. అనంతపురం వెళ్లే మార్గంలో జాతీయ రహదారి 544 డీడీగా గుర్తించటంతో రూ. 51.75 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లుగా కాలవ తెలిపారు. ఎమ్మెల్యే విన్నపంపై మంత్రి జనార్దన్‌రెడ్డి స్పందిస్తూ రాష్ట్రంలో అసంపూర్తిగా మిగిలిపోయిన వంతెనలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించిందన్నారు. రాయదుర్గంలో వంతెనల పనులు పూర్తి చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## అంగన్‌వాడీ పోస్టులకు ముఖాముఖి

**కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే:** అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులు మూడు ఉండగా పది మంది, ఆయా పోస్టులు 20ఉండగా 42మంది అభ్యర్థులు ముఖాముఖికి హాజరయ్యారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో కళ్యాణదుర్గం, రాయదుర్గం, కంబదూరు, కణేకల్లు, ఉరవకొండ మండలాల్లో ఖాళీగా ఉన్న వాటికి ముఖాముఖి నిర్వహించారు. డీఎం,హెచ్‌వో ఈ.బి.దేవి, ఆర్డీవో వసంతబాబు, మహిళా, శిశు సంక్షేమ శాఖ పీడీ అరుణకుమారి, వైద్యాధికారి రాజేష్‌కుమార్, ఆయా ప్రాజెక్టు సీడీపీవోలు అభ్యర్థులను ఇంటర్వ్యూలు చేశారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను త్వరలోనే ప్రకటిస్తామని అధికారులు తెలియజేశారు.

## కంప తొలగించారు.. సమస్య పరిష్కరించారు

**కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే:** పట్టణంలో ఏపీ కాలనీలో ఉన్న కేంద్ర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పక్కనే విద్యుత్తు ప్రధాన తీగలను కప్పేసిన ముళ్ల చెట్లను ఆ శాఖ అధికారులు తొలగించారు. శుక్రవారం 'విద్యుత్తు తీగలు- కప్పేసిన ముళ్లచెట్లు' అనే శీర్షిక 'ఈనాడు'లో కథనం ప్రచురితమయ్యింది. విద్యుత్తు శాఖ డీఈ చంద్రమోహన్ స్పందించి కంప చెట్లను తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

## అభివృద్ధికి దూరం.. జీవనోపాధి గగనం

**కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే:** కళ్యాణదుర్గం పట్టణంలో దేవాదాయ శాఖకు చెందిన రూ.కోట్లు విలువ చేసే పాతబస్టాండ్ స్థలం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. కనీసం దేవాదాయ శాఖకు అనుకున్న స్థాయిలో ఆదాయం సమకూరడం లేదు. మరోవైపు చిరువ్యాపారులు బస్టాండ్‌నే నమ్ముకున్నారు. ప్రస్తుతం జనాలు రాకపోవడంతో జీవనోపాధి కష్టంగా మారింది. 2020 సంవత్సరానికి పూర్వం పాతబస్టాండ్‌కు సుమారు 20 వరకు బస్సులు వస్తుండేవి. దీంతో రద్దీగా ఉండేది. ప్రస్తుతం ప్రైవేటు బస్సులు బస్టాండ్‌లో కొంత సమయం నిలిపి వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోతున్నాయి. గతంలో ఆర్టీసీ బస్సులు బస్టాండ్‌కు వచ్చి వెళ్తుండేవి ఇప్పుడు వాటిజాడే లేదు. కళ్యాణదుర్గం మండలం పరిధిలోని వివిధ పల్లెల నుంచి పాతబస్టాండ్‌కు రోజూ 15 వరకు ఆటోలు ప్రయాణికులతో వచ్చి వెళ్తుంటాయి. బస్సులు వస్తే జనాల రద్దీ ఉండి కొంత వ్యాపారం జరిగే అవకాశం ఉండేది. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించకపోగా, బస్టాండ్ ఆటోలు నిలపడానికి మాత్రమే పరిమితమైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడే మరుగుదొడ్డి సౌకర్యం కల్పించి, బస్సులు తిరిగేలా అధికారులు చొరవ తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

పాతబస్టాండ్‌లో ఆటోలు ఇలా..

## దుర్గం దాహార్తి తీర్చేలా..

### తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.78.42 కోట్లు

**రాయదుర్గం, న్యూస్‌టుడే:** అమృత్-2.0 పథకంతో రాయదుర్గం పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలు తొలగనున్నాయి. పథకం కింద ప్రభుత్వం రూ.78.42 కోట్లు మంజూరు చేసింది. జిల్లా ప్రజారోగ్యశాఖ ఆధ్వర్యంలో త్వరలో పనులు చేపట్టనున్నారు. హెచ్చెల్సీ ప్రధాన పైపులైనుకు తరచూ ఏర్పడే లీకేజీలకు మరమ్మతులు, శివారు కాలనీల్లో ట్యాంకుల నిర్మాణం, పట్టణంలో కొత్త పైపులు ఏర్పాటు చేయనున్నారు.

**కొత్త పైప్‌లైన్..**

రాయదుర్గానికి తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైపులైనుకు బి.వీరాపురం నుంచి కణేకల్లు క్రాస్ మధ్య లీకేజీలు అవుతున్నాయి. ఈ మార్గంలో బాగా దెబ్బతిన్న 16 కిలోమీటర్ల మేర కొత్త పైపులు ఏర్పాటు చేయనున్నారు. పురపాలక సంఘానికి మంజూరయ్యే నిధులతో మరో పది కిలోమీటర్ల పైపులైన్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. పట్టణంలో శిథిలావస్థకు చేరిన పైపులైన్ల స్థానంలో 58.5 కిలోమీటర్ల మేర కొత్తవి అమర్చనున్నారు. ఇదిలా ఉండగా విద్యుత్తు లో, హైలెవెల్ సమస్యతో మోటార్లు చెడిపోతున్నాయి. దీంతో 11 కొత్త మోటార్లను ఏర్పాటు చేస్తారు.

● కణేకల్లురోడ్డు, కోతిగుట్ట, మల్లాపురం లేఅవుట్, మొలకాల్మూర్ రోడ్డు చెక్‌పోస్టు వద్ద నాలుగు ట్యాంకులు నిర్మించి శివారు కాలనీలకు నీటిని సరఫరా చేస్తారు.

లీకేజీలకు మరమ్మతులు చేస్తూ..

**టెండర్ ప్రక్రియ పూర్తి చేశాం**

-దివాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్, రాయదుర్గం.

అమృత్-2.0 పనులకు టెండర్లు పూర్తయ్యాయి. ప్రజారోగ్యశాఖ ఆధ్వర్యంలో త్వరలో పనులు మొదలయ్యే అవకాశం ఉంది. పనులు పూర్తి కాగానే పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారం అవుతుంది.

## గవిమఠం బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** గవిమఠం బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం మఠంలో అన్నిశాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఆయన నిర్వహించారు. తాగునీరు, శుభ్రత, మరుగుదొడ్ల సదుపాయం, విద్యుత్తు తదితర అంశాల కల్పనలో అలసత్వం వహించొద్దన్నారు. ఈనెల 24 నుంచి 27 వరకు అధికారులు మఠంలో అందుబాటులో ఉండాలన్నారు. అంతకు ముందు మహా రథం సాగే ప్రదేశాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. మఠంలో చంద్రమౌళీశ్వరస్వామి, మఠం మొదటి పీఠాధిపతి కొలనుపాక రాజేంద్రస్వామి విగ్రహాలను దర్శించుకున్నారు. మఠం సహాయ కమిషనర్ మల్లికార్జునప్రసాద్, తహసీల్దార్ బోగానంద్, ఎస్సై జనార్దన్‌నాయుడు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

**కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే:** పట్టణంలోని 220కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఈనెల 21న (శనివారం) విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ ఏడీ చంద్రమోహన్‌రెడ్డి, రూరల్ ఏడీ సోమశేఖర్ తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కళ్యాణదుర్గం, బెళుగుప్ప మండలాల్లో, 1గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు కంబదూరు, కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం మండలాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని తెలియజేశారు.

## మిరప నిల్వలపై డ్రోన్‌తో నిఘా

**విడపనకల్లు, న్యూస్‌టుడే :** పాల్తూరులో సీఐ మహానంది, ఎస్సై ఖాజాహుసేన్ ఆధ్వర్యంలో మిరప పంట నిల్వ చేసిన ప్రదేశాలల్లో డ్రోన్ కెమెరాతో నిఘా పెట్టినట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. రైతులతో సమావేశమై ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. రాత్రి వేళల్లో దొంగతనాలు జరగకుండా రైతులను అప్రమత్తం చేయడానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## కుట్టు శిక్షణతో స్వయంఉపాధి

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకొని, స్వయం ఉపాధిని పొందాలని మాజీ సర్పంచులు యర్రగుంట్ల వెంకటేశ్, ఓబులేసు, సుధాకర్, రవి, ఇన్సురెన్స్ ఛార్టిబుల్ ఫౌండేషన్ ఛైర్మన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉరవకొండ మండలం ఇంద్రావతిలో మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుల సహకారంతో ఆ సంస్థ 30 మంది మహిళలకు 50శాతం రాయితీతో కుట్టు మిషన్లు పంపిణీ చేసి, నెల రోజుల ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. అమర్‌నాథ్, రామకృష్ణ, సంస్థ డైరెక్టర్ వన్నూరుస్వామి, మర్రిస్వామి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ

**కళ్యాణదుర్గం గ్రామీణం:** మండలంలోని గోళ్ల పంచాయతీ పరిధిలో పాత చెరువు గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. శుక్రవారం సర్పంచి కవిత, మార్కెట్‌యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, మండల కన్వీనర్ వెంకటేశులు, నాయకులు బొజ్జన్న, రమేష్‌లు భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చొరవతో రూ.20 లక్షలు మంజూరయ్యాయన్నారు.

## కనులపండువగా శ్రీనాగలింగేశ్వర స్వామి రథోత్సవం

**డి.హీరేహాళ్, న్యూస్‌టుడే:** మండలంలోని చెర్లోపల్లి, నాగలాపురం గ్రామాల మధ్య వెలసిన శ్రీ నాగలింగేశ్వర స్వామి రథోత్సవం అశేష భక్తజనుల నడుమ కనులవిందుగా సాగింది. శుక్రవారం ఉదయం ఆలయంలోని స్వామివారికి అభిషేకం, అర్చన అభిషేకం పుష్పాలంకరణతో విశేష పూజలు చేసి, పల్లకీ ఉత్సవం నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు గ్రామపెద్దలు, నాయకులు, భక్తులు కలిసి ఉత్సవమూర్తిని రథంలో కొలువుదీర్చి లాగారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

భక్తజనం నడుమ సాగుతున్న రథోత్సవం

## '25న నిరాహార దీక్షకు సిద్ధం'

నిరసన వ్యక్తం చేస్తున్న సహకార బ్యాంకు ఉద్యోగులు

**రాయదుర్గం, రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే:** ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 25న నిరాహార దీక్ష నిర్వహిస్తామని వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఏడీసీసీ బ్యాంకు ఎదుట ఉద్యోగులు నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 2019 నుంచి 2024 వరకు పెండింగ్‌లో ఉన్న మధ్యంతర భృతి చెల్లించాలని తదితర డిమాండ్‌లు అమలు చేయాలన్నారు. డి.శ్రీనివాసులు, మోహన్, హనుమంతరెడ్డి, కేసీ.ఆంజనేయులు, నగేశ్, పాండురంగ, నారాయణస్వామి, రమణారెడ్డి, బంగిశివ, కొట్రేశ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 14న లోక్‌అదాలత్

**రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే:** జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్మన్ భాను తెలిపారు. మార్చి 14వ తేదీన స్థానిక కోర్టు ఆవరణలో లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్లు వివరించారు. గతంలో క్షణికావేశంలో కేసులు పెట్టుకొని ఉన్న, రాజీ పడదగ్గ కేసులు వంటివి నేరుగా కోర్టును సంప్రదించి పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు.

## నిలకడగా చింతపండు ధర

**కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే:** పట్టణంలోని దొడగట్ట రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం నిర్వహించిన సంతలో చింతపండు ధరలు నిలకడగానే సాగినట్లు యార్డు కార్యదర్శి శ్రీనివాసులు, సూపర్‌వైజర్ కేశవకుమార్ తెలిపారు. చింతపండు విక్రయాలు పెరుగుతున్నాయన్నారు. ఫ్లవర్ క్వింటా రూ.7,800 నుంచి రూ.10,500, కరిపులి క్వింటా రూ.13వేల నుంచి రూ.20వేలు ఉందన్నారు. మొత్తం 828 క్వింటాళ్ల చింతపండు వచ్చినట్లు ఆయన తెలిపారు.

## విద్యుత్తు స్తంభాలు.. వాలుతున్నాయ్



ఉరవకొండ మండలం రేణుమాకులపల్లి, నింబగల్లు గ్రామాల మధ్య వ్యవసాయ పొలాల మీదుగా ప్రధాన విద్యుత్తు లైన్ వెళ్తుంది. ఆ పరిసరాల్లో పదుల సంఖ్యలో విద్యుత్తు స్తంభాలకు నేలకు ఒరిగి, కూలిపోయే దశలో ఉన్నాయి. మూడేళ్లుగా ఒక వైపునకు వాలడంతో ప్రమాదకరంగా మారాయి. రైతులు పొలాల్లో తిరుగుతున్న సమయంలో ప్రమాదం జరుగుతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఉరవకొండ

## మురుగు తొలగించరూ..

కుందుర్పి మండల కేంద్రంలోని వివిధ కాలనీల్లోని మురుగు కాలువల్లో ఎనిమిది నెలలుగా పేరుకు పోయింది. పూడిక తీయకపోవడంతో కాలువల్లో మురుగు, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతోందని, దోమల ఉద్ధృతి ఎక్కువగా ఉన్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, కుందుర్పి

## లీకేజీని అరికట్టండి!

నింబగల్లు ఎస్ఎస్ ట్యాంకుల నుంచి ఉరవకొండకు వస్తున్న ప్రధాన తాగునీటి పైపులైన్లో, కొన్ని చోట్ల లీకేజీలు ఏర్పడ్డాయి. దీంతో తాగునీరు వృథాగా పోతున్నాయి. పైపులైన్లో సరఫరా ఆగినపుడు వృథా అయిన నీరు తిరిగి పైపుల్లో చేరుతుండటంతో కలుషితం అవుతుంది. వేసవి రావడంతో లీకేజీ కారణంగా కొరత ఏర్పడే అవకాశం ఉందని గ్రామస్థులు వాపోతున్నారు. దీనిని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ ఐజయ్యను దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతు పనులను చేపడుతున్నట్లు తెలిపారు.

-న్యూస్‌టుడే, ఉరవకొండ

## ప్రమాదం అంచున.. జీవన పోరాటం

వారపు సంతకు అనువైన ప్రదేశం లేకపోవడంతో వ్యాపారులు, కొనుగోలుదారులు అవస్థలు పడుతున్నారు. ప్రతి శుక్రవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో సరకులు విక్రయించుకోవాలని మున్సిపల్ అధికారులు.. వ్యాపారులు, రైతులకు సూచించారు. మార్కెట్ ముగిశాక సాయంత్రం బళ్లారి మిట్ట నుంచి సీఅండ్ఐజీఎం చర్చి వరకు దొడగట్ట రోడ్డు మీదే కూరగాయల విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఎలాంటి కంచె లేని హైఓల్టేజ్ నియంత్రికలు రోడ్డు పక్కన ఉండగా అక్కడే అమ్ముతున్నారు. ఏదైన అనుకోని ఘటన జరిగితే ప్రమాద బారిన పడే అవకాశం ఉంది. - న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం

## ప్రకటన

దేవర్ల ఓబయ్య S/o దేవర్ల చిన్న ఓబుళప్ప, D.No - 4/11, B.C. కాలని, రాకెట్ల గ్రా॥, ఉరవకొండ (మం), అనంతపురం (జిల్లా). Doct No - 3472/2023, సర్వే నం: 109ఎ6 లో 36వ ప్లాటుకు చెక్కుబంది తూర్పు:- 34వ ప్లాటు, పడమర :- రోడ్డు, ఉత్తరం:- 35వ ప్లాటు, దక్షిణం:- ప్యారం వారి భూమి. Doct No - 1169/2023, సర్వే నం:109ఎ6లో 35వ ప్లాటుకు చెక్కుబంది తూర్పు:- 33వ ప్లాటు, పడమర:- రోడ్డు, ఉత్తరం:- రోడ్డు, దక్షిణం:- 36వ ప్లాటు పై వివరాలుగల ప్లాట్‌లను రాయదుర్గం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, రాయదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరారులు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల రాయదుర్గం బ్రాంచ్ మేనేజరును సంప్రదించండి.

**కె.మల్లికార్జున,**
అడ్వకేటు, కళ్యాణదుర్గం


## ప్రైవేటు పాఠశాలలో ఉచిత ప్రవేశానికి దరఖాస్తులు

**కణేకల్లు, న్యూస్‌టుడే :** బడుగు బలహీన వర్గాల పిల్లలకు 2026-27విద్యా సంవత్సరానికి మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఉచితంగా కేటాయించే 25శాతం సీట్లకు మార్చి 10లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ-2 భవానీ శంకర్ శుక్రవారం తెలిపారు. స్వర్ణ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు ఎమ్మార్సీలో సంప్రదించాలని సూచించారు.

## రహదారి నిర్మాణానికి శ్రీకారం

**శెట్టూరు, న్యూస్‌టుడే:** శెట్టూరు మండలం పెరుగుపాళ్యంలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న తారు రోడ్డు నిర్మాణానికి రూ.70లక్షలతో సీసీ రోడ్డు ఏర్పాటుకు ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాల మేరకు స్థానిక తెదేపా నాయకులు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. పెరుగుపాళ్యం నుంచి వడ్డేపాళ్యం వరకు కర్నాటక సరిహద్దు దాకా 5కి.మీ నిర్మించనున్నట్లు వారు వివరించారు. అలాగే ఈ గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## కౌలు రైతుల దీక్ష..

**విడపనకల్లు, న్యూస్‌టుడే:** అన్నదాత సుఖీభవ పథకం కింద సాగు ఖర్చులకు రూ. 20 వేలు కౌలు రైతులకు ఇవ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటేష్ డిమాండు చేశారు. కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 23, 24వ తేదీల్లో జిల్లా కలెక్టరేట్ ఎదుట దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. దీనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు..

**కంబదూరు, న్యూస్‌టుడే:** వైసీపల్లి గ్రామ సమీపాన ధర్మవరం వెళ్లే మార్గమధ్యంలోని కోగరబండ తిమ్మప్ప స్వామి ఆలయానికి సుమారు రూ.80 లక్షలతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. నిధుల మంజూరుకు చొరవ చూపిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు తిమ్మప్ప, ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. నెల రోజుల కిందట రోడ్డు నిర్మించాలని అభ్యర్థించగా.. ఇప్పుడు నిధులు మంజూరు కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

**కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే:** కళ్యాణదుర్గం పట్టణ పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ పుష్పరాజ్‌ను సస్పెన్షన్ చేసినట్లు జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయని సీఐ హరినాథ్ శుక్రవారం తెలిపారు. కానిస్టేబుల్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు పలు కారణాలతో శాఖా పరమైన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఉన్నతాధికారులు అతడికి మెమోలు జారీ చేసినా మార్పు రాక పోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

## పీఏసీఎస్‌లకు కమిటీల నియామకం

**కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే:** పీఏసీఎస్‌లకు కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కూడేరు పీఏసీఎస్ ఛైర్మన్‌గా మండలానికి చెందిన రామగౌని జయప్రకాశ్‌గౌడ్, సభ్యులుగా పెనకచెర్ల ఎర్రిస్వామి, రాళ్లపల్లి రాజేశ్వరిని నియమించారు. ముద్దలాపురం పీఏసీఎస్ ఛైర్మన్‌గా జెన్నె నారాయణస్వామి, సభ్యులుగా ఈశ్వరయ్య, జయమ్మ నియమితులయ్యారు. తమ నియామకానికి కృషి చేసిన మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాల్యవివాహం అడ్డగింత

**కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే:** కంబదూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన విద్యార్థినికి బాల్యవివాహం చేసేందుకు తల్లిదండ్రులు సిద్ధమయ్యారు. ఈనెల 22న వివాహం చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటుండగా.. శుక్రవారం విషయం తెలుసుకున్న అధికారులు అడ్డుకున్నారు. ఆయా శాఖల అధికారులు బాలిక తల్లిదండ్రులతో మాట్లాడారు. తగిన వయసు లేకుండానే ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. గుట్టుచప్పుడుగా పెళ్లి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పశుగ్రాసం దగ్ధం

**బొమ్మనహాళ్, న్యూస్‌టుడే :** మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో రైతు బి.వీరేష్‌కు చెందిన గడ్డివామికి నిప్పు అంటుకొని రూ. లక్ష మేర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. బాధితుడు ఇటీవల 15ఎకరాల వరి గడ్డిని కొనుగోలు చేసి సమీపంలో ఉన్న తన దొడ్డిలో నిల్వ చేసుకున్నారు. శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించినట్లు బాధితుడు వాపోయారు. రాయదుర్గం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా. . అప్పటికే అంతా కాలి పోయింది. ప్రభుత్వం తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## నిత్యావసర సరకుల అందజేత

**రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో దాతృత్వాన్ని అలవర్చుకోవాలని ప్రిన్సిపల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సభ్యులు మద్దానేశ్వస్వామి దేవాలయానికి నిత్యావసర సరకులు ఉచితంగా అందజేశారు. అధ్యాపకులు నారాయణ, బాబు, కోదండరాములు, దొడ్డనాగప్ప, ప్రశాంత్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఆరోగ్య సూత్రాలపై అవగాహన

**బొమ్మనహాళ్, న్యూస్‌టుడే :** పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వైద్యాధికారులు కుమార్ రాజ, శ్రీలక్ష్మి, సీహెచ్‌వో ఈశ్వరయ్య అన్నారు. శుక్రవారం 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమంలో భాగంగా నేమకల్లు, ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, శ్రీధరఘట్ట తదితర గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య కార్యకర్తలు జానకి, గోవర్ధన్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహరహిత సమాజంగా మారుద్దాం

**కళ్యాణదుర్గం గ్రామీణం:** బాల్య వివాహ రహిత సమాజంగా మార్చడానికి అందరూ కృషి చేయాలని మిషన్ వాత్సల్య కో-ఆర్డినేటర్ శ్రీదేవి, సర్పంచి కవిత, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద అవగాహన నిర్వహించారు. దీనిని అరికట్టేలా బాధ్యతగా తీసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. డీసీపీవో మంజునాథ్, డీసీపీయూ కమలాక్షి, పాల్గొన్నారు.

**వజ్రకరూరు, న్యూస్‌టుడే:** వజ్రకరూరులోని ఏపీ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలన, సామాజిక సమస్యలపై శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ అవగాహన కల్పించారు.


**IN THE COURT OF JUNIOR CIVIL JUDGE, KALYANADURG**
**O.S.No. 324/2022**

**Between:-**
Andhra Pragathi Grameena Bank
Muddinayanapalli Branch,
repd, By its Manager
Head office Kadapa ....Plaintiff
Vs
1. G.Chinna Anjineyulu
2. K.Ramalingappa ....Defendants

To
**D1.**
**G.Chinna Anjineyulu,** S/o Nallappa, Aged 58 years, Kaparlapalli Village, Kalyandurg Mandal, Anantapuramu District.
**D2.**
**K.Ramalingappa,** S/o Akkulappa, aged 61 years, Kaparlapalli Village, Kalyandurg Mandal, Anantapuramu District.

ఇందుమూలముగా ప్రతివాదికి తెలియజేయడమేమనగా పై దావాలోని వాది మీ పైన బాకీ వసూలు నిమిత్తం పై దావాను పైకోర్టులో మీపై దాఖలు చేసి ఉన్నారు సదరు దావాలో మీ హాజరు నిమిత్తం 25/03/2026వ తేదీన వాయిదా ఉన్నది సదరు తేదీ 25/03/2026వ తేదీన పైకోర్టులో ఉదయం 10.30 గంటల నుండి కోర్టు ముగియులోపన కుద్దున గాని వకీలు ద్వారా గాని హాజరై సదరు దావా పై ఆక్షేపణలు తెలియజేసుకోవచ్చును. లేనియెడల మీ పరోక్షమున పై ద్వారా తీర్మానించబడును.

**G.RAM GOPAL, Advocate, Anantapuramu**

**IN THE COURT OF JUNIOR CIVIL JUDGE, KALYANADURG**
**O.S.No. 129/2022**

**Between:-**
Andhra Pragathi Grameena Bank
Kalyanadurgam Branch,
repd, By its Manager
Head office Kadapa ....Plaintiff
Vs
1. M.Alivelamma
2. K.Venkatesulu ....Defendants

To
**D2.**
**K.Venkatesulu,** S/o Thimmappa, aged 44 years, Marempalli Village, Kalyandurg Mandal, Anantapuramu District.

ఇందుమూలముగా ప్రతివాదికి తెలియజేయడమేమనగా పై దావాలోని వాది మీ పైన బాకీ వసూలు నిమిత్తం పై దావాను పైకోర్టులో మీపై దాఖలు చేసి ఉన్నారు సదరు దావాలో మీ హాజరు నిమిత్తం 25/03/2026వ తేదీన వాయిదా ఉన్నది సదరు తేదీ 25/03/2026వ తేదీన పైకోర్టులో ఉదయం 10.30 గంటల నుండి కోర్టు ముగియులోపన కుద్దున గాని వకీలు ద్వారా గాని హాజరై సదరు దావా పై ఆక్షేపణలు తెలియజేసుకోవచ్చును. లేనియెడల మీ పరోక్షమున పై ద్వారా తీర్మానించబడును.

**G.RAM GOPAL, Advocate, Anantapuramu**


## మౌలిక వసతులు లేక.. తిప్పలు తప్పక

**ఉరవకొండ, న్యూస్‌టుడే :** కాలనీల్లో తగిన మౌలిక వసతులు లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో 20 కాలనీలు ఉన్నాయి. వాటిలో సీవీవీ నగర్, రామ్‌నగర్, సాయి భీమానగర్, డ్రైవర్స్, ఎస్ఎల్ఎన్, హమాలీ కాలనీలు, శిర్డిసాయి నగర్, మల్లేశ్వర థియేటర్, అగ్నిమాపక కార్యాలయం వెనక ఉన్న కాలనీల్లో గుంతలు పడిన మట్టిదారులే దర్శనమిస్తున్నాయి. వర్షం పడితే గుంతల్లో నీరు నిలిచి మడుగులుగా మారుతున్నాయి. దీంతో కాలనీవాసులకు రాకపోకలకు కష్టంగా మారింది. ఏళ్లు గడుస్తున్నా పలు వీధులు సిమెంటు దారులకు నోచుకోకపోవడం గమనార్హం. సాయిభీమా నగర్‌లో లయన్స్ క్లబ్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం ఉంది. అక్కడ సిమెంటు రోడ్డు లేక వైద్య సేవలకు వచ్చే వృద్ధులు, కాలనీ వాసులకు తిప్పలు తప్పడం లేదు

**మురుగు వీధుల్లోకి..**

ఆయా కాలనీల్లో మురుగు కాలువలు దెబ్బతిని ఆ నీరంతా వీధుల్లోకి చేరి అస్తవ్యస్తంగా మారి, అపరిశుభ్రత నెలకొంది. శివారు కాలనీల్లో కనీసం వారానికి ఒకసారైనా శుభ్రత చర్యలు చేపట్టక దుర్వాసనతో కాలనీవాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. అక్కడక్కడ సిమెంటు దారులను నిర్మిస్తున్న అధికారులు వాటికి ఇరువైపులా మురుగు కాలువలను నిర్మించకపోవడంతో స్థానికులు విమర్శిస్తున్నారు. దీనిని పంచాయతీ అధికారులు గుర్తించి, మురుగు కాలువల నిర్మాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

సీవీవీ నగర్‌లో మట్టి దారులు

**నిధులు రాగానే నిర్మాణాలు చేపడతాం**

దీనిపై ఎంపీడీవో రవిప్రసాద్‌ను వివరణ కోరగా, కాలనీల్లో సిమెంటు దారులు, మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. నిధులు మంజూరు కాగానే నిర్మాణ చర్యలు చేపడతామన్నారు. స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

**కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే:** మండలంలోని విట్లంపల్లి గ్రామంలో కొల్లాపురమ్మ ఆలయం నూతనంగా నిర్మించారు. శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేపట్టారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఉదయం నుంచి హోమాలు, అభిషేకాలు చేపట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గ్రామస్థులు అందరూ చందాల రూపంలో పోగుచేసుకొని నిర్మించినట్లు గ్రామస్థులు తెలిపారు. తెదేపా ప్రజాప్రతినిధులు, నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అమ్మవారి విగ్రహం

## వేర్వేరుగా విగ్రహ ప్రతిష్ఠాపనలు

**కణేకల్లు, న్యూస్‌టుడే :** మండలంలోని కళేకుర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో మారెమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన శుక్రవారం వైభవంగా జరిగింది.

**బొమ్మనహాళ్ :** మండలంలోని గౌనూరు గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం గంగపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.

## కుంటు మారెమ్మ నూతన ఆలయ ప్రారంభం..

**రాయదుర్గం గ్రామీణం:** రాయదుర్గం- బళ్లారి ర.భ రహదారిలోని మల్లాపురం గ్రామ పరిధిలో వెలసిన కుంటు మారెమ్మ దేవత నూతన ఆలయం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆలయ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో మంగళ వాయిద్యాలతో భక్త జనసందోహం నడుమ వైభవంగా ప్రారంభించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అలంకరించి మహామంగళ హారతి వంటి విశేష పూజలు చేశారు. ఆలయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన వితరణ వంటి కార్యక్రమాలు చేపట్టారు. రాయదుర్గం అర్బన్ సీఐ జయనాయక్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.



(c) eenadu

## పొంచి ఉన్న ప్రమాదం

కసాపురం రోడ్డుపక్కనున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు ఆనుకొని ఉపరితల ట్యాంకు ఉంది. దీనికి చుట్టూ నాపబండలతో ప్రహరీ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అవన్నీ పట్టుత్వాన్ని కోల్పోయి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈమార్గంలో విద్యార్థులు వెళ్తుంటారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గుంతకల్లు


# గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి


## వాసపురంలో దుర్గంధం

యల్లనూరు మండల పరిధిలోని వాసపురం గ్రామంలో రోడ్డుపై మురుగు పారుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. గ్రామంలోని ఏ కాలనీకి వెళ్లిన మురుగు కాలువలు కనిపించవు. ఫలితంగా మురుగు రహదారులపైనే రోజుల తరబడి నిల్వ ఉంటోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. ఇప్పటికైనా అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు -న్యూస్‌టుడే, యల్లనూరు

## తాడిపత్రిని ప్రగతి పథంలో నడిపిస్తాం: ఎమ్మెల్యే

**తాడిపత్రి, న్యూస్‌టుడే:** తాడిపత్రి పురపాలికకు రాబడి తెచ్చి పెట్టే విధంగా అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నట్లు ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక నందలపాడులోని సోలార్ పవర్‌ప్లాంట్, జాయ్‌క్లబ్ ఉద్యానం వద్ద షాపింగ్ కాంప్లెక్స్, ఆర్జాస్ ఉక్కు పరిశ్రమ ఎదురుగా ఎస్టీపీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురపాలికలోని మున్సిపల్ కార్యాలయాలు, పంప్‌హౌస్‌లకు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి సుమారు రూ.30లక్షలు ఆదాయం తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. మురుగునీటిని శుద్ధి చేసి ఏడాదికి రూ.1.50కోట్లకు పైగానే ఆదాయం సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయా పనులకు పురపాలిక సొంత నిధులతో నిర్మిస్తోందని తెలిపారు. అవన్నీ పూర్తయితే ప్రతి నెలా సుమారు రూ.50లక్షలకు పైగానే పురపాలికకు ఆదనంగా రాబడి వస్తుందన్నారు. మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాడిపత్రిపురపాలికను దేశంలోనే అత్యున్నత స్థాయిలో నిలపాలన్నదే తన కల అని అన్నారు. ఇక్కడి అభివృద్ధి తరాల వారు చెప్పుకొంటే చాలన్నారు. తాడిపత్రి ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. కమిషనర్ శివరామకృష్ణ, డీఈ రాంప్రసాద్, పట్టణ ప్రణాళిక అధికారి సుజాత, పలువురు తెదేపా, జనసేన, భాజపా నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సౌర కేంద్ర పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి

## నేటి నుంచి 'అనంత బాలోత్సవం'

**ఆజాద్‌నగర్ (అనంతపురం):** పిల్లల పండగ 'అనంత బాలోత్సవం-2026' కార్యక్రమం నేటి నుంచి రెండు రోజుల పాటు నగరంలోని ఎస్ఎస్‌బీఎన్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నారు. కల్చరల్, అకడమిక్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు. అకడమిక్ విభాగంలో సీనియర్, జూనియర్లకు వ్యాసరచన, కథారచన, స్పెల్ బీ, క్విజ్, పద్యం భావం, తెలుగులో మాట్లాడటం, మెమొరీ పరీక్ష, కథావిశ్లేషణ, చిత్రలేఖనం, కార్టూన్, వక్తృత్వం, మ్యాప్ తదితరాలు అలాగే కల్చరల్ విభాగంలో జానపద నృత్యం, క్లాసికల్ నృత్యం, లఘు నాటికలు తదితర పోటీలు ఉంటాయి.

## పైపై పూతలు.. శాశ్వత పనులు లేవు!

**• అధ్వానంగా రహదారులు • ప్రజలకు తప్పని పాట్లు**

ప్రధాన రహదారిలో పాతగుంతకల్లు వద్ద భారీ గుంత

**గుంతకల్లు, న్యూస్‌టుడే :** గుంతకల్లులోని కొన్ని రోడ్లు గుంతల మయం కావడంతో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. ఏటా రోడ్ల మరమ్మతుల పేరుతో రూ. 20 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. మళ్లీ కొన్ని రోజులకే రోడ్లన్నీ యథాస్థితికి వస్తున్నాయి. ఫలితంగా వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. తరచూ ప్రమాదాల బారిన పడుతూ ఆసుపత్రుల పాలవుతున్నారు.

### ఏవీధి కెళ్లినా గుంతలే

● గుంతకల్లులోని మహాత్మాగాంధీ రోడ్డులో పలుచోట్ల గుంతలు పడ్డాయి. ఇక్కడ 32 ఏళ్ల కిందట సీసీ రోడ్డు వేశారు. ఆ తరువాత మరమ్మతులే చేయలేదు,

● పాతగుంతకల్లు, పొట్టిశ్రీరాములు కూడలి, హనుమేశ్‌నగర్, మండీబజారు, రైల్వే జంక్షన్‌రోడ్డు కూడలిలో గుంతలు ఏర్పడ్డాయి. వాహనదారులు ఇక్కడికి రాగానే గుంతల్లో అదుపుతప్పి కిందపడుతున్నారు. దారంతా కంకర తేలింది.

● మండీబజార్ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. సత్యనారాయణపేట రైల్వే మోరీలో రోడ్డు శిథిలం కావడంతో ఇక్కడ వాహనాలను నడపడానికి చోదకులు అవస్థ పడుతున్నారు. ఇటీవల ఓవ్యక్తి సైకిల్‌పై వెళుతూ గుంతల కారణంగా అదుపు తప్పి కిందపడగా అటుగా వచ్చిన భారీ వాహనం మీద వెళ్లడంతో మృత్యువాతపడ్డాడు.

● ఇక మున్సిపల్ మార్కెట్ నుంచి గ్రామీణ పోలీసు స్టేషన్ వరకు నిర్మించిన సిమెంటు రోడ్డు కంకర తేలింది.

| | |
|---|---|
| పురపాలిక | : గుంతకల్లు |
| రహదారుల విస్తీర్ణం | : 280 కి.మీ.లు |
| ప్రస్తుత జనాభా | : 1.80 లక్షలు |
| వార్డుల సంఖ్య | : 37 |

### మరమ్మతులు చేపడతాం

రోడ్లకు మరమ్మతులు చేయడానికి టెండర్లను నిర్వహించగా టెండర్లలో గుత్తేదారులు పాల్గొనలేదు. తిరిగి టెండర్లను నిర్వహించే ప్రక్రియను ప్రారంభించాం. ఆ ప్రక్రియ పూర్తి కాగానే పనులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం. - హరికృష్ణ, ఏఈ

### మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

**గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే:**

**సమస్య:** గుంతకల్లులో స్పినింగ్ మిల్లు ఏరియా, శ్రీలంక కాలనీకి వెళ్లే దారిలో చెత్త, ముళ్ల కంపలు ఎక్కువగా ఉన్నాయి. రాత్రివేళ్లలో కాలనీవాసులు వెళ్లడానికి అవస్థ పడుతున్నారు. - మోహన

**సమాధానం:** కార్మికులుతో శుభ్రం చేయిస్తాం. - **వేణుగోపాల్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, గుంతకల్లు పురపాలిక సంఘం**

**సమస్య:** పాత గుంతకల్లులో మెయిన్ రోడ్డులో పీర్ల చావిడి దగ్గర డ్రైయిన్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు పడి ఉన్నాయి. - **వెంకటేశులు**

**సమాధానం:** ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తాం. - **ముస్తాక్ అహ్మమద్ - శానిటేషన్ ఇన్‌ఛార్జి, 4వ డివిజన్**

**గార్లదిన్నె, న్యూస్‌టుడే :**

**సమస్య :** గార్లదిన్నెలో మురుగునీటి కాలువలు పూడికతో నిండిపోయాయి. దుర్గంధం కారణంగా దోమలబెడద అధికంగా ఉంది. - **రాజు, గార్లదిన్నె, బీసీ కాలనీ**

**సమాధానం:** మురుగునీటి కాలువల్లో పూడికతీయడానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపి, సమస్యను పరిష్కరిస్తాం. - **ఖాదర్‌వలి, ఇన్‌ఛార్జి కార్యదర్శి**

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**గుంతకల్లు, న్యూస్‌టుడే :** అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కూటమి పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో రికార్డు స్థాయిలో అభ్యర్థులు గెలిచే విధంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆపార్టీ పరిశీలకులు రాజారెడ్డి, కాలవ మారయ్య, పార్టీ పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో శుక్రవారం కౌన్సిలర్లు, బూత్ బాధ్యులు, క్లస్టర్ల సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడారు. గుంతకల్లులో బలమైన తెదేపా కార్యకర్తలు ఉన్నారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకునే విధంగా చూసేందుకు కార్యకర్తలు చొరవ చూపాలన్నారు. తెదేపా యాప్ వినియోగంలో అనంతపురం జిల్లాలో ప్రథమ స్థానంలో నిల్చిన గుంతకల్లుకు చెందిన వీరేశ్‌ను పరిశీలకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, నాయకులు మస్తాన్‌యాదవ్, హిమబిందు, మస్తాన్వప్ప, హనుమంతు, అంజి, కృష్ణారెడ్డి, పత్తులు, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెదేపా యాప్ వినియోగంలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన వీరేశ్‌ను సత్కరిస్తున్న పార్టీ పరిశీలకులు

## ఈద్గా మరమ్మతులకు నిధుల కేటాయింపు

**శింగనమల, న్యూస్‌టుడే :** ఈద్గా మరమ్మతులకు రూ. 2.50 లక్షలు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కేటాయించడం హర్షణీయమని పలువురు ముస్లిం మత పెద్దలు అన్నారు. శింగనమలలోని ఈద్గా శిథిలావస్థకు చేరింది. ఈద్గా కట్టడం పాక్షికంగా దెబ్బతినడంతో ఎమ్మెల్యే స్పందించి ఉపాధి హామీ పథకం కింద నిధులు కేటాయించారు. ఆదివారం నుంచి పనులు ప్రారంభించి మరమ్మతులు చేస్తామని ఎంపీడీఓ బాస్కర్ శుక్రవారం తెలిపారు.

## కాలువ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

**గుంతకల్లు, న్యూస్‌టుడే :** హంద్రీనీవా కాలువకు రాగులపాడు గ్రామం వద్ద తూమును ఏర్పాటు చేసి గుంతకల్లు మండలంలోని చెరువులు, కుంటలకు నీరు అందించాలని, దీనికి నిధులు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీశ్, మండల రైతు సంఘం అధ్యక్షుడు జయన్న, కార్యదర్శి మందలప్ప, పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం పట్టణంలో రిలేదీక్షలు ప్రారంభించారు. కాలువ నిర్మాణానికి ప్రభుత్వం నిధులను కేటాయించే వరకు రాజకీయాలకు అతీతంగా ఆందోళనా కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. కాలువ నిర్మాణానికి చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో హామీ ఇచ్చారని, చాబాలలో జరిగిన సభలో ప్రకటించారని గుర్తు చేశారు. వీరికి వైకాపా నాయకులు గాదిలింగేశ్వర్ బాబు, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు సుంకప్ప మద్దతు తెలిపారు. సీపీఐ నాయకులు గోపీనాథ్, వీరభద్రస్వామి, వంశీకృష్ణ, దాసరి శ్రీనివాసులు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు జగదీశ్, ఇతర పార్టీల నాయకులు

## న్యాయంతో కూడిన సమాజం అవసరం

**అనంత నగరపాలక, న్యూస్‌టుడే:** న్యాయంతో కూడిన సమాజం అన్ని వేళలా మంచిదని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని రామనగర్‌లో ఉన్న బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో విద్యార్థులకు ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలు, హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బీసీ సంక్షేమ సాధికారత అధికారి ఖుష్బూ కొఠారి, సహాయ సంక్షేమ అధికారి సుభాషిణి పాల్గొన్నారు.

## తవ్వారు.. వదిలేశారు!

శింగనమల మండలంలోని కొరివిపల్లి గ్రామంలో 20 రోజుల కిందట రహదారి పక్కన పైపులైను మరమ్మతుల కోసం గుంత తవ్వారు. ఇప్పటికీ పూడ్చిన పాపానపోలేదని జనం మండి పడుతున్నారు. ఈమార్గంలో వెళ్లే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం తప్పదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంత పూడ్చివేత పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, శింగనమల

## మురుగు కాలువలు అధ్వానం

గుత్తిలో మురుగు కాలువల నిర్వహణ అధ్వానంగా ఉంది. మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోతున్నా పట్టించుకోవడం లేదని జనం ఆరోపిస్తున్నారు. ఉప్పరవీధి పాత సీఐ బంగ్లా సమీపంలో ఇలాంటి పరిస్థితి ఉంది. రాత్రిళ్లు దోమల బెడద, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా జనం రోగాల బారిన పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. -న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

## పనులు అసంపూర్తిగా..

గుంతకల్లులోని పురపాలక ప్రాథమిక పాఠశాలల్లో రెండో విడత నాడు-నేడు పనులు ఇంకా అసంపూర్తిగా మిగిలి ఉన్నాయి. గత వైకాపా ప్రభుత్వంలో పనులు నిలిచిపోయాయి. కొన్నిచోట్ల మరుగుదొడ్లకు కుళాయిలు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందికరంగా ఉంది. గంగానగర్‌లో డీపీఈపీ పాఠశాల, సర్దార్ వల్లభాయ్ పటేల్ పాఠశాలల్లోనూ ఇలాంటి పరిస్థితి ఉంది. విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

## నాసిరకంగా పశువుల నీటితొట్టి నిర్మాణం

వేసవిలో పశువులకు తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పశువుల నీటితొట్ల నిర్మాణానికి పెద్ద పీట వేసింది. దేవరపల్లిలోని నీటితొట్టికి చీలికలొచ్చి శిథిలావస్థకు చేరుకుంది. నాసిరకంగా నిర్మాణం చేపట్టడంతోనే ఇలాంటి పరిస్థితి వచ్చిందని పాడి రైతులు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేదంటున్నారు. ఇప్పటికైనా స్పందించాలని వారు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, పామిడి

## కోటలో కుంగిన కల్వర్టు

గుత్తికోటలోని కేశవపేట ప్రాథమిక పాఠశాల వద్ద కల్వర్టు కుంగిపోయింది. పాఠశాలకు వచ్చి వెళ్లే విద్యార్థులతోపాటు ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయాల్లో వాహనాలు కుంగిన కల్వర్టులో ఇరుక్కుపోతున్నాయి. పురపాలిక అధికారులు నిర్మిస్తున్న కల్వర్టులు చాలాచోట్ల శిథిలమవుతున్నాయి. అధికారులు నిర్లక్ష్యం వీడాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గుత్తి

మాట్లాడుతున్న ఎంఈవో తారాచంద్రానాయక్

## క్రీడల్లోనూ పట్టు సాధించాలి

**గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే:** పాఠశాల విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ పట్టు సాధించాలని మండల విద్యాశాఖాధికారి తారా చంద్రానాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రం గార్లదిన్నె ఆదర్శ పాఠశాల, కళాశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి బాగా చదివి ఉన్నతంగా రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభా పోటీల ద్వారా బయటపడుతుందన్నారు. అనంతరం మూడు రోజులు జరిగిన కబడ్డీ, వాలీబాల్, చెస్, పరుగుపోటీలు, చేతిరాత, చిత్రలేఖనం, నృత్య పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గేమ్స్, స్పోర్ట్స్ నిర్వహణకు మర్తాడు గ్రామానికి చెందిన చాంద్‌బాషా రూ.20వేలు కాంట్రిబ్యూషన్ అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్సై మహమ్మద్ గౌస్‌బాషా, ప్రిన్సిపల్ సతీష్, పాఠశాల కమిటీ ఛైర్‌పర్సన్ వరలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్తు కేంద్ర నిర్వాహకులపై దాడి

**గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే :** సౌర విద్యుత్తు కేంద్ర నిర్వాహకులపై శుక్రవారం సాయంత్రం దాడి జరిగింది. గుత్తి మండలంలోని బేతాపల్లిలో సౌర విద్యుత్తు కేంద్ర నిర్మాణ పనులు జరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం గుత్తికి చెందిన కొందరు గుంపుగా వెళ్లి సౌర విద్యుత్తు కేంద్ర నిర్వాహకులను పిడి గుద్దులతో దాడి చేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. కొన్ని రోజులుగా గుత్తికి చెందిన రవి వ్యక్తి విద్యుత్తు కేంద్ర నిర్మాణ పనులకు ఇసుక సరఫరా చేస్తామంటూ తిరుగుతున్నారు. అందులో భాగంగానే శుక్రవారం కూడా అక్కడి వెళ్లారు. రవి తన వద్ద టిప్పర్ ఇసుక ధర రూ.20వేలకు పైగా కొనుగోలు చేయాలని విద్యుత్తు కేంద్రం నిర్వాహకులకు తెలిపారు. దీనికి నిర్వాహకులు ప్రస్తుతం రూ.14వేలతోనే ఇసుక కొనుగోలు చేస్తున్నామని, అంత ధరతో ఇసుక అవసరం లేదని తేల్చి చెప్పారు. ఈక్రమంలో రవి వెంట ఉన్న కొందరు యువకులు ప్లాంటు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటేశ్వరరెడ్డి, అడ్మిన్ కిశోర్, సూపర్‌వైజర్ జోయల్‌పై దాడి చేశారు. ఈవిషయం తెలుసుకున్న పోలీసులు ఇరువర్గాల వారిని స్టేషన్‌కు తరలించారు. సౌర విద్యుత్తు కేంద్రం నిర్వాహకులు గుత్తి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## గుట్టలుగా వ్యర్థాలు



గుత్తి పురపాలికలో ప్లాస్టిక్ నిషేధం నవ్వుల పాలవుతోంది. పట్టణంలో ప్లాస్టిక్‌ను ఎవరూ వాడరాదని పురపాలిక అధికారులు చెబుతున్నారు. పలు దుకాణాలపై అధికారులు దాడులు చేసి జరిమానాలు విధించారు. అయినా విక్రయాలు ఆగడం లేదు. ప్లాస్టిక్ వ్యర్థాలన్నీ మురుగు కాలువల్లో దర్శనమిస్తున్నాయి. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. -న్యూస్‌టుడే, గుత్తి

## పథకాలను విజయవంతం చేయాలి

**గుంతకల్లు :** ఇళ్లు, స్థలాల యజమానుల ప్రయోజనాలను కోరుకుంటూ ప్రభుత్వం చేపట్టిన పథకాలను విజయవంతం చేసేందుకు పట్టణ ప్రణాళికా విభాగంలో పని చేస్తున్న సిబ్బంది కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి అన్నారు. ప్రణాళికా విభాగానికి చెందిన టెక్నికల్ అఫీషియల్ అసోసియేషన్‌కు చెందిన డైరీని కమిషనర్ ఆవిష్కరించారు. ఆమె సిబ్బందితో ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాల అమలుపై సమీక్షించారు. సహాయ సిటీ ప్లానర్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

డైరీలను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి

## ప్లాస్టిక్‌ను సంపూర్ణంగా కట్టడి చేద్దాం

**గుంతకల్లు, న్యూస్‌టుడే :** పర్యావరణానికి హాని కలిగిస్తున్న ప్లాస్టిక్‌ను సంపూర్ణంగా నిలువరించాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి, మున్సిపల్ ఆరోగ్యాధికారి కల్యాణ్ చక్రవర్తి అన్నారు. స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్లాస్టిక్, ఘన వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. కళాశాలలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలతో కంపోస్టును తయారు చేయాలన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి, కో-ఆర్డినేటర్ వెంకటేశ్, ప్రధానాచార్యుడు లక్ష్మయ్య, వైస్‌ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను వ్యతిరేకిస్తామని ప్రమాణం చేస్తున్న విద్యార్థులు

## శివాలయ ప్రారంభోత్సవం

**గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే:** గుత్తి మండలంలోని అబ్బేదొడ్డి గ్రామంలో శుక్రవారం నూతన శివాలయం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో శివపార్వతులకు ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు, అర్చనలు చేశారు. అర్చకులు శివపార్వతులను ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించి కల్యాణం నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐజీ సుమతి(ఎస్ఐబీ) పాల్గొని పూజలు చేశారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే:** విష పురుగు కాటుతో ఓ మహిళ మృతి చెందింది. గుత్తి మండలంలోని ఊటకల్లు గ్రామంలో ఎద్దుల జయమ్మ(47) ఈనెల 8న రాత్రి తన ఇంట్లో భోజనం చేస్తుండగా ఇంట్లోనే పాము కాటు వేసింది. దీంతో కుటుంబ సభ్యులు గుర్తించి ఆమెను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దాదాపు 12 రోజుల పాటు చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది. మృతురాలికి భర్త, కుమారుడు ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నీలంపల్లిలో వృద్ధుడిపై దాడి

**బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే:** నీలంపల్లి గ్రామంలో గొర్రెల మేత విషయంపై జరిగిన వివాదంలో నాగరాజు అనే యువకుడు నాగముని అనే వృద్ధుడిపై దాడిచేసి గాయపరిచాడు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు నీలంపల్లిలో నాగముని, నాగరాజు వేరువేరుగా గొర్రెలు పెంచుకుని జీవనం సాగించేవారు. గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం గొర్రెలు మేత విషయంలో గొడవపడి నాగముని తలపై నాగరాజు కర్రతో దాడి చేశాడు. బాధితుడిని బంధువులు అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బుక్కరాయసముద్రం పోలీసులు విచారణ చేపట్టారు.

## మహిళ అదృశ్యంపై కేసు నమోదు

**గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే :** గుంతకల్లులో కసాపురం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం మహిళ(42) అదృశ్యం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పోలీస్ స్టేషన్ పరిధిలో కాలనీకి చెందిన ఓ మహిళ గురువారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదన్నారు. ఆమె ఆచూకి లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

## 'కార్పొరేట్ సెలూన్లు తొలగించాలి'

**గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే:** కార్పొరేట్ సెలూన్లను తొలగించాలని శుక్రవారం గుంతకల్లులో క్షౌరవృత్తిదారుల సంఘం సభ్యులు ధర్నా నిర్వహించారు. పట్టణంలో క్రౌన్ టాకీస్ రోడ్డులో న్యూలుక్ సెలూన్‌ను ప్రారంభిస్తుండటంతో సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు, పట్టణ పౌర సంఘం కన్వీనర్ మారుతీప్రసాద్, సభ్యులు అంబేడ్కర్ విగ్రహం నుంచి ర్యాలీతో వెళ్లి ధర్నా చేశారు. ఎస్సైలు కొండయ్య, కల్యాణ్, పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకుని వారికి నచ్చచెప్పారు. తిరిగి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి డీఎస్పీని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వచ్చిన తరువాత మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని డీఎస్పీ హామీ ఇవ్వడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈకార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న క్షౌర వృత్తిదారుల సంఘం నాయకులు

## ఆదాయం బోలెడు.. ప్రగతి మూరెడు!

**• వీధిదీపాలకూ దిక్కులేదు • నిర్లక్ష్యంగా అధికారులు**

**పెద్దవడుగూరు, న్యూస్‌టుడే :** పెద్దవడుగూరు పంచాయతీ ప్రగతి నానాటికీ వెనకబడిపోతోంది. ఆదాయ వనరులున్నా అధికారులు పట్టించుకోని పరిస్థితి కనిపిస్తోంది. 2014లో గుత్తిరోడ్డు విస్తరణ, వీధిదీపాల ఏర్పాటు, శివాలయం రోడ్డు విస్తరణ, భూగర్భడ్రైనేజీ, ప్రధానరోడ్డు సీసీరోడ్డుగా మార్పు, జేసీ కల్యాణమండపం, పంచాయతీ కాంప్లెక్స్ భవనం ఏర్పాటు జరిగింది. తర్వాత ప్రగతి పనులు చేపట్టిన దాఖలాలు లేవు.

| | |
|---|---|
| పంచాయతీ | : పెద్దవడుగూరు |
| నివాస గృహాలు | : 1960 |
| జనాభా | : 10,500 |
| పంచాయతీ కాంప్లెక్స్‌లు | : 12 |
| కల్యాణమండపం | : 01 |

### వీధుల్లో అంధకారం

ప్రస్తుతం గుత్తిరోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదు. పంచాయతీకి రూ. లక్షల్లో ఆదాయం వస్తున్నా వీధి దీపాల కాంతులకు దిక్కులేకుండా పోయింది. ఇక్కడ అధికారుల అంతు లేని నిర్లక్ష్యం కనిపిస్తోందని జనం ఆరోపిస్తున్నారు.

పంచాయతీ కాంప్లెక్స్ భవనం ప్రదేశంలో కొందరు రోడ్డును ఆక్రమించేసుకుని వ్యాపారాలు సాగిస్తున్నా అడిగే నాథుడే కరవయ్యారు.

### ఆదాయ మార్గాలెన్నో?

పెద్దవడుగూరు పంచాయతీకి ఇంటి, నీటి పన్నులు, కాంప్లెక్స్ భవనాలు, కల్యాణమండపం అద్దె, మినరల్ వాటర్, లేఅవుట్లు, ద్వారా సుమారు రూ. 40 లక్షల మేరకు ఆదాయం వస్తున్నా ప్రస్తుతం అభివృద్ధి కుంటుపడుతోంది. అప్పట్లో తెదేపా హయాంలో చాలా వరకు అభివృద్ధి చేసినా మిగులు ఆదాయాన్ని దాదాపు రూ. 43లక్షల మేరకు ఉంచారు. తర్వాత ప్రభుత్వం మారాక ఆనిధులు ఎక్కడికి వెళ్లాయో అధికారులు చెప్పకపోవడం గమనార్హం.

గుత్తిరోడ్డులో వెలగని వీధి దీపాలు

### అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం

పెద్దవడుగూరు పంచాయతీని ఇక్కడి ఆదాయ మార్గాల ద్వారా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. అందుకు ప్రజలు, పాలకులు సహకరించాల్సి ఉంది. గుత్తిరోడ్డులో వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

- శ్రీదేవి, ఈవోఆర్డీ, పెద్దవడుగూరు

## జూద కేంద్రంపై పోలీసుల దాడులు

**గార్లదిన్నె, న్యూస్‌టుడే:** మండల పరిధిలోని పెనకచెర్ల సమీపంలో శుక్రవారం జూదకేంద్రంపై పోలీసులు దాడిచేసి ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై గౌస్‌బాషా తెలిపారు. జూద కేంద్రం నిర్వహిస్తున్నారనే సమాచారం రావడంతో ఎస్సైతో పాటు సిబ్బంది దాడులు చేసి వారిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 50,040 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.


**CHANGE OF SURNAME**

I, SRIKONDA ANUDEEP (Old Surname) S/o.SREEKONDA MURALI residing at D.No. 11/104, R.T.Street, Guntakal-515801, Guntakal Mandal, Anantapur District, Andhra Pradesh, India., I have Changed my Surname as (New Surname) SREEKONDA ANUDEEP, S/o SREEKONDA MURALI. Hereafter my Surname is known as (New Surname) SREEKONDA ANUDEEP, S/o SREEKONDA MURALI


(c) eenadu

అనంతపురం
●అనంతపురం ●రాప్తాడు

## నేటి నుంచి 'అనంత బాలోత్సవం'

● రెండు రోజులపాటు నిర్వహణ

**ఆజాద్‌నగర్ (అనంతపురం):** పిల్లల పండగ 'అనంత బాలోత్సవం-2026' కార్యక్రమం నేటి నుంచి రెండు రోజుల పాటు నగరంలోని ఎస్ఎస్‌బీఎన్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనున్నారు. ఇప్పటికే ఆయా పాఠశాలలు ఈవెంట్ల వారీగా నమోదు చేసుకున్నారు. కల్చరల్, అకడమిక్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు. అకడమిక్ విభాగంలో సీనియర్, జూనియర్లకు వ్యాసరచన, కథారచన, స్పెల్ బీ, క్విజ్, పద్యం భావం, తెలుగులో మాట్లాడటం, మెమొరీ పరీక్ష, కథావిశ్లేషణ, చిత్రలేఖనం, కార్టూన్, వక్తృత్వం, మ్యాప్ తదితరాలు అలాగే కల్చరల్ విభాగంలో జానపద నృత్యం, క్లాసికల్ నృత్యం, లఘునాటికలు, దేశభక్తి గీతాలాపన, ఏకపాత్రాభినయం, కర్రసాము, విచిత్ర వేషధారణ, కోలాటం, రైమ్స్ ఆలాపన పోటీలు ఉంటాయి.

## వినూత్నం.. శాస్త్రీయం..

**అనంతపురం విద్య:** అంతరిక్షంలో ఆరోగ్యకరమైన నివాసం (లివ్ ఇన్ హెల్తీ స్పేస్) అనే అంశంపై అమెరికా సంయుక్త రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన పౌర అంతరిక్ష పరిశోధన- అంతరిక్ష అన్వేషణ సంస్థ నిర్వహించిన ప్రాజెక్టు ప్రదర్శనల్లో విద్యార్థి లౌకిత్ ప్రథమ బహుమతి దక్కించుకున్నాడు. అంతరిక్షంలో జామ, పియర్ పండ్ల సాగు చేసే విధానాన్ని శాస్త్రీయంగా ఆ విద్యార్థి వివరించాడు. వినూత్న ఆలోచనతో చేసిన ప్రాజెక్టు ఆకట్టుకుంది. ఈ విద్యార్థి అనంతపురంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు.

విద్యార్థి లౌకిత్‌ను అభినందిస్తున్న శ్రీచైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి తదితరులు

## మేమున్నాం.. మీకు తోడుగా

అశోక్‌నగర్ : 8008573011
రాంనగర్: 8008573001
కమలానగర్: 7032975446

**సమస్య:** రాంనగర్‌లోని బాలాజీ చిల్డ్రన్ పార్కులో చెట్ల వేర్లు నేలపై పొడవుగా పాకాయి. తూర్పు, దక్షిణ దిక్కులో కొంత భాగం ప్రహరీ లేక అస్తవ్యస్తంగా ఉంది.- **ప్రమీలా**

**సమస్య:** సూర్యనగర్ రోడ్డులోని ఉమానగర్‌కు వెళ్లే దారిలో గణేష్ కాంప్లెక్స్ ముందు చెత్త తొలగించడం లేదు. - **ఫాతిమా**

**సమస్య:** నగరంలోని కళ్యాణదుర్గం, బళ్లారి రోడ్డు జాతీయ రహదారి వంతెన కింద సమీపంలోని పాత ఇళ్లు తొలగించిన వ్యర్థాలన్నీ కుప్పలుగా పడేస్తున్నారు. - **నారాయణప్ప**

**సమస్య:** అనంతపురం గ్రామీణం కక్కలపల్లి కాలనీ పంచాయతీలోని గౌతమి విలాస్ పరిసర ప్రాంతాల్లో సీసీ రహదారులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. - **స్థానికులు**

**సమాధానాలు:** క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. సీసీ రహదారుల నిర్మాణ పనులు చేపడతాం. - **నరసింహ, నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి, హిదయతుల్లా, కక్కలపల్లి కాలనీ పంచాయతీ కార్యదర్శి**
**- న్యూస్‌టుడే, రాంనగర్(అనంతపురం)**

## కాయగూరల ధరలు

**అరవిందనగర్(అనంతపురం), న్యూస్‌టుడే:** (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 20, రెండోరకం 10, ఉల్లిగడ్డలు 25, రెండోరకం 20, బంగాళాదుంపలు 25, మిరపకాయలు 45, రెండోరకం35, బెండకాయలు 25, వంకాయలు 25, ముల్లంగి 25, బీట్‌రూట్ 25, బీరకాయలు 25, కాకరకాయలు 30, చౌళేకాయలు 25, క్యాప్సికమ్ 35, చిక్కుడుకాయలు 35, అనపకాయలు 40, క్యారెట్ 30, బీన్స్ 40, క్యాబేజీ 40, మునగకాయలు 150, నిమ్మకాయలు (వంద)250, అల్లం 75.

## తెరపై ఈనాడు

**అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే :** గౌరి : **బూకి,** గాయత్రి : **నవాబ్ కేఫ్,** గౌతమి : **విత్ లవ్,** నీలిమ : **ఆల్ఫా,** త్రివేణి : **కపుల్ ఫ్రెండ్లీ,** ఎస్వీ సినిమా : **ఫంకీ,** శాంతి : **హే బల్వంత్,** సుధా : **మన శంకర వరప్రసాద్.**

## భూ రికార్డులు పక్కాగా ఉండాలి

**జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే:** ప్రతి తహసీల్దారు కార్యాలయంలో భూ రికార్డుల నిర్వహణ పక్కాగా, పటిష్ఠంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పేర్కొన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో వివిధ ప్రాజెక్టుల గురించి సమీక్షించారు. అభివృద్ధి పనుల కోసం నిర్దేశిత ప్రాజెక్టులకు భూ కేటాయింపులు, సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జేసీ అన్నారు. కొంత మంది క్షేత్ర అధికారులు ఇప్పటికీ నిర్లక్ష్యం వీడలేదని అసంతృప్తి వ్యక్తపరిచారు. జాతీయ రహదారులు, రైల్వే, వంటి వాటికి తగిన భూమిని అప్పగించే బాధ్యత రెవెన్యూ అధికారులదేనన్నారు. మరోవైపు.. సీఎస్ విజయానంద్ పలు అంశాలపై వీసీ నిర్వహించారు. కలెక్టర్ ఆనంద్ విజయవాడ నుంచే పాల్గొన్నారు.

## 'వైకాపా ఎమ్మెల్సీల ప్రవర్తన హేయం'

**తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే:** శాసనమండలిలో వైకాపా ఎమ్మెల్సీలు నీచమైన రాజకీయాలు చేయడం సిగ్గుచేటని అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భవానీ రవికుమార్‌లు పేర్కొన్నారు. స్వార్థ రాజకీయాల కోసం వెంకటేశ్వరుడిని వాడుకోవడం హేయమని వారు మండిపడ్డారు. పెద్దల సభలో అసభ్యంగా ప్రవర్తించడం వైకాపా నాయకుల దిగుజారుడు రాజకీయాలకు అద్దం పడుతోందని వారు తెలిపారు. మాజీ సీఎం జగన్ ఆదేశాల మేరకే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు.

## న్యాయంతో కూడిన సమాజం అవసరం

**అనంత నగరపాలక, న్యూస్‌టుడే:** న్యాయంతో కూడిన సమాజం అన్ని వేళలా మంచిదని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని రామ్‌నగర్‌లో ఉన్న బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో విద్యార్థులకు ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలు, హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బీసీ సంక్షేమ సాధికారత అధికారిణి ఖుష్బు కొఠారి, సహాయ సంక్షేమ అధికారి సుభాషిణి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్త మృతికి సంతాపం

**అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే:** నగరంలోని మున్నానగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం-5 కార్యకర్త ఎంఎస్ విజయలక్ష్మి(60) శుక్రవారం మృతి చెందారు. ఈమె అవివాహిత కావడంతో బంధువులు ఎవరూ లేరు. ఐసీడీఎస్ అర్బన్ సీడీపీఓ అనురాధ సూచన ప్రకారం సాయి ట్రస్టు సహకారంతో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ట్రస్టు నిర్వాహకుడు విజయ్‌సాయి, ప్రతినిధి నాగేంద్ర, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమలత, అంగన్‌వాడీ టీచర్లు వీణ, షాహీన, సునీత, రత్నకుమారి సంతాపం తెలిపారు.

## స్వామి సన్నిధిలో...

### అభయాంజనేయస్వామి

ఉదయం 7గంటలకు గంగాభిషేకం, పంచామృతాభిషేకం ✦ 8కు అలంకరణ సేవ ✦ 8.30కు మహామంగళ హారతులు, ✦ 9 నుంచి 11.30 వరకు అర్చనలు, వడ మాల పూజలు, ఆకు పూజోత్సవం ✦ 12కు మహామంగళ హారతులు, ✦ రాత్రి 7కు పల్లకి సేవ ✦ 8కు మహామంగళహారతి

### లక్ష్మీనగర్ సీతారామాలయం

ఉదయం 6కు సుప్రభాత సేవ ✦ 7కు పంచామృతాభిషేకం పూజ, 7.30 అలంకరణసేవ ✦ 8కు ఆకుపూజోత్సవం ✦ 8.30 మంగళ హారతులు ✦ 9.00కు శనీశ్వరస్వామికి తైలాభిషేకం, నవగ్రహ పూజలు ✦ 10కు మహామంగళ హారతులు ✦ సాయంత్రం 5.30కు విష్ణు సహస్ర పారాయణం

### హరిహర దేవాలయం

ఉదయం 6.00 గంటలకు పంచామృతాభిషేకం ✦ 7కు సామూహిక హోమం ✦ 8.30కు సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాలు ✦ 7.30కు ప్రాకార రథోత్సవం ✦ 8.00కు నక్షత్ర హారతులు ✦ 8.15కు ఊంజల్ సేవ

- అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే

### హౌసింగ్ బోర్డు



ఉదయం 7కు పంచామృతాభిషేకం ● 8.30కు మహా మంగళ హారతులు ● సాయంత్రం 6కు ఉచిత హోమియో వైద్యసేవ ● 6.30కు పాదుకా సేవ ● 8కు పవళింపు సేవ ● 8.30 మహామంగళ హారతులు

### రెవెన్యూ కాలనీ

ఉదయం 6కు సుప్రభాత సేవ ● 7కు షోడశోపచార పూజలు ● 7.30కు పంచామృతాభిషేకం ● 8కు మహామంగళ హారతులు ● సాయంత్రం 6.30కు అష్టోత్తర పూజలు ● 7కు సామూహిక విష్ణు సహస్ర నామపారాయణం ● 8కు పవళింపు సేవ ● 8.30 మహా మంగళ హారతులు

### పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

ఉదయం 6 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం. ● 9.30కు ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకం, 10కు అర్చనలు, అభిషేకాలు ● 12.30కు మహా మంగళహారతి ● సాయంత్రం 6కు ప్రాతఃకాల పూజ ● రాత్రి 7.30కు సర్వ దర్శనం నిలిపివేత

**- న్యూస్‌టుడే, ఆత్మకూరు**

## వారానికే తేటతెల్లం

● నాసిరకం పనులతో రహదారులు గుల్ల

### అలా తవ్వి.. ఇలా వదిలేసి

రెండో రోడ్డు మిత్రహోటల్ సమీపంలో వేగనిరోధకాలు ఏర్పాటు చేసి, కుళాయి పైపుల కోసం రోడ్డును తవ్వి వదిలేశారు. దాదాపు అడుగు లోతు గుంతలు పడి నిత్యం వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ద్విచక్ర వాహనాలు అదుపు తప్పుతున్నాయి. రెండు రోజుల క్రితం ఓ యువకుడు గుంతను తప్పించే క్రమంలో కిందపడి గాయపడ్డాడు. గుంతలను పూడ్చేలా చర్యలు అధికారులు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే:** అనంత నగరంలోని ప్రధాన దారుల్లో గుంతలు పడి రోడ్లు అధ్వానంగా మారాయి. నిత్యం జన సంచారం, అధిక వాహనాల రాకపోకలు ఉన్న దారుల్లోనే సమస్య నెలకొంది. అధికారులు నాసిరకం రోడ్ల నిర్మాణం చేపట్టడం, గుంతలను పూడ్చే విధానం సరిగా ఉండటం లేదు. కేవలం మట్టి, చిన్న కంకరతో కలిపిన మట్టిని గుంతల్లో వేయటంతో వారాల వ్యవధిలోనే అది కొట్టుకుపోతోంది. గుంతల్లో మట్టి పోయి సమస్య మళ్లీ మొదటికి వస్తోంది. ఇలా నెల రోజుల్లోనే దారుల్లో గుంతలతో దర్శనమిస్తున్నాయి. గుంతలను పూడ్చే క్రమంలో కనీసం తారురోడ్డుకు ఉపయోగించే వ్యర్థాలను వాడినా ప్రయోజనం ఉంటుంది. కానీ మట్టిని వేయడంతో వారాల వ్యవధిలోనే గుంతల వద్ద వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు దారుల్లో గుంతలను పూడ్చే అంశంపై దృష్టి సారించాల్సి ఉంది.

● రామచంద్రనగర్ నుంచి రాజీవ్‌కాలనీకి వెళ్లే మలుపు దారిలో రోడ్డుపై గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. వాహనాలు నడిపేవారు కుడివైపు నుంచి రావటంతో ఇటుగా వస్తున్న వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గుంతల కారణంగా నిత్యం వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

## విద్యుత్తు సమస్యలు పరిష్కరించండి

● అసెంబ్లీలో ఎమ్మెల్యే పరిటాల సునీత

**రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే:** రాప్తాడు నియోజకవర్గంలో విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గానికి రెండు విద్యుత్తు సబ్ స్టేషన్లు మంజూరు చేశారని, ఇంకా సోముల దొడ్డి, బండమీదపల్లి, మన్నీల, ఆలమూరు, వేపకుంట, దాదులూరు, న్యాయమద్దల గ్రామాల్లో నూతన సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలని విన్నవించారు. నియోజకవర్గంలో ఇప్పటికే 1500 మంది రైతులు విద్యుత్తు నియంత్రికలకు, ఇతర సామగ్రి, వంద కిలో మీటర్ల తీగలు మంజూరు చేయాల్సి ఉందన్నారు. లైన్‌మెన్లు, ఏఈలను తక్షణమే నియమించాలని కోరారు.

## నేడు శివకోటికి కొల్హాపూర్ మహాలక్ష్మి దివ్యపాదాల రాక

**అనంత సాంస్కృతికం:** శివకోటి శ్రీపీఠంకు ఈనెల 21న కొల్హాపూర్ మహాలక్ష్మి దివ్యశ్రీ పాదాలు స్థిరవాసానికి వస్తున్నట్లు శ్రీపీఠం వ్యవస్థాపకులు, సద్గురువులు అప్పాస్వామి, ట్రస్టు కార్యదర్శి అమరనాథ్ శర్మ తెలిపారు. శుక్రవారం శివకోటి ఆలయంలో విలేకర్లతో మాట్లాడుతూ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి దివ్యశ్రీ పాదాల దర్శన భాగ్యం ఉంటుందని వివరించారు. శనివారం సాయంత్రం 4 గంటలకు ఆర్ట్స్ కళాశాల వద్దకు అమ్మవారి పాదాలు రానున్నాయని వెల్లడించారు. అక్కడ నుంచి పాదుకలను ఊరేగింపుగా శ్రీపీఠంకు తేనున్నట్లు చెప్పారు. పాదుకలు జిల్లాకు రావడం వల్ల మరో మూడేళ్లలో క్షామ జిల్లా క్షేమ జిల్లాగా మారుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. 22న నుంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రధాన అర్చకుడు హరికృష్ణ, ట్రస్ట్ సభ్యుడు నరసింహం, సమన్వయకర్తలు అనిల్, యోగీశ్వర్ పాల్గొన్నారు.

వివరాలు తెలుపుతున్న అప్పాస్వామి

## వెలుగులు లేక.. ఇక్కట్లు

**కమలానగర్, న్యూస్‌టుడే:** అనంత నగరంలో పలు కాలనీల్లో వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో ఆయా కాలనీలు చీకటిలోనే మగ్గుతున్నాయి. నిత్యం జన సంచారం ఉన్న కమలానగర్, గుల్జార్‌పేట, హౌసింగ్ బోర్డు కాలనీ, విద్యుత్తు నగర్, నాయక్‌నగర్ వంటి ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగక వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. చీకటి కారణంగా విషపురుగులు సంచరిస్తున్నా కనిపించని పరిస్థితి. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ సంఘటనలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు ఆయా కాలనీల్లో విద్యుత్తు దీపాలకు మరమ్మతులు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

విద్యుత్తునగర్ శ్రేష్ఠపాఠశాల సమీపంలో వారం రోజులుగా వీధి దీపం వెలగడం లేదు. సాయంత్రం వేళల్లో చిన్నారులు పాఠశాల నుంచి ఇంటికి వెళ్లే క్రమంలో భయాందోళన చెందుతున్నారు. సమీపంలో ముళ్లపొదలు ఉండటంతో విషపురుగులు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నగరవాసికి ఉయ్యాలవాడ పురస్కారం

కుళ్లాయప్ప

**అనంత సాంస్కృతికం:** స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా పురస్కారం-2026కు స్థానిక లలిత కళాపరిషత్ సహాయ కార్యదర్శి, ప్రముఖ రంగస్థల కళాకారుడు వాల్మీకి కుళ్లాయప్ప ఎంపికయ్యారు. ఈనెల 22న కడప జిల్లా కొండపాడులో వాజ్‌పేయి, అడ్వాని సేవా ట్రస్ట్ నిర్వహణలో జరిగే కార్యక్రమంలో ఆయన పురస్కారం అందుకోనున్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని జరిగిన ప్రదర్శనల్లో వివిధ పౌరాణిక పాత్రలు పోషిస్తూ దాదాపు 225 ప్రదర్శనలు చేశారు. శ్రీకృష్ణుడు, దుర్యోధనుడు, ధర్మరాజు, ధృతరాష్ట్రుడు, విశ్వామిత్రుడు, వీరబ్రహ్మం తదితర పౌరాణిక పాత్రల్లోనే గాక, సాంఘిక నాటకాల్లో సైతం రాణిస్తూ తెలుగు నాటకరంగంలో కళామతల్లికి సేవలు అందించినందుకు ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ పురస్కారానికి తనను ఎంపిక చేయడం పట్ల ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు వీరారెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ శిక్షకుడు నారాయణరెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

**ఎస్కేయూ, తపోవనం, న్యూస్‌టుడే:** గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి సాధ్యమని కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్ పాండురంగ మిథంతయ్య పేర్కొన్నారు. కెనరా బ్యాంకు సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అనంత గ్రామీణం చియ్యేడు గ్రామ పంచాయతీల్లో పరిశుభ్రత కోసం రూ.7.05 లక్షల విలువ కలిగిన ట్రాక్టర్‌ను వితరణ చేశారు. సర్పంచి గంగాధర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు లక్ష్మినారాయణ, ఉప సర్పంచి చెన్నయ్యలకు ట్రాక్టర్ తాళాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తమ వంతుగా సహకారం అందిస్తున్నామన్నారు. మహిళా సంఘాలు, రైతులు, ఖాతాదారులు బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాసులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## మురుగు.. తెచ్చిన అవస్థ

**రు**ద్రంపేట పంచాయతీ పరిధి రుద్రంపేట- ఆలమూరు వైపు వెళ్లే ప్రధాన రహదారి గజ్జల వారి కాంప్లెక్స్ వద్ద మురుగు నిలుస్తోంది. కొన్ని నెలలుగా మురుగు రోడ్డుపైకి చేరి ప్రవహిస్తుండటంతో రాకపోకలు సాగించడానికి చోదకులు అవస్థలు పడుతున్నారు. మహిళలు స్కూటీపై ప్రయాణిస్తున్నప్పుడు అదుపుతప్పి మురుగులో పడిన సందర్భాలున్నాయి. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి మురుగు రోడ్డుపైకి చేరకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. పైపులు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తామని పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లా తెలిపారు.

**- న్యూస్‌టుడే, రుద్రంపేట**

## బోరుబావిలా తాగునీటి పైపు

**బో**రుబావుల్లో చిన్నారులు ప్రమాదవశాత్తు పడి ఇబ్బందులు పడటం, మృత్యువాత పడటం మనం చూస్తునే ఉంటాం. అనంత నగరంలోని రాజీవ్‌కాలనీలో బోరుబావిలా తాగునీటి పైపు ప్రమాదకరంగా ఉంది. కాలనీలకు తాగునీరు మళ్లించే వాల్వును ఇలా పైపు సాయంతో ఏర్పాటు చేశారు. దాదాపు 5 అడుగుల లోతు ఉంది. చిన్నారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఇందులో పడి ఇరుక్కునే అవకాశం ఉంది. కనీసం పైపునకు మూత ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కమలానగర్**

## చెత్త తొలగక.. నడిచే వీలు లేక

**ఇం**టింటా చెత్త సేకరణ జరగాలని అధికారులు చేస్తున్న సూచనలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. అనంతపురం రూరల్ పరిధిలోని సుశీలమ్మ రెడ్డికాలనీ పాలిటెక్నిక్ కాలేజీ ప్రధాన రహదారిలో నడిరోడ్డుపై చెత్త వేస్తున్నా పట్టించుకునే వారే కరవయ్యారు. దీంతో పాదచారులు చెత్తపైనే నడుస్తూ ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు రహదారిపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రాప్తాడు**

## నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ముఖ్యం

**అనంత సంక్షేమం:** మహిళా సంఘాల్లోని సభ్యులు ప్రతి ఒక్కరూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని డీఆర్‌డీ పీడీ శైలజ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్రశాంతి జిల్లా సమాఖ్య కార్యాలయంలో నాయకత్వం- పరిపాలనపై జిల్లా సమాఖ్య ఈసీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండల సమాఖ్య నిర్వహణ మీద పూర్తిగా అవగాహన ఉండాలన్నారు. ఈసీ మెంబర్ల బాధ్యతలు, విధుల గురించి తెలుసుకోవాలన్నారు.

**CHANGE OF NAME**

I, Shaik Khader Basha (Old Name) S/o Shaik Dasthagiri, R/o D.No: 19/6-205-123, Bhagya Nagar, Anantapur, Anantapur Dist, A.P. I changed my Name to **SHAIK BAR KHADER BASHA.** Henceforth, I shall be known as **SHAIK BAR KHADER BASHA.**

**CHANGE OF NAME**

I, Shaik Reddy Bee (Old Name) W/o Shaik Bar Khader Basha, R/o, D.No:19/6-205-123, Bhagya Nagar, Anantapur, Anantapur Dist, A.P. I have changed my Name to **S REDDY BOO.** Henceforth, I shall be known as **S REDDY BOO.**

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE; ANANTHAPURAMU. E.P. No. 165/2016 in O.S.No. 386/2015**

Between :
G.Sreenivasulu ... **Decree Holder**
**AND**
D.Ramana Rao ...**Judgement Debtor**

**వేలం ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ క్రింది కనబరిచిన షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెలిపిన కోర్టు నందు 09-03-2026వ తేదిన ఉదయం 10-30 గంటలకు బహిరంగా వేలం వేయుదురు. వేలంలో పాల్గొనదలచిన వారు కోర్టు షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును.

**SCHEDULE**

The Property Situated within R.D. and SRD of Ananthapuramu with in limits of Kakkalapalli Village and Panchayati.

| బాబు వివరం | Sy.No | A.C | A.C | A.C | H.S |
|---|---|---|---|---|---|
| Govt.Dry | 168-2D5 | 12.34 paiki | 2.07 paiki | 0.15 | 0.060 |

With in following Boundaries: **East:** Bayanna Land, **West:** Boya Nallappa Land, **South:** A.V.Nagamuni land, **North:** Devarakonda Sreedhar Sastry land

**Ameena Value Rs: 22,50,000/-**
**D.Hr. Value Rs: 10,00,000/-**
**Market Value Rs: 50,82,000/-**

**" By Order of the court"**

**S.B.SUBBAIAH,** Advocate for the Decree Holder, Ananthapuramu, Cell.9393725919

## ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శిబిరానికి ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ పద్మశ్రీ, అధ్యాపకులు

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే:** మంగళగిరిలోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌లో నిర్వహిస్తున్న ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ బూట్ క్యాంప్‌కు ఆర్ట్స్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. బీకాం కంప్యూటర్ సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సిద్దేశ్వరకుమార్, వరుణ్‌కుమార్ అనే ఇద్దరు విద్యార్థులు శిబిరంలో పాల్గొననున్నారు. ప్రిన్సిపల్ పద్మశ్రీ మాట్లాడుతూ బూట్ క్యాంపులు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందిస్తాయన్నారు. కోఆర్డినేటర్ శ్రీనివాసులు, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి వెంకటస్వామి, శ్రీరాములునాయక్, ప్రభాకర్‌రెడ్డి, మల్లికార్జున, సుమంగలి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయదినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించండి

**ఆజాద్‌నగర్ (అనంతపురం),న్యూస్‌టుడే:** అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నగరంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. సామాజిక న్యాయం అమలు చేయాలి.. రాజ్యాంగ విలువలను రక్షించాలి ..అంటూ నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి మాట్లాడుతూ ఉపాధి రంగంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం వల్ల యువతలో నిరాశ పెరుగుతోందన్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నగర సహాయ కార్యదర్శి రమణయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కేశవరెడ్డి, పద్మావతి, సంతోష్, రాజేష్, కుళ్లాయిస్వామి, అల్లీపీరా, రాజుయాదవ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

## అనంత ఆసుపత్రిలో పడకలు పెంచండి

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే:** నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 560 పడకల నుంచి 1,205 పడకలకు పెంచేందుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ కోరారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వజన ఆసుపత్రిలోని పరిస్థితులు, ఆగిన నిర్మాణ పనులపై ప్రస్తావించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 2 వేల మందికిపైగా అవుట్ పేషెంట్లు, 1200 మంది ఇన్ పేషెంట్లు ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం 560 పడకలు సరిపోవడంలేదని దాన్ని 1,205 పడకలుగా మార్చాలని కోరారు. మందుల కోసం రూ.17.19 కోట్ల బడ్జెట్ అవసరం కాగా రూ.10.88 కోట్లు మాత్రమే నిధులు విడుదల చేశారని తెలిపారు. సర్జికల్స్ ఇతరత్రా సామగ్రి అవసరాల కోసం రూ.79.35 కోట్లు కాగా రూ.75.92 కోట్లు మాత్రమే నిధులు విడుదల చేశారన్నారు. తగిన నిధులు మంజూరు చేసి ఆసుపత్రి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## దారి మళ్లించి సమస్యపై అధ్యయనం

**బెం**గళూరు- హైదరాబాద్ జాతీయ రహదారిలో తపోవనం కూడలి వద్ద ప్రయోగాత్మకంగా బారికేడ్లు వేసి మూసి ఉంచారు. వాహనదారులు ఎటువైపు వెళ్తున్నారు. ఎన్ని వాహనాలు వస్తున్నాయి. సంబంధిత ప్రదేశంలో అండర్ పాస్ నిర్మించడంపై అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఒకవేళ పనులు ప్రారంభిస్తే వాహనదారులను ఎటువైపు మళ్లించాలి అనే విషయాలను తెలుసుకోవడానికి ప్రయోగం చేపట్టారు. సర్వీసు రోడ్డు వెంబడి బళ్లారి రోడ్డుకు వెళ్లకుండా వాహనదారులందరూ ప్రమాదకరంగా తపోవనం కూడలి నుంచి కొంచెం ముందుకు వెళ్లి ఇలా మధ్య డివైడర్ సందుల్లో దూరి రహదారిని దాటుతున్నారు.

**- ఈనాడు అనంతపురం**

## సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

**రాప్తాడు, న్యూస్‌టుడే:** రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి పంచాయతీ కళాకారుల కాలనీలో సీసీ రోడ్లు లేక వర్షం వస్తే మట్టిరోడ్లు పోవాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వంలో నిర్మాణ పనులకు అడుగు ముందుకు పడింది. గత ఏడాది భారీగా కురిసిన వర్షాలకు పండమేరు వాగు ఉద్ధృతంగా ప్రవహించి కళాకారుల కాలనీ ముంచెత్తింది. అడుగులోతు నీటిలో కాలనీలో ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యటించి కాలనీవాసులకు రోడ్లు, కనీస వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు రూ.50 లక్షలతో కాలనీలో సీసీ రోడ్లు మంజూరు చేయించారు. శుక్రవారం కళాకారుల కాలనీలో సీసీ రోడ్లుకు మండల తెదేపా ఇన్‌ఛార్జి ధర్మవరపు మురళి, మండల అధికారులు తహసీల్దారు, ఎంపీడీవో,నాయకులతో కలసి భూమి పూజ చేశారు. కళాకారుల కాలనీ అభివృద్ధి చేస్తామని తెలిపారు. పంజగల శ్రీనివాసులు, కన్వీనర్ కొండప్ప, కార్యదర్శి శ్రీనివాసులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు, అధికారులు, ప్రజలు

(c) eenadu

# చూస్తే మొగ్గలు.. అప్పుడే అమ్మలు!

- బాల్య దశలోనే గర్భధారణతో సమస్యలు
- ప్రమాద ఘంటికలు మోగిస్తున్న కేసులు

“పెద్దతిప్పసముద్రం మండలంలోని ఓ 9వ తరగతి విద్యార్థినిని వంచించి ఓ వివాహితుడు గర్భవతిని చేశాడు. బాలికకు మగబిడ్డ జన్మించగా.. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. ■ వాల్మీకిపురంలో ఓ విద్యార్థినిని బంధువే ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి గర్భవతిని చేశాడు. ■ మదనపల్లె పట్టణంలో ఓ బాలికను యువకుడు ప్రేమించి దగ్గరయ్యాడు. గర్భం దాల్చిన విద్యార్థిని విషయం తల్లిదండ్రులకు చెప్పకుండా కడుపునొప్పి అని దాచిపెట్టింది. తీవ్ర కడుపునొప్పితో ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆమె గర్భిణి అని తేలింది.

■ జిల్లాలో ఇటీవల కాలంలో చిన్న వయసు గర్భిణుల సంఖ్య పెరిగిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ గుర్తించింది. చిత్తూరు, తిరుపతితో పాటు అన్నమయ్య జిల్లా ప్రమాదకర స్థితిలో లెక్కలు ఉన్నాయని తేల్చి చెప్పింది. జిల్లాలో బాల్య వివాహాలతో పాటు అవగాహన లేమితో బాలికలు గర్భం దాల్చుతున్న ఘటనలు నెలకొంటున్నాయి. - న్యూస్‌టుడే, మదనపల్లె వైద్యం, గ్రామీణ, సోమల

సోమలలో గర్భిణుల వివరాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

## 658 మంది వారే..

అమ్మాయికి 18 ఏళ్లు దాటితే వివాహం చేయాలి. కానీ జిల్లాలో పెళ్లీడు రాకుండానే వివాహాలు జరుగుతున్నాయి. కుటుంబ ఆర్థిక పరిస్థితులతో కొందరు, ప్రేమించి మరికొందరు పెళ్లిళ్లు చేసుకోవడంతో చిన్న వయసులోనే గర్భం దాల్చుతున్నారు. ■ జిల్లాలో 2025-26 మధ్య కాలంలో 23,380 మంది గర్భం దాల్చారు. వీరిలో 658 మంది 18 ఏళ్ల లోపు వారు ఉన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. గతేడాది జిల్లాలో ఐసీడీఎస్, వన్‌స్టాప్ సిబ్బంది ఏకంగా 82 బాల్య వివాహాలను అడ్డుకున్నారు. లేకపోతే పరిస్థితి మరింత ఘోరంగా ఉండేది.

**జిల్లాలో కాన్పుల వివరాలు..**
2025 ఏప్రిల్- 2026 ఫిబ్రవరి
గర్భిణులు: 23,280 మంది
బాలింతలు : 8,938 మంది
18 ఏళ్ల లోపువారు: 658 మంది

## వెంటాడుతున్న అనారోగ్యం.. బలహీనత

బాలికల్లో శారీరక ఎదుగుదల లేకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో సిజేరియన్లు చేస్తున్నారు. కొందరు రక్తహీనతతో బాధపడుతుండటంతో పరిస్థితి చేయిదాటి పోతోంది. ఇలాంటి సమయాల్లోనే బిడ్డలు ప్రాణాలు కోల్పోతున్నారు. కొన్ని ఘటనల్లో తల్లులు సైతం మృతి చెందుతున్నారు. చిన్న వయసులో పుట్టే వారి శిశువులు సైతం బలహీనంగా ఉంటున్నారు. వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తున్నా చాలా మందిలో మార్పు రావడం లేదు.

## పురిటి బిడ్డల మృతి

చిన్న వయసులో వివాహం చేస్తే గర్భధారణ సమయంలో అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఎక్కువ. మానసిక ఎదుగుదల లేకపోవడంతో పురిటి బిడ్డలు మృతి చెందుతున్నారు. రక్తహీనత, అవగాహన లేమితో అనారోగ్యం బారిన పడుతున్నారు.
- లక్ష్మీనరసయ్య, డీఎంహెచ్‌వో

## అవగాహన కల్పిస్తున్నాం

యుక్త వయసులో వచ్చే మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని బాలికలకు అవగాహన కల్పిస్తున్నాం. బాల్య వివాహాలతో నష్టాలను వివరిస్తున్నాం. మైనర్లకు వివాహాలు చేస్తే గుర్తించి శిశువిహార్‌కు పంపిస్తున్నాం. తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తాం.
- హైమావతి, పీడీ, ఐసీడీఎస్

**ఎవరికి ఫిర్యాదివ్వాలి : చైల్డ్ హెల్ప్‌లైన్ : 1098 జస్ట్ రైట్స్ : 18001027222 పోలీసు : 112**

# అన్నం పెట్టే చెరువు.. కన్నం పెడితే కరవు!

గాలివీడు సమీప పెద్దచెరువును ఆక్రమించి చేపట్టిన నిర్మాణం
సంబేపల్లె మండలం కొండవాండ్లపల్లె చెరువులో ఇలా..

- ఆక్రమిత భూముల్లో దర్జాగా సాగు
- జలవనరులు, రెవెన్యూ శాఖల నిర్లక్ష్యం

న్యూస్‌టుడే, రాయచోటి, గాలివీడు, సంబేపల్లె

జల వనరుల సంరక్షణకు ప్రభుత్వం నిధులు వెచ్చిస్తోంది. చెరువులు, కుంటలను పరిరక్షించి భూగర్భ జలాల సంరక్షణే లక్ష్యంగా పనిచేస్తోంది. క్షేత్ర స్థాయిలో ఇందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. వాగులు, వంకలే కాకుండా చెరువులు, కుంటల స్థలాల్లో ఆక్రమణదారులు కన్నేసి కాజేస్తున్నారు. పట్టణ, మండల కేంద్రాలకు పది కిలోమీటర్ల పరిధిలో చెరువులు, వంకలు ఆక్రమించి వ్యవసాయ భూములుగా మార్చేస్తున్నా పట్టించుకునే వారు కరవయ్యారు.

డివిజన్: రాయచోటి
చెరువులకు ఆధారం: వెలిగల్లు ప్రాజెక్టు
10-50 ఎకరాల లోపు ఆయకట్టున్న చెరువులు: 97
50-100 ఎకరాలు ఉన్నవి: 8
ఆక్రమణకు గురైనవి: 33

## ఎక్కడెక్కడంటే..

■ రాయచోటి మండలంలోని యండపల్లి చెరువు, ఇనాత్‌ఖాన్ చెరువు, కంచాలమ్మ గండి చెరువు, రామాపురం మండలంలోని చిట్టూరు చెరువు, సంబేపల్లె మండలంలోని నారాయణరెడ్డిపల్లె చెరువుల్లో ఆక్రమణలు ఉన్నాయి. సదరు భూముల చదును చేసి పొలాలు, మామిడి తోటలు సాగు చేశారు. ■ గాలివీడు మండలంలోని తూముకుంట, పెద్దచెరువు, నూలివీడు-రాయచోటి మార్గంలోని చెరువు ఆక్రమణకు గురయ్యాయి. ఉన్నతాధికారులు పరిశీలించి జలవనరులను పరిరక్షించాలని రైతులు కోరుతున్నారు.

## కొరవడిన అధికారుల పర్యవేక్షణ

■ రాయచోటి నియోజకవర్గంలో 180 చెరువులు ఉన్నాయి. ఇవన్నీ వర్షాధారంగా వచ్చే నీటితో ఏటా నిండుతున్నాయి. వీటిని కాపాడాల్సిన జలవనరులు, రెవెన్యూ శాఖల అధికారులు పట్టించుకోవట్లేదు. ■ గ్రామాల్లో అధికార, అంగబలం ఉన్న కొందరు దర్జాగా చెరువులు ఆక్రమిస్తుండటంతో పంట చేతికొచ్చే వరకు నీరందక దిగుబడి చేతికి రాక ముందే చెరువులు వట్టి పోతున్నాయి. ■ ప్రజా సమస్యల పరిష్కార వేదికల్లో తరచూ ఫిర్యాదులు వస్తున్నా పట్టించుకునే వారు కరవయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆక్రమిస్తే క్రిమినల్ చర్యలు

ప్రభుత్వ చెరువులు, కుంటలు ఆక్రమించే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటాం. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి వాటి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించాం. జల వనరుల శాఖ సైతం ఆక్రమణలపై దృష్టి సారించాలి.
- శ్రీనివాస్, ఆర్డీవో, రాయచోటి

# క్రాప్ కవర్.. తెగుళ్లు పరార్

చిన్నమండెం మండలంలోని కేశాపురం గ్రామం రెడ్డివారిపల్లెకు చెందిన రైతు నిరంజన్‌రెడ్డి కలిబండ రోడ్డు పక్కన ఐదెకరాల్లో దోస సాగు చేశారు. గింజలు పెట్టిన రోజు నుంచి కనీసం 40 రోజుల వరకు పంటను తెగుళ్ల బారిన పడకుండా కాపాడుకుంటేనే ఆరోగ్యంగా ఎదుగుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని గింజ మొలకెత్తిన వెంటనే క్రాప్ కవరను కప్పేశారు. 35 రోజుల పాటు చీడపీడలు, తెగుళ్ల బారి నుంచి రక్షించుకోవచ్చని పేర్కొన్నారు. ఎకరా విస్తీర్ణానికి రూ.30 వేలకు పైగా ఖర్చయిందని వివరించారు. పురుగు మందుల పిచికారీ చేయకుండా పైరు ఆరోగ్యం, నాణ్యతను దృష్టిలో ఉంచుకుని ఇలా చేశామన్నారు. - న్యూస్‌టుడే, చిన్నమండెం

# దర్శనం త్రినేత్రం.. మహా నైవేద్యం

మహా నైవేద్యం స్వీకరణకు వచ్చిన వడియ రాజులు

త్రినేత్రం ధరించి రుద్రాలంకారంలో వీరభద్రస్వామి

రాయచోటి, న్యూస్‌టుడే: శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం వేద మంత్రోచ్ఛరణల నడుమ భక్తులు అగ్నిగుండంలో నడిచారు. ఉదయం 11.30 గంటలకు ప్రధాన ఆలయ వంటశాలలో కర్ణాటకకు చెందిన అంతరగంగి అమరప్ప, సంగన బసమ్మ కుటుంబ సభ్యులు, ఆలయ అధికారులు 365 శేర్ల బియ్యంతో సకల పండ్లు, ఫలహారాలతో వండిన మహా నైవేద్యాన్ని వీరశైవులు ఆలయ మండపంలో వీరభద్రుడికి ఎదురుగా రాసి పోశారు. హరహర మహదేవ్ నినాదాలతో ఆలయం మార్మోగింది. వీరభద్రుడు వజ్ర త్రినేత్రం ధరించి భయంకర ప్రళయ కాల రుద్రాలంకారంలో దర్శనమిచ్చారు. త్రినేత్ర దివ్యదృష్టి మహా నైవేద్యంపై పడగానే ఆచారం ప్రకారం వడియ రాజులు తొలుత ప్రసాదాన్ని స్వీకరించారు. నైవేద్యం కోసం భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి స్వీకరించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా డీఎస్పీ కృష్ణమోహన్ బందోబస్తు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ మనోహర్, ఈవో వెంకటరమణారెడ్డి, తెదేపా నియోజకవర్గ నాయకుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్ పోలీసు కమిషనర్ వి.సి.సజ్జనార్ దర్శించుకున్నారు. అధికారులు, అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణ అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి పూజలు చేశారు.

## సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 12 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. శుక్రవారం శ్రీవారిని 57,682 మంది భక్తులు దర్శించుకోగా రూ.3.65 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీవారి దర్శనానికి సంబంధించి శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శుక్రవారం 15 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శనివారం ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది.

## ఈ-పంట నమోదు గడువు పెంపు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: రబీ పంటల ఈ-పంట నమోదు గడువును ఈ నెల 25 వరకు పొడిగించినట్లు జిల్లా వ్యవసాయాధికారి శివన్నారాయణ తెలిపారు. ఈ-పంట నమోదు ఈ నెల 20తో ముగిసిందని.. నమోదులో జాప్యం కారణంగా పొడిగించినట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 81 శాతం నమోదు పూర్తయిందని.. వంద శాతం నమోదుకు మండల వ్యవసాయాధికారులు, రైతు సేవా కేంద్రాల సహాయకులు దృష్టి సారించాలని కోరారు.

| రంజాన్ వేళలు | ఇఫ్తార్ శనివారం (సా) | సహర్ ఆదివారం (ఉ) |
|---|---|---|
| మదనపల్లె | 6.27 | 5.15 |
| రాయచోటి | 6.26 | 5.14 |

# బడికో గిడుగు.. అమ్మభాషకు గొడుగు

మాతృభాష పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

- విద్యార్థుల్లో ఆసక్తి రేపేలా పాఠ్యాంశాల బోధన
- నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

‘అమ్మ భాష ఆమె పాలవలే స్వచ్ఛమైనది.. పరభాష డబ్బాపాల వంటిది. మాతృభాష కళ్లవంటిదైతే.. పరభాష కళ్లజోడువంటిది. కళ్లుంటేనే కదా కళ్లజోడుతో పని... అందుకే అమ్మ భాషను కాపాడుకోవాలి.. మాతృ భాషను ప్రేమించాలి.. పరభాషలను ఆదరించాలి.. అవసరానికి పరభాష నేర్చుకోవడంలో తప్పేమీలేదు. ఏదైనా ఇతర భాషల నుంచీ కొత్త పదం వస్తే దానికి మొదటగా మన అమ్మ నుడి నుంచే కొత్త మాటను పుట్టించాలి. ఆలోచిస్తే అచ్చ తెలుగులో ఎన్నో మాటలను పుట్టించవచ్చు’ తెలుగు భాషాభిమానులు తరచూ చెప్పే మాటలివి. అక్షరాలా ఆ మాటలను అమల్లో పెడుతూ తెలుగుభాష పరిరక్షణకు పలువురు ఉపాధ్యాయులు పాటు పడుతున్నారు. వివిధ రకాల పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఆసక్తిని పెంచుతున్నారు. భాషా పండితులు ఉన్న పలుచోట్ల బడికో గిడుగులా మారి మాతృభాషకు గొడుగు పడుతున్నారు. నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఈ ప్రత్యేక కథనం.
- న్యూస్‌టుడే, మదనపల్లె విద్య

## కవితలు, పద్యాలతో పాఠాలు

పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమ బోధన వల్ల పిల్లల్లో తెలుగుపై కొంత నిర్లక్ష్యం ఏర్పడుతోంది. ఆ నిర్లక్ష్యాన్ని పారదోలేందుకు తెలుగులోని మధురమైన పద్యాలను పిల్లలతో పాడించడం, పద్యాలను చెప్పించడం చేస్తున్నాం. దీంతో పాటు భాషాభివృద్ధికి కృషి చేసిన కవుల గురించి వివరిస్తున్నాం. విద్యార్థులతో నాటకాలు వేయించి అవగాహన కల్పిస్తున్నాం. - హరి, భాషోపాధ్యాయుడు, మదనపల్లె

## భాషా పటిమపై విద్యార్థులకు పోటీలు



విద్యార్థుల్లో పరభాషా వ్యామోహం పెరిగింది. మాతృభాషను మరచిపోకుండా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నాం. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్నాం. కవుల వేషధారణ వేయించి అవగాహన కల్పిస్తున్నాం. తెలుగుభాష ప్రాముఖ్యత, గొప్పతనాన్ని చెబుతూ మమకారం పెంచుతున్నాం. పిల్లలతో ప్రతిజ్ఞ చేయిస్తున్నాం. - చంద్రశేఖర్, తెలుగు పండిట్, మదనపల్లె

**జిల్లాలో పాఠశాలలు : 1,796, ఉపాధ్యాయులు : 7,434, భాషోపాధ్యాయులు : 884**

## నాణ్యమైన విద్యుత్తు నిరంతర సరఫరా: సీజీఎం

సూర్యఘర్‌పై అవగాహన కల్పిస్తున్న సీజీఎం కృష్ణారెడ్డి

పీలేరు, న్యూస్‌టుడే: వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్తు సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, దాన్ని క్షేత్రస్థాయికి తీసుకుపోవడమే ఎస్పీడీసీఎల్ ఉద్యోగుల ధ్యేయమని ఎస్పీడీసీఎల్ సీజీఎం (ఓఅండ్ఎం) కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ‘కరెంటోళ్ల జనబాట’ కార్యక్రమంలో భాగంగా పీలేరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన శుక్రవారం అధికారులతో కలిసి పర్యటించారు. అధికారులు, సిబ్బంది ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్దేశిత గ్రామాలు, పట్టణ వార్డుల్లో పర్యటించి వినియోగదారుల సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తారన్నారు. ప్రజలు ఛార్జీలను తగ్గించుకునేందుకు విధిగా రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమమని సూచించారు. కుటుంబ నిర్వహణలో మహిళలు ప్రధానమని, అందువల్ల రూఫ్‌టాప్‌తో ఒనగూరే ప్రయోజనాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈఈ చంద్రశేఖరరెడ్డి, డీఈఈలు అమీర్‌బాషా, ఏఈలు రెడ్డిప్రతాప్, ఖాదర్ ఇలాహీ పాల్గొన్నారు.

# సర్వరోగాలు.. యాప్‌సోపాలు

- ఆలస్యంగా ఏకీకృత కుటుంబ సర్వే
- నెట్‌వర్క్ సమస్యలతో నమోదుకు ఇక్కట్లు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: సర్వర్ సమస్యలతో సచివాలయాల సిబ్బంది చేపట్టిన సర్వేకు ఇబ్బందులు తప్పడం లేదు. వైకాపా ప్రభుత్వంలో కుటుంబ గణన అనంతరం మ్యాపింగ్ చేశారు. గ్రామ, వార్డు వాలంటీర్లతో హడావుడిగా చేసిన సర్వేలో అనేక తప్పిదాలు చోటు చేసుకున్నాయి. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు కొందరికి అందడం లేదు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (ఏకీకృత కుటుంబ నమోదు) చేపట్టింది. కొన్ని ప్రాంతాల్లో కుటుంబ యజమానులు సహకరించడం, మరి కొన్ని ప్రాంతాల్లో సర్వర్ కష్టాలు తప్పడం లేదు.

సర్వేను తనిఖీ చేస్తున్న జిల్లా పర్యవేక్షణ అధికారి లక్ష్మీపతి

**జిల్లాలో ఇలా...**
మండలాలు : 25
సచివాలయాలు : 430
సిబ్బంది : 3,293
సర్వేలో పాల్గొంటున్నది: 3,159
కుటుంబాలు : 4,59,329
సర్వే చేసినవి: 2,64,190
చేయాల్సినవి : 1,95,139
పూర్తయినది : 57.52 శాతం

## క్షేత్రస్థాయిలో ఇబ్బందులివి

■ గ్రామాలకు వెళ్తే ఉపాధి నిమిత్తం పనులకు వెళ్లడంతో కుటుంబ సభ్యులు అందుబాటులో ఉండటం లేదు.
■ యూఎఫ్ఎస్ యాప్‌లో తరచూ సాంకేతిక సమస్యలు వస్తున్నాయి. యాప్ వర్షన్ 1.0 నుంచి 1.9కు నవీకరించారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్వర్ సమస్యలు తలెత్తుతున్నాయి. వివరాలు యాప్‌లో నమోదు చేశాక వేలిముద్రలు, ఓటీపీ, ముఖ ఆధారిత గుర్తింపులో ఏదో ఒక దానితో ప్రతి ఒక్కరి సమాచారాన్ని ధ్రువీకరించాలి. చాలామందికి నెట్‌వర్క్ కారణంగా ఓటీపీలు సమయానికి రాకపోవడం, వృద్ధులకు వేలిముద్రలు పడకపోవడం, ముఖాధారితం అప్‌లోడ్ సమయానికి తీసుకోకపోవడంతో తిరిగి మళ్లీ మొదటికి రావాల్సి వస్తోంది.
■ యూఎఫ్ఎస్ సర్వే త్వరతగతిన జరిగేలా చర్యలు తీసుకుంటామని, యాప్, సర్వర్ సమస్యలను అధిగమించి పారదర్శకంగా కుటుంబాల పూర్తి వివరాలు సేకరిస్తామని పర్యవేక్షణాధికారి లక్ష్మీపతి చెప్పారు.

# రాయితీ గ్యాస్ బండ.. ఈకేవైసీతో అండ

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీ గ్యాస్ పథకంలో అవకతవకలకు తావులేకుండా మరింత పారదర్శకంగా అమలు చేయాలని భావిస్తోంది. ఇది వరకు ఒకసారి ఈకేవైసీ చేస్తే రాయితీ పడేది. ఇక నుంచి ఏడాదికి ఒకసారి అదీ 8, 9 సిలిండర్లు పొందే ముందు ఈకేవైసీ, బయోమెట్రిక్ చేయించుకోకపోతే రాయితీని కోల్పోవాల్సి ఉంటుంది. ప్రతి ఏటా మార్చి 31వ తేదీ వరకు ఈకేవైసీకి గడువు ఉంటుంది. ఇప్పటి వరకు 75 శాతం పూర్తయింది.

**జిల్లాలో గ్యాస్ కనెక్షన్ల వివరాలు**
మొత్తం ఏజెన్సీలు- 35
పీఎంఆర్ జనరల్ 3,02,925
దీపం కనెక్షన్లు 2,03,085
పీఎం ఉజ్వల యోజన 12,929

● కేంద్ర ప్రభుత్వం ఏడాదికి గరిష్ఠంగా తొమ్మిది రాయితీ గ్యాస్ సిలిండర్లు ఇస్తుంది. వినియోగదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా రాయితీ సొమ్ము జమ అవుతుంది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్లకు రాయితీ ఎక్కువగా వస్తుంది. వినియోగదారులు సంబంధిత గ్యాస్ ఏజెన్సీలు, డెలివరీ బాయ్స్ వద్ద యాప్ ద్వారాగానీ ఈకేవైసీ పూర్తి చేసుకోవచ్చు.

# రండి.. చేరండి.. ఆదర్శ పౌరులవ్వండి

- ఆరో తరగతిలో ప్రవేశాలకు ఆహ్వానం
- దరఖాస్తుకు ఈ నెల 24 వరకు గడువు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 164 ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తూ.. పాఠశాల విద్యా శాఖ డైరెక్టరు నుంచి ఆదేశాలు అందాయి. ఈ నెల 24లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆయా పాఠశాలలకు.. ఆయా మండల పరిధిలోని 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ నెల 12న నిర్వహిస్తారు. అదే నెల 27న మెరిట్ జాబితా విడుదల చేయడంతో పాటు 30న ఎంపికైన విద్యార్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన, కౌన్సెలింగ్ ఉంటుంది.
- న్యూస్‌టుడే, చిన్నమండెం

చిన్నమండెంలోని ఆదర్శ పాఠశాల

## ■ జిల్లాలో 16 పాఠశాలల్లో.. 1,600 సీట్లు

జిల్లాలో 16 ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. ఒక్కో పాఠశాలలో వంద సీట్ల చొప్పున 1,600 మంది విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ద్వారా పాఠశాలల్లో చేర్చుకుంటారు. రిజర్వేషన్ రోస్టర్ ప్రకారం సీట్ల కేటాయింపు ఉండనుంది. ఆంగ్ల మాధ్యమంలోనే బోధన ఉంటుంది. ఈ పాఠశాలల్లో సీటు దొరికిన విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్, మధ్యాహ్న భోజన సౌకర్యం ఉంటుంది.

## ■ అర్హతలు ఇవే..

ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2024-26 వరకు వరుసగా రెండేళ్లు చదవడంతో పాటు ఈ విద్యా సంవత్సరంలో ఐదో తరగతి నుంచి పైతరగతికి ప్రమోషన్ పొందాలి. ఓసీ, బీసీలు 01.09.2014 నుంచి 31.08.2016, ఎస్సీ, ఎస్టీలు 01.09.2012 నుంచి 31.08.2016 మధ్య జన్మించి ఉండాలి. ఓసీ, బీసీలకు ఫీజు రూ.200, ఎస్సీ, ఎస్టీలకు రూ.125 చెల్లించాల్సి ఉంటుంది. ప్రవేశ పరీక్షల్లో ఓసీ, బీసీలకు అర్హత మార్కులు 35, ఎస్సీ, ఎస్టీలకు 30 మార్కులుగా నిర్ణయించారు. వివరాలకు ఆయా ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపల్స్ గానీ జిల్లా విద్యాశాఖాధికారి, మండల విద్యాశాఖ అధికారులను సంప్రదించవచ్చు.

## శుభస్వీకరణ

మా తల్లిగారు
శ్రీమతి అవినేని వనజాక్షి గారు
10.02.2026 మంగళవారం
స్వర్గస్తులైనారు.

కర్మక్రియలు
22.02.2026 వ తేది ఆదివారం
ఉ.10.30గం॥లకు మా స్వగృహం
నెం.20, టెంపుల్ టౌన్ విల్లాస్,
రామతులసి కళ్యాణ మండపం రోడ్డు
తిరుపతి నందు జరుగునని
తెలియజేయడమైనది.

మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో...
కుమారులు: అవినేని ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్,
చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్
అవినేని జయప్రకాష్, USA
కుమార్తె : డా॥ఎ.స్వర్ణలత మరియు కుటుంబసభ్యులు

కీ॥శే॥ అవినేని వనజాక్షి గారు
W/o.కీ॥శే॥ అవినేని జయరామా నాయుడు,
మరణం: 10.02.2026

(c) eenadu

## పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

**గౌడ/శెట్టి బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం**

**నేడు, రేపు గౌడ/శెట్టి బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం**

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యంత వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', 'గౌడ/శెట్టి బలిజ' కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (21 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91543 66099
91547 72006
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

• ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.


# చదువుల తల్లికి స్వర్ణ హారం

❖ 'కృష్ణదేవరాయ విద్యా, సాంస్కృతిక సంస్థ' సేవా ప్రస్థానం
❖ నేడు స్వర్ణోత్సవాలు

**ఈనాడు డిజిటల్, తిరుపతి:** చదువుకోవాలనే తపన ఉన్నా.. పేదరికం సంకెళ్లు వేస్తే ఆ విద్యార్థి ఆవేదన వర్ణనాతీతం. సరిగ్గా ఐదు దశాబ్దాల క్రితం.. చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలం దిగువ మాఘంలో తండ్రిని కోల్పోయి, చదువుకు దూరమైన ఓ బాలుడి కన్నీటిని చూసి చలించిపోయారు మాజీ మంత్రి గల్లా అరుణకుమారి. స్నేహితులు, తెలిసిన వారి వద్ద నగదు సేకరించి ఆ విద్యార్థిని బడికి పంపి.. భవిష్యత్తును నిలబెట్టారు. నాడు నాటిన ఆ విత్తనమే.. నేడు మహా వృక్షమైంది. వేలాది మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. అదే 'కృష్ణదేవరాయ విద్యా, సాంస్కృతిక సంస్థ'. నేడు స్వర్ణోత్సవాలు జరుపుకొంటోంది.

సంస్థకు గతేడాది విద్యార్థుల ఉపకార వేతనాల కోసం ఇస్తున్న రూ.50 లక్షల డిపాజిట్ చెక్కును ఆవిష్కరిస్తున్న వ్యవస్థాపకురాలు గల్లా అరుణకుమారి, అధ్యక్షురాలు రమాదేవి, సభ్యులు, అతిథులు

❖ ఏటా 240 మందికి పైగా విద్యార్థులు, క్రీడాకారులకు చేయూత
❖ ఇప్పటివరకు 3,540 మందికి ఉపకార వేతనాల అందజేత
❖ పంపిణీ చేసిన సాయం రూ.5 కోట్లు
❖ ఆర్థిక స్థోమత లేని మెరిట్ విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.25-50 వేల చొప్పున సాయం

### ఇవీ అర్హతలు..

గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, 90 శాతం పైగా మార్కులు సాధించి, ఆర్థికంగా వెనుకబడిన వారు ఈ ఉపకార వేతనాలకు అర్హులు. www.keca.org.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

### దాతలకు ఆహ్వానం..

ఈ మహత్కార్యంలో భాగస్వాములు కావాలనుకునే దాతలు వెబ్‌సైట్ ద్వారా విరాళాలు అందించొచ్చు. ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుంది.

### గాంధీ జయంతి రోజు పండగలా..

ఏటా అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున ఉపకార వేతనాల పంపిణీ పండగలా నిర్వహిస్తారు. విద్యార్థులకు కేవలం చెక్కులిచ్చి పంపకుండా ప్రముఖులతో మోటివేషన్ తరగతులు నిర్వహిస్తారు. ప్రస్తుతం డాక్టర్ రమాదేవి అధ్యక్షతన, కార్యదర్శి మహదేవనాయుడు, సభ్యుల ఆధ్వర్యంలో పారదర్శకంగా విద్యార్థులను ఎంపిక చేస్తున్నారు. దాతల సహకారం, బ్యాంక్ వడ్డీలతో ప్రస్తుతం సంస్థ రూ.12 కోట్ల కార్పస్ ఫండ్ కలిగి ఉంది. దీని ద్వారా వచ్చే వడ్డీ, ఏటా వచ్చే విరాళాలతో ఈ సేవా కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతోంది.

### రూ.100తో మొదలై..

యాభై ఏళ్ల క్రితం ఓ బాలుడి కోసం పాకెట్ మనీ పది రూపాయలకు తోడు మిత్రుల సాయంతో రూ.100 కూడబెట్టి పంపడంతో మొదలైన చిన్న ఆలోచనే నేడు ఈ సంస్థగా మారింది. మాకు పెళ్లయ్యాక కోయంబత్తూరు నుంచి మనీ ఆర్డర్ల ద్వారా, తర్వాత అమెరికాకు వెళ్లినప్పుడు అక్కడ కష్టించి పనిచేసి కూడబెట్టిన సొంత డబ్బుతో దీన్ని ఓ ట్రస్టుగా నిలబెట్టాం. ఈ స్వర్ణోత్సవాల వేళ మా అమ్మాయి(డా. రమాదేవి గొరినేని) ఈ బాధ్యతలను ముందుకు తీసుకెళ్తుండటం సంతోషంగా ఉంది.

**- గల్లా రామచంద్రనాయుడు, అరుణకుమారి, సంస్థ వ్యవస్థాపకులు**

మాట్లాడుతున్న పీడీ నాగేశ్వరరావు, చిత్రంలో అధికారులు

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**ములకలచెరువు, న్యూస్‌టుడే:** ప్రకృతి వ్యవసాయం, చిరుధాన్యాల సాగుపై గ్రామాల్లో విస్తృత స్థాయి అవగాహన కల్పించాలని వెలుగు పీడీ నాగేశ్వరరావు సూచించారు. శుక్రవారం ఏపీఎం గంగాధర్‌తో కలిసి సెర్ప్, రైతు సాధికార సంస్థ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం అమలు చేస్తున్న ఎద్దులవారిపల్లె, కన్నమడుగు, ఎర్రసానిపల్లె, గుండ్లపల్లి, బోయపల్లి గ్రామాల వెలుగు వీవోలు, కమిటీలు, సంఘమిత్రలకు ఫుడ్ బాస్కెట్ కార్యక్రమం, అమలు, సామర్థ్యం పెంపుపై శిక్షణ ఇచ్చారు. చిరుధాన్యాల సాగు, పప్పుధాన్యాల ఉపయోగాలను వారికి వివరించి సాగును ప్రోత్సహించాలని సూచించారు. గ్రామాల్లో రైతులకు వెలుగు సంఘాల సభ్యులు సహజ సిద్ధ ఎరువులతో ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపేలా చైతన్యపరచాలన్నారు. ఎఫ్ఎంఎం జిల్లా యాంకర్ సునీత, ఎఫ్ఎంటీ రాజు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

## జిల్లా స్థాయి పోటీలకు సంబేపల్లె విద్యార్థులు

**సంబేపల్లె, న్యూస్‌టుడే:** స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం వక్తృత్వ పోటీలు నిర్వహించారు. 'నీకు నచ్చిన దేశ నాయకుడు', 'ప్లాస్టిక్ కాలుష్యం- నివారణ', 'ఆహారపు అలవాట్లే ఆరోగ్యాన్ని నిర్ణయిస్తాయి'.. 'నీకు నచ్చిన శాస్త్రవేత్త', 'నేటి విద్యా విధానం' అంశాలపై జరిగిన పోటీల్లో మౌనిక, లావణ్య, ఉమర్ విజేతలుగా నిలిచారు. వీరిని జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ మాట్లాడుతూ ఇలాంటి పోటీలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీస్తాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు శంకరయ్య, విజయభాస్కర్, చంద్రశేఖర్‌రాజు, రెడ్డిశేఖర్, గౌరి పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్తు సమస్యలుంటే చెప్పండి

**తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే:** ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలోని సోలార్ విద్యుత్తు వినియోగదారులు తమకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి టోల్‌ఫ్రీ నంబరు 1912కు డయల్ చేయాలని ఆ సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటి శుక్రవారం తెలిపారు. వాటిని కాల్ సెంటర్ సిబ్బంది నమోదు చేసుకునేలా కొత్తగా అవకాశం కల్పించామని, ఐవీఆర్ఎస్ విధానంలో డయల్ ప్యాడ్‌లోని నంబరు 5ను నొక్కడం ద్వారా వాటిని నమోదు చేయవచ్చన్నారు. ఫిర్యాదుల ఆధారంగా సోలార్ సంస్థలు నిర్దిష్ట సమయంలోపు సమస్యలు పరిష్కరిస్తాయని, వినియోగదారుల ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాత, వారిచ్చే సమాధానాన్ని అనుసరించి ఫిర్యాదులు మూసివేయడం లేదా కొనసాగించడం చేస్తామన్నారు. సర్కిల్ పరిధిలో తిరుపతి, చిత్తూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## 15 ఎకరాల్లో కలెక్టరేట్ నిర్మాణం

**ఎమ్మెల్యే షాజహాన్‌బాషా**

**మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే:** పరిపాలన సౌలభ్యం కోసం మదనపల్లె కలెక్టరేట్‌ను 15 నుంచి 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధి సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.. జిల్లా స్థాయి కార్యాలయాలు ఒకేచోట ఉంటాయన్నారు. పీలేరు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డితో కలిసి జిల్లా అభివృద్ధిపై ముఖ్యమంత్రికి విన్నవించగా, సానుకూల స్పందన వచ్చిందన్నారు. కలెక్టరేట్ వెనుకనున్న విద్యుత్తు ఉపకేంద్రం, ర.భ.శాఖ అతిథిగృహం, అటవీశాఖ, ఎంపీడీవో, ఎంఈవో కార్యాలయాలు వేరే చోటుకు తరలించనున్నట్లు చెప్పారు. మదనపల్లె- రామసముద్రం, నిమ్మనపల్లె రోడ్ల విస్తీర్ణం పెంచనున్నట్లు తెలియజేశారు. ❖ మదనపల్లెను కార్పొరేషన్ చేయడంతో పాటు వేసవి జలాశయాల పనుల పూర్తికి నిధులు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. ❖ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక రూపొందిస్తామన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, పక్కన నాయకులు

### మూడుసార్లు గెలిచి ఏం చేశారు మిథున్

వైకాపా చేసిన పాపాలు నేటికీ వెంటాడుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. 2019 నుంచి రాష్ట్రంలో గంజాయి సాగు, విక్రయాలు ప్రారంభమయ్యాయన్న నిజం ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి తెలుసుకోవాలన్నారు. మూడుసార్లు గెలిచి మదనపల్లెకు ఏం చేశారని ప్రశ్నించారు. వైకాపా పాలనలో జరిగిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. నీరుగట్టువారిపల్లెలో చిన్నారి హత్యాచారం ఘటన కలచివేసిందన్నారు. తెదేపా పట్టణ, మండల అధ్యక్షులు అరుణ్‌చౌదరి, శ్రీనివాసులు, సిద్ధప్ప, నీలకంఠ, బాబునాయుడు, బాలుస్వామి, ఎస్.ఎ.మస్తాన్, సుధాకర్, రాధ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## రమణీయం.. రథోత్సవం

**పురవీధులు జనసంద్రం**

శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం స్వామి, అమ్మవారి రథోత్సవం కనులపండువగా సాగింది. స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకరించి రథంపై ఆశీనులను చేశారు. పురవీధుల్లో భక్తజన సందోహం నడుమ రథం కదిలింది. మార్కెట్ వీధి, గాంధీ బజార్, కంసల వీధి, బ్రాహ్మణ వీధులు కిక్కిరిశాయి. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ మనోజ్‌కుమార్, ఈవో వెంకటరమణారెడ్డి, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల భక్తులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, రాయచోటి**

**స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్**
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501.
ఫోన్ : 7901626759, 9901574353

**వేర్‌హౌస్ నుండి స్టాక్ తొలగించాలని కోరుతూ బహిరంగ ప్రకటన**

O.A. నెం.312/2021 లో RP నెం.328/2024 కేసులో DRT హైదరాబాద్ II జారీ చేసిన ఆదేశాల ప్రకారం వారెంట్‌ను అమలు చేయడం ద్వారా M/s PPS రాజ్‌కమల్ **ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్** గోడౌన్‌ను బ్యాంక్ వారు **తేది.07.02.2026 న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది.** గోడౌన్ లోపల వరి నిల్వలు నిల్వ చేయబడ్డాయి.

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **గౌరవనీయులైన జాయింట్ కలెక్టర్** నంద్యాల వారి ఆదేశాల మేరకు, సిరివెళ్ల తహశీల్దార్ నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలోని PPS **రాజ్ కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్ హౌస్** నందు రైతులు/థర్డ్ పార్టీలు ఉంచిన రైస్ బ్యాగులను విడుదల చేయడానికి సమన్వయం చేస్తున్నాము. సదరు గోడౌన్‌లో స్టాక్ ఉన్న ఎవరైనా వెంటనే చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ డాక్యుమెంట్లతో తహశీల్దార్, సిరివెళ్లను సంప్రదించి వెంటనే వారి స్టాకను తీసివేయాలని కోరుతూ ప్రజలకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాము.

తేది : 20.02.2026
ప్రదేశం: తిరుపతి

సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్


## కేంద్రంలో నైపుణ్యం.. కంపెనీలో ఉద్యోగం

**విద్యార్థులను తీర్చిదిద్దుతున్న జేకేసీలు**

**మదనపల్లె విద్య, న్యూస్‌టుడే:** డిగ్రీ చదువులు పూర్తవుతున్నా చాలా మంది ఉద్యోగాలు, ఉపాధి లేకుండా మిగిలిపోతున్నారు. శిక్షణ కేంద్రాల చుట్టూ తిరుగుతూ కొందరు ఉద్యోగాలు సాధిస్తుండగా, మరికొందరు ఆర్థిక భారంతో నచ్చకపోయినా పనుల్లో చేరిపోతున్నారు. ఇలా కాకుండా ప్రతి ఒక్కరూ నైపుణ్యాలు సాధించి మంచి ఉద్యోగాలు పొందేలా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోని జవహర్ నాలెడ్జ్ కేంద్రాలు (జేకేసీ) తోడ్పాటు అందిస్తున్నాయి.

విద్యార్థులకు సూచనలిస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులు

### ప్రభుత్వం మారిన తర్వాత..

జేకేసీలు ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో వీటికి సరైన ఆదరణ లభించలేదు. దీంతో కొంతమేర సేవలు అందించడంలో వెనుకబడ్డాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యార్థులకు శిక్షణలు పెరిగాయి.

**ఇవీ వివరాలు..**

| సంవత్సరం | ముఖాముఖికి హాజరు | ఉద్యోగాలకు ఎంపిక |
|---|---|---|
| 2024–25 | 123 | 98 |
| 2025–26 | 135 | 109 |

దీంతోపాటు వివిధ సంస్థల ప్రతినిధులను కళాశాలలకు పిలిపించి మెలకువలు నేర్పిస్తున్నారు. ప్రాంగణ నియామకాలు చేపట్టి ఉపాధి కల్పిస్తున్నారు. మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కేంద్రం నడుస్తోంది. ఎంతో మంది విద్యార్థులు డిగ్రీ పట్టాతో పాటు ఉద్యోగాలు సాధించి బయటకు వస్తున్నారు.

### అందరూ వినియోగించుకోవాలి..

నేను ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2023-24లో బీఎస్సీ పూర్తి చేశా. గతేడాది డీఎస్సీలో ఎస్‌జీటీ ఉపాధ్యాయినిగా ఎంపికయ్యా. గతంలో కళాశాలలో చదివే సమయంలో జేకేసీలో నేర్చుకున్న నైపుణ్యాలతో ప్రైవేటు సంస్థలో ఉద్యోగం వచ్చింది. ఆ వేతనంతో డీఎస్సీకి సన్నద్ధమయ్యా. ప్రతి ఒక్కరూ జేకేసీని వినియోగించుకోవాలి. **- అనిత, ఉపాధ్యాయురాలు**

### ఎక్కువగా ప్రాంగణ ఎంపికలు..

మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని జేకేసీలో విద్యార్థినులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక శిక్షణ ఉంటుంది. బయట నుంచి నైపుణ్యం కలిగిన వారిని పిలిపించి శిక్షణ ఇస్తున్నాం. ఏడాదిలో నాలుగైదు సార్లు ప్రాంగణ నియామకాలు చేపట్టి డిగ్రీ పూర్తయ్యేలోపు ఉద్యోగాలు సాధించేలా చూస్తున్నాం.

**- డాక్టర్ టి.టి.పి.మోహన్‌బాబు, ప్లేస్‌మెంట్ అధికారి, జేకేసీ**


# EENADU Classifieds

EDUCATION

COACHING CENTRES

2 నెల్లో 10th,ఇంటర్ (MPC, Bi.P.C, C.E.C) State Govt బోర్డు ద్వారా March 26, పరీక్షలు జరిగినట్లైనా Passed All CETS Eligible, Exam Center TPT. ✆ 99851 92105, 94406 50496.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

తిరుపతి గెస్ట్రైన్ హోటల్కి ఆనుకొని మెయిన్ రోడ్ 80 feet రోడ్డుకు AB AAVAS Phoenix Tower 3 BHK Flats సేల్కు కలదు. RERA Project. 9505502346.

PLOT FOR SALE

GENERAL

తిరుపతి - తాజ్ హోటల్ మార్గంలో సమీపంలో తర్వాత ఉదా అష్టపడీ వెనక ప్లాట్ సేల్ చాలా తక్కువ. సంప్ర:7013157825.

రేణిగుంట, బుగ్గవీధి సుంద ఇపాయన్ వీదిలోని వెర్తి కార్నర్ ఇంటి నెం.12-296, 2904 చ.అ. వసతులు కలవు 'పేసింగ్ ఈస్ట్': 29x40 ఉన్న ప్లాట్ అమ్మబడును No Brokers ✆ 94911 35598.

తిరుపతి రామచంద్రాపురం దగ్గర ఫోలీస్ స్టేషన్ పక్కన 52.4x65.7= 95.63 అం. చదరపు గజాలు 'ఫేసింగ్ ఈస్ట్' ✆ 93900 80854.

తిరుపతి IIT దగ్గర సూర్యకిరణ్ నందు 25x40 కొలతలతో పడమర 'ఫేసింగ్ ప్లాట్' కలదు. కేవలం 4,200,000/- మాత్రమే. ✆ 80997 85333.

విక్రయించుట బ్యూరోనందు గార్డెన్ వెంకట ఫ్లాట్ నెం: 266, 36 X 60= 60 ఆంక్ష అమ్ముబడును ✆ 95733 07533, 096772 25585.

TO LET

సచ్చినిర కొత్తరేట్, బజారు వీధి dno 2/7, 2 BHK హౌస్, 24hrs నీళ్ళు ఉన్నవి ✆ 98858 01024, 94903 62354.

APARTMENTS

TIRUPATI POSTAL Colony 3 BHK New Construction East Facing 1st Floor NRR Enclave - Near Pradepty Residency ✆9440847355

JOBS

Advertising Agency's Marketing Executives. Exp: 2 Years, : Degree & MBA, Office Boy : Inter, Tirupathi ✆ 77992 16807.

Wanted Sales Executive: Job Location Kadapa & Chittoor (Dist.). Qualy: Dip/ B.Tech/ Degree. Exp: Fresher/ 2-3 yrs. Salary: 20-30K + TA & DA. Con: 83286 75684 or mail: jk medicalsystems@gmail.com

WANTED IMMEDIATELY PRO's & Higher Biology Teacher for a reputed School in Mangalam & Tirupati. Con: 81794 67247.

Job Openings for Tele callers Salary 10,000-25,000 per month work from office, Bairagipatteda, Tirupati ✆ 9789996435.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-

Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే

తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో అన్ని ప్రాంతాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు
80085 13290

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600
Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక


## కార్యాలయానికి వస్తే గాజుసీసాలో నీరు

**ప్లాస్టిక్ నియంత్రణకు మదనపల్లె కమిషనర్ చొరవ**

**మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే:** గతేడాది అక్టోబరు నెల వరకు పురపాలిక అధికారులు ప్లాస్టిక్ నీటి బాటిళ్లను కొనుగోలు చేసి కౌన్సిల్ సమావేశాల్లో కౌన్సిలర్లకు అందజేసేవారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర అమలులో భాగంగా ప్రభుత్వం ప్లాస్టిక్ నియంత్రణకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మదనపల్లె కమిషనర్ ప్రమీల ప్లాస్టిక్ నియంత్రణ.. ప్రాథమికంగా పురపాలిక కార్యాలయం నుంచే ప్రారంభించాలని నిర్ణయించారు. మొదట కౌన్సిల్ సమావేశానికి వచ్చే కౌన్సిలర్లకు గాజుసీసాల్లో నీటిని అందించి ప్లాస్టిక్ నియంత్రణకు మొదటి అడుగు వేశారు. అప్పటి నుంచి కౌన్సిలర్లతో పాటు అధికారులకు గాజుసీసాల్లోనే నీటిని అందిస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్రచారమే కాకుండా దాన్ని ఆచరించి చూపాలన్న లక్ష్యంతో కమిషనర్ నిర్ణయం తీసుకున్నారు. తన కార్యాలయానికి ఎవరు వచ్చినా గాజుసీసాల్లోనే నీటిని అందజేస్తున్నారు. ఇదే విధానాన్ని జిల్లా కేంద్రం మదనపల్లెలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయ ప్రాంగణాలు, ప్రైవేటు సంస్థలు అమలు చేస్తే ప్లాస్టిక్ వినియోగాన్ని కొంతమేరకైనా తగ్గించవచ్చు.

## రూ.2 కోట్లతో వాలీశ్వర కొండపై పనులు

**రామసముద్రం:** మండలంలోని వాలీశ్వర స్వామి కొండపై ఉన్న ఆలయం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు దేవాదాయ శాఖ ఈవో రమణ తెలిపారు. ఆలయంలో శుక్రవారం హుండీ ఆదాయం లెక్కించారు. స్వామి, అమ్మవార్ల హుండీల నుంచి రూ.98,323 లభించిందన్నారు. కొండపై టూరిజం నిధులు రూ.2 కోట్లతో పనులు చేస్తున్నట్లు చెప్పారు. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శశికుమార్, అంకన్న, ప్రధాన అర్చకుడు లోకనాథదీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఝురికోన' కాలువలకు రూ.150 కోట్లు

**రాయచోటి, న్యూస్‌టుడే:** సంబేపల్లె మండలంలోని ఝురిదిన్నె వద్ద బాహుదా నదిపై నిర్మించిన ఝురికోన ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల నిర్మాణానికి రూ.150 కోట్లతో ప్రతిపాదించారు. అమరావతిలో సీఎం చంద్రబాబునాయుడు నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి జగన్‌మోహన్‌రాజు ఈ ప్రతిపాదనను తీసుకొచ్చారు. 2005-10 కాలంలో రూ.130 కోట్లతో ఝురికోన ప్రాజెక్టు నిర్మించారు. కాలువలు లేకపోవడంతో ఆయకట్టుకు నీరు చేరడం లేదు. వైఎస్సార్ కడప జిల్లా సుండుపల్లి మండలంలోని ఆయకట్టు భూములకు నీరిచ్చేందుకు కాలువల నిర్మాణం చేపట్టాలని పదిహేనేళ్లుగా ఆందోళనలు చేసినా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. కేవలం తూము ఏర్పాటు చేసి బాహుదా నదికి మాత్రమే నీటిని విడుదల చేసేవారు. ఇటీవల ఇంజినీరింగ్ అధికారులు కాలువల నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్‌ను సిద్ధం చేశారు. సమీక్ష సందర్భంగా సీఎం దృష్టికి ఈ విషయం వెళ్లింది. ప్రాజెక్టులో నీరున్నా కాలువలు లేక ఆయకట్టుకు చేరడం లేదని జగన్‌మోహన్ రాజు చెప్పారు. ఈ నేపథ్యంలో సీఎం నిధులు మంజూరుకు సానుకూలంగా స్పందించారని నాయకులు చెప్పారు.

## గంగమ్మ తల్లికి బోనాలు

ఆలయంలో బోనాలతో భక్తులు

**లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే:** అనంతపురం పంచాయతీలో వెలసిన గంగమ్మ తల్లికి శుక్రవారం భక్తులు పెద్దఎత్తున బోనాలు సమర్పించారు. గొల్లపల్లె, ఈడిగపల్లె, అనంతపురం, హరిజనవాడ, వడ్డేపల్లె, చౌటపల్లె, రాచపల్లె గ్రామస్థులు.. ఆలయానికి తరలివచ్చి బోనాలు సమర్పించారు. ఈవో శ్రీనివాసులు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## దోపిడీ కేసులో ఏడాది జైలు

**తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే:** అలిపిరి పోలీసుస్టేషన్ పరిధిలో నమోదైన దోపిడీ కేసులో ఓ నిందితుడికి ఏడాది జైలుశిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ తిరుపతి నాలుగో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి గ్రంథి శ్రీనివాస్ శుక్రవారం తీర్పు వెలువరించినట్లు ఏపీపీ సుజాత, కోర్టు పోలీసు ప్రభాకర్ తెలిపారు. అన్నమయ్య జిల్లా చిన్నమండ్యం మండలం కలిబండ గ్రామానికి చెందిన వేంపల్లి రెడ్డెప్పరెడ్డి 2017లో స్థానిక ఖాదీకాలనీలో ఇల్లు బాడుగకు కావాలంటూ మాయమాటలు చెప్పాడు. లోపలకు వెళ్లిన అనంతరం మహిళను కత్తితో బెదిరించి బంగారు గొలుసు లాక్కెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అలిపిరి పోలీసులు కేసు నమోదుచేసి నిందితున్ని కోర్టుకి అప్పగించారు. కేసు సాక్ష్యాధారాలతో రుజువు కావడంతో న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

## కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**రామసముద్రం, న్యూస్‌టుడే:** రామసముద్రం మండల కేంద్రానికి చెందిన జావీద్ (35) వివిధ రకాల పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు పుంగనూరు పట్టణానికి చెందిన షబానాతో 15 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ముగ్గురు పిల్లలు. అయిదేళ్లుగా భార్య దూరంగా ఉంటోంది. కొన్నాళ్లుగా మద్యానికి బానిసైన జావీద్ కడుపునొప్పి బారిన పడ్డాడు. గురువారం రాత్రి నొప్పి తీవ్రం కావడంతో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉమామహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

## బస్సు నుంచి జారిపడి వృద్ధుడి మృతి

**గాలివీడు, న్యూస్‌టుడే:** తూముకుంట పంచాయతీ కొండకిందపల్లికు చెందిన మామిళ్ల బోడెప్పనాయుడు (75) రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. గురువారం రాత్రి రాయచోటి నుంచి బోడెప్పనాయుడు ఆర్టీసీ బస్సులో ఇంటికి వస్తున్నారు. గాలివీడు-కదిరి రోడ్డులో ఇందుకూరు వాండ్లపల్లి సమీపంలోకి బస్సు వచ్చే సమయంలో ఆయన దిగేందుకు తలుపు వద్దకు వస్తూ అదుపుతప్పి పడిపోయారు. గాయపడిన ఆయనను వైద్యం కోసం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. కేసు నమోదు చేశామని పోలీసులు తెలియజేశారు.

బోడెప్పనాయుడు (పాత చిత్రం)

## భూమి కొనిస్తానని రూ.లక్షల్లో మోసం

**మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే:** పరిశ్రమ ఏర్పాటుకు భూమి కొనిస్తానని నమ్మించి రూ.60 లక్షలు తీసుకుని ఓ వ్యక్తి మోసం చేశాడని బాధితులు వాపోయారు. పుంగనూరు రోడ్డులోని పారిశ్రామికవాడలో పరిశ్రమ ఏర్పాటు చేయాలని భావించినట్లు మదనపల్లెకు చెందిన శ్రీరాములు, చలపతి చెప్పారు. ఈ సమయంలో పట్టణానికి చెందిన ఓ వ్యక్తి పరిచయమై స్థలం కొనిస్తానని నమ్మించాడని, ఓ పారిశ్రామికవేత్తకు చెందిన భూమి తక్కువ ధరకు విక్రయిస్తానని చెప్పడంతో పాటు నకిలీ పత్రాలు చూపించి విడతల వారీగా రూ.60 లక్షలు తీసుకున్నాడన్నారు. విజయవాడలోని పారిశ్రామికవాడ కార్యాలయంలో పరిశ్రమ అనుమతికి దరఖాస్తు చేయగా విషయం బయట పడిందన్నారు. దీనిపై ఆయనను నిలదీయగా ఒకటిన్నర ఏడాది నుంచి వాయిదాలు వేశాడని, చివరికి బెదిరింపులకు దిగుతున్నాడని బాధితులు వాపోయారు. ఈ ఘటనపై డీఎస్పీ విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

వివరాలు చెబుతున్న బాధితులు

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వైకాపా కార్యకర్త అరెస్టు

**కల్లూరు, న్యూస్‌టుడే:** తెదేపా నాయకులు, కార్యకర్తలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వైకాపా కార్యకర్తను అరెస్టు చేసినట్లు కల్లూరు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన వివరాల మేరకు.. గతేడాది సెప్టెంబరు నెలలో రేణుమాకులపల్లెకు చెందిన వైకాపా కార్యకర్త వెంకటేష్ మండల తెదేపా నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులను చేస్తూ రెచ్చగొట్టేలా ఓ వీడియోను అంతర్జాలంలో పోస్టు చేశాడని ఎస్సై పేర్కొన్నారు. ఆయనపై రాష్ట్ర తెదేపా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి ముల్లంగి వెంకటరమణ ఫిర్యాదు చేయగా.. జనవరి 2న కేసు నమోదు చేశామన్నారు. నాటి నుంచి పరారీలో ఉన్న వెంకటేష్‌ను శుక్రవారం మంగళంపేట బస్టాండులో అరెస్ట్ చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు వివరించారు.

## మృగాడి తల్లి కోసం పోలీసుల గాలింపు

**మదనపల్లె నేరవార్తలు:** మదనపల్లెలో ఏడేళ్ల చిన్నారిపై హత్యాచారం చేసిన కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో రెండో నిందితురాలిగా ఉన్న ఆయన తల్లి అంజలమ్మ కోసం రెండు ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలిస్తున్నారు. తిరుపతి, బెంగళూరు ప్రాంతాల్లో ఆమె ఉన్నట్లు సమాచారం అందడంతో నిఘా పెట్టినట్లు డీఎస్పీ మహేంద్ర తెలిపారు. బాలిక హత్య జరిగిన రోజు అంజలమ్మ ఇంట్లోనే ఉందని, గతంలోనూ పలుమార్లు కులవర్ధన్‌ను ఎవరికీ దొరక్కుండా బయటకు పంపించేదని పలువురు ఆరోపించడంతో ఆమెపై పోలీసులు కేసు నమోదు చేశారు. త్వరలో అంజలమ్మను అరెస్టు చేస్తామని డీఎస్పీ తెలిపారు. ఆమె మదనపల్లె పట్టణంలోని వెంకటేశ్వరపురం ప్రాథమిక పాఠశాలలో ఆయాగా పని చేస్తుండగా, హెచ్ఎం రమణమ్మ విధుల నుంచి తొలగించారు.

## లైంగిక దాడిపై విచారణ

**పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే:** మండలంలోని ఓ బాలిక(5)పై చోటుచేసుకున్న లైంగిక దాడిపై శుక్రవారం సీఐ యుగంధర్ విచారణ చేపట్టారు. బాలిక కుటుంబం ఉన్న ప్రాంతానికి వెళ్లి వివరాలు నమోదు చేసుకున్నారు. ఇదే ప్రాంతంలో బాలుడి కుటుంబం ఉంటోందని గుర్తించారు. సదరు బాలుడు పరారీలో ఉండటంతో అతడిపై పోక్సో అత్యాచార యత్నం కింద కేసులు నమోదు చేసి గాలిస్తున్నారు. మూడు బృందాలు ఏర్పాటు చేశామని సీఐ తెలిపారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

**కంభంవారిపల్లి, న్యూస్‌టుడే:** గోరంట్లపల్లె పంచాయతీ రెడ్డివారిపల్లెలో శుక్రవారం శ్రీ మహాలక్ష్మీ దేవి, విఘ్నేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ హోమాలు నిర్వహించారు. అరవింద్ పార్వతీ అధినేత నిత్యానందరెడ్డి ఆలయంలో పూజలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు తరలివచ్చి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పోలేరమ్మ జాతర

**గాలివీడు, న్యూస్‌టుడే:** స్థానిక కెట్టివారిపల్లి వద్ద పోలేరమ్మ జాతర రెండ్రోజులు నిర్వహించనున్నామని పూజారి శంకరయ్య తెలిపారు. శుక్రవారం ఉత్సవ విగ్రహాన్ని గ్రామ వీధుల్లో ఊరేగించారు. శనివారం రాత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని చెప్పారు. ఆదివారం మరు తిరణాల జరుగుతుందని, ఏర్పాట్లు చేశామని ఆయన పేర్కొన్నారు.


# రాయచోటి

• రాయచోటి • పీలేరు


## విద్యార్థినులు జాగ్రత్తగా ఉండాలి

**చింతపర్తి(వాల్మీకిపురం):** సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని సీఐ రాఘవరెడ్డి కోరారు. శుక్రవారం చింతపర్తి ప్రభుత్వ పాఠశాలలో గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. ఏదైనా చెడు జరుగుతున్నట్లు అనిపిస్తే తక్షణమే గురువులు, తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
రాయచోటి: 9703622242
పీలేరు: 8008574958
చిన్నమండెం: 9440170752

**న్యూస్‌టుడే, చిన్నమండెం:** సమస్య: స్థానిక పీహెచ్‌సీ ఎదురుగా చెత్త నిల్వలు తొలగించాలి. **-బాషా, స్థానికుడు**
సమాధానం: పారిశుద్ధ్య సిబ్బంది రోజువారీ చెత్త తొలగిస్తున్నారు. పీహెచ్‌సీ ఎదుట ఉన్న చెత్త తొలగింపజేస్తాం. **-శ్రీధర్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో**

**న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ:** సమస్య: పట్టణంలోని కొత్తపల్లె ప్రాంతంలో సమయానికి చెత్త సేకరణ వాహనాలు రావడం లేదు. **-పఠాన్ అభిఖాన్, స్థానికుడు**
సమాధానం: వెంటనే వాహనాలు పంపి ఇళ్ల నుంచి చెత్త సేకరింపజేస్తాం. **-రవి, కమిషనర్**

**న్యూస్‌టుడే, కలికిరి గ్రామీణ:** సమస్య: కలికిరి-కలకడ మార్గంలో కల్వర్టు నిర్మించి దానిపై హెచ్చరికలు ఏర్పాటు చేశారు. దాన్ని సూచించే రంగులు వేస్తే ప్రమాదాలు నివారించవచ్చు. **-సిద్దయ్య, స్థానికుడు**
సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-భానుమూర్తి, ఎంపీడీవో**

**న్యూస్‌టుడే, గాలివీడు:** సమస్య: గాలివీడు-మదనపల్లె రోడ్డులో ఎలంపల్లి ఎంపీపీ పాఠశాల వద్ద వృథా నీటితో గుంతలు పడ్డాయి. ప్రమాదాలు జరగకుండా వాటిని పూడ్చాలి. **-రెడ్డి, స్థానికుడు**
సమాధానం: ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. **-చంద్రశేఖర్, ఎంపీడీవో**

### స్తంభం తొలగించారు

గుట్టకిందపల్లె రహదారిలో అడ్డుగా ఉండి ప్రజలకు ఇబ్బందిగా మారిన విద్యుత్తు స్తంభాన్ని అధికారులు తొలగించి ప్రత్యామ్నాయంగా మరో స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 19న 'ఈ అడ్డు.. తొలగించరేమి' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు వెంటనే స్పందించి స్తంభాన్ని తొలగించారు. **-న్యూస్‌టుడే, గుర్రంకొండ**

## పూలతోట.. అసౌకర్యాల బుట్ట

✦ అధ్వాన కాలువలతో తిప్పలు ✦ ఖాళీస్థలాలే చెత్తకుండీలు ✦ పట్టణ వాసుల దుర్భర జీవనం

ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి కదలని మురుగు

**న్యూస్‌టుడే, రాయచోటి పట్టణం**

పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న చందంగా తయారైంది ఈ ప్రాంత పరిస్థితి. వర్షాకాలం అంటేనే స్థానికులు భయపడుతున్నారు. కాలువలు ధ్వంసమై మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలతో మురుగు ముందుకు కదలడం లేదు. ఖాళీ స్థలాలే వీరికి చెత్త కుండీలు. శ్మశానం లేక చనిపోయిన వారిని ఖననం చేయడానికీ ఎక్కడ పూడ్చాలో తెలియని దయనీయ స్థితి.. ఎప్పుడే ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఇదీ పట్టణంలోని పూలతోటపల్లె, పరిసర ప్రాంతాల దుస్థితి.

### అన్నీ సమస్యలే..

మున్సిపల్ పరిధిలోని పూలతోటపల్లెలో కాలువల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. మురుగు ప్రవాహానికి మార్గం లేదు. కొన్నిచోట్ల కాలువలు శుభ్రం చేయకపోవడంతో అవన్నీ వ్యర్థాలతో నిండి రహదారులపైకి వచ్చేస్తున్నాయి. ఫలితంగా తీవ్ర దుర్గంధం వ్యాపించి స్థానికులు పడుతున్న తిప్పలు చెప్పనలవి కావు. ఇక విషసర్పాలు, క్రిమికీటకాలు ఇళ్లలోకి వచ్చేస్తుండటంతో ప్రజలు ఎప్పుడేం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారు. కాల్వలపై బండలు వేయకపోవడంతో పొరపాటున పిల్లలు, వృద్ధులు కాలువలో పడి గాయాలపాలవుతున్నారు. ఈ సమస్య పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా కనీస స్పందన కొరవడింది.

కట్టెలపై లాగిన ప్రమాదకర విద్యుత్తు లైన్

### ప్రజాప్రతినిధులొస్తే హడావుడి..

ప్రజాప్రతినిధులు ఈ ప్రాంత పర్యటనకొస్తేనే కాల్వలు శుభ్రం చేయడం, చెత్త తొలగిస్తారు. లేకుంటే అంతే. ఈ ప్రాంతంలో అసలు నేటికీ చెత్త కుండీలు లేవు. ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలే చెత్త కుండీల్లా మారాయి. రోజుల తరబడి చెత్త వ్యర్థాలు తొలగించక దుర్వాసన వెదజల్లుతోంది. దీన్ని అలాగే భరిస్తూ చేసేదిలేక మిన్నకున్నారు. ఇక విద్యుత్తు తీగలు చేతికందే ఎత్తులో ఉన్నా పట్టించుకున్న నాథుడే లేడు. ఆయా తీగలు ప్రమాదకరంగా ఉండటంతో ప్రజలు భయంతో వణికిపోతున్నారు. ఏటా వస్తున్న బిల్లును చెల్లిస్తున్నా తమను కనీసం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఈ ప్రాంతంలో శ్మశానం లేకపోవడంతో మృతులను నది సమీపాన పూడ్చేందుకు తీసుకెళ్తుంటారు. అక్కడ భూములు ఉన్నవారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇది కాస్తా స్థానికుల మధ్య తలనొప్పిగా మారింది. స్థానికంగా ఉంటున్న ఓ నేత ఆశాకే కుటుంబీకులు శ్మశానానికి 50 సెంట్ల స్థలం ఇవ్వగా, ప్రభుత్వం ఇంకొంత కేటాయిస్తే తమ సమస్య పరిష్కారమవుతుందని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా పురపాలక, విద్యుత్తు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో తమ సమస్యలకు పరిష్కారం చూపాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

✦ ప్రాంతం: పూలతోట పల్లె
✦ జనాభా: నాలుగు వేలు పైనే
✦ చేపట్టాల్సినవి: కాలువల నిర్మాణం, శ్మశానం ఏర్పాటు, విద్యుత్తు తీగల మార్పు

## సర్వే సక్రమంగా నిర్వహించాలి

**కలకడ, న్యూస్‌టుడే:** గ్రామాల్లో సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న యూఎస్ఎన్ సర్వే సక్రమంగా నిర్వహించాలని డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణి ఆదేశించారు. బాలయ్యగారిపల్లె, ఎర్రకోటపల్లె సచివాలయాల పరిధిలో జరుగుతున్న సర్వేను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## బ్రహ్మోత్సవాలు భేష్: సజ్జనార్

సజ్జనార్‌కు మొక్క అందజేస్తున్న ఎస్పీ ధీరజ్

**రాయచోటి, న్యూస్‌టుడే:** వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అదనపు డీజీ, హైదరాబాద్ పోలీసు కమిషనర్ వి.సి.సజ్జనార్‌ను శుక్రవారం ఎస్పీ ధీరజ్ కలిశారు. స్టేట్ గెస్ట్ హౌస్‌లో ఉన్న ఆయన్ను.. ఎస్పీ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరువురు కొద్దిసేపు శాంతిభద్రతలు, బ్రహ్మోత్సవాల నిర్వహణపై చర్చించారు. ఉత్సవాలు చక్కగా నిర్వహిస్తున్నారని ఎస్పీని.. ఆయన అభినందించారు. నక్సల్స్ ప్రభావిత సమయంలో ఉమ్మడి కడప జిల్లా ఎస్పీగా సజ్జనార్ పనిచేశారు. అప్పట్లో రాయచోటి ప్రాంతంలో ఉన్న అనుభవాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. అప్పట్లో పోలీసుశాఖ.. మారుమూల ప్రాంతాల్లో సారా, గంజాయి, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడానికి రెవెన్యూ శాఖతో కలిసి చేపట్టిన అవగాహన కార్యక్రమాలతో పాటు డీఆర్‌డీఏ ఇతర శాఖల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి పరివర్తన కింద మార్పు తెచ్చామని ఆయన.. ఎస్పీకి తెలియజేశారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీఈఈ చంద్రశేఖర్‌రెడ్డి

## పీఎం సూర్యఘర్ సద్వినియోగం చేసుకోండి

**వాల్మీకిపురం, న్యూస్‌టుడే:** కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ పథకాన్ని ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా అందజేస్తోందని, దీన్ని ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలని అవకాశం ఉందని ట్రాన్స్‌కో డీఈఈ చంద్రశేఖర్ రెడ్డి కోరారు. వాల్మీకిపురం శివారు ప్రాంతంలోని పునుగుపల్లె దళితవాడలో పీఎం సూర్యఘర్ పథకంపై శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యుత్తు బిల్లులు కట్టే పనిలేదని, ఇది ఎస్సీ, ఎస్టీలకు ఎంతో చక్కటి పథకమన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వమే నగదు భారాన్ని భరించి సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేస్తుందన్నారు. ఏఈ రాజశేఖర్, విద్యుత్తు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అందుబాటులో యూనియన్ బ్యాంక్ సేవలు

**రామాపురం, న్యూస్‌టుడే:** మండల ప్రజలందరికీ యూనియన్ బ్యాంక్ సేవలు అందుబాటులోకి వచ్చాయని డీఆర్‌డీఏ పీడీ నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఎస్‌హెచ్‌జీ సంఘాలు, రైతులు, విద్యార్థుల ఉన్నత విద్యకు రుణాలు అందజేయడం శుభపరిణామమన్నారు. బ్యాంకు జీఎం శ్రీనివాస్‌కుమార్ మాట్లాడుతూ తమ బ్యాంకు సేవలు మెరుగ్గా, చురుగ్గా ఉన్నాయన్నారు. బ్యాంకు ఆర్ఎం లక్ష్మీతులసి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, సర్పంచి భూషణ్‌రెడ్డి, మేనేజర్ రాజారెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న డీఆర్‌డీఏ పీడీ నాగేశ్వరరావు, బ్యాంకు జీఎం శ్రీనివాస్ కుమార్

## ఎంపీని కలిసిన మైనార్టీ నాయకులు

**వాల్మీకిపురం, న్యూస్‌టుడే:** పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని తొలి శుక్రవారం తిరుపతిలో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని.. ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీం ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు కలిశారు. వారు ఎంపీని సత్కరించారు. మానవతా విలువలకు దర్పణం రంజాన్ అని ఎంపీ తెలియజేశారని నాయకులు తెలిపారు. అబీద్, ఇఫ్తియాక్ అహ్మద్, అమీన్‌పీర్, జాకీర్ పాల్గొన్నారు.

## ప్రాథమిక దశలో గుర్తిస్తే క్షయ నయం

**పీలేరు గ్రామీణ:** క్షయ లక్షణాలను ప్రాథమిక దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని ఎంపీహెచ్ఈవో రాధిక అన్నారు. టీబీ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం పీలేరు చైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. **లక్కిరెడ్డిపల్లె:** క్షయ బాధితులను ఆదరించాలని సూపర్‌వైజర్ హరి కోరారు. దిన్నెపాడు పంచాయతీ పర్వతరెడ్డిగారిపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్షయపై అవగాహన కల్పించారు.

## మా ఊళ్లో ఇంతే..!

జాతీయ రహదారిలో మాసాపేట సమీప వంతెనల కింద చికెన్, మటన్ వ్యర్థాలు పడేస్తుండటంతో కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. కుళ్లిన మాంసం వ్యర్థాలతో తీవ్ర దుర్వాసన వస్తోంది. ఫలితంగా పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో మాండవ్య నది తన స్వరూపాన్నే కోల్పోతోంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న చేపల మార్కెట్ నుంచి చేపల వ్యర్థాలు పక్కనే ఉన్న బ్రిడ్జి కింద మురుగు కాల్వలోకి చేరుతున్నాయి. వీటిని తెచ్చే పెట్టెలు కాల్వల్లో దర్శనమిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **-న్యూస్‌టుడే, రాయచోటి పట్టణం**

## బస్సు.. వస్తే ఒట్టు..

ఆర్టీసీ బస్టాండుకు రాయచోటి, కడప, వేంపల్లి, కదిరి, మదనపల్లె డిపోలు సర్వీసు బస్సులు నడుపుతున్నాయి. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలు, విద్యార్థులు ఉచిత ప్రయాణాన్ని పొందుతున్నారు. పాఠశాలల సమయాల్లో ఉదయం, సాయంత్రం రద్దీగా ఉంటుంది. బస్టాండులో నిలపాల్సిన మదనపల్లె డిపో-2 బస్సులు.. నిర్దేశిత పాయింట్‌లో కాకుండా శివారు ప్రాంతమైన గొర్రెల సంత ఆవరణలో నిలిపి ఉంచుతున్నారు. మరో బస్సు వచ్చాక. . రద్దీ తగ్గాక కూడా నేరుగా బస్టాండులోకి రాకుండా వెళ్లిపోతున్నారు. ఈ విషయం తెలియనివారు బస్టాండులోనే నిరీక్షిస్తుండటం గమనార్హం. సమయ పాలన పాటించి సర్వీసులు నడిపేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గాలివీడు**

## ఇక్కడ ఆటోలే దిక్కు

ఈ చిత్రంలో కనిపించేది పీలేరు మీదుగా వెళ్లే బళ్లారి-నాయుడుపేట జాతీయ రహదారి సర్వీసు రోడ్డు. హైవే పనులు పూర్తవడంతో ఈ మార్గం నుంచి వెళ్లే సర్వీసులన్నీ బోడుమల్లువారిపల్లె మలుపు వద్ద హైవేలో కలుస్తాయి. ఫలితంగా స్థానిక ఆర్టీసీ బస్టాండు నుంచి వేపులబైలు వద్దకు సర్వీసు రోడ్డుపై బస్సులు రావడం లేదు. దీంతో ఈ మార్గాల్లోని ప్రజలు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. కళాశాలలకు వెళ్లే విద్యార్థులు నిత్యం అవస్థలు పడుతున్నారు. **-న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ**

## బాబోయ్.. ఈతమాను సూచిక

కలికిరి-సోమల ప్రధాన మార్గం మధ్య ఈతమాను బస్టాపు ప్రమాదాలకు నిలయంగా మారింది. గతంలో ఆటో ఢీకొని ద్విచక్ర వాహనదారుడు ప్రసాద్, ఆటోలో ప్రయాణిస్తున్న నారాయణమ్మను ఢీకొనడంతో మృతి చెందింది. ఈ బస్టాపు వద్ద కలికిరి-సోమల మార్గంతో పాటు వైకేపల్లెకు వెళ్లే మార్గం మూడు రోడ్ల కూడలిగా మారింది. గతంలో ద్విచక్ర వాహనంలో ప్రయాణించే వెంకటరమణారెడ్డిని మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మరణించాడు. ఈ బస్టాపు వద్ద మూడు రోడ్ల కూడలి కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు నివారించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కలికిరి**

## పడిపోనీయండి.. చూద్దాం

ప్రభుత్వ పశువుల ఆసుపత్రి వెనక కట్టువకాలువ వీధిలో విద్యుత్తు స్తంభం ఒరిగిపోయింది. వీధి చాలా ఇరుగ్గా ఉన్నా ఈ మార్గంలో కొత్తపల్లె, ఎర్రదొడ్డిపల్లె, ఇందిరమ్మ కాలనీ, చిత్తూరు మార్గానికి ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్ర వాహనాలు రాత్రింబవళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇప్పటికే వాహనాలు ఢీకొనడంతో ఈ స్తంభం వాలింది. దీన్ని ఇలానే వదిలేస్తే మళ్లీ వాహనాలు ఢీకొన్నప్పుడు చుట్టుపక్కల ఇళ్లపై ఒరిగి విద్యుదాఘాతం జరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే స్తంభం తొలగించాలని విద్యుత్తుశాఖ అధికారులకు పలుమార్లు చెప్పినా.. చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్తంభం పడిపోతే.. అప్పుడు చూద్దాంలే అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. **- న్యూస్‌టుడే, పీలేరు**

## వైకాపా పాపం.. పునాదులకే పరిమితం

**కలికిరి:** అద్దవారిపల్లె పంచాయతీ గుంటివీరన్నపల్లె కొండ వద్ద ఎస్టీలకు కాలనీ కోసం 20 ప్లాట్లను వైకాపా ప్రభుత్వంలో మంజూరు చేశారు. హౌసింగ్ శాఖ అనుమతి లేకపోవడంతో.. బిల్లులు చెల్లించే అవకాశం లేక పునాదుల దశ వరకు నిర్మించి ఆపేశారు. 20 ప్లాట్లలో.. 11 ప్లాట్లకు పట్టాలు మంజూరు చేశారు. మిగిలిన వాటికి పట్టాలు లేకపోవడంతో వాటి కోసం ఎదురుచూస్తున్నారు. కలికిరి-కలకడ ప్రధాన రహదారిలో రాకపోకలు సాగించే వారికి ఓ బండపై నిర్మించిన ఈ ఇళ్ల పునాదులు దిష్టిబొమ్మల్లా కన్పిస్తున్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వమైనా తమకు మంజూరైన ఇళ్లను క్రమబద్ధీకరించి బిల్లులు వచ్చేలా చూడాలని ఎస్టీ లబ్ధిదారులు కోరుతున్నారు. దీనిపై హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్‌రెడ్డిని వివరణ కోరగా.. పునాదుల దశలో ఉన్న ఎస్టీ కాలనీ ఇళ్లను క్రమబద్ధీకరించి బిల్లులు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సంబేపల్లె:** ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 నుంచి మార్చి నెల 31 వరకు దరఖాస్తు చేయడానికి ప్రభుత్వం గడువు నిర్ణయించిందన్నారు. ఏదైనా ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ఐదో తరగతి చదువుతూ ఉండాలన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.125 పరీక్ష రుసుము చెల్లించాలన్నారు. రిజర్వేషన్ల ఆధారంగా సీట్లు కేటాయిస్తారని, వివరాలకు ఆదర్శ పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

## వేడుకగా అశ్వవాహన సేవ

### ముగిసిన బ్రహ్మోత్సవాలు

అశ్వవాహనంపై విహరిస్తున్న కామాక్షీ సమేత సిద్ధేశ్వరస్వామి

**కలకడ, న్యూస్‌టుడే:** సత్యవతి నదీ తీరాన వెలసిన శ్రీ కామాక్షీ సమేత సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి పాలఏకిరి సంఘం ఆధ్వర్యంలో అశ్వ వాహన సేవ వేడుకగా జరిగింది. స్వామి ఉత్సవమూర్తులను అలంకరించిన పుష్పప్రభపై నిలిపి మంగళ వాయిద్యాలు, చెక్కభజనలు, పిల్లన గ్రోవి, బాణసంచా పేలుళ్ల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు అన్న సంతర్పణ చేశారు. కార్యక్రమంలో సర్పంచి విశ్వనాథ, పాల ఏకిరి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. మరోవైపున శుక్రవారం ఊంజల్ సేవ, ధ్వజావరోహణంతో ఉత్సవాలు ముగిశాయి. కార్యక్రమంలో సారథి స్వామి, సుబ్రహ్మణ్య స్వామి పాల్గొన్నారు.

ఊయలలో ఉత్సవమూర్తులు

## విద్యార్థులు.. క్రీడల్లో మెరికలు

❖ నిత్య సాధనతో ముందుకు ❖ రాణిస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

సాఫ్ట్‌బాల్ సాధన చేస్తున్న విద్యార్థులు

**న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో మెరికల్లా రాణిస్తున్నారు.. ఓవైపు చదువు, మరోవైపు క్రీడల్లో నైపుణ్యం సాధిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పతకాలు సునాయాసంగా చేజిక్కించుకుంటున్నారు.. తద్వారా తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారు.. రాయచోటి, వీరబల్లి మండలం మట్లి పెద్దూరులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పీడీలు జగదీశ్వరయ్య, మనోహర్‌రెడ్డి, లలితమ్మ ప్రోత్సాహంతో జాతీయ స్థాయిలో రాణిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.. వీరిపై ప్రత్యేక కథనం.

### జవానునై సేవ చేస్తా..

నేను రాయచోటిలోని సుగవాసి రాజారం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నా. నాకు చిన్నప్పటి నుంచి ఆర్మీలో చేరి దేశ సేవ చేయాలన్నదే లక్ష్యం. చదువుతో పాటు ఆటల్లో రాణించాలనుకున్నా. 2024లో మహారాష్ట్రలో జరిగిన అండర్-14 జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో విజయం సాధించా. 2026 జనవరిలో హరియాణాలో జరిగిన సబ్ జూనియర్ అండర్-17 జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఇదే ఏడాది ఫిబ్రవరిలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన అండర్-17 జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో సత్తా చాటా. **-భవంత్ సాగర్**

### అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని..

నేను రాయచోటిలోని సుగవాసి రాజారం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నా. అమ్మానాన్నలు సుబ్బరాయుడు, ఎల్లమ్మ. వ్యవసాయ కుటుంబం. చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టం. ఎలాగైనా అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కష్టపడుతున్నా. 2024లో మహారాష్ట్రలో జరిగిన జాతీయ స్థాయి అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీల్లో విజయం సాధించా. 2026లో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన అండర్-17 జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపా. రానున్న రోజుల్లో శ్రమించి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడమే లక్ష్యంగా పెట్టుకున్నా. **-వెంకటేష్**

### క్రీడల కోటాలో ఉద్యోగం సాధిస్తా..

మట్లి గ్రామం మా స్వస్థలం. పెద్దూరులో జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. తల్లి శారదమ్మ, తండ్రి రామసుబ్బయ్య. మాది నిరుపేద కుటుంబం. పీడీ జగదీశ్వరయ్య ప్రోత్సాహంతో గతేడాది నవంబరులో పలమనేరులో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-14 బేస్‌బాల్ పోటీల్లో కడప జిల్లా తరఫున ఆడి జట్టు విజయానికి కృషి చేశా. త్వరలో దిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నా. ఎలాగైనా కష్టపడి క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనేది లక్ష్యం. **-జగదీష్**

### పోలీసు కొలువు సాధిస్తా..

మా స్వస్థలం మట్లి గ్రామం. పెద్దూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. తల్లి పార్వతి, తండ్రి శంకరయ్య. పీడీ జగదీశ్వరయ్య ప్రోత్సాహంతో పులివెందులలో గతేడాది నవంబరులో జరిగిన 69వ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో అండర్-14 విభాగంలో కడప జట్టు తరఫున ఆడా. త్వరలో దిల్లీలో జరగనున్న జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యా. క్రీడా కోటాలో పోలీసు ఉద్యోగం సాధిస్తా. **-సుబ్రహ్మణ్యం**

## గుర్తింపు సంఖ్య నమోదు చేయించుకోండి

**చిన్నమండెం, న్యూస్‌టుడే:** మండల రైతులు 11 అంకెలతో కూడిన విశిష్ట గుర్తింపు సంఖ్యను వెంటనే నమోదు చేయించుకోవాలని ఏవో గీత కోరారు. చిన్నమండెం రైతు సేవా కేంద్రంలో జరుగుతున్న నమోదును శుక్రవారం ఆమె పరిశీలించి ఆపై మాట్లాడారు. మండలంలోని 13 పంచాయతీల పరిధిలో పీఎం కిసాన్ సాయం పొందుతున్న రైతులు 6,755 మంది ఉన్నారన్నారు. వీరిలో 4,859 మంది రైతులు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకున్నారని చెప్పారు. ఇంకా 1,896 మంది రైతులు పెండింగ్‌లో ఉన్నారని పేర్కొన్నారు.

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**రామాపురం, న్యూస్‌టుడే:** ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య తప్పనిసరని మండల వ్యవసాయశాఖ అధికారిణి నాగమణి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ రైతులకు విశిష్ట సంఖ్య ఆధారంగానే పీఎం కిసాన్ జమ చేస్తారన్నారు. బ్యాంకు రుణాలు, సబ్సిడీపై వచ్చే ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు డ్రిప్ రాయితీపై పొందవచ్చన్నారు. అర్హత ఉన్న రైతులు.. విశిష్ట సంఖ్య లేనివారు వెంటనే రైతు సేవా కేంద్రంలో సంప్రదించి ఆధార్ కార్డు, 1-బీ, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, మొబైల్ నంబరు తీసుకురావాలన్నారు. ఈ నెలాఖరు వరకు సమయం ఉందని, దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు ప్రారంభం

**చిన్నమండెం, న్యూస్‌టుడే:** స్థానికంగా నిర్మించిన అభయహస్త ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మైన్ బజారులోని శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం నుంచి ఆర్యవైశ్యులు ఊరేగింపుగా నూతన ఆలయానికి తరలివచ్చారు. వేద పండితులు ఆలయంలో ప్రతిష్ఠ ఉత్సవాలను గణపతి పూజతో ప్రారంభించారు. రాత్రి 9 గంటల వరకు ఈ కార్యక్రమాలు సాగాయి. ఆదివారం తెల్లవారుజామున విగ్రహ ప్రతిష్ఠ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

గణపతి పూజలో భక్తులు

## 22న పీఎంతో మన్‌కీ బాత్

**పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే:** ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 22న తలపెట్టిన మన్‌కీ బాత్(మనసులో మాట) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నిమ్మనపల్లె పురుషోత్తం పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ శివకుమార్ సమక్షంలో గోడప్రతులు ఆవిష్కరించారు. ప్రధాని ఆలోచనా విధానాలను ప్రజలకు తెలియజేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలల్లో క్విజ్ పోటీలు నిర్వహించి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విశ్వవిద్యాలయాల పర్యటనకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. సుధారాణి, రమణ, రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

## వ్యాధుల విషయంలో అప్రమత్తత అవసరం

**పీలేరు, న్యూస్‌టుడే:** ఇళ్ల పరిసరాల్లో ఉన్న దోమలు కుట్టడం వల్ల వ్యాధులు సోకుతున్నాయని, అందరూ అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి టి.విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం తలపుల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పీలేరు పట్టణం యల్లమంద మలుపులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించారు. దోమలను నివారించడం వల్ల ప్రజలు సాధ్యమైనంత వరకు వ్యాధులకు దూరంగా ఉంటారని, ఇందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విధిగా దోమతెరలు వాడటంతో పాటు.. కాచి చల్లార్చిన నీటిని తాగాలని చెప్పారు. పీహెచ్ఎన్‌లు కుసుమకుమారి, చంద్రకళ, ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మి, ఏఎన్ఎం భార్గవి పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మలేరియా అధికారి విద్యాసాగర్


**CHANGE OF NAME**
I, Mutala Ramjan Vali S/o Mutala Basha,R/o D.No:9/28-10-1,Variga Road, Masapeta, Rayachoty (M), Annamayya Dist., A.P- 516269, My Son Passport No:AF770889, hereby declare that my Son Name mentioned as Mutala Ahmed instead of **MUTALA AHMAD (New Name).**


(c) eenadu

# మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

**పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే:** పీటీఎంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ శివకుమారి తెలిపారు. పీఎంశ్రీ పాఠశాలగా ఎంపికైన ఆదర్శ పాఠశాలలో సీబీఎస్‌ఈ విద్యా విధానం కొనసాగుతుందన్నారు. విద్యార్థులు మార్చి నెలాఖరులోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

## రోడ్డు ఆక్రమిస్తే చర్యలు

**రామసముద్రం, న్యూస్‌టుడే:** వీధుల్లో రోడ్లపై అక్రమ కట్టడాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో అలీఫ్‌ఖాన్ హెచ్చరించారు. మండలంలోని నరసాపురంలో వీధిలో అడ్డంగా నిర్మించిన మరుగుదొడ్డిని శుక్రవారం పరిశీలించారు. వాటిని వెంటనే తొలగించాలని, లేకపోతే క్రిమినల్ కేసులు పెడతామన్నారు.

## మారెమ్మకు రాహుకాల పూజలు

అలంకరణలో అమ్మవారు

**పుంగనూరు, న్యూస్‌టుడే:** పట్టణంలోని విరూపాక్షి మారెమ్మ ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. పలు ప్రాంతాల భక్తులు దర్శించుకున్నారు. ■ **విగ్రహ ప్రతిష్ఠకు ఏర్పాట్లు..** బండపల్లి సొసైటీ కాలనీలో సుగుటూరు గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠకు ఏర్పాట్లు చేస్తున్నారు. శని, ఆదివారాల్లో ప్రత్యేక హోమాలు, పూజలు చేపట్టనున్నారు. అమ్మవారి ప్రాణప్రతిష్ఠ, కుంభాభిషేకం ఉంటాయని నిర్వాహకులు చెప్పారు.

## సమస్యలు చూసి.. పరిష్కారం చూపి..

**మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే:** మండలంలోని బయ్యారెడ్డిగారిపల్లి, మాలపాడు వీధిలో మురుగు కాలువలను పంచాయతీ అధికారులు శుభ్రం చేశారు. ఈ సమస్యలపై ఈనెల 12న 'ఈనాడు'లో వార్తలు ప్రచురితమవగా డిప్యూటీ ఎంపీడీవో భారతి, పురపాలక సిబ్బంది స్పందించి చర్యలు చేపట్టారు. ■ కొత్తిండ్ల పంచాయతీ పరిధిలోని రెడ్డెమ్మ వీధిలో పరిసరాలు అధ్వానంగా ఉన్నాయని ఈనెల 11వ ప్రచురించగా.. అధికారులు స్పందించి శుభ్రత కార్యక్రమాలు చేశారు. ■ సీటీఎం గ్రామంలో రోడ్ల పక్కన చెత్త దిబ్బలు తొలగించి దూర ప్రాంతాలకు తరలించారు. ఓబుల్‌రెడ్డిగారి పల్లె సమీపంలో చెరువును పొక్లెయిన్ సాయంతో శుభ్రం చేశారు. ఇక్కడి సమస్యలపై ఈనెల 11న వార్తలు ప్రచురితమవగా కార్యదర్శి పవన్‌కుమార్, పంచాయతీ అధికారులు స్పందించారు.

## ఆగని ఒంటరి ఏనుగు దాడి

**కల్లూరు, న్యూస్‌టుడే:** పోశం పంచాయతీ జూపల్లెవారిపల్లె, కోటపల్లె పొలాలపై ఒంటరి ఏనుగు దాడి కొనసాగుతూనే ఉంది. బుధవారం రాత్రి పోశం పంచాయతీ కోటపల్లె, జూపల్లెవారిపల్లెకు చెందిన రైతులు హరి, ఈశ్వరయ్య, నాగులయ్య, భాస్కర్‌బాషా పొలాల్లోని మామిడి చెట్ల కొమ్మలు విరిచేసి, పశుగ్రాసాన్ని పూర్తిగా తొక్కేసింది.

# సగంలో పనులు.. గాలిలో సేవలు

**మదనపల్లె గ్రామీణం, నిమ్మనపల్లె, రామసముద్రం, న్యూస్‌టుడే:** గత ప్రభుత్వ హయాంలో పంచాయతీల పునర్విభజనతో పాటు కొత్త సచివాలయాలు ఏర్పాటు చేశారు. ఈ సమయంలో భవనాలు మంజూరు చేశారు. వైకాపా పాలనలో గుత్తేదారులు భవన నిర్మాణాల పనులు చేపట్టినా బిల్లులు చెల్లించకపోవడంతో సగంలో ఆగిపోయాయి. అయిదేళ్లుగా అలానే దర్శనమిస్తున్నాయి. సచివాలయాలతో పాటు ఆర్‌బీకేలది అదే పరిస్థితి.

అసంపూర్తిగా ఉన్న వేంపల్లె సచివాలయ భవన నిర్మాణం

### 51కి 28 మాత్రమే పూర్తి..

మదనపల్లె నియోజకవర్గంలోని మదనపల్లె, రామసముద్రం, నిమ్మనపల్లె మండలాల్లో 51 పంచాయతీలకు సచివాలయాలు మంజూరు చేశారు. నిర్మాణ పనులను రూ.22.23 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టారు. వీటిలో ఇప్పటివరకు కేవలం 28 మాత్రమే పూర్తయ్యాయి. ఒక్కో భవన నిర్మాణానికి రూ.43.60 లక్షలు ఖర్చు చేసినట్టు అధికారులు చెప్పారు.

### ఆర్‌ఎస్‌కేలదీ అదే పరిస్థితి..

నియోజకవర్గంలోని మూడు మండలాల్లో గత ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల పేరుతో 44 భవనాలు మంజూరు చేసింది. ఒక్కో నిర్మాణానికి రూ.23.94 లక్షలు ఖర్చు చేశారు. 25 చోట్ల పనులు పూర్తవగా మిగిలిన వాటి పరిస్థితి ఏంటో తెలియడం లేదు. ● కొన్ని చోట్ల ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో గుత్తేదారులకు బిల్లులు చెల్లించలేదు. దీంతో నిర్మాణాలు పూర్తయినా భవనాలు అప్పగించలేదు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక పేరును రైతు సేవా కేంద్రాలుగా మార్చడానికే పరిమితమైంది. అసంపూర్తి నిర్మాణాలు ఉన్న భవనాల గురించి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని పంచాయతీరాజ్ డీఈ శివప్రసాద్ తెలిపారు.

### వేర్వేరు చోట్ల కార్యకలాపాలు..

మదనపల్లె మండలంలోని కొత్తపల్లె-1కు స్థలం కేటాయించక నిర్మాణాలు ప్రారంభం కాలేదు. ప్రస్తుతం వెలుగు మహిళా సమాఖ్య భవనంలో సేవలు అందిస్తున్నారు. ● వలసపల్లె పంచాయతీలో వైకాపా ప్రజాప్రతినిధుల మధ్య వివాదం నెలకొనడంతో కోర్టు జోక్యం చేసుకుంది. ఇక్కడ పురాతన భవనంలో కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ● నిమ్మనపల్లె, రామసముద్రం మండలాల్లో కొన్ని పనులు పూర్తవగా, మరి కొన్ని వివిధ దశల్లో ఉన్నాయి.

**నియోజకవర్గంలో వివరాలు..**

| మండలం | సచివాలయాలు మంజూరు | పూర్తి | ఆర్‌ఎస్‌కేలు మంజూరు | పూర్తి |
|---|---|---|---|---|
| మదనపల్లె | 24 | 15 | 17 | 10 |
| నిమ్మనపల్లె | 12 | 6 | 12 | 5 |
| రామసముద్రం | 15 | 7 | 14 | 9 |

## మేమున్నాం.. మీకు తోడుగా..

మదనపల్లె పట్టణం: 80085 74611
తంబళ్లపల్లె: 94416 29636
పుంగనూరు: 80085 74622
(10 AM TO 1 PM)

? రంగూన్‌మిట్టలో బోరు నుంచి రంగు మారిన నీరు వస్తోంది. - నజీ ● బోరు బాగు చేస్తాం. - చందన, ఏఈ - న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణం

? పుంగనూరు పట్టణంలోని షిర్డీసాయినగర్ వీధిలో మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోయింది. - ముషాద్ ● పారిశుద్ధ్య కార్మికులను పంపిస్తాం. - ముని వెంకటప్ప, పారిశుద్ధ్య అధికారి - పుంగనూరు

? ములకలచెరువులోని వినాయకనగర్‌లో రోడ్డు పక్కన వ్యర్థాలు వేస్తున్నారు. ● వ్యర్థాలు తొలగించేలా చూస్తాం. - మోహన్‌ప్రతాప్, ఈవోపీఆర్డీ - న్యూస్‌టుడే, ములకలచెరువు

## 23న పశు వైద్యులతో సమావేశం

**మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే:** పశుసంవర్ధక శాఖ సమస్యలపై ఈనెల 23న మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆశాఖ జిల్లా అధికారి గుణశేఖర్‌పిళ్లై తెలిపారు. మదనపల్లె డివిజన్‌కు చెందిన సహాయ సంచాలకులు, పశువైద్యులు హాజరు కావాలన్నారు. డివిజన్‌లో ప్రగతిపై సమీక్షిస్తామన్నారు. డీడీ రసూల్‌సాహెబ్ ఉన్నారు.

## రూపుమారిన సాగునీటి వంక



మదనపల్లె మండలంలోని బసినికొండ పంచాయతీలో కొండవంక ఒకప్పుడు సుమారు 15 అడుగుల వెడల్పుతో ఉండేది. పట్టణ విస్తరణ తర్వాత గట్టుపై ఆక్రమణలు పెరిగాయి. దీంతో వంక ప్రస్తుతం మురుగు కాలువను తలపిస్తోంది. ఇళ్ల నుంచి వచ్చే మురుగు వంక నుంచి నేరుగా పొలాల్లోకి వెళ్తోంది. అధికారులు పర్యవేక్షించాలని పలువురు కోరుతున్నారు. – **న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ**

## వీధుల్లో వ్యర్థాలు.. అధ్వానంగా పరిసరాలు

మదనపల్లె సరిహద్దు ప్రాంతంలోని అంతర్గత మార్గాల్లో వ్యర్థాలు వేస్తున్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. అంకిశెట్టిపల్లె మడికయ్యల శివాలయం నుంచి ముస్లిం శ్మశానవాటిక మీదుగా మల్లికార్జున కూడలి వరకు ఇదే పరిస్థితి ఉంది. ఎగువ ప్రాంతం నుంచి బాహుదా కాలువ వరకు వ్యర్థాలు వేయడంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. - **న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ**

## రైతుసేవా కేంద్రం.. పిల్లర్లకే పరిమితం

నిమ్మనపల్లె మండలం అగ్రహారం పంచాయతీ రైతు సేవా కేంద్రం భవన నిర్మాణం పిల్లర్లతో ఆగిపోయింది. గత వైకాపా ప్రభుత్వం రైతు సేవాకేంద్ర భవన నిర్మాణాలు చేపట్టింది. నిధుల లేమితో పనులు మధ్యలో ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో రైతు సేవా కేంద్రం పక్క గ్రామంలోని అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం చొరవ చూపి పనులు చేపట్టి వినియోగంలోకి తేవాలని రైతులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, నిమ్మనపల్లె**

## కాలువలు లేక.. మురుగు చేరిక

పుంగనూరు మండల పరిధిలోని మద్దనపల్లె వీధుల్లో కాలువలు నిర్మించకపోవడంతో ఇళ్లలోని మురుగు రోడ్లపై ప్రవహిస్తోంది. దుర్వాసన, దోమలు, క్రిములతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మించి తర్వాత కాలువల పనులు చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేపట్టి కాలువలను నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.
- **న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణం**

డిపో అధికారి, డ్రైవర్, కండక్టర్లను సత్కరిస్తున్న నాయకులు

## తిరుపతి-కల్లూరు బస్సు ప్రారంభం

**కల్లూరు, న్యూస్‌టుడే:** తిరుపతి నుంచి నారావారిపల్లె, కేకే పేట మీదుగా కల్లూరుకు కొత్త ఆర్టీసీ బస్సు సర్వీసు ఏర్పాటు చేశారు. శుక్రవారం కేకేపేట నాలుగు రోడ్ల కూడలిలో ప్రారంభించారు. తిరుపతి డిపో సీఏ జనరల్ రెడ్డెప్పనాయుడు, డ్రైవర్ శేఖర్, కండక్టర్ గోపీని తెదేపా నాయకులు సన్మానించారు. నాయకులు శ్రీనివాసులునాయుడు, గోపీనాయుడు, విద్యాసాగర్ తదితరులున్నారు.

## మత సామరస్యంతో మెలగాలి

**పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే:** కుల, మతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉండాలని సీఐ సుబ్బరాయుడు సూచించారు. శుక్రవారం పుంగనూరు ఠాణాలో హిందూ, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. రానున్న పండగలు, జాతర్లలో ఎలాంటి అల్లర్లు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. త్రిమూర్తిరెడ్డి, వెంకటేశు, పరమేశు, ఇబ్రహీం, షామీర్, షరీఫ్, న్యాముతుల్లా, అంజుమన్, కమిటీ సభ్యులు, ఎస్సైలు అన్వర్‌బాషా, కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తే జైలుకే

**ములకలచెరువు, న్యూస్‌టుడే:** మండలంలో ఎవరైన కొత్త వ్యక్తులు సంచరించినా, గంజాయి విక్రయాలు చేపట్టినా జైలుకు వెళ్లడం ఖాయమని ఎస్సై ప్రతాప్ హెచ్చరించారు. శుక్రవారం ములకలచెరువు జాతీయ రహదారిపై సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహించారు. బస్టాండ్, మార్కెట్, రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో కొత్తవారు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలు నేరుగా పోలీసులకు సమస్యలు చెబితే పరిష్కారం చూపుతామన్నారు. సిబ్బంది రమణ, మహేశ్, నరసింహులు ఉన్నారు.

## ఉద్యోగం ఇప్పిస్తానని రూ.2 లక్షలు టోకరా

**పెనమలూరు, న్యూస్‌టుడే:** సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తాననడంతో ఓ యువకుడు రూ.2 లక్షలు పోగొట్టుకున్నాడు. పోలీసుల వివరాల మేరకు.. కృష్ణాజిల్లా తాడిగడపకు చెందిన మహ్మద్ ఫైజల్‌బేగ్ కొంతకాలంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. కొన్ని నెలల క్రితం ఇతడికి స్నేహితుడి ద్వారా మదనపల్లికి చెందిన బత్తిన వేదప్రకాష్ పరిచయమయ్యాడు. తాను ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నానని, ఉద్యోగం కావాలంటే రూ.3 లక్షలు అవుతుందన్నాడు. తాను రూ.2 లక్షలు ఇవ్వగలనని ఫైజల్‌బేగ్ తెలుపగా వారి మధ్య అంగీకారం కుదిరింది. ఫైజల్‌బేగ్ తన తల్లి బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రూ.2 లక్షలు వేదప్రకాష్‌కు ఇచ్చాడు. ఎన్ని రోజులు గడిచినా ఉద్యోగం ఊసెత్తకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి శుక్రవారం పెనమలూరు పోలీసులకు ఫైజల్‌బేగ్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

## సర్వే వేగవంతానికి ఆదేశం

**తంబళ్లపల్లె, న్యూస్‌టుడే:** సచివాలయ ఉద్యోగులు హౌస్ హోల్డ్ సర్వే వేగంగా పూర్తి చేయాలని ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ సూచించారు. శుక్రవారం మండలంలోని గుండ్లపల్లి పంచాయతీలో పర్యటించి సర్వే వివరాలపై ఆరా తీశారు. ప్రతి ఇంటికీ వెళ్లి పూర్తి సమాచారం సేకరించాలన్నారు. ఇప్పటి వరకు మండలంలో 69 శాతం సర్వే పూర్తయిందన్నారు. డిప్యూటీ ఎంపీడీవో మారుతీకుమార్ ఉన్నారు.

## విత్తన గుళికల తయారీపై అవగాహన

**కల్లూరు, న్యూస్‌టుడే:** ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో విత్తన గుళికల తయారీతో జరిగే మేలుపై రైతులకు అవగాహన కల్పించాలని ఎన్ఎఫ్ఏ నాంచారమ్మ, ఏఈవో నీలిమ, ఎండీ రమేష్ సూచించారు. శుక్రవారం కల్లూరు రైతు సేవాకేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మట్టి నమూనాలను ప్యాకింగ్ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది మునిచంద్ర, రామచంద్రయ్య, మల్లీశ్వరి, గిరిజా, రెడ్డివాణి, సుమిత్ర పాల్గొన్నారు.

## డ్రోన్ వినియోగంతో రైతులకు మేలు

రైతులకు వివరిస్తున్న అధికారి శివన్నారాయణ

**బి.కొత్తకోట, న్యూస్‌టుడే:** వ్యవసాయంలో రైతులు డ్రోన్‌ను వినియోగిస్తే వ్యవసాయ ఖర్చులు భారీగా తగ్గుతాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివన్నారాయణ తెలిపారు. మండలంలోని ఆలేటిపల్లెలో వేరుసెనగ పంటకు డ్రోన్‌తో మందులు పిచికారీ చేయించారు. ఆయన మాట్లాడుతూ.. కేవలం 15 నిమిషాల్లో ఎకరా విస్తీర్ణంలో పిచికారీ పూర్తవుతుందన్నారు. సమయం, డబ్బులు ఆదా అవుతాయన్నారు. రైతులు డ్రోన్‌మార్ట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే సమగ్ర సమాచారం పొందవచ్చన్నారు. ఏవో చంద్రశేఖర్, ఏఏవోలు ఆనంద్, అశోక్, రైతులు ఉన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉద్యోగుల సంఘం నాయకులు

## మహిళా దినోత్సవం విజయవంతానికి పిలుపు

**మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే:** ఏపీజీఏ ఆధ్వర్యంలో మార్చి 7న విజయవాడ తుమ్మలపల్లె కళాక్షేత్రంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సంఘ రాష్ట్ర కార్యదర్శి పద్మజ, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నీలావతి కోరారు. శుక్రవారం తహసీల్దారు, ఉపఖజానా కార్యాలయాల ఆవరణలో కరపత్రాలు ఆవిష్కరించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు గురుప్రసాద్, కార్యదర్శి ఉమాశంకర్, నాయకులు రఫీ, బాబు, చాముండేశ్వరి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో అత్యవసరమైతే కష్టమే!

**మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే:** మదనపల్లె ఆర్టీసీ బస్టాండుకు రోజూ తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలతో పాటు కడప, అనంతపురం జిల్లాలకు చెందిన ప్రయాణికులు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తారు. కానీ బస్టాండు ప్రాంతం విస్తరణకు నోచుకోలేదు. అవసరమైన మరుగుదొడ్లు లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ 50 ఏళ్లుగా కేవలం 3 మరుగుదొడ్లతోనే నెట్టుకొస్తున్నారు. ఇక్కడ ఆధునిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని భావించి అయిదేళ్లు అవుతున్నా అడుగులు పడలేదు.

ఇదీ మరుగుదొడ్ల దుస్థితి..

### నిత్యం వేల సంఖ్యలో..

స్థానిక బస్టాండు నుంచి మహిళలు వివిధ ప్రాంతాలకు నిత్యం రెండు వేల మంది రాకపోకలు సాగిస్తారు. ఉచిత ప్రయాణం నేపథ్యంలో వారి సంఖ్య మరింత పెరిగింది. కానీ బస్టాండ్‌లో మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మూత్రశాలలో పలకలు పగిలిపోయినా పట్టించుకోవడం లేదు. ఇక్కడ మూత్రశాలలో కుళాయి ఏర్పాటు చేయలేదు. విషయం రెండో డిపో మేనేజరు బి.అమరనాథ్ వద్ద ప్రస్తావించగా.. రెండేళ్ల క్రితం కొత్త మరుగుదొడ్ల కోసం ప్రతిపాదించామని, నిధులు వస్తే పనులు చేస్తామన్నారు.

## మాజీ సైనికుడి ఇంట్లో చోరీ

**మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే:** మదనపల్లె పట్టణంలోని బిసెంట్ రోడ్డుకు చెందిన మాజీ సైనికుడు రెడ్డి ప్రసాద్ ఈనెల 16న తవళంలోని నేలమల్లేశ్వర ఆలయానికి భార్యతో కలిసి వెళ్లారు. తిరిగి వచ్చే సరికి తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లో రూ.10 లక్షల విలువైన బంగారు నగలు చోరీకి గురైనట్లు ఆయన ఫిర్యాదు చేశారని సీఐ మహమ్మద్ రఫీ తెలిపారు.

## అధ్యాపకుడికి పురస్కారం

**మదనపల్లె విద్య (కురబలకోట), న్యూస్‌టుడే:** మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.కుమార్‌కు సిస్కో ఇన్‌స్ట్రక్టర్ లీడర్‌షిప్ పురస్కారం వరించిందని వీసీ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. బెంగళూరులో ఇండియా లీడర్‌షిప్ సమ్మిట్ 2026లో అవార్డు ఇచ్చారన్నారు.

## ఆలయానికి వితరణ

పెద్దమండ్యం మండలంలోని పాపేపల్లె పంచాయతీ ఏకశిలగుట్టపై ఉన్న లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి లింగంవారిపల్లెకు చెందిన మల్లికార్జుననాయుడు, పాపేపల్లె గ్రామస్థుడు కె.సోమశేఖర్ సూర్య, చంద్రప్రభ వాహనాలు అందజేశారు. - **న్యూస్‌టుడే, పెద్దమండ్యం**

## కారు ఢీకొని చిన్నారికి గాయాలు

**పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే:** భీమగానిపల్లె పంచాయతీ శాంతినగర్‌లో శుక్రవారం రోడ్డు దాటుతున్న అయిదేళ్ల బాలికను మదనపల్లె నుంచి పుంగనూరు వెళుతున్న కారు ఢీకొంది. బాలికకు తీవ్ర గాయాలవగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం

**మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే:** కుటుంబ సమస్యలతో మహిళ బలవన్మరణానికి యత్నించింది. మదనపల్లె మండలంలోని మాలేపాడు గ్రామానికి చెందిన భవాని (35) పొలం వద్ద పురుగు మందు తాగింది. అస్వస్థతకు గురైన ఆమెను కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## వేర్వేరు ఫిర్యాదులపై విచారణ

**పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే:** నవాబుకోటకు చెందిన తెదేపా నాయకుడు మంజునాథ్‌పై పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేయడంతో ఎంపీడీవో ప్రతాప్‌రెడ్డి శుక్రవారం గ్రామంలో విచారణ చేపట్టారు. మహిళా కార్యదర్శిని ఏకవచనంతో సంబోధించడంతో పాటు రికార్డులు చూపాలని ఒత్తిడి చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని ఎంపీడీవో చెప్పారు. మంజునాథ్ మాట్లాడుతూ.. గత నెల 19న ఎంపీడీవో ఖాతాకు జమ కావాల్సిన నిధులు కార్యదర్శి ఖాతాకు బదిలీ కావడంతో ఫిర్యాదు చేశామని, ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదన్నారు. ఈ విషయంలో కార్యదర్శికి నోటీసులు ఇచ్చామని ఎంపీడీవో చెప్పారు. కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామన్నారు.

## అక్రమాల నివారణకు సామాజిక తనిఖీ

**పుంగనూరు, న్యూస్‌టుడే:** ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు ఆస్కారం లేకుండా, పనులు పారదర్శకంగా జరిగేలా సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు డ్వామా పీడీ రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పీఆర్ అతిథి భవనం ఆవరణలో నిర్వహించిన తనిఖీ బహిరంగ సభలో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలన్నారు. రికార్డుల నిర్వహణ, మస్టర్లలో దిద్దివేతలు మొదలైన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలన్నారు. పలు లోపాలు గుర్తించి రూ.37,600 రికవరీకి ఆదేశించామన్నారు. కార్యక్రమంలో ఏపీవో శివశంకర్, ఇంజినీరింగ్ అధికారులు ఆనంద, రాయల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందిని విచారిస్తున్న డ్వామా పీడీ రవికుమార్

## నేటి నుంచి గ్రామాలకు స్వచ్ఛరథం

**బి.కొత్తకోట, న్యూస్‌టుడే:** ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకుని నిత్యావసర సరకులు పంపిణీ చేసే స్వర్ణ రథం ఈనెల 21న ప్రారంభిస్తామని బి.కొత్తకోట ఎంపీడీవో అబ్దుల్ షకూర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ముందస్తుగా సమాచారం ఇచ్చిన గ్రామాలకు ఈ వాహనం వెళ్తుందన్నారు. ప్రజల నుంచి ప్లాస్టిక్, ఇనుము, అల్యూమినియం, స్టీలు, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, గాజు సీసాలు సేకరించి బదులుగా వివిధ రకాల సరకులు ఇస్తారన్నారు. వచ్చేనెల 30 వరకు ఒక్కో పంచాయతీకి మూడు సార్లు రథం వస్తుందన్నారు.


## పురపాలక సంఘ కార్యాలయము, పుంగనూరు

రె.క.నెం:09/2024/ఎ। తేదీ : 18.02.2026

### బహిరంగ వేలము నోటీసు

2026-2027 సంవత్సరమునకు పుంగనూరు పురపాలక సంఘమునకు సంబంధించి వారపు సంత, దినసరి కూరగాయల మార్కెట్టు, బస్టాండులోనికి వచ్చు ప్రైవేటు వాహనదారుల నుండి ఫీజుల వసూలు, పుంగమ్మ చెరువు ట్యాంక్ వద్ద గల పబ్లిక్ యూరినల్స్ రుసుము వసూలు, ప్రైవేటు బస్టాండు వద్ద గల పబ్లిక్ యూరినల్స్, జనరల్ షాపు రూములు, ఖాళీగా వున్న ఐ.డి.ఎస్.ఎం.టి. షాపు రూములు, మున్సిపల్ ప్రైవేటు బస్టాండు వున్న ఖాళీ స్థలాలు మొదలగు వాటిపై గుత్తల బహిరంగ వేలము తేదీ : 26-02-2026 ఉదయం 11-00 గం॥లకు నిర్వహించబడును. కావున వేలములో పాల్గొనదలచినవారు తేదీ : 25-02-2026 లోపు ఈ క్రింద కనబరిచిన విధముగా మోతుబరి సర్టిఫికెట్ మరియు చెల్లించవలసిన వేలము డిపాజిట్టును డి.డి. రూపములో గాని లేదా నగదు రూపములో గాని చెల్లించవలెను.

| వ. నెం. | వివరములు | గుత్తకాలము | దాఖలు పరచవలసిన మోతుబరి సర్టిఫికెట్టు | చెల్లించవలసిన డిపాజిట్టు |
|---|---|---|---|---|
| 1 | వారపు సంత ఫీజులు వసూలు చేసుకొనుటకు | 01-04-2026 నుండి 31-03-2027 వరకు | రూ. 3,00,000/- | రూ. 5,00,000/- |
| 2 | దినసరి కూరగాయల మార్కెట్టు ఫీజు వసూలు చేసుకొనుటకు | | రూ. 3,00,000/- | రూ. 5,00,000/- |
| 3 | బస్టాండులోనికి వచ్చు ప్రైవేటు వాహనదారుల నుండి ఫీజులు వసూలు చేసుకొనుటకు | | రూ. 4,00,000/- | రూ. 5,00,000/- |
| 4 | మున్సిపల్ ప్రైవేటు బస్టాండు వద్ద గల పబ్లిక్ యూరినల్స్ రుసుము వసూలు చేసుకొనుటకు | | రూ. 2,00,000/- | రూ. 4,00,000/- |
| 5 | పుంగమ్మ చెరువు ట్యాంక్ వద్ద గల పబ్లిక్ యూరినల్స్ రుసుము వసూలు చేసుకొనుటకు | | రూ. 1,00,000/- | రూ. 50,000/- |
| 6 | జనరల్ షాపు రూములు | 3 సంవత్సరముల కాలపరిమితి | రూ. 50,000/- | రూ. 50,000/- |
| 7 | ఖాళీగా ఉన్న ఐ.డి.ఎస్.ఎం.టి. షాపు రూములు | | రూ. 50,000/- | రూ. 25,000/- |
| 8 | మున్సిపల్ ప్రైవేటు బస్టాండు వున్న ఖాళీ స్థలాలు | | రూ. 50,000/- | రూ. 50,000/- |

**గమనిక :** 2026-27 సంవత్సరపు గెజిట్టులోని షరతులు వర్తిస్తాయి.

**కె.వి.మధుసూధన రెడ్డి**, కమిషనరు, పుంగనూరు పురపాలక సంఘం.

యంత్రం ప్రారంభిస్తున్న దాతలు

## పాఠశాలకు శుద్ధజల యంత్రం వితరణ

**చౌడేపల్లె, న్యూస్‌టుడే:** మండలంలోని పుదిపట్ల ఉన్నత పాఠశాలకు బెంగళూరుకు చెందిన ఆర్.వి.ప్రసాద్‌రెడ్డి కుమారుడు ప్రణయ్‌రెడ్డి శుద్ధ జల యంత్రం వితరణగా అందజేశారని హెచ్ఎం పద్మజ తెలిపారు. శుక్రవారం యంత్రాన్ని దాతలు ప్రారంభించారు. వేసవి ముందే దాతలు అందించడంతో పిల్లలకు మంచి నీరు సమకూరిందని హెచ్ఎం తెలిపారు. తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పారదర్శక ఓటర్ల జాబితాపై దృష్టి

**పుంగనూరు, న్యూస్‌టుడే:** నియోజకవర్గంలో ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందిస్తున్నట్లు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారిణి కరుణకుమారి పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రస్తుతం 2,40,095 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. అదనంగా పోలింగ్ కేంద్రాల అవసరం. డబుల్ ఎంట్రీలు, మృతుల తొలగింపు తదితరాలపై దృష్టి సారిస్తామన్నారు. తహసీల్దారు రాము, అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.


నాయకులతో చర్చిస్తున్న ఈఆర్వో కరుణకుమారి

ర్యాలీ చేస్తున్న మహిళలు

## మహిళలపై అత్యాచారాలు అరికట్టాలి

**మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే:** మహిళలు, బాలికలపై అత్యాచారాలను అరికట్టాలని ఐద్వా జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ కోరారు. మదనపల్లె పట్టణంలో చిన్నారి హత్యాచార ఘటనను నిరసిస్తూ విజయనగర్‌కాలనీలో ర్యాలీ చేపట్టారు. గంజాయి, మత్తు పదార్థాలు వినియోగిస్తూ అత్యాచారాలు చేస్తున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. షాహీనా, ప్రసన్న, అంజలి, లక్ష్మి, రమణమ్మ, కుమారి తదితరులున్నారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

**కల్లూరు (మంగళంపేట), న్యూస్‌టుడే:** తితిదే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంగళంపేట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేకం నిర్వహించారు. పూజలకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సతీమణి స్వర్ణలత, ఎంపీ మిథున్‌రెడ్డి, వైకాపా నాయకులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు అంకురార్పణ చేశారు.

పూజలు చేస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కుటుంబీకులు

(c) eenadu

## పదో తరగతి పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి?

* విద్యార్థుల్లో సందేహాల నివృత్తికి అవకాశం
* 'ఈనాడు-ఈటీవీ-విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫోన్ ఇన్ నేడు

విద్యార్థి భవిష్యత్తుకు తొలిమెట్టు పదో తరగతి. తొలిసారి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల్లో ఒకింత ఆందోళన సహజం. అనుకున్నస్థాయిలో మార్కులొస్తాయా? అని ఒత్తిడికి గురవుతుంటారు. ప్రశ్నపత్రం ఎలా ఉంటుంది? ఏయే పాఠ్యాంశాలపై పట్టు సాధిస్తే మంచి మార్కులొస్తాయి? ఎలాంటి ప్రణాళికతో చదవాలి? ఏ యూనిట్ నుంచి ఎక్కువ ప్రశ్నలు వస్తాయి? సిలబస్ బయట నుంచి కూడా ఇస్తారా? ఇలా అనేక సందేహాలు. వీటన్నింటిని నివృత్తి చేసేందుకు 'ఈనాడు-ఈటీవీ-విద్యాశాఖ' అవకాశం కల్పిస్తున్నాయి. ఫిబ్రవరి 21 శనివారం సబ్జెక్టు నిష్ణాతులతో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తున్నాయి. తెలుగు, ఆంగ్ల మాధ్యమ విద్యార్థులు ఫోన్ చేసి సందేహాలను తీర్చుకోవచ్చు.

| ఉపాధ్యాయులు | పాఠ్యాంశం | చరవాణి నంబరు |
|---|---|---|
| బి.ధర్మారెడ్డి | తెలుగు | 99497 94001 |
| షేక్ జలానీబాషా | హిందీ | 94403 07545 |
| జీవీఎల్ నరసింహారావు | ఆంగ్లం | 94402 26931 |
| టి.సాంబశివరావు | గణితం | 94934 42223 |
| కె.నాగేశ్వరరావు | భౌతికశాస్త్రం | 84999 74064 |
| డి.శివశంకరరావు | జీవశాస్త్రం | 96189 54546 |
| ఎన్.కేశవరెడ్డి | సాంఘికశాస్త్రం | 85009 88743 |

ఫోన్ చేయాల్సిన సమయం
ఉదయం 10 నుంచి 11 గంటల వరకు
తేదీ: ఫిబ్రవరి 21, శనివారం

– న్యూస్‌టుడే, గుంటూరు విద్య

### ఉగాదిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు

**ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే:** ఉగాది పర్వదినాన చిన్నారులకు దేవాలయాల్లో సామూహిక అక్షరాభ్యాసాలు చేయించేందుకు నిర్ణయించినట్లు హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు(హెచ్‌డీపీటీ) ఛైర్మన్ దాసరి శ్రీనివాసులు తెలిపారు. ఇంద్రకీలాద్రిపై మల్లికార్జున మహామండపంలో శుక్రవారం నిర్వహించిన దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారులు, అర్చకుల సమాఖ్య సభ్యులు, ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి గుంటూరు జిల్లాల హెచ్‌డీపీటీ కోఆర్డినేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉగాది రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్నామన్నారు. ధూప, దీప, నైవేద్యాలకు నోచుకోని ఆలయాలను గుర్తించి ప్రతిరోజు దీపం వెలిగించే కార్యక్రమాన్ని కూడా రూపొందించామన్నారు.



## నూతన కోర్సులకు ఆమోదం

**ఏఎన్‌యూ, న్యూస్‌టుడే:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన 170వ స్టాండింగ్ కౌన్సిల్ టు అకడమిక్ సెనెట్ సమావేశం నూతన కోర్సులకు ఆమోదం తెలిపింది. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ కోర్సులకు చెందిన పలు అంశాలకు ఆమోదం తెలిపారు. న్యాయ విభాగంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ను నూతన సబ్జెక్ట్‌గా తీసుకొచ్చారు. పరిశ్రమలు, ఫైర్ సేఫ్టీ కోర్సుల్లో నూతన విధానాలకు ఆమోదం, ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో సాయంత్రం వేళ కోర్సు నిర్వహణ, బీటెక్‌లో నూతనంగా సైబర్ సెక్యూరిటీ, ఎంబీఏ లాజిస్టిక్ మేనేజ్‌మెంట్ కోర్సులకు ఆమోదం, సైకాలజీ విభాగంలో నూతన సిలబస్‌కు సభ్యులు అంగీకరించారు.

## ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు వేళాయె!

**సత్తెనపల్లి, న్యూస్‌టుడే:** ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో కూడిన ఏపీ ఆదర్శ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు వేళయింది. 6వ తరగతిలో చేరితే ఇంటర్మీడియట్ వరకు చదువుకు భరోసా లభిస్తుంది. పైసా ఖర్చు లేకుండా పేద, మధ్యతరగతి కుటుంబాల్లోని పిల్లలు నిశ్చింతగా చదువు పూర్తి చేయవచ్చు.

* ఆర్థిక వెనుకబాటు ఉన్న మండలాల్లో ఏపీ ఆదర్శ పాఠశాలలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 14 ఏర్పాటు చేయగా అన్నీ పల్నాడులోనే ఉండటం కలిసొచ్చే అంశం. జిల్లాలోని బొల్లాపల్లి, దాచేపల్లి, దుర్గి, గురజాల, ఈపూరు, కారంపూడి, క్రోసూరు, నాదెండ్ల, నకరికల్లు, నూజండ్ల, రెంటచింతల, రొంపిచర్ల, వెల్దుర్తి, వినుకొండలో ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేశారు.
* ఐదో తరగతి పూర్తి చేసినవారు, ఈ ఏడాది ఐదో తరగతి చదువుతున్న వారు కూడా అర్హులే. ఓసీ, బీసీ విద్యార్థులు 2014 సెప్టెంబరు ఒకటి 2016 ఆగస్టు 31వ తేదీలోపు జన్మించి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2012 సెప్టెంబరు ఒకటి నుంచి 2016 ఆగస్టు 31వ తేదీ మధ్య పుట్టిన వారై ఉండాలి.
* 6వ తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 23వ తేదీ నుంచి మార్చి 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. www.cse.ap.gov.in www.apms.apcfss.in వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.
* ప్రవేశ పరీక్షలో ఓసీ, బీసీ విద్యార్థులు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీలు కనీసం 30 మార్కులు సాధించాలి. ప్రతిభ, రిజర్వేషన్ల ప్రకారం సీట్లు భర్తీ చేస్తారు.
* ఏప్రిల్ 12న రాష్ట్రంలోని 164 ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. విద్యార్థుల సొంత మండలంలోని ఆదర్శ పాఠశాలలోనూ ప్రవేశ పరీక్ష రాసే వెసులుబాటు కల్పించారు. అదే నెల 27న మెరిట్ లిస్ట్ పాఠశాలల్లో ప్రదర్శిస్తారు. ధ్రువపత్రాల పరిశీలన, కౌన్సెలింగ్ 30న పూర్తిచేసి జూన్ నుంచి తరగతులు ప్రారంభిస్తారు.

# అడ్డంగా దూరేసి.. ప్రమాదాలకు బాటేసి..

**ఎన్‌హెచ్-16పై పలుచోట్ల ప్రాణాంతక పరిస్థితులు**
**మార్టూరు నుంచి సింగరాయకొండ వరకు దైన్యం**

ఈనాడు, అమరావతి – న్యూస్‌టుడే, మార్టూరు

అడ్డంగా దూరేస్తున్నారు.. అడ్డదారిలో ప్రయాణిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. అక్కడక్కడా అని కాదు.. అనేకచోట్ల ఇదే సమస్య ఎదురవుతోంది. రాంగ్ రూట్ డ్రైవింగ్, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించడం నిత్యకృత్యంగా మారింది రక్షణ కంచెల తొలగింపు, అండర్‌పాస్‌లు సరిపడా లేక పోవడం.. వెరసి జాతీయ రహదారి 16పై ప్రయాణం ప్రమాదకరంగా మారింది.

ఎన్‌హెచ్-16.. మన రాష్ట్రంలో శ్రీకాకుళం నుంచి తిరుపతి జిల్లా తడ వరకు సుమారు వెయ్యి కిలోమీటర్లకుపైగా వెళ్తున్న పెద్ద రహదారి. నిత్యం లక్షల్లో వాహనాల రాకపోకలు సాగే ఈ మార్గంలో అనేక చోట్ల ప్రమాదాలు మాటేసి ఉన్నాయి. ముఖ్యంగా బాపట్ల జిల్లా మార్టూరు నుంచి ప్రకాశం జిల్లా సింగరాయకొండ వరకు సుమారు 88.7 కిలో మీటర్ల దూరాన్ని 'ఈనాడు' బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అనేక లోపాలు వెలుగు చూశాయి. రహదారి పొడవునా రాంగ్‌రూట్‌లోనే ద్విచక్రవాహనాలు, ఆటోలు ఎక్కువగా వస్తున్నాయి. పదికిపైగా పొగాకు ట్రాక్టర్లు లోడుతో అడ్డదారిలో రావడం కనిపించింది.

ఇలా రోడ్డుపై వాహనాలు నిలిపేస్తే ప్రమాదాలు జరగవా?

**రాంగ్‌సైడ్ డ్రైవింగ్ ఇక్కడే ఎక్కువ..** రాంగ్‌సైడ్ డ్రైవింగ్ సమస్య ఇసుకదర్శి - కోనంకి మధ్య ఎక్కువగా ఉంది. కోలలపూడి- బొల్లాపల్లి, కొండమంజులూరు, నార్నెవారిపాలెం, తిమ్మనపాలెం-గ్రోత్‌సెంటర్ మధ్యలోనూ ఉంది. గుల్లాపల్లి, కొప్పోలు, మద్దిపాడు, త్రోవగుంట, ఒంగోలు నగరం, పెళ్లూరు వద్ద రాంగ్‌రూట్‌లో వాహనదారులు వస్తున్నారు. ట్రిపుల్, సెల్‌ఫోన్ రైడింగ్‌తోపాటు సర్వీసు రోడ్డు నుంచి ఆకస్మికంగా జాతీయ రహదారిపై దూరేస్తున్నారు. బసవన్నపాలెం, తిమ్మనపాలెం, కోలలపూడి, కొండమంజులూరు వద్ద ఈ పరిస్థితి ఎక్కువ. కోనంకి - ఇసుకదర్శి మధ్య పొగాకు లోడుతో వెళ్లే ట్రాక్టర్లు కూలీల్ని ప్రమాదకరంగా కూర్చోబెట్టుకుని రాంగ్‌రూట్‌లో వెళ్తున్నాయి.

**రక్షణ కంచెలు ధ్వంసం..** జాతీయ రహదారిపైకి ప్రవేశించకుండా వేసిన ఫెన్సింగ్, ఇనుప కంచెలను ఇసుకదర్శి, జొన్నతాళి, గ్రోత్ సెంటర్, గుల్లాపల్లి, కోలలపూడి, సింగరాయకొండలో పొలాలకు వెళ్లే దారుల వద్ద తొలగించారు. పశువులను మేత కోసం రోడ్డుపైకి అడ్డంగా తీసుకొచ్చి.. ఈ తొలగించిన కంచెల ద్వారా పొలాల్లోకి తోలుతున్నారు.

**రోడ్డు పక్కన వాహనాల బారులు..** హోటళ్ల వద్ద వాహనాలు రోడ్డు పక్కన ఆపేస్తున్నారు. జొన్నతాళి, ఇసుకదర్శి, గుల్లాపల్లి, సింగరాయకొండ ఎయిర్‌స్ట్రిప్ మీద బారులు తీరి ఉంటున్నాయి. ఎన్‌హెచ్ అధికారులు మేదరమెట్ల, టంగుటూరు టోల్‌ప్లాజా, సింగరాయకొండ ఎయిర్ స్ట్రిప్ వద్ద పార్కింగ్ బేలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

**అండర్‌పాస్‌లు లేక వెతలు..** గమ్యస్థానానికి వెళ్లడానికి యూటర్న్‌లు లేకపోవడంతో చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. డివైడర్లకు కటింగ్ లేకపోవడంతో రైతులు పొలాల్లోకి వెళ్లడానికి ఫెన్సింగ్ అడ్డంకిగా ఉంటోంది. మార్టూరు వద్ద రైతుబజారు, ప్రభుత్వ కార్యాలయాల్లోకి వెళ్లడానికి ఇనుప కంచె అడ్డంగా ఉంది. మార్టూరు మార్కెట్ యార్డు, త్రోవగుంట, తిమ్మనపాలెం, గ్రోత్ సెంటర్, కొప్పోలు, బసవన్నపాలెం వద్ద అండర్‌పాస్‌ల అవసరం ఉంది. వంతెన పనులు జొన్నతాళి, రాజుపాలెం కూడళ్ల వద్ద మాత్రమే జరుగుతున్నాయి. ఇక్కడ వాహనాల రాకపోకలపరంగా చాలా ఇబ్బందిగా ఉంది. గుల్లాపల్లి వద్ద ఇంకా మొదలు పెట్టలేదు.

**తారు లేచిపోతోంది..** రహదారిపై గుంతల్లేవు. అయితే తేలికపాటి పైపొర లేచింది. కొండమంజులూరు వద్ద బీటలు వారి గుంత పడింది. మేదరమెట్ల వద్ద పనులు చేస్తున్నారు. తిమ్మనపాలెం, గ్రోత్ సెంటర్, ఏడుకొండలపాడు, ఒంగోలు బైపాస్ వద్ద సమస్య ఉండగా.. సుమారు 5 కిలో మీటర్ల మేర పాడైంది. హైవేపై పోలీసు పెట్రోలింగ్ జరగడం లేదు. 88.7 కిలోమీటర్ల పరిధిలో ఎక్కడా కనిపించలేదు. ర్యాష్ డ్రైవింగ్, బ్రీత్ అనలైజర్ పరీక్షలు జరగడం లేదు. వెల్లంపల్లి వద్ద మద్దిపాడు ఎస్సై తనిఖీలు చేస్తూ కనిపించారు. టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద పెట్రోలింగ్ వాహనం రోడ్డు పక్కన నిలిపి ఉంది.

## జల, సాహస క్రీడల నిర్వహణపై అధ్యయనం

**బాపట్ల, న్యూస్‌టుడే:** జిల్లాలోని బీచ్‌ల్లో జల, సాహస క్రీడల నిర్వహణపై గోవా నమూనాలు అధ్యయనం చేస్తున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. గోవాలో రెండోరోజు పర్యటనలో భాగంగా పోర్చుగీసు వారు నిర్మించిన అగువాడా కోట, సెంట్రల్ జైలు, మ్యూజియం, కలంగూట్, కాండోలిమ్, కొల్వా, బాగా బీచ్‌లను కలెక్టర్ నేతృత్వంలో జిల్లా అధికారుల బృందం శుక్రవారం సందర్శించింది. గోవా పర్యాటక శాఖ అధికారులు, సంస్థల ప్రతినిధులతో సమావేశమై సముద్రతీర పరిరక్షణ నిబంధనలు, పర్యావరణ సమతుల్యత, పర్యాటక నిర్వాహణ విధానాలను కలెక్టర్ వినోద్‌కుమార్ అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాల నిర్వహణ, మురుగు శుద్ధి, తీర సంరక్షణ చర్యలను పరిశీలించారు. బీచ్ పర్యాటకంతో పాటు సాంస్కృతిక, వారసత్వ ఆధారిత పర్యాటక అభివృద్ధి అవకాశాల్ని తెలుసుకున్నారు. రవాణా, వసతి, పారిశుద్ధ్య సదుపాయాల్ని దశల వారీగా మెరుగుపరిచి పర్యాటకులకు ఆకర్షించే విధానాలపై అధ్యయనం చేశారు. పర్యటనలో బాపట్ల పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి, తహసీల్దారు గోపీకృష్ణ, ఎంపీడీవో రాజేష్‌బాబు, జిల్లా పర్యాటక అధికారి అలీ అస్గర్ పాల్గొన్నారు.

జల క్రీడల నిర్వహణపై గోవా పర్యాటక శాఖ అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

# మిర్చియార్డును గాడిలో పెట్టాలి

**నాటి ప్రభుత్వం అవినీతికి నిలయంగా మార్చింది: మంత్రి అచ్చెన్నాయుడు**

**మిర్చియార్డు, న్యూస్‌టుడే:** గత వైకాపా ప్రభుత్వం మిర్చియార్డును అవినీతికి నిలయంగా మార్చిందని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. ఎక్కడెక్కడ లోపాలున్నాయో గుర్తించి గాడిలో పెట్టాల్సిన బాధ్యత కొత్త ఛైర్మన్‌పై ఉందన్నారు. గుంటూరు మిర్చియార్డు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం స్తంభాలగరువులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. అచ్చెన్నాయుడు సహా పలువురు ఎమ్మెల్యేలు తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి జ్యోతి వెలిగించారు. తొలుత యార్డు ఛైర్మన్‌గా కుర్రా అప్పారావుతో చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, మార్కెటింగ్‌శాఖ సంయుక్త సంచాలకుడు కాకుమాను శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేయించారు.

అనంతరం వైస్‌ఛైర్‌పర్సన్ బిట్రగుంట మల్లిక, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అధ్యక్షత వహించారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్, భాష్యం ప్రవీణ్, తెనాలి శ్రావణ్‌కుమార్, జూలకంటి బ్రహ్మారెడ్డి, చదలవాడ అరవింద్‌బాబు, మేయర్ కోవెలమూడి రవీంద్ర, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బోనబోయిన శ్రీనివాసరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు డేగల ప్రభాకర్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, పద్రాణం హరిబాబు మాట్లాడారు. తెదేపా, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు రింగ్‌రోడ్డులోని సాయిబాబారోడ్డు జంక్షన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన కుర్రా అప్పారావు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కొరిటెపాడు, లక్ష్మీపురం, ఎన్టీఆర్ స్టేడియం మీదుగా చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణ వద్దకు చేరుకుంది.

మిర్చియార్డు ఛైర్మన్‌గా కుర్రా అప్పారావుతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పక్కన మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనందబాబు తదితరులు

# పడవల్లో విహారం.. పర్యాటకులకు ఆహ్లాదం

**నేడు రెండు హౌస్‌బోట్ల నిర్మాణానికి భూమిపూజ**

న్యూస్‌టుడే, బాపట్ల

సూర్యలంక ప్రాంతానికి వచ్చే పర్యాటకులకు తీపి కబురు. సముద్ర వెనుకజలాల్లో పడవల్లో విహారానికి వేగంగా ముందడుగు పడుతోంది. రెండు హౌస్‌బోట్ల నిర్మాణానికి రంగం సిద్ధమైంది. బాపట్ల మండలం హైదర్‌పేట వద్ద నల్లమడ వాగు సమీపంలో వీటి నిర్మాణానికి పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ శనివారం భూమి పూజ చేయనున్నారు.

సూర్యలంక మార్గంలో ఆదర్శనగర్ వద్ద పేరలి కాలువ నుంచి నల్లమడ వాగు, పొగురు, ఉప్పుటేరు మీదుగా తూర్పు తుంగభద్ర కాలువలో నిజాంపట్నం హార్బర్ సమీపం వరకు 18 కి.మీ.పైగా దూరం కేరళ అలెప్పీ తరహాలో హౌస్‌బోట్లు ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అటూఇటూ మొత్తం 36 కి.మీ. హౌస్‌బోట్లలో పర్యాటకులు జల విహారం చేయనున్నారు. పడవల్లో విహారానికి జలవనరుల శాఖ నుంచి సాంకేతికపరమైన అనుమతులు ఇటీవల వచ్చాయి. మూడు హౌస్‌బోట్లను నడపడానికి ఏపీటీడీసీతో ప్రైవేటు ఆపరేటర్లు ఒప్పందం చేసుకున్నారు. ఇప్పటికే విజయవాడ వద్ద కృష్ణా నదిలో వీటిని విజయవంతంగా ప్రవేశపెట్టారు.

పర్యాటకులు పడవ ఎక్కడానికి జెట్టీ నిర్మించనున్న ప్రాంతం

**ప్రభుత్వ భూమి కేటాయింపు..** హౌస్‌బోట్ల నిర్మాణానికి తూర్పు బాపట్ల పంచాయతీ పరిధిలోని హైదర్‌పేట వద్ద నల్లమడ వాగు సమీపంలోని ప్రభుత్వ భూమిని కేటాయించారు. ఓ లగ్జరీ బోటును రూ.6 కోట్లు, మరో బోటును రూ.3.5 కోట్లతో నిర్మించనున్నారు. మరో హౌస్‌బోట్ ఇప్పటికే విజయవాడ సమీపంలో నిర్మాణంలో ఉంది. నల్లమడ వాగు వద్ద బోట్ల నిర్మాణం పూర్తి చేసి.. అక్కడ నీటిలోకి దించి ఆదర్శనగర్ వద్ద పేరలి కాలువలోకి తెచ్చేలా ప్రణాళిక రూపొందించారు. వాగు వద్దే బోట్ల మరమ్మతుల కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. 216ఏ జాతీయ రహదారికి ఆనుకుని స్థలాన్ని కేటాయించారు. బయట నుంచి బోట్ల విడి భాగాలు, పరికరాల రవాణాకు అనుకూలంగా ఉంది.

**వేసవిలోగా సిద్ధం చేసేలా..** హౌస్ బోట్లు నిలపడానికి ఆదర్శనగర్ వద్ద పేరలి కాలువ కట్టలపై జెట్టీలు నిర్మించనున్నారు. జెట్టీలు, వాకింగ్, సైకిల్ ట్రాక్‌ల నిర్మాణానికి రూ.ఎనిమిది కోట్లు కేటాయించారు. త్వరలో పనులు చేపట్టనున్నారు. విద్యుత్తు సౌకర్యం, ఇతర వసతులు కల్పించనున్నారు. లగ్జరీ బోట్లలో రెండు, నాలుగు పడకలు ఉండనున్నాయి. వేసవిలోగా అన్నింటిని సిద్ధం చేసి పడవల్లో విహారం ప్రాజెక్టును ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. మడ అడవుల అందాలు, వాగులు, కాలువలు సముద్రంలో కలిసే ప్రాంతాలు, ఇసుక దిబ్బలు, విదేశీ పక్షుల సందడిని తిలకించి మధురానుభూతి పొందేలా పడవల మార్గాన్ని ఎంపిక చేశారు. పర్యాటకులకు పసందైన శాకాహారంతో పాటు సముద్ర ఆహార ఉత్పత్తుల వంటకాలు వడ్డించేలా ప్యాకేజీని సిద్ధం చేస్తున్నారు. విహారం మధ్యలో మూడు ప్రాంతాల్లో పర్యాటకులు ఆగేలా ల్యాండింగ్ పాయింట్లు ఖరారు చేశారు. చేపలు, రొయ్యలు, పీతలు, ఇతర ఉత్పత్తులతో మార్కెట్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నారు.

# చెత్త తొలగదు.. స్వచ్ఛత కానరాదు!

**పారిశుద్ధ్య నిర్వహణలో వెనుకబాటు**

**బాపట్ల, న్యూస్‌టుడే:** గ్రామాల్ని పరిశుభ్రంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆర్థిక సంఘం నిధులు పారిశుద్ధ్య నిర్వహణకు ఖర్చుచేసే అవకాశమిచ్చింది. ఉపాధి నిధులతో మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించుకునేలా నిధులు అందజేస్తోంది. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా ఘనవ్యర్థాల నిర్వహణ, ఇంటింటా చెత్త సేకరణకు హరిత రాయబారుల నియామకం, జీతభత్యాల చెల్లింపు, ఈ-ఆటోల పంపిణీ, ఆధునిక సాంకేతిక శిక్షణ వంటి కార్యక్రమాలు చేపడుతోంది. ఇంత చేస్తున్నా చాలా గ్రామాల్లో స్వచ్ఛత కానరావడం లేదు. పారిశుద్ధ్య నిర్వహణలో వెనుకబాటే కనిపిస్తోంది.

పంచాయతీల బాధ్యులకు ప్రత్యేక శిక్షణ

* పారిశుద్ధ్య నిర్వహణపరంగా అట్టడుగున ఉన్న 50 పంచాయతీలను (ఒక్కో జిల్లాలో) గుర్తించి వాటి బాధ్యులకు ఇటీవల పల్నాడు జిల్లాలోని నందిగామ, బాపట్లలో శిక్షణ ఇచ్చారు. అయినా చాలాచోట్ల తీరు మారలేదు. స్వచ్ఛతలో కీలకమైన చెత్త సేకరణలోనే తడబాటు కనిపిస్తోంది.
* పారిశుద్ధ్య నిర్వహణపై ప్రభుత్వం తాజాగా నిర్వహించిన సర్వేలో రాష్ట్రస్థాయిలో పల్నాడు జిల్లాకు 9, బాపట్లకు 11వ స్థానం లభించింది. పొరుగునున్న గుంటూరు జిల్లా రాష్ట్రంలో 1వ స్థానంలో నిలిచింది. అక్కడి విధానాలు అమలు చేసినా స్వచ్ఛతలో రెండు జిల్లాలు మెరిసే అవకాశముంది.

| అంశం (ఐవీఆర్ఎస్‌లో గ్రామీణుల మనోగతం.. శాతాల్లో) | అవును | లేదు |
|---|---|---|
| మీ ఇంటి నుంచి చెత్త సేకరణ జరుగుతుందా? | 67.2 | 32.8 |
| వారానికి రెండు సార్లయినా చెత్త సేకరిస్తున్నారా? | 63.4 | 36.6 |

# బోధనకు బైబై.. తనిఖీలకు సైసై

**ఏఎన్‌యూలో కొందరు అతిథి అధ్యాపకుల అడ్డదారి**

ఈనాడు – అమరావతి

వారికి తరగతులు వద్దంట... తనిఖీలకైతే సై అంటున్నారు. అధికారుల అండదండలతో పరీక్షల పరిశీలకులుగా వెళ్లేందుకు మొగ్గు చూపుతున్నారు. అక్రమ ఆదాయం మత్తులో నిబంధనలను గాలికొదిలేస్తున్నారు. ఓ పక్క నెలలుగా బోధకుల్లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే.. పరిస్థితిని చక్కదిద్దాల్సిన ఉన్నతాధికారులు ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోతున్నారు.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో వర్గపోరు.. అంతర్గత రాజకీయాలు.. విద్యా ప్రమాణాలకు విఘాతం కలిగిస్తున్నాయి. రెగ్యులర్ వీసీ లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. వీసీని నెలల క్రితమే నియమించినా.. ఇంకా బాధ్యతలు చేపట్టకపోవడం, ఉన్నతాధికారులు అనేక కారణాలతో పూర్తిస్థాయిలో దృష్టి పెట్టకపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

**అలా ఎలా ఇస్తారు?**

దూరవిద్య పరీక్షల్లో ఏటా మాదిరిగానే ఈసారీ అక్రమాలు చోటు చేసుకున్న విషయం బహిరంగ రహస్యం. మాస్ కాపీయింగ్, జవాబు పత్రాలు బయటకు తీసుకెళ్లడం.. ఇలా అనేక అక్రమాలు చోటుచేసుకున్నా పరిశీలకుల కళ్లకు కనిపించలేదు. తనిఖీలకు వెళ్లిన స్క్వాడ్‌లు అసలు ఏం చేశాయో తెలియని పరిస్థితి. ఎవరూ పట్టించుకోరన్న ధైర్యంతో అతిథి అధ్యాపకులు అడిగిందే తడవుగా అడ్డగోలుగా అనుమతులిస్తున్నారు. పరీక్షల విధులు, హాస్టల్ అటెండెన్స్, ఇన్వెంటరీ, ఇతర విభాగాల పనుల పేరుతో తరగతులకు గైర్హాజరవడం పరిపాటిగా మారింది.

**ఇదీ పరిస్థితి..** విశ్వవిద్యాలయంలో సుమారు 70 మంది టైం స్కేల్, 90 మందికిపైగా కాంట్రాక్ట్, 130 మందికిపైగా అతిథి అధ్యాపకులున్నారు. అనుబంధ కళాశాలల నుంచి వందలాది మంది అధ్యాపకులు అందుబాటులో ఉన్నప్పటికీ వర్సిటీలోని అధికారులు మాత్రం ఒకే వర్గానికి చెందిన కొంత మంది అధ్యాపకులపై అమితమైన ప్రేమ చూపిస్తున్నారు. జనవరి 20 నుంచి ఫిబ్రవరి 9 వరకు దూరవిద్య పరీక్షలకు పరిశీలకులుగా వెళ్లినవారే తిరిగి ఫిబ్రవరి 18 నుంచి ప్రారంభమైన పీజీ పరీక్షలకూ స్క్వాడ్స్‌గా నియమితులు కావడం గమనార్హం. అంటే రెండు నెలలుగా వీరు తరగతి గదులవైపు చూడడం లేదన్నమాట.

**విద్యార్థులకు వెతలు..** పరీక్షల ముసుగులో బోధకులు వెళ్లిపోవడంతో సిలబస్ పూర్తికాక విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ప్రధానంగా ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు.

**బెదిరించి.. బుజ్జగించి..** అన్నింట్లో ఆరి తేరిన కొందరు అతిథి అధ్యాపకులు.. బుజ్జగింపులు, బెదిరింపుల ద్వారా అధికారులను గుప్పిట్లో పెట్టుకుంటున్నారు. మామూళ్ల మత్తు ఎలాగూ ఉంది. పరీక్షల విధులకెళ్లిన సిబ్బంది పాత్రపై లోతైన విచారణ జరిపించాల్సి ఉంది. ప్రభుత్వం, వర్సిటీ పాలకమండలి స్పందించి అస్తవ్యస్త విధానాలకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది.

## జడ్పీ సర్వసభ్య సమావేశం నేడే

**గుంటూరు, న్యూస్‌టుడే:** ఉమ్మడి గుంటూరు జిల్లాపరిషత్తు సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10.30 గంటలకు జడ్పీ సమావేశ మందిరంలో జరగనుంది. జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షత వహిస్తారు. అంతకుముందు జడ్పీ ఒకటో స్థాయీ సంఘ సమావేశం నిర్వహిస్తారు. ఈ నెల 7న నిర్వహించిన స్థాయీ సంఘ సమావేశాల్లో ఒకటో కమిటీ సభ్యులు జడ్పీ 2026-27 అంచనా బడ్జెట్ తీర్మానం ఆమోదించి 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రతిపాదించిన పనులను తిరస్కరించి డిసెంట్ నోటీసు ఇచ్చారు. ఆ ప్రతిపాదనలను ఒకటో స్థాయీ కమిటీ సమావేశంలో ఆమోదించిన తర్వాత జడ్పీ సర్వసభ్య సమావేశం అజెండాలో చేర్చి సభ్యుల ఆమోదం తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఆ పనులు చేసే వీలుంటుంది.

**రంజాన్ వేళలు**
ఇఫ్తార్: (శనివారం)
సాయంత్రం: 6.18
సహరి: (ఆదివారం)
ఉదయం: 5.13

# పట్టాలెక్కని పారిశ్రామిక ప్రగతి

**తొలి ఎంఎస్ఎంఈ పార్కు శంకుస్థాపన చేసి తొమ్మిది నెలలు**
**రూ.12 కోట్లు మంజూరు చేసినా ప్రారంభం కాని పనులు**

న్యూస్‌టుడే, ఆర్ట్స్‌కాలేజీ, (బాపట్ల)

పారిశ్రామికంగా జిల్లా వెనుకబడి ఉంది. ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో రాష్ట్రంలో 23వ స్థానంలో ఉంది. బాపట్ల నియోజకవర్గంలో ఆక్వా ప్రాసెసింగ్ ప్లాంట్లు మినహా మిగిలిన పరిశ్రమలు లేవు. ఏపీఐఐసీకి చెందిన పారిశ్రామికవాడ ఉన్నా రైస్ మిల్లులకే పరిమితమైంది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తూ.. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో కనీసం ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుచేయాలని నిర్ణయించాయి.

కేబీపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కుకు కేటాయించిన చెరువు భూమి

జిల్లాలో తొలి పారిశ్రామిక పార్కు బాపట్ల మండలం కొండుభొట్లపాలెంలో నిర్మించడానికి కలెక్టర్, ఎమ్మెల్యే శంకుస్థాపనచేసి తొమ్మిది నెలలు దాటుతున్నా ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు.

జిల్లా పూర్తిగా వ్యవసాయాధారితంగా ఉంది. చీరాలలో ఐటీసీ, చందోలు సమీపంలో ఎన్ఎస్ఎల్ కంపెనీ మినహా ఉపాధినిచ్చే పెద్ద పరిశ్రమ ఒక్కటీ లేదు. తీర మండలాల్లో ఎనిమిది రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లు జిల్లావాసులకు కొంతమేర ఉపాధి కల్పిస్తున్నాయి. ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలన్న సీఎం చంద్రబాబు నిర్దేశిత లక్ష్యం మేరకు ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో ఆరు పార్కుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో మొదటిపార్కు కొండుభొట్లపాలెంలో నెలకొల్పడానికి నాలుగున్నర ఎకరాల భూమి కేటాయించారు. ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.12 కోట్లు మంజూరు చేశారు. వర్చువల్‌గా సీఎం చంద్రబాబు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ నిధులతో మూడంతస్తుల భవనంలో 80 గదులు, మరో 30 గోదాములు నిర్మించాలని నిర్ణయించారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి కార్యాలయాలు, గోదాములు కేటాయించాలని ప్రణాళిక రూపొందించారు.

**త్వరగా పనులు ప్రారంభించేలా చర్యలు ..** కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన ప్రభుత్వ భూమిలో గతంలో ఇసుక, బుసక తవ్వకాలు చేపట్టడంతో చెరువును తలపిస్తోంది. దీన్ని పూడ్చలేదు. పార్కు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. ఎంపిక చేసిన భూమిపై వివాదం నెలకొంది. స్థానికులు కొందరు ఆక్రమించి సాగు చేసుకుంటున్నారు. భూ కేటాయింపునకు వ్యతిరేకంగా కోర్టులో వ్యాజ్యాలు వేశారు. జిల్లా పరిశ్రమల అధికారి రామకృష్ణ మాట్లాడుతూ భూముల కేటాయింపుపై ఎదురైన చట్టపరమైన సమస్యలు త్వరలో పరిష్కారమయ్యేలా కృషి చేస్తామన్నారు. అన్ని అనుమతులు తీసుకుని సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# స్వచ్ఛ రథాలు వచ్చేస్తున్నాయ్

**నేడు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

**జిల్లాపరిషత్తు(గుంటూరు):** ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 30 మండలాల్లో స్వచ్ఛ రథాల సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 21న శనివారం వినుకొండలో వీటిని ప్రారంభించనున్నారు. ఉమ్మడి జిల్లాలో 57 మండలాలకు 52 చోట్ల స్వచ్ఛ రథాల ద్వారా ఘన వ్యర్థాలు సేకరించేందుకు జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేయడంలేదు. తెనాలి, కొల్లిపర మండలాల్లో తర్వాత ప్రారంభిస్తారు. మిగిలిన 52 మండలాల్లో ఇప్పటికే 22 చోట్ల వీటిని వినియోగిస్తున్నారు.

**ఇక్కడ విజయవంతం కావడంతో..** గుంటూరు జిల్లా గ్రామీణ గుంటూరు మండలంలో 2025, జులైలో స్వచ్ఛ రథాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న పాత సామగ్రి, ఇనుము, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ సీసాలు, స్టీల్, అల్యూమినియం తదితర వస్తువులను స్వచ్ఛ రథం వాహనాల సిబ్బందికి అందజేస్తే వాటికి విలువ కట్టి సబ్బులు, టూత్‌పేస్టులు, ఉల్లిపాయలు, ఇతర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో జిల్లాలో దశల వారీగా మరో 21 మండలాల్లో అమలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పీఆర్ అధికారులను ఆదేశించడంతో కొన్ని జిల్లాల్లో ప్రారంభించారు.

**50 మండలాల్లో..:** సీఎం చంద్రబాబు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 30 మండలాలు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 20 మండలాల్లో స్వచ్ఛ రథాలను వినుకొండలో శనివారం ప్రారంభించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. జడ్పీ సీఈవో జ్యోతిబసు రెండు జిల్లాల నుంచి వాహనాలను వినుకొండ ఎన్ఎస్‌పీ గ్రౌండ్‌కు తీసుకొచ్చేలా చూడాలని చెప్పారు. ప్రజల నుంచి సేకరించిన పాత సామగ్రికి ఆపరేటర్లే ధర కట్టి వస్తువులు అందజేస్తారు.

**ఐదుగురికి సన్మానం:** ఉత్తమ పనితీరు కనబర్చిన స్వచ్ఛ రథాల ఆపరేటర్లను సన్మానించనున్నారు. పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి, దాచేపల్లి, గురజాల, వినుకొండ మండలాలతో పాటు కృష్ణా జిల్లా బాపులపాడు మండలం స్వచ్ఛ రథం ఆపరేటర్లను సన్మాన గ్రహీతల జాబితాలో చేర్చారు.


(c) eenadu

## ఉపాధి హామీ పేరు మార్చడం దారుణం

మాట్లాడుతున్న జేడీ శీలం, పక్కన గంటా తదితరులు

పర్చూరు, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మార్చడం దారుణమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కేంద్ర మాజీమంత్రి జేడీ శీలం అన్నారు. శుక్రవారం స్థానిక పరివర్తన భవనంలో జరిగిన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతు, రైతు కూలీల శ్రేయస్సే లక్ష్యంగా పార్టీ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గతంలో 90 శాతం కేంద్రం, 10 శాతం రాష్ట్ర వాటాగా ఉండేదని, ప్రస్తుతం 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర వాటాగా కేటాయిస్తే రాష్ట్రాలపై అధికభారం పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పేదల సంక్షేమానికి పాటుపడే ప్రతి ఒక్కరూ ఈ పథకం మార్పును వ్యతిరేకించాలన్నారు. పథకం మార్పును వ్యతిరేకిస్తూ మార్చి మొదటి వారంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి బాపట్ల జిల్లాలో పర్యటించనున్నట్లు చెప్పారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు దళితవర్గాలకు అందాల్సిన 20 పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేశాయని విమర్శించారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీలు ఎవరూ రాష్ట్రాభివృద్ధిపై మాట్లాడకపోవడంతోనే బడ్జెట్‌లో ప్రాధాన్యం దక్కకుండా పోతుందన్నారు. పీసీసీ కార్యదర్శి గంటా అంజిబాబు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నల్లగొర్ల శివజ్యోతి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.రవి, పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షుడు డి.దేవరాజ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఛైర్మన్ పోతిన సంపత్‌కుమార్, నాయకులు ఎం.బాషా, పౌలు, అంబేడ్కర్, పేరిరెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు బస్సుల నిర్వహణ ఆర్టీసీకే ఇవ్వాలి

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి, సహాయ కార్యదర్శి గంగయ్య, నేతలు

బాపట్ల, న్యూస్‌టుడే: ఆర్టీసీలో కొత్తగా విద్యుత్తు బస్సులు ప్రవేశపెడుతూ వాటి నిర్వహణను ప్రైవేటు సంస్థకు ఇవ్వటం సరికాదని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి అన్నారు. ఆర్టీసీ కొత్త బస్టాండ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఆందోళనలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల పదుల సంఖ్యలో ఆర్టీసీ డిపోలు మూతపడే ప్రమాదం ఏర్పడిందన్నారు. విద్యుత్తు బస్సుల నిర్వహణను ఆర్టీసీకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీసీసీ నమూనాను రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయం మార్చుకోకుంటే ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా ఉద్యమిస్తామన్నారు. సీఐటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గంగయ్య, నేతలు మజుందార్, తిరుమలరెడ్డి, యోగానంద్, శ్రీనివాసరావు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో అంధకారం

న్యూస్‌టుడే, రైలుపేట(బాపట్ల), బాపట్ల వెస్ట్

జీబీసీ రోడ్డులో ఆర్వోబీపై వెలగని దీపాలు

జిల్లా కేంద్రం బాపట్లలో రద్దీ ఉండే ఆర్వోబీలపై హైమాస్ట్ దీపాలు వెలగక రాత్రులు చీకట్లు అలముకుంటున్నాయి. వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వెలగని దీపాలకు వెంటనే మరమ్మతులు చేయకుండా పురపాలక ఇంజినీరింగ్ సిబ్బంది జాప్యం చేస్తున్నారు. పురపాలక సంఘంలోని 34 వార్డుల పరిధిలో ఆరు వేలకు పైగా వీధి దీపాలు ఉన్నాయి. జీబీసీ రోడ్డు, జమ్ములపాలెం ఆర్వోబీలపై ఎక్కువ వెలుగు నిచ్చే హైమాస్ట్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ వంతెనలపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. 15 నుంచి 20 దీపాలు వారం రోజులుగా వెలగటం లేదు. 24 గంటల్లో పురపాలక ఇంజినీరింగ్ సిబ్బంది మరమ్మతులు చేసి సమస్య పరిష్కరించాలి. కానీ ఎడతెగని జాప్యం చేస్తున్నారు. వార్డుల్లో వీధి దీపాలు వెలగకుంటే నెలల తరబడి మరమ్మతులు చేయటం లేదు. పని చేయని వాటి స్థానంలో కొత్తవి అమర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వార్డు ప్రజలు ఫిర్యాదు చేస్తున్నా స్పందన ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో వీధి కుక్కల సమస్య కూడా పెరిగింది. రాత్రులు చీకట్లో కనపడక కుక్కలను పాదచారులు తొక్కితే అవి దాడి చేసి గాయపరుస్తున్నాయి. చిన్నారుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది. జీబీసీ రోడ్డు ఆర్వోబీపై గుంతలు ఏర్పడ్డాయి. ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి కిందపడి వాహనదారులు గాయపడుతున్నారు.

### వెలగని సెంట్రల్ లైటింగ్ దీపాలు

✤ పట్టణంలోని 216 ఏ జాతీయ రహదారి, సూర్యలంక రోడ్డులోని సెంట్రల్ లైటింగ్ దీపాలు సైతం సరిగా వెలగటం లేదు. చీకట్లో వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే ముప్పు పొంచి ఉంది. అర్ధరాత్రి, వేకువన మంచు ఇంకా వీడటం లేదు. దీపాలు సైతం వెలగక రాత్రులు రోడ్లు కనిపించటం లేదు. వార్డు సచివాలయ సిబ్బంది తమ పరిధిలోని వార్డుల్లో వెలగని దీపాల సమాచారాన్ని వెంటనే ఇంజినీరింగ్ సిబ్బందికి తెలియజేస్తే సత్వర మరమ్మతులకు అవకాశం ఉంటుంది. దీపాలు వెంటనే వెలిగి సమస్య పరిష్కారం అవుతుంది. వీధి దీపాల సమస్యపై ఫిర్యాదు చేయటానికి పురపాలక కార్యాలయంలో టోల్‌ఫ్రీ లేదా ప్రత్యేక ఫోన్ నంబరు ఏర్పాటు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు. పురపాలక డీఈ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆర్వోబీలపై వెలగని హైమాస్ట్ దీపాలకు సిబ్బందితో వెంటనే మరమ్మతులు చేయించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.


**అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు సువర్ణావకాశం**

నేడు, రేపు సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు, రేపు (21 & 22 ఫిబ్రవరి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 92475 20500 & 95501 28306 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరులు బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, 9వ లైను, పోలీస్‌స్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట, గుంటూరు


## వృత్తి విద్యపై విద్యార్థులకు అవగాహన

శుద్ధ జల పరికరానికి మరమ్మతులు చేస్తున్న విద్యార్థినులు

ఐలవరం(భట్టిప్రోలు), న్యూస్‌టుడే: మండలంలోని ఐలవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తూ పాఠశాల కీర్తిని పెంచారు. మూడేళ్లుగా ప్రధాన మంత్రి స్కూల్ రైజింగ్ ఇండియా కింద ఎంపిక కావడం విద్యార్థులకు వరమైంది. పాఠశాల అభివృద్ధికి కావాల్సిన నిధులతోపాటు వృత్తి విద్య అందుతోంది. ఎలక్ట్రికల్, ఐటీ, ఆటోమోటివ్ వంటి వాటిల్లో నైపుణ్య ఆధారిత విద్య అందిస్తున్నారు. ప్రతిరోజూ విద్యార్థులు వీటిలో శిక్షణ పొందుతున్నారు. ఇప్పటికే విద్యార్థులు గృహాలకు సంబంధించిన మిక్సీలు, ఫ్యాన్లు, మంచినీటి శుద్ధ జలాల యంత్రాలకు మరమ్మతులు వంటివి నేర్చుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు మాచర్ల రామ్మోహనరావు ఆధ్వర్యంలో వృత్తివిద్య ఇన్‌స్ట్రక్టర్లు నాంచారయ్య, తిరుమలదేవి, ఎం.సుజిత్‌కుమార్ బాధ్యతలు చేపట్టి విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నారు. రానున్న విద్యా సంవత్సరంలో ఎక్కువ మంది విద్యార్థులు పాఠశాలలో చేరే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## ఆధునిక చికిత్స విధానాలతో వ్యాధుల నిర్మూలన

శిక్షణ పూర్తి చేసుకున్న వైద్యాధికారులు, సిబ్బందితో డీఎంహెచ్‌వో విజయమ్మ

బాపట్ల, న్యూస్‌టుడే: ఆధునిక చికిత్స విధానాలతో దీర్ఘకాలిక వ్యాధుల నిర్మూలన సాధ్యమని డీఎంహెచ్‌వో విజయమ్మ అన్నారు. టీబీ, కుష్ఠు రోగాల నివారణపై వైద్యాధికారులకు ఎన్జీవో హోంలో రెండ్రోజులు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యసేవలు అందుతాయన్న విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాలన్నారు. క్షయ, కుష్ఠు వ్యాధుల రహిత జిల్లాగా బాపట్లను నిలపాలన్నారు. అన్నిరకాల ఔషధాలు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అదనపు డీఎంహెచ్‌వో సోమ్లానాయక్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

### చినమట్లపూడి వైద్యశాల సందర్శన

నగరం, న్యూస్‌టుడే: చినమట్లపూడిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో విజయమ్మ శుక్రవారం సందర్శించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలతో పాటు వైద్యశాలలోని ల్యాబ్‌లు, ఇతర గదులను పరిశీలించారు. వైద్య సేవలు, వైద్యం, మందులు ఎలా ఉన్నాయని ఇటీవల వైద్యశాలలో ప్రసవం అయిన మహిళను అడిగి తెలుసుకున్నారు. మరింత మెరుగైన వైద్య సేవలు అందివ్వాలని డాక్టర్ పుష్పేంద్రకుమార్, సిబ్బందికి ఆమె సూచించారు.

## మిర్చి రైతులు నష్టపోకుండా చర్యలు

బాధ్యతలు స్వీకరిస్తున్న కుర్రా అప్పారావు, పక్కన మేయర్ రవీంద్ర, కార్యదర్శి చంద్రిక

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చియార్డుకు వచ్చే రైతులు నష్టపోకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ కుర్రా అప్పారావు స్పష్టం చేశారు. మిర్చియార్డు ఛైర్మన్‌గా ఆయన శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు వరసిద్ధి వినాయకస్వామి దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఛైర్మన్ అప్పారావు మాట్లాడుతూ ముఖ్యంగా రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పారదర్శకంగా సేవలందిస్తామని, యార్డులో సదుపాయాల కల్పనకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని చెప్పారు. మిర్చి అమ్మకాల్లో ఈ-నామ్ పక్కాగా అమలయ్యేలా చూస్తామని, రైతులకు నగదు చెల్లింపు వ్యవస్థను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. మిర్చియార్డులో పారిశుద్ధ్యం క్షీణించకుండా చర్యలు తీసుకోవడంతో పాటు భద్రతా ప్రమాణాలు పెంచుతామన్నారు. రైతులు, వ్యాపారులు, హమాలీలు, అధికారులు, పాలకవర్గ సభ్యులు.. ఇలా అందరినీ సమన్వయం చేసుకుంటూ మిర్చియార్డు ప్రతిష్ఠ మరింత పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా అందరితో కలిసిమెలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర, మిర్చియార్డు కార్యదర్శి చంద్రిక, మిర్చి ఎగుమతి, దిగుమతి, వేమెన్, హమాలీల సంఘాల నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## 22న గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనం

సత్యసాయి ఆధ్యాత్మిక సొసైటీలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ శ్రీదేవి

### ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన సీపీఎంజీ శ్రీదేవి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా 9,100 బ్రాంచుల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్న డాక్ సేవకులు పోస్టల్ వ్యవస్థకు పునాది అని చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీదేవి అన్నారు. గుంటూరు శివారు బొమ్మిడాలనగర్‌లోని సత్యసాయి ఆధ్యాత్మిక సొసైటీ వేదికన ఈనెల 22న నిర్వహించనున్న గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. ఈనేపథ్యంలో అక్కడి ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. సీపీఎంజీ శ్రీదేవి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉత్తరాల బట్వాడా, పొదుపు ఖాతాల ప్రారంభం, పోస్టల్ బీమా వంటి సేవలను ప్రజలకు సమర్థంగా అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో పని చేస్తున్న డాక్ సేవకులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి, వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడమే ఈ సమ్మేళనం ముఖ్య ఉద్దేశమన్నారు. ఉత్తమంగా రాణించిన వారిని సన్మానించనున్నట్లు తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ యు.యలమందయ్య, సహాయ సంచాలకుడు ఎస్.వీరనారాయణ, విజయవాడ స్టోర్స్ డిపో సూపరింటెండెంట్ వై.వి.ఎన్.రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరాంజనేయుడికి సువర్ణ కిరీటం

స్వామివారి సువర్ణ కిరీటం ఊరేగిస్తున్న భక్తులు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని బోసనగర్‌లో కొలువై ఉన్న సువర్చలా సమేత వీరాంజనేయ స్వామి ఆలయం పునఃప్రతిష్ఠ జరిగి పుష్కర కాలం పూర్తయిన సందర్భంగా గడిచిన మూడు రోజుల నుంచి మహాకుంభాభిషేక మహోత్సవాలు వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. భక్తుల విరాళాలతో స్వామి వారికి తయారు చేయించిన 60 సవర్ల సువర్ణ కిరీటాన్ని శుక్రవారం పురవీధుల్లో ఊరేగించి, సంప్రోక్షణ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు

### భార్యాభర్తలకు తీవ్ర రక్తగాయాలు

ప్రమాద ఘటనా స్థలంలో..

దేవరపల్లి(పర్చూరు), న్యూస్‌టుడే: పిడుగురాళ్ల-వాడరేవు జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. చీరాల మండలం పేరాల ప్రాంతానికి చెందిన రావూరి మమత, మల్లికార్జున దంపతులు చిలకలూరిపేటలోని సువార్త సభకు వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరుగుపయనమయ్యారు. వీరి బైక్‌ను మండల పరిధి దేవరపల్లి జాతీయ రహదారి అడ్డరోడ్డు వద్ద ఇంకొల్లు వెళ్తున్న కారు వెనుక నుంచి బలంగా ఢీకొని, డివైడర్‌పైకి దూసుకువెళ్లింది. ఈ ప్రమాదంలో మమత, మల్లికార్జునకు కాళ్ల భాగంలో తీవ్ర రక్తగాయాలు కాగా కారులోని వారికి స్వల్ప గాయాలయ్యాయి. కారు ముందుభాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. స్థానికుల సమాచారం మేరకు పర్చూరు ఎస్సై పులి గోపి ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రుల్ని చికిత్స నిమిత్తం చీరాలలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

## అంగన్‌వాడీల వేతనాలు పెంచాలి

బాపట్ల: అంగన్‌వాడీ కార్యకర్తల వేతనాలను ప్రభుత్వం పెంచాలని అంగన్‌వాడీ కార్యకర్తల సంక్షేమ సంఘం బాపట్ల ప్రాజెక్టు అధ్యక్షుడు హేమమాలిని అన్నారు. ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు కార్యాలయం వద్ద ఆమె శుక్రవారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలైనా వేతనాలు పెంచలేదన్నారు. కోశాధికారి శైలజ, ప్రధాన కార్యదర్శి ఎలిజబెత్ మాట్లాడుతూ నిత్యావసరాల ధరలు పెరిగి చాలీచాలని వేతనంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని కోరారు. వేతనాల పెంపుదల కోసం ఈ నెల 24, 25న ప్రాజెక్టు కార్యాలయాల వద్ద రిలే నిరాహార దీక్షలు, మార్చి 2న మహాధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఐసీడీఎస్ పీడీ రాధామాధవిని కలిసి వినతిపత్రం అందజేశారు.

## చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు

చీరాల, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తెలుగులో తీర్పు చెప్పారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా.. కాలువ ఇంద్రాణి అనే మహిళ రమాదేవికి ఇవ్వాల్సిన నగదుకు బదులు చెక్కు ఇచ్చింది. ఇది చెల్లక పోవడంతో రమాదేవి 2020లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై విచారణ చేసిన న్యాయస్థానం ఇంద్రాణికి సంవత్సర జైలు శిక్షతో పాటు రూ.3 లక్షలు చెల్లించాలని తీర్పు చెప్పింది. ఒకవేళ నగదు చెల్లించలేకపోతే మరో రెండు నెలలు జైలు శిక్ష అనుభవించాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.కాత్యాయని శుక్రవారం తెలుగులో తీర్పు చెప్పారని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జి.రమేష్‌బాబు తెలిపారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరుపుకొంటున్న సమయంలో వరుసగా రెండు తీర్పులు తెలుగులో చెప్పిన న్యాయమూర్తిని న్యాయవాదులు, తెలుగు భాషా అభిమానులు అభినందించారు.

### హత్యాయత్నం కేసులో...

కారంచేడు, న్యూస్‌టుడే: ఆస్తి సంబంధిత వివాదం నేపథ్యంలో కత్తితో దాడి చేసినట్లు గతంలో కేసు నమోదైంది. నిందితుడు కారంచేడు మండలం దగ్గుబాడుకు చెందిన ఎన్. శ్రీరామమూర్తికి ప్రకాశం జిల్లా ఒంగోలు ఫ్యామిలీ, ఎనిమిదో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి.దీనా జైలుశిక్ష విధించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శ్రీనారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నిందితునికి తన సోదరుడు హనుమంతరావుతో పొలం వివాదం ఉంది. ఈ నేపథ్యంలో 2025 మార్చి 3 రాత్రి సమయంలో నిందితుడు కత్తితో తన సోదరుని ఇంటికి వెళ్లి ఆయనను, ఆయన భార్య విజయలక్ష్మిని చంపుతానని అరుస్తూ విజయలతక్ష్మిపై కత్తితో దాడి చేశాడు. దాడిలో గాయపడిన ఆమె కోమాలోకి వెళ్లింది. ఇరుగుపొరుగు వారు వచ్చి ఆమెను ఆసుపత్రిలో చేర్చారు. పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితునిపై కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. విచారించిన జడ్జి నిందితునిపై నేరం రుజువైనందున ఏడాది జైలుశిక్ష విధించారు. రూ.వెయ్యి జరిమానా వేశారు.

## గుండెపోటుతో పెళ్లి బస్సు డ్రైవర్ మృతి

మృతి చెందిన ప్రైవేట్ బస్సు డ్రైవర్

నందిగామ, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా నందిగామకు పెళ్లి బృందంతో వచ్చిన ప్రైవేట్ బస్సు డ్రైవర్ గుండెపోటుతో మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా మార్టూరు మండలం ద్రోణాదుల గ్రామానికి చెందిన డ్రైవర్ ఐనంపూడి బ్రహ్మేశ్వరరావు(39) గురువారం మధ్యాహ్నం ఇదే జిల్లాలోని తుమ్మలపాలెం నుంచి పెళ్లి బృందంతో నందిగామకు వచ్చారు. శ్రీకరం కల్యాణ మండపం వద్ద అందరినీ దించేశాడు. అనంతరం చందాపురం రోడ్డులో పెట్రోల్ బంకు సమీపంలో బస్సు పార్కింగ్ చేశాడు. అదే రోజు రాత్రి పెళ్లి బృందం తిరిగి వెళ్లేందుకు డ్రైవర్ కోసం ఎంతగా ప్రయత్నించినా ఆచూకీ లేదు. బస్సు యజమాని ఫోన్ చేసినా డ్రైవర్ ఫోన్ పని చేయకపోవడంతో మరొకరిని బస్సు వద్దకు పంపించారు. ఈ క్రమంలో బస్సు పక్కన డ్రైవర్ అపస్మారక స్థితిలో ఉండడంతో 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది డ్రైవర్‌ను పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గుండెపోటుతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం పెళ్లి బృందం మరొక వాహనంలో స్వగ్రామానికి వెళ్లారు.

### బ్రాయిలర్ ధరలు
(కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 115, రిటైల్ ధర - 142, చికెన్ విత్‌స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

## బైక్‌ను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

రాజుపాలెం(మార్టూరు), న్యూస్‌టుడే: రాజుపాలెం కూడలి వద్ద జాతీయ రహదారి విశ్రాంత ప్రాంగణ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బెంగళూరు నుంచి ఖమ్మం వెళ్తున్న ట్రావెల్స్ బస్సు రాజుపాలెం కూడలి వద్ద గుంటూరు రహదారి సమీపంలో మార్టూరు నుంచి చిలకలూరిపేట వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలు కాగా క్షతగాత్రుల్ని చికిత్స నిమిత్తం 108లో చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వారి పూర్తి వివరాలు తెలియరాలేదు.


**91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు**
శనివారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ. 5 - ఉ. 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ. 7 - ఉ. 11 |
| నువ్వా నేనా | ఉ. 11 - మ. 2 |
| సత్యభామ | మ. 2 - సా. 5 |
| కాలేజి స్టైల్ | సా. 5 - రా. 9 |
| ఈఎఫ్ఎం సరాగాలు | రా. 9 - రా. 11 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా. 11 - తె. 5 |

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589



**EENADU e Classifieds**

**BUSINESS SERVICES**

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

**BUSINESS OFFER**

Running 30 Bedded Hospital Lease@ MiryalagudaTown, Nalgonda. For Obstetrics, Urology, Pediatrics, Ortho Physician. 9848231654

**REAL ESTATE**

**GENERAL**

గుంటూరుసిటీ MG ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం సందు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా కొనాలన్నా 8978056257.

**HOUSE FOR SALE**

**TENALI**

Independent House. South facing 250 Sq. Yards, Near Muthabavi, Gandhi Nagar, Nandulapeta, TENALI. Contact: 8790667557.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

**GENERAL**

HURRY * Hurry 95 sq.y. House Sale. Only Rs.45Lakhs.(Negotiate) Middle of the Narasaraopet Town (Money Required) ✆ 99498 58727.

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 91776 44898, 70933 21399.

**PLOT FOR SALE**

**GENERAL**

NH-16 (బాపట్ల జిల్లా) కనగాల బైపాస్ దాటాక గూడవల్లి మొదట్లో 707చ||గ|| (14.5సెంట్లు) కమర్షియల్ ప్లాటు అమ్మకానికి కలదు. గజం రూ.11,000/- మాత్రమే. సంప్ర: 70133 78115.

మార్కాపురం (కుంట) దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే. దొనకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

మంగళగిరి మం నవులూరు గ్రా 280Y క్లియర్ టైటిల్ ప్లాట్ అమ్మకానికి కలదు. @ కాంటాక్ట్: 9920063735

**SHOP FOR SALE**

**GENERAL**

నరసరావుపేట అరండల్‌పేటలోని వాజ్‌పేయి రహదారిలో గల 66 గజాల కమర్షియల్ షాపు అమ్మకానికి కలదు. సెల్ 94903 42266, 94949 52020.

**LEASE**

**GENERAL**

గుంటూరు మిర్చి యార్డ్ సమీపంలోని 720 స్క్వేర్ యార్డ్ భూమి లీజుకు ఇవ్వబడును, మరిన్ని వివరాల కొరకు: 98802 82281

**TO LET**

Office Premises is available in Sailok Complex 1st Floor at 6/1 Arundelpet, Guntur with facilities of Ac, Lift & Both Room, Contact, Cell: 92484 94407.

**COMMERCIAL**

బ్రాడీపేట 4/18వ లైను 3 ఫ్లోర్స్ బిల్డింగ్ సెల్లార్ పార్కింగ్‌తో each ఫ్లోర్ 2300 sft ఎడ్యుకేషన్, జిమ్, సూపర్ మార్కెట్, ఆఫీసులకు అనువైన బిల్డింగ్ అద్దెకు గలదు. Ph 87907 77111, 63003 66306.

**JOBS**

WANTED Experienced Accountant in a Company at Auto Nagar, Guntur. Salary Package follows Experience. Ph.90631 83834.

SARIPUDI Suzuki, Guntur - Hiring Managers, Cashier, CRM, CREs and Service Advisors. Both Freshers and experienced Candidates can apply. Attractive Salary + Incentives. Interview on 23-02-2026. ✆ 7799960199, 149.

EXP. Designers with Security features in Printing for Parjanya paper production Guntur ✆ 96768 11066, 90594 05366.

భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్ / ఫుల్‌టైం బిజినెస్ పార్టనర్‌గా చేరండి. అధిక కమీషన్ పొందండి. అః 10th, వః 30-65 సం|| ✆ 79892 46788.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పని చేయుటకు 5 సం||ల కనీస అనుభవం కలిగిన సైట్ సూపర్‌వైజర్ కావలెను. నగర పరిధిలో నివసించే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్: 91338 30555.

జయలక్ష్మి హోండా టూవీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్ బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, Sr.అకౌంటెంట్స్, Jr.అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సర్వీస్ అడ్వయిజర్స్, PDI ఇంఛార్జ్, PDI మెకానిక్స్, మెకానిక్స్ కావలెను. 96144 55555, 91526 55555.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీలో ఉద్యోగ ఖాళీలు: Senior బ్యాచ్ ఇన్‌ఛార్జీలు Gender: పురుషులు మాత్రమే. విద్యార్హత: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు: 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య ఉండవలెను. నెలకు జీతము: 16,000/- వరకు ఇవ్వబడును. సంప్ర: ఫోన్: 9248722246.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం జీ: 18-20K ✆ 96404 68899, 96402 58899

ప్రముఖ విద్యా సంస్థలో పని చేయుటకు రిసెప్షనిస్ట్, టీచర్స్, టీమ్‌లీడర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి: 87126 18882. గుంటూరు.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు Senior Civil Engineersగా పని చేయుటకు పురుషులు కావలెను. జీతం: 50000/- నుండి 60000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: Civil Engineering, వయస్సు: 30 సంవత్సరములు పైన ఉండవలెను. వివరాల కొరకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 89784 80429.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జీస్‌గా పని చేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం||ల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్ నెం: 92487 33340.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు స్టోర్‌కీపర్‌గా పనిచేయుటకు డిగ్రీ వుండి కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న పురుషులు కావలెను. జీతం: 15000/-, పనిచేయు ప్లేస్: గుంటూరు, పెదపలకలూరు. ఫోన్: 89784 80429.

TATA AIA లైఫ్ ఇన్సూరెన్స్ నందు పని చేయుటకు టీమ్‌లీడర్స్, మార్కెటింగ్ మేనేజర్స్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) రిటైర్డ్‌వారు, గృహిణులు, స్టూడెంట్స్ కావలెను. 9705313661.

మెస్ ఇన్‌ఛార్జీలు కావలెను. కనీసం మూడు సంవత్సరాలు హోటల్ మరియు కాలేజి మెస్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి. వంటకు ఉపయోగించే ఆధునిక పరికరాలు అయిన గ్యాస్‌స్టీమ్, తరిగే పరికరాలు, గ్రైండర్లు, చపాతి తయారీ యంత్రాలు వాడటం తెలిసి ఉండాలి. పనిచేయు ప్రదేశం: గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి. జీతం: 25000 వరకు ఇవ్వబడును. సంప్ర|| ఫోన్ నెం: 89784 80435.

**WANTED**
తాడేపల్లి, విజయవాడలోని ప్రముఖ 200 పడకల అడ్వాన్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కొరకు నర్సింగ్ స్టాఫ్, ఇతర డిపార్ట్‌మెంట్ స్టాఫ్ కావలెను. ఇంటర్వ్యూ: ఫిబ్రవరి 25, 26, 27
✆ 9053 755 999

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

# బాపట్ల

• బాపట్ల • రేపల్లె • వేమూరు

## మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహన

ఐలవరం (భట్టిప్రోలు): ఐలవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎక్సైజ్ శాఖ అధికారులు మాదక ద్రవ్యాలు, పొగాకు వినియోగం వల్ల కలిగే అనర్థాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ దివాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు. ఎవరైనా మాదక ద్రవ్యాలను పాఠశాల వద్దకు తెచ్చి విక్రయాలు జరిపితే ఉపాధ్యాయులకు సమాచారం అందించాలన్నారు. ఎస్సై రాజశ్రీ, ప్రధానోపాధ్యాయుడు ఎం.రామ్మోహనరావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ దివాకర్

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: పెదపులివర్రు విద్యుత్తు సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. ఓలేరు, తూర్పుపాలెం, గొరిగపూడి, కోళ్లపాలెం, పెసర్లంక, పెదలంక, చింతమోటు, పెదపులివర్రు గ్రామాల్లో సరఫరా ఉండదన్నారు.

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లెలో విద్యుత్తు లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదని ఈఈ శ్యాంసుందరరావు తెలిపారు. టౌన్, బేతపూడి, ఇప్పూడి, అరవపల్లి, నల్లూరు, నల్లూరుపాలెం, పేటేర్లంక, సింగుపాలెం గ్రామాల్లో సరఫరా ఉండదన్నారు.

## తీయని తెలుగు.. సంభాషణతో వెలుగు

నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

న్యూస్‌టుడే, చెరుకుపల్లి గ్రామీణ, భావదేవరపల్లి, నిజాంపట్నం (నిజాంపేట)

ఉపాధి కోసం అన్యభాషలు నేర్చుకున్నా మాతృభాషను మరువొద్దని తెలుగు భాషాభిమానులు చెబుతున్నారు. అమ్మ భాషను పరిరక్షించుకోవాలని సూచిస్తున్నారు. ఆధునిక సమాజంలో తెలుగులో మాట్లాడటమే చిన్నతనంగా కొందరు భావిస్తున్నారు. ఇతర భాషలపై మోజుతో మాట్లాడుతుండటంతో మరిసిపోతున్నారు. ఏ భాష మాట్లాడినా తెలుగుకు ఉండే మాధుర్యం వేరు. మాతృభాషపై పట్టున్న వారికి ఇతర భాషలు నేర్చుకోవడం సులువని భాషావేత్తలు పేర్కొంటున్నారు.

### ఎప్పుడు మొదలైందంటే..

బెంగాలీ భాషా ఉద్యమం సందర్భంగా ఢాకాలో 1952 ఫిబ్రవరి 21న హింస చెలరేగింది. ఈ సందర్భంగా ఆ రోజును అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా 1999 నుంచి యునెస్కో ఏటా నిర్వహిస్తోంది. 2000 సంవత్సరం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. బహుభాషా విధానాన్ని ప్రోత్సహించాలని, అది విశాల దృష్టిని, శాంతియుత దృక్పథాన్ని పెంపొందిస్తుందని, మాతృభాషను కాపాడుకుంటూనే వేరే భాషలు నేర్చుకోవాలని యునెస్కో ప్రకటించింది.

❖ జిల్లాలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి స్థిరపడుతున్నవారు, వ్యాపారం, ఉపాధి, విద్య వంటి వాటి కోసం వస్తున్న వారితో సాంకర్యం ఇతర భాషలు మాట్లాడుతున్నారు. రాజస్థాన్, బిహార్, బెంగాల్, ఒడిశా, కర్ణాటక వంటి ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి పలువురు వ్యాపారాలు చేస్తున్నారు. దీనివల్ల ఆయా భాషల్లో సంభాషిస్తున్నారు. అలాగే తెలుగును నేర్చుకుని ఇక్కడి వారితో మమేకమవుతున్నారు.

### మూలాలు వదులుకోవద్దు

పలు భాషలు నేర్చుకోవడం ద్వారా విజ్ఞానం, ఉపాధి లభిస్తాయి. ఏ దేశంలో ఉన్నా, ఏం సాధించిన మాతృదేశాన్ని, భాషను మరువొద్దు. పిల్లలకు కూడా అమ్మ భాష ఔన్నత్యం వివరించాలి. ఇతర భాషలను గౌరవించాలి. తెలుగు వెలుగు.. జీవన సంస్కృతికి మూలం. మన నేర్చుకున్న సంస్కారం అక్కడిదే.

-పగడం వీరాస్వామిరెడ్డి, రచయిత, చెరుకుపల్లి

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

పేటేరు (రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివితే ఉన్నతంగా ఎదుగుతారని ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. రేపల్లె మండలం పేటేరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో 105 మంది పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. పరీక్షల సమీపించిన దృష్ట్యా ఏకాగ్రతతో చదవి పాఠశాల, గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఆనంతరం పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు బాబూజీ, ప్రభాకరరావు, ఆదర్శ వేదిక ప్రతినిధులు కిశోర్‌బాబు, మోహనరావు, వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో రామలక్ష్మి

## అమృతలూరు మండల పాఠశాలల్లో..

ఇంటూరు, (అమృతలూరు) న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో గోవాడ, ఇంటూరు, ప్యాపర్రు, మోపర్రు గ్రామాల్లోని జడ్పీ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం దాత ఉప్పల షణ్ముఖరావు తన తల్లిదండ్రులు సాంబశివరావు, మంగమ్మ జ్ఞాపకార్థం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. గోవాడ యూనియన్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజరు ప్రవంతి, ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, రత్నప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సామగ్రి అందుకున్న విద్యార్థులతో దాత షణ్ముఖరావు తదితరులు

## మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

బాపట్ల: 80085 73141, రేపల్లె: 80085 73136, వేమూరు: 91107 83738

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: ? ఖాజీపాలెం శివాలయం వెనుక వీధిలో సీసీ రహదారి లేక ఇళ్లలో నీరు రావటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. -రంగారావు, ఖాజీపాలెం ✔ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. -ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి, ఖాజీపాలెం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ? రేపల్లె నుంచి పేటేరు వెళ్లే ప్రధాన రహదారిలో మువ్వారం బోర్డుపై దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. -వెంకటేశ్వర్లు, స్థానికుడు ✔ వెంటనే ఆర్బీ బోర్డుకు రెండువైపుల దీపాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. -శామ్యూల్, మున్సిపల్ ఏఈ రేపల్లె

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: ? చెరుకుపల్లి ఎస్సీకాలనీలో వీధిదీపాలు సరిగా వెలగడం లేదు. రాత్రి సమయాల్లో బయటకు రావాలంటే ఇబ్బందిగా ఉంది. -కట్టా శ్రీనివాసరావు, ఎస్సీ కాలనీ, చెరుకుపల్లి ✔ సిబ్బందిని పంపి వెలగని దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయిస్తాం. -కేజేఎ శ్రీనివాసన్, డిప్యూటీ ఎంపీడీవో, చెరుకుపల్లి

### చేతిపంపులకు మరమ్మతులు

స్పందనకు వందనం: రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం పేటేరు అంబేడ్కర్‌నగర్‌లో రెండు చేతి పంపులు పనిచేయడం లేదు. సమస్యను మేమున్నాం.. మీకుతోడుగా శీర్షిక ఈ నెల 20న 'ఈనాడు' అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి బొర్రా ప్రసాద్ శుక్రవారం కార్మికులను పంపి రెండు చేతి పంపులకు మరమ్మతులు చేయించారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి చేయూత

రేపల్లె అర్బన్: రేపల్లె 5, 6 అంగన్‌వాడీ కేంద్రానికి తెదేపా రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు టేబుల్, ఆరు కుర్చీలు, చిన్నారులకు విద్యా సామగ్రి బహూకరించారు. అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వంటివని వారి విద్యాభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. సీడీపీవో సుచిత్ర, సూపర్‌వైజర్లు హిమబిందు, రాధిక, కార్యకర్త శిరీష తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ జయంత్యుత్సవం

బాపట్ల, బాపట్ల వెస్ట్: ఎంజీ రోడ్డులోని రామకృష్ణ మఠంలో భక్తసమాజం ఆధ్వర్యంలో రామకృష్ణ జయంత్యుత్సవాలు శుక్రవారం రాత్రి నిర్వహించారు. రామకృష్ణ విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. నరసింహశాస్త్రి హరికథ, భక్తి గీతాలాపన ఆకట్టుకుంది. జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం లక్ష కుంకుమార్చన నిర్వహించనున్నారు.

## ఆర్టీసీ స్థలాలు ప్రైవేటుకు కట్టబెట్టడంపై ఆందోళన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ఆర్టీసీ డిపో గ్యారేజ్ ఎదుట శుక్రవారం విద్యుత్తు బస్సుల పేరుతో ప్రైవేటు కంపెనీకి ఆర్టీసీ స్థలాలు కట్టబెట్టడాన్ని, డిపోల మూసివేతను వ్యతిరేకిస్తూ స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఫెడరేషన్ కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ 2029 నాటికి ఆర్టీసీలో 100 శాతం విద్యుత్తు బస్సులుగా మార్చాలనే జీవోతో 750 బస్సులు నిర్వహణ 45 రోజుల్లో డిపోలను ఖాళీ చేసి ప్రైవేటు కంపెనీకి అప్పగించడం తగదన్నారు. వేల కోట్ల ఆర్టీసీ స్థలాలు ప్రైవేటు పరమవుతాయన్నారు. రెండో విడతలో 1050 విద్యుత్తు బస్సులు వస్తే ఆర్టీసీ బస్సులు కనుమరుగై కేవలం ఆర్టీసీ బోర్డులు మాత్రమే మిగులుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. శివప్రసాద్, సురేష్, ఓ.ఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న స్టాఫ్, వర్కర్స్ సమాఖ్య నాయకులు

## విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచే మన్‌కీబాత్

మన్‌కీబాత్ కార్యక్రమ గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న భాజపా నేతలు

బాపట్ల, న్యూస్‌టుడే: పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల మానసిక ఒత్తిడిని గురించుకుని వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 22న దూరదర్శన్, రేడియో ద్వారా మన్‌కీబాత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్ తెలిపారు. భాజపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మన్‌కీబాత్ కార్యక్రమ గోడ పత్రికలు ఆవిష్కరించారు. భాజపా జిల్లా పూర్వ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక కళలు సంబంధించిన అంశాలను స్పృశిస్తూ ప్రతి నెలా మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ప్రధాని నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు, విద్యార్థులు పాల్గొని కొత్త విషయాలు తెలుసుకోవాలన్నారు. భాజపా నేతలు కార్ల వెంకటేశ్వరరావు, కృష్ణారావు, శ్రీనివాసరాజు, రామకృష్ణ, మణికుమార్, శ్రీరాములు, బాలనారాయణ, పేరిరెడ్డి పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

కర్లపాలెం: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ప్యానెల్ లాయర్ దగ్గుమల్ల కిరణ్ కుమార్ తెలిపారు. పేరలి జడ్పీ ఉన్నత పాఠశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండకుండా వివాహం చేయడం నేరమన్నారు. వయసు నిండకుండా వివాహాలు చేస్తే బాల బాలికలకు ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, లీగల్ వాలంటీర్లు శామ్యూల్ జాన్సన్, ప్రసాదరావు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

జంపని(వేమూరు), న్యూస్‌టుడే: జంపని సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని వేమూరు సీఐ వీరాంజనేయులు తెలిపారు. పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి జంపని ఎస్సీకాలనీ వాసులతో సమావేశం నిర్వహించారు. పోలీసు చట్టాలపై వారికి అవగాహన కల్పించారు. సమస్య లుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

కాలనీవాసులతో మాట్లాడుతున్న సీఐ వీరాంజనేయులు

## 'ఫార్మర్' రిజిస్ట్రీ చేయించుకోవాలి

మంతెనవారిపాలెం (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: రైతులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే (ఏపీ ఎఫ్ఆర్) ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరని ఏవో సత్యానంద్ అన్నారు. శుక్రవారం మంతెనవారిపాలెం, అలకాపురంలో సిబ్బంది చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని పరిశీలించారు. సాగుభూమి ఉన్న రైతులంతా ఆధార్ నంబర్‌ను వాళ్లిన వసతిగా ఉండాలన్నారు. ఆధార్ కార్డు మాదిరి అన్నదాతకు ఈ ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా 11 అంకెల గుర్తింపు సంఖ్య అందిస్తున్నట్లు తెలిపారు. గుర్తింపు సంఖ్య ఉన్న రైతులకే ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు.

## జేఎన్‌టీయూలో సాంకేతిక సమస్యలకు సత్వర పరిష్కారం

బాపట్ల, న్యూస్‌టుడే: ఆధునిక జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక పరిజ్ఞానంతో వివిధ సామాజిక, పారిశ్రామిక, సాంకేతిక సమస్యలకు వినూత్న పరిష్కారాలు రూపకల్పన చేస్తున్నట్లు బీఈసీ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అన్నారు. కళాశాలలో జెన్ ఏఐ ఫోర్ హ్యాకథాన్‌పై నిర్వహించిన రెండోజుల జాతీయ సదస్సును ఆయన శుక్రవారం ప్రారంభించారు. కృత్రిమ మేధ నూతన సాంకేతిక విప్లవానికి కేంద్రం బిందువుగా మారిందన్నారు. ఏఐ హ్యాకథాన్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు, పరిశోధన దృక్పథాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. నిపుణులు డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ జనరేటివ్ ఏఐ ఆధునిక పరిశ్రమలకు కొత్త మార్గాలను సృష్టిస్తోందన్నారు. విద్యార్థులు ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని లోతుగా అర్థం చేసుకుని ప్రయోగిక అనుభవంతో భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. సీఎస్ఈ, అనుబంధ శాఖల విభాగాధిపతులు రాజేష్‌బాబు, శివరామప్రసాద్, చక్రధర్, పార్థసారథి, మణిదీప్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఈసీ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

## నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని వాహనదారులను ఎస్సై శివకుమార్ హెచ్చరించారు. శుక్రవారం రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. నిబంధనలు అతిక్రమించిన వాహనదారులకు జరిమానాలు విధించినట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిపై కూడా కేసులు నమోదు చేశామన్నారు.

## రహదారి పూర్తికాక ఇబ్బందులు

చందోలు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం చేపట్టిన 'నాడు-నేడు' పనులు అరకొరగా చేయటంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని చందోలు నీలి బంగారయ్య జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మూడేళ్ల క్రితం రూ.40 లక్షలతో 'నాడు-నేడు' పనులు చేపట్టారు. ఇందులో రూ.12 లక్షలతో సీసీ రహదారి నిర్మాణానికి కేటాయించారు. రోడ్డు పక్క గోడలు నిర్మించి తర్వాత గుత్తేదారు పనులు నిలిపేశారు. మూడేళ్ల నుంచి విద్యార్థులు అసంపూర్తి రహదారి పైనే నడక సాగిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారి నిర్మాణం పూర్తి చేయాలని పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.

అసంపూర్తిగా ఇలా..

## కావూరు పాఠశాలకు పూర్వ విద్యార్థుల బాసట

కావూరు (చెరుకుపల్లి గ్రామీణ): కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984-85 పదో తరగతి బ్యాచ్ ఆర్థిక సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. ఎంఈవోలు నవీన్‌కుమార్, లాజర్, హెచ్ఎం పవన్ కుమార్ ఆత్మీయ పూర్వ విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు రూ.25వేల విద్యుత్తు ఇన్వర్టర్ అందించారు. మరో రూ.10 వేలు అందిస్తామని తెలిపారు. గురువు సీతారావమ్మను సత్కరించారు. పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు విస్సంశెట్టి శ్రీనివాసరావు, తుమ్మల మురళీచంద్, మోదుకూరి శ్రీనివాస చౌదరి, కిలారి మనోహర్, డాక్టర్ మురళీకృష్ణ, వై.కోటేశ్వరరావు పర్యవేక్షించారు.

## పేదల గూడుకు భరోసా

రేపల్లె నియోజకవర్గంలో 3764 మందికి లబ్ధి

న్యూస్‌టుడే, పేటేరు, నేతాజీనగర్(రేపల్లె అర్బన్)

గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే రుణ మొత్తాన్ని పెంచుతూ ఇటీవల మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుంది. రేపల్లె నియోజకవర్గంలో గృహ నిర్మాణాల కోసం ఎదురు చూస్తున్న అర్హులకు ప్రయోజనం కలగనుంది. గ్రామాల్లో సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని పేదలకు శాశ్వత గృహ వసతి కల్పించడానికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకంలో ఇళ్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇటీవల అధికారులు గ్రామాల్లో సర్వే చేసి అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఉన్నతాధికారులకు పంపించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి కొత్త వాటిని మంజూరు చేయనుంది.

### అధికారులు సర్వే చేసి..

గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించుకునే వారికి ఇప్పటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ.1.80 లక్షల రుణం ఇస్తున్నారు. దీనిలో కేంద్రం రూ.1.50 లక్షలు పీఎం ఆవాస్ యోజన ద్వారా అందిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి పథకంలో రూ.30 వేలు ఇస్తోంది. ప్రభుత్వం ఇచ్చే రుణం సరిపోక అప్పులు చేసి పూర్తి చేసుకునేవారు. ఇంటి నిర్మాణ సామగ్రి ధరలు పెరిగిపోవడంతో లబ్ధిదారులకు భారంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరికొంత సాయం ప్రకటించింది. గృహ నిర్మాణశాఖ అధికారులు సర్వే చేసి రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లో 3764 మందిని అర్హులుగా గుర్తించారు. పట్టణ ప్రాంతాల్లో పేదలకు ఇళ్ల నిర్మాణానికి రూ.2.50 లక్షలు ఇస్తున్నారు. పల్లె ప్రాంతాల్లో కూడా రూ.1.80 లక్షల నుంచి రూ.2.39 లక్షలకు పెంచనున్నారు. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వాటాలతోపాటు ఉపాధి హామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా సాయం అందించనున్నారు. ఇటీవల గ్రామాల్లో తిరిగి అధికారులు గుర్తించిన వారికి మాత్రమే ఈ రుణం మంజూరవుతుంది. ఈ విషయమై గృహ నిర్మాణశాఖ రేపల్లె ఇన్‌ఛార్జి డీఈ సుబ్రహ్మణేశ్వరరావు మాట్లాడుతూ పెంచిన రుణానికి ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో విధివిధానాలు రావాల్సి ఉందన్నారు. రుణం పెంపుతో అర్హులైన లబ్ధిదారులకు మేలు జరుగుతుందని చెప్పారు.

## పద్యాల పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విజేతలకు బహుమతులు అందిస్తున్న అధికారులు

నగరం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని పూడివాడ గ్రామంలోని శ్రీ అచ్యుత ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం పద్యాల పోటీలు నిర్వహించారు. నగరం, చెరుకుపల్లి మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మూడో తరగతి నుంచి ఏడో తరగతి వరకు చదివే విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్న కుప్పా అనుశ్రీ గుళ్లపల్లి, సాత్విక ఉల్లిపాలెం, నాగలక్ష్మి నగరం, హేమ వర్షిణి కావూరు, శ్రావ్య సిరిపూడి, మెర్సి నగరం విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ యల్లాప్రగడ శ్యామ్ సుందరం, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు యల్లాప్రగడ సీతాపతి బహుమతులు అందించారు.


### దస్తావేజు పోయినది

నా తండ్రి గారైన కొల్లి లక్ష్మణరావు గారి పేరుతో రేపల్లె S.R.O. లో D.No.557/1981తో రిజిష్టర్ కాబడిన దస్తావేజు రేపల్లె-నల్లూరు మార్గంలో పోయినది. ఎవరికైన దొరికిన యెడల కొల్లి శేషకృష్ణ, నల్లూరు, రేపల్లె మండలం. సెల్: 9550349552కు తెలియపర్చగలరు.


## అర్జీల పరిష్కారంపై ఆరా

జి.ఎన్.పాలెం (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో శేఖర్‌బాబు అన్నారు. జి.ఎన్.పాలెం, అల్లూరు సచివాలయలను శుక్రవారం తనిఖీ చేశారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలు, పరిష్కారంపై ఆరా తీశారు. కుటుంబ సర్వే, ఈకేవైసీ, పారిశుద్ధ్యం, అక్షరాంధ్ర కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. నెలాఖరుకల్లా సర్వేలు, ఇంటి పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలన్నారు.

## నియామకం

బాపట్ల, న్యూస్‌టుడే: వైకాపా రాష్ట్ర రైతు విభాగం సంయుక్త కార్యదర్శిగా పట్టణానికి చెందిన సీనియర్ నేత ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావును నియమించారు. ఈ మేరకు వైకాపా కేంద్ర కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. బాపట్ల పార్టీ కార్యాలయం వద్ద శ్రీనివాసరావు శుక్రవారం రాత్రి మాట్లాడుతూ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతు సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానన్నారు.

## మహిళపై దాడి

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: బాపట్లలోని రీచ్ సంస్థ ఫౌండర్ ఎబినేజర్ శామ్యూల్ సతీమణి గోన మాధవిపై ఆ సంస్థ కాపలాదారు కోటయ్య, మార్తమ్మ దంపతులు దాడి చేసి గాయపరిచినట్లు శుక్రవారం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏరియా వైద్యశాలలో ఉన్న ఆమెను దళిత సంఘాల నాయకులు పరామర్శించారు. మాధవిపై జరిగిన దాడిని దళిత నాయకులు ఖండించారు.

## చలో మంగళగిరి కార్యక్రమానికి రావాలని ప్రచారం

భట్టిప్రోలు: చేనేత పరిశ్రమ రక్షణ కోసం ఈనెల 22న నిర్వహించే చలో మంగళగిరి కార్యక్రమానికి ప్రతి కార్మికుడు తరలిరావాలని చేనేత నేతలు బీసీకాలనీలో గురువారం ప్రచారం చేశారు. చేనేత కార్మిక సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ దీర్ఘకాలంగా చేనేత పరిశ్రమపై కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఐక్యంగా తరలివస్తే ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరిస్తుందని తెలిపారు. చేనేత నాయకులు మురుగుడు సత్యనారాయణ, నాగమల్లేశ్వరరావు, వీరమోహనరావు, రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న శివప్రసాద్

నగరం, న్యూస్‌టుడే: చిలకాలవారిపాలెంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రూ.25 లక్షల వ్యయంతో దేవాలయం నిర్మించారు. ఆలయం ముందు ధ్వజ స్తంభం ఏర్పాటు చేశారు. మూడురోజులుగా దేవాలయ ప్రాంగణంలో అగ్నిహోమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సుమారు విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. తెదేపా నేత అనగాని శివప్రసాద్, తదితరులు హాజరయ్యారు.

## మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: రంజాన్ పురస్కరించుకుని శుక్రవారం ముస్లిం సోదరులు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భట్టిప్రోలు, అద్దేపల్లి, వేమవరం, పల్లెకోన, వెల్లటూరు గ్రామాల్లోని మసీదుల్లో ప్రార్థనలు నిర్వహించారు. మత గురువులు రంజాన్ ప్రాధాన్యం వివరించారు. ఖురాన్‌లోని సూక్తులను చదివి వినిపించారు.

ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు


## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

(ప్రభుత్వ సంస్థ ప్రాయోజిత బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)

పేటేరు బ్రాంచి, బాపట్ల జిల్లా. ఫోన్స్: 9394290901, Email:bm0088@apgb.bank.in

Lr No.7088/01/E-auc/2025-26, Dated :19-02-2026

### ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద చర మరియు స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, పేటేరు బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీత(లు)/ సహపూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు బకాయి మొత్తం : ది.01-09-2023 నాటికి రూ.61,71,769/- (అక్షరాల అరవైఒక్క లక్షల డెబ్బైఒక్క వేల ఏడు వందల అరవైతొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు. మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి నిర్మాణాత్మక/లాంచనాత్మకంగా స్వాధీనత చేసుకోబడిన చర మరియు స్థిరాస్తులను క్రింద సూచించినవిధంగా బ్యాంకు వారిచే అమ్మటకు నిర్ణయించటమైనది. దిగువ ఆస్తులను అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము, కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, పేటేరు బ్రాంచి వారిచే ఇ-వేలం" ద్వారా ది.10-03-2026న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. ధరావత్తు సొమ్మును ది.09-03-2026, సా॥5.00 గం॥ల లోపు డిపాజిట్ చేయవలెను. రిజర్వుధర మరియు ధరావత్తు సొమ్ము వివరములు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీత(లు): 1) మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్, పేటేరు, తరుపున యజమాని: శ్రీమతి గంటా అనసూయ అలియాస్ అనసూర్య. 2) శ్రీమతి గంటా అనసూయ అలియాస్ అనసూర్య, భర్త: శ్రీనివాసరావు, డి.నెం.7-129, గంటావారిపాలెం, పేటేరు (గ్రామం), రేపల్లె (మండలం), బాపట్ల జిల్లా. హామీదారు(లు): 3) శ్రీ గంటా శ్రీనివాసరావు (లేటు), తండ్రి: నాగేశ్వరరావు, డి.నెం.7-129, గంటావారిపాలెం, పేటేరు (గ్రామం), రేపల్లె (మండలం), బాపట్ల జిల్లా. మరణించిన హామీదారు యొక్క చట్టపరమైన వారసులు: 3ఎ) శ్రీమతి గంటా అనసూయ అలియాస్ అనసూర్య, భర్త: శ్రీనివాసరావు, డి.నెం.7-129, గంటావారిపాలెం, పేటేరు (గ్రామం), రేపల్లె (మండలం), బాపట్ల జిల్లా. 3బి) శ్రీ గంటా ఫణికుమార్, తండ్రి: శ్రీనివాసరావు, డి.నెం.7-129, గంటావారిపాలెం, పేటేరు (గ్రామం), రేపల్లె (మండలం), బాపట్ల జిల్లా. 3సి) శ్రీమతి గంటా దివ్య, తండ్రి: శ్రీనివాసరావు, డి.నెం.7-129, గంటావారిపాలెం, పేటేరు (గ్రామం), రేపల్లె (మండలం), బాపట్ల జిల్లా. 3డి) శ్రీమతి గంటా పూజ, తండ్రి : శ్రీనివాసరావు, డి.నెం.7-129, గంటావారిపాలెం, పేటేరు (గ్రామం), రేపల్లె (మండలం), బాపట్ల జిల్లా. 4) శ్రీ గంటా ఫణికుమార్, తండ్రి: శ్రీనివాసరావు, డి.నెం.7-129, గంటావారిపాలెం, పేటేరు (గ్రామం), రేపల్లె (మండలం), బాపట్ల జిల్లా. 5) శ్రీమతి గంటా దివ్య, తండ్రి : శ్రీనివాసరావు, డి.నెం.7-129, గంటావారిపాలెం, పేటేరు (గ్రామం), రేపల్లె (మండలం), బాపట్ల జిల్లా. తనఖాదారు(లు): 6) శ్రీమతి గంటా అనసూయ అలియాస్ అనసూర్య, భర్త: శ్రీనివాసరావు, డి.నెం.7-129, గంటావారిపాలెం, పేటేరు (గ్రామం), రేపల్లె (మండలం), బాపట్ల జిల్లా.

ఇ-వేలం తేది మరియు సమయం : 10-03-2026న ఉ॥11.00 గం॥లకు

ధరావత్తు సొమ్మును ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, పేటేరు బ్రాంచ్ వారి అకౌంట్‌కు ఆర్‌టిజియస్/నెఫ్ట్/ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ది.09-03-2026 న సా॥5.00 గం॥లలోపు చెల్లించవలెను. 1) ఐటం నెం.1కు అకౌంట్ నెం.708811100000247, IFSC Code. UBIN0CG7088. 2) ఐటం నెం.2కు అకౌంట్ నెం.708811100000256, IFSC Code. UBIN0CG7088.

స్థిరాస్తి వివరములు :

ఐటెమ్ నెం.1: 1. ఆస్థి వివరములు: ఆర్‌సిసి రూఫ్డ్ G+3 రెసిడెన్షియల్ బిల్డింగ్, స్థానం: పేటేరు, సర్వే నెం.: డి.నెం. 7.129, ఎస్.నెం.313/4, 313/14, పరిధి: 211.9 చ.గ.లు, యజమాని పేరు: శ్రీమతి గంటా అనసూయ, సరిహద్దులు: తూర్పు: గంటా నాగేశ్వరరావు యొక్క స్థలం, దక్షిణం: తోడేటి వెంకటేశ్వర్లు మరియు కొల్లూరు హనుమంతుల కుమారుల యొక్క స్థలం, పడమర: శొంటి వెంకట స్వామి యొక్క స్థలం, ఉత్తరం: ఆలపాటి శివశంకర్ రావు యొక్క మిగిలిన స్థలం.

2. ఆస్థి వివరములు: ఖాళీ ఇంటి స్థలం, స్థానం: పేటేరు, సర్వే నెం.: ఎస్.నెం. 313/5, పరిధి: $147^{1}/_{4}$ చ.గ.లు యజమాని పేరు: శ్రీమతి గంటా అనసూయ, సరిహద్దులు: తూర్పు: ఆర్ & బి రోడ్, దక్షిణం: తోడేటి రామయ్య మరియు ఇతరుల యొక్క స్థలం, పడమర: గంటా అనసూయ యొక్క స్థలం, ఉత్తరం: గంటా అనసూయ.

రిజర్వుధర : రూ.88,60,000/- ధరావత్తు సొమ్ము : రూ.8,86,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఐటమ్ నెం.2 :ఆస్థి వివరములు: ఖాళీ నివాస స్థలం, స్థానం: పేటేరు, సర్వే నెం.: ఎస్.నెం. 313/5, పరిధి: 48.88 చ.గ.లు, యజమాని పేరు: శ్రీమతి గంటా అనసూయ, సరిహద్దులు: తూర్పు: ఆర్&బి రోడ్, దక్షిణం: నాదెళ్ళ సుశీల మరియు ఇతరుల యొక్క స్థలం, పడమర: గంటా అనసూయ స్థలం, ఉత్తరం: నాదెళ్ళ సుశీల మరియు ఇతరుల స్థలం.

రిజర్వుధర : రూ.8,75,000/- ధరావత్తు సొమ్ము : రూ.87,500/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

బిడ్డర్లు తమ బిడ్లను సమర్పించే ముందు మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో పాల్గొనడానికి ముందు, వేలం విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులకోసం వెబ్‌సైట్: https://bankauctions.com and https://apgb.bank.in/tenders-auctions ను సందర్శించాలని సూచించడమైనది. అధీకృత అధికారికి తెలిసినంత మేరకు ఈ ఆస్తిపై మరిఏ ఇతర ఋణభారములు లేవు. ఆసక్తిగల బిడ్డర్స్ అధీకృత అధికారిని సంప్రదించవలెను. మరింత సమాచారం కొరకు ది.04-03-2026న ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥లలోపు పైన తెలిపిన ఆస్తిని సందర్శించవచ్చు. వేలం మరియు ఆస్తిని తనిఖీ చేసే వివరాలను నిర్ధారించుకోవడానికి మొబైల్ నెం.9394290901,మెయిల్ ఐడి : bm0088@apgb.bank.in ను సంప్రదించవచ్చు.

స్థలము : పేటేరు, తేది:19-02-2026 సం/- అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్.


## చుండూరు-పెదగాదెలవర్రు రోడ్డు అభివృద్ధి

చుండూరు, న్యూస్‌టుడే: చుండూరు నుంచి పెదగాదెలవర్రు వెళ్లే రోడ్డు 2.9 కిలోమీటర్లు ఏడేళ్ల క్రితం దెబ్బతింది. రహదారిపై గోతులు పడ్డాయి. వైకాపా పాలనలో ఈ రోడ్డు గురించి పట్టించుకోలేదు. దీంతో మండల కేంద్రానికి వచ్చే ఐదారు గ్రామాల వారు నానా అవస్థలు పడ్డారు. సమస్యను 'ఈనాడు' పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. కూటమి ప్రభుత్వం రూ.1.3 కోట్ల నిధులు కేటాయించి తారు రోడ్డు వేయడంతో ప్రజల సమస్య తీరింది.

తారు వేశాక ఇలా..

## అసంపూర్తిగా భవన నిర్మాణం

అల్లూరు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: మండలంలోని అల్లూరులో గత ప్రభుత్వంలో చేపట్టిన జగనన్న పాల వెల్లువ భవనం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. రూ.15 లక్షల వ్యయంతో భవన నిర్మాణ పనులు చేపట్టి అర్ధంతరంగా నిలిపేశారు. భవనాన్ని సగం పనులు పూర్తి చేయకుండా వదిలేయడంతో దాదాపు మూడేళ్లుగా అసంపూర్తిగా ఉంది. ప్రజాధనం వృథా కాకుండా అధికారులు స్పందించి భవన నిర్మాణ పనులు పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## రహదారి బాగు చేయరూ..

నిజాంపట్నం, న్యూస్‌టుడే: నిజాంపట్నం నాయీబ్రాహ్మణ కాలనీలో గతంలో నిర్మించిన సిమెంటు రహదారి దెబ్బతింది. రోడ్డు పగుళ్లిచ్చిన కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈ మార్గంలో తిరిగే వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. రహదారి ఆధునికీకరించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ చక్రవర్తి మాట్లాడుతూ రహదారి మరమ్మతులకు కృషి చేస్తామని చెప్పారు.

(c) eenadu

**మేమున్నాం.. మీకు తోడుగా..** 10 AM to 1 PM

చీరాల: 9154846713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 6309994673 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

? పూసపాడు అడ్డరోడ్డులోని కప్పలవాగు దగ్గర అప్రోచ్ రోడ్డు గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. రాత్రివేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. **- షేక్ సుభాని, ఇడుపులపాడు**

✔ మరో వారం రోజుల్లో ఇంకొల్లు-పర్చూరు రహదారి విస్తరణ పనులు ప్రారంభం కానున్నాయి. ఆ సమయంలో అప్రోచ్ రోడ్డుకు మరమ్మతులు చేపడతాం. **- శ్రీకాంత్, ఏఈ, ఆర్అండ్‌బీ, ఇంకొల్లు** – న్యూస్‌టుడే, ఇంకొల్లు

? పల్లెపాలెం పరిధిలోని శ్రీరామాలయానికి దక్షిణం వైపు వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. సమస్యను పరిష్కరించండి. **- వెంకటేశ్వర్లు, స్థానికుడు**

✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తా. **- కొర్రపాటి రాజ్‌మోహన్, గ్రామ కార్యదర్శి, పల్లెపాలెం** – న్యూస్‌టుడే, చినగంజాం

## రేపు ఖాదర్ మస్తాన్ స్వాముల ఆరాధన

**పందిళ్లపల్లి(వేటపాలెం), న్యూస్‌టుడే:** పాతూరులోని మహనీయాశ్రమంలో ఖాదర్ మస్తాన్ స్వాముల వారి 77వ ఆరాధన మహోత్సవాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు స్వామి వారి శిష్య బృందం తెలిపింది. ఉదయం అఖండ దీపారాధన, భజనలు, మధ్యాహ్నం అన్నదానం, రాత్రికి ఊరేగింపు ఉంటుందన్నారు. జయప్రదం చేయాలని కోరారు.

# చీరాల

•చీరాల •పర్చూరు

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

**చీరాల, న్యూస్‌టుడే:** విద్యుత్తు స్తంభాలు, కండక్టర్ల మార్పు చేస్తున్న నేపథ్యంలో శనివారం ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ బి.శంకర్ తెలిపారు. పాతచీరాల, సాల్మన్‌సెంటర్, రామకృష్ణాపురం, నవాబుపేట ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

**చినగంజాం, న్యూస్‌టుడే:** మండల పరిధిలో విద్యుత్తు లైన్లు మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ లేళ్లబోయిన బ్రహ్మయ్య తెలిపారు. పెదగంజాం, మూలగానివారిపాలెం, రాజుబంగారుపాలెం, నీలాయిపాలెం, కొత్తపాలెం గ్రామాలకు విద్యుత్తు సరఫరా 5 గంటల పాటు నిలుపుతున్నట్లు చెప్పారు.

# మృదుమధురం.. మాతృభాషా పఠనం

పందిళ్లపల్లి, దేశాయిపేట, వేటపాలెం, ఈపూరుపాలెం(చీరాల అర్బన్), **న్యూస్‌టుడే:** తెలుగు అత్యంత ప్రాచీన భాష. ఉగ్గుపాలు, జోల పాటలతో మొదలై అష్టావధానం, పద్య సాహిత్యం, నుడికారాలతో అద్భుతమైన భావవ్యక్తీకరణ కలిగి ఉంది. తెలుగు పలుకులు, పదాల ఉచ్చారణ శరీరంలోని నాడులను రక్త ప్రసరణను క్రమబద్ధీకరించి బుద్ధి వికాసానికి తోడ్పడుతుంది. 'దేశభాషలందు తెలుగు లెస్స' అని శ్రీకృష్ణదేవరాయలు కొనియాడారు. ఇటీవల నిర్వహించిన పదోతరగతి ప్రీ పబ్లిక్ పరీక్షల్లో తెలుగులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'న్యూస్‌టుడే' పలకరించగా తమ అభిప్రాయాలు వెల్లడించారు.

### భాషపై పట్టు సాధించా

మా పాఠశాలలో ఉన్న గ్రంథాలయంలో తెలుగు పుస్తకాలు భాషపై పట్టు సాధించేందుకు బాగా దోహదపడ్డాయి. తెలుగు నిఘంటువులు పదాల అర్థాలు తెలుసుకోవడానికి ఉపకరించాయి. కథలు, భావాలను సొంత మాటల్లో చెప్పడంపై మాస్టారు నేర్పించారు. దీనికితోడు వ్యాకరణం బాగా బోధించారు. అందువల్లనే నూటికి నూరు మార్కులు వచ్చాయి.
– యడవల్లి తేజస్విని, జడ్పీ పాఠశాల, పందిళ్లపల్లి

### చిన్నప్పటి నుంచి ప్రత్యేక శ్రద్ధ

తెలుగు అంటే చిన్నప్పటి నుంచి మక్కువ ఎక్కువ. దీనిపై ప్రత్యేక శ్రద్ధతో కనబరచడంతో ప్రాథమిక స్థాయి నుంచే ఉపాధ్యాయులు చెప్పే ప్రతి అంశాలన్నీ క్షుణ్ణంగా నేర్చుకోవడం జరిగింది. దీనికితోడు ఇందులో ఉన్న అనుమానాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవడం ద్వారా ఎక్కువ మార్కులు సాధించడానికి అవకాశం ఏర్పడింది. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో వందకు వంద రావడం సంతోషంగా ఉంది.
– అవ్వారు భువనశ్రీ, జడ్పీ బాలికోన్నత పాఠశాల, వేటపాలెం

### తెలుగు తల్లిలాంటిది

తెలుగు భాష తల్లిలాంటిది. అందుకే నాకెంతో ఇష్టం. స్పష్టంగా మాట్లాడటం, రాయడం ద్వారా భాషపై పట్టు సాధించాను. నిత్యం దినపత్రికలు చదువుతాను. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో నూటికి 96 మార్కులు సాధించాను. ఎస్ఈఆర్‌టీ మోడల్ పేపర్లు సాధన చేయడం అత్యధిక మార్కులు రావడానికి దోహదపడింది.
– గుర్రం బాలసుబ్రహ్మణ్యం, జడ్పీ పాఠశాల, దేశాయిపేట

### జ్ఞానం సుసంపన్నమవుతుంది

మాతృభాష నేర్చుకోవడంతో జ్ఞానం సుసంపన్నమవుతుంది. దీనికితోడు ఆరోగ్యకరమైన ఉచ్చారణ తెలుగుతోనే సాధ్యమవుతుంది. ఉపాధ్యాయినుల సలహాలతో పాటు ఎస్ఈఆర్‌టీ పేపర్ల సాధనతో శత శాతం మార్కులు పొందడానికి అవకాశం ఏర్పడింది.
– జి.షణ్ముఖ రాగశ్రీ, జడ్పీ బాలికోన్నత పాఠశాల, ఈపూరుపాలెం

## పరీక్ష సామగ్రి పంపిణీ

**చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే:** ఈపూరుపాలెం జడ్పీ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తెదేపా నేత కూరపాటి పూర్ణ శంకరరావు వంద మందికి పైగా పదో తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్ఎం హనోరా, శ్రీవల్లి, కాజా నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి

**మార్టూరు, న్యూస్‌టుడే:** వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మార్టూరు పంచాయతీ అభివృద్ధి అధికారి(పీడీవో) తన్నీరు శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం నేతాజీ నగర్‌లోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికలకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వహించవద్దని వార్డెన్‌కు సూచించారు.

## 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' జయప్రదం చేయాలి

**చీరాల అర్బన్, న్యూస్‌టుడే:** కలెక్టరు ఉత్తర్వుల మేరకు చీరాల మండలంలో శనివారం నిర్వహించే 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్నిశాఖల అధికారులు కృషిచేయాలని ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. దీన్ని పురస్కరించుకుని తన కార్యాలయంలో శుక్రవారం ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉదయం ఎనిమిదిన్నర గంటలకు రైల్వేస్టేషన్ వద్ద నుంచి అంబేడ్కర్ విగ్రహం, మున్సిపల్ కార్యాలయం, మహిళా కళాశాల మీదుగా ఎన్ఆర్‌పీఎం ఉన్నత పాఠశాలకు చేరుకుని బహిరంగ సభ జరుగుతుందన్నారు. దీనిలో జిల్లా స్థాయి అధికారులూ పాల్గొంటారని ఆర్డీవో చెప్పారు. ఆర్టీసీ డీఎం శ్యామల, పీపీ యూనిట్ ఇన్‌ఛార్జి డాక్టరు యాకోబ్, ఏపీఎం మధు, పలు శాఖాధికారులు పాల్గొన్నారు.

సమీక్షలో ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు

## ప్రతిష్ఠా మహోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

**వేటపాలెం, న్యూస్‌టుడే:** రామన్నపేట పంచాయతీ మండల పరిషత్ కార్యాలయ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆహ్వాన కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఆవిష్కరించారు. శనివారం నుంచి రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు భక్తులు హాజరై జయప్రదం చేయాలని విన్నవించారు. కమిటీ సభ్యులు అమిరిశెట్టి వెంకటేశ్వర్లు, తిరుమలశెట్టి కోటేశ్వరరావు, పోలకం చంద్రశేఖర్, వెంకటస్వామి, శివాజీ, మల్లికార్జునరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 25వ తేదీ వరకు ఈ-పంట నమోదు పెంపు

**పర్చూరు,న్యూస్‌టుడే:** రైతుల సౌకర్యార్థం ఈ-పంట నమోదు ప్రక్రియను ఈనెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు ఏడీఏ జీబీపీ ప్రవీణ శుక్రవారం తెలిపారు. ప్రతి రైతు విశిష్ట గుర్తింపు నమోదును కలిగి ఉండాలని, ఇది ఈనెల 28లోపు ఈ ప్రక్రియ ముగియనుందని చెప్పారు. రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయండి

**పర్చూరు,న్యూస్‌టుడే:** గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని డిప్యూటీ ఎంపీడీవో షేక్ ఖాదర్‌జిలానీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి నెలాఖరులోపు ఇంటి పన్నులను నూరుశాతం వసూలు చేయాలన్నారు. పీ-4 సర్వే నిర్వహించి మార్గదర్శకులను ఎంపిక చేయాలని సూచించారు. రాబోయే పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఆయా పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించాలని చెప్పారు.

## ప్రకృతి సేద్య పంటలతో ఆరోగ్యం

**మార్టూరు, న్యూస్‌టుడే:** ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు ఆదాయం పొందవచ్చని డీఆర్‌డీఏ పీడీ సింగయ్య చెప్పారు. మార్టూరు మండల సమాఖ్య కార్యాలయంలో ఫుడ్ బాస్కెట్ కార్యాచరణపై జరుగుతున్న శిక్షణ తరగతులను శుక్రవారం ఆయన పరిశీలించారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు తమ ఇంటి ఆవరణలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జె.మోహన్, డీఆర్‌డీఏ ప్రాజెక్టు మేనేజర్ సరిత, ఏపీఎం బి.సురేంద్రబాబు, మాణిక్యారావు, సిబ్బంది రాజశేఖర్, సోనియా తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ సింగయ్య

**పింఛన్లు సకాలంలో అందించాలి:** మండల పరిధి బొల్లాపల్లిలో సచివాలయాన్ని శుక్రవారం డీఆర్‌డీఏ పీడీ సింగయ్య పరిశీలించారు. పింఛన్ల పంపిణీ సమయంలో లబ్ధిదారులతో సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా సిబ్బంది సకాలంలో పంపిణీ ఆయన సూచించారు.

## చెత్త శుభ్రంచేశారు

**పేరాల, న్యూస్‌టుడే:** చీరాల పట్టణంలోని వాడరేవు బస్టాండ్ సమీప ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పడకేసిందంటూ శుక్రవారం ప్రచురితమైన 'ఈనాడు' కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. ఈ క్రమంలో అపరిశుభ్రంగా ఉన్న ఆ ప్రాంతాన్ని పారిశుద్ధ్య సిబ్బందితో చెత్త, వ్యర్థాలు తొలగించి, బ్లీచింగ్ చల్లించి శుభ్రపరిచారు. ఇప్పటి వరకు అపరిశుభ్రంగా ఉన్న ఆ ప్రాంతాన్ని పరిశుభ్రం చేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

వెలుగులతో నిండిన కొత్త హైవే

## వాడరేవు జాతీయ రహదారిపై వెలుగులు

ఈనాడు కథనానికి స్పందన

**చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే:** వాడరేవు-పిడుగురాళ్ల హైవే ఎట్టకేలకు విద్యుత్తు వెలుగులతో నిండింది. 'చీకట్లో ప్రయాణం.. ఆదమరిస్తే ప్రమాదం' శీర్షికతో ఈనెల 9న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఎన్‌హెచ్ 167ఏ అధికారులు స్పందించారు. సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ పనిచేసేలా చర్యలు తీసుకున్నారు. దీంతో రాత్రి పూట వాడరేవు నుంచి బుర్లవారిపాలెం మధ్య ప్రయాణం సురక్షితంగా మారింది. ఈ రహదారిలో వాకావారిపాలెం, బుర్లవారిపాలెం కూడళ్లలో సైతం విద్యుత్తు దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక నేతలు కోరుతున్నారు.

## రోడ్డుపై ఇసుక తొలగింపు

**చినగంజాం, న్యూస్‌టుడే:** చినగంజాం రెవెన్యూ కార్యాలయం ఎదురుగా చీరాల-ఒంగోలు ఆర్అండ్‌బీ రోడ్డుపై ఇసుక మేటలు వేసి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ప్రజలు, వాహన చోదకులు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ 'ఈనాడు'లో 'రోడ్డుపై ఇసుక తొలగించరూ' శీర్షికతో శుక్రవారం ప్రచురితమైన కథనానికి గ్రామ కార్యదర్శి డి.సుధీర్ స్పందించారు. సాయంత్రం పంచాయతీ ఒప్పంద కార్మికులతో కార్యదర్శి దగ్గరుండి, రోడ్డుపై ఉన్న ఇసుక మేటలు తొలగించి సమస్య పరిష్కరించారు.

## హనుమాన్ మందిర వార్షికోత్సవం

**పేరాల, న్యూస్‌టుడే:** చీరాల పట్టణంలోని వైకుంఠపురం, బాలసాయి నగర్‌లోని శ్రీ కార్యసిద్ధి హనుమాన్ మందిరం ప్రథమ వార్షికోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ నెల 18న వేడుకలు మొదలుకాగా, చివరి రోజు శుక్రవారం ఆలయ సముదాయంలో శ్రీసీతారామస్వామి వారి కల్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు. కల్యాణ వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో తిలకించారు. అనంతరం అన్నసంతర్పణ జరిగింది. ఆయా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగమల్లేశ్వరశర్మ, కార్యదర్శి కొనికి చంద్రశేఖర్, అద్దంకి శ్రీనివాస్, కల్లం అంజిరెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

ప్రత్యేక అలంకరణలో స్వామివారు

ధర్నా చేస్తున్న కార్మికులు

## ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ నిలిపివేయాలి

**చీరాల, న్యూస్‌టుడే:** ఆర్టీసీ డిపోలు, గ్యారేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బస్టాండ్ వద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ డిపో కార్యదర్శి శ్రీనివాసరావు, నేతలు మాట్లాడుతూ సంస్థ నియంత్రణ లేకుండా ప్రైవేటు వ్యక్తులకు డిపోలు అప్పగిస్తే ప్రమాదాలు పెరగడంతో పాటు ఛార్జీలు పెరుగుతాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన తరువాత కార్మికులపై భారం పెరిగిందన్నారు. తులసీరావు, కేబీకేరెడ్డి, జయరావు, వెంకటేశ్వర్లు, మాణిక్యారావు, బాబూరావు, వసంతరావు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు

**యద్దనపూడి:** స్థానిక గురుకుల పాఠశాలలోని విద్యార్థినులకు అత్యవసర సేవల వినియోగంపై శక్తి బృందం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. మహిళల భద్రత, సైబర్ నేరాలు, అత్యవసర సహాయ నంబర్ల వినియోగంపై శక్తిబృందం కానిస్టేబుల్ రేవతి వివరించారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# పట్టాల కష్టాలు తీరేదెన్నడు?

**ఎంజీసీ కాలనీ, విజయనగర్ కాలనీ, తోటవారిపాలెం(చీరాల), న్యూస్‌టుడే**

నిరంతరం వేసి ఉండే రైల్వే గేట్లతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలం గడుస్తోంది.. పాలకులు మారుతున్నారు.. కానీ ఈ సమస్యకు మాత్రం పరిష్కారం లభించడం లేదు. ప్రస్తుతం ఈ సమస్య అసెంబ్లీని తాకింది. ఈసారైన దీనికి పరిష్కారం లభిస్తుందేమోనని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

చీరాల పట్టణంలో 33 వార్డులు ఉండగా అందులో 11 వార్డులు పట్టాలకు ఇవతలవైపు ఉన్నాయి. వైకుంఠపురం, విఠల్‌నగర్, హరిప్రసాద్‌నగర్, విజిలీపేట, జయంతిపేట ఈ ప్రాంతాల్లో దాదాపు 30 వేల మంది జనాభా నివసిస్తున్నారు. వీరంతా తమ దైనందిన అవసరాల కోసం రోజు పట్టాలు దాటాల్సిందే. వీరితోపాటు విజయనగర్ కాలనీ, గాంధీనగర్, కొత్తపాలెం, చీరాల నగర్ వాసులూ ఇదే సమస్య ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా కారంచేడు, స్వర్ణ నుంచి వచ్చే వారు ఇటు నుంచి పట్టణంలోకి వెళ్లాల్సిందే. ఇటీవల కాలంలో మూడో లైను వేయడంతోపాటు రైళ్ల సంఖ్య పెరిగింది. వేగం ఎక్కువైన నేపథ్యంలో రైల్వే గేట్లు నిరంతరం వేసే ఉంటున్నాయి. ఒకవేళ తీసిన రెప్పపాటులో మళ్లీ మూస్తున్నారు. ఈనేపథ్యంలో ప్రతి రోజు వందల సంఖ్యలో వాహనదారులు గేట్ల వద్ద వేచి ఉండాల్సి వస్తోంది. దీంతో అత్యవసర పనులపై వెళ్లేవారు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక ప్రాణాపాయస్థితిలో ఉన్నవారైతే ఆశలు వదులుకోవాల్సిందే. అత్యవసర పరిస్థితుల్లో పట్టాలు దాటుతూ అనేక మంది మృత్యువాత పడుతున్నారు. కొన్నేళ్లుగా ప్రజలు ఈ కష్టాలు ఎదుర్కొంటున్నారు. దీనిపై రైల్వే అధికారులతో పాటు ప్రజాప్రతినిధులకు ఎన్నో వినతులు ఇచ్చారు.

గేటు వద్ద వాహనదారులు

### అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే

ఈ పరిస్థితుల్లో గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఎంపీ మాల్యాద్రి కృషితో వైకుంఠపురం గేటు వద్ద ఆర్వోబీ మంజూరైంది. కొలతలు తీశారు. తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం దీన్ని పట్టించుకోలేదు. దీంతో ఈ ఆర్వోబీ గుంటూరుకు తరలినట్లు చెబుతున్నారు. దీన్ని సాధించేందుకు కొంతకాలంగా స్థానిక ఎంపీ కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య కృషిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే కొండయ్య ఆర్వోబీ గురించి ప్రస్తావించారు. చీరాలలో పట్టాలు దాటుతూ ఎందరో మరణిస్తున్నారని, గతంలో మంజూరైన బ్రిడ్జి గుంటూరుకు తరలించారని, ప్రస్తుతం ఆర్వోబీ మంజూరైందని చెబుతున్నారని, ఎపుడు ప్రారంభిస్తారో సంబంధిత మంత్రి చెప్పాలని కోరారు. దీంతో చీరాల ప్రజల్లో మరోసారి ఆశలు చిగురించాయి. ఈసారైన బ్రిడ్జి నిర్మించాలని ప్రజల కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

ప్రచారం చేస్తున్న నాయకులు

## చేనేత గర్జన విజయవంతం చేయండి

**చీరాల, న్యూస్‌టుడే:** చేనేత సమస్యల పరిష్కారం కోసం ఈనెల 22న మంగళగిరిలో చేపట్టనున్న చేనేత గర్జనలో చీరాల ప్రాంత చేనేతలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు అండగుండ నారాయణ ఆధ్వర్యంలో తోటవారిపాలెం వీవర్స్ కాలనీ, ఈపూరుపాలెంతో పాటు పలు చేనేత కేంద్రాల్లో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేనేతలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మేడా వెంకటరావు, మునగాల గిరిధర్, నాగమల్లేశ్వరరావు, లోకేశ్వరరావు, కోటేశ్వరరావు, సాంబశివరావు, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావిజ్ఞప్తుల దినానికి 49 అర్జీలు

**చీరాల:** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజావిజ్ఞప్తుల దినానికి 49 అర్జీలు వచ్చాయి. వాటిలో ఇంటి స్థలాల కోసం 24, పింఛన్లకు 21, ఇతర సమస్యల కోసం నాలుగు అర్జీలు వచ్చాయని వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపి ప్రాధాన్యక్రమంలో పరిష్కరిస్తామని నాయకులు తెలిపారు. పార్టీ పట్టణాధ్యక్షుడు సురేష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, నాయకులు పులి నారాయణ, శైలజ, పద్మిని, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల రంజాన్ ప్రార్థనలు

**పేరాల, చీరాల, న్యూస్‌టుడే:** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కావడంతో చీరాల ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. ఈ క్రమంలోనే రంజాన్ మాసం అందులోనూ మొదటి శుక్రవారం కావడంతో పట్టణంలోని మక్కా మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో ముస్లిం మత గురువులు ప్రేమ, దానం, త్యాగాల గొప్పతనాన్ని తెలిపారు. ఇంకొల్లు జామియా, దగ్గుబాడు మసీదుల్లో రాత్రి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. పలువురు ఉపవాస దీక్షలు చేపట్టారు. ఇంకొల్లులోని మరో రెండు మసీదుల్లోనూ ప్రార్థనలు చేశారు. ఉపవాస దీక్షచేసేవారి కోసం హలీం, ఇతర ప్రత్యేక వంటకాలు, సలాడ్లు అందుబాటులో ఉంచారు.

ఇంకొల్లు: జామియా మసీదులో..

## షూటింగ్ బాల్ పోటీల విజేతలకు అభినందనలు

**మార్టూరు, న్యూస్‌టుడే:** మండల పరిధి చిమ్మిరిబండ సచివాలయంలో శుక్రవారం ఇటీవల జరిగిన 44వ రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులను సన్మానించారు. రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచిన బాలుర జట్టులోని సభ్యులైన గ్రామానికి చెందిన పఠాన్ అమీర్‌ఖాన్, దుడ్డు ప్రేమ్‌చందు, అచ్యుత్ దీపక్‌లను గ్రామ పెద్దలు అభినందించారు. పంచాయతీ కార్యదర్శి టి.ప్రవీణ్‌కుమార్, షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీ జి.నరేష్, పీడీ వి.ప్రభాకరరావు, డి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో గ్రామస్థులు

వైద్యపత్రాలు లబ్ధిదారుకు అందజేస్తున్న క్యాంపు కార్యాలయ ప్రతినిధులు

## ముందస్తు వైద్యపత్రాలు అందజేత

**మార్టూరు, న్యూస్‌టుడే:** ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సు మేరకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ఇద్దరికి శుక్రవారం క్యాంపు కార్యాలయ ప్రతినిధులు ముందస్తు వైద్య పత్రాలు అందజేశారు. ఇంకొల్లు మండలం తాటిపర్తివారిపాలెం గ్రామానికి చెందిన సాల్మన్‌రాజుకు రూ.2.30 లక్షలు, చినగంజాం మండలం రాజుబంగారుపాలెం గ్రామానికి చెందిన కె.మొలకమ్మకు రూ.1.26 లక్షల విలువైన ముందస్తు పత్రాలు అందించారు. ఏలూరి ఆదేశాలతో పత్రాలు అందిస్తున్నట్లు ఏఎంసీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు తెలిపారు.

## నిర్దిష్ట లక్ష్యంతోనే విజయం

**ఇంకొల్లు:** నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగితే విజయతీరాలు చేరుకోవచ్చని ధనిక్ భారత్ విద్యాసంస్థల డైరెక్టర్ బాలలత పేర్కొన్నారు. స్థానిక శుభమస్తు కల్యాణ మండపంలో శుక్రవారం ధనిక్ భారత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 9, 10 తరగతుల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలలత మాట్లాడుతూ విద్యార్థులకు స్పష్టమైన లక్ష్యం, క్రమశిక్షణ, నిరంతర శ్రమతో విజయాలు చేరువవుతాయన్నారు. ఈసందర్భంగా బాలలతను స్థానిక ఆదర్శ, గౌతమి, నివేదిత, ఎంఆర్ఆర్, చినగంజాం సత్యం పాఠశాలల యాజమాన్యాలు శాలువాలతో సత్కరించాయి. ధనిక్ భారత్ విద్యాసంస్థల డైరెక్టర్లు అజయ్ విక్రం, కె.సాంబశివరావు, అంచ రాంబాబు, విజయభాస్కర్, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు సూచనలు అందజేస్తున్న బాలలత

## ఎఫ్ఎల్ఎన్ విధానం పరిశీలన

**మార్టూరు:** మండల పరిధి ద్రోణాదులలో ఆదర్శ పాఠశాలను శుక్రవారం ఎంఈవో వస్రామ్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బడిలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలోని ఉన్నత పాఠశాలను సందర్శించారు. 10వ తరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. హెచ్ఎంలు వి.వెంకటస్వామి, జె.పోతురాజు, సీఆర్పీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీఎస్ మాస్టారుకు నివాళి

**వేటపాలెం, న్యూస్‌టుడే:** బండ్ల బాపయ్య హిందూ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా, ఎన్‌సీసీ అధికారిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన మేకల బాలసుబ్రహ్మణ్యం (ఎంబీఎస్ మాస్టర్-84) శుక్రవారం మృతిచెందారు. ఈయనకు భార్య, నలుగురు పిల్లలున్నారు. మృతదేహాన్ని పురప్రముఖులు, పూర్వ విద్యార్థులు సందర్శించి నివాళులు అర్పించారు.

## జెన్‌ఏఐతో సాంకేతిక సమస్యలకు పరిష్కారం

**బాపట్ల, న్యూస్‌టుడే:** ఆధునిక జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక పరిజ్ఞానంతో వివిధ సామాజిక, పారిశ్రామిక, సాంకేతిక సమస్యలకు వినూత్న పరిష్కారాలు రూపకల్పన చేస్తున్నట్లు బీఈసీ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అన్నారు. కళాశాలలో జెన్‌ఏఐ ఫోర్జ్ హ్యాకథాన్‌పై నిర్వహించిన రెండ్రోజుల జాతీయ సదస్సును ఆయన శుక్రవారం ప్రారంభించారు. కృత్రిమ మేధ నూతన సాంకేతిక విప్లవానికి కేంద్రీయ శక్తిగా మారిందన్నారు. ఏఐ హ్యాకథాన్ల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు, పరిశోధన దృక్పథాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. నిపుణులు డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ జనరేటివ్ ఏఐ ఆధునిక పరిశ్రమలకు కొత్త మార్గాలను సృష్టిస్తోందన్నారు. రాజేష్‌బాబు, శివరామప్రసాద్, చక్రధర్, పార్థసారథి, మణిదీప్ పాల్గొన్నారు.

## చురుగ్గా కుటుంబ సర్వే

**పేరాల, న్యూస్‌టుడే:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అవాంతరాలు లేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే చీరాల మండలం కొత్తపాలెం పంచాయతీలో చురుగ్గా సాగుతోంది. గత నెల 2న ప్రారంభించిన సర్వేలో గ్రామంలోని 891 ఇళ్లకు 766 ఇళ్లను సర్వే చేశామని కార్యదర్శి బొడ్డు దివ్యసాయి తెలిపారు. మిగిలిన గృహాలను సైతం వీలైనంత త్వరగా పారదర్శకంగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

సర్వేలో పంచాయతీ సిబ్బంది

## సీఎం యాప్‌లో నమోదుతో మద్దతు ధర

**పర్చూరు, మార్టూరు, న్యూస్‌టుడే:** శనగ రైతులు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను సద్వినియోగ చేసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు ఆయన క్యాంపు కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. సీఎం యాప్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారన్నారు.

## సమయపాలన పాటించాలి

**కారంచేడు, న్యూస్‌టుడే:** చౌకడిపో దుకాణదారులు సమయపాలన పాటించాలని తహసీల్దార్ జి.నాగరాజు సూచించారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మండలంలోని అన్ని చౌకడిపో దుకాణదారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌లో ఏమైనా సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే సదరు దుకాణదారుడిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

(c) eenadu

## దరఖాస్తు చేశారా?

◆ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో 48 అప్రెంటిస్ ఖాళీలు
చివరి తేదీ: 25.02.2026

◆ ఐవోసీఎల్ పారాదీప్ రిఫైనరీలో 342 అప్రెంటిస్ ఖాళీలు
చివరి తేదీ: 25.02.2026

## కరెంట్ అఫైర్స్ — మాదిరి ప్రశ్నలు

◆ 25వ ఆల్ ఇండియా మేజర్ పోర్ట్ కల్చరల్ మీట్ 2025-26ను జనవరిలో ఎక్కడ నిర్వహించారు? (ఈ సాంస్కృతిక సమావేశంలో దేశంలోని 9 ప్రధాన ఓడరేవులకు ప్రాతినిధ్యం వహిస్తూ 200 మంది కళాకారులు పాల్గొన్నారు.) జ: పారాదీప్

◆ రక్షణ, సాంకేతికత, ఖనిజ సహకారం, సెమీకండక్టర్స్, గ్రీన్ ఎనర్జీ, ఆర్థిక సహకారం తదితర రంగాల్లో ఇటీవల భారత్‌తో ఏ దేశం ఒప్పందం కుదుర్చుకుంది? జ: జర్మనీ

◆ హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2026లో ఏ దేశ పాస్‌పోర్ట్ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైందిగా నిలిచింది? జ: సింగపూర్ (ఈ దేశ పౌరులు ప్రపంచంలోనే అత్యధికంగా 192 గమ్యస్థానాలకు వీసా రహిత లేదా వీసా-ఆన్-అరైవల్ యాక్సెస్‌ను కలిగి ఉన్నారు. 55 గమ్యస్థానాలతో భారత్ ఈ ర్యాంకింగ్‌లో 80వ స్థానంలో నిలిచింది.)

◆ 2026, జనవరిలో రెస్పాన్సిబుల్ నేషన్స్ ఇండెక్స్ (ఆర్ఎన్ఐ)-2026ను ఏ సంస్థ విడుదల చేసింది?
జ: వరల్డ్ ఇంటలెక్చువల్ ఫౌండేషన్ (నైతిక, పర్యావరణ, సామాజిక బాధ్యతలను ప్రమాణాలుగా తీసుకుని 154 దేశాలతో జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, ఐఐఎం ముంబయి, డాక్టర్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌ల సహకారంతో డబ్ల్యూఐఎఫ్ రూపొందించిన ఈ జాబితాలో సింగపూర్ అగ్రస్థానంలో నిలిచింది. భారత్ 16వ స్థానాన్ని దక్కించుకుంది.)

మరింత సమాచారం

## ఈనాడు ప్రతిభ

◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

## TENTH Maths — Quadratic Equations

**1. Represent the following situation in the form of quadratic equation:** 4 Marks

**The area of a rectangular plot is 528 m². The length of the plot (in metres) is one more than twice its breadth. We need to find the length and breadth of the plot.**

**Sol:** Let the breadth of the rectangular plot be 'b'.
Then its length is $l = 2b + 1$
We know that area of rectangle is $A = l.b$
Given area of the plot is 528 m².
$528 = (2b + 1)b \Rightarrow 528 = 2b^2 + b \Rightarrow 2b^2 + b - 528 = 0$
Required equation to find length and breadth of the rectangular plot is $2b^2 + b - 528 = 0$.

**2. Represent the following situation in the form of quadratic equation:**

**Rohan's mother is 26 years older than him. The product of their ages (in years) 3 years from now will be 360. We would like to find Rohan's present age.**

**Sol:** Let Rohan's present age be 'x' years.
Rohan's mother is 26 years older than him.
So, Rohan's mother present age = x + 26 years.
In three years from now, Rohan's age is (x + 3) years.
His mother's age is (x + 26 + 3 = x + 29) years.
Their product is $(x + 3)(x + 29)$
By the sum, their product is 360.
$\therefore (x + 3)(x + 29) = 360$
$\Rightarrow (x^2 + 32x + 87) = 360$
$\Rightarrow x^2 + 32x + 87 - 360 = 0$
$\Rightarrow x^2 + 32x - 273 = 0$. $\therefore$ Required equation to find the present age of Rohan is $x^2 + 32x - 273 = 0$.

Final Exams-2026 IMPORTANT Q & A

**3. Give two consecutive positive integers, sum of whose squares is 365.**

**Sol:** Given sum of squares of two consecutive positive integers is 365. Let the two integers be x and x + 1
Then by the sum, $(x)^2 + (x + 1)^2 = 365$
$\Rightarrow x^2 + x^2 + 2x + 1 - 365 = 0$
$\Rightarrow 2x^2 + 2x - 364 = 0 \Rightarrow x^2 + x - 182 = 0$
$\Rightarrow x^2 + 14x - 13x - 182 = 0 \Rightarrow x(x + 14) - 13(x + 14) = 0$
$\Rightarrow (x + 14)(x - 13) = 0$
$\Rightarrow x = -14, x = 13$
Since the integers are positive, so, x = 13
The integers are 13 and 14.

More Imp Q & Ans



Dr. T.S.V.S. Suryanarayana Murty

# సంక్లిష్ట బంధాలకు స్పష్టమైన రూపాలు!

రోజూ అనేకమంది వ్యక్తులు కలుస్తుంటారు. మరెన్నో రకాల వస్తువులు కనిపిస్తుంటాయి. వ్యక్తుల్లో బంధువులు, స్నేహితులు, తోటి ఉద్యోగులు తదితరులు ఉంటారు. అదే రీతిలో వస్తువులూ పలు విధాలుగా ఉంటాయి. ఆ వ్యక్తులు, వస్తువులు, సమూహాల మధ్య సంబంధాలను అర్థం చేసుకోగలిగే సామర్థ్యాన్ని అభ్యర్థుల్లో అంచనా వేయడానికి పోటీ పరీక్షల్లో రీజనింగ్‌లో భాగంగా లాజికల్ వెన్ చిత్రాలపై ప్రశ్నలు అడుగుతుంటారు. వాటికి వేగంగా సమాధానాలను గుర్తించాలంటే సంబంధాల స్థితిని అంటే పూర్తి సంబంధం, పాక్షిక, అసలు లేకపోవడం అనే అంశాలను గ్రహించాలి. ప్రధానంగా ఆ మూడింటిపైనే వెన్ చిత్రాలు ఆధారపడి ఉంటాయి. సంక్లిష్ట సమాచారాన్ని వర్గీకరించడం, సమూహాల మధ్య సారూప్యతలు లేదా తేడాలను గుర్తించడం నేర్చుకోవాలి.

జనరల్ స్టడీస్ — రీజనింగ్

### లాజికల్ వెన్ చిత్రాలు

లాజికల్ వెన్ చిత్రాలు అంశానికి సంబంధించి ప్రశ్నలు ప్రధానంగా రెండు అంశాలను ఆధారం చేసుకుని వస్తాయి. ఒకటి మూడు పదాలు ఇచ్చి వీటి మధ్య ఉండే సంబంధాన్ని వృత్తాల ఆధారంగా సూచించడం. మరొకటి కొన్ని రకాల అంశాలను వివిధ రకాలైన జ్యామితీయ పటాల్లో ఇచ్చి వాటి మధ్య ఉండే సంబంధాలపై ప్రశ్నలు అడగడం లాంటి ప్రశ్నలు ముఖ్యమైనవి.

### మాదిరి ప్రశ్నలు

**I. (1 - 4): కింది పటంలో త్రిభుజం టీ తాగేవారిని, వృత్తం కాఫీ తాగేవారిని, దీర్ఘ చతురస్రం శీతల పానీయం తాగే వారిని సూచిస్తాయి. అయితే పటం ఆధారంగా ప్రశ్నలకు సమాధానం గుర్తించండి.**




**1.** ఎంతమంది వ్యక్తులు టీ, శీతల పానీయం తాగుతూ, కాఫీ తాగరు?
1) 20 2) 17 3) 40 4) 10

**వివరణ:** △ = ✔, ▭ = ✔, ○ = ✘
త్రిభుజం, దీర్ఘచతురస్రంలో ఉంటూ, వృత్తంలో లేని సంఖ్యలను పరిగణించాలి.
రెండింటిలో ఉమ్మడిగా ఉన్న సంఖ్య = 17
జ: 2

**2.** శీతల పానీయాలు తాగేవారు ఎంత మంది?
1) 100 2) 92 3) 120 4) 122
**వివరణ:** శీతల పానీయాలు తాగేవారు అంటే దీర్ఘచతురస్రంలో ఉండే సంఖ్యలను పరిగణించాలి.
20 + 17 + 15 + 30 + 40 = 122 జ: 4

**3.** కేవలం కాఫీ మాత్రమే తాగేవారు ఎంతమంది?
1) 45 2) 60 3) 70 4) 30
**వివరణ:** త్రిభుజం, దీర్ఘచతురస్రం కాకుండా కేవలం వృత్తంలో ఉన్న సంఖ్యలను మాత్రమే పరిగణించాలి. ∴ 25 + 20 = 45
జ: 1

**4.** మూడింటిని తీసుకునేవారు ఎంత మంది?
1) 10 2) 20 3) 25 4) 15
**వివరణ:** త్రిభుజం, వృత్తం, దీర్ఘచతురస్రంలో ఉమ్మడిగా ఉన్న సంఖ్యను పరిగణించాలి.
∴ త్రిభుజం + వృత్తం + దీర్ఘచతురస్రం = 15
జ: 4

**II. (5 - 6): కింది సమాచారం ఆధారంగా ప్రశ్నలకు సమాధానం గుర్తించండి.**




**5.** క్రమశిక్షణతో కూడిన క్రీడాకారులైన బాలురు ఎంత మంది?
1) 2 2) 3 3) 6 4) 7
**వివరణ:** □ = ✔, ○ = ✔, ▭ = ✔
వృత్తం, చతురస్రం, దీర్ఘచతురస్రంలో ఉమ్మడిగా ఉన్న సంఖ్య = 2
జ: 1

**6.** క్రీడాకారులైన బాలికలు ఎంత మంది?
1) 4 2) 3 3) 7 4) 1
**వివరణ:** త్రిభుజం, వృత్తంలో ఉమ్మడిగా ఉన్న సంఖ్యలను మాత్రమే పరిగణించాలి.
త్రిభుజం + వృత్తం = 4 + 3 = 7
జ: 3

**III. 7.** కింది పటంలో త్రిభుజం బాలికలను, చతురస్రం క్రీడాకారులను, వృత్తం కోచ్‌ను సూచిస్తుంది. అయితే కోచ్ కాని క్రీడాకారులైన బాలికలను ఏ అక్షరం సూచిస్తుంది?



1) P 2) Q 3) R 4) S
**వివరణ:** ○ = ✘ □ = ✔ △ = ✔
చతురస్రం, త్రిభుజంలో ఉమ్మడిగా ఉన్న అక్షరం = Q
జ: 2

**IV. 8.** కింది పటం క్రికెట్, ఫుట్‌బాల్, కబడ్డీ ఆటలను ఆడే విద్యార్థులను తెలియజేస్తుంది.



పై పటం ఆధారంగా మూడు రకాల ఆటలను ఆడే విద్యార్థులు ఎవరు?
1) P + Q + R 2) V + T 3) S + T + V 4) S
**వివరణ:** కేవలం S అనే అక్షరం మాత్రమే మూడు రకాల చతురస్రాల్లో ఉమ్మడిగా ఉంది.
జ: 4

**V. (9 - 10): కింది పటం ఆధారంగా ప్రశ్నలకు సమాధానం గుర్తించండి.**






**9.** కేవలం ఏదో ఒక భాషను మాత్రమే మాట్లాడేవారు ఎవరు?
1) L + M + O 2) I + J + K 3) K 4) I
**వివరణ:** కేవలం ఇంగ్లిష్ = I, కేవలం హిందీ = J, కేవలం తమిళం = K
∴ I + J + K
జ: 2

**10.** మూడు రకాల భాషలను మాట్లాడేవారిని ఏ అక్షరం సూచిస్తుంది?
1) L 2) N 3) M 4) O
**వివరణ:** మూడు వృత్తాల్లో ఉమ్మడిగా ఉన్న అక్షరం = N
జ: 2

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

## అజ్ఞాతంలోకి ఎమ్మెల్సీ అనంతబాబు దంపతులు

ఈనాడు, కాకినాడ: డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు మెడకు ఉచ్చు బిగుసుకుంది. ఇప్పటికే ఆయన భార్యను విచారించేందుకు సిట్ నోటీసు జారీచేసిన నేపథ్యంలో అరెస్టు చేస్తారనే భయంతో హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన ఆమె... పోలీసులకు కనిపించకుండా పరారీలో ఉన్నారు. మరోవైపు సిట్ అనుబంధ ఛార్జిషీట్ వేయడం, సుప్రీంకోర్టు వేగంగా ట్రయల్స్ చేపట్టాలని ఆదేశించడంతో ఎమ్మెల్సీ అనంతబాబు కూడా శుక్రవారం నుంచి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. గన్‌మెన్‌కు సమాచారం ఇవ్వకుండా ఎక్కడికో వెళ్లిపోయారు. దీంతో వారు ఈ విషయాన్ని అల్లూరి జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం.

## నేడు వినుకొండలో సీఎం చంద్రబాబు పర్యటన

వినుకొండ, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా వినుకొండలో సీఎం చంద్రబాబు శనివారం పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 12.40 గంటలకు వినుకొండకు చేరుకుంటారు. పట్టణంలోని ఎన్నెస్పీ మైదానంలో నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. స్వచ్ఛరథాలను ప్రారంభించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. మధ్యాహ్నం 3.05 గంటలకు తెదేపా కార్యకర్తలతో సమావేశమవుతారు. 4.35 గంటలకు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను పరిశీలిస్తారు. తిరిగి 5.15 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి ఉండవల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

## పలు జిల్లాలకు వర్ష సూచన

ఈనాడు, విశాఖపట్నం: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం స్థిరంగా కొనసాగుతోంది. దీని ప్రభావంతో శనివారంలోగా అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతుందని అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శని, ఆదివారాల్లో వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడొచ్చని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రాష్ట్రంలో ఎండ తీవ్రత పెరుగుతోంది. పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి.

## లాసెట్-26కు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీ పీజీ లాసెట్-26కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లాసెట్ కన్వీనర్, మహిళా వర్సిటీ న్యాయవిభాగం ఆచార్యులు సీతాకుమారి తెలిపారు. 3, 5 సంవత్సరాల ఎల్ఎల్‌బీ, రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు అభ్యర్థులు వచ్చేనెల 12లోపు దరఖాస్తు చేసుకోవాలని, అపరాధ రుసుముతో మార్చి 28 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మే 4న ప్రవేశ పరీక్ష ఉంటుందని, వివరాలకు https://cets.apsche.ap.gov.in/ వెబ్‌సైట్‌ను పరిశీలించాలని ఆమె సూచించారు.

# నాడు నీరుగార్చి.. నేడు నిగ్గుతేల్చి..

**● సుబ్రహ్మణ్యం హత్యకేసులో దాచేసిన 'అనంత' నిజాలు**

అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గ అలియాస్ రోజా

ఈనాడు, కాకినాడ: కాకినాడకు చెందిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యాన్ని హత్యచేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన కేసు విచారణను వైకాపా హయాంలో పోలీసులు ఉద్దేశపూర్వకంగానే నీరుగార్చారు. ప్రధాన నిందితుడు, వైకాపా ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ (అనంతబాబు), ఆయన భార్య లక్ష్మీదుర్గ అలియాస్ రోజాపై ఉన్న ఆధారాలు బయటపడకుండా చేశారు. హత్యలో ఇతరుల ప్రమేయం, కేసు నిరూపణకు సాంకేతిక సాక్ష్యాలను సేకరించలేదు. తాజాగా సిట్ విచారణలో ఇవన్నీ వెలుగులోకి వచ్చాయి. అప్పటి సీసీటీవీ ఫుటేజీలను సేకరించి విశ్లేషించారు. రెండో నిందితురాలిగా అనంతబాబు భార్యను చేర్చి కేసులు నమోదు చేశారు.

### కేసు తారుమారు చేయాలని..

2022 మే 19 రాత్రి పదిగంటల సమయంలో ఎమ్మెల్సీ అనంతబాబు తన దగ్గర డ్రైవర్‌గా పనిచేసి మానేసిన సుబ్రహ్మణ్యాన్ని కారులో తీసుకువెళ్లి తీవ్రంగా కొట్టి చంపారు. తొలుత రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని పన్నాగం పన్ని మృతుని తల్లిదండ్రులకూ అదే చెప్పారు. సుబ్రహ్మణ్యం ఒంటిపై గాయాలు చూసి ఇది హత్యేనని వారు నిలదీయడం, ఎస్సీ సంఘాల ఆందోళనలతో సర్పవరం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేశారు. సాక్షుల విచారణ, శరీరంపై 31 గాయాలు, అంతర్గతంగా మరో మూడు తీవ్ర గాయాలున్నట్లు పంచనామా నివేదిక ఉన్నా.. తానే హత్య చేశానని అనంతబాబు ఒప్పుకొంటే తప్ప కేసు నమోదు చేయలేదు. ఎమ్మెల్సీకి ఇంకొందరు సాయం చేశారని, వారినీ అరెస్టు చేయాలని సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు ఫిర్యాదుచేసినా పోలీసులు పట్టించుకోలేదు.

### సీసీటీవీ ఫుటేజీలు మాయం

హత్య జరిగిన మూడు రోజులకు గానీ కేసు నమోదుచేయలేదు. అప్పటికే అనంతబాబు నివాసముండే శంకర్ టవర్స్ అపార్ట్‌మెంట్‌లో కొన్ని సీసీటీవీ ఫుటేజీలను మాయం చేశారు.

★ గతంలో వివిధ ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల నుంచి 60 ఫుటేజీలు సేకరించారు. 18 మాత్రమే.. అవీ విజయవాడలోని ప్రాంతీయ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. దృశ్యాలు నాణ్యంగా లేకపోవడం, చీకటిగా ఉండడంతో పూర్తిస్థాయిలో విశ్లేషించలేమని, కొంత సమాచారమే ఇవ్వగలమని వారు తెలిపారు. ఆధునిక పరికరాలున్న సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపకుండా పోలీసులు నాన్చారు.

★ కేసు విచారణ, నిరూపణకు అవసరమైన సెల్ టవర్ డంప్‌లు, సీడీఆర్‌లు తీసుకోలేదు. లోపభూయిష్టంగా ఛార్జిషీట్ వేశారు.

### వందల గంటల వీడియోలు వడబోస్తే..

కీలకమైన సీసీటీవీ ఫుటేజీలను సిట్ సేకరించింది. హత్యకు ముందు, తర్వాతి రోజుల దృశ్యాలన్నీ వందల గంటలుండగా నిశితంగా పరిశీలించి హైదరాబాద్, చెన్నై సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అనంతబాబు, ఆయన భార్య కలిసి హత్య జరిగిన ప్రదేశం, అనంతరం అపార్ట్‌మెంట్‌లో ఉన్నట్లు శాస్త్రీయ నివేదిక ఇచ్చింది.

### ఫోరెన్సిక్ అధికారులు ఏం చెప్పారంటే..

★ సుబ్రహ్మణ్యం శరీరంపై చీలికలు, దెబ్బలున్నాయి. రెండు మూడు బలమైన వస్తువులతో దాడి చేశారు.
★ భుజం దగ్గర చేతి గోళ్ల రక్కులున్నాయి.
★ హత్యలో ఇద్దరు ముగ్గురు పాల్గొనే అవకాశం ఉంది.
★ తీవ్రగాయాలు, షాక్, భయం, ఒత్తిడి కలిసి మరణానికి దారితీసి ఉండొచ్చు.

### ఆది నుంచి నిర్లక్ష్యమే

సుబ్రహ్మణ్యం హత్యకేసులో అప్పటి పోలీసులు ఆది నుంచి నిర్లక్ష్యంగానే వ్యవహరించారు. సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, డీఎస్పీ భీమారావు, సీఐ మురళీకృష్ణలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనే అంశం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. అప్పటి ఎస్పీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 'ఎమ్మెల్సీ అనంతబాబు గారు క్షణికావేశంలో సుబ్రహ్మణ్యాన్ని నెట్టడం వల్ల అపార్ట్‌మెంట్ డ్రైనేజీలో పడడంతో తలకు ఇనుపగ్రిల్ తగిలి చనిపోయాడు' అని నమ్మబలికే ప్రయత్నం చేశారు. మృతుని శరీరంపై గాయాలు ఎక్కువగా ఉండడంతో కుటుంబసభ్యులు, దళిత సంఘాల ఆందోళనలతో హత్యకేసుగా మార్చారు. ఇప్పుడు వాళ్లంతా చిక్కుల్లో పడ్డారు.

ప్లకార్డులతో ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, గ్రామస్థులు

## భారతి సిమెంట్ పరిశ్రమ వద్ద కాంట్రాక్టు ఉద్యోగులు, రైతుల ధర్నా

**న్యాయం చేయకపోతే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక**

కమలాపురం, న్యూస్‌టుడే: భారతి సిమెంట్ పరిశ్రమ కోసం భూములు కోల్పోయిన రైతులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం న్యాయం చేయకపోతే సహించమని.. ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని గ్రామస్థులతోపాటు కాంట్రాక్ట్ ఉద్యోగులు హెచ్చరించారు. వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం మండలం నల్లింగాయపల్లె వద్ద ఉన్న భారతి సిమెంట్ పరిశ్రమ ఎదుట శుక్రవారం వారంతా ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములు కోల్పోయిన బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన వారికి డిపాజిట్ డబ్బులు ఇవ్వాలని.. దత్తత గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని ప్లకార్డులతో నినాదాలు చేశారు. నియోజకవర్గ తెదేపా నాయకులు మద్దతు తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్మికులు, రైతుల ఆందోళన కొనసాగింది. 2016 నుంచి 2025 వరకు పలు మార్లు ధర్నా చేసి పరిశ్రమ యాజమాన్యానికి వినతిపత్రాలు ఇచ్చినా సమస్యలు పరిష్కరించలేదని వాపోయారు. కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని యాజమాన్యానికి ఇటీవల డిమాండ్ నోటీసు ఇచ్చామని పరిష్కరించకపోగా పది మంది కాంట్రాక్టు ఉద్యోగులను సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు వైకాపా నాయకులు పరిశ్రమ యాజమాన్యానికి మద్దతుగా పరిశ్రమలోనికి వెళ్లేందుకు యత్నించగా కార్మికులు, రైతులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు జోక్యం చేసుకుని వారిని బయటకు పంపడంతో వ్యవహారం సద్దుమణిగింది. సమాచారం అందుకున్న పరిశ్రమ డైరెక్టర్ జేజే రెడ్డి అక్కడికి చేరుకుని కాంట్రాక్టు కార్మికులు, రైతులతో మాట్లాడారు. వినతిపత్రం స్వీకరించారు. పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో పరిశ్రమ మేనేజర్ భార్గవరెడ్డి. మండల కన్వీనర్లు రాఘవరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, గంగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మల్లారెడ్డి, మాజీ సర్పంచి బోగాది, నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు వేదికగా అమరావతి

**● 2వ అఖిల భారత పోలీస్ సౌత్‌జోన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభంలో హోంమంత్రి అనిత**

క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న జట్ల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న హోంమంత్రి వంగలపూడి అనిత. చిత్రంలో డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, క్రీడల విభాగం ఐజీ కేవీ మోహన్‌రావు

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు వేదికగా నిలుస్తుందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. రాజధానిలో నిర్మించబోయే క్రీడా నగరం (స్పోర్ట్స్ సిటీ) వీటన్నింటికీ ప్రధాన కేంద్రం కానుందని పేర్కొన్నారు. 2వ అఖిల భారత పోలీస్ సౌత్‌జోన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్ మైదానంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనిత మాట్లాడుతూ.. నిత్యం శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో తలమునకలయ్యే పోలీసు, భద్రతా బలగాల సిబ్బందిలో క్రీడాస్ఫూర్తిని చాటడానికి, శారీరక, మానసిక ఉల్లాసానికి ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మహిళా పోలీసులకు కూడా ఇదే తరహాలో ప్రత్యేకంగా స్పోర్ట్స్‌మీట్ ఏర్పాటు చేయాలని డీజీపీకి సూచించారు. అనంతరం డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ.. పోలీసు దళాల ఐక్యత, క్రమశిక్షణకు ప్రతీకగా ఈ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ నిలుస్తుందన్నారు. ఈ పోటీలకు ఆతిథ్యమివ్వడం ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖకు గొప్ప గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొనబోయే జట్ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. కార్యక్రమంలో శాంతిభద్రతల విభాగం అదనపు డీజీ మధుసూదనరెడ్డి, క్రీడల విభాగం ఐజీ కేవీ మోహన్‌రావు, డీఐజీ అన్బురాజన్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

### మొత్తం 10 జట్లు.. 5 రోజులు పోటీలు

★ ఈ క్రికెట్ పోటీల్లో మొత్తం 10 జట్లు పాల్గొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవుల పోలీసు జట్లు, ఎన్ఎస్‌జీ, ఐటీబీపీ విభాగాలకు చెందిన జట్లు తలపడనున్నాయి. మూలపాడులోని ఏసీఏ మైదానంలో ఈ నెల 24 వరకూ మొత్తం 5 రోజుల పాటు ఈ పోటీలు కొనసాగనున్నాయి.

★ తొలి రోజైన శుక్రవారం ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ జట్ల మధ్య జరిగిన మొదటి మ్యాచ్‌లో అండమాన్ నికోబార్.. కర్ణాటక, ఐటీబీపీ జట్ల మధ్య జరిగిన రెండో మ్యాచ్‌లో కర్ణాటక జట్లు గెలుపొందాయి.

## ఎవరికీ బర్డ్ ఫ్లూ సోకలేదు

**● 54 నమూనాల్లోనూ నెగెటివ్ ఫలితమే**
**● వైద్యారోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడి**

ఈనాడు, అమరావతి: చిత్తూరు, అన్నమయ్య జిల్లాలతోపాటు రాష్ట్రంలో ఎక్కడా మనుషులకు బర్డ్ ఫ్లూ సోకలేదని వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు. చిత్తూరు జిల్లాలో ఓ యువకుడికి బర్డ్ ఫ్లూ సోకిందనే ప్రచారం వాస్తవం కాదని, ఎవరూ ఆందోళన చెందొద్దని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆ వ్యక్తితో పాటు అనుమానిత లక్షణాలున్న 54 మంది నమూనాలను తిరుపతిలోని స్విమ్స్ వైరాలజీ ల్యాబ్‌లో పరీక్షిస్తే అన్నీ నెగెటివ్ అని ఫలితం వచ్చిందని వెల్లడించారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో కోళ్లకు వచ్చిన బర్డ్ ఫ్లూ మనుషులకు రాకుండా చర్యలు చేపట్టామన్నారు. ప్రభావిత ప్రాంతాల్లోని కోళ్ల ఫారాల్లో పనిచేసేవారికి మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ముందస్తుగా చిత్తూరు, మదనపల్లె ఆసుపత్రుల్లో ప్రత్యేక పడకలు సిద్ధం చేశామన్నారు. సరైన రీతిలో ఉడికించి వండిన కోడి మాంసం, గుడ్లు తినడం సురక్షితమేనని కమిషనర్ తెలిపారు.

(c) eenadu

## పదో తరగతి విద్యార్థులారా!

### మీ సందేహాలు నివృత్తి చేసుకోండి..

- ఈనాడు- జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫోన్ ఇన్
- ఆదివారం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య

చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షల సమయంలో ఎలా ఉండాలి? ఏయే పాఠ్యాంశాలపై పట్టు సాధించాలి? ప్రణాళికలు ఎలా సిద్ధం చేసుకోవాలి. ఇలాంటి అనుమానాలు, సబ్జెక్టులపై సందేహాలు నివృత్తి చేసుకోవడానికి 'ఈనాడు-జిల్లా విద్యాశాఖ' సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం (22వ తేదీన) ఫోన్ ఇన్ కార్యక్రమం జరగనుంది. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య ఈ కింద ఇచ్చిన ఫోన్ నంబర్లలో ఆయా సబ్జెక్టుల్లో నిపుణులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారు. మీ సందేహాలను ఫోన్ ద్వారా తెలియజేస్తే సమాధానాలు ఇస్తారు. ఎలాంటి ఆహారం తీసుకోవాలి.. ఒత్తిడి ఎలా జయించాలో చెప్పడానికి మానసిక, న్యూట్రిషియన్ సైతం అందుబాటులో ఉంటారు.

| సబ్జెక్టు | ఉపాధ్యాయుడు | నంబరు |
|---|---|---|
| తెలుగు | పాపయ్య | 9553706049 |
| హిందీ | చిట్టి | 7569515689 |
| ఆంగ్లం | జయకుమార్ | 9440269084 |
| గణితం | అరుణోదయప్రసాద్ | 9059593071 |
| భౌతికశాస్త్రం | షమీర్‌ఖాన్ | 9985710683 |
| జీవశాస్త్రం | శివలింగం | 9441401727 |
| సాంఘికశాస్త్రం | కృష్ణవేణి | 7799087211 |

హేమలత, న్యూట్రిషియన్, మానసిక నిపుణులు: 94900 28939




## తలసరి పైపైకి.. జీడీపీ ఎగబాకి

**వ్యవసాయ, పరిశ్రమ రంగాల్లో పురోగతి**

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీపీ) మంచి వృద్ధి రేటు నమోదైంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 42,276 కోట్లున్న ఆదాయం.. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో రూ. 49,303 కోట్లకు చేరింది. వృద్ధిరేటు 11.68 నుంచి 16.62 శాతానికి ఎగబాకింది. రాష్ట్రంలో చిత్తూరు జిల్లా 20 నుంచి 17కు పెరిగింది. రాష్ట్రానికి జిల్లా వాటా 2.66 శాతం నుంచి 2.88 శాతానికి పెరిగింది.

**తలసరి ఆదాయం..**

జిల్లా తలసరి ఆదాయం గత ఆర్థికంతో పోలిస్తే 10.89 నుంచి 16.38 శాతానికి వృద్ధి రేటు పెరిగింది. ఆదాయం 2,16,609 నుంచి రూ. 2,52,077కి పెరగడంతో ర్యాంకు 20 నుంచి 18కి ఎగబాకింది.

**వ్యవసాయ రంగంలో..**

గతేడాదితో పోలిస్తే ఈ రంగంలో జిల్లా ఆదాయం పెరిగి రాష్ట్రంలో ర్యాంకు కూడా 17 నుంచి 15కు ఎగబాకింది. రాష్ట్రానికి జిల్లా వాటా మాత్రం స్థిరంగా ఉంది.

**సేవా రంగంలో నిలకడగా..**

గతేడాది సేవా రంగంలో రూ. 16,654 కోట్ల ఆదాయంతో మన జిల్లా రాష్ట్రంలో 17వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది 2.69 శాతం వృద్ధిరేటుతో రూ. 18,875 కోట్లకు ఆదాయం పెరగగా.. 17వ ర్యాంకునే నిలబెట్టుకుంది.

**పరిశ్రమలు**

పరిశ్రమల రంగంలో జిల్లా పురోగతి సాధిస్తోంది. 22 నుంచి 14కు మన జిల్లా ర్యాంకు ఎగబాకింది. గత ఆర్థికంలో రూ. 6,842 కోట్లున్న ఆదాయం రూ. 9,760 కోట్లకు పెరిగి, వృద్ధి రేటు 8.62 నుంచి 42.65 శాతం సాధించింది. రాష్ట్రానికి జిల్లా వాటా 1.95 నుంచి 2.54 శాతానికి చేరింది.

## మఠం ఆస్తులు.. చేసెయ్ ఖతం

- హథీ రాంబావాజీ భూములపై కన్నేసిన భూబకాసురులు
- తిరుపతి సహా ఇతర రాష్ట్రాల్లోనూ అన్యాక్రాంతం

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: ఏడు కొండల వాడికి పరమ భక్తుడు.. స్వామివారితో కలిసి పాచికలాడిన దివ్య జీవి హథీ రాంబావాజీ. ఆయన పేరిట వెలసిన మఠానికి భక్తులు సమర్పించిన వేల కోట్ల రూపాయల ఆస్తులు ఇప్పుడు అన్యాక్రాంతమవుతున్నాయి. తిరుపతి నడిబొడ్డు నుంచి ముంబయి మహా నగరం వరకు మఠం భూములు, భవనాలు ఆక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. కొందరు నకిలీ పత్రాలు సృష్టించి మఠం ఆస్తులను భోంచేస్తుంటే, వ్యవస్థలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి.

ఇటీవల తమిళనాడులోని కడలూరులో ఇటీవల రూ.75 కోట్ల విలువైన ఆస్తి, ఆరు ఎకరాల మఠం భూమిని స్వాధీనం చేసుకున్న తరువాతనే, మిగతా వాటి వ్యవహారంలో కూటమి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని బావాజీ భక్తులు కోరుతున్నారు.

మఠం స్థలంలో వెలుస్తున్న నిర్మాణాలు

### ఇతర రాష్ట్రాల్లోనూ దోపిడీ పర్వం

- ముంబయి నగరంలో మఠానికి సుమారు 120 ఎకరాల భూమి ఉంది, దీని విలువ రూ.కోట్లలో ఉంటుంది. ఓ నకిలీ మఠం అక్కడి భవనాల నుంచి నెలనెలా రూ.కోట్ల అద్దె వసూలు చేస్తూ స్వాహా చేస్తున్నారని గతేడాది ఆక్టోబరులో పోలీసులకు ఫిర్యాదు వచ్చింది. నేటికి ఎలాంటి చర్యలు లేవు.
- చెన్నైలోని రాయపేటలో రూ.కోట్ల విలువైన భూమిలో ఒక ప్రైవేటు పాఠశాల నడుస్తోంది. పిల్లయార్ కోయిల్ స్ట్రీట్‌లోని భవనాల నుంచి వస్తున్న అద్దెలు మఠం బ్యాంకు ఖాతాకు చేరడం లేదు.

### హరి జవహర్‌లాల్‌పైనే ఆశలు..

గతంలో మఠం కస్టోడియన్‌గా వ్యవహరించిన హరి జవహర్‌లాల్ ప్రస్తుతం దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. మఠం ఆస్తులు, అక్కడ జరుగుతున్న లోటుపాట్లపై ఆయనకు పూర్తి అవగాహన ఉంది. ఆయన నేతృత్వంలో లేదా విశ్రాంత న్యాయమూర్తితో ఒక కమిటీని ఏర్పాటు చేసి, రికార్డులను ప్రక్షాళన చేయాలని భక్తులు కోరుతున్నారు.

### తిరుపతి చుట్టూ 'చెర'..

తిరుపతి నగరంతో పాటు రూరల్ పరిధిలోని తుమ్మలగుంట, పేరూరు, పుదిపట్ల, అవిలాల, తిరుచానూరు ప్రాంతాల్లో దాదాపు 1,300 ఎకరాలు ఇతరుల చేతుల్లో ఉన్నాయి. ఇవి రిజిస్ట్రేషన్లకు వీలులేని '22ఏ' నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ, విద్యుత్ బిల్లులు, ఇంటి పన్నుల పేరుతో కొందరు నివాసాలు ఏర్పాటు చేసుకుని ఆక్రమణల్ని అనుభవిస్తున్నారు. నగరంలోని అనంత వీధి, పాత హుజూరు ఆఫీసు, మంచినీళ్లకుంట వంటి కీలక ప్రాంతాల్లోని భవనాలకు నామమాత్రపు అద్దెలు కూడా చెల్లించడం లేదని తెలుస్తోంది. సుమారు రూ.10 కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయి. అవిలాల సమీపంలోని 317 ఎకరాలను తమ సొంతం చేసుకునేందుకు కొందరు రాజకీయ పలుకుబడితో ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. మఠం నిర్వాహకుల పూర్తిస్థాయి అధికారులు లేకపోవడం పెద్ద శాపంగా మారింది. మరోవైపు గతంలో మహంతుగా ఉన్న అర్జునదాస్ మళ్లీ పగ్గాలు చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

## రాత్రిళ్లు.. మట్టి తోడేళ్ల చప్పుళ్లు

- రేణిగుంట మండలంలో అక్రమార్కుల తవ్వకాలు
- నిత్యం రూ.10 లక్షల ప్రకృతి సంపద మాయం

జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న రేణిగుంటలో వైకాపా హయాంలో ఆ పార్టీ నేతల దోపిడీ అంతా ఇంతా కాదు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి ప్లాట్లు వేయడం, పేద, మధ్య తరగతి ప్రజలకు పంచాయతీ అనుమతితో స్థలాలు ఇప్పించడం, ప్రకృతి సంపదను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. ఇప్పుడు కొందరు తెదేపా నేతలు ఆ బాటలోనే పయనిస్తున్నారు. ఫ్యాను పార్టీ నుంచి చేరిన నాయకులతో మిలాఖత్ అవ్వడం.. లేదంటే తెలుగుదేశం నేతలే స్వయంగా దందాలకు తెర తీయడం జరుగుతోంది. దాంతో కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని క్షేత్రస్థాయిలోని శ్రేణులు వాపోతున్నా పట్టించుకోవడం లేదు. ఇప్పటికే మల్లెమడుగు రిజర్వాయర్ వెనుక ఉన్న కొండలను కొందరు కొల్లగొడుతుండగా ఆ ప్రాంతానికి సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఎర్రమట్టిని ఇప్పుడు కొందరు కేటుగాళ్లు తరలిస్తున్నారు.

**ఈనాడు- తిరుపతి, న్యూస్‌టుడే, రేణిగుంట:**

■ అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన ప్రాంతం

■ తవ్వకాలకు సిద్ధంగా ఉన్న యంత్రం

**పొక్లెయిన్లు, టిప్పర్లతో అలుపెరగకుండా..** మల్లెమడుగు జలాశయం వెనుక ఉన్న 10 ఎకరాల్లో ప్రస్తుతం మట్టి తవ్వకాలు చేస్తున్నారు. ఇక్కడ కూడా రాత్రిళ్లే అక్రమ రవాణాకు తెరలేపారు. ఇందులో స్థానిక నేతలే కీలక భూమిక పోషిస్తున్నారు. రాత్రయితే నాలుగైదు పొక్లెయిన్లు, హిటాచీలు, పదుల కొద్ది టిప్పర్లు అక్కడ వాలిపోతున్నాయి. తిరిగి ఉదయానికి వాహనాలను రేణిగుంట, పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ చేస్తున్నారు. పొక్లెయిన్లు మాత్రం అదే ప్రాంతంలో ఉంచుతున్నారు. 10 రోజులుగా ఇదే తంతు. తవ్విన మట్టిని ప్రధానంగా తిరుపతికి తరలిస్తున్నారు. వెంచర్ల నిర్వాహకులు లే అవుట్‌ను చదును చేయడం, ఎత్తు పెంచేందుకు దీన్ని ఉపయోగిస్తున్నారు. టిప్పర్ మట్టిని రూ.20వేలకు విక్రయిస్తున్నారు. ప్రతిరోజూ కనీసం 50 వాహనాల మట్టి తరలిస్తున్నారు. ఈలెక్కన మట్టి మాఫియా నిత్యం రూ.10 లక్షల విలువైన ప్రకృతి సంపదను కొల్లగొడుతోంది.

### అభ్యంతరం చెబితే కేసులు పెడతామంటూ

స్థానికులు ఎవరైనా అక్రమ రవాణాకు అభ్యంతరం తెలిపితే కేసులు పెడతామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో ఎందుకు వచ్చిన గొడవలే అని వారు మిన్నకుండిపోతున్నారు. కడప- తిరుపతి మార్గంలో రోజూ అధిక లోడ్‌తో టిప్పర్లు హల్‌చల్ చేస్తుండటంతో ఆ ప్రాంతమంతా దుమ్ము పేరుకుపోతోంది. ఇప్పటికే అధ్వానంగా ఉన్న రోడ్డు మరింత ఛిద్రమవుతోంది. దుకాణదారులు కూడా వ్యాపారాలు చేసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నిద్ర నటిస్తున్న గనులు, రెవెన్యూ అధికారులు

జాతీయ రహదారికి సమీపంలోనే నిత్యం అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు గండి పడుతున్నా అలసత్వంతో ఉన్నారు. అదే అనుమతులు తీసుకుంటే సర్కార్‌కు సీనరేజీ, డెడ్‌రెంట్ రూపంలో ఆదాయం వచ్చేది. దీనికితోడు పర్మిట్లు చెల్లించాలి. ఇవేవీ లేకుండానే అక్రమార్కులు మట్టి తరలిస్తున్నారు. గనులు, రెవెన్యూ శాఖ యంత్రాంగానికి వీటి గురించి తెలిసినా నిద్ర నటిస్తున్నారు.

## సర్వేశ్వరా.. జయమంగళం

**ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు**

సంకల్ప పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముత్యపు కవచాలతో ముస్తాబైన ఉత్సవర్లు.. వేదపండితుల మంత్రఘోష, ఓం నమఃశివాయ. హరహర మహాదేవ అంటూ భక్తుల జయజయ ధ్వానాల మధ్య ధ్వజావరోహణ ఘట్టం ఆద్యంతం ఆగమోక్తంగా జరిగింది. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం విశేష రీతిలో ముస్తాబైన ఉత్సవమూర్తులను ధ్వజస్తంభం వద్దకు తీసుకువచ్చారు. ధ్వజావరోహణ క్రతువును ఆలయ అనువంశిక ప్రధాన దీక్షా గురుకుల్ స్వామినాథన్ ప్రారంభించారు. ధ్వజావరోహణం సందర్భంగా ధ్వజస్తంభం మీదకు అధిరోహించిన వృషభ ధ్వజ సంకేతం కల్గిన దవళ వస్త్రాన్ని, భక్తులు సమర్పించిన చీరలను ఆగమోక్తంగా కిందకు దించారు. ధ్వజ స్తంభ పీఠానికి ప్రత్యేక అభిషేకాలు జరిపి ధూప, దీప, నివేదనలు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

ముత్యాల కవచంతో సోమస్కందమూర్తికి విశేష అలంకరణ

కొడి వస్త్రాలను కిందకు దించుతున్న అర్చకులు

## పని చేయని కిట్లు.. ఆధార్ నవీకరణకు ఇక్కట్లు

**సచివాలయాల్లో సక్రమంగా అందని సేవలు**

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: ఐదేళ్లు పైబడిన, 15 ఏళ్లు నిండిన పిల్లల ఆధార్ నవీకరణ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇందుకోసం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలను నిర్వహించారు. తర్వాత ఎంపిక చేసిన గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ కిట్లను ఏర్పాటు చేసి పిల్లలకు ఉచితంగా ఆధార్ నవీకరణ చేపట్టారు. ఆయా కేంద్రాలకు పిల్లలను తీసుకెళ్తున్న వారికి నిరాశే మిగులుతోంది. కిట్లు సరిగా పని చేయకపోవడం, సిబ్బంది స్పందించకపోవడంతో చాలామంది ప్రైవేటు మీసేవ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు.

- పట్టణ ప్రాంతాల్లో 10-15 సచివాలయాలకు ఒక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలాల్లో ఒకట్రెండు సచివాలయాల్లోనూ ఆధార్ కిట్లు ఉండటం లేదు. కొన్నిచోట్ల ఉన్నా పని చేయడం లేదు. కొన్ని కేంద్రాల్లో వినియోగించకుండా మూలనపడేశారు. ఫలితంగా సచివాలయాల్లో ఆధార్ నవీకరణ ప్రక్రియ మొక్కుబడిగా జరుగుతోంది. వారంలో ఒకరిద్దరి ఆధార్ నవీకరణ కూడా చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు.

### ప్రైవేటు కేంద్రాల దోపిడీ

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ నవీకరణ ప్రక్రియ సరిగా జరగకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేటు ఆధార్ కేంద్రాలకు తీసుకెళ్తున్నారు. అక్కడ ఒక్కరికి రూ.100-రూ.200 వరకు వసూలు చేస్తున్నారు. మాండేటరీ బయోమెట్రిక్ ఆధార్ (ఏబీయూ) ప్రైవేటు ఆధార్ కేంద్రాల వారికి కాసులు కురిపిస్తోంది. గత్యంతరం లేక వారు అడిగినంత ఇవ్వాల్సిన పరిస్థితి. జిల్లా పాలనాధికారులు, గ్రామ, వార్డు సచివాలయాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని కిట్లను ఉపయోగంలోకి తెచ్చి ఆధార్ నవీకరణ క్రమంగా జరిగేలా చూడాలని కోరుతున్నారు.

### లక్ష్యానికి దూరంగా..

చిత్తూరు నియోజకవర్గంలో నవీకరణ లక్ష్యం 7,492 కాగా.. ఇప్పటివరకు 1264 మాత్రమే పూర్తయ్యిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. జీడీ నెల్లూరు నియోజకవర్గ పరిధిలో 10,451 లక్ష్యం కాగా.. ఇంకా 8,882 నవీకరణలు పెండింగ్‌లో ఉన్నాయి. పూతలపట్టు, నగరి పరిధిలో ఇంకా 16,356 నవీకరించాల్సి ఉంది.

## విత్తన కర్మాగారం.. రైతన్నకు దూరం

**ప్రశ్నార్థకంగా ఏపీ సీడ్స్ మనుగడ**

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన విత్తనాభివృద్ధి (ఏపీసీడ్స్) సంస్థ వెలవెలబోతోంది. రబీ సీజన్ ప్రారంభం నుంచి ఇదే పరిస్థితి. రబీలో విత్తనాల కోసం, పంట ఉత్పత్తులు చేతికందాక ఎప్పుడూ సందడిగా ఉండేది. దాదాపు నాలుగు నెలలుగా రైతులు ఈ సంస్థ వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేకుండా పోయింది. ఇలా రెండు, మూడేళ్లు గడిస్తే చివరకు ఏపీసీడ్స్ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదముంది. ప్రత్యామ్నాయం వైపు అడుగులు వేయాల్సిన సమయం వచ్చింది.

**మార్పునకు తగ్గట్టుగా అడుగులు..:** రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం 1977లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్రంగా ఈ సంస్థను ఏర్పాటు చేసింది. సంస్థ పరంగా ఉన్న వాటాదారులకు ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలు అందజేయడం, పంటలు పండించాక వాటిని కొనుగోలు చేయడం ఏపీసీడ్స్ ప్రధాన భూమిక. అలా వచ్చిన విత్తనాలను శుద్ధి చేసి రైతులకు విక్రయిస్తూ వస్తోంది.

### జొన్నల నుంచి వరికి మారి

సంస్థ ప్రారంభం నుంచి జొన్న విత్తనాలను బైబ్యాక్‌లో ఇస్తూ సంస్థ ఎంతో పురోభివృద్ధి పయనించింది. తెగుళ్ల బెడదతో పాతికేళ్లకు పరిస్థితి అధ్వానంగా మారిపోయింది. ప్రత్యామ్నాయంగా వరి విత్తనాలు పంపిణీ, మళ్లీ వాటిని వాటాదారులైన రైతుల నుంచి కొనుగోలు చేయడం, శుద్ధి చేసి రైతులకు సాధారణ విక్రయాల ద్వారా అందుబాటులోనికి తీసుకువస్తూ వచ్చింది. దాదాపు 35 ఏళ్లు ఇలా నడిచింది.

### తెలంగాణ సంస్థల ఆధిపత్యం

కరోనాలో వరి వంగడాల విక్రయాలపై పూర్తిగా దెబ్బపడింది. భారీగా విత్తన నిల్వలతో ఏపీసీడ్స్‌కి తీవ్రస్థాయిలో నష్టాలు వచ్చాయి. అప్పటి నుంచి వరి వంగడాలు ఏటా మిగిలిపోవడం, నష్టాలు రావటం పరిపాటిగా మారింది. తెలంగాణ ప్రైవేటు విత్తన కంపెనీల ధాటికి తట్టుకోలేక గతేడాది రబీ సీజన్‌లో ఒక్క ధాన్యం గింజను కూడా వాటాదారులైన రైతులకు ఇవ్వలేని గడ్డు పరిస్థితికి చేరింది.

నిరుపయోగంగా ప్రాసెసింగ్ యంత్రాలు

### పచ్చిరొట్ట విత్తనాల వైపు

పొలాల్లో భూసారాన్ని పెంచే పచ్చిరొట్ట విత్తనాలకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఎక్కువ డిమాండ్ ఉంది. ఏటా ఏపీసీడ్స్ సంస్థ దాదాపు 60 నుంచి 70 వేల క్వింటాళ్లు టెండర్ల ద్వారా కొనుగోలు చేస్తోంది. వరికి ప్రత్యామ్నాయంగా జనుము, జీలుగలు బైబ్యాక్ పద్ధతిలో పంపిణీ చేయడం, పండించిన పంటను ప్రభుత్వ పరంగా కొనుగోలు చేసి తద్వారా వాటిని రైతులకు అందుబాటులోనికి తీసుకురావాలని ఇక్కడి అధికారులు నిర్ణయించారు. మరో నెలలో కసరత్తు పూర్తి చేసి బైబ్యాక్ విధానం రైతులకు విత్తనాలు పంపిణీ చేసే దిశగా ఏపీసీడ్స్ సిద్ధం కావాల్సి ఉంది.

## ఈ-పంట నమోదు గడువు పొడిగింపు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: రబీలో ఈ-పంట నమోదు గడువును ఈ నెల 25 వరకు పొడిగించినట్లు జిల్లా వ్యవసాయ శాఖ ఇన్‌ఛార్జి అధికారి వాసు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 84శాతం ఈ-పంట నమోదు పూర్తయిందని.. వంద శాతం నమోదుకు మండల వ్యవసాయాధికారులు, రైతుసేవా కేంద్రాల సహాయకులు దృష్టిసారించాలని కోరారు.


104FM Tirupati

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వానేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| కాలేజ స్టైల్ | సా॥ 5 - రా॥ 9 |
| ఈఎఫ్ఎమ్ సరాగాలు | రా॥ 9 - రా॥ 11 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 11 - తె॥ 5 |

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

8008555167, 9154991499

## ప్రజాపంపిణీ వ్యవస్థ.. ఖాళీలతో అవస్థ

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజాపంపిణీ వ్యవస్థ దయనీయంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా ఈ వ్యవస్థ గాడిన పడలేదు. అన్ని పోస్టులు ఖాళీగానే దర్శనమిస్తున్నాయి.

### సీఎస్‌డీటీ ఒక్కరుంటే ఒట్టు

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి పోస్టు కొన్నేళ్లుగా ఖాళీగా ఉండగా... ఏఎస్‌వోనే ఇన్‌ఛార్జి డీఎస్‌వోగా కొనసాగుతున్నారు. ఒక ఏఎస్‌వో పోస్టు ఖాళీనే. 28 మండలాల్లోనూ సీఎస్‌డీటీ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. మండల స్థాయిలో చౌక దుకాణాలు, పెట్రోల్ బంకులు, గ్యాస్ సిలిండర్ల సరఫరా ఏజెన్సీలు, నిత్యావసర సరకుల ధరల నియంత్రణ, బియ్యం పంపిణీని పర్యవేక్షిస్తూ లబ్ధిదారుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సిన బాధ్యత సీఎస్‌డీటీలదే. ఇంత కీలకమైన ఈ పోస్టుల ఖాళీలతో పాలన అధ్వానంగా మారింది.

**జిల్లా లెక్క ఇదీ..**

- బియ్యం కార్డులు: 5.47 లక్షలు
- చౌక దుకాణాలు: 1379
- పెట్రోలు బంకులు: 120
- గ్యాస్ సరఫరా ఏజెన్సీలు: 110

### వేతనాలిక్కడ.. ఉద్యోగం మరోచోట

61 సీఎస్‌డీటీ పోస్టులు 61 ఉండగా.. 30 మందే ఉన్నారు. వీరిలో ముగ్గురే పౌరసరఫరాల శాఖలో విధులు నిర్వహిస్తున్నారు. 27 మంది కలెక్టరేట్, ఆర్డీవో, కుప్పం కడ కార్యాలయాల్లో పనిచేస్తున్నారు. వీరికి వేతనం ఇక్కడ.. ఉద్యోగాలు మరోచోట చేస్తున్నారు.

### అటెండరు లేని శాఖ

ఏ శాఖను పరిశీలించినా.. ఆ శాఖ జిల్లా కార్యాలయంలో అటెండరు తప్పనిసరిగా ఉండాలి. పౌరసరఫరాల శాఖ జిల్లా కార్యాలయంలో కొన్ని నెలలుగా అటెండరు పోస్టు ఖాళీగా ఉంది. అధికారుల కొరతతో పర్యవేక్షణ కొరవడి పీడీఎస్ బియ్యం పక్కదారి పడుతోంది. అలసత్వం వల్ల నిరుపేదలకు బియ్యం అందే పరిస్థితి లేదు. గ్యాస్ సిలిండర్ల సరఫరా, పెట్రోల్ బంకుల్లో అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. పోస్టుల ఖాళీ విషయమై ఉన్నతాధికారులకు నివేదించామని డీఎస్వో శంకరన్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.


శుభస్వీకరణ

మా తల్లిగారు

శ్రీమతి అవినేని వనజాక్షి గారు

10.02.2026 మంగళవారం

స్వర్గస్తులైనారు.

కర్మక్రియలు

22.02.2026 వ తేది ఆదివారం ఉ.10.30గం॥లకు మా స్వగృహం నెం.20, టెంపుల్ టౌన్ విల్లాస్, రామతులసి కళ్యాణ మండపం రోడ్డు తిరుపతి నందు జరుగునని తెలియజేయడమైనది.

మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శోకతప్త హృదయాలతో...

కుమారులు: అవినేని ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్

అవినేని జయప్రకాష్, USA

కుమార్తె : డా॥ఎ.స్వర్ణలత మరియు కుటుంబసభ్యులు

కీ॥శే॥ అవినేని వనజాక్షి గారు

W/o.కీ॥శే॥ అవినేని జయరామా నాయుడు,

మరణం: 10.02.2026



(c) eenadu

సువర్ణముఖి నదీ తీరంలో శ్రీకాళహస్తీశ్వరాలయ విహంగ వీక్షణం

# 'పంచభూత' ప్రశస్తి.. శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరుని నిజరూప దర్శనం తెలియజేసే చిత్రం

నీరు, భూమి, వాయువు, అగ్ని, ఆకాశాలను పంచభూతాలుగా పిలుస్తారు. ఒక్కో అంశకు.. ఒక్కో శైవ క్షేత్రం మహిమాన్విత ప్రదేశాలుగా ఖ్యాతి గడించాయి. ఈ ఆలయాల శిల్పకళ, నిర్మాణ శైలి చాలా వరకు ఒకే విధంగా ఉంటాయి. వీటిల్లో నాలుగు తమిళనాడులో ఉంటే.. తెలుగు రాష్ట్రంలో ఉన్న ఏకైక పంచభూత క్షేత్రంగా శ్రీకాళహస్తి ఖ్యాతి గడించింది.

**పురాణ ప్రాభవం..:** పంచభూత క్షేత్రాలన్నీ పురాణ ప్రాభవాన్ని సంతరించుకున్నాయి. జంబుకేశ్వరంలో జల లింగం, కంచిలో పృథ్వీలింగం, తిరువణ్ణామలైలో అగ్నిలింగం, చిదంబరంలో ఆకాశలింగాలుగా పిలుస్తారు. ఇవన్నీ తమిళనాడులో అత్యంత ఖ్యాతి గడించిన శైవ క్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి.

**ప్రాణం ఉన్న శివలింగం..:** పంచభూతాల్లో అత్యంత అవశ్యమైనది వాయువు. వాయు సంబంధిత శివక్షేత్రంగా శ్రీకాళహస్తి ఎంతో ఖ్యాతి గడించింది. ఇక్కడున్న శివలింగాన్ని అర్చకులు కూడా తాకరు. అభిషేక సమయంలో శంఖువు ద్వారా పచ్చకర్పూర జలాన్ని శివలింగాన్ని తాకకుండా పైనుంచి అభిషేకిస్తారు. శివలింగానికి ఎలాంటి అలంకరణలు ఉండవు. అభిషేకం అయ్యాక ఒక మారేడు పత్రాన్ని మాత్రం అలంకరిస్తారు. అలంకరణలన్నీ ముందుగా ఉన్న కవచానికే. అందుకే దాన్ని అలంకార కవచంగా పిలుస్తుంటారు. శ్వాస తీసుకుంటే శివం.. శ్వాస నిలిచిపోతే శవం. ఇక్కడి ఆలయంలో శివయ్య ఉచ్ఛ్వాస, నిచ్ఛ్వాసలకు ప్రతీకగా స్వామి వారి పక్కనున్న దీప శిఖలు కదులుతుంటాయి. ఇక గర్భాలయంలో ఉన్న దీపాలన్నీ నిశ్చలంగా ఉండటం విశేషం. అందుకే ఇక్కడి ఆలయంలో ఉన్నది ప్రాణమున్న శివలింగంగా భక్తులచే విశేష పూజలు అందుకుంటున్నారు. వాయు సంబంధితం కావడంతో వాయు లింగేశ్వరాలయంగా ఖ్యాతి గడించింది. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

# చదువుల తల్లికి స్వర్ణ హారం

❖ 'కృష్ణదేవరాయ విద్యా, సాంస్కృతిక సంస్థ' సేవా ప్రస్థానం
❖ నేడు స్వర్ణోత్సవాలు

**ఈనాడు డిజిటల్, తిరుపతి:** చదువుకోవాలనే తపన ఉన్నా.. పేదరికం సంకెళ్లు వేస్తే ఆ విద్యార్థి ఆవేదన వర్ణనాతీతం. సరిగ్గా ఐదు దశాబ్దాల క్రితం.. తవణంపల్లె మండలం దిగువమాఘం గ్రామంలో తండ్రిని కోల్పోయి, చదువుకు దూరమైన ఓ బాలుడి కన్నీటిని చూసి చలించిపోయారు మాజీ మంత్రి గల్లా అరుణకుమారి. స్నేహితులు, తెలిసిన వారి దగ్గర వంద రూపాయలు సేకరించి ఆ విద్యార్థిని బడికి పంపి.. భవిష్యత్తును నిలబెట్టారు. నాడు నాటిన ఆ చిన్న విత్తనమే.. నేడు మహా వృక్షమైంది. వేలాది మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. అదే 'కృష్ణదేవరాయ విద్యా, సాంస్కృతిక సంస్థ'. నేడు స్వర్ణోత్సవాలు జరుపుకొంటోంది.

సంస్థకు గతేడాది విద్యార్థుల ఉపకార వేతనాల కోసం ఇస్తున్న రూ.50 లక్షల డిపాజిట్ చెక్కును ఆవిష్కరిస్తున్న వ్యవస్థాపకురాలు గల్లా అరుణకుమారి, అధ్యక్షురాలు రమాదేవి, సభ్యులు, అతిథులు

❖ ఏటా 240 మందికి పైగా విద్యార్థులు, క్రీడాకారులకు చేయూత
❖ ఇప్పటివరకు 3,540 మందికి ఉపకార వేతనాల అందజేత
❖ పంపిణీ చేసిన సాయం రూ.5 కోట్లు
❖ ఆర్థిక స్తోమత లేని మెరిట్ విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.25-50 వేల చొప్పున సాయం

### ఇవీ అర్హతలు..

గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, 90 శాతం పైగా మార్కులు సాధించి, ఆర్థికంగా వెనుకబడిన వారు ఈ ఉపకార వేతనాలకు అర్హులు. www.keca.org.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

### దాతలకు ఆహ్వానం

ఈ మహత్కార్యంలో భాగస్వాములు కావాలనుకునే దాతలు వెబ్‌సైట్ ద్వారా విరాళాలు అందించొచ్చు. ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుంది.

### గాంధీ జయంతి రోజు పండగలా..

ఏటా అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున ఉపకార వేతనాల పంపిణీ పండగలా నిర్వహిస్తారు. విద్యార్థులకు కేవలం చెక్కులిచ్చి పంపకుండా ప్రముఖులతో మోటివేషన్ తరగతులు నిర్వహిస్తారు. ప్రస్తుతం డాక్టర్ రమాదేవి అధ్యక్షతన, కార్యదర్శి మహదేవనాయుడు, సభ్యుల ఆధ్వర్యంలో పారదర్శకంగా విద్యార్థులను ఎంపిక చేస్తున్నారు. దాతల సహకారం, బ్యాంకు వడ్డీలతో ప్రస్తుతం సంస్థ రూ.12 కోట్ల కార్పస్ ఫండ్ కలిగి ఉంది. దీని ద్వారా వచ్చే వడ్డీ, ఏటా వచ్చే విరాళాలతో ఈ సేవా కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతోంది.

### రూ.100తో మొదలై..

యాభై ఏళ్ల క్రితం ఓ బాలుడి కోసం పాకెట్ మనీ పది రూపాయలకు తోడు మిత్రుల సాయంతో రూ.100 కూడబెట్టి పంపడంతో మొదలైన చిన్న ఆలోచనే నేడు ఈ సంస్థగా మారింది. మాకు పెళ్లయ్యాక కోయంబత్తూరు నుంచి మనీ ఆర్డర్ల ద్వారా, తర్వాత అమెరికాకు వెళ్లినప్పుడు అక్కడ కష్టించి పనిచేసి కూడబెట్టిన సొంత డబ్బుతో దీన్ని ఓ ట్రస్టుగా నిలబెట్టాం. ఈ స్వర్ణోత్సవాల వేళ మా అమ్మాయి(డా. రమాదేవి గొరినేని) ఈ బాధ్యతలను ముందుకు తీసుకెళ్తుండటం సంతోషంగా ఉంది.

**- గల్లా రామచంద్రనాయుడు, అరుణకుమారి, సంస్థ వ్యవస్థాపకులు**

బ్రహ్మంచౌదరికి జ్ఞాపిక అందిస్తున్న ఏఈవో రవీంద్రబాబు

# గణనాథుడి సేవలో కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్

**కాణిపాకం, న్యూస్‌టుడే:** శ్రీ వరసిద్ధి వినాయకస్వామిని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెళ్ల బ్రహ్మంచౌదరి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ ఏఈవో రవీంద్రబాబు, అర్చకులు రాజగోపురం వద్ద ఆయనకు స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శనానంతరం ఆలయ నాన్నామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ రవి పాల్గొన్నారు.

# నాణ్యమైన పురుగు మందులే విక్రయించండి

**చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే:** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందజేయాలని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) పీడీ సుబ్రహ్మణ్యేశ్వర రావు పేర్కొన్నారు. ఉద్యాన శాఖ శిక్షణ కేంద్రంలో శుక్రవారం ఎరువులు, పురుగు మందులు, విత్తన విక్రయ దుకాణాల డీలర్లకు సర్టిఫికెట్ కోర్సు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జిల్లా ఉద్యాన శాఖ డీడీ రామాంజనేయులు, జిల్లా వనరుల కేంద్రం డీడీ వాసు, ఏపీఎంఐపీ పీడీ రమణ, కోర్సు కో-ఆర్డినేటర్ విజయ చంద్రనాయుడు, డీలర్లు పాల్గొన్నారు.

# భక్తులకు అన్నదానం స్ఫూర్తిదాయకం

భవనాన్ని ప్రారంభించి హారతులిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్. చిత్రంలో ఎంపీ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్ తదితరులు

**కాణిపాకం, న్యూస్‌టుడే:** శ్రీవరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు ఉచిత అన్నదానం స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరు ఇలాంటి సేవలు చేయాలని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ తెలిపారు. కాణిపాకంలో నూతనంగా నిర్మించిన కాకతీయ కమ్మ నిత్యాన్నదాన ట్రస్టు భవనాన్ని శుక్రవారం ప్రారంభించి, ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. మాజీ ఉపరాష్ట్రపతి కుమార్తె, స్వర్ణ భారత్ ట్రస్టు ఛైర్‌పర్సన్ దీపా వెంకట్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెళ్ల బ్రహ్మంచౌదరి, ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు, కమ్మ సత్రం అధ్యక్షుడు కేసీ మధుసూదన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, తెదేపా మండలాధ్యక్షుడు జి.హరిబాబునాయుడు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

# ప్రశాంతంగా కోర్టు పోస్టుల భర్తీకి రాత పరీక్ష

### వెబ్‌సైట్‌లో పరీక్ష ఫలితాలు

**చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి శుక్రవారం స్థానిక పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్ష కేంద్రాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక పరిశీలించారు. రికార్డు అసిస్టెంట్ పోస్టుకు 179 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 169 మంది పరీక్షకు హాజరయ్యారు. ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ పోస్టుకు 136 మంది దరఖాస్తుదారులకు గాను 122 మంది హాజరయ్యారు. ఫలితాలు వెబ్‌సైట్‌లో chittoor.dcourts.gov.inలో అందుబాటులో ఉన్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ప్రతిభ ఆధారంగా ఒక పోస్టుకు నలుగురు చొప్పున రెండు పోస్టులకు ఎనిమిది మంది అభ్యర్థులను ఎంపిక చేశామని.. వీరికి మౌఖిక పరీక్ష ఉంటుందని ఆమె తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి భారతి, కోర్టు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం, యాదమరి మండలాలు అధ్వానం

**చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే:** విద్యుత్తు సేవలో ప్రజల సంతృప్తి శాతాన్ని పెంచాలి..సరఫరాలో అంతరాయాలు రాకూడదు..పనితీరులో మార్పు రాకపోతే చర్యలు తప్పవని ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ గురవయ్య(ఆపరేషన్ విభాగం) హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఆ శాఖ ఎస్ఈ కార్యాలయంలో చిత్తూరు అర్బన్ డివిజన్ ఇంజినీర్లతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ బంగారుపాళ్యం, యాదమరి మండలాలు విద్యుత్తు సేవల్లో ప్రజల సంతృప్తి శాతం చాలా అధ్వానంగా ఉంది.. సరఫరాలో అంతరాయాలు.. నియంత్రికల దగ్ధం మరింత ఎక్కువగా ఉందన్నారు. నెల రోజుల్లో మార్పు కనిపించకపోతే రికవరీతో పాటు శాఖాపరమైన చర్యలుంటాయన్నారు. ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్, సాంకేతిక ఈఈ మోహనమ్మ, అర్బన్ డివిజన్ ఈఈ మునిచంద్ర, ఈఈలు, డీఈఈలు, ఏఈఈలు, అధికారులు పాల్గొన్నారు.

# రేపు తెదేపా కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ

సమావేశంలో తెదేపా నాయకులు

**చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే:** చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి ఆదివారం భూమిపూజ నిర్వహిస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షణ్ముగరెడ్డి, సునీల్‌కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ బస్టాండు వెనక వైపు గల స్థలంలో ఉదయం 10.26 గంటలకు భూమిపూజ ఉంటుందన్నారు. కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, నాయకులు ధరణిప్రకాష్, వినోద్‌కుమార్, తులసి, వినోద్‌నాయుడు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**చిత్తూరు విద్య, న్యూస్‌టుడే:** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 25న చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎస్టీయూ భవన్‌లో శుక్రవారం సాయంత్రం చలో విజయవాడ కార్యక్రమ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. నాయకులు డిల్లీ ప్రకాష్, ప్రహసిత్, రాధాకుమారి, మధుబాబు, జగదీశ్వర్, చంద్రన్, లక్ష్మీపతి, గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.


## పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

### వన్నె రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు వన్నె రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', "వన్నె రెడ్డి" కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (21 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.


# 57 విద్యుత్తు సమస్యలు గుర్తింపు

**చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే:** ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ ఆదేశాల మేరకు జిల్లాలో శుక్రవారం నిర్వహించిన 'కరెంటోళ్ల జనబాట' కార్యక్రమంలో 57 సమస్యలను గుర్తించినట్లు జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు. సర్వీసు లైన్లు, 11కేవీ లైన్లు, ఎల్‌టీ లైన్లు మార్పు, సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలను గుర్తించామన్నారు. 11 సమస్యలను తక్షణమే పరిష్కరించగా..మిగిలిన వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించనున్నామని తెలిపారు.

# వైద్యులకు ధ్రువపత్రాల పంపిణీ

**చిత్తూరు (వైద్యవిభాగం), న్యూస్‌టుడే:** జిల్లాలోని ఎనిమిది బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్‌లలో సేవల కోసం శిక్షణ పూర్తి చేసుకున్న వైద్యులకు శుక్రవారం డీఎంహెచ్ఓ సుధారాణి ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. పాలసముద్రం, తవణంపల్లె, చౌడేపల్లి, కాణిపాకం, శాంతిపురం, బొమ్మసముద్రం, విజయపురం, బంగారుపాళ్యం మండలాల్లో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ ఉండగా.. ఆయా ప్రాంతాల్లో సంబంధిత వైద్యులు బాధ్యతగా ఉండాలని ఆమె సూచించారు.

# 23 నుంచి సిల్వర్ జూబ్లీ వేడుకలు

మాట్లాడుతున్న కళాశాల వైస్ ఛైర్మన్ బాలాజీ, పక్కన ప్రిన్సిపల్ సునీల్‌కుమార్‌రెడ్డి తదితరులు

**పుత్తూరు:** పుత్తూరు ఎస్వీపీసెట్‌లో ఈనెల 23 నుంచి 28వ తేదీ వరకు సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కళాశాల వైస్ ఛైర్మన్ రావూరి బాలాజీ తెలిపారు. పుత్తూరులోని కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాశాలను స్థాపించి 25 ఏళ్లు పూర్తైన సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 27న జల్‌శక్తి శాఖ యూనియన్ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి, కలెక్టర్ వెంకటేశ్వర్లు, సినీ హీరోయిన్లు శివానీ నగరం, అర్చనా అయ్యర్, రామ్ మిరియాల లైవ్ మ్యూజిక్ కార్యక్రమం, 28న ఎమ్మెల్యేలు గాలి భానుప్రకాష్, ఆరణి శ్రీనివాసులు, తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, డీఆర్‌డీవో సైంటిస్టు మోహన్‌వేలు, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే పాల్గొంటారని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సునీల్‌కుమార్‌రెడ్డి, మేనేజ్‌మెంటు సభ్యులు నారాయణబాబు, మురళి, ప్రోగ్రాం కన్వీనర్ వి.గణేష్, హరుణ్ పాల్గొన్నారు.

# ఏకసభ్య కమిషన్‌తో ఎవరిపై చర్యలు?

**ఈనాడు- తిరుపతి:** కల్తీ నెయ్యి వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించిన నేపథ్యంలో ఎవరిపై చర్యలు తీసుకుంటారన్నది చర్చనీయాంశమైంది. విశ్రాంత ఐఏఎస్ దినేష్‌కుమార్‌ను నియమించిన నేపథ్యంలో ఆయన ప్రభుత్వానికి ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) సమర్పించిన నివేదికను అధ్యయనం చేయనున్నారు. ఇప్పటికే సిట్ బృందం గత ప్రభుత్వంలో కొనుగోళ్లలో జరిగిన అవకతవకలు, కొనుగోళ్ల విధానంలో చేయాల్సిన మార్పులపై సర్కార్‌కు పలు సిఫార్సులు చేసింది. ఇదే సమయంలో ఎవరెవరికి ఇందులో బాధ్యత ఉందో లేఖలో వివరించింది. ఈవోలుగా పని చేసిన అనిల్ సింఘాల్, ధర్మారెడ్డి, ఆర్థిక సలహాదారు, అకౌంట్స్ అధికారి బాలాజీలతోపాటు ప్రత్యేక ఆహ్వానితులుగా ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి, భూమన కరుణాకరరెడ్డి, నాటి తితిదే బోర్డుకూ పాత్ర ఉందని స్పష్టం చేసింది. వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఏకసభ్య కమిషన్ నివేదిక ఇస్తుందా? లేదా? ఇంకెవరైనా భాగస్వామ్యులుగా ఉన్నారా? అన్నది తేలుస్తుందా? అనే విషయం తెలియాలంటే వేచి చూడాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కమిషన్‌కు ఇందుకు సంబంధించి 45 రోజుల గడువు విధించింది.

# తిరుమలలో ముగ్గురు దళారుల అరెస్టు

**తిరుమల, న్యూస్‌టుడే:** తిరుమలలో నకిలీ ఆధార్‌కార్డులతో వసతి గదులు పొందుతున్న ముగ్గురు దళారులను తిరుమల టూటౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సీఐ శ్రీరాముడు తెలిపిన వివరాలమేరకు.. మహారాష్ట్రలోని హింగోలి జిల్లాకు చెందిన గంగాప్రసాద్ కేశవరావ్ ఖరోడే, కడపకు చెందిన వందవాసి దినేష్, తెలంగాణ రాష్ట్రం ఖమ్మంకు చెందిన పత్తిపాటి కిశోర్‌కుమార్‌లు తిరుమలలో భక్తులకు గదులు దొరకకపోవడాన్ని ఆసరాగా చేసుకొనేవారు. నకిలీ ఆధార్‌కార్డులు ఉపయోగించి రూ.50, రూ.100 గదులు పొందుతూ వాటిని తితిదే నిర్ణయించిన ధరలకంటే అధికంగా రూ.1000 నుంచి రూ.3000 వరకు విక్రయించి సొమ్ము చేసుకునేవారు. తితిదే విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది ఫిర్యాదుతో కేసునమోదు చేసిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. రెండు శ్యామ్‌సంగ్ ఫోన్లు, ఆరు నకిలీ ఆధార్‌కార్డులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. భక్తులు గదుల కోసం తితిదే సూచించిన అధికారిక మార్గాలను మాత్రమే అనుసరించాలని, దళారుల మాయలో పడకూడదని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# తితిదేకు రూ.50 లక్షల విరాళం

అదనపు ఈవో వెంకయ్య చౌదరికి విరాళం చెక్కు అందిస్తున్న దాత శివకోటి సిద్ధార్థ

**తిరుమల, న్యూస్‌టుడే:** తితిదే శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్‌కు చెందిన శివకోటి సిద్ధార్థ శుక్రవారం రూ.50 లక్షల విరాళం అందించారు. స్థానిక కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరిని కుటుంబ సభ్యులతో కలిసి చెక్కు సమర్పించారు.

# సోలార్ విద్యుత్తు సమస్యలకూ పరిష్కారం

### ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి

**తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే:** ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలోని సోలార్ విద్యుత్తు వినియోగదారులు తమకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి టోల్‌ఫ్రీ 1912కు డయల్ చేయాలని ఆ సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. వాటిని కాల్ సెంటర్ సిబ్బంది నమోదు చేసుకునేలా కొత్తగా అవకాశం కల్పించామని, ఐవీఆర్ఎస్ విధానంలో డయల్ ప్యాడ్‌లోని నంబరు 5ను నొక్కడం ద్వారా వాటిని నమోదు చేయవచ్చన్నారు. ఫిర్యాదుల ఆధారంగా సోలార్ సంస్థలు నిర్దిష్ట సమయంలోపు సమస్యలు పరిష్కరిస్తాయని, వినియోగదారుల ఫీడ్‌బ్యాక్ తీసుకున్నాక వారిచ్చే సమాధానాన్ని బట్టి ఫిర్యాదులు మూసివేయడం లేదా కొనసాగించడం చేస్తామన్నారు. సర్కిల్ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# ఉత్సవర్లకు ముత్యపు కవచాల వితరణ

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** హైదరాబాద్ శ్రీరంగ ఎంటర్‌ప్రైజస్, అలంకార సేవా ట్రస్టు వ్యవస్థాపకులు ముక్కంటి ఆలయంలోని ఉత్సవమూర్తులకు ముత్యాల కవచాలను వితరణగా ఇచ్చారు. సుమారు రూ.5 లక్షల విలువైన వీటిని శుక్రవారం ఆలయ ఈవో బాపిరెడ్డి కార్యాలయంలో ట్రస్టు వ్యవస్థాపకులైన రాఖీరాజేష్, గంగపుత్ర, ప్రియాంక, సుధీర్ చౌహాన్, రాధాకిషన్, నందగౌళీ, గాయత్రి, సతీష్, రేఖా తులసీదాస్ పేర్లతో ఆలయ అధికారులకు అందజేశారు. వీరికి ఆలయం తరఫున ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కల్పించారు.

# రామ్మూర్తి ఘనాపాఠికి కన్నీటి వీడ్కోలు

**చంద్రగిరి, న్యూస్‌టుడే:** వేద..వేదాంగాలు అవపోసన పట్టిన తితిదే వేద పాఠశాల విశ్రాంత ప్రిన్సిపల్ రామ్మూర్తి ఘనాపాఠి (72) మృతిచెందారు. దేశంలో రుగ్వేదం, యజుర్వేదం వంటి వేదశాస్త్రాలు అధ్యయనం చేసిన అతి కొద్దిమంది వేదపండితుల్లో ఆయన ఒకరు. తితిదే వేద పాఠశాలలో వేదం సమగ్రంగా అధ్యయనం చేసి అదే పాఠశాలలో అధ్యాపకులుగా, ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహించి వందలాదిమందిని వేదపండితులుగా తీర్చిదిద్దారు. ఉద్యోగ విరమణ అనంతరం చంద్రగిరి మండలం దిగువరెడ్డివారిపల్లిలోని స్వగృహంలో పిల్లలకు వేదం, శాస్త్రం, జ్యోతిషం నేర్పుతూ ఆఖరు వరకు వేదసేవలో తరించారు. ఆయన శిష్యులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోపాటు దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో వేదపండితులుగా కొనసాగుతున్నారు. శుక్రవారం సాయంత్రం ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు.

# తమిళనాడు కానిస్టేబుల్ అనుమానాస్పద మృతి

గోపినాథ్ (పాతచిత్రం)

**యాదమరి, న్యూస్‌టుడే:** తమిళనాడుకు చెందిన ఓ కానిస్టేబుల్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన యాదమరి మండలంలో శుక్రవారం ఉదయం వెలుగు చూసింది. పోలీసుల వివరాల మేరకు.. తమిళనాడు రాష్ట్రం పరదరామికి చెందిన వి.గోపినాథ్(39) తిరుపత్తూరు జిల్లా ఆంబూరు తాలూకా పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతనికి భార్య దివ్య, తొమ్మిదేళ్ల కుమారుడు జి.జెనేష్ ఉన్నారు. కుటుంబ కలహాల కారణంగా భార్య, కుమారుడు వేరుగా ఉంటున్నారు. గోపినాథ్ ఈ ఏడాది జనవరి 3వ తేదీ నుంచి విధులకు హాజరు కాలేదు. ఈ నెల 17వ తేదీ ఉదయం 8 గంటలకు ఇంటి నుంచి వెళ్లిన అతను తిరిగి రాలేదు. కుటుంబ సమస్యలతో కొంతకాలంగా విధులకు హాజరు కాకుండా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో గోపినాథ్ బావిలో శవమై తేలాడు. బావి గట్టుపై అతని ద్విచక్ర వాహనం ఉండడాన్ని గుర్తించారు. మృతుడి తల్లి వి.కస్తూరి ఫిర్యాదు మేరకు యాదమరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని సీఐ శ్రీధర్‌నాయుడు, ఎస్సై ఈశ్వర్ పరిశీలించారు. అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడా? లేక ప్రమాదవశాత్తు జరిగిందా? అన్న విషయం దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

# అతివేగం.. ఇద్దరు యువకుల దుర్మరణం

**చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే:** అతివేగం.. ఇద్దరు యువకులను బలిగొంది. బీఎన్ఆర్‌పేట ఎస్సై మణికంటేశ్వర్‌రెడ్డి కథనం మేరకు.. తమిళనాడు రాష్ట్రం కాట్పాడికి చెందిన సోమశేఖర్(21), అర్కాడ్‌కు చెందిన వసంతరాజ్(21) పొన్నైలో ఓ వివాహానికి హాజరయ్యారు. గురువారం రాత్రి తిరుగు ప్రయాణంలో త్వరగా గమ్యస్థానాలకు చేరుకోవాలని బీఎన్ఆర్‌పేట మీదుగా చిత్తూరు-తిరుత్తణి రహదారిపై అతివేగంగా వస్తున్నారు. వాహనం అదుపుతప్పి చిత్తూరు మండలం జంగాలపల్లె రోడ్డు సమీపంలోని చింతచెట్టును ఢీకొన్నారు. యువకులిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, పంచనామా నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పంచనామా అనంతరం మృతదేహాల్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై వెల్లడించారు. జిల్లా ఆసుపత్రి వైద్యులు అవయవదానం చేయాలని వారి కుటుంబసభ్యులను కోరితే.. సోమశేఖర్ కుటుంబ సభ్యులు అతని కళ్లను దానం చేసి, దాతృత్వాన్ని చాటుకున్నారు.

# దోపిడీ కేసులో ఏడాది జైలు

**తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే:** అలిపిరి పోలీసుస్టేషన్ పరిధిలో నమోదైన దోపిడీ కేసులో ఓ నిందితునికి ఏడాది జైలుశిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ తిరుపతి నాలుగో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం తీర్పు వెలువరించినట్లు కోర్టు ఏపీపీ సుజాత, కోర్టు పోలీసు ప్రభాకర్ తెలిపారు. అన్నమయ్య జిల్లా చిన్నమండ్యం మండలం కలిబండ గ్రామానికి చెందిన వేంపల్లి రెడ్డెప్పరెడ్డి 2017లో స్థానిక ఖాదీ కాలనీలో ఇల్లు బాడుగకు కావాలంటూ మాయ మాటలు చెప్పి లోపలకు వెళ్లిన అనంతరం మహిళను కత్తితో బెదిరించి బంగారు గొలుసు లాక్కెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అలిపిరి పోలీసులు కేసు నమోదుచేసి నిందితున్ని కోర్టుకి అప్పగించారు. కేసు సాక్ష్యాధారాలతో రుజువు కావడంతో న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.


## EENADU Classifieds

**EDUCATION**

**COACHING CENTRES**

2 నెలల్లో 10th,ఇంటర్ (MPC, Bi.P.C, C.E.C) State Govt బోర్డ్ ద్వారా March 26, పరీక్షలు ఖచ్చితమైన Passతో All CETS Eligible, Exam Center TPT. ✆ 99851 92105, 94406 50496.

**REAL ESTATE**

**FLAT FOR SALE**

**GENERAL**

**తిరుపతి గెస్ట్‌లైన్** హోటల్‌కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డుకు AB AAVAS Phoenix Tower Smart Homesలో 2 BHK, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA Project. 9505502346.

**PLOT FOR SALE**

**GENERAL**

**తిరుపతి- తాజ్ హోటల్** మార్గంలో తనపల్లి తర్వాత తుడా అప్రూవల్ ప్లాట్ల సేల్ ప్రారంభం. ధర చాలా తక్కువ. గ్రోత్ ఎక్కువ. సంప్ర:7013157825.

**రేణిగుంట, బుగ్గవీధి** నుంచి ఇమామ్ వీధిలోకి వెళ్లే కార్నర్ ఇంటి డి.నెం 12-296, వెనుక ఉన్న పడమర ఫేసింగ్ కొ: 29x40 ఉన్న ఖాళీ జాగా అమ్మబడును No Brokers ✆ 94911 35998.

**తిరుపతి రామచంద్రాపురం** దగ్గర పోలీస్‌స్టేషన్ పక్కన నడవలూరు, మిట్టూరు రోడ్డు నందు కొ: 52.4 x 65.7= 95.63 అం: మొత్తం నార్త్ ఫేసింగ్ ✆ 93900 80854.

**తిరుపతి IIT** దగ్గర దుర్గిపేరి నందు 25x40 కొలతలతో పడమర ఫేసింగ్ ఫ్లాట్ కలదు. కేవలం 4,20,000/- మాత్రమే. ✆ 80997 85333.

**విశ్వతమాల బృందావనం** గార్డెన్స్ వెంచర్ ప్లాట్ నెం: 266, 36 X 60= 60 అం॥లు అమ్మబడును ✆ 95733 07533, 096772 25585.

**TO LET**

**చంద్రగిరి కొత్తపేట,** బజారు వీధి dno 2/7, 2 BHK హౌస్, 24hrs వాటర్ మరియు ఏసీతో కలిపి అద్దెకు ఇవ్వబడును ✆ 98858 01024, 94903 62354.

**APARTMENTS**

**TIRUPATI POSTAL** Colony 3 BHK New Construction East Facing 1st Floor NRR Enclave - Near Pradepty Residency ✆9440847355

**JOBS**

**Advertising Agency's** Marketing Executives. Exp: 2 Years, : Degree & MBA, Office Boy : Inter, Tirupathi ✆ 77992 16807.

**Wanted Sales** Executive: Job Location Kadapa & Chittoor (Dist.). Qualy: Dip/ B.Tech/ Degree. Exp: Fresher/ 2-3 yrs. Salary: 20-30K + TA & DA. Cont: 83286 75684 or mail: jk medicalsystems@gmail.com

**WANTED IMMEDIATELY** PRO's & Higher Biology Teacher for a reputed School in Mangalam & Tirupati. Con: 81794 67247.

**Job Openings** for Tele callers Salary 10,000-25,000 per month work from office, Bairagipatteda, Tirupati ✆ 9789996435.

**కపిల్ చిట్స్** (కోస్తా) ప్రై లిమిటెడ్ తిరుపతి లీగల్‌సెల్ సులూరుపేటలో పనిచేయుటకు కలెక్షన్ మేనేజర్స్, అసిస్టెంట్స్ కావలెను. ✆ 98854 75473/ 9705909497

**హరేకృష్ణ హోంకేర్‌లో** వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం జీ:18-20K ✆ 96404 68899, 96402 58899

**తిరుపతిలో ప్రముఖ** హోటల్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, ఎలక్ట్రీషియన్, HR మేనేజర్, బిల్లుబాయ్స్ కావలెను ✆ 93928 46185.

**హోటల్ సునీల్‌కృష్ణ** - తిరుపతి నందు పనిచేయుటకు ఫ్రంట్ ఆఫీస్ మేనేజర్, రూమ్ బాయ్స్ కావలెను. Cont: 80999 80999, 88866 02345.

**తిరుపతి పరిసర ప్రాంతాలలో** పనిచేయుటకు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 25000+ (పెట్రోలు అలెవెన్స్ + ఇన్సెంటివ్స్) కలదు. ✆ 99662 71155, 92467 88755.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

# చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

## పాత స్తంభాలు మార్చాలని వినతి

**చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే:** పాత విద్యుత్తు స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను మార్పు చేయాలని వినియోగదారులు ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ గురవయ్యకు వినతి చేశారు. కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ఆయన చిత్తూరు నగర పరిధి అనుప్పల్లిలో గ్రామస్థులతో మాట్లాడారు. విద్యుత్తు సేవలపై ఆరా తీయగా.. సరఫరా, సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని చెప్పారు. గ్రామంలో కొన్నేళ్ల క్రితం అమర్చిన స్తంభాలు దెబ్బతిన్నాయని.. వాటిని మార్పు చేయాలని డైరెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్, ఈఈ మునిచంద్ర, డీఈఈ ప్రసాద్, ఇంజినీర్లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

**నగరి, న్యూస్‌టుడే:** నగరి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని నగరి, నిండ్ర, విజయపురం మండలాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ ప్రభాకర్ తెలిపారు.

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

**చిత్తూరు నగరం, న్యూస్‌టుడే:** సమస్య: స్థానిక గోకులం వీధిలోని డ్రైనేజీ కాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. **-స్థానికులు**

సమాధానం: కాలువలో పూడికతీత పనులు చేపడతాం. **-లోకేష్, నగరపాలక ఆరోగ్యాధికారి**

**గుడిపాల, న్యూస్‌టుడే:** సమస్య: 189.కొత్తపల్లె నుంచి సి.కె.పల్లెకు సీసీ రోడ్డు వేశారు. నీరు పట్టేందుకు గుత్తేదారుడు మట్టిని ఉపయోగించాడు. నెల రోజులు కావస్తున్నా పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. **- ప్రభాకర్, స్థానికుడు**

సమాధానం: మట్టిని తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటాం. **-ప్రసాద్, పీఆర్ ఏఈ, గుడిపాల**

**పుత్తూరు, న్యూస్‌టుడే:** సమస్య: పుత్తూరు-చిత్తూరు రోడ్డు స్థానిక ఎస్వీ పెరుమాళ్ ఇంజినీరింగ్ కళాశాల వద్ద రోడ్డు పక్కనే చెత్త పేరుకుపోయింది. పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. **-మణి, పుత్తూరు**

సమాధానం: పుత్తూరు-చిత్తూరు రోడ్డు ఎస్వీ పెరుమాళ్ కళాశాల వద్ద తరచూ చెత్త తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. **- మోహన్‌కృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

### మురుగు తొలగింపు

స్పందనకు వందనం

**పుత్తూరు, న్యూస్‌టుడే:** పరమేశ్వరమంగళంలోని మొటిగానిస్తంలో మురుగు తొలగించారు. ఇటీవల ఈనాడులో ప్రచురితమైన వార్తకు ఎంపీడీవో శ్రీదేవి స్పందించి సమస్య పరిష్కరించారు.

## డ్వాక్రా మహిళల సంక్షేమానికి చర్యలు

ఛాయ్ రస్తా ప్రారంభిస్తున్న ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే జగన్మోహన్

**చిత్తూరు నగరం, న్యూస్‌టుడే:** డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛాయ్ రస్తా దుకాణాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. చుడా ఛైర్‌పర్సన్ హేమలత, మెప్మా పీడీ రవీంద్ర, తెదేపా నాయకులు పాల్గొన్నారు. ■ నగరంలోని పలు ప్రాంతాల్లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.49.35లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనుల్ని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ శుక్రవారం ప్రారంభించారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే:** వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న 24 మందికి రూ.35,35,182 చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ శుక్రవారం పంపిణీ చేశారు. ఉప మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవులు నాయుడు, గుడిపాల ఎంపీపీ హరిప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

## పశుగ్రాసం కొరత.. పాడి రైతుల కలత

అరగొండలో వరిగడ్డి విక్రయించడానికి వచ్చిన ట్రాక్టరు

**తవణంపల్లె, న్యూస్‌టుడే:** పూతలపట్టు నియోజకవర్గంలో వ్యవసాయం తరువాత ఎక్కువ శాతం మంది రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయంలో కష్టనష్టాలను పాడి ఆవుల పెంపకంతో పాల దిగుబడి ద్వారా వచ్చే ఆదాయంతో సర్దుకుపోతున్నారు. అయితే ప్రస్తుతం రైతులను పశుగ్రాసం కొరత వేధిస్తోంది. ఫిబ్రవరి మాసంలోనే పాడి రైతులకు పశుగ్రాసం కొరత ఏర్పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

### ఎండలు పెరగడంతో..

పాడి రైతులు సాధారణంగా పగటి పూట పశువులను మేతకు బయట తీసుకెళ్లి రాత్రి పచ్చగడ్డి వేసేవారు. ఫలితంగా పశుగ్రాసం సమస్య ఉండేది కాదు. ప్రస్తుతం ఎండలు పెరగడంతో పొలాల్లో పచ్చగడ్డి కానరాక పశువులను మేతకు బయటకు తీసుకెళ్లే పరిస్థితి లేదు. రెండు పూటలా పాడి ఆవులను ఇంటి దగ్గర కట్టేసి పశుగ్రాసం అందించాల్సిన పరిస్థితి నెలకొంది.

### తప్పని ఆర్థిక భారం

ఈ ప్రాంతంలో వరినాట్లు తక్కువగా ఉండటంతో శ్రీకాళహస్తి, నాయుడుపేట ప్రాంతాల నుంచి ఎండు వరి గడ్డిని దిగుమతి చేసుకుంటారు. ఒక చుట్ట పరిమాణాన్ని బట్టి సుమారు రూ.180 నుంచి రూ.300 వరకు ధర పలుకుతోంది. దీంతో రైతులపై ఆర్థిక భారం పెరిగి పశువుల పెంపకం భారంగా మారుతోంది.

**నియోజకవర్గంలో పశువుల వివరాలు...**

| మండలం | ఆవులు | గేదెలు |
|---|---|---|
| తవణంపల్లె | 15,538 | 19 |
| ఐరాల | 16,30 | 2 |
| పూతలపట్టు | 14,738 | 0 |
| బంగారుపాళ్యం | 22,602 | 11 |
| యాదమరి | 15,648 | 07 |

### ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పశుగ్రాసం పెంపకానికి ప్రభుత్వం సహకారం అందిస్తోంది. ఐదు ఎకరాల్లోపు భూమి కలిగిన ఎస్సీ, ఎస్టీ, చిన్నకారు రైతులు ఈ పథకానికి అర్హులు. ఒక్కో రైతుకు గరిష్ఠంగా 50 సెంట్ల వరకు పశుగ్రాసం సాగుకు అనుమతి ఉంటుంది. జాబ్ కార్డు ఉన్న రైతులకు మాత్రమే రాయితీ వర్తిస్తుంది. రైతు సేవా కేంద్రం, మండల పశు వైద్యాధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి. అధికారులు భూమిని పరిశీలించి నీటి వసతి కలిగిన రైతులను ఎంపిక చేస్తారు. 50 సెంట్ల భూమికి కూలీల వేతనం, సామగ్రి కలిపి రూ.32,992 ఖర్చవుతోంది. 40 సెంట్లకు రూ.26,394, 30 సెంట్లకు రూ.19,790, 20 సెంట్లకు రూ.13,195, పది సెంట్లకు రూ.6,559 చొప్పున ఆర్థిక సాయం అందిస్తుంది.

**- శ్రీధర్, పశువైద్యాధికారి, తవణంపల్లె**

## 22న చేనేతల 'చలో మంగళగిరి'

**నగరి, న్యూస్‌టుడే:** చేనేత కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈనెల 22న చలో మంగళగిరికి తరలి రావాలని చేనేత కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందల బాలాజీ పిలుపునిచ్చారు.



## మొగిలీశ్వర స్వామికి పల్లకీ సేవ

**బంగారుపాళ్యం, న్యూస్‌టుడే:** కామాక్షి సమేత మొగిలీశ్వరస్వామి పుష్పపల్లకిసేవ శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవమూర్తులను రథంపై అధిరోహించి ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. ఉభయదారులుగా బొమ్మాయిపల్లెకు చెందిన ఈశ్వరనాయుడు వ్యవహరించారు. ఆలయ ఈవో మునిరాజ, ధర్మకర్త విజయకుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### ఆలయాల కుంభాభిషేకం

**నగరి, న్యూస్‌టుడే:** వీకేఆర్‌పురంలో నూతనంగా నిర్మించిన వరసిద్ధి వినాయక, నాగాలమ్మ ఆలయాల కుంభాభిషేకం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు. ● **పెనుమూరు, న్యూస్‌టుడే:** వడ్లవానిమిట్ట వద్ద ఉన్న అక్కదేవతల ఆలయ కుంభాభిషేకం శుక్రవారం నిర్వహించారు. కలశాలకు మూడు రోజుల పాటు గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎంపీపీ హరిబాబునాయుడు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ అరికడదాం

మాట్లాడుతున్న డీఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్

**కార్వేటినగరం, న్యూస్‌టుడే:** ర్యాగింగ్‌ను అరికట్టడానికి అందరూ సహకరించాలని డీఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్ అన్నారు. కార్వేటినగరం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ర్యాగింగ్‌పై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. సీఐ హనుమంతప్ప, ఎస్సై తేజస్విని పాల్గొన్నారు. ■ **నిండ్ర, న్యూస్‌టుడే:** విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని నగరి రూరల్ సీఐ రాజశేఖర్ అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎస్సై మల్లికార్జున, పోలీసుల సమక్షంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుడ్‌టచ్-బ్యాడ్ టచ్ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 22న ఉచిత కంటి వైద్య శిబిరం

**చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే:** జైన్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 22న ఉచిత కంటి వైద్య శిబిరం జరగనున్నట్లు ఆ సంఘం కార్యదర్శి సుభాష్ జైన్ తెలిపారు. స్థానిక రాములవారి గుడి వీధిలోని జైన్ ప్రార్థనా మందిరంలో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు శిబిరం జరుగుతుందన్నారు.

**ప్రకృతి వ్యవసాయంపై అవగాహన..** నగరి, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకంగా మారిందని, ఈ విషయమై అవగాహన అవసరమని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శివశంకర్ పేర్కొన్నారు. నగరి మండలం ఎం.కొత్తూరులో శుక్రవారం ఆయన రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన శిబిరం నిర్వహించారు.

## నవధాన్యాల సాగు చేపట్టండి

**పెనుమూరు:** వేసవి దృష్ట్యా భూముల్లో రైతులు నవ ధాన్యాల సాగు చేపట్టడం ఉత్తమమని ప్రకృతి వ్యవసాయాధికారి మహేష్ అన్నారు. శుక్రవారం స్థానిక రైతు సేవా కేంద్రంలో చిత్తూరు డివిజన్‌లోని ఐదు మండలాల ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.

## కవర్లతో మామిడికి మేలు

**పుత్తూరు, న్యూస్‌టుడే:** మామిడి రైతులు ఫ్రూట్ కవర్లు తొడగడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఉద్యానశాఖ అధికారిణి వెంకటసౌజన్య పేర్కొన్నారు. పుత్తూరు మండలంలో మామిడి తోటలను శుక్రవారం సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. పుత్తూరు, వడమాలపేట, నారాయణవనం మండలాల్లో మామిడి రైతులకు కవర్లు 50 శాతం రాయితీతో ఉద్యానశాఖ అందిస్తున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 79950 86966ను సంప్రదించాలన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**పుత్తూరు, న్యూస్‌టుడే:** ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య పేర్కొన్నారు. పుత్తూరు మండలం మజ్జిగగుంట ఎస్టీ కాలనీవాసులు శుక్రవారం పెన్షన్లు, తాగునీటి కోసం చేతి పంపు, ఇంటి స్థలాలు వంటివి పరిష్కరించాలని ఆయనకు వినతిపత్రం అందజేశారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వర్సిటీ ఛాన్సలర్ ప్రతాప్ సీ రెడ్డి తదితరులు

## ఆరోగ్య సేవల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**చిత్తూరు (వైద్యవిభాగం), న్యూస్‌టుడే:** భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో ఆరోగ్య సేవల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అపోలో సంస్థ ముందుకు సాగుతోందని అపోలో సంస్థల స్థాపకులు, ఛైర్మన్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ప్రతాప్ సీ రెడ్డి తెలిపారు. చిత్తూరు నగరం మురకంబట్టులోని అపోలో విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్ డే-2026 వేడుకలో ఆయన మాట్లాడారు. అపోలో ఆస్పత్రులను ప్రపంచ స్థాయి వైద్య సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. దేశంలో తొలి సిటీ స్కానర్‌ను అపోలోలోనే ఏర్పాటు చేశామని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా రెండు వేలకు పైగా సిటీ స్కానర్లు అపోలో ఆస్పత్రుల్లో పనిచేస్తున్నాయని గుర్తు చేశారు. అనంతరం 178 మందికి పట్టాలు అందించారు. వీసీ వినోద్‌భట్, ప్రో ఛాన్సలర్ రవిరాజు, సీఈవో శివరామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితో మాదకద్రవ్యాల నిర్మూలన

**పాలసముద్రం, న్యూస్‌టుడే:** పోలీసులు, విద్యార్థుల సమష్టి కృషితోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అరుణోదయ ఆంగ్ల పాఠశాలలో విద్యార్థులకు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, డ్రగ్స్, మాదకద్రవ్యాలపై అవగాహన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, పోలీసులు పాల్గొన్నారు.


IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE, CHITTOOR
Arb.O.P.No. 90 of 2022

Between:-
C.Vamsi Krishna ...Petitioner
And:-
M/S Shriram City Union Finance Ltd., Chittoor, rep. by its Authorized Signatory/GPA Holder and others ...Respondents

NOTICE TO THE RESPONDENTS 2 TO 4

R2) P.Srinivas, S/o P.Munisiddulu Chetty, D.No.2-1088, Lakshmi Nagar Colony Road, Near Bhaskara Hotel, K.R.Palli, Chittoor Town & District.
R3) C.Chalapathi Rao, S/o C.Syama Rao, D.No.3-214-3, Pagadamanu Street, Greamspet, Chittoor District.
R4) Dhamu Traders, rep. by its Proprietor, P.Srinivas, S/o P.Munisiddulu Chetty, D.No.2-1088, Lakshmi Nagar Colony Road, Near Bhaskara Hotel, K.R.Palli, Chittoor Town & District.

Sirs,
Please take notice that the above Arbitration O.P. filed by the petitioner to set aside the arbitral Award passed in Arbitration Case No.744/2016 Dated 27-02-2017 and the same stands posted to 06-03-2026 for your appearance. Therefore, please be present either by person or through your advocate before the above court by 10-30 A.M. on 06-03-2026 and file your counters if any in the above mater without fail, otherwise, the above matter will be decided ex-parte.

Sd/- U.SESHADRI NAIDU
Advocate for Petitioner/D1.
Place: Chittoor Dt.20-02-2026


### ఇలా పడేస్తే ప్రమాదాలు జరగవా!

కొందరు ట్రాక్టరు యజమానులు తమ స్వార్థం కోసం వ్యర్థాలను ఇలా రోడ్డు పక్కనే పడేస్తున్నారు. దీంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఎదురుగా వచ్చే వాహనాలకు దారి ఇచ్చేందుకు పక్కకు వెళితే ప్రమాదం బారిన పడాల్సిన పరిస్థితి. ఇటీవల కొద్ది రోజులుగా పెనుమూరు-పాకాల మార్గంలో ఇలా రోడ్డు పక్కన వ్యర్థాలను పడేస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వ్యర్థాలను ఇలా పడేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పెనుమూరు**

### వీధి మధ్యలో స్తంభంతో ఇక్కట్లు

తగ్గువారిపల్లెలో విద్యుత్ స్తంభం ఓ వీధి మధ్యలో ఉంది. ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాక్టర్లు, ఇతర భారీ వాహనాల్లో అవసరమైన సామగ్రిని తీసుకెళ్లడానికి సరైన మార్గం లేదు. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని వాహనదారులు పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, బంగారుపాళ్యం**

### అక్కడిదాక వేశారు.. ఆపై ఆపేశారు

చిత్తూరు జిల్లా కేంద్రం నుంచి తమిళనాడులోని గుడియాత్తం మీదుగా పలు ప్రాంతాలకు వెళ్లేందుకు ఇంటర్ స్టేట్ రోడ్డు గత వైకాపా హయాంలో మోకాళ్ల లోతుతో ఉండేది. దీంతో వాహనాలు ఎక్కడ పడితే అక్కడ మరమ్మతుకు గురై నిలిచిపోయేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దాదాపు రూ.2 కోట్ల నిధులతో ఈ మార్గాన్ని వేశారు. అయితే యాదమరి మండలం కాశిరాళ్ల, కొత్తూరు గ్రామాల వద్ద రోడ్డు పనులు నిలిచిపోవటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. **- ఈనాడు, చిత్తూరు**

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఏపీఎంఎస్ ఎంఈ డైరెక్టర్ చినబాబు తదితరులు

## ఆరోగ్యానికి స్వచ్ఛమైన నీరు అవసరం

**నగరి, న్యూస్‌టుడే:** ఆరోగ్యానికి స్వచ్ఛమైన నీరు అవసరమని, గ్రామాల్లో ఆక్వా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏపీఎంఎస్ఎంఈ బోర్డు డైరెక్టర్ మురళీమోహన్ అలియాస్ చినబాబు పేర్కొన్నారు. నగరి మండలం వీకేఆర్‌పురంలో శుక్రవారం ఆగ్రో ప్రోడక్ట్స్ కో బేసిల్ ఆక్వా వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎస్వీ కాంట్రాక్టర్ వెంకటాచలం, వేల్ మురుగన్ బోర్‌వెల్స్ యజమాని కృష్ణమూర్తి నాయుడు, మనోహర్ నాయుడు, మధుసూదనరావు, పవన్, యూనియన్ బ్యాంకు మేనేజర్ యువరాజ్, సుబ్రహ్మణ్యంనాయుడు పాల్గొన్నారు.

## సైబర్ మోసం: రూ.15 వేలు టోకరా

**నగరి, న్యూస్‌టుడే:** సైబర్ మోసానికి గురై రూ.15 వేలు పోగొట్టుకున్న యువకుడు ఎన్‌పీసీఐలో ఫిర్యాదు చేసిన సంఘటన శుక్రవారం ఏకాంబరకుప్పంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సతీష్‌కు తమిళనాడులోని తన స్నేహితుడి ఇన్‌స్టాగ్రామ్ నుంచి అత్యవసరంగా రూ.15 వేలు పంపాలని మెసేజ్ వచ్చింది. దీంతో ఆయన రూ.15 వేలు పంపించాడు. మళ్లీ మరోసారి రూ.15 వేలు పంపించు.. రేపు ఉదయం తిరిగి ఇస్తానని మెసేజ్ రావడంతో అనుమానం కలిగింది. చరవాణిలో స్నేహితుడిని సంప్రదించగా తాను ఎలాంటి మెసేజ్ పంపలేదని చెప్పడంతో అవాక్కయ్యాడు. సైబర్ మోసంగా గుర్తించి ఎన్‌పీసీఐలో, నగరి సీఐకి ఫిర్యాదు చేశాడు.

## జూదరులపై కేసు

**చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే:** శెట్టింతంగాళ్ సమీపంలో జూదం ఆడుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మణికంటేశ్వర్‌రెడ్డి తెలిపారు. నిందితులు తమిళనాడుకు చెందిన వారని, వారి నుంచి రూ.11 వేలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే:** చిత్తూరు నగరం గురింపేటలో ఆత్మహత్యకు యత్నించిన శేఖర్ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. చిత్తూరు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతను ఈ నెల 15వ తేదీ కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు యత్నించినట్లు చిత్తూరు రెండో పట్టణ సీఐ నెట్టికంటయ్య తెలిపారు.

## ఆలయ ధర్మకర్త హఠాన్మరణం

**పూతలపట్టు, న్యూస్‌టుడే:** పూతలపట్టులో వివిధ ఆలయాల ధర్మకర్త శ్రీరాములు శెట్టి(82) శుక్రవారం మృతి చెందారు. ఆయన మండల కేంద్రంలోని భీమేశ్వర ఆలయం, వరదరాజుల స్వామి ఆలయాలకు మూడు దశాబ్దాల పాటు ధర్మకర్తగా పనిచేశారు. ఆలయాలను అభివృద్ధికి కృషి చేశారు. ఆయన మృతికి గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేశారు.

## ప్రతిభావంతులు

❖ క్రీడల్లో రాణిస్తున్న పూతలపట్టు విద్యార్థులు

**పూతలపట్టు, న్యూస్‌టుడే:** చదువుతో పాటు పిల్లల్లో ఉన్న ఆసక్తిని గుర్తించి వారిని క్రీడల్లో తీర్చిదిద్దారు వ్యాయామ సంచాలకులు. ప్రతిభ కలిగిన క్రీడాకారులుగా గుర్తించిన తర్వాత ఏ క్రీడ అంటే ఇష్టమో తెలుసుకుని ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. దీంతో పూతలపట్టు జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు వివిధ క్రీడల్లో చక్కగా రాణిస్తున్నారు.

### రాష్ట్రస్థాయిలో సత్తా



పూతలపట్టుకు చెందిన హర్షిత జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతోంది. తండ్రి రమేష్ ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తుండగా తల్లి సుభాషిణి గృహిణి. చిన్నప్పటి నుంచి ఆటలపై ఇష్టమని గమనించిన వ్యాయామ ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వడంతో చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించింది. కబడ్డీ, సాఫ్ట్‌బాల్, సైక్లింగ్ క్రీడల్లో ప్రాతినిధ్యం వహించింది. జిల్లా స్థాయి పోటీల్లో చక్కగా రాణించడంతో రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించింది.

### అంతర్ జిల్లాల పోటీలకు ఎంపిక



పూతలపట్టుకు చెందిన హసిన్ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. తల్లి రషీదా ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం.. తండ్రి షహీన్‌షా కూరగాయల వ్యాపారం చేస్తున్నారు. చదువులో మంచి మార్కులు సాధిస్తుండడంతో పాటు క్రీడల్లో పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర పోటీల్లో సైతం సత్తా చాటుతున్నాడు. సాఫ్ట్‌బాల్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్ పోటీల్లో జిల్లా స్థాయిలో చక్కగా రాణించాడు. అంతర్ జిల్లాల పోటీలకు ఎంపికై జట్టు గెలుపులో కీలక భూమిక పోషించాడు.

### వాలీబాల్, సాఫ్ట్‌బాల్‌లో..



పూతలపట్టుకు చెందిన చైతన్య జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు కవిత, సురేష్ వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వాలీబాల్, సాఫ్ట్‌బాల్, జిమ్నాస్టిక్ క్రీడల్లో జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలోనూ రాణించి జిల్లా జట్టు తరపున రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. జాతీయ స్థాయిలో రాణించడమే తన లక్ష్యమని అంటున్నాడు.

## నగరంలో విజిలెన్స్ అధికారుల దాడులు

**చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే:** నగరంలోని భోజనశాలల్లో శుక్రవారం తిరుపతి విజిలెన్సు అధికారులు దాడులు చేపట్టారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను భోజనశాలల్లో వినియోగిస్తున్నారని తెలుసుకుని స్థానిక దర్గా కూడలిలో తనిఖీ చేశారు. మూడు భోజనశాలల్లో గ్యాస్ సిలిండర్లతో వంట వండుతున్నట్లు గుర్తించి సీజ్ చేసి చేసి కేసులు నమోదు చేశారు. తిరుపతి విజిలెన్సు ఏవో రామాంజనేయులు, ఎస్సై వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


దహనక్రియలు

జననం: 06.11.1937
శ్రీ గ్రంధే శ్రీరాములు శెట్టి గారు
మరణం: 20.02.2026
మాజీ ధర్మకర్త, శ్రీ భీమేశ్వర స్వామి ఆలయము &
శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజస్వామి ఆలయము, పూతలపట్టు

సేవాతత్పరులు, నిత్యం ఆలయాల అభివృద్ధి కాంక్షిస్తూ... ఆప్యాయత, అనురాగాలతో మంచితనానికి మారుపేరుగా నిలిచి ఏ సమస్య వచ్చినా నేనున్నా అంటూ కొండంత భరోసా కల్పించి, మా అందరికీ మార్గదర్శకులుగా నిలిచి, మీరు మాకు భౌతికంగా దూరమైనా అందరి హృదయాలలో సుస్థిరస్థానం సంపాదించిన శ్రీ గ్రంధే శ్రీరాములు శెట్టి గారు 20.02.2026 శుక్రవారం స్వర్గస్తులైనారు.

దహనక్రియలు: 21.02.2026వ తేది శనివారం ఉ.11.00గం॥లకు మా స్వగ్రామం పూతలపట్టు నందు జరుగునని తెలియజేయడమైనది..

మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...
ఇట్లు....

కుమారులు & కుమార్తె:
గ్రంధే వెంకటేశ్వర్,
పెడబల్లె వాణి పార్థసారథి
గ్రంధే మల్లికార్జున్,
గ్రంధే విజయశంకర్

మనవళ్ళు:
పెడబల్లె వికాస్, తిరుపతి
గ్రంధే రామ్‌చరణ్ USA
గ్రంధే కిరణ్, పూతలపట్టు
గ్రంధే చైతన్య, సౌదీఅరేబియా
శేషురాజు, ఆస్ట్రేలియా

మనవరాళ్ళు:
శ్రీమతి వినీల శశాంక్, బెంగళూరు
శ్రీమతి అమృతవల్లి శ్రవణ్, హైదరాబాద్

మరియు కుటుంబసభ్యులు


(c) eenadu

# పలమనేరు

•పలమనేరు • కుప్పం

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కుప్పం పట్టణం, పలమనేరు, న్యూస్‌టుడే: పలమనేరు 229 కేవీ సబ్ స్టేషన్‌లో 100 ఎంవీఏ అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పనుల్లో భాగంగా పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్తు సరఫరా ఉండదని రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్, ఎండీ సోమశేఖర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని కుప్పం 132 కేవీ, శాంతిపురంలోని 132 కేవీ సబ్ స్టేషన్లతో పాటు వ్యవసాయ 3ఫేజ్ సరఫరా కూడా ఉండదన్నారు. పలమనేరు రూరల్, గంగవరం మండలాల్లో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా ఉండదని సబ్ డివిజన్ అధికారి జీవన్‌రెడ్డి తెలిపారు.

## కేబుల్ ఏర్పాటుకు పరిశీలన

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల కేంద్రానికి సమీపంలోని ఆరిముత్తనపల్లెలో దెబ్బతిన్న విద్యుత్తు తీగలను రెస్కో డైరెక్టర్ చలపతి, ఏఈ మునిరత్నం, లైన్‌మెన్ సంపంగి శుక్రవారం పరిశీలించారు. సీసీ రోడ్ల మధ్యలోని స్తంభాలను పరిశీలించి వాటిని వీధుల అంచుల్లో ఏర్పాటు చేసేందుకు స్థానికులతో మాట్లాడారు. వెంటనే కొత్త కేబుల్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్తు లోవోల్టేజీ నివారణకు అదనపు నియంత్రికను ఏర్పాటు చేస్తామని చెప్పారు. మెరుగైన, నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు కృషి చేస్తామన్నారు. నాయకుడు రాజారెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

కల్లూరు (మంగళంపేట), న్యూస్‌టుడే: తితిదే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంగళంపేట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ, మహాకుంభాభిషేకం నిర్వహించారు. పూజలకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సతీమణి స్వర్ణలత, ఎంపీ మిథున్‌రెడ్డి, వైకాపా నాయకులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు అంకురార్పణ చేశారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

మాట్లాడుతున్న సీఐ మల్లేష్ యాదవ్

కుప్పం పట్టణం (గుడుపల్లె), న్యూస్‌టుడే: నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు పిల్లల్లో బలమైన మార్పులు కనిపిస్తున్నాయని.. వాటన్నింటిని పక్కన పెట్టి క్రమశిక్షణతో కూడిన చదువును అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు కుప్పం గ్రామీణ సర్కిల్ సీఐ మల్లేష్ యాదవ్ సూచించారు. స్థానిక కుప్పం డిగ్రీ కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ధైర్య-స్పర్శ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాల నివారణ, నైతిక విలువల పెంపు, లక్ష్యసాధనపై ప్రేరణ, గుడ్ టచ్-బ్యాడ్ టచ్ అవగాహన తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రదీప్ కుమార్, అధ్యాపకులు మాధవి, నమ్రత తదితరులు పాల్గొన్నారు.

## మూగవని.. అడగలేవని!

మందుల కొరత ఎదుర్కొంటున్న బైరెడ్డిపల్లె పశువైద్య కేంద్రం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: జిల్లాలోనే పలమనేరు పాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచి మిల్క్ సిటీగా పేరుగాంచింది. ఇక్కడ పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రధాన జీవనాధారం పాడి పరిశ్రమే. వ్యవసాయ రంగంలో గిట్టుబాటు ధరలు లేకపోవడం, తెగుళ్లు, ప్రకృతి వైపరీత్యాలతో రైతులు నష్టాలు ఎదుర్కొంటున్నారు. చిన్న, సన్నకారు రైతులు 60 శాతం పైగా పాడినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. పాడి పెంపకంలోనూ ప్రస్తుతం కష్టాలు తప్పడం లేదు. పశువైద్యం దయనీయంగా మారడంతో పాడి రైతుల గోడు వినే నాథుడే కరవయ్యారు.

### కొనుగోలు చేయాల్సిందే..

గ్రామీణ ప్రాంతాల్లోని పశువైద్య కేంద్రాల్లో చాలా వరకు మందుల కొరత వేధిస్తోంది. సిబ్బంది ప్రైవేటు దుకాణాల్లో మందులు కొనుగోలు చేసుకోవాలని చెప్పడంతో రైతు జేబుకు చిల్లుపడుతోంది.

### పాడి రైతులను ఆదుకోండి

బైరెడ్డిపల్లెలో ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు పశువైద్యానికి మందుల కొరత సమస్యగా మారిందని ప్రశ్నించారు. గ్రామాల్లోని పశువైద్య కేంద్రాలకు ఎప్పుడెళ్లినా మందులు తెచ్చుకుంటే ఇంజెక్షన్ వేస్తామని సిబ్బంది చెప్పడంతో రైతులపై అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలలకు పైగా మందుల సరఫరా లేకపోవడంతో సమస్య ఏర్పడినట్లు పశు వైద్యాధికారి వెంకటసాయి సమావేశంలో సభ్యులకు సమాధానమిచ్చారు.

### భారంగా పశుపోషణ

మరోవైపు పశుగ్రాసం కొరత ఏర్పడటంతో రైతులు పచ్చగడ్డి, ఎండు గడ్డి కొనుగోలు చేసి పాడి ఆవులను పోషించాల్సి వస్తోంది. పాల ఉత్పత్తి ద్వారా వచ్చే ఆదాయం పోషణకు కూడా చాలని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం మందుల సరఫరా, రాయితీపై దాణా పంపిణీ చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

### ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

గ్రామీణ పశువైద్య కేంద్రాల్లో మందుల కొరత వాస్తవమే. సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మూడు నెలలుగా మందుల సరఫరా లేకపోవడంతో పశువైద్య సేవలకు ఇబ్బంది కలుగుతోంది. అందుబాటులో ఉన్న మందులతో మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నాం.
- వెంకటసాయి, పశుసంవర్ధకశాఖాధికారి, బైరెడ్డిపల్లె

### మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని ప్రధాన కూడళ్లలో వీధిదీపాలు లేకపోవడంతో రాత్రిళ్లు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. - రామారావు, కుప్పం
సమాధానం: ప్రధాన కూడళ్లలో వీధి దీపాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసరావు, కమిషనర్

పలమనేరు: సమస్య: పట్టణంలోని సారాయి అంగడి వీధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - శంకర్, పలమనేరు
సమాధానం: సిబ్బందిని పంపి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - ఎన్వీ రమణారెడ్డి, పలమనేరు

## సేవలు సద్వినియోగం చేసుకోండి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం ప్రాంతంలో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలన్న ముఖ్యోద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో టాటా డిజిటల్ నెర్వ్ కేంద్రాన్ని ప్రారంభించారని తెదేపా మండల అధ్యక్షుడు రాజగోపాల్ పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రజలకు టాటా నెర్వ్ కేంద్రంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## వార్షికోత్సవాలకు అంకురార్పణ

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధి వరదేపల్లెలో నెలకొన్న ప్రసన్న ఇరుగులమ్మ ఆలయ వార్షికోత్సవాలకు శుక్రవారం అంకురార్పణ గావించారు. అమ్మవారికి అభిషేకం, అలంకరణ పూజలతో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం వితరణ చేశారు. చెంగుబళ్ల, శెట్టిబళ్ల, వెంకటేపల్లె, సోగడబళ్ల, గుంజార్లపల్లె, పరిసర గ్రామాల భక్తులు హాజరయ్యారు.



### కాళభైరవేశ్వరస్వామి గ్రామోత్సవం

బైరెడ్డిపల్లె: తీర్థం, కోట్రేపల్లె గ్రామాల మధ్య వెలసిన శ్రీకాళభైరవేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున గ్రామోత్సవం వేడుకగా జరిగింది. ఆలయం వద్ద గిరిజా సమేత శ్రీకాళభైరవేశ్వరస్వామి ఉత్సవమూర్తులను సుగంధ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

### కుంభాభిషేకం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని మిట్టకురపల్లె సమీపంలోని వెలసిన శ్రీమేళేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కుంభాభిషేకం వైభవంగా జరిగింది. అర్చకుల మంత్రోచ్చారణలతో భక్తులు కలశ జలాలను ఆలయం చుట్టూ ప్రాకారోత్సవం చేసి స్వామివారికి కుంభాభిషేకం జరిపారు.

అలంకరణలో శ్రీమేళేశ్వరస్వామి

సమావేశంలో పాల్గొన్న నాయకులు

## కూటమి ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు

పలమనేరు, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరిన కూటమి ఎమ్మెల్యేలకు పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని గంగమ్మ ఆలయంలోని సంఘం కార్యాలయంలో నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ.. ఇటీవల అసెంబ్లీలో పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరారెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రభుత్వం శ్రీకృష్ణదేవరాయల జయంతిని చేపట్టాలని కోరడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రూపేష్, అరుణ్, దైవప్రసాద్, కోటి, శ్రీధర్, చెంచురెడ్డి, జనార్దన్ పాల్గొన్నారు.

## శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కుప్పం, న్యూస్‌టుడే: గణేశ్‌పురం సమీపంలోని న్యాక్ శిక్షణ కేంద్రంలో.. భవన నిర్మాణ కార్మికుల ఉచిత శిక్షణకు అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ నారాయణరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. లేబర్ కార్డు కలిగిన కార్మికులకు(18-45 ఏళ్ల మధ్య వయసు) 15 రోజుల శిక్షణ, భోజన వసతితో పాటు రూ.4,500 స్టైఫండ్, వృత్తిపరమైన సామగ్రిని అందజేస్తామన్నారు.

## ఉన్నత లక్ష్యాలతో సాగాలి

శాంతిపురం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలతో సాగాలని మండల తెదేపా అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాల వార్షికోత్సవంలో ఆయన ప్రసంగించారు. చదువులతో పాటు క్రమశిక్షణ ముఖ్యమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పోటీ పరీక్షల్లో చక్కటి ప్రతిభతో పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలన్నారు. క్రీడలు, చదువుల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు అందజేశారు. పార్టీ మాజీ అధ్యక్షుడు చలపతిస్వామి, రెస్కో డైరెక్టర్ చలపతి, మణి, రాజేంద్ర, గిరిధర్, సింగిరి శ్రీనివాసులు, బాలాజీ, ప్రిన్సిపల్ లత, ఎస్ఎంసీ ఛైర్మన్ రవి పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

రామకుప్పం, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి ద్వారా కూటమి ప్రభుత్వం పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని గ్రంథాలయశాఖ డైరెక్టర్ మునస్వామి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దకురబపల్లికి చెందిన సువర్ణకు రూ.1.25లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి కామరాజనాయక్, క్లస్టర్ ఇన్‌ఛార్జి నాగభూషణం, మాజీ సర్పంచి జయశంకర్, పంచాయతీ అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న నాయకులు

## గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం

శాంతిపురం, న్యూస్‌టుడే: గ్రామీణ రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెదేపా మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, ఏఎంసీ డైరెక్టర్ హరినాథరెడ్డి, శ్యామల, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సరిత పేర్కొన్నారు. మరపల్లె పంచాయతీ గంగతిమ్మనపల్లె వద్ద రూ.10 లక్షలతో మంజూరైన సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని శుక్రవారం భూమిపూజతో ప్రారంభించారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధితో ప్రజలు సుఖకరంగా ఉంటారని నేతలు పేర్కొన్నారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి రాజేంద్ర, నాగరాజు, మణి, చంద్ర, గిరి, పంచాయతీ అధ్యక్షుడు జయపాల్ పాల్గొన్నారు.

## ప్రత్యేక కేటాయింపులు చేయాలి

పలమనేరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గుప్త డిమాండు చేశారు. శుక్రవారం పట్టణంలోని అంగన్‌వాడీ కార్యాలయంలో సీడీపీవోకు ఆ మేరకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు శాంతి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## రోడ్డు దాటాలంటే.. ఆగాల్సిందే

కుప్పంలోని ఇరుకైన రోడ్లతో నిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. ప్రధానంగా వజ్రవేలుశెట్టి వీధి, టీబీ రోడ్డు, రాధాకృష్ణ రోడ్డు, హెచ్‌పీ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. ఈ ప్రాంతాల్లో ఆస్పత్రులు ఉండటం, రోగులతో వచ్చే అంబులెన్స్ ట్రాఫిక్ సమస్య కారణంగా ముందుకు కదలకపోవడంతో రోగుల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. ఈ విషయమై అర్బన్ సీఐ శంకరయ్యను వివరణ కోరగా... ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

## కొత్త వాహనం వచ్చిందోచ్

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ పరిధిలో పూడిక తీయడానికి ప్రభుత్వం కొత్త వాహనాన్ని మంజూరు చేసింది. వార్డుల్లో సన్నటి దారుల్లో ఉన్న కాలువల్లో పూడిక తీసి శుభ్రం చేయడానికి వీలుగా మినీడోజర్‌ను అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎంతో కాలంగా కాలువల్లో పేరుకున్న పూడికను తొలగిస్తామని మున్సిపల్ మేనేజరు ఖాదర్‌మొహిద్దీన్ తెలిపారు. వాహనాన్ని నడపడానికి సాంకేతిక నిపుణుడు రావాల్సి ఉందని ఆయన వివరించారు. - న్యూస్‌టుడే, పలమనేరు

## ప్రజాధనం తుప్పుపడుతోంది..!

గ్రామాల్లో ప్రజాధనంతో ఏర్పాటు చేసిన చేతిపంపులు దుస్థితి చేరుతున్నాయి. కుప్పం మండలం మటార్లపల్లెలో రోడ్డు పక్కనే ఏర్పాటు చేసిన చేతిపంపు తుప్పుపట్టి పాడైపోతోంది. నియోజకవర్గంలో కొన్నేళ్లుగా కరవు పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు అడుగంటిపోవడంతో పంపులన్నీ నిరుపయోగంగా మారాయి. ప్రస్తుతం హంద్రీ-నీవా ద్వారా చెరువులను నింపడంతో బోర్లు మళ్లీ వినియోగంలోకి వచ్చాయి. కానీ.. చేతిపంపులు మాత్రం వినియోగంలోకి రాలేకపోతున్నాయి. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.
- న్యూస్‌టుడే, కుప్పం గ్రామీణ

## ప్రమాదకరంగా రక్షణ గోడ

మండల పరిధిలోని ఆవులకుప్పంలో తాగునీటి ట్యాంకు చుట్టూ ఏర్పాటు చేసిన రక్షణ గోడ కూలేందుకు సిద్ధంగా ఉంది. పైగా ట్యాంకు వద్ద పాచి పట్టి ఉండటంతో నీరు పట్టుకునే సమయంలో జారి పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి బాగు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో లక్ష్మీకాంత్‌ను వివరణ కోరగా ఇదివరకే ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. త్వరలో రక్షణ గోడను సరిచేసి ట్యాంకు పరిసరాలు శుభ్రంగా ఉంచుతామన్నారు. - న్యూస్‌టుడే, రామకుప్పం

## చామంతి పూలు.. చెత్తపాలు

చామంతి ధరలు గణనీయంగా పడిపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. తోట నుంచి మార్కెట్‌కు తెచ్చినా గిట్టుబాటు ధర ఉండటం లేదు. దీంతో పలువురు రైతులు పూలను రోడ్లమీద పడేస్తున్నారు. ప్రస్తుతం కిలో రూ.15లు పలుకుతోంది. పట్టణంలోని చెరువు కట్ట మీద రైతులు పూలను పడేయడంతో పారిశుద్ధ్య కార్మికులు చెత్త వాహనాల్లో వాటిని కంపోస్టు యార్డుకు తరలించారు. - న్యూస్‌టుడే, పలమనేరు

నిబంధనలు

## ఈ భవనాలకు వర్తించవా..?

### విమర్శలకు దారి తీస్తున్న నిర్మాణం

పలమనేరు, న్యూస్‌టుడే: కొత్తగా భవన నిర్మాణాలు చేపట్టాలంటే మున్సిపల్ అనుమతులు అవసరం. ఎలాంటి భవనమైనా టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి ప్లాన్ అప్రూవల్ వచ్చిన తర్వాతే నిర్మాణం చేపట్టాలి. ఇది ప్రైవేటైనా.. ప్రభుత్వమైనా తప్పనిసరి. కానీ పలమనేరు పట్టణ నడిబొడ్డున నిర్మిస్తున్న ఓ ప్రభుత్వ భవన నిర్మాణానికి మాత్రం ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్నారు. జడ్పీ అధికారులు చేపడుతున్న దుకాణ సముదాయం పట్టణంలో విమర్శలకు దారి తీస్తోంది.

పట్టణంలో శిథిలావస్థలో ఉన్న జడ్పీ అతిథి భవనాన్ని అధికారులు ఇటీవల కూల్చారు. ఆ స్థానంలో రూ.50 లక్షలతో దుకాణ సముదాయాన్ని నిర్మించాలని నిర్ణయించారు. మొత్తం 8 దుకాణ సముదాయాన్ని నిర్మించడానికి పునాదులు వేస్తున్నారు. అయితే దానికి సంబంధించి మున్సిపల్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. ప్లాన్ ఆమోదం పొందలేదు. ఇక్కడ మరో సమస్య ఏంటంటే.. ఇప్పటికే పట్టణ మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తీర్ణం ఎంతనే విషయాన్ని కూడా ప్రతిపాదనల్లో చూపారు. ప్రస్తుతం జడ్పీ దుకాణ సముదాయం నిర్మిస్తున్న ప్రదేశం ప్లాన్ ప్రకారం చూస్తే అడ్డుగా ఉంది. ఈ నిర్మాణం పూర్తయినా భవిష్యత్తులో కొట్టేయాల్సిన పరిస్థితి ఉంటుంది.

### పరిశీలించి చర్యలకు సిద్ధపడతాం..

ఈ విషయమై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు మాట్లాడుతూ.. భవన నిర్మాణానికి తమ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని చెబుతున్నారు. కొలతలు వేసి మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఉందా లేదా అనే అంశాన్ని పరిశీలిస్తామని.. ఆ తర్వాత ఉన్నతాధికారులకు తెలిపి తదుపరి చర్యలకు సిద్ధపడుతామన్నారు.

దుకాణ సముదాయం నిర్మించే ప్రదేశం ←

డిపో అధికారి, చోదకుడు, కండక్టర్‌ను సత్కరిస్తున్న నాయకులు

## తిరుపతి-కల్లూరు బస్సు ప్రారంభం

కల్లూరు, న్యూస్‌టుడే: తిరుపతి నుంచి నారావారిపల్లె, కేకే పేట మీదుగా కల్లూరుకు కొత్త ఆర్టీసీ బస్సు సర్వీసు ఏర్పాటు చేశారు. శుక్రవారం కేకేపేట నాలుగు రోడ్ల కూడలిలో ప్రారంభించారు. తిరుపతి డిపో సీఏ జనరల్ రెడ్డెప్పనాయుడు, డ్రైవర్ శేఖర్, కండక్టర్ గోపీని తెదేపా నాయకులు సన్మానించారు. నాయకులు శ్రీనివాసులునాయుడు, గోపీనాయుడు, విద్యాసాగర్ తదితరులున్నారు.

## విత్తన గుళికల తయారీపై అవగాహన

కల్లూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో విత్తన గుళికల తయారీతో ఎంతో మేలు జరుగుతుందని రైతులకు అవగాహన కల్పించాలని ఎన్ఎఫ్ఏ నాంచారమ్మ, ఏఈవో నీలిమా, ఎండీ రమేష్ సూచించారు. శుక్రవారం కల్లూరు రైతు సేవాకేంద్రంలో ప్రకృతి వ్యవసాయం కొత్త సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మట్టి నమూనాలను ప్యాకింగ్ చేశారు. సిబ్బంది మునిచంద్ర, రామచంద్రయ్య, మల్లీశ్వరి, గిరిజా, రెడ్డివాణి, సుమిత్ర పాల్గొన్నారు.

## ఆడాలంటే.. అగచాట్లే

గంగవరం, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలూ అవసరం. విద్య విజ్ఞానాన్ని ఇస్తే ఆటలు ఆరోగ్యంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. విద్యార్థులు స్వేచ్ఛగా ఆడుకోవాలంటే పాఠశాలలో క్రీడా మైదానాలు ప్రధానం. అయితే పలు పాఠశాలల్లో మైదానాల కొరత ఉండటంతో పిల్లలు ఆటలకు దూరమవుతున్నారు.

గంగవరం మండలంలోని కీలపట్ల, మేలుమాయి, కల్లుపల్లె, కలగటూరు, గంగవరం, గండ్రాజుపల్లె, గుండుగల్లు, జర్రావారిపల్లె, పత్తికొండ, పొన్నమాకులపల్లె, మామడుగు, క్యాటిల్‌ఫారం, గొర్రెలదొడ్డి తదితర గ్రామాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల ఉంది. ఈ పాఠశాలల్లో చాలా వరకు మైదానాలు లేవు. చిన్న చిన్న ఆటలు మాత్రం పాఠశాల ఆవరణలో ఆడుకుంటున్నా... క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్ తదితర ఆటలు ఆడేందుకు అనువైన స్థలం లేదు.

మేలుమాయిలో పొలాల్లో ఆడుకుంటున్న విద్యార్థులు

### సమీప పొలాల్లో ఆటలు..

మండలంలోని మేలుమాయి ఉన్నత పాఠశాల విద్యార్థులు పక్కనే ఉన్న పొలంలో ఆటలు ఆడాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం ప్రస్తుతం గ్రామీణ విద్యార్థులను క్రికెట్‌లో రాణించడానికి విలేజ్ టు విరాట్ కార్యక్రమం చేపడుతోంది. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలకు ఆటస్థలాలు మంజూరు చేయాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

## చదువులకు ప్రోత్సాహం

శాంతిపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల చదువులకు అన్ని విధాలా ప్రోత్సాహకాన్ని అందిస్తామని స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. కడపల్లె జడ్పీ ఉన్నత, తుమ్మిశి ఆదర్శ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. సభ్యులు మురుగేష్, ఉదయ్‌కుమార్, బాబు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(17) అదృశ్యమైనట్లు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై చందనప్రియ శుక్రవారం తెలిపారు. రెండు రోజులు క్రితం బాలిక ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో స్నేహితులు, బంధువుల ఇళ్లలో గాలించినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## బంగారు దుకాణం ఎదుట నిరసన

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ఓ వ్యక్తి బంగారు దుకాణం ఎదుట బాధితులు శుక్రవారం ఆందోళన చేశారు. ఇటీవల అతను రూ.13 కోట్లకు ఐపీ పెట్టిన సంగతి విదితమే. తమ వద్ద చిట్టీలు కట్టించుకుని, వడ్డీకి అప్పుగా తీసుకున్న మొత్తాన్ని ఇవ్వకుండా మోసం చేశాడని బాధితులు వాపోయారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## పొట్టేళ్ల చోరీ కేసులో నిందితుల అరెస్టు

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కూరగాయలకొత్తపల్లె, గౌరీనగర్ గ్రామాల్లో పొట్టేళ్లను చోరీ చేసిన కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు పెద్దపంజాణి ఎస్సై మారెప్ప తెలిపారు. చౌడేపల్లె మండలం రాజులూరుకు చెందిన గోవర్ధన్, పలమనేరుకు చెందిన ప్రకాష్‌లను శుక్రవారం సాయంత్రం మద్దలకుంట గ్రామ సమీపంలో అరెస్టు చేసి రిమాండు నిమిత్తం పుంగనూరు కోర్టుకు హాజరుపరిచినట్లు చెప్పారు.

అర్జీలు స్వీకరిస్తున్న రామచంద్రారెడ్డి

## ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు పుంగనూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తెదేపా కార్యాలయం ఆవరణలో వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రొంపిచెర్ల, పులిచెర్ల మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

(c) eenadu

## ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ఈనాడు

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు **'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన'** నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా **పోలీసు కన్వెన్షన్ హాల్, రిజర్వ్‌పోలీస్ లైన్ (ఉమారామలింగేశ్వరస్వామి కల్యాణ మండపం వద్ద) జాంపేట, రాజమహేంద్రవరంలో ఫిబ్రవరి 26వ తేదీన మెగాసైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.**

K-10 SCHOOL
SRI GOWTHAMI
Learning for Life
GANDHIPURAM | SRIRAMNAGAR
RAJAMAHENDRAVARAM
93486 55501 | 93486 55503

**నిబంధనలు..** ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే. ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి. ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి. ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి. ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం. **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : ఫిబ్రవరి 24**

**నమోదుకు: 77027 79616**
**సమయం: ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..**


## లంచం అడిగితే సమాచారమివ్వండి

**కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే:** ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే సమాచారమివ్వాలని అవినీతి నిరోధకశాఖ రాజమహేంద్రవరం రేంజి డీఎస్పీ ఎం.కిషోర్‌కుమార్ ఓ ప్రకటనలో కోరారు. ఎవరైనా ప్రభుత్వ అధికారి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నా తమ దృష్టికి తేవాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

**తెలియజేయాల్సిన నంబర్లు ఇవే...**

అనిశా రాజమహేంద్రవరం రేంజి డీఎస్పీ 94404 46160, తూర్పుగోదావరి జిల్లా ఇన్‌స్పెక్టర్ 94404 46161, కాకినాడ జిల్లా ఇన్‌స్పెక్టర్ 83329 71041, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఇన్‌స్పెక్టర్ 94404 46163, రాజమహేంద్రవరం అనిశా కార్యాలయం 0883-2467833 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

## ఎందుకమ్మా.. ఇలా చేశావ్

### విద్యార్థిని బలవన్మరణంతో విషాదం

**పి.గన్నవరం:** 'అమ్మా.. నాన్న.. మీరు నాకు ఎంతో చేశారు. నేను మీకు ఏమీ చేయలేకపోతున్నాను' అంటూ లేఖరాసి పదోతరగతి విద్యార్థిని కుడుపూడి కరుణ(15) ఆత్మహత్యకు పాల్పడింది. పి.గన్నవరం మండలం ముంగండకు చెందిన బాలిక మృతదేహం గ్రామంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో గురువారం తేలిన విషయం తెలిసిందే. విద్యార్థిని చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు నిర్ధారణ అయిందని ఎస్సై బి.శివకృష్ణ తెలిపారు. ముంగండ శివారు ఇటికలమెరకలోని ఇంటివద్ద లభించిన ఆత్మహత్య లేఖను తల్లిదండ్రులు శ్రీనివాస్, నాగలక్ష్మి శుక్రవారం అందజేశారన్నారు. దాని ప్రకారం మానసిక వేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. గురువారం సాయంత్రం 5 గంటలకు పాఠశాల విడిచిపెట్టిన అనంతరం ఇంటికి వెళ్లిందని, అక్కడ పిల్లలకు స్వీట్లు, బిస్కెట్లు పంచిపెట్టినట్లు స్థానికులు తెలిపారన్నారు. అనంతరం ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు.

కుడుపూడి కరుణ (పాత చిత్రం)

**స్లిప్‌టెస్ట్‌లో 14 మార్కులు..:** పదోతరగతి విద్యార్థులకు ఆంగ్లం సబ్జెక్టులో గురువారం స్లిప్‌టెస్ట్ పెట్టామని, 20 మార్కులకు గాను కరుణకు 14 మార్కులు వచ్చాయని హెచ్‌ఎం గీతాకల్యాణి తెలిపారు. సంతాప సూచకంగా పాఠశాలకు సెలవు ప్రకటించారు.

## అద్దెకిస్తారు.. పాట్లు మిగులుస్తారు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో రోజురోజుకీ ట్రాఫిక్ సమస్య పెరిగిపోతోంది. కొంతమంది భవన నిర్మాణ యజమానులు సెల్లార్లను సైతం అద్దెకు ఇచ్చేయడం, మరి కొన్నింటిని సెల్లార్లు లేకుండానే నిర్మాణం చేయడం వంటి కారణాలతో వాహనాలను రోడ్లపైనే నిలపాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. టౌన్ ప్లానింగ్ నిబంధనలు పట్టించుకోకపోవడంతో పరిస్థితి జటిలమవుతోంది.

బ్యాంకు స్ట్రీట్‌లో రహదారి పక్కనే వాహనాల నిలుపుదల

### తనిఖీలు కొరవడి

భవన నిర్మాణ విషయంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు షాపింగ్ మాల్స్, వాణిజ్య, ఇతర వ్యాపార సముదాయాలను తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే వారికి జరిమానా విధించాలి. ఇలా ఎక్కడా జరగడం లేదు. వ్యాపారులతో కుమ్మక్కవుతున్నారనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. కొంతమంది వ్యాపార సముదాయాల యజమానులు పండగల సమయాల్లో వినియోగదారుల వాహనాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ రద్దీ ఎక్కువగా ఉండటంతో రహదారులపైనే నిలిపిస్తున్నారు.

### ఈ ప్రాంతాల్లో ఎక్కువగా..

● ఎస్‌కేబీఆర్ కళాశాల నుంచి హైస్కూల్ కూడలి వరకు షాపింగ్ మాల్స్, ఆసుపత్రులు, ఇతర వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఉన్నాయి. హైస్కూల్ సెంటర్ సమీపంలో ఎదురెదురుగా రెండు షాపింగ్ మాల్స్ ఉండటంలో కొనుగోలుదారులు వాహనాలను రోడ్లపైనే నిలిపివేస్తున్నారు. సుబ్బారాయుడు చెరువు వద్ద ఉన్న వాణిజ్య దుకాణాలకు పార్కింగ్ సౌకర్యం లేదు.

● గడియార స్తంభం కూడలి నుంచి ముమ్మిడివరం గేట్‌కు వెళ్లే రోడ్డులో బంగారు నగలు అమ్మే షాపింగ్ మాల్స్ ఉన్నాయి. వీటికి పార్కింగ్ ప్రాంతాలు లేవు.

● గడియారస్తంభం నుంచి బస్టాండ్‌కు వెళ్లే మార్గంలో అనేక వ్యాపార సముదాయాలు ఉన్నాయి. పాత పట్టణ పోలీస్‌స్టేషన్‌కు ఆనుకుని వాహనాలు నిలుపుదల చేస్తున్నారు.

| | |
|---|---|
| రాకపోకలు సాగించే వాహనాలు (రోజుకు): | 80-85 వేలు |
| వీటిలో ద్విచక్రవాహనాలు: | 60-65% |
| ఆటోలు | 20-25% |
| కార్లు | 10% |
| బస్సులు | 5% |

### ప్రత్యేక చర్యలు

రహదారులపై వాహనాలు నిలిపే ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు తీసుకుంటున్నాం. పార్కింగ్ ప్రదేశాలు లేకుండా భవన నిర్మాణాలు చేస్తున్న వారికి అనుమతులు నిరాకరిస్తున్నాం. షాపింగ్ మాల్స్ యజమానులు కచ్చితంగా పార్కింగ్‌ను ఏర్పాటు చేసుకోవాలి.

**- నిర్మల్‌కుమార్, పురపాలిక కమిషనర్, అమలాపురం**

## 'పది'లో నూతన విధానం

### రాష్ట్ర స్థాయిలోనే ఇన్విజిలేటర్ల నియామకం

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

పదోతరగతి పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేషన్‌కు విద్యాశాఖ నూతన విధానం తీసుకొచ్చింది. ఇకపై రాష్ట్ర స్థాయిలోనే వారి నియామకం చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు జిల్లాలో ఎంతమంది అవసరమనే దానికి అనుగుణంగా జాబితా పంపించారు. ఇందులో 30 శాతం ప్రైవేటు పాఠశాలల వారికి అవకాశం కల్పించారు. అనారోగ్య సమస్యలు ఉన్న వారు, ఉద్యోగ విరమణ దశలో ఉన్నవారిని వారి అభిప్రాయాల మేరకు నిలిపివేస్తారు. ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నవారి జాబితా మాత్రమే పంపించారు. రాష్ట్ర స్థాయి నుంచి వచ్చే జాబితాలో మార్పులు చేసే అవకాశం లేదు. తెలుగు, హిందీ, ఆంగ్ల పరీక్షలకు గణితం, సైన్సు, సోషల్ సబ్జెక్టు ఉపాధ్యాయులు, గణితం, సోషల్, సైన్సు పరీక్షలకు భాషోపాధ్యాయులకు విధులు కేటాయిస్తారు. వీటికి సంబంధించి జాబితాలను ఇప్పటికే రాష్ట్ర కార్యాలయానికి పంపించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు, డీసీఈబీ కార్యదర్శి బి.హనుమంతరావు తెలిపారు.

| ఇవీ వివరాలు | |
|---|---|
| పరీక్షా కేంద్రాలు | 108 |
| పరీక్షలు రాసే విద్యార్థులు | 19,645 |
| ఇన్విజిలేటర్లు | 1300 |
| డీఓ, చీఫ్ సూపరింటెండెంట్లు | 216 |
| సిట్టింగ్ స్క్వాడ్‌లు | 03 |
| ఫ్లయింగ్ స్క్వాడ్‌లు | 02 |

## తీరం.. అభివృద్ధితో మణిహారం

న్యూస్‌టుడే, అంతర్వేది, రాజోలు

తీర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నాయి. జిల్లాలో నరసింహ క్షేత్రమైన అంతర్వేది ఎంతో ప్రసిద్ధి చెందింది. అంతర్వేది నుంచి భైరవపాలెం వరకు సుమారు 77 కి.మీ. సముద్ర, 90 కి.మీ. గోదావరి తీరం ఉంది. వీటిని అభివృద్ధి చేస్తే పర్యాటక మణిహారంగా మారుతుంది.

రాజోలులోని మధ్యలంక దీవి

### ఉపాధి, ఉద్యోగ అవకాశాలు..

తీరానికి వచ్చే పర్యాటకులకు ఫొటోలు తీస్తూ, ఏటీవీ వాహనాలు నడుపుతూ, బోట్లు తిప్పుతూ 100-150 మంది ఉపాధి పొందుతున్నారు. తాటిపాక మఠం నుంచి శివకోటిలంక వరకు ఏటిగట్టును అభివృద్ధి చేసి బోటు షికారుకు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పిస్తే వీరికి ఉపాధి రెట్టింపు అయ్యే అవకాశం ఉంది.

### బసకు వసతులు లేక..

ఇక్కడ విశాలమైన బీచ్, దీపస్తంభం, సాగర సంగమం, ఫిషింగ్ హార్బర్, బోటింగ్, మడ అడవులు ఆకట్టుకుంటాయి. చూసేందుకు రోజూ వేలమంది వస్తారు. బస చేసేందుకు, తాగునీటికి కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

● రాజోలులో మధ్యలంక పర్యాటకానికి అనుకూలమైన ప్రదేశం. ఇక్కడ పచ్చని కొబ్బరి చెట్లు, గోదావరిలో గంగపుత్రుల వేట దృశ్యాలు మంత్రముగ్ధులను చేస్తాయి. సెలవులు వచ్చాయంటే చాలామంది పడవులపై ఇక్కడకు వెళ్లి తోటల్లో సరదాగా గడిపి వస్తారు. ఇక్కడ రిసార్ట్‌లు పెడితే పర్యాటకం మరింత పెరుగుతుందని స్థానికులు చెబుతున్నారు.

### టెంపుల్ టూరిజంగా తయారు చేస్తాం..

అంతర్వేదిని టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేస్తాం. ఇటీవల రూ.2 కోట్లతో రహదారులు నిర్మించాం. సుప్రీంకోర్టు తీర్పుతో మలికిపురం మండలం దిండి పశ్చిమగోదావరి జిల్లా సీతారాంపురం 216 జాతీయ రహదారికి అనుసంధానంగా రామేశ్వరం, సఖినేటిపల్లి మీదుగా బైపాస్ నిర్మాణం జరగనుంది. దీనిని కలుపుతూ రెండు వరుసల రహదారి నిర్మిస్తాం. ఇక్కడి నుంచి రాజోలు వరకు పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం.

**- దేవ వరప్రసాద్, ఎమ్మెల్యే, రాజోలు**

## ఉపాధ్యాయ అభ్యర్థులకు 'ఉగాది'

### కొత్త డీఎస్సీపై మంత్రి ప్రకటనతో ఆశలు

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

డీఎస్సీపై విద్యాశాఖ మంత్రి లోకేశ్ చేసిన ప్రకటన ఉపాధ్యాయ కొలువుల కోసం ఎదురు చూస్తోన్న అభ్యర్థుల్లో మరింత ఆశలు రేపింది. త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, అందులో డీఎస్సీ ఉంటుందని అసెంబ్లీలో మంత్రి వెల్లడించారు. దీంతో నిరుద్యోగుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గత వైకాపా పాలనలో ఒక్క డీఎస్సీ కూడా వేయలేదు. ఎన్నికల ముందు 6 వేల పోస్టులతో ప్రకటించినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. దీంతో నిరుద్యోగులు పలుమార్లు రోడ్డెక్కి ధర్నాలు, నిరసనలు చేసిన దాఖలాలున్నాయి. కూటమి పార్టీలు ఎన్నికల ముందు మెగా డీఎస్సీని ప్రకటిస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే 16 వేల పోస్టులతో ప్రకటన ఇచ్చింది. అనేకమంది ఉపాధ్యాయ కొలువులు సాధించారు. తాజాగా మంత్రి ప్రకటనతో ఉగాదికి కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది.

### గత డీఎస్సీలో 1,241 పోస్టులు భర్తీ..

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక గత ఏప్రిల్‌లో డీఎస్సీ ద్వారా ఉమ్మడి జిల్లా పరిధిలో 1,241 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నారు. ఇందులో స్కూల్ అసిస్టెంట్ల (ఎస్ఏ)లకు సంబంధించి తెలుగు 65, హిందీ 78, ఆంగ్లం 95, గణితం 64, పీఎస్ 71, బయాలజీ 103, సోషల్ 132, వ్యాయామ విద్య 210, ఎస్జీటీలు 423, పోస్టుల భర్తీ అయ్యాయి. ఏడాది లోపే మళ్లీ నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు చేస్తుండడంపై నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### జిల్లాలో వివరాల సేకరణ

ఉమ్మడి జిల్లా పరిధిలో ఖాళీల వివరాలను ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ అధికారులు సేకరిస్తున్నారు. వచ్చే మే 31వ తేదీ ప్రాతిపదికగా కసరత్తు చేస్తున్నారు. ఈ నెలాఖరున వాటిని ప్రభుత్వానికి అందించనున్నారు. ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్లు-498, ఎస్జీటీ-328 ఖాళీలు ఉన్నట్లు సమాచారం. వీటిలో కొన్ని ఉద్యోన్నతిపై భర్తీ చేయనున్నారు. పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆమోదించిన తర్వాత సబ్జెక్టుల వారీగా ఎన్ని ఉన్నాయో ప్రకటన వెలువడనుంది.

## జిల్లా ప్రగతిపై నివేదిక

**అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే:** అమరావతిలో జరుగుతున్న సదస్సులో జిల్లా ప్రగతిని శుక్రవారం కలెక్టర్ మహేష్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లాలో వాట్సాప్ గవర్నెన్స్‌పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. జనగణనకు సంబంధించి శిక్షణ తరగతులు ప్రారంభించామని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సేవలు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## ఇప్పుడు అరికడితేనే... అప్పుడు పంట దక్కేది

న్యూస్‌టుడే, పి.గన్నవరం

ప్రస్తుతం రబీ వరిచేలు పిలకల దశ దాటుతున్నాయి. పాలు పోసుకుని గింజ గట్టిపడే వరకు నీటివాడకం ఎక్కువగా ఉంటుంది. పంటకాలువల ద్వారా సరఫరా చేస్తున్న నీరు వృథా కాకుండా నియంత్రించాల్సి ఉంది.

● డిసెంబరులో 26.58, జనవరిలో 30.28, ఫిబ్రవరి 20 వరకు 14.96 వెరసి 71.82 టీఎంసీలు సరఫరా చేశారు. మిగిలిన 21.18 టీఎంసీలతోనే వరిచేలు కోతకు వచ్చే వరకు సరిపెట్టుకోవాలి.

### ముందుజాగ్రత్త చర్యగా..

గోదావరి డెల్టాలో ఈ నెల 11 నుంచి ముందుజాగ్రత్త చర్యగా వంతుల వారీ విధానం అమలు చేస్తున్న విషయం తెలిసిందే. వరి నాట్లు ఫిబ్రవరి మొదటి వారం వరకు సాగాయి. ఏప్రిల్ 20 వరకు సాగునీరు అందించాలి. మార్చి, ఏప్రిల్‌లో ఎండలు మండిపోతాయి. చేలకు సరఫరా చేసే జలాల్లో కొంతమేర ఆవిరైపోతాయి. ఈ నేపథ్యంలో వృథా చేయకుండా వాడుకోవాలి. రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని ఎస్.ఇ. కె.గోపీనాథ్ సూచిస్తున్నారు.

గోరింకల ప్రధాన పంటకాలువలో వృథాగా కలుస్తున్న సాగునీరు

### పాండ్‌లెవెల్ పడిపోకుండా నిర్వహణ

ధవళేశ్వరం బ్యారేజీ ఇన్‌ఫ్లో 11,389 క్యూసెక్కులకు సంబంధించి 9,000 క్యూసెక్కుల్లో తూర్పు డెల్టాకు 2,600, మధ్యడెల్టాకు 1700, పశ్చిమడెల్టాకు 4,700 క్యూసెక్కులు చొప్పున సరఫరా చేస్తున్నారు. మిగిలిన 2,389 క్యూసెక్కులను బ్యారేజీ ఎగువన ఉంచి పాండ్‌లెవెల్ పడిపోకుండా నిర్వహణ చేస్తున్నారు. పాండ్‌లెవెల్ 13.63 మీటర్లు ఉండాలి. ఇది 12.75 మీటర్లకు పడిపోతే కాలువలో ప్రవాహ వేగం తగ్గిపోయి శివారు ఆయకట్టుకు నీరు అందని పరిస్థితులు నెలకొంటాయి.

అధికారుల లెక్క ఇదీ..

| రంగం | సరఫరా చేసేనీరు (టీఎంసీల్లో) |
|---|---|
| సాగునీటికి | 87 |
| పరిశ్రమలకు | 3 |
| తాగునీటికి | 4 |

| డెల్టా | వరి ఆయకట్టు (ఎకరాల్లో..) |
|---|---|
| తూర్పు | 2,64,533 |
| మధ్య | 1,72,000 |
| పశ్చిమ | 4,60,000 |


# శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం : శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ అడ్రస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ మరియు బ్రాంచ్ ఆఫీస్: రాజోలు వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction

## ముత్యాల సత్యనారాయణ కి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 9(1) తో కలిపి చదువబడే, స్థిరాస్తుల విక్రయం కొరకు తేదీ **12.01.2026 నాటి ఇంటెండింగ్ సేల్ నోటీసు** యొక్క 30 రోజుల గడువు ముగిసిన తరువాత ఇప్పుడు జారీ చేయబడిన ఈ-వేలం విక్రయ నోటీసు. చట్టం 54/2002 లోని సెక్షన్ 13(8) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 లోని రూల్ 8(6) ప్రకారం నిర్దేశించిన విధంగా మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో మీరందరూ విఫలమైనందున, ఈ ఇ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడిందని రుణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు / కో-అప్లికెంట్స్‌కు / సహ-రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత మరియు హామీదారు/తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ (శ్రీరామ్ ఫైనాన్స్) వద్ద తాకట్టు పెట్టబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తిని, "ఎక్కడ ఉంటే అక్కడ", "ఏ స్థితిలో ఉంటే ఆ స్థితిలో" మరియు "ఏమి ఉంటే అది" ప్రాతిపదికన **28.03.2026 నాడు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు విక్రయించబడును.** SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) వారు రుణగ్రహీత/హామీదారు(ల)కు జారీ చేసిన **16.02.2023** తేదీనాటి డిమాండ్ నోటీసు తేదీ ప్రకారం, **16.02.2023** నాటికి బాకీ ఉన్న **రూ.44,29,792/-** మరియు **17.02.2023** నుండి తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు రాబట్టుకొనుట కొరకు ఈ వేలం నిర్వహించబడుతుంది.

అగ్రిమెంట్ నెం. **RAZOLTF2103160002**

**రుణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామాలు:**

1) **ముత్యాల సత్యనారాయణ, తండ్రి: ఆదినారాయణ,** హిందు, వయస్సు 41 సంవత్సరాలు, లక్ష్మి కోకోనట్స్ వ్యాపారం, డి. నెం: 5-108, రామరాజులంక: 533 253, మలికిపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
2) **ముత్యాల పావని లక్ష్మి శ్రీ దుర్గ, భర్త: సత్యనారాయణ,** హిందు, వయస్సు 40 సంవత్సరాలు, గృహిణి, డి. నెం: 5-108, రామరాజులంక - 533253, మలికిపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
3) **మొండ్రేటి అరుణ రామ కుమార్, తండ్రి: వెంకటేశ్వర స్వామి,** హిందు, వయస్సు 45 సంవత్సరాలు, ట్రేడింగ్ వ్యాపారం, డి. నెం: 79-11-3, పోస్టల్ కాలనీ, శ్యామలానగర్, రాజమండ్రి - 533101, తూర్పు గోదావరి జిల్లా.

**స్థిరాస్తి వివరణ**

తూర్పు గోదావరి జిల్లా, మలికిపురం సబ్-డిస్ట్రిక్ట్, మలికిపురం మండలం, రామరాజులంక గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, ఆర్.ఎస్. నెం. 160/16 లోని మొత్తం విస్తీర్ణం య॥ 0.74 సెంట్ల నుండి య॥ 0.14 సెంట్లు లేదా 677.6 చ.గ.ల విస్తీర్ణం మరియు ఆర్.ఎస్. నెం. 160/11 లోని మొత్తం విస్తీర్ణం య॥ 0.11 సెంట్ల నుండి య॥ 0.00 3/4 సెంట్లు లేదా 36.3 చ.గ.ల విస్తీర్ణం కలిపి, డి.నెం. 5-108 సమీపంలో మొత్తంగా య॥ 0.14 3/4 సెంట్లు లేదా 713.9 చ.గ.ల స్థలం. **దీనికి హద్దులు: తూర్పు:** ముత్యాల వీరవెంకట సత్యనారాయణ, ఎం.నరసింహారావు మరియు ఎం.నాగేశ్వరరావుల భూమి, **దక్షిణం:** రోడ్డు మరియు ఎం. సూర్యనారాయణ స్థలం, **పడమర:** ముత్యాల ఆదినారాయణ భూమి, **ఉత్తరం:** రవి సుబ్రహ్మణ్యం, పోతుల సుబ్రహ్మణ్యం మరియు అడబాల శ్రీనివాసుల భూమి.

**ఆస్తిపై ఉన్న రుణభారాలు: ఏమీ లేవు.**

| అగ్రిమెంట్ నెం. | ఆస్తి రిజర్వ్‌ధర | EMD మొత్తము: | బిడ్ పెంపుదల మొత్తం | EMD చెల్లింపు విధానం | వేలం తేదీ | EMD చెల్లించడానికి చివరి తేదీ | ఆస్తి తనిఖీ తేదీ. |
|---|---|---|---|---|---|---|---|
| RAZOLTF2103160002 | రూ.38,54,700/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల యాభై నాలుగు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే) | రూ.3,85,470/- (అక్షరాల మూడు లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల డెబ్బై రూపాయలు మాత్రమే) | రూ. 10,000/- | డిడి రూపంలో "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట తీయవలెను | 28.03.2026 | 27.03.2026 | 26.03.2026 |

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుకోవడం, డేటా అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటి కోసం M/s.**శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, కాంటాక్ట్ పర్సన్: శ్రీ గౌరవ్ సంబూదిరి ఫోన్: 9833922941,** ఈమెయిల్: శ్రీ గౌరవ్ సంబూదిరి <gaurav.n@samil.in> వారిని సంప్రదించవచ్చు. ఆస్తికి సంబంధించిన సందేహాల కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆథరైజ్డ్ ఆఫీసర్, **ఓ.కృష్ణకుమార్, ఫోన్: 7416293294** నంబరులో ఆఫీసు వేళల్లో మరియు పని దినాలలో సంప్రదించవచ్చు. ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా లేదా అన్ని బిడ్లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా ఏజెన్సీ అయిన శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వారి వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** లో నిర్వహించబడుతుంది. టెండర్ సమర్పణ, బిడ్ ఫారం పొందడం మరియు పూర్తి నిబంధనల కోసం **https://eauctions.Samil.in/home** లేదా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లోని **https://www.shriramfinance.in/auction** లింక్‌ను చూడగలరు.

**గమనిక:** NCLT, చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనం చేయబడింది అని దీని ద్వారా తెలియజేయడమైనది. తదుపరి, పేరు మార్పుకు సంబంధించి 30-11-2022 నాడు జారీ అయిన సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం, 30.11.2022 తేదీ నుండి అమలులోకి వచ్చేలా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

**ప్రదేశము: కాకినాడ, తేది: 18.02.2026** సం/-అధీకృత అధికారి

(c) eenadu

# కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

**నేడు, రేపు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం**

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (21 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

## స్వల్పంగా క్షీణించిన గుడ్డు ధర

**రంగంపేట:** కోడిగుడ్డు ధరపై రంజాన్ మాస ప్రభావం పడింది. ఒక్క రోజే గుడ్డు ధర 25 పైసలు దిగజారింది. ఉత్తరాది రాష్ట్రాల్లో రంజాన్‌ను పవిత్రమాసంగా భావించి గుడ్డు తినడం మానేస్తారు. ప్రధానంగా మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గుడ్లలో 30 శాతం స్థానికంగా వినియోగించగా మిగిలిన 70 శాతం సరకును ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. గుడ్ల వినియోగం తగ్గడంతో ధర స్వల్పంగా క్షీణించింది. శుక్రవారం రూ.5.15 నుంచి రూ.4.90కి పడిపోయింది.


**APSRTC**

**టెండరు ప్రకటన** చల్లో వెలుగు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలు) పరిధిలోని డిపోలకు సంబంధించిన గ్యారేజీలలో వివిధ రకాల పనులు చేయుటకు మరియు బస్‌స్టేషన్/ టాయిలెట్స్ మెయింటెనెన్స్ చేయుటవంటి పనులు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన నిర్వహించుటకు ఆసక్తి కలిగిన సంస్థలు/ కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేది.21-02-2026 నుండి తేది.26-02-2026 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు మరియు తేది.27-02-2026న మ॥1.00 గం॥ వరకు రాజమండ్రి డిపో నందు మాత్రమే అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.27-02-2026న మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, రాజమండ్రి నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ : https://apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం.01/122(02)/2025-DPTO/EG, తేది:19-02-2026 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా.



**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవదాయ ధర్మదాయ శాఖ**

**"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన**

డా. బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, రాజేలంక గ్రామం, ముమ్మిడివరం మండలంలోయున్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంవారు ఈ క్రింది పని కొరకు టెండర్ పిలవబడుచున్నది.

| | | |
|---|---|---|
| 1. Reconstruction of Temple Reconstruction of Mukha Mandapam, Re erection of Dwajam, Reconstruction of Kalyana Mandapam and Reconstruction of Prakaram Wall | టెండర్ Notice No. P/COE/1375/2025 | Rs.100.00 Lakhs |

బిడ్ డాక్యుమెంట్ తేది:21-02-2026 ఉదయం గం.10.00 నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ దాఖలు చేయుటకు ఆఖరి తేది: 07-03-2026 సాయంత్రం గం.04.00 వరకు, మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.in లో చూడవచ్చును.

సం/- **Executive Authority**

శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, ఫోన్ నెం.99894 28111



**కెనరా బ్యాంక్ Canara Bank** (భారత ప్రభుత్వ రంగ సంస్థ / A Government of India Undertaking)

**కాకినాడ మెయిన్-II బ్రాంచ్ (13250)** డి.నెం.27-4-10 & 11, టెంపుల్ వీధి, కాకినాడ, కాకినాడ జిల్లా-533001. ☎ 9440905120

**M/s. KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్విస్ ఛాలెంజ్ ప్రక్రియ కొరకు అనుమతి పొందిన సంస్థలకు (అనుమతి పొందిన ARCS/NBFCs/Banks/ FIs) ఇ-వేలం ద్వారా బదిలీ చేయడానికి సంబంధించిన ప్రకటన**

M/s KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాతా యొక్క తేది.31.12.2025 నాటికి ఫండ్ బేస్డ్ పరిమితిలలో బకాయి రూ. 82.20 కోట్లు (అక్షరాల ఎనభై రెండు కోట్ల ఇరవై లక్షలు మాత్రమే) ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఇతర ... రిజర్వ్ ధర రూ.46.50 కోట్లు ... www.canarabank.com ...

... గమనించండి. అంతేకాకుండా, ఈ ప్రకటనలోని ఏవైనా నిబంధనలను రద్దు చేయడానికి, మార్చుటకు, సవరించడానికి లేదా ఉపసంహరించుకోవడానికి మరియు ఏ దశలోనైనా డాక్యుమెంట్‌ను ప్రాసెస్ చేయడానికి మరియు/లేదా అర్హత ఉన్న పార్టీని అనర్హులుగా ప్రకటించడానికి, ఎటువంటి కారణం పేర్కొనకుండా మరియు ఎటువంటి బాధ్యత లేకుండా వెబ్‌సైట్‌లో కొరిజెండమ్‌ను అప్‌లోడ్ చేయడానికి కెనరా బ్యాంక్ హక్కును కలిగి ఉంది మరియు ఈ విషయంలో కెనరా బ్యాంక్ నిర్ణయమే అంతిమమైనది & కట్టుబడి ఉండవలిసినది. ఇది ఆఫర్ పత్రం కాదు మరియు ఎటువంటి హామీ లేకుండా జారీ చేయబడుతోంది.

తేది : 20.02.2026 జారీ చేసినవారు
ప్రదేశం : కాకినాడ కెనరా బ్యాంక్, కాకినాడ మెయిన్-II బ్రాంచ్


## కొబ్బరాకుల సోయగం.. అలంకరణలో వైవిధ్యం

పొడవైన కొబ్బరాకులతో పందిరి వేయడం సాధారణమే గాని వాటి ఆకులను విడిగా తీసి స్తంభాలు, చాపల మాదిరిగా అల్లికలు చేసి అలంకరించడం ఆకట్టుకుంటోంది. మామిడికుదురు మండలం మొగలికుదురులోని ఓ నూతన గృహం ముందు పచ్చని కొబ్బరి ఆకులతో అల్లిన పందిరి, మొవ్వు ఆకులతో రూపుదిద్దిన తోరణాలు, గుండ్రని బుట్టల సోయగాలు చూడముచ్చట గొలుపుతున్నాయి. వివాహాలు, శుభ కార్యక్రమాల సందర్భంగా ఇలా అలంకరించడం ప్రస్తుతం ట్రెండ్‌గా మారింది. - న్యూస్‌టుడే, మామిడికుదురు

## యూరియా.. బూడిదా..?

ఎరువుల దుకాణాల నుంచి తెచ్చిన యూరియా బస్తాలను చూసి రైతులు విస్మయానికి గురవుతున్నారు. ఇది యూరియానా లేక బూడిదా అని ప్రశ్నిస్తున్నారు. రావులపాలెంలోని ఒక ఎరువుల దుకాణంలో శుక్రవారం ఒక రైతు యూరియా బస్తా కొనుగోలు చేసి తీసుకువెళ్లారు. బస్తా విప్పిచూస్తే మొత్తం గడ్డలుకట్టి నాసిరకంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దుకాణం వద్దకు తీసుకువెళ్లి అడగ్గా తాము ఏమీ చేయలేమని పైనుంచి వచ్చిందే ఇచ్చామని సమాధానం చెప్పారని, అధికారులకు ఫిర్యాదు చేస్తానని చెప్పడంతో మరో బస్తా ఇచ్చారని తెలిపారు. రూ.266.50 ధర ఉండగా రూ.300కు విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

## ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు: డీటీవో

కడలిలో ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా రవాణాధికారి శ్రీనివాసరావు

**రాజోలు:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. రాజోలు మండలం కడలిలో ఇటీవల పలు ప్రమాదాలు జరిగిన స్థలాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. రహదారిని ఆనుకుని కొబ్బరి చెట్లు, ఓ విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉండటాన్ని గుర్తించామన్నారు. గత మూడు నెలల వ్యవధిలో ఇక్కడ జరిగిన ప్రమాదాల్లో ఆరుగురు యువకులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమన్నారు. పలుచోట్ల వేగ నియంత్రికలు ఏర్పాటు చేస్తామన్నారు. ద్విచక్ర వాహన చోదకులు విధిగా శిరస్త్రాణం ధరించాలని ఆయన హితవు పలికారు.

## వాడపల్లి భక్తులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు

ఆత్రేయపురం పోలీసు స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్‌మీనా

**రావులపాలెం గ్రామీణం:** ఆత్రేయపురం పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా శుక్రవారం రాత్రి సందర్శించారు. రికార్డులను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారి దర్శనానికి రోజురోజుకు భక్తుల రాక పెరుగుతుండటంతో వారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సిబ్బందికి సూచించారు. సి.ఐ విద్యాసాగర్, ఎస్.ఐ రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వగ్రామానికి గల్ఫ్ బాధితుడు

కమ్మసత్తి శ్రీను

**అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే:** ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని సురక్షితంగా స్వగ్రామానికి తీసుకువచ్చినట్లు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి మాధవి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. అమలాపురం మండలం సమనస గ్రామానికి చెందిన కమ్మసత్తి శ్రీను అనే యువకుడు ఉపాధికి గల్ఫ్ వెళ్లాడు. ఏజెంట్ అతని వద్ద రూ.లక్షల్లో వసూలు చేసి, గల్ఫ్‌లో కఠినమైన పనిలో పెట్టడంతో ఆరోగ్యం క్షీణించింది. తన బాధను తల్లిదండ్రులకు తెలపడంతో వారు అధికారులను ఆశ్రయించారు. ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి శ్రీనును శుక్రవారం సురక్షితంగా స్వగ్రామానికి చేర్చారు.

అంబాజీపేట అరటి మార్కెట్‌కు విక్రయానికి తెచ్చిన గెలలు

## అరటి మార్కెట్ కళకళ

- కర్పూర రకానికి పెరిగిన డిమాండ్

**అంబాజీపేట, న్యూస్‌టుడే:** పెళ్లిళ్లకు సుముహూర్తాలు ముంచుకురావడంతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం, అంబాజీపేట అరటి మార్కెట్లు కళకళలాడుతున్నాయి. శుభకార్యాల నిర్వహణలో ముఖ్యంగా ఉండాల్సినవి అరటిపళ్లే కావడంతో వీటి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. ఆయా మార్కెట్లలో వ్యాపార లావాదేవీలు జోరుగా సాగుతున్నాయి. వరుసగా పెళ్లిళ్లు ఉండటంతో అన్ని రకాల అరటి ఉత్పత్తులకు గిరాకీ వచ్చింది. ఈనెల 19 నుంచి మార్చి 12 వరకు సుముహూర్తాలు ఉండడంతో గెలల కొనుగోళ్లు పెరిగి కర్పూర అరటికి డిమాండ్ పెరిగింది. అంబాజీపేట మార్కెట్‌లో ప్రస్తుతం ఈ రకం గెల రూ.400 నుంచి రూ.500 మధ్య పలుకుతోంది. రావులపాలెంలో మంచి నాణ్యమైన గెలకు రూ.700 నుంచి రూ.900 వరకు ధర వస్తోందని రైతులు చెబుతున్నారు. విందు భోజనాల్లో వడ్డించే చక్రకేళి, అమృతపాణి, పచ్చ అరటి రకాలకు కూడా మంచి ధర పలుకుతోందని సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చక్రకేళి రకం గెల రూ.300 నుంచి రూ.400, అమృతపాణి రూ.250 నుంచి రూ.300, పచ్చ అరటి రూ.300 నుంచి రూ.350 వరకు విక్రయమవుతున్నాయని రైతులు చెబుతున్నారు. కోనసీమ జిల్లాలో ప్రస్తుతం అరటిని దిగుబడి తక్కువగా ఉన్న తరుణంలో ఆయా రకాలకు డిమాండ్ పెరిగింది. అంబాజీపేట, రావులపాలెం అరటి మార్కెట్లలో ధరలు పోటాపోటీగా పలుకుతున్నాయి. ఏ మార్కెట్‌లో ధర ఎక్కువగా ఉందో తెలుసుకుని గెలలను అక్కడికే తరలిస్తున్నారు.

## సంక్షేమ పథకాల అమలుకు బ్యాంకర్లు సహకరించాలి: జేసీ

**ధరవరలు**

**అంబాజీపేట కొబ్బరి మార్కెట్**

| కొబ్బరి (క్వింటాళ్లలో) | ధర (రూ॥లలో) |
|---|---|
| కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి): | 18,000 |
| పాతకాయ: గండేరా | 30,500 |
| గటగట | 29,000 |
| కొత్తకాయ: గండేరా | 30,000 |
| గటగట | 29,000 |
| నీటి కాయ (వెయ్యింటికి): | |
| పాత (ముక్కుడు) కాయ | 18,000-20,000 |
| కొత్త (పచ్చి) కాయ | 15,000-17,000 |
| కొబ్బరినూనె మార్కెట్: | |
| 15 కిలోలు | 5,000 |
| కిలో | 350 |

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

**వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో**

| | |
|---|---|
| ఫారంరేటు | 115-00 |
| రిటైల్ లైవ్ | 142-00 |
| డ్రెస్డ్ | 206-00 |
| స్కిన్‌లెస్ | 234-00 |

**అమలాపురం కలెక్టరేట్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుకు సహకరించాలని జేసీ నిశాంతి కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సమాజాభివృద్ధిలో బ్యాంకర్ల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ రంగానికి గత వార్షిక కాలంలో లక్ష్యానికి మించి 20 శాతం అధికంగా రుణాలు ఇచ్చినట్లు అధికారులు వివరించారు. ఎంఎస్‌ఎంఈలతో పాటు ఇతర ప్రాధాన్యతా, ప్రాధాన్యత లేని రంగాలకు విరివిగా మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో యూపీఐ ప్రాంతీయ అధికారి విజయ్‌నాయుడు, ఆర్బీఐ అధికారి రామకృష్ణ, ఎల్డీఎం వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**అమలాపురం కలెక్టరేట్:** ధవళేశ్వరం బ్యారేజీ వద్ద రొయ్య పిల్లల సేకరణలో మత్స్యకారుల మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల జేసీలు నిశాంతి, మేఘాస్వరూప్ తెలిపారు. శుక్రవారం వారు బొబ్బర్లంక, ధవళేశ్వరం గ్రామాల మత్స్యకార సంఘాల ప్రతినిధులతో స్థానిక కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. గత 20 ఏళ్లుగా నెలకొన్న సమస్య పరిష్కారం దిశగా ఇప్పటికే పలుమార్లు చర్చించామన్నారు. బ్యారేజీ గేట్ల వద్ద రెండు రకాల రొయ్య పిల్లలను నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు సేకరించి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసి ఉపాధి పొందుతున్నారన్నారు. రొయ్య పిల్లల సేకరణతో ప్రాజెక్టుకు ముంపు వాటిల్లే ప్రమాదం ఉన్నట్లు జలవనరుల శాఖ అధికారులు నివేదికలో పేర్కొన్నట్లు తెలిపారు. మత్స్యకార సంఘాలకు లీజుకు ఇచ్చే సమయంలో వారి నుంచి కొంత మొత్తంలో నిధులు డిపాజిట్‌గా తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో నెలకొన్న వివాదం పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ అధికారులు వర్ధన్, సుమలత, జలవనరులశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల గోదాముల పరిశీలన

**ముమ్మిడివరం:** ముమ్మిడివరంలోని పౌరసరఫరాల గోదాములను రాష్ట్ర సివిల్ సప్లయ్ బోర్డు డైరెక్టర్ యెనిమిరెడ్డి మాలకొండయ్య శుక్రవారం పరిశీలించారు. రేషన్ దుకాణాలకు సరఫరా చేసే బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల నాణ్యత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తూకం యంత్రాలు, పారిశుద్ధ్య పరిస్థితులు, నిల్వ విధానం, భద్రతా చర్యలను పరిశీలించారు. గోదాముల్లో ఉన్న సరకులు పాడవ్వకుండా సరైన నిల్వ ప్రమాణాలు పాటించాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరకులు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఈ విషయంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.


**SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ అడ్రస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ మరియు బ్రాంచ్ ఆఫీస్: రాజోలు
వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction

**షేక్ మీరజ్‌బాబు కి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 9(1) తో కలిపి చదువబడే, స్థిరాస్తుల విక్రయం కొరకు తేదీ 06.11.2025 నాటి ఇంటెండింగ్ సేల్ నోటీసు యొక్క 30 రోజుల గడువు ముగిసిన తరువాత ఇప్పుడు జారీ చేయబడిన ఈ-వేలం విక్రయ నోటీసు. చట్టం 54/2002 లోని సెక్షన్ 13(8) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 లోని రూల్ 8(6) ప్రకారం నిర్దేశించిన విధంగా మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో మీరందరూ విఫలమైనందున, ఈ ఇ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడిందని రుణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు / కో-అప్లికెంట్స్‌కు / సహ-రుణగ్రహీతలకు తెలియజేయడమైనది. సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత మరియు హామీదారులు/తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ (శ్రీరామ్ ఫైనాన్స్) వద్ద తాకట్టు పెట్టబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తిని, "ఎక్కడ ఉంటే అక్కడ", "ఏ స్థితిలో ఉంటే ఆ స్థితిలో" మరియు "ఏమి ఉంటే అది" ప్రాతిపదికన 30.03.2026 నాడు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు విక్రయించబడును. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) వారు రుణగ్రహీత/హామీదారు(ల)కు జారీ చేసిన 07.11.2022 తేదీనాటి డిమాండ్ నోటీసు తేదీ ప్రకారం, 07.11.2022 నాటికి బాకీ ఉన్న రూ.45,04,047/- మరియు 08.03.2022 నుండి తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు రాబట్టుకొనుట కొరకు ఈ వేలం నిర్వహించబడుతుంది.

అగ్రిమెంట్ నెం. RAZOLTF2104010002

రుణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామాలు:
1) షేక్ మీరజ్‌బాబు, తండ్రి: హుస్సేన్, ముస్లిమ్, వయస్సు: 50 సం॥, షేక్ గోట్ ట్రేడింగ్ బిజినెస్, డి.నెం.2-237, మార్కెట్ రోడ్డు, మలికిపురం-533253, మలికిపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
2) షేక్ మీరాభి, భర్త: షేక్ హుస్సేన్, ముస్లిమ్, డి.నెం.2-237, మార్కెట్ రోడ్డు, మలికిపురం - 533253, మలికిపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
3) షేక్ నాగూర్ షరీఫ్, తండ్రి: హుస్సేన్, ముస్లిమ్, వయస్సు: 44 సం॥, సెల్ఫ్ ఎంప్లాయి, డి.నెం.2-237, మార్కెట్ రోడ్డు, మలికిపురం-533253, మలికిపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
4) మొహమ్మద్ ఖాన్, తండ్రి: మొహమ్మద్ ఖాదర్ మొహిద్దీన్, ముస్లిమ్, వయస్సు: 53 సం॥, గోట్ మటన్ బిజినెస్, డి.నెం.3-321, మసీదు దగ్గర (మసీదు), మార్కెట్ రోడ్డు, మలికిపురం-533253, మలికిపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా.

**స్థిరాస్తి వివరణ**

తూర్పు గోదావరి జిల్లా, మలికిపురం సబ్-జిల్లా, మలికిపురం మండలం, మలికిపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, జిరాయితీ డ్రై ల్యాండ్, ఆర్.యస్.నెం.65/5 నందు య॥ 1.19 సెంట్లలో య॥ 0.06 సెంట్లు లేదా 290.4 చ.గ.ల విస్తీర్ణము గల స్థలములో డి.నెం. 2-189, అసెస్‌మెంట్ నెం. 357 తో గల ఆర్‌సిసి భవనమునకు **హద్దులు: తూర్పు:** మాలె నారాయణ స్వామి యొక్క స్థలము, **దక్షిణం :** గునిశెట్టి బాలకృష్ణ యొక్క స్థలము, **పడమర:** మాదేది మోసెస్ కుమార్ యొక్క స్థలము, **ఉత్తరం :** రోడ్డు.
**ఆస్తిపై ఉన్న రుణభారాలు: ఏమీ లేవు.**

| అగ్రిమెంట్ నెం. | ఆస్తి రిజర్వ్‌ధర | EMD మొత్తము: | బిడ్ పెంపుదల మొత్తం | EMD చెల్లింపు విధానం | వేలం తేదీ | EMD చెల్లించడానికి చివరి తేదీ | ఆస్తి తనిఖీ తేదీ. |
|---|---|---|---|---|---|---|---|
| RAZOLTF2104010002 | రూ.34,68,000/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే) | రూ.3,46,800/- (అక్షరాల మూడు లక్షల నలభై ఆరు వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే) | రూ. 25,000/- | డిడి రూపంలో "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట తీయవలెను | 30.03.2026 | 28.03.2026 | 27.03.2026 |

... https://eauctions.Samil.in/home ... https://www.shriramfinance.in/auction ...

ప్రదేశం: కాకినాడ, తేది: 18.02.2026 సం/-అధీకృత అధికారి



**EENADU Classifieds**

**BUSINESS SERVICES**

**బంగారం బ్యాంకులలో/** ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

**REAL ESTATE**

**GENERAL**

**పెద్దాపురం గుర్రాల** సెంటర్, నవోదయ స్కూల్ దాటిన తరువాత విల్లాస్ 35 లక్షలలో, కాకినాడ పల్లంరాజునగర్‌లో 450 గజాల స్థలం అమ్మకం. ✆ 9550058067

**LAND FOR SALE**

**JAGGAMPETA**

**రాజమండ్రికి 30** కి.మీ. దూరములో మురారి, గండేపల్లి మధ్య NHకి చేర్చి 100 అ॥ల రోడ్డు ఫేసింగ్‌తో 60 సెంట్లుభూమి అమ్మబడును. (నోబ్రోకర్స్) ✆ 9032988265

**PLOT FOR SALE**

**KAKINADA CITY**

**Properties Bazar's** @ Kakinada Touch Your Luck, Buy Plot & Win Plot, Free Lucky Draw with Guaranteed Prizes. Cell: 9154184236

**RAJAMAHENDRAVARAM CITY**

**రాజమండ్రి, V.L.పురం** మోడల్ కాలనీ, NH-5కి అతిదగ్గరగా వెస్ట్ ఫేసింగ్ 520 చ॥గ॥ల స్థలం అమ్మకం. Contact: 98850 72992, 80991 91919.

**RAJANAGARAM**

**ఓనర్ డైరెక్ట్‌గా** అమ్మే రెసిడెన్షియల్ ప్లాట్లు రాజానగరం మండల ఆఫీస్ వెనుక, డీటీసీపీ అప్రూవ్డ్ లేఅవుట్‌లో స్థలాలు అమ్మకం. 96668 94019, 93980 83034

**TO LET**

**రాజమండ్రి, P&Tకాలనీ,** ఇంద్ర అపార్ట్మెంట్ దగ్గర, కోరుకొండ రోడ్‌లో డబుల్ బెడ్‌రూమ్, ఫస్ట్ ఫ్లోర్, ఇండివిడ్యువల్ హౌస్ అద్దెకు కలదు. Cell: 99491 35943.

**JOBS**

**WANTED: Telecallers** for Reputed Overseas Edu Consultancy in Rajahmundry. Experience Preferred. Contact Cell: 98521 59999.

**Wanted Exp.** Collection Executives, Team Leaders, Computer Operator, Telecallers (DRA). 8367579797, 8297170346, 8341120378.

**Immediate openings** for Customer Service Executives and Branch Managers in Cherukuri Group. Job Location: Andhra Pradesh. Quali: Min. Degree. Salary: Attractive Salary+ Incentives, Call: 9885206666, E-mail ID: hr@cherukurigroup.org.

**లూమిరైన్ కంపెనీకి** అభ్యర్థులు కావలెను లైన్ సూపర్వైజర్ - Fresh/Exp., హెచ్‌ఆర్ మేనేజర్ - Exp. (MBA), అకౌంట్స్ అసిస్టెంట్ - 3 సం॥ Exp., అడ్మిన్ అసిస్టెంట్, క్వాలిటీ విభాగం - బీటెక్/ డిప్లొమా(EEE, ECE), పర్చేజ్ అసిస్టెంట్ - Fresh/ Exp. బయోడేటాతో నేరుగా సంప్ర॥. ✆ 70328 76262.

**హరేకృష్ణ హోంకేర్‌లో** వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసు కొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం జీ: 18-20K ✆ 96404 68899, 96402 58899.

**ప్రముఖ ఇన్సూరెన్స్** కంపెనీ కాకినాడలో కొత్తశాఖ కోసం డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. వయస్సు: 35 సం॥రాలు పైబడిన వారు. జీతం: 75,000/- వరకు+ ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్. సంప్రదించండి: 6361185310.

**కాకినాడ ప్రైడా** కాలేజీ నందు టెలీకాలర్స్(F) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. కాల్: 73823 15999, 73820 15999.

**డిజైనింగ్ వచ్చిన** DTP ఆపరేటర్స్ సీనియర్స్/ జూనియర్స్ కావలెను. (Page Maker, ఫొటోషాప్, Coreldraw, Illustrater etc.) Rjy, 9246657116

**కడియంలో ప్రముఖ** నర్సరీలో పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్ (Male/ Female) కావలెను. Contact Cell: 99488 36667.

**Montra 3-వీలర్** ఎలక్ట్రిక్ ఆటో మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల సేల్స్ మేనేజర్ కావలెను. సీతంపేట, రాజమండ్రి. Contact: 94947 81111.

**MARKETING/ SALES**

**Automation కంపెనీ** కోసం Marketing, సేల్స్‌మాన్ & హెల్పర్స్ కావలెను. అర్హత: 10th/ Inter/ ITI/ Diploma జీతం 25K - 50K Rajahmundry, Contact Cell: 91-7989261431.

**నెక్ సూచించిన కోడిగుడ్ల ధర**
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **4-90** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

**EENADU for Advertisement Contact: 8008597607**

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) & 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (క్రింద బ్యాంకుకు తనఖా చేయబడిన స్థిరాస్తుల అమ్మకము)

... డిమాండ్ నోటీస్ తేది: 14-07-2023 ... రిజర్వు ధర : రూ.3,17,00,000/- ధరావత్తు : రూ.31,70,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/- ... రిజర్వు ధర : రూ.1,42,00,000/- ధరావత్తు : రూ.14,20,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/- ... రిజర్వు ధర : రూ.48,00,000/- ధరావత్తు : రూ.4,80,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఇ-వేలం తేది : 25-03-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది: 21-02-2026 నుండి 24-03-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

... www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices ... https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com ... M/s. PSB Alliance & M/s. Baanknet ... 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ...

తేది: 18-02-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

## తితిదే సత్కారానికి కాళ్లకూరికి ఆహ్వానం

సూరిపండు

ఆలమూరు, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక రంగంలో విశేష కృషి చేస్తున్నందుకు ఆలమూరుకు చెందిన ప్రముఖ శైవాగమ పండితుడు, [illegible] స్వామి ఆలయ ప్రధానార్చకుడు కాళ్లకూరి సూరిపండుకు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వార్షిక సత్కార మహోత్సవానికి ఆహ్వానం అందింది. తిరుమలలో మార్చి 8 నుంచి 13వ తేదీ వరకు జరిగే వేంకటేశ్వర వేదశాస్త్ర ఆగమ విద్వత్‌సభలో భాగంగా మార్చి 10న పురస్కారం అందుకోనున్నారు. గ్రామపెద్దలు, పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## రేపటి నుంచి కోనసీమ క్రికెట్ టోర్నమెంట్

సఖినేటిపల్లి: సఖినేటిపల్లి, మలికిపురం మండలాలకు చెందిన పలువురు యువత ఆధ్వర్యంలో అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్ గ్రౌండ్‌లో కోనసీమ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 23 (రేపటి) నుంచి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురం, పాలకొల్లు, భీమవరం నియోజకవర్గాలకు చెందిన క్రికెట్ క్రీడాకారులు పాల్గొనవచ్చన్నారు. వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.33,333, రూ.22,222, రూ.11,111 అందజేస్తామన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనే టీమ్‌లు ప్రవేశ రుసుము రూ.2,222 చెల్లించాలన్నారు. మొత్తం 32 జట్లను మాత్రమే తీసుకుంటారని తెలిపారు. వివరాలకు 99499 87906, 97016 88714 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

తాటిపాకలో కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి అమూల్య

## కార్యకర్తల సంక్షేమమే లక్ష్యం

రాజోలు, న్యూస్‌టుడే: పార్టీ కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు రాజోలు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య అన్నారు. తాటిపాకలో శుక్రవారం నిర్వహించిన [illegible] కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. నాలుగు మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు, ప్రజల నుంచి వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాల తెదేపా అధ్యక్షులు అనుచూరి సునీత, అడబాల సాయిబాబు, తాడి సత్యనారాయణ, పార్టీ పరిశీలకుడు చిటికెల రామ్మోహనరావు, తెలుగుయువత నాయకుడు చిట్టూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుతోనే మనకు వెలుగు!

నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

న్యూస్‌టుడే, ఆలమూరు

జాతి ఆత్మగౌరవానికి ప్రతీక మాతృభాష. మాతృభాష గొప్పదనం, ఆవశ్యకతపై అవగాహన పెంచేందుకు, పరిరక్షణ [illegible] ఏటా ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహిస్తున్నారు. తెలుగు మాట కూడా పాటలాగే లలితంగా ఉంటుంది అన్నారు రవీంద్రనాథ్ ఠాగూర్. సి.పి.బ్రౌన్ వంటి పాశ్చాత్యులు తెలుగు భాష సేవలో తరించారు. తమ మాతృభాషను గౌరవించే జాతి పురోగమనం వైపు నడుస్తుందన్నారు గాంధీజీ. మాతృభాషలో ప్రాథమిక విద్యను అభ్యసించడం వల్ల విద్యార్థులకు ఒత్తిడి ఉండదని, ఆలోచనా శక్తి ద్విగుణీకృతమవుతుందని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, యునెస్కో చేసిన పరిశీలనలో తేలింది. చిన్నారులు, యువతలో తెలుగుభాషపై మమకారం పెంచేందుకు, తెలుగు వెలుగు కోసం పలువురు కృషి చేస్తున్నారు.

### ఆదరణ పెంచేందుకు కృషి..

కృష్ణశ్రీ రాసిన పుస్తకాలు

గోపాలకృష్ణాచార్యులు

ఆలమూరు మండలం సందిపూడికి చెందిన అంగర గోపాలకృష్ణాచార్యులు (కృష్ణశ్రీ) ఉపాధ్యాయుడిగా సేవలందించి ఉద్యోగ విరమణ చేశారు. అంగర లక్ష్మీకాంతం ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించి చిన్నారుల్లో తెలుగు భాష పట్ల అభిమానాన్ని, అనురక్తిని ప్రోత్సహించడానికి బాలమందిరం ఏర్పాటుచేశారు. ఈ సంస్థ ద్వారా చిన్నారులకు పద్య పఠనం, కవిత్వం, కథారచన, కథాపఠన కార్యశాలలు నిర్వహిస్తారు. తెలుగు గొప్పదనాన్ని తెలిపేలా నాటికలు ప్రదర్శిస్తున్నారు. చిట్టి ఊహలు అనే త్రైమాసిక పత్రికను రూపొందించి చిన్నారులతో మాతృభాషలో రచనలు చేయించి బాలసాహిత్యం వ్యాప్తికి కృషి చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో ఏటా బాలల కథారచన పోటీలు, వేసవి శిబిరాలు, బాలలతో రచనలు చేయించడంపై కార్యశాలల నిర్వహిస్తున్నారు. పలు పుస్తకాలు రచించి ప్రచురించారు.

### శతక రచనలో మేటి..

అందరికీ అర్థమయ్యే సులభ పదాలతో ప్రతి అంశాన్ని పద్యంలా మలచడం ఆలమూరు బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, కవి కామవరపు మల్లికార్జునరావు ప్రత్యేకత. తెలుగు ఉపాధ్యాయుడిగా తెలుగు పాఠ్యాంశాలే కాకుండా సమకాలీన అంశాలు, సామాజిక బాధ్యతలు, తల్లిదండ్రులు, దేశం పట్ల విద్యార్థులు చూపించాల్సిన భక్తిప్రపత్తులను రోజుకొక పద్యంగా మలిచి చిన్నారులకు బోధిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లోనూ ప్రచారం చేస్తూ తెలుగు వెలుగుకు కృషి చేస్తున్నారు. ఆయన పలు శతకాలను రచించారు. సమైక్యాంధ్ర శతకం, సంస్కృత నీతి శ్లోకాలు, హితోక్తి శతకం, తిరుమలార్య త్రిశతి తదితర శతకాలను 16 వరకూ ఆయన రచించారు. 'ప్రస్తుతం పద్యాలకు ఆదరణ లేదనడం సరికాదు. తెలుగువారికి ప్రత్యేకమైనది పద్యం. ఆ పద్యసాహిత్యాన్ని కాపాడుకోవాలి' అంటారు గౌరీమల్లిక్.

మల్లికార్జునరావు

తేనెలూరెడి భాషని, తేటయైన
భాషని తెలుగు కీర్తింపబడుట గొప్ప
భాగ్యము తెలుగు సోదర! భాషపైని
పట్టు సాధించి కమ్మని ఫలము గొనుము!!
– కవి గౌరీమల్లిక్, కవి

గౌరీమల్లిక్ రచనలు

లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న బండారు సంజీవ్

## పేదలకు అండగా సీఎం సహాయనిధి

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తోందని తెదేపా నేత బండారు బండారు సంజీవ్ అన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 78 మందికి రూ.39,19,580 మంజూరుకాగా రావులపాలెంలోని తెదేపా క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం లబ్ధిదారులకు చెక్కులను అందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోందన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకన్న దర్శనం.. పుణ్యఫలం

ఆలయంలో సినీనటి హరితేజ

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లిలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఏడేడు జన్మల పుణ్యఫలమని సినీనటి హరితేజ అన్నారు. వాడపల్లిలో స్వామివారిని శుక్రవారం ఆమె దర్శించుకుని పూజలు చేశారు. తిరుమలలో స్వామివారిని దర్శించుకున్న అనుభూతి కలిగిందన్నారు. ఈ ప్రాంత పరిసరాల్లో షూటింగ్ ఉండటం వల్ల ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నట్లు ఆమె తెలిపారు.

## మహాయోధుడు ఛత్రపతి శివాజీ

మాట్లాడుతున్న వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు సాయిదత్తనాగానందసరస్వతి

మలికిపురం, న్యూస్‌టుడే: కుల, మత, జాతి విభేదాలకు అతీతంగా భారతీయుల శీల, శౌర్య, పరాక్రమాలను ప్రపంచానికి చాటిన మహావీరుడు ఛత్రపతి శివాజీ అని శ్రీదత్త పీఠం అధిపతి, విశ్వహిందూ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీసాయిదత్తనాగానందసరస్వతీ స్వామీ అన్నారు. ఛత్రపతి శివాజి జయంతి వేడుకలను పురస్కరించుకుని గూడపల్లి శివాలయం ప్రాంగణంలో వీహెచ్‌పీ మలికిపురం ప్రఖండ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మాజీ ఎమ్మెల్యే, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఎ.వేమా, పార్టీ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఉత్సవ కమిటీ ఛైర్మన్ దెందుకూరి రాంబాబురాజు, వీహెచ్‌పీ మలికిపురం ప్రఖండ సోమిశెట్టి ఆంజనేయులు, రేకపల్లి వెంకటేశ్వరరావు సుందరబ్రహ్మయ్య పాల్గొన్నారు.

## ప్రభల నిర్వాహకులతో అధికారుల సమీక్ష

అంబాజీపేట, న్యూస్‌టుడే: చిరతపూడిలో ప్రభల తీర్థం నిర్వహించే ప్రాంతంలో విద్యుత్తు పిల్లర్ల నిర్మాణం చేపట్టొద్దని నిర్వాహకులు శుక్రవారం అధికారులను కోరారు. తీర్థం నిర్వహించే ఐదు గ్రామాల పెద్దలతో చిరతపూడి పంచాయతీ కార్యాలయం వద్ద అధికారులు సమావేశం నిర్వహించారు. తీర్థం నిర్వహించే ప్రాంతంలో 400 కె.వి. విద్యుత్తు తీగలు ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. అంబాజీపేట, కొత్తపేట తహసీల్దార్లు బి.చినబాబు, వై.రాంబాబు మాట్లాడుతూ ఆ ప్రాంతాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

## నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మించాలి

అంబాజీపేట, న్యూస్‌టుడే: నాణ్యతా ప్రమాణాలతో రహదారులు నిర్మించాలని అంబాజీపేట ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. చిరతపూడిలోని కట్టావారిపాలెంలో రూ. 22 లక్షల వ్యయంతో రహదారి నిర్మాణానికి శుక్రవారం ఆయన భూమిపూజ చేశారు. సర్పంచి కోట బేబీరాణి, ఉప ఎంపీపీ నేతల నాగరాజు, సరెళ్ల వెంకటేశ్వరరావు, కాండ్రేగుల రాజశేఖర్, వారా శ్రీను బాబు, అయ్యగారి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
రాజోలు: 80085 74174
పి.గన్నవరం: 80085 74229
కొత్తపేట:90323 93884
ఉ॥ 10 - మ॥ 1

### రహదారి పక్కన పరిసరాలు శుభ్రం

స్పందనకు వందనం

మామిడికుదురు: స్థానిక 216 జాతీయ రహదారి చెంత మత్స్యశాఖ కార్యాలయానికి సమీపంలో చెత్తకుప్పలతో పరిసరాలు అధ్వానంగా ఉన్నాయని స్థానికులు చెప్పిన సమస్యను సర్పంచి గౌస్ మొహిద్దీన్, కార్యదర్శి కృష్ణాజీ వద్ద ప్రస్తావించగా కార్మికులతో పరిసరాలను శుభ్రం చేయించారు.

## బకాయిల విడుదల హర్షణీయం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను కూటమి ప్రభుత్వం విడుదల చేయడం హర్షణీయమని తెదేపా నేత బండారు సంజీవ్ అన్నారు. బకాయిలు విడుదల చేసిన నేపథ్యంలో రావులపాలెంలో శుక్రవారం థాంక్యూ లోకేష్ అన్న కార్యక్రమం నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులతో కలిసి ప్రదర్శన చేశారు.

## విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

అయినవిల్లి, న్యూస్‌టుడే: అయినవిల్లి మండలంలోని ఎస్ మూలపొలం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో లైన్ల మరమ్మతుల కారణంగా శానపల్లిలంక, కె.జగన్నాథపురం గ్రామాల్లో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్తు శాఖ ఈఈ రాంబాబు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ధవళేశ్వరం జలవనరులశాఖ ఎస్ఈగా శ్రీనివాసరావు

ధవళేశ్వరం: ధవళేశ్వరం జలవనరుల శాఖ ఎస్ఈ కె.గోపీనాథ్‌ను గుంటూరులోని నీరు ప్రగతి ఎస్ఈగా బదిలీ చేస్తూ జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ఈఈ జి.శ్రీనివాసరావుకి ఎస్ఈగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

## కట్టుదిట్టంగా శాంతిభద్రతలు

ఆలమూరు: గ్రామాల్లో శాంతిభద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై నరేష్ తెలియజేశారు. గురువారం రాత్రి వారు పెనికేరులో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా శ్రీనివాస కల్యాణం

ఆకట్టుకున్న వేషధారణలు

ఆలమూరు, న్యూస్‌టుడే: పినపళ్లలో శుక్రవారం సనాతన ధర్మపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం వైభవంగా నిర్వహించారు. కోలాట బృందాల సందడి మధ్య ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించి, అభిరామాచార్యులు వారి బృందం సుమారు వందమంది దంపతులతో కల్యాణం జరిపారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్, పినపళ్ల సర్పంచి సంగిత సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరం: పి.గన్నవరంలోని శ్రీలక్ష్మీకనకదుర్గ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి భక్తులు అభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు. రాత్రి కోలాట నృత్య ప్రదర్శన కనుల పండువగా సాగింది.

**అన్నదానానికి వితరణ:** అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి పెనుగొండకు చెందిన దాసరి రామారావు రూ. 50 వేలు విలువైన కూరగాయలు వితరణ చేశారు. వాటిని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నాగవరప్రసాద్‌కు శుక్రవారం అందించారు.

## పునాదిలోనే నిలిచి.. ఊచలు తుప్పపట్టి

మామిడికుదురు మండలం గెద్దాడలో రూ.21 లక్షల వ్యయంతో నాలుగేళ్ల క్రితం చేపట్టిన రైతు సేవా కేంద్రం భవన నిర్మాణ పనులు పునాది దశలోనే నిలిచిపోయింది. స్తంభాలకు చెందిన ఇనుప ఊచలు తుప్పు పట్టి విరిగిపోతున్నాయి. ఎవరూ పట్టించుకోకపోవడంతో శిథిలస్థితికి చేరుతోంది. పంచాయతీరాజ్ ఏఈ ఆనంద్ దృష్టికి తీసుకువెళ్లగా ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరైతే పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

## రహదారిపైకి మురుగు కాలువ నీరు

గూడపల్లి గంటాలమ్మ ఆలయం కూడలి నుంచి వేంకటేశ్వరస్వామి ఆలయం కూడలి మీదుగా గూడపల్లిపల్లిపాలెం-తూర్పుపాలెం వంతెన వరకు ఉన్న రోడ్డు గుంతలుపడి శిథిలమైంది. 20 ఏళ్ల క్రితం వేసిన గ్రావెల్ రోడ్డును ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పోటు సమయంలో డ్రెయిన్ ద్వారా నీరు రోడ్డుపైకి చేరి నిలిచిపోతోందని స్థానికులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, మలికిపురం

## ట్యాంకు ఉన్నా.. నిరుపయోగం

సిరిపల్లి పంచాయతీ పరిధిలో ముక్తేశ్వరం హైస్కూల్ వద్ద ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటి సరఫరా ట్యాంకు నిర్మించి ఏడాదిపైనే అవుతోంది. నేటికీ మోటార్‌కు విద్యుత్తు సౌకర్యం కల్పించలేదు. సమీపంలోని నివాసాల ప్రజలు, విద్యార్థులు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. అధికారులు పరిశీలించి తక్షణమే తాగునీటి ట్యాంకును వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

## వంద పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించాలి: ఎమ్మెల్యే గిడ్డి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: సీహెచ్‌సీని 100 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శుక్రవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వాన్ని కోరారు. అక్కడ మార్చురీ ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గానికి అగ్నిమాపక కేంద్రం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నరేంద్రపురంలో పీహెచ్‌సీ మంజూరవ్వగా, ఇంతవరకు సిబ్బందిని కేటాయించలేదని, వెంటనే అవసరమైన సిబ్బందిని కేటాయించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.

## కల్యాణోత్సవాల్లో సేవలకు ప్రశంసలు

స్కౌట్ ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న ఎంఈవోలు

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల్లో భక్తులకు సేవలందించిన స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎంఈవోలు కిషోర్‌కుమార్, వెంకటేశ్వరరావు ప్రశంసాపత్రాలు అందించారు. విద్యార్థులు ఏమీ ఆశించకుండా సేవలందించారని కొనియాడారు.

## స్కౌట్ విద్యార్థుల అవగాహన ర్యాలీ

రాజోలు: స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమ వ్యవస్థాపకుడు లార్డ్ బేడెన్ పవెల్ జయంతిని పురస్కరించుకుని తాటిపాక జడ్పీ ఉన్నత పాఠశాల స్కౌట్ విద్యార్థులు స్కౌట్ మాస్టర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## కొనసాగుతున్న సహకార ఉద్యోగుల సమ్మె

మలికిపురం, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) మలికిపురం, సఖినేటిపల్లి, రాజోలు బ్రాంచిల పరిధిలోని 25 సహకార సొసైటీల ఉద్యోగులు, సిబ్బంది చేపట్టిన సమ్మె శుక్రవారం ఐదో రోజుకు చేరింది. అన్ని సొసైటీల సిబ్బంది మొత్తం 77 మంది పాల్గొన్నారు. మలికిపురం బ్రాంచి వద్ద ధర్నా చేశారు. జిల్లా యూనియన్ ఉపాధ్యక్షుడు మేడిచర్ల రామలింగేశ్వరరావు, మలికిపురం బ్రాంచి కార్యదర్శి ముప్పర్తి వెంకటరమణ, ఉద్యోగుల యూనియన్ తాటిపాక, రాజోలు, మామిడికుదురు బ్రాంచిల డైరెక్టర్లు బి.లీలాకృష్ణ, బండారు భాస్కరరావు, వై.ఏసురావు మాట్లాడుతూ జీవో 36, గ్రాట్యుటీ చట్టం అమలు చేయాలని, వేతన సవరణ చేపట్టాలని, ఉద్యోగ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని, 2019 తర్వాత చేరిన ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. సొసైటీల ఛైర్‌పర్సన్‌లు రావూరి సూర్యనారాయణ, చెల్లుబోయిన లీలాకృష్ణ, రావూరి నాగు, గునిశెట్టి వెర్రిబాబు, వీరా రామారావు, గంటా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట బ్రాంచిల సహకార సంఘాల ఉద్యోగులు ఆత్రేయపురం డీసీసీబీ వద్ద నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

మలికిపురంలో డీసీసీబీ కార్యాలయం వద్ద సొసైటీ ఉద్యోగుల నిరసన

## 'అంబేడ్కర్‌ను కించపరిచిన వారిపై కేసు నమోదు చేయాలి'

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: అంబేడ్కర్‌ను కించపరిచే వ్యాఖ్యలు చేసిన మందకృష్ణ మాదిగపై రాజద్రోహం కేసు నమోదు చేయాలని అంబేడ్కర్ కోనసీమ జిల్లా మాలల ఐకాస నాయకులు డిమాండ్ చేశారు. రావులపాలెంలోని ఇందిరాకాలనీలో శుక్రవారం కప్పల శ్రీధర్ అధ్యక్షతన ఐకాసా నాయకులు సమావేశం నిర్వహించారు. జిల్లా నాయకులు ఇసుకపట్ల రాఘుబాబు, గొల్లపల్లి డేవిడ్‌రాజు, తిరుపతి, లక్ష్మీపతి మాట్లాడుతూ శనివారం ప్రతి పోలీస్ స్టేషన్‌లో మందకృష్ణ మాదిగపై కేసులు పెడతామన్నారు. రాష్ట్రంలో ఉద్యమం చేపడతామని, కోనసీమ జిల్లాలో అడుగుపెట్టనివ్వబోమన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగే విధంగా వ్యాఖ్యలు చేసిన మందకృష్ణను వెంటనే అరెస్టు చేయాలన్నారు. పరశురాముడు, తిరుపతిరావు, బొంతు రమణ, అంబేడ్కర్, ప్రవీణ్, గూడపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మట్టి తవ్వకాలను అడ్డుకున్న అధికారులు

అయినవిల్లి, న్యూస్‌టుడే: సిరిపల్లి గ్రామంలోని కొబ్బరితోటలో కొందరు వ్యక్తులు శుక్రవారం జేసీబీతో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. ఈ విషయం తెలుసుకుని అక్కడకు వెళ్లిన రెవెన్యూ అధికారులను చూసి వాహనాలను వదిలి పరారైనట్లు తహసీల్దార్ విద్యాపతి తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

## రాజధాని పూర్తికావాలని పాదయాత్ర

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి పూర్తికావాలని కోరుతూ కాకినాడకు చెందిన న్యాయవాది కేవీవీఎస్ఎన్‌మూర్తి, తెదేపా నేతలు చెరుకూరి శ్రీనివాసచౌదరి, కె.శ్రీనివాస్‌లు తిరుమలకు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం రావులపాలెం చేరుకుంది. వీరికి ఆలమూరు న్యాయవాది సత్యనారాయణమూర్తి తదితరులు స్వాగతం పలికారు.

## నాణ్యమైన భోజనం అందించాలి

అంబాజీపేట, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అంబాజీపేట ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన ఎంపీడీవో బి.మమతతో కలసి అంబాజీపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం పెట్టాలని తెలిపారు. శుచి, రుచిగా వండేలా ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

## చిత్తశుద్ధితోనే దైవ ప్రసన్నత

మామిడికుదురు, న్యూస్‌టుడే: చక్కని ధార్మిక ఆలోచనలను చిత్తశుద్ధితో ఆచరించడం ద్వారానే అల్లాహ్ ప్రసన్నత పొందుతారని ప్రబోధకుడు షబ్బర్‌అలీ జైదీ అన్నారు. రంజాన్ మాసంలో మొదటి శుక్రవారం సందర్భంగా మామిడికుదురులోని నస్రుమినల్లా జామియా మసీదులో ఆయన ముస్లిం సోదరులకు ప్రబోధనలు చేశారు. మండలంలోని నగరం, మొగలికుదురు, మగటపల్లి, కొమరాడ, పెదపట్నం మసీదుల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో అనేక మంది పాల్గొన్నారు.

జామియా మసీదులో బోధనలు చేస్తున్న షబ్బర్ అలీజైదీ

## ద్విచక్రవాహనం చోరీ

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పోతవరం పరిధిలో ఇంటి వద్ద ఉంచిన ద్విచక్ర వాహనం చోరీకి గురైందని షేక్ మీరావలి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం రాత్రి 10 గంటలకు ఇంటి వద్ద తాళం వేసి ఉంచిన వాహనం శుక్రవారం ఉదయానికి అదృశ్యమైందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## బ్యారేజీపై రోడ్డు ప్రమాదంలో చిరువ్యాపారి మృతి

ధవళేశ్వరం: ధవళేశ్వరం కాటన్ బ్యారేజీపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. సీఐ గణేష్ తెలిపిన వివరాల మేరకు.. ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామానికి చెందిన కేదారుశెట్టి వీరవెంకట సత్యనారాయణ(55) కిరాణా దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. రాజమహేంద్రవరంలో కిరాణా సరుకులు తెచ్చుకొనేందుకు ద్విచక్రవాహనంపై ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి బయలు దేరాడు మార్గమధ్యలో కాటన్ బ్యారేజీపై 14వ గేటు వద్దకు వచ్చే సరికి అస్వస్థతకు గురై అదుపుతప్పి వంతెనపై రైలింగ్‌ను బలంగా ఢీకొట్టారు. తీవ్రంగా గాయపడి, ఘటనా స్థలంలోనే మృతిచెందినట్లు సీఐ తెలిపారు. ఎస్సై హరిబాబు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దాతలు రావాలి.. వనరులు సమకూరాలి

న్యూస్‌టుడే – మామిడికుదురు

ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సౌకర్యాలను సమకూర్చి విద్యాభివృద్ధికి ప్రణాళికాయుతంగా విద్యాశాఖ చేపట్టిన కృషిలో భాగంగా దాతలు, పూర్వ విద్యార్థుల సహకారంతో విద్యాంజలి 2.0 కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందుకు ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. పాఠశాలకు అవసరమైన వనరులను నమోదు చేసి దాతల తోడ్పాటుతో సమకూర్చుకునేలా కార్యాచరణకు సన్నద్ధమైంది. దీనిపై అవగాహనకు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఇటీవల ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించింది.

### అందరి భాగస్వామ్యంతోనే సాకారం..

విద్యాశాఖ, అక్షరాస్యత విభాగం పునరుద్ధరించిన విద్యాంజలి వెబ్ పోర్టల్ ద్వారా దాతలు, బోధనాసక్తి ఉన్నవారు ఆయా ప్రభుత్వ పాఠశాలకు సదుపాయాలు కల్పించే విధంగా ఆచరణ చేపట్టారు. రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లోని 11 మండలాల్లో 752 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో సుమారు 46,330 మంది విద్యార్థులున్నారు. ప్రభుత్వపరంగా వచ్చే నిధులతో పనులు జరుగుతున్నా ఇంకా అవసరమైన తాగునీటికి ఆర్వో ప్లాంట్లు, ఇనుప బీరువాలు, షెడ్లు, కంప్యూటర్లు, ప్రహరీలు, వాటికి ఇనుప ద్వారాలు.. ఇలా పలు సౌకర్యాలు కల్పించేందుకు, వాటి వ్యయాల వివరాలుసహా పూర్తి అంశాలను ఉపాధ్యాయులు పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. ఎవరైనా దాతలు, పూర్వ విద్యార్థులు విద్యాంజలి వెబ్‌సైటులోకి వెళ్లి ఏవిధమైన సాయం చేసేదీ అందులో నమోదు చేసి సహకారం అందించవచ్చు. విశ్రాంత ఉపాధ్యాయులు, సబ్జెక్టుల వారీగా విషయ నిపుణులు ఎవరైనా బోధనాసక్తితో స్వచ్ఛందంగా ముందుకొచ్చి వివరాలు నమోదు చేసుకోవచ్చు.

| నియోజకవర్గం | పాఠశాలలు | విద్యార్థులు |
|---|---|---|
| రాజోలు | 294 | 16,037 |
| పి.గన్నవరం | 219 | 13,213 |
| కొత్తపేట | 239 | 17,080 |

### సమగ్ర వివరాల నమోదు

అన్ని పాఠశాలలకు సంబంధించిన పూర్తి వివరాలను విద్యాంజలి వెబ్ పోర్టల్‌లో నమోదు చేయించాం. అవగాహన కోసం ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ నిర్వహించాం. పలు మార్గదర్శకాలతో కూడిన పుస్తకాలను అందజేశాం. దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేసేలా కృషి చేస్తున్నాం.

– ఓవీఎస్ఎస్ శ్రీనివాసరావు, ఎం.వెంకన్నబాబు, ఎంఈవోలు, మామిడికుదురు

## 'మూడో దశ పోరాటం విజయవంతం చేయండి'

రావులపాలెం పట్టణం: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన మూడో దశ పోరాటాన్ని విజయవంతం చేయాలని సంఘ ఉపాధ్యాయవాణి ప్రధాన సంపాదకుడు కె.వి.శేఖర్ అన్నారు. చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించి ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పి.దొరబాబు అధ్యక్షతన శుక్రవారం రావులపాలెంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీఆర్‌సీ కమిషన్‌ను నియమించాలని, ఆర్థిక బకాయిలను విడుదల చేయాలన్నారు. సమర శంఖం కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మరియన్ రాజు, అడపా శ్రీనివాస్, జి.నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, చక్రవర్తి, ప్రసాద్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడికి సత్కారం

కొత్తపేట: పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న పొనుగుపాటి శ్రీనివాస్‌ను జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా నియమించడం అభినందనీయమని భాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం అన్నారు. శుక్రవారం కొత్తపేటలో ఆయనను పలువురు నాయకులు కలుసుకుని సత్కరించారు. నాయకులు కోటిపల్లి సుబ్రహ్మణ్యం, కోటిపల్లి రఘురాంవేణుగోపాల్, తొగరు సీతారామాంజనేయులు, గంగారాం, అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

# అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

## పాఠశాల చెంత రక్షణ ఏర్పాట్లు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: గాజులగుంట ప్రాథమిక పాఠశాల చెంతన ఉన్న ఆక్వా చెరువుతో పిల్లలకు ప్రమాదం పొంచి ఉండటంపై 'ప్రమాదం అంచున పిల్లలు' శీర్షికన ఈ నెల 20న ప్రచురితమైన చిత్రవార్తకు విద్యాశాఖ అధికారులు స్పందించారు. విద్యార్థులు అటు వైపు వెళ్లకుండా ఇక్కడ పాఠశాల పక్కన మ్యాట్‌తో అడ్డుకట్ట ఏర్పాటు చేశారు.

## ఒకటో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపులో భాగంగా అర్హులైన పేద విద్యార్థులు ఒకటో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కాట్రేనికోన ఎంఈవో-2 వెంకట రమణ సూచించారు. ఈ నెల 20 నుంచి మార్చి 10 లోపు సంబంధిత వెబ్‌సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

## రైతుబజార్‌లో కూరగాయల ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం రైతు బజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమాటా: 16, వంగ(నలుపు/తెలుపు): 25/21, బెండ: 35, పచ్చిమిర్చి: 48, కాకర: 42, బీర: 35, క్యాలీఫ్లవర్: 25, క్యాబేజీ: 20, క్యారెట్: 37, దొండ: 40, బంగాళదుంప: 20, ఉల్లిపాయ: 18/25, గోరుచిక్కుడు: 35, దోస: 28, చిక్కుడు: 32, చామదుంప: 36, కంద: 54, బీట్‌రూట్: 32, కీరదోస: 30, అల్లం: 75, క్యాప్సికం: 80, చిలకడదుంప: 40/50, గుమ్మడి: 34, ఉసిరి: 80, ములగ: 40, అనప: 18, పొట్ల: 20, అరటి: 6, మునగ: 15, కొత్తిమీర కట్ట: 8, కొబ్బరికాయ: 25.

కె.గంగవరంలో భోజనశాల ప్రారంభంలో దాతలు, పెద్దలు

## దాతల ఆశయం మరువలేనిది

పామర్రు, న్యూస్‌టుడే: మండలకేంద్రం కె.గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న వంటశాలను మరమ్మతులు చేయించి దానికి అనుసంధానంగా భోజనశాలను కూడా దాతలు ఏర్పాటు చేశారని ప్రధానోపాధ్యాయులు గిడిజాల వెంకట సుబ్రహ్మణ్యం అన్నారు. గ్రామానికి చెందిన కొరిపెల్ల బుచ్చయ్య, సుందరమాణిక్యం దంపతుల కుమారులు కొరిపెల్ల పట్టాభిరామారావు, శ్రీనివాస్‌లు వంట గదిని పూర్తి చేసి భోజనశాల ఏర్పాటుకు రూ.6లక్షలు విరాళంగా అందజేశారు. శుద్ధమైన మంచినీటితో వంట చేసేలా ... శుక్రవారం పాఠశాల ఆవరణలో దీన్ని ప్రారంభించారు. ఎంపీపీ వంటన నాగమణి, సొసైటీ అధ్యక్షుడు నేమాని సత్యనారాయణమూర్తి(సిండికేట్ సత్తిబాబు), వార్డు సభ్యులు కొరిపెల్ల సుబ్బారావు, సుంకర ప్రకాశరావు, పెంటపాటి చిన్ని, లోవప్రసాద్, వట్టికూటి రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. దాతలను ఘనంగా సత్కరించారు.

# భవనాలు శిథిలమై.. వసతులు కరవై..

న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో పురపాలక నిర్వహిస్తున్న గ్రంథాలయాలు సక్రమంగా పనిచేయకపోవడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై పాఠకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చాలామంది నిరుద్యోగ యువత ప్రభుత్వ కొలువు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుని ఇక్కడికి పెద్దఎత్తున వస్తున్నారు. భూపయ్యఅగ్రహారానికి వెళ్లేదారిలో ఏళ్లనాటి పురపాలక సంఘ గ్రంథాలయముంది. కొన్ని సంవత్సరాల క్రితం నూతనంగా నిర్మించిన అశోకనగర్‌లో బీఆర్ అంబేడ్కర్ డిజిటల్ గ్రంథాలయం భవనం అస్తవ్యస్తంగా తయారైంది. బీటలు వచ్చాయని, గత రెండు నెలలుగా తెరవడం లేదని పాఠకులు చెబుతున్నారు. వీటిని అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురావాలని వారంతా కోరుతున్నారు.

పురపాలక సంఘ గ్రంథాలయం దుస్థితి

### కూలేందుకు సిద్ధంగా..

కుడుపూడి ప్రభాకరరావు మున్సిపల్ పురపాలక సంఘ గ్రంథాలయం 1987లో నిర్మించారు. భవనం కూలేందుకు సిద్ధంగా ఉంది. విలువైన పుస్తకాలకు భద్రత కరవైంది. చుట్టూ పాముపుట్టలు ఉన్నాయి. గోడలు, పైకప్పు బీటలు వారాయి. దీనిలో ఎటువంటి కంప్యూటర్లు లేకపోయినా దీనికి డిజిటల్ లైబ్రరీగా పేరు పెట్టారు. వర్షం వస్తే పుస్తకాలు, పేపర్లు తడిసి పాడవుతున్నాయి. ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని పాఠకులు కోరుతున్నారు.

### కనీస సౌకర్యాలు లేవని..

పట్టణంలో ప్రథమ శ్రేణి, డిజిటల్ పురపాలక సంఘ గ్రంథాలయాలు ఉన్నాయి. ఇక్కడ కనీస సౌకర్యాలు లేవని పాఠకులు ఫిర్యాదు చేస్తున్నారు. ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల్లో ఖాళీల భర్తీకి, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కావడంతో నిరుద్యోగ యువత తమ కల నెరవేర్చుకునేందుకు సిద్ధమవుతున్నారు.

### చర్యలు తీసుకుంటాం

గతంలో పురపాలక సంఘ గ్రంథాలయం శిథిలమైందని నివేదిక తయారు చేశాం. కొత్తది నిర్మించేలా కౌన్సిల్ సమావేశంలో పెడితే చర్యలు తీసుకుంటాం. ఇక్కడ ఉద్యోగులను నియమించేలా ఆదేశించాం. డిజిటల్ గ్రంథాలయ భవనం పరిశీలించి గుత్తేదారుతో మరమ్మతులు చేయిస్తాం. **- సత్యనారాయణ, మున్సిపల్ డీఈ**

అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ రఘువీర్

## అశాంతి కలిగించే పోస్టులు పెట్టొద్దు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: అశాంతి కలిగించే, గొడవలు సృష్టించే, వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించే పోస్టులు సామాజిక మాధ్యమాల్లో పెట్టకూడదని రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్ సూచించారు. ఎస్పీ రాహుల్‌మీనా ఆదేశాలతో శుక్రవారం పట్టణంలోని లయన్స్ కల్యాణ మండపంలో సామాజిక మాధ్యమాల గ్రూప్ అడ్మిన్లు, స్థానికులకు అవగాహన కల్పించారు. సమాజానికి ఉపయోగపడేవి, మేలు చేసేవి మాత్రమే షేర్ చేయాలన్నారు. సీఐ వెంకటనారాయణ మాట్లాడుతూ కులాలు, మతాలు, వర్గ సంబంధ విషయాలు పోస్టు చేసేటపుడు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై నాగేశ్వరరావు, సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జీవనోపాధుల కల్పనతో ఆర్థిక స్వావలంబన

ముమ్మిడివరం: జీవనోపాధుల కల్పనతో మహిళలకు ఆర్థిక స్వావలంబన సాధ్యమని, ప్రభుత్వం మహిళా స్వయంశక్తి సంఘాల బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపట్టిందని డీఆర్‌డీఏ పీడీ డి.రాంబాబు అన్నారు. ముమ్మిడివరం మండలం అనాతవరంలో 'ఈ-హార్ట్'లు చేపట్టిన డ్వాక్రా గ్రూపుల ఆదాయ, వ్యయ వివరాల సర్వేను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఏపీఎం ఎస్.ఆదెయ్య, ఏపీఎం వీవీబీ రమణ ఉన్నారు.

## బోద వ్యాధి నివారణకు చర్యలు

ఉప్పలగుప్తం: బోద వ్యాధిని అరికట్టడానికి విస్తృత చర్యలు చేపడుతున్నామని ఉప్పలగుప్తం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎల్.నాగార్జున తెలిపారు. శుక్రవారం 17 మంది వ్యాధిగ్రస్తులకు మందులు, కిట్లు పంపిణీ చేశారు. వ్యాధి తీవ్రత పెరగకుండా పలు సూచనలు చేశారు. సబ్ యూనిట్ అధికారి రాజకుమార్, సీహెచ్‌ఓ విజయలక్ష్మి, ఎంపీహెచ్‌ఏ నరసింహమూర్తి పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో సీసీరోడ్డుకు శంకుస్థాపన

అమలాపురం గ్రామీణం: రెడ్డిపల్లిలోని సచివాలయానికి వెళ్లే మార్గంలో రూ.25 లక్షలతో నిర్మించే సిమెంటు రహదారికి సర్పంచి కరాటం ప్రసన్న శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్లుగా కాలనీకి వెళ్లే మార్గం అధ్వానంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని, ఎట్టకేలకు రహదారి నిర్మాణానికి కృషి చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కరాటం ప్రవీణ్, కరాటం సూర్యభాస్కరరావు, కొలిశెట్టి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వరుడిని దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు జడ్జి

ద్రాక్షారామ: తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ టి.మాధవి లత శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివార్కి, మాణిక్యాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదాశీర్వచనం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## గచ్చకాయలపోరలో పోలీసుల పల్లెనిద్ర

కాట్రేనికోన, న్యూస్‌టుడే: గచ్చకాయలపోరలో పోలీసుల పల్లె నిద్ర కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అవినాష్ స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట, నూతన చట్టాలు, సైబర్ నేరాల నియంత్రణ, సామాజిక మాధ్యమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ వంతుగా ఆలయాలు, విగ్రహాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. గ్రామపెద్దలు, స్థానిక యువత పాల్గొన్నారు.

గ్రామస్థులతో సమావేశమైన ఎస్సై అవినాష్

## ప్రజలకు అవగాహన కల్పించాలి: ఎస్పీ

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పోలీసులు, సామాజిక మాధ్యమాల ఇన్‌ఫ్లుయన్సర్ల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక గ్రూపును ఏర్పాటు చేయాలని ఎస్పీ రాహుల్ మీనా సూచించారు. అమలాపురంలోని తన కార్యాలయంలో శుక్రవారం సోషల్ మీడియా సీఐ తమ్మినాయుడు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల సామాన్య ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా అవగాహన వీడియోలు రూపొందించాలని, లఘుచిత్రాలు నిర్మించి చైతన్యపరచాలని, గంజాయి విక్రయాలకు సంబంధించిన సమాచారం పోలీసులకు చేరవేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు పెట్టినా, వీడియోలు వైరల్ చేసినా తెలపాలన్నారు.

## రంజాన్ ప్రార్థనలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని, కష్టాలు వచ్చినప్పుడు పొరుగువారిని ఆదుకోవాలన్నదే సర్వమతాల సారాంశమని ముస్లిం సోదరులు తెలిపారు. అమలాపురం ముల్లాముస్తాఫా మసీదులో శుక్రవారం రంజాన్ ప్రార్థనలు నిర్వహించారు. ఇస్లాం ధర్మంలో రంజాన్ మాసానికి అత్యంత ప్రాధాన్యం ఉందని వారు వివరించారు.

సూర్యనారాయణమూర్తి చిత్రపటం వద్ద నివాళి

## భాజపా విస్తరణకు విశేష కృషి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఉభయ గోదావరి జిల్లాల్లో భాజపా విస్తరణకు వారణాసి సూర్యనారాయణమూర్తి విశేష కృషి చేశారని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్వీ నాయుడు తెలిపారు. అమలాపురంలోని కార్యాలయంలో జిల్లా మాజీ అధ్యక్షుడు యాళ్ల దొరబాబు ఆధ్వర్యంలో సూర్యనారాయణమూర్తి వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల భద్రతకు ముందస్తు సన్నాహాలు

యానాం, న్యూస్‌టుడే: ఏప్రిల్‌లో జరగనున్న పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇప్పటినుంచే సన్నద్ధత చర్యలు చేపడుతున్నట్లు యానాం ఎస్పీ కె.వరదరాజన్ తెలిపారు. శుక్రవారం తనను కలిసిన విలేకరులతో సన్నాహక చర్యల గురించి వివరించారు. ట్రాఫిక్ పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించి మీసాల వెంకన్న కల్యాణోత్సవాలు, ఎన్నికల ప్రచారాల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి సూచనలిచ్చామన్నారు. యానాం సరిహద్దుల్లో పది చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని పరిపాలనాధికారి నేతృత్వంలో జరిగిన సమావేశంలో నిర్ణయించారన్నారు. ఇద్దరు డీఎస్పీలు, ఇద్దరు సీఐల నేతృత్వంలో రెండు కంపెనీల పారా మిలటరీ బలగాలు ఎన్నికల విధుల కోసం వినియోగిస్తామన్నారు. అన్ని ప్రాంతాల్లో నిర్ణీత సమయాల్లో పెట్రోలింగ్ చేస్తామన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్ని ఇప్పటికే గుర్తించామని, నేరచరిత్ర ఉన్నవారి వివరాలు సేకరించామన్నారు. సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సై పునీత్‌రాజా పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఆరోగ్య భవనం

ఎ.వేమవరంలోని ఆయుష్మాన్ భారత్ వెల్‌నెస్ కేంద్ర భవనమిది. గత ప్రభుత్వ హయాంలో పనులు మొదలుపెట్టారు. ఇప్పటికీ పూర్తికాని పరిస్థితి నెలకొంది. చిన్నపాటి పనులు పూర్తి చేయకపోవడంతో అందుబాటులోకి రాలేదు. ప్రస్తుతం వైద్యసిబ్బంది పరాయిపంచనే విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని పనులు పూర్తి చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

## రహదారి నిర్మాణం చేపట్టరూ..

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి అంబేడ్కర్ నగర్‌కు వెళ్లే రహదారి ధ్వంసం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రానికి ఈ మార్గం గుండానే ప్రయాణించాలి. వర్షాకాలంలో నానాపాట్లు పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ముమ్మిడివరం

## బీవీసీలో యువగళ ఉత్సవాలు

స్కిట్ ప్రదర్శిస్తున్న జబర్దస్త్ బృందం

అల్లవరం, న్యూస్‌టుడే: ఓడలరేవు బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం యువగళ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులను ప్రముఖ కంపెనీల ప్రతినిధులు తిలకించి ప్రశంసించారు. ఉత్సవాల సందర్భంగా కళాశాలలో జబర్దస్త్ బృందం సందడి చేసింది. హైపర్ ఆది, రైజింగ్ రాజు, దొరబాబు, శాంతి స్వరూప్, బాబి తదితరులు స్కిట్‌లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బోణం కనకయ్య, కనకదుర్గ, ప్రవీణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ

పామర్రు: బ్రహ్మపురిలో కొత్తగా నిర్మించిన ఆలయంలో శనివారం కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ భక్తిశ్రద్ధలతో జరిగింది. గోపూజ, పంచగవ్యారాధన, వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహ సర్వతోభద్ర సహిత ప్రధాన దేవతామండపాల పూజలు చేశారు. నీరాజన మంత్ర పుష్పాల అనంతరం భారీ అన్నదానం జరిగింది. పిల్లంక, గోవలంక, గోపాలపురం, పెదలంక, మసకపల్లి, కోలంక, భట్లపాలిక, పేకేరు, బ్రహ్మపురి గ్రామాల ప్రజలు తరలివచ్చారు.

## 30 కిలోల గంజాయి స్వాధీనం

దేవీపట్నం: ఒడిశా నుంచి మైదాన ప్రాంతాలకు తరలిస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దేవీపట్నం ఎస్సై షరీఫ్ వివరాలు ప్రకారం. . పోతవరం వద్ద శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా రెండు ద్విచక్ర వాహనాల్లో తరలిస్తున్న 30 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. దీని విలువ రూ.1,50,000 ఉంటుందన్నారు. రెండు వాహనాలు, సెల్‌ఫోన్లు సీజ్ చేశామన్నారు. గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు కాకినాడకు చెందినవారు కాగా మరో ఇద్దరు రామచంద్రాపురానికి చెందినవారన్నారు.

## వ్యభిచార ముఠా అరెస్ట్

అమలాపురం పట్టణం: అమలాపురం పట్టణం గోల్డ్‌మార్కెట్ వీధిలోని ఓ లాడ్జిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా సభ్యులను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ వీరబాబు తెలిపారు. రాజమహేంద్రవరం సమీపంలోని మహిళలను తీసుకువచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఎస్సైలు కిశోర్‌బాబు, శ్రీనివాస్, జోషి సిబ్బందితో దాడి చేశారు. గెద్దాడ రాంబాబు, కేసనకుర్తి నాగేశ్వరరావుతో పాటు ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. లాడ్జి యజమాని పరారీలో ఉన్నట్లు చెప్పారు.

## టైరు పంక్చరై అదుపుతప్పిన కారు : యువకుడికి గాయాలు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: చెయ్యేరు అగ్రహారం వద్ద శుక్రవారం మధ్యాహ్నం ఓ కారు బైకును ఢీకొన్న ఘటనలో కాట్రేనికోన రామస్వామితోటకు చెందిన యువకుడు నల్లా జాకబ్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అమలాపురం నుంచి కాట్రేనికోన వైపు వస్తున్న కారు చెయ్యేరు అగ్రహారం వద్ద ముందుచక్రం పంక్చర్ కావడంతో ఎదురుగా వస్తున్న జాకబ్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొని కొంతదూరం ఈడ్చుకెళ్లింది. జాకబ్‌కు తీవ్ర గాయాలవ్వడంతో చికిత్స నిమిత్తం అమలాపురం ఆసుపత్రికి తరలించారు. ఎస్సై అవినాష్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

## బాలిక ఆచూకీ లభ్యం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం మున్సిపాలిటీ పరిధిలో అదృశ్యమైన 14 సంవత్సరాల బాలిక ఆచూకీ లభ్యమైంది. గురువారం నుంచి తమ కుమార్తె కనిపించడం లేదని తండ్రి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అమలాపురం డీఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో సీఐ వీరబాబు సీవీటీవీ ఫుటేజీ పరిశీలించారు. ఆటోలో బస్టాండ్‌కు.. అక్కడి నుంచి కాకినాడ వెళ్లినట్లు గుర్తించారు. అక్కడి నుంచి బాలికను తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

## పశువుల పాకకు నిప్పు

అల్లవరం, న్యూస్‌టుడే: కొమరగిరిపట్నం పరిధి సంగీతంవారి వీధిలో సంగీతం లక్ష్మణరావుకు చెందిన పశువుల పాకకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా దగ్ధమైంది. శుక్రవారం తెల్లవారు జామున మంటలు ఎగసిపడటంతో సమీప నివాసాల వారు చూసి కేకలు వేయడంతో అంతావచ్చి ఆర్పే ప్రయత్నం చేశారు. పాకలో ఉంచిన వ్యవసాయ పనిముట్లు, గృహ సామగ్రి, ఇతర వస్తువులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

## ఎన్డీయేతోనే సురక్షిత పాలన

యానాం, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని పుదుచ్చేరి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, సురక్షిత పాలన గురించి ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే, భాజపా రాష్ట్ర నాయకుడు తంగవిక్రమన్ సూచించారు. స్థానిక గాజులవారివీధి కల్యాణ మండపంలో శుక్రవారం ఓబీసీ, ఎస్సీ మోర్చాల సభ్యులతో యానాం శాఖ అధ్యక్షుడు కనకాల రాజు సమావేశం నిర్వహించారు. ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాల్సిన అంశాల గురించి కార్యకర్తలు తమ సూచనల్ని తెలియజేశారు. రాష్ట్ర మేధో విభాగం సభ్యుడు దంగుడు బియ్యం సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కనకాల రామదాసు తదితరులు పాల్గొన్నారు.

సూచనల్ని కాగితంపై రాసి డబ్బాలో వేస్తున్న కార్యకర్తలు

## అనాథకు కొత్త జీవితం

వృద్ధాశ్రమంలో నాగేశ్వరరావు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: ఆకలితో అలమటిస్తున్న వృద్ధుడిని వృద్ధాశ్రమంలో చేర్పి ఔదార్యం చాటుకున్నారు ఉప్పలగుప్తం మండలం చీకట్లపాలేనికి చెందిన మట్టపర్తి ఉమామహేశ్వర సత్యనారాయణ. ఉప్పలగుప్తం బస్‌షెల్టర్‌లో వాసంశెట్టి నాగేశ్వరరావు(65) అనారోగ్యంతో గత ఐదేళ్లుగా ఉంటున్నాడు. ఎవరైనా పెడితే తినడం లేకపోతే పస్తులుండేవాడు. భార్య, పిల్లలు పట్టించుకోకపోవడంతో అక్కడే కాలక్షేపం చేస్తున్నాడు. పింఛను సైతం రావడం లేదు. వృత్తిరీత్యా విజయవాడలో ఉండే సత్యనారాయణ ఇతని పరిస్థితిని స్నేహితుల ద్వారా తెలుసుకుని గత రెండు నెలలుగా ఆహారం సమకూర్చి వైద్యం అందించారు. కోలుకున్న తర్వాత రెండు రోజుల క్రితం విజయవాడలోని అమ్మా వృద్ధాశ్రమంలో చేర్పించారు.

క్రీడాకారులతో ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు

## విజేతలకు అభినందన

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: జబల్పూర్‌లో ఈ నెల 13, 14, 15 తేదీల్లో జరిగిన 45వ ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అమలాపురం పట్టణానికి చెందిన క్రీడాకారులు పతకాలు సాధించారని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు తెలిపారు. అమలాపురం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం వీరిని అభినందించారు. గాదిరాజు గంగరాజు 5కె నడకలో వెండి, 800 మీటర్ల పరుగులో కాంస్య, 400 రిలే పరుగులో వెండి, రెడ్డి నరేంద్రకుమార్ 5కె పరుగులో కాంస్య, 1500 మీటర్ల పరుగులో వెండి, కొప్పిశెట్టి వెంకట్రావు 5కె పరుగులో వెండి, మొల్లేటి సత్యనారాయణ 400 రిలే పరుగులో వెండి, 100 మీటర్ల హర్డిల్స్‌లో కాంస్య పతకాలు సాధించారని వివరించారు.

## సమస్యలు పరిష్కరించకుంటే దీక్షలకు సిద్ధం

రామచంద్రపురం, ముమ్మిడివరం, న్యూస్‌టుడే: సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 25 నుంచి నిరాహార దీక్షలకు సిద్ధపడతామని జేఏసీ నాయకులు తెలిపారు. రామచంద్రపురం పట్టణంలో శుక్రవారం 5వ రోజు సమ్మెలో భాగంగా డీసీసీ బ్యాంకు నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. 2019లో ప్రభుత్వం ఇచ్చిన జీవో 36ను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి పెంకే సత్యనారాయణ, నాయకులు బి.సుబ్రహ్మణ్యం చౌదరి, వి.రామకృష్ణ, జి.సూర్యనారాయణ, పోలిశెట్టి ఈశ్వరుడు పాల్గొన్నారు.

● ముమ్మిడివరం, మురమళ్ల, కాట్రేనికోన, ఉప్పలగుప్తం పరిధిలోని 30 సహకార సంఘాల ఉద్యోగులు ముమ్మిడివరంలోని డీసీసీబీ బ్రాంచ్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి రామచంద్రరావు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మట్టపర్తి జయరాం, కె.శ్రీనివాసరావు, ఆకుల సూర్యభాస్కరరావు, పోలిశెట్టి దుర్గాప్రసాద్‌టి, వాసురాజు తదితరులు పాల్గొన్నారు. వీరి సమ్మెకు డీసీసీబీ మాజీ డైరెక్టర్ గోదశి నాగేశ్వరరావు మద్దతు పలికారు.

రామచంద్రపురంలో గాంధీ విగ్రహానికి వినతి ఇస్తున్న సహకార ఉద్యోగులు

ముమ్మిడివరంలో ఆందోళన..

## సైబర్ నేరాలపై అవగాహన

కాట్రేనికోన, న్యూస్‌టుడే: దొంతికుర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఎస్సై అవినాష్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలు, సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మైనర్లు వాహనాలు నడపరాదన్నారు. మహిళల సంరక్షణకు ప్రభుత్వ చట్టాలు, తీసుకుంటున్న చర్యలు వివరించారు. మిరియం బీబీ, లక్ష్మంజీ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




(c) eenadu

## ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా పోలీసు కన్వెన్షన్ హాల్, రిజర్వ్‌పోలీస్ లైన్ (ఉమామార్కండేశ్వరస్వామి కల్యాణ మండపం వద్ద) జాంపేట, రాజమహేంద్రవరంలో ఫిబ్రవరి 26వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.

SRI GOWTHAMI
Learning for Life
GANDHIPURAM | SRIRAMNAGAR
RAJAMAHENDRAVARAM
93486 55501 | 93486 55503

ఈనాడు

నమోదుకు: 77027 79616
సమయం: ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే. ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి. ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి. ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి. ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం. రిజిస్ట్రేషన్ చివరి తేదీ : ఫిబ్రవరి 24


### ప్రత్యేక రైళ్ల పొడిగింపు

వి.ఎల్.పురం: వివిధ గమ్యస్థానాల మధ్య నడిచే పలు ప్రత్యేక రైళ్లను పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 14 వరకు ప్రతి శనివారం చెన్నై సెంట్రల్-సంత్రాగచ్చి(06077), వచ్చేనెల 2 నుంచి 16 వరకు ప్రతి సోమవారం సంత్రాగచ్చి-చెన్నై సెంట్రల్(06078) ప్రత్యేక రైళ్ల మూడు సర్వీసులుగా నడుస్తాయన్నారు. రాజమహేంద్రవరం, సామర్లకోట్లలో ఆగుతాయన్నారు.


# ఈనాడు తూర్పుగోదావరి

శనివారం ఫిబ్రవరి 21, 2026



## లంచం అడిగితే సమాచారమివ్వండి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే సమాచారమివ్వాలని అవినీతి నిరోధకశాఖ రాజమహేంద్రవరం రేంజి డీఎస్పీ ఎం.కిషోర్‌కుమార్ ఓ ప్రకటనలో కోరారు. ఎవరైనా ప్రభుత్వ అధికారి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నా తమ దృష్టికి తేవాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అనిశా రాజమహేంద్రవరం రేంజి డీఎస్పీ 94404 46160, తూర్పుగోదావరి జిల్లా ఇన్‌స్పెక్టర్ 94404 46161, కాకినాడ జిల్లా ఇన్‌స్పెక్టర్ 83329 71041, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఇన్‌స్పెక్టర్ 94404 46163, రాజమహేంద్రవరం అనిశా కార్యాలయం 0883-2467833 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

## ఏకీకృత సర్వేకు సహకరించండి : కలెక్టర్

కలెక్టరేట్: జిల్లాలో నిర్వహిస్తున్న ఏకీకృత కుటుంబ సమగ్ర సర్వేకు ప్రజలు సిబ్బందికి సహకరించాలని శుక్రవారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడానికి అవసరమైన సమగ్ర సమాచారం సేకరించడం సర్వే ప్రధాన ఉద్దేశమన్నారు. వివరాల సేకరణకు గృహాలను సందర్శించే స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామ సిబ్బందికి ప్రజలు తమ ఆధార్, రేషన్ కార్డులు, చరవాణి నంబరు, ఆదాయ ధ్రువీకరణ, విద్య, ఆస్తులు తదితర వివరాలు తెలియజేయాలన్నారు. తప్పుడు సమాచారం ఇవ్వవద్దన్నారు.

## కనీస మద్దతు ధరకే శనగ కొనుగోలు

వి.ఎల్.పురం: జిల్లాలో రబీ సీజన్‌లో రైతులు పండించిన శనగ పంటకు ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) క్వింటా రూ.5,875 చొప్పున కొనుగోలు చేసేందుకు చర్యలు చేట్టారు. రైతుసేవా కేంద్రాల వద్ద శనగల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని మార్క్‌ఫెడ్ మేనేజర్ దేవరపు ప్రతాప్ తెలిపారు. రైతుల శనగ పంట నమూనాలను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి నాణ్యత పరీక్ష అనంతరం పేర్లు నమోదు చేసుకుని, మద్దతు ధర పొందాలని కోరారు.

## మరోసారి మెరిసిన మండపేట

● ఐవీఆర్‌ఎస్‌లో రాష్ట్రంలో ప్రథమస్థానం

ఇంటింటా వ్యర్థాల సేకరణను పరిశీలిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్తిరాజు

మండపేట, న్యూస్‌టుడే: మండపేట పురపాలక సంఘం రాష్ట్రంలో మరోసారి మెరిసింది. ఇంటింటా చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, రక్షితనీటి సరఫరా తదితర పలు అంశాలపై ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం (ఐవీఆర్‌ఎస్) ద్వారా వివిధ వార్డుల్లోని ప్రజలతో నేరుగా నిర్వహించిన సర్వేలో మండపేటపై 91.1 శాతం మంది సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన శాఖ నుంచి సందేశం వచ్చిందని కమిషనర్ టి.వి.రంగారావు తెలిపారు. రాష్ట్రంలోని 77 పురపాలక సంఘాల్లో సర్వే నిర్వహించగా ఆ వివరాల ఆధారంగా మండపేట మున్సిపాలిటీ ప్రథమస్థానంలో నిలిచిందని వివరించారు. గత సంవత్సరం జులై 7వ తేదీన వెలువరించిన ఐవీఆర్‌ఎస్ సర్వే ఫలితాల్లో కూడా మండపేటకు ప్రథమస్థానం దక్కింది.

### ప్రాధాన్యత అంశాలివే..

పారిశుద్ధ్య కార్మికులు రోజూ ఇంటి నుంచి చెత్త సేకరిస్తున్నారా లేదా అనే అంశంపై అవును అని 91.1 శాతం మంది, లేదు అని 8.9 శాతం మంది స్పందించారు. మీ ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్తకుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా లేదా అనే అంశంపై అవును అని 87.9 శాతం, లేదని 12.1 శాతం మంది చెప్పారు. ప్రజా మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుతున్నారా లేదా అనే ప్రశ్నకు అవును 73.6 శాతం, లేదని 26.4 శాతం మంది అభిప్రాయం వ్యక్తంచేశారు. మిగిలిన అన్ని అంశాలపై సానుకూలంగా 82.5 శాతం, వ్యతిరేకంగా 17.5 శాతం మంది అభిప్రాయాలు వెలిబుచ్చారు.

### నిరంతర అవగాహనతో..

సచివాలయ, శానిటరీ సిబ్బంది దగ్గర ఉండి ఇంటింటా వ్యర్థాల సేకరణ పరిశీలించడం, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించడంతో ప్రజల నుంచి మెరుగైన స్పందన లభించింది. ప్లాస్టిక్ నిషేధంపై నిరంతరతనిఖీలు చేస్తున్నాం.

- టి.వి.రంగారావు, మున్సిపల్ కమిషనర్

## డిజిటల్ విధానంలో జనగణన

కలెక్టరేట్ (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఈ సారి జన గణన డిజిటల్ విధానంలో చేపట్టనున్నారు. రెండు దశల్లో జనాభా లెక్కల సేకరణ జరగనుంది. వెబ్ పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకునే అవకాశం కల్పించనుంది. వచ్చే ఏడాది నిర్వహించనున్న జనాభా లెక్కల సేకరణకు సంబంధించి ముందస్తుగా అధికారులను సన్నద్ధం చేస్తోంది.

### సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

జనగణన ద్వారా సేకరించే సమాచారం విధాన రూపకల్పన, వనరుల కేటాయింపు, సమాజ అవసరాల అంచనాకు అత్యంత కీలకం కానుంది. కేంద్ర ప్రభుత్వం డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణకు నిర్ణయం తీసుకుని మొబైల్ అప్లికేషన్, వెబ్ పోర్టల్ సిద్ధం చేసిందని అధికారులు చెబుతున్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమగ్ర శిక్షణ ఇవ్వనున్నారు. దీనిలో భాగంగా వారికి పలు అంశాలు వివరించనున్నారు క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

### అధికారుల పాత్ర కీలకం

రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర స్థాయి ప్రిన్సిపల్ సెన్సస్ అధికారుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల సేకరణకు సంబంధించి సన్నద్ధత, శిక్షణ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించాం. జనగణన విజయవంతానికి సెన్సస్ అధికారుల పాత్ర కీలకం.

-కీర్తి చేకూరి, కలెక్టర్

## చారిత్రక నగరి.. మురుగులో తేలియాడి..!

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : చారిత్రక రాజమహేంద్రవరం నగరాన్ని మురుగు ముంచెత్తుతోంది. కాస్త వర్షం వస్తే చాలు నగరం నీట మునుగుతోంది. వచ్చే సంవత్సరం పుష్కరాలు వర్షాకాలంలోనే ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో మురుగు కాలువలను యుద్ధప్రాతిపదికన ప్రక్షాళన చేయాల్సి ఉంది. కానీ ఆ దిశగా తీసుకుంటున్న చర్యలు లేవు.

గతంతో పోలిస్తే ముంపు ప్రాంతాలు ఎక్కువ అవుతున్నాయి. కురిసిన వర్షపు నీరు నేరుగా కాలువల ద్వారా బయటకు వెళ్లే పరిస్థితి లేదు. గంటల తరబడి నీరు పల్లపు ప్రాంతాల్లో నిలిచి పోతోంది.

### ముంపు ప్రాంతాలు ఇవే

నగరంలో ముంపు ప్రాంతాలు 27 వరకూ ఉన్నాయి. ఆర్యాపురం, తుమ్మలావ, ఆల్కటుగార్డెన్స్, రైల్వే స్టేషన్, వీఎల్‌పురం, మోరంపూడి, చైతన్యనగర్, షిర్డిసాయి మార్గ్, ఆదెమ్మదిబ్బ, కంబాలచెరువు, హైటెక్ బస్టాండ్ తదితర ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు వచ్చి చేరుతోంది. తాజాగా పుష్కర నిధులతో శాశ్వత ప్రాతిపదికన ముంపు సమస్య కొలిక్కి తీసుకొచ్చేందుకు యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది.

చెత్త, పూడికతో కృష్ణారావుపేట పెద్ద కాలువ

### ఆధునికీకరణకు నోచుకోని కాలువలు

### రోజూ 60 ఎంఎల్‌డీల మురుగునీరు

నగరంలో రోజూ 60 ఎంఎల్‌డీల మురుగునీరు కాలువల ద్వారా గోదావరిలో కలుస్తోంది. వర్షం వస్తే దీనికి మూడు రెట్లు నీరు పెరుగుతుంది. అర్బన్‌లో 630 కి.మీ సాధారణ, 140 కి.మీ మేర ప్రధాన కాలువలు ఉన్నాయి. ఇవన్నీ కలిసి నల్లా, ఆవ ఛానళ్ల ద్వారా మురుగునీరు గోదావరిలో కలుస్తుంది.

### భూగర్భ కాలువలు

గోదావరి కాలుష్యం, ముంపు నివారణలో భాగంగా భూగర్భ కాలువ వ్యవస్థను ఏర్పాటు చేయాలని గతంలోనే కాలుష్య నియంత్రణ మండలి నివేదిక ఇచ్చింది. అప్పట్లో సుమారు రూ 600 కోట్లతో భూగర్భ కాలువల నిర్మాణానికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలు పంపించారు. అంతకు ముందు దానవాయిపేట, ప్రకాశంనగర్‌లో రూ 2 కోట్ల వ్యయంతో ప్రయోగాత్మకంగా అంతర్గత కాలువలు నిర్మించారు. అక్కడ ఇవి ప్రయోజనకరంగా మారాయి. నగరంలో అన్ని ప్రాంతాల్లో వీటిని నిర్మించాలని ప్రతిపాదించిన నిధుల లేమితో ముందుకెళ్లడం లేదు.

### ఆధునికీకరణ ఇలా..

గతంలో అమృత్ 1.0 నిధులతో సుమారు రూ.40 కోట్లతో కాలువల ఆధునికీకరణ పనులు చేపట్టారు. నిధులు పూర్తి స్థాయిలో విడుదల కాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. సాధారణ నిధులు రూ 14 కోట్లతో కొంత మేర పూర్తి చేశారు. ఆ తర్వాత గత ప్రభుత్వ హయాంలో దేవీచౌక్, లాలాచెరువు నుంచి వై-జంక్షన్ , ఆదెమ్మదిబ్బ, కృష్ణానగర్ మీదుగా కాలువలను విస్తరించారు. అయితే ప్రణాళిక లేకుండా పనులు చేయడంతో ఏ మాత్రం ప్రయోజనం లేకుండా పోయింది. కాలువలు విస్తరించిన చోట నీరు దిగువకు చేరిపోగా, అక్కడ నుంచి మళ్లీ పల్లపు ప్రాంతాల్లోకి చేరుతోంది.

## ఉపాధ్యాయ అభ్యర్థులకు 'ఉగాది'

కొత్త డీఎస్సీపై మంత్రి ప్రకటనతో ఆశలు

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

డీఎస్సీపై విద్యాశాఖ మంత్రి లోకేశ్ చేసిన ప్రకటన ఉపాధ్యాయ కొలువుల కోసం ఎదురు చూస్తోన్న అభ్యర్థుల్లో మరింత ఆశలు రేపింది. త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, అందులో డీఎస్సీ ఉంటుందని అసెంబ్లీలో మంత్రి వెల్లడించారు. దీంతో నిరుద్యోగుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గత వైకాపా పాలనలో ఒక్క డీఎస్సీ కూడా వేయలేదు. ఎన్నికల ముందు 6 వేల పోస్టులతో ప్రకటించినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. దీంతో నిరుద్యోగులు పలుమార్లు రోడ్డెక్కి ధర్నాలు, నిరసనలు చేసిన దాఖలాలున్నాయి. కూటమి పార్టీలు ఎన్నికల ముందు మెగా డీఎస్సీని ప్రకటిస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే 16 వేల పోస్టులతో ప్రకటన ఇచ్చింది. అనేక మంది ఉపాధ్యాయ కొలువులు సాధించారు.

### గత డీఎస్సీలో 1,241 పోస్టులు భర్తీ..

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక గత ఏప్రిల్‌లో డీఎస్సీ ద్వారా ఉమ్మడి జిల్లా పరిధిలో 1,241 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నారు. ఇందులో స్కూల్ అసిస్టెంట్ల (ఎస్ఏ)లకు సంబంధించి తెలుగు 65, హిందీ 78, ఆంగ్లం 95, గణితం 64, పీఎస్ 71, బయాలజీ 103, సోషల్ 132, వ్యాయామ విద్య 210, ఎస్జీటీలు 423, పోస్టుల భర్తీ అయ్యాయి. ఏడాది లోపే మళ్లీ నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు చేస్తుండడంపై నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మంత్రి ప్రకటనతో ఉగాదికి కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది.

### జిల్లాలో వివరాల సేకరణ

ఉమ్మడి జిల్లా పరిధిలో ఖాళీల వివరాలను ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ అధికారులు సేకరిస్తున్నారు. వచ్చే మే 31వ తేదీ ప్రాతిపదికగా కసరత్తు చేస్తున్నారు. ఈ నెలాఖరున వాటిని ప్రభుత్వానికి అందించనున్నారు. ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్లు-498, ఎస్జీటీ- 328 ఖాళీలు ఉన్నట్లు సమాచారం. వీటిలో కొన్ని ఉద్యోగోన్నతిపై భర్తీ చేయనున్నారు. పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆమోదించిన తర్వాత సబ్జెక్టుల వారీగా ఎన్ని ఉన్నాయో ప్రకటన వెలువడనుంది.



## మంత్రి లోకేశ్‌తో ఆత్మీయ సమావేశం

కుటుంబ విలువలు ప్రతిబింబించేలా విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం రాజమహేంద్రవరం పార్లమెంటు పరిధిలోని ప్రజాప్రతినిధులకు ఉండవల్లిలోని స్వగృహంలో విందు ఏర్పాటు చేశారు. మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మద్దిపాటి వెంకటరాజు, ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

–న్యూస్‌టుడే, టీ.నగర్

## ఉచ్చు బిగుసుకుంటోంది!

● డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యకేసులో పక్కా సాంకేతిక ఆధారాలు
● సుప్రీం కోర్టు ఆదేశాలతో అనంతబాబు దంపతుల్లో కలవరం

ఈనాడు, కాకినాడ: దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిరూపణకు అవసరమైన బలమైన సాక్ష్యాలను, సాంకేతిక ఆధారాలను సిట్ సేకరించింది. హత్యకు ముందు, తర్వాత సీసీ కెమెరాల్లో నిక్షిప్తమైన ఫుటేజిలన్నింటినీ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శాస్త్రీయంగా విశ్లేషించింది. ఈకేసులో వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుతో పాటు అతని భార్య లక్ష్మీదుర్గ అలియాస్ రోజా పాత్ర కూడా నిర్ధారించి రెండో నిందితురాలిగా చేర్చి అనుబంధ ఛార్జిషీట్ వేసింది. ఈ పరిణామాలతో ఉక్కిరిబిక్కిరవుతున్న అనంతబాబుకు తాజాగా ఈ కేసు ట్రయల్స్ పూర్తిచేయడానికి సుప్రీంకోర్టు గడువు విధించడంతో ముచ్చెమటలు పడుతున్నాయి. కేసును మరికొన్నాళ్లు సాగదీసి శిక్ష నుంచి తప్పించుకోవచ్చని అనుకున్న అతనికి సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో భార్యాభర్తలిద్దరూ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

### ముందస్తు ప్రణాళికతోనే హత్య..

● సీసీ కెమెరాల్లో ఫుటేజీలను విశ్లేషించాక అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గ ముందస్తు ప్రణాళికతోనే సుబ్రహ్మణ్యాన్ని హత్యచేసినట్లు స్పష్టమైంది.

● 2022 మే 19 రాత్రి హత్య సమయంలో అనంతబాబు ఫుల్ స్లీవ్ షర్ట్, ముఖానికి మాస్క్ ధరించగా ఆయన భార్య పింక్ రంగు చీరలో ఉన్నట్లు కెమెరా దృశ్యాల్లో కనిపించింది. హత్య అనంతరం సుబ్రహ్మణ్యం మృతదేహాన్ని కారు వెనుకసీటులో వేసుకుని తమ అపార్ట్‌మెంటుకే వచ్చి అనంతబాబు దుస్తులు మార్చుకున్నాడు. తెల్లవారుజామున 4.43 నుంచి 5 గంటల మధ్య అనంతబాబు మరోసారి వేర్వేరు దుస్తులు మార్చుకున్నట్లు సీసీ కెమెరాల్లో రికార్డయింది. ఆధారాలు మాయం చేయడానికే ఈ విధంగా చేసుంటాడని ఫోరెన్సిక్ నివేదికలో ప్రస్తావించారు.

● హత్య జరిగిన రోజు కాకినాడ నగరంలోని 14 ప్రాంతాలోని కెమెరాల్లో వీరి కదలికలు రికార్డయ్యాయి. అన్నీ అనుమానాస్పదంగానే ఉన్నాయి.

● హత్య సమయంలో తాను లేనని, ఆసుపత్రికి వెళ్లానని గతంలో అతని భార్య ఇచ్చిన వాంగ్మూలానికి, ఆమె సీసీ కెమెరాల్లో కనిపించిన సమయాన్ని పోల్చి.. ఆమె చెప్పినదంతా అబద్ధమేనని తేల్చారు.

● వారు నివాసం ఉండే శంకర్ టవర్స్‌లో కెమెరాలన్నీ పనిచేస్తున్నాయి. అపార్ట్‌మెంట్ బయట ఉన్నదానిలో మాత్రం దృశ్యాలు లభించకపోవడం అనుమానాలకు మరింత బలం చేకూరింది.

### ఈ తీర్పు మనోధైర్యం ఇచ్చింది..

దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్యకేసులో ఆ రోజు ఎమ్మెల్సీ అనంతబాబు మధ్యస్థ బెయిల్ పొంది, జైలు నుంచి దండలతో ఊరేగింపుగా సాగిన సంఘటన చూశాం. అలాంటి కేసును న్యాయస్థానం సీరియస్‌గా తీసుకుని త్వరితంగా విచారించాలని పేర్కొంది. అందుకు అవసరమైన ఏర్పాట్లుచేయాలని హైకోర్టుకు చెప్పింది. హత్య చేసి డోర్ డెలివరీతో భయానక వాతావరణం కల్పించిన ఘటనలో ఈ తీర్పు అందరికీ మనోధైర్యాన్నిచ్చింది. పాలకులు, పోలీసులు కలిసినా చట్టం నుంచి తప్పించుకోలేరని సుప్రీం తీర్పు స్పష్టం చేసింది. దళిత, బడుగు, బలహీన వర్గాలకు మనోధైర్యాన్ని ఇచ్చిన తీర్పు ఇది. విధి నిర్వహణ లోపానికి పాల్పడిన పోలీసు అధికారులు శిక్షకు గురవుతారు.

-ముప్పాళ్ల సుబ్బారావు,
ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు,
పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు


ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97607

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80082 34669


## కార్మికుడి ఇంట్లో బుల్లెట్లు..!

చాగల్లు, న్యూస్‌టుడే : తుపాకీ బుల్లెట్లు కలిగి ఉన్న వ్యక్తిని కొవ్వూరు గ్రామీణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై కె.శ్రీహరి తెలిపిన వివరాలు.. ఉత్తరప్రదేశ్‌లోని నాదిబొంగి గ్రామానికి చెందిన సమీర్ హుస్సేన్ ఏడేళ్ల కిందట కొవ్వూరు మండలం దేచర్ల గ్రామానికొచ్చి, ఓ కర్మాగారంలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. శుక్రవారం పోలీసులు హుస్సేన్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 9 ఎంఎం పిస్టల్ బుల్లెట్లు తొమ్మిది, 315 రైఫిల్‌లో వాడే పాయింట్ 8 ఎంఎం బుల్లెట్లు ఆరు స్వాధీనం చేసుకున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలో హుస్సేన్ స్వగ్రామానికి వెళ్లి తిరిగి దేచర్లకు వస్తున్న క్రమంలో రైలులో పరిచయమైన ఆదిత్యరాజ్ నుంచి 15 బుల్లెట్లను తీసుకున్నాడు. ఇతడు అలహాబాద్ జీఆర్‌పీ (గవర్నమెంట్ రైల్వే పోలీస్) స్టేషన్‌లో ఒక గంజాయి కేసులో, 5 చోరీ కేసులలో నిందితుడిగా ఉన్నాడు. హుస్సేన్ నేర ప్రవృత్తితోనే తన వద్ద బుల్లెట్లు ఉంచుకున్నట్లు దర్యాప్తులో తేలిందని.. ఆదిత్యరాజ్ రాజమహేంద్రవరానికి గంజాయి ఇతర నేర ఆలోచనతో వచ్చినట్లు తెలుస్తోందని తెలిపారు. ఆదిత్యరాజ్ కోసం ఆచూకీ వెదుకుతున్నట్లు పేర్కొన్నారు.

HUID హాల్‌మార్క్‌డ్ BIS బంగారు ఆభరణములు | సర్టిఫైడ్ డైమండ్ ఆభరణాలు | 925 స్టెర్లింగ్ వెండి వస్తువులు | లక్షలకు పైగా అలరించిన డిజైన్‌లు | ఆన్‌లైన్ షాపింగ్ | LIVE వీడియో షాపింగ్ | జీవితకాలపు ఆభరణాల మార్పిడి సదుపాయం

వైభవ్ జ్యువెలర్స్: టెంపుల్ స్ట్రీట్, కాకినాడ, 0884 666 6640 | బాలాజీ రోడ్, తుని, 99887 51777 | శ్యామల థియేటర్ జం॥, రాజమహేంద్రవరం, 0883 660 1777
మరిన్ని వివరములకు 91774 03000

Manoj Vaibhav Gems 'n' Jewellers Limited
Shop online @ www.vaibhavjewellers.com

VAIBHAV JEWELLERS
Relationships, By Design


(c) eenadu

## కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

**నేడు, రేపు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం**

తెలుగింటి వివాహ వధువరులకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (21 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918658** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

## రెండు కేజీల వెండితో సుదర్శన భగవానుడి విగ్రహం

నర్సవరం, న్యూస్‌టుడే: నర్సవరం రాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామి ఆలయంలో హోమం కోసం ముగ్గురు దాతలు రెండు కిలోల వెండితో రూ.7 లక్షల విలువైన సుదర్శన భగవానుడి విగ్రహం చేయించి ఇచ్చారు. కాకినాడకు చెందిన బొండా సాపారావు, వివేకానంద కెమికల్స్ కళ్యాణచక్రవర్తి వెండి ఇవ్వగా, విశాఖకు చెందిన సాతులూరి గోపాలకృష్ణమాచార్యులు రూ.50 వేలు ఇవ్వగా విగ్రహం తయారు చేయించారు. ఈవో శ్రీనివాసరావు దంపతుల చేతుల మీదుగా శుక్రవారం అప్పగించారు.

ఆలయంలో పూజలు చేస్తున్న ఈవో, అర్చకులు

### ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

| కొబ్బరి (క్వింటాలు) | ధర (రూపాయల్లో) |
|---|---|
| కొత్తకొబ్బరి | 18,000 |
| కండి (వెయ్యింటికి) | |
| పాతరకం గండేరా | 30,500 |
| గటగట | 29,000 |
| కొత్తరకం గండేరా | 30,000 |
| గటగట | 29,000 |
| నీటి కాయ (వెయ్యింటికి) | |
| పాత (ముక్కుడు) కాయ | 18,000-20,000 |
| కొత్త (పచ్చి) కాయ | 15,000-17,000 |
| కొబ్బరినూనె మార్కెట్ | |
| 15 కిలోలు | 5,000 |
| కిలో | 350 |

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో ప్రచురితమవుతాయి.

వెంకటేశ్ చికెన్ ధర కిలో రూపాయల్లో

| | |
|---|---|
| స్కిన్‌లెస్ | 115.00 |
| బ్రాయిలర్ లైవ్ | 142.00 |
| డ్రెస్డ్ | 206.00 |
| స్కిన్‌లెస్ | 234.00 |

**APS RTC** టెండరు ప్రకటన

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలు) పరిధిలోని డిపోలకు సంబంధించిన గ్యారేజీలలో వివిధ రకాల పనులు చేయుటకు మరియు బస్‌స్టేషన్/ టాయిలెట్స్ మెయింటెనెన్స్ చేయుటవంటి పనులు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన నిర్వహించుటకు ఆసక్తి కలిగిన సంస్థలు/ కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేది.21-02-2026 నుండి తేది.26-02-2026 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు మరియు తేది.27-02-2026న మ॥1.00 గం॥ వరకు రాజమండ్రి డిపో నందు మాత్రమే అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.27-02-2026న మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, రాజమండ్రి నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ https://apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం.01/122(02)/2025-DPTO/EG, తేది:19-02-2026 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా.

# వసతులు కల్పిస్తూ.. నైపుణ్యాలు పెంచుతూ..

### నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎస్.ప్రసన్నశ్రీ

ముఖాముఖి

రాజానగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కళాశాలల్లో కొన్నివేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఏపీ ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన వీసీ ప్రసన్నశ్రీ వచ్చి ఏడాది కాలం పూర్తయింది. వసతులు, సాధించిన ప్రగతి, నెలకొన్న సమస్యలు, సవాళ్లు తదితర అంశాలపై 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో పలు విషయాలు వెల్లడించారు.

### వివిధ సంస్థలతో ఒప్పందాలు..

విద్యార్థులకు కొత్త విషయాలు నేర్పుతునేవా, పారిశ్రామిక నైపుణ్యాలు పెంచుకునేలా, ఉపాధి పొందేలా వివిధ సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్నాం. టీసీఎల్, ఇన్ఫోసిస్, పెరల్ ఫిన్ స్ట్రాటజిక్ వర్కింగ్, పింక్‌మేన్ టెక్నాలజీస్, శ్రీలంకలోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ మేనేజ్‌మెంట్, నాంది ఫౌండేషన్ తదితర వాటితో ఒప్పందాలు జరిగాయి. ఈ సంస్థలతో యువతకు ప్రత్యేక తరగతులు, శిక్షణ ఇప్పించడం ద్వారా మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయి.

### రూ.34 కోట్లతో నిర్మాణాలు..

కూటమి ప్రభుత్వం చొరవతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం. ఆటీవల సుమారు రూ.34 కోట్లతో నిర్మించిన ఇంజినీరింగ్ కళాశాల, పరీక్షల భవనాలు, ఎంబీఏ, మేనేజ్‌మెంట్ స్టడీస్ భవనాలను ప్రారంభించాం. నీటి కొరత పరిష్కారానికి, నాణ్యతకు ఆర్వోప్లాంట్లను పునరుద్ధరించి, నూతన వైపుణ్యాలు ఏర్పాటు చేశాం. బాలుర, బాలికల వసతి గృహాలు, మినీ యాంఫీ థియేటర్ నిర్మాణంలో ఉన్నాయి. యూనివర్సిటీ ప్రాంగణంలో ఆర్ట్స్ కళాశాల భవనాలు నిర్మించాలి.

### ఎన్నెన్నో ప్రత్యేకతలు..

యోగాంధ్ర-2025 యోగా వర్ వన్ ఎర్త్ వన్ హెల్త్‌కు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, మిరాకిల్స్ వరల్డ్ రికార్డ్ వచ్చాయి. వందేమాతరం-150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఇటీవల చేపట్టిన కార్యక్రమానికి సైతం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. వివిధ కార్యక్రమాల ద్వారా సాధించిన ప్రగతితో వర్సిటీకి ఫైవ్ స్టార్ రేటింగ్ సర్టిఫికేషన్ లభించింది.

### మరిన్ని నిధులు ఉంటేనే..

ఇటీవలి రాష్ట్ర బడ్జెట్‌లో నన్నయకు రూ.12 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో అతిపెద్ద యూనివర్సిటీ కావడంతో ఈ నిధులు సరిపోవు. మరింత కేటాయిస్తేనే అభివృద్ధి పనులు వేగవంతం. రెగ్యులర్ సిబ్బంది అధిక సంఖ్యలో లేకపోవడంతో అనుకున్నంత వేగంగా కొన్ని పనులు జరగట్లేదు. విశ్వవిద్యాలయంలో అధికారులు, సిబ్బంది చిన్నారుల కోసం బేబీ డే కేర్ సెంటర్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

అంబాజీపేట అరటి మార్కెట్‌కు విక్రయానికి తెచ్చిన గెలలు

## అరటి మార్కెట్ కళకళ

### ● కర్పూర రకానికి పెరిగిన డిమాండ్

అంబాజీపేట, న్యూస్‌టుడే: పెళ్లిళ్ల సుముహూర్తాలు ముంచుకురావడంతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం, అంబాజీపేట అరటి మార్కెట్లు కళకళలాడుతున్నాయి. శుభకార్యాల నిర్వహణలో ముఖ్యంగా ఉండాల్సింది అరటికాయే కావడంతో వీటి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఆయా మార్కెట్లలో వ్యాపారం లావాదేవీలు జోరుగా సాగుతున్నాయి. వరుసగా పెళ్లిళ్లు ఉండటంతో అన్ని రకాల అరటి ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. ఈనెల 19 నుంచి మార్చి 12 వరకు సుముహూర్తాలు ఉండడంతో గెలల కొనుగోళ్లు పెరిగి కర్పూర అరటికి డిమాండ్ పెరిగింది. అంబాజీపేట మార్కెట్‌లో ప్రస్తుతం ఈ రకం గెల రూ.400 నుంచి రూ.500 వరకు పలుకుతోంది. రావులపాలెంలో మంచి నాణ్యమైన గెలకు రూ.700 నుంచి రూ.900 వరకు ధర వస్తోందని రైతులు చెబుతున్నారు. విందు భోజనాల్లో వడ్డించే ఆకులకు, అమృతపాణి, పచ్చ అరటి రకాలకు కూడా మంచి ధర పలుకుతోందని సంబంధిత వ్యాపారులు చెప్తున్నారు. చక్రకేళి రకం గెల రూ.300 నుంచి రూ.400, అమృతపాణి రూ.250 నుంచి రూ.300, పచ్చ అరటి రూ.300 నుంచి రూ.350 వరకు విక్రయమవుతున్నాయని రైతులు చెబుతున్నారు. కోనసీమ జిల్లాలో ప్రస్తుతం అరటిపంట దిగుబడి తక్కువగా ఉన్న తరుణంలో ఆయా రకాలకు డిమాండ్ పెరిగింది. అంబాజీపేట, రావులపాలెం అరటి మార్కెట్లలో ధరలు పోటాపోటీగా పలుకుతున్నాయి. ఏ మార్కెట్‌లో ధర ఎక్కువగా ఉందో తెలుసుకుని గెలలను అక్కడికే తరలిస్తున్నారు.

## జిల్లా రిజిస్ట్రార్‌గా జగన్మోహనరావు

వి.ఎల్.పురం: రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ జిల్లా రిజిస్ట్రార్(డీఆర్)గా కె.జగన్మోహనరావు శుక్రవారం రాజమహేంద్రవరంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మచిలీపట్నం జాయింట్ సబ్ రిజిస్ట్రార్-1గా పనిచేసిన ఆయన ఉద్యోగోన్నతిపై ఇక్కడికొచ్చారు. ఇక్కడ డీఆర్‌గా విధులు నిర్వహించిన సత్యనారాయణ రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ డీఐజీగా ఉద్యోగోన్నతిపై ఇటీవల విజయవాడ వెళ్లారు. డీఆర్‌గా బాధ్యతలు స్వీకరించిన జగన్మోహనరావుకు పలువురు సబ్‌రిజిస్ట్రార్లు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## డ్వామా అధికారులకు జడ్పీ సీఈవోలుగా ఉద్యోగోన్నతి

వి.ఎల్.పురం: జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా)లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు అధికారులకు జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వాహక అధికారులు(జడ్పీ సీఈవో)లుగా ఉద్యోగోన్నతి లభించింది. డ్వామా జిల్లా కార్యాలయంలో ప్రాజెక్ట్ మేనేజర్‌గా పనిచేస్తున్న కె.కిషోర్‌కుమార్, డ్వామా జిల్లా విజిలెన్స్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కె.రాధాకృష్ణమూర్తిలకు జడ్పీ సీఈవోగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## వైకాపా మాజీ ఎమ్మెల్యేతోపాటు 13 మందికి కోర్టు నోటీసులు

భీమడోలు, న్యూస్‌టుడే: భార్యాభర్తల గొడవలో జోక్యం చేసుకుని ఓ మహిళపై దాడి చేశారని ఆరోపణలపై నమోదైన కేసులో వైకాపాకు చెందిన మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు (గోపాలపురం) సహా 13 మందికి నోటీసులు జారీ చేయాలని భీమడోలు కోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. ద్వారకాతిరుమల మండలం మలసానికుంట గ్రామంలో ఆదిలక్ష్మి అనే మహిళ ఇంటిపై వైకాపా నాయకులు దాడి చేశారనే ఆరోపణలపై బాధితురాలు అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో బాధితురాలు హైకోర్టును ఆశ్రయించింది. దీంతో 2020లో ద్వారకాతిరుమల పోలీసులు మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, వైకాపా నాయకులు పి.శ్రీలక్ష్మితోసహా మరో పదకొండు మందిపై కేసు నమోదు చేశారు. ఇదే విషయమై న్యాయం కోసం బాధితురాలు భీమడోలు కోర్టును ఆశ్రయించింది. దీనిపై వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి మార్చి 16న కోర్టుకు హాజరయ్యేలా బాధ్యులైన 13 మందికి నోటీసులు జారీ చేయాలని ఉత్తర్వులిచ్చారు. దీంతో మాజీ శాసనసభ్యుడు వెంకట్రావు, శ్రీలక్ష్మి, పి.వాసు, మానుకొండ సుబ్బారావు, గురజాల పద్మ, ముమ్మడి సత్యనారాయణ, బత్తుల విజయశేఖర్, ముమ్మడి శివ, సాయిల స్వాతి, బొట్ట దుర్గారావు, బొట్ట లక్ష్మి, మల్లిపూడి నాగమణి, బొట సత్యనారాయణకు నోటీసులు జారీ అయ్యాయి.

## స్వల్పంగా క్షీణించిన గుడ్డు ధర

రంగంపేట: కోడిగుడ్డు ధరపై రంజాన్ మాస ప్రభావం పడింది. ఒక్క రోజే గుడ్డు ధర 25 పైసలు దిగజారింది. ఉత్తరాది రాష్ట్రాల్లో రంజాన్‌ను పవిత్రమాసంగా భావించి గుడ్డు తినడం మానేస్తారు. ప్రధానంగా మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గుడ్లలో 30 శాతం స్థానికంగా వినియోగించగా మిగిలిన 70 శాతం సరకును ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. గుడ్ల వినియోగం తగ్గడంతో ధర స్వల్పంగా క్షీణించింది. శుక్రవారం రూ.5.15 నుంచి రూ.4.90కి పడిపోయింది.

## దివ్యాంగురాలిపై అత్యాచారం కేసులో నిందితుడికి పదేళ్ల కారాగార శిక్ష

కరప, న్యూస్‌టుడే: వరుసకు కూతురయ్యే యువతిపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని ఎస్సై తోట సునీత తెలిపారు. ఆమె తెలిపిన వివరాల మేరకు.. కరప మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ చనిపోయిన తన సోదరి కూతురైన 27 ఏళ్ల మానసిక దివ్యాంగురాలిని తన వద్దనే పెంచుతోంది. ఆ మహిళ భర్త గతేడాది ఏప్రిల్ 3న ఇంట్లో ఒంటరిగా ఉన్న యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించాడు. కాసేపటికి ఇంటికి వచ్చిన మహిళ తన భర్త చేసిన అఘాయిత్యం గురించి తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్పీ మనీష్ పర్యవేక్షణలో సీఐ చైతన్యకృష్ణ, ఎస్సై సునీత నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. నేరం రుజువు కావడంతో రాజమహేంద్రవరంలోని 8వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జి, స్పెషల్ కోర్టు ఫర్ ట్రయల్ ఆఫ్ అఫెన్స్ ఎగైనెస్ట్ ఉమెన్ కోర్టు న్యాయమూర్తి బెన్నయ్యనాయుడు నిందితుడికి పై శిక్షలు విధించారు.

**92.7 FM Rajamahendravaram**

**ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు** శనివారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వా నేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| కాలేజ్ స్టైల్ | సా॥ 5 - రా॥ 9 |
| EFM సరాగాలు | రా॥ 9 - రా॥ 11 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 11 - ఉ॥ 5 |

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

**EENADU e Classifieds**

**BUSINESS SERVICES**

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

**REAL ESTATE**

**GENERAL**

పెద్దాపురం గుర్రాల సెంటర్, నవోదయ స్కూల్ దాటిన తరువాత విల్లాస్ 35 లక్షలలో, కాకినాడ పల్లంరాజునగర్‌లో 450 గజాల స్థలం అమ్మకం. ✆ 9550058067

**LAND FOR SALE**

**JAGGAMPETA**

రాజమండ్రికి 30 కి.మీ. దూరములో మురారి, గండేపల్లి మధ్య NHకి చేర్చి 100 అ॥ల రోడ్డు ఫేసింగ్‌తో 60 సెంట్లుభూమి అమ్మబడును. (నోబ్రోకర్స్) ✆ 9032988265

**PLOT FOR SALE**

**KAKINADA CITY**

Properties Bazar's @ Kakinada Touch Your Luck, Buy Plot & Win Plot, Free Lucky Draw with Guaranteed Prizes. Cell: 9154184236

**RAJAMAHENDRAVARAM CITY**

రాజమండ్రి, V.L.పురం మోడల్ కాలనీ, NH-5కి అతిదగ్గరగా వెస్ట్ ఫేసింగ్ 520 చ॥గ॥ల స్థలం అమ్మకం. Contact: 98850 72992, 80991 91919.

**RAJANAGARAM**

ఓనర్ డైరెక్ట్‌గా అమ్మే రెసిడెన్షియల్ ప్లాట్లు రాజానగరం మండల ఆఫీస్ వెనుక, డీటీసీపీ అప్రూవ్డ్ లేఅవుట్‌లో స్థలాలు అమ్మకం. 96668 94019, 93980 83034

**TO LET**

రాజమండ్రి, P&Tకాలనీ, ఇంద్ర అపార్ట్మెంట్ దగ్గర, కోరుకొండ రోడ్‌లో డబుల్ బెడ్‌రూమ్, ఫస్ట్ ఫ్లోర్, ఇండివిడ్యువల్ హౌస్ అద్దెకు కలదు. Cell: 99491 35943.

**JOBS**

WANTED: Telecallers for Reputed Overseas Edu Consultancy in Rajahmundry. Experence Preferred. Contact Cell: 98521 59999.

Wanted Exp. Collection Executives, Team Leaders, Computer Operator, Telecallers (DRA). 8367579797, 8297170346, 8341120378.

Immediate openings for Customer Service Executives and Branch Managers in Cherukuri Group. Job Location: Andhra Pradesh. Quali: Min. Degree. Salary: Attractive Salary+ Incentives, Call: 9885206666, E-mail ID: hr@cherukurigroup.org.

లూమిరైన్ కంపెనీకి అభ్యర్థులు కావలెను లైన్ సూపర్వైజర్ - Fresh/Exp., హెచ్‌ఆర్ మేనేజర్ - Exp. (MBA), అకౌంట్స్ అసిస్టెంట్ - 3 సం॥ Exp., అడ్మిన్ అసిస్టెంట్, క్వాలిటీ విభాగం - బీటెక్/ డిప్లొమా(EEE, ECE), పర్చేజ్ అసిస్టెంట్ - Fresh/ Exp. బయోడేటాతో నేరుగా సంప్ర॥. ✆ 70328 76262.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసు కొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం జీ: 18-20K ✆ 96404 68899, 96402 58899.

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ కాకినాడలో కొత్తశాఖ కోసం డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. వయస్సు: 35 సం॥రాలు పైబడిన వారు. జీతం: 75,000/- వరకు+ ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్. సంప్రదించండి: 6361185310.

కాకినాడ ఫైడా కాలేజీ నందు టెలీకాలర్స్(F) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. కాల్: 73823 15999, 73820 15999.

డిజైనింగ్ వచ్చిన DTP ఆపరేటర్స్ సీనియర్స్/ జూనియర్స్ కావలెను. (Page Maker, ఫొటోషాప్, Coreldraw, Illustrater etc.) Rjy. 9246657116

కడియంలో ప్రముఖ నర్సరీలో పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్ (Male/ Female) కావలెను. Contact Cell: 99488 36667.

Montra 3-వీలర్ ఎలక్ట్రిక్ ఆటో మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల సేల్స్ మేనేజర్ కావలెను. సీతంపేట, రాజమండ్రి. Contact: 94947 81111.

**MARKETING/ SALES**

Automation కంపెనీ కోసం Marketing, సేల్స్‌మాన్ & హెల్పర్స్ కావలెను. అర్హత: 10th/ Inter/ ITI/ Diploma జీతం 25K - 50K Rajahmundry, Contact Cell: 91-7989261431.

**నెక్ సూచించిన కోడిగుడ్ల ధర**

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **4-90** పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

**EENADU** for Advertisement Contact: **8008597607**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

**కెనరా బ్యాంక్ Canara Bank** భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking

కాకినాడ మెయిన్-II బ్రాంచ్ (13250) డి.నెం.27-4-10 & 11, టెంపుల్ వీధి, కాకినాడ, కాకినాడ జిల్లా-533001. ☎ 9440905120

**M/s. KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్విస్ ఛాలెంజ్ ప్రక్రియ కొరకు అనుమతి పొందిన సంస్థలకు (అనుమతి పొందిన ARCS/NBFCs/Banks/ FIs) ఇ-వేలం ద్వారా బదిలీ చేయడానికి సంబంధించిన ప్రకటన**

M/s KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాతా యొక్క తేది.31.12.2025 నాటికి ఫండ్ బేస్డ్ పరిమితిలలో బకాయి రూ. 82.20 కోట్లు (అక్షరాల ఎనభై రెండు కోట్ల ఇరవై లక్షలు మాత్రమే) ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి స్విస్ ఛాలెంజ్ పద్ధతిలో ఇ-వేలం ద్వారా "ఆల్ క్యాష్" ప్రాతిపదికన కనీస రిజర్వ్ ధర రూ.46.50 కోట్లు (అక్షరాల నలభై ఆరు కోట్ల యాభై లక్షల రూపాయలు మాత్రమే) స్ట్రెస్డ్ లోన్ రుణ బకాయిలను ("RBI MD") కెనరా బ్యాంక్ ఋణ ఎక్స్‌పోజర్‌లను బదిలీ చేయడానికి, కాలానుగుణంగా సవరించబడిన మరియు బ్యాంక్ అంతర్గత బోర్డు ఆమోదించిన విధానం ప్రకారం బదిలీ చేయడంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) నుండి ఉన్న మార్గదర్శకాల ప్రకారం, అర్హత కలిగిన ARCలు/NBFCలు/బ్యాంకులు/ఆల్ ఇండియా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఉమ్మడిగా అనుమతి పొందిన సంస్థలు లేదా బిడ్డర్లు) నుండి ఆసక్తి వ్యక్తీకరణ (EOI)ను ఆహ్వానిస్తుంది. "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది" మరియు రికోర్స్ ప్రాతిపదికన లేకుండా ఇ-వేలం ద్వారా నిర్వహించబడును.

కెనరా బ్యాంక్ రుణ బహిర్గతమునకు సంబంధించి ఎటువంటి కార్యాచరణ, చట్టపరమైన లేదా మరే ఇతర రకాల నష్టాలను భరించదు మరియు M/s KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారంటీలను అందించదు. ఆసక్తిగల అర్హత కలిగిన పాల్గొనే వారందరూ ఇ-వేలంలో పాల్గొనడానికి తమ సంసిద్ధతను EOI ద్వారా సమర్పించవలెను మరియు ముందుగా అమలు చేయకపోతే నాన్-డిస్‌క్లోజర్ ఒప్పందాన్ని అమలు చేయాలని అభ్యర్థించవలెను. EOI సమర్పించడానికి ఆఖరి తేది.24.02.2026. ఆసక్తిగల బిడ్డర్లు వెబ్ నోటీసు కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయవచ్చు మరియు మరిన్ని వివరాలకు www.canarabank.com నందు టెండర్స్‌పై క్లిక్ చేయడం ద్వారా పొందవచ్చు.

ఆసక్తి గల పార్టీలు దిగువ తెలిపిన వ్యక్తులను సంప్రదించవచ్చును.

| సంప్రదించు వ్యక్తి | సంప్రదించు ఫోన్ నెం. | ఇ-మెయిల్ ఐడి |
|---|---|---|
| శ్రీ హరి కృష్ణ గొర్రెల | 94409 05120 | cb13250@canarabank.com |
| శ్రీ కునిశెట్టి రవి రామ్ కుమార్ రెడ్డి | 94906 92659 | |

ఈ ప్రకటనలో తెలిపిన ఇ-వేలం ప్రక్రియ కాంపీటెంట్ అధికారి తుది ఆమోదానికి లోబడి ఉంటుందని దయచేసి గమనించండి. అంతేకాకుండా, ఈ ప్రకటనలోని ఏవైనా నిబంధనలను రద్దు చేయడానికి, మార్చుటకు, సవరించడానికి లేదా ఉపసంహరించుకోవడానికి మరియు ఏ దశలోనైనా డాక్యుమెంట్‌ను ప్రాసెస్ చేయడానికి మరియు/లేదా అర్హత ఉన్న పార్టీని అనర్హులుగా ప్రకటించడానికి, ఎటువంటి కారణం పేర్కొనకుండా మరియు ఎటువంటి బాధ్యత లేకుండా వెబ్‌సైట్‌లో కొరిజెండమ్‌ను అప్‌లోడ్ చేయడానికి కెనరా బ్యాంక్ హక్కును కలిగి ఉంది మరియు ఈ విషయంలో కెనరా బ్యాంక్ నిర్ణయమే అంతిమమైనది & కట్టుబడి ఉండవలిసినది. ఇది ఆఫర్ పత్రం కాదు మరియు ఎటువంటి హామీ లేకుండా జారీ చేయబడుతోంది.

తేది : 20.02.2026 జారీ చేసినవారు

ప్రదేశం : కాకినాడ కెనరా బ్యాంక్, కాకినాడ మెయిన్-II బ్రాంచ్

**SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

ఆఫీస్ అడ్రస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ మరియు బ్రాంచ్ ఆఫీస్: రాజోలు వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction

**ముత్యాల సత్యనారాయణ కి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 9(1)తో కలిపి చదువబడే, స్థిరాస్తుల విక్రయం కొరకు తేదీ 12.01.2026 నాటి ఇంటెండింగ్ సేల్ నోటీసు యొక్క 30 రోజుల గడువు ముగిసిన తరువాత ఇప్పుడు జారీ చేయబడిన ఈ-వేలం విక్రయ నోటీసు. చట్టం 54/2002 లోని సెక్షన్ 13(8) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 లోని రూల్ 8(6) ప్రకారం నిర్దేశించిన విధంగా మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో మీరందరూ విఫలమైనందున, ఈ ఇ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడిందని రుణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు / కో-అప్లికెంట్స్‌కు / సహ-రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత మరియు హామీదారు/తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ (శ్రీరామ్ ఫైనాన్స్) వద్ద తాకట్టు పెట్టబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తిని, "ఎక్కడ ఉంటే అక్కడ", "ఏ స్థితిలో ఉంటే ఆ స్థితిలో" మరియు "ఏమి ఉంటే అది" ప్రాతిపదికన 28.03.2026 నాడు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు విక్రయించబడును. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) వారు రుణగ్రహీత/హామీదారు(ల)కు జారీ చేసిన 16.02.2023 తేదీనాటి డిమాండ్ నోటీసు తేదీ ప్రకారం, 16.02.2023 నాటికి బాకీ ఉన్న రూ.44,29,792/- మరియు 17.02.2023 నుండి తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు రాబట్టుకొనుట కొరకు ఈ వేలం నిర్వహించబడుతుంది.

అగ్రిమెంట్ నెం. RAZOLTF2103160002

రుణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామాలు:

1) ముత్యాల సత్యనారాయణ, తండ్రి: ఆదినారాయణ, హిందు, వయస్సు 41 సంవత్సరాలు, లక్ష్మి కోకోనట్స్ వ్యాపారం, డి. నెం: 5-108, రామరాజులంక: 533 253, మలికిపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా.

2) ముత్యాల పావని లక్ష్మీ శ్రీ దుర్గ, భర్త: సత్యనారాయణ, హిందు, వయస్సు 40 సంవత్సరాలు, గృహిణి, డి. నెం: 5-108, రామరాజులంక - 533253, మలికిపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా.

3) మొండ్రేటి అరుణ రామ కుమార్, తండ్రి: వెంకటేశ్వర స్వామి, హిందు, వయస్సు 45 సంవత్సరాలు, ట్రేడింగ్ వ్యాపారం, డి. నెం: 79-11-3, పోస్టల్ కాలనీ, శ్యామలానగర్, రాజమండ్రి - 533101, తూర్పు గోదావరి జిల్లా.

స్థిరాస్తి వివరణ

తూర్పు గోదావరి జిల్లా, మలికిపురం సబ్-డిస్ట్రిక్ట్, మలికిపురం మండలం, రామరాజులంక గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, ఆర్.ఎస్. నెం. 160/16 లోని మొత్తం విస్తీర్ణం య॥ 0.74 సెంట్ల నుండి య॥ 0.14 సెంట్లు లేదా 677.6 చ.గ.ల విస్తీర్ణం మరియు ఆర్.ఎస్. నెం. 160/11 లోని మొత్తం విస్తీర్ణం య॥ 0.11 సెంట్ల నుండి య॥ 0.00 3/4 సెంట్లు లేదా 36.3 చ.గ.ల విస్తీర్ణం కలిపి, డి.నెం. 5-108 సమీపంలో మొత్తంగా య॥ 0.14 3/4 సెంట్లు లేదా 713.9 చ.గ.ల స్థలం. దీనికి హద్దులు: తూర్పు: ముత్యాల వీరవెంకట సత్యనారాయణ, ఎం.నరసింహారావు మరియు ఎం.నాగేశ్వరరావు ల భూమి, దక్షిణం: రోడ్డు మరియు ఎం. సూర్యనారాయణ స్థలం, పడమర: ముత్యాల ఆదినారాయణ భూమి, ఉత్తరం: రవి సుబ్రహ్మణ్యం, పోతుల సుబ్రహ్మణ్యం మరియు అడబాల శ్రీనివాసు ల భూమి.

ఆస్తిపై ఉన్న రుణభారాలు: ఏమీ లేవు.

| అగ్రిమెంట్ నెం. | ఆస్తి రిజర్వ్‌ధర | EMD మొత్తము: | బిడ్ పెంపుదల మొత్తం | EMD చెల్లింపు విధానం | వేలం తేదీ | EMD చెల్లించడానికి చివరి తేదీ | ఆస్తి తనిఖీ తేదీ. |
|---|---|---|---|---|---|---|---|
| RAZOLTF2103160002 | రూ.38,54,700/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల యాభై నాలుగు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే) | రూ.3,85,470/- (అక్షరాల మూడు లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల డెబ్బై రూపాయలు మాత్రమే) | రూ. 10,000/- | డిడి రూపంలో "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట తీయవలెను | 28.03.2026 | 27.03.2026 | 26.03.2026 |

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుకోవడం, డేటా అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటి కోసం M/s.శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, కాంటాక్ట్ పర్సన్: శ్రీ గౌరవ్ సంబూదిరి ఫోన్: 9833922941, ఈమెయిల్: శ్రీ గౌరవ్ సంబూదిరి <gaurav.n@samil.in> వారిని సంప్రదించవచ్చు. ఆస్తికి సంబంధించిన సందేహాల కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆథరైజ్డ్ ఆఫీసర్, ఓ.కృష్ణకుమార్, ఫోన్: 7416293294 నంబరులో ఆఫీసు వేళల్లో మరియు పని దినాలలో సంప్రదించవచ్చు. ఎటువంటి కారణం చూపకుండా ఏవైనా లేదా అన్ని బిడ్లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా ఏజెన్సీ అయిన శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వారి వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) లో నిర్వహించబడుతుంది. టెండర్ సమర్పణ, బిడ్ ఫారం పొందడం మరియు పూర్తి నిబంధనల కోసం https://eauctions.Samil.in/home లేదా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లోని https://www.shriramfinance.in/auction లింక్‌ను చూడగలరు.

గమనిక: NCLT, చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనం చేయబడింది అని దీని ద్వారా తెలియజేయడమైనది. తదుపరి, పేరు మార్పుకు సంబంధించి 30-11-2022 నాడు జారీ అయిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం, 30.11.2022 తేదీ నుండి అమలులోకి వచ్చేలా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

ప్రదేశము: కాకినాడ, తేది: 18.02.2026 సం/-అధీకృత అధికారి

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/అస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు: మెస్సర్స్ నూట్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డు ఆఫీస్ : డి.నెం.68-9-51/ఎ2, సెవెన్ హిల్స్ అపార్ట్‌మెంట్స్, వెంకన్న ఫంక్షన్ హాల్ రోడ్డు, అశోక్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా - 533003. మెస్సర్స్ నూట్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యాక్టరీ చిరునామా : డి.నెం.68-3ఎ, 76-6, 69-2, రంగంపేట నుండి సింగంపల్లి రోడ్డు, సుభద్రంపేట, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా. మెస్సర్స్ నూట్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్ : యల్లా సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్లా రుద్ర వీర వెంకటేశ్వరరావు, డి.నెం. 68-9-51/ఎ2, సెవెన్ హిల్స్ అపార్ట్‌మెంట్స్, వెంకన్న ఫంక్షన్ హాల్ రోడ్డు, అశోక్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా - 533003. మెస్సర్స్ నూట్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్ : శ్రీమతి తులా షన్మిత రామ లక్ష్మి, భర్త: శ్రీ తులా మహేష్, డి.నెం. 68-3ఎ, 76-6, 69-2, రంగంపేట నుండి సింగంపల్లి రోడ్డు, సుభద్రంపేట, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా. హామీదారులు : 1) యల్లా సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్లా రుద్ర వీర వెంకటేశ్వరరావు, డి.నెం. 68-9-51/ఎ2, సెవెన్ హిల్స్ అపార్ట్‌మెంట్స్, వెంకన్న ఫంక్షన్ హాల్ రోడ్డు, అశోక్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా - 533003. 2) శ్రీమతి తులా షన్మిత రామ లక్ష్మి, భర్త: శ్రీ తులా మహేష్, డి.నెం.8-24, బంట్రోతు వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. 3) శ్రీ తులా మహేష్, తండ్రి : శ్రీ తులా శేషారావు, డి.నెం. 8-24, బంట్రోతు వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. డిమాండ్ నోటీసు తేది: 14-07-2023

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.13-07-2023 నాటికి రూ.3,27,09,104/- + తేది.14-07-2023 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.18-02-2026 నాటికి రూ.3,02,76,873/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తుల వివరములు :

ఆస్తి-1: ఎ) రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2501/2020, తేది.29.10.2020 ప్రకారం నూట్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్స్ : 1) యల్లా సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్లా రుద్ర వీర వెంకటేశ్వరరావు, 2) శ్రీమతి తులా షన్మిత రామలక్ష్మి, భర్త : శ్రీ తులా మహేష్ వారి పేరున గల ఆస్తి షెడ్యూలు - డాక్యుమెంట్ ప్రకారం షెడ్యూలు : తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్-రిజిస్ట్రార్, రంగంపేట మండలం, సుభద్రంపేట గ్రామ పంచాయితీ, సుభద్రంపేట గ్రామం వద్ద అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు, మొ॥ వాటితో గల ఆర్.ఎస్.నెం.76/6 మరియు దీని పాత అర్.ఎస్.నెం.76 లోని ఎ.0.48 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో వేరొక ఉత్తరం వైపు విస్తీర్ణం ఎ.0.14 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.68/3ఎ మరియు దీని పాత ఆర్.ఎస్.నెం.68/2బి లోని ఎ.1.27 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఎ.0.66 సెంట్ల ఉత్తరం వైపు విస్తీర్ణం మొత్తం కలిపి ఎ.0.80 సెంట్లు విస్తీర్ణం గల ప్లాట్ యావత్తు ఆస్తి హద్దులు : తూర్పు : రంగంపేట నుండి సింగంపల్లికి పోవు రోడ్డు, పడమర: నేచర్, ఫ్లాటర్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన భూమి, ఉత్తరం : వట్టికూటి సత్యనారాయణ మరియు వట్టికూటి భూరయ్య గార్లకు చెందిన భూమి, దక్షిణం : నేచర్ ఫ్లాటర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన భూమి.

పైన తెలిపిన హద్దుల మధ్య విస్తీర్ణం ఎ.0.80 సెంట్లు భూమి ఆస్తి, అన్నీ నీటి సదుపాయాలు మరియు దారులు మరియు అన్నీ ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో కలదు.

బి) రిజిష్టర్డు రేటిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.2686/2020, తేది.16.11.2020 ప్రకారం నూట్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్స్ : 1) యల్లా సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్లా రుద్ర వీర వెంకటేశ్వరరావు, 2) శ్రీమతి తులా షన్మిత రామలక్ష్మి, భర్త : శ్రీ తులా మహేష్ వారి పేరున గల ఆస్తి షెడ్యూలు - డాక్యుమెంట్ ప్రకారం షెడ్యూలు : తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్-రిజిస్ట్రార్, రంగంపేట మండలం, సుభద్రంపేట గ్రామ పంచాయితీ, సుభద్రంపేట గ్రామం వద్ద అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు, మొ॥ వాటితో గల ఆర్.ఎస్.నెం.76/6 మరియు దీని పాత ఆర్.ఎస్.నెం.76 లోని ఎ.0.48 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో వేరొక దక్షిణం వైపు విస్తీర్ణం ఎ.0.34 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.68/3ఎ మరియు దీని పాత ఆర్.ఎస్.నెం.68/2బి లోని ఎ.1.27 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఎ.0.61 సెంట్ల దక్షిణం వైపు విస్తీర్ణం మొత్తం కలిపి ఎ.0.95 సెంట్లు విస్తీర్ణం గల ప్లాట్ యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : రంగంపేట నుండి సింగంపల్లికి పోవు రోడ్డు, పడమర: హరిదాసు వెంకట రామారావు మరియు మిరియాల శ్రీను గార్లకు చెందిన భూమి, ఉత్తరం : పసల వీర వెంకట సత్య ప్రసాద్ మరియు ఇతరులకు చెందిన భూమి, దక్షిణం : సలాది అనంతలక్ష్మి, తోట వెంకటేశులు గార్లకు చెందిన భూమి.

పైన తెలిపిన హద్దుల మధ్య విస్తీర్ణం ఎ.0.95 సెంట్లు భూమి ఆస్తి, అన్నీ నీటి సదుపాయాలు మరియు దారులు మరియు అన్నీ ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో కలదు.

రిజర్వు ధర : రూ.3,17,00,000/- ధరావత్తు : రూ.31,70,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఆస్తి-2 : రంగంపేట మండలం, సుభద్రంపేట గ్రామంలో బ్యాంకనకు హైపోథికేషన్‌లో ఉన్న ప్లాంట్ & మెషినరీ.

రిజర్వు ధర : రూ.1,42,00,000/- ధరావత్తు : రూ.14,20,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఆస్తి-3 : రిజిష్టర్డు రేటిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.5047/2017, తేది.23.09.2017 ప్రకారం శ్రీ యల్లా సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్లా రుద్ర వీర వెంకటేశ్వరరావు గారి ఆస్తి షెడ్యూలు - డాక్యుమెంట్ ప్రకారం షెడ్యూలు : తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం సబ్-రిజిస్ట్రార్, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామ పంచాయితీ, చేబ్రోలు గ్రామం వద్ద అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు, మొ॥ వాటితో గల పాత ఆర్.ఎస్.నెం.155 లోని మొత్తం ఎ.15.51 సెంట్ల విస్తీర్ణంలో ఎ.2.82 సెంట్ల ఈశాన్యం మూల వైపు విస్తీర్ణంలో ప్రభుత్వం ద్వారా పొందిన ఎ.0.08 సెంట్లు విస్తీర్ణం, కొత్త ఆర్.ఎస్.నెం.155/1 లోని ఎ.15.51 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో, ఎ.2.74 సెంట్ల ఈశాన్యం మూల వైపు విస్తీర్ణంలో ఎ.0.70 సెంట్లులో తూర్పు వైపు, ఎ.0.50 సెంట్లు ఉత్తరం వైపుగా గల భూమి యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ప్రభుత్వ పుష్కర కాలువ కొంతమేర , పుంత కొంతమేర, పడమర : ఇదే ఆర్.ఎస్.నెం.లోని అల్లాడ ప్రసాద్ మరియు బుర్రా రామం గార్లకు చెందిన భూమి, ఉత్తరం : యర్రబంద పుంత, దక్షిణం : ఇదే ఆర్.ఎస్.నెం.లోని పలివేల ఎస్.వి. గణేశ్వర రావు గారికి చెందిన భూమి.

పైన తెలిపిన హద్దుల విస్తీర్ణం ఎ.0.50 సెంట్లు భూమి ఆస్తి, అన్నీ నీటి సదుపాయాలు మరియు దారులు మరియు అన్నీ ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో కలదు.

రిజర్వు ధర : రూ.48,00,000/- ధరావత్తు : రూ.4,80,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఇ-వేలం తేదీ : 25-03-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:21-02-2026 నుండి 24-03-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/ కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 18-02-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# రాజమహేంద్రవరం

## రైతు బజారులో ధరలు(రూ.లో)

**దేవీచౌక్, న్యూస్‌టుడే:** టమాట-15, వంకాయలు నలుపు-18/గులాబీ-24/తెలుపు-20/దొమ్మేరు-30, బెండ-24, కాకర-36, బీర పందిరి-30, దొండ-32, క్యారెట్-34, బీట్‌రూట్-32, గోరు చిక్కుళ్లు-34, దోస-22, ఆనబకాయ-17, చిక్కుళ్లు-30, పచ్చిమిర్చి-48, బంగాళదుంపలు-18, ఉల్లిపాయలు-19

## ఏఎన్‌ఎంలను మాతృశాఖలో విలీనం చేయండి

**కడియం:** ఏఎన్‌ఎంల విధులు నిర్వహణపై పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కడియం పీహెచ్‌సీలో శుక్రవారం ఉదయం సమావేశమయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.గిరిప్రసాద్ వర్మ మాట్లాడుతూ ఏఎన్‌ఎంలను మాతృశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 23 నుంచి దశల వారీ నిరసనలను వ్యక్తం చేస్తామన్నారు. విజయవాడలో మార్చి 7న మహిళా ఉద్యోగులంతా సమావేశం కానున్నారని వివరించారు. అందులో భాగంగా కరపత్రాన్ని సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

ఉ: 10 - మ: 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 83282 39927, 80089 02897

సమస్య : స్థానిక త్యాగరాజనగర్‌లో కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. - కావ్యశ్రీ

సమస్య : స్థానిక లక్ష్మీవారపుపేటలో కాలువల్లో పూడిక పెరిగిపోతోంది. - లక్ష్మీ

సమాధానం: తక్షణం సిబ్బందిని పంపించి పూడికలను తొలగించడం జరుగుతుంది. - ఎంహెచ్‌వో వినూత్న

– న్యూస్‌టుడే, టి.నగర్

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**దేవీచౌక్, న్యూస్‌టుడే:** అత్యవసర మరమ్మతులకు శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటలకు కాతేరు గ్రామంలోని సుబ్బారావుపేట, సంజీవనగర్ కాలనీ, మిలటరీకాలనీ, వేణుగోపాలపురం, పంచాయతీ ప్రాంతం, శాంతినగర్, భరత్‌నగర్, కాతేరు-కొంతమూరు రోడ్డు, దాసరినగర్, దేవాంగుల వీధి, సీటీఆర్ఐ రోడ్డు, జీఎస్ఆర్ ఆన్‌లైన్ ప్రాంతం, గణపతి నగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అమ్మ భాషకు అందలం

● నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే :** మనిషికి ఊపిరి పోసేది అమ్మ.. భావ వ్యక్తీకరణకు దోహదం చేసేది భాష. అందుకే అమ్మ.. భాష రెండు సమానమే అంటారు. భాషకు అమ్మ స్థానం కల్పించి మాతృభాషగా పిలుచుకుంటాం. ఇంతటి మహత్తరమైన శక్తి భాషకు మాత్రమే ఉంది. విశ్వమంతా దీని చుట్టూనే మానవ మనుగడ సాగుతోంది. ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా అమ్మ భాషకు సేవలందిస్తున్న భాషాభిమానుల మనోగతం వారి మాటల్లో..

### విలువల వికాసానికి దోహదం

సంస్కృతి శ్వాస భాష. అది హృదయ స్పందనల స్వరమాధుర్యం. ప్రతి అక్షరం అనుబంధాల అమృతధార. భాషే బలం. భాషే భవిత. విద్య, విజ్ఞానం. విలువల వికాసానికి మాతృభాషే ప్రథమ పాఠశాల. తల్లి భాషను తలపై ధరిస్తే జాతి తలెత్తి నిలుస్తుంది. ఎందరో మహనీయుల కృషి ఫలితంగా తీయని తెలుగు భాష మనకు లభించింది. దీనిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం. – కండెపు సునీత, రచయిత్రి

### ఆత్మగౌరవానికి రూపం..

మాతృభాష కేవలం సంభాషణ సాధనం కాదు. సమాజపు సంస్కృతి, చరిత్ర, ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం. జాతి వికాసం భాషతోనే సాధ్యం. ప్రపంచీకరణ వేగంలో ముందుకు వెళ్తున్నప్పటికీ తల్లి భాషే మన అసలైన చిరునామా అనే నిజాన్ని మరవకూడదు. విద్య, విజ్ఞానం, విలువలు ఈ మూడింటి బలమైన పునాది ఇదే. భాష కోసం పోరాటం అంటే భవిత కోసం పోరాటమే. నేటి తరం విద్యార్థులకు భాషపై మమకారం కలిగించేందుకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నా. మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ భాష మనుగడకు కృషి చేస్తున్నా.– పి.వి.వి. సంజీవరావు, తెలుగు అధ్యాపకుడు

### పరిరక్షించడం అందరి బాధ్యత

మాతృభాష వ్యక్తిత్వ వికాసానికి, ఆలోచనా శక్తికి, విద్యలో అర్థగ్రహణానికి ఎంతో ముఖ్యమైనది. మాతృభాష మన సంస్కృతి, సంప్రదాయాలు, విలువలతో అనుసంధానించే శక్తి. మొదటి విద్యను అమ్మ భాషలో పొందినప్పుడు భావవ్యక్తీకరణ, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఇతర భాషలు నేర్చుకోవడం సులభమవుతుంది. దీనిని పరిరక్షించడం అందరి బాధ్యతగా గుర్తించాలి. – ఎస్.రాజ్‌కుమార్, తెలుగు అధ్యాపకుడు

### భావవ్యక్తీకరణకు ఆధారం

అమ్మ భాష వ్యక్తిత్వ వికాసానికి పునాది అని ప్రముఖ కవి, రచయిత రెంటాల వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేడుక నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రెంటాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మాతృభాష భావవ్యక్తీకరణకు మూలాధారమన్నారు. మాతృభాష చరిత్ర, పద సంపద, భాషా వైవిధ్యం, భాషా సంరక్షణ వివరించారు. భాషను ప్రేమించడం అంటే సంస్కృతిని కాపాడుకోవడమేనన్నారు. కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపల్ ప్రభల శ్రీవల్లి నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రెంటాల వెంకటేశ్వరరావు

కార్యక్రమంలో సీపీఐ, దళిత సంఘాల నాయకులు

## సామాజిక న్యాయం చేయాలి: సీపీఐ

**వి.ఎల్.పురం, న్యూస్‌టుడే:** కమ్యూనిస్టులతోనే సామాజిక న్యాయం సాధ్యమని సీపీఐ నాయకులు అన్నారు. సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనలో సంపద పంపిణీలో సామాజిక న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.మధు, కార్యదర్శి రాంబాబు, దళిత సంఘ నాయకుడు కోరుకొండ చిరంజీవి తదితరులు మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశించిన సాంఘిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం నేటి పాలకుల కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ నగర కార్యదర్శి కొండలరావు, జట్ల సంఘం ప్రధాన కార్యదర్శి రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మాట్లాడుతున్న జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ వాణిధర్

**రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే:** ఉద్యోగాల కోసం ఎదురు చూసే స్థాయి నుంచి ఉద్యోగాలు సృష్టించే దిశగా యువత అడుగులు వేయాలని జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ కె.వాణిధర్ ఆకాంక్షించారు. ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య, అర్థశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పీఎం ఉషా సౌజన్యంతో 'యువతలో నూతన ఆవిష్కరణలు, వ్యవస్థాపక నైపుణ్యాలు, ఆవిష్కరణ అవకాశాలు, సవాళ్లు' అంశంపై రెండురోజుల జాతీయ సదస్సు శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన వాణిధర్ మాట్లాడుతూ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అంటే వ్యాపారం కాదు, ఆలోచన, ధైర్యం, ఒక సామాజిక బాధ్యత న్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం మాట్లాడుతూ సదస్సు ద్వారా వివిధ పరిశ్రమల ప్రతినిధులు, నిపుణులు, స్టార్టప్ వ్యవస్థాపకులను ఆహ్వానించామన్నారు. పారిశ్రామిక అభివృద్ధి అధికారి టి.వి.సూర్యప్రకాష్ మాట్లాడుతూ స్టార్టప్ సంస్కృతి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సూక్ష్మ పరిశ్రమలశాఖ సహ నిర్వహణాధికారి జంగం చంద్రమౌళి మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికలపై భారత యువత ప్రతిభ చాటుతోందన్నారు.

అవగాహన కల్పిస్తున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మి

## పిల్లలతో హద్దుదాటి ప్రవర్తించొద్దు

**కంబాలచెరువు(రాజమహేంద్రవరం):** పిల్లలతో హద్దులు దాటి ప్రవర్తించవద్దని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి పేర్కొన్నారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం కాతేరు పంచాయతీ కార్యాలయంలో బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం, మధ్యవర్తిత్వం, లీగల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల అమాయకత్వాన్ని అవకాశంగా తీసుకుని కొందరు వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, మోసపూరితంగా అక్రమ కార్యకలాపాలకు వాడుకుంటున్నారన్నారు. డీఎల్ఎస్ఏ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వివరించారు.

## మంత్రి లోకేశ్‌తో ఆత్మీయ విందు

ఆదిరెడ్డి శ్రీనివాస్‌తో సరదాగా..

**రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:** కుటుంబ విలువలు ప్రతిబింబించేలా విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం రాజమహేంద్రవరం పార్లమెంటు పరిధిలోని ప్రజాప్రతినిధులకు విందు ఏర్పాటు చేశారు. అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఎమ్మెల్సీ సోమువీర్రాజు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ 'రత్నం' పెన్నును లోకేశ్‌కు అందించారు. గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యని ఆత్మీయంగా ఆలింగనం చేసుకొన్నారు. విలువైన బహుమతులను అందజేశారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు లోకేశ్‌తో ఆత్మీయంగా సమావేశమయ్యారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా భోజనం చేశారు.

## ధవళేశ్వరం జలవనరులశాఖ ఎస్ఈగా శ్రీనివాసరావు

**ధవళేశ్వరం:** ధవళేశ్వరం జలవనరుల శాఖ ఎస్ఈ కె.గోపీనాథ్‌ను గుంటూరులోని నీరు ప్రగతి ఎస్ఈగా బదిలీ చేస్తూ జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ఈఈ జి.శ్రీనివాసరావుకి ఎస్ఈగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## నగర సమగ్ర అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే ఆదిరెడ్డి

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్

**టి.నగర్:** నగరంలో అభివృద్ధి లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం 3వ డివిజన్‌లో 10 లక్షల వ్యయంతో కాలువల అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. నగరంలో సమస్యలను గుర్తించి, ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేస్తున్నామన్నారు. పుష్కరాల నాటికి నగరాన్ని అన్ని విధాలా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఇదే డివిజన్‌లో కాలువల విస్తరణకు రూ 2 కోట్లు కేటాయించినట్లు వివరించారు. త్వరలో పనులు పూర్తి చేస్తారన్నారు. శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్‌కుమార్, జక్కంపూడి అర్జున్, ఆహ్మదున్నీషా తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 14న జాతీయ లోక్‌అదాలత్

**కంబాలచెరువు(రాజమహేంద్రవరం):** వచ్చే నెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు. శుక్రవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మితో కలిసి ఉమ్మడి జిల్లాలోని ఎక్సైజ్ అధికారులతో సమావేశమయ్యారు. అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సూచించారు. రాజీపడదగిన అన్ని కేసులను గుర్తించి ఆ జాబితాను న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

## శివారులో అంధకారం

పట్టణ శివారులో ప్రధాన జనావాస ప్రాంతాల్లో ఒకటైన కొంతమూరు వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. ట్యాంకుల రోడ్డులో నిత్యం అంధకారం అలముకుంటోంది. ఈ మార్గంలో రాత్రి పూట ప్రయాణం చేయాలంటే స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

–న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

## కుంగిన మ్యాన్‌హోల్

నగరంలోని లాలాచెరువు స్పిన్నింగ్ మిల్ కాలనీ-2 రోడ్డుపై మ్యాన్‌హోల్ చుట్టూ స్లాబు పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. వీధి మలుపులో ఉన్న ఈ మ్యాన్‌హోల్ ఊచలు పైకి తేలాయి. సుమారు మూడు నెలల నుంచి ఈ సమస్య ఉన్నా.. పరిష్కారం కాని పరిస్థితి. సంబంధిత అధికారులు స్పందించి దీనికి త్వరితగతిన మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

## వాహనాలు ఇలా.. సాఫీగా ప్రయాణం ఎలా..?

కోటిపల్లి బస్టాండ్ ప్రధాన రహదారిపై ఆటోలు ఈ విధంగా అడ్డదిడ్డంగా వెళ్తున్నాయి. నగరంలో అనేక కూడళ్లలో కొంత మంది ఆటోవాలాలు తమకు ఇష్టం వచ్చిన రీతిలో వాహనాలు నిలిపేస్తున్నారు. మరి కొంత మంది అపసవ్య దిశలో వాహనాలు నడుపుతున్నారు. పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో ఎక్కించుకోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ఘటనలు ఉన్నాయి. ఇలాంటి ప్రయాణాలకు అడ్డుకట్ట పడేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

## మార్గం.. అధ్వానం

రాజమహేంద్రవరంలోని నిత్యం రద్దీగా ఉండే తాడితోట ఇండస్ట్రియల్ ఏరియా గాంధీపురం నగర్ ప్రాంతంలో రోడ్డు చాలా చోట్ల గుంతలమయంగా మారింది. ఈ ప్రాంతంలో అల్యూమినియం కార్ఖానాలు ఉండటంతో కొనుగోలుదారులు, వ్యాపారులతో నిత్యం రద్దీగా ఉంటుంది. రోడ్డంతా ఛిద్రమై వాహనదారుల సహనానికి పరీక్ష పెడుతోంది. బొమ్మూరు, హుకుంపేట ప్రాంతాల నుంచి నగరానికి చేరుకునే వారు తూర్పు రైల్వే స్టేషన్ మీదుగా ట్రాఫిక్ తప్పించుకునేందుకు ఈ మార్గంలో పయనిస్తుంటారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

## పూర్తి కాని భవనం..

బొమ్మూరులోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో విద్యార్థులకు ఉపయోగపడే భవనం నేటికీ పూర్తి కాలేదు. గతంలో భవనం పూర్తి చేయడానికి కళాశాల యాజమాన్యం కృషి చేయడంతో తరగతి గదులు, స్టాఫ్ రూమ్ పూర్తయ్యాయి. మిగిలిన భాగం పూర్తి చేస్తే సమావేశాలు, ఇతర అవసరాలకు ఉపయోగపడుతుందని సిబ్బంది చెబుతున్నారు. ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉండటంతో రూపురేఖలు మారిపోతున్నాయి. దీనిపై ప్రిన్సిపల్ ఆర్.జె.డి.రాజు స్పందిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

## సమస్యల పరిష్కారానికే 'పల్లెనిద్ర'

గోకవరం : ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే పల్లెనిద్ర లక్ష్యమని డీఎస్పీ శ్రీకాంత్ పేర్కొన్నారు. గోకవరం మండలం కొత్తపల్లిలో సీఐ సత్యనారాయణ, ఎస్సై పవన్‌కుమార్‌లతో కలిసి పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో చిరువ్యాపారి మృతి

**ధవళేశ్వరం:** ధవళేశ్వరం కాటన్ బ్యారేజీపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. సీఐ గణేష్ తెలిపిన వివరాల మేరకు.. ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామానికి చెందిన కేదారుశెట్టి వీరవెంకట సత్యనారాయణ(55) కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. రాజమహేంద్రవరంలో కిరాణా సరకులు తెచ్చుకొనేందుకు ద్విచక్రవాహనంపై ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి బయలుదేరాడు మార్గమధ్యలో కాటన్ బ్యారేజీపై 14వ గేటు వద్దకు వచ్చే సరికి అస్వస్థతకు గురై అదుపు తప్పి వంతెనపై రైలింగ్‌ను బలంగా ఢీకొట్టారు. తీవ్రంగా గాయపడి, ఘటనా స్థలంలోనే మృతిచెందినట్లు సీఐ తెలిపారు. ఎస్సై హరిబాబు కేసును మోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యభిచార ముఠా అరెస్ట్

**అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే:** అమలాపురం పట్టణం గోల్డ్‌మార్కెట్ వీధిలోని ఓ లాడ్జిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా సభ్యులను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ వీరబాబు తెలిపారు. రాజమహేంద్రవరం సమీపంలోని కొంతమూరుకు చెందిన మహిళలను తీసుకువచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఎస్సైలు కిశోర్‌బాబు, శ్రీనివాస్, జోషి సిబ్బందితో దాడి చేశారు. రాంబాబు, కేసనకుర్తి నాగేశ్వరరావుతో పాటు ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. లాడ్జి యజమాని పరారీలో ఉన్నట్లు చెప్పారు.

## విద్యుత్తు బస్సులను ఆర్టీసీ నిర్వహించాలి

నినాదాలు చేస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

**వి.ఎల్.పురం, న్యూస్‌టుడే :** త్వరలో జిల్లాకు రానున్న విద్యుత్తు బస్సుల నిర్వహణ బాధ్యతలు ప్రైవేటు సంస్థకు అప్పగించే యోచన విరమించుకుని ఆర్టీసీకి అప్పగించాలని ఏపీపీటీడీ(ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్(ఈయూ) డిమాండ్ చేసింది. శుక్రవారం రాజమహేంద్రవరం ప్రధాన బస్టాండ్ వద్ద ఈయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.డి.అలీ, రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎస్.నారాయణ, జిల్లా కార్యదర్శి జి.చిరంజీవి తదితరులు మాట్లాడారు. ఏపీఎస్ ఆర్టీసీలోకి విద్యుత్తు బస్సుల ప్రవేశం పేరుతో దశలవారీగా ఆర్టీసీని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ-బస్ పథకం పేరుతో పుణేకు చెందిన ప్రైవేటు సంస్థకు 11 డిపోల పరిధిలోని 12 ఆర్టీసీ స్థలాలను కేటాయించాలన్న నిర్ణయం ఆర్టీసీ భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారుతుందన్నారు. జిల్లాలోని నాలుగు డిపోల యూనియన్ నాయకులు, ఆర్టీసీ పీటీడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవారి కల్యాణం

**రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే :** రాజమహేంద్రవరం గౌతమఘాట్‌లోని శ్రీరంగధామంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి ఆలయంలో విశేష పూజలు, ఎదుర్కోలు ఉత్సవం, పసుపు దంచడం, యాగశాలలో పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు జరిగాయి. అహోబల రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో సాయంత్రం ఆలయంలోని వేదికపై పట్టువస్త్రాలతో అలంకరించిన శ్రీభూనీళా సమేత వేంకటేశ్వర స్వామికి వేదపండితులు వైభవంగా కల్యాణ వేడుక నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు.

## భాజపా కార్యాలయంలో 'జనతా వారధి'

**దేవీచౌక్:** రాజమహేంద్రవరంలోని భాజపా జిల్లా కార్యాలయంలో శుక్రవారం జనతా వారధి కార్యక్రమం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ రేలంగి శ్రీదేవి, గోదావరి జోన్ కార్యక్రమ కన్వీనర్ బొమ్ముల దత్తు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రేలంగి శ్రీదేవి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామన్నారు. ప్రతీ సమస్యకు పరిష్కారం చూపే దిశగా భాజపా నిరంతరం కృషి చేస్తోందన్నారు. గ్రామాల్లో మంచినీటి సమస్య, ఫీజు రీఎంబర్స్‌మెంట్, దివ్యాంగ పింఛన్లు, సీఎం రిలీఫ్‌ఫండ్ కోసం వినతులు వచ్చాయన్నారు. శివరామరాజు, బండి సత్యప్రసాద్, యానాపు ఏసు, పడాల హతీరామ్, స్వామి సూర్యకిరణ్, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న భాజపా నాయకులు

## దుస్తులు, నిత్యావసరాల పంపిణీ

**రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే :** రామకృష్ణ పరమహంస జయంతి ఉత్సవాల్లో భాగంగా రాజమహేంద్రవరం కోరుకొండ రోడ్డులోని మఠంలో 'నారాయణ సేవ' పేరుతో కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ నిర్వహణలో నగరానికి చెందిన 195మంది ఆటో డ్రైవర్లకు దుస్తులు, ఎనిమిది రకాల వంటదినుసులతో రేషన్ కిట్‌లను పంపిణీ చేశారు. స్వామి సేవ్యానందజీ మహరాజ్, బ్రహ్మచారి ఇష్టచైతన్య మహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు, నిత్యావసర వస్తువుల కిట్‌లు అందిస్తున్న స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన

**శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే:** ఆంధ్రా యూనివర్సిటీలో విద్యార్థులపై ఆర్ఎస్ఎస్ దాడిని ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఐద్వా, కేవీపీఎస్, సీఐటీయూ సంయుక్తాధ్వర్యంలో గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీలో ఆర్ఎస్ఎస్ విద్యార్థుల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సంఘ నాయకులు భాస్కర్, ఎన్.రాజా, బి.పవన్, జువ్వల రాంబాబు, జరీనా, వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

## హత్యాయత్నం కేసులో ఒకరికి రిమాండు

**కోరుకొండ, న్యూస్‌టుడే:** ఒకే కుటుంబంలో ఇద్దరి అన్నదమ్ముల మధ్య నెలకొన్న వివాదంలో ఒక వ్యక్తిపై హత్యాయత్నం కేసు నమోదు అవ్వడంతో రిమాండ్ విధించినట్లు ఎస్సై ఎస్.శ్రీనివాసు తెలిపారు. మండలంలోని శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ముల మధ్య బంగారం చోరీ వివాదానికి దారితీసింది. ఇద్దరి మధ్య జరిగిన వివాదంలో తమ్ముడిపై అన్న బీరు సీసాతో బలంగా కొట్టాడు. తమ్ముడు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, అన్నపై పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై చెప్పారు.

## 'అనుచిత వ్యాఖ్యలు తగవు'

**రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే :** రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రామ్‌ప్రసాద్‌పై దేవాదాయశాఖ మాజీ సలహాదారు, వైకాపా నాయకుడు జ్వాలాపురం శ్రీకాంత్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన సీనియర్ నాయకుడు తేజోమూర్తుల లక్ష్మీనరసింహమూర్తి అన్నారు. శుక్రవారం గోరక్షణపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రాహ్మణ కార్పొరేషన్ క్రెడిట్ సొసైటీలు ఏం చేస్తున్నాయని ప్రశ్నిస్తున్న ఆయన గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా క్రెడిట్ సొసైటీ కార్యాలయానికి తాళం వేసినప్పుడు ఏమైపోయారని ప్రశ్నించారు. బ్రాహ్మణుల సంక్షేమానికి వైకాపా అయిదేళ్లల్లో రూ.780కోట్లు ఖర్చు చేస్తే కూటమిసర్కారు కేవలం 18 నెలల్లోనే రూ.571కోట్లు వెచ్చించిందన్నారు. ఈ వివరాలన్నీ ఆన్‌లైన్లో ఉన్నాయన్నారు. తెదేపా బ్రాహ్మణ సాధికారిక సమితి నాయకులు ముత్యా సత్యనారాయణ, భమిడిపల్లి వెంకటరమణమూర్తి, దేవాలయాల డైరెక్టర్లు కాళీపట్నం మణికంఠశర్మ, బోడెం రవికుమార్‌శర్మ, అక్కిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మీనరసింహమూర్తి తదితరులు

(c) eenadu

# రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

## విద్యుత్తు బస్సులను ఆర్టీసీ నిర్వహించాలి

వి.ఎల్.పురం: త్వరలో జిల్లాకు రానున్న విద్యుత్తు బస్సుల నిర్వహణ బాధ్యతలు ప్రైవేటు సంస్థకు అప్పగించే యోచన విరమించుకుని ఆర్టీసీకి అప్పగించాలని ఏపీపీటీడీ(ఆర్టీసీ) ఎంప్లాయీస్ యూనియన్(ఈయూ) డిమాండ్ చేసింది. శుక్రవారం రాజమహేంద్రవరం ప్రధాన బస్టాండ్ వద్ద ఈయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.డి.అలీ, రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎస్.నారాయణ, జిల్లా కార్యదర్శి జి.చిరంజీవి తదితరులు మాట్లాడారు. ఏపీఎస్ ఆర్టీసీలోకి విద్యుత్తు బస్సుల ప్రవేశం పేరుతో దశల వారీగా ఆర్టీసీని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

## వచ్చే నెల 14న జాతీయ లోక్‌అదాలత్

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: వచ్చే నెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు. శుక్రవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మితో కలిసి ఉమ్మడి జిల్లాలోని ఎక్సైజ్ అధికారులతో సమావేశమయ్యారు. అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సూచించారు. రాజీపడదగిన అన్ని కేసులను గుర్తించి ఆ జాబితాను న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలన్నారు.

కడియపులంకలో మాట్లాడుతున్న గ్రామకార్యదర్శి వెంకటలక్ష్మి

## పన్ను కట్టేయ్.. బహుమతి పట్టేయ్..

కడియం, న్యూస్‌టుడే: కడియపులంకలో నూరుశాతం ఇంటి పన్నుల వసూళ్లకు వినూత్న పథకానికి శ్రీకారం చుట్టారు అక్కడి పంచాయతీ అధికారులు. గ్రామ సర్పంచి మారిశెట్టి పద్మావతి అధ్యక్షతన గ్రామకార్యదర్శి వెంకటలక్ష్మి ఇటీవల నూరుశాతం ఇంటి పన్ను బకాయిలను చెల్లించిన వారి వివరాలను 'డ్రా' తీసి మొదటి పది మందికి చీరలను బహుమతులుగా అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, వైస్ ఎంపీపీ పంతం గణపతి హాజరయ్యారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో ఇంటి పన్నుల చెల్లింపుతో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. వచ్చేనెల 5 లోగా పూర్తి బకాయిలు చెల్లించిన వారికి మరో లాటరీతో విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మార్గాని ఏడుకొండలు, బోడపాటి రాజేశ్వరి, సచివాలయ కార్యదర్శులు శ్యామల, సుస్మిత, సిబ్బంది కాంతరాజు తదితరులు పాల్గొన్నారు.

## శివారు ప్రాంతాల్లో ఆకతాయిల హల్‌చల్

రాత్రిపూట రెచ్చిపోతున్న మందుబాబులు

● హుకుంపేట పంచాయతీ కార్యాలయం సమీపంలోని ఖాళీ భవనాల్లో కొంత మంది మద్యం తాగుతున్నారు. వీధి దీపాలు లేకపోవడంతో వీరికి అడ్డుకట్ట వేయడం సవాలుగా మారింది. బొమ్మూరు నుంచి శాటిలైట్‌సిటీకి వెళ్లే మార్గం ఆకతాయిలకు అడ్డాగా మారడంతో చాలా మంది మోరంపూడి మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు.

హుకుంపేట, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరంలోని పలు శివారు ప్రాంతాలు ఆకతాయిలకు అడ్డాగా మారాయి. చీకటయితే అసాంఘిక కార్యకలాపాలతో రెచ్చిపోతున్నారు. జనసంచారం లేని ప్రాంతాలు, భవనాల్లో మందుబాబులు తిష్ట వేస్తున్నారు. కొంతమంది కుర్రాళ్లు గంజాయి తాగుతూ మత్తుకు బానిసలుగా మారారు. రాత్రి 6 దాటిన తర్వాత ఆయా ప్రాంతాల్లో తిరగాలంటే మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రధానంగా ఈ ప్రాంతాల్లో..

రాజమహేంద్రవరం గ్రామీణంలోని పాత బొమ్మూరు రోడ్డు, పిడింగొయ్యి, హుకుంపేట నుంచి శాటిలైట్‌సిటీకి వెళ్లే మార్గాలు నిర్మానుష్యంగా ఉంటున్నాయి. కొంతమూరు, కాతేరులోని కొన్ని ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి. కొండగుంటూరు నుంచి శ్రీరాంపురం, రాజానగరం వెళ్లే మార్గాలూ అంతే. ధవళేశ్వరం పరిధిలోని గోదావరి రేవులు. జనసంచారం లేని ప్రదేశాలు, భవనాలను వేదికగా చేసుకుంటున్నారు. పోలీసులు వస్తే ఆ సమయానికి వెళ్లిపోయినా మళ్లీ వస్తున్నారు.

### పర్యవేక్షణ పెంచాలని వినతి..

బహిరంగ ప్రదేశాల్లో మందు తాగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. అనుమానిత ప్రాంతాల్లో గస్తీ పెంచాలంటున్నారు. కొన్ని నెలల క్రితం డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షించారని, ప్రస్తుతం జరగట్లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### ఇవీ కారణాలు..

● ఆ ప్రాంతాలన్నీ రాజమహేంద్రవరానికి దూరంగా ఉండటంతో పోలీసుల పర్యవేక్షణ తక్కువగా ఉంటుందనే విమర్శలు ఉన్నాయి. గస్తీ నిర్విహించినా కొంత సమయం లేదా కొన్ని రోజులకే పరిమితం అవుతున్నారు. ఆ తర్వాత పరిస్థితి మామూలే. ● వీధి దీపాలు లేకపోవడంతో చిమ్మ చీకటిగా ఉంటోంది. రాత్రయితే వారిదే రాజ్యంలా నడుస్తోంది. ● సీసీ కెమెరాలు వంటివి లేవు. ● నివాసప్రాంతాలకు దూరంగా ఉండటంతో జనసంచారం చాలా తక్కువగా ఉంటోంది.

### బయటకు వెళ్లట్లేదు..

శాటిలైట్‌సిటీ నుంచి నగరానికి వెళ్లే మార్గంలో కొంతమంది మద్యం తాగుతున్నారు. భయంతో వేగంగా వెళ్తుంటే గట్టిగా అరుస్తూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. వీరిని నియంత్రించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. – శ్యామ్, పిడింగొయ్యి

## ఎస్‌ఈగా బాధ్యతల స్వీకరణ

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ధవళేశ్వరం జలవనరులశాఖ ఎస్‌ఈ కె.గోపీనాథ్‌ను గుంటూరులోని నీరు ప్రగతి ఎస్‌ఈగా బదిలీ చేస్తూ జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శ జి.సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ఈఈ జి.శ్రీనివాసరావుకి ఎస్‌ఈగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

## శ్రీవారి కల్యాణ వేడుక

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం గౌతమఘాట్‌లోని శ్రీరంగధామంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి ఆలయంలో విశేష పూజలు, ఎదుర్కోలు ఉత్సవం, పసుపు దంచడం, యాగశాలలో పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు జరిగాయి. అహోబల రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో సాయంత్రం ఆలయంలోని వేదికపై పట్టువస్త్రాలతో అలంకరించిన శ్రీభూనీళా సమేత వేంకటేశ్వర స్వామికి వేదపండితులు వైభవంగా కల్యాణ వేడుక నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కోరుకొండ, న్యూస్‌టుడే: గాడాల విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ జేపీబీ నటరాజన్ తెలిపారు. గాడాల, మధురపూడి, నిడిగట్ల గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలుపుదల ఉంటుందన్నారు.

### రాజమహేంద్రవరం గ్రామీణంలో..

దేవీచౌక్: పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 వరకు కాతేరులోని సుబ్బారావుపేట, సంజీవ్‌నగర్ కాలనీ, మిలటరీకాలనీ, వేణుగోపాలపురం, పంచాయితీ ప్రాంతం, శాంతినగర్, భరత్‌నగర్, కాతేరు-కొంతమూరు రోడ్డు, దాసరినగర్, దేవాంగుల వీధి, సీటీఆర్ఐ రోడ్డు, జీఎస్ఆర్ ఆన్‌లైన్ ప్రాంతం, గణపతి నగర్ ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

| ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు | | |
|---|---|---|
| | ధవళేశ్వరం: 91212 29057 | కడియం: 91212 29062 |
| | బొమ్మూరు: 91549 78039 | మోరంపూడి: 94935 92696 |
| | రాజానగరం: 98492 36167 | కోరుకొండ: 80085 74213 |

### కొళాయి ఏర్పాటు చేయాలి

సమస్య: రాజవోలు అరుంధతి పేట సమీపంలో కొళాయి పాడైంది. వాహనాల రాకపోకలతో పైపు నుంచి నీరు పోతుంది. కొళాయి ఏర్పాటు చేయాలి. – రాజా, స్థానికుడు

సమాధానం: మరమ్మతులు చేయించి నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాసరెడ్డి, గ్రామ కార్యదర్శి, రాజవోలు – న్యూస్‌టుడే, బొమ్మూరు

## ప్రజాసంఘాల నిరసన

శ్యామలాసెంటర్: ఆంధ్రా యూనివర్సిటీలో విద్యార్థులపై ఆర్ఎస్ఎస్ దాడిని ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఐద్వా, కేవీపీఎస్, సీఐటీయూ సంయుక్తాధ్వర్యంలో గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీలో ఆర్ఎస్ఎస్ విద్యార్థుల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

## యువనేతతో ఆత్మీయ విందు

మంత్రి లోకేశ్‌తో ఎమ్మెల్యే బత్తుల కుటుంబం

ఎమ్మెల్యే గోరంట్లతో ఆత్మీయ ఆలింగనం

కోరుకొండ, న్యూస్‌టుడే: కూటమి నాయకులుందరూ కలిసికట్టుగా బలంగా ఉండాలని మంత్రి నారా లోకేశ్ కోరుకుంటున్నారని ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, పేర్కొన్నారు. ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. తమను ఎంతో ఆప్యాయంగా పలకరించారని, అందరం కలిసి ఉండాలని, కుటుంబ వ్యవస్థ బాగుండాలని కోరారన్నారు. ఆయన తమతో సరదాగా గడిపిన మధురక్షణాలు జీవితంలో మరువలేనివని ఎమ్మెల్యే బత్తుల 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ చెప్పారు. ● గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యని ఆత్మీయంగా ఆలింగనం చేసుకొన్నారు. విలువైన బహుమతులను గోరంట్లకు అందజేశారు.

## 1న హనుమాన్ చాలీసా పారాయణ

కోరుకొండ: కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా మార్చి 1న సహస్ర గళ ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమ కరపత్రాలను విశ్వ హిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు శుక్రవారం ఆవిష్కరించారు. హిందూ ధర్మ పరిరక్షణ సేవాసమితి, పెరవలి ఆధ్వర్యంలో జరుగనున్న కార్యక్రమాల వివరాలను వెల్లడంచారు. ఉదయం 1,008 మంది పిల్లలతో 11 సార్లు హనుమాన్ చాలీసా సామూహిక పారాయణ, మధ్యాహ్నం సుమారు 1,500 మందితో గిరిప్రదక్షిణ నిర్వహించనున్నట్లు తెలిపారు. పెనకటి శివాజీ, వేగి వెంకటరమణ, బి.అప్పలరాజు, బి.రామారావు, నాగా రమేష్, వెంకన్నదొర పాల్గొన్నారు.

## నిత్యావసరాల పంపిణీ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రామకృష్ణ పరమహంస జయంతి ఉత్సవాల్లో భాగంగా కోరుకొండ రోడ్డులోని మఠంలో 'నారాయణ సేవ' పేరుతో కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ నిర్వహణలో నగరానికి చెందిన 195 మంది ఆటో డ్రైవర్లకు దుస్తులు, ఎనిమిది రకాల వంటదినుసులతో రేషన్ కిట్‌లను పంపిణీ చేశారు.

## పిల్లలతో హద్దుదాటి ప్రవర్తించొద్దు

మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: పిల్లలతో హద్దులు దాటి ప్రవర్తించవద్దని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి పేర్కొన్నారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం కాతేరు పంచాయతీ కార్యాలయంలో బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం, మధ్యవర్తిత్వం, లీగల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల అమాయకత్వాన్ని అవకాశంగా తీసుకుని కొందరు వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, మోసపూరితంగా అక్రమ కార్యకలాపాలకు వాడుకుంటున్నారన్నారు. డీఎల్ఎస్ఏ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వివరించారు.

## కబడ్డీ టోర్నీ విజేతగా సామర్లకోట జట్టు

కబడ్డీ టోర్నమెంట్‌లో సామర్లకోట జట్టు విజేతగా నిలిచింది. శివాజీ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన టోర్నీలో తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం జిల్లాలో పలు గ్రామాలకు చెందిన 70 జట్లు పాల్గొన్నాయి. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భాజపా నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫైనల్స్‌లో సామర్లకోట జట్టు విజేతగా, గోకవరం జట్టు రన్నర్‌గా నిలిచాయి. విజేతకు రూ.50వేలు నగదు అందించగా ద్వితీయ, తృతీయ, నాలుగో స్థానాలలో నిలిచిన గోకవరం, మల్లిశాల, నెల్లిపూడి జట్లకు ట్రోఫీలతో పాటు రూ.40వేలు, రూ.30 వేలు, రూ.20వేలు అందించారు. డీఎస్పీ శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భాజపా నాయకులు దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్నదొర, బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, ఆళ్ల శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, గోకవరం

## మురుగు నిలిచి..

కొంతమూరు భవానీనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డుపై మురుగు గుంత ఉంది. గృహ వినియోగపు నీరు వెళ్లేందుకు కాలువలు లేకపోవడంతో అక్కడే నిలిచిపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మళ్లించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, దుర్వాసనకు తోడు దోమలు విపరీతంగా పెరిగాయని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువలు నిర్మించాలని, నీరు నిలిచిపోకుండా రోడ్డు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొంతమూరు

## పాఠశాలకు వితరణ

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం) లాలాచెరువు హౌసింగ్‌బోర్డు కాలనీలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు అండగా నిలిచింది. తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా రూ.5 లక్షల విలువైన సామగ్రిని అందజేశారు. కంప్యూటర్లు, ఇంటిగ్రేటెడ్ టీచర్ టేబుల్స్, కుర్చీలు, పర్నీచర్ తదితరాలను అందించారు. బ్యాంకు రాజమహేంద్రవరం రీజనల్ మేనేజర్ తటవర్తి శ్రీనివాస్, ఎస్బీఐ చీఫ్ మేనేజర్ ఎన్‌వీవీ స్వామి, హెచ్ఆర్ మేనేజర్ అవసరాల వీఎస్ఎమ్ఎస్ రావు, వి.త్రినాథ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, రాజానగరం

## గుంతలు.. అవస్థలు

దుళ్ల మార్కెట్ సెంటర్‌లోని రహదారికి ఇటీవల మరమ్మతులు చేశారు. సీసీ రోడ్డుపై తారుతో మరమ్మతులు చేయడంతో గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. భారీ గుంతలతో దర్శనమిస్తున్న మార్గంలో ప్రయాణించేందుకు అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల కాంక్రీటుతో గాక తారుతో తాత్కాలిక మరమ్మతుల చేపట్టామని ఆ శాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. ఇదే క్రమంలో జేగురుపాడు తదితర ప్రాంతాల్లోని సీసీ రోడ్ దారుల్లో పడ్డ గుంతలను పూడ్చామన్నారు. – న్యూస్‌టుడే, కడియం

## గోదావరిలోకి వ్యర్థాలు

కడియం చేపలమార్కెట్ సెంటర్ వద్ద ఉన్న కాలువ కల్వర్టు వద్ద వ్యర్థాలు కలుస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమీపంలోని చేపల, కోళ్ల వ్యర్థాలతో పాటు ఇతర చెత్త కాలువ వద్ద పడవేయడంతో సమస్య నెలకొంటోంది. తూర్పుడెల్టా కాలువలో ఈ కలుషితానికి అధికారులు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు. ఇష్టానుసారంగా వ్యర్థాలు పడేయకుండా హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై ఎంపీడీవో రమేశ్‌ను వివరణ కోరగా సమస్య పరిష్కారానికి పంచాయతీ అధికారులకు సూచనలు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, కడియం

## ఏళ్లుగా నిర్మాణంలోనే..

బొమ్మూరులోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో విద్యార్థుల ఉపయోగం కోసం చేపట్టిన భవనం నేటికీ పూర్తి కాలేదు. గతంలో భవనం పూర్తి చేయడానికి కళాశాల యాజమాన్యం కృషి చేయడంతో తరగతి గదులు, స్టాఫ్ రూమ్ పూర్తయ్యాయి. మిగిలిన భాగం పూర్తి చేస్తే సమావేశాలు, ఇతర అవసరాలకు ఉపయోగపడుతుందని సిబ్బంది చెబుతున్నారు. ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉండటంతో రూపురేఖలు మారిపోతున్నాయి. దీనిపై ప్రిన్సిపల్ ఆర్.జె.డి.రాజు స్పందిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

కరపత్రాన్ని ఆవిష్కరించిన ఏఎన్ఎంలు, ఏపీఈజీఏ కార్యవర్గ సభ్యులు

## ఏఎన్ఎంలను మాతృశాఖలో విలీనం చేయాలి

కడియం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు వైద్యఆరోగ్యశాఖలో సమాంతరంగా పనిచేస్తున్న ఏఎన్ఎంల విధులు నిర్వహణపై పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కడియం పీహెచ్‌సీలో వారంతా శుక్రవారం ఉదయం సమావేశమయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.గిరిప్రసాద్ వర్మ మాట్లాడుతూ ఏఎన్ఎంలను మాతృశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 23 నుంచి దశల వారీ నిరసనలను వ్యక్తం చేస్తామన్నారు. పని ఒత్తిడిని తట్టుకోలేని కొందరు సిబ్బంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాపోయారు. విజయవాడలో మార్చి 7న మహిళా ఉద్యోగులంతా సమావేశం కానున్నారని వివరించారు. అందులో భాగంగా కరపత్రాన్ని సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి విల్సన్, సీతారాఘవులు, షేక్ బీబీ, కె.వెంకటేశ్వరరావు, రాజు, మురళీకృష్ణ, శాంతిరాజు, ఉమామహేశ్వరి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మృతి

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల(ప్లస్ టు) ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్న **చిక్కం దొరబాబు**(60) గుండెపోటుతో మృతిచెందారు. గురువారం విధులకు హాజరైన ఆయన ఇంటికెళ్లిన తర్వాత అస్వస్థతకు గురై మృతిచెందారు. గోకవరం మండలం రంప యర్రంపాలెం స్వగ్రామంలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వ్యభిచార ముఠా అరెస్ట్

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం పట్టణంలోని ఓ లాడ్జిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా సభ్యులను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ వీరబాబు తెలిపారు. రాజమహేంద్రవరం శివారులోని ఓ ప్రాంతానికి చెందిన మహిళలను తీసుకువచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఎస్సైలు కిశోర్‌బాబు, శ్రీనివాస్, జోషి సిబ్బందితో దాడి చేశారు. గెద్దాడ రాంబాబు, కేసనకుర్తి నాగేశ్వరరావుతో పాటు ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. లాడ్జి యజమాని పరారీలో ఉన్నట్లు చెప్పారు.

## విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మాట్లాడుతున్న జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ వాణిధర్

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఉద్యోగాల కోసం ఎదురు చూసే స్థాయి నుంచి ఉద్యోగాలు సృష్టించే దిశగా యువత అడుగులు వేయాలని జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ కె.వాణిధర్ ఆకాంక్షించారు. ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య, అర్థశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పీఎం ఉషా సౌజన్యంతో 'యువతలో నూతన ఆవిష్కరణలు, వ్యవస్థాపక నైపుణ్యాలు, ఆవిష్కరణ అవకాశాలు, సవాళ్లు' అంశంపై రెండురోజుల జాతీయ సదస్సు శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన వాణిధర్ మాట్లాడుతూ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అంటే వ్యాపారం కాదు, ఆలోచన, ధైర్యం, ఒక సామాజిక బాధ్యతన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం మాట్లాడుతూ సదస్సు ద్వారా వివిధ పరిశ్రమల ప్రతినిధులు, నిపుణులు, స్టార్టప్ వ్యవస్థాపకులను ఆహ్వానించామన్నారు. పారిశ్రామిక అభివృద్ధి అధికారి టి.వి.సూర్యప్రకాష్ మాట్లాడుతూ స్టార్టప్ సంస్కృతి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సూక్ష్మ పరిశ్రమలశాఖ సహ నిర్వహణాధికారి జంగం చంద్రమౌళి మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికలపై భారత యువత ప్రతిభ చాటుతోందన్నారు. ఏపీ వి.ఎఫ్.ఎక్స్ యానిమేషన్ గేమింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల బాలాజీ రుద్ర, పరిశ్రమలశాఖ అధికారి ఎ.జార్జిబాబు, సదస్సు కన్వీనర్ కె.విశ్వేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

## సమస్యల పరిష్కారానికే 'పల్లెనిద్ర'

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీకాంత్

గోకవరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే పల్లెనిద్ర లక్ష్యమని డీఎస్పీ శ్రీకాంత్ పేర్కొన్నారు. గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో ఆయన సీఐ సత్యనారాయణ, ఎస్సై పవన్‌కుమార్‌లతో కలిసి పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు అధికంగా ఉన్నాయని, యువత మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతున్నారని పలువురు వివరించారు. పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని డీఎస్పీ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇచ్చి నేరాల అదుపునకు సహకరించాలని కోరారు. అనంతరం వీధుల్లో తిరుగుతూ, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.

## అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష నేడు

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 10 గంటల నుంచి 12 గంటల వరకు శాఖల వారీగా ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఏవోలు, పంచాయతీ రాజ్ అధికారులు, డీఆర్‌డీఏ సిబ్బంది, స్వయం సహాయక సంఘాలతో చర్చించనున్నట్లు చెప్పారు. అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షిస్తారన్నారు. ● ఏపీఐఐసీ అధికారులతో కలవచర్ల ఎంఎస్ఎంఈ పార్క్ ప్రగతిపై మాట్లాడతారన్నారు.

## జనసేన పార్టీ నియోజకవర్గ సమావేశం రేపు

రాజానగరం: రాజానగరం నియోజకవర్గ స్థాయి జనపార్టీ విస్తృత సమావేశం ఆదివారం సాయంత్రం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బత్తుల ఓ ప్రకటనలో తెలిపారు. సమగ్రాభివృద్ధి, జవాబుదారీతనంతో కూడిన పాలన అందుతోందన్నారు. ప్రజలకు శాంతిభద్రతలు చేరువ అవుతున్నాయన్నారు. మూడు మండలాల్లోని 83 గ్రామాల జనసైనికులు, వీర మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు, గ్రామ, మండల కమిటీల నిర్మాణంపై కార్యకర్తలకు, శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తామన్నారు.

## హత్యాయత్నం కేసులో రిమాండ్

కోరుకొండ, న్యూస్‌టుడే: ఒకే కుటుంబంలో ఇద్దరి అన్నదమ్ముల మధ్య నెలకొన్న వివాదంలో ఒక వ్యక్తిపై హత్యాయత్నం కేసు నమోదు అవ్వడంతో రిమాండ్ విధించినట్లు ఎస్సై ఎస్.శ్రీనివాసు తెలిపారు. మండలంలోని శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ముల మధ్య బంగారం చోరీ వివాదానికి దారితీసింది. ఇద్దరి మధ్య జరిగిన వివాదంలో తమ్ముడిపై అన్న బీరు సీసాతో బలంగా కొట్టాడు. తమ్ముడు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, అన్నపై పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై చెప్పారు.

## తీయగా ధర.. చేదుగా సాగు

మోరంపూడి, న్యూస్‌టుడే: నిమ్మకాయల ధర పెరగడంతో రైతులు సంతోషంగా ఉన్నా తెగుళ్లతో దిగుబడిపై తీవ్ర ప్రభావం ఉంటోందని వాపోతున్నారు. రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం మండలాల్లో సుమారు 2,500 ఎకరాల్లో నిమ్మ సాగు చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ధర బాగున్నా కాయ మాత్రం అంతగా లేదు. దీనికితోడు పంటసైతం ఆశాజనకంగా లేదు. చెట్టు కాండం వద్ద బూజుపట్టి క్రమంగా కొమ్మలు ఒక్కొక్కటిగా ఎండిపోతూ చనిపోతున్నాయని రైతులు చెబుతున్నారు. వివిధ రసాయనాలు పిచికారీ చేస్తున్నా ప్రయోజనం ఉండట్లేదని వాపోతున్నారు. కళ్లేదుటే తోట పాడైపోతుందని ఆవేదన చెందుతున్నారు.

పిడింగొయ్యిలో తెగుళ్లతో నిమ్మతోట

### 50కిలోలు రూ.3,200..

పదిహేను రోజుల క్రితం వరకు కిలో నిమ్మ రూ.10 నుంచి రూ.20 వరకు ఉండేది. దాంతో కూలీ ఖర్చులు కూడా వచ్చేవి కాదు. ఇప్పుడు 50 కిలోల బస్తా రూ.3,200 వరకు ఉంది. రకాన్ని బట్టి ఇంకా మంచి ధర కూడా వస్తోంది. ప్రస్తుతం చెట్లు పూత, పిందె దశలో ఉన్నాయి. పైరు కాపు కాచిన వాళ్లకు ఇప్పుడు కాయలు ఉన్నాయి. అక్కడక్కడ ఉన్నా పూత రాలిపోతుందని కోయట్లేదు. మార్చిలో సీజను వచ్చే సరికి కిలోధర రూ.20 నుంచి రూ.25 వరకు ఉండొచ్చు. – గొన్నూరి శ్రీను, రైతు, పిడింగొయ్యి

### ప్రస్తుత మార్కెట్‌కు 50 టన్నులు..

ప్రస్తుతం ఉత్పత్తి తక్కువగా ఉండటంతో బహిరంగ మార్కెట్‌లో నిమ్మకాయల ధర కిలో రూ.70 నుంచి రూ.80గా ఉంది. రోజువారి మార్కెట్‌కు 50 టన్నులు వస్తున్నాయి. గతంలో రోజుకు 100 నుంచి 150 టన్నులు వచ్చేవి. రియల్ ఎస్టేట్ కారణంగా సాగు విస్తీర్ణం తగ్గి, దిగుబడి బాగా తగ్గిపోతోంది. భవిష్యత్తులో ధర మరింత పెరిగే అవకాశం ఉంది. –సీహెచ్.సాయికృష్ణ, మార్కెట్ వ్యాపారి, మోరంపూడి

## బ్యారేజీపై ప్రమాదంలో చిరువ్యాపారి మృతి

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ధవళేశ్వరం కాటన్ బ్యారేజీపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. సీఐ గణేష్ తెలిపిన వివరాల మేరకు.. ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామానికి చెందిన కేదారుశెట్టి వీరవెంకట సత్యనారాయణ(55) కిరాణా దుకాణం నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. రాజమహేంద్రవరంలో కిరాణా సరుకులు తెచ్చుకొనేందుకు ద్విచక్రవాహనంపై ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి బయలు దేరాడు మార్గమధ్యలో కాటన్ బ్యారేజీపై 14వ గేటు వద్దకు వచ్చే సరికి అస్వస్థతకు గురై అదుపుతప్పి వంతెనపై రైలింగ్‌ను బలంగా ఢీకొట్టారు. తీవ్రంగా గాయపడి, ఘటనా స్థలంలోనే మృతిచెందినట్లు సీఐ తెలిపారు. ఎస్సై హరిబాబు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

# కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

## బాలికలకు రక్షణ కల్పించాలి

నిడదవోలు, న్యూస్‌టుడే: బాలికలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని నిడదవోలు ఎంపీపీ తిరుమల్ల భాగ్యలక్ష్మి అన్నారు. నిడదవోలు ఎంపీడీవో కార్యాలయంలో పెరవలి ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎం.ఆశా రోహిణి అధ్యక్షత శుక్రవారం బాల సంరక్షణ, పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. సమావేశంలో సూపర్ వైజర్లు పి.నళిని, సీహెచ్ లక్ష్మి, యూనిట్ కౌన్సిలర్ అబ్షాలోము, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

**సమస్య:** గాంధీబొమ్మ వీధి నుంచి గీతామందిరానికి వెళ్లే దారిలోని ప్రధాన కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన భరించలేకపోతున్నాం. - కె.రాంబాబు

**సమాధానం:** చర్యలు తీసుకుంటాం. - సుభద్ర, పంచాయతీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, తాళ్లపూడి

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497 నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

## తుప్పలు తొలగించారు

నిడదవోలు: పట్టణంలోని లింగంపల్లి ఎస్టేట్ నగర్‌లో ఇళ్ల మధ్య పెరిగిపోయిన తుప్పలను తొలగించారు. కాలనీలో 'పేరుకుపోయిన సమస్యలు'పై గత నెల 31న 'ఈనాడు'లో 'సొంతింటి కల.. నెరవేరక విలవిల' శీర్షికతో ప్రచురితమైన కథనానికి వార్డు కౌన్సిలర్ మద్దిపాటి నాగశ్రీ, జనసేన నాయకుడు మద్దిపాటి ఫణీంద్ర స్పందించారు. చెత్తాచెదారాన్ని పొక్లెయిన్‌తో తొలగించారు.

## కాలువ శుభ్రం

తాళ్లపూడి: మండలంలోని అన్నదేవరపేట పరిధిలోని సూరయ్యపేట ముఖ్య కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది తొలగించారు. ఈ నెల 17న 'ఈనాడు'లో ప్రచురితమైన 'కదలని మురుగు' వార్తకు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు స్పందించి మురుగు పారేలా చర్యలు తీసుకున్నారు.

## అమ్మ భాష.. కమ్మనంట

నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

న్యూస్‌టుడే, నిడదవోలు

తల్లి ఉగ్గుపాలతో నేర్పిన భాషే మాతృభాష. మాట్లాడితే కమ్మదనం.. చదివితే తియ్యదనం ఉంటుంది. మాతృభాషతో ఎన్ని భాషలైనా అవలీలగా నేర్చుకోవచ్చు. ప్రాచీన భాషా హోదా పొందిన తెలుగుకు ప్రపంచ భాషల్లో విశేష ప్రాధాన్యం ఉంది. "దేశభాషలందు తెలుగు లెస్స" అన్న శ్రీకృష్ణదేవరాయల వ్యాఖ్యలే గొప్పదనాన్ని చాటిచెబుతాయి. దానిని కాపాడాల్సిన బాధ్యత నేటితరంపై ఉంది. ఈ నెల 21న శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పలువురు వారి అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

### పరభాషా మోజులో..

ప్రపంచంలో ఆంగ్ల భాషకు ప్రాధాన్యం ఉండడంతో దాని మోజులో పడి పలువురు మాతృభాషను పక్కన పెడుతున్నారు. మాతృభాషలో ఉన్న సౌందర్యం, సదుపాయం ఇతర భాషలకు ఉండదన్న విషయం గ్రహించడం లేదు. సామెతలు, జాతీయాలు, సాహిత్యం వంటి ప్రక్రియలు అర్థమైనంత సులువుగా ఇతర భాషల్లో అర్థం కావు.

– పి.ఉషారాణి, తెలుగు అధ్యాపకురాలు, ఎస్వీడీ మహిళా డిగ్రీ కళాశాల, నిడదవోలు

### ప్రతి ఒక్కరూ ముందుండాలి..

ఎన్ని భాషలు నేర్చుకున్నా అమ్మభాషను మరువకూడదు. జీతానికి మాత్రమే పర భాషను వాడాలి. జీవితానికి మాత్రం అమ్మ భాష పలకాలి. తల్లిదండ్రులను పర భాషల్లో పిలిచి మాతృభాషలో ఉన్న ఆప్యాయతను దూరం చేయడం చూస్తున్నాం. రాబోయే రెండు దశాబ్దాల్లో మాతృ భాషకు ప్రాధాన్యం తగ్గుతుందని భాషా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అమ్మ భాషను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుండాలి.

– పొన్నా కృష్ణబాబు, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు

### పాఠశాల స్థాయి నుంచే..

పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్నింటిలో తెలుగు మాధ్యమాన్ని అమలు చేయాలి. విద్యార్థులు మాతృభాషలో నేర్చుకున్నంత సులువుగా ఇతర భాషల్లో నేర్చుకోలేరు. మాతృభాషలోకి అన్వయించుకుంటే ఏ భాషనైనా అర్థం చేసుకోవచ్చు. ఇంజినీరింగ్, మెడికల్, టెక్నికల్ తదితర కోర్సుల్లో సైతం అమలు చేయాలి. పుస్తకాలను కూడా అందుబాటులో ఉంచాలి.

– బొబ్బా పార్వతి, తెలుగు ఉపాధ్యాయురాలు, బ్రాహ్మణగూడెం హైస్కూల్

## మంత్రి లోకేశ్ ఆత్మీయ విందు

మంత్రి లోకేశ్‌కు జ్ఞాపిక ఇస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి దంపతులు

కొవ్వూరు పట్టణం: కుటుంబ విలువల ప్రతిబింబించేలా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం రాజమహేంద్రవరం, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులకు ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కుటుంబసమేతంగా కలిసి హాజరయ్యారు. దుర్గేష్ కుమారుడు డాక్టర్ కందుల కృష్ణ తేజ, కోడలు సుస్మితలను మంత్రి లోకేశ్ ఆశీర్వదించారు. ● కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆయన సతీమణి హాజరై లోకేశ్‌ ద్వారా తిరుమల ప్రసాదం, జ్ఞాపిక అందజేశారు. భోజనానంతరం ఎమ్మెల్యే సతీమణికి మంగళగిరి చీరను మంత్రి లోకేశ్ అందించారు. ● గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు దంపతులతో లోకేశ్ చాలా సమయం ముచ్చటించి ఆనందం పంచుకున్నారు.

లోకేశ్‌తో మంత్రి దుర్గేష్ కుమారుడు డాక్టర్ కృష్ణతేజ, సుస్మిత

ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు దంపతులు

## రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది పుష్కరాల నేపథ్యంలో కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శాసనసభ సమావేశానికి హాజరైన ఆయన శుక్రవారం మాట్లాడారు. పుష్కరాలకు వచ్చే యాత్రికులు, భక్తులకు సౌకర్యం కల్పించాల్సి ఉందన్నారు. తెదేపా హయాంలో నియోజకవర్గంలో రూ.50 కోట్లతో రహదారులను అభివృద్ధి చేయగా.. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ఒక్క రోడ్డు కూడా నిర్మించలేదన్నారు. కొవ్వూరు, నిడదవోలు, ఆచంట నియోజకవర్గాల పరిధికి చెందిన మార్టేరు- ప్రక్కిలంక రహదారిలో ఏర్పడ్డ గోతులను కూటమి ప్రభుత్వం ఇప్పటికే రెండుసార్లు పూడ్చిందన్నారు. నియోజకవర్గ పరిధిలోని 25 కిలోమీటర్ల రహదారిని పటిష్ఠంగా నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. జాతీయ రహదారి అందుబాటులో వచ్చినా ఈజీకే (రాష్ట్ర రహదారి) రోడ్డు అధ్వానంగా మారిందన్నారు. ఎక్కడికక్కడ గోతులు పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, కొందరు ప్రాణాలు కోల్పోతుండగా ఎక్కువ మంది క్షతగాత్రులవుతున్నారన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మంచి, చెడు స్పర్శలపై అవగాహన

ఫోన్లలో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసినట్లు చూపిస్తున్న మహిళలు

నిడదవోలు, న్యూస్‌టుడే: పట్టణంలోని టక్కరివారిపేట, వైఎస్సార్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రాల్లో కొవ్వూరు జోన్ శక్తి టీం ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులకు గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. ఏఎస్సై గంగారావు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఇచ్చే తినుబండారాలు తీసుకోవద్దని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాల్లో మతిస్థిమితం లేని వారు, మత్తు పదార్థాలకు బానిసైన వారు సంచరిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం పిల్లల తల్లుల ఫోన్‌లలో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్‌కే జరీనాబేగం, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం

నల్లజర్ల, న్యూస్‌టుడే: ప్రతీ ఒక్కరూ సేవా దృక్పథంతో ఉండాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు అన్నారు. నల్లజర్ల గ్రామానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణుడు మల్లిపూడి విజయ భాస్కరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు రాజారావు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మృతదేహాలను భద్రపరిచేందుకు గ్రామానికి ఫ్రీజర్‌ను వితరణ చేశారు. వాహన చోదకులకు శిరస్త్రాణాలు, జ్ఞాపిక, మొక్కను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

రక్త దాతలతో ముళ్లపూడి బాపిరాజు, తదితరులు

## పది విద్యార్థులకు వీడ్కోలు

నృత్యం ప్రదర్శిస్తున్న దృశ్యం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు ఉజ్వల భవితకు బాటలు వేస్తాయని బాష్యం పాఠశాలల జోనల్ అధికారి అంజనేయులు అన్నారు. కొవ్వూరులోని బాష్యం పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సభను స్థానిక లిటిల్ క్లబ్ ప్రాంగణంలో నిర్వహించారు. జెడ్‌పీఓ ప్రసాద్ మాట్లాడుతూ ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. పలువురు విద్యార్థులు మాట్లాడారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పలువురు విద్యార్థులు అలరించారు. ప్రిన్సిపల్ హరిబాబు, వైస్ ప్రిన్సిపల్ రమణ, లిటిల్ ఛాంప్స్ ప్రిన్సిపల్ కోటేశ్వరి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

దేవరపల్లి: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎన్‌ఆర్‌జీఎస్ పీడీ ఎ.నాగమహేశ్వరరావు హెచ్చరించారు. దేవరపల్లి మండల పరిషత్తు కార్యాలయం వద్ద శుక్రవారం ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. 2024-25 ఏడాదికి సంబంధించి రూ.పది కోట్ల పనులు చేశామన్నారు. మండలంలోని 15 పంచాయతీల్లో మస్తర్లు, కొలతల్లో సుమారు రూ.50 వేలు అవకతవకలు గుర్తించారు. దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి రత్నకుమార్, ఏపీడీ జి.వి.శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ కేవీకే దుర్గారావు

## బస్సు సర్వీసులు పునరుద్ధరించాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా ఇబ్బందుల దృష్ట్యా బస్సు సర్వీసులను పెంచేందుకు ఆర్టీసీ అధికారులు కృషి చేయాలని తెదేపా దళిత విభాగ నాయకుడు పెనుమాక జయరాజు కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కొవ్వూరు డిపోను 2015 ఏడాదిలో పునరుద్ధరించాక 48 బస్సులు తిరుగుతున్నాయని.. అయితే అన్ని ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి లేదని, ఉన్న బస్సులు ప్రయాణికులకు సరిపోవడం లేదన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రయాణికులకు ప్రయాసలు తప్పడం లేదని కొత్త సర్వీసులను పునరుద్ధరించాలన్నారు. ● కొవ్వూరు డిపో నుంచి కాపవరం, తాళ్లపూడి, అన్నదేవరపేట మీదుగా జంగారెడ్డిగూడెనికి సర్వీసులను ఏర్పాటు చేయాలని తెదేపా నాయకుడు కొప్పాక విజయానంద జవహర్ కోరారు. డిపో మేనేజర్ ఎస్వీ నాయక్‌ను కలిసి సమస్యను వివరించారు. తాళ్లపూడి మండల ప్రజలు అన్నదేవరపేట, చిట్యాల, గోపాలపురం, కొయ్యలగూడెం వెళ్లేందుకు ఒక్క సర్వీసు కూడా లేదన్నారు. కొవ్వూరు నుంచి జంగారెడ్డిగూడెం వెళ్లే బస్సులన్నీ పంగిడి, దేవరపల్లి మీదుగా వెళ్లడంతో తాళ్లపూడి మండల పరిధిలోని గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన ఉండ్రాజవరంలో నూతనంగా నిర్మించిన కొండాలమ్మ ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. నిర్వాహకులు సింహాద్రి శ్రీనివాసు, మోహనసత్యశ్రీ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. శివదత్తశర్మ ఆధ్వర్యంలో హోమాలు, గోపూజ, పాలాభిషేకం, యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి.

కొండాలమ్మతల్లి

పూజల్లో అర్చకులు

వెలగదుర్రు, తాడిపర్రు, ఉండ్రాజవరం, మోర్త తదితర గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అన్న సమారాధన నిర్వహించారు.

## ఆలయానికి విరాళం

చీపురుగూడెం తుమ్మాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఆలయ కమిటీ ఛైర్మన్ చెల్లు వీర వెంకట్రావు కుమారుడు తిరుమల శ్రీనివాస్-చాందిని దంపతులు రూ.లక్ష విరాళం ఇచ్చారు.

శ్రీనివాస్ కుమారుడు విరాజ అన్నప్రాసన సందర్భంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. – న్యూస్‌టుడే, నల్లజర్ల

## సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

తాళ్లపూడిలో నిరసన చేస్తున్న ఉద్యోగులు

తాళ్లపూడి, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: సహకార ఉద్యోగులు సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో నిరవధిక సమ్మె చేస్తామని జిల్లా సహకార సంఘం ఉద్యోగుల వర్కింగ్ అధ్యక్షుడు బోర్రా రామచంద్రం అన్నారు. తాళ్లపూడిలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద శుక్రవారం తాళ్లపూడి, గోపాలపురం మండలాల బ్రాంచి ఉద్యోగులు నిరసన చేపట్టారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేసేందుకు ప్రభుత్వం జీవో విడుదల చేసినా.. జిల్లాస్థాయిలో డీఎల్ఈసీ అమలుకు చర్యలు తీసుకోలేదన్నారు. ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మేడూరి పోశారావు, కె.గంగాధరరావు, పి.శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

● కొవ్వూరు సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జేఏసీ) ఆధ్వర్యంలో కొవ్వూరులోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద ఆయా సొసైటీల సీఈవోలు నిరసన చేపట్టి నినాదాలు చేశారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగుల మాదిరిగా సహకార సంఘాల సిబ్బందికి ఉద్యోగ విరమణ వయసు పెంచాలని.. ఆరోగ్య బీమాను కల్పించాలని డిమాండ్ చేశారు. ఆరికిరేవుల, దొమ్మేరు, కాపవరం, మలకపల్లి, పశివేదల సొసైటీల సీఈవోలు చావా ప్రసాద్, కరిబండి ప్రసాద్, ఎ.నాగేశ్వరరావు, పసలపూడి రవికుమార్, సాయిరామకృష్ణప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

కొవ్వూరులో..

● నిడదవోలు గణేష్‌చౌక్ కూడలిలోని గాంధీ విగ్రహానికి సహకార సంఘ సిబ్బంది వినతి పత్రం ఇచ్చి సమస్య పరిష్కరించాలని కోరారు. స్థానిక డీసీసీబీ కార్యాలయం వద్ద నినాదాలు చేశారు. 2019 నుంచి 2024 వరకు పీఆర్‌సీ ఇవ్వాలని, లేని పక్షంలో 50 శాతం తగ్గకుండా మధ్యంతర భృతి ఇవ్వాలని, రూ.2 లక్షల గ్రాట్యుటీ సీలింగ్ ఎత్తివేసి చట్ట ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్లు చేశారు.

నిడదవోలులో గాంధీ విగ్రహానికి వినతి ఇస్తున్న సిబ్బంది

విద్యార్థులకు వివరిస్తున్న అధికారులు

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

దేవరపల్లి, న్యూస్‌టుడే: పంటలకు రసాయనాలను వినియోగించడంతో అనారోగ్య సమస్యలు వస్తాయని మండల వ్యవసాయశాఖ అధికారి కమల రాజు అన్నారు. దేవరపల్లి మండలం యర్నగూడెం పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, రైతులు పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నల్లజర్ల, న్యూస్‌టుడే: అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు కొక్కిరిపాటి వెంకట్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల బజారు జట్టు వర్కర్స్ యూనియన్ కమిటీ అధ్యక్షుడు పెనుమాక రాజారావు అధ్యక్షతన నల్లజర్లలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. వెంకట్రావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 60 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారని.. వాళ్ల సంక్షేమంపై శ్రద్ధ చూపకపోవడం బాధాకరమన్నారు. పని ప్రదేశంలో ప్రమాదాలకు గురైన వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని.. లేకపోతే నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కంకిపాటి చిన వెంకటేష్, బైపే విజయ్‌కుమార్, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి రిమాండ్

నిడదవోలు: సమిశ్రగూడెం సబ్‌కంట్రోల్ వద్ద గురువారం విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తుండగా.. చాగల్లు మండలం బ్రాహ్మణగూడెంనకు చెందిన ఎల్లే రత్నరాజు వాహనంపై వచ్చాడు. బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించగా మద్యం తాగినట్లు తేలడంతో శుక్రవారం నిడదవోలు స్పెషల్ అదనపు సెకండ్ క్లాస్ న్యాయమూర్తి ఎదుట హాజరుపరచడంతో రత్నరాజుకు వారంరోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించిందని సమిశ్రగూడెం ఎస్సై బాలాజీ సుందరరావు తెలిపారు.

## తప్పిన ప్రమాదం

నిడదవోలు, న్యూస్‌టుడే: పట్టణంలోని గణపతికూడలి సమీపంలో యర్నగూడెం రహదారి పక్కన ఉన్న టీ దుకాణంపైకి శుక్రవారం ఓ కారు దూసుకుపోయింది. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## కార్మికులు బీమా చేయించుకోవాలి

నల్లజర్ల, న్యూస్‌టుడే: కార్మికులు జీవిత బీమా చేయించుకోవాలని పని ప్రదేశాల్లో రక్షణ కిట్లు వినియోగించాలని త్రీఎఫ్ ఆయిల్‌పాం సంస్థ జనరల్ మేనేజర్ విజయప్రసాద్ పేర్కొన్నారు. అచ్చన్నపాలెంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఆయిల్ పాం సంస్థ ఆధ్వర్యంలో గెలల కోత కార్మికులకు గెలల పరిపక్వత, కోత పద్ధతులపై అవగాహన కల్పించారు. సరైన పక్వానికి వచ్చిన గెలలను కోయడంతో సుమారు 30 శాతం వరకు అధిక దిగుబడి లభిస్తుందని వివరించారు. చివరి రెండు, మూడు రోజుల్లో నూనె శాతం పెరిగి బరువు కూడా అధికమవుతుందని వివరించారు. హెచ్‌ఆర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్హత కలిగిన కార్మికుల పిల్లలకు సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సుమారు 350 మంది కార్మికులకు గమ్ బూట్లు, శిరస్త్రాణాలు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ సూర్యారావు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న గెలల కోత కార్మికులు

## కత్తితో దాడి.. ఒకరికి గాయాలు

నిడదవోలు: యువకుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరికి గాయాలైన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని కాటకోటేశ్వరం, తిమ్మరాజుపాలేనికి చెందిన యువకుల మధ్య ఉనకరమిల్లి రహదారిలో వివాదం జరిగింది. కాటకోటేశ్వరానికి చెందిన ఓ యువకుడు కత్తి విసరడంతో తిమ్మరాజుపాలేనికి చెందిన అబ్రహం అనే యువకుడికి తగిలి ఎడమ చేతి, పొట్టపైన గాయాలయ్యాయి. అబ్రహంను స్థానికులు నిడదవోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం రాజమహేంద్రవరం తీసుకువెళ్లారు. సమిశ్రగూడెం ఎస్సై బాలాజీ సుందరరావు సంఘటనా స్థలానికి వివరాలు సేకరించారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెరవలి, నిడదవోలు: పెరవలి విద్యుత్తు ఉప కేంద్రంలో మరమ్మతు పనుల కారణంగా ఈ నెల 21న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండలంలోని అజ్జరం, తీపర్రు, సీతారామపురం, వెంకట్రాయపురం, పెరవలి, ఖండవల్లి, కొత్తపల్లి అగ్రహారం, కాపవరం, ముక్కామల గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు. ● ఈ నెల 21న తాడిమళ్ల, కోరుమామిడి గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ తెలిపారు.

## ఏళ్ల కల.. నెరవేరిన వేళ

దేవరపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లెలు, పట్టణాలు అభివృద్ధి బాట పడుతున్నాయి. వైకాపా హయాంలో ఏ రోడ్డు చూసినా చెరువులను తలపించేవి. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడేవారు. దీంతో కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించి అవసరమైన మేరకు రహదారులు నిర్మిస్తూ.. మరమ్మతు పనులు చేపడుతోంది. ఈ నేపథ్యంలో దేవరపల్లి మండలం లక్ష్మీపురం, పల్లంట్ల, కురుకూరు రహదారికి మోక్షం కలిగింది. 20 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోక నిరుపయోగంగా ఉన్న రహదారికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కృషితో రూ.3 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. లక్ష్మీపురం నుంచి కురుకూరు వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర ఈ రహదారి నిర్మాణం జరుగుతోంది. ఈ రహదారి గ్రామాల్లో 18 అడుగుల చొప్పున సీసీ రోడ్డు, మిగతా ప్రాంతాల్లో 12.5 అడుగుల వెడల్పు కలిగిన బీటీ రోడ్డు పనులు జరుగుతున్నాయి.

కురుకూరు వద్ద రహదారి పనులు

### డబ్బులు సమకూర్చి గుంతలు పూడ్చాం..

రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ఆయా గ్రామాల ప్రజలే డబ్బులు సమకూర్చి గుంతలు పూడ్చారు. రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో సమస్య తీరనుంది.

– యలమాటి భాస్కరరావు, సొసైటీ అధ్యక్షులు, కురుకూరు

### ఆరు నెలల్లో పూర్తి చేస్తాం..

రహదారి నిర్మాణ పనులు ఆరు నెలల్లో పనులు పూర్తి చేస్తాం. రహదారి నాణ్యత ప్రమాణాలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం.

– శ్రీనివాస్ విజయ్, ర.భ.శాఖ ఏఈ, దేవరపల్లి

## మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

సూచనలిస్తున్న 9వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి అనురాధ

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: వివాదాలను సామరస్య రీతిలో ఉచితంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ తోడ్పడుతుందని 9వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి ఎం.అనురాధ అన్నారు. మార్చి 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శుక్రవారం న్యాయవాదులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. రాజీ చేయదగ్గ కేసులను పరిశీలించారు. లోక్ అదాలత్‌లతో సమయం, ధనం వృథాను అరికట్టవచ్చన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఎక్కువ కేసులు పరిష్కరించేలా సహకరించాలని న్యాయవాదులకు సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి జీవీఎల్ సరస్వతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వర్రే నాగమురళీ, న్యాయవాదులు పాల్గొన్నారు.

**నిడదవోలు:** నిడదవోలు కోర్టులో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.సాయికృష్ణ మాట్లాడారు. మార్చి 14న కోర్టు ఆవరణలో జరగనున్న లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్, క్రిమినల్, రాజీకాదగ్గ కేసులు, చెక్కు బాకీ, మనోవర్తి, చిట్‌ఫండ్, ఎక్సైజ్, బ్యాంకు, బీఎస్ఎన్ఎల్ మొండి బకాయిలు తదితర కేసులు రాజీ చేసుకోవచ్చునన్నారు. సివిల్ కేసులు రాజీ చేసుకుంటే అప్పటికే కట్టిన కోర్టు ఫీజు వెనక్కి ఇవ్వడం జరుగుతుందన్నారు. నిడదవోలు, సమిశ్రగూడెం, చాగల్లు ఎస్సైలు జగన్‌మోహనరావు, బాలాజీ సుందరరావు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి జి.సాయికృష్ణ

(c) eenadu

# మండపేట

•మండపేట • అనపర్తి

## అర్తమూరులో వైభవంగా బ్రహ్మోత్సవాలు..

విశేష అలంకరణలో స్వామి

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అర్తమూరులో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి 18వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మూడో రోజు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. యజ్ఞాచార్యులు కొందూరి వెంకటరమణాచార్యుల ఆధ్వర్యంలో లక్ష్మీహయగ్రీవ హోమం, సుగంధ పంచామృత భరిత సహస్ర కలశాలతో గ్రామంలో శోభాయాత్ర జరిపారు. అనంతరం స్వామికి విశేష పూజలు, అలంకరణ, స్వర్ణ పుష్పార్చన, ఎదుర్కోలు ఉత్సవం ఘనంగా జరిగాయి. తిరుమల అర్చకస్వాములు నేరుగా 24 మూరల మేల్‌ఛాత్తు పట్టు శేష వస్త్రం సమర్పించారు. కార్యక్రమంలో సత్తి బులిస్వామిరెడ్డి, కర్రి బాపిరెడ్డి, ఉద్దగిరి ఆంజనేయులు, వెలగల శివారెడ్డి, కమిటీ సభ్యులు, మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అత్యవసర సమావేశం

మండపేట, న్యూస్‌టుడే: మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని శనివారం మండపేట మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. ఛైర్‌పర్సన్ ప్యానెల్ సభ్యుల్లో ఇప్పటి వరకు వైస్‌ఛైర్మన్ పిల్లి గణేశ్వరరావుకు మాత్రమే అధ్యక్షత వహించే అవకాశం దక్కిందన్నారు. మార్చి 19వ తేదీ నాటికి కౌన్సిల్ పదవీ కాలం ముగుస్తుండడంతో మరో సారి ఛైర్‌పర్సన్ గైర్హాజరైతే ఆ సభ్యుల్లో ఉన్న రెండవ వైస్‌ఛైర్మన్ వేగుళ్ల నారాయణరావు చౌదరికి ఈ అవకాశం దక్కుతుందని చెప్పారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: 80085 74183 ద్వారపూడి: 98490 93850
అనపర్తి: 95333 66637 అంగర: 97044 16418
రాయవరం: 80085 74185

### మురుగు పారుదలకు చర్యలు..

**సమస్య:** మండపేట మండలం తాపేశ్వరం గ్రామం శివాలయం వద్ద డ్రెయినేజీలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారడం లేదు. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. సమస్య పరిష్కరించాలి. - ఎస్.బాబి, తాపేశ్వరం

**పరిష్కారం:** డ్రెయినేజీలో వ్యర్థాల సమస్యను ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి పి.రమేష్‌కు తెలియజేయగా స్పందించారు. సిబ్బందిని పంపించి చర్యలు తీసుకున్నారు.

- న్యూస్‌టుడే, ద్వారపూడి

### రక్షణగోడపై మొక్కలు తొలగించరూ..!

**సమస్య:** రాయవరం మండలం చెల్లూరు కోరంగి కాలువ వంతెన రక్షణ గోడలపై పిచ్చిమొక్కలు పెరిగి ఆ గోడలు శిథిలమయ్యేలా మారాయి.

- కె.శ్రీనివాస్, చెల్లూరు

**సమాధానం:** సమస్యను రామచంద్రపురం ర.భ.శాఖ ఈఈ టీవీ సూర్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, రాయవరం

## ఆపదలో ఆపన్నహస్తం

సీఎం సహాయనిధితో బాధితులకు సాంత్వన

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. అనూహ్యంగా అనారోగ్యానికి గురవడం.. ప్రమాదవశాత్తు గాయపడినవారికి, అనారోగ్యంతో సాయం కోసం ఎదురుచూసే బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా అందిస్తోంది. దీర్ఘకాలిక, ఇతర అనారోగ్య సమస్యలకు మెరుగైన వైద్యం పొందలేని పేదలకు వెన్నుదన్నుగా నిలుస్తోంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న కొన్ని రోజుల్లోనే బాధితులకు ఆర్థిక సాయం అందుతోంది. రూ.లక్షలు ఖర్చుపెట్టలేని పలువురు పేదలు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన సాయంతో మెరుగైన చికిత్స పొందుతున్నారు. అనపర్తి నియోజకవర్గంలో ఈనెల 20 వరకు 250 మందికి సుమారు రూ.2 కోట్లకుపైగా సహాయనిధి నుంచి ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పార్టీలకతీతంగా అర్హులను గుర్తించి సాయం అందిస్తున్నారు. లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎప్పటికప్పుడు అందజేస్తున్నారు. (తాజాగా శనివారం) మరో 22 మందికి రూ.17,78,000 విలువైన చెక్కులు అందజేయనున్నారు.

చెక్కులు అందుకున్న బాధితులతో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

### దరఖాస్తు వివరాలు..

లెటర్ ఆఫ్ క్రెడిట్..: బాధితుడికి చికిత్స ప్రారంభించడానికి ముందే ఆసుపత్రి నుంచి అంచనా వ్యయం ఆధారంగా సాయం కోసం దరఖాస్తు చేసుకోవాలి.

రీయింబర్స్‌మెంట్..: ఆస్పత్రిలో చికిత్స పూర్తయిన తర్వాత ఆసుపత్రి బిల్లుల ఆధారంగా ఖర్చుచేసిన మొత్తం తిరిగి పొందవచ్చు.

### అవసరమైన పత్రాలు..

సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు, రోగి ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువపత్రం, డిశ్చార్జి రిపోర్టు ఎక్స్‌రే, స్కాన్ రిపోర్టులు, బ్యాంకు వివరాలు, ఎమ్మెల్యే సిఫార్సు లేఖ.

### సూపర్‌సిక్స్‌కు అదనంగా..

ఎన్టీఆర్ వైద్య సేవ పథకం పరిధిలోకి రాని వ్యాధులకు ఆర్థికసాయం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో సహాయనిధి నుంచి బాధితులకు విరివిగా ఆర్థిక సాయం అందిస్తూ ఆదుకుంటున్నాం. సూపర్ సిక్స్‌కు అదనంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. పేదలకు ఆపన్నహస్తం అందిస్తోంది.

- నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే అనపర్తి

## 22న హ్యాపీ సండే కార్యక్రమం

మండపేట, న్యూస్‌టుడే: హ్యాపీ సండే కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ టివి రంగారావు తెలిపారు. పట్టణ పరిధిలో గల అన్ని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎన్‌జీవోలు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రజలు హాజరు కావాలని కోరారు.

## నేడు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ర్యాలీ

మండపేట, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు శుక్రవారం తెలిపారు. ఉదయం 8 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద అవగాహన కార్యక్రమం అనంతరం పట్టణంలో ర్యాలీ చేపడతామని చెప్పారు. ప్రజలంతా ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

మండపేట, న్యూస్‌టుడే: నియోజకవర్గానికి చెందిన 61 మంది అనారోగ్య బాధితుల కుటుంబాలకు ఎస్ఈసీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు రూ.37,19,880 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బంది పడకుండా అండగా ఉంటుందన్నారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన తెదేపా, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యానికి శాశ్వత పరిష్కారం చూపాలి: ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గోదావరి నదిలో కాలుష్య నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం అసెంబ్లీలో అన్నారు. ముఖ్యంగా ఏపీ పేపర్‌మిల్స్ వ్యర్థాలు ఎడమగట్టు, ఆంధ్రషుగర్స్ వ్యర్థాలు కుడిగట్టు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ సివరేజ్ అంతా ఆ నదిలో కలిసి విపరీతమైన కాలుష్యం పేరుకుపోయిందన్నారు. వచ్చే ఏడాది గోదావరికి పుష్కరాలు వస్తున్న నేపథ్యంలో నది పరిస్థితి ఇలా ఉందన్నారు. రూ.88 కోట్ల నిధులతో కేటాయించిన పనులను ఎన్ఆర్‌సీపీ ప్లాన్ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఇంకా పూర్తి చేయలేదన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ 2018లో ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్ఆర్‌సీ అనే కమిటీని వేశారు. దాని సిఫార్సులతో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నివేదికల ప్రకారం అత్యంత కలుషిత నదుల జాబితా నుంచి గోదావరిలో కాలుష్యం ఉండగా ఎందుకు తొలగించారని ఆరోపించారు. ప్రభుత్వం శాశ్వత పరిష్కారం కల్పించే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## దుస్తులు, నిత్యావసరాల పంపిణీ

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : రామకృష్ణ పరమహంస జయంతి ఉత్సవాల్లో భాగంగా రాజమహేంద్రవరం కోరుకొండ రోడ్డులోని మఠంలో 'నారాయణ సేవ' పేరుతో కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ నిర్వహణలో నగరానికి చెందిన 195మంది ఆటో డ్రైవర్లకు దుస్తులు, ఎనిమిది రకాల వంటదినుసులతో రేషన్ కిట్లను పంపిణీ చేశారు. స్వామి సేవ్యానందజీ మహరాజ్, బ్రహ్మచారి ఇష్టచైతన్య మహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేటలోని శ్రీవుండవిల్లి సత్యనారాయణ మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు రోజూ సాయంత్రం అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. రోజుకొకరు చొప్పున విద్యార్థులకు అల్పాహారం అందిస్తుండగా శుక్రవారం పూర్వ విద్యార్థి మల్లిపూడి మల్లిబాబు చౌదరి సమకూర్చారని ప్రధానోపాధ్యాయుడు పార్థసారథి తెలిపారు.

## సామూహిక ఎలుకల నివారణ మందు పంపిణీ

మందును పంపిణీ చేస్తున్న వ్యవసాయాధికారులు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సామూహిక ఎలుకల నివారణ మందును వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కేశవరం రైతులకు పంపిణీ చేశారు. శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలుకల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు వుండమట్ల శ్రీనివాస్, తెదేపా మండల శాఖ అధ్యక్షుడు కర్రి తాతారావు, నీటి సంఘం అధ్యక్షుడు అనారసు శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి కె.ప్రభాకర్, సిబ్బంది శ్రీనివాస్, మణికంఠ, అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రంగంపేట-గండేపల్లి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

పనులను ప్రారంభిస్తున్న శేషగిరిరావు

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట-గండేపల్లి రోడ్డు అభివృద్ధికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. రెండు నియోజకవర్గాల మధ్యనున్న ఈ రోడ్డుని రూ.2.20 కోట్ల వ్యయంతో 4.5 కిలోమీటర్ల పొడవున పునఃనిర్మాణానికి గతంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. తాజాగా పంచాయతీ రాజ్ డీఈ అచ్యుత రామారెడ్డి, జేఈ కె.శ్రీనివాసరావు సమక్షంలో కూటమి నాయకులు వి.వి.వి.శేషగిరిరావు, బదిరెడ్డి దుర్గారావు, గారపాటి రాంబాబు, గుండుపల్లి ప్రసాద్, పోతుల చిన్న, సహదేవుడు పనులను ప్రారంభించారు. దారుణంగా తయారైన రోడ్డులో పంటపొలాలకు వెళ్లేందుకు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నామని రోడ్డును అభివృద్ధి చేస్తుండడంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాలల సంరక్షణకు సమష్టి కృషి

మాట్లాడుతున్న మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ సాధికారత అధికారి శ్రీదేవి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామస్థాయిలో బాలల హక్కులు కాపాడి, వారికి స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీలు పనిచేయాలని జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ సాధికారత అధికారి శ్రీదేవి అన్నారు. అనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్ సీడీపీవో కృష్ణవేణి అధ్యక్షతన శుక్రవారం జరిగిన బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. సర్పంచి ఛైర్మన్‌గా 11 మందితో గ్రామ స్థాయి చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామంలో అనాథలు, వీధిబాలలు, ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి వారి సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణారెడ్డి, ఏఎంసీ ఛైర్‌పర్సన్ సూర్యకుమారి, సర్పంచి వారా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభం

ధ్యాన మందిరాన్ని ప్రారంభిస్తున్న స్థలదాత, తదితరులు

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం నల్లూరులో నూతనంగా నిర్మించిన శ్రీబసవేశ్వరస్వామి పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. స్థలదాత వీబీజీ ప్రభాకర చౌదరి, బ్రహ్మర్షి జక్కా రాఘవరావు చేతుల మీదుగా నూతన మందిరాన్ని ప్రారంభించారు. నాదయోగి గణేష్ బృందం ఆధ్వర్యంలో సంగీత నాద ధ్యానం నిర్వహించారు. అనంతరం పలు గ్రామాల నుంచి వచ్చిన సీనియర్ పిరమిడ్ మాస్టర్‌లు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అంగర, పడమర ఖండ్రిక, కపిలేశ్వరపురం, వల్లూరు, నేలటూరు, తదితర గ్రామాలకు చెందిన మాస్టర్‌లు, ధ్యానులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న విద్యార్థులు

కపిలేశ్వరపురం, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం సర్వారాయ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయుడు వంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఫలితాల్లో పాఠశాల నుంచి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి నగదు బహుమతులు అందజేస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. విద్యాకమిటీ ఛైర్మన్ కొప్పిశెట్టి సతీష్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

కడియపులంకలో మాట్లాడుతున్న గ్రామకార్యదర్శి వెంకటలక్ష్మి

## పన్ను కట్టేయ్.. బహుమతి పట్టేయ్..

కడియం, న్యూస్‌టుడే: కడియపులంకలో నూరుశాతం ఇంటి పన్నుల వసూళ్లకు వినూత్న పథకానికి శ్రీకారం చుట్టారు అక్కడి పంచాయతీ అధికారులు. గ్రామ సర్పంచి మారిశెట్టి పద్మావతి అధ్యక్షతన గ్రామకార్యదర్శి వెంకటలక్ష్మి ఇటీవల నూరుశాతం ఇంటి పన్ను బకాయిలను చెల్లించిన వారి వివరాలను 'డ్రా' తీసి మొదటి పది మందికి చీరలను బహుమతులుగా అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, వైస్ ఎంపీపీ పంతం గణపతి హాజరయ్యారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో ఇంటి పన్నుల చెల్లింపుతో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. వచ్చే నెల 5 లోగా పూర్తి బకాయిలు చెల్లించిన వారికి మరో లాటరీతో విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మార్గాని ఏడుకొండలు, బోడపాటి రాజేశ్వరి, సచివాలయ కార్యదర్శులు శ్యామల, సుస్మిత, సిబ్బంది కాంతరాజు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నీ విజేత సామర్లకోట జట్టు

ట్రోఫీతో క్రీడాకారులు

గోకవరం, న్యూస్‌టుడే: కబడ్డీ టోర్నమెంట్‌లో సామర్లకోట జట్టు విజేతగా నిలిచింది. శివాజీ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన టోర్నీలో తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం జిల్లాల్లో పలు గ్రామాలకు చెందిన 70 జట్లు పాల్గొన్నాయి. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భాజపా నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫైనల్స్‌లో సామర్లకోట జట్టు విజేతగా, గోకవరం జట్టు రన్నర్‌గా నిలిచాయి. విజేతకు రూ.50వేలు నగదు అందించగా ద్వితీయ, తృతీయ, నాలుగో స్థానాలలో నిలిచిన గోకవరం, మల్లిశాల, నెల్లిపూడి జట్లకు ట్రోఫీలతో పాటు రూ.40వేలు, రూ.30 వేలు, రూ.20వేలు అందించారు. డీఎస్పీ శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భాజపా నాయకులు దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్నదొర, బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, ఆళ్ల శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎస్.ఆర్.రహదారి విస్తరణ పనులు

సోమేశ్వరంలో జరుగుతున్న రహదారి పనులు

రాయవరం, న్యూస్‌టుడే: మండలంలో సోమేశ్వరం-రాజానగరం రహదారి విస్తరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. సోమేశ్వరం శివారు నుంచి రాయవరం కల్యాణమండపాల వరకు రూ.3.50 కోట్లతో చేపట్టిన రహదారి పనులను శుక్రవారం రామచంద్రపురం ర.భ.శాఖ డీఈఈ టీవీ సూర్యనారాయణ పరిశీలించారు. పది మీటర్ల వెడల్పుతో తారు రోడ్డు నిర్మాణ పనులను తొలి విడతలో లొల్ల వరకు చేపట్టామన్నారు.

## కొత్త రథశాలలోకి రథం

మండపేట, న్యూస్‌టుడే: మండపేట జనార్దనస్వామి ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా 100 ఏళ్ల నాటి రథశాలను తొలగించి దాని వెనుక నూతన కొత్తది నిర్మించారు. దాంతో భక్తుల సహకారంతో శుక్రవారం స్వామి రథాన్ని అక్కడికి తరలించారు. రథశాలలో పావురాల కోసం 90 గదులను ప్రత్యేకంగా నిర్మించగా అవి కూడా గూళ్లలోకి చేరుకున్నాయి.

## ఘనంగా ప్రారంభమైన రంజాన్ ప్రార్థనలు

వెదురుపాక మసీదులో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

రాయవరం, న్యూస్‌టుడే: ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ ప్రార్థనలు పలు మసీదుల్లో ఘనంగా ప్రారంభించారు. గురువారం రాత్రి నెలవంక కనిపించాక నమాజ్‌లు చేసి పవిత్ర వేడుకలకు శ్రీకారం చుట్టారు. మండలంలోని పసలపూడి, చెల్లూరు, వెదురుపాక, రాయవరం, లొల్ల గ్రామాల్లో ఇమామ్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

## విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మాట్లాడుతున్న జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ వాణిధర్

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఉద్యోగాల కోసం ఎదురు చూసే స్థాయి నుంచి ఉద్యోగాలు సృష్టించే దిశగా యువత అడుగులు వేయాలని జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ కె.వాణిధర్ ఆకాంక్షించారు. ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య, అర్థశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పీఎం ఉషా సౌజన్యంతో 'యువతలో నూతన ఆవిష్కరణలు, వ్యవస్థాపక నైపుణ్యాలు, ఆవిష్కరణ అవకాశాలు, సవాళ్లు' అంశంపై రెండురోజుల జాతీయ సదస్సు శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన వాణిధర్ మాట్లాడుతూ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అంటే వ్యాపారం కాదు, ఆలోచన, ధైర్యం, ఒక సామాజిక బాధ్యతన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం మాట్లాడుతూ సదస్సు ద్వారా వివిధ పరిశ్రమల ప్రతినిధులు, నిపుణులు, స్టార్టప్ వ్యవస్థాపకులను ఆహ్వానించామన్నారు. పారిశ్రామిక అభివృద్ధి అధికారి టి.వి.సూర్యప్రకాష్ మాట్లాడుతూ స్టార్టప్ సంస్కృతి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సూక్ష్మ పరిశ్రమలశాఖ సహ నిర్వహణాధికారి జంగం చంద్రమౌళి మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికలపై భారత యువత ప్రతిభ చాటుతోందన్నారు. ఏపీ వి.ఎఫ్.ఎక్స్ యానిమేషన్ గేమింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల బాలాజీ రుద్ర, పరిశ్రమలశాఖ అధికారి ఎ.జార్జిబాబు, సదస్సు కన్వీనర్ కె.విశ్వేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

## ప్రాచీన ఆలయాలను దర్శించిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

శ్రీలక్ష్మీగణపతి సన్నిధిలో న్యాయమూర్తి జస్టిస్ మాధవీదేవి

బిక్కవోలు, న్యూస్‌టుడే: శ్రీలక్ష్మీగణపతి స్వామిని, అనంతరం గోలింగేశ్వర, సుబ్రహ్మణ్య స్వామిని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవిదేవి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ ఈవో ఆకెళ్ల భాస్కర్ ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేదపండితులు ఆశీర్వచనం పలికారు. తహసీల్దారు కృష్ణ తదితరులు వారిని సత్కరించి, జ్ఞాపికను అందించారు.

## 1న చాలీసా పారాయణం

కోరుకొండ: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా మార్చి 1న సహస్ర గళ ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమ కరపత్రాలను విశ్వ హిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు శుక్రవారం ఆవిష్కరించారు. హిందూ ధర్మ పరిరక్షణ సేవాసమితి, పెరవలి ఆధ్వర్యంలో జరుగనున్న కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఉదయం 1,008 మంది పిల్లలతో 11 సార్లు హనుమాన్ చాలీసా సామూహిక పారాయణ, మధ్యాహ్నం సుమారు 1,500 మందితో గిరిప్రదక్షిణ నిర్వహించనున్నట్లు తెలిపారు. పెనకటి శివాజీ, వేగి వెంకటరమణ, బి.అప్పలరాజు, బి.రామారావు, నాగా రమేష్, వెంకన్నదొర పాల్గొన్నారు.

## బలభద్రపురం సర్పంచి గుండెపోటుతో మృతి

బుంగ రామారావు

బిక్కవోలు, న్యూస్‌టుడే: బలభద్రపురం సర్పంచి బుంగ రామారావు(49) గుండెపోటుతో శుక్రవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. గురువారం రాత్రి ఆసుపత్రికి తరలిస్తుండగా దారిలోనే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సర్పంచి మృతి పట్ల ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షులు నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి, నీటిసంఘం అధ్యక్షులు దత్తుడు సుబ్బారెడ్డి, మల్లిడి సుబ్బారెడ్డి, ఉప సర్పంచి నల్లమిల్లి వెంకటరెడ్డి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## ఏఎన్ఎంలను మాతృశాఖలో విలీనం చేయాలి

కరపత్రాన్ని ఆవిష్కరించిన ఏఎన్ఎంలు, ఏపీఈజీపీ కార్యవర్గ సభ్యులు

కడియం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు వైద్యఆరోగ్యశాఖలో సమాంతరంగా పనిచేస్తున్న ఏఎన్ఎంల విధులు నిర్వహణపై వారంతా పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కడియం పీహెచ్‌సీలో వారంతా శుక్రవారం ఉదయం సమావేశమయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.గిరిప్రసాద్ వర్మ మాట్లాడుతూ ఏఎన్ఎంలను మాతృశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 23 నుంచి దశల వారీ నిరసనలను వ్యక్తం చేస్తామన్నారు. పని ఒత్తిడిని తట్టుకోలేని కొందరు సిబ్బంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాపోయారు. విజయవాడలో మార్చి 7న మహిళా ఉద్యోగులంతా సమావేశం కానున్నారని వివరించారు. అందులో భాగంగా కరపత్రాన్ని సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి విల్సన్, సీతారాఘవులు, షేక్ బీబీ, కె.వెంకటేశ్వరరావు, రాజు, మురళీకృష్ణ, శాంతిరాజు, ఉమామహేశ్వరి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శన

నమూనాలు ప్రదర్శిస్తున్న చిన్నారులు

బిక్కవోలు, న్యూస్‌టుడే: కొమరిపాలెం లోని శ్రీరామ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం సైన్స్ ప్రదర్శన ఏర్పాటుచేశారు. పాఠశాలలో 324 మంది చిన్నారులు 208 ప్రాజెక్టులు రూపొందించి ప్రదర్శించారు. ఇందులో సైన్స్ సంబంధిత నమూనాలతో పాటు అయోధ్య ఆలయ నమూనా, రాజధాని అమరావతి నమూనాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఆరోగ్య పరిరక్షణ, అబాకస్, అంతరిక్షం తదితర అంశాలను చిన్నారులు స్పృశించారు. ప్రతిభచూపిన విద్యార్థులను కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పలువురు అతిథులు హాజరై చిన్నారులను అభినందించారు.

## లారీ ఢీకొని యువకుడి దుర్మరణం

ప్రకాష్‌రెడ్డి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: లారీ ఢీకొని ఓ యువకుడు దుర్మరణం చెందిన ఘటన అనపర్తిలో గురువారం రాత్రి చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనపర్తి గ్రామానికి చెందిన సబ్బెళ్ల ప్రకాష్‌రెడ్డి (27).. తండ్రి గౌరీశంకర్‌రెడ్డితో కలిసి తాపీ పనులు చేస్తుంటారు. రాత్రి 7 గంటల సమయంలో బయటకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి ద్విచక్రవాహనంపై వెళ్లారు. రాత్రి 11 గంటలు దాటిన తర్వాత అనపర్తి నుంచి అనపర్తి సావరం వైపు వెళుతుండగా వెనక నుంచి వచ్చిన ఓ లారీ అతన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రగాయాలతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. మృతుడి తండ్రి గౌరీశంకర్‌రెడ్డి ఫిర్యాదుతో అదనపు ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేశారు.

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P.No.25/2025
Between:
నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, S/o ఈశ్వర్ రెడ్డి, వయస్సు 53 సం॥లు, వ్యాపారం మరియు వ్యవసాయం, డోర్ నెం.24-17-15, H.B.కాలనీ, రామచంద్రపురం, బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, RCPM PJCJ ... పిటిషనర్
మరియు
1. కోసూరి రాజుబాబు, S/o వీర్రాజు, వయస్సు 44 సం॥లు, వృత్తి : నిల్, డోర్ నెం: 2-5, పులుగుర్త, అనపర్తి మండలం, తూ॥గో॥ జిల్లా.
2. కోసూరి రోజ, D/o రాజుబాబు, Age: 22 సం॥లు, వృత్తి: తెలీదు, డో.నెం.2-5, పులుగుర్త, అనపర్తి మండలం, తూ॥గో॥ జిల్లా. Anaparthi JCJ ...Respondents
పై నెంబరు I.P.లో 1వ రెస్పాండెంట్‌ను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని మరియు బాకీలు ఎగవేసే ఉద్దేశముతో 1వ రెస్పాండెంట్ 2వ రెస్పాండెంట్‌కి వ్రాసిన సెటిల్‌మెంట్ దస్తావేజు నెం.2030/2025, దివి.10-05-2025ను రద్దు పరచమని కోరుచూ పిటిషన్ దాఖలు చేసినందున ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల ది.23-02-2026 ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపరచుకోవచ్చును. లేనిచో సదరు పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరుచుచున్నారు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)
సత్తి సూర్యనారాయణరెడ్డి
సత్తి శ్రీకర్‌రెడ్డి
అడ్వకేట్స్, రామచంద్రపురం
సెల్: 98494 83239
రామచంద్రపురం,
10-02-2026.

(c) eenadu

## దారికానక.. పనులు కదలక..

➡ నిరుపయోగంగా దిగవల్లి సబ్‌స్టేషన్

➡ రూ.30 కోట్లకు పైగా ప్రజాధనం వృథా

**ఈనాడు-ఏలూరు, న్యూస్‌టుడే-నూజివీడు**

జిల్లాలో వైకాపా ప్రభుత్వ హయాంలో కమీషన్ల కక్కుర్తితో నాటి యంత్రాంగం.. ఆ పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి కలిసి నూజివీడు మండలం దిగవల్లిలో దారి తెన్ను లేని భూమి కొనుగోలు చేశారు. అందులో రూ.కోట్ల వ్యయంతో 132/33కేవీ విద్యుత్తు ఉపకేంద్రం నిర్మించారు. తీరా దానిలోకి వెళ్లడానికి వీలు లేక అది నిరుపయోగంగా మారింది. ఈ పరిస్థితిపై 'ఈనాడు-ఈటీవీ' పరిశీలన చేసింది.

**అలా.. ఎలా కొన్నారు?** రూ.30 కోట్లకు పైగా వెచ్చించి సబ్ స్టేషన్ నిర్మించేటప్పుడు దానికి వెళ్లటానికి దారి ఉందా? ఇరుగుపొరుగు నుంచి ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా? అనే అంశాలను ప్రాథమికంగా చూసుకోవాలి. సుమారు రూ.1.5 కోట్లతో 6 ఎకరాల భూమి కొనుగోలు చేసి అందులో హడావుడిగా నిర్మాణం చేపట్టారు. పనులు తుది దశలో ఉండగా లోపలికి వెళ్లటానికి దారి లేదని, తమ పొలాల్లో నుంచి వాహనాలు అనుమతించేది లేదని రైతులు తేల్చి చెప్పడంతో అసంపూర్తిగా వదిలేశారు. సబ్ స్టేషన్ నిర్మాణం కోసం తీసుకొచ్చిన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, కంట్రోల్ కేబుళ్లు, ట్రాన్స్‌ఫార్మర్స్ ఆరుబయట వదిలేశారు. సిమెంటు గడ్డలు కట్టింది.

**మంత్రి చొరవతో..** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. అసంపూర్తి నిర్మాణంపై మంత్రి పార్థసారథి దృష్టికి వచ్చింది. దీంతో ఆయన ఇటీవల అధికారులను పిలిచి మాట్లాడారు. అవసరమైన దారి కోసం 30 సెంట్ల భూమిని స్థానిక రైతు నుంచి కొనుగోలు చేయాలని సూచించారు. దీంతో ఆ రైతుకు పరిహారం కోసం ప్రభుత్వానికి లేఖ రాశారు.



అసంపూర్తిగా విద్యుత్తు ఉప కేంద్రం

తుప్పల్లో కంట్రోల్ కేబుల్ తీగలు

✪ 'ఇటీవలే దారి సమస్యకు పరిష్కారం లభించింది. 30 సెంట్లు భూమి కొనుగోలు కోసం కలెక్టర్ నుంచి అనుమతి తీసుకున్నాం. త్వరలోనే రైతుకు పరిహారం చెల్లించి పనులు పూర్తి చేస్తాం' ట్రాన్స్‌కో ఏడీఈ వెల్లడించారు.

### 24న ఉద్యోగ మేళా

**ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే:** ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 24న ఉదయం 10 గంటలకు స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ప్రధానాచార్యుడు డి.భూషణం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, పీజీ తదితర కోర్సులు చదివి, 18 నుంచి 35 సంవత్సరాల వయసు గలవారు హాజరు కావచ్చన్నారు. మరిన్ని వివరాలకు 81848 87146 నంబరులో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

### చేప పిల్లలు వదిలారు..

**చింతలపూడి, న్యూస్‌టుడే:** నాగిరెడ్డిగూడెంలోని తమ్మిలేరు జలాశయంలో 1.35 లక్షల చేపపిల్లలను మత్స్యశాఖ అధికారులు శుక్రవారం విడిచిపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ మత్స్య సంపదను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దీనిలో నాణ్యమైన చేప పిల్లలను తీసుకొచ్చి తమ్మిలేరులో వదిలామన్నారు.


## కాపు/తెలగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/తెలగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **కాపు/తెలగ** కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (21 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **92475 28829 & 92475 20500** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

**చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, హోటల్ గ్రాండ్ ఆర్య & మార్గదర్శి రోడ్డు, నరసింహారావు పేట, ఏలూరు**


## క్రమశిక్షణ.. సేవాగుణం

### పీఎంశ్రీ పాఠశాలల్లో స్కౌట్స్ & గైడ్స్ యూనిట్లు

**ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే:** బాలబాలికలకు చదువు ఎంత ముఖ్యమో క్రమశిక్షణ, సేవాగుణం కూడా అంతే ప్రధానం. దానికనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానం ప్రకారం పీఎంశ్రీ పాఠశాలలను ఏర్పాటు చేసి సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా రాష్ట్రంలోని పీఎంశ్రీ పాఠశాలల బాలబాలికలకు క్రమశిక్షణ, దేశభక్తి, ఆత్మవిశ్వాసం, సేవాభావం తదితర లక్షణాలను అలవర్చేందుకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లను ఏర్పాటు చేశారు.

**జిల్లాలోని 33 బడుల్లో..** జిల్లాలో మొదటి విడతగా 26 పీఎంశ్రీ పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ఏర్పాటు చేశారు. వాటికి 2024-25, 2025-26 సంవత్సరాల్లో రూ.50 వేలు చొప్పున నిధులు విడుదల చేశారు. రెండో విడతలో 7 పీఎంశ్రీ పాఠశాలల్లో యూనిట్లు ఏర్పాటుచేసి వాటికి కూడా రూ.50 వేలు వంతున ప్రభుత్వం విడుదల చేస్తోంది. ఈ నిధులతో విద్యార్థులకు, గైడ్ ఉపాధ్యాయులకు ఏకరూప దుస్తులు అందజేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ఇతర సందర్భాల్లో ప్రజలకు సేవలందించేలా వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. గైడ్ ఉపాధ్యాయులకు ఏలూరు సమీపంలోని హేలాపురి ఇంజినీరింగ్ కళాశాలలో, విద్యార్థులకు దెందులూరు మండలం కొవ్వలి జడ్పీ ఉన్నత పాఠశాలలో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పీఎంశ్రీ పాఠశాలల్లో విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్‌పై తరగతులు నిర్వహిస్తున్నారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ సోపాన్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ప్రైవేటు బడుల్లోనూ.. జిల్లాలోని ప్రైవేటు బడుల్లోనూ ఈ యూనిట్లు నెలకొల్పేందుకు బిగినర్స్ కోర్సు ఏర్పాటు చేస్తున్నాం. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టేందుకు తమవంతు కృషి చేయాలి.

**- ఎ.భాస్కర్ కుమార్, స్కౌట్స్, గైడ్స్ జిల్లా కార్యదర్శి**

## పారిశుద్ధ్యానికి రూ.కోట్లు.. జనానికి పాట్లు

### పురపాలికల్లో కానరాని శుభ్రత

**న్యూస్‌టుడే, ఏలూరు ఆర్ఆర్ పేట, తాడేపల్లిగూడెం పట్టణం:** పురపాలికల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా సరిగా అమలు కావడం లేదని భావించిన కూటమి ప్రభుత్వం ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం (ఐవీఆర్ఎస్) ద్వారా క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై ఆరా తీసింది. ఇంటింటా చెత్త సేకరణ రోజూ జరుగుతుందా లేదా, ఇంటి పరిసరాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా లేదా, మురుగు కాలువలు శుభ్రం చేస్తున్నారా లేదా, ప్రజా మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుతున్నారా లేదా అనే అంశాలపై పురపాలికల పరిధిలోని ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించింది.

జంగారెడ్డిగూడెం.. డ్రెయిన్‌లో పేరుకుపోయిన చెత్త

● ఏలూరు జిల్లాలోని నూజివీడు, జంగారెడ్డిగూడెంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని ఆయా పురపాలికల పరిధిలో ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. సంతృప్తి శాతం అధికంగా ఉన్న మొదటి 20 పురపాలికల్లో చోటు దక్కకపోవడమే దీనికి నిదర్శనం. పశ్చిమలో తాడేపల్లిగూడెం, తణుకు, భీమవరం, నరసాపురం, పాలకొల్లు పురపాలికలు ఉన్నాయి. సంతృప్తి శాతం ఎక్కువ ఉన్న మొదటి 20 పురపాలికల్లో పాలకొల్లు 75.8, తణుకు 75.7, తాడేపల్లిగూడెం 74 శాతంతో చోటు దక్కించుకున్నాయి. సంతృప్తి శాతం తక్కువ ఉన్న పురపాలికల్లో నరసాపురం 46.2 శాతంతో తొమ్మిదో స్థానంలో ఉంది. రాష్ట్ర స్థాయిలో పశ్చిమ గోదావరి జిల్లా తొమ్మిదో స్థానంలో నిలవగా ఏలూరు జిల్లా కింద నుంచి ఆరో స్థానంలో ఉంది. మొత్తంగా మురుగు కాలువలు, ప్రజా మరుగుదొడ్లు శుభ్రం చేయట్లేదని ఎక్కువ మంది ప్రజలు చెప్పారు.

| | అవును | కాదు |
|---|---|---|
| ● పారిశుద్ధ్య కార్మికులు రోజూ ఇంటి నుంచి చెత్త సేకరిస్తున్నారా | 70 | 30 |
| ● మీ ఇంటి పరిసరాల్లో 24 గంటల్లోపు చెత్త కుప్పలు తొలగిస్తున్నారా | 64 | 30 |
| ● మురుగు కాలువల్లో పూడిక తీస్తున్నారా | 51.4 | 48.6 |
| ప్రజా మరుగుదొడ్లు శుభ్రం చేస్తున్నారు | 58.6 | 41.4 |

## పెద్దింట్లమ్మా.. పాహిమాం..

**కైకలూరు, న్యూస్‌టుడే:** భక్తులను కాపాడే కరుణామయిగా విరాజిల్లుతున్న లంక గ్రామాల ఆరాధ్య దైవం పెద్దింట్లమ్మకు భక్తులు విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి జాతర మూడో రోజు శుక్రవారం వైభవంగా చేశారు. దేవస్థాన ప్రధాన అర్చకులు పరమేశ్వరశర్మ ఆధ్వర్యంలో జల దుర్గా సమేత పెద్దింట్లమ్మకు తృతీయావరణ కలశ పూజ, ఖడ్గ నామార్చన, బాల భోగం, ధూప సేవ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి పంచహారతులు సమర్పించారు. దేవస్థాన ఛైర్మన్ జల్లూరి వెంకన్నబాబు, ఈవో కేవీకే శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అలంకరణలో అమ్మవారు

## అభయారణ్యంలో పులి.. అనుసరించాలి మరి

**పోలవరం, న్యూస్‌టుడే:** పాపికొండల అభయారణ్యంలో వదిలిపెట్టిన పెద్ద పులి కదలికలను పరిశీలించేందుకు వన్యప్రాణి విభాగం అధికారులతోపాటు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పీవీ.చలపతిరావు, రాజమహేంద్రవరం సీసీఎఫ్ శ్రీకాంత్‌రెడ్డి, డీఎఫ్‌వో సందీప్‌రెడ్డి శుక్రవారం పోలవరం వచ్చారు. పోలవరం జిల్లా పరిధిలోని గండిపోశమ్మ ఆలయం వద్దకు చేరుకుని అక్కడ నుంచి బోటుపై బయలుదేరి ఆ జిల్లా పరిధిలోని ఖాళీ చేసిన ముంపు గ్రామాలను సందర్శించారు. పులికి రేడియో కాలర్ అమర్చడంతో అది ప్రయాణం చేస్తున్న దిశను, దాని కదలికలను నిరంతరం గమనించడంతోపాటు రక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం అనుసరిస్తోంది. అటవీ, వన్యప్రాణి విభాగం అధికారులు రాత్రికి మారేడుమిల్లిలో బస చేస్తున్నట్లు తెలిసింది. వారి వెంట జంగారెడ్డిగూడెం సబ్ డీఎఫ్‌వో వెంకటసుబ్బయ్య, రేంజ్ అధికారులు దావీద్‌రాజు, ఎస్కే.వలీ తదితరులు ఉన్నారు.

బోటులో బయలుదేరిన అటవీశాఖ అధికారులు

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

**ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే:** రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు, ఏలూరు విజన్ లయన్స్‌క్లబ్, ఆర్యవైశ్య మహిళా మండలి, జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ క్లబ్ సంయుక్త నిర్వహణలో శనివారపుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చిన్నారి నారాయణం జాగృతి ఏడు ప్రత్యేక ప్రేరణాత్మక అంశాలను ప్రదర్శించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించింది. లయన్ నారాయణం శివశంకర్ పర్యవేక్షణలో 77 నామవాచక పదాలకు హిందీలో విశేష రూపాలను మూడు నిమిషాల వ్యవధిలో చెప్పడం, 77 హిందీ పదాలను పదవినోదం ద్వారా ఎనిమిది నిమిషాల్లో గుర్తించడం, 50 హిందీ పదాలకు వర్ణ విచ్ఛేదాలను 13 నిమిషాల కాల వ్యవధిలో రాయడం, వందకు పైగా ఆంగ్ల వాక్యాలను పది నిమిషాల వ్యవధిలో హిందీలో అనువాదం చేసింది. వందకు పైగా చిలిపి ప్రశ్నలకు కొంటె సమాధానాలు 12 నిమిషాల్లో, 77 యక్ష ప్రశ్నలకు ఏడు నిమిషాల్లో సమాధానాలు, హిందీలో 77 వివరణ పదాలకు ఏకపద ప్రత్యామ్నాయాన్ని ఐదు నిమిషాల వ్యవధిలో చెప్పింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ చీఫ్ కో ఆర్డినేటర్ సిరిమువ్వ శ్రీనివాస్ ప్రత్యేక పరిశీలకులుగా వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రకాశ్ పర్యవేక్షించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి సూర్యచక్రవేణి తదితరులు పాల్గొన్నారు.

జాగృతితో ఉపాధ్యాయులు

## సాగుకు సౌరభం

**టి.నరసాపురం, న్యూస్‌టుడే:** సౌర విద్యుత్తు వినియోగాన్ని ప్రోత్సహించడంతోపాటు, సాగుకు సౌర విద్యుత్తు అందించడం కోసం ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ (పీఎం - కుసుమ్) పథకం అందుబాటులోకి తెచ్చింది. ఇందులో భాగంగా టి.నరసాపురం గ్రామ శివారులో సుమారు 45 ఎకరాల భూమిని ప్రభుత్వం సౌర విద్యుత్తు ప్లాంటు ఏర్పాటుకు కేటాయించింది. ఇక్కడ నిర్మాణం పూర్తయితే నిత్యం 10 మెగావాట్లు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. ఈ విద్యుత్తును విద్యుత్తు ఉపకేంద్రాల్లోని ఫీడర్లకు కలుపుతారు.



టి.నరసాపురం వద్ద సోలార్ ప్లాంటుకు కేటాయించిన భూమి

ఖర్చు తగ్గుతుంది.. సౌర విద్యుత్తు వినియోగించడం వల్ల విద్యుత్తు ఆదాతోపాటు పలు రకాల ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయి. రైతులకు సక్రమంగా నాణ్యమైన విద్యుత్తు పగటి పూట అందించే అవకాశం ఉంటుంది.

పనులు ప్రారంభిస్తాం... సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటుకు ప్రభుత్వం టి.నరసాపురం వద్ద భూమి కేటాయించింది. అక్కడ భూమిని పరిశీలించి పది రోజుల్లో పనులు ప్రారంభిస్తాం. ప్రైవేటు భూములను లీజుకిస్తే ఏడాదికి ఎకరాకు రూ.32 వేలు అందిస్తారు.

**- హరీశ్, నెడ్‌కాప్ ఇంజినీరు.**

ఫీడర్లపై భారం తగ్గుతుంది.. ఫీడర్ లెవల్ సోలార్ విద్యుత్తు వల్ల ఫీడర్లపై భారం తగ్గుతుంది. లోవోల్టేజీ సమస్య తలెత్తదు. వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా ఉంటుంది.

**- మురళీకృష్ణ, విద్యుత్తు ఏడీఈ. కామవరపుకోట.**

## తక్కువ జబ్బులు.. రైతుకు డబ్బులు

**మండవల్లి, న్యూస్‌టుడే:** ఫంగస్ రకం చేపల ధరలు ఆశాజనకంగా ఉండటంతో జోరుగా పట్టుబడులు సాగుతున్నాయి. రాష్ట్రంలో రోహూ, కట్ల రకం చేపల సాగుతో వచ్చే ఇబ్బందులను అధిగమించేందుకు తక్కువ జబ్బులు, ఎక్కువ వ్యాధి నిరోధక శక్తి కలిగిన ఫంగస్ (ఫంగేషియస్) రకంపై మక్కువ చూపుతున్నారు. వీటి ధర ఆరు నెలల్లో టన్నుకు రూ.20 వేలు పెరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా కొవ్వు ఎక్కువగా ఉన్న ఫంగస్ జాతి చేపలకు విదేశాల్లో ఎక్కువ గిరాకీ ఉంది. అయితే రాష్ట్రంలో విదేశాలకు ఎగుమతి చేసే స్థాయి సాంకేతిక పరిజ్ఞానం, అవకాశాలు మెరుగు పడకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో చలి ఎక్కువగా ఉండే దిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి చేసి ఆదాయాన్ని సంపాదిస్తున్నారు.

ఎగుమతి చేస్తున్న ఫంగస్ చేపలు

**దిగుబడి లేకే పెరిగిన గిరాకీ** రైతులంతా రొయ్యల సాగుపై మక్కువ పెంచుకోవడంతో ఫంగస్ సాగు తగ్గిపోయింది. గతంలో ఉమ్మడి జిల్లాలో 60వేల ఎకరాల వరకు ఉన్న సాగు నేడు 40 వేల ఎకరాలకు పరిమితమయ్యింది. మరోపక్క ఆయా రాష్ట్రాల మార్కెట్లకు స్థానిక రకం చేపల తక్కువగా రావడం ఈ రకం చేపల ధరలకు రెక్కలు వచ్చినట్లు ట్రేడర్స్ తెలుపుతున్నారు.

ఫంగస్ సైజు (కిలోల్లో) / ధరలు రూ.లలో

| ఫంగస్ సైజు (కిలోల్లో) | ప్రస్తుతం | 6 నెలల కిందట |
|---|---|---|
| 1 | 98 | 72 |
| 1.2 | 100 | 74 |
| 1.5 | 103 | 77 |
| 2 | 105 | 80 |

ఉమ్మడి జిల్లాలో ఆక్వా సాగు (ఎకరాల్లో)

| | |
|---|---|
| ఆక్వా సాగు | 2.80 లక్షలు |
| ఫంగస్ | 40 వేలు |
| ఇతర రకాలు | 10 వేలు |

(లక్షల్లో)

| | |
|---|---|
| రొయ్యలు | 1.10 |
| తెల్ల చేపలు | 1.20 |

వేచి చూస్తే మంచిది.. ఫంగస్ ధరలు సంవత్సరంలో రెండు సార్లు తప్పక పెరుగుతున్నాయి. రైతులు ధరలు ఉన్నప్పుడు అమ్ముకుంటే ఫలితం ఉంటుంది. **- రాజ్‌కుమార్, ఏడీ, మత్స్యశాఖ**

## గాలికి ఎగిరేలా గోకులం

**వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే:** పాడి రైతుకు మరింత వెన్నుదన్నుగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం సర్వత్రా కృషి చేస్తోంది. ఇందులో భాగంగా 90 శాతం రాయితీ రుణాలతో గోకులాలను పాడి రైతులకు వరంగా ప్రవేశపెట్టింది. అయితే ప్రభుత్వ ఆశయాన్ని కొందరు అధికారులు, గుత్తేదారులు నీరుగారుస్తున్నారు. వేలేరుపాడు మండలం రామవరం, మేడేపల్లి పంచాయతీల పరిధిలో 10 గోకులాలకు గత సంవత్సరం శ్రీకారం చుట్టారు. వీటిలో 8 షెడ్లు పూర్తి చేసి.. బండ్లబోరు, రెడ్డిగూడెంలోని షెడ్లను అసంపూర్తిగా వదిలేశారు. ఈ పది షెడ్లను కేటాయించిన కొలతలు, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించారని పాడిరైతులు వాపోతున్నారు. ప్రారంభమవ్వకముందే గోడల్లో పగుళ్లు వచ్చాయని, పునాదులు కూడా సరిగా వేయలేదని ఆందోళన చెందుతున్నారు. నాణ్యత లేని రేకులు, పైపులు వేసి షెడ్డు పూర్తి చేశారు. గట్టిగా గాలొస్తే ఎగిరిపోయేలా వీటి నిర్మాణం ఉందని రైతులు వాపోతున్నారు. పలు మార్లు అధికారులకు పరిస్థితిని విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. ✦ 'పని నాణ్యతను బట్టి ఎంత చెల్లించాలో అంతే బిల్లు ఆమోదానికి పంపాం. పరిశీలించి చర్యలు తీసుకుంటాం' అని ఇన్‌ఛార్జి జేఈ రాంబాబు తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే:** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని డీఆర్వో విశ్వేశ్వరరావు అన్నారు. కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ ప్రాంగణంలో శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్‌డే నిర్వహించారు. డీఆర్వోతోపాటు ఎస్‌డీసీ దేవకీదేవి, గృహ నిర్మాణ సంస్థ అధికారి సత్యనారాయణ తదితర జిల్లాస్థాయి అధికారులు పాల్గొని ఉద్యోగుల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 46 వినతులు అందాయి. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెలా మూడో శుక్రవారం ప్రత్యేకంగా గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నామని తెలిపారు.



ఉద్యోగులతో మాట్లాడుతున్న డీఆర్వో విశ్వేశ్వరరావు, అధికారులు

✦ తమపై విధించిన సస్పెన్షన్ రద్దు చేయాలని చింతలపూడి మండలం యర్రగుంటపల్లి ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం వార్డెన్ బి.శివకుమార్, కుక్కునూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు వినతులు అందజేశారు. ✦ పెండింగులో ఉన్న ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామోపాధ్యాయుడు విజ్ఞప్తి చేశారు. ✦ తనకు నోషనల్ ప్రమోషన్, పేఫిక్సేషన్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని జడ్పీ కార్యాలయ ఏవో కె.కనకరాజు కోరారు. ✦ తనకు గ్రేడ్-1 ఉద్యోగోన్నతి కల్పించాలని, పెండింగులో ఉన్న ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కొయ్యలగూడెం సాంఘిక సంక్షేమ శాఖ అధికారి నాగసాయమ్మ కోరారు.

## అనిశాకు చిక్కిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్, సహాయకుడు

### ఇద్దరిని అరెస్టు చేసిన అధికారులు

**జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే:** లంచం తీసుకుంటూ పట్టుబడిన జంగారెడ్డిగూడెం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కంపా సురేశ్‌కుమార్, అతడి సహాయకుడు తడికమళ్ల శివరామకృష్ణను ఏసీబీ అధికారులు శుక్రవారం రాత్రి అరెస్టు చేశారు. ఏసీబీ డీఎస్పీ జీవీ కృష్ణారావు కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అవుపాడుకు చెందిన అచ్యుత బాబా వెంకటదుర్గా సాయి జంగారెడ్డిగూడెంలో శ్రీసాయి మెడికల్ ఏజెన్సీ పేరుతో ఓ మందుల దుకాణం పెట్టాలనుకున్నాడు. అందుకు కావాల్సిన అనుమతుల కోసం ఈ నెల 6న ఏలూరు అసిస్టెంట్ డైరెక్టర్‌కు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నాడు. అనంతరం జంగారెడ్డిగూడెం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కంపా సురేశ్‌కుమార్‌ను కలిశారు. ఆయన ద్వారా సంబంధిత పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించారు. కాగా రోజులు గడుస్తున్నా అతనికి లైసెన్సు రాలేదు. దీంతో సురేశ్‌కుమార్‌ను కలవగా.. జంగారెడ్డిగూడెం మెడికల్ షాపుల అసోసియేషన్ కోశాధికారిగా వ్యవహరిస్తున్న తడికమళ్ల శివరామకృష్ణను కలవాలని సూచించాడు. ఈ మేరకు శివరామకృష్ణను బాబా వెంకట దుర్గా సాయి కలవగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేశ్‌కుమార్ సూచనల మేరకు రూ.20 వేలు లంచంగా డిమాండ్ చేశాడు. దీంతో దుర్గా సాయి ఏలూరు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. శుక్రవారం స్థానిక మురళీకృష్ణ మెడికల్ షాపులో బాధితుడి వద్ద రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడిచేసి శివరామకృష్ణను పట్టుకున్నారు. అనంతరం అతడిని జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలోని ఔషధ తనిఖీ అధికారి కార్యాలయానికి తరలించారు.

సురేశ్‌కుమార్, శివరామకృష్ణ

అధికారులతో వ్యాపారుల వాగ్వాదం

**అడ్డుకున్న వ్యాపారులు** ఈ క్రమంలో పట్టణంలోని మెడికల్ షాపు యూనియన్ నాయకులు, పలువురు వ్యాపారులు వాహనాన్ని అడ్డుకుని ఏసీబీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఏసీబీ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై వీరప్రసాద్ తన సిబ్బందితో వచ్చి వాహనాన్ని తరలించారు. అనంతరం ఔషధ తనిఖీ అధికారి కార్యాలయంలో సురేశ్‌కుమార్, సహాయకుడు శివరామకృష్ణలను ఏసీబీ అధికారులు విచారించి అనంతరం అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ నివాసంతో పాటు అతని కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదా చేస్తున్నామని, అరెస్టయిన ఇద్దరు నిందితులను రాజమహేంద్రవరం ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని చెప్పారు. దాడుల్లో ఏసీబీ సీఐలు ఎం.బాలకృష్ణ, కె.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబులెన్స్‌కు ఆయొచ్చింది!

**వేలేరుపాడు, న్యూస్‌టుడే:** అత్యవసర పరిస్థితుల్లో రోగులు, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించే 108 వాహనం తరచూ మొరాయిస్తోంది. వేలేరుపాడు మండలానికి 2020లో 108 వాహనాన్ని కేటాయించారు. గత కొన్ని రోజుల నుంచి సెల్ఫ్ మోటారు సరిగా పనిచేయపోవడంతో ఇంజిన్ ఆన్ కావడం లేదు. దీంతో చేసేది లేక.. రోగుల బంధువులు, స్థానికులు కొద్ది దూరం వరకు నెడుతుండటంతో ముందుకు కదులుతోంది. వేలేరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం కనిపించిన ఈ దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

## గతం భళా.. ఈసారి ఎలా..!

**జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** గతేడాది కిలో వర్జీనియా పొగాకు ధర గరిష్ఠంగా రూ.453 పలికింది.. ధర ఆశాజనకంగా ఉండటంతో ఈసారి ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం వేలం కేంద్రాల పరిధిలో బోర్డు అధికారులు నిర్దేశించిన దానికన్నా అదనంగా సుమారు 6500 హెక్టార్లలో సాగు చేస్తున్నారు. ఈ ఏడాది 49.61 మిలియన్ కిలోలకు బోర్డు అధికారులు అనుమతులు ఇవ్వగా.. సుమారు 80 మిలియన్ కిలోలకు పైగా ఉత్పత్తి జరుగుతుందని అంచనా వేస్తున్నారు.

ఏలూరు జిల్లా పరిధిలో

| వేలం కేంద్రాలు | రైతులు | బ్యారన్లు | నమోదైనది | సాగు చేసినది (విస్తీర్ణం హెక్టార్లలో) |
|---|---|---|---|---|
| జంగారెడ్డిగూడెం- 1 | 2499 | 2944 | 4710.40 | 6807.80 |
| జంగారెడ్డిగూడెం- 2 | 2792 | 3063 | 4901.60 | 7405.80 |
| కొయ్యలగూడెం | 2741 | 3101 | 4962.00 | 6213.30 |

**పనులు ప్రారంభం..** పొగాకు సీజన్ ప్రారంభం కావడంతో గుంటూరు, సత్తెనపల్లి, ఛత్తీస్‌గఢ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన కూలీలు పొగాకు ఆకు రెలిచి ట్రాక్టర్లపై బ్యారన్ల వద్దకు తరలించడంతోపాటు గ్రేడులుగా వేరుచేసి, ఆకు కట్టుడు, క్యూరింగ్ పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. ఇప్పటికే సీజన్‌లో సగం రోజులు పూర్తికావడంతో క్యూరింగ్ అయిన పొగాకును బేళ్లుగా తొక్కి సురక్షిత ప్రాంతాల్లో నిల్వ చేస్తున్నారు. మరో నెల రోజుల్లో వేలం కేంద్రాలు తెరుచుకోనున్న నేపథ్యంలో పొగాకు ధర ఏ మేరకు ఉంటుందోనని రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు.



జంగారెడ్డిగూడెంలో పొగాకు తోట

**పెరిగిన పొగాకు సాగు విస్తీర్ణం**

**నాణ్యమైన దిగుబడి అవసరం..** 'రసాయన అవశేషాలు, అన్యపదార్థాలు లేకుండా నాణ్యమైన పొగాకు పండించేందుకు రైతులు కృషి చేయాలి. పక్వానికి వచ్చిన ఆకులను మాత్రమే రెలిచి క్యూరింగ్ చేయాలి. గ్రేడింగ్, క్యూరింగ్ సమయాల్లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి.'

**- జీఎల్‌కే ప్రసాద్, ఆర్ఎం, రాజమహేంద్రవరం**


## పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీస్‌లో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు. ఆకాంక్షించండి... వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు... తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు.

**80080 12494**


(c) eenadu

# భాషపై పట్టు.. ప్రగతికి మెట్టు

**కొయ్యలగూడెం గ్రామీణ, జంగారెడ్డిగూడెం గ్రామీణ, ఉంగుటూరు, కామవరపుకోట, న్యూస్‌టుడే:** జాతి మనుగడకు ఆలంబన భాష. భావితరాలకు భాషను వారసత్వంగా అందిస్తే డిజిటల్ యుగమే కాదు కృత్రిమ మేధ యుగంలోనూ ఢోకా ఉండదంటున్నారు భాషా సేవకులు. పిల్లలకు తెలుగు పట్ల మమకారం పెంచుతూ ప్రోత్సహిస్తున్న పలువురి ఉపాధ్యాయులపై కథనం.

## ఆలోచన నాది.. కథ మీది

పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో వేణు

ఆలోచన నాది.. కథ మీది.. అంటూ కథలు రాయడంలో పిల్లల్లో నైపుణ్యాన్ని పెంపొందిస్తున్న జుజ్జూరి వేణు వృత్తిరీత్యా తెలుగు ఉపాధ్యాయుడు. స్వగ్రామం జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్లగూడెం. తెలుగులో చదవాలన్న కోరికను చిన్నతనం నుంచీ పెంపొందిస్తే డిజిటల్ యుగంలోనూ భాష ఉనికికి ప్రమాదమేమీ ఉండదని చెబుతున్నారు. కథారచయితగా ఆయన రాసిన తొలి కథ 'పచ్చ కాకి' జనవరి 2016లో తెలుగు వెలుగు మాసపత్రికలో అచ్చవడం విశేషం. 'బహుశా' అనే కవితా సంపుటి జాతీయ కవితా పురస్కారం దక్కించుకుంది.

## సులభంగా అర్థమయ్యేలా..

విద్యార్థులు తెలుగును స్పష్టంగా పలికేలా, సులభంగా అర్థమయ్యేలా వారి కోసం కవితలు, కథలు రాస్తున్న రచయిత్రి కె.సరోజరెడ్డి స్వగ్రామం జంగారెడ్డిగూడెం. వందలాది కవితలు, గజళ్లు, సమ్మోహనాల పేరుతో లఘు సాహితీ ప్రక్రియలతో రచనలు చేస్తున్నారు. గతేడాది 'నిశ్శబ్ద చిత్రాలు' అనే కవితా సంపుటిని ఆవిష్కరించారు. మాతృభాషతోనే మనకు సంస్కారం, విలువలు అలవడతాయని, పరభాషా వ్యామోహంలో అది మసకబారకుండా చూడటం అందరి కర్తవ్యమని తెలిపారు.

## చిట్టి చేతులు..చక్కని రాతలు

భాష మనుగడ సాగిస్తేనే జాతి మనుగడ ఉంటుందని భావించే మద్దాల పెద్దిరాజు స్వగ్రామం భీమడోలు మండలం పోలసానిపల్లి. ప్రస్తుతం ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లిలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. భాష మనుగడ కోసం, భావితరాలకు మమకారం పెంచేలా వారితో చిన్న చిన్న కథలు, కవితలు రాసేలా ప్రోత్సహిస్తున్నారు. విజేతలుగా నిలిచిన రచనలను 'చిట్టి చేతులు..చక్కని రాతలు' పేరుతో పుస్తకంగా అచ్చు వేయించి అన్ని పాఠశాలలకు ఉచితంగా అందిస్తున్నారు.

### నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

## నాటకీకరణ విధానంలో బోధన

తెలుగు చదవడం, సాధన చేయడమంటే అది పిల్లల ఆసక్తి. దానికి వేదిక కావాలని భావించి కట్టా శ్రీనివాసరావు వృత్తి రీత్యా తెలుగు ఉపాధ్యాయుడు. జంగారెడ్డిగూడెం మండలం వేగవరం స్వగ్రామం. కథలలోని పాత్రలను ఊహించుకుని విద్యార్థులంతా పాత్రధారులుగా నాటకీకరణ విధానంలో బోధించడం తన ప్రత్యేకత. తద్వారా పిల్లలు భాషపై పట్టు సాధిస్తారని ఆయన చెబుతున్నారు. ఎస్సీఈఆర్టీలో తెలుగు భాష విషయ నిపుణుడిగాను సేవలను అందిస్తున్నారు.

## 11న సీఆర్ఆర్‌లో సాంకేతికోత్సవం

**ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే:** సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మార్చి 11న సాంకేతికోత్సవం నిర్వహిస్తామని ప్రధానాచార్యుడు కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలను శుక్రవారం కళాశాల ఆవరణలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యుడు మాట్లాడుతూ ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, సివిల్ విభాగాల సంయుక్తాధ్వర్యంలో నిర్వహించనున్న సాంకేతికోత్సవానికి రాష్ట్రంలోని వివిధ కళాశాలలకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థులు హాజరవుతారన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భావి ఇంజినీర్ల ప్రతిభా పాటవాలను సాంకేతికోత్సవంలో ప్రదర్శిస్తారని తెలియజేశారు.

## సార్వత్రిక విద్య హాల్ టికెట్లు సిద్ధం

**ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే:** ఏపీ సార్వత్రిక విద్యా పీఠం ద్వారా నిర్వహించనున్న పదో తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరు కావాల్సిన అభ్యర్థులు హాల్ టికెట్లను సంబంధిత అధ్యయన కేంద్రాల నుంచి పొందొచ్చని డీఈవో వెంకటలక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మనమిత్ర వాట్సాప్ నంబరు 95523 00009 ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. https:///www.apopenschool.ap.gov.in వెబ్‌సైట్‌లోనూ హాల్ టికెట్లు పొందుపరిచారని తెలియజేశారు.

## టోర్నమెంట్ నిర్వహణకు రూ.లక్ష అందజేత

**ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే:** ద్వారకాతిరుమలలో ద్వారకా స్పోర్ట్స్ స్టార్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఏలూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నాన్ మెడలిస్ట్ షటిల్ టోర్నమెంట్ నిర్వహణకు తెదేపాకు చెందిన ఓ యువనేత రూ.లక్ష విరాళంగా ఇచ్చారు. ద్వారకాతిరుమలకు చెందిన మొగతడకల ఓం ప్రకాష్ చౌదరి ఈ నగదును చెక్కు రూపంలో నిర్వాహకులకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రభాకర్, పాకనాటి శేషుబాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా మాజీ ఎమ్మెల్యేతోపాటు 13 మందికి నోటీసులు

**భీమడోలు, న్యూస్‌టుడే:** భార్యాభర్తల గొడవలో జోక్యం చేసుకొని ఓ మహిళపై దాడి చేశారనే ఆరోపణలపై నమోదైన కేసులో వైకాపాకు చెందిన మాజీ ఎమ్మెల్యే (గోపాలపురం) సహ 13 మందికి నోటీసులు జారీ చేయాలని భీమడోలు కోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. ద్వారకాతిరుమల మండలం మలసానికుంట గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి తన ఇంటిపై వైకాపా నాయకులు దాడి చేశారంటూ గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో బాధితురాలు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో 2020లో ద్వారకాతిరుమల పోలీసులు మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, వైకాపా నాయకురాలు పి.శ్రీలక్ష్మి సహా మరో పదకొండు మందిపై కేసు నమోదు చేశారు. ఇదే విషయమై న్యాయం కోసం బాధితురాలు భీమడోలు కోర్టును ఆశ్రయించింది. దీనిపై వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి మార్చి 16న కోర్టుకు హాజరుకావాలని బాధ్యులైన 13 మందికి నోటీసులు జారీ చేయాలని ఉత్తర్వులిచ్చారు. దీంతో మాజీ శాసనసభ్యుడు వెంకట్రావు, శ్రీలక్ష్మి, వి.వాసు, మానుకొండ సుబ్బారావు, గురజాల పద్మ, ముమ్మిడి సత్యనారాయణ, బత్తుల విజయశేఖర్, ముమ్మిడి శివ, సాయిల స్వాతి, బొట్ట దుర్గారావు, బొట్ట లక్ష్మి, మల్లిపూడి నాగమణి, బొట్ట సత్యనారాయణలకు నోటీసులు జారీ అయ్యాయి.

## కాలువలో జారి పడి యువకుడి మృతి

వీరవల్లి ప్రసాద్ (పాత చిత్రం)

**కలిదిండి, న్యూస్‌టుడే:** ప్రమాదవశాత్తు కాలువలో పడి యువకుడు మృతి చెందినట్లు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు.. కోరుకొల్లుకు చెందిన వీరవల్లి ప్రసాద్(28) వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో ఆయన పొలం పనుల నిమిత్తం కాలువ దాటి వెళ్తూ ప్రమాదవశాత్తు జారి కాలువలో పడిపోయారు. సమీపంలో ఉన్న కొందరు గమనించి బయటకు తీసి ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీనిపై ప్రసాద్ తండ్రి నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

**ప్రమాదవశాత్తు కార్మికుడు.. విజయరాయి (పెదవేగి), న్యూస్‌టుడే:** పెదవేగి మండలం విజయరాయిలోని నూజివీడు సీడ్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న దుర్గేశ్(32) ఈ నెల 19న విధి నిర్వహణలో ఉండగా ప్రమాదవశాత్తు జారిపడటంతో రక్త గాయాలయ్యాయి. అతన్ని ఏలూరు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. దీనిపై ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.రామకోటేశ్వరరావు తెలిపారు.

**అనుమానాస్పద స్థితిలో వివాహిత.. జి.కొండేపాడు (తాడేపల్లిగూడెం పట్టణం), న్యూస్‌టుడే:** ఇంట్లో ఉరేసుకుని మహిళ మృతి చెందిన సంఘటన పెంటపాడు మండలం బి.కొండేపాడులో చోటు చేసుకుంది. పెంటపాడు ఎస్సై స్వామి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బిట్ర పూజ(21) భర్త వినోద్‌తో కలిసి జీవిస్తోంది. శుక్రవారం గదిలో ఉరేసుకుని మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గొల్లగూడెంలో వ్యభిచార ముఠా గుట్టు రట్టు

**ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే:** ద్వారకాతిరుమల మండలం గొల్లగూడెంలో వ్యభిచార గృహంపై పోలీసులు శుక్రవారం దాడి చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. పంచవ నాగమణి, ఆమె భర్త సునీల్ తమ ఇంటికి విటులను రప్పించి గుట్టుగా వ్యభిచారం నిర్వహిస్తున్నారు. సమాచారం అందుకున్న భీమడోలు సీఐ విల్సన్, ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ దాడి చేశారు. నిర్వాహకురాలితో పాటు ఇద్దరు విటులు, ఒక బాధితురాలిని అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకురాలిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధీర్ తెలిపారు. బాధితురాలికి కౌన్సెలింగ్ ఇచ్చి రక్షణ కల్పించినట్లు పేర్కొన్నారు.

## దేశాభివృద్ధి కోసం పని చేయాలి

**ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే:** ప్రతి కార్యకర్త దేశాభివృద్ధి కోసం పని చేయాలని భాజపా రాష్ట్ర కార్యదర్శి బొమ్మల దత్తు కోరారు. భాజపా జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్ ఆధ్వర్యంలో భాజపా నాయకులు, కార్యకర్తలకు శుక్రవారం దీనదయాల్ శిక్షణ తరగతులు నిర్వహించారు. సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ తరగతుల గురించి వివరించారు. ఈ సందర్భంగా దత్తు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ శిక్షణ తరగతులు సభ్యులకు ఎంతో దోహదపడతాయన్నారు. నాయకులు నిర్మల కిశోర్, మాలతీ రాణి, జిల్లా కన్వీనర్ గాది రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీశక్తి పురస్కారానికి ఎంపిక

కనకరత్నమాల

**ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే:** కస్తూర్బా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని భీమలాపురం గ్రామానికి చెందిన కొత్త కనకరత్నమాలను 2026 సంవత్సరానికి స్త్రీశక్తి పురస్కారానికి ఎంపిక చేసినట్లు సర్వోదయ మండలి ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఐయంకారి ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. గాంధేయ విధానాలు అనుసరిస్తూ మహిళా భ్యుదయానికి విశేష సేవలందించినందుకు ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 18న సర్వోదయ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సర్వోదయ మండలి ఆధ్వర్యంలో ఆమెకు పురస్కారం అందజేయనున్నట్లు తెలియజేశారు.

## 23న కౌలు రైతుల సమస్యలపై ధర్నా

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** కౌలు రైతుల సమస్యలపై ఈ నెల 23న ఏలూరులోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని ఏపీ రైతు, కౌలు రైతు సంఘం నాయకులు తెలిపారు. కైకరంలో శుక్రవారం బీడీ రామారావు వద్ద ధర్నాకి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కట్టా భాస్కరరావు, కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ అందించాలన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా కన్వీనర్ కర్ని అప్పారావు, కోకన్వీనర్ బి.రామచంద్రమూర్తి మాట్లాడుతూ కౌలు రైతుల రక్షణ కోసం నూతన చట్టాన్ని తీసుకురావాలని కోరారు. రైతు సంఘం సీనియర్ నాయకుడు గుత్తికొండ వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

### బ్రాయిలర్ ధరలు (కిలో రూ.ల్లో)

నెక్ బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.


### 92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వా నేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| కాలేజ్ స్టైల్ | సా॥ 5 - రా॥ 9 |
| EFM సరాగాలు | రా॥ 9 - రా॥ 11 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 11 - ఉ॥ 5 |

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175



### EENADU Classifieds

**BUSINESS SERVICES**

**బంగారం బ్యాంకులలో/** ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

**JOBS**

**ఆబిడ్స్ నందు** గల హోటల్ గీతాంజలి కొరకు రూమ్ బాయ్స్ మరియు హౌస్‌కీపింగ్ లేడీస్ కావలెను. సంప్రదించండి: 9908137666.

**హరేకృష్ణ హోంకేర్‌లో** వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ:18-20K ✆ 96404 68899, 96402 58899

**భీమవరంలోని శ్రీరాంపురం** ఏరియాలో ఇన్‌స్టామార్ట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. శాలరీ 18000+ EPFO+ ESI. ✆9885295999, 9885287999.

**FACULTY/ TEACHERS**

Wanted faculty Urgently Required Maths Faculty for IPE & JEE Mains. Contact: 86390 45758.

**REAL ESTATE**

**HOUSE FOR SALE**

**తాడేపల్లిగూడెం సుబ్బారావుపేట,** D.S. చెర్వు దగ్గర 1000 చ॥గ॥ స్థలంతో కూడిన ఇల్లు అమ్మబడును. ఉత్తరం, పడమర, తూర్పు రోడ్ కలదు. ✆ 97010 37775, 73966 22137.

**LAND FOR SALE**

**బొమ్మిడి గ్రామం,** ఉంగుటూరు మండలం, బాదంపూడి సమీపాన 4.5 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకం. Cont: 97010 37775, 73966 22137.

**PROPERTY FOR SALE**

**FOR SALE**

Sale of Commercial Property, on **26-02-2026,** having an extent of 2097.49 Sq.Mtrs or 2508.67 Sq.yds along with, buildings there on situate at Railway Station Road, Tadepalligudem, Andhra Pradesh. For further details call **Mr. Ramesh Kumar on 888 611 2124 and Mr. Sasikanth on 798 99 25473**

**TO LET**

**COMMERCIAL**

**భీమవరం బైపాస్** రోడ్‌లో SR కాలేజ్ ఎదురుగా ఉన్న బెంగళూరు బేకరి షాపు, గొడౌన్ మరియు ప్రక్క షాపు అద్దెకు కలవు. కాంటాక్ట్: 98495 34774.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

**నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర**

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.90 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS



**ఆంధ్రప్రదేశ్ నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్**
#55-17-2బి, 4వ అంతస్తు, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆటోనగర్, విజయవాడ-520 007.

Tender No: OPD/FFB AGENTS/TRANSPORT/157/2026 **CORRIGENDUM** Dated: 21-02-2026

**పామాయిల్ గెలల (FFB) సేకరణ మరియు రవాణా కొఱకు e-టెండరు ప్రకటన**

ఏ.పి. ఆయిల్ ఫెడ్ వారు నిర్దేశించిన ఏలూరు జిల్లా: 1. తాళ్లగోకవరం, 2. వేగివాడ-1, 3. వేగివాడ-2, 4. ముండూరు, 5. వేములపల్లి, 6. ములగలంపాడు, 7. భోగోలు, 8. ముడిచర్ల. కాకినాడ జిల్లా: 1. ఏలేశ్వరం 2. ప్రత్తిపాడు, 3. ఈస్ట్ లక్ష్మీపురం, 4. గోనాడ, 5. బపురువాక మరియు అదర్ ప్రాసెసింగ్ యూనిట్స్. 1. గోద్రేజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్, చింతంపల్లి, 2. నవభారత్ లిమిటెడ్, జంగారెడ్డిగూడెం-3, 3 ఎఫ్ ఆయిల్ ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎర్రనగూడెం, పామాయిల్ గెలల సేకరణ కేంద్రాలలో పామాయిల్ గెలలు సేకరణ మరియు రవాణా కొఱకు ఆసక్తి మరియు అనుభవం గల వారి నుండి e-టెండర్లను ఆహ్వానించుచున్నాము. ఈ e-టెండరు షెడ్యూల్సు https://www.apoilfed. com or www.NeML.in ద్వారా తేది. 23-02-2026 ఉదయం 10.30 నుండి డౌన్లోడ్ చేసుకోగలరు. టెండర్ల దరఖాస్తు విధానం మరియు చివరి తేది వివరాలు టెండరు షెడ్యూళ్ళలో పొందుపరచడమైనది. ఇతర వివరాలకు ఫోన్ నెం.లు 9866550051/9849901554 సంప్రదించగలరు. సం/- ఏ.పి. & మేనేజింగ్ డైరెక్టర్.



**తిరుమల తిరుపతి దేవస్థానములు - తిరుపతి** రెవిన్యూ సెక్షన్, తిరుపతి

Roc.No.REV 1-47022(32)/43/2025-Rev-TTD-TPT, dt: 20.02.2026

తిరుమల తిరుపతి దేవస్థానములకు సంబంధించిన వ్యవసాయ భూములు ఈ క్రింద తెలిపిన జిల్లాలయందు ఈ క్రింద తెలిపిన ప్రకారము 3 సంవత్సరములకు (డిసెంబర్ 2025 నుండి నవంబర్ 2028) లీజుకు ఇవ్వుటకు శ్రీ కార్యనిర్వహణాధికారి గారు, తిరుమల తిరుపతి దేవస్థానములు నిర్ణయించారు. వివరముల కొరకు తిరుమల తిరుపతి దేవస్థానములు అధికారిక వెబ్‌సైట్ https:www.tirumala.org లేదా ఫోన్ నెం.0877-2264246 పై సంప్రదించగలరు. టెండర్ సహిత వేలం ఈ క్రింద తెలిపిన తేదీల ప్రకారం ఉన్నవి.

1) నెల్లూరు జిల్లా - జలదంకి - తేది:09-03-2026 మధ్యాహ్నం 12.00 గం॥లకు, స్థలము: గ్రామ సచివాలయము, జలదంకి. 2) అనంతసాగరం - తేది:12-03-2026 మధ్యాహ్నం 12.00 గం॥లకు, స్థలము: గ్రామ సచివాలయము, అనంతసాగరం. 3) పల్నాడు జిల్లా - బోళ్లపల్లి గ్రామము - సరిగొండపాలెం మండలం - 12-03-2026న ఉదయం 11.00 గం॥లకు, స్థలము: గ్రామ సచివాలయము, బోళ్లపల్లి గ్రామము. 4) 24-03-2026న మాచవరము గ్రామము, మల్లవోలు మండలము నందు ఉదయం 11.00 గం॥లకు. 5) 25-03-2026న నకరికల్లు గ్రామము, గుల్లపల్లి మండలము నందు ఉదయం 11.00 గం॥లకు. 6) ఏలూరు జిల్లా - వెంకటాయపాలెం మండలము, నూజివీడు నందు 10-03-2026న 11.00 గం॥లకు. 7) ఎన్.టి.ఆర్ జిల్లా - 10-03-2026న వినన్నపేట గ్రామము నందు కొండపర్వ మండలము, ఎన్‌టిఆర్ జిల్లా నందు మధ్యాహ్నం 12.00 గం॥లకు. 8) కృష్ణ జిల్లా - 11-03-2026న ఆగిరిపల్లి గ్రామము, సగ్గురు మండలము, కృష్ణ జిల్లా నందు టెండర్లు కలవు.

TTD-40021/10/2025-PRO SEC (Adv.No.406), Dt: 20-02-2026. కార్యనిర్వహణాధికారి



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన అస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన అస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీత: మెస్సర్స్ సాయి బాలాజీ సర్జికల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీమతి యల్లపు మీనా, భర్త: భానుచంద్ర రావు, డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002. శ్రీమతి యల్లపు రమణి, భర్త : లేటు యల్లపు సత్యనారాయణ (శ్రీ యల్లపు సత్యనారాయణ గారి చట్టరీత్యా వారసురాలు), డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002. శ్రీ యల్లపు భాను చంద్ర, తండ్రి : లేటు యల్లపు సత్యనారాయణ (శ్రీ యల్లపు సత్యనారాయణ గారి చట్టరీత్యా వారసుడు), డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002. శ్రీమతి శంకరన్ దేవి ప్రవల్లిక, తండ్రి : లేటు యల్లపు సత్యనారాయణ, భర్త : శ్రీ శంకరన్ పద్మరావు, (శ్రీ యల్లపు సత్యనారాయణ గారి చట్టరీత్యా వారసురాలు), డి.నెం.24బి-1-7/9, స్పైసి డిలైట్ పైకి, పత్తేబాద మెయిన్ రోడ్డు, వినాయక గుడి దగ్గర, ఏలూరు టౌన్, పోలవరం సిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534002. డిమాండ్ నోటీసు తేది: 11-06-2024 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.10-06-2024 నాటికి రూ.57,92,835.36 పై + తేది.11.06.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.10-02-2026 నాటికి రూ.75,61,857/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

2 ... డిమాండ్ నోటీసు తేది: 11-06-2024 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.10-06-2024 నాటికి రూ.48,03,616.84 పై + తేది.11.06.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. ప్రస్తుత బకాయి మొత్తం: తేది.10-02-2026 నాటికి రూ.56,65,287/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

3 ... డిమాండ్ నోటీసు తేది: 11-06-2024 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.10-06-2024 నాటికి రూ.57,69,190.87 పై + తేది.11.06.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. ప్రస్తుత బకాయి మొత్తం: తేది.10-02-2026 నాటికి రూ.78,19,660/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

రిజర్వు ధర : రూ.1,45,00,000/- ధరావత్తు : రూ.14,50,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఇ-వేలం తేది : 11-03-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

గమనిక -1: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:10-02-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హోర్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction
జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ - 520002 మరియు బ్రాంచ్ ఆఫీస్ : నూజివీడు

**అనుబంధం - IV-A (రూల్ 8(6) r/w 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు తేది.26-03-2026న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

| ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు | తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు | డిమాండ్ నోటీసు తేది | అస్తి వివరాలు (వెంకట దుర్గ నాగ ప్రసాద్ వల్లగాని గారికి చెందినది) | ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇ.ఎం.డి) వివరాలు | వేలం జరిగే తేది & సమయం | సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది |
|---|---|---|---|---|---|---|
| 1. వెంకట దుర్గ నాగ ప్రసాద్ వల్లగాని, తండ్రి : నాగేంద్రరావు, డి.నెం.1-23, ... | చెల్లించాల్సిన మొత్తం రూ.35,46,506/- ... | 05-06-2023 ... 28-11-2025 ... 11-12-2025 | కృష్ణాజిల్లా, నూజివీడు సబ్ డిస్ట్రిక్ట్, ఆగిరిపల్లి రెవెన్యూ మండలం, చొప్పరమెట్ల గ్రామ పంచాయితీ ఏరియా, చొప్పరమెట్ల గ్రామం, ఆర్.ఎస్.నెం.59/5, సమీప డోర్ నెం.4-1 లోని ఎ.0.38 సెంట్లు లేదా 1839.2 చ॥గ॥లు లేదా 1537.791 చ॥మీ॥ల ... రిజర్వు ధర మొత్తం : రూ.41,38,000/- ... | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి | 26 మార్చి, 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ల వరకు | సిహెచ్. లక్ష్మీ నారాయణ, 8367466865. కె.సెహెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022-40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 24-03-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు |

ప్రదేశం : విజయవాడ, తేది : 20-02-2026 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హోర్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction
కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.22బి-13-8, 2వ అంతస్తు, వెంకట రామ పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002.

**అనుబంధం - IV-A (రూల్ 8(6) r/w 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

| ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు | తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు | డిమాండ్ నోటీసు తేది | అస్తి వివరాలు (కలగర శివ రామకృష్ణ ప్రసాద్ గారికి చెందినది) | ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇ.ఎం.డి) వివరాలు | వేలం జరిగే తేది & సమయం | సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది |
|---|---|---|---|---|---|---|
| 1. కలగర శివ రామకృష్ణ ప్రసాద్ ... 2. కలగర మృణాళిని ... ఏలూరు జిల్లా - 534001. | చెల్లించాల్సిన మొత్తం రూ.16,02,95,679/- ... ELRUBTF01270001 & ELRUBTF1205250001 | 11-02-2023 | ... రిజర్వు ధర మొత్తం : రూ.3,02,90,498/- ఇ.ఎం.డి : రూ.30,29,050/- బిడ్ పెంపుదల : రూ. 50,000/- ... 07-03-2026 ... | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి | 09 మార్చి, 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ల వరకు | ఆర్. పెద్దన్నా, సంప్రదించు నెం. 9652519891 కె.సెహెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022-40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 04-03-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు |

ప్రదేశం : ఏలూరు, తేది : 20-02-2026 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఏలూరు

• ఏలూరు • దెందులూరు • ఉంగుటూరు

## అమ్మవారికి బంగారు నేత్రాల సమర్పణ

**ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:** ఏలూరు పత్తేబాదలోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలోని నిరులఅల్లికి శుక్రవారం ఏలూరు నగరానికి చెందిన భక్తుడు యార్లగడ్డ సతీశ్ కుమార్ రూ.40 వేల విలువ చేసే రెండు బంగారు నేత్రాలను ఆలయ ఛైర్మన్ ప్రబ్బీ సత్యనారాయణమూర్తి, ధర్మకర్త పోలినాటి సత్తిరెడ్డి సమక్షంలో సమర్పించారు.

## అతిథి ఉపన్యాసం

**ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే:** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా స్థానిక సీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. తెలుగు భాష అమలు అనే అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ డిగ్రీ తెలుగు పాఠ్య ప్రణాళిక సంఘం ఛైర్మన్ ఎస్.గోపాలయ్య విచ్చేశారు. కరస్పాండెంట్ విష్ణుమోహన్, ప్రధానాచార్యుడు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## నవ సమాజ స్థాపనకు కృషి చేయండి

**ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే:** విద్యార్థులు నవ సమాజ స్థాపనకు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ అన్నారు. శుక్రవారం సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక సీఆర్‌ఆర్ మహిళా కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలు, పేదరికం, వివక్ష తొలగించి నవ సమాజ స్థాపనకు పౌరులను చైతన్యవంతం చేయడానికి ఇటువంటి సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాస్టర్ ట్రైనర్ పి.రత్నరాజు, మూడో పట్టణ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, కళాశాల ప్రధానాచార్యులు సరళ తదితరులు పాల్గొన్నారు.

### మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

| | | | |
|---|---|---|---|
| ఏలూరు అర్బన్: | 80085 74486 | ఏలూరు టూటౌన్: | 80085 74487 |
| దెందులూరు: | 80085 74535 | పెదపాడు, పెదవేగి: | 80085 74483 |
| భీమడోలు: | 80085 74527 | నిడమర్రు గ్రామీణం: | 97040 21765 |
| ఉంగుటూరు: | 94939 90333 | గణపవరం: | 99480 66777 |

**పెదపాడు, న్యూస్‌టుడే:** ? వట్లూరు హౌసింగ్‌బోర్డుకాలనీలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. రహదారిపై నడిచి వెళ్తున్నా వెంటపడి కరుస్తున్నాయి. - హౌసింగ్‌బోర్డుకాలనీ వాసులు

✔ వీధి కుక్కలను పట్టుకొని బయట ప్రాంతాల్లో విడిచిపెడతాం - మేకా శ్రీనివాస్, ఇన్‌ఛార్జి కార్యదర్శి, వట్లూరు పంచాయతీ

### వీధి దీపాలకు మరమ్మతులు

స్పందనకు వందనం

**ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే:** స్థానిక శాంతినగర్ 7వ రోడ్డులో పాడైపోయిన వీధి దీపాలకు మరమ్మతులు చేశారు. కొద్ది రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదంటూ స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలియజేయగా సమస్యను నగర పాలక కమిషనర్ భానుప్రతాప్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి మరమ్మతులు చేయించారు. సమస్యకు సత్వర పరిష్కారం లభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### కాలువలో తూడు తొలగింపు

**నిడమర్రు (గ్రామీణం), న్యూస్‌టుడే:** నిడమర్రు మండలం పత్తేపురంలోని పంట కాలువలో పేరుకుపోయిన చెత్తను అధికారులు ఎట్టకేలకు తొలగించారు. 'చెత్త పేరుకుపోయి... నీరు నిలిచిపోయి' శీర్షికన గత నెల 31న 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి ఎంపీడీవో విజయకుమారి స్పందించారు. ఆమె ఆదేశానుసారం పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు కాలువ పరిసరాలను శుభ్రం చేయించారు.

### పెట్టె మార్పు... సమస్య తీర్పు

**నిడమర్రు (గ్రామీణం), న్యూస్‌టుడే:** నిడమర్రు మండలం పత్తేపురం - నారాయణపురం రహదారిలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు ఫ్యూజ్ పెట్టెని అధికారులు మార్చారు. 'చేతికందే ఎత్తులో.. నిర్లక్ష్యం నిలువెత్తు' శీర్షికన ఈ నెల 7న 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి ఎలక్ట్రికల్ ఏఈ ప్రసాద్ స్పందించి పెట్టెను మార్పించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వేసవికి ముందే తాగునీటి కష్టాలు

### ఆందోళనలో నగర ప్రజలు

అడుగంటిందిలా..

**ఏలూరు (గ్రామీణ, న్యూస్‌టుడే:** వేసవి ప్రారంభానికి ముందే నగరంలో నీటి కష్టాలు మొదలయ్యాయి. సమ్మర్ స్టోరేజీ ట్యాంకును పూర్తిస్థాయిలో నింపకపోవడం, గోదావరి కాలువలో నీటి మట్టం తగ్గడం, ట్యాంకు బండ్ పనులు తదితర కారణాలతో ప్రజలకు సరిపడా నీరందడం లేదు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే వేసవిలో సమస్య ఎంత తీవ్రంగా ఉంటుందోనని నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- సమ్మర్ స్టోరేజీ ట్యాంకు సామర్థ్యం: 3 వేల మిలియన్ లీటర్లు
- ప్రైవేటు కుళాయిలు 43,700
- నగర జనాభా 2.75 లక్షలు
- కుటుంబాలు 90 వేలు

ఆశ్రం సమీపంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నుంచి ఏలూరు నగర ప్రజలకు తాగునీరు సరఫరా అవుతోంది. ప్రస్తుతం నీటి మట్టం అడుగంటి ఇసుక తిన్నెలు, మట్టి దిబ్బలు కనిపిస్తున్నాయి. దీనికితోడు గోదావరి కాలువలో నీటి మట్టం రెండు అడుగుల మేర ప్రవహిస్తోంది. దీంతో చెరువులోకి నీటిని తోడే మోటార్లకు పూర్తిస్థాయిలో నీరు అందక కొన్నింటితో మాత్రమే నీటిని తోడి నింపుతున్నారు. మొత్తం 15 మోటార్లు ఉండగా 150 హెచ్‌పీ మోటార్లు మూడే ఉన్నాయి. వాటిలో ఒకటి మాత్రమే నీటిని తోడుతోంది. గోదావరి కాలువ శివారున ఉన్న వరి పొలాలకు నీరందకపోవడంతో రైతులు కాలువలోని కొద్దిపాటి నీటిని ఇంజిన్లతో తోడేస్తున్నారు. ఏప్రిల్ నెలాఖరు వరకు సాగునీరు అవసరం. మోటార్లతో చెరువులోకి నీటిని తోడితే పంట పొలాలకు నీరు అందడంలేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నత్తనడకన మరమ్మతులు**

దశాబ్దంన్నర కిందట సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు ప్రారంభించారు. ఏడాది క్రితం ట్యాంక్ బండ్ మరమ్మతులకు గురైంది. అధికారుల సూచనల మేరకు యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక బండ్ నిర్మించి గతేడాది వేసవిలో ప్రజలకు తాగునీటిని సరఫరా చేశారు. బండ్ మరమ్మతుల పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. వచ్చే మార్చికి గానీ పూర్తయ్యే పరిస్థితులు కనిపించడం లేదు.

**పొదుపుగా వాడుకోండి**

నగర ప్రజలు తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి. వృథా చేయొద్దు. తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ప్రస్తుతానికి ఎలాంటి సమస్య లేదు.
- పవన్, రఫీ, ఏఈలు, ఏలూరు నగరపాలక సంస్థ

## కమనీయం శ్రీవారి కల్యాణం

**చేబ్రోలు (ఉంగుటూరు), న్యూస్‌టుడే:** చేబ్రోలులోని కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ 15వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అలివేలు మంగ, పద్మావతీ సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణం కనుల పండువగా సాగింది. కూసంపూడి మురళీకృష్ణశర్మ-దుర్గారాణి దంపతులు పీటలపై కూర్చొని క్రతువు జరిపించారు. తొలుత ఉత్సవ విగ్రహాలకు పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తె అలంకరణ చేశారు. కల్యాణం అనంతరం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సర్పంచి రాంబే లక్ష్మీ సునీత, కమిటీ సభ్యులు రాంబే రాజారావు, బొండాడ ప్రసాద్, మండెన ప్రకాశ్ పర్యవేక్షించారు.

## వైభవంగా ప్రతిష్ఠోత్సవాలు

**దెందులూరు, న్యూస్‌టుడే:** గోపన్నపాలెంలో నూతనంగా నిర్మించిన కోదండ రామచంద్రస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ, దోసపాడులోని అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. చింతమనేని నవ్య దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మహాన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

**గణపవరం, న్యూస్‌టుడే:** గణపవరంలోని మపేట వెంకయ్య వయ్యేరు కాలువ గట్టు ప్రాంగణంలోని అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. పల్లి శ్రీవెంకటేశ్వరరావు దంపతుల సౌజన్యంతో నిర్మించిన ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు శుక్రవారం దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పల్లి వెంకటేశ్వరరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయినాథుడి ఆలయ వార్షికోత్సవం

**గణపవరం, న్యూస్‌టుడే:** గణపవరంలోని సాయినాథుని ఆలయ 29వ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయం వద్ద నాదస్వరం, కాకడ హారతి, ఏకాదశ మహారుద్రాభిషేకం కార్యక్రమాలు చేబోలు నవీన్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద కోలాట భజన ప్రదర్శించారు. విశేష సంఖ్యలో భక్తులు సాయినాథుడ్ని దర్శించుకున్నారు.

## గ్రేడ్-4, 5 కార్యదర్శులకు శిక్షణ

అవగాహన కల్పిస్తున్న మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా ఉద్యోగోన్నతి పొందిన గ్రేడ్-4, 5 పంచాయతీ కార్యదర్శులకు జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం (డీపీఆర్సీ) సమన్వయకర్త ప్రసాదరావు ఆధ్వర్యంలో నారాయణపురం, ఉంగుటూరులో క్షేత్ర స్థాయిలో శుక్రవారం శిక్షణ ఇచ్చారు. పంచాయతీ పరిధిలో ఆక్రమణలు, కోర్టు కేసులు, పన్నుల వసూలు తదితర అంశాల నుంచి సంపద కేంద్రాల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లు జీడీ శ్రీనివాస్, సూర్యకుమార్, విజయ్ భాస్కర్, సుందర వెంకటేశ్ శిక్షణ ఇచ్చారు. తాడేపల్లిగూడెం, గణపవరం, కుక్కునూరు, ఉండి, దేవరపల్లి, తణుకు, కొవ్వూరు, ఉండ్రాజవరం, నిడదవోలు మండలాలకు చెందిన గ్రేడ్-4, 5 పంచాయతీ కార్యదర్శులు 127 మంది శిక్షణకు హాజరయ్యారు.

## సమ్మర్ స్టోరేజీ ట్యాంకు పరిశీలన

**ఏలూరు (గ్రామీణ, న్యూస్‌టుడే:** సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నుంచి నగర ప్రజలకు రోజుకు 30 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేస్తున్నామని ఏలూరు నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌ఎంఆర్ పెదబాబు తెలిపారు. ఆశ్రం సమీపంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకును పెదబాబు ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి కాలువలోంచి 50 ఎంఎల్‌డీ నీటిని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులోకి నింపి నగర ప్రజలకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఈఈ సురేంద్రబాబు, ఎలక్ట్రికల్ డీఈ నారాయణరావు, ఏఈ సాయి, పవన్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

**డైరీ ఆవిష్కరణ..** ఏలూరు (గ్రామీణ, న్యూస్‌టుడే: ఏపీ మున్సిపల్ పట్టణ ప్రణాళిక సాంకేతిక అధికారుల సంఘం ముద్రించిన 2026 సంవత్సరం డైరీని ఏలూరు నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌ఎంఆర్ పెదబాబు ఆవిష్కరించారు. కార్పొరేషన్ ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా ప్రజలు వ్యవహరించాలి

స్థానికులతో మాట్లాడుతున్న అధికారులు

**గణపవరం, న్యూస్‌టుడే:** కాశిపాడు చెరువు గట్టుపై ఆలయం నిర్మించేందుకు స్థానికులు సిద్ధం కావడంతో రెవెన్యూ, పోలీసు, మండల పరిషత్తు అధికారులు శుక్రవారం వారితో సమావేశం నిర్వహించారు. శుక్రవారం ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారనే సమాచారంతో ఎంపీడీవో సత్యనారాయణ, సీఐ రజినీకుమార్, రెవెన్యూ సిబ్బంది స్థానికులతో మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాలకనుగుణంగా ప్రజలు వ్యవహరించాలని అధికారులు సూచించారు.

## పాఠశాలల్లో మాతృభాషా దినోత్సవం

**నిడమర్రు, న్యూస్‌టుడే:** మాతృభాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ, పాటలు, పద్యాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పెదనింద్రకొలను ఉన్నత పాఠశాలలో విద్యార్థులు సంస్కృతంలో పరిశుభ్రత, పచ్చదనంపై వేసిన నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హెచ్‌ఎం సత్యేంద్ర కుమార్ రెడ్డి, సంస్కృతం, తెలుగు ఉపాధ్యాయులు కుమార్, మౌలాలీ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణపై అవగాహన

**ఏలూరు (గ్రామీణ, న్యూస్‌టుడే:** క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ మల్లికార్జున్ అన్నారు. ఉంగుటూరుమండలంలోని ఏలూరు పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ స్త్రీలకు గొంతు, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.

## విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ

**నిడమర్రు, న్యూస్‌టుడే:** పెదనింద్రకొలను కాలనీలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 30 మందికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని కోడే నాగలక్ష్మి మధ్యాహ్న భోజనం చేయడానికి వీలుగా శుక్రవారం స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు.

### గోడ నిర్మించండి..ప్రమాదం నివారించండి

ఏలూరు ఒకటో పట్టణంలోని సత్యనారాయణ పేట నుంచి వెన్నవల్లివారి పేట వైపు వెళ్లే దారి మధ్యలో పంట కాలువపై నిర్మించిన వంతెనపై రక్షణ గోడ పూర్తిగా కూలిపోయి ప్రమాదకరంగా మారింది. నిత్యం ఈ మార్గంలో వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రుల్లు అటువైపు వెళ్లాలంటే భయమేస్తోందని వాహనదారులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు నగరం**

### దారులు మారుతున్నాయి

నిడమర్రు మండలం పెదనింద్రకొలను పంచాయతీ పరిధిలోని హరిజన పేట, బీసీ కాలనీల రహదారులు రూపురేఖలు మారుతున్నాయి. 'ఈనాడు'లో పలుమార్లు వచ్చిన చిత్ర కథనాలకు పాలకులు, అధికారులు స్పందించారు. మెటల్ రోడ్డు నిర్మాణానికి రూ. 30 లక్షలు మంజూరు చేసి పనులు చేపట్టారు.
**- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

### చేతికందే ఎత్తులో ముప్పు.. కలగాలి కనువిప్పు

పెదవేగి మండలం రాట్నాలకుంటలోని అంగన్‌వాడీ కేంద్రం నం-152 వద్ద ప్రధాన రహదారి పక్కనే తక్కువ ఎత్తులో విద్యుత్తు పరివర్తకం ప్రమాదకరంగా ఉంది. దీంతో చిన్నారులు, వృద్ధులు, వాహనదారులు ప్రమాదాల బారిన పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి పరివర్తకాన్ని ఎత్తు ప్రదేశంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.
**- న్యూస్‌టుడే, పెదవేగి (పెదపాడు)**

### మలుపులో గొయ్యి.. చూసుకోకుంటే ప్రమాదమోయి

గతంలో మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పెదవేగి మండలం లక్ష్మీపురంలో పోలవరం కుడి కాలువ వంతెన పక్కన సిమెంట్ ఫ్లోరింగ్ కొట్టుకుపోయి భారీ గొయ్యి ఏర్పడింది. వాహనదారులు ఈ మార్గంలో రాకపోకలు సాగించే క్రమంలో ఏమాత్రం అజాగ్రత్తతో వాహనాలు నడిపినా గొయ్యిలో పడే ప్రమాదముంది.
**- న్యూస్‌టుడే, లక్ష్మీపురం(పెదవేగి)**

### నడక మార్గం.. అవస్థలమయం

వినాయకనగర్ సమీప పంట కాలువపై వంతెన మార్గం ప్రధాన రోడ్డు నడకదారిలో చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు పారబోస్తున్నారు. దీంతో బాటసారులు ఇబ్బందులు పడుతున్నారు. తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి బాటసారుల మార్గాన్ని అందుబాటులోకి తేవాలని నగరవాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు నగరం**

## లైంగిక వేధింపులు, చట్టాలపై శిక్షణ

**పెదవేగి, న్యూస్‌టుడే :** పిల్లలపై లైంగిక వేధింపులు-చట్టాలు అనే అంశంపై పెదవేగి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రి సైకాలజిస్ట్ కేసీహెచ్. వీర్రాజు, సామాజిక కార్యకర్త ఎన్.సురేంద్ర ట్రైనర్లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ.. పిల్లలపై జరిగే లైంగిక వేధింపులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. పిల్లలపై ఏవరైనా లైంగిక వేధింపులకు పాల్పడితే ఛైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098కు కాల్ చేసి తక్షణ సహాయం పొందాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలపై అవగాహన అవసరం

**పెదపాడు, న్యూస్‌టుడే :** బ్యాంకులు ప్రజలకు అందిస్తున్న సేవలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఇండియన్ బ్యాంక్ పెదపాడు శాఖ మేనేజర్ డి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. పెదపాడు ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి ధన్ యోజన లో భాగంగా పాఠశాల విద్యార్థులందరికీ జీరో బ్యాలెన్స్‌తో ఖాతాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం విద్యార్థులందరికీ ఏటీఎం కార్డులు అందజేస్తారని వివరించారు. ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# చిగురించిన ఆశలు

### యూనిట్ విలువ రూ.2.39 లక్షలకు పెంపు

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** తిండి, దుస్తులు తర్వాత మనిషికి మరో ప్రాథమిక అవసరం గూడు. తలదాచుకునేందుకు సొంత గూడు అంటూ ఒకటి ఉండాలనేది ప్రతి ఒక్కరూ కలలు కంటారు. అల్పాదాయ వర్గాలకు అది అందని వరమవుతోంది. ఈ నేపథ్యంలో సొంత స్థలం ఉన్న వారికి కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 గ్రామీణ్ పథకం ద్వారా చేపట్టే ఇళ్లకు అందించే ఆర్థిక సాయాన్ని రూ.1.80 లక్షల నుంచి రూ.2.39 లక్షలకు పెంచింది. ఈ మేరకు ఈనెల 11న జరిగిన మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. దీంతో ఉంగుటూరు నియోజకవర్గంలో 2,808 మందికి లబ్ధి చేకూరనుంది.

ఉంగుటూరు : పూర్తిస్థాయిలో నిర్మాణానికి నోచుకోని కాలనీ

| మండలం | అర్హులు |
|---|---|
| ఉంగుటూరు | 991 |
| భీమడోలు | 579 |
| నిడమర్రు | 431 |
| గణపవరం | 807 |

ఉంగుటూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వం పీఎంఏవై-1.0 కింద 7,036 ఇళ్లు మంజూరు చేసింది. చాలా కాలనీలు నిర్మాణయోగ్యంగా లేవు. దీంతో పనులు ప్రారంభించలేదు. కొన్ని చోట్ల కోర్టు కేసులున్నాయి. లక్ష్య సాధనలో భాగంగా ఇళ్లు నిర్మించుకోకుంటే ఇచ్చిన స్థలానికి సంబంధించిన పట్టాలు రద్దు చేస్తామన్న హెచ్చరికలతో నాలుగేళ్ల వ్యవధిలో అతికష్టం మీద 4,635 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించారు. మిగిలినవి పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు అదనపు సాయం అందించి ప్రోత్సహించింది.

**మొత్తం కేంద్ర ప్రభుత్వానిదే..** ఒక్కో ఇంటికి 1.80 లక్షలు మంజూరు చేశారు. వైకాపా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా అదనంగా ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు ఇవ్వగా ఉపాధిహామీ పథకం ద్వారా రూ.30 వేలు చెల్లించారు. దీంతో చాలా మంది డబ్బు సరిపోదని, అప్పులు పుట్టక నిర్మాణాలు చేపట్టలేదు. కొందరు మధ్యలోనే నిలిపేశారు. తాజాగా యూనిట్ విలువ రూ.2.39 లక్షలకు పెంచారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.95,400, రాష్ట్ర ప్రభుత్వం రూ.63,600, వీబీజీ రామ్‌జీ పథకం ద్వారా రూ.27 వేలు, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా రూ.12 వేలు చెల్లిస్తారు. దీనికి అదనంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకిచ్చే రుణంపై వడ్డీని ప్రభుత్వమే రాయితీగా చెల్లించనుంది. 'పెంచిన యూనిట్ విలువపై ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు విడుదల కావాల్సి ఉంది' అని జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీడీ సత్యనారాయణ తెలిపారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** చిన్ననింద్రకొలనులో కొత్తగా నిర్మిస్తున్న విద్యుత్తు ఉపకేంద్రం పనుల కోసం శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్తు శాఖ ఈఈ కేఎం అంబేడ్కర్ తెలిపారు. రాచూరు, రావులపర్రు, సీతారామపురంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని శుక్రవారం ఒక ప్రకటనలో చెప్పారు.

**పెదపాడు, న్యూస్‌టుడే :** పెదపాడు సెక్షన్ పరిధిలోని ఏపూరు విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల పనుల దృష్ట్యా ఈ నెల 21న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్తుశాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ కేఎం అంబేడ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాల రైతులు, వ్యాపారులు, విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## వినికిడి పరీక్షలతో లోపాల గుర్తింపు

**ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే:** పుట్టిన వెంటనే శిశువులకు వినికిడి పరీక్షలు చేయించడం వల్ల లోపాలు త్వరగా గుర్తించి తగిన చికిత్సతో సాధారణ స్థితికి తీసుకురావచ్చని సమగ్ర శిక్షా ఏపీసీ కె.పంకజ్‌కుమార్ అన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే స్టేట్ లెవెల్ కంటిన్యూ రిహ్యాబిలిటేషన్ ఎడ్యుకేషన్ (సీఆర్‌ఈ) కార్యక్రమాన్ని విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంచాలకులు బి.రామ్‌కుమార్, పంకజ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. డి.శ్రీనివాస్ కో ఆర్డినేటర్‌గా వ్యవహరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్పెషల్ ఎడ్యుకేటర్లు, నిపుణులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు ఫుట్‌బాల్స్ పంపిణీ

**పెదవేగి (పెదపాడు), న్యూస్‌టుడే :** పాఠశాలలకు ఫుట్‌బాల్ ఫర్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందజేసిన ఫుట్‌బాల్‌లను జిల్లాలోని 32 పాఠశాలలకు పంపిణీ చేసినట్లు పెదవేగిలోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రధానాచార్యులు డి.పరశురామ్ తెలిపారు. పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రతినిధులకు వాటిని అందజేసినట్లు తెలిపారు. ఎంఈవో-2 అరుణ్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆధార్ నవీకరించుకోవాలి

**భీమడోలు, న్యూస్‌టుడే:** విద్యార్థులు తమ ఆధార్ బయోమెట్రిక్‌ను నవీకరించుకోవాలని భీమడోలు మండల విద్యాశాఖాధికారి-2 ఎ.భాస్కర కుమార్ అన్నారు. భీమడోలు వెంకటేశ్వర కళాశాల, పూళ్లలోని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఆధార్ నమోదు శిబిరాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. 74 మంది విద్యార్థులు ఆధార్ బయోమెట్రిక్ నవీకరించుకున్నారన్నారు.

## ముందుకు సాగని పనులు.. జనానికి పాట్లు

**పెదవేగి (పెదపాడు), న్యూస్‌టుడే :** వేగివాడ నుంచి తాళ్లగోకవరం వెళ్లే జడ్పీ రహదారి దారుణంగా తయారైంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.96 లక్షలతో రహదారిని నిర్మించేందుకు పనులు చేపట్టారు. గుత్తేదారు రహదారిని నిర్మించేందుకు రాళ్లు పోసి తారు వేయకుండా వదిలేశారు. తొలుత బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు ముందుకు సాగలేదు. తారు వేయకపోవడంతో పోసిన రాళ్లు పైకి లేచాయి. వర్షాకాలంలో గుంతలు ఏర్పడి వాహనదారులకు చుక్కలు చూపించాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు పూర్తి చేస్తారని అందరూ భావించారు. తీరా చూస్తే రూ. 96 లక్షల నిధులు వెనక్కి వెళ్లిపోవడంతో గోతులు పడిన ఈ రహదారినే వాహనదారులు వినియోగించాల్సి వస్తోంది. ఇప్పటికైనా నిధులు కేటాయించి పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. దీనిపై ర.భ.శాఖ డీఈ శ్రీకర్ మాట్లాడుతూ మళ్లీ నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి నివేదిక పంపించామన్నారు.

రాళ్లు లేచి అధ్వానంగా తాళ్లగోకవరం రహదారి

## నాణ్యమైన శిరస్త్రాణాలు ధరించండి

**భీమడోలు, న్యూస్‌టుడే:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నిర్ణీత వేగ పరిమితిని పాటించడంతోపాటు నాణ్యమైన శిరస్త్రాణాలు ధరించాలని భీమడోలు ఎస్‌ఐ ఎస్‌కే.మదీనా బాషా అన్నారు. 216ఏ జాతీయ రహదారిపై భీమడోలు, కురెళ్లగూడెం గ్రామాల కూడళ్ల వద్ద ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ ధరించాల్సిన ఆవశ్యకత, రహదారి భద్రత ప్రమాణాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు చోదకులు ఫోను మాట్లాడటం ప్రమాదకరమన్నారు.

భీమడోలు రైల్వే గేటు వద్ద అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## వివక్షకు వ్యతిరేకంగా పోరాడుదాం

**ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే :** దేశంలో ఆర్థిక, సామాజిక, అసమానతలు, కుల, మత, వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డేగా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. స్థానిక ఆర్‌ఆర్‌పేట స్ఫూర్తిభవన్‌లో నగర కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించి సభలో వారు మాట్లాడారు. బండి వెంకటేశ్వరరావు, సుధారాణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.


### పత్రికా ప్రకటన

నా క్లయింటు చొప్పల రత్నరాజు (ఫోన్ నెం. 76750 50474) వారి తండ్రి చొప్పల వెంకట రత్నం గారి ఏలూరు శాంతినగర్‌లోని ఆస్తి తాలూకు క్రయ దస్తావేజు నెం. 1437/1990, మరియు క్రయ దస్తావేజు నెం. 4377/1990రులను వారు ది. 16-02-2026 తేదీన వారి ఇంటి నుండి శాంతినగర్ మెయిన్ రోడ్డుకు జిరాక్స్ కాపీలు తీయించు నిమిత్తం వెళుతుండగా మార్గమధ్యలో వారి బండి నుండి జారి పడిపోయినవి. కావునా సదరు దస్తావేజులు ఎవ్వరికైనా దొరికిన ఎడల నా క్లయింటుకు అందచేయవలసినదిగా కోరుచున్నాను. సదరు దస్తావేజును దుర్వినియోగపరచుటకు ప్రయత్నించిన వారు శిక్షార్హులు కాగలరు.

ఏలూరు సం/- కె.కృష్ణమాచార్యులు

20-2-2026 న్యాయవాది, ఏలూరు, ఫోన్: 94401 16456


(c) eenadu

# చింతలపూడి

•చింతలపూడి • పోలవరం

## సదుపాయాల మెరుగుకు కృషి

**బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో సదుపాయాల మెరుగుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఐటీడీఏ పీవో రాములు నాయక్ తెలిపారు. బుట్టాయగూడెం లంకాలపల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, దాతలు కలిసి ఏర్పాటు చేసిన సరస్వతీదేవి విగ్రహాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. పదో తరగతి విద్యార్థినులతో మాట్లాడి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఐటీడీఏ సీపీవో శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి విగ్రహానికి పూజలు చేస్తున్న పీవో రాములు నాయక్

## లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించండి

**చింతలపూడి, న్యూస్‌టుడే:** మార్చి 14న తేదీన నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌పై కక్షిదారులకు అవగాహన కల్పించాలని చింతలపూడి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్.మధుబాబు అన్నారు. పోలీసు, ఎక్సైజ్ అధికారులతో లోక్ అదాలత్ గురించి జడ్జి మధుబాబు కోర్టు సమావేశ మందిరంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో క్రిమినల్, చెక్‌బౌన్స్, సివిల్, మనోవర్తి తదితర కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. సమావేశంలో ఎక్సైజ్ సీఐ అశోక్, ఎస్సైలు పాల్గొన్నారు.

పోలీసు, ఎక్సైజ్ అధికారులతో మాట్లాడుతున్న జడ్జి మధుబాబు

## మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై ఆరా

**జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే:** జంగారెడ్డిగూడెం పట్టణంలోని సీతానగరం ఫౌండేషన్ ప్లస్ పాఠశాలలో శుక్రవారం విజిలెన్స్ కమిటీ సభ్యుడు వంటిపల్లి విజయకృష్ణ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల హాజరు, మెనూ, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య తదితర వివరాలను పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, బియ్యం దులపై ఆరా తీశారు. అలాగే రికార్డు ప్రకారం సరకు నిల్వ లేకపోవడాన్ని గుర్తించి ప్రధానోపాధ్యాయుడిని వివరణ అడిగారు. అనంతరం వంట సిబ్బందిని ఒక్కొక్కరిగా ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై శాఖాపరమైన చర్యలుంటాయని విజయకృష్ణ తెలిపారు.

## అమ్మ భాష.. కమ్మదనాల మూట

నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**కొయ్యలగూడెం గ్రామీణ, జంగారెడ్డిగూడెం, టి.నరసాపురం, న్యూస్‌టుడే:** అమ్మ భాష అంటే ఇష్టం లేనివారెవరు. పోటీ ప్రపంచం 'పేరు'తో ఆంగ్ల భాషను బలవంతంగా రుద్దుతుంటే చేసేది లేక పిల్లలు అమ్మ భాష మాధుర్యాన్ని కోల్పోతున్నారని తల్లిదండ్రులే ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కొందరు తమదైన శైలిలో తరగతి గదుల్లోనూ భాష పట్ల పిల్లలకు ఇష్టాన్ని కలిగిస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపుతున్నారు. అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం సందర్భంగా ఆ భాషాసేవకులు చేస్తున్న కృషిపై కథనం.

**పద్య పఠనంతో ధారణ శక్తి**

జయ్యవరగూడెనికి చెందిన మెట్ట నాగేశ్వరరావు వృత్తిరీత్యా తెలుగు ఉపాధ్యాయుడు. భాష పట్ల విద్యార్థులకు ఇష్టం కలిగేలా పద్యాలను రాగయుక్తంగా ఆలపిస్తూ పాఠం చెప్పడం ఈయన శైలి. పద్య పఠనంతో పిల్లల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఆయన చెబుతారు. రచయితగా మెట్ట మాణిక్యాలు, నాగన్సుడుల సవ్వడి, మనిషొక పద్యం, తదితర రచనలతోపాటు పలు కవితలు, కథలు రాశారు.

**వచన కవిత్వం** సినీ నటుడు చిరంజీవి నిర్వహిస్తున్న రక్తదాన, నేత్రదాన కార్యక్రమాలకు తన వచన కవిత్వంతో ప్రజల్లో ప్రచారం కల్పించేందుకు కృషి చేసిన రచయిత మరియు వెంకట నాగేశ్వరరావు స్వగ్రామం టి.నరసాపురం. ఆ కవితల సంకలనాన్ని చిరంజీవి ఆవిష్కరించడం విశేషం. 'చెమట చుక్కలు' కవితల సంకలనంలో కార్మికులు, కర్షకుల కష్టాలను, వారి అభ్యున్నతికి విద్య ఏ విధంగా దోహదపడుతుందో వివరించారు.



**కవితలతో బోధన** తరగతి గదిలో పిల్లలకు ఆసక్తి కలిగేలా ప్రాస పదాలు, చిన్నచిన్న కవితలతో పాఠాలు చెప్పడం జంగారెడ్డిగూడెనికి చెందిన తెలుగు ఉపాధ్యాయుడు బుర్రా ప్రసాద్ శైలి. జగన్నాథపురం జడ్పీ ఉన్నతపాఠశాలలో పని చేస్తున్న ఆయన జాతీయ ఉత్సవాలు, నో బ్యాగ్ డే వంటి సందర్భాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల్లో భాష పట్ల ఉత్సాహం రేకెత్తించేలా కృషి చేస్తున్నారు.



**సులభంగా అర్థమయ్యేందుకు..**

జంగారెడ్డిగూడెనికి చెందిన తిప్పాభొట్ల రామకృష్ణ పదవీవిరమణ తెలుగు, సంస్కృత భాషాసేవలో నిమగ్నమయ్యారు. అమ్మభాషలో చెబితే ఏ విషయమైనా పిల్లలకు సులభంగా అర్థమవుతుందని.. అందుకే తెలుగులో మాట్లాడించాలని, పద్యాలను చదివించాలని చెబుతారు. రచయితగా 17 కంజరి కథలను, రెండు బుర్ర కథలను రాశారు.



10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా.. జంగారెడ్డిగూడెం: 80085 74478 కొయ్యలగూడెం: 80085 74947 చింతలపూడి: 76759 19086

**చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే:** ? చింతలపూడి పట్టణంలో రద్దీని తగ్గించేందుకు శివారులో నిర్మించిన మినీ బైపాస్ నిరుపయోగంగా మారింది. -కృపానందం, స్థానికుడు

✔ భారీ వాహనాలను మినీ బైపాస్‌కు తరలించే విధంగా చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తాం. - సతీష్ కుమార్, ఎస్సై

**పోలవరం:** ? పోలవరం ప్రధాన రహదారిలో ఇటీవల నిర్మించిన డ్రైన్‌లో నీరు వెళ్లే మార్గం లేకపోవడంతో అక్కడే నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. దోమల బెడద ఎక్కువగా ఉంది. - ఎన్.రామారావు

✔ డ్రెయిన్ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. -గంగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, పోలవరం

**టి.నరసాపురం:** ? గ్రామంలో మురుగు నీరు పలుచోట్ల నిలిచి దుర్వాసన వస్తోంది. మరికొన్ని చోట్ల రహదారిపై ప్రవహిస్తోంది. -నాగేశ్వరరావు

✔ మురుగు నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటాం. -బాబు, పంచాయతీ కార్యదర్శి, తిరుమలదేవిపేట

**కామవరపుకోట:** ? ఆదివ్య పాఠశాల వద్ద, కాలనీకి వెళ్లే రోడ్డుపై మురుగు నీరు నిలిచి బురదగా మారుతుంది. వాహనదారులు జారి పడుతున్నారు. -ఎలీషా. కామవరపుకోట

? కొత్తూరు సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ఎదుట డ్రెయినేజిలో మురుగు నిలిచి దుర్వాసన వెలువడుతోంది. -కమల్, కొత్తూరు

✔ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతాం. -రవినాయక్, పంచాయతీ కార్యదర్శి

## శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

**ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే:** ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం సమకూరింది. హైదరాబాద్‌కు చెందిన మారెళ్ల వెంకట రమణ ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో శుక్రవారం జమ చేశారు. ఈ సందర్భంగా ఏఈవో దుర్గారావు దాతను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రాన్ని అందజేశారు.

దాతకు పత్రాన్ని అందజేస్తున్న ఏఈవో దుర్గారావు

**పాదయాత్రగా ద్వారకాతిరుమలకు..**

**టి.నరసాపురం, న్యూస్‌టుడే:** తెలంగాణా రాష్ట్రం దమ్మపేట నుంచి 40 మంది భక్తులు పాదయాత్రగా మండలంలోని మర్రిగూడెం, అప్పలరాజుగూడెం, బొర్రంపాలెం మీదుగా ద్వారకాతిరుమలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం ఉదయం బయలు దేరిన తాము శనివారం ఉదయానికి ద్వారకాతిరుమలలోని స్వామివారి ఆలయానికి చేరుకుంటామని తెలిపారు. వారికి పలు గ్రామాల్లో స్థానికులు అల్పాహారం అందజేశారు.

## చట్టాలపై అవగాహన అవసరం

**చింతలపూడి, న్యూస్‌టుడే:** చట్టాలపై విద్యార్థులు కనీస అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సతీష్ అన్నారు. పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల వినియోగం, పోక్సో తదితర అంశాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, దీన్ని దృష్టిలో పెట్టుకుని సోషల్ మీడియాను మితంగా వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయభారతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సై సతీష్

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

**జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** జంగారెడ్డిగూడెం మండలం వేగవరం 33కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని రామచర్లగూడెం ఫీడర్‌లో పనుల నిమిత్తం శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

**కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** కనకాద్రిపురం(ఆరిపాటి దిబ్బలు) ఉపకేంద్రం పరిధిలోని పొంగుటూరు, కన్నాయగూడెం గ్రామాల్లో శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు జంగారెడ్డిగూడెం విద్యుత్తు ఈఈ పి.అహ్మద్‌ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**కామవరపుకోట, న్యూస్‌టుడే:** అంకాలంపాడు విద్యుత్తు ఉపకేంద్రంలో శనివారం మరమ్మతులు జరగనున్న నేపథ్యంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరా నిలిపివేస్తామని జంగారెడ్డిగూడెం విద్యుత్తు ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు.

## పోస్టాఫీసులో ఆధార్ కేంద్రం ఏర్పాటు

**పోలవరం, న్యూస్‌టుడే:** ప్రజలకు అన్ని రకాల సేవలు అందించేందుకు శుక్రవారం పోలవరం పోస్టాఫీసు వద్ద పూర్తిస్థాయిలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు సబ్ పోస్ట్‌మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సిబ్బంది సేవలు అందిస్తారని చెప్పారు.

## బస్సు డిపో మంజూరు చేయాలి

**చింతలపూడి, న్యూస్‌టుడే:** చింతలపూడికి బస్సు డిపో మంజూరు చేయాలని కోరుతూ ఆర్టీసీ ఎండీ కృష్ణబాబును ఉండవల్లిలోని సచివాలయంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దున ఉన్న చింతలపూడి ప్రాంతానికి రాకపోకలు ఎక్కువగా ఉన్నా బస్సు సౌకర్యం సక్రమంగా లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. బస్సు డిపో ఆవశ్యకతను ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.

ఆర్టీసీ ఎండీకి వినతిపత్రం అందజేస్తున్న రోషన్ కుమార్

## చెరువు పనుల ప్రారంభం

**జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** 'ఐటీసీ-బంగారు భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులను అభివృద్ధి చేయడం అభినందనీయమని జడ్పీటీసీ సభ్యుడు పోల్నాటి బాబ్జీ, టుబాకో బోర్డు ఆర్ఎం జీవీఎల్‌కే ప్రసాద్ అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామంలోని ఊర చెరువు గట్టు బలోపేతం, అభివృద్ధి పనుల నిమిత్తం ఐటీసీ నిధులు రూ.6.50 లక్షలతో ఐటీసీ, బైఫ్ సంస్థల ఆధ్వర్యంలో భూమిభూజ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం పొగాకు వేలం నిర్వహణాధికారి శ్రీహరి, ఐటీసీ లీఫ్ మేనేజర్ ఎం.కొట్రేశీ, మార్కెటింగ్ మేనేజర్ పి.ప్రశాంత్ కుమార్ జోషి, బైఫ్ సంస్థ ఏపీపీఈ కుమారప్ప, ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ హరిప్రసాద్‌రావు, ప్రాజెక్టు ఇంజినీర్ వీరేంద్ర పాల్గొన్నారు.

పూజా కార్యక్రమంలో పాల్గొన్న బాబ్జీ, ప్రసాద్

## శిరస్త్రాణంపై అవగాహన తప్పనిసరి

**కుక్కునూరు, న్యూస్‌టుడే:** శిరస్త్రాణం ధరించకపోవటం వలన జరిగే ప్రమాదాలను వివరిస్తూ కుక్కునూరు పోలీసులు శుక్రవారం కుక్కునూరులో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఎస్సై రాజారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహదారులకు ఎటువంటి జరిమానా విధించకుండా వాటిని కొనిపించారు.

## ప్రత్యేక ప్రార్థనలు

**పోలవరం, న్యూస్‌టుడే:** రంజాన్ మాసం తొలి శుక్రవారం పురస్కరించుకుని పోలవరంలోని మసీదులో ముస్లింలు పెద్ద సంఖ్యలో నమాజ్‌లో పాల్గొన్నారు. అహల్ సున్నత్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో నమాజ్‌కు వీలుగా మసీదులో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముస్లింలు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేసి పరస్పరం రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## స్మార్ట్‌మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోండి

**వేలేరుపాడు(జీలుగుమిల్లి), న్యూస్‌టుడే:** ఇళ్లు, వ్యవసాయ బోర్లకు స్మార్ట్‌మీటర్ల బిగింపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని రైతు సంఘం జిల్లా సహాధ్యక్షుడు సిరిబత్తుల సీతారామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జీలుగుమిల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటులో భాగంగా అటు ఆన్‌లైన్, రీఛార్జి విధానం తెలియని అనేక మంది ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. సమావేశంలో తాళ్లూరి సూర్యారావు, సుంకవల్లి శేషగిరిరావు, యనమాటి నరసింహారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాతున్న సీతారామయ్య

## శ్మశానవాటిక అభివృద్ధికి రూ.20 లక్షలు

**కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** బయ్యనగూడెంలో శ్మశానవాటికలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల నిమిత్తం ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ సహకారంతో మంజూరైన ఉపాధిహామీ నిధులు రూ.20 లక్షలతో పనులు చేపట్టినట్లు తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు పారేపల్లి రామారావు తెలిపారు. ఈ మేరకు పనులను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పారేపల్లి నరేష్, మహేశ్, నరాల శ్రీను, భోగరాజు రమేష్, పగడాల వెంకటరత్నం పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు నెరవేర్చాలి

**కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని సీపీఐ మండల కార్యదర్శి టి.ఆంజనేయరాజు డిమాండ్ చేశారు. అంతర్జాతీయ సామాజిక న్యాయదినోత్సవం సందర్భంగా కొయ్యలగూడెంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో సీపీఐ అనుబంధ సంఘాల సభ్యులు రామకృష్ణ, దుర్గారావు, చిట్టిబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఎన్నిక

**కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) కొయ్యలగూడెం మండల కమిటీ అధ్యక్షుడిగా పులపాకుల దుర్గారావు, కార్యదర్శిగా శూలం వెంకటరమణ ఎన్నికైనట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు డి.శివకుమార్ శుక్రవారం తెలిపారు. కొయ్యలగూడెంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు సిద్ధు, కృష్ణ, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి స్పందన

**కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** కన్నాపురం జడ్పీ ఉన్నతపాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామంతోపాటు పరిసర ప్రాంతాల నుంచి 560 మంది శిబిరాన్ని సందర్శించి వైద్యసేవలను పొందారని నిర్వాహకులు వాసవీ ఫ్రెండ్స్ దీపావళి టీమ్ సభ్యులు తెలిపారు. ఏలూరు ఆశ్రం ఆసుపత్రికి చెందిన వైద్యులు రోగులను పరీక్షించారు.

## పునరావాస కాలనీలో తాగునీటి ఇక్కట్లు

**జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** పోలవరం ప్రాజెక్టు కోసం స్వగ్రామాలను వదిలి అధికారులు చూపించిన పునరావాసానికి తరలివచ్చిన నిర్వాసితులకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. వేలేరుపాడు, కుక్కునూరు, పోలవరం మండలాలకు చెందిన నిర్వాసితులకు జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి పంచాయతీ చల్లవారిగూడెం గ్రామంలో ఇళ్లు నిర్మించారు. సుమారు 600 మంది నిర్వాసిత కుటుంబాలు ఇక్కడకు వచ్చి నివాసముంటున్నాయి. వేలేరుపాడు మండలానికి సంబంధించి ఒక మంచినీటి ట్యాంకును మాత్రమే అధికారులు గతంలో నిర్మాణం చేపట్టగా..వాటి నుంచే కట్కూరు, కొయిదా, చిగురుమామిడి, నార్లవరం, శ్రీరామపురం, జగన్నాథపురం కాలనీలకు తాగునీరు అందుతోంది. గురువారం ఉదయం మోటారు మరమ్మతులకు గురికావడంతో రెండు రోజులుగా గుక్కెడు నీరు లేక నిర్వాసితులు అలమటిస్తున్నారు. అలాగే అంగన్వాడీ, ఫౌండేషన్ ప్లస్ పాఠశాల విద్యార్థులకు మంచినీటి అవసరాలకు ఈ ట్యాంకే ఆధారం.

**సొంత ఖర్చులతో..** మోటారు మరమ్మతులకు గురైన విషయాన్ని నిర్వాసితులు సంబంధిత అధికారులు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులకు చెప్పినా పట్టించుకోలేదు. చేసేదేమీ లేక స్వయంగా నిర్వాసితులు మోటారును మరమ్మతుల నిమిత్తం జంగారెడ్డిగూడెం తీసుకెళ్లారు. సుమారు రూ.8 వేల వరకు మోటారు మరమ్మతులకు ఖర్చవుతోందని మెకానిక్ చెప్పారు. దీంతో నిర్వాసితులు తమ సొంత ఖర్చులతో బాగుచేయిస్తున్నట్లు నిర్వాసిత కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం సాయంత్రానికి గానీ మోటారు మరమ్మతుల పని పూర్తికాదని.. ఈలోగా ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలని నిర్వాసితులు కోరుతున్నారు. ప్రస్తుతం సమీపంలోని పొలాల వద్ద బోరునీటిని తెచ్చుకుంటున్నారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు వేడుకుంటున్నారు.

బోర్ల నుంచి నీటిని తెచ్చుకుంటున్న నిర్వాసితులు

**మంచి నీరు సరఫరా చేస్తాం..** 'మోటారు బిగించే లోపు నిర్వాసితులకు మంచి నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటాం..' అని ఇన్‌ఛార్జి ఆర్డీవో ఐ.కిశోర్ తెలిపారు.

## దూసుకొచ్చిన మట్టిట్రాక్టర్

**రెండు కాళ్లకు తీవ్ర గాయాలు**

**కుక్కునూరు, న్యూస్‌టుడే:** శుక్రవారం కుక్కునూరు మండలం గణపవరం వద్ద ఓ గ్రావెల్ ట్రాక్టర్ ఒక ద్విచక్ర వాహనదారుడిపై నుంచి వెళ్లింది. అతని రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. ద్విచక్ర వాహనంపై వస్తున్న పాత బోనగిరి గ్రామానికి చెందిన నాగేశ్వరరావు మీదుగా ఓ ట్రాక్టరు దూసుకుపోయినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో అతని రెండు కాళ్ల పైనుంచి ట్రాక్టరు వెళ్లటంతో తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు తెలిపారు. దీనిపై తహసీల్దార్ రమేష్‌బాబు మాట్లాడుతూ ఎటువంటి ఫిర్యాదు రాలేదనీ, సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారమే తనకూ తెలిసిందన్నారు.

ఆస్పత్రిలో క్షతగాత్రుడు

**మట్టి మాఫియా అకృత్యాలు** మట్టి మాఫియా అకృత్యాలకు అడ్డు లేకుండా పోయింది. గణపవరం, ఇబ్రహీంపేటలో రోజూ గ్రావెల్ తోలకాలు జరుగుతుంటాయి. ఇక్కడ వేల సంఖ్యలో విస్తరించిన జామాయిల్ క్లోనల్ నర్సరీలు, ఇసుక ర్యాంపునకు రహదారి నిర్మాణం కోసం గ్రావెల్ తరలిస్తుంటారు. ఇక్కడ రెవెన్యూ, అటవీ భూముల నుంచి యథేచ్ఛగా తోలకాలు జరుగుతున్నా.. ఎవ్వరూ ప్రశ్నించరు. పత్రికల్లో వస్తే అది అసైన్డ్ భూమి అని, పొలం చదును కోసం భూయజమానే తవ్వకాలు జరుపుకుంటున్నారంటూ పంచనామా నివేదికలు పంపుతుంటారు. దీంతో పైఅధికారులు కూడా మాట్లాడరు. ఇలా ప్రతిరోజు వేల క్యూబిక్ మీటర్ల గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తుంటారు. ఎక్కువ ట్రిప్పులు పడితే ఎక్కువ డబ్బులు వస్తాయనే ఆలోచనతో డ్రైవర్లు విపరీతమైన వేగంతో ట్రాక్టర్లు నడుపుతుంటారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ ఉదంతం చోటుచేసుకుంది.

## మహిళా మార్టుపై విచారణ చేయండి

**చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే:** చింతలపూడిలోని మహిళా మార్టుపై విచారణ చేయాలంటూ వీవోఏలు తహసీల్దార్ ప్రమద్వారాకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాషిణి మాట్లాడుతూ సుమారు రూ.48 లక్షలతో ప్రారంభమైన మహిళా మార్టుకు వచ్చిన లాభాల్లో వాటాలిస్తామని అధికారులు చెప్పారని, ప్రస్తుతం రూ.4 లక్షల విలువైన సరకులు మాత్రమే మార్టులో ఉన్నాయని తెలిపారు. లాభాలపై ఎలాంటి సమచారం ఇవ్వడంలేదన్నారు. కార్యక్రమంలో వీవోఏల సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## భూలక్ష్మీదేవి ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం

**వేలేరుపాడు(జీలుగుమిల్లి), న్యూస్‌టుడే:** జీలుగుమిల్లి మండలం దర్భగూడెంలోని ప్రధాన రహదారి పక్కనున్న భూలక్ష్మీదేవి ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఉదయం నుంచే వేదపండితులతో హోమాలు, అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ నెల 24 వరకు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



## పంటుల తొలగింపు

**పోలవరం, న్యూస్‌టుడే** :డెల్టా సాగు నీటి అవసరాల కోసం దిగువకు గోదారమ్మ పరుగులు తీస్తోంది. పట్టిసీమ ఉత్సవాల కోసం గోదావరిపై భక్తులు రాకపోకల కోసం ఏర్పాటు చేసిన పంటులు గురువారం సాయంత్రం తొలగించడంతో నీరు మరింత వేగంగా వెళ్తోంది. ఉత్సవాల కోసం నీటిని నిలిపివేయడంతో డెల్టా ప్రాంతంలోని కాలువల్లో నీటి ఎద్దడి నెలకొని రైతులు ఆందోళన చెందడంతో గోదావరిపై అడ్డంకులు తొలగించి త్వరితగతిన నీరు చేరేవిధంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా పట్టిసీమ వద్ద ఏర్పాటు చేసిన పంటులు తొలగించారు.

## పిల్లల ప్రవర్తన నిత్యం గమనించాలి

**పోలవరం, న్యూస్‌టుడే:** తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పిల్లల ప్రవర్తన గమనిస్తూ సరియైన మార్గనిర్దేశం చేయడం ఎంతో ముఖ్యమని సైకాలజిస్టు హిమబిందు అన్నారు. పోలవరంలోని వెలుగు కార్యాలయంలో 'ఆడపిల్లలపై లైంగిక దాడుల నివారణ'పై మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్వాడీ, ఆరోగ్య, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల సిబ్బంది, సోషల్ వర్కర్‌లు, మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై పవన్‌కుమార్ మాట్లాడుతూ ఆడపిల్లలు, మహిళలను వేధించే వారిపై చట్టాలు కఠినంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసబాబు, వింజరం పీహెచ్‌సీ వైద్యాధికారి వాసు తదితరులు పాల్గొన్నారు.

## చీమల మందు తాగిన బాలిక

**పోలవరం, న్యూస్‌టుడే:** మండలంలోని ఎల్ఎన్డీపేట గ్రామంలో తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లడంతో ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలిక శుక్రవారం చీమల మందు తాగింది. పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు చూసి వెంటనే స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వెళ్లారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసి పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు.

## పారిశుద్ధ్యం.. అస్తవ్యస్తం

**తాడువాయి (జంగారెడ్డిగూడెం (గ్రామీణ), న్యూస్‌టుడే:** గ్రామాల్లో చెత్త నిల్వలు లేకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతుంటే జంగారెడ్డిగూడెం మండలంలోని పలు గ్రామాలు పారిశుద్ధ్యానికి ఆమడ దూరంగా ఉన్నాయి. మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో కొన్నింటికి మౌలిక వసతులు కరవయ్యాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా మేజర్ పంచాయతీలైన తాడువాయి, లక్కవరంతో పాటు శ్రీనివాసపురం, నాగులగూడెం, ఏ.పోలవరం, పేరంపేట, పుట్లగట్లగూడెం, దేవులపల్లి తదితర గ్రామాల్లో మురుగు కాలువలను సకాలంలో శుభ్రం చేయకపోవడంతోపాటు చెత్త రహదారులపైనే వేస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు.

లక్కవరంలో రహదారి పక్కనే పేరుకుపోయిన చెత్త

**దోమల సమస్య..** కచ్చా డ్రెయిన్లలో పూడిక తీయక పోవడంతో ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని కాలనీ వాసులు వాపోతున్నారు. అలాగే పందులు, కుక్కల సంచారం అధికం కావడంతో పాటు దోమల సమస్య వేధిస్తోందని చెబుతున్నారు. గృహాల వద్ద నీరు ఖాళీ స్థలాల్లో చేరి మురుగు కూపాలుగా మారి ఆరోగ్యానికి హాని కలిగించే వాతావరణం నెలకొని వ్యాధుల బారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇదే విధంగా తాడువాయి పంచాయతీ పరిధి చల్లవారిగూడెం గ్రామ శివారులోని పునరావాస కాలనీ నుంచి చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదని నిర్వాసితులు ఆరోపిస్తున్నారు. ఖాళీ స్థలాల్లో వ్యర్థాలను పడేయడంతో కుక్కలు వాటిని ఇళ్ల మధ్యకు లాక్కొచ్చి పడేస్తున్నాయని వాపోతున్నారు.

**చర్యలు తీసుకుంటాం..** 'మురుగు కాలువలు పూడిక తీయిస్తాం. కాలనీల్లో చెత్త తరలించేలా చర్యలు తీసుకుంటాం' అని ఎంపీడీవో కేజియా ప్రసాద్ తెలిపారు.

## జూద స్థావరంపై దాడి

**ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే:** ద్వారకాతిరుమల మండలం సూర్యచంద్రరావుపేటలో జూదస్థావరంపై పోలీసులు శుక్రవారం దాడి చేశారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రూ.34,760 స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన మరో వ్యక్తులు సహ మొత్తం నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధీర్ తెలిపారు.

**కోడి పందేల శిబిరంపై..**

**టి.నరసాపురం, న్యూస్‌టుడే:** మధ్యాహ్నపువారిగూడెంలో కోడిపందేల శిబిరంపై పోలీసులు శుక్రవారం దాడి చేశారు. నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.48 వేల నగదు, ఒక కోడిపుంజు, ఒక కోడి కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎం.జయబాబు తెలిపారు.

## నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

**వేలేరుపాడు(జీలుగుమిల్లి), న్యూస్‌టుడే:** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని ప్రభుత్వ డైట్ కళాశాల మానిటరింగ్ అధికారి వై.స్వరాజ్య శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మండలంలోని ములగలంపల్లి, మడకంవారిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించారు. 75 రోజుల ప్రణాళిక పరిశీలనలో భాగంగా లక్ష్యపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు.

మాట్లాడుతున్న స్వరాజ్య శ్రీనివాస్

**ప్రణాళికాబద్ధంగా చదవించండి..** వంద రోజుల ప్రణాళికలో భాగంగా పదో తరగతి విద్యార్థులను ప్రణాళికాబద్ధంగా చదవించి మంచి ఫలితాలు సాధించేలా చూడాలని డీఈవో [illegible] ఉపాధ్యాయులకు సూచించారు. ఈ మేరకు జీలుగుమిల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.

**బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:** పదో తరగతి విద్యార్థులు తుది పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా సిద్ధం కావాలని కొయ్యలగూడెం ప్రభుత్వ డైట్ కళాశాల అధ్యాపకులు [illegible] సూచించారు. బుట్టాయగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక అమలును పరిశీలించారు.

**వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ అవసరం..**

**కుక్కునూరు, న్యూస్‌టుడే:** పదో తరగతి విద్యార్థుల్లో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని [illegible] శుక్రవారం కుక్కునూరు మండలంలోని ఉన్నత పాఠశాలల్లో పది విద్యార్థులను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం రామసింగారం పాఠశాలలో నిర్వహిస్తున్న జీఎస్ఎల్ఎమ్ కార్యక్రమం పరిశీలించారు.

దేవదాయ - ధర్మదాయ శాఖ
శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం
గురవాయిగూడెం గ్రామం, జంగారెడ్డిగూడెం మండలం.
ఏలూరు జిల్లా, ఫోన్ 9491000677

ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు 1. దేవస్థానమునకు పెయింటింగ్ వేయుటకు రూ. 32.80 లక్షలు, 2. దేవస్థానం నందు ఎగ్జిటలు వరకు CC Drain నిర్మించుటకు రూ. 25.00 లక్షలకు e-procurement టెండర్లు కోరబడినవి. ఇతర వివరములకు వెబ్ సైట్ www.apeprocurement.gov.in నందు చూడగలరు.
శ్రీ స్వామి వారి సేవలో..
సం/- R.V.చందన
సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి

నూజివీడు
• నూజివీడు • కైకలూరు

## ఖైదీల మధ్య కుల వివక్ష ఉందా అంటూ జడ్జి ఆరా

మాట్లాడుతున్న న్యాయమూర్తి నాగ శైలజ, పక్కన అధికారులు

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** జైలు ఖైదీల మధ్య కుల వివక్ష ఏమైనా ఉందా అని ఏ.నాగ శైలజ 15వ అదనపు జిల్లా న్యాయమూర్తి నాగ శైలజ ఆరా తీశారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు నూజివీడు సబ్ జైలును శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా నాగ శైలజ మాట్లాడుతూ ఖైదీలకు అవసరమైన న్యాయ సహాయం గురించి ఆరా తీశారు. ఆహారం తదితరాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదనపు జైలర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో లక్ష్మీనారాయణ, ఏఎస్పీ శ్రీనివాసరావు, సీఐ రామకృష్ణ, రవికిరణ్ సింగ్, సబ్ జైలర్ జి.ప్రసాద్, డా.కె.గంగాధర్ కుమార్, డా. పూజిత తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు 16 టన్నుల కూరగాయల వితరణ

పూజల్లో జగదీశ్, వాసు, రఘు, రామకృష్ణ తదితరులు

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు నూజివీడు భక్త సమాజం ఆధ్వర్యంలో 16 టన్నుల కూరగాయలు వితరణగా అందించారు. శుక్రవారం నూజివీడు వెంకటాచల స్వామి దేవస్థానం వద్ద నుంచి వాడపల్లికి 4 టన్నులు, ద్వారకా తిరుమలకు 4 టన్నులు, విజయవాడ కనకదుర్గమ్మ గుడికి 8 టన్నులు పంపించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నూజివీడు పట్టణ, మండల, ముసునూరు మండల అధ్యక్షులు జగదీశ్, వాసు, రఘు, తుక్కులూరు పీఏసీఎస్ అధ్యక్షుడు గొగినేని రామకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

| | |
|---|---|
| నూజివీడు: 80085 74698 | ఆగిరిపల్లి: 9121229090 |
| ముసునూరు: 93983 81268 | చాట్రాయి: 8008574700 |
| కైకలూరు: 73060 88555 | మండవల్లి: 8006099008 |
| కలిదిండి: 90594 84862 | ముదినేపల్లి: 8008574693 |

**వీధి దీపాలకు మరమ్మతులు ముసునూరు, న్యూస్‌టుడే:** ముసునూరు మండలం గోపవరంలోని గత కొంతకాలం నుంచి వీధి దీపాలు వెలగక రాత్రిపూట ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానికుడు రాంబాబు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి అరేపల్లి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వీధి దీపాలకు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించారు.

విద్యార్థులతో రఘురామకృష్ణ రాజు తదితరులు

## కాబోయే రాజకీయ నాయకులు మీరే: డిప్యూటీ స్పీకర్

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** నేటి విద్యార్థులే రేపటి రాజకీయ నాయకులని.. మంచి విద్యను అభ్యసించి ఉన్నతులుగా ఎదగాలని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు అన్నారు. శుక్రవారం నూజివీడులోని వివిధ పాఠశాలల నుంచి పలువురు విద్యార్థులు ఏపీ అసెంబ్లీని వెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సరదాగా కొద్దిసేపు మాట్లాడి ఉత్సాహపరిచారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులతో ముచ్చటించి కొలువు పార్కొంటు, సభలో విద్యార్థుల ఆకాంక్షలు తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

# అతివల ఇంట.. అక్షర వెలుగులు

**నూజివీడు, న్యూస్‌టుడే:** గ్రామీణ ప్రాంత మహిళల్లో నిరక్షరాస్యులైన వారిని అక్షరాస్యులుగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం అడుగులేసింది. అక్షరాంధ్ర పేరిట వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ(వెలుగు) సహకారంతో అతివలకు చదువు

తరగతులకు హాజరవుతున్న వారి వివరాలు

| మండలం | వాలంటీర్లు | అభ్యాసులు |
|---|---|---|
| నూజివీడు | 240 | 2400 |
| ఆగిరిపల్లి | 240 | 2400 |
| ముసునూరు | 240 | 2398 |
| చాట్రాయి | 240 | 2359 |

### అక్షరాంధ్రతో చదవడం.. రాయడం నేర్చుకుంటూ..

నేర్పిస్తోంది. గతేడాది సెప్టెంబర్ 8 నుంచి తరగతులు ప్రారంభించగా ఇప్పటివరకు మహిళలు చదవడం, రాయడం, లెక్కించడం వంటి అంశాలపై పూర్తి స్థాయిలో పట్టు సాధిస్తున్నారు. ఈ బాధ్యతలను గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాలు, వీవోఏలకు అప్పగించగా వీరు స్వచ్ఛందంగా తమ పరిధిలోని నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించారు.

### బస్సులపై పేర్లు చదువుతున్నా...

గతంలో వేరే గ్రామం వెళ్లాలంటే బస్సు పేరు చదవడం ఇబ్బందిగా ఉండేది. అక్షరాంధ్ర తరగతులకు హాజరు కావడం వల్ల ఇప్పుడిప్పుడే బస్సు పేర్లు చదవగలుగుతున్నాను. తరగతులకు వెళ్లడం ఎంతగానో ఉపయోగపడింది. -కె.సుశీల, ఆగిరిపల్లి

### పది మందికి.. ఒక వాలంటీర్..

10 మంది మహిళలకు ఒక వాలంటీర్‌తో 100 గంటల పాటు తరగతులు నిర్వహిస్తున్నారు. వీరికి అక్షరాంధ్ర పేరుతో పాఠ్య పుస్తకాలు అందజేశారు. సులభమైన రీతిలో బొమ్మలతో కూడిన చిత్రాలను, వాటి ఎదురుగా వస్తువుల పదాలను కల్పించి ఆధునిక రీతిలో అక్షర జ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు. పాఠాలు విన్నవారి సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు ఈ నెల 28న ముందస్తు పరీక్షను (ప్రీఫైనల్) నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

### లెక్కలు కట్టగలుగుతున్నా..

చదువుకోక పోవడం వల్ల లెక్కలు కట్టడం ఇబ్బందిగా ఉండేది. అక్షరాంధ్రలో చదువు నేర్చుకుని అంకెలు గుర్తు పట్టి స్వయం సహాయక సంఘంలోని నా పొదుపు, అప్పు తెలుసుకోగలుగుతున్నాను. - కె.అన్నపూర్ణ, ఆగిరిపల్లి

### లక్ష్యాలు సాధిస్తున్నాం..

సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ప్రభుత్వ లక్ష్యం. మహిళలు చక్కగా నేర్చుకుంటున్నారు. అక్షరాలు కూడబలుక్కుని చదవగలుగుతున్నారు. అక్షరాంధ్రతో అనుకున్న లక్ష్యాలను సాధిస్తున్నాం. మార్చి 29న ఫైనల్ పరీక్ష నిర్వహిస్తారు. - దయాల రాజశేఖర్, ఏపీఎం, డీఆర్‌డీఏ

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**ముసునూరు, న్యూస్‌టుడే:** ముసునూరు మండలం కాట్రేనిపాడు ఉప కేంద్రంలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్తు ఏఈ గౌరునాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయానికి ఉదయం 4 నుంచి ఎనిమిది గంటల వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు సరఫరా ఉంటుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రం మార్పు

**ముసునూరు, న్యూస్‌టుడే:** చిన్నారులకు విద్యా బుద్ధులు నేర్పి.. గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలు ప్రమాదకరంగా మారాయి. దీనిపై ఈ నెల 18న 'ఈనాడు'లో 'శిథిలావస్థలో.. చిన్నారుల బడి' శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఐసీడీఎస్ అధికారులు చిన్నారులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్ర భవనానికి మరమ్మతులు పూర్తయ్యేవరకు శుక్రవారం గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు కేంద్రాన్ని మార్పించినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి తెలిపారు.

## విలువలతో కూడిన విద్య బోధించాలి

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విధిగా ప్రతి అంశాన్ని క్షుణ్నంగా పరిశీలించి విద్యార్థులకు విలువలతో కూడిన బోధన అందించాలని నూజివీడు ఎంఈవో-2 సంగెపు జమలయ్య తెలిపారు. శుక్రవారం నూజివీడులోని అప్పారావుపేట పాఠశాలను ఆయన సందర్శించారు. మధ్యాహ్న భోజనం తయారీ, మరుగుదొడ్ల నిర్వహణ, పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న రికార్డులు తదితరాలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.

## 22న ఉప ఆలయాల శిఖర ప్రతిష్ఠ

**కలిదిండి, న్యూస్‌టుడే:** కోట కలిదిండిలోని పార్వతీ సమేత రాజలింగేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మించిన ఉప ఆలయాల శిఖర ప్రతిష్ఠ ఈ నెల 22న ఉదయం 11.50 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

## తాగునీటికి ఇబ్బంది రానీయొద్దు: కామినేని

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

**కైకలూరు, న్యూస్‌టుడే:** వేసవి సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. ఆయన స్థానిక (ట్రావెలర్స్) బంగ్లాలో శుక్రవారం జలవనరులు, డ్రెయినేజీ, రెవెన్యూ, పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కైకలూరు నియోజకవర్గానికి ఈ నెల 26 వరకు పంట కాలువలకు నీరు విడుదల చేస్తామని తెలిపారు. నీరు తక్కువగా ఉన్న కైకలూరు, కలిదిండి పంచాయతీ తాగు నీటి చెరువులను పూర్తి స్థాయిలో నింపాలని సూచించారు. తదుపరి వంతుల్లో నీరు వచ్చే సమయంలో అన్ని శాఖలు సమన్వయంతో గ్రామాలకు నీరు అందించేలా చూడాలన్నారు. ఎక్కడైనా ఆక్వా చెరువులకు నీరు మళ్లిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో తహసీల్దార్ రామకృష్ణారావు, జలవనరులు, డ్రెయినేజీ శాఖల డీఈలు రామకృష్ణ, శిరీష, నాయకులు పాల్గొన్నారు.

సహాయ నిధి చెక్కుల పంపిణీ.. కైకలూరు (ట్రావెలర్స్) బంగ్లాలో వైద్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న 11 మంది లబ్ధిదారులకు రూ.5,93,915 చెక్కులను కూటమి నాయకులతో కలిసి కామినేని అందించారు.

## విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి షేక్ పెద్దబాబు

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి షేక్ పెద్దబాబు తెలిపారు. శుక్రవారం మెటాస్ కళాశాలలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వం విద్యాహక్కు చట్టం తీసుకువచ్చిందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలతో అనేక నష్టాలు ఉంటాయని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. సీనియర్ న్యాయవాది ఎస్.కె. ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన బలోపేతానికి కృషి: జయమంగళ

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వెంకటరమణ

**కైకలూరు, న్యూస్‌టుడే:** గ్రామ స్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు క్రియాశీలక సభ్యత్వ నమోదును చేయాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలతో ఆయన స్థానిక కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 26 నుంచి జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించి.. పార్టీ సిద్ధాంతాలు, కార్యకర్తలకు అందించే భరోసాపై అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గంలోనే అధికంగా సభ్యత్వాలు నమోదు చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఇందులో నాయకులు లీలా కనకదుర్గ, మీనాకుమారి, నాగమల్లేశ్వరరావు, ఏఎన్ బాబు, రామాంజనేయులు, నానాజీ, నందకిశోర్, శాస్త్రి, శివబాబు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ జలాలను విడుదల చేయించాలి

మంత్రి నిమ్మల రామానాయుడికి వినతి పత్రం ఇస్తున్న ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ తదితరులు

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగు చేసిన ఆరుతడి పంటలను రక్షించాలని ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోటా వీరబాబు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని శుక్రవారం అమరావతిలోని మంత్రి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. వైస్ ఛైర్మన్ ఏపీ గోపాలకృష్ణ, డీసీ ఛైర్మన్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ మూడో జోన్‌లో ఉన్న కృష్ణా, ఏలూరు జిల్లా పరిధిలో 80 వేల ఎకరాల్లో మొక్కజొన్న, మిర్చి తదితర ఆరుతడి పంటలు ఈ సాగర్ జలాల పైన ఆధారపడి ఉన్నాయని తెలిపారు. కృష్ణా నది యాజమాన్య బోర్డు ఉత్తర్వులు ఉన్నప్పటికి నీటిని విడుదల చేయకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని మంత్రి తెలంగాణ జలవనరుల శాఖ అధికారులతో మాట్లాడి సాగర్ జలాలను విడుదల చేయాలని కోరారు. డీసీ ఛైర్మన్లు ఆర్.బాలకృష్ణ, జి.ప్రసాద్, కె.కోటేశ్వరరావు, సీహెచ్ సుభాష్, ఇ.గోపాలరావు, ఆర్.చంద్రశేఖర్, ఇ.శోభన్‌బాబు, కె.హనుమంతరావు, యు.వెంకటస్వామి, డి.సత్యనారాయణ, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రజకుల ఆత్మీయ సమావేశానికి ఏర్పాట్లు

స్థలం పరిశీలిస్తున్న ప్రకాశరావు, మాజీ ఎమ్మెల్సీ రామారావు

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** నూజివీడులోని రాజీవ్ సర్కిల్ వద్ద నియోజకవర్గ స్థాయిలో రజకుల ఆత్మీయ మహాసభను ఈ నెల 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ డి.రామారావు తెలిపారు. శుక్రవారం మంత్రి పార్థసారథి ఓఎస్‌డీ ప్రకాశరావుతో కలిసి స్థలం పరిశీలించారు. ఈ సభలో రజకుల సంక్షేమానికి అవసరమైన అంశాలపై చర్చ జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరు అవుతున్న దృష్ట్యా రజకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## దాహం తీర్చని నీటి తొట్టె

చెక్కపల్లిలో నిరుపయోగంగా..

**ముసునూరు, న్యూస్‌టుడే:** గ్రామాల్లో పశువుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన నీటి తొట్టెలు అలంకార ప్రాయంగా మారాయి. ఒక్కో నీటి తొట్టె రూ.35 వేల వ్యయంతో నిర్మించారు. ముసునూరు మండలం చెక్కపల్లిలో నిర్మించిన నీటి తొట్టె నిరుపయోగంగా మారింది. ఈ రహదారిలో పశువులు మేతకు వెళ్తుంటాయి. తొట్టెలో నీరు నిల్వ చేయకపోవడంతో తొట్టె వృథాగా ఉంది. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. దీనిపై కార్యదర్శి కరుణాకర్‌ను వివరణ కోరగా నీరు నింపేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## సర్వేలతో సతమతం.. సమస్యలు యథాతథం

బోర్వంచ రహదారిలో పడేసిన చెత్త

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** మండలంలోని గ్రామాల్లో కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది నిత్యం వివిధ సర్వేలతో సతమతమవుతున్నారు. పారిశుద్ధ్య సమస్యలపై దృష్టి పెట్టడం లేదు. సమస్యలు యథాతథంగా ఉండటంతో గ్రామాలు, రహదార్లు దుర్గంధ భరితంగా మారుతున్నాయి. ఈ పరిస్థితి మండలంలోని బోర్వంచలో కనిపిస్తోంది. సచివాలయం సమీపంలోని చెరువు వద్ద రహదారి మార్జిన్‌లను డంపింగ్ యార్డుగా మార్చేస్తున్నారు. చెత్తను ఇక్కడే పడేస్తుండటంతో కుక్కలు, పందులు చెత్తను చిందరవందర చేస్తున్నాయి. గ్రామంలోని మురుగు కాల్వలను శుభ్రం చేయకపోవడంతో గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీవో చెన్నా రాఘవేంద్రనాథ్ దృష్టికి ఈ సమస్య తీసుకువెళ్లగా కార్యదర్శి, సచివాలయ ఉద్యోగులను పంపించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రయాణికుల ప్రాంగణం.. నిర్లక్ష్యానికి నిదర్శనం

లారీ ఢీ కొట్టడంతో కూలిన బస్సుస్టాండ్ గోడ

**ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** ఆగిరిపల్లి ఆర్టీసీ బస్సు స్టాండ్‌కు అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో.. ప్రయాణికుల ప్రాంగణం ప్రైవేటు వాహనాలకు నిలయంగా మారుతోంది. తాజాగా ఓ లారీ బస్సు స్టాండ్ ప్రాంగణంలోకి వచ్చి గోడను ఢీ కొట్టడంతో ఓ పక్కన కూలింది. అదృష్టవశాత్తు ఆ సమయంలో ప్రయాణికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మిగిలిన భాగం కూడా ధ్వంసమై కూలేందుకు సిద్ధంగా ఉంది. దాంతో ప్రయాణికులు అక్కడ నిలిచేందుకు భయభ్రాంతులకు గురవుతున్నారు. బస్సు స్టాండ్ గోడ కూలిన ఘటన తన దృష్టికి వచ్చిందని.. ఆ గోడను పునఃనిర్మించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని నూజివీడు ఆర్టీసీ డీఎం ధన ఆంజనేయులు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

## వీధి కుక్కల బెడదతో ప్రజలు బెంబేలు

**ముసునూరు, న్యూస్‌టుడే:** ముసునూరు మండలంలో వీధి కుక్కల బెడద అధికమైంది. వీటి కాట్లకు గురైన బాధితులు సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఎక్కడ చూసినా గుంపులుగా కనిపించడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. బయటకు వెళ్లాలంటే పిల్లలు, పెద్దలు తోడు లేకుండా వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు మాత్రం వాటి నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రాత్రి సమయంలో రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ గుంపులుగా సంచరిస్తూ వచ్చిపోయే వారిని ఇబ్బంది పెడుతున్నాయి. ఇలా ఉండగా కొన్ని కుక్కలకు చర్మ వ్యాధులు సోకాయి. దీంతో శునకాలను చూసి జనం భయపడుతున్నారు. ముసునూరు పీహెచ్‌సీ పరిధిలో 100కు పైగా, రమణక్కపేట పరిధిలో 162 మంది కుక్కల దాడిలో గాయపడినట్లు అధికారులు చెబుతున్నారు. ఎంపీడీవో ఏసుబాబును వివరణ కోరగా కు.ని. శస్త్రచికిత్సలు చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## రైతు విశిష్ట సంఖ్య నమోదుకు 7 రోజులే గడువు: డీఏవో

**ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** ప్రతి రైతు 11 అంకెల విశిష్ట సంఖ్య తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందని, ఇక నుంచి పీఎం కిసాన్, కిసాన్ క్రెడిట్ కార్డు, పంటల బీమా, పంట నష్టపరిహారం, సూక్ష్మ పోషకాల పంపిణీ, భూసార పరీక్షలు వంటి పథకాలకు రైతు విశిష్ట సంఖ్య కచ్చితంగా ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి డా.కె.హబీబ్ బాషా తెలిపారు. ఆగిరిపల్లిలో శుక్రవారం రైతు విశిష్ట సంఖ్య నమోదు ప్రక్రియను ఆయన సమీక్షించారు. ఈ నెల 28లోగా రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసే విధంగా చూడాలని వ్యవసాయ శాఖ సిబ్బందిని ఆదేశించారు. ఏవో జె.భవాని పాల్గొన్నారు.

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** నూజివీడు వ్యవసాయశాఖ కార్యాలయంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై డీఏవో హబీబ్ బాషా సమీక్ష నిర్వహించారు. విశిష్ట సంఖ్య ఉంట ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందేందుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

# ప్రజాదర్బారులో వచ్చిన వినతులు వెంటనే పరిష్కరించాలి

అర్జీ స్వీకరిస్తున్న ఎంపీడీవో రాఘవేంద్రనాథ్, వాసు తదితరులు

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** గ్రామాల్లోని సమస్యలపై వెంటనే దృష్టి పెట్టి పరిష్కారం చూపించాలని తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు ముసునూరు రాజా తెలిపారు. కూటమి సర్కార్ గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. గత ఐదేళ్లు అభివృద్ధి ఆనవాళ్లు లేని గ్రామాలు ప్రస్తుతం సిమెంటు రహదారులతో కళకళలాడుతున్నాయని చెప్పారు. వైకాపా నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. డీఎల్‌డీవో పి.వెంకటరత్నం, ఎంపీడీవో చెన్నా రాఘవేంద్రనాథ్, నూజివీడు, ముసునూరు మండల తెదేపా అధ్యక్షులు యనమదల వాసు, గద్దే రఘుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి 23 దరఖాస్తులు అందాయి. ప్రజా దర్బార్‌లో వచ్చిన సమస్యల పరిష్కారంపై దృష్టి పెడతామని నూజివీడు ఎంపీడీవో, డీఎల్‌డీవోలు తెలిపారు. మొత్తం రెవెన్యూ శాఖ పరిధిలో 10, పంచాయతీరాజ్ 2, ఆర్టీసీ 1, విద్యుత్తు 1, పోలీసు 1, హౌసింగ్ 3, పింఛను 5 దరఖాస్తులు అందాయి.

## 'మన్ కీ బాత్' గోడప్రతుల విడుదల

**చాట్రాయి, న్యూస్‌టుడే:** ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమ గోడ ప్రతులను జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు శ్రీకర్ బుర్రి శుక్రవారం చాట్రాయిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ప్రతి నెలా రేడియో, టీవీ మాధ్యమాల ద్వారా మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశ ప్రజలతో నేరుగా తన అభిప్రాయాలు పంచుకుంటున్నారని, వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా ప్రధాని పని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో భాజపా నాయకులు సంజీవరెడ్డి, ముత్తారెడ్డి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

అవి ఇవి అన్నీ

తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

బహుమతులతో చిన్నారులు

### సమయ పాలన, ప్రణాళికతోనే విజయం

**కలిదిండి, న్యూస్‌టుడే :** సమయ పాలన, పక్కా ప్రణాళికతోనే పరీక్షల్లో విజయం సాధించడం సులభమని కెరీర్ గైడెన్స్ నిపుణుడు సూదాబత్తుల విజయకుమార్ తెలిపారు. మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో పెదలంక జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు 'మంచి భవిష్యత్తుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు' అంశంపై అవగాహన కల్పించారు. 2024-25 విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన 6-9 తరగతుల విద్యార్థులకు నగదుతో పాటు బహుమతులు అందించారు. మానవత సంస్థ ఛైర్మన్ పేటేటి వివేకానంద, ప్రతినిధులు పోకల దుర్గా ప్రసాద్, గోదావరి సత్యనారాయణ, పాకాల శ్రీనివాసరావు, ముద్దం భోగేశ్వరరావు పాల్గొన్నారు.

## సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

కొర్లగుంటలో పనులు ప్రారంభిస్తున్న నాయకులు

**ముసునూరు, న్యూస్‌టుడే:** కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెదేపా మండలాధ్యక్షుడు గద్దె రఘు అన్నారు. శుక్రవారం ముసునూరు మండలం కొర్లగుంటలో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ హయాంలో ఈ గ్రామంలో సింహాద్రిపురం నుంచి కొర్లగుంట గ్రామానికి ఆర్‌అండ్‌బీ రహదారికి కోటి రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. సీసీ రోడ్లకు రూ.38 లక్షలు, డ్రెయినేజీ నిర్మాణానికి రూ.20 లక్షలతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆవుల బాబూరావు, పొట్లూరి మహేంద్రవర్మ, లక్ష్మీప్రసన్న, పండరీనాథ్, యాదాల శివ నాగేంద్ర పాల్గొన్నారు.

# ఈమని పద్య సౌరభం పుస్తకావిష్కరణ

**నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** ఈమని పద్యాలు సామాన్యులకు అర్థమయ్యే రీతిలో పొందు పరిచి పద్య సౌరభం పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయమని సామాజిక కార్యకర్త దురిశేటి మాధవాచార్యులు తెలిపారు. శుక్రవారం నూజివీడులో ఈమని రచించిన పద్య సౌరభం పుస్తకాన్ని ప్రింట్ చేయించి సీనియర్ తెలుగు పండిట్ తట్టా నరసింహారావు చేతులు మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. విద్యాభ్యాసం చేయించిన గురువులు తాండవ కృష్ణ, ఈమని శేషయ్య, ఎంఎన్‌వీ ప్రసాద్, రత్నమాల, రామకృష్ణ, నరసింహారావు, దేవి, వెంకట పద్మావతిలకు పాద పూజ చేసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రచయితలు శిఖా ఆకాశ్, తంగిరాల సోనీ, బి.సత్యనారాయణ పలువురు అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## భారం అనుకోవద్దు.. బాధ్యతగా భావించండి: సీఐ

**కైకలూరు, న్యూస్‌టుడే:** వాహనదారులంతా శిరస్త్రాణం ధరించడం భారం అనుకోకుండా బాధ్యతగా భావించాలని కైకలూరు గ్రామీణ సీఐ రవికుమార్, ఎస్సై రాంబాబు అన్నారు. మండలంలోని ఉప్పుటేరు శివారులో శుక్రవారం శిరస్త్రాణ ధారణపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణాలు సాగిస్తున్న పలువురు వాహనదారులకు అపరాధ రుసుం విధించకుండా వారితో శిరస్త్రాణాలు కొనిపించారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

అవగాహన కల్పిస్తున్న సీఐ రామకృష్ణ

**ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని నూజివీడు రూరల్ సీఐ కె.రామకృష్ణ తెలిపారు. ఆగిరిపల్లి బస్టాండ్ కూడలిలో శుక్రవారం ఎస్సై కె.శుభశేఖర్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. అత్యాశకు పోయి సైబర్ దొంగల వలకు చిక్కితే జీవితం నాశనమవుతుందని తెలిపారు. సైబర్ మోసాల్లో గోల్డెన్ అవర్ కీలకం అన్నారు. వ్యక్తిగత సమాచారం సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయవద్దని సూచించారు. లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్, పోక్సో యాక్టు, మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు లేదా సమీప పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## కార్యవర్గం ఏకగ్రీవం

**చాట్రాయి, న్యూస్‌టుడే:** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే డెమోక్రటిక్ పీఆర్టీయూ లక్ష్యమని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను, ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు తెలిపారు. చాట్రాయిలో ఆ సంఘ సర్వ సభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఉపాధ్యాయ సంఘం నుంచి 40 మంది సభ్యులు డీపీఆర్టీయూలో చేరినట్లు తెలిపారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా బి.చిన్నరాంబాబు, కార్యదర్శి టి.రామారావు, గౌరవ అధ్యక్షుడిగా కె.ఏసుబాబు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

# పాఠశాలకు సహకారం అభినందనీయం

**ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయమని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని బీవీఎస్ లక్ష్మి తెలిపారు. ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల 1995-96 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో వంట చేసేందుకు గ్యాస్ కనెక్షన్, స్టవ్ ఏర్పాటుకు రూ.25 వేలు శుక్రవారం వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని పాఠశాల అభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఇలియాజ్, వడ్డి కాసులు, జూలూరు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వినికిడి పరీక్షలతో లోపాల గుర్తింపు

**ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే:** పుట్టిన వెంటనే శిశువులకు వినికిడి పరీక్షలు చేయించడం వల్ల లోపాలు త్వరగా గుర్తించి తగిన చికిత్సతో సాధారణ స్థితికి తీసుకురావచ్చని సమగ్ర శిక్షా ఏపీసీ కె.పంకజ్‌కుమార్ అన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే స్టేట్ లెవెల్ కంటిన్యూ రిహ్యాబిలిటేషన్ ఎడ్యుకేషన్ (సీఆర్‌ఈ) కార్యక్రమాన్ని విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంచాలకులు బి.రామ్‌కుమార్, పంకజ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు.

## బాల్య వివాహాలతో అనర్థం

**అడవినెక్కలం(ఆగిరిపల్లి), న్యూస్‌టుడే:** బాల్య వివాహాలతో శారీరకంగా, మానసికంగా నష్టపోతారని, ప్రసవ సమయంలో తల్లీ పిల్లలకు ప్రాణహాని ఉంటుందని ప్రభుత్వ వైద్యాధికారి డా.జె.జగన్మోహనరావు తెలిపారు. ఆగిరిపల్లి మండలం అడవినెక్కలంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అన్నారు.

## నేడు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

**ముదినేపల్లి, న్యూస్‌టుడే:** మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు

## సహకార ఉద్యోగుల నిరసన

**చాట్రాయి, న్యూస్‌టుడే:** సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ, సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఏపీ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు... సహకార సంఘాల నిరవధిక సమ్మెలో భాగంగా నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి శాఖలకు చెందిన ఉద్యోగులు శుక్రవారం చాట్రాయి కేడీసీసీ బ్యాంకు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీవో నెంబర్ 36 సవరణ చేసి అమలు చేయాలని, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, 2019, 2024 పీఆర్సీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు డి.పుల్లారావు, కె.ఆనందం, పి.రామకృష్ణంరాజు, కేడీసీసీ బ్యాంకు చాట్రాయి మేనేజర్ జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

## ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ఈనాడు

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు **'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన'** నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా **పోలీసు కన్వెన్షన్ హాల్, రిజర్వ్‌పోలీస్ లైన్ (ఉమారామలింగేశ్వరస్వామి కల్యాణ మండపం వద్ద) జాంపేట, రాజమహేంద్రవరంలో ఫిబ్రవరి 26వ తేదీన మెగాసైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.**

K-10 SCHOOL
SRI GOWTHAMI
Learning for Life
GANDHIPURAM | SRIRAMNAGAR
RAJAMAHENDRAVARAM
93486 55501 | 93486 55503



**నిబంధనలు..** ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే. ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి. ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి. ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి. ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం. **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : ఫిబ్రవరి 24**

**నమోదుకు: 77027 79616**
**సమయం: ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..**


## డిజిటల్ విధానంలో జనగణన

సమావేశానికి హాజరైన కలెక్టర్ షాన్‌మోహన్

**కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** తొలిసారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ జరగనుందని కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జనగణనపై డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ వీవీఎల్ఎన్ శర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ షాన్‌మోహన్, డీఆర్వో టి.తిప్పేనాయక్, కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ జిల్లా నుంచి హాజరయ్యారు. ప్రజలు స్వచ్ఛందంగా వెబ్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించారని కలెక్టర్ చెప్పారు. ఏప్రిల్ నుంచి చేపట్టే గృహాల గణన, 2027, ఫిబ్రవరి నుంచి జరిగే జనాభా లెక్కల సేకరణకు జిల్లా యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పూర్తి హంగులతో సిద్ధమైన ఇల్లు

లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్న టిడ్కో గృహాలు

## గృహ ప్రవేశానికి వేళాయె

గత వైకాపా ప్రభుత్వ హయాంలో టిడ్కో గృహాలను పేదలకు అందించడంలో ఎంతటి నిర్లక్ష్యం వహించిందో అందరికీ తెల్సిందే. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిచిపోయిన టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేస్తోంది. ఈ ఉగాదికి అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. కాకినాడ నగరంలోని పర్లోవపేటలో పంపిణీకి సిద్ధం చేస్తున్న టిడ్కో గృహాలివి. ఇక్కడ 29 బ్లాకుల్లో 904 ఇళ్లను లబ్ధిదారులకు అందించేందుకు శరవేగంగా పనులు చేస్తున్నారు. – ఈనాడు, కాకినాడ

## బుక్ చేస్తే.. డ్రోన్ వచ్చేస్తుంది!

### పొలం వద్దకే నేరుగా సేవలందించేలా యాప్

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

వ్యవసాయ రంగంలో డ్రోన్ సేవలను మరింత సులభతరం చేశారు. ర్యాపిడో తరహాలో బుక్ చేసుకుంటే.. పొలం వద్దకే కిసాన్ డ్రోన్ వచ్చేలా ఏర్పాట్లు చేశారు. మొబైల్ ఫోన్ ద్వారా ఈ సేవలు పొందేందుకు కూటమి ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. పురుగు మందులు సాధారణ స్ప్రేయర్ల ద్వారా పొలంలో పిచికారీ చేసే విధానంతో రైతులు కొన్ని సందర్భాల్లో అనారోగ్యాల పాలయ్యేవారు. ఖర్చు కూడా భారంగా ఉండేది. సమయం ఎక్కువ పట్టేది. దీని దృష్ట్యా వ్యవసాయ రంగంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో కిసాన్ డ్రోన్లను అందుబాటులోకి తెచ్చారు.

పంట పొలంలో డ్రోన్‌తో మందు పిచికారీ చేస్తున్న దృశ్యం

**బుక్ చేసుకోండిలా..**

మొబైల్‌లోని ప్లేస్టోర్‌లోకి వెళ్లి కిసాన్ డ్రోన్ మార్ట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పేరు నమోదు చేసుకోవాలి. ఫోను నంబరు ద్వారా లాగిన్ అయితే ఓటీపీ వస్తుంది. దీని ఆధారంగా సర్వీస్ ప్రొవైడర్‌ను ఎంపిక చేసుకోవచ్చు. దగ్గరలో ఉన్న డ్రోన్ వివరాలు అందుబాటులోకి వస్తాయి. ఏ సమయంలో ఏ పొలం వద్దకు రావాలి, ఎన్ని ఎకరాల్లో మందులు పిచికారీ చేయాలి.. అనే వివరాలను నమోదు చేయాలి. దీని ఆధారంగా సర్వీస్ ప్రొవైడరు పొలం వద్దకు వచ్చి డ్రోను ద్వారా మందులు పిచికారీ చేస్తారు. ఇందుకోసం జిల్లాలో 52 మంది సర్వీస్ ప్రొవైడర్లను సిద్ధం చేశారు. పిచికారికి గంటకు కనిష్ఠంగా రూ.300, గరిష్ఠంగా రూ.400 వరకు ఛార్జీలు వసూలు చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.

జిల్లాలో రైతు సంఘాలకు 2024-25, 2025-26 సంవత్సరాల్లో 80 శాతం రాయితీతో వీటిని సరఫరా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 49, కేంద్ర ప్రభుత్వం 3 కలిపి మొత్తం 52 కిసాన్ డ్రోన్లను పంపిణీ చేశారు. వీటి ద్వారా పొలాల్లో మందులు పిచికారీ చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఈ నెలలో కిసాన్ డ్రోన్ మార్ట్ యాప్‌లను అందుబాటులోకి తీసుకురాగా, ఇప్పటికి 201 మంది రైతులు ఈ సేవలను వినియోగించుకుని, 222 ఎకరాల్లో మందులు పిచికారీ చేయించారు. జిల్లా వ్యవసాయ శాఖ వద్ద డ్రోన్ సేవలకు 5,070 మంది రైతులు నమోదు చేసుకున్నారు.

**రైతులకు ఎంతో ఉపయుక్తం**

ప్రకృతి వ్యవసాయంలో జీవామృతాన్ని డ్రోన్ల ద్వారా పిచికారీ చేసుకోవచ్చు. వృక్ష సంబంధిత ద్రావకాల పిచికారీకి ఇవి ఉపయోగపడతాయి. వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం ద్వారా రైతులకు ఖర్చు, సమయం ఆదా అవుతుంది. కిసాన్ డ్రోన్‌మార్ట్ యాప్‌పై రైతులకు మరింత అవగాహన కల్పిస్తాం.

**– ఎన్.విజయకుమార్, జిల్లా వ్యవసాయ అధికారి, కాకినాడ**

## 'పది' విద్యార్థుల నామినల్ రోల్స్‌లో తప్పుల సవరణకు అవకాశం

**కాకినాడ నగరం, న్యూస్‌టుడే:** పదో తరగతి పబ్లిక్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల నామినల్‌రోల్స్ వివరాలను యూడైస్ పోర్టల్‌లో అందుబాటులో ఉంచామని డీఈవో రమేష్ తెలిపారు. అందులో విద్యార్థుల పేర్లు, ఇతర వివరాల్లో తప్పిదాలుంటే సరిదిద్దుకునేందుకు అవకాశముందని, ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయులు గమనించాలని సూచించారు. హాల్ టిక్కెట్లను మార్చి మొదటి వారంలో జారీ చేస్తారని చెప్పారు.

## రబీలో యూరియా కొరత రాకుండా చర్యలు

**కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** జిల్లాలో రబీ సీజన్ ముగిసే వరకు అవసరమైన యూరియాను రైతులకు అందుబాటులోకి తెచ్చామని, కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయశాఖ జేడీ ఎన్.విజయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు శుక్రవారం 720 టన్నుల యూరియా దిగుమతి అయ్యిందని, శనివారం మరో 292 టన్నులు రానుందని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో అవసరాల నిమిత్తం 6,462 టన్నులు మేర నిల్వలు ఉన్నట్లు వెల్లడించారు.

## 23న ఉద్యోగ మేళా

**కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** ఈనెల 23న కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం వద్ద ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు వికాస పీడీ కె.లచ్చారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీఎస్సీ(కెమిస్ట్రీ), ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎమ్మెస్సీ(ఆర్గానిక్, ఎనలాటిక్ కెమిస్ట్రీ) ఉత్తీర్ణులైన 35 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని తెలిపారు. వివరాలకు www.vikasajobs.com వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## ఉచ్చు బిగుసుకుంటోంది!

● డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యకేసులో పక్కా సాంకేతిక ఆధారాలు

● సుప్రీం కోర్టు ఆదేశాలతో అనంతబాబు దంపతుల్లో కలవరం

**ఈనాడు, కాకినాడ:** దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిరూపణకు అవసరమైన బలమైన సాక్ష్యాలను, సాంకేతిక ఆధారాలను సిట్ సేకరించింది. హత్యకు ముందు, తర్వాత సీసీ కెమెరాల్లో నిక్షిప్తమైన ఫుటేజిలన్నింటినీ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శాస్త్రీయంగా విశ్లేషించింది. ఈకేసులో వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుతో పాటు అతని భార్య లక్ష్మీదుర్గ అలియాస్ రోజా పాత్ర కూడా నిర్ధారించి రెండో నిందితురాలిగా చేర్చి అనుబంధ ఛార్జిషీట్ వేసింది. ఈ పరిణామాలతో ఉక్కిరిబిక్కిరవుతున్న అనంతబాబుకు తాజాగా ఈ కేసు ట్రయల్స్ పూర్తిచేయడానికి సుప్రీం కోర్టు గడువు విధించడంతో ముచ్చెమటలు పడుతున్నాయి. కేసును మరికొన్నాళ్లు సాగదీసి శిక్ష నుంచి తప్పించుకోవచ్చని అనుకున్న అతనికి సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో భార్యాభర్తలిద్దరూ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

### ముందస్తు ప్రణాళికతోనే హత్య..

● సీసీ కెమెరాల్లో ఫుటేజీలను విశ్లేషించాక అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గ ముందస్తు ప్రణాళికతోనే సుబ్రహ్మణ్యాన్ని హత్యచేసినట్లు స్పష్టమైంది.

● 2022 మే 19 రాత్రి హత్య సమయంలో అనంతబాబు ఫుల్ స్లీవ్ షర్ట్, ముఖానికి మాస్క్ ధరించగా ఆయన భార్య పింక్ రంగు చీరలో ఉన్నట్లు కెమెరా దృశ్యాల్లో కనిపించింది. హత్య అనంతరం సుబ్రహ్మణ్యం మృతదేహాన్ని కారు వెనుకసీటులో వేసుకుని తమ అపార్ట్‌మెంటుకే వచ్చి అనంతబాబు దుస్తులు మార్చుకున్నాడు. తెల్లవారుజామున 4.43 నుంచి 5 గంటల మధ్య అనంతబాబు మరోసారి వేర్వేరు దుస్తులు మార్చుకున్నట్లు సీసీ కెమెరాల్లో రికార్డయింది. ఆధారాలు మాయం చేయడానికే ఈ విధంగా చేసుంటాడని ఫోరెన్సిక్ నివేదికలో ప్రస్తావించారు.

● హత్య జరిగిన రోజు కాకినాడ నగరంలోని 14 ప్రాంతాలోని కెమెరాల్లో వీరి కదలికలు రికార్డయ్యాయి. అన్నీ అనుమానాస్పదంగానే ఉన్నాయి.

● హత్య సమయంలో తాను లేనని, ఆసుపత్రికి వెళ్లానని గతంలో అతని భార్య ఇచ్చిన వాంగ్మూలానికి, ఆమె సీసీ కెమెరాల్లో కనిపించిన సమయాన్ని పోల్చి.. ఆమె చెప్పినదంతా అబద్ధమేనని తేల్చారు.

● వారు నివాసం ఉండే శంకర్ టవర్స్‌లో కెమెరాలన్నీ పనిచేస్తున్నాయి. అపార్ట్‌మెంట్ బయట ఉన్నదానిలో మాత్రం దృశ్యాలు లభించకపోవడం అనుమానాలకు మరింత బలం చేకూరింది.

### ఈ తీర్పు, మనోధైర్యం ఇచ్చింది..

దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్యకేసులో ఆ రోజు ఎమ్మెల్సీ అనంతబాబు మధ్యస్థ బెయిల్ పొంది, జైలు నుంచి దండలతో ఊరేగింపుగా సాగిన సంఘటన చూశాం. అలాంటి కేసును న్యాయస్థానం సీరియస్‌గా తీసుకుని త్వరితంగా విచారించాలని పేర్కొంది. అందుకు అవసరమైన ఏర్పాట్లుచేయాలని హైకోర్టుకు చెప్పింది. హత్య చేసి డోర్ డెలివరీతో భయానక వాతావరణం కల్పించిన ఘటనలో ఈ తీర్పు అందరికీ మనోధైర్యాన్నిచ్చింది. పాలకులు, పోలీసులు కలిసినా చట్టం నుంచి తప్పించుకోలేరని సుప్రీం తీర్పు స్పష్టం చేసింది. దళిత, బడుగు, బలహీన వర్గాలకు మనోధైర్యాన్ని ఇచ్చిన తీర్పు ఇది. విధి నిర్వహణ లోపానికి పాల్పడిన పోలీసు అధికారులు శిక్షకు గురవుతారు.

**-ముప్పాళ్ల సుబ్బారావు, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు**

నిరసన వ్యక్తం చేస్తున్న విదసం రాష్ట్ర కన్వీనర్ వెంకటరావు, సభ్యులు

## పోలీసులపై కేసు నమోదుచేయాలి

**ఈనాడు, కాకినాడ:** వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడు, వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుతో కుమ్మక్కై సాక్ష్యాలను తారుమారు చేసిన నాటి పోలీసు అధికారులపై కేసు నమోదు చేయాలని విస్తృత దళిత సంఘాల (విదసం) ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ భార్య లక్ష్మీదుర్గను ఏ2గా చేర్చి ఛార్జిషీట్ దాఖలు చేసిన నేపథ్యంలో ఆమెను వెంటనే అరెస్టు చేయాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట దళిత సంఘాల నేతలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. సుబ్రహ్మణ్యం హత్యకేసులో మొదటి నుంచి అనేక అనుమానాలున్నాయని, సీబీఐ విచారణకు విదసం ఆధ్వర్యంలో నాటి గవర్నర్, కూటమి ప్రభుత్వంలో హోంమంత్రికి విజ్ఞప్తి చేశామని గుర్తుచేశారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. ఓంకార్, మజ్జి బుజ్జిబాబు, గుబ్బల శ్రీనివాసరావు, వి.రామకృష్ణ పాల్గొన్నారు.


**లీజుకు ఇవ్వబడును**

**కాకినాడ మెయిన్‌రోడ్ నుండి 400 మీటర్లు దూరంలో గల ఇండస్ట్రియల్ ఏరియాలో 10000-30000 SFT BUILD-TO-SUIT ఒక ఎకరం స్థలం లీజుకు ఇవ్వబడును.**

**9246877222**


## ఉపాధ్యాయ అభ్యర్థులకు ఉగాది

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

**కొత్త డీఎస్సీపై మంత్రి ప్రకటనతో ఆశలు**

డీఎస్సీపై విద్యాశాఖ మంత్రి లోకేశ్ చేసిన ప్రకటన ఉపాధ్యాయ కొలువుల కోసం ఎదురు చూస్తోన్న అభ్యర్థుల్లో మరింత ఆశలు రేపింది. త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, అందులో డీఎస్సీ ఉంటుందని అసెంబ్లీలో మంత్రి వెల్లడించారు. దీంతో నిరుద్యోగుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గత వైకాపా పాలనలో ఒక్క డీఎస్సీ కూడా వేయలేదు. ఎన్నికల ముందు 6 వేల పోస్టులతో ప్రకటించినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. దీంతో నిరుద్యోగులు పలు మార్లు రోడ్డెక్కి ధర్నాలు, నిరసనలు చేసిన దాఖలాలున్నాయి. కూటమి పార్టీలు ఎన్నికల ముందు మెగా డీఎస్సీని ప్రకటిస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే 16 వేల పోస్టులతో ప్రకటన ఇచ్చింది. అనేక మంది ఉపాధ్యాయ కొలువులు సాధించారు. తాజాగా మంత్రి ప్రకటనతో ఉగాదికి కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది.

**జిల్లాలో వివరాల సేకరణ**

ఉమ్మడి జిల్లా పరిధిలో ఖాళీల వివరాలను ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ అధికారులు ఖాళీల వివరాలను సేకరిస్తున్నారు. వచ్చే మే 31వ తేదీ ప్రాతిపదికగా కసరత్తు చేస్తున్నారు. ఈ నెలాఖరుకు వాటిని ప్రభుత్వానికి అందించనున్నారు. ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్లు-498, ఎస్జీటీ- 328 ఖాళీలు ఉన్నట్లు సమాచారం. వీటిలో కొన్ని ఉద్యోగోన్నతిపై భర్తీ చేయనున్నారు. పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆమోదించిన తర్వాత సబ్జెక్టుల వారీగా ఎన్ని ఉన్నాయో ప్రకటన వెలువడనుంది.

**గత డీఎస్సీలో 1,241 పోస్టుల భర్తీ..**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక గత ఏప్రిల్‌లో డీఎస్సీ ద్వారా ఉమ్మడి జిల్లా పరిధిలో 1,241 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నారు. ఇందులో స్కూల్ అసిస్టెంట్ల (ఎస్ఏ)లకు సంబంధించి తెలుగు 65, హిందీ 78, ఆంగ్లం 95, గణితం 64, పీఎస్ 71, బయాలజీ 103, సోషల్ 132, వ్యాయామ విద్య 210, ఎస్జీటీలు 423, పోస్టుల భర్తీ అయ్యాయి. ఏడాది లోపే మళ్లీ నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు చేస్తుండడంపై నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : శ్రీటవర్స్. ప్లాట్ నెం.14ఎ. సౌత్‌ఫేజ్. ఇండస్ట్రియల్ ఎస్టేట్. గిండి. చెన్నై-600032.
ఆఫీస్ అడ్రస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ మరియు బ్రాంచ్ ఆఫీస్: రాజోలు వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction

**ముత్యాల సత్యనారాయణ కి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 9(1) తో కలిపి చదువబడే, స్థిరాస్తుల విక్రయం కొరకు తేదీ **12.01.2026 నాటి ఇంటెండింగ్ సేల్ నోటీసు** యొక్క 30 రోజుల గడువు ముగిసిన తరువాత ఇప్పుడు జారీ చేయబడిన ఈ-వేలం విక్రయ నోటీసు. చట్టం 54/2002 లోని సెక్షన్ 13(8) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 లోని రూల్ 8(6) ప్రకారం నిర్దేశించిన విధంగా మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో మీరందరూ విఫలమైనందున, ఈ ఇ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడిందని రుణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు / కో-అప్లికెంట్స్‌కు / సహ-రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత మరియు హామీదారు/తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ (శ్రీరామ్ ఫైనాన్స్) వద్ద తాకట్టు పెట్టబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తిని, **''ఎక్కడ ఉంటే అక్కడ'', ''ఏ స్థితిలో ఉంటే ఆ స్థితిలో'' మరియు ''ఏమి ఉంటే అది''** ప్రాతిపదికన **28.03.2026 నాడు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు విక్రయించబడును.** SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) వారు రుణగ్రహీత/హామీదారు(ల)కు జారీ చేసిన **16.02.2023** తేదీనాటి డిమాండ్ నోటీసు తేదీ ప్రకారం, **16.02.2023** నాటికి బాకీ ఉన్న **రూ.44,29,792/-** మరియు **17.02.2023** నుండి తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు రాబట్టుకొనుట కొరకు ఈ వేలం నిర్వహించబడుతుంది.

**అగ్రిమెంట్ నెం. RAZOLTF2103160002**

**రుణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామాలు:**

1) **ముత్యాల సత్యనారాయణ, తండ్రి:** ఆదినారాయణ, హిందు, వయస్సు 41 సంవత్సరాలు, లక్ష్మి కోకోనట్స్ వ్యాపారం, డి. నెం: 5-108, రామరాజులంక: 533 253, మలికిపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
2) **ముత్యాల పావని లక్ష్మీ శ్రీ దుర్గ, భర్త:** సత్యనారాయణ, హిందు, వయస్సు 40 సంవత్సరాలు, గృహిణి, డి. నెం: 5-108, రామరాజులంక - 533253, మలికిపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
3) **మొండ్రేటి అరుణ రామ కుమార్, తండ్రి: వెంకటేశ్వర స్వామి,** హిందు, వయస్సు 45 సంవత్సరాలు, ట్రేడింగ్ వ్యాపారం, డి. నెం: 79-11-3, పోస్టల్ కాలనీ, శ్యామలానగర్, రాజమండ్రి - 533101, తూర్పు గోదావరి జిల్లా.

**స్థిరాస్తి వివరణ**

తూర్పు గోదావరి జిల్లా, మలికిపురం సబ్-డిస్ట్రిక్ట్, మలికిపురం మండలం, రామరాజులంక గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, ఆర్.ఎస్. నెం. 160/16 లోని మొత్తం విస్తీర్ణం య॥ 0.74 సెంట్ల నుండి య॥ 0.14 సెంట్లు లేదా 677.6 చ.గ.ల విస్తీర్ణం మరియు ఆర్.ఎస్. నెం. 160/11 లోని మొత్తం విస్తీర్ణం య॥ 0.11 సెంట్ల నుండి య॥ 0.00 3/4 సెంట్లు లేదా 36.3 చ.గ.ల విస్తీర్ణం కలిపి, డి.నెం. 5-108 సమీపంలో మొత్తంగా య॥ 0.14 3/4 సెంట్లు లేదా 713.9 చ.గ.ల స్థలం. **దీనికి హద్దులు: తూర్పు:** ముత్యాల వీరవెంకట సత్యనారాయణ, ఎం.నరసింహారావు మరియు ఎం.నాగేశ్వరరావుల భూమి, **దక్షిణం:** రోడ్డు మరియు ఎం. సూర్యనారాయణ స్థలం, **పడమర:** ముత్యాల ఆదినారాయణ భూమి, **ఉత్తరం:** రవి సుబ్రహ్మణ్యం, పోతుల సుబ్రహ్మణ్యం మరియు అడబాల శ్రీనివాసుల భూమి.

**ఆస్తిపై ఉన్న రుణభారాలు:** ఏమీ లేవు.

| అగ్రిమెంట్ నెం. | ఆస్తి రిజర్వ్‌ధర | EMD మొత్తము: | బిడ్ పెంపుదల మొత్తం | EMD చెల్లింపు విధానం | వేలం తేదీ | EMD చెల్లించడానికి చివరి తేదీ | ఆస్తి తనిఖీ తేదీ. |
|---|---|---|---|---|---|---|---|
| RAZOLTF2103160002 | రూ.38,54,700/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల యాభై నాలుగు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే) | రూ.3,85,470/- (అక్షరాల మూడు లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల డెబ్బై రూపాయలు మాత్రమే) | రూ. 10,000/- | డిడి రూపంలో ''శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్'' పేరిట తీయవలెను | 28.03.2026 | 27.03.2026 | 26.03.2026 |

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుకోవడం, డేటా అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటి కోసం M/s.**శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, కాంటాక్ట్ పర్సన్: శ్రీ గౌరవ్ నంబూదిరి ఫోన్: 9833922941,** ఈమెయిల్: శ్రీ గౌరవ్ నంబూదిరి <gaurav.n@samil.in> వారిని సంప్రదించవచ్చు. ఆస్తికి సంబంధించిన సందేహాల కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆథరైజ్డ్ ఆఫీసర్, **ఓ.కృష్ణకుమార్, ఫోన్: 7416293294** నంబరులో ఆఫీసు వేళల్లో మరియు పని దినాలలో సంప్రదించవచ్చు. ఎటువంటి కారణం చూపకుండా ఏవైనా లేదా అన్ని బిడ్లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా ఏజెన్సీ అయిన శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వారి వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** లో నిర్వహించబడుతుంది. టెండర్ సమర్పణ, బిడ్ ఫారం పొందడం మరియు పూర్తి నిబంధనల కోసం **https://eauctions.Samil.in/home** లేదా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లోని **https://www.shriramfinance.in/auction** లింక్‌ను చూడగలరు.

**గమనిక:** NCLT, చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనం చేయబడింది అని దీని ద్వారా తెలియజేయడమైనది. తదుపరి, పేరు మార్పుకు సంబంధించి 30-11-2022 నాడు జారీ అయిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం, 30.11.2022 తేదీ నుండి అమలులోకి వచ్చేలా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

**ప్రదేశము: కాకినాడ, తేది: 18.02.2026** **సం/-అధీకృత అధికారి**

వైభవ్ జ్యూయలర్స్: టెంపుల్ స్ట్రీట్, కాకినాడ, 0884 666 6640 | బాలాజీ రోడ్, తుని, 99887 51777 | శ్యామల థియేటర్ జం॥, రాజమహేంద్రవరం, 0883 660 1777
మరిన్ని వివరములకు 91774 03000
Manoj Vaibhav Gems 'n' Jewellers Limited
Shop online @ www.vaibhavjewellers.com
VAIBHAV® JEWELLERS
Relationships, By Design


(c) eenadu

**HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI**
**MACMA NO. 7 OF 2019**

Between:
**The Oriental Insurance Co. Ltd.,**
Rep. by its Divisional Manager,
Kakinada - Appellant
AND
**Gundarapu Ramanamma and others** - Respondents

To
1. **Gundarapu Ramanamma,** W/o.Late Veerraju, aged 40 years, Occ: Housewife, R/o. Gollaprolu Village, Gollaprolu Mandal.
2. **Gundarapu Ganga Venkata Dora Malleswara Rao,** S/o. Late Veerraju, aged 20 years, R/o.Gollaprolu Village, Gollaprolu Mandal.
3. **Gundarapu Veera Vinayaka Naga Lakshmi,** D/o. Late Veerraju, aged 18 years, R/o.Gollaprolu Village, Gollaprolu Mandal.
4. **Gundarapu Suryakantham,** W/o. Late Veerraju, aged 67 years, Gollaprolu Village, Gollaprolu Mandal.
5. **Ambujjuru Manga Devi,** W/o. Trimurthulu, Aged 30 years, Near Market, Yeleswaram Village and Mandal.
6. **Thalaka Surya Kumari,** W/o. Prasad, Aged 28 years, Police Quarters, Tuni.
7. **Vanapalli Satyaveni,** W/o. Late Srinivas, Aged 26 years, Near SBI Bank, Sarpavaram, Kakinada. - Respondents

Please take notice that the Appellant has filed the above appeal before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravati against you and others challenging the order and decree dated 27-02-2018 in MVOP No.30 of 2015 on the file of the Motor Accidents Claims Tribunal - Cum - XII Additional District Judge, East Godavari, Pitapuram the said appeal is posted to 27-03-2026 for your appearance before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravati at 10.30 A.M. personally or through your counsel, failing which the matter will be decided as per law in your absence.

**(BY ORDER OF THE HON'BLE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI)**

**A.JAYANTHI, G.SATYA PRASAD,** Advocates
A-505, 'Elite Lx Apartments' Block-A, D.No. 52-3-2A/4, Road No.3, NTR Colony, Gunadala, Vijayawada-520 008.
Cell: 98661 91261, 99496 35252. E-Mail Id: Ajayanthi505@Gmail.com

న్యాయమూర్తి దంపతులకు చిత్రపటం బహూకరిస్తున్న ఈవో

## ఆలయాల్లో తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తి పూజలు

**పిఠాపురం, సామర్లకోట:** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి టి.మాధవీదేవి దంపతులు పాదగయ క్షేత్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఆలయానికి వచ్చిన వారికి ఈవో జగన్మోహన్ శ్రీనివాస్ స్వాగతం పలికారు. అర్చకులు క్షేత్ర విశిష్టతను వివరించారు. పూజల అనంతరం వారికి స్వామి, అమ్మవార్ల చిత్రపటాలు బహూకరించారు. జిల్లా దేవాదాయశాఖాధికారి కనకదుర్గ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం న్యాయమూర్తి దంపతులు సామర్లకోటలోని భీమేశ్వర ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈవో నీలకంఠం వారికి ప్రసాదాలు అందించారు.

## చేపలవేట సరిహద్దు వివాదంపై సమావేశం

**తాళ్లరేవు, కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** గోదావరిలో చేపలవేట విషయంలో సమస్యను పరిష్కరించాలని డిప్యూటీ తహసీల్దార్ సూరిబాబు, కోరంగి ఎస్సై పి.సత్యనారాయణ, మత్స్యశాఖ ఏడీ లావణ్య, ఎఫ్‌డీవో అనూరాధ, ఆర్.ఐ. రామకృష్ణ సూచించారు. కాకినాడ సముద్రంలో మూడు రోజుల పాటు 40 బోట్లపై వేటకు వెళ్లిన మత్స్యకారుల మధ్య వివాదం తలెత్తింది. కొందరు మత్స్యకారులు కాకినాడ పల్లపు ప్రాంతాల్లో వేట సాగించారని, లక్ష్మీపతిపురం గ్రామాలకు చెందిన 30 మంది దాడికి పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. దీనిపై కోరింగ పోలీస్ స్టేషన్లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ మేరకు తాళ్లరేవులో రెవెన్యూ, పోలీస్, మత్స్యశాఖ అధికారులు ఆయా గ్రామాల పెద్దలతో శుక్రవారం సమావేశం ఏర్పాటుచేశారు. వేట సరిహద్దు వివాదంపై చర్చించారు. మసమసి సూరిబాబు, మల్లాడి పేర్రాజు, కాలాడి పెదరాఘవులు, కామాడి మాతరాజు, పెసింగి ఈశ్వరరావు, లంకే సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.


మత్స్యకార పెద్దలతో చర్చిస్తున్న అధికారులు

ఫోర్జరీ చేసిన వారిపై చర్యలకు డిమాండ్... హోప్ ఐలాండ్ సమీప ప్రాంతంలో సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులపై దౌర్జన్యం చేసి, నాలుగు బోట్లను స్వాధీనం చేసుకున్నారని, చర్యలు చేపట్టాలని కోరింగి పంచాయతీ శివారు చినబొడ్డు వెంకటాయపాలెం గ్రామస్థులు ఆందోళన నిర్వహించారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. సముద్రంలో స్వేచ్ఛగా వేట చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. కలెక్టరేట్‌లో పరిపాలన శాఖ పత్రం అందజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ నాదెండ్ల సాధనా రామ్మోహన్‌కు వినతి కార్యాలయంలో విన్నపం చేశారు.

మార్చురీ వద్ద ఆందోళన చేస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు

## అప్పు చెల్లించాలని వేధింపులు.. వ్యక్తి ఆత్మహత్య

● నిందితులపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యుల ఆందోళన

**మసీదుసెంటర్:** అప్పు చెల్లించాలని ఒత్తిడి చేయడంతో కాకినాడ జగన్నాథపురం రెల్లిపేటకు చెందిన జె.దుర్గాప్రసాద్(45) ఆత్మహత్య చేసుకున్నారని, ఇందుకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అతని కుమార్తె మాధవి, భార్య చంద్ర, కుటుంబసభ్యులు, బంధువులు డిమాండ్ చేశారు. దీనిపై కాకినాడ జీజీహెచ్ మార్చురీ వద్ద శుక్రవారం ఆందోళన చేశారు. వారు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. దుర్గాప్రసాద్(45)కి నర్సింహ, అనిల్ రూ.50 వేలు అప్పుగా ఇచ్చారు. గత రెండు నెలలుగా వారిద్దరూ అప్పు చెల్లింపుపై దుర్గాప్రసాద్‌ను మానసికంగా వేధించడంతో చాలా సార్లు తమ వద్ద ఆవేదన వ్యక్తం చేశారని కుటుంబసభ్యులు తెలిపారు. ఒత్తిడి తీవ్రతరం కావడంతో మనస్తాపానికి గురైన దుర్గాప్రసాద్ బుధవారం పురుగులమందు తాగారు. ఆయనను జీజీహెచ్‌లో చేర్చగా చికిత్సపొందుతూ గురువారం మృతిచెందారు. బాధితుడు వైద్యం పొందుతున్న సమయంలో ఇంద్రపాలెం పోలీసులకు వాంగ్మూలం ఇచ్చినా నిందితుల పేర్లు ఫిర్యాదులో చేర్చలేదని కుటుంబ సభ్యులు ఆరోపించారు. దీనిపై నిరసన తెలిపి పోస్టుమార్టం జరగకుండా అడ్డుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు సంబంధిత వ్యక్తుల పేర్లను కేసులో చేర్చామని, మృతదేహానికి శనివారం పోస్టుమార్టం జరుగుతుందని ఇంద్రపాలెం ఎస్సై తెలిపారు.

## గంజాయి సరఫరా కేసులో వైకాపా నాయకుడి అరెస్టు

● నిందితుడు విజయనగరం జిల్లా నేతకు అనుచరుడు

కేసు వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

**జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** రాజస్థాన్‌కు చెందిన ముఠాకు గంజాయి సరఫరా చేసిన కేసులో విశాఖ జిల్లాకు చెందిన వైకాపా నాయకుడిని కాకినాడ జిల్లా జగ్గంపేట సర్కిల్ పోలీసులు అరెస్టు చేశారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. గతేడాది సెప్టెంబరు 29న కారులో ఓ ముఠా గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం మేరకు జగ్గంపేట పరిధిలో ఖాళీ పోలీసులు తనిఖీలు చేశారు. ఆ కారు పోలీసులను ఢీకొట్టి పరారైంది. కిర్లంపూడి మండలం ముక్కొల్లు వద్ద పోలీసులు పట్టుకుని 355.570 కిలోల గంజాయితో పాటు ముగ్గురు నిందితులను పట్టుకున్నారు. ఎ1 నిందితుడు రాజస్థాన్‌కు చెందిన లాలేసింగ్ అలియాస్ సుప్పెర్ లాల్ సింగ్‌ను గతేడాది నవంబర్ 29న తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బేరువాడ పోలీసులు అరెస్టు చేశారు. ఎవరికి గంజాయి విశాఖ జిల్లా భీమిలి మండలం దాకమర్రికి చెందిన గంజాయి సరఫరాదారు, వైకాపా ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి నగేష్ బాబును శుక్రవారం కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో అరెస్టుచేశారు. ఇతను రాజస్థాన్‌కు చెందిన ఎ1 శ్రావణ్ లాల్ యాదవ్‌కు గంజాయి సరఫరా చేసేవాడు. రూ.55వేల మొత్తాన్ని ఫోన్‌పే ద్వారా నగేశ్‌బాబు ఖాతాకు శ్రావణ్‌లాల్ బదిలీ చేసినట్లు బయటపడ్డాయి. అంతకుముందు సైతం గంజాయి సరఫరా సొమ్ము గుల వద్ద నగేశ్‌కు పలుమార్లు ఈ ముఠా అందించింది. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. విలేకర్ల సమావేశంలో సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కాగా నగేశ్‌బాబు విజయనగరం జిల్లాకు చెందిన వైకాపా నేత చినశ్రీనుకు ప్రధాన అనుచరుడిగా తెలుస్తోంది.

## 'శాసనమండలిలో అభ్యంతరకరంగా వైకాపా తీరు'

**కాకినాడ కలెక్టరేట్:** శాసనమండలిలో వైకాపా సభ్యులు ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు మోసా అబ్రహం పేర్కొన్నారు. ఆయన స్థానిక దుమ్ములపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ శాసనమండలి పవిత్రతను కాపాడాలన్నారు. వైకాపా సభ్యులు మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించిన తీరు తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. ఎమ్మెల్సీలు విజ్ఞతతో మత సామరస్యాన్ని కాపాడాలని సూచించారు. క్రిస్టియన్ కౌన్సిల్ ప్రతినిధులు ఎస్.ప్రభాకర్, కె.మోజెస్‌కుమార్, రాజ్‌కుమార్, ఆనంద్, ఏసుదాసు పాల్గొన్నారు.

## ధరవరలు

**అంబాజీపేట కొబ్బరి మార్కెట్**

| కొబ్బరి (క్వింటాళ్లలో) | ధర (రూ॥లలో) |
|---|---|
| కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి): | 18,000 |
| పాతకాయ: గండేరా | 30,500 |
| గటగట | 29,000 |
| కొత్తకాయ: గండేరా | 30,000 |
| గటగట | 29,000 |
| నీటి కాయ (వెయ్యింటికి): | |
| పాత (ముక్కుడు) కాయ | 18,000-20,000 |
| కొత్త (పచ్చి) కాయ | 15,000-17,000 |
| కొబ్బరినూనె మార్కెట్: | |
| 15 కిలోలు | 5,000 |
| కిలో | 350 |

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

**వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో**

| | |
|---|---|
| ఫారంరేటు | 115-00 |
| రిటైల్ లైవ్ | 142-00 |
| డ్రెస్డ్ | 206-00 |
| స్కిన్‌లెస్ | 234-00 |

ఆలయంలో పూజలు చేస్తున్న ఈవో, అర్చకులు

## రెండు కేజీల వెండితో సుదర్శన భగవానుడి విగ్రహం

**సర్పవరం, న్యూస్‌టుడే:** సర్పవరం రాజ్యలక్ష్మి సమేత భావ నారాయణస్వామి ఆలయంలో హోమం కోసం ముగ్గురు దాతలు రెండు కేజీల వెండితో రూ.7 లక్షల విలువైన సుదర్శన భగవానుడి విగ్రహం చేయించి ఇచ్చారు. కాకినాడకు చెందిన బొండా పాపారావు, వివేకానంద కిషోర్, కళ్యాణచక్రవర్తి వెండి ఇవ్వగా.. విశాఖకు చెందిన సాతులూరి గోపాలకృష్ణమాచార్యులు రూ.50 వేలు ఇవ్వగా విగ్రహం తయారు చేయించారు. ఈవో శ్రీనివాసరావు దంపతుల చేతుల మీదుగా శుక్రవారం అప్పగించారు.

## దివ్యాంగురాలిపై అత్యాచారం కేసులో నిందితుడికి పదేళ్ల కారాగార శిక్ష

**కరప, న్యూస్‌టుడే:** వరుసకు కూతురయ్యే యువతిపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని ఎస్సై తోట సునీత తెలిపారు. ఆమె తెలిపిన వివరాల మేరకు.. కరప మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ చనిపోయిన తన సోదరి కూతురైన 27 ఏళ్ల మానసిక దివ్యాంగురాలిని తన వద్దనే పెంచుతోంది. ఆ మహిళ భర్త గతేడాది ఏప్రిల్ 3న ఇంట్లో ఒంటరిగా ఉన్న యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించాడు. కాసేపటికి ఇంటికి వచ్చిన మహిళ తన భర్త చేసిన అఘాయిత్యం గురించి తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్పీ మనీష్ పర్యవేక్షణలో సీఐ చైతన్యకృష్ణ, ఎస్సై సునీత నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. నేరం రుజువు కావడంతో రాజమహేంద్రవరంలోని 8వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జి, స్పెషల్ కోర్టు ఫర్ ట్రయల్ ఆఫ్ అఫెన్స్ ఎగైనెస్ట్ ఉమెన్ కోర్టు న్యాయమూర్తి బెన్నయ్యనాయుడు నిందితుడికి పై శిక్షలు విధించారు.

**EENADU Classifieds**

**BUSINESS SERVICES**

**బంగారం బ్యాంకులో/** ఏ ఇతర సంస్థల్లో తాకట్టులో ఉన్నవి విడిపించి ఆ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph 81422 92071.

**REAL ESTATE**

**GENERAL**

**పెద్దాపురం గుర్రాల** సెంటర్, సుజాతా ట్రెండ్స్ ప్రక్కన వరద విల్లాస్ 35 ఎకరాల, కాకినాడ వెల్లంపాకడ 450 గజాల స్థలం అమ్మకం. ✆ 9550058067

**LAND FOR SALE**

**JAGGAMPETA**

**రామవరపు** 30 కి.మీ. దూరంలో మామిడి, గుంటూరు మధ్య NH6 కిల్లి 100 ఎకరాల రోడ్ ఫేసింగ్ 60 సెంట్లు అమ్మకం. (బ్రోకర్స్) ✆ 9032988265

**PLOT FOR SALE**

**KAKINADA CITY**

Properties Bazar's @ Kakinada Touch Your Luck, Buy Plot & Win Plot, Free Lucky Draw with Guaranteed Prizes. Cell: 9154184236

**RAJAMAHENDRAVARAM CITY**

**రాజమండ్రి** V.L.పురం మోరంపూడి జంక్షన్ NH-16 అతిదగ్గరలో 520 గజాల స్థలం అమ్మకం. Contact: 98850 72992, 80991 91919.

**RAJANAGARAM**

**ఓనర్ డైరెక్ట్** ఆర్యా టెకినికల్ స్కూల్ రాజానగరం మండలం ఆర్.కె రెసిడెన్సీ, డీటీసీపీ అప్రూవ్డ్ లేఅవుట్‌లో స్థలాలు అమ్మకం. 96668 94019, 93980 83034

**TO LET**

**రాజమండ్రి P&Tకాలనీ,** ఇంద్ర అపార్ట్మెంట్ దగ్గర, కోరుకొండ రోడ్‌లో డబుల్ బెడ్‌రూమ్, ఫస్ట్ ఫ్లోర్, ఇండివిడ్యువల్ హౌస్ అద్దెకు కలదు. Cell: 99491 35943.

**JOBS**

WANTED: Telecallers for Reputed Overseas Edu Consultancy in Rajahmundry. Experience Preferred. Contact Cell: 98521 59999.

Wanted Exp. Collection Executives, Team Leaders, Computer Operator, Telecallers (DRA). 8367579797, 8297170246, 8341120378.

Immediate openings for Customer Service Executives and Branch Managers in Cherukuri Group. Job Location: Andhra Pradesh. Quali: Min. Degree. Salary: Attractive Salary+ Incentives, Call: 9885206666, E-mail ID: hr@cherukurigroup.org.

**లామినేట్ కంపెనీకి** అప్లికేషన్లు కావలెను ఫైన్ మార్కెటింగ్ - Fresh/Exp., సేల్స్ మేనేజర్ - Exp. (MBA), అకౌంటెంట్, ఎగ్జిక్యూటివ్, క్వాలిటీ విభాగం - బీటెక్/ డిప్లొమా(EEE, ECE), ప్రొడక్షన్ అసిస్టెంట్ - Fresh/ Exp. బయోడేటాతో నేరుగా సంప్రదించండి. ✆ 70328 76262.

**హాస్పిటల్ హౌజ్‌లో** వృద్ధులను/ పేషెంట్స్‌ను చూసుకొనుటకు ఆడ/మగ సహాయకులు కావలెను. 8 గం. డ్యూటీ, 18-20K ✆ 96404 63399, 96402 58899.

**ప్రముఖ ఇన్సూరెన్స్** కంపెనీకి కాకినాడలో కొత్తగా కలసి పనిచేయుటకు డిస్ట్రిబ్యూటర్లు కావలెను. వయస్సు 35 సంవత్సరాలు పైబడిన వారు. జీతం: 75,000/- వరకు. ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్, సంప్రదించండి: 6361185310.

**కాకినాడ హైటెక్** కాలేజీ నందు టీచర్లు/లెక్చరర్లు(F) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ఫోన్: 73823 15999, 73820 15999.

**డిజైనింగ్ వచ్చిన** DTP ఆపరేటర్స్ సీనియర్స్/ జూనియర్స్ కావలెను. (Page Maker, ఫోటోషాప్, Coreldraw, Illustrater etc.) Rjy. 9246657116

**డయాలసిస్ ప్రముఖ** సర్వీసులో పనిచేయుటకు అనుభవం గల టెక్నీషియన్ (Male/ Female) కావలెను. Contact Cell: 99488 36667.

**Montra 3-వీలర్** ఎలక్ట్రిక్ ఆటో మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. సీతంపేట, రాజమండ్రి. Contact: 94947 81111.

**MARKETING/ SALES**

Automation కంపెనీ కోసం Marketing, సేల్స్‌మాన్ & హెల్పర్స్ కావలెను. అర్హత: 10th/ Inter/ ITI/ Diploma జీతం 25K - 50K Rajahmundry, Contact Call: 91-7989261431.

**నెక్ సూచించు కొడిగుడ్ల ధర**

★ For the Information of Trade & Industry

★ యాప్సిగోదావరి జోన్ స్టోర్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేట్ ధర రూ. **4-90** పైసలు అదనపు ఆఫీసు: 08857-226908

**EENADU for Advertisement Contact: 8008597607**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రచురించే ముందు వాటిలో ఉన్న విషయాలను పూర్తిగా సరిచూసుకోవడం, చేయగలిగే ఖాతా చేయకుండా విషయాలకు సంబంధం లేకుండా ఈనాడు సంస్థ ప్రకటనకర్తలకు తెలిపినా ఎటువంటి బాధ్యత వహించదు. ప్రకటనలలో ఇచ్చిన వాగ్దానాల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

**APS RTC**

**టెండరు ప్రకటన**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలు) పరిధిలోని డిపోలకు సంబంధించి వివిధ రకాల పనులు చేయుటకు మరియు బస్‌షెల్టర్స్/ టాయిలెట్స్ మెయింటెనెన్స్ చేయుటవంటి పనులు ప్రాతిపదికన నిర్వహించుటకు ఆసక్తి కలిగిన సంస్థలు/ కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో **తేది.21-02-2026** నుండి **తేది.26-02-**... అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు మరియు **తేది.27-02-2026** ... గం॥ వరకు రాజమండ్రి డిపో నందు మాత్రమే అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు **తేది.27-**... మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, రాజమండ్రి నందు ఏర్పాటు చేసిన బాక్సు నందు వేయవలెను. అదేరోజు **మ.3.00** గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. వివరములకు మా వెబ్‌సైట్ : **https://apsrtc.ap.gov.in** లో **tenders** ను చూడగలరు. (4) ఎట్టి కారణము... టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు **APSRTC** కి పూర్తి అధికారము...

నెం.01/122(02)/2025-DPTO/EG, తేది:19-02-2026 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, రాజమండ్రి, తూ...

**ఆంధ్రప్రదేశ్ నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్**

#55-17-2బు, 4వ అంతస్తు, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆటోనగర్, విజయవాడ...

Tender No: OPD/FFB AGENTS/TRANSPORT/157/2026 **CORRIGENDUM** Dated: 21-02-2026

**పామాయిల్ గెలల (FFB) సేకరణ మరియు రవాణా కొఱకు e-టెండరు ప్రకటన**

ఏ.పి. ఆయిల్ ఫెడ్ వారు నిర్దేశించిన ఏలూరు జిల్లా: 1. తాళ్లగోకవరం, 2. వేగివాడ-1, 3. ... 4. ముండూరు, 5. వేములపల్లి, 6. ములగలంపాడు, 7. భోగోలు, 8. ముడిచర్ల. కాకినాడ జిల్లా: 1. ఏలేశ్వరం 2. ప్రత్తిపాడు, 3. ఈస్ట్ లక్ష్మీపురం, 4. గోనాడ, 5. బవురువాక మరియు అదర్ ప్రోసెసింగ్ యూనిట్స్. 1. గోద్రేజ్ అగ్రోవేట్ లిమిటెడ్, చింతంపల్లి, 2. నవభారత్ లిమిటెడ్, జంగారెడ్డిగూడెం-3, 3 ఎఫ్ ఆయిల్ ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎర్రనగూడెం, పామాయిల్ గెలల సేకరణ కేంద్రాలలో పామాయిల్ గెలలు సేకరణ మరియు రవాణా కొఱకు ఆసక్తి మరియు అనుభవం గల వారి నుండి e-టెండర్లను ఆహ్వానించుచున్నాము. ఈ e-టెండరు షెడ్యూళ్ళను https://www.apoilfed. com or www.NeML.in ద్వారా తేది. 23-02-2026 ఉదయం 10.30 నుండి డౌన్లోడ్ చేసుకోగలరు. టెండర్ల దరఖాస్తు విధానం మరియు చివరి తేది వివరాలు టెండరు షెడ్యూళ్ళలో పొందుపరచడమైనది. ఇతర వివరాలకు ఫోన్ నెం.లు 9866550051/9849901554 సంప్రదించగలరు. సం/- వి.సి. & మేనేజింగ్ డైరెక్టర్.

**కెనరా బ్యాంక్ Canara Bank** భారత ప్రభుత్వరంగ సంస్థ A Government of India Undertaking

**కాకినాడ మెయిన్-II బ్రాంచ్ (13250)**
**డి.నెం.27-4-10 & 11, టెంపుల్ వీధి, కాకినాడ, కాకినాడ జిల్లా-533001. ☎ 9440905120**

**M/s. KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్విస్ ఛాలెంజ్ ప్రక్రియ కొరకు అనుమతి పొందిన సంస్థలకు (అనుమతి పొందిన ARCS/NBFCs/Banks/ FIs) ఇ-వేలం ద్వారా బదిలీ చేయడానికి సంబంధించిన ప్రకటన**

M/s KGOC టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాతా యొక్క **తేది.31.12.2025** నాటికి ఫండ్ బేస్డ్ పరిమితిలలో బకాయి **రూ. 82.20 కోట్లు (అక్షరాల ఎనభై రెండు కోట్ల ఇరవై లక్షలు మాత్రమే)** ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి స్విస్ ఛాలెంజ్ పద్ధతిలో ఇ-వేలం ద్వారా "ఆల్ క్యాష్" ప్రాతిపదికన **కనీస రిజర్వ్ ధర రూ.46.50 కోట్లు (అక్షరాల నలభై ఆరు కోట్ల యాభై లక్షల రూపాయలు మాత్రమే)** స్ట్రెస్డ్ లోన్ రుణ బకాయిలను ("RBI MD") **కెనరా బ్యాంక్** ఋణ ఎక్స్‌పోజర్‌లను బదిలీ చేయడానికి, కాలానుగుణంగా సవరించబడిన మరియు బ్యాంక్ అంతర్గత బోర్డు ఆమోదించిన విధానం ప్రకారం బదిలీ చేయడంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) నుండి ఉన్న మార్గదర్శకాల ప్రకారం, అర్హత కలిగిన ARCలు/NBFCలు/బ్యాంకులు/ఆల్ ఇండియా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఉమ్మడిగా అనుమతి పొందిన సంస్థలు లేదా బిడ్డర్లు) నుండి ఆసక్తి వ్యక్తీకరణ (EOI)ను ఆహ్వానిస్తుంది. "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా", "అక్కడ ఏముస్నదో అది" మరియు రికోర్స్ ప్రాతిపదికన లేకుండా ఇ-వేలం ద్వారా నిర్వహించబడును.

కెనరా బ్యాంక్ రుణ బహిర్గతమునకు సంబంధించి ఎటువంటి కార్యాచరణ, చట్టపరమైన లేదా మరే ఇతర రకాల నష్టాలను భరించదు మరియు M/s KGOC **టెర్మినల్స్ ప్రైవేట్ లిమిటెడ్** కొరకు ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారంటీలను అందించదు. ఆసక్తిగల అర్హత కలిగిన పాల్గొనే వారందరూ ఇ-వేలంలో పాల్గొనడానికి తమ సంసిద్ధతను EOI ద్వారా సమర్పించవలెను మరియు ముందుగా అమలు చేయకపోతే నాన్-డిస్‌క్లోజర్ ఒప్పందాన్ని అమలు చేయాలని అభ్యర్థించవలెను. EOI సమర్పించడానికి ఆఖరి **తేది.24.02.2026.** ఆసక్తిగల బిడ్డర్లు వెబ్ నోటీసు కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయవచ్చు మరియు మరిన్ని వివరాలకు **www.canarabank.com** నందు టెండర్స్‌పై క్లిక్ చేయడం ద్వారా పొందవచ్చు.

ఆసక్తి గల పార్టీలు దిగువ తెలిపిన వ్యక్తులను సంప్రదించవచ్చును.

| సంప్రదించు వ్యక్తి | సంప్రదించు ఫోన్ నెం. | ఇ-మెయిల్ ఐడి |
|---|---|---|
| శ్రీ హరి కృష్ణ గొర్రెల | 94409 05120 | cb13250@canarabank.com |
| శ్రీ కునిశెట్టి రవి రామ్ కుమార్ రెడ్డి | 94906 92659 | |

ఈ ప్రకటనలో తెలిపిన ఇ-వేలం ప్రక్రియ కాంపిటెంట్ అధికారి తుది ఆమోదానికి లోబడి ఉంటుందని దయచేసి గమనించండి. అంతేకాకుండా, ఈ ప్రకటనలోని ఏవైనా నిబంధనలను రద్దు చేయడానికి, మార్పుటకు, సవరించడానికి లేదా ఉపసంహరించుకోవడానికి మరియు ఏ దశలోనైనా డాక్యుమెంట్‌ను ప్రాసెస్ చేయడానికి మరియు/లేదా అర్హత ఉన్న పార్టీని అసర్హులుగా ప్రకటించడానికి, ఎటువంటి కారణం పేర్కొనకుండా మరియు ఎటువంటి బాధ్యత లేకుండా వెబ్‌సైట్‌లో కొరిజెండమ్‌ను అప్‌లోడ్ చేయడానికి కెనరా బ్యాంక్ హక్కును కలిగి ఉంది మరియు ఈ విషయంలో కెనరా బ్యాంక్ నిర్ణయమే అంతిమమైనది & కట్టుబడి ఉండవలసినది. ఇది ఆఫర్ పత్రం కాదు మరియు ఎటువంటి హామీ లేకుండా జారీ చేయబడుతోంది.

తేది : 20.02.2026 జారీ చేసినవారు
ప్రదేశం : కాకినాడ కెనరా బ్యాంక్, కాకినాడ మెయిన్-II బ్రాంచ్

**SHRIRAM Finance** **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

సమోదిత కార్యాలయం : శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ అడ్రస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ మరియు బ్రాంచ్ ఆఫీస్: కాకినాడ వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction

**ఉప్పలూరి మణి కి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 9(1) తో కలిపి చదువబడే, స్థిరాస్తుల విక్రయం కొరకు తేదీ **21.11.2025** నాటి ఇంటెండింగ్ సేల్ నోటీసు యొక్క 30 రోజుల గడువు ముగిసిన తరువాత ఇప్పుడు జారీ చేయబడిన ఈ-వేలం విక్రయ నోటీసు. చట్టం 54/2002 లోని సెక్షన్ 13(8) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 లోని రూల్ 8(6) ప్రకారం నిర్దేశించిన విధంగా మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో మీరందరూ విఫలమైనందున, ఈ ఇ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడిందని రుణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు / కో-అప్లికెంట్స్‌కు / సహ-రుణగ్రహీతలకు తెలియజేయడమైనది. సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత మరియు హామీదారు/తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ (శ్రీరామ్ ఫైనాన్స్) వద్ద తాకట్టు పెట్టబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తిని, "ఎక్కడ ఉంటే అక్కడ", "ఏ స్థితిలో ఉంటే ఆ స్థితిలో" మరియు "ఏమి ఉంటే అది" ప్రాతిపదికన **30.03.2026** నాడు ఉదయం **11.00** గంటల నుండి మధ్యాహ్నం **01.00** గంట వరకు విక్రయించబడును. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) వారు రుణగ్రహీత/హామీదారు(ల)కు జారీ చేసిన **30.11.2023** తేదీనాటి డిమాండ్ నోటీసు తేదీ ప్రకారం, **30.11.2023** నాటికి బాకీ ఉన్న **రూ.58,05,104/-** మరియు **01.12.2023** నుండి తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు రాబట్టుకొనుట కొరకు ఈ వేలం నిర్వహించబడుతుంది.

**అగ్రిమెంట్ నెం. KKNDATF2204210004**

**రుణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామాలు:**

1) **ఉప్పలూరి వీర వెంకట రవికుమార్, తండ్రి:** బుల్లియ్య చౌదరి, డియాన్ డెయిరీ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ బిజినెస్, డి.నెం.1-14, చింతపల్లి-533344, పెదపూడి మండలం, తూర్పు గోదావరి జిల్లా.
2) **ఉప్పలూరి వీర మనీష, భర్త:** వీర వెంకట రవికుమార్, గృహిణి, డి.నెం.1-14, చింతపల్లి-533344, పెదపూడి మండలం, తూర్పు గోదావరి జిల్లా.
3) **ఉప్పలూరి మణి, భర్త:** బుల్లియ్య చౌదరి, గృహిణి, డి.నెం.2-27-10, గోకుల్ స్ట్రీట్, శ్రీ నగర్, కాకినాడ-533003, తూర్పు గోదావరి జిల్లా.
4) **మేడిబోయిన వేణు మాణిక్యాలరావు, తండ్రి:** ప్రభాకర రావు, వేణు అసోసియేట్స్ బిజినెస్, డి.నెం.2-90, నవర-533450, సామర్లకోట మండలం, తూర్పు గోదావరి జిల్లా.

**స్థిరాస్తి వివరణ**

తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ సబ్-జిల్లా, పెదపూడి మండలం, రామేశ్వరం గ్రామపంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, జిరాయితీ డ్రై ల్యాండ్, సమీప డి.నెం. 3-205, యస్.నెం. 98/1 నందు య॥ 1.19 సెంట్లలో విస్తీర్ణములో 636 చ॥గ॥లలో 445.5 చ॥గ॥ లేదా 374.22 చ॥మీ॥ రెండు అయిటమ్స్‌గా గల విస్తీర్ణమునకు **హద్దులు:**
**ఐటమ్ నెం.01:** 406.6 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలమునకు కొలతలు మరియు హద్దులు: **తూర్పు:** గరగ బాబ్జీ యొక్క సరిహద్దు గోడ-61 అ॥; **దక్షిణం:** ఐటమ్ నెం.02 లోని స్థలము కొంత విస్తీర్ణము మరియు ముత్యాల హర గోపాల్ చౌదరికి అమ్మిన స్థలము-61 అ॥; **పడమర:** రావు అచ్యుతరావు యొక్క సరిహద్దు గోడ-61 అ॥; **ఉత్తరం:** కోల సత్యవతి యొక్క సరిహద్దు గోడ-59 అ॥.
**ఐటమ్ నెం.02:** 38.8 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలమునకు కొలతలు మరియు హద్దులు: **తూర్పు:** గరగ బాబ్జీ యొక్క సరిహద్దు గోడ-35 అ॥; **దక్షిణం:** 12 అ॥ వెడల్పుగల మార్గము-10 అ॥; **పడమర:** ముత్యాల హర గోపాల్ చౌదరికి అమ్మిన స్థలము-35 అ॥; **ఉత్తరం:** ఐటమ్ నెం.01 క్రింద ఆస్తి-10 అ॥.
**ఆస్తిపై ఉన్న రుణభారాలు:** ఏమీ లేవు.

| అగ్రిమెంట్ నెం. | ఆస్తి రిజర్వ్‌ధర | EMD మొత్తము: | బిడ్ పెంపుదల మొత్తం | EMD చెల్లింపు విధానం | వేలం తేదీ | EMD చెల్లించడానికి చివరి తేదీ | ఆస్తి తనిఖీ తేదీ. |
|---|---|---|---|---|---|---|---|
| **KKNDATF2204210004** | **రూ.46,32,000/-** (అక్షరాల నలభై ఆరు లక్షల ముప్పై రెండు వేల రూపాయలు మాత్రమే) | **రూ.4,63,200/-** (అక్షరాల నాలుగు లక్షల అరవై మూడు వేల రెండు వందల రూపాయలు మాత్రమే) | రూ. 10,000/- | డిడి రూపంలో "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట తీయవలెను | 30.03.2026 | 28.03.2026 | 27.03.2026 |

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుకోవడం, డేటా అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటి కోసం M/s.**శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, కాంటాక్ట్ పర్సన్: శ్రీ గౌరవ్ నంబూదిరి ఫోన్: 9833922941,** ఈమెయిల్: శ్రీ గౌరవ్ నంబూదిరి <gaurav.n@samil.in> వారిని సంప్రదించవచ్చు. ఆస్తికి సంబంధించిన సందేహాల కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆథరైజ్డ్ ఆఫీసర్, ఓ.కృష్ణకుమార్, **ఫోన్: 7416293294** నంబరులో ఆఫీసు వేళల్లో మరియు పని దినాలలో సంప్రదించవచ్చు. ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా లేదా అన్ని బిడ్లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా ఏజెన్సీ అయిన శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వారి వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** లో నిర్వహించబడుతుంది. టెండర్ సమర్పణ, బిడ్ ఫారం పొందడం మరియు పూర్తి నిబంధనల కోసం **https://eauctions.Samil.in/home** లేదా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లోని **https://www.shriramfinance.in/auction** లింక్‌ను చూడగలరు.
**గమనిక:** NCLT, చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనం చేయబడింది అని దీని ద్వారా తెలియజేయడమైనది. తదుపరి, పేరు మార్పుకు సంబంధించి 30-11-2022 నాడు జారీ అయిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం, 30.11.2022 తేదీ నుండి అమలులోకి వచ్చేలా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

**ప్రదేశము: కాకినాడ, తేది: 19.02.2026** సం/-అధీకృత అధికారి

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.**77028 77188,** ఇ-మెయిల్ ఐడి: **sbi.10077@sbi.co.in,** ఆస్తి తనిఖీ కొరకు : **8330952080**

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)**

**SARFAESI** చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు **భౌతిక స్వాధీనం** చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన అస్తి/ఆస్తుల ఈ-వేలం (**SARFAESI** చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

**ఋణగ్రహీతలు: మెస్సర్స్ న్యూట్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిష్టర్డు ఆఫీస్ :** డి.నెం.68-9-51/ఏ2, సెవెన్ హిల్స్ అపార్ట్‌మెంట్స్, వెంకన్న ఫంక్షన్ హాల్ రోడ్డు, అశోక్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా - 533003. **మెస్సర్స్ న్యూట్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యాక్టరీ చిరునామా :** డి.నెం.68-3ఎ, 76-6, 69-2, రంగంపేట నుండి సింగంపల్లి రోడ్డు, సుభద్రంపేట, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా. **మెస్సర్స్ న్యూట్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్ : యల్లా సందీప్,** తండ్రి : లేటు శ్రీ యల్లా రుద్ర వీర వెంకటేశ్వరరావు, డి.నెం. 68-9-51/ఏ2, సెవెన్ హిల్స్ అపార్ట్‌మెంట్స్, వెంకన్న ఫంక్షన్ హాల్ రోడ్డు, అశోక్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా - 533003. **మెస్సర్స్ న్యూట్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్ : శ్రీమతి తులా షన్మిత రామ లక్ష్మి,** భర్త: శ్రీ తులా మహేష్, డి.నెం. 68-3ఎ, 76-6, 69-2, రంగంపేట నుండి సింగంపల్లి రోడ్డు, సుభద్రంపేట, రంగంపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా. **హామీదారులు : 1) యల్లా సందీప్,** తండ్రి : లేటు శ్రీ యల్లా రుద్ర వీర వెంకటేశ్వరరావు, డి.నెం. 68-9-51/ఏ2, సెవెన్ హిల్స్ అపార్ట్‌మెంట్స్, వెంకన్న ఫంక్షన్ హాల్ రోడ్డు, అశోక్ నగర్, కాకినాడ, కాకినాడ జిల్లా - 533003. **2) శ్రీమతి తులా షన్మిత రామ లక్ష్మి,** భర్త: శ్రీ తులా మహేష్, డి.నెం.8-24, బంట్రోతు వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. **3) శ్రీ తులా మహేష్,** తండ్రి : శ్రీ తులా శేషారావు, డి.నెం. 8-24, బంట్రోతు వీధి, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లా - 533341. **డిమాండ్ నోటీసు తేది: 14-07-2023**

**డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.13-07-2023** నాటికి **రూ.3,27,09,104/- + తేది.14-07-2023** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

**ప్రస్తుత బకాయి మొత్తం: తేది.18-02-2026** నాటికి **రూ.3,02,76,873/-** + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

**షెడ్యూల్ ఆస్తుల వివరములు :**

**ఆస్తి-1: ఎ) రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2501/2020, తేది.29.10.2020 ప్రకారం న్యూట్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్స్ : 1) యల్లా సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్లా రుద్ర వీర వెంకటేశ్వరరావు, 2) శ్రీమతి తులా షన్మిత రామలక్ష్మి, భర్త : శ్రీ తులా మహేష్ వారి పేరున గల ఆస్తి షెడ్యూలు - డాక్యుమెంట్ ప్రకారం షెడ్యూలు :** తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్-రిజిస్ట్రార్, రంగంపేట మండలం, సుభద్రంపేట గ్రామ పంచాయితీ, సుభద్రంపేట గ్రామం వద్ద అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు, మొ॥ వాటితో గల ఆర్.ఎస్.నెం.76/6 మరియు దీని పాత ఆర్.ఎస్.నెం.76 లోని ఎ.0.48 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో వేరొక ఉత్తరం వైపు విస్తీర్ణం ఎ.0.14 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.68/3ఎ మరియు దీని పాత ఆర్.ఎస్.నెం.68/2బి లోని ఎ.1.27 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఎ.0.66 సెంట్ల ఉత్తరం వైపు విస్తీర్ణం మొత్తం కలిపి ఎ.0.80 సెంట్లు విస్తీర్ణం గల ప్లాట్ యావత్తు అస్తి **హద్దులు : తూర్పు :** రంగంపేట నుండి సింగంపల్లికి పోవు రోడ్డు, **పడమర:** నేచర్, ఫ్లాటర్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన భూమి, **ఉత్తరం :** వట్టికూటి సత్యనారాయణ మరియు వట్టికూటి భూరయ్య గార్లకు చెందిన భూమి, **దక్షిణం :** నేచర్ ఫ్లాటర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన భూమి.

పైన తెలిపిన హద్దుల మధ్య విస్తీర్ణం ఎ.0.80 సెంట్లు భూమి అస్తి, అన్నీ నీటి సదుపాయాలు మరియు దారులు మరియు అన్నీ ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో కలదు.

**బి) రిజిష్టర్డు రేటిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.2686/2020, తేది.16.11.2020 ప్రకారం న్యూట్రి బాస్కెట్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్స్ : 1) యల్లా సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్లా రుద్ర వీర వెంకటేశ్వరరావు, 2) శ్రీమతి తులా షన్మిత రామలక్ష్మి, భర్త : శ్రీ తులా మహేష్ వారి పేరున గల ఆస్తి షెడ్యూలు - డాక్యుమెంట్ ప్రకారం షెడ్యూలు :** తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్-రిజిస్ట్రార్, రంగంపేట మండలం, సుభద్రంపేట గ్రామ పంచాయితీ, సుభద్రంపేట గ్రామం వద్ద అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు, మొ॥ వాటితో గల ఆర్.ఎస్.నెం.76/6 మరియు దీని పాత ఆర్.ఎస్.నెం.76 లోని ఎ.0.48 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో వేరొక దక్షిణం వైపు విస్తీర్ణం ఎ.0.34 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.68/3ఎ మరియు దీని పాత ఆర్.ఎస్.నెం.68/2బి లోని ఎ.1.27 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఎ.0.61 సెంట్ల దక్షిణం వైపు విస్తీర్ణం మొత్తం కలిపి ఎ.0.95 సెంట్లు విస్తీర్ణం గల ప్లాట్ యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** రంగంపేట నుండి సింగంపల్లికి పోవు రోడ్డు, **పడమర:** హరిదాసు వెంకట రామారావు మరియు మిరియాల శ్రీను గార్లకు చెందిన భూమి, **ఉత్తరం :** పసల వీర వెంకట సత్య ప్రసాద్ మరియు ఇతరులకు చెందిన భూమి, **దక్షిణం :** సలాది అనంతలక్ష్మి, తోట వెంకటేశులు గార్లకు చెందిన భూమి.

పైన తెలిపిన హద్దుల మధ్య విస్తీర్ణం ఎ.0.95 సెంట్లు భూమి అస్తి, అన్నీ నీటి సదుపాయాలు మరియు దారులు మరియు అన్నీ ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో కలదు.

**రిజర్వు ధర : రూ.3,17,00,000/- ధరావత్తు : రూ.31,70,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-**

**ఆస్తి-2 :** రంగంపేట మండలం, సుభద్రంపేట గ్రామంలో బ్యాంక్‌నకు హైపోథికేషన్‌లో ఉన్న ప్లాంట్ & మెషినరీ.

**రిజర్వు ధర : రూ.1,42,00,000/- ధరావత్తు : రూ.14,20,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-**

**ఆస్తి-3 : రిజిష్టర్డు రేటిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.5047/2017, తేది.23.09.2017 ప్రకారం శ్రీ యల్లా సందీప్, తండ్రి : లేటు శ్రీ యల్లా రుద్ర వీర వెంకటేశ్వరరావు గారి ఆస్తి షెడ్యూలు - డాక్యుమెంట్ ప్రకారం షెడ్యూలు :** తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం సబ్-రిజిస్ట్రార్, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామ పంచాయితీ, చేబ్రోలు గ్రామం వద్ద అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు, మొ॥ వాటితో గల పాత ఆర్.ఎస్.నెం.155 లోని మొత్తం ఎ.15.51 సెంట్ల విస్తీర్ణంలో ఎ.2.82 సెంట్ల ఈశాన్యం మూల వైపు విస్తీర్ణంలో ప్రభుత్వం ద్వారా పొందిన ఎ.0.08 సెంట్లు విస్తీర్ణం, కొత్త ఆర్.ఎస్.నెం.155/1 లోని ఎ.15.51 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో, ఎ.2.74 సెంట్ల ఈశాన్యం మూల వైపు విస్తీర్ణంలో ఎ.0.70 సెంట్లులో తూర్పు వైపు, ఎ.0.50 సెంట్లు ఉత్తరం వైపుగా గల భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ప్రభుత్వ పుష్కర కాలువ కొంతమేర, పుంత కొంతమేర, **పడమర :** ఇదే ఆర్.ఎస్.నెం.లోని అల్లాడ ప్రసాద్ మరియు బుర్రా రామం గార్లకు చెందిన భూమి, **ఉత్తరం :** యర్రబంద పుంత, **దక్షిణం :** ఇదే ఆర్.ఎస్.నెం.లోని పలివేల ఎస్.వి. గణేశ్వర రావు గారికి చెందిన భూమి.

పైన తెలిపిన హద్దుల విస్తీర్ణం ఎ.0.50 సెంట్లు భూమి అస్తి, అన్నీ నీటి సదుపాయాలు మరియు దారులు మరియు అన్నీ ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో కలదు.

**రిజర్వు ధర : రూ.48,00,000/- ధరావత్తు : రూ.4,80,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-**

**ఇ-వేలం తేదీ : 25-03-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

**ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:21-02-2026 నుండి 24-03-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు**

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటర్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింకను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com &** టోల్ ఫ్రీ ఫోన్ నెం.: **91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను సంప్రదించండి.
2) **ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.**
***గమనిక :*** ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
***గమనిక -2 :*** ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/ కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% **TDS** ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికేటును బ్యాంకు వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

**తేది: 18-02-2026, ప్రదేశం: విశాఖపట్నం** సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు

కాకినాడ కలెక్టరేట్: నగరపాలక సంస్థ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజుల విషయంలో నిర్దేశించిన మొత్తం కన్నా అదనపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంహెచ్‌వో డాక్టర్ పృథ్వీచరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిబంధనలకు అనుగుణంగా వ్యాపార సంస్థలకు ట్రేడ్ ఫీజులు నిర్ణయించామని, అంతకన్నా ఎక్కువ ఎవరికీ చెల్లించవద్దని సూచించారు. ఎక్కడైనా అదనపు వసూళ్లకు ఒత్తిడి చేస్తే ఫిర్యాదు చేయాలని వ్యాపారులకు సూచించారు. ప్రజారోగ్య విభాగం సిబ్బంది అదనపు వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కాకినాడ

## చేనేత గర్జనను జయప్రదం చేయండి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: గత కొంత కాలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం కొరవడి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని చేనేత కులాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ పంపన రామకృష్ణ పేర్కొన్నారు. ఈ నెల 22న మంగళగిరిలో జరగనున్న చేనేత గర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జగన్నాథపురంలోని సంఘ కార్యాలయం వద్ద శుక్రవారం సంఘీయులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేనేతలకు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ నుంచి మినహాయింపునివ్వాలని, చేనేత సంఘాలకు ఆప్కో నుంచి రావాల్సిన బకాయిలను తక్షణం విడుదల చేయాలని కోరారు. పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (21 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

**నేడు, రేపు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం**

- మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

## తెలుగు లెస్స.. అదే శ్వాస

### మాతృభాషాభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థలు

న్యూస్‌టుడే, గాంధీనగర్

మాతృభాష.. మన సంస్కృతిని, చరిత్రను పరిరక్షించే అత్యంత కీలకమైన సాధనం. ప్రస్తుత కాలంలో దాని ప్రాధాన్యం తగ్గుతుంది. ఇటువంటి తరుణంలో మన మాతృభాష తెలుగును పరిరక్షించుకోవాల్సిన అవసరముంది. కాకినాడకు చెందిన పలు సంస్థలు ఇందుకు పాటుపడుతున్నాయి. **నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం** సందర్భంగా వాటి కార్యకలాపాలపై కథనం.

### 'అరసం'తో అభ్యుదయం

అభ్యుదయ రచయితల సంఘాన్ని కాకినాడలో గత ఏడాది పడాల వీరభద్రరావు, వల్లూరి శివప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, పత్సమట్ల సుబ్బరాజు తదితరులు ప్రారంభించారు. మాతృభాష పరిరక్షణతో పాటు అభ్యుదయ సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతినెలా ప్రముఖ కవులు, రచయితలతో సాహితీ సదస్సులు నిర్వహిస్తున్నారు. అలాగే యువతలో మాతృభాష, సాహిత్యంపై అభిలాష పెంచేలా పోటీలు నిర్వహించడంతో పాటు, వర్ధమాన కవులు, రచయితల పుస్తకావిష్కరణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. తెలుగు భాషాభివృద్ధికి, పాఠశాలల్లో తెలుగు మాధ్యమం అమలు, గ్రంథాలయాల పునరుద్ధరణకు సభ్యులు కృషిచేస్తున్నారు.

అరసం ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో సంఘ ప్రతినిధులు

సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

### సాహితీ 'స్రవంతి'గా...

తెలుగు భాషకు, సాహిత్యానికి జవజీవాలు నింపి కొంతవరకైనా మన భాష, మన సాహిత్యాన్ని కాపాడుకోవాలని సాహితీ స్రవంతి అధ్యక్షుడు మార్ని జానకిరామ్ చౌదరి చెబుతున్నారు. 2011లో సంస్థను స్థాపించిన నాటి నుంచి నిర్విరామంగా పుస్తకావిష్కరణలు, గ్రంథ సమీక్షలు, కవి సమ్మేళనాలు, ప్రముఖ కవుల జయంతులు, వర్ధంతులు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భాషపై విద్యార్థుల్లో మమకారాన్ని పెంచేందుకు వీలైన సమయాల్లో కార్యశాలలు నిర్వహించి వారిలో ప్రతిభను వెలికి తీస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కనీసం ప్రాథమిక పాఠశాల స్థాయి వరకూ తప్పనిసరిగా తెలుగు మాధ్యమాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ ఉత్తర్వులు, ఉత్తర ప్రత్యుత్తరాలు, న్యాయస్థానాలు తీర్పులు తెలుగు భాషలో ఉండేలా చర్యలు తీసుకోవాలని జానకిరామ్‌చౌదరి సూచిస్తున్నారు.

## బకింగ్‌హామ్ కాలువను అభివృద్ధి చేయాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడ నుంచి రాజమహేంద్రవరం మీదుగా తమిళనాడు వరకు విస్తరించి ఉన్న బకింగ్‌హామ్ కాలువను అభివృద్ధి చేయాలని కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కోరారు. దీంతో పర్యాటక, రవాణా రంగాన్ని విస్తరించాలని ఆయన సూచించారు. ఆయన శుక్రవారం అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. బ్రిటిష్ పాలనలో ఈ కాలువను కాకినాడ నుంచి పుదుచ్చేరి వరకు రవాణాకు వినియోగించేవారని గుర్తుచేశారు. గతంలో తెదేపా పాలనలో ఈ కాలువను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా వాటిని విస్మరించిందని కొండబాబు ఆరోపించారు. ప్రస్తుతం ఈ కాలువ అనేక చోట్ల ఆక్రమణలకు గురైందని, దీనిపై దృష్టిసారించి.. కాలువను రవాణా, పర్యాటక రంగాలకు అనువుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కొండబాబు కోరారు.

## జలవనరులపై ఆక్రమణలు తొలగించండి

సూచనలిస్తున్న ఆర్డీవో మల్లిబాబు, హాజరైన అధికారులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ డివిజన్‌లోని చెరువులు, కాలువలు వంటి జలవనరులపై ఉన్న ఆక్రమణలను తక్షణం తొలగించాలని ఆర్డీవో ఎస్.మల్లిబాబు ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆయన శిక్షణ కలెక్టర్ మనీషాతో కలిసి డివిజన్ వాచ్ డాగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. డివిజన్‌లోని చెరువులు, కాలువలు, డ్రెయిన్లపై ఆక్రమణలు లేకుండా ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. డివిజన్ పరిధిలో 2,071 చెరువులు 9,711 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నాయన్నారు. వీటికి సంబంధించి 445 సర్వే నంబర్ల పరిధిలో 1,490 ఎకరాలు పరిధిలో ఆక్రమణలు గుర్తించామని పేర్కొన్నారు. వీటి తొలగింపునకు రెవెన్యూ, పంచాయతీరాజ్, జలవనరులు, డ్రెయినేజీ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భవిష్యత్తులో నీటి వనరులకు సంబంధించిన స్థలాల్లో మతపరమైన కట్టడాలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని చెప్పారు. తహసీల్దార్లు వి.జితేంద్ర, ఎస్ఎల్ఎన్ కుమారి, రాగూర్, పీవీ సీతాపతిరావు, దుర్గాప్రసాద్, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తులో వాహనాలు నడిపినవారికి జైలు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడపుతున్న 32 మందిపై కేసులు నమోదు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచామని కాకినాడ ట్రాఫిక్-1, 2 సీఐలు ఎన్.రమేష్, డి.రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిందితుల్లో 10 మందికి జైలు, 22 మందికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారని చెప్పారు.

## తూకంలో తేడాలుంటే కఠిన చర్యలు

ఎలక్ట్రానిక్ కాటాపై తూకం రాళ్లు వేసి తనిఖీ చేస్తున్న అధికారులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ అర్బన్ ఎంఎల్ఎస్ పాయింట్‌లో శుక్రవారం తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈనెల 18న ఈనాడులో 'అక్కడ తగ్గిస్తున్నారు.. ఇక్కడ లాగేస్తున్నారు' శీర్షికన ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. ఆ శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ సయ్యద్ సలీం బృందం ఈ పాయింట్‌లోని ఎలక్ట్రానిక్ కాటాను తనిఖీ చేశారు. ముద్రణ, తూకం పరిశీలించారు. ఇక్కడకు వచ్చిన చౌక దుకాణ డీలర్లతో మాట్లాడారు. తూకంలో తేడాలుంటే ఫిర్యాదు చేయాలని సంబంధిత పత్రాన్ని అందజేశారు. సిబ్బంది నిబంధనలు పాటించకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జి ఆనంద్‌కు పలు సూచనలు చేశారు.

## సంఘటితంతోనే బీసీలకు రాజ్యాధికారం

మాట్లాడుతున్న బీసీవై నాయకులు నాగేశ్వరరావు, గోపాలకృష్ణ, సుధాకర్ తదితరులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: రాజ్యాధికారం కోసం బీసీలు ఏకం కావాలని బహుజన చైతన్య యువజన (బీసీవై) పార్టీ జిల్లా అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర నాయకుడు రాయుడు సుధాకర్, కాకినాడ గ్రామీణ అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపీపీ కర్రి గోపాలకృష్ణ తదితరులు పిలుపునిచ్చారు. ఈ నెల 22న గుంటూరులో నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా నిర్వహించనున్న బీసీ సింహగర్జన మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక భానుగుడి సెంటర్‌లో గోడపత్రికలు, కరపత్రాలను పార్టీ నాయకులతో కలిసి వారు ఆవిష్కరించారు. ప్రదర్శన నిర్వహించారు. బీసీవై అధినేత బోడ రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో జరగే సభకు పెద్దఎత్తున బీసీలు తరలి రావాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగానే వినియోగించుకున్నాయని వారు ధ్వజమెత్తారు. బీసీలకు రక్షణ చట్టం, ఉప ప్రణాళిక అమలు, చట్టసభల్లో రిజర్వేషన్ల అమలు, తదితర సమస్యలు పరిష్కారం కావాలంటే రాజ్యాధికారంతోనే సాధ్యమన్నారు. పిఠాపురం అధ్యక్షుడు సీరం శ్రీనివాస్, పాలెపు గణేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ సీఈవోకు సత్కారం

సీఈవోగా ఉద్యోగోన్నతి పొందిన లక్ష్మణరావును సత్కరిస్తున్న జడ్పీ ఛైర్మన్ వేణుగోపాలరావు, తదితరులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: డీడీవో కేడర్‌లో జడ్పీ సీఈవోగా విధులు నిర్వహిస్తున్న వీవీవీఎస్ లక్ష్మణరావుకు ప్రభుత్వం రెగ్యులర్ సీఈవోగా ఉద్యోగోన్నతి కల్పించిన నేపథ్యంలో శుక్రవారం ఆయనను జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది సత్కరించారు. ఉప సీఈవో రామ్‌గోపాల్, పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌వీవీ రమేష్, కార్యాలయ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## పన్ను బకాయిలపై దృష్టిపెట్టండి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగర పరిధిలో ఆస్తి, నీటి, ఖాళీ స్థలాల పన్నుల వసూళ్లకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు నగరపాలక సంస్థ ఉప కమిషనర్ కె.శ్రీనివాస్ తెలిపారు. ఆయన శుక్రవారం స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, డ్వాక్రా సంఘాలకు చెందిన ఆర్పీలు, సీవోలతో సమావేశాన్ని నిర్వహించారు. పన్ను బకాయిల వసూళ్లకు రెవెన్యూ సిబ్బందితో పాటు ఆర్పీలు, సీవో సేవలు వినియోగించనున్నట్లు ఉప కమిషనర్ తెలిపారు. మార్చి 31 నాటికి నూరుశాతం బకాయిలు వసూలు కావాలన్నారు. ప్రజలు కూడా సహకరించాలని కోరారు. టీపీఆర్‌వో శైలజ, సిటీ మిషనర్ మేనేజర్ వెంకట్రాజు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బీసీ కార్పొరేషన్ ఈడీ, డిప్యూటీ కలెక్టర్ ఎ.శ్రీనివాసరావు తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లాస్థాయి అధికారులతో కలిసి ఆయన ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరించారు. వివిధ శాఖలకు చెందిన 11 మంది అర్జీలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామన్నారు. వీటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రతినెలా మూడో శుక్రవారం కలెక్టరేట్‌లో వినతులు స్వీకరిస్తారని, ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కలెక్టరేట్ పరిపాలనాధికారి సాధనాల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**PROలు కావలెను**
మా హాస్పిటల్ నందు పనిచేయుటకు PROలు కావలెను.
అంజన మల్టీస్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్
పెనుగుదురు, కరప మండలం
Cont: 78423 20179

## అధ్వానంగా ప్రధాన కాలువ..

కాకినాడ పళ్లంరాజు నగర్ ప్రధాన రహదారిలో ప్రధాన కాలువ అధ్వాన స్థితిలో దర్శనమిస్తోంది. కాలువలో చెత్తాచెదారంతోపాటు ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. కాలువ వెంట పిచ్చిమొక్కలు పేరుకుపోయి దుర్వాసనతో పాటు దోమలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోయారు. నగరపాలక అధికారులు స్పందించి శుభ్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

## నిబంధనలు పట్టవా..!

అత్యంత రద్దీగా ఉంటే ఎస్.అచ్యుతాపురం రైల్వేగేటు వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు వన్‌వే ఏర్పాటు చేసి సిమెంట్ దిమ్మెలు ఏర్పాటు చేశారు. కొందరు వాహనదారులు వీటిని పక్కకు జరిపేసి, ఇష్టానుసారంగా వన్‌వే నిబంధనలను తిలోదకాలివ్వడంతో ట్రాఫిక్ నిలిచిపోతోంది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ట్రాఫిక్‌బీట్ ఏర్పాటు చేసి, చర్యలు చేపట్టాలని నగరవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

## జారిపోతోంది.. జాగ్రత్త

కాకినాడ గొడారిగుంట ప్రధాన రహదారి గుంతతో అధ్వానంగా ఉంది. గత కొంత కాలం కిందట పైపులైను మరమ్మతులు చేసి అనంతరం మట్టితో పూడ్చి రహదారి వేయకుండా వదిలేశారు. దాంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనాలు జారి ప్రమాదాలబారిన పడుతున్నామని పలువురు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారి వేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదుసెంటర్

## విద్యార్థులకు అవగాహన

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: పాఠశాల పరిసరాల్లో మత్తు పదార్థాలు ఏమైనా గుర్తిస్తే వెంటనే 1972కి కాల్‌చేయాలని కాకినాడ ట్రాఫిక్-1 సీఐ ఎన్.రమేష్ అన్నారు. కాకినాడ జగన్నాథపురం ఎంఎస్ఎన్ ఛారిటీస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, మైనర్ డ్రైవింగ్ తదితర వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పదోతరగతి విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం సమకూర్చిన మోడల్ ప్రశ్నపత్రాలను సీఐ అందజేశారు.

IN THE COURT OF THE Prl. Civil Judge
[Senior Division] :KAKINADA
**S.O.P.NO. 1/2025**
Between:
**R Gopala Rao and others** ...Petitioners
And
**HDFC Bank Ltd, Mumbai** ...Respondent
Please take Notice by general public that the petitioners filed the above SOP for issuing a succession certificate in favour of the 3rd petitioner i.e. Rao Sitharama Swamy for transmission of the shares of HDFC Bank Ltd belongs to their deceased father, as mentioned in the schedule "A" of the petition. The above matter posted to **23-2-2026** for filing objections before the Hon'ble Court by anybody.
"By order of the Hon'ble Court"
**A.V.CH.S.S.MURTHY,**
**PILLI SRINIVAS,**
**N. SANJEEV KUMAR.**
ADVOCATES, KAKINADA.

## ఆర్టీసీ ఆస్తులు ప్రైవేటుపరం చేయడం తగదు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఆర్టీసీకి సంబంధించి విలువైన ఆస్తులను ప్రైవేటు ఆపరేటర్లకు కట్టబెట్టే విధానం మానుకోవాలని ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. కాకినాడ డిపో గ్యారేజ్ వద్ద జిల్లా అధ్యక్షుడు రాజాన ఇందేష్ ఆధ్వర్యంలో నాయకులు, ఉద్యోగులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి పి.జార్జిబాబు మాట్లాడుతూ విద్యుత్తు బస్సు ఆపరేటర్ల కోసం డిపోలను ఖాళీ చేయించే విధానం మానుకోవాలని, ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్వీ రావు మాట్లాడుతూ విద్యుత్తు బస్సులను ఆర్టీసీ యాజమాన్యమే కొనుగోలు చేసి సొంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. రీజనల్ కార్యదర్శి పి.సత్యానందం, డిపో అధ్యక్షుడు ఐ.రవి, కార్యదర్శి బీవీ రావు, తుని కార్యదర్శి ఎం.సూరిబాబు, బొత్స రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గ్రాంటు మంజూరుకు వినతి

గాంధీనగర్, న్యూస్‌టుడే: జిల్లా గ్రంథాలయ సంస్థ పింఛనుదారులు, ఉద్యోగుల జీతాల కోసం ప్రభుత్వం నుంచి గ్రాంటు ఇప్పించేలా చూడాలని ఆ సంఘ నాయకులు కోరారు. దీనిపై రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ కార్యాలయ మేనేజర్ మేకా లక్ష్మణరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తూ.గో. జిల్లా పింఛనుదార్ల సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఎస్.సాయి సత్యనారాయణ, ఉద్యోగుల సంఘ సంఘ ప్రచార కార్యదర్శి ములంపాక శ్రీనివాసరావు, ఎస్.రాజు, కె.శ్రీనివాసు, జి.ప్రసాద్, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## ఫీజులకోసం విద్యార్థులను వేధించడం తగదు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఇంటర్ చదివే విద్యార్థుల ఫీజుల చెల్లించలేదనే కారణంతో పలు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు వారి హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్న సంఘటనలు నగరంలో చోటు చేసుకుంటున్నాయని, దీనిపై ఇంటర్ విద్యాశాఖ ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవాలని భాజపా యువమోర్చా మాజీ రాష్ట్ర స్వచ్ఛ్‌భారత్ కన్వీనర్ గౌతు చిన్నా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ కళాశాలలు హాల్ టికెట్లు జారీ చేయాలని కోరారు.

## వ్యక్తిపై కేసు నమోదు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: స్థలం కబ్జా చేసేందుకు ప్రయత్నించి ఆస్తినష్టం వాటిల్లేలా చేసిన వ్యక్తిపై కాకినాడ మూడో పట్టణ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. కాకినాడ, సూర్యనారాయణపురం మల్లికార్జునరావుపేటకి చెందిన పి.భాస్కరతాతాజీకి అదే ప్రాంతంలో స్థలం ఉంది. దానిని ఆ పక్కనే చెందిన జి.భానుచందర్ స్థలాన్ని కబ్జా చేసేందుకు సరిహద్దులు దాటేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఈ నెల 16న ఆ స్థలంలో ఉన్న షెడ్, పాతగోడలకు ధ్వంసం చేసి రూ.50 వేల ఆస్తినష్టం వాటిల్లేలా చేశాడు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంక్షేమ పథకాలు అమలు చేయరూ..

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏపీ బిల్డింగ్ వర్కర్స్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) డిమాండ్ చేసింది. ఈమేరకు శుక్రవారం కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ వలీకి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు నిట్ల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్కల రాజ్‌కుమార్, గౌరవాధ్యక్షుడు గడిగట్ల సత్తిబాబు మాట్లాడుతూ కార్మికులను మభ్యపెట్టేందుకే ఉత్తుత్తి ప్రకటనలు కూటమి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. 2019 నుంచి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లు, గత ఆరేళ్లలో అర్హులై ఉండి పథకాలు పొందని కార్మికులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. ఓరుగంటి సందేశ్వరుడు, ఆకుల సత్యనారాయణ, చింతల సత్యనారాయణ, జుత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డీసీఎల్ వలీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

## సామాజిక న్యాయానికి కృషి చేయండి

గాంధీనగర్, న్యూస్‌టుడే: సామాజిక న్యాయం అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్యభవన్‌లో చర్చాగోష్ఠి జరిగింది. అంబేడ్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెన్షనర్ల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, బుద్ధవిహార్ సభ్యుడు కాశీ రామారావు, దళిత సత్తా నేత బచ్చల కామేశ్వరరావు, టిఎన్‌టీయూసీ సబ్బతి ఫణీశ్వరరావు, విశ్రాంత ఇంజినీర్ పిల్లి రామారావు, రాజేంద్రకుమార్, నరసింహారావు తదితరులు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో భూమి పంపిణీ జరగాలని, ప్రభుత్వ సహాయంతో అభివృద్ధి చెందుతున్న ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

## సేవా స్ఫూర్తిని కొనసాగిద్దాం

గాంధీనగర్, న్యూస్‌టుడే: లయన్స్‌క్లబ్‌లకు సరైన నాయకత్వం లక్షణాలు పెంచేలా మార్గదర్శకాలను చేసిన పూర్వపు గవర్నర్లను లయన్స్ ఇంటర్నేషనల్ సూచించిన ఫిబ్రవరి నెలలో సత్కరించుకోవడం లయన్స్‌క్లబ్ సత్సంప్రదాయమని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వి.కోటేశ్వరరావు, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చిట్నీడి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం రామారావుపేటలోని లయన్స్‌క్లబ్ హాల్లో లయన్స్ క్లబ్ కాకినాడ, పుష్కర్ల ఆధ్వర్యంలో పాస్ట్ గవర్నర్ల గౌరవ సత్కార కార్యక్రమం జరిగింది. కాకినాడ క్లబ్ ప్రెసిడెంట్ సీమకుర్తి పాపారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాస్ట్ గవర్నర్లు బాదం బాలకృష్ణ, ఈవీవీ ఈశ్వరకుమార్, బీవీఎన్.రెడ్డి, అనిల్‌కుమార్, వేలూరి సూర్యనారాయణ, పిఎస్.శర్మ, కోడూరి రంగారావు, దాసరి తిరుమలరావు, గ్రంధి వెంకటేశ్వరరావులను క్లబ్‌ల సభ్యులంతా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ సేవా స్ఫూర్తిని కొనసాగించేందుకు అందరూ తమవంత కృషి చేయాలని సూచించారు. క్లబ్‌ల సభ్యులు ఉమామహేశ్వరరావు, డి.రామసుబ్రహ్మణ్యం, తలారి రామచంద్రరావు, ఎం.వెంకటరమణ, ఎంవిఆర్.మోహన్‌కుమార్, దంగేటి సతీష్, జగన్నాధరావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పూర్వపు గవర్నర్లను సత్కరిస్తున్న లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్, వైస్ గవర్నర్, సభ్యులు

**ప్రమాణస్వీకార మహోత్సవ శుభాకాంక్షలు**

మా గురువు శ్రీమాన్
CA. Thummalapalli Pavan Kumar గారు
ది.ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టెర్డ్ అకౌంటెంట్స్ కాకినాడ బ్రాంచ్ ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న శుభసందర్భంగా వారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
మీ అనుభవం మరియు నాయకత్వ లక్షణాలతో ఈ పదవిని విజయవంతంగా నిర్వహించి, మీ చైతన్యవంతమైన నాయకత్వంలో మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని ఆశిస్తూ...
మీ శిష్యులు...
శ్రీ తుమ్మలపల్లి పవన్‌కుమార్ గారు CA
Chairman: The Institute of Chartered Accountants, Kakinada
CA. Karri Surya Veerabhadra Reddy
Partner: T.P.K & Associates
గాంధీనగర్, కాకినాడ
గోపి కొప్పిశెట్టి, కరప
శ్రీకాంత్ కారప్పరెడ్డి, కరప
ఆదివిష్ణు వెలుగుబంటి, కాకినాడ
సుబ్రహ్మణ్యం పిట్టాల, కాకినాడ
Office Staff
TPK & Associates
గాంధీనగర్, కాకినాడ

**THE KARUR VYSYA BANK LTD.,**
KVB Karur Vysya Bank Smart way to bank
Kakinada- Bhanugudi Branch, D.No.2-27-14/1, Gokula Street, Srinagar, Bhanugudi Junction, Kakinada, Andhra Pradesh -533003.

**TENDUR CUM AUCTION OF VEHICLE**

Name of the Borrower: Mrs. Vuyyuri Soujanya, W/o. Gopivarma (A/c No. 4871775000000368)

| Reg.No | MAKE/MODEL/Mfg Year | Reserve Price | EMD |
|---|---|---|---|
| AP 40 DB 8337 | MARUTI SUZUKI - GRAND VITAARA BREZZA SMART HYBRID SIGMA 1.5L 5MT 2024 | Rs. 8,50,000/- | Rs. 85,000/- |

- **Vehicle available for Inspection:** During Bank working hours at **The Karur Vysya Bank Ltd., Divisional Office,** Dr.No. 47-10-15, Shop No.1, A G Avenue, First Floor, Opp: Pollock School, 2nd Lane, Dwarakanagar, Visakhapatnam-530016.
- Venue of Auction: The Karur Vysya Bank Ltd., Divisional Office (controlling office), Dr.No.47-10-15, Shop No.1, A G Avenue, First Floor, Opp: Pollock School, 2nd Lane, Dwarakanagar, Visakhapatnam-530016.
- **Date/Time of Auction: 27.02.2026 at 04.00 PM (Bids accepted upto 02.00 PM)**
- Bank reserves the right to postpone or cancel or modify any terms and conditions of this sale without adducing any reasons and decision of the Bank will be final and binding on all parties and in all respects.
- **The vehicle will be sold in "As is where is and whatever there is" condition.**
- The Bank reserves its right to accept/reject any tender without assigning any reason thereof.
- **Successful bidder has to pay applicable GST charges.**

For further details and applications of tender along with terms & conditions of auction, you may visit The Karur Vysya Bank Ltd., Kakinada - Bhanugudi Branch at the above address or The Karur Vysya Bank Ltd, Divisional office, 2nd Lane, Dwarakanagar, Visakhapatnam.

For further details & and Terms & conditions of the auction/sale, Please contact: : 95025 46161
Date: 20-02-2026 Branch Manager

(c) eenadu

# కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

## పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

**కరప:** పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు దాతలు తోడ్పాటు అందించాలని ఎంఈవో సత్యనారాయణ కోరారు. గొర్రిపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆయన మార్ని కిషోర్‌స్వామిమూర్తి, మజేటి శ్రీకర్ రూ.1.92 లక్షలతో ఏర్పాటు చేసిన వంటషెడ్డును పీఎంసీ ఛైర్మన్ నాగజ్యోతితో ప్రారంభించారు. హెచ్ఎం రమణమూర్తి, వెంకటేశ్వరరావు, రాంబాబు, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## 23 నుంచి కల్యాణోత్సవాలు

**గొల్లప్రోలు:** తాటిపర్తి అపర్ణాసమేత నాగేశ్వరస్వామి దివ్య కల్యాణ ఉత్సవాలు ఈ నెల 23 నుంచి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆలయాలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు. 27వ తేదీ వరకు క్రతువులు కొనసాగుతాయన్నారు.

## చేనేత గర్జనకు పిలుపు

**గొల్లప్రోలు, న్యూస్‌టుడే:** మంగళగిరిలో ఈ నెల 22న జరిగే చేనేత గర్జనకు కార్మికులంతా తరలిరావాలని చేనేత నాయకులు కోరారు. పట్టణంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. డిమాండ్ల సాధనకు కదలాలన్నారు. వీరాజు, చక్రధరరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి కుర్చీల అందజేత

**పిఠాపురం:** పిఠాపురంలోని సూర్యరాయ గ్రంథాలయానికి చిత్రాడ గ్రామానికి చెందిన తెదేపా నేత, ఆర్యవైశ్య సంఘ నాయకుడు కేశవరపు కృష్ణ పుట్టినరోజు సందర్భంగా రూ.5 వేల విలువైన కుర్చీలను అందించారు. శుక్రవారం వాటిని గ్రంథాలయ కార్యదర్శి కొండేపూడి శంకరరావుకు అప్పగించారు.

## హుండీల ఆదాయం రూ.12.21 లక్షలు

**పిఠాపురం:** పిఠాపురంలోని రాజరాజేశ్వరి సమేత ఉమాకుక్కుటేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ముగిసిన నేపథ్యంలో శుక్రవారం హుండీల లెక్కింపు జరిగింది. ఉత్సవాల ప్రత్యేకాధికారి చాగంటి సురేష్‌నాయుడు, ఈవోలు ధనలక్ష్మి, రవితేజ పర్యవేక్షణలో ఏసీ జగన్మోహన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లెక్కించగా రూ.12,21887 ఆదాయం వచ్చింది.

## సౌకర్యాలపై జడ్జి ఆరా

**పెద్దాపురం:** పెద్దాపురం సబ్ జైలును ఏడో అదనపు జిల్లా జడ్జి చంద్రమౌళీశ్వరి శుక్రవారం సందర్శించారు. ముద్దాయిల యోగక్షేమాలు, భోజనం, మంచినీరు ఇతర సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఆర్డీవో శ్రీరమణి, డీఎస్పీ శ్రీహరిరాజు, వాణి, ప్రభాకరశర్మ, శేషగిరిరావు, డాక్టర్ ప్రశాంతి, సంజయ్, సబ్‌జైలు అధికారి రమణబాబు, న్యాయవాదులు రాంబాబు, పారా లీగల్ వాలంటీర్ కుమారి లక్ష్మి పాల్గొన్నారు.

## కళ్ల సంరక్షణ ప్రధానం

**సామర్లకోట:** విద్యార్థులు కళ్లను సంరక్షించుకోవాలని పీఎంశ్రీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సాయిరామకృష్ణ అన్నారు. శుక్రవారం పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా విద్యార్థులకు నేత్ర పరీక్షలు, కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నేత్ర వైద్య విభాగం అధికారి సుబ్బారావు, శ్రీకాంత్, ఉపాధ్యాయులు భవాని, శివకుమార్, సుదారాణి, దుర్గాప్రసాద్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను చైతన్యం చేయాలి

**కరప:** సాగులో దిగుబడులు బాగా రావాలంటే కచ్చితంగా భూసార పరీక్షలు చేయించి సమతుల్య పోషకాలు ఉండేలా రైతులను చైతన్యం చేసేందుకు విద్యార్థులు కృషి చేయాలని ఏడీఏ బాబూరావు సూచించారు. కరప జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆయన వరిసాగులో మట్టి నమూనాల సేకరణ, పరీక్ష విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవోలు ఐ.సత్య, పీకేవీ లక్ష్మి, హెచ్ఎం రాజరాజేశ్వరి, ఏఈవో వెంకటసతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలు తెలుసుకోండి

**పెద్దాపురం:** వాలుతిమ్మాపురం పరిధిలోని కోరమాండల్ ప్యాకింగ్ యూనిట్‌లో పనిచేస్తున్న వారికి శుక్రవారం కార్మిక చట్టాలు, బాల్య వివాహాలపై పెద్దాపురం సీఐ విజయ్ శంకర్ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కార్మికుడు చట్టాలు తెలుసుకుంటే.. హక్కులు దక్కించుకోవచ్చన్నారు. బాల్య వివాహాలు చేయకూడదని, చేసిన, చేయించిన వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు

– న్యూస్‌టుడే, పెద్దాపురం, పిఠాపురం

అంతటా ఈ నెల 23 నుంచి ఇంటర్మీడియట్ ప్రథమ, 24 నుంచి ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి పెద్దాపురం, పిఠాపురం, సామర్లకోట పరిధిలోని 10 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. పెద్దాపురంలో మహారాణి కళాశాల, సాగర్ జూనియర్, సామర్లకోటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రగతి, కేఎస్ఎన్, పిఠాపురంలో ఆర్ఆర్‌బీహెచ్ఆర్ జూనియర్, అంజన, హనుమంతరాయ, ఏపీ సోషల్ వెల్ఫేర్, వీవీఎస్‌రెడ్డి జూనియర్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించడానికి అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారు. కేంద్రాల వద్ద నిఘా కెమెరాలు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్తు, తాగునీరు, వైద్యారోగ్య సిబ్బందితో శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

పెద్దాపురంలో కేంద్రంగా కేటాయించిన మహారాణి కళాశాల

| మండలం | కేంద్రాలు | ప్రథమ సంవత్సరం | ద్వితీయ సంవత్సరం |
|---|---|---|---|
| పెద్దాపురం | 02 | 1025 | 887 |
| సామర్లకోట | 03 | 1059 | 1037 |
| పిఠాపురం | 05 | 1275 | 1107 |

## పన్నుల వసూలుకు సహకరించండి

**గొల్లప్రోలు:** గ్రామాల్లో ఇంటి, కుళాయి పన్ను బకాయిల వసూలుకు సహకరించాలని వివిధ శాఖల సిబ్బందిని ఎంపీడీవో సలాట్ రాజు కోరారు. చేబ్రోలులో సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ మహిళాసమాఖ్య ప్రతినిధులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవోలు కుమార్, వెంకటేశ్వరరావు, ఏపీవో సన్యాసిరావు, కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాల ఆవిష్కరణ

**పెద్దాపురం:** పట్టణంలోని లూథరన్ ఎయిడెడ్ పాఠశాల ఆవరణలో ఈ నెల 22న వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి పిల్లల పండగ కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి బుద్ధా శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రభాకర్‌వర్మ, సీతారామారావు, అనూష, నరేష్, రాజేష్, సత్తిబాబు, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

**పిఠాపురం:** సహకార సంఘంలో పనిచేసే ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. పిఠాపురం డీసీసీ బ్యాంకు దగ్గర ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తలపెట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి అయిదో రోజుకు చేరుకుంది. జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పారెడ్డి, సీఈవోలు రాఘవ, వీరభద్రరావు, సత్యనారాయణ, ఉమామహేశ్వరరావు, కామేశ్వరరావు, మూర్తి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. ● **పెద్దాపురం:** సహకార సంఘాల ఉద్యోగులు పెద్దాపురంలోని మెయిన్‌రోడ్డులో ఉన్న గాంధీ విగ్రహం వద్ద వినతి పత్రం ఉంచి నిరసన తెలిపారు. గుణ్ణం వీరవెంకట సత్యనారాయణ, సానపల్లి నాగభూషణం, అర్జునుడు, శ్రీనివాసరావు, అప్పాజీ, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంలో నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు

## లయన్స్‌క్లబ్‌ల సమావేశం

**తాళ్లరేవు:** స్థానిక లయన్స్ క్లబ్ మందిరంలో తాళ్లరేవు, గొల్లపాలెం, కోరింగ లయన్స్ క్లబ్‌ల సమావేశం శుక్రవారం జరిగింది. పూర్వ జిల్లా గవర్నర్ వేలూరి సూరిబాబు, సత్యవతి దంపతులను సభ్యులంతా సత్కరించారు. చిట్టూరి చలపతి, సాగి సూర్యనారాయణరాజు, పొన్నాడ పేరయ్యరాజు, బిళ్లకుర్తి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా చర్యలు

**గొల్లప్రోలు:** గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన చర్యలపై ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాన్ని వైద్యారోగ్య సిబ్బంది నిర్వహించారు. తాటిపర్తిలో శుక్రవారం ఇంటింటా పర్యటించి డెంగీ, మలేరియా తదితరాల బారినపడకుండా జాగ్రత్త వహించాలని కోరారు.

## భాషే ధ్యాస.. భావమే శ్వాస

మనసులో భావాలను స్వేచ్ఛగా ప్రకటించేందుకు, అవసరాన్ని వివరించేందుకు మాతృభాషకు మించింది ఏముంటుంది. వేదిక ఏదైనా మన అభిప్రాయాలు గుక్కతిప్పుకోకుండా ప్రకటించే అవకాశం మాతృభాషకే సొంతం. నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా భాషా వికాసానికి కృషి చేస్తున్న తెలుగు కృషీవలుర గురించి కథనం.

– న్యూస్‌టుడే, సర్పవరం, పిఠాపురం

### మది గదిలో శాంతి కాంతి..

మది గదిలో శాంతి కాంతిని నింపే మణిదీపం వంటిది మాతృభాష. తేట తెలుగుభాష. మంచి ముత్యాలపేట, మధురామృతాల తోట. సంగీత, సాహిత్యానికి అనువైన మన తెలుగు. రాయలవారు ఆముక్తమాల్యదను తెలుగుభాషలో రాసి దేశ భాషలందు తెలుగు లెస్స అని అన్నారు. నా భర్త గుదిమెళ్ల వంశీకృష్ణతో కలిసి కాకినాడ నుంచి వెళ్లి ప్రస్తుతం అబుదాబిలో ఉద్యోగ రీత్యా ఉంటున్నా. తెలుగును వదల్లేదు. ఇంటిలో మమ్మీడాడీల సంస్కృతికి స్వస్తి చెప్పి తెలుగులోనే ఆప్యాయంగా అమ్మా నాన్నా అని పిల్లలతో పిలిపించుకుంటూ మురిసిపోతున్నాం. ఇక్కడ తెలుగు అసోసియేషన్‌ల ద్వారా సభలు, సమావేశాలు, సాహితీ సభలు ఏర్పాటు చేసుకుని మాతృభాషను మరింత పెంపొందిస్తున్నాం. ఇక్కడి పిల్లలకు శతక పద్యాలు, శ్లోకాలను సులువైన పద్ధతిలో తెలుగు అర్థాలు వివరించి నేర్పిస్తున్నాం. భగవద్గీత, మహాభారతం, రామాయణం, భాగవతం వంటి మహాకావ్యాలను తెలుగులో బోధిస్తూ, పరీక్షలు నిర్వహిస్తూ బహుమతులిస్తున్నాం.- **మృణాళిని గుదిమెళ్ల, సాహితీవేత్త, ప్రవచనకర్త**

### మాతృభాషా సేవకుడిగా..

పిఠాపురానికి చెందిన చిందాడ చిన్నోడు మల్లాం జడ్పీ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. పదిహేనేళ్లుగా మాతృభాష ఔన్నత్యం చాటేందుకు వ్యాసాలు, సాహిత్య ప్రయోగాలు చేస్తున్నారు. మరోపక్క తెలుగు యూట్యూబ్ ఛానల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులకు అర్థమయ్యే అంశాలతో 350 వీడియోలు అప్‌లోడ్ చేశారు. 360 పేజీల తెలుగు సాహిత్య సర్వం గ్రంథం రచించారు. ముఖ్యంగా ఈ ఏడాది తెలుగు పాఠ్యాంశ రూపకల్పనలో ఈయన రచయితగా వ్యవహరించారు.

ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు చెన్నైలో తెలుగు యూనివర్సిటీ సభల్లో ప్రసంగించేందుకు ఆహ్వానం అందింది. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు, ఉమర్ ఆలీషా ఉగాది పురస్కారం, మద్రాస్ తెలుగు విశ్వవిద్యాలయం అవార్డులు ప్రదానం చేశాయి. తెలుగు భాష పరిరక్షణకు మరింత కృషి చేస్తాననంటున్నారు.

## విద్యార్థినికి సన్మానం

**కాజులూరు:** గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి పితాని రూపసాయిశ్రీ దివ్యాంగుల విభాగంలో ఎవరెస్ట్ బేస్ క్యాంపునకు ఎంపికైన సంగతి తెలిసిందే. శుక్రవారం పాఠశాలలో హెచ్ఎం సుశీలామణి మాట్లాడుతూ గండికోటలో జరిగిన పోటీల్లో విద్యార్థిని ఎంపికైందన్నారు. లద్దాఖ్‌లో ప్రత్యేక శిక్షణలో పాల్గొంటుందన్నారు. విద్యార్థినిని, కోచ్ ప్రకాష్‌రెడ్డిని ఎంఈవో డేవిడ్ సత్కరించారు.

## ముగ్గురికి జరిమానా

**గొల్లప్రోలు:** మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ పిఠాపురం స్పెషల్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ విజయభారతి శుక్రవారం తీర్పిచ్చారని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

**PROలు కావలెను**
మా హాస్పిటల్ నందు పనిచేయుటకు PROలు కావలెను.
**అంజన మల్టీస్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్**
పెనుగుదురు, కరప మండలం
Cont: 78423 20179

**ప్రమాణస్వీకార మహోత్సవ శుభాకాంక్షలు**
మా గురువు శ్రీమాన్
CA. Thummalapalli Pavan Kumar గారు
ది.ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టెర్డ్ అకౌంటెంట్స్ కాకినాడ బ్రాంచ్ ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న శుభసందర్భంగా వారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
మీ అనుభవం మరియు నాయకత్వ లక్షణాలతో ఈ పదవిని విజయవంతంగా నిర్వహించి, మీ చైతన్యవంతమైన నాయకత్వంలో మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని ఆశిస్తూ... మీ శిష్యులు...

శ్రీ తుమ్మలపల్లి పవన్‌కుమార్ గారు, CA
Chairman: The Institute of Chartered Accountants, Kakinada
CA. Karri Surya Veerabhadra Reddy
Partner: T.P.K & Associates
గాంధీనగర్, కాకినాడ
గోపి కాప్పిశెట్టి, కరప
శ్రీకాంత్ కారప్పురెడ్డి, కరప
ఆదివిష్ణు వెలుగుబంటి, కాకినాడ
సుబ్రహ్మణ్యం పేట్నాల, కాకినాడ
Office Staff
TPK & Associates
గాంధీనగర్, కాకినాడ

## పూడిక తీయించండి

ఉప్పాడ పంచాయతీ గాంధీబొమ్మ సెంటర్, పాత మార్కెట్ సెంటర్ ప్రాంతాల్లో మురుగు కాలువలు పూడికతో మూసుకుపోయాయి. సమీపంలో మద్యం దుకాణం ఉండడంతో కొందరు మద్యం తాగి సీసాలను కాలువల్లో వేస్తున్నారు. డిప్యూటీ ఎంపీడీవో గోవిందరాజుకు చెప్పగా పూడిక తీయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

## రద్దీని నియంత్రించాలి

పిఠాపురంలోని సాయిబాబా గుడి వద్ద రోడ్డంతా రద్దీగా మారుతోంది. ఇరువైపులు దుకాణాల ఎదుట వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దాంతో ఆ మార్గం ఇరుకుగా మారి వాహనాలు వచ్చినప్పుడు ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. సాయంత్రం వేళల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సీఐ శ్రీనివాస్ చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

## గుర్రపుడెక్క తొలగించరేం..



నడకుదురు-పెనుగుదురు దారిలోని సాగునీటి మురుగు కాలువలో గుర్రపుడెక్క పేరుకుపోయింది. దీంతో పంట పొలాల్లో ముంపునీరు లాగక ఇబ్బంది పడుతున్నామని, సాగునీటి డ్రెయిన్‌లో గుర్రపుడెక్కను వెంటనే తొలగించాలని రైతులు కోరుతున్నారు. ఏఈ సుబ్బారావుకు చెప్పగా చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, కరప

## ఆట.. అపాయకరంగా..

గొల్లప్రోలు ఈబీసీకాలనీ ప్రాథమిక పాఠశాల భవనం స్లాబుపై చిన్నారులు ప్రమాదకర స్థితిలో ఆటలాడుతున్నారు. తరగతులు ముగిశాక సాయంత్రం గుంపుగా పిట్టగోడ లేని స్లాబుపై చేరుతున్నారు. ప్రహరీ లేకపోవడంతో ప్రాంగణంలోకి యథేచ్ఛగా వస్తున్నారు. ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎంఈవో-2 శివప్రసాద్ తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

## పూర్వ విద్యార్థుల ఔదార్యం

**గొల్లప్రోలు:** గొల్లప్రోలు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 1971-72 సంవత్సరాల్లో పదో తరగతి చదివిన విద్యార్థులు మొగలి ప్రభాకరరావు, పడాల రాంబాబు ఇనుప బీరువాలను రూ.36 వేలతో కొనుగోలు చేసి తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు అందజేశారు. తాటిపర్తికి చెందిన నూలు ఛారిటబుల్ ట్రస్ట్ నుంచి రూ.11 వేల విలువైన సౌండ్ సిస్టమ్ సమకూర్చారు. ఈ నెల 8న 'ఓల్డ్ యంగ్ బాయ్స్ అండ్ గర్ల్స్' పేరుతో ఇక్కడ పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. హెచ్ఎం రాజ్యలక్ష్మి అవసరాలు వివరించగా పూర్వ విద్యార్థులు స్పందించి సమకూర్చారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
ఉ॥ 10 - మ॥ 1 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

**సమస్య:** పిఠాపురం అగ్రహారంలోని మురుగు కాలువల్లో పూడిక పెరిగిపోయి నీరు పారడం లేదు. **- రాజు**

**పరిష్కారం:** పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా ఆయా ప్రాంతాల్లో పూడిక తీయించారు.
– న్యూస్‌టుడే, పిఠాపురం

**సమస్య:** కరప మండలం గురజనాపల్లిలో పట్టపగలు వీధి దీపాలు వెలిగి విద్యుత్తు వృథా అవుతోంది. **- వీరభద్రరావు**

**పరిష్కారం:** డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావుకు చెప్పగా సిబ్బందితో మరమ్మతులు చేయించారు.
– న్యూస్‌టుడే, కరప

**సమస్య:** గొల్లప్రోలు కరణంగారి తోటలో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి సమీప ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. **- స్థానికులు**

**పరిష్కారం:** పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో చెత్తను తొలగింపజేశారు.
– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

**సమస్య:** సర్పవరం గ్రామం పోలీస్‌కాలనీలోని మురుగు కాలువల్లో పూడిక తీయడం లేదు. **- సత్యనారాయణ**

**పరిష్కారం:** పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు తీసుకువెళ్లగా శుభ్రం చేయించారు.
– న్యూస్‌టుడే, సర్పవరం

**సమస్య:** ఉప్పాడ పంచాయతీ పల్లిపేటలో మురుగు కాలవలు పూడికతో నిండిపోయి దుర్వాసన వస్తోంది. **- స్థానికులు**

**పరిష్కారం:** పంచాయతీ కార్యదర్శి నాగన్నదొర సిబ్బందిని పంపి పూడిక తీయించారు.

**సమస్య:** కొత్తపల్లి గ్రామం ముత్యాలమ్మగుడి వీధిలో కుళాయిలు మరమ్మతులకు గురయ్యాయి. **- వీరబాబు**

**పరిష్కారం:** పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సిబ్బందితో మరమ్మతులు చేయించారు.
– న్యూస్‌టుడే, కొత్తపల్లి

## రాష్ట్రంలోనే తొలిసారిగా గాలితో విద్యుత్తు ఉత్పాదన

**పెద్దాపురం** : రాష్ట్రంలోనే తొలిసారిగా గాలితో విద్యుతుత్పత్తి చేసే ప్యానళ్లను పెద్దాపురంలో ఏర్పాటు చేయడం గర్వకారణమని డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి అన్నారు. పెద్దాపురంలోని కిరణ్ కంటి ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన దీనిని శుక్రవారం ఆయన ప్రారంభించారు. రూ. లక్షలు వ్యయం చేసి దీనిని ఏర్పాటు చేయడం సామాన్య విషయం కాదన్నారు. కిరణ్ కంటి ఆసుపత్రి అన్నివర్గాల ప్రజలకు కంటిచూపు కల్పిస్తోందన్నారు. సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ చంద్రశేఖర్, బళ్లమూడి హరికృష్ణ, యోహాన్, గున్ని, వంగలపూడి సతీష్, తెదేపా నాయకుడు చల్లా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ప్యానళ్లను ప్రారంభిస్తున్న రామస్వామి, చిత్రంలో డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు

## సృజనాత్మకతను పెంపొందిస్తున్నాం

**పిఠాపురం:** విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి, వారిలో సృజనాత్మకతను పెంపొందిస్తున్నామని, ఇందుకోసం వినూత్న పద్ధతులతో బోధన నిర్వహిస్తున్నట్లు ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ శృతిరెడ్డి తెలిపారు. శుక్రవారం పిఠాపురం ఆదిత్య పాఠశాలలో 12వ రెజొనెన్సు వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఆర్టీవో మురళీకృష్ణ, వైద్యుడు జోగా వీరబాలాజీ, ప్రిన్సిపల్ విజయసారథి మాట్లాడారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, స్కిట్‌లు అలరించాయి. అబాకస్, వేదిక్ మ్యాథ్స్ తదితరాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

నృత్యం చేస్తున్న విద్యార్థులు

## ఉత్సవాలు.. కానుకలు

**పెదపూడి:** కైకవోలు భూసమేత కేశవస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. శాంతి కల్యాణం తరువాత భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ● **తాళ్లరేవు:** పిల్లంక-బ్రహ్మపురి సరిహద్దు గ్రామంలో కనకదుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ శుక్రవారం వైభవంగా జరిగింది. ● **గొల్లప్రోలు:** గొల్లప్రోలు రైల్వేస్టేషన్ వీధిలోని గౌరీ సమేత మార్కండేశ్వరస్వామి గ్రామోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాల్లో భాగంగా పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక రథంపై స్వామివారిని, అమ్మవారిని ఉంచి ఊరేగింపు చేశారు. రాత్రి కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ● **పిఠాపురం:** పిఠాపురం చింతావారివీధిలోని మహాలక్ష్మీగణపతి సహిత సీతారామాంజనేయ ఆలయానికి రూ.60 వేల విలువైన కిరీటాలను బహూకరించారు. శుక్రవారం వాటిని యూనియన్ బ్యాంక్ ఉద్యోగి వంగలపూడి సత్యనారాయణ, వీరవెంకట మాధవి దంపతులు ఆలయ నిర్వాహకుడు కొత్తపల్లి బుజ్జికి అందజేశారు.

## బాల్యవివాహాల కట్టడికి కృషి

**సామర్లకోట** : బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సీడీపీవో ఉష కోరారు. శుక్రవారం అమ్మణ్ణమ్మ గృహకల్ప సముదాయం వద్ద బాల్యవివాహ ముక్త్ భారత్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ కృష్ణభగవాన్ హాజరయ్యారు. ● **పిఠాపురం:** బాలల పరిరక్షణ విభాగం కౌన్సెలర్ దుర్గారాణి రాపర్తి జడ్పీ పాఠశాలలో చట్టాల గురించి వివరించారు. సీడీపీవో దుర్గాదేవి, సత్యనారాయణమ్మ పాల్గొన్నారు. ● **కాజులూరు** : బాల్యవివాహ ముక్త్ భారత్‌పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా బాలల విభాగం పరిరక్షణ సోషల్ వర్కర్ ఎం.చిన్నబాబు పేర్కొన్నారు. పల్లిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం అవగాహన కల్పించారు. సీడీపీవో శ్రీదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జుట్టు పాడవుతుందని.. హెల్మెట్ వాడకుంటే ప్రాణాపాయం : ఎస్పీ

**సర్పవరం, న్యూస్‌టుడే:** జుట్టు పాడవుతుందని వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ వాడకపోతే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఎస్పీ బిందుమాధవ్ పిలుపునిచ్చారు. కాకినాడ గ్రామీణంలోని కోరమాండల్ ఇంటర్నేషనల్‌లో శుక్రవారం భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమం మాన్యుఫాక్చరింగ్ హెడ్ జ్ఞానసుందరం, యూనిట్ హెడ్ జగన్నాథన్ ఆధ్వర్యంలో జరిగింది. కోరమాండల్ ఆధ్వర్యంలో రూ. లక్షతో 5 బ్రీత్ ఎనలైజర్లు, ట్రాఫిక్ పోలీసుల కోసం 200 కూలింగ్ కళ్లద్దాలు జిల్లా ఎస్పీకి అందించారు. అనంతరం 60 బెడ్ల ఆసుపత్రిని ఎస్పీ సందర్శించారు. బర్డ్స్ ప్యారడైజ్‌లో మొక్కనాటారు. డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు పెద్దిరాజు, రామారావు, ఎస్సై శ్రీనివాస్, హాస్పిటల్ సీఎంవో డా.ప్రమోద్‌కుమార్, హెచ్‌ఆర్ హెడ్ పద్మనాభం, సీఎస్‌వో సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మొక్క నాటి నీరు పోస్తున్న ఎస్పీ బిందుమాధవ్

**బ్యాంక్ ఆఫ్ బరోడా** (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)
రమణయ్యపేట బ్రాంచ్, పిఠాపురం రోడ్డు, కాకినాడ.
ఫోన్: 0884 - 2375442, 2375446, e-mail : rampet@bankofbaroda.com

**ANNEXURE - I - REDEMPTION NOTICE**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూలు 6(2) & 8 (6) ప్రకారం నోటీసు)

**బ్యాంక్ ఆఫ్ బరోడా, రమణయ్యపేట బ్రాంచ్** తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో **రమణయ్యపేట బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.
అటు తర్వాత, **బ్యాంక్ ఆఫ్ బరోడా, రమణయ్యపేట బ్రాంచ్** కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి **లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవటమైనది మరియు **SARFAESI** చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.
కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.
మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

**ఋణగ్రహీతల వివరములు : శ్రీ పాలిక విడివివివి ప్రసాదు,** తండ్రి : రామారావు, డి.నెం. 69-6ఎ-19/3ఎ, గైగోలుపాడు, ఎన్‌ఎఫ్‌సిఎల్ పైప్‌లైన్ రోడ్డు, చైతన్య కాలేజ్ దగ్గర, కాకినాడ - 533003. **శ్రీమతి పాలిక సావిత్రి,** భర్త: శ్రీ పాలిక విడివివివి ప్రసాదు, డి.నెం. 69-6ఎ-19/3ఎ, గైగోలుపాడు, ఎన్‌ఎఫ్‌సిఎల్ పైప్‌లైన్ రోడ్డు, చైతన్య కాలేజ్ దగ్గర, కాకినాడ - 533003.

| డిమాండ్ నోటీసు తేదీ: | స్వాధీనత నోటీసు తేదీ: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేదీ: | రూల్ 8(6) నోటీసు తేదీ: |
|---|---|---|---|
| 11-08-2025 | 01-11-2025 | 02-11-2025 | 10-02-2026 |

స్థిరాస్తి వివరములు:
సమాన తనఖాలోని పూర్వపు తూర్పుగోదావరి జిల్లా పరిధి, ప్రస్తుతం కాకినాడ జిల్లా పరిధి, సామర్లకోట మండలం, సామర్లకోట ఎస్ఆర్ఓ, పనసపాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.264/2 లోని మొత్తం ఎ.1.14 సెంట్లు విస్తీర్ణం పంచాయితీ రిజల్యూషన్ నెం.38/88 ప్రకారం తేదీ.20.02.1988న పనసపాడు గ్రామ పంచాయితీ ద్వారా ఆమోదం పొందినది మరియు దీనిలో 200 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 100 చ॥గ॥ల స్థల విస్తీర్ణంతో ప్లాట్ నెం.36కు సంబంధించి ఒక ప్లాన్ గీశారు దీనిలో దక్షిణం వైపున గ్రామ పంచాయితీ జారీ చేసిన తేదీ.06.09.2022 నాటి బి.ఎ.నెం.60/2022 ప్రకారం ప్రతిపాదిత ఆర్‌సిసి స్లాబ్డ్ భవన నిర్మాణం కరెంట్ సర్వీస్ నెం.1453727214001346, సమీప డి.నెం.3-167/3తో గల భూమి మరియు నివాస ఇల్లు శ్రీ పాలిక విడివివివి ప్రసాదు మరియు శ్రీమతి పాలిక సావిత్రి గార్ల పేరున కలదు. **హద్దులు: తూర్పు:** లే అవుట్ ప్లాన్ ప్రకారం గల ప్లాట్ నెం.41 స్థలం, **పడమర** : లే అవుట్ ప్లాన్ ప్రకారం గల రోడ్డు, **ఉత్తరం** : బత్తుల వెంకటేష్ గారికి అమ్మిన ఈ ప్లాటు లోని స్థలం, **దక్షిణం** : లే అవుట్ ప్లాన్ ప్రకారం గల ప్లాట్ నెం.37.

తేది : 10-02-2026
ప్రదేశం : రమణయ్యపేట
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

# తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

ప్రదర్శనతో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

## పరిసరాల శుభ్రతే ముఖ్యం

కోటనందూరు, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతే ముఖ్య ఉద్దేశంగా గ్రామాల్లో డ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది నిర్వహిస్తున్నారు. పి.కొట్టాంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిబ్బంది ప్రదర్శన చేస్తూ ఆరోగ్యపు అలవాట్లపై అవగాహన కల్పించారు. ఆరోగ్య సహాయకుడు అప్పలనాయుడు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైపాస్ ప్రతిపాదన పునఃసమీక్షించాలి: ఎమ్మెల్యే జ్యోతుల

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా జగ్గంపేట పరిధిలో రామవరం-తాళ్లూరు గ్రామాల మధ్య ప్రతిపాదించిన బైపాస్ రోడ్డును పునః సమీక్షించాలని ఎమ్మెల్యే, తితిదే పాలకవర్గ సభ్యుడు జ్యోతుల నెహ్రూ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్‌కు విన్నవించారు. ఈ మేరకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబుతో శుక్రవారం దిల్లీ వెళ్లి స్వయంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

ఉ: 10 - మ: 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

**సమస్య:** శృంగవృక్షం గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి. – గంగ, గ్రామస్థుడు

**సమాధానం:** సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. – అప్పారావు, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, తొండంగి

**సమస్య:** మండలంలోని అచ్చంపేట గ్రామంలో కొళాయిల ద్వారా తాగునీరందించాలి. అచ్చారావు, స్థానికుడు

**సమాధానం:** గ్రామంలో పైపులైను పనులు చేయాల్సి ఉంది. త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం. వీరబాబు, కార్యదర్శి, అచ్చంపేట – న్యూస్‌టుడే, శంఖవరం

## తల్లిలాంటి తెలుగు..నిరంతరం వెలుగు

నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

ప్రత్తిపాడు, తొండంగి న్యూస్‌టుడే: మన భావాలను స్వేచ్ఛగా వ్యక్తపరచేందుకు భాష ఎంతో కీలకం. పద్యం, వచనం, కవిత, కావ్యాలను వారసత్వంగా ముందు తరాలకు అందించాలి. ‘నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం’. ఈ సందర్భంగా తెలుగు వికాసం కోసం కృషి చేస్తున్న కొందరు ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలను పంచుకున్నారిలా..

### ఉపాధి ఉండదనే అపోహ తొలగాలి

● ఆంగ్ల భాష ఒంటపట్టాలన్నా అమ్మభాషలో పట్టుండాలి. తెలుగును ఇష్టపడి చదివా. డీఎస్సీలో ఎంపికై మాతృభాషను బోధించే ఉపాధ్యాయుడినయ్యాను. తెలుగులో చదివితే ఉపాధి అవకాశాలు తక్కువనే అపోహలొంచి అంతా బయటకు రావాలి. –పెండ్రెడ్డి దుర్గాప్రసాద్, తెలుగు పండితుడు, పెదశంకర్లపూడి హైస్కూలు

### ఆసక్తి పెంచేలా బోధన

● తెలుగులో ఉన్న మాధుర్యం, నైపుణ్యం మరే భాషలోనూ లేవు. ఏ మాధ్యమంలో చదివినా తెలుగుపై ఆసక్తి తగ్గకుండా పాఠశాలలోనే బీజాలు పడాలి. ఇదే లక్ష్యంతో విద్యార్థులతో వివిధ భాషా కృత్యాలు చేయించడం, సంభాషణా నైపుణ్యాలను పెంచడంపై దృష్టి సారిస్తున్నాను. – వై.రమేష్, తెలుగు స్కూల్ అసిస్టెంట్, చింతలూరు

### కృత్రిమ మేధతోనూ మేలు

● కృత్రిమ మేధతో మాతృభాషలకు భవిష్యత్తు ఉంటుందని నమ్ముతున్నాను. తెలుగుకు అందులో ప్రాధాన్యం ఎంతో ఉంది. పెరుగుతున్న సాంకేతిక వనరులతో అమ్మ భాష అంతర్జాలంలోనూ ఎంతో విస్తరిస్తోంది. చక్కగా మాట్లాడటం, రాయడం ఎలానో పిల్లలతో నిరంతర సాధన చేయిస్తున్నాను. దీంతో భాషపై పట్టు సాధిస్తున్నారు. – డి. సురేష్, ఉన్నత పాఠశాల, పోతులూరు

### తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటి చెప్పాలి

దేశభాషలందు తెలుగులెస్స అని గొప్పగా చెప్పిన మన పూర్వీకుల ఆశయాన్ని నిలబెట్టుకోవడం నేటి తరం బాధ్యత. ఈ ఆధునిక యుగంలో విదేశీ భాషల ప్రాధాన్యం పెరుగుతున్నప్పటికీ.. మన మాతృభాషను మరువకూడదు. ఇంట్లో, పాఠశాల, సమాజంలో తెలుగు మాట్లాడాలి.. పిల్లలకు సైతం నేర్పించాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా తెలుగు భాష భవిష్యత్తులో ఉనికిలో లేకుండా పోతుంది. ఈ నేపథ్యంలో దీనిని కాపాడుకునే బాధ్యత నేటి యువత తీసుకోవాలి. తెలుగు భాష గొప్పతనాన్ని అందరికీ చాటి చెప్పాలి. – ఎ.ప్రసాద్, తెలుగు ఉపాధ్యాయుడు, అద్దరిపేట ఉన్నత పాఠశాల

నాణ్యత పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ విభాగ అధికారులు

## సీసీ రోడ్ల నాణ్యత పరిశీలన

కోటనందూరు, న్యూస్‌టుడే: మండలంలోని కె.ఈ.చిన్నాయిపాలెం, పి.కొట్టాం గ్రామాల్లో ఇటీవల నిర్మాణం పూర్తయిన సీసీ రోడ్ల నాణ్యతను క్వాలిటీ కంట్రోల్ విభాగ అధికారులు శుక్రవారం పరిశీలించారు. నమూనాలను సేకరించించిన డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ మణిమాల బృందం వాటిని పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపిస్తామన్నారు. పీఆర్ డీఈ శివాజీరావు, ఏఈ రామచంద్రరావు, ఇంజనీరింగ్ సహాయకులు హరుణ్, విజయ తదితరులు వారి వెంట ఉన్నారు.

## మాక్వేరీ విశ్వవిద్యాలయంతో ఆదిత్య ఒప్పందం

గండేపల్లి, న్యూస్‌టుడే: ఆస్ట్రేలియాలోని మాక్వేరీ విశ్వవిద్యాలయంతో ఆదిత్య వర్సిటీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రోఛాన్సలర్ సతీష్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ విభాగంలో డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు ప్రారంభించేందుకు 2ప్లస్2 నిర్మాణాత్మక విద్యా మార్గానికి ఈ ఒప్పందం దోహదపడుతుందని అన్నారు. ఈ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌లో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాల్లో అందించబడుతాయన్నారు. అంతేకాకుండా స్పెషలైజేషన్‌లో భాగంగా మాక్వేరీ విద్యాలయం నుంచి బ్యాచలర్ ఆఫ్ ఇంజినీరింగ్ పట్టభద్రులవుతారని అన్నారు.

## పైపులైనుకు మరమ్మతులు

తొండంగి, న్యూస్‌టుడే : ఎ.కొత్తపల్లి ప్రధాన రహదారి పక్కనే ఉన్న జెడ్పీ ఉన్నత పాఠశాల కాలనీకి తాగునీరు అందించే పైపులైను మరమ్మతులకు గురైంది. దీంతో వారం రోజులుగా తాగునీరు అందక కాలనీ వాసులు ఇబ్బందులు పడ్డారు. స్థానికుల సమస్యను మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తెచ్చారు. పంచాయతీ కార్యదర్శి గంపల రాము దృష్టికి తీసుకెళ్లగా స్పందించి రూ.20 వేలతో పంచాయతీ సిబ్బందితో కొత్తపైపులైను వేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

రౌతులపూడి, న్యూస్‌టుడే: ఎ.మల్లవరం గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం, లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు. తెదేపా నాయకులు లెక్కల రాము, పల్లి సూర్య కుమార్, గవిరెడ్డి గురునాథ్, లెక్కల జోగిబాబు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణంలో అధికారుల తనిఖీ

దుకాణంలో నిల్వలు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడులోని ఎరువుల దుకాణంపై విజిలెన్స్ అధికారులు మధుబాబు, శ్రీరామ్, వ్యవసాయాధికారిణి అమృత శుక్రవారం తనిఖీ చేశారు. గ్రామంలోని శ్రీసత్యదేవ ఎంటర్‌ప్రైజెస్‌లో బిల్లులు, స్టాకు పుస్తకాలను పరిశీలించారు. విక్రయాలకు సంబంధించిన పత్రాలు స్పష్టంగా లేకపోవడంతో కేసు నమోదు చేశారు. దుకాణం నిర్వహణ లోపాలను గుర్తించి రూ.9,46,344లు విలువచేసే నిల్వల విక్రయాలను నిలిపివేసినట్లు అధికారులు చెప్పారు.

## బాల్యవివాహాల నివారణపై అవగాహన

ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చక్రవేణి, సర్పంచి అప్పలరాజు అన్నారు. యర్రవరంలో శుక్రవారం బాల్యవివాహాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముక్తి భారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లక్ష్మి, అమ్మాజీ, జ్యోతి, నాగమణి, చంద్ర, బుజ్జమ్మ పాల్గొన్నారు.

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉత్తరకంచి గ్రామంలో ఐసీడీఎస్ సిబ్బంది, మహిళా పోలీసులు, ఆరోగ్య సిబ్బంది బాల్యవివాహాలు చేయొద్దంటూ శుక్రవారం ప్రచారం చేశారు.

## తుని ఆసుపత్రిని 200 పడకల స్థాయికి పెంచాలి : ఎమ్మెల్యే దివ్య

మంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే

తుని పట్టణం, న్యూస్‌టుడే: తుని ప్రభుత్వ ఆసుపత్రిని 200 పడకల స్థాయికి పెంచాలని ఎమ్మెల్యే యనమల దివ్య కోరారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ఆమె శుక్రవారం మాట్లాడారు. విశాఖపట్నం నుంచి రాజమహేంద్రవరం వరకు జాతీయ రహదారికి ఆనుకుని ఈ ఒక్క ఆసుపత్రి మాత్రమే ఉందన్నారు. రోజుకు ఓపీ (అవుట్ పేషెంట్లు) 500-600, ఐపీ (ఇన్‌పేషెంట్లు) 55-60 వరకు ఉంటుందన్నారు. 100 పడకలుగా ఉన్నా.. ప్రస్తుతం 150 పడకల ఆసుపత్రిగా కొనసాగుతుండటంతో సిబ్బంది సరిపోవడం లేదన్నారు. ప్రసవ సమయంలో వినియోగించే ఆక్సిటోసిన్ ఇంజెక్షన్ గత ఎనిమిది నెలలుగా సరఫరా నిలిచిపోయిందని పేర్కొన్నారు. మహిళలకు థైరాయిడ్ పరీక్షలు ఈ ఆసుపత్రిలో ఏర్పాటు చేసి మహిళా దినోత్సవం సందర్భంగా వారికి శుభవార్త చెప్పాలని కోరారు. ఈమేరకు ఆరోగ్య మంత్రిని కలిసి వినతి పత్రం అందించారు. భద్రత, పరిశుభ్రతకు పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేశారు.

## అమ్మవారి ఆలయంలో ఖడ్గమాల పూజ

పూజలో పాల్గొన్న చాగంటి, దేవస్థానం ఛైర్మన్, ఈవో

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని క్షేత్ర రక్షకులుగా కొలిచే, ఉపాలయం వనదుర్గ అమ్మవారి ఆలయంలో ఖడ్గమాల పూజ శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పాల్గొని పూజ ప్రాధాన్యతను భక్తులకు వివరించారు. ముందుగా ఆయన సత్యదేవుని దర్శించుకుని పూజలాచరించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో వైదిక బృందం ఆధ్వర్యంలో జరిగిన పూజలో ఛైర్మన్ రోహిత్, ఈవో వి.త్రినాథరావులతో కలిసి పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఇకపై ఆలయంలో ప్రతి శుక్రవారం ఉదయం 7.30 నుంచి 8.30 గంటల వరకు పూజ జరుగుతుందన్నారు. ఇందులో పాల్గొనే దంపతులు రూ. 1,116 రుసుము చెల్లించాలన్నారు.

## కబడ్డీ టోర్నీ విజేతగా సామర్లకోట జట్టు

కబడ్డీ టోర్నమెంట్‌లో సామర్లకోట జట్టు విజేతగా నిలిచింది. శివాజీ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన టోర్నీలో తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం జిల్లాల్లో పలు గ్రామాలకు చెందిన 70 జట్లు పాల్గొన్నాయి. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భాజపా నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫైనల్స్‌లో సామర్లకోట జట్టు విజేతగా నిలవగా గోకవరం జట్టు రన్నర్‌గా నిలిచింది. ప్రథమస్థానంలో నిలిచిన సామర్లకోట జట్టుకు ట్రోఫీతో పాటు రూ.50వేలు నగదు అందించగా ద్వితీయ, తృతీయ, నాలుగో స్థానాల్లో నిలిచిన గోకవరం, మల్లిశాల, నెల్లిపూడి జట్లుకు ట్రోఫీలతో పాటు రూ.40వేలు, రూ.30 వేలు, రూ.20వేలు నగదు బహుమతులను అందించారు. డీఎస్పీ శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భాజపా నాయకులు దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్నదొర, బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, ఆళ్ల శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, గోకవరం

## భవనం పూర్తయ్యేదెన్నడో

తొండంగిలో అంగన్‌వాడీ 4 భవనం ఎనిమిదేళ్ల క్రితం 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.13 లక్షలతో నిర్మించింది. దీనిపై ఐసీడీఎస్ అధికారులు దృష్టి సారించకపోవడంతో ఇప్పటికీ అసంపూర్తిగానే దర్శనమిస్తోంది. దీంతో ఈ కేంద్రాన్ని అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని నిధులు విడుదల చేస్తే భవనం అందుబాటులోకి వస్తుందని కార్యకర్తలంతా కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తొండంగి

## మురుగు కదలదు...దోమ వీడదు

రౌతులపూడి సత్యదేవా కాలనీలో రోజురోజుకూ దోమల బెడద ఎక్కువవుతోంది. దీంతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు. రూ.లక్షల నిధులతో కాలనీ నుంచి ప్రధానరహదారిని కలుపుతూ మురుగు కాలువ నిర్మించినా.. ఉపయోగం లేదని చెబుతున్నారు. కాలువ నిర్మాణంలో వచ్చిన ఎత్తుపల్లాల వల్లే ఈ పరిస్థితి వచ్చిందని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీరామచంద్రమూర్తి వద్ద సమస్యను ప్రస్తావించగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రౌతులపూడి

## మూగజీవాల తరలింపు అడ్డుకునేదెవరో..

మూగజీవల తరలింపు విచ్చలవిడిగా సాగుతున్నా.. సంబంధిత అధికారులు పట్టనట్లే వ్యవహరిస్తున్నారు. జగ్గంపేటలో ఉన్న పశువుల సంత నుంచి గండేపల్లి రహదారి మీదుగా పరిమితికి మించి వాహనాల్లో కుక్కి తరలిస్తున్నా కనీస చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు చెబుతున్నారు. ప్రతి ఆది, సోమ, శుక్రవారాల్లో ఈ రవాణా ఎక్కువగా ఉంటుందని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గండేపల్లి

## ‘సకాలంలో పన్నులు చెల్లించండి’

### పురపాలక సీడీఎంఏ ఛానల్ ద్వారా ప్రచారం

ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పడేయవద్దంటూ పోస్టర్

తుని, న్యూస్‌టుడే: ప్రజల్లో పురపాలక సేవలపై మరింత అవగాహన పెంచేందుకు కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) ప్రత్యేకంగా వాట్సాప్ ఛానల్ ద్వారా కృషిచేస్తున్నారు. దీనిలో ఎప్పటికప్పుడు ఆయా సేవలు, పన్నులు చెల్లించాలని, ట్రేడ్ లైసెన్సులు పొందాలని, రెన్యువల్ చేసుకోవాలని తెలుగు, ఆంగ్ల భాషల్లో సూచిస్తున్నారు. అదే విధంగా తడి, పొడి చెత్త వేరు చేయాలని, దీనిని ప్రతి నెలా 10, 20వ తేదీల్లో ఆర్ఆర్ఆర్ కేంద్రాల్లో ఇవ్వాలంటున్నారు. దీంతో పాటుగా పథకాలు, కార్యక్రమాలపై లఘు చిత్రాలు, పోస్టర్లు రూపొందించి వాట్సాప్ గ్రూపులలో ప్రచారం చేస్తున్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కిర్లంపూడి, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు 33/11కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా శనివారం కిర్లంపూడి, సింహాద్రిపురం ఫీడర్‌లపై విద్యుత్తు నిలిపివేయడం జరుగుతుందని జగ్గంపేట డివిజన్ ట్రాన్స్‌కో ఏఈ వీరభద్రరావు తెలిపారు. శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. జగపతినగరం, కిర్లంపూడి, చిల్లంగి, సింహాద్రిపురం గ్రామాలవారు గమనించాలన్నారు.

## 23 నుంచి కల్యాణోత్సవాలు

**గొల్లప్రోలు:** తాటిపర్తి అపర్ణాసమేత నాగేశ్వర స్వామి దివ్య కల్యాణ ఉత్సవాలు ఈ నెల 23 నుంచి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆలయాలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు.

## వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

తుని గ్రామీణం: తేటగుంట సమీపంలో లారీ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై కృష్ణామాచారి తెలిపారు. విశాఖపట్నం నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కంటైనర్ లారీ తేటగుంట సమీపంలో సైకిల్‌పై వెళ్తున్న కడిమి చిన్న(48)ని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారన్నారని తెలిపారు.

### రైలు నుంచి జారిపడి..

తుని పట్టణం: జీఆర్పీ స్టేషన్ పరిధిలో తిమ్మాపురం గేటు వద్ద రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి(30) మృతి చెందాడని ఎస్సై జి.శ్రీనివాసరావు తెలిపారు. మృతుడు ఆకుపచ్చ రంగు టీషర్టు, కాఫీరంగు ప్యాంటు ధరించాడన్నారు. వివరాలకు జీఆర్పీ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

### ట్రాక్టరు ఢీకొట్టడంతో..

కిర్లంపూడి, న్యూస్‌టుడే : కిర్లంపూడి ఏనుగువీధి నాలుగు రోడ్ల కూడలిలో వృద్ధుడిని వెనక నుంచి వస్తున్న ట్రాక్టరు ఢీ కొట్టడంతో మృతి చెందినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. సింహాద్రిపురానికి చెందిన పసగొడుగుల కొండబాబు(65) కిర్లంపూడి వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా ఏనుగువీధి జంక్షన్‌లో కిర్లంపూడి నుంచి చిల్లంగి వైపు వెళ్తున్న ట్రాక్టరు ఢీకొట్టింది. అపస్మారక స్థితికి చేరకున్న అతన్ని ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా

తుని గ్రామీణం: రబీ సీజన్‌లో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్న రైతులకు అందుబాటులో యూరియాను ఆయా రైతుసేవా కేంద్రాల్లో సిద్ధం చేశామని మండల వ్యవసాయాధికారి అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ప్రతి రైతు సేవా కేంద్రంలో 100 నుంచి 500 వరకు బస్తాలు పంపిణీ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సాగుచేస్తున్న విస్తీర్ణం ఆధారంగా ఎకరాకు ఒకటి చొప్పున రెండవ విడతల్లో అందిస్తున్నామన్నారు.

## స్కౌట్ విద్యార్థుల ర్యాలీ

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ అధికారుల సూచనల మేరకు మండలంలోని వి.కొత్తూరు కస్తుర్బాగాంధీ పాఠశాలలోని స్కౌట్ అండ్ గైడ్సు వందేళ్ల ఉత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి తమ లక్ష్యాలను వివరించారు. 21వ తేదీన విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు, 22న సర్వమత ప్రార్థనలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపల్ అమృతవాణి తెలిపారు.

కిర్లంపూడి, న్యూస్‌టుడే : ఫాల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తామరాడ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల స్కౌట్ విద్యార్థులు శుక్రవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్.కృష్ణ, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వి.కొత్తూరులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

తామరాడ: ప్రదర్శనలో విద్యార్థులు

## ఆర్టీసీ బస్సు ఢీకొని పురోహితుడి దుర్మరణం

రఘునాథశర్మ (పాత చిత్రం)

అన్నవరం: అన్నవరంలో ఆర్టీసీ బస్సు ఢీకొని దేవస్థానం అదనపు పురోహితుడుగా పనిచేస్తున్న పి.రఘునాథశర్మ(19) శుక్రవారం మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆయన మరో అదనపు పురోహితుడితో కలిసి ద్విచక్రవాహనంపై విధులకు వెళ్తున్నారు. రాజమహేంద్రవరం డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు తుని కాంప్లెక్స్‌లో మలుపు తిరుగుతూ ఢీకొట్టింది. రఘునాథశర్మ అక్కడికక్కడే మృతిచెందారు. స్వస్థలం విజయనగరం జిల్లా జక్కువ కాగా స్థానికంగా వెలంపేటలో నివాసం ఉంటున్నారు. ఏడాదిగా అన్నవరంలో పనిచేస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

### నెయ్యి పక్కదారి పట్టించిన అర్చకుడి ఉద్యోగ హోదా తగ్గింపు

అన్నవరం, న్యూస్‌టుడే : పూజకు వినియోగించాల్సిన నెయ్యి పక్కదారి పట్టించిన వ్యవహారంలో సస్పెండైన అన్నవరం దేవస్థానం ఉప ప్రధాన అర్చకుడు చిట్టెం వి.వి.ఎస్.ఎస్.హరగోపాల్ ఉద్యోగ హోదా తగ్గించారు. ఉప ప్రధాన అర్చకుడి నుంచి ముఖ్య అర్చకుడిగా రివర్షన్ ఇస్తూ పూర్వపు క్రమశిక్షణా చర్యల ఉత్తర్వులు సవరిస్తూ ఈవో త్రినాథరావు ఆదేశాలిచ్చారు.

## సహకార సంఘాల ఉద్యోగుల సమ్మె

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

గండేపల్లి, న్యూస్‌టుడే: జీవో నంబరు 36 అమలు చేసే వరకు సహకార సంఘాల ఉద్యోగుల సమ్మె ఆగదని గండేపల్లి మండలం ఆ సంఘ ఉద్యోగులు తెలియజేశారు. మండల కేంద్రమైన గండేపల్లి డీసీసీబీ బ్యాంకు వద్ద గత మూడు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు. సంఘాల కార్యదర్శులు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి రూ.20లక్షల టర్మ్ఇన్సూరెన్స్‌తో పాటుగా, కుటుంబాలకు భరోసా కల్పించాలన్నారు. మండల కేంద్రంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.

## సృజనాత్మకతను పెంపొందిస్తున్నాం

**పిఠాపురం:** విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి, వారిలో సృజనాత్మకతను పెంపొందిస్తున్నామని, ఇందుకోసం వినూత్న పద్ధతులతో బోధన నిర్వహిస్తున్నట్లు ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ శృతిరెడ్డి తెలిపారు. శుక్రవారం పిఠాపురం ఆదిత్య పాఠశాలలో 12వ రెజోనెన్సు వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఆర్డీవో మురళీకృష్ణ, వైద్యుడు జోగా వీరబాలాజీ, ప్రిన్సిపల్ విజయసారథి మాట్లాడారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, స్కిట్‌లు అలరించాయి. అబాకస్, వేదిక్ మ్యాథ్స్ తదితరాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

## విద్యుత్తు ప్రమాదం.. అప్రమత్తతే ప్రధానం

### వార్డుల్లో భవనాలను తాకుతున్న తీగలు

● గతంలో రామకృష్ణాకాలనీలో ఓవృద్ధురాలికి తీగలు తగలడంతో ఆసుపత్రికి తరలించగా తీవ్ర గాయాలతో బయటపడ్డారు.

● ఇటీవలే పెంటకోట రోడ్డులో హైటెన్షన్ వైర్లు తగిలి తాడిచెట్టుకు నిప్పంటుకుంది. స్థానికులు అప్రమత్తం అవ్వడంతో పెను ప్రమాదం తప్పింది.

న్యూస్‌టుడే, తుని: కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా మారాయి. పట్టణంలోని వివిధ వార్డుల్లో ఇళ్లకు దగ్గరగా స్తంభాలు, తీగలుండటంతో నిత్యం విద్యుదాఘాతానికి గురవుతున్నారు. రామకృష్ణాకాలనీ, వీరవరపు పేట, ఉప్పరిగూడెం కొత్తకాలనీ, రావాడ వీధి, మేదరిపేట, కొండవారిపేట ప్రాంతాల్లో తీగలు ప్రమాదకరంగా ఉండడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. దశాబ్దాల క్రితం ఖాళీ స్థలాలు, తాటాకిల్లు ఉన్నప్పుడు వేసిన స్తంభాలు నేడు ఇళ్లకు అడ్డుగా ఉన్నాయి. మేడపైకి పిల్లలు వెళ్లి ఆడుకోవాలన్నా.. బట్టలు ఆరబెట్టుకోవాలన్నా ఇబ్బందిగా ఉంటుందని మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



రామకృష్ణాకాలనీలో భవనానికి ఆనుకొని ఉన్న తీగలు

### సీతారాంపురంలో..

పట్టణంలోని సీతారాంపురంలోని పాతకోట వీధిలో నియంత్రిక ప్రమాదకరంగా ఉందని కొన్నేళ్లుగా స్థానికులు ఆందోళన చేస్తున్నా పురపాలక, ట్రాన్స్‌కో అధికారులు స్పందించడం లేదు. హైటెన్షన్ తీగలు రెండు భవనాల మధ్య నుంచి మరోవీధిలోకి వెళ్లడంతో ఇరువైపులా ఉన్న ఇళ్లు విద్యుదాఘాతానికి గురవుతున్నాయి. వర్షం పడితే మెట్లమార్గంలోకే అడుగుపెట్టలేకపోతున్నామని ఆయా కుటుంబాలు చెబుతున్నారు. స్తంభం మార్చాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు. ఇది ఇలా ఉండగా రాజీవ్‌గృహకల్పలోనూ ఫ్యూజ్ బాక్సులు ప్రమాదకరంగా ఉన్నాయి.

కోటా వీధిలో ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రిక

### చర్యలు తీసుకుంటాం

ఆయా వార్డుల్లో స్తంభాలు మార్చాలని ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులతో కొన్ని వీధుల్లో స్థానచలనం చేశాం. క్షేత్రస్థాయిలో పరిశీలించి ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు మార్చేందుకు చర్యలు తీసుకుంటాం.

సీహెచ్‌వీ రమణ, ట్రాన్స్‌కో ఏఈ, తుని

## గంజాయి పట్టివేత

దుర్గామల్లికార్జున రాజు, మహేశ్

కందుకూరు, న్యూస్‌టుడే: అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరి నుంచి పోలీసులు 10.6 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం నేదునూరు గేటు సమీపంలో ఇద్దరు వ్యక్తుల కదలికలపై సమాచారం అందడంతో సీఐ సీతారాం సిబ్బందితో వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా గంజాయి లభించింది. జగ్గంపేట మండల కృష్ణాపురానికి చెందిన మల్లిశెట్టి దుర్గామల్లికార్జున రాజు, విశాఖపట్నం జిల్లాకు చెందిన మాడుగుల రమావత్ మహేశ్‌లుగా గుర్తించారు. వీరికి గంజాయి సరఫరా చేస్తున్న శాంతి పరారీలో ఉన్నాడని తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

(c) eenadu

ఈనాడు కర్ణాటక
శనివారం ఫిబ్రవరి 21, 2026


## స్నేహమయి కృష్ణ అరెస్టు

**మైసూరు, న్యూస్‌టుడే :** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శాలిని రజనీశ్‌ను లక్ష్యంగా చేసుకుని తప్పుడు ఆరోపణలు చేశారని సహ కార్యకర్త స్నేహమయి కృష్ణను బెంగళూరు కేంద్ర నేర నియంత్రణ దళం (సీసీబీ) పోలీసులు శుక్రవారం మధ్యాహ్నం అరెస్టు చేశారు. కృష్ణ తన ఫేస్‌బుక్ ఖాతాలో నకిలీ దాఖలాలను పోస్టు చేశారని కేఏఎస్ అధికారి, ముడా మాజీ కమిషనర్ డీబీ నటేశ్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు అరెస్టు చేసి, విచారణ చేపట్టారు. తన తండ్రి ప్రాణాలకు హాని ఉందని కృష్ణ కుమారుడు వివేక్ ఆరోపించారు. చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానానికి వెళ్లిన సమయంలో ముందస్తు నోటీసులు ఇవ్వకుండా తన తండ్రిని అదుపులోనికి తీసుకున్నారని చెప్పారు.

నారీభేరి

'భారతి' పేరిట మహిళా చైతన్య ఉద్దీపనానికి ప్రత్యేకించిన చర్చా కార్యక్రమం బెంగళూరు నగర కన్నడ సాహిత్య పరిషత్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. వివిధ రంగాలకు చెందిన మహిళా ప్రముఖులు డాక్టర్ విజయలక్ష్మి బాలేకుంద్రి, ఆచార్య వి.శివానీ తదితరులను చిత్రంలో చూడొచ్చు. **(న్యూస్‌టుడే, బెంగళూరు)**

## ప్రియుడి కోసం.. చోరీలకు తెగింపు

**బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే :** కట్టుకున్నోడిని దూరం చేసుకుంది. ఆపై చెంతకు చేరువైన వ్యక్తి కష్టాల్లో మునిగిపోవడం చూసి భరించలేకపోయింది. తన ప్రియుడు చేసుకున్న అప్పులను తీర్చేందుకు చివరికి ఆ ప్రేమికురాలు దుస్సాహసానికి సిద్ధమైంది. చేస్తున్నది తప్పని తెలిసినా.. తెగించి తప్పటడుగు వేసింది. తాను పని చేస్తున్న ఇంట్లో దొంగతనానికి పాల్పడిన ప్రమీల (42)ని హెణ్ణూరు ఠాణా పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఆమె నుంచి నగలు తీసుకుని విక్రయించుకున్న ప్రియుడు సుధాకర్ కోసం గాలింపు చేపట్టారు. వివాహమైన అనంతరం ఇద్దరు బిడ్డలు పుట్టాక భర్తతో ఆమెకు వివాదాలు తలెత్తాయి. ఈ క్రమంలోనే ప్రమీల తన భర్తకు విడాకులు ఇచ్చింది. బొమ్మనహళ్లిలో ఒక దుస్తుల పరిశ్రమలో పని చేస్తున్న సమయంలో సుధాకర్‌తో మొదలైన పరిచయం వివాహేతర సంబంధంగా మారింది. అదనంగా ఇళ్లలో పని చేసేది. బాబూసాపాళ్యలో తాను పని చేస్తున్న ఇంట్లో ఆమె రూ.3.4 లక్షల విలువైన ఆభరణాలను దొంగిలించి సుధాకర్‌కు ఇచ్చింది. ఇంటి యజమాని ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి నిందితురాలిని అరెస్టు చేశారు.

## పతాకస్థాయిలో బడ్జెట్ కసరత్తు

ప్రధాన కార్యదర్శి శాలినీ రజనీశ్‌తో కీలక సమాలోచనలు

- ముఖ్యమంత్రి ముంగిట డిమాండ్లు
- డీసీఎం లేకుండానే జోరుగా సమీక్ష

ఈనాడు, బెంగళూరు

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 17వ బడ్జెట్ కసరత్తు తుది ఘట్టానికి చేరుకుంది. మార్చి 6 నుంచి మొదలయ్యే బడ్జెట్ సమావేశాల్లో తొలి రోజే 2026-27వ ఏడాది బడ్జెట్‌ను ముఖ్యమంత్రి ప్రవేశపెడతారు. ఈ బడ్జెట్ కోసం ముఖ్యమంత్రి ఈనెల తొలివారం నుంచే కసరత్తు సమావేశాలు ప్రారంభించారు. గడచిన 20 రోజులుగా ఆయా శాఖల మంత్రులు, అధికారులు, వివిధ సామాజిక, వాణిజ్య, వ్యాపార సంఘాల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శాఖల వారీగా వ్యయాలు, రానున్న బడ్జెట్‌లో కేటాయింపులపై సుదీర్ఘంగా చర్చించారు. ఇక రైతులు, దళితులు, అల్పసంఖ్యాకులతో పాటు వివిధ సామాజిక వర్గాల నుంచి వారి డిమాండ్లను ఆలకించారు. వీటిని లెక్కగట్టిన ముఖ్యమంత్రి సోమవారం నుంచి ఆర్థికశాఖ అధికారులతో తుది విడత చర్చలు ప్రారంభిస్తారు.

### ఈసారి కాస్త ఎక్కువే..

ఎప్పటిలాగానే ప్రతి బడ్జెట్‌లోనూ గ్యారంటీల అమలు కోసం కనీసం రూ.50 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించాల్సిందే. ఈ ఒక్క అంశమే సర్కారుకు భారంతో పాటు విమర్శలను కూడా ఎదుర్కొనేలా చేస్తోంది. ఈ ఏడాదిగా సర్కారు కొత్త నిర్ణయాలు తీసుకుంది. ఇందులో ఎస్సీ వర్గీకరణతో పాటు ప్రజా పనుల్లో కాంట్రాక్టుల రిజర్వేషన్లు, వ్యవసాయ రంగంలో కేంద్ర కొనుగోలు చేయలేని కొన్ని పంటలకు సర్కారు మద్దతు ధర ప్రకటించింది. ఆపై గత ఏడాదిగా వేతనాలు లేవని పొరుగు సేవల ఉద్యోగులు, మరీ ముఖ్యంగా కేఎస్ఆర్‌టీసీ ఉద్యోగుల వేతన సవరణ, బకాయిల చెల్లింపుల డిమాండ్లను ఈసారి తీర్చాల్సిందే. పర్యాటకం, అంకుర పర్యావరణ వ్యవస్థలు, విద్యా రంగంలో నిలిచి పోయిన బూట్లు, దుస్తులను ఈసారి మరో జత జోడించి ఇస్తామని కూడా సర్కారు ప్రకటించింది. వీటి కోసం ఎప్పటిలాగే విద్యాశాఖకు కేటాయించే నిధుల్లో కనీసం 10 శాతం అదనంగా చేర్చాలి.

### సేద్యం.. కీలకం

వ్యవసాయ రంగంలో ఈసారి మొక్కజొన్న, చెరకు, ఇతర పప్పు ధాన్యాలకు సర్కారు ప్రత్యేకంగా ఏకకాల మద్దతు ధర చెల్లిస్తామని ప్రకటించింది. ఇక చెరకుకు సంబంధించి చక్కెర కర్మాగార యాజమాన్యంతో పాటు సర్కారు కలిసి రూ.50ల అదనపు గిట్టుబాటు ధర చెల్లిస్తే ఇందుకు రూ.500కోట్లు అదనంగా కేటాయించాల్సిందే. ఇటీవల కుణిగల్ ఎమ్మెల్యే రంగనాథ్ చేసిన ప్రతిపాదన మేరకు వ్యవసాయం చేసుకునే యువకులను పెళ్లాడితే ఆ పెళ్లికుమార్తె పేరిట ప్రత్యేక భత్యాన్ని చెల్లించాలని కూడా సర్కారు యోచిస్తోంది. ఇదే అమలైతే ఇందుకు మరో రూ.250 కోట్లు అట్టిపెట్టాలి.

### అదనపు భారం..

సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈసారి మరింత ఎక్కువ నిధులు కేటాయించాలి. ఇందులో ఎస్సీ వర్గీకరణ తర్వాత రిజర్వేషన్ సమస్య తొలగిపోవటంతో నియామకాల కోసం, ఈ రిజర్వేషన్ల వారీగా కాంట్రాక్టులు, ఇందులో ముస్లింలకు కూడా ప్రత్యేక రిజర్వేషన్ కల్పించటంతో ఇందు కోసం అదనపు నిధులు కేటాయించాలి. ప్రజా పనులకు సంబంధించి కాంట్రాక్టర్ల సంఘం ఆరోపిస్తున్న ప్రకారం రూ.37 వేల కోట్ల బిల్లులు చెల్లించాల్సిన సర్కారు అంత మొత్తం కాకున్నా ఇందులో కనీసం 75శాతం విడుదల చేయాలన్నా రూ.10 వేల కోట్లు వెచ్చించాలి..

విధానసౌధలో దళిత సముదాయ నేతలతో శుక్రవారం ముఖ్యమంత్రి చర్చలు

గ్యారంటీల్లో ఈసారి మహిళల ఉచిత ప్రయాణం కోసం స్మార్ట్ కార్డులు పంపిణీ చేయాలనుకున్న సర్కారు వీటి ముద్రణ భారం కూడా మోయాల్సిందే. ఈసారి గోవిందరావు సమితి వెనుకబడిన జిల్లాల స్థితిగతులపై నివేదిక సర్కారుకు అందించనున్నారు. ఈ నివేదిక అందిన తక్షణమే ఆయా జిల్లాలకు అదనంగా నిధులు కేటాయించాలి. ఇక పర్యాటకంలో 2024-29 విధానాన్ని అమలు చేసే క్రమంలో రూ.7,800కోట్ల పెట్టుబడులు, 1.5లక్షల ఉద్యోగాలు సృష్టించే దిశగా ఇందుకు అవసరమైన ప్రోత్సాహకాలకు కనీసం వేయి కోట్లు అవసరం.

### కొంత ఊరట..

నిత్యం కేంద్రంపై విరుచుకుపడే రాష్ట్ర ప్రభుత్వానికి ఇటీవలి కేంద్ర బడ్జెట్ ద్వారా కాస్త ఊరట లభించింది. 15వ ఆర్థిక సంఘంతో పోలిస్తే రాష్ట్రానికి తరలించే పన్నుల వాటా ప్రమాణాన్ని 3.65 శాతం నుంచి 4.13 శాతానికి పెంచటంతో సర్కారుకు అదనంగా రూ.11 వేల కోట్లు దక్కనున్నాయి. గత విధానం వల్ల రూ.55,663 కోట్లు రాష్ట్రానికి రాగా ఈసారి ఆ మొత్తం రూ.64 వేల కోట్లకు చేరనుంది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం సర్కారుకు ఊరట కలిగించేదే.

### డీకే లేకుండానే..

గత రెండు బడ్జెట్‌లతో పోలిస్తే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఒంటరిగానే బడ్జెట్ కసరత్తు చేపడుతున్నారు. రాజకీయపరమైన విభేదాల కారణంగా ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఏ ఒక్క కసరత్తు సమావేశంలోనూ పాల్గొనలేదు. మరీ ముఖ్యంగా ఈనెల 10న జలవనరులు, బెంగళూరు నగరాభివృద్ధికి సంబంధించిన చర్చల్లోనూ ఆయన పాల్గొనలేదు. సరిగ్గా ఈ సమావేశాల సమయంలోనే డీకే దిల్లీ, అసోం ఎన్నికల ప్రచారం కోసం వెళ్లారు.

## పోలీసులపై దాడి కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు

**బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే :** విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడి చేసిన ఆరోపణలు రుజువు కావడంతో మహ్మద్ సలీం అనే నిందితునికి ఏడేళ్ల కారాగార శిక్ష విధిస్తూ నగరంలోని 20వ సీసీహెచ్ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. పేరుమోసిన నేరగాడు రషీద్ మలబారి సహచరుడు కరీం అలి హత్య కేసులో మహ్మద్ సలీం ప్రధాన నిందితుడు. నిందితుల కోసం గోవిందపుర ఠాణా పోలీసులు 2021 జూన్ 24న గాలిస్తున్న సమయంలో మహ్మద్ సలీం వస్తున్న కారును పోలీసులు గుర్తించారు. ఎస్సై ఇమ్రాన్, కానిస్టేబుల్ హంజా బిళగి ఇద్దరూ కారును అడ్డగించారు. హంజా బిళగిపై మారణాయుధాలతో దాడి చేసి నిందితుడు పరారయ్యాడు. కొద్ది నెలల అనంతరం నిందితుడు పోలీసులకు దొరికిపోయాడు. విచారణను పూర్తి చేసిన న్యాయస్థానం అతనికి ఏడేళ్ల శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది.

## రక్షకులకు జరిమానా వడ్డన

**బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే :** రాళ్లు కొట్టుకునే రవి అనే కార్మికుడిని నాలుగు రోజుల పాటు ఠాణాలో అక్రమంగా ఉంచుకున్న ఆరోపణలపై పోలీసులకు రూ.2.5 లక్షల జరిమానా విధిస్తూ జస్టిస్ అను శివరామన్, జస్టిస్ విజయకుమార్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. తన భర్తను గత ఏడాది అక్టోబరు 14 నుంచి 17 వరకు గంగమ్మనగుడి ఠాణాలో అక్రమంగా ఉంచారని ఎంపీ వరలక్ష్మి ఆరోపించారు. తాను హెబియస్ కార్పస్ అర్జీ వేసుకున్న అనంతరమే న్యాయస్థానం ముందు హాజరు పరిచారని ఆమె ఉన్నత న్యాయస్థానంలో అర్జీ వేసుకున్నారు. విచారణ పూర్తి చేసిన ధర్మాసనం పోలీసులకు జరిమానా విధించి, ఆ మొత్తాన్ని రవికి అందించి, అతన్ని కారాగారం నుంచి విడుదల చేయాలని ఆదేశించింది.

## ట్రాఫిక్ కేంద్రానికి అతిథి!

'ట్రాఫిక్' నిర్వహణ కేంద్రంలో పోలీస్ ఉన్నతాధికారులతో డిక్ స్కూఫ్

**బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే :** బెంగళూరులోని ట్రాఫిక్ నిర్వహణ కేంద్రాన్ని నెదర్లాండ్స్ ప్రధాని డిక్‌స్కూఫ్ శుక్రవారం సందర్శించారు. నగరంలోని ఆయా కూడళ్లలోని ట్రాఫిక్ నిర్వహణను భారీ తెరపై వీక్షించారు. పోలీసులు వినియోగిస్తున్న ఏఐ కెమెరాలు, రియల్ టైమ్ ట్రాఫిక్ మానిటరింగ్, అడ్వాన్స్‌డ్ సిగ్నల్ వ్యవస్థలు, అస్త్రం యాప్, బి-ట్రాక్ వ్యవస్థ తదితరాలను పోలీసు డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎంఏ సలీం, నగర కొత్వాలు సీమంత్ కుమార్ సింగ్ ఆయనకు వివరించారు. నగరంలో ఆయా ప్రాంతాల్లో వాహన రద్దీని గుర్తించేందుకు వినియోగిస్తున్న సాంకేతికతపై ఆయన వివరాలు పొందారు.

## విహారానికి పంపించలేదని ఇల్లాలి ఆత్మహత్య

**మైసూరు, న్యూస్‌టుడే:** తాను పర్యటనకు వెళతానన్నా భర్త పంపించడం లేదన్న బాధతో సంధ్య (46) అనే గృహిణి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బెంగళూరుకు చెందిన సంధ్యకు పాతికేళ్ల కిందట చామరాజనగరకు చెందిన రంగనాథ్‌తో వివాహమైంది. వివాహం అనంతరం మైసూరు సరస్వతిపురంలో ఉంటున్నారు. కుమార్తె విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసం చేస్తుండగా, భర్త, కుమారునితో కలిసి ఆమె ఉంటున్నారు. ఆమె మృతిపై సోదరుడు గురుమూర్తి అనుమానం వ్యక్తం చేశారు. సరస్వతిపురం ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## భగ్గుమన్న బాగలకోటె

జిల్లా కేంద్రం చుట్టుపక్కల నిషేధాజ్ఞలు

అతిగా ప్రవర్తించే వారిపై లాఠీ

**బాగలకోటె, న్యూస్‌టుడే :** మధ్య కర్ణాటకలోని సాంస్కృతిక పట్టణం బాగలకోటె భగ్గుమంది. ఈ జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి శివాజీ మహారాజు జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఊరేగింపుపై కొందరు ఆగంతకులు రాళ్లతో దాడి చేశారు. ఊరేగింపు స్థానికంగా ఓ ప్రార్థనాలయం సమీపానికి చేరుకున్న వెంటనే రాళ్లదాడి జరిగింది. పరిస్థితిని అదుపులోనికి తీసుకు వచ్చేందుకు పోలీసులు శ్రమించాల్సి వచ్చింది. రాళ్ల దాడికి పాల్పడిన ఆరోపణలపై ఎనిమిది మందిని విచారిస్తున్నామని ఎస్పీ సిద్ధార్థ గోయల్ తెలిపారు. మంగళవారం వరకు నిషేధాజ్ఞలను అమలులోకి తీసుకువచ్చామని ప్రకటించారు. ఛత్రపతి శివాజీ మహారాజు 396వ జయంతిలో భాగంగా కిల్లా అంబా భవాని దేవాలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు బసవేశ్వర కూడలి, వల్లభ భాయి చౌక్ దాటి ఆ ప్రార్థనామందిరం వరకు వచ్చిన అనంతరం దాడి జరిగింది. సీసీ కెమెరా ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. బాగలకోటె పట్టణం కేంద్ర భాగం, విద్యాగిరి, నవనగర విభాగాల్లో నలుగురు, అంతకన్నా ఎక్కువ మంది గుంపులుగా తిరగకూడదని తహసీల్దారు సంతోశ్ బి.జగలాసర ఆదేశించారు. అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ధర్నా, ఊరేగింపులు, నిరసన ప్రదర్శనలపైనా నిషేధం ఉంటుందని ప్రకటించారు. ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా, పోలీసులు సంయమనంతో వ్యవహరించి, ఎనిమిది మంది అనుమానితులను బంధించారని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ట్వీట్ చేశారు. సమాజంలో శాంతిభద్రతలకు తూట్లు పొడిచేవారిని తమ ప్రభుత్వం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు.

నిరసన ప్రదర్శన చేపట్టిన హిందూ సంఘాల కార్యకర్తలు

సంఘటన స్థలంలో ఉన్నతాధికారులకు పరిస్థితిని వివరిస్తున్న ఎస్పీ సిద్ధార్థ గోయల్

బాగల్‌కోటె వీధులు.. బోసిపోయాయిలా..

## ఆ ఇద్దరూ.. కాలిపోయారు

**మైసూరు, న్యూస్‌టుడే :** హుణసూరు తాలూకా అరసు కల్లహళ్లి గ్రామం వద్ద శుక్రవారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో సురేశ్ (63), మాదేవ (52) అనే వ్యక్తులు సజీవంగా కాలిపోయారు. వీరు వెళుతున్న బైకును ఎదురుగా వచ్చిన లారీ ఢీకొంది. పెట్రోలు ట్యాంకు పగిలి, మంటలు చెలరేగడంతో వారిద్దరూ మంటల్లో చిక్కుకుని మరణించారు. హుణసూరు గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రౌడీషీటర్‌కు బహిష్కరణ

**బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే :** రౌడీ షీటరు లక్ష్మీపుత్రను బెంగళూరు బొమ్మనహళ్లి ఠాణా సరిహద్దుల నుంచి బహిష్కరిస్తూ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. కలబురగి సమీపంలోని పట్టణ గ్రామానికి చెందిన నిందితునిపై ఒక హత్య, హత్యాయత్నం, మారణాయుధాలు కలిగిన ఆరోపణలు ఉన్నాయి. పలు హెచ్చరికల అనంతరం శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్న ఆరోపణలపై అతన్ని ఠాణా సరిహద్దుల నుంచి బహిష్కరిస్తూ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు.

## పాతశైలిలో కొత్తకొత్తగా!

రూపు మారిన చదువుల గుడి

**మంగళూరు, న్యూస్‌టుడే :** ముల్కి పరిధి పంజినడ్కదలోని శతాబ్ద చరిత్ర కలిగిన ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో పూర్వ విద్యార్థులు చక్కగా స్పందించారు. రెండేళ్ల కిందట శతాబ్ది ఉత్సవాలకు హాజరైన కోలకాడి, ముల్కి ప్రాంతాలకు చెందిన పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన పాఠశాల స్థితిని చూసి బాధపడ్డారు. పాఠశాల మూల స్వరూపాన్ని మార్చకుండా విద్యార్థులకు వేసవిలో ఎండ, వర్షాకాలంలో నీరు కారకుండా పాత శైలిలోనే కొత్తగా నిర్మించాలని తీర్మానించారు. నిర్మాణానికి నిధులు సమకూర్చడంతో పాటు 40 మంది పూర్వ విద్యార్థులు శ్రమదానం చేసి రూ.7 లక్షల వరకు కూలి ఖర్చును ఆదా చేశారు. ఇది నగదు ఆదా కాదని, తమ ఐకమత్యానికి ప్రతీక అని పూర్వ విద్యార్థులు తెలిపారు. విజయా బ్యాంకు వ్యవస్థాపకుడు సుందరం శెట్టి కూడా ఇదే పాఠశాల విద్యార్థి. రెండున్నర దశాబ్దాల నుంచి ప్రతిఏటా వార్షికోత్సవాలను నిర్వహిస్తూ వస్తున్నామని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు నితిన్ కె.శెట్టి తెలిపారు. అన్ని తరగతి గదులకు మేజా బల్లలు, విద్యార్థులకు బోధన పరికరాలను కూడా అందించామని ఆయన పేర్కొన్నారు.

ఉన్నతీకరించిన పాఠశాల నడవా మార్గం

## అక్క కోసం న్యాయపీఠం!

మణికంఠ

**హాసన, న్యూస్‌టుడే :** చెన్నరాయపట్టణ తాలూకా మాళేనహళ్లికి చెందిన యువ న్యాయవాది మణికంఠ (28) న్యాయమూర్తిగా ఎంపికయ్యారు. పేద కుటుంబంలో జన్మించిన ఆయన స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసాన్ని ప్రారంభించి, చెన్నరాయపట్టణలో హైస్కూలు, డిగ్రీ పూర్తి చేశారు. హాసనలోని ఎం.కృష్ణ కళాశాలలో న్యాయవాద విద్యను పూర్తి చేసి సీనియరు న్యాయవాది కేఎన్ సుందర్‌రాజ్ వద్ద జూనియర్‌గా రెండేళ్లు సేవలందించారు. ఆపై రెండేళ్ల నుంచి సొంతంగా కార్యాలయాన్ని ప్రారంభించారు. తన అక్క అనారోగ్యంతో కన్నుమూసే సమయంలో న్యాయమూర్తి కావాలని సూచించడంతో ఒకసారి పరీక్ష రాసి విఫలమయ్యారు. రెండోసారి పరీక్ష రాసి సివిల్ కోర్టుకు న్యాయమూర్తిగా ఎంపికయ్యారు. న్యాయమూర్తిగా ఎంపికైన మణికంఠకు స్థానికులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు అభినందనలు చెప్పారు.

## ఆర్టీసీ బస్సు ఛార్జీలు యథాతథం

**బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే :** ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచే ప్రతిపాదనలే లేవని రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి స్పష్టం చేశారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ ప్రయాణ ఛార్జీలను పెంచబోమని, భవిష్యత్తులో పరిస్థితులను సమీక్షించుకుని స్పందిస్తామని వివరించారు. గత ఏడాది జనవరిలో బస్సు ఛార్జీలు 15 శాతం పెంచిన విషయం గుర్తు చేశారు. ఏటా బస్సు ఛార్జీలు పెంచాలనే ప్రతిపాదనలపై సమీక్షిస్తామని వివరించారు. జలమండలి, విద్యుత్తు, మెట్రో ఛార్జీలు పెంచిన తరహాలో బస్సుల్లోనూ మోతెక్కిస్తారనే అంచనా ఊపందుకున్నాయి. ఈ ఛార్జీలు పెంపుదలకు ప్రత్యేక సమితి ఉండాలని, అది ఏర్పాటు చేశాకే ప్రతిపాదనలను పరిశీలిస్తామన్నారు.

## ఎండ తగిలే ఇంటి అద్దె రూ.80 వేలట!

**బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే :** ఉద్యాననగరిలో అన్ని సదుపాయాలు, రక్షణ ఉన్న ఇంటికి డిమాండ్ ఎక్కువ. రెండు నెలల బాడుగను బయానాగా తీసుకునేలా చట్టం చేసినా, కనీసం 10 నెలల బాడుగను బయానాగా ఇవ్వకపోతే ఇల్లు దొరకని పరిస్థితి. తన ఇంట్లో అన్ని గదుల్లోకి సూర్యరశ్మి వస్తుందని, నెలకు రూ.80 వేల బాడుగ ఇవ్వాలని ఒక ఇంటి యజమాని డిమాండ్ చేశాడు. దానికి సంబంధించిన చర్చ ఇప్పుడు సామాజిక మాధ్యమంలో జోరుగా కొనసాగుతోంది. ఉత్తరాది నుంచి వచ్చిన వారికి ఇల్లు చూపించేందుకు కూడా దళారులు రూ.10 వేలను ముందస్తుగా తీసుకుంటున్నారు. వారే ఇళ్ల ధరలను పెంచుతున్నారని స్థానిక కన్నడిగులు వాపోతున్నారు.

## కాళీ నదిలో మహా కూర్మం

తాబేలును తరలిస్తున్న స్థానికులు

**కార్వార, న్యూస్‌టుడే :** ఉత్తర కన్నడ జిల్లా కోడిబాగ సంతోషిమాత దేవాలయం సమీపాన ప్రవహించే కాళీనదిలో 130 కిలోల 'గ్రీన్ సీ టర్టిల్' జాతి తాబేలును స్థానికులు రక్షించారు. నదిలో నీటి ప్రవాహం తక్కువగా ఉండడంతో నీటిలోని 'కాండ్లా' మొక్కల మధ్య చిక్కుకుని ఇబ్బంది పడుతున్నట్లు స్థానిక మత్స్యకారులు గుర్తించారు. అటవీశాఖలోని కోస్టల్ మెరైన్ విభాగం సిబ్బంది, స్థానిక యువతతో కలిసి దాన్ని రక్షించారు. సిద్ధాపుర నుంచి వచ్చిన పశువైద్యులతో చికిత్స ఇప్పిస్తున్నామని కోస్టల్ మెరైన్ విభాగం ఆర్ఎఫ్ఓ కిరణ్ మనవాచారి తెలిపారు. అది కోలుకున్న అనంతరం అరేబియా సముద్రంలో విడిచిపెడతామని చెప్పారు. ఈ తాబేలుకు 60 ఏళ్లు ఉండొచ్చని అధికారులు తెలిపారు.

## పోలీస్ సతాయింపులతో వితంతువు బలవన్మరణం

**శివమొగ్గ, న్యూస్‌టుడే :** ఫేస్‌బుక్‌లో తాను బ్లాక్ చేశానని మోహన్ అనే పోలీసు కానిస్టేబుల్ వేధిస్తున్నాడని ఆరోపిస్తూ స్వాతి అనే వితంతువు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. భద్రావతి తాలూకా సిద్ధాపుర గ్రామానికి చెందిన స్వాతికి ఏడేళ్ల కిందట వివాహమైంది. వారం కిందటే భర్త జగదీశ్ అనారోగ్యంతో కన్నుమూశారు. భర్త మరణించిన విషయాన్ని ఆమె తన ఫేస్‌బుక్ ఖాతాలో పోస్టు చేసింది. అప్పటి నుంచి తీర్థహళ్లి ఠాణాలో కానిస్టేబుల్ మోహన్ ఆమెకు సందేశాలు పంపిస్తూ అనుచితంగా ప్రవర్తించాడు. దీంతో అతణ్ని తన ఖాతా నుంచి బ్లాక్ చేసింది. మరో ఖాతా నుంచి ఆమె ఫొటోలు పెడుతూ అసభ్యకర వ్యాఖ్యలు చేశాడు. ఇదే బాధతో ఆమె ఓ ఉత్తరం రాసి పెట్టి, ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భద్రావతి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

## ద్వితీయ పీయూసీ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

జిల్లా పాలనాధికారి కవిత మన్నికేరి

**హొసపేటె, న్యూస్‌టుడే:** ఈ నెల 28 నుంచి మార్చి 17 వరకు జరిగే ద్వితీయ పీయూసీ పరీక్షలకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా పాలనాధికారి కవిత మన్నికేరి తెలిపారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి, వాటిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మొత్తం 14801 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు, అందులో 7,235 మంది విద్యార్థినులు ఉన్నారు. హొసపేటె తాలూకాలో 7 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి కేంద్రానికి ఓ నోడల్ అధికారిని నియమించాం. ఆయనే కేంద్రానికి ప్రశ్న, సమాధాన పత్రాలను అందిస్తారని తెలిపారు. కేంద్రాల్లో నాజూకు చరవాణులను నిషేధించాం. కేంద్రాల చుట్టూ 200 మీటర్ల వరకు నిషేధాజ్ఞలు విధిస్తున్నామని తెలిపారు. పీయూ విద్యాశాఖ అధికారి నాగరాజ్ హవల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సభలకు ఆహ్వానం

**బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే:** రాజమహేంద్రవరంలోని కిమ్స్ వైద్య విద్యా సంస్థల ఆవరణలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 1 వరకు మూడో ప్రపంచ తెలుగు మహాసభలు-2026 నిర్వహించనున్నారు. వేడుకల్లో పాల్గొనేందుకు మహాసభ నిర్వాహకుడు, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయ కులపతి కేవీవీ సత్యనారాయణ రాజు నుంచి తనకు ఆహ్వానం అందిందని తెలుగు విజ్ఞాన సమితి అధ్యక్షుడు ఎ.రాధాకృష్ణరాజు తెలిపారు. తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, లలిత కళలు, కవి సమ్మేళనం, సంగీతం, నాటక ప్రదర్శనలు ఉంటాయని, ప్రవాసాంధ్రులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు సమితి తీసుకుంటున్న చర్యలను తాను సభలో చర్చిస్తానని ఆయన పేర్కొన్నారు.

# రాజ్యాంగంతోనే సమాన అవకాశాలు

ఎస్.ఎ కాళింగ, కళాకారుడు, సాహితీవేత్తలకు సత్కారం

నాటకంలో సన్నివేశాలు

హాజరైన విద్యార్థులు

**మోకా(బళ్లారి), న్యూస్‌టుడే:** డా.బి.ఆర్.అంబేడ్కర్ ప్రస్తుత సమాజానికి ఇచ్చిన రాజ్యాంగంతో విద్య, ఉపాధి, రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో, అన్ని వర్గాలకు సమాన న్యాయమైన అవకాశాలను అందించిందని మోకా ఎస్.ఎ. కాళింగ తెలిపారు. మోకాలో (బి.డి.హళ్లి) నిర్వహించిన రమాబాయి అంబేడ్కర్ నాటక ప్రదర్శనను ఎస్.ఎ కాళింగ ప్రారంభించి మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ విజయాల్లో రమాబాయి పాత్ర అత్యుత్తమమైంది. డా.బి.ఆర్.అంబేడ్కర్ రాసిన రాజ్యాంగంతోనే నేను ఈ స్థాయిలో ఉన్నానని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన సాహితీవేత్త రచయిత భువనేశ్ కుంబార్ మాట్లాడుతూ ఇలాంటి నాటకాలు పిల్లల్లో జ్ఞానంతో పాటు త్యాగం, స్ఫూర్తిని పెంచుతాయన్నారు. జీవిత పాఠాలు నేర్చుకోవడానికి నాటక రంగం దారి దీపంగా పనిచేస్తోందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మొరార్జీ దేశాయి వసతి శాల ప్రధాన ఆచార్యులు అనుసూయ మాట్లాడారు. అనంతరం కళాకారుడు పురుషోత్తం, ఎస్.ఎ కాళింగ, సాహితీవేత్త భువనేశ్ కుంబారలను సత్కరించారు. కార్యక్రమంలో శ్రీకాంత నవలగిరి, గౌరి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

బెస్త/ గంగపుత్ర అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బెస్త/గంగపుత్ర అవివాహిత వధూవరులకు

**ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్**

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', బెస్త/గంగపుత్ర అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, ఫిబ్రవరి 21న), రేపు (ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.


## పెరోల్‌పై వచ్చి.. పోలీస్ వేషంలో చోరీ

**బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే:** బ్యాదరహళ్లిలోని హొంబాళేగౌడ నివాసానికి పోలీసు సమవస్త్రంలో వచ్చి దోపిడీకి పాల్పడిన నిందితుల్లో ఒకడు కారాగారం నుంచి పెరోల్‌పై బయటకు వచ్చిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. తాము హెంక్ రాజా పోలీసులమని చెప్పి ఫిబ్రవరి 16న ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు, చాకు చూపించి, రూ.20 లక్షల నగదు, అర కిలో బంగారాన్ని నిందితులు దోచుకుని పరారయ్యారు. హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్న ఒక నిందితుడికి ఫిబ్రవరి 9 నుంచి మార్చి 9 వరకు పెరోల్ లభించింది. దోపిడీ అనంతరం పెరోల్ అవధి ఉన్నప్పటికీ ఫిబ్రవరి 17న కారాగారానికి వెళ్లి లొంగిపోయాడు. అతన్ని బాడీ వారెంటుపై అదుపులోకి తీసుకుని విచారించేందుకు బ్యాదరహళ్లి ఠాణా పోలీసులు చర్యలు చేపట్టారు.

## కరాటే పోటీల్లో అక్షయ అదుర్స్

బంగారు, వెండి పతకాలు, పత్రాలతో విద్యార్థిని అక్షయ

**చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే:** దావణగెరె విశ్వవిద్యాలయం అంతర కళాశాలల కరాటే పోటీల్లో పాల్గొన్న ఇక్కడి ప్రభుత్వ విజ్ఞాన కళాశాల విద్యార్థిని అక్షయ బంగారు, వెండి పతకాలను గెలుపొందినట్లు కళాశాల పీడీ డా.రామచంద్ర తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం బీఎస్సీ చదువుతున్న విద్యార్థిని అక్షయ విశ్వవిద్యాలయం కరాటే పోటీల్లో పాల్గొని వరుసగా బంగారు, వెండి పతకాలను గెలుపొందినట్లు చెప్పారు. ఆమె అఖిల భారత విశ్వవిద్యాలయాల కరాటే పోటీల్లో పాల్గొనడానికి ఎంపికైనట్లు తెలిపారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఆమెను అభినందించారు.

## విద్యార్థులూ.. మీ సేవలు దేవుడు మెచ్చేవి

శిబిరం ముగింపు సందర్భంగా క్యాంపులో స్ఫటికలింగ మహాగిరి ఎదుట విద్యార్థుల బృంద చిత్రం

**గాంధీనగర (సింధనూరు), న్యూస్‌టుడే:** మహాశివరాత్రి సందర్భంగా శివరాత్రి మూడు రోజుల వేడుకల్లో అలుపెరుగక స్వచ్ఛత కార్యాలతోపాటు భక్తులకు సహాయ సహకారాలు అందించిన మీ సేవలు వెలకట్టలేనివి, పరమశివుడు మెచ్చేవి అని సింధనూరు తాలూకా గాంధీనగర్‌లోని శివ పంచాయతన క్షేత్రం ఆలయ సమితి అధ్యక్షుడు ముళ్లపూడి భాస్కరరావు విద్యార్థులను కొనియాడారు. సింధనూరులోని ప్రభుత్వ ఫస్ట్‌గ్రేడ్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వార్షిక శిబిరాన్ని విద్యార్థులు ఈ ఏడాది గాంధీనగర్ క్యాంపులో నిర్వహించారు. ఈ నెల 14న విద్యార్థులు శిబిరాన్ని ప్రారంభించగా కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి సిద్ధరామరెడ్డి విద్యార్థులకు వారం రోజుల కార్యక్రమాల వివరాలు అందించారు. అదే రోజు నుంచి క్యాంపులోని ప్రసిద్ధ శివ పంచాయతన క్షేత్రంలో మూడు రోజుల శివరాత్రి మహోత్సవాలు ఆరంభం కావడంతో విద్యార్థులంతా శిబిరాన్ని ప్రత్యేకం చేసుకున్నారు. మూడు రోజుల వేడుకల్లో ఎక్కడా స్వచ్ఛత ఆటంకాలు ఏర్పడకుండా వీరే సైనికుల్లా పనిచేసి భక్తుల మన్ననలు అందుకున్నారు. శుక్రవారం శిబిరం ముగింపు సందర్భంగా జరిపిన కార్యక్రమంలో విద్యార్థులనందరినీ క్యాంపు ప్రజలు అభినందించారు. ఆలయ అధ్యక్షుడు భాస్కరరావు విద్యార్థులకు అర్చకులతో ప్రసాద సమర్పణ చేయించారు.

## వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి

యల్లా రమేష్ బాబు, డీహెచ్‌వో

**బళ్లారి, న్యూస్‌టుడే:** వచ్చే వేసవి కాలంలో వేడిగాలులు పెరిగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం, నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖాధికారి డా. యల్లా రమేష్‌బాబు సూచించారు. శుక్రవారం డీహెచ్‌వో విలేకరులతో మాట్లాడారు. ఒక వ్యక్తి ఎండ వేడిమి నుంచి తనను తాను ఎలా రక్షించుకోవాలో, వడదెబ్బకు గురైనప్పుడు తీసుకోవాల్సిన చర్యలు తెలుసుకోవాలన్నారు. వేసవిలో వదులుగా లేత రంగులో ఉన్న కాటన్ దుస్తులు ధరించాలన్నారు. ఉప్పు, చక్కెర కలిపిన నీటిని, పండ్ల రసాలను తరచూ తాగాలన్నారు. మృదువైన కాటన్ వస్త్రం, టిష్యూతో చెమటను తుడవాలన్నారు. నీరు, మజ్జిగ, కుళాయి నీటిని తాగాలని చెప్పారు. వెచ్చని సుగంధ ద్రవ్యాలు లేని స్వచ్ఛమైన సాత్వికాహారాన్ని తీసుకోవాలి. గాలి పీల్చుకునే పాదరక్షలను వేసుకోవాలి. మీ ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు శుభ్రమైన తాగునీటిని వెంట తీసుకుని వెళ్లాలి. వేసవిలో కలుషిత నీటిని తీసుకోవడం వల్ల వాంతులు, విరేచనాలు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో శుద్ధిచేసిన నీటిని తీసుకోవాలని ఆయన సూచించారు. ఒక వ్యక్తికి విపరీతమైన వేడి కారణంగా వడదెబ్బ వచ్చే అవకాశం ఉంది. అసంబద్ధమైన మాటలు, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే నీడ ప్రదేశానికి తీసుకుని వెళ్లాలి. ఆ వ్యక్తి దుస్తులు వదులు చేసి పడుకోబెట్టాలన్నారు. శరీరాన్ని సాధారణ నీటితో తుడవాలి. సమీపంలోని వైద్యుడిని పిలిపించాలని యల్లా రమేష్‌బాబు తెలిపారు.

## దుర్గమ్మ సేవలో తంబళ్లపల్లి రమాదేవి

ఆనెగుంది మేగోట దుర్గమ్మ సన్నిధిలో తంబళ్లపల్లి రమాదేవి

**గంగావతి,న్యూస్‌టుడే:** కృష్ణాజిల్లా నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త, విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల ఆలయ సమితి సభ్యురాలు తంబళ్లపల్లి రమాదేవి శుక్రవారం ఆనెగుంది పాలిబిల్లి మేగోట దుర్గమ్మను దర్శించారు. ఇక్కడి గోశాలలో గోపూజలో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గోశాలలోని దేశీ గోవుల సంరక్షణకు సహకరించాలని ఆలయ సమితి వినతిపత్రం సమర్పించింది. ఆలయం మహంత బ్రహ్మానందస్వామి, రాజ వంశస్థులు లలితారాణి శ్రీరంగదేవరాయలు, నరసింహదేవరాయలు పాల్గొన్నారు.

# కనీస సదుపాయాలు కల్పించాలి

కార్యక్రమాన్ని విద్యార్థినులతో కలిసి ప్రారంభిస్తున్న అతిథులు

**సిరుగుప్ప, న్యూస్‌టుడే:** సమాజంలో పేదలు, అణగారిన ప్రజలు, విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించి వారి హక్కులకు రక్షణ కల్పించినప్పుడే సమాజంలో ఐక్యత, సామరస్యం, సౌహార్దతతో వ్యక్తులు, కుటుంబాలు అభివృద్ధి పథంలో పయనించేందుకు సాధ్యపడుతుందని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఉప్పార వెంకోబ పేర్కొన్నారు. చట్ట సేవా సమితి, న్యాయవాదుల సంఘం, ప్రభుత్వ శాఖలు సంయుక్తంగా హచ్చొళ్లి కిత్తూరు రాణి చెన్నమ్మ బాలికల వసతి పాఠశాలలో శుక్రవారం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ఇతర అతిథులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా నేటికీ కులమతాలు, ధర్మాలు, పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక సమస్యలతో పేదలు, అణగారిన సమాజం వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారందరికీ కనీస సౌకర్యాలు కల్పించి, హక్కుల రక్షణ జరిగినప్పుడే వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగి ప్రపంచంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ప్రభుత్వ న్యాయవాది శివరాజ్, సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ, ఎస్టీ బీసీఎం, తాలూకా సంచాలకులు మడేరు సిద్ధయ్య, మల్లికార్జున, రాఘవేంద్ర వర్మ, న్యాయవాదులు వెంకటేశ్ నాయక్, అబ్దుల్‌నబీ పాల్గొన్నారు.

పాల్గొన్న విద్యార్థినులు

# 23న పతంజలి ధ్యానకేంద్రం రజత మహోత్సవాలు

పాపయ్యహాల్ ఆవరణలోని పతంజలి ఆధ్యాత్మిక పిరమిడ్ ధ్యానకేంద్రం

**బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే:** నగరంలోని గ్లాస్ బజార్ పాపయ్యహాల్ ఆవరణలోని పతంజలి ఆధ్యాత్మిక పిరమిడ్ ధ్యానకేంద్రం నిర్మించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 23న రజత మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కేంద్రం నిర్వాహకులు, కర్ణాటక రాష్ట్ర ధ్యాన ప్రముఖుడు సూర్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1975 నుంచి విద్యార్థి దశలోనే తన తండ్రి వెంకటరమణప్పతో ధ్యానంపై శిక్షణను తీసుకుని సంపూర్ణ ఆరోగ్యం సాధించానన్నారు. అనంతపురం జిల్లా పెనుకొండ నియోజకవర్గంలోని వేపకుంట తమ గ్రామమని, వ్యవసాయ నిమిత్తం కంప్లి తాలూకా మారుతిపురం క్యాంపునకు వలసవచ్చాం. వ్యవసాయం చేసుకుంటూ పదవీ డిగ్రీ చదువుకున్నాను. సమాజానికి విలువైన సందేశం అందించాలనే సంకల్పంతో.. 1995లో పుట్టపర్తి సాయిబాబా, ఈశ్వరాంబ సేవా సమితి తదితర సంస్థల్లో అందరి సహకారంతో ధ్యానంపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. 2001 జనవరి 23న నగరంలో గ్లాస్ బజారులో పిరమిడ్ ధ్యాన కేంద్రం పత్రీజీ చేతులమీదుగా ప్రారంభించాం. ఈ ఏడాదికి 25 ఏళ్ల రజతమహోత్సవం జరుపుకొంటోందని తెలిపారు. 23న పాపయ్యహాల్‌లో హొసపెటె చెందిన విద్వాన్ మీరాకేశవతో ఉదయం 7 నుంచి 11 గంటల వరకు సామూహిక సంగీత నాదధ్యానయజ్ఞం జరుగుతుందన్నారు. 11 నుంచి 2 వరకు ప్రముఖులతో సత్సంగ ప్రవచనం, సాయంత్రం 4 నుంచి నగరంలో ప్రధాన వీధుల్లో శాకాహార జనజాగృతి యాత్ర చేపడుతున్నామని చెప్పారు. 23న సోమవారం నిర్వహించే రజత మహోత్సవాలకు నగర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

సూర్యనారాయణ

## ఉగ్ర ఆచూకీ దొరికేనా?

**బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే:** లష్కరే తోయిబా గ్రూపుతో పాటు, ఇప్పటికే దొరికిపోయి కారాగారంలో ఉన్న అనుమానిత తీవ్రవాదులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తూ, పరారీలో ఉన్న మాస్టర్ మైండ్ జునైద్ అహ్మద్ (33) వివరాలు చెప్పిన వారికి రూ.5 లక్షల నగదు బహుమతి ఇస్తామని జాతీయ దర్యాప్తు సంస్థ ప్రకటించింది. జునైద్ అహ్మద్ తల్లి అనీస్ ఫాతిమా, ఏఎస్సై చాంద్ పాషా, పరప్పన అగ్రహార కారాగారంలో ఉన్న వైద్యుడు డాక్టర్ నాగరాజును ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేసి, విచారణ పూర్తి చేసి ఇప్పటికే న్యాయస్థానంలో అభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. బెంగళూరులో పేలుళ్లకు 2023లో అనుమానిత తీవ్రవాదులు పన్నిన కుట్రను పోలీసులు ఛేదించారు. ఆ సమయంలో కొందరిని అరెస్టు చేయగా, జునైద్ పోలీసులకు దొరక్కుండా తప్పించుకున్నాడు. బెంగళూరులో 2008లో జరిగిన వరుస పేలుళ్ల ఘటనకు సూత్రధారి టి.నసీర్‌ను కారాగారం నుంచి కోర్టుకు తీసుకువచ్చే మార్గంలో తప్పించేందుకు కూడా జునైద్ విఫలయత్నం చేశాడని ఎన్ఐఏ అధికారులు తెలిపారు. అతని జాడ తెలిపిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎన్ఐఏ అధికారులు హామీ ఇచ్చారు.

# మార్చి 7న జాతీయ రహదారి దిగ్బంధం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న యు.బసవరాజు, సత్యబాబు తదితరులు

**బళ్లారి, న్యూస్‌టుడే:** కుడతిని చుట్టుపక్కల ఏడు గ్రామాల్లో వివిధ పరిశ్రమలకు భూమిని స్వాధీనం చేసిన రైతులకు న్యాయం చేయాలని కోరుతూ మార్చి 7న కుడతిని వద్ద 63వ జాతీయ రహదారిని దిగ్బంధిస్తామని కుడతిని భూపోరాట సమితి గౌరవ అధ్యక్షుడు యు.బసవరాజు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సత్యబాబు పేర్కొన్నారు. శుక్రవారం బళ్లారి పత్రికాభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతులకు న్యాయం చేయాలని 1,162 రోజులుగా నిరవధిక సత్యాగ్రహం చేస్తున్నాం. ముఖ్యమంత్రితో రెండు సార్లు కలిసి సమావేశం నిర్వహించినా తమకు న్యాయం జరగలేదన్నారు. 2025 నవంబరు రెండో వారంలో బెంగళూరు ముఖ్యమంత్రి, పరిశ్రమల శాఖ మంత్రి, వివిధ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి, రైతులతో సమావేశం నిర్వహించి పూర్తి వివరాలు సేకరించారు. మూడు నెలల్లో సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. నేటి వరకు సమస్య పరిష్కరించలేదన్నారు. భాజపా ప్రభుత్వంలో రైతులను మోసం చేస్తే.. జరిగిన మోసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సరిచేయడం లేదని ఆరోపించారు. భూ స్వాధీనం చట్టం ప్రకారం వివిధ పరిశ్రమలకు స్వాధీనం చేసుకున్న భూమికి వేర్వేరుగా మూడు ధరలను నిర్ణయించి రైతులను మోసం చేశారని ఆరోపించారు. దీన్ని న్యాయస్థానం కూడా తప్పు పట్టింది. అప్పటి జిల్లా పాలనాధికారి కూడా ప్రభుత్వానికి లేఖ రాసినట్లు బసవరాజు వివరించారు. రైతుల న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించే వరకు ఆందోళన చేస్తామని గట్టిగా హెచ్చరించారు. మార్చి 7న 63వ జాతీయ రహదారిని దిగ్బంధిస్తాం. ఏప్రిల్ మొదటి వారంలో బళ్లారి జిల్లా బంద్ చేస్తామన్నారు. సమావేశంలో జంగ్లి సాబ్, తిప్పేస్వామి, చంద్రకుమారి తదితరులు పాల్గొన్నారు.


EENADU Classifieds

JOBS

**హరేకృష్ణ హోంకేర్‌లో** వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ: 18-20K ✆ 96404 68899, 96402 58899

SECURITY GUARDS

Gunman (Ex. Servicemen) Urgently Wanted for Jewellery Mall at Ballari City. Gun & Gun Licence, PVC also. must 12 hours Duty. Rs. 43,000/- + PF + ESI. Age below 55 Years. Ph.: 7893197794, 8297910885.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును


## జయంతుల నిర్వహణపై సమీక్ష

**బళ్లారి, న్యూస్‌టుడే:** మార్చి 1న జరిగే శ్రీ రేణుకాచార్య జయంతి, 3న జరిగే శ్రీయోగి నారాయణ యతీంద్ర జయంతులను జిల్లా కేంద్రంలో ఆర్భాటంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖాధికారులకు అదనపు జిల్లా పాలనాధికారి మహమ్మద్ ఝుబేర సూచించారు. జిల్లా పాలనాధికారి కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం ముందస్తు సమావేశాన్ని ఏడీసీ ప్రారంభించి సంఘ సంస్థలు, అధికారుల నుంచి వివరాలు సేకరించి మాట్లాడారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, కన్నడ సాంస్కృతిక శాఖ, బళ్లారి నగర పాలికె సంయుక్తంగా జయంతులను డా.జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరం నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. మార్చి 1న శ్రీ రేణుకాచార్య జయంతిలో భాగంగా సాయంత్రం 4 గంటలకు ఊరేగింపు, సాయంత్రం 6 గంటలకు వేదిక కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మార్చి 3న నగరంలోని బలిజ భవనంలో శ్రీ యోగి నారాయణ యతీంద్ర జయంతిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అధికారి నాగరాజు, విద్యాశాఖ నుంచి అధికారి వేదావతి, నగర పాలికె, పోలీస్ శాఖాధికారులు, సంఘం సంస్థల నుంచి సభ్యులు పాల్గొన్నారు.

## 24న దుర్గమ్మ సిడిబండి రథోత్సవం

**బళ్లారి, న్యూస్‌టుడే:** బళ్లారి కనక దుర్గమ్మ సిడిబండి రథోత్సవానికి కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశాలు ఉన్నాయి. భక్తులు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా పార్కింగ్, వాహనాల సంచారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశాం.. వాహనదారులు పోలీసులతో సహకరించాలని ఎస్పీ డా.డి.సుమన్ పెన్నేకర్ ఒక ప్రకటనలో కోరారు. ● మోకా తదితర ప్రాంతాల నుంచి సిడిబండి రథోత్సవానికి తరలివచ్చే భక్తులు తమ వాహనాలను గాంధీనగర్ మొదటి క్రాస్‌లోని అల్లం సుమంగళమ్మ కళాశాల ఆవరణలో పార్కింగ్ చేయాలన్నారు. ● కప్పగల్లు తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులు స్థానిక కప్పగల్లు రహదారిలోని కిత్తూరురాణి చెన్నమ్మ పాఠశాల క్రీడామైదానంలో పార్కింగ్ చేయాలి. ● సిరుగుప్ప, హొసపేటె ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులు స్థానిక బసవభవనం ముందు ఉన్న ప్రదేశంలో పార్కింగ్ చేయాలి. బెంగళూరు రహదారి, అనంతపురం రహదారి మీదుగా రథోత్సవానికి వచ్చే భక్తులు తమ వాహనాలను స్థానిక పాత కోర్టు రహదారిలో ఉన్న కమ్మ కల్యాణ మండపం ఎదురుగా ఉన్న ప్రదేశంలో పార్కింగ్ చేయాలని చెప్పారు. ● బళ్లారి నగరం యు.బి కూడలి, జిల్లా కేంద్ర కారాగారం ముందు వచ్చే వాహనాలు, జిమ్‌ఖానా క్రాస్, మోకా రహదారి మీదుగా వచ్చే వాహనాలు, బాలాజీ నర్సింగ్ హోం క్రాస్, కప్పగల్లు రహదారి, సంజీవని ఆసుపత్రి క్రాస్, మోకా రహదారి, గాంధీనగర 1వ క్రాస్ ప్రాంతాల నుంచి దుర్గమ్మ దేవస్థానం మీదుగా వెళ్తున్న వాహనాలను పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు.

## వరిగడ్డి వాములు దగ్ధం

బి.జి.దిన్ని గ్రామంలో కాలుతున్న వరిగడ్డి వాములు

**సిరుగుప్ప, న్యూస్‌టుడే:** సిరుగుప్ప తాలూకా బైరగామదిన్ని (బి.జి.) గ్రామంలో సుమారు రూ.2 లక్షల విలువైన వరి గడ్డి వాములు దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కల్లప్ప, భీమక్క, వెంకటేశ్, తిమ్మప్ప అనే రైతులు గ్రామ పరిధిలో తమ గృహాల సమీపంలో 43 ట్రాక్టర్ల వరి గడ్డిని వాములుగా వేసుకున్నారు. గురువారం రాత్రి అగ్నిప్రమాదం జరిగి గడ్డి వాములు పూర్తిగా కాలిపోయాయి. విషయం అగ్నిమాపక దళానికి సమాచారం అందించగా అగ్నికీలలు మరింత వ్యాపించకుండా నివారించినట్లు అగ్నిమాపక శాఖ అధికారి చంద్రణ్ణ పేర్కొన్నారు.

## లారీని ఢీకొన్న కారు.. చోదకుడు దుర్మరణం

కారు ఇంజిను భాగం లారీలో చిక్కుకొన్న దృశ్యం

**చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే:** చెళ్లకెర తాలూకా హెగ్గెరె వద్ద వేగంగా ప్రయాణిస్తున్న కారు ముందు వెళ్తున్న లారీని ఢీకొనడంతో కారు చోదకుడు బెంగళూరుకు చెందిన బసవరాజు(46) ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం బళ్లారి- బెంగళూరు రహదారిలో జరిగిందని పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు బళ్లారి జిల్లా సిరుగుప్ప నుంచి బెంగళూరుకు వెళ్తున్న కారు ప్రమాదానికి గురికాగా అందులో ప్రయాణిస్తున్న వీరభద్రప్ప (58), శివప్ప (45), ధృవ(12) తీవ్రంగా గాయపడగా చెళ్లకెర తాలూకా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి చిత్రదుర్గం జిల్లా ఆసుపత్రికి తరలించారు. కారు లారీని ఢీకొన్న వేగానికి కారు లారీ వెనుక భాగంలో చిక్కుకుంది. కారు చోదకుని మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. చెళ్లకెర పీఎస్ఐ ఈరేశ ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# సర్వజ్ఞ మార్గదర్శనంలో ముందడుగు

సర్వజ్ఞ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అమాతి బసవరాజ్, చిత్రంలో అధికారి నాగరాజు, సంఘం సభ్యులు

**బళ్లారి, న్యూస్‌టుడే:** మరోబ్రహ్మగా పిలిచే సర్వజ్ఞుడు తన మూడు వరుసల వచనాల్లోని సూత్రాల ద్వారా సమాజానికి వెలుగునిచ్చాడని బళ్లారి ఆకాశవాణి అధికారి అమాతి బసవరాజ్ తెలిపారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, బళ్లారి సాంస్కృతిక శాఖ, బళ్లారి నగర పాలికె సంయుక్తంగా డా.రాజ్‌కుమార్ రహదారిలోని కన్నడ సముచ్ఛయ భవనం ఆవరణలోని సభాభవనంలో ఏర్పాటు చేసిన సంత్‌కవి సర్వజ్ఞ జయంతిని కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. చాలా మంది శరణులు, రుషులు చేదును తిని ప్రపంచానికి తీపిని అందించారు. ఆ కాలంలోని గొప్ప తాత్విక వచన రచయితల్లో సర్వజ్ఞ ఒకరు. సర్వజ్ఞ 16వ శతాబ్దంలో తొలి రోజుల్లో ప్రస్తుత హావేరి జిల్లాలోని హిరేకెరూర్ తాలూకాలోని మాసనూరు అనే చిన్న గ్రామంలో కుంబారమల్ల, మలలాదేవిల దంపతులకు జన్మించాడు. సర్వజ్ఞుని త్రిపాద వచనాలు మన జీవితాలకు మార్గదర్శకం. ఈ ప్రతిపాదుల ప్రధానంగా నైతిక సామాజిక, మతపరమైన విషయాల గురించి ఉంటాయని వివరించారు. తన వచనాల ద్వారా, ప్రజలు ఐక్యత, ఏకాభిప్రాయం, సుంఘీభావం భావనతో కలిసి జీవించాలని ఆయన బోధించారని తెలిపారు. అధికారి నాగరాజు, సిబ్బంది ఎర్రిస్వామి, గౌరమ్మ, గురురాజ, నరసయ్య, రంగస్వామి, సత్యనారాయణస్వామి, శ్రీనివాసులు, తదితరులు సర్వజ్ఞ చిత్రటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

### కంప్లిలో ఘనంగా జయంతి

**కంప్లి, న్యూస్‌టుడే:** కంప్లి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సర్వజ్ఞ జయంతిని ఆచరించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పూజలు జరిపారు. తహసీల్దార్ మంజునాయక్ కవి సర్వజ్ఞ జీవితం గురించి క్లుప్తంగా వివరించి మహనీయుల జీవితాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మేత్రి కుంబార శాలివాహన సంఘం సభ్యులు పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జయంతిని నిర్వహించారు.

కంప్లి: జయంతిలో పాల్గొన్న తహసీల్దార్ ఇతర అధికారులు, కుంబార శాలివాహన సంఘం సభ్యులు

హాజరైన సంఘం మహిళలు

(c) eenadu

# బళ్ళారి



## సౌకర్యాలతో సిబ్బంది పనితీరు ఉత్తమం

వసతి పాఠశాల సిబ్బంది నివాస గృహాల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే గవియప్ప

**హొసపేటె, న్యూస్‌టుడే:** ప్రభుత్వ సిబ్బందికి సౌకర్యాలు కల్పిస్తే వారి పనితీరు మెరుగుపడుతుందని స్థానిక శాసనసభ్యుడు హెచ్.ఆర్.గవియప్ప పేర్కొన్నారు. పట్టణ శివారు జంబునాథ మార్గంలో ఆయన రూ.6.33 కోట్ల ఖర్చుతో వసతి పాఠశాల సిబ్బంది నివాస గృహాల నిర్మాణానికి భూమిపూజ చేసి మాట్లాడారు. అబ్దుల్ కలాం వసతి పాఠశాలలో విధులు నిర్వహించే సిబ్బంది నేటికీ సొంతూరు నుంచి రాకపోకలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 24 వసతి గృహాలను నిర్మిస్తున్నామని తెలిపారు.

## మెట్రి చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం

చెరువు అభివృద్ధి పనులను ప్రారంభించిన ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన ప్రతినిధులు

**కంప్లి, న్యూస్‌టుడే:** శ్రీక్షేత్ర ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన 'నమ్మ ఊరు - నమ్మ కెరె' పథకం కింద కంప్లి తాలూకా మెట్రి గ్రామంలోని ఊటి హళ్ళ చెరువు అభివృద్ధి పనులను శుక్రవారం ప్రారంభించింది. యోజన జిల్లా నిర్దేశకుడు రోహితాక్ష మాట్లాడుతూ గ్రామస్థుల మనవి మేరకు ఈ చెరువు పూడిక, అభివృద్ధి పనులకు ధర్మస్థల రూ.10 లక్షలు కేటాయించిందన్నారు.. చెరువు సమితి అధ్యక్షుడు గిరీశ్, ఉపాధ్యక్షుడు జడెగౌడ, తాలూకా నిర్దేశకుడు రాఘవేంద్ర, జన జాగృతి వేదిక జిల్లా కోశాధికారి డాక్టర్ వెంకటేశ్ బరమక్కనవర్, సంజుకుమార్, అవినాశ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించండి

నూతనంగా నియమితులైన సంఘం కార్యవర్గ సభ్యులతో నాయకులు

**కంప్లి, న్యూస్‌టుడే:** దళిత సంఘర్ష సమితి కార్యవర్గ సభ్యులు ప్రభుత్వ పథకాలను ఆర్థికంగా వెనుకబడిన అర్హులకు నిస్వార్థంగా అందించాలని దళిత సంఘర్ష సమితి (ప్రొఫెసర్ కృష్ణప్ప) తాలూకా సంచాలకుడు హెచ్.గుండప్ప సూచించారు. కంప్లి ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో శుక్రవారం జరిగిన సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కార విషయమై క్రియాశీలంగా వ్యవహరించాలన్నారు. వివిధ విషయాలపై చర్చించారు. అనంతరం దేవలాపుర గ్రామ శాఖ కార్యవర్గ సభ్యులను నియమించారు. సంచాలకుడిగా ఎం.పరశురాం, సంఘటనా సంచాలకులుగా హెచ్.తిప్పేశ్, శివరాజ్, మారుతి, కోశాధికారిగా హనుమంత, 10 మంది సభ్యులుగా నియమితులయ్యారు. సమితి తాలూకా నాయకులు మరియప్ప, హులుగప్ప, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటపై అడవి జంతువుల దాడి

**హొసపేటె, న్యూస్‌టుడే:** ఇప్పటికే పంటలకు గిట్టుబాటు ధర లభించక అన్నదాతలు కుదేలవుతున్నారు. దానికి తోడు చేతికొచ్చిన పంటను అటవీ జంతువులు నాశనం చేయడంతో రైతుకు తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయి. కూడ్లిగి తాలూకా మహదేవపురలో గురువారం రాత్రి అటవీ జంతువుల దాడుల్లో రైతు బాబు, ఇతరులు పండించిన మొక్కజొన్న పంటలను అడవి పందులు, ఎలుగుబంట్లు నాశనం చేసినట్లు బాధిత రైతులు వాపోతున్నారు. ఎకరానికి రూ.30 వేలదాకా పెట్టుబడి పెట్టామని ఆవేదన వెలిబుచ్చారు. తక్షణమే అటవీ శాఖ అధికారులు అడవి జంతువులను నియంత్రించడంతో పాటు బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## సంగనకల్లు కొండ అభివృద్ధికి అండా దండ

### సందర్శించిన డీసీ నాగేంద్రప్రసాద్


బండరాళ్లపై చెక్కిన గుర్తులను డీసీకి చూపుతున్న నిపుణుడు

**సంగనకల్లు(బళ్లారి), న్యూస్‌టుడే:** బళ్లారి తాలూకా చారిత్రక, సంప్రదాయ ప్రాముఖ్యత కలిగిన ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన సంగనకల్లు కొండపైకి జిల్లా పాలనాధికారి కె.నాగేంద్ర ప్రసాద్ ట్రెక్కింగ్ చేశారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ సంగనకల్లు కొండ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. హిరేగుడ్డ పైభాగంలో ఉన్న అరుదైన రాతి శిల్పాలు, చిత్రలేఖనాలను వీక్షించినట్లు తెలిపారు. వాటి చారిత్రక ప్రాముఖ్యతను కాపాడుకోవడం అత్యంత ప్రధానమన్నారు. ఈ స్థలాన్ని పర్యాటకులకు అనుకూలంగా మార్చడానికి, దాని చారిత్రక వారసత్వాన్ని కాపాడటానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని డీసీ తెలిపారు. ఇక్కడ నిర్వహించిన శాస్త్రీయ పరిశోధన, మన పూర్వీకుల జీవనశైలి, చరిత్రపై వెలుగునిచ్చేందుకు ముఖ్యమైన పాత్ర పోషించిందని అభిప్రాయపడ్డారు. తాను సందర్శించడం వల్ల భవిష్యత్తులో సంగనకల్లు ప్రాంతం ఒక ప్రధాన పర్యాటక కేంద్రంగా ఎదగడానికి తోడ్పడుతుందన్నారు.

కొండను ఎక్కుతున్న డీసీ కె.నాగేంద్రసాద్, అధికారులు, చరిత్రకారులు

జిల్లాలోని అత్యంత ముఖ్యమైన చారిత్రక ప్రదేశాల్లో ఒకటి.. వేల సంవత్సరాల క్రితం ఈ రాతి కొండలు నవీన శిలాయుగం నాటి మానవుల జీవితానికి సంబంధించినవని వివరించారు.

**సమగ్ర నివేదిక తయారు**

అభివృద్ధి పేరుతో ఎలాంటి కృత్రిమ పదార్థాలను ఉపయోగించకుండా ఈ ప్రదేశం సహజ వాతావరణాన్ని నిర్వహించాలని, పర్యాటకులకు సౌకర్యాన్ని అందించాలని నిర్ణయించామన్నారు. పరిశోధకులు, పరిశోధన విద్యార్థులు, పర్యాటకుల ప్రయోజనాల దృష్ట్యా, స్వచ్ఛమైన తాగునీటి వ్యవస్థ, ఈ ప్రదేశానికి చేరుకోవడానికి నడకదారులు, సమాచార బోర్డులు, అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. ఈ ప్రదేశం చాలా కాలం క్రితం వెలుగులోకి రాలేదు. స్థలం తనిఖీ చాలా అర్థవంతంగా ఉంది. భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేయాలి, పర్యాటకులను ఎలా ఆకర్షించాలనే దానిపై స్పష్టమైన చిత్రం లభించిందన్నారు. మౌలిక సౌకర్యాలు, అభివృద్ధి పనులు చేయడానికి ఒక బ్లూప్రింట్ సిద్ధం చేసినట్లు తెలిపారు. అభివృద్ధి చేస్తే పర్యాటకులకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి వెలుగులోకి తీసుకుని రావడానికి చరిత్రకారుడు, విశ్రాంత ఆచార్యులు డా.రవి కొరి శెట్టర్, సభ్యులు అహిరాజ్‌లను డీసీ ప్రశంసించారు. డీసీతో పాటు జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్ ఏడీసీ మహమ్మద్ ఝుబేర, ఏసీ రాజేష్, పర్యాటకశాఖాధికారి ప్రభులింగ, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


రాళ్లపై గుర్తులను డీసీకి చూపిస్తున్న రవి కోరిశెట్టర్

## ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

విగ్రహ ప్రతిష్ఠ పూజల్లో పాల్గొన్న మంత్రి బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్ తదితరులు

**మాన్వి,న్యూస్‌టుడే:** నుగుడోణి హోసూరు క్యాంపులో నూతనంగా నిర్మించిన కోదండరామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ క్యాంపుల నుంచే కాకుండా పక్క జిల్లాల క్యాంపులు, ఆంధ్ర, తెలంగాణ నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విగ్రహప్రతిష్ఠ పూజల్లో పాల్గొన్నారు. క్యాంపునకు చెందిన చిలుకూరి రవికుమార్ వెంకటలక్ష్మీ, సి.హెచ్.ఆదినారాయణ విజయలక్ష్మీ, టి.సత్యనారాయణ నాగమణి, వీరరాజు మణిరత్నం, ఎం.శ్రీనివాస్ రమాదేవి, బి.శ్రీనివాస్ శిరీష, నాగేశ్ భాగ్యలక్ష్మీ, అశోక్ గీతా దంపతులు పీటలపై కూర్చున్నారు. యాగశాల్లో హోమ పూజలు చేశారు. భక్తులు, బంధుమిత్రుల రాకతో క్యాంపులో పండగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర చిన్న నీటిపారుదల శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి ఎన్.ఎస్.బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్, మాజీ ఎమ్మెల్యే గంగాధర్‌నాయక్, వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాయచూరు సత్కార్య సేవా సమితి నిర్వాకులు జి.రఘురామశర్మ సాన్నిధ్యంలో 11మంది వేదపండితులు ధార్మిక కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. హాజరైన భక్తులు, ప్రజలకు శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో విశేష అన్నసంతర్పణ నిర్వహించారు. స్థానిక ప్రముఖులు చిలుకూరి ప్రవీణ్‌కుమార్, నెక్కంటి ప్రవీణ్, సి.హెచ్.ఉదయ్‌కుమార్, ఎన్.సత్యనారాయణ, ఎన్.పోషిబాబు, బి.శివశరణ్ పర్యవేక్షించారు.

## పాముకాటుకు రైతు బలి

**హొసపేటె, న్యూస్‌టుడే:** పశువుల మేతకోసం వాము వద్ద గడ్డి సేకరిస్తున్న రైతు రాజకుమార(38)ను పాము కాటేయడంతో మృతి చెందిన ఘటన కూడ్లిగి తాలూకా ఎ.దిబ్బదహళ్లిలో శుక్రవారం జరిగింది. పాము కాటేయడంతో తీవ్ర అస్వస్థతకు గురైన ఆయనకు తొలుత కూడ్లిగి ఆసుపత్రిలో చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కొప్పళ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దీనిపై గుడేకోట పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## నకిలీ పరిశోధక పట్టాలపై చర్యలకు డిమాండ్

గడిగి చెన్నప్ప కూడలిలో నిరసన తెలియజేస్తున్న ఏబీవీపీ విద్యార్థులు

**బళ్లారి, న్యూస్‌టుడే:** నకిలీ పరిశోధక ప్రమాణ పత్రాలు పొందిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో శుక్రవారం బళ్లారి నగరంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏడీసీ మహమ్మద్ ఝుబేరు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ గుర్తింపు పొందిన కళాశాల్లో పీహెచ్‌డీ పట్టాలు పొంది అతిథి అధ్యాపకులు, ఉపన్యాసకులుగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే కొందరు నకిలీ పీహెచ్‌డీ పత్రాలు సమర్పించినట్లు కొన్నేళ్లుగా ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై కమిటీ వేసి పరిశీలించాలి. నకిలీ పట్టాలు పొందిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో ఏబీవీపీ విద్యార్థులు దిలీప్‌కుమార్, తరవార భరత్, దర్శన్ లోహిత్, మారుతి, కావ్య, పూర్ణిమ, కీర్తి, అర్చన పాల్గొన్నారు.

## జేడీఎస్‌తోనే రైతుల సంక్షేమం

శాసనసభ్యుడు నేమిరాజ్ నాయక్, తాయణ్ణను సత్కరిస్తున్న నాయకులు, కార్యకర్తలు

**బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే:** రైతుల సంక్షేమం జేడీఎస్ పార్టీతోనే సాధ్యమని హగరి బొమ్మనహళ్లి శాసనసభ్యుడు నేమిరాజ్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కుర్చీలాట సమయాన్ని వృథా చేస్తున్నారని ప్రజా బాగోగులు పట్టించుకునే నాయకుడు లేడని ఎద్దేవా చేశారు. అఖండ బళ్లారి జిల్లాలో జేడీఎస్ పార్టీకి భద్రమైన పునాది ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపాతో కలిసి పోటీచేసే విధానాన్ని అధిష్ఠానం తీర్మానం చేస్తుందని తెలిపారు. మీనళ్లి తాయణ్ణ మూడోసారి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం అభినందనీయమన్నారు. పార్టీ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేమిరాజ్, వెంకటప్ప నాయకులను ఘనంగా సత్కరించారు. విజయనగర జిల్లా అధ్యక్షుడు మృత్యుంజయ, చంద్ర, నాగరాజు, శివకుమార్, పుష్ప, వసంత, వసంతగౌడ పాల్గొన్నారు.

## నేడు సిరివారలో విరాట్ హిందూ సమ్మేళనం

**సిరివార,(మాన్వి):** పట్టణంలో శనివారం విరాట్ హిందూ సమ్మేళనం, శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమ్మేళన సమితి అధ్యక్షుడు జి.లోక రెడ్డి తెలిపారు. స్థానిక బసవ కూడలి నుంచి కళాకారుల బృందాలు, ప్రముఖుల ఆధ్వర్యంలో శోభాయాత్ర ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. నవలకల్ మఠం అభినవ సోమనాథ్ శివాచార్య స్వామీజీ, నీలగల్ మఠం రేణుకాశాంత మల్లస్వామీజీ, చికల్‌పర్వి రుద్రమునీశ్వర మఠం సదాశివ స్వామీజీ, కల్లూరు మఠం శివరామానందస్వామీజీ సాన్నిధ్యం వహిస్తారన్నారు.

## త్వరలో జొన్న కొనుగోలు ప్రారంభించండి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.వి.గౌడ

**కంప్లి, న్యూస్‌టుడే:** జొన్న పంట సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో చేతికి వచ్చింది. జొన్న కొనుగోలుకు రైతుల పేర్ల నమోదు ప్రక్రియ ముగిసి చాలా రోజులైంది. ఇంతవరకు జొన్న కొనుగోలు ప్రారంభించలేదని రైతు సంఘం, హసిరు సేన రాష్ట్ర కార్యదర్శకుడు, జిల్లా అధ్యక్షుడు బి.వి.గౌడ వాపోయారు. కంప్లిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పంట చేతికి వచ్చి నాలుగైదు నెలలు కావస్తుంది. రైతులు తమ స్థలాల్లో జొన్న పంటను రాశులుగా పోసి ఉంచారు. చాలా రోజులు అవుతుండడంతో పురుగులు పట్టే అవకాశం ఉంది. ఏ సమయంలో తొలకరి వర్షం కురిస్తే పంట రక్షణ కష్టమవుతుంది. అప్పు చేసి పంట పండించిన రైతులకు వడ్డీ పెరుగుతుంటుంది. అందువల్ల త్వరలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి జొన్న కొనుగోలు ప్రారంభించాలన్నారు. ఈ విషయమై రెండు రోజుల క్రితం జిల్లా పాలనాధికారికి వినతిపత్రం సమర్పించామని తెలిపారు. సంఘం నాయకులు కొట్టూరు రమేష్, వి.వీరేశ్, బసవరాజ్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో ఓ రైతు ఇంటి ఆవరణలో జొన్న రాశి

## పాలికె బడ్జెట్‌పై అభిప్రాయాల సేకరణ

మాట్లాడుతున్న మేయర్ పూజారి గాదెప్ప, చిత్రంలో కమిషనర్ మంజునాథ్, ఉప మేయర్ ముబీన బీ, స్థాయి సమితి అధ్యక్షుడు వివేక్, కుబేర తదితరులు

**బళ్లారి, న్యూస్‌టుడే:** బళ్లారి నగర పాలికె 2026-27 బడ్జెట్‌పై, సాధారణ సమావేశంపై మేయర్ పూజారి గాదెప్ప అధ్యక్షతన శుక్రవారం ముందస్తు సమావేశం నిర్వహించారు. నగర పాలికె వ్యాప్తిలో 39 వార్డులు ఉండగా, కార్పొరేటర్ల ముందస్తు అభిప్రాయాలు తీసుకోకుండా బడ్జెట్ ప్రతిని సిద్ధం చేసి సమావేశం తేదీలను ప్రకటించారు. మేయర్, కమిషనర్ ఏకపక్ష నిర్ణయంతో బడ్జెట్ సమావేశం నిర్వహిస్తారు. తాజాగా బడ్జెట్‌పై వార్డుల వారీగా నిధులు కేటాయింపుపై అభిప్రాయాలు సేకరించారు. ముందు తయారీ చేసిన బడ్జెట్ ప్రింటింగ్ ఖర్చులు ఎవరిస్తారు. ఈ ఖర్చులు నగర ప్రజలపైనే భారం వేయాల్సి వస్తోందని కార్పొరేటర్ ముండ్లూరు ప్రభంజన్‌కుమార్ ప్రశ్నించారు. బడ్జెట్‌పై ముందే ఇలాంటి సమావేశం నిర్వహించి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. వార్డుల్లో సమస్యలు, మౌలిక సౌకర్యాలకు నిధులు కేటాయించాలని పలువురు కార్పొరేటర్లు కోరారు. నిధులు, మళ్లింపు, దుర్వినియోగం, ఆడిట్ రిపోర్ట్ వివరాలు చూపించడం, స్థానిక సమస్యలపై సమావేశంలో చర్చిస్తామని కార్పొరేటర్ ముండ్లూరు ప్రభంజన్‌కుమార్ చెప్పారు. ఈ నెల 23న 2026-27 బడ్జెట్ సమావేశం, సాధారణ సమావేశం కూడా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. కమిషనర్ మంజునాథ, ఉపమేయర్ ముబీన బీ, స్థాయి సమితి అధ్యక్షుడు వివేక్, కుబేర, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన కార్పొరేటర్లు

## విద్యార్థులూ..వ్యసనాలకు బలికావొద్దు

మాట్లాడుతున్న డీఎస్పీ చంద్రశేఖర్‌నాయక్

**సిరివార,(మాన్వి):** విద్యార్థులు దురలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలని సింధనూరు విభాగం డీఎస్పీ చంద్రశేఖర్ నాయక్ సూచించారు. స్థానిక ప్రభుత్వ ఫస్ట్‌గ్రేడ్ పదవీ కళాశాల్లో జిల్లా పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిషేధ అంశంపై ఏర్పాటు చేసిన జాగృతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాత్కాలిక ఆనందం కోసం బంగారు జీవితాన్ని బలిచేసుకోవద్దని హితవుపలికారు. మాదక ద్రవ్యాల వినియోగం, సరఫరా చట్టప్రకారం నేరమని ఇందుకు కఠిన శిక్షలుంటాయని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంత కోరాపూర్ మాట్లాడారు. అధ్యాపకులు వినయ్‌శంకర్, సుభాన్, రాజశేఖర్, మౌనేశ్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

## తాగునీటి పనుల నత్తనడకపై ఎంపీ ఆగ్రహం

జలధార పనుల్ని పరిశీలిస్తున్న లోక్‌సభ సభ్యుడు కుమార్‌నాయక్

**లింగసుగూరు,(మాన్వి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న తాగునీటి పథకాల నత్తనడకన సాగడం పట్ల లోక్‌సభ సభ్యుడు జి.కుమార్‌నాయక్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తాలూకాలోని చిత్తాపూర్, నరకలదిన్ని, సజ్జలగుడ్డ గ్రామాల వద్ద కొనసాగుతున్న నీటి పథకాల పనుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.2200 కోట్లతో ప్రారంభించిన నీటి యోజనలు 2025 లోపు పూర్తి కావాల్సి ఉండగా పనులు మందగతిన సాగటంపై ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని 860 గ్రామాలకు చెందిన 20 లక్షల మంది ప్రజల నీటి దాహార్తి తీర్చటానికి చేపట్టిన యోజనను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన సూచించారు. రోజూ 1కోటి 60లక్షల లీటర్ల నీటి సరఫరా సామర్థ్యం గల పథకాన్ని త్వరగా పూర్తి చేసి నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న గ్రామాల సమస్యల్ని పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలధార, జె.జె.ఎం శాఖల అధికారులు, స్థానిక కాంగ్రెస్ ప్రముఖులు పాల్గొన్నారు.

## రెండు ట్రాక్టర్లు స్వాధీనం

**సిరుగుప్ప:** అనుమతి లేకుండా గరుసు మట్టి తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సిరుగుప్ప పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఆదోని రహదారిలోని బగ్గూరు క్రాస్ వద్ద గరుసు మట్టిని నింపుకొని వెళ్తున్న ట్రాక్టర్లను తనిఖీల్లో భాగంగా పోలీసులు ఆపి అనుమతులు అడగగా వారి వద్ద లేకపోవడంతో ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు.

## ఛత్రపతి శివాజీ రాజనీతిజ్ఞుడు

**బళ్లారి, న్యూస్‌టుడే:** ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యం, పరాక్రమం, యుద్ధ నైపుణ్యాలు ఇప్పటికీ మనందరికీ స్ఫూర్తిదాయకమని విశ్రాంత పోలీస్ అధికారి శివాజీరావ్ తెలిపారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, కన్నడ సాంస్కృతిక శాఖ, బళ్లారి నగర పాలికె సంయుక్తంగా గురువారం రాత్రి డా.జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 399వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ కేవలం రాజు మాత్రమే కాదు.. భారతదేశం రాజనీతిజ్ఞుడు, హిందూ స్వరాజ్యాన్ని స్థాపించారు. దేశాన్ని బానిసత్వం నుంచి విముక్తి చేసి విదేశీ దాడుల నుంచి రక్షించిన గొప్ప ఆత్మ ఆయన అన్నారు. క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రికెట్ జట్టుకు కప్ అందజేసి అభినందించారు. కార్యక్రమంలో కన్నడ సాంస్కృతిక శాఖాధికారి నాగరాజు, సంఘం సభ్యులు యశ్వంతరావు జగతాప్, వినోద్, చవ్హాణ్, ప్రకాశ్ రావ్, నాగరాజ్ రావ్, దినేశ్, యల్లప్ప ఘోర్పడే, మురారి జాధవ, నీలకంఠరావ్ తదితరులు పాల్గొన్నారు.

నగర వీధుల్లో చిత్రపటం ఊరేగింపు

శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధికారి నాగరాజు, విశ్రాంత అధికారి శివాజీరావ్, వినోద్

## సమాజ సేవతోనే మనిషి జీవితానికి అర్థం

క్లబ్ కాకతీయ ప్రారంభ వేడుకకు సింధనూరు వచ్చిన అప్పటి, ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును వేదికపై సత్కరిస్తున్న తాళ్లూరి

**సింధనూరు, న్యూస్‌టుడే:** మనిషి జన్మకు అర్థం.. తాను బతుకుతూ పది మంది బాగుకు ఉపయోగపడటం. ఇది అక్షరాలా అతికినట్టు సరిపోయేలా సింధనూరు తాలూకా తెలుగు ప్రముఖులు, మాజీ కౌన్సిలరు తాళ్లూరి సుబ్బారావు నడుచుకుంటూ.. అందరితో ప్రశంసలందుకుంటున్నారు. అందరూ బడుగులే ఉన్న ఓ కాలనీ వాసుల కోసం ఎవరి వద్దా చందా తీసుకోకుండా తానే సొంతంగా రూ.30 లక్షల వ్యయంతో అందంగా నిర్మించి ఇచ్చిన శ్రీఆంజనేయస్వామి దేవస్థానం తుదిమెరుగులు దిద్దుకుంటూ కొద్దిరోజుల్లో ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. పట్టణానికి విసిరేసినట్లున్న పీడబ్ల్యూడీ క్యాంపు సమీపంలోని ఏళరాగి క్యాంపులో ప్రభుత్వం పదేళ్ల కిందట దాదాపు 400 మందికి ఆశ్రయ ఇళ్లు నిర్మించి ఇచ్చింది. వీటిలో నివాసముండే వారంతా రోజూవారీ కూలీ కార్మికులే. ప్రభుత్వం ఇళ్లనైతే ఇచ్చింది.. ప్రధాన రహదారి నుంచి వాళ్ల ఇళ్లకు చేరే మార్గాన్ని నిర్మించలేదు. ఇది గమనించిన తాళ్లూరి సుబ్బారావు వారికి బాసటగా నిలిచి ప్రభుత్వ పెద్దలతో తీవ్రంగా పోరాడి దారి నిర్మించేందుకు కృషి చేశారు. అక్కడి ప్రజలు భక్తితో చక్కని మార్గంలో నడవాలని సుబ్బారావు ఆ కాలనీలోనే సొంతంగా స్థలం తీసుకుని అక్కడ రూ.30 లక్షలు వెచ్చించి శ్రీఆంజనేయస్వామి ఆలయాన్ని నిర్మించారు.

ఏళరాగిక్యాంపులో నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం

**● సమాజ కార్యాల్లో కీలక పాత్ర :** 1970-80 దశకాల్లో తాళ్లూరి సుబ్బారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తణుకు నుంచి వ్యవసాయం కోసం సింధనూరు వచ్చారు. పలు క్యాంపుల్లో కొద్ది సంవత్సరాల పాటు తన కుటుంబంతో కలసి ఆధునిక వ్యవసాయం చేసి ఆదర్శ కర్షకునిగా పేరుతెచ్చుకున్నారు. 2000లో రాజకీయాలపై ఆసక్తి కనబరుస్తూ.. సింధనూరు మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి తొలివిడతలోనే ఘన విజయం సాధించారు. పరిపాలన నచ్చక అధికార అవధి కంటే ఏడాది ముందుగానే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుంచి సమాజం అభివృద్ధిపై దృష్టి సారించారు. క్లబ్ కాకతీయకు సుబ్బారావు సుదీర్ఘకాలం పాటు అధ్యక్షుడిగా సేవలందించి అప్పట్లో దీని ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆహ్వానించారు. ఏళరాగిక్యాంపులో నిర్మించిన శ్రీఆంజనేయస్వామి ఆలయాన్ని మార్చి మొదటివారంలో ప్రారంభోత్సవం చేయనున్నారు. తాను చేపట్టిన సంకల్పాలన్నీ జనోపయోగాలు కావడం వల్లనే సజావుగా సాగుతున్నాయని తాళ్లూరి సుబ్బారావు హర్షం వ్యక్తం చేశారు.

## స్వామీజీ కోలుకోవాలని భక్తుల పూజలు

స్వామీజీని పరామర్శిస్తున్న శివనగౌడనాయక్

**రాయచూరు, (మాన్వి):** రాజనహళ్లి వాల్మీకి గురుపీఠం జగద్గురు డాక్టర్ వాల్మీకి ప్రసన్నానందపురి మహాస్వామీజీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లా వ్యాప్తంగా భక్తులు స్వామీజీ దేవస్థానాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆయన గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన విషయం విదితమే. ఈ క్రమంలో నీర్‌మాన్వి రేణుకా యల్లమ్మదేవి ఆలయం వద్ద భక్తులు, మద్దతుదారులు పూజలు చేశారు. గోపాల్‌నాయక్, హనుమేశ్‌నాయక్, కృష్ణనాయక్, వెంకినాగప్ప, బసవనీర్ మాన్వి, సురేష్ నాయక్, మంజునాథ్ నాయక్, ఆంజినేయ తదితరులు పూజలు చేశారు. ఇదిలా ఉండగా మాజీ మంత్రి శివనగౌడనాయక్ శుక్రవారం ఆసుపత్రికి వచ్చారు. చికిత్స పొందుతున్న స్వామీజీని పరామర్శించారు. వైద్యుల్ని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వామీజీకి మెరుగైన చికిత్సలు అందించాలని వారిని కోరారు.

(c) eenadu

న్యూమంగళూరు పోర్టుకు వచ్చిన ఐల్యాండ్ స్కై. (అంతర్ చిత్రంలో) విదేశీ ప్రయాణికులకు సంప్రదాయక స్వాగతం పలుకుతున్న స్థానికులు

# సాగరతీరం.. విదేశీ విలాసం!

స్వాగతం అందుకుంటున్న విదేశీ ప్రయాణికుడు

**మంగళూరు, న్యూస్‌టుడే :** బహమాస్ దేశ పతాకంతో 95 మంది పర్యాటకులు, 70 మంది సిబ్బందితో 'ఐల్యాండ్ స్కై' అనే విలాసవంతమైన క్రూయిజ్ న్యూ మంగళూరు పోర్టుకు శుక్రవారం చేరుకుంది. మర్మ గోవా నుంచి నేరుగా మంగళూరుకు చేరుకున్న క్రూయిజ్‌లోని పర్యాటకులకు ఆయుష్ శాఖ, పర్యాటక శాఖ తరఫున సంప్రదాయక స్వాగతం పలికారు. ధ్యానకేంద్రంలో ఉచిత వైద్యతో పాటు యక్షగాన కళాకారుల బొమ్మల వద్ద స్వీయ చిత్రాలు తీసుకునేందుకు సెల్ఫీ స్పాట్లను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా సిద్ధం చేసిన వాహనాల్లో పర్యాటకులను కుద్రోళి దేవాలయం, ఆలోషియస్ ఛాపెల్, కటపాడిలోని జీడిపప్పుల పరిశ్రమ, స్థానిక మార్కెట్లకు తీసుకువెళ్లారు. మళ్లీ పోర్టుకు వచ్చిన పర్యాటకుల ప్రయాణం కేరళవైపు కొనసాగింది. ఈ సీజన్‌లో 2025 డిసెంబరు 22న మొదటి విదేశీ విలాసవంతమైన క్రూయిజ్ ఎంఎస్ సెవెన్ సీస్ నేవిగేటర్ వచ్చింది. అందులో 360 మంది సిబ్బంది, 450 మంది ప్రయాణికులు ఉన్నారు. ఇది రెండో క్రూయిజ్. రానున్న రోజుల్లో మరికొన్ని పర్యాటకుల క్రూయిజ్‌లు వస్తాయని పోర్టు అధికారులు తెలిపారు.

రాయణ్ణ విగ్రహానికి అపచారం

## స్వాతంత్ర్య యోధుడి విగ్రహానికి మసి

**బెళగావి, న్యూస్‌టుడే :** బెళగావి తాలూకా మచ్చె గ్రామంలో సంగొళ్లి రాయణ్ణ విగ్రహానికి గుర్తు తెలియని దుండగులు గురువారం రాత్రి మసిపూశారు. విగ్రహాన్ని నల్లని రాతితోనే తయారు చేశారు. దానిపై నల్లని రంగు, మసిని పూసి పరారయ్యారు. కన్నడ సంఘాలు, రాయణ్ణ అభిమానులతో కలిసి గ్రామస్థులు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. స్థానికంగా ఘర్షణలు రెచ్చగొట్టేందుకే దుండగులు ఈ కృత్యానికి పాల్పడ్డారని అనుమానిస్తున్నామని నగర పోలీసు కమిషనర్ భూషణ గులాబ్ బోర్సే పేర్కొన్నారు. ఈ ప్రతిమ నుంచి పది మీటర్ల దూరంలోని సీసీ కెమెరా నుంచి పోలీసులు ఇప్పటికే ఫుటేజీను స్వాధీనపరచుకున్నారు. డీసీపీ నారాయణ బరమని నేతృత్వంలోని బెళగావి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. గ్రామంలో పోలీసులతో భద్రత కల్పించామని తెలిపారు.

# నోరూరించి.. ఆరోగ్యాన్నే హరిస్తాయి!

**బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే :** వివిధ రంగుల్లో ఆకట్టుకునే మిఠాయిల్లో అపాయకరమైన రంగులు కలుపుతున్నట్లు రాష్ట్ర ఆహార సురక్షిత శాఖ గుర్తించింది. వాటిని వినియోగించే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. వివిధ ఆహార పదార్థాల్లో నిషేధిత రంగుల వినియోగం కారణంగా ప్రజలు ప్రమాదం బారిన పడకుండా ఆహార సురక్షిత శాఖ ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు చేపట్టింది. ఆ శాఖ నిపుణులు వివిధ ఆహార పదార్థాల నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించారు. నిషేధిత రంగుల వివరాలను నివేదిక పొందారు. మిఠాయిల్లోనే ఎక్కువ ప్రమాదకర రంగులు వాడుతున్నారని తేలింది. 2025 ఫిబ్రవరి నుంచి ఈ ఏడాది జనవరి వరకు తినుబండారాలు, పానీయాల 3,787 నమూనాలను సేకరించారు. వీధి వ్యాపారం నుంచి హోటళ్ల వరకు అన్నింటా సమస్యలున్నట్లు తేలింది. పై నమూనాలను పరిశీలించిన సమయంలో 374 పదార్థాల్లో (సుమారు పది శాతం) ఇబ్బందికర రసాయన మిశ్రమాలు ఉన్నాయని గుర్తించారు. జిలేబి, కేక్, కోవా, సాస్, కబాబ్‌లతో పాటు శరబత్తు, ఐస్‌క్రీమ్, పండ్ల రసాల నమూనాలను పరిశీలించారు. ప్రయోగశాల నివేదిక ఆధారంగా వివిధ హోటళ్లు, మిఠాయి దుకాణాలపై 68 కేసులు నమోదు చేశారు. గోబి మంచూరి, కబాబ్‌లకు ఉపయోగిస్తున్న రంగులను రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే నిషేధించింది. బాంబే మిఠాయిలో రొడమైన్-బి ఉన్నట్లు తేలడంతో ఆ రంగు వినియోగాన్ని నిషేధించారు. బాంబే మిఠాయికి సంబంధించిన 61 నమూనాలను సేకరించగా అందులో 24 నమూనాలను ప్రమాదకరమని తేలింది. మొత్తం 191 మైసూరు పాక్ నమూనాల్లో 24 ముక్కలు నోట్లో పెట్టుకుంటే ఇక అంతేసట. నోరూరించేలా కనిపించే 162 మిక్సర్ నమూనాలకు సంబంధించి 43 వాటిలో ప్రమాదకారకాలను కనుగొన్నారు. నిషేధిత రంగులను వినియోగించి ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు ఆహార శాఖ మంత్రి దినేశ్‌గుండూరావు తెలిపారు.

బూంది, కారాలో నిషేధిత రంగు మిశ్రమం

వివిధ రూపాల్లో మిఠాయి.. నాణ్యత ఎంత?

**బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు**

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

| | |
|---|---|
| బీన్స్- | 65 |
| క్యారెట్- | 55 |
| బీరకాయలు- | 55 |
| క్యాబేజి- | 35 |
| క్యాలీఫ్లవర్(ఒక్కటి)- | 30 |
| సొరకాయ- | 55 |
| దొండకాయలు- | 45 |
| పొట్లకాయ- | 45 |
| పచ్చి మిరపకాయలు- | 115 |
| కాకర కాయలు- | 55 |
| టమాట(నాటు)- | 35 |
| టమాట(సాధారణ)- | 25 |
| గుమ్మడి- | 30 |
| ఆలుగడ్డ- | 35 |
| ఉల్లి(మేలురకం)- | 35 |
| ఉల్లి(సాధారణ)- | 25 |
| వెల్లుల్లి- | 160 |
| సాంబారు ఉల్లి- | 165 |
| బీట్‌రూట్- | 55 |
| వంకాయలు- | 55 |
| బెండకాయలు- | 55 |
| ముల్లంగి- | 55 |
| నిమ్మకాయ- | 210 |

**పండ్లు, ఫలాల ధరలు**

| | |
|---|---|
| వాషింగ్టన్ ఆపిల్- | 395 |
| సిమ్లా ఆపిల్- | 285 |
| గ్రీన్ ఆపిల్- | 345 |
| అరటి కాయలు- | 35 |
| సపోటా- | 45 |
| పైనాపిల్- | 65 |
| బొప్పాయి- | 35 |
| ఆరంజి- | 95 |
| బత్తాయి- | 55 |

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

# రాచనగరిలో డ్రోన్లతో నిఘా

డ్రోన్‌ను ఉపయోగించే విధానాన్ని వివరిస్తున్న నిపుణుడు

**మైసూరు, న్యూస్‌టుడే :** పర్యాటకులు, నగరవాసులకు శాంతిభద్రతలను కల్పించే దిశలో రాచనగరి పోలీసులు డ్రోన్లతో నిఘాను కల్పించేందుకు చర్యలు చేపట్టారు. నగర జనాభా 12 లక్షలు కాగా, ఏటా సుమారుగా 40 లక్షల మంది పర్యాకులు ఇక్కడికి వస్తుంటారు. పర్యాటకుల్లో దేశ విదేశాలకు చెందిన వారు ఉంటారు. ఉదయగిరి ఠాణా పరిధిలోని అల్-బ్రదర్ కూడలి, న్రిమా మసీదు, మండి పోలీసు ఠాణా పరిధిలోని కైలాసపురం, సున్నిచౌక్‌లలో డ్రోన్లతో నిఘాను ప్రారంభించారు. దశల వారీగా నగరంలోని రద్దీ ప్రదేశాలు, మార్కెట్లు, నివాస సముదాయాల పరిధిలోనూ డ్రోన్లతో నిఘాను విస్తరిస్తామని నగర కొత్వాలు సీమా లాట్కర్ తెలిపారు. రాత్రుళ్లు డ్రోన్లను వినియోగించే దిశలో కేంద్ర కారాగారం వెనుక గురువారం రాత్రి 40 నిమిషాల పాటు ప్రయోగాన్ని నిర్వహించారు. నేరాలు జరిగిన ప్రాంతం వివరాలు తెలిసిన వెంటనే ఆయా ఠాణాల నుంచి డ్రోన్లను పంపించి, 500 మీటర్ల దూరంలో జరుగుతున్న ఘటనలను తక్షణమే పొందుతూ, దానికి అనుగుణంగా కార్యాచరణ కొనసాగిస్తామని ఆమె వివరించారు. చోరీలు, దొంగతనాలు, మాదక ద్రవ్యాల వినియోగం, ఈవ్ టీజింగ్ తదితరాలను అడ్డుకునేందుకు డ్రోన్లతో నిఘా సహకరిస్తుందని చెప్పారు.

రాచనగరిలో డ్రోన్ కంటితో చూస్తే వీధులు ఇలా కనిపిస్తాయి

బనశంకరి అమ్మవారికి ప్రత్యేక అలంకారం, అమ్మవారిని దర్శించుకునేందుకు వరుసలో నిలబడిన భక్తులు

# బనశంకరి ఆలయంలో రద్దీ

**బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే :** అమావాస్య అనంతరం వచ్చిన మొదటి శుక్రవారం నేపథ్యంలో బనశంకరి అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 వరకు భక్తులు రాహుకాల పూజలు నిర్వహించారు. బనశంకరి అమ్మవారితో పాటు శాకంబరి దేవి, పర్వత మల్లికార్జున స్వామిలను వివిధ వర్ణాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది. భక్తులకు మధ్యాహ్నం అన్నసంతర్పణ చేశారు. మొక్కులు ఉన్న భక్తులు అమ్మవారికి చీరలను సమర్పించారు. మరికొందరు తులాభార సేవల్లో వంటశాలకు కావలసిన నిత్యావసరాలను అందజేశారు.

**చాముండి దర్శన భాగ్యం**

మల్లెలు, కనకాంబరాల అలంకరణలో చాముండేశ్వరి

**మైసూరు, న్యూస్‌టుడే :** రాచనగరి శివారు చాముండి బెట్టపై చాముండేశ్వరి అమ్మవారిని శుక్రవారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మైసూరు మల్లెలు, కనకాంబరాలు, బంతి, గులాబీలతో చేసిన హారాలతో అమ్మవారిని అలంకరించారు. ఉచిత దర్శనంతో పాటు, రూ.300 ధర టికెట్ల క్యూలైన్లలోనూ భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. లడ్డూ ప్రసాదాల విక్రయాలతో పాటు, చాముండి అభివృద్ధి ప్రాధికార భక్తులకు అన్న సంతర్పణను చేసింది.

## రేణుకాస్వామి హత్యకేసులో నాగరాజ్‌కు బెయిలు

**బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే :** చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో 11వ నిందితుడు నాగరాజ్‌కు పది రోజుల మధ్యంతర బెయిలు మంజూరైంది. ఏ2, నటుడు దర్శన్‌కు నాగరాజ్ కుడి భుజంగా వ్యవహరించేవాడు. తన భార్యకు ఆరోగ్యం విషమించిందని, బెయిలు మంజూరు చేయాలని కోరుతూ వేసుకున్న అర్జీని న్యాయమూర్తి పరిగణనలోకి తీసుకున్నారు. నిత్యం ఉదయం 8కి, రాత్రి 7 గంటలకు బెంగళూరు కామాక్షిపాళ్య ఠాణాకు వెళ్లి సంతకం చేసి రావాలని షరతును విధించారు.

## 'గాణిగె' ఓ ఉపకులం..

**బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే :** ఒక ఎస్సైకి లింగాయత గాణిగె అని ఇచ్చిన కులధ్రువీకరణ పత్రాన్ని ప్రశ్నిస్తూ మైసూరుకు చెందిన టీఎన్ జగదీశ్ అనే కానిస్టేబుల్ వేసుకున్న అర్జీని జస్టిస్ సూరజ్ గోవిందరాజ్ తోసిపుచ్చారు. విశ్వకర్మ సముదాయానికి చెందిన జగదీశ్ రిజర్వేషన్ పదోన్నతిపై ఎస్సైగా అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. బాగలకోటెకు చెందిన రాజకుమార్ వై.బీళగి లింగాయత గాణిగె వర్గం కింద ఎస్సైగా అవకాశాన్ని దక్కించుకున్నారు. లింగాయత గాణిగె అనే కులం లేదని జగదీశ్ అర్జీ వేసుకున్నారు. సుమారు ఎనిమిది శతాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన లింగాయత, వీరశైవ కులంలో గాణిగె కూడా ఒక ఉప కులమని ప్రభుత్వం ఇప్పటికే గెజెట్ నోటిఫికేషన్లను విడుదల చేసిన విషయాన్ని న్యాయమూర్తి గుర్తు చేశారు.

# భక్తిమార్గం

బెంగళూరు రసెల్‌మార్కెట్లో ఓ దుకాణం కళకళ

పవిత్రమాసం రంజాన్‌ను పురస్కరించుకుని ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలు గురువారం రాత్రి నుంచి ప్రారంభమయ్యాయి. నిత్యం రాత్రి దీక్షను విరమించే సమయంలో తినేందుకు ఖర్జూరాలు, ఎండుఫలాలు, పౌష్టికాహారం, పండ్ల విక్రయించేందుకు బెంగళూరు నగరంలోని వివిధ మసీదులకు సమీపంలో వ్యాపారులు స్టాళ్లను ఏర్పాటు చేసుకున్నారు. అన్ని మసీదులు, దర్గాల సమీపంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. రాజధాని నగరంలోని రసెల్‌మార్కెట్, శివాజీనగర, ఫ్రేజర్‌టౌన్, చామరాజపేట దుకాణాల్లో ఎండు ఫలాలకు విపరీతమైన గిరాకీ కనిపించింది. శుక్రవారం ఈ కొనుగోళ్లు మరింత ఊపందుకున్నాయి.

-న్యూస్‌టుడే, శివాజీనగర

ఖర్జూరాలంటే.. అందరికీ ఇష్టమే

శివాజీనగర్లో ఓ వీధి కిటకిట ఇలా..

# పెరోల్‌పై వచ్చి.. పోలీస్ వేషంలో చోరీ

**బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే :** బ్యాడరహళ్లిలోని హొంబాళే గౌడ నివాసానికి పోలీసుల సమవస్త్రంలో వచ్చి దోపిడీకి పాల్పడిన నిందితుల్లో ఒకడు కారాగారం నుంచి పెరోల్‌పై బయటకు వచ్చిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. తాము యలహంక ఠాణా పోలీసులమని చెప్పి ఫిబ్రవరి 16న ఇంట్లోకి ప్రవేశించి తుపాకీ, చాకు చూపించి, రూ.20 లక్షల నగదు, అర కిలో బంగారాన్ని నిందితులు దోచుకుని పరారయ్యారు. హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్న ఒక నిందితునికి ఫిబ్రవరి 9 నుంచి మార్చి 9 వరకు పెరోల్ లభించింది. దోపిడీ అనంతరం పెరోల్ అవధి ఉన్నప్పటికీ ఫిబ్రవరి 17న కారాగారానికి వెళ్లి లొంగిపోయాడు. అతన్ని బాడీ వారెంటుపై అదుపులోనికి తీసుకుని విచారించేందుకు బ్యాడరహళ్లి ఠాణా పోలీసులు చర్యలు చేపట్టారు.

హొంబాళేగౌడ నివాసం

# పొత్తిళ్ల బిడ్డకు అరుదైన శస్త్రచికిత్స

**బెళగావి, న్యూస్‌టుడే :** హుక్కేరి తాలూకా బెల్లద బాగేవాడి గ్రామానికి చెందిన రైతు మహిళ వివాహమైన 14 ఏళ్లకు గర్భిణి అయింది. కేవలం 32 వారాల్లోనే ఒకటిన్నర కిలోల తూకంతో మగ బిడ్డకు జన్మనిచ్చింది. బిడ్డకు ప్లేట్‌లెట్లు తక్కువగా ఉండడం, రక్తం గడ్డకట్టే అంశంలో సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. దీన్ని వైద్య పరిభాషలో 'జెయింట్ సిస్టిక్ మెకోనియమ్ పెరిటోనిటిస్'గా వ్యవహరిస్తారు. చికిత్స కోసం డాక్టర్ ప్రభాకర్ కోరే ఆసుపత్రి-వైద్య పరిశోధన కేంద్రానికి తీసుకువచ్చారు. బాలల చికిత్స వైద్యుడు డాక్టర్ సంతోశ్ కురబెట్ నేతృత్వంలోని వైద్యులు నవజాత శిశువుకు ఎండోట్రాకియల్ ఇంట్యూబేషన్ చేసి, ప్లేట్‌లెట్లు, ప్లాస్మాతో రక్తాన్ని అందించారు. జెజునల్ అట్రిసియా విధానంలో మూడు గంటలు శస్త్రచికిత్స నిర్వహించారు. ఏడు రోజుల అనంతరం పూర్తిగా కోలుకున్న బిడ్డను బాలింతకు అప్పగించారు. వైద్యులు రామచంద్ర భట్, వినాయక జన్ను, బృందా కవి, రాజేశ్ పవార్ తదితరులు శస్త్రచికిత్సకు సహకారాన్ని అందించారు.

తల్లీ బిడ్డలతో వైద్యులు, వైద్యేతర సిబ్బంది

# హోసూరులో అధికారుల కీలక సమావేశం

**బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే :** తమిళనాడు శాసనసభ ఎన్నికల తేదీని త్వరలో ప్రకటించనున్న నేపథ్యంలో మూడు రాష్ట్రాల పోలీసు సీనియరు అధికారులు సమావేశమయ్యారు. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సీనియరు పోలీసు అధికారులు హోసూరులో శుక్రవారం సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. సేలం సర్కిల్ డీఐజీ సంతోశ్ హదిమణి నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో కృష్ణగిరి ఎస్పీ తంగదురై, హోసూరు ఏఎస్పీ అక్షయ్ అనిల్‌వాకర్, కృష్ణగిరి డీఎస్పీ రామచంద్రన్, బెంగళూరు గ్రామీణ ఎస్పీ ఎంవీ చంద్రకాంత్, సీనియరు పోలీసు అధికారులు శ్రీనివాసగౌడ, పీఎస్ మోహన్ కుమార్, సీఐ రాఘవేంద్రగౌడ, చిత్తూరు డీఎస్పీ కృష్ణకిషోర్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. మూడు రాష్ట్రాల సరిహద్దులోని ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించేందుకు, నేరాలను అడ్డుకునేందుకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం, మూడు రాష్ట్రాల పోలీసుల సేవలను వినియోగించుకునే అంశంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

హోసూరు సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులు

# కత్తితో దాడి.. త్రుటిలో తప్పించుకున్న గర్భిణి

**బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే :** రెండేళ్ల కిందట ఉదయ్ అనే యువకుడిని ప్రేమించి వివాహం చేసుకున్న మీనాక్షి అనే యువతిని ఆమె అన్న హత్య చేసేందుకు ప్రయత్నించాడు. త్రుటిలో ఆమె తన అన్న దాడి నుంచి తప్పించుకుని, ప్రాణాలు కాపాడుకుంది. కొప్పళ తాలూకా హంద్రాళకు చెందిన ఉదయ్‌ను, కుకనూరు తాలూకా చిత్తాపురకు చెందిన మీనాక్షి ప్రేమించి వివాహం చేసుకుంది. అప్పటి నుంచి వీరిద్దరూ కొప్పళకు వెళ్లి కొత్త జీవితాన్ని ప్రారంభించారు. ఉదయ్ సోదరుడి వివాహానికి భర్తతో కలిసి ఆమె వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న మీనాక్షి సోదరుడు మంజునాథ్ కొడవలితో దాడి చేశాడు. ఆమె చేతులు, వెన్నుకు గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆమె గర్భిణి. స్థానికులు, వివాహానికి వచ్చిన వారు మంజునాథ్‌ను పట్టుకుని అళవండి ఠాణా పోలీసులకు అప్పగించారు. బాధితురాలిని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు.

## రోడ్డుప్రమాదంలో విశ్రాంత ఉద్యోగి మృతి

**బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే :** కనకపుర మెయిన్ రోడ్డు లక్ష్మీపుర వద్ద ఫిబ్రవరి 7న సంభవించిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తాతగుణి నివాసి రామచంద్రు (64) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మరణించారు. రైల్వేలో పదవీ విరమణ పొందిన అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి తాతగుణిలో ఉంటున్నారు. రోడ్డు దాటుతున్న సమయంలో వేగంగా వచ్చిన బైకు ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. తీవ్రంగా గాయపడిన బాధితుడ్ని కోణనకుంటె ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స సమయంలో ఆయన కోమాలోకి వెళ్లిపోయారు. కగ్గలిపుర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## గోడను ఢీకొన్న కారు.. ఐదుగురికి గాయాలు

**హాసన, న్యూస్‌టుడే :** హాసన తాలూకా యలగుంద గ్రామంలోని వంతెన దిగువ సంభవించిన రోడ్డుప్రమాదంలో ఆరుగురు గాయపడ్డారు. బెంగళూరు నుంచి పురమ్మ దేవాలయానికి కారులో వెళుతున్న ఐదుగురు యువకులు ఒక ఇంటి గోడను ఢీకొట్టి గాయపడ్డారు. వాహనంలో ఎయిర్ బెలూన్లు తెరచుకోవడంతో వారు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. విరూపాక్షప్ప అనే వ్యక్తి ఇంటి గోడ ఈ ఘటనలో కూలిపోయింది. శిథిలాలు పడి, పక్కనే నిద్రపోతున్న ఒక వృద్ధుడు గాయపడ్డాడు. బాధితులను చికిత్స కోసం హాసనలోని ఆసుపత్రిలో చేర్పించారు. హాసన గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఆహార మేళాలతో ఆటంకాలు

**బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే :** రంజాన్‌ను పురస్కరించుకుని ఫ్రేజర్‌టౌన్, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆహార మేళాలు నిర్వహించవద్దని స్థానిక నివాసుల సంఘాలు డిమాండ్ చేశాయి. పులకేశినగర ఎమ్మెల్యే ఏసీ శ్రీనివాస్, బెంగళూరు ఉత్తర పోలీసులు, పాలికె అధికారులు, హోటళ్ల యజమానులు ఆ సంఘాల ప్రతినిధులు గురువారం సమావేశమై వినతిపత్రాలు అందించారు. సుమారు నెల కొనసాగే ఆహార మేళాలతో తమ నివాసాల వద్ద వాహన రద్దీ, పార్కింగ్ సమస్యలు, పాదచారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని నివాసులు అభ్యంతరం తెలిపారు. ఆహార మేళాలను స్థానిక మైదానాల్లో మాత్రమే అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆహార మేళాల పేరిట పాదచారుల మార్గాలను, నివాస సముదాయాల వద్ద వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పాలికె అధికారులు హెచ్చరించారు.

# నందిని ఉత్పత్తుల స్వచ్ఛతకు రక్ష

**బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే :** ప్రభుత్వ ఆధ్వర్యంలోని నందిని పాల ఉత్పత్తుల్లోకి ప్రవేశిస్తున్న 'నకిలీ'లను నియంత్రించేందుకు కర్ణాటక పాలు సమాఖ్య (కేఎంఎఫ్) పలు నియంత్రణ చర్యలు చేపట్టనుంది. ఈ బ్రాండు పాలు, నెయ్యి, పెరుగు, కోవా, పన్నీరుకు దేశ, విదేశాల్లో ఆదరణ ఉంది. అందులో నకిలీలు ప్రవేశిస్తున్నట్లు ఇటీవల ఆరోపణలు ఎక్కువయ్యాయి. ఇలా చేసే వ్యక్తుల ఆట కట్టించేందుకు కె.ఎం.ఎఫ్. అధికారులు పోలీసుల సహకారంతో దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇకపై ఈ ఉత్పత్తుల పొట్లాలు, సీసాలపై క్యూఆర్ కోడ్‌ను ముద్రించి నకిలీని అడ్డుకోవాలని తీర్మానించారు. క్యూఆర్ కోడ్‌ను పరిశీలిస్తే నిజమైన సరకేదో తేలిపోతుంది. ఆ ఉత్పత్తి తేదీ, సరకు నాణ్యత, ధర తదితర వివరాలు అందులో పొందుపరుస్తామని సంస్థ ఎండీ శివస్వామి తెలిపారు.

విక్రయాలకు సిద్ధం చేసిన నందిని ఉత్పత్తులు

## తెలుగు సభలకు ఆహ్వానం

**బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే :** రాజమహేంద్రవరంలోని కిమ్స్ వైద్య విద్యా సంస్థల ఆవరణలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 1 వరకు మూడో ప్రపంచ తెలుగు మహాసభలు-2026 నిర్వహించనున్నారు. వేడుకల్లో పాల్గొనేందుకు మహాసభ నిర్వాహకుడు, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయ కులపతి కేవీవీ సత్యనారాయణ రాజు నుంచి తనకు ఆహ్వానం అందిందని తెలుగు విజ్ఞాన సమితి అధ్యక్షుడు ఎ.రాధాకృష్ణరాజు తెలిపారు. తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, లలిత కళలు, కవి సమ్మేళనం, సంగీతం, నాటక ప్రదర్శనలు ఉంటాయని, ప్రవాసాంధ్రులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు సమితి తీసుకుంటున్న చర్యలను తాను సభలో చర్చిస్తానని ఆయన పేర్కొన్నారు.

EENADU Classifieds

JOBS

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ: 18-20K ✆ 96404 68899, 96402 58899

SECURITY GUARDS

Gunman (Ex. Servicemen) Urgently Wanted for Jewellery Mall at Ballari City. Gun & Gun Licence, PVC also. must 12 hours Duty. Rs. 43,000/- + PF + ESI. Age below 55 Years. Ph.: 7893197794, 8297910885.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి 5% వర్తించబడును

(c) eenadu

# బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

## ప్రపంచ కరాటే రిఫరీగా ఉత్తీర్ణురాలైన నగరవాసి

భార్గవరెడ్డితో కవితాకృష్ణప్ప

**బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే:** ప్రపంచ కరాటే సమాఖ్య దుబై-ఫ్యుజైరాలో ఏర్పాటైన ప్రపంచ కరాటే రిఫరీ పరీక్షలో నగరవాసి కవితాకృష్ణప్ప ఉత్తీర్ణురాలై ప్రశంసాపత్రాన్ని అందుకొంది. కర్ణాటక తరఫున ప్రపంచస్థాయి రిఫరీగా ఉత్తీర్ణురాలైన తొలి మహిళ కవిత కావడం విశేషం. ప్రపంచ రిఫరీగా గుర్తింపు పొందిన కవిత తన ఈ సాధనను 'న్యూస్‌టుడే'కు వివరించింది. ఈ పరీక్షల్లో భారత్ తరఫున పాల్గొన్న ముగ్గురు పోటీదారుల్లో కవిత ఒకరు కావడం విశేషం. ఆమెను కరాటే ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు భరత్‌శర్మ, అఖిల కర్ణాటక స్పోర్ట్స్ కరాటే సంఘం అధ్యక్షుడు అరుణ్‌మాచయ్య, కార్యదర్శి భార్గవరెడ్డి అభినందించారు.

## ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరానికి చక్కని స్పందన

చికిత్స ప్రక్రియలో వైద్యులు

**బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే:** గార్డెన్ సిటీ విశ్వవిద్యాలయం ఆరోగ్య విజ్ఞాన పాఠశాల ఫిజియోథెరపీ విభాగం శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి చక్కని స్పందన లభించింది. స్పర్శ్ ఆసుపత్రి-హెణ్ణూరు సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో జనం పాల్గొన్నారు. వీపు, గొంతు నొప్పులు, నరాల సంబంధిత సమస్యలు, బాలల ఎదుగుదల సమస్యలు, శ్వాసకోస ఇబ్బందుల పరీక్షలు చేయించుకొని పరిష్కారాన్ని పొందారు. ఈ ఉచిత శిబిరంలో స్పర్శ ఆసుపత్రి ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ తుషార్‌నాయక్ పాల్గొని గాయాల నివారణ, కోలుకునే మెలకువలు, దీర్ఘకాలిక కీళ్ల ఆరోగ్యం తదితరాలపై రోగులకు విలువైన సలహాలిచ్చారు. వయో వృద్ధులకు వ్యాయామంపై ప్రత్యేక శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఎం.రామచంద్రగౌడ, శిక్షణ సలహాదారులైన సగ్మేమేరి, ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ ప్రీతిరాజేశ్ పాల్గొన్నారు.

## హోసూరు ఖబర్లు

### శ్రీలంక బౌద్ధ గురువుకు ఘన స్వాగతం

శ్రీలంక బౌద్ధ ప్రచార గురువును స్వాగతిస్తున్న హోసూరు పంచశీల అకాడమి ఛైర్మను మహేంద్రవర్మ

**హోసూరు, న్యూస్‌టుడే:** శ్రీలంక బౌద్ధ సిద్ధాంత ప్రచార కేంద్రం గురువు బిక్కు తన భార్యతో కలిసి పట్టణానికి రాగా వారికి ఘన స్వాగతం లభించింది. తళి రహదారిలో నిర్వహిస్తున్న పంచశీల అకాడమి ఛైర్మను మహేంద్రవర్మ నేతృత్వంలో పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన హోసూరు రావడం ఇదే తొలిసారి. బౌద్ధ గురువు దేశంలోని పుణ్య క్షేత్రాల సందర్శన కోసం సతీసమేతంగా విచ్చేశారు. తమిళనాడులోకి ఈ దంపతులు ప్రవేశించిన సందర్భంగా వారిని హిందూ సంప్రదాయం ప్రకారం ఘనంగా స్వాగతించారు. బౌద్ధ బిక్కు దంపతులు రాష్ట్రంలో పర్యటన ముగించుకొని శుక్రవారం బెంగళూరు మార్గంలో మైసూరుకు ప్రయాణమయ్యారు. అంతకుముందు బౌద్ధగురువు మహాబోధి సొసైటీని సందర్శించి వచ్చారు. ఈ సందర్భంగా జ్ఞాన జ్యోతి విద్యాలయంలో బౌద్ధ సిద్ధాంతాల గురించి ఉపన్యసించారు. ఆయన వెంట తమిళనాడు కో-ఆర్డినేటర్ పద్మ పెరుమాళ్ దంపతులు, విల్లుపురం బోధి చంద్రన్, పాండిచ్చేరి మురుగన్ తదితరులున్నారు.

### మౌలిక వసతుల కల్పన ప్రధానం

సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

**డెంకణికోట న్యూస్‌టుడే:** తళి నియోజక వర్గంలో ఆరోగ్య వసతులు, ఇతర అత్యవసర సౌకర్యాల కొరత తీవ్రంగా ఉంది. వాటిని ముందు కల్పించాలని భాజపా ఎన్నికల బాధ్యుడు సుధాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం డెంకణికోటలో ఏర్పాటైన మండల, శక్తి కేంద్ర కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. జిల్లా అధ్యక్షుడు నారాయణ నేతృత్వంలో జరిగిన సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, మాజీ ఎంపీ నరసింహన్, మునిరాజు, వరదరాజు, శివకుమార్, భాస్కర్‌రెడ్డి ప్రభు, కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్ని పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

### పనుల సత్వర పూర్తికి కలెక్టర్ ఆదేశం

**కృష్ణగిరి (డెంకణికోట) న్యూస్‌టుడే:** కృష్ణగిరి జిల్లా ఉత్తంగరై యూనియన్‌లో నిర్మాణంలో ఉన్న భారీ వంతెన పనులు, పిల్లల క్రీడా మైదానం, పాఠశాలల కాంపౌండ గోడ నిర్మాణం తదితర రూ.16 కోట్ల విలువ గల అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట పథక అధికారి కవిత, మండల ఇంజినీర్ మోహనసుందరం, తదితరులు ఉన్నారు.

## మూసివేత దశలో ఇందిరా క్యాంటీన్లు

ఇందిరా క్యాంటీన్

**బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే:** నగర పేదల ఆకలి తీరుస్తున్న ఇందిరా క్యాంటీన్లు మూతపడే స్థితికి వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం క్యాంటీన్లకు సక్రమంగా నిధులు విడుదల చేయకపోవడమే కారణమని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార(జీబీఏ) వర్గాలు తెలిపాయి. పేదకూలీలు, విద్యార్థులు కార్మికుల ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇందిరా క్యాంటీన్లను 175 వార్డుల్లో ప్రారంభించి 27 సంచార ఇందిరా క్యాంటీన్లను తొలిసారి ముఖ్యమంత్రి అయిన సమయంలో ప్రారంభించారు. నిధులు కొరతతో 16 ఇందిరా క్యాంటీన్లు బంద్ అయినట్లు అధికారులు తెలిపారు. 24 క్యాంటీన్లు ఒకపూట మాత్రమే తెరిచి ఉంటాయి. కొత్తగా 50 క్యాంటీన్లు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి గత ఏడాది ప్రకటించారు. ఇప్పటి వరకు ఒక క్యాంటీనూ ప్రారంభం కాలేదు. క్యాంటీన్లు ప్రారంభించేందుకు మూడుసార్లు టెండర్లు ఆహ్వానించినా ఎవరూ ముందుకు రాలేదు. పశ్చిమ పాలికె కమిషనర్ స్వయంగా ఇందిరా క్యాంటీన్‌కు వెళ్లి అల్పాహారాన్ని తిన్న తర్వాత క్యాంటీన్‌లో ఆహార పదార్థాల నాణ్యత సరిగ్గా లేదని చెప్పడం గమనార్హం. దీంతో జీబీఏ చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు ఐదు నగర పాలికె కమిషనర్లు, ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మూతపడిన క్యాంటీన్లను మళ్లీ ప్రారంభించాలని, నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. క్యాంటీన్లలో నందిని పాల ఉత్పత్తులు విక్రయించేందుకు అవకాశం ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఇందిరా క్యాంటీన్లకు ఎక్కువ నిధులు కేటాయించాలని జీబీఏ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు.

## కొనసాగుతున్న ఉత్సవాలు

విద్యాబాలన్‌ను సత్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు

**బెంగళూరు (గ్రామీణం):** 'హర్ స్టోరీ' పేరిట ఆనేకల్‌లోని అలయెన్స్ విశ్వవిద్యాలయంలో అయిదో ఏడాది నిర్వహిస్తున్న ఉత్సవాల్లో బాలీవుడ్ నటి విద్యా బాలన్, ఎమ్మెల్యే నయనా మోటమ్మ పాల్గొన్నారు. తమ జీవితంలో ఎదురైన సవాళ్లు, వాటిని అధిగమించిన తీరును విద్యార్థులకు వివరించారు. అలయెన్స్ వన్-2026 సాంస్కృతిక కార్యక్రమాల్లో వివిధ విద్యా సంస్థల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు. జస్టిస్ అశోక్ కుమార్ జైన్, మార్గరెట్ ఆళ్వా, రూపా మౌద్గిల్, లక్ష్మీ హెబ్బాళ్కర్, సోనాల్ మాన్‌సింగ్, రేఖా మీనన్, శోభన తదితరులు ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలకు చక్కని స్పందన వస్తుందని వర్సిటీ ప్రతినిధి అభయ్ ఛెబ్బి ధీమా వ్యక్తం చేశారు. ఆయా రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగిన వారి జీవితంలో ఎదురైన అనుభవాలు యువతకు స్ఫూర్తిదాయంగా ఉంటున్నాయన్నారు.

విద్యార్థులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే నయనా మోటమ్మ

## రోగులకు మందుల వితరణ

రోగులకు ఉచితంగా మందులు అందజేస్తున్న సుందరరాజు, వైద్యులు

**బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే:** ఇండియన్ ఇండిపెండెంట్ తెలుగు బాప్టిస్ట్ (ఐటీబీసీ మినిస్ట్రీస్) నేతృత్వంలో శుక్రవారం జాలహళ్లి గౌరిపాళ్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి చక్కని స్పందన కల్గింది. ఐటీబీసీ అధ్యక్షుడు పాస్టర్ రెవరెండ్ ఎం.సుందరరాజు నేతృత్వంతో ఏర్పాటైన ఈ మెగా ఉచిత శిబిరంలో అన్ని వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఆయా రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు వితరణ చేశారు. అవసరమున్న వారికి శస్త్ర చికిత్సలు ప్రతిపాదించారు. తమ సంస్థ తరఫున కార్పొరేట్ ఆసుపత్రిలో చేయిస్తామని ఈ సందర్భంగా సుందరరాజు తెలిపారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో వేర్వేరు ప్రాంతాల నుంచి 345 మంది రోగులు పాల్గొని ఉచితంగా మందులు స్వీకరించారు.

## కొలిక్కిరాని చెత్త సమస్య

బెళ్లహళ్లి డంపింగ్ క్వారీ వద్ద బారులు తీరిన చెత్త తరలింపు లారీలు

అంజనాపుర రహదారి పక్కన చెత్త

**బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే:** నగరంలో నెలకొన్న చెత్త సమస్య అదుపులోకి రాలేదు. సమస్య అదుపులోకి వచ్చేందుకు రెండు, మూడ్రోజుల సమయం పడుతుందని అధికారులు తెలిపారు. దీంతో నగర రహదారులు, పాదచారి మార్గాలు, ఖాళీ ప్రదేశాల్లో చెత్త కుప్పలతో నిండిపోయాయి. బెళ్లిహళ్లి డంపింగ్ క్వారీలోకి ఎక్కువ చెత్త తరలిస్తున్న విషయం తెల్సిందే. తమ సమస్యలు పరిష్కారించడంలేదని గ్రామస్థులు మూడు రోజుల పాటు చెత్త లారీలు డంపింగ్ యార్డులోకి రాకుండా అడ్డుకున్నారు. ఆప్రభావం నగర పారిశుద్ధ్యంపై పండింది. గ్రామస్థులు తమ ఆందోళన విరమించారు. డంపింగ్ యార్డు వద్ద చెత్త లారీలు బారులు తీరాయి. మరోవైపు రహదారుల పక్కన చెత్త కుప్పలు పేరుకుపోయాయి. సాఫీగా సాగితే చెత్త సమస్య ఉండదని, రెండు రోజులు తరలింపు నిలిచిపోతే నగరంలో చెత్త ఎక్కువగా పోగవుతోంది. దాన్ని తరలించేందుకు మరికొంత సమయం పడుతోంది. ప్రస్తుతం నగరంలో 4500 టన్నుల రోజు పోగవుతుంది. దాన్ని ఎనిమిది డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు. బెళ్లిహళ్లి డంపింగ్ యార్డు పెద్దది. ఎక్కువ టన్నులు చెత్త అక్కడికి తరలిస్తున్నారు. 24 గంటల పాటు కార్మికులు శ్రమిస్తున్నారని త్వరగా సమస్య అదుపులోకి వస్తుందని అధికారులు తెలిపారు.

## అమావాస్య పూజల పేరిట మోసం

**ముళబాగిలు, న్యూస్‌టుడే:** పట్టణంలోని శివకేశవ నగరానికి చెందిన ఒక మహిళ పిల్లలు కల్గకపోవడంతో ఎన్నో ఆస్పత్రులు తిరిగింది, గుళ్లు, గోపురాల్లో పూజలు చేసినా ప్రయోజనం లేదు. ఈ క్రమంలోనే తాలూకా సమీపంలోని పలమనేరు మండలంలో ఒక బాబా వద్దకు వెళ్లింది. ఆమె సమస్యలను విన్న అతను గాలి సోకిందని రూ.1116లు ఇస్తే మంత్రించి నిమ్మకాయలను ఇస్తానని వాటిని నిద్రించేటప్పుడు తలకింద పెట్టుకోవాలని చెప్పాడు. అతను చెప్పినట్లే చేసినా, ఆరు నెలలు గడిచాక కూడా ఆమె సమస్య పరిష్కారం కాలేదు. దీంతో అంతా ఒట్టి మాట లేనని ఆమె వాపోయింది. ముళబాగిలు తాలూకాలోని బైరకూరు, దుగ్గసంద్ర గ్రామంలో ముగ్గురు, నలుగురు సాధారణ వ్యక్తులు స్వామీజీలుగా అవతారం ఎత్తారు. తాము మంత్రించి ఇచ్చిన నిమ్మకాయలను దగ్గర పెట్టుకుంటే సమస్యలు ఇట్టే తొలగిపోతాయని నమ్మించి వేలకు వేలు గుంజుతున్నారు. నేటి ఆధునిక యుగంలోనూ ప్రజలు మంత్రాలు, తంత్రాలను నమ్ముతూనే ఉన్నారు. తంత్రగాళ్ల మాటలను నమ్మి పెద్ద మొత్తంలో నగదు సమర్పించుకొని మోసపోతున్నారు. ముళబాగిలు నియోజకవర్గంలోని ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సరిహద్దుల్లోని సమీప గ్రామాల్లో నకిలీ మంత్రగాళ్లు, బాబాలు ఎక్కువయ్యారు. చదువుకున్న వారు సైతం బాబాల మాటలకు బోల్తాకొడుతున్నారు. తీరా ఏమీ జరక్కపోవడంతో మోసపోయామని గుర్తించినా ఎవరికీ చెప్పుకోలేకపోతున్నారు. ముఖ్యంగా అమావాస్య రోజు ఇలాంటి మాయలు, మంత్రాలు తాయెత్తుల గోల రాన్రాను ఎక్కువవుతోంది.

## నిందితుడికి బేడీలు:ఆభరణాల స్వాధీనం

ఆభరణాలతో నిందితుడు

**చింతామణి, న్యూస్‌టుడే:** సీసీ కెమెరా సాయంతో దొంగను పట్టుకొన్న చింతామణి పోలీసులు బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని అతణ్ని కోర్టులో హాజరు పరిచారు. న్యాయస్థానం నిందితునికి తరలించాలని న్యాయాలయం ఆదేశించింది. స్థానిక ఆజాద్ చౌక్‌లోని శ్రీ సాయి జ్యువెలర్స్‌లో గత నెల 9న చోరీ జరిగింది. సుమారు రూ.2లక్షల విలువైన వెండి బంగారం ఆభరణాలు పోయాయని యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ కుశాల్ చౌక్సే, డీఎస్పీ మురళి స్థల పరిశీలన జరిపి మార్గదర్శకాలిచ్చారు. స్థానిక ఎస్సై రమేశ్ దర్యాప్తు చేశారు. సీసీ పుటేజీలో స్థానిక ఎన్‌ఎన్‌టీ రహదారి సమీపంలో నివసించే అరవిందకుమార్(20) నిందితుడిగా తేలింది. అతణ్ని అరెస్ట్ చేసి విచారణ నిర్వహించారు.

## సేవల లోపం: రూ.25 వేల జరిమానా

**చింతామణి, న్యూస్‌టుడే:** టాటా ప్యాసెంజర్, ప్రేరణ మోటార్స్‌కు వినియోగదారుల ఫోరం న్యాయమూర్తి రూ.25వేల జరిమానాతోపాటు కోర్టు ఖర్చుల కింద రూ.8వేలు చెల్లించాలని ఆదేశించారు. చింతామణి తాలూకా రాగిమాకలహళ్లి ఆర్‌వి.ప్రభు టాటా ప్యాసెంజర్ వెహికల్స్, ప్రేరణ మోటార్స్‌లో వాహనాన్ని కొనుగోలు చేశారు. ఆ వాహనం తరచూ మరమ్మతు కావడంతో వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన ఫోరం సేవలో నిర్లక్ష్యం వహించారని ధ్రువీకరించి సదరు వాహనాన్ని మరమ్మతు చేసివ్వాలని, పై జరిమానా మొత్తం, ఖర్చుల సొమ్ము చెల్లించాలని ఆదేశించారు.

## దేవనహళ్లి బిజినెస్‌పార్కు అభివృద్ధి

**బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే:** కర్ణాటక పారిశ్రామిక అభివృద్ధి మండలి(కేఐఏడీబీ) దేవనహళ్లి వద్ద పారిశ్రామికవాడతో పాటు బిజినెస్ పార్కు, ఏరోస్పేస్ టెక్నాలజీ హబ్‌లు వద్ద చంద్రాగిరి హిల్స్ వ్యూ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. పారిశ్రామికంగా అభివృద్ధితో పాటు నివాసప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తున్నారు. ల్యాండ్ స్కేప్ పార్కులు, జాగింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు, బీబీక్యూ ప్రాంతాలు, మల్టీపర్పస్ కోర్డులు, సీనియర్ సిటిజన్ జోన్లను అభివృద్ధి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగా విశాలమైన చంద్రాగిరి హిల్స్ వ్యూ అభివృద్ధి చేస్తున్నామన్నారు.

## జనజాగృతి పెంపొందించిన సర్వజ్ఞుడు


సర్వజ్ఞునికి పుష్పార్చన చేసి నివాళులు సమర్పించిన అదనపు జిల్లా పాలనాధికారి కుమారస్వామి

**చిత్రదుర్గ, న్యూస్‌టుడే:** సాహిత్యం కేవలం పండితులకు మాత్రమే పరిమితమయిన 15వ శతాబ్దంలో తన రచనల ద్వారా పామరుల్లో సైతం జనజాగృతి పెంపొందించిన ఘనత కవి సర్వజ్ఞునికే చెందిందని అదనపు జిల్లా పాలనాధికారి కుమారస్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఇక్కడ జిల్లా పాలనాధికారి కార్యాలయంలో కవి సర్వజ్ఞుని జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పార్చన చేసి నివాళులు సమర్పించి మాట్లాడారు. మూఢ నమ్మకాలు పారదోలేందుకు, సామాజిక సమస్యలపై మేల్కొలిపేందుకు సర్వజ్ఞ రచనలు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. కార్యక్రమంలో కన్నడ సాంస్కృతిక శాఖ సహాయక డైరెక్టర్ డాక్టర్.గుర్నాథ్, తహసీల్దార్ నరసింహమూర్తి, ఆహార, పౌర సరఫరాల శాఖ జేడీ సిద్రామ, ఎడి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## రంజీ ట్రోఫీ ఫైనల్స్‌కు ముమ్మర సన్నాహాలు

సిద్ధమౌతున్న మైదానం

**బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే:** తొలిసారిగా రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీలను వీక్షించే అవకాశం హుబ్బళ్లి అభిమానులకు లభించింది. ఈనెల 24 నుంచి ఫైనల్స్ జట్లు నిర్వహిస్తున్నట్లు కర్ణాటక క్రికెట్ సంఘం (కేఎస్‌సీఏ) ప్రకటించింది. వరుస విజయాలతో తుది పోరుకు చేరుకున్న కర్ణాటక జట్టు ప్రత్యర్థి జమ్మూ-కశ్మీర్ జట్టును ఢీకొననుంది. రాజనగరంలోని కర్ణాటక క్రికెట్ సంఘం మైదానంలో జరిగే ఈ పోటీలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. కేఎస్‌సీఏ పాలక సమితి సభ్యుడు అవినాశ్ వైద్య పోటీ నిర్వహించే పిచ్, ఇతర సదుపాయాలను వీక్షించి మెచ్చుకున్నారు. బీసీసీఐ పిచ్ క్యురేటర్ ప్రకాశ యాదవ్ మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కేఎస్‌సీఏ ధార్వాడ జోన్ కన్వీనర్ వీరణ్ణసవడి మాట్లాడుతూ రంజీ ట్రోఫీ ఫైనల్స్ హుబ్బళ్లిలో జరగడం అభిమానులకు ఆనందం కల్గిస్తోంది. ఐదు రోజుల మ్యాచ్‌కు కర్ణాటక, జమ్మూ-కశ్మీర్ ఇరు జట్లు అభ్యాసానికి ఏర్పాట్లు కల్పించారు. కర్ణాటక తరఫున కె.ఎల్.రాహుల్ పాల్గొననుండడం విశేషం. దేవదత్ పడిక్కల్ సారథ్యంలో మాయాంక్ అగర్వాల్, కరుణ్‌నాయర్, స్మరణ్ రవిచంద్రన్ తదితర ఆటగాళ్లు రాష్ట్ర జట్టు తరఫున పాల్గొననున్నారు. 11 ఏళ్ల తర్వాత కర్ణాటక జట్టు రంజీ ఫైనల్స్‌కు చేరుకొంది. 2014-15లో ఛాంపియన్ ప్రశస్తి అందుకున్న కర్ణాటక జట్టు ఈసారి ఫైనల్స్‌లో పాల్గొనడం విశేషం.

## పావగడకు రైలొచ్చిందయ్యా!

**పావగడ,న్యూస్‌టుడే:** తుమకూరు-రాయదుర్గం రైల్వేలైను పనులు గత కొన్నేళ్లుగా కొనసాగుతున్నాయి. పావగడ రైలు ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారు. తుమకూరు, రాయదుర్గానికి ప్రయాణించాలని పావగడతో పాటు అనేక గ్రామాల ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ తరుణంలో పావగడ వరకు పట్టాల అమరిక పూర్తి కావడంతో రైలు బోగీల్లో కొన్ని ముడిసరుకులు తీసుకుని ట్రయల్ రన్ కోసం శుక్రవారం పట్టణానికి సమీపంలోని టి.ఎన్.పేట దగ్గర వరకు గూడ్స్ రైలు వచ్చింది. అన్వేష్ అనే యువకుడు చరవాణిలో బంధించిన ఈ దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఎట్టకేలకు రైలు వచ్చిందని తెలుసుకొన్న పావగడ వాసులు అక్కడికి వెళ్లి చూశారు. బోగీలలో ఎక్కి కొద్దిసేపు కూర్చొని సంతోష పడ్డారు.

## ప్రమాదాల్లో ముగ్గురి మృతి

**బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే:** నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో సంభవించిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మరణించారు. హెణ్ణాగర గేటు సమీపంలోని ఒక హోటల్ వద్ద సంభవించిన ప్రమాదంలో ఆశిశ్ (19) అనే యువకుడు మరణించాడు. అతను వెళ్తున్న బైకును ఎదురుగా వచ్చిన బస్సు ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. బిర్లా కూడలి వద్ద సంభవించిన ప్రమాదంలో హృదయానంద (45) ప్రాణాలు కోల్పోయాడు. ఆయన బైకు అదుపు తప్పి రహదారి పక్కన చెట్టును ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. ఈ రెండు ప్రమాదాలపై ఎలక్ట్రానిక్ సిటీ ట్రాఫిక్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరో ప్రమాదం హలసూరు ఠాణా పరిధిలో సంభవించింది. ఆదర్శ కూడలి వద్ద రోడ్డు దాటుతున్న ఉషాలక్ష్మి (40) అనే గృహిణి మరణించింది. వేగంగా వచ్చిన బైకు ఢీకొనడంతో కిందపడి తీవ్రంగా గాయపడి తుదిశ్వాస విడిచింది. ప్రమాదానికి కారకుడైన యువకుణ్ని అదుపులోకి తీసుకుని ద్విచక్రవాహనాన్ని జప్తు చేసుకున్నారు.

## నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వండి

**బెంగళూరు (రాజాజీనగర):** ఆయా నదీ తీరాల్లో అక్రమంగా ఇసుక తవ్వకాలకు సంబంధించి నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. స్వయంప్రేరితంగా కేసు నమోదు చేసుకుని జస్టిస్ విభు బఖ్రు, జస్టిస్ సీఎం పుణచ్చల పీఠం ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను ఏప్రిల్ 7కు వాయిదా వేశారు.

## నిధి పేరిట వంచన

**గదగ, న్యూస్‌టుడే:** ఇంటి పునాదులు తవ్వుతుంటే బంగారు ముద్దలు లభించాయని ఒక మహిళను వంచించి రూ.22 లక్షలు తీసుకున్న హజరత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు ఉత్తరాఖండ్‌కు చెందినవాడు. బాధితురాలి ఫిర్యాదుతో కార్యాచరణ నిర్వహించి నిందితుడ్ని అరెస్టు చేశామని ఎస్పీ రోహన్‌తెలిపారు.

## లారీని ఢీకొని.. యువకుడు..

**పావగడ:** పట్టణానికి సమీపంలో కణివె లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం దగ్గర గురువారం రాత్రి లారీని వెనుక నుండి ద్విచక్ర వాహనదారులు ఢీ కొన్న ఘటనలో ఒకరు మృత్యుఒడి చేరారు. నర్సరీ నిర్వహణ చేస్తున్న భాస్కర్(24) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గత రెండు రోజులుగా నరసింహస్వామి దేవాలయం దగ్గర తుమకూరు రహదారిలో మరమ్మతు కోసం లారీ నిలిచిఉంది. రాత్రి సమయంలో సిగ్నల్ లైట్లు వేయకుండా లారీని నిలిపివేశారు. గమనించని శాంతినగర్‌కు చెందిన భాస్కర్, సాగర్ అటువైపు ద్విచక్రవాహనంపై వేగంగా వెళ్తూ నిలిపి ఉన్న లారీని ఢీ కొన్నారు. ఈ ఘటనలో వాహన చోదకుడు భాస్కర్ అక్కడికక్కడే మృతి చెందగా వెనుక కూర్చొన్న సాగర్‌కు పక్కటెముకలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. భాస్కర్ మృతదేహాన్ని చూసి తల్లి మంజమ్మ, తండ్రి మంజునాథ, సోదరుడు రవి, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు.

## ఉపరితల వంతెన పనులు జులై కల్లా పూర్తి

అధికారులతో చర్చిస్తున్న చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు

కొనసాగుతున్న ఈజిపుర ఉపరితల డౌన్ ర్యాంపు పనులు

**బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే:** నగరంలో అత్యంత అధిక సంచార రద్దీ ఉండే ఈజిపురలో చేపట్టిన ఉపరితల వంతెన పనులు జులై కల్లా పూర్తి చేసి వాహన సంచారానికి అవకాశం కల్పిస్తామని జీబీఏ చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఇక్కడ ఆయన ఉపరితల వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరగా ఉపరితల వంతెన పనులను పూర్తి చేయాలని ఆయన గుత్తేదారులకు సూచించారు. నిదానంగా సాగుతున్న పనుల్లో వేగం పెంచామని, ఆధునిక యంత్రాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. సెయింట్ జాన్స్ ఆసుపత్రి వద్ద సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయడం వల్ల నెలకొన్న సమస్యను పరిష్కరించారన్నారు. ఈ విషయమై ఆయన గుత్తేదారులపై మండిపడ్డారు. ఆ పనులను రెండు వారాల్లోగా పూర్తి చేయాలని సూచించారు. డౌన్ ర్యాంకు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వంతెనపై పడిన వాననీరు ప్రవహించే విధంగా ప్రత్యేక పైపులు ఏర్పాట్లను పరిశీలించారు. సర్జాపుర రహదారి 1.06 కిలోమీటర్ల వైట్‌టాపింగ్ పనులను మార్చికల్లా పూర్తి చేయాలని గడువు విధించారు. సుల్తాన్‌పేట రహదారి 1.15 కిలోమీటర్ల వైట్‌టాపింగ్ పనులు పూర్తి దశకు వచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పడమటి నగర పాలికె కమిషనర్ రమేశ్, చీఫ్ ఇంజనీరు డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.




# బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

## నేడు సిరివారంలో విరాట్ హిందూ సమ్మేళనం

**సిరివార,(మాన్వి):** పట్టణంలో శనివారం విరాట్ హిందూ సమ్మేళనం, శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమ్మేళన సమితి అధ్యక్షుడు జి.లోకరెడ్డి తెలిపారు. స్థానిక బసవ కూడలి నుంచి కూడారాల బ్యాండ్లు, ప్రముఖుల ఆధ్వర్యంలో శోభాయాత్ర ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. నవలకల్ మఠం అభినవ సోమనాథ్ శివాచార్య స్వామీజీ, నీలగల్ మఠం రేణుకా శాంత మల్లస్వామీజీ, చికలపర్వి రుద్రమునీశ్వర మఠం సదాశివస్వామీజీ, కల్లూరు మఠం శివరామ నందస్వామీజీ సాన్నిధ్యం వహిస్తారన్నారు.

## 23న జిల్లా బాధ్యమంత్రి కార్యాలయం వద్ద నిరసన

**రాయచూరు,(మాన్వి):** అంతర్గత రిజర్వేషన్(రిజర్వేషన్ వర్గీకరణ) కోసం ఈ నెల 23న జిల్లా బాధ్యమంత్రి కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు దళిత సంఘాల సంచాలకులు వెల్లడించారు. స్థానిక పత్రికా భవనంలో విలేకరులతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. రిజర్వేషన్ అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపి ఏడాది గడిచినా ప్రభుత్వం వర్గీకరణ చేసి రిజర్వేషన్‌ను అమల్లోకి తీసుకు రాలేదన్నారు. దీనిపై రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో బాధ్యమంత్రుల కార్యాలయాల వద్ద ఆందోళన నిర్వహించ తలపెట్టినట్లు ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ నిగమా, ఆర్థిక మండళ్లకు చెరో రూ.2వేల కోట్ల చొప్పున విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రమేశ్, చన్నప్ప, అనిల్‌కుమార్, ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

సహాయక అధికారికి వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం సంచాలకులు

## జొన్నల కొనుగోలుకు వినతి

**రాయచూరు,(మాన్వి):** జిల్లాలోని వివిధ తాలూకాల్లో జొన్నల కొనుగోళ్లు సరిగ్గా జరగటం లేదని కర్ణాటక రాజ్య రైతు సంఘం ఆరోపించింది. ప్రభుత్వం ఒక రైతు నుంచి కేవలం 15క్వింటాళ్ల మేరకే జొన్నలు ఖరీదు చేస్తోందన్నారు. కనీసం 25 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని కోరారు. మాన్వి తాలూకాలో చాలా చోట్ల జీపీఎస్ సరిగ్గా చేయలేదని చెప్పారు. మాన్వి తాలూకాలోని జానేకల్ సొసైటీలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరారు. సంఘం రాష్ట్ర శాఖ గౌరవాధ్యక్షుడు చామరస మాలిపాటిల్ బెల్లదూర్ ఆధ్వర్యంలో రైతు సంఘం ప్రముఖులు జిల్లాపాలనాధికారికు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లా సహాయక అధికారికి వినతిపత్రం అందించారు. జిల్లా శాఖ అధ్యక్షుడు ప్రభాకర్ పాటిల్ ఇంగదాళ, కార్యదర్శి సూగూరయ్యస్వామి, ప్రముఖులు దేవరాజ్‌నాయక్, కల్యాణ్‌మేటి, బృహ్మయ్య, నరసింహులు, బసవరాజ్, హొన్నప్ప, రవిగబ్బూర్, హనుమంతప్ప, శరణప్ప పాల్గొన్నారు.

## బస్సు ఛార్జీలు యథాతథం

**బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే :** ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచే ప్రతిపాదనలే లేవని రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి స్పష్టం చేశారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ ప్రయాణ ఛార్జీలను పెంచబోమని, భవిష్యత్తులో పరిస్థితులను సమీక్షించుకుని స్పందిస్తామని వివరించారు. గత ఏడాది జనవరిలో బస్సు ఛార్జీలు 15 శాతం పెంచిన విషయం గుర్తు చేశారు. ఏటా బస్సు ఛార్జీలు పెంచాలనే ప్రతిపాదనలపై సమీక్షిస్తామని వివరించారు. జలమండలి, విద్యుత్తు, మెట్రోఛార్జీలు పెంచిన తరహాలో బస్సుల్లోనూ మోతెక్కిస్తారనే అంచనా ఊపందుకుంది. ఈ ఛార్జీలు పెంపుదలకు ప్రత్యేక సమితి ఉండాలని, అది ఏర్పాటు చేశాకే ప్రతిపాదనలను పరిశీలిస్తామన్నారు.

## కాళీ నదిలో కూర్మరాజు!

**కార్వార:** ఉత్తర కన్నడ జిల్లా కోడిబాగ సంతోషిమాత దేవాలయం సమీపాన ప్రవహించే కాళీనదిలో 130 కిలోల 'గ్రీన్ సీ టర్టెల్' జాతి తాబేలును స్థానికులు రక్షించారు. నదిలో నీటి ప్రవాహం తక్కువగా ఉండడంతో నీటిలోని 'కాండ్లా' మొక్కల మధ్య చిక్కుకుని ఇబ్బంది పడుతున్నట్లు స్థానిక మత్స్యకారులు గుర్తించారు. అటవీశాఖలోని కోస్టల్ మెరైన్ విభాగం సిబ్బంది, స్థానిక యువతతో కలిసి దాన్ని రక్షించారు. సిద్ధాపుర నుంచి వచ్చిన పశువైద్యులతో చికిత్స ఇప్పిస్తున్నామని కోస్టల్ మెరైన్ విభాగం ఆర్ఎఫ్ఓ కిరణ్ మనవాచారి తెలిపారు. అది కోలుకున్న అనంతరం అరేబియా సముద్రంలో విడిచిపెడతామని చెప్పారు.

# సర్వజ్ఞుడి వచనాలు అజరామరం

ఊరేగింపులో పాల్గొన్న మంత్రి బోసురాజు అధికారులు

**రాయచూరు,(మాన్వి):** నగరంలో సర్వజ్ఞ జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా అధికార యంత్రాంగం, మహానగరపాలికె, కన్నడ సాంస్కృతిక శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జయంతి నిర్వహించారు. రాష్ట్ర చిన్ననీటి పారుదల శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి ఎన్.ఎస్.బోసురాజు అంబేడ్కర్ కూడలి వద్ద సర్వజ్ఞుడి చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకను ప్రారంభించారు. ఇక్కడి నుంచి వివిధ కూడళ్ల మీదుగా రంగమందిరం వరకు సర్వజ్ఞుడి చిత్రపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చారు. రంగమందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో యరామరస్ మాజీ ప్రిన్సిపల్ వై.సురేంద్రబాబు మాట్లాడుతూ 16వ శతాబ్ది శ్రేష్ఠ కవుల్లో సర్వజ్ఞ ఒకరన్నారు. ఆయన త్రిపదుల్లో అర్థవంతమైన వచనల్ని రచించారన్నారు. ఆయన ఈ రాష్ట్ర సంపదగా కొనియాడారు. మహానగరపాలిక సముదాయ సంఘటనాధికారి కృష్ణకట్టిమని మాట్లాడుతూ సర్వజ్ఞుడు ఒక జాతి, కులానికి పరిమితం కాదని, ప్రపంచానికి ఉత్తమ సందేశాల్ని చాటిన మహనీయుడని కొనియాడారు. ఊరేగింపులో జిల్లా సహాయక అధికారి డాక్టర్ పంపణ్ణ సజ్జన్, తహసీల్దార్ సురేష్ వర్మ, గ్రేడ్-2 తహసీల్దార్ పరశురామ్, కె.శాంతప్ప, కుంబార్ సముదాయం ప్రముఖులు శివరాజప్ప, రమేశ్, వీరభద్రప్ప, శివప్రకాశ్, భీమప్ప, లక్ష్మీరెడ్డి, నరసింగప్ప, సాయిబాబా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**మాన్వి:** సర్వజ్ఞుడి వచనాలు సర్వకాలికమని తహసీల్దార్ అబ్దుల్ వాహిద్, పలువురు వక్తలు పేర్కొన్నారు. తాలూకా అధికార యంత్రాంగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వజ్ఞ జయంత్యుత్సవంలో పాల్గొని మాట్లాడారు. సర్వజ్ఞుడు తన త్రిపద వచనాల్ని కన్నడలో అందరికీ సులభంగా అర్థమయ్యే విధంగా రచించారని, వచనాల ద్వారా మూఢనమ్మకాలు, అనిష్ట పద్ధతులను ఎండగట్టారన్నారు. ఈ సందర్భంగా ఉప తహసీల్దార్ విరుపణ్ణ, కుంబార్ సంఘం అధ్యక్షుడు కె.మల్లేశ్ కుంబార్, బసవరాజప్ప కుంబార్, పంపణ్ణ కుంబార్, డాక్టర్ మల్లికార్జున కుంబార్, ఉమేశ్ కుంబార్, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాన్విలో చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు సముదాయం ప్రముఖులు

## స్వామీజీ కోలుకోవాలని భక్తుల పూజలు

**రాయచూరు,(మాన్వి):** రాజనహళ్లి వాల్మీకి గురుపీఠం జగద్గురు డాక్టర్ వాల్మీకి ప్రసన్నానందపురి మహాస్వామీజీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లా వ్యాప్తంగా భక్తులు స్వామీజీ దేవస్థానాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆయన గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన విషయం విదితమే. ఈ క్రమంలో నీరమాన్వి రేణుకా యల్లమ్మ దేవి ఆలయం వద్ద భక్తులు, మద్దతుదారులు పూజలు చేశారు. గోపాల్‌నాయక్, హనుమేశ్‌నాయక్, కృష్ణనాయక్, వెంకినాగప్ప, బసవనీర్ మాన్వి, సురేష్ నాయక్, మంజునాథ్ నాయక్, ఆంజనేయ తదితరులు పూజలు చేశారు. మాజీ మంత్రి శివనగౌడనాయక్ శుక్రవారం ఆసుపత్రికి వచ్చారు. చికిత్స పొందుతున్న స్వామీజీని పరామర్శించారు. వైద్యుల్ని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వామీజీకి మెరుగైన చికిత్సలు అందించాలని వారిని కోరారు.

స్వామీజీని పరామర్శిస్తున్న శివనగౌడనాయక్

శిబిరం ముగింపు సందర్భంగా క్యాంపులో స్పటికలింగ మహాగిరి ఎదుట విద్యార్థుల బృందం

## విద్యార్థులూ.. మీ సేవలు దేవుడు మెచ్చేవి

**గాంధీనగర్ (సింధనూరు), న్యూస్‌టుడే:** మహాపర్వదినమైన శివరాత్రి మూడు రోజుల వేడుకల్లో అలుపనేది ఎరుగక స్వచ్ఛత కార్యాలతోపాటూ భక్తులకు సహాయ సహకారాలు అందించిన మీ సేవలు వెలకట్టలేనివి, పరమశివుడు మెచ్చేవి అని సింధనూరు తాలూకా గాంధీనగర్‌లోని శివ పంచాయతన క్షేత్రం ఆలయ సమితి అధ్యక్షుడు ముళ్లపూడి భాస్కరరావు విద్యార్థులను కొనియాడారు. సింధనూరులోని ప్రభుత్వ ఫస్ట్‌గ్రేడ్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వార్షిక శిబిరాన్ని విద్యార్థులు ఈ ఏడాది గాంధీనగర్ క్యాంపులో నిర్వహించారు. ఈ నెల 14న విద్యార్థులు శిబిరాన్ని ప్రారంభించగా కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి సిద్ధరామరెడ్డి విద్యార్థులకు వారం రోజుల కార్యక్రమాల వివరాలు అందించారు. అదే రోజు నుంచి క్యాంపులోని ప్రసిద్ధ శివ పంచాయతన క్షేత్రంలో మూడు రోజుల శివరాత్రి మహోత్సవాలు ఆరంభం కావడంతో విద్యార్థులంతా శిబిరాన్ని నిర్వహించారు. మూడు రోజుల వేడుకలో ఎక్కడా స్వచ్ఛతకు ఆటంకాలు ఏర్పడకుండా వీర సైనికుల్లా పనిచేసి భక్తుల మన్ననలు అందుకున్నారు. శుక్రవారం శిబిరం ముగింపు సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో విద్యార్థులనందరినీ క్యాంపు ప్రజలు అభినందించారు. ఆలయ అధ్యక్షుడు భాస్కరరావు విద్యార్థులకు అర్చకులతో ప్రసాద సమర్పణ చేయించారు.

## పంటల పరిహార వితరణలో అవినీతి: దర్యాప్తునకు ఒత్తిడి

**రాయచూరు,(మాన్వి):** జిల్లాలో రైతులకు వితరణ చేయాల్సిన పంటల పరిహారంలో అవినీతి చోటు చేసుకుందని దీనిపై దర్యాప్తు చేపట్టాలని కర్ణాటక రైతు కృషి సంరక్షణ సమితి డిమాండ్ చేసింది. స్థానిక పత్రికా భవనంలో సమితి జిల్లాశాఖ అధ్యక్షుడు మస్తాన్‌నాయక్ పూజారి సంచాలకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేంద్రప్రభుత్వ విద్యుత్తు ప్రైవేటీకరణ, అమెరికాతో భారత ఎగుమతులు దిగుమతులు తదితర అంశాల్ని నిరసిస్తూ ఈ నెల 23న స్థానిక అంబేడ్కర్ కూడలి వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. వివిధ జిల్లాల నుంచి 300లకు పైగా రైతు ప్రముఖులు ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. రైతుల పంటల పరిహారాన్ని నిజమైన రైతుల ఖాతాల్లో కాకుండా రైతుల పేరుతో బినామీల పేర్లకు పరిహార నిధులను జమ చేశారని ఆరోపించారు. దీనిపై సమగ్ర తనిఖీ నిర్వహించి బాధ్యులైన అధికారులు, ప్రముఖులపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల పంపుసెట్లకు 12గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయాలన్నారు. రాయచూరులో మిర్చి మార్కెట్‌ను ప్రారంభించాలన్నారు. ఈ సందర్భంగా సంగమేశ్, బసవరాజ్‌గౌడ, అక్కమహాదేవి, నరసింహనాయక్, శివణ్ణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రైతు కృషి సంరక్షణ సమితి నాయకులు

## పొత్తిళ్ల బిడ్డకు అరుదైన శస్త్రచికిత్స

**బెళగావి:** హుక్కేరి తాలూకా బెల్లద బాగేవాడి గ్రామానికి చెందిన రైతు మహిళ వివాహమైన 14 ఏళ్లకు గర్భిణి అయింది. కేవలం 32 వారాల్లోనే ఒకటిన్నర కిలోల తూకంతో మగబిడ్డకు జన్మనిచ్చింది. బిడ్డకు ప్లేట్‌లెట్లు తక్కువగా ఉండడం, రక్తం గడ్డకట్టే అంశంలో సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. దీన్ని వైద్య పరిభాషలో 'జెయింట్ సిస్టిక్ మెకోనియమ్ పెరిటోనిటిస్'గా వ్యవహరిస్తారు. చికిత్స కోసం డాక్టర్ ప్రభాకర్ కోరే ఆసుపత్రి-వైద్య పరిశోధన కేంద్రానికి తీసుకువచ్చారు. బాలల చికిత్స వైద్యుడు డాక్టర్ సంతోశ్ కురబేట్ నేతృత్వంలోని వైద్యులు నవజాత శిశువుకు ఎండోట్రాకియల్ ఇంట్యూబేషన్ చేసి, ప్లేట్‌లెట్లు, ప్లాస్మాతో రక్తాన్ని అందించారు. జెజునల్ అట్రెసియా విధానంలో మూడు గంటలు శస్త్రచికిత్స నిర్వహించారు. ఏడు రోజుల అనంతరం పూర్తిగా కోలుకున్న బిడ్డను బాలింతకు అప్పగించారు. వైద్యులు రామచంద్ర భట్, వినాయక జన్ను, బృందా కవి, రాజేశ్ పవార్ తదితరులు శస్త్రచికిత్సకు సహకారాన్ని అందించారు.

తల్లీ బిడ్డలతో వైద్యులు, వైద్యేతర సిబ్బంది

## అక్క కోసం న్యాయపీఠం!

**హాసన, న్యూస్‌టుడే :** చెన్నరాయపట్టణ తాలూకా మాళేనహళ్లికి చెందిన యువ న్యాయవాది మణికంఠ (28) న్యాయమూర్తిగా ఎంపికయ్యారు. పేద కుటుంబంలో జన్మించిన ఆయన స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసాన్ని ప్రారంభించి, చెన్నరాయపట్టణలో హైస్కూలు, డిగ్రీ పూర్తి చేశారు. హాసనలోని ఎం.కృష్ణ కళాశాలలో న్యాయవాద విద్యను పూర్తి చేసి సీనియరు న్యాయవాది కేఎన్ సుందర్‌రాజ్ వద్ద జూనియర్‌గా రెండేళ్లు సేవలందించారు. ఆపై రెండేళ్ల నుంచి సొంతంగా కార్యాలయాన్ని ప్రారంభించారు. తన అక్క అనారోగ్యంతో కన్నుమూసే సమయంలో న్యాయమూర్తి కావాలని సూచించడంతో ఒకసారి పరీక్ష రాసి విఫలమయ్యారు. రెండోసారి పరీక్ష రాసి సివిల్ కోర్టుకు న్యాయమూర్తిగా ఎంపికయ్యారు. న్యాయమూర్తిగా ఎంపికైన మణికంఠకు స్థానికులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు అభినందనలు చెప్పారు.

# ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

**మాన్వి,న్యూస్‌టుడే:** నుగుడోణి హోసూరు క్యాంపులో నూతనంగా నిర్మించిన కోదండరామాలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ క్యాంపుల నుంచే కాకుండా పక్క జిల్లాల క్యాంపులు, ఆంధ్ర, తెలంగాణ నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విగ్రహప్రతిష్ఠ పూజల్లో పాల్గొన్నారు. క్యాంపునకు చెందిన చిలుకూరి రవికుమార్ వెంకటలక్ష్మీ, సి.హెచ్.ఆదినారాయణ విజయలక్ష్మీ, టి.సత్యనారాయణ నాగమణి, వీరరాజు మణిరత్నం, ఎం.శ్రీనివాస్ రమాదేవి, బి.శ్రీనివాస్ శిరీష, నాగేశ్ భాగ్యలక్ష్మీ, అశోక్ గీతా దంపతులు పీటలపై కూర్చున్నారు. యాగశాల్లో హోమ పూజలు చేశారు. భక్తులు, బంధుమిత్రుల రాకతో క్యాంపులో పండగ వాతావరణం నెలకొంది. రాష్ట్రచిన్న నీటిపారుదల శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి ఎన్.ఎస్.బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్, మాజీ ఎమ్మెల్యే గంగాధర్ నాయక్, వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాయచూరు సత్కార్య సేవా సమితి నిర్వాకులు జి.రఘురామశర్మ సాన్నిధ్యంలో 11 మంది వేదపండితులు ధార్మిక కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. హాజరైన భక్తులు, ప్రజలకు శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నసంతర్పణ నిర్వహించారు. చిలుకూరి ప్రవీణ్‌కుమార్, నెక్కంటి ప్రవీణ్, సి.హెచ్.ఉదయ్‌కుమార్, ఎన్.సత్యనారాయణ, ఎన్.పోషిబాబు సేవా కార్యక్రమాల్ని పర్యవేక్షించారు.

యాగశాలలో హోమాలు చేస్తున్న దంపతులు

## ప్రియుడి కోసం.. చోరీలకు తెగింపు

**బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే :** తన ప్రియుడు చేసిన అప్పులను తీర్చేందుకు చివరికి ఆ ప్రేమికురాలు దుస్సాహసానికి సిద్ధమైంది. చోరీలకు పాల్పడటం మొదలు పెట్టింది. తాను పని చేస్తున్న ఇంట్లో దొంగతనం చేసిన ప్రమీల (42)ను హెణ్ణూరు ఠాణా పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఆమె నుంచి నగలు స్వాధీనం చేసుకొన్నారు. ఆభరణాలు విక్రయించుకున్న ప్రియుడు సుధాకర్ కోసం గాలింపు చేపట్టారు. వివాహమైన అనంతరం ఇద్దరు బిడ్డలు పుట్టాక భర్తతో ఆమెకు వివాదాలు తలెత్తాయి. ఈ క్రమంలోనే ప్రమీల తన భర్తకు విడాకులు ఇచ్చింది. బొమ్మనహళ్లిలో ఒక దుస్తుల పరిశ్రమలో పని చేస్తున్న సమయంలో సుధాకర్‌తో మొదలైన పరిచయం వివాహేతర సంబంధంగా మారింది. అదనంగా ఇళ్లలో పనిచేసేది. బాబూసాపాళ్యలో తాను పని చేస్తున్న ఇంట్లో ఆమె రూ.3.4 లక్షల విలువైన ఆభరణాలను దొంగిలించి సుధాకర్‌కు ఇచ్చింది. ఇంటి యజమాని ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి నిందితురాలిని అరెస్టు చేశారు.


## స్నపన తిరుమంజనాభిషేకము మరియు పుష్పయాగము

తేది 21-02-2026 శనివారం

గోధూళిక సమయము నందు అనగా సాయంత్రం 5.30 ని॥లకు
శ్రీదేవి, భూదేవి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి వారికి
తిరుమంజనాభిషేకము మరియు పుష్పయాగము
దాస సాహిత్య ప్రాజెక్ట్ విశేషాధికారి
శ్రీమాన్ పగడాల ఆనంద తీర్థాచార్యులు వారి ఆధ్వర్యములో
నయనానందకరముగా జరుగును.

కార్యక్రమము జరుగు స్థలము
విద్యానగర్, 5వ క్రాస్, బళ్ళారి

అన్నదానం కార్యక్రమం
రాత్రి 8.30 ని॥లకు

కార్యనిర్వాహకులు
శ్రీ అభయ ఆంజనేయస్వామి సేవా (ట్రస్ట్) మరియు
శ్రీమతి వెల్లంకి యశోధ, దాస సాహిత్య ప్రాజెక్ట్ సభ్యులు


## 22న ప్రేరణ ప్రశస్తుల ప్రదానం

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ విజయరాజేంద్ర

**రాయచూరు,(మాన్వి):** జిల్లా కన్నడ సాహిత్య పరిషత్, రాయచూరు తాలూకా కన్నడ సాహిత్య పరిషత్, విమలాబాయి భగత్ నిజమకారి ప్రతిష్ఠాన ఆధ్వర్యంలో దత్తి ఉపన్యాసం, ప్రేరణ ప్రశస్తుల ప్రదానం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు తాలూకా కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ బి.విజయ రాజేంద్ర తెలిపారు. స్థానిక పత్రికా భవనంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కన్నడ భవనంలో సాయంత్రం 5గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కన్నడ-తెలుగు భాషా సంస్కృతి బాంధవ్యం అనే అంశంపై నృపతుంగ కళాశాల మాజీ ప్రొఫెసర్ గోనవార కిషన్‌రావు ఉపన్యసిస్తారని తెలిపారు. కార్యక్రమానికి పరిషత్ జిల్లాధ్యక్షుడు రంగణ్ణ పాటిల్ అళ్లుండి అధ్యక్షత వహిస్తారు. ఆదాయ పన్నుల శాఖ అధికారిణి టి.సుజాతకు ప్రేరణ ప్రశస్తిని అందించనున్నట్లు చెప్పారు. కసాప సభ్యులు, మాజీ అధ్యక్షులు, సాహితీవేత్తలు, రచయితలు పాల్గొంటారన్నారు. సమావేశంలో వెంకటరావ్ కులకర్ణి, భగత్ రాజ్, అశోక్ జైన్, మహంతేశ్, బషీర్ అహ్మద్, ప్రతిభాగోనాళ్, దేవేంద్రమ్మ పాల్గొన్నారు.

## తాగునీటి పనుల నత్తనడకపై ఎంపీ ఆగ్రహం

**లింగసుగూరు,(మాన్వి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న తాగునీటి యోజనలు నత్తనడకన సాగడం పట్ల లోక్‌సభ సభ్యుడు జి.కుమార్‌నాయక్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తాలూకాలోని చిత్తాపూర్, నవలి, సజ్జలజగుడ్డ గ్రామాల వద్ద కొనసాగుతున్న నీటి పథకాల పనుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.2200 కోట్లతో ప్రారంభించిన నీటి యోజనలు 2025 లోపు పూర్తి కావాల్సి ఉండగా పనులు మందగతిన సాగటంపై ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని 860 గ్రామాలకు చెందిన 20 లక్షల మంది ప్రజల నీటి దాహార్తి తీర్చటానికి చేపట్టిన యోజనను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన సూచించారు. రోజూ 1.60 కోట్ల లీటర్ల నీటి సరఫరా సామర్థ్యంగల పథకాన్ని త్వరగా పూర్తి చేసి నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న గ్రామాల సమస్యల్ని పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా జలధార, జె.జె.ఎం శాఖల అధికారులు, స్థానిక కాంగ్రెస్ ప్రముఖులు పాల్గొన్నారు.

జలధార పనుల్ని పరిశీలిస్తున్న లోక్‌సభ సభ్యుడు కుమార్‌నాయక్

## విద్యార్థులూ.. వ్యసనాలకు బలికావొద్దు

**సిరివార,(మాన్వి):** విద్యార్థులు దురలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలని సింధనూరు విభాగం డీఎస్పీ చంద్రశేఖర్ నాయక్ సూచించారు. స్థానిక ప్రభుత్వ ఫస్ట్ గ్రేడ్ పదవీ కళాశాల్లో జిల్లా పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల వినియోగం నిషేధ అంశంపై ఏర్పాటు చేసిన జాగృతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాత్కాలిక ఆనందం కోసం బంగారు జీవితాన్ని బలిచేసుకోవద్దని హితవుపలికారు. మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా చట్టప్రకారం నేరమని ఇందుకు కఠిన శిక్షలుంటాయని వివరించారు. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంత కోరాపూర్ మాట్లాడారు. అధ్యాపకులు వినయ్‌శంకర్, సుభాన్, రాజశేఖర్, మౌనేశ్, సంతోష్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ చంద్రశేఖర్ నాయక్

## ట్రాఫిక్ కేంద్రానికి అతిథి!

**బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే :** బెంగళూరులోని ట్రాఫిక్ నిర్వహణ కేంద్రాన్ని నెదర్లాండ్స్ ప్రధాని డిక్‌స్కూఫ్ శుక్రవారం సందర్శించారు. నగరంలోని ఆయా కూడళ్లలోని ట్రాఫిక్ నిర్వహణను భారీ తెరపై వీక్షించారు. పోలీసులు వినియోగిస్తున్న ఏఐ కెమెరాలు, రియల్ టైమ్ ట్రాఫిక్ మానిటరింగ్, అడ్వాన్స్‌డ్ సిగ్నల్ వ్యవస్థలు, అస్త్రం యాప్, బి-ట్రాక్ వ్యవస్థ తదితరాలను పోలీసు డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎంఏ సలీం, నగర కొత్వాలు సీమంత్ కుమార్ సింగ్ ఆయనకు వివరించారు. నగరంలో ఆయా ప్రాంతాల్లో వాహన రద్దీని గుర్తించేందుకు వినియోగిస్తున్న సాంకేతికతపై ఆయన వివరాలు పొందారు.

ట్రాఫిక్ నిర్వహణ కేంద్రంలో పోలీస్ ఉన్నతాధికారులతో డిక్‌స్కూఫ్

## పెరోల్‌పై వచ్చి పోలీస్ వేషంలో చోరీ

**బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే :** బ్యాడరహళ్లిలోని హొంబాళే గౌడ నివాసానికి పోలీసుల సమవస్త్రంలో వచ్చి దోపిడీకి పాల్పడిన నిందితుల్లో ఒకడు కారాగారం నుంచి పెరోల్‌పై బయటకు వచ్చిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. తాము యలహంక ఠాణా పోలీసులమని చెప్పి ఫిబ్రవరి 16న ఇంట్లోకి ప్రవేశించి తుపాకీ, చాకు చూపించి, రూ.20 లక్షల నగదు, అర కిలో బంగారాన్ని నిందితులు దోచుకుని పరారయ్యారు. హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్న ఒక నిందితునికి ఫిబ్రవరి 9 నుంచి మార్చి 9 వరకు పెరోల్ లభించింది. దోపిడీ అనంతరం పెరోల్ అవధి ఉన్నప్పటికీ ఫిబ్రవరి 17న కారాగారానికి వెళ్లి లొంగిపోయాడు. అతన్ని బాడీ వారెంటుపై అదుపులోనికి తీసుకుని విచారించేందుకు బ్యాడరహళ్లి ఠాణా పోలీసులు చర్యలు చేపట్టారు.

| తుంగభద్ర జలాశయం నీటిమట్టం | | |
| --- | --- | --- |
| పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు | | |
| 20-02-2026 (ఉ॥ 8 గంటలకు) | ప్రస్తుతం | గత సంవత్సరం |
| నీటిమట్టం (అడుగుల్లో) | 1601.95 | 1610.66 |
| ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో) | 000 | 000 |
| అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో) | 402 | 9,043 |
| నీటి నిల్వ (టి.ఎం.సి) | 24.143 | 38.889 |
| గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) | వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు | |

జయంత్యుత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కిడిగణయ్యస్వామి

## సంస్కారాన్ని మించిన విద్య లేదు

**మాన్వి,న్యూస్‌టుడే:** సంస్కారాన్ని మించిన విద్యలేదని, పిల్లలకు సంస్కారాన్ని నేర్పాలని ఓం మండలి శివశక్తి అవతార్ సేవా సమితి సంచాలకులు అక్కమ్మక్క, మంజునాథ్ పేర్కొన్నారు. సమితి మందిరంలో నిర్వహించిన 90వ శివ జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చరవాణుల అతివినియోగం కారణంగా మానసిక స్థితి మారుతుందన్నారు. దీనికి బానిసలుగా మారిన వారు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని అక్కమ్మక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఓంకారం, త్రయంబక మంత్రాలు రోజూ జపించటం వల్ల అనేక ప్రయోజనాలున్నాయని ముఖ్యంగా మానసిక ప్రశాంతత నెలకొంటుందన్నారు. ఆధ్యాత్మిక శిక్షణ, సత్సంగం, సంస్కారం ప్రధాన ఉద్దేశాలతో ఓం మండలి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమాన్ని కిడిగణయ్య స్వామి ప్రారంభించి మాట్లాడారు. ఎం.ఎస్.హిరేమఠ, ఓం మండలి సభ్యులు పాల్గొన్నారు.


## ద్వితీయ వర్ధంతి

కీ॥శే॥ శ్రీ తమ్మినీడి తాతారావు గారు
ముద్దటనూరు గ్రామం, సిరుగుప్ప తాలూకా, బళ్లారి జిల్లా.
మరణం: 21-2-2024

మా జీవితాలకు బంగారు బాటలు వేసిన మీరు మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసుకొని మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీరు మమ్ములను దుఃఖసాగరములో ముంచి దైవ సన్నిధికి చేరిన మీ జ్ఞాపకాలు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ..

కుమారులు - కోడళ్లు
తమ్మినీడి శ్రీనివాస్ - రామలక్ష్మి
తమ్మినీడి సూరిబాబు - లీలాకుమారి

కూతురు : వై.పద్మ
అల్లుడు : వై.వెంకటేశులు

మనుమళ్లు: టి.రాజేష్, టి.రఘుదినేష్, టి.సాయిదినేష్, వై.రామకృష్ణ
మనుమరాలు: ఆర్.పుష్పప్రణీత
మనుమడు: ఆర్.హేమంత్‌కుమార్
మనుమరాలు: టి.సుష్మాంజలి

ముద్దటనూరు గ్రామం, సిరుగుప్ప తా॥, బళ్ళారి జిల్లా.
సెల్: 9448968555, 8105175933


(c) eenadu

# శనగ వ్యాపారుల బాజ బాదుడు

హాలహర్వి, న్యూస్‌టుడే: రైతుల అవసరాలను వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. హాలహర్వి మండలంలో రబీలో ప్రధాన పంటగా పప్పు శనగ సాగు చేశారు. ఈ ఏడాది ఆశాజనకంగా దిగుబడులు వచ్చాయి. వ్యాపారుల రూపంలో నష్టాలు తప్పడం లేదు.

- ఈనెల మొదటి వారం నుంచే మార్కెట్‌కు శనగ దిగుబడులు అమ్మకానికి వస్తున్నాయి. మరికొన్ని చోట్ల పంట నూర్పిళ్లు జరుగుతున్నాయి.
- మార్కెట్‌లో పప్పు శనగ క్వింటాలు రూ.5,500 నుంచి రూ.5,700 వరకు పలుకుతోంది. వ్యాపారులు రూ.5,300 నుంచి రూ.5,500 వరకు కొనుగోలు చేస్తున్నారు.
- వ్యాపారులు మాయాజాలం చూపుతున్నారు. పప్పు శనగను జల్లెడ వేస్తే క్వింటాలుకు రెండు కిలోల చొప్పున బాజ పేరుతో అదనంగా తీసుకుంటున్నారు. జల్లెడ వేయకపోతే మూడు కిలోల చొప్పున తీసుకుంటున్నారు. మరికొందరు రైతుల అవసరాలు దృష్టిలో పెట్టుకొని అదనంగా మరో అరకిలో తీసుకుంటున్నారు.
- పంట చేతికొచ్చి నెల రోజులవుతున్నా.. నేటికీ ప్రభుత్వం కొనుగోలు చర్యలు చేపట్టలేదు. పంట నమోదు కార్యక్రమం ఇంకా కొనసాగుతూనే ఉంది.

### అలసత్వంగా కొనుగోలు కేంద్రాలు

- నాఫెడ్ ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ నోడల్ ఏజెన్సీ ద్వారా జిల్లాలో మద్దతు ధరకు శనగలు సేకరించాలని జిల్లా అధికారులు నిర్ణయించారు. ఈనెల 23 నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు అధికారులు ప్రకటించారు.
- కేంద్రం ప్రకటించిన మద్దతు ధర క్వింటా రూ.5,875 కాగా.. జిల్లాలో 12,800 టన్నుల శనగలను సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించారు. రైతులు తమ సమీపంలోని రైతు సేవాకేంద్రాలను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.
- జిల్లాలో మండలానికి ఒకటి చొప్పున 25 మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెబుతున్నారు.

## నేటి నుంచి ప్రత్యేక ఆధార్ శిబిరం

కర్నూలు వి.క్యాంపస్, న్యూస్‌టుడే: కర్నూలు డివిజన్ పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో మాధవనగర్‌లోని నారాయణ ఈ టెక్నో పాఠశాలలో ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు కర్నూలు డివిజన్ పోస్టల్ శాఖ ప్రధాన పర్యవేక్షకులు జనార్దన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ శిబిరం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు.



## ఆదర్శ బడిలో ప్రవేశాలు

ఆదర్శ పాఠశాలల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 36 మోడల్(ఆదర్శ) పాఠశాలలు ఉన్నాయి. బాలికలకు వసతి గృహాలు ఉండటం.. ఆంగ్ల మాధ్యమంలో పాఠాలు చెబుతుండటంతో విద్యార్థులు చేరడానికి ఆసక్తి కనబరుస్తారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో చేరడానికి ఈనెల 24 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో పాఠశాలలో వంద సీట్లు ఉంటాయి. ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. దరఖాస్తులు చేసుకోవడానికి మార్చి 31వ తేదీ వరకు గడువు విధించారు. పరీక్షా రుసుము ఓసీ, బీసీలకు రూ.200, ఎస్సీ, ఎస్టీలకు రూ.125 చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తుదారులు ఏప్రిల్ 12న నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది. వంద ప్రశ్నలు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతిభ చాటిన విద్యార్థులను ఎంపిక చేస్తారు. మెరిట్ జాబితాను అదే నెల 27న ప్రకటిస్తారు. www.csw.ap.gov.in లేదా www.apms.ap.gov.in వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు ఉంటాయి. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

## తొమ్మిదిలోనే పది పాఠాలు

ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ముందుగానే పదో తరగతి పాఠాలు బోధించాలని 'కూటమి' ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం బ్రిడ్జి కోర్సును ప్రవేశపెట్టారు. మార్చి 16వ తేదీ నుంచి నెలరోజుల పాటు ప్రత్యేక పాఠాలు చెప్పనున్నారు. పదోతరగతి సిలబస్‌లోని బేసిక్స్, ప్రధానాంశాలు, గ్రామర్, ప్రాథమిక శాస్త్ర భావనలు, పరీక్షా విధానం, మాదిరి ప్రశ్నపత్రాలతో అవగాహన కల్పించనున్నారు. దీంతో పదోతరగతిలో చేరుకునే సరికి విద్యార్థులకు సంపూర్ణ అవగాహన వస్తుంది. వేసవి సెలవుల్లో విద్యార్థులు పదో తరగతిలో పాఠాలపై దృష్టి సారించేందుకు అవకాశం ఏర్పడనుంది. పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునేందుకు పునాది పడుతుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, డోన్ పట్టణం, నంద్యాల విద్య

| జిల్లా | ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు | 9వ తరగతి విద్యార్థులు |
|---|---|---|
| కర్నూలు | 410 | 28,828 |
| నంద్యాల | 327 | 10,200 |

# దోచారు.. పొట్టునిండా దాచారు

మార్కెట్ యార్డు అక్రమాలకు అడ్డాగా మారింది. కొందరు కార్మికులు, కమీషన్ ఏజెంట్ల దుకాణాల్లో పని చేసే గుమస్తాలు, బయట నుంచి దళారులు.. ఇలా అందరూ కలిసి అనధికారిక వ్యాపారులుగా అవతారమెత్తారు. వాము పొట్టును రైతుల నుంచి నేరుగా కొంత, బయట నుంచి మరికొంత కొనుగోలు చేస్తున్నారు. సరకంతా కమీషన్ ఏజెంట్ల దుకాణాలు, జంబోషెడ్డు, కూరగాయల మార్కెట్, కందుల షెడ్డు తదితర ప్రాంతాల్లో నిల్వ చేసుకుంటున్నారు. కొనుగోలు చేసిన ఉత్పత్తులను వ్యాపారులు తమ గోదాములకు తరలించకుండా ఏడాది పొడవునా షెడ్లలోనే నిల్వ ఉంచి శుద్ధి(ప్రాసెసింగ్) చేసుకొంటున్నారు. రైతులు యార్డుకు తెచ్చిన దిగుబడులు షెడ్లలో నిల్వ చేసుకోలేని పరిస్థితి నెలకొంది. – న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్




కూరగాయల మార్కెట్ పక్కన, కందుల షెడ్డు, ఉల్లి షెడ్ల మధ్యలో నిల్వ ఉంచిన వాము పొట్టు సంచులు

గ్రేడింగ్ కోసం వాముపొట్టును తూర్పార పడుతూ...

### మార్కెట్ ఆదాయానికి గండి

- కొనుగోలు చేసిన సరకును ఎప్పటికప్పుడు బయటకు తరలించాలి. మార్కెట్‌లో నిల్వ చేసుకొని గ్రేడింగ్ చేసుకోవడం చట్ట విరుద్ధం. రైతు సరకు అయితేనే గ్రేడింగ్ చేసుకునే అవకాశముంది. కానీ వ్యాపారుల నుంచి అనధికార వసూళ్లు చేయడంతో నిబంధనలను పక్కన పెట్టి గ్రేడింగ్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు.
- విపణిలో ఒక్కో కూలీకి రోజుకు రూ.500 చెల్లిస్తూ వామును గ్రేడింగ్ చేయిస్తున్నారు. అనంతరం సరకును వాము వ్యాపారికి క్వింటా రూ.7 వేల నుంచి రూ.15 వేల వరకు విక్రయించి లాభాలు ఆర్జిస్తున్నారు. కొనుగోలు చేసిన వ్యాపారులు జీరో వ్యాపారం చేసి మార్కెట్ కమిటీకి సెస్సు చెల్లించడం లేదన్న విమర్శలున్నాయి.

### 1,440 క్వింటాళ్ల సేకరణ

కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాలతోపాటు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి రైతులు వాము, వాము పొట్టును తీసుకొస్తుంటారు. ఈ ఏడాది జనవరిలో 18 నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఈ నెల 20వ తేదీ వరకు 1,440 క్వింటాళ్ల వాము పొట్టు ఈ-నామ్ ద్వారా సేకరించారు. ఈ లెక్కన మార్కెట్‌లో 4 వేల నుంచి 6 వేల లోపు సంచులు నిల్వ ఉండాలి. యార్డు ఆవరణలో పరిశీలిస్తే సుమారు 50 వేల సంచులు ఉన్నాయి. వాటిలో 12,500 క్వింటాళ్లకు పైగా వాము పొట్టు ఉన్నట్లు అంచనా.

### ఏడాది పొడవునా నిల్వలు

- వాము సీజన్‌కు సంబంధించి జనవరి నుంచి ఏప్రిల్, మే వరకు మార్కెట్‌లో వాము పొట్టు నిల్వ చేసుకొనేందుకు అద్దెలు నిర్ణయించారు. ఒక్కో వాము పొట్టు వ్యాపారి నుంచి తక్కువ పరిమాణంలో నిల్వ ఉంచుకుంటే రూ.15 వేలు, మోస్తరైతే రూ.20 వేలు, ఎక్కువ నిల్వలకు రూ.30 వేలుగా నిర్ణయించారు.
- వాస్తవానికి పరిశీలిస్తే ఏకంగా 50 మంది వాము పొట్టు అక్రమ వ్యాపారం చేస్తున్నారు. సుమారు రూ.10 లక్షల వరకు మార్కెట్ కమిటీ వారికి చెల్లించి నిల్వ చేసుకుంటున్నట్లు వాము పొట్టు వ్యాపారులు చెబుతున్నారు.
- మరోవైపు మార్కెట్ కమిటీ వారు ఎలాంటి రసీదులు ఇవ్వడం లేదన్న విమర్శలున్నాయి. అనధికారిక వసూళ్లు కావడంతో వ్యాపారులకు రసీదులు అడిగే ధైర్యం లేదు. ఎవరైనా అడిగితే బయటకు పంపేస్తారు. కాగా వసూలు చేసిన సొమ్ములో రూ.లక్ష నుంచి రూ.2 లక్షలు ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం లేదన్న విమర్శలున్నాయి.

## నేత్రపర్వం.. సెల్వర్‌కూత్తు ఉత్సవం

ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభయ్యాయి. సెల్వర్ కూత్తు ఉత్సవంలో భాగంగా నిత్య ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి పల్లకిపై ఊరేగించారు. శనివారం దిగువ అహోబిలంలో సెల్వర్‌కూత్తు ఉత్సవం నిర్వహించనున్నారు. మఠం పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

## ఆదారానికి అండ

మగ్గం నేస్తున్న చేనేత కార్మికులు

చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు మరింత భరోసా కల్పించేందుకు 'కూటమి' ప్రభుత్వం ముందుకొచ్చింది. కాలానికి అనుగుణంగా మగ్గాలకు సాంకేతిక నైపుణ్యాన్ని జోడించేలా ప్రభుత్వం 90 శాతం రాయితీతో పరికరాలు ఇవ్వాలని నిర్ణయించింది.

- క్లస్టర్ డెవలప్‌మెంట్ కింద ఆదోని, ఎమ్మిగనూరు ప్రాంతాల నుంచి 484 మందిని ఎంపిక చేసే ప్రక్రియ చేపట్టారు. వీరికి రూ.78.24 లక్షలు కేటాయించారు. ఆ నిధులతో రాయితీ కింద ప్రభుత్వం పరికరాలు ఇవ్వనుంది.
- నేషనల్ హ్యాండ్‌లూమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎన్‌హెచ్‌డీపీ) పథకం ద్వారా ఖరీదైన పరికరాలు అందిస్తారు. చేనేత కార్మికుడు 10 శాతం చెల్లిస్తే 90 శాతం ప్రభుత్వమే భరిస్తుంది. రూ.3 లక్షల విలువ చేసే ఎలక్ట్రానిక్స్ జకాడ్లు, శారీరక శ్రమ తగ్గించే లిఫ్టింగ్ డివైజ్‌లు, వేగంగా కండెలు చుట్టే డబ్బా వైండింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు ఇస్తారు.
- మగ్గానికి నేసే చీరలకు కావలసిన వస్తువుల కొనుగోలుకు పెట్టుబడి నిమిత్తం అవసరమైతే బ్యాంకులే తక్కువ వడ్డీకి రుణాలిస్తాయి. 6 శాతం వడ్డీతో బ్యాంకులు ఈ రుణాలు చేనేతలకు అందిస్తాయి. తీసుకున్న రుణంలో (ఇంట్రెస్ట్ సబ్‌వెన్షన్) 20 శాతం.. గరిష్ఠంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు మార్జిన్ మనీ రూపంలో రాయితీ లభిస్తుంది.
- త్రిఫ్ట్ పథకం కింద ఉమ్మడి జిల్లాలో ఈ పథకం కింద 161 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి మొత్తం రూ.18.08 లక్షలు మంజూరు చేసింది. అందులో రూ.9.92 లక్షలు జమయ్యాయి. వీరు కాక ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 251 మంది (సొసైటీ కింద ఉన్న గద్వాల పట్టుచీర మగ్గందారులు) లబ్ధి పొందుతున్నారు. సొసైటీల కింద ఉండే చేనేత కార్మికులు ఒక్కొక్కరికి అదనంగా వేతనంలో 15 శాతం మంజూరవుతాయని జౌళి శాఖ అధికారి నాగరాజురావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

## బడిబాట ఆదర్శం

ఎమ్మిగనూరు పట్టణంలో మాచాని సోమప్ప బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నారు. ఇక్కడ 3,500 మంది విద్యార్థినులు చదువుకొంటున్నారు. ఇందులో చాలా మంది వసతి గృహాల్లో ఉంటున్నారు. ఉదయం, సాయంత్రం ఇలా వరుస క్రమంలోనే వెళ్తుంటారు.. వీరి క్రమశిక్షణ చూసి రోడ్డు దాటుతున్న క్రమంలో వాహనదారులూ ఆగిపోతారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

## రాఘవుడికి నృత్య నీరాజనం

మంత్రాలయం రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూడో రోజైన శుక్రవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. బెంగళూరుకు చెందిన కళాకారులు సంప్రదాయ నృత్యంతో వీక్షకులను అలరింపజేశారు. డాక్టర్ పద్మిని దాసవాణి నృత్యంతో అలరించారు.

– న్యూస్‌టుడే, మంత్రాలయం గ్రామీణం

# నాడు-నేడు.. అక్రమాలు చూడు

- అవసరానికి మించి సామగ్రి కొనుగోలు
- గత సర్కారు హయాంలో దందా

నాడు-నేడు అంటూ గత వైకాపా సర్కారు ఆర్భాటం చేసింది.. కార్పొరేట్ విద్యనందిస్తామని ఆ పార్టీ నేతలు నానా హంగామా చేశారు.. ఆ ముసుగులో పనులు ప్రారంభంకాక ముందే పెద్ద ఎత్తున సామగ్రి కొనుగోలు చేసి రూ.కోట్లు వెనకేసు'కొన్నారు'.. పనులు చేయకుండా ఇసుకను అమ్మేశారు.. సిమెంటు సంచుల్లో గడ్డకట్టుకు పోయింది.. స్టీలు(ఇనుము) కొంత తుప్పుపట్టి పోతుండగా మిగిలింది సొంత అవసరాలకు వినియోగించారు. మరుగుదొడ్లలో వేసేందుకు తీసుకొచ్చిన టైల్స్ తదితర సామగ్రితో పాటు విద్యుత్తు ఉపకరణాలు పాఠశాలల్లో మూలనపడ్డాయి. చాలా చోట్ల అవి దెబ్బ తిని పనికిరాకుండా పోయాయి.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం, బనగానపల్లి గ్రామీణం, ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరులోని మాచాని సోమప్ప బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం స్టీలు(ఇనుము) సరఫరా చేశారు. పాఠశాల ఆవరణలో మూడేళ్లుగా ఇది ఎండకు, వానకు నాని పనికి రాకుండా తుప్పు పట్టిపోతోంది.

- అప్పట్లో టన్ను ఇనుము ధర రూ.60 వేల వరకు ఉండేది. రాష్ట్ర స్థాయిలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం టన్ను రూ.63 వేల నుంచి రూ.65 వేల ధరపై సరఫరా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. అవసరం లేకపోయిన గుత్తేదారుడు వేల టన్నుల

### స్టీలు ఎత్తుకెళ్లారు

ఇనుము ఉమ్మడి జిల్లాలోని పలు పాఠశాలలకు సరఫరా చేశారు.

- విద్యాశాఖ వద్ద ఉన్న సమాచారం ప్రకారం రూ.10 కోట్ల విలువ చేసే ఇనుము ప్రస్తుతం వివిధ పాఠశాలల్లో వృథాగా ఉంది. ప్రతి మండలంలో 100 టన్నుల వరకు ఉంది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అంతకన్నా ఎక్కువగానే ఉంటుంది. కొన్ని చోట్ల తుప్పు పట్టి సగం ఇనుము పనికిరాని స్థితికి చేరుకుంది. పర్యవేక్షణ లేక చాలా చోట్ల 'దారి' తప్పిందన్న అనుమానాలు ఉన్నాయి.

### 1827 బడులు.. రూ.789 కోట్లు

- గత వైకాపా ప్రభుత్వ హయాంలో 1827 పాఠశాలలను నాడు నేడు కింద ఎంపిక చేశారు. నిర్మాణ బాధ్యతలు తల్లిదండ్రుల కమిటీకి అప్పగించారు. వైకాపాకు చెందిన కొందరు పాఠశాలల ప్రమేయం, తల్లిదండ్రుల కమిటీ సూచనలు లేకుండానే ఇనుము, ఇతర సామగ్రి అవసరానికి మించి సరఫరా చేశారు. నిర్మాణానికి నిధులు విడుదల చేయకుండానే సామగ్రిని పెద్ద ఎత్తున తీసుకుని వచ్చి పాఠశాలలో పడేశారు.

| అంశం | కర్నూలు | నంద్యాల |
|---|---|---|
| పాఠశాలలు | 974 | 853 |
| నిధులు(రూ.కోట్లు) | 425.94 | 363.10 |
| అదనపు గదులు | 457 | 353 |
| ప్రహరీలు | 367 | 275 |
| మరుగుదొడ్లు | 250 | 225 |

- కర్నూలు జిల్లాలో మూడేళ్ల కిందట పెద్ద ఎత్తున రంగు డబ్బాలు సరఫరా చేశారు. రంగులు డబ్బాల్లో గడ్డకట్టడంతో ఉపయోగం లేకుండా పోయింది. విషయం బయటకు రావడంతో అధికారులు గుట్టుచప్పుడు కాకుండా తరలించారు.

## డిజిటల్ బిల్లుకు మరకలు

- విద్యుత్తు వినియోగదారుల అవస్థలు

డిజిటల్ చెల్లింపులు విస్తృతం చేయాలన్న ఉద్దేశంతో విద్యుత్తు శాఖ తీసుకొచ్చిన ప్రక్రియ అస్తవ్యస్తంగా మారింది. ఉమ్మడి జిల్లాలో ఆరునెలల కిందట డిజిటల్ చెల్లింపుల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ముందుగా పట్టణాల్లో ప్రారంభించారు.. అక్కడ విజయవంతం కావడంతో ప్రస్తుతం మండల కేంద్రాలు, గ్రామాలకు విస్తరించారు.

| | |
|---|---|
| విద్యుత్తు కనెక్షన్లు | 11.05 లక్షలు |
| డిజిటల్ చెల్లింపులు | రూ. 5 లక్షలు |
| బిల్లులు ఇచ్చే సిబ్బంది | 520 |

- నెలనెలా మీటరు రీడింగ్ చూసి సిబ్బంది తన చరవాణిలో ప్రత్యేక యాప్ ద్వారా బిల్లు నమోదు చేస్తారు. వెంటనే ప్రింట్ రూపంలో పత్రం ఇస్తారు. అందులో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే డిజిటల్ విధానంలో బిల్లు చెల్లించొచ్చు. విద్యుత్తు బిల్లులు ఇచ్చే సిబ్బంది వద్ద పరికరాలు ఎప్పుడో కొనుగోలు చేసినవి. ముద్రణ సరిగా రావడం లేదు. పత్రం నల్లటి మరకలు, మడతలు పడి ఉంటుంది. దీంతో క్యూఆర్ కోడ్ స్కాన్ కావడం లేదని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
- బిల్లు తీసిన 14 రోజుల్లో చెల్లించకుంటే అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. గ్రామాల్లో 22వ తేదీ తర్వాత విద్యుత్తు లైన్‌మెన్లు, కాంట్రాక్టు కార్మికులు బిల్లులు వసూలు చేస్తున్నారు. ఆ నెలలో వచ్చిన బిల్లు మొత్తాన్ని వసూలు చేయాలని ఉన్నతాధికారులు లక్ష్యం నిర్దేశించారు.

– న్యూస్‌టుడే, పాణ్యం, కర్నూలు వెంకటరమణకాలనీ

## రంజాన్ వేళలు

| పట్టణం | ఇఫ్తార్ (శని) | సహేరీ (ఆది) |
|---|---|---|
| కర్నూలు | 6:28 | 5:18 |
| నంద్యాల | 6:25 | 5:18 |
| ఆదోని | 6:26 | 5:18 |
| ఆళ్లగడ్డ | 6:23 | 5:22 |
| బనగానపల్లి | 6:27 | 5:14 |

న్యూస్‌టుడే కర్నూలు పాతబస్తీ

## సౌర విద్యుత్తు సమస్యలా

ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని సోలార్ విద్యుత్తు వినియోగదారులు.. తమ సమస్యల పరిష్కారం కోసం టోల్‌ఫ్రీ నంబరు 1912కు ఫోన్ చేయొచ్చని ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి ఒక ప్రకటనలో తెలిపారు.

– న్యూస్‌టుడే, కర్నూలు వెంకటరమణ కాలనీ

# కట్టండి ఇల్లు.. పొందండి పన్ను మినహాయింపు

పట్టణంలో ఏళ్ల కిందట స్థలం కొనుగోలు చేసి.. ప్రస్తుతం వీఎల్‌టీ చేస్తున్న యజమానులకు 'కూటమి' ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఖాళీ స్థలంలో ఇంటి నిర్మాణం చేపడితే 50 శాతం పన్ను మినహాయింపు ఇవ్వాలని నిర్ణయించింది. పట్టణీకరణ పెరుగుతోంది.. విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం.. తదితర కారణాలతో పట్టణాల్లో స్థిరపడే వారి సంఖ్య పెరిగింది. ఎప్పటికైనా ఇల్లు నిర్మించుకోవాలన్న ఉద్దేశంతో చాలా మంది స్థలాలు కొనుగోలు చేస్తున్నారు. అక్కడ నిర్మాణాలు చేపట్టకుండా ఖాళీగా ఉంచుతున్నారు. వీటికి పుర అధికారులు పన్ను(వీఎల్‌టీ) విధిస్తున్నారు.

– న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

### 14,583 మందికి లబ్ధి

- ఉమ్మడి జిల్లాలో కర్నూలు నగరపాలక సంస్థతో పాటు పది పురపాలికల్లో 14,583 స్థలాలు పన్ను(వీఎల్‌టీ) పరిధిలో ఉన్నాయి. ఏడాదికి రూ.7.94 కోట్లు వసూలు అవుతోంది. వీఎల్‌టీ పరిధిలో ఉన్న స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేపడితే పన్ను రాయితీ ఇస్తే బాగుంటుందని పలువురు యజమానులు, స్థిరాస్తి వ్యాపార సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో 50 శాతం మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- నిర్మాణానికి అనుమతులు తీసుకున్నప్పటి నుంచి పూర్తిచేసేలోపు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ విలువ ఆధారంగా స్థలం విలువపై నగరపాలక సంస్థలో 0.5 శాతం, పురపాలక సంఘాల్లో 0.2 శాతం చొప్పున వీఎల్‌టీ విధించి పన్ను వసూలు చేస్తున్నారు. ఈ మొత్తాన్ని ప్రస్తుతం నిర్మాణ సమయంలో 50 శాతం తగ్గనుంది. అనుమతులు తీసుకున్న నాటి నుంచి ఐదు అంతస్తుల్లోపు నిర్మాణాలకు మూడేళ్లు, అంతకు మించి నిర్మించే నిర్మాణాలకు ఆరేళ్ల లోపు పూర్తి చేయాలి. ఇలాంటి వాటికే వీఎల్‌టీ మినహాయింపు వర్తిస్తుంది.

| పురపాలిక | ఖాళీ స్థలాలు | విధిస్తున్న పన్ను (రూ.కోట్లలో) |
|---|---|---|
| కర్నూలు | 5,366 | రూ. 6.48 |
| ఎమ్మిగనూరు | 1,261 | రూ. 0.21 |
| ఆదోని | 652 | రూ. 0.13 |
| గూడూరు | 337 | రూ. 0.03 |

### ఊపందుకోనున్న నిర్మాణ రంగం

- పన్ను మినహాయింపు కారణంగా పురపాలికల్లో నిర్మాణ రంగ పనులు ఊపందుకునే అవకాశం ఉంది. పట్టణాల్లో ఏటా 10-15 శాతం కొత్త నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రస్తుతం ఒక చదరపు అడుగు నిర్మాణ వ్యయం రూ.2 వేలు, అదే విలాసవంతమైతే రూ.3-4 వేల వరకు ఖర్చు అవుతుంది. సెంటు స్థలంలో ఇంటి నిర్మాణానికి రూ.6-7 లక్షలు అవుతుంది. మూడు సెంట్ల స్థలంలో రూ.25-28 లక్షలు ఖర్చు అవుతుంది. ఐదు అంతస్తుల లోపు అపార్ట్‌మెంట్‌కు కనీసం రూ.3-4 కోట్లు నిర్మాణ వ్యయం అవుతుంది. దీని వల్ల నిర్మాణ రంగంలో అనుబంధ వ్యాపారం పెరగడంతో పాటు కూలీలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడి, పురపాలికలకు కొత్త భవనాల ద్వారా ఆస్తి పన్ను రూపేణా ఆదాయం పెరుగుతుంది.

## దుమ్ములో దూరాల్సిందే

ఓర్వకల్లు మండలంలో కాల్వబుగ్గ వద్ద ఎన్‌హెచ్ 40పై పెద్దఎత్తున దుమ్ము లేస్తోంది. ఈ మార్గంలో టిప్పర్లు ఎర్రమట్టిని తరలిస్తున్నాయి. దీంతో మట్టి రోడ్డుపై పడటం.. వాహనాల రాకపోకలతో దుమ్ము లేస్తోంది. ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశముందని.. జాతీయ రహదారి నిర్వహణ అధికారులు స్పందించి వెంటనే దీనిని తొలగించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

– ఈనాడు, కర్నూలు

# సైబర్ ముఠాలకు కళ్లెం

- త్వరలో ప్రత్యేక ఠాణా

సైబర్ దొంగలు రెచ్చిపోతున్నారు.. నిమిషాల్లో ఖాతాదారులను బురిడీ కొట్టిస్తున్నారు.. ఉద్యోగి మొదలు వృద్ధులు, రైతులు, కూలీలు, మహిళలు ఇలా ప్రతి ఒక్కరూ వీరి బారిన పడుతున్నారు. ఏటా రూ.కోట్ల సొమ్ము దోచేస్తున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, సాధారణ నేరాల నియంత్రణ, బందోబస్తు విధుల్లో తలమునకలయ్యే పోలీసు అధికారులు, సిబ్బందికి సైబర్ నేరాలు గుదిబండలా మారాయి. సుదూర రాష్ట్రాలకు చెందిన వారు నేరాలకు పాల్పడుతుండగా.. వారిని పట్టుకొని రికవరీ చేసి సొత్తును బాధితులకు అప్పగించడం కష్టసాధ్యంగా మారింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని 'కూటమి' ప్రభుత్వం జిల్లాకు సైబర్ క్రైం పోలీసుస్టేషన్ మంజూరు చేయాలని నిర్ణయించింది.

– న్యూస్‌టుడే, కర్నూలు గాయత్రి ఎస్టేట్

### ఇప్పుడు ఇక్కడ విశ్లేషిస్తున్నారు

- ప్రస్తుతం కర్నూలు నగరంలోని రీజినల్ సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్ సిబ్బంది సైబర్ నేరాల దర్యాప్తు విషయంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. సీఐ, హెడ్ కానిస్టేబుల్, 12 మంది సాంకేతిక నైపుణ్యమున్న కానిస్టేబుళ్లు పనిచేస్తున్నారు.
- సైబర్ నేరగాళ్ల ఫోన్లు, అంతర్జాలం చిరునామాలు, వాటిని ఉపయోగించిన ప్రదేశాలు గుర్తించటం, ఫోన్ కాల్స్ విశ్లేషణ, నేరాలకు ఉపయోగించే బ్యాంకు ఖాతాల వివరాలు గుర్తించటం తదితర సమగ్ర సమాచారం సేకరించి దర్యాప్తు అధికారులకు ఉపకరిస్తున్నారు.
- 2025లో సైబర్ నేరగాళ్ల నుంచి రూ.82.90 లక్షలు రికవరీ చేశారు. రూ.5.86 కోట్లను సైబర్ నేరగాళ్లు కాజేసేందుకు అవకాశం లేకుండా బ్యాంకు ఖాతాలకు ఫ్రీజ్ చేయటంలో ప్రధాన భూమిక పోషించారు.

| సంవత్సరం | కేసులు |
|---|---|
| 2024 | 107 |
| 2025 | 64 |

### బాధితులు నేరుగా వెళ్లొచ్చు

- త్వరలో ఏర్పాటుకానున్న సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌తో కేసుల నమోదు, పరిష్కారం మరింత వేగవంతం కానుంది. సాంకేతికంగా అత్యుత్తమ పరిజ్ఞానం ఉన్న ఇన్‌స్పెక్టర్లను ఈ స్టేషన్లకు ఎస్‌హెచ్‌వోలుగా నియమించనుంది. ప్రస్తుతం బాధితులు కేంద్ర హోంమంత్రిత్వశాఖ పరిధిలోని టోల్‌ఫ్రీ నంబర్ 1930కు ఫోన్ చేస్తున్నారు. ప్రత్యేక ఠాణా ఏర్పాటైతే బాధితులు నేరుగా ఇక్కడికి వెళ్లి ఫిర్యాదు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

### రూ.కోట్లు పోగొట్టుకుంటున్నారు

- జిల్లాలో సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితుల్లో ఎక్కువగా చదువుకున్న వారే ఉంటున్నారు. ఓటీపీ, డిజిటల్ అరెస్టు, ఆన్‌లైన్ పెట్టుబడి, లాటరీ, రుణాలు, బహుమతులు, ఉద్యోగాలు తదితరాల పేరుతో మోసగిస్తున్నారు.
- ఓ విశ్రాంత కోర్టు ఉద్యోగిని ఏకంగా రూ.27.60 లక్షలు కోల్పోయారు. కర్నూలుకు చెందిన ఓ వైద్యుడు రూ.2 కోట్ల వరకు పోగొట్టుకున్నారు. సామాన్యులు చిన్నచిన్న మొత్తాల్లో నష్టపోగా విద్యావంతులు రూ.లక్షలు, రూ.కోట్లలో దగా పడ్డారు. 2025లో పరిశీలిస్తే రూ.10.50 కోట్ల వరకు పోగొట్టుకున్నారు.
- ఆన్‌లైన్ పెట్టుబడి పేరుతో ఎక్కువ మందిని దోచుకుంటున్నారు. కర్నూలుకు చెందిన ఓ విద్యావంతుడు ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంటు పేరుతో రూ.3.95 కోట్లు పోగొట్టుకున్నారు. కర్నూలు మండలానికి చెందిన ఓ మహిళ నుంచి రూ.1.10 కోట్లు స్వాహా చేశారు. 2024 నుంచి 2025 వరకు పరిశీలిస్తే ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంటు పేరుతో సైబర్ నేరగాళ్లు మోసగించగా.. 49 వరకు కేసులు నమోదైనట్లు సమాచారం.


జ్ఞాపకాల మదిలో...
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభ్యున్నతికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోను మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
కర్నూలు: 99899 97628
80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

# పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

## కమ్మ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు రేపు కమ్మ అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి కమ్మ అవివాహిత వధూవరులకు **ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్** కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, ఫిబ్రవరి 21న), రేపు(ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**


# నాడు అధ్వానంగా.. నేడు అద్దంలా..

ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లె, అహోబిలం రహదారి అసంపూర్తి నిర్మాణంతో రాళ్లతో నిండటంతో ఈ నెల 5వ తేదీన 'అహోబిలం రహదారి అధ్వానం' శీర్షికతో ఈనాడులో చిత్ర కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు తారు రోడ్డు వేసి నిర్మాణం పూర్తి చేశారు. రూ.2.85 కోట్ల నిధులతో చేపట్టిన ఈ రోడ్డు పనులు ఆరంభం నుంచి నత్తనడకన సాగాయి. దీంతో పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు ప్రచురించడంతో ఎట్టకేలకు అధికారులు రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నారు. అవస్థలతో నిండిన దారి బాగు పడటంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం)

# నేత్రపర్వంగా పల్లకి ఉత్సవం

నందవరం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం నేత్రపర్వంగా పల్లకి ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి పల్లకిని అందంగా అలంకరించి అందులో ఉత్సవ విగ్రహాలుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులున్నారు.

# అమృతవల్లికి విశేష పూజలు

అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం అమృతవల్లి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవమూర్తిని ఆలయ ముఖద్వార మండపంలో కొలువుంచి పంచామృతాలతో అభిషేకం జరిపారు. పసుపు, చందనం, కర్పూరం వంటి లేపనాలు సమర్పించి తులసీ మాలతో అలంకరించి దూప దీపాలతో మహామంగళహారతి అందించారు. అనంతరం పట్టువస్త్రాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం మంగళగిరి పీఠంపై కొలువుదీర్చి తిరువీధుల్లో ఊరేగించారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

# కోనేటిరాయడా.. కోనేరు దుస్థితి కనుమా

రుద్రవరం మండలం చిన్నకంబలూరు గ్రామంలో పురాతన చెన్నకేశవస్వామి ఆలయం ఉంది. కోవెల ప్రాంగణంలోని కోనేరు ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురవ్వడంతో అధ్వానంగా మారింది. కోనేరు చుట్టూ ముళ్ల చెట్లు, ప్రవేశ మార్గంలో పిచ్చిమొక్కలు, లోపల పాచి పట్టిన నీటితో దర్శనమిస్తోంది. భక్తులు, స్వచ్ఛంద సంస్థలు కోనేరును శుభ్రం చేస్తే మళ్లీ కొత్త కళ వస్తుందని భక్తులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, రుద్రవరం

# సాహితీ ప్రియులు.. మాతృభాషా సేవకులు

☛ ఎనలేని కృషి చేస్తున్న నంద్యాల వాసులు ☛ నేడు మాతృభాష దినోత్సవం

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: మాతృభాష పరిరక్షణే ధ్యేయంగా నంద్యాలకు చెందిన పలువురు సాహితీప్రియులు కృషి చేస్తున్నారు. తెలుగు భాష మాధుర్యాన్ని నంద్యాల ప్రాంతంలోని విద్యార్థులకు, ప్రజలకు అందించడానికి అనేక సాహితీ సంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయి. విద్యార్థుల్లో భాష పట్ల మమకారం పెంపొందించడానికి 'కళారాధన' సంస్థ ఏటా పద్య పఠనం, కథల పోటీలు, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తోంది. అలాగే మాతృభాష పరిరక్షణ సమితి, 'చిన్నయసూరి' సాహితీ సమితి, సాహితీ ప్రపంచం, వాసవీ సాహిత్య సమితి లాంటి సంస్థల సభ్యులు, పుస్తకావిష్కరణ కార్యక్రమాలు, అవధానాలు, ఉపన్యాస కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ సాహితీ వైభవానికి కృషి చేస్తున్నాయి. 50 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన 'సూరన సారస్వత సంఘం' ప్రత్యేక గుర్తింపు కలిగి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని సుప్రసిద్ధులైన పండితులతో సాహితీ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తోంది. శతాధిక పుస్తకాలు తన కలం నుంచి వెలువరించిన గొట్టిముక్కల సుబ్రహ్మణ్యశాస్త్రి సూరన సారస్వత సంఘానికి ప్రధాన కార్యదర్శిగా ఉండి ఇటీవల దివంగతులయ్యారు.

## ఐదు దశాబ్దాలుగా..
- డాక్టర్ గెలివి సహదేవుడు, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు

నంద్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు వైద్య రంగంతో పాటు మాతృభాషపై మక్కువతో ఐదు దశాబ్దాలుగా సేవలందిస్తున్నారు. మహాకవి పింగళి సూరన పేరుతో నంద్యాలలో సాహిత్య సేవలు అందిస్తూ.. 'సూరన సారస్వత సంఘం'ను 1979లో ప్రారంభించారు. ఈ సంఘం ద్వారా సాహిత్య ఉపన్యాసాలు, రూపకాలు, కవి సమ్మేళనాలు, అవధానాలు, పద్యశిక్షణ కార్యక్రమాలు, పుస్తకావిష్కరణ వంటి సాహిత్య కార్యక్రమాలతో తెలుగు సాహితి సరస్వతికి సేవలందిస్తున్నారు.

## పరిరక్షణకు కృషి
- డా.దీవి హయగ్రీవాచార్యులు, తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవ వ్యాఖ్యాత

మాతృ భాషపై మక్కువతో 20 ఏళ్ల క్రితం 'మాతృభాష పరిరక్షణ సంస్థ'ను ఏర్పాటు చేసి పలు కార్యక్రమాలు నిర్వహించారు. నంద్యాలలో తెలుగు భాషపై ఏ సదస్సులు నిర్వహించినా వీరి ప్రసంగం బహు రకాలుగా ఉంటుంది. భావితరాలలో సాహిత్య అభిలాషను నింపి ప్రాచీన సాహిత్యం పట్ల అభిమానం పెంచి, యువత వద్దకు వెళ్లి తెలుగు భాష ప్రాధాన్యాన్ని వివరిస్తున్నారు. తెలుగు కవుల గురించి, వారి గ్రంథాల గురించి యువతకు వివరించి వారిలో ఆసక్తి పెంచుతున్నారు.

## తెలుగు నిత్యం వెలుగు
- కొప్పుల ప్రసాద్

నంద్యాల జిల్లా పాణ్యం మండలం భూపనపాడు గ్రామానికి చెందిన కొప్పుల ప్రసాద్ నంద్యాలలో తెలుగు ఉపన్యాసకులుగా పని చేస్తున్నారు. వీరు కవితలు, వ్యాసాలు, సమీక్షలు, నాటికలు, కథలు పాటలు, గేయాలు రాస్తుంటారు. 'చిరుగాలి పలకరిస్తే, అక్షరనేత్రం, నా గుండె సవ్వడి, పసి నవ్వుల అలలు' వంటి ఏడు గ్రంథాలను రచించారు. 'కవిచక్ర', 'కవిరత్న', 'కవిమిత్ర' మధురకవి చంద్ర, సాహిత్య భాస్కరా, జాషువా పురస్కారం, జాతీయ కవి సమ్మేళనాల్లో పురస్కారాలు, సాహిత్య మిత్ర వంటి బిరుదులు వరించాయి. తెలుగు రాష్ట్రాల్లో 150 పైగా కవి సమ్మేళనాల్లో పాల్గొన్నారు. వందకు పైగా సన్మానాలు పొందారు. 2025 కర్నూలు ఉత్సవంలో ఉత్తమ రచయిత పురస్కారం అందుకున్నారు. ఎస్వీ సుబ్బారావు ఫౌండేషన్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేశారు. నంద్యాల లయన్స్‌క్లబ్ సంస్థ ద్వారా గురుబ్రహ్మ నేషన్ అవార్డ్ పొందారు.

# హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అసెంబ్లీలో డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు మాటిచ్చారని, అయితే ఐదేళ్ల కాలంలో వారిచ్చిన మాట నెరవేర్చుకోలేదన్నారు. 2018లో తాను మంత్రిగా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశామని, రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు హామీ ఇచ్చారన్నారు. ఈ హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. దీనిపై న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సమాధానమిస్తూ హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

# చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలి

మాట్లాడుతున్న జేసీ నూరుల్ ఖమర్

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జేసీ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు ఉపాధి, ఇంటి స్థలం, ఇతర ప్రయోజనాలను త్వరితగతిన మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. 2013 నుంచి 2025 వరకు పెండింగ్‌లో ఉన్న కేసులపై పోలీసు అధికారులతో సమీక్షించారు. కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిణి బి.రాధిక, హౌసింగ్ పీడీ చిరంజీవి, కర్నూలు, పత్తికొండ ఆర్డీవోలు సందీప్‌కుమార్, భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. సమావేశాలకు కలెక్టర్ గైర్హాజరవుతున్నారంటూ కొందరు డీవీఎంసీ సభ్యులు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించారు.

# రెండు వారాల్లో పెళ్లి.. వరుడి మృతి

● శుభకార్యం జరగాల్సిన ఇంట విషాదం

బోయ నీలకంఠ (పాత చిత్రం)

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ఇంటికి అండగా ఉన్న కుమారుడికి మరో రెండు వారాల్లో వివాహం జరిపించాలి. ఇంతలోనే కుమారుడికి తీవ్రమైన జ్వరం రావడంతో మృత్యువాత పడ్డాడు. దీంతో ఆ తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమయ్యారు. కుటుంబానికి కొండంత అండగా ఉన్న కుమారుడు హఠాన్మరణం చెందడంతో పెద్దఎత్తున రోదించారు. ఈ ఘటన మండలంలోని ఐరన్‌బండ-ఏ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన మేరకు వివరాలు.. గ్రామానికి చెందిన బోయ లింగన్న, గోపాలమ్మలది నిరుపేద కుటుంబం. కూలి పనులే జీవనాధారం. వీరికి ముగ్గురు కుమారులు, కుమార్తె సంతానం. పెద్దకుమారుడికి వివాహమైంది. రెండో కుమారుడు వలస వెళ్లి రైలు ప్రమాదంలో మృత్యువాత పడ్డాడు. చిన్నకుమారుడు బోయ నీలకంఠ(30) గ్రామంలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. దీనికితోడు తండ్రి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో మత్స్యకార వృత్తికి వెళ్తూ ఇంటికి చేదోడువాదోడుగా ఉన్నాడు. కుమారుడు స్థిరపడటంతో ఇటీవల నిశ్చితార్థం జరిపించారు. రెండు వారాల్లో పెళ్లి చేయాలని పెద్దలు ఖరారు చేశారు. 15 రోజుల నుంచి విపరీతమైన జ్వరం రావడంతో స్థానికంగా వైద్యం చేయించారు. తగ్గకపోవడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. చెట్టంత కొడుకు మృతి చెందటంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. ఈ దృశ్యాలు గ్రామస్థులను కన్నీరు పెట్టించాయి. ఎంపీడీవో మణిమంజరి, ఏపీవో మహబూబ్‌బాషా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల కోసం రూ.22 వేలు మృతుడి తల్లికి అందజేశారు. ఆమె వెంట ఉపాధిహామీ కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు. నీలకంఠ మృతిపై తెదేపా నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలిపారు.

# అన్నదాతల అరచేతిలో సేవలు

☛ కర్షకుల కోసం యాప్‌లు, సమాచార మాధ్యమాలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో డిజిటల్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. రైతులు పొలం గట్టు మీద కూర్చొని పరిష్కారం పొందే సౌకర్యం ఉంది. తెలుగులో సరళంగా సామాన్యులకు సైతం అర్థమయ్యేలా అనేక యాప్‌ల ద్వారా సేవలు ఉచితంగా అందజేస్తున్నారు. వీటి ద్వారా నేల దుక్కి, విత్తనాలు, ఎరువులు, చీడపీడలు, పురుగు, బీమా, మార్కెటింగ్, పంట కోత ఇలా సమగ్ర సమాచారం వారికి అరచేతిలో లభిస్తోంది. వీటిని సద్వినియోగం చేసుకుంటే పంటల్లో నికరాదాయం పొందేందుకు ఉపయోగకరంగా ఉంటుందని బనవాసి కేవీకే శాస్త్రవేత్త డా.రాఘవేంద్రచౌదరి తెలిపారు.

● **దామిని:** పిడుగుపాటు నుంచి ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడానికి ఇది అత్యంత కీలకమైన యాప్. మన చుట్టుపక్కల 20-40 కి.మీ. పరిధిలో పిడుగులుపడే అవకాశం ఉంటే అరగంట ముందుగానే నోటిఫికేషన్ ద్వారా హెచ్చరిస్తుంది. యాప్‌లో ఎరుపు 7 నిమిషాలు, పసుపు 14 నిమిషాలు, నీలం 21 నిమిషాలు రంగుల ద్వారా ప్రమాద తీవ్రతను సూచిస్తుంది.

● **పాడి పంటలు:** రాష్ట్ర వ్యవసాయ శాఖ పాడిపంటలు పేరిట యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తోంది. ప్రభుత్వ రాయితీలు, కొత్త వాణిజ్య పంటలు, రైతుల విజయగాథలు, అన్ని పంటలకు సంబంధించిన సమగ్ర సమాచారంతో పాటు ఎప్పటికప్పుడు సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై వీడియోలు అందుబాటులో ఉన్నాయి. పంట తెగుళ్లు, విత్తనశుద్ధి, నివారణ చర్యలతో పాటు పాడి పరిశ్రమ గురించి ఈ ఛానల్ ద్వారా తెలుసుకోవచ్చు.

● **ఫార్మర్ చాట్:** ఈ యాప్ ద్వారా వ్యవసాయ, అనుబంధ రంగాలైన పాడి, కోళ్లు, చేపల పెంపకం, తెగుళ్ల నివారణ వంటి వివరాలు తెలుసుకోవచ్చు. చిన్న, సన్నకారు రైతులకు తగు సూచనలిచ్చి తక్కువ ఖర్చుతో దిగుబడులను పెంచడంలో సహాయపడుతుంది.

● **నా పంట:** వ్యవసాయ, ఉద్యాన పంటల సమాచారం నా పంట యాప్‌లో ఉంటుంది. యాప్‌లో నమోదు చేసిన పంటపై క్లిక్ చేస్తే దానికి సంబంధించిన వివరాలు, చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు తెలుసుకోవచ్చు. వివిధ రాష్ట్రాల్లో ప్రముఖ మార్కెట్లలో ఉన్న ధరలు తెలుసుకోవచ్చు. విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, వాటిని విక్రయించే డీలర్లు, వ్యవసాయ పరికరాలు అద్దెకిచ్చే వారి వివరాలు ఈ యాప్‌లో ఉంటాయి.

● **అగ్రిసెంట్రల్:** పంట తెగుళ్ల ఫొటో తీసి పంపిస్తే వాటికి సంబంధించిన వివరాలు నిర్ధారించి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ఈ యాప్ ద్వారా నిపుణులు అందిస్తారు. 15 రోజులకు సంబంధించిన వాతావరణ వివరాలు తెలుపుతుంది.

● **ఎన్‌పీఎస్ఎస్ (జాతీయ పురుగు పర్యవేక్షణ వ్యవస్థ):** ఇది పంటలకు సోకే చీడపీడలను గుర్తించి వాటిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఏఐ ఆధారిత వ్యవస్థ. తెగులు లేదా పురుగు ఫొటోను తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తే నివారణ చర్యలు, శాస్త్రీయ సలహాలు అందిస్తుంది. రైతులు పురుగు మందుల డీలర్లపై ఆధారపడకుండా కచ్చితమైన సమాచారంతో ఖర్చు తగ్గించుకోవచ్చు.

● **ప్లాంటిక్స్:** దీనిని మొబైల్ క్రాప్ డాక్టర్ అని పిలుస్తారు. తెగులు సోకిన, వాడిన మొక్క ఫొటో తీస్తే చాలు.. సెకన్లలో మొక్కకు సోకిన వ్యాధిని గుర్తించి చికిత్స విధానాలను తెలియజేస్తుంది. ఇందులో ఉండే వ్యవసాయ నిపుణులు, తోటి రైతులతో చర్చించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. 30కి పైగా పంటలకు సంబంధించి 780 కంటే ఎక్కువ తెగుళ్లను గుర్తించే సామర్థ్యం దీనికి ఉంది.

# ప్రాణం తీసిన ఫేస్‌బుక్ పరిచయం

కంచుపాటి అశోక్ (పాత చిత్రం)

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఫేస్‌బుక్ పరిచయాన్ని అడ్డుపెట్టుకొని పరాయి మహిళ వ్యామోహంలో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన కర్నూలు జిల్లా పత్తికొండ మండలం చిన్నహుల్తి సమీపంలో గురువారం అర్ధరాత్రి జరిగింది. పత్తికొండ సీఐ జయన్న తెలిపిన వివరాల మేరకు.. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన కంచుపాటి అశోక్(26) పత్తికొండలోని సాయికుమార్, దుర్గాభవాని దంపతులకు కొన్ని రోజుల కిందట ఫేస్‌బుక్ (ఫ్రెండ్స్) యాప్‌లో పరిచయమయ్యాడు. హోటల్ మేనేజ్‌మెంట్ చేశానని, చెన్నైలో తనకు ఓ రెస్టారెంట్ ఉందని చెప్పాడు. కర్నూలులో మరో హోటల్ పెట్టేందుకు భాగస్వాములు కావాలని దంపతులను నమ్మబలికాడు. పది రోజుల కిందట పత్తికొండకు వచ్చిన ఆ యువకుడు దంపతుల సహకారంతో ఆదోని రోడ్డులోని కాలనీలో ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నాడు. ఇటీవలే ఆంజనేయస్వామి మాల ధరించాడు. ఆయనకు భోజన వసతి (భిక్ష) సైతం దంపతులే సమకూర్చేవారు. సాయికుమార్ భార్యపై కన్నేసిన ఆ యువకుడు ఆమెను తనతో రావాలని కోరాడు. వివాహమైన తాను భర్తను వదలి రానని తేల్చి చెప్పారు ఆ మహిళ. మనస్తాపంతో తాను చనిపోతున్నట్లు అర్ధరాత్రి సమయంలో ఆమెకు ఫోన్ చేశాడు. ఈ విషయాన్ని ఆమె భర్తకు తెలపడంతో.. హుటాహుటిన అక్కడికి వెళ్లి తలుపులు బద్ధలు కొట్టారు. ఉరేసుకున్న అతన్ని కిందకు దించి 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందించేలోపే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అతని చరవాణి ఆధారంగా పోలీసులు తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. వారు వచ్చిన తర్వాత ఫిర్యాదు స్వీకరించి, కేసు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.

# అనుమానాస్పదస్థితిలో విద్యార్థి మృతి

హుస్సేన్‌బాషా (పాత చిత్రం)

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : గడివేముల మండలం మంచాలకట్టకు చెందిన హుస్సేన్‌బాషా (23) మృతి అనుమానాస్పదంగా మారింది. వ్యవసాయం చేసే హుస్సేన్‌వలి కుమారుడైన అతను కర్నూలులోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదివేవాడు. మండల పరిధిలోని ఓ అమ్మాయిని ప్రేమించగా.. ఆమె కుటుంబసభ్యులు అతడిని గట్టిగా మందలించినట్లు తెలిసింది. స్వగ్రామంలో ఉన్న ఇతను నాలుగు రోజుల కిందట ఇంట్లో నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పోయాడు. దీంతో అతని తండ్రి గడివేముల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కర్నూలు నగర శివారులోని గుత్తి పెట్రోలు బంకు వద్ద రైలు పట్టాలపై అతను శవమై కనిపించాడు. మొదట మృతుడి వివరాలు తెలియకపోవడంతో రైల్వే పోలీసులు గుర్తుతెలియని వ్యక్తి మృతదేహంగా పరిగణిస్తూ మీడియా ద్వారా ప్రచారం చేశారు. కర్నూలు రైల్వే పోలీసు స్టేషన్‌లో కేసు నమోదవగా.. కర్నూలు రైల్వే ఇన్‌ఛార్జి ఎస్సై బిందుమాధవి దర్యాప్తు చేపట్టారు. మృతుడి తండ్రి హుస్సేన్‌వలి మీడియాలో కుమారుడి మృతదేహాన్ని గుర్తించి కర్నూలు రైల్వే పోలీసులను సంప్రదించి జరిగిన ఉదంతాన్ని వివరించారు. తన కుమారుడి మృతిపై అనుమానం ఉందని చెప్పడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో హుస్సేన్ బాషా మృతదేహానికి శుక్రవారం శవపరీక్ష చేయించి తల్లిదండ్రులకు అప్పగించారు. కేసును గడివేముల పోలీసుస్టేషన్‌కు బదిలీ చేసే అవకాశం ఉంది.

# వైద్యంలో నిరంతర నవీకరణ అవసరం



సదస్సును ప్రారంభిస్తున్న డీఎంఈ డా.రఘునందన్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టినరసమ్మ, వేదికపై డా.వెంకటేశ్వర్లు, డా.శ్రీనివాసులు తదితరులు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : ఆర్థోపెడిక్ వైద్యమనేది కేవలం ఎముకల చికిత్సకే పరిమితం కాకుండా రోగి జీవన నాణ్యతను మెరుగుపరిచే కీలక విభాగమని డీఎంఈ డాక్టర్ రఘునందన్ అన్నారు. కర్నూలు వైద్య కళాశాలలోని న్యూఆడిటోరియంలో ఆర్థోపెడిక్ రాష్ట్ర సదస్సును ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. 1992లో కేఎంసీలో డా.శేషన్న ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగిందని.. 34 ఏళ్ల తర్వాత.. రాష్ట్ర విభజన అనంతరం మొదటిసారి సదస్సు కర్నూలు వైద్య కళాశాలలో జరుగుతుండటం విశేషమని చెప్పారు. ఈ సదస్సుకు 1,000 మంది వైద్యులు హాజరవడం గొప్ప విషయమని చెప్పారు. ట్రామా కేర్, జాయింట్ రీప్లేస్‌మెంటు వంటి అంశాల్లో నిరంతర నవీకరణ ఎంతో అవసరమని చెప్పారు. ఇలాంటి రాష్ట్రస్థాయి సదస్సులు.. యువ వైద్యులు, సీనియర్ వైద్యులు, సీనియర్ సర్జన్లకు జ్ఞాన మార్పిడి వేదికలుగా నిలుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యకళాశాల ప్రిన్సిపల్ డా. చిట్టినరసమ్మ, ఆసుపత్రి పర్యవేక్షకుడు డా.వెంకటేశ్వర్లు, సదస్సు ఆర్గనైజింగ్ ఛైర్మన్ డా.శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డా.అశోక్‌కుమార్, డా.విజయకృష్ణారెడ్డి, డా.ఇలియాస్ బాషా, డా.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రహదారిలో రక్తచారికలు

■ ప్రమాదాల్లో ముగ్గురి మృతి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఆలమూరు గ్రామం వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో ఆవుల మహేష్(40) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు కడప జిల్లా ప్రొద్దుటూరు సమీపంలోని దొరసానిపల్లె గ్రామానికి చెందిన మహేష్ ద్విచక్ర వాహనంపై పాణ్యం చెంచుకాలనీలోని సుంకులమ్మ ఆలయంలో పూజలు చేయడానికి వచ్చాడు. అమ్మవారిని దర్శించుకుని తిరిగి ప్రొద్దుటూరుకు వెళ్తుండగా పాణ్యం మండలంలోని బనగానపల్లె రహదారిలో ఆలమూరు గ్రామం వద్ద మలుపులో ప్రైవేటు బస్సు అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో మహేష్ తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య మేరి, కుమార్తె ఉన్నారు. సంఘటన స్థలాన్ని ఏఎస్పీ జావలి ఆల్ఫోన్స్ పరిశీలించి వివరాలు సేకరించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## వాహనం ఢీకొని కార్మికుడి..

మైసూరయ్య

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు మండల పరిధిలోని చిటిమిటిచింతల వద్ద రోడ్డు పనులు చేస్తున్న పూజారి మైసూరయ్య (50)ను వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామానికి చెందిన మైసూరయ్య పనుల కోసం అక్కడికి వెళ్లారు. ఈ నేపథ్యంలో శుక్రవారం టోల్‌గేట్ సమీపంలో పనులు చేస్తుండగా ముద్దనూరు వైపు నుంచి వాహనం వేగంగా వచ్చి ఢీకొంది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మృతదేహాన్ని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అదుపుతప్పి యువకుడు..

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందగా.. మరో వ్యక్తి గాయపడ్డాడు. ట్రాఫిక్ సీఐ చాంద్‌బాషా తెలిపిన వివరాల ప్రకారం.. నందివర్గం మండలం నందవరం గ్రామానికి చెందిన వంశీ, వెంకటరమణలు తమ స్నేహితుడిని గురువారం రాత్రి నంద్యాల రైల్వేస్టేషన్‌లో వదిలిపెట్టేందుకు వచ్చారు. స్నేహితుడ్ని రైలు ఎక్కించి తిరిగి నందవరం గ్రామానికి వెళ్తున్నారు. పట్టణ శివారులో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపడి వంశీ(25) అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకటరమణకు గాయాలైనట్లు సీఐ వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మల్లన్నసేవలో మంత్రి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను శుక్రవారం రాత్రి మంత్రి వాసంశెట్టి సుభాష్ దర్శించుకున్నారు. ఏఈవో వెంకటేశ్వరరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మంత్రి శ్రీస్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించుకొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# 30 మంది డిబార్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో జరిగిన డిగ్రీ ఒకటో సెమిస్టర్ పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడిన 30 మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 10,282 మందికిగాను 9,452 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు చెప్పారు.


కెనరా బ్యాంక్ Canara Bank
భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501.
ఫోన్ : 7901626759, 9901574353

**వేర్‌హౌస్ నుండి స్టాక్ తొలగించాలని కోరుతూ బహిరంగ ప్రకటన**

O.A. నెం.312/2021 లో RP నెం.328/2024 కేసులో DRT హైదరాబాద్ II జారీ చేసిన ఆదేశాల ప్రకారం వారెంట్‌ను అమలు చేయడం ద్వారా M/s PPS రాజ్‌కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్ గోడౌన్‌ను బ్యాంక్ వారు తేది.07.02.2026 న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది. గోడౌన్ లోపల వరి నిల్వలు నిల్వ చేయబడ్డాయి.

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా గౌరవనీయులైన జాయింట్ కలెక్టర్ నంద్యాల వారి ఆదేశాల మేరకు, సిరివెళ్ల తహశీల్దార్ నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలోని PPS రాజ్ కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్ హౌస్ నందు రైతులు/థర్డ్ పార్టీలు ఉంచిన రైస్ బ్యాగులను విడుదల చేయడానికి సమన్వయం చేస్తున్నాము. సదరు గోడౌన్‌లో స్టాక్ ఉన్న ఎవరైనా వెంటనే చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ డాక్యుమెంట్లతో తహశీల్దార్, సిరివెళ్లను సంప్రదించి వెంటనే వారి స్టాక్‌ను తీసివేయాలని కోరుతూ ప్రజలకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాము.

తేది : 20.02.2026
ప్రదేశం: తిరుపతి
సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్



EENADU Classifieds

BUSINESS SERVICES

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు పర్సనల్/ నర్సులు కావలెను. ప్రయాణ, భోజనం సౌ: 18-20K 96404 68899, 96402 58899

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ ... 73821 14647.

JOBS

WE ARE HIRING
- WAREHOUSE MANAGER -1 5 years experience
- MARKETING MANAGER -1 5 years experience
- DATA OPERATOR -1 1 to 2 years experience
- SALES EXECUTIVE -1 3 to 5 years experience

Candidates Experience in Tyres Sales
NAVATA AUTOMOTIVES
NH-7, Near Venkanna Baavi, Dinnedevarapadu Village, Kurnool.
✆ 9246494959

ప్రొద్దుటూరులో ఉన్న శ్రీ వాసవి పారామెడికల్ కాలేజీ నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Qua: డిగ్రీ సెల్: 83410 41767, 98858 37730.

అర్జంటుగా బిజినెస్ ప్రకటనలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

# ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

## దేవుడిని అవమానిస్తే.. ప్రజలు క్షమించరు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: భక్తుల విశ్వాసాలతో రాజకీయ ఆటలు ఆడొద్దని, దేవుడిని అవమానించిన వారిని ప్రజలు క్షమించరని తెదేపా కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. శనివారం మండలంలోని వైకాపా నాయకులు పాదర్లలు ధరించి, వెంకటేశ్వరస్వామి చిత్రపటానికి పట్టుక్షేపడం అత్యంత దారుణం, అవమానకరమని ఆమె అన్నారు. శుక్రవారం ఆమె ప్రకటనలో పలు విషయాలను ప్రస్తావించారు. రాజకీయంగా ఎవరి మధ్యనైనా విభేదాలు ఉండొచ్చుని, కానీ దేవుడి చిత్రపటాన్ని అవమానించడం సరికాదన్నారు. ఇది హిందూ సమాజానికే అవమానమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలన్నారు.

## చదువుపై దృష్టిసారించాలి

హొళగుంద, న్యూస్‌టుడే: హెబ్బటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైబర్ మోసాలు, దిశ చట్టం, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్‌పై హొళగుంద ఎస్సై దిలీప్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు భీమేష్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెర పోలీసు స్టేషన్ ఎదుట నీటి పథకం ప్రధాన పైపులైను పగిలిపోయి నిరంతరం నీరు వృథాగా పోతోంది. - సుభానీ, మద్దికెర

✔: పరిశీలించి వెంటనే మరమ్మతు చేయిస్తాం. - మయూర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, మద్దికెర

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని పూలబజారు ప్రాంతంలో శాంతి స్టోర్స్ కూడలిలో కల్వర్టు దెబ్బతిని, రాళ్లు తేలాయి. నీటి పనులు చేయించి సమస్య పరిష్కరించాలి. - చెన్నకేశవ, ఆదోని

✔: సమస్య పరిశీలించి, పరిష్కరిస్తాం. - నయీమ్ అహ్మద్, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

పెనుమాడ(కృష్ణగిరి), న్యూస్‌టుడే: ?: పెనుమాడలోని కొత్త కాలనీలో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసి, ఏడాది గడుస్తోంది. ఇంతవరకు విద్యుత్తు తీగలు లాగలేదు. - అంజి, పెనుమాడ

✔: మండలంలో మరికొన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉంది. గుత్తేదారుతో మాట్లాడి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - మద్దిలేటి, విద్యుత్తుశాఖ ఏఈ

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: గణేకల్లు-కుప్పగల్లుతో పాటు కావవరం ప్రాంతంలో రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. - నాగజ్యోతి, ఉపాధ్యాయిని, ఆదోని

✔: త్వరలో ప్యాచ్ పనులు చేపట్టి, సమస్య పరిష్కరిస్తాం. - సాయిసురేష్, ఏఈ, ర.భ.శా, ఆదోని

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: జల్‌జీవన్ పథకంలో భాగంగా బస్టాండ్ వద్ద పైప్‌లైన్ కోసం గుంతలు తవ్వి, అసంపూర్తిగా వదిలేశారు. తరుచూ ప్రమాదాలు జరుగుతున్నా.. పట్టించుకోవడం లేదు. పనులు పూర్తిచేయాలి. - రాజేష్‌కుమార్, చిప్పగిరి

✔: పనులు వేగంగా పూర్తిచేసి, గుంతను పూడ్చేస్తాం. ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతాం. - దాసరి గోవిందరాజులు, సర్పంచి చిప్పగిరి

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మాట్లాడుతున్న మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుభాష్

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఆదోని మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుభాష్ అన్నారు. ఆదుర్జాని నగర్‌లో శుక్రవారం సామాజిక న్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు సాంకేతిక కోర్సులు చేయాలన్నారు. కష్టపడి చదివి ప్రభుత్వ కొలువులు సాధించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం నేరమన్నారు. అలా చేస్తే రూ.10వేలు జరిమానా లేదా జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో న్యాయవాది లోకేశ్‌కుమార్, ఎస్సై దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలు అభినందనీయం

పార్థసారథి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు తీరు అభినందనీయమని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. అసెంబ్లీలో ఆయన శుక్రవారం మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిందన్నారు. గత వైకాపా పాలనలో కేంద్ర ప్రభుత్వ జల్‌జీవన్ మిషన్ కింద రూ.26 వేల కోట్లు మంజూరు చేస్తే వాటిని సద్వినియోగం చేసుకోలేదన్నారు. చేనేతలు, సెలూన్ దుకాణాలకు ఉచిత విద్యుత్తు ప్రవేశపెట్టడంతో పాటు ట్రూ అప్ ఛార్జీల కింద రూ.5 వేల కోట్లు, విద్యుత్తు యూనిట్ ధరలు తగ్గించి ప్రజలపై ఆర్థిక భారం తగ్గించారని వివరించారు.

## పన్ను చెల్లించకపోతే.. తాగునీరు బంద్

☛ ఆర్థిక ఏడాది ముగింపు దశలో పురపాలిక కొర్రీలు
☛ బకాయిలు రూ.కోట్లు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో ఆస్తి పన్ను చెల్లించని వారిపై పురపాలక సిబ్బంది దృష్టిసారిస్తోంది. దీర్ఘకాలికంగా పన్ను బకాయి ఉన్న ఇళ్లు, వాణిజ్య సముదాయాల వద్దకు వెళ్లి బైఠాయిస్తున్నారు. ఏటా చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోయి, మోయలేని భారంగా మారింది. 2025-26 ఆర్థిక ఏడాది ముగింపు దశకు చేరుతుండటంతో ఆశించిన స్థాయిలో వసూళ్లు లేవు. బకాయిలతో కలిపి రూ.21.72 కోట్లు ఆస్తి పన్ను రావాల్సి ఉండగా.. రూ.8.61 కోట్లు వసూలైంది. ఇక నీటి పన్ను చెప్పనక్కర్లేదు. చాలా ఏళ్లుగా పేరుకుపోయిన బకాయిలతో కలిపి రూ.9.30 కోట్లు రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు రూ.1.97 కోట్లు మాత్రమే వసూలైంది. కేవలం 40 రోజులు మాత్రమే మిగిలుంది. దీంతో పన్ను వసూళ్లకు రెవెన్యూ యంత్రాంగం వార్డు బాట పట్టింది.

### సకాలంలో చెల్లిస్తే.. వసతులు

పన్ను బకాయి ప్రాంతాల్లో ఇళ్ల వద్దకు వెళ్తున్న పురపాలక రెవెన్యూ సిబ్బంది

సకాలంలో ఆస్తి పన్ను చెల్లించడం వల్ల పట్టణంలో సమస్యల పరిష్కారం సాధ్యమవుతుంది. ఇప్పటికే మౌలిక వసతుల కల్పనలో వెనుకబడి ఉన్నామనే విషయం బహిరంగ రహస్యమే. తాగునీటి సౌకర్యం మొదలుకొని మురుగు సమస్యల వరకు అన్నింటా సమస్యలే. ఇటు పాలకులు ముందు చూపుతో వ్యవహరించకపోవడం వల్ల ప్రత్యేక శ్రేణి ఉన్న ఆదోని పురపాలక సంఘం అభివృద్ధి ఆమడదూరంలో నిలిచింది. ఇటు పన్నుల పెంపుపై దృష్టిసారిస్తూ.. మెరుగైన సేవలందించడంలో పాలకులు విఫలమవుతున్నారని పుర జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఏడాదంతా కాలక్షేపం

రెవెన్యూ సిబ్బంది పన్నులు చెల్లించని వారి ఇళ్ల వద్దకు వెళ్లి కూర్చుంటున్నారు. వారు స్పందించని పక్షంలో ఇంటి కుళాయి కనెక్షన్ కత్తిరిస్తున్నారు. సిబ్బంది తీరుపై పురవాసులు విస్మయానికి గురవుతున్నారు. రూ.వేలకు వేలు బకాయిలు పడిన బడాబాబులపై దృష్టిసారించాలనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పటికప్పుడు పన్ను చెల్లింపులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. నెల నెలా వార్డుల్లో తిరిగి సూచనలు చేస్తే.. బకాయిలు పేరుకుపోయేవి కాదు. ఏడాదంతా కాలక్షేపం చేసి, తీరా ఆర్థిక ఏడాది ముగింపు సమయంలో జనం మీద పడటం విమర్శలకు తావిస్తోంది. గత ఏడాదిలో చివరాంకంలో పన్ను చెల్లింపులపై వడ్డీ మాఫీ ప్రకటించింది. ఇలాంటి విషయాలు సైతం చాలా మంది ప్రజలకు తెలియకపోవడం వల్ల మినహాయింపును అందుకోలేకపోయారు. చిన్న పన్నుదారులు సకాలంలో చెల్లిస్తున్నా.. భారీ మొత్తంలో చెల్లించాల్సిన వారు, బడా బాబులు మొండికేస్తున్నారు. ఇలాంటి వారంతా రాజకీయంగా పలుకుబడి ఉన్నవారు కావడంతో, సిబ్బంది సైతం వెళ్లేందుకు జంకుతున్నారు.

## ప్రధాన రహదారి.. ప్రమాదంగా మారి

ఆదోని పట్టణంలోని అరుణ్‌జ్యోతినగర్ ప్రధాన రహదారి పక్కన గుంతపడి వాహన చోదకులకు ప్రమాదకరంగా మారింది. రాత్రివేళల్లో ఈ గుంత కనరాక పలువురు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. పురపాలక అధికారులు స్పందించి ఈ గుంతను పూడ్చివేసి, ప్రమాదాలు నివారించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు

## మూట జారితే.. గట్టు చెదురుతుంది

హాలహర్వి మండల పరిధిలోని బాపురం - జె.హొస్సళ్లి గ్రామాల మధ్య 155 కి.మీ మైలు రాయి వద్ద గతేడాది తుంగభద్ర దిగువ కాలువ పనులు చేపట్టారు. నీరు వచ్చే సమయంలో పనులు చకాచకా కానిచ్చేశారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కాల్వలో దిగేందుకు మెట్లు ఏర్పాటు చేశారు. కాంక్రీట్ పనులు నాసిరకంగా ఉన్నాయి. ఓ సంచిని అడ్డుగా ఉంచి.. కాంక్రీట్ పనులు చేశారని, వర్షాలకు చెదిరిపోతాయని స్థానిక రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై వెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, హాలహర్వి

## ఐదు కి.మీ.లు.. అడుగడుగునా రాళ్లు

దేవనకొండ మండలం పుల్లాపురం-తెర్నేకల్ దారి రూపుకోల్పోయింది. ఐదు కి.మీ. దూరంలో అడుగడుగునా కంకర రాళ్లపై ప్రయాణించలేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ దారిలో రెండు కల్వర్టులు పూర్తిగా దెబ్బతిని కూలిపోయాయి. పుల్లాపురం, కొత్తపేట గ్రామస్థులు తెర్నేకల్, ఎమ్మిగనూరుకు చేరుకోవాలంటే ఇదే దారి. ఏళ్ల తరబడి ఇలాగే ఉన్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి ఏళ్ల నాటి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, దేవనకొండ

## ఎగజిమ్ముతున్న నిర్లక్ష్యం

దేవనకొండ మండలంలోని బండగట్టు నీటి పథకం నుంచి 13 గ్రామాలకు తాగునీటి సరఫరా చేస్తుండగా 32 కి.మీ. దూరం వరకు పైపు లైన్ ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నారు. ఎప్పుడో 28 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన పైపులు కాలం చెల్లాయి. నిత్యం లీకేజీలతో తాగునీటి సరఫరా బంద్ అవుతోంది. సంబంధిత అధికారులు పైపులైన్ లీకేజీలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. వేసవి సమీపిస్తుండటంతో తాగునీటిపై జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, దేవనకొండ

## దారంతా మురుగు.. వేసేదెలా అడుగు

ఈ మురుగు కాల్వ అనుకుంటే బురదలో కాలేసినట్లే. ఆస్పరి మండలంలోని ములుగుంద గ్రామంలోని ప్రధాన రహదారి దుస్థితి ఇది. వీధిలో సీసీ రహదారి ఉన్నా.. ఇరువైపులా మురుగు కాల్వలు లేవు. దారిపైనే మురుగు పరుగు పెడుతోంది. వీధిలో నివాసం ఉంటున్న వారు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. ఈగలు, దోమలు, అపరిశుభ్రతతో రోగాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయించి రహదారిని బాగు చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆస్పరి

## నియోజకవర్గంలో నేడు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: స్థానిక పాతబస్టాండులోని విద్యుత్తు నియంత్రికను కొత్త దిమ్మెపై ఏర్పాటు చేయనుండటంతో సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. పాతబస్టాండు, యూనియన్ బ్యాంకు, స్టేట్‌బ్యాంకు, తహసీల్దారు కార్యాలయం సమీపంలోని కాలనీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఆయన అన్నారు.

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ ర్యాలీ నిర్వహించనున్నట్లు పురపాలక కమిషనర్ నయీమ్ అహ్మద్ శుక్రవారం తెలిపారు. ఉదయం 8.30 గంటలకు అంబేడ్కర్ కూడలి నుంచి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి విగ్రహ కూడలి వరకు ర్యాలీ సాగుతుందన్నారు.

## కార్యాలయ కబుర్లు

మద్దికెర, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల వార్షిక ఆదాయం పెంచుకొని ఆ నిధులతో గ్రామాలను ప్రగతి పథంలో నిలపాలని ఎంపీడీవో కొండయ్య, డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. మద్దికెర మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల ఒక్క రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు.

మద్దికెర, న్యూస్‌టుడే: మండలంలోని ఆయా గ్రామాల్లో యూనిఫైడ్ సర్వేకు సహకరించని సిబ్బందికి తాఖీదులు జారీ చేశామని డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ చెప్పారు. సచివాలయాల పరిధిలోని 8 మంది సిబ్బందికి శుక్రవారం తాఖీదులు ఇచ్చామని చెప్పారు.

ఆలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగాలు చేసిన పదవీ విరమణ పొందిన పింఛనుదారులు జీవన ప్రమాణ పత్రాలు అందించాలని ఆలూరు ఉప ఖజానా శాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. పూర్తి సమాచారం కోసం 62817 90115 నెంబరులో సంప్రదించాలని కోరారు.

## సంక్షిప్త సమాచారం

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: పట్టణంలో సీనియర్ బంగారం వ్యాపారి దయాలాల్ మృతికి వ్యాపారులు నివాళి అర్పించారు. శుక్రవారం దుకాణాల బంద్ పాటించారు. ఆదోని గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ పెద్దలు ఖలీద్, అసద్ రహీం, దీపక్ ఢోకాజైన్ తదితరులు సంతాపం తెలిపారు.

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారులోని అమరావతినగర్‌లో అంగన్‌వాడీ కేంద్రం సేవలను విశాలమైన భవనంలో ఏర్పాటు చేయాలని 35వ వార్డు కౌన్సిలర్ లలితామధుసూదన్‌శర్మ శుక్రవారం అర్బన్ సీడీపీవో డిల్లీశ్వరికి వినతి పత్రం అందించారు.

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెరలో ఇంటి పన్నులతో పాటు, పంచాయతీ గదుల్లో వ్యాపారాలు చేసుకుంటున్న వారి వద్దకు వెళ్లి ఏళ్ల తరబడి చెల్లించకుండా ఉన్న అద్దె బకాయిలను చెల్లించి సహకరించాలని మద్దికెర పంచాయతీ కార్యదర్శి సుధాకర్, బురుజుల, యడవలి కార్యదర్శులు హరికృష్ణ, వన్నూరప్ప సూచించారు.

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం సుమారు రూ.80వేలు విలువ చేసే 10 బారికేడ్లను భారతి సిమెంట్ డీలరు మహేశ్వరి ఏజెన్సీ నిర్వాహకులు సీఐ అబ్దుల్‌గౌస్‌కు అందించారు. సంస్థ ప్రతినిధులు ఇక్బాల్‌బాషా, వినోద్, ఆనంద్ పాల్గొన్నారు.

## ఉగాది నాటికి టిడ్కో గృహాలు అప్పగించాలి

టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న పురపాలక కమిషనర్, ఇతర అధికారులు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారులోని టిడ్కో గృహాలను ఉగాది పండగ నాటికి లబ్ధిదారులకు అప్పగించాలని పురపాలక కమిషనర్ నయీమ్ అహ్మద్ అన్నారు. ఆయన అధికారులతో కలిసి శుక్రవారం టిడ్కో ఇళ్ల ప్రాంతంలో పర్యటించారు. 300, 430 చదరపు అడుగులకు చెందిన 700 నివాసాలు అప్పగించేందుకు సిద్ధం చేస్తున్నారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకొని, నిర్మాణాలను పరిశీలించారు. వెంట ఏసీపీ శిరీషా, ఏఈ హరినాయక్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశాజనకంగా వేరుసెనగ ధరలు

రాసులుగా వేరుసెనగ దిగుబడులు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుసెనగ దిగుబడుల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. గత వారం వరకు ఎలాంటి మార్పులేకుండా ఉన్నాయి. శుక్రవారం క్వింటాలు కనిష్ఠంగా రూ.3,399, గరిష్ఠంగా రూ.10,159 పలికింది. సరకు తక్కువగా రావడం, పైమార్కెట్లో డిమాండ్ ఉండటంతో వ్యాపారుల మధ్య పోటీ కారణంగా ధరలు పెరుగుతున్నాయని వ్యాపార వర్గాలు తెలిపాయి. ఇక మిగిలిన దిగుబడుల ధరలు ఇలా ఉన్నాయి. పత్తి క్వింటాలు కనిష్ఠంగా రూ.4,480, గరిష్ఠంగా రూ.8,080. ఆముదాలు రూ.5020-6118, పూలవిత్తనాలు రూ.6061-6211, కందులు రూ.4,655-7,309, శనగలు రూ.5,025-5,180లు పలికాయి.

## అంగన్‌వాడీల బాధ్యతలు తెలుసా?

మౌఖిక పరీక్షలు నిర్వహిస్తున్న ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్, ఐసీడీఎస్ పీడీ, తదితరులు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల ఉద్దేశం ఏంటో తెలుసా..? కార్యకర్తల విధులు, బాధ్యతల గురించి వివరిస్తారా..? అని అభ్యర్థులను ప్రశ్నించారు అధికారులు. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తల ఎంపికకు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఆదోని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్, ఐసీడీఎస్ పీడీ విజయ, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సత్యవతి, సీడీపీవోల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది. ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల పరిధిలోని మూడు అంగన్‌వాడీల పోస్టులు ఉండగా 11 మంది దరఖాస్తు చేశారు. పది మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. అంగన్‌వాడీ ఆయా పోస్టులు 23 ఉండగా.. 45 మంది దరఖాస్తు చేయగా అందులో 41 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం సీడీపీవోలు డిల్లీశ్వరి, సఫరున్నిసా బేగం, నరసమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### కేంద్రాల తనిఖీ

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: పట్టణంలోని తిక్కస్వామి దర్గా ప్రాంతంలోని అంగన్‌వాడీ కేంద్రం-85ను శుక్రవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు జిల్లా పీడీ విజయ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో అందుతున్న పౌష్టికాహారం గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సరకుల నిల్వలు, దస్త్రాలు పరిశీలించి కేంద్రం కార్యకర్త సరోజమ్మ, ఆయా ఓంకారమ్మను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## శెభాష్ మేఘన

☛ 2 మ్యాచులు.. 16 వికెట్లు

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: తన మీడియం పేస్ బౌలింగ్‌తో ప్రత్యర్థులకు చుక్కలు చూపుతుంది.. ఇన్, ఔట్ స్వింగర్, యార్కర్ బంతులు వేసి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెడుతుంది ఆదోని పట్టణానికి చెందిన క్రికెట్ క్రీడాకారిణి మేఘన. ఇటీవల కర్నూలు నగరంలో ఎం.ఎ.ఇస్పాన్ అండర్-14 బాలికల క్రికెట్ పోటీలు జరిగాయి. ఇందులో భాగంగా రెండు మ్యాచుల్లో ప్రతిభ చాటి నాలుగు ఇన్నింగ్స్‌లో ఏకంగా 16 వికెట్లు పడగొట్టి శెభాష్ అనిపించుకుంది. కర్నూలు-ఏ జట్టుపై ఆదోని-ఏ జట్టు విజయం సాధించడంలో కీలకపాత్ర వహించిన మేఘన మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును సొంతం చేసుకుంది.

### నిత్య సాధనతో..

నేషనల్ హైస్కూల్ తొమ్మిదో తరగతి చదువుతున్న మేఘన క్రికెట్‌పై ఆసక్తి పెంచుకుంది. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఆదోని తాలూకా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ శిబిరంలో రెండేళ్లుగా బౌలింగ్‌లో సాధన చేస్తుంది. కచ్ బాలాజీరావు పర్యవేక్షణలో మెలకువలు నేర్చుకుంటూ దూసుకెళ్తోంది. ఇప్పటికే జిల్లా, సౌత్‌జోన్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటింది. బౌలింగ్‌లో రాణించి జాతీయ మహిళా క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి తన బౌలింగ్ సత్తా చాటడమే లక్ష్యంగా పెట్టుకున్నానంటోంది మేఘన.

## అట్టహాసంగా అవగాహన

ఆస్పరి, న్యూస్‌టుడే: విద్యార్థులు పరీక్షలంటే భయంతో కాకుండా.. ఇష్టంగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని వక్తలు అన్నారు. పుటకలమర్రి గ్రామ సమీపంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ షమీలా ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపై సమావేశం నిర్వహించారు. జాషువా ఫౌండేషన్ ఛైర్మన్ దేవేంద్రయ్య విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు అందజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి నగదు బహుమతులు అందజేస్తానని సొసైటీ డైరెక్టర్ మల్లికార్జున తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.30 లక్షలతో తాగునీటి పథకం పనులు

హనువాళు గ్రామంలో ఫిల్టర్‌బెడ్స్‌లో ఇటుకలు అమర్చుతున్న కార్మికులు

స్పందనకు వందనం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: హనువాళు తాగునీటి పథకానికి సంబంధించిన ఫిల్టర్‌బెడ్స్ మరమ్మతు పనులు చేపట్టారు. గతేడాది మే 3న 'ఈనాడు'లో ప్రచురితమైన 'నీటిశుద్ధి నిర్వ'హరణం' అనే శీర్షికన కథనానికి స్పందించారు. ఫిల్టర్ బెడ్స్ పనిచేయక పోవడంతో నీటిని శుద్ధి చేయకుండానే నేరుగా సరఫరా చేసేవారు. కలుషిత నీరే తాగేవారు. 'ఈనాడు' కథనంతో అధికారులు, పాలకులు స్పందించి మరమ్మతు పనులు చేపట్టారు. తాగునీటి నిర్వహణ పొదుపు నిధుల కింద రూ.30లక్షల నిధులతో రెండు ఫిల్టర్ బెడ్స్ మరమ్మతులు చేశారు. ఇటుకలు అమర్చి శుభ్రం చేసి, ఆపై 20, 12 ఎం.ఎం., కంకర వేసి, ఇసుకను పరిచారు. మరో ఫిల్టర్ బెడ్‌కు రూ.11 లక్షలు మంజూరయ్యాయి. మార్చిలో మిగిలినవి కూడా మరమ్మతు చేయిస్తామని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ మధుకృష్ణ ఆచారి తెలిపారు.

## అప్పుల బాధతో ఆత్మహత్యాయత్నం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: దేవనకొండ గ్రామానికి చెందిన చంద్రయ్య శుక్రవారం పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఆస్పత్రి ఔట్‌పోస్టు పోలీసులు తెలిపారు. గుర్తించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కోసం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. అప్పుల బాధ తాళలేకనే ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## విద్యుత్తు నియంత్రికలో మంటలు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణంలోని పోలీసు క్వార్టర్స్ ముఖ ద్వారం వద్ద ఉన్న విద్యుత్తు నియంత్రిక చుట్టూ శుక్రవారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే గుర్తించిన సీఐ రాజశేఖర్‌రెడ్డి సిబ్బంది, స్థానికులతో కలిసి మంటలను అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైంది. వారం కిందట కూడా మంటలు చెలరేగితే.. స్థానికులు ఆర్పివేశారు. విద్యుత్తు నియంత్రిక చుట్టూ చెత్తాచెదారం చేరడంతోనే అగ్నిప్రమాదం జరిగిందని, శుభ్రత చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యార్థుల అభినయం.. కళారంగోత్సవం

రంగోత్సవంలో ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థినులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా కళలతోనే విద్యనందించాలని సంకల్పించాయి ప్రభుత్వాలు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల్లోని సృజనాత్మకత, సాంస్కృతిక కళలను ప్రోత్సాహక వార్షికోత్సవాల్లో భాగంగా సమగ్ర శిక్షా అభియాన్ నేతృత్వంలో ఇటీవల కర్నూలులో నిర్వహించిన బాలోత్సవం, రంగోత్సవం కార్యక్రమాల్లో పత్తికొండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపి ఔరా అనిపించారు. ఉత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో భాగంగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాటలు, నృత్యాలు, నాటకాలు, జానపద నృత్యాలు, ఏకపాత్రాభినయాలు, చేతిరాత (దస్తూరి) తదితర విభాగాల్లో విద్యార్థినులు సత్తా చాటి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

### సాధనతోనే సాధ్యం

పత్తికొండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ఈ వేదికను తమ ప్రతిభ చాటేందుకు చక్కగా సద్వినియోగం చేసుకున్నారు. ఉత్సవాల్లో ప్రదర్శించేందుకు తగ్గట్టు విద్యార్థినుల ఆసక్తిని బట్టి ఆయా అంశాల్లో ఉపాధ్యాయినులు ప్రత్యేక తర్ఫీదు ఇచ్చారు. సాధన చేస్తే సాధ్యం కానిది ఏదా లేదని నిరూపించారు. పరవస్తు చంద్రశ్రీ ఝాన్సీలక్ష్మీబాయి ఏకపాత్రాభినయం, కూచిపూడి నృత్యాలతో అలరించింది. రాధాశ్రీజనని సోదెమ్మ కూచిపూడి నృత్యం, ఇతర జానపద నృత్యాలు, ఎరుకల సోదెమ్మ నాటికలోనూ ప్రశంసలు అందుకుంది. పోటీల్లో ప్రతిభ కనబర్చి బహుమతులు పొంది, పాఠశాలకు పేరు తెచ్చిపెట్టారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని కాటం శ్రీదేవి, ఇతర ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు. బహుమతులు, ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో పాఠశాల విద్యార్థినులు జి.కావ్య, మహాలక్ష్మి, గాయత్రి, చెస్మా, రాధశ్రీజననీ తదితరులు ఉన్నారు.

### ఆసక్తిగా పాల్గొన్నారు

- సరిత, పాఠశాల ఉపాధ్యాయిని, పత్తికొండ

పోటీల్లో పాల్గొనే అవకాశం రావటంతో విద్యార్థినుల ఆసక్తిని బట్టి వారికి వివిధ అంశాల్లో తర్ఫీదు ఇచ్చాం. కూచిపూడి, జానపద నృత్యాలతో పాటు ఏకపాత్రాభినయం, బృంద నృత్యాలు, చేతిరాత, వక్తృత్వ, చిత్రలేఖనం తదితర అంశాలపై శిక్షణ నిచ్చాం. ఆశించిన స్థాయిలో వారు ఆయా అంశాల్లో మంచి నైపుణ్యం ప్రదర్శించి బహుమతులు గెలుచుకున్నారు.

**IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE: KURNOOL AT ADONI**
**E.P.No. 74/2021 in O.S. 90/2015**

Between:
C.Aruna Kumari, W/o K.Mallikarjuna, aged 66 years, Hindu, R/o H.No. 51-1026-F4, Indra Gandhi Nagar, Kurnool - **Decree Holder**

**And**

Y.V.Ramana Reddy (died) Rep. by his L.Rs., J.Dr. No.1 and 2
1. Y.Sunitha W/o Y.V.Ramana Reddy, aged about 50 years.
2. Y.Meghanatha Reddy, S/o Y.V.Ramana Reddy, aged about 28 years,
The J.Drs., 1 and 2 are Hindus, R/o Pagidirayi Village, Tuggali Mandal, Pattikonda Taluk.
Now the J.Drs., 1 and 2 are residents of C/o MPV Raghurami Reddy, Flat No. 404, MS-9, Sri Sai Balaji Residency, Sri Brahma Colony, Bellary Road, Kurnool- 518003.
3. P.Jaganatha Reddy S/o P.Hanumantha Reddy, aged about 45 years, Hindu, R/o H.No. 40/799, Nehru Nagar, Kurnool.
R/o Pagidirayi Village, Tuggali Mandal, Pattikonda Taluk, Kurnool Dist.
} **Judgement-Debtors**

బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలంగా ప్రజలందరికీ తెలియజేయడం ఏమనగా, ఈ క్రింద కనబరచిన షెడ్యూలు ఆస్తిని పై తెలిపిన కోర్టుయందు బహిరంగంగా తేదీ: 13/03/2026న ఉదయం 10.30 ని॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ మధ్య సమయంలో వేలం వేయుదురు. షెడ్యూలు ఆస్తిని కొనదలచిన వారు బహిరంగ వేలంలో పాల్గొనవచ్చును. షెడ్యూలు ఆస్తి వివరాలకు కోర్టు రికార్డును గాని D.Hr వకీలు ఆఫీసులో గాని తెలుసుకోవచ్చును.

**SCHEDULE Item No. 3**

Land situated within the registration District of Kunool and Sub- Registration District of Pattikonda within the limits of Pagidirayi Village of Tuggali Mandal, with the following particulars. **Sy.No. 401-1, Extent: Ac. 12-03 cents**

**Boundaries: East:** Lands of P.Jaganatha Reddy S/o P.Hanumantha Reddy and P.Rama Lakshmamma W/o. Venkata Reddy, **West:** Lands of Vishnu Vardhan Reddy S/o. Lakshmi Reddy and Vasudeva Reddy S/o. Lakshmi Reddy, **North:** Lands of Kamalakar Reddy S/o. Hanumantha Reddy and Hanumanthamma W/o. Hanumantha Reddy, **South:** Lands of Gongali Narayana Kavali Nettekallu and Chinna Ranganna.

**D.Hr. Value: Rs. 12,00,000-00**
**Court Amen's Value: Rs. 38,00,000-00**
**Encumbrance.** Item No. 3 of the E.P. schedule property was **Mortgaged** by the **J.Dr., No.3 (P.Jaganatha Reddy)** and **P.Sarojamma** infavour of **KDCC Bank Pattikonda Branch,** for sum of Rs. 05,00,000-00 on 03-04-2021 under Document No. **123/2021**, subject to realization of mortgaged amount.

(BY ORDER OF THE COURT)
**S.Basheer,** B.Com.,B.L., Advocate for Decree- Holders., Adoni- 518301. Mobile No. 94418 93826.

(c) eenadu

# ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

## ఉగాదిలోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉగాదిలోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి వెంకటసుబ్బయ్య సూచించారు. ప్యాలకుర్తిలో శుక్రవారం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. వివిధ దశల్లోని గృహాలు ఉగాదిలోగా పూర్తి చేయకపోతే రద్దవుతాయని తెలిపారు. అనంతరం కార్యాలయంలో సిబ్బందితో సమావేశంలో మాట్లాడుతూ.. ఇళ్లను పూర్తి చేసేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డీఈఈ లాల్ కృష్ణ, ఎంపీడీవో రాముడు, పర్మి ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఇంజినీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

## పంటల్లో నికరాదాయం పెంచేందుకు కృషి చేయాలి

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పంటల సమగ్ర నిర్వహణపై ఇచ్చే శిక్షణ సద్వినియోగం చేసుకుని నికరాదాయం పెంచేందుకు కృషి చేయాలని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్ర చౌదరి సూచించారు. దేశీ కార్యక్రమం కింద శుక్రవారం కేంద్రంలో ఇన్‌పుట్ డీలర్లకు 48 వారాల పాటు ఇచ్చే శిక్షణను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. డీలర్లకు అధునాతన పద్ధతులు, ఖర్చు తగ్గింపు, సాంకేతికంగా వ్యవసాయ పరిజ్ఞానంపై శిక్షణ ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్సీ ఏడీఏ అరుణకుమారి, మహదేవయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ రాఘవేంద్రచౌదరి

## పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పురపాలక కమిషనర్ గంగిరెడ్డి హెచ్చరించారు. పట్టణంలో మెయిన్ రోడ్డు, గాంధీనగర్ కాలనీలో శుక్రవారం పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నిర్లక్ష్యం చేస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్రస్థాయిలో శానిటేషన్ అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు కూడా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్త ఎక్కపడితే అక్కడ వేయరాదన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, సిబ్బంది ఉన్నారు.

## విద్యతో ఉజ్వల భవిత

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: జీవితంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఎంతో మంది విద్యార్థులు చదివి ఉన్నత స్థాయికి ఎదిగారని పూర్వ ప్రధాన ఉపాధ్యాయుడు జె.రామచంద్రుడు అన్నారు. మీరు కూడా బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. శుక్రవారం పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలతో అలరించారు.

# డబ్బులిస్తే డబ్బాలు

✦ వైకాపా హయాంలో ఇష్టారాజ్యంగా వెలసిన దుకాణాలు
✦ 200కు పైగానే ఏర్పాటు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో ఖాళీ స్థలాలను విచ్చలవిడిగా ఆక్రమించేశారు. డబ్బులు ఇస్తే చాలు.. ఎక్కడైనా డబ్బాలు వేసుకోవడానికి అనుమతిచ్చారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు రాజకీయ నేతలకు వరంగా మారింది. రోడ్ల పక్కన, ఇష్టారాజ్యంగా ఆక్రమ దుకాణాలు వేసి సొమ్ము చేసుకున్నారు. పట్టణంలో దందా జోరుగా సాగింది. ఎక్కడపడితే అక్కడ దుకాణాలు ఏర్పాటు చేసుకుని సొమ్ము చేసుకున్నారు.

మార్కెట్ యార్డులో వెలసిన దుకాణాలు

### బంకుల తొలగింపునకు చర్యలు
–గంగిరెడ్డి, పురపాలక కమిషనర్, ఎమ్మిగనూరు

బంకులను రోడ్ల పక్కన వేసుకుంటే చర్యలు తీసుకుంటాం. కొత్తగా ఎక్కడైనా సరే వేసి ఉంటే ఆ యజమానులకు నోటీసులు ఇచ్చి తొలగించేస్తాం. ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే సహించేది లేదు.

### మామూళ్లు తీసుకుని..

వైకాపా హయాంలో దాదాపు 200కు పైగానే బంకులు వేసి సొమ్ము చేసుకున్నారు. ఒక్కో బంకు వద్ద రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు మామూళ్లు తీసుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో పది దుకాణాలు, ఎన్టీఆర్ తారక రామ పార్కు పక్కన ఐదు, గుడికల్లు రోడ్డు పిల్లర్‌బెడ్‌ను ఆనుకుని ఐదు, పెద్ద పార్కు సమీపంలో ఉన్న ఎల్లెల్సీ గట్టుపై ఏకంగా 100కు పైగానే బంకులు అక్రమంగా వెలిశాయి. స్థానిక ఓంశాంతి సర్కిల్ నుంచి మంత్రాలయం రోడ్డులోని హెచ్‌పీ గ్యాస్ గోదాము వరకు దాదాపు 2 కి.మీ మేర కాలువ పొడవునా ఇదే పరిస్థితి.

### కాలువ అంతా కనుమరుగైపోయింది

☛ మున్సిపల్ కార్యాలయాన్ని ఆనుకుని రెండు దుకాణాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గతంలో తొలగించిన బంకులను వైకాపా నేతల సిఫార్సుతో మళ్లీ దాదాపు పది ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల గాంధీ నగర్ గేట్ వద్ద ఐదు బంకులను కొత్తగా ఏర్పాటు చేశారు. వీటితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు కిమ్మనడం లేదు.

☛ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ రెండేళ్లుగా ఎద్దుల మార్కెట్ చుట్టూ ఏకంగా 20 బంకులను వేయించారు. లక్ష్మీపేట, సంజీవనగర్, శివనగర్, రామవేంద్ర, మెయిన్ బజార్, పెద్ద పార్కు రోడ్డు ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి. అధికారులు చొరవ తీసుకొని అక్రమంగా వెలసిన బంకులను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నెలాఖరులోగా పేర్లు నమోదు చేసుకోవాలి

కోసిగి: యూనిక్ ఐడీ పొందేందుకు రైతులు ఈ నెలాఖరులోగా రైతు రిజిస్ట్రీలో పేర్లు నమోదు చేసుకోవాలని ఏవో వరప్రసాద్ సూచించారు. కోసిగి వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. మండలంలో 11,238 మంది పీఎం కిసాన్ లబ్ధిదారులు ఉండగా వారిలో 9,308 మంది లబ్ధిదారులు మాత్రమే నమోదు చేసుకున్నారన్నారు.

### మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573624
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

కోసిగి, న్యూస్‌టుడే: ?: మండలంలోని చింతకుంట గ్రామంలో ప్రధాన రోడ్డుపై ఉన్న కాలువల్లో మురుగు నీరు నిండి దుర్వాసన వస్తోంది. - రవికుమార్, చింతకుంట ✔: పారిశుద్ధ్య కార్మికులను పంపించి కాలువల్లో మురుగు తొలగిస్తాం. - ఈరన్న, సర్పంచ్, చింతకుంట

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని బాపులదొడ్డి గ్రామంలో వారం రోజుల నుంచి కాల్వలు శుభ్రం చేయడం లేదు. - నర్సయ్య, స్థానికుడు ✔: గ్రామంలోని అపరిశుభ్రత సమస్య గురించి గ్రామ కార్యదర్శి, సర్పంచితో చర్చించి పారిశుద్ధ్య పనులు చేపడతాం. - ప్రభావతీదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: విజయభాస్కర్‌రెడ్డి నగర్‌లో మురుగు నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలోనూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. - రాజు, కోడుమూరు ✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - వెంకటేశ్వర్లు, పారిశుద్ధ్య అధికారి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: క్రాంతినగర్ కాలనీలో తాగునీరు రాక చేతిపంపు నీరే దిక్కవుతోంది. - రాజు, స్థానికుడు ✔: తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. - నీరజా, డీఈ ?: మునెప్పనగర్ కాలనీలో కాల్వలు లేక రోడ్లపై మురుగునీరు నిలిచింది. దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. - రంగన్న, కాలనీ వాసి ✔: కాల్వలను శుభ్రం చేయిస్తాం. - శ్రీనివాసులు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎమ్మిగనూరు

## త్వరలో శనగ కొనుగోలు కేంద్రాలు

సి.బెళగల్, న్యూస్‌టుడే: మండలంలోని పోలకల్, సి.బెళగల్ గ్రామాల్లో శనగపంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు చేయనున్నట్లు ఏవో మల్లేషకుమార్ పేర్కొన్నారు. సి.బెళగల్ వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం ఏఈవో శిరీష అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మండలంలో 637 రైతులు 840 ఎకరాల్లో శనగ పంట సాగు చేశారన్నారు. పంటను మద్దతు ధరకు అమ్ముకోవాలంటే రైతుసేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు.

## వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.10,010

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వేరుసెనగ ధర శుక్రవారం క్వింటా రూ.10 వేలు దాటింది. క్వింటా గరిష్ఠ ధర రూ.10,010, మధ్యస్థ ధర రూ.9,100, కనిష్ఠ ధర రూ.5,360కు వ్యాపారులు కొన్నారు. 166 మంది రైతులు 5,206 వేరుసెనగ బస్తాలు మార్కెట్‌కు అమ్మకానికి తెచ్చారు. ఆముదాలు గరిష్ఠ, మధ్యస్థ ధర రూ.6,001, కనిష్ఠ ధర రూ.5,813 పలికింది. కందులు క్వింటా గరిష్ఠ ధర రూ.6,786, మధ్యస్థ ధర రూ.6,507 కనిష్ఠ ధర రూ.4,010కు కొన్నారు. మొక్కజొన్న గరిష్ఠ, మధ్యస్థ ధర రూ.1,673, కనిష్ఠ ధర రూ.1,653 పలికింది.

### సంక్షిప్త సమాచారం

మంత్రాలయం గ్రామీణం: మంత్రాలయం రాఘవేంద్ర స్వామి పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు ధార్మిక పర్యటనలో భాగంగా కర్ణాటకలోని మైసూరుకు బయలుదేరి వెళ్లారు.

కోడుమూరు గ్రామీణం: ఆదాయం పెంచుకుని గ్రామంలోని సమస్యలు పరిష్కరించేందుకు తిరిగి ప్రజలకే ఖర్చు చేయాలని ఎంపీడీవో రాముడు పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సొంత ఆదాయ వనరులు పెంచుకునే పద్ధతులపై వీడీవోలు, డిజిటల్ సహాయకులకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు.

గూడూరు గ్రామీణం: పట్టణంలోని ఎస్సీ కాలనీ ప్రజలకు సైబర్ నేరాలు తదితర అంశాలపై శుక్రవారం కోడుమూరు సీఐ తబ్రేజ్ అవగాహన కల్పించారు.

ఎమ్మిగనూరు గ్రామీణం: మండలంలోని మసీదుపురంలో శుక్రవారం వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అనంతరం విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

ఎమ్మిగనూరు: విద్యుత్తు ఉద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ నాయకుడు విజయేంద్ర డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం విద్యుత్తు మీటర్ రీడర్స్ సంస్థ ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహించారు. స్మార్ట్ మీటర్ల బిగింపుతో వందలాది మంది కార్మికులు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు.

నాగలదిన్నె(నందవరం): గృహ నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేయాలని ఎంపీడీవో పుల్లయ్య సూచించారు. శుక్రవారం నాగలదిన్నె గ్రామంలో ఇంటి నిర్మాణ పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ద్వారా గృహాలను పొందిన లబ్ధిదారులు వచ్చే నెలలోపు పూర్తి చేసుకోవాలన్నారు.

### యంత్రం అమర్చారు.. కనెక్షన్ మరిచారు



మండలంలోని బసలదొడ్డిలోని ఒకటో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో నీటి శుద్ధి యంత్రాన్ని అమర్చి విద్యుత్తు కనెక్షన్ మరిచారు. దీంతో వారికి శుద్ధ జలం అందడం లేదు. గత్యంతరం లేక కేంద్రానికి వచ్చే వారు కలుషిత నీటిని తాగుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి యంత్రానికి విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెద్దకడబూరు

### అక్కరకు రాని నీటి ట్యాంకు

ఎద్దుల మార్కెట్‌లో నీటి వసతి కోసం ఏర్పాటు చేసిన నీటి ట్యాంకు వృథాగా మారింది. వేసిన బోరు విరిగిపోగా.. ట్యాంకుకు ఉన్న కుళాయిలను ధ్వంసం చేశారు. దాదాపు రూ.1.20 లక్షలతో నిర్మించిన నీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం వేసవి సీజన్ కావడంతో పశువులు, సంతకు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చొరవ తీసుకొని నీటి ట్యాంకుకు మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

### ప్రహరీ లేదాయె.. భద్రత కరవాయె

మండలంలోని ధర్మపురం ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. పాఠశాల ఎమ్మిగనూరు-మంత్రాలయం 167 జాతీయ రహదారి ప్రధాన రోడ్డుకు ఆనుకుని ఉంది. ప్రహరీ లేకపోవడంతో విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని విన్నవిస్తున్నారు.
– న్యూస్‌టుడే, ధర్మపురం(నందవరం),

## అంతర్గత రహదారులకు రూ.1.95 కోట్లు

కల్లుకుంటలో పనులు ప్రారంభిస్తున్న తెదేపా నాయకులు

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలో అంతర్గత రహదారులకు మహర్దశ వచ్చింది. ఉపాధి హామీ పథకం కింద మండలంలోని 29 పనులకు రూ.1.95 కోట్లు మంజూరైనట్లు పంచాయతీరాజ్ ఏఈ మల్లయ్య తెలిపారు. మంజూరైన గ్రామాల్లో పనులు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కల్లుకుంటలో రూ.20 లక్షలతో రెండు పనులు, హెచ్.మురవణి గ్రామంలో రూ.30 లక్షలతో మూడు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు తాయన్న, నర్సింహులు, నర్సప్ప, చంటెన్న తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక గంజహళ్లి దర్గా

☛ రేపటి నుంచి ఉరుసు


బ్రాహ్మణుడికి నిజస్వరూపం చూపే స్వామి ఆనవాళ్ల విగ్రహాలు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: సర్వమత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది మహాత్మ బడేసాహెబ్‌స్వామి దర్గా. దర్గాలో ఆదివారం నుంచి ఉరుసు ప్రారంభం కానుంది. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమానికి జిల్లాలో ప్రాముఖ్యత ఉంది. ఏటా పాల్గుణ శుద్ధ సప్తమి రోజున ఉరుసు నిర్వహిస్తారు. దర్గాను దర్శించుకునేందుకు జిల్లా నలుమూల ప్రాంతాలతో పాటు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భక్తులు హాజరవుతారు. అధికారులు భక్తులకు కావాల్సిన వసతి ఏర్పాట్లు చేశారు.

● ఉరుసులో భాగంగా 22న గంధం, 23న ఉరుసు, 24న జియారత్ పూజా కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా దర్గాకు ప్రత్యేక అలంకరణలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

### గ్రామంలో ప్రత్యేక బందోబస్తు

ఉరుసులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సీఐ జి.చంద్రబాబు చెప్పారు. ప్రత్యేక పోలీసు బలగాలను నియమించినట్లు పేర్కొన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే ఉపేక్షించేది లేదన్నారు. భక్తుల సౌకర్యార్థం 10-15 ఆర్టీసీ అధికారులు బస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

### భక్తులకు ఏర్పాట్లు
– కుబేర్‌రెడ్డి, ధర్మకర్త, గంజహళ్లి

ఏటా ఉరుసుకు సుమారు లక్ష మందికి పైగా భక్తులు హాజరవుతారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నాం. తాగునీటి కోసం 25 దాకా ట్యాంకర్లు ఏర్పాట్లు చేశాం. పారిశుద్ధ్యం, విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా సంబంధితాధికారులు సహకారం అందించాలి.

## మహిళా విద్యతోనే సమాజాభివృద్ధి

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ భార్గవి

ముగతి(నందవరం), న్యూస్‌టుడే: మహిళా విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి సూచించారు. శుక్రవారం ముగతిలో మహిళా భద్రత, సైబర్ క్రైం, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ.. ఆడ పిల్లలకు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. పుట్టబోయే పిల్లల్లోనూ మానసిక, శారీరక ఎదుగుదల ఉండదన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ మోసాలకు ప్రధాన కారణం అత్యాశేనన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ఎవరైనా ఇస్తే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సై తిమ్మారెడ్డి, పోలీసు సిబ్బంది వీరేశ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

గోనెగండ్ల, న్యూస్‌టుడే: విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఉచిత విద్య పొందేందుకు 2026-27 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని మండల విద్యాధికారి-2 నీలకంఠ శుక్రవారం తెలిపారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ, స్టేట్ సిలబస్ బోధిస్తున్న పాఠశాలలను ఎంపిక చేసుకోవచ్చన్నారు. పిల్లలు ఐదేళ్లు పైబడి ఉండాలని పేర్కొన్నారు. వచ్చే నెల 10వ తేదీ వరకు గడువు ఉందని చెప్పారు. పిల్లల తల్లిదండ్రులు సమీపంలో ఉన్న సచివాలయం, మీసేవ లేదా మండల విద్యాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిపై చర్యలకు డిమాండ్

మాట్లాడుతున్న ఆర్‌యూఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: కౌతాళం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఆర్‌యూఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ డిమాండ్ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బియ్యం విషయంలో వచ్చిన ఆరోపణలపై మండల, జిల్లా స్థాయి అధికారులు విచారించి నిజనిజాలను బయటపెట్టాలన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠ

కార్యక్రమంలో పాల్గొన్న పీఠాధిపతి తదితరులు

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: కౌతాళం మండలంలోని హాల్వి గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో చదువుల తల్లి సరస్వతీదేవి విగ్రహాన్ని శుక్రవారం ప్రతిష్ఠించారు. పాఠశాల స్థల దాతలైన మహాంతేశ్వర మఠం పీఠాధిపతులు అభినవ మహాంత మహాస్వాములు, విగ్రహదాతలు బసవప్రభు, చన్నప్ప, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు ఉలిగయ్య, దర్గామౌలాసాబ్, ఈడిగ హనుమంతు గౌడు, తాగునీటి సంపు నిర్మాణ దాత కామవరం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ.. పది పరీక్షలకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: గోనెగండ్లలోని గంజహళ్లి రోడ్డులో నిర్మించిన నూతన పంచముఖిస్వామి ఆలయ ప్రారంభోత్సవ వేడుక శుక్రవారం వైభవంగా జరిగింది. మూడురోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పంచముఖ ఆంజనేయస్వామి, గణపతి, నవగ్రహాలు, ధ్వజస్తంభం, నాగదేవత తదితర విగ్రహాలను వేదపండితులు ప్రతిష్ఠ చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

## వైభవంగా రాఘవేంద్ర స్వామి రథోత్సవం

రథాన్ని లాగుతున్న భక్తులు

కోసిగి, న్యూస్‌టుడే: మండలంలోని అగసనూరులో వెలసియున్న గురు రాఘవేంద్ర స్వామి రథోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి బృందావనానికి గ్రామ పెద్దలు, అర్చకుల ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. స్వామిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. సాయంత్రం భక్త జన జయ జయధ్వానాల మధ్య స్వామి వారి రథోత్సవాన్ని నిర్వహించారు.

## నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ నాయీ బ్రాహ్మణ నూతన కమిటీని నాయీ బ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ పి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ ప్రెసిడెంట్‌గా చిన్నశ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్‌గా పి.నాగేంద్ర తదితరులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పట్టణంలోని నాయీబ్రాహ్మణ సేవాసమితి తలపెట్టిన దేవాలయ నిర్మాణం, భజనమండలి నిర్మాణానికి సంబంధించిన సమస్యలను డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సంఘ మాజీ పెద్దలు మాస్టర్ వెంకటేశ్వర్లు, పెద్ద శ్రీనివాసులు, చంద్రశేఖర్, పెద్దశేఖర్, వెంకటేశ్వర్లు, రాముడు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: సీపీఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మార్చి 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్న జిల్లా స్థాయి సైద్ధాంతిక శిక్షణ తరగతులకు సంబంధించిన గోడపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్‌యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాలోకి చేరికలు

నందవరం, న్యూస్‌టుడే: తెదేపాకు చెందిన పలువురు నాయకులు వైకాపాలో చేరారు. శుక్రవారం స్థానిక ఎమ్మిగనూరులోని మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సమక్షంలో మాచాపురం గ్రామానికి చెందిన తెదేపా నాయకులు సుధాకర్ రెడ్డి, సప్పోగు తిక్కయ్య, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ భర్త యాకోబు, తెదేపా బూత్ కన్వీనర్ భాస్కర్, ఎస్ఎంసీ ఛైర్మన్ భర్త అశోక్, సీనియర్ నాయకులు జీవరత్నం, వీరారెడ్డి ఇమ్మానియేలు తోపాటు 30 కుటుంబాలు వైకాపాలో చేరారు.

# అధైర్యపడకుండా.. ఆగిపోకుండా

● స్వశక్తితో రాణిస్తున్న మహిళలు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆ మహిళలు కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలుస్తున్నారు. భర్తను కోల్పోయినా ఏ మాత్రం కుంగిపోకుండా ధైర్యంగా ముందుకెళుతూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఒకరి కింద పనిచేయకుండా.. రుణాలు పొంది స్వశక్తితో ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు. ఒకరు హోమ్ ఫుడ్స్ తయారు చేస్తూ, మరొకరు చీరల వ్యాపారం చేస్తూ కుటుంబాలను పోషిస్తున్నారు. పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

### స్త్రీ నిధితో ఉపాధి కల్పిస్తూ.. – నాగమణి, కోడుమూరు

భర్త చనిపోవటంతో ఆర్థిక అవసరాల కోసం ఉపాధి కోసం అన్వేషించ లేదు. సొంతంగా పెట్టుబడి పెట్టి ఎదగాలనుకున్నా. దాంతో స్త్రీ నిధి రూ.లక్షతో హోమ్ ఫుడ్స్ తయారు చేసి అమ్ముతున్నా. భక్షాలు, బాదుషా తదితర పిండి వంటలు, రొట్టెలు తయారు చేసి విక్రయిస్తున్నాను. ఎలాంటి కార్యాలకైనా ఆర్డర్లు తీసుకుని అందిస్తుంటా. సీజన్‌లో ఇద్దరు, ముగ్గురు మహిళలకు ఉపాధి కల్పిస్తున్నా. నెలకు రూ.20 లడ్డూ, వేలకు పైగా లాభం వస్తుంది. కుమారుడిని వృత్తి విద్య కోర్సు చదివిస్తున్నా.

### చీరల వ్యాపారంతో లాభాలు –నర్మద, కోడుమూరు

పొదుపు సంఘంలో ఉండి చిన్న పనులు చేసుకునేదాన్ని. బ్యాంకుకు కొంతమంది రుణాలు చెల్లించకపోవటంతో పొదుపు సంఘం నడవలేదు. దాంతో ఏ మాత్రం అధైర్య పడకుండా ప్రైవేటు సంస్థ నుంచి రూ.50 వేలు రుణం తీసుకుని చీరల వ్యాపారం మొదలుపెట్టాను. దాంతో పాటు శుభకార్యాలు, వివాహాలకు మహిళలను ముస్తాబు చేయటం కోసం బ్యూటీపార్లర్ నడుపుతున్నా. వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తున్నా. వివాహ వేడుకల సమయంలో నెలకు ఖర్చులన్నీ పోగా రూ.40 వేల దాకా మిగులుతుంది. ఇద్దరు మహిళలకు సీజన్‌లో పని కల్పిస్తున్నా. సాధారణ సమయాల్లో నెలకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు మిగులుతుంది.

(c) eenadu

# కర్నూలు

• కర్నూలు • పాణ్యం

నగదు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

## హుండీ ఆదాయం రూ.5.52 లక్షలు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: పవిత్ర పుణ్యక్షేత్రమైన కాల్వబుగ్గ బుగ్గరామేశ్వరస్వామి హుండీని శుక్రవారం లెక్కించగా రూ.5.52 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో మద్దిలేటి తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా హుండీలను లెక్కించగా ఈ మొత్తం వచ్చినట్లు వివరించారు. శాశ్వత హుండీ ద్వారా రూ.4.50 లక్షలు, అన్నదానం ద్వారా రూ.22 వేలు, తాత్కాలిక హుండీ ద్వారా రూ.80 వేలు వచ్చినట్లు ఈవో చెప్పారు.

## బకాయిలు చెల్లించాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : మధ్యాహ్న భోజనం, పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించి బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి విజయ రామాంజనేయులు, సుధాకరప్ప తదితరులు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం కర్నూలులో విద్యాశాఖ ఏడీకి వినతిపత్రం అందించారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు.

**మేమున్నాం.. మీకు తోడుగా..** (10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

?: బుధవారపేట వీధుల్లో మురుగు కాలువలను శుభ్రం చేయాలి. వ్యర్థాలు పేరుకుపోయాయి. - **సునీల్**

?: దేవనగర్, విఠల్‌నగర్, ప్రకాష్‌నగర్‌లలో దోమల బెడద అధికంగా ఉంది. ఫాగింగ్ అవసరం. - **స్థానికులు**

✔: ఆయా ప్రాంతాలను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తాం. - **నగరపాలక సంస్థ అధికారులు**

– న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలకసంస్థ

రాజ్‌విహార్ కూడలి ప్రాంతంలో నిరసన తెలుపుతున్న సీపీఐ నేతలు

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం, లెనిన్‌బాబు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక రాజవిహార్ కూడలిలో అంబేడ్కర్ చిత్రపటానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు మహేష్, నాగరాజు, నల్లన్న, భారతి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విపణికి పోటెత్తిన దిగుబడులు

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం వివిధ పంట దిగుబడులు పోటెత్తాయి. వాము భారీగా తరలివచ్చింది. ఈ నేపథ్యంలో స్థలం లేకపోవడంతో రైతులు నేలపైనే దిగుబడులు కుప్పలుగా పోయాల్సి వచ్చింది. మరోవైపు వ్యాపారులు సిండికేట్లై ధరలు తగ్గించేశారని పలువురు పేర్కొన్నారు.

# చుక్కలు చూపిస్తున్నారు

■ మందుబాబులపై కఠినచర్యలు ■ పట్టుబడితే భారీ జరిమానా

శ్వాస పరీక్ష పరికరంతో తనిఖీ చేస్తున్న పోలీసు అధికారులు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగర పరిధిలో పలువురు మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్నారు. విపరీతమైన వేగంతో వెళుతుండటం.. రాంగ్‌రూట్లలో ప్రయాణిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించేందుకు పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపకుండా తగిన బుద్ధి చెప్పేందుకు కర్నూలు ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నారు.

### రూ.10 వేల వరకు..

పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన ఒక్కొక్కరిని కోర్టులో హాజరుపరుస్తుండగా రూ.10 వేల వరకు జరిమానా పడుతోంది. చెల్లించని పక్షంలో జైలుశిక్ష అనుభవించాల్సి ఉండటంతో మందుబాబులు ఆ మొత్తాన్ని చెల్లిస్తున్నారు. ఇటీవల ఒకరోజు 93 మంది మందుబాబులను కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. ఈ నేపథ్యంలో వాహనచోదకుల్లో కొంత మార్పు వస్తోంది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిత్యం చేయడం ద్వారా ఎంతో ప్రయోజనం కలుగుతుంది. నగర పరిధిలో ప్రమాదాలు సైతం తగ్గుతాయి.

### ఎస్పీ ప్రత్యేక దృష్టి

కల్లూరు మండలం చిన్నటేకూరు పరిధిలో బస్సు ప్రమాదానికి గురై 19 మంది అగ్నికి ఆహుతైన విషయం తెలిసిందే. ద్విచక్ర వాహనచోదకుడు మద్యం మత్తులో ఉండటమే ప్రమాదానికి కారణమవడంతో ఆయా తనిఖీలపై ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో సీఐ మన్సూరుద్దీన్ తమ సిబ్బందితో కలిసి నగరంలోని ఏదో ఒక చోట కూడలిలో రాత్రి వేళల్లో నిరంతరం తనిఖీలు జరుపుతున్నారు. మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తిస్తే వాహనాన్ని సీజ్ చేయడంతోపాటు కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నారు.

### ముమ్మరంగా తనిఖీలు

శ్వాస పరీక్ష పరికరంతో పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. మద్యం తాగిన వాహనచోదకుల్లో బీఏఎస్ (బ్లడ్ ఆల్కాహాల్ కంటెంట్) 30 ఎంజీ కంటే అధికంగా ఉంటే కేసు నమోదు చేస్తున్నారు. నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో నిత్యం పట్టుబడేవారిలో బీఏసీ 50 నుంచి 100 ఎంజీ వరకు ఉండటం గమనార్హం. వీరిపై కేసులు నమోదు చేయడమే కాక స్థానిక జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరుస్తున్నారు.

| సంవత్సరం | కేసులు |
|---|---|
| 2025 | 1,434 |
| 2026 (ఫిబ్రవరి 17 వరకు) | 185 |

## చట్టాలపై అవగాహన అవసరం

సదస్సులో పాల్గొన్న విద్యార్థినులు

దూపాడు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే: చట్టాలపై విద్యార్థినులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరముందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకటశేషాద్రి అన్నారు. దూపాడు సమీపంలోని అశోకా మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేదరికం, నిరుద్యోగం, మానవహక్కులు, సామాజిక రక్షణ తదితర సమస్యలను పరిష్కరించేందుకు ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని జరుపుకొంటున్నామన్నారు. 'సామాజిక న్యాయం' అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సభ్యుడు డా.రాయపాటి శ్రీనివాస్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## 22న కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి రాక

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి జిల్లాకు రానున్నారు. ఆయన ఈనెల 22న బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 4 గంటలకు మంత్రాలయం చేరుకుంటారు. 6 గంటలకు శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తారు. రాత్రి మంత్రాలయంలోనే బస చేయనున్నారు. 23వ తేదీ ఉదయం 8.45 గంటలకు మంత్రాలయం నుంచి బయలుదేరి 9.40 గంటలకు హెలికాప్టర్‌లో అలంపూర్ చేరుకుంటారు. జోగులాంబ అమ్మవారిని ఆయన దర్శించుకోనున్నారు. 10.45 గంటలకు అలంపూర్ నుంచి హెలికాప్టర్‌లో వెళతారు.



### బాటన పడక.. పాడె మోయలేక

కర్నూలు మండల పరిధిలోని గొందిపర్ల గ్రామంలో శ్మశాన వాటికకు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతింది. ఫలితంగా మృతదేహాలను తీసుకెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గతంలో దశాబ్దాల కిందట దీనిని నిర్మించారు.. ఆ తర్వాత ఎవరూ పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుందని చెప్పారు. వెంటనే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు గ్రామీణ

### నీరందక.. దాహం తీరక

కల్లూరు పట్టణంలోని ఉద్యోగనగర్ సమీపంలో నీటి అవసరాలకు వినియోగించుకునే ట్యాంకు నిరుపయోగంగా మారింది. మోటారు ద్వారా నీటిని ట్యాంకులోకి పంపింగ్ చేస్తుంటారు. గత కొన్ని నెలలుగా ఇది మరమ్మతులకు గురవడంతో చుక్కనీరు అందడం లేదు. వేసవి నేపథ్యంలో మోటారుకు మరమ్మతులు చేసి ట్యాంకును వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, కల్లూరు గ్రామీణ

### వ్యర్థాలు పోగేసి.. రోగాలు కుప్పేసి

నగరంలో ఇందిరాగాంధీ నగర్ నుంచి రెవెన్యూ కాలనీ మీదుగా కూరగాయల మార్కెట్‌కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన గత రెండు రోజులుగా చెత్తకుప్పలు పేరుకుపోయాయి. దీనిని సకాలంలో తొలగించకపోవడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

### నిర్మించి.. నిర్లక్ష్యంగా వదిలేసి

పశువుల దాహార్తి తీర్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో పెద్దఎత్తున నిధులు వెచ్చించి పశువుల తొట్టెలు నిర్మించారు. ఓర్వకల్లు మండల పరిధిలోని ప్రొద్దుకాల్వ గ్రామంలో ఇవి అలంకారప్రాయంగా మారాయి. వీటిల్లో నీటిని నింపకపోవడంతో పశువులు దాహార్తితో అల్లాడుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. వెంటనే నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విన్నవిస్తున్నారు. – ఈనాడు, కర్నూలు

### దారికి అడ్డుగా.. ప్రమాదానికి చేరువగా

నగరంలో కూరగాయల మార్కెట్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో నడిరోడ్డుపై ఇనుప కడ్డీ ప్రమాదకరంగా మారింది. భారీ వాహనాలు ఈ రహదారిలో వెళ్లకుండా ఇనుప కడ్డీలతో దిమ్మెలు ఏర్పాటు చేశారు. దిమ్మె పగిలిపోవడంతో ఇనుప కడ్డీ ప్రమాదకరంగా మారింది. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని జనం విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు కలెక్టరేట్

## విచారణ అధికారిగా జేసీ నియామకం

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : కర్నూలు మండలం బి.తాండ్రపాడు పరిధిలోని సర్వే నంబరు 16/2ఏ1కు చెందిన మూడు ఎకరాల ప్రభుత్వ భూమికి నకిలీ డీ పట్టా, పట్టాదారు పాసుపుస్తకాల జారీ, అక్రమ రిజిస్ట్రేషన్‌పై వివాదం నెలకొన్న నేపథ్యంలో విచారణ అధికారిగా జేసీ నూరుల్ ఖమర్‌ను నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. కర్నూలు తహసీల్దారు డి.తిప్పేనాయక్, కర్నూలు సబ్ రిజిస్ట్రార్‌గా ఉమామహేశ్వరి ఉన్న సమయంలో ఈ వ్యవహారం చోటుచేసుకుంది. ప్రస్తుతం తిప్పేనాయక్ అనంతపురం జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, ఉమామహేశ్వరి జిల్లా రిజిస్ట్రార్ హోదాలో ఉన్నారు.

## మహిళ అదృశ్యం.. కేసు నమోదు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని నన్నూరుకు చెందిన కటిక అమీనాబీ అనే మహిళ కనపడటం లేదంటూ ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై సునీల్‌కుమార్ శుక్రవారం తెలిపారు. అమీనాబీ భర్త మహబూబ్‌బాషా ఐదేళ్ల కిందట అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె కుమారుడు బడేషా విద్యుదాఘాతానికి గురై ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 15న ఆమె ఆటోలో కర్నూలుకు వెళ్లారు. అప్పటి నుంచి కనపడటం లేదంటూ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## జనన మరణాల నమోదు తప్పనిసరి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో జనన.. మరణాలను 21 రోజుల్లో నమోదు చేసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. జనన, మరణాలను 21 రోజుల్లోపు చేసుకొంటే సేవలు ఉచితంగా, 21 నుంచి 30 రోజుల్లో చేసుకొంటే రూ.25, నెల దాటితే రూ.250, ఏడాది అయితే రూ.500 రుసుముతో పాటు అఫిడవిట్ అధికారి అనుమతి అవసరమని ఆయన చెప్పారు.

## నిత్య సాధనతో ఉత్తమ ఫలితాలు

క్రీడాకారులను పరిచయం చేసుకొంటున్న డా.శంకర్‌శర్మ

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : విలువిద్య క్రీడలో సాధన చేయడం ద్వారా చిన్నారుల్లో ఏకాగ్రత పెరుగుతుందని.. చదువుల్లోనూ రాణిస్తారని డా.శంకర్‌శర్మ అన్నారు. నగరంలోని డీఎస్ఏ స్టేడియంలో జిల్లా విలువిద్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీలను సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య, జయపాల్‌తో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించినవారికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు రాజు, చరణ్, భరత్, వ్యాయామ ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వాట్సప్ గవర్నెన్స్‌పై అవగాహన కల్పించండి

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు చేపట్టిన మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. ఆయన శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. వాట్సప్ గవర్నెన్స్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా అందరూ ఆ సేవలను వినియోగించేందుకు కృషి చేయాలన్నారు. కర్నూలు నుంచి వీడియో కాన్ఫరెన్సులో జేసీ నూరుల్ ఖమర్, విద్యుత్తు శాఖ ఎస్ఈ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సొంతంగా బస్సులు కొనుగోలు చేయాలి

నిరసన తెలుపుతున్న ఈయూ నేతలు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: స్త్రీశక్తి పథకం విజయవంతం కావాలన్నా.. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకుగాను విద్యుత్తు బస్సులను ఆర్టీసీ సంస్థే నిర్వహిస్తే మేలు జరుగుతుందని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కె.కె.కుమార్, మద్దిలేటి, జిల్లా అధ్యక్షుడు రంగస్వామి, జిల్లా కార్యదర్శి ఎ.వి.రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మొదటి విడతగా 12 డిపోల్లో ప్రైవేటు భాగస్వామ్యంతో విద్యుత్తు బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ కర్నూలు-1, 2 డిపోల వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం నేత జి.మహేశ్వరరావు అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ స్త్రీశక్తి పథకం విజయవంతం చేసేందుకు ఆర్టీసీనే సొంతంగా 3 వేల బస్సులు కొనుగోలు చేయాలని, 10 వేల మంది సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వీఎం రావు, ఉలిగప్ప, ఈవీఎం రాజు, బసవరాజు, రబ్బానీ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతిలో శస్త్రచికిత్స విజయవంతం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : నగరంలోని గౌరీగోపాల్ ఆస్పత్రిలో బసవేశ్వర్ (60) అనే వ్యక్తికి ఆధునిక పద్ధతిలో ఎం.ఐ.జి.ఎస్. పద్ధతి ద్వారా గ్లకోమా శస్త్రచికిత్సను విజయవంతంగా చేసినట్లు ఆ ఆస్పత్రి కంటి వైద్య నిపుణులు మణికంఠ తెలిపారు. శస్త్రచికిత్స చేయించుకొన్న బసవేశ్వర్, డా.శివశంకర్ రెడ్డితో కలిసి శుక్రవారం వివరాలు వెల్లడించారు. డా.మణికంఠ మాట్లాడుతూ మినిమల్లీ ఇన్వేసివ్ గ్లకోమా పద్ధతిలో ఆధునిక చికిత్సను ఈనెల 5న విజయవంతంగా చేశామని చెప్పారు.

## ఎండుమిర్చి బ్యాడిగ రకం క్వింటా గరిష్ఠం రూ.28,375

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం వివిధ పంట ఉత్పత్తులు వచ్చాయి. వేరుశనగకాయలు క్వింటా గరిష్ఠ ధర రూ.9,639, ఆముదాలు రూ.6,059, మొక్కజొన్న రూ.1,659, కందులు రూ.7,989, కందులు వడకలు రూ.3,929, శనగలు రూ.5,200, ఉల్లి రూ.1,429, మిర్చి బ్యాడిగ రకం క్వింటా గరిష్ఠ ధర రూ.28,375, మిర్చి-341 రూ.22,000, మిర్చి-తాలు రూ.22,000, మిర్చి దేవనూరు డీలక్స్, మిర్చి ఆర్మూర్ రూ.20,101కు వ్యాపారులు కొనుగోలు చేశారు. కొర్రలు రూ.1,500, మినుములు రూ.8,200, సజ్జలు రూ.2,003కు వ్యాపారులు ఈ.నామ్ విధానంలో సరకు తీసుకున్నారు.

### సంక్షిప్త సమాచారం

ఎ.గోకులపాడు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే: కల్లూరు మండల పరిధి ఎ.గోకులపాడులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. నాగలాపురం ఎస్సై అఖిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడకూడదన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: డ్రగ్స్ రహిత సమాజం అవసరమని డా.రాహుల్ అన్నారు. నగరంలోని కేకే భవన్‌లో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీల అధ్వర్యంలో శుక్రవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర, సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు.

కోడుమూరు గ్రామీణం: ఆదాయం పెంచుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఎంపీడీవో రాముడు పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సొంత ఆదాయ వనరులు పెంచుకునే పద్ధతులపై వీడీవోలు, డిజిటల్ సహాయకులకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు.

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ఆలోచనను విరమించుకోవాలని స్టాఫ్ అండర్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు దేవరాజు, మునెప్ప తదితరులు కోరారు. విలువైన ఆర్టీసీ స్థలాలను కాపాడుకుందామంటూ ఆ సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశాల మేరకు సీఐలు, ఎస్సైలు తమతమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. సమాజంలో జరుగుతున్న నేరాలను బాలికలకు వివరించి.. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆపద సమయంలో వెంటనే డయల్ 100, డయల్ 112, శక్తియాప్‌లను సంప్రదించాలన్నారు.

## దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం



డాక్టర్ నారాయణను సత్కరిస్తున్న ట్రిపుల్ ఐటీ కళాశాల డైరెక్టర్ బీఎస్ మూర్తి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వైస్ ఛాన్సలర్, డిఫెన్స్ రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్ జనరల్ డా.బీహెచ్‌వీఎస్ నారాయణ పేర్కొన్నారు. జగన్నాథగట్టుపై ఉన్న ట్రిపుల్ ఐటీ డీఎం కళాశాల స్థాపక దినోత్సవాన్ని డైరెక్టర్ బీఎస్ మూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు సాంకేతిక రంగంలో రాణించేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. అనంతరం నిర్వహించిన ఏఐ క్విజ్ పోటీల్లో 62 మంది పాల్గొన్నారు. మొదటి బహుమతిని ఆర్యన్ కుమార్, రెండో బహుమతిని ధ్రువ్ సింగ్, మూడో బహుమతిని ఆర్యన్ షైస్ సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రొఫెసర్లు, ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు డి జట్టు విజయం





బెస్ట్ బ్యాటర్‌గా నిలిచిన రిషిని అభినందిస్తున్న నిర్వాహకులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలోని ఆదర్శ విద్యా మందిరం మైదానంలో ఎం.ఎ.ఇస్ఫహాన్ మెమోరియల్ ట్రోఫీ క్రికెట్ పోటీల్లో కర్నూలు డి జట్టు విజయం సాధించింది. కర్నూలు డి జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 312 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన ఆదోని బి జట్టు 150 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆ తర్వాత ఫాలో ఆన్ ఆడుతూ రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. మొదటి ఇన్నింగ్స్ లీడ్ ఆధారంగా కర్నూలు డి జట్టు గెలిచినట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రకటించారు. 110 బంతుల్లో 29 ఫోర్లు, మూడు సిక్సులతో 165 పరుగులు చేసిన కర్నూలు డి జట్టు బ్యాట్స్‌మెన్ రిషికి బెస్ట్ బ్యాటర్ అవార్డును, రెండు ఇన్నింగ్స్‌లలో ఐదు వికెట్లు తీసిన ఆదోని బి జట్టు బౌలర్ టి.కార్తికను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేశారు.

నిరసన దీక్షలో సహకార సంఘం ఉద్యోగులు

## సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : సహకార సంఘం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆ సంఘం ఐకాస నాయకులు ఖాజామొహిద్దీన్, పుల్లయ్య వాపోయారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత కొన్ని రోజులుగా ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. ఇందులో భాగంగా నగరంలోని ధర్నాచౌక్ వద్ద సహకార ఉద్యోగ ఐకాస ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడం లేదని ధ్వజమెత్తారు. ఇకనైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పంచ్ విసిరి.. పతకాలతో మెరిసి

■ ప్రతిభ చాటుతున్న క్రీడాకారిణులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయ పరిధిలోని కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు కరాటే, ఉషూలో ప్రతిభ చాటుతున్నారు. పలువురు గత రెండేళ్లుగా శిక్షకుడు శ్రీనివాసులు పర్యవేక్షణలో తర్ఫీదు పొందుతున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి పతకాలు కైవసం చేసుకుంటున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించడమే లక్ష్యంగా క్రీడాకారిణులు ముందుకు సాగుతున్నారు.

### విజయ సింధు

నగరంలోని కేవీఆర్ డిగ్రీ కళాశాలలో తలారి సింధు బీఎస్సీ కంప్యూటర్స్ సైన్స్ రెండో సంవత్సరం చదువుతోంది. ఆమెది ఎమ్మిగనూరు మండలం దైవందిన్నె స్వగ్రామం. కర్నూలులో చదువుకుంటూనే గత రెండేళ్లుగా మార్షల్ ఆర్ట్స్ క్రీడైన ఉషూలో శిక్షణ తీసుకుంటోంది. 2024 డిసెంబరులో కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి ఉషూ పోటీల్లో కాంస్య పతకం గెలుచుకుంది. గతేడాది మేలో కర్నూలు నగరంలోని టీజీ కల్యాణ మండపంలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్స్ పోటీల్లో బంగారు పతకం సాధించడం విశేషం. అదే ఏడాది ఆగస్టులో కర్నూలులోని డీఎస్ఏ స్టేడియంలో జరిగిన ఖేలో ఇండియా జిల్లాస్థాయి పోటీల్లో నాన్సున్ విభాగంలో పసిడి పతకం అందుకుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 6 నుంచి 8వ తేదీ వరకు విశాఖపట్నంలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో కాంస్య పతకం గెలుచుకుంది.

### శిరీష.. విజేత

కర్నూలులోని కేవీఆర్ కళాశాలలో శిరీష బీకాం కంప్యూటర్స్ విద్యనభ్యసిస్తోంది. ఈమెది గోనెగండ్ల మండలంలోని పెద్దమర్రివీడు స్వగ్రామం. ఆమె గత రెండేళ్లుగా ఉషూలో తర్ఫీదు పొందుతోంది. అవసరమైన మెలకువలు నేర్చుకుంటూ ముందుకు సాగుతోంది. 2024 డిసెంబరులో కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి ఉషూ పోటీల్లో వెండి పతకం సాధించింది. గతేడాది మేలో కర్నూలు నగరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఉషూ సీనియర్స్ పోటీల్లో.. జాన్‌షూ విభాగంలో మరోసారి వెండి పతకం అందుకుంది. అదే ఏడాది ఆగస్టులో కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో కాంస్య పతకం కైవసం చేసుకుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 6 నుంచి 8వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కటాస్ విభాగంలో బంగారు పతకం గెలుచుకుంది.

## విపత్తుల నివారణపై అవగాహన

ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది మాక్‌డ్రిల్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ఏపీఎస్పీ రెండో పటాలానికి చెందిన రాష్ట్ర విపత్తుల స్పందన బృందం సభ్యులు శుక్రవారం కర్నూలు మండల పరిధిలోని గార్గేయపురం నగరవనం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఐ, ఆర్ఎస్సై, ఏఆర్ ఎస్సైలతో సహా 42 మంది కలిసి సునామీ, వరదలు, భూకంపం ఇతరత్రా విపత్తు సమయాల్లో ఎలా స్పందించాలి.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సహాయక చర్యలను మాక్‌డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ ఎలా పని చేస్తుందో వివరించారు. అదే మండలంలోని మిలిటరీ కాలనీ హైస్కూలుకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమావేశానికి హాజరు

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : జనాభా లెక్కల సేకరణకు సంబంధించి విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశంలో కలెక్టర్ డా.ఎ.సిరి శుక్రవారం హాజరయ్యారు. జనాభా లెక్కల సేకరణ.. సన్నద్ధత తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. పలువురు అధికారులు సూచనలు ఇచ్చారు.

**PASSPORT MISSING**
I, BOLISETTY LAVANYA D/o. Bolisetty Pandu Rangarao Residing at H.No: 87/871, Telecom Nagar, Kurnool Dist. Pin: 518002, A.P. I have lost my Original Passport No: G8121028 while travelling from my house to collectorate complex, Kurnool for purpose of xerox copies on 05/02/2026. Any body found please inform to the above address or contact.
98852 71558

(c) eenadu

# పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

**గమండ్లా, గవండ్లా/ఈడీగా కుల అవివాహితులకు సువర్ణావకాశం**

**నేడు రేపు గమండ్లా, గవండ్లా/ఈడీగా కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం**

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' గమండ్లా, గవండ్లా/ఈడీగా కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (21, ఫిబ్రవరి 2026, శనివారం) రేపు (22 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

**మరిన్ని వివరాలకు**
**9154772006,**
**9154366099**
**ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.**

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.


## పాఠాలు వినాలంటే.. ఫీట్లు చేయాలంతే!

చిత్రంలో కనిపిస్తున్నవారు పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు. తమ గ్రామాల నుంచి పాఠశాలకు నిత్యం ఆటోలపై ప్రమాదకర ప్రయాణం సాగిస్తున్నారు. సరిపడా ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ప్రధానంగా పాఠశాలకు సకాలంలో చేరుకునేందుకు ఆటోల్లో ప్రయాణించాల్సి రావడం, చోదకులు పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకుంటూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

–న్యూస్‌టుడే, పొదిలి


# ఈనాడు మార్కాపురం




# వెలిగొండలో ఆ మూడు కీలకం!

**◗ రెండు రెగ్యులేటర్ల నిర్మాణం ◗ అర్ధవీడు మండలంలో డైవర్షన్ రహదారి**

పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే వెలిగొండ ప్రాజెక్టు పనుల పరిశీలనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 25వ తేదీన రానున్నారు. ఓవైపు సొరంగం లైనింగ్ పనులు రోజుకు ఇన్ని మీటర్ల మేర చేయాలని లక్ష్యం పెట్టుకుని చురుగ్గా చేపడుతున్నారు. మరో పక్క మూడు నిర్మాణాలు కీలకంగా మారినందున వాటిని లక్ష్యం మేరకు పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. –ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే పెద్దారవీడు

◗ వెలిగొండ ప్రాజెక్టు సొరంగాల నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తీసుకెళ్లే కాలువ లైనింగ్ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. కాలువకు సంబంధించి గండి పడిన చోట కాంక్రీట్ గోడ నిర్మాణాలు సాగుతున్నాయి. ప్రస్తుతం లైనింగ్ పనులు లక్ష్యం మేరకు పూర్తిచేసేందుకు ప్యాకేజీల వారీగా ప్రణాళిక రూపొందించారు. నల్లమల సాగర్ నుంచి నీటి విడుదలకు రెండు రెగ్యులేటర్ల నిర్మాణం పూర్తికావాల్సి ఉంది. తీగలేరు వద్ద బయటకు నీరు వదిలే చోట రెగ్యులేటరుకు గేట్లు అమర్చాల్సి ఉంది. కొల్లం వాగు వద్ద రెగ్యులేటరు వద్ద గేట్లు అమర్చారు. వీటికి అటు, ఇటు కాంక్రీట్ గోడలు నిర్మించాల్సి ఉంది. మరోవైపు ముంపు బాధితులకు పరిహారం చెల్లించి నీరు నిల్వ చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాల్సి ఉంది.

అర్ధవీడు మండలంలో చేపడుతున్న రహదారి నిర్మాణ పనులు

### కొండల్లో రహదారి నిర్మాణం

నల్లమల సాగర్‌ను నీటితో నింపితే అర్ధవీడు మండలంలో పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోతాయి. కాకర్ల నుంచి లక్ష్మీపురం వరకు నీట మునిగిపోయే అవకాశం ఉన్నందున మాగుటూరు, ఆపై ఉన్న గ్రామాలకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా డైవర్షన్ రహదారి నిర్మించాల్సి ఉంది. అర్ధవీడు మండలం మాగుటూరు నుంచి పెదకందుకూరు వరకు 9 కిలోమీటర్ల మేర నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాల్సి ఉంది. రహదారి నిర్మాణం వచ్చే జూన్ నాటికి పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంది.

### లక్ష్యం మేరకు పనులు పూర్తి

వెలిగొండ ప్రాజెక్టును వచ్చే జూన్ నాటికి పూర్తి చేసి ఆగస్టు నాటికి కృష్ణా జలాలను నల్లమల సాగర్‌కు తరలించాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది. తీగలేరు వద్ద రెగ్యులేటరుకు సంబంధించి గేట్లు వచ్చినందున త్వరలో అమర్చనున్నాం. మరో రెగ్యులేటరు వద్ద కాంక్రీట్ పనులు త్వరలోనే పూర్తవుతాయి. రహదారి నిర్మాణ పనులు సైతం శరవేగంగా జరుగుతున్నాయి. లక్ష్యం మేరకు పనులు పూర్తిచేస్తాం.

– అబూతాలీం, ఎస్ఈ, వెలిగొండ ప్రాజెక్టు

## మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు

పొదిలి, న్యూస్‌టుడే: రంజాన్ నెల మొదటి శుక్రవారం సందర్భంగా జిల్లావ్యాప్తంగా మసీదుల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా, హఫీజ్‌లు రంజాన్ నెల ప్రాధాన్యంపై ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. మసీదుల ఆవరణలో పేదలకు దానధర్మాలు చేశారు

పొదిలి మసీదులో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

**రంజాన్ వేళలు**

**ఇఫ్తార్**
**శనివారం సా.6-22**

**సహరీ**
**ఆదివారం ఉ.5-12**

# సీఎం దృష్టికి ప్రధాన సమస్యలు తీసుకెళదాం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం, ప్రకాశం జిల్లాలకు వరప్రదాయని వెలిగొండ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపుతోపాటు సత్వర పూర్తికి చర్యలు తీసుకునేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లాలని ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు నిర్ణయించారు. ఈ నెల 22వ తేదీన ముఖ్యమంత్రి నిర్వహించనున్న సమీక్ష సమావేశంలోని అజెండా అంశాల దృష్ట్యా తాడేపల్లిలో శుక్రవారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన ప్రకాశం, మార్కాపురం జిల్లాలకు చెందిన తెదేపా ఎమ్మెల్యేలు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జుల ఆత్మీయ సమావేశం జరిగింది. రెండు జిల్లాలకు సంబంధించిన ప్రధాన సమస్యల పరిష్కారానికి నిధుల కేటాయింపులపై చర్చించారు. ప్రతి నియోజకవర్గంలోనూ రెండు ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రణాళిక చేశారు. జిల్లాలో దీర్ఘకాలంగా ఉన్న తాగునీటి సమస్యతో పాటు జేజేఎం పనుల పురోగతిపై చర్చించారు. ప్రధాన రహదారులు, వంతెనల నిర్మాణానికి నిధుల కేటాయింపుతోపాటు ఒంగోలులోని పోతురాజు కాలువ ఆధునికీకరణకు నిధులు మంజూరు చేయాలని కోరాలని నిర్ణయించారు. సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బీఎన్.విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, తెదేపా దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్‌బాబు, కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు ఆనం, స్వామి, ఎంపీ మాగుంట, కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు

## అనిశాకు చిక్కిన కంభం ఏవో

కంభం, న్యూస్‌టుడే : కంభం మండల వ్యవసాయాధికారి (ఏవో) షేక్ మహమ్మద్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులకు చిక్కారు. అనిశా ఇన్‌ఛార్జి డీఎస్పీ రామకృష్ణుడు తెలిపిన వివరాల మేరకు.. కంభం మండలం తురిమెళ్లకు చెందిన రవీంద్రకుమార్ ఎరువుల దుకాణం నిర్వహిస్తున్నారు. దుకాణం లైసెన్స్ పునరుద్ధరణకు రూ.20 వేలు ఇవ్వాలని ఏవో డిమాండు చేయడంతో ఆయన అనిశా అధికారులను ఆశ్రయించారు. ఏవో తన ఇంటి సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం దుకాణదారుడి నుంచి రూ. 20 వేలు తీసుకుంటుండగా అనిశా అధికారులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం వ్యవసాయశాఖ కార్యాలయంలో పలు దస్త్రాలను పరిశీలించి కార్యాలయ సిబ్బందిని విచారించారు. ఏవో ఇంట్లోనూ తనిఖీలు నిర్వహించారు. ఏడీఏ బాలాజీనాయక్ నుంచి వివరాలు సేకరించారు. దాడుల్లో అనిశా అధికారులు శేషు, విజయ్‌కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏవో షేక్ మహమ్మద్

# శనగ రైతులకు తీపి కబురు

**◗ పంట కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయం**
**◗ నేటి నుంచి పేర్ల నమోదుకు అవకాశం**

ఈనాడు, ఒంగోలు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో శనగ పంట సాగవుతోంది. గత నాలుగైదేళ్లుగా పంట నిల్వలు శీతల గిడ్డంగుల్లో పేరుకుపోయాయి. రైతుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం ఈ ఏడాది పంట కొనుగోలుకు నిర్ణయించింది. ఇక్కడ 15 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ప్రకాశం, మార్కా పురం జిల్లాల పరిధిలో అద్దంకి, కందుకూరు మినహాయించి లక్ష్యం మేరకు మార్క్‌ఫెడ్ ద్వారా శనగ పంట కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తేమ 14 శాతం ప్రకారం క్వింటాకు మద్దతు ధర రూ.5,875 ప్రకటించింది. ఈ-క్రాప్‌లో రైతు నమోదై ఉంటే సరిపోతుంది. గ్రామ వ్యవసాయశాఖ సహాయకుడి ద్వారా ముఖ్యమంత్రి యాప్‌లో వివరాలు నమోదు చేస్తే పంటను ఎప్పుడు కొనేది చరవాణికి సందేశం వస్తుంది. నిర్ణయించిన తేదీన రైతు తన పంటను అమ్ముకోవచ్చు. జిల్లాలో 60 వరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభించనున్నారు. సోమవారం నుంచి కేంద్రాలు ఒక్కొక్కటిగా తెరిచేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు శనగ పంట రైతుల నుంచి కొనేందుకు సిద్ధంగా ఉన్నామని మార్క్‌ఫెడ్ జిల్లా అధికారి హరికృష్ణ తెలిపారు.

**పీఏసీఎస్‌ల్లో ఏర్పాట్లు:** పీఏసీఎస్‌ల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ చేయడం, పంట కొనుగోలుపై సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. శనగ పంట ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు దిగుబడులు వస్తాయి. ఈ-క్రాప్‌లో నమోదైన మేరకు పదెకరాల రైతు సగటున 100 క్వింటాళ్ల వరకు విక్రయించు కోవచ్చు. రోజుకు ఒక రైతు 40 క్వింటాళ్ల మేర అమ్ముకోవచ్చు. మిగిలింది మరుసటి రోజు అమ్ముకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ ఏడాది పంట నమోదైన రైతుల వద్ద నుంచి మాత్రమే కొనుగోళ్లు చేస్తున్నారు. కొనుగోలు చేసిన శనగలకు అవసరమైన గోతాలు, రవాణా, నిల్వ చేసేందుకు గోదాములను అధికారులు ఇప్పటికే పరిశీలించారు. శీతల గిడ్డంగుల్లో నిల్వ ఉన్న శనగల విషయమై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

### దళారుల చేతుల్లో మోసపోవద్దు

శనగతో పాటు మినుములను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారి ప్రకటించారు. పంట విక్రయించేటప్పుడు చరవాణి, ఆధార్, బ్యాంకు ఖాతాకు అనుసంధానం అయ్యిందో లేదో చూసుకోవాలన్నారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంటను అమ్ముకోవాలన్నారు.

# ఆసుపత్రికొస్తే రోగాలపాలైనట్లే!

న్యూస్‌టుడే, మార్కాపురం

**◗ మార్కాపురం జీజీహెచ్‌లో అధ్వాన పరిస్థితులు**

మార్కాపురం జిల్లా సర్వజన ఆసుపత్రి కంపుకొడుతోంది. నిత్యం వందలాది మంది రోగులు, వారి సహాయకులతో కిటకిటలాడే వైద్యశాల పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. ఆరోగ్యం బాగాలేక నయం చేసుకుందామని వైద్యశాలకు వస్తే లేని రోగాలు చుట్టుముడుతున్నాయని రోగులు, సహాయకులు ఆందోళన చెందుతున్నారు. ఆసుపత్రికి మార్కా పురంతోపాటు యర్రగొండపాలెం, గిద్దలూరు, దర్శి, శ్రీశైలం, సున్నిపెంట, ఆత్మకూరు తదితర ప్రాంతాల నుంచి నిత్యం పెద్దసంఖ్యలో రోగులు, సహాయకులు వస్తుంటారు.

ఇక్కడ మురుగు నీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ప్రాంతీయాసుపత్రిగా ఉన్న సమయంలో నిర్మించిన కాలువలు పూర్తిగా శిథిలమయ్యాయి. ఆసుపత్రిలోని మురుగు దొడ్లు, ఇతర విభాగాల నుంచి వచ్చే వ్యర్థాలు, మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. ఆసుపత్రి పరిసరాల్లో దుర్గంధంతోపాటు దోమల బెడద ఎక్కువగా ఉందని రోగులు వాపోతున్నారు. వైద్యశాల చుట్టూ మట్టి దారులే ఉండడంతో బురదమయంగా తయారయ్యాయి. ఈ విషయమై ఆసుపత్రి పర్యవేక్షణాధికారి డా.రామచంద్రరావు మాట్లాడుతూ ఆసుపత్రిలో అభివృద్ధి పనులకు గతేడాది రూ.10 కోట్లతో ప్రతిపాదనలు పంపించామన్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.

వైద్యశాల ఆవరణలో పేరుకుపోయిన మురుగునీటి నిల్వలు

## అమ్మ రూపం.. నేత్ర పర్వం

మార్కాపురంలో జగదాంబ సమేత మార్కండేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగదాంబ అమ్మవారు ప్రత్యేక పుష్పాలంకరణలో దర్శనమిచ్చారు.

– న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం

## ఇళ్ల స్థలాలకు ఎదురు చూపులు

ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు గతేడాది జనవరి 27వ తేదీన కూటమి ప్రభుత్వం జీవో 23ను విడుదల చేసింది. దీని ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని పేదలకు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల భూమిని పంపిణీ చేస్తామని ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో పేదలు ఇంటి స్థలాల మంజూరుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకున్నారు. గత రెండు నెలల నుంచి సర్వర్ సమస్య కారణంగా దరఖాస్తులు ఆన్‌లైన్ చేసే సైట్ ఓపెన్ కావడం లేదని సచివాలయ ఉద్యోగులు చెబుతున్నారు. జిల్లాలో 2024, జూన్ నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 20వ తేదీ 1,391 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిల్లో 608 దరఖాస్తులను ఆమోదించగా, మరో 783 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. –న్యూస్‌టుడే, మార్కాపురం


# అమృతమూర్తికి అశ్రునివాళి



కీ॥శే॥ నాగిశెట్టి మోహన్‌దాస్ గారు
ప్రముఖ సీనియర్ న్యాయవాది, ఒంగోలు
జననం: 31.01.1957
మరణం: 20.02.2026

సహృదయులు,
స్నేహశీలి ప్రముఖ
సీనియర్ న్యాయవాది
శ్రీ నాగిశెట్టి మోహన్‌దాస్ గారు
తేది. 20.02.2026 శుక్రవారం
పరమపదించినారు.
అంతిమయాత్ర:-
నేడు తేది 21.02.2026
శనివారం మధ్యాహ్నం 3 గం॥లకు
దేవుడుచెరువు వద్ద గల
వారి స్వగృహము నుండి
బయలుదేరును.
భాదాతప్త హృదయాలతో...

**NMD గారి ఆఫీస్ న్యాయవాదులు**

| | | |
|---|---|---|
| కశినబోయిన శంకర్‌కుమార్ | మామిడాల మనోహర్ | దగ్గుబాటి శ్రీనివాస్ |
| నర్రావుల శ్రీనివాసరావు | షేక్ కరిముల్లా | కొల్లిబోయిన దుర్గ |
| యడ్ల సునీల్‌కుమార్ | తోటకూర శ్రీకాంత్ | రేణుమాల ప్రశాంత్ |
| పసుపులేటి మురళీకృష్ణ | ముప్పవరపు రవి | నైనాల జయ సౌగంధి |
| నైనాల ఇంద్ర ఆధిత్యవర్ధన్ | మామిడాల వాసంతి | తన్నీరు నాగేంద్ర |

ఆఫీస్ స్టాఫ్:- శేషగిరిరావు (పంతులు) పర్చూరి నరసింహారావు (నాని), గాజుల అంజిబాబు, మోహన్, కుమారి


## ఉపాధి వేతన బకాయిలు రూ.20.04 కోట్లు

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

ఉపాధిహామీ పథకం కూలీలకు గత మూడు నెలలగా వేతన బకాయిలు నిలిచిపోయాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పనికి వచ్చే కూలీలు రూ.6.80 లక్షల మంది వరకు ఉన్నారు. ప్రస్తుతం రోజుకు సరాసరిన 22 వేల మంది కూలీలు పనికి వస్తున్నారు. మార్గదర్శకాల మేరకు వారం రోజులకొకసారి కూలీలకు వేతనాలు చెల్లించాల్సి ఉంటుంది. గతేడాది నవంబరు 28వ తేదీ నుంచి కూలీలకు వేతన చెల్లింపులు నిలిచిపోయాయి. వేసవి దృష్ట్యా పనులకు వచ్చే కూలీలను పెంచాలని మండలాల వారీగా లక్ష్యాలు విధించగా, క్షేత్రస్థాయిలో బకాయిలపై డ్వామా సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. దీంతో పనుల పురోగతికి ఆటంకంగా మారింది. కేంద్రం నుంచి నిధులు సకాలంలో రాకపోవడంతో మూడు నెలలకుపైగా చెల్లింపులు నిలిచిపోవడంతో కూలీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో సుమారు 30 వేల మందికి రూ.20.04 కోట్ల మేర వేతన బకాయిలు పేరుకుపోయాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ ప్రాధాన్య పనుల కింద గ్రామాల్లో పంట కుంటలు, పశువుల నీటి తొట్టె నిర్మాణ పనులతోపాటు చెరువుల అభివృద్ధి, ఫీడరు కాలువలు, పంట కాలువల్లో పూడికతీత పనులు చేపట్టారు. వచ్చే నెలాఖరుతో ఆర్థిక సంవత్సరం ముగియడంతోపాటు ఏప్రిల్ 1వ తేదీ నుంచి 'వీబీజీ రామ్‌జీ' పథకం అమల్లోకి రానున్న నేపథ్యంలో వేతన బకాయిలు విడుదల చేయాలని కూలీలు కోరుతున్నారు.


नवीन एवं नवीकरणीय ऊर्जा मंत्रालय
MINISTRY OF NEW AND RENEWABLE ENERGY

M⚡E

# MANISH SIMHA ENTERPRISES

Branch Office : MANGALAGIRI, VIJAYAWADA, ADONI

Santhapeta-ONGOLE, Mangamoor Road-ONGOLE,
Kovvuru Road-KANDUKURU, Ongole Bus Stand Road-PODILI
OV Road-KANIGIRI, ADDANKI, KONDAPI
Cont : 99635 44439, 8985818694, 8099966103630349154 3

H.O : # 26-763-4, Block A1, L.C.K.Puram,
DHARMAVARAM, Sri Sathya Sai (DT), A.P-515671.
communication4mse@gmail.com

సౌరశక్తి ఇంటింటా ఉచిత విద్యుత్
**ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన**

ఈ పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుంది

కరెంట్ బిల్లు ఆదా మరియు కర్బన ఉద్గారాల తగ్గింపు

3 కిలో వాట్ల నుండి ఆపై ప్రభుత్వ రాయితీ రూ.78,000/- లభించును
90% వరకూ బ్యాంకు ఋణ సౌకర్యం లభిస్తుంది.
అతితక్కువ వడ్డీకే బ్యాంకు ఋణాలు లభిస్తాయి.
25 సంవత్సరాల వరకూ వారెంటీ

**సోలార్ ఉపయోగించండి మీ డబ్బు ఆదా చేసుకోండి**

ఒక్కసారి పెట్టుబడితో 25 ఏళ్లపాటు ఇంటికి ఉచిత విద్యుత్ పొందండి. అదనపు విద్యుత్‌ను విద్యుత్ సంస్థకు అమ్మి ఆదాయం పొందండి.

రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి విద్యుత్ బిల్లు తగ్గించుకోండి

సోలార్ రూఫ్ టాప్ నిర్మాణానికి మా సంస్థ ద్వారా బ్యాంకు లోన్ సౌకర్యం కల్పించబడును.

KALYANI ADS

AUTHORIZED VENDOR OF : Eastern power

Pay Wallet
"Pay Wallet - The Largest and most Trusted Online Service For Everyone"

N.MURALIMOHAN REDDY,
Managing Director,

**CHOWTHAN TRADERS PRIVATE LIMITED**
GST.37AANCC1847P1ZY



(c) eenadu

# మేధో వికాసం.. సామాజిక ప్రయోజనం!

❖ తిరగలి రూపొందించిన సాంకేతిక విద్యార్థులు

యువ

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రస్తుతం మనం తినే ఆహారంలో ఫైబర్ చాలా తక్కువగా ఉంటోంది. ఎందుకంటే బియ్యం, కందిపప్పు, పెసరపప్పు తదితరాలపై ఉండే పొరను తీసేసి తీసుకుంటున్నాం. అయితే అది మానవ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఇటీవల నిర్వహించిన పరిశోధనల్లో వెల్లడైంది. ఈ నేపథ్యంలో పొట్టు తొలగించి పైపొరను అలాగే ఉంచి వినియోగిస్తే అధిక ప్రయోజనం ఉంటుందని భావించి 'పెడల్ పవర్డ్ మిల్లింగ్ మెషిన్' అనే నూతన ప్రాజెక్టును రూపొందించారు.. ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు. మూడో సంవత్సరం సీఎస్‌సీ, మెకానికల్ చదువుతున్న పి.శ్రావణి, ఎన్.నాగవేణి, బి.నరసింహ, ఉషారాణిలు కళాశాల ఆర్‌అండ్‌డీ ఇన్‌ఛార్జి ప్రొఫెసర్ ఎం.లక్ష్మణరావు సహకారంతో ఈ ప్రాజెక్టును తయారు చేశారు.

విద్యార్థులు తయారుచేసిన సోలార్ మిల్లింగ్ యంత్రం

### ఎలా రూపొందించారంటే..

చిన్న తిరగలికి ఎలక్ట్రిక్ మోటారు అమర్చారు. మోటారుకు ఉన్న షాఫ్ట్‌కు గేర్లు అమర్చి సైకిల్‌కు అనుసంధానం చేశారు. పెడలింగ్ ద్వారా తిరిగేటప్పుడు సైకిల్ ఛైన్ కొంచెం టైట్ చేసుకోవాలి. పైన, కింద తిరగళ్లు అమర్చి మోటార్ ఆన్‌చేయగా.. కింద తిరగలి తిరుగుతుంది. ధాన్యం లేదా పప్పులు పైనుంచి పోసుకోవాలి. ఈ యంత్రానికి ఇటీవల భారత ప్రభుత్వం నుంచి పేటెంట్ హక్కులు పొందినట్లు ప్రొఫెసర్ లక్ష్మణరావు తెలిపారు.

### ప్రయోజనాలు ఇలా..

ప్రస్తుతం ఈ యంత్రం ప్రతి ఇంటికి అవసరమని విద్యార్థులు చెబుతున్నారు. పైపొరతో ఉండే ఆహారం తీసుకోవడం ద్వారా అధిక రక్తపోటు, మధుమేహం, విటమిన్ల లోపం, క్యాన్సర్ తదితర వ్యాధుల నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఇంగ్లీషు మందుల వాడకం తగ్గుతుంది. ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రతి ఒక్కరూ ఆహార అలవాట్లు కొంచెం మార్చుకుంటే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని అంటున్నారు.

# స్త్రీశక్తి చూపారు.. ఓఆర్ పెంచారు!

టంగుటూరు, అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: పండగలు, ముఖ్య శుభకార్యాలకు తప్ప.. మిగతా రోజుల్లో ఎక్కడికైనా వెళ్లాలంటే.. గతంలో సామాన్య, మధ్య తరగతి కుటుంబాల మహిళలు కాస్త ఆలోచించే వారు. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే ఆర్థిక ఇబ్బందుల కారణంగా కుటుంబ సభ్యుల్లో కొందరిని ఇంటి వద్దే వదిలేసే వారు. కొన్ని సందర్భాల్లో తక్కువ బడ్జెట్‌తో ప్రయాణించేలా రైళ్లను ఎంచుకునేవారు. అటువంటి వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం స్త్రీశక్తి పథకం ప్రవేశపెట్టింది. దీంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య గతం కంటే 20 శాతం పెరిగింది. అంతే కాకుండా ఉచిత ప్రయాణం బంధువుల మధ్య అనుబంధాన్ని పెంచడమే కాకుండా వ్యాపార కార్యకలాపాలు, దైవ దర్శనాలకు ఆసక్తి కనబర్చేలా చేసింది

ఒంగోలులో బస్సు ఎక్కేందుకు పోటీపడుతున్న ప్రయాణికులు

### ఉమ్మడి జిల్లాలో 316 బస్సుల్లో..

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒంగోలు, కందుకూరు, మార్కాపురం, పొదిలి, అద్దంకి, గిద్దలూరు, కనిగిరి డిపోలున్నాయి. వాటి పరిధిలో 484 బస్సులున్నాయి. ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 316 బస్సుల్లో స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్నారు. వాటిలో నిత్యం 60 వేల మంది మహిళలు, 90 వేల మంది పురుషులు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో బస్సుల్లో రద్దీ పెరిగిందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

### 90 శాతానికి పెరిగిన ..

స్త్రీ శక్తి పథకం గత ఆగస్టు 15న ప్రారంభమైంది. ఇప్పటి వరకు ప్రకాశంలో 1.38 కోట్ల మంది మహిళలు ప్రయాణాలు సాగించగా.. రూ.44 కోట్ల మేర రాయితీ పొందారు. మార్కాపురం జిల్లా పరిధిలో 1.20 కోట్ల మంది ప్రయాణించగా రూ.50 కోట్ల రాయితీ లభించింది. గతంలో ఓఆర్ (ఆక్యుపెన్సీ రేషియో) 70 శాతం ఉండగా.. ప్రస్తుతం 90 శాతానికి పెరిగింది. ప్రకాశంలో అత్యధికంగా అద్దంకి డిపో పరిధిలో 51.48 శాతం, మార్కాపురం పరిధిలో గిద్దలూరు డిపో నుంచి 61.37 శాతం మహిళలు పథకం వినియోగించుకున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి జి.సత్యనారాయణ తెలిపారు.

## తౌషిక్ మృతిపై త్రిసభ్య కమిటీ విచారణ

కనిగిరి, న్యూస్‌టుడే: సింగరాయకొండలోని నవోదయ కోచింగ్ సెంటర్‌లో సయ్యద్ తౌషిక్ అనే విద్యార్థి అనుమానాస్పద రీతిలో మృతి చెందిన ఘటనపై... ఉన్నతాధికారులు ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ శుక్రవారం విచారణ చేపట్టింది. కమిటీ సభ్యులు డీఈవో రేణుక, ఎస్‌ఎస్‌ఏ పీడీ మాధవి, సింగరాయకొండ తహసీల్దార్ రాజేష్.. కనిగిరి ఎంఈవో కార్యాలయంలో తౌషిక్ తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు నమోదు చేశారు. విద్యార్థి ఆధార్ కార్డు ఆధారంగా ఆన్‌లైన్‌లో వివరాలు పరిశీలించగా... కనిగిరి పట్టణంలోని ఓ ప్రైవేటు విద్యాలయంలో నేటికీ హాజరు నమోదవుతుండడం గమనార్హం. ఈ విషయమై విచారించి తగు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

తల్లిదండ్రుల నుంచి వివరాలు సేకరిస్తున్న అధికారులు

# విద్యార్థులకు అండగా కూటమి ప్రభుత్వం

బల్లికురవ, న్యూస్‌టుడే: విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం ఉప్పుమాగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి 208 మంది విద్యార్థినులకు సైకిళ్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం కోసం కూటమి ప్రభుత్వం రూ.10వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో విద్యాశాఖ మంత్రి లోకేశ్ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్దఎత్తున ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. నాణ్యమైన దుస్తులు, పుస్తకాలకు ఎలాంటి రాజకీయ రంగు పులుమకుండా ఇస్తున్నామన్నారు. దాతల సాయంతో సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందజేస్తున్నామన్నారు. ఇప్పటికే అద్దంకి నియోజకవర్గంలో సుమారు 7వేల సైకిళ్లు పంపిణీ చేశామని, మరో 4వేలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో దేవినేని శ్రీనివాసరావు, దేవినేని నరేంద్ర, మల్లినీడి గోవిందరావు, ధూళిపాళ్ల హనుమంతరావు, గొట్టిపాటి లక్ష్మయ్య, అమర్నేని కాశీ విశ్వనాథం, అమర్నేని వినోద్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్

## జన గణన సదస్సులో కలెక్టర్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జనాభా లెక్కల సేకరణపై అమరావతిలోని సచివాలయంలో శుక్రవారం డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా వీవీఎల్ఎన్ శర్మ అధ్యక్షతన కార్యశాల నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులతో పాటు ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు హాజరయ్యారు.

పాల్గొన్న కలెక్టర్ పి.రాజాబాబు

## త్రిపురాంతకంలో మంత్రి పూజలు

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం త్రిపురాంతకంలోని ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రిపురాంతకేశ్వరునికి అభిషేక పూజలు, బాలాత్రిపురసుందరీదేవి వద్ద కుంకుమార్చన పూజలు చేశారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేయగా ఈవో డి.అనిల్‌కుమార్ శేష వస్త్రాన్ని అందించి స్వామి, అమ్మవార్ల చిత్ర పటాన్ని బహూకరించారు.

బాలా త్రిపురసుందరీ దేవి ఆలయంలో ప్రదక్షిణ చేస్తున్న మంత్రి సుభాష్

## లోవోల్టేజీ సమస్య లేకుండా జాగ్రత్తలు

పొదిలి, న్యూస్‌టుడే: విద్యుత్తు సిబ్బంది వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని డీఈ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పొదిలి విద్యుత్తు ఉప కేంద్రం ఆవరణలో సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. వేసవి సమీపిస్తున్నందున లోవోల్టేజీ సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా అదనపు పరివర్తకాలు అవసరమైతే గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. ప్రతి నెలా రావాల్సిన బకాయిలపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో ఏఈ మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న డీఈఈ శ్రీనివాసరావు

మాట్లాడుతున్న సీఐటీయూ ఉపాధ్యక్షుడు రఫీ

## సహకార ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా కేంద్రంలో వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు ధర్నాతో పాటు నిరవధిక సమ్మెను శుక్రవారం నిర్వహించారు. దీంతో జిల్లాలోని సహకార సంఘాల కార్యాలయాలు అన్నీ మూత పడ్డాయి. రైతులకు అందాల్సిన సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ముందుగా వ్యవసాయ సహకార సంఘాల యూనియన్ నాయకులు, ఉద్యోగులు ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. అనంతరం భైఠాయించి నిరవధిక సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.కె.ఎం.రఫీ మాట్లాడుతూ పీఏసీఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని 18 నెలలుగా ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతోనే అనివార్యంగా ఉద్యోగులు రోడ్ల మీదకు వచ్చారన్నారు. ఉద్యోగుల ధర్నాకు మద్దతుగా పీఏసీఎస్ ఛైర్మన్ జవ్వాజి రామాంజులురెడ్డి, రైతు సంఘం ఉపాధ్యక్షుడు డి.సోమయ్య, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒద్దుల వీరారెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రంగయ్య, ఎర్రారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, చాంద్‌బాషా, శేషిరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు వెంకటరామిరెడ్డి, రాజు, రూబెన్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ చోదకులు నిబంధనలు పాటించండి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: రహదారి భద్రతా చర్యల్లో భాగంగా వాహనదారులు విధిగా నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు సూచించారు. ప్రధానంగా ట్రాక్టర్ల డ్రైవర్లు డోర్లుతెరిచి కూలీలను ఎక్కించుకుని చేస్తున్న ప్రయాణాలు ప్రమాదకరంగా మారుతున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయం నుంచి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కర్రలు రవాణాచేసే ట్రాక్టర్లు పగలు, రాత్రి రహదారులపై ప్రయాణిస్తుండటంతో ఇతర వాహనదారులకు అవగాహన లేక ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ తరహా నిబంధనల ఉల్లంఘనలపై కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆటోల్లో అధికలోడుతో ప్రయాణికులను తరలించటం, వెనుకడోర్ తీసి ప్రయాణికులను ఎక్కించటం, డ్రైవర్ పక్కన కూర్చోబెట్టుకోవటం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తున్నాయన్నారు. గూడ్స్ వాహనాలు (ట్రాలీ ఆటోలు), ట్రాక్టర్లలో ప్రయాణికులను తరలిచటం చట్టవిర్ధుమని స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణ దశగా పోలీసు అధికారులు సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ నిబంధనలు పాటించకపోవటం వల్ల జరిగే నష్టాలను తెలియజేస్తున్నారని వివరించారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను తగ్గించటం సాధ్యమవుతుందనీ, ప్రతిఒక్కరూ విధిగా నిబంధనలు పాటించితీరాలని ఎస్పీ అన్నారు.

## 'టెట్ మినహాయింపుపై వినతి పత్రాలిస్తాం'

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో దశలవారీ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ నాయబ్ రసూల్, బి.శేషారావు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్‌లో ఉపాధ్యాయుల తరపున మాట్లాడాలని కోరుతూ ఈనెల 28 నుంచి ఎంపీలకు వినతి పత్రాల సమర్పణ, 12వ పీఆర్‌సీ ఛైర్మన్‌ను నియమించి వెంటనే మధ్యంతర భృతి ప్రకటించాలని కోరుతూ ఈనెల 26, 27 తేదీల్లో అన్ని పాత తాలూకా కేంద్రాల్లో ధర్నాలు చేపడతామన్నారు. 2010కి ముందు ఉపాధ్యాయ వృత్తిలో నియామకం పొందిన వారికి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని మార్చి 10న దిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

**ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)**

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 115, రిటైల్ లైవ్ - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్- 234

## వేలం కేంద్రాల అధికారుల బదిలీల్లో మార్పులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిగిన పొగాకు వేలం కేంద్రాల నిర్వాహణాధికారుల బదిలీల్లో మార్పులు జరిగాయి. ఈ మేరకు పొగాకు బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒంగోలు ఆర్.ఎం.కార్యాలయంలోని సత్యశ్రీనివాస్‌ను టంగుటూరుకు; అక్కడ ఉన్న అట్లూరి శ్రీనివాసరావును కందుకూరు-2కు; పొదిలిలోని గిరి రాజకుమార్‌ను వెల్లంపల్లి; కందుకూరు-2కు చెందిన కె.రాజ్‌గోపాల్‌ను పొదిలి; కొండపి జి.సునీల్‌కుమార్‌ను డీసీపల్లికి; వెల్లంపల్లి కె.రామకృష్ణను గుంటూరులోని ప్రధాన కార్యాలయానికి బదిలీ చేశారు.

## హత్యాయత్నం కేసులో జైలుశిక్ష

ఒంగోలు న్యాయ విభాగం, న్యూస్‌టుడే: ఆస్తి సంబంధిత వివాదం నేపథ్యంలో కత్తితో దాడి చేసినట్లు గతంలో కేసు నమోదైంది. దీన్లో నిందితుడు బాపట్ల జిల్లా, కారంచేడు మండలం దగ్గుబాడుకు చెందిన ఎన్. శ్రీరామమూర్తికి ఒంగోలు ఫ్యామిలీ, ఎనిమిదో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి.దీనా జైలుశిక్ష విధించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శ్రీనారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నిందితునికి తన సోదరుడు హనుమంతరావుతో పొలం వివాదం ఉంది. ఈ నేపథ్యంలో 2025 మార్చి 3 రాత్రి సమయంలో నిందితుడు కత్తితో తన సోదరుని ఇంటికి వెళ్లి ఆయనను, ఆయన భార్య విజయలక్ష్మిని చంపుతానని అరుస్తూ విజయలక్ష్మిపై కత్తితో దాడి చేశాడు. దాడిలో గాయపడిన ఆమె కోమాలోకి వెళ్లింది. ఇరుగుపొరుగు వారు వచ్చి ఆమెను ఆసుపత్రిలో చేర్చారు. పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితునిపై కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. విచారించిన జడ్జి నిందితునిపై నేరం రుజువైనందున ఏడాది జైలుశిక్ష విధించారు. రూ. వెయ్యి జరిమానా వేశారు.

# అతివలు... అక్షర కాంతులు

❖ ఉత్సాహంగా ఉల్లాస్ శిక్షణ

న్యూస్‌టుడే - గిద్దలూరు పట్టణం

సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు ఆరంభించింది. అందులో భాగంగా ఉల్లాస్ పేరిట 'అక్షర ఆంధ్ర' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ముందుగా స్వయం సహాయక సంఘాల్లో నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించారు. దశలవారీగా వీరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.

### లక్ష్యం 1.29 లక్షల మంది...

జిల్లా వ్యాప్తంగా నాలుగు లక్షల మంది నిరక్షరాస్యులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మొదటి విడతలో 40 వేల మందికి చదువు నేర్పించారు. ప్రస్తుతం రెండో విడతలో 1.29 లక్షల మందికి అక్షరాలు నేర్పించాలన్నది లక్ష్యం. ఆ మేరకు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గిద్దలూరు నియోజకవర్గంలో రెండో విడతలో 14,374 మందికి శిక్షణ ఇస్తున్నారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని నియోజకవర్గ వయోజన విద్య అధికారి, వెలుగు ఏపీఎంలు పర్యవేక్షిస్తున్నారు. ప్రతి పది మంది సభ్యులకు స్వచ్ఛందంగా విద్యాబోధన చేసేందుకు ఓ కార్యకర్తను ఎంపిక చేశారు. వీరికి శిక్షణ ఇచ్చి బోధనకు అవసరమైన పుస్తకాలు, ఇతర సామగ్రి అందజేశారు. మొత్తంగా మూడు నెలల పాటు... రోజూ సాయంత్రం రెండు గంటలపాటు విద్యా బోధన చేయనున్నారు.

రాచర్ల మండలంలో శిక్షణను పర్యవేక్షిస్తున్న మండలస్థాయి అధికారులు

చదవడం, రాయడంతో పాటు సంఘం ఎన్నికల నిర్వహణ, చరవాణి వినియోగం, సామాజిక మాధ్యమాలు, బ్యాంకు లావాదేవీలు, యూపీఐ చెల్లింపులపై అవగాహన కల్పిస్తారు. పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, ఆహారం, పిల్లల పెంపకం తదితర అంశాలనూ వివరిస్తారు.

సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

## లక్ష్మీనారాయణుని బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో గల శ్రీదేవీ భూదేవీ సమేత అమలక లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమైనట్లు దేవస్థాన కమిటీ తెలిపారు. శుక్రవారం ఉదయం అఖండ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఉత్సవాలు, హరేరామ సంకీర్తన, సామూహిక లక్ష్మీపూజ తదితర కార్యక్రమాల్లో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ రామకృష్ణోర్(విశాఖపట్నం) బృందం ఆధ్వర్యంలో ఉత్సవాలకు అంకురార్పణ జరిగినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డీవీ కృష్ణారెడ్డి, గోళ్ళ వరలక్ష్మి, వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏకేయూలో అంతర పాఠశాలల క్రీడా పోటీలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఇంటర్ స్కూల్ ద్వితీయ క్రీడా పోటీలు నిర్వహించారు. గురువారం జరిగిన పోటీలను ఉప కులపతి డాక్టర్ డీవీఆర్ మూర్తి ప్రారంభించారు. ఈ పోటీల్లో నగరంలోని 9 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. డీఆర్‌ఆర్ మున్సిపల్ స్కూలు, ఆక్స్‌ఫర్డ్, గౌతమి, నారాయణ, శ్రీరామ్, భాష్యం, క్విస్, నెక్స్ట్ జెన్ విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీలో మొదటి బహుమతిని డీఆర్‌ఆర్‌ఎం స్కూలు, ద్వితీయ బహుమతిని శ్రీరామ్ హైస్కూలు విద్యార్థులు గెలుచుకున్నారు. వాలీబాల్‌లో మొదటి బహుమతి డీఆర్‌ఆర్‌ఎం, ద్వితీయ బహుమతిని నారాయణ స్కూలు విద్యార్థులు గెలుచుకున్నారు. ఖోఖో పోటీల్లో శ్రీరామ్ స్కూలు ప్రథమ, డీఆర్‌ఆర్ మున్సిపల్ స్కూలు ద్వితీయ స్థానాలు సాధించారు. షాట్‌పుట్‌లో గౌతమి స్కూలు ప్రథమ, నారాయణ హైస్కూలు విద్యార్థులు ద్వితీయ బహుమతి పొందారు. ముగింపు కార్యక్రమంలో ఉపకులపతి చేతుల మీదుగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఏకేయూ ప్రిన్సిపల్ నిర్మలామణి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి వెంకటేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచపూడి మరియబాబు పాల్గొన్నారు.

విజేతలతో ఏకేయూ అధికారులు

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న కారు... ఇద్దరికి గాయాలు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దదోర్నాల-శ్రీశైలం రహదారిలోని మల్లికార్జున నగర్ సమీపంలోని ఓ హోటల్ వద్ద ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును కారు ఢీకొన్న సంఘటన శుక్రవారం జరిగింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన పవన్, అనిరుధ్‌కు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళగిరి ఆర్టీసీ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శ్రీశైలం వెళుతూ హోటల్ వద్ద ఆగింది. శ్రీశైలం నుంచి మహానంది వెళుతున్న కారు రహదారిపై ఉన్న వ్యక్తిని తప్పించబోయి పక్కనే ఉన్న బస్సును ఢీకొట్టింది. దీంతో కారు ముందు భాగం దెబ్బతింది. దానిలో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. వారికి పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అందించారు.


ప్రమాద స్థలంలో దెబ్బతిన్న కారు, ఆర్టీసీ బస్సు


**APS RTC**
**టెండరు ప్రకటన** పల్లె వెలుగు

ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాల లోని వివిధ డిపోల పరిధిలో గల బస్‌స్టేషన్‌లలో స్టాల్స్/షాపులు/ క్యాంటిన్/ సైకిల్/ స్కూటర్ స్టాండ్, డార్మిటరీ, ATM మొదలగు వ్యాపారములు చేసుకొనుటకు అనుభవం ఆసక్తి ఉన్న వ్యాపారస్తులు/ కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజరు వారి కార్యాలయములలో తేది.21-02-2026 నుండి తేది.05-03-2026 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉదయం 10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు పొందవచ్చును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములను తేది.06-03-2026న ఉదయం 10.30 గం॥ల నుండి మ॥02.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము, ఒంగోలు నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.03.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం.02/797(01)/2026- DPTO(O), తేది :20-02-2026 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, ప్రకాశం & మార్కాపురం



**EENADU eClassifieds**

**BUSINESS SERVICES**

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

**BUSINESS OFFER**

Running 30Bedded Hospital Lease@ MiryalagudaTown, Nalgonda. For Obstetrics, Urology, Pediatrics, Ortho-Physician. 9848231654

**REAL ESTATE**

**FLAT FOR SALE**

ఒంగోలు శ్రీరామచంద్రమిషన్ ఆశ్రమములవద్ద ఒక్కోక్క ఫ్లోర్ 2400SFT 3BHK ఇండిపెండెంట్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీటుఆక్యుపై ✆ 91827 83079.

ఒంగోలు లాయరుపేట కొత్తగా నిర్మించిన శ్రీనివాసం అపార్ట్‌మెంట్‌లో Ready to move 2BHK ఫ్లాట్ (1225sqft) అమ్మకానికి కలదు. Ph: 9908859060

**HOUSE FOR SALE**

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్థుల దాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 9177644898, 7093321399.

**PLOT FOR SALE**

కర్నూల్‌రోడ్ SSN కాలేజీ ఎదురు కర్నూల్‌రోడ్ ఫేస్ వె॥100x పొ॥240, 334 గదుల స్థలం అమ్మబడును. 1గది 95,000/- సంప్ర: 88979 87799.

కర్నూల్‌రోడ్ SSNకాలేజీ ఎదురు కర్నూల్‌రోడ్‌ఫేస్ వె॥104xపొ॥215 కొలతలుగల తూర్పు మరియు, దక్షిణంరోడ్‌గల 311గదుల స్థలం అమ్మబడును. 1గది 1,25,000/- ✆ 88979 87799.

ఒంగోలు టౌన్‌లో మంగమూరు రోడ్ నుండి సమతానగర్ రోడ్‌లో గల 33 గదుల ఇంటి ప్లాటు అమ్మబడును. ✆ 9494320480, 8639015861.

ఒంగోలు, మంగమూరు రోడ్డు SKY బాక్స్ క్రికెట్ గ్రౌండ్ దగ్గర 20 గదుల ప్లాట్స్ అమ్మకమునకు కలవు. Cell: 99891 89598.

మార్కాపురం (కుంట) దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే. దొనకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

మంగళగిరి మం నవులూరు గ్రా 280Y క్లియర్ టైటిల్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. @ కాంటాక్ట్: 9920063735

**JOBS**

TELECALLERS(F)Qualification: Any Degree Age:- 18to30yrs Salary:-10kto15k +Incentive Address:- CHANDUEDU CATION CONSULTANCY, Lawyerpet, Ongole. Contact:- 7729873052, 9133996028

SITUATION VACANT 1. STAFF NURSE (MALE&FEMALE) with Experience in OP/WARD/ICU/OT/NIGHT Duties. 2. Receptionist: Degree with Exp. 3. Security Staff/Watch Man. Cont: 94916 66047, 94409 42757.

VEEDOL ENGINE OIL కంపెనీకి ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫీసు నందు ఒంగోలులో పనిచేయుటకు ERP TALLYలో అనుభవంకల ఆకౌంటెంట్ కావలెను. ✆93346 69999

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ:18-20K ✆ 96404 68899, 96402 58899

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం॥ల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్ నెం: 92487 33340.

ప్రముఖ టోల్ ప్లాజా నందు 10th-PG గల కంప్యూటర్ ఆపరేటర్ క్యాషియర్ కావలెను. 8 గం॥ల డ్యూటీ, భోజనం + వసతి ఉచితం. ✆ 63095 36439

ఒంగోలులో షాపింగ్‌మాల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ (యువతి/ యువకులు) హౌస్‌కీపింగ్ లేడీస్ కావలెను. జీతం: 12to15వేలు, డ్యూటీ:12గం॥ ✆ 8179695848

ఒంగోలులోని అంజయ్య రోడ్డులో ఇన్‌స్టామార్ట్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. శాలరీ 18000+ EPFO+ESI. ✆9885295999, 7658961999.

విద్యార్థులకు వారి కెరీర్ విద్యా ప్రవేశాల గురించి సలహాలు సూచనలు చేయడానికి టీచర్స్, రిటైర్డ్ టీచర్స్, ప్రిన్సిపల్స్‌ను ఖాళీ సమయంలో ఫ్రీలాన్స్ పద్ధతిన చేయడానికి ఆహ్వానం ట్రైనింగ్ ఇవ్వబడును. ఒంగోలు. ✆94402 42412, 72077 70916.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు స్త్రీలు మరియు పురుషులు కావలెను. జీతం: 10000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును). విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22సం॥లపైన ఉండవలెను. వివరాలకు సంప్ర॥. ఫోన్ నెం: 90593 22491.

**SECURITY GUARDS**

Secur Security Services. టంగుటూరు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ SO లు మరియు ASO లు కావలెను. ✆ 9959598279

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే

వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 500 Colour : రూ. 700

ప్రకటనలపై 5% GST వర్తించును

# కనిగిరి

•కనిగిరి •గిద్దలూరు

## 'వైకాపా పాలనలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం'

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన పోలీసు వ్యవస్థను కూటమి ప్రభుత్వం బలోపేతం చేస్తోందని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. శాసనసభలో హోం శాఖ బడ్జెట్‌పై శుక్రవారం నిర్వహించిన చర్చలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌తో దేశ వ్యాప్త పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికే వచ్చాయన్నారు. పోలీసుల సంక్షేమం, టెక్నాలజీ వినియోగం, నేరాల నియంత్రణపై మాట్లాడారు. వైకాపా పాలనలో పట్టించుకోక చాలావరకు పోలీసు స్టేషన్లలో కాలం చెల్లిన వాహనాలే ఉన్నాయన్నారు. ఆ సమస్యను పరిష్కరిస్తూ ప్రస్తుతం నూతన వాహనాలు కొనుగోలు చేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికో సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసు సిబ్బందికి ప్రమాద బీమా రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచడం గొప్ప విషయమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన టీఏ, డీఏ బిల్లులను కూటమి సర్కారు చెల్లించిందన్నారు. ఏపీ పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## పేదలకు ఉచిత న్యాయ సేవలు

సబ్‌జైలులో బియ్యం నాణ్యతను పరిశీలిస్తున్న న్యాయమూర్తి ఓంకార్

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పేదలు, ఆపన్నులు ఉచిత న్యాయసేవలు పొందవచ్చని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎ.ఓంకార్ తెలిపారు. గిద్దలూరు సబ్ జైలును శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. అనంతరం ఖైదీలకు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. జైలు నుంచి బయటకు వెళ్లాక సన్మార్గంలో నడుచుకోవాలని సూచించారు. వ్యసనాలు, నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలన్నారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారంపై ఆరా తీశారు. పర్యవేక్షకుడు యూ.లింగారెడ్డి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## అందరూ ఉత్తీర్ణులయ్యేలా కార్యాచరణ

కనిగిరి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు కంచర్లవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని మార్కాపురం డిప్యూటీ డీఈవో ఎం.శ్రీనివాసులరెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతులను పరిశీలించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చదువుల్లో వెనుకబడిన 185 మంది విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందరూ ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. బాలికలకు కస్తూర్బా విద్యాలయాలు, బాలురకు ఉన్నత పాఠశాలల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రుల అంగీకారంతోనే రెసిడెన్షియల్ విధానంలో బోధన సాగిస్తున్నట్లు వివరించారు. కనిగిరి, వెలిగండ్ల, పి.సి.పల్లి మండలాల్లో ఎంఈవోలు య.నారాయణరెడ్డి, డి.రామిరెడ్డి, జి.సంజీవి, ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈవో శ్రీనివాసులరెడ్డి

## 1న పామూరు మండల సమావేశం

పామూరు, న్యూస్‌టుడే: మార్చి ఒకటో తేదీ ఉదయం 10:30 గంటలకు ఎంపీపీ గంగసాని లక్ష్మి అధ్యక్షతన పామూరు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నారాయణ గుప్తా తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులతో పాటు... అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

## కొండలకు నిప్పు... ప్రత్యేక కార్యాచరణతోనే అడ్డుకట్ట
## ప్రకృతికి ముప్పు

న్యూస్‌టుడే - కంభం

కంభం పట్టణ సమీపంలోని మాలకొండపై మంటలు

అటవీ ప్రాంతాల్లో మంటలు రేగుతున్న ఘటనలు పెరుగుతున్నా... అధికారులు మాత్రం వేసవి కార్యాచరణ సిద్ధం చేయలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో 4.42 లక్షల హెక్టార్లలో అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, అర్ధవీడు, కంభం, బేస్తవారపేట, దోర్నాల, యర్రగొండపాలెం, పుల్లలచెరువు, బేస్తవారపేట, కనిగిరి, సి.ఎస్.పురం తదితర మండలాల్లోనే పరిధి ఎక్కువ. అడవి పందులు, కుందేళ్లు, ఉడుములు, నక్కలు, ఎలుగుబంట్లు, కోతులు, వివిధ రకాల పక్షిజాతులతో పాటు చిరుతలు, పులులు సైతం ఇక్కడ సంచరిస్తుంటాయి. అడవులకు నిప్పు పెట్టడం వల్ల ఇవి ఆవాసం కోల్పోయి... వాటి ఉనికికే ముప్పు ఏర్పడుతోంది. చెట్లు, మొక్కలు కాలిపోవడంతో నేల సైతం కోతకు గురవుతోంది.

### ప్రమాదాలకు ఆస్కారమిలా...

అడవుల్లోకి వెళ్లే వారు బీడీలు, సిగరెట్లు వంటివి కాల్చి పడేయడం, మరికొందరు కావాలనే నిప్పు పెట్టడంతో సమస్య తలెత్తుతోంది. ఎండిన గడ్డి, పోదను కాల్చేస్తే వర్షాల సమయంలో గడ్డి బాగా మొలుస్తుందన్న ఉద్దేశంతో కొందరు నిప్పు పెడుతున్నారు. కొద్ది రోజుల క్రితం కంభం మండలం తురిమెళ్ల, రాచర్ల మండలం అక్కపల్లి తదితర ప్రాంతాల్లోని కొండలకు నిప్పుపెట్టారు. కంభంలోని మాలకొండకు వారం రోజుల క్రితం నిప్పంటుకుంది. వేసవి ఆరంభానికి ముందే ఈ విషయమై అటవీ ప్రాంత గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాల్సి ఉన్నా... సంబంధిత అధికారులు తూతూమంత్రంగా ఆ ప్రక్రియ సాగిస్తున్నారన్న విమర్శలున్నాయి.

### తనిఖీలు చేపడుతున్నాం...

అటవీ ప్రాంతాల్లో నిప్పు రేగకుండా చర్యలు తీసుకుంటున్నామని... ఎక్కడైనా మంటలు రేగినా వెంటనే ఆర్పేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని తురిమెళ్ల అటవీ రేంజ్ అధికారిణి మధు ప్రియాంక తెలిపారు. అడవుల్లోకి వెళ్లే మార్గాల్లో తాత్కాలిక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి... అగ్గిపెట్టెలు, నిప్పు రాజేసే పరికరాలతో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అటవీ సమీప గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు... పంట వ్యర్థాలు కాల్చవద్దని రైతులకు సూచిస్తున్నట్లు వివరించారు.

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114

గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: కొమరోలు గ్రామీణం: మైదుకూరు-తాటిచెర్ల రహదారిలో పామూరిపల్లె మూలమలుపులోని వంతెన గోడ కూలి... ప్రమాదాలకు ఆస్కారమేర్పడుతోంది. - రంగారెడ్డి

✓: మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. అనుమతులు రాగానే పనులు చేపడతాం. - సుధాకర్, ఆర్‌అండ్‌బీ ఏఈ

?: కంభం: పట్టణంలోని మధుప్రియా రెస్టారెంట్, ఈశ్వర్ లాడ్జి తదితర ప్రాంతాల్లో లో వోల్టేజీ సమస్య తీవ్రంగా ఉంది. కంప్యూటర్లు సైతం ఆన్ కావడం లేదు. - శ్రీనివాసులు

✓: ఆ ప్రాంతంలో నూతన పరివర్తకం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసరెడ్డి, ఏడీఈ

## వినియోగంలోకి నీటి తొట్టెలు

ఈనాడు కథనానికి స్పందన

కంభం, న్యూస్‌టుడే: మండలంలోని పలు ప్రాంతాల్లో నిరుపయోగంగా ఉన్న పశువుల తొట్టెల్లో నీరు నింపారు. 'తొట్టెలు నిర్మించారు.. నిర్వహణ మరిచారు' శీర్షికన ఈ నెల 19న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో వీరభద్రాచారి, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు స్పందించారు. పాడైన తొట్టెలకు మరమ్మతులు చేయించి... నీటితో నింపారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలు

రాచర్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు సొంతమవుతుందని ప్రధానోపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. చోళ్లవీడు ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. సరస్వతీ మాతకు పూజలు చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## పరీక్ష సామగ్రి పంపిణీ

బేస్తవారపేట, న్యూస్‌టుడే: గలిజేరుగుళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి రంగనాథం... పరీక్ష అట్టలు, పెన్నులు, ఇతర సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. ఆయనతో పాటు ఎస్ఎంసీ ఛైర్మన్ ఊటుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంచి మార్కులు సాధించిన వారికి నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామని ప్రకటించారు. దాతను ప్రధానోపాధ్యాయుడు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

### చిల్లచెట్లతో చిక్కులు

బేస్తవారపేట పంచాయతీ పాపాయిపల్లి అంగన్‌వాడీ కేంద్రం సమీపంలో పరిస్థితి ఇది. ఒంగోలు - నంద్యాల రహదారిని అనుసంధానించే మార్గంలో ఓవైపు పెద్ద ఎత్తున చిల్లచెట్లు పెరిగి... వాటి కొమ్మలు సగానికిపైగా దారిని ఆక్రమించడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాత్రివేళ కొమ్మలు ముఖానికి తగిలి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు. సమస్యపై ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి స్పందిస్తూ... సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, బేస్తవారపేట

### ఆదమరిస్తే అపాయమే

గిద్దలూరు వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్లే దారిలో తక్కువ ఎత్తులో ప్రమాదకరంగా వేలాడుతున్న కేబుల్ వైరిది. ద్విచక్ర వాహనదారులు ఏమాత్రం ఆదమరిచినా మెడకు చుట్టుకుని ముప్పు తప్పదు. తొలుత వీటిని పైకి కట్టినా... వాటిని పట్టుకుని కోతులు వేలాడుతుండడంతో జారి ఇలా ప్రమాదకరంగా మారుతున్నాయి. పట్టణంలోని పలు వీధుల్లో ఇదే పరిస్థితి ఉంది. ఇలాంటి తీగల కారణంగానే కొద్ది రోజుల క్రితం బాపట్ల జిల్లాలో ఓ వాహనదారుడు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి వాటిని సరి చేయించాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

### మట్టి దారులు... నిత్యం అవస్థలు

గిద్దలూరు నల్లబండ వీధిలోని సెయింట్ పాల్స్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల సమీప మార్గాలు గుంతలతో అధ్వానంగా మారాయి. రాళ్లు తేలడంతో పాటు ఎగుడుదిగుడుగా ఉండడంతో వృద్ధులు, చిన్నారులు నడిచివెళ్లేందుకూ ఇబ్బంది పడుతున్నారు. ఏమాత్రం వర్షం పడినా నీరు నిలిచి రాకపోకలు సాగించలేని పరిస్థితి ఉంటోంది. పంచాయతీ పాలకవర్గం, అధికారులు చొరవ చూపి రహదారులను అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

### పంట కాలువపై అనధికార వంతెన

కంభం చెరువు ప్రధాన పంట కాలువపై వాసవీ పాఠశాల వెనుక వైపు అనధికారికంగా నిర్మించిన వంతెన ఇది. పట్టణ పరిధిలో మరికొందరు సైతం ఇలానే కల్వర్టులు ఏర్పాటు చేశారు. దీంతో ఈ ప్రాంతాల్లో పూడిక తొలగింపునకు అవకాశం లేకుండా పోయింది. వ్యర్థాలు పేరుకుపోవడంతో నీటి ప్రవాహం సాగక ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై నీటి పారుదల శాఖ జేఈ శ్రీనునాయక్ మాట్లాడుతూ... కాలువ ఆక్రమణల విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలియజేశామన్నారు. వారు నోటీసులు ఇస్తే ఆయా నిర్మాణాల తొలగింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కంభం

### తీగలతో హైటెన్షన్

గిద్దలూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీనివాసనగర్‌లో తక్కువ ఎత్తులో హైటెన్షన్ విద్యుత్తు తీగలు వెళ్తుండడం ప్రమాదకరంగా మారింది. భవనాల నిర్మాణానికి ఇసుక, కంకరలోడుతో వచ్చే లారీలకు ఇవి తాకుతుండడంతో స్థానికులు ట్రాక్టర్లలో తరలించాల్సి వస్తోంది. తీగల ఎత్తు పెంచాలని కోరుతున్నా విద్యుత్తుశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పురపాలక అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

విందు స్వీకరిస్తున్న ముస్లిం సోదరులు

సి.ఎస్.పురం: మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని తెదేపా నాయకుడు, జీవీఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ గుంటి మడుగు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు సి.ఎస్.పురంలోని ఆర్ఎంఎస్ కల్యాణ మండపంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. పండగను అందరూ సంతోషంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇమామ్‌లు, మౌజాన్లు, మత పెద్దలు ఆయనను సత్కరించారు. తెదేపా మండల అధ్యక్షుడు బి.రమేష్, సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు మాలకొండయ్య, బి.నారాయణరెడ్డి, ఎం.శ్రీనివాసులు, మహబాబ్‌బాషా పాల్గొన్నారు.

## అక్షర నిలయానికి ఆడిటోరియం

### □ పూర్వ విద్యార్థుల చొరవతో నిర్మాణం

ఆడిటోరియం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న వెంకటేశ్వర్లు దంపతులు

పి.సి.పల్లి, న్యూస్‌టుడే: తాము చదువుకున్న బడిని మర్చిపోకుండా అన్ని సౌకర్యాలతో అధునాతన ఆడిటోరియం నిర్మాణానికి ముందుకు వచ్చారు... పి.సి.పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. 1980లో ఇక్కడ చదువుకుని ప్రస్తుతం నెల్లూరులో స్థిరపడిన మునగా వెంకటేశ్వర్లు తనవంతు బాధ్యతగా రూ.10 లక్షల భారీ విరాళం అందజేయగా... మరికొందరు తమవంతు సాయంగా మరో రూ.8 లక్షలు సమకూర్చారు. మొత్తం రూ.18 లక్షలతో అధునాతన ఆడిటోరియం నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఈ విద్యాలయం తమకు క్రమశిక్షణ నేర్పి జ్ఞానం ప్రసాదించిందన్నారు. ప్రస్తుత, రాబోయే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడమే లక్ష్యంగా వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్.సుబ్బరామయ్య, ఎంఈవోలు సంజీవ్, శ్రీనివాసులు, పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు గల్లా చెన్నయ్య, గోగడ రత్నయ్య, మహేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అసైన్డ్ రైతులకూ విశిష్ట గుర్తింపు సంఖ్య

హనుమంతునిపాడు: అసైన్డ్ భూములు కలిగిన రైతులు సైతం ఫార్మర్ రిజిస్ట్రేషన్ విశిష్ట గుర్తింపు సంఖ్య పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. ఈ మేరకు హెచ్.ఎం.పాడు, కొండారెడ్డిపల్లిలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సుల్లో మాట్లాడారు. కొందరు రైతుల వివరాలు నమోదు చేశారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, రాయితీపై సూక్ష్మ సేద్యం పరికరాలు, విత్తనాలు, ఎరువులు పొందే అవకాశం ఉంటుందన్నారు. 25లోగా ఈ-పంట నమోదు చేయించుకోవాలన్నారు. వ్యవసాయ సహాయకులు నజ్మా తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషి

హనుమంతునిపాడు: అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని సమష్టిగా విజయవంతం చేయాలని ఎంపీడీవో రంగసుబ్బారాయుడు పేర్కొన్నారు. కొండారెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. కాలనీలో తరగతుల నిర్వహణను పరిశీలించి... వాలంటీరుకు పలు సూచనలు చేశారు. అభ్యాసకులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. రెవెన్యూ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.


PUBLIC NOTICE

Under the instructions of my client Shriram Finance Ltd. Rep by it's Branch Manager, **Markapur** Branch, Prakasam District, I issue the following **PUBLIC NOTICE** to general public.

One **Varikuntla Bhagya Lakshmi,** W/o Varikuntla Srinu of Door No. 7-98, CUMBUM - Town, Post and Mandal, Markapur District **intends** to create Equitable Mortgage over the following schedule property of **her.** As such if any one have any claims, charges, mortgages, sale agreements, Court attachments, Court disputes etc. should be informed by them to me within **Seven** days from the date of this public notice. Otherwise later objection will not bind my client in this regard.

**SCHEDULE:** Prakasam District, Ongole Registration District, Cumbum Sub- District, Cumbum mandal, Relating to Kandulapuram Grama Panchayaty Limits, in Kandulapuram Village Ilakha, near Door No. 10-55, Sy. No. 110-B1, L.P. No.618, **Vacant site** measuring East to West: 20 feet, North to South: 86 feet, to the extent of **191.11 Sq.yrds** or 160.53 Sq.Meters, with rastha rights for ingress and egress, Bounded by **North:** Site of Kamatham Rama Lakshmi, **South:** Road left by the Executant (Varikuntla Venkata Subbaiah), **East:** Bandla Baata, **West:** Vacant site bearing Plot No.26

Sd/- **SHAIK YUSUF ALI,** B.Com, LL.B., Advocate & Legal Adviser for Shriram Finance Ltd., 10th Ward, MARKAPUR 533 316 Prakasam District (Cell No. 94405 65787)

MARKAPUR DATE:20-2-26


## వీడ్కోలు వేడుక... ఆనంద వీచిక

గీతానికి నృత్యం చేస్తున్న బాలికలు

హనుమంతునిపాడు: విద్యార్థులు తమ లక్ష్యాల సాధనకు అనుగుణంగా కష్టపడి చదవాలని ఎంఈవో పెద్దిరాజు పేర్కొన్నారు. హెచ్.ఎం.పాడు జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలో మాట్లాడారు. పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమయపాలన గురించి తెలియజేశారు. అనవసర ఆందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎంఈవో-2. రమణయ్య, ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ముందుగా సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

## నైపుణ్యాభివృద్ధితో ఉన్నత అవకాశాలు

కనిగిరి, న్యూస్‌టుడే: విద్యార్థులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తద్వారా ఉన్నత అవకాశాలు పొందవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ జె.ఉషారాణి పేర్కొన్నారు. పీఎం ఉష పథకంలో భాగంగా అయిదు రోజులుగా కళాశాలలో నిర్వహిస్తున్న ఏరియల్ డ్రోన్ పైలెట్ శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ సాంకేతిక సిబ్బంది డ్రోన్ ఉపయోగించే విధానం, సాంకేతికతపై అవగాహన కల్పించారు. శిక్షణ పూర్తిచేస్తున్న 40 మంది విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. సంస్థ అధికారులు అనిల్‌కుమార్ రెడ్డి, సందీప, కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.



ధ్రువపత్రాలు పొందిన విద్యార్థులతో కళాశాల, సంస్థ ప్రతినిధులు

## నకిలీ పత్రాలతో భూముల ఆన్‌లైన్... కేసు నమోదు

రాచర్ల, న్యూస్‌టుడే: నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలతో పొలాన్ని ఆన్‌లైన్ చేయించిన ఘటనపై గురువారం రాత్రి కేసు నమోదు చేసినట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. ఆకవీడు గ్రామానికి చెందిన ఆకవీటి రాజేంద్ర 2020లో ఎకరా పొలాన్ని పగిడి రామయ్య అనే వ్యక్తికి విక్రయించారు. 2024లో మరో రెండెకరాలు కొనుగోలు చేసినట్లుగా రామయ్య నకిలీ పత్రాలు సృష్టించి... మిగతా భూమిని ఆన్‌లైన్ చేయించుకున్నాడు. ఈవిషయమై రాజేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## జాగ్రత్తలతోనే రహదారి ప్రమాదాల నివారణ

పామూరు, న్యూస్‌టుడే: వాహనదారులు తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించాలని దర్శి మోటారు వాహనాల తనిఖీ అధికారి పి.రవికుమార్ పేర్కొన్నారు. పామూరులో శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని ఆటో చోదకులకు జరిమానా విధించారు. ప్రమాదాల నివారణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. మైనర్లు, చరవాణిలో మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న విషయం తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యం

కంభం, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని డివిజనల్ అభివృద్ధి అధికారి బాలూనాయక్ పేర్కొన్నారు. కందులాపురం పంచాయతీలోని పలు ప్రాంతాలను శుక్రవారం పరిశీలించారు. మండల పరిషత్తు కార్యాలయం సమీపంలో చెత్త పేరుకుపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై ఇంటి పన్నుల వసూలు, సర్వేలపై సమీక్షించారు. ఎంపీడీవో వీరభద్రాచారి, డిప్యూటీ ఎంపీడీవోలు విజయలక్ష్మి, బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి పట్టణం గార్లపేటరోడ్డు సమీపంలో శుక్రవారం... ఓ యువకుడు (30) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. సదరు యువకుడు గత కొద్ది రోజులుగా మతి స్థిమితం లేకుండా తిరుగుతున్నాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో పదునైన ఆయుధంతో గొంతు కోసుకుని మృతి చెందినట్లు సమాచారం. ఈ విషయమై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

**చికిత్స పొందుతూ...:** పి.సి.పల్లి, న్యూస్‌టుడే: ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నపురెడ్డిపల్లెకు చెందిన బి.శ్రీను (38) వీవీపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఒప్పంద పద్ధతిలో చిత్రలేఖనం ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈనెల 17న పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. అప్పటి నుంచి ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించి శుక్రవారం మరణించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## విరుల సాగు @ వెంకటాపురం

● 150 ఎకరాల్లో లిల్లీ, గులాబీ, చామంతి, బంతి తోటలు

న్యూస్‌టుడే - గిద్దలూరు పట్టణం



సాగులో చామంతి తోట

గిద్దలూరు మండలం ముండ్లపాడు పంచాయతీలోని వెంకటాపురం గ్రామం పూల సాగులో ప్రత్యేకత చాటుకుంటోంది. ఈ చిన్ని గ్రామంలో ఏకంగా 150 ఎకరాల్లో విరులు సాగవుతుండడం విశేషం. గతంలో పచ్చిమిర్చి, చిక్కుడు పంటలు వేసేవారు. మిర్చికి ముడత తెగులు ఆశించడం, వేసవి చివరిలో చిక్కుడులో పూత రాలి దిగుబడులు తగ్గుతుండడంతో కొన్నేళ్ల పాటు నష్టాలు చవిచూశారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన దూదేకుల పీరయ్య... మూడేళ్ల క్రితం తొలిగా లిల్లీ పూల సాగు చేపట్టారు. తెలిసిన వారి సూచనల మేరకు సస్య రక్షణ చేపట్టారు. మంచి లాభాలు వచ్చాయి. రోజు వారీ అమ్మకాల ద్వారా నిత్యం ఆదాయం లభిస్తుండడంతో.. గ్రామంలోని ఇతర రైతులు ఈ సాగు వైపు దృష్టి సారించారు.

### పెట్టుబడి తక్కువ...

ప్రస్తుతం 90 ఎకరాల్లో లిల్లీ, 20 ఎకరాల్లో గులాబీ, 40 ఎకరాల్లో బంతి, చేమంతి, కనకాంబరం వంటివి సాగు చేస్తున్నారు. ఎరువులు, పురుగు మందులు వాడకం తక్కువగా ఉండడం... తడులు మినహా పెద్దగా సస్యరక్షణ చర్యలు అవసరం లేకపోవడం కలసి వస్తోంది. సంప్రదాయ పంటలతో పోలిస్తే పెట్టుబడి ఖర్చులు చాలా తక్కువగా ఉన్నాయని రైతులు చెబుతున్నారు. 'ప్రస్తుతం 15 ఎకరాల్లో లిల్లీ, చేమంతి, గులాబీ సాగు చేస్తున్నామని... పండగలు, వివాహాది శుభకార్యాల సమయంలో మంచి గిరాకీ ఉంటోంద'ని రైతు చింతల పెద్దయ్య తెలిపారు. గిద్దలూరు మార్కెట్‌కు తరలించి విక్రయిస్తున్నట్లు తెలిపారు.

(c) eenadu

# మార్కాపురం

•మార్కాపురం • యర్రగొండపాలెం

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

పొదిలి, న్యూస్‌టుడే:

?: పొదిలి కొత్తూరులోని విద్యుత్ ఉపకేంద్రం వీధిలో మురుగు కాలువలు నిండి నీరు రోడ్లపైకి వస్తున్నాయి. కాలువల్లో పూడిక ఎప్పటికప్పుడు తొలగించాలి. కొత్త కాలువలు నిర్మించాలి. – స్థానిక ప్రజలు.

✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –ఎస్కే షేక్షావలి, ఇన్‌ఛార్జి కమిషనరు, పొదిలి.

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: మండలంలోని చినమనగుండంలో వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రి వేళల్లో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే కొత్తవి ఏర్పాటుచేయగలరు. – వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. కొత్తవి ఏర్పాటుచేయిస్తాం. – శ్రీదేవి, ఈవోఆర్డీ

మార్కాపురం, న్యూస్‌టుడే:

?: మార్కాపురం పట్టణంలోని రాజ్యలక్ష్మీకాలనీలో మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతున్నాయి. రాత్రి పూట దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంది. దీంతో తీవ్ర అవస్థలు పడుతున్నాం. సమస్యను పరిష్కరించగలరు. – సోమయ్య, మార్కాపురం

✓: రాజ్యలక్ష్మీకాలనీలో మురుగు కాలువలను తక్షణమే శుభ్రం చేయడానికి చర్యలు తీసుకుంటాం. దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తాం. – నారాయణరావు, కమిషనర్, మున్సిపల్, మార్కాపురం

?: మార్కాపురం మండలంలోని వేములకోట గ్రామంలోని ఎస్సీపాలెంలో తాగునీటి ట్యాంకు నిరుపయోగంగా ఉంది. వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నాం. –రాజు, వేములకోట

✓: ఎస్సీపాలెంలో నిరుపయోగంగా ఉన్న తాగునీటి ట్యాంకును వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటాం. – పెద్దిరాజు, పంచాయతీ కార్యదర్శి, వేములకోట

## దరఖాస్తుల ఆహ్వానం

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: త్రిపురాంతకం బాలా త్రిపుర సుందరీ దేవి, త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయాలకు ధర్మకర్తల మండలి సభ్యుల నియామకానికి మార్చి 3 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఈవో డి.అనిల్ కుమార్ తెలిపారు. ఆసక్తి కలిగిన భక్తులు స్థానిక దేవాలయ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఆయన పేర్కొన్నారు.

## నేడు నిర్మమహేశ్వరుని తెప్పోత్సవం

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని శ్రీ పార్వతీ సమేత నిర్మమహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి తెప్పోత్సవం నేడు (శనివారం) జరుగుతుంది. ఇప్పటికే నూతనంగా ఏర్పాటుచేసిన తెప్పను కోనేరులో ట్రయల్‌రన్ నిర్వహించారు. కోనేరును నీటితో నింపారు. చుట్టూ రంగులు అద్ది సుందరంగా తీర్చిదిద్దారు. శనివారం సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి తెప్పోత్సవం ఉంటుందని దేవస్థానం ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, ఈవో ఎన్.నారాయణరెడ్డిలు తెలిపారు. ముందుగా ఉభయదాతలను మేళతాళాలతో దేవాలయానికి ఆహ్వానిస్తారు. అక్కడ ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి తెప్పోత్సవాన్ని నిర్వహిస్తారు. ధర్మకర్తలు, పోలీసు అధికారులు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# వైద్య కిట్లు.. చికిత్సకు వీలు

❑ అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా

న్యూస్‌టుడే, కొనకనమిట్ల

మార్కాపురం నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అనుకోని ప్రమాదం జరిగితే అక్కడికక్కడే ప్రాథమిక చికిత్స చేసేందుకు ఎటువంటి మందులు, సామగ్రి ఉండేవి కావు. చిన్న దెబ్బ తగిలినా సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలకు పరుగులు పెట్టాల్సి ఉండేది. ప్రథమ చికిత్స కిట్ల కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు పడేవారు.

### కూటమి ప్రభుత్వ రాకతో మార్పు..

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక వైద్యం అందించడానికి అవసరమైన కిట్ల అందుబాటులోకి తీసుకొచ్చింది. గత పాలకులు నిలిపివేసిన వీటి పంపిణీని పునరుద్ధరించింది. చిన్న పిల్లలు ఆడుకుంటూ గాయాల పాలైతే తక్షణమే ప్రథమ చికిత్స అందనుంది. ఈ మేరకు ఇటీవల అంగన్‌వాడీ కేంద్రాలకు వైద్య కిట్ల సరఫరా చేపట్టారు.

### ఎలా వాడాలో తెలియజేస్తూ...

కిట్‌లో 11 రకాల మందులు ఉన్నాయి. చేతుల శుభ్రతకు క్రిమి సంహారక ద్రావణం, గాయమైతే కట్టు కట్టేందుకు రోలర్ బ్యాండేజ్, దూది, చుక్కల మందు, పారాసిటమాల్ టాబ్లెట్లు, ఆయింట్‌మెంట్లు, దగ్గు, జలుబు సిరప్‌లు ఇచ్చారు. ఏ ఔషధం ఏ విధంగా వాడాలి. ఎంత మోతాదులో పిల్లలకు ఇవ్వాలో కిట్‌లోనే వివరాలు పొందుపరిచారు. వీటివల్ల గ్రామీణ పేదలకు ప్రాథమిక చికిత్సలకు ఎక్కడికో పోవాల్సిన అవస్థలు తప్పుతాయని పలువురు పేర్కొన్నారు.

**మార్కాపురం నియోజకవర్గంలో ఇలా..**

| మండలాలు | అంగన్‌వాడీ కేంద్రాలు | చిన్నారులు |
|---|---|---|
| పొదిలి, కొనకనమిట్ల | 149 | 5572 |
| మార్కాపురం, తర్లుపాడు | 208 | 8097 |

అంగన్‌వాడీ కేంద్రాలకు చేరిన మందులు

### పిల్లలకూ, పెద్దలకూ ఉపయోగం

మెడికల్ కిట్లు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకే కాకుండా గర్భిణులు, బాలింతలకు సైతం ఉపయోగపడతాయి. అన్ని కేంద్రాలకు కిట్లు సరఫరా చేశాం. చిన్నారులకు గాయమైనా, జ్వరం, దురదలు వంటి సమస్యలు వచ్చినప్పుడు ప్రాథమికంగా చికిత్స అందించేందుకు ఈ కిట్లు వినియోగించనున్నాం. వీటిని దుర్వినియోగం కాకుండా అన్ని విధాల చర్యలు తీసుకుంటాం. – సుధామారుతి, సీడీపీవో, పొదిలి

## ప్రారంభమైన కల్యాణ మండపం నిర్మాణం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దదోర్నాల శివ సదనంలో సగంలో నిలిచిపోయిన కల్యాణ మండపం నిర్మాణం పునఃప్రారంభమైంది. శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో ఏడాదిన్నర క్రితం పెద్దదోర్నాలలోని శివసదనంలో రూ.కోటితో కల్యాణ మండపం నిర్మాణం చేపట్టారు. బేస్ మట్టం స్థాయిలో పనులు నిలిచిపోయాయి. ఆ పనులు పునఃప్రారంభమయ్యేలా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. త్వరిత గతిన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

PUBLIC NOTICE
Under the instructions of my client Shriram Finance Ltd. Rep by it's Branch Manager, Markapur Branch, Prakasam District, I issue the following PUBLIC NOTICE to general public.
One Kotha Sandeep, S/o Paul of Door No. 4-515-2-24, Santhi Nagar, MARKAPUR - Town, Post and District intends to create Equitable Mortgage over the following schedule property of him. As such if any one have any claims, charges, mortgages, sale agreements, Court attachments, Court disputes etc. should be informed by them to me within Seven days from the date of this public notice. Otherwise later objection will not bind my client in this regard.
SCHEDULE: Prakasam District, Ongole Registration District, Markapur Sub- District, Markapur Municipal Limits and Ilakha, near Door No. 1-350, In Sundaraiah Colony Locality, Sy.No. 1180/1, Vacant site measuring East to West: 40 feet, North to South: 48 feet, to the extent of 213.33 Sq.yrds or 179.19 Sq.Meters, Bounded by East: Site of Battula Narayana, West: Site of Dammu Rojamma, North: Site of Usman and others, South: 20 feet width rastha.
Sd/- SHAIK YUSUF ALI, B.Com, LL.B., Advocate & Legal Adviser for Shriram Finance Ltd., 10th Ward, MARKAPUR 533 316 Prakasam District (Cell No. 94405 65787)
MARKAPUR DATE:20-2-26

## కనుల పండువగా మార్కండేశ్వర రథోత్సవం

మార్కాపురం గ్రామీణం: శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పట్టణంలోని జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం స్వామివారి రథోత్సవం కనులపండువగా సాగింది. వేలాదిమంది శివ భక్తులు, పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని ప్రత్యేక సువర్ణ శోభిత పుష్పాలంకృత రథంలో విహరించిన స్వామివారిని కనులారా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి టి.జి.భరత్, స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తదితరులు పాల్గొని స్వామివారి రథాన్ని ముందుకు నడిపించారు. ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి, పోలీసుశాఖ అధికారులు, ఆలయ కమిటీవారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందుకు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## మద్దలకట్ట మీదుగా బస్సులు నడపండి

మార్కాపురం, న్యూస్‌టుడే: పెద్దారవీడు మండలంలోని మద్దలకట్ట గ్రామం మీదుగా ఆర్టీసీ బస్సు సర్వీసులు వెళ్తున్నాయి. అయితే అవి జాతీయ రహదారిపై వెళ్తున్నాయి. అవి గ్రామంలో నుంచి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు శుక్రవారం ఆర్టీసీ డీఎం లావణ్యను కోరారు. పెద్దారవీడు భాజాపా మండల కన్వీనర్ బి.కోటిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు కలిసి డీఎంకు ఆర్టీసీ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోనే మద్దలకట్ట వద్ద బస్సులకు స్టాపింగ్ సౌకర్యం కల్పిస్తే ప్రయోజనం ఉంటుందని డీఎంను కోరారు. స్పందించిన డీఎం అధికారులతో చర్చించిన తర్వాత నిర్ణయం చెబుతామని తెలిపారు.

ఆర్టీసీ డీఎం లావణ్యకు వినతి పత్రం అందజేస్తున్న కోటిరెడ్డి, నాయకులు

## పైపులు కాలి రైతుకు నష్టం

పెద్దారవీడు, న్యూస్‌టుడే: పక్కన ఉన్న బీడు పొలానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో వ్యాపించి వచ్చి తన పొలంలో ఉన్న డ్రిప్పు, పైపులు మొత్తం మంటల్లో కాలిపోయాయని శివపురం గ్రామానికి చెందిన రైతు ఆవుల వెంకట రంగారెడ్డి వాపోయారు. శుక్రవారం సాయంత్రం తన పొలానికి వెళ్లి చూడగా మొత్తం అగ్నికి బూడిద అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు ఎకరాల పొలం సాగు చేసుకుంటూ పంట పూర్తి కావడంతో పైపులు మొత్తం ఒక చోటుకు చేర్చుకున్నట్లు వివరించారు. అవన్నీ కాలిపోయాయని సుమారు రెండు లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు.

పిల్లల ఎత్తు, బరువు చూస్తున్న సీడీపీవో

## అంగన్‌వాడీ సేవలు వినియోగించుకోవాలి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలని సీడీపీవో హేమలత భాస్కర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీసీ కాలనీ, పడమటి బజారు అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. కేంద్రాల్లో ఆహార సరకులను పరిశీలించారు. పిల్లల ఎత్తు, బరువుల కొలతలు వేశారు. కార్యకర్తలకు సూచనలు చేశారు. చిన్నారులకు మెనూ ప్రకారం భోజనం సమయానికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు షంషాద్, తిరిపాలమ్మ పాల్గొన్నారు.

## ఐక్యతతో ఆధ్యాత్మికత పెంచుకోండి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: దైవ సేవకులు పరస్పర ఐక్యతతో ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని నియోజకవర్గ పాస్టర్ల సంఘం అధ్యక్షుడు చేదూరి లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం అపోస్తులిక్ చర్చిలో నియోజకవర్గ పాస్టర్ల సదస్సు జరిగింది. ఆత్మీయ వికాసం కోసం ఒకరి నొకరు సహకారం అందించుకుంటూ ప్రేమా, సేవా భావాలతో మెలగాలన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు సుధీర్ బాబు, నెహెమ్యా, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో ఉత్తమ పౌరులుగా ఎదగాలి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: బాగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఏపీ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ జె.సరళ విద్యార్థులకు సూచించారు. మోట్ల మలికార్జునపురం ఏపీ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ జరిగింది. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షల్లో అనుసరించాల్సిన మెలకువల గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. క్రమశిక్షణతో భవిష్యత్తుల్లో ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. ఆటలు, చదువులో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

## బాలిక వైద్యానికి ఆర్థిక సాయం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: వై.పాలెం కొలుకుల రోడ్డులో నివాసం ఉంటున్న ఎంవీ.నారాయణ టైలరింగ్ వృత్తిని కొనసాగిస్తున్నాడు. ఈయనకు ఎంపీపీ పాఠశాల్లో నాలుగో తరగతి చదివే గోపికా పూర్ణిమ కూతురుంది. ఇటీవల బాలికకు వాంతులు ఎక్కువగా వచ్చాయి. దీంతో స్థానిక వైద్యులు గుంటూరు జనరల్ వైద్యశాలకు పంపించారు. అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు బాలికకు మెదడులో గడ్డ ఉందని, రేడియేషన్ ద్వారా తొలగించాలని అందుకు ఖర్చు అవుతుందని తెలిపారు. పేద వాడైన నారాయణ పాప వైద్య ఖర్చుల కోసం ఇతరులను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు రూ.10వేలు పోగు చేశారు. ఇదే పాఠశాల్లో 7వ తరగతి చదివే లివిక్రశ్రీ అనే బాలిక వాళ్ల నాన్న ఏపీజీబీ మేనేజర్ రామకృష్ణ, తల్లి పుష్పలతతో ఈ విషయంపై మాట్లాడి తమ వద్ద ఉన్న రూ.20వేలు మొత్తం కలిపి రూ.30వేలు పాప తండ్రి నారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు, పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మి, దాత పుష్పలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలువ పైకప్పు... మూయకపోతే ముప్పు

కొనకనమిట్ల బస్టాండ్- ఆసుపత్రి వెళ్లే మార్గంలో జాతీయ రహదారి పక్కన మురుగు కాలువ ప్రమాదకరంగా ఉంది. పాదచారులు నడిచేందుకు కాల్వపై పైకప్పు ఏర్పాటు చేశారు. కాల్వలో పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోవడంతో నెల రోజుల కిందట శుభ్రం చేసేందుకు మూత తొలగించారు. మూయకుండా అలాగే వదిలేశారు. ఈ మార్గంలో నిత్యం పొదిలి- ఒంగోలు వైపు వెళ్లే వాహనచోదకులతో పాటు ఆసుపత్రికి రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి వేళల్లో కాల్వపై వెళ్లే సమయంలో అకస్మాత్తుగా కింద పడితే ముప్పు తప్పదు. పైకప్పు మూయాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కొనకనమిట్ల

## జిల్లా అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించండి

మార్కాపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతం మార్కాపురం జిల్లాగా ఆవిర్భవించిందని దీని అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఆహార ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్‌ను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. శుక్రవారం మార్కాపురంలోని సత్య జ్యువెలరీ దుకాణాన్ని ప్రారంభించేందుకు మంత్రి టి.జి.భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవహర్‌నగర్‌లోని ఎమ్మెల్యే ఇంటికి మంత్రి వెళ్లారు. ఇద్దరూ పలు అంశాలపై చర్చించారు. * మార్కాపురం పట్టణంలోని రథం బజారులో నూతనంగా ఏర్పాటు చేసిన సత్య జ్యువెలరీస్ నగల దుకాణాన్ని శుక్రవారం రాత్రి మంత్రి టి.జి.భరత్ ప్రారంభించారు. మంత్రితో పాటు ఎమ్మెల్యేను దుకాణం నిర్వాహకులు ఘనంగా శాలువలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దుకాణం నిర్వాహకులు గ్రంధే సురేష్‌బాబు, సత్య శైలజ, శ్రీనేహ, సత్య రోహిత్‌లతో పాటు తెదేపా నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టి.జి.భరత్ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి అమ్మవారిశాలలోని వాసవీ మాతను దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజారులు మంత్రిని ఆశీర్వదించారు. అనంతరం పట్టణంలోని జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొన్నారు.

దుకాణాన్ని ప్రారంభిస్తున్న మంత్రి టి.జి.భరత్, ఎమ్మెల్యే నారాయణరెడ్డి

## వైకాపా కార్యకర్తకు మంత్రి లోకేశ్ భరోసా

యర్రగొండపాలెం: ప్రమాదానికి గురై వైద్యశాలలో చికిత్స పొందుతున్న వైకాపా కార్యకర్త కుటుంబానికి రాష్ట్ర మంత్రి, నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా భరోసా ఇచ్చారు. పుల్లలచెరువు మండల వైకాపా సోషల్ మీడియా కార్యకర్త లింగంగుంట్ల భాస్కర్ తండ్రి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై వైద్యశాలలో అత్యవసర చికిత్స పొందుతున్నాడు. పేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని భాస్కర్ తన ఎక్స్ ఖాతా నుంచి సహాయం అభ్యర్థిస్తూ ఏపీ సీఎం, నారా లోకేశ్, వైఎస్ జగన్‌కు ట్యాగ్ చేశాడు. దీనిపై స్పందించిన మంత్రి లోకేశ్ తన బృందం వచ్చి మీకు అన్ని విధాలా సహకరిస్తుందని ప్రతి స్పందించారు. దీనిపై బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

వైకాపా కార్యకర్త ట్వీట్‌కు స్పందిస్తూ రీట్వీట్ చేసిన లోకేశ్

## దివ్యాంగులకు పింఛన్లు మంజూరు చేయండి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: దివ్యాంగులకు నూతన పింఛన్లు మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నియోజకవర్గ దివ్యాంగుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ నూతన పింఛన్లకు దరఖాస్తు చేసుకునేందుకు సచివాలయాల్లో ఆప్షన్ అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. దివ్యాంగులకు నివేశన స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు పాలంకయ్య, కోటేశ్వరరావు, ఆవుల శ్రీను, నాసర్‌వలీ, నారాయణ, గోపీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దివ్యాంగ నాయకులు

# పనులు మెండుగా.. పల్లెకు పండుగ!

● మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు సర్కారు చర్యలు

న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

మారుతున్న కాలానికి.. అభివృద్ధికి పల్లెలు దిక్సూచిలాంటివి. పల్లె బాగుంటేనే దేశ ప్రగతి పురోగమనంలో సాగుతుంది. పట్టుగొమ్మలాంటి పల్లెటూర్లలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రోడ్లు, తాగునీరు, రవాణా వంటి మౌలిక వసతులను కల్పించాలి. లేకపోతే ప్రజలకు కష్టాలు తప్పవు. అంతేకాదు ప్రగతికీ దూరం అవుతాయి. గత వైకాపా సర్కారు చిన్నచూపు చూసింది. ఆ ప్రభావం నేటికీ కనిపిస్తోంది. ఆ ఇక్కట్లు తొలగించేందుకు కూటమి సర్కారు చర్యలు వేగవంతం చేస్తోంది.

### రోడ్లు, కాలువల నిర్మాణం..

కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం పల్లె బాట పట్టింది. గ్రామసీమలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇబ్బందులున్న చోట్ల సీసీ రోడ్లు, తారు రోడ్లు, మురుగు కాలువలు నిర్మిస్తోంది. అభివృద్ధిని మరోసారి కళ్లకు కట్టేలా పనులు చేస్తోంది. పల్లెపండుగ-1, పల్లెపండుగ-2 పేరుతో చర్యలు వేగవంతం చేస్తోంది. ఇందులో భాగంగా వై.పాలెం నియోజకవర్గంలో రూ.కోట్ల విలువైన పనులు చేపడుతోంది. ముఖ్యంగా రవాణాకు కీలకమైన రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ పల్లెవాసుల దారి కష్టాలను ఒక్కొక్కటిగా తీరుస్తోంది.

### సెంచరీ మార్క్ దాటిన రోడ్లు

కూటమి ప్రభుత్వం వచ్చాక వై.పాలెం. నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణ పనులు భారీ ఎత్తున జరుగుతున్నాయి. ఒక్క పీఆర్ ఇంజినీరింగ్ విభాగంలో జీ రామ్ జీ నిధులతో ఇప్పటికే రూ.107.14కి.మీ మేరా రోడ్లు పూర్తిచేశారు. వీటిలో 70కి.మీ సీసీ రోడ్లే ఉన్నాయి.

❖ ఇప్పటిదాకా దోర్నాల మండలంలో 17.33కి.మీ, పెద్దారవీడు మండలంలో 28.16కి.మీ, పుల్లలచెరువు 17.1కి.మీ, త్రిపురాంతకం 21.46కి.మీ, వై.పాలెం 23.1కి.మీ మేర రోడ్లు వేశారు. వీటికోసం రూ.75.75 కోట్లు ఖర్చు చేశారు. దీనికితోడు వై.పాలెం, పెద్దదోర్నాల, ఆనుకున్న సరిహద్దు గూడేలు, తండాల్లోనూ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారు. రహదారి సౌకర్యాలు లేక నిత్యం అవస్థలు పడే పేదలకు, గూడేల వాసులకు కొత్త రోడ్లతో ఎంతో ఉపశమనం కలుగుతుందని, రాకపోకలు వేగవంతం అవుతాయని అధికారులు పేర్కొంటున్నారు.

పెద్దారవీడు మండలంలో మారుమూల గ్రామానికి వేస్తున్న తారు రోడ్డు

PUBLIC NOTICE
Under the instructions of my client Shriram Finance Ltd. Rep by it's Branch Manager, Markapur Branch, Prakasam District, I issue the following PUBLIC NOTICE to general public.
One Syed Khasim Saheb, S/o Moddin Saheb of Door No. 1-203-C-20-A, Poola Subbaiah Colony, MARKAPUR - Town, Post and Mandal, Markapur District intends to create Equitable Mortgage over the following schedule property of him. As such if any one have any claims, charges, mortgages, sale agreements, Court attachments, Court disputes etc. should be informed by them to me within Seven days from the date of this public notice. Otherwise later objection will not bind my client in this regard.
SCHEDULE: Prakasam District, Markapur Registration District, Markapur Sub-District, Markapur Town, Markapur Town Limits, In Markapur Town Ilakha, Near Door No. 1-203-C-252, Markapur Town Sy.No. 470/A2, Vacant site measuring East to West: 50 feet, North to South: 85.2 feet, to the extent of 473 Sq.yrds or 397.32 Sq.mtrs, in Part of Plot No. 18, to the extent of 236.5 Sq.yrds and Part of Plot No. 19 to the extent of 236.5 Sq.yrds, Both sides constituted into a single plot to the total extent of 473 Sq.yrds Bounded by East: 18 feet width Rastha, West: Pagadala Venkata Reddy site, North: Road, South: Site of Venna Seshi Reddy.
Sd/- SHAIK YUSUF ALI, B.Com, LL.B., Advocate & Legal Adviser for Shriram Finance Ltd., 10th Ward, MARKAPUR 533 316 Prakasam District (Cell No. 94405 65787)
MARKAPUR DATE:20-2-26

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్ : మార్కాపూర్, డి.నెం.7/308, కృష్ణా ప్లాజా, గ్రౌండ్ ఫ్లోర్, వాసవి స్కూల్ ఎదురు, పేరం బజార్, మార్కాపూర్-523316 (ఎ.పి). వెబ్‌సైట్: www.shriramfinance.in
లాంఛనముగా స్వాధీనత ప్రకటన
మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు మార్కాపురం నందు బ్రాంచి ఆఫీస్ కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు)
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీతలు ఈ క్రింద తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించబడిన తేదీన డిమాండు నోటీసు జారీ చేయడమైనది.
బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది. 18-02-2026 న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :
1) దమ్ము వీరాంజనేయులు, తండ్రి : చెన్నకేశవలు, డోర్ నెం.5-32-1, అంబేద్కర్ కాలనీ, త్రిపురాంతకం పోస్ట్ & మండలం, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523326.
2) దమ్ము రమాదేవి, భర్త :వీరాంజనేయులు, డోర్ నెం.5-32-1, అంబేద్కర్ కాలనీ, త్రిపురాంతకం పోస్ట్ & మండలం, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523326.
3) తొమ్మండ్రు ప్రసాద్, తండ్రి : శంకర్‌రావు, డోర్ నెం.5-08, మెయిన్‌రోడ్, త్రిపురాంతకం పోస్ట్ & మండలం, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523326.
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము :రూ. 24,56,981/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల యాభై ఆరు వేల తొమ్మిది వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే)
లోన్ అకౌంట్ నెంబరు: MRKPRTF2009300006
డిమాండ్ నోటీసు తేది : 04-11-2025
స్థిరాస్తుల వివరములు
ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, యర్రగొండపాలెం సబ్ జిల్లా, త్రిపురాంతకం గ్రామ పంచాయితీ మరియు గ్రామ అకౌంట్స్ సర్వే నెంబరు 148/2ఎ2 నందలి మొత్తం విస్తీర్ణం ఎకరాలు 0.67 సెంట్లు, అందులోని 250 చ॥గజాలలో గల 153.34చ॥గజాల స్థలం మరియు అందులో నిర్మించిన ఆర్‌సిసి భవనము. దీని డోర్ నెం.7-45 మరియు అసెస్‌మెంట్ నెంబరు 11882, దీనికి హద్దులు: తూర్పు: రోడ్డు-27.7అడుగులు, పడమర: చింతకుంటల వెంకటాద్రి మరియు ఉమ్మడి రవీంద్ర గారి స్థలం-27.7 అడుగులు, ఉత్తరం: యన్.యస్.పి కాలువ -50 అడుగులు, దక్షిణం: యు.ఎల్లారెడ్డికి అమ్మిన ఆస్తిలోని కొంత భాగం-50 అడుగులు.
ఈ సరిహద్దుల మధ్య గల 153.34 చదరపు గజాల స్థలం మరియు అందులో నిర్మించిన ఆర్‌సిసి భవనం, దానిలోని అన్ని ఫిక్చర్లు మరియు సంబంధించిన అనుబంధ స్థలంతో సహా. షెడ్యూల్ ఆస్తి దస్తావేజు నెం.4749/2020 ప్రకారం దమ్ము వీరాంజనేయులు, తండ్రి : చెన్నకేశవలు పేరుతో కలదు.
సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (యస్‌యఫ్‌ఎల్) అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖాఆస్తులను దారి మళ్లించుట గానీ యస్‌యఫ్‌ఎల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.
ప్రదేశం: మార్కాపురం
తేది: 18.02.2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్ : మార్కాపూర్, డి.నెం.7/308, కృష్ణా ప్లాజా, గ్రౌండ్ ఫ్లోర్, వాసవి స్కూల్ ఎదురు, పేరం బజార్, మార్కాపూర్-523316 (ఎ.పి). వెబ్‌సైట్: www.shriramfinance.in
లాంఛనముగా స్వాధీనత ప్రకటన
మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు మార్కాపురం నందు బ్రాంచి ఆఫీస్ కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు)
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీతలు ఈ క్రింద తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించబడిన తేదీన డిమాండు నోటీసు జారీ చేయడమైనది.
బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది. 18-02-2026 న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :
1) ఎమ్మడి వెంకటేశ్వర్లు, తండ్రి : రంగయ్య, డోర్ నెం.1-135-బి, ఆర్‌టిసి బస్టాండ్ వెనుక, మార్కాపురం గ్రామం, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523316.
2) ఉప్పాల వెంకట శివమ్మ, తండ్రి : రామయ్య, డోర్ నెం.1-1, ముత్తుకుల గ్రామం, పల్లెచెఱువు మండలం, ప్రకాశం జిల్లా-523328.
3) ఎమ్మడి లక్ష్మి, భర్త : మల్లికార్జున, డోర్ నెం.1-135-బి, మార్కాపురం గ్రామం, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523316.
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము :రూ. 23,32,821/- (అక్షరాల ఇరవై మూడు లక్షల ముప్పై రెండు వేల ఎనిమిది వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే)
లోన్ అకౌంట్ నెంబరు: MRKPRTF2204300001
డిమాండ్ నోటీసు తేది : 04-11-2025
స్థిరాస్తుల వివరములు
ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, మార్కాపురం సబ్ జిల్లా, మార్కాపురం మున్సిపాలిటీ మరియు గ్రామ అకౌంట్స్ సర్వే నెంబరు 1143/1 నందలి మొత్తం విస్తీర్ణం ఎకరాలు 0.45 సెంట్లు, అందులో ఎకరాలు 0.35 సెంట్లు లేదా 1694 చ॥గజాల స్థలంలో భాగము. హద్దులు: తూర్పు: [illegible], పడమర: [illegible], ఉత్తరం: వి. వెంకటేశ్వర్లు గారు వదిలిన 20 అడుగుల దారి, దక్షిణం: [illegible].
షెడ్యూల్ ఆస్తి దస్తావేజు నెం.2639/2022 ప్రకారం ఎమ్మడి వెంకటేశ్వర్లు, తండ్రి : రంగయ్య పేరుతో కలదు.
సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (యస్‌యఫ్‌ఎల్) అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖాఆస్తులను దారి మళ్లించుట గానీ యస్‌యఫ్‌ఎల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.
ప్రదేశం: మార్కాపురం
తేది: 18.02.2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

## అమృతవల్లికి అభిషేకం

అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శుక్రవారం అమృతవల్లి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవమూర్తిని ఆలయ ముఖద్వార మండపంలో కొలువుంచి పంచామృతాలతో అభిషేకం జరిపారు. పసుపు, చందనం, కర్పూరం వంటి లేపనాలు సమర్పించి తులసీ మాలతో అలంకరించి ధూపదీపాలతో మహామంగళహారతి అందించారు. అనంతరం పట్టువస్త్రాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం మంగళగిరి పీఠంపై కొలువుదీర్చి తిరువీధుల్లో ఊరేగించారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

## శ్రీగిరిలో కళారాధన

శ్రీశైలం, నంది సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల కోసం దేవస్థానం నిత్య కళారాధనలో భాగంగా ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. శుక్రవారం గద్వాల జిల్లాకు చెందిన యతిలయ ఆర్ట్స్ బృందం పలు ఆధ్యాత్మిక గీతాలకు సంప్రదాయ నృత్యాలు చేశారు. కళాకారులను దేవస్థానం అధికారులు ప్రశంసా పత్రాలతో సత్కరించారు.

## నేత్రపర్వం.. సెల్వర్‌కూత్తు ఉత్సవం

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సెల్వ రోజుల్లో ఉత్సవంలో భాగంగా నిత్య ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి పల్లకిపై ఊరేగించారు. శనివారం దిగువ అహోబిలంలో సెల్వర్‌కూత్తు ఉత్సవం నిర్వహించనున్నారు. మఠం పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

## దూసుకెళ్తే.. ఊరికి మోసుకెళ్తారు

పాణ్యంలోని ఇస్కాంద నుంచి ఊరిలోకి వెళ్లే దారిలో జావెద్ర వాగుకు ఇరువైపులా రక్షణ గోడలు లేవు. దీంతో రాత్రి సమయంలో వంతెనపై రాకపోకలు సాగించే వాహనాలు ప్రమాదాల బారినపడే అవకాశం ఉంది. వాహనాలు ఎదురెదురుగా వచ్చినపుడు అదుపు తప్పి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వంతెన గోడలకు పిచ్చిమొక్కలు పెరిగాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెన వద్ద విద్యుత్తు దీపాలతో పాటు ఇరువైపుల రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు. –న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

# నాడు-నేడు.. అక్రమాలు చూడు

- అవసరానికి మించి సామగ్రి కొనుగోలు
- గత సర్కారు హయాంలో దందా

నాడు-నేడు అంటూ గత వైకాపా సర్కారు ఆర్భాటం చేసింది.. కార్పొరేట్ విద్యనందిస్తామని ఆ పార్టీ నేతలు నానా హంగామా చేశారు.. ఆ ముసుగులో పనులు ప్రారంభంకాక ముందే పెద్ద ఎత్తున సామగ్రి కొనుగోలు చేసి రూ. కోట్లు వెనుకేసు'కొన్నారు'.. పనులు చేయకుండా ఇసుకను అమ్మేశారు.. సిమెంటు సంచుల్లో గడ్డకట్టుకు పోయింది.. స్టీలు(ఇనుము) కొంత తుప్పుపట్టి పోతుండగా మిగిలింది సొంత అవసరాలకు వినియోగించారు. మరుగుదొడ్లలో వేసేందుకు తీసుకొచ్చిన టైల్స్ తదితర సామగ్రితో పాటు విద్యుత్తు ఉపకరణాలు పాఠశాలల్లో మూలనపడ్డాయి. చాలా చోట్ల అవి దెబ్బతిని పనికిరాకుండా పోయాయి.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం, బనగానపల్లి గ్రామీణం, ఎమ్మిగనూరు

బనగానపల్లి మండలం పసుపుల పాఠశాలకు మూడేళ్ల కిందట విడతలవారీగా స్టీల్లు (ఇనుము) సరఫరా చేశారు. నిర్ణీత సమయంలోగా పనులు పూర్తి కాలేదు. ఇనుము ఎక్కడ దాచాలో తెలియక పాఠశాల ఆవరణలో వేశారు. ఎండకు ఎండి, వర్షానికి తడిసి తుప్పు పట్టింది. దీన్ని తిరిగి వినియోగించుకోలేని పరిస్థితి ఉంది.

### స్టీలు ఎత్తుకెళ్లారు

- అప్పట్లో టన్ను ఇనుము ధర రూ. 60 వేల వరకు ఉండేది. రాష్ట్ర స్థాయిలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం టన్ను రూ. 63 వేల నుంచి రూ. 65 వేల ధరపై సరఫరా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. అవసరం లేకపోయిన గుత్తేదారుడు వేల టన్నుల ఇనుము ఉమ్మడి జిల్లాలోని పలు పాఠశాలలకు సరఫరా చేశారు.
- విద్యాశాఖ వద్ద ఉన్న సమాచారం ప్రకారం రూ. 10 కోట్ల విలువ చేసే ఇనుము ప్రస్తుతం వివిధ పాఠశాలల్లో వృథాగా ఉంది. ప్రతి మండలంలో 100 టన్నుల వరకు ఉంది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అంతకన్నా ఎక్కువగానే ఉంటుంది. కొన్ని చోట్ల తుప్పు పట్టి సగం ఇనుము పనికిరాని స్థితికి చేరుకుంది. పర్యవేక్షణ లేక చాలా చోట్ల 'దారి' తప్పిందన్న అనుమానాలు ఉన్నాయి.

### 1827 బడులు.. రూ.789 కోట్లు

- గత వైకాపా ప్రభుత్వ హయాంలో 1827 పాఠశాలలను నాడు నేడు కింద ఎంపిక చేశారు. నిర్మాణ బాధ్యతలు తల్లిదండ్రుల కమిటీకి అప్పగించారు. వైకాపాకు చెందిన కొందరు పాఠశాలల ప్రమేయం, తల్లిదండ్రుల కమిటీ సూచనలు లేకుండానే ఇనుము, ఇతర సామగ్రి అవసరానికి మించి సరఫరా చేశారు. నిర్మాణానికి నిధులు విడుదల చేయకుండానే సామగ్రిని పెద్ద ఎత్తున తీసుకుని వచ్చి పాఠశాలలో పడేశారు.

| అంశం | కర్నూలు | నంద్యాల |
|---|---|---|
| పాఠశాలలు | 974 | 853 |
| నిధులు(రూ.కోట్లు) | 425.94 | 363.10 |
| అదనపు గదులు | 457 | 353 |
| ప్రహరీలు | 367 | 275 |
| మరుగుదొడ్లు | 250 | 225 |

- కర్నూలు జిల్లాలో మూడేళ్ల కిందట పెద్ద ఎత్తున రంగు డబ్బాలు సరఫరా చేశారు. అవన్నీ వృథాగా మారడంతో ఓ కార్యాలయంలో పెద్ద ఎత్తున నిల్వ చేశారు. రంగులు డబ్బాల్లో గడ్డకట్టడంతో ఉపయోగం లేకుండా పోయింది.

## డిజిటల్ బిల్లుకు మరకలు

- విద్యుత్తు వినియోగదారుల అవస్థలు

డిజిటల్ చెల్లింపులు విస్తృతం చేయాలన్న ఉద్దేశంతో విద్యుత్తు శాఖ తీసుకొచ్చిన ప్రక్రియ అస్తవ్యస్తంగా మారింది. ఉమ్మడి జిల్లాలో ఆరునెలల కిందట డిజిటల్ చెల్లింపుల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ముందుగా పట్టణాల్లో ప్రారంభించారు.. అక్కడ విజయవంతం కావడంతో ప్రస్తుతం మండల కేంద్రాలు, గ్రామాలకు విస్తరించారు.

| | |
|---|---|
| విద్యుత్తు కనెక్షన్లు | : 11.05 లక్షలు |
| డిజిటల్ చెల్లింపులు | : రూ. 5 లక్షలు |
| బిల్లులు ఇచ్చే సిబ్బంది | : 520 |

- నెలనెలా మీటరు రీడింగ్ చూసి సిబ్బంది తన చరవాణిలో ప్రత్యేక యాప్ ద్వారా బిల్లు నమోదు చేస్తారు. వెంటనే ప్రింట్ రూపంలో పత్రం ఇస్తారు. అందులో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే డిజిటల్ విధానంలో బిల్లు చెల్లించొచ్చు. విద్యుత్తు బిల్లులు ఇచ్చే సిబ్బంది వద్ద పరికరాలు ఎప్పుడో కొనుగోలు చేసినవి. ముద్రణ సరిగా రావడం లేదు. పత్రం నల్లటి మరకలు, మడతలు పడి ఉంటుంది. దీంతో క్యూఆర్ కోడ్ స్కాన్ కావడం లేదని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
- బిల్లు తీసిన 14 రోజుల్లో చెల్లించకుంటే అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. గ్రామాల్లో 22వ తేదీ తర్వాత విద్యుత్తు లైన్‌మెన్లు, కాంట్రాక్టు కార్మికులు బిల్లులు వసూలు చేస్తున్నారు. ఆ నెలలో వచ్చిన బిల్లు మొత్తాన్ని వసూలు చేయాలని ఉన్నతాధికారులు లక్ష్యం నిర్దేశించారు.

– న్యూస్‌టుడే, పాణ్యం, కర్నూలు వెంకటరమణకాలనీ

## ఆదర్శ బడిలో ప్రవేశాలు

ఆదర్శ పాఠశాలల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 36 మోడల్(ఆదర్శ) పాఠశాలలు ఉన్నాయి. బాలికలకు వసతి గృహాలు ఉండటం.. ఆంగ్ల మాధ్యమంలో పాఠాలు చెబుతుండటంతో విద్యార్థులు చేరడానికి ఆసక్తి కనబరుస్తారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో చేరడానికి ఈ నెల 24 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో పాఠశాలలో వంద సీట్లు ఉంటాయి. ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. దరఖాస్తులు చేసుకోవడానికి మార్చి 31వ తేదీ వరకు గడువు విధించారు. పరీక్షా రుసుము ఓసీ, బీసీలకు రూ. 200, ఎస్సీ, ఎస్టీలకు రూ. 125 చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తుదారులు ఏప్రిల్ 12న నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది. వంద ప్రశ్నలు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతిభ చాటిన విద్యార్థులను ఎంపిక చేస్తారు. మెరిట్ జాబితాను అదే నెల 27న ప్రకటిస్తారు. www.csw.ap.gov.in లేదా www.apms.ap.gov.in వెబ్‌సైట్లోకి వెళ్తే పూర్తి వివరాలు ఉంటాయి. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

## తొమ్మిదిలోనే పది పాఠాలు

ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ముందుగానే పదో తరగతి పాఠాలు బోధించాలని 'కూటమి' ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం బ్రిడ్జి కోర్సును ప్రవేశపెట్టారు. మార్చి 16వ తేదీ నుంచి నెలరోజుల పాటు ప్రత్యేక పాఠాలు చెప్పనున్నారు. పదోతరగతి సిలబస్‌లోని బేసిక్స్, ప్రధానాంశాలు, గ్రామర్, ప్రాథమిక శాస్త్ర భావనలు, పరీక్షా విధానం, మాదిరి ప్రశ్నపత్రాలతో అవగాహన కల్పించనున్నారు. దీంతో పదోతరగతిలో చేరుకునే సరికి విద్యార్థులకు సంపూర్ణ అవగాహన వస్తుంది. వేసవి సెలవుల్లో విద్యార్థులు పదో తరగతిలో పాఠాలపై దృష్టి సారించేందుకు అవకాశం ఏర్పడనుంది. పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునేందుకు పునాది పడుతుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, డోన్ పట్టణం, నంద్యాల విద్య

| జిల్లా | ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు | 9వ తరగతి విద్యార్థులు |
|---|---|---|
| కర్నూలు | 410 | 28,828 |
| నంద్యాల | 327 | 10,200 |

### రంజాన్ వేళలు

| పట్టణం | ఇఫ్తార్ (శని) | సహారీ (ఆది) |
|---|---|---|
| కర్నూలు | 6:28 | 5:18 |
| నంద్యాల | 6:25 | 5:18 |
| ఆదోని | 6:26 | 5:18 |
| ఆళ్లగడ్డ | 6:23 | 5:22 |
| బనగానపల్లి | 6:27 | 5:14 |

– న్యూస్‌టుడే (కర్నూలు విద్య)

### సౌర విద్యుత్తు సమస్యలా..

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని సౌర విద్యుత్తు వినియోగదారులు.. తమ సమస్యల పరిష్కారం కోసం టోల్‌ఫ్రీ నంబరు 1912కు ఫోన్ చేయొచ్చని ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి తెలిపారు.

# రోడ్డుదాటని విస్తరణ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే : ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలో కీలకమైన ఆర్అండ్‌బీ ప్రధాన రహదారులు ఏళ్లుగా విస్తరణకు నోచుకోవడం లేదు. వాహనాల రద్దీ పెరిగిపోవడంతో అందుకనుగుణంగా వివిధ మార్గాలను విస్తరించాల్సి ఉంది. ఏళ్లుగా పనులు ముందుకు సాగకపోవడం.. పాలకులు దృష్టి సారించకపోవడంతో వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు.

గుంతలమయంగా శిరివెళ్ల–రుద్రవరం రహదారి

### 20 శాతం పనులు పూర్తైతే..

చాగలమర్రి-గాజులపల్లె రహదారి.. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో అతిపెద్ద ఆర్అండ్‌బీ మార్గంగా గుర్తింపు ఉంది. 60 కి.మీ. పొడవున్న దీనిని రెండు వరుసలుగా మార్చేలా చర్యలు తీసుకున్నారు. ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ పనులు అసంపూర్తిగానే ఉండటం గమనార్హం. మొత్తం రూ. 50 కోట్లతో పనులు చేపట్టగా నరసాపురం-రుద్రవరం మధ్య అసంపూర్తిగా ఉంది. 20 శాతం పనులు పూరైతే విజయవాడ-కడప మధ్య దాదాపు 20 కి.మీ. మేర దూరం తగ్గుతుంది. ఇంతటి కీలకమైన రహదారి విస్తరణ పనులు మధ్యలోనే ఆగిపోవడం గమనార్హం.

### దారంతా గుంతలమయమే..

ఆళ్లగడ్డ-బి.నాగిరెడ్డిపల్లెమెట్ట మధ్య దారి అసంపూర్తిగా ఉంది. 2014లో ఎన్నికలకు కొన్ని నెలల ముందు రూ. 8 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. ఎన్నికల సమయంలోగా పనులు పూర్తి కాలేదు. ఈ క్రమంలో పనులకు ఆటంకం కలిగింది. అప్పటినుంచి పనులు ముందుకు సాగడం లేదు. చందలూరు వద్ద నుంచి రోడ్డు అసంపూర్తిగా ఉంది. దారంతా గుంతలమయంగా మారింది. ఈ రహదారి పనులు పూర్తైతే ఆళ్లగడ్డ నుంచి విజయవాడకు వెళ్లేవారికి సౌకర్యంగా ఉంటుంది.

- రుద్రవరం-శిరివెళ్ల మధ్య ఎన్‌డీబీ రుణంతో వేయాల్సిన రహదారి పనులు సైతం ముందుకు కదలడం లేదు.

### ప్రమాదాలు జరుగుతున్నా...

ఆళ్లగడ్డ-జమ్ములమడుగు రహదారిపై ప్రతిరోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వైఎస్సార్ కడప జిల్లా పరిధిలో ఈ మార్గం రెండు వరుసలుగా మారినా.. నంద్యాల జిల్లా పరిధిలో 8.కి.మీ మేర ఒక వరుస మార్గంగానే ఉండటం గమనార్హం. ఎదురెదురుగా వాహనాలు వస్తే ఒకటి తప్పనిసరిగా కిందకు దిగాల్సిన పరిస్థితి. ఈ క్రమంలో వాహనాలు మట్టిలో కూరుకుపోతున్నాయి. దీనికితోడు రహదారి ఇరుగ్గా ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

- రెండు నెలల కిందట ఓ మహిళ ద్విచక్ర వాహనంపై నుంచి ప్రమాదవశాత్తు కింద పడగా ఆర్టీసీ బస్సు దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పలు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలు సైతం ఉన్నాయి. ఈ రహదారి విస్తరణకు రూ. 4.5 కోట్లతో ఆరేళ్ల కిందట ప్రతిపాదనలు పంపినా ఇప్పటివరకు అనుమతులు రాకపోవడం గమనార్హం.

## పుష్కరిణి ఇలా.. పుణ్యస్నానం ఎలా

ఆళ్లగడ్డ మండలంలోని దిగువ అహోబిలంలో ఆయుర్వేద ఆసుపత్రి వెనుక ఉన్న పుష్కరిణి అధ్వానంగా మారింది. పిచ్చి మొక్కలు, చెత్త, ముురుగు చేరి దుర్భరంగా కనిపిస్తోంది. పుష్కరిణిని శుభ్రం చేసి నీరు నింపితే బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులు స్నానాలు ఆచరించేందుకు ఉపయోగకరంగా ఉంటుంది. బ్రహ్మోత్సవాలు ఆరంభమైనప్పటికీ ఆలయ నిర్వాహకులు పుష్కరిణి శుభ్రతపై దృష్టి సారించలేదు. గతంలో కోనేరు సమీపంలో కుళాయిలు ఏర్పాటు చేసి భక్తులు స్నానాలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. కాని ఇపుడు ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. అధికారులు దృష్టి సారించి పుష్కరిణిని వినియోగంలోకి తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సునీల్ షొరాణ్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించి దస్త్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు ప్రలోభాలకు గురిచేస్తూ పలు రకాలుగా మోసం చేస్తుంటారన్నారు. లాటరీ తగిలిందని మోసం చేస్తుంటారన్నారు. ప్రభుత్వ వసతి గృహాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావటానికి సమావేశాలు నిర్వహించాలన్నారు.

# కట్టండి ఇల్లు.. పొందండి పన్ను మినహాయింపు

పట్టణంలో ఏళ్ల కిందట స్థలం కొనుగోలు చేసి.. ప్రస్తుతం వీఎల్‌టీ చేస్తున్న యజమానులకు 'కూటమి' ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఖాళీ స్థలంలో ఇంటి నిర్మాణం చేపడితే 50 శాతం పన్ను మినహాయింపు ఇవ్వాలని నిర్ణయించింది. పట్టణీకరణ పెరుగుతోంది.. విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం.. తదితర కారణాలతో పట్టణాల్లో స్థిరపడే వారి సంఖ్య పెరిగింది. ఎప్పటికైనా ఇల్లు నిర్మించుకోవాలన్న ఉద్దేశంతో చాలా మంది స్థలాలు కొనుగోలు చేస్తున్నారు. అక్కడ నిర్మాణాలు చేపట్టకుండా ఖాళీగా ఉంచుతున్నారు. వీటికి పుర అధికారులు పన్ను(వీఎల్‌టీ) విధిస్తున్నారు.

– న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

### 14,583 మందికి లబ్ధి

- ఉమ్మడి జిల్లాలో కర్నూలు నగరపాలక సంస్థతో పాటు పది పురపాలికల్లో 14,583 స్థలాలు పన్ను(వీఎల్‌టీ) పరిధిలో ఉన్నాయి. ఏడాదికి రూ. 7.94 కోట్లు వసూలు అవుతోంది. వీఎల్‌టీ పరిధిలో ఉన్న స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేపడితే పన్ను రాయితీ ఇస్తే బాగుంటుందని పలువురు యజమానులు, స్థిరాస్తి వ్యాపార సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో 50 శాతం మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- నిర్మాణానికి అనుమతులు తీసుకున్నప్పటి నుంచి పూర్తిచేసేలోపు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ విలువ ఆధారంగా స్థలం విలువపై నగరపాలక సంస్థలో 0.5 శాతం, పురపాలక సంఘాల్లో 0.2 శాతం చొప్పున వీఎల్‌టీ విధించి పన్ను వసూలు చేస్తున్నారు. ఈ మొత్తాన్ని ప్రస్తుతం నిర్మాణ సమయంలో 50 శాతం తగ్గనుంది. అనుమతులు తీసుకున్న నాటి నుంచి ఐదు అంతస్తుల్లోపు నిర్మాణాలకు మూడేళ్లు, అంతకు మించి నిర్మించే నిర్మాణాలకు ఆరేళ్ల లోపు పూర్తి చేయాలి. ఇలాంటి వాటికే వీఎల్‌టీ మినహాయింపు వర్తిస్తుంది.

| పురపాలిక | ఖాళీ స్థలాలు | విధిస్తున్న పన్ను (రూ.కోట్లలో) |
|---|---|---|
| కర్నూలు | 5,366 | రూ. 6.48 |
| ఎమ్మిగనూరు | 1,261 | రూ. 0.21 |
| ఆదోని | 652 | రూ. 0.13 |
| గూడూరు | 337 | రూ. 0.03 |

### ఊపందుకోనున్న నిర్మాణ రంగం

- పన్ను మినహాయింపు కారణంగా పురపాలికల్లో నిర్మాణ రంగ పనులు ఊపందుకునే అవకాశం ఉంది. పట్టణాల్లో ఏటా 10-15 శాతం కొత్త నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రస్తుతం ఒక చదరపు అడుగు నిర్మాణ వ్యయం రూ. 2 వేలు, అదే విలాసవంతమైతే రూ. 3-4 వేల వరకు ఖర్చు అవుతుంది. సెంటు స్థలంలో ఇంటి నిర్మాణానికి రూ. 6-7 లక్షలు అవుతుంది. మూడు సెంట్ల స్థలంలో రూ. 25-28 లక్షలు ఖర్చు అవుతుంది. ఐదు అంతస్తుల లోపు అపార్ట్‌మెంట్‌కు కనీసం రూ. 3-4 కోట్లు నిర్మాణ వ్యయం అవుతుంది. దీని వల్ల నిర్మాణ రంగంలో అనుబంధ వ్యాపారం పెరగడంతో పాటు కూలీలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడి, పురపాలికలకు కొత్త భవనాల ద్వారా ఆస్తి పన్ను రూపేణా ఆదాయం పెరుగుతుంది.

## చమురు నిక్షేపాల కోసం సర్వే

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్ల మండలంలోని జోలదరాశి, కంపమల్ల, చింతకుంట్ల పొలాల్లో చమురు నిక్షేపాల కోసం సర్వే నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతులతో ఓఎన్‌జీసీ గ్యాస్ సంస్థ సర్వేలో భాగంగా రైతుల పొలాల్లో బోర్లు వేస్తున్నారు. 80 అడుగుల లోతులో ఈ బోర్లు వేస్తున్నారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, అనుమతులు తీసుకోకుండా బోర్లు వేస్తుండటమేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. తహసీల్దారు పవన్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఓఎన్‌జీసీ సంస్థ గ్యాస్ నిక్షేపాల సర్వే కోసం ప్రభుత్వ అనుమతులతో బోర్లు వేస్తున్నారన్నారు.

## గడ్డిలో దాచారు

రైతులకు ఉపయోగపడే గడ్డి కత్తిరించే మిషన్లు నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వ సొమ్ముతో కొనుగోలు చేసిన యంత్రాలను అన్నదాతలకు అందజేయక పోవడంతో తుప్పుపట్టిపోతున్నాయి. పాణ్యంలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ఆవరణలో నాలుగేళ్లుగా ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ నిరుపయోగంగా మారాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనికి రాకుండా పోయాయి.

–న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

# పైసలున్నా.. పనులు జరగవు

### వినియోగించుకోకుంటే వెనక్కి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని సవరించింది. ఏప్రిల్ 1 నుంచి వీబీ జీ రాం జీగా పేరు మార్చింది. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాల్లో నీటి సంరక్షణ, మెటీరియల్ కాంపొనెంట్ కింద పంచాయతీకి శాశ్వత ఆస్తులు సమకూర్చేలా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ఉపాధి హామీ పథకం నిధులు ప్రతి ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి మార్చి 31లోగా వినియోగించుకోవాలి. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి నూతన పథకం అమలు కానున్న నేపథ్యంలో పాత పథకం కింద మంజూరైన పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని కేంద్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. క్షేత్ర స్థాయిలో పనులు వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

### మూలుగుతున్న రూ.42 కోట్ల ఉపాధి నిధి

2024–25 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో సీసీ, బీటీ రహదారులతో పాటు మురుగు కాల్వల నిర్మాణానికి మెటీరియల్ కాంపొనెంట్స్(సామగ్రి) కింద రూ. 92.83 కోట్లు కేటాయించారు. ప్రస్తుతం ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిర్దేశిత లక్ష్యం మేరకు మిగిలిన రూ. 42 కోట్ల పనులను ఫిబ్రవరి చివరిలోగా పూర్తి చేయాల్సి ఉంది. లేదంటే నిధులు వెనక్కి వెళ్తాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాలు జారీ చేసింది. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు డ్వామా పీడీ సి.సూర్యనారాయణ తెలిపారు.

| | |
|---|---|
| మొత్తం పనులు... | 24 వేలు |
| సామగ్రి నిధులు.. | 92.83 కోట్లు |
| ఇప్పటి వరకు పూర్తయినవి.. | 12,964 |
| ఖర్చు చేసిన నిధులు.. | రూ.50.3 కోట్లు |
| పురోగతిలో ఉన్న పనులు.. | 11,036 |
| ఖర్చు చేయాల్సింది... | రూ. 42 కోట్లు |

- నంద్యాల జిల్లాలో 28 మండలాల్లో 490 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో క్రియాశీల జాబ్ కార్డు ఉన్నవారు 2.13 లక్షలు, కార్మికులు 3.73 లక్షల మంది ఉన్నారు. వంద రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలు 3,281 ఉన్నాయి. రోజుకు సగటున రూ. 264 పొందుతున్నారు. మండలానికి దాదాపు రూ. 3 కోట్లకు పైగా నిధులు కేటాయించారు.

(c) eenadu

## పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

**కమ్మ అవివాహితులకు సువర్ణావకాశం**

**నేడు రేపు కమ్మ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం**

తెలుగింటి వివాహ పరిచయాల వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' కమ్మ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజీవ్‌విహార్ సెంటర్లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, ఫిబ్రవరి 21న), రేపు(ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099 & 91547 72006


## నాడు అధ్వానంగా.. నేడు అద్దంలా..

ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లె, అహోబిలం రహదారి అసంపూర్తి నిర్మాణంతో రాళ్లతో నిండటంతో ఈ నెల 15న తేదీన 'అహోబిలం రహదారి అధ్వానం' శీర్షికతో ఈనాడులో చిత్ర కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు తారు రోడ్డు వేసి నిర్మాణం పూర్తి చేశారు. రూ.2.85 కోట్ల నిధులతో చేపట్టిన ఈ రోడ్డు పనులు ఆరంభం నుంచి నత్తనడకన సాగాయి. దీంతో పలు మార్లు 'ఈనాడు'లో కథనాలు ప్రచురించడంతో ఎట్టకేలకు అధికారులు రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నారు. అవస్థలతో నిండిన దారి బాగు పడటంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం)

## నేత్రపర్వంగా పల్లకి ఉత్సవం

నందవరం(బనగానపల్లె గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లె మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం రాత్రి అమ్మవారి పల్లకి ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి పల్లకిని అందంగా అలంకరించి అందులో ఉత్సవ విగ్రహాలుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులున్నారు.

## హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అసెంబ్లీలో డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు మాటిచ్చారని, అయితే ఐదేళ్ల కాలంలో మాట నెరవేర్చుకోలేదన్నారు. 2018లో తాను మంత్రిగా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశామని, రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు హామీ ఇచ్చారన్నారు. ఈ హామీని ప్రస్తుతం నెరవేర్చాలని కోరారు. దీనిపై న్యాయశాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ సమాధానమిస్తూ హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు.

## కోనేటిరాయుడా.. కోనేరు దుస్థితి కనుమా

రుద్రవరం మండలం చిన్నకంబలూరు గ్రామంలో పురాతన చెన్నకేశవస్వామి ఆలయం ఉంది. కోవెల ప్రాంగణంలోని కోనేరు ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురవ్వడంతో అధ్వానంగా మారింది. కోనేరు చుట్టూ ముళ్ల చెట్లు, ప్రవేశ మార్గంలో పిచ్చిమొక్కలు, లోపల పాచి పట్టిన నీటితో దర్శనమిస్తోంది. భక్తులు, స్వచ్ఛంద సంస్థలు కోనేరును శుభ్రం చేస్తే మళ్లీ కొత్త కళ వస్తుందని భక్తులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రుద్రవరం

## మల్లన్న సేవలో మంత్రి వాసంశెట్టి సుభాష్

స్వామిఅమ్మవార్ల దర్శనానికి వచ్చిన మంత్రి సుభాష్

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్లను శుక్రవారం రాత్రి మంత్రి వాసంశెట్టి సుభాష్ దర్శించుకున్నారు. ఆయనకు మహాద్వారం వద్ద ఏఈవో వెంకటేశ్వరరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి శ్రీస్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అర్చకులు వేదాశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పర్యవేక్షణ లోపంతో గుర్తింపు కార్డు జారీ

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక విధుల కోసం జారీ చేసిన గుర్తింపు కార్డుల్లో తాజాగా లోపాలు వెలుగు చూశాయి. బ్రహ్మోత్సవాల్లో ఉద్యోగులు, ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బందికి క్యూఆర్ కోడ్‌తో కూడిన గుర్తింపు కార్డులు జారీ చేశారు. ఆయా విభాగాల వారిగా ఆధార్‌తో పాటు శాశ్వతమైన గుర్తింపు కార్డులను సమర్పించాల్సి ఉంది. అయితే ప్రత్యేక గుర్తింపు కార్డులను ప్రైవేటు సంస్థ ద్వారా జారీ చేశారు. గుర్తింపు కార్డుల జారీ విషయంలో దేవస్థానం ఐటీ విభాగం తరపున పర్యవేక్షణ లోపం వల్ల అన్యమతస్థుడైన ప్రైవేటు వ్యక్తికి కార్డును జారీ చేయడం వివాదాస్పదంగా మారింది.

# సాహితీ ప్రియులు.. మాతృభాషా సేవకులు

☛ ఎనలేని కృషి చేస్తున్న నంద్యాల వాసులు ☛ నేడు మాతృభాష దినోత్సవం

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: మాతృభాష పరిరక్షణే ధ్యేయంగా నంద్యాలకు చెందిన పలువురు సాహితీప్రియులు కృషి చేస్తున్నారు. తేనెలొలికే తెలుగు భాష మాధుర్యాన్ని నంద్యాల ప్రాంతంలోని విద్యార్థులు, ప్రజలకు అందించడానికి అనేక సాహితీ సంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయి. విద్యార్థుల్లో భాష పట్ల మమకారం పెంపొందించడానికి 'కళారాధన' సంస్థ ఏటా పద్య పఠనం, కథల పోటీలు, వక్తృత్వ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తోంది. అలాగే మాతృభాష పరిరక్షణ సమితి, 'చిన్నయసూరి' సాహితీ సమితి, సాహితీ స్రవంతి, వాసవీ సాహిత్య సమితి తదితర సంస్థలు సదస్సులు, పుస్తకావిష్కరణ కార్యక్రమాలు, అవధానాలు, ఉపన్యాస కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ సాహితీ వైభవానికి కృషి చేస్తున్నాయి. 50 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన 'సూరన సారస్వత సంఘం' ప్రత్యేక గుర్తింపు కలిగి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని సుప్రసిద్ధులైన పండితులతో సాహిత్య కార్యక్రమాలను ఏర్పాటు చేస్తోంది. శతాధిక పుస్తకాలు రచించిన గొట్టిముక్కల సుబ్రహ్మణ్యశాస్త్రి సూరన సారస్వత సంఘానికి ప్రధాన కార్యదర్శిగా ఉండి జీవిత చరమాంకం వరకు సేవలందించారు.

### తెలుగు నిత్యం వెలుగు

**- కొప్పుల ప్రసాద్**



నంద్యాల జిల్లా పాణ్యం మండలం భూపనపాడు గ్రామానికి చెందిన కొప్పుల ప్రసాద్ నంద్యాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. వీరు కవితలు, వ్యాసాలు, సమీక్షలు, నాటికలు, కథలు, పాటలు, గేయాలు రాస్తుంటారు. 'విరుగాలి పంకరిస్తే', అక్షరజేత, నా గుండె సవ్వడి, పసి నవ్వుల అలలు వంటి ఏడు గ్రంథాలను రచించారు. 'కవిచక్ర', 'కవిరత్న', 'కవిమిత్ర' మధురకవి వంటి, సాహిత్య భాస్కర, జాషువా పురస్కారం, జాతీయ కవి సమ్మేళనాల్లో పురస్కారాలు, సాహిత్య మిత్ర వంటి బిరుదులు వరించాయి. తెలుగు రాష్ట్రాల్లో 150 పైగా కవి సమ్మేళనాల్లో పాల్గొన్నారు. వందకు పైగా సన్మానాలు పొందారు. 2025 కర్నూలు ఉత్సవంలో ఉత్తమ రచయిత పురస్కారం అందుకున్నారు. ఎస్వీ సుబ్బారావు ఫౌండేషన్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేశారు. నంద్యాల లయన్స్‌క్లబ్ సంస్థ ద్వారా గరుబ్రహ్మ నేషన్ అవార్డ్ పొందారు.

### ఐదు దశాబ్దాలుగా..

**- డాక్టర్ గెలివి సహదేవుడు, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు**

నంద్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు వైద్య రంగంతో పాటు మాతృభాషపై మక్కువతో ఐదు దశాబ్దాలుగా సేవలందిస్తున్నారు. మహాకవి పింగళి సూరన పేరుతో నంద్యాలలో సాహిత్య సేవలు అందిస్తూ.. 'సూరన సారస్వత సంఘం'ను 1979లో ప్రారంభించారు. ఈ సంఘం ద్వారా సాహిత్య ఉపన్యాసాలు, రూపకాలు, కవి సమ్మేళనాలు, అవధానాలు, పద్యశిక్షణ కార్యక్రమాలు, పుస్తకావిష్కరణ వంటి సాహిత్య కార్యక్రమాలతో తెలుగు సాహితి సరస్వతికి సేవలందిస్తున్నారు.

### పరిరక్షణకు కృషి

**- డా.దీవి హయగ్రీవాచార్యులు, తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవ వ్యాఖ్యాత**

మాతృ భాషపై మక్కువతో 20 ఏళ్ల క్రితం 'మాతృభాష పరిరక్షణ సంస్థ'ను ఏర్పాటు చేసి పలు కార్యక్రమాలు నిర్వహించారు. నంద్యాలలో తెలుగు భాషపై ఏ సదస్సులు నిర్వహించినా వీరి ప్రసంగం బహు రకాలుగా ఉంటుంది. భావితరాలలో సాహిత్య అభిలాషను నింపి ప్రాచీన సాహిత్యం పట్ల అభిమానం పెంచి, యువత వద్దకు వెళ్లి తెలుగు భాష ప్రాధాన్యాన్ని వివరిస్తున్నారు. తెలుగు కవుల గురించి, వారి గ్రంథాల గురించి యువతకు వివరించి వారిలో ఆసక్తి పెంచుతున్నారు.

## శ్రీశైలంలో కోటి రుద్ర మహాయాగం

శ్రీశైలం, నంది సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలోని దానయ్యస్వామి వీరశైవ గురుకులంలో తొమ్మిది రోజుల పాటు కోటి రుద్ర మహాయాగం నిర్వహిస్తున్నారు. శుక్రవారం ప్రారంభమైన ఈ యాగం ఈ నెల 27వ తేదీ వరకు జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గుజరాత్‌కు చెందిన సమస్త బ్రహ్మ సమాజ్ సంగతున్ జాంనగర్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## అరాచక శక్తులపై ప్రత్యేక నిఘా

ఆత్మకూరు, న్యూస్‌టుడే: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల ప్రత్యేక నిఘా ఉంచాలని, ఎక్కడ ఏలాంటి ఘటనలు జరిగినా వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని ఎస్పీ సునీల్ షొరాణ్ పోలీసు సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన ఆత్మకూరు పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి దస్త్రాలను పరిశీలించారు. ఆత్మకూరు పరిధిలో నమోదైన కేసుల వివరాలు, నేరాల నియంత్రణ, సిబ్బంది పనితీరు లాంటి

పోలీసు సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎస్పీ

వివరాలను ఎస్సై అశోక్ వివరించారు. నేరాలకు సంబంధించి దస్త్రాల నిర్వహణ కీలకమని, ప్రతి విషయాన్ని సున్నితంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ఎస్పీ సూచించారు.

## బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ముత్యాలపాడు(చాగలమర్రి), న్యూస్‌టుడే: ప్రస్తుతం సమాజానికి తగినట్లుగా బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే స్కౌట్స్ అండ్ గైడ్స్ ముఖ్య ఉద్దేశమని డీఈవో జనార్దన్‌రెడ్డి తెలియజేశారు. మండలంలోని బర్డ్స్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కౌట్స్, గైడ్స్ శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులను మానసికంగా, శారీరకంగా దృఢంగా, సేవా లక్ష్యంతో జీవించేలా శిక్షణ ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా ప్రత్యేక శిక్షకులతో తర్ఫీదు ఇస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో బర్డ్స్ సంస్థల అధినేత పాల్‌రాజారావు, హెచ్‌ఎం సింధూర, జిల్లా స్కౌట్స్, గైడ్స్ అధికారిణి ఆంథోనిలియా, డీపీసీ ఫర్హానా, పీడీలు ఆశాజ్యోతి, భారతి పాల్గొన్నారు.

## పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించండి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించి ఎలాంటి ఇబ్బందులకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని డీఆర్వో డి.రాము నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. డీఈవో జనార్దన్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సీఐ సూర్యమౌళి, జిల్లా ఖజానా అధికారి లక్ష్మీదేవితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. డీఆర్వో మాట్లాడుతూ మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ ఒకటవ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలో మొత్తం 25,035 మంది విద్యార్థులు 130 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల్లో ప్రాథమిక చికిత్స కిట్లు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టి, తాగునీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులతో పేర్కొన్నారు. మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సమయానికి చేరుకునేలా ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించాలన్నారు. సమాధాన పత్రాలను తగిన భద్రతతో తపాలా కార్యాలయాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని వివరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో డి.రాము నాయక్

## పవన్ కల్యాణ్ చేయూతతో కొణిదేలలో ట్యాంక్ నిర్మాణం పూర్తి

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇంటి పేరుతో ఉన్న కొణిదేల గ్రామంలో ఆయన సొంత నిధులతో చేపట్టిన ట్యాంక్ నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. గత ఏడాది జూన్‌లో కర్నూలు జిల్లాలోని పూడిచెర్ల గ్రామంలో పంట కుంటల నిర్మాణ ప్రారంభోత్సవానికి వచ్చిన ఉపముఖ్యమంత్రిని నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తజయసూర్య కలిపి కొణిదేల గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. దాంతో ఆయన స్పందించి రూ.50లక్షలు మంజూరు చేశారు. ఎనిమిది నెలల్లోనే నిర్మాణాన్ని పూర్తి చేయడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిర్మాణం పూర్తయిన ట్యాంక్

## వాహనం ఢీకొని కార్మికుడి మృతి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు మండల పరిధిలోని చిటిమిటిచింతల వద్ద రోడ్డు పనులు చేస్తున్న పూజారి మైసూరయ్య (50)ను వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామానికి చెందిన మైసూరయ్య పనుల కోసం అక్కడికి వెళ్లారు. శుక్రవారం టోల్‌గేట్ సమీపంలో పనులు చేస్తుండగా ముద్దనూరు వైపు నుంచి వాహనం వేగంగా వచ్చి ఢీకొంది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

మైసూరయ్య (పాత చిత్రం)

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఆలమూరు గ్రామం వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో ఆవుల మహేష్(40) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు కడప జిల్లా ప్రొద్దుటూరు సమీపంలోని దోరసానిపల్లె గ్రామానికి చెందిన మహేష్ ద్విచక్ర వాహనంపై పాణ్యం చెంచుకాలనీలోని సుంకులమ్మ ఆలయంలో పూజలు చేయడానికి వచ్చాడు. అమ్మవారిని దర్శించుకుని తిరిగి ప్రొద్దుటూరుకు వెళ్తుండగా పాణ్యం మండలంలోని బనగానపల్లె రహదారిలో ఆలమూరు గ్రామం వద్ద మలుపులో ప్రైవేటు బస్సు అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో మహేష్ తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య మేరి, కుమార్తె ఉన్నారు. సంఘటన స్థలాన్ని ఏఎస్పీ జావలి ఆల్ఫోన్స్ పరిశీలించి వివరాలు సేకరించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడు..

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందగా.. మరో వ్యక్తి గాయపడ్డాడు. ట్రాఫిక్ సీఐ చాంద్ బాషా తెలిపిన వివరాల ప్రకారం.. నందివర్గం మండలం నందవరం గ్రామానికి చెందిన వంశీ, వెంకటరమణలు తమ స్నేహితుడిని గురువారం రాత్రి నంద్యాల రైల్వేస్టేషన్‌లో వదిలిపెట్టేందుకు వచ్చారు. స్నేహితుడ్ని రైలు ఎక్కించి తిరిగి నందవరం గ్రామానికి వెళ్తున్నారు. పట్టణ శివారులో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపడి వంశీ(25) అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకటరమణకు గాయాలైనట్లు సీఐ వెల్లడించారు. గాయపడిన అతన్ని నంద్యాల సర్వజన వైద్యశాలకు తరలించినట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చాంద్ బాషా తెలిపారు.

## అనుమానాస్పదస్థితిలో విద్యార్థి మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : గడివేముల మండలం మంచాలకట్టకు చెందిన హుస్సేన్‌బాషా (23) మృతి అనుమానాస్పదంగా మారింది. వ్యవసాయం చేసే హుస్సేన్‌వలి కుమారుడైన అతను కర్నూలులోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదివేవాడు. మండల పరిధిలోని ఓ అమ్మాయిని ప్రేమించగా.. ఆమె కుటుంబసభ్యులు అతడిని గట్టిగా మందలించినట్లు తెలిసింది. స్వగ్రామంలో ఉన్న ఇతను నాలుగు రోజుల కిందట ఇంట్లో నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పోయాడు. దీంతో అతని తండ్రి గడివేముల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కర్నూలు నగర శివారులోని గుత్తి పెట్రోలు బంకు వద్ద రైలు పట్టాలపై అతను శవమై కనిపించాడు. మొదట మృతుడి వివరాలు తెలియకపోవడంతో రైల్వే పోలీసులు గుర్తుతెలియని వ్యక్తి మృతదేహంగా పరిగణిస్తూ మీడియా ద్వారా ప్రచారం చేశారు. కర్నూలు రైల్వే పోలీసుస్టేషన్‌లో కేసు నమోదవగా.. కర్నూలు రైల్వే ఇన్‌ఛార్జి ఎస్సై బిందుమాధవి దర్యాప్తు చేపట్టారు. మృతుడి తండ్రి హుస్సేన్‌వలి మీడియాలో కుమారుడి మృతదేహాన్ని గుర్తించి కర్నూలు రైల్వే పోలీసులను సంప్రదించి జరిగిన ఉదంతాన్ని వివరించారు. తన కుమారుడి మృతిపై అనుమానం ఉందని చెప్పడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో హుస్సేన్‌బాషా మృతదేహానికి శుక్రవారం శవపరీక్ష చేయించి తల్లిదండ్రులకు అప్పగించారు. కేసును గడివేముల పోలీసుస్టేషన్‌కు బదిలీ చేసే అవకాశం ఉంది.

హుస్సేన్‌బాషా (పాత చిత్రం)

## ప్రాణం తీసిన ఫేస్‌బుక్ పరిచయం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఫేస్‌బుక్ పరిచయాన్ని అడ్డుపెట్టుకొని పరాయి మహిళ వ్యామోహంలో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన కర్నూలు జిల్లా పత్తికొండ మండలం చిన్నహుల్తి సమీపంలో గురువారం అర్ధరాత్రి జరిగింది. పత్తికొండ సీఐ జయన్న తెలిపిన వివరాల మేరకు.. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన కంచుపాటి అశోక్(26) పత్తికొండలోని సాయికుమార్, దుర్గాభవాని దంపతులకు కొన్ని రోజుల కిందట ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ యాప్‌లో పరిచయమయ్యాడు. హోటల్ మేనేజ్‌మెంట్ చేశానని, చెన్నైలో తనకు ఓ రెస్టారెంట్ ఉందని చెప్పాడు. కర్నూలులో మరో హోటల్ పెట్టేందుకు భాగస్వాములు కావాలని దంపతులను నమ్మబలికాడు. పది రోజుల కిందట పత్తికొండకు వచ్చిన ఆ యువకుడు దంపతుల సహకారంతో ఆదోని రోడ్డులోని కాలనీలో ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నాడు. ఇటీవలే ఆంజనేయస్వామి మాల ధరించాడు. ఆయనకు భోజన వసతి (భిక్ష) సైతం దంపతులే సమకూర్చేవారు. సాయికుమార్ భార్యపై కన్నేసిన ఆ యువకుడు ఆమెను తనతో రావాలని కోరాడు. వివాహమైన తాను భర్తను వదలి రానని తేల్చి చెప్పారు ఆ మహిళ. మనస్తాపంతో తాను చనిపోతున్నట్లు అర్ధరాత్రి సమయంలో ఆమెకు ఫోన్ చేశాడు. ఈ విషయాన్ని ఆమె భర్తకు తెలపడంతో.. హుటాహుటిన అక్కడికి వెళ్లి తలుపులు బద్దలు కొట్టారు. ఉరేసుకున్న అతన్ని కిందకు దించి 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందించేలోపే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అతని చరవాణి ఆధారంగా పోలీసులు తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. వారు వచ్చిన తర్వాత ఫిర్యాదు స్వీకరించి, కేసు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.

కంచుపాటి అశోక్ (పాత చిత్రం)

# అన్నదాతల అరచేతిలో సేవలు

☛ కర్షకుల కోసం యాప్‌లు, సమాచార మాధ్యమాలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో డిజిటల్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. రైతులు పొలం గట్టు మీద కూర్చొని పరిష్కారం పొందే సౌకర్యం ఉంది. తెలుగులో సరళంగా సామాన్యులకు సైతం అర్థమయ్యేలా అనేక యాప్‌ల ద్వారా సేవలు ఉచితంగా అందజేస్తున్నారు. వీటి ద్వారా నేల దుక్కి, విత్తనాలు, ఎరువులు, చీడపీడలు, పురుగు, బీమా, మార్కెటింగ్, పంట కోత ఇలా సమగ్ర సమాచారం వారికి అరచేతిలో లభిస్తోంది. వీటిని సద్వినియోగం చేసుకుంటే పంటల్లో నికరాదాయం పొందేందుకు ఉపయోగకరంగా ఉంటుందని బనవాసి కేవీకే శాస్త్రవేత్త డా.రాఘవేంద్రచౌదరి తెలిపారు.

- **దామిని:** పిడుగుపాటు నుంచి ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడానికి ఇది అత్యంత కీలకమైన యాప్. మన చుట్టుపక్కల 20-40 కి.మీ. పరిధిలో పిడుగులుపడే అవకాశం ఉంటే అరగంట ముందుగానే నోటిఫికేషన్ ద్వారా హెచ్చరిస్తుంది. యాప్‌లో ఎరుపు 7 నిమిషాలు, పసుపు 14 నిమిషాలు, నీలం 21 నిమిషాలు రంగుల ద్వారా ప్రమాద తీవ్రతను సూచిస్తుంది.
- **పాడి పంటలు:** రాష్ట్ర వ్యవసాయ శాఖ పాడిపంటలు పేరిట యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తోంది. ప్రభుత్వ రాయితీలు, కొత్త వాణిజ్య పంటలు, రైతుల విజయగాథలు, అన్ని పంటలకు సంబంధించిన సమగ్ర సమాచారంతో పాటు ఎప్పటికప్పుడు సాగులో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై వీడియోలు అందుబాటులో ఉన్నాయి. పంట తెగుళ్లు, విత్తనశుద్ధి, నివారణ చర్యలతో పాటు పాడి పరిశ్రమ గురించి ఈ ఛానల్ ద్వారా తెలుసుకోవచ్చు.
- **ఫార్మర్ చాట్:** ఈ యాప్ ద్వారా వ్యవసాయ, అనుబంధ రంగాలైన పాడి, కోళ్లు, చేపల పెంపకం, తెగుళ్ల నివారణ వంటి వివరాలు తెలుసుకోవచ్చు. చిన్న, సన్నకారు రైతులకు తగు సూచనలిచ్చి తక్కువ ఖర్చుతో దిగుబడులను పెంచడంలో సహాయపడుతుంది.



- **నా పంట:** వ్యవసాయ, ఉద్యాన పంటల సమాచారం నా పంట యాప్‌లో ఉంటుంది. యాప్‌లో నమోదు చేసిన పంటపై క్లిక్ చేస్తే దానికి సంబంధించిన వివరాలు, చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు తెలుసుకోవచ్చు. వివిధ రాష్ట్రాల్లో ప్రముఖ మార్కెట్లలో ఉన్న ధరలు తెలుసుకోవచ్చు. విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, వాటిని విక్రయించే డీలర్లు, వ్యవసాయ పరికరాలు అద్దెకిచ్చే వారి వివరాలు ఈ యాప్‌లో ఉంటాయి.



- **అగ్రిసెంట్రల్:** పంట తెగుళ్ల ఫొటో తీసి పంపిస్తే వాటికి సంబంధించిన వివరాలు నిర్ధారించి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ఈ యాప్ ద్వారా నిపుణులు అందిస్తారు. 15 రోజులకు సంబంధించిన వాతావరణ వివరాలు తెలుపుతుంది.
- **ఎన్‌పీఎస్ఎస్ (జాతీయ పురుగు పర్యవేక్షణ వ్యవస్థ):** ఇది పంటలకు సోకే చీడపీడలను గుర్తించి వాటిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఏఐ ఆధారిత వ్యవస్థ. తెగులు లేదా పురుగు ఫొటోను తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తే నివారణ చర్యలు, శాస్త్రీయ సలహాలు అందిస్తుంది. రైతులు పురుగు మందుల డీలర్లపై ఆధారపడకుండా కచ్చితమైన సమాచారంతో ఖర్చు తగ్గించుకోవచ్చు.
- **ప్లాంటిక్స్:** దీనిని మొబైల్ క్రాప్ డాక్టర్ అని పిలుస్తారు. తెగులు సోకిన, వాడిన మొక్క ఫొటో తీస్తే చాలు.. సెకన్లలో మొక్కకు సోకిన వ్యాధిని గుర్తించి చికిత్స విధానాలను తెలియజేస్తుంది. ఇందులో ఉండే వ్యవసాయ నిపుణులు, తోటి రైతులతో చర్చించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. 30కి పైగా పంటలకు సంబంధించి 780 కంటే ఎక్కువ తెగుళ్లను గుర్తించే సామర్థ్యం దీనికి ఉంది.




**APSRTC టెండరు ప్రకటన** పల్లెవెలుగు

నంద్యాల జిల్లా నందలి వివిధ డిపోల పరిధిలో గల బస్‌స్టేషన్లలో స్టాల్స్/షాపులు, క్యాంటీన్, ఖాళీస్థలములలో వ్యాపారములు చేసుకొనుటకు అనుభవము, ఆసక్తిగల వ్యాపారస్తులు/సంస్థల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజరు వారి కార్యాలయాలలో తేది.23-02-2026 నుండి తేది. 09-03-2026 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములను తేది.10-03-2026న ఉ॥10.30 గం॥ల నుండి మ॥02.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము, నంద్యాల నందు ఏర్పాటు చేసిన బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.03.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరవబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం.E3/437(01)/2026-DPTO(NDL), తేది :18-02-2026 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, నంద్యాల.

**కెనరా బ్యాంక్ Canara Bank** భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్ కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ఫోన్ : 7901626759, 9901574353

**వేర్‌హౌస్ నుండి స్టాక్ తొలగించాలని కోరుతూ బహిరంగ ప్రకటన**

O.A. నెం.312/2021 లో RP నెం.328/2024 కేసులో DRT హైదరాబాద్ II జారీ చేసిన ఆదేశాల ప్రకారం వారెంట్‌ను అమలు చేయడం ద్వారా M/s PPS రాజ్‌కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్ గోడౌన్‌ను బ్యాంక్ వారు తేది.07.02.2026 న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది. గోడౌన్ లోపల వరి నిల్వలు నిల్వ చేయబడ్డాయి.

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా గౌరవనీయులైన జాయింట్ కలెక్టర్ నంద్యాల వారి ఆదేశాల మేరకు, సిరివెల్ల తహశీల్దార్ నంద్యాల జిల్లా సిరివెల్ల మండలం కోటపాడు గ్రామంలోని PPS రాజ్ కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్ హౌస్ నందు రైతులు/థర్డ్ పార్టీలు ఉంచిన రైస్ బ్యాగులను విడుదల చేయడానికి సమన్వయం చేస్తున్నాము. సదరు గోడౌన్‌లో స్టాక్ ఉన్న ఎవరైనా వెంటనే చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ డాక్యుమెంట్లతో తహశీల్దార్, సిరివెల్లను సంప్రదించి వెంటనే వారి స్టాక్‌ను తీసివేయాలని కోరుతూ ప్రజలకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాము.

తేది : 20.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: తిరుపతి కెనరా బ్యాంక్

**EENADU Classifieds**

**BUSINESS SERVICES**

**BUSINESS OFFER**

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని 73821 14647.

**JOBS**

**WE ARE HIRING**
- WAREHOUSE MANAGER -1 5 years experience
- MARKETING MANAGER -1 5 years experience
- DATA OPERATOR -1 1 to 2 years experience
- SALES EXECUTIVE -1 3 to 5 years experience

Candidates Experience in Tyres Sales
**NAVATA AUTOMOTIVES** NH-7, Near Venkanna Baavi, Dinnedevarapadu Village, Kurnool. ✆ 9246494959

ప్రొద్దుటూరు శ్రీ వాసవి పారామెడికల్ కాలేజి నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qua: డిగ్రీ సెల్: 83410 41767, 98858 37730.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ: 18-20K ✆ 96404 68899, 96402 58899

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు లేడి టెలీకాలర్స్ కావలెను. అర్హత: డిగ్రీ, జీతం: 13 వేలు to 15 వేలు, లిమిటెడ్ వేకెన్సీస్. సంప్ర: 09177 132168.

THE EENADU WAY CLASSIFIEDS
అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.


(c) eenadu

# నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

## వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

పూజ కార్యక్రమంలో పాల్గొన్న బైరెడ్డి కుటుంబ సభ్యులు

పగిడ్యాల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పాత ముచ్చుమర్రి గ్రామంలో శుక్రవారం కోట మశమ్మ, చౌడేశ్వరి దేవి, గంగమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపనను వేద పండితులు, గ్రామస్థులు భక్తులు సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదాయ వనరులతో గ్రామాల అభివృద్ధి

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదాయ వనరులను పెంపొందించుకోవడంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. పాములపాడు ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు గ్రామ అభివృద్ధి పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నందికొట్కూరు గ్రామీణం,న్యూస్‌టుడే: ?: కొత్తపల్లి సింగరాజుపల్లి గ్రామంలో బస్టాండ్ సమీపంలో ట్యాంక్ నిరుపయోగంగా ఉంది. - **శేఖర్,స్థానికుడు**

✔: ట్యాంక్‌కు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకొస్తాం. - **విజయ్‌కుమార్,గ్రామ సర్పంచి**

?: కొత్తపల్లి మండలంలోని ముసలిమడుగు గ్రామంలోని బీసీకాలనీలో ట్యాంక్ ఆవరణ అపరిశుభ్రంగా ఉంది. **-మల్లి,స్థానికుడు** ✔: ట్యాంక్ శుభ్రం చేయిస్తాం. **-రాఘవేంద్ర,పంచాయతీ కార్యదర్శి**

?: పాములపాడు నుంచి ఎం.లింగాపురం వెళ్లేదారిలో ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభాలు ఒరిగి ఉన్నాయి. **-లోకేశ్, స్థానికుడు** ✔: ఒరిగిన విద్యుత్తు స్తంభాలు సరిచేస్తాం. **- అబ్దుల్ అబీద్, విద్యుత్తు ఏఈ**

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పాణ్యంలోని బనగానపల్లె రహదారిలో బీసీ కాలనీ పక్కన ఉన్న ఎస్సార్బీసీ కాల్వలో కంపచెట్లు పెరిగి ఇబ్బందులు పడుతున్నాం. **-శీను** ✔: ఉపాధి పనుల ద్వారా తొలగిస్తాం. **-శేషన్న, ఏపీవో, పాణ్యం**

గడివేముల, న్యూస్‌టుడే : ?: గడివేముల విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో తెల్లవారుజామున 4 గంటల నుంచే వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్నారు. చీకట్లో పొలాలకు వెళ్లి నీళ్లు పెట్టుకునేందుకు సమస్యగా ఉంది. గతంలో మాదిరిగానే 5 గంటల నుంచి సరఫరా చేయాలి. **- అల్తాఫ్, రైతు** ✔: నియంత్రికలపై భారం వల్ల సరఫరా వేళలు మార్చాం. లోడును పరిశీలించి యథావిధిగా సరఫరా చేస్తాం. **- ఖలీల్‌పాషా విద్యుత్ ఏఈ**

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: కొత్తపేట నుంచి సిద్ధపల్లె వెళ్లే మార్గంలోని మురుగు కాల్వల్లో పూడిక తొలగించి పక్కన వేశారు. ఈ వ్యర్థాలు మరల కాల్వలో పడుతున్నాయి. **- సిద్దిక్, స్థానికుడు.** ✔: కాల్వలో పూడిక తొలగిస్తాం. **-జీవన్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టరు.**

?: పాత బస్టాండు నుంచి నేతాజీనగర్ వెళ్లే మార్గంలో ఉన్న రెండు వీధి దీపాలు వెలగడం లేదు. వీధి చీకటిమయంగా ఉంది. **-సుబ్బయ్య, వ్యాపారి.** ✔: వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తా. **-షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.**

## అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మల డిమాండు చేశారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశం సంఘం అధ్యక్షురాలు షీబా రాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సమ్మె కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. మెనూ ఛార్జీలు పెంచి, నాణ్యమైన సరకులను ఇవ్వాలన్నారు. యాప్‌ల భారం నుంచి విముక్తి కల్పించాలని కోరారు. లేనిపక్షంలో మరో పోరాటానికి సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు, వెంకట్, లక్ష్మి, నిర్మల, రవణమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సమస్యలు పరిష్కరిస్తాం

■ 'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్‌విత్ పురపాలక కమిషనర్

స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్ బండి శేషన్న

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని పురపాలక కమిషనర్ బండి శేషన్న అన్నారు. శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్‌విత్ కమిషనర్ కార్యక్రమం జరిగింది. పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్, లలితనగర్, ఎన్జీవోస్‌కాలనీ ప్రాంతాల్లో పర్యటించి వివిధ సమస్యలను గుర్తించారు. సమస్యలను ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని, పార్కులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలు రహదారిపై చెత్తను వేయకుండా పురపాలక సిబ్బందికి ఇచ్చి సహకరించాలన్నారు. ఆయన వెంట డీఈ నాగభూషణరెడ్డి, పారిశుద్ధ్య అధికారులు మురళీధర్, లక్ష్మీనారాయణ శర్మ పాల్గొన్నారు.

?: పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌లో నూతన రహదారులు, కాల్వలు నిర్మించాలి.-**సత్యం,కుమార్ స్థానికులు**

✔: పరిశీలించి నూతన రహదారులు, కాల్వలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తాం.

?: పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌తో పాటు పలు ప్రాంతాల్లో ప్రైవేటు కేబుళ్ల కొరకు రోడ్లపై గుంతలు తవ్వి, పనులు పూర్తయ్యాక వాటిని అలాగే వదిలేస్తున్నారు. ఇబ్బందులు పడుతున్నాం.**-శశిధర్, సురేష్, నంద్యాల.** ✔: గుంతలను పరిశీలించాం. త్వరగా పూడ్చివేసేలా చర్యలు తీసుకుంటాం.

?: పార్కులో పిచ్చి మొక్కలు తొలగించాలి, పచ్చదనాన్ని పెంపొందించాలి. **- నాగరాజు, బైర్మల్‌వీధి**

✔: పార్కు అభివృద్ధికి నిధులు కేటాయించాం. త్వరలోనే పచ్చదనాన్ని పెంపొందించి మౌలిక వసతులు కల్పిస్తాం.

?: పట్టణంలోని పార్కురోడ్డు, నౌమన్‌నగర్, ఎల్ఐసీ కార్యాలయం తదితర ప్రాంతాల్లో కోతుల బెడద అధికంగా ఉంది.**- మోహన్, సలాం నాయక్, లక్ష్మీ స్థానికులు**

?: నస్యంవీధి, బైర్మల్‌వీధి, చాంద్‌బాడ, రైతునగరం, లలితానగర్ తదితర ప్రాంతాల్లో కుక్కల బెడద అధికంగా ఉంది. చిన్నారులను, ప్రజలను గాయపర్చుతున్నాయి. **-శివకుమార్, శ్రీధర్ రెడ్డి, చాంద్, మురళీ, శశి, స్థానికులు**

✔: పట్టణంలో కోతులు, కుక్కల నియంత్రణకు చర్యలు చేపడుతున్నాం. కుక్కలకు కు.ని. ఆపరేషన్లు చేయిస్తున్నాం.

?: పట్టణంలోని బైర్మల్ వీధిలో ఉన్న మూత్రశాల అధ్వానంగా ఉంది. నిర్వహణ సరిగా లేదు. నూతన మరుగుదొడ్డి, మూత్రశాలలు నిర్మించాలి.

**-విజయ్, రాయుడు, స్థానికులు**

✔: ఈ అంశం పరిశీలనలో ఉంది. త్వరలోనే మరుగుదొడ్డి, మూత్రశాలలు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతాం.

?: బొల్లెద్దులవీధిలో ఇంటింటి చెత్త సేకరణ సరిగా జరగడంలేదు. కాల్వలు శుభ్రం చేయడంలేదు.

**-రాజా, స్థానికుడు**

✔: సిబ్బందితో కాల్వలు శుభ్రం చేయిస్తాం. ఇంటింటి చెత్త సేకరణ రోజూ జరిగేలా చర్యలు తీసుకుంటాం.

?: పట్టణంలో పలు ప్రాంతాల్లో దోమల సంచారం అధికంగా ఉంది. పిచికారీ, ఫాగింగ్ చేయాలి.

**-సుధాకర్, నాగసందయ్య, స్థానికులు**

✔: సిబ్బందితో కాల్వల్లో పిచికారీ, ఫాగింగ్ చేయిస్తాం.

## గుంతల రోడ్డుతో ఇబ్బందులు

నంద్యాల ఆటోనగర్ నుంచి తొగర్చేడు గ్రామానికి వెళ్లే రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఈ దారిలో ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో గుంతలను గమనించకుండా ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారిపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

## రక్షణ లేదు.. సురక్షితం కాదు..



వెలుగోడు పట్టణంలోని గ్రామపంచాయతీకి ఎదురుగా రెండు విద్యుత్ నియంత్రికలను ఏర్పాటు చేశారు. అయితే వాటి చుట్టూ ఎలాంటి రక్షణ గోడలు ఏర్పాటు చేయలేదు. ఈ దారిలో నిత్యం విద్యార్థులు, ప్రజలు తిరుగుతూ ఉంటారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలకే ప్రమాదం. నియంత్రికలు తక్కువ ఎత్తులో ఉండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. రక్షణ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, వెలుగోడు

## నిర్లక్ష్యానికి పునాది రాళ్లు

సున్నిపెంటలో శ్రీశైల దేవస్థానం ఉద్యోగుల కోసం నిర్మించిన భవన సముదాయం వద్ద పెద్ద రాళ్లు తొలగించకుండా అధికారులు అలాగే వదిలేశారు. అప్పట్లో క్వార్టర్స్ నిర్మాణ సమయంలో పునాదులు తీయడం, ఆవరణ మొత్తాన్ని చదును చేసే క్రమంలో పెద్ద రాళ్లు బయటపడ్డాయి. రాళ్లు తొలగించకపోవడంతో ఇంజినీరింగ్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. స్టాఫ్ క్వార్టర్స్ ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్న నేపథ్యంలో రాళ్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

## దారి మధ్యలో పొంచి ఉన్న ప్రమాదం

పాణ్యంలోని బస్టాండు నుంచి ఊరిలోకి వెళ్లే దారిలో కొత్తగా తారు రోడ్డు వేస్తున్నారు. రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించకపోవడంతో అలాగే వదిలేశారు. రాత్రి సమయంలో దూరం నుంచి వచ్చే వాహనదారులకు రోడ్డు మధ్యలో ఉన్న స్తంభం కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి పక్కకు మార్చాలని వాహనదారులు కోరుకుంటున్నారు.– న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

## 27న చలో విజయవాడ

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: విద్యా హక్కుల సాధన కోసం ఫిబ్రవరి 27న చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాబు తెలిపారు. పట్టణంలోని సాయిబాబానగర్ టీడీ వసతి గృహం ఆవరణలో శుక్రవారం పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన రూ. 6,400 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఉపకార వేతనాలకు శాపంగా మారిన జీవో నెం.77ను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 4,200 ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో అంజి, దేవేంద్ర, శివ, సతీష్, గిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పనుల పరిశీలన

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: సున్నిపెంటలో రూ.8 కోట్లతో చేపడుతున్న ప్రధాన రహదారుల పనులను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో శ్రీశైలం, సున్నిపెంట గ్రామాలు భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. సున్నిపెంట గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. కాలనీలో

అధికారులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

త్వరలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. పంచాయతీరాజ్ శాఖ డీఈ హయాజ్ అహ్మద్, ఏఈ శ్రీనివాసులు, తెదేపా ఇన్‌ఛార్జి యుగంధర్‌రెడ్డి, మండలాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేళ్ల సురేష్, గ్రామ అధ్యక్షులు సుభాన్, ఉమామహేశ్వరరావు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశునికి ఆర్‌జేసీ పూజలు

మహానందిలో పండితునితో మాట్లాడుతున్న చంద్రశేఖర ఆజాద్

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలోని గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు దేవాదాయశాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర ఆజాద్ దర్శించుకున్నారు. శుక్రవారం ఆయనకు మహానంది ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, ఏఈవో ఎర్రమల మధు స్వాగతం పలికారు. దర్శనానంతరం అలంకార మండపంలో వేదపండితులు ఆశీర్వదించారు.

## మహానందిలో ఘనంగా పల్లకి సేవ

పల్లకి ఉత్సవంలో పండితులు, భక్తులు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యాన గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు ఘనంగా పల్లకి సేవ నిర్వహించారు. శుక్రవారం రాత్రి వేదపండితులు శాంతారామ్ భట్, నాగేశ్వరశర్మ, హనుమంతరాయశర్మ పూజలు చేశారు. అనంతరం అంతర ప్రాకారోత్సవాన్ని చేశారు.

## ప్రజారోగ్య కేంద్రానికి భూమి పూజ

శంకుస్థాపన చేస్తున్న బన్నూరు రామలింగారెడ్డి

బుక్కాపురం, (మహానంది), న్యూస్‌టుడే: ప్రభుత్వం మంజూరు చేసిన రూ.36 లక్షలతో ఆరోగ్య కేంద్ర నిర్మాణం చేపడుతున్నట్లు నంద్యాల కేసీ కెనాల్ ప్రాజెక్టు ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలం బుక్కాపురం గ్రామ శివారులో శుక్రవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, తహసీల్దార్ పీ.రమాదేవి, సర్పంచి కందుల వరలక్ష్మీ, ఉపసర్పంచి హుస్సేనయ్య, నేతలు మారెడ్డి కుమారి, కంచెర్ల శివశంకరచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పీఎఫ్ లెక్కల నిగ్గు తేల్చాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల పురపాలక సంఘం పరిధిలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వేతనాల నుంచి మినహాయించిన పీఎఫ్

మాట్లాడుతున్న ఎంటీఎఫ్ నాయకులు

లెక్కల గందరగోళం విషయంలో మున్సిపల్ కమిషనర్ స్పందించాలని ఏపీ ఎంటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేశ్‌కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక టెక్కె పురపాలక ఉన్నత పాఠశాలలో సంఘం సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లుగా మున్సిపల్ ఉపాధ్యాయులు దాచుకున్న పీఎఫ్ మొత్తం వారి ఖాతాలకు జమ కావడం లేదన్నారు. ఈ మొత్తం ఎక్కడ ఉందో తెలియడం లేదన్నారు. సమావేశంలో పట్టణ శాఖ అధ్యక్షులు దేవేంద్ర, కార్యవర్గ సభ్యులు ఆనంద్, సురేశ్, రవికుమార్, షఫక్‌తుల్లా, ముజాహిద్, పద్మావతి, పంచరత్నం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కన్వీనర్‌పై దుండగుల దాడి

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: లింగాలగట్టులోని తెదేపా బూత్ కన్వీనర్ పోలయ్యపై సున్నిపెంటలోని నీలంపాటి అమ్మవారి ఆలయం సమీపంలో కొందరు దుండగులు శుక్రవారం దాడి చేశారు. దాడిలో గాయపడిన పోలయ్యను స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. చికిత్స పొందుతున్న పోలయ్యను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం బాధితుని నరసరావుపేటకు తరలించారు. దాడికి పాల్పడిన లింగాలగట్టుకు చెందిన వ్యక్తులపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

## ఎన్జీవో సంఘం అధ్యక్ష, కార్యదర్శుల ఎంపిక

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల తాలూకా ఎన్జీవో సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలోని నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో అధ్యక్షునిగా విజయారెడ్డి, కార్యదర్శిగా అంకిరెడ్డి, కోశాధికారిగా రవి ప్రకాశ్‌లను

నూతన కార్యవర్గ సభ్యులు

ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర సహాధ్యక్షులు దస్తగిరి రెడ్డి, జిల్లా అధ్యక్షులు బీసీ.హుస్సేన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరసారెడ్డిలు హాజరయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా వైఎన్‌వీ.ప్రసాద్ వ్యవహరించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై పోరాడాలన్నారు. పెండింగ్ డిమాండ్‌లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. వెంటనే డీఏ బకాయిలు విడుదల చేయాలన్నారు.

## సంపద పంపిణీతోనే సామాజిక న్యాయం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: దేశంలో కార్పొరేటర్ల వద్దనున్న అపార సంపదనను పన్నుల ద్వారా సేకరించి, ప్రజలకు పునఃపంపిణీ చేసినప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు అన్నారు. అంతర్జాతీయ సామాజిక న్యాయం దినోత్సవం సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శుక్రవారం సీపీఐ, మాల మహానాడు, ఎస్‌డీపీఐ నాయకులు నంద్యాల బొమ్మలసత్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, ఎస్సీ సెల్ మాలమహానాడు నాయకుడు సాంబశివుడు మాట్లాడుతూ కేంద్రం ఉద్దేశపూర్వకంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుం

అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న సీపీఐ, మాలమహానాడు, ఎస్‌డీపీఐ నాయకులు

దని, దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని పేదల బతుకులు చితికిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారసత్వ పన్నులను తిరిగి ప్రవేశపెట్టడం ద్వారా దేశానికి వచ్చే రూ.20 లక్షల కోట్ల ఆదాయంతో జాతీయ సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమన్న, నాగరాముడు, బి.శ్రీనివాసులు, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను గుర్తించాలి

నంద్యాల విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులలో దాగిన ప్రతిభను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలని జిల్లా ఐఈ సమన్వయకర్త జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని సెయింట్ జోసఫ్ పాఠశాలలో ప్రత్యేక అవసరాల గల పిల్లలకు నిర్వహించిన జిల్లా స్థాయి ఆర్ట్స్, సాంస్కృతిక పోటీలు శుక్రవారం ముగిశాయి. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో మాధవీలత, బనగానపల్లె

ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులు

మండలం విద్యాధికారి స్వరూపరాణి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. అలోస్కో ప్రసన్నకుమార్, శ్రీనివాసులు, మధుసూదన్‌రెడ్డి, షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్ పనులు త్వరగా పూర్తి చేయాలి

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో చేపట్టిన పీఆర్ పనులు త్వరగా పూర్తి చేయాలని డ్వామా పీడీ సూర్యనారాయణ ఉపాధి హామీ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి సూచించారు. ఆయన పాములపాడు ఎంపీడీవో కార్యాలయాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ఉపాధిహామీలో జరిగిన పనులపై అధికారులతో ఆరా తీశారు. పీఆర్‌లో 20 పనులు ప్రతి గ్రామంలో పూర్తి చేయాలన్నారు.

## యువ కౌశల్ వికాసం

■ నిరుద్యోగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

శిక్షణ ఇస్తున్న స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వెంకటరమణ

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కల సాకారం దిశగా అడుగులు వేస్తోంది. నందికొట్కూరు పట్టణ, పరిసర ప్రాంతాల్లో కంప్యూటర్ బేస్ డిగ్రీ, డిప్లొమా చదువుకున్న యువతకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ హబ్ ఏర్పాటు చేశారు.

★ హైదరాబాద్, బెంగళూరులో అందుబాటులో ఉండే రూ. 40 వేల విలువ చేసే సెక్యూరిటీ అనాలిస్టు కోర్సును ఉచితంగా అందిస్తున్నారు. మూడు నెలల కాల వ్యవధిలో శిక్షణ ఇస్తారు. రాత పరీక్ష నిర్వహించి ప్రతిభ చూపిన వారికి సర్టిఫికెట్ అందజేస్తారు. ఉద్యోగాలు పొందేలా తోడ్పాటు అందిస్తున్నారు.

★ ఇప్పటి వరకు 424 మంది శిక్షణ పూర్తి చేసుకుని, 256 మంది సర్టిఫికెట్ పొందారు. 240 మంది ఉద్యోగాలు సాధించి రూ. 40వేల నుంచి రూ. 1.20 లక్షల జీతం అందుకుంటున్నట్లు నందికొట్కూరు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వెంకటరమణ తెలిపారు.

★ కొత్త బ్యాచ్‌కు 36 మంది దరఖాస్తు చేసుకున్నారని.. ఈనెల 25 నుంచి శిక్షణ ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సంక్షిప్త సమాచారం

నందికొట్కూరు, న్యూస్‌టుడే: జూపాడుబంగ్లాలోని బస్టాండును పునరుద్ధరించాలని సీపీఐ నాయకుడు రమేష్‌బాబు డిమాండ్ చేశారు. గత ఐదేళ్లు నిరుపయోగంగా ఉందన్నారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసినప్పుడే మహిళలపై జరుగుతున్న నేరాలను ఆపడానికి అవకాశం ఉంటుందని మహిళా పోలీసుస్టేషన్ సీఐ గౌతమి అన్నారు. శుక్రవారం ఆర్జీఎం ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

వెలుగోడు, న్యూస్‌టుడే: వెలుగోడు మేజర్ గ్రామ పంచాయతీలో దోమల బెడద అధికంగా ఉందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్డీపీఐ శ్రీశైలం నియోజకవర్గ అధ్యక్షుడు ఆరిఫ్‌హుసేన్ తెలిపారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పాణ్యం అయ్యపురెడ్డి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఐడీ కార్డులు పంపిణీ చేసినట్లు ఎంఈవోలు కోటయ్య, సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు సరస్వతమ్మ 103 మంది విద్యార్థులకు ఐడీ కార్డులు, మైక్‌సెట్‌ను సొంత ఖర్చులతో అందజేశారని అన్నారు.

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రుణాలు అందజేయాలని జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘా ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు వీరభద్రుడు డిమాండ్ చేశారు.

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయం నీటిమట్టం శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి 864.50 అడుగులు, నీటినిల్వ 120.6606 టీఎంసీలుగా నమోదైంది.

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని రామాపురం గ్రామంలో చిన్న వెంకటరమణకు చెందిన పశుగ్రాసం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బందికి సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కోటా వీధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శ్రీనంది జూనియర్ కళాశాల యాజమాన్యం కుర్చీలు వితరణగా ఇచ్చినట్లు ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య తెలిపారు.

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చాపిరేవుల గ్రామంలో మారెమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మునగాల గ్రామంలో శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్వేశ్వర, నందీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. సాయంత్రం గంగా పార్వతి శ్రీరామలింగేశ్వర స్వామి వార్లకు గ్రామోత్సవం నిర్వహించారు.

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో శనివారం లలితనగర్, ఎన్జీవోస్ కాలనీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జీరో వేస్ట్ జీరో లిట్టర్ గవర్నెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పురపాలక కమిషనర్ బండి శేషన్న తెలిపారు.

మిడుతూరు,న్యూస్‌టుడే: మండలంలోని దేవనూరు గ్రామానికి చెందిన ఓ మహిళ హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందితులకు నందికొట్కూరు జడ్జి రిమాండు విధించినట్లు ఎస్సై ఓబులేసు తెలిపారు. షాకిరజ్జ్, షమీమ్, జాఫర్ అలీ అనే వ్యక్తులను అరెస్టు చేసి శుక్రవారం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పగిడ్యాల,న్యూస్‌టుడే: కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయాలని సీపీఎం పార్టీ నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు.

## విద్యాభివృద్ధికి ప్రోత్సాహం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు విద్యాభివృద్ధిని ప్రోత్సహిస్తూ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సొంత నిధులతో కంప్యూటర్, సౌండ్‌సిస్టమ్ అందజేసినట్లు తెదేపా పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, సొసైటీ ఛైర్మన్ షహబుద్దీన్, విద్యా కమిటీ ఛైర్మన్ ఖాజావలి తెలిపారు. శుక్రవారం మండల విద్యాధికారి -1 మార్గరేట్, ఎంఈఓ-2 అయూబ్ సమక్షంలో పాఠశాలకు వస్తువులు అందజేశారు.

## నీటిశుద్ధి కేంద్రం ప్రారంభం

పగిడ్యాల,న్యూస్‌టుడే: మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ప్రారంభించారు. గ్రామ ప్రజల తాగునీటి కోసం రూ.ఐదు లక్షల నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పలువురు నేతలు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యంతో చదవాలి

గడివేముల, న్యూస్‌టుడే: లక్ష్యంతో చదువుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని మనస్తత్వ నిపుణులు డా. లక్ష్మణ్ సూచించారు. గడివేముల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జిందాల్ పరిశ్రమ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. చదువుకొని జ్ఞానం పెంపొందించుకోవాలని, వృత్తిలో నైపుణ్యం సాధించాలని సూచించారు. ఏకాగ్రతతో చదువుకోవాలని పరీక్షలంటే భయపడవద్దని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, జిందాల్ అధికారులు రవికుమార్, విజయలక్ష్మి, వంశీ, భాస్కర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు విక్టర్ ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు.. క్రీడల్లో మెరికలు

● జూడోలో రాష్ట్ర స్థాయిలో రాణింపు

నందికొట్కూరు, మిడుతూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలికలు చదువుతో పాటుగా క్రీడల్లో రాణిస్తున్నారు. జూడో క్రీడలో రాష్ట్ర స్థాయికి ఎదిగి పతకాలు సాధించారు. మిడుతూరు కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న బాలికలు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచారు. రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించారు.

### ఎత్తులను చిత్తు చేస్తూ..

మిడుతూరు మండలం పైపాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసులు, రాధమ్మ దంపతుల కుమార్తె **శృతి.** తల్లిదండ్రులు వృత్తిని మానేసి బతుకుతెరువు కోసం కర్నూలులోని ఓ అపార్టుమెంట్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నారు. శృతి మిడుతూరు కస్తూర్బా గాంధీ పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. ఆరో తరగతి నుంచి చదువుతో పాటుగా జూడో క్రీడలో ఆసక్తి చూపుతూ వచ్చింది. జూడోపై చూపిస్తున్న ఆసక్తిని గమనించిన వ్యాయామ ఉపాధ్యాయురాలు సుమలత ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మంచి మెలకువలు నేర్చుకున్న బాలిక ఎదుటి వారు వేస్తున్న ఎత్తులను ముందస్తుగా గమనిస్తూ వాటికి పై ఎత్తులు వేస్తూ ప్రతిభ కనబరుస్తోంది. గత ఏడాది డిసెంబరు 11వ తేదీ కర్నూలులో జరిగిన జిల్లా స్థాయి జూడో పోటీలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. డిసెంబరు 19, 20వ తేదీలల్లో రాష్ట్ర స్థాయి పోటీల్లో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించింది.

### మెలకువలు నేర్చుకొని

జూపాడుబంగ్లా మండలం వాడాల గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి కుమార్తె **నవీన.** తండ్రి అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో చదువుతోంది. ఈ ఏడాది మిడుతూరు పాఠశాలలో చేరి ఇంటర్ చదువుతోంది. చదువుతో పాటుగా క్రీడలో రాణిస్తోంది. వ్యాయామ ఉపాధ్యాయురాలి వద్ద మెలకువలు నేర్చుకున్నారు. గత ఏడాది డిసెంబరు 11వ తేదీ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. 19,20వ తేదీ కర్నూలు కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీలో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించింది.

(c) eenadu

# ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

## వైభవంగా మాలిక్‌బాబా గ్రామోత్సవం

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలోని మాలిక్ బాబా ఆరాధన ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామివారి విగ్రహాలను, చిత్ర పటాలను ప్రత్యేక వాహనంలో పురవీధుల గుండా మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వారం సంతలో వసతులు కల్పించాలి

శిరివెళ్ల, న్యూస్‌టుడే: శిరివెళ్ల మేజర్ పంచాయతీలో వారం సంత ద్వారా ఏటా రూ.10 లక్షలకు పైగానే ఆదాయం వస్తున్నా కనీస వసతులను ఏర్పాటు చేయడంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల విఫలమయ్యారని దుకాణదారులు వాపోతున్నారు. ప్రతి ఆదివారం జరిగే సంత నిర్వహణకు సరైన స్థల వసతి లేని కారణంగా వక్ఫ్ బోర్డు స్థలంలో నిర్వహించాల్సి వస్తోందన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

దొర్నిపాడు, న్యూస్‌టుడే: ?: డబ్ల్యూగోవిందిన్నె గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురుగు కాల్వల్లో చెత్త చేరి అధ్వానంగా మారింది. - **ప్రసాద్, డబ్ల్యూగోవిందిన్నె.** ✔: సిబ్బందితో చెత్తాచెదారాన్ని తొలగించే చర్యలు తీసుకుంటాం. - **చంద్రమౌళి, డిప్యూటీ ఎంపీడీవో, దొర్నిపాడు.**

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ?: కొత్తకొట్టాల చెంచుగూడెంలో మురుగు కాల్వలు పూడికకు గురయ్యాయి. - **పాములేటి, అహోబిలం** ✔: పూడిక తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - **నూర్జహాన్, ఎంపీడీవో.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: పచ్చర్ల గ్రామంలో మినీ నీటి తొట్టె వద్ద అపరిశుభ్రత నెలకొంది. - **పద్మనాభయ్య.** ✔: అపరిశుభ్రత తొలగించే చర్యలు తీసుకుంటాం. - **వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి.**

సంజామల, న్యూస్‌టుడే: ?: గిద్దలూరు గ్రామంలో సచివాలయం నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. - **కంబగిరి, గిద్దలూరు.** ✔: నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. - **సాల్మన్, ఎంపీడీవో, సంజామల.**

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని సిద్ధప్ప దేవాలయం వెళ్లే రహదారి పక్కన ఉన్న కాల్వ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. - **కాలనీవాసులు, బేతంచెర్ల.** ?: దుర్గాపేట కాలనీలోని దుర్గమ్మ దేవాలయం పక్కన ఉన్న కాల్వలో మురుగు ప్రవహించడం లేదు. - **కాలనీవాసులు, దుర్గాపేట.** ✔: పారిశుద్ధ్య సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. (పై రెండు సమస్యలకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్ సమాధానం ఇచ్చారు.)

## సన్మార్గానికి సోపానం

ముస్లింలతో కలిసి ఇఫ్తార్ స్వీకరిస్తున్న డీఎస్పీ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్‌లో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిస్తోందని డీఎస్పీ కె.ప్రమోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం పాత మసీదులో ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ కఠోర ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లింలతో కలిసి ఉపవాస దీక్ష విరమణ చేయడం, నమాజు చదవడం కొత్త అనుభూతినిస్తోందన్నారు. రంజాన్ మాసం సన్మార్గానికి సోపానం వంటిదన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఖాజీ హాజీ మహ్మద్ సాదిక్, కౌన్సిలర్ హుస్సేన్ బాషా, అమీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేయండి

సూచనలు చేస్తున్న జిల్లా న్యాయమూర్తి అమ్మన్నరాజా

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: సులభంగా కేసులను పరిష్కరించేందుకు లోక్ అదాలత్ మంచి వేదికని ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి డి.అమ్మన్న రాజా అన్నారు. శుక్రవారం ఆయన సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్.శైలజ, జూనియర్ సివిల్ న్యాయమూర్తి టి.భాస్కర్‌తో కలిసి పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ చాలా కాలంగా పరిష్కారానికి నోచుకోని పోలీసు కేసులను లోక్ అదాలత్‌లో సులభంగా పరిష్కరించుకోవచ్చన్నారు. మార్చి 14న ఆళ్లగడ్డ న్యాయస్థాన ప్రాంగణంలో జరిగే లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. లోక్ అదాలత్‌తో కలిగే లాభాలను కక్షిదారులకు పోలీసు అధికారులు వివరించాలన్నారు. లోక్ అదాలత్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాజీకాదగ్గ కేసులను గుర్తించి లోక్ అదాలత్‌లో ప్రవేశ పెట్టాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ కె.ప్రమోద్‌కుమార్, సీఐలు బీవీ రమణ, రాము, ఏపీపీ బి.శివప్రసాదరావు, సుబ్బయ్య, ఏజీపీ బాలగురువిరెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.

## విశిష్ట సంఖ్య నమోదుకు ప్రయాస

◆ ఆందోళనలో అన్నదాతలు

రైతుల వివరాలు నమోదు చేస్తున్న వ్యవసాయ సిబ్బంది

డోన్, న్యూస్‌టుడే: భూమి ఉన్న ప్రతి రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విశిష్ట గుర్తింపు ప్రక్రియను చేపట్టింది. భూమి ఉండే ప్రతి రైతు వివరాలు ఇందులో నమోదు చేస్తే వారికి మంజూరయ్యే పథకాల లబ్ధి పారదర్శకంగా నేరుగా రైతులకు చేరాలన్నది ఉద్దేశం. ఇందుకోసం ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ యాప్‌లో నమోదు ప్రక్రియ చేపడుతున్నారు. డోన్ డివిజన్‌లో నెలల తరబడి ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది.

### ముందుకు సాగని పనులు

• ఏపీఎఫ్‌ఆర్ యాప్‌లో రైతులే వారి చరవాణిలో రైతుల పేరు, ఆధార్ నమోదు తదితర వివరాలు పొలం సర్వే నంబరు వివరాలు నమోదు చేసి ఏపీఎఫ్‌ఆర్‌లో నమోదు చేసుకోవచ్చు. ఇలా వారే నమోదు చేసుకుంటే ఆ వివరాలు సంబంధిత రైతు సేవా కేంద్రంలో వీఏఏ వద్దకు వెళ్తే ఆమోదం తెలుపుతారు. ఇలా విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవచ్చు. క్షేత్రస్థాయిలో రైతులకు యాప్‌పై పూర్తిస్థాయిలో అవగాహన లేక ముందుకు సాగడం లేదు.

• పీఎం కిసాన్, రైతు భరోసా, ఇతర వ్యవసాయ పథకాల లబ్ధిని పొలం ఉన్న రైతులకు గుర్తింపు సంఖ్య ఆధారంగా నేరుగా వారికే లబ్ధి చేకూరేలా చేసేందుకు కృషిచేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో భాగంగా త్వరలో అందే పీఎం కిసాన్, రైతు భరోసా నిధులు ఏపీఎఫ్‌ఆర్‌లో నమోదైన వారికే వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నమోదు ప్రకియ వేగవంతం చేస్తున్నారు.

### సమీపిస్తున్న గడువు

డోన్ డివిజన్ పరిధిలో పీఎం కిసాన్, రైతు భరోసా లబ్ధిదారులు 4,3764 మంది ఉన్నారు. మండలాల వారీగా డోన్‌లో 16126, బేతంచెర్లలో 10555, ప్యాపిలిలో 17083 మంది రైతులు ఉన్నారు. కాగా డోన్ మండలంలో 12034, బేతంచెర్ల మండలంలో 7459, ప్యాపిలి మండలంలో 11844 మంది వివరాలు ఏపీఎఫ్‌ఆర్‌లో నమోదయ్యాయి. మిగతా రైతుల వివరాలు ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని నిర్దేశించుకున్నారు.

### అవగాహన కల్పిస్తున్నాం - సునీత, ఏడీఏ, డోన్

ఏపీఎఫ్‌ఆర్‌లో రైతుల వివరాలు నమోదు చేసి వారికి వచ్చే విశిష్ట సంఖ్య ద్వారానే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందే అవకాశం ఉంది. ఇప్పటికే చాలా వరకు రైతుల వివరాలు నమోదు చేశాం. ఈ నెలఖరులోగా పీఎం కిసాన్, రైతు భరోసా కింద లబ్ధి పొందే రైతులందరినీ యాప్‌లో నమోదు చేయాలనే లక్ష్యంగా పనిచేస్తున్నారు.

## తెదేపా కార్యకర్తకు అండగా ఉంటాం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఇటీవల రహదారి ప్రమాదంలో గాయపడిన తెదేపా కార్యకర్త నన్నెమ్మను తెదేపా యువనేత భూమా విఖ్యాత్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స తర్వాత కోలుకున్న ఆమెను ఆళ్లగడ్డలోని ఆమె నివాసంలో పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని విఖ్యాత్‌రెడ్డి హామీ ఇచ్చారు. హుస్సేన్ బాషా పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌కు విద్యుత్తు వెలుగులు

బనగానపల్లి రైల్వే స్టేషన్‌కు కొత్త వెలుగులు వచ్చాయి. పట్టణం నుంచి స్టేషన్‌కు మధ్య 3 కి.మీ. మేర రహదారిలో విద్యుత్తు దీపాలు లేక ప్రయాణికులు రాత్రి వేళ తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. ఇటీవల రూ.20లక్షలకు పైగా వెచ్చించి టంగుటూరు మీదుగా నంద్యాల వెళ్లే ప్రధాన రహదారి నుంచి కిలో మీటరు వరకు సీసీ రోడ్డు వేశారు. రోడ్డు వెంట స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్తు దీపాలు అమర్చారు. దీంతో ఏళ్ల తరబడి చీకటిలో ఉన్న రైల్వే స్టేషన్‌కు కొత్త కళ వచ్చింది. – న్యూస్‌టుడే, బనగానపల్లి

## చెత్తకు నిప్పు.. పర్యావరణానికి ముప్పు

శిరివెళ్ల మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో 10 చోట్ల చెత్త సంపద సృష్టి కేంద్రాలు ఏర్పాటయ్యాయి. వెంకటాపురం, కోటపాడు, మహదేవపురం, మెట్టుపల్లి, వీరారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో స్థలాల కొరత కారణంగా కేంద్రాలు నిర్మించలేదు. శిరివెళ్ల, యర్రగుంట్ల పంచాయతీల్లో 20 వేలకు పైగానే జనాభా ఉండగా సంపద సృష్టి కేంద్రం ఏర్పాటు కాని కారణంగా కార్మికులు సేకరించిన చెత్తను గ్రామ శివారులోని రహదారి పక్కన పడేసి నిప్పు పెడుతున్నారు. – న్యూస్‌టుడే, శిరివెళ్ల

## రహదారి ఇరుకు.. రాకపోకలకు బెరుకు

సంజామల మండలంలోని పేరుసోముల గ్రామం బస్టాండు ప్రాంతంలో దుకాణదారుల ఆక్రమణతో రహదారి కుచించుకునిపోయింది. దీనికితోడు దుకాణాల ఎదుట ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయటంతో రహదారి మరింత ఇరుగ్గా మారింది. ఈ నేపథ్యంలో దారి వెంట లారీలు, బస్సులు పరస్పరం ఎదురుపడినప్పుడు ముందుకు సాగలేక వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు విన్నవించినా పట్టించుకోవటం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, సంజామల

## వీధులు అపరిశుభ్రం.. ప్రజలకు కష్టం

ఉయ్యాలవాడ మండలం నర్సిపల్లె గ్రామంలో రహదారులపై మురుగు చేరి వీధులు అపరిశుభ్రంగా మారాయి. మురుగు కాల్వలు లేక పోవటంతో సీసీ రోడ్లపై మురుగు యథేచ్ఛగా ప్రవహిస్తోంది. రజక వీధిలో అడుగు వేసి నడవటం కష్టంగా మారింది. ప్రజలు దుర్గంధం నడుమ జీవనం సాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గతేడాది ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షలు నిధులు విడుదల చేసింది. ఈ నిధులతో సీసీ రోడ్డు, మురుగు కాల్వలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నర్సిపల్లె(ఉయ్యాలవాడ)

## పొగలు.. ప్రయాణ అవస్థలు

డోన్ శివారులోని జాతీయ రహదారి పక్కన, విభాగిని పై ఉన్న ఎండు గడ్డికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెడుతున్నారు. ఈ కారణంగా పెద్దగా పెరిగిన పచ్చని చెట్లు సైతం కాలిపోతున్నాయి. వేసవి నేపథ్యంలో ఈ మంటలు మరింత విస్తరిస్తున్నాయి. నిప్పు కారణంగా కమ్ముకున్న పొగతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. హైవే అధికారులు స్పందించి మంటలు చెలరేగకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్

## విద్యుత్తు సమస్య పరిష్కారం

స్పందనకు వందనం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని రహిమాన్‌పురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల సమీపంలో దారి పక్కన తాగునీటి మోటారు స్టాటర్ పెట్టె కింద పడి ప్రమాదకరంగా ఉండేది. ఈనెల 14న 'దారి పక్కనే పొంచి ఉన్న ప్రమాదం' అనే శీర్షికన 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. కథనానికి స్పందించిన ఏఈ శ్రీనివాసులు సిబ్బందితో స్టాటర్ పెట్టను స్తంభానికి పైన ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. అలాగే రహిమాన్‌పురం గ్రామంలో ఎంపీపీ పాఠశాల వద్ద 'ప్రమాదకరంగా విద్యుత్తు బోర్డు' శీర్షికన చిత్ర కథనం ఈనెల 20న ప్రచురితమైంది. కథనానికి స్పందించిన ఏఈ శ్రీనివాసులు నియంత్రిక వద్ద కొత్త ఫ్యూజు బోర్డును ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు.

## యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో నరసింహులు

డోన్, న్యూస్‌టుడే: 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో నరసింహులు అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో డోన్‌లోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు. దేశాన్ని, రాష్ట్రాలను పాలించే హక్కు మనం వేసే ఓటు ద్వారానే నిర్ణయించవచ్చన్నారు. అనంతరం నియోజకవర్గంలో ఎక్కడైనా పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పోలింగ్ కేంద్రాలు దూరంగా ఉన్నా, అక్కడ సరైన వసతులు లేకపోయినా తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. ఓటు హక్కు నమోదు కోసం ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహిస్తారన్నారు.

### రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందాలి

డోన్, న్యూస్‌టుడే: రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందాలని సీపీఐ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు రంగనాయుడు, సుంకయ్యలు అన్నారు. శుక్రవారం అంబేడ్కర్ విగ్రహం ఎదుట సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో భాజపా ప్రభుత్వం అధికారం చేపట్టి 12 ఏళ్లయినా రాజ్యాంగ ఫలాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పూర్తిస్థాయిలో అందటంలేదన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చారని ఆరోపించారు. విలువైన భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేలా ప్రభుత్వాల తీరు ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాధాకృష్ణ, మోటా రాముడు, నాగరాజు, అబ్బాస్, పుల్లయ్య, రామ్మోహన్, వెంకటేశ్ పాల్గొన్నారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: సామాజిక, ఆర్థిక రాజకీయ అసమానతలు అంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి శివయ్య, జిల్లా సమితి సభ్యుడు సంజీవులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి డిమాండు చేశారు.

### కోవెలకుంట్లలో మంత్రి పర్యటన నేడు

కోవెలకుంట్ల, బనగానపల్లి, న్యూస్‌టుడే: రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శనివారం కోవెలకుంట్లలో పర్యటించనున్నట్లు వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి శుక్రవారం వెల్లడించారు. స్థానిక సంతపేటలో నిర్మించిన శుద్ధ జల కేంద్రం ప్రారంభిస్తారని అన్నారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## క్షయ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఆరోగ్యశాఖ అధికారులు

డోన్, న్యూస్‌టుడే: క్షయ వ్యాధిపై అవగాహన అవసరమని వైద్యాధికారి డా.సల్మాఖాతుమ్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి టీబీ అలర్ట్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. పీఎం టీబీ ముక్తభారత్ అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా దేశంలో 2030 నాటికి టీబీ వ్యాధి నిర్మూలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ఇందులో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి టీబీ బాధితులకు మందులు, పోషకాహారం అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అరుణ్‌కుమార్, కరీముల్లా, ఉపేంద్రయాదవ్ పాల్గొన్నారు.

## సహకార సంఘం కార్యాలయాల్లో స్తంభించిన సేవలు

అవుకు, న్యూస్‌టుడే: వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది చేపట్టిన సమ్మెను పరిష్కరించడంలో చోటుచేసుకున్న నిర్లక్ష్యంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 16 నుంచి సిబ్బంది సమ్మె చేపట్టిన విషయం తెలిసిందే. ఐదు రోజులైనా కనీస చర్యలు తీసుకోకపోవడంతో అవుకు, కొలిమిగుండ్ల మండలాలకు చెందిన సహకార సంఘాల కార్యాలయాల్లో పనులు స్తంభించాయి. రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు సకాలంలో పొందలేకపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు సత్వరం సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం

చాగలమర్రి, న్యూస్‌టుడే: మండలంలోని చాగలమర్రి, ముత్యాలపాడు విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటకృష్ణయ్య తెలియజేశారు. రెండు సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అంతరాయం కలుగుతుందన్నారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. హెచ్‌కొట్టాల, బలపాలపల్లె, కొమ్మూరుకొట్టాల గ్రామాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: మండలంలోని రాచర్ల ట్రాన్స్‌కో సబ్ స్టేషన్‌లో లైన్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వినయ్‌కుమార్ తెలిపారు. రాచర్ల, జలదుర్గం పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి, పాతపాడు, పసుపుల సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు.

## స్థానిక వనరులతో గ్రామాభివృద్ధి

మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జున

బేతంచెర్ల, బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో స్థానిక వనరులను సమకూర్చుకుంటే గ్రామాభివృద్ధి సాధ్యమని డిప్యూటీ ఎంపీడీవోలు మల్లికార్జున, పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఫజుల్ రహిమాన్ అధ్యక్షతన గ్రామ పంచాయతీలు సొంత ఆదాయ వనరుల సమకూర్చుకునే అంశంపై పంచాయతీ కార్యదర్శులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో వంద శాతం పన్నులు వసూలు చేయాలని, ఇంటింటి సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ అధికారులు పంచాయతీల్లో సొంత ఆదాయ మార్గాలు పెంచుకోవాల్సిన అవసరం ఉందని బనగానపల్లి డిప్యూటీ ఎంపీడీవో బాలాంజనేయులు పేర్కొన్నారు.

చాగలమర్రి, ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: ఆర్థిక వనరుల కల్పనలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని ఉయ్యాలవాడ, చాగలమర్రి ఎంపీడీవోలు ఉమామహేశ్వరరావు, తాహీర్‌హుసేన్‌లు పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయాల్లో శుక్రవారం పీఆర్ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు సమావేశంలో వారు పాల్గొన్నారు.

ప్యాపిలి, సంజామల, న్యూస్‌టుడే: గ్రామాల్లో సొంత ఆదాయ వనరులను నిర్లక్ష్యం చేయకుండా ఉపయోగించుకుంటే గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోవచ్చని ప్యాపిలి, సంజామల, ఎంపీడీవోలు శ్రీనివాసరావు, రామసుబ్బయ్యలు పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయాల్లో సొంత ఆదాయ వనరులు, అభివృద్ధి అంశంపై శుక్రవారం పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు

శిరివెళ్ల, న్యూస్‌టుడే: కామినేనిపల్లె, కోటపాడు గ్రామాల్లోని పలు కాలనీల్లో వీధిదీపాలు వెలగని సమస్యపై సర్పంచులు ఉశేన్‌బీ, చిన్న నరసింహారెడ్డి శుక్రవారం స్పందించారు. ఆయా కాలనీల్లో 40 వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## అతివ.. స్వయం ఉపాధి తోవ

ఆళ్లగడ్డ గ్రామీణం, బేతంచెర్ల, న్యూస్‌టుడే: నేటి తరం గృహిణులు ఇంటికే పరిమితం కావడం లేదు. ఆత్మవిశ్వాసంతో ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, చాలీచాలని ఆదాయంతో కుటుంబాన్ని ముందుకు నడిపించడం సామాన్య మధ్య తరగతి ప్రజలకు తలకు మించిన భారంగా మారుతోంది. బేతంచెర్ల, ఆళ్లగడ్డ మండలాల్లోని కొందరు గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి మార్గాల ద్వారా ఆర్థిక ప్రగతి సాధిస్తున్నారు. కుటుంబాలకు చేదోడువాదోడుగా ఉంటున్నారు. చిరు వ్యాపారాలు చేసుకుంటూ పురుషులతో సమానంగా ఆర్థిక ప్రగతి సాధిస్తున్నారు.

### కుటుంబానికి ఆసరాగా నిలిచా - మాబీ, సిమెంట్‌నగర్

బేతంచెర్ల మండలం సిమెంట్‌నగర్ గ్రామానికి చెందిన మాబీ ఒకప్పుడు కూలీ పనులకు వెళ్లేవారు. 15 మందితో సాహితీ పొదుపు సంఘాన్ని ఏర్పాటు చేశారు. వెలుగు అధికారులు సూచనతో కుటీర పరిశ్రమ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. బ్యాంకు రుణం రూ.1.50 లక్షల రుణం తీసుకున్నారు. రూ.85 వేలతో కాగితం ప్లేట్లు తయారు చేసే యంత్రం, ముడి సరకును కొనుగోలు చేసేందుకు రూ.1.20 లక్షలు ఖర్చు చేశారు. ఇంట్లోనే తయారు చేసిన పేపర్ ప్లేట్లను బేతంచెర్ల, సిమెంట్‌నగర్, తమ్మరాజుపల్లె, డోన్ తదితర ప్రాంతాలకు విక్రయిస్తున్నారు. ఖర్చులన్నీ పోనూ నెలకు రూ.20 వేలకుపైగా మిగులుతోందని, ఇది కుటుంబానికి ఆసరాగా నిలుస్తోందని మాబీ చెబుతున్నారు.

### రుణం సద్వినియోగం చేసుకున్నా - కాశమ్మ, అహోబిలం

ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం గ్రామానికి చెందిన కాశమ్మ 15 ఏళ్లుగా కూల్‌డ్రింక్, టీ, కూరగాయల దుకాణం నిర్వహిస్తున్నారు. తులసీ పొదుపు గ్రూప్‌లో సభ్యురాలిగా ఉన్న ఆమె మొదటి సారి రూ.50 వేలు తీసుకుని టీ దుకాణం ఏర్పాటు చేసుకున్నారు. దుకాణం బాగా జరగడంతో క్రమం తప్పకుండా పొదుపులో రుణాలు చెల్లిస్తుండటంతో రూ.2లక్షల వరకు తీసుకుంటున్నారు. కాలక్రమంలో కూల్‌డ్రింక్స్, కూరగాయలు విక్రయాలు చేస్తూ వ్యాపారం వృద్ధిలో తీసుకువచ్చారు. కుటుంబానికి ఆర్థిక అవసరాలు తీరుస్తూ ప్రగతి పథంలో నడుస్తున్నారు. 15 ఏళ్ల నుంచి పొదుపు సంఘంలో ఉన్నట్లు ఆమె తెలిపారు. బ్యాంకు ఇచ్చిన రుణంతోనే వ్యాపారం చేసుకుంటున్నానని చెప్పారు.

## విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పరిశీలన

విద్యార్థినితో మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

బాచేపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు, విద్యార్థులు సమయపాలన పాటించాలని డీఈవో జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లె, ఆర్.కృష్ణాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌ను పరిశీలించి వారి సామర్థ్యాలను పరీక్షించారు. పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువ ఉండకూడదని సూచించారు. పాఠశాలలోని ముస్తాబు కిట్లను ఉపయోగించుకొని విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ రఘురాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ ఉన్నతికి శాస్త్ర పరిశోధనలే కీలకం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: సమాజ ఉన్నతికి శాస్త్ర పరిశోధనలు కీలకమని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.మాణిక్యంశెట్టి పేర్కొన్నారు. శుక్రవారం కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తల పరిశోధనలే దేశానికి కీలకమన్నారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామనర్సప్ప, ఉపాధ్యాయులు చంద్రుడు, శ్రీనివాసులు, లోక్‌నాథ్‌రెడ్డి, నాగలక్ష్మీ, లక్ష్మీదేవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాణిక్యంశెట్టి

## న్యాయవాదులపై దాడులను అరికట్టాలి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఓబులేసు డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన న్యాయవాదులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ కోవెలకుంట్లలోని కోర్టు ఎదుట న్యాయవాదులు విధులను బహిష్కరించి శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాడులను నియంత్రించేందుకు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు తిరుపతయ్య, ప్రేమ్‌నాథ్, తిరుపాలు, నరసింహులు, సుధాకర్, రాజశేఖర్, రమేష్, చంద్రుడు, ఇంద్రకుమార్, నాగశేషు పాల్గొన్నారు.

కోవెలకుంట్లలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

## సంక్షిప్త సమాచారం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: హెచ్‌కొట్టాల గ్రామానికి చెందిన శ్రీనివాసులు ఐదేళ్లుగా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నాడని ప్రభుత్వం పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని స్ఫూర్తి దివ్యాంగుల సంస్థ అధ్యక్షులు మద్దిలేటి ప్రభుత్వాన్ని కోరారు.

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి దర్శించుకున్నారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి సుధాకర్ తెలిపారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో వీఏఏలు, ఏఈవోలు, ఎంపీఈవోలతో సమావేశమయ్యారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా శుక్రవారం చాగలమర్రి విద్యుత్తు ఉపకేంద్రాన్ని సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు జీవయ్య, ఉపాధ్యాయులు జీవీకే రెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: సామాజిక న్యాయం, ఆర్థిక న్యాయం సాధించడం కోసం ఐక్యంగా పోరాడాలని సీపీఐ మండల కార్యదర్శి మహేష్ పేర్కొన్నారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం సీపీఐ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

బనగానపల్లె గ్రామీణం, న్యూస్‌టుడే: నందవరం గ్రామానికి చెందిన శ్రీరాములు భజన సంఘం గురు, శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానంలోని ఆఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నట్లు సంఘం సభ్యులు తెలిపారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ఈ క్రాప్ నమోదు, ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం గడువు పెంచిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో సుధాకర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు.

అవుకు, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో ప్రశ్నపత్రాలు స్థానిక పోలీసు స్టేషన్‌లో భద్రపరిచినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాబు తెలిపారు. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

(c) eenadu

నేను కడుపున పడ్డ నాటి నుంచి నీ మాటల్లో నాపై ప్రేమ కనిపించలేదు. అమ్మవు కాబోతున్నావన్న.. సంతోషం నీ కడుపులో పెరుగుతున్న నేనెప్పుడూ అనుభవించలేదు. నవమాసాలు మోస్తున్నావు కదా.. బయట ప్రపంచంలోకి రాగానే నీ చేతులతో ఎత్తుకుని ముద్దాడతావని మురిసిపోయాను. నీ కౌగిట భద్రపరచుకుంటావని ఆశపడ్డాను.

నా ఆశలను తుంచేసి.. నన్ను చిదిమేసి ఇలా వ్యర్థాలలో పడేస్తావని ఊహించలేదమ్మా.. అమ్మ అనే పదానికి అర్థం చెబుతావనుకున్నా.. కానీ వ్యర్థమని తలచి విసిరేశావు.. ప్రాణం పోసిన చేతులతోనే ఊపిరి తీశావు.. ఇది న్యాయమేనా..

## ఎందుకమ్మా.. నాపై అంత కోపం..!

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: నవమాసాలు మోసి కన్న బిడ్డను చెత్తకుప్పలో పడేసింది ఓ మాతృమూర్తి. అమ్మతనానికి మాయని మచ్చలా నిలిచిన ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు గోదావరిష్ నగర్‌లో రహదారి పక్కన ఓ మగ శిశువు మృతదేహం వ్యర్థాల్లో పడి ఉంది. దీనిని తొలుత చూసిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు స్థానికుల దృష్టికి తీసుకెళ్లగా వారంతా అక్కడికి చేరుకొని పసికందు మృతదేహంపై వస్త్రాన్ని కప్పి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు చేరుకునేంత వరకు దాదాపు గంటకు పైగా శిశువు మృతదేహానికి కాపలా ఉన్నారు. పోలీసుల సమాచారంతో చేరుకున్న ఆరోగ్య సిబ్బంది పసికందు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ముక్కుపచ్చలారని పసిబిడ్డను ఇలా వ్యర్థాల నడుమ పడేయడానికి ఆ తల్లి మనసు ఎలా అంగీకరించిందో అని స్థానికులు ముక్కున వేలేసుకున్నారు. కొద్ది రోజుల కిందట స్థానిక మహిళ కళాశాల సమీపంలో ఇదే రీతిలో ఓ శిశువు మృతదేహం పడి ఉండడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## కబ్జాదారులపై కఠిన చర్యలు

రెవెన్యూ అధికారులతో అరవిందపాఢి చర్చలు

భువనేశ్వర్ అర్బన్, న్యూస్‌టుడే: పూరీ జగన్నాథుని భూములు, స్థలాలు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అరవిందపాఢి ఆదేశించారు. శ్రీక్షేత్ర పాలనాధికారిగా అదనపు బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఆయన గురువారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో పురుషోత్తముని సంపద అన్యాక్రాంతమై ఉన్న వివరాలు పరిశీలించారు. ఖుర్దా జిల్లాలో మోతుబరులు, రాజకీయ పలుకుబడి ఉన్నవారు స్థలాలు, భూములు కబ్జా చేశారు. వారి జాబితా రెవెన్యూశాఖ సిద్ధం చేసిన నేపథ్యంలో తక్షణ చర్యలు చేపట్టాలని ఖుర్దా జిల్లా పాలనాధికారి అమృత్ రుతురాజ్‌ను పాఢి ఆదేశించారు. పూరీ జిల్లాలోని పిపిలి, నిమపడ, బ్రహ్మగిరి సమితుల్లోని భూములు అన్యాక్రాంతమై ఉన్న నేపథ్యంలో పూరీ పాలనాధికారి దివ్యజ్యోతి పరిడ ఈ దిశగా దృష్టిసారించాలన్నారు.



## బ్రహ్మపుర రైల్వేస్టేషన్‌కు మహర్దశ

● ఆధునికీకరణకు రూ.93.19 కోట్లు మంజూరు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర రైల్వేస్టేషన్ ఆధునికీకరణకు తొలి విడత రూ.93.19 కోట్లు మంజూరయ్యాయి. తూర్పు కోస్తా రైల్వే జనరల్ మేనేజరు కార్యాలయం గురువారం రాత్రి ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. సిల్క్ సిటీగా ఖ్యాతిగాంచిన బ్రహ్మపుర గోపాలపూర్ సాగర తీరం, మా తరాతరిణి శక్తిపీఠానికి ప్రధాన కేంద్రం. ఈ స్టేషన్ మీదుగా ప్రతిరోజు 162 రైళ్లు రాకపోకలు సాగిస్తుండగా, గంజాం, కొంధమాల్, రాయగడ, కలహండి, బొలంగీర్ జిల్లాల ప్రయాణికులకు సేవలందిస్తోందని తెలిపారు. దక్షిణ ఒడిశా ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో బ్రహ్మపుర స్టేషన్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రకటనలో పేర్కొంది.

● స్టేషన్‌లో పీక్ సమయంలో సుమారు 5 వేల మంది ప్రయాణికులు సజావుగా రాకపోకలు సాగించేలా అభివృద్ధి. ● 12 మీటర్ల వెడల్పున్న కాలి పైవంతెన నిర్మాణం. ● క్విక్ వాటరింగ్ వ్యవస్థ ఏర్పాటు ● రైల్వే స్టేషన్ రెండో ప్రవేశ మార్గం (గూడ్స్‌షెడ్ రోడ్డు) వైపు కొత్తగా ప్రధాన స్టేషన్ భవనం నిర్మాణం ● ప్లాట్‌ఫాంల విస్తరణ ● స్టేషన్ ఆవరణలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని 13,100 చదరపు మీటర్ల విస్తీర్ణంలో పార్కింగ్ లేదా వాణిజ్యపరంగా అభివృద్ధి ● ప్రయాణికులు విశ్రాంతి తీసుకునేందుకు 500 మంది సామర్థ్యం కలిగిన వెయిటింగ్ హాలు నిర్మాణం ● ఎనిమిది టికెట్ కౌంటర్లు ● 16 లిఫ్టులు ● 5 ఎస్కలేటర్లు ● వీటితోపాటు రూఫ్‌టాప్‌లపై సౌరశక్తి పలకలు, వాననీరు సంరక్షణ, మురుగు నీరు తిరిగి వినియోగం, ఘన వ్యర్థాల నిర్వహణ, అగ్నిమాపక నియంత్రణ వ్యవస్థ వంటివి ఏర్పాటు చేయనున్నారు.

## 'పది' పరీక్షలకు 12 వేల మంది విద్యార్థులు గైర్హాజరు

భువనేశ్వర్, రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఈ ఏడాది(2026) పది పరీక్షలకు 12 వేల మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. దీనిపై విద్యాశాఖ మంత్రి నిత్యానంద గోండ్ శుక్రవారం భువనేశ్వర్‌లో విలేకరులతో మాట్లాడుతూ కారణాలు తెలుసుకుంటామన్నారు. మరోవైపు శాసనసభలో ఎమ్మెల్యే సనాతన బిజిలి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. ప్రాథమిక స్థాయిలో 2024-25లో డ్రాపౌట్లు 12.8 శాతం నుంచి 15 శాతానికి పెరిగినట్లు తెలిపారు. కేంద్ర విద్యా విధానం(ఎన్‌ఈపీ) అమలు చేసిన ప్రభుత్వం, డ్రాపౌట్లు నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నామని చెబుతున్నా, గణాంకాలు వైఫల్యానికి అద్దం పడుతున్నాయి.

● త్వరలో భువనేశ్వర్‌లో నేషనల్ స్కూలు ఆఫ్ డ్రామా కోర్సు ప్రవేశపెట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం ప్రత్యేక కళాశాల ప్రారంభించనుందని సాంస్కృతిక, ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్ శుక్రవారం ఎమ్మెల్యే టంకధర్ త్రిపాఠి అడిగిన ప్రశ్నకు లిఖిత సమాధానంగా చెప్పారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

గోపాలపూర్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో దక్షిణ, పశ్చిమ దిశలో శుక్రవారం అల్పపీడనం ఏర్పడినట్లు గోపాల్‌పూర్ వాతావరణ అధ్యయన శాఖ(ఐఎండీ) అధికారి ఉమాశంకర్ దాస్ 'న్యూస్‌టుడే'కు చెప్పారు. చేరువలో 3.1 కిలోమీటర్ల ఎత్తులో సముద్ర ఉపరితలంలో మరో ఆవర్తనం కొనసాగుతోందని తెలిపారు. అల్పపీడనం శ్రీలంక తీరానికి చేరువవుతుందన్న అంచనా ఉందన్నారు. ఒడిశాలో 23, 24 తేదీల్లో థండర్ స్టార్మ్(గాలివాన) ప్రభావం చూపే సూచనలున్నాయన్నారు. సోమవారం(23న) బాలేశ్వర్, భద్రక్, మయూర్‌భంజ్, కేంఝర్, జాజ్‌పూర్, కేంద్రపడ, కటక్, పూరీ, నువాపడ, ఖుర్దా, జగత్సింగ్‌పూర్, నవరంగపూర్, కొరాపుట్, కలహండి, మల్కాన్‌గిరి జిల్లాల్లో థండర్ స్టార్మ్ ప్రభావం ఉంటుందని చెప్పారు.

## హిజ్రాలకు ఓసీఎస్ రాసే అవకాశం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: హిజ్రాల ఓసీఎస్ (ఒడిశా సివిల్ సర్వీస్)పరీక్షలు రాసేలా ప్రభుత్వం నియమావళిలో శుక్రవారం సవరణలు చేసింది. సోనీ అనే హిజ్రా ఇటీవల రాష్ట్ర మానవహక్కుల కమిషన్‌కు లేఖ రాసింది. సివిల్స్ పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని కోరింది. వెంటనే స్పందించిన ఓహెచ్‌ఆర్‌సీ జీఏ, సామాజిక సంక్షేమ శాఖలకు ఆదేశించడంతో చర్యలు తీసుకుంది. వ

## విపక్షాల రచ్చ.. సాగని చర్చ

పోడియం వద్ద విపక్షాల ఆందోళన

– న్యూస్‌టుడే, భువనేశ్వర్

శాసనసభలో చర్చలకు విపక్షాలు అవకాశం ఇవ్వడం లేదు. శుక్రవారం సైతం రచ్చ చేయడంతో మూడో రోజు కూడా కార్యక్రమాలు వాయిదా పడ్డాయి. ప్రజాసమస్యలపై ప్రస్తావించాల్సిన అసెంబ్లీలో నిరసనల వల్ల సమయం వృథా అవుతోందని భాజపా ఎమ్మెల్యేలు అభిప్రాయ పడుతున్నారు.

★ మంగళవారం గవర్నరు కంభంపాటి హరిబాబు ప్రసంగంతో రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఆయన ప్రసంగాన్ని బహిష్కరించి వాకౌట్ చేసిన బిజద, కాంగ్రెస్ సభ్యులు నాలుగు రోజులుగా నిరసన తెలుపుతున్నారు. ప్రభుత్వం అన్నదాతలకు అన్యాయం చేస్తోందని, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి కృష్ణచంద్ర మహాపాత్ర్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్‌తో శాసనసభ సాగనివ్వడం లేదు. శుక్రవారం మరోసారి పోడియం వద్ద విపక్షాలు ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశాయి.

★ అన్నదాతల ఇబ్బందులకు సంబంధించి కూలంకషంగా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీనిపై విపక్షాలకు వాయిదా తీర్మానం ప్రవేశ పెట్టొచ్చని, సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం మోహన్ చరణ్ మాఝి గురువారం రాత్రి స్పష్టం చేశారు. సభాపతి సురమాపాఢికి తీర్మానం అందజేశారు. అయినప్పటికీ శాంతించడం లేదు.

★ రైతుల నుంచి 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, వారి ఖాతాలకు సొమ్ము జమ చేశామని భాజపా నాయకులు చెబుతుండగా, మండీల్లో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని, టోకెన్లు అందక అన్నదాతలు ధాన్యం బస్తాలతో జాగరం చేస్తున్నారని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

★ ఒకరోజు సభ కొలువుదీరేందుకు రూ.50 లక్షలు ఖర్చవుతోంది. అసెంబ్లీ కాలంలో గౌరవ సభ్యులందరికీ అదనపు అలవెన్సులున్నాయి. ఇదంతా ప్రజాధనం కాగా, తమ సమస్యలు సభలో ప్రస్తావిస్తారన్న జనం ఆశలు నీరుగారుస్తున్న ప్రజాప్రతినిధులు విలువలను హననం చేస్తున్నారని అంతా అంటున్నారు.

## కొత్త జిల్లాల ప్రతిపాదనకు ఆహ్వానం

సభలో మాట్లాడుతున్న మంత్రి పూజారి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 2026-27 ఆర్థిక సంవత్సరం నాటికి కొత్త జిల్లాల ఏర్పాటు ప్రతిపాదనలను సర్కారు ఆహ్వానించింది. శాసనసభ సమావేశాల సందర్భంగా గురువారం ఎదురైన ఓ ప్రశ్నకు రెవెన్యూ మంత్రి నిరంజన్ పూజారి బదులిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. కొత్త జిల్లాల ఏర్పాటు అంశమై వచ్చే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలించి తగు చర్యలు తీసుకోనుంది. దీనికి సంబంధించి వివిధ ప్రాంతాల నుంచి ఇంతవరకు 31 ప్రతిపాదనలు అందాయని పూజారి పేర్కొన్నారు. ఇవి ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయని, త్వరలో వీటిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుందన్నారు. అయితే కొత్త ప్రతిపాదనలు పంపించేందుకు నిర్దిష్టమైన సమయం, గడువువంటి వాటిపై సర్కారు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.

### ఆరు జిల్లాలతో ఒడిశా ఏర్పాటు

ఒడిశా రాష్ట్రం తొలిసారిగా ఆరు జిల్లాలతో 1936 ఏప్రిల్ 1న ఏర్పడింది. అప్పట్లో కటక్, పూరీ, బాలేశ్వర్, కొరాపుట్, సంబల్‌పూర్, గంజాం జిల్లాలు మాత్రమే ఉండేవి. తరువాత కాలక్రమేణ మరో ఏడు జిల్లాలను అదనంగా ఏర్పాటు చేయడంతో వీటి సంఖ్య 13కు చేరుకుంది. ఈ జాబితాలో కలహండి, బొలంగీర్, ఢెంకనాల్, కేంఝర్, మయూర్‌భంజ్, ఫుల్బాణీ, సుందర్‌గఢ్ ఉన్నాయి. 1992లో అప్పటి ముఖ్యమంత్రి బిజూపట్నాయక్ ఏకంగా 17 కొత్త జిల్లాల ఏర్పాటుకు పచ్చజెండా ఊపడంతో వీటి సంఖ్య 30కి చేరుకుంది. రాయగడతో పాటు మిగతా జిల్లాలకు అప్పట్లో పునాది పడ్డ విషయం తెలిసిందే.

## ఆబ్కారీ కార్యాలయంలో మంటలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర శివారున అంబపువాలో ఆబ్కారీ నిషా విభాగం కార్యాలయం ఆవరణలోని వాహనాలు శుక్రవారం సాయంత్రం మంటల్లో చిక్కుకున్నాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగి, దట్టంగా పొగ కమ్ముకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక కేంద్రం సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకొని మంటలు నియంత్రించారు. అప్పటికే ఇరవైకుపైగా కారులు, మినీ సరకు వాహనాలు దగ్ధమయ్యాయి. వీటిని గంజాయి, ఇతర కేసుల్లో అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

మంటల్లో దగ్ధమైన కార్లు, ఇతర వాహనాలు

## పూరీలో న్యాయవాదుల ఆందోళన

మాలతీపట్టపూర్ వద్ద న్యాయవాదుల రాస్తారోకో

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ న్యాయవాదులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. భువనేశ్వర్, పూరీ రహదారి మాలతీపట్టపూర్ వద్ద రాస్తారోకో చేశారు. రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి. నగరంలోని కోర్టులన్నీ పూరీకి 7 కిలోమీటర్ల దూరంలోని బాలుఖొండ ప్రాంతానికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పూరీ బార్ సంఘం రాస్తారోకో చేసింది. నిర్ణయం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి, న్యాయశాఖ మంత్రుల పేరిట పూరీ పాలనాధికారి దివ్యజ్యోతి పరిడాకు వినతి పత్రం అందజేసింది.

## సమగ్రాభివృద్ధికి సరైన పద్దు..!

**● రూ.3.10 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ● శాసనసభలో ప్రవేశపెట్టిన సీఎం మోహన్**

సభలో బడ్జెట్ వివరాలు వెల్లడిస్తున్న సీఎం మోహన్ మాఝి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: శాసనసభలో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఆర్థిక శాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 3.10 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారు. 2025-26 సంవత్సరంలో ఇది రూ. 2.90 కోట్లు కాగా, ఈ సారి 6.9 శాతం పెంచినట్లు తెలిపారు. వికసిత్ ఒడిశా-2036 ధ్యేయంగా సమగ్రాభివృద్ధికి అద్దం పట్టేలా కేటాయింపులు చేశామన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి, సామాజిక రంగాల సంక్షేమానికిది అద్దం పడుతుందన్నారు.

### ఇలా సమకూర్చుకుంటాం

రాష్ట్ర పన్నులు, కేంద్రం పన్నులు కార్యక్రమాలకు కేంద్రం కేటాయింపుల కింద రూ. 2,48,500 కోట్లు సమకూరుతుందని సీఎం తెలిపారు. మిగతా నిధులు కార్పొరేట్, మార్కెట్ వర్గాల ద్వారా సేకరిస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు బడ్జెట్‌లో ప్రాధాన్యతిచ్చామన్నారు. సాయంత్రం లోక్‌భవన్‌కు వెళ్లిన సీఎం గవర్నరు కంభంపాటి హరిబాబును కలిశారు. బడ్జెట్ పద్దుల ప్రతులు ఆయనకు సమర్పించారు, తర్వాత అసెంబ్లీకి చేరుకున్నారు. కేటాయింపుల వివరాలు సభలో ప్రకటించారు.

### కీలకమైన అంశాలు

● ప్రపంచ పుణ్యక్షేత్రం పూరీ వరల్డ్ టూరిజం కేంద్రం కానుంది. జగన్నాథ సన్నిధికి రూ. 1000 కోట్లతో సౌకర్యాలు కల్పిస్తారు. ● బ్రహ్మపుర, సంబల్‌పూర్ వర్సిటీలు ప్రపంచ స్థాయి క్యాంపస్‌లుగా మారుతాయి. ● కేంద్రపడ, జగత్సింగ్‌పూర్, భద్రక్, ఝార్సుగుడల్లో విశ్వవిద్యాలయాలు ఏర్పాటు. ● గజపతి, మల్కాన్‌గిరి, రాయగడ జిల్లాల్లో ఆయుర్వేద వైద్య కళాశాలలు ప్రారంభిస్తారు. ● పరదీప్, బొలంగీర్‌లలో ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటవుతాయి. ● చిలికా పునుద్ధరణ ● కటక్ ఎస్సీబీ వైద్య కళాశాలను రూ. వెయ్యి కోట్ల వ్యయంతో ప్రపంచస్థాయి సౌకర్యాలు ● పూరీలో క్రూజ్ టెర్మినల్ ఏర్పాటవుతుంది. ● గోపాల్‌పూర్, బ్రహ్మపుర, ఛత్రపురం పట్టణాలు ఆర్థిక కారిడార్‌గా మారనుంది.

● బరగఢ్, సంబల్‌పూర్, ఝార్సుగుడలు ఆర్థిక కారిడార్‌లుగా ఏర్పడతాయి. ● జయపురం, కొరాపుట్, సునాబెడలు మూడో ఆర్థిక కారిడార్‌గా అవతరించనుంది. ● పూరీ, పరదీప్, కటక్, భువనేశ్వర్‌లు ఈస్ట్‌కోస్ట్ ఎకానమిక్ కారిడార్‌గా ఏర్పాటవుతాయి.

### అంకెల గారడీ

● రాష్ట్ర బడ్జెట్ తీసికట్టుగా ఉందని, అంకెల గారడీ మినహా ఏమీ లేదని మాజీ ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ వ్యాఖ్యానించారు. రాష్ట్రాభివృద్ధికిది అద్దం పట్టేలే లేదని, డబుల్ ఇంజిన్ పాలనగా చెప్పుకొంటున్న భాజపా పెద్దలు దూరదృష్టి కనబరచలేదన్నారు. కాంగ్రెస్ సభాపక్షం నేత రామచంద్ర కదం మాట్లాడుతూ డబుల్ ఇంజిన్ బడ్జెట్ మేడి పండు చందంగా ఉందని ఎద్దేవా చేశారు.

## అండగా ఉంటాం.. అభివృద్ధికి సహకరించండి!

మాట్లాడుతున్న బ్రహ్మపుర ఎమ్మెల్యే అనిల్ కుమార్. చిత్రంలో సబ్‌కలెక్టరు అవినాష్ కుమార్, విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర అభివృద్ధిలో భాగంగా నగరవాసుల్ని దీర్ఘకాలంగా వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య శాశ్వత పరిష్కారానికి గేటుబజారు కూడలిలో రహదారి విస్తరణ, పైవంతెన నిర్మాణాలకు అంతా సహకరించాలని బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్ అన్నారు. ఒడిశా బ్రిడ్జ్, కన్‌స్ట్రక్షన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓబీసీసీ) ఆధ్వర్యంలో గేటుబజారు కూడలిలో పైవంతెన నిర్మాణాలకు ప్రైవేటు స్థలాల సేకరణ నేపథ్యంలో శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. స్థానిక గేటుబజారు కూడలిలోని కుఠారి మందిరం ప్రాంగణంలో నిర్వహించిన ఇందులో ఎమ్మెల్యే అనిల్, బ్రహ్మపుర సబ్‌కలెక్టరు అవినాష్ కుమార్ తదితరులు పాల్గొని స్థల సేకరణ, నష్ట పరిహారం ఇతర అంశాలపై మాట్లాడారు.

## వసతులు మృగ్యం.. జీవనం భారం

రాయగడలో అభివృద్ధికి నోచుకోని ఆదిమ గిరిజన తెగ

పక్కా ఇళ్లు లేని ఓ డొంగిరియా గ్రామం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఆదిమ గిరిజన తెగకు చెందిన డొంగిరియా ప్రజలకు మౌలిక వసతులు కరవవుతుండటం వారి జీవితాలకు శాపంగా మారుతున్నాయి. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోక బతుకులు భారంగా తయారవుతున్నాయి. రాయగడ జిల్లాలోని నియమగిరిపై నివసిస్తున్న వీరికి తాగునీరు, రహదారులు, పక్కా ఇల్లు, వైద్యం తదితర సదుపాయాలు దూరమవుతున్నాయి. చివరకు విసుగు చెందిన డొంగిరియాలు కొండలు దిగివచ్చి కలెక్టర్‌కు తమ గోడు విన్నవించుకోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. బుధవారం రాయగడ చేరుకున్న నియమగిరి సురక్ష సమితి సభ్యులు కలెక్టర్ అశుతోష్ కులకర్ణిని కలిసి వినతిపత్రాన్ని అందజేసిన విషయం తెలిసిందే. డొంగిరియా ప్రజలకు మౌలిక వసతుల లేమిపై జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్‌ఆర్‌సీ) కొద్ది నెలల కిందట ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని పలువురు ప్రస్తావిస్తున్నారు.

### ఆదాయం అంతంతమాత్రమే

జిల్లాలోని మునిగుడ, బిసంకటక్, కె.సింగ్‌పూర్ సమితుల పరిధిలో నివసిస్తున్న డొంగిరియాల ఆదారం అంతంతమాత్రంగానే ఉంది. వీరిలో ఎక్కువ మంది సీతాఫలాలు, అనాస, కొండచీపుర్లు, పనస, అడ్డాకులు వంటి సీజనల్ అటవీ ఉత్పత్తుల పైనే ఆధారపడుతుండటం గమనార్హం. ఇప్పటికీ వీరిలో 4 శాతానికి పైగా కుటుంబాల నెలవారీ సగటు ఆదాయం రూ. 1000 కంటే తక్కువగా ఉండడం గమనార్హం. మరో 87 శాతం మంది ఆదాయం రూ. వెయ్యి నుంచి రూ. 5 వేలు ఉండగా, రూ. 5 వేలు నుంచి రూ. 10 వేల ఆదాయం పొందుతున్న కుటుంబాలు 7 శాతానికి పైగా ఉన్నట్లు ఓ సర్వే వెల్లడించింది. కేవలం ఒక శాతం మాత్రమే రూ.10 వేలు, అంతకంటే ఎక్కువ ఆదాయం కలిగి ఉన్నట్లు సర్వే బహిర్గతం చేసింది.

### ఇదీ పరిస్థితి

పైమూడు సమితుల పరిధిలో 99 గ్రామాల్లో 10 వేల మందికి పైగా డొంగిరియా ప్రజలు నివసిస్తున్నట్లు దస్త్రాలు చెబుతున్నాయి. వీటిలో చాలా గ్రామాలు అభివృద్ధికి నోచుకోక కొట్టుమిట్టాడుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. లఖపొదర్, పతంగపొదర్, డంగమతి, గుమ, లంబా తదితర గ్రామాల్లో అభివృద్ధి పథకాలు దరి చేరడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రేషన్ బియ్యం కోసం 15 కి.మీ. దూరంలో ఉన్న పర్షాలి పంచాయతీకి కాలినడకన వెళ్లాల్సి వస్తోందని లఖపొదరొ గ్రామస్థులు వాపోతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 8 దశాబ్దాలు కావస్తున్నా ఇప్పటికీ చాలా డొంగిరియా గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

## రూ. 1.5 కోట్ల గంజాయి పట్టివేత

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు సిద్ధం చేస్తున్న 1,500 కిలోలకు పైగా గంజాయిని అనుగుల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్డీపీవో రమాకాంత్ మహాలిక్ ఈ వివరాలను వెల్లడిస్తూ కొంధమాల్ నుంచి గంజాయిని సేకరించినట్లు చెప్పారు. నిషా పారిశ్రామిక పోలీసు స్టేషన్ పరిధిలో ఓ ట్రక్కును పోలీసులు తనిఖీ చేయగా అందులో 63 బస్తాలతో గంజాయిని గుర్తించారు. 1,573 కిలోలు ఉన్న దీని విలువ రూ. 1.5 కోట్లు మేర ఉంటుందన్నారు. దీనిని బిహార్, ఝార్ఖండ్ రాష్ట్రాలకు రవాణా చేసేందుకు నిందితులు ప్రణాళికలు రచించినట్లు వెల్లడించారు. దీనికి సంబంధించి ఒకరిని అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నామని, దీని వెనక ప్రధాన సూత్రదారి, ఇతర నిందితులు ఎవరన్నది తేలుస్తామన్నారు.

స్వాధీనం చేసుకున్న గంజాయి బస్తాలు

## లిఫ్ట్ అడిగిన మహిళపై అత్యాచారం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తిని లిఫ్ట్ అడిగిన ఓ మహిళపై నిందితుడు అత్యాచారానికి పాల్పడిన ఘటన జగత్సింగ్‌పూర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు జగత్సింగ్‌పూర్ స్టేషన్ పరిధి బ్రహ్మపుర మహిర ప్రాంతానికి చెందిన విజయ్‌కుమార్ స్వయిని నిందితుడిగా గుర్తించారు. ఇదే ప్రాంతానికి చెందిన ఓ మహిళ మార్కెట్‌కు బయలుదేరుతూ, విజయ్‌ను లిఫ్ట్ అడిగింది. దీంతో ఆమెను వేరే మార్గంలో నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం బాధిత మహిళ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకుని నిందితుడు పరారవడంతో గాలించి గురువారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. విజయ్ ఇంటి నుంచి కొన్ని దుస్తులు, ఇతర సామగ్రిని తీసుకొని జిల్లా వదిలి వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తుండగా బొడొబజారు బస్టాండులో అరెస్టు చేశారు. ఘటనాస్థలానికి సైంటిఫిక్ బృందం చేరుకొని ఆధారాలు సేకరించింది.

## జైలు సూపరింటెండెంట్ సస్పెన్షన్

సంతోషిణి దాస్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: బొలంగీర్ జిల్లా కంటాంబంజి ఉప కారాగారం(సబ్ జైలు) సూపరింటెండెంట్ సంతోషిణి దాస్‌పై సస్పెండ్ వేటు పడింది. విధుల్లో నిర్లక్ష్యం వహించిన కారణంగా ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు ఒడిశా జైళ్లశాఖ డైరక్టరేట్ నోటిఫికేషన్ జారీ చేసింది. సస్పెన్షన్ కొనసాగేంత వరకు ఆమె సంబల్‌పూర్ సర్కిల్ జైలు సీనియర్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఉంటారని అందులో పేర్కొంది. ఉన్నతాధికారుల అనుమతి తీసుకోకుండా సంతోషిణి హెడ్‌క్వార్టర్స్ విడిచి ఎక్కడికీ వెళ్లరాదని స్పష్టం చేసింది.

## విజిలెన్స్ వలలో అటవీ అధికారి

భగవత్ భూషణ్ బెహర

భువనేశ్వర్ అర్బన్, న్యూస్‌టుడే: కలహండి జిల్లా భవానీపాట్నా అటవీ రేంజ్ ఫారెస్టర్ భగవత్ భూషణ్ బెహర శుక్రవారం విజిలెన్స్ వలకు చిక్కారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు అభియోగం రావడంతో భవానీపాట్నా, జునాగఢ్, దెలుండి ప్రాంతాల్లోని బెహర ఆస్తులపై అధికారుల సోదాలు జరుగుతున్నాయి. ప్రాథమిక వివరాల మేరకు ఆయా చోట్ల విలాసవంతమైన భవనం, 9 ప్లాట్లు, కోత యంత్రాలు, 4 ట్రాక్టర్లు, బొలెరో, ద్విచక్రవాహనం, 210 గ్రాముల పసిడి, ఇతర ఆభరణాలు కనుగొన్నారు. సోదాలు కొనసాగుతున్నాయి.

## స్కీయింగ్ పోటీలకు రంజిత

రంజిత బెహరా

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: జమ్ము కశ్మీర్‌లోని గుల్‌మార్గ్ స్కై రీసార్ట్ వద్ద ఈ నెల 23 నుంచి 26వరకు జరగనున్న ఆరో ఖేలో ఇండియా శీతల క్రీడా పోటీలు-2026కు రాష్ట్ర మహిళా అథ్లెట్ రంజిత బెహరా సిద్ధమయ్యారు. నాలుగు రోజులు నిర్వహించనున్న ఇందులో అల్పైన్ స్కీయింగ్ అంశంలో రవుర్కెలాకు చెందిన ఆమె పోటీపడనున్నట్లు రాష్ట్ర క్రీడా శాఖ 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది.

(c) eenadu

## ప్రాజెక్టుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

ఇంజినీర్లు, అధికారులతో మాట్లాడుతున్న శోభాశర్మ

భువనేశ్వర్ అర్బన్, న్యూస్‌టుడే: నిర్మాణంలో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టుల పనులు త్వరగా పూర్తిచేయాలని జలవనరుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శోభశర్మ పేర్కొన్నారు. గురువారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో లోయర్ సుక్తేల్, పార్వతగిరి, ఐంధాతరి, తేల్ తదితర భారీ నీటిపారుదల ప్రాజెక్టుల పనుల పురోగతికి సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. నవంబరు లోగా ఈ పనులు పూర్తిచేయాలని సీఎం మోహన్ చరణ్ మాఝి ఆదేశించిన విషయాన్ని అధికారులు దృష్టిసారించాలని శర్మ కోరారు.

## నేపాల్‌పై భారత్ గెలుపు

బ్రహ్మపుర (క్రీడలు), న్యూస్‌టుడే: కటక్‌లోని బారాబటి స్టేడియంలో కొనసాగుతున్న ఏషియన్ టీ20 ఆసియా కప్ క్రికెట్ టోర్నీలో రెండో మ్యాచ్ భారత్ జట్టు పది వికెట్ల తేడాతో గెలుపొందింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌ను ఎంచుకున్న నేపాల్ జట్టు 17.4 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 57 పరుగులు చేసింది.

భారత్ జట్టు క్రీడాకారులు, కోచ్‌లు

భారత్ జట్టు 5.2 ఓవర్లలో ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా 59 పరుగులు చేసి విజయం సాధించింది. జగర్ రక్షర్ అయిదు వికెట్లు తీసుకుని 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' బహుమతిని అందుకున్నారు.

## బాల్య వివాహరహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లాను బాల్య వివాహరహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని న్యాయ సేవల అధికార కార్యదర్శి బిమల్ రౌల్ అన్నారు. శుక్రవారం గుసాని సమితి బిరికోట పంచాయతీ కార్యాలయంలో వలస కార్మికుల సమస్యలు, బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది రాజేష్‌కుమార్ మిశ్ర, అదనపు కార్మిక శాఖ అధికారి మదన్‌మోహన్ బుదు, సర్పంచి సిన్ని విమలవతి తదితరులు పాల్గొన్నారు. కార్యదర్శి రౌల్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం ద్వారా మహిళలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, వివాహాలు చేయడం ద్వారా జరిగే నష్టాలను వాటి విషయాలను వివరించారు.

మాట్లాడుతున్న అధికారి కార్యదర్శి బిమల్ రౌల్

## రైల్వే అధికారుల మానవత్వం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ డివిజన్‌లో రైల్వే పోలీసులు రెండు వేర్వేరు ఘటనల్లో తమ మానవతా దృక్పథాన్ని చాటిచెప్పారు. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. హౌరా-హటియా ఇస్పాత్ ఎక్స్‌ప్రెస్ రైల్లో మూడేళ్ల చిన్నారి ఒంటరిగా కనిపించడంతో సంత్రాగచి స్టేషన్‌లో దింపి, ఆహారం అందించి చైల్డ్ లైన్‌కు తరలించారు. కాశీ రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పదంగా ఓ మూగ, చెవిటి యువకుడ్ని ప్రశ్నించగా ఆయన ఒడిశాలోని ఝార్సుగుడకు చెందినవాడని తెలిసి వాళ్ల ఇంటికి సమాచారం అందించారు. ఈ ఘటనలు రైల్వే పోలీసుల సేవాభావాన్ని తెలియజేస్తున్నాయి.

చిన్నారితో రైల్వే అధికారులు

## సైబర్ నేరాల్లో అప్రమత్తంగా ఉండండి

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: సైబర్ నేరాల వలలో చిక్కుకోవద్దని ఎస్పీ జేకే పండా ప్రజలను సూచించారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ బ్యాంకుల్లో నకిలీ ఖాతాలు తెరిచి సైబర్ ద్వారా మోసపూరిత డబ్బు లావాదేవీలు జరుగుతున్నాయని, గజపతి పోలీసులకు సమాచారం అందిందని అందరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని పర్లాఖెముండి, గారబంద, కాశీనగర్, మోహానా ప్రాంతాల్లోని పలు బ్యాంకుల్లో సుమారు 49 ఖాతాలను తెరిచారని, వాటికి సంబంధించి 11 మందిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇలా తప్పుడు ఖాతాలు తెరిచిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ జేకే పండా

## కొరాపుట్ పనసకు మంచి గిరాకీ

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లాలో అధిక శాతం గిరిజనులు అటవీ ఉత్పత్తుల సేకరణపై ఆధారపడి ఉన్నారు. ప్రస్తుతం చిన్న చిన్న పనస కాయలు అందరి దృష్టి ఆకర్షిస్తున్నాయి. కొరాపుట్ జిల్లాలో పనసకు ఆంధ్రా, పశ్చిమ బెంగాల్‌లో మంచి గిరాకీ ఉంది. దీంతో ఎగుమతులు మొదలయ్యాయి. గిరిజనులు కిలో పనస కాయలను రూ.35కు ప్రస్తుతం ఎగుమతి చేస్తున్నట్లు కొరాపుట్ రైతుల అసోసియేషన్ అధ్యక్షుడు శరత్ కుమార్ పట్నాయక్ తెలిపారు.

ఎగుమతికి సిద్ధమవుతున్న పనసకాయలు

## కార్యాలయంలో ఉద్యోగి ఆత్మహత్య

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా నందపూర్ సమితి బిలపుట్ పంచాయతీ జబాగుడ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఓ ఉద్యోగి శివనాయక్(40) ఆత్మహత్య చేసుకున్నారు. పరీక్షల అనంతరం లమతాపుట్ సమితి మాచ్‌కుండ్ పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఐఐసీ కులమణి తెలిపారు. గత కొన్ని రోజులుగా కుటుంబంలో కలహాల కారణంగా, ఐదు రోజులుగా ఇంటికి వెళ్లకుండా, పాఠశాలలోనే ఉంటున్నాడని తెలిపారు. శుక్రవారం ఉదయం తలుపు తెరిచి వేలాడుతూ కనిపించడాన్ని ప్రధానోపాధ్యాయుడు రమేష్‌చంద్ర తెలిపారు.

## యువకుడి అనుమానాస్పద మృతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్ పుభాపుట్ ప్రాంతంలోని ఒక ఇంట్లో శుక్రవారం బుబునా ప్రధాన్(32) అనే యువకుడి అనుమానాస్పద మృతి చర్చనీయాంశమైంది. బుబునా 6 నెలలుగా ఒక యువతిని కలిసి ఉంటున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం అతడు మృతదేహంగా కనిపించడంతో సదరు యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పుభాపుట్ ఇంటి నుంచి యువకుడి మృతదేహం స్వాధీనం చేసుకుని ఎయిర్‌ఫీల్డ్ థానా పోలీసులు పోస్టుమార్టంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బాణసంచా పేలుడు ఘటనలో ముగ్గురి మృత్యువాత

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్ జిల్లాలోని మహంగా గ్రామంలో గురువారం రాత్రి గోవిందనాయక్ అనే వ్యక్తి ఇంట్లో బాణసంచా ప్రమాదంలో ప్రభాతి నాయక్, కన్ని నాయక్, మోహపాత్ర బాలిక తీవ్రంగా గాయపడ్డారు. కటక్ పెద్దాసుపత్రికి వీరిని తరలించగా చికిత్స పొందుతూ.. మృతి చెందారు. గోవింద నాయక్ అనుమతి లేకుండా స్వగృహంలో బాణసంచా తయారు చేస్తున్నారు. వాటి నిల్వలు ఉండటంతో పేలుడు జరిగినట్లు పోలీసులు తెలిపారు. జగత్‌పూర్ ఠాణా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కలకలం రేపిన మృతదేహం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కేంద్రం ఛత్రపురం పోలీసు స్టేషన్ పరిధిలోని రికాపల్లి రైల్వే గేటు సమీపంలో ఓ దుకాణం వెనక శుక్రవారం ఉదయం ఓ యువకుడి మృతదేహం కలకలం రేపింది. మృతుడు ఛత్రపురం ఠాణా పరిధిలోని అరుగుణి గ్రామానికి చెందిన ఆర్. రాజారావుగా గుర్తించారు. దుండగులు గురువారం రాత్రి దాడి చేసి హత మార్చి, అక్కడ పడేసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని శవ పరీక్షకు తరలించిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## విద్యుదాఘాతంతో యువకుడి దుర్మరణం

జయపురం, న్యూస్‌టుడే: విద్యుదాఘాతానికి గురై కొరాపుట్ జిల్లా పొట్టంగి ఠాణా పరిధిలో దేవ్‌పొట్టంగి గ్రామంలో యువకుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కాశీపతి ఖరా అతడి కుమారుడు జగదీష్(26) శుక్రవారం ఉదయం పొలంలో నీళ్లు కొట్టేందుకు వెళుతుండగా, తెగిపడి ఉన్న విద్యుత్ తీగలు తగిలి జగదీష్ మృతి చెందాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారు. తీగలు పడి ఉండటానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## మారణాయుధాల స్వాధీనం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మయూర్‌భంజ్ జిల్లాలోని సిమిలిపాల్ అటవీ ప్రాంతంలో విలువైన సామగ్రి చోరీ జరిగింది. ఆయా చోట్ల ఏర్పాటు చేసిన కెమెరాలు వీరిని పట్టించాయి. 39 మంది నిందితుల్ని శుక్రవారం అదుపులోకి తీసుకుని మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

## అగ్నికి ఆహుతైన ధాన్యం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అగ్నికి ఆహుతైన ఘటన గజపతి జిల్లా గుసాని సమితి సరియాపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బి.బాబూరావు, బి.భాస్కరరావులకు చెందిన సుమారు 30 బస్తాల ధాన్యం ఇంటి పెరడులోని కల్లంలో ఉంచారని, అకస్మాత్తుగా ప్రమాదం జరగడంతో ధాన్యం బస్తాలతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న గడ్డి కుప్పలు దగ్ధమయ్యాయని తెలిపారు. స్థానికులు మంటలను అదుపు చేశారన్నారు. నష్టపరిహారం అందజేయాలని రైతులు జిల్లా యంత్రాంగాన్ని కోరుతున్నారు.

## పోలీసుల అదుపులో నిందితులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ డివిజన్‌లోని పంచకుర రైల్వేస్టేషన్‌లో ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు వాళ్లని వెంబడించి రైల్వేస్టేషన్‌కు రెండు కిలోమీటర్ల దూరంలో పట్టుకున్నారు. వారిని సోదా చేయగా 25 గ్రాముల బంగారం, 221 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.4,950 నగదు లభించాయి. మొత్తం విలువ రూ.4,15,000 లుగా నిర్ధారించారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, విచారించగా పంచకుర జంక్షన్ వద్ద ఉన్న ఒకరి ఇంట్లో దొంగతనం చేశామని తెలిపారు.

## 39 మంది వేటగాళ్ల లొంగుబాటు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: మయూర్‌భంజ్‌లోని సిమిలిపాల్ అటవీ అధికారుల ఎదుట 39 మంది వేటగాళ్లు లొంగిపోయారు. అటవీశాఖ వర్గాల సమాచారం మేరకు సిమిలిపాల్‌లో అమర్చిన ఏఐ కెమెరాలు వేటగాళ్లను పట్టిస్తున్న నేపథ్యంలో చాలామంది లొంగుబాటు వైపు ఆసక్తి చూపుతున్నారు. గురువారం రాత్రి అంబికాదేయిపూర్, మొహాలిసాహి, లుకుయిద, మటక్‌మట్ల, జితుసాహి, ఖలాడి, లంగడి గ్రామాలకు చెందిన 39 మంది లొంగిపోయారు. దీంతో వీరి వద్ద ఉన్న 9 నాటు తుపాకులు, 20కి పైగా విల్లులు, గన్‌ఫౌడర్ తదితర వేట సామగ్రిని అప్పగించారు.

లొంగిపోయిన వేటగాళ్లు, చిత్రంలో అప్పగించిన తుపాకులు

## మద్యం రవాణా కేసులో ఇద్దరి అరెస్టు

జయపురం, న్యూస్‌టుడే: అక్రమంగా మద్యం రవాణా చేస్తుండగా జయపురం అబ్కారీ అధికారులు ఇద్దరిని అరెస్టు చేశారు. నిందితులు బొయిపరిగుడ సమితి గోడగూడ గ్రామానికి చెందిన గోవిందగాడ్, డెంగగూద గ్రామానికి చెందిన గోవర్ధం బిశోయిగా గుర్తించారు. ఓఐసీ శుభ్రత్‌కేసరి హిరన్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి జయనగర్-బొయిపరిగుడ రహదారిపై తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పదంగా ఇద్దరు రెండు నంబర్ లేని వాహనాలపై మద్యం రవాణా చేస్తూ అధికారులకు చిక్కారు. వారి దగ్గర నుంచి మద్యం, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

## పెళ్లిబంధంతో ఒక్కటైన 15 జంటలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక 'కన్య చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో 'సఖి' స్వచ్ఛంద సంస్థ సహకారంతో శుక్రవారం సామూహిక వివాహాలు జరిగాయి. స్థానిక గిరిరోడ్డులోని గీతా భవన్ ఆవరణలో శాస్త్రోక్తంగా నిర్వహించిన వేడుకలో 15 పేద జంటలు పెళ్లి బంధంతో ఒక్కటయ్యాయి. ట్రస్టు అధ్యక్షురాలు రంజనా మిశ్ర, సఖి అధ్యక్షురాలు స్వీటీ సాహులు మొత్తం వేడుకల్ని పర్యవేక్షించారు. నూతన వధూవరులకు నిర్వాహకులు సారె సామగ్రి అందజేశారు. మధ్యాహ్నం విందు భోజనాలు జరిగాయి. బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్, బీఈఎంసీ మేయరు సంఘమిత్ర దొలాయి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రమేష్ చంద్ర చ్యవుపట్నాయక్ అతిథులుగా హాజరయ్యారు.

వివాహ వేడుకలో నవ వధూవరులు

## విద్యుత్తు స్తంభాలపై మంటలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక టౌన్ థానా నుంచి ఎస్ఎస్‌వీటీ సినిమా హాలు వరకు నాలుగు విద్యుత్తు స్తంభాలపై నుంచి గురువారం రాత్రి హఠాత్తుగా మంటలు చెలరేగాయి. ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది స్థలానికి చేరుకుని మంటలు నియంత్రించారు. విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఉంటాయని అగ్నిమాపక అధికారులు అనుమానిస్తున్నారు.

మంటల్లో కాలుతున్న తీగలు

## గిరిసీమల్లో అక్షర జ్యోతి నింపుదాం

కొరాపుట్, న్యూస్‌టుడే: గిరిసీమల్లో అక్షర జ్యోతిని నింపడమే లక్ష్యమని జిల్లా కేంద్రంలోని ఇగ్నో(ఇందిరా గాంధీ ఓపెన్ యూనివర్సిటీ) ప్రాంతీయ డైరెక్టర్ లతికా మిశ్ర అన్నారు. దీన్ని అనుసరించి కొత్త కోర్సులను ప్రవేశ పెడుతున్నట్లు శుక్రవారం ఒక సమావేశంలో తెలిపారు. మారుమూల గ్రామాల్లో ఆర్థిక ఇబ్బందులు, అందుబాటులో ప్రభుత్వ కళాశాలలు లేకపోవడం వంటి సమస్యలతో ఎందరో యువత చదువుకు దూరం అవుతున్నారని అటువంటి వారికి ఇగ్నో అండగా నిలుస్తోందని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న లతికామిశ్ర

## ఘనంగా కల్యాణోత్సవం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ చత్తీస్‌పాడా శ్రీ ప్రసన్న కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాత్రి భవాని చంద్రమౌళీశ్వర స్వామి వారి కల్యాణోత్సవం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పూజలు నిర్వహిస్తున్న పురోహితులు

## డంపింగ్ గ్రౌండ్‌లో రీసైక్లింగ్ వ్యవస్థ

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: మిడ్నాపూర్ పట్టణ ధర్మా ప్రాంతంలో ఉన్న డంపింగ్ గ్రౌండ్‌లో చెత్త వల్ల దుర్గంధం చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపిస్తోంది. దీంతో ఇటీవల పట్టణ వాసులు భారీ నిరసన ప్రదర్శన జరిపారు. ఈ విషయంపై పురపాలక సంఘ అధ్యక్షుడు సోమన్‌ఖాన్ వార్డ్ కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రూ.12 కోట్ల వ్యయంతో ఆ ప్రాంతంలో రీసైక్లింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి బోర్డులో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## భువనేశ్వర్‌లో గుత్తేదారుల ఆందోళన

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాజధాని భువనేశ్వర్‌లో గుత్తేదారులు(కాంట్రాక్టర్లు) శుక్రవారం ఆందోళన చేపట్టారు. ర్యాలీగా వారంతా అసెంబ్లీ వైపునకు వస్తుండగా పోలీసులు నిలువరించారు. ప్రభుత్వం రాష్ట్రేతర ప్రాంతాలకు చెందిన కాంట్రాక్టర్లకు ప్రాధాన్యతిచ్చి ఒడిశాకు చెందిన వారిని ఉపేక్షిస్తోందని, టెండర్ల ప్రక్రియలో విశ్వసనీయత ఉండటం లేదని రాష్ట్ర కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షుడు అనిల్‌కుమార మహరణ విలేకరులకు తెలిపారు. ఆందోళనలో అన్ని జిల్లాల గుత్తేదారులు పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలు వీడండి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: మూఢ నమ్మకాలు సమాజానికి చీడ పురుగులు వంటివని, వాటిని పారదోలాలని ఏఎస్పీ గోసనాల్ బరాల్ అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ భవనంలో శుక్రవారం జరిగిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న బరాల్, తదితరులు

## గిడ్డంగులపై అధికారుల దాడులు

దాడిలో పాల్గొన్న అధికారులు

జయపురం, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా రాయ్‌ఘర్ సమితి ఘటియాపరా గ్రామంలో గోవిందసాహు గిడ్డంగిపై అధికారులు గురువారం రాత్రి దాడులు నిర్వహించారు. అక్రమంగా భద్రపర్చిన 1,786 ధాన్యం బస్తాలు, 812 ఎరువుల బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. పాలనాధికారి ఆదేశాలు మేరకు జిల్లా సరఫరా అధికారులు దాడులు నిర్వహించినట్లు సమితి వ్యవసాయ శాఖాధికారి గీతాంజలి బరిదా తెలిపారు.

## పాఠశాలకు తాళం వేసిన గ్రామస్థులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: సరైన సమయంలో ఉపాధ్యాయులు పాఠశాలకు రావడం లేదని గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ శుక్రవారం పాఠశాలకు తాళం వేసి ఆందోళన చేసిన ఘటన నవరంగపూర్ జిల్లా ఉమర్‌కోట్ సమితి కొపెనా పంచాయతీ తారాగావ్ గ్రామంలో జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక పాఠశాలలో 1-8 తరగతులకు గాను 135 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆరుగురు ఉపాధ్యాయుల్లో ఇద్దరు సెలవులో ఉండగా, ఒకరు ప్రభుత్వ పనుల్లో ఉన్నారు. మిగిలిన ముగ్గురు ఉపాధ్యాయులు సరైన సమయానికి రావడం లేదని విసుగుచెందారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో ఈ దిశగా ఆందోళన చేశామని గ్రామస్థులు తెలిపారు.

పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న స్థానికులు

## ఆనకట్ట నిర్మాణానికి శంకుస్థాపన

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఖుర్దా జిల్లా చిలికా నియోజకవర్గంలోని రాజేంద్రపూర్ గ్రామం కుశభద్ర నది వద్ద ఆనకట్ట నిర్మాణం పనులకు న్యాయ, ప్రజాపనుల శాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ గురువారం రాత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిర్మాణం ద్వారా 20 వేల హెక్టార్ల పంట పొలాలకు సేద్యం సౌకర్యం కలుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పాలనాధికారి అమృత్ రుతురాజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మే 16 వరకు దిఘా ఈఎంయూ స్పెషల్

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: తూర్పు మిడ్నాపూర్ జిల్లా ప్రముఖ పర్యాటక ప్రాంతం దిఘా ప్రదేశంలో ప్రయాణికుల రద్దీని ఉద్దేశించి రైల్వేశాఖ ఈ రైలు గడువు పొడిగించింది. పంచుకురా-దిఘా-పంచుకురా, ఈఎంయూ స్పెషల్ 2026, మే 16వ తేదీ వరకు నడుస్తుందని రైల్వే ప్రకటించింది. ఈ ప్రకటనకు పలువురు తమ హర్షం వ్యక్తం చేశారు.

## వర్సిటీలో ఆచార్యుల నియామకం

జయపురం, న్యూస్‌టుడే: జయపురం విక్రమ్‌దేవ్ విశ్వవిద్యాలయంలో 111 మంది అధ్యాపకులు నియామకం జరగనుంది. ఈ మేరకు శుక్రవారం రిజిస్ట్రార్ మహేశ్వర్‌చంద్ర నాయక్ నేతృత్వంలో సమావేశం జరిగింది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో కొత్త ఆచార్యుల నియామకం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.

## ఘనంగా ఆలయ స్వర్ణోత్సవం

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని మహారాణి పేటలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ స్వర్ణోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం జయపురం మహారాజు విశ్వేశ్వర చంద్రచుడ్ అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. సామూహిక యజ్ఞాలు, హోమాల్లో వందలాది భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

ఆలయానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహారాజు

## పూర్వ విద్యార్థులూ హాజరుకండి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ కొత్తకోళీ, ఆంధ్రా భవన్ పాఠశాలల విద్యార్థులకు అందులో చదివే పూర్వ విద్యార్థులు ఏటా ప్రోత్సాహకాలు అందిస్తుంటారు. ఈ నెల 23వ తేదీన ఈ కార్యక్రమం చేపడతామని పూర్వ విద్యార్థుల ప్రముఖులు పి.మనోహర్‌రావు, ఎం.రామకృష్ణ గురువారం ప్రకటించారు. పూర్వ విద్యార్థులంతా హాజరవ్వాలని వారు తెలిపారు. ఇందులో భాగంగా ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, నగదు పురస్కారాలు అందజేస్తామన్నారు.

## అయోధ్యకు సైకిల్ యాత్ర

జయపురం, న్యూస్‌టుడే: ఆధ్యాత్మికత ఐక్యతను పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరికి చెందిన చేను సైకిల్‌పై అయోధ్య యాత్ర ప్రారంభించి శుక్రవారం కొరాపుట్ జిల్లా నందపూర్‌కు చేరుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన్ని స్థానిక ఆర్ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్)సభ్యులు, భాజపా నేతలు స్వాగతించి పూలమాలలతో సత్కరించారు.

నందపూర్‌లో చేనుకు స్వాగతం పలికిన ఆర్ఎస్ఎస్ సభ్యులు

## బరగఢ్‌లో ఉచిత లివర్ స్కానింగ్ శిబిరం

బరగఢ్, న్యూస్‌టుడే: బరగఢ్ భట్లీ చౌక్ వద్ద ఉన్న డాక్టర్ నిశాంత్ దేవతా క్లినిక్ రోటరీ క్లబ్ ఆఫ్ బరగఢ్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఉచిత లివర్ స్కానింగ్ శిబిరం శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ నిశాంత్ దేవతా ఆధ్వర్యంలో మొత్తం 120 మంది రోగులకు ఉచితంగా లివర్ స్కానింగ్ నిర్వహించి, కాలేయ సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు.

## ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం

వేదికపై మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అనూప్ పండా

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని గ్రామీణ ఉపాధి శిక్షణ భవనంలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. సబ్ కలెక్టర్ అనూప్ పండా అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి అతిథులుగా జిల్లా అదనపు వైద్యాధికారి ప్రదీప్ మహాపాత్ర్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ మహేశ్వర్ మండల్, విశ్రాంత తహసీల్దారు పూర్ణచంద్ర మహాపాత్ర్ తదితరులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ పండా మాట్లాడుతూ సమాజంలో వృద్ధులకు గౌరవంతో పాటు సామాజిక న్యాయం అందజేయాలన్నారు. అనంతరం ఐదుగురికి పింఛను అందజేశారు.

EENADU Classifieds
JOBS
హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ:18-20K
✆ 96404 68899, 96402 58899

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

## ఆసుపత్రిలో మళయ బిశోయి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: న్యాయవాది పితబాస పండా హత్య కేసులో అరెస్టయి మళయ బిశోయి ఛాతీలో నొప్పి, మధుమేహం కారణంగా పాదంపై గాయంతో అస్వస్థతకు గురయ్యారు. దీంతో కారాగారం అధికారులు ఆయన్ను బుధవారం స్థానిక ఎమ్మెకేసీజీ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న బిశోయి ఆరోగ్యం మరింత క్షీణించడంతో గురువారం రాత్రి ఆయన్ను ఐసీయూకు తరలించినట్లు తెలిసింది.

## మత్స్య, ప్రాణిసంపద మేళా

మేళాలో పాల్గొన్న అధికారులు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ హైస్కూల్ మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి మత్స్య, ప్రాణి సంపద శాఖ తరపున జరిగిన శిబిరం శుక్రవారం ముగిసింది. శిబిరంలో అదనపు పాలనాధికారి నరేష్ చంద్ర సబర్, జిల్లా ప్రాణి శాఖ వైద్యుడు డాక్టర్ లక్ష్మీధర్ బెహర, వ్యవసాయ శాఖాధికారి సంతోష్ బెహరా, మత్స్య శాఖాధికారి సాగర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం కోసం ఆందోళన

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో గ్లోబల్ ఆసుపత్రి -జగన్నాథ సాగరం బైపాస్ రోడ్డుపైన గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన విషయం తెలిసిందే. పత్రాపుట్ ప్రాంతానికి చెందిన మృతుడు ఘాశిరాం గివూరియ కుటుంబసభ్యులు, గ్రామస్థులు శుక్రవారం నష్టపరిహారం ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తూ పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. పరిహారం ఇచ్చేంత వరకు శవ పరీక్ష చేయటానికి అంగీకరించమని తేల్చి చెప్పారు. పోలీసులు నచ్చజెప్పడంతో వెనుదిరిగారు.

పోలీస్‌స్టేషన్‌ను దగ్గర ఆందోళన చేస్తున్న మృతుడి కుటుంబసభ్యులు, గ్రామస్థులు

## ఎండుటాకులకు నిప్పు...తీవ్ర నష్టం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్, ఝార్‌గ్రామ్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో కొందరు ఆకతాయిలు అడవిలో ఎండుటాకులకు నిప్పంటిస్తున్నారు. దీనివల్ల హెక్టార్లలో చెట్లు కాలి, అపార నష్టం కలిగిందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఇలా చేయడం వల్లే జంతువులు జనవాసాల్లోకి ప్రవేశిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పనులు చేసేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాలుతున్న చెట్లు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

## నీటి వనరుల బోర్డు ఉన్నా... కాలువలో నీరు లేదు

బరగఢ్, న్యూస్‌టుడే: బరగఢ్ జిల్లా పద్మాపూర్ సబ్ డివిజన్‌లోని వివిధ గ్రామాలకు సాగు నీరు అందేలా ప్రభుత్వం కోట్ల రూపాయలు కేటాయిస్తున్న అవి కేవలం పెద్ద పెద్ద బోర్డులకే పరిమితమని రైతులు వాపోతున్నారు. వందలాది ఎకరాలు నీరు లేక ఎండిపోతున్నాయి. దీనిపై స్థానిక రైతులు మాట్లాడుతూ సాగునీటి పథకం పేరుకే ఉందని, వాస్తవంగా పొలాలకు నీరు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎండిపోయిన కాలువలు

## మాజీ కార్పొరేటరు జగన్నాథ రావు మృతి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) మాజీ కార్పొరేటరు, తెలుగు ప్రముఖుడు ఎం.జగన్నాథ రావు ఆచారి (86) స్థానిక ఎమ్మెకేసీజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి కన్నుమూశారు. స్థానిక ప్రేమనగర్ ప్రాంతంలోని ఇంట్లో ఆయన భౌతికకాయాన్ని శుక్రవారం పలువురు తెలుగు ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు అంతిమ దర్శనం చేసుకుని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మధ్యాహ్నం స్థానిక నీలకంఠేశ్వర స్వర్గధామ్ (శ్మశానం)లో ఆయన అంత్యక్రియలు జరిగాయి.


ఎం.జగన్నాథ రావు ఆచారి (పాత చిత్రం)

**ఐఐటీలో సమావేశం విజయవంతం...** ఖరగ్‌పూర్: ఐఐటీ ఖరగ్‌పూర్ 2026, అలెగ్జాండర్ వాన్ హోంబోర్ట్ ఫెలోస్ సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేసింది. ప్లాటినం జూబ్లీ సంవత్సరంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. మొదటి సమావేశం విజయవంతం కావడంతో ఇది మొదటి అడుగుగా సంస్థ అభివర్ణించింది.

## మజ్జిగౌరి ఆలయానికి సౌర పలకల వితరణ

రాయగడ, న్యూస్‌టుడే: విశాఖపట్టణానికి చెందిన సూర్య పవర్ ట్రీ సంస్థ వారు మజ్జిగౌరి అమ్మవారి ఆలయానికి రూ.5 లక్షలు విలువ చేసే 10 కిలోవాట్ సోలార్ రూఫ్ టాప్ విరాళంగా అందించారు. శుక్రవారం సంస్థ యజమాని ఎం.చంద్రబోస్ దంపతులు, సిబ్బంది అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి దాన్ని అంకితం చేశారు. ప్రాంతీయ మేనేజర్ ఎ.వి.ఎస్.కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న చంద్రబోస్ దంపతులు, సిబ్బంది

(c) eenadu

మాట్లాడుతున్న మల్లేశ్వరరావు

## ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు..!

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని ఎస్టీ కమిషన్ సభ్యులు కె.మల్లేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా ఎలాంటి పనులు చేపడుతున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఏఎంసీ ఛైర్మన్ కళావతి, డీడీ విజయశాంతి, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దారు శేఖర్, ఎస్టీ సెల్ కన్వీనర్ భూషణరావు, క్రాంతికుమార్, గిరిజన సంఘ నాయకులు, తదితరులు ఉన్నారు.

## తూకంలో తేడాలుంటే చర్యలు తప్పవు

కొమరాడ, న్యూస్‌టుడే : ప్రజల నిత్యావసర వస్తువుల నాణ్యతలో ఎటువంటి అవకతవకలకు పాల్పడినా చర్యలు తప్పవని సంయుక్త కలెక్టర్ యశ్వంత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రం కొమరాడలో గ్యాస్ గోదాం, పెట్రోల్ బంక్ ను శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పెట్రోల్, డీజిల్ నాణ్యతను పరిశీలించి ఇంధనంలో కల్తీ జరగకుండా ఎప్పటికప్పుడు డెన్సిటీ పరీక్షలు నిర్వహించి రికార్డులు నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత ధరలకంటే అధికంగా వసూళ్లు చేసినట్లు ఫిర్యాదులు వస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వినియోగదారులకు సరైన తూకాలు నాణ్యమైన సేవలందించాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, సివిల్‌సప్లయర్స్ , తూనికలు, కొలతల శాఖాధికారులు పాల్గొన్నారు.

దస్త్రాలు తనిఖీ చేస్తున్న జేసీ

## అన్న క్యాంటీన్లు ఉదయం 6.30 గంటలకు తెరిస్తే మేలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: అన్న క్యాంటీన్లు ఉదయం తెరిచే వేళల్లో మార్పులు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని కలెక్టర్ ప్రభాకరరెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం సచివాలయం నుంచి ప్రధాన కార్యదర్శి కలెక్టర్లు, జిల్లా అధికారులతో దూరదృశ్య శ్రవణ సమావేశాన్ని నిర్వహించి.. వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లు ఉదయం 6.30 గంటలకే తెరిస్తే రైతులు, పనుల నిమిత్తం బయలుదేరే శ్రామిక వర్గాలకు ఉపయోగం ఉంటుందని కలెక్టర్ కోరారు. మన్యం జిల్లాలో ఈ అవసరం ఉందని పేర్కొన్నారు. జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిర్వహణ లేక.. దాహం తీరక!

### సౌర నీటి పథకాలకు వీడని గ్రహణం

న్యూస్‌టుడే, మెళియాపుట్టి

గిరిజన గ్రామాల్లో రోజంతా సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో దశాబ్దం కిందట రూ. లక్షలు వెచ్చించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సౌర నీటి పథకాలు సాంకేతిక లోపాలు, ప్రకృతి వైపరీత్యాలతో పడకేశాయి. వైకాపా పాలనలో వీటి నిర్వహణ పట్టించుకోలేదు. ప్రస్తుతం ఊట నీరు, బావులపై ఆధారపడి దాహార్తి తీర్చుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం వాటిని వినియోగంలోకి తీసుకొస్తే గిరిజనులకు తాగునీటి కష్టాలు తీరే అవకాశం ఉంది.

**ఇది పరిస్థితి..**

- ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో 2018 నాటికి 125 సౌర నీటి పథకాలు ఏర్పాటు చేశారు.
- మెళియాపుట్టి మండలం గిరి శిఖర గ్రామమైన అడ్డివాడలో రూ.10 లక్షలు వ్యయంతో నెలకొల్పిన పథకం తాగునీటి వనరులు లేక అలంకారప్రాయంగా మారింది. గ్రామస్థులు ఊటనీరుపై ఆధారపడుతున్నారు.
- నందిగాం మండలం కల్లాడ పంచాయతీ పరిధి జమ్మిపేట, కాశీరాజుకాశీపురం, బంజీరు గిరిజన గ్రామాల్లో పథకాలు తిత్లీ తుపాను ప్రభావంతో దెబ్బతిన్నాయి.
- సారవకోట మండలం బంజీరుపేటలో మూడేళ్లుగా పని చేయడం లేదు.
- నరసన్నపేట మండలం తోటాడ, బాడాం గ్రామాల్లో మూలకు చేరాయి.
- జలుమూరు మండలం మట్టవానిపేటలో అలంకారప్రాయంగా మారడంతో ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకుంటున్నారు.
- వెంకటాపురం పంచాయతీ పరిధి జంతూరులో 62 ఇళ్లు ఉన్నాయి. రూ. లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పథకం తుపాను ప్రభావానికి గురై దెబ్బతింది. గ్రామస్థులు ప్రత్యామ్నాయంగా బావిలో మోటారు అమర్చి తాగునీరు సమకూర్చుకుంటున్నారు. విద్యుత్తు ఛార్జీల భారం, కోతల సమయంలో అవస్థలు తప్పడం లేదు.
- పరుశురాంపురం పంచాయతీ పరిధి నందవలో పథకం పడకేయడంతో బావిలో మోటారు అమర్చారు. అందులో నీటి మట్టం తగ్గితే గ్రామస్థులకు అవస్థలు తప్పవు..
- కుద్దబ, రాయికోల, డేగలపోలూరు, పాత్రలోవ, తొవ్వూరు తదితర గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

మెళియాపుట్టి మండలం అడ్డివాడలో నిరుపయోగంగా మారిన సౌర నీటి పథకం

| నియోజకవర్గం | పథకాలు |
| --- | --- |
| పాతపట్నం | 27 |
| పలాస | 11 |
| నరసన్నపేట | 09 |
| టెక్కలి | 05 |
| ఇచ్ఛాపురం | 03 |

**ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నాం**

గిరిజన గ్రామాల్లో సౌర నీటి పథకాలను నిర్వహించిన ఏజెన్సీల కాలపరిమితి ముగిసింది. సాంకేతిక సమస్యల పరిష్కారానికి నైపుణ్యం ఉన్న వారు అందుబాటులో లేక వృథాగా ఉన్నాయి. కొత్తూరు, మెళియాపుట్టి, పాతపట్నం మండలాల పరిధిలో 105 పథకాలు ఏర్పాటు చేయగా 90 దెబ్బతిన్నాయి. తాగునీటి సమస్య తలెత్తకుండా దృష్టి సారించాం. ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నాం. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తాం. – సీహెచ్ వెంకట అప్పలనాయుడు, డీఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం, పాతపట్నం

## మరణాల కథ

### కంచెకు చేరదా?

**రబ్బరుడ్యామ్ వద్ద కానరాని రక్షణ**

● 2025 నవంబరులో జంఝావతి జలాశయం వద్ద ఈతకు దిగిన ముగ్గురు యువకులు ఒకరి వెంట ఒకరుగా రబ్బరు డ్యామ్ దగ్గర ప్రవాహంలో కొట్టుకుపోయారు. కుటుంబాలకు అంతులేని విషాదాన్ని మిగిల్చారు.

● 2024లో స్నానానికి దిగిన ఇద్దరు యువకులు మృత్యువాతపడ్డారు.

ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే.. అధికారులు, ప్రజాప్రతినిధులు పరామర్శించి.. ఇకపై అలా జరగకుండా చూస్తామని చెప్పడమే కానీ ఆచరణలో మాత్రం చర్యలు కనిపించడం లేదు. ఏళ్లుగా ఇదే పరిస్థితితో పలు కుటుంబాల్లో విషాదం నిండింది. కొమరాడ మండలం జంఝావతి జలాశయం ఎంతో ప్రత్యేకం. ఆసియాలోనే ఇది మొట్టమొదటి రబ్బరు డ్యామ్. ఇక్కడ నీటి ప్రవాహం చూపరులను ఆకట్టుకుంటుంది. అందుకే ఏటా వేలల్లో పర్యాటకులు సందర్శిస్తుంటారు. ఆ సమయంలో ప్రమాదాలు జరిగి, పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం, కొమరాడ

ప్రమాదాలు జరుగుతున్న జంఝావతి రబ్బరుడ్యామ్ ప్రాంతం

**ఇందులోనూ నిర్లక్ష్యమే**

జంఝావతి రబ్బరుడ్యామ్ కాలువ నుంచి నీటిని ఎత్తిపోసి వన్ఆర్ డిస్ట్రిబ్యూటరీకి అనుసంధానించి.. 12 వేల ఎకరాలకు ఇవ్వాలని పంపులను ఏర్పాటు చేశారు. దీనికి విద్యుత్తు అందించేందుకు ప్రత్యేకంగా ఉపకేంద్రం స్థాయిలో ఏర్పాట్లు చేశారు. ఇక్కడి నియంత్రికలు తరచూ మరమ్మతులకు గురికావడంతో బాగుకు గుత్తేదారులకు అప్పగిస్తున్నారు. బిల్లులు చెల్లించక ప్రస్తుతం పథకం నిరుపయోగంగా ఉంది. ఇప్పుడు వెయ్యి ఎకరాలకు కూడా సాగు నీరివ్వడం కష్టంగా మారుతోంది.

**రూ.7 లక్షలు లేవా?:** ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతంలోకి సందర్శకుల ప్రవేశాన్ని నిషేధించేందుకు ఉండేందుకు ఇనుప కంచె నిర్మిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు గతంలో చెప్పుకొచ్చారు. ఆపై జంఝావతి ఇంజినీరింగు అధికారులు రూ.7 లక్షలతో జిల్లా యంత్రాంగానికి ప్రతిపాదించారు. కానీ నగదు లేవని చేతులెత్తేస్తున్నారు. ప్రాణాలు రక్షించడానికి ఇక్కడ రక్షణ కంచె మినహా వేరే ప్రత్యామ్నాయం లేదు.

**కలెక్టర్‌కు నివేదించాం..**

జలవనరులశాఖ దగ్గర రక్షణ కంచె ఏర్పాటుకు నిధుల్లేవు. రూ. 6-7 లక్షలు అవసరమని అంచనాలు రూపొందించి కలెక్టరుకు సమర్పించాం. నిధులు మంజూరుచేస్తే కంచె ఏర్పాటు చేస్తాం. ఎత్తిపోతల పథకాన్ని ఏపీఎస్ఎంఐడీసీకి అప్పగించేలా ప్రతిపాదించాం.
– ఢిల్లీశ్వరరావు, ఈఈ, జంఝావతి డివిజన్

## ఉగాది నాటికి గృహాలు పూర్తి చేయాలి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ఉగాది నాటికి నిర్మాణంలో ఉన్న ప్రభుత్వం అందించిన గృహాలు పూర్తి చేయాలని గృహనిర్మాణశాఖ ఏఈ ఎల్.ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో కె.ధర్మారావు అన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో గృహనిర్మాణ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ దశల్లో ఉన్న 255 గృహాలు లబ్ధిదారులు నిర్మాణ పనులు పూర్తి చేయాలని, బిల్లులు చెల్లింపులు చేస్తామని తెలిపారు. సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా మైదానం పరిశీలన

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలంలో ఆర్ఆర్‌బీపురం క్రీడా మైదానాన్ని జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు శుక్రవారం పరిశీలించారు. గతంలో ఈ క్రీడా మైదానం ఏర్పాటు చేసేందుకు దాతలు స్థలం ఇచ్చారు. ఈమేరకు ఆయన అనువైన మైదానాన్ని, వసతిని చూశారు.

## తప్పెవరిది.. ముప్పెవరికి?

**డ్రైవింగ్ స్కూళ్లలో కానరాని నిబంధనలు**

**విజయనగరంలో 15 సంస్థల మూత**

ఈనాడు, విజయనగరం

ఏదైనా పరీక్ష రాస్తే 100కి కనీసం 35 మార్కులు సంపాదించుకుంటే పాస్ చేస్తారు. డ్రైవింగ్ లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకున్న వారు నూటికి నూరు మార్కులు సాధించి తీరాలి. లేకుంటే ఉత్తీర్ణత సాధించలేదని లైసెన్స్ జారీ చేయరు. ఈ తిప్పలన్నీ ఎందుకని చాలా మంది డ్రైవింగ్ స్కూల్ యజమానులను, ప్రైవేటు ఏజెంట్లను సంప్రదిస్తున్నారు. వాహనం నడపడం రాకుండానే లైసెన్స్ మంజూరుకు ప్రయత్నిస్తున్నారు. రెండు జిల్లాల్లో ఈ తంతు సాగుతోంది.

విజయనగరంలో ఖాళీ స్థలం లేని ఓ శిక్షణ పాఠశాల

**కనీస వసతులేవీ?**

విజయనగరంలో 25, మన్యం జిల్లాలో ప్రైవేటు వ్యక్తులు అయిదు డ్రైవింగ్ స్కూళ్లు నిర్వహిస్తున్నారు. వీటిల్లో 90 శాతానికి పైగా కనీస వసతులు లేవు. ఫీజులు మాత్రం దండిగా వసూలు చేస్తున్నారు. తరగతి గదిలో ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై చోదకులకు బోధన, ఆ తర్వాత క్షేత్రస్థాయిలో వాహనం నడపడంలో శిక్షణ తప్పనిసరి. అయితే నిబంధనలను ఉల్లంఘిస్తూ లైసెన్సులు జారీ చేయిస్తున్నారు. దీంతో చివరకు అనుభవం లేని డ్రైవర్లు తయారవుతున్నారు. ఒక్కోసారి కొందరు మృత్యువాత పడుతున్నారు.

**అక్రమాలపై కన్ను..**

సరైన శిక్షణ ఇవ్వకుండా లైసెన్సులు ఇప్పించడం, నియమాలు పాటించకపోవడం, డ్యుయల్ కంట్రోల్ వాహనాలు లేకపోవడం, వసతులు, అనుభవం ఉన్న శిక్షకులను నియమించకపోవడం.. తదితర అక్రమాలు రవాణా శాఖ అధికారుల దృష్టికి వచ్చాయి. ఇప్పటికే విజయనగరం అధికారులు నిఘా పెట్టారు. చట్ట ప్రకారం కేంద్రాల ముందు ఖాళీస్థలాలు ఉన్నాయా.. అక్కడ సరైన తర్ఫీదు అందుతోందా.. ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో తనిఖీ చేశారు. వాటిపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించారు. ఫిర్యాదులు సైతం వస్తుండడంతో నియమాలు పాటించని 15 పాఠశాలల లైసెన్సులను రద్దు చేశారు. మిగిలిన వాటిని కూడా నిశితంగా పరిశీలిస్తున్నారు. మన్యం జిల్లాలో రెండు మూతపడగా, మూడు కొనసాగుతున్నాయి. వాటినీ తనిఖీ చేసి చర్యలు తీసుకునేందుకు ఆ జిల్లా అధికారులు సిద్ధమయ్యారు.

**నాణ్యమైన శిక్షణ అవసరం**

డ్రైవింగ్ స్కూళ్లలో చేరిన వారికి నాణ్యమైన శిక్షణ అవసరం. ఇటీవల తనిఖీలు చేసి కొన్నింటిని మూసివేశాం. అందులో కనీస వసతులు లేవు. సస్పెన్షన్ కాలంలో సంబంధిత కేంద్రాల కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేయాలి. ఎక్కడైనా వాహనాలు తిరిగినా, అభ్యర్థులను చేర్పించుకున్నా చర్యలు తప్పవు. ఆదేశాలు అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. – మణికుమార్, రవాణా శాఖ ఉప కమిషనర్, విజయనగరం

**జాగ్రత్తలివీ..**

- ★ శిక్షణకు చేరే ముందు సదరు పాఠశాలకు ప్రభుత్వ అనుమతి ఉందో లేదో తనిఖీ చేయండి
- ★ డ్యుయల్ కంట్రోల్ సిస్టమ్ ఉన్న వాహనాలనే ఆశ్రయించాలి
- ★ శిక్షణ సమయాలు, ఫీజుల వివరాలు ముందుగా తెలుసుకోవాలి
- ★ సిబ్బంది సక్రమంగా స్పందించకపోయినా, అదనంగా డిమాండు చేసినా రవాణా శాఖాధికారులకు ఫిర్యాదు చేయొచ్చు

## విద్యార్థులూ.. క్రీడా పాఠశాలల్లో చేరుతారా?

**★23 నుంచి దేహదారుఢ్య పరీక్షలు**

న్యూస్‌టుడే, పార్వతీపురం

జిల్లాలోని విద్యార్థుల కోసం క్రీడా పాఠశాలలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ నిర్ణయించిన విషయం తెలిసిందే. రానున్న విద్యా సంవత్సరం నుంచి వీటిని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు విద్యార్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఈనెల 23 నుంచి 27 వరకు శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నారు.

ఎక్కడ: ఆసక్తి, క్రీడా నైపుణ్యం ఉన్న విద్యార్థులకు పార్వతీపురం మండలం నర్సిపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో సామర్థ్య పరీక్ష ఉంటుంది.

**ఏ మండలానికి ఎప్పుడంటే..?**

23.2 పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట
24.2 గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస
25.2 గరుగుబిల్లి, కొమరాడ, వీరఘట్టం
26.2 భామిని, సీతంపేట, పాలకొండ
27.2 సాలూరు, పాచిపెంట, మక్కువ

★ ఎంపికకు కలెక్టర్ ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేశారు. వీరు బాలబాలికలను వేర్వేరుగా ఎంపిక చేస్తారు.

★ అన్ని యాజమాన్య పాఠశాలల్లో తొమ్మిదో తరగతిలోపు విద్యార్థులు అవసరమైన ధ్రువపత్రాలతో ఎంపికలకు హాజరుకావాలని డీఈవో బ్రహ్మాజీరావు తెలిపారు.

## పెద్దగెడ్డ ఆధునికీకరణకు పచ్చజెండా

● పరిపాలన అనుమతి జారీ

పార్వతీపురం, న్యూస్‌టుడే: పాచిపెంట, సాలూరు, రామభద్రపురం మండలాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీర్చే పెద్దగెడ్డ జలాశయాన్ని ఆధునికీకరించేందుకు ప్రభుత్వం అనుమతించింది. [illegible] ఈ మేరకు జలవనరులశాఖ ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో ఈ పనులకు నిధులు వెచ్చించనున్నాయి. ప్రాథమిక అంచనాలకు రూ.73.55 కోట్లు వ్యయం చేయనున్నారు. ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన కింద కేంద్రం నిధులు మంజూరు చేస్తోంది. పెద్దగెడ్డ జలాశయం కింద 3, 4, 5, 6 సాగునీటి వినియోగదారుల సంఘాల పరిధిలోకి వచ్చే ప్రాంతంలో ఈ పథకం అమలు చేస్తారు. కాలువ నుంచి వచ్చే నీటిని పైపులకు అనుసంధానించి బిందు, సూక్ష్మ విధానంలో పంటలకు అందజేస్తారు. దీనివల్ల ఆయకట్టు విస్తరించడంతోపాటుగా వ్యవసాయేతర ప్రయోజనాలకు కూడా నీటిని వినియోగించుకునే అవకాశం ఉంటుంది.

## బొబ్బిలి శివార్లలో గుప్పుమన్న గంజాయి

**జూనియర్లకు విక్రయిస్తున్న సీనియర్లు**

**పోలీసుల అదుపులో 11 మంది?**

ఈనాడు, విజయనగరం, బొబ్బిలి, బొబ్బిలి గ్రామీణం

గంజాయి అక్రమాలపై పోలీసులు ఉక్కుపాదం మోపినా, గుట్టుచప్పుడు కాకుండా అక్కడక్కడ విక్రయిస్తున్నారు. [illegible]

బొబ్బిలి గ్రామీణ మండలం ఓ గ్రామం వద్ద ఉన్న విద్యా సంస్థల్లో విద్యార్థులు చదువుతున్నారు. [illegible] కొనుగోలు చేసినవారు విద్యాసంస్థల వెనుక ఉన్న లేఅవుట్లలో వినియోగిస్తున్నారు. బొబ్బిలి పోలీసులు పక్కా సమాచారంతో దాడి చేశారు.

**నాలుగు కేజీల స్వాధీనం**

సరకు విక్రయిస్తున్న నలుగురి వద్ద నుంచి నాలుగు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వీరి వద్ద కొనుగోలు చేసి గంజాయి తాగుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 11 మందిని పోలీసులు విచారిస్తున్నారు. [illegible]

**లింకులు ఛేదించే ప్రయత్నం**

[illegible]

**డొంక కదిలిందిలా..**

15 రోజుల కిందట బొబ్బిలి ప్రాంతంలో ఓ యువకుడు గంజాయి తాగుతూ పోలీసులకు పట్టుబడినట్లు తెలిసింది. ఆ యువకుడి సమాచారం మేరకు పోలీసులు కీలక వ్యక్తులను పట్టుకున్నారు. మరింత సమాచారం వచ్చాక వివరాలు వెల్లడిస్తామని సీఐ నారాయణరావు తెలిపారు.

## నిర్లక్ష్యానికి నిదర్శనం.. పట్టణ వైద్యం

**రెండేళ్లయినా ప్రారంభానికి నోచుకోని భవనం**

**అరకొర వైద్య సేవలతో ఇబ్బందులు**

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ) భవనం అందుబాటులోకి రాకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. గుత్తేదారు చిన్నపాటి పనులను చేయకుండా వదిలేయడంతో సుమారు రెండేళ్లుగా భవనం వృథాగా ఉంది. చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. వెనుక వైపు కిటికీల అద్దాలు పగిలిపోయాయి. ఎంత ఆలస్యం చేస్తే అంత నష్టం ఎదురయ్యే పరిస్థితి ఏర్పడింది. విద్యుత్తు పనులు పూర్తి చేస్తే భవనాన్ని అందుబాటులోకి తీసుకురావచ్చు. ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు సమయం దగ్గర పడింది. ఈలోగా పనులు చేయకపోతే మరోమారు అంచనా విలువ మారే ప్రమాదం ఉంది. ఇప్పటికే పలుమార్లు అంచనా విలువ మారింది. మరోపక్క అద్దె భవనంలో ఇటు రోగులు, అటు సిబ్బందికి అవస్థలు తప్పడం లేదు. దీంతో చిన్న చిన్న అనారోగ్య సమస్యలకే జిల్లా కేంద్ర ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోంది.

వృథాగా నూతన భవనం

ప్రస్తుతం సేవలు అందిస్తున్న గది ఇలా..

**అట్టపెట్టెల్లోనే పరికరాలు..**

యూపీహెచ్‌సీను మూడేళ్ల క్రితం ఎస్ఎన్‌పీ కాలనీలోని అద్దె భవనంలో తాత్కాలికంగా ప్రారంభించారు. ప్రస్తుతం 50 నుంచి 80 వరకు ఓపీ వస్తోంది. కొత్త బెలగాం, బంగారమ్మ కాలనీ, సాయినగర్ కాలనీ, బాలగుడబ, వల్లరి గుడబ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు వెళ్తున్నారు. సరిపడా సౌకర్యాలు, స్థలం లేక విలువైన వైద్య పరికరాలు, మంచాలను ఇష్టారీతిలో ఉంచడంతో స్టోర్ రూమ్‌లా తయారైంది. సిబ్బంది కూర్చునేందుకు వీలుకాని పరిస్థితి. వ్యాధి నిర్ధారణ పరికరాలను మంచాలు, బల్లలపై ఉంచుతున్నారు. కొన్ని వాడేందుకు వీలుపడక అట్టపెట్టెల్లోనే ఉంచారు.

**త్వరలో అందుబాటులోకి..**

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి సంబంధించి చిన్నపాటి పనులు పూర్తి చేయాల్సి ఉంది. టెండర్లు పిలిచాం. త్వరలో పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకొస్తాం. – డి.పావని, పుర కమిషనర్

**శ్రద్ధ చూపిస్తేనే..**

పట్టణం వేగంగా విస్తరిస్తోంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది కుటుంబాలు ఉపాధి, పిల్లల చదువుల కోసం వలస రావడంతో జనాభా ఏటా పెరుగుతోంది. ప్రస్తుతం 62 వేల మంది ఉన్నారు. అందుకు తగ్గట్టు మురికివాడల్లోని పేదలకు ప్రభుత్వ వైద్యం దరిచేర్చాలని కొత్తబెలగాంలో గత వైకాపా ప్రభుత్వం యూపీహెచ్‌సీని మంజూరు చేసింది. నాలుగేళ్ల క్రితం రూ.63 లక్షలతో భవన నిర్మాణాన్ని చేపట్టారు. సకాలంలో బిల్లులు అందక గుత్తేదారు ఆగుతూ.. సాగుతూ పనులు చేశారు. రెండేళ్ల క్రితం భవనం పూర్తయింది. విద్యుత్తు, గచ్చులు తదితర చిన్నపాటి పనులను పూర్తి చేయకుండా వదిలేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నిధులు మంజూరు చేసింది. మిగిలిన పనుల పూర్తికి సుమారు రూ.10 లక్షల వరకు అంచనా వ్యయం పెరిగినట్లు చెబుతున్నారు. మార్చి నెలాఖరులోగా చేపట్టకపోతే నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉంది. అధికారులు శ్రద్ధ చూపి చర్యలు తీసుకుంటే మంచిదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కొమరాడ, న్యూస్‌టుడే : విధుల్లో నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తప్పవని పీవో యశ్వంత్ రెడ్డి అన్నారు. మండలంలోని రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పీవో యశ్వంత్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. పరిసరాలను పరిశీలించారు. గిరిశిఖరాల్లో వైద్యసేవలు మరింత విస్తరించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. డోలీ మోతల నియంత్రణకై చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిని సందర్శించిన పీవో

## 23న ద్విచక్ర వాహనాల వేలం

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలంలోని చినమేరంగి పోలీసు స్టేషన్ పరిధిలో గతంలో పట్టుబడిన మూడు ద్విచక్ర వాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాలతో వేలం వేయనున్నట్లు ఎస్ఐ పి.అనీష్ తెలిపారు. ఈమేరకు ఈనెల 23న పోలీసు స్టేషన్ ప్రాంగణంలో వేలం పాట జరుగుతుందని ఆసక్తిగలవారు హాజరుకావాలన్నారు.

## ఆరోగ్య పాఠం.. ఒంటబట్టించుకుందాం..!

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

ఏడాదంతా చదివేది ఒక ఎత్తయితే.. పరీక్షల వేళ సాధన చేయడం మరో ఎత్తు. తెలివైన విద్యార్థులు కూడా ఈ సమయంలో ఒత్తిడికి గురవుతుంటారు. మంచి మార్కులు తెచ్చుకోగలమో.. లేదో.. అని ఆందోళన చెందుతారు. ఆ ప్రభావంతో కంటి నిండా నిద్రపోరు. కడుపు నిండా తినరు. కొందరు ఏదో ఒకటి గబగబా తినేస్తుంటారు. ఈ ధోరణి ఎంత మాత్రం సరికాదని.. తిండి, నిద్ర విషయంలో తగిన జాగ్రత్తలు పాటిస్తే మెదడు చురుగ్గా పని చేస్తుందని ఆహార నిపుణులు చెబుతున్నారు.

**జిల్లాలో విద్యార్థుల వివరాలిలా..**

పదో తరగతి: 28,943
ఇంటర్: 39,847
మిగిలినవారు: 1,97,057

**వీటన్నింటికీ ఒకటే ఔషధం..**

- ◆ పరీక్షల భయంతో తలనొప్పి, వికారం వంటివి విద్యార్థుల్లో సహజంగా వస్తుంటాయి.
- ◆ ఆందోళన, ఒత్తిడి కారణంగా కొందరు కడుపు నొప్పి, వణుకు లక్షణాలతో ఏకాగ్రత కోల్పోతారు.
- ◆ ప్రతికూల భావనల మూలంగా ఆత్మవిశ్వాసం సన్నగిల్లి.. నిరాశకు లోనవుతారు.
- ◆ ఆహార పదార్థాలు, దినచర్యలో మార్పు చేసుకోవడమే వీటన్నింటికీ సరైన మందు అని పేర్కొంటున్నారు.

**అవి తినకుంటేనే మంచిది..:** చదువుతో పాటు ఆహార అలవాట్లు మార్చుకుంటే మెరుగైనా ఫలితాలు సాధించగలరు. పోషకాహారం తీసుకుంటే మెదడు చురుగ్గా పని చేసేందుకు దోహదపడే ‘టైరోసిస్’ ఆమ్లం ఉత్పత్తవుతుంది. ఒత్తిడిని తగ్గించేందుకు బి కాంప్లెక్స్, విటమిన్ సి, జింక్ వంటివి తినే పదార్థాల్లో ఉంటే హార్మోన్లను సమతుల్యం చేస్తాయి. జ్ఞాపకశక్తి పెరిగేందుకు వాల్ నట్స్, అవిసె గింజలు వంటివి తీసుకోవచ్చు. వీలైనంత వరకు బయట నుంచి కొనుగోలు చేసిన ఆహారం తినకపోవడం మంచిది. - డా.సునీత రుంజాల, పోషకాహార నిపుణురాలు

**ఇలా చేద్దాం.. పరీక్షలు రాద్దాం..**

- ◆ తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి. పరీక్షల సమయంలో బ్రేక్ ఫాస్ట్ మిస్ చేయకూడదు.
- ◆ మాంసాహారం, నూనెతో చేసిన పదార్థాలను తక్కువగా తినాలి.
- ◆ అన్నం తక్కువ మోతాదులో తీసుకుంటూ పప్పుధాన్యాలు, సోయా గింజలు, పెరుగు, పాల పదార్థాలు ఆహారంలో భాగం చేసుకోవాలి. జొన్న, సజ్జ, గోధుమ రొట్టెలు తీసుకుంటే మంచిది.
- ◆ ఎండాకాలం కావడంతో నీరు ఎక్కువ తాగాలి. నిమ్మకాయ, గ్లూకోజ్ కూడా కలుపుకోవచ్చు.
- ◆ కాఫీ, టీలను తగ్గించి. పండ్ల రసాలకు ప్రాధాన్యమివ్వాలి.
- ◆ ఆకుకూరలు, రాగి జావ, నువ్వులు, బాదం, ఉసిరికాయలు కూడా తినొచ్చు.
- ◆ చిప్స్, శీతల పానీయాలు, తీపి పదార్థాలను ఎక్కువగా తింటే నిద్ర ఎక్కువగా వస్తుంది.

(c) eenadu

## సత్యదేవుడి ఆలయంలో పారాయణం

వినుకొండ: పట్టణంలోని దక్షిణంబజారులో నూతనంగా నిర్మించిన శ్రీరమా సమేత సత్యనారాయణ స్వామి ఆలయ ప్రతిష్ఠోత్సవ పూజల్లో భాగంగా శుక్రవారం మూలవిరాట్ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి మహిళలు లలిత సహస్ర నామ పారాయణం నిర్వహించారు.

## పదో తరగతి పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి?

* విద్యార్థుల్లో సందేహాల నివృత్తికి అవకాశం
* 'ఈనాడు-ఈటీవీ-విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫోన్ ఇన్ నేడు

విద్యార్థి భవిష్యత్తుకు తొలిమెట్టు పదో తరగతి. తొలిసారి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల్లో ఒకింత ఆందోళన సహజం. అనుకున్నస్థాయిలో మార్కులొస్తాయా? అన్న ఒత్తిడికి గురవుతుంటారు. ప్రశ్నపత్రం ఎలా ఉంటుంది? ఏయే పాఠ్యాంశాలపై పట్టు సాధిస్తే మంచి మార్కులొస్తాయి? ఎలాంటి ప్రణాళికతో చదవాలి? ఏ యూనిట్ నుంచి ఎక్కువ ప్రశ్నలు వస్తాయి? సిలబస్ బయట నుంచి కూడా ఇస్తారా? ఇలా అనేక సందేహాలు. వీటన్నింటినీ నివృత్తి చేసేందుకు 'ఈనాడు-ఈటీవీ-విద్యాశాఖ' అవకాశం కల్పిస్తున్నాయి. ఫిబ్రవరి 21 శనివారం సబ్జెక్టు నిష్ణాతులతో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తున్నాయి. తెలుగు, ఆంగ్ల మాధ్యమ విద్యార్థులు ఫోన్ చేసి సందేహాలను తీర్చుకోవచ్చు.

| ఉపాధ్యాయులు | పాఠ్యాంశం | చరవాణి నంబరు |
|---|---|---|
| బి.ధర్మారెడ్డి | తెలుగు | 99497 94001 |
| షేక్ జిలానీబాషా | హిందీ | 94403 07545 |
| జీవీఎల్ నరసింహారావు | ఆంగ్లం | 94402 26931 |
| టి.సాంబశివరావు | గణితం | 94934 42223 |
| కె.నాగేశ్వరరావు | భౌతికశాస్త్రం | 84999 74064 |
| డి.శివశంకరరావు | జీవశాస్త్రం | 96189 54546 |
| ఎన్.కేశవరెడ్డి | సాంఘికశాస్త్రం | 85009 88743 |

ఫోన్ చేయాల్సిన సమయం
ఉదయం 10 నుంచి 11 గంటల వరకు
తేదీ: ఫిబ్రవరి 21, శనివారం

– న్యూస్‌టుడే, గుంటూరు విద్య

## అత్యవసర వైద్యం.. అందనంత దూరం!

వినుకొండలో ట్రామాకేర్ సెంటర్ అవసరం

ముఖ్యమంత్రి పర్యటనపై ప్రజల ఆశలు

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

వినుకొండ మీదుగా వెళ్లే గుంటూరు- అనంతపురం జాతీయ రహదారిపై నిత్యం ఏదో ఒకచోట ప్రమాదం చోటు చేసుకుంటోంది. క్షతగాత్రులకు సకాలంలో సరైన వైద్యం అందక కొందరు మృత్యువాత పడుతున్నారు. ఈ మార్గంలో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్.. ఏళ్లుగా కార్యరూపం దాల్చడం లేదు. ఈ నెల 21వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు వినుకొండ పర్యటన నేపథ్యంలో ట్రామాకేర్ సెంటర్ మంజూరుపై ప్రకటన చేయించాలని స్థానికులు నేతల్ని కోరుతున్నారు. సీఎం స్పందిస్తే ప్రమాదాల వేళ అత్యవసర వైద్య సేవలంది ప్రాణాలు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

* శావల్యాపురం మండలం కనమర్లపూడి సమీపంలో జాతీయ రహదారిపై ఆటో- లారీ ఢీకొని గతేడాది ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్ని వినుకొండ, నరసరావుపేట ఆసుపత్రులకు తీసుకెళ్లి వైద్య సేవలందించే లోపు మృతి చెందారు. పావుగంట ముందు తీసుకొచ్చి ఉంటే బతికేవారని వైద్యులు చెప్పారు.

* వినుకొండ మండలం కొత్తపాలెం వద్ద ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని నరసరావుపేట ఆసుపత్రికి తీసుకొచ్చిన ఐదు నిమిషాలకే ఒకరు చనిపోయారు. సమీపంలోని వినుకొండ ఆసుపత్రిలో సరైన వైద్య సౌకర్యాలు లేనందున 60 కిలోమీటర్ల దూరంలోని నరసరావుపేటకు తీసుకురావాల్సి వచ్చింది.

ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే మొదటి గంట చాలా కీలకమని వైద్యులు సూచిస్తున్నారు. నరసరావుపేట - వినుకొండ - అందుగుల కొత్తపాలెం రహదారిపై పలు ప్రాంతాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. జిల్లాలో బ్లాక్‌స్పాట్లు ఎక్కువ ఉన్న మార్గాల్లో ఇది రెండోది. సమీపంలో ఎక్కడా ట్రామాకేర్ సెంటర్ లేకపోవడంతో క్షతగాత్రులను నరసరావుపేట లేదా గుంటూరు తరలించాల్సి వస్తోంది. అంతదూరం వెళ్లేలోపు జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. ట్రామాకేర్ సెంటర్ నిర్మాణంపై కొన్నేళ్లుగా ప్రతిపాదనలే తప్పించి కార్యరూపం దాల్చడం లేదు.

వినుకొండ సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న రోగులు

| గత ఏడాది నరసరావుపేట - ఎ.కొత్తపాలెం మార్గంలో ఇలా.. | |
|---|---|
| బ్లాక్‌స్పాట్లు | 09 |
| ప్రమాదాలు | 151 |
| మృతులు | 120 |

### ఆసుపత్రిని ఉన్నతీకరించాలి

వినుకొండ సీహెచ్‌సీలో ప్రతిరోజూ 250కి పైగా ఓపీ నమోదవుతోంది. ప్రస్తుతం 30 పడకల ఆసుపత్రిగా ఉంది. సమీప ఐదు మండలాల్లోని వేలాది మందికి ఇదొక్కటే దిక్కు. ఆసుపత్రిని 100 పడకలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటున్నా అత్యవసర సేవలందించేందుకు సరైన యంత్రాంగం లేదు. క్షతగాత్రులను 108 వాహనాల్లో నరసరావుపేట, గుంటూరు ఆసుపత్రులకు తరలించాల్సి వస్తోంది.

* సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ట్రామాకేర్ సెంటర్ మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని.. వినుకొండ సీహెచ్‌సీని వంద పడకలతో అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు.
* వినుకొండ నుంచి నరసరావుపేటకు 58 కి.మీ., గుంటూరుకు 90 కిలోమీటర్ల దూరం ఉంటుంది.

ప్రమాదకర ప్రాంతాలు.. కృష్ణాపురం సమీప రైల్వే వంతెన, శావల్యాపురం, కనమర్లపూడి, వినుకొండ బీఈడీ కళాశాల, విఠంరాజుపల్లి, పసుపులేరు వంతెన, చీకటీగలపాలెం, శివాపురం, నీలగంగవరం జంక్షన్.

సిద్ధమైన ప్రజావేదిక

మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

## ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

వినుకొండ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం వినుకొండ వస్తున్నారు. ఆయన పర్యటనకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నరసరావుపేట రోడ్డులోని ఎన్నెస్పీ కాలనీ స్థలంలో ప్రజా వేదిక, దాని పక్కనే కార్యకర్తల సమావేశానికి మరో వేదిక రెండింటిని సిద్ధం చేశారు. ప్రజావేదిక వద్ద వివిధ ప్రభుత్వ శాఖల ప్రగతిని తెలిపేలా స్టాళ్లు ఏర్పాటుచేస్తారు. జిల్లాలోని వివిధ మండలాలకు కేటాయించిన స్వచ్ఛ రథాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

### ఎన్నెస్పీ స్థలం అభివృద్ధికి నిధులు కోరతా: జీవీ

ఎన్నెస్పీ స్థలంలో వాణిజ్య సముదాయం నిర్మాణంతో పాటు ప్రజల అవసరాలు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అభ్యర్థిస్తానని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. సీఎం పర్యటన ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించిన అనంతరం ఆయన ప్రజావేదిక వద్ద విలేకరులతో మాట్లాడారు. ఎన్నెస్పీ ఆధీనంలోని 21 ఎకరాలను తన అభ్యర్థన మేరకు పురపాలక సంఘానికి నాటి తెదేపా ప్రభుత్వం కేటాయించిందని.. ఆ తర్వాత వైకాపా పాలనలో హడావుడి చేశారు తప్ప అభివృద్ధి చేయలేదన్నారు.

### హెలికాప్టర్ ట్రయల్ రన్

వినుకొండ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం వినుకొండ పర్యటన సందర్భంగా ఆయన ప్రయాణించే హెలికాప్టర్‌తో శుక్రవారం ట్రయల్ రన్ నిర్వహించారు. హెలికాప్టర్ మధ్యాహ్నం 3.20 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల హెలిప్యాడ్‌లో దిగింది. రెండు సార్లు పట్టణంలో చక్కర్లు కొట్టింది. ముఖ్యమంత్రి వచ్చే సమయంలో ప్రజలు హెలిప్యాడ్‌లోకి చొచ్చుకు రాకుండా చుట్టూ కంచె ఏర్పాటుచేశారు. ప్రత్యేక ఆర్టీసీ బస్సును రప్పించి సీఎం పట్టణంలో ప్రయాణించే మార్గాల్లో పోలీసు కాన్వాయ్‌తో ట్రయల్ రన్ పూర్తిచేశారు.

## మిర్చియార్డును గాడిలో పెట్టాలి

నాటి ప్రభుత్వం అవినీతికి నిలయంగా మార్చింది: మంత్రి అచ్చెన్నాయుడు

గుంటూరు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం మిర్చియార్డును అవినీతికి నిలయంగా మార్చిందని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. గుంటూరు మిర్చియార్డు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం స్తంభాలగరువులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. అచ్చెన్నాయుడు సహా పలువురు ఎమ్మెల్యేలు తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి జ్యోతి వెలిగించారు. తొలుత యార్డు ఛైర్మన్‌గా కుర్రా అప్పారావుతో చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, మార్కెటింగ్‌శాఖ సంయుక్త సంచాలకుడు కాకుమాను శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేయించారు.

అనంతరం వైస్‌ఛైర్‌పర్సన్ బిట్రగుంట మల్లిక, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అధ్యక్షత వహించారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్, భాష్యం ప్రవీణ్, తెనాలి శ్రావణ్‌కుమార్, జూలకంటి బ్రహ్మారెడ్డి, చదలవాడ అరవింద్ బాబు, మేయర్ కోవెలమూడి రవీంద్ర, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బోనబోయిన శ్రీనివాసరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు డేగల ప్రభాకర్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, వడ్రాణం హరిబాబు మాట్లాడారు. తెదేపా, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిర్చియార్డు ఛైర్మన్‌గా కుర్రా అప్పారావుతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పక్కన మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు తదితరులు

➜ గత ప్రభుత్వ ఉదాసీనత వల్ల అవినీతి, అక్రమాలు రాజ్యమేలాయి. ఎక్కడెక్కడ లోపాలున్నాయో గుర్తించి సరిదిద్దాల్సిన బాధ్యత కొత్త ఛైర్మన్‌పై ఉంది. సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించి మిర్చి నాణ్యత పెంచేలా రైతులను ప్రోత్సహించాలి. మిర్చికోరుతో కొన్ని ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. యార్డును తరలించాలన్న ప్రతిపాదన ఎప్పట్నుంచో ఉంది. పాలకవర్గం దృష్టి సారిస్తే ప్రభుత్వపరంగా సహకారం అందిస్తాం. మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి. – అచ్చెన్నాయుడు

➜ తొలి ప్రాధాన్యం రైతులకే. మంచి ధర దక్కేలా కృషి చేస్తాం. సదుపాయాల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి పెడతాం. మిర్చి అమ్మకాల్లో ఈ-నామ్ పక్కాగా అమలయ్యేలా చూస్తాం. రైతులకు నగదు చెల్లింపు వ్యవస్థను బలోపేతం చేస్తాం. – యార్డు నూతన ఛైర్మన్ కుర్రా అప్పారావు

ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముందు రింగ్‌రోడ్డులోని సాయిబాబారోడ్డు జంక్షన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన కుర్రా అప్పారావు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కొరిటెపాడు, లక్ష్మీపురం, ఎన్టీఆర్ స్టేడియం మీదుగా చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణ వద్దకు చేరుకుంది.

### రంజాన్ వేళలు



ఇఫ్తార్: (శనివారం)
సాయంత్రం: 6.20
సహరి: (ఆదివారం)
ఉదయం: 5.15


**తిరుమల తిరుపతి దేవస్థానములు - తిరుపతి** | రెవిన్యూ సెక్షన్, తిరుపతి

Roc.No.REV 1-47022(32)/43/2025-Rev-TTD-TPT, dt: 20.02.2026

తిరుమల తిరుపతి దేవస్థానములకు సంబంధించిన వ్యవసాయ భూములు ఈ క్రింద తెలిపిన జిల్లాలయందు ఈ క్రింద తెలిపిన ప్రకారము 3 సంవత్సరములకు (డిసెంబర్ 2025 నుండి నవంబర్ 2028) లీజుకు ఇవ్వుటకు శ్రీ కార్యనిర్వహణాధికారి గారు, తిరుమల తిరుపతి దేవస్థానములు నిర్ణయించారు. వివరముల కొరకు తిరుమల తిరుపతి దేవస్థానములు అధికారిక వెబ్‌సైట్ https://www.tirumala.org లేదా ఫోన్ నెం.0877-2264246 పై సంప్రదించగలరు. టెండర్ సహిత వేలం ఈ క్రింద తెలిపిన తేదీల ప్రకారం ఉన్నవి.

1) నెల్లూరు జిల్లా - జలదంకి - తేది:09-03-2026 మధ్యాహ్నం 12.00 గం॥లకు, స్థలము: గ్రామ సచివాలయము, జలదంకి. 2) అనంతసాగరం - తేది:12-03-2026 మధ్యాహ్నం 12.00 గం॥లకు, స్థలము: గ్రామ సచివాలయము, అనంతసాగరం. 3) పల్నాడు జిల్లా - బొల్లపల్లి గ్రామము - నరిగొండపాలెం మండలం - 12-03-2026న ఉదయం 11.00 గం॥లకు, స్థలము: గ్రామ సచివాలయము, బొల్లపల్లి గ్రామము. 4) 24-03-2026న మాచవరము గ్రామము, మల్లవోలు మండలము నందు ఉదయం 11.00 గం॥లకు. 5) 25-03-2026న నకరికల్లు గ్రామము, గుల్లపల్లి మండలము నందు ఉదయం 11.00 గం॥లకు. 6) ఏలూరు జిల్లా - వెంకటాయపాలెం మండలము, నూజివీడు నందు 10-03-2026న 11.00 గం॥లకు. 7) ఎన్.టి.ఆర్ జిల్లా - 10-03-2026న విసన్నపేట గ్రామము నందు కొండపర్వ మండలము, ఎన్‌టిఆర్ జిల్లా నందు మధ్యాహ్నం 12.00 గం॥లకు. 8) కృష్ణ జిల్లా - 11-03-2026న ఆగిరిపల్లి గ్రామము, సగ్గురు మండలము, కృష్ణ జిల్లా నందు టెండర్లు కలవు.

TTD-40021/10/2025-PRO SEC (Adv.No.406), Dt: 20-02-2026. కార్యనిర్వహణాధికారి


## పడవల్లో విహారం.. పర్యాటకులకు ఆహ్లాదం

న్యూస్‌టుడే, బాపట్ల

సూర్యలంక ప్రాంతానికి వచ్చే పర్యాటకులకు తీపి కబురు. సముద్ర వెనుక జలాల్లో పడవల్లో విహారానికి వేగంగా ముందడుగు పడుతోంది. రెండు హౌస్‌బోట్ల నిర్మాణానికి రంగం సిద్ధమైంది. బాపట్ల మండలం హైదర్‌పేట వద్ద నల్లమడ వాగు సమీపంలో వీటి నిర్మాణానికి పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ శనివారం భూమిపూజ చేయనున్నారు.

సూర్యలంక మార్గంలో ఆదర్శనగర్ వద్ద పేరలి కాలువ నుంచి నల్లమడ వాగు, పొగురు, ఉప్పుటేరు మీదుగా తూర్పు తుంగభద్ర కాలువలో నిజాంపట్నం హార్బర్ సమీపం వరకు 18 కి.మీ.పైగా దూరం కేరళ అలెప్పీ తరహాలో హౌస్‌బోట్లు ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అటూఇటూ మొత్తం 36 కి.మీ. హౌస్‌బోట్లలో పర్యాటకులు జల విహారం చేయనున్నారు. పడవల్లో విహారానికి జలవనరుల శాఖ నుంచి సాంకేతికపరమైన అనుమతులు ఇటీవల వచ్చాయి. మూడు హౌస్‌బోట్లను నడపడానికి ఏపీటీడీసీతో ప్రైవేటు ఆపరేటర్లు ఒప్పందం చేసుకున్నారు. ఇప్పటికే విజయవాడ వద్ద కృష్ణా నదిలో వీటిని విజయవంతంగా ప్రవేశపెట్టారు.

### నేడు రెండు హౌస్‌బోట్ల నిర్మాణానికి భూమిపూజ

పర్యాటకులు పడవ ఎక్కడానికి జెట్టీ నిర్మించనున్న ప్రాంతం

**ప్రభుత్వ భూమి కేటాయింపు..** హౌస్‌బోట్ల నిర్మాణానికి తూర్పు బాపట్ల పంచాయతీ పరిధిలోని హైదర్‌పేట వద్ద నల్లమడ వాగు సమీపంలోని ప్రభుత్వ భూమిని కేటాయించారు. ఓ లగ్జరీ బోటును రూ.6 కోట్లు, మరో బోటును రూ.3.5 కోట్లతో నిర్మించనున్నారు. మరో హౌస్‌బోట్ ఇప్పటికే విజయవాడ సమీపంలో నిర్మాణంలో ఉంది. నల్లమడ వాగు వద్ద బోట్ల నిర్మాణం పూర్తి చేసి.. అక్కడ నీటిలోకి దించి ఆదర్శనగర్ వద్ద పేరలి కాలువలోకి తెచ్చేలా ప్రణాళిక రూపొందించారు. వాగు వద్దే బోట్ల మరమ్మతుల కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. 216ఏ జాతీయ రహదారికి ఆనుకుని స్థలాన్ని కేటాయించారు. బయట నుంచి బోట్ల విడి భాగాలు, పరికరాల రవాణాకు అనుకూలంగా ఉంది.

## ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు వేళాయె!

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక విద్యనందించే ఏపీ ఆదర్శ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు వేళయింది. 6వ తరగతిలో చేరితే ఇంటర్మీడియట్ వరకు చదువుకు భరోసా లభిస్తుంది. పైసా ఖర్చు లేకుండా పేద, మధ్యతరగతి కుటుంబాల్లోని ఉమ్మడి గుంటూరు జిల్లాలో 14 ఏర్పాటు చేయగా అన్నీ పల్నాడులోనే ఉన్నాయి. జిల్లాలోని బొల్లాపల్లి, దాచేపల్లి, దుర్గి, గురజాల, ఈపూరు, కారంపూడి, క్రోసూరు, నాదెండ్ల, నకరికల్లు, నూజండ్ల, రెంటచింతల, రొంపిచర్ల, వెల్దుర్తి, వినుకొండలో ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేశారు.

* ఆరో తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 23 నుంచి మార్చి 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. www.cse.ap.gov.in లేదా www.apms.apcfss.in వెబ్ సైట్ల ద్వారా ఆన్‌లైన్లో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.

* ఐదో తరగతి పూర్తి చేసిన వారు, చదువుతున్న వారు అర్హులే. ఓసీ, బీసీ విద్యార్థులు 2014 సెప్టెంబరు ఒకటి 2016 ఆగస్టు 31వ తేదీలోపు జన్మించి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2012 సెప్టెంబరు ఒకటి నుంచి 2016 ఆగస్టు 31వ తేదీ మధ్య పుట్టిన వారై ఉండాలి.

* ప్రవేశ పరీక్షలో ఓసీ, బీసీ విద్యార్థులు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీలు కనీసం 30 మార్కులు సాధించాలి. ప్రతిభ, రిజర్వేషన్ల ప్రకారం సీట్లు భర్తీ చేస్తారు. * ఏప్రిల్ 12న రాష్ట్రంలోని 164 ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. విద్యార్థులు సొంత మండలంలోని ఆదర్శ పాఠశాలలోనూ ప్రవేశ పరీక్ష రాసే వెసులుబాటు కల్పించారు. అదే నెల 27న మెరిట్ లిస్ట్ పాఠశాలల్లో ప్రదర్శిస్తారు. ధ్రువపత్రాల పరిశీలన, కౌన్సెలింగ్ 30న పూర్తిచేసి జూన్ నుంచి తరగతులు ప్రారంభిస్తారు.

## కొండ కరుగుతున్నా పట్టదా?

దేవుడి కొండలో మళ్లీ గ్రావెల్ తవ్వకాలు

కొండకు తూర్పువైపున మట్టి తవ్విన ఆనవాళ్లు

అమరావతి, ధరణికోట, న్యూస్‌టుడే: వైకుంఠపురం వేంకటేశ్వరస్వామి కొండను గుట్టుచప్పుడు కాకుండా అక్రమార్కులు కొల్లగొట్టేస్తున్నారు. భక్తులు పవిత్రంగా భావించే కొండలో గ్రావెల్‌ను ఇష్టారాజ్యంగా తవ్వి తరలిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా యంత్రాలతో తవ్వి టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా లేఔట్లకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలానే తవ్వి తరలించారు. మళ్లీ గత కొన్ని రోజులుగా కొందరు కొండకు తూర్పు దిక్కున అర్ధరాత్రి తవ్వకాలు చేసి మట్టి తరలిస్తున్నారు. వైకాపాకు చెందిన ఓ నాయకుడు కొండ సమీపంలో అక్రమంగా లేఔట్లు వేసి.. అందులో రహదారుల కోసం కొండను తవ్వి తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం మారినా మట్టి తవ్వకాలు ఆగడం లేదని.. దేవుడి కొండను గుల్ల చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. దీనిపై తహసీల్దార్ దానియేల్‌ను వివరణ కోరగా కొండ వద్దకు సిబ్బందిని పంపి పరిశీలిస్తామన్నారు. మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.




# ఉపాధ్యాయ వృత్తి.. నాణేల సేకరణ ప్రవృత్తి

✤ 20 దేశాల కరెన్సీతో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు

**సత్తెనపల్లి, ముప్పాళ్ల, న్యూస్‌టుడే:** రాజులు, రాజ్యాలు, ప్రభుత్వాలు అంతరించినా నాటి కాలంలో చలామణి అయిన నాణేలు.. కరెన్సీ నోట్లు ఇప్పటికీ కొందరి వద్ద భద్రంగా ఉన్నాయి. సత్తెనపల్లి మండలంలోని భృగుబండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (హెచ్‌ఈ)లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పార్వపు మారుతి రమేష్ 20 దేశాల నాణేలు, నోట్లు సేకరించారు. వాటిని పాఠశాలల్లో ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఒక పైసా, రెండు, మూడు పైసా, అణాలు, ఇతర దేశాల నోట్లను తెలియజేస్తున్నారు. రమేష్ 15 ఏళ్లుగా ఆయన స్నేహితులు, విద్యావంతులు, పాత తరం వారి నుంచి పాత నాణేలు, కరెన్సీ సేకరించి భద్రపర్చడమే కాకుండా తాను ఏ పాఠశాలలో పనిచేస్తే అక్కడ వాటిని ప్రదర్శిస్తున్నారు. మదేశాలకు చెందిన పాత కరెన్సీతో పాటు ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో వెండి రూపాయి, అణాలు ఉన్నాయి. విన్నమైన ఒకటి, రెండు, మూడు పైసలు, ఐదు, 10, 25, 50 పైసలు.. పలు దేశాలకు చెందిన నోట్లు ఉన్నాయి. అన్నీ కలిపి వెయ్యి వరకు సేకరించారు. అన్నింటిని ఒకచోట ప్రదర్శిస్తే వాటిని చూసిన వారు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ప్రవృత్తి భిన్నంగా ఉండాలనే ఆలోచనతో పాతకాలపు నోట్లు, నాణేలు సేకరిస్తున్నట్లు రమేష్ చెప్పారు. ప్రస్తుత తరం వారికి పాత నాణేలు కూడా సేకరించి భావితరాలకు వాటి ప్రాధాన్యం తెలియజేస్తున్నామని...

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పార్వపు మారుతి రమేష్

## అంతర్జాతీయ పోటీల్లో లిఖిత ప్రతిభ

**కనమర్లపూడి(శావల్యాపురం), న్యూస్‌టుడే:** ఇండోనేసియాలో ఈనెల 14 నుంచి 19 వరకు జరిగిన బాల్ బ్యాడ్మింటన్ టెస్ట్ సిరీస్‌లో ఇండియా జట్టు గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ జట్టులో మండలంలోని కనమర్లపూడికి చెందిన ముట్లూరి లిఖిత అత్యుత్తమ ప్రదర్శన చేసి జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించిందని వినుకొండ ఎన్నెస్పీ జడ్పీ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాగల రాధాకృష్ణమూర్తి తెలిపారు. స్వదేశానికి చేరుకున్న ఆమెను గ్రామ పెద్దలు, జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించినట్లు తెలిపారు.

## వన్‌స్టాప్ సెంటర్లలో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే:** మహిళా శిశువృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నరసరావుపేట, మాచర్లలో గల వన్‌స్టాప్ సెంటర్లలో ఖాళీగా ఉన్న 11 పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమాదేవి శుక్రవారం తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 25లోగా నరసరావుపేటలోని జిల్లా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో తమ దరఖాస్తులు అందజేయాలన్నారు.

# వినుకొండ ప్రజలకు తీపి కబురు

## రూ.239.57 కోట్లతో పట్టణ తాగునీటి సరఫరా పథకం అభివృద్ధికి గ్రీన్‌సిగ్నల్

**వినుకొండ, న్యూస్‌టుడే:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు వినుకొండలో పర్యటించనున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వినుకొండ పట్టణ ప్రజలకు తీపికబురు అందించింది. మంచినీటి సరఫరా పథకం అభివృద్ధి చేసేందుకు అనుమతించింది. ఇందుకు సంబంధించిన పనులకు శుక్రవారం టెండర్లు పిలిచారు. అమృత్-2.0, యూఐడీఎఫ్ నిధులు రెండు కలిపి రూ.239.57 కోట్లు ఖర్చు చేయనున్నారు. వచ్చే 30 సంవత్సరాలకు నీటి అవసరాలను తీర్చేందుకు సమపద అంచనాలను రూపొందించారు. ఈ పథకాన్ని ఏడాదిన్నరలో పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉన్నారు.

సింగరచెరువు

**ప్రాధాన్యత అంశాలు**

★ ప్రస్తుతం ఉన్న సింగర చెరువును మరింత అభివృద్ధి చేయనున్నారు. 200 ఎకరాల్లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మిస్తారు. చుట్టూ కట్టలను 25 అడుగుల ఎత్తు పెంచి మూడు వేల మిలియన్ లీటర్ల నిల్వ సామర్థ్యం ఉండేలా చూస్తారు. ★ వెల్లటూరు వద్ద ఎన్నెస్పీ కుడి ప్రధాన కాలువ నుంచి దొండపాడు చెరువు పక్కగా సింగర చెరువుతో పాటు తిమ్మాయపాలెం రోడ్డులోని నీటి శుద్ధి ప్లాంట్ వరకు 17.13 కి.మీ పొడవున 900ఎం.ఎం పైపులైన్ ఏర్పాటు చేస్తారు. దీంతో పంపింగ్ చేయకుండానే సాగర్ జలాలు వాలుగా వచ్చి చెరువుల్లోకి చేరతాయి. ★ నవాబ్‌పేట, విష్ణుకుండినగర్, కళ్యాణపురి కాలనీ, ఎన్నెస్పీకాలనీ, మార్కెట్‌యార్డు వద్ద

**★ టెండర్ పిలిచిన పురపాలక శాఖ**

మొత్తం ఆరు చోట్ల ఈఎల్ఎస్ఆర్ (ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్లు) నిర్మిస్తారు. వీటి సామర్థ్యం 43.50లక్షల లీటర్లు కాగా రోజుకు 120 లక్షల లీటర్లను నీటిని శుద్ధి చేసే ప్లాంటు కొత్తగా ఏర్పాటు చేస్తారు. ★ పంపిణీ పైపు లైన్లు కొత్తగా 55.918 కి.మీ వేసి ఇళ్లకు 10,012 కొత్త కుళాయి కనెక్షన్లు ఇస్తారు.

**టెండర్ పిలిచారు..** యూఐడీఎఫ్ నిధులు రూ.210 కోట్లు ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ పిలిచామని ప్రజారోగ్య శాఖ (గుంటూరు) ఎస్ఈ శ్రీనివాసరావు తెలిపారు. బిడ్లు దాఖలుకు వచ్చే నెల 17 తుది గడువుగా నిర్ణయించారు. అమృత్-2.0 కింద రూ.29.57 కోట్లకు త్వరలో టెండర్ ఖరారైంది. త్వరలో పనులు మొదలు పెడతారు. 2058 జనాభాకు సరిపడా నీటి అవసరాలు తీర్చేలా దీనిని డిజైన్ చేశారన్నారు.

**ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి**

ప్రాంతీయ కార్యాలయం: ఒంగోలు

H.No. 7-1004 A & B, 2వ అంతస్తు, హరిహర నగర్, 2వ లైను, మంగమూరు రోడ్డు, ఒంగోలు - 523 002

**పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన**

పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 క్రింద పర్యావరణము, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వము ప్రకటన నెం. S.O. 1533 తేది: 14-09-2006 [illegible] మెస్సర్స్ డి.యం గ్రానైట్స్, సర్వే నెం. 996/3డి2(బి) (3.463 హెక్టార్లు), 999/3డి(బి) (0.441 హెక్టార్లు) & 999/3డి2(బి) (1.562 హెక్టార్లు) కొణిదెన (గ్రా), అద్దంకి (మం), ప్రకాశం జిల్లా [illegible]

| | | |
|---|---|---|
| 1. | కంపెనీ పేరు, చిరునామా & ఫోన్ నెంబర్ | మెస్సర్స్ డి.యం గ్రానైట్స్, మైనింగ్ ఆఫ్ కలర్ గ్రానైట్, మోరం / గ్రానైట్, ఆర్టిసన్ ఎర్త్, రోడ్ మెటల్ [illegible] సర్వే నెం.996/3డి2(బి) (3.463 హెక్టార్లు), 999/3డి(బి) (0.441 హెక్టార్లు) & 999/3డి2(బి) (1.562 హెక్టార్లు) కొణిదెన (గ్రా), అద్దంకి (మం), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 9581725999 |
| 2. | ప్రతిపాదిత స్థాపన ప్రదేశము మరియు విస్తీర్ణం | సర్వే నెం. 996/3డి2(బి) (3.463 హెక్టార్లు), 999/3డి(బి) (0.441 హెక్టార్లు) & 999/3డి2(బి) (1.562 హెక్టార్లు) కొణిదెన (గ్రా), అద్దంకి (మం), ప్రకాశం జిల్లా. విస్తీర్ణం: 5.466 హెక్టార్లు |
| 3. | సంప్రదించవలసిన అధికారి వ్యక్తి చిరునామా మరియు ఫోన్ నెం. | శ్రీ మాలెంపాటి సుబ్బారావు, మేనేజింగ్ పార్టనర్ మెస్సర్స్ డి.యం గ్రానైట్స్, డి.నెం: 4-5-29/87, 4వ లైను, విద్యానగర్, గుంటూరు (పు), గుంటూరు జిల్లా-522007. ఫోన్: 9581725999 |
| 4. | ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి | రూ.50 లక్షలు |
| 5. | కార్యకలాపాల రకాలు స్వభావం మరియు సామర్థ్యం | మోరం / గ్రానైట్ ఆర్టిసన్ ఎర్త్, రోడ్ మెటల్ మరియు బ్లాక్స్ [illegible] 47,999.744 m3 & [illegible] 11,999.68 m3 [illegible] |
| 6. | ప్రజాభిప్రాయ సేకరణ తేదీ సమయం మరియు ప్రదేశం | తేది: 26-03-2026 (గురువారం) సమయము: ఉదయం 11-00 గం. ప్రదేశం: (ప్రాజెక్టు ప్రదేశం) [illegible] కొణిదెన గ్రామం, అద్దంకి మండలం, ప్రకాశం జిల్లా |
| 7. | ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు, EIA రిపోర్టు మరియు దాని యొక్క ఎగ్జిక్యూటివ్ సమ్మరీ [illegible] 1) కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, ప్రకాశం జిల్లా. 2) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, ప్రకాశం జిల్లా. 3) రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, ఒంగోలు, ప్రకాశం జిల్లా. 4) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, ప్రకాశం జిల్లా. [illegible] 9) రీజనల్ ఆఫీస్, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి. 10) తహశీల్దార్ వారి కార్యాలయం, అద్దంకి మండలం, ప్రకాశం జిల్లా. [illegible] | |

ప్రజల సలహాలు అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు ఇబ్బందులు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 30 రోజుల లోగా తెలియజేయమని కోరుతూ సంబంధిత ప్రజలు, నిర్వాసితులు, పర్యావరణ బృందాలు & చేపట్టబోయే ఈ ప్రాజెక్టు ద్వారా ప్రభావితం చెందే ప్రాణికోటి మరియు ఇతరులతో సహా తమ సలహాలను / అభ్యంతరాలను / వ్యాఖ్యలను roogl-ee1@appcb.gov.in కు ఈ-మెయిల్ ద్వారా లేదా వ్రాత పూర్వకముగా ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారికి పంపవచ్చును మరియు పైన తెలుపబడిన తేది, సమయం మరియు ప్రదేశము నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణలో కూడా పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవలసినదిగా కోరడమైనది.

సం/- పర్యావరణ ఇంజనీరు (FAC)
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి,
ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

ప్రదేశం: ఒంగోలు
తేది : 20-02-2026

# స్వచ్ఛ రథాలు వచ్చేస్తున్నాయ్

## వినుకొండలో ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

**జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే:** ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 30 మండలాల్లో స్వచ్ఛ రథాల సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు 'స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఈనెల 21న శనివారం వినుకొండలో వీటిని ప్రారంభించనున్నారు. ఉమ్మడి జిల్లాలో 57 మండలాలకు 52 చోట్ల స్వచ్ఛ రథాల ద్వారా ఘన వ్యర్థాలు సేకరించేందుకు జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే 22 చోట్ల వీటిని వినియోగిస్తున్నారు.

**50 మండలాల్లో..:** సీఎం చంద్రబాబు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 30 మండలాల్లో, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 20 మండలాల్లో స్వచ్ఛ రథాలను వినుకొండలో శనివారం ప్రారంభించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. జడ్పీ సీఈవో జ్యోతిబసు రెండు జిల్లాల నుంచి వాహనాలను వినుకొండ ఎన్నెస్పీ గ్రౌండ్‌కు తీసుకొచ్చేలా చూడాలని ఆదేశించారు. ప్రజల నుంచి సేకరించిన పాత సామగ్రికి ఆపరేటర్లు ధర కట్టి వస్తువులు అందజేస్తారు.

**ఐదుగురికి సన్మానం:** ఉత్తమ పనితీరు కనబర్చిన స్వచ్ఛ రథాల ఆపరేటర్లను సన్మానించనున్నారు. పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి, దాచేపల్లి, గురజాల, వినుకొండ మండలాలతో పాటు కృష్ణా జిల్లా బాపులపాడు మండలం స్వచ్ఛ రథం ఆపరేటర్లను సన్మాన గ్రహీతల జాబితాలో చేర్చారు.


**అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు సువర్ణావకాశం**

నేడు, రేపు సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు, రేపు (21 & 22 ఫిబ్రవరి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 92475 20500 & 95501 28306 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, 9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట, గుంటూరు


# సీఎం పర్యటన విజయవంతం చేయాలి

**వినుకొండ రూరల్, న్యూస్‌టుడే:** వినుకొండలో ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యే వరకు ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా చివరి వరకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని పర్యటనను విజయవంతం చేయాలని సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం వినుకొండలో పర్యటించనున్న నేపథ్యంలో కలెక్టర్ కృతికాశుక్లా, ఎస్పీ కృష్ణారావు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులకు ఆయన సూచనలు చేశారు. పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతల సమస్యలు రాకుండా చూడాలని ఎస్పీకి సూచించారు. సభ పూర్తి కాగానే పార్టీ క్యాడర్‌తో జరిగే సమావేశానికి పాస్‌లు తనిఖీ చేసి అనుమతి ఉన్న వారిని మాత్రమే లోపలకు పంపాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. సభకు వచ్చే వారికి సరిపడా మంచినీరు, ఆహారం ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. సభా వేదికను పరిశీలించి మార్పులు సూచించారు. పార్టీ క్యాడర్ సమావేశ వేదికపై సంతృప్తి వ్యక్తం చేశారు. స్టాల్స్ ఏర్పాటు చేసే గుడారాలకు కొద్దిపాటి మార్పులు చేయాలని కలెక్టర్‌కు సూచించారు. విధులు నిర్వహించాల్సిన వారంతా ఉదయానికే వారికి కేటాయించిన చోట ఉండేలా చూడాలన్నారు. శుక్రవారం అర్ధరాత్రి సమయానికి వంద శాతం పనులు పూర్తి చేస్తారని అధికారులు ఆయనకు వివరించారు. ఒకరోజు ముందుగానే జిల్లా అధికారులు, ఆయా శాఖల సిబ్బంది వినుకొండకు విచ్చేశారు.

కలెక్టర్, ఎస్పీలకు సూచనలు ఇస్తున్న సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటేష్

# ఈ-పంట నమోదుకు 25 వరకు గడువు పొడిగింపు

**రొంపిచర్ల, న్యూస్‌టుడే:** రైతులు సాగు చేసిన పంటలను ఈ-పంట యాప్‌లో నమోదు చేసుకోవటానికి ప్రభుత్వం ఈనెల 25 వరకు గడువు పొడిగించిందని జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు తెలిపారు. ఈ-పంట నమోదు ప్రక్రియలో పారదర్శకతను పరిశీలించటానికి రూపొందించిన సూపర్ చెక్ కార్యక్రమంలో భాగంగా ఏవో శివలలితతో కలిసి ఆయన రొంపిచర్లలో ఈ-పంటలో నమోదు చేసిన మొక్కజొన్న పొలాన్ని శుక్రవారం పరిశీలించారు. పంట వేసిన ప్రతి రైతు తప్పని సరిగా ఈ-పంటలో నమోదయ్యేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సాగు చేసిన పంటలను ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని ఏవోకు సూచించారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఈ-పంటలో నమోదు చేసుకోవటానికి గడువును ఈనెల 25వరకు పొడిగించారన్నారు. ఈ-పంటలో నమోదు ద్వారా వ్యవసాయ సంక్షేమ పథకాలు పొందవచ్చునని అన్నారు. రైతులంతా విధిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని, ఈ విశిష్ట సంఖ్యను కలిగి ఉన్న వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని, వీఏఏ దగ్గర నమోదు చేసుకోవాలని సూచించారు. వీఏఏలు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

మొక్కజొన్న పొలాన్ని పరిశీలిస్తున్న డీఏవో జగ్గారావు, ఏవో తదితరులు

# చెరువులో జారి పడి వృద్ధుడి మృతి

**వేల్పూరు(శావల్యాపురం), న్యూస్‌టుడే :** ప్రమాదవశాత్తు చెరువులో జారి పడి వృద్ధుడు మృతిచెందిన ఘటన మండలంలోని వేల్పూరులో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన యద్దనపూడి కోటేశ్వరరావు (77) భార్య 15ఏళ్ల క్రితమే చనిపోవడంతో ఒంటరిగా జీవనం సాగించేవాడు. ఎప్పటి మాదిరిగా గ్రామానికి సమీపంలోని పరమేశ్వర చెరువు కట్ట వద్దకు వెళ్లి, ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోయాడు. వెంటనే సమీపంలో ఉన్న గ్రామస్థులు గమనించి బయటకు తీసేసరికి మృతి చెందాడు. ఈయనకు ఓ కుమారుడు ఉన్నాడు. ఎస్సై మోర్ల వెంకటేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

# సెపక్‌తక్రా విజేత ఏఎన్‌యూ జట్టు

**సత్తెనపల్లి, న్యూస్‌టుడే :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం(ఏఎన్‌యూ) అంతర్ కళాశాలల సెపక్ తక్రా పోటీల విజేతగా ఏఎన్‌యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల జట్టు నిలిచింది. పట్టణంలోని విద్యాకేంద్రం డిగ్రీ కళాశాలలో శుక్రవారం పోటీలు నిర్వహించారు. ఎనిమిది జట్లు టోర్నీలో పాల్గొనగా నాకౌట్ కం లీగ్ పోటీలు జరిగాయి. ద్వితీయస్థానంలో నరసరావుపేట వాసవి డిగ్రీ కళాశాల, తృతీయ స్థానంలో సత్తెనపల్లి ప్రగతి డిగ్రీ కళాశాల జట్లు నిలిచాయి. విజేతలకు ప్రోత్సాహక బహుమతులను ఏఎన్‌యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డైరెక్టర్ పీపీఎస్ పాల్‌కుమార్ అందజేశారు. విశ్రాంత పీడీ దాసరి కోటేశ్వరరావు, సెలక్షన్ కమిటీ సభ్యులు వెంకట్రావు, వేలంగినిరెడ్డి, కళాశాల డైరెక్టర్ జానీబాషా, ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బహుమతి అందుకుంటున్న ఏఎన్‌యూ కళాశాల జట్టు సభ్యులు

# శతాధిక వృద్ధురాలు..

**రొంపిచర్ల, న్యూస్‌టుడే:** రొంపిచర్లకు చెందిన శతాధిక వృద్ధురాలు మారెళ్ల నాగమ్మ(104) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె సోదరులు మృతి చెంది ఏళ్లు గడుస్తున్నా, ఆమె వంద సంవత్సరాలు పైగా జీవించడం గొప్ప విషయమని బంధువులు, గ్రామస్థులు చర్చించుకున్నారు. ఆరోగ్యం పట్ల ఆమె తీసుకున్న జాగ్రత్తలే ఆమె దీర్ఘాయువుకు కారణమన్నారు. బాల్యం నుంచి ఆమె మృతి చెందే వరకు మూడు పూట్ల భోజనం చేసేవారని బంధువులు గుర్తుచేసుకున్నారు. పలువురు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

నాగమ్మ (పాతచిత్రం)

# ఉరేసుకుని యువకుడి బలవన్మరణం

**చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే :** ఉరేసుకుని యువకుడు బలవన్మరణం చెందిన సంఘటన చిలకలూరిపేటలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని చెరువు రోడ్డులో టిడ్కో గృహ సముదాయంలో షేక్ అబ్రహీం (25) నివాసం ఉంటున్నాడు. తల్లిదండ్రులు మృతి చెందడంతో కూలి పనులు చేసుకుని ఒంటరిగా జీవనం సాగించేవాడు. అవివాహితుడైన ఇతను మద్యానికి బానిసయ్యాడు. ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఉండటంతో మనస్తాపానికి గురై గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. మృతుడి అమ్మమ్మ ఆదాంబి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తాళ్లాయపాలెం పీఠాధిపతిపై కేసు కొట్టివేత

**నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే:** రాజధాని అమరావతి ప్రాంతంలోని తాళ్లాయపాలెంలో శ్రీశైవ క్షేత్ర పీఠాధిపతి శివస్వామిపై గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసు కొట్టివేస్తూ నరసరావుపేట ప్రధాన జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి గురువారం తీర్పు ఇచ్చారు. 2018లో మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ ఘాట్ రోడ్డులోని పార్కు వద్ద అన్యమతస్తుల చిహ్నాలు ఏర్పాటు చేశారని శివస్వామి, మరికొందరు ఆందోళన చేసి ప్రజలకు అసౌకర్యం కలిగించారని ఆయనతో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదైంది. విచారణలో నేరం రుజువు కాకపోవటంతో కేసు కొట్టివేస్తూ కోర్టు తీర్పు వెల్లడించినట్లు హిందూ లాయర్స్ ఫోరం కోఆర్డినేటర్ గుండా రాజేష్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

**బ్రాయిలర్ ధరలు** (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 115, రిటైల్ ధర - 142, చికెన్ విత్‌స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

# విద్యుత్తు వినియోగదారుల న్యాయ సదస్సు నేడు

**చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే :** చిలకలూరిపేట డివిజన్ పరిధిలో నిర్వహిస్తున్న విద్యుత్తు వినియోగదారుల న్యాయ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని డీఈఈ వై.ఏడుకొండలు శుక్రవారం తెలిపారు. మేడికొండూరు మండలం సత్తెనపల్లి రోడ్డులో పేరేచర్ల సెంటర్‌లోని శ్రీసాయి కృష్ణ కల్యాణ మండపంలో శనివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు న్యాయ సదస్సు జరుగుతుందన్నారు. డివిజన్ పరిధిలోని డోకిపర్రు, ఫిరంగిపురం, ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, చిలకలూరిపేట టౌన్-1, 2, రూరల్, గణపవరం, యడ్లపాడు జంక్షన్లకు సంబంధించి విద్యుత్తు సమస్యను వినియోగదారులు తక్షణమే పరిష్కరించుకోవచ్చునన్నారు.


**91.9FM Vijayawada 91.9 Mee FM**

**ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు**

శనివారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ. 5 - ఉ. 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ. 7 - ఉ. 11 |
| నువ్వా నేనా | ఉ. 11 - మ. 2 |
| సత్యభామ | మ. 2 - సా. 5 |
| కాలేజి స్టైల్ | సా. 5 - రా. 9 |
| ఈఎఫ్ఎం సరాగాలు | రా. 9 - రా. 11 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా. 11 - తె. 5 |

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

EENADU eClassifieds

BUSINESS SERVICES

**బంగారం కొనబడును.** బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

**బంగారం బ్యాంకులలో/** ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

BUSINESS OFFER

Running 30 Bedded Hospital Lease@ MiryalagudaTown, Nalgonda. For Obstetrics, Urology, Pediatrics, Ortho Physician. 9848231654

REAL ESTATE

GENERAL

**గుంటూరుసిటీ MG** ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేస్-1, ఫేస్-2, ఫేస్-3 & జనచైతన్య ఫ్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా కొనాలన్నా 8978056257.

HOUSE FOR SALE

TENALI

**Independent House.** South facing 250 Sq. Yards, Near Muthabavi, Gandhi Nagar, Nandulapeta, TENALI. Contact: 8790667557.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/- 5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/- ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

GENERAL

**HURRY** * Hurry 95 sq.y. House Sale. Only Rs.45Lakhs.(Negotiate) Middle of the Narasaraopet Town (Money Required) ✆ 99498 58727.

**House For Sale** చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 91776 44898, 70933 21399.

PLOT FOR SALE

GENERAL

**NH-16 (బాపట్ల జిల్లా)** కనగాల బైపాస్ దాటాక గూడవల్లి మొదట్లో 707చ॥గ॥ (14.5సెంట్లు) కమర్షియల్ ప్లాటు అమ్మకానికి కలదు. గజం రూ.11,000/- మాత్రమే. సంప్ర: 70133 78115.

**మార్కాపురం (కుంట)** దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే. దొనకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

**మంగళగిరి మం** నవులూరు గ్రా 280Y క్లియర్ టైటిల్ ప్లాట్ అమ్మకానికి కలదు. @ కాంటాక్ట్: 9920063735

SHOP FOR SALE

GENERAL

**నరసరావుపేట అరండల్‌పేటలోని** వాజ్‌పేయి రహదారిలో గల 66 గజాల కమర్షియల్ షాపు అమ్మకానికి కలదు. సెల్ 94903 42266, 94949 52020.

LEASE

GENERAL

**గుంటూరు మిర్చి యార్డ్** సమీపంలోని 720 స్క్వేర్ యార్డ్ భూమి లీజుకు ఇవ్వబడును, మరిన్ని వివరాల కొరకు: 98802 82281

TO LET

**Office Premises** is available in Sailok Complex 1st Floor at 6/1 Arundelpet, Guntur with facilities of Ac, Lift & Both Room, Contact, Cell: 92484 94407.

COMMERCIAL

**బ్రాడీపేట 4/18వ** లైను 3 ఫ్లోర్స్ బిల్డింగ్ సెల్లార్ పార్కింగ్‌తో each ఫ్లోర్ 2300 sft ఎడ్యుకేషన్, జిమ్, సూపర్ మార్కెట్, ఆఫీసులకు అనువైన బిల్డింగ్ అద్దెకు గలదు. Ph 87907 77111, 63003 66306.

JOBS

**WANTED** Experienced Accountant in a Company at Auto Nagar, Guntur. Salary Package follows Experience. Ph.90631 83834.

**SARIPUDI Suzuki,** Guntur - Hiring Managers, Cashier, CRM, CREs and Service Advisors. Both Freshers and experienced Candidates can apply. Attractive Salary + Incentives. Interview on 23-02-2026. ✆ 7799960199, 149.

**EXP. Designers** with Security features in Printing for Parjanya paper production Guntur ✆ 96768 11066, 90594 05366.

**భారతదేశ అగ్రగామి** సంస్థలో పార్ట్ / ఫుల్‌టైం బిజినెస్ పార్ట్‌నర్‌గా చేరండి. అధిక కమీషన్ పొందండి. అః 10th, వ: 30-65 సం॥ ✆ 79892 46788.

**ప్రముఖ కన్‌స్ట్రక్షన్** కంపెనీలో పని చేయుటకు 5 సం॥ల కనీస అనుభవం కల్గిన సైట్ సూపర్‌వైజర్ కావలెను. నగర పరిధిలో నివసించే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్: 91338 30555.

**జయలక్ష్మి హోండా** టూవీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్ బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, Sr.అకౌంటెంట్స్, Jr.అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సర్వీస్ అడ్వయిజర్స్, PDI ఇంచార్జ్, PDI మెకానిక్స్, మెకానిక్స్ కావలెను. 96144 55555, 91526 55555.

**గుంటూరు మాస్టర్ మైండ్స్** కాలేజీలో ఉద్యోగ ఖాళీలు: Senior బ్యాచ్ ఇన్‌ఛార్జీలు Gender: పురుషులు మాత్రమే. విద్యార్హత: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు: 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య ఉండవలెను. నెలకు జీతము: 16,000/- వరకు ఇవ్వబడును. సంప్ర: ఫోన్: 9248722246.

**హరేకృష్ణ హోంకేర్‌లో** వృద్దులను/ పేషంట్స్‌ను / పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం జీ: 18-20k ✆ 96404 68899, 96402 58899

**ప్రముఖ విద్యా సంస్థలో** పని చేయుటకు రిసెప్షనిస్ట్, టీచర్స్, టీమ్‌లీడర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి: 87126 18882. గుంటూరు.

**గుంటూరు మాస్టర్ మైండ్స్** కాలేజి నందు Senior Civil Engineersగా పని చేయుటకు పురుషులు కావలెను. జీతం: 50000/- నుండి 60000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: Civil Engineering, వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరాల కొరకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 89784 80429.

**గుంటూరు మాస్టర్ మైండ్స్** కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జీగా పని చేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం॥ల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్ నెం: 92487 33340.

**గుంటూరు మాస్టర్‌మైండ్స్** కాలేజి నందు స్టోర్‌కీపర్‌గా పనిచేయుటకు డిగ్రీ వుండి కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న పురుషులు కావలెను. జీతం: 15000/-, పర్కుచేయు ప్లేస్: గుంటూరు, పెదపలకలూరు. ఫోన్: 89784 80429.

**TATA AIA** లైఫ్ ఇన్సూరెన్స్ నందు పని చేయుటకు టీమ్‌లీడర్స్, మార్కెటింగ్ మేనేజర్స్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) రిటైర్డ్‌వారు, గృహిణులు, స్టూడెంట్స్ కావలెను. 9705313661.

**మెన్ ఇన్‌ఛార్జీలు** కావలెను. కనీసం మూడు సంవత్సరాలు హోటల్ మరియు కాలేజి మెస్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి. వంటకు ఉపయోగించే ఆధునిక పరికరాలు అయిన గ్యాస్‌స్టీమ్, తరిగే పరికరాలు, గ్రైండర్లు, చపాతి తయారీ యంత్రాలు వాడటం తెలిసి ఉండాలి. పనిచేయు ప్రదేశం: గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి, జీతం: 25000 వరకు ఇవ్వబడును. సంప్ర॥ ఫోన్ నెం: 89784 80435.

**WANTED**

తాడేపల్లి, విజయవాడలోని ప్రముఖ 200 పడకల అడ్వాన్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కొరకు నర్సింగ్ స్టాఫ్, ఇతర డిపార్ట్‌మెంట్ స్టాఫ్ కావలెను. ఇంటర్వ్యూ: ఫిబ్రవరి 25, 26, 27 ✆ 9053 755 999

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

# నరసరావుపేట

• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

## మిర్చియార్డు ఛైర్మన్ ప్రమాణ స్వీకారానికి తరలిన తెదేపా శ్రేణులు

**యడ్లపాడు:** గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్‌గా కుర్రా అప్పారావు శుక్రవారం గుంటూరులో ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో యడ్లపాడు మండలం నుంచి పెద్ద సంఖ్యలో తెదేపా నేతలు, కార్యకర్తలు, ఆయన అనుచరులు ప్రమాణ స్వీకార మహోత్సవ సభకు శుక్రవారం తరలివెళ్లారు. అప్పారావు స్వగ్రామమైన మండలంలో ఉన్నవతో పాటు యడ్లపాడు, బోయపాలెం, తిమ్మాపురం, సొలస, జగ్గాపురం, సందెపూడి, జాలాది తదితర గ్రామాల నుంచి కార్లు, ద్విచక్ర వాహనాలపై తెదేపా ఫ్లెక్సీలు, కరపత్రాలు కట్టుకుని సందడిగా వెళ్లారు. జీడీసీసీబీ మాజీ డైరెక్టర్ కుర్రా రత్తయ్య, జాలాది సాగు నీటి సంఘం అధ్యక్షుడు పోపూరి రాఘవయ్య, తెదేపా నేతలు కందిమళ్ల రఘు రామారావు, కామినేని సాయిబాబు, పోపూరి వెంకయ్య, రామారావు, నాగేశ్వరావు, వెంకటరత్తయ్య, మద్దూరి వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి ర్యాలీలో ఉన్నారు.

## 24న పేటలో ఉద్యోగ మేళా

**చిలకలూరిపేట పట్టణం:** ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, మోడరన్ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 24న చిలకలూరిపేటలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు సంస్థ జిల్లా అధికారి ఇ.తమ్మాజీ రావు, కళాశాల డైరెక్టర్ చేబ్రోలు మహేష్ శుక్రవారం తెలిపారు. ఈ మేళాకు డి-మార్ట్ సంస్థ ప్రతినిధులు హాజరవుతారన్నారు. అభ్యర్థుల విద్యార్హతల ఆధారంగా రూ.14,500 నుంచి రూ.15,500 వరకు వేతనం ఉంటుందన్నారు. ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఫార్మసీ, పీజీ చదువుకున్న వారు హాజరుకావచ్చన్నారు. చిలకలూరిపేట ఎన్నార్టీ కూడలి వద్ద ఉన్న మోడరన్ డిగ్రీ కళాశాలలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు.

## ఏఎంఆర్ హ్యాక్‌థాన్ ప్రారంభం

**నరసరావుపేట అర్బన్:** ఏఎంరెడ్డి స్మారక ఇంజినీరింగ్ కళాశాలలో ఏఎంఆర్ హ్యాక్‌థాన్ దిహీలింగ్ కోడ్-2026 శుక్రవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవో జి.కృష్ణన్ పాల్గొన్నారు. పోటీలకు పరిసర ప్రాంతాల నుంచి 199 జట్లు పాల్గొన్నాయి. అతిథులు మాట్లాడుతూ సాంకేతికత ద్వారా సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలు కనుగొనాలన్నది లక్ష్యమన్నారు. విద్యార్థుల సృజనాత్మకత, టీంవర్క్, కోడింగ్ నైపుణ్యాలు తెలుసుకోవడం ధ్యేయమని చెప్పారు. కళాశాల కార్యదర్శి శాంతిశ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


**LOSS OF PASSPORT**

I, **KOTTURI CHANDRASEKHAR** S/o. **KOTTURI SAMBASIVARAO,** R/o. Door No:9-465, C.R. Colony, Chilakaluripet, Palnadu District, AP. I lost my original **Old Passport No.J8958229** (Issued on 13-10-2011 at Hyd) on 16-12-2025, when our shop was stolen by thefts, on that day we loss Cash Bag along with my old expiry Passport at ChinnaPasumarru Village, Chilakaluripet Mandal.


## పూర్వ విద్యార్థుల సంకల్పం అభినందనీయం

ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే తదితరులు

**నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే:** పాఠశాలను అభివృద్ధి చేయాలన్న పూర్వ విద్యార్థుల సంకల్పం అభినందనీయమని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. శ్రీరామకృష్ణ ఓరియంటల్ ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో చేసిన అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్వ విద్యార్థి అర్వపల్లి మనోహర్ విటెక్ సిస్టమ్స్ నుంచి రూ.10లక్షలు ఇవ్వడం పాఠశాల పట్ల ఉన్న ఆయన ప్రేమకు నిదర్శనమన్నారు. ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో కపలవాయి విజయ్‌కుమార్, డాక్టర్ సత్యశ్రీనివాస అయ్యంగార్, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణసింగ్ పాల్గొన్నారు.

**బాధ్యతగా భావించా..** పాఠశాల విద్యాబుద్ధులు నేర్పించింది. చదువుతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, ప్రవర్తన వంటి విలువలు అలవడ్డాయి. ఆ కారణంగానే సీఏ స్థాయికి వెళ్లగలిగానని పూర్వ విద్యార్థి అర్వపల్లి మనోహర్ అన్నారు. 1993-94 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన తనను ఇటీవల పాఠశాల వజ్రోత్సవాలకు ఆహ్వానించారని, అభివృద్ధి పనుల ప్రస్తావన వచ్చినపుడు నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చానన్నారు. వి.టెక్ సిస్టమ్స్ ఫైనాన్స్ సలహాదారుగా ఆ సంస్థ సీఎస్ఆర్ కింద నిధులు అందించానని, ఇది తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు.

పూర్వ విద్యార్థి మనోహర్


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

నరసరావుపేట బజార్ బ్రాంచ్ - 15070, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601

**చరాస్తుల తొలగింపు కొరకు ప్రకటన**

గౌరవనీయమైన గుంటూరులోని గౌరవనీయ చీఫ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు యొక్క గౌరవనీయమైన **Crl. M.P. No:1171/2025** ప్రకారం 1) శ్రీమతి యర్రంశెట్టి అనురాధ, **భర్త : రాములు, 2) శ్రీ యర్రంశెట్టి రాములు, తండ్రి : శేషగిరిరావు** ఫ్లాట్ నెం.101, యర్రంశెట్టి టవర్స్, రావిపాడు రోడ్, కాకతీయ నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601 వారికి చెందిన షెడ్యూల్డ్ ఆస్తిని అడ్వకేట్ కమీషనర్ గారు ఆర్డర్ ప్రకారం షెడ్యూల్ ప్రాంగణంలో ఇన్వెంటరీ యొక్క సరైన పంచనామాతో **తేదీ.30-01-2026** న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. ఋణగ్రహీత సదరు నోటీసు ప్రచురించిన తేది నుండి 15 రోజులలోపు అన్నీ చరాస్తులను తీసివేయాలి. లేని పక్షంలో బ్యాంకు వారు సదరు చరాస్తులను చట్టరీత్యా వేలం వేయబడును.

తేది : 20.02.2026 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : నరసరావుపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

నరసరావుపేట బజార్ బ్రాంచ్ - 15070, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601

**చరాస్తుల తొలగింపు కొరకు ప్రకటన**

గౌరవనీయమైన గుంటూరులోని గౌరవనీయ చీఫ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు యొక్క గౌరవనీయమైన **Crl. M.P. No:1170/2025** ప్రకారం 1) శ్రీమతి యర్రంశెట్టి బేబి శైలజ, **భర్త : హనుమంత రావు, 2) శ్రీ యర్రంశెట్టి హనుమంత రావు, తండ్రి : శేషగిరిరావు,** ఫ్లాట్ నెం.102, యర్రంశెట్టి టవర్స్, రావిపాడు రోడ్, కాకతీయ నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601 వారికి చెందిన షెడ్యూల్డ్ ఆస్తిని అడ్వకేట్ కమీషనర్ గారు ఆర్డర్ ప్రకారం షెడ్యూల్ ప్రాంగణంలో ఇన్వెంటరీ యొక్క సరైన పంచనామాతో **తేదీ.30-01-2026** న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. ఋణగ్రహీత సదరు నోటీసు ప్రచురించిన తేది నుండి 15 రోజులలోపు అన్నీ చరాస్తులను తీసివేయాలి. లేని పక్షంలో బ్యాంకు వారు సదరు చరాస్తులను చట్టరీత్యా వేలం వేయబడును.

తేది : 20.02.2026 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : నరసరావుపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## తిరునాళ్లలో కావూరు ప్రభకు ప్రత్యేక స్థానం

మాట్లాడుతున్న రాజామల్రాజ్ రామకృష్ణ కొండలరావు

హాజరైన గ్రామస్థులు

**చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే:** కోటప్పకొండకు వెళ్లి తిరిగి వచ్చాక ప్రభ ఉత్సవం ముగింపు వేడుక మండలంలోని కావూరులో శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా మల్రాజ్ రామకృష్ణ కొండలరావును గ్రామస్థులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటప్పకొండ తిరునాళ్లలో కావూరు ప్రభకు ఎప్పుడూ ప్రత్యేకస్థానం ఉంటుందన్నారు. కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ప్రభను నిర్మించి వందల ఏళ్లుగా కోటప్పకొండకు తరలిస్తున్న గ్రామ ప్రజల్ని అభినందించారు. ఇదే ఒరవడి కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రభలు నిలిపే ప్రాంతాల్లో ప్లాట్లు వేస్తున్నారని కొందరు ఆయన దృష్టికి తీసుకెళ్లగా.. ప్రభలు కట్టే గ్రామాల వారంతా వినతిపత్రం ఇస్తే ఆ ప్రాంతాన్ని వ్యవసాయ భూములుగానే ఉంచేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్వామివారి ఊరేగింపుతో ప్రభ ఉత్సవం ముగిశాయి.

## స్వచ్ఛ నరసరావుపేట సాధిద్దాం

ఈవేస్ట్ కలెక్షన్ సెంటర్ ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి కమిషనర్ రవికుమార్

**నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే:** స్వచ్ఛ నరసరావుపేట సాధనకు సమష్టిగా కృషి చేయాలని ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ రవికుమార్ అన్నారు. పట్టణంలో గాంధీపార్కు వద్ద ఈ-వేస్ట్ కలెక్షన్ సెంటర్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో పారేస్తే గాలి, నీరు విషపూరితమవుతాయని, ప్రజలంతా ఈవేస్ట్ కేంద్రాల్లో వ్యర్థాలు అందించి స్వచ్ఛ నరసరావుపేటకు సహకరించాలన్నారు. ప్రతి నెల 10, 20 తేదీల్లో ఈ వేస్ట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. శుక్రవారం 20 కిలోల ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ రఫీ, ఏఈ జ్యోతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల ప్రదర్శన

## సైబర్ మోసాలపై అవగాహన అవసరం

**నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే:** ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్థిక భద్రత, కేవైసీ, డిజిటల్ లావాదేవీల ప్రాముఖ్యత, మోసాలపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాంతీయ మేనేజరు మాధురి మాట్లాడుతూ సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు ప్రవేశపెట్టిన అధికవడ్డీ ఇచ్చే పథకాల గురించి వివరించారు. 444 రోజులకు కాలవ్యవధికి 80 ఏళ్లు పైబడిన వారికి 7.35 శాతం, 60 ఏళ్లు పైబడిన వారికి 7.10 శాతం వడ్డీ, ఇతరులకు 6.60 ఇస్తామని చెప్పారు. ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం రాంప్రసాద్, మురళీమోహన్, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నివాస పట్టాలు ఇవ్వాలి

**ఈనాడు, అమరావతి:** శాసనసభలో శుక్రవారం శూన్య గంట (జీరో అవర్) సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో సమస్యలను ప్రస్తావించారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ నరసరావుపేటలో 30-40 ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదలకు నివాస (పొజిషన్) పట్టాలు ఇచ్చేలా చూడాలని కోరారు. దీనిపై పలుమార్లు వినతులు ఇచ్చినా రెవెన్యూ అధికారులు స్పందించడం లేదన్నారు. రెవెన్యూ మంత్రి, ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

## ట్రాఫిక్, అర్బన్ పోలీస్‌స్టేషన్ల ఏర్పాటుకు వినతి

**వినుకొండ, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే:** పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ట్రాఫిక్ నియంత్రణకు వినుకొండలో అర్బన్ పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము ఎస్పీ కృష్ణారావును కోరారు. ఈనెల 21న సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్ల పరిశీలనకు వినుకొండ వచ్చిన ఎస్పీని పార్టీ నాయకులతో కలిసి సమస్యను వివరించారు. గతంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉండేదని, ట్రాఫిక్ సమస్యలు నియంత్రించారని పేర్కొన్నారు. పట్టణం మీదుగా జాతీయ రహదారి ఉండటంతో పాటు ప్రకాశం జిల్లా, రాయలసీమకు వెళ్లే వాహనాలు, వివిధ ప్రాంతాల నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలు వినుకొండ నుంచే వెళ్లాలని, నరసరావుపేట నుంచి కళాశాలల బస్సులు, పల్లెల నుండి పాఠశాలల బస్సులు తిరుగుతుంటాయని దీని వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయన్నారు. ట్రాఫిక్, అర్బన్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, పెట్రోలింగ్ పెంచాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు. కార్యక్రమంలో సుభాని, మస్తాన్, సజీర్, దుర్గారెడ్డి, శివ తదితరులు ఉన్నారు.

## ఘనంగా గణపవరం జడ్పీహెచ్ఎస్ వార్షికోత్సవం

విద్యార్థినుల నృత్యం

**గణపవరం (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే :** నాదెండ్ల మండలం గణపవరం జడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం, పది విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణానాయక్ మాట్లాడుతూ పది విద్యార్థులు ప్రణాళికతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ పాత్ర కీలకం

**నరసరావుపేట సెంట్రల్:** ఆధునిక వైద్య విధానంలో ఫిజియోథెరపీ కీలక పాత్ర పోషిస్తుందని నెదర్లాండ్‌కు చెందిన ఫిజియోథెరపిస్ట్ మారిన్ అన్నారు. ఫిజియోథెరపీలో అధునాతన పద్ధతులపై కొత్త రఘురామయ్య కళాశాలలో శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. నొప్పి నివారణ, ప్రమాదాల అనంతరం చికిత్స, పక్షవాతం, గుండె సంబంధిత వ్యాధులకు ఫిజియోథెరపీ ఏ విధంగా సహాయపడుతుందో వివరించారు. కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి పాలడుగు శ్రీనివాసప్రసాద్, నర్సింగ్ ప్రిన్సిపల్ గోపినాథ్, జి.వి రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల అన్నదానం

**వినుకొండ, న్యూస్‌టుడే:** విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పేదలకు అన్నదానం నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు యడవల్లి సుబ్బయ్యశర్మ ఇందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించారని సంఘం నాయకులు భువనగిరి సుబ్రహ్మణ్యం తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.




(c) eenadu

## అజ్ఞాతంలోకి ఎమ్మెల్సీ అనంతబాబు దంపతులు

ఈనాడు, కాకినాడ: డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు మెడకు ఉచ్చు బిగుసుకుంది. ఇప్పటికే ఆయన భార్యను విచారించేందుకు సిట్ నోటీసులు జారీచేసిన నేపథ్యంలో అరెస్టు చేస్తారేమో అనే భయంతో హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన ఆమె... పోలీసులకు కనిపించకుండా పరారీలో ఉన్నారు. మరోవైపు సిట్ అనుబంధ ఛార్జిషీట్ వేయడం, సుప్రీంకోర్టు వేగంగా ట్రయల్ చేపట్టాలని ఆదేశించడంతో ఎమ్మెల్సీ అనంతబాబు కూడా శుక్రవారం నుంచి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. గన్‌మెన్‌కు సమాచారం ఇవ్వకుండా ఎక్కడికో వెళ్లిపోయారు. దీంతో వారు ఈ విషయాన్ని అల్లూరి జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

## నేడు వినుకొండలో సీఎం చంద్రబాబు పర్యటన

వినుకొండ, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా వినుకొండలో సీఎం చంద్రబాబు శనివారం పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 12.40 గంటలకు వినుకొండకు చేరుకుంటారు. పట్టణంలోని ఎన్నెస్పీ మైదానంలో నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. స్వచ్ఛరథాలను ప్రారంభించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. మధ్యాహ్నం 3.05 గంటలకు తెదేపా కార్యకర్తలతో సమావేశమవుతారు. 4.35 గంటలకు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను పరిశీలిస్తారు. తిరిగి 5.15 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి ఉండవల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

## పలు జిల్లాలకు వర్ష సూచన

ఈనాడు, విశాఖపట్నం: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం స్థిరంగా కొనసాగుతోంది. దీని ప్రభావంతో శనివారంలోగా అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతుందని అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శని, ఆదివారాల్లో వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడొచ్చని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రాష్ట్రంలో ఎండ తీవ్రత పెరుగుతోంది. పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి.

## లాసెట్-26కు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీ పీజీ లాసెట్-26కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లాసెట్ కన్వీనర్, మహిళా వర్సిటీ న్యాయవిభాగం ఆచార్యులు సీతాకుమారి తెలిపారు. 3, 5 సంవత్సరాల ఎల్ఎల్‌బీ, రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు అభ్యర్థులు వచ్చేనెల 12లోపు దరఖాస్తు చేసుకోవాలని, అపరాధ రుసుముతో మార్చి 28 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మే 4న ప్రవేశ పరీక్ష ఉంటుందని, వివరాలకు https://cets.apsche.ap.gov.in/ వెబ్‌సైట్‌ను పరిశీలించాలని ఆమె సూచించారు.

# నాడు నీరుగార్చి.. నేడు నిగ్గుతేల్చి..

### సుబ్రహ్మణ్యం హత్యకేసులో దాచేసిన 'అనంత' నిజాలు

అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గ అలియాస్ రోజా

ఈనాడు, కాకినాడ: కాకినాడకు చెందిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యాన్ని హత్యచేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన కేసు విచారణను వైకాపా హయాంలో పోలీసులు ఉద్దేశపూర్వకంగానే నీరుగార్చారు. ప్రధాన నిందితుడు, వైకాపా ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ (అనంతబాబు), ఆయన భార్య లక్ష్మీ దుర్గ అలియాస్ రోజాపై ఉన్న ఆధారాలు బయటపడకుండా చేశారు. హత్యలో ఇతరుల ప్రమేయం, కేసు నీరుగార్చడంలో సాంకేతిక సాక్ష్యాలను సేకరించలేదు. తాజాగా సిట్ విచారణలో ఇవన్నీ వెలుగులోకి వచ్చాయి. అప్పటి సీసీటీవీ ఫుటేజీలను సేకరించి విశ్లేషించారు. రెండో నిందితురాలిగా అనంతబాబు భార్యను చేర్చి కేసులు నమోదు చేశారు.

**కేసు తారుమారు చేయాలని..**

2022 మే 19 రాత్రి పదిగంటల సమయంలో ఎమ్మెల్సీ అనంతబాబు తన దగ్గర డ్రైవర్‌గా పనిచేసి మానేసిన సుబ్రహ్మణ్యాన్ని కారులో తీసుకువెళ్లి తీవ్రంగా కొట్టి చంపారు. తెల్లవారు రోడ్డు ప్రమాదంలో చిత్రీకరించాలని పన్నాగం పన్ని మృతుని తల్లిదండ్రులకు అదే చెప్పారు. సుబ్రహ్మణ్యం ఒంటిపై గాయాలు చూసి ఇది హత్యేనని వారు నిలదీయడం, ఎస్సీ సంఘాల ఆందోళనలతో సర్పవరం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేశారు. సాక్షుల విచారణ, శరీరంపై 31 గాయాలు, అంతర్గతంగా మరో మూడు తీవ్ర గాయాలున్నట్లు పంచనామా నివేదిక ఉన్నా.. తానే హత్య చేశానని అనంతబాబు ఒప్పుకొంటే తప్ప కేసు నమోదు చేయలేదు. ఎమ్మెల్సీకి ఇంకొందరు సాయం చేశారని, వారిని అరెస్టు చేయాలని సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు ఫిర్యాదుచేసినా పోలీసులు పట్టించుకోలేదు.

**సీసీటీవీ ఫుటేజీలు మాయం**

హత్య జరిగిన మూడు రోజులకు గానీ కేసు నమోదు చేయలేదు. అప్పటికే అనంతబాబు నివాసముండే శంకర్ టవర్స్ అపార్ట్‌మెంట్‌లో కొన్ని సీసీటీవీ ఫుటేజీలను మాయం చేశారు.

★ గతంలో వివిధ ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల నుంచి 60 ఫుటేజీలు సేకరించారు. 18 మాత్రమే.. అవీ విజయవాడలోని ప్రాంతీయ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. దృశ్యాలు నాణ్యంగా లేకపోవడం, చీకటిగా ఉండడంతో పూర్తిస్థాయిలో విశ్లేషించలేమని, కొంత సమాచారమే ఇవ్వగలమని వారు తెలిపారు. ఆధునిక పరికరాలున్న సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపకుండా పోలీసులు నాన్చారు.

★ కేసు విచారణ, నిరూపణకు అవసరమైన సెల్ టవర్ డంప్‌లు, సీడీఆర్‌లు తీసుకోలేదు. లోపభూయిష్టంగా ఛార్జిషీట్ వేశారు.

**వందల గంటల వీడియోలు వడబోస్తే..**

కీలకమైన సీసీటీవీ ఫుటేజీలను సిట్ సేకరించింది. హత్యకు ముందు, తర్వాతి రోజుల దృశ్యాలన్నీ వందల గంటలుండగా నిశితంగా పరిశీలించి హైదరాబాద్, చెన్నై సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అనంతబాబు, ఆయన భార్య కలిసి హత్య జరిగిన ప్రదేశం, అనంతరం అపార్ట్‌మెంట్‌లో ఉన్నట్లు శాస్త్రీయ నివేదిక ఇచ్చింది.

**ఫోరెన్సిక్ అధికారులు ఏం చెప్పారంటే..**

★ సుబ్రహ్మణ్యం శరీరంపై చీలికలు, దెబ్బలున్నాయి. రెండు మూడు బలమైన వస్తువులతో దాడి చేశారు.

★ భుజం దగ్గర చేతి గోళ్ల రక్కులున్నాయి.

★ హత్యలో ఇద్దరు ముగ్గురు పాల్గొనే అవకాశం ఉంది.

★ తీవ్రగాయాలు, షాక్, భయం, ఒత్తిడి కలిసి మరణానికి దారితీసి ఉండొచ్చు.

**ఆది నుంచి నిర్లక్ష్యమే**

సుబ్రహ్మణ్యం హత్యకేసులో అప్పటి పోలీసులు ఆది నుంచి నిర్లక్ష్యంగానే వ్యవహరించారు. సుప్రీం కోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, డీఎస్పీ భీమారావు, సీఐ మురళీకృష్ణలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనే అంశం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. అప్పటి ఎస్పీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 'ఎమ్మెల్సీ అనంతబాబు గారు క్షణికావేశంలో సుబ్రహ్మణ్యాన్ని నెట్టడం వల్ల అపార్ట్‌మెంట్ డ్రైనేజీలో పడడంతో తలకు ఇనుపగ్రిల్ తగిలి చనిపోయాడు' అని నమ్మబలికే ప్రయత్నం చేశారు. మృతుని శరీరంపై గాయాలు ఎక్కువగా ఉండడంతో కుటుంబసభ్యులు, దళిత సంఘాల ఆందోళనలతో హత్యకేసుగా మార్చారు. ఇప్పుడు వాళ్లంతా చిక్కుల్లో పడ్డారు.

ప్లకార్డులతో ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, గ్రామస్థులు

## భారతి సిమెంట్ పరిశ్రమ వద్ద కాంట్రాక్టు ఉద్యోగులు, రైతుల ధర్నా

### న్యాయం చేయకపోతే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక

కమలాపురం, న్యూస్‌టుడే: భారతి సిమెంట్ పరిశ్రమ కోసం భూములు కోల్పోయిన రైతులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం న్యాయం చేయకపోతే సహించమని.. ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని గ్రామస్థులతోపాటు కాంట్రాక్టు ఉద్యోగులు హెచ్చరించారు. వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం మండలం నల్లింగాయపల్లె వద్ద ఉన్న భారతి సిమెంట్ పరిశ్రమ ఎదుట శుక్రవారం వారంతా ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములు కోల్పోయిన బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన వారికి డిపాజిట్ డబ్బులు ఇవ్వాలని.. దత్తత గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని ప్లకార్డులతో నినాదాలు చేశారు. నియోజకవర్గ తెదేపా నాయకులు మద్దతు తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్మికులు, రైతులు ఆందోళన కొనసాగించారు. 2016 నుంచి 2025 వరకు పలుమార్లు ధర్నా చేసి పరిశ్రమ యాజమాన్యానికి వినతిపత్రాలు ఇచ్చినా సమస్యలు పరిష్కరించలేదని వాపోయారు. కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని యాజమాన్యానికి ఐజేఎఫ్ డిమాండ్ నోటీసు ఇవ్వగా పరిష్కరించకపోగా పది మంది కాంట్రాక్టు ఉద్యోగులను సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు వైకాపా నాయకులు పరిశ్రమ యాజమాన్యానికి మద్దతుగా పరిశ్రమలోకి వెళ్లేందుకు యత్నించగా కార్మికులు, రైతులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు జోక్యం చేసుకుని వారిని బయటకు పంపడంతో వ్యవహారం సద్దుమణిగింది. సమాచారం అందుకున్న పరిశ్రమ డైరెక్టర్ జేజే రెడ్డి అక్కడికి చేరుకుని కాంట్రాక్టు కార్మికులు, రైతులతో మాట్లాడారు. వినతిపత్రం స్వీకరించారు. పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో పరిశ్రమ మేనేజర్ భార్గవరెడ్డి. మండల కన్వీనర్లు రాఘవరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, గంగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మల్లారెడ్డి, మాజీ సర్పంచి బోగాది, నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు వేదికగా అమరావతి

- 2వ అఖిల భారత పోలీస్ సౌత్‌జోన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభంలో హోంమంత్రి అనిత

క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న జట్ల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న హోంమంత్రి వంగలపూడి అనిత. చిత్రంలో డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, క్రీడల విభాగం ఐజీ కేవీ మోహన్‌రావు

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు వేదికగా నిలుస్తుందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. రాజధానిలో నిర్మించబోయే క్రీడా నగరం (స్పోర్ట్స్ సిటీ) వీటన్నింటికీ ప్రధాన కేంద్రం కానుందని పేర్కొన్నారు. 2వ అఖిల భారత పోలీస్ సౌత్‌జోన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్ మైదానంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనిత మాట్లాడుతూ.. నిత్యం శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో తలమునకలయ్యే పోలీసు, భద్రతా బలగాల సిబ్బందిలో క్రీడాస్ఫూర్తిని చాటడానికి, శారీరక, మానసిక ఉల్లాసానికి ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మహిళా పోలీసులకు కూడా ఇదే తరహాలో ప్రత్యేకంగా స్పోర్ట్స్‌మీట్ ఏర్పాటు చేయాలని డీజీపీకి సూచించారు. అనంతరం డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ.. పోలీసు దళాల ఐక్యత, క్రమశిక్షణకు ప్రతీకగా ఈ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ నిలుస్తుందన్నారు. ఈ పోటీలకు ఆతిథ్యమివ్వడం ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖకు గొప్ప గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొనబోయే జట్ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. కార్యక్రమంలో శాంతిభద్రతల విభాగం అదనపు డీజీ మధుసూదనరెడ్డి, క్రీడల విభాగం ఐజీ కేవీ మోహన్‌రావు, డీఐజీ అన్బురాజన్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

**మొత్తం 10 జట్లు.. 5 రోజులు పోటీలు**

★ ఈ క్రికెట్ పోటీల్లో మొత్తం 10 జట్లు పాల్గొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవుల పోలీసు జట్లు, ఎన్ఎస్‌జీ, ఐటీబీపీ విభాగాలకు చెందిన జట్లు తలపడనున్నాయి. మూలపాడులోని ఏసీఏ మైదానంలో ఈ నెల 24 వరకూ మొత్తం 5 రోజుల పాటు ఈ పోటీలు కొనసాగనున్నాయి.

★ తొలి రోజైన శుక్రవారం ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ జట్ల మధ్య జరిగిన మొదటి మ్యాచ్‌లో అండమాన్ నికోబార్.. కర్ణాటక, ఐటీబీపీ జట్ల మధ్య జరిగిన రెండో మ్యాచ్‌లో కర్ణాటక జట్లు గెలుపొందాయి.

## ఎవరికీ బర్డ్ ఫ్లూ సోకలేదు

- 54 నమూనాల్లోనూ నెగెటివ్ ఫలితమే
- వైద్యారోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడి

ఈనాడు, అమరావతి: చిత్తూరు, అన్నమయ్య జిల్లాలతోపాటు రాష్ట్రంలో ఎక్కడా మనుషులకు బర్డ్ ఫ్లూ సోకలేదని వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు. చిత్తూరు జిల్లాలో ఓ యువకుడికి బర్డ్ ఫ్లూ సోకిందనే ప్రచారం వాస్తవం కాదని, ఎవరూ ఆందోళన చెందొద్దని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆ వ్యక్తితో పాటు అనుమానిత లక్షణాలున్న 54 మంది నమూనాలను తిరుపతిలోని స్విమ్స్ వైరాలజీ ల్యాబ్‌లో పరీక్షిస్తే అన్నీ నెగెటివ్ అని ఫలితం వచ్చిందని వెల్లడించారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో కోళ్లకు వచ్చిన బర్డ్ ఫ్లూ మనుషులకు రాకుండా చర్యలు చేపట్టామన్నారు. ప్రభావిత ప్రాంతాల్లోని కోళ్ల ఫారాల్లో పనిచేసేవారికి మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ముందస్తుగా చిత్తూరు, మదనపల్లె ఆసుపత్రుల్లో ప్రత్యేక పడకలు సిద్ధం చేశామన్నారు. సరైన రీతిలో ఉడికించి వండిన కోడి మాంసం, గుడ్లు తినడం సురక్షితమేనని కమిషనర్ తెలిపారు.

## మిర్చి రైతులు నష్టపోకుండా కట్టుదిట్టంగా చర్యలు

బాధ్యతలు స్వీకరిస్తున్నఅప్పారావు, పక్కన కార్యదర్శి చంద్రిక

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చి యార్డుకు వచ్చే రైతులు నష్టపోకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ కుర్రా అప్పారావు స్పష్టం చేశారు. మిర్చియార్డు ఛైర్మన్‌గా ఆయన శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు వరసిద్ధి వినాయకస్వామి దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఛైర్మన్ అప్పారావు మాట్లాడుతూ ముఖ్యంగా రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పారదర్శకంగా సేవలందిస్తామని, యార్డులో సదుపాయాల కల్పనకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని చెప్పారు. మిర్చి అమ్మకాల్లో ఈ-నామ్ పక్కాగా అమలయ్యేలా చూస్తామని, రైతులకు నగదు చెల్లింపు వ్యవస్థను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. మిర్చియార్డులో పారిశుద్ధ్యం క్షీణించకుండా చర్యలు తీసుకోవడంతో పాటు భద్రతా ప్రమాణాలు పెంచుతామన్నారు. రైతులు, వ్యాపారులు, హమాలీలు, అధికారులు, పాలకవర్గ సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ మిర్చియార్డు ప్రతిష్ఠ పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా అందరితో కలిసిమెలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. మేయర్ రవీంద్ర, మిర్చియార్డు కార్యదర్శి చంద్రిక, మిర్చి ఎగుమతి, దిగుమతి, వేమెన్, హమాలీల సంఘాల నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

డీసీసీబీలో అక్రమాల కేసులో

## గత పాలకవర్గ సభ్యుడు ఏడుకొండలు అరెస్టు

నిందితుని వివరాలు తెలుపుతున్న సీసీఎస్ డీఎస్పీ మధుసూదనరావు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (జీడీసీసీబీ)లో చోటుచేసుకున్న భారీ అక్రమాల కేసులో వైకాపా ప్రభుత్వ హయాంలో పాలకవర్గ సభ్యుడు, పల్నాడు జిల్లా మాచవరం గ్రామానికి చెందిన వెలిసెల ఏడుకొండలును అరెస్టు చేసినట్టు డీఎస్పీ మధుసూదనరావు తెలిపారు. శుక్రవారం సీసీఎస్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. నల్లపాడు బ్రాంచి పరిధిలో నిధుల దుర్వినియోగంపై 2025 నవంబరులో కేసు నమోదైంది. అప్పటి మేనేజర్ దేవరకొండ అరుణకుమారి, సీఈవో కృష్ణవేణి, బ్యాంకు ఛైర్‌పర్సన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, గత పాలకవర్గ సభ్యులు యర్రంశెట్టి ఈశ్వరప్రసాద్, నల్లపాటి రామయ్య, కోటా హరిబాబు, వట్టికొండ కోటేశ్వరమ్మ, దూమావత్ గోవిందనాయక్, వెలిసెల ఏడుకొండలు, కూనిశెట్టి శివనవీన్, పీటా వెంకటేశ్వరరావు తదితరులు మోసానికి పాల్పడినట్టు విచారణలో తేలిందని డీఎస్పీ చెప్పారు. కేసులో ఏ10 నిందితుడు ఏడుకొండలు కదలికలపై నిఘా పెట్టి.. శుక్రవారం గుంటూరు జీటీ రోడ్డులోని ఐటీసీ బస్టాప్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు చెప్పారు. మరికొంతమంది నిందితులు పరారీలో ఉన్నారని వారిని త్వరలో పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు.

## ప్రతిభకు పట్టం..!

### విద్యార్థులను ప్రోత్సహించేలా పాఠశాలల్లో సైన్స్ మహోత్సవం

28న ఉత్తమ ప్రాజెక్టుకు బహుమానం

సైన్సు ప్రాజెక్టుతో విద్యార్థులు

సత్తెనపల్లి, 75త్యాళ్లూరు, అచ్చంపేట, వినుకొండ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రోత్సాహం అందించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకొచ్చింది. పిల్లల్లో ప్రతిభను గుర్తించి వెన్నుతట్టనుంది. సైన్సుపట్ల ఆసక్తితో పాటు బాల శాస్త్రవేత్తలు రూపకల్పన చేసే ఉత్తమ ప్రాజెక్టుకు స్వయంగా ముఖ్యమంత్రి బహుమానం అందజేయనున్నారు. సైన్సు దినోత్సవం సందర్భంగా ఎక్కువ ప్రదర్శనలతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా సైన్స్ సిటీ, సమగ్ర శిక్ష సంయుక్తంగా సైన్స్ సమగ్ర మహోత్సవాన్ని రూపకల్పన చేశాయి. ఈ నెల 28న జరిగే జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు బడుల్లో ముందే మొదలయ్యాయి.

**వివరాల నమోదు ఇలా**

పాఠశాలస్థాయిలో విద్యార్థి జట్లు ఈ నెల 22 వరకు లీప్ యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. 23న శాస్త్రీయ నమూనాలు ప్రదర్శించాలి. ఇందులో విజేత జట్టు నమూనాను ప్రధానోపాధ్యాయుడి ఆధ్వర్యంలో కమిటీ ఎంపిక చేసి 2 నుంచి 4 నిమిషాల వీడియో, ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆలోచన, సృజనాత్మకతకు 25 మార్కులు, స్పష్టమైన శాస్త్రీయ ఆలోచనకు 25, నిజ జీవిత అన్వయానికి 20, వివరణ, బృందంగా పని చేసినందుకు 20, ప్రాజెక్టు తయారీకి ఉపయోగించే వస్తువులకు(పర్యావరణ హితం) మరో 10 మార్కులు కేటాయిస్తారు. ప్రతి పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి చదివే విద్యార్థులు అర్హులు. గరిష్ఠంగా ముగ్గురు చొప్పున ఒక బృందంగా ఉండాలి. ఇలా ఒక్కో పాఠశాల నుంచి గరిష్ఠంగా పది జట్ల వరకు పోటీలో పాల్గొనవచ్చు.

**జిల్లాకు ఒకటి ఎంపిక**

పాఠశాలస్థాయిలో ఎంపిక చేసిన నమూనాలను ఈ నెల 24, 25 తేదీల్లో మండలస్థాయిలో ప్రదర్శిస్తారు. వాటిలో ఉత్తమంగా ఉన్నవాటిని 28న పరిశీలిస్తారు. ఈ నెల 26న జిల్లాలో రెండు ఆదర్శ నమూనాలు ఎంపికచేసి రాష్ట్రస్థాయికి పంపిస్తారు. జిల్లాకు ఒకటి చొప్పున నమూనాలు రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసి ఈ నెల 28న ముఖ్యమంత్రి, లేదా మంత్రుల చేతులమీదుగా జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందజేస్తారు.

◆ సైన్స్ సమగ్ర మహోత్సవంలో పాల్గొనే ప్రతి విద్యార్థికి ఆన్‌లైన్ ధ్రువపత్రాన్ని అందజేయనున్నట్లు జిల్లా సైన్సు అధికారి రాజశేఖర్ తెలిపారు. రాష్ట్రస్థాయిని ఆకర్షించే ఉత్తమ ఆలోచన, ప్రాజెక్టు రూపకల్పన చేసేవిధంగా విద్యార్థుల్ని ప్రోత్సహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు

చీరాల, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తెలుగులో తీర్పు చెప్పారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా.. కాలువ ఇంద్రాణి అనే మహిళ రమాదేవికి ఇవ్వాల్సిన నగదుకు బదులు చెక్కు ఇచ్చింది. ఇది చెల్లక పోవడంతో రమాదేవి 2020లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై విచారణ చేసిన న్యాయస్థానం ఇంద్రాణికి సంవత్సర జైలు శిక్షతో పాటు రూ.3 లక్షలు చెల్లించాలని తీర్పు చెప్పింది. ఒకవేళ నగదు చెల్లించలేక పోతే మరో రెండు నెలలు జైలు శిక్ష అనుభవించాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.కాత్యాయని శుక్రవారం తెలుగులో తీర్పు చెప్పారని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జి.రమేష్ బాబు తెలిపారు. తీర్పులు తెలుగులో చెప్పిన న్యాయమూర్తిని న్యాయవాదులు, తెలుగు భాషా అభిమానులు అభినందించారు.

## యువత సేవా కార్యక్రమాలకు ముందుండాలి

ప్రారంభ కార్యక్రమంలో రోటరీ జిల్లా గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్, పక్కన క్లబ్ సభ్యులు

చిలకలూరిపేట పట్టణం, గ్రామీణ, న్యూస్‌టుడే : యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని రోటరీ క్లబ్ 3150 జిల్లా గవర్నర్ డాక్టర్ ఎస్.వి.రాంప్రసాద్ అన్నారు. పండరీపురం రోటరీ క్లబ్ అధికారిక పర్యటనలో భాగంగా శుక్రవారం పట్టణంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి, అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చిలకలూరిపేట మండలం పోతవరం గ్రామంలో 50 మొక్కలు నాటారు. రూ.1.25 లక్షలతో నిర్మించిన కళావేదిక ప్రారంభించారు. నాదెండ్ల మండలం కనపర్రు నైస్ పాఠశాలలో మూడు క్వింటాళ్ల బియ్యం అందజేశారు. ఇక్కడ పాఠశాలలో కూడా 50 మొక్కలు నాటారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ పోలిశెట్టి రాఘవయ్య, పండరీపురం రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బోనం వెంకటేశ్వర్లు, మనోజ్, కోశాధికారి సుబ్బారావు, లంకా ఆదినారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎ.మోహన్, సింగారావు, చెంచుపున్నయ్య, లింగయ్య చౌదరి, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఈ దరఖాస్తులకు మార్చి 10 వరకు అవకాశం

చిలకలూరిపేట గ్రామీణ, యడ్లపాడు, నూజండ్ల, న్యూస్‌టుడే : చిలకలూరిపేట, యడ్లపాడు, నూజండ్ల మండలాల పరిధిలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య పొందేందుకు 1వ తరగతి ప్రవేశాలకు మార్చి 10వ తేదీ వరకు నమోదు ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయా మండల ఎంఈవోలు సత్యనారాయణసింగ్, ఎంవీ నాగరత్నం, సత్యనారాయణ, రవిచంద్ర శుక్రవారం తెలిపారు. విద్యాహక్కు చట్టం 2009 అనుసరించి ప్రైవేటు విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాల్సి ఉన్నందున 2026-27 విద్యాసంవత్సరంలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల అయ్యిందని లాటరీ ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుందన్నారు. 2020 జూన్ 2 నుంచి 2021 మార్చి 31 లోపు జన్మించిన పిల్లలు అర్హులన్నారు. అనాథలు, హెచ్ఐవీ బాధిత చిన్నారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీట్లు కేటాయిస్తారని, లాటరీ ద్వారా విద్యార్థుల ఎంపిక జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల జనన ధ్రువీకరణ పత్రాలు అందించాల్సి ఉంటుందన్నారు. చిరునామా ధ్రువీకరణకు ఆధార్‌కార్డు, తల్లిదండ్రుల ఓటర్ ఐడీ, రేషన్‌కార్డు, ఉపాధి హామీ జాబ్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ ఏదో ఒకటి సమర్పించవచ్చునన్నారు. మార్చి 17న విద్యార్థుల అర్హత నిర్ధారణ జరుగుతుందన్నారు. మొదటి విడత లాటరీ మార్చి 25న, రెండో విడత లాటరీ ఏప్రిల్ 12న జరుగుతుందన్నారు.

## బైక్‌ను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

రాజుపాలెం(మార్టూరు), న్యూస్‌టుడే: రాజుపాలెం కూడలి వద్ద జాతీయ రహదారి విశ్రాంత ప్రాంగణ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బెంగళూరు నుంచి ఖమ్మం వెళ్తున్న ట్రావెల్స్ బస్సు రాజుపాలెం కూడలి వద్ద గుంటూరు రహదారి సమీపంలో మార్టూరు నుంచి చిలకలూరిపేట వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలు కాగా క్షతగాత్రుల్ని చికిత్స నిమిత్తం 108లో చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వారి పూర్తి వివరాలు తెలియరాలేదు.

## 22 నుంచి మంగళగిరి నృసింహుని బ్రహ్మోత్సవాలు

### మార్చి 3న చంద్రగ్రహణం కారణంగా రథోత్సవం రద్దు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు (తిరునాళ్లు) ఈ నెల 22 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయాన్ని రంగురంగుల దీపాలతో ముస్తాబు చేస్తున్నారు. వచ్చే నెల 5 వరకు ఈ ఉత్సవాలు కొనసాగుతాయి. అనంతరం మార్చి 6వ తేదీ నుంచి 18 వరకు ఆస్థాన అలంకారోత్సవాలు ఉంటాయి. 22వ తేదీ ఉదయం 7 గంటలకు పెండ్లికుమారుని ఉత్సవం, సాయంత్రం గ్రామోత్సవం ఈ నెల 23వ తేదీ ధ్వజారోహణం, గరుడ పతక ఆవిష్కరణ, గరుడ ముద్దల ప్రసాదం పంపిణీ ఉంటుంది. 24న హనుమంత, 25న రాజాధిరాజ, 26న ఉదయం ముత్యాలపల్లకి, రాత్రి యాలి వాహనాలపై స్వామివారి ఊరేగింపు, 27న ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి సింహ వాహనం, 28న ఉదయం హంస వాహనం, రాత్రి గజ వాహనంపై గ్రామోత్సవాలు ఉంటాయి. మార్చి1వ తేదీన ఉదయం కల్పవృక్ష, రాత్రి పొన్న వాహన సేవ ఉంటుంది. దీన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. 2వ తేదీ ఉదయం అశ్వవాహనంపై స్వామివారి ఊరేగింపు, రాత్రి దివ్య కల్యాణ మహోత్సవం నిర్వహిస్తారు.

**రథంపై కొలువుదీర్చి దర్శనం..**

మార్చి 3వ తేదీ చంద్ర గ్రహణం కారణంగా తెల్లవారుజామున 2 గంటలకే స్వామివారిని బంగారు గరుడ వాహనంపై కొలువుదీర్చి ఆలయ మాడ వీధుల్లో మాత్రమే ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ కోగంటి సునీల్‌కుమార్ తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం జరగాల్సిన రథోత్సవాన్ని రద్దు చేసినట్లు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఉదయం 7 గంటలకే స్వామి, అమ్మవార్లను రథంపై ఆశీనులు చేసి భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు. 4వ తేదీ ఉదయం వసంతోత్సవం, 5వ తేదీ పుష్పయాగోత్సవం తదితర క్రతువులు ఉంటాయని ఈవో తెలిపారు.


28వ వర్ధంతి

ప్రేమాభిమానాలకు ప్రతీకగా,
మర్యాద మన్ననలకు మారురూపుగా,
మంచితనాన్ని, మమతానురాగాలను
మాకు పంచి అచిరకాలములో దైవ సన్నిధికి
చేరిన నిన్ను మరువలేకున్నాము.
నీ దివ్యస్మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ..
అశ్రుతప్త నయనాలతో...

జననం 7-5-1973
మరణం 21-2-1998

స్వర్గీయ నన్నపనేని నగేష్‌బాబు
(S/o. కీ॥శే॥ నన్నపనేని వెంకటరత్నం గారు)
డైరెక్టర్: శ్రీ ధనలక్ష్మీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్, చిలకలూరిపేట

మేనేజ్‌మెంట్ & స్టాఫ్



శ్రీ ధనలక్ష్మీ
గ్రూప్ ఆఫ్ కంపెనీస్
చిలకలూరిపేట
అనుబంధ సంస్థలు
మరియు కుటుంబ సభ్యులు


(c) eenadu

# సత్తెనపల్లి
• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

## శ్రీవారి కల్యాణం.. చూసిన కనులదే భాగ్యం

గురజాల గ్రామీణ: పల్నాటి తిరుమలగా పేరుగాంచిన శ్రీపద్మావతి, అలివేలుమంగ సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను రజిత సింహాసనంపై ఆశీనులు గావించి ప్రత్యేక పూజలు జరిపారు. ప్రధాన అర్చకులు ఈవని బాలు శర్మ, వెంకటసూర్యసుబ్రహ్మణ్యశర్మ స్వామి వారి కల్యాణ క్రతువు నిర్వహించారు. సాయంత్ర హోమాలు, పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## భగవద్గీతపై ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే : త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక పిడుగురాళ్ల, చిలకలూరిపేట కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పెదకూరపాడులోని గారపాడు, గుజర్లనూడి గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కటికం సైదారావు, యద్దనపూడి వీరాంజనేయులు, అరుణ, కార్తీక్, నారాయణమ్మ, అనురాధ, ఎన్ వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

### మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? అమరావతి పెద్దింటమ్మ గుడికి వెళ్లే మార్గంలో రోడ్డుపై చెత్త వేస్తున్నారు. దుర్వాసనతోపాటు దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. - **కాలనీ వాసులు.** ✔ సిబ్బందిని పంపి చెత్త తొలగిస్తాం. అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. - **నాగరాజు, పంచాయతీ కార్యదర్శి, అమరావతి -న్యూస్‌టుడే, అమరావతి.**

? పట్టణంలోని పాతబస్టాండులోని సీపీఎం కార్యాలయం ఎదురుగా ఖాళీస్థలంలో చెత్త, వ్యర్థాలు పడేసి పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నారు. చెత్త, వ్యర్థాలను తొలగించాలి. - **స్థానికులు, పాతబస్టాండ్.** ✔ ఖాళీ స్థలంలో వ్యర్థాలు తొలగిస్తాం. - **విజయసారథి, శానిటరి ఇన్‌స్పెక్టర్. -న్యూస్‌టుడే, సత్తెనపల్లి**

## తెగుళ్లు తక్కువ.. ఆదాయం ఎక్కువ..!
### ఆయిల్‌పామ్ సాగుకు మొగ్గుచూపుతున్న రైతులు

మండేపూడి, లేమల్లె, బెల్లంకొండ, న్యూస్‌టుడే:

వాణిజ్య పంటలకు కేంద్రంగా మారిన పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో రైతులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపుతున్నారు. కొన్నేళ్లుగా పత్తి, మిరప పంటలకు వస్తున్న తెగుళ్లకు రైతులు నష్టాలు చవిచూస్తున్నారు. ఈ రైతులను ఆయిల్‌పామ్ సాగు చేసేలా ప్రోత్సహించి అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ రాయితీలు, ఏడాదంతా ఆదాయం పొందేలా మెలుకువలు నేర్పిస్తుండటంతో రైతులు ఎక్కువ మంది సాగుకు ముందుకొస్తున్నారు.

### అధికారుల చొరవతో ఆసక్తి

సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లో ప్రస్తుతం సత్తెనపల్లి మండలంలో 300 ఎకరాలు, అమరావతి మండలంలో 100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఆ మండలాలను మాత్రమే ప్రభుత్వం ఎంపిక చేసి రాయితీలు ఇస్తోంది. ఇప్పటికే పెదకూరపాడు నియోజకవర్గంలోని పెదకూరపాడు, అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ మండలాలకు చెందిన రైతులు ఆయిల్ పామ్ సాగు కోసం ఉద్యాన అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. కంపెనీలను ఎంపిక చేసి మొక్కలు సరఫరా చేయడానికి ఉద్యాన అధికారులు చొరవ చూపుతున్నారు. తెగుళ్లు తక్కువ, మూడు సంవత్సరాల తరువాత పంట దిగుబడి, 4 సంవత్సరాల పైబడిన చెట్లకు ఎకరాకు 6 నుంచి 12 టన్నుల వరకు దిగుబడి. ఏడాది మొత్తం నెలవారీ ఆదాయం వస్తోంది. సాగుకు ఏడాదికి హెక్టారుకు రూ.5,250 చొప్పున నాలుగేళ్లకు రూ.21వేలు, అంతర పంటలు పండించేందుకు అంతే రాయితీ ప్రభుత్వం ఇస్తుంది. బిందు సేద్యం కోసం చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 50 శాతం రాయితీతో పరికరాలు అందిస్తుంది. స్వదేశీ రకం మొక్క ఒకటి రూ.133, దిగుమతి రకం రూ.193 ఉంటాయి. స్వదేశీ రకం మొక్కలు కొనుగోలుకు ప్రభుత్వం హెక్టారుకు రూ.20వేలు, దిగుమతి రకానికి రూ.28 వేలు రాయితీ అందిస్తుంది.

ధరణికోటలో సాగు చేసిన ఆయిల్‌పామ్ పంట

### అంతర పంటలతో అదనపు రాబడి

నీటి సదుపాయం ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలతో సాగు లాభదాయకం. పంట దిగుబడి వచ్చినప్పటి నుంచి ఎకరాకు రూ. 1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఆదాయం పొందవచ్చు. అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం వస్తుంది. పంట కొనుగోలు కంపెనీలే చూసుకుంటాయి. ప్రభుత్వమే ధర నిర్ణయిస్తుంది. రైతుకు విక్రయాల్లో ఇబ్బందులు ఉండవు. - **సురేష్, ఉద్యానశాఖ అధికారి**

## సమాజం శాంతితో విలసిల్లాలి

రెంటపాళ్ల, చామర్రు, (సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక చింతన ద్వారా సమాజం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని పుష్పగిరి పీఠాధిపతి శ్రీమజ్జగద్గురు మదభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి అన్నారు. మఠం పునరుద్ధరణ, ధార్మిక, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా శ్రీవిద్యా నృసింహ సేవాభారతి ఆధ్వర్యంలో వెంకటరాజా ట్రస్ట్ చామర్రు సౌజన్యంతో సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో బాల వికాస్ కార్యక్రమాన్ని పీఠాధిపతి ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి అనుగ్రహ భాషణం చేశారు. పుష్పగిరిలోని పీఠం తర్వాత రెంటపాళ్లలో రెండో పీఠం ఏర్పాటైందన్నారు. ఈ పీఠానికి పూర్వ వైభవం తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామంలో చేపట్టనున్న సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా విద్య, విజ్ఞానం, వికాసం కోసం కృషి జరుగుతోందన్నారు. పీఠాధిపతికి తొలుత గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. * అచ్చంపేట మండలం చామర్రులో శ్రీసిద్ధిబుద్ధి సమేత వరసిద్ధి వినాయక కల్యాణోత్సవంలో పుష్పగిరి పీఠాధిపతి శ్రీమజ్జగద్గురు మదభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామి పాల్గొన్నారు. మహా కుంభాభిషేకం జరిగింది. అన్నప్రసాద వితరణలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


అనుగ్రహ భాషణం చేస్తున్న విద్యాశంకరభారతీస్వామి

## వేమన పద్యాలతో వ్యక్తిత్వ వికాసం

75త్యాళ్లూరు (పెదకూరపాడు), న్యూస్‌టుడే: వేమన పద్యాలు సమాజానికి నైతిక బోధనను అందించాయని, వాటిని చిన్నప్పటినుంచే అధ్యయనం చేయడం వల్ల వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త గుత్తికొండ కవీశ్వరానందస్వామి పేర్కొన్నారు. శుక్రవారం 75త్యాళ్లూరులో యోగి వేమన వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేమన విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. కొల్లి బ్రహ్మారెడ్డి, జన్నవరపు కోటిరెడ్డి, సీతమ్మ, మహాలక్ష్మి, కొల్లి కోటిరెడ్డి, బలుసుపాడు ముసలయ్యలు మాట్లాడారు.

వేమన విగ్రహానికి నివాళులర్పిస్తున్న కవీశ్వరానందస్వామి తదితరులు

## పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులతో ముప్పు

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులతో పర్యావరణానికి ముప్పు అని మున్సిపల్ కమిషనర్ వేణు బాబు అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలో ఈ-వ్యర్థాల సేకరణ కార్యక్రమం కమిషనర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయం నుంచి పార్కు సెంటర్ వరకు ఈ డ్రైవ్ కొనసాగించారు. కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మార్గదర్శకాలు, ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఈ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. 160 కేజీల ఈ వ్యర్థాలు సేకరించామన్నారు. ప్రజలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు తమ వద్ద ఉన్న పనికిరాని కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, మొబైల్ ఫోన్లు, బ్యాటరీలు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు ఇచ్చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చాంద్ బాషా, ఏఈ పేరం గౌతమి, మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందికి ఈ-వ్యర్థాలు అందిస్తున్న అధికారులు

## స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలి

కారంపూడి, పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : స్వచ్ఛాంధ్ర స్ఫూర్తితో గ్రామాన్ని తీర్చిదిద్దాలని సర్పంచి తోడేటి రాజేశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని పేటసన్నెగండ్ల సచివాలయం వద్ద పంచాయతీ కార్మికులకు సమదుస్తులు, చెత్తసేకరణ రిక్షాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సుబ్బారావు, చప్పిడి రాము, వీరాంజనేయులు, నాగేశ్వరరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు. * పట్టణంలోని పిల్లుట్లరోడ్డులో శనివారం ఉదయం 8గంటలకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఐ.శ్రీనివాసులు తెలిపారు. చెత్త రహిత పరిపాలన అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హాజరు అవుతారని, పట్టణ ప్రజలు, పాలకవర్గం సభ్యులు వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

రిక్షాలు అందుకున్న కార్మికులతో అధికారులు

## కంపెనీలు పెట్టని భూములు రైతులకు ఇవ్వాలి

గురజాల, న్యూస్‌టుడే: పల్నాడులో భూములు కొనుగోలు చేసి సిమెంటు కర్మాగారాలు ఏర్పాటు చేయకపోవడాన్ని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తప్పుపట్టారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ అంబుజా సిమెంట్స్‌కు 1997లో కేటాయించిన భూములు ఆతర్వాత అల్ట్రాటెక్, అదానికి మారాయి కానీ కంపెనీలు ఏర్పాటు మాత్రం జరగలేదన్నారు. 2వేల ఎకరాల భూములు 25 సంవత్సరాల నుంచి వారి పరిధిలో ఉన్నాయన్నారు. తక్కువ ధరకు రైతులు భూములిచ్చి కూలీలుగా మారిపోయారని, పరిశ్రమలు రాకపోవడంతో యువతకు ఉద్యోగాలు రాలేదన్నారు. దాచేపల్లి మండలంలో 25 సంవత్సరాల క్రితం 12 వందల ఎకరాల భూములు కొనుగోలు చేశారని, అవి కూడా నిరుపయోగంగా ఉన్నాయన్నారు. కంపెనీలు పెట్టని భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని రైతులకు ఇవ్వాలన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఇప్పటికే యజమానులకు నోటీసులు ఇచ్చామని, ఏళ్లుగా ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోలేదో పరిశీలిస్తామన్నారు.

## బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యం

బెల్లంకొండ, న్యూస్‌టుడే: బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ అన్నారు. శుక్రవారం ఆయన బెల్లంకొండలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయింపులే నిదర్శనమన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం కల్పిస్తూ విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రాయవరం గ్రామంలోని సబ్‌స్టేషన్ విద్యుత్తు సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏఈ కోటేశ్వరరావు తెలిపారు. 11కేవీ ఇండస్ట్రియల్, రాయవరం, ఆత్మకూరు గ్రామాలకు చెందిన ఫీడర్ల మరమ్మతుల నేపథ్యంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అధిక వడ్డీ ఆశతో మోసపోవద్దు

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: అధిక వడ్డీ ఆశతో ప్రైవేటు సంస్థలను నమ్మి మోసపోవద్దని యూనియన్ బ్యాంకు మేనేజర్ వాసుదేవ్ అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని రింగురోడ్డు నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వడ్డీ రేట్లు తక్కువ ఉన్నా భరోసా ఉంటుందన్నారు. తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నామని చెప్పారు. బ్యాంకు సిబ్బంది వీరబ్రహ్మేంద్ర, అమర ప్రసాద్, డేవిడ్, సాగర్, భానురేఖ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న బ్యాంకు అధికారులు

## ప్రైవేటు పాఠశాలల్లో పేదలకు ఉచిత సీట్లు

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: క్రోసూరు మండలంలోని ఎనిమిది ప్రైవేటు పాఠశాల్లో పేద విద్యార్థుల ప్రవేశానికి అవకాశం కల్పిస్తున్నట్లు ఎంఈవోలు శ్రీనివాసరావు, ఎం.గురవయ్య తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి మొదటి తరగతిలో ప్రవేశానికి 25 శాతం సీట్లు కేటాయించిన విషయాన్ని తెలియజేశారు. ఫిబ్రవరి 20 నుంచి మార్చి 10 వరకు గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో, విద్యావనరుల కేంద్రాలు, అంతర్జాల కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 2020 జూన్ 2 నుంచి 2021 మే 31 మధ్య జన్మించిన విద్యార్థులు ప్రవేశానికి అర్హులన్నారు.

## సామాజిక తనిఖీపై సమన్వయ సమావేశం

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ పథకానికి సంబంధించి 17వ విడత సామాజిక తనిఖీపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎస్ఆర్పీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 30వ తేదీ వరకు తనిఖీ కొనసాగుతుందని తెలిపారు. ఉపాధి హామీ సిబ్బంది, క్షేత్ర సహాయకులు, సామాజిక బృందాలు సహకరించాలని ఆదేశించారు.

సిబ్బందితో చర్చిస్తున్న ఎంపీడీవో, అధికారులు

## చిరు వ్యాపారులకు రుణాలివ్వాలి

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: చిరు వ్యాపారులకు రుణాలు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ ప్రవేశ పెట్టిన ముద్ర రుణాలు అర్హులైన వారికి మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు వీరాంజనేయులు, చంద్రశేఖర్, వీరేంద్ర, జిలాని, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## పాచిపట్టిన నీరే గతి..!

పిన్నెల్లిలోని వీరభద్ర స్వామి ఆలయం ఎదుట పంచాయతీ వారు ఏర్పాటు చేసిన నీటితొట్టి పాచి పట్టి అధ్వానంగా మారింది. నీటితొట్టెను శుభ్రం చేయకపోవడంతో అడుగు భాగంలో ఆకుపచ్చగా పాచి తెట్టుకట్టింది. స్థానికులు ఈ నీటినే వినియోగిస్తున్నారు. నీరు తాగి అనారోగ్యానికి గురికావడంతోపాటు చర్మ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నామని మహిళలు వాపోతున్నారు. వెంటనే నీటి తొట్టెను శుభ్రం చేయాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, మాచవరం**

## రోడ్డుపైకి మురుగు నీరు!

దాచేపల్లి మండల పరిధిలోని పొందుగల గ్రామంలో రాష్ట్ర రహదారిపై మురుగు నీరు పారుతోంది. గ్రామంలో సరైన మురుగు కాలువ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే నీరు నేరుగా రోడ్డుపైకి చేరుతోంది. చెత్తతోపాటు నీరు నిల్వ ఉండడం వల్ల దుర్వాసన వ్యాపిస్తోంది. ప్రధాన రహదారిపై మురుగు నీరు ప్రవహించడం వల్ల ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడినప్పుడు పరిస్థితి మరింత దారుణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, దాచేపల్లి**

## ఎగుడుదిగుడు దారితో అవస్థలు

గుంటూరు-హైదరాబాద్ ప్రధాన రహదారిలో సత్తెనపల్లి నుంచి వెన్నాదేవి వరకు నాలుగు వరుసల రహదారి నాలుగేళ్ల క్రితం నిర్మించారు. రహదారిలో కల్వర్టు వద్ద తారు లేచి గోతులు ఏర్పడ్డాయి. తారు ఒక్కచోట కాంక్రీటుగా మారింది. అక్కడ రోడ్డు ఎగుడుదిగుడుగా ఉండటంతో వేగంగా వచ్చిన వాహనాలు అదుపుతప్పుతున్నాయి. రాకపోకలకు ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగేవరకు వేచి చూడకుండా అధికారులు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, సత్తెనపల్లి గ్రామీణ**

## ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

రెంటచింతల, న్యూస్‌టుడే : రాబోయే విద్యాసంవత్సరంలో ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో చేరేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ పాపయ్య తెలిపారు. ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఫిబవరి24 నుంచి మార్చి 31 వరకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బీసీ, ఓసీ విద్యార్థులు 2014 సెప్టెంబరు-1- 2016 ఆగస్టు మధ్య, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2012 సెప్టెంబరు1-2016 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐదో తరగతి చదివి ఉండాలని, పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టీలు రూ.125, బీసీ, ఓసీలు రూ.200లు చెల్లించాలని చెప్పారు. రిజర్వేషన్, ప్రతిభ ఆధారంగా ప్రవేశాల ఎంపిక ఉంటుందన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

శంకుస్థాపనలో పాల్గొన్న తెదేపా నాయకులు

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: తెలుగు దేశం పార్టీకి కార్యకర్తలే బలమని తెదేపా నాయకుడు జూలకంటి గౌతమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని 27వ వార్డులో రెహమానియా మసీదు వద్ద రూ.30లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. మాచర్ల నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా రోడ్లు డ్రైనేజీ కాలువలు, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్, కమిషనర్ వేణుబాబు, పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కోమెర దుర్గారావు, కేశవరెడ్డి, మంజుల వెంకటేశ్వర్లు, అన్వర్ భాష, జాని భాష తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు యార్డుకు తరలిన తెదేపా శ్రేణులు

జెండా ఊపి ప్రారంభిస్తున్న తెదేపా నాయకులు

అచ్చంపేట, బెల్లంకొండ, న్యూస్‌టుడే : గుంటూరు మిర్చి యార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అచ్చంపేట మండలం నుంచి శుక్రవారం తరలి వెళ్లారు. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సూచనల మేరకు పార్టీ జెండాలు అలంకరించిన ప్రత్యేక వాహనాల్లో నాయకులు బయలుదేరారు. మండల తెదేపా అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, క్లస్టర్ ఇన్‌ఛార్జి బత్తుల శ్రీనివాసరావు, వెనిగండ్ల కోటయ్య, షేక్ కాసులా, సందిపోగు సామియేలు, గోళ్లమూడి చందు, తుమ్మా విజయరెడ్డి, రేపూడి జోజి, తెల్లపాటి రత్నకుమారి తదితరులు వెళ్లారు. * బెల్లంకొండ మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు తరలివెళ్లారు. రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్కే మస్తాన్ షరీఫ్, బెల్లంకొండ సర్పంచ్ జ్యోతి సముద్రం తదితరులు ఉన్నారు.

## ఎయిర్‌పోర్టు భూములపై నివేదిక

ఎయిర్‌పోర్టు ప్రతినిధులతో చర్చిస్తున్న తహసీల్దార్

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ వద్ద నిర్మించనున్న విమానాశ్రయం నిర్మాణానికి కావలసిన భూముల సేకరణపై మాచర్ల తహసీల్దార్ కిరణ్ శుక్రవారం ఎయిర్‌పోర్టు ప్రతినిధులతో చర్చించారు. మండల పరిధిలోని పశువేముల, చింతలతండా, నాగులవరం, విజయపురి సౌత్ గ్రామాల్లో 800 ఎకరాల్లో నిర్మించనున్న స్థలాన్ని కేంద్ర ప్రభుత్వం పంపిన ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ బృందం సభ్యులు పరిశీలించారు. వారికి భూముల వివరాలు, రికార్డులను తహసీల్దార్ తెలియజేశారు. దీనిపై సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమన్ సర్కార్, ఆయుషీ రాయ్, అనందితా రాయ్, ప్రోజిత్ ముఖర్జీ, ఆర్ఐ అనిల్‌కుమార్, సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వో చిరంజీవినాయక్ పాల్గొన్నారు.

## యాదవ మహాసభ జిల్లా యువజన అధ్యక్షుడిగా కృష్ణ

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యువజన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన జక్కుల కృష్ణ ఎన్నికయ్యారు. విజయవాడలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ యాదవ సామాజికవర్గం ఐక్యతకు, అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింకా నారాయణరావు, మాజీ ఉపాధ్యక్షుడు వెంకట సత్యనారాయణ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెద్దబోయిన శ్రీనివాసరావు, రాష్ట్ర యూత్ విభాగం అధ్యక్షుడు ఆల అనంతరామయ్య, డి. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 25న ఉద్యోగ మేళా

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: ఈ నెల 25న మాచర్ల ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి తమ్మాజీరావు తెలిపారు. 18-35 సంవత్సరాలు నిండిన వారు అర్హులన్నారు. నిరుద్యోగులు ధ్రువీకరణ పత్రాల నకలుతో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే మేళాలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తమ్మాజీరావు తెలిపారు.

## క్రోసూరు మోడల్ పాఠశాలలో ప్రవేశాలు

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే : పీఎంశ్రీ ఏపీ మోడల్ పాఠశాల క్రోసూరులో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం.మేరీసుసన్ తెలిపారు. ఈ నెల 24 నుంచి మార్చి 3వ తేదీ వరకు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించనున్నట్లు చెప్పారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 12న క్రోసూరులో జరుగుతుందన్నారు.

## పేదలకు నివాస పట్టాలు ఇవ్వాలి

ఈనాడు, అమరావతి: శాసనసభలో శుక్రవారం శూన్య గంట (జీరో అవర్) సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో సమస్యలను ప్రస్తావించారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ నరసరావుపేటలో 30-40 ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదలకు నివాస (పొజిషన్) పట్టాలు ఇచ్చేలా చూడాలని కోరారు. దీనిపై పలుమార్లు వినతులు ఇచ్చినా రెవెన్యూ అధికారులు స్పందించడం లేదన్నారు. రెవెన్యూ మంత్రి, ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

## ఆలయ ధ్వంసం హేయమైన చర్య

పుట్లగూడెం(అచ్చంపేట), న్యూస్‌టుడే: పుట్లగూడెంలోని శ్రీతుల్జాభవాని మునేశ్వరస్వామి ఆలయంపై మరో పర్యాయం గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయడం దారుణమని అఖిల భారత గిరిజన వికాస్ పరిషత్ ఉపాధ్యక్షుడు వి.శ్రీనివాస్‌నాయక్ అన్నారు. ధ్వంసమైన ఆలయాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. అచ్చంపేట, బెల్లంకొండ మండలాల్లోని గిరిజనులు పూజించే అమ్మవారి ఆలయం ఆనవాళ్లు లేకుండా చేయాలని దుండగులు చేస్తున్న యత్నాలను ఖండించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట సంఘం నాయకులు బాణవతు మురళినాయక్, ఎం.శివనాయక్, గూగులోతు సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ పాత్ర కీలకం

నరసరావుపేట సెంట్రల్: ఆధునిక వైద్య విధానంలో ఫిజియోథెరపీ కీలక పాత్ర పోషిస్తుందని నెదర్లాండ్‌కు చెందిన ఫిజియోథెరపిస్ట్ మారిన్ అన్నారు. ఫిజియోథెరపీలో అధునాతన పద్ధతులపై కొత్త రఘురామయ్య కళాశాలలో శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. నొప్పి నివారణ, ప్రమాదాల అనంతరం చికిత్స, పక్షవాతం, గుండె సంబంధిత వ్యాధులకు ఫిజియోథెరపీ ఏ విధంగా సహాయపడుతుందో వివరించారు. కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి పాలడుగు శ్రీనివాసప్రసాద్, నర్సింగ్ ప్రిన్సిపల్ గోపీనాథ్, జి.వి రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## దాతలు.. గొంతు తడుపుతున్నారు



రెంటపాళ్ల, ఫణిదం (సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: సాధారణంగా విద్యార్థులకు దాతలు పుస్తకాలు, పెన్నులు అందిస్తారు. కొందరైతే తరగతి గదులకు సాయం అందిస్తారు. సత్తెనపల్లి మండలంలోని పాఠశాలల్లో విద్యార్థుల దాహార్తిని తీరుస్తున్నారు. వెన్నాదేవిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐదేళ్లుగా గ్రామస్థుడు రవిచంద్రన్ తాగు నీరు ఉచితంగా అందిస్తున్నారు. రోజూ ఏడు 20 లీటర్ల డబ్బాలు పాఠశాలకు పంపిస్తున్నారు. సెలవులు, ప్రత్యేక తరగతుల సమయంలోనూ విద్యార్థుల గొంతు తడుపుతున్నారు. ఫణిదం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం సమకూర్చిన ఆర్వో ప్లాంటు మరమ్మతులకు గురైంది. బాలబాలికలు బాటిళ్లలో ఇంటి నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వచ్చింది. ఈ దుస్థితిని గమనించిన స్థానికులు సుమారు రూ.50 వేలు పోగుచేశారు. ఆడబ్బులతో ప్లాంటు మరమ్మతులు చేయించడంతో విద్యార్థుల తాగునీటి ఇక్కట్లు తీరాయి. నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ సభ్యులు ఉమ్మడిగా తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. సామాజిక సేవ చేస్తున్న జలదాతలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఏఎంఆర్ హ్యాక్‌థాన్ ప్రారంభం

నరసరావుపేట అర్బన్: ఏఎం రెడ్డి స్మారక ఇంజినీరింగ్ కళాశాలలో ఏఎంఆర్ హ్యాక్‌థాన్ దీహీలింగ్ కోడ్-2026 శుక్రవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవో జి.కృష్ణన్ పాల్గొన్నారు. పోటీలకు పరిసర ప్రాంతాల నుంచి 199 జట్లు పాల్గొన్నాయి. అతిథులు మాట్లాడుతూ సాంకేతికత ద్వారా సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలు కనుగొనాలన్నది లక్ష్యమన్నారు. విద్యార్థుల సృజనాత్మకత, టీంవర్క్, కోడింగ్ నైపుణ్యాలు తెలుసుకోవడం ధ్యేయమని చెప్పారు. కళాశాల కార్యదర్శి శాంతిశ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం చోరీ జరిగింది. గ్రామానికి చెందిన గొట్టిముక్కల రమణారెడ్డి, కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లారు. ఎవరూ లేరని గమనించిన దుండగులు తాళాలు పగులగొట్టి లోనికి వెళ్లి ఆరు సవర్ల బంగారు నగలు ఎత్తుకెళ్లారని బాధితులు వాపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

## కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి

నియామక పత్రం అందుకుంటున్న శ్రీనివాసరెడ్డి

క్రోసూరు (అచ్చంపేట), న్యూస్‌టుడే: క్రోసూరుకు చెందిన నారు శ్రీనివాసరెడ్డి భాజపా పల్నాడు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా శుక్రవారం నియమితులయ్యారు. వేలూరి శశికుమార్ ద్వారా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. శ్రీనివాసరెడ్డిని పార్టీ శ్రేణులు అభినందించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
దాచేపల్లి బ్రాంచ్, దాచేపల్లి గ్రామం, పల్నాడు జిల్లా, నరసరావుపేట, సెల్: 99495 70800
అద్దెకు/లీజుకు భవనము కావలెను
మా బ్యాంకు యొక్క దాచేపల్లి శాఖ బదిలీ కొరకు దాచేపల్లి మెయిన్ రోడ్ పరిధిలో అద్దె/లీజు కొరకు 2000 చ॥అ॥ల నుండి 2500 చ॥అ॥లు గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్ కావలయును. దాచేపల్లి ప్రాంతంలో అసక్తి వున్నవారు ఇతర వివరముల కొరకు పైన తెలిపిన బ్యాంకు చిరునామా నందు సంప్రదించగలరు.
తేది:20-02-2026 రీజనల్ మేనేజర్, ఆర్.బి.ఓ-IV, నరసరావుపేట.

(c) eenadu

## అజ్ఞాతంలోకి ఎమ్మెల్సీ అనంతబాబు దంపతులు

ఈనాడు, కాకినాడ: డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు మెడకు ఉచ్చు బిగుసుకుంది. ఇప్పటికే ఆయన భార్యను విచారించేందుకు సిట్ నోటీసు జారీచేసిన నేపథ్యంలో అరెస్టు చేస్తారనే భయంతో హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన ఆమె... పోలీసులకు కనిపించకుండా పరారీలో ఉన్నారు. మరోవైపు సిట్ అనుబంధ ఛార్జిషీట్ వేయడం, సుప్రీంకోర్టు వేగంగా ట్రయల్ చేపట్టాలని ఆదేశించడంతో ఎమ్మెల్సీ అనంతబాబు కూడా శుక్రవారం నుంచి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. గన్‌మెన్‌కు సమాచారం ఇవ్వకుండా ఎక్కడికో వెళ్లిపోయారు. దీంతో వారు ఈ విషయాన్ని అల్లూరి జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

## నేడు వినుకొండలో సీఎం చంద్రబాబు పర్యటన

వినుకొండ, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా వినుకొండలో సీఎం చంద్రబాబు శనివారం పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 12.40 గంటలకు వినుకొండకు చేరుకుంటారు. పట్టణంలోని ఎన్నెస్పీ మైదానంలో నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. స్వచ్ఛరథాలను ప్రారంభించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. మధ్యాహ్నం 3.05 గంటలకు తెదేపా కార్యకర్తలతో సమావేశమవుతారు. 4.35 గంటలకు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను పరిశీలిస్తారు. రాత్రి 5.15 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి ఉండవల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

## పలు జిల్లాలకు వర్ష సూచన

ఈనాడు, విశాఖపట్నం: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం స్థిరంగా కొనసాగుతోంది. దీని ప్రభావంతో శనివారంలోగా అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతుందని అంచనా వేసింది. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శని, ఆదివారాల్లో వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాలలో తేలికపాటి జల్లులు పడొచ్చని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రాష్ట్రంలో ఎండ తీవ్రత పెరుగుతోంది. పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి.

## లాసెట్-26కు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీ పీజీ లాసెట్-26కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లాసెట్ కన్వీనర్, మహిళా వర్సిటీ న్యాయవిభాగం ఆచార్యులు సీతాకుమారి తెలిపారు. 3, 5 సంవత్సరాల ఎల్ఎల్‌బీ, రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు అభ్యర్థులు వచ్చేనెల 12లోపు దరఖాస్తు చేసుకోవాలని, అపరాధ రుసుముతో మార్చి 28 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మే 4న ప్రవేశ పరీక్ష ఉంటుందని, వివరాలకు https://cets.apsche.ap.gov.in/ వెబ్‌సైట్‌ను పరిశీలించాలని ఆమె సూచించారు.

# నాడు నీరుగార్చి.. నేడు నిగ్గుతేల్చి..

### • సుబ్రహ్మణ్యం హత్యకేసులో దాచేసిన 'అనంత' నిజాలు

అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గ అలియాస్ రోజా

ఈనాడు, కాకినాడ: కాకినాడకు చెందిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యాన్ని హత్యచేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన కేసు విచారణను వైకాపా హయాంలో పోలీసులు ఉద్దేశపూర్వకంగానే నీరుగార్చారు. ప్రధాన నిందితుడు, వైకాపా ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ (అనంతబాబు), ఆయన భార్య లక్ష్మీదుర్గ అలియాస్ రోజాపై ఉన్న ఆధారాలు బయటపడకుండా చేశారు. హత్యలో ఇతరుల ప్రమేయం, కేసు నిరూపణకు సాంకేతిక సాక్ష్యాలను సేకరించలేదు. తాజాగా సిట్ విచారణలో ఇవన్నీ వెలుగులోకి వచ్చాయి. అప్పటి సీసీటీవీ పుటేజీలను సేకరించి విశ్లేషించారు. రెండో నిందితురాలిగా అనంతబాబు భార్యను చేర్చి కేసులు నమోదు చేశారు.

### కేసు తారుమారు చేయాలని..

2022 మే 19 రాత్రి పదిగంటల సమయంలో ఎమ్మెల్సీ అనంతబాబు తన దగ్గర డ్రైవర్‌గా పనిచేసి మానేసిన సుబ్రహ్మణ్యాన్ని కారులో తీసుకువెళ్లి తీవ్రంగా కొట్టి చంపారు. తొలుత రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని పన్నాగం పన్ని మృతుని తల్లిదండ్రులకూ అదే చెప్పారు. సుబ్రహ్మణ్యం ఒంటిపై గాయాలు చూసి ఇది హత్యేనని వారు నిలదీయడం, ఎస్సీ సంఘాల ఆందోళనలతో సర్పవరం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేశారు. సాక్షుల విచారణ, శరీరంపై 31 గాయాలు, అంతర్గతంగా మరో మూడు తీవ్ర గాయాలున్నట్లు పంచనామా నివేదిక ఉన్నా.. తానే హత్య చేశానని అనంతబాబు ఒప్పుకొంటే తప్ప కేసు నమోదు చేయలేదు. ఎమ్మెల్సీకి ఇంకొందరు సాయం చేశారని, వారినీ అరెస్టు చేయాలని సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు ఫిర్యాదుచేసినా పోలీసులు పట్టించుకోలేదు.

### సీసీటీవీ పుటేజీలు మాయం

హత్య జరిగిన మూడు రోజులకు గానీ కేసు నమోదుచేయలేదు. అప్పటికే అనంతబాబు నివాసముండే శంకర్ టవర్స్ అపార్ట్‌మెంట్‌లో కొన్ని సీసీటీవీ పుటేజీలను మాయం చేశారు.

★ గతంలో వివిధ ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల నుంచి 60 పుటేజీలు సేకరించారు. 18 మాత్రమే.. అవీ విజయవాడలోని ప్రాంతీయ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. దృశ్యాలు నాణ్యంగా లేకపోవడం, చీకటిగా ఉండడంతో పూర్తిస్థాయిలో విశ్లేషించలేమని, కొంత సమాచారమే ఇవ్వగలమని వారు తెలిపారు. ఆధునిక పరికరాలున్న సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపకుండా పోలీసులు నాన్చారు.

★ కేసు విచారణ, నిరూపణకు అవసరమైన సెల్ టవర్ డంప్‌లు, సీడీఆర్‌లు తీసుకోలేదు. లోపభూయిష్టంగా ఛార్జిషీట్ వేశారు.

### వందల గంటల వీడియోలు వడబోస్తే..

కీలకమైన సీసీటీవీ పుటేజీలను సిట్ సేకరించింది. హత్యకు ముందు, తర్వాతి రోజుల దృశ్యాలన్నీ వందల గంటలుండగా నిశితంగా పరిశీలించి హైదరాబాద్, చెన్నై సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అనంతబాబు, ఆయన భార్య కలిసి హత్య జరిగిన ప్రదేశం, అనంతరం అపార్ట్‌మెంట్‌లో ఉన్నట్లు శాస్త్రీయ నివేదిక ఇచ్చింది.

### ఫోరెన్సిక్ అధికారులు ఏం చెప్పారంటే..

★ సుబ్రహ్మణ్యం శరీరంపై చీలికలు, దెబ్బలున్నాయి. రెండు మూడు బలమైన వస్తువులతో దాడి చేశారు.

★ భుజం దగ్గర చేతి గోళ్ల రక్కులున్నాయి.

★ హత్యలో ఇద్దరు ముగ్గురు పాల్గొనే అవకాశం ఉంది.

★ తీవ్రగాయాలు, షాక్, భయం, ఒత్తిడి కలిసి మరణానికి దారితీసి ఉండొచ్చు.

### ఆది నుంచి నిర్లక్ష్యమే

సుబ్రహ్మణ్యం హత్యకేసులో అప్పటి పోలీసులు ఆది నుంచి నిర్లక్ష్యంగానే వ్యవహరించారు. సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, డీఎస్పీ భీమారావు, సీఐ మురళీకృష్ణలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనే అంశం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. అప్పటి ఎస్పీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 'ఎమ్మెల్సీ అనంతబాబు గారు క్షణికావేశంలో సుబ్రహ్మణ్యాన్ని నెట్టడం వల్ల అపార్ట్‌మెంట్ డ్రైనేజీలో పడడంతో తలకు ఇనుపగ్రిల్ తగిలి చనిపోయాడు' అని నమ్మబలికే ప్రయత్నం చేశారు. మృతుని శరీరంపై గాయాలు ఎక్కువగా ఉండడంతో కుటుంబసభ్యులు, దళిత సంఘాల ఆందోళనలతో హత్యకేసుగా మార్చారు. ఇప్పుడు వాళ్లంతా చిక్కుల్లో పడ్డారు.

ప్లకార్డులతో ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, గ్రామస్థులు

## భారతి సిమెంట్ పరిశ్రమ వద్ద కాంట్రాక్టు ఉద్యోగులు, రైతుల ధర్నా

### న్యాయం చేయకపోతే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక

కమలాపురం, న్యూస్‌టుడే: భారతి సిమెంట్ పరిశ్రమ కోసం భూములు కోల్పోయిన రైతులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం న్యాయం చేయకపోతే సహించమని.. ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని గ్రామస్థులతోపాటు కాంట్రాక్ట్ ఉద్యోగులు హెచ్చరించారు. వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం మండలం నల్లింగాయపల్లె వద్ద ఉన్న భారతి సిమెంట్ పరిశ్రమ ఎదుట శుక్రవారం వారంతా ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములు కోల్పోయిన బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన వారికి డిపాజిట్ డబ్బులు ఇవ్వాలని.. దత్తత గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని ప్లకార్డులతో నినాదాలు చేశారు. నియోజకవర్గ తెదేపా నాయకులు మద్దతు తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్మికులు, రైతులు ఆందోళన కొనసాగించారు. 2016 నుంచి 2025 వరకు పలుమార్లు ధర్నా చేసి పరిశ్రమ యాజమాన్యానికి వినతిపత్రాలు ఇచ్చినా సమస్యలు పరిష్కరించలేదని వాపోయారు. కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని యాజమాన్యానికి జీవీఎల డిమాండ్ చేసినా ఇవ్వాలని పరిష్కరించకపోగా పది మంది కాంట్రాక్టు ఉద్యోగులను సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు వైకాపా నాయకులు పరిశ్రమ యాజమాన్యానికి మద్దతుగా పరిశ్రమలోకి వెళ్లేందుకు యత్నించగా కార్మికులు, రైతులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నాయి. పోలీసులు జోక్యం చేసుకుని వారిని బయటకు పంపడంతో వ్యవహారం సద్దుమణిగింది. సమాచారం అందుకున్న పరిశ్రమ డైరెక్టర్ జేజే రెడ్డి అక్కడికి చేరుకుని కాంట్రాక్టు కార్మికులు, రైతులతో మాట్లాడారు. వినతిపత్రం స్వీకరించారు. పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో పరిశ్రమ మేనేజర్ భార్గవరెడ్డి, మండల కన్వీనర్లు రామచంద్రారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, గంగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మల్లారెడ్డి, మాజీ సర్పంచి బొగ్గారి, నాయకులు పాల్గొన్నారు.

## ఎవరికీ బర్డ్ ఫ్లూ సోకలేదు

### • 54 నమూనాల్లోనూ నెగెటివ్ ఫలితమే
### • వైద్యారోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడి

ఈనాడు, అమరావతి: చిత్తూరు, అన్నమయ్య జిల్లాలతోపాటు రాష్ట్రంలో ఎక్కడా మనుషులకు బర్డ్ ఫ్లూ సోకలేదని వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు. చిత్తూరు జిల్లాలో ఓ యువకుడికి బర్డ్ ఫ్లూ సోకిందనే ప్రచారం వాస్తవం కాదని, ఎవరూ ఆందోళన చెందొద్దని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆ వ్యక్తితో పాటు అనుమానిత లక్షణాలున్న 54 మంది నమూనాలను తిరుపతిలోని స్విమ్స్ వైరాలజీ ల్యాబ్‌లో పరీక్షిస్తే అన్నీ నెగెటివ్ అని ఫలితం వచ్చిందని వెల్లడించారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో కోళ్లకు వచ్చిన బర్డ్ ఫ్లూ మనుషులకు రాకుండా చర్యలు చేపట్టామన్నారు. ప్రభావిత ప్రాంతాల్లోని కోళ్ల ఫారాల్లో పనిచేసేవారికి మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ముందస్తుగా చిత్తూరు, మదనపల్లె ఆసుపత్రుల్లో ప్రత్యేక పడకలు సిద్ధం చేశామన్నారు. సరైన రీతిలో ఉడికించి వండిన కోడి మాంసం, గుడ్లు తినడం సురక్షితమేనని కమిషనర్ తెలిపారు.

# జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు వేదికగా అమరావతి

### • 2వ అఖిల భారత పోలీస్ సౌత్‌జోన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభంలో హోంమంత్రి అనిత

క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న జట్ల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న హోంమంత్రి వంగలపూడి అనిత. చిత్రంలో డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, క్రీడల విభాగం ఐజీ కేవీ మోహన్‌రావు

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు వేదికగా నిలుస్తుందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. అమరావతిలో నిర్మించబోయే క్రీడా నగరం (స్పోర్ట్స్ సిటీ) వీటన్నింటికీ ప్రధాన కేంద్రం కానుందని పేర్కొన్నారు. 2వ అఖిల భారత పోలీస్ సౌత్‌జోన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్ మైదానంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనిత మాట్లాడారు.. నిత్యం శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో తలమునకలయ్యే పోలీసు, భద్రతా బలగాల సిబ్బందిలో క్రీడాస్ఫూర్తిని చాటడానికి, శారీరక, మానసిక ఉల్లాసానికి ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మహిళా పోలీసులకు కూడా ఇదే తరహాలో ప్రత్యేకంగా స్పోర్ట్స్‌మీట్ ఏర్పాటు చేయాలని డీజీపీకి సూచించారు. అనంతరం డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ.. పోలీసు దళాల ఐక్యత, క్రమశిక్షణకు ప్రతీకగా ఈ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ నిలుస్తుందన్నారు. ఈ పోటీలకు ఆతిథ్యమివ్వడం ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖకు గొప్ప గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొనబోయే జట్ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. కార్యక్రమంలో శాంతిభద్రతల విభాగం అదనపు డీజీ మధుసూదనరెడ్డి, క్రీడల విభాగం ఐజీ కేవీ మోహన్‌రావు, డీజీ అన్బురాజన్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

### మొత్తం 10 జట్లు.. 5 రోజులు పోటీలు

★ ఈ క్రికెట్ పోటీల్లో మొత్తం 10 జట్లు పాల్గొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవుల పోలీసు జట్లు, ఎన్ఎస్‌జీ, ఐటీబీపీ విభాగాలకు చెందిన జట్లు తలపడనున్నాయి. మంగళగిరిలోని ఏపీఎస్పీ మైదానంలో ఈ నెల 24 వరకూ మొత్తం 5 రోజుల పాటు ఈ పోటీలు కొనసాగనున్నాయి.

★ తొలి రోజైన శుక్రవారం ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ జట్ల మధ్య జరిగిన మొదటి మ్యాచ్‌లో అండమాన్ నికోబార్.. కర్ణాటక, ఐటీబీపీ జట్ల మధ్య జరిగిన రెండో మ్యాచ్‌లో కర్ణాటక జట్లు గెలుపొందాయి.

## మిర్చి రైతులు నష్టపోకుండా కట్టుదిట్టంగా చర్యలు

బాధ్యతలు స్వీకరిస్తున్న అప్పారావు, పక్కన కార్యదర్శి చంద్రిక

మిర్యాల, న్యూస్‌టుడే: మిర్చి యార్డుకు వచ్చే రైతులు నష్టపోకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ కుర్రా అప్పారావు స్పష్టం చేశారు. మిర్చియార్డు ఛైర్మన్‌గా ఆయన శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు వరసిద్ధి వినాయకస్వామి దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఛైర్మన్ అప్పారావు మాట్లాడుతూ ముఖ్యంగా రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పారదర్శకంగా సేవలందిస్తామని, యార్డులో పనిచేసే కూలీల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. మిర్చి అమ్మకాల్లో ఈ-నామ్ పక్కాగా అమలయ్యేలా చూస్తామని, రైతులకు నగదు చెల్లింపు వ్యవస్థను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. అక్రమాలు జరగకుండా పర్యవేక్షణ కట్టుదిట్టం చేస్తామన్నారు. చైర్మన్ కుండా చర్యలు తీసుకోవడంతో పాటు భద్రతా ప్రమాణాలను పెంచుతామన్నారు. రైతులు, వ్యాపారులు, హమాలీలు, అధికారులు, పాలకవర్గ సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ మిర్చియార్డు ప్రతిష్ఠ పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా అందరితో కలిసిమెలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. మేయర్ రవీంద్ర, మిర్చియార్డు కార్యదర్శి చంద్రిక, మిర్చి ఎగుమతిదారులు, దిగుమతిదారులు, వెమెన్, హమాలీల సంఘాల నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

డీసీసీబీలో అక్రమాల కేసులో

## గత పాలకవర్గ సభ్యుడు ఏడుకొండలు అరెస్టు

నిందితుని వివరాలు తెలుపుతున్న సీసీఎస్ డీఎస్పీ మధుసూధనరావు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ)లో చోటుచేసుకున్న భారీ అక్రమాల కేసులో వైకాపా ప్రభుత్వ హయాంలో పాలకవర్గ సభ్యుడు, పల్నాడు జిల్లా మాచవరం గ్రామానికి చెందిన వెలిసెల ఏడుకొండలును అరెస్టు చేసినట్లు డీఎస్పీ మధుసూదనరావు తెలిపారు. శుక్రవారం సీసీఎస్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. నల్లపాడు బ్రాంచి పరిధిలో నిధుల దుర్వినియోగంపై 2025 నవంబరులో కేసు నమోదైంది. అప్పటి మేనేజర్ దేవరకొండ అరుణకుమారి, సీఈవో కృష్ణవేణి, బ్యాంకు ఛైర్‌పర్సన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, గత పాలకవర్గ సభ్యులు యర్రంశెట్టి ఈశ్వరప్రసాద్, నల్లపాటి రామయ్య, కోట హరిబాబు, వట్టికొండ కోటేశ్వరరావు, దూమావత్ గోవిందనాయక్, వెలిసెల ఏడుకొండలు, కూనిశెట్టి శివనవీన్, పీటా వెంకటేశ్వరరావు తదితరులు మోసానికి పాల్పడినట్లు విచారణలో తేలిందని డీఎస్పీ చెప్పారు. కేసులో ఏ10 నిందితుడు ఏడుకొండలు కదలికలపై నిఘా పెట్టి.. శుక్రవారం గుంటూరు జీటీ రోడ్డులోని ఐటీసీ బస్టాప్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు చెప్పారు. మరికొంతమంది నిందితులు పరారీలో ఉన్నారని వారిని త్వరలో పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు.

## తిరునాళ్లలో కావూరు ప్రభకు ప్రత్యేక స్థానం

మాట్లాడుతున్న రాజామల్రాజ్ రామకృష్ణ కొండలరావు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: కోటప్పకొండకు వెళ్లి తిరిగి వచ్చాక ప్రభ ఉత్సవం ముగింపు వేడుక మండలంలోని కావూరులో శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా మల్రాజ్ రామకృష్ణ కొండలరావును గ్రామస్థులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటప్పకొండ తిరునాళ్లలో కావూరు ప్రభకు ఎప్పుడూ ప్రత్యేకస్థానం ఉంటుందన్నారు. కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ప్రభను నిర్మించి వందల ఏళ్లుగా కోటప్పకొండకు తరలిస్తున్న గ్రామ ప్రజల్ని అభినందించారు. ఇదే ఒరవడి కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రభలు నిలిపే ప్రాంతాల్లో ప్లాట్లు వేస్తున్నారని కొందరు ఆయన దృష్టికి తీసుకెళ్లగా.. ప్రభలు కట్టే గ్రామాల వారంతా వినతిపత్రం ఇస్తే ఆ ప్రాంతాన్ని వ్యవసాయ భూములుగానే ఉంచేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్వామివారి ఊరేగింపుతో ప్రభ ఉత్సవం ముగిశాయి.

హాజరైన గ్రామస్థులు

# ప్రతిభకు పట్టం..!

### విద్యార్థులను ప్రోత్సహించేలా పాఠశాలల్లో సైన్స్ మహోత్సవం

28న ఉత్తమ ప్రాజెక్టుకు బహుమానం

సత్తెనపల్లి, 75త్యాళ్లూరు, అచ్చంపేట, వినుకొండ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రోత్సాహం అందించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకొచ్చింది. పిల్లల్లో ప్రతిభను గుర్తించి వెన్నుతట్టనుంది. సైన్సుపట్ల ఆసక్తితో పాటు బాల శాస్త్రవేత్తలు రూపకల్పన చేసే ఉత్తమ ప్రాజెక్టుకు స్వయంగా ముఖ్యమంత్రి బహుమానం అందజేయనున్నారు. సైన్సు దినోత్సవం సందర్భంగా ఎక్కువ ప్రదర్శనలతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా సైన్స్ సిటీ, సమగ్ర శిక్ష సంయుక్తంగా సైన్స్ సమగ్ర మహోత్సవాన్ని రూపకల్పన చేశాయి. ఈ నెల 28న జరిగే జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు బదుల్లో ముందే మొదలయ్యాయి.

### వివరాల నమోదు ఇలా

పాఠశాలస్థాయిలో విద్యార్థి జట్లు ఈ నెల 22 వరకు లీప్ యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. 23న శాస్త్రీయ నమూనాలు ప్రదర్శించాలి. ఇందులో విజేత జట్టు నమూనాను ప్రధానోపాధ్యాయుడి ఆధ్వర్యంలో కమిటీ ఎంపిక చేసి 2 నుంచి 4 నిమిషాల వీడియో, ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆలోచన, సృజనాత్మకతకు 25 మార్కులు, స్పష్టమైన శాస్త్రీయ ఆలోచనకు 25, నిజ జీవిత అన్వయానికి 20, వివరణ, బృందంగా పని చేసినందుకు 20, ప్రాజెక్టు తయారీకి ఉపయోగించే వస్తువులకు(పర్యావరణ హితం) మరో 10 మార్కులు కేటాయిస్తారు. ప్రతి పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి చదివే విద్యార్థులు అర్హులు. గరిష్ఠంగా ముగ్గురు చొప్పున ఒక బృందంగా ఉండాలి. ఇలా ఒక్కో పాఠశాల నుంచి గరిష్ఠంగా పది జట్ల వరకు పోటీలో పాల్గొనవచ్చు.

### జిల్లాకు ఒకటి ఎంపిక

పాఠశాలస్థాయిలో ఎంపిక చేసిన నమూనాలను ఈ నెల 24, 25 తేదీల్లో మండలస్థాయిలో ప్రదర్శిస్తారు. వాటిలో ఉత్తమంగా ఉన్నవాటిని 28న పరిశీలిస్తారు. ఈ నెల 26న జిల్లాలో రెండు ఆదర్శ నమూనాలు ఎంపికచేసి రాష్ట్రస్థాయికి పంపిస్తారు. జిల్లాకు ఒకటి చొప్పున నమూనాలు రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసి ఈ నెల 28న ముఖ్యమంత్రి, లేదా మంత్రుల చేతులమీదుగా జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందజేస్తారు.

◆ సైన్స్ సమగ్ర మహోత్సవంలో పాల్గొనే ప్రతి విద్యార్థికి ఆన్‌లైన్ ధ్రువపత్రాన్ని అందజేయనున్నట్లు జిల్లా సైన్సు అధికారి రాజశేఖర్ తెలిపారు. రాష్ట్రస్థాయిని ఆకర్షించే ఉత్తమ ఆలోచన, ప్రాజెక్టు రూపకల్పన చేసేవిధంగా విద్యార్థుల్ని ప్రోత్సహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

సైన్సు ప్రాజెక్టుతో విద్యార్థులు

## చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు

చీరాల, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తెలుగులో తీర్పు చెప్పారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా.. కాలువ ఇంద్రాణి అనే మహిళ రమాదేవికి ఇవ్వాల్సిన నగదుకు బదులు చెక్కు ఇచ్చింది. ఇది చెల్లక పోవడంతో రమాదేవి 2020లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై విచారణ చేసిన న్యాయస్థానం ఇంద్రాణికి సంవత్సర జైలు శిక్షతో పాటు రూ.3 లక్షలు చెల్లించాలని తీర్పు చెప్పింది. ఒకవేళ నగదు చెల్లించలేక పోతే మరో రెండు నెలలు జైలు శిక్ష అనుభవించాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.కాత్యాయని శుక్రవారం తెలుగులో తీర్పు చెప్పారని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జి.రమేష్ బాబు తెలిపారు. తీర్పులు తెలుగులో చెప్పిన న్యాయమూర్తిని న్యాయవాదులు, తెలుగు భాషా అభిమానులు అభినందించారు.

## యువత సేవా కార్యక్రమాలకు ముందుండాలి

ప్రారంభ కార్యక్రమంలో రోటరీ జిల్లా గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్, పక్కన క్లబ్ సభ్యులు

చిలకలూరిపేట పట్టణం, గ్రామీణ, న్యూస్‌టుడే : యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని రోటరీ క్లబ్ 3150 జిల్లా గవర్నర్ డాక్టర్ ఎస్.వి.రాంప్రసాద్ అన్నారు. పండరీపురం రోటరీ క్లబ్ అధికారిక పర్యటనలో భాగంగా శుక్రవారం పట్టణంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి, అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చిలకలూరిపేట మండలం పోతవరం గ్రామంలో 50 మొక్కలు నాటారు. రూ.1.25 లక్షలతో నిర్మించిన కళావేదిక ప్రారంభించారు. నాదెండ్ల మండలం కనపర్రు నైస్ పాఠశాలలో మూడు క్వింటాళ్ల బియ్యం అందజేశారు. ఇక్కడ పాఠశాలలో కూడా 50 మొక్కలు నాటారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ పోలిశెట్టి రాఘవయ్య, పండరీపురం రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బోనం వెంకటేశ్వర్లు, మనోజ్, కోశాధికారి సుబ్బారావు, లంకా ఆదినారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎ.మోహన్, సింగారావు, చెంచుపున్నయ్య, లింగయ్య చౌదరి, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఈ దరఖాస్తులకు మార్చి 10 వరకు అవకాశం

చిలకలూరిపేట గ్రామీణ, యడ్లపాడు, నూజండ్ల, న్యూస్‌టుడే : చిలకలూరిపేట, యడ్లపాడు, నూజండ్ల మండలాల పరిధిలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య పొందేందుకు 1వ తరగతి ప్రవేశాలకు మార్చి 10వ తేదీ వరకు నమోదు ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయా మండల ఎంఈవోలు సత్యనారాయణసింగ్, ఎంవీ నాగరత్నం, సత్యనారాయణ, రవిచంద్ర శుక్రవారం తెలిపారు. విద్యాహక్కు చట్టం 2009 అనుసరించి ప్రైవేటు విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాల్సి ఉన్నందున 2026-27 విద్యాసంవత్సరంలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల అయ్యిందని లాటరీ ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుందన్నారు. 2020 జూన్ 2 నుంచి 2021 మార్చి 31 లోపు జన్మించిన పిల్లలు అర్హులన్నారు. అనాథలు, హెచ్ఐవీ బాధిత చిన్నారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సీట్లు కేటాయిస్తారని, లాటరీ ద్వారా విద్యార్థుల ఎంపిక జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల జనన ధ్రువీకరణ పత్రాలు అందించాల్సి ఉంటుందన్నారు. చిరునామా ధ్రువీకరణకు ఆధార్‌కార్డు, తల్లిదండ్రుల ఓటర్ ఐడీ, రేషన్‌కార్డు, ఉపాధి హామీ జాబ్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ ఏదో ఒకటి సమర్పించవచ్చునన్నారు. మార్చి 17న విద్యార్థుల అర్హత నిర్ధారణ జరుగుతుందన్నారు. మొదటి విడత లాటరీ మార్చి 25న, రెండో విడత లాటరీ ఏప్రిల్ 12న జరుగుతుందన్నారు.

## బైక్‌ను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

రాజుపాలెం(మార్టూరు), న్యూస్‌టుడే: రాజుపాలెం కూడలి వద్ద జాతీయ రహదారి విశ్రాంత ప్రాంగణ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బెంగళూరు నుంచి ఖమ్మం వెళ్తున్న ట్రావెల్స్ బస్సు రాజుపాలెం కూడలి వద్ద గుంటూరు రహదారి సమీపంలో మార్టూరు నుంచి చిలకలూరిపేట వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలు కాగా క్షతగాత్రుల్ని చికిత్స నిమిత్తం 108లో చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వారి పూర్తి వివరాలు తెలియరాలేదు.

## 22 నుంచి మంగళగిరి నృసింహుని బ్రహ్మోత్సవాలు

### మార్చి 3న చంద్రగ్రహణం కారణంగా రథోత్సవం రద్దు



తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు (తిరునాళ్లు) ఈ నెల 22 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయాన్ని రంగురంగుల దీపాలతో ముస్తాబు చేస్తున్నారు. వచ్చే నెల 5 వరకు ఈ ఉత్సవాలు కొనసాగుతాయి. అనంతరం మార్చి 6వ తేదీ నుంచి 18 వరకు ఆస్థాన అలంకారోత్సవాలు ఉంటాయి. 22వ తేదీ ఉదయం 7 గంటలకు పెండ్లికుమారుని ఉత్సవం, సాయంత్రం గ్రామోత్సవం ఈ నెల 23వ తేదీ ధ్వజారోహణం, గరుడ పతక ఆవిష్కరణ, గరుడ ముద్దల ప్రసాదం పంపిణీ ఉంటుంది. 24న హనుమంత, 25న రాజాధిరాజ, 26న ఉదయం ముత్యాలపల్లకి, రాత్రి యాలి వాహనాలపై స్వామివారి ఊరేగింపు, 27న ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి సింహ వాహనం, 28న ఉదయం హంస వాహనం, రాత్రి గజ వాహనంపై గ్రామోత్సవాలు ఉంటాయి. మార్చి1వ తేదీన ఉదయం కల్పవృక్ష, రాత్రి పొన్న వాహన సేవ ఉంటుంది. దీన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. 2వ తేదీ ఉదయం అశ్వవాహనంపై స్వామివారి ఊరేగింపు, రాత్రి దివ్య కల్యాణ మహోత్సవం నిర్వహిస్తారు.

### రథంపై కొలువుదీర్చి దర్శనం..

మార్చి 3వ తేదీ చంద్ర గ్రహణం కారణంగా తెల్లవారుజామున 2 గంటలకే స్వామివారిని బంగారు గరుడ వాహనంపై కొలువుదీర్చి ఆలయ మాడ వీధుల్లో మాత్రమే ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ కోగంటి సునీల్‌కుమార్ తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం జరగాల్సిన రథోత్సవాన్ని రద్దు చేసినట్లు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఉదయం 7 గంటలకే స్వామి, అమ్మవార్లను రథంపై ఆసీనులు చేసి భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు. 4వ తేదీ ఉదయం వసంతోత్సవం, 5వ తేదీ పుష్పయాగోత్సవం తదితర క్రతువులు ఉంటాయని ఈవో తెలిపారు.

(c) eenadu

# విద్యార్థులూ.. క్రీడా పాఠశాలల్లో చేరతారా?

న్యూస్‌టుడే, పార్వతీపురం, పట్టణం

**23 నుంచి దేహదారుఢ్య పరీక్షలు**

జిల్లాలోని విద్యార్థుల కోసం క్రీడా పాఠశాలలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ నిర్ణయించిన విషయం తెలిసిందే. రానున్న విద్యా సంవత్సరం నుంచి వీటిని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు విద్యార్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఈనెల 23 నుంచి 27 వరకు శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహించనున్నారు.

**ఎక్కడ:** ఆసక్తి, క్రీడా నైపుణ్యం ఉన్న విద్యార్థులకు పార్వతీపురం మండలం నర్సిపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో సామర్థ్య పరీక్ష ఉంటుంది.

## ఏ మండలానికి ఎప్పుడంటే..?

23.2 పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట
24.2 గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస
25.2 గరుగుబిల్లి, కొమరాడ, వీరఘట్టం
26.2 భామిని, సీతంపేట, పాలకొండ
27.2 సాలూరు, పాచిపెంట, మక్కువ

● ఎంపికకు కలెక్టర్ ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేశారు. వీరు బాలబాలికలను వేర్వేరుగా ఎంపిక చేస్తారు. ● అన్ని యాజమాన్య పాఠశాలల్లో తొమ్మిదో తరగతిలోపు విద్యార్థులు అవసరమైన ధ్రువపత్రాలతో హాజరుకావాలని డీఈవో బ్రహ్మాజీరావు తెలిపారు.

# బాలలూ మీతోనే భోజనం..

జిల్లా సంయుక్త కలెక్టర్, పార్వతీపురం ఐటీడీఏ పీవో యశ్వంత్ కుమార్ రెడ్డి పెదఖేర్జిల, యండభద్ర గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెదఖేర్జిలలో విద్యార్థులతోపాటు క్యూలో నిల్చొని భోజనం పట్టారు. వారితో కలిసి భోజనం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. అనంతరం పాఠ్యాంశాల బోధనపై ఆరా తీశారు. పదిలో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. – న్యూస్‌టుడే, కొమరాడ

# రూ.50 స్టాంపు కావాలా.. రూ.150 ఇవ్వు!

**రిజిస్ట్రేషన్లకు తప్పని ఇబ్బందులు**

న్యూస్‌టుడే, పార్వతీపురం, గ్రామీణం, బెలగాం

స్టాంపుల అమ్మకం వ్యవహారం 'కొండ నాలుకకు మందేస్తే.. ఉన్న నాలుక ఊడిన చందంగా మారింది. సబ్ రిజిస్ట్రారు కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు, ఇతర లావాదేవీల కోసం వస్తున్న కక్షిదారులు స్టాంపుల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో స్టాంపుల విక్రేతలకు రిజిస్ట్రేషన్ల శాఖ లైసెన్సులు ఇచ్చేది. కొన్ని ప్రాంతాల్లో పాత తేదీలు వేసి స్టాంపులు విక్రయిస్తున్నారనే ఆరోపణలు, వాటి వల్ల సివిల్ వివాదాలు పెరిగిపోతున్నాయనే కారణంగా 'ఈ స్టాంపు'లను అమలులోకి తీసుకువచ్చారు. ఈ విధానంలో స్టాంపుల ముద్రణ, నిల్వ, పంపిణీ ప్రక్రియ ప్రైవేటు సంస్థకు అప్పగించారు. ఆ సంస్థ మీసేవా కేంద్రాలు, స్టాంపు విక్రేతల ద్వారా కొనుగోలుదారులకు అందుబాటులో ఉంచేది.

● ఇటీవల కురుపాం సబ్‌రిజిస్ట్రారు పరిధిలోని ఆస్తి రిజిస్ట్రేషను నిమిత్తం పార్వతీపురం నుంచి ఒక వ్యక్తి కురుపాం వెళ్లారు. అక్కడ రూ.50 స్టాంపు కొనుగోలు చేయాల్సి వచ్చింది. ఆ విలువకు స్టాంపు ఇవ్వడానికి విక్రేత నిరాకరించారు. తప్పనిసరై రూ.50తో అయ్యే పనికి రూ.150 ఖర్చు చేయాల్సి వచ్చింది.

**ఇవి అందుబాటులో ఉంటేగా..** సాధారణంగా రూ.10 నుంచి ఆపై ఎంత విలువైన స్టాంపులైనా అందుబాటులో ఉండాలి. నోటరీ, ఒప్పంద పత్రాలు రాసుకునేందుకు రూ.10 నుంచి రూ.50 విలువైన స్టాంపులు అవసరం. ప్రస్తుతం అవి అందుబాటులో ఉండడం లేదు.

**కారణం ఇదే..**

స్టాంపులు అందించే సంస్థ నుంచి వస్తున్న ఒత్తిళ్లే దీనికి కారణమని కొందరు విక్రేతలు చెబుతున్నారు. రూ.500 స్టాంపులు అడిగితే రూ.50, రూ.100 ఇస్తున్నారు. ఈ స్టాంపులు కూడా వంద అమ్మితే రూ.లక్షన్నర ఆదాయం రావాలని ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అంటే ఒక్కో స్టాంపు పేపరు తక్కువలో తక్కువ రూ.150కి మించి అమ్మాల్సిన పరిస్థితి. రూ.100 కంటే తక్కువ విలువైనవి కొనుగోలు చేయాలంటే ఎక్కువ మొత్తం ఇవ్వాల్సిందే. ఇది స్టాంపుల కొనుగోలుదారులకు భారంగా మారుతోంది.

**సంబంధం లేనట్లు..** విషయాన్ని సబ్ రిజిస్ట్రార్ల వద్ద ప్రస్తావించగా... 'స్టాక్‌హోల్డింగ్' అంశం తమ పరిధిలోకి రాదని, తమకు ఎటువంటి సంబంధం లేదని చెబుతున్నారు. జిల్లా రిజిస్ట్రారు, ఆపైస్థాయి అధికారులకు మాత్రమే దీనిపై పర్యవేక్షణ ఉంటుందన్నారు.

# అన్న క్యాంటీన్లు

**ఉదయం 6.30 గంటలకు తెరిస్తే మేలు**

పార్వతీపురం, న్యూస్‌టుడే: అన్న క్యాంటీన్లు ఉదయం తెరిచే వేళల్లో మార్పులు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని కలెక్టర్ ప్రభాకరరెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం సచివాలయం నుంచి ప్రధాన కార్యదర్శి కలెక్టర్లు, జిల్లా అధికారులతో దూరదృశ్య శ్రవణ సమావేశాన్ని నిర్వహించి.. వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లు ఉదయం 6.30 గంటలకే తెరిస్తే రైతులు, పనుల నిమిత్తం బయలుదేరే శ్రామిక వర్గాలకు ఉపయోగం ఉంటుందని కలెక్టర్ కోరారు. మన్యం జిల్లాలో ఈ అవసరం ఉందని పేర్కొన్నారు. జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


**అగ్రికల్చరల్ ల్యాండ్ లీజు కొరకు కావలెను**
రైతులకు ఫిక్స్‌డ్ ఆదాయ అవకాశం
వ్యవసాయ భూమి 15 సంవత్సరాల లీజు కొరకు కావలెను.
విస్తీర్ణం : 1000 ఎకరాలు
ఏరియా : విజయనగరం జిల్లా & పరిసర ప్రాంతాలు
మండలాలు : గజపతినగరం, బొండపల్లి, గంట్యాడ, దత్తి రాజేరు, మెరకముడిదాం, పాచిపెంట, మక్కువ, సీతానగరం, బలిజిపేట, రామభద్రపురం, మానాపురం, బాడంగి, తెర్లాం, సాలూరు, పార్వతీపురం.
1. గజపతినగరానికి 30 కి.మీ సమీపంలో
2. లోడ్ మోసే ట్రక్కులకు రోడ్డు యాక్సెస్ అవసరం
3. ఆసక్తిగల రైతులు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు మరిన్ని వివరాల కొరకు సంప్రదించగలరు.
63091 25656
72079 04289

## సాంస్కృతిక వైభవం

నాట్యం చేస్తున్న అన్నా నేహా థామస్

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య, తెలుగు భాషా పరిరక్షణ సమితి సంయుక్తంగా సీతం కళాశాల వేదికపై శుక్రవారం నిర్వహించిన సాంస్కృతిక వైభవం కనుల పండువగా సాగింది. మహాత్మా జ్యోతి బాపులే బీసీ సంక్షేమ పాఠశాల విద్యార్థుల దేశభక్తి గీతాలు, వరలక్ష్మి త్యాగరాజ సంగీత కళాశాల విద్యార్థుల నృత్యాలు అలరించాయి. తిరుపతినాయుడు, నారాయణమూర్తి, సుధాకర్ పట్నాయక్ పద్యాలను వినిపించారు. అంతర్జాతీయ స్థాయిలో నృత్య ప్రదర్శనలిస్తూ విజయనగరం ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్న అన్నా నేహా థామస్‌కు నటరాజ పురస్కారం ప్రదానం చేశారు. సంగీత విద్వాంసురాలు లక్ష్మీరామదాసు, సమాఖ్య వ్యవస్థాపకుడు గురుప్రసాద్, పాఠశాల డైరెక్టర్ శశిభూషణరావు, సుభద్రాదేవి, నాలుగెస్సుల రాజు, పి.సూర్యనారాయణ, ప్రిన్సిపల్ రామమూర్తి పాల్గొన్నారు.

## విద్యుత్తు స్తంభాలే వారధి!

గరుగుబిల్లి మండలం రావుపల్లి గ్రామం నుంచి అజ్జాడ గ్రామానికి వెళ్లే మార్గంలో దేసూరిగెడ్డ ఉంది. దీనికి అవతలి వైపు గ్రామాల రైతులు తమ పొలాలకు వెళ్లాలంటే ఈ గెడ్డ దాటాల్సిందే. వారధి లేక పాత విద్యుత్తు స్తంభాలను వేసి రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. విషయాన్ని సర్పంచి బి.మహేష్ వద్ద ప్రస్తావించగా వంతెన నిర్మాణానికి కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చామని, నిధుల సమీకరణకు కృషి చేస్తున్నామన్నారు.

– న్యూస్‌టుడే, గరుగుబిల్లి


## పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

శిష్టకరణం (పట్నాయక్) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, శిష్టకరణం (పట్నాయక్) అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (21 ఫిబ్రవరి 2026 శనివారం), రేపు (22 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫోటోలు పైన తెలియచేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.


# పెద్దగెడ్డ ఆధునికీకరణకు పచ్చజెండా

### పరిపాలన అనుమతి జారీ

పార్వతీపురం, న్యూస్‌టుడే: పాచిపెంట, సాలూరు, రామభద్రపురం మండలాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీర్చే పెద్దగెడ్డ జలాశయాన్ని ఆధునికీకరించేందుకు ప్రభుత్వం అనుమతించింది. సమకాలీన అవసరాలకు, జలవినియోగ పద్ధతులకు తగ్గట్టుగా పనులు చేయాలని సూచించింది. ఈ మేరకు జలవనరులశాఖ ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో ఈ పనులకు నిధులు వెచ్చించనున్నాయి. ప్రాథమిక అంచనాలకు రూ.73.55 కోట్లు వ్యయం చేయనున్నారు. ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన కింద కేంద్రం నిధులు మంజూరు చేస్తోంది. పెద్దగెడ్డ జలాశయం కింద 3, 4, 5, 6 సాగునీటి వినియోగదారుల సంఘాల పరిధిలోకి వచ్చే ప్రాంతంలో ఈ పథకం అమలు చేస్తారు. కాలువ నుంచి వచ్చే నీటిని పైపులకు అనుసంధానించి బిందు, సూక్ష్మ విధానంలో పంటలకు అందజేస్తారు. దీనివల్ల ఆయకట్టు విస్తరించడంతోపాటుగా వ్యవసాయేతర ప్రయోజనాలకు కూడా నీటిని వినియోగించుకునే అవకాశం ఉంటుంది.

# పారిశ్రామిక శిక్షణ మరింత బలోపేతం

### రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ రామకృష్ణ

మాట్లాడుతున్న రామకృష్ణ, చిత్రంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ తదితరులు

కంచరపాలెం(విశాఖపట్నం), న్యూస్‌టుడే: పారిశ్రామిక శిక్షణను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్(శిక్షణ, ఉపాధి) డాక్టర్ ఎం.ఎ.వి.రామకృష్ణ తెలిపారు. నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీం(ఎన్ఏటీఎస్), అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ, డిప్లొమా ప్రోగ్రాం(ఏఈడీపీ)పై విశాఖ నగరం కంచరపాలెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జోన్-1 పరిధిలోని ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలకు చెందిన పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్లేస్‌మెంట్స్ అధికారులతో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పరిశ్రమలకు, విద్యాసంస్థలకు మధ్య అగాధాలను తొలగించేందుకు అప్రెంటిస్‌షిప్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఆరు నెలల అప్రెంటిస్‌షిప్‌లో పాలిటెక్నిక్ కరిక్యులమ్‌లోని పారిశ్రామిక శిక్షణను అనుసంధానం చేయడం ద్వారా మంచి ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఈ శిక్షణ అందించేందుకు అనేక పరిశ్రమలు రిజిస్టర్ చేసుకున్నాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధి అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలతో బోర్డ్ ఆఫ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్(చెన్నై) కేంద్రం ఎంవోయూ కుదుర్చుకున్నాయి. కంచరపాలెం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ, బోర్డ్ ఆఫ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్(చెన్నై) అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం హిమం.. మధ్యాహ్నం హీటు!

ఉదయం ఏడు గంటల వరకు మంచు దుప్పటి ముసుగున ఉన్న గుర్ల గ్రామం ఇది. పొగ మంచు కురుస్తుండడంతో రహదారి కనిపించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఉదయం పది గంటల నుంచి విపరీతమైన ఎండతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

–న్యూస్‌టుడే, గుర్ల

# గోల్ కొడితే.. పతకం పట్టాల్సిందే

ఫుట్‌బాల్‌లో రాణిస్తున్న క్రీడాకారులు

ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

వారంతా నగరానికి చెందిన క్రీడాకారులు.. ఫుట్‌బాల్ క్రీడే ఆశ, శ్వాసగా ఆడుతున్నారు.. పట్టుదల, నిత్య సాధనతో ఆటలో రాణిస్తున్నారు. జిల్లా ఫుట్‌బాల్ సంఘం, టౌన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రోత్సాహంతో రాజీవ్ క్రీడా మైదానంలో శిక్షణ తీసుకుంటూ.. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభతో పతకాలు సాధిస్తున్నారు. ఇటీవల జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులపై ప్రత్యేక కథనం. –న్యూస్‌టుడే బాబామెట్ట

### నాన్న సహకారంతో..

నాపేరు గణేష్. మాది విజయనగరం. కీడలపై ఉన్న ఆసక్తితో వ్యాయామ విద్యను (బీపీఈడీ) పూర్తిచేశాను. చిన్నతనం నుంచే తల్లిదండ్రుల నా ఆసక్తి చూసి శిక్షణ ఇప్పించారు. హిమాచల్‌ప్రదేశ్, చెన్నై, కేరళ, రాష్ట్రంలో జరిగిన జాతీయ, అంతర విశ్వవిద్యాలయాల స్థాయి పోటీల్లో గుర్తింపు వచ్చింది. ఇటీవల నగరంలో జరిగిన ఉత్తరాంధ్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు విజయం సాధించడంతో పతకం వచ్చింది. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించాలనేది కోరిక.

### స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగమే లక్ష్యం

నా పేరు శివప్రసాద్. మాది విజయనగరంలోని బుంగవీధి. చిన్నతనం నుంచి ఫుట్‌బాల్ క్రీడ అంటే ఆసక్తి. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాఠశాల స్థాయి నుంచే రోజూ రాజీవ్ క్రీడా మైదానానికి వెళ్లి కోచ్ అప్పారావు వద్ద శిక్షణ పొందుతున్నాను. ఓ వైపు చదువుతూ, మరోవైపు సాధన చేశాను. రాష్ట్రస్థాయి పోటీల్లో 8 సార్లు, జాతీయ స్థాయి పోటీల్లో నాలుగు సార్లు పాల్గొని పతకాలు సాధించాను. భువనేశ్వర్‌లో జరిగిన గ్రామీణ జాతీయ పోటీలు, హైదరాబాద్, జమ్మూకశ్మీర్‌లో జరిగిన అండర్-19 జాతీయపోటీల్లో పాల్గొన్నాను. సంతోష్‌ట్రోఫీ సీనియర్స్ విభాగంలో చెన్నైలో జరిగిన పోటీల్లో పాల్గొన్నాను. డిగ్రీ పూర్తిచేశాను. క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగ సాధనే లక్ష్యం.

### జాతీయస్థాయి పోటీలో పాల్గొనడమే ధ్యేయం

నా పేరు నవీన్. మాది లంకాపట్నం. నాన్న ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నాకు ఆసక్తి ఉన్న ఫుట్‌బాల్ క్రీడ ఆడాలని ప్రోత్సహించారు. రెండేళ్లలో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించాను. ఇటీవల విజయనగరం, విశాఖలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో విజేతగా నిలిపేందుకు జిల్లా జట్టులో కృషి చేశాను. కేరళలో జరిగిన ఆల్ ఇండియా అంతర విశ్వవిద్యాలయ పోటీల్లో ఏయూ తరపున, ఛత్తీస్‌గఢ్‌లో అండర్-20 జాతీయ పోటీల్లో, విజయవాడలో ఏపీ సూపర్‌కప్ పోటీల్లో టాప్ స్కోరర్‌గా(5 గోల్స్) నిలిచాను. ప్రస్తుతం సత్యా కళాశాలలో డిగ్రీ చదువుతున్నాను. జాతీయ స్థాయిలో రాణించాలన్నదే లక్ష్యం.

## వాలీబాల్, బాక్సింగ్ శిక్షణకు ఎంపికలు నేడు

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: కేంద్ర క్రీడాభివృద్ధి సంస్థ(శాయ్) ఆధ్వర్యంలో విశాఖపట్నం పోర్టు స్టేడియంలో ఈనెల 21, 22 తేదీల్లో వాలీబాల్, బాక్సింగ్ అకాడమీలో శిక్షణ పొందేందుకు ఎంపికలు జరుగుతాయని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సూరిబాబు, చిన్నారి, శ్రీనివాసరావు తెలిపారు. 12-16 ఏళ్ల వయసు కలిగిన బాల, బాలికలు ఆయా క్రీడాంశాల్లో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్న వారు ఆధార్ కార్డు, పుట్టిన తేదీ, విద్యార్హత ధ్రువ పత్రాలతో హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 89194 21590, 90147 17131 నంబర్లను సంప్రదించాలన్నారు.

### చికెన్ ధరలు

| రకం | (బ్యాగ్)లైవ్ | డ్రెస్డ్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| బ్రాయిలర్ | 130 | 230 | 240 |

## రోడ్డు ప్రమాదంలో చోదకుడి మృతి

అనకాపల్లి జిల్లా నక్కపల్లి టోల్ ప్లాజా వద్ద ఘటన

బొల్లి పైడిరాజు (పాత చిత్రం)

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి మండలం చొక్కరపాలెం గ్రామానికి చెందిన బొల్లు పైడిరాజు (35) అనకాపల్లి జిల్లా నక్కపల్లి టోల్ ప్లాజా వద్ద శుక్రవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం అంపలాం గ్రామానికి చెందిన తమ్మిన చంద్రబోస్, చీపురుపల్లి మండలం చొక్కెరపాలెం గ్రామానికి చెందిన చొక్కెర వెంకటరమణ రొయ్యి పిల్లలను తీసుకురావడానికి బొల్లు పైడిరాజుకు చెందిన సరకు రవాణా వాహనంలో కాకినాడ జిల్లా వేమవరం వెళ్లారు. అక్కడ రొయ్యి పిల్లలను ఎక్కించుకొని తిరుగుముఖం పట్టారు. శుక్రవారం వేకువజామున అనకాపల్లి జిల్లా నక్కపల్లి టోల్ ప్లాజా సమీపంలో వాహనం ఆపి, చోదకుడు పైడిరాజు గాలి తనిఖీ చేస్తుండగా వెనక నుంచి వచ్చిన వ్యాను ఢీకొట్టింది. తీవ్ర గాయాలవడంతో నక్కపల్లిలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి అనకాపల్లి ప్రాంతీయాసుపత్రికి తరలించారు. మార్గం మధ్యలో అంబులెన్సులోనే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు.

## తూకంలో తేడాలుంటే చర్యలు తప్పవు

రికార్డులు తనిఖీ చేస్తున్న జేసీ

కొమరాడ, న్యూస్‌టుడే : నిత్యావసర వస్తువుల నాణ్యతలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా చర్యలు తప్పవని సంయుక్త కలెక్టర్ యశ్వంత్‌కుమార్ రెడ్డి అన్నారు. కొమరాడలో గ్యాస్ గోదాం, పెట్రోల్ బంక్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెట్రోల్, డీజిల్ నాణ్యతను పరిశీలించి ఇంధనంలో కల్తీ జరగకుండా ఎప్పటికప్పుడు డెన్సిటీ పరీక్షలు నిర్వహించి రికార్డులు నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత ధరలకంటే అధికంగా వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వినియోగదారులకు సరైన తూకాలు, నాణ్యమైన సేవలందించాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, సివిల్‌సప్లయర్, తూనికలు కొలతల శాఖాధికారులు పాల్గొన్నారు.

## 22 వరకు సైన్సు మహోత్సవ నమోదు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ, సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్సు సమగ్ర మహోత్సవ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు డీఈవో బ్రహ్మాజీరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 వరకు నమోదుకు అవకాశం ఉందన్నారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులు ఎంపిక చేసిన థీమ్‌పై తమ ప్రాజెక్టులతో పాల్గొనవచ్చన్నారు. ఈ సైన్సు సమగ్ర మహోత్సవం 23న నిర్వహిస్తారన్నారు. ఎంపికైన వాటికి జాతీయ సైన్సు డే సందర్భంగా(28వ తేదీ) బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు బడుల్లోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. https://scincesamagra.in నమోదు అవ్వాలన్నారు.

## 24న సైక్లింగ్ పోటీలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శాప్ లీగ్స్ సైక్లింగ్ జిల్లా స్థాయి క్రీడా పోటీల ఎంపికలు ఈనెల 24న నిర్వహించనున్నట్లు డీఎస్‌డీవో శ్రీధరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న 18 ఏళ్ల యువతీ, యువకులు ఉదయం 7 గంటలకు ఎస్వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వద్ద హాజరు కావాలన్నారు. సైకిల్, వయసు ధ్రువపత్రం, ఆధార్ కార్డుతో రావాలన్నారు. ప్రతిభ చూపిన వారు జిల్లా తరపున విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవుతారని చెప్పారు. వివరాలకు 73964 23490 నంబరులో సంప్రదించాలని పేర్కొన్నారు.

## పోలమాంబ ఆలయ అభివృద్ధికి కృషి

దీపారాధన చేస్తున్న డీసీ సుజాత

శంబర(మక్కువ): శంబర పోలమాంబ ఆలయం అభివృద్ధి చేస్తామని దేవాదాయశాఖ ఉప కమిషనరు ఎన్.సుజాత అన్నారు. శుక్రవారం శంబరలో వనంగుడి, చదురుగుడి ఆలయాలను పరిశీలించారు. ఆరు వారాల జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందుల్లేకుండా చూడాలన్నారు. అమ్మవారి దర్శించి, వేపచెట్టుకు పూజలు చేశారు. సూపరింటెంటెంట్ విజయకుమార్, జిల్లా దేవాదాయశాఖ అధికారి రాజారావు, ట్రస్టుబోర్డ్ ఛైర్మన్ తిరుపతిరావు, ఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రమాదం జరగకముందే.. పట్టించుకోండి!

మక్కువ వద్ద సువర్ణముఖి నదిపై నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారింది. నాలుగు దశాబ్దాల కాలం నాటి ఈ వంతెన శిథిలావస్థకు చేరుకుంది. దీనిపై ఉన్న రక్షణ గోడలు విరిగిపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇలా అధ్వానంగా ఉన్న వంతెన 50 గ్రామాలతో పాటు, ఒడిశా రాష్ట్రానికి ప్రధాన మార్గంగా ఉంది. కాంక్రీటు పనులు చేసేందుకు రూ.15 లక్షల నిధులు మంజూరైనా పనులు చేపట్టలేదు. ఈ విషయంపై జేఈ విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా.. త్వరలో పనులు చేపడతామని తెలిపారు.

– న్యూస్‌టుడే, మక్కువ

## విద్యలో వెనుక'బడి'న వారికి పిలుపు

పార్వతీపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఐవీఆర్ఎస్ స్పందనలకు ప్రాధాన్యం ఇస్తుంది. ప్రతి ప్రభుత్వ సంస్థ, వ్యవస్థల పనితీరుపై ప్రజా స్పందనను తెలుసుకునేందుకు వాక్ ప్రతిస్పందన వ్యవస్థను వినియోగించుకుంటుంది. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు సంబంధించి ఐవీఆర్ఎస్‌లో 30 శాతం కంటే వెనుకబడి ఉన్న పాఠశాలలను గుర్తించి, ఆయా ప్రధానోపాధ్యాయులు, వసతిగృహాలను నిర్వహించే సంరక్షణాధికారులకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 90 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, 4 గురుకుల పాఠశాలలను గుర్తించింది. పార్వతీపురం మన్యం జిల్లా నుంచి 12 పాఠశాలలను గుర్తించింది. ఈ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లకు ఈనెల 22న గుంటూరు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం నుంచి సమాచారం పంపించారు.

## నాలుగు గంటలు శ్రమించి.. ప్రాణాన్ని నిలబెట్టి

### గిరిజన మహిళకు అరుదైన శస్త్రచికిత్స

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: అన్నీ ప్రతికూల అంశాలే అయినా వైద్యులు వెరవ లేదు. మాకెందుకు, రిఫర్ చేసేద్దాం అనుకోలేదు. సవాలుగా తీసుకొని ఆరుగురు వైద్యులు.. నాలుగు గంటలు శ్రమించి.. ఓ నిరుపేద గిరిజన మహిళకు ఆయువు పోశారు. వివరాల్లోకి వెళితే.. కురుపాం మండలం వేగులవాడ గ్రామానికి చెందిన మండంగి సరస్వతి కొన్నాళ్లుగా కడుపునొప్పితో బాధపడుతోంది. మందులు వాడినా తగ్గలేదు. గత నెల 26న జిల్లా ఆసుపత్రిలో చేరింది. పరీక్షించిన వైద్యులు కడుపులో గర్భసంచికి పెద్ద కణితులు పెరిగిపోయాయని గుర్తించారు. మరోవైపు హెచ్‌బీ 4.6 మాత్రమే ఉండి తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వైద్యం, ఆహారం అందిస్తూ నాలుగు యూనిట్ల రక్తం ఎక్కించారు. హెచ్‌బీ 9.6 గ్రాములకు చేరాక మెడికల్ సూపరింటెండెంటు నాగశివజ్యోతి ఆధ్వర్యంలో డీసీహెచ్ఎస్ నాగభూషణరావు, స్త్రీ వైద్య నిపుణులు జయశ్రీ, సౌమ్యశ్రీ, మత్తు మందు వైద్య నిపుణులు రామారావు, ధనుంజయ, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం మహిళ ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు.

# అటకెక్కిన సౌరభం!

న్యూస్‌టుడే, సీతంపేట, పాచిపెంట, కురుపాం గ్రామీణం, గుమ్మలక్ష్మీపురం, వీరఘట్టం

మారుమూల ప్రాంతాల్లోని గిరిజనుల నీటి కష్టాలు తీర్చడానికి ఏర్పాటుచేసిన సౌరఫలకాలు నిర్వహణలోపంతో అటకెక్కాయి. వీటి స్థానంలో ఏర్పాటుచేసిన మోటార్లు విద్యుత్తు కనెక్షన్లు పనిచేయక వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయి. తాగునీటికి అవస్థలు తప్పడంలేదు.

### తీసుకెళ్తారు.. మరి రారు

సౌర ఫలకలు ఎక్కడైనా మరమ్మతులకు గురైతే మోటార్లు, ప్యానెళ్లు ఇతర పరికరాలను సంబంధిత సంస్థ ప్రతినిధులు వచ్చి బాగు చేస్తామని తీసుకెళ్తున్నారు. తర్వాత వాటిని తెచ్చి అమర్చడంలేదు. ఆయా చోట్ల విద్యుత్తు కనెక్షన్లు, మోటార్లు ఏర్పాటు చేసి నీరందించేలా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం 60 శాతానికి పైగా ఇలాగే పని చేస్తున్నాయన్నారు. కానీ అయిదేళ్ల తర్వాత లయబులిటీ పీరియడ్ గడువు ముగుస్తుండడంతో నిర్వహణ బాధ్యత అధికార యంత్రాంగం, పంచాయతీలపైనే పెరుగుతోంది.

### ఇదీ పరిస్థితి..

★ సీతంపేట మండలంలో 166 చోట్ల సౌరశక్తి ఆధారిత మంచినీటి పథకాలు ఏర్పాటుచేశారు. వీటిలో చాలా వరకు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. అలాంటి చోట్ల విద్యుత్తు కనెక్షన్, మోటార్లు ఏర్పాటు చేసి ప్రజలకు నీరందిస్తున్నారు. సమస్యను జేఈ సత్యం వద్ద ప్రస్తావించగా ఎక్కడైనా మరమ్మతు జరిగితే వెంటనే సరి చేస్తున్నామన్నారు. సోలార్ పని చేయని చోట విద్యుత్తు ఆధారిత మోటార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

కురుపాం మండలం చింతమానుగూడలో విద్యుత్తు మోటార్ అమర్చి నీరందేలా చేసిన పథకం

మరమ్మతులకు గురవుతున్న సోలార్ పలకలు

పట్టించుకోని నిర్వాహకులు.. గిరిజనులకు అవస్థలు

★ గుమ్మలక్ష్మీపురం మండలంలో 47 చోట్ల ఏర్పాటు చేశారు. అన్నీ పాడవడంతో విద్యుత్తు కనెక్షన్లు ఏర్పాటు చేసి నీరందిస్తున్నారు.

★ పాచిపెంట మండలంలో ఐదు చోట్ల ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో సక్రమంగా పని చేయడంలేదు. మాలమామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన సౌరఫలకలు ఈదురుగాలులకు ఎగిరిపోయి, ఇనుప ఊచలే మిగిలాయి. జేఈ రామాంజనేయులు మాట్లాడుతూ మరమ్మత్తులకు టెక్నీషియన్లు దొరక్కపోవడంతో పనులు చేపట్టలేకపోతున్నామన్నారు.

➤ కురుపాం మండలంలో చింతమానుగూడ, నాగర తదితర గ్రామాల్లో పని చేయడంలేదు. విద్యుత్తు మోటార్ల ద్వారా అందిస్తున్నారు. ఇవి కూడా తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. పరిశీలించి చర్యలు చేపడతామని జేఈ ఆర్.వేణు అన్నారు.

➤ వీరఘట్టం మండలం కాగితాడలో ఏర్పాటు చేసిన పథకం మోటార్ దెబ్బతింది. పంచాయతీ నిధులు వెచ్చించి విద్యుత్తు మోటార్ ఏర్పాటుచేశారు.


EENADU e Classifieds

REAL ESTATE

HOUSE FOR SALE

VZM JNTU Jn. towards RK township Nr. Orissa Daba, E/F, 222 Sq.Y. (33.3x60) 3B/R Individual House for sale. Full residential area & vastu ✆: 9703116256.

LAND FOR SALE

[illegible] ✆ 8977464748

PLOT FOR SALE

[illegible] 8019863939, 8125091429.

600, 180 N/F VUDA Appd. Plots for Sale at Pedadadwada, Vizianagaram. Ready to construction. ✆ 9848276236, 9346723486.

[illegible] 9500. 9912104143.

VMRDA New [illegible] 9440123604.

విజయనగరం- శ్రీకాకుళం NH-16 [illegible] 9346348999.

PROPERTY FOR SALE

2 BHK Premium Flat For Sale, 1150 SFT, New Construction with all amenities at Phoolbagh Colony Vizianagaram. Ph: 7075737797.

JOBS

Computer Hardware, Networking CCTV Technicians Freshers and Experienced Can Apply ITI, Diploma or and Degree Location Visakhapatnam. Contact Whatsapp 8333868686 email: info@serviceat365.com Date 21-02-2026 10:00 Am to 5:00 Pm.

Haier Exclusive Service Center [illegible] VZM ✆ 9381973800.

[illegible] 8374315777, 9491601342.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ SUBHAGRUHA ఉద్యోగావకాశాలు SALARY + INCENTIVES 8106863499 9010988707

[illegible] 96404 68899, 96402 58899

VZM ప్రముఖ [illegible] 8688796746.

HDFC [illegible] 8919867018.

గమనిక [illegible]

[illegible] 9100960677.

WANTED

Sales Girl Required - Saree Showroom (Pradeep Nagar, Vizianagaram) Looking for a sales girl with minimum 1 year experience in Saree / Showroom Sales. Good communication skills and customer handling required. Immediate joining preferred.

Location: D.N. Kumar Pradeep Nagar, Vizianagaram. Call: 8247482361

SECURITY GUARDS

[illegible] 6300071128

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609


(c) eenadu

## రహదారి విస్తరణకు నిధులివ్వండి

సీఎంకు సమస్యలు వివరిస్తున్న జయకృష్ణ, నాయకులు

పాలకొండ, సీతంపేట: అంతర్రాష్ట్ర రహదారిగా ఉన్న పాలకొండ ప్రధాన మార్గం విస్తరణకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే జయకృష్ణ కోరారు. ఈ మేరకు శుక్రవారం అమరావతిలో పలు సమస్యలను వివరించారు. నాయకులు అప్పలనాయుడు, సంతోష్‌కుమార్ తదితరులు ఉన్నారు. ● సీతంపేటలో మంజూరు చేసిన మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి సేవలు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని జయకృష్ణ అసెంబ్లీలో సంబంధిత మంత్రిని కోరారు.

## సంక్షేమ పథకాల పునరుద్ధరణ

పాలకొండ: ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు పునరుద్ధరించిందని సహాయ కార్మికశాఖ అధికారి పి.విజయ్‌కుమార్ తెలిపారు. వారు శాఖ కార్యాలయంలో గుర్తింపు కార్డులను ఆధార్, బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేసుకోవాలన్నారు. లేకపోతే సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హత కోల్పోతారన్నారు. మిగిలిన వివరాలకు పట్టణంలోని వడమ రక్షిత పథకం వద్ద ఉన్న కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

# వట్టిగెడ్డకు జైకొట్టేదెప్పుడో..?

ప్రశ్నార్థకంగా ఆధునికీకరణ పనులు

– న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

జియ్యమ్మవలస మండలంలో అతి ప్రధాన సాగునీటి వనరు వట్టిగెడ్డ జలాశయం. 40 ఏళ్ల క్రితం దీన్ని నిర్మించారు. నాటి నుంచి అభివృద్ధి లేకపోవడం, కాలువల నిర్వహణ అంతంత మాత్రంగా ఉండటంతో చివరి ఆయకట్టుకు నీరు ప్రశ్నార్థకంగా మారింది. జైకా నిధులు ఉన్నా పనులు సాగడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.

వట్టిగెడ్డ జలాశయం దుస్థితి

### బిల్లులు ఇస్తే కదా..

వట్టిగెడ్డ ఆధునికీకరణను గత వైకాపా హయాంలో జైకా నిధులు రూ.44 కోట్లతో విజయవాడకు చెందిన సాయిలక్ష్మి కన్‌స్ట్రక్షన్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టారు. ఇప్పటివరకు సుమారు రూ.3 కోట్ల పనులు చేయగా బిల్లులు చెల్లించలేదు. దీంతో పనులు నిలిచిపోయాయి. స్పిల్‌వే వద్ద షట్టర్లు, పెయింటింగులు, రోలర్లు, రబ్బరు షీట్లు తదితర పనులు చేశారు. రావాడ వద్ద కుడి ప్రధాన కాలువ పనులు ప్రారంభించి.. తుంబలి, అల్లువాడ, చంద్రశేఖరరాజపురం వరకు 1.8 కిలోమీటర్ల మేర ఎర్త్, లైనింగ్ పనులు చేపట్టారు. ఆపై వదిలేయడంతో చేసిన లైనింగ్ కూడా పాడవుతోంది. పనులను 2028లోగా పూర్తి చేయాల్సి ఉంది.

### సమస్యలు ఇవే..

● వట్టిగెడ్డ జలాశయం పరిధి షట్టర్లు పాడయ్యాయి. ● కుడి, ఎడమ కాలువలకు సంబంధించి 18 ఖానాలు శిథిలమయ్యాయి. ● ప్రతాపసాగరం, గౌరీసాగరం, జగన్నాథసాగరం, దొరచెరువు వద్ద ఉన్న బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు పూర్తిగా నీటి నిల్వ సామర్థ్యం కోల్పోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో చివరి ఆయకట్టు పరిధిలోని కుదమ, పరజపాడు, దత్తివలస, చింతలబెలగాం, రాజయ్యపేట, సింగనాపురం గ్రామాలకు సాగునీరు అందడం లేదు.

### 17 వేల ఎకరాలకు ఆధారం

జలాశయం నుంచి మొత్తం 17 వేల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉంది. కానీ అభివృద్ధికి నోచుకోక సుమారు 10 వేల ఎకరాలకు కూడా సాగునీరు అందని పరిస్థితి. చివరి ఆయకట్టు రైతు ఏటా వర్షం కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. నిజానికి పనులు ప్రారంభించడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేశారు. ఆపై ఆగిపోవడంతో అధికారులు, ప్రజాప్రతినిధులకు అనేక సార్లు సమస్యను విన్నవించారు. ఈ ఏడాది అయినా ఆధునికీకరణ పనులు చేపట్టి ఖరీఫ్ సాగుకు నీరివ్వాలని కోరుతున్నారు.

### గుత్తేదారును కోరాం

వట్టిగెడ్డ ఆధునికీకరణ పనులు తిరిగి ప్రారంభించాలని గుత్తేదారును కోరాం. సానుకూలంగా స్పందిస్తే.. మార్చిలో చేపట్టడానికి వీలుగా చర్యలు తీసుకుంటాం. రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

– బి.శంకరరావు, ఏఈ, వట్టిగెడ్డ జలాశయం

## బోద నిర్మూలనకు కృషి

మాత్రలు మింగిస్తున్న అధికారులు

బలిజిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: బోద నిర్మూలనకు వైద్య సిబ్బంది కృషి చేయాలని ఫైలేరియా రాష్ట్ర కన్సల్టెంట్ లక్ష్మణ్, విజయనగరం జిల్లా మలేరియా అధికారి సింహాచలం అన్నారు. బలిజిపేట మండలంలో ప్రత్యేకంగా చేపట్టిన సామూహిక బోదవ్యాధి నిర్మూలన మాత్రలు మింగించే కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు. గళావల్లి, గంగాడ, బలిజిపేట, పెదపెంకి గ్రామాల్లో పర్యటించి.. ప్రక్రియను పరిశీలించారు. అందరూ మాత్రలు వేసుకోవాలని అవగాహన కల్పించారు. శతశాతం లక్ష్యం పూర్తి చేయాలన్నారు. స్థానిక పీహెచ్‌సీల వైద్యాధికారులు జి.రిషికుమార్, క్రాంతికిరణ్మయి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అమర జవాను విగ్రహావిష్కరణ

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సీతారాంపురంలో అమర జవాను చీకటి జయప్రకాశ్ నారాయణ విగ్రహాన్ని శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులు ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన ఆయన 2009లో భారత్, బంగ్లాదేశ్ సరిహద్దులో శత్రువులతో పోరాడి వీరమరణం పొందారన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే ఊరుకోం

కొమరాడ, న్యూస్‌టుడే: విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని పీవో యశ్వంత్‌కుమార్ రెడ్డి అన్నారు. రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. గిరిశిఖరాల్లో వైద్య సేవలు మరింత విస్తరించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వైద్యులు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాకపోకలకు నిత్యం పాట్లు

పాలకొండ పట్టణ పరిధిలోని గారమ్మకాలనీ- నవోదయనగర్ వీధివాసులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రెండు వీధుల మధ్యలో ఉన్న కాలువపై సిమెంటు పలకలు లేవు. ఇటువైపు వాహనాలు అదుపుతప్పి కాలువలో పడే ప్రమాదం ఉందని, మినీ కల్వర్టు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. పాలకొండ సమావేశంలో చర్చించి, తగిన నిర్ణయం తీసుకుంటామని నగర పంచాయతీ కమిషనర్ రత్నాజీ తెలిపారు.

– న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

## దాహం తీర్చని నీటితొట్టె

పశువుల దాహార్తిని తీర్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నీటితొట్టెలు ఎందుకూ పనికి రావడం లేదు. మక్కువ మండలంలోని అనసభద్ర గ్రామంలో నిర్మించిన ఈ తొట్టెలో నీరు నింపడం లేదు. దీంతో స్థానికులు ఇసుక, మట్టి వంటివి వేసి.. సొంత అవసరాలకు ఉపయోగించుకుంటున్నారు. రానున్నది వేసవి కావడంతో పశువులు గొంతెండి ఇబ్బంది పడే అవకాశం ఉంది. ఈ విషయంపై ఏపీవో ఈశ్వరమ్మను వివరణ కోరగా.. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

– న్యూస్‌టుడే, మక్కువ

## ముగిసిన గ్రామీణ యువజనోత్సవాలు

సీతంపేట, న్యూస్‌టుడే: సీది గ్రామంలో మన్య ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ గ్రామీణ యువజనోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. వాలీబాల్ పోటీల్లో చిన్నపల్లంకి జట్టు ప్రథమ, చింతలపాడు(ద్వితీయ), షటిల్‌లో సీతంపేట(ప్రథమ), దోనుబాయి(ద్వితీయ) స్థానాలు సాధించాయి. వారికి నగదు, జ్ఞాపికలు అందజేశారు. చెస్‌లో నిమ్మక భానుకుమార్(ప్రథమ), నిమ్మక రాజు(ద్వితీయ) స్థానాలు దక్కించుకున్నారు. మన్య ప్రగతి చైర్మన్ రవి, అధ్యక్షుడు జి.జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో మన్య ప్రగతి ప్రతినిధులు

## 'ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవొద్దు'

మాట్లాడుతున్న మల్లేశ్వరరావు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావొద్దని ఎస్టీ కమిషన్ సభ్యుడు కె.మల్లేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా ఎలాంటి పనులు చేపడుతున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఏఎంసీ ఛైర్మన్ కళావతి, డీడీ విజయశాంతి, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దారు శేఖర్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదమని తెలిసినా.. వదిలేశారు!

సాలూరు: విద్యుత్తు లైను నిర్వహణలో భాగంగా పట్టణ జాతీయ రహదారి పక్కన ఉన్న చెట్ల కొమ్మలను శుక్రవారం ఉదయం తొలగించిన ఆ శాఖ అధికారులు.. వాటిని అలాగే వదిలేశారు. చీకటిపడినా కొమ్మలు తొలగించకపోవడంతో వాహన చోదకులు ఇబ్బందులుపడ్డారు. దీనిపై తమకు సమాచారం లేదని పారిశుద్ధ్య అధికారి బాలకృష్ణ తెలిపారు. సిబ్బందితో మాట్లాడి తొలగింపు చర్యలు చేపడతామని విద్యుత్తు శాఖ ఏఈ నాగేశ్వరరావు చెప్పారు.


**ఆంధ్రప్రదేశ్ - దేవదాయ ధర్మాదాయ శాఖ**

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు**

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా కొత్తవలస గ్రామం, సీతానగరం మండలం, పార్వతీపురం మన్యం జిల్లాలోని శ్రీరామాలయం గుడిని పునర్నిర్మించుటకు గాను రూ. 40.00 లక్షలకు టెండరు పిలుచుట జరుగుచున్నది. ఇతర వివరములకు www.apeprocurement.gov.in వెబ్‌సైట్ నందు చూడగలరు.

మరిన్ని వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెం: 9399095329

ఎగ్జిక్యూటివ్ అధికారి

శ్రీరామాలయం, కొత్తవలస


## ఐటీడీఏకు 6 వినతులు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం ఏపీవో జి.చిన్నబాబు ఆధ్వర్యంలో మీకోసం నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజనులు తమ ఫిర్యాదులు, గ్రామ సమస్యలపై 6 వినతులు అందజేశారు. డిప్యూటీ డీఈవో పి.నారాయుడు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిల్లల వివరాల నమోదు పరిశీలన

కొమరాడ గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల వయసుకు తగ్గ ఎత్తు, బరువు ఉండటం లేదని ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు కొత్త ప్రణాళికతో సిబ్బందికి ప్రత్యేక సూచనలు చేశారు. కార్యకర్తలు సక్రమంగా వివరాలు నమోదు చేస్తున్నారా, లేదా అని పరిశీలించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా పక్క ప్రాజెక్టు పర్యవేక్షకులు వచ్చి.. పరిశీలించనున్నారు. శుక్రవారం కొమరాడ, గరుగుబిల్లి మండలాల్లో నమోదులను పార్వతీపురం, కొమరాడ ఐసీడీఎస్ ప్రాజెక్టు పర్యవేక్షకులు పరిశీలించారు. సీడీపీవో జి.సులోచనకుమారి తదితరులు ఉన్నారు.

## క్రీడాకారుడికి అభినందన

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి టి.గిరిప్రకాష్ చదరంగం పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో హెచ్‌ఎం ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ జిల్లా కేంద్రంలో నిర్వహించిన అండర్-17 విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు చెప్పారు.

## తప్పులు దొర్లితే సిబ్బందిపై చర్యలు

సంఘ సభ్యులతో మాట్లాడుతున్న పీడీ సుధారాణి

సాలూరు గ్రామీణం, పాచిపెంట, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల ఆదాయ, వ్యయాలపై ప్రస్తుతం జరుగుతున్న సర్వేను కచ్చితంగా నిర్వహించాలని, తప్పులు దొర్లితే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ పీడీ సుధారాణి హెచ్చరించారు. శుక్రవారం బాగువలసలో సంఘ సభ్యులు, ఈ-నారీలతో ఆమె సమావేశమయ్యారు. మహిళలు తీసుకున్న రుణాలకు సంబంధించి అన్ని వివరాలను ఎస్‌హెచ్‌జీ ఇన్‌కమ్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఏపీఎం అంపల్లి జయమ్మ, సీసీ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. ● పాచిపెంట, కర్రివలస గ్రామాల్లో ఈ-నారీ సర్వేను జిల్లా డీఆర్‌డీఏ డీపీఎం శ్రీనివాసరావు పరిశీలించారు. ఆయనతోపాటు ఏపీఎం శ్రీరాములు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ సర్వీసులు పునరుద్ధరించాలి

కలెక్టరేట్ వద్ద నాయకుల ధర్నా

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫీడర్ అంబులెన్స్ వ్యవస్థను శాశ్వత ప్రాతిపదికన కొనసాగించాలని ఆ సంఘ నాయకులు ఈశ్వరరావు, రాము అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. సిటు నాయకులు మద్దతు తెలిపారు. గిరిశిఖర ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందించే ఫీడర్ అంబులెన్స్ సర్వీసులు పునరుద్ధరించాలని డిమాండు చేశారు. ఒప్పందం ముగిసిందని చెబుతున్నారని, కొత్త వారికి టెండరు ఖరారు చేయడంలో జాప్యం చేస్తున్నారన్నారు. జి.వెంకట రమణ, బీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## వేతనం కోసం ఎన్నాళ్లీ యాతన

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు ఇవ్వాల్సిన గౌరవ వేతనం చెల్లించడంలో జాప్యం జరుగుతోందని, నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. సిటు ఆధ్వర్యంలో సీహెచ్‌డబ్ల్యూలు ఐటీడీఏ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. ఆశా కార్యకర్తలతో సమానంగా ఏకరూప దుస్తులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఏపీవో మురళీధర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో పద్మావతికి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఇందిర, గౌరీశ్వరి, శివానీ తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆందోళన

## పీఏసీఎస్ ఉద్యోగుల నిరసన

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పీఏసీఎస్ ఉద్యోగులు డీసీసీబీ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ఆర్.సత్యారావు, ఏఐటీయూసీ నాయకుడు ఆర్‌వీఎస్ కుమార్ మాట్లాడుతూ.. జీవో నం 36 అమలు చేయాలని, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, రూ.5 లక్షల ఆరోగ్య బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని పేర్కొన్నారు.


FORT CITY SCHOOL

STATE & CBSE

100 Feet Ring Road, Near Varun Motors, Vizianagaram-535002

Ph: 9110541171, 8008363616

WE ARE HIRING !!

WALK-IN-INTERVIEW

Candidates for the following posts are invited.

- ENGLISH (Primary, Middle & High School)
- MATHS (Primary, Middle & High School)
- PHYSICS (High School)
- BIOLOGY (High School)
- Mother Teachers (Primary)
- DANCE
- HINDI (High School)

Qualification: Post Graduation or Graduation along with B.Ed/D.Ed is mandatory.

* Attractive Salary for Passionate Candidates. Join us in Shaping the Future!

Date: Sunday, February 22, 2026

Time: 09:30 am to 12:30 pm

VENUE: Fort City School, Vizianagaram, Andhra Pradesh

NOTE: Attend the Walk-in-interview along with your original documents.

For any queries: Call: 91105 41171 | email: principal.fortcity@gmail.com

Send your resume/CV to the above mail if you aren't able to attend on the day of interview.



**వేలం ప్రకటన**

**మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**E.P. 22/2024 : O.S. 24/2023**

పూడి సింహాచలం ...డిక్రీ హోల్డర్

మిరియాల సత్యనారాయణ @ సత్యం నాయుడు ..జడ్జిమెంట్ డెటార్

పై నెంబరు అమలులో అమలు మొత్తము J.Dr వద్దనుండి ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిని వేలం వేయిపించి రాబట్టే నిమిత్తమూ ఇందు మూలముగా ఇందలి D.HR దాఖలు చేసినందున సదరు అమలులో షెడ్యూల్ యిస్తియారు తే. 19.03.2026ది ఉదయం గం. 10.30 ని.లకు శ్రీ కోర్టు వారి నందు బహిరంగ వేలము జరుపబడును. కావున ఆసక్తి ఉన్నవారు హాజరై వేలము యిస్తియారు షరతులకు లోబడి పాడుకోగలరు.

**షెడ్యూల్**

జిల్లా: పార్వతీపురం మన్యం మండలం: బలిజిపేట గ్రామం: తుమరాడ

వర్గీకరణ : పల్లం మరియు మెట్టు భూములు

1వ. అయిటము: (మెట్టు), సర్వే నెంబర్: 4/16, విస్తీర్ణం: య.0.74 సెంట్లు హద్దులు: తూర్పు: గోర్జ, దక్షిణ: గోర్జ, పడమర: జాగన వెంకటనాయుడు, భానుమూర్తి మెట్టు, ఉత్తరం: చింతల బంగారు నాయుడు గారి మెట్టు

2వ. అయిటము: (మెట్టు). సర్వే నెంబర్: 27/4, విస్తీర్ణం: య. 0.18 సెంట్లు హద్దులు: తూర్పు: కిల్లాడ లక్ష్మునాయుడు గారి మెట్టు దక్షిణ: గోర్జ, పడమర: మూడడ్ల శివున్నాయుడు గారి మెట్టు, ఉత్తరం: మిరియాల సత్యనారాయణ గారి మెట్టు.

3వ. అయిటము: (పల్లం) సర్వే నెంబర్: 142/11, విస్తీర్ణం య.0.30 సెంట్లు హద్దులు: తూర్పు: బొండు వాసుదేవరావు గారి పల్లం, దక్షిణ: కిల్లాడ పోలినాయుడు గారి పల్లం, పడమర: కొల్లి వెంకునాయుడు గారి పల్లం, ఉత్తరం: యామల రామయ్య గారి పల్లం.

// శ్రీ కోర్టువారి ఆదేశములతో//

**తిరుపతి పాణిగ్రాహి**

డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది

అల్లంరాజు వీధి, బొబ్బిలి, సెల్: 9440180660


## శంకరరావుకు పురస్కారం

జియ్యమ్మవలస: ప్రముఖ సినీ దర్శకుడు కె.విశ్వనాథం స్మారక అవార్డు-2026ను పెదబుడ్డిడి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వై.శంకరరావు అందుకున్నారు. కళాతపస్వి జయంతి సందర్భంగా కోనసీమ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో అన్నపూర్ణ ట్రస్ట్ నిర్వాహకులు, ఆ జిల్లా ఎస్పీ చేతులమీదుగా పురస్కారం అందుకున్నట్లు చెప్పారు.

## సినిమా చిత్రీకరణ

పాచిపెంట, న్యూస్‌టుడే: పెదచీపురువలస సమీప పారమ్మకొండ పరిసర ప్రాంతాల్లో '2050 ఆక్సిజన్' సినిమా చిత్రీకరిస్తున్నారు. దర్శకుడు రామకత్తుల, నటీనటులు అక్షిత, అప్పారావు తదితరులు ఉన్నారు.

## సోలార్ ప్యానల్ ఏర్పాటు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మామిడిపల్లి గ్రామంలో శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో రూ.6.50 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్‌ను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు డొంక ఈశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

గరుగుబిల్లి: లఖనాపురం గ్రామంలో నేడు ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచి విజయాంకుశం తెలిపారు. విజయనగరానికి చెందిన పుష్పగిరి కంటివైద్యశాల వైద్యులు తనిఖీలు చేస్తారన్నారు. ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## ఉగాది నాటికి నిర్మాణాలు పూర్తి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందించిన ఇళ్ల నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేయాలని గృహనిర్మాణ శాఖ ఏఈ ఎల్.ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో కె.ధర్మారావు అన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో గృహనిర్మాణ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలో వివిధ దశల్లో ఉన్న 255 గృహాలను లబ్ధిదారులు సిద్ధం చేయాలని, బిల్లుల చెల్లింపులు చేస్తామని తెలిపారు. సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాధులపై అప్రమత్తత అవసరం

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలు వ్యాధులకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో భాస్కరరావు అన్నారు. ఉల్లిభద్ర గ్రామంలో పర్యటించారు. ఉద్యోగుల పనితీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచి పద్మ, ఎన్‌సీడీవో జగన్మోహనరావు, పీవో సూర్యకౌశిక్ తదితరులు పాల్గొన్నారు. * పార్వతీపురం పట్టణం: రోగుల ఆరోగ్య పరీక్షల వివరాలను ఈహెచ్‌ఆర్‌లో నమోదు చేయాలని భాస్కరరావు అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లతో సమీక్ష నిర్వహించారు. సరైన చికిత్సకు వ్యాధి నిర్ధారణ ప్రధానమని, టెక్నీషియన్లు ఈ విషయంలో కీలకంగా వ్యవహరించాలన్నారు. ప్రోగ్రాం అధికారి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై దాడులు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతాలైన సులువా, వనిజ, బోరవలస వద్ద ఉన్న నాటుసారా స్థావరాలపై రెండు రాష్ట్రాల అబ్కారీశాఖ సిబ్బంది శుక్రవారం సంయుక్త దాడులు నిర్వహించారు. 850 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, 16,600 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసినట్లు కురుపాం ఎక్సైజ్ సీఐ పి.శ్రీనివాసరావు తెలిపారు. పార్వతీపురం టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌బాబు, పాలకొండ, సాలూరు, రాజాం, చీపురుపల్లి, విజయనగరం, కురుపాం, రాయగడ ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడిన సరకు, బెల్లం ఊటతో సిబ్బంది

## పక్కాగా ముస్తాబు అమలు

పాలకొండ, న్యూస్‌టుడే: పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని డీఈవో బ్రహ్మాజీరావు పేర్కొన్నారు. అట్టలి పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. బడి పరిసరాల్లో పచ్చదనం పెంచాలన్నారు. ఉప విద్యాశాఖాధికారి పి.కృష్ణమూర్తి, ఎంఈవో-2 కె.సోంబాబు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కారులో చెలరేగిన మంటలు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ఎల్విన్‌పేటలోని కారులో శుక్రవారం మంటలు చెలరేగాయి. కొన్ని రోజులుగా కారును వినియోగించకుండా అసంపూర్తి భవనంలో వదిలేశారు. ఆ వాహనం లోపల మంటలు వ్యాపించగా.. అగ్నిమాపక సిబ్బంది చేరుకుని అదుపు చేశారు.

## క్షేత్ర సహాయకుడి సస్పెన్షన్

మక్కువ, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అలసత్వం వహించిన క్షేత్ర సహాయకుడు ఆవాల రామును పీడీ రామచంద్రరావు సస్పెండ్ చేసినట్లు ఏపీవో ఈశ్వరమ్మ తెలిపారు. మండలంలోని సరేయవలస పంచాయతీ పరిధిలో కొన్నాళ్లుగా వేతనదారులకు ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, విధులకు సకాలంలో హాజరు కాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

(c) eenadu

## శాస్త్రీయ దృక్పథం.. బాలల భవితకు అందలం

- సైన్స్ సమగ్ర మహోత్సవం 2కె26 పేరిట ప్రత్యేక కార్యక్రమం
- 22 వరకు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం

**రాజవొమ్మంగి, న్యూస్‌టుడే:** విద్యార్థులందరూ అన్ని రంగాల్లో రాణించాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. బాలల మేధో వికాసానికి ప్రభుత్వం, వివిధ సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలు వారి ఆలోచనల విస్తృతికి మరింత ఊతమిస్తున్నాయి. విద్యార్థుల్లో ప్రయోగాత్మక, వినోదాత్మక అభ్యసనం ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'సైన్స్ సమగ్ర మహోత్సవం' పేరిట ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ సిటీ, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించనుంది. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించారు.

### నిబంధనలు ఇలా..

- విద్యార్థులు వినూత్నంగా, సొంతంగా ఆలోచిస్తూ ప్రాజెక్టు నమూనాలు తయారుచేయాలి.
- సొంత ఆలోచన, సృజనాత్మకతకు 25 మార్కులు, స్పష్టమైన శాస్త్రీయ ఆలోచనకు 25, నిజ జీవిత అన్వయానికి 20, వివరణ, బృంద పనికి 20, ప్రాజెక్టు తయారీకి ఉపయోగించే వస్తువులకు (వ్యర్థ లేదా పర్యావరణహిత) 10 మార్కులు కేటాయించారు. న్యాయనిర్ణేతలు ప్రాజెక్టులను పరిశీలించి మార్కులు కేటాయిస్తారు.

### ఆన్‌లైన్‌లో వివరాల నమోదు

- తొలుత పాఠశాల స్థాయిలో విద్యార్థి జట్లు ఈ నెల 22 వరకు www.sciencesamagra.in లో వివరాలు నమోదు చేయాలి.
- 23న పాఠశాలలో శాస్త్రీయ నమూనాలను ప్రధానోపాధ్యాయుడి ఆధ్వర్యంలోని న్యాయ నిర్ణేతల కమిటీ ఎంపిక చేసి 3 లేదా 4 నిమిషాల వీడియో, ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు.

### ఎవరు అర్హులు..

ప్రతి పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థుల్లో ఆసక్తి ఉన్న వారు అర్హులు. గరిష్ఠంగా ముగ్గురు చొప్పున ఒక జట్టు ఉండాలి. ఇలా ఒక్కో పాఠశాల నుంచి గరిష్ఠంగా పది జట్ల వరకు పాల్గొనవచ్చు.

### ఎంపిక ఎలా అంటే..

- పాఠశాల స్థాయిలో ఎంపిక చేసిన నమూనాలను ఈ నెల 24, 25 తేదీల్లో మండల స్థాయిలో ప్రదర్శిస్తారు.
- మండల స్థాయిలో విజయం సాధించిన నమూనాల్లో జిల్లా స్థాయిలో ఈనెల 26న రెండు చొప్పున ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపుతారు. ఇలా 26 జిల్లాల నుంచి 52 నమూనాలు రాష్ట్ర స్థాయికి చేరతాయి.
- వాటిలో జిల్లాకు ఒకటి చొప్పున 26 నమూనాలు ఎంపిక చేస్తారు. ఈ నెల 28న విజేతలకు ముఖ్యమంత్రి లేదా మంత్రుల చేతులమీదుగా జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందజేస్తారు.

## కొత్త జిల్లా ఏర్పడినా.. బోర్డు మారలే!

ప్రజలు ఆకాంక్షలను నెరవేరుస్తూ, కూటమి ప్రభుత్వం రంపచోడవరం కేంద్రంగా కొత్తగా పోలవరం జిల్లాను 2026 జనవరిలో ఏర్పాటు చేసింది. ఆరోజు నుంచే జిల్లా కార్యకలాపాలు ప్రారంభించారు. దీనిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల బోర్డుల్లో జిల్లా పేరు మార్చాలంటూ ఆదేశాలు జారీ చేయడం, చాలా వరకు వీటిని అమలు చేయడం జరిగింది. అయినా ఇప్పటికీ కొన్ని విద్యాలయాలు, కార్యాలయాలకు అల్లూరి సీతారామరాజు జిల్లా పేరుతోనే బోర్డులు ఉండడం గమనార్హం. ఇందుకు మారేడుమిల్లిలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం నిదర్శనగా నిలుస్తోంది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మారేడుమిల్లి

## సీబీఎస్ఈ ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**రాజవొమ్మంగి, న్యూస్‌టుడే:** జిల్లాలో సీబీఎస్ఈ విధానంలో ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాల్లో శుక్రవారం ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు భౌతిక శాస్త్రం పరీక్ష జరిగింది. నాలుగు పరీక్ష కేంద్రాల్లో (రాజవొమ్మంగి, వై.రామవరం, మారేడుమిల్లి, చింతూరు) 336 మందికి అందరూ హాజరయ్యారని కన్వీనర్ ప్రిన్సిపల్ శంకర్ ప్రసాద్ తెలిపారు.

## అమ్మకు కన్నీళ్లు.. ఆ వేదన ఎన్నాళ్లు..

- గ్రామాల్లో మార్గాలు సక్రమంగా లేక గర్భిణులకు అవస్థలు

దుర్బలంక నుంచి మంచంపై గర్భిణీని తీసుకువస్తున్న బంధువులు, 108 సిబ్బంది

న్యూస్‌టుడే, వరరామచంద్రాపురం

**తల్లి..** బిడ్డకు జన్మనివ్వడానికి ప్రసవ వేదన తప్పదు. కాని మారుమూల ఆదివాసీ గ్రామాల్లో గర్భిణులను ప్రసవ సమయంలో ఆసుపత్రికి తీసుకువెళ్లడానికి వారి కుటుంబ సభ్యులకు, 108 సిబ్బందికి తిప్పలు తప్పడం లేదు. రహదారుల్లోనే ప్రసవాలు జరుగుతున్నాయి.

- దర్భలంక గ్రామానికి చెందిన ముచ్చిక లక్ష్మి నిండు గర్భిణి. ఆమెకు గురువారం సాయంత్రం పురిటినొప్పులు రావడంతో బంధువులు 108కి సమాచారం అందించారు. ఆ వాహనం గ్రామంలోకి రాలేక, రెండు కిలోమీటర్ల దూరంలో నిలిచిపోయింది. ఆ సిబ్బంది లక్ష్మి ఇంటికి చేరుకుని ఆమెను మంచంతో పాటు మోసుకొచ్చి వాహనం ఎక్కించారు. ఈలోపు ఆమెకు నొప్పులు ఎక్కువై వాహనంలోనే సుఖ ప్రసవం కావడంతో ఈఎంటీ నవీన్, మోహన్, ఆశా వర్కర్ సుబ్బలక్ష్మి ఊపిరి పీల్చుకున్నారు. తరువాత ఆమెను రేఖపల్లి వైద్యశాలకు చేర్చారు. ఇలాంటి ఘటనలు మన్యంలో తరచూ జరుగుతున్నాయి.

### యంత్రాంగం దృష్టి సారించకపోవడంతో

దశాబ్దాల నుంచి రంపచోడవరం నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల రహదారులపైన అధికార యంత్రాంగం దృష్టి సారించకపోవడంతో, అక్కడి ప్రజలు బాహ్య ప్రపంచానికి రావాలంటే ఇక్కట్లు తప్పడంలేదు. నేటికి డోలీల్లోనే వృద్ధులు, గర్భిణులను తరలించాల్సిన పరిస్థితి ఉంది. వరరామచంద్రపురం మండలంలోని శ్రీరామగిరి, తుమ్మిలేరు, జీడిగుప్ప, కుందులూరు, పెద్దమట్టపల్లి, చిన్నమట్టపల్లి పంచాయతీల్లోని అనేక ఆదివాసి గ్రామాలకు నేటికి సరైన రహదారులు లేవు. ఈగ్రామాలకు కొన్ని కి.మీటర్ల దూరంలోనే వాహనాలు నిలిపి, నడిచి వెళ్లాలి. తుమ్మిలేరు పంచాయతీలో ఈ కష్టం మరీ తీవ్రంగా ఉంది. అక్కడ కొన్ని గ్రామాలకు కాలిబాట కూడా లేదు. కేవలం గోదావరిలో పడవల్లో ప్రయాణిస్తేనే చేరుకుంటాం.

### అమ్మ పొత్తిళ్ల నుంచి పొదల్లోకి

ముఖ్యంగా బాల్య వివాహాలు, పౌష్టికాహారం లోపంతో శిశు మరణాలు సంభవించి పసికందులను తుప్పల్లోకి చేర్చుతున్నారు. గడిచిన రెండు నెలల్లో చింతూరు ఏరియా వైద్యశాల పరిధిలో అమ్మ పొత్తిళ్లలో ఉండాల్సిన ఇద్దరు పసికందులు చీమలు చేసిన గాయాలతో, తుప్పల్లోపడి కనిపించాయి. ఐసీడీఎస్, ఏఎన్ఎంలు, ఆశాలు ఇంత మంది విధుల్లో ఉంటున్నా, వీటి నివారణకు ప్రత్యేక ప్రణాళిక లేకపోవడం, 108 వాహనాల్లో, దారుల్లో ప్రసవాలు జరుగుతున్నాయి.

### సిబ్బంది పర్యవేక్షణ చేయాలి..

గ్రామాల్లో ఆశాలు, ఏఎన్ఎంలు నిర్దేశించిన విధంగా పర్యవేక్షణ చేయాలి. ఎక్కడైనా లోపం ఉంటే, గ్రామస్థులు వారిని ప్రశ్నించగలగాలి. విద్యావంతులు కాకపోవడంతో గర్భిణులు తగు సమాచారం వెంటనే మా సిబ్బందికి ఇవ్వలేకపోతున్నారు. ప్రజల్లో చైతన్యం పెరిగేలా వైద్య సిబ్బంది, మిగిలిన శాఖలతో కలిసి పనిచేయాలి. రహదారులు లేకపోవడం ప్రధాన అవరోధం. - పుల్లయ్య, చింతూరు అడిషనల్ డీఎంహెచ్‌వో

## ఒక్క ఇటుకా పేర్చలేదు

- రంపచోడవరం ఉప ఖజానా కార్యాలయ నిర్మాణ పరిస్థితి

**రంపచోడవరం, న్యూస్‌టుడే:** జిల్లా కేంద్రమైన రంపచోడవరంలో డివిజనల్ ఉప ఖజానా కార్యాలయానికి ఏడేళ్ల క్రితం పక్కా భవన నిర్మాణానికి ఆర్థికశాఖ ద్వారా రూ.75లక్షలు నిధులు మంజూరయ్యాయి. దీంతో స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో భవన నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి శంకుస్థాపన చేశారు. దీంతో పాటు ఉమ్మడి అల్లూరి జిల్లాలో రంపచోడవరంతో పాటు పాడేరు, చింతపల్లిలో ఉప ఖజానా కార్యాలయాల నిర్మాణాలకు ఒక్కొక్క భవనానికి రూ.75 లక్షల చొప్పున రూ.2.25 కోట్లు మంజూరయ్యాయి. అయితే ఈ మూడు భవనాలకు మంజూరైన నిధులను 2019లో అధికారం చేపట్టిన వైకాపా ప్రభుత్వం వెనక్కి తీసుకొని నిర్మాణాలను రద్దు చేశారు. దీంతో ఏళ్లు గడుస్తున్నా ఆ భవన నిర్మాణాలు పూర్తికాలేదు.

రంపచోడవరంలో ఉన్న ఉప ఖజానా కార్యాలయం పదేళ్లుగా శిథిలమైన ఐటీడీఏ-బి నివాస గృహంలోనే కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యాలయంలో ఎస్టీవో, ఏటీవోతో పాటు సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, ఆఫీసు సబార్డినేటర్ పనిచేస్తున్నారు. రంపచోడవరం మండలంతో

### శిథిల భవనంలోనే కార్యాలయం..

పాటు మారేడుమిల్లి, దేవీపట్నం మండలాల్లో ఉద్యోగాలు చేస్తున్న 1550 మంది ఉద్యోగులకు ప్రతినెల జీతాలను, ఏరియర్స్ తదితర బిల్లులను, 700 మంది పింఛనుదారుల ప్రయోజనాలను ఇక్కడే చెల్లిస్తారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న భవనం పూర్తిగా శిథిలమై వర్షం వస్తే స్లాబ్ నుంచి నీరు లీకవుతోంది. దీంతో పాటు గోడలు బీటలువారి ఎప్పుడు కూలిపోతుందోనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

### కొత్త భవనం రద్దయింది..

రంపచోడవరంలో రూ.75లక్షలతో మంజూరైన ఉప ఖజానా కార్యాలయ భవన నిర్మాణాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో ప్రస్తుతం ఉన్న ఐటీడీఏ నివాస గృహాన్నే అధికారులు మరమ్మతులు చేయిస్తున్నారు. ఈ భవనంలోనే కార్యకలాపాలను నిర్వహిస్తున్నాం. నూతన జిల్లా ఏర్పడటంతో కొత్త భవనం మంజూరయ్యే అవకాశం ఉంది. - కుమార్, ఏటీవో, ఉపఖజానా కార్యాలయం, రంపచోడవరం

శిథిలమైన ఐటీడీఏ-బి నివాస గృహంలో నిర్వహిస్తున్న ట్రెజరీ కార్యాలయం

## ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

**చింతూరు, న్యూస్‌టుడే:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులందరికీ అందేలా ప్రతీ ఉద్యోగి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని చింతూరు పీవో శుభం నొఖ్వాల్ తెలిపారు. శుక్రవారం ఉద్యోగులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఎప్పటికప్పుడు ఐవీఆర్ఎస్ సర్వే చేపడుతుందన్నారు. దీంతో ఉద్యోగుల పనితీరు తెలుస్తుందని.. విధులు సక్రమంగా నిర్వహించని ఉద్యోగులపై శాఖా పరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఐవీఆర్ఎస్ ఫోన్‌కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయా గ్రామాల్లో చేపడుతున్న పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలన్నారు. ఏపీవో రామతులసి, నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## నిలకడగా గోదావరి

**దేవీపట్నం, న్యూస్‌టుడే:** గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద గోదావరి నిలకడగా కొనసాగుతోంది. అమ్మవారి ఆలయంతో పాటు దుకాణాలు వరద ముంపులోనే ఉన్నాయి. దండంగి- డి.రావిలంక మధ్య ఆర్ అండ్‌బీ రహదారిపై వరద ప్రవాహం కొనసాగడంతో మన్యం నుంచి మైదాన ప్రాంతాలైన సీతానగరం వైపునకు రాకపోకలకు అంతరాయం నెలకొంది. గోకవరం నుంచి గండిపోశమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లే భక్తులు గంగంపాలెం నుంచి కొండమార్గాన పోశమ్మగండికి చేరుకుంటున్నారు.

## వ్యాధులకు కారణం తాగునీరేనా!

శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

**రాజవొమ్మంగి, న్యూస్‌టుడే:** మండలంలోని ఉర్లాకులపాడు గ్రామంలో వివిధ రకాల వ్యాధులతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు ఏడాది వ్యవధిలోనే సుమారు ఆరుగురు మరణించినట్లు సర్పంచి ఆదిరాజు తెలిపారు. మరణించిన వారు కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతూ డయాలసిస్ చేయించుకొన్నవారే అని గ్రామస్థులు తెలిపారు. ఇంకొంత మంది కాకినాడకు వెళ్లి డయాలసిస్ చేయించుకుంటున్నారు. అనారోగ్యానికి కారణం తాగునీరే అని వారంతా అభిప్రాయపడుతున్నారు. రక్షిత మంచినీటి పథకం నుంచి వచ్చే నీటిని వాడుక నీరుగా ఉపయోగిస్తున్నామని, తాగునీటికి చేతిపంపులపైనే ఆధారపడుతున్నామన్నారు. కొద్దిరోజుల క్రితమే గ్రామంలో రెండు మరణాలు సంభవించాయి. దీంతో అధికార యంత్రాంగం శుక్రవారం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ప్రోగ్రామింగ్ అధికారి డాక్టర్ శ్వేత గ్రామంలో పరిస్థితిని సమీక్షించారు. రోగాలతో ఉన్న వారి రక్తనమూనాలను సేకరించారు. నివేదికలు వచ్చిన తరువాత రోగ నిర్ధారణ చేసి వారికి సకాలంలో చికిత్స అందజేస్తామన్నారు. జడ్డంగి పీహెచ్‌సీ వైద్యాధికారులు నాగార్జున, పావని, కొండమొదలు వైద్యాధికారి నాగార్జున గ్రామంలో ఇంటింటికీ వెళ్లి అనారోగ్యంతో ఉన్న వారి సమాచారం సేకరించారు. శిబిరంలో 49 మందిని పరీక్షించినట్లు వారు తెలిపారు. పెసా కమిటీ ఉపాధ్యక్షుడు వీరబాబు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధ్యాయ అభ్యర్థులకు ఉగాది

- కొత్త డీఎస్సీపై మంత్రి ప్రకటనతో ఆశలు

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

**డీ**ఎస్సీపై విద్యాశాఖ మంత్రి లోకేశ్ చేసిన ప్రకటన ఉపాధ్యాయ కొలువుల కోసం ఎదురు చూస్తోన్న అభ్యర్థుల్లో మరింత ఆశలు రేపింది. త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, అందులో డీఎస్సీ ఉంటుందని అసెంబ్లీలో మంత్రి వెల్లడించారు. దీంతో నిరుద్యోగుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గత వైకాపా పాలనలో ఒక్క డీఎస్సీ కూడా వేయలేదు. ఎన్నికల ముందు 6 వేల పోస్టులతో ప్రకటించినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. దీంతో నిరుద్యోగులు పలు మార్లు రోడ్డెక్కి ధర్నాలు, నిరసనలు చేసిన దాఖలాలున్నాయి. కూటమి పార్టీలు ఎన్నికల ముందు మెగా డీఎస్సీని ప్రకటిస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే 16 వేల పోస్టులతో ప్రకటన ఇచ్చింది. అనేక మంది ఉపాధ్యాయ కొలువులు సాధించారు. తాజాగా మంత్రి ప్రకటనతో ఉగాదికి కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది.

### జిల్లాలో వివరాల సేకరణ

ఉమ్మడి జిల్లా పరిధిలో ఖాళీల వివరాలను ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ అధికారులు ఖాళీల వివరాలను సేకరిస్తున్నారు. వచ్చే మే 31వ తేదీ ప్రాతిపదికగా కసరత్తు చేస్తున్నారు. ఈ నెలాఖరుకు వాటిని ప్రభుత్వానికి అందించనున్నారు. ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్లు-498, ఎస్జీటీ- 328 ఖాళీలు ఉన్నట్లు సమాచారం. వీటిలో కొన్ని ఉద్యోగోన్నతిపై భర్తీ చేయనున్నారు. పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆమోదించిన తర్వాత సబ్జెక్టుల వారీగా ఎన్ని ఉన్నాయో ప్రకటన వెలువడనుంది.

### గత డీఎస్సీలో 1,241 పోస్టుల భర్తీ..

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక గత ఏప్రిల్‌లో డీఎస్సీ ద్వారా ఉమ్మడి జిల్లా పరిధిలో 1,241 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నారు. ఇందులో స్కూల్ అసిస్టెంట్ల (ఎస్ఏ)లకు సంబంధించి తెలుగు 65, హిందీ 78, ఆంగ్లం 95, గణితం 64, పీఎస్ 71, బయాలజీ 103, సోషల్ 132, వ్యాయామ విద్య 210, ఎస్జీటీలు 423, పోస్టుల భర్తీ అయ్యాయి. ఏడాది లోపే మళ్లీ నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు చేస్తుండడంపై నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉచ్చు బిగుసుకుంటోంది!

- డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యకేసులో పక్కా సాంకేతిక ఆధారాలు
- సుప్రీం కోర్టు ఆదేశాలతో అనంతబాబు దంపతుల్లో కలవరం

**ఈనాడు, కాకినాడ :** దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిరూపణకు అవసరమైన బలమైన సాక్ష్యాలను, సాంకేతిక ఆధారాలను సిట్ సేకరించింది. హత్యకు ముందు, తర్వాత సీసీ కెమెరాల్లో నిక్షిప్తమైన ఫుటేజీలన్నిం టినీ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శాస్త్రీయంగా విశ్లేషించింది. ఈకేసులో వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుతో పాటు అతని భార్య లక్ష్మీదుర్గ అలియాస్ రోజా పాత్ర కూడా నిర్ధారించి రెండో నిందితురాలిగా చేర్చి అనుబంధ ఛార్జిషీట్ వేసింది. ఈ పరిణామాలతో ఉక్కిరిబిక్కిరవుతున్న అనంతబాబుకు తాజాగా ఈ కేసు ట్రయల్స్ పూర్తిచేయడానికి సుప్రీంకోర్టు గడువు విధించడంతో ముచ్చెమటలు పడుతున్నాయి. కేసును మరికొన్నాళ్లు సాగదీసి శిక్ష నుంచి తప్పించుకోవచ్చని అనుకున్న అతనికి సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో భార్యాభర్తలిద్దరూ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

### ముందస్తు ప్రణాళికతోనే హత్య..

- సీసీ కెమెరాల్లో ఫుటేజీలను విశ్లేషించాక అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గ ముందస్తు ప్రణాళికతోనే సుబ్రహ్మణ్యాన్ని హత్యచేసినట్లు స్పష్టమైంది.
- 2022 మే 19 రాత్రి హత్య సమయంలో అనంతబాబు ఫుల్ స్లీవ్ షర్ట్, ముఖానికి మాస్క్ ధరించగా ఆయన భార్య పింక్ రంగు చీరలో ఉన్నట్లు కెమెరా దృశ్యాల్లో కనిపించింది. హత్య అనంతరం సుబ్రహ్మణ్యం మృతదేహాన్ని కారు వెనుకసీటులో వేసుకుని తమ అపార్ట్‌మెంటుకే వచ్చి అనంతబాబు దుస్తులు మార్చుకున్నాడు. తెల్లవారుజామున 4.43 నుంచి 5 గంటల మధ్య అనంతబాబు మరోసారి వేర్వేరు దుస్తులు మార్చుకున్నట్లు సీసీ కెమెరాల్లో రికార్డయింది. ఆధారాలు మాయం చేయడానికే ఈ విధంగా చేసుంటాడని ఫోరెన్సిక్ నివేదికలో ప్రస్తావించారు.
- హత్య జరిగిన రోజు కాకినాడ నగరంలోని 14 ప్రాంతాలోని కెమెరాల్లో వీరి కదలికలు రికార్డయ్యాయి. అన్నీ అనుమానాస్పదంగానే ఉన్నాయి.
- హత్య సమయంలో తాను లేనని, ఆసుపత్రికి వెళ్లానని గతంలో అతని భార్య ఇచ్చిన వాంగ్మూలానికి, ఆమె సీసీ కెమెరాల్లో కనిపించిన సమయాన్ని పోల్చి.. ఆమె చెప్పినదంతా అబద్ధమేనని తేల్చారు.
- వారు నివాసం ఉండే శంకర్ టవర్స్‌లో కెమెరాలన్నీ పనిచేస్తున్నాయి. అపార్ట్‌మెంట్ బయట ఉన్నదానిలో మాత్రం దృశ్యాలు లభించక పోవడం అనుమానాలకు మరింత బలం చేకూరింది.

### ఈ తీర్పు మనోధైర్యం ఇచ్చింది..

దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్యకేసులో ఆ రోజు ఎమ్మెల్సీ అనంతబాబు మధ్యస్థ బెయిల్ పొంది, జైలు నుంచి దండలతో ఊరేగింపుగా సాగిన సంఘటన చూశాం. అలాంటి కేసును న్యాయస్థానం సీరియస్‌గా తీసుకుని త్వరితంగా విచారించాలని పేర్కొంది. అందుకు అవసరమైన ఏర్పాట్లుచేయాలని హైకోర్టుకు చెప్పింది. హత్య చేసి డోర్ డెలివరీతో భయానక వాతావరణం కల్పించిన ఘటనలో ఈ తీర్పు అందరికీ మనోధైర్యాన్నిచ్చింది. పాలకులు, పోలీసులు కలిసినా చట్టం నుంచి తప్పించుకోలేరని సుప్రీం తీర్పు స్పష్టం చేసింది. దళిత, బడుగు, బలహీన వర్గాలకు మనోధైర్యాన్ని ఇచ్చిన తీర్పు ఇది. విధి నిర్వహణ లోపానికి పాల్పడిన పోలీసు అధికారులు శిక్షకు గురవుతారు.

- ముప్పాళ్ల సుబ్బారావు, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు


ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669


## స్త్రీ నిధి రుణాల వసూలు వేగవంతం చేయాలి

వివరాలు సేకరిస్తున్న స్త్రీ నిధి అధికారులు

**రాజవొమ్మంగి:** ఆర్థిక సంవత్సరం-2025 మార్చి 31తో ముగియనున్నందున స్త్రీ నిధి రుణాల వసూలు వేగవంతం చేయాలని జోనల్ డీజీఎం జి.వి.శ్యామలాదేవి తెలిపారు. పుట్ ఆన్ స్ట్రీట్‌లో భాగంగా శుక్రవారం మండలంలో ఉర్లాకులపాడు, లాగరాయి, కింద్ర కాలనీ గ్రామాల్లో మహిళల వద్దకు వెళ్లి రుణాల వసూలుపై ఆరా తీశారు. గ్రామ సంఘాల్లో 90 రోజులు దాటిన బకాయిలను వారికి తెలియజేసి కట్టిస్తామన్నారు. కాకినాడ, అమలాపురం, అనకాపల్లి, పోలవరం జిల్లాల్లో ప్రతి నెలా మూడో శుక్ర, శనివారాల్లో ఒక గ్రామంలో రుణం తీసుకున్న మహిళల ఇళ్లకు వెళ్లి రుణ వసూలుపై ఆరా తీస్తామన్నారు. ఈ ఏడాది రూ 39.35 కోట్ల రుణం లక్ష్యం కాగా రూ.35.23 కోట్లు వసూలు చేశామన్నారు.

వైభవ్ జ్యుయలర్స్: టెంపుల్ స్ట్రీట్, కాకినాడ, 0884 666 6640 | బాలాజీ రోడ్, తుని, 99887 51777 | శ్యామల థియేటర్ జం॥, రాజమహేంద్రవరం, 0883 660 1777
మరిన్ని వివరములకు 91774 03000
Manoj Vaibhav Gems 'n' Jewellers Limited
Shop online @ www.vaibhavjewellers.com
VAIBHAV JEWELLERS
Relationships, By Design



(c) eenadu

## కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

**నేడు, రేపు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం**

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, శ్యామల టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (21 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

## ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు: డీటీవో

ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

**రాజోలు:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. రాజోలు మండలం కడలి ఇటీవల ప్రమాదాలు జరిగిన స్థలాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. రహదారి అనుకుని కొబ్బరి చెట్లు, ఓ విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉండటాన్ని గుర్తించామన్నారు. గత మూడు నెలల వ్యవధిలో ఇక్కడ జరిగిన ప్రమాదాల్లో ఆరుగురు యువకులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమన్నారు. పలుచోట్ల వేగ నియంత్రికలు ఏర్పాటు చేస్తామన్నారు. ద్విచక్ర వాహన చోదకులు విధిగా శిరస్త్రాణం ధరించాలని ఆయన హితవు పలికారు.

## వాడపల్లి భక్తులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు

ఆత్రేయపురం పోలీసు స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్‌మీనా

**రావులపాలెం గ్రామీణం:** ఆత్రేయపురం పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా శుక్రవారం రాత్రి సందర్శించారు. రికార్డులను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి దర్శనానికి రోజురోజుకూ భక్తుల రాక పెరుగుతుండటంతో వారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. సీఐ విద్యాసాగర్, ఎస్సై రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వగ్రామానికి గల్ఫ్ బాధితుడు

కమ్మసత్తి శ్రీను

**అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే:** ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని సురక్షితంగా స్వగ్రామానికి తీసుకువచ్చినట్లు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి మాధవి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. అమలాపురం మండలం సమనస గ్రామానికి చెందిన కమ్మసత్తి శ్రీను అనే యువకుడు ఉపాధికి గల్ఫ్ వెళ్లాడు. ఏజెంట్ అతని వద్ద రూ.లక్షల్లో వసూలు చేసి, గల్ఫ్‌లో కఠినమైన పనిలో పెట్టడంతో ఆరోగ్యం క్షీణించింది. తన బాధను తల్లిదండ్రులకు తెలపడంతో వారు అధికారులను ఆశ్రయించారు. ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి శ్రీనును శుక్రవారం సురక్షితంగా స్వగ్రామానికి చేర్చారు.

## స్వల్పంగా క్షీణించిన గుడ్డు ధర

**రంగంపేట:** కోడిగుడ్డు ధరపై రంజాన్ మాస ప్రభావం పడింది. ఒక్క రోజే గుడ్డు ధర 25 పైసలు దిగజారింది. ఉత్తరాది రాష్ట్రాల్లో రంజాన్‌ను పవిత్రమాసంగా భావించి గుడ్డు తినడం మానేస్తారు. ప్రధానంగా మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గుడ్లలో 30 శాతం స్థానికంగా వినియోగించగా మిగిలిన 70 శాతం సరకును ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటారు. గుడ్ల వినియోగం తగ్గడంతో ధర స్వల్పంగా క్షీణించింది. శుక్రవారం రూ. 5.15 నుంచి రూ. 4.90కి పడిపోయింది.

## గంజాయి సరఫరా కేసులో వైకాపా నాయకుడి అరెస్టు

● నిందితుడు విజయనగరం జిల్లా నేతకు అనుచరుడు

కేసు వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

**జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** రాజస్థాన్‌కు చెందిన ముఠాకు గంజాయి సరఫరా చేసిన కేసులో విశాఖ జిల్లాకు చెందిన వైకాపా నాయకుడిని కాకినాడ జిల్లా జగ్గంపేట సర్కిల్ పోలీసులు అరెస్టు చేశారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. గతయేడాది సెప్టెంబరు 29న కారులో ఓ ముఠా గంజాయి తరలిస్తుందన్న సమాచారం మేరకు భీమిలి పరిధిలోని జొన్నాడ టోల్‌ప్లాజా వద్ద పోలీసులు కాపు కాశారు. ఆ కారు పోలీసులను ఢీకొట్టి దూసుకుపోయింది. కిర్లంపూడి మండలం ముక్కొల్లు వద్ద పోలీసులు పట్టుకొని 355.570 కిలోల గంజాయితో పాటు ముగ్గురు నిందితులను పట్టుకున్నారు. ఎ1 నిందితుడు రాజస్థాన్‌కు చెందిన లాల్‌సింగ్ అలియాస్ సువ్వన్ లాక్ సింగ్‌ను గతయేడాది నవంబర్ 29న తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఎనిమిదో నిందితుడైన విశాఖ జిల్లా భీమిలి మండలం దాకమర్రికి చెందిన గంజాయి సరఫరాదారు, వైకాపా ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి నగేశ్ బాబును శుక్రవారం కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో అరెస్టుచేశారు. ఇతను రాజస్థాన్‌కే చెందిన ఎ2 శ్రావణ్ లాల్ యాదవ్‌కు గంజాయి సరఫరా చేసేవాడు. రూ.55వేల మొత్తాన్ని ఫోన్‌పే ద్వారా నగేశ్‌బాబు ఖాతాకు శ్రావణ్‌లాల్ బదిలీ చేసినట్లు ఆధారాలు బయటపడ్డాయి. అంతకుముందు సైతం గంజాయి సరఫరా సొమ్ము జి.మాడుగుల వద్ద నగేశ్‌కు పలుమార్లు ఈ ముఠా అందించింది. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. విలేకర్ల సమావేశంలో సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కాగా నగేశ్‌బాబు విజయనగరం జిల్లాకు చెందిన వైకాపా నేత చినశ్రీనుకు ప్రధాన అనుచరుడిగా తెలుస్తోంది.

## ‘శాసనమండలిలో అభ్యంతరకరంగా వైకాపా తీరు’

**కాకినాడ కలెక్టరేట్:** శాసనమండలిలో వైకాపా సభ్యులు ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు మోసా అబ్రహం పేర్కొన్నారు. ఆయన స్థానిక దుమ్ములపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ శాసనమండలి పవిత్రతను కాపాడాలన్నారు. వైకాపా సభ్యులు మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించిన తీరు తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. ఎమ్మెల్సీలు విజ్ఞతతో మత సామరస్యాన్ని కాపాడాలని సూచించారు. క్రిస్టియన్ కౌన్సిల్ ప్రతినిధులు ఎస్.ప్రభాకర్, కె.మోజెస్‌కుమార్, రాజ్‌కుమార్, ఆనంద్, ఏసుదాసు పాల్గొన్నారు.

## జిల్లా రిజిస్ట్రార్‌గా జగన్మోహన్‌రావు

**వి.ఎల్.పురం:** రిజిస్ట్రేషన్స్, స్టాంపుల శాఖ జిల్లా రిజిస్ట్రార్(డీఆర్)గా కె.జగన్మోహన్‌రావు శుక్రవారం రాజమహేంద్రవరంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మచిలీపట్నం జాయింట్ సబ్ రిజిస్ట్రార్-1గా పనిచేసిన ఆయన ఉద్యోగోన్నతిపై ఇక్కడకొచ్చారు. ఇక్కడ డీఆర్‌గా విధులు నిర్వహించిన సత్యనారాయణ రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ డీఐజీగా ఉద్యోగోన్నతిపై ఇటీవల విజయవాడ వెళ్లారు. డీఆర్‌గా బాధ్యతలు స్వీకరించిన జగన్మోహన్‌రావును పలువురు సబ్‌రిజిస్ట్రార్లు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# తెలుగుతోనే మనకు వెలుగు!

**నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం**

న్యూస్‌టుడే, అలమూరు

జాతి ఆత్మగౌరవానికి ప్రతీక మాతృభాష. మాతృభాష గొప్పదనం, ఆవశ్యకతపై అవగాహన పెంచుకునేందుకు, పరిరక్షణకు చేపట్టిన అంశాలపై చర్చించుకునేందుకు ఏటా ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహిస్తున్నారు. తెలుగు మాట కూడా పాటలాగే లలితంగా ఉంటుంది అన్నారు రవీంద్రనాథ్ ఠాగూర్. సి.పి.బ్రౌన్ వంటి పాశ్చాత్యులు తెలుగు భాష సేవలో తరించారు. తమ మాతృభాషను గౌరవించే జాతి పురోగమనం వైపు నడుస్తుందన్నారు గాంధీజీ. మాతృభాషలో ప్రాథమిక విద్యను అభ్యసించడం వల్ల విద్యార్థులకు ఒత్తిడి ఉండదని, ఆలోచనా శక్తి ద్విగుణీకృతమవుతుందని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, యునెస్కో చేసిన పరిశీలనలో తేలింది. చిన్నారులు, యువతలో తెలుగుభాషపై మమకారం పెంచేందుకు, తెలుగు వెలుగు కోసం పలువురు కృషి చేస్తున్నారు.

### ఆదరణ పెంచేందుకు కృషి..

కృష్ణశ్రీ రాసిన పుస్తకాలు

గోపాలకృష్ణాచార్యులు

ఆలమూరు మండలం సంధిపూడికి చెందిన అంగర గోపాలకృష్ణాచార్యులు(కృష్ణశ్రీ) ఉపాధ్యాయుడిగా సేవలందించి ఉద్యోగ విరమణ చేశారు. అంగర లక్ష్మీకాంతం ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించి చిన్నారుల్లో తెలుగు భాష పట్ల అభిమానాన్ని, అనురక్తిని ప్రోత్సహించడానికి బాలమందిరం ఏర్పాటుచేశారు. ఈ సంస్థ ద్వారా చిన్నారులకు పద్య పఠనం, కవిత్వం, కథారచన, కథాపఠనం కార్యశాలలు నిర్వహిస్తారు. తెలుగు గొప్పదనాన్ని తెలిపేలా నాటికలు ప్రదర్శిస్తున్నారు. చిట్టి ఊహలు అనే త్రైమాసిక పత్రికను రూపొందించి చిన్నారులతో మాతృభాషలో రచనలు చేయించడంతోపాటు బాలసాహిత్యం వ్యాప్తికి కృషి చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో ఏటా బాలల కథా రచన పోటీలు, వేసవి శిబిరాలు, బాలలతో రచనలు చేయించడంపై కార్యశాలల నిర్వహిస్తున్నారు. పలు పుస్తకాలు రచించి ప్రచురించారు.

### శతక రచనలో మేటి..



మల్లికార్జునరావు

అందరికీ అర్థమయ్యే సులభ పదాలతో ప్రతి అంశాన్ని పద్యంలా మలచడం ఆలమూరు బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, కవి కామవరపు మల్లికార్జునరావు ప్రత్యేకత. తెలుగు ఉపాధ్యాయుడిగా తెలుగు పాఠ్యాంశాలే కాకుండా సమకాలీన అంశాలు, సామాజిక బాధ్యతలు, తల్లిదండ్రులు, దేశం పట్ల విద్యార్థులు చూపించాల్సిన భక్తిప్రపత్తులను రోజుకొక పద్యంగా మలిచి చిన్నారులకు బోధిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లోనూ ప్రచారం చేస్తూ తెలుగు వెలుగుకు కృషి చేస్తున్నారు. ఆయన పలు శతకాలను రచించారు. సమైక్యాంధ్ర శతకం, సంస్కృత నీతి శ్లోకాలు, హితోక్తి శతకం, తిరుమలార్య త్రిశతి తదితర శతకాలను 16 వరకూ ఆయన రచించారు. ‘ప్రస్తుతం పద్యాలకు ఆదరణ లేదనడం సరికాదు. తెలుగువారికి ప్రత్యేకమైనది పద్యం. ఆ పద్యసాహిత్యాన్ని కాపాడుకోవాలి’ అంటారు గౌరీమల్లిక్.

గౌరీమల్లిక్ రచనలు

తేనెలూరెడి భాషని, తేటయైన
భాషని తెలుగు కీర్తింపబడుట గొప్ప
భాగ్యము తెలుగు సోదర! భాషపైని
పట్టు సాధించి కమ్మని ఫలము గొనుము!!
– కవి గౌరీమల్లిక్, కవి

## కొబ్బరాకుల సోయగం.. అలంకరణలో వైవిధ్యం

పొడవైన కొబ్బరాకులతో పందిరి వేయడం సాధారణమేగాని వాటి ఆకులను విడిగా తీసి నైపుణ్యంగా, వాటితో రకరకాల ఆకృతులు చేసి అలంకరించడం ఆకట్టుకుంటోంది. మామిడికుదురు మండలం మొగలికుదురులోని ఓ నూతన గృహం ముందు పచ్చని కొబ్బరి ఆకులతో అల్లిన పందిరి, మొవ్వు ఆకులతో రూపు దిద్దిన తోరణాలు, గుండ్రని బుట్టల సోయగాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. వివాహాలు, శుభ కార్యక్రమాల సందర్భంగా ఇలా అలంకరించడం ప్రస్తుతం ట్రెండ్‌గా మారింది.

– న్యూస్‌టుడే, మామిడికుదురు

## యూరియా.. బూడిదా..?

ఎరువుల దుకాణాల నుంచి తెచ్చిన యూరియా బస్తాలను చూసి రైతులు విస్మయానికి గురవుతున్నారు. అది యూరియానా లేక బూడిదా అని ప్రశ్నిస్తున్నారు. రావులపాలెంలోని ఓ ఎరువుల దుకాణంలో శుక్రవారం ఒక రైతు యూరియా బస్తా కొనుగోలు చేసి తీసుకువెళ్లారు. బస్తా విప్పిచూస్తే మొత్తం గడ్డ లుకట్టి నాసిరకంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దుకాణం వద్దకు తీసుకువెళ్లి అడిగితే తాము ఏమీ చేయలేమని పైనుంచి వచ్చిందే ఇచ్చామని సమాధానం చెప్పారని, అధికారులకు ఫిర్యాదు చేస్తానని చెప్పడంతో మరో బస్తా ఇచ్చారని తెలిపారు. రూ. 266.50 ధర ఉండగా రూ. 300కు విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

– న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

## అరటి మార్కెట్ కళకళ

● కర్పూర రకానికి పెరిగిన డిమాండ్

అంబాజీపేట అరటి మార్కెట్‌కు విక్రయానికి తెచ్చిన గెలలు

**అంబాజీపేట, న్యూస్‌టుడే:** పెళ్లిళ్ల సుముహూర్తాలు మొదలుకావడంతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం, అంబాజీపేట అరటి మార్కెట్లు కళకళలాడుతున్నాయి. శుభకార్యాల నిర్వహణలో ముఖ్యంగా ఉండాల్సినవి అరటిపళ్లే కావడంతో వీటి ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. ఆయా మార్కెట్లలో వ్యాపార లావాదేవీలు జోరుగా సాగుతున్నాయి. వరుసగా పెళ్లిళ్లు ఉండటంతో అన్ని రకాల అరటి ఉత్పత్తులకు గిరాకీ వచ్చింది. ఈనెల 19 నుంచి మార్చి 12 వరకు సుముహూర్తాలు ఉండటంతో గెలల కొనుగోళ్లు పెరిగాయి. కర్పూర అరటికి డిమాండ్ పెరిగింది. అంబాజీపేట మార్కెట్‌లో ప్రస్తుతం ఈ రకం గెల రూ. 400 నుంచి రూ. 500 మధ్య పలుకుతోంది. రావులపాలెంలో మంచి నాణ్యమైన గెల రూ. 700 నుంచి రూ. 900 వరకు ధర వస్తోందని రైతులు చెబుతున్నారు. అమృతపాణి, పచ్చ అరటి రకాలకు కూడా మంచి ధర పలుకుతోంది. చక్కెరకేళి రకం గెల రూ. 300 నుంచి రూ. 400, అమృతపాణి రూ. 250 నుంచి రూ. 300, పచ్చ అరటి రూ. 300 నుంచి రూ. 350 వరకు విక్రయమవుతున్నాయని రైతులు చెబుతున్నారు. కోనసీమ జిల్లాలో ప్రస్తుతం అరటి దిగుబడి తక్కువగా ఉన్న తరుణంలో ఆయా రకాల డిమాండ్ పెరిగింది. అంబాజీపేట, రావులపాలెం అరటి మార్కెట్లలో ధరలు పోటాపోటీగా పలుకుతున్నాయి. ఏ మార్కెట్‌లో ధర ఎక్కువగా ఉందో తెలుసుకుని గెలలను అక్కడికే తరలిస్తున్నారు.

## సంక్షేమ పథకాల అమలుకు బ్యాంకర్లు సహకరించాలి

**అమలాపురం కలెక్టరేట్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుకు సహకరించాలని జేసీ నిశాంతి కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సమాజాభివృద్ధిలో బ్యాంకర్ల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ రంగానికి గత వార్షిక కాలంలో లక్ష్యానికి మించి 20 శాతం అధికంగా రుణాలు ఇచ్చినట్లు అధికారులు వివరించారు. ఎంఎస్‌ఎంఈలతో పాటు ఇతర ప్రాధాన్యత, ప్రాధాన్యత లేని రంగాలకు విరివిగా మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రాంతీయ అధికారి విజయ్‌నాయుడు, ఆర్బీఐ అధికారి రామకృష్ణ, ఎల్డీఎం వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**అమలాపురం కలెక్టరేట్:** ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద రొయ్య పిల్లల సేకరణలో మత్స్యకారుల మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల జేసీలు నిశాంతి, మేఘస్వరూప్ తెలిపారు. శుక్రవారం వారు బొమ్మూరు, ధవళేశ్వరం గ్రామాల మత్స్యకార సంఘాల ప్రతినిధులతో స్థానిక కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. గత 20 ఏళ్లుగా నెలకొన్న సమస్య పరిష్కారం దిశగా ఇప్పటికే సమావేశాలు నిర్వహించామన్నారు. బ్యారేజీ గేట్ల వద్ద రెండు రకాల రొయ్య పిల్లలు నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు సేకరించి ఉపాధి పొందుతున్నారన్నారు. రొయ్య పిల్లల సేకరణతో ప్రాజెక్టుకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నట్లు జలవనరులశాఖ అధికారులు నివేదికలో పేర్కొన్నట్లు తెలిపారు. మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ అధికారులు వర్గస్, సుమలత, జలవనరులశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల గోదాముల పరిశీలన

**ముమ్మిడివరం:** ముమ్మిడివరంలోని పౌరసరఫరాల గోదాములను రాష్ట్ర సివిల్ సప్లయ్ బోర్డు డైరెక్టర్ శుక్రవారం పరిశీలించారు. రేషన్ దుకాణాలకు సరఫరా చేసే బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల నాణ్యత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తూకం యంత్రాలు, పారిశుద్ధ్య పరిస్థితులు, నిల్వ విధానం, భద్రతా చర్యలను పరిశీలించారు. గోదాముల్లో ఉన్న సరకులు పాడవ్వకుండా సరైన నిల్వ ప్రమాణాలు పాటించాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరకులు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఈ విషయంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# వసతులు కల్పిస్తూ.. నైపుణ్యాలు పెంచుతూ..

## నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎస్.ప్రసన్నశ్రీ

ముఖాముఖి

**రాజానగరం, న్యూస్‌టుడే:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో నన్నయ విశ్వవిద్యాలయం చదువుల తరువుగా పేరొందింది. యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలల్లో కొన్నివేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఏడో కులపతిగా బాధ్యతలు చేపట్టిన వీసీ ప్రసన్నశ్రీ వచ్చి ఏడాది కాలం పూర్తయ్యింది. వసతులు, సాధించిన పురోగతి, నెలకొన్న సమస్యలు, సవాళ్లు తదితర అంశాలపై ‘న్యూస్‌టుడే’ ముఖాముఖిలో పలు విషయాలు వెల్లడించారిలా..

### వివిధ సంస్థలతో ఒప్పందాలు..

విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకునేలా, పారిశ్రామిక నైపుణ్యాలు పెంచుకునేలా, ఉపాధి పొందేలా వివిధ సంస్థలతో ఎంవోయూ కుదుర్చుకున్నాం. టీసీఎల్, ఇన్‌ఫ్లిబ్‌నెట్, పెరూ లోని ప్రిన్ కసర్స్ వర్సిటీ, పింక్‌మైన్ టెక్నాలజీస్, శ్రీలంకలోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ మేనేజ్‌మెంట్, నాంది ఫౌండేషన్ తదితర వాటితో అవగాహన ఒప్పందాలు జరిగాయి. ఈ సంస్థలతో యువతకు ప్రత్యేక తరగతులు, శిక్షణ ఇప్పించడం ద్వారా మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయి.

### రూ.34 కోట్లతో నిర్మాణాలు..

కూటమి ప్రభుత్వం చొరవతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం. ఇటీవల సుమారు రూ. 34 కోట్లతో నిర్మించిన ఇంజినీరింగ్ కళాశాల, పరీక్షల భవనాలు, ఎంబీయే, మేనేజ్‌మెంట్ స్టడీస్ భవనాలను ప్రారంభించాం. నీటి కొరత పరిష్కారానికి, నాణ్యతకు ఆర్వోప్లాంట్లను పునరుద్ధరించి, నూతన పైపులైన్లు ఏర్పాటు చేశాం. బాలుర, బాలికల వసతి గృహాలు, మినీ యాంపీ థియేటర్ నిర్మాణంలో ఉన్నాయి. యూనివర్సిటీ ప్రాంగణంలో ఆర్ట్స్ కళాశాల భవనాలు నిర్మించాలి..

### ఎన్నెన్నో ప్రత్యేకతలు..

యోగాంధ్ర-2025 యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్‌కు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, మిరాకిల్స్ వరల్డ్ రికార్డ్స్ వచ్చాయి. వందేమాతరం-150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఇటీవల చేపట్టిన కార్యక్రమానికి సైతం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. వివిధ కార్యక్రమాల ద్వారా సాధించిన ప్రగతితో ఫైవ్ స్టార్ రేటింగ్ సర్టిఫికేషన్ లభించింది.

### మరిన్ని నిధులు ఉంటేనే..

ఇటీవలి రాష్ట్ర బడ్జెట్‌లో నన్నయకు రూ. 12 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలోని అతిపెద్ద యూనివర్సిటీ కావడంతో ఈ నిధులు సరిపోవు. మరింత కేటాయిస్తేనే అభివృద్ధి పనులు చేపట్టగలం. రెగ్యులర్ సిబ్బంది అధిక సంఖ్యలో లేకపోవడంతో అనుకున్నంత వేగంగా కొన్ని పనులు జరగట్లేదు. విశ్వవిద్యాలయంలో అధికారులు, సిబ్బంది చిన్నారుల కోసం బేబీ డే కేర్ సెంటర్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

## రెండు కేజీల వెండితో సుదర్శన భగవానుడి విగ్రహం

**సర్పవరం:** సర్పవరం రాజ్యలక్ష్మి సమేత భావనారాయణస్వామి ఆలయంలో హోమం కోసం ముగ్గురు దాతలు రెండు కేజీల వెండితో రూ.7 లక్షల విలువైన సుదర్శన భగవానుడి విగ్రహం చేయించి ఇచ్చారు. కాకినాడకు చెందిన బొండా పాపారావు, వివేకానంద కిషోర్, కళ్యాణచక్రవర్తి వెండి ఇవ్వగా.. విశాఖకు చెందిన గోపాలకృష్ణమాచార్యులు రూ. 50 వేలు ఇవ్వగా విగ్రహం తయారు చేయించారు. ఈవో శ్రీనివాసరావు దంపతుల చేతుల మీదుగా శుక్రవారం అప్పగించారు.

## దివ్యాంగురాలిపై అత్యాచారం కేసులో నిందితుడికి పదేళ్ల జైలు

**కరప, న్యూస్‌టుడే:** వరుసకు కూతురయ్యే యువతిపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని ఎస్సై తోట సునీత తెలిపారు. ఆమె తెలిపిన వివరాల మేరకు.. కరప మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ చనిపోయిన తన సోదరి కూతురైన 27 ఏళ్ల మానసిక దివ్యాంగురాలిని తన వద్దనే పెంచుతోంది. ఆ మహిళ భర్త గతేడాది ఏప్రిల్ 3న ఇంట్లో ఒంటరిగా ఉన్న యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించాడు. కాసేపటికి ఇంటికి వచ్చిన మహిళ తన భర్త చేసిన అఘాయిత్యం గురించి తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్పీ మనీష్ పర్యవేక్షణలో సీఐ చైతన్యకృష్ణ, ఎస్సై సునీత నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. నేరం రుజువు కావడంతో రాజమహేంద్రవరంలోని 8వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జి, స్పెషల్ కోర్టు ఫర్ ట్రయల్ ఆఫ్ అఫెన్స్ ఎగైనస్ట్ ఉమెన్ కోర్టు న్యాయమూర్తి బెన్నయ్యనాయుడు నిందితుడికి పై శిక్షలు విధించారు.

## ఆలయాల్లో తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తి పూజలు

న్యాయమూర్తి దంపతులకు చిత్రపటం బహుకరిస్తున్న ఈవో

**పిఠాపురం, సామర్లకోట:** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి టి.మాధవీదేవి దంపతులు పాదగయ క్షేత్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఆలయానికి వచ్చిన వారికి ఈవో జగన్మోహన్ శ్రీనివాస్ స్వాగతం పలకగా, అర్చకులు క్షేత్ర విశిష్టతను వివరించారు. పూజల అనంతరం వారికి స్వామి, అమ్మవార్ల చిత్రపటాలు బహూకరించారు. జిల్లా దేవాదాయశాఖాధికారి కనపర్తి నాగేశ్వరరావు, సూపరింటెండెంట్ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం న్యాయమూర్తి మాధవీదేవి కుటుంబ సమేతంగా సామర్లకోటలోని భీమేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈవో నీలకంఠం వారికి ప్రసాదాలు అందించారు.

### ధరవరలు

**అంబాజీపేట కొబ్బరి మార్కెట్**

| కొబ్బరి (క్వింటాళ్లలో) | ధర (రూ॥లలో) |
|---|---|
| కొత్తకొబ్బరి | 18,000 |
| కురిడీ (వెయ్యింటికి): | |
| పాతకాయ: గండేరా | 30,500 |
| గటగట | 29,000 |
| కొత్తకాయ: గండేరా | 30,000 |
| గటగట | 29,000 |
| నీటి కాయ (వెయ్యింటికి): | |
| పాత (ముక్కుడు) కాయ | 18,000-20,000 |
| కొత్త (పచ్చి) కాయ | 15,000-17,000 |
| కొబ్బరినూనె మార్కెట్: | |
| 15 కిలోలు | 5,000 |
| కిలో | 350 |

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

**వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో**

| | |
|---|---|
| ఫారంరేటు | 115-00 |
| రిటైల్ లైవ్ | 142-00 |
| డ్రెస్డ్ | 206-00 |
| స్కిన్‌లెస్ | 234-00 |

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వా నేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| కాలేజ్ స్టైల్ | సా॥ 5 - రా॥ 9 |
| EFM సరాగాలు | రా॥ 9 - రా॥ 11 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 11 - ఉ॥ 5 |

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

REAL ESTATE
GENERAL
పెద్దాపురం గుర్రాల సెంటర్, నవోదయ స్కూల్ దాటిన తరువాత విల్లాస్ 35 లక్షలలో, కాకినాడ పల్లంరాజునగర్‌లో 450 గజాల స్థలం అమ్మకం. ✆ 9550058067

LAND FOR SALE
JAGGAMPETA
రాజమండ్రికి 30 కి.మీ. దూరములో మురారి, గండేపల్లి మధ్య NH5 చేర్చి 100 అ॥ల రోడ్డు ఫేసింగ్‌తో 60 సెంట్లుభూమి అమ్మబడును. (నోబ్రోకర్స్) ✆ 9032988265

PLOT FOR SALE
KAKINADA CITY
Properties Bazar's @ Kakinada Touch Your Luck, Buy Plot & Win Plot, Free Lucky Draw with Guaranteed Prizes. Cell: 9154184236

RAJAMAHENDRAVARAM CITY
రాజమండ్రి, V.L.పురం మోడల్ కాలనీ, NH-5కి అతిదగ్గరగా వెస్ట్ ఫేసింగ్ 520 చ॥గ॥ల స్థలం అమ్మకం. Contact: 98850 72992, 80991 91919.

RAJANAGARAM
ఓనర్ డైరెక్ట్‌గా అమ్మే రెసిడెన్షియల్ ప్లాట్లు రాజానగరం మండల ఆఫీస్ వెనుక, డీటీసీపీ అప్రూవ్డ్ లేఅవుట్‌లో స్థలాలు అమ్మకం. 96668 94019, 93980 83034

TO LET
రాజమండ్రి, P&Tకాలనీ, ఇంద్ర అపార్ట్మెంట్ దగ్గర, కోరుకొండ రోడ్‌లో డబుల్ బెడ్‌రూమ్, ఫస్ట్ ఫ్లోర్, ఇండివిడ్యువల్ హౌస్ అద్దెకు కలదు. Cell: 99491 35943.

JOBS
WANTED: Telecallers for Reputed Overseas Edu Consultancy in Rajahmundry. Experience Preferred. Contact Cell: 98521 59999.

Wanted Exp. Collection Executives, Team Leaders, Computer Operator, Telecallers (DRA). 8367579797, 8297170346, 8341120378.

Immediate openings for Customer Service Executives and Branch Managers in Cherukuri Group. Job Location: Andhra Pradesh. Quali: Min. Degree. Salary: Attractive Salary+ Incentives, Call: 9885206666, E-mail ID: hr@cherukurigroup.org.

లూమిరైస్ కంపెనీకి అభ్యర్థులు కావలెను లైన్ సూపర్వైజర్ - Fresh/Exp., హెచ్ఆర్ మేనేజర్ - Exp. (MBA), అకౌంట్స్ అసిస్టెంట్ - 3 సం॥ Exp., అడ్మిన్ అసిస్టెంట్, క్వాలిటీ విభాగం - బీటెక్/ డిప్లొమా(EEE, ECE), పర్చేజ్ అసిస్టెంట్ - Fresh/ Exp. బయోడేటాతో నేరుగా సంప్ర॥. ✆ 70328 76262.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసు కొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం జీ: 18-20K ✆ 96404 68899, 96402 58899.

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ కాకినాడలో కొత్తశాఖ కోసం డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. వయస్సు: 35 సం॥రాలు పైబడిన వారు. జీతం: 75,000/- వరకు+ ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్. సంప్రదించండి: 6361185310.

కాకినాడ పైడా కాలేజీ నందు టెలీకాలర్స్(F) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. కాల్: 73823 15999, 73820 15999.

డిజైనింగ్ వచ్చిన DTP ఆపరేటర్స్ సీనియర్స్/ జూనియర్స్ కావలెను. (Page Maker, ఫొటోషాప్, Coreldraw, Illustrater etc.) Rjy, 9246657116

కడియంలో ప్రముఖ నర్సరీలో పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్ (Male/ Female) కావలెను. Contact Cell: 99488 36667.

Montra 3-వీలర్ ఎలక్ట్రిక్ ఆటో మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల సేల్స్ మేనేజర్ కావలెను. సీతంపేట, రాజమండ్రి. Contact: 94947 81111.

MARKETING/ SALES
Automation కంపెనీ కోసం Marketing, సేల్స్‌మాన్ & హెల్పర్స్ కావలెను. అర్హత: 10th/ Inter/ ITI/ Diploma జీతం 25K - 50K Rajahmundry, Contact Cell: 91-7989261431.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-90 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

## ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బందిని నియమిస్తాం

కూనవరం, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని సిబ్బంది కొరతను సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని జిల్లా వైద్యాధికారిణి పి.సరిత అన్నారు. మండలంలోని దూగుట్ట సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసే పీహెచ్‌సీ స్థలాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతామని అన్నారు. అనంతరం కూటూరు, కూనవరం పీహెచ్‌సీలను ఆమె తనిఖీ చేశారు. ఆసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాల వివరాలను తెలుసుకుని, అసంపూర్తిగా ఉన్న నిర్మాణలపై ఆరా తీశారు. గుత్తేదారుతో మాట్లాడి పనులను వేగంగా పూర్తి చేయించాలని ఆదేశించారు. వైద్యులు శ్రీనివాస్ దొర, రాజీవ్, సిబ్బంది ఉన్నారు.

కూటూరు పీహెచ్‌సీ సిబ్బందితో డీఎంహెచ్‌వో సరిత

## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఆటోల పంపిణీ

రంపచోడవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా నాలుగు ఆటోలను మంజూరు చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి కోటేశ్వరరావు తెలిపారు. మంజూరైన ఆటోలను శుక్రవారం రంపచోడవరం, రాజవొమ్మంగి, చింతూరు, రేఖపల్లి గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం డీపీవో కోటేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో గిరిబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందని చెప్పారు. కార్యక్రమంలో డీపీవో కార్యాలయ సిబ్బంది దొర, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆటోలను సెక్రటరీలకు అందిస్తున్న డీపీవో కోటేశ్వరరావు

## సాంకేతికత వినియోగంపై అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సై రామకృష్ణ

కూనవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు సాంకేతికత వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రామకృష్ణ సూచించారు. టేకులబోరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఆయన సాంకేతికతపై అవగాహన సదస్సు నిర్వహించారు. మారుతున్న కాలంలో ఏఐ వల్ల లాభాలతో పాటు పొంచి ఉన్న ప్రమాదాలను వివరించారు. మత్తు పదార్థాల వల్ల జీవితాలు ఎలా నాశనమవుతున్నాయో సోదాహరణంగా చెప్పారు. శక్తి యాప్ డౌన్లోడ్, వినియోగాన్ని ప్రయోగాత్మకంగా చూపించారు. కళాశాల ప్రధానాచార్యుడు శ్రీరామచంద్రమూర్తి, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిషన్ ఛాలెంజర్స్‌దే విజయం

కూనవరం, న్యూస్‌టుడే: కూనవరం పోలీస్ మైదానంలో నిర్వహిస్తున్న కేపీఎల్ క్రికెట్ పోటీల్లో భాగంగా శుక్రవారం జంపు వారియర్స్(కుమ్మూరు), మిషన్ ఛాలెంజర్స్(ఎటపాక) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో మిషన్ ఛాలెంజర్స్ విజయం సాధించారు. ఓడిన జట్టు 15.1 ఓవర్లలో 79 పరుగులకు ఆలౌట్ కాగా, విజేతగా నిలిచిన జట్టు 10.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. బౌలింగ్‌లో మూడు వికెట్లతో పాటు బ్యాటింగ్‌లో 29 పరుగులు చేసి సత్తా చాటిన అరుణ్‌కు ఆర్ఐ సత్యనారాయణ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ జ్ఞాపికను అందించారు.

మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకుంటున్న అరుణ్

## పాఠశాలకు ప్రహరీ లేక ఇక్కట్లు

పోలవరం ప్రాజెక్టు ద్వారా ముంపునకు గురైన గిరిజన నిర్వాసితులకు దేవీపట్నం మండలం పోతవరం- చిన్నారిగండి గ్రామాల మధ్య పెనికలపాడు పునరావాస కాలనీ నిర్మించారు. అయితే ఈ కాలనీలో ఉన్న ఎంపీపీ పాఠశాల, అంగన్‌వాడీ భవనాలకు ప్రహరీ లేకపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సమస్యపై మండల విద్యాశాఖాధికారి-2 బాలు దొరను వివరణ కోరగా ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదికలు పంపించామని నిధులు మంజూరు చేయగానే నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, దేవీపట్నం

## అంతిమయాత్రకు అవస్థలు

కూనవరం, న్యూస్‌టుడే: కూనవరం మేజరు పంచాయతీలో చనిపోయిన వారి అంతిమ యాత్రకు అవస్థలు తప్పడం లేదు. కూనవరం నుంచి రేకపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన శ్మశాన వాటికలు ఉన్నాయి. వాటిని శుభ్రం చేయించక పోవడంతో ముళ్ల పొదలు పెరిగి ఇబ్బందులు తప్పడం లేదు. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే అంత్యక్రియలు నిర్వహించాల్సి వస్తోందని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. సుమారు అయిదెకరాల స్థలంలో ఉన్న ఈ ప్రాంతాన్ని సాగునీటి తుప్పలు పెరిగిపోవడంతో సమస్య తలెత్తుతోంది. కొందరు తమ ఆచారాల ప్రకారం దహనం చేస్తుండగా అంత్యక్రియలు నిర్వహిస్తారు. ఈ క్రమంలోనే వారికి ఇబ్బందులు వస్తున్నాయి. వర్షాకాలంలో తొలి గిన్నె స్థలం పెరిగి సమస్య పరిష్కారమవుతుంది. అయా సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

### ఆక్రమణలకు గురైందని ఆవేదన..

శ్మశాన వాటిక స్థలంలో కొంత ఆక్రమణలకు గురైందని కొందరు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి చనిపోయిన వారి అంతియయాత్ర కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు సహకరించాలని స్థానికులు కోరుతున్నారు.

### గుంతలతో ఇబ్బందులు..

- ఎటపాక మండలంలో గన్నేరు గొయ్యిపాడు గ్రామం నుంచి శ్మశానవాటికకు వెళ్లే మార్గం సక్రమంగా లేదు. గోదావరి నది ఒడ్డుకు దిగడానికి ముళ్లపొదలు, గుంతలు ఉండడంతో ఇబ్బందులు తప్పడం లేదు.
- గంగవరం మండలంలోని గంగవరంలో ప్రత్యేకంగా దహనవాటికలు లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. ఉన్న వాటి వద్ద నీటి సదుపాయం, షెడ్డు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

ఇరువైపులా ముళ్లపొదలతో శ్మశాన వాటిక

### పొదలు తొలగిస్తాం..

వారం రోజుల్లో కూనవరం మండలంలోని రుద్రభూముల్లో అవసరమైన పనులు తీర్మానం చేసి పొదలను తొలగిస్తాం. ఆక్రమణలపై రెవెన్యూ అధికారులకు నివేదిక ఇస్తాం.
- జగన్నాథరావు, డిప్యూటీ ఎంపీడీవో, కూనవరం

## గుర్తేడులో మెగా వైద్య శిబిరం రేపు

మారేడుమిల్లి: మన్యంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఈనెల 22న గుర్తేడులో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధి యోగేశ్వరరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు పాల్గొని వైద్య సేవలతో పాటు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందచేస్తారని తెలిపారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి రాజమహేంద్రవరం తరలిస్తారని అన్నారు. మారేడుమిల్లి, గుర్తేడు మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం ప్రచార రథానికి ఉన్న గ్రామాల్లో శిబిరానికి వెళ్లే మార్గాన్ని తెలుపుతూ బ్యానర్లను ఏర్పాటు చేశారు.

## భూముల రీసర్వేపై సదస్సు

మోతుగూడెం, న్యూస్‌టుడే: చింతూరు మండలం చదలవాడ పంచాయతీలోని లక్కవరం గ్రామంలో భూముల రీసర్వేపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇన్‌ఛార్జి వీఆర్వో కట్టం వెంకటేశ్వర్లు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామస్థులతో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో వందేళ్ల క్రితం తయారు చేసిన భూ రికార్డులు, ఆ తర్వాత జరిగిన సరిహద్దు మార్పులను పూర్తి స్థాయిలో చేయకుండా ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ప్రస్తుత సాంకేతిక, ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా రికార్డులను ఆధునీకరిస్తూ, రాష్ట్రంలో ప్రతి భూ యజమానికి న్యాయం చేయడం కోసం సర్వే కొనసాగుతోందని చెప్పారు. దీని ద్వారా ప్రతి రైతుకు ప్రభుత్వ రాజ ముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను ఉచితంగా జారీ చేస్తారు. కచ్చితమైన కొలతలు, స్పష్టమైన విస్తీర్ణంతో నూతన భూ రికార్డులను తయారు చేసి కేంద్ర భాండాగారంలో నిక్షిప్తం చేస్తారు. భూమి అక్షాంశాలు, రేఖాంశాలు, క్యూఆర్ కోడ్‌తో కూడిన పటం ఇస్తారని, ఇలా తదితర ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పెసా కమిటీ ఛైర్మన్ నరేష్, ఉపాధ్యక్షురాలు సాదుల లలిత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

| | | | |
|---|---|---|---|
| ఉ॥ 10 - మ॥ 1 | రంపచోడవరం 9490877172 | అడ్డతీగల 9491575045 | |
| | దేవీపట్నం 7673936638 | గంగవరం 9493541083 | |

సమస్య: మండలంలోని ఆకుమామిడి కోటలో గతంలో నిర్మించిన బస్ షెల్టర్ అసంపూర్తిగా నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - శరణాల్‌రాజు, ఆకుమామిడికోట

సమాధానం: బస్ షెల్టర్‌ను పూర్తి చేయడానికి అధికారులకు ప్రతిపాదనలు పంపించి అనంతరం చర్యలు చేపడతాం. - రవికిశోర్, ఎంపీడీవో

- న్యూస్‌టుడే, మారేడుమిల్లి

వారపు సంతలో అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

## అడవుల సంరక్షణ అందరి బాధ్యత

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: అడవుల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అటవీ శాఖ సెక్షన్ అధికారి కె.కిశోర్ బాబు పిలుపునిచ్చారు. 'అడవుల ప్రాముఖ్యత- ప్రజల బాధ్యత' అనే అంశంపై మారేడుమిల్లి మండలం చావడికోట పంచాయతీ పరిధిలోని ఆకుమామిడి కోట వారపు సంతలో శుక్రవారం కళాజాత బృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు తమ ప్రదర్శనతో సంభాషణలు, పాటల ద్వారా సులభంగా అర్థమయ్యేలా వారికి అవగాహన కల్పించారు. చెట్లను నరికి, అక్రమంగా రవాణా చేయడం నేరమని, వన్య ప్రాణులను సంరక్షించాలని, అసాంఘిక కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గిరిజనులకు తెలియజేశారు. కార్యక్రమంలో అటవీశాఖ బీటు అధికారి కె.మనోజ్ విశ్వనాథ్ దొర, అసిస్టెంటు అధికారి జి.మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: వీఆర్‌పురంలో అనారోగ్యంతో బాధపడుతున్న ముత్యాల శివకుమార్‌కు శుక్రవారం సీఎం సహాయ నిధి ద్వారా రూ. 43,727 చెక్కును తెదేపా మండల అధ్యక్షుడు బొర్రా నరేశ్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు అందజేశారు. నాయకులు ములకాల సాయికృష్ణ, ముత్యాల రామారావు, సిద్ధు, ప్రకాశరావు, సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న కూటమి నాయకులు

## పరిహారం ఇప్పించండి సారూ..

వరరామచంద్రాపురం: అర్హులైన వారందరికి పరిహారం ఇప్పించిన తరువాత గ్రామాలను ఖాళీ చేయించాలని కొండరెడ్ల సంఘం జిల్లా నాయకులు ముర్ల కనకారెడ్డి విజ్ఞప్తి చేశారు. ముంపు గ్రామాల్లో వేర్వేరుగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీ రామగిరి, జీడిగుప్ప, తుమ్మిలేరు-పోచవరం పంచాయతీల్లో కొండరెడ్లు సాగు చేసుకుంటున్న పోడు భూములకు, నిర్వాసితులకు పరిహారం అందించాలన్నారు. ఈ సమస్యలపై ఇప్పటికే పలుమార్లు ఐటీడీఏ అధికారులకు వినతి పత్రాలు అందించామన్నారు.

## ఏఎన్ఎంలను మాతృశాఖలో విలీనం చేయాలి

కడియం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు వైద్య ఆరోగ్యశాఖలో సమాంతరంగా పనిచేస్తున్న ఏఎన్ఎంల విధుల నిర్వహణపై పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కడియం పీహెచ్‌సీలో శుక్రవారం ఉదయం సమావేశమయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.గిరిప్రసాద్ వర్మ మాట్లాడుతూ ఏఎన్ఎంలను మాతృశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 23 నుంచి దశల వారీ నిరసనలను వ్యక్తం చేస్తామన్నారు. పని ఒత్తిడిని తట్టుకోలేని కొందరు సిబ్బంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాపోయారు. విజయవాడలో మార్చి 7న మహిళా ఉద్యోగులంతా సమావేశం కానున్నారని వివరించారు. అందులో భాగంగా కరపత్రాన్ని సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి విల్సన్, సీతారాఘవులు, షేక్ బీబీ, కె.వెంకటేశ్వరరావు, రాజు, మురళీకృష్ణ, శాంతిరాజు, ఉమామహేశ్వరి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మోకాలు కీళ్లమార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో మొదటిసారిగా మోకాలు కీళ్లమార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా వైద్యులు నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్యప్రకాశరావు పర్యవేక్షణలో ఆర్థోపెడిక్ వైద్యులు సుధాకర్ శస్త్ర చికిత్సను చేశారు. గంగవరం మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన మల్లారపు రాముడుకి రెండు మోకాళ్లు అరిగిపోయాయి. దీంతో తీవ్రనొప్పితో బాధపడుతున్న ఆయన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాలని వైద్యులు సూచించారన్నారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్తే శస్త్రచికిత్సకు రూ.3లక్షలు ఖర్చవుతుందన్నారు. దీంతో ఆయన ఈ నెల 28న రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చేరానన్నారు. అయితే రెండు కాళ్లకు ఒకేసారి శస్త్ర చికిత్స చేయకూడదనే ఉద్దేశంతో ఒక కాలుకు మాత్రమే ఆర్థోపెడిక్ వైద్యులు సుధాకర్ శుక్రవారం మోకాలు కీళ్లమార్పిడికి శస్త్ర చికిత్స చేశారన్నారు. ప్రస్తుతం రాముడు ఆసుపత్రిలో కోలుకుంటున్నారు. మరో కాలుకు నెల రోజులు దాటిన తర్వాత వైద్యం చేస్తానని డాక్టర్ తెలిపారు. చికిత్సలో మత్తు డాక్టర్ రోహిని, సిబ్బంది పాల్గొన్నారు.

శస్త్రచికిత్స చేస్తున్న వైద్యులు సుధాకర్, రోహిణి

## ముగిసిన 'ఇరుముడి' సినిమా చిత్రీకరణ

మోతుగూడెం, న్యూస్‌టుడే: లోయరు సీలేరు ప్రాజెక్టులో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై శివ నిర్వాణ దర్శకత్వంలో రవితేజ, ప్రియా భవానీ శంకర్ హీరో, హీరోయిన్లుగా చిత్రీకరిస్తున్న 'ఇరుముడి' సినిమా షూటింగ్ మోతుగూడెంలో శుక్రవారంతో ముగిసింది. 35 రోజులపాటు సినిమాలోని 65 శాతం సన్నివేశాలను ఆ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించారు. అయ్యప్ప భక్తులు, ఇతర పాత్రల్లో నటించేందుకు సుమారు 600 మందికి పైగా స్థానికులకు అవకాశం కల్పించారు. సాయంత్రం ఆ ప్రదేశాన్ని ఖాళీ చేసి, చిత్ర బృందం హైదరాబాద్‌కు బయలుదేరింది.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఎటపాక, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎటపాక సీఐ ఎం.కన్నపరాజు అన్నారు. మండలంలోని నెల్లిపాకలో శుక్రవారం మత్తుపదార్థాలపై యువత ప్రభావం తగ్గించేందుకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఎటపాక పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. అనంతరం సీఐ మాట్లాడుతూ సమాజంలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దాంతో తమ కుటుంబాలను నరక కూపంలోకి నెట్టేస్తున్నారన్నారు. ఎస్సై అప్పలరాజు, స్థానిక సర్పంచి, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగవరం: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, రహదారి భద్రత నియమాలు ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని గంగవరం ఎస్సై ఎస్.వెంకయ్య యువతకు సూచించారు. శుక్రవారం మండలంలోని చిన్నంపాలెంలో మాదక ద్రవ్యాల వాడకం, వాటివల్ల కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నియమాలపై గంగవరంలో వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు కల్లెం ప్రభాకరరావు, హెచ్‌సీ రాజు, ఏఆర్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, యువత తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: ప్రజలు-పోలీసుల సహకారంతో నేర రహిత సమాజాన్ని నిర్మించవచ్చని జడ్డంగి ఎస్సై చినబాబు అన్నారు. జి.శరభవరంలో మహిళలపై జరిగే నేరాలు, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల నష్టాలు, రోడ్డు-భద్రత, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

దూసరపాములో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై శివకుమార్

- వాహనచోదకులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని రాజవొమ్మంగి ఎస్సై శివకుమార్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా దూసరపాములో పలు అంశాలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి, విపరీత ధ్వనులు చేస్తూ, అతి వేగంతో, శిరస్త్రాణం లేకుండా వాహనం నడపకూడదన్నారు. 516-ఈ జాతీయ రహదారిపై చాలా ప్రమాదాలు నియమాలపై అవగాహన లేకపోవడం వల్ల జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని కోరారు.

సమావేశానికి హాజరైన కార్యకర్తలు

## 'పది' పరీక్షలపై అవగాహన

మోతుగూడెం, న్యూస్‌టుడే: గుర్తేడు మండలం బొడ్డగండి పంచాయతీలోని మంగంపాడు బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు డొంకరాయి పోలీస్ స్టేషన్ ఎస్సై చరణ్ నాయక్ పరీక్షా సమయంలో విద్యార్థులు పాటించాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఎస్సై విద్యార్థులతో మాట్లాడుతూ..మొదట 15 నిమిషాలు ప్రశ్నపత్రాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడానికి ఉపయోగించి, సులభమైన వాటికి తొలుత సమాధానాలు రాసి, కష్టమైన ప్రశ్నలను చివరిలో ప్రయత్నించాలని చెప్పారు. పరీక్ష హాల్‌లో ఒత్తిడికి లోనుకాకుండా ఉండడం కోసం సమయానికి నిద్రపోవడం, తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా పరీక్షలను ధైర్యంగా పూర్తి చేయవచ్చని వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారాల కోసం కార్యకర్తలు ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ రవి, పోలవరం జిల్లా కమిటీ సభ్యులు సున్నం రాజులు పిలుపునిచ్చారు. కుంజవారి గూడెంలో శుక్రవారం నిర్వహించిన ఒక్కరోజు కార్యకర్తల శిక్షణలో వారు మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల మధ్యకు తీసుకు వెళ్లాలని, భవిష్యత్తు కార్యాచరణపై పలు సూచనలు చేశారు. సీపీఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, చిన్నబాబు, సత్తిబాబు, శ్రీరాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

మోతుగూడెం: రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా సిబ్బంది మరింతగా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సరిత తెలిపారు. శుక్రవారం ఆమె చింతూరు మండలం చదలవాడ పంచాయతీలోని తులసిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆమెకు వైద్యాధికారి ఉదయ్ కుమార్ రెడ్డి, సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, సిబ్బందితో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పరిశీలించారు. ప్రసూతి సేవల మెరుగుదలకు సంబంధించి మార్గదర్శకాలను అందించారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచడం, మాతా-శిశు సంరక్షణ సేవలను బలోపేతం చేయాలని సూచించారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలి

ఎటపాక, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని నెల్లిపాకలో ఎటపాక ఐసీడీఎస్ సీడీపీఓ పి.అరుణ అధ్యక్షతన కమ్యూనిటీ స్థాయిలో 'బాల్య వివాహాల నిర్మూలన'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి నెల్లిపాక సెంటర్ వరకు బాల్య వివాహాలతో కలిగే నష్టాలను వివరిస్తూ ర్యాలీ, కూడలిలో మానవహారం చేపట్టారు. అనంతరం గ్రామంలోని ఫొటో స్టూడియో, టెంట్‌హౌస్, కేటరింగ్‌ల యజమానుల నుంచి బాల్య వివాహాలకు సహకరించవద్దని తీర్మానం తీసుకొన్నారు. ఎంపీపీ కామేశ్వరి, సీఐ కన్నపరాజు, ఎస్సై అప్పలరాజు, ఎంఈఓ రాజులు, వైద్యులు దుర్గాప్రసాద్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధ, సిబ్బంది, హైస్కూల్ ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నెల్లిపాకలో నినాదాలు చేస్తున్న అధికారులు, విద్యార్థులు, గ్రామస్థులు

## 1న చాలీసా పారాయణం

కోరుకొండ: కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా మార్చి 1న సహస్ర గళ ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమ కరపత్రాలను విశ్వ హిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు శుక్రవారం ఆవిష్కరించారు. హిందూ ధర్మ పరిరక్షణ సేవాసమితి, పెరవలి ఆధ్వర్యంలో జరుగనున్న కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఉదయం 1,008 మంది పిల్లలతో 11 సార్లు హనుమాన్ చాలీసా సామూహిక పారాయణ, మధ్యాహ్నం సుమారు 1,500 మందితో గిరిప్రదక్షిణ నిర్వహించనున్నట్లు తెలిపారు. పెనకటి శివాజీ, వేగి వెంకటరమణ, బి.అప్పలరాజు, బి.రామారావు, నాగా రమేష్, వెంకన్నదొర పాల్గొన్నారు.

## లంచం అడిగితే సమాచారమివ్వండి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే సమాచారమివ్వాలని అవినీతి నిరోధకశాఖ రాజమహేంద్రవరం రేంజి డీఎస్పీ ఎం.కిషోర్‌కుమార్ ఓ ప్రకటనలో కోరారు. ఎవరైనా ప్రభుత్వ అధికారి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నా తమ దృష్టికి తేవాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అనిశా రాజమహేంద్రవరం రేంజి డీఎస్పీ 94404 46160, తూర్పుగోదావరి జిల్లా ఇన్‌స్పెక్టర్ 94404 46161, కాకినాడ జిల్లా ఇన్‌స్పెక్టర్ 83329 71041, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఇన్‌స్పెక్టర్ 94404 46163, రాజమహేంద్రవరం అనిశా కార్యాలయం 0883-2467833 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

## హత్యాయత్నం కేసులో ఒకరికి రిమాండు

కోరుకొండ, న్యూస్‌టుడే: ఒకే కుటుంబంలో ఇద్దరి అన్నదమ్ముల మధ్య నెలకొన్న వివాదంలో ఒక వ్యక్తిపై హత్యాయత్నం కేసు నమోదు అవ్వడంతో రిమాండ్ విధించినట్లు ఎస్సై ఎస్.శ్రీనివాసు తెలిపారు. మండలంలోని శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ముల మధ్య బంగారం చోరీ వివాదానికి దారితీసింది. ఇద్దరి మధ్య జరిగిన వివాదంలో తమ్ముడిపై అన్న కత్తితో దాడి చేశాడు. గాయపడిన తమ్ముడు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, అన్నపై పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై చెప్పారు.

## గంజాయితో నలుగురి అరెస్టు

దేవీపట్నం, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి మైదాన ప్రాంతాలకు తరలిస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దేవీపట్నం ఎస్సై షరీఫ్ వివరాల ప్రకారం.. మండలంలోని పోతవరం వద్ద శుక్రవారం ఉదయం వాహనాలను తనిఖీ చేస్తుండగా రెండు ద్విచక్రవాహనాల్లో తరలిస్తున్న 30 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. దీని విలువ రూ.1,50,000 ఉంటుందన్నారు. రెండు వాహనాలు, సెల్‌ఫోన్లు సీజ్ చేశామన్నారు. గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు కాకినాడకు చెందినవారిగా మరో ఇద్దరు రామచంద్రాపురానికి చెందినవారిగా గుర్తించామన్నారు. వీరిని కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్‌కు తరలించామన్నారు.

## వివాహ వేడుకకు వెళ్లి వస్తూ..

- కారు బోల్తా.. మహిళ మృతి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగి మండలం జడ్డంగి శివారున కారు బోల్తా పడిన ఘటనలో మహిళ మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. జడ్డంగి బాబు తెలిపిన వివరాల ప్రకారం కొండపల్లికి చెందిన వీరబోయిన వరప్రసాద్, భార్య సీతారత్నం తదితరులు కుటుంబ సభ్యులతో కలసి కారులో గురువారం అన్నవరంలో వివాహ వేడుకకు వెళ్లారు. తిరిగి వస్తుండగా శుక్రవారం ఉదయం జడ్డంగి శివారున పొగ మంచు ఉండటంతో అదుపు తప్పి కారు బోల్తా పడింది. ఈ ఘటనలో సీతారత్నం (32) మృతి చెందగా మిగిలిన వారికి గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. గాయపడిన వారిని జడ్డంగి పీహెచ్‌సీకి తరలించగా ప్రథమచికిత్స నిర్వహించారు. మెరుగైన వైద్యం, పరీక్షల కోసం మరో ఆసుపత్రికి ఏలేశ్వరం తరలించారు.

సీతారత్నం (పాతచిత్రం)

## మోతుగూడెంలో ఆధ్యాత్మిక చింతన

మోతుగూడెం, న్యూస్‌టుడే: నిత్యం ఎవరి పనుల్లో వారు బిజీగా ఉంటూ పరుగులు తీసే వీరిని భక్తిబాటపట్టించే ఆలోచనతో సంకల్పం ఏకతాటిపైకి తీసుకొచ్చింది. మోతుగూడెంలోని సద్గురు ప్రసన్న సాయి మందిరం కమిటీ సభ్యులు ప్రతి గురు, శనివారాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

### ఐక్యంగా కృషి చేస్తూ..

సాయినాథుడికి ప్రత్యేకమైన గురువారం రోజున మహాప్రసాదం(అన్నదానం), శనివారం గ్రామంలోని నిరుపేద వృద్ధులకు ఆహార పొట్లాలను అందజేయాలని ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించుకున్నారు. 2013 జులైలో ప్రారంభించిన ఈ కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా కొనసాగుతోంది. ప్రతి గురువారం మధ్యాహ్నం 12 గంటల నుంచి వరకు సుమారు 300మందికి ఆలయ ఆవరణలో భోజనాలు, శనివారం గ్రామంలోని 120 మంది నిరుపేద వృద్ధుల ఇంటికి ఆహారాన్ని స్వయంగా తీసుకెళ్లి అందజేస్తున్నారు. అన్నదానం చేసే రోజున మోతుగూడెంలోని శ్రీ సద్గురు ప్రసన్న సాయి మందిరం సభ్యులంతా వేకువ జామునే ఆలయ ప్రాంగణానికి చేరుకుంటారు. అన్నదానానికి అవసరమైన సామగ్రి తెచ్చి వంటలు చేస్తారు. అక్కడకు వచ్చే పేదలకు, భక్తులకు భోజనాన్ని వడ్డిస్తారు.

మందిర ఆవరణలో గురువారం నిర్వహిస్తున్న మహాప్రసాదం

### యథావిధిగా కొనసాగిస్తాం: కమిటీ సభ్యులు

ప్రతి గురు, శనివారాల్లో అన్నదాన కార్యక్రమాలను యథావిధిగా కొనసాగిస్తాం. స్థానిక భక్తుల ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఒకరు మహాప్రసాదం నిర్వహించడానికి ముందుకు వస్తే వారి పేరున కార్యక్రమం చేపడతాం. ఎవరూ రాకపోతే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని అన్నారు.

(c) eenadu

ఈనాడు
ప్రకాశం
శనివారం 21 ఫిబ్రవరి 2026

## అమ్మ రూపం.. నేత్ర పర్వం

మార్కాపురంలో జగదాంబ సమేత మార్కండేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగదాంబ అమ్మవారు ప్రత్యేక పుష్పాలంకరణలో దర్శనమిచ్చారు.

– న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం


## పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గమండ్లా, గవండ్లా/ఈడీగా కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు గమండ్లా, గవండ్లా/ఈడీగా కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' గమండ్లా, గవండ్లా/ఈడీగా కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (21, ఫిబ్రవరి 2026, శనివారం) రేపు (22 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.


# వెలిగొండలో ఆ మూడు కీలకం!

▶ రెండు రెగ్యులేటర్ల నిర్మాణం ▶ అర్ధవీడు మండలంలో డైవర్షన్ రహదారి

పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే వెలిగొండ ప్రాజెక్టు పనుల పరిశీలనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 25వ తేదీన రానున్నారు. ఓవైపు సొరంగం లైనింగ్ పనులు రోజుకు ఇన్ని మీటర్ల మేర చేయాలని లక్ష్యం పెట్టుకుని చురుగ్గా చేపడుతున్నారు. మరో పక్క మూడు నిర్మాణాలు కీలకంగా మారినందున వాటిని లక్ష్యం మేరకు పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. –ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే పెద్దారవీడు

▶ వెలిగొండ ప్రాజెక్టు సొరంగాల నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తీసుకెళ్లే కాలువ లైనింగ్ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. కాలువకు సంబంధించి గండి పడిన చోట కాంక్రీట్ గోడ నిర్మాణాలు సాగుతున్నాయి. ప్రస్తుతం లైనింగ్ పనులు లక్ష్యం మేరకు పూర్తిచేసేందుకు ప్యాకేజీల వారీగా ప్రణాళిక రూపొందించారు. నల్లమల సాగర్ నుంచి నీటి విడుదలకు రెండు రెగ్యులేటర్ల నిర్మాణం పూర్తికావాల్సి ఉంది. తీగలేరు వద్ద బయటకు నీరు వదిలే చోట రెగ్యులేటరుకు గేట్లు అమర్చాల్సి ఉంది. కొల్లం వాగు వద్ద రెగ్యులేటరు వద్ద గేట్లు అమర్చారు. వీటికి అటు, ఇటు కాంక్రీట్ గోడలు నిర్మించాల్సి ఉంది. మరోవైపు ముంపు బాధితులకు పరిహారం చెల్లించి నీరు నిల్వ చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాల్సి ఉంది.

అర్ధవీడు మండలంలో చేపడుతున్న రహదారి పనులు

### కొండల్లో రహదారి నిర్మాణం

నల్లమల సాగర్‌ను నీటితో నింపితే అర్ధవీడు మండలంలో పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోతాయి. కాకర్ల నుంచి లక్ష్మీపురం వరకు నీట మునిగిపోయే అవకాశం ఉన్నందున మాగుటూరు, ఆపై ఉన్న గ్రామాలకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా డైవర్షన్ రహదారి నిర్మించాల్సి ఉంది. అర్ధవీడు మండలం మాగుటూరు నుంచి పెదకందుకూరు వరకు 9 కిలోమీటర్ల మేర నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాల్సి ఉంది. రహదారి నిర్మాణం వచ్చే జూన్ నాటికి పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంది.

### లక్ష్యం మేరకు పనులు పూర్తి

వెలిగొండ ప్రాజెక్టును వచ్చే జూన్ నాటికి పూర్తి చేసి ఆగస్టు నాటికి కృష్ణా జలాలను నల్లమల సాగర్‌కు తరలించాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది. తీగలేరు వద్ద రెగ్యులేటరుకు సంబంధించి గేట్లు వచ్చినందున త్వరలో అమర్చనున్నాం. మరో రెగ్యులేటరు వద్ద కాంక్రీట్ పనులు త్వరలోనే పూర్తవుతాయి. రహదారి నిర్మాణ పనులు సైతం శరవేగంగా జరుగుతున్నాయి. లక్ష్యం మేరకు పనులు పూర్తిచేస్తాం.

– అబూతాలీం, ఎస్ఈ, వెలిగొండ ప్రాజెక్టు

## మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు

పొదిలి, న్యూస్‌టుడే: రంజాన్ నెల మొదటి శుక్రవారం సందర్భంగా జిల్లావ్యాప్తంగా మసీదుల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా, హఫీజ్‌లు రంజాన్ నెల ప్రాధాన్యంపై ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. మసీదుల ఆవరణలో పేదలకు దానధర్మాలు చేశారు

పొదిలి మసీదులో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

### రంజాన్ వేళలు

ఇఫ్తార్
శనివారం సా.6-22
సహరీ
ఆదివారం ఉ.5-12

# సీఎం దృష్టికి ప్రధాన సమస్యలు తీసుకెళదాం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం, ప్రకాశం జిల్లాల పరిధిలోని వెలిగొండ ప్రాజెక్టు నిధుల కేటాయింపుతోపాటు సత్వర పూర్తికి చర్యలు తీసుకునేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లాలని ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు నిర్ణయించారు. ఈ నెల 22వ తేదీన ముఖ్యమంత్రి నిర్వహించనున్న సమీక్ష సమావేశంలో అజెండా అంశాల ఖరారుకు శుక్రవారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన ప్రకాశం, మార్కాపురం జిల్లాలకు చెందిన తెదేపా ఎమ్మెల్యేలు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జులు ఆత్మీయ సమావేశం జరిగింది. రెండు జిల్లాలకు సంబంధించిన ప్రధాన సమస్యల పరిష్కారానికి నిధుల కేటాయింపుపై చర్చించారు. ప్రతి నియోజకవర్గంలోనూ రెండు ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రణాళిక చేశారు. జిల్లాలో దీర్ఘకాలంగా ఉన్న తాగునీటి సమస్యతో పాటు జేజేఎం పనుల పూర్తిపై దృష్టిసారించారు. ప్రధాన రహదారులు, వంతెనల నిర్మాణానికి నిధుల కేటాయింపుతోపాటు ఒంగోలులోని పోతురాజు కాలువ ఆధునికీకరణకు నిధులు మంజూరు చేయాలని కోరాలని నిర్ణయించారు. సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ముత్తుముల అశోక్‌రెడ్డి, బీఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, తెదేపా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్‌బాబు, కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు ఆనం, స్వామి, ఎంపీ మాగుంట, కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు

## అనిశాకు చిక్కిన కంభం ఏవో

కంభం, న్యూస్‌టుడే: కంభం మండల వ్యవసాయాధికారి (ఏవో) షేక్ మహమ్మద్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులకు చిక్కారు. అనిశా ఇన్‌ఛార్జి డీఎస్పీ రామకృష్ణుడు తెలిపిన వివరాల మేరకు.. కంభం మండలానికి చెందిన రవీంద్రకుమార్ ఎరువుల దుకాణం నిర్వహిస్తున్నారు. దుకాణం లైసెన్స్ పునరుద్ధరణకు రూ.20 వేలు ఇవ్వాలని ఏవో డిమాండు చేయడంతో ఆయన అనిశా అధికారులను ఆశ్రయించారు. ఏవో తన ఇంటి సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం దుకాణదారుడి నుంచి రూ. 20 వేలు తీసుకుంటుండగా అనిశా అధికారులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం వ్యవసాయశాఖ కార్యాలయంలో పలు దస్త్రాలను పరిశీలించి కార్యాలయ సిబ్బందిని విచారించారు. ఏవో ఇంట్లోనూ తనిఖీలు నిర్వహించారు. ఏడీఏ బాలాజీనాయక్ నుంచి వివరాలు సేకరించారు. దాడుల్లో అనిశా అధికారులు శేషు, విజయ్‌కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏవో షేక్ మహమ్మద్

# శనగ రైతులకు తీపి కబురు

▶ పంట కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయం
▶ నేటి నుంచి పేర్ల నమోదుకు అవకాశం

ఈనాడు, ఒంగోలు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో శనగ పంట సాగవుతోంది. గత నాలుగైదేళ్లుగా పంట నిల్వలు శీతల గిడ్డంగుల్లో పేరుకుపోయాయి. రైతుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం ఈ ఏడాది పంట కొనుగోలుకు నిర్ణయించింది. ఇక్కడ 15 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ప్రకాశం, మార్కాపురం జిల్లాల పరిధిలో అద్దంకి, కందుకూరు మినహాయించి లక్ష్యం మేరకు మార్క్‌ఫెడ్ ద్వారా శనగ పంట కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తేమ 14 శాతం ప్రకారం క్వింటాకు మద్దతు ధర రూ.5,875 ప్రకటించింది. ఈ-క్రాప్‌లో రైతు నమోదై ఉంటే సరిపోతుంది. గ్రామ వ్యవసాయశాఖ సహాయకుడి ద్వారా ముఖ్యమంత్రి యాప్‌లో వివరాలు నమోదు చేస్తే పంటను ఎప్పుడు కొనేది చరవాణికి సందేశం వస్తుంది. నిర్ణయించిన తేదీన రైతు తన పంటను అమ్ముకోవచ్చు. జిల్లాలో 60 వరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభించనున్నారు. సోమవారం నుంచి కేంద్రాలు ఒక్కొక్కటిగా తెరిచేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు శనగ పంట రైతుల నుంచి కొనేందుకు సిద్ధంగా ఉన్నామని మార్క్‌ఫెడ్ జిల్లా అధికారి హరికృష్ణ తెలిపారు.

**పీఏసీఎస్‌ల్లో ఏర్పాట్లు:** పీఏసీఎస్‌ల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ చేయడం, పంట కొనుగోలుపై సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. శనగ పంట ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు దిగుబడులు వస్తాయి. ఈ-క్రాప్‌లో నమోదైన మేరకు పదెకరాల రైతు సగటున 100 క్వింటాళ్ల వరకు విక్రయించుకోవచ్చు. రోజుకు ఒక రైతు 40 క్వింటాళ్ల మేర అమ్ముకోవచ్చు. మిగిలింది మరుసటి రోజు అమ్ముకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ ఏడాది పంట నమోదైన రైతుల వద్ద నుంచి మాత్రమే కొనుగోళ్లు చేస్తున్నారు. కొనుగోలు చేసిన శనగలకు అవసరమైన గోతాలు, రవాణా, నిల్వ చేసేందుకు గోదాములను అధికారులు ఇప్పటికే పరిశీలించారు. శీతల గిడ్డంగుల్లో నిల్వ ఉన్న శనగల విషయమై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

### దళారుల చేతుల్లో మోసపోవద్దు

శనగతో పాటు మినుములను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారి ప్రకటించారు. పంట విక్రయించేటప్పుడు చరవాణి, ఆధార్, బ్యాంకు ఖాతాకు అనుసంధానం అయ్యిందో లేదో చూసుకోవాలన్నారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంటను అమ్ముకోవాలన్నారు.

# దృష్టిలోపాలున్న బడి పిల్లలకు భరోసా!

▶ 4,781 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

నేత్ర సమస్యలు విద్యార్థుల జీవితానికి ప్రతిబంధకంగా మారుతున్నాయి. కొందరికి పుట్టుకతోనే కంటి చూపు సమస్యలుండగా, ఎక్కువ మందికి పోషకాహార లోపం ప్రధాన కారణమవుతోంది. పేద కుటుంబాల్లో పిల్లలకు ఉన్న దృష్టిలోపాలను గుర్తించలేకపోతున్నారు. అవగాహన లోపం, ఆర్థిక సమస్యలతో సకాలంలో పరీక్షలు చేయించడంలేదు. ఫలితంగా పిల్లలు చదువుకునే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటువంటి పిల్లలకు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ భరోసా కల్పిస్తోంది. జాతీయ అంధత్వ నివారణ సంఘం ద్వారా ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, అవసరమైనవారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తోంది. దృష్టి లోపాలతోపాటు ఇతరత్రా సమస్యలున్నవారికి డ్రాప్స్, మాత్రలు అందజేస్తున్నారు. మధ్యాహ్న భోజనంలో అందిస్తున్న కోడిగుడ్డు, ఇతర పోషకాహారాలు విద్యార్థులు తినేవిధంగా చూడాలని ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులకు వివరిస్తున్నారు.

**▶ 1,161 పాఠశాలల్లో స్క్రీనింగ్ టెస్ట్‌లు:** జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అంధత్వ నివారణ విభాగం ప్రోగ్రాం అధికారి డాక్టర్ దాసరి నళిని నేతృత్వంలో ఈ ఏడాది 1,161 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, జూనియర్ కళాశాలల్లో ఒకటి నుంచి 12 తరగతుల విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. ఆప్తామాలజీ సిబ్బందితో 14 బృందాలు ఒక్కొక్క బృందం మూడు మండలాల్లో నేత్ర పరీక్షలు నిర్వహించాయి.

**▶ 4,781 మందికి కళ్లజోళ్లు:** జిల్లాలో 1,21,282 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేయగా, 4,781 మందికి తప్పనిసరిగా కళ్లద్దాలు అవసరమని గుర్తించారు. ఒక్కో కళ్లజోడు రూ.180కు అందజేయడానికి ముందుకొచ్చిన ఏజెన్సీకి పంపిణీ బాధ్యతలు అప్పగించారు. వారు ఆయా పాఠశాలలకు కళ్లజోళ్లు సరఫరా చేశారు.

విద్యార్థినులకు కళ్లజోళ్లు అందజేస్తున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

## భవన నిర్మాణదారులకు ఊరట

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఖాళీ స్థలాల పన్ను విషయంతో రాష్ట్ర పురపాలకశాఖ భవన నిర్మాణదారులకు ఊరట కలిగించింది. పట్టణ ప్రణాళిక విభాగం నుంచి ఇంటి ప్లాన్ పొందేటప్పుడు ఖాళీస్థలానికి వేసే పన్నులో సగం ముందుగా చెల్లిస్తే సరిపోతుందని పేర్కొంది. ఒంగోలు నగరంలో ఏడాదికి 400కు పైగా నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు ఉన్న నిబంధన ప్రకారం బిల్డింగ్ ప్లాన్‌కు చెల్లించాల్సి ఫీజుతోపాటు ఖాళీ స్థలం పన్ను చెల్లించాలి. ఆ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ విలువను బట్టి రుసుం ఉంటుంది. పట్టణాల్లో భూముల విలువ పెరిగాక ఇళ్లు కట్టేవారికి వేకెండ్ ల్యాండ్ టాక్స్ ఒకేసారి చెల్లించడం భారంగా మారింది. దీన్ని దృష్టిలో పెట్టుకుని నిబంధనల్లో మార్పు చేశారు.

**▶ అనధికారిక లేఅవుట్లపై చర్యలు:** లేఅవుట్ రెగ్యులరైజేషన్ పథకం కింద అనధికారిక లేఅవుట్లు క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం ఇచ్చినా ఎక్కువ మంది ముందుకు రాకపోవడంతో అధికారులు చర్యలకు ఉపక్రమించారు. దరఖాస్తు చేసుకునే గడువు ఏప్రిల్ 23 వరకు పొడిగించారు. ఇప్పటివరకు 383 దరఖాస్తుల క్రమబద్ధీకరణ పూర్తయింది. మరో 200 దరఖాస్తులు వివిధ స్థాయిల్లో ఉన్నాయి. టౌన్‌ప్లానింగ్ అధికారులు దాదాపు 2 వేలు అనధికారిక ప్లాట్లు గుర్తించారు. వీటి క్రమబద్ధీకరణ ద్వారా రూ.30 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. కమిషనర్ వెంకటేశ్వరరావు ఆదేశాలతో ఇప్పటివరకు 12 అనధికారిక లేఅవుట్లలో హద్దురాళ్లు తొలగించారు.

## ఉపాధి వేతన బకాయిలు రూ.20.04 కోట్లు

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

ఉపాధిహామీ పథకం కూలీలకు గత మూడు నెలలగా వేతన బకాయిలు నిలిచిపోయాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పనికి వచ్చే కూలీలు రూ. 6.80 లక్షల మంది వరకు ఉన్నారు. ప్రస్తుతం రోజుకు సరాసరిన 22 వేల మంది కూలీలు పనికి వస్తున్నారు. మార్గదర్శకాల మేరకు వారం రోజులకొకసారి కూలీలకు వేతనాలు చెల్లించాల్సి ఉంటుంది. గతేడాది నవంబరు 28వ తేదీ నుంచి కూలీలకు వేతన చెల్లింపులు నిలిచిపోయాయి. వేసవి దృష్ట్యా పనులకు వచ్చే కూలీలను పెంచాలని మండలాల వారీగా లక్ష్యాలు విధించగా, క్షేత్రస్థాయిలో బకాయిలపై డ్వామా సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. దీంతో పనుల పురోగతికి ఆటంకంగా మారింది. కేంద్రం నుంచి నిధులు సకాలంలో రాకపోవడంతో మూడు నెలలకుపైగా చెల్లింపులు నిలిచిపోవడంతో కూలీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో సుమారు 30 వేల మందికి రూ.20.04 కోట్ల మేర వేతన బకాయిలు పేరుకుపోయాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ ప్రాధాన్య పనుల కింద గ్రామాల్లో పంట కుంటలు, పశువుల నీటి తొట్టె నిర్మాణ పనులతోపాటు చెరువుల అభివృద్ధి, ఫీడరు కాలువలు, పంట కాలువల్లో పూడికతీత పనులు చేపట్టారు. వచ్చే నెలాఖరుతో ఆర్థిక సంవత్సరం ముగియడంతోపాటు ఏప్రిల్ 1వ తేదీ నుంచి 'వీబీజీ రామ్‌జీ' పథకం అమల్లోకి రానున్న నేపథ్యంలో వేతన బకాయిలు విడుదల చేయాలని కూలీలు కోరుతున్నారు.


## అమృతమూర్తికి అశ్రునివాళి

సహృదయులు,
స్నేహశీలి ప్రముఖ
సీనియర్ న్యాయవాది
శ్రీ నాగిశెట్టి మోహన్‌దాస్ గారు
తేది. 20.02.2026 శుక్రవారం
పరమపదించినారు.
అంతిమయాత్ర:-
నేడు తేది 21.02.2026
శనివారం మధ్యాహ్నం 3 గం॥లకు
దేవుడుచెరువు వద్ద గల
వారి స్వగృహము నుండి
బయలుదేరును.
భాదాతప్త హృదయాలతో...

కీ॥శే॥ నాగిశెట్టి మోహన్‌దాస్ గారు
ప్రముఖ సీనియర్ న్యాయవాది, ఒంగోలు
జననం: 31.01.1957
మరణం: 20.02.2026

NMD గారి ఆఫీస్ న్యాయవాదులు

| | | |
|---|---|---|
| కశినబోయిన శంకర్‌కుమార్ | మామిడాల మనోహర్ | దగ్గుబాటి శ్రీనివాస్ |
| నర్రావుల శ్రీనివాసరావు | షేక్ కరిముల్లా | కొల్లిబోయిన దుర్గ |
| యడ్ల సునీల్‌కుమార్ | తోటకూర శ్రీకాంత్ | రేణుమాల ప్రశాంత్ |
| పసుపులేటి మురళీకృష్ణ | ముప్పవరపు రవి | నైనాల జయ సౌగంధి |
| నైనాల ఇంద్ర ఆధిత్యవర్ధన్ | మామిడాల వాసంతి | తన్నీరు నాగేంద్ర |

ఆఫీస్ స్టాఫ్:- శేషగిరిరావు (పంతులు) పర్చూరి నరసింహారావు (నాని), గాజుల అంజిబాబు, మోహన్, కుమారి



नवीन एवं नवीकरणीय ऊर्जा मंत्रालय
MINISTRY OF NEW AND RENEWABLE ENERGY

M E

MANISH SIMHA ENTERPRISES
Branch Office : MANGALAGIRI, VIJAYAWADA, ADONI

Santhapeta-ONGOLE, Mangamoor Road-ONGOLE,
Kovvuru Road-KANDUKURU, Ongole Bus Stand Road-PODILI
OV Road-KANIGIRI, ADDANKI, KONDAPI
Cont : 99635 44439, 8985818694, 80999661036303491543

H.O : # 26-763-4, Block A1, L.C.K.Puram,
DHARMAVARAM, Sri Sathya Sai (DT), A.P-515671.
communication4mse@gmail.com

సౌరశక్తి ఇంటింటా ఉచిత విద్యుత్
ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన
ఈ పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుంది

కరెంట్ బిల్లు ఆదా మరియు కర్బన ఉద్గారాల తగ్గింపు

3 కిలో వాట్ల నుండి ఆపై ప్రభుత్వ రాయితీ రూ.78,000/- లభించును
90% వరకూ బ్యాంకు ఋణ సౌకర్యం లభిస్తుంది.
అతితక్కువ వడ్డీకే బ్యాంకు ఋణాలు లభిస్తాయి.
25 సంవత్సరాల వరకూ వారెంటీ

సోలార్ ఉపయోగించండి మీ డబ్బు ఆదా చేసుకోండి
ఒక్కసారి పెట్టుబడితో 25 ఏళ్ళపాటు ఇంటికి ఉచిత విద్యుత్ పొందండి. అదనపు విద్యుత్‌ను విద్యుత్ సంస్థకు అమ్మి ఆదాయం పొందండి.
రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి విద్యుత్ బిల్లు తగ్గించుకోండి
సోలార్ రూఫ్ టాప్ నిర్మాణానికి మా సంస్థ ద్వారా బ్యాంకు లోన్ సౌకర్యం కల్పించబడును.

KALYANI ADS

AUTHORIZED VENDOR OF :

Pay Wallet
"Pay Wallet - The Largest and most Trusted Online Service For Everyone"

10 YEARS WARRANTY
ONGRID INVERTERS

N.MURALIMOHAN REDDY,
Managing Director,

CHOWTHAN TRADERS PRIVATE LIMITED
GST.37AANCC1847P1ZY


(c) eenadu

# మేధో వికాసం.. సామాజిక ప్రయోజనం!

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రస్తుతం మనం తినే ఆహారంలో ఫైబర్ చాలా తక్కువగా ఉంటోంది. ఎందుకంటే బియ్యం, కందిపప్పు, పెసరపప్పు తదితరాలపై ఉండే పొరను తీసేసి తీసుకుంటున్నాం. అయితే అది మనిషి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఇటీవల నిర్వహించిన పరిశోధనల్లో వెల్లడైంది. ఈ నేపథ్యంలో పొట్టు తొలగించి పైపొరను అలాగే ఉంచి విడిపోయేట్టు అధిక ప్రయోజనం ఉంటుందని భావించి 'పెడల్ పవర్ మిల్లింగ్ మెషిన్' అనే నూతన ప్రాజెక్టును రూపొందించారు. ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు మూడో సంవత్సరం సీఎస్‌ఈ, మెకానికల్ చదువుతున్న పి.ప్రజ్ఞ, ఎన్.నాగవేణి, బి.నరసింహ, ఉపాధ్యాయులు కళాశాల ఆర్‌అండ్‌డీ ఇన్‌చార్జి ప్రొఫెసర్ ఎం.లక్ష్మణరావు సహకారంతో ఈ ప్రాజెక్టును తయారు చేశారు.

విద్యార్థులు తయారుచేసిన సోలార్ మిల్లింగ్ యంత్రం

### ఎలా రూపొందించారంటే..

చిన్న తిరగలికి ఎలక్ట్రిక్ మోటారు అమర్చారు. మోటారుకు ఉన్న షాఫ్టు గేర్ల ద్వారా సైకిల్‌ను అనుసంధానం చేశారు. పెడలింగ్ ద్వారా తిరిగేటప్పుడు కిల్ వైన్ కొంచెం టైట్ చేసుకోవాలి. పైన, కింద తిరగళ్లు అమర్చి మోటార్ ఆన్ చేయాలి... కింద తిరగలి తిరుగుతుంది. ధాన్యం లేదా పప్పులు పైనుంచి పోసుకోవాలి. ఈ యంత్రానికి ఇటీవల భారత ప్రభుత్వం నుంచి పేటెంట్ హక్కులు పొందినట్లు ప్రొఫెసర్ లక్ష్మణరావు తెలిపారు.

**తిరగలి రూపొందించిన సాంకేతిక విద్యార్థులు**

### ప్రయోజనాలు ఇలా..

ప్రస్తుతం ఈ యంత్రం ప్రతి ఇంటికి అవసరమని విద్యార్థులు చెబుతున్నారు. ఫైబర్‌తో ఉండే ఆహారం తీసుకోవడం ద్వారా అధిక రక్తపోటు, మధుమేహం, విటమిన్ లోపం, క్యాన్సర్ తదితర వ్యాధుల నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఇంగ్లీషు మందుల వాడకం తగ్గుతుంది. ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రతి ఒక్కరూ ఆహార అలవాటు కొంచెం మార్చుకుంటే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని అంటున్నారు.

# స్త్రీశక్తి చూపారు.. ఓఆర్ పెంచారు!

టంగుటూరు, అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: పండగలు, ముఖ్య శుభకార్యాలకు తప్ప.. మిగతా రోజుల్లో ఎక్కడికైనా వెళ్లాలంటే.. గతంలో సామాన్య, మధ్య తరగతి కుటుంబాల మహిళలు కాస్త ఆలోచించే వారు. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే ఆర్థిక ఇబ్బందుల కారణంగా కుటుంబ సభ్యుల్లో కొందరిని ఇంటి వద్దే వదిలేసే వారు. కొన్ని సందర్భాల్లో తక్కువ బడ్జెట్‌తో ప్రయాణించేలా ఎంచుకునేవారు. అటువంటి వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం స్త్రీశక్తి పథకం ప్రవేశపెట్టింది. దీంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య గతం కంటే 20 శాతం పెరిగింది. అంతే కాకుండా వీరి ప్రయాణం బంధువుల మధ్య అనుబంధాన్ని పెంచడమే కాకుండా వ్యాపార కార్యకలాపాలు, దైవ దర్శనానికి ఆసక్తి కనబర్చేలా చేసింది.

ఒంగోలులో బస్సు ఎక్కేందుకు పోటీపడుతున్న ప్రయాణికులు

### ఉమ్మడి జిల్లాలో 316 బస్సుల్లో..

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒంగోలు, కందుకూరు, మార్కాపురం, పొదిలి, అద్దంకి, గిద్దలూరు, కనిగిరి డిపోలున్నాయి. వాటి పరిధిలో 484 బస్సులున్నాయి. ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 316 బస్సుల్లో స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్నారు. వాటిలో నిత్యం 60 వేల మంది మహిళలు, 90 వేల మంది పురుషులు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో బస్సుల్లో రద్దీ పెరిగిందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

### 90 శాతానికి పెరిగిన ..

స్త్రీ శక్తి పథకం గత ఆగస్టు 15న ప్రారంభమైంది. ఇప్పటి వరకు ప్రకాశంలో 1.38 కోట్ల మంది మహిళలు ప్రయాణాలు సాగించగా.. రూ.44 కోట్ల మేర రాయితీ పొందారు. మార్కాపురం జిల్లా పరిధిలో 1.20 కోట్ల మంది ప్రయాణించగా రూ.50 కోట్ల రాయితీ లభించింది. గతంలో ఓఆర్ (ఆక్యుపెన్సీ రేషియో) 70 శాతం ఉండగా.. ప్రస్తుతం 90 శాతానికి పెరిగింది. ప్రకాశంలో అత్యధికంగా అద్దంకి డిపో పరిధిలో 51.48 శాతం, మార్కాపురం పరిధిలో గిద్దలూరు డిపో నుంచి 61.37 శాతం మహిళలు పథకం వినియోగించుకున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి జి.సత్యనారాయణ తెలిపారు.

## వేలం కేంద్రాల అధికారుల బదిలీల్లో మార్పులు

ఒంగోలు గ్రామీణం: జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిగిన పొగాకు వేలం కేంద్రాల నిర్వహణాధికారుల బదిలీల్లో మార్పులు జరిగాయి. ఈ మేరకు పొగాకు బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒంగోలు ఆర్.ఎం. కార్యాలయంలోని సత్యశ్రీనివాస్‌ను టంగుటూరు; అక్కడ ఉన్న ఆటూరి శ్రీనివాసరావును కందుకూరు-2కు; పొదిలిలోని గిరి రాజకుమారిని వెల్లంపల్లి; కందుకూరు-2కు చెందిన కె.రాజగోపాల్‌ను పొదిలి; కొండపి జె.సునీల్‌కుమార్‌ను డీసీపల్లి; వెల్లంపల్లి కె.రామకృష్ణను గుంటూరులోని ప్రధాన కార్యాలయానికి బదిలీ చేశారు.


**APS RTC టెండరు ప్రకటన** పల్లె వెలుగు

ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాల లోని వివిధ డిపోల పరిధిలో గల బస్‌స్టేషన్‌లలో స్టాల్స్/షాపులు/ క్యాంటిన్/ సైకిల్/ స్కూటర్ స్టాండ్, డార్మిటరీ, ATM మొదలగు వ్యాపారములు చేసుకొనుటకు అనుభవం ఆసక్తి ఉన్న వ్యాపారస్థులు/ కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజరు వారి కార్యాలయములలో **తేది.21-02-2026 నుండి తేది.05-03-2026 వరకు** అన్ని ఆఫీసు పనిదినములలో ఉదయం 10.30 గం||ల నుండి సా||5.00 గం||ల **వరకు పొందవచ్చును.** (2) పూర్తి చేసిన టెండరు ఫారములను తేది.06-03-2026న ఉదయం 10.30 గం||ల నుండి మ||02.00 గం||ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము, ఒంగోలు నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు **మ.03.00 గం||లకు** టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరవబడును. **(3)** పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :**https://www.apsrtc.ap.gov.in** లో **Tenders** ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు **APSRTC** కి పూర్తి అధికారము కలదు.

నెం.O2/797(01)/2026- DPTO(O), తేది :20-02-2026 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, ప్రకాశం & మార్కాపురం


# విద్యార్థులకు అండగా కూటమి ప్రభుత్వం

బల్లికురవ, న్యూస్‌టుడే: విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం ఉప్పుమాగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి 208 మంది విద్యార్థినులకు సైకిళ్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం కోసం కూటమి ప్రభుత్వం రూ.10వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో విద్యాశాఖ మంత్రి లోకేశ్ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్దఎత్తున ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. నాణ్యమైన దుస్తులు, పుస్తకాలు ఎలాంటి రాజకీయ రంగు పులుముకుండా ఇస్తున్నామన్నారు. దాతల సాయంతో సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందజేస్తున్నామన్నారు. ఇప్పటికే అద్దంకి నియోజకవర్గంలో సుమారు 7వేల సైకిళ్ల పంపిణీ చేశామని, మరో 4వేలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో దేవినేని శ్రీనివాసరావు, దేవినేని నరేంద్ర, మల్లినీడి గోవిందరావు, ధూళిపాళ్ల హనుమంతరావు, గొట్టిపాటి లక్ష్మయ్య, అమర్నేని కాశీ విశ్వనాథం, అమర్నేని వినోద్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్

## నీలకంఠేశ్వరునిపై ఆదిత్య కాంతులు

తాళ్లూరు, న్యూస్‌టుడే: మాదవరంలో ప్రఖ్యాతిగాంచిన నీలకంఠేశ్వరుని ఆలయంలో స్వామి వారిని సూర్య కిరణాలు తాకాయి. శుక్రవారం ఉదయం ఈ మహత్తరాన్ని తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. ఏటా నాలుగైదు పర్యాయాలు ఇలా కిరణాలు స్పృశిస్తాయని పూజారి శ్రీను తెలిపారు.

స్వామిని తాకిన సూర్య కిరణాలు

## జన గణన సదస్సులో కలెక్టర్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జనాభా లెక్కల సేకరణపై అమరావతిలోని సచివాలయంలో శుక్రవారం డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా వీవీఎల్ఎన్ శర్మ అధ్యక్షతన కార్యశాల నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులతో పాటు ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు హాజరయ్యారు.

పాల్గొన్న కలెక్టర్ పి.రాజాబాబు

## ఏకేయూలో అంతర పాఠశాలల క్రీడా పోటీలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఇంటర్ స్కూల్ ద్వితీయ క్రీడా పోటీలు నిర్వహించారు. గురువారం జరిగిన పోటీలను ఉప కులపతి డాక్టర్ డీవీఆర్ మూర్తి ప్రారంభించారు. ఈ పోటీల్లో నగరంలోని 9 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. డీఆర్ఆర్ మున్సిపల్ స్కూలు, ఆక్స్‌ఫర్డ్, గౌతమి, నారాయణ, శ్రీరామ్, భాష్యం, క్విస్, నెక్స్ట్‌జెన్ విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీలో మొదటి బహుమతిని డీఆర్ఆర్ఎం స్కూలు, ద్వితీయ బహుమతిని శ్రీరామ్ హైస్కూలు విద్యార్థులు గెలుచుకున్నారు. వాలీబాల్‌లో మొదటి బహుమతి డీఆర్ఆర్ఎం, ద్వితీయ బహుమతిని నారాయణ స్కూలు విద్యార్థులు గెలుచుకున్నారు. ఖోఖో పోటీల్లో శ్రీరామ్ స్కూలు ప్రథమ, డీఆర్ఆర్ మున్సిపల్ స్కూలు ద్వితీయ స్థానాలు సాధించారు. షాట్‌పుట్‌లో గౌతమి స్కూలు ప్రథమ, నారాయణ హైస్కూలు విద్యార్థులు ద్వితీయ బహుమతి పొందారు. ముగింపు కార్యక్రమంలో ఉపకులపతి చేతుల మీదుగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఏకేయూ ప్రిన్సిపల్ నిర్మలామణి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి వెంకటేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచపూడి మరియబాబు పాల్గొన్నారు.

విజేతలతో ఏకేయూ అధికారులు

## 'టెట్ మినహాయింపుపై వినతి పత్రాలిస్తాం'

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో దశలవారీ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ నాయబ్ రసూల్, బి.శేషారావు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్‌లో ఉపాధ్యాయుల తరపున మాట్లాడాలని కోరుతూ ఈనెల 28 నుంచి ఎంపీలకు వినతి పత్రాల సమర్పణ, 12వ పీఆర్‌సీ ఛైర్మన్‌ను నియమించి వెంటనే మధ్యంతర భృతి ప్రకటించాలని కోరుతూ ఈనెల 26, 27 తేదీల్లో అన్ని పాత తాలూకా కేంద్రాల్లో ధర్నాలు చేపడతామన్నారు. 2010కి ముందు ఉపాధ్యాయ వృత్తిలో నియామకం పొందిన వారికి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని మార్చి 10న దిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

**ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)**

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 115, రిటైల్ లైవ్ - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్- 234

## ట్రాక్టర్ చోదకులు నిబంధనలు పాటించండి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: రహదారి భద్రతా చర్యల్లో భాగంగా వాహనదారులు విధిగా నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు సూచించారు. ప్రధానంగా ట్రాక్టర్ల డ్రైవర్లు డోర్లుతెరిచి కూలీలను ఎక్కించుకుని చేస్తున్న ప్రయాణాలు ప్రమాదకరంగా మారుతున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయం నుంచి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కర్రలు రవాణాచేసే ట్రాక్టర్లు పగలు, రాత్రి రహదారులపై ప్రయాణిస్తుండటంతో ఇతర వాహనదారులకు అవగాహన లేక ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ తరహా నిబంధనల ఉల్లంఘనలపై కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆటోల్లో అధికలోడుతో ప్రయాణికులను తరలించటం, వెనుకడోర్ తీసి ప్రయాణికులను ఎక్కించటం, డ్రైవర్ పక్కన కూర్చోబెట్టుకోవటం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తున్నాయన్నారు. గూడ్స్ వాహనాలు (ట్రాలీ ఆటోలు), ట్రాక్టర్లలో ప్రయాణికులను తరలిచటం చట్టవిర్ధుమని స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణ దశగా పోలీసు అధికారులు సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ నిబంధనలు పాటించకపోవటం వల్ల జరిగే నష్టాలను తెలియజేస్తున్నారని వివరించారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను తగ్గించటం సాధ్యమవుతుందనీ, ప్రతిఒక్కరూ విధిగా నిబంధనలు పాటించితీరాలని ఎస్పీ అన్నారు.

## త్రిపురాంతకంలో మంత్రి పూజలు

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం త్రిపురాంతకంలోని ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రిపురాంతకేశ్వరునికి అభిషేక పూజలు, బాలాత్రిపురసుందరీదేవి వద్ద కుంకుమార్చన పూజలు చేశారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేయగా ఈవో డి.అనిల్‌కుమార్ శేష వస్త్రాన్ని అందించి స్వామి, అమ్మవార్ల చిత్ర పటాన్ని బహుకరించారు.

## హత్యాయత్నం కేసులో జైలుశిక్ష

ఒంగోలు న్యాయ విభాగం, న్యూస్‌టుడే: ఆస్తి సంబంధిత వివాదం నేపథ్యంలో కత్తితో దాడి చేసినట్లు గతంలో కేసు నమోదైంది. దీన్లో నిందితుడు బాపట్ల జిల్లా, కారంచేడు మండలం దగ్గుబాడుకు చెందిన ఎన్. శ్రీరామమూర్తికి ఒంగోలు ఫ్యామిలీ, ఎనిమిదో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి.దీనా జైలుశిక్ష విధించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శ్రీనారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నిందితునికి తన సోదరుడు హనుమంతరావుతో పొలం వివాదం ఉంది. ఈ నేపథ్యంలో 2025 మార్చి 3 రాత్రి సమయంలో నిందితుడు కత్తితో తన సోదరుని ఇంటికి వెళ్లి ఆయనను, ఆయన భార్య విజయలక్ష్మిని చంపుతానని అరుస్తూ విజయలక్ష్మిపై కత్తితో దాడి చేశాడు. దాడిలో గాయపడిన ఆమె కోమాలోకి వెళ్లింది. ఇరుగుపొరుగు వారు వచ్చి ఆమెను ఆసుపత్రిలో చేర్చారు. పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితునిపై కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. విచారించిన జడ్జి నిందితునిపై నేరం రుజువైనందున ఏడాది జైలుశిక్ష విధించారు. రూ. వెయ్యి జరిమానా వేశారు.

## బహిరంగ పొగాకు విక్రయాలపై తనిఖీ

ఒంగోలు గ్రామీణం: బహిరంగ మార్కెట్‌లో పొగాకు అమ్మకాలపై తనిఖీ నిమిత్తం విజిలెన్స్ బృందాలు ఏర్పాటు చేసినట్లు ఒంగోలు-2 వేలం కేంద్రం నిర్వహణాధికారి జె.తులసి తెలిపారు. ఒంగోలు-2 వేలం కేంద్రంలో శుక్రవారం 'క్షేత్ర దినోత్సవం' జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులెవరూ తమ పొగాకు పంటను బయట మార్కెట్‌లో తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోవద్దని సూచించారు. క్యూరింగ్ నుంచి గ్రేడింగ్ వరకు అన్య పదార్థాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నాణ్యమైన దిగుబడిని పొందవచ్చన్నారు. ఎన్ఐఆర్‌సీఏ శాస్త్రవేత్త గంగాధర్ మాట్లాడుతూ, ఎఫ్‌సీఆర్-63 విత్తనం వల్ల సమతుల్యం ఉంటుందని, ఎక్కువ శాతం మేలిమి రకం పొగాకు దిగుబడి వస్తుందని వివరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు పెంచల కుమార్, వెంకటేశ్వర్లు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వేలం కేంద్రం నిర్వహణాధికారి తులసి


## ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం: ఒంగోలు

H.No. 7-1004 A & B, 2వ అంతస్థు, హరిహర నగర్, 2వ లైను, మంగమూరు రోడ్డు, ఒంగోలు - 523 002

### పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 క్రింద పర్యావరణము, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వము ప్రకటన నెం. S.O. 1533 తేది:14-09-2006 మరియు దాని సవరణను అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారు మెస్సర్స్ డి.యం గ్రానైట్స్, సర్వే నెం.996/3బి2(పి) (3.463 హెక్టార్లు), 999/3బి(పి) (0.441 హెక్టార్లు) & 999/3డి(పి) (1.562 హెక్టార్లు) కొణిదెన (గ్రా), బల్లికురవ (మం), ప్రకాశం జిల్లా యొక్క 5.466 హెక్టార్ల విస్తీర్ణములో ఉన్న కలర్ గ్రానైట్, మోరం / గ్రావెల్, ఆర్డినరీ ఎర్త్, రోడ్ మెటల్ మరియు బల్లాస్ట్ మైనింగ్ కొరకు ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన జారీచేయబడినది. సదరు ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు ప్రాజెక్టు ప్రతిపాదించిన వారిచే దిగువన ఇవ్వబడిన విధముగా ఉన్నవి.

| | | |
|---|---|---|
| 1. | కంపెనీ పేరు, చిరునామా & ఫోన్ నెంబర్ | మెస్సర్స్ డి.యం గ్రానైట్స్, మైనింగ్ ఆఫ్ కలర్ గ్రానైట్, మోరం / గ్రావెల్, ఆర్డినరీ ఎర్త్, రోడ్ మెటల్ మరియు బల్లాస్ట్ క్వారి మైనింగ్ కొరకు సర్వే నెం.996/3బి2(పి) (3.463 హెక్టార్లు), 999/3బి(పి) (0.441 హెక్టార్లు) & 999/3డి(పి) (1.562 హెక్టార్లు) కొణిదెన (గ్రా), బల్లికురవ (మం), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 9581725999 |
| 2. | ప్రతిపాదిత స్థాపన ప్రదేశము మరియు విస్తీర్ణం | సర్వే నెం.996/3బి2(పి) (3.463 హెక్టార్లు), 999/3బి(పి) (0.441 హెక్టార్లు) & 999/3డి(పి) (1.562 హెక్టార్లు) కొణిదెన (గ్రా), బల్లికురవ (మం), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ విస్తీర్ణం: 5.466 హెక్టార్లు |
| 3. | సంప్రదించవలసిన అధికారిక వ్యక్తి చిరునామా మరియు ఫోన్ నెం. | శ్రీ మాలెంపాటి సుబ్బారావు, మేనేజింగ్ పార్టనర్ మెస్సర్స్ డి.యం గ్రానైట్స్, డి.నెం: 4-5-29/87, 4వ లైను, విద్యానగర్, గుంటూరు (యు), గుంటూరు జిల్లా-522007. ఫోన్: 9581725999 |
| 4. | ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి | రూ.50 లక్షలు |
| 5. | కార్యకలాపాల రంగం స్వభావం మరియు సామర్థ్యం | మోరం / గ్రావెల్ ఆర్డినరీ ఎర్త్, రోడ్ మెటల్ మరియు బ్యాలెస్ట్ మైనింగ్ సాలీనా 47,999.744 m3 & కలర్ గ్రానైట్-11,999.68 m3 త్రవ్వకునే ప్రతిపాదన |
| 6. | ప్రజాభిప్రాయ సేకరణ తేది సమయం మరియు ప్రదేశం | తేది : **26-03-2026 (గురువారం)** సమయం: ఉదయం గం|| **11-00 లకు** ప్రదేశం : **ప్రాజెక్టు స్థలం దగ్గర, సర్వే నెం.996/3బి2(పి) (3.463 హెక్టార్లు) 999/3బి(పి) (0.441 హెక్టార్లు) & 999/3డి(పి) (1.562 హెక్టార్లు) కొణిదెన (గ్రా), బల్లికురవ మండలం, ప్రకాశం జిల్లా.** |
| 7. | ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు, సదరు ప్రాజెక్టు డ్రాఫ్ట్ EIA రిపోర్టు మరియు దాని యొక్క ఎగ్జిక్యూటివ్ సమ్మరి (తెలుగు & ఇంగ్లీషు) మరియు సాఫ్ట్ కాపీ ప్రజలకు అందుబాటులో ఈ క్రింది కార్యాలయాల్లో ఉంచడమైనది. 1) కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, ప్రకాశం జిల్లా. 2) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, ప్రకాశం జిల్లా. 3) రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, అద్దంకి, ప్రకాశం జిల్లా. 4) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, ప్రకాశం జిల్లా. 5) మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విజయవాడ. 6) జెసిఇఇ వారి కార్యాలయం జోనల్‌ఆఫీస్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విజయవాడ. 7) డిప్యూటీ డైరెక్టర్ వారి కార్యాలయం, పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (IRO) గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్ రెడ్డి రోడ్, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా. 8) రీజనల్ ఆఫీస్, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి. 9) తహశీల్దార్ వారి కార్యాలయం, బల్లికురవ మండలం, ప్రకాశం జిల్లా. 10) గ్రామ పంచాయితి కార్యాలయములు, కొత్త మల్లాయపాలెం, మల్లాయపాలెం, కొండాయపాలెం, చెన్నుపల్లి, బల్లికురవ, కొణిదెన, వేమవరం, కొప్పరపాలెం గ్రామాలు, బల్లికురవ మండలం, ప్రకాశం జిల్లా. | |

ప్రజల సలహాలు అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు ఇబ్బందులు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 30 రోజుల లోగా తెలియజేయమని కోరుతూ సంబంధిత ప్రజలు, నిర్వాసితులు, పర్యావరణ బృందాలు & చేపట్టబోయే ఈ ప్రాజెక్టు ద్వారా ప్రభావితం చెందే ప్రజానీకం మరియు ఇతరులతో సహా తమ సలహాలను / అభ్యంతరాలను / వ్యాఖ్యలను **roogl-ee1@appcb.gov.in** కు ఈ-మెయిల్ ద్వారా లేదా వ్రాత పూర్వకముగా ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారికి పంపవచ్చును మరియు పైన తెలుపబడిన తేది, సమయం మరియు ప్రదేశము నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణలో కూడా పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవలసినదిగా కోరడమైనది.

సం/- పర్యావరణ ఇంజినీరు (FAC)
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి,
ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

ప్రదేశం: ఒంగోలు
తేది : 20-02-2026



## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. ముక్తేశ్వరరావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 88866 40777
ఆస్తి తనిఖీ కొరకు : 98856 03986

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

### స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: శ్రీమతి స్వర్ణ అనూరాధ, భర్త: రంగారావు, బుచ్చిరాజుపాలెం పోస్ట్, టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523274. వేరొక చిరునామా: శ్రీమతి స్వర్ణ అనూరాధ, భర్త: రంగారావు, శ్రీ సూర్య హోమ్స్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.302, 2వ అంతస్తు, మంగమూరు రోడ్డు, మర్రిచెట్టు దగ్గర, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. శ్రీ స్వర్ణ చంద్ర శేఖర్ బాబు, తండ్రి : యానాది, అనూరాధ కార్ ట్రావెల్స్, డి.నెం.18-247, బుచ్చిరాజుపాలెం పోస్ట్, టంగుటూరు మండలం - 523274, ప్రకాశం జిల్లా. వేరొక చిరునామా: శ్రీ స్వర్ణ చంద్ర శేఖర్ బాబు, తండ్రి : యానాది, పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ & స్టాండర్డైజేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పోలీస్ హెడ్ క్వార్టర్స్, మంగళగిరి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522503 వారు డిమాండ్ నోటీసు తేది.11-05-2022 ప్రకారం తేది.11-05-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.28,21,059/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల ఇరవై ఒక్క వేల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు ప్రస్తుత బకాయి తేది.20.02.2026 నాటికి రూ.38,51,194/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల యాభై ఒక్క వేల నూట తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.21.02.2026 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై తేది.30-03-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు - ఆస్తి ఐడి : SBIN78169560074

1వ ఐటమ్: ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్.రిజిస్ట్రీ యిలాకా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన మామిడిపాలెం గ్రామ పట్టా నెం.289 ర దాఖలా సర్వే నెం.224/3రు లోని య.0.84, సెంట్లులో ప్లాను దాఖలా ప్లాటు నెం.3రు దాఖలా 904.1/9 చ.గజముల స్థలమున్నూ మరియు ప్లాటు నెం.4 రు దాఖలా 178.5/9 చ.గజముల స్థలమున్నూ వెరశి ఏక ప్రదేశంగా ఉన్న 1082.6/9 చ.గజముల స్థలమునకు హద్దులు: తూర్పు: 30 అ||ల వెడల్పు గల రోడ్డు - యీ దిశ 117 అ||లు, దక్షిణం : 15 అ||ల వెడల్పు గల రోడ్డు - యీ దిశ 85 అ||ల 6 అం||లు, పడమర: అచ్చుకోలు రామకృష్ణమ్మ, వగైరాల అస్తి - యీ దిశ 106 అ||ల 6 అం||లు, ఉత్తరం : ప్లాట్ నెం.2 రు స్థలం - యీ దిశ 89 అ||లు. ఈ హద్దులలోని 1082.6 చ.గజములు లేక 909.38 చ.మీటర్లు విస్తీర్ణము గల స్థలములో అనిర్దిష్టపు, అవిభాజ్యపు 27.06 చ.గ.లు లేక 22.622 చ.మీ.ల విస్తీర్ణము గల స్థలమున్నూ, 2వ ఐటమ్: పై మొత్తము స్థలములో నిర్మించిన "శ్రీ సూర్య హోమ్స్" అపార్ట్‌మెంటులో సెకండ్ ఫ్లోరులోని ఫ్లాటు నెం.302 రు గల ఫ్లాటుకు హద్దులు : తూర్పు: కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నెం.301, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఫ్లాట్ నెం.303.
ఈ హద్దులలోని 1100 చ.అడుగులు (900 చ.అ.లు ప్లింత్ ఏరియా, 200 చ.అ.లు కామన్ ఏరియా) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని 80 చ.అ.లు కారు పార్కింగ్, ఈ ఫ్లాటుకు అమర్చిన, అమర్చవలసిన తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, కరెంటు మీటరు, కరెంటు ఫిట్టింగులు, ఈ ఆస్తికి సంబంధించిన నీటి వసతి, ఓవర్ హెడ్ ట్యాంక్, మెట్లు, లిఫ్ట్ వసతి, వగైరాల యందు మిగతా అపార్టుమెంటు వారితో నీకు జాయింటుగా హక్కులున్నూ, మరియు కార్ పార్కింగ్ మొ|| వాటితో కలదు.

రిజర్వు ధర : రూ.32,88,000/- ధరావత్తు : రూ.3,28,800/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 30-03-2026, సమయం : ఉ|| 11.00 గం||ల నుండి సా|| 04.00 గం||ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని||ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:21-02-2026 నుండి 29-03-2026 వరకు ఉ||10.00 గం||ల నుండి సా|| 04.00 గం||ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

తేది: 20-02-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## EENADU Classifieds

**BUSINESS SERVICES**

**బంగారం బ్యాంకులలో/** ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

**BUSINESS OFFER**

Running 30Bedded Hospital Lease@ MiryalagudaTown, Nalgonda. For Obstetrics, Urology, Pediatrics, Ortho-Physician. 9848231654

**REAL ESTATE**

**FLAT FOR SALE**

**ఒంగోలు** శ్రీరామచంద్రమిషన్ ఆశ్రమములవద్ద ఒక్కొక్క ఫ్లోర్ 2400SFT 3BHK ఇండిపెండెంట్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీటుఆక్యుపై ✆ 91827 83079.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 500 Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

**ఒంగోలు** లాయరుపేట కొత్తగా నిర్మించిన శ్రీనివాసం అపార్ట్‌మెంట్‌లో Ready to move 2BHK ఫ్లాట్ (1225sqft) అమ్మకానికి కలదు. Ph: 9908859060

**HOUSE FOR SALE**

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 9177644898, 7093321399.

**PLOT FOR SALE**

**కర్నూల్‌రోడ్ SSN** కాలేజీ ఎదురు కర్నూల్‌రోడ్ ఫేస్ వె||100x పొ||240, 334 గదుల స్థలం అమ్మబడును. 1గది 95,000/- సంప్ర: 88979 87799.

**కర్నూల్‌రోడ్ SSNకాలేజీ** ఎదురు కర్నూల్‌రోడ్‌ఫేస్ వె||104xపొ||215 కొలతలుగల తూర్పు మరియు, దక్షిణంరోడ్‌గల 311గదుల స్థలం అమ్మబడును. 1గది 1,25,000/- ✆ 88979 87799.

**ఒంగోలు టౌన్‌లో** మంగమూరు రోడ్ నుండి సమతానగర్ రోడ్‌లో గల 33 గదుల ఇంటి ప్లాటు అమ్మబడును. ✆ 9494320480, 8639015861.

**ఒంగోలు, మంగమూరు రోడ్డు** SKY బాక్స్ క్రికెట్ గ్రౌండ్ దగ్గర 20 గదుల ప్లాట్స్ అమ్మకమునకు కలవు. Cell: 99891 89598.

**మార్కాపురం (కుంట)** దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే. దొనకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

**మంగళగిరి మం** నవులూరు గ్రా 280Y క్లియర్ టైటిల్ ప్లాట్ అమ్మకానికి కలదు. @ కాంటాక్ట్: 9920063735

**JOBS**

TELECALLERS(F)Qualification: Any Degree Age:- 18to30yrs Salary:-10kto15k +Incentive Address:- CHANDUEDU CATION CONSULTANCY, Lawyerpet, Ongole. Contact:- 7729873052, 9133996028

SITUATION VACANT 1. STAFF NURSE (MALE&FEMALE) with Experience in OP/WARD/ICU/OT/NIGHT Duties. 2. Receptionist: Degree with Exp. 3. Security Staff/Watch Man. Cont: 94916 66047, 94409 42757.

VEEDOL ENGINE OIL కంపెనీకి ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫీసు నందు ఒంగోలులో పనిచేయుటకు ERP TALLYలో అనుభవంకల ఆకౌంటెంట్ కావలెను. ✆93346 69999

**హరేకృష్ణ హోంకేర్‌లో** వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ:18-20K ✆ 96404 68899, 96402 58899

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

**గుంటూరు మాస్టర్ మైండ్స్** కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ. వయస్సు: 22 సం||ల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్ నెం: 92487 33340.

**ప్రముఖ టోల్** ప్లాజా నందు 10th-PG గల కంప్యూటర్ ఆపరేటర్ క్యాషియర్ కావలెను. 8 గం||ల డ్యూటీ, భోజనం + వసతి ఉచితం. ✆ 63095 36439

**ఒంగోలులో షాపింగ్‌మాల్** నందు పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ (యువతి/యువకులు) హౌస్‌కీపింగ్ లేడీస్ కావలెను. జీతం: 12to15వేలు, డ్యూటీ:12గం|| ✆ 8179695848

**ఒంగోలులోని అంజయ్య రోడ్డులో** ఇన్‌స్టామార్ట్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. శాలరీ 18000+ EPFO-ESI. ✆9885295999, 7658961999.

**విద్యార్థులకు వారి** కెరీర్ విద్యా ప్రవేశాల గురించి సలహాలు సూచనలు చేయడానికి టీచర్స్, రిటైర్డ్ టీచర్స్, ప్రిన్సిపల్స్‌ను ఖాళీ సమయంలో ఫ్రీలాన్స్ పద్ధతిన చేయడానికి ఆహ్వానం ట్రైనింగ్ ఇవ్వబడును. ఒంగోలు, ✆94402 42412, 72077 70916.

**గుంటూరు మాస్టర్‌మైండ్స్** కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు స్త్రీలు మరియు పురుషులు కావలెను. జీతం: 10000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును). విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ. వయస్సు: 22సం||లపైన ఉండవలెను. వివరాలకు సంప్ర||. ఫోన్ నెం: 90593 22491.

**SECURITY GUARDS**

Secur Security Services. టంగుటూరు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ SO లు మరియు ASO లు కావలెను. ✆ 9959598279

### జరుగుమల్లిలో నేడు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి నెలా మూడో శనివారం జరిగే 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' జిల్లా స్థాయి కార్యక్రమాన్ని జరుగుమల్లిలో ఉదయం 8 గంటలకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, జిల్లా అధికారులు పాల్గొననున్నారు.

### ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జి.మేకపాడు ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.నయోమిగ్రేస్‌మిన్ తెలిపారు. మార్చి 31 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఉలవపాడు: ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో చేరేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రధానాచార్యులు శ్రీనివాసరావు తెలిపారు. మార్చి 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

# కందుకూరు

• కందుకూరు • కొండపి

### నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

టంగుటూరు, న్యూస్‌టుడే: మండలంలోని రాయవారిపాలెం, వెలగపూడి 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం టంగుటూరు, పసుపుకుదురు, రాయవారిపాలెం, వెలగపూడి, ఆలకూరపాడు, అనంతవరం, తూర్పుపాలెం గ్రామాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ రామకృష్ణ తెలిపారు.

### మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624

కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

**లింగసముద్రం, న్యూస్‌టుడే**

?: లింగసముద్రంలో పందుల బెడద అధికంగా ఉంది. తొలగించేందుకు చర్యలు చేపట్టాలి. -సురేష్, స్థానికుడు

✓: యజమానుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం. -మాధవరావు, పంచాయతీ కార్యదర్శి

**జరుగుమల్లి, న్యూస్‌టుడే**

?: జరుగుమల్లి ప్రధాన రహదారులపై మట్టి, ఇసుక పేరుకుపోయాయి. -వెంకట్రావు, స్థానికుడు

✓: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. -విద్యులత, పంచాయతీ కార్యదర్శి

**గుడ్లూరు, న్యూస్‌టుడే**

?: మండలంలోని దారకానిపాడు సొసైటీ వెనుక వీధిలో దీపాలు వెలగడం లేదు. -ప్రభుకుమార్

✓: మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. -గోపాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి

**మర్రిపూడి, న్యూస్‌టుడే**

?: వెంకట కృష్ణాపురం ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రిపూట చీకట్లో రాకపోకలు సాగించాల్సి వస్తోంది. -సాల్మన్, స్థానికుడు

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి వీధి దీపాలు బాగు చేయిస్తాం. -నాగవేణి, ఎంపీడీవో

**కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే**

?: మండలంలోని పెట్లూరు గ్రామంలో పగలు, రేయి తేడాలేకుండా వీధి దీపాలు వెలుగుతున్నాయి. -బాలకృష్ణ, స్థానికుడు

✓: రెండ్రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం. -సునీత పంచాయతీ కార్యదర్శి

?: మండల కేంద్రం కొండపిలో దోమలు విజృంభిస్తున్నాయి. ఫాగింగ్ చేయించాలి. -పవన్, స్థానికుడు

✓: ఫాగింగ్ చేయించి సమస్య పరిష్కరిస్తాం. -రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి

**వలేటివారిపాలెం, న్యూస్‌టుడే**

?: మండలంలోని అంకభూపాలపురం పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో కూలి పనులు కల్పించాలి. -వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓: వెంటనే పనులు కల్పించాలని సిబ్బందిని ఆదేశిస్తా. -శ్రీనివాసులు, ఏపీడీ

## లోటుపాట్లు లేకుండా రీసర్వే నిర్వహించండి

ఉలవపాడు, న్యూస్‌టుడే: భూముల రీసర్వే పారదర్శకంగా నిర్వహించాలని జేసీ కల్పనాకుమారి అధికారులను సూచించారు. మండలంలోని భీమవరంలో శుక్రవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం సచివాలయంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో సరకుల నిల్వ ఉంచిన గది అపరిశుభ్రంగా ఉండటంపై మండిపడ్డారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీడీపీవో మాధవీలతకు సూచించారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ హిమవంశీ, తహసీల్దారు శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భీమవరంలో రైతులతో మాట్లాడుతున్న జేసీ కల్పనాకుమారి

### ఆశ్రమ పాఠశాల తనిఖీ

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని చేవూరు రామదూత ఆశ్రమ పాఠశాలను జేసీ కల్పనాకుమారి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. అక్కడి వసతుల గురించి ఆరాతీశారు.

● గుడ్లూరు మండలం చినలాటరపి, స్వర్ణాజీపురం, నాయుడుపాలెంలో జరుగుతున్న భూముల రీసర్వేపై తహసీల్దారు, వీఆర్వోలతో జేసీ సమీక్షించారు. పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. తహసీల్దారు బాలకిశోర్, వీఆర్వో చలమారెడ్డి పాల్గొన్నారు.

## ఆసనాలు వేస్తూ.. ప్రశంసలు పొందుతూ..!

• యోగాసన పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులు

గుడ్లూరు, న్యూస్‌టుడే:

ఓవైపు చదువు మరోవైపు యోగాలో రాణిస్తున్నారు.. మండలంలోని చేవూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు. శిక్షకుడు శ్రీనివాసరావు వద్ద తర్ఫీదు పొందిన వారు.. రాష్ట్ర స్థాయిలో వివిధ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపుతున్నారు. అంతే కాకుండా తాము నేర్చుకున్న విద్యను మరికొంత మంది బాలబాలికలకు పంచుతున్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రోజూ పాఠశాలలో ప్రత్యేక యోగాసనాలు వేస్తున్నారు. కొందరు తమ ఇళ్ల చుట్టు పక్కల వారికి యోగ ప్రాధాన్యం గురించి వివరిస్తున్నారు.

ఆసనాలు వేస్తున్న బాలుర

### సహచరులకు నేర్పిస్తున్నా..

నేను తొమ్మిదో తరగతి చదువుతున్నా. రాష్ట్ర స్థాయిలో ఒంగోలులో నిర్వహించిన పోటీల్లో పాల్గొని ప్రత్యేక ప్రశంసలు అందుకున్నా. సహచర విద్యార్థులకు యోగాసనాలు నేర్పిస్తున్నా. భవిష్యత్తులో శిక్షకురాలినవుతా. యోగాతో మానసిక వికాసం లభిస్తుంది. -కె.మహాలక్ష్మి

### జ్ఞాపకశక్తి పెరుగుతుంది

పట్టుదలతో యోగాసనాలు నేర్చుకున్నా. ఇప్పటికి రెండుసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రత్యేక బహుమతులు పొందా. తొమ్మిదో తరగతి చదువుతున్నా. భవిష్యత్తులో అందరూ వారి జీవితంలో యోగాను ఒక భాగం చేసుకునేలా కృషి చేస్తా. రోజూ ఆసనాలు వేయడం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుంది. -డి.విఘ్నేశ్

### రోజంతా ఆహ్లాదకరంగా ఉంటుంది

ఎనిమిదో తరగతి చదువుతున్నా. ప్రధానోపాధ్యాయుడు ఎన్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో రోజూ యోగాసనాలు సాధన చేస్తున్నా. మొదటి నుంచి ఆసక్తి ఉంది. ప్రస్తుతం మా ఇంటి వద్ద, చుట్టుపక్కల వారు చాలా మంది నన్ను అనుసరిస్తున్నారు. యోగాతో మనసు ప్రశాంతంగా ఉంటుంది. -డి.దీక్షిత్

## పదిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు వచ్చేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని డీఈవో సీవీ రేణుక అన్నారు. శుక్రవారం స్థానిక బాలుర ప్రభుత్వ పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా దస్త్రాలు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందేలా చర్యలు చేపట్టాలని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులుకు సూచించారు. పదో తరగతి వారికి ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి, పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఆదేశించారు. నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో ఒంగోలు డిప్యూటీ డీఈవో చంద్రమౌళేశ్వరరావు, ఎంఈవో-2 శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సింగరాయకొండ బాలుర పాఠశాలలో దస్త్రాలు పరిశీలిస్తున్న డీఈవో రేణుక

## 25 నుంచి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

మర్రిపూడి, న్యూస్‌టుడే: ఈ నెల 25 నుంచి మార్చి 7 వరకు నిర్వహించే పృథులగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ ఈవో నర్రా నారాయణరెడ్డి కోరారు. ఆ మేరకు శుక్రవారం స్థానిక కళా భవన్‌లో ఉభయదాతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 2న గరుడోత్సవం, 3 న కల్యాణోత్సవం ఉంటాయని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో అర్చకులు మారుతి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బీఎల్ఎన్ శాస్త్రి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈవో నారాయణరెడ్డి

## పొగాకు రైతుల సంక్షేమమే ధ్యేయం

టంగుటూరు, న్యూస్‌టుడే: పొగాకు రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని టంగుటూరు పొగాకు వేలం కేంద్రం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు అన్నారు. టంగుటూరు వేలం కేంద్రం నుంచి కందుకూరు-2 కేంద్రానికి బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం బోర్డు ఆవరణలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో ఆరేళ్ల పాటు దిగ్విజయంగా వేలం ప్రక్రియ నిర్వహించామన్నారు. రైతు సంఘం నాయకుడు పోతుల నరసింహారావు మాట్లాడుతూ.. రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా కృషి చేశారని కొనియాడారు. అనంతరం పూలమాలలు, శాలువలతో శ్రీనివాసరావును సత్కరించారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ మక్కెన హరిబాబు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఆలం రామారావు, క్షేత్ర స్థాయి అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావును సత్కరిస్తున్న రైతు సంఘం నాయకులు

## ఇంటి పన్ను వసూళ్ల తీరుపై అసంతృప్తి

టంగుటూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటి పన్ను బకాయిల వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. ఆ మేరకు శుక్రవారం టంగుటూరు పంచాయతీ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పన్ను వసూళ్ల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచి మద్దిరాల మమత, నాయకులు చదలవాడ చంద్రశేఖర్, బెల్లం జయంత్‌బాబు, బెజవాడ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపీడీవో రామసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొడుతున్న డీపీవో వెంకటేశ్వరరావు, తెదేపా నాయకులు

## అవగాహనతోనే అగ్ని ప్రమాదాల నివారణ

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కొండపి అగ్నిమాపక అధికారి వెంకట్రావు తెలిపారు. ఆ మేరకు శుక్రవారం కొండపి అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రమాదాలు ఎలా జరుగుతాయి.. నివారణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అరుణ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక అధికారి వెంకట్రావు, సిబ్బంది

### అసంపూర్తి నిర్మాణం.. అత్యవసరానికి అవస్థ

శౌఖవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు అసంపూర్తిగా ఉన్నాయి. ఇక్కడి 66 మంది విద్యార్థుల అవసరాలకు తగ్గట్టు గత ప్రభుత్వం నాడు-నేడు పథకంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. అనంతరం నిధుల కొరత, ప్రభుత్వం మారడంతో ఆయా పనులు నిలిచిపోయాయి. దీంతో పాత వాటినే విద్యార్థినులు వినియోగిస్తున్నారు. బాలురు మాత్రం బహిరంగ ప్రదేశాలను ఆశ్రయిస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, వలేటివారిపాలెం

### మురుగు పారదు.. దుర్గంధం వీడదు

వలేటివారిపాలెం మండలం అయ్యవారిపాలెం సచివాలయం పరిధిలోని బంగారక్కపాలెం గ్రామంలో రోడ్లు, కాలువలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు పారుదల లేక దుర్వాసన వస్తోందని, దోమల బెడద నెలకొందని వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి ఆయా సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

### అపసవ్య ప్రయాణం.. ఆందోళనకరం!

జాతీయ రహదారిపై అపసవ్య దిశలో ప్రయాణం ఎంత ప్రమాదకరమో అందరికీ తెలిసిందే. అయినప్పటికీ కొందరు పెడచెవిన పెడుతున్నారు. కేజీటీ దారి నుంచి జాతీయ రహదారి మీదుగా కావలి వెళ్లాలంటే తెట్టు చేరుకుని అండర్‌పాస్ నుంచి సర్వీస్ మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది. కానీ చాలా మంది అక్కడి వరకు రాకుండా మూడు కిలోమీటర్ల మేర వాహనాలకు ఎదురెళ్లి శాంతినగర్ వద్ద ఉన్న అండర్‌పాస్ దాకా ప్రయాదకరంగా ప్రయాణిస్తున్నారు. ఏదైనా జరగరానిది జరిగితే భారీ మూలం చెల్లించుకోవాల్సి వస్తుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

-న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

### కుంగిన రోడ్డు.. శిథిలమైన కాలువ

పట్టణంలోని 24వ వార్డు రాజ్ థియేటర్ వెనుక ప్రాంతంలో సీసీ రోడ్డు శిథిలావస్థకు చేరి కుంగింది. దీంతో అటుగా నాలుగు చక్రాల వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మురుగు కాలువ కూడా ధ్వంసం కావడంతో నీరు పారక దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

### వెలుగుతూనే ఉన్నాయి

మండలంలోని కొండికందుకూరు పంచాయతీ పరిధిలో వీధి దీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. ఈ కారణంగా కొన్ని మరమ్మతులకు గురవుతున్నాయి. అవసరమైన సమయంలో ఉపయోగపడకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ సిబ్బంది పరిశీలించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

## యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల కేంద్రం కొండపిలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. పగలు, రాత్రి తేడా లేకుండా నిత్యం అట్లేరు వాగు నుంచి చుట్టుపక్కల గ్రామాలకు ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్నారు. దీంతో ఆయా మార్గాలు ధ్వంసమవుతున్నాయి. ఇసుకాసురులను కట్టడి చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కొండపి పోలీస్‌స్టేషన్ మీదుగా వెళుతున్న ట్రాక్టర్

### పొగాకు బ్యారన్ దగ్ధం

టంగుటూరు: పొగాకు బ్యారన్ దగ్ధమైన సంఘటన టంగుటూరు మండలం పొందూరు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కప్పుగంతు జయరామయ్య బ్యారన్‌లో అల్లిన పొగాకు క్యూరింగ్ చేస్తుండగా.. టైర్లు గొట్టాలపై పడటంతో మంటలు వ్యాపించాయి. గమనించిన కూలీలు రైతులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే బ్యారన్‌లో మేలు రకానికి చెందిన పొగాకు 80 శాతం కాలిపోయింది. ఈ ప్రమాదంలో రూ. 3 లక్షల వరకు నష్టం జరిగిందని బాధిత రైతు తెలిపారు.

### తాళం వేసిన ఇంట్లో చోరీ

సింగరాయకొండ గ్రామీణం: మండలంలోని మూలగుంటపాడు విద్యానగర్ 8వ లైనులో షేక్ ఆసిఫ్ అనే వ్యక్తి నివాసంలో చోరీ జరిగింది. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల మేరకు.. ఆసిఫ్ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఉదయం సింగరాయకొండలోని బంధువుల ఇంట్లో శుభకార్యం నిమిత్తం వెళ్లారు. అదే రోజు అర్ధరాత్రి 2 గంటల తరువాత ఇంటికి లోపల నుంచి భారీ శబ్దాలు వస్తుండటంతో పక్కింటి వారు గమనించి, ఆసిఫ్‌కు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చారు. వారు వచ్చి చూడగా ప్రధాన ద్వారం ధ్వంసం చేసి ఉంది. లోపలకు వెళ్లి చూడగా.. పడక గదిలోని బీరువాలో ఉంచిన రూ.45 వేలు, 10 గ్రాముల బంగారు ఆభరణాలు, కొంత వెండి సామగ్రి కనిపించలేదు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న ఎస్సై మహేంద్ర, సిబ్బంది

## రెండు లారీల ఢీ.. ఒకరికి గాయాలు

ఉలవపాడు: ముందు వెళుతున్న లారీని.. వెనుక నుంచి మరో లారీ ఢీకొట్టిన ఘటన ఉలవపాడు మండలం చాగొల్లు సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. చీమకుర్తి నుంచి నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టుకు గ్రానైట్ లోడుతో వెళుతున్న లారీని విశాఖపట్నం నుంచి గూడూరుకు బొగ్గు లోడుతో వెళుతున్న మరో లారీ.. సంఘటనా స్థలం వద్ద వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆ వాహన డ్రైవర్ సత్యనారాయణ కాలు విరగడంతో క్యాబిన్ నుంచి బయటకు రాలేకపోయాడు. అటుగా వెళుతున్న ఇతర వాహనాల డ్రైవర్లు, హైవే పోలీసులు, అంబులెన్సు సిబ్బంది స్పందించి సత్యనారాయణను బయటకు తీసి కావలి ఆసుపత్రికి తరలించారు. అనంతరం లారీలను పక్కకు తీయించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

### చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పి.సి.పల్లి, న్యూస్‌టుడే: ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నపురెడ్డిపల్లెకు చెందిన బి.శ్రీను (38) వీవీపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఒప్పంద పద్ధతిలో చిత్రలేఖనం ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈనెల 17న పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. అప్పటి నుంచి ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించి శుక్రవారం మరణించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మానసిక ఉల్లాసం, దేహ దారుఢ్యానికి క్రీడలు దోహదం

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: మానసిక ఉల్లాసం, దేహ దారుఢ్యానికి క్రీడలు దోహదపడతాయని ఎంఈవో-2 రామారావు అన్నారు. మండలంలోని ముప్పవరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం సామాన్య శాస్త్రం ఉపాధ్యాయుడు, బాల్ బ్యాడ్మింటన్ జాతీయ స్థాయి క్రీడాకారుడు ఎల్వీ ప్రసాద్ తన సొంత నిధులతో సమకూర్చిన 40 జతల క్రీడా దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ నిత్యం కొంత సమయం క్రీడలు, వ్యాయామాలకు కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కోటిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్‌తో చర్చిస్తున్న సబ్‌కలెక్టర్ హిమవంశీ

### ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో అందే భూసమస్యల అర్జీలను రెవెన్యూ దస్త్రాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సబ్‌కలెక్టరు హిమవంశీ.. అధికారులకు సూచించారు. వలేటివారిపాలెం, చుండి గ్రామాల వారి అర్జీలకు సంబంధించి శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. రెవెన్యూ దస్త్రాలను చూశారు. అనంతరం పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు ఎస్కే మహమ్మద్ హుస్సేన్, ఆర్ఐ ఆఫ్రీన్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాదు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### బాలిక వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

గుడ్లూరు, న్యూస్‌టుడే: గత శనివారం రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్వర్ణాజీపురం గ్రామానికి చెందిన బాలిక అవంతిక వైద్య ఖర్చులకు దాతలు తమ సహకారం అందిస్తున్నారు. బాపట్లకు చెందిన సంఘ సేవకురాలు పి.వరలక్ష్మి, నాగరాజు శుక్రవారం రూ.31000, నెల్లూరు జిల్లా జలవనరుల శాఖ డీఈ సుధీర్‌బాబు రూ.30,000 అందించినట్లు గుడ్లూరు అభ్యుదయ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కలగారెడ్డి తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడు కలగారెడ్డికి నగదు అందజేస్తున్న వరలక్ష్మి

### ఆశాజనకంగా మామిడి పూత

జరుగుమల్లి, న్యూస్‌టుడే: మండలంలోని మామిడి తోటలు ప్రస్తుతం పచ్చని ఆకులు, విరగబూసిన పూతతో కళకళలాడుతున్నాయి. ఈ ఏడాది వాతావరణం అనుకూలించడంతో పంట ఆశాజనకంగా ఉందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజులుగా మంచు కురుస్తున్నప్పటికీ, ఎండ తీవ్రత కూడా ఉండటంతో పూత నిలుస్తుందని చెబుతున్నారు.

## ట్రాఫిక్ చిక్కులతో నిత్య నరకం!

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే:

మండల కేంద్రం సింగరాయకొండలో తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఆటోలు, ఇతర వాహనాల దౌడుతో స్థానిక ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, పోలీసు స్టేషన్, కందుకూరు రోడ్డు కూడలిలో ప్రధాన రహదారిపై ఆటోలను ఇష్టానుసారంగా నిలుపుతున్నారు. దీంతో రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రైళ్లు వచ్చే సమయంలో పోలీసు స్టేషన్ సమీపంలోని రైల్వే రోడ్డులో ఉదయం, సాయంత్రం వేళల్లో ఆటోలు నిలిపి ఉంచడంతో పాఠశాల విద్యార్థినులు భయాందోళన చెందుతున్నారు. దీనికి తోడు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించి భారీ శబ్దాలతో పాటలు పెట్టుకుని వెళుతున్నారు. ఈ కారణంగా వెనుక నుంచి వచ్చే వాహనాలను గుర్తించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఎస్సై మహేంద్ర మాట్లాడుతూ ఆటో చోదకులకు ప్రత్యేకంగా స్థలం కేటాయించామని, రహదారులపై నిలిపే వారిపై నిఘా పెట్టి చర్యలు చేపడతామని చెప్పారు.

పోలీసు స్టేషన్ ఎదురుగా నిలిపిన ఆటోలు

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మండల కేంద్రం సింగరాయకొండలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఈవోపీఆర్డీ రమేష్ బాబు తెలిపారు. 'బండిపై నినాదం.. నిండా నిర్లక్ష్యం' అనే శీర్షికన 'ఈనాడు'లో గురువారం ప్రచురితమైన చిత్ర కథనానికి ఆయన స్పందించారు. శుక్రవారం పారిశుద్ధ్య సిబ్బందితో వ్యర్థాలతో నిండిన వాహనాన్ని సంపద కేంద్రానికి తరలించారు. కాలువల్లో మొలిచిన పిచ్చి మొక్కలను తొలగించి, మురుగు పారుదలయ్యేలా చర్యలు చేపట్టారు.

ఈనాడు కథనానికి స్పందన

### భూమి కేటాయించే విషయమై పరిశీలన

గుడ్లూరు: మండలంలోని చేవూరు రామదూతస్వామి ఆశ్రమానికి భూమి కేటాయించేందుకు జేసీ కల్పనాకుమారి క్షేత్ర స్థాయిలో శుక్రవారం పరిశీలించారు. మార్కెట్ ధర చెల్లిస్తామని, గ్రామంలో 4.93 ఎకరాలు కేటాయించాలని ఆశ్రమ నిర్వాహకులు ప్రభుత్వాన్ని కోరారు. దీంతో సర్వే నంబరు 879-2లోని భూమిని జేసీ పరిశీలించారు. ఆమె వెంట సబ్‌కలెక్టర్ హిమవంశీ ఉన్నారు.


### నోటీసు

నా క్లయింట్ షేక్ కుర్షిద్ బేగం W/o. Late షేక్ మస్తాన్, జెండావీధి, కావలి. ప్రకాశం జిల్లా, గుడ్లూరు (మం), మొచర్ల రెవెన్యూ సర్వే నెం. 55 A, విస్తీర్ణం ఎ॥ 3-94 సెంట్లు. షేక్ మస్తాన్ S/o. మౌలా పేరున కావలి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో డాక్యుమెంట్ నెంబరు 2323/2003 తేది: 4-11-2003 రిజిష్టరు కాబడియున్నది. ఈ సర్వే నెంబరుపై O.S.No. 264/1958తో డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టు, కావలిలో జరిగియున్నది. ఈ కేసు పైన ఎవ్వరైనా అభ్యంతరాలు ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సును సంప్రదించి తెలుపగలరు. లేనియెడల అభ్యంతరము లేదని భావించబడును.

కల్లూరి తిరుపతయ్య M.A., M.Ed., M.Phil, LL.B., Advocate, Pamuru. 98491 62421, 94404 83426

# సూక్ష్మ సాగుతో రైతులకు మేలు

సమావేశంలో మాట్లాడుతున్న పీడీ శ్రీనివాసరావు

అద్దంకి, న్యూస్‌టుడే : రైతులకు మేలు చేకూర్చడమే సూక్ష్మనీటి సాగు పథకం లక్ష్యమని సంస్థ పథక సంచాలకులు సీహెచ్ శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని వెలుగు కార్యాలయం వద్ద శుక్రవారం పలు కంపెనీల ప్రతినిధులు, ఏపీఎంఐటీ సిబ్బందితో మాట్లాడారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో ఎక్కువగా బిందు సేద్యం అమలవుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిందు సేద్యం 1.5 లక్షల హెక్టార్లలో ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని, ప్రకాశం జిల్లాకు అయిదు వేల హెక్టార్లను లక్ష్యంగా ఇవ్వగా ఇప్పటివరకు నాలుగు వేల ఎకరాల్లో బిందు సేద్యాన్ని ఏర్పాటు చేయించినట్లు చెప్పారు. మార్చి నెలాఖరు లోపు మిగిలిన వెయ్యి హెక్టార్లలో బిందు సేద్యం నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌వో దీప్తి, ఇంజినీరు శివరాజ్, డి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య కాసారంలా దోర్నపు వాగు

దోర్నపువాగు వద్ద వ్యర్థాలను తీసుకొచ్చిన ట్రాక్టర్

తాళ్లూరు, న్యూస్‌టుడే : తాళ్లూరు మండలం మన్నేపల్లి వద్ద ఉన్న దోర్నపువాగు కాలుష్య కాసారంలా మారుతోంది. దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వాగులో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పెద్దఎత్తున పోస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తూర్పుగంగవరానికి చెందిన ఓ వ్యాపారి శుక్రవారం ట్రాక్టర్లలో పాత ఇనుము, ఇతర పనికిరాని సామాను పెద్దఎత్తున తీసుకొచ్చి వాగులో పారబోయించాడు. దీంతో వాగులోని నీరు కలుషితమవుతోంది. నిత్యం ఆ ప్రాంతానికి చెందిన వారు తమ గేదెలు, ఆవులకు ఈ నీటినే వినియోగిస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవచూపి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# యువతకు మెరుగైన ఉపాధి కల్పన

మాట్లాడుతున్న నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి

దర్శి(తాళ్లూరు), న్యూస్‌టుడే: యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోందని దర్శి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే రాష్ట్రానికి అనేక పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్ కంపెనీలను తీసుకొచ్చిందన్నారు. దర్శిలోని పొట్టి శ్రీరాములు డిగ్రీ కళాశాలలో శుక్రవారం స్కిల్ డవలప్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కృషితో ప్రపంచంలోని దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. ఇప్పటికే దర్శి నియోజకవర్గంలో నాలుగు పర్యాయాలు జాబ్‌మేళాలు నిర్వహించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16వేల మందికి ఉపాధ్యాయ పోస్టులందించామన్నారు. దర్శి నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఏఎంసీ ఛైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి మండల తెదేపా అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, చిన్నా, కళాశాల ప్రధానాచార్యులు పి.పెద్దిరాజు, జిల్లా స్కిల్ డవలప్‌మెంట్ అధికారి జె.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్ల పంపిణీ

దర్శి(తాళ్లూరు), న్యూస్‌టుడే : దర్శి పట్టణంలోని శ్రీ సాయిబాబా వృద్ధాశ్రమంలో పేదలకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. తాళ్లూరు మండలం కొత్తపాలేనికి చెందిన అవిశన శివలక్ష్మి, కుమారులు వినోద్‌కుమార్‌రెడ్డి, సాయిహర్షవర్ధన్ రెడ్డి అందజేశారు. అనంతరం అన్నదానంతోపాటు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. ఆశ్రమ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి

•అద్దంకి •దర్శి

# నాగేంద్రస్వామి ఆలయ పునఃప్రతిష్ఠ

అద్దంకి, న్యూస్‌టుడే : దక్షిణ అద్దంకి, నర్రా వంశస్థుల ఇలవేల్పు నాగేంద్రస్వామి ఆలయ పునః ప్రతిష్ఠ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రధానఘట్టం ఆదివారం నిర్వహించనున్నారు. సుమారు రూ.35 లక్షల దాతల సాయంతో జీర్ణోద్ధరణ పనులు చేపట్టారు. రెండు నెలలుగా పనులు జరుగుతుండగా ఆదివారం విఘ్నేశ్వరుడు, కుమారస్వామి, జంటనాగులు, ఆంజనేయస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్లు నిర్వాహక కమిటీ బాధ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం దేవాలయం వెలుపల హోమం నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# త్వరలో రూ.130 కోట్లతో 'అమృత్' పనులు

❖ నీటి ఎద్దడి ఎదురయ్యే కాలనీలపై దృష్టి ❖ దర్శి కమిషనర్ శ్రీరామమూర్తి

ముఖాముఖి

దర్శి (తాళ్లూరు), న్యూస్‌టుడే

వేసవి సమీపించకముందే జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. పైపులైన్లు దెబ్బతినడం, కుళాయిలు పనిచేయకపోవడం.. మోటారు మొరాయించడం తదితర సమస్యలు ఎదురవుతున్నాయి. ఇక పారిశుద్ధ్య, మౌలిక వసతుల ఇబ్బంది వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో దర్శి నగర పంచాయతీ కమిషనర్ బి.శ్రీరామమూర్తితో 'న్యూస్‌టుడే' ముఖాముఖి నిర్వహించింది. ఆ వివరాలు

### ఆ వార్డులపై ప్రత్యేక శ్రద్ధ

దర్శి పట్టణవాసులకు నిత్యం 3.5 మిలియన్ లీటర్ల మంచినీరు అవసరముండగా, 1.5 మిలియన్ లీటర్లు సరఫరా చేస్తున్నాం. వారానికి మూడు పర్యాయాలు అందిస్తున్నాం. ఆరో వార్డులో పాములవారి కాలనీ, ఏడో వార్డు కొత్తరెడ్డిపాలెం, పదో వార్డులో రజక బజారు, పన్నెండో వార్డులో పుట్ట బజారు, 14 వార్డులో సాయినగర్, 15 వార్డులో శివరాజ్‌నగర్, 19 వార్డులో శిద్దా వారి కాలనీలో మంచినీటి సమస్య తలెత్తే ప్రమాదముంది. వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. పట్టణంలో నాలుగు ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయిస్తాం. పట్టణానికి మంచినీరు సరఫరా చేసేందుకు అమృత్ భారత్‌లో భాగంగా రూ. 130 కోట్లతో పథకం మంజూరైంది. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. అది పూర్తయితే ప్రతి కుటుంబానికి రోజుకు 135 లీటర్ల వంతున సరఫరా చేస్తాం.

### పారిశుద్ధ్యం గాడిన పెడుతున్నాం

పట్టణ పరిధిలో పరిశుభ్రత నెలకొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. డ్రెయిన్లలో పేరుకున్న చెత్త, చెదారం, మురుగును ఎప్పటికప్పుడు తొలగించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తాం. నగర పంచాయతీకి సంబంధించిన 80 సిబ్బందితో పరిశుభ్రతా పనులు చేయిస్తున్నాం. రెండు, మూడు, నాలుగు వార్డుల పరిధిలో ఇప్పటికీ పారిశుద్ధ్య సమస్య ఉంది. అక్కడ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

### వేసవి వేళ వైద్య శిబిరాలు

ఎండలు ఇప్పుడిప్పుడే ముదురుతున్నాయి. గ్రీష్మ తాపం పెరిగితే వైద్యశాఖ సహకారంతో శిబిరాలు ఏర్పాటు చేయిస్తాం. దాతల సహకారంతో మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయిస్తాం. ఎండ తీవ్రత వల్ల బెట్టకు గురవుతుంటారు. ఈ నేపథ్యంలో పట్టణవాసులకు అవగాహన కల్పిస్తాం.

### మొక్కలు ఎండిపోకుండా..

దర్శి పట్టణంలో ఎండ తీవ్రత తగ్గించేందుకు పలుచోట్ల మొక్కలు నాటాం. అవి ఎండిపోకుండా జాగ్రత్తలు చేపడుతున్నాం. వేసవిలో అదనపు జల వనరులు సమకూర్చుకుని అవి ఎండిపోకుండా నీరందిస్తాం.

# వైపరీత్యాలు సంభవించినా నిరంతర విద్యుత్తు

ధేనువకొండ(అద్దంకి), న్యూస్‌టుడే : విద్యుత్తు వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చామని, వైపరీత్యాలు సంభవించినా నిరంతర సరఫరా జరుగుతుందని ఈఈ నల్లూరి మస్తాన్‌రావు అన్నారు. మండలంలోని ధేనువకొండ వద్ద జరుగుతున్న విద్యుత్తు స్తంభాల ఏర్పాటు పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పేరాయపాలెం విద్యుత్తు ఉపకేంద్రం నుంచి ధేనువకొండకు విద్యుత్తు సరఫరా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఒకవేళ పేరాయపాలెం ఉపకేంద్రం నుంచి సరఫరాకు అంతరాయం కలిగినట్లయితే తెల్లబాడు ఉపకేంద్రం నుంచి ప్రత్యేక ఫీడర్ ద్వారా అందిస్తామన్నారు. ఈ మేరకు నూతన విద్యుత్తు లైన్ల ఏర్పాటు, త్రీఫేస్ కరెంటు సదుపాయానికి రూ.1.25 కోట్లు, ఆరు కిమీ పరిధిలో 400 నూతన విద్యుత్తు స్తంభాలకు రూ.60 లక్షలు వెచ్చించామన్నారు. అంతరాయంలేని కరెంటు అందించడం వల్ల వినియోగదారుల కష్టాలు పూర్తిస్థాయిలో దూరమవుతాయన్నారు. నాణ్యమైన విద్యుత్తు వల్ల వారికి మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు అన్నాబత్తిన అజయ్‌బాబు, తెదేపా నాయకులు జొన్నలగడ్డ కృష్ణ, ఆంజనేయులు, రామారావు, శ్రీశైలం, నలజల శ్రీనివాసరావు, తుళ్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా సాగుచేస్తే చర్యలు

చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మేదరమెట్ల, అద్దంకి, న్యూస్‌టుడే: చేపల చెరువుల్లో కోళ్ల వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ జేడీ శ్రీనివాసరావు అన్నారు. కొరిశపాడు, అద్దంకి మండలాల్లో సాగు చేస్తున్న చేపల చెరువులను ఆయన శుక్రవారం పరిశీలించారు. కొరిశపాడు మండలంలోని అనమనమూరు, అద్దంకి మండలంలోని మణికేశ్వరం గ్రామాల్లో చేపల చెరువుల్లో కోళ్ల వ్యర్థాలను గుర్తించారు. సాగు చేస్తున్న మత్స్యకారులతో మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ విధంగా సాగు చేయడం నేరమని తెలిపారు. కోళ్ల వ్యర్థాలు తిని పెరిగిన చేపలను ఆహారంగా తీసుకున్న వారు కూడా అనారోగ్యం పాలవుతారని వెల్లడించారు. పోలీసుల పర్యవేక్షణలో చెరువుల్లోని వ్యర్థాలను తొలగించారు. ఇకపై చెరువులపై నిత్యం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కొరిశపాడు తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, మత్స్యశాఖ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తత తప్పనిసరి

దర్శి (తాళ్లూరు), న్యూస్‌టుడే : రానున్న వేసవి కాలంలో కాలానుగుణ వ్యాధులు ప్రబలే ముప్పు ఉన్నందున అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టరు జయచంద్ర తెలిపారు. దర్శిలో శుక్రవారం నిర్వహించిన డివిజనల్‌స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా వైరల్ వ్యాధుల నివారణకుగాను మరో వారం రోజుల్లో జిల్లావ్యాప్తంగా టీకాలు వేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గొర్రెలు పెంపకందార్ల సంఘాల్లో మహిళలను సభ్యులుగా చేర్చేందుకు తోడ్పడాలన్నారు. పెయ్యదూడల పెంపకానికి తోడ్పడాలన్నారు. హరిత గోపాలం పథకం ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో గడ్డి పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నామని, గ్రామాల వారీగా కేటాయించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఏడీ పురుషోత్తంరాజు, డివిజన్ పరిధిలోని వైద్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా పశు సంవర్ధకశాఖ డీడీ జయచంద్ర

## ఎట్టకేలకు తొలగిన వ్యర్థాల కొండ

ఈనాడు కథనాలకు స్పందన

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి సాయిబాబా గుడి సమీపంలోని మురుగు కాలువలో వ్యర్థాలన్నీ కొండలా పేరుకుపోయాయి. దీనిపై గురువారం 'ఈనాడు'లో 'ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకున్నా పట్టదా' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పుర పారిశుద్ధ్య సిబ్బందితో మొత్తం చెత్త తొలగించి బయటవేశారు.

❒ పట్టణ ప్రధాన రహదారిపై గల మంచినీటి మూత లేకుండా ఉంది. ఈ నెల 11న 'ఈనాడు'లో ప్రచురితమైన 'నడిరోడ్డుపై నిర్లక్ష్యం' కథనానికి మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు స్పందించారు. ఏఈ లోకేశ్ సూచనలతో మంచినీటి గుంతపై మూత బిగించారు.

## పాఠశాల రోడ్డుకు మరమ్మతులు

బల్లికురవ: కొండాయపాలెం ప్రాథమిక పాఠశాల ఎదుట రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిపై 'ఈనాడు'లో ఇటీవల కథనాలు ప్రచురితమవ్వగా స్పందించిన అధికారులు శుక్రవారం రోడ్డును చదునుచేసి గ్రావెల్ వేయించారు.

## శిథిల కల్వర్టుతో ఇక్కట్లు

దర్శి-చీమకుర్తి ప్రధాన రహదారిలో గుంటిగంగ సమీపాన కల్వర్టు దెబ్బతింది. అక్కడి సాగర్ కాలువపై నిర్మించిన ఈ కల్వర్టుపై గుంతలు ఏర్పడటంతో వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నాయి. దీంతో వాహనదారులు గాయాల పాలవుతున్నారు. ఈ మార్గంలో ఒంగోలు, చీమకుర్తి, సంతనూతలపాడు, ముండ్లమూరు, దర్శి, తాళ్లూరు, తదితర మండలాల్లోని వారు ప్రయాణిస్తుంటారు. సంబంధిత అధికారులు సత్వరం స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు. – తాళ్లూరు, న్యూస్‌టుడే

## ఇదీ పరివర్తకం సొగసు!

కుంకుబాడు విద్యుత్తు ఉపకేంద్రానికి కూతవేటు దూరంలో పరివర్తకం చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగాయి. దీంతో గాలులు వీచినపుడు విద్యుత్తు సరఫరా నిలిచిపోతోంది. చెట్ల కొమ్మలను ఎప్పటికప్పుడు తొలగించాల్సి ఉన్నా.. ఆవైపు సిబ్బంది కన్నెత్తి చూడటం లేదు. తక్షణం పిచ్చిమొక్కలను తొలగించాలని కోరుతున్నారు.

కుంకుబాడు (అద్దంకి), న్యూస్‌టుడే :

## రోడ్డుపైనే మట్టికుప్పలతో అవస్థలు

తాళ్లూరు మండలంలోని కొత్తపాలెం వద్ద ప్రధాన రహదారిపైనే మట్టి కుప్పలు వేసేసి వదిలేశారు. తాళ్లూరు-తూర్పుగంగవరం ప్రధాన రహదారి పక్కన ఓ కంపెనీ సిబ్బంది కూలీలతో గోతులు తవ్వించి కేబుల్ ఏర్పాటు పనులు చేపట్టారు. కొత్తపాలెం వద్ద సగం రహదారి వరకూ ఈ మట్టి దిబ్బలు ఆక్రమించి ఉన్నాయి. దీంతో పది రోజులుగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. – తాళ్లూరు, న్యూస్‌టుడే

## ఉచిత వైద్య శిబిరం

ముండ్లమూరు, న్యూస్‌టుడే: వేముల గ్రామంలో ఒంగోలు కిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో సర్పంచి గజ్జల ఆదెమ్మ, సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆసుపత్రి నుంచి వైద్యులు రామాంజనేయులు, సిబ్బంది వచ్చి 200మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. సర్పంచి సమకూర్చిన ఉచిత మందులను రోగులకు అందజేశారు. కార్యక్రమంలో కాశిరెడ్డి, శేషిరెడ్డి, పాపిరెడ్డి, వెంకటరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సత్వరం ఇంటి పన్నుల వసూలు

దర్శి(తాళ్లూరు), న్యూస్‌టుడే : కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది అందరూ ఇంటి పన్నులను సత్వరం వసూలు చేయాలని దర్శి ఎంపీడీవో కల్పన, డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్ స్పష్టం చేశారు. దర్శి మండలం పొతకమూరు, పాపిరెడ్డిపాలెం, బండివెలిగండ్లలో శుక్రవారం వారు పర్యటించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. చెత్త సేకరణ తీరును గమనించారు. ప్రతిరోజు గ్రామాల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టాల్సిందేనని స్పష్టంచేశారు.

## రోటరీ సహకారంతో రక్తదానం

అద్దంకి, న్యూస్‌టుడే : రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ సహకారంతో అద్దంకిలో శుక్రవారం 461వ రక్తదానం జరిగింది. పట్టణానికి చెందిన డి.రమాదేవి రక్తహీనతతో బాధపడుతుండగా, పరీక్షించిన వైద్యులు బి నెగిటివ్ రక్తం అవసరమని చెప్పారు. ఆ మేరకు ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఛైర్మన్, రోటరీ బ్లడ్ బ్యాంక్ సంచాలకులు చుండూరి మురళీసుధాకరరావును సంప్రదించారు. ఆయన రక్తదాత గునుపూడి శంతన్‌ను ప్రోత్సహించి శుక్రవారం రక్తదానం చేయించారు. రోటరీక్లబ్ కార్యదర్శి అళహరి హరిప్రసాద్, పువ్వాడ రామకోటేశ్వరరావు, గూడా మహాలక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కష్టించి చదివితే మంచి ఫలితాలు

అద్దంకి, న్యూస్‌టుడే : పదో తరగతి విద్యార్థులు కష్టించి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఎంఈవో కేవీ శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల వద్ద శుక్రవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, బసవయ్యలు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి విద్యార్థుల వికాసానికి అనేక కార్యక్రమాలను చేపట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రెండు పాఠశాలల వేదికల వద్ద ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

నృత్యంచేస్తున్న విద్యార్థినులు

## శనగల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని పంగులూరు, చందలూరు గ్రామాల్లో శనగల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అనుమతి లభించిందని, ఈ నెల చివరి వారంలో ఏర్పాటు చేస్తామని మండల వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి తెలిపారు. చందలూరులో శుక్రవారం శనగ పంటను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పంటలకు ఈ నెల 25లోపు పంట నమోదు చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలంటే తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకోవాలన్నారు.


ధ్రువపత్రాలు చూపుతున్న విద్యార్థులు

## ముగిసిన విద్యార్థుల కార్యశాల

దర్శి(తాళ్లూరు), న్యూస్‌టుడే : దర్శి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లోని విద్యార్థుల భూసార పరీక్షల కార్యశాల విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్ర నిపుణుల మార్గదర్శకంలో యాభై మంది విద్యార్థులకు మట్టి పరీక్షలపై ప్రయోగాత్మక శిక్షణ అందించారు. అనంతరం వారికి ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఆగ్రో లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు అంకమ్మరావు, ప్రవీణ్‌ల బృందం శిక్షణ ఇచ్చింది. ప్రధానాచార్యురాలు ఎ.కవిత, ప్రభుదాస్, ఎల్.రమేష్‌బాబు, ఎన్వీ రమణ, సుజాత, జె.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై వరికోత యంత్రం బోల్తా

ధేనువకొండ(అద్దంకి), న్యూస్‌టుడే : నామ్‌రహదారిపై ధేనువకొండ పునరావాసకాలనీ వద్ద వరికోత యంత్రం ప్రమాదవశాత్తూ బోల్తాపడింది. చోదకుడు నిద్రమత్తులో ఉండగా.. అద్దంకి నుంచి మేదరమెట్లవైపు ప్రయాణిస్తున్న యంత్రం విభాగినిని ఢీకొని రోడ్డుపై అడ్డంగా పడిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. అయితే ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పోలీసులు రంగప్రవేశం చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ధేనువకొండ పునరావాసకాలనీ వద్ద బోల్తాపడిన యంత్రం

పరీక్షా సామగ్రి అందుకున్న విద్యార్థినులు

## మానవత సంస్థ చేయూత

దర్శి(తాళ్లూరు), న్యూస్‌టుడే : దర్శి పట్టణ శివారు శివరాజ్‌నగర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల, కళాశాలలో శుక్రవారం 55మంది ఇంటర్ విద్యార్థినులకు మానవత సేవా సంస్థ పరీక్షా సామగ్రిని అందజేసింది. మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. సంస్థ ముఖ్యులు దేవత వరప్రసాద్, చీదెళ్ల బసవయ్య, కపురం శ్రీనివాసరెడ్డి, ధనిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ. కోట్ల ఎత్తిపోతలపై నిర్లక్ష్యమేల!

▸ పరికరాలు మాయమవుతున్నా పట్టదా

న్యూస్‌టుడే, మేదరమెట్ల:

పరిశీలన

ధ్వంసమైన పంప్‌హౌస్ షట్టర్లు

ఇరవై వేల ఎకరాలకు సాగు నీరందించేందుకు ఏర్పాటుచేసిన యత్రం చిన పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం నిర్లక్ష్యం నీడలో మగ్గుతోంది. కొరిశపాడు మండలం తమ్మవరం గ్రామంలోని గుండ్లకమ్మ జలాశయం వద్ద ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్ ఉంది. అక్కడి నుంచి నీటిని కొరిశపాడులోని జలాశయానికి తరలించి అక్కడి నుంచి కాలువల ద్వారా పొలాలకు అందించాల్సి ఉంది. అందులో భాగంగా తమ్మవరంలో ఏర్పాటుచేసిన పంప్‌హౌస్‌ను పట్టించుకోవడం లేదు. కనీస రక్షణ చర్యలు తీసుకోకపోవడంతో అందులోని విలువైన పరికరాలను చోరులు ఎత్తుకుపోతున్నారు. షట్టర్లను ధ్వంసం చేశారు. మోటార్లకు సంబంధించిన ఎలక్ట్రిక్ ప్యానెల్ బోర్డులోని రాగి తీగలు, పరికరాలు మాయమయ్యాయి. ఇన్సులేటర్లను పగులకొట్టారు. గతంలోనే పంప్‌హౌస్‌కు సంబంధించిన విద్యుత్తు పరివర్తకాలు చోరీకి గురయ్యాయని స్థానికులు తెలిపారు. రూ.కోట్ల విలువైన వస్తువులకు కనీస రక్షణ లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. కనీసం ప్రాజెక్ట్ సమీపంలో ఉన్న చిల్లచెట్లను కూడా తొలగించలేదు. పంప్‌హౌస్ ఇప్పటికీ గుత్తేదారుల పర్యవేక్షణలోనే ఉందని, వారే రక్షణ కల్పించాల్సి ఉందని గుండ్లకమ్మ ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు. ఇటీవల రాష్ట్ర బడ్జెట్‌లో ఎత్తిపోతలకు రూ.30 కోట్ల వరకు నిధులు కేటాయించారు. ఇప్పటికైనా గుత్తేదారులు, అధికారులు స్పందించి ప్రాజెక్ట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. త్వరగా పథకం పూర్తిచేసి, కాలువలు నిర్మిస్తే మూడు మండలాల్లోని రైతులకు సాగునీరందే అవకాశముంది.

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

దొనకొండ, న్యూస్‌టుడే:

? దొనకొండలోని ఒబ్బాపురం వీధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. ద్విచక్ర వాహనాల మీద వెళ్తున్న వారివెంట పడుతున్నాయి.
– చిరంజీవి, ఒబ్బాపురం

✓: పంచాయతీలో తీర్మానం చేసి పది రోజుల్లో వాటిని పట్టించి వేరే ప్రాంతాల్లో వదిలిపెడతాం.
–కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి

(c) eenadu

# ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

## యువతి చదువుకు ఆర్థిక సాయం

విద్యార్థినితో దాత భానుప్రతాప్

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి మండలం ఇలపావులూరుకి చెందిన పులి సుజాత అనే యువతికి ఎస్సై కోచింగ్ తీసుకోవటానికి అభినవ భారత్‌ట్రస్టు ఛైర్మన్ నరిశెట్టి భాను ప్రతాప్ రూ.50వేలు ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా శుక్రవారం చీమకుర్తి పోలీసు స్టేషన్‌కు సుమారుగా రూ.2.10 లక్షల విలువైన 16 సీసీ కెమేరాలను ఆయన సీఐ డి.ప్రసాద్‌కు అందజేశారు. ఆ యువతికి శిక్షణ సమయంలో అయ్యే ఖర్చులను తానే భరిస్తానని భానుప్రతాప్ హామీ ఇచ్చారు.

## పంచాయతీల్లో అభివృద్ధి పనులపై చర్చ

కమిషనర్ కృష్ణతేజతో చర్చిస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజను అమరావతిలోని కార్యాలయంలో శుక్రవారం ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులపై చర్చించారు.

## పోలేరమ్మ ఆలయ పనులకు భూమిపూజ

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి ఎస్టీ కాలనీలో పోలేరమ్మ గుడి అభివృద్ధి పనులు, బోరు ఏర్పాటుకు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య, సంతనూతలపాడు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు శిద్దా సుధాకర్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కందిమళ్ల గంగాధరరావు, కౌన్సిలర్ రామకృష్ణ, కట్టా రమణయ్య, శ్రీకాంత్, యానాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఒంగోలు గ్రామీణం: ఒంగోలు నగర పరిధిలోని స్తంభాల మరమ్మతుల కారణంగా జడ్పీ, శివప్రసాద్, జర్నలిస్టు కాలనీ, మంగమూరురోడ్డు, కొత్త డొంక, మర్రిచెట్టు కాలనీ, ప్రగతి నగర్ తదితర ప్రాంతాల్లో శనివారం విద్యుత్తు నిలిచిపోతుంది. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తుశాఖ డీఈ పాండు రంగారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలందరు సహకరించలని ఆయన కోరారు.

## జరుగుమల్లిలో నేడు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి నెలా మూడో శనివారం జరిగే 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' జిల్లా స్థాయి కార్యక్రమాన్ని జరుగుమల్లిలో ఉదయం 8 గంటలకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, జిల్లా అధికారులు పాల్గొనున్నారు.

## మితిమీరిన వేగం... తీస్తోంది ప్రాణం!

నాగులుప్పలపాడు, మద్దిపాడు, న్యూస్‌టుడే:

రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. దీంతో ఎంతో మంది ప్రాణాలు గాల్లోకి కలిసిపోతున్నాయి. అతి వేగం నిండు ప్రాణాలను బలికొంటోంది. అధికారులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ద్విచక్ర వాహనాలపై మితి మిరిన వేగంతో వెళుతూ అదుపు తప్పి ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు.

### రోడ్డున పడుతున్న కుటుంబాలు..

కొరిశపాడు మండలం తిమ్మనపాలెం గ్రామం ఎస్సీ కాలనీకు చెందిన బోజేపల్లి కోటయ్య (32) ద్విచక్ర వాహనంపై 2025, డిసెంబరు 10వ తేదీ రాత్రి ఉప్పుగుండూరు నుంచి స్వగ్రామానికి వస్తున్నారు. ఈ క్రమంలో ఉప్పుగుండూరు బైపాస్ రోడ్డు సమీపంలోని శీతల గిడ్డంగి వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి రహదారి వెంబడి ఉన్న చెట్టును బలంగా ఢీకొంది. ప్రమాదంలో తీవ్రగాయాలైన కోటయ్య అక్కడికక్కడే మృతిచెందారు. ఈయనకు ఏడాది కిందట వివాహం జరగ్గా, పాప పుట్టిన మూడు రోజులకు మృతువాత పడటంతో ఆ కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయింది.

❖ మద్దిపాడు మండలం నాగన్నపాలెంకు చెందిన పైనం రమేష్ (43) జనవరి, 27వ తేదీన తన ద్విచక్ర వాహనంపై ఉప్పుగుండూరు నుంచి ఒంగోలు వైపు 216వ జాతీయ రహదారిపై వెళుతున్నారు. ఈ క్రమంలో చదలవాడ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి రహదారి వెంబడి రైలింగ్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆ కుటుంబం నిరాధారమైంది.

❖ ఈదుమూడి గ్రామానికి చెందిన కె.అనుష్యబాబు (20) గుండ్లపల్లి పారిశ్రామికవాడలోని ఓ ఫ్యాక్టరిలో పని చేస్తున్నారు. ఈ నెల 9వ తేదీన మధ్యాహ్నం స్వగ్రామం నుంచి తన ద్విచక్ర వాహనంపై గుండ్లపల్లి పారిశ్రామిక వాడకు విధులకు హాజరయ్యేందుకు వెళుతున్నారు. ఈ క్రమంలో కొత్తకోట సమీపంలోని రాగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి రహదారిపై పడ్డాడు. దీంతో తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు.

❖ మద్దిపాడు మండలం గుండ్లపల్లి 16వ జాతీయ రహదారిపై జనవరి 28వ తేది ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒంగోలు ఎన్జీవో కాలనీకు చెందిన చాగంటి సుజన్ (32) అక్కడికక్కడే మృతి చెందారు.

### శిరస్త్రాణ ధారణపై అవగాహన పెంచాలి

గత మూడు నెలల్లో నాగులుప్పలపాడు మండలంలోనే ద్విచక్ర వాహనం అదుపుతప్పి ముగ్గురు మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదాల్లో శిరస్త్రాణం ధరించడంతోపాటు నియమ నిబంధనలు పాటిస్తే కొంత మేరకు ప్రమాదాల బారిన పడే అవకాశం తక్కువగా ఉంటుంది.

వెల్లంపల్లిలో రైతులతో మామిడి తోటలను పరిశీలిస్తున్న ఉద్యానశాఖాధికారిణి సంధ్య

## పురుగు నివారణపై అవగాహన

మద్దిపాడు, న్యూస్‌టుడే: మామిడి తోటల్లో పూత, పిందెల సమయంలో తెనె మంచు పురుగు తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఉద్యానశాఖాధికారి డి.సంధ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెల్లంపల్లి, కొలచనకోట, మల్లవరం గ్రామాల్లో మామిడి తోటలను రైతులతో కలిసి ఆమె సందర్శించారు. మామిడి తోటల్లో అధికంగా తెనె మంచు పురుగు, మసి మంగు ఉండడం గమనించి అధిక తేమ, నీడ ఉన్న తోటల్లో ఎక్కువగా ఉండి పూత పిందెలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. తెనె మంచు పురుగుల నివారణకు ఉపయోగించాల్సిన మందులను , వాటి మోతాదులను రైతులకు సూచించారు. మసిమంగు నివారణకు రెండు కిలోల గంజి పొడిని సమతూకంలో గోరువెచ్చని నీటిలో కలిపి ఆకులపై మంగు ఉన్నచోట పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ సహాయ సంచాలకులు పాల్గొన్నారు.

## పురాతన గ్రామ చావిడి కూల్చివేత

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెదకొత్తపల్లి గ్రామంలో గ్రామ చావిడిని ఆదివారం రోజు కూల్చిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పంచాయతీ భవనాలు అందుబాటులో లేని సమయంలో 1982లో గ్రామ చావిడిలో నిర్వహించేవారు. కరణాలు, మునుసుబులు గ్రామ పెద్దలు ఈ చావిడిలో ఉంటూ న్యూస్ పేపర్ చదువుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేవారు. ఇటీవల కాలంలో భవనం పూర్తిగా శిథిలమైంది.. ఈ తరుణంలో ఆదివారం గ్రామ చావిడిని కూల్చారు. గ్రామ చావిడిని కూల్చి సదరు స్థలంను ఆక్రమించుకోవడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని సోమవారం ఎంపీడీవోకు, తదుపరి డీపీవోకు కొందరు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. డీపీవో ఆదేశాల మేరకు డిప్యూటీ ఎంపీడీవో రఘుబాబు క్షేత్రస్థాయి లో సదరు స్థలంలోనే కార్యదర్శి దావీదు సర్పంచి శైలజను బుధవారం విచారణ జరిపారు. భవనం శిథిలమై విష సర్పాలు సంచరిస్తున్నాయని అందుకే కూల్చామని తెలిపారు. అనుమతులు లేకుండా కూల్చడం సరైన పద్ధతి కాదన్నారు. దీనిపై తుది నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి శనివారం అందజేస్తానని ఆయన తెలిపారు.

## హెచ్చరిక బోర్డులేవీ?

నగరంలోని అంజయ్యరోడ్డు నుంచి బైపాస్‌కు చేరుకునే మార్గంలో నిత్యం వందలాది ఆర్టీసీ బస్సులు డిపోకు వెళ్తుంటాయి. అదేవిధంగా ఇరు వైపులా ఈ రోడ్డులో వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ రహదారిలో హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు,

## పగలే వెలుగులు

మద్దిపాడు మండల పరిధిలో వీధి దీపాలు పగలే వెలుగుతున్నాయి. మండలంలో కొలచనకోట, మల్లవరం, గుండ్లాపల్లి, ఘడియాపూడి తదితర గ్రామాల్లో పగలు, రాత్రి తేడా లేకుండా నిరంతరం వీధి దీపాలు వెలుగుతునే ఉన్నాయి. ఫిర్యాదులు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మద్దిపాడు

## గండ్లు తీశారు..మరిచారు

మొంథా తుపాను సమయంలో వరద నీరు బయటకు పోవడానికి ఉప్పుగుండూరు అంబేడ్కర్ నగర్ చివరిలైన్‌లో మూడు చోట్ల గండ్లు తీశారు. ఇప్పటికి నాలుగు నెలల సమయం అయినప్పటికీ అధికారులు వాటిని పూడ్చించలేదు. దీంతో ఆ ప్రాంత ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోతుందని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తీసిన గండ్లు పూడ్చించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు

## నెల్లూరు జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడిగా రవిశంకర్

ఒంగోలు న్యాయ విభాగం, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంటుగా ఒంగోలు బార్ అసోసియేషన్ న్యాయవాది గొల్లకారం రవిశంకర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈయన ప్రస్తుతం ఒంగోలు న్యాయస్థానంలో చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో నిర్వహించిన ఎంపికలో తనకు అన్యాయం జరిగిందని ఈయన రాష్ట్ర హైకోర్టులో కేసు దాఖలు చేశారు. హైకోర్టు తీర్పు ఆయనకు అనుకూలంగా రావటంతో రాష్ట్ర ప్రభుత్వం నియామక ఉత్తర్వులు జారీ చేసింది.

## సచివాలయ ఉద్యోగులపై పని భారం తగ్గించాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సచివాలయ ఉద్యోగులకు పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఒంగోలు నగర సచివాలయ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు విష్ణు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో మరణించిన సచివాలయ ఉద్యోగులకు పరిహారం అందించడంతోపాటు, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల సర్వేల పేరుతో సచివాలయ ఉద్యోగులపై పని భారం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పని దినాల్లో మాత్రమే మా సేవలు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

## కార్గో సేవలు మరింత మెరుగుపర్చండి

ఒంగోలు అంజయ్యరోడ్డు: జిల్లాలో కార్గో సేవలు మరింత మెరుగుపడాలని జిల్లా ప్రజారవాణాధికారి సత్యనారాయణ ఆదేశించారు. శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్‌లోని ఆయన కార్యాలయంలో జిల్లాలోని హమాలీలు, ఏజెంట్స్, డిపో మార్కెటింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కార్గో సేవలు మెరుగుపడాలని, ముఖ్యంగా డోర్ డెలివరీ సేవలు మెరుగుపడాల్సి అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఏటీఎమ్ కమర్షియల్ మెహబూబీ, మార్కెటింగ్ సిబ్బంది, హమాలీలు పాల్గొన్నారు.

## మార్చి నాటికి పక్కా గృహాలు

ఒంగోలు గ్రామీణం: పీఎంఏవై కింద పట్టణ ప్రాంతాల్లో మంజూరైన పక్కా గృహ నిర్మాణ పనులను మార్చి నెలాఖరులోపు పూర్తి చేయాలని జిల్లా గృహనిర్మాణశాఖ అధికారి పి.శ్రీనివాస ప్రసాద్ ఆదేశించారు. స్థానిక కొత్తపట్నం రోడ్డులోని రాజీవ్ గృహకల్ప కాలనీలో పీఎంఏవై కింద మంజూరైన పక్కాగృహ నిర్మాణ పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో 1467 పక్కాగృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు తక్షణమే దశల వారీగా బిల్లులు జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట గృహనిర్మాణశాఖ ఏఈ నాంచారరెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## న్యాయవాది మోహన్‌దాస్ మృతి

ఒంగోలు న్యాయవిభాగం, ఒంగోలు, న్యూస్‌టుడే: ఒంగోలుకు చెందిన ప్రముఖ న్యాయవాది, జిల్లా క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు **నాగిశెట్టి మోహన్‌దాస్ (70)** అనారోగ్యంతో మృతి చెందాడు. హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు వైద్యశాలలో 40రోజుల చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో మృతిచెందారు. న్యాయవాదిగా ఖ్యాతి గడించిన మోహన్‌దాస్ జిల్లాలో క్రికెట్ విస్తరణకు విశేష కృషి చేశారు. 1987లో జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటైన నాటినుంచి రెండు దశాబ్దాల పాటు అధ్యక్షుడిగా, కార్యదర్శిగా కొనసాగారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) ఉపాధ్యక్షుడిగా, న్యాయసలహాదారుగానూ పనిచేశారు. ఆయన మృతి క్రీడాకారులు, క్రీడాభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మోహన్‌దాస్ మృతి పట్ల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నవీన్, కారుసాల నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు సంతాపం ప్రకటించారు.


మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067

ఒంగోలు గ్రామీణం : 8008564455

ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766

కొత్తపట్నం : 8464085451

ఎస్.ఎన్.పాడు: 8008552692


?: నిడమానూరులోని చర్చి సెంటర్‌లో రహదారి వెంబడి మురుగు కాలువల్లో వ్యర్థాలతో నిండిపోయింది. దీంతో మురుగు ముందుకు కదలక దుర్వాసన వస్తోంది. సమస్యను పరిష్కరించాలి. – వెంకట్రావు, గ్రామస్థుడు

✓: పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం.

– తేళ్ల రవికుమార్, ఎంపీడీవో

?: మంగమూరురోడ్డు హైదరాబాద్ పబ్లిక్ స్కూలు ఎదుట బజారు దత్తసాయినగర్‌లో వీధి దీపం పదిరోజులుగా వెలగటంలేదు. సమస్యను పరిష్కరించగలరు. – స్థానికులు

✓:సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం. – ఏసయ్యా, మున్సిపల్ ఇంజినీర్.

?: మంగమూరురోడ్డు కూడలి వద్ద, కలెక్టరేట్ నుంచి శర్మకాలేజీ రోడ్డులోని అంబేద్కర్ భవన్ వద్ద వేగనిరోధకాలు పగిలిపోయి ఇనుప చీలలు బయటపడ్డాయి. వాహనాల టైర్లు దెబ్బతింటున్నాయి. – స్థానికులు

✓: త్వరలో ఈ సమస్య పరిష్కరిస్తాం.

– ఏసయ్యా, మున్సిపల్ ఇంజినీర్.

- న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు, ఒంగోలు నగరం

ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో విద్యార్థిని జాహ్నవి

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

చీమకుర్తి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుల తోపాటు ఆట పాటల్లోను రాణించాలని చీమకుర్తి మండల విద్యాశాఖాధికారులు డి.వి.నరసింహారావు, కె.శివాజిలు కోరారు. మండలంలోని పల్లామల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో వారు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు జీఎస్.ఆర్.సాయి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వారు మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, కోలాట ప్రదర్శన అలరించాయి. కార్యక్రమంలో హరినారాయణ, వెంకటేశ్వరరావు, సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మద్దిపాడు పోలీసుస్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నపత్రాలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రశ్నపత్రాలు శుక్రవారం మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. మద్దిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల, కరవది ప్లస్ టూ, ఒకేషనల్ విద్యార్థులకు 23వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం 181, ద్వితీయ సంవత్సరం 140 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ ప్రమీలా రాణి డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ వర్మల ఆధ్వర్యంలో సిబ్బంది ప్రశ్నపత్రాలను పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది నిఖిల్, రవి ,సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భావ వ్యక్తీకరణకు భాషే ముఖ్యం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు మండలం కరవది జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం పద్యపఠనంపై పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నరసం జిల్లా అధ్యక్షురాలు పి.కృష్ణవేణి మాట్లాడుతూ.. మన ఆలోచనలు, భావాలకు మొదటి వేదిక మాతృభాషేనన్నారు. వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాదిగా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు మూలాధారం భాషే అని పేర్కొన్నారు. తెలుగు భాషాభివృద్ధికి నరసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నరసం ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి కుమార్ పాల్గొన్నారు.

## స్తంభాల సమస్యకు మోక్షం

ఈనాడు కథనానికి స్పందన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు మండలం యరజర్ల గ్రామ సమీపంలోని పొలాల్లో విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయాయి. తద్వారా తీగలు సైతం కిందకు వేలాడుతున్నాయి. ఈ సమస్యపై 'ఒరిగిన స్తంభం...ప్రమాదానికి ప్రతిబింబం' శీర్షికన ఈనాడులో ఈ నెల 17న వార్త ప్రచురితమైంది. అందుకు స్పందించిన విద్యుత్తుశాఖ అధికారులు గత రెండు రోజులుగా స్తంభాలను పైకి లేపి తీగలను సరిచేశారు.

## తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: గ్రామాల్లో తాగు నీటి సమస్యలు లేకుండా ముందస్తుగా సచివాలయ సిబ్బంది చూసుకోవాలని ఎంపీడీవో సురేష్‌బాబు సూచించారు. శుక్రవారం మండలంలోని గురవారెడ్డిపాలెంలో యు.ఎఫ్.ఎస్ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న వేసవిని దృష్టిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. నూరుశాతం సర్వేను పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజంలో అందరికీ సమాన హక్కులు

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం ప్రకారం సమాజంలో పౌరులందరూ సమానమేనని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ సూచించారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక నెల్లూరు బస్టాండ్‌లోని డీఆర్ఆర్ఎం ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాలు కల్పించే ఉచిత విద్య, వసతి గృహాలు సదుపాయం; భోజన వసతులను వినియోగించుకోవాలన్నారు. సమాజంలో అన్ని వర్గాల విద్యార్థులు చదువును కొనసాగించాలని పేర్కొన్నారు. 14 సంవత్సరాలలోపు బాల, బాలికలు నిర్బంధంగానైనా చదువుకోవాలని సూచించారు. న్యాయ సలహాదారులు రత్నప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు లింగ భేదంతో సంబంధం లేకుండా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలన్నారు. సదస్సులో ఎంఈవో సరస్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరావు పాల్గొన్నారు.

## కంకర మిల్లులకు నోటీసులు

చీమకుర్తి మండలం యల్లయ్య నగర్ ప్రాంతంలో కంకర మిల్లులు

ఒంగోలు, న్యూస్‌టుడే: వాతారణ కాలుష్య నియంత్రణ దిశగా తగిన చర్యలు చేపట్టడం లేదంటూ చీమకుర్తి మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న కంకర మిల్లులకు కాలుష్య నియంత్రణ మండలి బోర్డు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. మండలంలోని రామతీర్థం సమీపం నుంచి యల్లయ్య పెట్రోలు బంకుల వరకు ఒంగోలు కర్నూలు రహదారికి ఇరువైపులా పలు కంకర మిల్లులు ఉన్నాయి. మిల్లుల్లో కంకర ఆడించే సమయంలో పెద్ద ఎత్తున దుమ్ముధూళి లేస్తూ వాతావరణ కాలుష్యం ఏర్పడుతోంది. భారీగాచెట్లు నాటి పచ్చదనం పెంచడం, కన్వేయర్ బెల్లులు, ట్యాంకులపై డోమ్‌లు ఏర్పాటు చేయడం, దుమ్ము లేవకుండా తుంపర పరికరాలు ఏర్పాటు చేసి నిరంతరం నీరు చల్లుతూ ఉండటం లాంటి చర్యలు చేపట్టాలని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నోటీసులకు తగిన రీతిలో స్పందని రాని కారణంగా కొన్ని మిల్లులకు షోకాజ్‌నోటీసులు జారీ చేశారు.

## కోర్టు ఉత్తర్వు ప్రకారం నియామకాలు చేయాలి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: కోర్టు ఉత్తర్వులను అమలు చేయకుండా కంప్యూటర్ ఆధారిత పరీక్ష ద్వారా టీచర్ పోస్టుల నియామకాలు జరపాలని చూడటం సరికాదని ఎయిడెడ్ యాజమాన్యాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏబీఎం హైస్కూలు, చీరాల ఎంఎస్ హైస్కూలు, ముప్పవరం, కనిగిరి ఎయిడెడ్ పాఠశాల యాజమాన్య ప్రతినిధులు డీఈవో నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రకటన విడుదల చేశాయి. కోర్టు ఉత్తర్వుల ప్రకారమే పరీక్ష జరిపి నియామకాలు చేపట్టాలని కోరారు. సీటీటీ పరీక్ష ద్వారా చేపట్టే నియామకాలకు యాజమాన్యాలు బాధ్యత వహించవని ఆయా ఎయిడెడ్ స్కూలు ప్రతినిధులు పేర్కొన్నారు.

## అనుసంధాన రహదారులకేదీ మోక్షం?

### వాహనాల రాకపోకలకు తప్పని అవస్థలు

–న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

అధ్వానంగా మంగమూరు- సర్వేరెడ్డిపాలెం రహదారి

ఒంగోలు మండలంలోని పలు గ్రామాల మధ్య అనుసంధాన రహదారులు అధ్వానంగా మారాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో కనీస మరమ్మతులు, నిర్వహణ లేకపోవడంతో రాకపోకలతో రద్దీగా ఉండే రహదారులపై సైతం పెద్ద గుంతలు పడ్డాయి. చిన్నపాటి వర్షం కురిసినా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పైగా ఆ రహదారులన్నీ ప్రధానంగా వ్యవసాయ భూములకు వెళ్లేవే. దుక్కి దున్నకం మొదలు...పంట ఉత్పత్తులను ఇళ్లకు చేర్చే వరకు ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి కష్టతరంగా మారింది. కూటమి ప్రభుత్వంలోనైనా పొలాలకు అనుసంధానమైన రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### నిత్యం ఇక్కట్లు..

ఒంగోలు మండలంలోని యరజర్ల-సర్వేరెడ్డిపాలెం, చెరువుకొమ్ముపాలెం-యరజర్ల, గుండాయపాలెం-పాతపాడు, దశరాజుపల్లె-కరవది, దశరాజుపల్లె- వలేటివారిపాలెం, దేవరంపాడు దళితవాడ-పాతపాడు, సర్వేరెడ్డిపాలెం-మంగమూరు గ్రామాలకు వెళ్లే అనుసంధాన రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఏళ్ల తరబడి ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం వీటి మరమ్మతులు పట్టించుకున్న దాఖలాల్లేవు. గ్రామాల మధ్య అనుసంధాన రహదారులకిరువైపులా చిల్ల చెట్లు పెరిగిపోవడంతో వాహనాల రాకపోకలకు అవస్థలు తప్పడంలేదు. రహదారులు రాకపోకలకు వీలుగా లేకపోవడంతో 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న పక్క గ్రామానికి వెళ్లాలన్నా చుట్టూ తిరిగి మరో గ్రామం మీదుగా వెళ్లాల్సి వస్తోంది. దీంతో అదనంగా మరో పది కిలోమీటర్ల దూరం పెరగడంతో పాటు సమయం వృథా అవుతోంది. మరోపక్క పెట్రో ధరలతో వాహనదారులకు ఆర్థిక భారంగా మారింది. అదే మార్గంలో పొలాలకు వెళ్లే రైతులు కూడా తమ ట్రాక్టర్లు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద ఒంగోలు మండల పరిధిలోని గ్రామాల్లో అనుసంధాన రహదారుల నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో రూ.6 కోట్లు మంజూరయ్యాయి. బిల్లుల భయం కారణంగా పనులు చేపట్టేందుకు గుత్తేదారులు ఎవరూ ముందుకు రాలేదు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అనుసంధాన నిధులు కేటాయించాలని గ్రామీణ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.


పత్రికా ప్రకటన

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE:: ONGOLE

S.A.OP.No.3/2026

Between:

Piduguralla Krishna .... Petitioner

Vs

R-1) Employees Provident Fund Origination, Ongole

R-2) The Regional Manager, Guntur ..... Respondents

జనరల్ నోటీస్

ఇందుమూలముగా యావత్ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా పిడుగురాళ్ళ పద్మావతి, తండ్రి నరసింహం అనే ఆమెకు వివాహం కాబడి వుండలేదు. ఆవిడ తేది. 16-12-24 చనిపోయివున్నారు. ఆమె యొక్క తల్లితండ్రులు పి. నరసింహం గారు తేది. 06-01-17, తల్లి వెంకాయమ్మ 06-12-2019న చనిపోయినారు. పి. పద్మావతి గారు Central Commando Securities లో Messenger గా పనిచేస్తూ చనిపోయినది. ఆమెకు సంబంధించిన ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్స్ నెం. 004983000000181, నెం.17716040000010291, నెం. 00579050000010731 మరియు నెం. 00581120000011285ల్లలో గల డబ్బులకు ఆమె సోదరుడు అయిన (1) పిడుగురాళ్ళ క్రిష్ణ తండ్రి నరసింహ, యం. నిడమానూరు గ్రామము, టంగుటూరు మండలం, సోదరీలు (2) కందుల శ్రీదేవి, భర్త ఆదినారాయణ, ఒంగోలు, (3) గొల్లపూడి శేషమ్మ, భర్త వెంకటేశ్వర్లు, యం. నిడమానూరు గ్రామము, టంగుటూరు మండలం, అనువారు చనిపోయిన పి.పద్మావతి గారి తాలుకా డబ్బులు తీసుకునేందుకు వారే వారసులముగా సర్టిఫికేటు మంజూరు చేయవలసినదిగా కోరుతూ పైన తెలపబడిన S.A.OP.No.3/2026 దాఖలు చేసినారు.

కావున పై విషయము ఎవరికి అయినా అభ్యంతరములు వున్న యెడల తేది. 10-03-2026న పై న్యాయస్థానమునకు హాజరైగానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ, లేదా గుర్తింపు పొందిన ఏజెంటు ద్వారా గానీ అభ్యంతరములు దాఖలు పరచుకోవలెను అని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఆదేశముల మేరకు ఈ ప్రకటన జారీ చేయబడినది)

ఇట్లు/- బి.ఆర్.శశాంక్, కరేటి శ్రీనివాసులు, కె.సుకన్య, యన్.అశోక్

ఒంగోలు, తేది. 13-02-2026 అడ్వకేట్స్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.


(c) eenadu

యంత్రాలతో ఇష్టానుసారం గ్రావెల్ అక్రమ తవ్వకాలు

# దోచేది దొరలే.. దాచింది గనులే

**ఈనాడు, నెల్లూరు:** అధికారుల అలసత్వం మట్టి మాఫియాకు వరంగా మారింది. కోట మండలం రాఘవాపురం దగ్గర అనుమతులు పొందామంటూ మట్టి తవ్వి రోడ్లు, లేఅవుట్లు, ఇతర వాణిజ్య అవసరాలకు తరలిస్తుండటం.. పత్రాలు చూపమంటే ఎదురుదాడికి చేస్తుండటం వివాదాస్పదమవుతోంది. ఈ దందాపై రెవెన్యూ అధికారులను ప్రశ్నిస్తే తమకు తెలియదంటున్నారు. భూగర్భ గనులశాఖను సమాచారం అడిగామని.. వారి నుంచి సమాధానం వచ్చిన తర్వాత చర్యలకు ఉపక్రమిస్తామంటున్నారు. ఇక మైనింగ్ అధికారులు.. గూడూరు పరిధిలో ఎక్కడా తవ్వకాలకు అనుమతి ఇవ్వలేదని చెబుతూనే.. కొందరు ఇంజినీర్లకు మాత్రం వారి అవసరాలకు స్థానికంగా అందుబాటులో తవ్వకాలు చేసుకోవచ్చని పర్మిట్లు ఇచ్చామంటున్నారు. అసలు ఎక్కడిచ్చారు? ఎంత మేరకు ఇచ్చారు? తవ్వకాలు చేస్తున్న చోట నిబంధనలు పాటిస్తున్నారా? ఇప్పటి వరకు ఎంత తవ్వారనే వివరాలు మాత్రం ఎవరి వద్దా లేకపోవడం గమనార్హం. రాఘవాపురం సమీపంలో కొందరు రైతుల దగ్గర ఎకరా రూ. అయిదు లక్షలకు కొనుగోలు చేసి. . తవ్వకాలు చేయడంతో లోతైన అగాథాలు దర్శనమిస్తున్నాయి. పరిమితికి మించిన లోతుల్లో తవ్వకాలు చేస్తుండగా.. భూగర్భం నుంచి నీరు ఉబికి వస్తోంది. అయినా తగ్గకుండా మోటార్ల సాయంతో నీటిని తోడి మరీ మట్టిని కొల్లగొడుతున్నారు. పొరపాటున ఆ గుంతల్లో ఎవరైనా పడితే కచ్చితంగా ప్రాణాలు పోతాయని, గ్రావెల్ తవ్వకాల కారణంగా.. నిత్యం వందల సంఖ్యలో టిప్పర్లు గ్రామాలు, పొలాల మీదుగా తిరుగుతుండటంతో.. ఆ శబ్దాలకు రాత్రింబవళ్లు కునుకు కరవు అవుతోందని గ్రామస్థులు చెబుతున్నారు. రహదారులు రూపు కోల్పోగా.. దట్టమైన దుమ్ము, ధూళితో ప్రశాంతంగా ఊపిరి కూడా పీల్చలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. మామిడి, ఇతర పంటలను కాపాడుకునేందుకు పట్టలను అడ్డుగా పెట్టుకోవడం అక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది.

● దీనిపై భూగర్భ గనులశాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ... గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వలేదన్నారు. కొందరు ప్రైవేటు గుత్తేదారు సంస్థకు డబ్బు కట్టి తవ్వకుంటున్నారని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణానికి ఉచితంగా తీసుకువెళ్లవచ్చని చెబుతున్నా.. ఎక్కడ తవ్వాలి? ఎంత మేర తవ్వాలి? మైనింగ్ పర్యవేక్షణలో చేస్తున్నారా? అనే ప్రశ్నలకు సమాధానం లేదు.

## కాసులిచ్చుకో.. తవ్వుకో..

**గ**నుల నుంచి సీనరేజీ వసూళ్ల కోసం ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన గుత్తేదారు సంస్థ ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు. వాస్తవానికి ప్రభుత్వ అనుమతి తీసుకుని తవ్వకాలు చేస్తున్న ఖనిజానికి సీనరేజీ వసూలు చేయాలి. కానీ, జిల్లాలో వీరే అక్రమ తవ్వకాలను ప్రోత్సహిస్తున్నారు. గ్రావెల్, మట్టి తవ్వకాల ప్రాంతంలో చెక్‌పోస్టు పెట్టి.. వసూళ్లకు తెరదీశారు. ఎక్కడైనా.. ఎంతైనా తవ్వుకో.. మాకు డబ్బు చెల్లించి తీసుకువెళ్లు అనే ధోరణి అక్రమార్కులకు వరంలా మారింది.

## అబ్బురం.. నృత్యాభినయం

**మ**హాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నెల్లూరు మూలస్థానేశ్వరుడి ఆలయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భళా అనిపించాయి. ఓ వైపు ఆధ్యాత్మిక కార్యక్రమాలు.. మరోవైపు కళా ప్రదర్శనలు భక్తులను తన్మయత్వాన్ని కలిగించాయి.

– ఈనాడు, నెల్లూరు

# తీగలాగితే.. బెట్టింగ్ భూతం వెలుగులోకి

**ఇద్దరు నిందితుల అరెస్టు.. పరారీలో మరో ఇద్దరు**

**నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే:** ఆన్‌లైన్‌లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేసిన కేసును పోలీసులు దర్యాప్తు చేస్తుండగా.. క్రికెట్ బెట్టింగ్ వ్యవహారం వెలుగు చూసింది. ఆ వివరాలను ఎస్పీ అజిత వేజెండ్ల శుక్రవారం సాయంత్రం స్థానిక ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో వెల్లడించారు.

నగదు, కత్తులు పరిశీలిస్తున్న ఎస్పీ, అదనపు ఎస్పీ

### పెట్టుబడుల పేరుతో...

నెల్లూరు ఎన్టీఆర్ నగర్‌కు చెందిన ఓ వ్యాపారికి.. బుచ్చిరెడ్డిపాళెం రామకృష్ణానగర్‌కు చెందిన కె.వేణుగోపాల్‌తో పరిచయమైంది. ఆయన ఆన్‌లైన్ యాప్‌లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి.. ఓ ఫోన్ నంబరు ఇచ్చారు. ఆ మాటలు నమ్మిన వ్యాపారి పలు దఫాలుగా సదరు నంబరుకు రూ.53 లక్షలు డిపాజిట్ చేశారు. ఎలాంటి ఆదాయం రాకపోవడంతో వేణుగోపాల్‌ను సంప్రదించగా. . కాలయాపన చేయడంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డాడు. మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మోసం చేశాడనే ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన బాలాజీనగర్ ఇన్‌స్పెక్టర్ కె.సాంబశివరావు.. సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వెల్లడవుతున్న అంశాలతో.. సాంకేతికత ఆధారంగా దర్యాప్తు చేట్టారు.

### నలుగురు కలిసి..

గురువారం రాత్రి ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం బుచ్చిరెడ్డిపాళెంలోని వేణుగోపాల్‌కు చెందిన గదిపై దాడి చేయగా.. క్రికెట్ బెట్టింగ్ విషయం వెలుగు చూసింది. వేణుతో పాటు అక్కడే ఉన్న బి.వెంకటరమణను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో బెట్టింగ్ ఎలా చేస్తున్నదీ వెల్లడైంది. ప్రధాన నిందితుడు.. అదే ప్రాంతానికి చెందిన మరో ఇద్దరు కలిసి రాధే ఎక్ఛేంజ్ యాప్(ఆర్777) ద్వారా వ్యవహారం నడుపుతున్నట్లు.. వెంకటరమణ బెట్టింగ్ తాలుకు నగదును నిర్వహిస్తున్నట్లు తేలింది. వ్యాపారికి చెందిన నగదును సైతం అందులోనే పెట్టినట్లు తెలిసింది. వేణుగోపాల్, వెంకటరమణలను అరెస్టు చేసిన పోలీసులు.. వారి నుంచి రూ.34,65,800 నగదు, ల్యాప్‌టాప్, టీవీ, 13 సెల్‌ఫోన్లు, రెండు కత్తులు స్వాధీనం చేసుకున్నారు. వారి బ్యాంకు ఖాతాల్లోని రూ.1,64,74,600.60 నగదును సీజ్ చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని.. త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్పీ వెల్లడించారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య, నగర ఏఎస్పీ దీక్ష, బాలాజీనగర ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

# సెనగ మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 5,875

**నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే:** జిల్లాలో 2025-26 రబీలో సాగు చేసిన సెనగ పంటను కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టారు. మార్కెట్ ధర కనీస మద్దతు కంటే తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మార్క్‌ఫెడ్/ఎన్‌సీసీఎఫ్ ద్వారా రైతుల నుంచి సేకరిస్తారు. అయిదు రోజుల్లో డబ్బు బ్యాంకు ఖాతాకు జమ చేస్తారు.

**8,473 ఎకరాల్లో...** జిల్లాలో 8,473 ఎకరాల్లో సెనగ సాగు చేశారు. నాణ్యత కలిగిన పంటకు క్వింటాల్‌కు రూ.5,875 కనీస మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించింది. రైతులు ముందుగా ఈ-పంట నమోదు ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇందుకు ఈ నెల 20 నుంచి మార్చి 2 వరకు అవకాశం ఉంది.

**గరిష్ఠంగా 40 క్వింటాళ్లు..** ప్రతి రైతు నుంచి రోజుకు గరిష్ఠంగా 40 క్వింటాళ్లు తీసుకుంటారు. తేమశాతం 14 శాతంలోపు ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. విక్రయంలో ఇబ్బందులు ఎదురైతే.. 8978381839, 8985084988, 6309009805 నంబర్లను సంప్రదించాలని జేసీ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలుగు భాషకు.. వెలుగుల మేనా

**రాయలు కొనియాడగా.. బ్రౌన్ ముచ్చటపడగా.. గురజాడ అడుగులు నేర్పగా.. గిడుగువారు వెలుగులు దిద్దిన భాష.. నా మాతృభాష. బిడ్డ తొలి పలుకుల తియ్యందనాలు నా తెలుగు భాష. ప్రపంచీకరణ.. పాశ్చాత్య పోకడల దారిలో వన్నె కోల్పోతోందన్న ఆందోళన ఓ వైపు ఉన్నా.. మన జాతికి.. సంస్కృతికి.. అదే జీవగర్ర అని వెలుగెత్తి చాటుతున్నారు కొందరు భాషా ప్రియులు. ఆ మాధుర్యాన్ని వారసత్వంగా భావితరాలకు అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా 'న్యూస్‌టుడే' కథనం.**

– న్యూస్‌టుడే గూడూరు పట్టణం, కోట, చేజర్ల, నెల్లూరు(విద్య)

## అక్షర చిత్రం.. ఆనంద పాఠం

అక్షరాలతో చిత్రాలు



**గూ**డూరు మండలం విందూరు జడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు కొండూరు వెంకటేశ్వర్లురాజు. రెండు దశాబ్దాలుగా విద్యార్థులకు పాఠాలు బోధించడంతో పాటు కవితలు, రచనలు, వ్యాసాలు, పద్యాలు, కథలు రాస్తున్నారు. తద్వారా అమ్మభాష ప్రాధాన్యాన్ని ప్రజల్లోకి తీసుకువెళుతున్నారు. కవి సమ్మేళనాల్లో విస్తృతంగా పాల్గొని ప్రశంసలు, పురస్కారాలు పొందారు. 2,500 తెలుగు చలనచిత్ర పాటలు సేకరించి.. ఓరియంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించారు. మాతృభాషాభివృద్ధికి చేస్తున్న సేవలకు గాను పలు సంస్థల నుంచి 200కుపైగా పురస్కారాలు, రెండు వేలకుపైగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## ఆంగ్లం చదివి అమ్మ భాషకు పరిమళాలు



ప్రకాశం రచించిన హితోక్తులు పుస్తకం



**ఆం**గ్ల ఆచార్యులైనా.. అమ్మ భాషపై మక్కువతో తెలుగు సాహిత్య పరిమళాలు విరబూయిస్తున్నారు కలువాయి మండలం తెలుగురాయపురానికి చెందిన వెన్నెలకంటి ప్రకాశం. ఆంగ్లం, తెలుగు వ్యాకరణంపై 29 ఏళ్ల వయసులోనే పుస్తక రచన చేసిన ఈ ఆచార్యుడు.. తెలుగులో భాష- సాహిత్యం, వెన్నెలకంటి వ్యాకరణం, రామాయణం, కృష్ణాయణం, గీతాగానం, హితోక్తులు వంటి రచనలు చేశారు. హితోక్తులు పుస్తకాన్ని రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావుకు అంకితమిచ్చారు. ఆంగ్లంలోని అంశాలను తెలుగులోకి.. తెలుగు మాధుర్యాన్ని ఆంగ్లంలోకి తర్జుమా చేస్తూ.. పలు ప్రచురణలు వెలువరించారు. 2007లో ఉద్యోగ విరమణ చేసినా.. భాషపై మమకారంతో పరిశోధనలు సాగిస్తున్నారు. ఆరేళ్ల కిందట గిడుగు రామ్మూర్తి పురస్కారం అందుకున్నారు.

## రేపటి తరానికి కరదీపిక

**నె**ల్లూరు వెంగళరావు నగర్ మున్సిపల్ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు నరేంద్ర బాబు. తెలుగులో పీహెచ్‌డీ కూడా చేసిన ఈయన.. ఒకటో తరగతి నుంచి పీజీ వరకు విద్యార్థులకు ఉపయోగపడేలా పలు పుస్తకాలు వెలువరించారు. సూక్తులు, ఛందస్సు, తెలుగు సాహిత్య కరదీపిక తదితరాలతో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను తీసుకొచ్చారు. జి.నరసయ్య మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టును స్థాపించి.. తెలుగు భాష, సాహిత్య, సాంస్కృతిక రంగాలకు సేవలందిస్తున్నారు. ఇందుకుగాను రెండు సార్లు ఉగాది పురస్కారాలు అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ కవి పురస్కారం, గుర్రం జాషువా అవార్డు, జిల్లా, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు దక్కాయి.

## భావి తరాలకు చాటుతూ...

**కోట** మండలం విద్యానగర్‌కు చెందిన ఉపాధ్యాయులు సుందరరామయ్య, సునీల్, మహ్మద్ రజ్వీ, గోపాలయ్య, మరికొందరు సంఘ సేవకులు మాతృభాష పరిరక్షణకు కంకణం కట్టుకున్నారు. 2010లో తెలుగుభాష పరిరక్షణ సమితిని ఏర్పాటు చేసి.. పదేళ్లుగా కవులకు ప్రోత్సాహకంగా.. రాష్ట్ర స్థాయిలో కవితల పోటీలు నిర్వహించి.. బహుమతులు అందజేస్తున్నారు. 2012లో తిక్కన, బమ్మెర పోతన విగ్రహాలను స్థానికంగా ఏర్పాటు చేసి.. తెలుగు కవుల చరిత్రను భావితరాలకు చాటి చెబుతున్నారు. అమ్మభాష విశిష్టతపై కవిసమ్మేళనాలు, విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తూ.. ప్రోత్సహిస్తున్నారు.

విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన తిక్కన, పోతన విగ్రహాలు

చతుర్థ వర్ధంతి ఘన నివాళి

జననం 02.11.1971
మరణం 21-02-2022
శ్రీ మేకపాటి గౌతమ్‌రెడ్డి గారు
దివంగత మంత్రివర్యులు
ప్రతి ఒక్కరినీ ప్రేమగా పలకరించి... పెద్దలను ఎంతగానో గౌరవించి...
ప్రజా సమస్యలను పరిష్కరించి... మంచితనం మూర్తీభవించి...
మానవత్వం మేళవించి... అందరి మన్ననలను పొంది...
అందరి వాడైన మనసున్న మారాజు, మా ముద్దుల మేనల్లుడు
శ్రీ మేకపాటి గౌతమ్‌రెడ్డి గారికి ఘన నివాళులు
పాపకన్ను కుటుంబ సభ్యులు

చతుర్థ వర్ధంతి ఘన నివాళి

జననం 02.11.1971
మరణం 21-02-2022
శ్రీ మేకపాటి గౌతమ్‌రెడ్డి గారు
దివంగత మంత్రివర్యులు
మమతానురాగాలకు ప్రతీకగా అందరికీ తాను ఆదరాభిమానాలను,
ఆప్యాయతలను పంచి పేద ప్రజల కోసం పరితపించి వారి ఉన్నతికై కృషిచేసిన
శ్రీ మేకపాటి గౌతమ్‌రెడ్డి గారు భౌతికంగా మాకు దూరమై నేటికి
నాలుగు సంవత్సరాలు గడిచినమూ మీ జ్ఞాపకాలు మా మదిలో మెదులుతూనే
ఉన్నాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో... అంజలి ఘటిస్తూ..
మేకపాటి కుటుంబ సభ్యులు

## పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గమండ్లా, గవండ్లా/ఈడీగా కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గమండ్లా, గవండ్లా/ఈడీగా కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', గమండ్లా, గవండ్లా/ ఈడీగా కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఫిబ్రవరి 21, శనివారం) రేపు (ఫిబ్రవరి 22, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు


## ఎస్సీ, ఎస్టీలకు ఉచిత ఆధార్ సేవలు

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టరేట్ ఆవరణలోని ఆధార్ నమోదు కేంద్రంలో ఎస్సీ, ఎస్టీలకు ఆధార్ సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు సెంటర్ ఆపరేటర్ షేక్ సల్మాన్ తెలిపారు. శుక్రవారం పలువురికి ఆధార్ కార్డులను అందించారు. ఎస్సీ, ఎస్టీలు వచ్చి సేవలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్.మహేష్ పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

**అందం.. ఆకట్టుకునేలా**

సుందరీకరణలో భాగంగా నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ ఫ్లైఓవర్ కింద ఆకర్షణీయమైన మొక్కలు పెంచుతున్నారు. గతంలో వీటికి ట్యాంకర్లతో నీరు పట్టేవారు. ప్రస్తుతం స్ప్రింక్లర్లు ఏర్పాటు చేసి నీరు పడుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (ఆర్టీసీ)

**చర్యలు తీసుకుంటే.. ఉపయోగంలోకి..**

నెల్లూరు నగరం పొదలకూరురోడ్డులోని ఇందిరా సమ్మర్ స్టోరేజ్ పథకం ట్రీట్మెంట్ ప్లాంట్‌లో పని చేసే ఉద్యోగుల కోసం నిర్మించిన క్వార్టర్స్ చుట్టూ ఏపుగా గడ్డి పెరిగింది. ఇందులో నుంచి విష సర్పాలు, క్రిమికీటకాలు క్వార్టర్స్‌లోకి ప్రవేశిస్తుండటంతో ఖాళీ చేశారు. ప్రస్తుతం వృథాగా పడి ఉన్నాయి. అధికారులు చర్యలు తీసుకుంటే వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది. –ఈనాడు, నెల్లూరు

# తడబడే వయసు.. గాయమైన మనసు

రీల్స్ చూస్తూ జీవితాలు వృథా

న్యూస్‌టుడే, నెల్లూరు (వేదాయపాలెం)

● నగరానికి చెందిన బీకాం చదివే విద్యార్థిని ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తూ వాటిని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసేది. ఈ నేపథ్యంలో ఓ పాఠశాలకు చెందిన విద్యార్థితో పరిచయమైంది. అది కాస్తా ప్రేమగా మారి వివాదానికి దారి తీసింది.

● నగరంలో ఓ వీధికి చెందిన తొమ్మిదో తరగతి చదివే బాలిక ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తూ ఉండగా, అదే ప్రాంతంలో పానీపూరి విక్రయించే యువకుడు లైక్ కొట్టాడు. తన రీల్‌నే లైక్ కొట్టాడని బాలిక అతడితో వెళ్లిపోయి పెళ్లి చేసుకుంది.

● ఎక్కువ మంది విద్యార్థులు గంటల తరబడి చరవాణులకు అతుక్కుపోతున్నారు. ముఖ్యంగా అదే పనిగా రోజంతా రీల్స్ చూస్తూ జీవితాలు వృథా చేసుకుంటున్నారు. తల్లిదండ్రులు అప్రమత్తం కాకుంటే ముప్పు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రస్తుతం ఎక్కువమంది విద్యార్థులు చరవాణులు వినియోగిస్తున్నారు. చదువుకు సంబంధించిన వరకే కాకుండా రీల్స్ మాయలో పడి గంటల తరబడి లీనమైపోతున్నారు. నెలలో నమోదవుతున్న వివిధ రకాల కేసుల్లో 10 నుంచి 15 వరకు చరవాణులకు సంబంధించినవే ఉంటున్నాయని, అందులోనూ విద్యార్థులే తమ వద్దకు వస్తున్నారని పోలీసు అధికారులు పేర్కొంటున్నారు. తమ బాలిక కనిపించడం లేదంటూ తల్లిదండ్రులు ఫిర్యాదులు చేస్తున్నారు. తీరా దర్యాప్తు చేస్తే ప్రేమ వ్యవహారంతోనేనని వెలుగులోకి వస్తున్నాయి.

### నిత్యం దృష్టి సారించాలి

సురేష్‌బాబు, మనోవికాస నిపుణుడు

తమ పిల్లలు ఏం చేస్తున్నారు? ఎవరితో మాట్లాడుతున్నారు? ఎలా ఉంటున్నారు? తదితరాలపై నిత్యం దృష్టి సారించాలి. ఎక్కువ సేపు ఫోనులో ఉండకుండా చూడాలి. ఫోనులో గేమ్స్, రీల్స్, సోషల్ మీడియాలో సమయం గడపకుండా పనులు చెబుతుండాలి.

### ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి..

కోటేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్

సామాజిక మాధ్యమాల వేధింపులపైనే ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి. తల్లిదండ్రులు దృష్టి సారించాలి. తమ పిల్లలు ఎప్పుడేమి చేస్తున్నారనేది గుర్తించాలి. చరవాణులను అవసరం మేరకే వాడేలా చూడాలి. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంచాలి.

## పోలీస్ సిబ్బంది సంక్షేమమే ధ్యేయం

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: పోలీస్ సిబ్బంది సంక్షేమమే ధ్యేయమని ఎస్పీ అజిత వేజెండ్ల పేర్కొన్నారు. శుక్రవారం ఎస్పీ సంపర్క్ పేరుతో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించి.. సిబ్బంది నుంచి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న పది మంది సిబ్బంది ఫోన్ ద్వారా ఎస్పీతో మాట్లాడారు. సర్వీసుకు సంబంధించి, ఇంక్రిమెంట్లు, సస్పెన్షన్లు, బదిలీలు, సెలవులు, కుటుంబ ఆరోగ్య సమస్యలను వివరించారు. వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎస్పీ సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య, సిబ్బంది పాల్గొన్నారు.

**రథోత్సవం.. భక్తజనసంద్రం**

బుచ్చి రామకృష్ణానగర్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి రథోత్సవం అత్యంత వేడుకగా శుక్రవారం జరిగింది. భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. గోవింద నామస్మరణతో ఆప్రాంతం మార్మోగింది. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. – న్యూస్‌టుడే, బుచ్చి

## జిల్లా రిజిస్ట్రార్‌గా రవి జోసఫ్ బాధ్యతల స్వీకరణ

నెల్లూరు(మార్కెట్ సెంటర్): జిల్లా రిజిస్ట్రార్‌గా నియమితులైన రవి జోసఫ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీల్లో భాగంగా అల్లూరు సబ్ రిజిస్ట్రార్‌గా ఉన్న ఈయన్ని ఉద్యోగోన్నతిపై జిల్లా రిజిస్ట్రార్‌గా నియమించారు. ఆయనకు ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ బాలాంజనేయులుతోపాటు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

# నేదురుమల్లి సేవలు చిరస్మరణీయం

**విద్యానగర్‌లో మెగా రక్తదాన శిబిరం**

కోట, నెల్లూరు (ఆర్టీసీ), న్యూస్‌టుడే: మాజీ సీఎం నేదురుమల్లి జనార్దనరెడ్డి సేవలు చిరస్మరణీయమని నేదురుమల్లి ఫౌండేషన్ ఛైర్మన్ రాంకుమార్‌రెడ్డి అన్నారు. కోట మండలం విద్యానగర్‌లోని నేదురుమల్లి సుబ్బరామిరెడ్డి కళాశాలలో శుక్రవారం ఆయన వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్బీకేఆర్ ఇన్‌స్టిట్యూట్ ఇంజినీరింగ్ కళాశాల, ఎన్బీకేఆర్ సైన్సు అండ్ ఆర్ట్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులతో పాటు అభిమానులు, అధ్యాపకులు 682 మంది రక్తదానం చేశారు. నెల్లూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో నేదురుమల్లి గౌతమ్‌కుమార్‌రెడ్డి, హిమకుమార్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, కోఆర్డినేటర్ రాజేష్, మేనేజర్ రామకృష్ణారెడ్డి, విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



జనార్దనరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కుమారుడు రాంకుమార్‌రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు

## ప్రాణం తీసిన ఫేస్‌బుక్ పరిచయం

పత్తికొండ (గ్రామీణం), న్యూస్‌టుడే: ఫేస్‌బుక్ పరిచయాన్ని అడ్డుపెట్టుకొని పరాయి మహిళ వ్యామోహంలో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన కర్నూలు జిల్లా పత్తికొండ మండలం చిన్నహుల్తి సమీపంలో గురువారం అర్ధరాత్రి జరిగింది. పత్తికొండ సీఐ జయన్న వివరాల మేరకు.. నెల్లూరు జిల్లాకు చెందిన కందుకూరి అశోక్ (26) పత్తికొండలోని ఓ దంపతులకు కొన్ని రోజుల కిందట ఫేస్‌బుక్‌లో పరిచయమయ్యాడు. హోటల్ మేనేజ్‌మెంట్ చేశానని, చెన్నైలో రెస్టారెంట్ ఉందని చెప్పాడు. కర్నూలులో హోటల్ పెట్టేందుకు భాగస్వాములు కావాలని నమ్మించాడు. పది రోజుల కిందట పత్తికొండకు వచ్చిన ఆ యువకుడు దంపతుల సహకారంతో అక్కడ ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నాడు. ఆంజనేయస్వామి మాల ధరించాడు. ఆయనకు భోజన వసతి సైతం దంపతులే సమకూర్చేవారు. ఆమెపైనే కన్నేసిన ఆ యువకుడు తనతో రావాలని కోరగా, భర్తను వదిలి రానని సదరు మహిళ తేల్చిచెప్పారు. మనస్తాపంతో తాను చనిపోతున్నట్లు అర్ధరాత్రి ఆమెకు ఫోన్ చేశాడు. ఆ విషయాన్ని ఆమె భర్తకు తెలపడంతో.. అక్కడికి వెళ్లి తలుపులు బద్దలు కొట్టారు. ఉరేసుకున్న యువకుడిని కిందకు దించి 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందించేలోపే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. కేసు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.


पीएम श्री केन्द्रीय विद्यालय नेल्लूर
PM SHRI KENDRIYA VIDYALAYA NELLORE

सूचना

सभी संबंधितों को सूचित किया जाता है कि प्रशासनिक कारणों से संविदा आधारित शिक्षक/कोच/प्रशिक्षक के लिए निर्धारित वॉक-इन-इंटरव्यू नीचे दिए गए विवरण के अनुसार स्थगित कर दिए गए हैं।
दिनांक 23.02.2026 को निर्धारित साक्षात्कार अब 23.03.2026 को आयोजित किया जाएगा।
दिनांक 24.02.2026 को निर्धारित साक्षात्कार अब 24.03.2026 को आयोजित किया जाएगा।
अन्य सभी नियम एवं शर्तें अपरिवर्तित रहेंगी।

NOTICE

This is to inform all concerned that the Walk-in-Interviews scheduled for engagement of Contractual Teachers/Coaches/Instructors have been postponed due to administrative reasons as per the details given below:

Interview scheduled on 23.02.2026 is postponed to 23.03.2026
Interview scheduled on 24.02.2026 is postponed to 24.03.2026
All other terms and conditions remain unchanged.

प्राचार्य



తిరుమల తిరుపతి దేవస్థానములు - తిరుపతి రెవెన్యూ సెక్షన్, తిరుపతి

Roc.No.REV-1-47022(32)/43/2025-Rev-TTD-TPT, dt: 20.02.2026

[illegible]

TTD-40021/10/2025 PRO SEC (Adv.No.406), Dt: 20-02-2026.

కార్యనిర్వహణాధికారి


### సమాచార స్రవంతి

**బంగారం ధరలు**

మేలిమి రూ. 14,803
(3 శాతం జీఎస్టీ కలిపిన ధర)
నవర ధర: రూ. 1,18,424
వెండి (గ్రాము) రూ. 268.60

**నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు**

| | |
|---|---|
| బ్రాయిలర్ | 131 |
| లేయర్ | 90 |
| బ్రాయిలర్స్ | 234 |
| బ్రాయిలర్ స్కిన్‌లెస్ | 260 |
| లేయర్ మాంసం | 153 |

## పీఎంశ్రీ పాఠశాలల పరిశీలనకు బృందం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: 'ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా' (పీఎంశ్రీ) పాఠశాలల్లో వసతులను పరిశీలించేందుకు కేంద్ర నోడల్ అధికారి చిత్రరంజన్ దాస్ బృందం ఈ నెల 23, 24 తేదీల్లో జిల్లాలో పర్యటించనుందని డీఈవో ఆర్.బాలాజీరావు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. 46 పాఠశాలలను ప్రధానోపాధ్యాయులు సంసిద్ధం చేసి ఉంచాలని తెలిపారు.

కాలువలో దిగి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

## పారుదల కాలువ ధ్వంసం చేశారని ఆందోళన

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: దౌర్జన్యంగా రాత్రి సమయంలో పారుదల కాలువ ధ్వంసం చేశారని, తమనకు న్యాయం చేయాలని కోరుతూ కొత్తకోడూరులో రైతులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఆయకట్టు రైతులు కాలువలో దిగి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ కాలువ కింద 150 ఎకరాల్లో సాగు చేస్తున్నట్లు తెలిపారు. మరో పది రోజుల్లో పంట కోతకు వస్తోందన్నారు. గ్రామంలోని కొందరు వ్యక్తులు కలిసి రాత్రి సమయంలో కాలువతో పాటు పైపులు ధ్వంసం చేశారని, పంట దిగుబడులపై ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత రైతులు గోవిందరాజులు, సాయిరాం, రామాంజనేయులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలకు చేరువ

**ప్రత్యేక చొరవ..**

**వసతిగృహాల్లో వంద శాతం ఉత్తీర్ణతకు చర్యలు**

వసతిగృహాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ట్యూటర్లను నియమించి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వెనుకబడిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. –న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

నగరం బీసీ హాస్టల్‌లో పాఠాలు బోధిస్తున్న ట్యూటర్

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో 1179 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులయ్యేలా ప్రత్యేక ప్రణాళికలతో వారిని చదివిస్తున్నారు. ఇందుకోసం ట్యూటర్లను ఏర్పాటు చేసి స్టడీ అవర్స్ నిర్వహిస్తూ.. ప్రభుత్వం ప్రకటించిన వంద రోజుల ప్రణాళికలను అమలు చేస్తున్నారు. ఉదయం 5 నుంచి 7 గంటల వరకు, రాత్రి 8 నుంచి 10గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు.

### వెనుకబడిన వారిపై దృష్టి

బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని 37 వసతిగృహాల్లో 433 మంది విద్యార్థులు ఉన్నారు. చదువులో నైపుణ్యం పెంపొందేలా జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మీ విద్యార్థులకు సంక్షేమ పునాది పుస్తకాలు అందజేశారు. ట్యూటర్ల ద్వారా స్టడీ అవర్స్ ఏర్పాటు చేయడమే కాదు.. చదువులో వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

**రోజూ స్టడీ అవర్స్**

ఎస్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని 14 గురుకుల పాఠశాలల్లో 365 మంది విద్యార్థులు, ఓ హాస్టల్‌లో 16 మంది చదువుతున్నారు. గురుకుల పాఠశాలల్లో రెగ్యులర్ టీచర్స్ ద్వారా రోజూ స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. పరీక్షలు పెడుతూ వారి నైపుణ్యానికి తగినట్లు తర్ఫీదు ఇస్తున్నారు. స్టడీ అవర్స్‌లో స్పెషల్ డైట్ అమలు చేస్తున్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ పరిధిలోని 46 హాస్టల్స్‌లో 365 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. వార్డెన్లు ప్రత్యేక చొరవ తీసుకుని ట్యూటర్ల ద్వారా విద్యార్థులను చదివిస్తున్నారు. ఉత్తమ ఫలితాలు సాధిస్తామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

అభి సుజుకి | రత్విక్ ఎన్‌క్లేవ్, GNT రోడ్, కరెంట్ ఆఫీస్ సెంటర్, దర్గామిట్ట, నెల్లూరు. ఫోన్: 9100089857, 9100089859 | అన్నమయ్య సర్కిల్, మిని బైపాస్ రోడ్డు, నెల్లూరు. ఫోన్: 91543 39429, 9154339430 | శ్రీలక్ష్మి నరసింహా మోటర్స్, మెయిన్ రోడ్డు, కావలి. ఫోన్: 9705524201


# మానవ మనుగడకు మాతృభాషే జీవం

మాట్లాడుతున్న ఆచార్య సంపత్ కుమార్

వెంకటాచలం, న్యూస్‌టుడే: మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్‌కుమార్ కోరారు. మండలంలోని అధ్యయన కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భాష లేనిదే భావాన్ని ప్రకటించలేమని, మానవ మనుడగకు మాతృభాష జీవమన్నారు. ప్రతి ఒక్కరూ అమ్మను గౌరవించినట్లు మాతృభాషను గౌరవించడంతో పాటు అమ్మభాషలోనే మాట్లాడాలన్నారు. రచయితలు అల్లు భాస్కర్ రెడ్డి, రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యాయులు సురేంద్ర బాబు, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుజాషామిలి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయసేవలు వినియోగించుకోండి

వెంకటాచలం, న్యూస్‌టుడే: న్యాయవాదిని ఏర్పాటు చేసుకోలేని ఖైదీలకు తామే ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని, ఏ అవసరం వచ్చినా లీగల్ కౌన్సిల్ సభ్యులను సంప్రదించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి వాణి సూచించారు. చెముడుగుంట వద్ద ఉన్న జిల్లా కేంద్ర కారాగారాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. ఖైదీలతో మాట్లాడి, భోజన వసతి, వైద్య సదుపాయాలను పరిశీలించారు. కార్యక్రమంలో నాలుగో అదనపు న్యాయమూర్తి శ్రీనివాసరావు, జేసీ వెంకటేశ్వర్లు, డీఎం హెచ్‌వో సుజాతతో పాటు పలువురు జిల్లా, జైలు అధికారులు పాల్గొన్నారు.

జైలులో పరిశీలిస్తున్న న్యాయమూర్తులు, అధికారులు

## 24న విచారణకు రావాలని కాకాణికి పోలీసుల నోటీసులు

కోవూరు : మాజీ మంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డికి కోవూరు పోలీసులు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఇటీవల కోవూరు మండలంలోని ఒక గ్రామంలో బాలిక మృతిపై ప్రభుత్వంపై ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఆయనపై కేసునమోదు చేశారు. విచారణకు హాజరుకావాలని ఇప్పటికీ రెండుసార్లు నోటీసులిచ్చిన విషయం విదితమే. తాజాగా శుక్రవారం నెల్లూరులోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు నోటీసులిచ్చారు. ఈనెల 24న విచారణకు రూరల్ డీఎస్పీ కార్యాలయానికి రావాలని అందులో పేర్కొన్నారు.

## నూతన వాహన చట్టంపై శిక్షణ

నెల్లూరు(రవాణా): రహదారి భద్రతను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం మోటారు వాహన చట్టంలో తీసుకొచ్చిన మార్పులు, వాటి అమలుతో కలిగే ప్రయోజనాలను తెలిపేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల రవాణా అధికారులను శిక్షణకు ఎంపిక చేశారు. రాష్ట్రం నుంచి జిల్లా ఉప రవాణా కమిషనర్ బి.చందర్ హాజరయ్యారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ఐదురోజుల పాటు శిక్షణ జరిగింది.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని.. యువకుడి దుర్మరణం

చంద్రగిరి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిలో వంతెనపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందారు. జిల్లాకు చెందిన రోషన్‌కుమార్ (25) బుల్లెట్‌పై వెళ్తుండగా నాగాలమ్మ మలుపు సమీపంలోని వంతెనపై ఎదురుగా అతివేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొంది. తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఎస్సై అరుణాచలం మృతదేహాన్ని ఎస్వీ వైద్య కళాశాలకు తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.


EENADU e Classifieds

**BUSINESS SERVICES**

**FOR SALE**

హోటల్ సామాగ్రి అమ్మబడును. టిఫిన్ సెక్షన్, వెజ్ & నాన్‌వెజ్‌కు సంబంధించిన పూర్తి సామాగ్రి +ఫ్రిజ్‌లు, టేబుల్స్, కుర్చీలు అమ్మబడును, కావలి. సంప్ర. 7842016046

**BUILDING CONSTRUCTION**

House Constructions:10 సం|| వారంటీతో మీ ఇంటిని కట్టించి ఇవ్వబడును. ప్రారంభ ధర అం|| 99 వేలు.9849999280, 9700921539

**EDUCATION**

**DISTANCE EDUCATION**

Ph.D, B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc, B.Sc, BCA, BBA, Pharmacy, LLB, 10th, Inter ✆ 9030030125

**FINANCIAL SERVICES**

పర్సనల్, వ్యవసాయ భూములకు, రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, ఇండస్ట్రియల్‌కు ఫైనాన్స్ ఇవ్వబడును. Contact Cell: 90632 90864.

**REAL ESTATE**

**HOUSE FOR SALE**

రాంజీనగర్ 4వ వీధిలో 25 అంకణముల స్థలంలో 80 అంకణముల కట్టుబడితో 3 ఫ్లోర్స్ ఇల్లు అమ్మబడును. ✆ 9160820740

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

**PLOT FOR SALE**

ప్లాట్లు అమ్మబడును
కమర్షియల్ ప్లాట్స్ ఫర్ సేల్
నెల్లూరు టౌన్ దగ్గరగా బొంబే హైవే, చెన్నై వైపు సమీపంలో నుడా & తుడా అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకే అమ్మబడును.
బ్యాంకు లోన్ సౌకర్యం కలదు
93469 48665, 93817 79202

ఆత్మకూరు బస్టాండ్ కొత్త కాలువ సెంటర్, గూడూరు, చెన్నూరు, మనుబోలు హైవేకి, స్పాట్ రిజి||. బ్యాంక్ లోన్, గోల్డ్ కాయిన్ గిఫ్ట్. ✆ 9121459131, 7661963007

**JOBS**

Wanted Marketing Manager. Salary+TA. Global Degrees abroad education consultancy. Nellore. Contact : 7207770918

మా ఆఫీస్‌నందు పనిచేయుటకు B.Sc. కెమిస్ట్రీ కల్గిన 30 సం||లోపు M/F ఫ్రెషర్/Exp. కావలెను. టైమింగ్స్: 10 AM to 9 PM. ✆ 9030313333

నెల్లూరు ఫత్తేఖాన్‌పేటలోని ఎవర్‌గ్రీన్ సోలార్ సిస్టమ్స్ కంపెనీలో పనిచేయుటకు ITI టెక్నీషియన్లు మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Cont: 9110712220

కపిల్ చిట్స్ (కోస్తా) ప్రై లిమిటెడ్ నెల్లూరు లీగల్ సెల్ నెల్లూరులో పనిచేయుటకు లీగల్‌ఆఫీసర్స్ లీగల్ అసిస్టెంట్స్ కావలెను& గూడురు, కావలిలలో కలెక్షన్ మేనేజర్స్, అసిస్టెంట్స్ కావలెను. ✆ 9705909497/ 9848636878

పొగతోటలోని నర్సింగ్‌హోమ్ నందు పనిచేయుటకు డే / నైట్ సిస్టర్, ఫార్మాసిస్ట్ 1 year exp. కావలెను. 9736090211, Whatsup 9247758977

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ:18-20K ✆ 96404 68899, 96402 58899

GVK. హోండా షోరూం కావలిలో వర్క్‌చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్, జాబ్ కార్డ్ అడ్వైజర్స్, మెకానిక్స్ కావలెను. క్వాలిఫికేషన్: ఐటిఐ, డిగ్రీ. ✆ 99850 53087

సేల్స్ బాయ్స్ జూనియర్స్ / సీనియర్స్ కావలెను. నెల్లూరు టౌన్ RTC బస్టాండ్ దగ్గర మెడికల్ షాపులో పనిచేయుటకు సంప్రదించండి. ✆ 7569897700

కర్నాటక సంగీతం నేర్పించగలిగే Vocal Teacher కావలెను. ✆ 9490155196

మల్టీనేషనల్ కంపెనీలో Good Opportunity యువతీ, యువకులకు, గృహిణులకు, నిరుద్యోగులకు, రిటైర్డ్ పర్సన్స్‌కు. పార్ట్, ఫుల్ టైం. ✆ 9347116279

నెల్లూరులో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు క్రింది డిపార్ట్‌మెంట్‌లకు 40 సం||లోపు స్టాఫ్ కావలెను. అడ్మినిస్ట్రేషన్, ఫొటోషాప్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, స్టాఫ్ అసిస్టెంట్స్, డ్రైవర్లు. 8555993478

**DRIVERS**

హెవీ లైసెన్స్ కల్గిన డ్రైవర్లు కావలెను. నెల్లూరు టౌన్‌లో కంపెనీ నందు పనిచేయుటకు సంప్రదించండి. 98488 85034

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇల్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇల్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... వివరాలకు..
B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును


# పల్లెకు జలసత్వాలు

ఆగిన పైపులైన్ పనులు

న్యూస్‌టుడే, సంగం

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో జలజీవన్ మిషన్‌కు రూ.నాలుగు వేల కోట్లు కేటాయించారు. అందులో కేంద్ర ప్రభుత్వ వాటా కింద ఈ ఏడాది రూ.రెండు వేల కోట్ల వరకు వస్తాయనే అంచనా. దీంతో జిల్లాలో జలజీవన్ మిషన్ పనులు ఊపందుకోనున్నాయి. 2019లో జిల్లాలో 4,57,710 గృహాలుండగా, వాటిలో 2.3 లక్షల కుళాయి కనెక్షన్లుండేవి. మిగిలిన వాటికి కుళాయిల ద్వారా నేరుగా తాగునీటి సరఫరా అందించేందుకు గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో జలజీవన్ మిషన్ పథకం ప్రారంభమైంది. అయిదేళ్ల వ్యవధిలో పూర్తిచేయాలనే లక్ష్యంతో 2033 పనులను గుర్తించి, రూ.435.17 కోట్ల అంచనాతో పనులు చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50 శాతం వంతున ఇందుకు నిధులు కేటాయించాలి. వైకాపా ప్రభుత్వ కాలంలో పట్టించుకోనందున పథకం అసంపూర్తిగా మిగిలింది. ఇప్పటికి రూ.141.25 కోట్ల విలువైన 1262 పనులు పూర్తికాగా 3.99 లక్షల ఇళ్లకు తాగునీటిని అందించారు. మరో 557 పనులు పురోగతిలో ఉండగా, 214 అసలు ప్రారంభమే కాలేదు. గుత్తేదారులకు రూ.50 కోట్లమేర బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఆత్మకూరు నియోజకవర్గంలో 73, సర్వేపల్లిలో 76, కావలిలో 38 పనులు పెండింగ్‌లో ఉన్నాయి. బడ్జెట్‌లో నిధుల కేటాయింపుతో ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి ఇంటికీ తాగునీటి సరఫరా సాకారమవుతుందని అధికారులు భావిస్తున్నారు.

(c) eenadu

## దస్త్రాల పరిశీలన

పరిశీలిస్తున్న ఆడిట్ బృందం సభ్యులు

ఉదయగిరి, న్యూస్‌టుడే: స్థానిక అటవీశాఖ రేంజ్ కార్యాలయంలో పరిహార అటవీకరణ నిధి నిర్వహణ సంస్థ(కంపా) నిధులతో ఉదయగిరి రేంజ్ పరిధిలో చేపట్టిన పనులకు సంబంధించిన దస్త్రాలను కర్ణాటక అటవీశాఖ ఆడిట్ బృందం శుక్రవారం పరిశీలించింది. 2019-20, 21 ఆర్థిక సంవత్సరాల్లో చేపట్టిన 14 పనులకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఆడిట్ బృంద సభ్యులు మనోహర్, ఆనంద్, మమత, సుస్మిత, నాగరాజు, చందన్ పాల్గొన్నారు.

# కావలి

•కావలి •ఉదయగిరి •ఆత్మకూరు

## ఈ- క్రాప్ నమోదుతో రైతులకు మేలు

దగదర్తి, న్యూస్‌టుడే: రైతులు తాము సాగు చేసిన పంటల వివరాలను ఈ- క్రాప్‌లో తప్పని సరిగా నమోదు చేయించుకోవాలని కావలి వ్యవసాయ సహాయ సంచాలకులు నాగరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీరాములపురంలో ఆయన పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా లభించే ఇన్‌పుట్ సబ్సిడీ, ఇతర పథకాలకు అర్హులవుతారన్నారు. ఫిబ్రవరి 25 వరకు పంటల నమోదుకు అవకాశం ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698
ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

**సమస్య:** సంగం మండలం పడమటిపాలెం గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన శంకరవీరారామపురం బస్ షెల్టర్ వద్ద జిల్లేడు మొక్కలు పెరగడంతో అసౌకర్యంగా ఉంది. వాటిని తొలగించాలి -హేమ, శంకరవీరరామపురం

**సమాధానం:** వెంటనే వాటిని తొలగించి పరిశుభ్రంగా మారుస్తాం. - పాపారావు, జాతీయరహదారుల విభాగం ఏఈ

? అనంతసాగరం మండలం మేదరి పల్లి గ్రామంలో పలుచోట్ల వ్యర్థాలు, మురుగు కాలువలు అపరిశుభ్రంగా ఉండటంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. -సురేష్, గ్రామస్థుడు

✓ సిబ్బందిని పంపి కాలువలను శుభ్రం చేయిస్తాం. పరిసరాల్లో వ్యర్థాలను తొలగిస్తాం. -రమణారావు, పంచాయతీ కార్యదర్శి

? సీవేపురం గ్రామంలో సచివాలయానికి వెళ్లే మార్గంలో కంపచెట్లు ఇష్టారాజ్యంగా పెరిగి ఇబ్బందిగా ఉంది. - రమణయ్య, గ్రామస్థుడు

✓ పరిశీలించి తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - భారద్వాజ్, ఏఈ

? చేజర్ల మండలం ఏటూరు గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. వాహనాలు దెబ్బతింటున్నాయి. - ఏటూరు గ్రామస్థులు

✓ నిధులు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. - హరీష్, ఏఈ, పంచాయతీరాజ్

## దేశ సంస్కృతిని ప్రతిబింబించేలా..

పంజాబీ నృత్యం ప్రదర్శిస్తున్న బాలికలు

సంగం, న్యూస్‌టుడే: సంగంలోని పీఎం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏక్‌భారత్, శ్రేష్ఠభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంజాబ్ రాష్ట్ర సాంస్కృతిక వేషధారణలో విద్యార్థులు నృత్యాలు, పాటలతో హుషారు రేకెత్తించారు. అనంతరం విజేతలకు ప్రధానోపాధ్యాయులు పి.బుజ్జయ్య బహుమతులు అందించారు.

## రైతులకు పట్టాలు అందించేందుకు కృషి

దాతలు, గ్రామస్థులతో ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు మండలంలోని అక్కరాజువారికండ్రికలో ఈనాం భూములకు రైతువారీ పట్టాలు అందించేలా కృషిచేస్తానని కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో పూజలు చేశారు. సొంత నిధులు వెచ్చించి ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతున్న అమర ఛారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీలు బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులను సత్కరించారు.

## శుద్ధ జలం.. అందనంత దూరం

పల్లె ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరందించే ఉద్దేశంతో గత తెదేపా ప్రభుత్వం ఎన్టీఆర్ సుజల ప్రవంతి తాగునీటి పథకానికి శ్రీకారం చుట్టింది. కొన్నాళ్ల పాటు ఆయా గ్రామాల ప్రజలకు అతి తక్కువ ధరకు శుద్ధజలాలను అందించారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక వీటి నిర్వహణను గాలికొదిలేసింది. దీంతో రూ.లక్షలు విలువచేసే యంత్రాలు నిరుపయోగంగా మారాయి. ఆత్మకూరు నియోజకవర్గంలోని వీటి దుస్థితిపై పరిశీలనాత్మక కథనం. - న్యూస్‌టుడే, ఆత్మకూరు, ఏఎస్‌పేట, మర్రిపాడు, అనంతసాగరం

### ఆగుతూ.. సాగుతూ..

అనంతసాగరంలో రూ.3.96 కోట్లతో ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రం ఇంకా వినియోగంలో ఉంది. 2019లో అందుబాటులోకి రాగా.. సుమారు 21 పంచాయతీలకు శుద్ధ జలాలు అందుతుండేవి. కొన్ని రోజులు బాగానే పని చేసిన పథకం నిర్వహణ లేకమూత పడింది. స్థానిక నాయకుల చొరవతో 2020-22 వరకు నడిచింది. తర్వాత ఏడాదిన్నరపాటు ఆగిపోయింది. తిరిగి 2024 మే వరకు నడిచింది. తర్వాత తెదేపా నాయకుల చొరవతో గత ఆగస్టు వరకు వినియోగంలో ఉంది. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈతో చిన్నపాటి మాట్లాడుతూ సాంకేతిక, అనివార్య కారణాలతో ప్లాంట్ మూత పడిందని ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు.

### ప్రారంభం కానేలేదు

ఆత్మకూరు మండలంలోని 25 గ్రామాలకు నీటిని అందించేందుకు చెర్లోయడవల్లి వద్ద రూ.3.55కోట్లతో పథకం ఏర్పాటు చేశారు. మూడు బోర్లు, మోటార్లు, శుద్ధివిభాగం, జనరేటర్, ఐదు ట్రాక్టర్లు, ట్రాలీ ట్యాంకర్లు అందుబాటులోకి తెచ్చారు. ఒక మోటరు అపహరణకు గురయింది. ట్రాక్టర్లు, ట్రాలీ ట్యాంకర్ ఏమయ్యాయో తెలియని పరిస్థితి. కాగా ఈ పథకం ప్రారంభం కాకుండానే శిథిలావస్థకు చేరింది.

### విద్యుత్తు బిల్లులు చెల్లించకపోవడంతో

ఏఎస్‌పేట మండలంలో 12 గ్రామాల ప్రజలకు ఫ్లోరైడ్ బెడద నుంచి విముక్తి కలిగించేందుకు గుంపర్లపాడు సమీపంలో మదర్‌ప్లాంటు ఏర్పాటు చేశారు. అక్కడ శుద్ధి చేసిన నీటిని ట్యాంకర్ల ద్వారా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మినీ ట్యాంకులకు తరలించేవారు. ప్రజలు నీటిని రూ.5 చెల్లించి 20 లీటర్లు చొప్పున నీరు పొందవచ్చు. ఇందుకు నెలవారీగా కార్డులు సైతం జారీచేశారు. కాగా 2018 నుంచి 2020 వరకు వినియోగంలో ఉండగా.. వైకాపా ప్రభుత్వంలో నిర్వీర్యం అయింది. విద్యుత్తు బిల్లులు చెల్లించకపోవడంతో కనెక్షన్లు తొలగించారు.

### అధికంగా వెచ్చించి కొనుగోలు..

మర్రిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద రూ.4.10 కోట్లతో మదర్ ప్లాంటు నిర్మించారు. 36 గ్రామాల్లో డిస్పెన్సరీ యూనిట్లను ఏర్పాటు చేశారు. వైకాపా ప్రభుత్వంలో వైఎస్సార్ సుజల పథకంగా పేరు మార్చి గుత్తేదారులకు నీటి సరఫరా బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వం నిర్వహణకు నిధులు విడుదల చేయకపోవడంతో సంవత్సరం తర్వాత మూతపడింది. ప్రజలు ప్రైవేటుగా 20 లీటర్లు రూ.10 నుంచి రూ.20 వరకు వెచ్చి కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి నెలకొంది.

## సోమశిలకు 1,683 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో శుక్రవారానికి ఎగువ ప్రాంతాల నుంచి 1,683 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 67.559 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 325.292 అడుగుల మేర నీటి మట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, పవర్ టన్నల్ ద్వారా 1,800, 12వ క్రస్ట్‌గేట్ ద్వారా 1,600 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన కండలేరు వరద కాలువకు 150, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 700 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 262 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

## అమ్మ భాషకు వందనం

కవి సమ్మేళనాలతో అలరారుతూ.. నాడు దేశభాషలందు తెలుగు లెస్స అంటూ శ్రీకృష్ణదేవరాయలు కీర్తించిన భాష, యాభై ఆరు అక్షరాల అందమైన లిపితో ప్రాచీన హోదా అందుకున్న తెలుగు భాష. అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవ సందర్భంగా తెలుగు భాషా ఔనత్యాన్ని భవిష్యత్తు తరాలకు చాటిచెప్పేలా కృషి చేస్తున్న వారిపై ప్రత్యేక కథనం. - న్యూస్‌టుడే, ఆత్మకూరు, సంగం

### 25 ఏళ్లగా.. మంచిమాట

సంక్రాంతి సంబరాల్లో భాగంగా విజేతకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్‌వి చలమయ్య, ఎస్‌వి రమణయ్య, ఎస్.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో తెలుగుభాష, సంస్కృతి పరిరక్షణకు ఆత్మకూరులో తెలుగుభారతి సేవాసమితి 25ఏళ్లుగా కృషి చేస్తుంది. ప్రస్తుతం 126 మంది సభ్యులున్న సేవసమితి.. ప్రతినెల చివరి ఆదివారం మంచిమాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు తెలుగుభాషపై పట్టు ఉండేలా క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారు. పండగల నేపథ్యంలో కవి సమ్మేళనాలు, పంచాంగశ్రావణం, తెలుగు కవుల జయంతుల కార్యక్రమాలు చేస్తున్నారు. సంక్రాంతి పండగకు రంగవల్లుల పోటీలతోపాటు, కోలాటాలు, హరిదాసు, వేషధారణలతో మన సంస్కృతిని నేటి తరానికి తెలియజేసే కార్యక్రమాలు చేపడుతున్నారు.

### ఆ మమకారంతోనే..

కృష్ణదేవరాయ పురస్కారం అందుకుంటున్న వెంకటేశ్వర్లు

సంగం మండలం మక్తాపురం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న తాటిపర్తి వెంకటేశ్వర్లు మాతృభాషపై మమకారంతో పలుసేవా కార్యక్రమాలు చేస్తున్నారు. బాలలకు తెలుగుభాషపై ఆసక్తి కలిగించేలా విద్యాబోధన చేస్తుండటంతో విద్యాశాఖ ఉన్నతాధికారులు తెలుగు భాష రీసోర్సు పర్సన్‌గా నియమించారు. దీంతో వేలాది మంది ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ ఇచ్చారు. ఈనెల 15వతేదీన కడప జిల్లా బ్రహ్మంగారి మఠంలో శ్రీ కృష్ణదేవరాయల జయంతి సందర్భంగా జరిగిన జాతీయ మహాకవి సమ్మేళనంలో శ్రీ కృష్ణదేవరాయ పురస్కారం అందుకున్నారు. ఆచార్య సి.నారాయణరెడ్డి నుంచి ఎందరెందరో ప్రముఖుల నుంచి పురస్కారాలు అందుకున్నారు.

## సిమెంట్ రోడ్డు మార్జిన్లకు గ్రావెల్

వింజమూరు,న్యూస్‌టుడే: వింజమూరు ప్రధాన రహదారిలో సిమెంట్ రోడ్డు మార్జిన్లు అధ్వానంగా ఉన్న విషయమై "దిగలేరు దిగితే పడిపోతారు" శీర్షికన ఈనాడులో శుక్రవారం ప్రచురితమైన వార్తకు ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. వై.ఆర్. జూనియర్ కళాశాల నుంచి ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం వరకు గ్రావెల్ తోలి రోలింగ్ చేశారు.

## ఫ్యాకల్టీ తొలగింపు

కావలి, న్యూస్‌టుడే: కావలి నియోజకవర్గంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో ఒక్కసారిగా ఫ్యాకల్టీల తొలగింపు దుమారం రేపింది. జేఎన్‌టీయూ అనంతపురానికి చెందిన ప్రొఫెసర్లు జిల్లాలో పర్యటిస్తున్న సంగతి ముందుగానే తెలుసుకున్న ఆ కళాశాల నిర్వాహకులు.. విద్యార్హత లేని ఆరుగురు అధ్యాపకులను అప్పటికప్పుడు తొలగించారు. అధికారులు వస్తే కానీ విద్యార్హత గుర్తుకు రాదా అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## హెరిటేజ్‌పై వైకాపా దుష్ప్రచారం: బొల్లినేని

మాట్లాడుతున్న బొల్లినేని

కొండాపురం, న్యూస్‌టుడే: హెరిటేజ్ సంస్థపై వైకాపా దుష్ప్రచారం చేయడం దారుణమని తెదేపా జాతీయ ఉపాధ్యక్షుడు బొల్లినేని వెంకటరామారావు తెలిపారు. మాజీ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గూడల మనోహర్ వివాహ కార్యక్రమాల్లో భాగంగా ఆయన కొండాపురం వచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో హెరిటేజ్ సంస్థపై వైకాపా చేసిన ఆరోపణలు సరైనది కాదని హైకోర్టు ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు.

## వేడుకగా సీతారాముల కల్యాణం

కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

బిట్రగుంట, న్యూస్‌టుడే: అక్కరాజువారికండ్రికలో నూతనంగా నిర్మించిన కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం సీతాకోదండరామ స్వామి, లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహాలు, శిఖర, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం సీతారాముల శాంతి కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణదాత అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్టు అధినేతలు బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు, ధ్వజస్తంభ దాతలు తన్నీరు హరిబాబు, ధనలక్ష్మీ దంపతులు పాల్గొన్నారు.

## రెచ్చిపోతున్న గ్రావెల్ మాఫియా..!

అనంతసాగరం, న్యూస్‌టుడే: మంచాలపల్లిలో గ్రావెల్ మాఫియా రెచ్చిపోతుంది. అర్ధరాత్రి వేళల్లో గ్రామ శివారులోని కొండ గుట్టలను తవ్వి తరలిస్తున్నారు. అధికారులకు తెలిసే దందా జరుగుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అనుమతులు లేకుండా తవ్వేస్తూ సొమ్ము చేసుకుంటున్నా వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మందుబాబులకు అడ్డాగా బస్సుషెల్టర్

ఈ చిత్రంలో ఉన్నది రావులకొల్లు బస్ షెల్టర్. ప్రయాణికుల కన్నా మందుబాబులకు బాగా ఉపయోగపడుతోంది. అక్కడే తాగి గ్లాసులు, ఇతర సంచులు, కవర్లు వేస్తున్నారు. దాంతో ప్రయాణికులు కూర్చొనేందుకు వీలు లేకుండా పోయింది. ఈ రహదారిపై చెర్లోయడవల్లి రోడ్డు కూడలిలో ఉండే బస్సు షెల్టర్‌లో కూడా మందుబాబులు మద్యం సీసాలు వ్యర్థాలు పడేస్తున్నారు. - న్యూస్‌టుడే, ఆత్మకూరు

## శాస్త్రీయ దృక్పథంతో రాణింపు

కావలి, న్యూస్‌టుడే: సమాజంలో శాస్త్రీయ దృక్పథం మెరుగుపడాల్సిన అవసరం ఉందని జనవిజ్ఞానవేదిక పట్టణాధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జేవీవీ సైన్స్‌వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా 120 మంది విద్యార్థులకు వివిధ అంశాలపై వ్యాసరచన పోటీలు చేపట్టారు.

## ప్రైవేటు కంపెనీలకు అప్పగించడం తగదు

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ఆర్టీసీ డిపోలను ప్రైవేటు కంపెనీలకు అప్పగించటం దారుణమన్నారు. ప్రైవేటు కంపెనీలకు అప్పగిస్తే ఆర్టీసీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు అన్నారు. ఆ మేరకు శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేశారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.

ఆందోళన చేస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు

## ప్రమాదకరంగా మలుపు

మండలంలోని ఖాదర్‌పూర్ నుంచి చినమాచనూరు వెళ్లే మార్గంలో పలు చోట్ల మలుపులు ప్రమాదకరంగా మారాయి. ఎటువంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీనికి తోడు రోడ్డుకు ఇరువైపులా చిల్ల చెట్లు పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనిపించని పరిస్థితి. దాంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైలా పెరిగిన చెట్లను తొలగించి, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మర్రిపాడు

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సీతారామపురం, న్యూస్‌టుడే : జిల్లాలో సెనగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారిణి పుట్టా సత్యవాణి తెలిపారు. సెనగ సాగుచేసిన రైతులు ఆయా రైతు సేవాకేంద్రాల్లోని సిబ్బందిని సంప్రదించి పేర్లు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలన్నారు.

## నిబంధనలు విస్మరిస్తే చర్యలు

కలిగిరి, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 167 బిజీ నిర్మాణంలో భాగంగా నిబంధనలు విస్మరిస్తే చర్యలు తప్పవని తహసీల్దారు ఎం. గిరిష్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కలిగిరి పట్టణంలో 100 అడుగల ఎన్‌హెచ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారన్నారు. అయితే రోడ్డు పక్కన ఉన్న వ్యాపారులు తమ జీవనాధారం పోతుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు విన్నవించుకోగా 82 అడుగుల వరకే విస్తరించాలని సూచించారన్నారు. ఆ మేరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు మధ్య నుంచి 41 అడుగుల వరకు రోడ్డు, డ్రైనేజీ కాలువ నిర్మాణం జరగాల్సి ఉందన్నారు.

## ట్రాక్టర్‌ను ఢీకొని దుర్మరణం

కలిగిరి, న్యూస్‌టుడే: కట్టెల లోడుతో వెళుతున్న ట్రాక్టర్‌ను ద్విచక్రవాహనదారుడు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి కలిగిరి మండల పరిధిలోని నాగిరెడ్డిపాలెం కూడలిలో ఎన్‌హెచ్ 167బీజీపై జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు ప్రకాశం జిల్లా గుడ్లూరు మండలం తెట్టుకు చెందిన యాకసిరి మధు(23) వింజమూరులో బేల్దారి పనులు మాట్లాడుకుని స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు.. ఇదే సమయంలో వింజమూరు నుంచి చిల్లకర్రతో వస్తున్న ట్రాక్టరు చీమలవారిపాలెం వెళ్లేందుకు నాగిరెడ్డిపాలెం కూడలిలో మలుపు తిరుగుతుంది. ఇది గమనించని మధు ట్రక్కును ఢీకొని పడిపోయారు. తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఏఎస్సై రామచంద్రయ్య, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు తరలించారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

### చికిత్స పొందుతూ మృతి

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంపీ ట్రంకురోడ్డు వాసవి రైస్‌మిల్లులో మరమ్మతులు చేస్తూ గాయాలపాలైన గోదుల రమేష్ (32) అనే మెకానిక్ చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు.. సదరు మెకానిక్ ఇటీవల మిల్లులో మరమ్మతులు చేస్తుండగా బాయిలర్‌లోని వేడి నీళ్లు ఆయన శరీరంపై పడ్డాయి. తీవ్ర గాయాలపాలై తొలుత స్థానికంగా అనంతరం చెన్నైకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారు. ఈమేరకు మృతుడి భార్య ఫిర్యాదు చేయడంతో కావలి ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

కావలి, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని చెంచుగానిపాలెంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు పోసిన వెంకటేశ్ (28) ఓ చిల్లర దుకాణంలో పనిచేస్తున్నారు. వివాహం కాగా భార్య పిల్లలున్నారు. ఈ క్రమంలో కుటుంబ కలహాలతో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామస్థులు హుటాహుటిన కావలి ప్రాంతీయాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో నెల్లూరుకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్ కోరారు. నెల్లూరులో చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాల్య వివాహముక్త రథాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు వెళుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయని, వీటిపై గ్రామస్థాయిలో అవగాహన కలిగించాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే 1098కుగానీ, 112గానీ సమాచారం ఇవ్వాలని కోరారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కోళ్ల వీధిలో దెబ్బతిన్న రోడ్లను పరిశీలిస్తున్న అధికారులు

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరి పట్టణానికి రూ. 1.78 కోట్లతో మంజూరైన సిమెంట్ రోడ్ల నిర్మాణాల్లో గుత్తేదారులు నాణ్యతాప్రమాణాలు పాటించాలని పంచాయతీరాజ్ డీఈఈ మణికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో నూతనంగా సీసీ రోడ్లు వేసే కోళ్లవీధి, యాదవవీధి, నాగులబావి వీధులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా రోడ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు.

## ఆసుపత్రి డైరెక్టర్ తీరుపై అభ్యంతరం

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి, ఓ డైరెక్టర్‌కు మధ్య శుక్రవారం తీవ్ర వాదనలు చోటుచేసుకున్నాయి. ఆసుపత్రికి వచ్చే వారి పట్ల ఆంక్షలు విధించడంతోపాటు, విలేకరులు ఆసుపత్రికి రావడానికి లేదని హుకుం చేశారు. దాంతో సీపీఐ నాయకులు చేవూరు కొండయ్య, మల్లె అంకయ్య, తదితరులతోపాటు స్థానికులు ఆయన్ను నిలదీశారు. సహచర డైరెక్టర్లు జోక్యం చేసుకోవడంతో ఎట్టకేలకు పరిస్థితి సద్దుమణిగింది.

## లేఅవుట్లకు అనుమతులు తప్పనిసరి

కలిగిరి, న్యూస్‌టుడే: నుడా అనుమతులు లేకుండా ఎక్కడైనా లేఅవుట్లు వేసి ప్లాట్ల అమ్మకాలు చేపడితే చర్యలకు సిఫార్సు చేస్తామని డిప్యూటీ ఎంపీడీవో రవిచంద్ర తెలిపారు. మండలంలోని నాగిరెడ్డిపాలెం సెంటర్లో లేఅవుట్ ఏర్పాటుకు జరుగుతున్న పనులను శుక్రవారం పంచాయతీ కార్యదర్శి సురేష్‌తో కలిసి పరిశీలించారు. సంబంధిత వ్యక్తులతో మాట్లాడారు. నుడా నిబంధనల మేరకు పనులు చేపట్టాలని సూచించారు.

## రోడ్డుపై పడేస్తున్నారు.. ప్రమాదంలోకి నెట్టేస్తున్నారు

మట్టి, ఇసుక రోడ్లపై పేరుకుపోవడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంతో ప్రమాదాలకు గురువుతున్నారు. - న్యూస్‌టుడే, అనంతసాగరం, మర్రిపాడు

### గుత్తేదారుడి నిర్లక్ష్యంతో..

మర్రిపాడు మండలంలోని ఉదయగిరి-నెల్లూరు రోడ్డు అంచుల వెంబడి మట్టి వేసి రోలింగ్ చేయడకుండా అలాగే వదిలేశారు. ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు ద్విచక్రవాహనదారులు అదుపు తప్పి కిందపడుతున్నారు. రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన రోడ్డుకు గుత్తేదారు అంచులను నిర్లక్ష్యం చేయడంతో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

### పరిమితికి మించి తరలిస్తుండడంతో..

సోమశిల నుంచి కమ్మవారిపల్లి ప్రధాన రహదారిపై ఇసుక పేరుకుపోయింది. ద్విచక్ర వాహనాలు జారి పడుతున్నాయి. సుమారు ఎనిమది కి.మీ వరకు ఇదే పరిస్థితి ఉంది. పడమటి కంభంపాడు రీచ్ నుంచి నిత్యం సుమారు 50 ట్రాక్టర్లు ఇసుకను రవాణా చేస్తున్నాయి. పరిమితికి మించి ఇసుకను నింపడం.. దానికి సరిగ్గా పట్ట కప్పకపోవడంతో రోడ్లపై జారి పడుతోంది. దీనికి తోడు అడుగు లోతు గుంతలు ఉండటంతో ట్రాక్టర్లు నుంచి పడుతున్న ఇసుక కుప్పలుగా తయారై ప్రమాదాలకు దారి తీస్తోంది. తరచూ 5 నుంచి 10 మంది ద్విచక్ర వాహనదారులు గాయాలపాలవుతున్నారు. పెను ప్రమాదం జరగక ముందే సంబంధిత అధికారులు ఈ దుస్థితిపై దృష్టి సారించాలని సర్వత్రా కోరుతున్నారు.

## బీసీ సభ విజయవంతం చేయాలి

వరికుంటపాడు, న్యూస్‌టుడే: నాగార్జున యూనివర్శిటీలో నిర్వహించే బీసీ సింహగర్జన కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీసీవై పార్టీ రాష్ట్ర యూత్ కో కన్వీనర్ తిపిరిబోయిన రమేష్ యాదవ్ కోరారు. వరికుంటపాడులో శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీసీలకు రక్షణ చట్టం అమలు చేసి, స్థానిక సంస్థల్లో, విద్య ఉద్యోగాల్లో 44 శాతం కేటాయించాలన్నారు.

## ఘనంగా పాఠశాల 101వ వార్షికోత్సవం

అల్లూరు, న్యూస్‌టుడే : అల్లూరుపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాల (సుబ్బయ్య బడి)లో శుక్రవారం 101వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ మంచి నీరు అందించేలా చర్యలు

జలదంకి, న్యూస్‌టుడే : ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే, తెదేపా నాయకుడు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బ్రాహ్మణక్రాక గ్రామ పంచాయతీలో సొంత నిధులతో సమకూర్చిన ఉచిత మంచి నీటి సరఫరా ట్యాంకర్‌ను ప్రారంభించారు.

స్థానికులతో మాజీ ఎమ్మెల్యే వంటేరు

## అక్షరం దిద్దిన బడికి విద్యాంజలి

న్యూస్‌టుడే, చేజర్ల

అక్షరం నేర్పి.. అమెరికా వెళ్లేందుకు నాంది పలికిన బడిని మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నారు. పూర్వ విద్యార్థి. విద్యార్థులు ఉన్నతి స్థితికి చేరుకునేలా తన వంతుగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.. మడపల్లి గ్రామానికి చెందిన జువ్విగుంట వెంకయ్య.

### తన వంతు బాధ్యతగా..

మడపల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించిన వెంకయ్య.. పదేళ్లుగా అమెరికాలో ఉంటూ సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డారు. ఏకోపాధ్యాయుడు ఉన్న ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అదనంగా వాలంటీరును ఏర్పాటు చేశారు. పాఠశాల తరగతులతోపాటు ఉదయం, సాయంత్రం ట్యూషన్ సౌకర్యం కల్పిస్తున్నారు. వాలంటీరుకు నెలకు రూ.పదివేలు వేతనంగా ఇస్తున్నారు. విద్యార్థులు కూర్చునేందుకు వీలుగా బల్లలు సమకూర్చారు. ప్రాంగణాన్ని టైల్స్‌తో తీర్చిదిద్దారు. ప్రతి తరగతిలో టాపర్‌గా నిలిచే విద్యార్థికి నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్నారు. నవోదయ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇప్పిస్తున్నారు. రెండేళ్లుగా పాఠశాలకు రూ.8 లక్షల వరకు ఖర్చు చేశారు.

వెంకయ్య సమకూర్చిన బెంచీలు

### విద్యతోనే ఉన్నతి: వెంకయ్య



విద్యార్థులకు ఒత్తిడి లేని మంచి విద్య అందించాలి. నేను ఈ స్థాయిలో ఉన్నన్నాంటే నేను చదివిన బడి నాటి ఉపాధ్యాయులే కారణం. అందరికి అలాంటి అవకాశం కల్పించాలన్నదే లక్ష్యం.

(c) eenadu

గూడూరు
• గూడూరు • కోవూరు • సర్వేపల్లి

## రైతు విశిష్ట గుర్తింపు కార్డుతో ప్రయోజనాలు

పొదలకూరు, ముత్తుకూరు, సైదాపురం, న్యూస్‌టుడే: వ్యవసాయ భూమి కలిగిన ప్రతిరైతు విశిష్ట గుర్తింపు కార్డుకు వివరాలు నమోదు చేసుకోవాలని పొదలకూరు ఏవో ప్రతాప్ కోరారు. అయ్యగారిపాళెం, తాటిపర్తి గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. 25 లోపు వ్యవసాయ సహాయకులను సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. ● ముత్తుకూరులో వ్యవసాయాధికారులు మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ, ప్రధాన మంత్రి కిసాన్ పథకం, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు రాయితీ, బ్యాంకు రుణాలు వంటివి పొందాలంటే విశిష్ట గుర్తింపు ఉన్న రైతులకు మాత్రమే అందుతాయన్నారు. ● సైదాపురం మండలం తలుపూరులో రైతులకు అవగాహన కల్పించారు. భూమి ఉన్న ప్రతి రైతు తమ పొలం వివరాలను అందించి ఐడీ నంబరును పొందాలని ఏడీఏ శ్రీదేవి రైతులకు సూచించారు.

## ఇంటికో మహిళా పారిశ్రామికవేత్త తయారు కావాలి

మాట్లాడుతున్న కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: ఇంటికో మహిళా పారిశ్రామికవేత్త తయారు కావాలని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. బుచ్చి పురపాలక పరిధిలోని మెప్మా ఆర్థిక సాయంతో ఏర్పాటుచేసిన శారీరోలింగ్ సెంటర్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి 25 ఏళ్ల పూర్తికావస్తున్న శుభ సందర్భంలో డ్వాక్రా సంఘాల సిల్వర్‌జూబ్లీ వేడుకలు నిర్వహించనున్నామని తెలిపారు. మెప్మా ద్వారా పొదుపు సంఘాలకు ఆర్థికసాయం అందుతుందని విలాస వస్తువులను కొనుగోలు చేయకుండా వ్యాపారాలు చేసి ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ సుప్రజ, మెప్మా అధికారులు అంకయ్య, నర్మద, తెదేపా నాయకులు శ్రీనివాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఎకరాకు నీరందేలా చర్యలు

చెక్‌డ్యాం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

మనుబోలు, న్యూస్‌టుడే: సాగునీరు అందించి ప్రతి ఎకరా సాగుచేసేలా చర్యలు తీసుకుంటామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాగితాలపూరు పరిధిలో సుమారు రూ.25 లక్షలతో జరుగుతున్న పైపులైన్ నిర్మాణ పనులతో పాటు, చెక్‌డ్యాంను శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పొట్టేళ్ల కాలువపై నిర్మించిన చెక్‌డ్యాం రైతులకు కల్పతరువులా మారిందన్నారు. కాగితాలపూరు, జట్లకొండూరు పరిధిలో సుమారు 400 ఎకరాలకుపైగా సాగునీటి కొరత ఏర్పడడంతో యుద్ధప్రాతిపదికన పైపులైన్ ద్వారా పంటలకు నీరందించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, తెదేపా మండలాధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మా కడుపులు కొట్టొద్దు

హేచరీ వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు, స్థానికులు

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమపై వ్యక్తిగత స్వార్థంతో అసత్య ప్రచారాలు చేసి మా కడుపులు కొట్టొద్దని కార్మికులు, స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేశారు. వెంకన్నపాలెం వద్దనున్న ఆక్వా హేచరీ వద్ద గ్రామస్థులు, కార్మికులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి వందల మంది స్థానికులు ఇక్కడ పనిచేస్తూ ఉపాధి పొందుతున్నామన్నారు. గ్రామాభివృద్ధికి సంస్థ సహకరిస్తుందని, అయితే పంచాయతీ స్థలం విషయంలో స్థానికేతరులు అసత్య ప్రచారాలు చేస్తూ గందరగోళం సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సర్వేల పురోగతిపై సమీక్ష

సైదాపురం, ముత్తుకూరు, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై సైదాపురం ఎంపీడీవో రామ్మోహన్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. మండలంలోని ఊటుకూరు, తురిమెర్ల, గిద్దలూరు సచివాలయాల పరిధిలో వివిధ సేవలకోసం అందిన దరఖాస్తులు, వాటి పరిష్కారాలపై ఆయన పరిశీలించారు. ముత్తుకూరులో మండల అధికారులు వివిధ రకాల సర్వేల పురోగతిపై సచివాలయాల సిబ్బందితో సమీక్షించారు.

## వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

కోవూరు, న్యూస్‌టుడే: వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని అదనపు జిల్లా వైద్యాధికారి ఖాదర్‌వలి అన్నారు. కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు దస్త్రాలు పరిశీలించారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో మాట్లాడుతూ ఆరోగ్య ఉపకేంద్రాల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యసేవ లందించాలని సిబ్బందికి సూచించారు.

## సాంకేతిక సమస్యలు.. సిబ్బంది పాట్లు

### సర్వర్ పనిచేయక తప్పని ఇబ్బందులు

సర్వే చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలందరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించాలనే లక్ష్యంతో కుటుంబ వివరాలు సాంకేతికంగా నమోదు చేయాలనే ఉద్దేశంతో ఏకీకృత సర్వేకు శ్రీకారం చుట్టింది. గ్రామాల్లో సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టి కుటుంబ సభ్యులు వివరాలు నమోదు చేసి, బయోమెట్రిక్, ఓటీపీ వేసి ధ్రువీకరించాల్సి ఉంది. క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బంది కొరత ఒక వైపు ఉంటే, సర్వే పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఒత్తిడి చేస్తున్నారు. సర్వేలు పూర్తి చేసేందుకు ఇంటింటికి వెళ్లిన సిబ్బందికి సాంకేతిక సమస్యలు తలెత్తుండడంతో పూర్తి స్థాయిలో సర్వే కాక, అటు అధికారులు ఒత్తిడి భరించలేక సిబ్బంది సతమతమవుతున్నారు.

**గూడూరు డివిజన్ పరిధిలో సర్వే వివరాలు..**

| మండలం | సచివాలయాలు | కుటుంబాలు | చేసినవి | చేయాల్సినవి |
|---|---|---|---|---|
| గూడూరు | 17 | 20468 | 13811 | 6657 |
| గూడూరు అర్బన్ | 21 | 20341 | 15896 | 4445 |
| చిల్లకూరు | 19 | 17703 | 13025 | 4678 |
| కోట | 16 | 18008 | 12858 | 5150 |

గూడూరు డివిజన్‌లో గూడూరు పట్టణం, మండలం, చిల్లకూరు, కోట మండలాల పరిధిలో 73 సచివాలయాలు 76520 కుటుంబాలకు సర్వే చేయాలి. గ్రామ, వార్డు సచివాలయాలు ద్వారా 542 మంది విధులు నిర్వహించే సిబ్బందికి క్లస్టర్ల చొప్పున కుటుంబాలను విభజించారు. వీటికి సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేయడంతో పాటు, ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు నేరుగా అర్హులకందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కానీ క్షేత్ర స్థాయిలో కొందరు సిబ్బంది సక్రమంగా లేకపోవడం, సర్వర్ సమస్యలు రావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు సర్వే చేస్తున్నప్పటికీ లక్ష్యం చేరుకోవడంలో జాప్యం జరుగుతోంది.

● గూడూరు డీఎల్‌డీవో వాణిరెడ్డి మాట్లాడుతూ... ఏకీకృత కుటుంబ సర్వే ప్రారంభంలో సర్వర్ సమస్య ఉన్న మాట వాస్తవమేనన్నారు. ప్రస్తుతం ఎక్కడా ఆ సమస్య లేదన్నారు. సిబ్బంది కూడా వేగంగా సర్వే పూర్తి చేస్తున్నారని పేర్కొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980

**సమస్య:** కోట మండలం తిమ్మానాయుడుపాళెం సమీపంలోని మలుపు వద్ద ర.భ రోడ్డు గుంతలమయమై ప్రమాదకరంగా ఉంది. వాహనచోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. – కృష్ణమూర్తి, వాహనచోదకుడు

**సమాధానం :** త్వరలో శాశ్వత మరమ్మతులు చేపడతాం. –మల్లికార్జునరావు, ఇన్‌ఛార్జి ఏఈ

? పొదలకూరు రూరల్ పరిధిలోని విరువూరు ప్రధాన రహదారి వెంట చెత్త వేయడంతో ఆ మార్గంలో రాకపోకలతో సతమతమవుతున్నాం. – శ్రీనివాసులు, గ్రామస్థుడు

✓ సిబ్బందికి చెప్పి శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటాం. – నరసింహారావు..ఎంపీడీవో

? పొదలకూరు మండలంలోని నావూరు - నావూరుపల్లి గ్రామాల మధ్య రోడ్డుపక్కనే విద్యుత్తు స్తంభాలు ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. –శ్రీనివాసులు, స్థానికుడు

✓ సమస్య పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాసులు, డిస్కం ఏఈ

? తోటపల్లిగూడూరు మండల పరిధిలోని కోడూరు పంచాయతీ పాతపాలెం రోడ్డు పూర్తి గుంతలమయంగా మారింది. వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – వెంకటరమణ, స్థానికుడు

✓ ప్రభుత్వానికి నివేదిక పంపించాం. నిధులు మంజూరు కాగానే నిర్మాణ పనులు చేపడతాం. – రమేశ్, పంచాయతీరాజ్ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం రావూరివాకం డ్రిగ వద్ద రోడ్డుపక్కనే పేడదిబ్బలు వేస్తున్నారు. స్థానికులతో పాటు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. – మదన్, స్థానికుడు

✓ వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. రోడ్డు పక్కనే వ్యర్థాలు వేయకుండా చూస్తాం. – ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి

? గూడూరు పురపాలక పరిధిలోని నాయీ బ్రాహ్మణకాలనీలో కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రి సమయాల్లో రాకపోకలు సాగించాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. – ప్రభు, గూడూరు

✓ వీధి దీపాలు వేసేలా చర్యలు తీసుకుంటాం. – వెంకటేశ్వర్లు, పురపాలక కమిషనర్

## కామాక్షమ్మకు వెండి వింజామర బహూకరణ

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: జొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారికి పొదలకూరుకు చెందిన కామాక్షి ఆర్థ్య పేరున కామాక్షి కార్తిక్‌లు నిత్య అర్జిత సేవల్లో ఉపయోగించుకునే 94 గ్రాముల విలువైన వెండి వింజామరను ఆలయ సహాయ కమిషనర్ అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డికి అందిజేశారు. దీంతో పాటు నిత్యాన్నదాన టికెట్ కౌంటర్ నిర్వహణ కోసం అధునాతన కంప్యూటర్‌ను ఎన్‌డీసీసీ బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు ఆలయ ఈవోకు అందించారు. కార్యక్రమంలో జీఎం సరిత, శ్రీనివాస భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ఈవోకు కంప్యూటర్ ఇస్తున్న దాత

## పన్ను బకాయిల్లో పొదలకూరు చివరి స్థానం

పొదలకూరులో ఇంటి పన్ను వసూలు చేస్తున్న డీఎల్‌పీవో రమణయ్య

పొదలకూరు, రాపూరు, న్యూస్‌టుడే: ఇంటి పన్ను వసూళ్లలో పొదలకూరు జిల్లాలోనే చివరి స్థానంలో ఉందని డీఎల్‌పీవో రమణయ్య తెలిపారు. శుక్రవారం పొదలకూరులో కొన్ని దుకాణాలు తిరిగి ఇంటిపన్నులు వసూలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఏడాదికి రూ.47 లక్షలు వసూలు చేయాల్సి ఉండగా, 2010 నుంచి సుమారు రూ.1.60 కోట్ల వరకు బకాయిలు పేరుకుపోయాయన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్‌తో జరిగిన సమీక్షా సమావేశంలో పొదలకూరును ప్రస్తావిస్తుండడంతో స్వయంగా తానే పరిశీలనకు వచ్చానని తెలిపారు. అనంతరం రాపూరులో పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. మేజర్ పంచాయతీలోనే రూ.70 లక్షలు పాత బకాయిలు ఉన్నాయని, ఈ ఏడాదికి మరో రూ.50 లక్షలు వసూలు చేయాల్సి ఉందని, మిగిలిన పంచాయతీల్లో మొత్తం రూ.40 లక్షలు బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు.

## రోగులకు వైద్య పరీక్షలు

ముత్తుకూరు, చిల్లకూరు: కృష్ణపట్నం పంచాయతీలో అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్, అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అపోలో ఆసుపత్రి వైద్యులు పలువురు రోగులకు పరీక్షలు నిర్వహించారు. ● చిల్లకూరు మండలంలోని వల్లిపేడు ఉన్నత పాఠశాలలో ఎంవీరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. ఫౌండేషన్ ప్రతినిధులు లీలామోహన్‌కృష్ణ పాల్గొన్నారు.

### పొంచి ఉన్న ప్రమాదం

చిన్నచెరుకూరు-కాకుపల్లి ప్రధానరోడ్డు మార్గంలో రావూరివారికండ్రిగ సమీపంలో మలుపు వద్ద కల్వర్టు దెబ్బతింది. ఈ మార్గంలో ముత్తుకూరు, కృష్ణపట్నం పోర్టుకు భారీ వాహనాలు తరచూ వెళతుంటాయి. కల్వర్టుకు ఇరువైపులా గోడ లేకపోవడంతో వాహనాలు అదుపుతప్పి కాలువలో పడుతున్నాయి. రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదని వాహనదారులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

### చెర్లోపాలెంలో దాహం.. దాహం

చెర్లోపాలెం గ్రామంలోని కట్టకింద ప్రజలు తాగునీటికి అవస్థలు తప్పడం లేదు. శుద్ధ జలం అందించాలని వైకాపా పాలనలో ఎంపీ నిధులు రూ.5 లక్షలు వెచ్చించి నిర్మించారు. యంత్రాలు మరమ్మతులకు గురవడంతో బాగు చేయకుండా వదిలేశారు. వినియోగంలో లేక స్థానికులు దూరప్రాంతాల నుంచి వాటర్ ప్లాంట్ల ద్వారా నీరు తెచ్చుకుంటున్నారు. వేసవి కాలం సమీపిస్తోందని అధికారులు స్పందించి బాగు చేయాలని పలువురు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు

### చెత్త కుప్పల్లో వెళ్లేదెలా..!

విడవలూరులో పారిశుద్ధ్య చర్యలు అధ్వానంగా ఉన్నాయి. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. విడవలూరు పెనుగొండమ్మ గుడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మార్గంలో చెత్త రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోవడంతో రాకపోకలకు పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ సిబ్బంది కనీసం నెలకోసారైనా శుభ్రం చేయాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, విడవలూరు

### విద్యుత్తు సరఫరాకు అంతరాయం

గూడూరు మండలం తుంగపాలెం వద్ద ముళ్ల చెట్ల మధ్యలో విద్యుత్తు నియంత్రిక ఉంది. చిన్నపాటి గాలి వీచినా ఫీజులు పోయి సరఫరాకు అంతరాయం కలుగుతోందని స్థానికులు చెబుతున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదన్న విమర్శలున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్తు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, గూడూరు

### నాలుగేళ్లుగా.. వినియోగంలో లేక..

మరుపూరు ప్రధాన రహదారి వద్ద ఉన్న ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన అదనపు గది నాలుగేళ్లుగా నిరుపయోగంగా ఉంది. 2014 తెదేపా పాలనలో అప్పటి మంత్రి సోమిరెడ్డి ఆదేశాలతో రూ.5 లక్షల వ్యయంతో గది నిర్మించారు. గతపాలనలో తరగతుల విలీనం కారణంగా విద్యార్థుల సంఖ్య తగ్గింది. ఆ భవనంలో 'నాడు-నేడు' సామగ్రితో నింపేశారు. అధికారులు స్పందించి గది వినియోగంలోకి తేవాలని పలువురు సూచిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

## దౌర్జన్యం కేసులో రెండేళ్ల జైలు

పొదలకూరు, న్యూస్‌టుడే: విద్యార్థిపై దౌర్జన్యంచేసి నగదు, ఏటీఎం కార్డు లాక్కెళ్లిన కేసులో ఇద్దరు నిందితులకు శుక్రవారం గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి బీవీ సులోచనరాణి రెండేళ్ల జైలుశిక్ష రూ.5000 జరిమానా విధించినట్లు ఎస్సై హనీఫ్ తెలిపారు. 2018లో పొదలకూరు మండలం అంకుపల్లికి చెందిన అన్నెం మధు నెల్లూరులో డిగ్రీ చదువుతున్నాడు. గ్రామానికి వెళ్లేందుకు కనుపర్తి అడ్డరోడ్డు వద్ద ఆటో కోసం వేచి ఉండగా నెల్లూరుకు చెందిన కడివేటి సునీల్, పొదలకూరు ఎమ్మార్వో కాలనీకి చెందిన కాలేషా కలిసి యువకుడిపై దౌర్జన్యం చేశారు. అతని వద్ద ఉన్న రూ.200 నగదు, ఏటీఎం కార్డును బలవంతంగా లాక్కెళ్లడంతో అప్పట్లో పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. సుమారు ఏడేళ్లుగా కోర్టులో విచారణ జరిపిన తరువాత న్యాయమూర్తి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు వెలువడించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## బుచ్చిలో కారుకు నిప్పు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: బుచ్చి పురపాలక పరిధిలోని బేల్దారి పాళెం వద్ద కారుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. గురువారం రాత్రి బేల్దారిపాళెంలోని సుమన్ అనే వ్యక్తికి చెందిన కారు ఇంటి ఎదుట నిలిపారు. శుక్రవారం వేకువజామున కొందరు వ్యక్తులు నిప్పంటించగా పెద్దగా మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కల వారు చూసి యజమానికి చెప్పగా వెంటనే ఆర్పేశారు. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## వేర్వేరు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

చిల్లకూరు, కోవూరు, న్యూస్‌టుడే: వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాల్లో నలుగురికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. చిల్లకూరులోని శంకరన్ గిరిజన కాలనీ సమీపంలో శుక్రవారం సాయంత్రం ద్విచక్రవాహనాలు అదుపుతప్పి ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో రాజశేఖర్, మురళీకృష్ణలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను నెల్లూరుకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేశామని ఎస్సై సురేష్‌బాబు తెలిపారు. ● కోవూరు మండలం పడుగుపాడు జాతీయ రహదారి ఇనమడుగు క్రాస్‌రోడ్డు వద్ద తురక దశయ్య, మనవడితో కలిసి ద్విచక్రవాహనంపై వెళుతుండగా కారు వేగంగా ఢీకొని వెళ్లిపోయింది. దశయ్యకు గాయాలు కాగా, మనవడికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు 108 సమాచారం ఇవ్వడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పారిశుద్ధ్య చర్యల్లో నిర్లక్ష్యం తగదు

ఫాగింగ్ పరిశీలిస్తున్న అధికారులు

రాపూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సిబ్బంది పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దని డీఎల్‌పీవో రమణయ్య అన్నారు. రాపూరులో శుక్రవారం నిర్వహించిన ఫాగింగ్ కార్యక్రమాన్ని డీఎల్‌పీవో రమణయ్య పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు విన్నవించిన వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. వ్యాధులకు కారణమవుతున్న దోమలు, పందుల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పంచాయతీ కార్యాలయంలో దస్త్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. సర్పంచి భూపతి జయమ్మ, మండల పంచాయతీ ఇన్‌ఛార్జి విస్తరణాధికారి బాలకృష్ణారెడ్డి తదితరులున్నారు.

### పైపులు పగిలి.. తాగునీరు నేలపాలు

విడవలూరు మండలం పార్లపల్లి పంచాయతీ పరిధిలోని రాళ్లమిట్ట సమీపంలో విద్యుత్తు స్తంభాలు వేసే క్రమంలో తాగునీటి పైపులు పగిలిపోయాయి. రెండు రోజులుగా నీరు వృథాగా పోతోంది. దారంతా బురదమయంగా మారుతున్నా.. అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, విడవలూరు

## విద్యుత్తు సమస్యల పరిశీలన

సైదాపురం, న్యూస్‌టుడే : మండల పరిధిలోని వేములచేడులో శుక్రవారం కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్తు తీగల పరిస్థితి, రైతులకు సంబంధించి నియంత్రికలు, సరఫరాలో సమస్యలపై వారితో చర్చించారు. కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో డిస్కం ఏఈ నాగభూషణ్ నాయక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భకోశ వ్యాధులపై అవగాహన

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే : జగదేవిపేట పశువైద్యశాల పరిధిలోని కొమరికలో పశుసంవర్ధకశాఖ, రాష్ట్రీయ గోకుల్ మిషన్, స్వర్ణ భారత్ ట్రస్టు ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గర్భకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ వెంకట సుధాకర్ అవగాహన కల్పించి చికిత్స చేశారు. అనంతరం లేగ దూడలకు నట్టనివారణ మందులు పంపిణీ చేశారు. స్వర్ణ భారత్ ట్రస్టు డైరెక్టర్ నాయుడు, డిప్యూటీ డైరెక్టర్ సోమయ్య, ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు మండలాల పశువైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రోన్ పిచికారీ.. రైతులకు ఉపకారి

### గ్రామాల్లో తొలగిన కూలీల సమస్య..

న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

వరి పైరులో మందు పిచికారీ చేస్తున్న డ్రోన్

ప్రతి ఏడాది కూలీల కొరత పెరుగుతోంది. అన్నదాతలకు పెట్టుబడి ఖర్చులు కూడా అధికమవుతున్నాయి. రైతులకు సహకారం అందించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. ఆధునిక, సాంకేతిక విధానాలపై దృష్టి సారించింది.

● వ్యవసాయంలో సాంకేతికను అందుబాటులో తెచ్చి డ్రోన్లతో మందులు పిచికారీ చేసేందుకు శ్రీకారం చుట్టింది. సమయం, నగదు ఆదా అవుతుండడంతో గూడూరు, చిల్లకూరు, కోట, సైదాపురం, మనుబోలు, కలువాయి, రాపూరు మండలాల్లో రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రత్యేక యాప్ ద్వారా రైతులు క్యాబ్ తరహాలో డ్రోన్‌లను బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. డ్రోన్‌లను ఆన్‌లైన్‌లో రైతులకు అవసరమైనప్పుడు నమోదు చేసుకోవచ్చు. చరవాణిలో గూగుల్ ప్లే స్టోర్‌కి వెళ్లి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అన్నదాతల మొబైల్ నెంబర్, వివరాలు నమోదు చేసుకోవాలి. లొకేషన్ ఆధారంగా సమీపంలో ఉన్న డ్రోన్ల వివరాలు చూపిస్తుండగా, దాని ఆధారంగా బుక్ చేసుకోవచ్చు. రైతు సేవ కేంద్రాల వద్ద గోడపత్రికల్లో ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా బుక్ చేసుకోవచ్చు. డ్రోన్ల ద్వారా పిచికారీ చేసుకోవడం ద్వారా కూలీల సమస్య అధిగమించవచ్చు..

80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు అందజేసి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పొలాల్లో సస్యరక్షణ, మందులు పిచికారీ, విత్తనాలు చల్లడానికి డ్రోన్లను ఉపయోగిస్తారు. ఎక్కువ మంది పురుగు మందులు పిచికారీ చేసేందుకు వినియోగిస్తున్నారు. నిర్వాహకులు అద్దెకిచ్చి ఉపాధి పొందుతున్నారు.

● గూడూరు ఏడీఏ గోపి నాయక్ మాట్లాడుతూ... డ్రోన్ల పిచికారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సమయంతో పాటు నగదు ఆదా అవుతుందని ఎక్కువ మంది మొగ్గుచూపుతున్నారని పేర్కొన్నారు.

## గుత్తేదారు నిర్వాకం.. ప్రయాణికులకు నరకం

న్యూస్‌టుడే, మనుబోలు

మడమనూరు సమీపంలో అధ్వానంగా రోడ్డు

మనుబోలు-పొదలకూరు ఆర్‌అండ్‌బి రహదారి దారుణంగా మారడంతో వాహనచోదకులు, ప్రయాణికులు హడలిపోతున్నారు. అడుగడుగునా గుంతలు ఏర్పడడంతో ఆ మార్గంలో వెళ్లే వారంతా గమ్యం చేరెదెలా అంటూ నరకయాతన పడుతున్నారు. గుత్తేదారు నిర్వాకం..

మండలంలోని చెర్లోపల్లి, బండేపల్లి, మడమనూరు, అక్కంపేట, వీరంపల్లి గ్రామాల మీదుగా వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారిపై భారీ గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారింది. గత వైకాపా పాలనలో మడమనూరు జగనన్న కాలనీ వద్ద జరిగిన ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. భారీ గుంతలు ఏర్పడడంతో అటు వెళ్లాలంటే ఎవరూ సాహసించడం లేదు. కూటమి ప్రభుత్వం రాగానే వీరంపల్లి అడ్డరోడ్డు జాతీయ రహదారి నుంచి సుమారు 7 కి.మీ. మేర సుమారు రూ.7 లక్షలతో మరమ్మతులు చేపట్టారు. నాణ్యత లోపించడంతో ఏడాదికే గుంతలు ఏర్పడ్డాయి. ఎమ్మెల్యే సోమిరెడ్డి చొరవతో గతేడాది డిసెంబరులో టెండర్లు పిలిచారు. సుమారు రూ.3.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మూడు నెలలు గడుస్తున్నా సదరు గుత్తేదారుడు స్పందించలేదన్న విమర్శలున్నాయి. రోడ్డు గుంతలమయంగా మారడంతో రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు.

### రూ.3.5 కోట్లు మంజూరైనా పనులు చేయడంలో జాప్యం

అధికారుల పర్యవేక్షణ లోపంతో రహదారి నాణ్యత మూణ్నాళ్ల ముచ్చటగా మారింది. రాత్రివేళల్లో అటుగా రాకపోకలు సాగిస్తున్న పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారు.

● ర.భ ఇన్‌ఛార్జి ఏఈ శ్రీనివాసులు మాట్లాడుతూ... మనుబోలు-పొదలకూరు మార్గంలో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. పనులు దక్కించుకొని మూడు నెలలు గడుస్తున్నా చేయని గుత్తేదారుడికి నోటీసులిచ్చామని తెలిపారు. వారం రోజుల్లో పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## విద్యుత్తు బస్సులతో ఆర్టీసీకి నష్టం

నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు బస్సుల పేరిట ప్రైవేట్ కంపెనీకి ఆర్టీసీ స్థలాలను కట్టబెట్టడం అన్యాయమని ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు శ్రీనివాసులు తెలిపారు. గూడూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్తు బస్సులు ఏర్పాటు వల్ల ఆర్టీసీకి నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నెలరోజులుగా అంధకారం

కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బలోని శీనయ్య ఇంటి వీధిలో విద్యుత్తు దీపం నెల రోజులుగా వెలగడంలేదు. స్థానికులు అంధకారంలో ఇంటి నుంచి బయటకు రావాలంటే భయమేస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కొన్నిచోట్ల పగలు, రాత్రి నిత్యం విద్యుత్తు దీపాలు వెలుగుతున్నాయని, ప్రజలు అవస్థలు పడుతున్న చోట పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, కోవూరు, విడవలూరు

(c) eenadu

నెల్లూరు
• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నెల్లూరు (విద్యుత్తు), న్యూస్‌టుడే: పలు సబ్‌స్టేషన్లలో మరమ్మతులు, తీగలకు అడ్డుగా ఉన్న చెట్టుకొమ్మల తొలగింపులో భాగంగా శనివారం ఉదయం పలు ప్రాంతాల్లో విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని ఈఈ ఎం.శ్రీధర్ ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు గంగ సబ్‌స్టేషన్ పరిధిలో ఎన్‌టీఆర్ కాలనీ, శివాజీ నగర్, ఎస్టీసీ కాలనీ, బైపాస్ రోడ్డులో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు ఉండదు. ఎన్‌జీఓ నగర్ సబ్‌స్టేషన్ ప్రాంతంలో రామచంద్రపురం, రామకృష్ణ నగర్, రాయపుపాళెంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తుకు అంతరాయం ఉంటుంది. సరస్వతి నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని సరస్వతినగర్, మాగుంట సుబ్బరామిరెడ్డి ఇంటి పరిసర ప్రాంతాలు, కేవీఆర్ పెట్రోల్ బంకు, రైతు బజార్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్తు ఉండదని తెలిపారు.

## 26 నుంచి రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు శ్రీ రంగనాథస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 26 నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు జరుగనున్నాయి. 26న సాయంత్రం అంకురార్పణతో ప్రారంభమయ్యే ఉత్సవాల్లో రోజూ వాహన సేవలు ఉంటాయని ఆలయ అధికారులు తెలిపారు. 3వ తేదీ బంగారు గరుడ సేవ, 4న కళ్యాణం, 5న రథోత్సవం, 6న తెప్పోత్సవం జరుగుతాయన్నారు.

**మేమున్నాం.. మీకు తోడుగా!** (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

**సమస్య:** కల్లూరిపల్లిలోని సాయినగరు గుడి ప్రాంతంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. ఇబ్బందులు పడుతున్నాం. – చంద్రశేఖర్

**సమాధానం:** కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, నగరపాలకసంస్థ వెటర్నరీ అధికారి

? వేదాయపాళెం గాంధీనగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. – అబ్దుల్లా

✓ కాలువలు శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ దినేష్, ఆరోగ్యాధికారి

- న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

మాట్లాడుతున్న న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వాణి

## అందరికీ సమన్యాయం

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి మాట్లాడుతూ ప్రజలందరికీ సమన్యాయం జరిగేలా ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపుకొంటున్నారని తెలిపారు. భారత దేశంలో పేదలకు ఉచితంగా న్యాయ సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవిప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 22న జంగమ కులస్థుల వనభోజనం

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: జంగమ సేవా సంఘం 12వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 22న వనభోజన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ గౌరవాధ్యక్షుడు దశరధరామయ్య తెలిపారు. నెల్లూరు మూలాపేటలోని వీరశైవ కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తోటపల్లిగూడూరు మండలం వరిగొండలోని శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో జరిగే వన మహోత్సవంలో జంగమ కులస్థులు పాల్గొనాలని కోరారు.

# ప్రకృతి వ్యవసాయం

న్యూస్‌టుడే, నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట)

**స్టాళ్ల ఏర్పాటు ● ఉత్పత్తులకు ఆదరణ**

రసాయన ఎరువులతో భూసారం దెబ్బతింటోంది. వాటితో పండించిన పంట ఉత్పత్తులు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయి. కషాయాలు, జీవామృతంతో పంటలు సాగు చేసేలా అన్నదాతలకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా రబీ సీజన్‌లో 5లక్షలు, ఖరీఫ్‌లో 3లక్షల ఎకరాల్లో సాగు జరుగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు జిల్లాలో 482 గ్రామాల్లో 49,639 మంది

ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను ప్రోత్సహిస్తూ.. వారు పండించే పంట ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు. అమ్మకాలు పెంచి ఆదాయం అందేలా చేస్తూ.. ప్రజలకు నాణ్యమైన కూరగాయలు, ఆకుకూరలు అందించడమే లక్ష్యంగా చేసుకున్నారు. ఇందుకు రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేస్తుండగా.. డిమాండ్ పెరుగుతోంది.

కలెక్టరేట్‌లోని స్టాల్ వద్ద పంట ఉత్పత్తులు కొనుగోలు చేస్తున్న ప్రజలు

రైతులు 63,822 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్నారు. ఈ విధానంలో అధికంగా ఉద్యాన పంటలు, పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు సాగవుతున్నాయి.

### ప్రతి వారం రూ.లక్ష వ్యాపారం

ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరుగుతుంది. కలెక్టరేట్, మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాలు రద్దీగా ఉంటాయి. ఈ క్రమంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో రైతుల ద్వారా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన ఉత్పత్తులను అమ్మకాలు చేసేలా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్ద ఒక్క రోజే రూ.25వేల వరకు అమ్మకాలు జరుగుతున్నాయి. 37 మండలాల్లో రూ.80వేల వరకు అమ్మకాలు జరుగుతూ రైతులకు ఆదాయం సమకూరుతోంది.

### పెరుగుతున్న డిమాండ్

ప్రతి వారం 38 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నాం. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ అమ్మకాలు జరుగుతున్నాయి. ప్రజలు పెద్దఎత్తున ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. – కన్నయ్య, ఆర్‌వైఎస్ఎస్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్

## మైనార్టీల సంక్షేమమే లక్ష్యం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: మైనార్టీల సంక్షేమమే లక్ష్యమని మంత్రి నారాయణ సతీమణి రమాదేవి అన్నారు. శుక్రవారం నెల్లూరు గోమతినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ముస్లిం మైనార్టీ నేతలు, మత పెద్దలతో సమావేశమయ్యారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరుల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలు, మైనార్టీల సంక్షేమం, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. కార్పొరేటర్ కరిముల్లా, నాయకులు ఇంతియాజ్, జాఫర్, మైనుద్దీన్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తి అవసరం

బహుమతులు అందుకున్న విద్యార్థులతో నుడా ఛైర్మన్

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: తల్లిదండ్రుల కలలను సాకారం చేసేలా అందరూ కష్టపడి చదవాలని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. శుక్రవారం ఏసీనగర్‌లోని మల్లెల సంజీవయ్య మెమోరియల్ స్కూల్లో యాన్యువల్ స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో నందమూరి బాలకృష్ణ సేవా సమితి పేరుపై రూ.లక్ష విలువ చేసే స్పోర్ట్స్ కిట్లను అందించినట్లు తెలిపారు. విద్యార్థులతో క్రీడలతో పాటు విద్యలో కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. మంత్రి నారాయణ సహకారంతో రూ.12కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కోటంరెడ్డి సంధ్య, మురళీకృష్ణ, ఉచ్చి భువనేశ్వరిప్రసాద్, మల్లికార్జున, సుబహాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## నరసం నూతన కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లా నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం(నరసం) నూతన కార్యవర్గం ఎన్నికైంది. నగరంలోని అన్నమయ్య సర్కిల్ వద్ద ఎన్టీఆర్ పార్కులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా సుభద్రాదేవి, ఉపాధ్యక్షురాలిగా నాగేశ్వరమ్మ, కార్యదర్శిగా భారతి, సహకార్యదర్శిగా అరుణ, కోశాధికారిగా లక్ష్మీ, ప్రచార కార్యదర్శిగా నజ్మాషమ్మి, గౌరవ అధ్యక్షురాలిగా సులోచన ఎన్నికయ్యారు. వీరిని నరసం రాష్ట్ర కార్యదర్శి అన్నపూర్ణ అభినందించారు.

## జామియా మసీదును గుర్తు పెట్టుకోవాలి

ఇఫ్తార్ విందులో వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: జామియా మసీదును తరతరాలు గుర్తు పెట్టుకోవాలని, మసీదు స్థలంలో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మించనున్నట్లు వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. శుక్రవారం నెల్లూరు నగరం శిఖరంవారివీధిలోని జామియా మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మసీదుకు నూతన కమిటీని నియమించామని, అందరూ కలిసి దేవుడి పని చేయాలన్నారు. వక్ఫ్ సంస్థలకు ఆదాయాన్ని పెంచి పేద ముస్లిం సమాజానికి ఉపయోగించాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఇంతియాజ్, నస్నేసాహెబ్, సాబీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### మురుగు కదలక.. దోమలకు వేదిక

నగరంలోని అరవింద్ నగర్ ప్రాంతం పాత నెల్లూరు ఆసుపత్రి ఆనుకుని కాలువలో చెత్తాచెదారాలు, వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. మురుగు ముందుకు కదలక దోమల ఉత్పత్తి కేంద్రంగా మారింది. ఈ కాలువ పలుచోట్ల ఆక్రమణలకు గురైంది. అధికారులు స్పందించి పూడికలు తీయించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

### పట్టపగలే ఇసుక రవాణా

నెల్లూరు నగరంలో పట్టపగలే ఇసుక తరలిపోతోంది. రవాణాకు నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదు. టిప్పర్లు నగర రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. వేగంగా వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
– న్యూస్‌టుడే, నెల్లూరు (వేదాయపాలెం)

### రహదారితో సరి.. కాలువలేవీ!



నెల్లూరు నగరంలోని ఆనం వెంకురెడ్డి నగర్‌లో సమస్యలు తిష్ఠ వేశాయి. కొన్నిచోట్ల సిమెంటు రోడ్లు నిర్మించలేదు. ఇంకొన్ని చోట్ల రహదారుల వెంట కాలువలు లేకపోవడంతో మురుగునీరు పారక స్థానికులు దోమలతో అవస్థలు పడుతున్నారు. నగరపాలక అధికారులు కాలువలు, రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే,నెల్లూరు(పద్మావతిసెంటర్)

### వసతి గృహానికి టీవీ అందజేత

నెల్లూరు నగరం బట్వాడిపాలెంలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహానికి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ రాజేష్ టీవీ బహూకరించారు. శుక్రవారం దాతతో కలిసి భాజపా నాయకులు టీవీని హాస్టల్ అధికారులకు అందజేశారు. ఏఎస్‌డబ్ల్యూవో గీతాదేవి, హాస్టల్ అధికారి సౌజన్య, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు గోవిందరెడ్డి, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

### వాహనాలతో రాకపోకలకు అవస్థలే

నెల్లూరు నగరం పొదలకూరురోడ్డులో ఇటీవలే నాలుగు వరుసల రహదారి నిర్మించారు. రోడ్డు మార్జిన్లు ఇప్పటికే ఆక్రమించారు. వాటికి ఎదురుగా వాహనాలు అడ్డదిడ్డంగా నిలిపేస్తుండటంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

## అమలుకాని ప్రభుత్వ హామీలు

కలెక్టరేట్ వద్ద దీక్షలో కౌలు రైతులు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ నిధులు రైతులందరికీ ఇవ్వాలని కౌలురైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట 30 గంటల దీక్షలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కౌలు రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. బడ్జెట్‌లో కూడా కౌలు రైతుల సంక్షేమ కోసం, వ్యవసాయానికి తగినంత కేటాయింపులు లేవన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, నాయకులు చంద్ర రాజగోపాల్, టి.గోపాల్, గురునాథం, పుల్లయ్య, వెంగయ్య, జయమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆసక్తి.. క్రీడా కీర్తి

చెస్‌లో చిన్నారుల ప్రతిభ

న్యూస్‌టుడే, నెల్లూరు(వేదాయపాలెం)

చిన్న వయసులో చదువులో ప్రతిభ చూపుతూ క్రీడా పోటీల్లో పతకాలు సాధిస్తున్నారు.. నగరానికి చెందిన ఇద్దరు చిన్నారులు. ఎత్తుకు పై ఎత్తు వేస్తూ ప్రత్యర్థికి ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు తీసుకుని చదరంగంలో పట్టు కోసం కష్టపడుతున్నారు.

### మూడేళ్ల వయసు నుంచే..

నగరానికి చెందిన రమేష్ బాబు, పద్మశ్రీ చౌదరి దంపతుల కుమార్తె స్థితశ్రీ చౌదరికి మూడేళ్ల వయసు. ఎల్‌కేజీ చదువుతోంది. చిన్ననాటి నుంచే చెస్ అంటే ఇష్టం. అదే ఆసక్తికి తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడైంది. ప్రత్యేకంగా శిక్షణ ఇప్పిస్తున్నారు. గతేడాది ధర్మవరంలో జరిగిన డాక్టర్ ఎస్.నాగమణి మెమోరియల్ ఆలిండియా ఓపెన్ చెస్ పోటీల్లో తృతీయ స్థానం, విజయవాడలో జరిగిన తెలుగు రాష్ట్రాల ఓపెన్ చెస్ పోటీల్లో 5వ స్థానం సాధించింది.

### బెస్ట్ ప్లేయరుగా

నగరానికి చెందిన సతీష్‌కుమార్, సునీత దంపతుల కుమారుడు బైన హనుమేష్. అయిదో తరగతి చదువుతున్నాడు. ఒకటో తరగతి నుంచే చదరంగం అంటే ఆసక్తి. అదే ఆసక్తిని గుర్తించి తల్లిదండ్రులు మరింత శిక్షణ ఇప్పించాలని నిర్ణయించుకున్నారు. వెంకటగిరిలో ఆలిండియా ఓపెన్ పోటీల్లో 5వ స్థానం సాధించాడు. 2024లో జరిగిన తెలుగు రాష్ట్రాల ఓపెన్ చెస్ టోర్నమెంటులో నాలుగో స్థానం, ఆంధ్రప్రదేశ్ చెస్ సమాఖ్య ఓపెన్ చెస్ టోర్నీలో 5వ స్థానం, వన్ డే ఓపెన్ చెస్ పోటీల్లో తృతీయ స్థానం, ఆలిండియా వన్ డే ఓపెన్ రాపిడ్ చెస్ పోటీల్లో తృతీయ స్థానం, డాక్టర్ ఎస్. నాగమణి మెమోరియల్ ఆలిండియా ఓపెన్ చెస్ టోర్నమెంటులో 6వ స్థానం, విజయవాడలో జరిగిన ఫిడే క్లాసికల్, ఆలిండియా పోటీల్లో బెస్ట్ ప్లేయరుగా అవార్డు సాధించాడు.

## రాజరాజేశ్వరి అమ్మవారికి కుంభ హారతులు

పూజల్లో పాల్గొన్న భక్తులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం దర్గామిట్ట శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. రాహుకాల ఉద్యాపన పూజలో పాల్గొన్న భక్తులు అమ్మవారికి చీరజాకెట్టు, నిమ్మకాయల మాలలు సమర్పించారు. రాహుకాల దీపాలు పెట్టి పూజలు చేశారు. అర్చకులు కుంభహారతి ఇచ్చి పల్లకీ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ శిరీష, ఈవో జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

## వేడుకగా ధ్వజావరోహణ

ధ్వజావరోహణ కార్యక్రమంలో అర్చకులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు మూలాపేట మూలస్థానేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ధ్వజావరోహణ కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులకు తిరుచ్చి వాహనంపై ఆలయ ప్రదక్షిణ నిర్వహించారు. కార్యక్రమంరో ఆలయ ఛైర్మన్ అజయ్‌కుమార్ రెడ్డి, ఈవో వెంకట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ● మూలాపేటలోని నీలకంఠేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అశ్వ వాహన సేవ నిర్వహించారు.

## శాసన మండలిలో వైకాపా సభ్యుల తీరు బాధాకరం

మాట్లాడుతున్న జయప్రకాశ్ నారాయణ

నెల్లూరు(పద్మావతి సెంటర్), న్యూస్‌టుడే: శాసన మండలిలో శుక్రవారం రోజు జరిగిన సంఘటనలు రాష్ట్ర రాజకీయ చరిత్రలో దురదృష్టకరమైన అధ్యాయంగా మిగిలి పోతాయని భాజపా రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ అన్నారు. నగరంలోని భాజపా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ అనేది చర్చలకు, విధాన నిర్ణయాలకు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఉన్న పవిత్ర వేదికని.. అలాంటి చోట వేంకటేశ్వర స్వామి ఫొటోలతో వైకాపా సభ్యులు నిరసన తెలపడం బాధాకరం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్, జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా అభివృద్ధి పనులు

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన వినతుల్లో ఇప్పటికే రూ.27కోట్లతో 240 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయగా.. శరవేగంగా పనులు జరుగుతున్నాయని తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీజీహెచ్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మడపర్తి శ్రీనివాసులు, నాయకులు ఎల్‌పీ కృష్ణారెడ్డి, ఖాదర్‌బాషా, సుధాకర్, తోట శోభారాణి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ స్థలాలు ప్రైవేటుకు ఇవ్వడం తగదు

నెల్లూరు–2 డిపో గ్యారేజీ ఎదుట ఆందోళన చేస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: విద్యుత్ బస్సుల పేరుతో విలువైన ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ఆలోచన విరమించాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ నారాయణ రావు అన్నారు. ఆర్టీసీ స్థలాలను బదలాయించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ శుక్రవారం నెల్లూరు-2 డిపో గ్యారేజీ ఎదుట ఎంప్లాయిస్ యూనియన్ ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు భాగస్వామ్యంతో విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టేందుకు రాష్ట్రంలో 12 డిపోలకు చెందిన స్థలాలను అప్పగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు యుగంధర్, కార్యదర్శి ఓవీ ప్రసాద్, నాయకులు పెంచలయ్య, కె.ప్రసాద్, రవికుమార్, రమణయ్య, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు దుకాణాలు సీజ్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరపాలకసంస్థకు చెందిన దుకాణాలకు సంబంధించి నెలవారీ అద్దెలు, రెన్యువల్ మొత్తాలు చెల్లించకపోవడంతో కమిషనర్ వైవో నందన్ ఆదేశాల మేరకు రెవెన్యూ విభాగం అధికారులు చర్యలు చేపట్టారు. శుక్రవారం సుబేదారుపేట షాపింగ్ కాంప్లెక్స్, ఎన్‌సీ బిల్డింగ్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో నాలుగు దుకాణాలను మూసి వేశారు. ఎన్‌సీ బిల్డింగ్ షాపింగ్ కాంప్లెక్స్‌లో 9వ నంబరు షాపు రూ.6.18 లక్షలు, 15వ షాపు రూ.6.18లక్షలు, సుబేదారుపేట షాపింగ్ కాంప్లెక్స్‌లో 4వ నంబరు షాపు రూ.12లక్షలు, 9వ నంబరు షాపు రూ.12లక్షలు బకాయిలు చెల్లించని కారణంగా సంబంధిత దుకాణాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాన్ని ఆవిష్కరిస్తున్న నగర ఏఎస్పీ దీక్ష

## మార్కెట్లోకి ఈ విటారా ఎస్‌యూవీ విడుదల

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: నెల్లూరులోని భార్గవి నెక్సా షోరూంలో శుక్రవారం ఎలక్ట్రిక్ ఈ విటారా ఎస్‌యూవీ వాహనాన్ని నగర ఏఎస్పీ దీక్ష విడుదల చేశారు. కార్యక్రమంలో వేదాయపాలెం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస రావు, భార్గవి నెక్సా మేనేజింగ్ డైరెక్టర్ కొండా నిరంజన్ రెడ్డి, ఈడీ కొండా ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ అందుబాటు ధరల్లో ఉన్నాయన్నారు.

**తెరపై ఈనాడు**

**పార్వీ సినిమాస్ (ఎం.I) షెడ్యూల్:** స్క్రీన్..1. నవాబ్ కేఫ్ (తెలుగు), బుకి (తెలుగు), స్క్రీన్ 2..హే బల్వన్త్ (తెలుగు), స్క్రీన్.3..కపుల్ ఫ్రెండ్లీ (తెలుగు), పంకీ (తెలుగు), **పార్వీ సినిమాస్ (స్పైస్):** స్క్రీన్.1.. కపుల్ ఫ్రెండ్లీ (తెలుగు), స్క్రీన్ 2. గోట్ 3డి (ఇంగ్లిష్), స్క్రీన్ 3. పంకీ (తెలుగు), స్క్రీన్ 4. నవాబ్ కేఫ్ (తెలుగు), బుకి (తెలుగు), స్క్రీన్. 5..హే బల్వన్త్ (తెలుగు), **రైన్ సినిమా షెడ్యూల్ :** స్క్రీన్..1 .హే బల్వన్త్. (తెలుగు), స్క్రీన్ 2. కపుల్ ఫ్రెండ్లీ (తెలుగు), స్క్రీన్ 3. నవాబ్ కేఫ్ (తెలుగు ), స్క్రీన్ 4. ఆల్ఫామెన్ లవ్ వెంజన్స్ (తెలుగు), బుకి (తెలుగు)

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశం నగరంలోని టౌన్‌హాల్ రీడింగ్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, నళిని మోహన్ మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. సమావేశంలో సంఘ నాయకులు మురళీమోహన్, పి.భాస్కర్‌రెడ్డి తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నర్తకి సెంటరులో ప్యాచ్ పనులు

# వీధులు విశాలం.. ఆపై పచ్చందం

న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

నెల్లూరు నగరంలో రోడ్లు ఛిద్రంగా మారాయి. గత వైకాపా ప్రభుత్వం అయిదేళ్ల పాటు నిర్లక్ష్యం చేయడంతో గుంతలమిట్టలుగా తయారయ్యాయి. ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. నగరంలో ఎక్కడా చిన్న గుంత లేకుండా చర్యలు చేపడుతున్నారు. పచ్చదనం పెంచేందుకు నగర వ్యాప్తంగా మొక్కల పెంపకం చేపట్టారు.

### ఎండ్‌టు ఎండ్ రోడ్ల నిర్మాణం

నగరంలోని రహదారులపై మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఎండ్ టు ఎండ్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. వీధులకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించి సిమెంటు రోడ్లు నిర్మిస్తున్నారు. మూలాపేట పొట్టి శ్రీరాములు విగ్రహం, రామయ్యబడి, బాలాజీనగర్, సీఏఎం స్కూల్ తదితర ప్రాంతాల్లో వీధులకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించి సిమెంటు రోడ్డు పనులు చేపట్టారు. దీంతో వీధులు విశాలంగా మారుతున్నాయి. అలాగే సిమెంటు రోడ్లకు ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభించారు. గత వైకాపా ప్రభుత్వంలో రోడ్లపై పడిన గుంతలను గుర్తించారు. తూతూమంత్రంగా పనులు చేపట్టి బిల్లులు చేసుకున్నారు. మళ్లీ గుంతలు యథావిధిగా కన్పిస్తుండటంతో కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. రోడ్లపై పడిన గుంతల చుట్టూ కత్తిరించి సిమెంటు, కంకరతో నాణ్యతతో పనులు చేపడుతున్నారు.

### 50 వేల మొక్కల పెంపకం

కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు పచ్చదనం పెంపొందించేందుకు పెద్దఎత్తున మొక్కలను పెంచాలని నిర్ణయించారు. వీధుల్లో ప్రతి ఆరు అడుగుల ఒక మొక్కను నాటుతున్నారు. ట్రీగార్డ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. రెండేళ్లలో మొక్కలు భారీగా పెరిగి నీడను ఇవ్వడంతో పాటు కాలుష్యం నియంత్రించేందుకు ఉపయోగపడతాయని అధికారులు చెబుతున్నారు.




(c) eenadu

# నేటి నుంచి గవిమఠం ఉత్సవాలు

**ఉరవకొండ, న్యూస్‌టుడే:** ఆధ్యాత్మికంగా వందల ఏళ్ల చరిత్ర కలిగి, విద్య, వైద్యం, ఉపాధికి వేదికగా మారిన ఉరవకొండ గవిమఠం చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభం కానున్నాయి. అవి ఈనెల 28 వరకు జరుగనున్నాయి. ఏపీ, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలి రానున్నారు.

ప్రధాన వీధిలో ఏనుగు సందడి

- ఈ నెల 21న కంకణధారణ, 24న పీఠాధిపతి చెన్నబసవ రాజేంద్రస్వామి అడ్డపల్లకి ఉత్సవం, 25న బసవేశ్వర వాహనంపై చంద్రమౌళీశ్వరుడు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. 26న సాయంత్రం మహారథోత్సవం ఉంటుంది. ఈ వేడుకలో కీలకమైన ఏనుగు గజలక్ష్మిని కర్ణాటకలోని తుమకూరు నుంచి శుక్రవారం మఠానికి తీసుకువచ్చారు. రథం ఎక్కడ ఆగినా ఏనుగు తోస్తుంది. 28న అశ్వవాహనోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి

## ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో..
# జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు నేడు

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే:** ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాస్థాయి పాఠశాలల ప్రతిభా పాటవ పోటీలు శనివారం జరగనున్నాయి. అనంత నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పీవీకేకే డిగ్రీ, పీజీ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభం కానున్నాయి. గత 4 నెలలుగా అనంతపురం, తాడిపత్రి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, హిందూపురం, ధర్మవరం, కదిరి, మడకశిర కేంద్రాల్లోని వివిధ పాఠశాలల్లో వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం, క్విజ్ విభాగాల్లో పోటీలు జరిగాయి. ఒక్కో విభాగం నుంచి ప్రాంతీయ స్థాయిలో ముగ్గురు చొప్పున మొత్తం 12 మంది విజేతలుగా నిలిచి.. జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. వారికి జిల్లాస్థాయి పోటీలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు అనంతపురంలోని పీవీకేకే కళాశాల వద్దకు విద్యార్థులు చేరుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

కదిరిలోని క్షీర తీర్థంలో పూడిక తొలగిస్తూ..

# సమాజ సేవకులు..

**కదిరి పట్టణం, న్యూస్‌టుడే:** అత్యవసర సమయంలో రక్తం కావాలన్నా.. గాయపడిన మూగజీవాలకు చికిత్స అవసరమైన వేళ.. తీర్థాలు, ఆలయాల పరిసరాల్లో శుభ్రత వంటి ఏ పనైనా మేమున్నామంటూ.. ముందుకొస్తున్నారు శ్రీలక్ష్మీనృసింహ సేవా సమితి సభ్యులు. కదిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి సేవకులు ఆరుగురితో ప్రారంభమైన ఈ సమితి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 50కి చేరింది. లక్ష్మణ్ కుటాల, కార్తీక్ దాసరి, సాయియాదవ్ మరి కొందరితో కలిసి ఏడాది కిందట సమితి ఏర్పాటు చేసి సామాజిక సేవలో ముందుంటున్నారు. చిరువ్యాపారాలు చేసుకుంటున్న వీరంతా తమ సంపాదనలో కొంత మొత్తాన్ని సేవ కోసం కేటాయిస్తున్నారు. సభ్యుల సేవలను గుర్తించిన కదిరి ప్రాంతీయ వైద్యశాల అధికారులు అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం రోజు సత్కరించారు. ఆవులు, ఎద్దులు, కోతులు, కుక్కలు గాయపడితే చికిత్స చేయించడంతో పాటు పూర్తిగా కోలుకునే వరకు వాటి కదలికలను గమనిస్తుంటారు. గోవులు, కోతులు మరణిస్తే ఖననం చేస్తుంటారు. ఇప్పటి వరకు 45 మూగజీవాలకు చికిత్సలు అందించినట్లు సమితి సభ్యులు తెలిపారు. కదిరిలోని కుంతి తీర్థం, క్షీర తీర్థం(పాలబావి) చుట్టూ ఉన్న వ్యర్థాలు, పూడికను తొలగించి శుభ్రం చేశారు. తీర్థాల చుట్టూ రంగులు వేయించారు. లఘువమ్మ కొండవద్ద గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు దాతల సాయంతో సౌకర్యాలు కల్పించడంలోనూ సభ్యులు కీలకంగా వ్యవహరిస్తున్నారు.

## అత్యాధునిక పరికరాలు..
# మెరుగైన వైద్య సేవలు

**ధర్మవరం, న్యూస్‌టుడే:** ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేశారు. ఇందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రభుత్వం నుంచి రూ.98,71,475, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.69 లక్షలతో వైద్య పరికరాలు కొనుగోలు చేశారు. మొత్తం 21 రకాల యంత్రాలు, పరికరాలు వచ్చాయి. రోగులు మెరుగైన వైద్యం కోసం అనంతపురం, కర్నూలు ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఆసుపత్రిలో ఆధునిక యంత్ర పరికరాలు ఏర్పాటు చేస్తుండటంతో ఇకపై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. వివిధ రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఇక్కడే తెలుసుకోవచ్చు.

**ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి పడకలు:** 100
**వైద్యుల సంఖ్య:** 19
**రోజూ ఓపీ :** 1,100
**ఆసుపత్రి పరిధిలోని ప్రాంతాలు:** ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి, రామగిరి, పేరూరు
**మొత్తం జనాభా:** 4.20 లక్షలు
**వైద్య పరికరాల కొనుగోలుకు వ్యయం:** రూ.1.67 కోట్లు

**యంత్రం:** యూఎస్‌జీ స్కానర్ కలర్ డాప్లర్
**విలువ:** రూ.30.48 లక్షలు
**ఉపయోగం:** రక్త ప్రవాహ వేగం దిశను, నిజ సమయంలో దృశ్యమానం చేయడానికి, కొలవడానికి. రక్తనాళాల వ్యాధులను నిర్ధారించవచ్చు. పిండం ఆరోగ్యాన్ని పర్యవేక్షించడానికి, గుండె పనితీరును అంచనా వేయవచ్చు.

- పుల్లీ ఆటోమేటిక్ బయోకెమిస్ట్రీ అనలైజర్
- రూ.18.82 లక్షలు
- రక్తం, మూత్రం నమూనాల నుంచి రసాయన భాగాలను వేగంగా కచ్చితంగా విశ్లేషించవచ్చు. ఇది నమూనా సేకరణ చర్య ఫలితాల నివేదికను స్వయంగా చేసి తక్కువ సమయంలో ఎక్కువ పరీక్షలు నిర్వహిస్తుంది. గంటకు 440 మందికి సంబంధించిన పరీక్షలు చేస్తుంది. రోగి రక్త, మూత్ర పరీక్షల ఫలితాలను అత్యంత వేగంగా అందించేందుకు వీలవుతుంది.

- డబుల్ పంచ్ ల్యాప్రోస్కోపీ
- రూ.37.12 లక్షలు
- అండాశయాల నుంచి చిన్న రంధ్రాలు చేసి నీటి బుడగలను తొలగించడం. సాధారణ శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు, అపెండిక్స్ తొలగింపు, పొత్తికడుపు హెర్నియా బాగు చేయడం, పిత్తాశయంలో రాళ్ల తొలగించడం, సాధారణ సర్జరీలతో పోలిస్తే నొప్పి తక్కువగా యంత్రం ద్వారా శస్త్ర చికిత్సలు చేయవచ్చు.

| రంజాన్ వేళలు | ఇఫ్తార్ (సా॥) | సహర్ (ఉ॥) |
|---|---|---|
| హిందూపురం | 6.30 | 5.25 |
| కదిరి | 6.27 | 5.21 |
| ధర్మవరం | 6.32 | 5.21 |

# ఖాద్రీశునికి పట్టువస్త్రాల సమర్పణకు నిధుల మంజూరు

**కదిరి, న్యూస్‌టుడే:** కదిరిలోని ప్రసిద్ధ శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి పట్టువస్త్రాల సమర్పణకు గాను దేవాదాయశాఖ నిధులు మంజూరు చేసింది. ఈనెల 27 నుంచి మార్చి 13 వరకు ఖాద్రీశుని బ్రహ్మోత్సవాలు జరగనున్న విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలిరానున్నారు. ఈ మేరకు వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు నిమగ్నమయ్యారు. ఈనెల 28న శ్రీవారికి కల్యాణమహోత్సవం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో స్వామికి పట్టు వస్త్రాలను కానుకగా అందజేసేందుకు రూ.20 వేలు విడుదల చేశారు. బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ప్రభుత్వం తరఫున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

పరిశ్రమ గొట్టం నుంచి వెలువడుతున్న పొగ

# ప్రజారోగ్యానికి పొగ
## పేపరు పరిశ్రమ వ్యర్థాలతో ఊపిరాడక అవస్థలు

**తనకల్లు, న్యూస్‌టుడే:** తనకల్లు మండలంలోని చీకటిమానిపల్లి వద్ద ఉన్న పేపరు పరిశ్రమ నుంచి పొగ పెద్దఎత్తున వెలువడుతుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నిత్యం పరిశ్రమ నుంచి వెలువడే పొగ వల్ల గాలి కలుషితమవుతోంది. పరిశ్రమ యాజమాన్యం నిబంధనలు పాటించని కారణంగా చీకటిమానిపల్లి పంచాయతీలోని గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనంతపురం నుంచి చెన్నై వెళ్లే 42 జాతీయరహదారి పక్కనే పరిశ్రమ ఉండటంతో ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. వయసుమీరిన వారు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.

**ఏడు గ్రామాల ప్రజలు ఉక్కిరిబిక్కిరి:** చీకటిమానిపల్లి పంచాయతీలోని చీకటిమానిపల్లి, ఇందుకూరివాండ్లపల్లి, కురువతాతన్నగారిపల్లి, ఎద్దులవారిపల్లి, బడవాండ్లపల్లి, రెడ్డెంవారిపల్లి గ్రామాల్లో 2,550 మంది జనాభా నివసిస్తున్నారు. ఈ పరిశ్రమ అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలానికి సమీపంలో ఉండటంతో ఆ మండలంలోని యేసువారిపల్లి తదితర గ్రామాల ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. పరిశ్రమ నుంచి వెలువడే పొగే కాకుండా అందులో ఉండే వ్యర్థాలను కాలుస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ క్రాంతికుమార్ వివరణ కోరగా.. పేపరు పరిశ్రమను తనిఖీ చేస్తాం. ఎందువల్ల పొగ ఎక్కువగా వస్తుందో తెలుసుకుంటాం. నిబంధనలు పాటిస్తున్నారా అనే విషయాలపై ఆరా తీసి తదుపరి చర్యలు తీసుకుంటాం. పొగ కాలుష్యంతో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.

# 24న సైక్లింగ్ క్రీడాకారుల ఎంపిక

**పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే:** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు సైక్లింగ్ క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కిశోర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24న ఉదయం 8 గంటలకు ధర్మవరం ఉన్నత పాఠశాలలో అండర్-18 బాల, బాలికల సైక్లింగ్ క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గొనదలచిన క్రీడాకారులు సొంత సైకిల్ తెచ్చుకోవాలని పేర్కొన్నారు. బయోడేటాను http:///sports.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని తెలిపారు. క్రీడా యాప్‌లో రిజిష్టర్ చేసుకున్న క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలని పేర్కొన్నారు.

# జూడోలో యువ కెరటం

**ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే:** వయసు 14.. చదివేది 9వ తరగతి.. ఆడే ఆట జూడో.. గత మూడేళ్లలో జాతీయస్థాయిలో 5 సార్లు పాల్గొని పతకాలు కైవసం చేసుకొని అందరిచేత శభాష్ అనిపించుకుంటోంది గవ్వల యువసంధ్యా. ధర్మవరం పట్టణానికి చెందిన గవ్వల పెద్దన్న, నాగవేణి దంపతుల కుమార్తె. తండ్రి మేస్త్రీ పనులు చేస్తూ ముగ్గురు ఆడపిల్లలకు క్రీడల్లో శిక్షణ ఇప్పిస్తున్నారు. యువసంధ్యా చిన్నప్పటి నుంచి ఆటలపై మక్కువ చూపడంతో కోచ్ ఇనాయత్‌బాషా వద్ద ప్రత్యేక తర్ఫీదు ఇప్పించారు. వేదిక ఏదైనా బాలిక సత్తాచాటుతూ ప్రశంసలు అందుకుంటోంది.

పతకాలతో యువసంధ్యా

### జాతీయస్థాయిలో సత్తా..

- రాష్ట్రస్థాయిలో సబ్‌జూనియర్ విభాగంలో పలు పతకాలు కైవసం చేసుకోవడంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.
- 2023లో ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో జరిగిన పోటీల్లో కాంస్యం, కేరళలోని త్రిసూరులో జరిగిన పోటీల్లో బంగారు పతకం సాధించింది.
- 2024 సెప్టెంబరులో చెన్నైలో జరిగిన సబ్‌జూనియర్ విభాగంలో పోటీపడి జాతీయస్థాయిలో ద్వితీయస్థానంలో నిలిచి ట్రోఫీ కైవసం చేసుకుంది.
- ఈ ఏడాది దిల్లీలో జరిగిన 69వ ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయిలో అండర్-14 విభాగంలో కాంస్య పతకం సాధించింది.
- జాతీయస్థాయిలో రాణిస్తుండటంతో కేంద్ర క్రీడా శాఖ యువసంధ్యాకు ఆర్థికంగా చేయూతనిస్తోంది. ప్రత్యేక శిక్షణ తీసుకునేందుకు ఇటీవల రూ.లక్షల బహుమతిని ప్రకటించి ఖాతాకు జమచేసింది.

తాడిమర్రిలో అరటి ఎగుమతికి సిద్ధం చేస్తూ..

# అనుకూలతలు ఆశలకు చిగుర్లు

- నష్టాల నుంచి గట్టెక్కుతున్న అరటి, చీనీ, దానిమ్మ రైతులు

**ఈనాడు, అనంతపురం:** రెండు నెలల కిందట ధరలు నేలచూపులు చూడటంతో నష్టపోయిన ఉమ్మడి జిల్లా ఉద్యాన రైతులకు ప్రస్తుత పరిస్థితులతో కాస్త ఊరట కలుగుతోంది. మార్కెట్‌లో అరటి, చీనీ, దానిమ్మ వంటి ఉత్పత్తులకు మంచి ధర లభిస్తుండటంతో రైతులు నష్టాల నుంచి గట్టెక్కుతున్నారు. వాతావరణం అనుకూలించి దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో లాభాలు చూస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో అరటి, దానిమ్మ పంట దిగుబడులు, నాణ్యత తగ్గిపోవడంతో ఇక్కడ పండిస్తున్న ఉత్పత్తులకు డిమాండ్ పెరిగింది. ఫలితంగా వ్యాపారులు ఇక్కడి పండ్లను ఉత్తరాది రాష్ట్రాలు, విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

### తేరుకుంటున్నారు..

గతేడాది డిసెంబరులో అరటి టన్ను రూ.2 వేలు నుంచి రూ.4 వేలు మాత్రమే పలకడంతో రైతులు బాగా నష్టపోయారు. నాణ్యత తగ్గి టన్ను రూ.వెయ్యి కూడా గిట్టుబాటు కాలేదు. రైతులకు ఫల సంరక్షణ (ఫ్రూట్ కేర్)పై శిక్షణతోపాటు రూ.10 వేలు చొప్పున రాయితీలు అందించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. ఫలితంగా నాణ్యత పెరిగి అరటి ధర టన్ను రూ.22 వేల నుంచి రూ.25 వేల వరకు పలుకుతోంది.

**శ్రీసత్యసాయి జిల్లాలో:** 7157 ఎకరాలు
**దిగుబడి:** 1.78 లక్షల టన్నులు

### కవర్స్.. విధానం అదుర్స్..

జిల్లాలో ఫ్రూట్ కవర్స్, ప్లాంట్ కవర్స్ విధానంతో దానిమ్మ పండ్ల నాణ్యత పెరిగింది. ఫలితంగా వ్యాపారులు అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. గతేడాది డిసెంబరులో రూ.50 వేలు, నెల కిందట రూ.లక్ష నుంచి రూ.1.10 లక్షలుగా ఉన్న ధర ఇప్పుడు రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షలు పలుకుతోంది.

**జిల్లాలో:** 6376 ఎకరాలు
**దిగుబడి:** 1.02 లక్షల టన్నులు

### పండ్ల నాణ్యత మెరుగు

ఉమ్మడి జిల్లాలో 1.20 లక్షల ఎకరాల్లో చీనీ సాగవుతోంది. కొన్నేళ్లుగా వాతావరణం అనుకూలించకపోవడంతో తెగుళ్ల బెడదతో అల్లాడిపోయారు. ఈ ఏడాది దిగుబడితో పాటు పండ్ల నాణ్యత మెరుగుపడింది. మంచి ధరలు లభిస్తున్నాయి. గతేడాది డిసెంబరులో టన్ను రూ.17 వేలుగా ఉన్న ధర ఇప్పుడు రూ.25 వేలకు చేరింది. వచ్చే నెలలో భారీగా పెరగవచ్చని అంచనా.

**జిల్లాలో:** 30915 ఎకరాలు
**దిగుబడి:** 2.47 లక్షల టన్నులు

# నా కేరాఫ్ హిందూపురమే..
## సొంతింటి నిర్మాణానికి బాలయ్య భూమిపూజ

**హిందూపురం, న్యూస్‌టుడే:** నా కేరాఫ్ హిందూపురమే అంటూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శుక్రవారం హిందూపురం పట్టణం వన్నమ్మ కాలనీలో సొంతింటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఉదయం శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ క్రతువులో ఎమ్మెల్యే బాలకృష్ణ, సతీమణి వసుంధరతో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దైవాంశసంభూతుడు, తన తండ్రి నందమూరి తారకరామారావును నియోజకవర్గం ప్రజలు తమ గుండెల్లో పెట్టుకొని మూడు పర్యాయాలు శాసనసభ్యుడిగా గెలిపించి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం కల్పించారన్నారు. ఆయన కుమారుడిగా, వారసుడిగా తనను మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని అలాంటి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఈ సొంతింటి నిర్మాణానికి పూనుకొన్నానని పేర్కొన్నారు. తన చిరకాల వాంఛ తీరుతున్న వేళ ఎంతో సంతోషంగా ఉందని, ఇంతటి ఆదరాభిమానాలు చూపుతున్న నియోజకవర్గాన్ని ఘనంగా అభివృద్ధి చేయాలన్నదే తన ఆశయమన్నారు. అందుకే అనేక పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ బీకే పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమాల తిప్పేస్వామి, ఏపీ టెక్నికల్ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి దోణి శ్రీనివాసమూర్తి, స్థానిక తెదేపా నాయకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

పూజల్లో ఎమ్మెల్యే బాలకృష్ణ, ఆయన సతీమణి వసుంధర

# 13 మందికి పదోన్నతి రద్దు

**జిల్లా సచివాలయం:** ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న 13 మంది గ్రేడ్-1 వీఆర్‌ఓలకు సీనియర్ సహాయకులుగా (ఎస్‌ఏ) కల్పించిన పదోన్నతిని రద్దు చేశారు. ఫీడర్ కేడర్ (వీఆర్‌ఓ) స్థానానికి వెనక్కి పంపుతూ కలెక్టర్ ఆనంద్ ఉత్తర్వు జారీ చేశారు. ఈ 13 మంది రెండు జిల్లాలకు చెందిన వారు ఉన్నారు. ఉమ్మడి అనంత జిల్లా పరిధిలో 34 మంది గ్రేడ్-1 వీఆర్‌ఓలకు సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ 2022 మార్చి 11న ఉత్తర్వు జారీ చేశారు. ప్రభుత్వ జీవో ప్రకారం కొన్ని షరతు, నిబంధనలకు లోబడి ఈ తాత్కాలిక పదోన్నతిని కల్పించారు. పదోన్నతి పొందిన రెండేళ్ల కాల వ్యవధిలో రెవెన్యూ పరీక్షలు 1, 2, 3, సర్వే శిక్షణలో 42 రోజులు, పంట నమూనా సేకరణ, అకౌంటెంట్ పరీక్షతోపాటు ఏపీపీఎస్సీ నిర్వహించే కంప్యూటర్ పరీక్షలోనూ ఉత్తీర్ణత పొందాల్సి ఉంది. నిర్దేశిత రెండేళ్ల గడువులోపు ఆ 34 మందిలో 21 మంది ఉత్తీర్ణత పొందారు.

**ఎవరంటే.. :** ఎస్‌ఏలల్లో.. బి.వన్నూరప్ప, కె.శ్రీనివాసులు, హెచ్‌ఎస్ రామకృష్ణ, కె.ఉమామంజునాథ్‌రావు, సి.జయప్రకాశ్, ఓడీసీలో వి.శ్రీనివాసరెడ్డి, పెనుకొండ వి.సత్యనారాయణ, తాడిమర్రిలో కె.హరిప్రసాద్ శ్రీసత్యసాయి జిల్లాలో పని చేస్తున్నారు. అనంత జిల్లాలో కళ్యాణదుర్గం తహసీల్దారు కార్యాలయంలో వై.శ్రీనివాసులు, టి.వెంకటేసులు, తాడిపత్రిలో జె.లక్ష్మీదేవి, ఎన్.రామ్మూర్తి, శెట్టూరులో పి.గోవిందరెడ్డి ఉన్నారు.

# ఆక్రమణలపై ఆరా

**పెనుకొండ, న్యూస్‌టుడే:** 'ఓ పట్టాన తెల్లార్రే' శీర్షికన ఈనెల17న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. శుక్రవారం తహసీల్దార్ స్వాతి సిబ్బందితో కలసి క్షేత్రస్థాయిలో పర్యటించి ఆక్రమణల పై ఆరాతీశారు. ప్రభుత్వ స్థలం చదును చేసి అక్రమంగా నిర్మిస్తున్న 15పునాదుల పనులు నిలిపేశారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. ఆక్రమణదారులను తహసీల్దార్ కార్యాలయానికి పిలిపించి పోలీసులతో కౌన్సెలింగ్ ఇప్పించారు. పలువురు వీఆర్వోలు, సర్వేయర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక తరలింపు ఆపాలంటూ ఆందోళన

**రొద్దం :** రొద్దం వద్ద పెన్నానది నుంచి ట్రాక్టర్లతో అధికంగా ఇసుక తరలించడంతో బోరుబావుల్లో నీరు ఇంకిపోతోందని ట్రాక్టర్ల యజమానులతో రైతులు వాగ్వాదానికి దిగారు. స్థానికులు, రైతులు నదీ పరివాహక ప్రాంతం వద్దకు చేరుకుని పెద్ద పెద్ద గోతులు తీయించారు. అనంతరం తహసీల్దార్ ఉదయశంకర్‌రాజుకి సమాచారాన్ని అందించి కట్టడి చేయాలని కోరారు. అనుమతి లేకుండా తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు.

# మురుగు శుద్ధి.. పర్యావరణ హితం

**పుట్టపర్తి, న్యూస్‌టుడే:** కరవుకు నిలయమైన శ్రీసత్యసాయి జిల్లాలో రోజురోజుకు భూగర్భజలాలు అడుగంటి ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నాయి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇలాంటి తరుణంలో ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వాడుక నీటిని వృథా కానీయకుండా మేలైన పద్ధతుల్లో సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యాచరణలో సత్యసాయి ట్రస్టు వర్గాలు విజయం సాధించాయి. మురుగునీటి శుద్ధి కోసం ప్రత్యేకంగా రెండుచోట్ల కేంద్రాలను నిర్మించారు. ప్రతి రోజూ సత్యసాయి విద్యాసంస్థలు, ప్రశాంతి నిలయం నుంచి వృథాగా వెళ్లే లక్షల లీటర్ల మురుగునీటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పైపులైన్ ద్వారా శుద్ధి కేంద్రాలకు సరఫరా చేస్తారు. రోజూ దాదాపు 4 నుంచి 5 లక్షల లీటర్ల మురుగునీటిని శుద్ధి చేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మోటార్ల ద్వారా మొక్కలు, పచ్చని గడ్డికి బిందు, సూక్ష్మ పరికరాలతో అందిస్తున్నారు.

మురుగును శుద్ధి చేయగా వచ్చే నీటితో మొక్కల పెంపకం

### పచ్చదనం కనువిందు

ప్రశాంతినిలయం, సాయి విద్యాసంస్థలు, సత్యసాయి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, జనరల్ ఆసుపత్రితో పాటు ట్రస్టుకు సంబంధించిన మైదానంలో ఎటు చూసినా పచ్చదనం పరిఢవిల్లుతోంది. ఈ పచ్చదనానికి అంతటికీ శుద్ధి చేసిన నీటినే వాడుతుండటం విశేషం. వృథా అవుతున్న ప్రతినీటి బొట్టును ఒడిసి పట్టి పచ్చదానికి ప్రాణం పోస్తున్నారు. మొక్కలు కళకళలాడుతూ పర్యాటకులు, భక్తులకు ప్రశాంత వాతావరణాన్ని అందిస్తున్నాయి.

(c) eenadu

## ఉచితంగా రోబోటిక్ యూరాలజీ శస్త్రచికిత్సలు

జ్యోతి వెలిగిస్తున్న ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్

**పుట్టపర్తి, న్యూస్‌టుడే:** అత్యాధునిక రోబోటిక్ యూరాలజీ శస్త్రచికిత్సలు ప్రేమతో ఉచితంగా రోగులకు అందించడం జరుగుతుందని ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ పేర్కొన్నారు. శుక్రవారం సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రెండు రోజుల పాటు జరిగే సమ్మేళన కార్యశాల ప్రారంభమైంది. ఈ సందర్భంగా రత్నాకర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అత్యాధునిక రోబోటిక్ యూరాలజీ శస్త్రచికిత్సల్లో సహ దాదాపు 50 అధునాతన యూరాలజికల్ విధానాలు, 100 అత్యంత నిష్ణాతులైన వైద్యనిపుణులు పాల్గొన్నారు. సత్యసాయి సంస్థల్లో ఉత్తీర్ణులైన వ్యక్తులు ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్నారని, అందులో ఒకరు యూరాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు నాయకత్వం వహించడం సంతోషంగా ఉందన్నారు. నూతన సాంకేతిక రోబోటిక్ యూరాలజీ శస్త్రచికిత్సలపై చర్చించారు. సదస్సులో ఆసుపత్రి డైరెక్టర్ గురుమూర్తి, యూరాలజీ విభాగం హెచ్‌వోడీ దీలీప్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కుళాయి కనెక్షన్ల సంగతేంటి?

**గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ఉరవకొండ, న్యూస్‌టుడే:** ప్రధాన పట్టణాల్లో అనుమతులు లేని కుళాయిలకు కట్టడి లేకుండా పోతోంది. వీటి కారణంగా పన్ను వసూలు లేకపోవడం ఒక వైపు, నీటి సమస్య మరోవైపు ఉత్పన్నమవుతోంది. కొందరు స్వార్థపరులు స్వయంగా, మరికొందరు అవినీతి ఉద్యోగుల కారణంగా పురపాలికలు, పట్టణాల్లో కుళాయి కనెక్షన్లు తీసుకుంటున్నారు. వీరంతా నీటి పన్ను చెల్లించడం లేదు.

### రాజకీయ ఒత్తిళ్లతో..

గుంతకల్లులో అనుమతులు లేకుండా వేసుకున్న కుళాయిలను గుర్తించారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించిన వారిని సస్పెండ్ చేశారు. గతంలో ఒక కుళాయికి కనెక్షన్ తీసుకొని మరికొన్నింటి దొంగగా తీసుకొని కాలం గడుపుతున్నారు. ఉన్నతాధికారులు ప్రత్యేకంగా రెండు వార్డుల్లో పర్యటించి 140 వరకు కుళాయిలను తొలగించారు. తదుపరి రాజకీయ ఒత్తిళ్లతో ఆ చర్యలను అప్పటికప్పుడు విరమించుకున్నారు. గుంతకల్లులోనే గడిచిన 20 ఏళ్లలో రూ.5.76 కోట్ల వరకు పన్ను రూపేణా నష్టపోవాల్సి వచ్చింది. ఇక్కడ అధికారికంగా 23 వేలు కనెక్షన్లు ఉండగా, అనాధికారికంగా 2 వేలకు పైగా ఉన్నాయి.
● గతంలో కౌన్సిలర్లు వారి వార్డుల్లో మంచిపేరు పొందాలని, తద్వారా ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవాలని ఇళ్లకు అక్రమంగా కుళాయిలు వేయించినట్లు విమర్శలున్నాయి.

### చోద్యం చూస్తున్న అధికారులు

● గుత్తిలో 200, తాడిపత్రిలో 800, ఉరవకొండలో 300 వరకు అక్రమ కుళాయిలు ఉన్నట్లు బహిరంగ సమాచారం. అధికారులు ఇంటింటా తనిఖీలు చేస్తే కుళాయిల బండారం బయటపడే అవకాశం లేకపోలేదు. వీటి కారణంగా పన్ను చెల్లిస్తున్న వారికి నీటి కొరత ఉంటోంది. తద్వారా గొడవలకు ఆస్కారం ఉంటోంది.

### పరిశీలించి చర్యలు తీసుకుంటాం

గుంతకల్లులో అక్రమ కుళాయిలను గుర్తించి వాటిని తొలగించడానికి అవసరమైన చర్యలు చేపడతాం. గతంలో జరిగిన అక్రమాలను నిలువరించడానికి అన్నివిధాలా కృషి చేస్తాం. దీనిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడానికి ప్రణాళికతో ముందుకెళ్తాం.
**- లక్ష్మీదేవి, మున్సిపల్ కమిషనర్**


## పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

బెస్త/ గంగపుత్ర అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బెస్త/గంగపుత్ర అవివాహిత వధూవరులకు

**ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్**

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి', బెస్త/గంగపుత్ర అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, ఫిబ్రవరి 21న), రేపు (ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం.ల వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.



EENADU Classifieds

AGRI BUSINESS

**అనంతపురం నగరంలోని** రుద్రంపేట, ఆలమూరు సమీపంలో అన్ని సదుపాయాలతో కూడిన 55x125 సైజుగల విశాలమైన గొర్రెల ఫారం లీజుకు ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్ర|| 9133399861

BUSINESS SERVICES

BUSINESS OFFER

**బంగారం, వెండి,** డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని ✆ 7382114647.

EDUCATION

COACHING CENTRES

**ఉచిత శిక్షణ** & ఉద్యోగావకాశం 10th పాస్/ ఇంటర్/ డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయినా విద్యార్థి విద్యార్థినులకు In-store Demonstrator/ MS-Office / Soft Skills కోర్సుల నందు ఉచిత హాస్టల్ & భోజనం సదుపాయాలతో కూడిన ఉచిత శిక్షణకై సంప్రః Sun Skills ట్రైనింగ్ సెంటర్, 2nd ఫ్లోర్, Agisam Complex, డ్రస్ సర్కిల్ ఎదురుగ, కమలానగర్, అనంతపురం. ✆ 6304081005.

REAL ESTATE

**హిందూపురం** రైల్వేస్టేషన్‌కి 3kmలో అద్భుతంగా డెవలప్ చేసిన ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204

FLAT FOR SALE

East Facing 2BHK Flat, 1300 SFT, with Good Interiors, Geyser, Fans, Chimney Free, 9 years old, Suvida Sadan Apartment, 3rd Cross, Maruthi Nagar. Contact: 8328453431

JOBS

**ప్రొద్దుటూరు శ్రీ** వాసవి పారామెడికల్ కాలేజి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qua: డిగ్రీ సెల్: 8341041767, 9885837730.

**హరేకృష్ణ హోంకేర్‌లో** వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ: 18-20K ✆ 96404 68899, 96402 58899

**అనంతపురం టౌన్** గుత్తి రోడ్‌లో మాంటిస్సోరి స్కూల్ పక్కనగల JK Enterprises నందు పనిచేయుటకు Tally Billing ఆపరేటర్ కావలెను. 8008803109

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును


## నేడు కోర్టు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

**అనంతపురం(మూడోరోడ్డు), న్యూస్‌టుడే:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ(డీఎల్ఎస్ఏ) ద్వారా నిర్వహిస్తున్న కోర్టు ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భాగంగా నేడు(శనివారం) ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు, డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాజశేఖర్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జనవరిలో వెలువడిన నోటిఫికేషన్‌లో భాగంగా ఇప్పటికే రాత పరీక్షలు నిర్వహించామన్నారు. పరీక్ష ఫలితాలు కూడా వెబ్‌సైట్‌లో పొందుపరిచామని చెప్పారు. ఫ్రంటు ఆఫీసు ఉద్యోగానికి ఐదుగురిని, రికార్డు అసిస్టెంట్ ఉద్యోగానికి ముగ్గురు అభ్యర్థులను ఎంపిక చేసి వారికి మౌఖిక ఇంటర్వ్యూలు శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని వెల్లడించారు. అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు, గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన రెండు జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని సూచించారు.

## వైభవంగా సిద్దేశ్వర బ్రహ్మరథోత్సవం

ప్రత్యేక అలంకరణలో సిద్దేశ్వరస్వామి

**అమరాపురం, న్యూస్‌టుడే:** అమరాపురం మండలం హేమావతి సిద్దేశ్వరాలయంలో స్వామివారి బ్రహ్మరథోత్సవం వైభవంగా జరిగింది. 300 ఏళ్లనాటి పురాతన బ్రహ్మరథాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని రథంలో ఉంచి పూజలు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కరేగౌడ్, ఈవో నరసింహరాజు, సీఐ రాజ్‌కుమార్, గ్రామపెద్దలు రథానికి పూజలు చేసి ప్రారంభించారు. హరహర శంభో శంకర అంటూ వందలాది మంది భక్తులు రథాన్ని ఆలయం నుంచి బస్టాండు వరకు లాగారు. సాయంత్రం 5గంటలకు ప్రారంభమైన రథోత్సవానికి నియోజకవర్గంలోని గ్రామాల నుంచేగాక కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. రథంపై పూలు, పండ్లు, బొరుగులు వేసి మొక్కు తీర్చుకున్నారు. బారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి సంఘటనలు జరక్కుండా రథోత్సవం సాఫీగా జరిగింది.

స్వామి రథోత్సవంలో భక్తజనం

## ఆలయాల సమాచారం

**కదిరి, న్యూస్‌టుడే:** శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి దర్శనం నేటి (శనివారం) ఉదయం ఆరు నుంచి 6.45 గంటల వరకు ఉంటుంది. ఖాద్రీశునికి 7గంటల నుంచి 9 గంటల మధ్య అభిషేక, స్వర్ణకవచ సేవలు. తర్వాత 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సర్వదర్శనం ఉంటుంది.

**గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే:** కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ఉదయం 5.30 నుంచి 6గంటల వరకు స్వామి నిజరూప దర్శనం. ఉదయం 6 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు ఉంటాయి. రాత్రి 7.30 గంటలకు సీతారామచంద్రులకు వెండి రథోత్సవం, ప్రాకార సేవ ఉంటుంది.

## క్రికెట్ లీగ్ పోటీల్లో రాప్తాడు, ధర్మవరం జట్లు విజయభేరి

**అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే:** జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ క్రికెట్ లీగ్ పోటీల్లో భాగంగా శుక్రవారం జరిగిన పోటీల్లో రాప్తాడు, ధర్మవరం జట్లు విజయభేరి మోగించాయి. అనంత క్రీడాగ్రామంలో బాలికల విభాగంలో జరిగిన పోటీలో ధర్మవరం హిందూపురం జట్టుపై 27 పరుగుల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన ధర్మవరం జట్టు 30 ఓవర్లలో 5 వికెట్లకు 230 పరుగులు చేసింది. జట్టులోని కె.కాత్యాయని (64), ఎం.ఛైత్ర (64) బ్యాటింగ్‌లో రాణించడంతో భారీస్కోరు నమోదైంది. అనంతరం బ్యాటింగ్ చేసిన హిందూపురం జట్టు 30 ఓవర్లలో 8 వికెట్లకు 203 పరుగులు మాత్రమే చేసి పరాజయం మూటగట్టుకుంది. ఎం.ఛైత్ర 3 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి ఓటమికి బాటలు వేసింది. బాలుర విభాగంలో జరిగిన మరో పోటీలో రాప్తాడు జట్టు ధర్మవరం జట్టును 2 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. మొదట బ్యాటింగ్ చేసిన ధర్మవరం జట్టు 40 ఓవర్లలో 7 వికెట్లకు 169 పరుగులు చేసింది. వేదవ్యాస్ (50), జావిద్ (31), డి.చరణ్ (30)లు బ్యాటింగ్‌లో రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన రాప్తాడు జట్టు 37.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేధించింది. శనివారం కూడా ఈ పోటీలు కొనసాగుతాయని జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి యుగంధర్‌రెడ్డి తెలిపారు.

## జలవనరుల సీఈగా కబీర్‌బాషా

**అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే:** జిల్లా జలవనరుల శాఖ ఎఫ్ఏసీ ముఖ్య ఇంజినీరుగా(సీఈ) కబీర్ బాషా నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం కర్నూలు సీఈగా పని చేస్తున్నారు. శుక్రవారం ఆ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వు జారీ చేశారు. ఇక్కడి సీఈ నాగరాజు జనవరి 31న పదవీ విరమణ పొందిన సంగతి తెలిసిందే. మరో వైపు సీఈ నాగరాజుకు సంబంధించిన సర్వీసు పొడిగింపు ప్రత్యేక దస్త్రం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

## చెరువుకాదు.. రహదారే

తడకలేరు సమీపంలో రేగడికొత్తూరుకు వెళ్లే ప్రధాన రహదారి పొలాల గుండా వచ్చే నీటితో చెరువును తలపిస్తోంది. ఎందుకంటే ఎక్కడికక్కడ గోతులు ఉండటంతో వాటిల్లో నీరు నిలబడిపోతోంది. బుక్కరాయసముద్రం నుంచి గోవిందపల్లి మీదుగా రేగడికొత్తూరు, పొడరాళ్ల, వడియంపేట గ్రామాల ప్రజలు ఈ దారిలోనే రాకపోకలు సాగిస్తున్నారు. ఎంపీడీవో సాల్మన్‌రాజు స్పందిస్తూ జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

**-న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం**

## డిగ్రీ పరీక్షల్లో పది మంది డిబార్

**ఎస్కేయూ, న్యూస్‌టుడే:** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో నిర్వహిస్తున్న మొదటి సెమిస్టర్ పరీక్షల్లో శుక్రవారం 10 మంది విద్యార్థులు డిబార్ అయ్యారు. హిందూపురం బాలయేసు డిగ్రీ కళాశాలలో ఒకరు, బాలాజీ విద్యామందిర్‌లో ముగ్గురు, కళ్యాణదుర్గం జ్యోతిర్మయి మహిళా డిగ్రీ కళాశాలలో 5 మంది, అనంతపురం నగరంలోని చైతన్య డిగ్రీ కళాశాలలో ఒకరిని డిబార్ చేసినట్లు పరీక్షల విభాగం సంచాలకులు ఆచార్య జీవీ రమణ తెలిపారు.

## 22న హాకీ బాలికల జట్టు ఎంపిక

**ధర్మవరం పట్టణం:** పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 22వ తేదీన శ్రీసత్యసాయి జిల్లా సబ్‌జూనియర్ విభాగంలో బాలికల జట్టును ఎంపిక చేస్తామని హాకీ జట్టు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా సెక్రటరీ సూర్యప్రకాశ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారిణిలు 1-1-2010 తరువాత జన్మించి ఉండాలన్నారు. క్రీడాకారులు ఆధార్, పుట్టిన తేదీ తెలిపే పత్రాలను వెంట తీసుకురావాలన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో భాజపా ఆందోళన

**అనంతపురం (ఉమానగర్) న్యూస్‌టుడే:** దిల్లీలో జరుగుతున్న ఏఐ సమ్మిట్‌లో యువజన కాంగ్రెస్ నాయకులు చేసిన ఆందోళనకు వ్యతిరేకంగా నగరంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద భాజపా, యువజనమోర్చా నాయకులు శుక్రవారం ఆందోళన చేశారు. రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. గేట్లు ఎక్కి కార్యాలయంలోకి చొచ్చుకుపోవడానికి ప్రయత్నించారు. ఫ్లెక్సీలను చించివేశారు. కోడిగుడ్లు, టమాటాలు కార్యాలయంపైకి విసిరారు. ఈ నేపథ్యంలో పోలీసులు, భాజపా నాయకుల మధ్య తోపులాటకు దారితీసి ఉద్రిక్త పరిస్థితికి దారితీసింది. భాజపా, యువజన మోర్చా నాయకులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నాయకులు, మేధావులు పాల్గొన్న సమావేశంలోకి యువజన కాంగ్రెస్ నాయకులు చొరబడి ఏఐ సమ్మిట్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శివతేజేశ్వర్‌రెడ్డి, రాజేశ్వరరెడ్డి, కాపు రామచంద్రరెడ్డి, సూర్యప్రకాష్; మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

**దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి:** భాజపా, యువజన మోర్చా నాయకులపై చర్యలు తీసుకోవాలని ఇండియా కూటమి నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కార్యాలయంపై భాజపా నాయకుల దాడిని ఖండిస్తూ ఇండియా విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు దాదాగాంధీ, సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి ఫిర్యాదు చేశారు.

కార్యాలయంలోకి చొచ్చుకెళ్లడానికి ప్రయత్నిస్తున్న భాజపా నాయకులు

## రైలులో బంగారు ఆభరణాల చోరీ

**గుత్తి, న్యూస్‌టుడే :** గుత్తి రైల్వేజంక్షన్‌లో శుక్రవారం తెల్లవారుజామున రైలులో మహిళా ప్రయాణికురాలి బంగారు నగలు చోరీకి గురయ్యాయి. మైసూర్ నుంచి కాచీగూడకు వెళుతున్న ఎక్స్‌ప్రెస్‌లో కిటికీ వద్దనే కూర్చొని ఉన్న అరుణ అనే ప్రయాణికురాలి మెడలోని బంగారు నగలు లాక్కొని దుండగుడు పారిపోయాడు. హైదరాబాద్‌కు చెందిన అరుణ బెంగళూరుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఉండగా ఈఘటన జరిగింది. దొంగ అనంతపురం రైల్వే స్టేషన్‌లో ఎక్కి, గుత్తిలో రైలు ఆగినప్పుడు పథకం ప్రకారం బంగారు ఆభరణాన్ని లాక్కొని పారిపోయాడు. అదే రైల్లో ఎస్కార్టు నిర్వహిస్తున్న గుత్తి జీఆర్‌పీ పోలీసు కర్నూలులోని జీఆర్‌పీ పోలీసు స్టేషన్‌లో బాధితురాలితో ఫిర్యాదు తీసుకున్నాడు. రైల్లో ప్రయాణికులకు భద్రత కరవు అవుతుండటంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.

## గంజాయి విక్రేత అరెస్టు

**అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే:** అనంతపురం ఎక్సైజ్ అధికారులు శుక్రవారం గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు. అతని నుంచి కిలోకు పైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈఎస్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జయనాథరెడ్డి, అనంతపురం ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో రూరల్ మండలంలోని ఎన్టీఆర్ కాలనీ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా షికారి కాదన్న అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై గంజాయిని తరలిస్తూ తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఎక్సైజ్ సిబ్బంది దాడి నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. అతను టీవీ టవర్ పరిసర ప్రాంతాల్లో గంజాయిని విక్రయించడానికి తీసుకెళ్తున్నట్లు విచారణలో అంగీకరించాడు. నిందితుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై జయనరసింహ, సిబ్బంది మురళి, మధుసూదన్‌రెడ్డి, రఘునాథ్, నాగలింగమయ్య పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రతిభా పోటీలు

జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు

**కొత్తచెరువు, న్యూస్‌టుడే:** ప్రత్యేక అవసరాల పిల్లల్లో ప్రతిభను వెలికితీసి వారిలో ఆత్మస్థైర్యం నింపడమే జిల్లా స్థాయి ఆర్ట్స్, కల్చరల్ పోటీల లక్ష్యమని జిల్లా విద్యాశాఖ ఏడీ శ్రీనివాసరావు, డైట్ కళాశాల ప్రిన్స్‌పల్ రామకృష్ణ పేర్కొన్నారు. కొత్తచెరువు మైనారిటీ షాదీ మహల్‌లో శుక్రవారం సమగ్రశిక్షా ఆధ్వర్యంలో జిల్లా సహిత విద్య సమన్వయకర్త డాక్టర్ పుల్లన్నతో కలిసి ఈ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభ పోటీల ద్వారా వెలుగు చూస్తుందన్నారు. మొదటి రోజు డ్యాన్స్, పాటలు పాడటం, డ్రాయింగ్, పెయింటింగ్, క్రాఫ్ట్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని జ్యూరీ సభ్యులు ఎంపిక చేశారు. శనివారం పోటీల అనంతరం ప్రతిభావంతులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని తెలిపారు. జిల్లాలోని 16 మండలాల నుంచి 200 మంది ప్రత్యేక అవసరాల పిల్లలు, తల్లిదండ్రులు, ఐఈఆర్టీలు, సిబ్బంది పాల్గొన్నారు.


**కెనరా బ్యాంక్ Canara Bank**

**స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్**
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501.
ఫోన్ : 7901626759, 9901574353

**వేర్‌హౌస్ నుండి స్టాక్ తొలగించాలని కోరుతూ బహిరంగ ప్రకటన**

O.A. నెం.312/2021 లో RP నెం.328/2024 కేసులో DRT హైదరాబాద్ II జారీ చేసిన ఆదేశాల ప్రకారం వారెంట్‌ను అమలు చేయడం ద్వారా M/s PPS **రాజ్‌కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్** గోడౌన్‌ను బ్యాంక్ వారు **తేది.07.02.2026** న భౌతికంగా **స్వాధీనం చేసుకోవడమైనది.** గోడౌన్ లోపల వరి నిల్వలు నిల్వ చేయబడ్డాయి.

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **గౌరవనీయులైన జాయింట్ కలెక్టర్** నంద్యాల వారి ఆదేశాల మేరకు, సిరివెల్ల తహశీల్దార్ నంద్యాల జిల్లా సిరివెల్ల మండలం కోటపాడు గ్రామంలోని PPS **రాజ్ కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్ హౌస్** నందు రైతులు/థర్డ్ పార్టీలు ఉంచిన రైస్ బ్యాగులను విడుదల చేయడానికి సమన్వయం చేస్తున్నాము. సదరు గోడౌన్‌లో స్టాక్ ఉన్న ఎవరైనా వెంటనే చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ డాక్యుమెంట్లతో తహశీల్దార్, సిరివెల్లను సంప్రదించి వెంటనే వారి స్టాక్‌ను తీసివేయాలని కోరుతూ ప్రజలకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాము.

తేది : 20.02.2026 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం: తిరుపతి | కెనరా బ్యాంక్


## షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపిక

అభిలాష్

**బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే:** ఏప్రిల్‌లో బిహార్ రాష్ట్రంలో నిర్వహించే సబ్ జూనియర్ షూటింగ్‌బాల్ క్రీడా పోటీలకు సిద్ధరాంపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి అభిలాష్ ఎంపికైనట్లు పీడీ నాగరాజు శుక్రవారం తెలిపారు. తాజాగా పల్నాడు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అభిలాష్ అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని నీరజ, ఉపాధ్యాయులు నాగేంద్రప్రసాద్, కోటప్ప, బాలకృష్ణ, ఆదినారాయణ అభిలాష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## 'ఆర్టీసీలో పీపీపీ విధానం తగదు'

ధర్నా చేస్తున్న నేతలు, ఉద్యోగులు

**అనంతపురం ఆర్టీసీ:** ఆర్టీసీలో ప్రభుత్వం పీపీపీ విధానం ప్రవేశపెట్టాలని నిర్ణయిస్తే ఒప్పుకోబోమని ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశ పెట్టాలని నిర్ణయించిన విద్యుత్తు బస్సుల ఒప్పందానికి వ్యతిరేకంగా శుక్రవారం అనంతపురం ఆర్టీసీ డిపో వద్ద ధర్నా నిర్వహించారు. ఉద్యోగులకు ఇబ్బంది కలిగే అంశాలను చేస్తే కార్మికుల ఆగ్రహం చవిచూడాల్సి ఉంటుందన్నారు. పీపీపీ విధానం ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని చెప్పారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు నబిరసూల్, జోనల్ అధ్యక్షుడు పీఎస్.ఖాన్, డిపో అధ్యక్షుడు ఎస్‌హెచ్ఆర్ ఖాన్, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల పరిధిలోని ఏడు డిపోల నాయకులు పాల్గొన్నారు.

## టైరు పేలి.. కారు అదుపుతప్పి..

నగేష్

**వజ్రకరూరు:** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం ఉదయం వజ్రకరూరు మండలంలో చోటుచేసుకుంది. వివరాలిలా.. ఉరవకొండ నుంచి కారులో భార్యతోపాటు నంద్యాల జిల్లా డోన్‌కు పెళ్లికి వెళ్తుండగా తట్రకల్ వద్ద కారు టైరు పగిలిపోవడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొంది. ఉరవకొండకు చెందిన టైలర్ నగేష్ (47) అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య రేణుకకు తీవ్రగాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆమెకు చికిత్స చేశారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటనా స్థలాన్ని చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.






## సరకులు తీసుకొనిరావడానికి వెళ్లి మృత్యువాత

నరసింహారెడ్డి

**కొడికొండ చెక్‌పోస్టు(చిలమత్తూరు), న్యూస్‌టుడే:** మండల పరిధిలోని కొడికొండ చెక్‌పోస్టులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాలిలా.. కోడూరు పంచాయతీ కోట్లోపల్లి గ్రామానికి చెందిన నరసింహారెడ్డి(60) ఇంటికి కావాల్సిన సరకులను తీసుకురావడానికి ద్విచక్రవాహనంలో చిలమత్తూరు బయలుదేరాడు. ద్విచక్రవాహనం కొడికొండ చెక్‌పోస్టు సమీపంలోకి రాగానే బెంగళూరు వైపు వెళ్లే గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో నరసింహారెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హిందూపురం గ్రామీణం సీఐ జనార్దన్, చిలమత్తూరు ఎస్సై మునీర్‌అహ్మద్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును గమనించారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## పంక్చర్ దుకాణాన్ని ఢీకొట్టిన కారు.. ముగ్గురికి తీవ్రగాయాలు

**కొడికొండ చెక్‌పోస్టు(చిలమత్తూరు), న్యూస్‌టుడే:** కారు అతివేగంగా వచ్చి పంక్చర్ దుకాణాన్ని ఢీకొన్న ఘటనలో అందులోని ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు.. బెంగళూరు చెందిన వన్నారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఉరవకొండలోని తమ బంధువుల ఇంటికి కారులో బయలుదేరాడు. కొడికొండ చెక్‌పోస్టు సమీపంలోకి రాగానే నిద్రమత్తులో ఉండి రోడ్డు పక్కన ఉన్న పంక్చర్ దుకాణాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో పంక్చర్ షాపు యజమాని కిష్టప్పతోపాటు నరసింహమూర్తి, రఫిక్‌లు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే వచ్చి వారితోపాటు కారులో ఉన్న ఆరుగురిని బయటకు తీశారు. కారులోని వారికి ఎలాంటి గాయాలు కాలేదు. క్షతగాత్రులను ఆటోలో బాగేపల్లి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం బెంగళూరు ఆసుపత్రికి తరలించారు.

(c) eenadu

హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

## నూతన ఆలయంలో కలశ స్థాపన

**హిందూపురం సాంస్కృతికం:** పట్టణంలోని సడ్లపల్లిలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి ఆలయం ప్రతిష్ఠాపనోత్సవాల్లో భాగంగా మొదటి రోజు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికలో వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ గణపతి, వాస్తు, మృత్యుంజయ హోమాలు, కలశ స్థాపన చేపట్టారు. ఎంపీ బీకే పార్థసారథి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అభయాంజనేయస్వామి కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

## భక్తిశ్రద్ధలతో రంజాన్ గడపండి

రంజాన్ ప్రత్యేకతను తెలియజేస్తున్న జామియా మసీదు మౌలానా

**సోమందేపల్లి :** పవిత్రమైన రంజాన్ మాసాన్ని ప్రతిఒక్కరూ అత్యంత భక్తిశ్రద్ధల నడుమ గడపాలని జామియా మసీదు మౌలానా తెలిపారు. శుక్రవారం ఉదయం ప్రత్యేక ప్రార్థనల అనంతరం పలువురు ముస్లిం మత పెద్దలతో కలిసి మైనార్టీ సంఘం నాయకులు, స్థానికులకు రంజాన్ మాసం పవిత్రతను, ప్రత్యేకత గురించి ఆయన వివరించారు. మత పెద్దలు, కమిటీ కార్యవర్గ సభ్యులు మహమ్మద్, అక్బర్, వాజిద్, సనావుల్లా, ఎస్ఎం బాషా, ఇమామ్‌వలి, యూడీ కుళ్లాయప్ప, ఫయాజ్, అక్రమ్, చాంద్‌బాషా, బాబా, షాషావలి పాల్గొన్నారు.

## బాధితులకు సీఎం సహాయ నిధి పంపిణీ

### రెండో రోజూ కొనసాగిన ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటన

బాధితులతో ఎమ్మెల్యే బాలయ్య

**హిందూపురం, న్యూస్‌టుడే:** స్థానిక శాసన సభ్యుడు బాలకృష్ణ హిందూపురంలో రెండో రోజు శుక్రవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ముఖ్యమంత్రి సహాయనిధి కింద బాధితులు 48 మందికి రూ.28.27 లక్షలు విలువ చేసే చెక్కులు అందజేశారు.

✦ మార్చి 15వ తేదీన స్థానిక సప్తగిరి డిగ్రీ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి, సీఐఈఎల్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ సహకారంతో ఏర్పాటు చేస్తున్న మెగా ఉద్యోగమేళా పోస్టర్లు విడుదల చేశారు.

✦ హిందూపురంలో న్యాయసముదాయానికి 5 ఎకరాల స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వన్నేరప్ప, తెదేపా జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు శివకుమార్, రఘునాథరెడ్డి, మనోహర్‌రెడ్డి, రవిచంద్ర, న్యాయవాదులు వినతిపత్రం అందించారు.

✦ మేళాపురం కూడలి నుంచి శిర - కొడికొండ జాతీయ రహదారికి ముద్దిరెడ్డిపల్లి నుంచి కాకుండా దండురోడ్డు మీదుగా రోడ్డు ఏర్పాటు చేయాలని ముద్దిరెడ్డిపల్లికి ప్రజలు పెద్దఎత్తున వచ్చి ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

### నేనున్నా.. చేయూత అందిస్తా..!

స్థానిక శాసన సభ్యుడు బాలకృష్ణ హిందూపురంలో రెండో రోజు పర్యటించారు. ఈ సందర్భంగా ముద్దిరెడ్డిపల్లికి చెందిన దివ్యాంగురాలు అనూరాధ తనకు మూడు చక్రాల సైకిల్ ఇప్పించాలని అభ్యర్థించగా.. ఆయన వెంటనే ఆమె వద్దకు వచ్చి కింద కూర్చొని తప్పక ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. - న్యూస్‌టుడే, హిందూపురం

## ప్రకృతి వ్యవసాయంలో మహిళామణులు

**మడకశిర, న్యూస్‌టుడే :** సమాజంలో సగభాగమైన తాము పురుషులతో తక్కువేమీ కాదని ఒక్కొక్కరు ఒక్కో రంగంలో రాణించి మన్ననలు పొందుతున్నారు. కొత్త పద్ధతిలో సేద్యం చేసి భేష్ అనిపించుకుంటున్నారు మడకశిర మహిళా రైతులు. రసాయన రహిత పద్ధతులను(జీవామృతం, వేపస్త్రం) అవలంబిస్తూ తక్కువ పెట్టుబడితోనే అధిక ఆదాయాన్ని పొందుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో 62 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. మడకశిర నియోజకవర్గంలో అత్యధికంగా 26వేల ఎకరాల్లో రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తుండగా ఇందులో దాదాపు 11వేల మంది మహిళా రైతులే సేంద్రియ పద్ధతులతో పంటలు పండిస్తున్నారు. ఆర్థికంగా ఎదగడమే కాకుండా పలువురు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. మహిళలు ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన లాభాలతో వారి పిల్లలను ఉన్నత చదువులు చదవిస్తూ బాగా స్థిరపడుతున్నారు.

### పిల్లల ఉన్నత చదువులకు రైతుల శ్రమే కీలకం

#### 20 సెంట్ల భూమిలో ఏటీఎం పద్ధతిలో..

క్యారెట్ పంటతో లలితమ్మ

గుడిబండ మండలం జంబలబండకు చెందిన లలితమ్మ భర్త సాయంతో ఉన్న 1.50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తోంది. గతంలో వేరుసెనగ సాగు చేసి అప్పులపాలయ్యారు. ప్రస్తుతం 20 సెంట్లలో ఏటీఎం పద్ధతిలో ఆకుకూరలు, క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి తదితర 15 రకాల కూరగాయలు, ఒక ఎకరాలో రాగి పంటను సాగు చేస్తోంది. ప్రతి నెలా క్రమం తప్పకుండా రూ.20వేల వరకు ఆదాయం ఆర్జిస్తోంది. వచ్చే ఆదాయంతో కుటుంబ పోషణతో పాటు పిల్లల్ని బాగా చదివిస్తున్నారు. ఒక కుమారుడిని కర్ణాటక రాష్ట్రంలో ఐటీఐ, మరో కుమారుడిని బీయూసీ చేయిస్తోంది. గతంలో చేసిన అప్పులు తీర్చుకుంటూ మంచి ఆదాయం వస్తోందని మహిళ హర్షం వ్యక్తం చేస్తోంది.

#### రెండు ఎకరాల్లో 25 రకాల పంటలు

పత్తిని చూపిస్తున్న సులోచన

మడకశిర మండలం ఆమిదాలగొంది గ్రామానికి చెందిన సులోచన ఉన్న 2 ఎకరాల్లో 25 రకాల పంటలు సాగు చేస్తూ మంచి ఆదాయాన్ని పొందుతోంది. గతంలో టైలరింగ్ చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడేవారు. భర్త సహకారం, ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రకృతి వ్యవసాయాన్ని ఎంచుకుంది. మొదట్లో 50 సెంట్లలో ఆకుకూరలు, కూరగాయలు సాగుచేసి ఉత్తమ ఫలితాలు సాధించింది. మిగిలిన ఒకటిన్నర ఎకరాల్లో పత్తి పంట వేసి అందులోనే క్యారెట్, టమాటా, వంకాయ, మిరప తదితర కూరగాయాలతో పాటు ఆకుకూరలు సాగు చేయడం ప్రారంభించింది. ప్రస్తుతం తక్కువ పెట్టుబడితోనే 6 నెలలకోసారి రూ.1.50 లక్షలు ఆదాయం సాధిస్తోంది. దీంతో కుమారులను ఒకరిని తమిళనాడులో బీటెక్, మరొకరిని ఇంటర్మీడియట్ చదివిస్తోంది.

### మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

**సమస్య:** పట్టణంలోని పెనుకొండ రోడ్డు నుంచి హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వెనుకభాగంలో ఉన్న కాలువలు శుభ్రం చేయడం లేదు. **- చెన్నకేశవులు**
**సమాధానం:** పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తా. **- శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
**-న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం**

**సమస్య:** పరిగిలోని శ్రీసత్యసాయినగర్‌కు రెండు వారాలుగా నీటి సరఫరా కావడం లేదు. **-నరసీయప్ప**
**సమాధానం:** పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించి సరఫరా చేస్తాం. **-అరుణ, ఇన్‌ఛార్జి కార్యదర్శి**
**సమస్య:** ఎస్ఆర్‌హట్టిలో వీధి దీపాలు వెలగడం లేదు. **- ఈరన్న**
**సమాధానం:** రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. **- కరుణాకర్ గౌడు, గుడిబండ**
**సమస్య:** కరికెర బీసీ కాలనీలో తాగునీటి సమస్య నెలకొంది. **- తిమ్మప్ప**
**సమాధానం:** తాగునీటి సమస్య పరిష్కరిస్తాం. **- గౌరమ్మ, సర్పంచి కరికెర**
**-న్యూస్‌టుడే, పరిగి, గుడిబండ**

### స్పందనకు వందనం

**పరిగి:** పరిగిలోని పైడేటి సర్కిల్‌లో ఉన్న జామియా మసీదు వద్ద నీటి ట్యాంకు పరిసరాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని పంచాయతీ కార్యదర్శి అరుణ ఆదేశంతో పారిశుద్ధ్య కార్మికులు తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.

## ప్రకృతి వ్యవసాయంపై పర్యవేక్షణ

జామ తోటను పరిశీలిస్తున్న అధికారులు

**మోదా (పరిగి), న్యూస్‌టుడే:** చెర్లోపల్లి గ్రామంలో రైతు నంజప్ప సాగు చేసిన మామిడి, సపోటా, జామ, కొబ్బరి, నిమ్మతోటలను వ్యవసాయ అనుబంధ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మానాయక్, నరేంద్ర తదితరులు పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న సమయంలో సాగుకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి రైతుకు వివరించారు. ఇన్‌ఛార్జి తిప్పమ్మ, ఏసీఆర్పీ రాజేశ్వరి, భారతి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## మానవసేవకు యువత ముందుకు రావాలి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

**మడకశిర:** సమాజ సేవకు యువత ముందుకు రావాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శిర్డీ సాయిబాబా ఆలయంలో మానవతా సంస్థ కడప సహకారంతో అనాథలకు అంతిమ సంస్కారం, తదితర సేవల విషయమై ఏర్పాటుచేసిన సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించడం, ఉచిత ఆరోగ్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, నిరంతర రక్తదాన కార్యక్రమం, శాంతి ర్యాలీలు, అనాథ శవాలకు అంతిమ సంస్కారాలు మానవతా సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇలాంటి సమాజ సేవ చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్సీ అన్నారు. సాయి భక్తులు, యువత ప్రతి ఒక్కరూ ఈ సేవా కార్యక్రమానికి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఏఎస్సై కిశోర్, సీఐ సుబ్రహ్మణ్యం, విశ్రాంత డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, మానవత సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించండి

**సోమందేపల్లి :** ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతి కార్యకర్త, సహాయకురాలు కలిసి సక్రమంగా నిర్వహించాలని సీడీపీవో శాంతలక్ష్మి సూచించారు. శుక్రవారం స్థానిక శిర్డీ సాయిబాబా ఆలయం వద్ద గోరంట్ల, పరిగి, సోమందేపల్లి మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులతో ప్రాజెక్టు సమావేశాన్ని ఆమె నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కేంద్రాల్లో అందుబాటులో ఉంటూ పిల్లలకు మెనూ ప్రకారం పోషకాహారాన్ని శుభ్రతతో అందించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పర్యవేక్షకులు శుభారాణి, నాగరాణి, రాధ, శంకరమ్మ, లలిత పాల్గొన్నారు.

## పురం ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**హిందూపురం, న్యూస్‌టుడే:** పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లికి చెందిన జి.వెంకటేశ్ రెండు రోజుల కింద ద్విచక్ర వాహన ప్రమాదంలో దంతపు ఎముక విరిగింది. వెంటనే ఆయన హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సకు చేరగా దంత వైద్యులు సురేశ్, వివేక్ లోకేశ్, చైతన్య పరిశీలించి ఐఎంఎఫ్(ఇంటర్‌మ్యాక్సిల్లరీ ఫిక్సేషన్) కింద శస్త్రచికిత్స చేసి ఎముకను అతికించినట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ అన్నపూర్ణ తెలిపారు. దంత విభాగం వైద్యులను అభినందించారు.

## పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తాం

ఎంపీపీతో ప్రమాణం చేయిస్తున్న ఎంపీడీవో నాగేశ్వరశాస్త్రి

**రొళ్ల, న్యూస్‌టుడే:** పార్టీలకతీతంగా మండలాన్ని అభివృద్ధి చేస్తామని ఎంపీపీ సుమ తెలిపారు. శుక్రవారం ఎంపీపీ, వైస్ ఎంపీపీల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎంపీడీవో నాగేశ్వరశాస్త్రి మండల అధ్యక్షురాలు సుమ, ఉపాధ్యక్షులు లింగరాజు, సోమశేఖర్‌తో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో మడకశిర వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప, జడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీలకంఠాపురం జట్టుకు జ్ఞాపిక అందజేస్తున్న రాధాకృష్ణ

## ఆటల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

**మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే:** క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడి గెలుపోటములను సమానంగా స్వీకరించాలని క్రిష్ణ ఇంగ్లిష్ మీడియం పాఠశాల వ్యవస్థాపకుడు, న్యాయవాది గుండుమల రాధాకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఉత్కంఠభరితంగా జరిగిన పోటీల్లో నీలకంఠాపురం జట్టు విజయం సాధించింది. విజేత జట్టుకు రాధాకృష్ణ జ్ఞాపిక అందజేశారు.

## రోడ్డెక్కిన సంత.. రాకపోకలకు అవస్థ

సోమందేపల్లి రహదారిపై ఇబ్బందులు పడుతున్న పాదచారులు, వాహన చోదకులు

**సోమందేపల్లి, న్యూస్‌టుడే:** సోమందేపల్లిలో ప్రధాన రహదారిపై వారపు సంత నిర్వహణ అటు పాదచారులు.. ఇటు వాహన చోదకులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని వ్యాపారులు, ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వాల్మీకి కూడలిలో గ్రామ ప్రధాన రహదారితో పాటు అక్కడి పాత జాతీయ రహదారికి ఇరువైపులా కూరగాయల దుకాణాలు, తోపుడుబండ్లపై వివిధ పండ్లు, తినుబండారాలు పెట్టుకొని వ్యాపారాలు చేపడుతున్నారు. కొంతకాలంగా గ్రామ పంచాయతీ కార్యాలయం రోడ్డులో దివాకర పవర్ కూడలి వరకు రహదారికి ఇరువైపులా వ్యాపారులు తమ ఇష్టారాజ్యంగా దుకాణాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో దారి లేక తరచూ వాహనాలు, పాదచారుల రాకపోకలు నిలిచిపోతున్నాయి. పంచాయతీ అధికారులు, సిబ్బంది.. ఇటు పోలీసు, మండల పరిషత్తు అధికారులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపణ వ్యక్తం చేస్తున్నారు. ఇది చాలవన్నట్లు పశువుల సంచారం అధికం కావడంతో వాహనదారులను మరింత ఇక్కట్లకు గురిచేస్తున్నాయి.

### సుంకం రూ.15 లక్షలు వసూలు చేస్తున్నా..

వారపు సంతలో సుంకం వసూళ్ల కోసం ఏటా నిర్వహిస్తున్న వేలం ద్వారా రూ.15-18 లక్షలకుపైగా ఆదాయం గ్రామ పంచాయతీకి సమకూరుతున్నా.. ప్రజలు, వ్యాపారులకు తాగునీరు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించడం లేదు.

### చర్యలు తీసుకుంటాం

**-ప్రేమ్‌కుమార్, ఇన్‌ఛార్జి కార్యదర్శి, ఉప ఎంపీడీవో, సోమందేపల్లి**

వారపు సంతలో పరిస్థితులను వచ్చేవారం పరిశీలించి.. తగిన విధంగా చర్యలు తీసుకుంటాం. రహదారులపై దుకాణాలు, తోపుడుబండ్లు పెట్టుకోవడంతో ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు నెలకొనడం, బస్సులు, ఇతర భారీ వాహనాలను ప్రతి గురువారం దారి మళ్లింపు వంటి విషయాన్ని ఎంపీడీవో, ఎస్సైలతో చర్చించి, నిర్ణయం తీసుకుంటాం.

## అధ్వానంగా కంబీపురం రోడ్డు

సి.రంగాపురం నుంచి కంబీపురం వెళ్లే మట్టి రోడ్డు గుంతలమయమై అధ్వానంగా మారింది. ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగాయి. దీంతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. విషయమై పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ సంబంధిత పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. - న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

## నిరుపయోగం.. పాఠశాల భవనం

పెద్దగుడ్డంపల్లిలో రూ.లక్షల వ్యయంతో ఏళ్ల కిందట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం నిర్మించారు. ఇక్కడున్న విద్యార్థులను అర కిలోమీటరు దూరంలో ఉన్న చిన్నగుడ్డంపల్లిలోని ఆదర్శ పాఠశాలకు పంపారు. అప్పటి నుంచి నిరుపయోగంగా ఉంది. ఎంఈవో గంగప్పను వివరణ కోరగా ప్రభుత్వశాఖలకు సంబంధించి ఎవరైనా నిర్వహణ చేసుకుంటామని అడిగితే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. -న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం

## ఆరోగ్యం కేంద్రం.. ఏదీ ప్రహరీ నిర్మాణం

**లేపాక్షి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ లేదు. కేంద్రం ఆవరణలో కార్లు పార్కింగ్ చేయడం, బయట వ్యక్తులు కూర్చోవడం వంటి కార్యకలాపాలు సాగిస్తున్నారు. ప్రధాన రహదారికి ఆనుకుని ఉండటంతో ఇబ్బందిగా ఉందని, ప్రహరీ నిర్మించాలని సిబ్బంది కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో నరసింహులు మాట్లాడుతూ ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. - న్యూస్‌టుడే, లేపాక్షి

## పూడిక తీయక.. దుర్వాసన ఆగక

సానిపల్లిలో కాలువను శుభ్రం చేయక పోవడంతో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త పేరుకుపోయాయి. మురుగు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సర్పంచి పరమేశ్‌ను వివరణ కోరగా కాలువ నిర్మాణంలో ఉంది.. అదే ప్రాంతంలో కుళాయి నీరు వృథా అవుతుండటంతో అపరిశుభ్రంగా మారుతోందని, కార్మికుల ద్వారా శుభ్రతకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, రొద్దం

## భూ రీసర్వే తీరుపై ఆర్డీవో ఆరా

సర్వేలో పాల్గొన్న ఆర్డీవో ఆనంద్‌కుమార్

**కొడిగెనహళ్లి(పరిగి), న్యూస్‌టుడే:** శిరేకోళం రెవెన్యూ గ్రామ పరిధిలోని జంగాలపల్లిలో చేపడుతున్న భూ రీసర్వేను శుక్రవారం పెనుకొండ ఆర్డీవో ఆనంద్‌కుమార్ పరిశీలించారు. భూముల విభజన, రస్తా సమస్యలపై రైతులు అడిగిన సందేహాలకు ఆర్డీవో నివృత్తి చేశారు. ఆర్డీవో మాట్లాడుతూ సర్వే చేసే సందర్భంలో రైతులు భూమి హద్దులు చూపి వారి భూముల విస్తీర్ణం నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. పరిగి తహసీల్దార్ హసీనాసుల్తానా, ఆర్ఐ సిద్దేశ్వర్, వీఆర్వోలు, సర్వే సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**పెనుకొండ, న్యూస్‌టుడే:** మండలంలోని అమ్మవారిపల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం అనంతపురం నుంచి పెనుకొండ వైపు వెళుతున్న కారు టైరు పేలి అదుపుతప్పి ముందు వెళుతున్న మరో కారును ఢీకొంది. సకాలంలో కారులోని ఎయిర్‌బ్యాగ్స్ తెరచుకోవడంతో ఎవరికీ ఎలాంటి అపాయం జరగలేదు.

## ఆప్తమిత్రుడికి ఆపన్న హస్తం

బాధితుడితో స్నేహితులు

**రొద్దం, న్యూస్‌టుడే:** స్నేహితుడు ఆపదలో ఉన్నాడని చేయిచేయి కలిపారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రొద్దంలో ముస్లిం వీధిలో నివాసం ఉన్న తయాజ్‌బాషాకు మధుమేహం, బీపీ వల్ల తన రెండు కళ్లు కనిపించకుండా పోయాయి. అనారోగ్యానికి గురయ్యాడని తెలుసుకున్న మిత్రులు (1995-96 పదోతరగతి బ్యాచ్) వైద్య ఖర్చుల కోసం రూ.50 వేలు ఆర్థిక సాయాన్ని శుక్రవారం అందించారు. మిత్రబృందం నాగరాజరెడ్డి, రేవణ, సిద్దేశ్వర జీపీ నాగరాజు, రామాంజనేయులు, గోకుల్, రమేశ్, ఆంజనేయులు, మారుతి, ప్రసాద్‌రెడ్డి, నఫీసా, ప్రభాకర్, మల్లికార్జున మోహన్‌కుమార్, వెంకటరమణ, రవి, తదితరులు కలిసి ఆర్థిక సాయం అందించారు.

## లేపాక్షి ఆలయ సందర్శనలో సజ్జనార్

సీపీ సజ్జనార్ దంపతులకు జ్ఞాపికను అందిస్తున్న ఆలయ కమిటీ ఛైర్మన్

**లేపాక్షి, న్యూస్‌టుడే:** లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయాన్ని శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్, అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయంలోని పురాతన కట్టడాలు, చారిత్రక నిర్మాణాలు, వేలాడేస్తంభం, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, ఏకశిలా నంది విగ్రహం తదితర ఆలయ చరిత్రను వివరించారు. వీరభద్రస్వామి, దుర్గాదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు వారిని ఆలయ మర్యాదలతో సత్కరించి, తీర్థ, ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

## నియోజకవర్గ కాపునాడు అధ్యక్షుడిగా నరేంద్రరాయల్

**గోరంట్ల, న్యూస్‌టుడే:** పెనుకొండ నియోజకవర్గ కాపునాడు అధ్యక్షుడిగా గోరంట్ల మండలం చుండూరు వాండ్లపల్లికి చెందిన నరేంద్రరాయల్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. కాపు, బలిజ, ఒంటరి, తెలగ మరియు ఉప కులాల ఐక్యవేదిక విద్య ఉపాధి, వ్యాపారం, క్రీడలు, సంస్కృతి మొదలైన రంగాల్లో అభివృద్ధి దిశగా వెళ్లాలన్న ఆశయంతో అసెంబ్లీ స్థాయిలో ఏర్పాటుచేసిన కమిటీలో అవకాశం కల్పించారని నరేంద్ర వివరించారు.

## విరిగిపడిన చింత కొమ్మలు

**గోరంట్ల, న్యూస్‌టుడే:** గోరంట్ల మండలంలోని మందలపల్లిలో గురువారం రాత్రి సుమారు 200 ఏళ్ల నాటి చింతమాను నుంచి పెద్ద కొమ్మలు విరిగి ఇంటి ఆవరణాల్లో పడ్డాయి. రాత్రి వేళ పడడంతో పెద్దప్రమాదం తప్పినట్లైంది. మరోవైపు రెండు మూడు పెద్ద కొమ్మలు కూలడానికి సిద్ధంగా ఉండడంతో గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి శుక్రవారం పడిపోయిన కొమ్మలను తొలగింపజేశారు. చీలిన కొమ్మలను కూడా తొలగిస్తామని తెలిపారు.

## బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియచేయడం ఏమనగా మా కక్షిదారుడైన తిరుమలప్ప గారి వెంకటరమణప్ప S/o Late నంజప్ప, డోర్ నెం 7-34, Old S.C. Colony, పరిగి, శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ అనువారు క్రింద కనపరచిన షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనదలచి, సదరు ఆస్తిపై హక్కు అనుభవము కలిగన జావిద్‌షేక్, S/o షేక్ రఫీక్ # 1681, 2nd Floor East End A Main Road 9th Block జయనగర్ బెంగళూరు, కర్ణాటక - 560069 వారి నుండి విక్రయ ఒప్పందము కుదుర్చుకున్నారు. కావున షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైన ఎలాంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల ఈ ప్రచురణ తారీఖు నుండి 10 రోజులలోపు అభ్యంతరములు మరియు ఆక్షేపణలను లిఖిత పూర్వకముగా క్రింద కనపరిచిన అడ్వకేట్ గారికి తెలియజేయవలసినదిగా కోరడమైనది. పై కనపరిచిన గడువు లోపుగా ఎవరి నుండేగాని ఏలాంటి అభ్యంతరములు రానియెడల షెడ్యూలు దాఖలా ఆస్తి వివాదరహితమని భావించి విక్రయ దస్తావేజును మా కక్షిదారు పేరున రిజిష్టర్ చేయబడును

### షెడ్యూలు

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం సబ్.డి.కు చేరిన హిందూపురం మండలం కిరికెర గ్రామ పోలంలో సదరి గ్రామ పంచాయితీ ఏరియాలో గల ఆస్తి వివరం

| Babu | Sy.No | Ext. | Ext. | Sy.No | Ex. | Plot No. |
|---|---|---|---|---|---|---|
| Govt Dry | 112-1 | - | Ac.7.00 | 112-1A. | Ac.6.68 | |
| Govt Dry | 112-2 | - | Ac.2.69 | - | - | |
| Govt Dry | 112-3 | Ac.15.87 పైై | Ac.14.87 | 112-3A | Ac.13.05 | |

Total 24.56 పైై Ac. 22.4102
పైై Plot No.144

**ఇందుకు కొలతలు :** తూర్పు-పడమర: 35 అ॥ ఉత్తరం - దక్షిణం: 40 అ॥ మొత్తం. 155.55 చ॥గ ఇందుపై కట్టబడిన తూర్పు-పడమర: 35 అ॥, ఉత్తరం-దక్షిణం: 40 అ॥, Ground floor తూర్పు-పడమర: 35 అ॥, ఉత్తరం-దక్షిణం: 40 అ॥, first floor, మరియు 600 చ॥ అడుగల 2nd floor కు చేరి డోరు నెం, 9-28.

**చెక్కుబంది: తూర్పు-** ప్లాటు నెం 143, **పడమర -** ప్లాటు నెం. 145, **ఉత్తరం -** ప్లాటు నెం-151, **దక్షిణం -** 40 అ॥ రోడ్డు

**పి.వి.శ్రీనివాస రెడ్డి, Advocate**
DNo. 26-4-1361/1, భవానీశంకర్ నగర్, మేళాపురం, హిందూపురం. Ph- 9440746213

## ప్రయాణికులకు అగచాట్లు

**సో**మందేపల్లి మండలంలోని చాలకూరులో బస్సు విడిది కేంద్రం లేక పలు గ్రామాల ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో నిర్మించినది దెబ్బతినడంతో మూడేళ్ల కిందట పడగొట్టించారు. దీంతో చాలకూరు, సుద్దకుంటపల్లి, మరకుంటపల్లి తదితర గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులు చెట్ల కిందే బస్సుల కోసం వేచి ఉంటున్నారు. ఈ సమస్యపై ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ అక్కడి పరిస్థితిని పరిశీలించి, విడిది కేంద్రం మంజూరు కోసం జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపుతామన్నారు. **- న్యూస్‌టుడే, సోమందేపల్లి**

## ఊరికి దూరం.. విడిది కేంద్రం

### వినియోగంలో లేక శిథిలావస్థకు చేరిన వైనం

ఊరికి దూరంగా లక్కేపల్లిలో విడిది కేంద్రం

**లేపాక్షి, పరిగి, న్యూస్‌టుడే:** మారుమూల గ్రామాల నుంచి పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికుల కోసం నిర్మించిన విడిది కేంద్రాలు ఊరికి దూరంగా ఉన్నాయి. రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన కేంద్రాలు వినియోగంలో లేక శిథిలావస్థకు చేరుకున్నాయి. వీటిలోని బల్లలు దిమ్మెలు, ఫ్లోరింగ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు.

### రెండు మాత్రమే ఉపయోగంలో..

మండల వ్యాప్తంగా 11 చోట్ల ప్రయాణికుల సౌకర్యార్థం 20ఏళ్ల క్రితం విడిది కేంద్రాలు నిర్మించారు. ఇందులో మల్లిరెడ్డిపల్లి, కల్లూరులో ఉన్న షెల్టర్‌లు మాత్రమే ఉపయోగంలో ఉన్నాయి. మిగిలిన 9 చోట్ల సిమెంట్ దిమ్మెలు. నల్లబండలను ఎత్తుకెళ్లారు. కొన్నిచోట్ల ఇవి మేకలు, గొర్రెలు, పశువులకు నిలయాలుగా మారాయి.

### పరిగి మండలంలో...

మండల వ్యాప్తంగా 13 చోట్ల విడిది కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో గొల్లపల్లి, కాలువపల్లి, ఎన్.ముద్దిరెడ్డిపల్లి, కోనాపురం, పైడేటి తదితర గ్రామాల్లో వినియోగంలో లేక శిథిలావస్థకు చేరాయి. ఆయా గ్రామాల ప్రజలు నీడలేక ఎండలోనే నిరీక్షించాల్సి వస్తోంది. అధికారులు స్పందించి విడిది కేంద్రాలను మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవోలు నరసింహులు, రెడ్డెప్పను వివరణ కోరగా సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తామని తెలిపారు.

## పోర్టబుల్ స్పీకర్ వితరణ

**గుడిబండ :** తిమ్మలాపురం టి.జయన్న కుమారుడు టీజే భరత్‌కుమార్ మోరుబాగల్ ఉన్నత పాఠశాలకు అహుజా పోర్టబుల్ స్పీకర్‌ను వితరణ చేశారు. 2011-12వ సంవత్సరంలో ఈ పాఠశాలలో ఆయన విద్యాభ్యాసం చేసి ప్రస్తుతం తుమకూరు జిల్లా గుబ్బి తాలూకాలో పీడబ్ల్యూడీ ఇంజినీరుగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యనభ్యసించిన పాఠశాలకు రూ.26వేల విలువచేసే పోర్టబుల్ స్పీకర్‌ను శుక్రవారం అందించారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు ముద్దీరప్ప, ఉమేశ్, నరసింహప్ప, నాయకుడు రంగేగౌడు పాల్గొన్నారు.

(c) eenadu

## మామిడిలో యాజమాన్య పద్ధతులపై అవగాహన

**గాండ్లపెంట, న్యూస్‌టుడే:** మండలంలోని వేపరాల గ్రామంలో మామిడి తోటలు సాగు చేసిన రైతులకు యాజమాన్య పద్ధతులపై ఉద్యానశాఖ అధికారి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం అవగాహన కల్పించారు. మామిడిలో పూత దశ ఆశాజనకంగా ఉందన్నారు. ప్రస్తుతం పిందెలు వస్తున్నాయని తెలిపారు. తోటలకు నీరు సమృద్ధిగా అందించాలని సూచించారు. ఒక్కో చెట్టుకు దాదాపు 80 లీటర్ల నుంచి 100 లీటర్ల వరకు నీరందించాలన్నారు. ప్రతి చెట్టుకు 500 గ్రాముల అమ్మోనియం సల్ఫేట్, 600 గ్రాముల పొటాష్, 150 గ్రాముల జింక్, 50 గ్రాముల బోరాన్ అందించాలన్నారు. మామిడి కాయలు సైజులు వచ్చే కొద్ది 5 గ్రాముల 13:0:45, 5 గ్రాముల పాలిఫీడ్-4, బోరాన్ 2 గ్రాములు ఒక లీటరు నీటితో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కాయలను కాపాడుకోవాలంటే ఫ్రూట్ కవర్లు రాయితీపై ఎకరాకు రూ.6 వేలతో 5 ఎకరాల వరకు అందుబాటులో ఉన్నాయన్నారు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

## నేత్రదానంతో ఇద్దరికి వెలుగులు

నేత్రాలను అందజేస్తున్న కుటుంబ సభ్యులు

**ధర్మవరం, న్యూస్‌టుడే:** పట్టణంలోని సంజయ్‌నగర్‌కు చెందిన రేవతమ్మ(85) శుక్రవారం మృతి చెందింది. యువర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు ఆమె కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. దీంతో వారు నేత్రదానం చేసేందుకు అంగీకరించారు. నేత్రాలను అనంతపురం రెడ్‌క్రాస్, డీవై కుప్పయ్య కంటి రిట్రైవల్ సెంటర్ అధ్యక్షులు టెక్నీషియన్ రామచంద్ర సేకరించారు. నేత్రదానానికి అంగీకరించిన రేవతమ్మ కుమారులు నాగరాజు, బాలాజీ, శ్రీధర్, సాయిలను యువర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు వైకె శ్రీనివాసులు, రమేష్‌బాబు అభినందించారు.

## విద్యుత్తు సమస్యలు పరిష్కరించండి

ఎమ్మెల్యే పరిటాల సునీత

**రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే:** రాప్తాడు నియోజకవర్గంలో విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గానికి రెండు విద్యుత్తు సబ్ స్టేషన్లు మంజూరు చేశారని, ఇంకా సోములదొడ్డి, బండమీదపల్లి, మన్నీల, అలమూరు, వేపకుంట, దాదులూరు, న్యామద్దల గ్రామాల్లో నూతన సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలని విన్నవించారు. నియోజకవర్గంలో ఇప్పటికీ 1500 మంది రైతులు విద్యుత్తు కనెక్షన్లకు, ఇతర సామగ్రి, వంద కిలో మీటర్ల తీగలు మంజూరు చేయాల్సి ఉన్నాయన్నారు. లైన్ మెన్లు, ఏఈలను తక్షణమే నియమించాలని కోరారు.

## ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి చొరవ చూపాలి

ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి

**పుట్టపర్తి, న్యూస్‌టుడే:** రాష్ట్రంలో ట్రాన్స్‌జెండర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి కోరారు. శుక్రవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే ఈ విషయాన్ని ప్రస్తావించారు. మాతా శిశు సంరక్షణ భవనానికి కేంద్ర ప్రభుత్వం రూ.300 కోట్లు మంజూరు చేసినప్పటికి నేటికి పనులు ప్రారంభించలేదన్నారు. దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ట్రామాకేర్ యూనిట్‌లో సిబ్బంది నియామకం, పడకలు సమకూర్చలేదన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి విభాగం నిర్మాణాన్ని 2028లోపు పూర్తి చేయాల్సి ఉండగా అది కూడా ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు.

# వీధిదీపాలు వెలగవు.. వెలిగితే ఆరవు

### పుట్టపర్తి మున్సిపాలిటీలో అస్తవ్యస్తంగా నిర్వహణ

| | |
|---|---|
| మున్సిపాలిటీ | : పుట్టపర్తి |
| వార్డులు | : 20 |
| జనాభా | : 38 వేలు |
| పట్టణంలో వీధి దీపాల సంఖ్య | : 2,921 |
| మరమ్మతులకు గురైనవి | : 373 |

కోవెలగుట్టపల్లిలో పగలే వెలుగుతున్న ఎల్ఈడీ

**పుట్టపర్తి, న్యూస్‌టుడే:** శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి మున్సిపాలిటీలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. కొన్ని నెలలుగా ఈ పరిస్థితి ఉన్నా.. వినియోగంలోకి తీసుకువచ్చే చర్యలు కొరవడుతున్నాయి. కొన్ని రాత్రి, పగలు వెలుగుతూనే ఉన్నాయి. వెలగనివి దిష్టిబొమ్మలా దర్శనమిస్తున్నాయి. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఈఈఎస్ఎల్ సంస్థకు నిర్వహణ బాధ్యతలు ఇచ్చారు. 2016 నుంచి ఏడేళ్ల పాటు ఒప్పందం చేసుకున్నారు. అప్పట్లో వేసిన దీపాలే చాలాచోట్ల ఇంకా దర్శనమిస్తున్నాయి. వెలుతురు తగ్గిపోవడంతో అంధకారం నెలకొంటోంది. 2023లో సంస్థ వైదొలిగింది. ఆ సమయంలో వైకాపా అధికారంలో ఉండటంతో తదుపరి చర్యలు ఆగిపోయాయి. అప్పటి నుంచి మున్సిపాలిటీ అధికారులే పర్యవేక్షిస్తున్నారు. తగిన పర్యవేక్షణ లేక ప్రజలు, భక్తులు రాత్రివేళ అంధకారంలో ఇబ్బందులు పడుతున్నారు.

**ఎక్కడెక్కడంటే..**

పట్టణంలోని పలు వీధులతో పాటు పెద్దమ్మవారిపల్లి, కర్ణాటకనాగేపల్లి, కోవెలగుట్టపల్లి, రాయలవారిపల్లి, బీడుపల్లి, ఎనుములపల్లి, బడేనాయక్‌తండా తదితర ప్రాంతాల్లో చాలాచోట్ల దీపాలు వెలగడం లేదు. కొన్ని లైన్లలో మూడో తీగ లేకపోవడం, స్విచ్‌బోర్డులు పెట్టకపోవడంతో వెలుగుతున్నాయి. ఫలితంగా విద్యుత్తు వృథా అవుతుంది.

**ఏటా భారీగా వ్యయం**

మున్సిపాలిటీలో వీధిదీపాల నిర్వహణకు ఏడాదికి కోట్లాది మేర ఖర్చు చేస్తున్నారు. నెలకు రూ.25 లక్షలకు పైబడి విద్యుత్తు బిల్లు వస్తుంది. అయినప్పటికీ కష్టాలు తప్పడం లేదు. గతేడాది నవంబరులో సత్యసాయి శత జయంతి వేడుకల సమయంలో లక్షల రూపాయల వ్యయంతో 470 కొత్త దీపాలు కొనుగోలు చేశారు. వీటితో పాటు డివైడర్లు, బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణ గాలికి వదిలేశారు. వీధి దీపాల నిర్వహణకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఈఈ రాజేశ్ తెలిపారు. అక్కడక్కడ చిన్నపాటి కారణాలతో వెలగడం లేదని, పరిశీలించి మరమ్మతులు చేయిస్తామన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

**సమస్య:** చిత్రావతి నది ఒడ్డున చిల్డ్రన్ పార్కు ముందర చెత్త తొలగించక పోవడంతో ఉదయం నడకకు వచ్చే వారికి, విద్యార్థులు బస్సు కోసం వేచి ఉన్న సమయంలో దుర్వాసన వస్తుంది. చెత్త తొలగించాలి. **- నాగరాజు, నరసింహులు**

**సమాధానం:** సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తాం. **- శివయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ - న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం**

**సమస్య:** నంబులపూలకుంట మండలంలోని పలు గ్రామాల్లో వీధి దీపాలు రాత్రి, పగలూ తేడా లేకుండా వెలుగుతున్నాయి. **- గ్రామస్థులు**

**సమాధానం:** కొన్ని వీధుల్లో త్రీఫేజ్ లైన్ లేకపోవడంతో సమస్య ఉంది. రెండ్రోజుల్లో పరిష్కరిస్తాం. **- రమేశ్, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, నంబులపూలకుంట**

**సమస్య:** తాడిమర్రి ప్రధాన రహదారిలోని కొన్నిచోట్ల వీధిదీపాలు వెలగడం లేదు. పరీక్ష వేళ విద్యార్థులు రాత్రిపూట ట్యూషన్లకు వెళ్తున్నారు. చీకటిలో రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు పడుతున్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. **- తిరుపాల్, వెంకటరెడ్డి తాడిమర్రి**

**సమాధానం:** మరమ్మతులకు గురైన దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తాం.

**సమస్య:** బీసీ కాలనీలో డ్రైనేజీ కాలువను శుభ్రం చేయడం లేదు. వారం రోజులుగా మురుగు పేరుకుని దుర్వాసన వస్తుంది. **- ఈశ్వరయ్య, శివయ్య**

**సమాధానం:** కార్మికులతో మాట్లాడి కాలువను శుభ్రం చేయిస్తాం. **(పై ప్రశ్నలకు తాడిమర్రి పంచాయతీ కార్యదర్శి రిజ్వాన్ సమాధానాలిచ్చారు) - న్యూస్‌టుడే, తాడిమర్రి**

## పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయరూ..

**కదిరి:** మండల పరిధిలోని కాళసముద్రంలో ప్రధాన రహదారిపై పంచాయతీ నీటిసరఫరా పైపు లైను దెబ్బతింది. నాలుగు నెలలుగా నీరు వృథాగా పారుతున్నాయి. నీటి నిల్వతో దోమలు సమస్య పెరుగుతోంది. రోడ్డుమీద పారుతున్న నీళ్లపై వాహనాలు వెళ్లడంతో పాదచారులపై పడుతున్నాయి. అధికారులు చొరవ చూపి సమస్యను తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీఓ పోలప్ప దృష్టికి తీసుకెళ్లటంతో తక్షణం చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

## దశాబ్దాల కల సాకారం

**కనగానపల్లి, న్యూస్‌టుడే:** దశాబ్దాల నుంచి ఎదురుచూస్తున్న కల ఎట్టకేలకు సాకారం అయ్యిందని మార్కెట్ యార్డు చైర్మన్ సుధాకర్ నాయుడు, మండల కన్వీనర్ యాతం పోతలయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కేఎన్ పాళ్యం పంచాయతీలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి రూ.80 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడంతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మాజీ మండల కన్వీనర్ జోగి అంజినప్ప, నాయకులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

## 'కూటమి ప్రభుత్వంలోనే ఫీజు బకాయిలు విడుదల'

**ధర్మవరం, న్యూస్‌టుడే:** కూటమి ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.2,986 కోట్లు విడుదల చేసిందని, విద్యార్థులకు సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ అండగా నిలిచారని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కమతం కాటమయ్య, నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి మహేశ్ చౌదరి, తెదేపా పట్టణాధ్యక్షుడు సుధాకర్ అన్నారు. శుక్రవారం తెదేపా కార్యాలయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రచార గోడపత్రాలను తెదేపా నాయకులు విడుదల చేశారు. నూర్‌బాషా కార్పొరేషన్ డైరెక్టర్ రాళ్లపల్లి షరీఫ్, నాయకులు పణికుమార్, పురుషోత్తం గౌడ్, సందా రాఘవ, నాగూర్ హుస్సేన్, రామాంజనేయులు పాల్గొన్నారు.

ప్రచార పోస్టర్లు ప్రదర్శిస్తున్న తెదేపా నాయకులు

## తాగునీటి వృథా పట్టదా?

నల్లచెరువులోని రైల్వేగేటు సమీపంలో నల్లగుట్ట కాలనీవాసుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ట్యాంకుకు రంధ్రం పడి నీరు వృథాగా పోతున్నాయి. కాలనీలో సుమారు 100 కుటుంబాలకు పైగా నివసిస్తున్నారు. తాగునీటి అవసరాలు తీర్చుకునేందుకు ఈ ట్యాంకే దిక్కు. దానికి రంధ్రం పడటంతో నిత్యం నీరు వృథాగా పోతున్నాయి. వేసవికాలం కావడంతో అధికారులు కొత్త ట్యాంకు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి నరేశ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా కొత్త ట్యాంకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, నల్లచెరువు**

## రైతు శ్రమ.. జీవాలకు టమేత

ఇంటిల్లిపాది శ్రమించి పండించిన టమాట పంటకు ధర లేకపోవడంతో జీవాలకు మేతగా వదిలేశారు. రబీ సీజన్‌లో టమాట సాగు రెట్టింపుగా ఉండడం, దిగుబడి అధికంగా రావడంతో ధర ఉన్నపళంగా పడిపోయింది. దీంతో కూలీల ఖర్చులు కూడా చేతికి రాని పరిస్థితి. రైతులు పంటను కోయకుండా చెట్లకే వదిలేశారు. తురకవాండ్లపల్లికి చెందిన రైతు బాబాజీ ఎకరన్నరలో సాగుచేసిన టమాట పంటలో పొట్టేళ్లను తోలి మేపుతున్నారు. **- న్యూస్‌టుడే, తలుపుల**

## కూలేదాకా పట్టించుకోరా?

బుక్కపట్నం మండలంలోని చెండ్రాయునిపల్లి ఎస్సీ కాలనీలో విద్యుత్తు నియంత్రిక స్తంభం సగం వరకు విరిగి వాలింది. ఇది అంగన్‌వాడీ పాఠశాలకు ఆనుకునే ఉంది. స్తంభానికి ఉన్న నియంత్రిక ఏ సమయంలోనైనా కూలే అవకాశం ఉంది. దీంతో కాలనీవాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను విద్యుత్తుశాఖ ఏఈ నారాయణస్వామి దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి, సరి చేయిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, బుక్కపట్నం**

## తొట్టి ఇలా.. పశువుల దాహం తీరేదెలా?

ధర్మవరం మండల పరిధిలోని పోతుకుంట గ్రామంలో పశువుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన నీటితొట్టి ఖాళీగా దర్శనమిస్తున్నాయి. వాటిని శుభ్రం చేయకపోవడంతో చెత్తచెదారం పేరుకుంది. వేసవికాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో తొట్లను అందుబాటులోకి తేవాలని పాడి రైతులు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీఓ సాయిమనోహర్ దృష్టికి తీసుకెళ్లగా మండల వ్యాప్తంగా పశువులకు కోసం నిర్మించిన నీటితొట్టెను వినియోగంలోకి తెస్తామన్నారు. **- న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం**

## తెలుగు మహాసభలు జయప్రదం చేద్దాం

**కదిరి, న్యూస్‌టుడే:** ప్రపంచ మూడో తెలుగు మహాసభలను జయప్రదం చేద్దామని ఆర్‌యూపీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మచ్చా రామాంజనేయులు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మహాసభలు ఈనెల 28, మార్చి ఒకటిన అంబేడ్కర్ జిల్లా అమలాపురం కిమ్స్ ఆసుపత్రి ఆవరణలో కిమ్స్, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీల ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. 'తెలుగు భక్తి ద్వి సహస్ర కవితా నీరాజనం' పేరుతో వేలాది పండితులు హాజరయ్యే మహాసభలను పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## రైతు నమోదు తప్పనిసరి

**తనకల్లు, న్యూస్‌టుడే:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుల నమోదు (యూనిక్ ఐడీ)ని తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి భారతి శుక్రవారం తెలిపారు. మండలంలో 2,180 మంది రైతులు నమోదు చేసుకోవాల్సి ఉందని, రైతులు వారి పరిధిలోని ఆర్ఎస్‌కేల్లో సంప్రదించాలన్నారు. ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం, సెల్ నంబరుతో నమోదు చేసుకొని పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి తెలిపారు.

## 'బాధ్యులపై చర్యలు తీసుకుంటాం'

**నంబులపూలకుంట, న్యూస్‌టుడే:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు రోజుల కిందట వైద్యాధికారి, సామాజిక ఆరోగ్య అధికారి (సీహెచ్ఓ) మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంపై శుక్రవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేంద్రనాయక్ విచారణ చేపట్టారు. ఆసుపత్రిలో సిబ్బందితో ఆరా తీశారు. నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఉమామహేశ్వరమారుతి, ఆనంద్ వర్ధన్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, సబ్‌యూనిట్ అధికారి బాషా, సీహెచ్ఓ నాగలక్ష్మి, సూపర్‌వైజర్ మహేశ్వరరెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపా యాప్ ఆవిష్కరణ

**రామగిరి, న్యూస్‌టుడే:** మండల కేంద్రంలోని రామగిరి తెదేపా కార్యాలయంలో శుక్రవారం మై టీడీపీ యాప్‌ను ఆవిష్కరించారు. ఏర్పాటుచేసిన సమావేశంలో తెదేపా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సునీత, పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి యాప్ దోహదపడుతుందని వారు తెలిపారు. రాప్తాడు మార్కెట్‌యార్డు ఛైర్మన్ బోయపాటి సుధాకర్‌నాయుడు, సత్యసాయి జిల్లా టీఎన్‌టీయుసీ ఉపాధ్యక్షుడు నాగేశంనాయుడు, పరంధామ, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల ముత్యాలప్ప, మారుతీప్రసాద్, మాజీ సర్పంచి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కనులపండువగా విగ్రహ ప్రతిష్ఠ

**ధర్మవరం, న్యూస్‌టుడే:** ధర్మవరం మండలం మల్లాకాల్వ గ్రామంలో శుక్రవారం లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ఠ కనులపండువగా సాగింది. ధర్మవరం నియోజకర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, భాజపా నాయకుడు హరీష్‌బాబు స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

అలంకారంలో లక్ష్మీనరసింహస్వామి

## విద్యార్థి జీవితంలో పదోతరగతి కీలకం

**నంబులపూలకుంట, న్యూస్‌టుడే:** విద్యార్థి జీవితంలో పదోతరగతి అత్యంత కీలకమైన మలుపు అని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల ప్రత్యేకాధికారి రిహాన పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులు సరస్వతి పూజతో పాటు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పరీక్షలలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు సూచించారు.

## చెట్టుపై నుంచి జారిపడి కూలీ మృతి

**ధర్మవరం:** ధర్మవరం మండలం ఏలుకుంట్ల గ్రామంలో శుక్రవారం చింత చెట్టు పైకెక్కి కాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడి వ్యవసాయ కూలీ రాము(50) మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని ధర్మవరం గ్రామీణ పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య లక్ష్మీదేవి, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

## విషపు గుళికలు మింగి ఆత్మహత్య

**ధర్మవరం:** ధర్మవరం పట్టణంలోని సంజయ్‌నగర్‌కు చెందిన రాము(56) విషపు గుళికలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గాంధీనగర్ శ్మశానవాటికలో తల్లి సమాధి వద్ద రాము విషపుగుళికలు మింగి అపస్మారకస్థితిలో పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం సర్వజన వైద్యశాలలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అతనికి భార్య కమల, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

## చెరువులో మృతదేహం లభ్యం

**ధర్మవరం, న్యూస్‌టుడే:** ధర్మవరం చెరువులో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి(45) మృతదేహం లభ్యమైంది. లోనికోట ఉర్దూ పాఠశాల వెనుక భాగంలో మృతదేహం తేలియాడుతుండటం గమనించిన స్థానికులు వన్‌టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు వచ్చి వెలికితీయించారు. మృతదేహంపై దుస్తులు లేకపోవడం, ఎలాంటి వివరాలు లభ్యం కాకపోవడంతో ఎవరన్నది ఆచూకీ తెలియరాలేదని పోలీసులు తెలిపారు. చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడా లేక చేపల వేటకు వెళ్లి నీట మునిగి మృతి చెందాడా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

క్రైమ్.. కార్నర్

## సారా విక్రయదారుడిపై కేసు

**కదిరి, న్యూస్‌టుడే:** మహిళలకు మాయమాటలు చెప్పి ఇబ్బంది పెట్టడం, నాటుసారా విక్రయిస్తున్న పవన్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ నారాయణరెడ్డి తెలిపారు. పవన్‌కుమార్ టాటూల షాపు నిర్వహిస్తున్నాడు. దుకాణానికి వచ్చే మహిళలను మభ్యపెట్టడం, జల్సాలకు అలవాటు పడి సారా అమ్ముతుండగా పట్టుబడినట్లు పేర్కొన్నారు. ఇతని నుంచి స్కూటీ, నాటుసారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. గతంలోనూ ఇతనిపై రెండు క్రిమినల్ కేసులు ఉన్నట్లు పేర్కొన్నారు.

## మద్యం మత్తులో యువకుడి వీరంగం

**రామగిరి, న్యూస్‌టుడే:** పాపిరెడ్డిపల్లి గ్రామంలోని తెదేపా నాయకుడు రమేష్ ఇంటి ముందు ఇటీవల హత్యకు గురైన లింగమయ్య మనవడు మహేష్ మద్యం మత్తులో వీరంగం సృష్టించాడు. కనగానపల్లి మండలం కోనాపురం గ్రామానికి చెందిన మహేష్ లింగమయ్య కుమార్తె కుమారుడు. శుక్రవారం పాపిరెడ్డిపల్లికి వచ్చి మద్యం మత్తులో కొడవలి తీసుకొని రమేష్ ఇంటిముందు వీరంగం సృష్టించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

## మద్యం దుకాణాల తనిఖీ

సీసాలు పరిశీలిస్తున్న అధికారులు

**పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే:** మండల పరిధిలోని పలు మద్యం దుకాణాల్లో శుక్రవారం జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ శ్రీరామ్ సిబ్బందితో కలిసి డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారు. ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మకాలు జరుగుతున్నాయా లేదా, అక్రమ మద్యంపై ఆరా తీశారు. అనంతరం పుట్టపర్తి ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసి సిబ్బంది పనితీరును పరిశీలించారు.

## కొత్త టెక్నాలజీ నేర్చుకుంటే ఉజ్వల భవిష్యత్తు

**ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే:** రానున్న కాలంలో ఇంజినీరింగ్ విభాగంలో టెక్నాలజీ పరంగా పెను మార్పులు వస్తాయని, వాటిని నేర్చుకుంటేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్‌బాబు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని సీఎస్ఈ, ఈసీఈ విద్యార్థులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై మదనపల్లి డీమ్డ్ యూనివర్సిటీ(మిట్స్ డీమ్డ్) అధ్యాపకుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్స్ యూనివర్సిటీ అధ్యాపకులు రేణుక, రెడ్డి హేమంత మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో క్లౌడ్ కంప్యూటరింగ్, బ్లాక్ చైన్ సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ విభాగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. వీటిలో రాణిస్తే విద్యార్థుల భవిష్యత్తుకు తిరుగు ఉండదన్నారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల విభాగాధిపతులు బాలస్వామి, హేమంజ తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ అధ్యాపకురాలు రేణుకను సన్మానిస్తున్న విద్యార్థినిలు

## చీటింగ్ కేసులో నిందితుడికి రిమాండ్

**కొత్తచెరువు, న్యూస్‌టుడే:** కొత్తచెరువు విజయనగర కాలనీకి చెందిన లక్ష్మీదేవి, ఆంజనేయులు దంపతులకు నకిలీ భూమి పత్రాలతో డబ్బు స్వాహా చేసిన కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు యూపీఎస్ సీఐ మారుతి శంకర్ తెలిపారు. లక్ష్మీదేవి దంపతులు గత కొంతకాలంగా బెంగళూరులో నివసిస్తున్నారు. స్వంత మండలంలో కొంత భూమి కొనుగోలు చేయాలనుకున్నారు. ఈనేపథ్యంలో సీకే పల్లి మండలం మేడాపురం గ్రామానికి చెందిన సాయికృష్ణ 3.80 ఎకరాల భూమి విక్రయిస్తాననడంతో బేరమాడి రూ.47.50 లక్షలు చెల్లించారు. నాలుగేళ్లైనా భూమి రిజిస్టర్ చేయించక పోగా.. తీసుకున్న డబ్బు వెనక్కి అడిగినా తప్పించుకు తిరగడంతో అనుమానించారు. తరువాత విచారించగా తమకు చూపించిన భూమి అతనిది కాదని డాక్యుమెంట్లు కూడా నకిలీ అని తేలడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మోసగించిన వ్యక్తిపై 2024లో చీటింగ్ కేసు నమోదు చేశారు. నిందితుడిపై నిఘా పెట్టిన పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడంతో రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.

**అత్యాచారయత్నం కేసులో ఒకరికి..**

**ధర్మవరం:** మండలంలోని ఓ గ్రామంలో గురువారం వివాహితపై అత్యాచారయత్నానికి పాల్పడిన శ్రీనివాసులును ధర్మవరం గ్రామీణ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ధర్మవరం గ్రామీణ ఎస్ఐ రాజశేఖర్ నిందితుడిని కోర్టులో హాజరుపరచగా రిమాండు విధించారు.

## ఏడు ఇసుక ట్రాక్టర్లు, జేసీబీ సీజ్

**రామగిరి:** మండల పరిధిలోని పేరూరు పెన్నా పరివాహక వాగులో నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లు, ఒక జేసీబీని సీజ్ చేసినట్లు ఎస్సై ప్రదీప్‌రాజ్ తెలిపారు.

## పలువురి బైండోవర్

**కదిరి, న్యూస్‌టుడే:** పట్టణంలో నమోదైన పలు కేసుల్లోని నిందితులను శుక్రవారం తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు అర్బన్ సీఐ నారాయణరెడ్డి తెలిపారు. పదేపదే కేసులు నమోదవుతున్న వారిపై నిఘా పెట్టేందుకు రౌడీ షీట్లు, అనుమానిత షీట్లు తెరిచామన్నారు. వీరిలో 20 మందిని ఏడాదిపాటు సత్ప్రవర్తనతో ఉండేలా అంగీకారంతో తహసీల్దార్ ముందు రూ.5 లక్షల బాండు తీసుకున్నట్లు పేర్కొన్నారు. జూదం కేసుల్లోని 10 మందిని కూడా బైండోవర్ చేశామన్నారు.

## అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

**పుట్టపర్తి, న్యూస్‌టుడే:** పుట్టపర్తి పట్టణంలోని హారతి ఘాట్ వద్ద పడి ఉన్న వృద్ధుడి మృతదేహానికి షామీర్ బృందం అంత్యక్రియలు నిర్వహించారు. శుక్రవారం ఖిద్మత్ ఏ ఖల్క్ చారిటబుల్ ట్రస్టు, షామీర్, మురళీ, సభ్యులు ఆదిల్ మురుగేష్, జావిద్, సాదిక్ వృద్ధుడి మృతదేహాన్ని అంబులెన్స్‌లో తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించి, మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పోలీసులు శ్రీరాములు, నరసింహ పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

వినతులు స్వీకరిస్తున్న అధికారులు

**అమడగూరు (ఓబుళదేవరచెరువు), న్యూస్‌టుడే:** అమడగూరు మండలంలోని సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆర్డీఓ సువర్ణ హెచ్చరించారు. అమడగూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఆర్డీఓ సువర్ణ ఆధ్వర్యంలో ప్రజా గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలపై అధికారులకు వినతులు అందజేశారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆర్డీఓ ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామనాథరెడ్డి, ఎంఈఓ జిలాన్‌బాషా, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ అనిల్‌కుమార్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యుద్ధకళ.. కదిరి అమ్మాయిలు భళా

### జాతీయ ఫెన్సింగ్ పోటీల్లో రాణింపు

**కదిరి, న్యూస్‌టుడే:** సమాజంలో తరచూ అమ్మాయిలు అఘాయిత్యాలకు గురవుతున్నారు. దీంతో వారిలో ఆత్మస్థైర్యం పెంచి, స్వీయరక్షణకు ఆడబిడ్డల తల్లిదండ్రులు యుద్ధకళల దిశగా ప్రోత్సహిస్తున్నారు. మాస్టర్ షేక్షావలి శిక్షణలో మెలకువలు నేర్చుకుంటున్నారు. నైపుణ్యాలను పొందటంతో ఆగకుండా పోటీల్లో సత్తా చాటుతున్నారు. యుద్ధకళగా కత్తిసామును ఎంచుకున్న యశస్విని, డింబుశ్రీలు ప్రత్యర్థులపై పైచేయితో మట్టి కరిపిస్తున్నారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. ఎంతో మంది అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

### ఏదైనా సాధిస్తానన్న నమ్మకం పెరిగింది

మాది కదిరి పట్టణం. డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. ఆడపిల్లలంటే బలహీనులు, అణుకువగా ఉండాలన్న మాటలతో కొంత న్యూనతాభావం ఉండేది. దీంతో స్వశక్తి కలిగి ఉండాలని భావించాను. యుద్ధకళలపై ఫెన్సింగ్, కరాటేలో శిక్షణ పొందాను. తద్వారా ఆత్మస్థైర్యం, ఆపదల్లో స్వీయరక్షణ, పోటీలతో సాధించగలనన్న నమ్మకం పెరిగాయి. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పలుమార్లు విజయంతో పతకాలు, ప్రశంసా పత్రాలు పొందటం ఆనందంగా ఉంది. క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యం. **- యశస్విని, ఫెన్సింగ్ క్రీడాకారిణి**

### పోలీసు ఉద్యోగం లక్ష్యం

కదిరికి చెందిన నేను తొమ్మిదో తరగతి చదువుతున్నా. ఫైటింగ్ అంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. అందుకే కరాటేతో మొదలైన శిక్షణ ఆర్చరీ, వోవినామ్, బాక్సింగ్, ఫెన్సింగ్‌లలో నైపుణ్యాలను సాధించాను. ఫెన్సింగ్‌లో జాతీయ స్థాయిలో నైపుణ్యాల ప్రదర్శనతో విజయం సొంతం చేసుకున్నా. యుద్ధకళల్లో జాతీయ స్థాయి సీనియర్స్ విభాగంలో రాణించి క్రీడా కోటాలో పోలీసు ఉద్యోగం సాధించడమే లక్ష్యం. **- డింబుశ్రీ, క్రీడాకారిణి**

## ఘనంగా ఎలువగంప ఉత్సవం

ఎలువగంపను ఊరేగిస్తున్న భక్తులు

**పుట్టపర్తి, న్యూస్‌టుడే:** చెన్నకేశవ, పోతలప్ప, బంగారులింగమయ్య స్వాముల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం సాయంత్రం పుట్టపర్తి, పెద్దకమ్మవారిపల్లి వీధుల్లో భక్తులు ఎలువగంపను ఊరేగించారు. పోతలప్ప, చెన్నకేశవ, బంగారు లింగమయ్య ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా వివిధ రంగుల పుష్పాలతో ముస్తాబు చేశారు. శనివారం సాయంత్రం ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించనున్నారు. సాయంత్రం ఫలహారపు బండ్లు దేవాలయ ప్రదక్షిణ, దాసంగల మడుగుల ఉత్సవం నిర్వహించనున్నారు.

(c) eenadu

## పదో తరగతి విద్యార్థులారా...
# సందేహాలున్నాయా సంప్రదించండి

న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

22న 'ఈనాడు-జిల్లా విద్యాశాఖ' ఆధ్వర్యంలో ఫోన్ ఇన్

విద్యార్థి జీవితంలో పదో తరగతి అత్యంత కీలకమైంది. మరికొన్ని రోజుల్లో వార్షిక పరీక్షలు జరగనున్నాయి. ఎలాంటి ప్రశ్నలు వస్తాయో.. మంచి మార్కులు తెచ్చుకోగలమో లేదో అని విద్యార్థుల్లో కొంచెం ఆందోళన ఉంటుంది. తల్లిదండ్రుల్లోనూ అనేక సందేహాలుంటాయి. ఏ సబ్జెక్టుకు ఎంత సమయం కేటాయించాలి. ప్రశ్నల సరళి ఎలా ఉంటుంది? సిలబస్ బయట నుంచి ఏమైనా ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుందా? ఏ యూనిట్ నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.. అధిక మార్కులు పొందడం ఎలా.. వంటి సందేహాలను నివృత్తి చేయడానికి 'ఈనాడు' సబ్జెక్టు నిపుణులను ఒకే వేదికపైకి తీసుకొస్తోంది. సందేహాలున్నవారు నిపుణుల ఫోన్ నంబర్లకు కాల్ చేసి వాటిని నివృత్తి చేసుకోవచ్చు.

| ఉపాధ్యాయుడు | సబ్జెక్టు | ఫోన్ నంబరు |
|---|---|---|
| పి.మోహనరావు | తెలుగు | 94404 40600 |
| ఐ.సంతోష్‌కుమార్ | హిందీ | 80740 81951 |
| పి.కాశీవిశ్వనాథరావు | ఇంగ్లీషు | 70131 43938 |
| జి.వి.ఎస్ శాస్త్రీ | గణితం | 99517 14135 |
| ఆర్.రవికుమార్ | భౌతికశాస్త్రం | 79897 99306 |
| కె.నాగరాజు | జీవశాస్త్రం | 99630 63720 |
| కె.రాజేశ్వరరావు | సాంఘికశాస్త్రం | 93908 99377 |

తేదీ: 22.02.26 (ఆదివారం)
సమయం: ఉదయం 10-12 గంటల వరకు

## నిర్వహణకు నీళ్లొదిలేశారు..!

సరైన ప్రణాళిక లేకుండా ఇష్టారీతిన నిర్మించిన రైల్వే అండర్ పాసేజ్‌లు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. జిల్లాలో చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. నిర్వహణ పట్టించుకోకపోవడంతో ఎక్కడికక్కడ మురుగు నీరు నిలిచిపోయి రాకపోకలకు అష్టకష్టాలు పడుతున్నారు. నీటిని మోటార్ల ద్వారా తోడించుకుంటూ కాలం నెట్టుకొస్తున్నారు. నరసన్నపేట మండలం కానుకుర్తివానిపేట రైల్వే అండర్ పాసేజ్ వద్ద నిలిచిన మురుగు నీటిని చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

## హాయ్ పెట్టండి.. హాల్ టికెట్ పొందండి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలకు సంబంధించి విద్యార్థుల హాల్‌టికెట్లను అధ్యయన కేంద్రాల నుంచి పొందొచ్చని డీఈవో ఎ.రవిబాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు వాట్సప్‌లో 95523 00009కు హాయ్ అని సందేశం పంపి సేవను ఎంచుకోండిపై క్లిక్ చేయాలని సూచించారు. ఆ తర్వాత ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంపిక చేసుకుని ఏపీ ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ మార్చి-2026 హాల్ టికెట్స్‌పై క్లిక్ చేయాలని తెలిపారు. విద్యార్థి ప్రవేశ సంఖ్య, పుట్టిన తేదీ నమోదు చేసి హాల్ టికెట్ పొందడానికి కన్ఫర్మ్‌పై క్లిక్ చేయాలని సూచించారు. డౌన్‌లోడ్ చేసుకోగానే వివరాలు సరి చూసుకోవాలని స్పష్టం చేశారు. సార్వత్రిక విద్యాపీఠం అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు పొందొచ్చని తెలిపారు.

## పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా
### శిష్టకరణం (పట్నాయక్) అవివాహితులకు సువర్ణావకాశం
### నేడు, రేపు అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, శిష్టకరణం (పట్నాయక్) అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (21 ఫిబ్రవరి 2026 శనివారం), రేపు (22 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫోటోలు పైన తెలియచేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

## అత్యవసర బండి.. మూలకు చేరింది..!

గతంలో ఎంతో మంది ప్రాణాలు నిలిపిన 104 వాహనం మూలకు చేరింది. ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజికా సుపత్రి ఆవరణలో ఇలా ప్రస్తుతం తుప్పుపట్టి పాడైపోతోంది. మరమ్మతులకు గురైన వాహనం సంగతి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. ఈ విషయమై ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పి.దేవేంద్రరెడ్డి మాట్లాడుతూ పరిశీలించి.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

## ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు ఏప్రిల్ 12న పరీక్ష

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో ఎ.రవిబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష ఉంటుందని చెప్పారు. 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత ఉన్న విద్యార్థులు cse.ap.gov.in/apms.ap.gov.in లో ఈ నెల 23 నుంచి మార్చి 31 లోగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ప్రవేశ రుసుం రూ.125, ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.200 చెల్లించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆదర్శ పాఠశాలల్లో ప్రధానాచార్యులను సంప్రదించాలన్నారు.

## మసీదుల్లో రంజాన్ శోభ

పవిత్ర రంజాన్ మాసంలో తొలి శుక్రవారం సందర్భంగా ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. జిల్లాలోని మసీదుల్లో నమాజ్‌లు జరిగాయి. నగరంలోని జామియా మసీదులో సాయంత్రం ఇఫ్తార్ విందు నిర్వహించారు. అదే ఈ చిత్రం. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

# ఆకతాయిల ఆటలే సాగుతున్నాయ్..!

- న్యూస్‌టుడే, పాతబస్టాండ్

జిల్లా కేంద్రంలోని కోడి రామ్మూర్తి క్రీడా మైదానం అభివృద్ధి పనుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. పనుల విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధుల ఉదాసీనతను ఆసరాగా తీసుకుని ఆకతాయిలు చెలరేగుతున్నారు. స్థానిక మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్సును అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చేస్తున్నారు. ఇప్పటికైనా చొరవ తీసుకుని మైదానం పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని క్రీడాకారులు కోరుతున్నారు.

### పైసలొస్తేనే ముందుకు..

గతంలో చేసిన పనులకు రూ.2.52 కోట్లు, 2024 తర్వాత చేసిన వాటికి రూ.2.48 కోట్లు చెల్లింపులు జరగాల్సి ఉంది. ఆ రెండు బిల్లులకు సంబంధించి శాప్ నుంచి రూ.5 కోట్ల మేర నిధుల విడుదలకు అంతా సిద్ధంగా ఉన్నప్పటికీ సాంకేతిక కారణాలతో జాప్యం జరుగుతోంది. చెల్లింపులు జరిగితే త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని గుత్తేదారు చెబుతున్నారు.

కొలిక్కిరాని కేఆర్ మైదానం అభివృద్ధి పనులు

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్న నిర్మాణం

తెదేపా ప్రభుత్వం 2017లో రూ.15 కోట్ల అంచనా వ్యయంతో మైదానం ఆధునికీకరణకు శ్రీకారం చుట్టింది. గుత్తేదారు రూ.7.53 కోట్ల మేర పనులు చేయగా.. అప్పట్లోనే రూ.4.90 కోట్ల మేర బిల్లుల చెల్లింపులు జరిగాయి. అనంతరం వైకాపా సర్కారు కొలువుదీరాక రీటెండరింగ్ నిర్వహించి రూ.12 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. ఆర్ అండ్‌బీ శాఖ అధికారులకు పనుల నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. కార్యాచరణ అమలులో నిర్లక్ష్యం, చెల్లింపుల్లో జాప్యం కారణంగా పనులు జరగలేదు. గతేడాది కూటమి ప్రభుత్వం మళ్లీ గుత్తేదారుతో మాట్లాడి పనులను పట్టాలెక్కించింది.

భవనం గోడ పగలగొట్టి ఏర్పాటు చేసుకున్న అడ్డదారి

### అంతా ఇష్టారాజ్యమే..

★ రథసప్తమి ఉత్సవాల సమయంలో కంచెను తొలగించినా.. పునరుద్ధరించలేదు.

★ పాత రక్షణ గోడలను మూడు చోట్ల పాక్షికంగా కూల్చేశారు.

★ వివిధ కార్యక్రమాల నిర్వహణ పేరిట మైదానం వినియోగిస్తూ రూపురేఖలు మార్చేస్తున్నారు.

★ స్పోర్ట్స్ కాంప్లెక్సు భవనంలోని పిల్లర్ల స్తంభాలకు సంబంధించిన ఇనుప చువ్వలు తుప్పు పట్టి పాడవుతున్నాయి.

### రెండు నెలల్లో అందుబాటులోకి..

కేఆర్ మైదానం పనులకు సంబంధించి రూ.5 కోట్లు వారం రోజుల్లో విడుదల కానున్నాయి. భవన సుందరీకరణ, ప్రహరీ నిర్మాణం, గేట్లు, గ్యాలరీ ఆధునికీకరణకు రూ.9.2 కోట్లతో శాప్‌నకు ప్రతిపాదనలు పంపించాం. దీనిపై సీఎం చంద్రబాబు సుముఖత వ్యక్తం చేశారు. రెండు నెలల్లో మైదానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తాం.
- గొండు శంకర్, ఎమ్మెల్యే, శ్రీకాకుళం

★ ఆకతాయిలు కుడి వైపు గోడను పగలగొట్టి అడ్డదారి ఏర్పాటు చేసుకుని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. లోపల తాగిపడేసిన మద్యం సీసాలే అందుకు నిదర్శనం.

## గోడు విన్నారు.. గూడు కట్టించారు..!

సీఎం భరోసాతో సొంతింటి కల సాకారం

ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన భరోసా ఓ ఒంటరి మహిళ సొంతింటి కలను సాకారం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో దీపం పథకం ప్రారంభోత్సవానికి సీఎం చంద్రబాబు వచ్చారు. గ్రామంలోని బలిజెపల్లి జానకి ఇంటికి వెళ్లారు. ఆమెకు ఎన్టీఆర్ భరోసా పింఛను రూ.4 వేలు అందజేశారు. అనంతరం ఆమెతో మాట్లాడి ఆరోగ్య సమస్యలు, సొంతిల్లు లేకపోవడం తదితర విషయాలను అడిగి తెలుసుకొని అక్కడికక్కడే రూ.2 లక్షల చెక్కు అందజేశారు. ఇంటి నిర్మాణానికి 3 సెంట్ల స్థలం మంజూరు చేశారు. గృహనిర్మాణ పథకం కింద రూ.4.87 లక్షలు, స్థానిక తెదేపా నాయకుడు బోర ప్రసాద్ అదనపు ఖర్చులు భరించి ఇల్లు నిర్మించినట్లు జానకి తెలిపారు. శనివారం గృహ ప్రవేశం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.
- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, గ్రామీణం

## రేపే ఆనంద ఆదివారం

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకునేందుకు ప్రభుత్వం తలపెట్టిన 'ఆనంద ఆదివారం' కార్యక్రమాన్ని ఈ నెల 22న బలగమెట్టు వద్ద నిర్వహించనున్నట్లు శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ హనుమంతు కూర్మారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో సాంస్కృతిక కళలు, నైపుణ్యాల ప్రదర్శన ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్నవారు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు.

## సమగ్ర శిక్షాలో సెక్టోరియల్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: సమగ్ర శిక్షా కార్యాలయంలో సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ అధికారులుగా పని చేయడానికి అర్హులైన స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీసీ పి.వేణుగోపాలరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐఈ కోర్డినేటర్, సహాయ ప్రోగ్రామింగ్ అధికారి, సహాయ గణాంకాధికారి పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2026 జనవరి 31 నాటికి 55 ఏళ్ల లోపు వయసు కలిగి ఉండాలని.. ఆయా పోస్టులకు అనుగుణంగా సర్వీసు, విద్యార్హతలు ఉండాలని స్పష్టం చేశారు. దరఖాస్తులను http://sites.google.com/site/deosklora నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 23 నుంచి 25 లోగా కార్యాలయ పని వేళల్లో అందజేయాలని సూచించారు. జిల్లా స్థాయి కమిటీ నిర్వహించే ముఖాముఖీ ఆధారంగా ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు.

# అంతరాయం లేకుండా అవసరానికి సరిపడేలా..!

వేసవిలో నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు చర్యలు

- న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి రహదారిలో విద్యుత్తు తీగలు మారుస్తున్న సిబ్బంది

పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. వేసవి తీవ్రతకు అనుగుణంగా విద్యుత్తు అవసరాలూ పెరిగే అవకాశం ఉంది. గృహావసరాలు, పారిశ్రామిక, వ్యవసాయ ఆధారిత రంగాల్లో వినియోగం ఇప్పటికే ఎక్కువైంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని మార్చి, ఏప్రిల్, మే నెలల్లో అంతరాయం లేకుండా.. నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ(ఈపీడీసీఎల్) సన్నద్ధమవుతోంది. క్షేత్రస్థాయిలో ఇప్పటికే సిబ్బంది చర్యలు చేపడుతున్నారు.

జిల్లా కోటా డిస్కం నుంచి ప్రస్తుతం నెలకు 8 - 9 మిలియన్ యూనిట్లు ఇస్తున్నారు. వేసవిలో 13 మిలియన్ యూనిట్ల వరకు అవసరమవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ మేరకు సరఫరా చేసేందుకు పీఎం సూర్యఘర్ పథకం ద్వారా లభ్యమవుతున్న విద్యుత్తును గ్రిడ్ ద్వారా తిరిగి జిల్లా అవసరాలకు వినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నారు.

★ టెక్కలి, సంచాంలో 220/132 కేవీ, అంపోలు, చిలకపాలెం, పైడిభీమవరం, పాతపట్నం, ఇచ్ఛాపురం, నరసన్నపేట, పలాసలో 132/33 కేవీ ఉప కేంద్రాలున్నాయి.

★ వాటికి అనుసంధానంగా 33/11 కేవీ సబ్ స్టేషన్లు 96, 55 మార్గాల్లో 33 కేవీ ఫీడర్ లైన్లు, 390 మార్గాల్లో 11కేవీ ఫీడరు లైన్లు, 25,499 నియంత్రికలు పని చేస్తున్నాయి.

★ రణస్థలం మండలం బంటుపల్లి, పలాస మండలం బొడ్డపాడు టిడ్కో గృహాల వద్ద రెండు ఉప కేంద్రాలను ప్రారంభించారు. పలాసలో ఇండోర్ సబ్ స్టేషన్, కోటబొమ్మాళి మండలం నర్సింగపల్లి, శ్రీకాకుళం 33 కేవీ ఉప కేంద్రాలకు అనుమతి లభించింది. మరో 8 ప్రతిపాదనల దశలో ఉన్నాయి.

### ముందస్తు ప్రణాళిక

గతేడాది వేసవిలో ఎదురైన విద్యుత్తు సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. అధిక లోడ్ ప్రభావం ఉన్న నియంత్రికలను మార్చడం, తీగలను సరి చేయడం, ఉప కేంద్రాల నిర్వహణ పనులు చేపడుతున్నారు. అదనపు లోడ్‌ను తట్టుకునేలా సుమారు 100కు పైగా నియంత్రికలను మార్చనున్నారు. మార్చి నెలాఖరుకు పనులన్నీ పూర్తి చేస్తామని ఈపీడీసీఎల్ శ్రీకాకుళం సర్కిల్ ఎస్ఈ ఎన్.కృష్ణమూర్తి తెలిపారు.

జిల్లాలో విద్యుత్తు కనెక్షన్ల వివరాలిలా.. ● వ్యవసాయ: 30,845 ● ఆక్వా: 322 ● గృహ, ఇతర: 7,99,129

## విరామం ఉందిగా.. ఒత్తిడి ఎందుకు..?

ఇంటర్ విద్యార్థులకు ఉపశమనం

- న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

ఇంటర్ పరీక్షలకు సమయం దగ్గర పడుతోంది. రాత్రి, పగలు తేడా లేకుండా కష్టపడి చదివిన పాఠ్యాంశాలను పరీక్ష రాసే సమయంలో కొందరు విద్యార్థులు ఒత్తిడికి గురై మర్చిపోతుంటారు. ఫలితంగా ఆశించిన మేర మార్కులు రాక నిరాశకు లోనవుతారు. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి పరీక్షల మధ్య విరామం ఉండేలా ఇంటర్ విద్యా మండలి షెడ్యూల్ ప్రకటించింది.

★ గతేడాది వరకు పరీక్షకు.. పరీక్షకు మధ్య ఒక (రెండు) రోజుల విరామం మాత్రమే ఉండేది. ఈ సారి ఫిబ్రవరి 23న ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రారంభమవుతాయి. వచ్చే నెల 24న ద్వితీయ సంవత్సర పరీక్షలు ముగుస్తాయి. ప్రథమ సంవత్సరంలో భౌతికశాస్త్రం పరీక్షకు అత్యధికంగా 8 రోజులు, రసాయన శాస్త్రానికి 6, గణితం పరీక్షకు 4 రోజుల విరామం వచ్చింది. ఆంగ్లం, బయాలజీ పరీక్షల మధ్య 7 రోజుల విరామం ఉంది.

★ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి గణితానికి 4 రోజులు, భౌతికశాస్త్రానికి 3, రసాయన శాస్త్రానికి 4 రోజుల విరామం ఉంది. ఆ సమయాన్ని సక్రమంగా వినియోగించుకుంటే మంచి మార్కులు సాధించొచ్చని ఆర్ఐవో ఆర్.సురేష్‌కుమార్ పేర్కొన్నారు.

జిల్లాలో వివరాలిలా..
★ ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు: 162
★ పరీక్షాకేంద్రాలు: 71
★ విద్యార్థులు: 39,845 మంది

(c) eenadu

## మేజిస్ట్రేట్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: న్యాయ శాఖ ఉమ్మడి జిల్లా పరిధిలోని ఎక్సైజ్ కోర్టు కేంద్రాల్లో రెండో తరగతి ప్రత్యేక జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. టెక్కలి, రాజాం, శ్రీకాకుళం పరిధిలో 45 నుంచి 65 ఏళ్ల వయసున్న వారు అర్హులని పేర్కొన్నారు. ఐదేళ్ల అనుభవం గల న్యాయవాదులు, జ్యుడీషియల్ విశ్రాంత అధికారులుగా ఉండి న్యాయశాస్త్ర పట్టా పొందిన వారు అర్హులని తెలిపారు. దరఖాస్తులను https://srikakulam.dcourts.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులతో ధ్రువపత్రాలు జత చేసి వచ్చే నెల 17న సాయంత్రం 5 గంటల లోగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కార్యాలయానికి స్పీడ్‌పోస్ట్ ద్వారా పంపాలని సూచించారు. ఎంపికైన వారికి నెలకు రూ.45 వేల గౌరవ వేతనం, వాహన ఖర్చుల కింద రూ.5 వేలు చెల్లించనున్నట్లు స్పష్టం చేశారు.


SHRIRAM Finance

# శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032. Website: http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం బ్రాంచ్ మరియు శ్రీకాకుళం-I బ్రాంచ్

## శ్రీమతి గురువు పద్మావతి గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకునేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడ్డ ఇ-వేలం అమ్మకం ప్రకటన. ఇది నిబంధన 9(1) క్రింద ఉద్దేశించిన అమ్మకం ప్రకటన తేది 20-09-2025 ప్రకారం 30 రోజులు ముగిసినంతట ఇప్పుడు ఇవ్వడమైనది. మీరందరూ 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8(6) తో చదువుకునేలా చట్టం 54/2002 లోని సెక్షను 13(8) క్రింద వర్తించే విడిపించుకొనే మీ హక్కును వినియోగించుకోవటంలో విఫలమైనారు. అందువల్ల ఇ-వేలం అమ్మకం నిమిత్తం ఈ నోటీసు ఇవ్వబడింది. ఇది రుణగ్రస్తులు / హామీదార్లు / తనఖాదార్లు / సహ దరఖాస్తుదార్లు / సహ-రుణగ్రస్తులకు తెలియజేయుటకు ఇవ్వబడింది.

రుణదాత సెక్యూరిటీగా ఉంచిన దిగువ వివరించిన స్థిరాస్తి తనఖాగా/ ఛార్జ్ చేయబడిందని, 25.03.2026 తేదీన ఉ॥ 11.00 నుండి మ॥ 1.00 వరకు "ఉన్నది" "ఉన్నట్లే" మరియు "ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి హామీదారు మరియు తనఖాదారుకు రికవరీ కోసం నోటీసు ఇవ్వబడింది. 06.12.2023 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు ఉన్న బకాయి రూ.72,73,426/-(రూపాయలు డెబ్బై రెండు లక్షల డెబ్బైమూడు వేల నాలుగు వందల ఇరవై ఆరు మాత్రమే) రుణఖాతా నెం: SRKL2TF2001310007 మరియు 07.02.2026 నాటికి వడ్డీ కలుపుకొని, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రకారం తేదీ 07.12.2023 నుండి ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు. క్రింద పేర్కొన్న రుణగ్రహీత/గ్యారంటర్(లు)కి SARFAESI చట్టం యొక్క U/S 13(2) నోటీసు జారీ చేయబడింది.

1. గురువు పద్మావతి W/o గురువు శ్రీనివాసరావు ఇంటి నెంబర్ 2-1, యారగాం గ్రామం, సరుబుజ్జిలి మండలం, శ్రీకాకుళం జిల్లా, పిన్ :532001, ఫోన్ :8985994789. (ఋణ గ్రహీత)
2. గురువు శ్రీనివాసరావు S/o గురువు వెంకటరమణయ్య గురువు ఇంటి నెంబర్ 2-1, యారగాం గ్రామం, సరుబుజ్జిలి మండలం శ్రీకాకుళం జిల్లా, ఫోన్ : 8852026885. (హామీదారు)
3. రమేష్ బాబు పాగోటి, C/o పాగోటి చిన్న తవిటియ్య, దీర్ఘాసి గ్రామం పోలాకి మండలం శ్రీకాకుళం జిల్లా. ఫోన్. 9441939921. (హామీదారు)

### గురువు పద్మావతి గారికి చెందిన స్థిరాస్తి వివరములు

**1వ ప్రతి: డాక్యుమెంట్ నెంబర్2115/2014 ప్రకారము గల ఆస్తి**

శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం మండలం, శ్రీకాకుళం ఉప జిల్లా, సింగుపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వేనెంబర్ 498/9 లే అవుట్ ప్లాన్ ప్రకారం73/1998, ఆదర్శనగర్ అనే పేరు గల లే-ఔట్ ప్లాట్ నెంబర్ 9 కొలతలు : తూర్పు నుండి పడమరకు 35 అడుగులు లేదా 10.668 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణముకు 60 అడుగులు లేదా 18.288 మీటర్లు మొత్తం విస్తీర్ణము 233.34 చదరపు గజాలు 195.10 చదరపు మీటర్లు గల ఖాళీ స్థలముకు హద్దులు : **తూర్పు:** ప్లాట్ నెంబర్ 10 గల స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెంబర్ 12 గల స్థలం, **పడమర:** ప్లాట్ నెంబర్ 8 గల స్థలము. **ఉత్తరం:** లేఔట్ రోడ్డు.

**2వ ప్రతి: (డాక్యుమెంట్ నెంబరు 1886/2014 ప్రకారం గల ఆస్తి)**

శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం మండలం శ్రీకాకుళం ఉప జిల్లా, సింగుపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వేనెంబర్ 496/9 లే అవుట్ ప్లాన్ ప్రకారం73/1998, ఆదర్శనగర్ అనే పేరు గల లే-ఔట్ ప్లాట్ నెంబర్ 68 కొలతలు : తూర్పు నుండి పడమరకు 66 అడుగులు లేదా20.116 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణముకు 30 అడుగులు లేదా 09.144. మీటర్లు మొత్తం విస్తీర్ణము 220 చదరపు గజాలు 183.95 చదరపు మీటర్లు గల ఖాళీ స్థలముకు హద్దులు : **తూర్పు:** ప్లాట్ నెంబర్ 54 గల స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెంబర్ 67 గల స్థలం, **పడమర:** లే -ఔట్ రోడ్డు **ఉత్తరం:** ప్లాట్ నెంబర్ 69గల స్థలం

**3వ ప్రతి: డాక్యుమెంట్ నెంబర్ 2685/2015 ప్రకారము గల ఆస్తి**

శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం మండలం శ్రీకాకుళం ఉప జిల్లా, సింగుపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వేనెంబర్ 498/12 మరియు 496/6 లే అవుట్ ప్లాన్ ప్రకారం73/1998, ఆదర్శనగర్ అనే పేరు గల లే-ఔట్ ప్లాట్ నెంబర్ 30 కొలతలు : తూర్పు నుండి పడమరకు 33 అడుగులు లేదా10.058 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణముకు 60 అడుగులు లేదా 18.288 మీటర్లు మొత్తం విస్తీర్ణము 220 చదరపు గజాలు 183.95 చదరపు మీటర్లు గల ఖాళీ స్థలముకు హద్దులు : **తూర్పు:** ప్లాట్ నెంబర్29 గల స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెంబర్ 44 గల స్థలం, **పడమర:** ప్లాట్ నెంబర్ 31, **ఉత్తరం:** లే - అవుట్ రోడ్డు.

**ఎటువంటి వివాదాలు లేవు**

| అగ్రిమెంట్ నెం. | స్థిరాస్తి కోసం రిజర్వ్ ధర | EMD ధరావత్తు | EMD సమర్పించు మార్గం | BID అమౌంట్ రెట్టింపు | వేలం తేది | EMD సమర్పించు తేది | స్థిరాస్తి పరిశీలనా తేది |
|---|---|---|---|---|---|---|---|
| SRKL2TF2001310007 మొదటి అమ్మకపు ప్రకటన ప్రకారం ఆస్తి రిజర్వు ధరపై 10 శాతం తగ్గింపుతో రిజర్వు ధర రూపాయలు 1. రూ. 16,33,000/- 2. రూ. 15,40,000/- 3. రూ. 15,40,000/- | ఐటమ్-1: రూ. 14,69,700/- (పద్నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల రూపాయలు మాత్రమే) అత్యధిక వాల్యుయేషన్ నివేదిక మొత్తం ఐటమ్-2: రూ. 13,86,000/- (పదమూడు లక్షల ఎనభై ఆరువేల రూపాయలు మాత్రమే) ఐటమ్-3: రూ. 13,86,000/- (పదమూడు లక్షల ఎనభై ఆరువేల రూపాయలు మాత్రమే) | ఐటమ్-1: రూ. 1,46,970/- (ఒక లక్ష నలభై ఆరువేల తొమ్మిదివందల డెబ్బై రూపాయలు మాత్రమే) ఐటమ్-2: రూ. 1,38,600/- (ఒక లక్ష ముప్పై ఎనిమిది వేల ఆరువందల రూపాయలు మాత్రమే) ఐటమ్-3: రూ. 1,38,600/- (ఒక లక్ష ముప్పై ఎనిమిది వేల ఆరువందల రూపాయలు మాత్రమే) | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించవలెను | రూ.25,000/- | 25-03-2026 | 24-03-2026 | 23-03-2026 |

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్లోడ్ చేయడం, బిడ్ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: **శ్రీ గౌరవ్ నంబూదిరి**, ఫోన్ నెం. **9833922941**, Email id: gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి **జి. సురేష్ గారిని ఫోన్: 9849824246, జి. నారాయణమూర్తి గారిని ఫోన్: 9866509590** నందు ఆఫీసు పనిదినములలో పనివేళల నందు సంప్రదించవచ్చును. ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్లైన్ వేలం మా వేలం ఏజన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ సైట్ (https://eauctions Samil.in/home) పై నిర్వహించబడును, టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ (https://eauctions Samil.in/home)ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్ ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/ఆక్షన్ ను చూడగలరు

**గమనిక** : ఇందుమూలంగా తెలియజేయునది. "తేది 30.11.2022 నాటి NCLT చెన్నై యొక్క ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" తో విలీనం చేయబడింది. తదనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడింది. తెలియజేయడమైనది. పేరు మార్పుకు అనుగుణంగా ఇన్కార్పొరేషన్ సర్టిఫికేట్ 30.11.2022 ప్రకారం.

స్థలం: శ్రీకాకుళం. తేది: **19-02-2026** సం/- **అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**



SHRIRAM Finance

# శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032. Website: http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం బ్రాంచ్ మరియు శ్రీకాకుళం-II బ్రాంచ్

## శ్రీ శ్రీనివాసరావు గురువు &శ్రీమతి పద్మావతి గురువు గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

స్థిరాస్తులు అమ్మకానికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకునేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడ్డ ఇ-వేలం అమ్మకం ప్రకటన. ఇది నిబంధన 9(1) క్రింద ఉద్దేశించిన అమ్మకం ప్రకటన తేది 20-09-2025 ప్రకారం 30 రోజులు ముగిసినంతట ఇప్పుడు ఇవ్వడమైనది. మీరందరూ 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8(6) తో చదువుకునేలా చట్టం 54/2002 లోని సెక్షను 13(8) క్రింద వర్తించే విడిపించుకొనే మీ హక్కును వినియోగించుకోవటంలో విఫలమైనారు. అందువల్ల ఇ-వేలం అమ్మకం నిమిత్తం ఈ నోటీసు ఇవ్వబడింది. ఇది రుణగ్రస్తులు / హామీదార్లు / తనఖాదార్లు / సహ దరఖాస్తుదార్లు / సహ-రుణగ్రస్తులకు తెలియజేయుటకు ఇవ్వబడింది.

రుణదాత సెక్యూరిటీగా ఉంచిన దిగువ వివరించిన స్థిరాస్తి తనఖాగా/ ఛార్జ్ చేయబడిందని, 25.03.2026 తేదీన ఉ॥ 11.00 నుండి మ॥ 1.00 వరకు "ఉన్నది" "ఉన్నట్లే" మరియు "ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి హామీదారు మరియు తనఖాదారుకు రికవరీ కోసం నోటీసు ఇవ్వబడింది. 08-12-2023 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు ఉన్న బకాయి రూ.90,64,789/-(రూపాయలు తొంభై లక్షల అరవైనాలుగు వేల ఏడు వందల ఎనభైతొమ్మిది మాత్రమే) రుణఖాతా నెం: SRKLMTF2103220001 మరియు 07.02.2026 నాటికి వడ్డీ కలుపుకొని, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రకారం తేదీ 09-12-2023 నుండి ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు. క్రింద పేర్కొన్న రుణగ్రహీత/గ్యారంటర్(లు)కి SARFAESI చట్టం యొక్క U/S 13(2) నోటీసు జారీ చేయబడింది.

1. గురువు శ్రీనివాసరావు S/o గురువు వెంకటరమణయ్య గురువు, ఇంటి నెంబర్ 2-1, యారగాం గ్రామం, సరుబుజ్జిలి మండలం, శ్రీకాకుళం జిల్లా, ఫోన్ : 8852026885.
2. గురువు పద్మావతి W/o గురువు శ్రీనివాసరావు ఇంటి నెంబర్ 2-1, యారగాం గ్రామం, సరుబుజ్జిలి మండలం శ్రీకాకుళం జిల్లా, ఫోన్ :8985994789.
3. గురువు మురళీమోహన్ S/o గురువు వెంకట రమణయ్య గురువు ఇంటి నెంబర్ 2-110, యారగాం గ్రామం, సరుబుజ్జిలి మండలం,శ్రీకాకుళం జిల్లా, ఫోన్.9440512930

### శ్రీ గురువు శ్రీనివాసరావు గారు & శ్రీమతి గురువు పద్మావతి గారికి చెందిన స్థిరాస్తి వివరములు

**1 వ ప్రతి : (గురువు శ్రీనివాసరావు తండ్రి లేట్ వెంకటరమణయ్య పేరున ఉన్న డాక్యుమెంట్ నెంబరు 2346/2017 ప్రకారం గల ఆస్తి)**

శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం మండలం శ్రీకాకుళం ఉప జిల్లా, సింగుపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వేనెంబర్ 498/9 లే అవుట్ ప్లాన్ ప్రకారం73/1998, ఆదర్శనగర్ అనే పేరు గల లే-ఔట్ ప్లాట్ నెంబర్ 187 కొలతలు : తూర్పు నుండి పడమరకు 33 అడుగులు లేదా10.058 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణముకు 60 అడుగులు లేదా 18.288.మీటర్లు మొత్తం విస్తీర్ణము220. చదరపు గజాలు 183.92 చదరపు మీటర్లు గల ఖాళీ స్థలముకు హద్దులు : **తూర్పు:**ప్లాట్ నెంబర్ 186 గల స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెంబర్ 196 గల స్థలం, **పడమర:** ప్లాట్ నెంబర్ 188 గల స్థలం. **ఉత్తరం:** లే -ఔట్ రోడ్డు.

**2 వ ప్రతి : (గురువు శ్రీనివాసరావు తండ్రి లేట్ వెంకటరమణయ్య పేరున ఉన్న డాక్యుమెంట్ నెంబరు 6100/2016 ప్రకారం గల ఆస్తి)**

శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం మండలం శ్రీకాకుళం ఉప జిల్లా, సింగుపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వేనెంబర్ 498/9 లే అవుట్ ప్లాన్ ప్రకారం73/1998, ఆదర్శనగర్ అనే పేరు గల లే-ఔట్ ప్లాట్ నెంబర్ 188 కొలతలు 220 చదరపు. గజాలు. లేదా 183.94 చదరపు మీటర్లు ఖాళీ స్థలం కు సరిహద్దులు: **తూర్పు:**ప్లాట్ నెంబర్ 187గల స్థలం, 60అడుగులు లేదా 18.288 మీటర్లు, **దక్షిణం:** ప్లాట్ నెంబర్ 195 గల స్థలం, 33 అడుగులు లేదా 10.058 మీటర్లు, **పడమర:**ప్లాట్ నెంబర్:189 గల స్థలం, 60అడుగులు లేదా18.288 మీటర్లు, **ఉత్తరం:** లే -ఔట్ రోడ్డు. 33అడుగులు లేదా 10.058

**3వ ప్రతి : (గురువు శ్రీనివాసరావు తండ్రి లేట్ వెంకటరమణయ్య పేరున ఉన్న డాక్యుమెంట్ నెంబరు 2075/2021 ప్రకారం గల ఆస్తి)**

శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం మండలం శ్రీకాకుళం ఉప జిల్లా, సింగుపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వేనెంబర్ 498/9 లే అవుట్ ప్లాన్ ప్రకారం73/1998, అదర్శనగర్ అనే పేరు గల లే-ఔట్ ప్లాట్ నెంబర్ 41 కొలతలు : తూర్పు నుండి పడమరకు 33 అడుగులు లేదా10.058 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణముకు 60 అడుగులు లేదా 18.288.మీటర్లు మొత్తం విస్తీర్ణము220. చదరపు గజాలు 183.95 చదరపు మీటర్లు గల ఖాళీ స్థలముకు హద్దులు : **తూర్పు:**ప్లాట్ నెంబర్ 42 గల స్థలం, **దక్షిణం:** లే- అవుట్ రోడ్డు, పడమర:ప్లాట్ నెంబర్ 40 గల స్థలం. **ఉత్తరం:** ప్లాట్ నెంబర్ :32 గల స్థలం.

**4 వ ప్రతి : (గురువు పద్మావతి W/o గురువు శ్రీనివాసరావు పేరున ఉన్న డాక్యుమెంట్ నెంబరు 6848/2020 ప్రకారం గల ఆస్తి )**

శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం మండలం శ్రీకాకుళం ఉప జిల్లా, సింగుపురం గ్రామపంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల సర్వేనెంబర్ **498/7P & 14P**, లే అవుట్ ప్లాన్ ప్రకారం73/1998, ఆదర్శనగర్ అనే పేరు గల లే-ఔట్ ప్లాట్ నెంబర్ 176 కొలతలు విస్తీర్ణం 220 చదరపు. గజాలు. లేదా 183.94 చదరపు మీటర్లు ఖాళీ స్థలం కు సరిహద్దులు: **తూర్పు:**ప్లాట్ నెంబర్ 160గల స్థలం, 33 అడుగులు లేదా 10.058 మీటర్లు, **దక్షిణం:** ప్లాట్ నెంబర్:175 గల స్థలం, 60 అడుగులు లేదా 18.288 మీటర్లు **పడమర:** ప్లాట్ నెంబర్:లే -అవుట్ రోడ్, 33అడుగులు లేదా10.058 మీటర్లు, **ఉత్తరం:** ప్లాట్ నెంబర్ :177 గల స్థలం, 60 అడుగులు లేదా 18.288 మీటర్లు.

**ఎటువంటి వివాదాలు లేవు**

| అగ్రిమెంట్ నెం. | స్థిరాస్తి కోసం రిజర్వ్ ధర | EMD ధరావత్తు | EMD సమర్పించు మార్గం | BID అమౌంట్ రెట్టింపు | వేలం తేది | EMD సమర్పించు తేది | స్థిరాస్తి పరిశీలనా తేది |
|---|---|---|---|---|---|---|---|
| SRKLMTF2103220001 మొదటి అమ్మకపు ప్రకటన ప్రకారం ఆస్తి రిజర్వు ధరపై 10 శాతం తగ్గింపుతో రిజర్వు ధర రూపాయలు 1. రూ. 15,40,000/- 2. రూ. 15,40,000/- 3. రూ. 15,40,000/- 4. రూ. 15,40,000/- | ఐటమ్-1: రూ. 13,86,000/- (పదమూడు లక్షల ఎనభై ఆరు వేల రూపాయలు మాత్రమే) అత్యధిక వాల్యుయేషన్ నివేదిక మొత్తం ఐటమ్-2: రూ. 13,86,000/- (పదమూడు లక్షల ఎనభై ఆరువేల రూపాయలు మాత్రమే) ఐటమ్-3: రూ. 13,86,000/- (పదమూడు లక్షల ఎనభై ఆరువేల రూపాయలు మాత్రమే) ఐటమ్-4: రూ. 13,86,000/- (పదమూడు లక్షల ఎనభై ఆరువేల రూపాయలు మాత్రమే) | ఐటమ్-1: రూ. 1,38,600/- (ఒక లక్ష ముప్పై ఎనిమిది వేల ఆరువందల రూపాయలు మాత్రమే) ఐటమ్-2: రూ. 1,38,600/- (ఒక లక్ష ముప్పై ఎనిమిది వేల ఆరువందల రూపాయలు మాత్రమే) ఐటమ్-3: రూ. 1,38,600/- (ఒక లక్ష ముప్పై ఎనిమిది వేల ఆరువందల రూపాయలు మాత్రమే) ఐటమ్-4: రూ. 1,38,600/- (ఒక లక్ష ముప్పై ఎనిమిది వేల ఆరువందల రూపాయలు మాత్రమే) | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ సమర్పించవలెను | రూ.25,000/- | 25-03-2026 | 24-03-2026 | 23-03-2026 |

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్లోడ్ చేయడం, బిడ్ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: **శ్రీ గౌరవ్ నంబూదిరి**, ఫోన్ నెం. **9833922941**, Email id: gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి **జి. సురేష్ గారిని ఫోన్: 9849824246, జి. నారాయణమూర్తి గారిని ఫోన్: 9866509590** నందు ఆఫీసు పనిదినములలో పనివేళల నందు సంప్రదించవచ్చును. ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్లైన్ వేలం మా వేలం ఏజన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ సైట్ (https://eauctions Samil.in/home) పై నిర్వహించబడును, టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ (https://eauctions Samil.in/home)ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్ ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/ఆక్షన్ ను చూడగలరు

**గమనిక** : ఇందుమూలంగా తెలియజేయునది. "తేది 30.11.2022 నాటి NCLT చెన్నై యొక్క ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" తో విలీనం చేయబడింది. తదనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడింది. తెలియజేయడమైనది. పేరు మార్పుకు అనుగుణంగా ఇన్కార్పొరేషన్ సర్టిఫికేట్ 30.11.2022 ప్రకారం.

స్థలం: శ్రీకాకుళం. తేది: **19-02-2026** సం/- **అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**


## ఆర్టీసీ సిబ్బంది నిజాయతీ

బస్సులో మర్చిపోయిన సంచిని ప్రయాణికుడికి అప్పగించి ఆర్టీసీ సిబ్బంది నిజాయతీ చాటుకున్నారు. సంతబొమ్మాళి మండలం సీతానగరం గ్రామానికి చెందిన గడియా సంతోష్‌కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి విశాఖపట్నం డిపోకు చెందిన బస్సును సోంపేటలో ఎక్కి పలాసకు టికెట్ తీసుకున్నారు. హరిపురంలో దిగిపోయారు. ఆభరణాలు, నగదు ఉన్న సంచిని బస్సులో మర్చిపోయినట్లు గుర్తు చేసుకున్నారు. ఆ మార్గంలో వెళ్లినా ఫలితం లేకపోవడంతో ఆర్టీసీ అధికారులను సంప్రదించారు. డ్రైవర్ ఆ సంచిని గుర్తించి శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో అందజేశారు. ఒకటో డిపో మేనేజర్ హెచ్ అమరసింహుడు సూచనల మేరకు స్టేషన్ మేనేజర్ ఎం.ప్రసాదరావు సంతోష్‌కుమార్‌కు అందజేశారు. అందులో బంగారు గొలుసు, నాలుగు చేతి ఉంగరాలు, చెవిపోగులు, రూ.6,700 నగదు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆర్టీసీ భద్రతా సిబ్బంది చెంచునాయుడు, అవుట్ పోస్ట్ కానిస్టేబుల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

## శ్రీముఖలింగేశ్వరుని ఆదాయం రూ.7.31 లక్షలు

శైవ క్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వరస్వామి ఆదాయాన్ని ఈవో ఏడు కొండలు ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రూ.7,31,098 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. హుండీల ద్వారా రూ.4,14,818, దాతల ద్వారా రూ.73,600, కేశఖండన టికెట్ల విక్రయంతో రూ.2,160, ప్రత్యేక దర్శనం టికెట్లకు సంబంధించి రూ.2,40,520 వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఆదాయాన్ని స్వామి పేరిట బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నట్లు ఈవో చెప్పారు. పరిశీలకుడు నాగేశ్వరరావు, పాలకమండలి అధ్యక్షుడు శివప్రసాద్ పాడి, దేవాదాయశాఖ సిబ్బంది, శ్రీసత్యసాయి భజన మండలి సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, జలుమూరు

## ఔషధాల కోసం వెళ్తూ భర్త దుర్మరణం

రెడ్డి రమణ (పాత చిత్రం)

లావేరు, న్యూస్‌టుడే: భార్యకు అనారోగ్యంగా ఉందని మందుల కోసం వెళ్తున్న రెడ్డి రమణ(35) రోడ్డుప్రమాదంలో శుక్రవారంమృతి చెందారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు భార్య వసంతకు ఆరోగ్యం బాగోలేకపోవడంతో మందులు తీసుకురావడానికి ద్విచక్ర వాహనంపై ఎచ్చెర్ల మండలం కుప్పిలి వెళ్తుండగా లోపెంట పంచాయతీ కరగానపేట సమీపంలో ప్రమాదం జరిగింది. ఓ స్కూటీ బలంగా ఢీకొనడంతో ఆయన తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయామని భార్య, పిల్లలు కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు. లావేరు ఎస్సై కె.అప్పలసూరి ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## విధులకు వెళ్తూ ఉపాధ్యాయుడి..

ఉమాశంకర్ (పాత చిత్రం)

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: కురుడు ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న దాశెట్టి ఉమా శంకర్ (45) విధులకు వెళ్తూ గుండెపోటుతో మృతి చెందారు. రోజూ శ్రీకాకుళం నుంచి ఆయన రాకపోకలు సాగిస్తారు. ఏడో తరగతి చదువుతున్న కుమారుడు సూర్యనిరంజన్‌ను పాఠశాలలో విడిచిపెట్టి పెద్దపాడులో ద్విచక్ర వాహనం వదిలేసి వస్తుంటారు. శుక్రవారం అదే విధంగా వస్తుండగా కుమారుడు చదువుతున్న పాఠశాలకు కొద్ది దూరంలో ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సమీపంలో ఉన్న వారు మూర్ఛ వచ్చినట్లు భావించారు. చికిత్స నిమిత్తం హుటాహుటిన శ్రీకాకుళం నగరంలోని సర్వజనాసుపత్రికి తరలించగా అప్పటికే గుండెపోటుతో కన్ను మూసినట్లు వైద్యులు తెలిపారు. తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు తరలి వెళ్లి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. భార్య బంటుపల్లి అన్నపూర్ణ గార మండలం తూలుగులో ఎస్జీటీగా పని చేస్తున్నారు. మరో కుమారుడు మిహిర్ కిరణ్ మూడో తరగతి చదువుతున్నాడు.

## గుండెపోటుతో సీఆర్పీఎఫ్ జవాన్ మృతి

అమృతకుమార్

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: చిక్కాలవలస గ్రామానికి చెందిన సీఆర్పీఎఫ్ జవాన్ దంత అమృతకుమార్(41) విధులు నిర్వర్తిస్తున్న మణిపూర్‌లో గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు శుక్రవారం సమాచారం వచ్చింది. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. దంత సింహాచలం, అన్నపూర్ణమ్మ కుమారుడైన అమృతకుమార్ కొన్నేళ్లుగా సీఆర్పీఎఫ్ జవాన్‌గా సేవలందిస్తున్నారు. భార్య జీవిత, కుమారుడు అర్జున్, కుమార్తె అనన్య ఉన్నారు.

## ప్లాస్టరింగ్ చేస్తూ కార్మికుడి మృత్యువాత

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం సత్యవతి నగర్‌లో చోటుచేసుకున్న ప్రమాదంలో శ్రీకాకుళానికి చెందిన ఓ కార్మికుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు శ్రీకాకుళానికి చెందిన చింతాడి రాము, ఏలంగి మోహన్, తాడి సాయి తాడేపల్లి గూడెంలో భవన నిర్మాణ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం ఓ భవనం 5వ అంతస్తులో ముగ్గురూ పరంజిపై నిల్చుని ప్లాస్టరింగ్ చేస్తుండగా అది విరిగిపోవడంతో కింద పడిపోయారు. రాము(45)కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. గాయపడిన వారికి ఏరియా ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఏలూరు ఆశ్రం ఆసుపత్రికి తరలించారు.

## చెట్టును ఢీకొని కారు దగ్ధం

మంటలు అదుపులోకి వచ్చిన తర్వాత..

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం కళ్లేపల్లిలో శుక్రవారం ఓ కారు దగ్ధమైంది. జిల్లా కేంద్రం నుంచి గ్రామానికి వస్తున్న క్రమంలో అదుపు తప్పి రహదారి పక్కన చెట్టును ఢీకొట్టింది. ఇంజిను నుంచి పొగలు రావడాన్ని గమనించిన చోదకుడు దాసరి రాజు అప్రమత్తమయ్యారు. స్థానికుల సాయంతో అందులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురిని కాపాడారు. కొద్దిసేపటికే మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనకు సంబంధించి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## రిజర్వేషన్ సాధనకు ఆత్మగౌరవ బహిరంగ సభ

మాట్లాడుతున్న తూర్పు కాపు సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు చంద్రమోహన్

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: రిజర్వేషన్ సాధించే లక్ష్యంతో ఆత్మగౌరవ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తూర్పు సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ కోసం తూర్పుకాపులంతా సంఘటితంగా పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. ఆపదలో ఉన్న సామాజికవర్గీయులకు ఆర్థిక సాయం అందించే లక్ష్యంతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను కించపరిచేలా కిరాక్ ఆర్పీ వ్యంగ్యంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు స్పష్టం చేశారు. సంఘ నాయకులు కె.గౌతం, పి.గిరీశ్వరరావు, ఎం.విష్ణుమూర్తి, ఎల్.సంతోష్, ఎం.బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.


## గమనిక

శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలం, చిట్టివలస గ్రామము, పైడిభీమవరం వద్ద అభివృద్ధి చేయబడుచున్న M/s. అపర్ణ ఫార్మాసూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిపాదన నెంబరు IA/AP/CRZ/469901/2024, తేదీ 05-06-2025, ప్రకారం CRZ నోటిఫికేషన్ ద్వారా పర్యావరణం మరియు అడవుల మంత్రిత్వశాఖ (MOEF)చే ఎన్విరాన్మెంటల్ నుండి సముద్ర ఉత్సర్గ పైప్‌లైన్ వేయడం మరియు డీశాలినేషన్ ప్లాంట్ కోసం 07-01-2026 తేదీన CRZ క్లియరన్స్ ఇవ్వబడిందని సమాచారం నిమిత్తం ఇందుమూలముగా తెలియపరచడమైనది.

సదరు ఎన్విరాన్మెంటల్ క్లియరన్స్ కాపీ, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నందు లభిస్తుంది. మరియు పర్యావరణ & అడవుల మంత్రిత్వ శాఖ యొక్క వెబ్సైట్ https://www.envfor.nic.in పై చూడవచ్చును. సం/- (అధీకృత సంతకం దారు)

తేది: 20-02-2026


## ఫైబర్ నెట్ జీఎంగా హరికృష్ణ

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఏపీ ఫైబర్ నెట్ జనరల్ మేనేజర్‌గా ఎల్ఎన్‌పేట మండలం మిరియాపల్లి గ్రామానికి చెందిన లుకలాపు హరికృష్ణను ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించిందని, ఫైబర్‌నెట్ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. పలువురు అభినందనలు తెలిపారు.

## నేటి నుంచి జాతీయ స్థాయి ఆహ్వాన నాటికల పోటీలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా సుమిత్ర కళాసమితి ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23 వరకు జాతీయ స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహించనున్నారు. శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళా మందిరంలో స్వాగత ద్వారాలు, కళాకారులకు వసతికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన కళాకారులు ఆరు నాటికలు ప్రదర్శిస్తారని సుమిత్ర కళా సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఇప్పిలి శంకరరావు, గుత్తు చిన్నారావు, నక్క శంకరరావు తెలిపారు. ప్రదర్శనలు తిలకించడానికి అందరూ రావొచ్చని తెలిపారు.

సమస్యలు తెలుసుకుంటున్న డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్

## పింఛన్లు మంజూరు చేయరూ..

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని జిల్లా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం దివ్యాంగుల గ్రీవెన్స్ నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 13 మంది వినతిపత్రాలు అందజేశారు. డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ బి.శైలజ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీటిపై చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

### చికెన్ ధరలు

| రకం | బ్యాగ్‌లైవ్ | డ్రెస్డ్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| బ్రాయిలర్ | 150 | 255 | 275 |


# EENADU Classifieds

**REAL ESTATE**

శ్రీకాకుళం నగరంలో New 3BHK Flat 1300 Sq.ft to 2000 Sq.ft (East Facing) కావలెను. సంప్రదించండి: 7013447345.

**PLOT FOR SALE**

శ్రీకాకుళం చౌక్‌బజార్ రోడ్‌లో సిటీషాపింగ్‌మాల్‌ని ఆనుకొని 173.47 Sq. Yards గల ఖాళీస్థలం అమ్మకమునకు కలదు. సంప్ర॥ ✆ 9032456048

భోగాపురం హైవే ఆనుకొని అప్రూవల్ లేఔట్‌లో కమర్షియల్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. గజం ధర రూ.14999/- మాత్రమే ✆ 8019863939, 8125091429.

VMRDA New లేఅవుట్ తర్లువాడ, ఆనందపురం, భోగాపురం మార్కెట్ చేయుటకు ఆసక్తిగలవారు సంప్ర॥ బ్యాంకులోను కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. 9440123604.

విజయనగరం- శ్రీకాకుళం NH-16 రోడ్డు ఫేసింగ్ పెసిని గ్రా॥ సుధా లేఅవుట్ గజం కేవలం 17,999/- స్పాట్ రిజిస్ట్రేషన్. Cont.: 9346348999.

**COMMERCIAL SPACE FOR SALE**

శ్రీకాకుళం చౌక్‌రోడ్‌లో 156.09 Sq.Yards గల 2 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 6300574277, 9440176862.

**JOBS**

Chandana Marine Consultancy, Female Computer Operator with Degree age 20to35 Yrs Salary:7 to8K ✆ 9949940511, Srikakulam.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

**ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ SUBHAGRUHA ఉద్యోగావకాశాలు SALARY + INCENTIVES 8106863499 9010988707**

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ:18-20K ✆ 96404 68899, 96402 58899

S.A.T బైక్‌బజార్ పెద్దపాడు రోడ్ శ్రీకాకుళంలో పనిచేయుటకు అనుభవంగల కలక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 9010408813, 9553754134.

డెస్టినేషన్ హాలిడే ఇన్, న్యూ బ్రిడ్జి రోడ్, శ్రీకాకుళంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F), టెలికాలర్స్(F) 30సం||లులోపు వారు కావలెను. ఫోన్: 8977211596.

శ్రీతిరుమల ఆటోఫైనాన్స్ ( 3 వీలర్) నందు పనిచేయుటకు బిజినెస్ & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం: 18K+2K పెట్రోల్ & ఇన్సెంటివ్ లొకేషన్ శ్రీకాకుళం. Ph.: 9100960677.

**ACCOUNTING**

Reqd. Acct. working in the front Office MS Office, Tally must know Sal. negotiable working Nimmada Jn. Narasannapeta ✆ 9440334818 mail your cv to raju645143@gmail.com

**SECURITY GUARDS**

వైజాగ్ సిటీ, శ్రీకాకుళం, విజయనగరంలో పనికొరకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. రూమ్, భోజనం కలదు. PF, ESI. జీతం: 20 వేలు, 30 వేలు. 6300071128

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609


(c) eenadu

# పలాస

• పలాస • ఇచ్ఛాపురం

## గోపాలమిత్ర.. సేవలు మిథ్య

పశువులకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో తెదేపా ప్రభుత్వం కవిటి మండలం నెలవంకలో రూ.7.50 లక్షలతో గోపాలమిత్ర భవనం నిర్మించి ప్రారంభించారు. వైకాపా హయాంలో ఈ భవనాన్ని వినియోగించని దుస్థితి. దీంతో ప్రస్తుతం భవనం చుట్టూ పనికిరాని మొక్కలు, చెత్త పేరుకుపోయాయి. దీనిపై పశువైద్యురాలు టి.శిరీషను వివరణ కోరగా ఉన్నతాధికారులకు తెలియజేస్తానని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

**మేమున్నాం.. మీకు తోడుగా** (10 AM TO 1 PM) 8008574279 9063144707

**సమస్య:** పలాస మండలం రెంటికోటలోని అమ్మవారి కాలనీ వీధిలో ఐదు వీధి దీపాలు వెలగడం లేదు. - **స్థానికులు** **సమాధానం:** రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం: **సద్గుణ, పంచాయతీ అభివృద్ధి అధికారి, రెంటికోట** – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం ? ఇచ్ఛాపురం పట్టణం ముడియావీధి, రథంవీధి కూడళ్లలో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. - **జె.నాగేష్, ఇచ్ఛాపురం** ★ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం** – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం ? వజ్రపుకొత్తూరు మండలం రిట్టపాడు గ్రామంలో ఐదు రోజులగా ఇంటింటికీ కుళాయిల నుంచి తాగునీరు సరఫరా కావడం లేదు. - **బమ్మిడి సుబ్బారావు, గ్రామస్థుడు** ★ పరిశీలించి సత్వరమే సరఫరా చేస్తాం. **సతీష్, జేఈ, వజ్రపుకొత్తూరు మండలం** – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

## రీసర్వే ప్రక్రియ పరిశీలన

వివరాలు తెలుసుకుంటున్న సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: పలాస మండలం నీలావతి పరిధిలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడారు. రీ సర్వే ఎలా జరుగుతుంది, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలు తెలుసుకున్నారు. సమస్యలుంటే తెలియజేయాలని చెప్పారు. తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి, ఆర్ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

విద్యార్థుల సామర్థ్యాలు తెలుసుకుంటున్న డిప్యూటీ డీఈవో విలియమ్స్

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : పది పరీక్షల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని డిప్యూటీ డీఈవో పి.విలియమ్స్ పేర్కొన్నారు. ఇచ్ఛాపురం మండలం బూర్జపాడు, డొంకూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలను శుక్రవారం ఆయన సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలు తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల దస్త్రాలు పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఎంఈవో మరిశాన అప్పారావు, ప్రధానోపాధ్యాయులు జి.హేమకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదుకునేవారు లేక.. అదనపు సాయం అందక

వైకల్యం ఉన్నా పూర్తిస్థాయి పింఛను మంజూరుకాక ఇబ్బందులు

– న్యూస్‌టుడే, కంచిలి, ఇచ్ఛాపురం గ్రామీణం

కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండి అనారోగ్యం, అంగవైకల్యం తదితర సమస్యలతో కదల్లేని స్థితి. చాలా మంది మంచాలకే పరిమితమవుతున్నారు. వీరికి ప్రభుత్వం నుంచి రూ.6 వేల నుంచి 10 వేల వరకు పింఛను అందాల్సి ఉన్నా మంజూరుకాలేదు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల చుట్టూ బాధిత కుటుంబ సభ్యులు కాళ్లరిగేలా తిరిగినా ఫలితం శూన్యం. సదరం ధ్రువపత్రాలు కూడా మంజూరు కావడం లేదు. కనీసం పూట గడవడానికి ఇబ్బందులు పడుతున్నారు.

### ఏడేళ్లుగా మంచంపైనే..

ఇచ్ఛాపురం మండలం ఈదుపురం గ్రామానికి చెందిన **సుధాం బెహరా** 7 ఏళ్ల కిందట రోడ్డు ప్రమాదానికి గురై అనంతరం పక్షవాతంతో మంచం పట్టారు. ఆయనకు వివాహం కాలేదు. వృద్ధాప్యంతో తల్లి జమ్మ బెహరా కూలి పనులు చేసుకుంటూ నెట్టుకొస్తున్నారు.

### మందుల ఖర్చే ఎక్కువ..

సోంపేటకు చెందిన **తెలుకుల రామ్మూర్తి** ఐదేళ్లుగా పక్షవాతంతో మంచానపడ్డారు. ఈయనకు ప్రస్తుతం సాధారణ పింఛను రూ.4 వేలు అందిస్తున్నారు. మందుల ఖర్చే సుమారు రూ.6 వేలకు పైగా అవుతున్నట్లు భార్య సరస్వతీ పేర్కొంటున్నారు.

### పూట గడవని దుస్థితి..

ఈదుపురం గ్రామానికి చెందిన **కోదండ బెహరా** ఏడాది కిందట ప్రమాదంలో వెన్నుముఖ పూర్తిగా పనిచేయక నడవ లేని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఈయనకు ఇద్దరు 7 ఏళ్ల లోపు కుమారులున్నారు. భార్య కామిని కూలి పనికి వెళ్తేనే పూటగడవని దుస్థితి నెలకొంది.

### ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం..

ఇప్పటికే పింఛన్ల విషయమై పలు దరఖాస్తులను ప్రతిపాదించాం. ప్రభుత్వ అనుమతుల కోసం ఎదురు చూస్తున్నాం.
– కె.రామారావు (ఇన్‌ఛార్జి), వి.తిరుమలరావు ఎంపీడీవోలు

### నడిచే పరిస్థితి లేదు..

ఈదుపురానికి చెందిన **శివ బెహరా** 20 ఏళ్లగా 90 శాతం అంగవైకల్యంతో బాధపడుతున్నారు. దీనికి సంబంధించి గతంలో సదరం ధ్రువపత్రం కూడా ఇచ్చినా నేటికీ పింఛను అందడంలేదు. తల్లి కమలా బెహరా నడవలేని స్థితిలో ఉన్నా కుమారుడికి సపర్యలు చేస్తోంది.

## విద్యార్థులకు అల్పాహారం అందజేత

కొదా లక్ష్మీకాంతంపుర బాలికోన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పోషకాహారాన్ని స్థానిక పూల వ్యాపారి యతిరాజ్యం బాలగోపాలరావు వితరణ చేశారు. గతేడాది 'ఈనాడు'లో 'సత్తువ లేకుండా సత్తా చాటేదెలా?' శీర్షికన వచ్చిన కథనానికి దాత స్పందించారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ డీఈవో పి.విలియమ్స్ పాఠశాలకు చేరుకుని దాతలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు బల్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

స్పందనకు వందనం

## విద్యుత్తు మీటరు మార్పు

మందస మండలం హంసరాలి పంచాయతీ బూరుసాయి వద్ద చెట్టుకు అమర్చిన విద్యుత్తు మీటరును మార్పు చేశారు. 'చెట్టు...చెట్టు పాక్ కట్టుకే' శీర్షికన ఈ నెల 10న 'ఈనాడు'లో వచ్చిన వార్తకు ఏఈ వెంకటరమణ స్పందించి చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, మందస

## పట్టించుకోరు.. పనులు చేయరు



వజ్రపుకొత్తూరు మండలం పూడిలంకన్నాదపురం ప్రాథమికోన్నత పాఠశాలలో అదనపు భవనాలు అసంపూర్తిగా వదిలేశారు. వైకాపా ప్రభుత్వం నాడు-నేడు కింద పాఠశాలల అభివృద్ధికి పాటుపడుతున్నామని గొప్పలు చెప్పి మధ్యలోనే చేతులెత్తేశారు. దీంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. సత్వరమే పనులు పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రుల కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈవో దశరథ్ వద్ద ప్రస్తావించగా నివేదిక పంపించాం, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

## మట్టితో ముప్పు

వజ్రపుకొత్తూరు మండలం డెప్పూరు నుంచి మెట్టూరు వరకు ఉన్న రోడ్డుకు ఇరువైపులా మట్టి వేస్తుండటంతో అధ్వానంగా తయారైంది. బెర్ము అభివృద్ధికి కంకర వేయాల్సి ఉండగా... మట్టిని వినియోగిస్తుండటంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడితే మట్టి రోడ్డుపైకి వచ్చి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. ఈ సమస్యపై ర.భ.శాఖ జేఈ జగదీశ్‌ను వివరణ కోరగా పరిశీలిస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

## మరమ్మతులకు గురికావాల్సిందే

కంచిలి మండల పరిధి ఎంఎస్‌పల్లి ఆదర్శపాఠశాలకు దూర ప్రాంతాల నుంచి వందమందికి పైగా విద్యార్థులు సైకిళ్లపై వస్తుంటారు. పాఠశాల ఆవరణలో సైకిల్ షెడ్ లేక ఎండలకు తరచూ తమ వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని వారు వాపోతున్నారు. ఈ విషయం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ వద్ద ప్రస్తావించగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

## కాలువలు లేక అవస్థలు

వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేటలో మురుగు కాలువ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. వీధులతో పాటు పాత పంచాయతీ కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారిపై మురుగు నీరు పారుతోంది. దుర్వాసన, దోమల బెడద ఎక్కువైందని స్థానికులు వాపోతున్నారు. సీసీ కాలువలు నిర్మించాలని వారు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఎర్రయ్యను వివరణ కోరగా చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

## పలకరిస్తున్న ప్రమాదం

ఇచ్ఛాపురం మండలం పరిధి అరకబద్ర గ్రామంలో ఓ వీధిలోని కాలువపై పలకలు శిథిలమయ్యాయి. దీంతో నిత్యం ప్రమాదాల బారినపడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త పలకలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావును వివరణ కోరగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

## చెత్త తరలింపునకు చర్యలు

డంపింగ్ యార్డులో పనులను పరిశీలిస్తున్న పురాధ్యక్షురాలు, కమిషనర్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : డంపింగ్ యార్డులో ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్త పునర్వినియోగానికి వీలుగా మార్పుచేసి, వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నామని ఇచ్ఛాపురం పురాధ్యక్షురాలు పిలక రాజలక్ష్మి, కమిషనర్ నల్లి రమేష్ అన్నారు. ఇచ్ఛాపురం డంపింగ్ యార్డులో జరుగుతున్న చెత్త నిర్వహణ పనులను శుక్రవారం వారు పరిశీలించారు. సిబ్బందికి సూచనలు చేశారు. 'స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా డంపింగ్ యార్డులను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇచ్ఛాపురం యార్డులో నిల్వ ఉన్న 6,260 మెట్రిక్ టన్నుల చెత్తను వేర్వేరుగా విభజించి, ఎరువులు, ఇతర వస్తువుల తయారీకి పంపిస్తున్నారు. నెల రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. పారిశుద్ధ్య అధికారి పి.ఉపేంద్రకుమార్, సచివాలయ పారిశుద్ధ్య అధికారి ఉమా తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాభివృద్ధి

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కూటమి నాయకులు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఏఎంసీ ఛైర్మన్ మణిచంద్ర ప్రకాశ్, తెదేపా మండలాధ్యక్షుడు పొందల కృష్ణారావు అన్నారు. శుక్రవారం కవిటి మండలంలో ఎస్‌జే రోడ్డు నుంచి గోవిందపుట్టుగ వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.65 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సీపాన వెంకటరమణ, కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ బార్ల చినబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు వై.భాసుదేవు ప్రధాన్, జడ్ఆర్‌యూసీసీ సభ్యుడు శ్రీనివాస్ రౌళొ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రసాయన సమ్మేళనంలో ప్రతిభ

రసాయన ఫార్ములా రాస్తున్న విద్యార్థినితో అతిథులు, ఉపాధ్యాయులు

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల ఆరోతరగతి విద్యార్థులు వివిధ రసాయన సమ్మేళనాల గురించి న్యాయనిర్ణేతలు అడిగిన వెంటనే ఫార్ములా వివరిస్తూ ప్రతిభ కనబరిచారు. శుక్రవారం రసాయనశాస్త్ర ఉపాధ్యాయుడు ఎం.ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఈ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యుడు రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. విద్యార్థులకు కె.నాగేశ్వరరావు సమకూర్చిన బహుమతులు అందజేశారు. హెచ్ఎం మల్లేశ్వరరావు ఉపాధ్యాయులు టి.క్రిష్టారావు, టి.రవి, టి.గౌరీశంకర్ పాల్గొన్నారు.

## నిధులు మంజూరుపై హర్షం

మందస, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధి నిధులు రూ.2.62 కోట్లతో రాంపురం, నారాయణపురం రెండు పంచాయతీలకు బీటీ రోడ్డు నిర్మాణం మంజూరు కావడంపై తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు బి.దుర్యోధన, కార్యదర్శి ఎస్.మాధవరావు తదితరులు మాట్లాడుతూ గత పాలకులు రహదారులపై మాయమాటలు చెప్పి ఇరుకున పెట్టించారని, ఎన్నికల్లో తెదేపా ఇచ్చిన హామీల మేరకు ఎమ్మెల్యే గౌతు శిరీష అభివృద్ధికి బాటలు వేశారన్నారు. రాష్ట్ర బీసీ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డి.తాతారావు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో డోలోత్సవాలు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : బెజ్జిపుట్టుగలో చక్రధర పెరుమళ్లస్వామి డోలోత్సవం, చతుర్థ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ ధర్మకర్త పొందల కృష్ణారావు ఆధ్వర్యంలో స్వామికి సుప్రభాత సేవ, నిత్య పూజలు చేశారు. అనంతరం స్వామికి పల్లకీ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు. రాత్రి నిర్వహించిన హరికథ గానం అందరినీ ఆకట్టుకుంది.

## మహిళల అక్షరాస్యతతో ఆర్థిక ప్రగతి

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: మహిళల అక్షరాస్యతతో ఆర్థిక ప్రగతి సాధ్యమని ఎంపీడీవో రమేష్‌నాయుడు పేర్కొన్నారు. మండలంలోని నువ్వలరేవులో అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అక్షరాభ్యాస కేంద్రాన్ని శుక్రవారం ఏపీఎం ప్రసాదరావుతో కలిసి ఎంపీడీవో సందర్శించారు. ఈ సందర్భంగా పుస్తకాలను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి ఉషారాణి, సీసీలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోండి

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా ప్రశాంత వాతావరణం కల్పించేలా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు సూర్యప్రకాశరావు సూచించారు. డోకులపాడు ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల ఇళ్లను శుక్రవారం రాత్రి సందర్శించారు. ఉత్తమ ఫలితాల సాధనకు సహకరించాలని కోరారు.

## జీవామృతంతో పంటకు పోషకాలు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : జీవామృతంతో పంటకు తగిన పోషకాలు లభించి అధిక దిగుబడి సాధించవచ్చునని ప్రకృతి వ్యవసాయ డీఎంఎంటీ తులసయ్య తెలిపారు. జగతి గ్రామంలో రాగి పంటకు జీవామృతం తయారు చేశారు. సీఆర్పీ శ్రీధర్, రైతులు పి.హరినారాయణ, చంద్రం, భానోజీ పాల్గొన్నారు.

## సమావేశాలకు గైర్హాజరైతే చర్యలు తప్పవు

కంచిలి, న్యూస్‌టుడే : ప్రతి నెలా నిర్వహించే సమావేశానికి డీలర్లంతా విధిగా హాజరు కావాలని, రానివారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని తహసీల్దార్ రమేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం డీలర్ల సమావేశం నిర్వహించి నిత్యావసర సరకుల సరఫరా, సమస్యలపై చర్చించారు. ఉప తహసీల్దార్ సంతోష్, సీఎస్‌డీటీ కుర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ ఎన్నిక

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లా అరుణోదయ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనికి సంబంధించి బొడ్డపాడులో సర్వసభ్య సమావేశం జరిగింది. కొత్త అధ్యక్షుడు సౌర్ర రామారావు, ప్రధాన కార్యదర్శిగా సోమేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ పాల్గొన్నారు.

## తోపుడు బండ్లు పంపిణీ

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఏడు పంచాయతీలకు చెత్త సేకరించేందుకు తోపుడు బండ్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఆయా పంచాయతీ అభివృద్ధి అధికారులకు వీటిని అప్పగించారు. ఇంకా రెండు పంచాయతీలకు వీటిని అందించాల్సి ఉంది. గ్రామాల్లో రోజూ చెత్త సేకరించాలని డిప్యూటీ ఎంపీడీవో వైకుంఠరావు సూచించారు.

## ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

కవిటి, న్యూస్‌టుడే : పాత కొజ్జిరియా గ్రామంలో యువత ఆధ్వర్యంలో ఎల్‌వీఎస్ మెమోరియల్ మెగా క్రికెట్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం సరదాపురం, జి.కరాపాడు జట్లు తలపడగా జి.కరాపాడు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సంఘ నాయకురాలిపై అసంతృప్తి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : ఇచ్ఛాపురం ఐసీడీఎస్ పరిధిలోని అర్బన్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంక్షేమ సంఘ నాయకురాలు కె.హైమావతిపై మిగిలిన సభ్యులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆమెను తొలగించి, తమలో ఒకరిని నాయకురాలిగా ఎన్నుకోవాలని కోరుతూ సీఐటీయూ జిల్లా నేతలను వారు కోరారు. ఇచ్ఛాపురం గాంధీ పార్కు ఆవరణలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు డి.సుబ్బలక్ష్మి, జయలక్ష్మి పట్నాయక్, బాలామణి, జయ తదితరులు మాట్లాడారు.

## గుంత తెచ్చిన చింత

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో ఉల్లాసపేట కూడలి వద్ద గొయ్యి ప్రమాదకరంగా మారింది. జాతీయ రహదారికి వెళ్లాలంటే ఈ కూడలి మలుపు నుంచే రాకపోకలు సాగించాలి. దీంతో అటువైపుగా ప్రయాణించేవారు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు గుంత పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఏఈ కిరణ్ కుమార్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి, సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పలాస

**నేడు మండల పరిషత్తు సమావేశం..** కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : మండల పరిషత్తు సమావేశాన్ని శనివారం మండల కేంద్రంలో ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ కడియాల పద్మ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఓ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

## ప్రయాణ ప్రాంగణాలు ఉన్నా.. లేనట్లే!

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

కొజ్జిరియా వద్ద అధ్వానంగా బస్‌షెల్టర్

పల్లె బస్టాండ్ల గోడు ఎవరికీ పట్టడం లేదు. ప్రయాణికుల సౌలభ్యం కాంక్షిస్తూ ప్రభుత్వం, దాతలు నిర్మించిన బస్‌షెల్టర్లు పూర్తిగా శిథిలమై నేడు కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. విద్య, వైద్యం, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల వంటి మౌలిక వసతులే కాకుండా ఊరి మొదట్లో దర్శనమిచ్చే బస్‌షెడ్‌ల అభివృద్ధిలో భాగమేనన్న వాస్తవాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా విస్మరిస్తున్నారు. దీంతో అధ్వానంగా మారిన విశ్రాంతి భవనాల్లో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు.

✤ సొంత వాహనాలు లేని వారంతా ఆర్టీసీ, ప్రైవేటు వాహనాల్లోనే రాకపోకలు సాగిస్తుంటారు. విశ్రాంతి భవనంలో వేచి ఉంటారు. అవి అధ్వానంగా ఉండటంతో చెట్ల కింద ఉండాల్సి దుస్థితి. ఏ అధికారికి చెబితే తమ సమస్య పరిష్కారమవుతోందో తెలియడం లేదని పలువురు వాపోతున్నారు.

### ఇదీ పరిస్థితి..

నియోజకవర్గంలో ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాల్లో సుమారు 30 వరకు బస్ షెల్టర్లు మరమ్మతులకు గురయ్యాయి. కొన్ని కూలిపోగా. మరికొన్ని నేడా రేపా అన్న పరిస్థితిలో ఉన్నాయి. వీటికి మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

### చర్యలు తీసుకుంటాం...

శిథిలావస్థకు చేరిన బస్‌షెల్టర్లను గుర్తిస్తున్నాం. సంబంధిత గ్రామ సర్పంచి, కార్యదర్శుల ద్వారా వివరాలు సేకరిస్తున్నాం, పంచాయతీ నిధులతో పనులు ప్రారంభించి ప్రయాణికులు కష్టాలు తొలగించడానికి కృషి చేస్తాం.
– ఎల్.త్రినాథ్, కె.రామారావు (ఇన్‌ఛార్జి), ఎంపీడీవోలు కవిటి, ఇచ్ఛాపురం మండలాలు

## బాలబడులు ఆహ్లాదకరంగా ఉండాలి

పలాస, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలు ఆహ్లాదకరంగా ఉండేలా చూడాలని స్త్రీ శిశుసంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ జయదేవి తెలిపారు. కాశీబుగ్గ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం, పలాస 12 అంగన్‌వాడీ కేంద్రాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. లబ్ధిదారులు అంతర్జాలంలో వేలిముద్ర వేసుకుంటేనే సకాలంలో సరకులు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాశీబుగ్గ ఐసీడీఎస్ సీడీపీవో కె.పార్వతి, సూపర్‌వైజర్ గంగమ్మ పాల్గొన్నారు.

## కదలదు.. వదలదు

బారువ మేజర్ పంచాయతీ ఇసుకబట్టి వీధిలో మురుగు కాలువ లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కొంత మేర మాత్రమే కొత్తగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టి వదిలేశారు. దీంతో మురుగు ముందుకు వెళ్లే పరిస్థితి లేక రహదారిపైకి వస్తోంది. పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టి అవస్థలు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు. పంచాయతీ ఈవో రాజేష్ వద్ద ప్రస్తావించగా ప్రతిపాదనలు చేశామని నిధులు మంజూరైతే పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

**న్యాయ విజ్ఞాన సదస్సు..** కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గ దరి పెంటిభద్రలో శుక్రవారం సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు న్యాయవాదులు కామేశ్వరరావు పట్నాయక్, దేవరాజు, లోకేశ్వరరావు మాట్లాడారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా పునఃప్రారంభోత్సవం

గంగువాడ సమీపంలో ఉమాసహిత నీలకంఠేశ్వర ఆలయ పునఃప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పీకే శ్రీను తల్లి కమలమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస, గ్రామీణం

## ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కంచిలి మండలం బూరగాంలో కొలువైన శిర్డీ సాయి బాబా ఆలయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సాయి విగ్రహానికి అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించడంతోపాటు అన్నసమరాధన, కోలాటం, దోస్తి తదితర ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

## సంతోషిమాతకు కుంకుమ పూజలు

కంచిలి మండలం అర్జునాపురంలో శుక్రవారం సాయంత్రం సంతోషిమాత ఉద్యాపన కార్యక్రమాన్ని స్థానిక మహిళలు వైభవంగా నిర్వహించారు. 16 శుక్రవారాలు ఉపవాసం ఉండి చివరి వారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సంతోషి మాత చిత్రపటానికి పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. అనంతరం కథ చెప్పుకొని, ప్రసాదాన్ని పంపిణీ చేశారు. గ్రామంలో అమ్మవారి ఘటాలను ఊరేగించారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

## క్విజ్ విజేత మంచినీళ్లపేట

ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కవిటి మండలం లండారిపుట్టుగలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. కవిటి మండలం కుసుంపురం, ఆమదాలవలస మండలం పీఎన్‌టీ వాడ, ప్రాథమిక పాఠశాలలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. తహసీల్దార్ ఎం.కృష్ణమూర్తి, ఎంఈవో ధనంజయ మజ్జి విజేతలకు జ్ఞాపికలతోపాటు నగదు బహుమతులు అందజేశారు. యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

## నీటి తొట్టె తీర్చెను దాహార్తి!

రాష్ట్ర ప్రభుత్వం మూగజీవాలు దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్టెలు ఏర్పాటు చేసింది. వేసవి దృష్ట్యా అన్ని చోట్ల నీటి తొట్టెలను సద్వినియోగం చేసుకునేలా సంబంధితాధికారులు చర్యలు చేపట్టారు. వజ్రపుకొత్తూరు మండలం చినవంక పంచాయతీ గుల్లలపాడు సమీప రహదారి పక్కన నిర్మించిన నీటితొట్టెలో శుక్రవారం నీటిని నింపడంతో పదుల సంఖ్యలో పశువులు దాహార్తిని తీర్చుకున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

(c) eenadu

# టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

## కేంద్రమంత్రికి వినతి.. 5 రోజుల్లోనే స్పందన

ఎలక్ట్రికల్ ట్రై సైకిల్‌తో నల్లి పోలయ్య

పాతపట్నం, న్యూస్‌టుడే: వినతి అందించిన ఐదు రోజుల్లోనే స్పందన రావడంతో దివ్యాంగుడు నల్లి పోలయ్య సంతోషం వ్యక్తం చేశారు. పాతపట్నం మేజర్ పంచాయతీకి చెందిన ఈయన పుట్టుకతోనే దివ్యాంగుడు. ఈనెల 16న శ్రీకాకుళంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు నిర్వహించిన ప్రజాదర్బార్‌కు హాజరయ్యారు. ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం రూ.84 వేలు విలువైన సైకిల్ అందడంతో కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

రైతులకు సూచనలిస్తున్న రెడ్డీస్ ఫౌండేషన్ సభ్యులు

జలుమూరు, న్యూస్‌టుడే: మొక్కజొన్న సాగులో యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు సాధించొచ్చని వ్యవసాయ పరిశోధనా కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త చిట్టిబాబు అన్నారు. అల్లాడలో రెడ్డీస్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రబీలో వేసిన పంటకు కత్తెరపురుగు ఆశించి నష్ట పరుస్తుందని ప్రారంభ దశలోనే నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. సమన్వయ కర్తలు లావణ్య, ధర్మారావు పాల్గొన్నారు.

## రంగులు వేసి సొమ్ము దోచుకున్నారు

శాసనసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమణమూర్తి

నరసన్నపేట, న్యూస్‌టుడే: నాడు- నేడు ద్వారా వైకాపా హయాంలో పాఠశాల వ్యవస్థ దోపిడీకి గురైందని, రంగులు వేసి, సొమ్ము దోచుకున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆరోపించారు. రాష్ట్ర శాసనసభలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం విద్యాశాఖ పటిష్ఠానికి మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. తన నియోజకవర్గంలో 25 పాఠశాలలు దయనీయంగా ఉన్నాయని, ఇందులో 14 పాఠశాలల్లో విద్యార్థులు చెట్ల కింద, వరండాల్లో చదువుకుంటున్నారని చెప్పారు. దీనిపై స్పందించిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు. . స్పష్టమైన వివరాలు ఇచ్చినట్లయితే అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు.

## 25 ఎకరాల్లో జీడి తోట దగ్ధం

కాలిపోయిన జీడి మామిడి చెట్లు

సారవకోట, న్యూస్‌టుడే: పద్మాపురం రైతు చౌదరి రత్నాలమ్మకు చెందిన 25 ఎకరాల జీడిమామిడి తోట శుక్రవారం అగ్నికి ఆహుతైంది. కుమ్మరిగుంట రెవెన్యూ పరిధిలో సుమారు 35 ఎకరాల కొండ ప్రాంతంలో అయిదేళ్లుగా జీడిమొక్కలు నాటి పెంచుతున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు సిగరెట్, చుట్ట వంటివి తాగి పడేయడంతో అగ్ని ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో మంటలు చెలరేగడంతో కొంతమంది కోటబొమ్మాళి అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం అందించారు. హెచ్‌సీ బి.ప్రసాద్, సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. రూ.4 లక్షల మేర నష్టం జరిగినట్లు అంచనా వేశారు. పూత దశలో ఉన్న చెట్లు కాలిపోవడంతో బాధితురాలు కంటతడి పెట్టారు. ప్రమాద విషయాన్ని వీఆర్వో అసిరయ్యకు తెలియజేసినట్లు చెప్పారు.

## వ్యక్తం చేయలేని వ్యథ..!

మండల కేంద్రాల్లో మరుగుదొడ్లు లేక ఇక్కట్లు

– న్యూస్‌టుడే, హిరమండలం, పాతపట్నం

పాతపట్నం నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో నిత్యం పనులపై వచ్చే ప్రజలు అత్యవసర సమయాల్లో మలమూత్ర విసర్జనకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం రద్దీ కూడళ్లలోనూ మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళల అవస్థలు వర్ణనాతీతం. పాలకులు, అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో తాళం వేసి ఉన్న మరుగుదొడ్లు

| జనాభా వివరాలు (2011 లెక్కల ప్రకారం) | | |
|---|---|---|
| మండలం | పురుషులు | స్త్రీలు |
| మెళియాపుట్టి | 25,911 | 26,826 |
| పాతపట్నం | 31,896 | 32,743 |
| హిరమండలం | 24,967 | 25,051 |
| ఎల్ఎన్‌పేట | 14,638 | 14,469 |
| కొత్తూరు | 33,532 | 33,561 |
| మొత్తం | 1,30,944 | 1,32,650 |

### ఇదీ పరిస్థితి..

★ పాతపట్నం మేజర్ పంచాయతీ జిల్లాలో అధిక జనసాంద్రత కలిగిన మండలాల్లో ఒకటి. విద్యా సంస్థలు, ఒడిశా సరిహద్దు గ్రామం కావడంతో ఇక్కడ జనాభా వేగంగా పెరుగుతోంది. ఖాళీ స్థలాలు కనిపించకుండా పోతున్నాయి. వాహనాల రద్దీతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో ఈ ప్రాంతం కిటకిటలాడుతూ ఉంటుంది. ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న మరుగుదొడ్లు తరచూ తాళాలు వేసి ఉండటంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఇక్కడ నుంచి విజయవాడ, హైదరాబాద్‌కు రోజూ వందల మంది ప్రయాణిస్తుంటారు. శౌచాలయాల నిర్మాణం అత్యంత ముఖ్యం.

★ కొత్తూరు మండల కేంద్రంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. పక్కనే ఉన్న సీతంపేట, భామిని మండలాలకు చెందిన రైతులు, గిరిజనులు నిత్యం కొత్తూరు మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. మూడు రోడ్ల కూడలిలో బస్టాండు వద్ద నిత్యం రద్దీగా ఉంటుంది. ఆర్టీసీ బస్టాండులో మరుగుదొడ్లు ఉన్నా అవి ప్రయాణికులకే సరిపోవడం లేదు. సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

★ హిరమండలంలో గొట్టా బ్యారేజీ సెంటరు మూడు రోడ్ల కూడలిలో సామూహిక మరుగుదొడ్లు నిర్మాణానికి స్థలం ఉన్నప్పటికీ, నిధుల కొరతతో అడుగులు పడటం లేదు. మెళియాపుట్టి, ఎల్ఎన్‌పేట మండల కేంద్రాల్లోనూ ఇదే సమస్యతో ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు.

**సమస్య పరిష్కారానికి కృషి** మండల కేంద్రాల్లో సామూహిక మరుగుదొడ్లు నిర్మాణం కోసం అధికారులతో మాట్లాడి, చర్యలు తీసుకుంటాం. ఉన్న వాటిని వినియోగంలోకి తెచ్చేలా ఆదేశిస్తాం. – ఎం.గోవిందరావు, ఎమ్మెల్యే, పాతపట్నం

## మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: కొత్తపేటలో ఇందిరమ్మ కాలనీ, విద్యుత్తు ఉపకేంద్రాలకు వెళ్లే మార్గంలో నిత్యం వీధి దీపాలు వెలుగుతున్నాయి. పగటి వెలుగులు నియంత్రించాలి. - **శ్రీనివాస్, కొత్తపేట**

★ సమస్య మా దృష్టికి వచ్చింది. పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం. - **కోటేశ్వరరావు, ఏఈఈ, కోటబొమ్మాళి** – **న్యూస్‌టుడే, కోటబొమ్మాళి**

?: నందిగాం మండలం పెద్దతామరాపల్లి బీసీ కాలనీలో కాలువల్లో పూడిక పేరుకుపోయి మురుగు కదలడం లేదు. దుర్గంధం, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. **- మద్దిలి బాలగోపాల్, స్థానికుడు**

★ క్షేత్రస్థాయిలో పరిశీలించి, కాలువలు శుభ్రం చేయిస్తాం. **- లక్ష్మణరేఖ, పంచాయతీ కార్యదర్శి, పెద్దతామరాపల్లి** – న్యూస్‌టుడే, నందిగాం

స్పందనకు వందనం

## అధ్వాన దారి.. అద్దంలా మారి

వైకాపా హయాంలో రహదారులు అధ్వానంగా మారి గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. అందుకు నిదర్శనమే ఎల్ఎన్‌పేట మండలం రావిచెంద్రి గ్రామ ర.భ.శాఖ మార్గం. సమస్యపై పలుమార్లు ఈనాడులో కథనాలు ప్రచురితమవగా ఎట్టకేలకు అధికారులు స్పందించారు. రూ.3 లక్షల నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేశారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

## బోరు.. మారని తీరు..!

టెక్కలి పట్టణ పరిధిలోని చేరివీధి శివారున చేతి పంపు విరిగిపోవడంతో పాటు ప్లాట్‌ఫాం శిథిలమైంది. ఏడాది నుంచి పరిస్థితి ఇలాగే ఉన్నా.. పట్టించుకునే వారే లేకుండా పోయారని స్థానికులు వాపోతున్నారు. వేసవి వస్తోందని, అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి వెంకటశ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా.. సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

## పిల్లలు తక్కువ.. బల్లలు ఎక్కువ

సారవకోట మండలం గోవర్ధనపురం ప్రాథమిక పాఠశాలకు గత ప్రభుత్వ హయాంలో నాడు- నేడులో భాగంగా 12 బల్లలు కేటాయించారు. ప్రస్తుతం ఈ బడిలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు 6 బల్లలు వినియోగిస్తుండగా మిగతా ఆరు నిరుపయోగంగా ఉన్నాయి. ఈ విషయమై ఎంఈవో ఎ.వెంకటరమణ మాట్లాడుతూ.. బల్లల కొరత ఉన్న పాఠశాలలను గుర్తించి అందజేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, సారవకోట

## కాలువ నిర్మించండి.. కష్టాలు తీర్చండి

పోలాకి మండలం ప్రియాగ్రహారంలో మురుగు కాలువల్లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లలోని వాడుక నీరు రోడ్డుపైకి చేరి దుర్వాసనతో అవస్థలు ఎదుర్కొంటున్నామని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శివాలయం, శ్రీశయన వీధుల్లో పరిస్థితి మరింత అధ్వానంగా ఉంది. రోగాలు ప్రబలక ముందే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడతామని పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు చెప్పారు. – న్యూస్‌టుడే, పోలాకి

## కుళాయి చుట్టూ చెత్త కుప్పలు

కొత్తూరు మండలం నివగాంలో ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న తాగునీటి కుళాయి చుట్టూ చెత్త పేరుకుపోయింది. కుళాయి వద్ద మురుగునీరు చేరకుండా అధికారులు స్పందించి, సిమెంట్ నిర్మాణాన్ని చేపట్టినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. కొందరు పశువుల వ్యర్థాలు వేస్తున్నారని మండిపడుతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాగర్ మాట్లాడుతూ.. పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

## రూ.2 లక్షల విరాళం అందజేత

ఆలయ కమిటీ సభ్యులకు నగదు ఇస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మేజర్ పంచాయతీలో అభయాంజనేయ, లక్ష్మీగణపతి, జ్ఞానసరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్వజ స్తంభ, బలిపీఠ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.2 లక్షల నగదును గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యులకు అందించారు.

## అక్రమాలకు పాల్పడితే చర్యలు

సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్న డ్వామా అధికారులు

నరసన్నపేట, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని డ్వామా పీడీ బి.లవరాజు అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో శుక్రవారం మండల స్థాయి సామాజిక తనిఖీల ప్రజా వేదిక జరిగింది. మండలంలో రూ.25.41 కోట్లతో చేపట్టిన 1,695 పనుల గురించి చర్చించారు. కార్యక్రమంలో డ్వామా అధికారులు స్వరూప, శైలజ, లోకేశ్, ఎంపీడీవో వెంకటేశ్వరప్రసాద్, ఏపీవో యుగంధర్ పాల్గొన్నారు.

## మినుము పంట దగ్ధం

టెక్కలి, న్యూస్‌టుడే: బన్నువాడలో ఉర్లాన యుగంధర్ అనే రైతుకు చెందిన 1.5 ఎకరాల మినుము పంట అగ్నికి ఆహుతైంది. సమీపంలో వ్యర్థాలకు నిప్పు పెట్టగా, అక్కడే ఆరబెట్టిన మినుము పంటకు మంటలు వ్యాపించాయి. రెక్కల కష్టం కాలి బూడిదవడంతో రైతు లబోదిబోమంటున్నారు.

## జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ

టెక్కలి, న్యూస్‌టుడే: విశాఖపట్నంలోని గాయత్రి విద్యా పరిషత్తులో నిర్వహించిన జాతీయస్థాయి సదస్సులో టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. 2020 విద్యావిధానం- 2047 వికసిత్ భారత్ అంశంపై జరిగిన పోటీల్లో నివేదిత, రజని, సిద్ధార్థ, కావ్య, బిల్వాణి, సుదోన్వి వక్తృత్వ పోటీల్లో బహుమతులు సాధించారు. వారిని కళాశాల ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు అభినందించారు.

## ట్రాక్టర్ ఢీకొని ఇద్దరికి గాయాలు

మెళియాపుట్టి: పెద్దపద్మాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. పద్ద గ్రామానికి చెందిన ప్రసాద్ మజ్జి, జగన్నాథ్ మజ్జి ద్విచక్ర వాహనంపై మెళియాపుట్టి నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా.. ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. క్షతగాత్రులను మెళియాపుట్టి అక్కడ నుంచి పాతపట్నం ఆసుపత్రికి తరలించారు.

## అసిరయ్య విగ్రహావిష్కరణ

సారవకోట, న్యూస్‌టుడే: అన్నుపురం గ్రామంలో యడ్ల అసిరయ్య విగ్రహాన్ని పోలాకి జడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య శుక్రవారం ఆవిష్కరించారు. సర్పంచిగా, సారవకోట పీఏసీఎస్ ఉపాధ్యక్షుడిగా, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడిగా అసిరయ్య విశిష్ట సేవలందించారని వక్తలు పేర్కొన్నారు. ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

తర్లిలో కొలువైన అభయాంజనేయ స్వామి

సారవకోట, న్యూస్‌టుడే: తర్లి గ్రామంలో శుక్రవారం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. రుత్వికులు సునీల్‌కుమార్‌శర్మ, ప్రతాప్‌శర్మ ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన్న సమారాధనలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. నియోజకవర్గ తెదేపా సమన్వయ కర్త బగ్గు అర్చన, రాష్ట్ర తెదేపా బీసీసెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్, పోలాకి జడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య ఉన్నారు.

## పనులు పూర్తి.. సేవలకెప్పుడు ప్రాప్తి

ఎల్ఎన్‌పేట మండలం ఏర్పడి 25 ఏళ్లు గడిచింది. ఇంత వరకు పోలీస్‌స్టేషన్ మంజూరు చేయలేదు. ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో పలువురు సమస్యను విన్నవించారు. ఎస్పీ స్పందనతో అసంపూర్తిగా ఉన్న శ్రీశక్తి భవనాన్ని పూర్తి చేశారు. నెలలు గడుస్తున్నా ప్రారంభోత్సవం చేయలేదు. ఈ విషయాన్ని ఆమదాలవలస సీఐ సత్యనారాయణ వద్ద ప్రస్తావించగా. . చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

## రూ.5 కోట్ల పనులపై చర్చ

కొత్తమ్మతల్లి ఆలయానికి మంజూరైన రూ.5 కోట్ల పనులపై దేవాదాయ శాఖ ఏఈఈ చందన, కూటమి నాయకులు చర్చించారు. శుక్రవారం ఆలయాన్ని సందర్శించిన అధికారులు ప్రాకార మండపం, అన్నదాన భవన నిర్మాణంపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. కళింగకోమట్ల రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ గోవిందరాజులు, నాగయ్యరెడ్డి, రమేష్, చిన్నగోవిందరావు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

## వచ్చే నెల 3 నుంచి డోలోత్సవాలు

హిరమండలం, న్యూస్‌టుడే: సుభలయ మెట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి డోలోత్సవాలు వచ్చే నెల 3 నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, సుభలయ గ్రామస్థులు శుక్రవారం తెలిపారు. 3న కామదహనం, 4న స్వామి నిజరూప దర్శనం, 5న వంశధార నదిలో స్వామి చక్రతీర్థ స్నానాలు జరుగుతాయని చెప్పారు.

## క్రీడలతో మానసికోల్లాసం

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: క్రీడలు మానసికోల్లాసానికి దోహద పడతాయని ఎస్సై పి.రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం మెళియాపుట్టి ఇండోర్ కోర్టు ఆవరణలో జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. కొండపల్లి చంద్రశేఖర్, దమయంతి దంపతుల జ్ఞాపకార్థం కుమార్తె మణిమాల, ఉపాధ్యాయుడు గోరు కుమారస్వామి సౌజన్యంతో ఈ పోటీలు జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు సాగే వీటిలో 52 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకుడు సురేష్ పేర్కొన్నారు. సరవ మధు, రాజమోహన్, సంపతిరావు పాల్గొన్నారు.

## ఎస్ఆర్కే ఆసుపత్రి ప్రారంభం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళిలో ఎస్ఆర్కే ఆసుపత్రిని తెదేపా నేతలు కింజరాపు ప్రసాదరావు, బోయిన గోవిందరాజులు శుక్రవారం ప్రారంభించారు. సేవలు విస్తృతం చేయాలని సూచించారు. వైద్యుడు సనపల అభిరామ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకం ఏర్పాటుపై వినతి

కొత్తూరు, న్యూస్‌టుడే: పారాపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయాలని లబ్బ గ్రామానికి చెందిన రైతులు దుమ్ము శంకరరావు, పాలక రామ్మోహన్‌రావు, నిమ్మక మంగులు, టి.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, ఉప ఎంపీపీ తులసీవరప్రసాద్‌కు వినతిపత్రాలను అందించారు.

## వేడుకగా సీతారాముల కల్యాణం

నరసన్నపేట గ్రామీణం: రామమందిర ప్రారంభోత్సవంలో భాగంగా శుక్రవారం యారబాడులో సీతారాముల కల్యాణం వేడుకగా నిర్వహించారు. రుత్వికులు బంకుపల్లె రమేశశర్మ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## ఎమ్మార్సీకి జవాబు పత్రాలు

నరసన్నపేట, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల జవాబు పత్రాలు స్థానిక ఎమ్మార్సీకి శుక్రవారం చేరాయి. మండలంలోని 7 పరీక్షా కేంద్రాల పరిధిలో 1,263 మంది పరీక్షలు రాయనున్నారని ఎంఈవో శాంతారావు తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

పాతపట్నం, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి చెన్నైకు గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.మధుసూదనరావు పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నై మెరీనా బీచ్‌లో గంజాయి విక్రయించేందుకు చెన్నైకు చెందిన మణికందన్ అనే వ్యక్తి ఒడిశా పర్లాఖెముండికి చేరుకున్నారు. ఇక్కడి నుంచి 6 కేజీల బరువు కలిగిన గంజాయిని ప్రైవేటు ట్రావెల్స్ ద్వారా తరలించేందుకు యత్నించగా.. కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ చెప్పారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం

పాతపట్నం, న్యూస్‌టుడే: కాగువాడ గ్రామానికి చెందిన కె.నాగమణి అనే మహిళ కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు యత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని, నిప్పంటించుకోగా స్థానికులు గమనించి పాతపట్నం సామాజిక ఆసుపత్రికి తరలించారు. శరీరంలో అధిక శాతం కాలిపోవడంతో మెరుగైన వైద్యానికి శ్రీకాకుళం తరలించారు.

## పూర్వ విద్యార్థుల వితరణ

జలుమూరు, న్యూస్‌టుడే: తిమడాం ఉన్నత పాఠశాలలో 1991- 96 మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ముందుకొచ్చారు. రూ.10 వేల నగదును హెచ్ఎం సుమలతకు శుక్రవారం అందజేశారు. సూర్యనారాయణ, అప్పారావు, కృష్ణ, తారకేశ్వరరావు ఉన్నారు.

## బకాయిలు చెల్లించండి

కృష్ణతేజకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, న్యూస్‌టుడే: ఉపాధి నిధులతో చేపట్టిన పనుల బకాయిలు వెంటనే చెల్లించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కోరారు. ఈ మేరకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సారవకోట మండల పరిషత్తు భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలన్నారు.

## ముందుచూపుతో ముప్పు దూరం..!

– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

కంటి సమస్యలా ఎట్టి పరిస్థితిలోనూ జాప్యం చేయొద్దని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పిల్లలకు తక్షణమే పరీక్షలు చేయించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేతృత్వంలో టెక్కలి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా.. 1,124 మంది కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు తేలడం ఆందోళన కలిగిస్తోంది. సమస్య ఉన్న వారు నిత్యం కంటి అద్దాలు ధరించాలని వైద్యులు చెబుతున్నారు.

సంతబొమ్మాళిలో విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

### ఈ జాగ్రత్తలు తీసుకోండి

★ ప్రాథమిక దశలో పిల్లలకు కంటి పరీక్షలు చేయించాలి. ఫలితంగా పుట్టుకతో వచ్చిన సమస్యలు తెలుస్తాయి.

★ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏటా తనిఖీలు అవసరం.

★ నేత్రాలపై ఒత్తిడి నియంత్రణకు 20 నిమిషాలకు ఓసారి కనీసం 20 సెకన్లు కళ్లు మూసుకుని విశ్రాంతి తీసుకోవాలి.

★ చరవాణులకు దూరంగా ఉండాలి. ఆటలకు ప్రాధాన్యమివ్వాలి.

★ ఆకుకూరలు, కాయగూరలు, పాలు, పండ్లు, గుడ్లు, చేపలు వంటివి తీసుకునే ఆహారంలో ఉండాలి.

★ విద్యార్థులు బ్లాక్‌బోర్డు చూస్తున్నప్పుడు రెండు కళ్ల మధ్య చూపులో వ్యత్యాసం వచ్చినట్లయితే తక్షణమే నేత్ర వైద్యులను సంప్రదించాలి.

| నియోజకవర్గంలో పరిస్థితి.. | | |
|---|---|---|
| మండలం | పరీక్షలు చేయించుకున్న విద్యార్థులు | కళ్లద్దాలు అందుకున్న వారు |
| సంతబొమ్మాళి | 6,744 | 320 |
| కోటబొమ్మాళి | 3,344 | 243 |
| టెక్కలి | 6,702 | 241 |
| నందిగాం | 5,744 | 320 |

### అశ్రద్ధ చేస్తే చూపుపై ప్రభావం

కంటి సమస్యలకు సంబంధించి అశ్రద్ధ వహిస్తే చూపుపై ప్రభావం పడుతుంది. ఇటీవల పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల్లో నియోజకవర్గంలో వెయ్యి మందికి పైగా ఇబ్బందులు పడుతున్నారంటే ఆలోచించాల్సిన విషయమే. కళ్లను కాపాడుకోవడం చాలా ముఖ్యం.

– ఎంఆర్కే దాస్, రామేశ్వరి, రంగారావు, ఆప్తాల్మిక్ అధికారులు, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నందిగాం మండలాలు

## ప్రాంగణ నియామకాల్లో 77 మందికి కొలువులు

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

టెక్కలి, న్యూస్‌టుడే: మేఘా ఇంజినీరింగ్ సంస్థ టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 77 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు తెలిపారు. సివిల్, మెకానికల్, ఈఈఈ విభాగాలకు చెందిన వారు కొలువులు సాధించినట్లు చెప్పారు. ప్రారంభ వార్షిక వేతనంగా వీరికి రూ.3 లక్షలు చెల్లిస్తారని చెప్పారు. ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు, సంతోష్‌కుమార్, శ్రీకాంత్ అభినందించారు.

## తోపుడు బళ్లను తొలగించొద్దు

అధికారులతో మాట్లాడుతున్న సీపీఎం నేతలు, వ్యాపారులు

టెక్కలి, న్యూస్‌టుడే: ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతంలో తోపుడుబళ్లపై చిరు వ్యాపారాలు చేసుకునే కార్మికులను అక్కడి నుంచి తొలగించొద్దని సీపీఎం నేత కొల్లి ఎల్లయ్య అన్నారు. శుక్రవారం టెక్కలిలో కార్మికులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. 500 కుటుంబాలు తోపుడుబళ్లపై ఆధారపడి బతుకుతున్నాయని, వారికి ప్రత్యామ్నాయం చూపాలని కోరారు. అంతవరకు అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో మాధవరావు, సోమేశ్, రామారావు, లవకుమార్, రమేష్, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

(c) eenadu

# శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

## పేరుకుపోతోంది..

పొందూరు మండలం తోలాపి గ్రామ సచివాలయం పక్కనున్న ప్రధాన కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త వేయడంతో మురుగు నీరు ముందుకు కదలడం లేదు. దుర్వాసన, దోమల బెడద తప్పడం లేదని, రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావును న్యూస్‌టుడే వివరణ కోరగా పరిశీలించి, సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

## తెరపై ఈనాడు

• సరస్వతి: పంకీ • ఎన్వీసీ(రామలక్ష్మణ): మన శంకరవరప్రసాద్ గారు • సమ్మార్క్: హే బల్వంత్ • మారుతి: బాకీ, కెన్నెర • వివి లవ్ • కీర్తన: ఆల్కా • కీర్తన: నవాబ్ కేఫ్ • సూర్య: కపుల్ ఫ్రెండ్లీ – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

## రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సబ్‌స్టేషన్ నిర్వహణ, ఇతర మరమ్మతు పనుల నేపథ్యంలో లోలుగు సబ్‌స్టేషన్ పరిధిలో గల లోలుగు, బానాం, తానెం, బొబ్బిలిపేట, దళ్లిపేట, పుల్లాజీపేట బురిడికంచరాం, నరసాపురం, అగ్రహారం, కేశవదాసుపురం తదితర గ్రామాలకు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నాం. ప్రజలు సహకరించాలని ఈఈ పైడి యోగేశ్వరరావు కోరారు.

## వాడుక టన్నుల్లో.. పట్టుకున్నది కిలోల్లో

• విచ్చలవిడిగా పాలిథిన్ సంచుల వినియోగం • కనీస చర్యలు తీసుకోని మున్సిపల్ యంత్రాంగం

న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 125 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉండే పాలిథిన్ కవర్లపై పూర్తిగా నిషేధం విధించినా ఆచరణలో మాత్రం అది కనిపించడం లేదు. ఆమదాలవలస పురపాలిక పరిధిలో మాత్రం పాలిథిన్ కవర్ల వినియోగం ఎక్కువగా ఉంది. ఎప్పుడో నిషేధించిన 75 మైక్రాన్ల మందం కలిగిన సంచులు కూడా నేటికీ వినియోగిస్తున్నారు. నిషేధిత పాలిథిన్ సంచుల పక్కనే కూరగాయల మూటలు కట్టి అమ్ముతున్నా మున్సిపల్ అధికారులకు అవి కనిపించనట్లు వ్యవహరిస్తున్నారు.

ఆమదాలవలస రోడ్డుపై పాలిథిన్ సంచుల్లో కూరగాయలు

• కూరగాయలు, టిఫిన్, కిరాణా, పెద్ద దుకాణాలు, హోల్‌సేల్ షాపుల్లో యథేచ్ఛగా వాటిని వినియోగిస్తున్నారు. పట్టణ ప్రధాన మార్కెట్లో రోజూ క్వింటాళ్ల కొద్దీ వాటిని వినియోగిస్తున్నారు. దీని ప్రభావంతో కాలువలు, రహదారులు, మురుగు వ్యర్థాల్లో కలిసిపోయి, వాటిని మూగజీవాలు తిని మృత్యువాత పడుతున్నాయి. మురుగు కాలువ ద్వారా చెరువుల్లో కలిసి పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. దీంతో పట్టణ ప్రజలు పుర అధికారులపై మండి పడుతున్నారు.

**తనిఖీలు చేస్తున్నాం..** పట్టణంలో షాపుల యజమానులతో నిషేధిత ప్లాస్టిక్‌పై అవగాహన కల్పిస్తున్నాం. తనిఖీల్లో దొరికిన ప్లాస్టిక్ సంచులను సీజ్ చేసి, అపరాధ రుసుం వసూలు చేస్తున్నాం. రెండుసార్లు ఒకే షాపు యజమాని పట్టుబడితే షాపు లైసెన్సులు రద్దు చేస్తాం. – టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస

**ఇదీ పరిస్థితి..**

పాలిథిన్ సంచుల్లో మాంసం, చేపలు, కూరగాయలు, పండ్లు, తినుబండారాలతో పాటు కల్తీని ఆహారపదార్థాలను వాటిలో వేస్తున్నారు. ఎక్కువకాలం పదేపదే వినియోగించడంతో అనేక ఇబ్బందులు వస్తాయని పలువురు ఆందోళన చెందుతున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో తొందరగా కలవకుండా కొన్ని వందల సంవత్సరాలు ఉండటంతో భూసారం తగ్గి పంట దిగుబడి తగ్గిపోతుంది. దీంతో ఆహారపు కొరత వస్తుంది. ఇన్ని అనర్థాలు జరుగుతున్నా పురపాలక అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు హోల్‌సేల్ షాపుల యజమానులు మున్సిపల్ అధికారులకు నెలవారీ ముడుపులు చెల్లిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అమ్మకాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

| మొత్తం వార్డులు | పట్టణ విస్తీర్ణం | జనాభా | కుటుంబాలు | వారానికి వస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు | ఇప్పటివరకు సీజ్ చేసిన పాలిథిన్ కవర్లు |
|---|---|---|---|---|---|
| 23 | 21.63 చదరపు కిలోమీటర్లు | 49,823 | 26 వేలు | సుమారు 2 టన్నులు | 80 కేజీలు |

## స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

శాసనసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొండు శంకర్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: తీరంలో అపారంగా ఉన్న ఖనిజ సంపద వినియోగానికి భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే గొండు శంకర్ కోరారు. శాసనసభలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ప్రస్తుతం కేంద్ర అణుశక్తి పరిధిలోని ఐఆర్ఈఎల్ సంస్థ ఏటా 5 వేల నుంచి 6 వేల టన్నుల ఖనిజాన్ని వెలికి తీస్తున్నట్లు తెలిపారు. ఏటా చైనా ఇతర దేశాల నుంచి 60 వేల టన్నుల వరకు ప్రత్యేకమైన లోహ మూలకాలను దిగుమతి చేసుకుంటున్నట్లు వివరించారు. ఈ భారం తగ్గించాలంటే స్థానికంగా ప్లాంట్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన రేర్ ఎర్త్ కారిడార్‌లో శ్రీకాకుళానికి చోటు దక్కేలా చూడాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. పర్యావరణానికి, సముద్ర తీరానికి ఎలాంటి హాని కలగకుండా ప్లాంట్ ఏర్పాటు చేస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు.

## ఇనాం భూములపై స్పష్టత ఇవ్వండి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు

రణస్థలం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇనాం భూముల సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. శాసనసభలో శుక్రవారం మాట్లాడుతూ రీసర్వే చేసిన తర్వాత పాసుపుస్తకాల్లో వాటిని నమోదు చేయకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదన్నారు. భూమి మీద హక్కు లేకుండా పోతుందని, జి.సిగడాం మండలం సేతు భీమవరంలో సుమారు 600 ఎకరాలు ఇనాం భూములున్నాయని, వారికి వాటిపై ఎలాంటి హక్కులు లేకుండా పోయాయన్నారు. దీనిపై స్పష్టత ఇవ్వాలన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

**సమస్య:** కంద్రపేట సమీపంలో ఉన్న పెద్ద చెరువుకు వెళ్లే ప్రధాన కాలువ పూడికతో నిండటంతో మురుగు నీరు కదలడం లేదు. లక్ష్మి, స్థానికురాలు, **సమాధానం:** పూడికలు తొలగిస్తాం. జాస్మిన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస. – న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

## కూరగాయల ధరలు

శ్రీకాకుళం రైతుబజారులో కూరగాయల నిన్నటి ధరలు (కిలో రూపాయల్లో) • టమాటాలు 12 • వంకాయలు 26/36 • బెండ 40 • పచ్చిమిర్చి 66 • కాకర 46 • బీర 44 • కాలీఫ్లవర్ 15/20 • క్యాబేజీ బుట్ట 20 • క్యారెట్ 30 • దొండ 34 • బంగాళదుంపలు 16 • ఉల్లిపాయలు 20/24 • గోరుచిక్కుడు 40 • ఆనప 16 24 • అల్లం 80 – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

## అధ్వానంగా రుద్రభూమి

జి.సిగడాం మండలం ఎందువలో ఉన్న శ్మశాన వాటిక ఆవరణలో పనికిరాని మొక్కలు పెరగడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూర్చునేందుకు కూడా స్థలం లేదని అసంతృప్తి చెందుతున్నారు. ఎంపీడీవో రామకృష్ణ వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి పనికిరాని మొక్కలు తొలగించి, వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, జి.సిగడాం

## లోడు అదనం.. భయం భయం

అలికాం బత్తిలి రహదారిలో షళంత్రి గ్రామం వద్ద రెండు వైపులా అదనపు లోడుతో పరుగులు తీస్తున్న వ్యాన్‌ను చూసి పలువురు ఆందోళన చెందారు. ఏదైనా ప్రమాదం జరిగితే అందులో ఉన్న వారితో పాటు వెనక, పక్కన వస్తున్న వారికీ ప్రమాదమే. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. తనిఖీల్లో భాగంగా ఇలాంటి వాహనాలను పట్టుకుని అపరాధ రుసుం వసూళ్లు చేస్తున్నట్లు సరుబుజ్జిలి ఎస్సై బి.హైమావతి పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

## ప్రారంభించారు.. వదిలేశారు

ఆమదాలవలస పట్టణంలో వెంకయ్యపేట నుంచి కృష్ణాపురానికి వెళ్లే ప్రధాన రహదారి వెడల్పు చేసి, మట్టి, గ్రావెల్ వేశారు. అనంతరం పనులు నెమ్మదించాయి. దీంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై మున్సిపల్ కమిషనర్ టి.రవి వద్ద ప్రస్తావించగా పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

## మొక్కలు తొలగించండి

ఆమదాలవలస మండలం ఆనందపురం వెళ్లే రహదారిలో చెరువు గట్టుపై ఉన్న విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గాలివేస్తే ఏ క్షణంలో కూలుతుందోనని భయపడుతున్నారు. దీనికి తోడు పనికిరాని మొక్కలు అల్లుకుపోతున్నాయని సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. సమస్య పరిష్కరిస్తామని విద్యుత్తు శాఖ ఏఈ రవికుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

## నిరుపయోగంగా నీటి తొట్టె

రణస్థలం మండలంలోని లంకపేట వద్ద వేసవిలో పశువులు నీరు తాగడానికి నీటి తొట్టెను నిర్మించారు. అప్పటి నుంచి తొట్టె నిరుపయోగంగా ఉందని, వేసవి వస్తున్నందున వినియోగంలోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై పశువైద్యశాఖ ఏడీ దుర్గారావు వద్ద ప్రస్తావించగా నీటి తొట్టెలు ఎక్కడెక్కడ వృథాగా ఉన్నాయో గుర్తించి వాడుకలోకి తీసుకొస్తామన్నారు. – న్యూస్‌టుడే, రణస్థలం

## ఏజీపీగా నియామకం



పైడి వరాహ నరసింహులు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస జూనియర్ సివిల్ డివిజనల్ కోర్టులో ప్రభుత్వ న్యాయవాది(ఏజీపీ)గా సీనియర్ న్యాయవాది పైడి వరాహనరసింహులు నియమితులయ్యారు. శుక్రవారం దీనిపై ఉత్తర్వులు వెలువడ్డాయి. పలుమార్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ న్యాయవాదులు సాదు ధనంజయరావు, చాపర రమేష్, తమ్మినేని గీతాసాగర్, కణితి విజయలక్ష్మి తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## కృష్ణాపురం వీఆర్వోపై విచారణ

ఫిర్యాదుదారుల సమక్షంలో విచారణ చేస్తున్న ఆర్డీవో

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గతంలో పొందూరు మండలం తండ్యాం, జి.సిగడాం మండలం వాండ్రంగి గ్రామాల్లో వీఆర్వోగా పనిచేసిన మొగదాల శంకర్‌పై శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయిప్రత్యూష శుక్రవారం ఫిర్యాదుదారుల సమక్షంలో విచారణ జరిపారు. తప్పుడు రెవెన్యూ పత్రాలు సృష్టించాడని, తమ భూములకు సంబంధించి పనులు చేయడానికి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశాడని తండ్యాం పంచాయతీ శ్రీరాంనగర్ కాలనీ, బొట్లపేట, తండ్యాం గ్రామస్థులతో పాటు బొట్లపేటకు చెందిన గురాల సుమంత్ కలెక్టర్‌తో పాటు, పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ జరిపారు. వారం రోజుల్లో పూర్తి నివేదిక అందించాలని పొందూరు, జి.సిగడాం తహసీల్దార్లు ఆర్.వెంకటేశ్, సరితలను ఆదేశించారు. తహసీల్దారుల నివేదిక, బ్యాంక్ స్టేట్‌మెంట్లను కలెక్టర్‌కు సమర్పిస్తానని ఆర్డీవో తెలిపారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నాయుడు డిమాండ్ చేశారు. వచ్చే నెల 2న చలో విజయవాడ కార్యక్రమం ఏర్పాట్లపై శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో అంగన్‌వాడీ సంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు. శ్రీకాకుళంలో ఈ నెల 25, 26 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీలకు సరిపడా బడ్జెట్ కేటాయింపులు జరగలేదని, వేతనాల పెంపు, సంక్షేమ పథకాల అమలు తక్షణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, మినీలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని, ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని కోరారు. ఈమేరకు వినతిపత్రాన్ని జిల్లా కార్యాలయంలో నోడల్ అధికారి మణెమ్మకు అందజేశారు.

## సంక్షిప్త సమాచారం

### విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

పొందూరు, న్యూస్‌టుడే: జిల్లా అంధత్వ నివారణ ఆధ్వర్యంలో పొందూరు మండలం పలు పాఠశాలల్లో నిర్వహించిన కంటి వైద్యశిబిరంలో గుర్తించిన విద్యార్థులకు శుక్రవారం కళ్లద్దాలు పంపిణీ చేశారు. మండలంలోని పిల్లలవలస, బురిడి కంచరాం, తాడివలస పాఠశాలల విద్యార్థులకు ఇచ్చారు.

### నేడు, రేపు పూజలు

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం తండెంవలస పంచాయతీ పరిధి బెండివానిపేటలో విద్యాగణపతి, మహాలక్ష్మి సమేత సీతారామ మందిర ప్రారంభోత్సవం చివరి దశకు చేరుకుంది. ఈ నెల 21, 22 తేదీల్లో ముఖ్య క్రతువులు నిర్వహించనున్నారు.

### స్వర్ణోత్సవ పుస్తకాల అందజేత

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: స్వాతంత్రోద్యమంపై 'ఈనాడు'లో ప్రచురించిన వివిధ అంశాలను భాజపా నాయకులు పుస్తకాలు రూపొందించారు. శ్రీకాకుళం నగర పాలకోన్నత బాలికల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రంథాలయానికి, విద్యార్థులకు అందజేశారు. భాజపా నాయకుడు పోకతోట సింహాచలం, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రమణ మాదిగ పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనం దగ్ధం

రణస్థలం, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనంపై భార్యాభర్తలు వస్తుండగా కొష్ట పైవంతెన వద్ద శుక్రవారం రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో మంటలు రావడంతో వాహనం అగ్నికి ఆహుతైంది. వారు అప్రమత్తమై వాహనం దిగిపోవడంతో ప్రమాదం తప్పింది. రణస్థలం గ్రామానికి చెందిన వారిగా తెలిసింది.

### నీటి సరఫరాకు అంతరాయం

పొందూరు గ్రామీణం: రెల్లిగెడ్డ వద్ద ఉన్న మంచినీటి పైపులైను మరమ్మతులకు గురైనట్లు పంచాయతీ ఈవో పొన్నాడ జగదీశ్వరరావు తెలిపారు. నాలుగు రోజులపాటు పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అన్నారు.

### శిరస్త్రాణం ధరించాలని ప్రచారం

శ్రీకాకుళం నేరవార్తా విభాగం: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని ట్రాఫిక్ పోలీసులు ప్రచారం చేపట్టారు. 'అమ్మ జన్మనిస్తే శిరస్త్రాణం పునర్జన్మనిస్తుంది' పేరిట ఎస్పీ మహేశ్వరరెడ్డి ముఖచిత్రంతో స్టిక్కర్లు ముద్రించి, ఆర్టీసీ బస్సులు, ఆటోలపై వాటిని అతికించినట్లు ట్రాఫిక్ సీఐ రామారావు తెలిపారు.

## ముప్పు వాలి చూస్తోంది..

శ్రీకాకుళం గ్రామీణ మండలం నైరా మార్గంలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. పొలంలోకి వాలిపోయి ఉండటంతో ఎప్పుడు పడిపోతుందోనని రైతులు, పశువుల కాపరులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఏఈ శ్రీనివాసరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా వినియోగంలో లేని స్తంభాన్ని తొలగిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

## పల్లె దారులకు మోక్షం

• రూ.10.87 కోట్లతో 25 కి.మీ. మేర రోడ్లు అభివృద్ధి

న్యూస్‌టుడే, గార

శ్రీకాకుళం నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల దశ మారనుంది. అధ్వానంగా ఉన్న రోడ్లకు ఎట్టకేలకు మోక్షం లభించింది. నియోజకవర్గంలో 25.781 కి.మీ. పొడవున 16 రహదారుల అభివృద్ధికి రూ.10.87 కోట్లు మంజూరయ్యాయి. పరిపాలనా ఆమోదం పొందిన ఈ పనులు టెండరు ప్రక్రియ అనంతరం నిర్మాణం పనులు చేపట్టనున్నారు. గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అధ్వానంగా శ్రీకూర్మం - దువ్వపేట రహదారి

• ఈ రోడ్లకు సంబంధించి ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే వారు తాము పడుతున్న ఇబ్బందులను తెలియజేసినా గత పాలకులు స్పందించలేదు. చినుకు పడితే గుంతల్లో నీరు చేరి గొయ్యేదో.. దారేదో తెలియని దుస్థితి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దశలు వారీగా రహదారులు అభివృద్ధికి చర్యలు చేపట్టి పల్లె మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించింది.

వివరాలు ఇలా..

| ఎక్కడి నుంచి ఎక్కడి వరకు | పొడవు కి.మీ. | అంచనా రూ. లక్షల్లో |
|---|---|---|
| గార..సీఎస్పీ - కొత్తూరు, సైరిగాం | 1.59 | 73 |
| శ్రీకూర్మం రోడ్డు - ఎస్.మత్స్యలేశం | 1.81 | 80 |
| సీఎస్పీ రహదారి - రాఘవాపురం | 1.73 | 65 |
| శ్రీకూర్మం - దువ్వపేట | 1.30 | 65 |
| సీఎస్పీ - నగరాలపేట వయా కంద్రపేట | 1.10 | 60 |
| దీపావళి ర.భ. - రాళ్లపేట | 2.24 | 1.00 |
| సీఎస్పీ - జి.సి. రహదారి వయా తాళ్లవలస | 1.20 | 35 |
| సీఎస్పీ - ఆరంగిపేట | 0.88 | 53 |
| శ్రీకాకుళం.. పాత్రునివలస ఎస్సీ కాలనీ - నారాయణపురం | 3.59 | 35 |
| సీఎస్పీ - లింగాలవలస వయా వాకలవలస | 1.94 | 80 |
| ఇప్పిలి - కనుగులవానిపేట | 1.54 | 50 |
| సీఎస్పీ - శ్యాంపాలెం | 1.16 | 64 |
| ఇప్పిలి ట్రాన్స్‌ఫార్మర్ - పరదేశిపాలెం | 1.07 | 59 |
| సీఎస్పీ రోడ్డు - బావాజీపేట (మండల పరిధి) | 0.86 | 48 |
| కళ్లేపల్లి - కనుగులవానిపేట | 2.14 | 1.10 |
| ర.భ. - రామకృష్ణాపురం (బట్టేరు) | 1.60 | 1.10 |

**పనులు చేయిస్తాం..** నియోజకవర్గంలో 16 రహదారులు మంజూరయ్యాయి. టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు చేయిస్తాం. – కె.సి.హెచ్. మహంతి, పి.ఆర్ ఇంజినీర్, శ్రీకాకుళం నియోజకవర్గం

## వెనకబడిన వర్గాల సాధికారతతోనే సామాజిక న్యాయం

మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి హరిబాబు

సింగుపురం(శ్రీకాకుళం గ్రామీణం), న్యూస్‌టుడే: వెనకబడిన వర్గాల సాధికారతతోనే సామాజిక న్యాయం సాధ్యమని డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.హరిబాబు తెలిపారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం గ్రామీణ మండలం సింగుపురంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అణగారిన వర్గాలకు న్యాయం చేయడానికి న్యాయసేవాధికార సంస్థ కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో అన్యాయం జరిగితే బాధితులు డీఎల్ఎస్ఏను సంప్రదించాలని సూచించారు. న్యాయవాది ఇందిరాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ సుదర్శనరావు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

వినతులు స్వీకరిస్తున్న తెదేపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు మొదలవలస రమేష్

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతోందని తెదేపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు మొదలవలస రమేష్ తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌లో పాల్గొని, వినతులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ బి.అప్పారావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ తమ్మినేని గీతాసాగర్, పీఏసీఎస్ డైరెక్టర్ శిమ్మ మాధవి పాల్గొన్నారు.

## పీఏసీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అమ్మన్నాయుడు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘా(పీఏసీఎస్)ల్లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సత్వరమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నాయుడు కోరారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వద్ద ఉద్యోగుల రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. పీఏసీఎస్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గిరిబుచ్చి రంగనాథ్ మాట్లాడుతూ ఉద్యోగులకు రెండు పీఆర్సీలు అపరిష్కృతంగా ఉన్నాయని, స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని స్పష్టం చేశారు. సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

లావేరులో శ్రీకనకదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం భక్తులు అభిషేకాలు, కుంకుమార్చనలతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని పట్టువస్త్రాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రుషికుమార్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, లావేరు

## పొందూరు ఖాదీ తయారీపై క్షేత్ర పరిశీలన

పొందూరు ఖాదీ తయారీ, దాని ప్రాముఖ్యతను నెల్లూరు కళాశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం పరిశీలించారు. అయిదు రోజుల మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా పొందూరు పట్టణంలో నాలుగు రోజులుగా పొందూరు వస్త్రాల తయారీపై క్షేత్ర పరిశీలనలో భాగంగా వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు, పొందూరు గ్రామీణం

## సమసమాజ స్థాపనకు కృషి చేయాలి

శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ దినోత్సవం నిర్వహించారు. స్టార్ వాకర్స్ ప్రతినిధి జోగినాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ అసమానతలు లేని సమసమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని కోరారు. న్యాయ సేవాధికార సంస్థ సభ్యుడు గేదెల ఇందిరాప్రసాద్‌ను సత్కరించారు. స్టార్ వాకర్స్ సభ్యులు ఉమామహేశ్వరరావు, జగ్గారావు, ప్రసాదరావు, గోపాలరావు ధనుంజయ, సంజీవరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

## పశువైద్య శిబిరానికి స్పందన

కృష్ణాపురం గ్రామంలో శుక్రవారం ఉచిత పశు గర్భకోశ వ్యాధుల నివారణ శిబిరం ఏర్పాటు చేశారు. మొత్తం 26 గర్భకోశ చికిత్సలు అందించినట్లు వైద్యుడు సత్యప్రకాశ్ తెలిపారు. అనంతరం దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు గణపతిరావు, కరుణ, రాధాకుమారి, సర్పంచి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

జామి వెంకటరమణ (JVR) ప్రొ॥ JVR గ్రూప్స్, పొందూరు

కలిశెట్టి ప్రసాద్‌నాయుడు, కాంట్రాక్టర్, నరసాపురం
గుంటుకు రాము, ప్రొ॥ రాము రడీమేడ్స్, పొందూరు
మాతా కోటేశ్వరరావు, వ్యాపారవేత్త, రాజాం
కింతలి రవికుమార్, KRK బిల్డర్స్ & డవలపర్స్, కళింగపట్నం
పొట్నూరు మాలిబాబు, వ్యాపారవేత్త, గారపేట
తామాడ రాజ్ చిరంజీవి వర్మ, ఫైనాన్స్, విశాఖపట్నం
ఎం.మాణిక్యం, ఫైనాన్స్, పొందూరు
పసుపురెడ్డి విశ్వనాథం, చార్టెడ్ అకౌంటెంట్, పొందూరు
టంకాల మురళీకృష్ణ, రియల్‌ఎస్టేట్, రాజాం
మాడుగుల చిరంజీవి, పొందూరు
గుడ్ల సాయిరాజ్, బిజినెస్, పొందూరు


(c) eenadu

ఈనాడు తమిళనాడు
శనివారం ఫిబ్రవరి 21, 2026 5

## స్టాలిన్‌తో ఓపీఎస్ భేటీ

**చెన్నై, న్యూస్‌టుడే:** డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్‌తో అన్నాడీఎంకే బహిష్కృత నేత ఒ.పన్నీర్‌సెల్వం ఆకస్మికంగా భేటీకావడం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. శాసనసభలో శుక్రవారం కార్యక్రమాలు ముగిసిన తర్వాత ప్రాంగణంలోని ముఖ్యమంత్రి గదికి ఓపీఎస్ వెళ్లి స్టాలిన్‌ను కలిశారు. వెంట ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఉన్నారు. ఈ భేటీ మర్యాదపూర్వకంగా జరిగినట్లు ఓపీఎస్ వివరణ ఇచ్చారు. శాసనసభ ఎన్నికల్లో పలు పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేస్తుండగా ఓపీఎస్ మాత్రం గుంభనంగా ఉన్నారు. ఆయన్ను అన్నాడీఎంకేలో చేర్చుకునే ప్రసక్తే లేదంటూ ఎడప్పాడి పళనిసామి తేల్చి చెప్పడంతో ఆ పార్టీలో చేరే అవకాశాలు మృగ్యమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో ఓపీఎస్ మద్దతుదారులు పలువురు డీఎంకే, టీవీకే పార్టీల్లో చేరుతుండటంతో ఆయన రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది. తన రాజకీయ మనుగడ దృష్ట్యా ఆయన ఏదో ఒక నిర్ణయం తీసుకోక తప్పదనే అభిప్రాయాలు వినిపించాయి. ఈ నేపథ్యంలో స్టాలిన్‌ను ఆయన కలవడంతో పలు ఊహాగానాలు తెరపైకి వచ్చాయి.

### ప్రజలు అనుకుంటేనే అయ్యప్పన్ చెప్పారు

**సైదాపేట:** రాష్ట్ర ప్రజలు మాట్లాడుకుంటేనే ఎమ్మెల్యే అయ్యప్పన్ తెలిపారని మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం చెప్పారు. ఎంజీఆర్, జయలలిత ఆశీస్సులతో డీఎంకే మళ్లీ అధికారంలోకి వస్తుందని పన్నీర్‌సెల్వం మద్దతు ఎమ్మెల్యే అయ్యప్పన్ అసెంబ్లీలో పేర్కొన్నారు. ఐందుకు సంబంధించి పన్నీర్‌సెల్వాన్ని విలేకర్లు ప్రశ్నించగా డీఎంకే పాలన బాగుందని జవాబిచ్చారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఐదేళ్ల డీఎంకే పాలన, ఆ ప్రభుత్వ పథకాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని చెప్పారు. డీఎంకే మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. తన తదుపరి రాజకీయ చర్యలపై వేచి చూడాలని తెలిపారు.

### డీఎంకే, కాంగ్రెస్ కూటమి కొనసాగుతుంది: ఎంపీ కనిమొళి

**ప్యారిస్, న్యూస్‌టుడే:** డీఎంకే, కాంగ్రెస్ కూటమి కొనసాగుతుందని ఎంపీ కనిమొళి తెలిపారు. తూత్తుకుడి విమానాశ్రయంలో ఆమె శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. భాజపా తన కూటమిని సరిగా చూసుకుంటే చాలన్నారు. ఇతర కూటములు గురించి ఎందుకు బాధపడుతున్నారో తెలియడంలేదన్నారు. రాష్ట్ర స్వయంప్రతిపత్తిపై ప్రతిపక్షనేత ఎడప్పాడి పళనిసామి చేసిన ఆరోపణలపై స్పందిస్తూ ఆయన రాష్ట్ర హక్కులను దిల్లీలో తాకట్టుపెట్టారని విమర్శించారు. రాష్ట్ర స్వయంప్రతిపత్తి, కేంద్రంలో సమాఖ్య విధానం అనేవి డీఎంకే ప్రాథమిక సూత్రమని ఇది ఆయనకు తెలిసే ఉండకపోవచ్చని తెలిపారు.

## తమిళనాడులో పథకాలు బాగున్నాయి

● స్టాలిన్‌కు కేరళ విద్యార్థి లేఖ

**చెన్నై, న్యూస్‌టుడే:** మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను ప్రశంసిస్తూ కేరళకు చెందిన ఓ విద్యార్థి లేఖ రాశారు. అందులో.. తన తండ్రి కంటి ఆపరేషన్ కోసం ఆయనతో పాటు తల్లి కూడా జబ్బుల మదురై వచ్చారన్నారు. తమిళనాడులో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని అమలు చేస్తున్నట్లు చాలా సంతోషంగా తనతో వారు చెప్పారని తెలిపారు. ఇది విని చాలా ఆశ్చర్యపోయానని, ఐందుకు ముఖ్యమంత్రికి హృదయపూర్వకంగా అభినందనలు చెబుతున్నట్లు పేర్కొన్నాడు. ప్రజలకు, విద్యార్థులకూ పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలుసుకున్నానంటూ అభినందనలు తెలిపాడు. ఈ లేఖకు సమాధానంగా ఆ విద్యార్థికి తన శుభాకాంక్షలు తెలుపుతూ.. 'ఉంగళిల్ ఒరువన్' పుస్తకం ఆంగ్లప్రతిని స్టాలిన్ పంపారు.

చెన్నై మహానగర పాలక సంస్థ(జీసీసీ) బడ్జెట్‌లో చక్కటి అంశం చోటుచేసుకుంది. ఇదివరకు చేసిన ఖర్చుల్లో ఎప్పుడూ లేనంతగా గత ఆర్థిక సంవత్సరంలో వాతావరణ మార్పుల్ని, విపత్తులను ఎదుర్కొనేందుకు అత్యధిక నిధులు వినియోగించారు. తాజాగా జీసీసీ మేయర్ ప్రియ, డిప్యూటీ మేయర్ మహేష్ విడుదల చేసిన 'క్లైమేట్ బడ్జెట్' నివేదికలో పలు ఆసక్తికర విషయాలు ఉన్నాయి.

ఈనాడు–చెన్నై

# చెన్నైలో చక్కటి మార్పు

● విపత్తుల్ని ఎదుర్కొనేందుకు అత్యధిక నిధుల వినియోగం

జీసీసీ మొత్తం వ్యయం 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.3,190.61కోట్లు ఉండగా.. కేవలం వరదలు లాంటి విపత్తు నిర్వహణకు, జల వనరుల నిర్వహణకు ఏకంగా రూ.1,341.20 కోట్లు ఖర్చుచేశారు. ఆ ఆర్థిక సంవత్సరంలో వివిధ రంగాలకు కేటాయింపుల్లో వాతావరణమార్పుల కోసం పెట్టిన ఖర్చే ఏకంగా 62.24శాతంగా ఉంది. ఆ తర్వాత వ్యర్థాల నిర్వహణకు 26.15శాతం, సుస్థిర రవాణా వ్యవస్థకు 9.96 శాతం నిధుల్ని ఖర్చుచేశారు.

నీటి నిల్వ పెరిగింది

జీసీసీలో 240 కి.మీ మేర వరద నీటి కాలువల నిర్మాణం చేపట్టింది. తద్వారా గంటలో 7.2సెం.మీ వర్షపాతం నమోదైనా భరించే సత్తా నగరానికి వచ్చిందని జీసీసీ నివేదికలో తెలిపారు. 15లక్షల క్యూ.మీ నీటిని నిల్వచేసుకునేంతగా 44 చెరువులు సిద్ధమయ్యాయని వివరించారు. కడపాక్కంలాంటి చెరువును స్పాంజ్‌పార్క్‌గా, వర్షపునీటి సంరక్షణ కేంద్రంగా మార్చామని ఉదాహరణగా పేర్కొన్నారు.

స్పాంజ్ పార్క్

ఏమేం చేశారంటే..

2025-26లో జీసీసీ పలు కీలక ప్రాజెక్టుల్ని అమలుచేసినట్లు నివేదిక స్పష్టత ఇస్తోంది. వరదనీటి కాలువల్ని ఉన్నతీకరించడం, కల్వర్టుల ఏర్పాటు, కొడుంగైయూర్, పెరుంగుడి డంపింగ్‌యార్డుల్లో బయోమైనింగ్ ప్రాజెక్టులు, వీధుల్ని నడకకు అనువుగా మార్చడం, వరదల్ని అడ్డుపడేసే దుకు స్పాంజ్‌పార్కుల నిర్మాణం, వర్షపునీటి సంరక్షణచర్యలు, చెరువులు, కుంటల వృద్ధి, పాఠశాలల్లో సౌరశక్తి ప్రాజెక్టుల్ని చేపట్టడం లాంటి కీలకపనులకు అధిక నిధుల్ని ఇచ్చినట్లు వివరించారు.

చెన్నైలో పునరుద్ధరించిన ఓ చెరువు

### తగ్గిన కర్బన ఉద్గారాలు

వాతావరణ మార్పుల్ని నియంత్రించేందుకు చేసిన ఖర్చుతో చక్కటి ఫలితాలు వచ్చాయని జీసీసీ వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరంలో 41లక్షల టన్నుల కర్బన ఉద్గారాల్ని తగ్గించినట్లుగా అంచనా వేసింది. ఇదొక విజయంగా పేర్కొంది.

### 2050కి ప్రభావం ఇలా..

● ఎంటీసీ బస్సుల్ని 2050కి పూర్తిస్థాయిలో పర్యావరణహితంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు నివేదికలో తెలిపారు.

● 2018తో పోల్చితే 2050కి నగరంలో కర్బన ఉద్గారాలు 4రెట్లు పెరుగుతాయని ఇదివరకు నివేదికలు హెచ్చరించాయి. తాజా చర్యలతో కొంత మార్పులు వచ్చినట్లు జీసీసీ నివేదికలో వెల్లడించారు. ఇలాగే కొనసాగించడం ద్వారా 2018 నాటి పరిస్థితులతో పోల్చితే.. 2030కి 2శాతం, 2040కి 36 శాతం, 2050కి 87 శాతం కర్బన ఉద్గారాల్ని తగ్గించే అవకాశాలున్నట్లు అంచనా వేస్తున్నారు.

● గ్రీన్‌హౌస్ గ్యాస్ పరంగా 2030కి 1శాతం పెరిగే అవకాశముండగా, 2040కి 40శాతం తగ్గుతుందని, 2050కి సాధారణస్థాయికి వస్తుందని చెబుతున్నారు.

● చెన్నై పరిధిలో సముద్రమట్టం 2030కి 0.11మీ పెరుగుతుందని, 2050కి 0.37మీ రావొచ్చని ఇదివరకు పరిశోధనలు హెచ్చరించాయి. 2050కి సాధారణ స్థితికి నగరాన్ని తీసుకొచ్చేలా ప్రణాళికలు జరుగుతున్నాయని జీసీసీ పేర్కొంది.

# డీఎంకే ప్రభుత్వానికి 10కి 1 మార్కు

■ నయినార్ నాగేంద్రన్

**చెన్నై, న్యూస్‌టుడే:** డీఎంకే ప్రభుత్వం ఎన్నికల హామీలను పూర్తిగా నెరవేర్చలేదని, అవినీతిలో తప్ప మిగతా అన్ని అంశాల్లోనూ విఫలమైందంటూ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ఆరోపించారు. శాసనసభ ప్రాంగణంలో శుక్రవారం మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీలపై డీఎంకే నిర్వాహకులు భిన్నమైన అభిప్రాయాలను వెల్లడిస్తున్నారని తెలిపారు. డీఎంకే ప్రభుత్వం అన్నింటా విఫలమైందని చెప్పేలా ఆల్ ఫెయిల్ అనే నివేదిక సిద్ధం చేశామన్నారు. డీఎంకే చెప్పిందేంటి, చేసిందేంటి తదితర అన్ని వివరాలు ఉన్నాయని, సుమారు 90శాతం హామీలను నెరవేర్చలేదన్నారు. ఉదయనిధి స్టాలిన్‌ను ముఖ్యమంత్రిని చేయాలనే ఉద్దేశంతో 'మగళిర్ ఉరిమై' నగదును అందించి ఐదేళ్ల ప్రభుత్వాన్ని నడిపించారని విమర్శించారు. శాసనసభను ప్రకటన బోర్డుగా మాత్రమే ఉపయోగించారని ఆరోపించారు. ఎన్నికల కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రభుత్వ నగదును, శాసనసభను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. దానికి సంబంధించిన వివరణ తమ నివేదికలో ఉందన్నారు. వెంట ఎమ్మెల్యేలు వానతి శీనివాసన్, గాంధీ ఉన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న నయినార్ నాగేంద్రన్

### విద్య, ఆరోగ్యం..

ధరలు, మహిళలకు భద్రత, ఉద్యోగావకాశాలు, శాంతిభద్రతలు, ఆర్థిక వ్యవస్థ, విద్య, ఆరోగ్యం, మత సామరస్యత, సామాజిక న్యాయం వంటి అంశాలలో విఫలమైనట్లు ఇంటూ మార్కు వేసి అవినీతి అంశానికి మాత్రం టిక్ కొట్టి 10కి ఒక మార్కు ఇచ్చింది. డీఎంకే మేనిఫెస్టోలో నెరవేర్చిన అంశాలు, నెరవేర్చనవి వెల్లడించారు.

### కూలనున్న అవినీతి కోట

**సైదాపేట:** డీఎంకే అవినీతి అంతానికి సమయం ఆసన్నమైందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. తాగునీటి సరఫరా టెండర్లలో 10 శాతం లంచం తీసుకుని రూ.1,020 కోట్ల అవినీతికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రి కేఎన్ నెహ్రూ పాల్పడ్డారన్నారు. ఆయనపై కేసు నమోదు చేయాలని మద్రాసు హైకోర్టు ఆదేశించిందని తెలిపారు. మంత్రి కేఎన్ నెహ్రూ ఉద్యోగాలను అమ్మి రూ.888 కోట్ల అవినీతికి పాల్పడిన ఫిర్యాదుపై త్వరలో కేసు నమోదు చేసి నిజాలు వెలికితీస్తారన్న నమ్మకం ఏర్పడిందని పేర్కొన్నారు. డీఎంకే ప్రభుత్వ అవినీతి కోట కూలే రోజుకు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని పేర్కొన్నారు. డీఎంకే నేతల అవినీతి జాబితా త్వరలో న్యాయస్థానం ద్వారా విడుదలవుతుందని, వారిని ప్రజలు తరిమికొడతారని తెలిపారు.

## పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కుట్ర

**చెన్నై, న్యూస్‌టుడే:** ఎన్నికల పనులకు ఆటంకం కలిగించడానికే మంత్రి కె.ఎన్.నెహ్రూపై ఎఫ్ఐఆర్ నమోదుకు అన్నాడీఎంకే చర్యలు చేపట్టిందని డీఎంకే వ్యవస్థాపక కార్యదర్శి ఆర్.ఎస్.భారతి ఆరోపించారు. మున్సిపల్ నిర్వహణ శాఖలోని నియామకాలు, టెండర్లలో అక్రమాలపై ఈడీ సమర్పించిన ఆధారాల మేరకు మంత్రి కె.ఎన్.నెహ్రూ తదితరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి మద్రాసు హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో మంత్రి కె.ఎన్.నెహ్రూ, డీఎంకే వ్యవస్థాపక కార్యదర్శి ఆర్.ఎస్.భారతి సంయుక్తంగా అన్నా అరివాలయంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. ఆర్.ఎస్.భారతి మాట్లాడుతూ కె.ఎన్.నెహ్రూపై సీబీఐ దర్యాప్తు జరుగుతుండగా కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ చెబుతోందన్నారు. సీబీఐ కేసును మద్రాసు హైకోర్టు రద్దు చేయగా సరైన ఆధారాలు లేకున్నా నెహ్రూపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలంటూ ఈడీ కోరిందని, నిష్పక్షపాతంగా నెహ్రూపై అనిశా దర్యాప్తునకు ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదుకు హైకోర్టు ఆదేశించడాన్ని చట్టపరంగానే ఎదుర్కొంటామని చెప్పారు. కేఎన్ నెహ్రూ మాట్లాడుతూ.. దర్యాప్తు సంస్థలను భాజపా దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో డీఎంకే ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు పన్నిన కుట్రని విమర్శించారు.

మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న మంత్రి నెహ్రూ, ఆర్.ఎస్.భారతి

## వంద రోజుల ఉపాధి హామీ పథకంపై పిటిషన్

### విచారణ వాయిదా వేసిన హైకోర్టు

**ప్యారిస్, న్యూస్‌టుడే:** మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకొచ్చిన వికసిత్ భారత్ జీ రామ్‌జీ చట్ట విభాగాలకు వ్యతిరేకంగా దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను మద్రాసు హైకోర్టు వాయిదా వేసింది. లాయరు శివజ్ఞానసంబంధన్ దాఖలు చేసిన పిటిషన్‌లో ....గ్రామీణ ప్రజల జీవనోపాధిని మెరుగుపరిచేలా 2005లో తీసుకొచ్చిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా మహిళలు, పేదలకు 100 రోజులు ఉపాధి లభిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం దాని స్థానంలో వికసిత్ భారత్ జీ రామ్‌జీ తీసుకొచ్చిందని, ఇది వరకే ఉన్న పథకంలో 90 శాతం నిధులను కేంద్రం, 10 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం అందించేదన్నారు. కొత్త చట్టం ప్రకారం ఈశాన్య రాష్ట్రాలు, హిమాచల్‌ప్రదేశ్ తప్ప ఇతర రాష్ట్రాలు 40 శాతం నిధులు కేటాయించాలని, కొత్త చట్టంలో గ్రామ పంచాయతీలు, గ్రామసభ సమావేశాలకు ఇచ్చిన అధికారాన్ని తొలగించారన్నారు. కొత్త చట్టంలోని 8 విభాగాలు రాజ్యాంగానికి విరుద్ధమని, వాటిని రద్దు చేయాలని కోరారు. ఈ పిటిషన్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనం గురువారం విచారించింది. అదనపు సమాచారం దాఖలుకు గడువు కావాలని పిటిషనరు కోరడంతో న్యాయమూర్తులు ఆమోదించి విచారణ వచ్చే వారానికి వాయిదా వేశారు.

### డీఎంకే ఆశావహులకు దరఖాస్తుల పంపిణీ ప్రారంభం

**చెన్నై, న్యూస్‌టుడే:** డీఎంకే తరఫున ఆశావహులకు దరఖాస్తుల పంపిణీని శుక్రవారం ప్రారంభించింది. అన్నా అరివాలయంలో పలువురు ఆశావహులు రూ.1000 చెల్లించి దరఖాస్తు పొందారు. 2వ తేదీ వరకు దరఖాస్తులు పొందొచ్చు. జనరల్ నియోజకవర్గానికి రూ.25వేలు, రిజర్వు నియోజకవర్గానికి రూ.15వేలు దరఖాస్తు రుసుముగా నిర్ణయించారు. కూటమి పార్టీలకు కేటాయించిన నియోజకవర్గాలకు దరఖాస్తులు పొందిన ఆశావహులకు రుసుమును తిరిగి చెల్లించనున్నారు.

దరఖాస్తులు అందుకుంటున్న ఆశావహులు

## మంత్రి కేఎన్ నెహ్రూపై కేసు నమోదు చేయాలి: హైకోర్టు

**ప్యారిస్, న్యూస్‌టుడే:** తమిళనాడు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఉద్యోగ నియామకాల్లో అక్రమాల వ్యవహారమై ఆ రాష్ట్ర మంత్రి కేఎన్ నెహ్రూ తదితరులపై కేసు నమోదు చేయాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. మంత్రి కేఎన్ నెహ్రూ బాధ్యత వహిస్తున్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, వాటర్ సప్లై విభాగంలో ఉద్యోగ నియామకాల్లో సుమారు 2,538 మంది వద్ద తలా రూ.25 లక్షల నుంచి రూ.35 లక్షల వరకు వసూలు చేశారని, ఈ అక్రమాలకు రూ.10 నోటుని గుర్తింపుగా ఉపయోగించారని, మంత్రి నెహ్రూ సోదరుడు రవిచంద్రన్ ఇల్లు తదితర చోట్ల జరిపిన సోదాల్లో ఆధారాలు లభించాయని, ఈ విషయమై కేసు నమోదు చేయాలని డీజీపీకి ఈడీ రెండుసార్లు ఉత్తరం రాసింది. డీజీపీ చర్యలు చేపట్టకపోవడంతో ఈడీ తరఫున మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇదే విషయమై అన్నాడీఎంకే ఎంపీ ఇన్బదురై, మదురైకి చెందిన ఆదినారాయణన్‌లు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లు ఇంతకు ముందు విచారణకు వచ్చినప్పుడు ఆదినారాయణన్‌పై పలు కేసులు ఉన్నాయని, ఆయన కోరికను ఆమోదించడం కుదరదని న్యాయమూర్తులు వెల్లడించారు. ఈ పిటిషన్లు దాఖలు చేసేందుకు ముందే ఈడీ ఉత్తరం ఆధారంగా సమగ్ర దర్యాప్తు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, కేసు నమోదు చేయాలని ఎవరూ కోరడం కుదరదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. అనంతరం న్యాయమూర్తులు తీర్పును తేదీ తెలపకుండా వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. డీజీపీకి ఈడీ ఆధారాలను పంపిందని, మంత్రి కేఎన్ నెహ్రూ తదితరులపై కేసు నమోదు చేయాలని అవినీతి నిరోధక శాఖకు ఉత్తర్వులు ఇచ్చారు.

### ఇడియాప్పం విక్రయదారులకు అనుమతి తప్పనిసరి

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** ఇంటింటికి వెళ్లి ఇడియాప్పం విక్రయించే వ్యాపారులు కచ్చితంగా లైసెన్స్ తీసుకోవాలని ఆహారభద్రతాశాఖ మరోసారి హెచ్చరించింది. రాష్ట్రంలో ఉదయం, సాయంత్రం వేళల్లో అనేకమంది ద్విచక్ర వాహనాల్లో నివాస ప్రాంతాలకు వెళ్లి ఇడియాప్పం, వడకరి అమ్ముతున్నారు. వాటి శుభ్రత ప్రశ్నార్థకంగా ఉన్న నేపథ్యంలో ఆహారభద్రతాశాఖ చర్యలు చేపట్టింది. అధికారులు మాట్లాడుతూ.. చాలామంది లైసెన్స్ లేకుండా విక్రయిస్తున్నారని, సోదాల్లో గుర్తిస్తే జరిమానా విధిస్తామన్నారు. ఈ-సేవా కేంద్రాలు లేదా వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకొని లైసెన్స్ పొందొచ్చన్నారు.

### డీఎంకే ద్రోహాలను యువత క్షమించదు: అన్బుమణి

**సైదాపేట, న్యూస్‌టుడే:** డీఎంకే ద్రోహాలను యువత, విద్యార్థులు క్షమించరని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి తెలిపారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. మద్రాసు హైకోర్టులో కార్యాలయ భాషగా తమిళాన్ని ప్రకటించాలని, తమిళం చదివినవారికే ఉద్యోగావకాశాలు కల్పించాలని, వైద్య, ఇంజినీరింగ్ చదువులకు తమిళ సబ్జెక్ట్ మార్కులను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్న డిమాండ్లను డీఎంకే నెరవేర్చలేదన్నారు. తల్లి తమిళానికి డీఎంకే చేసిన ద్రోహాల జాబితా చాలా పెద్దదని తెలిపారు. యువత, విద్యార్థులు ఎన్నికల్లో డీఎంకేను శిక్షించే తీరుతారని పేర్కొన్నారు. డీఎంకే అవినీతి సామ్రాజ్యం కూలుతుందని తెలిపారు. పీఎంకే తరఫున శాసనసభ ఎన్నికల మేనిఫెస్టో తయారీకి 7 మందితో కూడిన కమిటీని అన్బుమణి ఏర్పాటు చేశారు.

### రాజకీయాలు ఇష్టంలేదు

● ఎంపీ దురై వైగో

**ప్యారిస్, న్యూస్‌టుడే:** తనకు రాజకీయాలు ఇష్టం లేదని, పరిస్థితుల కారణంగా వచ్చినట్లు ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో కుమారుడు, ఎంపీ దురై వైగో అన్నారు. విరుదునగర్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ.. తనకు రాజకీయాలు, రాజకీయ నేతలు నచ్చరన్నారు. ఎంపీ పదవిని తాను వెతుక్కుంటూ వెళ్లలేదని, రాజకీయాల్లో సంతోషంగా లేనని చెప్పారు. ప్రజలకు సహాయం అందించాలని, ఆదాయం లేని సేవ చేయాలనే రాజకీయాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు.

## మౌంటెన్ బైక్ సైక్లింగ్ పోటీల్లో కోవై విద్యార్థి సత్తా

**ట్రిప్లికేన్, న్యూస్‌టుడే:** అరుణాచల్‌ప్రదేశ్‌లో ఫిబ్రవరి 12 నుంచి 15వ తేదీ వరకు జరిగిన 22వ జాతీయ మౌంటెయిన్ బైక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కోయంబత్తూరులోని కరుమత్తంపట్టికి చెందిన ఆంథోనిరాజ్ రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నాడు. కరుమత్తంపట్టి వద్ద వాగరాయంపాళైయం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 12వ తరగతి చదువుతున్న ఆంథోనిరాజ్‌కు చిన్నప్పటి నుంచి సైక్లింగ్ అంటే మక్కువ. తల్లిదండ్రులు కూలీలు కావడంతో కొత్త సైకిల్ కొనుక్కొనే వీల్లేక స్నేహితులు, బంధువుల నుంచి పాతవి తీసుకుని సాధన చేశాడు. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించాడు. జాతీయస్థాయిలో పాల్గొనడానికి కొత్త సైకిల్ అవసరమవగా ఉపాధ్యాయులు, స్నేహితులు సాయం చేశారు. పోటీకి ఒకరోజు ముందు శిక్షణ సమయంలో పడిపోవడంతో గాయాలయ్యాయి. చిన్నప్పటి నుంచి ఎదుర్కొన్న కష్టాలు, మిత్రుల సాయాన్ని గుర్తు చేసుకుని పోటీల్లో పాల్గొన్నానని రజత, కాంస్య పతకాలు గెలుచుకున్నానని ఆనందం వ్యక్తం చేశాడు. అంతర్జాతీయ పోటీలో పాల్గొననున్నట్లు ఈనాడు, ఈటీవీ భారత్‌కు తెలిపారు. సొంతూరు చేరుకున్న ఆంథోనిరాజ్‌కు గ్రామస్థులు, ఉపాధ్యాయులు మేళతాళాలతో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. వాగరాయపాళైయం పంచాయతీ కార్యాలయం నుంచి పాఠశాల వరకు దాదాపు కి.మీ మేర ఊరేగింపుగా తీసుకెళ్లారు. పోటీల్లో 29 రాష్ట్రాల నుంచి 512 మంది పాల్గొన్నారు. తమిళనాడు నుంచి 20 మంది హాజరవగా 9 బంగారు, 5 రజత, 3 కాంస్య పతకాలు గెలుచుకుని ఛాంపియన్‌షిప్ టైటిల్ సంపాదించింది.

కుటుంబ సభ్యులతో ఆంథోనిరాజ్

## పుదుచ్చేరికి ద్రావిడ మోడల్ పాలన అవసరం

● డీఎంకే ప్రచార కార్యదర్శి జగద్రక్షగన్

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** ద్రావిడ మోడల్ పాలన పుదుచ్చేరికి అవసరమని డీఎంకే ప్రచార కార్యదర్శి జగద్రక్షగన్ తెలిపారు. పుదుచ్చేరి కాలాపట్టులో శుక్రవారం జరిగిన కార్యనిర్వాహకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. పుదుచ్చేరిలో గత ఐదేళ్లలో డబుల్ ఇంజిన్ పాలన అంటూ వచ్చారని, కేంద్రంలో, రాష్ట్రంలోని ఇంజిన్లు రిపేరయ్యాయని చెప్పారు. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఒక్కో కుటుంబానికి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ రూ.5వేలు అందించారని చెప్పారు. పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కోరామని, ఈ డబుల్ ఇంజిన్ ప్రభుత్వంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం చెన్నై అన్నానగర్‌లోని వల్లియమ్మాళ్ మహిళా కళాశాలలో తమిళ్ అక్షరాల ఆకారంలో నిల్చున్న విద్యార్థినులు

# మళ్లీ అధికారంలోకి వస్తాం

● సంక్షేమ పథకాలు కొనసాగిస్తాం: సీఎం స్టాలిన్

**చెన్నై, న్యూస్‌టుడే:** మళ్లీ అధికారాన్ని ఏర్పాటు చేస్తామని, ప్రజలకు సంక్షేమ పథకాలను కొనసాగిస్తామనే నమ్మకం తనకూ ఉందని ముఖ్యమంత్రి స్టాలిన్ శాసనసభలో ఉద్ఘాటించారు. రాష్ట్ర 16వ శాసనసభ 8వ సమావేశం ముగింపు సందర్భంగా శుక్రవారం ముఖ్యమంత్రి స్టాలిన్ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రసంగించారు. తర్వాతి రెండు నెలల్లో మళ్లీ అధికారంలోకి వచ్చి మరింత అదనపు వేగంతో కొనసాగుతామనే నమ్మకం రాష్ట్ర ప్రజలతో పాటు తనకూ ఉందన్నారు. ఐదేళ్లలో పొందిన అనుభవంతో మరింత బలాన్ని పుంజుకుని రాష్ట్రాన్ని మరింత ఉన్నతస్థితికి తీసుకెళ్లగలననే నమ్మకాన్ని పొందానన్నారు.

తమ పార్టీ ఎమ్మెల్యేలను చూసేందుకు వచ్చిన కార్యకర్తలు

శాసనసభ కార్యక్రమాలు ముగిసిన తర్వాత కారులో వెళ్తున్న ముఖ్యమంత్రి

### గవర్నర్‌తో వ్యక్తిగత విభేదాల్లేవు..

గవర్నర్‌తో తనకు ఎలాంటి వ్యక్తిగత విభేదాల్లేవన్నారు. తమిళుల ఆత్మగౌరవాన్ని రవ్వంత రెచ్చగొట్టినా అది ఎవరైనా సరే వ్యతిరేక గళం వినిపించే తొలివ్యక్తిగా ఉంటానని తెలిపారు. తమిళుల సంస్కృతిని మనసులో ఉంచుకుని గవర్నర్‌కు కృతజ్ఞతలు చెబుతున్నానని పేర్కొన్నారు.

### 2.0 ప్రభుత్వం

ఈ ఐదేళ్లు తనకు, తన మనస్సాక్షికి మాత్రమే కట్టుబడి శ్రమించానని, ఇంకా శ్రమించడానికి నిరీక్షిస్తున్నానని తెలిపారు. రేపు తాము ఏర్పాటు చేయనున్న ద్రావిడ మోడల్ 2.0 ప్రభుత్వం తమ విజయాలను తామే అధిగమించేలా ఉంటుందని తెలిపారు.

### స్టాలిన్‌ను పొగిడిన పన్నీర్ మద్దతుదారుడు

సభలో ఉసిలంపట్టి ఎమ్మెల్యే, ఒ.పన్నీర్‌సెల్వం మద్దతుదారుడు అయ్యప్పన్ మాట్లాడుతూ స్టాలిన్ సర్కారును ప్రశంసలతో ముంచెత్తారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకం దూరదృష్టితో అమలు చేసినదన్నారు. ఈ పథకం ఉన్నన్ని రోజులు రాష్ట్రం ముఖ్యమంత్రిని అభినందిస్తూనే ఉంటుందని, రాబోయే శాసనసభ ఎన్నికల్లో స్టాలిన్ మళ్లీ గెలిచి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.

### అభివృద్ధి చెందిన దేశాలతోనే పోటీ

ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై చర్చకు మంత్రి తంగం తెన్నరసు సమాధానంగా మాట్లాడుతూ... మగళిర్ ఉరిమై పథకం కింద అందించే రూ.వెయ్యి నగదును నిలిపివేయాలని ప్రయత్నిస్తే రూ.5వేలుగా అందించామని తెలిపారు. ఈ పథకాన్ని ఎవరైనా నిలిపివేయాలని ప్రయత్నిస్తే రాష్ట్రమే ఆక్రోశిస్తుందని, ఆ ఆక్రోశం ఉండేంత వరకు స్టాలిన్ మాత్రమే ముఖ్యమంత్రి అని పేర్కొన్నారు. తమిళనాడు ఇతర రాష్ట్రాలతో కాకుండా అభివృద్ధి చెందిన దేశాలతోనే పోటీ పడుతోందని తెలిపారు. మెట్రో రైలు, జల్‌జీవన్ ప్రాజెక్టుల నిధుల మంజూరును కేంద్రం నిలిపివేసిందన్నారు. ఆయన ప్రసంగానికి నిరసనగా అన్నాడీఎంకే, భాజపా, అన్బుమణి రామదాసు వర్గానికి చెందిన పీఎంకే ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేశారు.

## హైటెక్ ప్రయోగశాలలు ప్రారంభం

ప్రయోగశాలను వీక్షిస్తున్న మంత్రి అన్బిల్ మహేష్

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** చెన్నై అడయారు కుమార రాజా ముత్తయ్య మహోన్నత పాఠశాలలో హైటెక్ ప్రయోగశాలను పాఠశాల విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేష్ శుక్రవారం ప్రారంభించి తిలకించారు. 654 ప్రభుత్వ సాయం పొందే మహోన్నత పాఠశాలలో చదువుతున్న 9లక్షల మందికి పైగా విద్యార్థులు లబ్ధిపొందేలా రూ.41.85కోట్లతో ఈ ప్రయోగశాలలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

(c) eenadu

**రంజాన్ వేళలు** ఇఫ్తార్ : శనివారం(సా) 6.20 సహర్ : ఆదివారం(ఉ) 5.05

## పేగు బంధం.. వీడదు ఏ క్షణం

గోకులవాషిణి, తల్లి సరస్వతిని సత్కరిస్తున్న తంగముత్తు

**రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే:** తిరువళ్లూర్ జిల్లా రెడ్‌హిల్స్ సమీపం పుళల్ క్యాంప్ ప్రాంతానికి చెందిన గోవిందరాజన్-సరస్వతి దంపతులు టీ దుకాణం నిర్వహిస్తున్నారు. చాలీచాలని ఆదాయంతో తమ ఏకైక కుమార్తె గోకులవాషిణిని స్థానిక డాక్టర్ శివంతి ఆదిత్తనార్ మెట్రిక్ మహోన్నత పాఠశాలలో చదివిస్తున్నారు. ఎల్‌కేజీ నుంచి అదే పాఠశాలలో చదువుతున్న గోకులవాషిణి కొన్ని రోజుల్లో ప్లస్‌టూ పరీక్షలు రాయనుంది. 2023లో విపరీతమైన తలనొప్పి రావడంతో తల్లిండ్రులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు ఆమె న్యూరో మొలటోసిస్ అనే వ్యాధికి గురైనట్లు తేల్చారు. వైద్య ఖర్చుల కోసం గోవిందరాజన్ తమ ఇంటిని రూ.15 లక్షలకు విక్రయించేశారు. చదువులో రాణిస్తున్న కుమార్తె కోసం తల్లి సరస్వతి ప్రతిరోజు సుమారు 3 కి.మీ దూరంలోని పాఠశాలకు కుమార్తెతో కలిసి నడిచి వెళ్తోంది. సాయంత్రం వరకు అక్కడే ఉండి కుమార్తె బాగోగులు చూసుకుంటోంది. తల్లి ప్రేమకు నిదర్శనంగా ఉన్న సరస్వతిని చెన్నై నాడార్ల సంఘ అధ్యక్షుడు తంగముత్తు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. సహాయకుని సాయంతో గోకులవాషిణి ప్లస్‌టూ పరీక్షలు రాయనుంది.

## పురాతన శిలాశాసనం గుర్తింపు

శాసనాన్ని అధ్యయనం చేస్తున్న దృశ్యం

**ప్యారిస్, న్యూస్‌టుడే:** విరుదునగర్ సమీపం మల్లాంకిణరులో మంత్రి తంగం తెన్నరసు ఇంటి సమీపంలో చెన్నకేశవ పెరుమాళ్ ఆలయం ఉంది. ఈ నెల 13వ తేదీ ఆలయంలో కుంభాభిషేకం జరిగింది. ముందుగా మరమ్మతు పనులు జరుగుతుండగా మంత్రి తంగం తెన్నరసు ఆలయంలోని అర్థ మండపాన్ని పరిశీలించారు. అప్పుడు అక్కడున్న రాతి స్తంభాలపై తమిళ అక్షరాలతో శాసనాలు ఉండటాన్ని గుర్తించారు. సమాచారం మేరకు పాండ్యనాడు చరిత్ర పరిశోధన కేంద్రం సభ్యులు అక్కడకు చేరుకుని శాసనాన్ని పరిశీలించారు. క్రీ.పూ 13వ శతాబ్దంలో పాండ్యుల కాలంలో కళంకురిచ్చి అనే ఊరిలో ఓ శివాలయం ఉన్నట్లు, దానిని కూల్చివేయడంతో అక్కడున్న రాళ్లను తీసుకొచ్చి మల్లాంకిణరు పెరుమాళ్ ఆలయం నిర్మించినట్లు అందులో ఉంది. దీని ద్వారా మల్లాంకిణరు చెన్నకేశవ ఆలయాన్ని 300ఏళ్ల క్రితం నిర్మించినట్లు తెలుస్తోంది.

## తొండాముత్తూరులో 'ఈశా' గ్యాస్ దహనవాటిక

**ట్రిప్లికేన్, న్యూస్‌టుడే:** కోయంబత్తూరు జిల్లా ఇక్కరై పోలువంపట్టి పంచాయతీ, ఈశా ఫౌండేషన్ సంయుక్తంగా తొండాముత్తూరులో ఆధునిక గ్యాస్ శ్మశానవాటిక నిర్మించాయి. ఇక్కడ 'ఉచిత దహన సంస్కార సేవ' ప్రారంభమైంది. ప్రస్తుతం చెన్నై బెసెంట్‌నగర్, కోయంబత్తూరు, నైవేలి, వేలూరు, తంజావూర్ తదితర ప్రాంతాల్లో 30 శ్మశానవాటికలను ఈశా నిర్వహిస్తోంది.

# స్క్రైబ్‌లుగా కళాశాల విద్యార్థులు

**నియమించాలన్న ఆదేశాలు ఉపసంహరణ**

- న్యూస్‌టుడే, వడపళని

ఈ ఏడాది రాష్ట్రంలో పది, ప్లస్‌టూ పబ్లిక్ పరీక్షలు రాయనున్న దివ్యాంగ విద్యార్థులకు బీఈడీ విద్యార్థులు, ప్రాథమిక విద్యలో డిప్లొమా చదువుతున్న వారు, ఇంజినీరింగ్ రెండో ఏడాది, ఆర్ట్స్, సైన్స్ చదువుతున్న విద్యార్థులను స్క్రైబ్ (లేఖకులు)గా నియమించాలని డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్(డీజీఈ).. ప్రధాన విద్యాధికారులు(సీఈవో)లను ఆదేశించింది. వారితో పాటు 'ఇల్లం తేడి కల్వి' వాలంటీర్లను కూడా బోర్డు పరీక్షలకు స్క్రైబ్‌లుగా నియమించాలని చేసిన ఆదేశాలను తాజాగా పాఠశాల విద్యాశాఖ ఉపసంహరించుకుంది.

అంధ విద్యార్థిని పరీక్ష రాస్తున్న స్క్రైబ్ (పాతచిత్రం)

### వ్యతిరేకత రావడంతో వెనక్కు

ప్రభుత్వం చేసిన ప్రకటన అమలు చేయడానికి తక్కువ సమయం అందుబాటులో ఉండటంపై దివ్యాంగ సంఘాల నుంచి వ్యతిరేకత ఎదురైంది. కావున ప్రస్తుతానికి నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే తామనుకున్న విధానం రానున్న పరీక్షలకు కాదని, తర్వాత అమలు చేస్తామని వివరించారు. బీఈడీ, ఆర్ట్స్, సైన్స్, ఇంజినీరింగ్ విద్యార్థులను స్క్రైబ్‌లుగా నియమించుకోవచ్చని పేర్కొంది. వీరితో పాటు ఇల్లం తేడి కల్వి వాలంటీర్లను కూడా ప్రకటించింది. వీరికి రివిజన్ పరీక్షల ద్వారా శిక్షణ అందించడంతో ప్రక్రియ ప్రారంభమవుతుందని పాఠశాల విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేశ్ పొయ్యామొళి పేర్కొన్నారు. ప్రభుత్వ పరీక్షల విభాగ డైరెక్టరేట్ విడుదల చేసిన సర్క్యులర్ మేరకు శిక్షణ కోసం కళాశాలల నుంచి వాలంటీర్ల సేకరణ పనులు జనవరి చివర్లో ప్రారంభమైంది. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి శిక్షణ ఇవ్వాలి. స్క్రైబ్‌లకు శిక్షణ ఇవ్వడానికి తగినంత సమయం లేకపోవడంతో వివిధ దివ్యాంగ సంఘాలు వివరాలు అందజేశాయి.

### ఎప్పటిలాగా ఉపాధ్యాయులే..

అంధులు కళాశాల విద్యార్థులు, గ్రాడ్యుయేట్ల సంఘాలు ప్రభుత్వ ప్రకటనను స్వాగతించారు. వైకల్యం ఉన్న విద్యార్థులకు ప్రత్యేక స్క్రైబ్‌లను నియమించడం మంచి విషయమని అయినా వారికి శిక్షణ ఇవ్వడానికి సమయం చాలా తక్కువగా ఉందన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో జూన్ నుంచి జరిగే త్రైమాసిక పరీక్షల కోసం శిక్షణ అందించాలని సూచించారు. వ్యతిరేకత ఎదురవడంతో గతంలో మాదిరిగానే ఈసారి కూడా ఉపాధ్యాయులు స్క్రైబ్‌లుగా ఉండనున్నారు. డిస్లెక్సియా, కంటి చూపు సమస్యలు, చేతికి గాయాలు, ఇతరత్రా వైకల్యాలున్న వారికి ఉపాధ్యాయులు సాయపడతారు.

## 10 అడుగుల కొండచిలువ పట్టివేత

కొండచిలువతో అటవీశాఖ సిబ్బంది

**పళ్లిపట్టు, న్యూస్‌టుడే:** తిరువళ్లూర్ జిల్లా ఆర్కేపేట యూనియన్ నడుపందికుప్పం గ్రామానికి చెందిన చొక్కలింగం రైతు. ఈయన ఇల్లు రోడ్డు పక్కన ఉంది. చొక్కలింగం శుక్రవారం ఇంటి నుంచి బయటకు రాగా అక్కడ 10 అడుగుల పొడవున్న కొండచిలువ కనిపించింది. వెంటనే ఆయన శోళింగర్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వెంటనే అక్కడకు చేరుకుని కొండచిలువను పట్టుకుని బాణావరం అటవీ ప్రాంతంలో వదిలారు.

## మాజీ మంత్రి ఎంఆర్ విజయభాస్కర్ బెయిల్ పిటిషన్ కొట్టివేత

**విల్లివాక్కం, న్యూస్‌టుడే:** ఇసుక పోసిన వ్యవహారంలో మాజీ మంత్రి ఎంఆర్ విజయభాస్కర్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను గురువారం కోర్టు కొట్టివేసింది. కరూర్ జిల్లా ఆండాంకోయిల్‌పుదూర్‌లో విజయభాస్కర్ భార్యకు చెందిన స్థలంలో చట్టవిరుద్ధంగా యూనిట్ ఇసుక పోసినట్టు వీఏఓ షణ్ముగం ఈ నెల 12వ తేదీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కరూర్ నగర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో విజయభాస్కర్ ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గురువారం కరూర్ జిల్లా ప్రిన్సిపల్ కోర్టులో విచారణకు వచ్చింది. న్యాయమూర్తి ఇళవళగన్ పిటిషన్‌ను కొట్టివేశారు.

## పళని ఆలయాన్ని దర్శించిన నటుడు నిఖిల్

ఆలయ ప్రాంగణంలో భార్య, కుమారుడితో నిఖిల్

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** తెలుగు సినీనటుడు నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా నటించిన 'స్వయంభు' చిత్రం వచ్చే నెలలో విడుదల కానుంది. ఇదిలా ఉండగా సినిమా విజయవంతం కావాలని కోరుకుంటూ తన కుమారుడు, సతీమణి, కుటుంబసభ్యులతో కలిసి గురువారం పళని మురుగన్‌ను దర్శించుకున్నారు. ముందుగా పళని అడివారం చేరుకున్న ఆయన రోప్ కార్ ద్వారా కొండపై ఆలయానికి చేరుకున్నారు.

## మామిడిపండు గుర్తుపై రామదాస్ పిటిషన్ కొట్టివేత

**ప్యారిస్, న్యూస్‌టుడే:** మామిడిపండు గుర్తును స్తంభింపజేయాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ దాఖలు చేసిన పిటిషన్‌న మద్రాసు హైకోర్టు కొట్టివేసింది. పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి అంటూ ఎన్నికల కమిషన్ జారీచేసిన ఉత్తర్వులను రద్దు చేసి, అధ్యక్షుడిగా రామదాస్‌ను ఎన్నికల కమిషన్ ఆమోదించాలని, అప్పటి వరకు తమిళనాడు, పుదుచ్చేరిలో ఎన్నికల ప్రకటన వాయిదా వేయాలని రామదాస్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అంతర్గత సమస్యలకు సంబంధించిన సివిల్ కేసులో పరిష్కారం లభించే వరకు పీఎంకే ఎన్నికల గుర్తు మామిడిపండుని మరెవరూ ఉపయోగించకుండా స్తంభింపజేయాలని మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనంలో శుక్రవారం విచాణరకు వచ్చాయి. ఈ వ్యవహారంలో తండ్రి, కుమారుల మధ్య సమస్య ఉందని, తండ్రి మాటలను తనయుడు ఎందుకు వినలేదని న్యాయమూర్తులు ప్రశ్నించారు. పీఎంకే గుర్తింపు లేని రిజిస్టర్డ్ రాజకీయ పార్టీ అని, ఇందులో హైకోర్టు జోక్యం చేసుకోవడం కుదరదని, రామదాస్‌కు మామిడిపండు గుర్తును రిజర్వు చేసి, మరొకరికి ఇవ్వకుండా స్తంభింపజేయడం కుదరదని ఎన్నికల కమిషన్ తరఫున వెల్లడించారు. సివిల్ కోర్టులో కేసు వేసినా మళ్లీ హైకోర్టుకు ఎందుకు వచ్చారని న్యాయమూర్తులు ప్రశ్నించారు. కోర్టు సమయాన్ని వృథా చేసినందుకు జరిమానా విధించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇరు తరఫు వాదనలు విన్న న్యాయమూర్తులు ఈ రెండు పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు, ఇవి విచారణకు సరికావని వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీ అంతర్గత వ్యవహారంపై సివిల్ కోర్టుకు వెళ్లాలని, అక్కడి ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించాలన్నారు.

## డీఎంకే కూటమిలో డీఎండీకే చేరడం ఈపీఎస్‌కు పిడుగుపాటు: తిరుమా

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** డీఎంకే కూటమిలో డీఎండీకే చేరడం ఈపీఎస్‌కు నెత్తిన పిడుగుపడినట్లుగా ఉందని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ అన్నారు. విలుపురం జిల్లా సెంజీలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో తిరుమావళవన్ మాట్లాడారు. తాను అన్నాడీఎంకే, విజయ్ కూటమిలో చేరడం సాధ్యమేనని తెలిపారు. రాష్ట్రంలో భాజపాను కాలుమోపకూడదనే లక్ష్యంతో డీఎంకేతో కలిసి కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. పీఎంకేను డీఎంకేలో చేర్చాలని తాను ఎన్నడూ చెప్పలేదన్నారు. తమ పార్టీ క్షేమం కోసమే పీఎంకే ఉండే కూటమిలో చేరబోమని ఇంతకముందే వెల్లడించానన్నారు. విజయ్‌తో ఇప్పటివరకు ఒక్క పార్టీ కూడా కూటమి చేరలేదన్నారు. అన్నాడీఎంకేతో జట్టు కుదుర్చుకునేందుకు కూడా పలు పార్టీలు నిరాకరిస్తున్నారని చెప్పారు.

ముఖ్యమంత్రి స్టాలిన్ రాసిన 'తతుంబుం తమిళ్ పెరుమిదం' పుస్తకాన్ని సచివాలయంలో శుక్రవారం మంత్రి తంగం తెన్నరసు ఆవిష్కరించగా తొలి ప్రతిని సీఎం అందుకున్నారు. చిత్రంలో సభాపతి అప్పావు, మంత్రి సామినాథన్, ఉప సభాపతి పిచ్చాండి, ప్రభుత్వ చీఫ్ విప్ రామచంద్రన్, తమిళ అభివృద్ధి, సమాచారశాఖ కార్యదర్శి రాజారామన్, శాసనసభ కార్యదర్శి శ్రీనివాసన్ ఉన్నారు. -న్యూస్‌టుడే, చెన్నై

చెన్నై మహానగర పాలకసంస్థ కౌన్సిల్ సమావేశంలో శుక్రవారం మేయర్ ప్రియ అధ్యక్షతన 2026-27వ ఏడాది బడ్జెట్‌పై చర్చ నిర్వహిస్తున్న దృశ్యం. -న్యూస్‌టుడే, చెన్నై

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా భాజపా ఆందోళన

**సైదాపేట, న్యూస్‌టుడే:** డీఎంకే ప్రభుత్వానికి వ్యతిరేకంగా భాజపా యువజన విభాగం తరఫున రాష్ట్ర వ్యాప్తంగా శనివారం ఆందోళన జరగనుంది. దీని గురించి భాజపా తమిళనాడు విభాగం విడుదల చేసిన ప్రకటనలో... డీఎంకే పాలనలో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల చెలామణి పెరిగిపోయిందని, యువతను నాశనం చేస్తున్న డ్రగ్స్‌ను అరికట్టడంలో డీఎంకే విఫలమైందని, డ్రగ్స్ మాఫియాను అడ్డుకోవడంలో విఫలమై యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డీఎంకే ప్రభుత్వానికి వ్యతిరేకంగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా భాజపా యువజన విభాగం తరఫున ఆందోళన జరగనున్నట్లు పేర్కొంది. తిరునెల్వేలిలో జరిగే ఆందోళనలో రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ పాల్గొననున్నారు.

## జీవన్మృతుడి అవయవాల దానం

**విల్లివాక్కం, న్యూస్‌టుడే:** కృష్ణగిరి జిల్లా కావేరిపట్టణం సమీపం జగదాప్ రాళికుట్టైకి చెందిన శక్తివేల్(16) పెయింటర్. ఈయన ఈ నెల 16వ తేదీ కావేరిపట్టణం-పాలక్కోడు రోడ్డులో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యారు. తలకు తీవ్రంగా గాయమైన ఆయన్ను కుటుంబీకులు ధర్మపురి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ 18వ తేదీ జీవన్మృతుడయ్యారు. ఆయన అవయవాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. ఆ మేరకు గురువారం శస్త్రచికిత్స ద్వారా తొలగించిన మూత్రపిండాలను కోవై, సేలం ప్రభుత్వ ఆస్పత్రులకు, కాలేయం, ఊపిరితిత్తులను చెన్నై ప్రభుత్వ ఆస్పత్రికి, రెండు నేత్రాలను ధర్మపురి ప్రభుత్వ ఆస్పత్రికి అందజేశారు. శక్తివేల్ మృతదేహానికి ధర్మపురి వైద్య కళాశాల ప్రిన్సిపల్ మనోహరన్, వైద్యులు, నర్సులు అంజలి ఘటించారు.

## నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

**వడపళని, న్యూస్‌టుడే:** విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కుండ్రత్తూర్, మాతూర్, తిరుమళిసై, అయ్యప్పన్‌తాంగల్ ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# సబర్బన్ రైళ్ల సేవలకు అంతరాయం

**• చెన్నైలోని స్టేషన్లలో తీవ్ర రద్దీ • ప్రయాణికుల అవస్థ**

ఎగ్మోర్ స్టేషన్‌లో రైళ్లు నిలిచిపోవడంతో దిగి వెళ్తున్న ప్రయాణికులు

**విల్లివాక్కం, న్యూస్‌టుడే:** చెన్నై బీచ్-తాంబరం-చెంగల్పట్టు మార్గంలో రోజుకు 200 సబర్బన్ రైళ్లు తిరుగుతున్నాయి. సుమారు 2.80 లక్షల మంది రాకపోకలు సాగిస్తున్నారు. చెన్నై శివారు ప్రాంతాల నుంచి ఉద్యోగాలకు, కళాశాలలు, పాఠశాలలకు వెళ్లేవారికి ఈ రైళ్లు సౌకర్యంగా ఉన్నాయి. ఈ క్రమంలో పునరుద్ధరణ పనుల కారణంగా ఎగ్మోర్ రైల్వే స్టేషన్ నుంచి బీచ్-తాంబరం-చెంగల్పట్టు మార్గాలలో 44 సబర్బన్ రైళ్లను రద్దు చేశారు. ఆ ప్రకారం శుక్రవారం నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు 45 రోజులపాటు ప్రత్యామ్నాయ మార్గంలో నడుపనున్నట్టు దక్షిణ రైల్వే తెలిపింది. ఎగ్మోర్ స్టేషన్‌లో మామూలుగా 10, 11 ప్లాట్‌ఫారాలపై సబర్బన్ రైళ్లు ఆగుతాయి. అయితే ప్రస్తుతం 5, 6 ప్లాట్‌ఫారాలపై ఆగుతాయని ప్రకటించారు. అదే సమయంలో రైళ్ల సంఖ్య తగ్గించినందున స్టేషన్లు కిక్కిరిస్తున్నాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిస్థితిని చక్కదిద్దడానికి బస్సులను నడుపనున్నట్టు ప్రకటించినా రైల్వే స్టేషన్‌లలో రద్దీ మాత్రం తగ్గడం లేదు. ఈ సమస్యల మధ్య బీచ్-తాంబరం మార్గంలో రైళ్లు ఎక్కడికక్కడ నిలబడి పోతున్నాయి. తాంబరం స్టేషన్‌లో సిగ్నల్ మొరాయించడంతో ఒకే ట్రాక్‌పై రెండు రైళ్లను నిలిపారు. నుంగంబాక్కం-చేట్‌పేట-ఎగ్మోరు మార్గంలో రైళ్లు ఎక్కువసేపు నిలబడుతున్నట్టు సమాచారం. దీంతో ప్రయాణికులు రైళ్లు దిగి పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్నారు.

## ప్రధాని ప్రచారానికి వస్తే అద్భుతాలు జరుగుతాయి

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** ప్రధాని మోదీ ప్రచారానికి వచ్చిన రోజు రాష్ట్రంలో అద్భుతాలు జరుగుతాయని మాజీ మంత్రి దిండుగల్ శ్రీనివాసన్ విమర్శించారు. ఆయన శుక్రవారం తిరుచ్చి విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ... తాను వైగో గురించి మాట్లాడదలచుకోలేదని తెలిపారు. ఎన్నికల తర్వాతే విజయ్ శక్తి ఎంటో తెలుస్తుందన్నారు. ఎన్నికల హడావుడిలో అంతా ఉన్నప్పుడు ఆయన ప్రజలను కలవకుండా టీవీలో ప్రచారం చేస్తారేమో అని ఎద్దేవా చేశారు. మహిళలకు ఇచ్చిన రూ.5వేలు మన డబ్బేనని, తిరిగి మనకే ఇచ్చారన్నారు. నిత్యావసర వస్తువులు ధరల పెంపు, విద్యుత్ ఛార్జీల పెంపు తదితర అన్నింటిలోనూ ప్రజలు డీఎంకే ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. డీఎంకే-కాంగ్రెస్ కూటమిలో రాహుల్ గాంధీదే తుది నిర్ణయం అన్నారు. ప్రధాని మోదీ ప్రచారానికి వచ్చిన రోజే రాష్ట్రంలో పలు అద్భుతాలు జరుగుతాయని తెలిపారు.

## తిరుత్తణి ఆలయంలో పెళ్లిళ్ల సందడి

అలంకరణలో శ్రీ వల్లి దేవసేన సమేత స్వామివారు. ఆలయ ప్రాంగణంలో కొత్త జంటలు

**తిరుత్తణి, న్యూస్‌టుడే:** తిరువళ్లూర్ జిల్లా తిరుత్తణిలోని మురుగన్ ఆలయంలో శుక్రవారం ఒకేరోజు 37 వివాహాలు జరిగాయి. శుభ ముహూర్తం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అదేవిధంగా పెళ్లిళ్లకు వచ్చినవారితో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. ఈ సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, పూజలు, ఆరాధనలు నిర్వహించారు. గంటల తరబడి భక్తులు వరుసలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు.

# ఘనంగా మాతృభాషా దినోత్సవం

ఎస్‌కేపీసీలో అతిథి బొల్లంపల్లి వేణుగోపాల్‌కు జ్ఞాపిక అందజేస్తున్న నిర్వాహకులు ● ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసు అధికారులు

**అన్నానగర్, న్యూస్‌టుడే:** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. 'వేర్ లాంగ్వేజ్ మీట్స్ ఆపర్చునిటీ ఇన్ ది ఏఐ ఎరా' అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిజిటల్ మీడియా నిపుణుడు బొల్లంపల్లి వేణుగోపాల్ హాజరయ్యారు. మాతృభాష ప్రాముఖ్యత, కృత్రిమ మేధ, భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలపై ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చిన్ని బాలాజీ, ప్రిన్సిపల్ ఎన్.వనజ, డీన్ పీబీ వనిత, వైస్ ప్రిన్సిపల్ ఎన్‌వీ నప్పిన్నై, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ భరణికుమారి, తెలుగుశాఖ అధ్యాపకులు పీఎస్ మైథిలి పాల్గొన్నారు.

● **అన్నానగర్:** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా చెన్నై నగర పోలీసు కమిషనర్ అరుణ్ ఆదేశాల మేరకు గురువారం వేప్పేరిలోని కమిషనరు కార్యాలయంలో పోలీసు అధికారులు ప్రతిజ్ఞ చేశారు. డిప్యూటీ కమిషనర్ గీతాంజలి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులు మాతృభాష పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు.

## అగ్నివీర్ నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**వడపళని, న్యూస్‌టుడే:** భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాలకు అవివాహిత పురుషులు, మహిళల నుంచి రక్షణశాఖ దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ నెల 13వ తేదీ www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో ఉద్యోగ వివరాలు ప్రకటించామని శుక్రవారం ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలోని కడలూర్, వేలూర్, తిరుపత్తూర్, రాణిపేట, తిరువణ్ణామలై, చెన్నై, తిరువళ్లూర్ విళుపురం, కల్లకురిచ్చి, కాంచీపురం, చెంగల్పట్టు జిల్లాలతో పాటు పుదుచ్చేరి జిల్లా, అండమాన్, నికోబార్ దీవులలో ఉంటున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (సీఈఈ) తమిళంతో పాటు 13 భాషలలో నిర్వహిస్తారు. ఐటీఐ, డిప్లొమా, ఎన్‌సీసీ అర్హత ఉన్న వారికి బోనస్ మార్కులుంటాయి. ఫిబ్రవరి 13వ తేదీ నుంచి ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ఏప్రిల్ 1వ తేదీతో ముగియనుంది. అభ్యర్థులు www. joinindianarmy. nic.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు పంపాలి. ఆన్‌లైన్ పరీక్షలకు అడ్మిట్ కార్డులు ఆన్‌లైన్‌లో ఉంచుతారు. ఈ ఏడాది జూన్‌లో పరీక్షలు జరుగుతాయి. అభ్యర్థులు వెబ్‌సైట్‌ను తరచూ చూస్తుండాలి. ఇతర వివరాలకు చెన్నై ఫోర్ట్ సెయింట్ జార్జి కాంప్లెక్సులోని కార్యాలయం లేదా 044-2567 4924 నెంబరును సంప్రదించాలి.

EENADU Classifieds JOBS

**హరేకృష్ణ హోంకేర్‌లో** వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం జీ: 18-20K ✆ 96404 68899, 96402 58899

## కల్యాణ పశుపతీశ్వరాలయంలో జపనీయుల సందడి

ధ్యానం చేస్తున్న జపాన్ పర్యాటకులు

**విల్లివాక్కం, న్యూస్‌టుడే:** జపాన్ దేశానికి చెందిన పర్యాటకులు కరూర్‌లోని ప్రసిద్ధ కల్యాణ పశుపతీశ్వరర్ ఆలయంలో సందడి చేశారు. జపాన్ దేశానికి చెందిన 50మందికి పైగా పర్యాటకులు గత 30 రోజులుగా రాష్ట్రంలోని ఆధ్యాత్మిక ప్రాంతాలలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కరూర్‌లోని ప్రసిద్ధ గురువూరార్ సిద్ధర్ సన్నిధి దర్శించడానికి శుక్రవారం కరూర్ వచ్చారు. సిద్ధర్ సన్నిధిని సందర్శించారు. అనంతరం ఆలయంలోని అన్ని ప్రాంతాలకు వెళ్లి విగ్రహాల చరిత్ర అడిగి తెలుసుకున్నారు. సుమారు 20 నిమిషాలపాటు ధ్యానం చేశారు. అనంతరం ఆలయ వెనుక గోపురం ముందు బృంద ఫొటో తీసుకున్నారు.

## 'గ్లోబల్ పీస్ ఫెస్టివల్'కు అనుమతి

విలేకర్లతో మాట్లాడుతున్న కేఏ పాల్

**టీనగర్, న్యూస్‌టుడే:** చెన్నై నందనంలోని వైఎంసీఏ మైదానంలో 22న నిర్వహించతలపెట్టిన 'గ్లోబల్ పీస్ ఫెస్టివల్'కు శుక్రవారం అనుమతి లభించినట్లు గ్లోబల్ పీస్ ఇనిషియేటివ్ అధ్యక్షుడు డా.కేఏ పాల్ తెలిపారు. ఆ రోజున యథావిధిగా జరుగుతుందన్నారు. శుక్రవారం చెన్నైలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మూడు నెలల ముందే అనుమతి కోరగా ఒక్కరోజు ముందు అంగీకరిస్తే కార్యక్రమాన్ని ఎలా నిర్వహించగలమని ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా 200 దేశాల ప్రతినిధులు వస్తున్నారన్నారు. తమకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ప్రత్యర్థుల ప్రమేయంతోనే ముఖ్యమంత్రి తమ సభకు ఆలస్యంగా అనుమతించినట్లు అనుమానం వ్యక్తం చేశారు. శుక్రవారం వైఎంసీఏ మైదానంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 10 వేల మంది వితంతువులకు ఆయన సహాయాలు పంపిణీ చేశారు.

## రేపు పినాకినీ ఎక్స్‌ప్రెస్ రైలు రద్దు

**వడపళని, న్యూస్‌టుడే:** చెన్నై డివిజన్‌లో జరుగుతున్న సాంకేతిక పనుల కారణంగా పినాకినీ ఎక్స్‌ప్రెస్ రైలు 22వ తేదీ పాక్షికంగా రద్దయినట్టు దక్షిణ రైల్వే ఓ ప్రకటనలో పేర్కొంది. ● 12711 విజయవాడ-డాక్టర్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ పినాకినీ ఎక్స్‌ప్రెస్ 22న 06.10కి బయలుదేరే రైలు గూడూరు వరకు వస్తుంది. ● 12712 చెన్నై సెంట్రల్-విజయవాడ 22న 14.05కు బయలుదేరాల్సిన రైలు గూడూరులో 16.15 గంటలకు బయలుదేరుతుంది.

### టీవీకే సభకు 4900 మందికి అనుమతి

**అన్నానగర్, న్యూస్‌టుడే:** వేలూర్‌లో 23న జరిగే టీవీకే సభకు 4900 మందికి అనుమతి ఇస్తున్నట్లు పార్టీ వర్గాలు ప్రకటనలో వెల్లడించాయి. సుమారు 33 ఎకరాల్లో జరిగే సభకు క్యూఆర్ కోడ్‌తో కూడిన పాస్‌లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, అనారోగ్యంతో ఉన్నవారు రావద్దని కోరారు.

### జీకే వాసన్ తిరుత్తణి నుంచి పోటీ చేయాలి

**తిరుత్తణి, న్యూస్‌టుడే:** రానున్న శాసనసభ ఎన్నికల్లో తిరుత్తణి, తిరువళ్లూరు నియోజకవర్గాల్లో టీఎంసీ అధ్యక్షుడు జీకే వాసన్ పోటీ చేయాలని ఆ పార్టీ నేతలు దరఖాస్తు చేశారు. తిరుత్తణి నియోజకవర్గంలో పోటీకి తిరువళ్లూరు సెంట్రల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు టీఎం వెంకటేశన్, జిల్లా కోశాధికారి ఈఎస్‌డీ భక్తవత్సలం, తిరువళ్లూరు నుంచి పోటీ చేయాలని పార్టీ న్యాయవాద విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేసీ బాబు, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు గోపినాథ్ దరఖాస్తులను జీకే వాసన్‌కు అందించారు.

## సీఈసీ నేతృత్వంలోని బృందం 26, 27 తేదీల్లో రాష్ట్రానికి రాక

**చెన్నై, న్యూస్‌టుడే:** శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఇక్కడి ఏర్పాట్లను పరిశీలించడానికి భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ నేతృత్వంలోని అధికారుల బృందం వచ్చే వారం రాష్ట్రానికి విచ్చేయనుంది. చెన్నైలో 26, 27వ తేదీల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా రిటర్నింగ్ అధికారులు, పోలీసుశాఖ అధికారులు తదితరులతో సమావేశం కానుంది. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం, ఎన్నికల సన్నాహాలు తదితర పలు అంశాలపై చర్చించనున్నారు.

# కూటమి నుంచి కాంగ్రెస్ బయటికెళ్లదు

మాట్లాడుతున్న ఎంపీ మాణిక్కం ఠాగూర్

**ప్యారిస్, న్యూస్‌టుడే:** డీఎండీకే రావడంతో డీఎంకే కూటమి నుంచి కాంగ్రెస్ బయటికెళుతుందనేది అపోహ అని ఎంపీ మాణిక్కం ఠాగూర్ చెప్పారు. విరుదునగర్‌లో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. డీఎంకే, కాంగ్రెస్ కూటమి బలంగా ఉందని, మరింతకాలం కొనసాగుతుందన్నారు. ఇండియా కూటమిలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అత్యంత ప్రధానమైన వారని తెలిపారు. సీమాన్ తన పార్టీని కాపాడుకునే పనిలో ఉండాలని హితవు పలికారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో అన్నాడీఎంకే కూటమికి మూడోస్థానం లభిస్తుందన్నారు.

### అధిష్ఠానం మాటకు విలువిచ్చి..

**ప్యారిస్:** అధిష్ఠానం మాట కోసం ఓపికతో ఉంటున్నట్లు ఎంపీ మాణిక్కం ఠాగూర్ తెలిపారు. కాంగ్రెస్ అంతర్గత గొడవల్లో ఖాదీ చొక్కాలు చినగడం అలవాటని ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో అన్నారు. అందుకు జవాబిచ్చేలా ఎంపీ తన ఎక్స్‌లో ప్రకటన విడుదల చేశారు. కూటమి గురించి మాట్లాడకూడదని తమ నాయకత్వం చెప్పిన మాటకు గౌరవమిచ్చి ఓపికతో ఉంటున్నానని, భయంతో కాదన్నారు.

## పుదుచ్చేరి ఎన్డీయేలో అన్నాడీఎంకే లేదు

రాజ్‌నివాస్ నుంచి బయటికొస్తున్న భాజపా నిర్వాహకులు

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** పుదుచ్చేరి ఎన్డీయేలో ప్రస్తుతం అన్నాడీఎంకే లేదని భాజపా అధిష్ఠాన ఇన్‌ఛార్జి నిర్మల్‌కుమార్ సురానా తెలిపారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్‌నాథన్‌ను శుక్రవారం ఆయనతో పాటు మంత్రి నమశ్శివాయం, స్పీకర్ సెల్వం, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామలింగం కలిశారు. అనంతరం నిర్మల్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ.. మార్చి 1న పుదుచ్చేరికి ప్రభుత్వ పర్యటన నిమిత్తం ప్రధాని మోదీ రానున్నారని చెప్పారు. ఇటీవల కారైక్కాల్ వచ్చిన అమిత్‌షాను సీఎం రంగసామి కలిసి మాట్లాడారన్నారు. అప్పుడు ఎన్నార్ కాంగ్రెస్, భాజపా కూటమిపై స్పష్టత వచ్చిందన్నారు. ఇతర పార్టీలతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. ఎన్డీయే కూటమిలో తమిళనాడులో మాత్రమే అన్నాడీఎంకే ఉందన్నారు. ఇక్కడ చేర్చుకోవడంపై అన్నాడీఎంకే, ఎల్‌జేకే తదితర పార్టీలతో చర్చిస్తున్నామన్నారు. ఎన్నార్ కాంగ్రెస్ తమిళనాడులో టీవీకే కూటమిలో చేరుతుందనడం వదంతులేనని చెప్పారు.

## పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

**వన్నె రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం**

**నేడు, రేపు వన్నె రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం**

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', 'వన్నె రెడ్డి' కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (21 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.


## బ్లాక్ గోల్డ్ చిత్రీకరణ పూర్తి

సంబరాల్లో చిత్రబృందం

**చెన్నై, న్యూస్‌టుడే:** దీరన్ అరుణ్‌కుమార్ కథ రాసి దర్శకత్వం వహించిన చిత్రం 'బ్లాక్ గోల్డ్'. ఎ.ఎం.స్టూడియోస్ పతాకంపై ఎం.మూర్తి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఓ యువకుడికి, అండర్ వరల్డ్ మార్కెట్ మాఫియాకు జరిగే పోరాట కథతో యాక్షన్ థ్రిల్లర్ బాణీలో దీన్ని రూపొందించారు. ఇందులో వెట్రి, ప్రియాలయ జంటగా నటించారు. నిర్మాత ఎం.మూర్తి ఓ ముఖ్యమైన పాత్రలో నటించగా లివింగ్‌స్టన్, తులసి, బిగ్‌బాస్ అభిరామి, ఎ.వెంకటేశ్ తదితరులు ఇతర ముఖ్యమైన పాత్రల్లో నటించారు. చిత్రీకరణను చెన్నై, దాని పరిసర ప్రాంతాల్లో చేపట్టారు. ఈ నేపథ్యంలో చిత్రీకరణ పనులు పూర్తైనట్లు చిత్రబృందం ప్రకటించింది.

## గాడ్స్ అండ్ సోల్జర్స్ చిత్రీకరణ...

**చెన్నై:** దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో తమిళం, తెలుగు భాషల్లో రూపొందిన చిత్రం 'గాడ్స్ అండ్ సోల్జర్స్'. ఈ చిత్రంలో ఆరి అర్జునన్ పోలీసు అధికారి పాత్రలో నటించగా రాజ్ తరుణ్ ఈ చిత్రం ద్వారా తమిళ ప్రేక్షకులకు పరిచయమవుతున్నారు. భరత్, అమ్ము అభిరామి, కిశోర్ తదితరులు ఇతర ముఖ్యమైన పాత్రల్లో నటించారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ పనులు ముగిసినట్లు చిత్రబృందం వెల్లడించింది.

సంబరాల్లో చిత్రబృందం

## అండర్ 18 టైటిల్ పోస్టరు విడుదల

**చెన్నై:** కార్తిక్ పెరుమాళ్‌సామి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'అండర్ 18'. రాష్ట్రంలో వెలుగులోకి వచ్చిన క్రైమ్ నేపథ్యాన్ని ప్రత్యక్షంగా అధ్యయనం చేసి యదార్థ ఘటనల ప్రభావంతో ఈ భావోద్వేగమైన చిత్రాన్ని దీనిని ఆయన రూపొందిస్తున్నారు. ఎమోషనల్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో ఐశ్వర్య రాజేశ్, విక్రాంత్, కిశోర్ తదితరులు ముఖ్యతారాగణం. ఈ చిత్రాన్ని ఎస్.ఆర్.ప్రొడక్షన్స్ పతాకంపై బి.జగదీశ్ నిర్మిస్తున్నారు. చిత్రం ఫస్ట్ లుక్ పోస్టరును దర్శకుడు వెట్రిమారన్ ఆవిష్కరించారు. త్వరలో చిత్రీకరణ పనులు ప్రారంభం కానున్నాయి. హోసూర్, చెంగల్పట్టు, చెన్నై ప్రాంతాల్లో చిత్రీకరణ జరుపనున్నారు.

టైటిల్ పోస్టరు విడుదల చేస్తున్న వెట్రిమారన్

## సినిమా ఆదాయంలో కొంత వారికే

❖ శివరామకృష్ణ

పప్పు, శివరామకృష్ణ, అరవింద్ రాజ్

**చెన్నై:** అరవింద్ రాజ్ కథ రాసి దర్శకత్వం వహించిన చిత్రం 'మై డియర్ డాలీ'. సిమ్ముమూర్తి సినిమాస్ పతాకంపై ఈ చిత్రాన్ని జయరామచంద్రన్, శివరామకృష్ణ సంయుక్తంగా నిర్మించారు. ఇందులో వి.జె.పప్పు, అనుపమ ప్రధానపాత్రల్లో, రాజవేలు, సుధ, తార, కీర్తన తదితరులు ముఖ్యమైన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం శుక్రవారం విడుదలైంది. చిత్రంలో బ్లడ్ క్యాన్సర్‌కు సంబంధించిన సన్నివేశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చిత్రం ఆదాయంలోని కొంత భాగాన్ని క్యాన్సర్ బాధిత చిన్నారుల చికిత్సకు వితరణగా అందించనున్నట్లు నిర్మాతల్లో ఒకరైన శివరామకృష్ణ ప్రకటించారు.

# నెహ్రూను మంత్రి పదవి నుంచి తొలగించండి: విజయ్

**చెన్నై, న్యూస్‌టుడే:** అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మున్సిపల్ నిర్వాహణశాఖ మంత్రి కె.ఎన్.నెహ్రూని పదవి నుంచి తొలగించాలని టీవీకే అధ్యక్షుడు విజయ్ డిమాండ్ చేశారు. ఆయన తన 'ఎక్స్' ఖాతాలో.. మంత్రి కె.ఎన్.నెహ్రూ రూ.1,020 కోట్ల అవినీతిని ఈడీ ఎప్పుడో బట్టబయలు చేసిందని, ఆయనపై కేసు నమోదు చేయాలని కూడా సూచించిందని తెలిపారు. అవినీతిలో కూరుకుపోయిన డీఎంకే ప్రభుత్వం ఈడీ ఆధారాలను పట్టించుకోలేదని ఆరోపించారు. మంత్రిపై కేసు నమోదు చేయాలని ఆదేశిస్తూ డీఎంకే ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయలు వేసిందని, స్టాలిన్ సర్కారు ఎదుర్కొన్న పలు అవమానాల్లో ఇదీ ఒకటని తెలిపారు. కె.ఎన్.నెహ్రూతో స్వచ్ఛందంగా రాజీనామా చేయించాలని లేదంటే ఆయన్ను పదవి నుంచి తొలగించాలని డీఎంకే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలి

**చెన్నై:** అన్ని శాసనసభ నియోజకవర్గాల్లోనూ కార్యకర్తల సమావేశాలను నిర్వహించాలని పార్టీ శ్రేణులను టీవీకే అధ్యక్షుడు విజయ్ ఆదేశించారు. రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు సమీపించడంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్ని శాసనసభ నియోజకవర్గాల్లోనూ కార్యకర్తల సమావేశాలను నిర్వహించాలని పార్టీ శ్రేణులను టీవీకే అధ్యక్షుడు ఆదేశించారు. మార్చి 1 నుంచి ఈ సమావేశాలు జరగనున్నట్లు సమాచారం. ఎన్నికల పనుల నిమిత్తం నిర్వాహకులను సన్నద్ధులను చేయాలంటూ జిల్లా కార్యదర్శులనూ ఆయన ఆదేశించారు.

### అధిక ఛార్జీలు వసూలు చేసిన 12 ఆటోల స్వాధీనం

**విల్లివాక్కం, న్యూస్‌టుడే:** ధర్మపురిలో ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేసిన 12 ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు ఆర్టీవో కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ధర్మపురిలో ఈ నెల 5వ తేదీ కొత్త బస్టాండ్ అందుబాటులోకి వచ్చింది. ఎ.రెడ్డిహళ్లిలో ఉన్న కొత్త బస్టాండ్ నుంచి ఆటోలు, బస్సుల ద్వారా ప్రజలు పాత బస్టాండ్‌కి వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఆటోలు నిర్ణయించిన ఛార్జీకన్నా అదనంగా వసూలు చేస్తున్నట్టు ఫిర్యాదులు తలెత్తాయి. ఆ మేరకు ఆర్టీవో జయదేవ్‌రాజ్ నేతృత్వంలోని వాహన ఇన్‌స్పెక్టర్లు గురువారం తనిఖీ చేపట్టి అధిక ఛార్జీలు వసూలు చేసిన 12 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు.

## అభివృద్ధి పథంలో వేద విజ్ఞాన వేదిక

వార్షికోత్సవ ఆహ్వానపత్రిక చూపుతున్న కందనూరు మధు, జేకే రెడ్డి

**టీనగర్, న్యూస్‌టుడే:** వేద విజ్ఞాన వేదిక సంస్థ ఆధ్వర్యంలో సాహితీ కార్యక్రమాలను 16 ఏళ్లుగా నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు జేకే రెడ్డి, కార్యదర్శి కందనూరు మధు పేర్కొన్నారు. శుక్రవారం చెన్నైలో వారు విలేకర్లతో మాట్లాడుతూ. . 2010లో ఆదికవి నన్నయ సాహిత్యంపై ప్రసంగంతో ప్రారంభమైన కార్యక్రమాలు తర్వాత ప్రతీ నెలా విరామం లేకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలే కాకుండా తెలుగేతర రాష్ట్రాలు, ఇతర దేశాల నుంచి కూడా సాహితీవేత్తలను ఆహ్వానించి సాహితీ కార్యక్రమాలను నిర్వహించినట్లు గుర్తుచేశారు. ఇంకా అనేక మంది మహానుభావులను ఆహ్వానించాలన్న తపనతో కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. సాహితీవేత్తలను గౌరవించడమే కాకుండా, ఆర్థికంగా వెనుకబడిన ఇతర తెలుగు సంస్థలకు, సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నవారికి కూడా తమవంతుగా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నో పుస్తకాలను ఈ వేదికపై ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 22వ తేదీ సాయంత్రం టీనగర్ ఆంధ్రా క్లబ్‌లోని గోదావరి హాలులో 16వ వార్షికోత్సవాన్ని జరుపుకోనున్నట్లు పేర్కొన్నారు. తమ సంస్థను విస్తరించే దిశగా తమ వారసులైన నిఖిల్ కందనూరు, విజయ్ రెడ్డిని కూడా రంగంలోకి దింపుతున్నట్లు తెలిపారు.

## రోడ్డు బాగుచేయకుంటే ఎన్నికలు బహిష్కరిస్తాం

అత్తాణిసాలైలో గ్రామస్థులు ఏర్పాటు చేసిన బ్యానరు

**విల్లివాక్కం, న్యూస్‌టుడే:** ఈరోడ్ జిల్లా సత్యమంగళం సమీపంలోని లింక్ రోడ్డుని 15ఏళ్లుగా పునరుద్ధరించకపోవడాన్ని నిరసిస్తూ ఎన్నికలు బహిష్కరించనున్నట్లు గ్రామస్థులు ప్రకటించారు. సత్యమంగళం అత్తాణి రోడ్డు నుంచి సివియార్‌పాళయానికి వెళ్తున్న లింక్ రోడ్డు గత 15ఏళ్లుగా పునరుద్ధరణకు నోచుకోలేదు. దీంతో గుంతలమయమై రాకపోకలు సాగించలేదని పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో పరిస్థితి దయనీయంగా ఉంది. రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్‌కి తీసుకెళ్లాలంటే అవస్థలు పడుతున్నారు. రోడ్డుని బాగుచేయాలని గ్రామస్థులు పలుమార్లు సంబంధిత అధికారులను కోరినా ఫలితం లేదు. ఈ నేపథ్యంలో రోడ్డుని బాగుచేయకుంటే రానున్న ఎన్నికల్లో ఓట్లు వేయమని దవళగిరినగర్, వేలన్‌నగర్, ధీరన్‌నగర్, సివియార్‌పాళయం, నార్త్ గార్డెన్, అత్తాణి రోడ్డు ప్రజలు బ్యానర్లు ఏర్పాటు చేశారు.

## 32 కొత్త డిగ్రీలకు ఆమోదం

✸ ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హతగా నిర్ణయం

**వడపళని, న్యూస్‌టుడే:** రానున్న విద్యా సంవత్సరం నుంచి 32 రకాల కొత్త డిగ్రీలను సమాన కోర్సులుగా సిఫారసు చేస్తూ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిర్ణయం తీసుకుంది. ఇటీవల జరిగిన 37వ సమానత్వ కమిటీ సమావేశంలో కోర్సులపై తుది నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ విభాగాలలో ఉద్యోగాలకు అవసరమైన అర్హతలపై స్పష్టత ఇవ్వడానికి, ఉన్నత విద్యాశాఖ పలు విశ్వవిద్యాలయాలు అందించే 30కి పైగా డిగ్రీలకు ఆమోదం తెలిపింది.

● ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న భారతియార్ విశ్వవిద్యాలయం అందిస్తున్న 'బీకాం డిజిటల్ మార్కెటింగ్, డేటా మైనింగ్' కోర్సు ప్రభుత్వ సంస్థల్లో ఉపాధి కోసం 'జనరల్ బీకాం'కు సమానమని ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి పి.శంకర్ విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వులో స్పష్టం చేశారు. మనోన్మణియం సుందరనార్ వర్సిటీ అందించే 'ఎంకాం కంప్యూటర్ అప్లికేషన్' కోర్సు ప్రజా సేవలలో ఉపాధికి 'ఎంకామ్'కు సమానమని అన్నారు. పెరియార్ వర్సిటీ అందించే 'ఎమ్మెస్సీ బయోకెమికల్ టెక్నాలజీ' కోర్సుతో సంబంధిత రాష్ట్ర విభాగాలలో ఉద్యోగాలు పొందేందుకు 'ఎమ్మెస్సీ బయో కెమిస్ట్రీ'తో సమానమని తెలిపారు. భారతీదాసన్ వర్సిటీ అందించే 'లైఫ్ సైన్సెస్ (జంతు శాస్త్రం)లో ఎమ్మెస్సీ (5ఏళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు) 'ఎమ్మెస్సీ' వృక్ష శాస్త్రంతో సమానంగా పేర్కొన్నారు.

● అన్నా వర్సిటీ అందించే 'ఎంఈ సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్' కోర్సు కూడా ప్రజా సేవలలో ఉపాధి కోసం 'ఎంఈ కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్'తో సమానమేనని ఉత్తర్వు పేర్కొంది. అదే విధంగా 'బీటెక్ పెట్రోకెమికల్ టెక్నాలజీ'.. 'బీటెక్ కెమికల్ ఇంజినీరింగ్'తో సమానంగా పేర్కొన్నారు. అన్నా విశ్వవిద్యాలయంలో 'ఎంఏ హిస్టరీ, టూరిజం' కోర్సు అభ్యసించినవారు కూడా ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొందవచ్చని, ఇది 'ఎంఏ హిస్టరీ'తో సమానమని తెలిపారు.

## 'శ్రీరామచంద్ర'లో రోబోటిక్ సర్జికల్ సిస్టమ్ ప్రారంభం

**వడపళని, న్యూస్‌టుడే:** 'శ్రీ రామచంద్ర మెడికల్ సెంటర్' సంక్లిష్ట శస్త్రచికిత్సల కోసం శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఎస్ఆర్ఐహెచ్ఈఆర్) కులపతి వీఆర్ వెంకటాచలం 'ఇన్‌స్టిట్యూటివ్ డావిన్సి ఎక్స్ఐ అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సర్జికల్ సిస్టమ్'ను శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. శ్రీరామచంద్ర ఎడ్యుకేషనల్ అండ్ హెల్త్ ట్రస్ట్ ట్రస్టీ సంయుక్త వెంకటాచలం, ఉపకులపతి డాక్టర్ ఉమా శేఖర్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ మహేష్ వాకమూడి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో వీఆర్ వెంకటాచలం, ఇతర వైద్యులు

### కోర్టుకు బాంబు బెదిరింపు

**అన్నానగర్, న్యూస్‌టుడే:** విళుపురం కోర్టుకు గురువారం ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. ఎప్పుడైనా పేలిపోవచ్చని అందరూ అప్రమత్తంగా ఉండాలని అందులో ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సోదాలు జరిపారు. పేలుడు పదార్థాలు లభించకపోవడంతో ఈ-మెయిల్ ద్వారా వచ్చిన బెదిరింపు అబద్ధమని తేలింది.

### నేడు విళుప్పురంలో స్థానిక సెలవు

**గిండి, న్యూస్‌టుడే:** విళుప్పురం జిల్లా మేల్ మలైయనూరులోని అంకాళ పరమేశ్వరి ఆలయ మాసి రథయాత్ర సందర్భంగా ఈనెల 21న జిల్లా కలెక్టరు షేక్ అబ్దుల్ రెహమాన్ గురువారం సెలవు ప్రకటించారు. ఆ మేరకు శనివారం విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు పనిచేయవు. అత్యవసర పనులు ట్రెజరీల ద్వారా తక్కువ సిబ్బందితో జరుగుతాయి. అయితే విద్యార్థులకు పరీక్షలు మాత్రం యథావిధిగా జరుగుతాయని కలెక్టరు తెలిపారు.

## డీఎంకే విజయానికి బలమైన పునాది కావాలి

ప్రసంగిస్తున్న ఉదయనిధి

**చెన్నై, న్యూస్‌టుడే:** డీఎంకే విజయానికి కార్యకర్తల కృషి బలమైన పునాది కావాలని పార్టీ యువజన విభాగం కార్యదర్శి, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ పిలుపునిచ్చారు. నుంగంబాక్కంలోని వళ్లువర్‌కోట్టంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ థౌజండ్ లైట్స్ పశ్చిమ ప్రాంతానికి 30 యువజన విభాగం ఫోరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... యువజన విభాగం పనులను 50శాతం, ప్రజాసేవను 50శాతం చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆకళింపు చేసుకుని వాటిని ప్రజలకు వివరించాలని తెలిపారు.

## తాగునీటి పైపులు సరిచేయాలని విజ్ఞప్తి

**విల్లివాక్కం, న్యూస్‌టుడే:** ఈరోడ్ జిల్లా కొడుముడి పట్టణం శివారులోని తాగునీటి పైపుల్లో పగుళ్లు ఏర్పడి నీరు వృథా అవుతోంది. పైపులను బాగుచేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఏడాది క్రితం కొడుముడి పట్టణ పంచాయతీలోని 15 వార్డులలో నివసిస్తున్న ప్రజలకు కేంద్ర ప్రభుత్వ 'అమృత్' పథకం కింద కావేరి నది నీటి కనెక్షన్లు ఇవ్వడానికి పైపులు అమర్చారు. ఆ పైపులు పలుచోట్ల పగిలి నీరు లీకవుతోంది. కొన్నిచోట్ల గుంతలు సక్రమంగా మూయని కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీని గురించి గత నాలుగు నెలలుగా శాఖాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులు సరిచేసి నీటి వృథాను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

కొడుముడి శివారు రోడ్డులో పైపులు పగిలి లీకవుతున్న నీరు

### 'కలైజ్ఞర్ కణవు ఇల్లం' లబ్ధిదారుల ఎంపిక

**రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే:** కలైజ్ఞర్ కణవు ఇల్లం పథకం కింద తిరువళ్లూర్ జిల్లాలో కొత్తగా 5,100 గృహాలు నిర్మించనున్నారు. ఇందుకోసం పూండి, ఎల్లాపురం యూనియన్లలో ఈనెల 17న నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభల్లో అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇందుకు సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఆ మేరకు కలెక్టర్ ప్రతాప్ గురువారం లబ్ధిదారులను కలిసి మాట్లాడారు. నివేదికలోని పేర్లను సరిచూశారు. గ్రామీణాభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ పంజు, బీడీవోలు మణిశేఖర్, సెల్వకుమార్, సులోచన వెంట ఉన్నారు.

### తిరువణ్ణామలై ప్రభుత్వ వైద్య కళాశాల కొత్త డీన్‌గా జయలాల్

**తిరువణ్ణామలై, న్యూస్‌టుడే:** తిరువణ్ణామలై ప్రభుత్వ వైద్య కళాశాల కొత్త డీన్‌గా జయలాల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో కన్నియాకుమరి ప్రభుత్వ వైద్య కళాశాలలో పనిచేసి ఇక్కడకు బదిలీ అయ్యారు. ఆయనకు కళాశాల సిబ్బంది, వైద్యులు, నర్సులు శుభాకాంక్షలు తెలిపారు.

## రైల్వే స్టేషన్లో లిఫ్ట్ సౌకర్యం లేక దివ్యాంగుల అవస్థ

**రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే:** తిరువళ్లూర్ రైల్వే స్టేషన్లో 6 ప్లాట్‌ఫారాలు ఉన్నాయి. ఒకటి, రెండు ప్లాట్‌ఫారాల్లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు, మిగతా ప్లాట్‌ఫారాల్లో సబర్బన్ రైళ్లు ఆగుతాయి. 2, 3 నెంబర్ల ప్లాట్‌ఫారాల్లో మాత్రం ఎస్కలేటర్ సౌకర్యం ఉంది. మిగతా వాటిల్లో లేకపోవడంతో దివ్యాంగులు, వృద్ధులు, రోగులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పట్టాలు దాటేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీన్ని నివారించేందుకు 1, 6 నెంబర్ల ప్లాట్‌ఫారాలపై లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని దివ్యాంగులు కోరుతున్నారు.

ఓ దివ్యాంగురాలిని పట్టాలు దాటిస్తున్న దృశ్యం

## రంజాన్ ఉపవాస గంజి పంపిణీ

పళ్లిపట్టు మసీదులో గంజి పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

**పళ్లిపట్టు, న్యూస్‌టుడే:** తిరువళ్లూర్ జిల్లా పళ్లిపట్టు పట్టణంలో ముస్లింలు పెద్దసంఖ్యలో నివసిస్తున్నారు. వీరు గురువారం నుంచి రంజాన్ ఉపవాసాలు మొదలుపెట్టారు. ఈ ఉపవాసాలు 30 రోజులు జరుగుతాయి. ఈ సందర్భంగా బేరి వీధిలో ఉన్న జుమ్మా మసీదులో రంజాన్ ఉపవాస గంజి పంపిణీ ప్రారంభించారు. ముస్లింలతోపాటు హిందువులు కూడా వచ్చి గంజి తీసుకెళ్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం 4.30 గంటలకు గంజి పంపిణీ చేస్తామని మసీదు జమాత్ పెద్దలు తెలిపారు.

## క్షయ ఆస్పత్రి భవన నిర్మాణానికి భూమిపూజ

**రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే:** తిరువళ్లూర్ జిల్లా పూందమల్లిలో ఆంగ్లేయుల కాలం నాటి క్షయ ఆస్పత్రి ఉంది. భవనం శిథిలావస్థకు చేరింది. పైకప్పు దెబ్బతినడంతో వర్షం పడితే నీరు కారుతోంది. దీంతో కొత్త భవనం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3.50 కోట్లు కేటాయించింది. నిర్మాణ పనులకు భూమిపూజ శుక్రవారం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాంచన, ఉప ఛైర్మన్ శ్రీధర్, కమిషనర్ శరవణకుమార్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

**గుమ్మిడిపూండి:** తిరువళ్లూర్ జిల్లా గుమ్మిడిపూండి సమీపం పెరియపులియూరుకు చెందిన అజిత్(25) గురువారం రాత్రి తన స్నేహితుడు మణికంఠన్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై కవరప్పేటకు బయలుదేరాడు. గెట్నమల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అజిత్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

### శ్వాస సమస్యతో ఖైదీ...

**రెడ్‌హిల్స్:** చెన్నై వెస్ట్ సైదాపేటకు చెందిన రంగనాథన్(76)ను పోలీసులు పోక్సో కేసులో అరెస్టు చేసి పుళల్ జైల్లో ఉంచారు. గురువారం రాత్రి శ్వాస సమస్య తలెత్తడంతో చెన్నై స్టాన్లీ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. పుళల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరు...

**రెడ్‌హిల్స్:** చెన్నై తాంబరానికి చెందిన పునిదన్(28)ను దాడి కేసులో శంకర్‌నగర్ పోలీసులు ఇటీవల అరెస్టు చేసి పుళల్ కేంద్ర కారాగారంలో ఉంచారు. గురువారం రాత్రి స్పృహకోల్పోవడంతో చెన్నై ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు దాడి చేయడంతో చనిపోయినట్లు ఆరోపిస్తూ కుటుంబీకులు, బంధువులు జైలు ఎదుట ఆందోళనకు దిగారు.

### కాలిపోయిన స్థితిలో దివ్యాంగురాలి మృతదేహం లభ్యం

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** తిరుప్పూర్ జిల్లా తారాపురం కొట్టైమేడు ప్రాంతంలో 90శాతం కాలిపోయిన స్థితిలో గుర్తుపట్టలేని విధంగా ఓ మహిళ మృతదేహం పడి ఉండటాన్ని శుక్రవారం స్థానికులు గుర్తించారు. సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఆమె ఎడమకాలు కృత్రిమంగా అమర్చి ఉండటంతో దివ్యాంగురాలిగా గుర్తించారు. 65ఏళ్ల వయసున్న ఆమె వివరాలు గురించి దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమానాస్పదంగా కానిస్టేబుల్ మృతి

**యాదమరి, న్యూస్‌టుడే:** బావిలో పడి తమిళనాడుకు చెందిన ఓ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన శుక్రవారం యాదమరి మండలం పత్రపల్లె క్రాస్ వద్ద చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. తమిళనాడు రాష్ట్రం పరదరామికి చెందిన వి.గోపినాథ్(39) తిరుపత్తూరు జిల్లా ఆంబూరు తాలూకా పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. అతనికి భార్య దివ్య, 9 ఏళ్ల కుమారుడు జి.జెనేష్ ఉన్నారు. కుటుంబ సమస్యలతో భార్య, కుమారుడు వేరుగా ఉంటున్నారు. గోపినాథ్ ఈ ఏడాది జనవరి 3వ తేదీ నుంచి విధులకు హాజరు కాలేదు. ఈ నెల 17వ తేదీ ఉదయం 8 గంటలకు ఇంటి నుంచి వెళ్లిన అతను తిరిగి రాలేదు. కుటుంబ సమస్యల కారణంగా కొంత కాలంగా విధులకు హాజరు కాకుండా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో గోపినాథ్ బావిలో శవమై తేలాడు. బావి గట్టుపై అతని ద్విచక్ర వాహనం ఉండడాన్ని గుర్తించారు. మృతుడి తల్లి వి.కస్తూరి ఫిర్యాదు మేరకు యాదమరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటన స్థలాన్ని సీఐ శ్రీధర్‌నాయుడు, ఎస్సై ఈశ్వర్ పరిశీలించారు.

## ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** తిరుచ్చి జిల్లా కులత్తుపట్టికి చెందిన ప్రభాకరన్(32), అభిరామి(26) దంపతులు. వీరికి 9, 6 ఏళ్ల వయసున్న ఇద్దరు కుమారులున్నారు. ప్రభాకరన్ టాస్మాక్ దుకాణంలో పనిచేస్తున్నాడు. ఇదిలా ఉండగా 12వ తేదీ ఆ ప్రాంతంలోని రోడ్డు పక్కన ఆయన చనిపోయి పడి ఉన్నట్లు గుర్తించిన బంధువులు.. మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లారు. శరీరంపై గాయాలు ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో.. అభిరామికి బంధువైన ప్రభు అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉందని, విషయం తెలుసుకున్న ప్రభాకరన్ భార్యను మందలించడంతో అతన్ని హతమార్చాలని అభిరామి, ప్రభు పథకం వేశారని, ఆ మేరకు అతనికి పూటుగా మద్యం తాగించి గొంతునులిమి చంపి రోడ్డుపై పడేసి వెళ్లినట్లు తేలింది. దీంతో అభిరామిని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ప్రభు కోసం గాలిస్తున్న నేపథ్యంలో శుక్రవారం అతను మణప్పారై కోర్టులో లొంగిపోయాడు. అతన్ని అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వివాహితను హత్య చేసిన ప్రియుడు

■ మృతదేహంపై పెట్రోల్ పోసి దహనం

**కోయంబత్తూరు, న్యూస్‌టుడే:** కోయంబత్తూర్ జిల్లా తుడియలూరు సమీపం వట్టమలైపాళైయంలో రామకృష్ణ ఇంజినీరింగ్ కళాశాల వెనుక ముళ్లపొదల్లో గురువారం కాలిన స్థితిలో ఓ మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం మేరకు తుడియలూరు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక దర్యాప్తులో... మృతురాలు వివాహిత అని, అదే ప్రాంతానికి చెందిన పెళ్లైన వ్యక్తితో ఆమెకు వివాహేతర సంబంధం ఉందని తెలిసింది. ఇటీవల ఇద్దరి మధ్య గొడవ జరగడంతో మహిళ ప్రియుడితో మాట్లాడటం మానేసిందని, ఈ క్రమంలో ఆమెతో మాట్లాడాలని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లిన ప్రియుడు కర్రతో తలపై కొట్టి హత్య చేసినట్లు తేలింది. తర్వాత మృతదేహంపై పెట్రోలు పోసి నిప్పంటించి పారిపోయినట్లు తెలిసింది. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రేయసి మాట్లాడలేదని యువకుడి ఆత్మహత్య

**ఆర్కేనగర్, న్యూస్‌టుడే:** తిరుప్పూర్ జిల్లా వెళ్లకోవిల్ సమీపం సెమ్మండంపాళ్యానికి చెందిన కుమార్(25) సేరన్‌నగర్‌లోని టైర్ల విక్రయ దుకాణంలో పనిచేస్తున్నారు. ఈయనకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా 22ఏళ్ల యువతితో పరిచయం ఏర్పడింది. తర్వాత ఇద్దరూ ప్రేమలో పడ్డారు. ఇదిలా ఉండగా ఇద్దరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తడంతో యువతి ప్రియుడితో మాట్లాడటం మానేసింది. దీంతో మనస్తాపానికి గురైన కుమార్ గురువారం రాత్రి ఇంట్లో ఉన్న విషపు మాత్రలు మింగాడు. కుటుంబీకులు కాంగయం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### తల్లి మందలించడంతో బాలిక...

**విల్లివాక్కం:** ధర్మపురి సమీపం పచ్చంపట్టికి చెందిన దామోదరన్ భవన నిర్మాణ కార్మికుడు. ఈయన కుమార్తె ప్రదీప(15) పదో తరగతి చదువుతోంది. కొన్ని రోజులుగా ఇంట్లో ఉంటున్న ప్రదీప గురువారం తన తల్లి సెల్‌ఫోన్ తీసుకొని చూసింది. చదువుకోకుండా సెల్‌ఫోన్ చూస్తున్నావని తల్లి మందలించింది. కోపంగా గదిలోకి వెళ్లిన బాలిక తలుపు వేసుకుంది. కాసేపటి తర్వాత తల్లి తలుపు తట్టింది. తీయకపోవడంతో కిటికీలో చూసింది. కుమార్తె ఉరికి వేలాడుతూ కనిపించడంతో దిగ్భ్రాంతి చెందింది. ఇరుగుపొరుగు సాయంతో తలుపులు పగులగొట్టి ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి ధర్మపురి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలిక మృతి చెందింది. ధర్మపురి టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## హత్యకు పాల్పడిన ఇద్దరి అరెస్టు

సంతోష్ (పాతచిత్రం)

**పళ్లిపట్టు, న్యూస్‌టుడే:** మద్యం సీసాతో కొట్టి కార్మికుడిని హత్య చేసిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. తిరువణ్ణామలై జిల్లా ఆరణి సమీపం కాటుకనల్లూర్ గ్రామానికి చెందిన సంతోష్(23) కార్మికుడు. ఈయన స్నేహితులు శక్తి కుమార్(26), అజయ్(24)తో కలిసి శుక్రవారం మద్యం దుకాణానికి వెళ్లారు. అక్కడ వారి మధ్య గొడవ జరిగింది. ఆ సమయంలో చేతిలో ఉన్న బీరు సీసాతో కొట్టడంతో సంతోష్ చనిపోయాడు. ఘటనపై కన్నమంగళం పోలీసులు కేసు నమోదు చేసి నిందితులిద్దరిని అరెస్టు చేశారు. సంతోష్ మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

### ఉద్యోగం పేరిట రూ.1.50కోట్లు కాజేసిన వ్యక్తి...

**ప్యారిస్:** కన్నియాకుమరి జిల్లా మాధవరానికి చెందిన సంతోష్‌. తనకు దుబాయ్‌లో కంపెనీలు ఉన్నాయని, అక్కడ మంచి వేతనంతో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి సుమారు 130 మంది నుంచి సుమారు రూ.1.50 కోట్లు వసూలు చేసి మోసానికి పాల్పడ్డాడు. బాధితులు కన్నియాకుమరి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు క్రైం బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేపట్టి సంతోష్‌ని అరెస్టు చేశారు. గురువారం కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కి తరలించారు.

### అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు...

నిందితులు ఇళంగోవన్, వాలిక్

**తిరుత్తణి:** ద్విచక్ర వాహనంపై మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని తిరుత్తణి పోలీసులు అరెస్టు చేశారు. తిరుత్తణిలో రాత్రిళ్లు, వేకువజామున అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆ మేరకు పలు ప్రాంతాల్లో నిఘా ఉంచారు. ఈ క్రమంలో చెన్నై పట్టాబిరామపురం బైపాస్‌లో ద్విచక్ర వాహనంపై మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. వారు తిరుత్తణికి చెందిన ఇళంగోవన్, వాలిక్‌గా తెలిసింది. వారి నుంచి 150 మద్యం సీసాలు, బైక్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు.

### గంజాయి కేసులో ఐదుగురు...

క్రైం కార్నర్

**ట్రిప్లికేన్:** ఒడిశా నుంచి తెన్‌కాశి జిల్లాకు గంజాయి తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆ మేరకు జిల్లా పోలీసులు శుక్రవారం కుత్తువలసై-కణక్కపిళ్లైవలసై రోడ్డులో వాహనాల తనిఖీ చేపట్టారు. అప్పుడు మదురై నుంచి వస్తున్న లారీని ఆపి సోదా చేశారు. అక్కడ నెట్టూరుకి చెందిన ఇసక్కికుమార్ నుంచి నలుగురు గంజాయి పొట్లాలు తీసుకోవడానికి యత్నిస్తుండగా పోలీసులు చుట్టుముట్టారు. తర్వాత ఇసక్కికుమార్, అంబైకి చెందిన నయినార్ విగ్నేశ్, రాజారాం, నెట్టూరుకి చెందిన పేచ్చిముత్తు, అయ్యనార్‌కుళంకి చెందిన మనోరంజిత్‌ని అరెస్టు చేశారు. వారి నుంచి 10 కిలోల గంజాయి, లారీ, కారు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు.


ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993


(c) eenadu

## పదో తరగతి విద్యార్థులారా!

# మీ సందేహాలు నివృత్తి చేసుకోండి..

- ఈనాడు- జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫోన్ ఇన్
- ఆదివారం ఉదయం 10 నుంచి 12 గంటల మధ్య

ఈనాడు మీ తోడు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షల సమయంలో ఎలా ఉండాలి? ఏయే పాఠ్యాంశాలపై పట్టు సాధించాలి? ప్రణాళికలు ఎలా సిద్ధం చేసుకోవాలి.. ఇలాంటి అనుమానాలు, సబ్జెక్టులపై సందేహాలు నివృత్తి చేసుకోవడానికి 'ఈనాడు- జిల్లా విద్యాశాఖ' సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం (22వ తేదీన) ఫోన్ ఇన్ కార్యక్రమం జరగనుంది. ఉదయం 10 నుంచి 12 గంటల మధ్య ఈ కింద ఇచ్చిన ఫోన్ నంబర్లలో ఆయా సబ్జెక్టుల్లో నిపుణులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారు. మీ సందేహాలను ఫోన్ ద్వారా తెలియజేస్తే సమాధానాలు ఇస్తారు. ఎలాంటి ఆహారం తీసుకోవాలి.. ఒత్తిడిని ఎలా జయించాలో చెప్పడానికి మానసిక, న్యూట్రీషియన్ సైతం అందుబాటులో ఉంటారు.

| ఉపాధ్యాయుడు | సబ్జెక్టు | నంబరు |
|---|---|---|
| యువశ్రీ మురళి | తెలుగు | 9491312522 |
| సి.కుమార్ | హిందీ | 9848212028 |
| భాగ్యశేఖర్ | ఆంగ్లం | 9440002972 |
| మురళీ | గణితం | 8309831342 |
| రుద్రయ్య | భౌతిక, రసాయన | 9440319812 |
| నీలకంఠం | జీవశాస్త్రం | 8886026275 |
| కె.సురేష్ | సాంఘికశాస్త్రం | 94417 75926 |

హేమలత, న్యూట్రీషియన్, మానసిక నిపుణురాలు: 94900 28939

ఇతర సమస్యలపై డీఈవో కుమార్, పరీక్షల నిర్వహణ ప్రత్యేకాధికారిణి సుధ 96528 86699 సమాధానాలు ఇస్తారు.

## మోడు.. బాగుంది చూడు

తిరుపతి ఈఎస్ఐ ఆసుపత్రి వద్దనున్న అన్న క్యాంటీన్ ముందు మోడువారిన చెట్టును కాండం వరకు తొలగించి మిగిలిన భాగానికి సేవ్ బ్రీత్ అంటూ వేసిన పెయింటింగ్ ఆకట్టుకుంటోంది. అక్కడికి వచ్చేవారు ఆ మోడును ఆసక్తిగా తిలకిస్తున్నారు.

- ఈనాడు, తిరుపతి

# మఠం ఆస్తులు.. చేసెయ్ ఖతం

- హాథీ రాంబావాజీ భూములపై కన్నేసిన భూబకాసురులు
- తిరుపతి సహ ఇతర రాష్ట్రాల్లోనూ అన్యాక్రాంతం

తిరుపతి (బైరాగి పట్టెడ), న్యూస్‌టుడే: ఏడుకొండల వాడికి పరమ భక్తుడు.. స్వామివారితో కలిసి పాచికలాడిన ధన్యజీవి హాథీ రాంబావాజీ. ఆయన పేరిట వెలసిన మఠానికి భక్తులు సమర్పించిన వేల కోట్ల రూపాయల ఆస్తులు ఇప్పుడు అన్యాక్రాంతమవుతున్నాయి. తిరుపతి నడిబొడ్డు నుంచి ముంబయి మహా నగరం వరకు మఠం భూములు, భవనాలు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. కొందరు నకిలీ పత్రాలు సృష్టించి మఠం ఆస్తులను భోంచేస్తుంటే, వ్యవస్థలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి.

ఇటీవల తమిళనాడులోని కడలూరులో రూ.75 కోట్ల విలువైన ఆస్తి, ఆరు ఎకరాల మఠం భూమిని స్వాధీనం చేసుకున్న తరహాలోనే, మిగతా వాటి వ్యవహారంలో కూటమి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని బావాజీ భక్తులు కోరుతున్నారు.

మఠం స్థలంలో వెలుస్తున్న నిర్మాణాలు

### దోపిడీ పర్వం ఇలా..

- ముంబయి నగరంలో మఠానికి సుమారు 120 ఎకరాల భూమి ఉంది, దీని విలువ రూ.కోట్లలో ఉంటుంది. ఓ నకిలీ మఠం అక్కడి భవనాల నుంచి నెలనెలా రూ.కోట్ల అద్దె వసూలు చేస్తూ స్వాహా చేస్తున్నారని గతేడాది అక్టోబరులో పోలీసులకు ఫిర్యాదు వచ్చింది. నేటికి ఎలాంటి చర్యలు లేవు.
- చెన్నైలోని రాయపేటలో రూ.కోట్ల విలువైన భూమిలో ఒక ప్రైవేటు పాఠశాల నడుస్తోంది. పిల్లయార్ కోయిల్ స్ట్రీట్‌లోని భవనాల నుంచి వస్తున్న అద్దెలు మఠం బ్యాంకు ఖాతాకు చేరడం లేదు.

### హరి జవహర్‌లాల్‌పైనే ఆశలు..

గతంలో మఠం కస్టోడియన్‌గా వ్యవహరించిన హరి జవహర్‌లాల్ ప్రస్తుతం దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. మఠం ఆస్తులు, అక్కడ జరుగుతున్న లోటుపాట్లపై ఆయనకు పూర్తి అవగాహన ఉంది. ఆయన నేతృత్వంలో లేదా విశ్రాంత న్యాయమూర్తితో ఒక కమిటీని ఏర్పాటు చేసి, రికార్డులను ప్రక్షాళన చేయాలని భక్తులు కోరుతున్నారు.

### తిరుపతి చుట్టూ 'చెర'..

తిరుపతి నగరంతో పాటు రూరల్ పరిధిలోని తుమ్మలగుంట, పేరూరు, పుదిపట్ల, అవిలాల, తిరుచానూరు ప్రాంతాల్లో దాదాపు 1,300 ఎకరాలు ఇతరుల చేతుల్లో ఉన్నాయి. ఇవి రిజిస్ట్రేషన్లకు వీలులేని '22ఎ' నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ, విద్యుత్ బిల్లులు, ఇంటి పన్నుల పేరుతో కొందరు నివాసాలు ఏర్పాటు చేసుకుని అక్రమంగా అనుభవిస్తున్నారు. నగరంలోని అనంత వీధి, పాత హుజూరు ఆఫీసు, మంచినీళ్లకుంట వంటి కీలక ప్రాంతాల్లోని భవనాలకు నామమాత్రపు అద్దెలు కూడా చెల్లించడం లేదని తెలుస్తోంది. సుమారు రూ.10 కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయి. అవిలాల సమీపంలోని 317 ఎకరాలను తమ సొంతం చేసుకునేందుకు కొందరు రాజకీయ పలుకుబడితో పావులు కదుపుతున్నారు. మఠం నిర్వహణకు పూర్తి స్థాయి అధికారులు లేకపోవడం పెద్ద శాపంగా మారింది. మరోవైపు గతంలో మహంతుగా ఉన్న అర్జునదాస్ మళ్లీ పగ్గాలు చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

# అవినీతికి రిజిస్ట్రేషన్

కనిపించని 1100 నంబరు బోర్డులు

రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖలో అవినీతి జోరు కొనసాగుతూనే ఉంది. రియల్ టైం గవర్నెన్స్ సిస్టమ్ (ఆర్‌టీజీఎస్) ద్వారా ప్రతి 15 రోజులకోసారి క్రయ, విక్రయదారుల నుంచి సేకరిస్తున్న అభిప్రాయాలు అదే మాట చెబుతున్నాయి. అవినీతి.. సేవల విషయంలో తిరుపతి జిల్లా రాష్ట్రంలో మొదటి పది స్థానాల్లో అటుఇటుగా కొనసాగుతోంది. ఫిబ్రవరి మొదటి పక్షంలో సేకరించిన 40 శాతం అభిప్రాయాలు అవినీతి జరుగుతున్నట్లు వెల్లడించాయి. జిల్లాలోని రూరల్ ప్రాంత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో అవినీతి ఎక్కువగా జరుగుతున్నట్లు.. పట్టణ ప్రాంతాల రిజిస్ట్రేషన్‌దారులు తక్కువ అవినీతి ఉన్నట్లు వ్యక్తపరిచారు.

### మీ కోసం హెల్ప్‌లైన్ ఏదీ..

అన్ని దస్త్రాలు సక్రమంగా ఉన్నా మరిన్ని పత్రాలు తీసుకురావాలని తిరుకాసులు పెడుతున్నా.. స్లాట్ బుకింగ్ చేసుకున్నా రిజిస్ట్రేషన్ ఆలస్యం చేసినా.. సిబ్బంది అనుచితంగా ప్రవర్తించినా.. అధిక వసూళ్ల పేరిట అవినీతికి దిగినా.. స్టాంప్ డ్యూటీ, మార్కెట్ విలువల సమస్యలు వచ్చినా.. ఆన్‌లైన్ సేవల్లో లోపాలు ఉన్నా మీ కోసం టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 1100కు ఫిర్యాదు చేయవచ్చు. అలాంటి సమస్యలు ఎదుర్కొనే రిజిస్ట్రేషన్ దారులు సంబంధిత నంబరుకు ఫిర్యాదు చేయాలని ప్రభుత్వం కోరుతూ.. ఆ బోర్డులను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని ఆదేశించింది. కానీ జిల్లాలోని ఏ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 1100 బోర్డులు కనిపించడం లేదు. ఒకటి రెండుచోట్ల పెట్టినా ప్రజలకు కనిపించని ప్రదేశాలలో ఉంచారు. ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరిగే తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి దస్త్రాలు వెనక్కి పంపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

న్యూస్‌టుడే, తిరుపతి(నేరవిభాగం)

## వేసవి సెలవుల్లో భక్తులకు విస్తృత ఏర్పాట్లు

తిరుమల, న్యూస్‌టుడే: త్వరలో ప్రారంభం కానున్న వేసవి సెలవులు, రద్దీకి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. పద్మావతి అతిథిగృహంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. రెండుమూడు సంవత్సరాల వేసవి డేటాను విశ్లేషించి దర్శనాలు, భక్తులు వేచిఉండే సమయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించామన్నారు. కుటుంబాలతో కలిసి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో వసతి సదుపాయాలు, అన్నప్రసాదం నిర్వహణను మరింత సమర్థంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. సామాన్య భక్తుల నిరీక్షణ సమయాన్ని తగ్గించి వీలైనంత త్వరగా దర్శనం కల్పించడంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు వెల్లడించారు. ఈ పర్యాయం ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచి తక్షణ నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. గత వేసవిలో రోజుకు 80-82 వేలమందికి దర్శనం కల్పించామని, 2026లో జనవరిలో రోజుకు సగటున 74 వేల మందికి పైగా దర్శనం కల్పించినట్లు తెలిపారు. తితిదే సీఈ సత్యనారాయణ, ట్రాన్స్‌పోర్ట్ జీఎం శేషారెడ్డి, డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, సోమన్నారాయణ, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, వీజీవో సురేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకయ్యచౌదరి

## ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి ప్రవేశాలు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జిల్లాలోని ఐదు ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు డీఈవో కేవీఎన్ కుమార్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 31లోపు ఏదేని ఇంటర్నెట్ కేంద్రం నుంచి దరఖాస్తు చేయాలని, ఓసీ, బీసీలు రూ.200, ఎస్సీ, ఎస్టీలు రూ.125 చెల్లించాల్సి ఉంటుందన్నారు. పరీక్షలో పొందిన మార్కులు, రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రవేశాలు ఉంటాయని, ఇతర వివరాలకు పాఠశాలల ప్రిన్సిపాళ్లను లేదా విద్యాశాఖాధికారులను సంప్రదించాలన్నారు.

**వివరాలకు:** www.cse.ap.gov.in లేదా www.apms.pacfss.in చూడాలన్నారు.

## విత్తన కర్మాగారం..

# రైతన్నకు దూరం

### ప్రశ్నార్థకంగా ఏపీసీడ్స్ మనుగడ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన విత్తనాభివృద్ధి (ఏపీసీడ్స్) సంస్థ వెలవెలబోతోంది. రబీ సీజన్ ప్రారంభం నుంచీ ఇదే పరిస్థితి. రబీలో విత్తనాల కోసం, పంట ఉత్పత్తులు చేతికందాక ఎప్పుడూ సందడిగా ఉండేది. దాదాపు నాలుగు నెలలుగా రైతులు ఈ సంస్థ వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేకుండా పోయింది. ఇలా రెండు, మూడేళ్లు గడిస్తే చివరకు ఏపీసీడ్స్ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదముంది. ప్రత్యామ్నాయం వైపు అడుగులు వేయాల్సిన సమయం వచ్చింది.

**మార్పునకు తగ్గట్టు అడుగులు..:** రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం 1977లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్రంగా ఈ సంస్థను ఏర్పాటు చేసింది. సంస్థ పరంగా ఉన్న వాటాదారులకు ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలు అందజేయడం, పంటలు పండించాక వాటిని కొనుగోలు చేయడం ఏపీసీడ్స్ ప్రధాన భూమిక. అలా వచ్చిన విత్తనాలను శుద్ధి చేసి రైతులకు విక్రయిస్తూ వస్తోంది.

### జొన్నల నుంచి వరికి మారి

సంస్థ ప్రారంభం నుంచి జొన్న విత్తనాలను బైబ్యాక్‌లో ఇస్తూ సంస్థ ఎంతో పురోభివృద్ధి దిశలో పయనించింది. తెగుళ్ల బెడదతో పాతికేళ్లకు పరిస్థితి అధ్వానంగా మారిపోయింది. ప్రత్యామ్నాయంగా వరి విత్తనాలు పంపిణీ, మళ్లీ వాటిని వాటాదారులైన రైతుల నుంచి కొనుగోలు చేయడం, శుద్ధి చేసి రైతులకు సాధారణ విక్రయాల ద్వారా అందుబాటులోనికి తీసుకువస్తూ వచ్చింది. దాదాపు 35 ఏళ్లు ఇలా నడిచింది.

### తెలంగాణ సంస్థల ఆధిపత్యం

కరోనాలో వరి వంగడాల విక్రయాలపై పూర్తిగా దెబ్బపడింది. భారీగా విత్తన నిల్వలతో ఏపీసీడ్స్‌కి తీవ్ర స్థాయిలో నష్టాలు వచ్చాయి. అప్పటి నుంచి వరి వంగడాలు ఏటా మిగిలిపోవడం, నష్టాలు రావటం పరిపాటిగా మారింది. తెలంగాణ ప్రైవేటు విత్తన కంపెనీల ధాటికి తట్టుకోలేక గతేడాది రబీ సీజన్‌లో ఒక్క ధాన్యం గింజను కూడా వాటాదారులైన రైతులకు ఇవ్వలేని గడ్డు పరిస్థితికి చేరింది.

నిరుపయోగంగా ప్రాసెసింగ్ యంత్రాలు

### పచ్చిరొట్ట విత్తనాల వైపు

పొలాల్లో భూసారాన్ని పెంచే పచ్చిరొట్ట విత్తనాలకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఎక్కువ డిమాండ్ ఉంది. ఏటా ఏపీసీడ్స్ సంస్థ దాదాపు 60 నుంచి 70 వేల క్వింటాళ్లు టెండర్ల ద్వారా కొనుగోలు చేస్తోంది. వరికి ప్రత్యామ్నాయంగా జనుము, జీలుగలు బైబ్యాక్ పద్ధతిలో పంపిణీ చేయడం, పండించిన పంటను ప్రభుత్వ పరంగా కొనుగోలు చేసి తద్వారా వాటిని రైతులకు అందుబాటులోనికి తీసుకురావాలని ఇక్కడి అధికారులు నిర్ణయించారు. మరో నెలలో కసరత్తు పూర్తి చేసి బైబ్యాక్ విధానం రైతులకు విత్తనాలు పంపిణీ చేసే దిశగా ఏపీసీడ్స్ సిద్ధం కావాల్సి ఉంది.

# ఆర్టీసీ సేవలు

- బస్టాండ్లలో వసతులపై ప్రయాణికుల అసంతృప్తి
- ఐవీఆర్ఎస్ సర్వేలో వెల్లడి

ఈనాడు డిజిటల్, తిరుపతి: ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి జిల్లాలో ఆర్టీసీ ప్రయాణం భద్రంగానే ఉంటోంది.. సిబ్బంది తీరు సంతృప్తికరంగానే ఉంటోంది.. కానీ, బస్టాండులో అడుగుపెడితే మాత్రం ప్రయాణికులకు చుక్కలు కనిపిస్తున్నాయి. గొంతు తడుపుకొందామంటే గుక్కెడు నీళ్లు దొరకని దుస్థితి. కాలకృత్యాలు తీర్చుకుందామంటే ముక్కు మూసుకోవాల్సిన దుర్గంధం. ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (ఐవీఆర్ఎస్)' సర్వేలో ఆర్టీసీ లోపాలు వెలుగు చూశాయి.

తిరుపతి పల్లె వెలుగు, శ్రీహరి బస్టాండ్ వద్ద ఉచిత మూత్రశాల పరిస్థితి

### ప్రవర్తన భేష్.. కానీ సౌకర్యాలేవి?

- జిల్లాలో తిరుపతి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, సత్యవేడు.. తదితర ప్రాంతాల్లో బస్టాండ్లు ఉన్నాయి. ప్రభుత్వం ఐవీఆర్ఎస్ విధానం ద్వారా ఐదు ప్రశ్నలతో ప్రయాణికుల అభిప్రాయాలను నేరుగా తీసుకుంటోంది. ఈ సర్వేలో తిరుపతి జిల్లాకు సంబంధించి ఆసక్తికర, ఆందోళనకర విషయాలు వెలుగుచూశాయి.
- డ్రైవర్లు, కండక్టర్ల ప్రవర్తన ఎలా ఉంది? ప్రయాణం సురక్షితంగా ఉందా? అని అడగ్గా 80 శాతానికిపైగా ప్రయాణికులు బాగుందని చెప్పారు.
- బస్టాండ్లలో తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణ గురించి అడిగిన ప్రశ్నలకు మాత్రం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దాదాపు 54 నుంచి 60 శాతానికి పైగా బాగాలేదని తేల్చి చెప్పారు.

### ఐవీఆర్ఎస్ సర్వేలో ఇలా (శాతాల్లో )

| ప్రశ్న (అంశం) | ఉంది | లేదు |
|---|---|---|
| డ్రైవర్, కండక్టర్ ప్రవర్తన బాగుందా? | 82 | 18 |
| బస్సు ప్రయాణం బాగానే ఉందా? | 83 | 17 |
| పారిశుద్ధ్య నిర్వహణ తీరు బాగుందా? | 55 | 45 |
| తాగునీటి సౌకర్యం ఉందా? | 44 | 56 |
| మరుగుదొడ్ల వసతి ఉందా ? | 40 | 60 |

### వేసవికి ముందే దిద్దుబాటు చర్యలు: జగదీష్, డీపీటీవో

సర్వేలో తాగునీరు, మరుగుదొడ్ల విషయంలో ప్రతికూల స్పందన రావడం, రానున్నది వేసవి కాలం కావడంతో ప్రయాణికుల ఫిర్యాదుల మేరకు తక్షణ దిద్దుబాటు చర్యలు చేపడుతున్నాం. తాగునీటి సమస్యను తీర్చేందుకు జిల్లా కేంద్రమైన తిరుపతిలో కొత్తగా ఆరు పాయింట్లను ఏర్పాటు చేస్తున్నాం. పల్లెవెలుగు బస్టాండ్లో రెండు వైపులా నీటి వసతి కల్పిస్తున్నాం.

సంకల్ప పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

# సర్వేశ్వరా.. జయమంగళం

ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముత్యపు కవచాలతో ముస్తాబైన ఉత్సవర్లు.. వేద పండితుల మంత్రఘోష, ఓం నమఃశివాయ. హరహర మహాదేవ అంటూ భక్తుల జయజయధ్వానాల మధ్య ధ్వజావరోహణ ఘట్టం ఆద్యంతం ఆగమోక్తంగా జరిగింది. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం విశేష రీతిలో ముస్తాబైన ఉత్సవమూర్తులను ధ్వజస్తంభం వద్దకు తీసుకువచ్చారు. ధ్వజావరోహణ క్రతువును ఆలయ అనువంశిక ప్రధాన దీక్షా గురుకుల్ స్వామినాథన్ ప్రారంభించారు. ధ్వజారోహణం సందర్భంగా ధ్వజస్తంభం మీదకు అధిరోహించిన వృషభ ధ్వజ సంకేతం కల్గిన దవళ వస్త్రాన్ని, భక్తులు సమర్పించిన చీరలను ఆగమోక్తంగా కిందకు దించారు. ధ్వజస్తంభ పీఠానికి ప్రత్యేక అభిషేకాలు జరిపి ధూప, దీప, నివేదనలు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

సోమస్కందమూర్తికి విశేష అలంకరణలు

కొడి వస్త్రాలను కిందకు దించుతున్న అర్చకులు


104FM Tirupati 104 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వానేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| కాలేజీ స్టైల్ | సా॥ 5 - రా॥ 9 |
| ఈఎఫ్ఎమ్ సరాగాలు | రా॥ 9 - రా॥ 11 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 11 - తె॥ 5 |

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499



సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290


## అనధికార ఉద్యోగులను సాగనంపిన అధికారులు

స్పందనకు వందనం

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సంవత్సరాల తరబడి ఉద్యోగులుగా చలామణి అవుతున్న ఇద్దరిని అధికారులు శుక్రవారం సాగనంపారు. 'ఉద్యోగే కాదు.. అయినా విధులు' శీర్షికతో శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. అనధికారిక వ్యక్తిని సహాయకుడిగా నియమించుకొని అతడి ద్వారా అన్ని పనులు చక్కబెట్టుకుంటున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, కమిషనర్ ఎన్.మౌర్య ఉపకమిషనర్ అమరయ్యను ఆదేశించారు.

## సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 12 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శనివారానికి 15 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు.

## ఏకసభ్య కమిషన్‌తో ఎవరిపై చర్యలు?

ఈనాడు- తిరుపతి: కల్తీ నెయ్యి వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించిన నేపథ్యంలో ఎవరిపై చర్యలు తీసుకుంటారన్నది చర్చనీయాంశమైంది. విశ్రాంత ఐఏఎస్ దినేష్‌కుమార్‌ను నియమించిన నేపథ్యంలో ఆయన ప్రభుత్వానికి ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) సమర్పించిన నివేదికను అధ్యయనం చేయనున్నారు. ఇప్పటికే సిట్ బృందం గత ప్రభుత్వంలో కొనుగోళ్లలో జరిగిన అవకతవకలు, కొనుగోళ్ల విధానంలో చేయాల్సిన మార్పులపై సర్కార్‌కు పలు సిఫార్సులు చేసింది. ఇదే సమయంలో ఎవరెవరికి ఇందులో బాధ్యత ఉందో లేఖలో వివరించింది. ఈవోలుగా పనిచేసిన అనిల్ సింఘాల్, ధర్మారెడ్డి, ఆర్థిక సలహాదారు, అకౌంట్స్ అధికారి బాలాజీల తోపాటు ప్రత్యేక ఆహ్వానితులుగా ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి, భూమన కరుణాకరరెడ్డి, నాటి తితిదే బోర్డుకూ పాత్ర ఉందని స్పష్టం చేసింది. వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఏకసభ్య కమిషన్ నివేదిక ఇస్తుందా? లేదా? ఇంకెవరైనా భాగస్వాములుగా ఉన్నారా? అన్నది తేలుస్తుందా? అనే విషయం తెలియాలంటే వేచి చూడాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కమిషన్‌కు ఇందుకు సంబంధించి 45 రోజుల గడువు విధించింది.


శుభస్వీకరణ

మా తల్లిగారు శ్రీమతి అవినేని వనజాక్షి గారు 10.02.2026 మంగళవారం స్వర్గస్థులైనారు.

కీ॥శే॥ అవినేని వనజాక్షి గారు

W/o.కీ॥శే॥ అవినేని జయరామా నాయుడు,

మరణం: 10.02.2026

కర్మక్రియలు

22.02.2026 వ తేది ఆదివారం ఉ.10.30గం॥లకు మా స్వగృహం నెం.20, టెంపుల్ టౌన్ విల్లాస్, రామతులసి కళ్యాణ మండపం రోడ్డు తిరుపతి నందు జరుగునని తెలియజేయడమైనది.

మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శోకతప్త హృదయాలతో...

కుమారులు: అవినేని ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్

అవినేని జయప్రకాష్ USA

కుమార్తె: డా॥ఎ.స్వర్ణలత మరియు కుటుంబసభ్యులు



(c) eenadu

సువర్ణముఖి నదీ తీరంలో శ్రీకాళహస్తీశ్వరాలయ విహంగ వీక్షణం

## 'పంచభూత' ప్రశస్తి.. శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరుని నిజరూప దర్శనం తెలియజేసే చిత్రం

నీరు, భూమి, వాయువు, అగ్ని, ఆకాశాలను పంచభూతాలుగా పిలుస్తారు. ఒక్కో అంశకు.. ఒక్కో శైవ క్షేత్రం మహిమాన్విత ప్రదేశాలుగా ఖ్యాతి గడించాయి. ఈ ఆలయాల శిల్పకళ, నిర్మాణ శైలి చాలా వరకు ఒకే విధంగా ఉంటాయి. వీటిల్లో నాలుగు తమిళనాడులో ఉంటే.. తెలుగు రాష్ట్రంలో ఉన్న ఏకైక పంచభూత క్షేత్రంగా శ్రీకాళహస్తి ఖ్యాతి గడించింది.

**ప్రాభవం..:** జంబుకేశ్వరంలో జల లింగం, కంచిలో పృథ్వీలింగం, తిరువణ్ణామలైలో అగ్నిలింగం, చిదంబరంలో ఆకాశలింగాలుగా పిలుస్తారు. ఇవన్నీ తమిళనాడులో శైవ క్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి.

**ప్రాణం ఉన్న శివలింగం..:** పంచభూతాల్లో అత్యంత అవశ్యమైనది వాయువు. వాయు సంబంధిత శివక్షేత్రంగా శ్రీకాళహస్తి ఎంతో ఖ్యాతి గడించింది. ఇక్కడున్న శివలింగాన్ని అర్చకులు కూడా తాకరు. శంఖువు ద్వారా పచ్చకర్పూర జలాన్ని శివలింగాన్ని తాకకుండా పైనుంచి అభిషేకిస్తారు. శివలింగానికి ఎలాంటి అలంకరణలు ఉండవు. అభిషేకం అయ్యాక ఒక మారేడు పత్రాన్ని మాత్రం అలంకరిస్తారు. అలంకరణలన్నీ ముందుగా ఉన్న కవచానికే. అందుకే దాన్ని అలంకార కవచంగా పిలుస్తుంటారు. శ్వాస తీసుకుంటే శివం.. శ్వాస నిలిచిపోతే శవం. ఇక్కడి ఆలయంలో శివయ్య ఉచ్ఛ్వాస, నిచ్ఛ్వాసలకు ప్రతీకగా స్వామి వారి పక్కనున్న దీప శిఖలు కదులుతుంటాయి. ఇక గర్భాలయంలో ఉన్న దీపాలన్నీ నిశ్చలంగా ఉండటం విశేషం. అందుకే ఇక్కడి ఆలయంలో ఉన్నది ప్రాణమున్న శివలింగంగా భక్తులచే విశేష పూజలు అందుకుంటున్నారు. వాయు సంబంధితం కావడంతో వాయు లింగేశ్వరాలయంగా ఖ్యాతి గడించింది. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

# చదువుల తల్లికి స్వర్ణ హారం

❖ 'కృష్ణదేవరాయ విద్యా, సాంస్కృతిక సంస్థ' సేవా ప్రస్థానం
❖ నేడు స్వర్ణోత్సవాలు

**ఈనాడు డిజిటల్, తిరుపతి:** చదువుకోవాలనే తపన ఉన్నా.. పేదరికం సంకెళ్లు వేస్తే ఆ విద్యార్థి ఆవేదన వర్ణనాతీతం. సరిగ్గా ఐదు దశాబ్దాల క్రితం.. చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలం దిగువమాఘం గ్రామంలో తండ్రిని కోల్పోయి, చదువుకు దూరమైన ఓ బాలుడి కన్నీటిని చూసి చలించిపోయారు మాజీ మంత్రి గల్లా అరుణకుమారి. స్నేహితులు, తెలిసిన వారి దగ్గర వంద రూపాయలు సేకరించి ఆ విద్యార్థిని బడికి పంపి.. భవిష్యత్తును నిలబెట్టారు. నాడు నాటిన ఆ చిన్న విత్తనమే.. నేడు మహా వృక్షమైంది. వేలాది మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది. అదే 'కృష్ణదేవరాయ విద్యా, సాంస్కృతిక సంస్థ'. నేడు స్వర్ణోత్సవాలు జరుపుకొంటోంది.



సంస్థకు గతేడాది విద్యార్థుల ఉపకార వేతనాల కోసం ఇస్తున్న రూ.50 లక్షల డిపాజిట్ చెక్కును ఆవిష్కరిస్తున్న వ్యవస్థాపకురాలు గల్లా అరుణకుమారి, అధ్యక్షురాలు రమాదేవి, సభ్యులు, అతిథులు

❖ ఏటా 240 మందికి పైగా విద్యార్థులు, క్రీడాకారులకు చేయూత
❖ ఇప్పటివరకు 3,540 మందికి ఉపకార వేతనాల అందజేత
❖ పంపిణీ చేసిన సాయం రూ.5 కోట్లు
❖ ఆర్థిక స్తోమత లేని మెరిట్ విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.25-50 వేల చొప్పున సాయం

### ఇవీ అర్హతలు..

గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, 90 శాతం పైగా మార్కులు సాధించి, ఆర్థికంగా వెనుకబడిన వారు ఈ ఉపకార వేతనాలకు అర్హులు. www.keca.org.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

### దాతలకు ఆహ్వానం

ఈ మహత్కార్యంలో భాగస్వాములు కావాలనుకునే దాతలు వెబ్‌సైట్ ద్వారా విరాళాలు అందించొచ్చు. ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుంది.

### గాంధీ జయంతి రోజు పండగలా..

ఏటా అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున ఉపకార వేతనాల పంపిణీ పండగలా నిర్వహిస్తారు. విద్యార్థులకు కేవలం చెక్కులిచ్చి పంపకుండా ప్రముఖులతో మోటివేషన్ తరగతులు నిర్వహిస్తారు. ప్రస్తుతం డాక్టర్ రమాదేవి అధ్యక్షతన, కార్యదర్శి మహదేవనాయుడు, సభ్యుల ఆధ్వర్యంలో పారదర్శకంగా విద్యార్థులను ఎంపిక చేస్తున్నారు. దాతల సహకారం, బ్యాంకు వడ్డీలతో ప్రస్తుతం సంస్థ రూ.12 కోట్ల కార్పస్ ఫండ్ కలిగి ఉంది. దీని ద్వారా వచ్చే వడ్డీ, ఏటా వచ్చే విరాళాలతో ఈ సేవా కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతోంది.

### రూ.100తో మొదలై..

యాభై ఏళ్ల క్రితం ఓ బాలుడి కోసం పాకెట్ మనీ పది రూపాయలకు తోడు మిత్రుల సాయంతో రూ.100 కూడబెట్టి పంపడంతో మొదలైన చిన్న ఆలోచనే నేడు ఈ సంస్థగా మారింది. మాకు పెళ్లయ్యాక కోయంబత్తూరు నుంచి మనీ ఆర్డర్ల ద్వారా, తర్వాత అమెరికాకు వెళ్లినప్పుడు అక్కడ కష్టించి పనిచేసి కూడబెట్టిన సొంత డబ్బుతో దీన్ని ఓ ట్రస్టుగా నిలబెట్టాం. ఈ స్వర్ణోత్సవాల వేళ మా అమ్మాయి(డా. రమాదేవి గొరినేని) ఈ బాధ్యతలను ముందుకు తీసుకెళ్తుండటం సంతోషంగా ఉంది.

- గల్లా రామచంద్రనాయుడు, అరుణకుమారి, సంస్థ వ్యవస్థాపకులు

సమావేశంలో మాట్లాడుతున్న లంకా దినకర్

## కేంద్రరాష్ట్రాల ఆర్థిక నిర్వహణను చక్కబెట్టాలి

**తిరుపతి (గాంధీరోడ్డు):** గత వైకాపా ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్, ఉపాధిహామీ పథకం వంటి కేంద్ర ప్రభుత్వ నిధులను మళ్లించిందని, జల్‌జీవన్ మిషన్ నిధులు పూర్తిస్థాయిలో ఖర్చు చేయలేదని 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ ఆరోపించారు. తిరుపతిలోని భాజపా జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన 'వారధి' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన చర్చలు జరిగి ఆర్థిక నిర్వహణను చక్కబెట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కల్తీ నెయ్యిపై సీబీఐ విచారణ చేపట్టి చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని, తప్పు చేసినవారికి కచ్చితంగా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. భాజపా జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ నరేష్ బాబు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## విమానాశ్రయ పెండింగ్ పనులు పూర్తి చేయండి

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

అధికారులతో సమీక్షిస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**రేణిగుంట:** రేణిగుంట విమానాశ్రయ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అధికారులను ఆదేశించారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం శుక్రవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చిన ఆయన విమానాశ్రయంలో అధికారులతో సమీక్షించారు. నూతన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, సాంకేతిక భవనం, విస్తరించిన టెర్మినల్, ఫ్లోరింగ్ పనులు పరిశీలించారు. ప్రణాళిక దశలోని పలు సివిల్ పనులు, డీజీసీఏ సూచించిన రన్‌వే స్ట్రిప్ బలోపేతం, సింపుల్ అప్రోచ్ లైటింగ్ వ్యవస్థ, భూసేకరణ మ్యుటేషన్ పెండింగ్, రన్‌వే ప్రవేశ నిర్మాణ పనుల్ని అధికారులు వివరించారు. పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా, ఏఏఐ ఛైర్మన్ విపిన్ కుమార్, జేసీ గోవిందరావు, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్ పాల్గొన్నారు.

## ముక్కంటి చెంత విదేశీయుల సందడి

వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చిన విదేశీయులు

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం వచ్చిన భక్తులతో ఆలయం సందడిగా నెలకొంది. శ్రీలేక నిలయం భక్తి మార్గ్ కేంద్ర నిర్వాహకులు శ్రీప్రకాశానంద విశ్వనాథ్ గురూజీ చేపట్టే యాత్రలో పాల్గొనేందుకు వచ్చిన దాదాపు 170 మంది విదేశీ భక్తులు వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. జర్మనీ, రష్యా, ఫ్రాన్స్ దేశాల నుంచి వచ్చిన భక్తులు క్రమశిక్షణతో, భక్తిశ్రద్ధలతో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తరించారు.

## వేడుకగా వేదనారాయణుడి గోపుర కలశపూజ

**నాగలాపురం, న్యూస్‌టుడే:** వేదనారాయణుని ఆలయ గోపురాలపై నూతనంగా ప్రతిష్ఠించి బంగారు పూత వేసిన కలశాలకు శుక్రవారం వేద పండితులు పూజలు నిర్వహించారు. మహాసంప్రోక్షణలో భాగంగా ఆలయ మహామండపంలో యాగాలు వైదిక కార్యక్రమాలు, హోమాలు నిర్వహించిన అనంతరం నవకలశ స్నపనాన్ని చేశారు. కలశాలను అభిషేకించి.. హారతులిచ్చారు.

## తితిదేకు రూ.50 లక్షల విరాళం

అదనపు ఈవో వెంకయ్య చౌదరికి విరాళం చెక్కు అందిస్తున్న దాత శివకోటి సిద్ధార్థ

**తిరుమల, న్యూస్‌టుడే:** తితిదే శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు హైదరాబాద్ ఎస్ఆర్‌నగర్‌కు చెందిన శివకోటి సిద్ధార్థ శుక్రవారం రూ.50 లక్షల విరాళం అందించారు. స్థానిక కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరిని కుటుంబ సభ్యులతో కలిసి చెక్కు సమర్పించారు.

## ఉత్సవర్లకు ముత్యపు కవచాల వితరణ

ఉత్సవర్లకు ముత్యాల కవచాన్ని వితరణగా అందిస్తున్న హైదరాబాద్‌కు చెందిన శ్రీరంగ ఎంటర్‌ప్రైజస్ ప్రతినిధులు

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** హైదరాబాద్ శ్రీరంగ ఎంటర్‌ప్రైజస్, అలంకార సేవా ట్రస్టు వ్యవస్థాపకులు ముక్కంటి ఆలయంలోని ఉత్సవమూర్తులకు ముత్యాల కవచాలను వితరణగా ఇచ్చారు. సుమారు రూ.5 లక్షల విలువైన వీటిని శుక్రవారం ఆలయ ఈవో బాపిరెడ్డి కార్యాలయంలో ట్రస్టు వ్యవస్థాపకులైన రాజీరాజేష్, గంగపుత్ర, ప్రియాంక, సుధీర్ చౌహాన్, రాధాకిషన్, నందగౌళీ, గాయత్రి, సతీష్, రేఖా తులసీదాస్ పేర్లతో ఆలయ అధికారులకు అందజేశారు. వీటిని ధ్వజావరోహణ మహోత్సవం సందర్భంగా ఉత్సవమూర్తులకు అలంకరించనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఈఎస్ఐ వైద్యసేవలు మెరుగుపరచండి

రిజిస్టర్ పరిశీలిస్తున్న కమిషనర్ డా.గుంజన్ గుప్తా

**తిరుపతి(వైద్యవిభాగం):** కార్మికరాజ్య బీమా ఆసుపత్రిలో వైద్యసేవలు మరింతగా మెరుగుపరచాలని ఈఎస్ఐ కార్పొరేషన్ కేంద్ర కార్యాలయ మెడికల్ కమిషనర్ డా.గుంజన్ గుప్తా ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఆటోనగర్ రోడ్డులోని ఈఎస్ఐ ఆసుపత్రిని పరిశీలించారు. అత్యవసర విభాగం, ఓపీ రిజిస్ట్రేషన్, ఐపీ విభాగం, వార్డులు, ఫార్మసీ, ఓటీ తదితర విభాగాలను తనిఖీ చేశారు. రోగులు, సిబ్బందితో వైద్యసేవల గురించి ఆరాతీశారు. రోగుల కేస్ షీట్లు, రిజిస్టర్లను పరిశీలించారు. చికిత్స, మందుల సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంఎస్ డా.శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక విద్యాపీఠం ఇంటర్ హాల్‌టికెట్లు విడుదల

**తిరుపతి (విద్య), న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల హాల్‌టికెట్లు విడుదలైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్ తెలిపారు. సంబంధిత అధ్యయన కేంద్రాలు లేదా మనమిత్ర వాట్సప్ సేవ ద్వారా నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.


BERGEN PIPE SUPPORTS

**BERGEN PIPE SUPPORTS INDIA PVT. LTD., SRICITY**

**TENDER NOTICE FOR DISPOSAL OF SCRAP**

Tenders are invited for the Disposal of scrap from the Scrap vendors / suppliers who are well established in the relevant field. Interested Vendors / Suppliers can get the tender forms from the office in office hours

**TERMS AND CONDITIONS :**
- Scrap can be inspected between 10.30 am to 3.00 pm on weekly days or before 24.02.2026
- Quote should be given separately for each variety of scrap.
- The order will be issued for highest bidder Hydra/Mobile crane & manpower required for loading-scope of the scrap customer and loading persons should wear the safety instruments while loading
- The weight made in Bergen weighbridge is final
- Truck should report before 10.00 AM at our Gate and loading should be completed before office hours
- Loading after office hours and late hours not permitted
- Loading should be done under the Supervision of Bergen representative and Bergen reserve the right to stop the loading if any goods other than scrap loaded.
- Tax invoice will be issued and loaded truck will be released on receipt of 100% payment only
- GST @ 18% will be charged on the scrap value
- In case of any damage to Bergen property during loading by your person or crane, the cost of damage will be recovered from the scrap customer.
- Scrap can be discharged within three days from the date the work order is raised

**INTERESTED CANDIDATES CAN CONTACT THROUGH**
**EMAIL : guruswamy.raman@pipesupports.com**
**scrap.bpsi@pipesupports.com or Call us at : +91 90632 75558**

**Sd/- AUTHORISED SIGNATORY**


## 'శ్రమయోగి మాన్‌ధన్' సద్వినియోగం చేసుకోవాలి

మెకానిక్‌కు పింఛన్ కార్డు అందజేస్తున్న ఉప కార్మిక కమిషనర్ చిన్నలలప్ప

**తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే:** అసంఘటిత కార్మికుల కోసం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రమయోగి మాన్‌ధన్ పింఛన్ పథకాన్ని మెకానిక్ కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉప కార్మిక కమిషనర్ చిన్నలలప్ప పేర్కొన్నారు. స్థానిక గాంధీ ట్రస్ట్ భవనంలో నిర్వహించిన తిరుపతి టూవీలర్ మెకానిక్ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 - 40 ఏళ్లలోపు వారు పథకంలో చేరడానికి అర్హులని, వయసును బట్టి నెలకు రూ. 55 నుంచి రూ.200 వరకు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. 60 ఏళ్లు దాటిన తర్వాత నెలవారీ భరోసా పింఛన్ రూ.3వేలు లభిస్తుందన్నారు. అనంతరం మెకానిక్‌లకు పింఛన్ కార్డులు అందజేశారు. సహాయ కార్మిక అధికారులు ప్రవీణ్‌కుమార్, రంగనాథ్, హేమాచారి, ఫారెస్ట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నైనారి శ్రీనివాసులు, అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి, కార్యదర్శి గురునాథ్ ఆచారి, ఉపాధ్యక్షుడు వి.ప్రభు, గౌరవాధ్యక్షుడు టి.జలంధర్, ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

## భద్రతా ప్రమాణాల అమలులో హెచ్‌ఆర్ కీలకం

**తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే:** నూతన కార్మిక కోడ్‌ల అమలులో కట్టుదిట్టమైన చర్యలు అవసరమని.. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు, చట్టబద్ధ బాధ్యతల నిర్వహణలో హెచ్‌ఆర్ విభాగం కీలకమని ఉమ్మడి చిత్తూరు జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వి.రామకృష్ణారెడ్డి తెలిపారు. తిరుపతి చాప్టర్ గ్లోబల్ హెచ్‌ఆర్‌డీ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో, హెచ్‌ఆర్ ఫుట్‌ప్రింట్స్ సహకారంతో నగరంలోని ప్రముఖ హోటల్‌లో శుక్రవారం హెచ్‌ఆర్ సింపోజియం నిర్వహించారు. కనెక్ట్, కొలాబొరేట్, కంట్రిబ్యూట్ అనే థీంతో నిర్వహించిన కార్యక్రమంలో వందమంది వరకు హెచ్‌ఆర్ నిపుణులు, పరిశ్రమల ప్రతినిధులు, అధ్యాపకులు, మేనేజ్‌మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు. హెచ్‌ఆర్ ఫుట్‌ప్రింట్స్ సీఈఓ డా.రాజ్, ప్రెసిడెంట్ వి.వి.ఎస్ శ్రీధర్, శేఖర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వి.రామకృష్ణారెడ్డి


EENADU Classifieds

EDUCATION

COACHING CENTRES

2 నెలల్లో 10th,ఇంటర్ (MPC, Bi.P.C, C.E.C) State Govt బోర్డ్ ద్వారా March 26, పరీక్షలు ఖచ్చితమైన Passతో All CETS Eligible, Exam Center TPT. ✆ 99851 92105, 94406 50496.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

తిరుపతి గెస్ట్‌లైన్ హోటల్‌కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డుకు AB AAVAS Phoenix Tower Smart Homesలో 2 BHK, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA Project. 9505502346.

PLOT FOR SALE

GENERAL

తిరుపతి- తాజ్ హోటల్ మార్గంలో తనపల్లి తర్వాత తుడా అప్రూవల్ ప్లాట్ల సేల్ ప్రారంభం. ధర చాలా తక్కువ. గ్రోత్ ఎక్కువ. సంప్ర:7013157825.

రేణిగుంట, బుగ్గవీధి నుంచి ఇమామ్ వీధిలోకి వెళ్లే కార్నర్ ఇంటి డి.నెం 12-296, వెనుక ఉన్న పడమర ఫేసింగ్ కొ: 29x40 ఉన్న ఖాళీ జాగా అమ్మబడును No Brokers ✆ 94911 35998.

తిరుపతి రామచంద్రాపురం దగ్గర పోలీస్‌స్టేషన్ పక్కన నడవలూరు, మిట్టూరు రోడ్డు నందు కొ: 52.4 x 65.7= 95.63 అం: మొత్తం నార్త్ ఫేసింగ్ ✆ 93900 80854.

తిరుపతి IIT దగ్గర దుర్గిపేరి నందు 25x40 కొలతలతో పడమర ఫేసింగ్ ప్లాట్ కలదు. కేవలం 4,20,000/- మాత్రమే. ✆ 80997 85333.

విశ్వతమాల బృందావనం గార్డెన్స్ వెంచర్ ప్లాట్ నెం: 266, 36 X 60= 60 అంIIలు అమ్మబడును ✆ 95733 07533, 096772 25585.

TO LET

చంద్రగిరి కొత్తపేట, బజారు వీధి dno 2/7, 2 BHK హౌస్, 24hrs వాటర్ మరియు ఏసీతో కలిపి అద్దెకు ఇవ్వబడును ✆ 98858 01024, 94903 62354.

APARTMENTS

TIRUPATI POSTAL Colony 3 BHK New Construction East Facing 1st Floor NRR Enclave - Near Pradepty Residency ✆9440847355

JOBS

Advertising Agency's Marketing Executives. Exp: 2 Years, : Degree & MBA, Office Boy : Inter, Tirupathi ✆ 77992 16807.

Wanted Sales Executive: Job Location Kadapa & Chittoor (Dist.). Qualy: Dip/ B.Tech/ Degree. Exp: Fresher/ 2-3 yrs. Salary: 20-30K + TA & DA. Cont: 83286 75684 or mail: jk medicalsystems@gmail.com

WANTED IMMEDIATELY PRO's & Higher Biology Teacher for a reputed School in Mangalam & Tirupati. Con: 81794 67247.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Job Openings for Tele callers Salary 10,000-25,000 per month work from office, Bairagipatteda, Tirupati ✆ 9789996435.

కపిల్ చిట్స్ (కోస్తా) ప్రై లిమిటెడ్ తిరుపతి రీగల్‌సెల్ సులూరుపేటలో పనిచేయుటకు కలెక్షన్ మేనేజర్స్, అసిస్టెంట్స్ కావలెను. ✆ 98854 75473/ 9705909497

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం జీ:18-20K ✆ 96404 68899, 96402 58899

తిరుపతిలో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, ఎలక్ట్రీషియన్, HR మేనేజర్, బిల్లుబాయ్స్ కావలెను ✆ 93928 46185.

హోటల్ సునీల్‌కృష్ణ - తిరుపతి నందు పనిచేయుటకు ఫ్రంట్ ఆఫీస్ మేనేజర్, రూమ్ బాయ్స్ కావలెను. Cont: 80999 80999, 88866 02345.

తిరుపతి పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 25000+ (పెట్రోలు అలెవెన్స్ + ఇన్సెంటివ్స్) కలదు. ✆ 99662 71155, 92467 88755.

EENADU THE Ec WAY CLASSIFIEDS

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/- Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే

తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును


## ప్రశాంతంగా కోర్టు పోస్టుల భర్తీకి రాత పరీక్ష

**చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే:** జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి శుక్రవారం స్థానిక పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్ష కేంద్రాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక పరిశీలించారు. రికార్డు అసిస్టెంట్ పోస్టుకు 179 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా..169 మంది పరీక్షకు హాజరయ్యారు. ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ పోస్టుకు 136 మంది దరఖాస్తుదారులకు గాను 122 మంది హాజరయ్యారు. ఫలితాలు వెబ్‌సైట్‌లో http://chittoor.dcourts.gov.inలో అందుబాటులో ఉన్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ప్రతిభ ఆధారంగా ఒక పోస్టుకు నలుగురు చొప్పున రెండు పోస్టులకు ఎనిమిది మంది అభ్యర్థులను ఎంపిక చేశామని.. వీరికి మౌఖిక పరీక్ష ఉంటుందని ఆమె తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి భారతి, కోర్టు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రేపు 'సండే ఆన్ సైక్లింగ్'

**తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే:** క్రీడల్లో యువతను ప్రోత్సహించే దిశగా ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ (శాప్) వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆదివారం ఉదయం 6 గంటలకు 'సండే ఆన్ సైక్లింగ్' పేరుతో శ్రీశ్రీనివాస క్రీడా సముదాయం నుంచి ఎస్వీయూ రోడ్డు, పశువైద్య కళాశాల ప్రధాన గేటు మీదుగా ర్యాలీ నిర్వహించనున్నట్లు శాప్ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శశిధర్ తెలిపారు.

## నేడు, రేపు రాష్ట్ర చదరంగం పోటీలు

**తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే:** శాప్ లీగ్ పోటీల్లో భాగంగా తిరుపతిలోని శ్రీశ్రీనివాస క్రీడా సముదాయంలో రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు జరగనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శశిధర్ తెలిపారు. క్రీడాకారులకు వసతి, భోజన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

## రామ్మూర్తి ఘనాపాఠికి కన్నీటి వీడ్కోలు

**చంద్రగిరి, న్యూస్‌టుడే:** వేద.. వేదాంగాలు అవపోసన పట్టిన తితిదే వేద పాఠశాల విశ్రాంత ప్రిన్సిపల్ రామ్మూర్తి ఘనాపాఠి (72) మృతి చెందారు. దేశంలో రుగ్వేదం, యజుర్వేదం వంటి వేదశాస్త్రాలు అధ్యయనం చేసిన అతికొద్దిమంది వేదపండితుల్లో ఆయన ఒకరు. తితిదే వేద పాఠశాలలో వేదం సమగ్రంగా అధ్యయనం చేసి అదే పాఠశాలలో అధ్యాపకులుగా, ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహించి వందలాది మందిని వేదపండితులుగా తీర్చిదిద్దారు. ఉద్యోగ విరమణ అనంతరం చంద్రగిరి మండలం దిగువరెడ్డివారిపల్లిలోని స్వగృహంలో పిల్లలకు వేదం, శాస్త్రం, జ్యోతిషం నేర్పుతూ చివరి వరకు వేదసేవలో తరించారు. ఆయన శిష్యులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోపాటు దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో వేదపండితులుగా కొనసాగుతున్నారు. శుక్రవారం సాయంత్రం ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు.

## సోలార్ విద్యుత్తు సమస్యలకూ పరిష్కారం

ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి

**తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే:** ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలోని సోలార్ విద్యుత్తు వినియోగదారులు తమకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి టోల్‌ఫ్రీ 1912కు డయల్ చేయాలని సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటి తెలిపారు. వాటిని కాల్ సెంటర్ సిబ్బంది నమోదు చేసుకునేలా కొత్తగా అవకాశం కల్పించామని, ఐవీఆర్ఎస్ విధానంలో డయల్ ప్యాడ్‌లోని నంబరు 5ను నొక్కడం ద్వారా వాటిని నమోదు చేయవచ్చన్నారు. ఫిర్యాదుల ఆధారంగా సోలార్ సంస్థలు నిర్దిష్ట సమయంలోగా సమస్యలు పరిష్కరిస్తాయని, వినియోగదారుల ఫీడ్‌బ్యాక్ కూడా తీసుకుంటామన్నారు.

## తిరుమలలో ముగ్గురు దళారుల అరెస్టు

**తిరుమల, న్యూస్‌టుడే:** తిరుమలలో నకిలీ ఆధార్‌కార్డులతో వసతి గదులు పొందుతున్న ముగ్గురు దళారులను తిరుమల టూటౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సీఐ శ్రీరాముడు తెలిపిన వివరాలమేరకు.. మహారాష్ట్రలోనిహింగోలి జిల్లాకు చెందిన గంగాప్రసాద్ కేశవరావ్ ఖరోడే, కడపకు చెందిన వందవాసి దినేష్, తెలంగాణ రాష్ట్రం ఖమ్మంకు చెందిన పత్తిపాటి కిశోర్‌కుమార్‌లు తిరుమలలో భక్తులకు గదులు దొరకకపోవడాన్ని ఆసరాగా చేసుకొనేవారు. నకిలీ ఆధార్‌కార్డులు ఉపయోగించి రూ.50, రూ.100 గదులు పొందుతూ వాటిని తితిదే నిర్ణయించిన ధరలకంటే అధికంగా రూ.1000 నుంచి రూ.3000 వరకు విక్రయించి సొమ్ము చేసుకునేవారు. తితిదే విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది ఫిర్యాదుతో కేసునమోదు చేసిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. రెండు శ్యామ్‌సంగ్ ఫోన్లు, ఆరు నకిలీ ఆధార్‌కార్డులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. భక్తులు గదుల కోసం తితిదే సూచించిన అధికారిక మార్గాలను మాత్రమే అనుసరించాలని, దళారుల మాయలో పడకూడదని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

నిందితులతో సీఐ శ్రీరాముడు తదితరులు

## రోడ్డు ప్రమాదంలో ఆడియాలజిస్ట్ మృతి

### హెల్మెట్ పెట్టుకోకపోవడంతో తీవ్ర రక్తస్రావమై..



దీప్తి చరిష్మ (పాతచిత్రం)

**తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే:** ట్రాక్టర్ ఢీకొట్టడంతో చక్రం కిందపడిన మహిళ దుర్మరణం పాలయ్యారు. అలిపిరి సీఐ రామ్‌కిశోర్ వివరాల మేరకు.. 'తిరుపతి సుబ్బారెడ్డినగర్‌లో కృష్ణచైతన్య, దీప్తిచరిష్మ (39) దంపతులు నివాసం ఉంటున్నారు. కృష్ణచైతన్య కలెక్టరేట్‌లోని ఆడిట్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా.. దీప్తిచరిష్మ ఒప్పంద ఉద్యోగిగా రుయాలో ఆడియాలజిస్ట్‌గా పనిచేస్తున్నారు. వీరిది ప్రేమ వివాహం. శుక్రవారం ఉదయం దీప్తి విధుల నిమిత్తం ద్విచక్ర వాహనంలో కరకంబాడి - లీలామహల్ రోడ్డులోని జిమ్ వద్ద వెళ్తుండగా వాటర్ ట్యాంకర్‌తో వేగంగా వచ్చిన ట్రాక్టర్ ఆమెను ఢీకొంది. రోడ్డుపై పడిన ఆమె తలపై ట్రాక్టర్ వెనుక చక్రం ఎక్కడంతో తీవ్ర రక్తస్రావానికి గురైంది. స్థానికులు వెంటనే రుయాకు తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. నిర్లక్ష్యంగా, అతి జాగ్రత్తగా ట్రాక్టర్ నడిపిన డ్రైవర్ శంకరయ్యను అదుపులోకి తీసుకున్నారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. హెల్మెట్ ధరించని కారణంగా ప్రమాద తీవ్రత పెరిగిందని.. ప్రతిఒక్కరూ వాహన నిబంధనలు పాటించాలని సీఐ కోరారు.


## పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

### గౌడ/శెట్టి బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

**నేడు, రేపు గౌడ/శెట్టి బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం**

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', "గౌడ/శెట్టి బలిజ" కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (21 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

విద్యార్థులను అభినందిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

## జాతీయ శిక్షణకు విద్యార్థుల ఎంపిక

**తిరుపతి (విద్య), న్యూస్‌టుడే:** ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు మొదటిసారి లద్దాఖ్ ప్రాంతంలో ఈ నెల 23 నుంచి మార్చి 6వ తేదీ వరకు నిర్వహించనున్న రెసిడెన్షియల్ శిక్షణకు జిల్లా నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 మంది ఎంపికకాగా తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల నుంచి చంద్రగిరి, తిరుపతికి చెందిన బి.సింధు, పునీత్‌సాయి, త్రివేణి ఉన్నారు. వీరికి మౌంటెనీరింగ్ తదితర అంశాలపై శిక్షణ, పోటీలు ఉంటాయి. విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్, సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరీశంకర్, ఎస్ఎంవో సురేష్, జిల్లా సహితవిద్య సమన్వయకర్త డి.చంద్రశేఖర్‌రెడ్డి అభినందించారు. సహితవిద్య ఉపాధ్యాయినులు హేమలత, భవాని, జేష్మ, జ్ఞానమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి దుర్మరణం

**చంద్రగిరి, న్యూస్‌టుడే:** జాతీయ రహదారి వంతెనపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందారు. గుర్తుతెలియని వాహనం బుల్లెట్‌ను ఢీకొనడంతో ఘటన చోటుచేసుకుంది. పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన రోషన్‌కుమార్ (25) బుల్లెట్‌పై వెళ్తుండగా నాగాలమ్మ మలుపు సమీపంలోని వంతెనపై ఎదురుగా అతివేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొంది. తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. బుల్లెట్ ముందుభాగం నుజ్జయింది. ఎస్సై అరుణాచలం సిబ్బందితో కలిసి ఘటనాస్థలం పరిశీలించారు. మృతదేహాన్ని ఎస్వీ వైద్యకళాశాలకు తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

(c) eenadu

# తిరుపతి

•తిరుపతి •చంద్రగిరి

## ఉపాధి పనుల్లో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు

**చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే :** ఉపాధి పనుల్లో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం చిన్నగొట్టిగల్లులో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన మాట్లాడారు. 2024-25లో మండలంలోని 13 పంచాయతీల్లో 2,459 పనులకుగాను రూ.6.31 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. కొలతలు తక్కువగా ఉండటం, కందకాలు పూర్తి చేయకపోవడం, మామిడి చెట్లు చనిపోవడం వంటి వాటిపై రూ.12,560 రికవరీ రూ.20,200 జరిమానాకు ఆదేశించినట్లు తెలిపారు. ఏపీవో భవాని, ఎంపీడీవో గిడ్డయ్య, తెదేపా మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి, క్లస్టర్ ఇన్‌ఛార్జి శివకుమార్, సింగిల్‌విండో అధ్యక్షుడు ముత్తం ప్రభాకర్, పార్టీ ఉపాధ్యక్షులు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మదనమోహన్‌లు పాల్గొన్నారు.

## రైల్వే డివిజన్‌పై సీఎం సానుకూల స్పందన

**తిరుపతి(రైల్వే):** బాలాజీ రైల్వే డివిజన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు ఆ డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ పేర్కొన్నారు. దిల్లీలో జరుగుతున్న కృత్రిమ మేధ (ఏఐ) ఇంపాక్ట్ సదస్సులో పాల్గొన్న చంద్రబాబును ఆయన కలిసి వినతిపత్రం సమర్పించారు.

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి: 80085 74561
పాకాల : 80085 74563

**రామచంద్రాపురం: సమస్య:** బలిజపల్లిలో ఏర్పాటు చేసిన వీధి దీపాలకు ఆన్ అండ్ ఆఫ్ స్విచ్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రింబవళ్లు వెలుగుతున్నాయి. విద్యుత్తు వృథా అవుతోంది. **- గ్రామస్థులు**

**సమాధానం:** అవసరమైన వాటిని గుర్తించి ఏర్పాటు చేసేలా పంచాయతీ కార్యదర్శిని ఆదేశిస్తాం. **-శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో**

**తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: సమస్య:** భవానీనగర్‌లో యూజీడీ పైప్‌లైన్ మరమ్మతులకు గుంతలు తవ్వారు. దీంతో మురుగునీరు రోడ్డు పైనే పారుతోంది. సమస్య చాలారోజుల నుంచి ఉన్నా సమస్యను పరిష్కరించలేదు. **- దినేష్, భవానీనగర్**

**సమస్య:** న్యూబాలాజీకాలనీలోని ఆర్.ఆర్. సెంటర్ రోడ్డులో వ్యర్థాలు ఎక్కువగా ఉన్నాయి. పరిసర ప్రజలు అనారోగ్యంపాలై చెత్తను రాత్రి వేళల్లో అక్కడ పడేసి పోతున్నారు. **- భాస్కర్, న్యూబాలాజీ నగర్**

**సమాధానం:** పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తాం. **- డా.యువఅన్వేష్, నగరపాలిక వైద్యాధికారి**

**తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: సమస్య :** వేదాంతపురం ఆగ్రహారం ప్రధాన రహదారి రాయలచెరువు రోడ్డు పక్కన వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. పారిశుద్ధ్య సిబ్బంది సకాలంలో తొలగించడంలేదు. వాహనాలు వెళితే వ్యర్థాలు రోడ్డుమీదకు చేరిపోతున్నాయి. **- రామ్మూర్తి, స్థానికుడు.**

**సమాధానం:** ఇటీవలే తొలగించాం. సిబ్బందికి సూచనలు చేసి వ్యర్థాలు తొలగిస్తాం.
**- విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి**

## తిరుచ్చిపై పద్మావతీ అమ్మవారు

**తిరుచానూరు, న్యూస్‌టుడే:** శ్రీపద్మావతీ అమ్మవారు శుక్రవారం రాత్రి తిరుచ్చిపై తిరుమాడ వీధుల్లో ఊరేగారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు, మధ్యాహ్నం మూడు గంటలకు ఉత్సవమూర్తికి ఉద్యానవనంలో వేడుకగా స్నపన తిరుమంజనం జరిగింది. రాత్రికి అమ్మవారు తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. సూపరింటెండెంట్ సురేష్‌బాబు, ఇన్‌స్పెక్టర్లు చలపతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు


జస్టిస్ ఎ.ఎన్.వేణుగోపాల గౌడ దంపతులు

అపోలో ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి కుటుంబ సభ్యులు

అర్వి ఠాకూర్

**తిరుమల, న్యూస్‌టుడే:** శ్రీవారిని పలువురు ప్రముఖులు శుక్రవారం దర్శించుకున్నారు. తెల్లవారుజామున అభిషేక సేవలో కర్ణాటక హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎ.ఎన్.వేణుగోపాలగౌడ, ఉదయం వీఐపీ బ్రేక్‌లో అపోలో ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, తెలంగాణ ఎమ్మెల్యే ఎం.రాజ్ ఠాకూర్, ప్రభుత్వ సలహాదారు అర్వి ఠాకూర్ దర్శించుకున్నారు.

## తెలుగు భాష.. సంస్కృతికి సజీవ సాక్ష్యం

కవి సమ్మేళనంలో పాల్గొన్న తెలుగు కవులు, రచయితలు

**తిరుపతి (మహిళా వర్సిటీ):** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు తెలుగుభాష సజీవ సాక్ష్యమని రచయిత గార్లపాటి దామోదర నాయుడు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక యూత్ హాస్టల్లో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. తిరుపతి రచయితల సంఘం కార్యదర్శి మన్నవ గంగాధర్ ప్రసాద్ వసుదేంద్ర రచించిన తేజో తుంగభద్ర నవలను సభకు పరిచయం చేశారు. అధ్యక్షులు వెంటేశ్వర్లు, శ్రీదేవి, నెమిలేటి కిట్టన్న, పేరూరు బాలసుబ్రహ్మణ్యం, నవీన్, రామకృష్ణ, మునిరత్నం, రవి, కోమల, సుభద్ర, గౌరవాధ్యక్షులు సాకం నాగరాజ, హరినాథ్, రాజు, అంకమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 'విద్యుత్తు బస్సులకు ఆర్టీసీ డిపోలు కేటాయించొద్దు'

**తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే:** విద్యుత్తు బస్సుల కోసం ఆర్టీసీ డిపోలను కేటాయించే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మంగళం ఆర్టీసీ డిపో ఎదుట మహాధర్నా నిర్వహించారు. మంగళం డిపోను ఖాళీ చేయించే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని నినాదాలు చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు అర్జున్, సహాయ కార్యదర్శి ఎ.మురగమ్మ, జోనల్ వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జున, జోనల్ జాయింట్ సెక్రటరీ ఎ.మనోజ్, మంగళం డిపో అధ్యక్షుడు బడిమల శేషాద్రి, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఆవుల ప్రభాకర్, ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్.ఎస్.మన్యం, శివకుమార్, డిపో అధ్యక్ష, కార్యదర్శులు మురళి, జె.వి. రత్నం తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషనే తరువాయి

**2,117 మంది లబ్ధిదారులకు ఊరట**

**తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే:** శెట్టిపల్లె రైతులు, ప్లాట్ల యజమానుల కల త్వరలో నెరవేరనుంది. ఇప్పటికే ఆన్‌లైన్ లక్కీడిప్ విధానంతో పారదర్శకంగా ప్లాట్లను కేటాయించగా త్వరలో జీరో పేమెంట్ స్కీమ్‌తో లబ్ధిదారులకు భూములను రిజిస్ట్రేషన్ చేసేందుకు రెవెన్యూ అధికార యంత్రాంగం ప్రయత్నాలు ప్రారంభించింది. తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్లకు అదనపు సిబ్బందిని కేటాయించి, స్పెషల్ డ్రైవ్ కింద ఈ ప్రక్రియ పూర్తిచేయాలని అధికారులు యోచిస్తున్నారు. ఆదివారం ఇతర సెలవు రోజుల్లోనూ వందమందికి చొప్పున పూర్తిచేసే ఆలోచన చేస్తున్నారు. మరోవైపు తుడా అధికారులు లేఅవుట్ల రూపకల్పన పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇళ్లస్థలాలు కొనుగోలు చేసిన 1,807 మందికి, మరో 310 మంది రైతులకు లబ్ధి చేకూర్చేలా 223.63 ఎకరాల లేఅవుట్‌ను తుడా సిద్ధం చేస్తోంది. రోడ్లు, ఇతర అవసరాలకు 95 ఎకరాల వరకు వినియోగించనున్నారు.

### కన్నీటి కష్టాలకు విముక్తి

మాతాతలు, తండ్రులు హక్కుల కోసం సుదీర్ఘ పోరాటం చేశారు. కోర్టులు, అధికారులు, పాలకుల చుట్టూ తిరిగి అలసిపోయారు. ఏఅధికారీ, నాయకులూ పరిష్కారం చేసేందుకు సాహసించలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మా సమస్యను మనసుతో ఆలోచించి పరిష్కార మార్గం చూపుతామని, ల్యాండ్ పూలింగ్ చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంకటేశ్వర్, తుడా అధ్యక్షుడు దివాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆరణిశ్రీనివాసులు, కూటమి నాయకులు కృషితో, రెవెన్యూ అధికారులు జఠిలమైన శెట్టిపల్లె భూ సమస్యను పరిష్కరించారు. 310 మంది రైతుల కన్నీరు తుడిచారు. **- మునిమోహన్, రైతు**

### రైతుల ఇళ్లలో అసలైన ఆనందం

ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని శెట్టిపల్లె భూముల సమస్యను పరిష్కరిస్తానని, రైతులకు మేలు చేస్తానని సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. మీ ఊరిని ఆర్థిక మండలి చేస్తాను, మీభూములను ల్యాండ్ పూలింగ్‌కు ఇస్తే న్యాయం చేస్తామన్నారు. చెప్పినట్లే భూములను అభివృద్ధి చేసి ప్లాట్లు వేసి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. మెరుగైన పరిహారంతో మమ్మల్ని ఆదుకున్నారు. రైతు కుటుంబాలు ఆనందంగా జీవించే అవకాశం కల్పించారు. **- భాస్కరరావు, రైతు**

### మీవి కావంటూ వేధించేవారు

గతంలో ఏఅధికారి వచ్చినా ఈ భూములు మీవి కావని చెబుతూ వేధించారు. హక్కుల కోసం పోరాడితే న్యాయం జరగలేదు. బూటకపు హామీలతో మభ్యపెట్టారు. అవసరాలకు అమ్ముకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ వచ్చారు. సీఎం చంద్రబాబు సంకల్పంతో మా భూములపై మాకు హక్కులు లభించనున్నాయి. త్వరలో మా వాటా భూమి అందుకోనున్నందుకు ఆనందంగా ఉంది. **- కృష్ణమూర్తి, రైతు**

### ఆన్‌లైన్ లక్కీడిప్ అమలుతో పారదర్శకత

ల్యాండ్ పూలింగ్ విధానంతో కూటమి ప్రభుత్వం న్యాయం చేసింది. కలెక్టర్ వెంకటేశ్వర్ ఆన్‌లైన్ లక్కీడిప్ విధానం అమలుచేసి అందరికీ పారదర్శకంగా ప్లాట్లు కేటాయించారు. పేదలకు మేలు చేసేలా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ప్లాట్లను అప్పజెప్పేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం హామీ నిలుపుకొంది. అధికారులు, తుడా పాలకవర్గం పూర్తిగా సహకరించింది. రైతులు, ప్లాట్ల యజమానులకు న్యాయం జరిగింది.
**- రాధాకృష్ణ, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకుడు**

## 'పురమిత్ర' ఫిర్యాదుల పరిశీలన

ప్రకాశం పార్క్ పరిశీలిస్తున్న నగరపాలక కమిషనర్ ఎన్. మౌర్య

**తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే:** పురమిత్ర యాప్ ద్వారా ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను నగరపాలిక కమిషనర్ ఎన్.మౌర్య నేరుగా పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని నగరపాలకసంస్థ అధికారులను ఆదేశించారు. ఇంజినీరింగ్, ప్రణాళిక విభాగం, ఆరోగ్య శాఖ అధికారులతో కలసి ఆమె శుక్రవారం ప్రకాశం పార్క్, శివశక్తి కల్యాణ మండపం తదితర ప్రాంతాలను పరిశీలించారు. చెత్తకుప్పలు, మురుగునీటి కాలువల మరమ్మతులు, రోడ్లపై గుంతలు, అనధికారిక భవన నిర్మాణాలు వంటి ఫిర్యాదులు ఎక్కువగా ఈ యాప్ ద్వారా వస్తున్నాయని, ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. స్వర్ణ వార్డులో కార్యదర్శుల హాజరు నమోదు, రికార్డులను పరిశీలించారు. ఎస్ఈ శ్యాంసుందర్, ఎంఈ గోమతి, వైద్యాధికారి డా.యువ అన్వేష్, డీఈలు మధు, శిల్ప, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

- పట్టణ ప్రణాళిక విభాగంలో ఉన్న కోర్టు కేసులు వేగంగా పరిష్కారించాలని కమిషనర్ ఆదేశించారు. కోర్టు కేసుల పరిష్కారం, బి.పి.ఎస్., ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులపైదా విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## భద్రతా ప్రమాణాలు పాటించాలి

విద్యార్థినికి ధ్రువపత్రం అందజేస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి

**తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే:** ఇళ్లు, కార్యాలయాలు, విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలు పాటించాలని తిరుపతి జిల్లా అగ్నిమాపక శాఖ సహాయ అధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి సూచించారు. శ్రీపద్మావతి వర్సిటీ మహిళా అధ్యయన విభాగం, నర్సింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నర్సింగ్ విద్యార్థినులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం వారికి ధ్రువపత్రాలు అందజేశారు. సిబ్బంది చిరంజీవి, రెడ్డిభాస్కర్, మహబూబ్‌బాషా అవగాహన కల్పించారు. విభాగాధిపతి నీరజ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ గంగాభవాని, విద్యార్థినులు పాల్గొన్నారు.

## చెరువుల అనుసంధానానికి తొలి అడుగు

అంతర్జాతీయ సంస్థ ప్రతినిధులతో సమావేశమైన తుడా అధికారులు

**తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే:** తిరుపతి పరిధిలో 20 చెరువుల అనుసంధాన ప్రక్రియకు నాంది పలుకుతూ శుక్రవారం తుడా కార్యాలయంలో అంతర్జాతీయ సంస్థలతో అధికారుల సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం తుడా ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో చెరువుల అభివృద్ధి విధివిధానాలు, నిధుల సమీకరణ, ఆధునికీకరణ ప్రణాళికలు, సుందరీకరణ పనుల ఆవశ్యకత, చెరువుల వారీగా అభివృద్ధికి అవకాశాలు తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు కసరత్తు ప్రారంభించారు. నిధుల సమీకరణ కోసం కె.ఎఫ్.డబ్ల్యూ, ఐసీఎల్ఈఐ వంటి అంతర్జాతీయ సంస్థలను సంప్రదించడంతో వాటి ప్రతినిధులు శుక్రవారం అధికారులతో సమావేశమయ్యారు. ప్రాజెక్టు రిపోర్ట్ పూర్తిగా హైడ్రలాజికల్ సర్వే, నిపుణుల సహకారంతో రూపొందించనున్నట్లు వివరించారు. తుడా కార్యదర్శి డా.శ్రీకాంత్‌బాబు, కె.ఎఫ్.డబ్ల్యూ సీనియర్ సెక్టార్ స్పెషలిస్టు కిరణ్‌కుమార్ అవధానుల, ఐసీఎల్ఈఐ డి.జి.మునికుమార్, డైరెక్టర్లు సౌమ్య, చతుర్వేద, ఇరిగేషన్‌శాఖ విశ్రాంత సీఈ సుబ్బారావు, ఎస్ఈ శ్యాంసుందర్, ఐఐటీ అధ్యాపకులు కృష్ణప్రభువు, రోషన్, ఈఈ వెంకటప్రసాద్, తుడా ఎస్ఈ రవీంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి స్వచ్ఛమైన నీరు అవసరం

వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న ఏపీఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు తదితరులు

**నగరి:** ఆరోగ్యానికి స్వచ్ఛమైన నీరు అవసరమని, గ్రామాల్లో ఆక్వా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏపీఎంఎస్ఎంఈ బోర్డు డైరెక్టర్ మురళీ మోహన్ అలియాస్ చినబాబు పేర్కొన్నారు. నగరి మండలం వీకేఆర్‌పురంలో శుక్రవారం ఆగ్రో ప్రోడక్ట్స్ కో బేసిల్ ఆక్వా వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎస్వీ కాంట్రాక్టర్ వెంకటాచలం, వేల్ మురుగన్ బోర్‌వెల్స్ యజమాని కృష్ణమూర్తినాయుడు, మనోహర్ నాయుడు, మధుసూదనరావు, పవన్, యూనియన్ బ్యాంకు మేనేజర్ యువరాజ్, సుబ్రహ్మణ్యంనాయుడు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీకి ఎస్‌బీఐ వితరణ

సామగ్రి అందజేస్తున్న బ్యాంకు అధికారులు

**రేణిగుంట, న్యూస్‌టుడే:** ప్రజా ఆరోగ్య పరిరక్షణకు తోడ్పాటుగా కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) కార్యక్రమం కింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రేణిగుంట బ్రాంచ్ ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్‌సీకి ఎలక్ట్రానిక్ పరికరాలు అందజేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్లు వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రూ.3 లక్షల విలువైన వైద్య పరికరాలు, కంప్యూటర్లు, ప్రింటర్లు, బీపీ మిషన్లు, గ్లూకోమీటర్లు, థర్మామీటర్లు వంటివి సమకూర్చినట్లు వివరించారు.

## రూ.2 లక్షల ఆరోగ్య బీమా బాండ్ల పంపిణీ

మాట్లాడుతున్న నరసింహయాదవ్

**తిరుపతి (మహిళా వర్సిటీ):** బాలాజీ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం శుక్రవారం స్థానిక యూత్ హాస్టల్లో జరిగింది. యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, ఆర్డీవో మురళీమోహన్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా బీపీసీఎల్ ద్వారా మెకానిక్ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల విలువ చేసే ఆరోగ్య బీమా బాండ్లను అందజేశారు. అసోసియేషన్ కార్యదర్శి హరిప్రసాద్, ఉపాధ్యక్షులు చందు తదితరులు పాల్గొన్నారు.

### దారులు తవ్వి.. చోద్యం చూస్తూ

నగరపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యంతో ఎల్.ఎస్.నగర్ వాసులకు తిప్పలు తప్పడం లేదు. కాలనీలోకి ప్రవేశించే పలు రోడ్లు గతంలో నాణ్యత లేకుండా నిర్మించడంతో దెబ్బతిన్నాయి. వాటి మరమ్మతులకు కొన్నిలో రూ.10 లక్షలు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఫ్లైఓవర్ వైపున ఉన్న రోడ్డు ర్యాంపులను, మరో రెండు ప్రాంతాల్లో ఉన్న రోడ్ల గుంతలను పూడ్చే పనులు 15 రోజుల కిందట ప్రారంభించి వదిలేశారు. పనులను వారం రోజుల కిందటే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని, గుత్తేదారును హెచ్చరించి వెంటనే పనులు పూర్తి చేస్తామని నగరపాలిక డీఈ మహేష్ తెలిపారు. **- న్యూస్‌టుడే, తిరుపతి(నగరపాలిక)**

### గోతులు.. పూడ్చక వెతలు

దామలచెరువు-నేంద్రగుంట రహదారిపై దామలచెరువు పంచాయతీ కార్యాలయం నుంచి హైస్కూల్ గేట్ వరకు అడుగడుగునా గుంతలు ప్రయాణికులను చికాకు పెడుతున్నాయి. పంచాయతీ కార్యాలయం వద్ద పైప్‌లైన్ వేసిన గాడి వద్ద లోతైన గొయ్యి భయపెడుతోంది. కట్టుకాలువ వద్ద పెద్దపెద్ద గుంతలతో కుదుపులు తప్పడం లేదు. కేశవనగర్ వద్ద మరో పైప్‌లైన్ గాడితో ప్రయాణికులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. ర.భ.శాఖ అధికారులు స్పందించి గోతులకు మరమ్మతులు చేయాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, పాకాల**

## 'ఎంబీయూ అక్రమాలు అరికట్టేవరకు పోరాటం'

**తిరుపతి (నగరం, ఎస్వీయూ):** మోహన్‌బాబు వర్సిటీ అక్రమాలను ప్రభుత్వం అరికట్టేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు మురళి, వందవాసి నాగరాజు అన్నారు. శుక్రవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలు, రాజకీయపార్టీల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. నాయకులు మునిరత్నం, బండి చలపతి, చిన్నా, రవి, సునీల్, మల్లికార్జున్, చంద్రశేఖర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, అక్బర్, లోకేశ్, రామకృష్ణ, సుందర్‌రాజు, హరికృష్ణ పాల్గొన్నారు.






**'మోహిత్‌రెడ్డి నిజాలు తెలుసుకుని మాట్లాడాలి'.. తిరుపతి (గ్రామీణం):** వైకాపా హయాంలో ఇసుక అక్రమరవాణా యథేచ్ఛగా సాగిందని, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నిజాలు తెలుసుకుని మాట్లాడాలని సి.మల్లవరం పంచాయతీ తెదేపా గ్రామకమిటీ అధ్యక్షుడు మనోహర్‌చౌదరి ఓ ప్రకటనలో హితవు పలికారు. మీ చిన్నాన్న చెవిరెడ్డి రఘునాథరెడ్డి ఇసుక అక్రమరవాణాతో జేబులు నింపుకొన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఎమ్మెల్యే పులివర్తినానిపై బురద చల్లడం కోసమే విమర్శలు చేస్తున్నారని విమర్శించారు.

**'శ్రీవారి ప్రతిష్ఠ దెబ్బతీయడం సరికాదు'.. తిరుపతి(గాంధీరోడ్డు):** వైకాపా నేతలు తమ రాజకీయ స్వార్థం, లబ్ధి కోసం శ్రీవారి ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్ విమర్శించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. శాసనమండలిలో వైకాపా ఎమ్మెల్సీల ప్రవర్తించిన తీరుకు, హెరిటేజ్‌పై చేసిన వ్యాఖ్యలు, ఓ పత్రిక ప్రచురించిన కథనాలపై న్యాయం స్థానం ఇచ్చిన తీర్పు చెప్పపెట్టులాంటిదన్నారు. 25 రకాల పరీక్షల అనంతరం హెరిటేజ్ పాల ఉత్పత్తులు ప్రజల్లోకి వస్తాయని వివరించారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

**రేపు ద్వారకానగర్‌లో జల్లికట్టు.. చంద్రగిరి:** కొత్తపేట ద్వారకానగర్‌లో ఆదివారం జల్లికట్టు నిర్వహించడానికి శ్రీకారం చుట్టారు. రోడ్డుకు ఇరువైపులా ఇనుప బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. భద్రతకు నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

**అగ్నిప్రమాదాలపై అటవీ సిబ్బందికి శిక్షణ.. భాకరాపేట,:** అడవుల్లో జరిగే అగ్నిప్రమాదాల నివారణపై శుక్రవారం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది భాకరాపేట రేంజ్ పరిధిలోని అటవీ శాఖ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎస్డీఎంఏ డీవై కలెక్టర్ అనుపమ, ఎన్డీఆర్ఎఫ్ డీఎస్పీ పవన్ యాదవ్, సీఐ వెంకటేశ్వర్ రావు, ఎస్సై శ్రీనివాసులు, రేంజర్లు చైతన్య, వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

**ఘనంగా సరస్వతీ పూజ.. యర్రావారిపాలెం, న్యూస్‌టుడే:** స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సరళాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం సరస్వతిపూజ నిర్వహించారు. ఈనెల 23 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో తెదేపా నాయకులు బాలకృష్ణమనాయుడు, ఉదయ్, తెదేపా పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో విద్యాసామగ్రి అందజేశారు. తహసీల్దార్ వాసుదేవకుమార్, ఎస్సై లోకేశ్ పాల్గొన్నారు.

### మెగా అభిమానుల అన్నదానం

**తిరుపతి(గాంధీరోడ్డు):** మెగాస్టార్ చిరంజీవి పెళ్లిరోజు సందర్భంగా ఆయన అభిమానులు శుక్రవారం స్థానిక పద్మావతిపురంలోని పాస్ మనో వికాస్ కేంద్రంలోని అనాథ చిన్నారులకు అన్నదానం చేశారు. అభిమాన సంఘం నేత ఈశ్వర్ రాయల్, రాజమోహన్, ముని రాజేంద్ర, నీలాద్రి, రాజు రాయల్, రమేష్ నాయుడు, ఆముదాల గిరి తదితరులు పాల్గొన్నారు.


**HDFC BANK** We understand your world
**HDFC బ్యాంక్ లిమిటెడ్**
**డిమాండ్ నోటీసు**

ప్రధాన కార్యాలయం: HDFC బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర- 400013.
నమోదిత కార్యాలయం: HDFC బ్యాంక్ లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ [illegible] 6-3-244/ఎ, 3వ అంతస్తు, రోక్నానా పల్లె [illegible]

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 [illegible]
చదువుకోవల్సిన SARFAESI చట్టం [illegible]

HDFC బ్యాంక్ లిమిటెడ్ నుండి పొందిన రుణసౌకర్యాలను తిరిగి చెల్లించడంలో [illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 [illegible] 22.01.2026న డిమాండ్ నోటీసు [illegible]

| రుణగ్రహీత/ గ్యారంటర్ పేరు & చిరునామా/రుణ ఖాతా నెంబరు | డిమాండ్ నోటీసు తేదీ & NPA తేదీ మొత్తం |
| --- | --- |
| 1. మెసర్స్ ఓంసాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ అండ్ సెక్యూరిటీ స[illegible] యాదవుల బజార్, వెంకటేశ్వరపురం, పటమట, విజయవాడ, [illegible] ఇ-మెయిల్: finance@opdss.in, hyderabad@opdss.com [illegible] డిటెక్టివ్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఇంటి నెం.8[illegible] హైదరాబాద్-500033, తెలంగాణ రాష్ట్రం, ఫోన్ నెం.8662476[illegible] hyderabad@opdss.com 2. శ్రీ పిల్లి ఫణి రాజ్, ఇంటి నెం.[illegible] ఎల్‌వి ప్రసాద్ ఐ హాస్పిటల్ సమీపాన, రోడ్ నెం.2, బంజారాహిల్స్ [illegible] ఇ-మెయిల్ ఐడి: phaniraj.opdss@gmail.com, 3. శ్రీమతి [illegible] శ్రీ రామ నిలయం, యాదవుల బజార్, వెంకటేశ్వరపురం, పటమట [illegible] 8959111346. ఇ-మెయిల్: finance@opdss.in, 4. శ్రీమతి [illegible] నెం.45-58-18/4, హ్యాపీ హోమ్-2, ఫ్లాట్ నెం.501, సాలిగ్రామ[illegible] ఫోన్ నెం.9848196210, ఇమెయిల్: vizag@opdss.com. | డిమాండ్ నోటీసు తేదీ: 22.01.2026. [illegible] రూ.2,74,00,119.53 [illegible] NPA తేదీ: 02.06.2025. |

| క్ర.సం. | స్థిరాస్తి వివరణ | తనఖా రుణగ్రస్తులు |
| --- | --- | --- |
| 1 | ఆస్తి -1 (ఎస్‌ఆర్‌ఓ, పటమట వద్ద సమోదైన డాక్యుమెంట్ నెం.5263/2016 ద్వారా): [illegible] | శ్రీమతి పి.సరళ లక్ష్మి మరియు పి.ఫణిరాజ్. |
| 2 | ఆస్తి-2 (ఎస్‌ఆర్‌ఓ, తిరుపతి (ఆర్.వి.) వద్ద నమోదైన డాక్యుమెంట్ నెం.5155/2005 ద్వారా): [illegible] | మెసర్స్ ఓం సాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్. |

[illegible] SARFAESI [illegible]
తేది: 21.02.2026
స్థలం: హైదరాబాద్
సం/- [illegible] అధీకృత అధికారి, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిమిటెడ్


**క్రైం కార్నర్**

**వివాహిత ఆత్మహత్య.. తిరుపతి (నేరవిభాగం):** నగరి మండలం గుండ్రాజుకుప్పం గ్రామానికి చెందిన దివ్య (20) ఆత్మహత్యకు పాల్పడినట్లు తూర్పు సీఐ శ్రీనివాసులు తెలిపారు. మూడేళ్ల కిందట సమీప బంధువు ప్రకాష్‌ను ప్రేమ వివాహం చేసుకోగా స్థానిక కొర్లగుంటలో నివాసం ఉంటున్నారు. రెండేళ్ల కుమార్తె ఉంది. గురువారం రాత్రి ఇంటిని శుభ్రంగా ఉంచుకోమని భార్యను ప్రకాష్ దుర్భాషలాడి హాల్‌లో నిద్రపోగా దివ్య గదిలోని ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. తండ్రి మోహన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

**మహిళ మృతదేహం లభ్యం.. తిరుపతి (నేరవిభాగం):** తిరుపతి రైల్వేస్టేషన్ మొదటి ప్లాట్‌ఫామ్ మూడో గేటు వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని గుర్తించినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. స్టేషన్ సూపరింటెండెంట్ జైనేంద్ర కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

**వరకట్న వేధింపుల కేసులో జైలు.. తిరుపతి (లీగల్):** తిరుపతి మహిళా పోలీసుస్టేషన్ పరిధిలో నమోదైన వరకట్న వేధింపుల కేసులో భర్తకు ఏడాది జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ తిరుపతి నాలుగో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం తీర్పు వెలువరించినట్లు కోర్టు ఏపీపీ సుజాత, కోర్టు పోలీసులు గోపాలకృష్ణ, ఉపేంద్ర తెలిపారు. చిగురువాడకు చెందిన బి.సుకుమార్‌రెడ్డితో పి.చందనకు 2013 మేలో వివాహం జరిగింది. వేధింపులపై చందన 2021లో ఫిర్యాదు చేశారు.

**దోపిడీ కేసులో ఏడాది.. తిరుపతి (లీగల్):** అలిపిరి పోలీసుస్టేషన్ పరిధిలో నమోదైన దోపిడీ కేసులో ఓ నిందితునికి ఏడాది జైలుశిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ నాలుగో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి గ్రంధి శ్రీనివాస్ తీర్పు వెలువరించినట్లు కోర్టు ఏపీపీ సుజాత, కోర్టు పోలీసు ప్రభాకర్ తెలిపారు. అన్నమయ్య జిల్లా చిన్నమండ్యం మండలం కలిబండ గ్రామానికి చెందిన వేంపల్లి రెడ్డెప్పరెడ్డి 2017లో స్థానిక ఖాదీకాలనీలో ఇల్లు బాడుగకు కావాలంటూ మహిళను కత్తితో బెదిరించి బంగారు గొలుసు లాక్కెళ్లాడు.

**నర్సింగ్ హాస్టల్ వద్ద ఆందోళన.. తిరుపతి (ఎస్వీయూ, నేరవిభాగం):** ముత్యాలరెడ్డిపల్లి సమీపంలోని ఓవీఆర్ నర్సింగ్ కళాశాల వసతిగృహం వద్ద విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. ఆహారం కలుషితం కారణంగా 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు ఆరోపిస్తూ శుక్రవారం రాత్రి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న డీఎంహెచ్‌వో డా.బాలకృష్ణ నాయక్ హాస్టల్ వద్దకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. వైద్య శిబిరం ఏర్పాటుచేసి విద్యార్థులకు పరీక్షలు చేశారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు.

**69 మందికి జరిమానా.. తిరుపతి (లీగల్):** నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో 23 మంది వాహన చోదకులకు, ట్రాఫిక్ అంతరాయం కేసుల్లో మరో 46 మందికి జరిమానా విధిస్తూ ప్రత్యేక కోర్టు రెండో తరగతి న్యాయమూర్తి వి.ధనలక్ష్మి శుక్రవారం తీర్పు వెలువరించారు.

**ఎరువుల చోరీ.. తిరుపతి(నేరవిభాగం):** అన్నమయ్య కూడలి సమీపంలోని మహాలక్ష్మి దుకాణంలో రూ.2.48 లక్షల ఎరువులు దొంగలు చోరీ చేసినట్లు తూర్పు ఎస్సై హేమాద్రి తెలిపారు. ఘటనపై రేణిగుంటకు చెందిన ఎం.తిమ్మారెడ్డి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు.

**ఆరుగురి అరెస్టు.. తిరుపతి (నేరవిభాగం):** 'నగరానికి చెందిన రూపేష్ జెండామాను వీధిలోని బార్‌లో మద్యం తాగుతుండగా దాడి చేసిన రవీ, నిఖిల్, సాయి మరో ముగ్గురిని అరెస్టు చేసినట్లు తూర్పు సీఐ శ్రీనివాసులు తెలిపారు.

(c) eenadu

# శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

స్వామిని దర్శించుకున్న టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్, ఏఎస్పీ కులశేఖర్

## శ్రీ పరశురామేశ్వరస్వామి సేవలో అధికారులు

**ఏర్పేడు, న్యూస్‌టుడే:** గుడిమల్లం శ్రీ పరశురామేశ్వరస్వామిని తిరుపతి టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్, అదనపు ఎస్పీ కులశేఖర్ దర్శించుకున్నారు. శుక్రవారం ఆలయానికి చేరుకున్న వారికి అధికారులు స్వాగతం పలికి శ్రీ ఆనందవల్లీదేవి సమేత శ్రీ పరశురామేశ్వరస్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనాలు, ప్రసాదాలు అందజేశారు.

## వేడుకగా పద్మావతమ్మ ఊయల సేవ

**నారాయణవనం, న్యూస్‌టుడే:** స్థానిక శ్రీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి ఊంజల్ సేవ వేడుకగా నిర్వహించారు. సాయంత్రం పద్మావతి దేవిని ప్రత్యేకంగా అలంకరించి సంకీర్తన నడుమ ఊయల సేవ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

ఊయలపై పద్మావతిదేవి

# ఆద్యంతం.. వసంత వైభోగం

ఉత్సవమూర్తులకు వసంత స్నానాలు చేయిస్తున్న అర్చకులు

యాగకలశాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న అధికారులు, అర్చకులు, ట్రస్టుబోర్డు సభ్యులు

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వసంతోత్సవ వైభవాన్ని ఆద్యంతం ఘనంగా నిర్వహించారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం సన్నిధివీధిలోని వసంత మండపం వద్ద సంకల్ప పూజలు ప్రారంభించారు. వివాహ ఘట్టం పూర్తయ్యాక పుట్టింటి నుంచి అత్తారింటికి వచ్చే నవదంపతులకు వసంత స్నానాలు చేయించడం సంప్రదాయం. ఆలయ ప్రధాన అర్చకులు స్వామినాథన్ గురుకల్ నేతృత్వంలో ఘనంగా సంకల్పపూజలు నిర్వహించారు. తొలుత ఉమాదేవి, సమేత చంద్రశేఖరస్వామి కొలువుదీరిన త్రిశూలాన్ని ఆలయ అర్చకులు, ప్రధాన అర్చకులు సూర్య పుష్కరిణి వద్దకు తీసుకెళ్లి విశేష రీతిలో అభిషేకాలు జరిపించారు. ● **ఆగమోక్తంగా కలశోద్వాసన..** బ్రహ్మోత్సవాల అంకురార్పణకు సంబంధించి ముక్కంటి ఆలయ ఆవరణలోని యాగశాలలో యాగ కలశాలను ఏర్పాటు చేశారు. ధ్వజావరోహణను పురస్కరించుకుని శుక్రవారం యాగకలశాలను ఉద్వాసన చేశారు. భరద్వాజ వంశీయులు యాగకలశాలను శిరస్సుపై ఉంచుకుని ఆలయంలో ఊరేగింపుగా తీసుకువచ్చారు. యాగకలశాల్లోని పవిత్ర జలాలతో స్వామి, అమ్మవార్ల మూలమూర్తులకు అభిషేకాలు నిర్వహించారు. ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

★ నవ దంపతులకు మంగళస్నానాలు

మేరుపర్వత సింహాసనం, కామధేను వాహనాలపై సోమస్కందమూర్తి, జ్ఞానాంబిక అమ్మవారు

● రాజగోపురం వద్ద శివపార్వతుల సెల్ఫీపాయింట్ ఏర్పాటు చేశారు. దర్శనార్థం వచ్చిన భక్తులు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన కళాకారులు స్వీయచిత్రాలు తీసుకునేందుకు పోటీలు పడుతున్నారు. దీంతో సందడిగా మారింది.

**దేవరాత్రి శోభితం.. భక్తజన ఆనందం..** బ్రహ్మోత్సవాల్లో దేవరాత్రిని పురస్కరించుకుని ధ్వజావరోహణ ఘట్టాన్ని ఆద్యంతం శాస్త్రోక్తంగా జరిపారు. ఉదయం వసంతోత్సవంతో పుణ్యస్నానాలు, ఆపై కలశోద్వాసనతో యాగ కలశాలల్లోని పవిత్ర జలాలతో ప్రధాన దేవతామూర్తులకు విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ధ్వజావరోహణ ఘట్టాన్ని జరిపారు. ఉత్సవమూర్తులు ముత్యపు కవచాలతో మేరు పర్వత సింహాసనం, కామధేను వాహనాలపై భక్తులకు దివ్యదర్శన భాగ్యం కల్పించారు.

కళాకారుల నృత్య భంగిమ

**నాట్యం.. నటరాజు మోదం..** కళాకారులు నృత్యప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. ధూర్జటి కళా ప్రాంగణంలో శుక్రవారం రాత్రి చెన్నై, తిరుపతి, స్థానిక కళాకారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

### కోనేటి రాయుడి కల్యాణ వైభవం

**శ్రీకాళహస్తిగ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే:** తొండమాన్‌పురం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఘనంగా కల్యాణోత్సవం నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను నూతన వధు, వరులుగా తీర్చిదిద్ది ఉత్సవంగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలతో శాస్త్రోక్తంగా వివాహ క్రతువు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని ఆదిదంపతులను దర్శించుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి

నేటి నుంచి భావనారుషి బ్రహ్మోత్సవాలు.. **నాగలాపురం, న్యూస్‌టుడే:** నాగలాపురంలో కొలువైన భద్రావతి సమేత భావనారుషుల కల్యాణ బ్రహ్మోత్సవాలను శనివారం నుంచి నిర్వహించనున్నట్లు సామల మధు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

**అట్టహాసంగా మహాభిషేక వేడుకలు.. సత్యవేడు:** మండలంలోని మదనంబేడు గ్రామంలో పునర్నిర్మించిన శ్రీ అంకాళ పరమేశ్వరి ఆలయ మహాకుంభాభిషేక వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేపట్టారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా.. **పుల్లంపేట:** మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో పిల్లల నృత్య ప్రదర్శనలు ఉల్లాసంగా ఉత్సాహంగా సాగాయి. సమావేశంలో ఎంఈవో చక్రధర్‌రాజు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతి పునాది లాంటిదని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు.

## పీహెచ్‌సీకి పరికరాల వితరణ

**రేణిగుంట:** ప్రజా ఆరోగ్య పరిరక్షణకు తోడ్పాటుగా కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం కింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రేణిగుంట బ్రాంచ్ ఆధ్వర్యంలో రేణిగుంట పీహెచ్‌సీకి ఎలక్ట్రానిక్ పరికరాలు అందజేశారు. బ్యాంక్ రీజనల్ మేనేజర్లు వెంకటేశ్వర రావు, శ్రీనివాస్ మాట్లాడుతూ రూ. 3 లక్షల విలువైన వైద్య పరికరాలు, కంప్యూటర్లు, ప్రింటర్లు, బీపీ మిషన్లు, గ్లూకోమీటర్లు, థర్మామీటర్లు సమకూర్చినట్లు వివరించారు.

సామగ్రి అందజేస్తున్న దృశ్యం

# అక్రమానికి రాచబాటలు

✧ స్వర్ణముఖినదిలో యథేచ్ఛగా తవ్వకాలు
✧ సరిహద్దులు దాటిపోతున్న ఇసుక

**శ్రీకాళహస్తి(గ్రామీణం)(ఏర్పేడు), న్యూస్‌టుడే:** స్వర్ణముఖినదిలో నీటిప్రవాహం పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. ఇసుకాసురులు రాత్రివేళల్లో తేడా లేకుండా విచ్చలవిడిగా తవ్వేస్తూ సరిహద్దులు దాటిస్తున్నారు. అక్రమ రవాణా.. అరికట్టి భూగర్భ జలాలు కాపాడండి మహాప్రభో అంటూ పల్లెప్రజలు పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా ప్రయోజనం లేకపోవడంతో ఇసుక వ్యాపారం మూడుపూవులు ఆరుకాయలుగా విరాజిల్లుతోంది. ఇదేరీతిలో మరికొంత కాలం తవ్వకాలు కొనసాగితే తాగు, సాగునీటికి కష్టమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అప్పుడు.. ఇప్పుడు.. వారే

వైకాపా ఐదేళ్ల పాలనలో ఇసుక వ్యాపారం సాగించిన వారే.. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ దందా నడుపుతున్నారు. ప్రధానంగా ఏర్పేడు, రేణిగుంట, తొట్టంబేడు మండలాల్లో యంత్రాలతో తవ్వకాలు జరిపి రహస్య ప్రాంతాల్లో పెద్దఎత్తున నిల్వ చేస్తున్నారు. డంపింగ్ కేంద్రం నుంచి టిప్పర్లతో తిరుపతి నగరానికి తరలించడమే కాకుండా సత్యవేడు, వడమాలపేట, పుత్తూరు మీదుగా తమిళనాడుకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. ఇసుక తవ్వకాలు, అక్రమ వ్యాపారాలు నియంత్రించాల్సిన అధికారులు మాత్రం తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తుండటంతో రేణిగుంట మండలం నుంచి తొట్టంబేడు వరకు నది బావులను తలపించేలా గుంతలతో దర్శనమిస్తోంది.

పాపానాయుడుపేట సమీపంలో నదిలో ఏర్పడిన గుంతలు

### కందకాలు తవ్వినా ప్రయోజనం శూన్యం

రవాణాను అరికట్టాలనే లక్ష్యంతో అధికారులు స్వర్ణముఖినది పొడవునా రేవుల్లో గతంలో కందకాలు తవ్వించారు. అయితే బరితెగించిన అక్రమార్కులు కందకాలను జేసీబీలతో పదును చేసేశారు. ఇటీవల కాలంలో బంగారుపాళెం సమీపంలోని ఇసుక తరలిస్తున్న అక్రమార్కులను గ్రామీణులు వెంబడించి అడ్డుకోవడంతో ప్రధాన రహదారిపైనే ఇసుక వదిలేసి పరారయ్యారు. గోవిందవరం, ముసలిపేడు, పాపానాయుడుపేట, పెనుమల్లం పరిసర ప్రాంతాల్లో గతంలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న వారే ప్రస్తుతం వైకాపాకు చెందిన ఇసుకాసురులతో కలిసి వ్యాపారం చేస్తుండటం గమనార్హం. దీంతో నియోజకవర్గవ్యాప్తంగా ఎటుచూసినా ఇసుకాసురుల హవా నడుస్తోంది.

### నిఘా ఏర్పాటు చేస్తాం

స్వర్ణముఖినదిలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు చేపట్టాం. గట్టి నిఘాను ఏర్పాటు చేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటాం.
**- భార్గవి, తహసీల్దార్, ఏర్పేడు**

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి : 80085 74555
నాగలాపురం : 98854 43308
ఓబులవారిపల్లె : 99664 67525
రైల్వేకోడూరు : 97035 72572

**నాగలాపురం, న్యూస్‌టుడే: సమస్య:** బ్రాహ్మణ వీధిలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. మురుగు కాలువల నిర్వహణ లోపభూయిష్టంగా ఉన్నాయి. పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. - పద్మప్రసాద్, నాగలాపురం
**సమాధానం:** రెండు రోజుల్లో సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - చిన్నదురైసెల్వ, సర్పంచి

**సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య:** శ్రీ గంగ కాలనీలోని పలు వీధుల్లో పిచ్చిమొక్కలు పెరిగాయి. విషపురుగుల బెడద ఎక్కువైంది. - సురేష్, స్థానికుడు
**సమాధానం:** పరిశీలించి తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - ముని రవికుమార్, పంచాయతీ కార్యదర్శి

**తొట్టంబేడు, న్యూస్‌టుడే: సమస్య:** సాంబయ్యపాళెంలో తాగునీటి సరఫరా లేకపోవడంతో స్థానికులు ఇక్కట్లు పడుతున్నారు. వారంరోజులుగా ఓవర్‌హెడ్ ట్యాంకుకు నీటి సరఫరా ఆగింది. - ప్రమీల, స్థానికురాలు
**సమాధానం:** సమస్య మా దృష్టికి రాలేదు. పంచాయతీ కార్యదర్శితో చర్చించి చర్యలు తీసుకుంటాం. - సురేంద్రనాథ్, ఎంపీడీవో

### మురుగు పారక.. దోమలు వదలక

మండల కేంద్రంలోని అటవీ అభివృద్ధి కార్యాలయం, ప్రిన్సస్ వీధిలో మురుగు కాలువలు అధ్వానంగా తయారయ్యాయి. నిర్వహణలేమితో కాలువల్లో చెత్త చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో మురుగు కదలడం లేదు. దోమలు ప్రబలి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ పడేసే చెత్తను పారిశుద్ధ్య కార్మికులు తొలగించడం లేదని వాపోయారు. **- న్యూస్‌టుడే, సత్యవేడు**

### లీకులు.. కలుషిత బాకులు

మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వద్ద తాగునీటి పైపు లైన్ల లీకేజీలతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. నీటి నిల్వ చేరుతున్నాయి. ఆ నీరు పైపుల ద్వారా కుళాయిలకు సరఫరా అవుతుందని, అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారి అవసరాలకు ఉపయోగించినా చర్మవ్యాధులు, దురద వస్తుందని ఆరోపించారు. రహదారి సైతం బురదమయంగా మారింది. డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మరమ్మతులు చేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, ఓబులవారిపల్లె**

### రూ. లక్షలు పోశారు.. లక్షణంగా వదిలేశారు

మండలంలోని బత్తులవల్లం, కడూరులో రూ. 26లక్షలతో ఆరోగ్య కేంద్రాలు నిర్మించారు. గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరై మూడేళ్ల కిందటే భవనాలు పూర్తయ్యాయి. ఇంకా బిల్లులు అందకపోవడంతో గుత్తేదారు భవనాన్ని ప్రభుత్వానికి అప్పగించడం లేదు. దీంతో తాత్కాలికంగా చిన్న వంటగదిని తలపించేలా పశు వైద్య కేంద్ర భవనంలో ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. వర్షం వస్తే వైద్యసేవలు హుళక్కే. భవనాలు ప్రారంభించాలని రోగులు, వృద్ధులు, గర్భిణులు, బాలింతలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, వరదయ్యపాళెం**

### ప్రమాదకరంగా స్టార్టర్ బాక్సులు

పంచాయతీ కేంద్రంలోని బాలాజీకాలనీలో పలుచోట్ల స్టార్టర్ బాక్సులు ప్రమాదకరంగా మారాయి. పంచాయతీ నీటి సరఫరా కోసం ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన బోర్లకు వీటిని బిగించారు. ఎండ, వానకు అలాగే ఉండి అవి తుప్పు పట్టిపోయాయి. తక్కువ ఎత్తులో మూతలు లేకుండా ఉండటంతో చిన్నపిల్లలు అటుగా వెళ్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రేణిగుంట**

### నడివీధి సంత.. చింత

మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రతి శుక్రవారం సంత ఏర్పాటు చేస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రైతులు కూరగాయలు తీసుకువచ్చి అమ్ముకుని వెళ్తుంటారు. అయితే బ్రహ్మోత్సవాల సందర్భంగా మార్కెట్ కమిటీ ఆవరణ వాహనాల పార్కింగ్‌కు కేటాయించారు. దీంతో వర్తకులు నడివీధిలో కూరగాయలు, ఆకుకూరలు ఇతరత్రా వస్తువులను ఉంచుకుని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో దుకాణదారులు, సంతకు వచ్చిన వారికి అవస్థలు తప్పలేదు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

### సామాజిక సేవకులు కండి

**శ్రీకాళహస్తి:** స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులు సామాజిక సేవలకు సంసిద్ధం కావాలని జిల్లా కార్యాలయ కమిషనర్ రమేష్ బాబు అన్నారు. పట్టణంలోని కాసాగార్డెన్ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలకు చెందిన గైడ్స్‌తో ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. పాఠశాల గైడ్ కెప్టెన్ కుసుమకుమారి, పాల్గొన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

**రేణిగుంట, న్యూస్‌టుడే:** రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాధాకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో 80 సీట్లు ఉన్నాయని తెలిపారు.

### ఈ పంట నమోదు వేగవంతం చేయాలి

**శ్రీకాళహస్తి(గ్రామీణం)(ఏర్పేడు), న్యూస్‌టుడే:** ఈ- పంట నమోదు వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ప్రసాద్‌రావు తెలిపారు. శ్రీకాళహస్తి మండలంలోని చల్లపాళెంలో ఈ పంట నమోదు ప్రక్రియను శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటివి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఏడీఏ రమేష్ రెడ్డి, ఏవో సురేంద్రరెడ్డి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

### పంచాయతీ పాలనపై అవగాహన

**ఏర్పేడు, న్యూస్‌టుడే:** గ్రామ పంచాయతీలో లేఅవుట్ల నిర్వహణ, అనుమతులు లేనివి, బిల్డింగ్ ప్లాన్ వంటివాటిపై డిప్యూటీ ఎంపీడీవో రమణ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం అవగాహన కల్పించారు. శ్రీకాళహస్తి ఈటీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణలో అంజిమేడు పంచాయతీని 75 మంది కార్యదర్శులు సందర్శించారు. డ్రైనేజీ వ్యవస్థ, వీధిదీపాలు, పచ్చదనంపై వివరించారు. ప్రజల సమస్యలు గుర్తించి పరిష్కరించే విధానంపై అవగాహన కల్పించారు.

## టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం.. అప్రమత్తతతో తప్పిన ప్రమాదం

**వరదయ్యపాళెం, న్యూస్‌టుడే:** సత్యవేడు మండలం చమర్తికండ్రిగ, పీవీపురంలోని క్వారీల నుంచి కంకర తరలించే టిప్పర్ల అతివేగం.. ప్రజలకు ప్రాణసంకటకంగా మారింది. శుక్రవారం క్వారీ నుంచి వస్తున్న ఓ టిప్పరు చిన్నపాండూరు మార్గంలో వడ్డికండ్రిగ వద్ద ఆటోను అధిగమించబోయి అతివేగంతో యువకుల మీదకు వచ్చేసింది. వారు వెంటనే తప్పుకోవడంతో ప్రమాదం తప్పింది. స్థానికులు ఆగ్రహంతో టిప్పరును వెంబడించి అడ్డుకున్నారు. 'ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా.. మా నిండు జీవితాలంటే అంత అలుసా' అంటూ డ్రైవర్‌ను నిలదీశారు. అటుగా వెళ్తున్న క్వారీ వాహనాలను అడ్డుకుని నిరసన తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.

వాహనాన్ని అడ్డుకుని డ్రైవర్‌ను నిలదీస్తున్న స్థానికులు

## నిర్లక్ష్య వైఖరి వీడాలి

**పుల్లంపేట, న్యూస్‌టుడే:** కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి రెండేళ్లవుతున్నా.. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఎస్టీయూ రాష్ట్ర నాయకులు ఆదినారాయణరెడ్డి, అశోక్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌బీవీడీ సభా సంస్థల ప్రాంగణంలో మండల అధ్యక్షుడు సర్తాజ్ హుస్సేన్ అధ్యక్షతన నిరసన తెలిపారు. పీఆర్సీ, మధ్యంతర భృతి ఇవ్వాలన్నారు. ఈనెల 25న జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్టీయూ నాయకులు

## చిరుతిండి.. పిల్లల ఆరోగ్యానికి గండి

**రైల్వేకోడూరు, న్యూస్‌టుడే:** పాఠశాల, కళాశాల స్థాయి విద్యార్థులు సరదాగా తినే చిరుతిండి వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలల సమీపంలో విక్రయించే చిరుతిండి పిల్లల ఆరోగ్యానికి చేటు చేస్తుంది. ఇటీవల ఈ అంశంపై రాష్ట్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. వివిధ రకాల పేర్లతో పొట్లాల్లో (ప్యాకింగ్) వచ్చే పదార్థాలు అధిక ఉప్పు, కారం కలిగి ఉంటున్నాయి. ఎక్కువ రోజులు నిల్వ చేయడం వల్ల అవి తిన్న వారికి అప్పటికి రుచిగా అనిపించినా కొంతకాలం తరువాత ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంటాయి.

### పాఠశాలల పరిసరాల్లోనే అధికం

నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో 385 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఇవిగాక 70 నుంచి 80 వరకు ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. ప్రతి విద్యా కేంద్రం సమీపంలో బంకులు, దుకాణాలు ఏర్పాటయ్యాయి. అందులో నాణ్యతలేని ఆహార పదార్థాలు విక్రయిస్తుంటారు. విద్యార్థులు విరామ సమయంలో వాటిని కొని తింటుంటారు. ఇలా తినే ఆహారం ఆరోగ్యానికి హానికరమని వారి తల్లిదండ్రులూ గమనించాల్సి ఉంటుంది. చిన్న వయసులో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోకపోతే ఆ ప్రభావం జీవితకాలం వెంటాడుతుంది.

పాఠశాల వద్ద చిరుతిండి కొంటున్న విద్యార్థులు

### ఇంటి తిండి మేలు..

పిల్లలకు పాఠశాలకు వెళ్లేటప్పుడు అక్కడ ఏదైనా కొనుక్కుని తినమని డబ్బులు ఇవ్వడం తల్లిదండ్రులకు అలవాటు. మిగతా పిల్లలు తింటుంటారని, తమ బిడ్డకూడా ఏదైనా కొనుక్కోవాలన్నది వారి ఆలోచన. కానీ అలా అలవాటు చేయడం బదులు ఇంట్లోనే వారికి పదార్థాలు తయారు చేసి పంపితే ఆరోగ్యం సక్రమంగా ఉంటుంది.

### అనారోగ్యానికి కారణమవుతాయి

ముఖ్యంగా చిన్నపిల్లల్లో జీర్ణకోశ సమస్యలు, అల్సర్లు వస్తాయి. కంటి చూపుపైనా ప్రభావం ఉంటుంది. బయట విక్రయించే పదార్థాలకు పిల్లలను దూరంగా ఉంచడం వారి ఆరోగ్య భవిష్యత్తుకు మంచిది. ఇంట్లోనే వారికి ఇష్టమైన, పోషక విలువలతో కూడిన పదార్థాలు తయారు చేసి ఇవ్వాలి. **- రమేష్, మండల వైద్యాధికారి, రైల్వేకోడూరు**

### నేడు కళాశాలలో ఉద్యోగ మేళా..

**నారాయణవనం:** స్థానిక ఎస్వీ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ఛైర్మన్ వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ ఆనందకుమార్ శుక్రవారం తెలిపారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం ఆధ్వర్యంలో చెన్నైకి చెందిన సంస్థ సెలక్షన్లు నిర్వహిస్తుందని చెప్పారు.

**రైతులకు విశిష్ట సంఖ్య తప్పనిసరి.. రైల్వేకోడూరు:** ప్రతి రైతుకు ఆధార్ తరహాలో 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరని వ్యవసాయ శాఖ ఏడీఏ ఎస్.మణి, ఏవో సందీప్ తెలిపారు. కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడారు. నియోజకవర్గంలో ఇంకా 7,456 మంది రైతులు ఫార్మర్ ఐడీని పొందాల్సి ఉందన్నారు. ఈ నెలాఖరు లోపు వారు నమోదు చేయించుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు, రాయితీలకు ఈ గుర్తింపు సంఖ్యనే ప్రామాణికంగా తీసుకుంటారని వివరించారు.

**పొదుపు మీ జీవితానికి మలుపు.. పెనగలూరు(పుల్లంపేట):** పెనగలూరు కేజీబీవీలో స్థానిక ఏపీజీబీ బ్యాంకు వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. శ్రీనివాసులు, వై రాజేష్, శివానంద్, జై కృష్ణ జానపద బృందం మెజీషియన్, బృందగానంతో ఆకట్టుకున్నారు.

**జూదరుల అరెస్టు.. రేణిగుంట:** మండలంలోని దొడ్లమిట్టలో జూదమాడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం తమకు వచ్చిన సమాచారంతో పైన తెలిపిన ప్రదేశంలో దాడి చేసి వారి వద్ద నుంచి రూ. 3120 నగదు స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు రేణిగుంట పట్టణ సీఐ జయచంద్ర తెలిపారు.

**గుర్తుతెలియని వృద్ధురాలి మృతి.. తొట్టంబేడు:** శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వృద్ధురాలు మృతిచెందినట్లు రెండో పట్టణ సీఐ నాగార్జునరెడ్డి శుక్రవారం తెలిపారు. రెండు రోజుల క్రితం ఆసుపత్రి సమీపంలోని ఓ ప్రైవేటు పాఠశాల వద్ద అపస్మారక స్థితిలోని ఓ వృద్ధురాలి(75)ని గుర్తించి ఆస్పత్రికి తరలించామన్నారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు చెప్పారు.

### భవనాలను పరిశీలించిన ఏఆర్ డీఎస్పీ

**పుల్లంపేట, న్యూస్‌టుడే:** పుల్లంపేట పోలీస్‌శాఖకు సంబంధించిన ఆస్తులను జిల్లా ఏఆర్ డీఎస్పీ రామకృష్ణ శుక్రవారం పరిశీలించారు. సీఐ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు కేటాయించిన ఎస్సై క్వార్టర్స్‌ను, పెట్రోలు బంకు, శిథిలావస్థలోని పోలీసుల వసతిగృహాలు, పోలీసు స్టేషన్‌ను పూర్తి స్థాయిలో తనిఖీ చేశారు.

క్వార్టర్స్‌ను పరిశీలిస్తున్న ఏఆర్‌డీఎస్పీ రామకృష్ణ

**స్వచ్ఛత కార్యక్రమం.. శ్రీకాళహస్తి:** గిరిప్రదక్షిణ మార్గంలో జీరో లిట్టర్ గవర్నెన్స్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతకు శ్రీకారం చుట్టినట్లు పుర కమిషనర్ భవానీప్రసాద్ తెలిపారు. ప్రదక్షిణ మార్గంలో శనివారం సచివాలయ కార్యదర్శులు, మెప్మా, పారిశుద్ధ్య కార్మికులు, వ్యర్థాల తొలగింపు చేపడుతున్నట్లు వివరించారు. స్వచ్ఛంద సంస్థల వాళ్లు కూడా భాగస్వాములు కావాలని కోరారు.

### ప్రమాదకర లైట్లు తొలగింపు

**రేణిగుంట, న్యూస్‌టుడే:** వాహనాలకు అనధికారికంగా అమర్చిన అధిక కాంతినిచ్చే ఎల్‌ఈడీ బల్బులను పోలీసులు, రవాణా శాఖ అధికారులు తొలగించారు. శుక్రవారం సాయంత్రం ఎన్టీఆర్ కూడలిలో రేణిగుంట పట్టణ సీఐ జయచంద్ర, ఆర్టీవో శ్రీనివాసరావు సంయుక్తంగా ఇక్కడ వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎల్‌ఈడీ బల్బులు అమర్చిన వాహనాలను ఆపి వాటిని తొలగించారు. భవిష్యత్తులో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై ధర్మారెడ్డి పాల్గొన్నారు.

ఎల్‌ఈడీ బల్బులు తొలగిస్తున్న పోలీసులు

### బాధితులకు న్యాయం చేస్తాం: ఆర్డీవో

**ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే:** మంగంపేట డేంజర్ జోన్ బాధితులకు న్యాయం చేస్తామని తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ చెప్పారు. పునరావాస కాలనీల ఏర్పాటుకు మంగంపేట మైనింగ్ ప్రాంత బాధితులతో శుక్రవారం ఆయన మాట్లాడారు. సర్వే సంఖ్య 8లోని శ్మశానాన్ని ఏపీఎండీసీ స్వాధీనం చేసుకుందని, ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. ఆర్‌ఆర్-5 కాలనీలో పెండింగ్ పరిహారం, మౌలిక వసతులు పూర్తి చేయాలన్నారు. అనంతరం గనికి పక్కనే ఉన్న అగ్రహారం గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలని బాధితులు కోరారు. ఆ గ్రామానికి స్థలాన్ని కేటాయించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. ఏపీఎండీసీ సీపీవో గోపినాథ్, తహసీల్దారు యామిని పాల్గొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న ఆర్డీవో రామ్మోహన్

### పోలీసుల సేవలు అభినందనీయం

**రైల్వేకోడూరు, న్యూస్‌టుడే:** మహాశివరాత్రి ఉత్సవాల్లో పోలీసులు, అటవీ శాఖ అధికారులు అందించిన సేవలు అభినందనీయమని రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన రైల్వేకోడూరులోని ఎర్రచందనం పార్కులో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఓబులవారిపల్లె మండలం వైకోట గుండాలకోన, చిట్వేలి మండలం పెద్దూరు గుండాలకోనలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా సేవలందించారని చెప్పారు. సీఐలు శ్రీనివాసులు, చంద్రశేఖర్, ఎస్సైలు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, నవీన్‌బాబు, మహేష్‌ను సన్మానించి, ప్రశంసాపత్రాలు అందజేశారు.

సీఐలు, ఎస్సైలను సన్మానిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

(c) eenadu

సూళ్లూరుపేట
• సూళ్లూరుపేట • వెంకటగిరి

## సర్వసభ్య సమావేశం రేపు

**సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** సూళ్లూరుపేట మండల ప్రజా పరిషత్ 19వ సాధారణ సర్వ సభ్య సమావేశం ఈనెల 22వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మురళీకృష్ణ తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు, అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

## ఎస్సైల బదిలీ

**సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** సూళ్లూరుపేట నియోజకవర్గంలో పలువురు ఎస్సైలు బదిలీ అయ్యారు. సూళ్లూరుపేట ఎస్సైగా పని చేస్తున్న బ్రహ్మానాయుడు నాయుడుపేటకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో దొరవారిసత్రం ఎస్సై అజయ్‌కుమార్ నియమితులయ్యారు. వీఆర్‌లోని జీవీ చౌదరి దొరవారిసత్రంకు నియమితులయ్యారు. త్వరలోనే వీరు బాధ్యతలను చేపట్టనున్నట్లు ఎస్పీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## టిడ్కో గృహాలకు దరఖాస్తుల స్వీకరణ

**సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా ఎస్‌టీఆర్ నగర్ ప్రాజెక్ట్ కింద నిర్మించిన ఏపీ టిడ్కో జీ3 ఫ్లాట్లకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 27 గృహాలు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. స్థానికులై రూ.3లక్షల లోపు ఆదాయం కలిగి ఉండాలన్నారు. గతంలో ఎలాంటి ఇళ్లను పొంది ఉండరాదన్నారు. సొంత స్థలం కానీ ఇళ్లు కానీ ఉండకూడదన్నారు. మెట్ట ఐదు ఎకరాల్లోపు, మాగాణి 2.50 ఎకరాల లోపు కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండకూడదన్నారు. నాలుగు చక్రాల వాహనం కలిగి ఉండరాదన్నారు. పైఅర్హతలు కలిగిన వారు పురపాలక సంఘంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## జిల్లా మారినా రాజకీయ బంధం వీడదు

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో ఎమ్మెల్యే విజయశ్రీ, మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యం

**నాయుడుపేట, న్యూస్‌టుడే:** జిల్లా మారినా సూళ్లూరుపేట నియోజకవర్గంలో ప్రజలు, నాయకులతో రాజకీయ బంధం వీడదని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నెల్లూరు నుంచి తిరుపతికి వెళుతూ మార్గమధ్యలో నాయుడుపేటలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ నివాసంలో తెదేపా నాయకులతో ముచ్చటించారు. నాడు తెదేపా ప్రభుత్వంలో తెలుగుగంగ పథకం పనులు పూర్తి చేయడం ద్వారా నేడు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో బ్రాంచి కాలువల నిర్మాణం పూర్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్యే విజయశ్రీ రాజకీయాలకు కొత్త అయినప్పటికీ అసెంబ్లీలో ప్రజా సమస్యలను చక్కగా ప్రస్తావిస్తుందన్నారు. బడ్జెట్‌లో తెలుగుగంగ, సోమశిల, స్వర్ణముఖి లింక్ కాలువల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. పెన్నేపల్లి మాజీ సర్పంచి గాలి రమేష్ నాయుడు నివాసంలో కార్యకర్తలను కలిశారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, తెదేపా సీనియర్ నాయకులు శ్రీరామ్‌ప్రసాద్, స్వర్ణముఖి ప్రాజెక్టు అధ్యక్షుడు ప్రసాద్‌నాయుడు, పెళ్లకూరు, నాయుడుపేట మండలాల తెదేపా అధ్యక్షులు సంచికృష్ణయ్య, అశోక్‌కుమార్‌రెడ్డి, పుర వైస్ ఛైర్మన్ రఫీ, పోలేరమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు సుబ్బారావు, నాయకులు సుధీర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాజేంద్ర, ముత్యాలయ్య పాల్గొన్నారు.

## పనులు పూర్తి చేయక.. పల్లె గొంతు తడవక

- రహదారి విస్తరణలో దెబ్బతిన్న పైపులు
- మూడేళ్లుగా ఇదే పరిస్థితి

**పెళ్లకూరు, న్యూస్‌టుడే:** మండలంలో జాతీయ రహదారి విస్తరణలో ధ్వంసమైన రక్షిత నీటి పథకాలు, పైపులైన్లు పనులను సరిచేయడంలో ఎన్‌హెచ్‌ఏ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో తాగునీటి సమస్యలు తీవ్రమవుతున్నాయి. నెలబల్లి నుంచి తాళ్వాయిపాడు వరకు ఆరు వరుసల రహదారి విస్తరణ సమయంలో పలు గ్రామాల్లో భూగర్భంలోని పైపులు దెబ్బతిన్నాయి. చిల్లకూరులో ఐదేళ్ల క్రితం కొత్తగా నిర్మించిన ఓహెచ్‌ఆర్ ట్యాంకు, పైపులైను పూర్తిగా దెబ్బతింది.

### నిర్మాణంలో నిర్లక్ష్యం

దెబ్బతిన్న నీటి పథకాల పైపులైన్లు ఎన్‌హెచ్‌ఏ సరిచేయాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన పరిహారాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ నుంచి చెల్లించాల్సి ఉంది. హైవే నిర్మాణం పూర్తయి మూడేళ్లు కావస్తున్నా దెబ్బతిన్న నీటి పథకాలను సరిచేయడంలో జాప్యం చేస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఎన్‌హెచ్‌ఏ అధికారులకు లేఖలు రాసినా స్పందించడం లేదు. చిల్లకూరు గ్రామంలో

చిల్లకూరులో అసంపూర్తిగా పనులు

రహదారి విస్తరణలో దెబ్బతిన్న నీటి పథకం స్థానంలో కొత్తది నిర్మించే దిశగా పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. చావాలి, అండర్ పాస్ తాళ్వాయిపాడు ప్రాంతాల్లో విస్తరణలో దెబ్బతిన్న పైపులైను సరిచేయకపోవడంతో ఈగ్రామాల్లో తరచూ తాగునీటి సమస్యలు నెలకొంటున్నాయి.

### అసంపూర్తిగా జలజీవన్ పనులు

మండల కేంద్రం పెళ్లకూరు, జీలపాటూరు గ్రామాల్లో జలజీవన్ పథకం ద్వారా చేపట్టిన ఓహెచ్‌ఆర్ నిర్మాణ పనులు గత నాలుగేళ్లుగా అసంపూర్తిగా ఉన్నాయి. ట్యాంకుల నిర్మాణం పనులు పూర్తయినప్పటికీ పైపులైన్ల పనుల్లో జాప్యం చోటు చేసుకుంటుంది. వీటిని పూర్తి చేస్తే రెండు గ్రామాలకు వేసవి తాగునీటి సమస్య లేకుండా ఉంటుంది. చిల్లకూరులో అసంపూర్తిగా ఓహెచ్‌ఆర్ పనులపై హైవే అధికారులతో చర్చించి పూర్తి చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోజ్‌కుమార్ తెలిపారు.

## మేమున్నాం.. మీకు తోడుగా..

నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

**వాకాడు, న్యూస్‌టుడే: సమస్య:** వాకాడులో స్వర్ణముఖి నది కట్టపై వ్యర్థాలు పడేస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీనిపై చర్యలు తీసుకోవాలి. **- కాలేషా**

**సమాధానం:** కట్టపై వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటాం. **- దేవదానం, డిప్యూటీ ఎంపీడీవో**

**నాయుడుపేట, న్యూస్‌టుడే: సమస్య:** గొట్టిప్రోలు ఉన్నత పాఠశాల ప్రహరీ పడిపోవడంతో పాఠశాల ప్రాంగణంలో పశువులు సంచరిస్తున్నాయి. **- స్థానికులు**

**సమాధానం:** తుపాను సమయంలో ప్రహరీ పడిపోయింది. నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. **- రామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు**

**నాయుడుపేట, న్యూస్‌టుడే: సమస్య:** నాయుడుపేట పట్టణం విన్నమాల సమీపంలోని నీటి పథకం దగ్గర అపరిశుభ్రంగా మారింది. **- స్థానికులు**

**సమాధానం:** పరిశీలించి చెత్తను తొలగించి శుభ్రం చేస్తాం. **- ఫజులుల్లా కమిషనర్**

## పైపులైనుకు మరమ్మతులు

స్పందనకు వందనం

**బాలాయపల్లి, న్యూస్‌టుడే:** కడగుంట గిరిజన కాలనీ తాగునీటి పైపు లైన్లకు మరమ్మతులు చేపట్టారు. పైపులైన్లు మరమ్మతులకు గురికావడంతో తలెత్తిన ఇబ్బందులపై 'ఈనాడు'లో 'మేమున్నాం మీకుతోడుగా'లో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన కార్యదర్శి రమాకాంత్ పర్యవేక్షణలో మరమ్మతులు చేపట్టారు.

### విద్యుత్తు స్తంభానికి..

ఈనాడు కథనానికి స్పందన

**సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** సూళ్లూరుపేట మండలంలోని కోటపోలూరు గ్రామంలో విద్యుత్తు స్తంభం వాలింది. చుట్టు పక్కల రైతులు దీనివల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమస్యపై ఈనాడులో 'రేపోమాపో కూలేందుకు సిద్ధం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టారు.

## చిరకాలం గుర్తుండిపోయే వ్యక్తి నేదురుమల్లి

**వాకాడు, న్యూస్‌టుడే:** ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ చిరకాలం గుర్తుండిపోయే వ్యక్తిగా తన తండ్రి దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి అని ఆయన తనయుడు, వెంకటగిరి వైకాపా ఇన్‌ఛార్జి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి 91వ జయంతిని శుక్రవారం వాకాడులో నిర్వహించారు. తొలుత బాలక్రిష్టా సేవా క్షేత్రం ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నేదురుమల్లి గౌతమ్‌రెడ్డి, హిమకుమార్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు కొడవలూరు దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేదురుమల్లి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డి

**వెంకటగిరి:** మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి నివాసంతో పుర ఉపాధ్యక్షుడు బాలయ్య జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. దశరథరామిరెడ్డి, నాగయ్య, ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**తడ, న్యూస్‌టుడే:** అక్కంపేట విద్యుత్తు ఉపకేంద్రంలో శనివారం 33కేవీ ఏబీ స్విచ్ ఏర్పాటు పనుల కారణంగా ఉదయం గం.9 నుంచి మధ్యాహ్నం గం.2ల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ మురళి తెలిపారు. అక్కంపేట సబ్ స్టేషన్ పరిధిలోని చేనిగుంట, అక్కంపేట, గ్రద్దగుంట, కొండూరు, కాదలూరు, గొల్లలములువు, గోపాల్‌రెడ్డిపాళెం తదితర గ్రామాలకు సరఫరా ఉండదన్నారు.

## తెదేపా నాయకుడి మృతికి ఎమ్మెల్యే నివాళి

**వాకాడు, న్యూస్‌టుడే:** మండలంలోని బాలిరెడ్డిపాలెం పంచాయతీ తెదేపా నేత గుండాల శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అకాల మృతిపట్ల గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ నివాళులు అర్పించారు. శుక్రవారం ఆయన బాలిరెడ్డిపాలెంకు చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు సన్నారెడ్డి విజయశేఖర్‌రెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, మధురెడ్డి, అజిత్‌రెడ్డి, దయాకర్, మోహన్‌నాయుడు, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

### గుంతలతో తిప్పలు

నాయుడుపేట బాలాజీగార్డెన్ నుంచి శ్రీకాళహస్తి రోడ్డులోకి వచ్చే ప్రధాన వీధిలో మోకాటిలోతుకుపైగా గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతల్లోకి నీరు చేరడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. గుంతలతో వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని వాహన చోదకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారులు బాగు చేసేలా అధికారులు చొరవ తీసుకోవాల్సి ఉంది.
**- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

### మలుపులో ప్రమాదం

నాయుడుపేట అగ్రహారపేట ప్రధాన రహదారిపై గ్యాస్ పైపులైన్ల గాడులతో ద్విచక్ర వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం సచివాలయం, విద్యా సంస్థల వద్దకు వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు మలుపులోని గాడి వద్దకు వచ్చేసరికి మూడు వైపుల నుంచి వచ్చే వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు గాడుల్ని బాగు చేసేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.
**- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

### నీటి నిల్వతో దెబ్బతింటున్న రహదారులు

నాయుడుపేట బజారు వీధుల్లోకి సైడుకాల్వల్లోని నీరు, తాగునీటి పైపులైన్ల లీకేజీతో వస్తున్న నీరు రోడ్లపైకి చేరుతోంది. ఫలితంగా రహదారులు దెబ్బతింటున్నాయి. గుంతల్లో నీరు నిలవడంతో చిన్న చిన్న గుంతలు పెద్దవిగా మారుతున్నాయి. రాకపోకలు సాగించే వాహన చోదకులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సైడుకాల్వల్లో నుంచి రోడ్లపైకి చేరిన మురుగు అటుగావెళ్లే ప్రజలపై పడుతోంది.
**- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

## గృహ నిర్మాణ లక్ష్యాలు పూర్తి చేయాలి

**నాయుడుపేట, న్యూస్‌టుడే:** గృహ నిర్మాణ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన నాయుడుపేట పట్టణం బిరదవాడ సమీపంలోని నిర్మిత కేంద్రంలో సూళ్లూరుపేట, వెంకటగిరి, గూడూరు నియోజకవర్గాల పరిధిలో గృహ నిర్మాణశాఖ అధికారులతో గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగాది నాటికి పీఎంఏవై ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులకు జాప్యం లేకుండా బిల్లులు చెల్లించాలన్నారు. మండలాల వారీగా పురోగతిలోని ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో 2033 ఇళ్లకుగాను 19, వెంకటగిరిలో 1142కు 12, గూడూరులో 276 మూడు మాత్రమే పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో డీఈ, ఏఈ, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న పీడీ శ్రీనివాసరావు

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

**వెంకటగిరి, న్యూస్‌టుడే:** నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలువురు లబ్ధిదారుల నివాసాలకు వెళ్లి స్వయంగా సీఎం సహాయనిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యం సరిలేని వారికి వైద్య పరంగా చేసిన ఖర్చుకు సీఎం సహాయనిధి ద్వారా నగదు అందిస్తున్నామన్నారు. కూటమి పాలనలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి పరంగా మెరుగైన పాలన అందిస్తున్నట్లు వివరించారు. పార్టీలకతీతంగా సీఎం సహాయనిధి చెక్కులు అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో రూ.41.33 లక్షల మేర చెక్కులు అందిస్తున్నట్లు తెలిపారు. ఏఎంసీ ఛైర్మన్ విశ్వనాథం, నేతలు రాజేశ్వరరావు, సత్యనారాయణ, గంగాధర్, ఆనంద్, నాగరాజు, ఆది, చంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

## సామాజిక న్యాయం పాటించాలి

**వెంకటగిరి, న్యూస్‌టుడే:** ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే సామాజిక న్యాయం పాటించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెంచలయ్య అన్నారు. శుక్రవారం సామాజిక న్యాయం అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రాయితీలు ఇస్తూ దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీస్తున్నారన్నారు. ప్రధాన మంత్రి మోదీ పాలనలో రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నారని విమర్శించారు. ఉపాధి హక్కులను కాలరాస్తున్నారన్నారు. కార్యక్రమంలో నేతలు బాలకృష్ణయ్య, జాన్, మునికృష్ణారెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖో.. అంటే.. పతకాల పంట

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

**వాకాడు, న్యూస్‌టుడే:** మండలంలోని దుగరాజపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని బాలికలు ఖోఖో క్రీడల్లో రాణిస్తున్నారు. గత నెలలో సూళ్లూరుపేటలో జరిగిన జిల్లా స్థాయి బాలికల విభాగంలో ఖోఖో క్రీడలో జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఏడు, తొమ్మిది, పది తరగతి విద్యార్థినులు చదువుల్లోనే కాకుండా క్రీడల్లోనూ రాణిస్తున్నారు. మండల, డివిజన్ స్థాయిల్లో ప్రతిభ కనపరిచి అందరి మన్ననలను అందుకుంటున్నారు.

**సత్తాచాటిన బాలికలు...:** పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న నీహారిక, తొమ్మిదో తరగతి చదువుతున్న గుణవల్లి, దుర్గమ్మ, బ్లెస్సి వెరోనికా, యశ్వంతిక, శ్రీలక్ష్మి, సోఫియా, నందిని, నవ్యశ్రీ, హుమేరా, పవిత్ర, పదో తరగతిలో సిరి కోకో క్రీడలో విజేతలుగా నిలిచారు. వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ శిక్షణలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటుతున్నారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బరామయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

### రాష్ట్ర స్థాయిలో రాణిస్తా..

క్రీడల్లో మక్కువతో చదువుతో పాటు ఆటలపైనా శ్రద్ధ పెంచాం. జిల్లా స్థాయిలో రాణించడంతో రాష్ట్ర స్థాయిలోనూ విజయాలను సాధించాలని పట్టుదలతో ముందుకు సాగుతున్నాం. ఉపాధ్యాయులు, తల్లి తండ్రుల ప్రోత్సాహం తోడవడం సంతోషంగా ఉంది. **- సిరి, పదోతరగతి**

### క్రీడల్లో పాల్గొనడం ఆనందం

క్రీడల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. రాణించాలన్న ఉత్సాహంతోనే ఖోఖో క్రీడపై మక్కువ పెంచుకున్నాం. ప్రతి రోజూ శిక్షణ తీసుకుంటున్నాం. పట్టుదలతో విజయాలు సాధించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. **- గుణవల్లి, తొమ్మిదో తరగతి**

## స్వచ్ఛాంధ్ర దినోత్సవ కార్యక్రమం నేడు

**వెంకటగిరి, న్యూస్‌టుడే:** మున్సిపాలిటీ పరిధిలో శనివారం స్వచ్ఛాంధ్ర దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పుర కమిషనర్ సాంబశివయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో వ్యక్తిగత, సమాజ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే రామకృష్ణ, పుర అధ్యక్షురాలు భానుప్రియ తదితరులు పాల్గొంటారన్నారు.

### ఎన్టీఆర్ విగ్రహ స్థాపనకు విరాళం

**బాలాయపల్లి, న్యూస్‌టుడే:** ఎన్టీఆర్ విగ్రహాన్ని బాలాయపల్లిలో స్థాపించేందుకు హస్తకావేరి సీనియర్‌నేత, జిల్లా తెదేపా మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి కొర్రపాటి రామచంద్రయ్య నాయుడు రూ.50 వేలు విరాళంగా అందించినట్లు మండల తెదేపా అధ్యక్షుడు రాయి సత్యనారాయణ శుక్రవారం తెలిపారు.

### విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**వెంకటగిరి, న్యూస్‌టుడే:** పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో శుక్రవారం 33కేవీ మరమ్మతుల కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని డిస్కం డీఈఈ శీనయ్య తెలిపారు. పట్టణంలోని క్రాస్‌రోడ్డు, ఎపీటీఎఫ్‌కాలనీ, ఎన్జీవో కాలనీ, ఎన్టీఆర్ కాలనీ పరిధిలో ఉదయం గం.9 నుంచి మధ్యాహ్నం గం.2ల వరకు సరఫరా ఉండదన్నారు. ఈ ప్రాంతవాసులు సహకరించాలన్నారు.

## నిమ్మకాయల అపహరణ

**జయంపు(బాలాయపల్లి), న్యూస్‌టుడే:** నిమ్మ ధరలు పెరగడంతో రాత్రిళ్లు తోటల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు జయంపు రైతులు తెలిపారు. శుక్రవారం సమావేశమైన కొందరు రైతులు ఈ అంశంపై ఎవరికివారు నిఘావేసి బాధ్యులను గుర్తించి పోలీసులకు సమాచారమివ్వాలని నిర్ణయించినట్లు గున్నంరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

**సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే:** సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని మన్నారుపోలూరు కోనేటి వద్ద ఉన్న వరసిద్ధి వినాయక ఆలయంలో అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. శుక్రవారం ఆలయంలో వేద పండితులతో యజ్ఞాలు నిర్వహించారు. అనంతరం అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, మల్లికార్జున్, శ్రీమతి సుమతి, ప్రధాన అర్చకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్టీసీని ప్రైవేటీకరణ చేయొద్దు

**వాకాడు, న్యూస్‌టుడే:** విద్యుత్తు బస్సుల పేరిట ఆర్టీసీని ప్రైవేటీకరణ చేయవద్దని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజనల్ సహాయ కార్యదర్శి చంద్రయ్య కోరారు. శుక్రవారం స్థానిక డిపో ఎదుట ఆర్టీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర సమస్యలే కాకుండా డిపోలో ఉద్యోగులు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రధానంగా తాగునీటి సమస్య ఉందన్నారు. కేఎంపీఎల్‌పై డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చే విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, వజీర్‌బాష, సహాయ కార్యదర్శి బలరాం, అలీమ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

## రూ.38 లక్షలతో రోడ్డు నిర్మాణం

**వెంకటగిరి, న్యూస్‌టుడే:** బెటాలియన్ వద్ద రూ.38 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ కమాండెంట్ సాయి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాళహస్తి, వెంకటగిరి ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ సహకారంతో నిధులు మంజూరైనట్లు తెలిపారు. నాబార్డు ఆర్ఐడీఎఫ్ పథకం ద్వారా బీటీ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. ఈ రోడ్డు బెటాలియన్ సిబ్బంది, శిక్షణ సిబ్బంది, మాధవగిరిపల్లె, ఆంజనేయపురం, వాంపల్లి, వల్లివేడు గ్రామ ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కమాండెంట్ సాయిప్రసాద్

## సహకార సంఘ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే:** సహకార సంఘ ఉద్యోగులు, సిబ్బంది డిమాండ్లను పరిష్కరించాలి సంఘం నాయకులు, సిబ్బంది డిమాండు చేశారు. నాయుడుపేట సహకార బ్యాంకు కార్యాలయం ఎదుట శుక్రవారం ఈమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగుల సంఘ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యోగులు, సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. సంఘం నాయకులు, దొరవారిసత్రం మండలం నెల్లబల్లి సీఈవో షేక్.గఫూర్ మాట్లాడుతూ జీవో నెంబరు 36ను వెంటనే అమలు పరిచి 2019సం నుంచి పెండింగులోని వేతన సవరణ చేయాలన్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు మిల్లర్లతో కుమ్మక్కయ్యారన్నారు. నాయుడుపేట, దొరవారిసత్రం, తడ పరిసర మండలాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిబ్బంది

## పంచాయతీలకు ఈ-ఆటోలు

**తడ, న్యూస్‌టుడే:** ప్రతి పంచాయతీ ఈ-ఆటోలను కొనుగోలు చేయడం వల్ల గ్రామాల్లో తక్కువ ఖర్చుతో పారిశుధ్యం మెరుగవుతుందని ఎంపీడీవో శేఖర్ నాయక్ అన్నారు. మండలంలోని పెరియవట్టు పంచాయతీలో శుక్రవారం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.రెండు లక్షలతో కొనుగోలు చేసిన ఈ-ఆటోను ఎంపీడీవో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చిన్నప్పన్, పంచాయతీ కార్యదర్శి దేవకి పాల్గొన్నారు.

ఈ-ఆటోను ప్రారంభిస్తున్న ఎంపీడీవో శేఖర్‌నాయక్

## అక్షరాంధ్ర కేంద్రాల ఏర్పాటు

**సూళ్లూరుపేట, నాయుడుపేట, న్యూస్‌టుడే:** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసేందుకు వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గం పరిధిలో ఆరు మండలాల్లో 2,788 మంది వాలంటీర్లను నియమించారు. గతంలో ప్రభుత్వం, అక్షరదీపం, అక్షర భారతి, సాక్షర భారతితో వయోజన కేంద్రాలు ఏర్పాటు చేసి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దింది. డ్వాక్రా సంఘాల్లో నిరక్షరాస్యులు అక్షరాలు నేర్చుకుని స్వయం సమృద్ధిని సాధించారు. ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం వయోజన విద్యా కార్యక్రమాలను గాలికి వదిలేసింది. కూటమి ప్రభుత్వం నిరక్షరాస్యత నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించింది.

అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీడీవో సురేష్‌బాబు

**27880 మంది లక్ష్యం:** నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి, తడ, దొరవారిసత్రం మండలాల్లో 149 స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల పరిధిలో 27880 మంది నిరక్షరాస్యులను అధికారులు గుర్తించారు. వీరందరికీ అక్షరాలు నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దనున్నారు. ఇందుకుగాను 2788 మంది వలంటీర్లను ఏర్పాటు చేశారు. అక్షర కేంద్రాల పుస్తకాలు ఇతర సామగ్రిని సరఫరా చేయనున్నారు. ఆన్‌లైన్‌లో వీరి వివరాలను నమోదు చేస్తున్నారు.. నాయుడుపేట ఎంపీడీవో సురేష్‌బాబు అక్షరాంధ్ర కార్యక్రమ వివరాల నమోదుపై మండల అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు.

## రోగులకు భోజన వసతి

**నాయుడుపేట పట్టణం:** స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అమ్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోగులు, వారి సహాయకులకు భోజన వసతి కల్పించారు. స్థానిక పూండి మణి మొదలియార్ వర్ధంతితో కుటుంబ సభ్యులు ఈ సౌకర్యాన్ని కల్పించారు. అమ్మా ఫౌండేషన్ నిర్వాహకులు కృష్ణవేణి, స్థానికులు పాల్గొన్నారు.

### ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**తడ, న్యూస్‌టుడే:** అక్కంపేట ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 31వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఆరో తరగతిలో 100 సీట్లు ఉన్నాయన్నారు.

## రాయితీపై పశువుల దాణా

**నాయుడుపేట, న్యూస్‌టుడే:** పట్టణంలో పాడి రైతులకు పశుగణాభివృద్ధి సంస్థ ద్వారా 50 శాతం రాయితీపై దాణా సరఫరా చేయనున్నట్లు నాయుడుపేట పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పశు వైద్యశాలలో మాట్లాడుతూ 325 బస్తాల దాణా సరఫరా చేస్తామన్నారు. 50 కేజీల బస్తా రాయితీ పోను రూ.555లకు అందజేస్తామన్నారు. అవసరమైన రైతులు ఆర్‌ఎస్ కేంద్రాల ద్వారా తీసుకోవచ్చన్నారు.

### మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**వెంకటగిరి, న్యూస్‌టుడే:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ వెంకటరమణ కోరారు. శుక్రవారం పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. త్రిభువని కూడలి వద్ద యువకులు, పెద్దలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి తాగడంతో మహిళలపై నేరాలకు పాల్పడుతున్నారన్నారు. మద్యం మత్తులో అనేక మంది యువకులు ప్రమాదాలకుగురై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. మత్తు ప్రభావంతో కుటుంబ వ్యవస్థలు దెబ్బతింటున్నాయన్నారు.

(c) eenadu

గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు నమస్కరిస్తున్న జేసీ విద్యాధరి

## గవర్నర్‌కు ఆత్మీయ వీడ్కోలు

ఎన్ఏడీకూడలి (బుచ్చిరాజు పాలెం), న్యూస్‌టుడే : విశాఖలో జరిగిన ఐఎఫ్ఆర్, మిలన్ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శుక్రవారం తిరుగు పయనమయ్యారు. విశాఖ విమానాశ్రయంలో ఆయనకు జిల్లా సంయుక్త కలెక్టర్ జి.విద్యాధరి, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, డీసీపీ మేరీప్రశాంతి, ఆర్డీఓ సుధాసాగర్ ఆత్మీయ వీడ్కోలు పలికారు. గవర్నర్ ప్రత్యేక విమానంలో విజయవాడ బయల్దేరి వెళ్లారు.

## నిరీక్షణే ఓ పరీక్ష

వీరంతా శుక్రవారం విశాఖ కేజీహెచ్‌లో రోగుల కోసం సరఫరా చేసే ఆహారం తీసుకువెళ్లేందుకు వరుసలో నిరీక్షిస్తున్న కుటుంబ సభ్యులు, సహాయకులు. నిత్యం వందల మందికి ఇక్కడ ఇలా సరఫరా చేస్తారు. అయితే...టెండర్ల నిబంధనల్లో మార్పులు చేసి రోగుల చెంతకే భోజనాన్ని ప్యాకెట్ల రూపంలో పంపిస్తే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. –ఈనాడు, విశాఖపట్నం

## పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

**నేడు, రేపు అన్ని కులాల సాఫ్ట్‌వేర్ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం**

■ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల సాఫ్ట్‌వేర్ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

■ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, ఫిబ్రవరి 21న), రేపు(ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

■ మరిన్ని వివరాలకు 9154918858, 8008621414 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

# 'కట్టు'కథలెన్నాళ్లో!!

✦ సింహాచలంలో 'ప్రసాద్' పనుల్లో అంతులేని జాప్యం
✦ భక్తులకు అందుబాటులోకి రాని సదుపాయాలు

సింహాచలం, న్యూస్‌టుడే

సింహాచలం దేవస్థానంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సాగుతున్న 'ప్రసాద్' పథకం పనులు ఇంకా వివిధ దశల్లోనే కొనసాగుతున్నాయి. చందనోత్సవం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఆ పనులు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. గతేడాది ఏప్రిల్ 30న చందనోత్సవం రోజున గోడ కూలి ఏడుగురు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో కొన్ని నెలల పాటు పనులు నిలిచిపోయాయి. గుత్తేదారును బ్లాక్‌లిస్టులో పెట్టి.. కొత్త వారికి పనులు అప్పగించారు. వచ్చే ఏప్రిల్ 20న జరిగే చందనోత్సవం కంటే ముందే పూర్తయిన నిర్మాణాలను అప్పగించాలని దేవస్థానం అధికారులు ఇప్పటికే పర్యాటక శాఖను కోరారు.

**పథకం...వివరాలు ఇలా...**
- **కేంద్రం మంజూరు చేసింది:** రూ. 54 కోట్లు
- **ప్రారంభం:** 2023, డిసెంబర్
- **వర్చువల్ శంకుస్థాపన:** 2024 మార్చి 7న ప్రధాని మోదీ
- **గడువు:** 2024 డిసెంబర్
- **పొడిగింపు:** 2025 మార్చి వరకు

ఎన్టీఆర్ ఘాట్ సమీపంలో వ్యూపాయింటు నిర్మిస్తున్నారిక్కడ

రూ.5.40 కోట్లతో సింహగిరి రెండో ఘాట్‌రోడ్డు ప్రవేశం వద్ద 4 ఎకరాల్లో నిర్మిస్తున్న బస్ కాంప్లెక్సు నిర్మాణం 80 శాతం పూర్తయింది. ఫుడ్ కోర్టులు, దుకాణాలు, టాయిలెట్ల నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది.

రూ.4.78 కోట్లతో కొండ దిగువన చేపట్టిన పుష్కరిణి సత్రం రెండు బ్లాకుల నిర్మాణం చివరి దశలో ఉంది.

తొలిపావంచా వద్ద సగంలోనే నిలిచిపోయిన భవనం

రూ.3.80 కోట్లతో చేపట్టిన తొలిపావంచా, మెట్లమార్గం అభివృద్ధి పనులు సగంలోనే నిలిచిపోయాయి.

రూ.11.20 కోట్లతో హిల్‌టాప్ రహదారి మార్గంలో నిర్మించిన యాత్రికులు వేచి ఉండేందుకు జీ ప్లస్ 1 భవనం పూర్తయింది. తుది మెరుగులు దిద్దాల్సి ఉంది.

500 మంది కూర్చునేలా నృసింహ మండపంలో నిర్మిస్తున్న యాంపీ థియేటర్ పనులు ఇంకా మిగిలి ఉన్నాయి. ఉత్తర గోపురం ఎదురుగా పాత కల్యాణోత్సవం ప్రాంగణంలోని వార్షిక కల్యాణం నిర్వహణకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

సింహగిరిపై నృసింహ మండపం ఆవరణలో నిర్మాణ దశలో ఉన్న యాంపీ థియేటర్

రూ.3.46 కోట్లతో చేపట్టిన పర్యాటక సమాచార భవనం, ఫుడ్‌కోర్టులు, సోలార్ విద్యుత్తు ప్లాంటు నిర్మాణాలపై దేవాదాయ శాఖ కమిషనర్ అభ్యంతరం చెప్పినా అప్పటి ఇంజినీరింగ్ అధికారులు పనులు కొనసాగించారు. సింహగిరి బస్టాండులోని ఈ భవనం ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. ఇప్పటి వరకు పూర్తయిన నిర్మాణాన్ని అప్పగించాలని దేవస్థానం కోరుతోంది.

రూ. 5.60 కోట్లతో సింహగిరిపై చేపట్టిన దుకాణ సముదాయాల నిర్మాణం ఇప్పటికే పూర్తికాగా వ్యాపారులకు అప్పగించి వినియోగంలోకి తీసుకొచ్చారు. దక్షిణం వైపున దేవస్థానం ఆధ్వర్యంలో ఇంకా మెట్ల నిర్మాణం జరగాలి.

✦ రూ.7.70 కోట్లతో చేపట్టిన వివిధ పనుల్లో కొన్ని ఇంకా ప్రారంభం కాలేదు. త్రిపురాంతక స్వామి ఆలయం దరి క్యూకాంప్లెక్సు నిర్మాణం పూర్తయింది. ఇది అప్పగిస్తే చందనోత్సవం రోజున భక్తుల క్యూలైన్లు ఇక్కడే ఏర్పాటు చేయాల్సి ఉంది. ✦ ఎలివేటర్, పార్కింగ్ ప్రాంగణం ప్రారంభించ లేదు. ఆలయ ప్రాంగణంలో నిర్మించాల్సిన యాగశాల ఇంత వరకు ప్రారంభం కాలేదు. ✦ ఇవి కాకుండా రూ.3.75 కోట్లతో పాన్ ఏరియా అభివృద్ధి, ఆరు ఎలక్ట్రిక్ మినీ వ్యాన్లు, డిజిటల్ సూచిక బోర్డులు, బ్యాగేజీ స్క్రీనింగ్, సెక్యూరిటీ సిస్టం, మెటల్ డిటెక్టర్లు, తదితర సదుపాయాలు కల్పించాల్సి ఉంది. ✦ ఇటీవల పర్యాటక శాఖ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించిన ఈవో వెంకటరావు పూర్తయిన నిర్మాణాలను దేవస్థానానికి తక్షణమే అప్పగించాలని కోరారు.

**రంజాన్ వేళలు** ఇఫ్తార్: శనివారం 6:04 గం॥లకు సహరి: ఆదివారం 5:03 గం॥లకు

## ఇంటర్ పరీక్షలకు పటిష్ఠ ఏర్పాట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : త్వరలో జరిగే ఇంటర్మీడియట్ (థియరీ) పరీక్షల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ విద్యాధరి ఆదేశించారు. శుక్రవారం ఆమె వివిధ శాఖల అధికారులతో తన ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. 'ఈనెల 23 నుంచి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి, 144వ సెక్షన్ అమలు చేయాలి. ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్, సిట్టింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయాలి. కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్తు సరఫరా తదితర సదుపాయాలు కల్పించాలి. జిల్లాలో 85 కేంద్రాల్లో జరిగే పరీక్షలకు 81,001 మంది విద్యార్థులు హాజరవుతారు' అని జేసీ పేర్కొన్నారు. ★ ఆర్ఐవో మురళీధరన్ మాట్లాడుతూ ఇంటర్ తొలి ఏడాది పరీక్షలకు 40,165 మంది, రెండో ఏడాది పరీక్షలకు 40,836 మంది హాజరవుతున్నారన్నారు. మార్చి 24వ తేదీ వరకు జరుగుతాయన్నారు.

# భాషంటే ప్రాణం.. అక్షరంతో ప్రయాణం

వన్‌టౌన్, కార్పొరేషన్, జ్ఞానాపురం, న్యూస్‌టుడే

అమ్మభాషలో ఉండే కమ్మదనం.. అందరికీ తెలియజేయాలన్నదే వారి తపన. తెలుగుపై ఉన్న మమకారంతో సాహిత్యంపై పట్టు సాధించారు. వృత్తి పరంగా వివిధ ఉద్యోగాల్లో స్థిరపడినా... అభిరుచి మేరకు పుస్తకాలు రచిస్తూ ప్రత్యేక గుర్తింపు సాధించారు. **నేడు 'అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం' సందర్భంగా ప్రత్యేక కథనం.**

రచించిన పుస్తకాలు

**వైద్యురాలిగా పనిచేస్తూ:** విజయనగరానికి చెందిన మజ్జి భారతి ఆంధ్ర వైద్య కళాశాల్లో (ఏఎంసీ) మైక్రోబయాలజీ విభాగంలో ఎండీ కోర్సు పూర్తి చేశారు. ఏఎంసీ మైక్రోబయాలజీ సహాయ ఆచార్యునిగా 11 ఏళ్ల పాటు సేవలు అందించారు. అనంతరం కడప, శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రుల్లో సహ ప్రొఫెసర్‌గా పని చేశారు. ప్రస్తుతం రాజమహేంద్రవరంలో ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు. ఆమె భర్త ప్రొఫెసర్ కె.చంద్ర మౌళి ఏయూలో పని చేసి పదవీ విరమణ పొందారు.

■ 'తొలుత చిన్న చిన్న కవితలు రాసి, తదుపరి తెలుగు వ్యాకరణంపై పట్టు సాధించి, కథలు రాయడం ఆరంభించా. ఇప్పటి వరకు 80కిపైగా కథలు, ఆరోగ్యానికి సంబంధించిన పలు వ్యాసాలు, కవితలు రాశాను. ఇటీవలే ఆలోచనా తరంగాలు, వేకువ, జీవనగానం వంటి కథల పుస్తకాలు, భారతీ వందనం అనే పద్య సంకలనాన్ని రచించి ప్రచురించా. అనగనగా ఒక కథ అనే కథా సంపుటి ప్రచురణకు సిద్ధంగా ఉంది. అయిదు కథలకు బహుమతులు, మరికొన్ని కథలకు ప్రత్యేక బహుమతులు వచ్చాయి' అని భారతి పేర్కొన్నారు.

డాక్టర్ భారతి

**హిందీ నుంచి తెలుగులోకి:** నగరానికి చెందిన డాక్టర్ **పీకే.జయలక్ష్మి** జ్ఞానాపురం సమీప సెయింట్ జోసెఫ్ కళాశాలలో హిందీ అధ్యాపకురాలిగా పని చేస్తూనే... తెలుగు సాహిత్యంపై పట్టు సాధించారు. కథాషోడసి, ఆవిష్కరణ, మనస్విని, శతమానం భవతి, కథాంజలి, హృదయగీతం, అభినందన తదితర 75కు పైగా పుస్తకాలు రచించారు. ఇప్పటికే ఇద్దరు పరిశోధకులు ఆమె వద్ద తెలుగు సాహిత్యంపై పీహెచ్‌డీ పూర్తి చేశారు. తెలుగు నుంచి హిందీలోకి, హిందీ నుంచి తెలుగులోకి అనేక కథలను అనువదించారు. ఆకాశవాణి వేదికగా అనేక ప్రసంగాలు ఇస్తూ, తెలుగు భాష గొప్పదనాన్ని ప్రజలకు వివరిస్తున్నారు. ఆమె సాహిత్య సేవలకు పలు పురస్కారాలు, బిరుదులు దక్కాయి.

**ఉత్తరాంధ్ర యాసకు ప్రాధాన్యం...**

తెలుగు భాషాభివృద్ధికి, భాషలో మాధుర్యాన్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతో జీవీఎంసీ అదనపు కమిషనర్ **పల్లి నల్లనయ్య** తన వంతు కృషి చేస్తున్నారు. ఇప్పటివరకు ఆయన 300లకు పైగా తెలుగు పాటలు రాశారు. దేశంలోని పలు పుణ్యక్షేత్రాలు, దేవుళ్లపై రచనలు చేశారు. కుల వృత్తులు, పారిశుద్ధ్య కార్మికుల జీవనం, స్వచ్ఛ సర్వేక్షణ్, ఆస్తి పన్ను వసూళ్లు తదితర అంశాలకు సంబంధించి ఆయన రచించిన పాటలు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. ఉత్తరాంధ్ర భాషలో కొన్ని యాసలు మాయమైపోతుండడంతో, ఆయా పదాలకు ఆయన రచనల్లో ప్రాధాన్యం ఇస్తున్నారు. ఉత్తరాంధ్రలో నదులు, సరస్సులపైనా రచనలు చేసి, ఎన్నో బహుమతులు అందుకున్నారు.

## ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు అదనపు బోగీ

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖ మీదుగా రాకపోకలు సాగించే భువనేశ్వర్- కేఎస్ఆర్ బెంగళూరు (18463 / 18464) ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలుకు ఓ థర్డ్ ఏసీ బోగీ అదనంగా జత చేయనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఈనెల 22, 23, 25, 26, 27, 28న బెంగళూరు వెళ్లే రైళ్లకు, 23, 24, 26, 27, 28, మార్చి 1న భువనేశ్వర్ వెళ్లే రైళ్లకు బోగీ అందుబాటులో ఉంటుందన్నారు.

## సంకల్ప కళాగ్రామంలో నేవీ నారీమణులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ఐఎఫ్ఆర్ నిమిత్తం విశాఖ వచ్చిన దేశ విదేశాలకు చెందిన నేవీ అధికారుల సతీమణులు, మహిళా అధికారులు శుక్రవారం పెందుర్తి మండలం పెదగాడి సమీప సంకల్ప కళా గ్రామాన్ని సందర్శించారు. 'నేవీ వెల్ఫేర్ అండ్ వెల్‌నెస్ అసోసియేషన్ ఈస్టర్న్ రీజియన్' ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారత నావికాదళ అధిపతి సతీమణి త్రిపాఠి, తూర్పు నావికాదళ ప్రధానాధికారి సతీమణి భల్లాతో పాటు దేశ విదేశాలకు చెందిన నేవీ అధికారుల సతీమణులు, మహిళా అధికారులు పాల్గొన్నారు. నిర్వాహకులు ఆకుల చలపతిరాజు, పార్వతి, జమీల్యా.. కొయ్య బొమ్మల తయారీ, చేనేత వస్త్రాల తయారీ, చేతి వృత్తులు, గానుగతో నూనె తయారీ, తిరగళ్లతో పప్పు ధాన్యాలు విసరడం గురించి వివరించారు. సహజ సిద్ధంగా రంగుల తయారీ, చేనేత వస్త్రాలకు సహజ రంగుల అద్దకంపై జరిగిన కార్యశాలలో పాల్గొన్నారు. కోలాటం బృందంతో కలిసి నృత్యాలు చేసి సందడి చేశారు. పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. పెందుర్తి జోనల్ కమిషనర్ శంకరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం, ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి, తులసి నేచురల్స్ అధినేత టి. సత్యనారాయణ, దాట్ల వర్మ, ఎంఆర్ఎస్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

కోలాటం ఆడుతున్న మహిళలు

## 'ధర'ఖాస్తు వద్దే తిర'కాసు'ంది!!

కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన బీపీఎస్ (భవన క్రమబద్ధీకరణ పథకం) కొందరు ఎల్టీపీ(లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్)లకు వరంగా మారింది. భవన యజమానులతో దరఖాస్తులు చేయించడంతో పాటు, ఇతర వ్యవహారాలన్నీ వారే చూస్తుండటంతో... ఎక్కడికక్కడ జీవీఎంసీ ప్రణాళిక అధికారులతో కుమ్మక్కై నచ్చినంత వసూలు చేసి మాయ చేస్తున్నారు. ఇలా మోసపోతున్న వారిలో చాలా మంది జీవీఎంసీ కార్యాలయంలో ఫిర్యాదులు చేస్తున్నారు.

■ పెందుర్తి జోన్ పరిధిలో నిర్మించిన ఓ అపార్ట్‌మెంట్‌కు చెందిన వారు బీపీఎస్‌కు దరఖాస్తు చేయడానికి గోపాలపట్నం ప్రాంతంలో 'ఎల్టీపీ'ని సంప్రదించారు. అతడు దరఖాస్తులు చేయించడానికి వీలుగా ఒక్కొక్కరి నుంచి రూ.10 వేలకు బదులుగా రూ.15 వేలు చొప్పున వసూలు చేశాడు. అనంతరం మరో రూ.35 వేలు చొప్పున చెల్లించాలని, ఆన్‌లైన్‌లో రూ.8 వేలు చెల్లించి, మిగిలిన సొమ్ము నేరుగా చేతికివ్వాలని సూచించడంతో వారంతా ఇచ్చేశారు. బీపీఎస్ కింద చెల్లించాల్సిన సొమ్ము రూ.2.80 లక్షలు వరకు ఉందని, రూ.2.50 లక్షలకు తగ్గించేలా ఉన్నతాధికారులతో మాట్లాడతానని ఎల్టీపీ పేర్కొనడం విశేషం. దీంతో అపార్ట్‌మెంట్ వాసులకు అనుమానం వచ్చి జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

**నిబంధనలు ఇలా..** ✦ గత ఏడాది ఆగస్టు 30 కంటే ముందు అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం బీపీఎస్ (భవన క్రమబద్ధీకరణ పథకం) తీసుకొచ్చింది. ప్లాన్‌కు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలతో పాటు, ప్లాన్ లేకుండా నిర్మించిన నిర్మాణాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించింది.

**చూసీచూడనట్టు..!** ■ ఆగస్టు 30 తర్వాత నిర్మించిన అక్రమ నిర్మాణాలను, అదనపు అంతస్తులను తొలగించాలన్న ప్రభుత్వ ఆదేశాలను జీవీఎంసీ పట్టణ ప్రణాళికాధికారులు కొందరు పట్టించుకోకపోగా, అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

■ పాతనగరంలో నిర్మిస్తున్న నాలుగు భారీ భవనాల్లో ఒక్కదానికీ అనుమతులు లేవు.

■ డాబాగార్డెన్స్ ప్రాంతంలో ప్లాన్ తీసుకోకుండానే ఓ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇదే విధంగా నగరంలో, శివారు ప్రాంతాల్లో అనేక భవనాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయి.

**ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి:** బీపీఎస్ దరఖాస్తులకు సంబంధించిన అపరాధ రుసుములు అన్నీ ఆన్‌లైన్‌లోనే చెల్లించాలని, మాయ మాటలకు మోసపోవద్దని జీవీఎంసీ ఉన్నతాధికారులు సూచిస్తున్నారు.

## దాకమర్రి వైకాపా ఎంపీటీసీ సభ్యుడి అరెస్టు

★ గంజాయి సరఫరా కేసులో కీలక పరిణామం
★ రాజస్థాన్‌కు చెందిన నిందితులతో సంబంధాలు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రాజస్థాన్‌కు చెందిన ముఠాకు గంజాయి సరఫరా చేసిన కేసులో విశాఖ జిల్లాకు చెందిన వైకాపా ఎంపీటీసీ సభ్యుడిని కాకినాడ జిల్లా జగ్గంపేట సర్కిల్ పోలీసులు అరెస్టు చేశారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు శుక్రవారం తెలిపిన వివరాలివి. గతయేడాది సెప్టెంబరు 29న కారులో ఓ ముఠా గంజాయి తరలిస్తుందన్న సమాచారం మేరకు భీమిలి సమీప జొన్నాడ టోల్‌ప్లాజా వద్ద పోలీసులు కాపు కాశారు. ఆ కారు పోలీసులను ఢీకొట్టి దూసుకుపోయింది. కిర్లంపూడి మండలం ముక్కొల్లు వద్ద పోలీసులు పట్టుకొని 355.570 కిలోల గంజాయితో పాటు ముగ్గురు నిందితులను పట్టుకున్నారు. ఎ1 నిందితుడు రాజస్థాన్‌కు చెందిన లాల్‌సింగ్ అలియాస్ సువ్వన్ లాక్ సింగ్‌ను గతయేడాది నవంబర్ 29న తెలంగాణలో టేకపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఎనిమిదో నిందితుడైన విశాఖ జిల్లా భీమిలి మండలం దాకమర్రికి చెందిన గంజాయి సరఫరాదారు, వైకాపా ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి నగేశ్ బాబును శుక్రవారం కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో అరెస్టుచేశారు. ఇతను రాజస్థాన్‌కే చెందిన ఎ2 శ్రావణ్ లాల్ యాదవ్‌కు గంజాయి సరఫరా చేసేవాడు. రూ.55వేల మొత్తాన్ని ఫోన్‌పే ద్వారా నగేశ్‌బాబు ఖాతాకు శ్రావణ్‌లాల్ బదిలీ చేసినట్లు ఆధారాలు బయటపడ్డాయి. అంతకుముందు సైతం గంజాయి సరఫరా సొమ్ము జి.మాడుగుల వద్ద నగేశ్‌కు పలుమార్లు ఈ ముఠా అందించింది. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. విలేకర్ల సమావేశంలో సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. నగేశ్‌బాబు విజయనగరం జిల్లాకు చెందిన వైకాపా కీలక నేతకు ప్రధాన అనుచరుడిగా తెలుస్తోంది.

(c) eenadu

**నేడు జడ్పీ స్థాయీ కమిటీ సమావేశాలు**

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ స్థాయీ కమిటీ సమావేశాలు శనివారం ఉదయం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈఓ నారాయణమూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సమావేశాలు ప్రారంభమవుతాయని, సభ్యులు, అధికారులు నిర్ణీత సమయానికి హాజరుకావాలన్నారు.

**ANDHRA PRADESH MEDICAL SERVICES & INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION**

Tender Notice No.28/APMSIDC/2025-26, Dt.20.02.2026

Tenders are invited for 9 Nos works (ECV 221.19 Lakhs), of submission Close date:02.03.2026 @3.00PM for further details please Contact Ph.No. 8978680793 & 9652770880

Executive Engineer, APMSIDC Division, Visakhapatnam

**APSRTC**

**TENDER NOTICE**

పల్లె వెలుగు

Tenders are invited from eligible contractors for 1) Maintenance to DM Office by providing compound wall and Gate at IN & OUT of DM Office at Bus Depot Waltair, Visakhapatnam Dist. Last date of receipt of applications for issue of tender schedules 04.03.2026 up to 17.00 hrs. Tender Documents will be issued in EE-VZM Office on 07.03.2026 during working hours 10.30 AM to 5.00 PM and on 09.03.2026 up to 12.00 hrs. Tenders will be received on 09.03.2026 up to 14.00 hrs, Box Tenders will be opened on 09.03.2026 at 15.00 Hrs. Further full Tender Notice details can be had from the Office of Executive Engineer ©/APSRTC/ ZWS/ Vizianagaram. APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage. Contact No.9959002702.

NIT No.24/2025-26/EE-VZM, Dt.18-02-2026 Chief Civil Engineer, APSRTC, Vijayawada

**WALK-IN-INTERVIEW**

**MARGADARSI CHIT FUND PRIVATE LIMITED**

REQUIRES DEVELOPMENT OFFICERS FOR OUR KURUMANNAPALEM BRANCH

Male Candidates Intermediate/ Graduation passed with pleasing Personality below 30 Years with 2/3 Years of experience. Candidates having valid two (2) wheeler driving licence are preferred. The above posts are mainly field oriented. Experience in chit fund/ financial Institutions will be given preference.

Freshers also can attend for Trainee position.

Interested candidates may please attend WALK-IN-INTERVIEW ON 22nd FEBRUARY, 2026 (SUNDAY) AT OUR KURUMANNAPALEM BRANCH from 10.30 A.M. to 3.00 P.M. alongwith latest Resume, xerox copies of certificates/ testimonials, Pan Card, Aadhar card, Bank Passbook First page recent colour Passport size photograph at the following address:

The Senior Branch Manager,
MARGADARSI CHIT FUND PVT LTD.,
D.No. 31-12-1/3, 1st Floor,
Duvvada Railway Station Road,
Kurumannapalem, Visakhapatnam-46.
☎ Ph.No. 0891-2518873/ 2704493

## 'సింహాచలం'లో పొరపాట్లు పునరావృతం కాకూడదు

గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుకు ప్రసాదం, చిత్రపటం అందిస్తున్న ఈవో వెంకటరావు, ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానంలో గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అనువంశిక ధర్మకర్త, గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతి రాజు ఆలయ అధికారులను ఆదేశించారు. సింహాచలం ఈవో జె.వెంకటరావు శుక్రవారం అశోక్ గజపతిరాజును విజయనగరంలోని ఆయన బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఈవోకు పలు సూచనలు చేశారు. ఆలయ పరిధిలో జరిగే నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలన్నారు. ప్రసాద్ పథకంలో భాగంగా ప్రతిపాదించిన సౌర విద్యుత్తు ప్లాంటు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయడంతో పాటు పాలన పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. తొలుత ఈవో వెంకటరావు, ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు అశోక్ గజపతిరాజుకు స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఏఈవో తిరుమలేశ్వరరావు, డీఈఈ రామరాజు పాల్గొన్నారు.

## చర్లపల్లి-బ్రహ్మపుర ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు.

★ చర్లపల్లి-బ్రహ్మపుర(07027/07028) : మార్చి 6 నుంచి 27 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు చర్లపల్లిలో బయలుదేరే రైలు, మర్నాడు తెల్లవారుజాము 3.43 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 3.45 గంటలకు బయలుదేరి ఉదయం 9.30 గంటలకు బ్రహ్మపురకు చేరుతుంది. ★ తిరుగు ప్రయాణంలో మార్చి 7 నుంచి 28 వరకు ప్రతి శనివారం ఉదయం 11.30 గంటలకు బ్రహ్మపురలో బయలుదేరే రైలు, సాయంత్రం 4.45 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 4.47 గంటలకు బయలుదేరి మర్నాడు ఉదయం 7.30 గంటలకు చర్లపల్లికి చేరుతుంది.

**చికెన్ ధరలు** (కిలోకి - రూ.లలో)

| | వెన్‌కాబ్ | బ్యాగ్ |
|---|---|---|
| ఫారం గేటు | 115 | 110 |
| లైవ్ | 142 | 130 |
| డ్రెస్డ్ | 206 | 230 |
| స్కిన్‌లెస్ | 234 | 240 |

**SHRIRAM Finance** — **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction

కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం-530002 మరియు బ్రాంచ్ ద్వారకానగర్.

### మోపాడ స్వర్ణ లత & ఎస్. అమిత్ రావు గార్లకు చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, దిగువ పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారు(ల)కు SARFAESI చట్టం యొక్క U/s 13(2) తేది.30.07.2022 న జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి తేది.30.07.2022 నాటికి రూ.88,67,514/- మరియు తేది.31.07.2022 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర చార్జీలు మరియు ఖర్చులుతో కలిపి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను తేది. 26.03.2026న ఉ॥ 11.00 గం. నుండి మ॥ 1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ముఖ్యంగా ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

అగ్రిమెంట్ నెం.VIZA2TF1812280001. ఋణగ్రహీత/హామీదారు(లు) పేరు మరియు చిరునామా : 1. మోపాడ స్వర్ణ లత, భర్త : ఎస్. అమిత్ రావు, ఫ్లాట్ నెం.722, లాన్సమ్ అపార్ట్‌మెంట్, మాధవధార శివాలయం దగ్గర, మాధవధార, విశాఖపట్నం (ఋణగ్రహీత). 2. ఎస్. అమిత్ రావు, తండ్రి: బాబు రావు, ప్లాట్ నెం.722, లాన్సమ్ అపార్ట్‌మెంట్, మాధవధార శివాలయం దగ్గర, మాధవధార, విశాఖపట్నం (హామీదారు). 3. పగడాల రమేష్ నాయుడు, తండ్రి: వెంకటేశ్వర్లు, డి నెం.25-1-20/2, విష్ణవి ఎన్‌క్లేవ్, వుడా కాలనీ, వినాయక్ నగర్, గాజువాక, విశాఖపట్నం (హామీదారు).

| స్థిరాస్తి వివరములు | ఇ-వేలం తేది & సమయం | సంప్రదించాల్సిన వ్యక్తి మరియు ఆస్తి తనిఖీ తేది. |
|---|---|---|
| విజయనగరం (వెస్ట్) సబ్-రిజిస్ట్రార్, డాక్యుమెంట్ నెం. 20/2019 ప్రకారం మోపాడ స్వర్ణ లత & ఎస్. అమిత్ రావు పేరున గల స్థిరాస్తి వివరములు: విజయనగరం జిల్లా, విజయనగరం వెస్ట్ సబ్-జిల్లా, విజయనగరం మున్సిపాలిటీ ఏరియా, కనపాక మధుర అయ్యన్నపేట గ్రామం, సర్వే నెం. 132/4 లోని 1355.2 చ॥గ॥ లేదా 1133.11 చ॥మీ॥ ఖాళీ స్థలానికి హద్దులు: తూర్పు వైపు: కొర్రోతు నారాయణప్పడు యొక్క ఆస్తి, పడమర వైపు: ఒబ్బ సన్నమ్మ యొక్క ఆస్తి, ఉత్తరం వైపు: రోడ్డు, దక్షిణం వైపు: సుంకరి చిన్నయ్య యొక్క ఆస్తి. తెలిసిన ఎన్‌కంబ్రెన్సెలు: లేవు. | తేది.26.03.2026 సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 01.00 గం.ల వరకు | Md. పరవరిష్, మొబైల్ నెం: 9000404168<br>వై. తాతాజీ, మొబైల్ నెం: 77806 27930<br>కస్టమర్ కేర్ నెం: 022-40081572<br>ఆస్తి తనిఖీ తేది: 24.03.2026, సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం. ల వరకు. |

**రిజర్వు ధర : రూ.98,56,000/- (అక్షరాల తొంభై ఎనిమిది లక్షల యాభై ఆరు వేల రూపాయలు మాత్రమే)**

**ధరావత్తు (EMD): రూ.9,85,600/- (అక్షరాల తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)**

ధరావత్తు (EMD) జమచేయు వివరాలు : ధరావత్తు (EMD) సొమ్మును D.D ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట జమ చేయవలెను.

**బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)**

**ధరావత్తు (EMD) సమర్పించుటకు ఆఖరు తేది: 25.03.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల లోపు**

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: శ్రీ గౌరవ్ నంబూదిరి, ఫోన్ నెం. 9833922941 ఇ-మెయిల్ : gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి ఎమ్‌డి. పరవరీష్, ఫోన్: 9000404168, వై. తాతాజీ, ఫోన్: 7780627930 నందు ఆఫీసు పనివేళల నందు సంప్రదించవచ్చును.

ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడగలరు.

గమనిక: "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" NCLT చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. తదనాంతరం 30-11-2022 తేదీనాటి పేరు మార్పునుసరించి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

తేది: 19.02.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**SHRIRAM Finance** — **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction

అధీకృత అధికారి & కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం-530002.

### M/s. బెంజీ టైర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ నార్ల సుధాకర్ గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, దిగువ పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారు(ల)కు SARFAESI చట్టం యొక్క U/s 13(2) తేది.26.11.2022 న జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి తేది.26.11.2022 నాటికి రూ.1,87,79,649/- మరియు తేది.27.11.2022 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర చార్జీలు మరియు ఖర్చులుతో కలిపి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను తేది. 26.03.2026న ఉ॥ 11.00 గం. నుండి మ॥ 1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ముఖ్యంగా ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

అగ్రిమెంట్ నెం.VZGCTTF02250001. ఋణగ్రహీత/హామీదారు(లు) పేరు మరియు చిరునామా : 1. M/s బెంజీ టైర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ నార్ల సుధాకర్, తండ్రి: సీత రాంబాబు, డోర్ నెం. 50-121-57, వేణు రాయల్, ఫ్లాట్ నెం.203, నార్త్ ఎక్స్‌టెన్షన్, బాలయ్య శాస్త్రి లేఅవుటు, విశాఖపట్నం (ఋణగ్రహీత). 2. ఎన్. శ్రీధర్, తండ్రి : సత్య హరిచంద్ర ప్రసాద్, డి నెం.7-17-16/18, MVP కాలనీ, విశాఖపట్నం-530001 (హామీదారు).

| స్థిరాస్తి వివరములు | ఇ-వేలం తేది & సమయం | సంప్రదించాల్సిన వ్యక్తి మరియు ఆస్తి తనిఖీ తేది. |
|---|---|---|
| లంకెలపాలెం సబ్-రిజిస్ట్రార్, డాక్యుమెంట్ నెం. 3056/2011 ప్రకారం మెస్సర్స్. బెంజీ టైర్స్‌కి చెందిన స్థిరాస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా, లంకెలపాలెం సబ్-రిజిస్ట్రార్, పరవాడ మండలం, పాయకరావుపేటసంగి గ్రామం పంచాయితీ పరిధిలో, పాయకరావుపేటసంగి గ్రామం, పట్టా నెం.447, సర్వే నెం. 515/3 నందు మొత్తం ఎ. 1.66 సెంట్లు మెట్ట భూమిలో ఎ. 1.36 సెంట్లు / 0.549 హెక్టార్లు ఖాళీ భూమికి హద్దులు: స్థలానికి హద్దులు: తూర్పు: జాజులవానిపాలెం నుండి కలపాక పోవు రోడ్డు, దక్షిణం: సర్వే నెం.515/1 లోని తూర్పు ప్రకాశ రావు యొక్క భూమి, పడమర: సర్వే నెం.516/3, సర్వే నెం.516/2 లోని చల్లా కనకరావు & బి కన్నం నాయుడు యొక్క భూమి మరియు కొంతమేర సర్వే నెం.517 లోని ప్రభుత్వ భూమి, ఉత్తరం: సర్వే నెం. 515/3 లోని బందారు సూకరాజు కన్నం నాయుడు, దేముడు & తాతాలు యొక్క భూమి. | తేది.26.03.2026 సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 01.00 గం.ల వరకు | Md. పరవరిష్, మొబైల్ నెం: 9000404168<br>వై. తాతాజీ, మొబైల్ నెం: 77806 27930<br>కస్టమర్ కేర్ నెం: 022-40081572<br>ఆస్తి తనిఖీ తేది: 24.03.2026, సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం. ల వరకు. |

**రిజర్వు ధర : రూ.76,16,000/- (అక్షరాల డెబ్బై ఆరు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే)**

**ధరావత్తు (EMD): రూ.7,61,600/- (అక్షరాల ఏడు లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)**

ధరావత్తు (EMD) జమచేయు వివరాలు : ధరావత్తు (EMD) సొమ్మును D.D ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట జమ చేయవలెను.

**బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)**

**ధరావత్తు (EMD) సమర్పించుటకు ఆఖరు తేది: 25.03.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల లోపు**

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: శ్రీ గౌరవ్ నంబూదిరి, ఫోన్ నెం. 9833922941 ఇ-మెయిల్ : gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి ఎమ్‌డి. పరవరీష్, ఫోన్: 9000404168, వై. తాతాజీ, ఫోన్: 7780627930 నందు ఆఫీసు పనివేళల నందు సంప్రదించవచ్చును.

ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడగలరు.

గమనిక: "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" NCLT చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. తదనాంతరం 30-11-2022 తేదీనాటి పేరు మార్పునుసరించి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

తేది: 19.02.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**SHRIRAM Finance** — **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction

అధీకృత అధికారి & కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం-530002.

### శ్రీ. కొండవీటి శ్రీ కృష్ణ గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, దిగువ పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారు(ల)కు SARFAESI చట్టం యొక్క U/s 13(2) తేది.15.04.2024 న జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి తేది.15.04.2024 నాటికి రూ.5,93,09,712/- మరియు తేది.16.04.2024 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర చార్జీలు మరియు ఖర్చులుతో కలిపి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను తేది. 31.03.2026న ఉ॥ 11.00 గం. నుండి మ॥ 1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ముఖ్యంగా ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

అగ్రిమెంట్ నెం.NRTFEFA07E01653. ఋణగ్రహీత/హామీదారు(లు) పేరు మరియు చిరునామా : 1. కొండవీటి శ్రీ కృష్ణ, తండ్రి: కె రామారావు, ఫ్లాట్ నెం. పి-1, కల్పతరు అపార్ట్‌మెంట్స్, డాక్టర్స్ కాలనీ, విశాఖపట్నం-530017 (ఋణగ్రహీత) (ఋణగ్రహీత). 2. ఆళ్ల వీర వెంకట సత్య సూర్య చంద్ర భీమ శేఖర్ బాబు, తండ్రి: ఆళ్ల పట్టాభి రామారావు, డోర్ నెం. 49-54-8/5, సీతమ్మధార, బాలయ్య శాస్త్రి లేఅవుట్, విశాఖపట్నం-530013 (హామీదారు).

| స్థిరాస్తి వివరములు | ఇ-వేలం తేది & సమయం | సంప్రదించాల్సిన వ్యక్తి మరియు ఆస్తి తనిఖీ తేది. |
|---|---|---|
| అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్, డాక్యుమెంట్ నెం. 2176/2007 ప్రకారం కొండవీటి శ్రీ కృష్ణ పేరునగల స్థిరాస్తి వివరములు: ఆస్తి వివరములు: అనకాపల్లి మండలం, అల్లికనూదుపాలెం గ్రామం, సర్వే నెం. 108, పట్టా నెం.174 గల ఎ. 10.04 సెంట్లు విస్తీర్ణం లోని ఖాళీ భూమి. హద్దులు: తూర్పు: కె ఎస్ కృష్ణ భూమి మరియు కె అబ్బాయి మరియు బి ప్రగడ వరహాలు పంతులు భూమి, దక్షిణం: కొంతమేర కె. చెల్లయ్య భూమి మరియు పూడేరు గ్రామం సరిహద్దు, పడమర: ఎన్ నాగరాజు మరియు డి అప్పారావు భూమి, ఉత్తరం: బి అన్నపూర్ణమ్మ మరియు పి. సత్యనారాయణ రాజు భూమి. | తేది.31.03.2026 సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 01.00 గం.ల వరకు | Md. పరవరిష్, మొబైల్ నెం: 9000404168<br>వై. తాతాజీ, మొబైల్ నెం: 77806 27930<br>కస్టమర్ కేర్ నెం: 022-40081572<br>ఆస్తి తనిఖీ తేది: 28.03.2026, సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం. ల వరకు. |

**రిజర్వు ధర : రూ.3,05,21,600/- (అక్షరాల మూడు కోట్ల ఐదు లక్షల ఇరవై ఒక్క వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)**

**ధరావత్తు (EMD): రూ.30,52,160/- (అక్షరాల ముప్పై లక్షల యాభై రెండు వేల నూట అరవై రూపాయలు మాత్రమే)**

ధరావత్తు (EMD) జమచేయు వివరాలు : ధరావత్తు (EMD) సొమ్మును D.D ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట జమ చేయవలెను.

**బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)**

**ధరావత్తు (EMD) సమర్పించుటకు ఆఖరు తేది: 30.03.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల లోపు**

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: శ్రీ గౌరవ్ నంబూదిరి, ఫోన్ నెం. 9833922941 ఇ-మెయిల్ : gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి ఎమ్‌డి. పరవరీష్, ఫోన్: 9000404168, వై. తాతాజీ, ఫోన్: 7780627930 నందు ఆఫీసు పనివేళల నందు సంప్రదించవచ్చును.

ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడగలరు.

గమనిక: "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" NCLT చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. తదనాంతరం 30-11-2022 తేదీనాటి పేరు మార్పునుసరించి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

తేది: 19.02.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# EENADU Classifieds

**BUSINESS SERVICES**

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

**FOR SALE**

మంచి రన్నింగ్‌లో ఉన్న బట్టలషాపు చీరలు, డ్రెస్సులు, మ్యాచింగ్స్, ఫర్నీచర్, ఐరన్‌రాక్స్ మొత్తంగా కానీ, విడిగా కానీ అమ్మబడును. సంప్ర: 7981369049.

**FINANCIAL SERVICES**

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్, అన్నితరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

**HEALTH & CARE**

**PILES**

పైల్స్, భగందరం, ఫిషర్ స్పెషలిస్ట్: Dr.Prem Kumar, Mrs.Deepti వైజాగ్: సింగ్ హోటల్ జంక్షన్, జడ్జికోర్ట్ దగ్గర & గాజువాక: శ్రీహరిపురం చర్చ్‌డౌన్. సంప్రదించండి: 8309200608, 9866070593.

**REAL ESTATE**

**FLAT FOR SALE**

**JAGADAMBA**

3BHK Flats For Sale in Dabagardens Behind Chennai Shopping Mall. Possession by May 2026. Contact: 9440190093.

**MADHURAWADA**

Madhurawada Chandrampalem E/F 1160 Sft Furnished 2 BHK Car Parking 80Sft 10yrs. Old Flat Nr. NH-5 For Sale. ✆ 8125920193

**MVP COLONY**

Pre Launch Commercial spaces and Residential Flats available for Sale at Lawsons bay Colony. Ph: 9391742173

Premium Flats available for Sale at MVP Colony and Siripuram. Contact: 8977612446.

**N A D**

2 BHK Flat For Sale near NAD double road opposite to NSTL gate, Anilaya Souparnika Elegance. ✆ 9849710717

**PENDURTHI**

పెందుర్తి, చిన్నముషిడివాడ E/F800Sft 26L, S/F930Sft 30L, E/F 1280Sft 38L 2 BHK సెకండ్ హ్యాండ్స్ ఫ్లాట్స్ అమ్మకం. 7075553377

**SIRIPURAM**

CBM Compound 700 Mts from Siripuram Circle Vizag. 1225 Sft., 60 Sq.Yds. S/F 22 Yrs. Old G/F. 9505383366, 8919385856.

**SUJATHANAGAR**

3BHK wood work E/F 1350 sft, 6Yrs. old 100sft Road, 50L & 2 BHK1060sft. W/F, 2yrs old, 38L. Sujatanagar ✆7997274447, 8639168165.

Sale Sale New 3BHK each Flr. (Total 515) 1990 Sft. Behind RK Function Hall 5Min. Walk to Main Rd. Sujathanagar. 6281051327.

**GENERAL**

3BHK, North facing 1300 sft with car parking(USD-33.89)2nd floor, 9th sector, Opp.Samata College, MVP Colony. Cont: 9494576200.

**ఫ్లాట్ అమ్మకం**

విశాఖపట్నం, బక్కన్నపాలెం వద్ద "విరాట్ బ్లాక్" లోని "ఉత్కర్ష ఎబోడ్స్" యొక్క 4వ అంతస్తులో 1494 చ॥అ॥ల విస్తీర్ణంతో, కార్ పార్కింగ్‌తో సహా గల ఫ్లాట్ నెం.502 యొక్క కనీసపు ధర రూ.51,64,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.

99486 74546
92466 11933

**HOUSE FOR SALE**

**SEETHAMMADHARA**

**NEW BUILDING S+5 FOR SALE**

Newly Constructed Sophisticated Building Cellar +5 floors with occupancy certificate suitable for Hospital, Offices is for SALE or Lease in seethammadhaara contact: 9704646789

**VZM ROAD**

VZM JNTU Jn. towards RK township Nr. Orissa Daba, E/F, 222 Sq.Y. (33.3x60) 3B/R Individual House for sale. Full residential area & vastu ✆: 9703116256.

**LAND FOR SALE**

**ANAKAPALLI**

పెందుర్తి నుంచి ఆనందపురం వెళ్లే లైన్లో నీలకుండీలు జంక్షన్‌కు అతిచేరువలో 8 ఎకరాలు అమ్మకానికి ఉంది. గూగుల్‌డేటా సెంటర్‌కి 7KM దగ్గరలో ఉంటుంది. Cont.: 9392478947, +91 9100682263.

**VZM ROAD**

మామిడితోట మరియు జీడితోట మొత్తం ల్యాండ్ 18 ఎకరాలు దత్తివిలేజ్‌కి 1km దూరంలో ఉంది దత్తిరాజేరు మండలం, విజయనగరం జిల్లా ✆ 8877464748

**GENERAL**

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

**PLOT FOR SALE**

**ANANDAPURAM**

Tarluvada Near Google Data Center Premium Plots E/N/W Facing 193, 200, 500 Sq.Yds with Bank Loan. ✆ 8309646918.

ఆనందపురం దగ్గరలో 600 గజాలు గజం: 13,000. అయినాడ 5KM 1800 గజాలు గజం: 4500. రఘు ఇంజనీరింగ్ కాలేజి 6KM 600 గజాలు. E/F 50' రోడ్. గజం: 9500. 9912104143.

**BHOGAPURAM**

Icon Nest Prakruthi near highway/ Bhogapuram, 4 plots measuring 222 sq.yards each 2 north 2 south square bits for immediate sale contact: 9848605355

66 Cents with Duplex Farm House Compound Wall East 40' Road & West Mango & Coconut Trees @ Majjivalasa Bhimili Mandal. From NH 2KMs towards Padmanabham Rd. around 10KM to Bhogapuram Airport. 9492826673.

భోగాపురం హైవే ఆనుకొని అప్రూవల్ లేఔట్‌లో కమర్షియల్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. గజం ధర రూ.14999/- మాత్రమే ✆ 8019863939, 8125091429.

**KOTHAVALASA**

కొత్తవలసలో రాయ్‌పూర్ హైవేను ఆనుకొని ల్యాండ్ కన్వర్షన్‌తో రెడీగా ఇళ్లు కట్టుకునేందుకు వీలుగా ఇండ్ల స్థలాలు అమ్మకంనకు కలవు. ✆ 9391996295.

**PENDURTHI**

పెందుర్తి BRTS దగ్గరలో ద్వారకా ఆఫీస్ దరి N/F 117, 127, 140 చ॥గ॥ 3 బిట్లు లేదా మొత్తంగా అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 9985344833.

**TAGARAPUVALASA**

192.66 Sq.Yd. VUDA aprd. Plot E/S Corner V.V. Infra Beside Peram Group, Tatituru(V), Tagarapuvalasa. ✆ 8341644611/ 9392320109.

**GENERAL**

VMRDA New లేఅవుట్ తర్లువాడ, ఆనందపురం, భోగాపురం మార్కెట్ చేయుటకు ఆసక్తిగలవారు సంప్ర॥ బ్యాంకులోను కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. 9440123604.

**LEASE**

**GENERAL**

**SHED FOR LONG LEASE**

10000 Sft SHED, with 40HP Power Available for Long Lease Main Road Facing Autonager Gajuwaka Suitable for Automobiles and any other Show Rooms.

Cont :9848190265

**WANTED**

**GENERAL**

**WANTED**

One Independent Building for School purpose or old School setup for Long Lease in front of big road within main city of Vizag or 800 to 1500 Sq.yds. Land for Purchase in Yendada or Rushikonda.

Contact Ph: 94408 78272

**LEASE/ RENT**

**GENERAL**

LONG Lease/Rent (under Construction) 6000 sft, 4 Floors, New Building at PM Palem, 2nd Bus Stop. ✆ 99593 90009, 98481 44028.

**TO LET**

**MADHURAWADA**

3BHK Brand New Flat 1660 Sft. Unfurnished 14th Floor Panoroma Hills, Madhurawada, VSP. ✆ 6281051327.

**GENERAL**

4BHK 2700 Sft. G/F 2 Car Parking. Suitable Office cum Res. LB Colony, Close to Beach Road. Contact: 9492826673.

**COMMERCIAL**

**N A D**

2000 Sft. First Floor Santhinagar, NAD Jn., Behind Old Spencers for Offices / Schools / Coaching Centers Lease / Rent. Rs: 25,000/- M. ✆ 8522936667.

**JOBS**

Wanted A/C Tech Supervisor / Helpers Project Engineer Diploma Holders for VRV ✆ 9912796400, 9848196400.

Computer Hardware, Networking CCTV Technicians Freshers and Experienced Can Apply ITI, Diploma or and Degree Location Visakhapatnam. Contact Whatsapp 8333868686 email: info@serviceat365.com Date 21-02-2026 10:00 Am to 5:00 Pm.

Wanted Exp. Marketing Field Staff to Promote SS Kitchenware items. Two Wheeler is must. ✆ 9346519358, 7993640075.

**WANTED**

BTAH, Gajuwaka, Vizag.

1. OPERATORS for Loaders
2. OPERATORS for Excavators
3. SUPERVISORS Mechanical for dumpers
4. WELDERS
5. ELECTRICIAN For Dumpers
6. MECHANICS for Loaders & Excavators
7. SUPERVISORS (STORE) for Dupers Spares

7799506762

**WANTED**

For Office at Seethammadhara, VSP

- ADMIN MANAGERS'S
- SALES COORDINATOR'S

Age: 30Yrs & above

Saturday to Monday 9 AM to 6:30 PM

Whatsapp your Resume to 9553529529, 9133366051 GORLE RAMARAO-GM for Interview call

3SBIS looking for a Network & System Engineer. Shift Monday to Friday 7PM-4AM (Night Shift) @ Madhavadhara, Near RTO Office, Vizag. 9989366224.

Required Sr. Accountant (F) Experience in GST Filing and Tally & MS Office for our Granite Export Comp., VSP. 9908664521.

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్. Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9704480659.

కపిల్ చిట్స్ (కోస్తా) ప్రై లిమిటెడ్ వైజాగ్ లీగల్‌సెల్‌లో పనిచేయుటకు కలెక్షన్ అసిస్టెంట్స్ రాజమండ్రి ప్రాంతం అభ్యర్థులు కావలెను. 30 సం॥లో వారు. ✆ 9912347892/ 9705909595.

వైజాగ్‌లో ప్రముఖసంస్థకు కొత్తగాబ్రాంచిలు ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥లు పైబడిన M/F హౌస్‌వైఫ్స్/ రిటైర్డ్‌పర్సన్స్ మేనేజర్స్‌గా కావలెను. మంచిజీతం +Incen కలదు. 9550097707

**ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ**
**SUBHAGRUHA**
**ఉద్యోగావకాశాలు**
**SALARY + INCENTIVES**
**8106863499**
**9010988707**

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ:18-20K ✆ 96404 68899, 96402 58899

హౌస్‌కీపింగ్స్ కావలెను. జీతం: 10,000/--4 రోజులు = 11,300/- ASN PVR Inox చిత్రాలయ మాల్, సూర్యాబాగ్, వైజాగ్. ✆ 8978281938, 9440802456

వాచ్‌మెన్ ఫ్యామిలీతో సహా కావలెను. జీతం 23,000/- + ఉచిత వసతి, ఆశానివాస్ 5వ లైన్, ద్వారకానగర్, విశాఖపట్నం. ✆ 9440802452, 9348802456.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలీకాలర్స్ M/F కావలెను. భోగాపురంలో ప్లాట్స్ అందుబాటులో కలవు. సంప్రదించండి: ✆ 9014367399.

టి.వి.యస్. షోరూమ్ మల్కాపురం నందు పనిచేయుటకు సేల్స్, డెమో ఎగ్జిక్యూటివ్‌లు, మెకానిక్‌లు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్ ఇవ్వబడును అనుభవంగలవారికి ప్రాధాన్యత ✆ 9951312909.

ప్రముఖ FMCG సంస్థలో పనిచేయుటకు ఫ్రెషర్స్ (M) సేల్స్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం, పెట్రోల్+ Inc. ✆ 9390918114, 8367797975.

**SECURITY GUARDS**

వైజాగ్ సిటీలో అన్ని ఏరియాల్లో పనికి సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, గార్డ్స్, హౌస్‌కీపింగ్ స్టాఫ్, ఆఫీస్ బాయ్స్, లేడీస్ & జెంట్స్, రూమ్, భోజనం కలదు. జీతం: 18 వేలు, 36 వేలు. ✆ 6300071128.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

# పెందుర్తి

తెరపై ఈనాడు
ఆర్కేకాంత్
స్క్రీన్-1: హే బలవంత్
స్క్రీన్-2: ఆల్ఫా

## నేడు ఎమ్మెల్యే పర్యటన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలోని పలుగ్రామాల్లో శనివారం ఉదయం 9గంటల నుంచి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు పర్యటిస్తారని కూటమి నాయకులు బొద్దపు శ్రీనివాసరావు, నగిరెడ్డి చిన్నారావు తెలిపారు. రూ.4.40 కోట్లతో చేపడుతున్న జాజులవానిపాలెం-దేశాయిపాలెం రహదారి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం లంకెలపాలెం పైవంతెన, లంకెలపాలెం-పెదముషిడివాడ రహదారి పరిశీలిస్తారన్నారు.

## ఏయూ ప్రతిష్ఠ.. అందరి బాధ్యత

అల్లిపురం, న్యూస్‌టుడే: ఏయూలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను శాంతింపజేసి, వర్సిటీలో ప్రశాంత వాతావరణం తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందని పలువురు వక్తలు సూచించారు. డాబాగార్డెన్స్ దరి అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం విద్యార్థి, యువజన, దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడారు. వర్సిటీలో జరిగిన గొడవలపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించాలని కోరారు. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ-వరకలం మార్గంలో వీధిదీపాలు లేక రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. -నాయుడు, పరవాడ ✓: ఆ ప్రాంతంలో త్వరలో వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు చేపడతాం. - మల్లికార్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో, పరవాడ

వేపగుంట, న్యూస్‌టుడే: ?: కృష్ణానగర్ ఎస్సీఎస్ కాలనీలోని కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. -శ్రీనివాసరావు. ✓: వెంటనే పరిశీలించి కాలువలు శుభ్రం చేయిస్తాం. - ప్రసాదరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

## మాతృ భాషను కాపాడుకుందాం..

పరవాడ, న్యూస్‌టుడే

అమ్మ భాషను కాపాడుకోవడానికి అందరూ ముందుకు రావాలని పలువురు రచయితలు అంటున్నారు. అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా పలువురి మనోగతం వారి మాటల్లోనే..

■ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నతస్థాయిలో చూడాలనుకుంటారు. ఆ కల నిజం కావాలంటే ప్రాథమిక స్థాయిలోనే మాతృ భాష పట్ల గట్టి పునాదులు వేసుకోవాలి. అందుకే విద్యార్థులు సులువుగా నేర్చుకునేందుకు గేయాలు తెలుగు పదాలతో పేరట పుస్తకం రాశా. వెయ్యి పుస్తకాలు అచ్చు వేయించి సహచర ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉచితంగా అందించా. నేను పనిచేసిన పాఠశాలల్లో విద్యార్థులకు శతక నీతి పద్యాలు నేర్పించడమేకాక బాలసాహిత్యం వంటి ఏకపాత్రాభినయం వారితో చేయించా. మన పూర్వీకులు తెలుగుభాషకు ఎంతో ప్రాధాన్యమిచ్చారు. దాన్ని మనమూ కొనసాగించాలి. - కొండేటి గంగాధరరావు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, బావమపాలెం

■ అన్యభాషా వ్యామోహంతో తెలుగు భాషకు ప్రాముఖ్యత తగ్గుతోంది. నేను సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయినిగా పని చేస్తున్నా. అచ్యుతాపురం మండల కోఆర్డినేటర్‌గా విధులు నిర్వర్తించా. ఆ సమయంలో ఎన్నో స్వీయ రచనలతో పాటు విద్యార్థులతో బాల సాహిత్యాన్ని ప్రోత్సహించా. వారి రచనలు సర్వశిక్షా అభియాన్ బాలల కథల పుస్తకంలో ప్రచురితమయ్యాయి. ప్రస్తుతం రాంబిల్లి మండలం పంచదార్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నా. విద్యార్థులు మాతృ భాషపై పట్టు సాధించాలని తెలుగు రచనా ప్రవృత్తితో పద్య పఠనం, పాటలు, వ్యాకరణం, వక్తృత్వం, ఏక పాత్రాభినయం పోటీలు నిర్వహించా. పండుగల సాహితీ వేదికల్లో పాల్గొన్నా. నా కవితా రచనలకు పురస్కారాలతో పాటు కవితా శిరోమణి తదితర బిరుదులు అందుకున్నా. తెలుగు వెలుగులు జగతిలో నింపుదాం..కాపాడుదాం. - ఎన్.ఎస్.ఎస్.వరలక్ష్మి, ఆంగ్ల ఉపాధ్యాయిని

■ పరవాడ పీహెచ్‌సీలో పనిచేస్తున్నా. తెలుగుభాష అంటే ప్రాణం. సాహితీ సంస్థ ద్వారా ఎన్నో సాహితీ కార్యక్రమాలు, మాతృ భాష పరిరక్షణ ఉద్యమాలు చేపట్టా. తెలుగు విస్మరిస్తే తల్లిని మరిచినట్లే. ప్రయివేటు పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం బోధిస్తున్నందున అక్కడి విద్యార్థులు తెలుగుకు దూరమవుతున్నారు. తెలుగును అన్ని పాఠశాలల్లో తప్పనిసరి చేయాలి. గతంలో ప్రపంచ మహాసభలను హైదరాబాద్ విశ్వవిద్యాలయం నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొన్నా. నా రచనలకు పలు సంస్థల నుంచి కవితారంగం, సాహిత్యశ్రీ, కవితశ్రీ, సాహితీ కలారత్న, తెలుగుభూషణ అవార్డులు లభించాయి. - ఎంఎస్ఎస్ సాయిరాం, సీహెచ్ఓ, పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

## అందుబాటులోకి ఉచిత అంబులెన్స్ సేవలు

వాహనాన్ని ప్రారంభిస్తున్న పీలా గోవింద సత్యనారాయణ, తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: స్థానిక సాయి హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్సు సేవలు శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. సంబంధిత వాహనాన్ని ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీయూఎఫ్ఐడీసీ) ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ట్రస్ట్ అధ్యక్షుడు దాడి శ్రీను ఆధ్వర్యంలో ట్రస్ట్ అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. డీఆర్‌సీ ట్రస్ట్ అధ్యక్షుడు దాడి రమణబాబు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.చంద్రశేఖర్, లయోలా వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు దొడ్డి ప్రకాశరావు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పైడిమాంబ ఉత్సవాలకు ఏర్పాట్లు

పరవాడ, న్యూస్‌టుడే: ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు జరగనున్న పరవాడ పైడిమాంబ అమ్మవారి వేడుకలకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. గ్రామంలో ప్రత్యేక దీపాలంకరణ చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో ఉత్సవాలకు తరలి రానుండడంతో ఆలయం వద్ద టెంట్లు, క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా పౌరాణిక నాటకాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వేడుకలను అందరూ విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులు కోరారు.

## అ వీ ఇ వీ

మాట్లాడుతున్న వైద్యాధికారిణి ఆశ

### వ్యాధులపై అవగాహన

సబ్బవరం, న్యూస్‌టుడే: బాలికల్లో వచ్చే వివిధ వ్యాధులపై సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్‌సీ వైద్య సిబ్బంది సహకారంతో ఈ సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి.శంకర్, పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ ఆశ మాట్లాడారు. విద్యార్థినులు పక్కటి జీవన శైలి పాటించాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

### డీఆర్పీ పోస్టులు అమ్మేశారా..?

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మెప్మా ఆధ్వర్యంలోని మహా విశాఖ నగర పాలక సంస్థ డీఆర్పీ (డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్) పోస్టుల నియామకం రహస్యంగా చేపట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నెలకు రూ.25 వేల వేతనం కావడంతో, ఒక్కో పోస్టును రూ.3 లక్షలకు విక్రయించినట్లు సమాచారం. జీవీఎంసీ పరిధిలో ఆర్పీలు విధులు పర్యవేక్షించడానికి నియమించిన డీఆర్పీలకు జోన్లు కూడా కేటాయించేశారు. వాస్తవంగా ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసి, అర్హులైన వారికి పరీక్ష నిర్వహించాలి. కానీ జీవీఎంసీ యూసీడీ విభాగంలో పని చేస్తున్న ఓ ఉద్యోగి మొత్తం వ్యవహారం నడిపి, డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఆయా నియామకాలపై కమిషనర్ విచారణ చేయించి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### ఏయూలో ఆగని నిరసనలు

ఏయూప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థుల మధ్య నెలకొన్న వివాదాలకు సంబంధించి నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. శుక్రవారం అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో ఏయూ పరిపాలన భవనం వద్ద, ప్రధాన గేటు వద్ద ఆందోళనలు నిర్వహించారు. ఈనెల 17న జరిగిన ఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్సిటీ వీసీతో పాటు, పలువురి ఆచార్యులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఏబీవీపీ ప్రతినిధులు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబును కలిసి వివిధ అంశాలపై ఫిర్యాదు చేసి, కొన్ని ఆధారాలు అందించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ... అన్ని అంశాలను డిసిప్లినరీ కమిటీతో చర్చించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకట గోపి మాట్లాడుతూ... ఏయూ ఆర్ట్స్ కళాశాలలో కరపత్రాలు పంపిణీ చేసిన 8 మంది విద్యార్థులను ఏయూ సెక్యూరిటీ డీన్ ఆశ ఇమ్మాన్యుయేల్ రాజు గుర్తించారని, వారిపైనా తగిన చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్‌ను కోరారు.

### చేపల వేటకు పాస్‌ల జారీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : సముద్ర జలాల్లోని ప్రత్యేక ఆర్థిక మండలి పరిధిలో చేపలవేట చేయడానికి వీలుగా కేంద్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో బోటు యజమానులకు యాక్సెస్ పాస్‌లు జారీ చేస్తున్నారు. గుజరాత్ రాష్ట్రంలోని వీరావల్ హార్బర్ ఏరియాలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాస్‌లు విడుదల చేశారు. కార్యక్రమానికి ఏపీ మరపడవల ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు హాజరై యాక్సెస్ పాస్ తీసుకున్నారు. సముద్ర జలాల్లో మత్స్యవేటకు సంబంధించి ఇటీవల కేంద్ర మత్స్యశాఖ కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టింది. ఆ మేరకు పాస్ ఉంటేనే వేటకు అనుమతి ఉంటుందని మత్స్యశాఖ విశాఖ జిల్లా జేడీ పి.లక్ష్మణరావు తెలిపారు.

## శిథిల ట్యాంకుతో భయం..భయం

పరవాడ, న్యూస్‌టుడే

పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ జాలరిపేటలో శిథిలావస్థలో ఉన్న మంచినీటి ట్యాంకు స్థానికులను భయపెడుతోంది. ఇక్కడి ప్రజలకు తాగునీరు సరఫరా చేసేందుకు రెండు దశాబ్దాల క్రితం దీన్ని నిర్మించారు. ఇది శిథిలావస్థకు చేరుకోవడంతో కొన్నాళ్లుగా నిరుపయోగంగా ఉంది. ట్యాంకు, మెట్ల మార్గం నుంచి పెద్ద ఎత్తున పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటకు దర్శనమిస్తున్నాయి. దీన్ని ఆనుకుని ఉన్న సామాజిక భవనం వద్ద పిల్లలు నిత్యం ఆడుతున్నందున స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీనికితోడు నివాసాల సమీపంలో ఇది ఉండడంతో భయాందోళన తప్పడం లేదని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## సీఎస్ఆర్ నిధులతో చేపల మార్కెట్ షెడ్డు

పరవాడ, న్యూస్‌టుడే

మండల కేంద్రం పరవాడ సంతబయలు సులభ్ కాంప్లెక్స్ సమీపంలో చేపలమార్కెట్ కోసం చేపడుతున్న షెడ్డ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటివరకు ఇక్కడ నీడనిచ్చే దుకాణ సముదాయం లేకపోవడంతో కొన్నేళ్లుగా వ్యాపారులు ఎండకు, వానకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటిని దృష్టిలో పెట్టుకుని షెడ్డ నిర్మాణానికి రాంకీ ఫౌండేషన్ యాజమాన్యం ముందుకొచ్చి సీఎస్ఆర్ నిధులు రూ.10లక్షలు వెచ్చించింది. ప్రస్తుతం ఆ పనులు చివరి దశకు చేరుకున్నాయి. కొద్దిరోజుల్లో వీటిని పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ శ్రీకాంత్, సర్పంచి సిరిపురపు అప్పలనాయుడు పేర్కొన్నారు.

## విద్యుత్ స్తంభం తొలగించకుండా నిర్మాణమా..

వేపగుంట, న్యూస్‌టుడే

జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగం ప్రణాళిక లేకుండా పనులు చేపడుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. పురుషోత్తపురం జీవీఎంసీ లేఅవుట్‌లో విద్యుత్ స్తంభాన్ని తొలగించకుండా రోడ్డు పనులు చేపడుతున్నారని కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి అసలు పర్యవేక్షణ ఉంటుందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ఈ రహదారికి మోక్షమెప్పుడో?

సబ్బవరం, న్యూస్‌టుడే

సబ్బవరం మండలం వెల్లిపాలెం-నాయునమ్మపాలెం గ్రామాల మధ్య నిర్మించిన రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరింది. సుమారు పదేళ్ల క్రితం ఈ రహదారి నిర్మించారు. ఒక్కసారి కూడా మరమ్మతులు చేపట్టకపోవడంతో పూర్తిగా దెబ్బతింది. పాదచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి వేళ ఈ మార్గంలో రాకపోకలు చేపట్టేందుకు స్థానికులు భయపడుతున్నారు. అధికారులు స్పందించి తగిన మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



## వేంకటాద్రిపై ప్రత్యేక పూజలు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడి ఆలయంలో శుక్రవారం విశేష వైదిక కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. అర్చకులు వేకువజామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు నిర్వహించాక పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో విశేష స్నపన తిరుమంజనం చేపట్టారు. నూతన వస్త్రాలతో అలంకరించి ధూపదీప సేవలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న ఫాల్గుణ పక్షోత్సవాలను పురస్కరించుకుని మహాలక్ష్మీ అమ్మవారికి శ్రీసూక్త సహిత కుంకుమార్చన చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక అష్టలక్ష్మీ స్తోత్ర పారాయణం చేశారు. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు భక్తులను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

శ్రీనివాసుడికి తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకుడు

సామూహిక పారాయణంలో పాల్గొన్న భక్తులు

## గుడి ప్రధాన ద్వారం ప్రతిష్ఠాపన

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట-పాతగోశాల బీఆర్టీఎస్ ప్రధాన రహదారిలో కొత్తగా నిర్మించిన కనకదుర్గమ్మ ఆలయానికి ప్రధాన ద్వారం ప్రతిష్ఠాపన కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, స్థానిక పెద్దల ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆలయానికి సుమారు రూ.2లక్షలతో గ్రానైట్ ద్వారాన్ని చేయించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో బల్ల శ్రీనివాసరావు దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ★ వేపగుంట సమీప వరలక్ష్మీనగర్ కొండపై గల శిరిడి సాయి ఆలయ ప్రాంగణంలో వారాహి మాత ఆలయ శంకుస్థాపన ఈనెల 21న జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది. ఉదయం 10.29 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## కనులపండువగా ఊరేగింపు

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణం నుంచి స్వామివారి శేషవాహన ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. 21న సుదర్శన హోమం తదితర కార్యక్రమాలు జరుగుతాయని అర్చకులు తెలిపారు.

## వేడుకగా అమ్మవార్ల తిరువీధి

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం అమ్మవార్ల తిరువీధి వేడుకగా జరిపారు. చతుర్భుజ తాయార్, స్వర్ణలక్ష్మి అమ్మవార్లను అర్చకులు శోభాయమానంగా అలంకరించి చిన్న తోళక్కియాన్ పల్లకిలో కొలువుదీర్చారు. పండితుల వేద పారాయణాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ బేడా మండపంలో తిరువీధి నిర్వహించారు. అనంతరం సింహవల్లీ తాయార్ సన్నిధిలో కుంకుమార్చన చేపట్టారు.

## హెల్మెట్‌తో ప్రాణాలకు రక్షణ

పరవాడ, న్యూస్‌టుడే: ద్విచక్రవాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని తద్వారా ప్రాణాలకు రక్షణ ఉంటుందని పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ అన్నారు. పరవాడ ఫార్మాసిటీలోని రక్షిత్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీలో శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ప్రాధాన్యతపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లికార్జునరావు, రక్షిత్ ఫార్మా జీఎం దొర, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ విష్ణుస్వరూప్

## 25న ఆలయ ప్రారంభోత్సవం

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్ పురం గ్రామంలో కొత్తగా నిర్మించిన అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం ఈ నెల 25న ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు వైదిక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. 22న విగ్రహాల తిరువీధి, 23న గోపూజ, హోమం, అధివాస పూజలు, 24న ధాన్యాధివాసం తదితర పూజలు జరుగుతాయన్నారు. 25న ఉదయం 10.06 గంటలకు విగ్రహాల ప్రతిష్ఠాపన జరుగుతుందని తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్నసమారాధన, రాత్రి 7గంటలకు గిరిజా కల్యాణం జరుగుతాయని వివరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## తానాంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం తానాం గ్రామంలో పరదేశిమాంబ ఉత్సవాలను పురస్కరించుకుని ఆర్.జి.కె.యూత్, తెలుగు యువత సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మండల స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఏర్పాటు చేశారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఈ పోటీలను ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు. తొలుత సీఐ మల్లికార్జునరావు, ఎమ్మెల్యే బండారు కాసేపు ఆడి యువతలో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రొంగలి గోపాలకృష్ణ, రొంగలి సునీత, చీపురుపల్లి శ్రీను, ధనలక్ష్మి, అట్టా సన్యాసిఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రిబ్బన్ కత్తిరించి పోటీలను ప్రారంభిస్తున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు

తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో ప్రేమకుమార్

## డీఈవో జడ్పీ పాఠశాల సందర్శన

వేపగుంట, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యారా? అని డీఈవో ఎన్.ప్రేమకుమార్ విద్యార్థులను ప్రశ్నించారు. వేపగుంట జడ్పీ పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ మేరకు పదోతరగతి విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై ఆరా తీశారు. ప్రధానోపాధ్యాయిని కమలకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నగర పరిశుభ్రతకు కృషి



మాట్లాడుతున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణ

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: 'ప్రామిస్ ఫర్ క్లీన్ వైజాగ్'పై శుక్రవారం నరవ జడ్పీ పాఠశాల ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సచివాలయ కార్యదర్శులు మాట్లాడారు. నగర పరిశుభ్రతకు సంబంధించిన వివిధ అంశాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సౌత్‌జోన్ చదరంగం పోటీలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్(ఏఐయూ) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల చదరంగం పోటీలు నిర్వహించనున్నారు. గీతంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను గీతం క్యాంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్ కార్తిక్ వెల్లడించారు. దక్షిణ భారతదేశంలోని 80 యూనివర్సిటీల నుంచి 400 మంది క్రీడాకారిణులు పోటీల్లో తలపడతారన్నారు. అత్యధికంగా కర్ణాటక నుంచి 31 జట్లు, తమిళనాడు 19, ఆంధ్రప్రదేశ్ 19, తెలంగాణ 8, కేరళ 7, పుదుచ్చేరి నుంచి 2 జట్లు పాల్గొననున్నాయన్నారు. పోటీలకు చీఫ్ ఆర్బిట్రేటర్‌గా జి.వి.కుమార్ వ్యవహరిస్తారన్నారు.

### 22 నుంచి మండలస్థాయి వాలీబాల్..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పైడిమాంబ పండగ సందర్భంగా స్థానిక జడ్పీ అతిథిగృహం వద్ద ఈనెల 22వ తేదీ నుంచి మండలస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేత జట్లకు నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేస్తామన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 21వ తేదీ లోగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## 28 వరకు 'సెక్షన్-30' అమలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగరంలో ప్రముఖుల పర్యటన దృష్ట్యా ఎక్కడా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకుండా ఈనెల 28 వరకు సెక్షన్-30 (ఏపీ పోలీస్ యాక్ట్, 1861) అమల్లో ఉంటుందని ఏసీపీ కె.లక్ష్మణమూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్, జిల్లా పరిషత్, రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, ఏయూ, జగదాంబకూడలి, సిరిపురం తదితర ప్రాంతాల్లో ఎక్కడా అనుమతి లేకుండా ఊరేగింపులు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యుదాఘాతంతో లారీ డ్రైవర్ మృతి

మృతుడు పారాదీప్

రావికమతం, న్యూస్‌టుడే: సరుగుడు లోడుతో వెళ్తున్న లారీకి మండలంలోని గొంప వద్ద విద్యుత్తు తీగలు తగలడంతో షాక్ కొట్టి డ్రైవర్ మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడు నేపాల్ దేశానికి చెందిన పారాదీప్ (55)గా పోలీసులు గుర్తించారు. రావికమతం ఎస్ఐ రఘువర్మ, స్థానికుల కథనం ప్రకారం.. పారాదీప్‌కు వివాహం కాలేదు. చాన్నాళ్ల క్రితం పెందుర్తి వచ్చి లారీ యజమాని సాలాపు సముద్రం దగ్గర క్లీనర్‌గా చేరాడు. ఒంటరిగా ఉంటాడు. డ్రైవింగ్ నేర్చుకుని లారీ కూడా నడుపుతాడు. సరుగుడు కలప తీసుకెళ్లేందుకు శుక్రవారం లారీ యజమానితో కలిసి గొంప గ్రామానికి వచ్చాడు. చెట్టువాని చెరువు దగ్గర కూలీలు లారీకి సరుగుడు కలప లోడు చేశారు. లారీకి ఇరువైపులా సపోర్టుగా పెట్టిన కర్రల ఎత్తు ఎక్కువగా ఉండడంతో తట్టబందలోని తూనిక కాటా వద్ద వాటిని కోయిస్తానని చెప్పి లారీని చెరువులోంచి రోడ్డుపైకి తీసుకొస్తున్నాడు. ఆ సమయంలో అక్కడి విద్యుత్తు తీగలు తగిలాయి. వాటిని తప్పించే ప్రయత్నంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

8వ వర్ధంతి
మీరు మానుండి దూరమై నేటికి 8 సం॥లు గడిచినను మీ మధుర స్మృతులు జ్ఞాపకాలు మా మదిలో మెదులుతూనే ఉన్నాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ దాడి సత్యారావు (పెద్ద) గారు
M.E.S. ఎంప్లాయ్
భార్య: దాడి కుమారి
కుమారులు - కోడళ్ళు
దాడి బాలాజీ - సంతోషి
దాడి రఘు - సాయిప్రియ
మరియు కుటుంబ సభ్యులు
మనుమడు: మిత్రాన్స్‌శ్రీ, మనుమరాళ్ళు: గీతాన్విశ్రీ

(c) eenadu

## అజ్ఞాతంలోకి ఎమ్మెల్సీ అనంతబాబు దంపతులు

ఈనాడు, కాకినాడ: డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు మెడకు ఉచ్చు బిగుసుకుంది. ఇప్పటికే ఆయన భార్యను విచారించేందుకు సిట్ నోటీసు జారీచేసిన నేపథ్యంలో అరెస్టు చేస్తారనే భయంతో హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన ఆమె... పోలీసులకు కనిపించకుండా పరారీలో ఉన్నారు. మరోవైపు సిట్ అనుబంధ ఛార్జిషీట్ వేయడం, సుప్రీంకోర్టు వేగంగా ట్రయల్స్ చేపట్టాలని ఆదేశించడంతో ఎమ్మెల్సీ అనంతబాబు కూడా శుక్రవారం నుంచి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. గన్‌మెన్‌కు సమాచారం ఇవ్వకుండా ఎక్కడికో వెళ్లిపోయారు. దీంతో వారు ఈ విషయాన్ని అల్లూరి జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం.

## నేడు వినుకొండలో సీఎం చంద్రబాబు పర్యటన

వినుకొండ, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా వినుకొండలో సీఎం చంద్రబాబు శనివారం పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 12.40 గంటలకు వినుకొండకు చేరుకుంటారు. పట్టణంలోని ఎన్నెస్పీ మైదానంలో నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. స్వచ్ఛరథాలను ప్రారంభించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. మధ్యాహ్నం 3.05 గంటలకు తెదేపా కార్యకర్తలతో సమావేశమవుతారు. 4.35 గంటలకు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను పరిశీలిస్తారు. తిరిగి 5.15 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి ఉండవల్లిలోని నివాసానికి చేరుకుంటారు.

## పలు జిల్లాలకు వర్ష సూచన

ఈనాడు, విశాఖపట్నం: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం స్థిరంగా కొనసాగుతోంది. దీని ప్రభావంతో శనివారంలోగా అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతుందని అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. శని, ఆదివారాల్లో వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడొచ్చని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రాష్ట్రంలో ఎండ తీవ్రత పెరుగుతోంది. పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి.

## లాసెట్-26కు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీ పీజీ లా సెట్-26కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లాసెట్ కన్వీనర్, మహిళా వర్సిటీ న్యాయవిభాగం ఆచార్యులు సీతాకుమారి తెలిపారు. 3, 5 సంవత్సరాల ఎల్ఎల్‌బీ, రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు అభ్యర్థులు వచ్చేనెల 12లోపు దరఖాస్తు చేసుకోవాలని, అపరాధ రుసుముతో మార్చి 28 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మే 4న ప్రవేశ పరీక్ష ఉంటుందని, వివరాలకు https://cets.apsche.ap.gov.in/ వెబ్‌సైట్‌ను పరిశీలించాలని ఆమె సూచించారు.

# నాడు నీరుగార్చి.. నేడు నిగ్గుతేల్చి..

### • సుబ్రహ్మణ్యం హత్యకేసులో దాచేసిన 'అనంత' నిజాలు

ఈనాడు, కాకినాడ: కాకినాడకు చెందిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యాన్ని హత్యచేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన కేసు విచారణను వైకాపా హయాంలో పోలీసులు ఉద్దేశపూర్వకంగానే నీరుగార్చారు. ప్రధాన నిందితుడు, వైకాపా ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ (అనంతబాబు), ఆయన భార్య లక్ష్మీదుర్గ అలియాస్ రోజాపై ఉన్న ఆధారాలు బయటపడకుండా చేశారు. హత్యలో ఇతరుల ప్రమేయం, కేసు నిరూపణకు సాంకేతిక సాక్ష్యాలను సేకరించలేదు. తాజాగా సిట్ విచారణలో ఇవన్నీ వెలుగులోకి వచ్చాయి. అప్పటి సీసీటీవీ ఫుటేజీలను సేకరించి విశ్లేషించారు. రెండో నిందితురాలిగా అనంతబాబు భార్యను చేర్చి కేసులు నమోదు చేశారు.

అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గ అలియాస్ రోజా

#### కేసు తారుమారు చేయాలని..

2022 మే 19 రాత్రి పదిగంటల సమయంలో ఎమ్మెల్సీ అనంతబాబు తన దగ్గర డ్రైవర్‌గా పనిచేసి మానేసిన సుబ్రహ్మణ్యాన్ని కారులో తీసుకువెళ్లి తీవ్రంగా కొట్టి చంపారు. తొలుత రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని పన్నాగం పన్ని మృతుని తల్లిదండ్రులకూ అదే చెప్పారు. సుబ్రహ్మణ్యం ఒంటిపై గాయాలు చూసి ఇది హత్యేనని వారు నిలదీయడం, ఎస్సీ సంఘాల ఆందోళనలతో సర్వవరం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేశారు. సాక్షుల విచారణ, శరీరంపై 31 గాయాలు, అంతర్గతంగా మరో మూడు తీవ్ర గాయాలున్నట్లు పంచనామా నివేదిక ఉన్నా.. తానే హత్య చేశానని అనంతబాబు ఒప్పుకొంటే తప్ప కేసు నమోదు చేయలేదు. ఎమ్మెల్సీకి ఇంకొందరు సాయం చేశారని, వారినీ అరెస్టు చేయాలని సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు ఫిర్యాదుచేసినా పోలీసులు పట్టించుకోలేదు.

#### సీసీటీవీ ఫుటేజీలు మాయం

హత్య జరిగిన మూడు రోజులకు గానీ కేసు నమోదుచేయలేదు. అప్పటికే అనంతబాబు నివాసముండే శంకర్ టవర్స్ అపార్ట్‌మెంట్‌లో కొన్ని సీసీటీవీ ఫుటేజీలను మాయం చేశారు.

★ గతంలో వివిధ ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల నుంచి 60 ఫుటేజీలు సేకరించారు. 18 మాత్రమే.. అవీ విజయవాడలోని ప్రాంతీయ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. దృశ్యాలు నాణ్యంగా లేకపోవడం, చీకటిగా ఉండడంతో పూర్తిస్థాయిలో విశ్లేషించలేమని, కొంత సమాచారమే ఇవ్వగలమని వారు తెలిపారు. ఆధునిక పరికరాలున్న సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపకుండా పోలీసులు నాన్చారు.

★ కేసు విచారణ, నిరూపణకు అవసరమైన సెల్ టవర్ డంప్‌లు, సీడీఆర్‌లు తీసుకోలేదు. లోపభూయిష్టంగా ఛార్జిషీట్ వేశారు.

#### వందల గంటల వీడియోలు వడబోస్తే..

కీలకమైన సీసీటీవీ ఫుటేజీలను సిట్ సేకరించింది. హత్యకు ముందు, తర్వాతి రోజుల దృశ్యాలన్నీ వందల గంటలుండగా నిశితంగా పరిశీలించి హైదరాబాద్, చెన్నై సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అనంతబాబు, ఆయన భార్య కలిసి హత్య జరిగిన ప్రదేశం, అనంతరం అపార్ట్‌మెంట్‌లో ఉన్నట్లు శాస్త్రీయ నివేదిక ఇచ్చింది.

#### ఫోరెన్సిక్ అధికారులు ఏం చెప్పారంటే..

★ సుబ్రహ్మణ్యం శరీరంపై చీలికలు, దెబ్బలున్నాయి. రెండు మూడు బలమైన వస్తువులతో దాడి చేశారు.

★ భుజం దగ్గర చేతి గోళ్ల రక్కులున్నాయి.

★ హత్యలో ఇద్దరు ముగ్గురు పాల్గొనే అవకాశం ఉంది.

★ తీవ్రగాయాలు, షాక్, భయం, ఒత్తిడి కలిసి మరణానికి దారితీసి ఉండొచ్చు.

#### ఆది నుంచి నిర్లక్ష్యమే

సుబ్రహ్మణ్యం హత్యకేసులో అప్పటి పోలీసులు ఆది నుంచి నిర్లక్ష్యంగానే వ్యవహరించారు. సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, డీఎస్పీ భీమారావు, సీఐ మురళీకృష్ణలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనే అంశం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. అప్పటి ఎస్పీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 'ఎమ్మెల్సీ అనంతబాబు గారు క్షణికావేశంలో సుబ్రహ్మణ్యాన్ని నెట్టడం వల్ల అపార్ట్‌మెంట్ డ్రైనేజీలో పడడంతో తలకు ఇనుపగ్రిల్ తగిలి చనిపోయాడు' అని నమ్మబలికే ప్రయత్నం చేశారు. మృతుని శరీరంపై గాయాలు ఎక్కువగా ఉండడంతో కుటుంబసభ్యులు, దళిత సంఘాల ఆందోళనలతో హత్యకేసుగా మార్చారు. ఇప్పుడు వాళ్లంతా చిక్కుల్లో పడ్డారు.

ప్లకార్డులతో ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, గ్రామస్థులు

## భారతి సిమెంట్ పరిశ్రమ వద్ద కాంట్రాక్టు ఉద్యోగులు, రైతుల ధర్నా

### న్యాయం చేయకపోతే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక

కమలాపురం, న్యూస్‌టుడే: భారతి సిమెంట్ పరిశ్రమ కోసం భూములు కోల్పోయిన రైతులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం న్యాయం చేయకపోతే సహించమని.. ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని గ్రామస్థులతోపాటు కాంట్రాక్ట్ ఉద్యోగులు హెచ్చరించారు. వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం మండలం నల్లింగాయపల్లె వద్ద ఉన్న భారతి సిమెంట్ పరిశ్రమ ఎదుట శుక్రవారం వారంతా ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములు కోల్పోయిన బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన వారికి డిపాజిట్ డబ్బులు ఇవ్వాలని.. దత్తత గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని ప్లకార్డులతో నినాదాలు చేశారు. నియోజకవర్గ తెదేపా నాయకులు మద్దతు తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్మికులు, రైతుల ఆందోళన కొనసాగింది. 2016 నుంచి 2025 వరకు పలుమార్లు ధర్నా చేసి పరిశ్రమ యాజమాన్యానికి వినతిపత్రాలు ఇచ్చినా సమస్యలు పరిష్కరించలేదని వాపోయారు. కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని యాజమాన్యానికి ఇటీవల డిమాండ్ నోటీసు ఇచ్చామని పరిష్కరించకపోగా పది మంది కాంట్రాక్టు ఉద్యోగులను సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు వైకాపా నాయకులు పరిశ్రమ యాజమాన్యానికి మద్దతుగా పరిశ్రమలోనికి వెళ్లేందుకు యత్నించగా కార్మికులు, రైతులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు జోక్యం చేసుకుని వారిని బయటకు పంపడంతో వ్యవహారం సద్దుమణిగింది. సమాచారం అందుకున్న పరిశ్రమ డైరెక్టర్ జేజే రెడ్డి అక్కడికి చేరుకుని కాంట్రాక్టు కార్మికులు, రైతులతో మాట్లాడారు. వినతిపత్రం స్వీకరించారు. పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో పరిశ్రమ మేనేజర్ భార్గవరెడ్డి. మండల కన్వీనర్లు రాఘవరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, గంగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మల్లారెడ్డి, మాజీ సర్పంచి బోగాది, నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు వేదికగా అమరావతి

### • 2వ అఖిల భారత పోలీస్ సౌత్‌జోన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభంలో హోంమంత్రి అనిత

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు వేదికగా నిలుస్తుందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. రాజధానిలో నిర్మించబోయే క్రీడా నగరం (స్పోర్ట్స్ సిటీ) వీటన్నింటికీ ప్రధాన కేంద్రం కానుందని పేర్కొన్నారు. 2వ అఖిల భారత పోలీస్ సౌత్‌జోన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళగిరిలోని ఏపీఎస్పీ బెటాలియన్ మైదానంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనిత మాట్లాడుతూ.. నిత్యం శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో తలమునకలయ్యే పోలీసు, భద్రతా బలగాల సిబ్బందిలో క్రీడాస్ఫూర్తిని చాటడానికి, శారీరక, మానసిక ఉల్లాసానికి ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మహిళా పోలీసులకు కూడా ఇదే తరహాలో ప్రత్యేకంగా స్పోర్ట్స్‌మీట్ ఏర్పాటు చేయాలని డీజీపీకి సూచించారు. అనంతరం డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ.. పోలీసు దళాల ఐక్యత, క్రమశిక్షణకు ప్రతీకగా ఈ టీ-20 క్రికెట్ టోర్నమెంట్ నిలుస్తుందన్నారు. ఈ పోటీలకు ఆతిథ్యమివ్వడం ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖకు గొప్ప గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొనబోయే జట్ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. కార్యక్రమంలో శాంతిభద్రతల విభాగం అదనపు డీజీ మధుసూదన రెడ్డి, క్రీడల విభాగం ఐజీ కేవీ మోహన్‌రావు, డీఐజీ అన్బురాజన్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

#### మొత్తం 10 జట్లు.. 5 రోజులు పోటీలు

★ ఈ క్రికెట్ పోటీల్లో మొత్తం 10 జట్లు పాల్గొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవుల పోలీసు జట్లు, ఎన్ఎస్‌జీ, ఐటీబీపీ విభాగాలకు చెందిన జట్లు తలపడనున్నాయి. మూలపాడులోని ఏసీఏ మైదానంలో ఈ నెల 24 వరకూ మొత్తం 5 రోజుల పాటు ఈ పోటీలు కొనసాగనున్నాయి.

★ తొలి రోజైన శుక్రవారం ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ జట్ల మధ్య జరిగిన మొదటి మ్యాచ్‌లో అండమాన్ నికోబార్.. కర్ణాటక, ఐటీబీపీ జట్ల మధ్య జరిగిన రెండో మ్యాచ్‌లో కర్ణాటక జట్లు గెలుపొందాయి.

క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న జట్ల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న హోంమంత్రి వంగలపూడి అనిత. చిత్రంలో డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, క్రీడల విభాగం ఐజీ కేవీ మోహన్‌రావు

## ఎవరికీ బర్డ్ ఫ్లూ సోకలేదు

### • 54 నమూనాల్లోనూ నెగెటివ్ ఫలితమే
### • వైద్యారోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడి

ఈనాడు, అమరావతి: చిత్తూరు, అన్నమయ్య జిల్లాలతోపాటు రాష్ట్రంలో ఎక్కడా మనుషులకు బర్డ్ ఫ్లూ సోకలేదని వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు. చిత్తూరు జిల్లాలో ఓ యువకుడికి బర్డ్ ఫ్లూ సోకిందనే ప్రచారం వాస్తవం కాదని, ఎవరూ ఆందోళన చెందొద్దని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆ వ్యక్తితో పాటు అనుమానిత లక్షణాలున్న 54 మంది నమూనాలను తిరుపతిలోని స్విమ్స్ వైరాలజీ ల్యాబ్‌లో పరీక్షిస్తే అన్నీ నెగెటివ్ అని ఫలితం వచ్చిందని వెల్లడించారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో కోళ్లకు వచ్చిన బర్డ్ ఫ్లూ మనుషులకు రాకుండా చర్యలు చేపట్టామన్నారు. ప్రభావిత ప్రాంతాల్లోని కోళ్ల ఫారాల్లో పనిచేసేవారికి మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ముందస్తుగా చిత్తూరు, మదనపల్లె ఆసుపత్రుల్లో ప్రత్యేక పడకలు సిద్ధం చేశామన్నారు. సరైన రీతిలో ఉడికించి వండిన కోడి మాంసం, గుడ్లు తినడం సురక్షితమేనని కమిషనర్ తెలిపారు.

మాట్లాడుతున్న రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఎ.వి.రామకృష్ణ, చిత్రంలో ప్రిన్సిపల్ కె.వి.రమణ తదితరులు

## పారిశ్రామిక శిక్షణ మరింత బలోపేతం

### రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.ఎ.వి.రామకృష్ణ

కంచరపాలెం, న్యూస్‌టుడే: పారిశ్రామిక శిక్షణను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్(శిక్షణ, ఉపాధి) డాక్టర్ ఎం.ఎ.వి.రామకృష్ణ తెలిపారు. నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీం(ఎన్ఎటీఎస్), అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ, డిప్లొమో ప్రోగ్రాం(ఏఈడీపీ)పై కంచరపాలెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జోన్-1 పరిధిలోని ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలకు చెందిన పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్లేస్‌మెంట్స్ అధికారులతో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. . ఆరు నెలల అప్రెంటిస్‌షిప్‌లో పాలిటెక్నిక్ కరిక్యులమ్‌లోని పారిశ్రామిక శిక్షణను అనుసంధానం చేయడం ద్వారా మంచి ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఈ శిక్షణ అందించేందుకు అనేక పరిశ్రమలు రిజిస్టర్ చేసుకున్నాయన్నారు. అనంతరం ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలతో బోర్డ్ ఆఫ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్(చెన్నై) కేంద్రం ఎంవోయూ కుదుర్చుకున్నాయి. కంచరపాలెం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ, బోర్డ్ ఆఫ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్(చెన్నై) అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.రాజమణి పాల్గొన్నారు.

## 3 నుంచి క్రికెట్ శిబిరాలకు పేర్లు నమోదు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఈ ఏడాది మే ఒకటి నుంచి నిర్వహించే వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాల్లో పాల్గొనే క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలని సంఘం ప్రధాన కార్యదర్శి కె.పార్థసారథి తెలిపారు. అండర్-10, -12, -14 విభాగాలతో మహిళల విభాగంలోనూ శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు వయసు ధ్రువీకరణ పత్రాలతో మార్చి 3 నుంచి 26 వరకు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట మధ్య ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలోని వీడీసీఏ కార్యాలయంలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## 'ఏఐ'తోపాటు సృజనాత్మకత కీలకం

వివిధ సంస్థల ప్రతినిధులతో గీతం అధ్యాపకులు

ఈనాడు, విశాఖపట్నం: కృత్రిమ మేధ (ఏఐ) మానవ సామర్థ్యాలకు ముప్పు కాదని, ప్రస్తుత తరానికి గొప్ప అవకాశమని ఐటీ పరిశ్రమ నిపుణులు పేర్కొన్నారు. గీతం విశ్వవిద్యాలయం కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 'గీతం హెచ్ఆర్ ఇంటరాక్షన్, వాల్యూ ఎక్స్ఛేంజ్' కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రవేశ స్థాయి ఉద్యోగాల స్వరూపాన్ని ఏఐ వేగంగా మార్చుతున్న నేపథ్యంలో విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, నైతిక నిర్ణయ సామర్థ్యం, నిరంతర అభ్యాస దృక్పథం తదితర లక్షణాలను విద్యార్థులు అలవరచుకోవాలని సూచించారు. సమావేశంలో భాగంగా యువతలో తాము ఆశిస్తున్న నైపుణ్యాలు, ప్రవేశ స్థాయి ఉద్యోగాలపై ఏఐ ప్రభావం తదితర కీలక అంశాలపై చర్చించారు. కృత్రిమ మేధ సాధనాలతో పాటు విద్యార్థులు సృజనాత్మక శక్తినీ వినియోగించాలన్నారు. చర్చలో అదీబ్ సైటెక్ వ్యవస్థాపకులు డా.అరుణ్ కుమార్ సింగ్, ఎల్‌టీఐ మైండ్ ట్రీ ప్రిన్సిపల్ డైరెక్టర్ అశోక్ రంజిత్, వివిధ సంస్థలకు చెందిన శాంతా మహేశ్వరి, రజత్ శర్మ, జాక్సన్ జాన్సన్, జాషువా డేవిడ్, కంచన్ ఖేడ్కర్, గుంజన్ మిశ్ర తదితరులు పాల్గొన్నారు. గీతం ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ నూతన విద్యా విధానం ద్వారా విద్యార్థులు తాము ఎంచుకున్న కోర్సులతోపాటు మైనర్ డిగ్రీలుగా విభిన్న నైపుణ్యాలను అభ్యసించే అవకాశాలు పెరిగాయన్నారు. గీతం సీజీసీ డైరెక్టర్లు డా.రోజీన మాథ్యూ, డా.ఎడ్విన్ ఆంథోనీ, ఉమాదేవి తదితరులు హాజరయ్యారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188,
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

### ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

| | | |
|---|---|---|
| రిజర్వు ధర : రూ.51,00,000/- | ధరావత్తు : రూ.5,10,000/- | బిడ్ పెంపుదల : రూ.10,000/- |
| ఇ-వేలం తేదీ : 11-03-2026 | సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు | |

[illegible]

తేదీ:19-02-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## దేశాభివృద్ధిలో సీఏల పాత్ర కీలకం

ప్రసన్నకుమార్‌తో విశాఖపట్నం ఐసీఏఐ ప్రతినిధులు, సీఏలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : సీఏ (చార్టెర్డ్ అకౌంటెంట్) కోర్సులు చేసిన వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని 'ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ)' అధ్యక్షుడు డి.ప్రసన్నకుమార్ అన్నారు. ఐసీఏఐ జాతీయ అధ్యక్షునిగా దిల్లీలో బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా శుక్రవారం విశాఖపట్నం పిఠాపురంకాలనీలోని ఐసీఏఐ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశాభివృద్ధిలో సీఏల పాత్ర ఎంతో కీలకమన్నారు. త్వరలోనే శ్రీకాకుళం జిల్లాలో కొత్త శాఖను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం దక్షిణ భారతదేశం అధ్యక్షుడు సుబ్బారావు, విశాఖపట్నం చాప్టర్ ఛైర్మన్ లోకేశ్, కార్యదర్శి ఉజ్వల, ఉపాధ్యక్షుడు రామునాయుడు, కోశాధికారి ఎం.గురుమూర్తి, ఇతర సీఏలు పాల్గొని.. ప్రసన్నకుమార్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## ఐఐఎంవీలో సీఈఈఎస్‌పీ సెంటర్ ఏర్పాటు

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అతిథులు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఐఐఎంవీలో మేనేజ్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ప్రొఫెషనల్ స్కిల్స్ కౌన్సిల్ (ఎంఈపీఎస్‌సీ) సహకారంతో కమిషన్ ఆన్ ఎన్విరాన్‌మెంటల్, ఎకనమిక్ అండ్ సోషల్ పాలసీ (సీఈఈఎస్‌పీ) కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. గోవాలోని పనాజీకి చెందిన డెంపో గ్రూప్ ఛైర్మన్ వి.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సీఈఈఎస్‌పీ సంస్థ పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేస్తోందన్నారు. ఎంఈపీఎస్‌సీ బోర్డు డైరెక్టర్ సురేష్ దత్ త్రిపాఠి మాట్లాడుతూ భారతదేశ యువత ఉద్యోగాల సృష్టికర్తలుగా మారాలని సూచించారు. ఐఐఎంవీ డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎంఈపీఎస్‌సీ సహకారంతో సీఈఈఎస్‌పీ నెట్‌వర్క్ సెంటర్ ద్వారా విద్యార్థులు వివిధ పరిశ్రమల ఏర్పాటుకు తగిన నైపుణ్యాలను పొందవచ్చునన్నారు. ఈ సందర్భంగా ఇక్కడి సీఈఈఎస్‌పీ సెంటర్ నిర్వహణకు ఎంఈపీఎస్‌సీ కౌన్సిల్ రూ.2.50 కోట్లు సమకూర్చినట్లు ఐఐఎంవీ వర్గాలు వెల్లడించాయి. సంబంధిత చెక్కును అందజేసినట్లు తెలిపాయి. ఎంఈపీఎస్‌సీ బోర్డు డైరెక్టర్ రామశంకర్ పాండే, సీఈవో కల్నల్ అనిల్ పోఖ్రియాల్, నూతన సెంటర్ కోఆర్డినేటర్లు కల్యాణ్, షమీ, ఐఐఎంవీ అధికారులు పాల్గొన్నారు.

#### మెరుగైన వసతి సౌకర్యాలకు ప్రాధాన్యం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: రైల్వే అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డీఆర్ఎం లలిత్‌బోహ్రా అన్నారు. వాల్తేర్ రైల్వే వైశాఖి కాలనీలో నూతనంగా నిర్మించిన అధికారుల వసతి గృహాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. కొత్తగా అభివృద్ధి చేసిన గృహ సముదాయంలో నాణ్యతా ప్రమాణాలకు పెద్దపీట వేశామన్నారు. కార్యక్రమంలో తూర్పుకోస్తా రైల్వే మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు జ్యోత్స్న బోహ్రా, ఏడీఆర్ఎంలు శాంతారామ్, రామారావు, అధికారులు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

## ఏఐ సమిట్‌లో ఈపీడీసీఎల్ వీడియో ప్రదర్శన

సీతంపేట, న్యూస్‌టుడే: దిల్లీలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ స్థాయి ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో ఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్ శుక్రవారం పాల్గొన్నారు. సంస్థ అమలు చేస్తున్న అత్యాధునిక జీఐఎస్ మ్యాపింగ్ వ్యవస్థపై రూపొందించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు. ఈపీడీసీఎల్‌లో అమలవుతున్న డిజిటల్ మార్పులు, ఎండ్ టు ఎండ్ జీఐఎస్ ఆధారిత ఆస్తి మ్యాపింగ్, డిజిటల్ ట్విన్ కాన్సెప్ట్, ఏఐ ఆధారిత గ్రిడ్ వ్యవస్థ గురించి వివరించారు. ఏఐ ఆధారిత ఎలక్ట్రిక్ గ్రిడ్ రిలయబిలిటీ సిస్టమ్ ద్వారా స్మార్ట్‌ఫోన్ ఆధారిత తనిఖీలతో వాలిన స్తంభాలు, భద్రతా లోపాలను గుర్తించే విధానం గురించి వివరించారు.

ఏఐ సమిట్‌లో విద్యుత్తు రంగానికి సంబంధించిన స్టాల్‌ను పరిశీలిస్తున్న ఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్

## విధులకు వెళుతూ.. మృత్యులోకాలకు..



కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: ఉక్కు కర్మాగారంలో విధులకు వెళ్తున్న వ్యక్తి కూర్మన్నపాలెం కూడలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అగనంపూడి సమీప నిర్వాసిత కొత్తూరు గ్రామానికి చెందిన ఉక్కు ఉద్యోగి **ఉరిటి బోయన్న** (52) శుక్రవారం మధ్యాహ్నం కర్మాగారంలో బి-షిఫ్టునకు ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. వాహనాన్ని కూర్మన్నపాలెం కూడలి వద్ద మలుపు తిప్పుతుండగా అదే సమయంలో గాజువాక నుంచి అనకాపల్లి వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టడంతో రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డారు. హుటాహుటిన కూర్మన్నపాలెంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు లారీని స్వాధీనం చేసుకొని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. బోయన్న ఉక్కు కర్మాగారంలోని టీపీపీ విభాగంలో సీనియర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమస్యల పరిష్కారానికి హామీ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగరపాలక సంస్థలో శుక్రవారం నిర్వహించిన పట్టణ ప్రణాళిక సమస్యల పరిష్కార వేదికకు 20 ఫిర్యాదులు వచ్చాయి. పట్టణ ప్రధాన ప్రణాళికాధికారి ప్రభాకరరావు ఆయా వినతులు స్వీకరించి, పరిష్కారానికి హామీ ఇచ్చారు. భీమిలి జోన్‌కు-1, మధురవాడ-2, తూర్పు-2, దక్షిణం-3, ఉత్తరం-6, పెందుర్తి-1, గాజువాక-4, అగనంపూడి-1 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి, పరిష్కరించాలని ప్రణాళికాధికారులను ఆదేశించారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న పట్టణ ప్రధాన ప్రణాళికాధికారి ప్రభాకరరావు

# భీమిలి

**సినిమాలు**

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేష్ - మన శంకర వరప్రసాద్ గారు
రాములమ్మ - భర్త మహాశయులకు విజ్ఞప్తి
తాతా - హే బల్‌వంత్!
సప్తగిరి - కపుల్ ఫ్రెండ్లీ

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: చిట్టివలస శారదా పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి నీరజ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ విద్యా సంస్థల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర శ్రీనివాస్ కూడా మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లోని విజేతలకు అతిథులు బహుమతులు అందించారు. పాఠశాల ఛైర్‌పర్సన్ అనుపమ జ్యోతిర్మయి పాల్గొన్నారు.

చెట్ల తొలగింపును పరిశీలిస్తున్న జెడ్పీ అయ్యప్పనాయుడు తదితరులు

## నడక వంతెనకు మోక్షం

కొమ్మాది, న్యూస్‌టుడే: మధురవాడ ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోంది. నడక వంతెన కల సాకారం చేయాలని విద్యార్థులు, పాదచారులు ప్రమాదాల బారిన పడకుండా చంద్రంపాలెం ఉన్నత పాఠశాల ఎదురుగా జాతీయ రహదారిపై వంతెన నిర్మించాలని 'ఈనాడు'లో వరుస కథనాలు ప్రచురించడంతో ప్రభుత్వం స్పందించింది. రూ.3.23 కోట్ల జీవీఎంసీ నిధులతో వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. జీవీఎంసీ అధికారులు శుక్రవారం మధురవాడ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆనుకుని ఉన్న స్థలంలోని భారీ వృక్షాలను తొలగించే ప్రక్రియ చేపట్టారు. విద్యుత్తు సరఫరా నిలిపివేసి చిరు దుకాణదారులకు ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయిలో వృక్షాలను తొలగించారు. పనులను జెడ్పీ అయ్యప్పనాయుడు పరిశీలించి మాట్లాడారు. త్వరలోనే విద్యుత్తు స్తంభాలను సైతం తొలగించి భూగర్భ విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఏఎంహెచ్‌వో డాక్టర్ ఎల్.రాజారవికుమార్, ఈఈ శాంతిరాజు, డీఈ మణికుమార్, పీఎంపాలెం ఎస్సై మన్మథరావు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం

ఆనందపురం, న్యూస్‌టుడే: నీళ్లకుండీలు సమీప వివేకానంద పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం, సరస్వతీ దేవి పూజాది కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. కరస్పాండెంట్ లెంక సురేష్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగుకు వన్నెలద్దుతూ.. ఔన్నత్యాన్ని చాటుతూ..

**నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం**

కొమ్మాది, న్యూస్‌టుడే

'తెలుగు జాతి మనది.. నిండుగ వెలుగు జాతి మనది' అని ఓ సినీ కవి అన్నట్లు ప్రాచీన, సంస్కృతి పల్లవించిన మధురమైన భాష మన తెలుగు. ఇంతటి ప్రాశస్త్యం కలిగిన తెలుగును పాశ్చాత్యీకరణ మోజులో పడి కొందరు విస్మరించడం వేదనాభరితం. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని భాషా నిపుణులు, అధ్యాపకులు వివిధ రూపాల్లో భాషాభిమానాన్ని చాటుతూ తెలుగుకు వన్నెలద్దుతూ భాషా ఔన్నత్యాన్ని భావి తరాలకు చెబుతూ తెలుగు అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

### విద్యార్థుల్లో మక్కువ పెంచేలా..

చంద్రంపాలెం ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు వి.ఎస్.రమాదేవి తెలుగు భాష అభివృద్ధి కోసం వివిధ ప్రక్రియల్లో రచనలు సాగిస్తూ ముందుకు సాగుతున్నారు. విద్యార్థుల్లో భాష పట్ల మక్కువ పెంచేందుకు కృషి చేస్తున్నారు. పిల్లల కోసం 400 పద్యాలు రాయడమే కాక అందులో 170 పద్యాలతో 'రమ్యప్రభలు 170 పద్యాల సంకలనం' పుస్తకాన్ని ముద్రించారు. ఆ పుస్తకాన్ని ఈ ఏడాది జనవరి 31న గుంటూరులో పూసపాటి పద్య పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో గురువులు పూసపాటి కృష్ణసూర్యకుమార్ చేతులమీదుగా ఆవిష్కరించారు. కొన్నేళ్లుగా విద్యార్థులకు సుమతీ, వేమన శతకాలు, నీతికథలు, కవితలు నేర్పిస్తున్నారు. ప్రతి నెలా విద్యార్థులకు వాటిపై పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన విజేతలకు విశ్రాంత అదనపు ఎస్పీ టీఎస్ఆర్ ప్రసాద్ ఆర్థిక సాయంతో బహుమతులు అందిస్తూ తెలుగుభాషపై మక్కువ పెంచుతున్నారు. జిల్లాలో ఆకాశవాణిలో బాలభారతి, టీటీడీ నిర్వహించే కార్యక్రమాలతో పాటు భగవద్గీత, మహాభారతం, పద్యపఠనం పోటీలకు విద్యార్థులను తీసుకెళ్లి తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నారు.

రమాదేవి రాసిన 'రమ్యప్రభలు 170 పద్యాల సంకలనం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

సౌత్ ఇండియా ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలు అవార్డు అందుకుంటున్న సూర్యకుమారి

**అమ్మభాష మాధుర్యం తెలిపేలా:** విద్యార్థులకు అమ్మభాష మాధుర్యం తెలిపేలా వివిధ కార్యక్రమాలు చేపడుతూ తన గురుతర బాధ్యతలను నిర్వహిస్తున్నారు చంద్రంపాలెం ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయురాలు జి.సూర్యకుమారి. విద్యార్థులకు తెలుగులో కథలు, గేయాలు, నాటికలు, సాంస్కృతిక ప్రదర్శనలు చేపట్టేలా శిక్షణ అందిస్తున్నారు. గతేడాది తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని గోపాలపట్నం ఉన్నత పాఠశాలలో చేపట్టిన జిల్లాస్థాయి సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని ద్వితీయ స్థానం పొందేలా తీర్చిదిద్దారు. ఈ ఏడాది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్నారు. అంతేకాక విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురుచైతన్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సౌత్‌ఇండియా ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలి అవార్డును దక్కించుకున్నారు. తెలుగు అభివృద్ధికి చేస్తున్న కృషికి గాను ఈ ఏడాది ఫిబ్రవరి 14న జాతీయ గురుదేవోభవ వృత్తి సాఫల్య పురస్కారాన్ని సత్యమూర్తి ఛారిటబుల్ ట్రస్ట్ అందించింది.

## నేటి నుంచి సౌత్‌జోన్ చదరంగం పోటీలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్(ఏఐయూ) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల చదరంగం పోటీలు నిర్వహించనున్నారు. గీతంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను గీతం క్యాంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అంజత్ కార్తిక్ వెల్లడించారు. దక్షిణ భారతదేశంలోని 80 యూనివర్సిటీల నుంచి 400 మంది క్రీడాకారులు పోటీల్లో తలపడతారన్నారు. అత్యధికంగా కర్ణాటక నుంచి 31 జట్లు, తమిళనాడు 19, ఆంధ్రప్రదేశ్ 19, తెలంగాణ 8, కేరళ 7, పుదుచ్చేరి నుంచి 2 జట్లు పాల్గొననున్నట్లు తెలిపారు. పోటీలకు చీఫ్ ఆర్బిట్రేటర్‌గా జి.వి.కుమార్, సహాయ ఆర్బిట్రేటర్లుగా ప్రసాద్, శ్రీకాంత్ వ్యవహరిస్తారన్నారు. లక్ష్మీబాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (గ్వాలియర్) డీన్ కృష్ణకాంత్ సాహూ, గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ జి.శ్రీనివాస్, సీనియర్ మేనేజర్ కె.తపస్వి తదితరులు పాల్గొన్నారు.


Estd. 1978 SUN FLOWER SCHOOL FLYING HIGH IN FLYING COLOURS!
సన్‌ఫ్లవర్ సిల్వర్ జూబ్లీ స్కూల్ 48+ YEARS OF EXCELLENCE
An English Medium School (Recognised by the Govt. of A.P.)
Mithilapuri VUDA Colony, Madhurawada, Visakhapatnam-41.
ACADEMIC CO-ORDINATORS
QUALIFIED WITH P.G TO LEAD A TEAM FOR STD I TO X
TEACHING FACULTY QUALIFIED TEACHERS FOR ALL SUBJECTS FOR L.K.G. to Std X, with good Communication Skills in English
Interview dts: 21st 22nd 23rd Feb 2026
Interested Candidates can send resumes to kumarisunflowers@yahoo.com Ph: 9849912049 | 2713326
Admissions are in progress Nursery to 9th Std.



FORT CITY SCHOOL STATE & CBSE
100 Feet Ring Road, Near Varun Motors, Vizianagaram-535002
Ph: 9110541171, 8008363616
WE ARE HIRING !!
WALK-IN-INTERVIEW
Candidates for the following posts are invited.
- ENGLISH (Primary, Middle & High School)
- MATHS (Primary, Middle & High School)
- PHYSICS (High School)
- BIOLOGY (High School)
- Mother Teachers (Primary)
- DANCE
- HINDI (High School)

Qualification: Post Graduation or Graduation along with B.Ed/D.Ed is mandatory.
* Attractive Salary for Passionate Candidates. Join us in Shaping the Future!

Date: Sunday, February 22, 2026
Time: 09:30 am to 12:30 pm
VENUE: Fort City School Vizianagaram, Andhra Pradesh
NOTE: Attend the Walk-in-interview along with your original documents.
For any queries: Call: 91105 41171 | email: principal.fortcity@gmail.com
Send your resume/CV to the above mail if you aren't able to attend on the day of interview.


## మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: పీఎంపాలెం పరిధిలోని ఎన్జీవోస్ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రుళ్లు భయాందోళనలతో గడుపుతున్నాం. – సింహాద్రి ✓: మరమ్మతులు చేసి దీపాలు వెలిగిస్తాం. – విద్యుత్ సిబ్బంది

?: పిండోరనగర్(పీఎంపాలెం)లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. రాకపోకల సమయంలో నానా అవస్థలు పడుతున్నాం. వాహనాలు గుంతల్లో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. – కృష్ణారావు ✓: రోడ్డు నిర్మాణానికి త్వరలోనే చర్యలు తీసుకుంటాం. – కోమలి, ఏఈ

?: రేవళ్లపాలెంలో గాయత్రి కళాశాలకు వెళ్లే రోడ్డు గతుకులమయంగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గోతులను పూడ్చాలి. – రేవళ్లపాలెం వాసులు ✓: నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే మరమ్మతులు చేస్తాం. – కోమలి, ఏఈ

?: సాయిప్రియ గార్డెన్స్(మధురవాడ)లో రోడ్డంతా గతుకుల పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. – జయకృష్ణ ✓: రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతాం. – అయ్యప్పనాయుడు, జెడ్పీ

?: జాతీయ రహదారి కొమ్మాది కూడలిలో వాహనాలు అడ్డదిడ్డంగా ప్రయాణించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. – రవివర్మ ✓: వాహనాల రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. – పీఎంపాలెం ట్రాఫిక్ పోలీసులు.

## వేడుకగా అమ్మవార్ల తిరువీధి

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం అమ్మవార్ల తిరువీధి వేడుకగా జరిపారు. చతుర్భుజ తాయార్, స్వర్ణలక్ష్మి అమ్మవార్లను అర్చకులు శోభాయమానంగా అలంకరించి చిన్న తొళక్కియాన్ పల్లకీలో కొలువుదీర్చారు. పండితుల వేద పారాయణాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ బేడా మండపంలో తిరువీధి నిర్వహించారు. అనంతరం సింహవల్లీ తాయార్ సన్నిధిలో కుంకుమార్చన పూజలు చేశారు.

ఆలయ బేడా మండపంలో అమ్మవారిని ఊరేగిస్తున్న అర్చకులు

మాట్లాడుతున్న డీఈఓ ప్రేమకుమార్

## లక్ష్యంతో చదివి ఉత్తీర్ణత సాధించాలి

మధురవాడ, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కీలకమని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ అన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం రాత్రి వాంబే కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. క్రమశిక్షణతో కూడిన విద్య భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుస్తుందన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పరీక్షలు ముగిసే వరకు విద్యార్థులంతా సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. డీసీఈబీ కార్యదర్శి కృష్ణకుమార్, ఎస్ఎంసీ ఛైర్మన్ పెంకి శంకర్, ప్రధానోపాధ్యాయురాలు కె.గీతాదేవి, సీనియర్ ఉపాధ్యాయులు యు.భాగ్యజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ చట్రంలో అంబులెన్స్

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెం కారుషెడ్డు కూడలిలో ట్రాఫిక్ సమస్య నిత్యకృత్యంగా మారింది. ప్రధానంగా మధురవాడ నుంచి నగరంలోకి వెళ్లే వాహనాల తాకిడితో కూడలి నిత్యం రద్దీగా ఉంటోంది. శుక్రవారం మధ్యాహ్నం భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో రోగిని తరలిస్తున్న ఓ అంబులెన్స్ వాహనాల మధ్య చిక్కుకుపోయింది. సైరన్ మోగుతున్నా ముందుకు వెళ్లే మార్గం లేక సిగ్నల్ పడే వరకు అంబులెన్స్ వాహనాల మధ్య ఉండిపోవాల్సి వచ్చింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆసుపత్రులకు తరలించే క్రమంలో ఇలాంటి జాప్యం ప్రాణాంతకంగా మారుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కారుషెడ్డు కూడలి నిలిచిపోయిన అంబులెన్స్


### ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్
5వ లైన్, ద్వారకానగర్, విశాఖపట్నం-530 016

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ నుదహరించిన ఆసాములు బ్యాంకు యొక్క **మధురవాడ బ్రాంచి** నుండి బంగారు వస్తువుల హామీపై అప్పు తీసుకుని బ్యాంకు యొక్క నిబంధనల ప్రకారము సదరు అప్పును నిర్ణీత కాలములో చెల్లించనందున అనేక పర్యాయములు నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించనందునను, ఈ దిగువ బ్రాంచికు సంబంధించిన ఋణగ్రహీతల యొక్క బంగారు వస్తువులు ఈ క్రింది తేదిలో వేలం వేయుట జరుగును. కావున ఆసక్తి ఉన్నవారు బహిరంగ వేలములో పాల్గొని సదరు వస్తువులను కొనుగోలు చేసుకొనవలసినదిగా కోరుచున్నాము. సదరు వేలం వేయు తేదిని మార్చుటకు గాని, రద్దు చేయుటకు గాని సంబంధిత బ్రాంచి మేనేజర్ సర్వహక్కులు కలిగియున్నారు. వేలములో వస్తువులు కొనుగోలు చేయు ఆసాములు నిబంధనల మేరకు అమ్మకపుపన్ను కట్టవలసియున్నది. కాలపరిమితి కారణంగా వేలం అదే రోజున పూర్తికాకపోతే తాజా ప్రకటన లేకుండా అవే నియమ నిబంధనలపై తరువాత రోజులలో వేరే బ్రాంచిలో జరిపించుటకు బ్యాంకు వారు సర్వహక్కులు కలిగివున్నారని గమనించగలరు. ఒకవేళ ఋణగ్రహీత మరణించిన పక్షములో వేలమునకు సంబంధించిన అన్ని నిబంధనలు వారి చట్టబద్ధ వారసులకు వర్తించును. ఒకవేళ ఇంతకు ముందు ఏ నోటీసు అయినను అందని యెడల ఇదే ఆఖరి నోటీసుగా భావించబడును.

**షరతులు:** వేలములో పాల్గొనదలచినవారు రూ. 5,000/- (అక్షరములా ఐదు వేల రూపాయలు) ధరావత్తు సొమ్ము, ఈ దిగువ తెలిపిన మెయిన్ బ్రాంచిలో చెల్లించి రశీదు పొంది వేలములో పాల్గొనవచ్చును. వేలములో వస్తువులు పాడుకొన్న వారు వేలము సొమ్ము మొత్తమును వెంటనే చెల్లించి వస్తువులను పొందవలసియున్నది. అట్లు చెల్లించని యెడల పాటదారులు తమ యొక్క ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. వస్తువుల నాణ్యతకు బ్యాంకుకు ఎటువంటి హామీ లేదు. వేలములో పాల్గొన్నవారు వారి యొక్క పాన్ కార్డు మరియు ఫోటో ఉన్న పత్రము జెరాక్స్ కాపీ అనగా ఓటరు కార్డు /ఆధార్ కార్డు/పాస్‌పోర్ట్/పైపైని బ్యాంకు పాస్ పుస్తకము మొదలగునవి దరఖాస్తుతో సమర్పించవలసియున్నది.

**బంగారు నగల వేలం ప్రకటన**

| వ. నెం. | అప్పు నెం. | ఋణగ్రస్తుని పేరు | వ. నెం. | అప్పు నెం. | ఋణగ్రస్తుని పేరు |
|---|---|---|---|---|---|
| మధురవాడ బ్రాంచి, ఫోన్ : 0891-2788472 | | | | | |
| 1. | 39793 | కోడిబోయిన రమణ | 3. | 39401 | కోడిబోయిన రమణ |
| 2. | 40036 | కోడిబోయిన రమణ | 4. | 39407 | కోడిబోయిన రమణ |

వేలం వేయు తేది : 25-03-2026, బుధవారం ఉదయం 11-00 గంటలకు
స్థలం : మెయిన్ బ్రాంచి ఆవరణలో, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-1
తేది 20-02-2026, విశాఖపట్నం సం/- అధికృత అధికారి


## ఘనంగా శాంతిస్వరూప్ భట్నాగర్ జయంతి

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్స్‌లో శాంతి స్వరూప్ భట్నాగర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇక్కడి ప్రయోగశాల ప్రాంగణంలోని భట్నాగర్ విగ్రహానికి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, రామన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(బెంగళూరు) శాస్త్రవేత్త అవినాష్ అనంత్ దేశ్‌పాండే, డీన్ ప్రొఫెసర్ అనంత రామకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో విజ్ఞానశాస్త్ర రంగం అభివృద్ధి చెందడానికి భట్నాగర్ వంటి పరిశోధకుల దూర దృష్టి కారణమన్నారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ అనిమా ఎస్.దదిచి, విభాగాధిపతులు చందు, కవిత, ఎన్‌వీఎస్ వేణుగోపాల్, వి.శిరీష పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్లు అవినాష్, ఎ.రామకృష్ణ, వేణుగోపాల్ తదితరులు

## గోడపత్రిక ఆవిష్కరణ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: పేద కుటుంబాల్లోని పిల్లలు కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల్లేకుండా ఉచితంగా విద్యాభ్యాసం చేసేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ఆయా వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కోరారు. ఇందుకు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. నాయకులు బి.రమణ, ఎం.సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.



### ప్రథమ వర్ధంతి
మీ చెరగని చిరునవ్వు మా మనస్సులో చిరస్థాయిగా నిలిచినా మీ మరణం మాకు తీరని లోటు. మీరు మా నుండి భౌతికంగా దూరమై సంవత్సరకాలం గడిచినా, మీ మధుర స్మృతులు మా నుండి వీడలేదు. మిమ్ములను మేము మరువలేదు. సదా మీ జ్ఞాపకాలు పంచుతూ.. ఎప్పటికీ పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.
కీ.శే. శంకరశెట్టి తిరువేంగళ రత్నకుమార్ గారు
Project Officer, GVMC Education Dept.
మీ కుటుంబ సభ్యులు
సెల్: 9989799005, 9550977620


**అ వీ ఇ వీ**

## టీబీపై పోరు.. ఆరోగ్యమే లక్ష్యం

మధురవాడ, న్యూస్‌టుడే: క్షయ వ్యాధి(టీబీ) రహిత సమాజమే లక్ష్యంగా శుక్రవారం మధురవాడలో టీబీ వారోత్సవాలు నిర్వహించారు. జిల్లా క్షయ, కుష్ఠు నివారణాధికారి డాక్టర్ రమేశ్ ఆదేశాలతో టీబీ వారోత్సవాల్లో భాగంగా మధురవాడ టీబీ యూనిట్ ఆధ్వర్యంలో వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బందితో కలిసి వాంబే కాలనీలో ర్యాలీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్లకార్డులతో నినాదాలు చేస్తూ వ్యాధిపై అవగాహన కల్పించారు. టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్ వి.వీరబ్రహ్మం, సురేష్, రమణ, అనూష, సచివాలయం ఆరోగ్య సిబ్బంది వరలక్ష్మి, విజయ్, అలేఖ్య, దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

### నవశక్తి దేవతల ఆలయం ప్రారంభం

చేపలుప్పాడ(గ్రామీణ భీమిలి), న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులో శ్రీపరిదేశమ్మతల్లి సహిత నవశక్తి అమ్మవార్ల ఆలయ ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విగ్రహాలను ఆవిష్కరించారు.

### కొనసాగుతున్న పీఏసీఎస్ ఉద్యోగుల ఆందోళన

పద్మనాభం, న్యూస్‌టుడే: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ పీఏసీఎస్ ఉద్యోగులు చేపడుతున్న ఆందోళన కార్యక్రమాలు శుక్రవారం కూడా కొనసాగాయి. పద్మనాభం కూడలి వరకు ర్యాలీ చేపట్టి ఎన్టీఆర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ పీఏసీఎస్‌ల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ సీఈవో సందర్శన

పద్మనాభం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి పద్మనాభం మండలంలో శుక్రవారం పర్యటించారు. శేరీఖండం గ్రామంలోని తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం పద్మనాభం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై పలు సూచనలు చేశారు. ఎంపీడీవో కె.రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

★ సర్వశిక్షా అభియాన్ ఏపీసీ చంద్రశేఖర్ రేవిడి-వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించారు. విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడారు. వారికి పలు సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయుడు వి.శంకరరావు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థితో మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో నారాయణమూర్తి

## ఉరేసుకుని యువకుడి బలవన్మరణం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు భీమిలి సీఐ తిరుమలరావు పేర్కొన్నారు. ఆ వివరాలిలా.. విశాఖలోని వన్‌టౌన్ ప్రాంత కోటవీధికి చెందిన **రాజాన శ్యామ్ కుమార్**(26) హైదరాబాద్‌లో ప్రయివేటు ఉద్యోగం చేస్తున్నాడు. అక్కడ ఓ యువతితో సాగించిన ప్రేమ వ్యవహారంలో ఆమె ఆత్మహత్యకు పాల్పడగా.. శ్యామ్‌కుమార్‌పై జీడిమెట్ల పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు నిందితుడి కోసం గాలిస్తుండడంతో వారి నుంచి తప్పించుకుని ఈనెల 18వ తేదీన భీమిలిలోని ఓ లాడ్జిలో దిగాడు. ఈ క్రమంలో శ్యామ్‌కుమార్ గదిలోని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఉన్నట్లు శుక్రవారం ఉదయం గమనించిన లాడ్జి నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుని వద్ద లభించిన ఓ లేఖలో తన చావుకు ఎవరూ బాధ్యులు కారని ఉంది. మృతుడికి తల్లి, సోదరుడు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు శవాన్ని భీమిలి సీహెచ్‌సీ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

# ప్రథమ వర్ధంతి
జననం: 1929
మరణం: 2025
శ్రీమతి కోరాడ అప్పలనర్సమ్మ గారు
W/o కీ.శే. కోరాడ రామస్వామినాయుడు గారు, (Ex. సర్పంచ్, వేములవలస)
మీరు మానుండి భౌతికంగా దూరమై నేటికి 1 సం॥ కాలం గడిచినను మీ మధుర స్మృతులు, జ్ఞాపకాలు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

| కుమారులు | - కోడళ్లు | కుమార్తెలు | - అల్లుళ్లు |
|---|---|---|---|
| కోరాడ చంద్ర జగన్నాథరావు (డాక్టర్) | - లక్ష్మి | పెనుమజ్జ సత్యవతి | - కీ.శే. మోహనరావు |
| కోరాడ సన్యాసిరావు (షిప్‌యార్డ్) | - భాగ్యలక్ష్మి | రెడ్డి సరోజ (అమ్ములు) | - కీ.శే. శంకరనారాయణ |
| కీ.శే. కోరాడ నాగభూషణరావు Ex. AMC ఛైర్మన్, భీమిలి | - అరుణజ్యోతి Ex. సర్పంచ్, వేములవలస | పిణగం వాసవి లక్ష్మీకాంతం (Ex. MPTC, కుసులవాడ) | - కీ.శే. గురునాధరావు (Ex. MPTC, కుసులవాడ) |
| కోరాడ సూర్యారావు (సాయిరాం హోటల్, వెల్లంకి), PACS Director, వేములవలస | - గున్న | పతివాడ రోహిణి (Ex. MPTC) | - అప్పలనారాయణ (Ex. సర్పంచ్, ఆకులపేట), Ex. ZPTC, డెంకాడ |

మనుమలు, మనుమరాళ్లు: మణి, యశోద, పూర్ణిమ, రాజేష్, కిశోర్, దివ్య, నవీన్ జ్ఞానేశ్వర్ ఉప సర్పంచ్, వేములవలస, దినేష్, కుమార్, హేమానంద్, శ్రీనువాస్, రాధిక, శివ, లీల, దేవి, రేవతి, సాగర్, సందీప్, సౌజన్య


## ఈహెచ్‌ఎస్ కార్డుల జారీలో జాప్యంపై వినతి

మధురవాడ, న్యూస్‌టుడే: ఆర్టీసీలో విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు వర్తించాల్సిన ఆరోగ్య పథకం(ఈహెచ్‌ఎస్) అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు అసోసియేషన్ రీజనల్ కార్యదర్శి ఎ.వెంకట్రావు పలువురు సభ్యులతో కలిసి శుక్రవారం ఆర్టీసీ ఆర్ఎం బి.అప్పలనాయుడుకు వినతిపత్రం అందించారు. 2020 జనవరి 1 తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఆరోగ్య కార్డుల జారీ చేయడంలో రీజనల్ మేనేజర్లు, యూనిట్ అధికారులు సహకరించడం లేదన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ఈశ్వరరావు, కార్యదర్శి ఎ.వి.రావు, సంయుక్త కార్యదర్శి నరసింహరావు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడుకు వినతిపత్రం అందిస్తున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

## వేధింపుల కేసులో భర్తకు రెండేళ్ల జైలు

ఆనందపురం, న్యూస్‌టుడే: వరకట్నం వేధింపుల కేసులో నిందితుడికి న్యాయస్థానం రెండేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేల జరిమానా విధించినట్లు ఆనందపురం సీఐ వాసునాయుడు తెలిపారు. ఆ వివరాలిలా.. ఆనందపురం ఎన్టీఆర్ కాలనీకి చెందిన కుప్ప గౌరికి అదే గ్రామానికి చెందిన లీలావతితో 2013లో వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలు జన్మించాక అదనపు కట్నం తీసుకురావాలని భార్యను గౌరి హింసించేవాడు. 2021వ సంవత్సరంలో ఓ రోజు ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదంలో ఆమెను కర్రతో కొట్టగా తీవ్రంగా గాయపడి ఆనందపురం పోలీసులను ఆశ్రయించింది. ఆ మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడిని భీమిలి 15వ అదనపు మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చారు. ఇరు వర్గాల వాదనల తర్వాత శుక్రవారం నిందితుడికి న్యాయమూర్తి పైవిధంగా తీర్పు వెలువరించినట్లు సీఐ పేర్కొన్నారు.

(c) eenadu

# విశాఖ తూర్పు

## సేవలు మరువలేనివి

కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : బొబ్బిలి రాజా ఆర్.ఎస్.ఆర్.కె.రంగారావు సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. ఆయన జయంతిని పురస్కరించుకుని శుక్రవారం తాండ్ర పాపారాయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఆయన మునిమనవడు విశాల్ రంగారావు, ఐ.వి.ఎస్.ఆర్.జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డిపోల ఏర్పాటుకు విన్నపం

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణబాబు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శుక్రవారం పౌర సరఫరాల శాఖపై నిర్వహించిన చర్చలో తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడారు. విశాఖ నగరంలో సుమారు 23 లక్షల మంది జనాభా ఉండగా, కేవలం 442 రేషన్ డిపోలు మాత్రమే సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రతి వెయ్యి కార్డులకు ఓ రేషన్ డిపో ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నగర పరిధిలో డిపోలకు సంబంధించి దాదాపు 43 కేసులు పెండింగ్‌లో ఉండడంతో, కొన్ని డిపోలు సేవలు అందించడం లేదన్నారు. కేసుల్ని పరిష్కరించి, ఆయా డిపోలను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కొన్ని డిపోలు బినామీల పేరిట నడుస్తున్నాయని, వాటిపై దృష్టి సారించాలని కోరారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

ఎం.ఎం.టి.సి.కాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే ?: జీవీఎంసీ 15వ వార్డు ఎంఎంటీసీ కాలనీ, ఏపీఎస్ఈబీ కాలనీల్లోని మురుగు కాలువల్లో పేరుకుపోయిన పూడికలు తొలగించడం లేదు. తీవ్ర దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. –వెంకట్రావు, ఎంఎంటీసీ కాలనీ. ✓: తక్షణమే సిబ్బందిని పంపి, సమస్య పరిష్కారిస్తాం. –కిషోర్, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: జోడుగుళ్లపాలెంలో రెండురోజులకోసారి కుళాయిలు వదులుతున్నారు. అదికూడా సన్నని ధార వస్తోంది. దీంతో నీరు సరిపోవటం లేదు. – సరళ, గృహిణి ✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుని సమస్య లేకుండా చూస్తాం.– శ్రీనివాస్, ఏఈ

హనుమంతువాక, (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే ?: హనుమంతువాక రామలింగేశ్వర ఆలయం నుంచి ఆరిలోవ వరకు వీధి దీపాలు వెలగక అవస్థలు పడుతున్నాం. కొండవాలు ప్రాంతం కావడంతో విషప్రాణులు సాయంత్రం రోడ్డుమీదకు వస్తున్నాయి. – నారాయణమ్మ, గృహిణి ✓: విద్యుత్ దీపాలు వెంటనే లేని చోట పరిశీలించి వెలిగేలా చర్యలు తీసుకుంటాం. అవసరమైన చోట కొత్తవాటిని వేసి సమస్య లేకుండా చూస్తాం. – రామ్‌శంకర్, పర్యవేక్షకుడు

ఆరిలోవ, న్యూస్‌టుడే ?: జీవీఎంసీ 11వ వార్డు పరిధి డ్రైవర్స్ కాలనీ, వివేకానందనగర్ వీధుల్లో వీధి దీపాలు వారం రోజుల నుంచి వెలగడం లేదు. – రాజారావు, డ్రైవర్స్ కాలనీ ✓: సిబ్బందిని పంపి వెలగని దీపాల స్థానంలో కొత్త దీపాలు అమర్చుతాం. అన్ని దీపాలు వెలిగేలా చూస్తాం. – ఎం.రామకృష్ణ, వీధి దీపాల పర్యవేక్షకులు

## తెలుగు.. జాతి వెలుగు..!

### నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : తెలుగు భాషతోనే జాతికి వెలుగు ఉంటుందని పలువురు సాహితీవేత్తలు అభిప్రాయపడ్డారు. అమ్మభాషలో ఉన్న గొప్పతనం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, భాషలోని మాధుర్యాన్ని భావి తరాలకు అందించాలని సూచిస్తున్నారు.

### ప్రాథమిక స్థాయి నుంచే..

ప్రాథమిక విద్యాబోధన కచ్చితంగా మాతృభాషలోనే జరగాలి. అవసరం మేరకే ఇతర భాషలు నేర్చుకుని, అమ్మభాషపై పట్టు సాధించేందుకు సాధన చేయాలి. మాతృభాష అంతరించిపోతే జాతి మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుంది. తెలుగు పరిరక్షణకు నేటి యువత నడుం బిగించాలి. ప్రభుత్వ పాలన, న్యాయపాలన తెలుగులోనే జరగాలి.

– పరవస్తు ఫణిశయనసూరి, తెలుగు దండు, పద్యపీఠం వ్యవస్థాపకులు

### సంప్రదాయాలకు పెద్దపీట

మాతృభాష వినియోగంలో ఉంటేనే సంస్కృతి, సంప్రదాయాలపై పూర్తి అవగాన ఏర్పడుతుంది. అలా కాకుండా పరభాషల వెంట పడితే... అమ్మభాష అంతరించి పోతోంది. ప్రాచీనమైన తెలుగుభాషను పరిరక్షించుకోవడానికి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. అప్పుడే మెరుగైన ఫలితాలు ఉంటాయి.

–డాక్టర్ పి.గోపాలనాయుడు, తెలుగు అధ్యాపకులు.

### తల్లిదండ్రులదే బాధ్యత

ప్రతి ఇంట్లోనూ తెలుగు వెలుగులు విరబూయాలి. పద్యాలు, కథలు, సామెతలను నిత్యం వాడుకలో ఉంచాలి. చిన్నారులు స్థానిక మాండలికంపై పట్టు సాధించేలా తల్లిదండ్రులు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. తెలుగు భాషకు సంబంధించి సుమారు 200లకు పైగా ఎపిసోడ్‌లు చిత్రీకరించి, వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశా. జూమ్ యాప్ ద్వారా వివిధ దేశాల్లో ఉన్న బాలలకు భాషపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నా.

– డాక్టర్ మీగడ రామలింగ స్వామి, కళారత్న.

## వేళకు రాని బస్సులు.. ప్రయాణికుల అవస్థలు..

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదోవార్డు పరిధిలోని రవీంద్రనగర్ చివరి బస్‌స్టాప్ వరకు 52డి నెంబర్ బస్సు సర్వీసు నడుస్తోంది. విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలు నిత్యం ఆర్టీసీ బస్సులనే వాడుతుంటారు. కానీ బస్సులకు సమయపాలన లేకుండా పోయింది. ఉదయం 9 గంటల లోపు బస్సుల కోసం గంటల సేపు వేచి ఉండాల్సి వస్తోంది. తప్పక ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఉదయం, సాయంత్రం వేళల్లో ఎక్కువ సర్వీసులు ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బస్సుల కోసం రవీంద్రనగర్ చివరి బస్‌స్టాప్ వద్ద వేచి ఉన్న ప్రయాణికులు

## భక్తిశ్రద్ధలతో క్షీరఘటాభిషేకం

క్షీరఘటాలతో ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : హనుమంతువాక విజయదుర్గమ్మ ఆలయ 24వ వార్షికోత్సవంలో భాగం శుక్రవారం పెదగదిలి కూడలిలోని పోలమాంబ ఆలయం నుంచి 108 మంది మహిళలు క్షీరఘటాలను పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకుని వెళ్లి క్షీరాభిషేకం చేశారు. అనంతరం అమ్మవారిని విశేష అలంకరణ చేసి సహస్ర కుంకుమార్చన, పుష్పాభిషేకం నిర్వహించారు. శనివారం కోటికుంకుమార్చన, మహాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధానార్చకులు మారుదుల సంపత్‌కుమార శర్మ తెలిపారు. కమిటీ ప్రతినిధులు నాని, రాజు, వార్డు తెదేపా ఇన్‌ఛార్జి బుదుమూరి గోవింద్ తదితరులు పర్యవేక్షించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ఎంవీపీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారానికి భాజపా ప్రాధాన్యం ఇస్తుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 'జనతా వారధి.. ప్రజలవద్దకు ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి శుక్రవారం వినతుల స్వీకరణ ఉంటుందని, ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల నాయకులు ఎస్.వి.ఎస్.ప్రకాష్‌రెడ్డి, కేదారిని సుబ్రహ్మణ్యం, ఎన్. విజయానందరెడ్డి, శ్రీరంగం ధనేశ్వరరావు, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

## ఏయూలో ఆగని నిరసనలు

ఏయూ ప్రధాన ద్వారం వద్ద నిరసన తెలియజేస్తున్న ఏబీవీపీ ప్రతినిధులు

ఏయూప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థుల మధ్య నెలకొన్న వివాదాలకు సంబంధించి నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. శుక్రవారం అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో ఏయూ పరిపాలన భవనం వద్ద, ప్రధాన గేటు వద్ద ఆందోళనలు నిర్వహించారు. ఈనెల 17న జరిగిన ఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్సిటీ వీసీతో పాటు, పలువురి ఆచార్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఏబీవీపీ ప్రతినిధులు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబును కలిసి వివిధ అంశాలపై ఫిర్యాదు చేసి, కొన్ని ఆధారాలు అందించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ... అన్ని అంశాలను డిసిప్లినరీ కమిటీలో చర్చించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకట గోపి మాట్లాడుతూ... ఏయూ ఆర్ట్స్ కళాశాలలో కరపత్రాలు పంపిణీ చేసిన 8 మంది విద్యార్థులను ఏయూ సెక్యూరిటీ డీన్ ఆశ ఇమ్మాన్యుయేల్ రాజు గుర్తించారని, వారిపైనా తగిన చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్‌ను కోరారు.

## కొనసాగుతున్న దీక్ష

హెచ్‌బీకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే : కృష్ణవేణిపాలెం శ్రీ జ్ఞానానంద, రామానంద ఆశ్రమం పక్కనే ఉన్న శ్మశానవాటికకు వెళ్లే మార్గం కోసం కొన్ని రోజులుగా స్థానికులు నిర్వహిస్తున్న నిరాహార దీక్ష శుక్రవారం కొనసాగింది. అధికారులు స్పందించి.. సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## వర్సిటీ ప్రతిష్ఠ.. అందరి బాధ్యత

అల్లిపురం, న్యూస్‌టుడే : ఏయూలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను శాంతింపజేసి, వర్సిటీలో ప్రశాంత వాతావరణం తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందని పలువురు వక్తలు సూచించారు. దాబాగార్డెన్స్ దరి అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం విద్యార్థి, యువజన, దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడారు. వర్సిటీలో జరిగిన గొడవలపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించాలని కోరారు. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏయూ పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్, విశ్రాంత ఆచార్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు వేదుల, వెంకటరమణ, అజయ్, నాగరాజు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న విద్యార్థి, ప్రజా సంఘాల ప్రతినిధులు

## స్పందనకు వందనం

### ఎట్టకేలకు శుభ్రత పనులు

శివాజీపాలెం(మద్దిలపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 22వ వార్డు శివాజీపాలెం, పీతలవానిపాలెం ప్రాంతాల్లోని మురుగు కాలువల్లో పూడికలు తొలగించడం లేదని 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు స్పందించారు. తమ సిబ్బందితో పూడికలు తీయించి, పరిసరాలను శుభ్రం చేయించారు.

### అనధికార పార్కింగ్‌పై స్పందన

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాలాక్షినగర్ కైలాసగిరి కూడలి ప్రధాన రహదారిలో పోలీస్ గ్రౌండ్స్ గోడకు ఆనుకుని వాహనాలు పార్కింగ్‌చేసి వదిలేస్తున్నారని.. అక్కడ ఆకతాయిలు చేరి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ స్థానికులు 'ఈనాడు' మేమున్నాం. . మీకుతోడుగా దృష్టికి తీసుకురాగా.. దీనిపై శుక్రవారం వార్త ప్రచురితమైంది. ట్రాఫిక్ ఎస్సై ధర్మేంద్ర స్పందించి వాహనాలు తొలగించి సమస్య లేకుండా చేశారు.

### భవన వ్యర్థాల తొలగింపు

టీఐసీ పాయింట్ (ఆరిలోవ), న్యూస్‌టుడే : ఆరిలోవ హెల్త్ సిటీ దగ్గర ఉన్న క్రీడామైదానం దగ్గర పాత భవన నిర్మాణ వ్యర్థాలు పోగులుగా వేశారు. దీనివల్ల మైదానంలో ఆటలు ఆడుకునేందుకు వచ్చిన క్రీడాకారులు ఇబ్బంది పడుతున్నారు. సమస్య గురించి 'ఈనాడు'లో వచ్చిన వార్తకు స్పందించిన జీవీఎంసీ అధికారులు మైదానంలో వ్యర్థాలు తొలగించారు.

## పడితే.. ప్రమాదమే..!

ఆటోమోటివ్ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 16వ వార్డు కృష్ణా కళాశాల నుంచి ఇసుకతోట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే మార్గంలో ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయంలో ద్విచక్ర వాహన చోదకులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా.. ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## పూడిక పేరుకుపోయే..!

టీఐసీ పాయింట్ (ఆరిలోవ), న్యూస్‌టుడే : జీవీఎంసీ 11వ వార్డు పరిధి పాత ఆరిలోవ అంబేడ్కర్ కూడలి దగ్గర వంతెన కింద చెత్త పేరుకుపోయి మురుగు ముందుకు కదలడం లేదు. దీనివల్ల పరిసర ప్రాంతాల్లో విపరీతమైన దుర్వాసన వస్తోంది. కాలువలో చెత్త తొలగించి శుభ్రం చేయాల్సిన అవసరం ఉంది.

## తరలని వ్యర్థాలు..!

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : శివాజీపార్కు వెనుకగేటు భాగంలోని ఎంవీపీకాలనీ వీధుల్లో చెత్త పేరుకుపోతోంది. కొందరు ఇక్కడ చెత్తపోసి వెళ్లిపోతున్నారు. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. పందులు, పశుసంచారం, దోమల బెడద అధికంగా ఉంటోంది. తక్షణం అధికారులు స్పందించి పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మెరుగైన సేవలకు కృషి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని సిటీ యూనియన్ బ్యాంకు ప్రతినిధులు తెలిపారు. ఎంవీపీకాలనీ సెక్టార్-5లో ఏర్పాటు చేసిన నూతన బ్రాంచ్‌ని శుక్రవారం ప్రారంభించారు. త్వరలోనే మూడు కొత్త బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్పీ బైలింగ్ ప్రెస్ అధినేత సుమన్ ప్రకాష్, విజన్ డెవలపర్స్ ఎండీ మద్దినేని సురేష్‌బాబు, బ్యాంకు ఏజీఎం సత్యనారాయణ, మేనేజర్ రవికిరణ్ పాల్గొన్నారు.

రిబ్బన్ కత్తిరిస్తున్న బ్యాంకు ప్రతినిధులు

## చదరంగం పోటీలకు ఎంపిక

ఏయూప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదరంగం మహిళా జట్ల ఎంపికలు శుక్రవారం జరిగాయి. ఎంపికైన క్రీడాకారిణులను ఏయూ వ్యాయామ విద్య సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 21 నుంచి 23 వరకు సౌత్ జోన్ స్థాయి యూనివర్సిటీ పోటీలు గీతం యూనివర్సిటీలో జరుగుతాయన్నారు. పోటీలో ప్రతిభ చూపి, ఏయూకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారిణులకు సూచించారు.

ఎంపికైన విద్యార్థినులతో ఆచార్య విజయమోహన్

## పరమాత్ముడే.. ముక్తిమార్గం

ప్రసంగిస్తున్న షణ్ముఖశర్మ

ఎంవీపీకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే : మానవుడికి ముక్తి మార్గం చూపేది పరమాత్ముడే అని ప్రవచన కర్త సామవేదం షణ్ముఖశర్మ అన్నారు. విశాఖ రుషిపీఠం, సత్సంగం ఆధ్వర్యంలో ఎంవీపీకాలనీ సెక్టార్-6 ఏబీసీ పార్కులో శ్రీమద్ భాగవతం ప్రవచన యజ్ఞం రెండోరోజు శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా షణ్ముఖశర్మ పలు అంశాలపై ప్రవచనాలు బోధించారు.

## డీఆర్పీ పోస్టులు అమ్మేశారా..?

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మెప్మా ఆధ్వర్యంలోని మహా విశాఖ నగర పాలక సంస్థ డీఆర్పీ (డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్) పోస్టుల నియామకం రహస్యంగా చేపట్టినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నెలకు రూ.25 వేలు వేతనం కావడంతో, ఒక్కో పోస్టును రూ.3 లక్షలకు విక్రయించినట్టు సమాచారం. జీవీఎంసీ పరిధిలో ఆర్పీల విధులు పర్యవేక్షించడానికి నియమించిన డీఆర్పీలకు జోన్లు కూడా కేటాయించేశారు. వాస్తవంగా ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసి, అర్హులైన వారికి పరీక్ష నిర్వహించాలి. కాని జీవీఎంసీ యూసీడీ విభాగంలో పని చేస్తున్న ఓ ఉద్యోగి మొత్తం వ్యవహారం నడిపి, డబ్బులు వసూలు చేసినట్టు తెలుస్తుంది. ఆయా నియామకాలపై కమిషనర్ విచారణ చేయించి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## 28 వరకు 'సెక్షన్-30' అమలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగరంలో ప్రముఖుల పర్యటన దృష్ట్యా ఎక్కడా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకుండా ఈ నెల 28 వరకు సెక్షన్-30 అమల్లో ఉంటుందని ఏసీపీ కె.లక్ష్మణమూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనుమతి లేకుండా ఊరేగింపులు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు.

## రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు

ఏయూప్రాంగణం, న్యూస్‌టుడే : ఆరోగ్యంగా ఉన్న వారు రక్తదానం చేసి, ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడొచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఏయూలో నేషనల్ సైన్స్‌డే పురస్కరించుకుని ఏయూ స్టాటిస్టిక్స్, మ్యాథ్‌మెటిక్స్, అప్లైడ్ మ్యాథ్‌మెటిక్స్, పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ సంయుక్తంగా శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. లైన్స్ బ్లడ్ బ్యాంకు సిబ్బంది సహాయ, సహకారాలు అందించారు. ఆయా విభాగాల విద్యార్థులు, పరిశోధకులు దాదాపు 80 మంది పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఏయూ శాస్త్ర, సాంకేతిక కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, ఆచార్య బి.మునిస్వామి, ఆచార్య కె.నిరుపమదేవి, ఆచార్య కె.అనురాధ కామేశ్వరి, ఆచార్య ఎం.విజయశాంతి, ఆచార్య పి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

## మత్స్య సంపద వృద్ధిపై అవగాహన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : గిరిజన ప్రాంతాల్లోని జలాశయాలు, చెరువుల్లో చేపలు, ఆక్వాసాగు పద్ధతులపై గిరిజనులకు అవగాహన కల్పించారు. శుక్రవారం బీచ్‌రోడ్డులోని సీఎంఎఫ్ఆర్ఐ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు శాస్త్రవేత్తలు పాల్గొని.. మెలకువలు సూచించారు. మత్స్య సంపద వృద్ధితో గిరిజనుల జీవనోపాధి మెరుగుపడుతుందన్నారు. ఈ మేరకు అవసరమైన సాంకేతిక సహాయం అందజేస్తామని వివరించారు. గిరిజన ప్రాంతాల నుంచి 150 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జోకే కిజాకుడన్, శాస్త్రవేత్తలు డాక్టర్ జయశ్రీ, డాక్టర్ రితేష్ రంజన్, డాక్టర్ ఎస్.ఎం.రాజన్, డాక్టర్ రాజుబైతా తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు అనుమతులు జారీ

కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ నుంచి పాస్ తీసుకుంటున్న లక్ష్మణరావు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : సముద్ర జలాల్లోని ప్రత్యేక ఆర్థిక మండలి పరిధిలో చేపలవేట చేయడానికి వీలుగా కేంద్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో బోటు యజమానులకు యాక్సెస్ పాసులు జారీ చేస్తున్నారు. గుజరాత్ రాష్ట్రంలోని వీరావల్ హార్బర్ ఏరియాలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాస్‌లు విడుదల చేశారు. కార్యక్రమానికి ఏపీ మరపడవల ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు హాజరై యాక్సెస్ పాస్ తీసుకున్నారు. సముద్ర జలాల్లో మత్స్యవేటకు సంబంధించి ఇటీవల కేంద్ర మత్స్యశాఖ కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టింది. ఆ మేరకు పాస్ ఉంటేనే వేటకు అనుమతి ఉంటుందని మత్స్యశాఖ విశాఖ జిల్లా జేడీ పి.లక్ష్మణరావు తెలిపారు.

## ఏయూ సమాచారం

### వృక్షశాస్త్ర విభాగంలో కార్యశాల ప్రారంభం

ఏయూప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగంలో రెండు రోజుల పాటు నిర్వహించే కార్యశాల శుక్రవారం ప్రారంభమైంది. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర ఆచార్యులు బి.రవి ప్రసాదరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మొక్కలకు సంబంధించిన సంపూర్ణ జ్ఞానాన్ని పొందడమే వృక్షశాస్త్ర విద్యార్థుల ప్రథమ కర్తవ్యమన్నారు. భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ, బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా సంయుక్త సహకారంతో ఏర్పాటు చేసిన కార్యశాలలో పలు అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. ఏయూ శాస్త్ర, సాంకేతిక కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, సదస్సు కన్వీనర్ ఆచార్య ఎస్.బి.పడాల్, విభాగాధిపతి ఆచార్య డి.సంధ్యాదీపిక, ఆచార్య బి.సుజాత, పీకే.రత్నకుమార్, డాక్టర్ బలరామస్వామి, డాక్టర్ ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న ఆచార్య రవి ప్రసాదరావు

### గోడపత్రిక ఆవిష్కరణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయం సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న 'మీ ప్రమాణాలు తెలుసుకోండి' అవగాహన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఏయూ వీసీ ఆచార్య జీపీ.రాజశేఖర్ ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆచార్య సీవీఎన్.సత్యనారాయణరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

### బీఐఎస్ ప్రమాణాలపై అవగాహన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఏయూ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం 'మెకనైజింగ్ స్టాండర్డ్స్' పేరిట అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.శశి మాట్లాడుతూ... ఇంజినీరింగ్ వృత్తిలో బీఐఎస్ ప్రమాణాల ప్రాధాన్యం వివరించారు. ఎన్ఎస్‌టీఎల్ శాస్త్రవేత్త జీఎన్‌వీఎస్.కాశీవిశ్వేశ్వరరావు, బీఐఎస్ ఏయూ నోడల్ ఫ్యాకల్టీ ఆచార్య సీఎస్‌వీ.సత్యనారాయణ రెడ్డి పలు అంశాలపై మాట్లాడారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆచార్య వి.వి.ఎస్.కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శశి, తదితరులు

★ ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : విజయనగరం మహారాజా కళాశాల విద్యార్థులు శుక్రవారం ఏయూను సందర్శించారు.

### ఏయూలో న్యాయ దినోత్సవం

ఏయూప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ న్యాయ కళాశాలలో శుక్రవారం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ ఆచార్య సీతామాణిక్యం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థిని రహిమున్నీసా బేగం న్యాయ కళాశాలకు వాటర్ డిస్పెన్సర్‌ను వితరణగా అందించారు. కార్యక్రమంలో రాఘవయ్య, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

4th Anniversary Greetings
BITRA HEALTH CLINIC
❖ENT ❖DENTAL
❖HAIR TRANSPLANT
Dr. SRIKANTH BITRA
MDS, FHNO, FHT
Oral and Maxillofacial Surgeon
www.bitrahealthclinic.com
# 52-10-1/1, 4th Floor, Audi Showroom Building, Resapuvanipalem, Visakhapatnam-13. Cont: 9658511999, 9886367323

SUN FLOWER SCHOOL FLYING HIGH IN FLYING COLOURS !
Estd. 1978
సన్‌ఫ్లవర్ సిల్వర్ జూబ్లీ స్కూల్
48 YEARS OF
(An English Medium School (Recognised by the Govt. of A.P)
Mithilapuri VUDA Colony, Madhurawada, Visakhapatnam-41.
ACADEMIC CO-ORDINATORS
QUALIFIED WITH P.G TO LEAD A TEAM FOR STD I TO X
TEACHING FACULTY QUALIFIED TEACHERS FOR ALL SUBJECTS FOR L.K.G. to Std X, with good Communication Skills in English
Interview dts: 21st 22nd 23rd Feb 2026
Interested Candidates can send resumes to kumarisunflowerspl@yahoo.com Ph: 9849912049 | 2713326
Admissions are in progress
Nursery to 9th Std.

ప్రథమ వర్ధంతి

మీ చెరగని చిరునవ్వు మా మనస్సులో చిరస్థాయిగా నిలిచినా మీ మరణం మాకు తీరని లోటు. మీరు మా నుండి భౌతికంగా దూరమై సంవత్సరకాలం గడిచినా, మీ మధుర స్మృతులు మా నుండి వీడలేదు. మిమ్మలను మేము మరువలేదు. సదా మీ జ్ఞాపకాలు పదిలం. ఎప్పటికీ పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ శంకరశెట్టి తిరువేంగళ రత్నకుమార్ గారు
Project Officer, GVMC Education Dept.
మీ కుటుంబ సభ్యులు
సెల్: 9989799005, 9550977620

మా ప్రియమైన అమ్మకు అశ్రునివాళి

ప్రపంచంలో తీయనైన పదం అమ్మ. చెరగని చిరునవ్వుతో, మానవత్వం, మంచితనం, దైవభక్తి కలిగి, ప్రేమతో మమ్మల్ని పెంచి, విద్యా విలువలను విజ్ఞానాన్ని నేర్పించి, మమ్మలను ఉన్నతులుగా తీర్చిదిద్దుటలో ప్రధాన భూమిక మా అమ్మది. నీ మధుర స్మృతులు, అపూర్వ ప్రేమాభిమానాలు ఎన్ని జన్మలైనా మా హృదయాలలో పదిలంగా ఉంటాయి. నీ మరణం మాకు తీరనిలోటు. నీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ శ్రీమతి అడపా సులోచనదేవి గారు
W/o (లేటు) వెంకట వేణుగోపాలరావు గారు
జననం: 05-05-1945 మరణం: 10-02-2026
కుమారులు - కోడళ్ళు : మధుసూధనరావు - ఇందిర & శ్రీనివాస్ - సావిత్రి
కుమార్తె - అల్లుడు : మాధవీలత - దుర్గాప్రసాద్
తమ్ముళ్ళు : నారాయణరావు, వేణుగోపాలరావు
చెల్లెళ్ళు : నాగరత్నం, ఇందిర
మనుమలు : క్రిష్ణచైతన్య, సాయి శ్రీకర్, శ్రీచరణ్, శ్రీహాన్
మనుమరాళ్ళు : మనీషా, శ్రీహిత
మరియు కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు
పెద్దకర్మ: తేది. 21-02-2026 శనివారం డో.నెం. 13-574/8, సెక్టార్-2, సుందరయ్యనగర్, ఆరిలోవ, విశాఖపట్నంలో మా స్వగృహము నందు జరుపబడును.

(c) eenadu

# విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

## న్యాయ అవగాహన సదస్సు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం అందించడమే లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పని చేస్తుందని సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. శుక్రవారం ఏవీఎన్ కళాశాలలో న్యాయ సేవాధికార సంస్థ, భారతీయ న్యాయ సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఏవీఎన్ కళాశాల కరస్పాండెంట్ అదీప్‌భానోజీరావు, ప్రిన్సిపల్ కృష్ణకుమారి, న్యాయవాది ఆర్.శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్యాసినాయుడును సత్కరిస్తున్న కళాశాల ప్రతినిధులు

## మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 50వ వార్డు మురళీనగర్ సెక్టార్-8లోని చెత్త కుండీలు వ్యర్థాలతో నిండి, తీవ్ర దుర్వాసన వస్తోంది. దోమలు, ఈగలు ముసురుతున్నాయి. – ఆర్.కె.మణి ✓: సిబ్బందిని పంపించి చెత్త కుండీలను శుభ్రం చేస్తాం. – బి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

## తెలుగు.. దారి చూపే వెలుగు..

నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

మాధవధార, మురళీనగర్, న్యూస్‌టుడే

మన మాతృభాష తెలుగు అత్యంత మధురమైనది. ప్రాచీనమైనది. చరిత్ర పుటలు తిరగేసినా ఇతిహాసాలను కదిలించినా తెలుగు భాషా ఔన్నత్యం స్పష్టమవుతుంది. ఎందరో మహానుభావులు తమ రచనలతో ఆ ఘనతను చాటి చెప్పారు. ఇటీవల కాలంలో ఆ ప్రాభవం కాస్త మసకబారుతోంది. తల్లిభాషను కోల్పోయిన పుడు క్రమంగా ఆ జాతి ఉనికే ప్రశ్నార్థకం అవుతుంది. ఈ తరుణంలో జాతికి జీవనాడి వంటి తెలుగు పరిరక్షణకు ఉత్తరం నియోజకవర్గంలోని పలువురు కవులు కృషి చేస్తున్నారు. ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా కవుల తమ అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

**అమ్మ భాషలో మాట్లాడం వరం:** తెలుగు నేలలో పుట్టి తెలుగు భాష మాట్లాడే అదృష్టం కలగడం ఒక వరం. ఎంతో తపస్సు చేస్తే గాని లభించని ఫలం. అందుకే మనమంతా మాతృ భాషలో మాట్లాడటమే కాదు ఆచరణలో పెట్టాలి. చక్కని పలుకుబడులు, నుడికారాలకు పుట్టినిల్లు తెలుగు. భావానికి తగిన అక్షరాలను రాయడానికి అనువైనది మన మాతృ భాష. సమస్యలపై గళమెత్తాలన్నా.. మన భావాలను పూర్తి స్థాయిలో చెప్పాలన్నా మాతృభాషే సరైన మార్గం. – పి.యల్.వి.ప్రసాద్, కవి

**పిల్లలకు తల్లిదండ్రులే తెలియజేయాలి:** ఒకే పదంలో ఎన్నో నానార్థాలు తెలిపే మన మాతృ భాష తెలుగు అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఖండాంతరాలు దాటి వెళ్లినా పిల్లలకు మన మాతృ భాష గొప్పదనాన్ని తెలియజేయాలి. ఇంట్లో, కుటుంబ సభ్యులతో మనమంతా తెలుగులోనే సంభాషించాలి. సుమతి, వేమన శతకాలు, పద్యాలు చిన్నారులకు తల్లిదండ్రులు విధిగా నేర్పించాలి. అప్పుడే మాతృ భాషకు పునర్ వైభవం వస్తుంది. – దేవులపల్లి పద్మజ, కవయిత్రి

**వ్యవహారిక భాషలో సాహిత్యం ఉంటే:** అందమైన గుండ్రని అక్షరాలు, కమ్మనైన తేనెలొలుకు అమ్మ భాష తెలుగు. ప్రజలు ఎక్కువగా మాట్లాడే వ్యవహారిక భాషలోనే సాహిత్యం ఉండాలి. అప్పుడే ఎక్కువ మందికి చేరుతుంది. మాతృ భాషా అమలుకు ప్రభుత్వం పటిష్టమైన చట్టాలు రూపొందించాలి. భాషాభివృద్ధికి కృషి చేస్తున్న కవులు, రచయితలను ప్రోత్సహిస్తే తెలుగు మరింత వెలుగులీనుతుంది. – అడబాల సత్యనారాయణ, కవి

## నేడు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 26వ వార్డు లలితానగర్‌లోని లలితా పీఠం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతి స్వామి, పీఠం ఉత్తరాధిపతి దత్తేశ్వరానంద భారతి స్వామి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు. ఉదయం 5.30 గంటలకు పీఠం అర్చకుల మంత్రోచ్చారణ నడుమ వేంకటేశ్వర స్వామికి సుప్రభాత సేవ, సాయంత్రం 6.45 గంటలకు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం జరుగుతుందన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఎట్టకేలకు కుక్కల పట్టివేత

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 27వ వార్డు ద్వారకానగర్, సమీప కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లోని రహదారులపై ప్రయాణించాలంటే స్థానికులు హడలిపోతున్నారు. కుక్కలు గుంపులుగా స్వైర విహారం చేస్తూ ద్విచక్ర వాహనదారులు, పాదచారులను వెంబడిస్తూ పిక్కలు పీకేస్తున్నాయని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో 'పిక్కలు పీకేస్తున్నాయ్!' శీర్షికతో శుక్రవారం ప్రచురించిన వార్తకు వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి కుక్కల్ని తరలించే వాహనాన్ని రప్పించి ఆయా ప్రాంతాల్లోని శునకాలను పట్టివేయించారు. వీటిని నగరానికి దూరంగా అటవీ ప్రాంతంలో విడిచిపెట్టనున్నట్లు తెలిపారు.

కుక్కల్ని బంధిస్తున్న జీవీఎంసీ సిబ్బంది

## రూ.40 లక్షల బీమా చెక్కు అందజేత

మాధవధార, న్యూస్‌టుడే: ఎన్‌జీజీఓఎస్ కాలనీలోని ఎస్‌బీఐ మాధవధార శాఖలో ఖాతా కలిగి విద్యుత్తుషాక్‌తో ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులకు రూ.40 లక్షల బీమా చెక్కును బ్యాంకు అధికారులు శుక్రవారం అందజేశారు. జీవీఎంసీ 50వ వార్డు సత్యానగర్‌లో నివాసం ఉండే మిడితాన సత్తిబాబు(48) జీవీఎంసీ అవుట్ సోర్సింగ్ విభాగంలో లైన్‌మ్యాన్‌గా పనిచేసేవాడు. గతేడాది అక్టోబర్ 6న వీధి దీపాల మరమ్మతులు చేసేందుకు విద్యుత్తు స్తంభం ఎక్కేటప్పుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. అతను ఎస్‌బీఐ బ్యాంకులో ఏడాదికి రూ.2 వేలు చొప్పున ప్రమాద బీమా చెల్లించేవారు. దీంతో ఆయనకు బీమా వర్తించింది. బ్యాంకు రీజనల్ మేనేజర్ అభిషేక్ కుమార్, స్థానిక మేనేజర్ వై.నాయుడు చేతులమీదుగా సత్తిబాబు భార్య ఉమాజ్యోతికి రూ.40 లక్షల విలువైన చెక్కును అందజేశారు.

మృతుడి భార్య ఉమాజ్యోతికి బీమా చెక్కు అందజేస్తున్న బ్యాంకు అధికారులు

## అ వీ ఇ వీ

### ■ జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపిక

సీతంపేట, న్యూస్‌టుడే: రాజేంద్రనగర్‌లో గల ప్రిజమ్ డిగ్రీ, పీజీ కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న **గిన్ని సిద్ధు** మార్చి నెలలో పంజాబ్‌లో జరగనున్న జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యాడు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గురువారం నిర్వహించిన అఖిల భారత అంతర విశ్వవిద్యాలయాల తైక్వాండో పోటీల్లో సిద్ధు ప్రతిభ చూపి జాతీయ పోటీలకు అర్హత సాధించాడు. అతన్ని కళాశాల కరస్పాండెంట్ డి.సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి విజయ్, అధ్యాపకులు శుక్రవారం అభినందించారు. జాతీయ పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు.

### ■ ఉరేసుకుని యువకుడి బలవన్మరణం

శ్యామ్‌కుమార్ (పాతచిత్రం)

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు భీమిలి సీఐ తిరుమలరావు పేర్కొన్నారు. ఆ వివరాలిలా.. విశాఖలోని వన్‌టౌన్ ప్రాంత కోటవీధికి చెందిన రాజాన శ్యామ్‌కుమార్(26) హైదరాబాద్‌లో ప్రయివేటు ఉద్యోగం చేస్తున్నాడు. అక్కడ ఓ యువతితో సాగించిన ప్రేమ వ్యవహారంలో ఆమె ఆత్మహత్యకు పాల్పడగా.. శ్యామ్‌కుమార్‌పై జీడిమెట్ల పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు నిందితుడి కోసం గాలిస్తుండడంతో వారి నుంచి తప్పించుకుని ఈనెల 18వ తేదీన భీమిలిలోని ఓ లాడ్జిలో దిగాడు. ఈ క్రమంలో శ్యామ్‌కుమార్ గదిలోని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఉన్నట్లు శుక్రవారం ఉదయం గమనించిన లాడ్జి నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుని వద్ద లభించిన ఓ లేఖలో తన చావుకు ఎవరూ బాధ్యులు కారని ఉంది. మృతుడికి తల్లి, సోదరుడు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు శవాన్ని భీమిలి సీహెచ్‌సీ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

### ■ బంగారు తాళిబొట్టు అందజేత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 31వ వార్డుకు చెందిన నవ వధువు జ్యోతికి 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు బంగారు తాళిబొట్టు అందజేశారు. శుక్రవారం ఆయన వధువు ఇంటికి వెళ్లి ఆశీర్వదించారు. పేద కుటుంబాల్లో యువతీ, యువకుల వివాహానికి తన వంతు సాయం చేస్తున్నానని, అందులో భాగంగానే తాళిబొట్టు అందించానని నాగరాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు శాలివాహన్, యాదగిరి శ్రీను, అప్పారావు, సరస్వతి, సంధ్య, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

తాళిబొట్టు అందజేస్తున్న కార్పొరేటర్ నాగరాజు

### ■ డీఆర్పీ పోస్టులు అమ్మేశారా..?

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మెప్మా ఆధ్వర్యంలోని మహా విశాఖ నగర పాలక సంస్థ డీఆర్పీ (డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్) పోస్టుల నియామకం రహస్యంగా చేపట్టినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నెలకు రూ.25 వేలు వేతనం కావడంతో, ఒక్కో పోస్టును రూ.3 లక్షలకు విక్రయించినట్టు సమాచారం. జీవీఎంసీ పరిధిలో ఆర్పీల విధులు పర్యవేక్షించడానికి నియమించిన డీఆర్పీలకు జోన్లు కూడా కేటాయించేశారు. వాస్తవంగా ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసి, అర్హులైన వారికి పరీక్ష నిర్వహించాలి. కాని జీవీఎంసీ యూసీడీ విభాగంలో పని చేస్తున్న ఓ ఉద్యోగి మొత్తం వ్యవహారం నడిపి, డబ్బులు వసూలు చేసినట్టు తెలుస్తుంది. ఆయా నియామకాలపై కమిషనర్ విచారణ చేయించి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రైల్వే సమస్యలపై విన్నపం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విశాఖ పశ్చిమం పరిధిలోని రైల్వేకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించాలని ఎమ్మెల్యే గణబాబు కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రాను కలిశారు. కంచరపాలెం ప్రాంతంలో సురక్షిత రైల్వే క్రాసింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. 56వ వార్డు చాకలిగడ్డ, పైడిమాంబకాలనీ, దయానంద్‌నగర్, రాజీవ్‌కాలనీ, ముత్యమాంబకాలనీ నివాసితుల రాకపోకలకు వీలుగా పాదచారుల వంతెన ఏర్పాటు చేయాలన్నారు. సింహాచలం రైల్వేస్టేషన్‌లో నూతనంగా నిర్మించిన పాదాచారుల వంతెనపై స్థానిక నివాసితుల రాకపోకలకు అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.

## అనుమతులు రద్దు చేయాలని డిమాండ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కలెక్టరేట్ కూడలి సమీప ఆఫీషియల్ కాలనీ మూడోలైన్‌లో, పెదజాలరిపేట వద్ద ఏర్పాటు చేసే బార్ అండ్ రెస్టారెంట్లకు జారీ చేసిన లైసెన్స్‌లు రద్దు చేయాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ మేరకు పెదజాలరిపేట, ఆఫీషియల్‌కాలనీలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఆసుపత్రులు, విద్యా సంస్థలు, ఆలయాలకు సమీపంలో ఉన్న ప్రాంతాల్లో బార్లు ఏర్పాటు చేస్తే.. నిత్యం ఘర్షణలు జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జ్యోతి, ఏఐటీయూసీ నాయకులు వెంకటేశ్వరరావు, ఇతర పార్టీల నాయకులు కొప్పుల రామ్‌కుమార్, కొండా దేవి తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

సమావేశంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు డాక్టర్ జోకే కిజాకుడన్, డాక్టర్ జయశ్రీ తదితరులు

## మత్స్య సంపద వృద్ధిపై అవగాహన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లోని జలాశయాలు, చెరువుల్లో చేపలు, ఆక్వాసాగు పద్ధతులపై గిరిజనులకు అవగాహన కల్పించారు. శుక్రవారం బీచ్‌రోడ్డులోని సీఎంఎఫ్ఆర్ఐ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు శాస్త్రవేత్తలు పాల్గొని మెలకువలు సూచించారు. మత్స్య సంపద వృద్ధితోగిరిజనుల జీవనోపాధి మెరుగుపడుతుందన్నారు. ఈ మేరకు అవసరమైన సాంకేతిక సహాయం అందజేస్తామని వివరించారు. గిరిజన ప్రాంతాల నుంచి 150 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జోకే కిజాకుడన్, శాస్త్రవేత్తలు డాక్టర్ జయశ్రీ, డాక్టర్ రితేష్ రంజన్, డాక్టర్ ఎస్.ఎం.రాజన్, డాక్టర్ రాజుబైతా తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు పాసులు జారీ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : సముద్ర జలాల్లోని ప్రత్యేక ఆర్థిక మండలి పరిధిలో చేపలవేట చేయడానికి వీలుగా కేంద్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో బోటు యజమానులకు యాక్సెస్ పాసులు జారీ చేస్తున్నారు. గుజరాత్ రాష్ట్రంలోని వీరావల్ హార్బర్ ఏరియాలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాస్‌లు విడుదల చేశారు. కార్యక్రమానికి ఏపీ మరపడవల ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు హాజరై యాక్సెస్ పాస్ తీసుకున్నారు. సముద్ర జలాల్లో మత్స్యవేటకు సంబంధించి ఇటీవల కేంద్ర మత్స్యశాఖ కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టింది. ఆ మేరకు పాస్ ఉంటేనే వేటకు అనుమతి ఉంటుందని మత్స్యశాఖ విశాఖ జిల్లా జేడీ పి.లక్ష్మణరావు తెలిపారు.

కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ నుంచి పాస్ తీసుకుంటున్న లక్ష్మణరావు

## ఏయూ ప్రతిష్ఠ.. అందరి బాధ్యత

రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న విద్యార్థి, ప్రజా సంఘాల ప్రతినిధులు

అల్లిపురం, న్యూస్‌టుడే : ఏయూలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను శాంతింపజేసి, వర్సిటీలో ప్రశాంత వాతావరణం తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందని పలువురు వక్తలు సూచించారు. డాబాగార్డెన్స్ దరి అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం విద్యార్థి, యువజన, దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడారు. వర్సిటీలో జరిగిన గొడవలపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించాలని కోరారు. వెంటనే బాధ్యులపై చర్యలకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏయూ పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్, విశ్రాంత ఆచార్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు వేమన, వెంకటరమణ, అజయ్, నాగరాజు, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## ఘనంగా సహృదయ సాహితి వార్షికోత్సవం

సీతంపేట, న్యూస్‌టుడే: సహృదయ సాహితి సంస్థ 46వ వార్షికోత్సవాన్ని శుక్రవారం విశాఖ పౌర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. సెంచూరియన్ వర్సిటీ కులపతి ఆచార్య జీఎస్ఎన్‌రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. నాలుగున్నర దశాబ్దాల సాహిత్య సేవలో ప్రతివారం సాహిత్య సమావేశాలు నిర్వహిస్తూ తెలుగు భాష ఔన్నత్యానికి సంస్థ సభ్యులు కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు 3544 సమావేశాలు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సహృదయ సాహితి అధ్యక్షులు శేఖరమంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ ఉగాది పురస్కారాలు, అష్టావధానాలు, పుస్తకావిష్కరణలు, సాహిత్య ప్రసంగాలు వంటి విశిష్ట కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాతీయ కవితల పోటీల విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఆచార్య బేతవోలు రామబ్రహ్మం, డాక్టర్ డీవీ సూర్యారావు, డాక్టర్ శిరీష్, సీహెచ్ చిన సూర్యనారాయణ, భాగవతుల సత్యనారాయణ మూర్తి, డాక్టర్ కె.మలయవాసిని, డాక్టర్ సూరపునేని విజయ కుమార్, వి.ఎస్.ఆర్.సోమయాజులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న జీఎస్ఎన్ రాజు, సాహితి సంస్థ సభ్యులు

## 28 వరకు 'సెక్షన్-30' అమలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగరంలో ప్రముఖుల పర్యటన దృష్ట్యా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకుండా ఈ నెల 28 వరకు సెక్షన్-30 అమల్లో ఉంటుందని ఏసీపీ కె.లక్ష్మణమూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్, జిల్లా పరిషత్, రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, ఏయూ, జగదాంబకూడలి, సిరిపురం తదితర ప్రాంతాల్లో ఎక్కడా అనుమతి లేకుండా ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించకూడదన్నారు.

## ఎక్కడి వాహనాలు అక్కడే!

ఐటీఐ కూడలి నుంచి ఎన్ఏడీకి వెళ్లే రహదారిలోని 104 కూడలి వద్ద శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగడంతో గంటల తరబడి వాహనాలు నిలిచిపోయాయి. విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కార్యాలయాలకు, కంపెనీలకు హాజరుకావాల్సి వారంతా పక్కనున్న వీధుల్లోని సందుల్లో నుంచి ప్రయాణాలు కొనసాగించారు. ఈ ప్రాంతంలో తరచూ ఇదే సమస్య వస్తోందని వాపోయారు. విషయం తెలుసుకున్న 5వ పట్టణ పోలీసులు వచ్చి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు. – న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

## కొనసాగుతున్న క్రికెట్ పోటీలు

మురళీ (5 వికెట్లు) ప్రకాష్‌రెడ్డి (76 పరుగులు)

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : డాక్టర్ శేఖర్‌రావు స్మారక క్రికెట్ పోటీల్లో భాగంగా శుక్రవారం ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో జోలీరోవర్స్ జట్టు 21 పరుగుల తేడాతో సూపర్‌స్టార్స్ సీసీ జట్టుపై గెలుపొందింది. జోలీరోవర్స్ బౌలర్ ఆర్.మురళీ 5 వికెట్లు తీశాడు. మరో మ్యాచ్‌లో శివాజీ సీసీ జట్టు 9 వికెట్ల తేడాతో అసోసియేషన్ భీమిలి జట్టుపై విజయం సాధించింది. శివాజీ జట్టులో సాయి 75 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రైల్వే స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్ జట్టు 48 పరుగుల తేడాతో శ్రీగణేష్ సీసీ జట్టుపై గెలుపొందింది. విజేత జట్టు క్రీడాకారులు వై.జగదీష్ 64, టి.లోకేశ్ 59 పరుగులు చేశారు. రెండో మ్యాచ్‌లో ప్రొఫెషనల్ సీసీ జట్టు 3 వికెట్ల తేడాతో ఆశ్రయ సీసీ జట్టుపై గెలుపొందింది. విజేత జట్టులో కె.ప్రకాష్‌రెడ్డి 76 పరుగులు చేశాడు.

## భద్రాచలం ఆలయానికి రూ. లక్ష విరాళం

పీఆర్వో సాయిబాబాకు రూ.లక్ష విరాళం అందిస్తున్న భక్తులు

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామికి వారానికి ఒకసారి ఉండే పసిడి కవచాల అలంకారం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. బంగారు వర్ణంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు మెరిసిపోవటంతో భక్తులు వీక్షించి మురిసిపోయారు. నిత్య కల్యాణంలో భాగంగా ఉప ప్రధానార్చకుడు రామస్వరూప్ పర్యవేక్షణలో మాంగళ్య ధారణ తలంబ్రాల వేడుక సంతోషాన్ని చాటింది. విశాఖపట్నంలోని సీతమ్మధారకు చెందిన కె.అపురూప అనే భక్తురాలు కుటుంబ సమేతంగా వచ్చి రామయ్యను దర్శించుకొని మొక్కు తీర్చుకున్నారు. రూ.1,11,116 విరాళాన్ని పీఆర్వో సాయిబాబా ద్వారా అన్నదానం ఖాతాకు జమ చేశారు.

## ఎరక్కపోయి.. ఇరుక్కుపోయే...!

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : నగరంలోని చావులమదుం కూడలి రైల్వే పైవంతెన కింద మార్గంలో లారీ ఇరుక్కుపోయిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఆ వివరాలు... కాన్వెంట్‌కూడలి నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లేందుకు ఓ లారీ డ్రైవర్ రైల్వే వంతెన కింది మార్గాన్ని ఎంచుకున్నాడు. అయితే ఆ మార్గంలో భారీ వాహనాలు వెళ్లకుండా అడ్డుగా పెట్టిన హైట్‌గేజ్ గర్డర్‌ను బలంగా ఢీకొట్టి ముందుకెళ్లాడు. వంతెన ఎత్తును అంచనా వేయడంలో పొరబడి దూసుకెళ్లడంతో లారీ ఇరుక్కుపోయింది. సమాచారం అందుకున్న హార్బర్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ట్రాఫిక్‌ను మళ్లించారు. అనంతరం లారీ తొట్టె పైభాగానికి వెల్డింగ్ చేయించి, తొలగించారు. ఆ తర్వాత లారీ ముందుకెళ్లింది. డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. లారీ సాధారణ వేగంతో ప్రయాణిస్తే... హైట్‌గేజ్ వద్దే నిలిచిపోయేదని వారు పేర్కొన్నారు. ఆర్పీఎఫ్, రైల్వే అధికారులు వంతెనను పరిశీలించి, రైల్వే ట్రాక్‌లకు ఎలాంటి నష్టం జరగలేదన్నారు.

వంతెన కింద ఆగిపోయిన లారీ

## త్రుటిలో తప్పిన ప్రమాదం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కలెక్టరేట్ కూడలిలో శుక్రవారం ఉదయం త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఆ వివరాలు.. 11 గంటల సమయంలో ప్రైవేటు నీటి ట్యాంకర్ వ్యాన్ కలెక్టరేట్ కూడలి మీదుగా ప్రయాణిస్తుంది. స్థానిక స్పీడ్‌బ్రేకర్ దాటుతుండగా క్యాబిన్‌కు, ట్యాంకర్‌కు మధ్యలో ఉన్న ఇరుసు విరిగిపోయింది. దీంతో ఆ వాహనం ఒక్కసారిగా భారీ కుదుపునకు గురై, రోడ్డు మధ్యలోనే ఆగిపోయింది. ఆ సమయంలో ఇతర వాహనాల రాకపోకలు లేకపోవడంతో ప్రమాదం తప్పినట్టైంది. వెంటనే ట్యాంకర్‌ను పక్కకు తొలగించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. నిత్యం నగరంలో నీటిని సరఫరా చేసే ట్యాంకర్ల సామర్థ్యంపై తనిఖీలు లేకపోవడంతోనే ప్రమాదం జరిగిందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

కలెక్టరేట్ కూడలిలో నిలిచిపోయిన వాటర్ ట్యాంకర్

## సామాజిక సేవలతో ఆత్మసంతృప్తి

వన్‌టౌన్, న్యూస్‌టుడే :సామాజిక సేవలతోనే ప్రతి ఒక్కరికీ ఆత్మసంతృప్తి కలుగుతుందని మట్టపల్లి హనుమంతురావు అన్నారు. శుక్రవారం పాతనగరంలోని వివేకానంద సేవా సంస్థ ఆవరణలో దివంగత మట్టపల్లి చలమయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా చలమయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన తనయుడు హనుమంతురావు చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదానం చేశారు. ఆశ్రమానికి 4 బస్తాల బియ్యం అందించారు. సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సభ్యులు సత్తిబాబు, సూర్య చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు అందజేస్తున్న హనుమంతురావు

## కనకమహాలక్ష్మికి విదేశీయుల పూజలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరంలోని బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని శుక్రవారం ఈజిప్టు దేశానికి చెందిన పలువురు దర్శించుకొని పూజలు చేశారు. భారతీయ సంప్రదాయ వస్త్రధారణలో ఆలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను అధికారులు, వేదపండితులు వివరించారు. వారికి అనువాదకులు సహాయ, సహకారాలు అందించారు.

అమ్మవారి ఆలయంలో ఈజిప్టు వాసులు

## యువతి అదృశ్యంపై ఫిర్యాదు

మాధవధార, న్యూస్‌టుడే: స్నేహితురాలి ఇంటికి వెళ్తొస్తానని ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైంది. కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాలు.. కంచరపాలెంలో నివాసముంటున్న యువతి(18) గురువారం స్నేహితురాలి ఇంటికి వెళ్తానని చెప్పి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. చుట్టు పక్కల, తెలిసిన వారిని వాకబు చేసినప్పటికీ ఎటువంటి ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




## ప్రథమ వర్ధంతి

మీ చెరగని చిరునవ్వు మా మనస్సులో చిరస్థాయిగా నిలిచినా మీ మరణం మాకు తీరని లోటు. మీరు మా నుండి భౌతికంగా దూరమై సంవత్సరకాలం గడిచినా, మీ మధుర స్మృతులు మా నుండి వీడలేదు. మిమ్ములను మేము మరువలేదు. సదా మీ జ్ఞాపకాలు పదిలం. ఎప్పటికీ పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ...

కీ.శే. శంకరశెట్టి తిరువెంగళ రత్నకుమార్ గారు

Project Officer, GVMC Education Dept.

మీ కుటుంబ సభ్యులు

సెల్: 9989799005, 9550977620

(A Govt. of India Enterprise)

REPCO BANK

Grow with us! Govt. of India Enterprise

VIZAG BRANCH, 1st Floor, # 48-14-4, Above Canara Bank, Asilmetta, Ramatalkies Road, Visakhapatnam-530016.

Ph : 0891-2559258, Cell : 94907 98586 / 78248 63206

E-mail : repcobank.co.in, Website : repcobank.com

INTEREST ON FIXED DEPOSIT

8.00% P.A. Senior Citizens / VRS above 55 Years / Defence and Para Military Personnel above 50 Years

*Conditions Apply *Transactions with Members Only

Loan Against Land & Building Upto 75% of Market Value

Avail Gold Loan Upto Rs.10,000/- Per Gram

LOCKER FACILITY AVAILABLE

KVB Karur Vysya Bank Smart way to bank

THE KARUR VYSYA BANK LTD., Kakinada- Bhanugudi Branch, D.No.2-27-14/1, Gokula Street, Srinagar, Bhanugudi Junction, Kakinada, Andhra Pradesh -533003.

TENDUR CUM AUCTION OF VEHICLE

Name of the Borrower: Mrs. Vuyyuri Soujanya, W/o. Gopivarma (A/c No. 4871775000000368)

| Reg.No | MAKE/MODEL/Mfg Year | Reserve Price | EMD |
|---|---|---|---|
| AP 40 DB 8337 | MARUTI SUZUKI - GRAND VITAARA BREZZA SMART HYBRID SIGMA 1.5L 5MT 2024 | Rs. 8,50,000/- | Rs. 85,000/- |

- Vehicle available for Inspection: During Bank working hours at The Karur Vysya Bank Ltd., Divisional Office, Dr.No. 47-10-15, Shop No.1, A G Avenue, First Floor, Opp: Pollock School, 2nd Lane, Dwarakanagar, Visakhapatnam-530016.
- Venue of Auction: The Karur Vysya Bank Ltd., Divisional Office (controlling office), Dr.No.47-10-15, Shop No.1, A G Avenue, First Floor, Opp: Pollock School, 2nd Lane, Dwarakanagar, Visakhapatnam-530016.
- Date/Time of Auction: 27.02.2026 at 04.00 PM (Bids accepted upto 02.00 PM)
- Bank reserves the right to postpone or cancel or modify any terms and conditions of this sale without adducing any reasons and decision of the Bank will be final and binding on all parties and in all respects.
- The vehicle will be sold in "As is where is and whatever there is" condition.
- The Bank reserves its right to accept/reject any tender without assigning any reason thereof.
- Successful bidder has to pay applicable GST charges.

For further details and applications of tender along with terms & conditions of auction, you may visit The Karur Vysya Bank Ltd., Kakinada - Bhanugudi Branch at the above address or The Karur Vysya Bank Ltd, Divisional office, 2nd Lane, Dwarakanagar, Visakhapatnam.

For further details & and Terms & conditions of the auction/sale, Please contact: : 95025 46161

Date: 20-02-2026 Branch Manager

కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న నాయకులు

## కంటి వైద్య శిబిరానికి స్పందన

గాజువాక, న్యూస్‌టుడే: మహాత్మా, మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లిబియాపాలెంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాజపా కన్వీనర్ కరణం రెడ్డి నర్సింగరావు, తెదేపా ఉపాధ్యక్షుడు పులి రమణారెడ్డి, నిర్వాహకుడు జాగరపు శ్రీను పాల్గొన్నారు.

# గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

## నేడు నీటి సరఫరా నిలిపివేత

గాజువాక, న్యూస్‌టుడే: కేబీఆర్ నీటి పంపుహౌస్ వద్ద విద్యుత్తు మరమ్మతుల కారణంగా ఈనెల 21న 70, 71, 72, 73, 74, 75, 76, 64, 65 వార్డుల్లో నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు జీవీఎంసీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యామ్నాయంగా ఆయా చోట్ల ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తామని పేర్కొన్నారు.

అగనంపూడి, న్యూస్‌టుడే: గాజువాక జోన్-6 పరిధిలో పలు వార్డుల ప్రజలకు శనివారం నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ఈఈ కేదార్‌నాథ్ తెలిపారు. ఉక్కు, కేబీఆర్ పంప్ హౌస్ వద్ద మరమ్మతుల కారణంగా 70, 71, 72, 73, 74, 75, 76 వార్డులతో పాటు 64, 65 వార్డులకు నీటి సరఫరా జరగదన్నారు. ప్రత్యామ్నాయంగా ఆయా ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామని వివరించారు.

సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

## సీఎం సహాయ నిధి అందజేత

మల్కాపురం, న్యూస్‌టుడే: పారిశ్రామికవాడలో జీవీఎంసీ 62, 58, 60వ వార్డులకు చెందిన నలుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ. 1.80 లక్షల చెక్కులను ఎమ్మెల్యే గణబాబు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర ఎస్సీసెల్ అధికార ప్రతినిధి నీలాపు జోగి, పార్టీ నాయకులు కోరిబిల్లి రాము, శీరం ఉమామహేశ్వరి, పోతాబత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే

?: పాతకర్ణవానిపాలెంలో కాలువలు పొడవ్వాయి. సీసీ డ్రైనేజీ నిర్మించి ఇబ్బందులు తీర్చాలి. -రామరాజు, కణితిరోడ్డు

✓: వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను పంపి అవసరమైన చర్యలు తీసుకుంటాం. -రాయల్‌బాబు, ఇ.ఇ.

?: కూర్మన్నపాలెం ఐటీఐ రోడ్డులో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. -పరశురాం, కూర్మన్నపాలెం ✓: సిబ్బందికి తగిన ఆదేశాలిస్తాం. -కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్.

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 92వ వార్డు వెంకటాపురం ప్రధాన కాలువల్లో పూడికలతో వర్షపు నీరు స్తంభించిపోయింది. నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోంది. -అప్పారావు, వెంకటాపురం ✓: సిబ్బందిని పంపించి పూడికలు తొలగింపు చర్యలు తీసుకుంటాం. -గోవింద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: జీవీఎంసీ 91వ వార్డు రామకృష్ణానగర్ కొండవాలు ప్రాంతంలోని మెట్లు మరమ్మతులు చేపట్టాలి. -జగ్గారావు, రామకృష్ణానగర్ ✓: మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. -వెంకటలక్ష్మి, పనుల విభాగం ఏఈ

### కాలువలు శుభ్రం చేశారు

స్పందనకు వందనం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఉక్కు నిర్వాసితకాలనీల్లో డ్రైనేజీ సమస్యపై 'ఈనాడు'లో వచ్చిన వార్తలకు సంబంధిత అధికారులు స్పందించారు. 74, 75 వార్డుల్లో పాత కాలువల్లో పూడికను వెలికి తీయడానికి అవసరపు సిబ్బందిని రంగంలోకి దింపారు.

## తెలుగు భాషకు వెలుగునీడ

నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

గాజువాక, న్యూస్‌టుడే: కమ్మనైన అమ్మభాషను జనబాహుళ్యంలోకి తీసుకెళ్తారు. తెలుగు వెలుగులను పట్టంకట్టి తోడు నీడగా నిలిచారు. దశాబ్దాలుగా గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో మాతృభాషా వికాస కార్యక్రమాల్లో తమదైన ముద్ర వేసుకున్న గాజువాకకు చెందిన సాహిత్యసుధ సంస్థ వ్యవస్థాపకులు అద్దంకి రాఘవాచార్యులు, కలం స్నేహితుల బృందం సభ్యుడు బలివాడ సత్యారావు ముందు వరుసలో నిలిచారు. నేడు అంతర్జాతీయ మాతృభాషా దినం సందర్భంగా వీరు చేస్తున్న సాహితీ సేద్యం వారి మాటల్లోనే..

### 25 ఏళ్లుగా సాహితీ సేవ

సరిగ్గా పాతికేళ్లక్రితం బీహెచ్‌పీవీలో పనిచేస్తున్న తాను ఎందరో భాషాభిమానులను కలుపుకొని సాహిత్య సుధ పేరుతో ప్రత్యేక సాహితీ వేదికను ఏర్పాటు చేశా. పాశ్చాత్య భాష మోజులో పడి అమ్మతుల్యమైన తెలుగుకు అన్యాయం జరుగుతుందని తెలుసుకుని ప్రతివారం సాహిత్య కార్యక్రమాలు నిర్వహించి భాషా వికాసానికి కృషిచేశా. గాజువాక, పెదగంట్యాడ శాఖ గ్రంథాలయంలో కాకాకొండ, ఇతర సాహితీ సంస్థలతో వారం వారం తెలుగు కవుల జయంతులు, వర్ధంతులు, వారు రచించిన గ్రంథాల సమీక్ష చేపడుతున్నాం. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మాతృభాషా వైభవానికి వివిధ పోటీలు నిర్వహించడం ద్వారా తమ సంస్థ పాతికేళ్ల ప్రస్థానం పూర్తి చేసుకుంది. -అద్దంకి రాఘవాచార్యులు, సాహిత్య సుధ వ్యవస్థాపకులు

ఉత్తరాంధ్ర జిల్లాల్లో తెలుగు భాషాభిమానులు, కవులు, కళాకారులతో 2020లో కేవలం 20మందితో 'కలం స్నేహితులు' పేరుతో వాట్సాప్ గ్రూపు పెట్టి తెలుగు భాష పరిరక్షణకు నిరంతర ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం. ఇప్పటికి 120 మంది కవులు, కళాకారులు తమ గ్రూపులో ఉన్నారు. ప్రతి

### వాట్సాప్ గ్రూపుతో గుర్తింపు

రోజు సాహిత్య వికాస కార్యక్రమాలు, కవితల పోటీలు, మినీ కథలు, పాటల పోటీలు జరుపుతున్నాం. ఏడాదికోసారి కలం స్నేహితుల వేదికగా సభలు, సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. మాతృభాషను కాపాడుకోకపోతే భవిష్యత్తులో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగవుతాయి. విద్యార్థులు, యువతను కలుపుకొని అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం. -బలివాడ సత్యారావు, కలం స్నేహితులు, (గ్రూపు సభ్యులు)

### అమ్మభాషతోనే.. మనో వికాసం

మల్కాపురం, న్యూస్‌టుడే: అమ్మభాష మొదట గురువు కాబట్టి అది మాతృభాష అయింది. అమ్మ నేర్పే అ..ఆ..లే పిల్లలకు పునాదిరాళ్లు కాబట్టి అమ్మభాషలో విద్యను బోధిస్తే వారు సరిగా ఆలోచించి, ఆచరిస్తారు. గిడుగురామ్మూర్తి అడుగుజాడల్లో తెలుగుభాష వ్యవహరించే భాషగా కీర్తి పొందింది. దీన్ని కాపాడుకోడానికి మాతృమూర్తులంతా గిడుగులుగా మారి తెలుగు భాషకు వెలుగు తేవాలి.



## భోజనం బాగుందా..

గోపాలపట్నం, న్యూస్‌టుడే: పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణ మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులోభాగంగా జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమకుమార్.. గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజనం రుచిచూశారు. పొలంబడి కార్యక్రమంలో విద్యార్థులు నాటిన ఆకుకూరలు, కూరగాయలు, తదితర మొక్కలను పరిశీలించారు. పదోతరగతి 100 రోజుల ప్రణాళికపై ఉపాధ్యాయులపై పలు సూచనలు, సలహాలు జారీ చేశారు. వై.స్వర్ణలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం రుచి చూస్తున్న డీఈవో ప్రేమకుమార్

## నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

కరాస, న్యూస్‌టుడే: మర్రిపాలెం వుడా లేఅవుట్, మోహర్‌మార్గ్, ఈపీఎఫ్ క్వార్టర్లు, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతాల్లో శనివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తుకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్, ఆపరేషన్ జోన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు బీకే నాయుడు తెలిపారు.

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: సిద్ధేశ్వరం, సమతానగర్, కోరాడ, వియ్యపువానిపాలెం, అయ్యన్నపాలెం, హెచ్‌బీకాలనీ, బర్మాకాలనీలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ, కర్ణవానిపాలెం, సుందరయ్యకాలనీ, స్వతంత్రనగర్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ నేడు విద్యుత్తు నిలిపి వేస్తున్నట్లు ఇ.ఇ. నాయుడు పేర్కొన్నారు.

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: గోపాలపట్నం టౌన్‌సెక్షన్‌లోని గాంధీనగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు శనివారం నిర్వహించనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ గోపాలపట్నం ఏఈ శ్యామ్‌సుందర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా గాంధీనగర్ ఏరియాలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

## 23న మిస్టర్ ఆంధ్ర పోటీలు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఈనెల 23న నగరంలో శివ వైజాగ్ బౌన్సర్స్ క్లాసిక్ ఓపెన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మిస్టర్ ఆంధ్ర బాడీబిల్డింగ్ పోటీల గోడపత్రికను 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు ఆవిష్కరించారు. శుక్రవారం పెదగంట్యాడలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ క్రీడాకారుడు బి.రాజారావు, పీఎస్ఆర్ గ్రూపు ఛైర్మన్ పెంటకోట శంకరరావు, స్వామి ఫిట్‌నెస్ జిమ్ కోచ్ గరికిన తాతారావు, జిల్లా నాయకులు రాజారావు, కోటిరెడ్డి, విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో లారీడ్రైవర్ మృతి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం బలపం పంచాయతీ ఇటుకబెడ్డలు గ్రామం వద్ద విద్యుదాఘాతానికి లారీ డ్రైవర్ మృతిచెందాడు. ఎస్సై వీరబాబు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గాజువాకకు చెందిన లారీడ్రైవర్ శ్రీనివాసరాజు(51) శుక్రవారం చింతపల్లి నుంచి చెరువూరు వద్ద జరుగుతున్న వంతెన నిర్మాణ పనుల కోసం జేసీబీ యంత్రాన్ని లారీలో తరలిస్తున్నారు. లారీ ఇటుకబెడ్డలు గ్రామ శివారుకు చేరుకోగా.. అక్కడ తక్కువ ఎత్తులోనున్న విద్యుత్తు తీగలకు పొక్లెయినర్ తగిలింది.. దీంతో లారీలో విద్యుత్తు ప్రవహించి డ్రైవర్ కూడా విద్యుదాఘాతానికి గురయ్యాడు. స్థానికులు కోరుకొండ పీహెచ్‌సీకి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించి చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. మరో ఇద్దరు లారీపై నుంచి దూకి చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చోరీలతో బెంబేలు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 92వ వార్డు ఇందిరానగర్‌లో వరుస చోరీలతో నివాసితులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఉపయోగిస్తున్న జీవీఎంసీ జేసీబీలోని సుమారు 140 లీటర్ల డీజిల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం ఉదయం చోరీ చేశారు. అలాగే ఇటీవల ఓ వ్యక్తికి చెందిన నాటుకోళ్లు పోయాయన్నారు. ఇళ్లముందు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు, ఆటోలోని పెట్రోల్, డీజిల్, బ్యాటరీలు మాయం చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నీటి వృథా పట్టదా?

మేహాద్రినగర్ మలుపులో లీకేజీ

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 89వ వార్డు ఎంఈఎస్ పంప్‌హౌస్ దరి మేహాద్రినగర్ మలుపు సమీపాన పైపులైను లీకేజీతో నీరు వృథాగా పోతోంది. ఇక్కడ ఎంఈఎస్, ఎన్‌డీవీ, జీవీఎంసీ పైపులైన్లు ఉన్నాయి. ఇందులో ఏదో ఒక సంస్థ విభాగానికి సంబంధించిన పైపులైను గత కొన్నాళ్లుగా నిరంతరం లీకేజీకి గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదులు స్పందించడం లేదంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి పైపులైన్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## బస్సు ఎక్కాలంటే.. సాహసం చేయాల్సిందే.!

మల్కాపురం, న్యూస్‌టుడే : విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు ఎక్కాలంటే అవస్థలు తప్పడం లేదు. పారిశ్రామికవాడలో విద్యాసంస్థలు అధికంగా ఉండడంతో రాకపోకలకు విద్యార్థులు బస్సులను ఆశ్రయిస్తుంటారు. అయితే బస్సులు తక్కువగా ఉండటం.. అవి కూడా దూరంగా ఆపుతుండటంతో విద్యార్థులు బస్సు ఎక్కేందుకు నానా యాతనలు పడుతున్నారు. బస్సుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉంది.

బస్‌స్టాప్ వైపు కాకుండా రహదారి మధ్యలో నిలిపిన సిటీ బస్సు

## సేవామార్గం... గోతుల మయం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : దర్పణం షీలానగర్ కూడలిలో జాతీయ రహదారి సేవామార్గం గుంతలతో అస్తవ్యస్తంగా ఉంది. సేవామార్గంపై సుమారు 100 మీటర్ల దూరంలో పెద్దఎత్తున ఎక్కడికక్కడే గుంతలు ఉండటంతో తరచూ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. షీలానగర్, వెంకటేశ్వరకాలనీ, హరిజన జగ్గయ్యపాలెం, నరవ పరిసర ప్రాంతాలు పోయేందుకు ఇదే మార్గం. ఇటువంటి రహదారిపై రాకపోకలు సాగించేందుకు వీలుగా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## చిన్నారులకు నీడ కరవు

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక శివారు సింహగిరికాలనీలో దశాబ్దాలుగా సామాజిక భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం భవనం శిథిలావస్థకు చేరడంతో ఖాళీ చేశారు. ఎక్కడా అనువైన వసతుల్లేక సమీపంలోనే అద్దె భవనంలో నడుపుతున్నారు. ఎప్పుడో మున్సిపాలిటీ హయాంలో నిర్మించిన సామాజిక భవనాన్ని అంగన్‌వాడీగా ఉపయోగించుకుంటున్నారు. కొద్దిరోజులుగా భవనం శిథిలావస్థకు చేరడంతో చిన్నారుల ఇబ్బందులను గుర్తించి ఖాళీ చేసేశారు. ప్రస్తుతం అద్దె భవనంలో నడుపుతున్నారు. నిరుపయోగంగా ఉన్న భవనాన్ని ప్రత్యేక నిధులతో పునరుద్ధరించి వసతుల లోటు తీర్చాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

శిథిలావస్థలో సామాజిక భవనం

## ఆలిండియా మాస్టర్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ

గాజువాక, న్యూస్‌టుడే : మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పూర్‌లో ఈనెల 13 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించిన 45వ ఆలిండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో గాజువాకకు చెందిన ఇద్దరు క్రీడాకారులు పతకాలు సాధించారు. అండర్ 40 విభాగంలో ఇ.వి.ఎస్.ఆర్.కె. చైతన్య 5 కి.మీ రేస్ వాక్‌లో రజిత పతకం సాధించారు. అలాగే ఎస్‌బీఐ ఉద్యోగి, మాజీ సైనికుడు జి.సీతారామ్ 50ఏళ్ల విభాగంలో 100, 200 మీటర్ల రన్‌లో రెండు బంగారు పతకాలు, 400మీటర్ల రన్‌లో రజితం, 4×100 మీటర్ల రిలేలో మరో రజితం చేజిక్కించుకున్నారు. వరుసగా నాలుగు పతకాలు సాధించారు. వీరిద్దరూ త్వరలో థాయ్‌లాండ్‌లో జరిగే అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు భారత జట్టు తరపున పాల్గొంటారన్నారు.

సాధించిన పతకాలతో చైతన్య, సీతారామ్

## ఆసుపత్రిలో సదుపాయాలపై ఆరా

గోపాలపట్నం, న్యూస్‌టుడే : జిల్లా వైద్యవిధానపరిషత్ ఆసుపత్రుల సేవల సమన్వయాధికారి(డీసీహెచ్ఎస్)గా డాక్టర్ ఆర్.నరేంద్రసింగ్ గోపాలపట్నంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని శుక్రవారం సందర్శించారు. రికార్డులు, వైద్య సేవలను పరిశీలించారు. శస్త్రచికిత్స థియేటర్, మందుల నిల్వ, పంపిణీ కేంద్రం, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, ప్రసవాల సంఖ్యపై ఆరా తీశారు. ఆశా కార్యకర్తలు, సిబ్బంది విధుల నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. రోగుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రి పర్యవేక్షకురాలి సుజాత, వైద్యులు పాల్గొన్నారు.

ఆసుపత్రిని సందర్శిస్తున్న డీసీహెచ్ఎస్ నరేంద్రసింగ్

## కిక్ బాక్సింగ్ శిక్షణ తరగతులు ప్రారంభం

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడిలోని వేపచెట్టు కూడలిలో ఏవన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం కిక్ బాక్సింగ్ శిక్షణ తరగతులను రాష్ట్ర కిక్ బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు జి.ఆనందబాలు ప్రారంభించారు. స్థానిక అఖిలపక్ష నాయకులు బి.సత్యనారాయణ, జి.పూర్ణానందశర్మ, డి.వ్యాసశర్మ, కిక్ బాక్సింగ్ కోచ్ కె.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న ఆనందబాలు, తదితరులు

## బాలికలకు పుస్తక సామగ్రి పంపిణీ

గోపాలపట్నం, న్యూస్‌టుడే : గోపాలపట్నం జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలోని నాంది ఫౌండేషన్ ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులకు పుస్తక సామగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఎలమంచిలి స్వర్ణలత మాట్లాడుతూ.. బాలికల సర్వతోముఖాభివృద్ధి, అన్ని రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో 318 మంది విద్యార్థులకు సామగ్రి అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటలక్ష్మీ, రమా, గౌరీ, పరిమళ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తక సామగ్రిని అందజేసిన హెచ్ఎం స్వర్ణలత

## ఉక్కు స్థలాన్ని పరిరక్షించాలి

అగనంపూడి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 85వ వార్డు పరిధి కొండయ్యవలస బంగారమ్మ తల్లి ఆలయం వద్ద ఉక్కు భూసేకరణ విభాగానికి చెందిన స్థలం పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించడానికి ఇటీవల ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శంకుస్థాపన చేసినా పనులు జరగకుండా కొందరు స్థానిక నాయకులు అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. జీవీఎంసీ అధికారులు కలుగజేసుకుని తక్షణం ప్రహరీ నిర్మాణం పూర్తిచేయించాలని కోరారు. కాలనీ మహిళలు తుమ్మల మంగమ్మ, ఎల్.కవితమ్మ, మాదాసు వరలక్ష్మి, బలిరెడ్డి ఉమా, పామల లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునఃనిర్మాణానికి శ్రీకారం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాంలోని సంతోషిమాత ఆలయ పునఃనిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు గ్రామ ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రతినిధులు మాట్లాడుతూ శనివారం జీర్ణోద్ధరణ చేపట్టి మార్చి 6న పునఃనిర్మాణ శంకుస్థాపన చేపడతామన్నారు. భక్తులు, దాతలు విరాళాలు అందజేసి ఆలయ పునఃనిర్మాణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## బోధనలో భళా..

కరాస, న్యూస్‌టుడే

గతంలో అంగన్‌వాడీ కేంద్రాలంటే చిన్నారులు, గర్భిణులకు పోషకాహారం అందించే కేంద్రాలుగానే ఉండేవి. అయితే ప్రభుత్వం న్యూ ఎడ్యుకేషన్ పాలసీ(ఎన్ఈపీ)-2020 తీసుకువచ్చాక బోధన కేంద్రాలుగాను మారాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఈ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో బోధన చేసేలా తీర్చిదిద్దారు. ఈ సరికొత్త బోధనను అందిపుచ్చుకున్న 56వ వార్డులో ఉన్న రామ్మూర్తిపంతులపేట అంగన్‌వాడీ కేంద్రం మిగతా కేంద్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

**హబ్ కేంద్రాలుగా..** సమగ్ర అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా విశాఖపట్నంలో కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలను హబ్ కేంద్రాలుగా ఎంపికచేశారు. హబ్ అంటే అన్ని వసతులు, సౌకర్యాలతో కూడిన కేంద్రం అన్న మాట. చురుకైన టీచర్లు, ఇరవై మందికి పైగా పిల్లలు, అద్దెలేని పక్కా బిల్డింగ్‌లు వంటి వాటిని ఈ హబ్ కేంద్రాలకు ప్రామాణికంగా తీసుకుంటారు.

ఆట వస్తువులతో పిల్లలకు విద్యాబోధన

**ఆర్ఎల్‌హెచ్‌లో బోధన..** హబ్ కేంద్రాలుగా ఎంపిక చేసిన అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా రీడింగ్, లెర్నింగ్ మెటీరియల్(ఆర్ఎల్‌హెచ్)ను పంపిస్తారు. మూడు నుంచి ఐదు సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరిని బృందాలుగా చేసి ఆర్ఎల్‌హెచ్ మెటీరియల్ సాయంతో బోధిస్తారు. చిన్నారుల తల్లిదండ్రులకు కూడా ఆ షెడ్యూల్‌ను పంపుతారు.

← గణతంత్ర దినోత్సవం రోజున మూడో స్థానంలో నిలిచిన శకటంపై ఆర్పీపేట అంగన్‌వాడీ చిన్నారులు, సిబ్బంది

**కథలు.. ఆటలతో** ✦ పిల్లలకు సులభంగా అర్థమయ్యేందుకు కథలు, ఆటపాటలతో రూపంలో బోధిస్తారు.

✦ ఇండోర్, అవుట్‌డోర్‌లో ఆటలు ఆడిస్తారు. ✦ అని మతాలకు చెందిన పండగలు నిర్వహిస్తారు. ✦ సామాజిక భోజనాలు చేస్తారు. ✦ ఫ్యాన్సీడ్రెస్ పోటీలు, పట్టభద్రుల దినోత్సవం, వర్క్‌బుక్స్, పజిల్‌గేమ్స్ ఉంటాయి.

**రామ్మూర్తిపంతులపేట..**

హబ్ కేంద్రాలుగా ఎంపిక చేసిన వాటిలో రామ్మూర్తిపంతులపేట కేంద్రం ముందువరుసలో నిలుస్తోంది. గణతంత్ర దినోత్సవం రోజున సఖి వన్‌స్టాప్ సెంటర్, సక్షమ్ అంగన్‌వాడీ పోషణ్-2.0 పేరుతో తయారు చేసిన శకటంలో ఈ అంగన్‌వాడీ కేంద్రం టీచర్, విద్యార్థులకు చోటు కల్పించారు. ఆ శకటానికి మూడోస్థానం దక్కింది. ఐటీసీ, ప్రథమ్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా ఇటీవల ఈ కేంద్రాన్ని సందర్శించారు. మిగతా కేంద్రాలకు ఈ అంగన్‌వాడీ కేంద్రం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. టీచర్ సుశీలను అభినందించారు.

## రైల్వే సమస్యలపై విన్నపం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విశాఖ పశ్చిమం పరిధిలోని రైల్వేకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించాలని ఎమ్మెల్యే గణబాబు కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రాను కలిశారు. కంచరపాలెం ప్రాంతంలో సురక్షిత రైల్వే క్రాసింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. 56వ వార్డు చాకలిగడ్డ, పైడిమాంబకాలనీ, దయానంద్‌నగర్, రాజీవ్‌కాలనీ, ముత్యమాంబకాలనీ నివాసితుల రాకపోకలకు వీలుగా పాదచారుల వంతెన ఏర్పాటు చేయాలన్నారు. సింహాచలం రైల్వేస్టేషన్‌లో నూతనంగా నిర్మించిన పాదాచారుల వంతెనపై స్థానిక నివాసితుల రాకపోకలకు అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.

## 28 వరకు 'సెక్షన్-30' అమలు

జగదాంబకూడలి: నగరంలో ప్రముఖుల పర్యటన దృష్ట్యా ఈ నెల 28 వరకు సెక్షన్-30 అమల్లో ఉంటుందని ఏసీపీ కె.లక్ష్మణమూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్, జిల్లా పరిషత్, రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, ఏయూ, జగదాంబకూడలి, సిరిపురం ప్రాంతాల్లో అనుమతి లేకుండా ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించకూడదన్నారు.

## యారాడ జిల్లా పరిషత్ పాఠశాలకు వితరణ

మల్కాపురం, న్యూస్‌టుడే : యారాడ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులుగా విధులను నిర్వహించి, ఇటీవల పదవీ విరమణ చేసిన అక్కిరెడ్డి పుష్పలత ఏఐ కృత్రిమ మేధ ప్రయోగశాలకు రెండు ఫ్యాన్లను అందించారు. ఆమెను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నట్టి అప్పారావు, పాఠశాల ఎస్ఎంసీ ఛైర్‌పర్సన్ రెడ్డి మంగ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయల బృందం పాల్గొంది.

## అమృత్‌భారత్ పనుల పరిశీలన

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే : సింహాచలం(గోపాలపట్నం) రైల్వేస్టేషన్‌లో అమృత్‌భారత్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు శుక్రవారం పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవానికి స్టేషన్‌ను సిద్ధం చేయాలని సూచించారు. చంద్రనగర్-రైల్వేస్టేషన్ పాత వంతెనను కూల్చివేసి.. అదేస్థానంలో సుమారు రూ.12 కోట్లతో నిర్మించిన నడక వంతెన అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్, తెదేపా నాయకులు బొడ్డేటి విజయ్‌కుమార్, దాడి సురేశ్, వై.ప్రసాద్, దాడి రమేశ్‌నాయుడు, ఎస్.అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

రైల్వేబ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

పెద్ద కాలువ దుస్థితి

## రక్షణ గోడ లేక అవస్థ

శ్రీనగర్(పెదగంట్యాడ), న్యూస్‌టుడే : శ్రీనగర్ అఫీషియల్‌కాలనీలో జనావాసాల మధ్యనున్న ప్రధాన మురుగునీటి పారుదల వ్యవస్థకు రక్షణ కరవైంది. శ్రీనగర్ నుంచి కణితిరోడ్డును కలిసే పెద్ద కాలువకు ఇరువైపులా కాంక్రీట్ ప్రొటెక్షన్ వాల్స్ లేవు. దీన్ని నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గెడ్డ అంచులు జారి మట్టి గెడ్డలోకి కలుస్తోంది. ఎగువ నుంచి వ్యర్థాలన్నీ కొట్టుకొచ్చి ఉండిపోతున్నాయి. గెడ్డలో పూడిక తీసి, చుట్టూ రక్షణ ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.

(c) eenadu

# గంజాయి కేసులో ముగ్గురి అరెస్టు

- విక్రేతల్లో ఓ మైనర్
- పోలీసుల అదుపులో మరో ఏడుగురు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం కోమటపల్లి వద్ద గురువారం 11 మందిని గంజాయితో అదుపులోకి తీసుకున్నామని డీఎస్పీ భవ్యారెడ్డి తెలిపారు. శుక్రవారం బొబ్బిలి పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. 'గురువారం సాయంత్రం కోమటిపల్లి లేఅవుటులోని కొంతమంది గంజాయితో ఉన్నారని సమాచారం వచ్చింది. దాడులు నిర్వహించి పట్టుకున్నాం. సీతానగరానికి చెందిన అర్తాపు గణేష్, బొబ్బిలి మండలం విజయపురికి చెందిన చోడిపల్లి అఖిల్, పట్టణానికి చెందిన లంకా చందు, మరో మైనర్ రాయగడ నుంచి సరకు తీసుకొచ్చి విక్రయిస్తుండగా దొరికారు. అదే ప్రాంతంలో మరో ఏడుగురు యువకులు గంజాయి తాగుతుండగా పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం.' అని డీఎస్పీ తెలిపారు. 4.750 కిలోల గంజాయి, 8 ఫోన్లు, మోటారు సైకిల్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. మరికొంతమంది ఉన్నట్లు సమాచారం ఉందని, వారిని కూడా అదుపులోకి తీసుకుని అరెస్టు చేస్తామన్నారు. విద్యార్థులను ఈ ముఠా లక్ష్యంగా చేసుకుందన్నారు.

## ఉచ్చులోకి దించుతున్న డ్యాన్సు మాస్టర్

గంజాయి వ్యవహారంలో దొరికిన సీతానగరానికి చెందిన గణేష్ వృత్తిరీత్యా డ్యాన్సు మాస్టర్. సీతానగరం, బొబ్బిలి ప్రాంతంలో నృత్యం నేర్పిస్తానని చాలామంది యువకులతో పరిచయం చేసుకున్నాడు. డిగ్రీ, ఇంటర్, ఇంజినీరింగు, ఫార్మసీ విద్యార్థులతో సంబంధాలు పెంచుకుని వారిని గంజాయి ఉచ్చులోకి దించుతున్నట్లు సమాచారం. చాలామంది చదువులు మధ్యలో మానేసి గంజాయి రవాణాకు అలవాటుపడినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. బొబ్బిలి ప్రాంతంలో ఇంజినీరింగు, ఫార్మసీ, ఇతర ఉన్నత చదువులు సాగించి బయటకు వెళ్లిపోయిన సీనియర్ విద్యార్థులతో కూడా గణేష్ పరిచయాలు పెంచుకుని ఉచ్చులోకి దించినట్లు తెలుస్తోంది.

# పొరపాట్లు పునరావృతం కానీయొద్దు

**సింహాచలం దేవస్థానం అధికారులతో గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు**

అశోక్ గజపతిరాజుకు స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందిస్తున్న ఈవో వెంకటరావు, ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానంలో గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అనువంశిక ధర్మకర్త, గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు ఆలయ అధికారులను ఆదేశించారు. సింహాచలం ఈవో జె.వెంకటరావు శుక్రవారం అశోక్ గజపతిరాజును విజయనగరంలోని ఆయన బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఈవోకు పలు సూచనలు చేశారు. ఆలయ పరిధిలో జరిగే నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలన్నారు. ప్రసాద్ పథకంలో ప్రతిపాదించిన సౌర విద్యుత్తు ప్లాంటు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈవోతో పాటు ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు అశోక్ గజపతిరాజుకు స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేసి శాలువతో సత్కరించారు. ఏఈవో తిరుమలేశ్వరరావు, డీఈఈ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: దాసన్నపేటలో శుక్రవారం జరిగిన పీఎస్ఎస్ఆర్ గజపతిరాజు మనవడు సూర్యనారాయణరాజు ఉపనయనం కార్యక్రమానికి గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు కుటుంబ సమేతంగా హాజరై ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సరిపడా బల్లలున్నాయా.. గదులు సరిపోతాయా..?

**'పది' పరీక్షా కేంద్రాల్లో తనిఖీలు**

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షా కేంద్రాలపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. వసతులు ఏ మేరకు ఉన్నాయో తెలుసుకునేందుకు కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 119 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈనెల 12 నుంచి పరిశీలిస్తున్నారు. మండల స్థాయిలో తహసీల్దారు, ఎంపీడీవో, ఎంఈవో, ఎస్సై, ఉప తహసీల్దారు పాల్గొంటున్నారు. బల్లలు ఏ మేరకు అందుబాటులో ఉన్నాయి? విద్యార్థులకు సరిపడా గదులున్నాయా? విద్యుత్తు సౌకర్యం, పంకాలు, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణపై ఆరా తీస్తున్నట్లు డీఈవో యు.మాణిక్యం నాయుడు తెలిపారు. గతంలో కొన్నిచోట్ల అసౌకర్యాలతో ఇబ్బందులు పడ్డారని, ఆ పరిస్థితిని అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మార్చి 16 నుంచి పరీక్షలు ప్రారంభం కానుండగా.. 22,959 మంది రాయనున్నారు.

# రాజాంలో జిల్లా ఆసుపత్రి?

రాజాం, న్యూస్‌టుడే: రాజాం ప్రాంతీయాసుపత్రికి జిల్లా ఆసుపత్రి హోదా దక్కే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే జిల్లా ల్యాబ్‌ను పట్టణానికి కేటాయించడం ఇందుకు మరింత బలం చేకూరుతోంది. విజయనగరంలోని జిల్లా ఆసుపత్రి వైద్య కళాశాలగా మారడంతో జిల్లా ఆసుపత్రిని వేరేచోట ఏర్పాటు చేయనున్నారు. రాజాంతో పాటు చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోటలో ప్రాంతీయాసుపత్రులు ఉన్నాయి. వీటిలో దేనికో ఒకదానికి అవకాశం దక్కాలి. విజయనగరానికి గజపతినగరం, ఎస్.కోట చేరువగా ఉండడం.. ఎస్.కోట విశాఖ పార్లమెంట్ పరిధిలో ఉండడంతో అవకాశాలు తక్కువని అంచనా వేస్తున్నారు.

**అగ్రికల్చరల్ ల్యాండ్ లీజు కొరకు కావలెను**

**రైతులకు ఫిక్స్‌డ్ ఆదాయ అవకాశం**
**వ్యవసాయ భూమి 15 సంవత్సరాల లీజు కొరకు కావలెను.**

విస్తీర్ణం : 1000 ఎకరాలు
ఏరియా : విజయనగరం జిల్లా & పరిసర ప్రాంతాలు
మండలాలు : గజపతినగరం, బొండపల్లి, గంట్యాడ, దత్తి రాజేరు, మెరకముడిదాం, పాచిపెంట, మక్కువ, సీతానగరం, బలిజిపేట, రామభద్రపురం, మానాపురం, బాడంగి, తెర్లాం, సాలూరు, పార్వతీపురం.

1. గజపతినగరానికి 30 కి.మీ సమీపంలో
2. లోడ్ మోసే ట్రక్కులకు రోడ్డు యాక్సెస్ అవసరం
3. ఆసక్తిగల రైతులు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు మరిన్ని వివరాల కొరకు సంప్రదించగలరు.

63091 25656
72079 04289

(c) eenadu

## గంజాయి సరఫరా కేసులో వైకాపా నాయకుడి అరెస్టు

**విజయనగరం జిల్లా వైసీపీ నేతకు ప్రధాన అనుచరుడు**

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రాజస్థాన్‌కు చెందిన ముఠాకు గంజాయి సరఫరా చేసిన కేసులో విశాఖ జిల్లాకు చెందిన వైకాపా ఎంపీటీసీ సభ్యుడిని కాకినాడ జిల్లా జగ్గంపేట పోలీసులు అరెస్టు చేశారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. గత సెప్టెంబరు 29న కారులో ఓ ముఠా గంజాయి తరలిస్తుందన్న సమాచారంతో జొన్నాడ టోల్‌ప్లాజా వద్ద పోలీసులు అడ్డుకోగా, కారుతో వారిని ఢీకొట్టి దూసుకుపోయింది. కిర్లంపూడి మండలం ముక్కొల్లు వద్ద పోలీసులు 355.570 కిలోల గంజాయితో పాటు ముగ్గురు నిందితులను పట్టుకున్నారు. ఎ1 నిందితుడు రాజస్థాన్‌కు చెందిన లాల్ సింగ్ అలియాస్ సువ్వన్‌ను గత నవంబర్ 29న తెలంగాణలోని టేకుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఎనిమిదో నిందితుడైన భీమిలి మండలం దాకమర్రికి చెందిన గంజాయి సరఫరాదారు, వైకాపా ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి నగేశ్‌బాబును శుక్రవారం కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో అరెస్టు చేశారు. ఈయన జిల్లాలో వైకాపా నేత చినశ్రీనుకు ప్రధాన అనుచరుడిగా పేరుంది. రాజస్థాన్‌కే చెందిన ఎ2 శ్రావణ్ లాల్ యాదవ్‌కు గంజాయి సరఫరా చేసేవాడు. రూ.55వేల మొత్తాన్ని ఫోన్‌పే ద్వారా ఈయన ఖాతాకు శ్రావణ్‌లాల్ బదిలీ చేసినట్లు ఆధారాలు బయటపడ్డాయి. అంతకుముందు కూడా పలుమార్లు జి.మాడుగుల వద్ద నగేశ్‌కు ఈ ముఠా సొమ్ము అందించింది. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు.

## సాంస్కృతిక వైభవం

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య, తెలుగు భాషా పరిరక్షణ సమితి సంయుక్తంగా సీతం కళాశాల వేదికపై శుక్రవారం నిర్వహించిన సాంస్కృతిక వైభవం కనుల పండువగా సాగింది. మహాత్మా జ్యోతి బాపులే బీసీ సంక్షేమ పాఠశాల విద్యార్థుల దేశభక్తి గీతాలు, వరలక్ష్మి త్యాగరాజ సంగీత కళాశాల విద్యార్థుల నృత్యాలు అలరించాయి. తిరుపతినాయుడు, నారాయణమూర్తి, సుధాకర్ పట్నాయక్ పద్యాలను వినిపించారు. అంతర్జాతీయ స్థాయిలో నృత్య ప్రదర్శనలిస్తూ విజయనగరం ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్న అన్నా నేహా థామస్‌కు నటరాజ పురస్కారం ప్రదానం చేశారు. సంగీత విద్వాంసురాలు లక్ష్మీరామదాసు, సమాఖ్య వ్యవస్థాపకుడు గురుప్రసాద్, పాఠశాల డైరెక్టర్ శశిభూషణరావు, సుభద్రాదేవి, నాలుగెస్సుల రాజు, పి.సూర్యనారాయణ, ప్రిన్సిపల్ రామమూర్తి పాల్గొన్నారు.

నాట్యం చేస్తున్న అన్నా నేహా థామస్

## పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

**శిష్టకరణం (పట్నాయక్) అవివాహితులకు సువర్ణావకాశం**
**నేడు, రేపు అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి**
**ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం**

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, శిష్టకరణం (పట్నాయక్) అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (21 ఫిబ్రవరి 2026 శనివారం), రేపు (22 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫొటోలు పైన తెలియచేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

## విద్యార్థినులకు ఆకతాయిల వేధింపు ఘటన..

**అధికార పార్టీ నేత కుమారుడు, మరో ముగ్గురి కీలకపాత్ర**
**కేసు నమోదు చేయకపోవడంపై విమర్శలు**

బొబ్బిలి, బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణ సమీపంలోని కోమటపల్లిలోని విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన ఆకతాయిలను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఆకతాయిల్లో తెదేపా నాయకుడి కుమారుడు, ఆయన అన్న కుమారుడు కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేయకుండా కౌన్సెలింగ్‌తో సరిపెట్టడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### ఏం జరిగిందంటే..

కళాశాలకు సమీపంలో కోమటపల్లిలో నలుగురు ఫార్మసీ విద్యార్థినులు ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. అదే గ్రామానికి చెందిన నలుగురు ఆకతాయిలు రెండు రోజుల కిందట వేధించారు. కళాశాలకు వెళ్తుండగా నడక దారిలో వారిని అటకాయించారు. పట్టపగలే ఇలా చేయడంతో విద్యార్థినులు 112 నంబరుకు ఫిర్యాదు చేశారు.

### డీఎస్పీ విచారణ

ఘటనపై బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి శుక్రవారం విచారణ చేపట్టారు. కళాశాల, గ్రామంలో ఆకతాయిల ఆగడాలపై ఆరా తీశారు. ప్రిన్సిపల్ రాజేశ్‌తో మాట్లాడి మరికొన్ని వివరాలు తెలుసుకున్నారు. వేధింపులకు గురైన నలుగురు విద్యార్థినులను రహస్యంగా విచారించారు. 'బుధవారం ఇద్దరు యువకులు అడ్డగించి అసభ్యకరంగా ప్రవర్తించారని, కాసేపటికి మరో ఇద్దరు వచ్చి చుట్టుముట్టారని, ఇంతలో అధ్యాపకులు రావడంతో వారినీ బెదిరించారని' విద్యార్థినులు తెలిపినట్లు విశ్వసనీయ సమాచారం. తమను ఆకతాయిలు అడ్డుకున్న సమయంలో తొలుత 100 నంబరుకు, తర్వాత 112కు ఫోన్ చేశామని, కాసేపటికి కానిస్టేబుల్ వచ్చి అక్కడున్న వారిని పంపించేశారని చెప్పినట్లు తెలిసింది. ఆకతాయిలకు అధికార పార్టీ నాయకుడి అండదండలు ఉన్నట్లు తెలిసింది.

### ఉపేక్షించేది లేదు..

నలుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాం. అమ్మాయిల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేవు. వారి పేర్లు బయట పెట్టకూడదని కేసు నమోదు చేయలేదు. ఆకతాయిలకు పూర్తిస్థాయిలో కౌన్సెలింగ్ చేస్తున్నాం.
– భవ్యారెడ్డి, డీఎస్పీ, బొబ్బిలి

## గోల్ కొడితే.. పతకం పట్టాల్సిందే

**ఫుట్‌బాల్‌లో రాణిస్తున్న క్రీడాకారులు**

ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

వారంతా నగరానికి చెందిన క్రీడాకారులు.. ఫుట్‌బాల్ క్రీడే ఆశ, శ్వాసగా ఆడుతున్నారు.. పట్టుదల, నిత్య సాధనతో ఆటలో రాణిస్తున్నారు. జిల్లా ఫుట్‌బాల్ సంఘం, టౌన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రోత్సాహంతో రాజీవ్ క్రీడా మైదానంలో శిక్షణ తీసుకుంటూ.. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభతో పతకాలు సాధిస్తున్నారు. ఇటీవల జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారుల ప్రత్యేక కథనం. –న్యూస్‌టుడే, బాబామెట్ట

### స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగమే లక్ష్యం

నా పేరు శివప్రసాద్. మాది విజయనగరంలోని బుంగవీధి. చిన్నతనం నుంచి ఫుట్‌బాల్ క్రీడ అంటే ఆసక్తి. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాఠశాల స్థాయి నుంచే రోజూ రాజీవ్ క్రీడా మైదానానికి వెళ్లి కోచ్ అప్పారావు వద్ద శిక్షణ పొందుతున్నాను. ఓ వైపు చదువుతూ, మరోవైపు సాధన చేశాను. రాష్ట్రస్థాయి పోటీల్లో 8 సార్లు, జాతీయ స్థాయి పోటీల్లో నాలుగు సార్లు పాల్గొని పతకాలు సాధించాను. భువనేశ్వర్‌లో జరిగిన గ్రామీణ జాతీయ పోటీలు, హైదరాబాద్, జమ్మూకశ్మీర్‌లో జరిగిన అండర్-19 జాతీయపోటీల్లో పాల్గొన్నాను. సంతోష్‌ట్రోఫీ సీనియర్స్ విభాగంలో చెన్నైలో జరిగిన పోటీల్లో పాల్గొన్నాను. డిగ్రీ పూర్తిచేశాను. క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యం.

### నాన్న సహకారంతో..

నా పేరు గణేష్. మాది విజయనగరం. కేజీబీలపై ఉన్న ఆసక్తితో సాంకేతిక విద్యను (బీటెక్) పూర్తిచేశాను. చిన్నతనం నుంచే తల్లిదండ్రులు నా ఆసక్తి చూసి శిక్షణ ఇప్పించారు. హిమాచల్‌ప్రదేశ్, చెన్నై, కేరళ, రాష్ట్రంలో జరిగిన జాతీయ, అంతర విశ్వవిద్యాలయాల స్థాయి పోటీల్లో గుర్తింపు వచ్చింది. ఇటీవల నగరంలో జరిగిన ఉత్తరాంధ్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు విజయం సాధించడంతో పతకం వచ్చింది. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించాలనేది కోరిక.

### జాతీయస్థాయి పోటీలో పాల్గొనడమే ధ్యేయం

నా పేరు నవీన్. మాది లంకాపట్నం. నాన్న ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నాకు ఆసక్తి ఉన్న ఫుట్‌బాల్ క్రీడ ఆడాలని ప్రోత్సహించారు. రెండేళ్లలో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించాను. ఇటీవల విజయనగరం, విశాఖలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో విజేతగా నిలిపేందుకు జిల్లా జట్టులో కృషి చేశాను. కేరళలో జరిగిన ఆల్ ఇండియా అంతర విశ్వవిద్యాలయ పోటీల్లో ఏయూ తరఫున, ఛత్తీస్‌గఢ్‌లో అండర్-20 జాతీయ పోటీల్లో, విజయవాడలో ఏపీ సూపర్‌కప్ పోటీల్లో టాప్ స్కోరర్‌(5 గోల్స్) నిలిచాను. ప్రస్తుతం సత్యా కళాశాలలో డిగ్రీ చదువుతున్నాను. జాతీయ స్థాయిలో రాణించాలన్నదే లక్ష్యం.

## వాలీబాల్, బాక్సింగ్ శిక్షణకు ఎంపికలు నేడు

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: కేంద్ర క్రీడామంత్రిత్వ సంస్థ(శాయ్) ఆధ్వర్యంలో ఈనెల 21, 22 తేదీల్లో వాలీబాల్, బాక్సింగ్ అకాడమీలో శిక్షణ పొందేందుకు ఎంపికలు జరుగుతాయని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సూరిబాబు, చిన్నారి, శ్రీనివాసరావు తెలిపారు. 12-16 ఏళ్ల వయసు కలిగిన బాల, బాలికలు ఆయా క్రీడాంశాల్లో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్న వారు ఆధార్ కార్డు, పుట్టిన తేదీ, విద్యార్హత ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 89194 21590, 90147 17131 నంబర్లను సంప్రదించాలన్నారు.

### చికెన్ ధరలు

| రకం | లైవ్ | డ్రెస్డ్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| బ్రాయిలర్ | 130 | 230 | 240 |

## జనగణన సదస్సులో కలెక్టర్

ఉడాకాలనీ, న్యూస్‌టుడే: అమరావతిలో శుక్రవారం జనగణన-2027పై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఇందులో జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి పాల్గొని, పలు అంశాలపై చర్చించారు.

Roc. No. 75/2023/E1, Dt.20.02.2026

**BOBBILI MUNICIPALITY**
**e.PROCUREMENT TENDER NOTICE**

| Sl. No. | Nit No. | No. of Works | Estimated Cost |
|---|---|---|---|
| 1 | 13/2025-26/DyEE/1-21, Dt.13.02.2026 | 21 | Rs. 197.75 Lakhs |

| | |
|---|---|
| Bid Document Downloading Start Date | 21.02.2026 at 3.00 PM |
| Bid Document Downloading End Date | 27.02.2026 at 3.00 PM |
| Last Date & Time for Receipt of Bids | 27.02.2026 at 4.00 PM |
| Technical Bid Opening Date | 27.02.2026 at 5.00 PM |

**Note:** Other Details please read e.procurement market plan https://tender.apeprocurement.gov.in

Sd/- XXX
Commissioner,
Bobbili Municipality

## శిక్షణ మరింత బలోపేతం

విశాఖపట్నం: పారిశ్రామిక శిక్షణను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్(శిక్షణ, ఉపాధి) డాక్టర్ నాగశ్రీను తెలిపారు. నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీం(ఎన్ఏటీఎస్), అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ, డిప్లొమా ప్రోగ్రాం(ఏఈడీపీ)పై విశాఖ కంచరపాలెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జోన్-1 పరిధిలోని పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్లేస్‌మెంట్ అధికారులతో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు.

## రోడ్డు ప్రమాదంలో చోదకుడి మృతి

**అనకాపల్లి జిల్లా నక్కపల్లి టోల్ ప్లాజా వద్ద ఘటన**

బొల్లి పైడిరాజు (పాత చిత్రం)

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి మండలం చొక్కాపేట గ్రామానికి చెందిన బొల్లి పైడిరాజు (35) అనకాపల్లి జిల్లా నక్కపల్లి టోల్ ప్లాజా వద్ద శుక్రవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా పొలాకి మండలం అంపలాం గ్రామానికి చెందిన తమ్మిన చంద్ర జోస్, చీపురుపల్లి మండలం చొక్కాపేట గ్రామానికి చెందిన చొక్కర వెంకటరమణ రొయ్యి పిల్లలను తీసుకురావడానికి బొల్లి పైడిరాజుకు చెందిన సరుకు రవాణా వాహనంలో కాకినాడ జిల్లా వేమవరం వెళ్లారు. అక్కడ రొయ్యి పిల్లలను ఎక్కించుకొని తిరుగుముఖం పట్టారు. జిల్లా నక్కపల్లి టోల్ ప్లాజా సమీపంలో వాహనం ఆపి, చోదకుడు పైడిరాజు గాలి తనిఖీ చేస్తుండగా వెనక నుంచి వచ్చిన వ్యాను ఢీకొట్టింది. తీవ్ర గాయాలవడంతో నక్కపల్లిలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి అనకాపల్లి ప్రాంతీయాసుపత్రికి తరలించే మార్గం మధ్యలో అంబులెన్సులోనే మృతి చెందారు. మృతుడికి భార్య కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు.

## 119 మందికి కొలువులు

ఉద్యోగమేళాకు హాజరైన యువత

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన మెగా ఉద్యోగ మేళాకు 237 మంది హాజరయ్యారు. 11 కంపెనీల ప్రతినిధులు మౌఖిక పరీక్షలు నిర్వహించి 119 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. మరో 28 మందిని రెండో విడత పరీక్షలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి.ప్రశాంత్‌కుమార్, కళాశాల ప్రధానాచార్యుడు పి.మల్లేశ్వరరావు మాట్లాడుతూ యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి టి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దుకాణ నిర్వాహకులపై దాడి

అయ్యన్నపేట: అల్పాహార దుకాణం నిర్వాహకులపై అల్లరిమూకలు దాడి చేసిన ఘటన నగరంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. శివాలయం వీధిలో తాలాడ ఉదయభాను సావిత్రమ్మ టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి వచ్చిన కొంతమంది టిఫిన్ అడిగారు. సమయం పడుతోందని వేచి ఉండాలని చెప్పారు. ఆగ్రహానికి గురైన ఆగంతకులు అక్కడికి వచ్చిన మరో వ్యక్తితో వాగ్వాదానికి దిగారు. ఉదయభాను, ఆమె కుమారుడు దివాకర్ ఇరువర్గాలకు సర్ది చెప్పి పంపించేశారు. శుక్రవారం ఉదయం మళ్లీ వచ్చి దాడి చేసి, దుకాణం ధ్వంసం చేశారు. ఇరువర్గాలు రాజీకి వస్తున్నాయని, కేసు నమోదు చేయలేదని రెండో పట్టణ సీఐ శ్రీనివాసరావు తెలిపారు.


**FORT CITY SCHOOL**
STATE & CBSE
100 Feet Ring Road, Near Varun Motors, Vizianagaram-535002
Ph: 9110541171, 8008363616
WE ARE HIRING !!
WALK-IN-INTERVIEW
Candidates for the following posts are invited.
- ENGLISH (Primary, Middle & High School)
- MATHS (Primary, Middle & High School)
- PHYSICS (High School)
- BIOLOGY (High School)
- Mother Teachers (Primary)
- DANCE
- HINDI (High School)

Qualification: Post Graduation or Graduation along with B.Ed/D.Ed is mandatory.
✧ Attractive Salary for Passionate Candidates. Join us in Shaping the Future!
Date: Sunday, February 22, 2026
Time: 09:30 am to 12:30 pm
VENUE: Fort City School, Vizianagaram, Andhra Pradesh
NOTE: Attend the Walk-in-interview along with your original documents.
For any queries: Call: 91105 41171 | email: principal.fortcity@gmail.com
Send your resume/CV to the above mail if you aren't able to attend on the day of interview.



**V.V.S. కన్‌స్ట్రక్షన్స్**
రాయగడ రోడ్ (పరమేశ్వరి నగర్), పార్వతీపురం Cell: 9440195262
ఇండివిడ్యువల్ హౌస్‌లు, Duplex హౌస్‌లు అమ్మకమునకు కలవు

- 100% బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు. ● D.T.P అప్రూవ్డ్ లే-అవుట్ ● మున్సిపల్ అప్రూవ్డ్ హౌస్
- 1500 Square Feet, Individual Houses ● 2200 Square Feet, Duplex Houses అమ్మకమునకు కలవు
- అన్ని వసతులతో అమ్మకమునకు కలవు. క్రొత్త ఇల్లు కొని అలా ఇంట్లో ఉండడమే మరి వెంటనే సంప్రదించండి
- పార్వతీపురం నుండి రాయగడ వెళ్లే మెయిన్‌రోడ్‌కు ఆనుకొని జగన్నాథపురం ప్రక్కన విశాలమైన వాతావరణంలో కలవు.

వివరములకు
వడ్డే వెంకట సుబ్బయ్య, చైర్మన్: V.V.S. కన్‌స్ట్రక్షన్స్, పార్వతీపురం
Cell: 9440195262


**SHRIRAM Finance**

# శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction
కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం-530002 మరియు బ్రాంచ్ ద్వారకానగర్.

## మోపాడ స్వర్ణ లత & ఎస్. అమిత్ రావు గార్లకు చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, దిగువ పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారు(ల)కు SARFAESI చట్టం యొక్క U/s 13(2) తేది.30.07.2022 న జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి తేది.30.07.2022 నాటికి రూ.88,67,514/- మరియు తేది.31.07.2022 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర చార్జీలు మరియు ఖర్చులతో కలిపి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను తేది. 26.03.2026న ఉ॥ 11.00 గం. నుండి మ॥ 1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ముఖ్యంగా ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

అగ్రిమెంట్ నెం.VIZA2TF1812280001. ఋణగ్రహీత/హామీదారు(లు) పేరు మరియు చిరునామా : 1. మోపాడ స్వర్ణ లత, భర్త : ఎస్. అమిత్ రావు, ఫ్లాట్ నెం.722, లాస్సన్ అపార్ట్‌మెంట్, మాధవధార శివాలయం దగ్గర, మాధవధార, విశాఖపట్నం (ఋణగ్రహీత). 2. ఎస్. అమిత్ రావు, తండ్రి: బాబు రావు, ఫ్లాట్ నెం.722, లాస్సన్ అపార్ట్‌మెంట్, మాధవధార శివాలయం దగ్గర, మాధవధార, విశాఖపట్నం (హామీదారు). 3. పగడాల రమేష్ నాయుడు, తండ్రి: వెంకటేశ్వర్లు, డి నెం.25-1-20/2, విష్ణవి ఎన్‌క్లేవ్, వుడా కాలనీ, వినాయక్ నగర్, గాజువాక, విశాఖపట్నం (హామీదారు).

| స్థిరాస్తి వివరములు | ఇ-వేలం తేది & సమయం | సంప్రదించాల్సిన వ్యక్తి మరియు ఆస్తి తనిఖీ తేది. |
|---|---|---|
| విజయనగరం (వెస్ట్) సబ్-రిజిస్ట్రార్, దాక్యుమెంట్ నెం. 20/2019 ప్రకారం మోపాడ స్వర్ణ లత & ఎస్. అమిత్ రావు పేరున గల స్థిరాస్తి వివరములు: విజయనగరం జిల్లా, విజయనగరం వెస్ట్ సబ్-జిల్లా, విజయనగరం మున్సిపాలిటీ ఏరియా, కనపాక మధుర అయ్యన్నపేట గ్రామం, సర్వే నెం. 132/4 లోని 1355.2 చ॥గ॥ లేదా 1133.11 చ॥మీ॥ ఖాళీ స్థలానికి హద్దులు: తూర్పు వైపు: కొర్రోతు నారాయణప్పడు యొక్క ఆస్తి, పడమర వైపు: ఒబ్బ సన్నమ్మ యొక్క ఆస్తి, ఉత్తరం వైపు: రోడ్డు, దక్షిణం వైపు: సుంకరి చిన్నయ్య యొక్క ఆస్తి. తెలిసిన ఎన్‌కంబ్రెన్సెలు: లేవు. | తేది.26.03.2026 సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 01.00 గం.ల వరకు | Md. పరవరిష్, మొబైల్ నెం: 9000404168; వై. తాతాజీ, మొబైల్ నెం: 77806 27930; కస్టమర్ కేర్ నెం: 022-40081572; ఆస్తి తనిఖీ తేది: 24.03.2026, సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం. ల వరకు. |

**రిజర్వు ధర : రూ.98,56,000/- (అక్షరాల తొంభై ఎనిమిది లక్షల యాభై ఆరు వేల రూపాయలు మాత్రమే)**

**ధరావత్తు (EMD): రూ.9,85,600/- (అక్షరాల తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)**
ధరావత్తు (EMD) జమచేయు వివరాలు : ధరావత్తు (EMD) సొమ్మును D.D ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట జమ చేయవలెను.

**బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)**

**ధరావత్తు (EMD) సమర్పించుటకు ఆఖరు తేది: 25.03.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల లోపు**

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: శ్రీ గౌరవ్ నంబూదిరి, ఫోన్ నెం. 9833922941 ఇ-మెయిల్ : gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి ఎమ్‌డి. పరవరీష్, ఫోన్: 9000404168, వై. తాతాజీ, ఫోన్: 7780627930 నందు ఆఫీసు పనివేళల నందు సంప్రదించవచ్చును.

ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడగలరు.

గమనిక: "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" NCLT చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. తదనాంతరం 30-11-2022 తేదీనాటి పేరు మార్పునసురించి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

తేది: 19.02.2026, ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో సత్తా

జాతీయస్థాయి పతకంతో సహస్ర, శిక్షకుడు అర్జున్

నెల్లిమర్ల: ఈనెల 3వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మోదీనగర్‌లో జరిగిన జాతీయస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సెంచూరియన్ విశ్వవిద్యాలయం బీబీఏ విద్యార్థి వకీల్ సహస్ర కాంస్య పతకం సాధించి సత్తా చాటింది. యూత్ లెవెల్ 77 కిలోల విభాగంలో స్నాచ్ 79 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 102 కిలోలు కలిపి మొత్తం 181 కిలోల బరువులెత్తి పతకాన్ని సాధించింది. ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ డీఎన్.రావు, ఛాన్సలర్ జీఎస్ఎన్.రాజు, వైస్ ఛాన్సలర్ ప్రశాంతకుమార్ మహంతి, రిజిస్ట్రార్ పల్లవి విజేత సహస్ర, శిక్షకుడు అర్జున్‌ను అభినందించారు.

# EENADU Classifieds

### REAL ESTATE

**HOUSE FOR SALE**

VZM JNTU Jn. towards RK township Nr. Orissa Daba, E/F, 222 Sq.Y. (33.3x60) 3B/R Individual House for sale. Full residential area & vastu ✆: 9703116256.

**LAND FOR SALE**

మామిడితోట మరియు జీడితోట మొత్తం ల్యాండ్ 18 ఎకరాలు దత్తివిలేజ్‌కి 1km దూరంలో ఉంది దత్తిరాజేరు మండలం, విజయనగరం జిల్లా ✆ 8877464748

**PLOT FOR SALE**

భోగాపురం హైవే ఆనుకొని అప్రూవల్ లేఔట్‌లో కమర్షియల్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. గజం ధర రూ.14999/- మాత్రమే ✆ 8019863939, 8125091429.

600, 180 N/F VUDA Apprd. Plots for Sale at Pedataddiwada, Vizianagaram. Ready to construction. ✆ 9848276236, 9346723486.

ఆనందపురం దగ్గరలో 600 గజాలు గజం: 13,000. అయినాడ 5KM 1800 గజాలు గజం: 4500. రఘు ఇంజనీరింగ్ కాలేజ్ 6KM 600 గజాలు. E/F 50' రోడ్. గజం: 9500. 9912104143.

VMRDA New లేఅవుట్ తర్లువాడ, ఆనందపురం, భోగాపురం మార్కెట్ చేయుటకు ఆసక్తిగలవారు సంప్ర॥ బ్యాంకులోను కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. 9440123604.

విజయనగరం- శ్రీకాకుళం NH-16 రోడ్డు ఫేసింగ్ పిసిని గ్రా॥ సుదా లేఅవుట్ గజం కేవలం 17,999/- స్పాట్ రిజిస్ట్రేషన్. Cont.: 9346348999.

**PROPERTY FOR SALE**

2 BHK Premium Flat For Sale, 1150 SFT, New Construction with all amenities at Phoolbagh Colony Vizianagaram. Ph: 7075737797.

### JOBS

Computer Hardware, Networking CCTV Technicians Freshers and Experienced Can Apply ITI, Diploma or and Degree Location Visakhapatnam. Contact Whatsapp 8333868686 email: info@serviceat365.com Date 21-02-2026 10:00 Am to 5:00 Pm.

Haier Exclusive Service Centerలో M.S.ఆఫీస్ సాఫ్ట్ స్కిల్స్ అనుభవజ్ఞులైన Female కావలెను. VZM ✆ 9381973800.

తెలుగు - డి.టి.పి. పేజ్‌మేకర్ బుక్ వర్క్ డిజైనింగ్ చేయుటకు కావలెను. తోటపాలెం. విజయనగరం. Contact: 8374315777, 9491601342.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ SUBHAGRUHA ఉద్యోగావకాశాలు SALARY + INCENTIVES 8106863499 9010988707

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ:18-20K ✆ 96404 68899, 96402 58899

VZM ప్రముఖ హనెస్ట్ హోమ్స్ కంపెనీ నందు పనిచేయుటకు కస్టమర్ కేర్ Tele (5) F, ప్రాజెక్టు ప్రమోటర్స్ (10) M/F, కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజర్ (5) M/F, ప్రాజెక్టు మేనేజర్ (3) M, బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ MBA(2) వంటమనిషి, హెల్పర్, అకౌంటెంట్ M, డ్రైవర్ M, ఉత్సాహవంతులైన M/F కావలెను. ట్రైనింగ్ & సపోర్ట్ ఇవ్వబడును. ✆ 8688796746.

HDFC ఫైనాన్షియల్ కన్సల్టెంట్స్ కావలెను. 10 to డిగ్రీ, జీతం 15-30k, Age:25-55y, విజయనగరం జిల్లా అంతటా పని చేయాలి ✆: 8919867018.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

శ్రీతిరుమల ఆటోఫైనాన్స్ (3 వీలర్) నందు పనిచేయుటకు బిజినెస్ & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం: 18K-2K పెట్రోల్ & ఇన్సెంటివ్ లొకేషన్ విజయనగరం, S. కోట. 9100960677.

**WANTED**
Sales Girl Required - Saree Showroom (Pradeep Nagar, Vizianagaram)
Looking for a sales girl with minimum 1 year experience in Saree / Showroom Sales.
Good communication skills and customer handling required.
Immediate joining preferred.
Location: D.N. Kumar Pradeep Nagar, Vizianagaram.
Call: 8247482361

**SECURITY GUARDS**
వైజాగ్ సిటీ, శ్రీకాకుళం, విజయనగరంలో పనికొరకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. రూమ్, భోజనం కలదు. PF, ESI. జీతం: 20 వేలు, 30 వేలు. 6300071128


ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

# బొబ్బిలి

●బొబ్బిలి ●రాజాం ●గజపతినగరం ●చీపురుపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

? మోకాలపాడులో మరుగుదొడ్ల చుట్టూ వ్యర్థాలు పేరుకుపోయాయి. అటుగా వెళ్లలేకపోతున్నాం. - స్థానికులు ✦ తక్షణమే పారిశుద్ధ్య పనులు చేపడతాం. - విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో – గంట్యాడ గ్రామీణం

? బుచ్చింపేట వార్డు పరిధి శ్రీరామచంద్ర నగర్‌లో రోడ్డు పక్కన చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. - స్థానికులు ✦ తొలగింపజేస్తాం. - ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ – రాజాం పట్టణం

? కొంపంగి వంతెన నుంచి జక్కువకు వెళ్లే మార్గంలో రోడ్డుపై ఎత్తుపల్లాలు ఉన్నాయి. - సన్యాసినాయుడు, బడేవలస ✦ మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. - అజయ్‌భార్గవ్, ఏఈ – న్యూస్‌టుడే, మెంటాడ

## ఆసుపత్రి పనుల ప్రారంభం

స్పందనకు వందనం

రాజాం: రాజాం ప్రభుత్వాసుపత్రి పాత భవనాల పిల్లర్లు దెబ్బతినడం, వాటిలోని ఇనుము బయటకు రావడంతో రోగులు భయపడేవారు. పరిస్థితిపై పలు మార్లు వార్తలు ప్రచురితమవడంతో ప్రభుత్వం రూ.40 లక్షలు కేటాయించింది. పిల్లర్ల చుట్టూ గోడలను తొలగించి పటిష్ఠం చేస్తున్నారు.

## గుంతల పూడ్చివేత

గంట్యాడ గ్రామీణం: గొడియాడ ప్రధాన వీధుల్లో గుంతలు ఏర్పడి రోడ్లు అధ్వానంగా మారాయి. దీనిపై ఇటీవల వార్త ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. తాత్కాలికంగా మట్టి వేసి గుంతలు పూడ్చారు.

## రూ.10 లక్షలతో విద్యుత్తు దీపాల ఏర్పాటు

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం బైపాస్ రహదారి పక్కన దీపాలు లేకపోవడంతో చీకట్లు అలుముకుంటున్నాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై పంచాయతీ పాలకవర్గం చర్యలు తీసుకుంది. పంచాయతీ నిధులు రూ.10 లక్షలతో విద్యుత్తు దీపాల ఏర్పాటుకు ముందుకొచ్చింది. పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రమాదాలు తగ్గే అవకాశముందని ఈవో సూరిబాబు తెలిపారు.

## కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో శుక్రవారం కూరగాయల ధరలు (కి.లో రూలలో)... ● టమాటా: 15 ● వంకాయలు: 30 ● దొండ: 40 ● బీర: 50 ● బెండ: 50 ● కాకర: 40 ● చిక్కుడు: 30 ● ఆనపకాయ (ఒకటి): 26 ● అరటి (జత): 20 ● మునగ: 80 ● ఉల్లి: 30 ● బంగాళదుంపలు: 20 ● అల్లం: 80 ● వెల్లుల్లి: 120 ● పచ్చిమిర్చి: 80 ● క్యాబేజీ: 20 ● క్యారెట్: 42 – న్యూస్‌టుడే, రాజాం

## తెరపై ఈనాడు

✦ ఎస్వీసీ సీతారామా: **హే బల్వంత్** ✦ ఎస్వీసీ సీతారామా: **నిలవే** ✦ ఎస్వీసీ అప్సర: **మన శంకరవరప్రసాద్‌గారు** – న్యూస్‌టుడే, రాజాం ✦ లక్ష్మీ థియేటర్: **విత్ లవ్** ✦ వాసవి: **హే బల్వంత్** ✦ టీబీఆర్ స్క్రీన్-1: **మన శంకరవరప్రసాద్‌గారు** ✦ టీబీఆర్ స్క్రీన్-2: **సీతా పయనం** – న్యూస్‌టుడే, బొబ్బిలి

# రారండోయ్.. కనకమహాలక్ష్మి జాతరకు

న్యూస్‌టుడే – చీపురుపల్లి, రాజాం

ఉత్తరాంధ్రుల ఇలవేల్పు చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారి 28వ జాతరకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏటా శివరాత్రి తరువాత వచ్చే ఆదివారం నుంచి మూడు రోజులపాటు జాతర నిర్వహించడం ఆనవాయితీ. ఈనెల 22 నుంచి 24 వరకు ఉత్సవాలు జరగనున్నాయి. 4 లక్షల మంది వరకు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

కనకమహాలక్ష్మి అమ్మవారు

### మూడు రోజుల పూజలు..

● 22వ తేదీ ఆదివారం వేకువజామున రెండు గంటలకు అమ్మవారికి మొదటి పూజతో జాతర ప్రారంభం. ఉదయం 5 గంటలకు నేత్రోత్సవం, 7 గంటల నుంచి పాలధార ఉత్సవం, మధ్యాహ్నం 3 గంటల నుంచి ఘటాలు, ప్రభల భారీ ఊరేగింపు. ● 23న ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక కుంకుమ పూజలు. ● 24న మధ్యాహ్నం 3 గంటల నుంచి ఘటాల ఉత్సవం, శోభాయాత్ర.

### దర్శనం లైన్లు ఇలా..

● ఉచిత ● శీఘ్ర: రూ.20 ● విశిష్ట: రూ.50 ● ముఖ్య అతిథి: రూ.100 ● ఆలయం వద్ద కౌంటర్‌లో టికెట్లు ఇస్తారు.

### పార్కింగ్ ఇక్కడ..

మూడు రోజుల పాటు సాయంత్రం 5 దాటాక వాహనాలు పట్టణంలోకి వదలరు. రావివలస కూడలిలో పార్కింగ్ ఉంటుంది. చివరి రోజు అంబేడ్కర్ కూడలి వద్ద నిలుపుదల చేస్తారు. రావివలస కూడలి, తోటపల్లి కాలువ గట్టు మీదుగా మళ్లించే ఏర్పాట్లు చేశారు.

### సాంస్కృతిక కార్యక్రమాలు..

● 22న రాత్రి 7 గంటల నుంచి శ్రీదేవి డ్రామా కంపెనీ ఫేమ్, రేలారే రేలా బృందాలతో ప్రదర్శన. ● 23న సాయంత్రం 5.30 నుంచి క్లాసికల్ డ్యాన్స్. 8 గంటల నుంచి సినీ నేపథ్య గాయకులతో ఆర్కెస్ట్రా, ఢీ ఫేమ్ పండు మాస్టర్ బృందంతో నృత్య ప్రదర్శన. వైజాగ్ బాలు రైడర్స్ ఆధ్వర్యంలో డ్యాన్సింగ్ నైట్. ● 24న సాయంత్రం 6 గంటల నుంచి స్వరాభిషేకం అంధుల ఆర్కెస్ట్రా, 7.30 గంటలకు మెగా డ్యాన్స్ హంగామా.

### 550 మందితో బందోబస్తు..

డీఎస్పీ ఎస్.రాఘవులు, సీఐ జి.శంకరరావు, ఎస్సై ఎల్.దామోదరరావు ఆధ్వర్యంలో 550 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ● జాతర ప్రాంగణంలో 30 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

### 92 మంది పారిశుద్ధ్య సిబ్బంది..

● కర్లాం, కోనూరు, గరివిడి, బొండపల్లి పీహెచ్‌సీల ఆధ్వర్యంలో జాతర ప్రాంగణంలో రెండు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. ● ఎస్.కోట, కొత్తవలస, గజపతినగరం, గరివిడి, గర్భాం, చీపురుపల్లి పంచాయతీల నుంచి 92 మంది పారిశుద్ధ్య కార్మికులు పరిశుభ్రత విధుల్లో ఉంటారు. ● దేవాదాయ శాఖ నుంచి మరో 50 మంది సిబ్బంది భక్తులకు సహాయంగా ఉంటారని ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు తెలిపారు.

## విద్యార్థులకు పోటీతత్వం అవసరం

మ్యాగజైన్ ఆవిష్కరిస్తున్న సిబ్బంది

గరివిడి, న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకొని అన్ని రంగాల్లో రాణించాలని కాకినాడ జిల్లా పశు సంవర్థక శాఖ జాయింట్ డైరెక్టర్ కె.కృష్ణమూర్తి అన్నారు. గరివిడి పశువైద్య కళాశాల విద్యార్థులు సాధించిన విజయాలతో రూపొందించిన మ్యాగజైన్‌ను శుక్రవారం కళాశాలలో ఆవిష్కరించారు. కళాశాల అసోసియేట్ డీన్ మక్కెన శ్రీను ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సాహితీవేత్త జీవీ శ్రీనివాస్, కళాశాల విద్యార్థి వ్యవహారాల అధికారి వైఆర్ అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధిజం ఆనవాళ్లు గుర్తించాలి

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం చిత్రకోట బొడ్డవలసలో బుద్ధిజం ఆనవాళ్లు ఉన్నాయని, ఆ ప్రాంతాన్ని బౌద్ధారామంగా మార్చాలని ఎమ్మెల్యే బేబినాయన కోరారు. ఈ మేరకు శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడారు. అప్పట్లో చిత్రకోట బొడ్డవలసను బౌద్ధవలస అనేవారన్నారు. పురావస్తుశాఖ అధికారులతో సర్వే చేయాలని కోరారు. ★ బాడంగి మండలం గొల్లాది ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారానికి వంతెన నిర్మించాలన్నారు. నీటి ముంపు ఎక్కువగా ఉన్న సమయంలో నది దాటి వెళ్లడం ప్రజలకు చాలా కష్టమవుతోందన్నారు.

## మాంగనీసు ఖనిజం.. అక్రమ తవ్వకం

మెరకముడిదాం మండలంలో అక్రమ మైనింగ్ జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఎలాంటి అనుమతుల్లేకుండా ప్రైవేటు భూమిలో యథేచ్ఛగా తవ్వకాలు చేస్తున్నారు. కొత్తకర్ర రెవెన్యూ పరిధిలో రెండు వారాలుగా మాంగనీసు ఖనిజం తవ్వి, సమీపంలోని ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలకు తరలిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోంది. విషయం తహసీల్దారు సులోచనరాణి వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, మెరకముడిదాం

## పైపులైనుకు మరమ్మతులు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం రక్షిత తాగునీటి పైపులైను మళ్లీ పగిలింది. పట్టణంలోని చీపురుపల్లి రహదారిలో మెంటిపేట రోడ్డు కూడలిలో పంపిణీ గొట్టాలు పగలడంతో గాయత్రీకాలనీతో పాటు పలు ప్రాంతాలకు సరఫరా నిలిచిపోయింది. రహదారుల విస్తరణ సమయంలో పైపులైను రహదారి మధ్యలోకి వచ్చేసింది. మార్పుల్లేక ఉన్నా.. అధికారులు చర్యలు తీసుకోలేదు. దీంతో భారీ వాహనాలు వెళ్లేటప్పుడు పైపులు మరమ్మతులకు గురవుతున్నాయి. సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ రామచంద్రరావు తెలిపారు.

## అహోం.. అహోం.. ఇన్నాళ్లకు చూశాం

ఏళ్లక్రితం పెళ్లి వేడుకల్లో వధూవరుల ఊరేగింపు తప్పనిసరి ఘట్టం. పల్లకిలో ఊరంతా వీరిని తిప్పి సందడి చేసేవారు. కాలంతో పాటు ఈ వేడుకా మారింది. పల్లకీలు పోయి.. పెద్దపెద్ద వాహనాలతో హడావుడి కనిపిస్తోంది. నాటి వేడుక మళ్లీ కళ్లకు కట్టేలా గజపతినగరం మండలం మరుపల్లి గ్రామంలో నూతన వధూవరులను శుక్రవారం ఇలా ఊరేగించారు. – న్యూస్‌టుడే, గజపతినగరం

## మేలుజాతి ఆవులతో మెరుగైన ఆదాయం

రామభద్రపురం, న్యూస్‌టుడే: మేలుజాతి పాడి ఆవులను సంరక్షిస్తే మెరుగైన ఆదాయం వస్తుందని పశుసంవర్ధక శాఖ ఇన్‌ఛార్జి డిప్యూటీ డైరెక్టర్ ఎల్.విష్ణు అన్నారు. రామభద్రపురం పశువైద్య కార్యాలయం వద్ద శుక్రవారం లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి చింతల రామకృష్ణ, సర్పంచి ఈశ్వరరావు విజేతలకు బహుమతులు ఇచ్చారు. ✦ బొబ్బిలి గ్రామీణం: పిరిడిలో ప్రదర్శన జరిగింది. పశుసంవర్థకశాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి రాధాకృష్ణ బహుమతులు అందించారు.

రామభద్రపురం: దూడలను పరిశీలిస్తున్న అధికారులు, నేతలు

## పైడితల్లి అమ్మవారి నేత్రోత్సవం

సారె తీసుకెళ్తున్న వాకచర్ల కుటుంబ సభ్యులు

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పోలిపల్లి పైడితల్లి అమ్మవారి నేత్రోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వాకచర్ల కుటుంబ సభ్యులు, ఆలయ ధర్మకర్త దుర్గాప్రసాద్ ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలు, సారె ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పురోహితుడు వేమకోటి సూర్యనారాయణశర్మ, ఈవో మాధవరావు పాల్గొన్నారు.

## మత్తుతో జీవితాలు చిత్తు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: యువత మాదకద్రవ్యాల జోలికి పోవద్దని డీఎస్పీ భవ్యారెడ్డి కోరారు. శుక్రవారం బొబ్బిలి మండలం కలవరాయి భాస్కరా ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మత్తు పదార్థాలు విక్రయించినట్లు, వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. తెలిపినవారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువుపై దృష్టి సారించాలన్నారు. సీఐ రమేష్, ప్రిన్సిపల్ రాజేష్, అధ్యాపకులు పాల్గొన్నారు. ● గంజాయి విక్రయించినా, వినియోగించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ అన్నారు. కోమటిపల్లిలో సైబర్ నేరాలు, పోక్సో, రహదారి ప్రమాదాలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

## 'రెవెన్యూ అధికారుల అలసత్వం తగదు'

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల మండలం దేవునికణపాకలో సర్వే నంబరు 40లో 20 ఎకరాలు, సర్వే నంబరు 1లో 9 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని గిరిజన నేత తుమ్మి అప్పలరాజు దొర అన్నారు. ఆ భూములకు సంబంధించి 1979లో ప్రభుత్వం గిరిజనులకు పట్టాలు ఇచ్చిందని, వాటిని ఆన్‌లైన్ చేయాలని గిరిజనులు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం గుర్లలో మాట్లాడారు. పక్క పంచాయతీకి చెందిన రాజకీయ నాయకులు రెవెన్యూ సిబ్బందితో కుమ్మక్కై ఆ భూములను దౌర్జన్యంగా చదును చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు. తహసీల్దారు, వీఆర్వో కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని, సమగ్ర విచారణ చేసి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు.

**విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నిక..** రామభద్రపురం: మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నిక శుక్రవారం జరిగింది. ఎన్నికల అధికారిగా ఎల్.జగన్నాథరావు వ్యవహరించారు. అధ్యక్షుడిగా సీహెచ్.చిన్నమ్మతల్లి, ప్రధాన కార్యదర్శిగా ఎల్.రామకృష్ణ, కోశాధికారిగా బి.సూర్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎ.అప్పలకొండ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పనులు కల్పించడంలేదని నిరసన

రామభద్రపురం: పూర్తిస్థాయిలో ఉపాధి పనులు కల్పించాలని, పాత బకాయిలు విడుదల చేయాలని జన్నివలస పంచాయతీకి చెందిన వేతనదారులు శుక్రవారం ఉపాధి కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. సగం మందికి మాత్రమే పనులు కల్పిస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులకు సంబంధించిన ఫొటోలు అప్‌లోడ్ చేయలేదని, బిల్లులు జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో పనులు కల్పిస్తామని, బకాయిలు చెల్లిస్తామని ఏపీవో త్రినాథరావు హామీ ఇచ్చారు.

## విద్యార్థులు స్ఫూర్తి పొందాలి

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులను చూసి ప్రతి విద్యార్థి స్ఫూర్తి పొందాలని వక్తలన్నారు. చీపురుపల్లి మండలం కర్లాం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదేళ్లు పనిచేసి, గతేడాది జూన్‌లో బదిలీ అయిన గణితశాస్త్ర ఉపాధ్యాయురాలు పీవీ రత్నం పాఠశాలకు రూ.20 వేలు విలువచేసే వాటర్ సింక్‌లను సమకూర్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు శుక్రవారం ఆమెను సత్కరించారు.

## రుణ బకాయిలు చెల్లించాలి

వంగర: మండలంలో రూ.25 లక్షల స్త్రీనిధి రుణ బకాయిలు చెల్లించాల్సి ఉందని స్త్రీనిధి మేనేజరు ఎస్.సుధాకర్ అన్నారు. శుక్రవారం రికవరీ బృందం సభ్యులతో కలిసి వంగర, భాగెంపేట తదితర గ్రామాల్లో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మాట్లాడారు. నెలాఖరులోగా చెల్లిస్తే మండలానికి మరో రూ.5 కోట్లు రుణాలు మంజూరుచేసే అవకాశం ఉందన్నారు. ఏపీఎం మంగమ్మ ఉన్నారు.

## వివాహిత అదృశ్యంపై కేసు

మెంటాడ: మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత అదృశ్యమైనట్లు ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఆంధ్ర ఎస్సై కె.సీతారాం శుక్రవారం తెలిపారు. గత ఆదివారం విశాఖ వెళ్లేందుకు బస్సు ఎక్కిన ఆమె ఇంటికి చేరలేదని ఫోన్ స్విచ్ఆఫ్ వస్తోందని పేర్కొన్నారు.

### గంట్యాడ మండలంలో మరో యువతి..

గంట్యాడ గ్రామీణం: మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయికృష్ణ తెలిపారు. ఈనెల 10న ఇంటి నుంచి వెళ్లిన యువతి తిరిగి రాకపోవడంతో శుక్రవారం ఆమె తండ్రి ఫిర్యాదు చేశారని, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఆరులో ప్రవేశానికి దరఖాస్తులు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మదనాపురం ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో చేరేందుకు మార్చి 13వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రధానాచార్యుడు రామకృష్ణారావు శుక్రవారం తెలిపారు. ఏప్రిల్ 27న అర్హుల జాబితా ప్రకటిస్తామన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

బాడంగి: మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం జరగనుందని ఎంపీడీవో రామకృష్ణ శుక్రవారం తెలిపారు. సభ్యులు హాజరుకావాలన్నారు.

## చెరకు క్రషర్ ప్రారంభం

బాడంగి: బాడంగిలోని దీక్షా మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చెరకు క్రషర్ ఏర్పాటుకు ఆప్కాబ్, డీసీసీబీ సుమారు రూ.1.80 కోట్లు రుణం మంజూరు చేసింది. రైతు జట్టు సభ్యుల కోసం శుక్రవారం దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. రైతులకు దీంతో మేలు కలుగుతుందని వక్తలు పేర్కొన్నారు. నాబార్డు జీఎం కె.వి.ఎస్ ప్రసాద్, డీజీఎం ఈ.శ్రీనివాస్, డీసీసీబీ సీఈవో ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ధరలు పెంచాలని ఆందోళన

బొబ్బిలి: ధరల పెరుగుదల వల్ల నిర్వహణ భారం ఎక్కువైందని బొబ్బిలి డివిజన్, పార్వతీపురం ఏరియా బోర్‌వెల్స్ యజమానులు బొబ్బిలి రైల్వే వంతెన సమీపంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. రైతులు, వినియోగదారులు సహకరించి ధరలను స్వల్పంగా పెంచేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా గోపాలరావు, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసరావు, కార్యదర్శిగా ప్రతాప్ తదితరులు ఎన్నికయ్యారు.

## పోలియో రహిత ప్రపంచమే ధ్యేయం

బొబ్బిలి, న్యూస్‌టుడే: పోలియో రహిత ప్రపంచమే రోటరీ ధ్యేయమని డిస్ట్రిక్ట్ గవర్నర్ వై.కల్యాణచక్రవర్తి అన్నారు. పోలియో నిర్మూలనకు ఇచ్ఛాపురం నుంచి విజయవాడ వరకు చేపట్టిన సైకిల్ ర్యాలీ శుక్రవారం బొబ్బిలికి చేరుకుంది. బొబ్బిలి రోటరీ ప్రతినిధులు జేసీ రాజు, హరి, శివకాంత్ ఘనంగా స్వాగతం పలికారు. భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా మార్చేందుకు ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు తెలిపారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ

బొబ్బిలి: పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు పురపాలిక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు శుక్రవారం భూమి పూజ చేశారు. 16వ వార్డు కుమ్మరివీధిలో సీసీ రోడ్డుకు రూ.3.50 లక్షలు, ఇదే వార్డులోని చింతాడ వీధిలో కాలువకు రూ.3.50 లక్షలు, 17వ వార్డు గొాడు వీధిలో కాలువకు రూ.5 లక్షలు, 21వ వార్డు నాయుడుకాలనీలో కాలువకు రూ.5 లక్షలు, సీసీ రోడ్డుకు రూ.1.25 లక్షలు కేటాయించినట్లు తెలిపారు.

**ఇంటర్మీడియట్ ఒరిజినల్ మార్క్స్ లిస్ట్ పోయినది**

విజయనగరం జిల్లా బొబ్బిలి, నా పేరు రేగిడి జ్యోతి D/o పోలీసు, నేను పని నిమిత్తం బొబ్బిలి కాంప్లెక్స్ నుండి శోభారాణి హాస్పిటల్‌కి నడిచి వెళ్తుండగా, మార్గ మధ్యలో నా యొక్క ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ (Regd No. 1924225862) పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు.

దయచేసి ఎవరికైనా ఆ సర్టిఫికెట్ దొరికితే ఈ క్రింది సెల్ నెంబర్‌కు కాల్ చేసి ఇచ్చినట్లయితే తగిన బహుమానం అందిస్తాము.

సెల్ నెంబర్: 96668 26775

# వారి నిర్లక్ష్యం.. వీరికి శాపం

● పాత డంపింగ్ యార్డులో చెత్త నిల్వలు
● దుర్వాసనతో ఇక్కట్లు

న్యూస్‌టుడే – బొబ్బిలి

బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలోని కృష్ణాపురం ప్రాంతానికి వెళ్లే కూడలిలో పాత డంపింగ్ యార్డు ఉంది. పట్టణంలో చెత్తశుద్ధి పార్కు నిర్మించాక 16 ఏళ్లుగా పాత యార్డుకు చెత్త వెళ్లడంలేదు. అయినప్పటికీ పురపాలిక అవతరించిన నాటి నుంచి వేసిన చెత్త అక్కడ గుట్టలుగా పడి ఉంది. వ్యర్థాలతో దుర్వాసన వస్తోంది. దీనిని ఎత్తివేయాలని స్థానికులు కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్నారు. పాత యార్డులో ఉన్న చెత్తను శుద్ధి చేసేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ తరుణీ అనే ఏజెన్సీకి అప్పగించింది. నిధులు సరిపోవని ఆ పనులు సగం చేసి వదిలేశారు.

సగంలో ఆగిపోయిన చెత్తశుద్ధి

### అంచనాలు తప్పాయి..

అంచనాలు సరిగా ఇవ్వకపోవడంతో నిధులు సరిపోక పనులు నిలిపివేశారు. ఆ డంపింగ్ యార్డు విస్తీర్ణం సుమారు 4.50 ఎకరాలు ఉంటుంది. అందులో 14,711 మెట్రిక్ టన్నుల చెత్త ఉంటుందని నివేదికలు పంపారు. ఈ మేరకు ప్రభుత్వం టన్ను చెత్తశుద్ధి చేసేందుకు రూ.728 చొప్పున ఏజెన్సీతో ఒప్పందం కుదుర్చుకుంది. అంతవరకే చేసేసి వదిలేశారు. అదే పూర్తిస్థాయిలో అంచనాలు తయారు చేసుంటే చెత్త సమస్య పరిష్కారమయ్యేది. ఇంకా యార్డులో 1.50 ఎకరాల మేర చెత్త పేరుకుపోయి ఉంది.

### రాకపోకలకు తీవ్ర ఇబ్బంది..

ఉద్యోగులు, పాఠశాలల చిన్నారులు ఈ దారిలో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయం యార్డు పక్కనే ఉంది. వారికీ ఇక్కట్లు తప్పడంలేదు. వ్యవసాయ, పౌరసరఫరాల గోదాములు ఉన్నాయి. హమాలీలు అనారోగ్యం పాలవుతున్నారు. హోలీ స్పిరిట్ పాఠశాల, టీచర్స్‌కాలనీ, సాహితీనగర్, గొల్లపల్లి, రాజానగర్, రత్నాలనగర్, అమ్మిగారి కోనేరు గట్టు ప్రాంతాలు ఉన్నాయి. ఇప్పటికైనా చెత్తను శుద్ధి చేస్తే ప్రజలకు మేలుతో పాటు పురపాలికకు విలువైన స్థలం దక్కుతుంది. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏజెన్సీకి ఇచ్చిన పనులు 80 శాతం మేర పూర్తయ్యాయని, మిగిలినవి చేసేందుకు ప్రభుత్వానికి నివేదిస్తామని పురపాలిక కమిషనర్ రామలక్ష్మి తెలిపారు.

## త్రిశంకు చిత్ర బృందం సందడి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లికి చెందిన యువకుడు గొర్లె శ్రీకృష్ణ దర్శకత్వం వహించిన త్రిశంకు సినిమా శుక్రవారం విడుదల సందర్భంగా చిత్రబృందం పట్టణంలో సందడి చేసింది. హీరోయిన్ ప్రాచి తెహ్లాన్, సంగీత దర్శకుడు కనిష్క తదితరులు చీపురుపల్లిలోని అమోగ్ థియేటర్‌కు విచ్చేశారు. వారికి పట్టణవాసులు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు.

కేకు కోస్తున్న హీరోయిన్ ప్రాచి తెహ్లాన్, దర్శకుడు గొర్లె శ్రీకృష్ణ, అభిమానులు

## పైడితల్లి ఆలయ ప్రారంభోత్సవం

తెర్లాం, న్యూస్‌టుడే: కాగాంలో పైడితల్లి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ పూజలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, వైకాపా నాయకులు తలే రాజేష్, శంబంగి వెంకటచినఅప్పలనాయుడు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన కాగాం వరహా నర్సింహపట్నాయక్ కుటుంబసభ్యుల సహకారంతో ఆలయాన్ని నిర్మించారు.

**చట్టాలపై అవగాహన తప్పనిసరి..** బొండపల్లి: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గజపతినగరం కోర్టు న్యాయమూర్తి విజయ్‌రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం బోడసింగిపేట గ్రామంలో న్యాయ అవగాహన సదస్సులో పాల్గొని చట్టాలను వివరించారు. పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే ఆరోగ్యం

గంట్యాడ గ్రామీణం: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే మలేరియా వంటి ప్రమాదకర వ్యాధులను అడ్డుకోవచ్చని జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం రామవరం గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే- డ్రైడే కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన అంశాలను వివరించారు. ఆరోగ్య పర్యవేక్షకుడు తిరుపతినాయుడు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న మలేరియా అధికారి శ్రీనివాసరావు


# ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

బొబ్బిలి బ్రాంచి, బొబ్బిలి, విజయనగరం జిల్లా. ఫోన్ : 08944-254242

(నోటీస్ అండర్ రూల్ 8(6) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, SARFAESI చట్టం 2002 క్రింద జారీ జేయడమైనది)

## స్థిరాస్తి అమ్మకం కొరకు ముందస్తు అమ్మకపు ప్రకటన

టు: 1) శ్రీ గొట్టాపు శ్రీనివాసరావు, S/o. జి. రామినాయుడు, డోర్ నెం. 5-68, మెయిన్ రోడ్డు, మహాలక్ష్మి నిలయం, కోమటిపల్లి గ్రామం, బొబ్బిలి మండలం, విజయనగరం జిల్లా-535558, 1) ఫ్లాట్ నెం. 203, బృందావన్ విహార్, రేవళ్లపాలెం, పోస్టాఫీస్ దగ్గర, మధురవాడ, విశాఖపట్నం-530 048, 2) ఫ్లాట్ నెం. 201, కళ్యాణ్ కృష్ణ రెసిడెన్సీ, తగరపువలస, విశాఖపట్నం-531 162, 3) డోర్ నెం. 10-127, శ్రీలక్ష్మీనారాయణ రెసిడెన్సీ, కోఆపరేటివ్ బ్యాంక్ ఎదురుగా, విశాలాక్షీనగర్, విశాఖపట్నం-530 043 2) శ్రీమతి గొట్టాపు తిరుమల, W/o. జి. శ్రీనివాసరావు, డోర్ నెం. 5-68, మెయిన్ రోడ్డు, మహాలక్ష్మి నిలయం, కోమటిపల్లి గ్రామం, బొబ్బిలి మండలం, విజయనగరం జిల్లా-535558, 1) ఫ్లాట్ నెం. 203, బృందావన్ విహార్, రేవళ్లపాలెం, పోస్టాఫీస్ దగ్గర, మధురవాడ, విశాఖపట్నం-530 048, 2) ఫ్లాట్ నెం. 201, కళ్యాణ్ కృష్ణ రెసిడెన్సీ, తగరపువలస, విశాఖపట్నం-531 162, 3) డోర్ నెం. 10-127, శ్రీలక్ష్మీనారాయణ రెసిడెన్సీ, కోఆపరేటివ్ బ్యాంక్ ఎదురుగా, విశాలాక్షీనగర్, విశాఖపట్నం-530 043

**సబ్జెక్ట్ : నోటీస్ అండర్ రూల్ 8(6) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, SARFAESI చట్టం 2002 క్రింద జారీ జేయడమైనది ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, బొబ్బిలి బ్రాంచి, బొబ్బిలి, విజయనగరం జిల్లా నందు లోన్ నెం. MORL/1981**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002, రూల్ 3 క్రింద బ్యాంక్ ఆధీకృత అధికారి డిమాండ్ నోటీసులను తే 13-09-2024 న **రూ. 23,31,002/-** (అక్షరములా ఇరవై మూడు లక్షల ముప్పయి ఒక్క వేల రెండు రూపాయిలు మాత్రమే) తేది 31-08-2024 నాటికి దర్శిలా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో చెల్లించవలసినదిగా వారికి నోటీసులు ఇచ్చియున్నారు మరియు సెక్షన్ 13(4) క్రింద సదరు తనఖా స్థిరాస్తిని తేది 28-01-2025 న స్వాధీన నోటీసును జారీ చేయడమైనది.

SARFAESI యాక్ట్ రూల్ 8(6) క్రింద ఈ నోటీసు ద్వారా బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ బాకీ మొత్తం రూ. **27,09,722/-** (అక్షరములా ఇరవై ఏడు లక్షల తొమ్మిది వేల ఏడు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) తేది 31-01-2026 నాటికి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి ఈ నోటీసు ప్రకటించిన 30 రోజులలోగా చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలను కోరడమైనది. ఋణగ్రహీతలు బకాయి చెల్లించుటలో విఫలమైనచో తనఖా పెట్టిన బ్యాంకు వివరించిన దిగువ తెలిపిన ఆస్థిని ఈ నోటీసు అందిన 30 రోజుల తరువాత వేలం ద్వారా అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీతలు ఈ నోటీసుకు స్పందించడంలో విఫలమైనచో అమ్మకపు నోటీసు / ఈ-ఆక్షన్/ టెండర్ ద్వారా వేలం, రిజర్వు ధర మొదలగు వివరములు తెలియజేయుచూ ప్రత్యేకంగా ప్రకటన ద్వారా తెలియజేయబడును.

### షెడ్యూల్ స్థిరాస్తి వివరములు :

**1) శ్రీ గొట్టాపు శ్రీనివాసరావు గారికి చెందిన ఆస్థి వివరములు :** విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, కోమటిపల్లి గ్రామంలోని డోర్ నెం. 5-68, సర్వే నెం. 211/2పార్ట్‌లో "మహాలక్ష్మి నిలయం" పేరుతో ఉన్న ఉత్తరం వైపున పోర్షన్ అయిన కామన్ ఏరియా కలిపి 702 చ॥అడుగుల విస్తీర్ణంలో 4 రూములు కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొత్తం ప్లింత్ ఏరియా 1,404 చ॥అడుగుల విస్తీర్ణంలో 10 రూములు కలిగిన 2వ అంతస్తు.

**హద్దులు (టైటిల్ డీడ్ ప్రకారం) :** తూర్పు : బొబ్బిలి నుండి బలిజిపేట ఆర్&బి రోడ్డు మరియు ఇతరుల ఖాళీ స్థలం, దక్షిణం : మల్లేటి అప్పలస్వామి గారి ఖాళీ స్థలం, పడమర : గొట్టాపు తవిటినాయుడు గారి ఖాళీ స్థలం, ఉత్తరం : రోడ్డుకు వెళ్లు జాయింట్ రస్తా (15 అడుగుల వెడల్పు).

అప్రూవ్డ్ ప్లాన్ వివరముల ప్రకారం స్థలం మొత్తం ఏరియా 331.78 చ॥ గజములు. మొదటి అంతస్తు అమ్మినప్పుడు గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఒక ఫ్లాట్ బహుమతిగా ఇచ్చినందున అవిభాజ్యపు & విడదీయరాని మిగిలిన ఏరియా 199.07 చ॥గజములు.

**2) శ్రీ గొట్టాపు శ్రీనివాసరావు గారి టైటిల్ డీడ్ ప్రకారం మొత్తం స్థలం ఏరియా :**

| | |
|---|---|
| 1) రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 1111/2009, తేది 21-04-2009 | 163.60 చ॥గజములు |
| 2) రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 834/2009, తేది 19-03-2009 & రిజిష్టర్డ్ రెక్టిఫికేషన్ నెం. 1112/2009, తేది 21-04-2009 | 293.33చ॥గజములు |
| **మొత్తం విస్తీర్ణం :** | **456.93 చ॥గజములు** |

**3) శ్రీమతి గొట్టాపు తిరుమల గారికి చెందిన ఆస్థి వివరములు :** విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, కోమటిపల్లి గ్రామంలోని డోర్ నెం. 5-68, సర్వే నెం. 211/2పార్ట్‌లో "మహాలక్ష్మి నిలయం" పేరుతో ఉన్న ప్లింత్ ఏరియా 702 చ॥అడుగుల విస్తీర్ణంలో ఫ్లాట్ నెం. 101 మరియు కామన్ ఏరియా కాకుండా 4 రూములు కలిగిన గ్రౌండ్ ఫ్లోర్.

ఆనందపురం ఎస్.ఆర్.ఓ. పరిధిలో శ్రీమతి గొట్టాపు తిరుమల, W/o.శ్రీనివాసరావు గారి పేరున గిఫ్ట్ డీడ్ నెం. 1890/2018, తేది 10-4-2018 గా రిజిష్టర్డ్ కాబడినది.

**హద్దులు (టైటిల్ డీడ్ ప్రకారం) :** తూర్పు : బొబ్బిలి నుండి బలిజిపేట ఆర్&బి రోడ్డు మరియు ఇతరుల ఖాళీ స్థలం, దక్షిణం : మల్లేటి అప్పలస్వామి గారి ఖాళీ స్థలం, పడమర : గొట్టాపు తవిటినాయుడు గారి ఖాళీ స్థలం, ఉత్తరం : రోడ్డుకు వెళ్లు జాయింట్ రస్తా (15 అడుగుల వెడల్పు).

**ఫ్లాట్ నెం. 101 హద్దులు (టైటిల్ డీడ్ ప్రకారం) :** తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : మల్లేడు అప్పలస్వామి గారి ఖాళీ స్థలం, పడమర : గొట్టాపు తవిటినాయుడు ఖాళీ స్థలం, ఉత్తరం : ఫ్లాట్ నెం. 102 (ఉత్తరం వైపు పోర్షన్). **మొత్తం విస్తీర్ణం : అవిభాజ్యపు & విడదీయరాని 36.11 చ॥గజములు.**

టైటిల్ డీడ్ ప్రకారం మొత్తం స్థలం ఏరియా :

| | |
|---|---|
| 3) రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 1111/2009, తేది 21-04-2009 | 163.60 చ॥గజములు |
| 4) రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 834/2009, తేది 19-03-2009 & రిజిష్టర్డ్ రెక్టిఫికేషన్ నెం. 1112/2009, తేది 21-04-2009 | 293.33చ॥గజములు |
| **మొత్తం విస్తీర్ణం :** | **456.93 చ॥గజములు** |

ప్లాన్ అప్రూవల్ ప్రకారం :

5) గ్రామ పంచాయితీ ఆఫీసు, కోమటిపల్లి, బొబ్బిలి మండలం వారి ఇచ్చిన ప్రొసీడింగ్స్ నెం. 3, తేది 27-01-2011

మొత్తం స్థలం విస్తీర్ణం : 277.51 చ॥మీటర్లు (331.78 చ॥గజములు), ఓపెన్ స్థలం విస్తీర్ణం : 111.36 చ॥మీటర్లు

తేది:20-02-2026, బొబ్బిలి

అధీకృత అధికారి, బొబ్బిలి బ్రాంచి


(c) eenadu

# విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

## శ్రీరామ దీక్షలతో శాంతి

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న అర్చకులు, నిర్వాహకులు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: హిందూ ధర్మ రక్షా సమితి ఆధ్వర్యంలో విజయనగరం రామనారాయణంలో మార్చి 3 నుంచి రెండు రోజులపాటు శ్రీరామ మాల దీక్షాధారణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సమితి రాష్ట్ర కార్యదర్శి ఎన్.వేణుగోపాలరావు, నిర్వాహకులు ఎం.వెంకటరమణ తెలిపారు. రామనారాయణంలో శుక్రవారం సంబంధిత గోడప్రతులు ఆవిష్కరించారు. 3, 13, 21 రోజులపాటు దీక్ష ఉంటుందని, పూర్తి చేసిన భక్తులు రామతీర్థంలో దీక్ష విరమణ చేస్తారన్నారు. రామనామస్మరణతో శాంతి కలుగుతుందన్నారు. అర్చకులు చాణక్య, హర్ష, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రాణప్రతిష్ఠ

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: పూల్‌బాగ్‌లో అయోధ్య బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ క్రతువు గరివిడి శ్రీసూర్యసదనం పండితులు బ్రహ్మశ్రీ వేమకోటి సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో జరిగింది. సుప్రభాత సేవ, వేద ఉపనిషత్ పారాయణం, ప్రతిష్ఠాంగ మంత్ర హవనం, శాంతి హోమం, జయాది హవనం, పూర్ణాహుతి జరిగాయి. మధ్యాహ్నం నుంచి భక్తులకు దర్శనాలు కల్పించారు. సీతారామ కల్యాణం, పట్టాభిషేకం నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు కె.సుబ్బారావు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం

కొత్తవలస, న్యూస్‌టుడే: దేవాడ-ముసిరాం గ్రామాల మధ్యలో వెలసిన ఉత్తరాంధ్ర కనక దుర్గమ్మ (తోటలో దుర్గమ్మ) ఆలయం ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ధర్మకర్త ఏడువాక వెంకటరమణ ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకం, అర్చన, సహస్ర కుంకుమార్చన చేశారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. అన్న సమారాధన చేశారు. హిందూ ధర్మ పరిరక్షకులు అప్పారావు, త్రినాథరావు, రవి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## కానరాని నిర్వహణ.. అన్నదాత వేదన

అధ్వానంగా సాగునీటి కాలువలు

తుప్పలు, పొదలతో పాడైన తోటపల్లి కాలువ

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల నియోజకవర్గం పరిధిలో పంట పొలాలకు ఖరీఫ్ సీజన్‌లో సాగునీరు ప్రశ్నార్థకంగా మారుతోంది. గత రెండేళ్లు నీరు అందక రైతులు ఇబ్బందులు పడ్డారు. ఈ ఏడాది తోటపల్లి, కుమిలి కాలువలు అధ్వానంగా మారడంతో సాగునీరు పారే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

### 4 వేల ఎకరాలకు..

నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో సుమారు 4 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు తోటపల్లి కాలువను నిర్మించారు. 13 కి.మీ. పొడవున విస్తరించి ఉంది. నెల్లిమర్ల, డెంకాడ మండలాల్లో 37, పూసపాటిరేగలో 5 చెరువులకు దీని ద్వారా నీరు చేరుతుంది. చివరి ఆయకట్టు కనిమేరక, కామవరం, కందివలసకు అందుతుంది. పిల్ల కాలువలు సుమారు 7 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. ఆధునికీకరణ చేయక కాలువ పొడవున తుప్పలు పెరిగిపోయి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారాయి.

### పాడైన షట్టర్లు..

చంపావతి నది నుంచి 9 కిలోమీటర్ల మేర కుమిలి సాగునీటి కాలువ విస్తరించి ఉంది. ప్రధాన కాలువతో పాటు 10కి.మీ. మేర పిల్ల కాలువలు ఉన్నాయి. నెల్లిమర్ల, డెంకాడ, పూసపాటిరేగ మండలాల పరిధిలో సమారు 3,653 ఎకరాలకు ఖరీఫ్ సీజన్‌లో సాగునీరు అందజేస్తుంది. కుమిలి వద్ద ఉన్న చెరువుకు 10 క్యూసెక్కుల నీరు చేరుతుంది. ప్రస్తుతం షట్టర్లు, మదుములు పాడవడంతో లీకై పూర్తి స్థాయిలో అందని పరిస్థితి. దీంతో ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు చేసేందుకు హలధారులు ఇక్కట్లు పడుతున్నారు. షట్టర్లు బాగు చేసి, నీరు అందించాలని కోరుతున్నారు.

### ముందస్తు చర్యలు

నిర్వహణ పనులు చేపట్టి, కాలువలో తుప్పలు తొలగిస్తాం. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పొలాలకు ఖరీఫ్‌లో సాగునీరు అందజేస్తాం. ముందస్తు చర్యలు చేపడతాం.– దేవి, ఏఈ, తోటపల్లి కాలువ

### ప్రతిపాదనలు సిద్ధం..

కుమిలి కాలువ పరిధిలోని షట్టర్లు, మదుముల మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. ఇబ్బందులు లేకుండా చూస్తాం.
– విద్యాసాగర్, డీఈ, ఇరిగేషన్

## తెరపై ఈనాడు

ఎన్సీఎస్: ఫంకీ ● శ్రీకృష్ణ: కపుల్ ఫ్రెండ్లీ ● ఆదిత్య: నిలవే ● లీలామహల్: నారీ నారీ నడుమ మురారి, మనసంతా నువ్వే ● రంజనీ స్క్రీన్–1: హేయ్ బల్వంత్ ● శివరంజనీ స్క్రీన్–2: మన శంకరవరప్రసాద్ గారు, నవాబ్ కాఫీ ● హిమగిరి: మన శంకరవరప్రసాద్‌గారు ● సప్తగిరి: హేయ్ బల్వంత్ – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

## మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

| | |
|---|---|
| విజయనగరం పట్టణం | 80089 02900 |
| విజయనగరం గ్రామీణం | 80085 74317 |
| ఎస్.కోట | 80085 74326 |
| భోగాపురం | 70959 54646 |

? కె.ఎల్‌పురం నుంచి ద్వారపూడి వెళ్లే మార్గంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలి - స్థానికులు ● పరిశీలించి ఏర్పాటు చేస్తాం - వెంకటరావు, ఎంపీడీవో – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

? జామి గొర్లె వీధిలో కాలువల్లేక మురుగుతో ఇబ్బంది పడుతున్నాం. - పవన్‌కుమార్ ● కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులొస్తే పనులు చేస్తాం. - ప్రసాదరావు, ఈవో – న్యూస్‌టుడే, జామి

## 'సభలో తీరు మార్చుకోవాలి'

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: శాసనమండలిలో వైకాపా సభ్యులు వేంకటేశ్వర స్వామి ఫొటోలు తీసుకువచ్చి రాజకీయం చేయడం తగదని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం విజయనగరం పార్టీ కార్యాలయం ఆవరణలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెంకన్నస్వామి ఫొటోలు పట్టుకొని చెప్పులతో సభలోకి రావడం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. గౌరవ సభలో వైకాపా సభ్యులు తీరు మార్చుకోవాలని సూచించారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కలిశెట్టి

## చెరువు.. అపరిశుభ్రతకు నెలవు

నగరపాలక సంస్థ పరిధి జమ్ముదారిలోని నీలాటి చెరువు పరిస్థితి ఇది. పురాతన చెరువుగా ప్రసిద్ధి చెందిన దీన్ని మంచినీటి కోనేరుగా వినియోగించేవారు. వ్యర్థాలు, చెత్త, మురుగు నీరు ఇందులోకి విడిచి పెడుతుండటంతో అధ్వానంగా మారింది. దీని అభివృద్ధికి రూ.1.80 కోట్లు వెచ్చించి [illegible] పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ ఏర్పాటు చేసిన వ్యూ పాయింట్ [illegible]. చెరువు అభివృద్ధి పనులపై విజిలెన్స్ విచారణ అధికారులు జరుగుతోందని నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

## వాహనాలు ఇలా.. వెళ్లేదెలా?

కొత్తవలస మండల ప్రజా పరిషత్తు కార్యాలయం ప్రవేశమార్గానికి ఇరువైపులా రహదారి పక్కన నిలిపిన భారీ వాహనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్యాలయానికి వచ్చి, పోయే అధికారులు, ప్రజలు వాటి వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. రోజుల తరబడి ఇక్కడే ఉన్నా, తరలించడం లేదన్నారు. వెంటనే తరలించాలని కోరారు. సీఐ షణ్ముఖరావు మాట్లాడుతూ భూగర్భ, గనులశాఖ అధికారులు అక్రమ రవాణా కేసులో స్వాధీనం చేసుకుని, ఇక్కడ ఉంచారని, వెంటనే తీయిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, కొత్తవలస

## వృథా అడ్డుకట్టకు 'ధారే' దీ?

శృంగవరపుకోట పట్టణంలోని శ్రీనివాసకాలనీ ఎదుట లేఅవుట్‌లో మంచినీటి కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరంతా వృథాగా పోతోంది. ఈ వీధిలో జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కుళాయిలు వేశారు. ఏడాది కిందట వేసిన ఈ కుళాయిలకు ఇటీవలే నీటి సరఫరా ప్రారంభించారు. వీటికి వేసిన ట్యాప్‌లను కొందరు దొంగిలించడంతో, నీటి సరఫరా సమయంలో చాలా చోట్ల నీరు వృథాగా పోతోంది. దీంతో రోడ్డంతా నీరు చేరుతోంది. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సత్యకిశోర్‌ను వివరణ కోరగా.. కుళాయిలకు వేసిన ట్యాప్‌లు గుర్తుతెలియని వ్యక్తులు తీసేయడంతో ఈ పరిస్థితి వచ్చిందని, వెంటనే కొత్తవి వేసి సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, శృంగవరపుకోట

## ప్రమాదకరంగా మురుగు కాలువ

విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న మురుగు కాలువ ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. చెత్తతో నిండిపోయి అధ్వానంగా మారింది. నిత్యం ఈ ప్రాంతం జన సంచారంతో రద్దీగా ఉంటుంది. భారీ వర్షాలు పడితే ఈ ప్రాంతం ముంపునకు గురవుతోంది. గతంలో వర్షాల సమయంలో కాలువలో పడి ఓ మహిళ మృతి చెందింది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని కమిషనరు కె.బాలస్వామి తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

## బురద నీరే తాగాలా?

మండల కేంద్రం ఎల్.కోటలో కుళాయిల ద్వారా రెండు రోజులుగా బురద నీరు సరఫరా అవుతుండటంతో ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఇక్కడ సుమారు 5500 జనాభాకు పైలెట్ ప్రాజెక్టు తాటిపూడి జలాశయం ద్వారా సరఫరా అయ్యే నీరే ఆధారం. అది కూడా బురదగా మారడంతో ఇబ్బందులు పడుతున్నారు. రోగాల బారిన పడే అవకాశం ఉందని, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని, శనివారం నుంచి మంచి నీరు సరఫరా చేస్తామని సహాయ ఇంజినీర్ శైలజ తెలిపారు. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

## కార్డెన్ సెర్చ్..

ఎల్.కోట: కొట్యాడలో ఎస్.కోట గ్రామీణ సీఐ ఎల్.అప్పలనాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్.కోట, జామి, వేపాడ ఎస్సైలు నవీన్‌పడాల్, జనార్దన్, సుదర్శన్, సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాలు, మాదక ద్రవ్యాల నిల్వలపై ఆరా తీశారు.

## సూపర్ 60 పరీక్షలో ప్రతిభ

విద్యార్థులతో డీఈవో మాణిక్యంనాయుడు, గణిత ఉపాధ్యాయుడు బంగారయ్య

జరజాపుపేట(నెల్లిమర్ల): జరజాపుపేటలోని ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు సూపర్-60 పరీక్షలో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అభయ నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్-60 పరీక్షలో సత్తా చాటిన 10వ తరగతి విద్యార్థులు డొంక చరణ్, కాళ్ల లక్ష్మీనారాయణ, కాళ్ల లోహేంద్రను శుక్రవారం డీఈవో యు.మాణిక్యంనాయుడు అభినందించారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు కృషి చేయాలి

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల లక్ష్య సాధనకు కలెక్టర్లు కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. పీజీఆర్‌ఎస్‌లో ప్రజల వినతులు, పంచాయతీ రాజ్, వ్యవసాయం, విద్యుత్తు, పరిశ్రమలు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, అన్న క్యాంటీన్లు, పౌరసరఫరాలు, పరిశ్రమలు, పీ4 తదితర అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సేధు మాధవన్, విద్యుత్తుశాఖ ఎస్ఈ లక్ష్మణరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ డీడీ అన్నపూర్ణమ్మ పాల్గొన్నారు.

## నగరపాలికలో ముమ్మరంగా ఆడిట్

విజయనగరం పట్టణం: నగరపాలక సంస్థ పరిధిలో 2024-25 ఏడాదికి సంబంధించి రాష్ట్ర ఆడిట్ నిర్వహిస్తున్నారు. సహాయ ఆడిట్ అధికారి వేణుగోపాలరావు ఇంజినీరింగ్, అకౌంట్స్, సీనియర్ ఆడిటర్ బి. ప్రశాంత్ రెవెన్యూ, మరో సీనియర్ ఆడిటర్ ఎం.శ్రీనివాసరావు పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య విభాగాల ఆడిట్ చేపడుతున్నారు. ఏఏవో వేణుగోపాలరావు మాట్లాడుతూ ఎంబుక్‌లు అందజేయని వాటిని పెండింగ్‌లో ఉంచుతున్నామన్నారు. నెల రోజుల్లో పూర్తవుతుందని, నివేదికను ఆర్‌డీడీకి అందజేస్తామని తెలిపారు.

## ఎండోమెంట్స్‌ను పీ4లో కలపాలి

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పీ4 విధానాన్ని దేవాదాయ ధర్మాదాయశాఖలో భాగంగా ఉన్న చారిటబుల్ ఎండోమెంట్స్‌తో కలిపి ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి శుక్రవారం శాసనసభలో కోరారు.

## బకాయిలు వందశాతం వసూలు చేయాలి

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస మేజరు పంచాయతీలో పన్నుల వసూలు తీరుపై జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు శుక్రవారం సమీక్షించారు. రూ.1.48 కోట్ల డిమాండ్ కాగా, ఇప్పటికి రూ.65 లక్షలే వసూలవడంతో కారణాలను డిప్యూటీ ఎంపీడీవో ఎం.శ్రీదేవి, ఇన్‌ఛార్జి కార్యదర్శి కృష్ణతో చర్చించారు. పది బృందాలు కృషి చేస్తున్నాయని వారు తెలిపారు. పాత బకాయిలతో సహా శతశాతం వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీ వాణిజ్య సముదాయంలోని దుకాణాల గుత్త కొనసాగింపు, వేలంపై నివేదిక ఇచ్చాక కలెక్టర్‌కి నివేదిస్తామని వెల్లడించారు. పారిశుద్ధ్య ఉద్యోగులు, పంపు షెడ్ వాచ్‌మెన్లు, రాత్రి కాపలాదారుల సమస్యల పరిష్కారానికి నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.

## స్వచ్ఛ రథాలతో గ్రామాలకు మేలు

కొత్తవలస, న్యూస్‌టుడే: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యాలను మెరుగుపర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే లలితకుమారి చెప్పారు. మండలానికి మంజూరైన స్వచ్ఛ రథం ఎంపీపీ గోపమ్మతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు. జడ్పీ సీఈవో సత్యనారాయణ, డీఈవో మల్లికార్జునరావు, పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరమణ, ఉన్నారు.

## ఆలయాలకు సోలార్ దీపాల వితరణ

ఆలయాల కమిటీ సభ్యులకు సోలార్ దీపాలు అందజేస్తున్న రాజు

భోగాపురం, న్యూస్‌టుడే: మండలంలోని గుడివాడ వద్ద ఉన్న శివాలయం, అమ్మవారి ఆలయాలకు ఉత్తరాంధ్ర బట్టురాజుల సంఘం అధ్యక్షుడు, ఎన్ సొల్యూషన్ సంస్థ మేనేజింగ్ పార్ట్‌నర్ సీహెచ్.సి.ఎస్.వి.రాజు రూ.1.20లక్షల విలువైన సోలార్ దీపాలను శుక్రవారం అందించారు. రాత్రి వేళల్లో భక్తుల ఇబ్బందుల దృష్ట్యా వీటిని ఇచ్చినట్లు చెప్పారు. మాజీ సర్పంచి దాసరి శేఖర్, కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

### ఆరోగ్యకరమైన జీవనం అలవరచుకోవాలి

విజయనగరం పట్టణం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, ఆరోగ్యకరమైన జీవనం అలవరచుకోవాలని సిటీమిషన్ మేనేజర్ కె.సన్యాసిరావు అన్నారు. మెప్మా సిబ్బంది, ఆర్పీల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. బ్యాచ్‌ల వారీగా ఈనెల 24 వరకు జరుగుతాయన్నారు.

### నిరంతర పర్యవేక్షణ

విజయనగరం పట్టణం: నగరంలో విద్యుత్తు దీపాలు మొరాయించకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కమిషనర్ బాలస్వామి తెలిపారు. అయిదో డివిజన్ పరిధిలో 28 విద్యుత్తు స్తంభాల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కాలువల్లో చెత్త వేయొద్దని సూచించారు.

### తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలి

నెల్లిమర్ల: జరజాపుపేట, నెల్లిమర్ల ప్రాంతాల్లో తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని కమిషనరు ఎస్.జనార్దనరావు సూచించారు. శుక్రవారం నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు చెత్తను వేరు చేసే ప్రక్రియపై శిక్షణ నిర్వహించారు.

### పీఏసీఎస్ ఉద్యోగుల నిరాహార దీక్ష

ఉడాకాలనీ: పీఏసీఎస్ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని ఆ ఉద్యోగుల సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామేశ్వరరావు డిమాండ్ చేశారు. కోట కూడలిలో రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. సంఘ అధ్యక్షుడు సత్యారావు, కార్యదర్శి రామునాయుడు, నారాయణరావు, సత్యనారాయణ, గిరిబాబు పాల్గొన్నారు.

### జనసేనలో పేడాడ మాజీ సర్పంచి చేరిక

డెంకాడ: పేడాడకు చెందిన మాజీ సర్పంచి ఎం.జగదీశ్వరరావు, ఉప సర్పంచి ఎం.సురేష్ వైకాపాను వీడి జనసేన పార్టీలో శుక్రవారం చేరారు. వారికి జనసేన సీనియర్ నాయకుడు, ఎమ్మెల్యే భర్త లోకం ప్రసాద్ ముంజేరులో కండువాలు వేసి ఆహ్వానించారు.

### సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

మయూరి కూడలి: మున్సిపల్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిటూ) డిమాండ్ చేసింది. నగరంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.భాస్కరరావు, జగన్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### వసూళ్ల ఆరోపణలపై విచారణ

భోగాపురం: ముంజేరుకు చెందిన సిద్ధార్థ కాలనీవాసులు కొందరు దీక్షల పేరుతో అధికారులు, రాజకీయ నాయకులు, పరిశ్రమల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారంటూ గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దీనిపై శుక్రవారం డీఎస్పీ గోవిందరావు విచారణ చేపట్టారు. సీఐ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

### రెండు లారీలకు జరిమానా

కొత్తవలస, న్యూస్‌టుడే: ఎలాంటి రసీదులు లేకుండా గ్రావెల్(కంకర) అక్రమంగా తరలిస్తున్న రెండు లారీలను సీజ్ చేసి రూ.20,200 జరిమానా విధించామని భూగర్భ గనులశాఖ జిల్లా సహాయ సంచాలకుడు డీఈ వీఎస్ఎస్ఎన్ రాజు శుక్రవారం తెలిపారు. బుధవారం వీటిని పట్టుకుని కొత్తవలస పోలీసు స్టేషన్‌కు అప్పగించామని చెప్పారు.

## యల్లారమ్మ జాతర పనుల పరిశీలన

జామి, న్యూస్‌టుడే: జామిలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో జరగనున్న యల్లారమ్మ జాతర పనులను ఏఎస్పీ సౌమ్యలత శుక్రవారం పరిశీలించారు. అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్ల ఏర్పాట్లు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈవో ప్రసాదరావు, ఎస్సై వీరజనార్దన్, తెదేపా మండలాధ్యక్షుడు వర్రి రమణ, గ్రామ పెద్దలు ఉన్నారు.

## సంత నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

జామి, న్యూస్‌టుడే: స్థానిక కార్యాలయంలో తహసీల్దారు కృష్ణంరాజు అధ్యక్షతన జంతు సంక్షేమ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించింది. అలమండ పశువుల సంతకు అన్ని మౌలిక వసతులు ఉండేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సంత అనుమతి ఇచ్చేటప్పుడు అన్ని సౌకర్యాలు ఉన్నాయోలేదో పరిశీలించాలన్నారు. పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో గో సంరక్షణ రాష్ట్ర అధ్యక్షుడు లోగిశ రామకృష్ణ, ఎస్సై వీరజనార్దన్, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టరు శశికుమార్, కార్మిక శాఖాధికారి కె.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో ఉమ, ఎంఈవో జయశ్రీ పాల్గొన్నారు. అనంతరం గోమాత చిత్రంతో ఉన్న క్యాలెండర్‌ను తహసీల్దారు ఆవిష్కరించారు.

## నూతన కమిటీ నియామకం

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: భాజపా జిల్లా శాఖ కార్యాలయంలో బీజేవైఎం నూతన కమిటీ నియామకం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాజాన రమణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఉపాధ్యక్షులుగా వైష్ణవి, ధనుంజయ్, సాయి, సురేష్, సత్యారావు నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా రాంబాబు, శ్రీనివాసవర్మ, కార్యదర్శులుగా సంధ్య, మణికంఠ, రాకేష్, ప్రసాద్, శ్రీనివాస్, కోశాధికారిగా మాధవ్ ఎన్నికయ్యారు. రమణ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కలిసి పని చేయాలని సూచించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు యు.రాజేష్‌వర్మ, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరేంద్ర చక్రవర్తి, ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి ఎరుకునాయుడు నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.

నియామక పత్రాలతో బీజేవైఎం నూతన కార్యవర్గం

## 'దౌర్జన్యం సరికాదు'

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: జిందాల్ భూముల వ్యవహారం న్యాయస్థానంలో ఉండగా యాజమాన్యం దౌర్జన్యంగా తమ భూముల్లోని చెట్లను తొలగించడం సరికాదని పెదఖండేపల్లి రైతులు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం లేకుండా నరికివేసి ఉపాధిని దెబ్బ తీశారన్నారు. న్యాయం చేయాలని అడిగితే పోలీసులు అడ్డుకుంటున్నారన్నారు. న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు.

## ప్లాస్టిక్ దుకాణంలో అగ్నిప్రమాదం

అయ్యన్నపేట: నగరంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం సమీపంలోని త్రినాథ ఎంటర్‌ప్రైజెస్ ప్లాస్టిక్ దుకాణంలో శుక్రవారం వేకువజామున అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని, సుమారు రూ.24లక్షలు ఆస్తి నష్టం జరిగిందని యజమాని త్రినాథ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి వెల్లడించారు.

## ప్లాస్టిక్ కోరల్లో ప్రజారోగ్యం

విచ్చలవిడి వినియోగంతో నష్టం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వినియోగం జరుగుతోంది. అమ్మకాలు జోరుగా సాగుతున్నా.. దాడులు నామమాత్రమే. ప్రభుత్వం ఫిబ్రవరి నెలాఖరు నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని ఆదేశాలు జారీ చేసినా చర్యలు కానరావడం లేదు.

### ఆరోగ్యానికి ఆటంకం..

ప్లాస్టిక్ అతి వాడకంతో పర్యావరణం, మనిషి ఆరోగ్యం దెబ్బ తింటోంది. టీ, టిఫిన్ దుకాణాలు, కర్రీపాయింట్లు, హోటళ్లలో ఎక్కువగా వినియోగిస్తున్నారు. వేడి ఆహార పదార్థాలు వాటిల్లో వేసి అమ్ముతున్నారు. ప్లాస్టిక్ సూక్ష్మ ధాతువులు కరిగి కలిసిపోతున్నాయి. అవి తినడం వల్ల క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తున్నాయి. వాడి పారేసిన ప్లాస్టిక్ సంచులను మూగజీవాలు, జలచరాలు తినడంతో మృత్యువాత పడుతున్నాయి. అతివేడి, చల్లని పానీయాలు పేపరు గ్లాసుల ద్వారా తీసుకోవడం కూడా ముప్పే.

### నిషేధం అమల్లో ఉన్నప్పటికీ..

నగరంలో 20 వరకు హోల్‌సేల్ దుకాణాలు ఉన్నాయి. వీటి నుంచే జిల్లా వ్యాప్తంగా సరఫరా చేస్తున్నారు. అధికారులు దాడులు చేసి మూసివేసేందుకు దాడులు చేసినా రాజకీయ పలుకుబడితో కొనసాగుతున్నాయి. కొందరు సిబ్బంది వారికి కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్‌ను దొడ్డిదారిలో దుకాణాలకు చేరవేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన వాటి విక్రయంపై నిషేధం అమల్లో ఉంది. ప్రత్యామ్నాయ పద్ధతులు పాటిస్తే కొంతవరకు అడ్డుకట్ట వేయొచ్చు. స్టీల్‌బాక్సులు, గాజు గ్లాసులు, వస్త్ర, నార సంచులు వినియోగిస్తే ఉపయోగం ఉంటుందని పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

### దాడులు చేస్తున్నాం..

దాడులు కొనసాగిస్తాం. ఇప్పటివరకు 5 టన్నుల ప్లాస్టిక్ స్వాధీనం చేసుకున్నాం. దీన్ని జిందాల్ పరిశ్రమకు తరలిస్తున్నాం. రూ.4.20 లక్షల అపరాధ రుసుము విధించాం.–డా.కె.సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి

## ధ్రువపత్రాల పరిశీలన

ఉడాకాలనీ: తిరుపతి పద్మావతి యూనివర్సిటీ మహిళా ఇన్ సర్వీస్ టీచర్స్ ప్రవేశాలకు విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నంలోని కేంద్రాలకు దరఖాస్తు చేసుకున్న వారికి నగరంలోని డా.పీవీజీఆర్ఎస్ బీఈడీ కళాశాలలో ధ్రువపత్రాలను పరిశీలించారు. మహిళా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డి.అరుణ, సమన్వయకర్త టి.శిరీష, ప్రిన్సిపల్ శ్రీనివాసమోహన్ ఉన్నారు.


**ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది**

బోగురోతు పాపినాయుడు S/o లేటు అప్పడు Plot No. 77, BC Colony, Near High School, KL Puram- VZM. నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. K8546179 గలది K.L.పురం నుండి కంటోన్మెంట్ వెళ్తుండగా దారిలో పోయినది. దొరికిన వారు సంప్రదించగలరు.

Ph: 9440540248

**శ్రీ కోటమ్మ అమ్మవారి దేవస్థానం**
కొట్టాం గ్రామం, ఎస్.కోట మండలం, విజయనగరం జిల్లా
ఆర్.సి.నెం. నిల్/2026, తేది: 20.02.2026

**సీల్డు టెండరు నోటీసు**

శ్రీ కోటమ్మ అమ్మవారి దేవస్థానం, కొట్టాం 2026 సం. సిరిమాను జాతర మహోత్సవములు సందర్భంగా ఈ క్రింది తెలిపిన వివిధ పనులకు గాను తే: 02.03.2026ది ఉదయం గం. 10.00 ల లోపుగా శ్రీ కోటమ్మ అమ్మవారి దేవాలయం వద్ద సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అదే రోజు ఉదయం గం. 11.00లకు టెండర్లు తెరవబడును.

శ్రీ కోటమ్మ అమ్మవారి దేవస్థానం, కొట్టాం 2026 సం. సిరిమాను జాతర మహోత్సవములు సందర్భముగా షెడ్యూల్లలో తెలిపిన ప్రకారం (1) అమ్మవారి చదురు గుడి వద్ద మరియు వనం గుడి వద్ద ఎలక్ట్రికల్ డెకరేషన్ చేయుటకు (2) టెంట్లు, సప్లయర్ సామాగ్రి సరపరా మరియు తాత్కాలిక గదులు ఏర్పాటు చేయుటకు (3) భోజనములు, టిఫిన్, టీ సరఫరా చేయుటకు (4) సిరిమాను ఉత్సవములలో పోలీసు వారి సూచనలు మేరకు సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయుటకు (5) ప్రసాదం మరియు భోజనము రసవర్గములు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. కావున ఐటం నెం. 1 నుండి 7 వరకు ఒక్కొక్క దానికి రూ. 1000/- చొప్పున ఇ.ఎమ్.డి.ని ఏదైనా జాతీయ బ్యాంకు నుండి 'ది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ కోటమ్మ అమ్మవారి దేవస్థానం, కొట్టాం' వారి పేరున డి.డి. తీసి టెండరుకు జతపరిచి టెండరు బాక్సు నందు వేయవలెను. డి.డి.లు జతపరచని టెండర్లు పరిగణన లోనికి తీసుకొనబడవు. ఇట్లు

సం/– కార్యనిర్వహణాధికారి
శ్రీ కోటమ్మ అమ్మవారి దేవస్థానం, కొట్టాం

ఈనాడు పశ్చిమగోదావరి
శనివారం ఫిబ్రవరి 21, 2026


## తీసుకురావాలా.. మోసుకురావాలా!

పాలకోడేరు మండలం విస్సాకోడేరు దగ్గర బుధవారం జరిగిన ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని 108లో ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకొచ్చారు. క్షతగాత్రుడిని స్ట్రెచర్‌పై ఆసుపత్రి లోపలకు తీసుకెళ్తుండగా అవస్థలు పడుతున్న కుటుంబ సభ్యులు

భీమవరం ప్రాంతీయ ఆసుపత్రిలో రోగుల అవస్థలు వర్ణనాతీతం. ఆసుపత్రిలో 12 మంది పైగా సహాయకులు ఉన్నారు. ఎంఎన్‌ఓ, ఎఫ్ఎన్‌ఓలు పిలిచే వీరంతా ఏకరూప దుస్తులు ధరించరు. ఎక్కడ ఉంటారో తెలియదు. వృద్ధులు, వివిధ ప్రతిబంధకాలు, కదల్లేని స్థితిలో ఉన్న రోగులు ఆసుపత్రి ఆవరణలో నుంచి లోపలికి వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయంపై డీసీహెచ్ఎస్ పి. సూర్యనారాయణ మాట్లాడుతూ రోగులను వారి కుటుంబ సభ్యులే తీసుకెళ్లడం చాలా బాధాకరమని, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. - న్యూస్‌టుడే, భీమవరం పట్టణం

నడవలేని స్థితిలో కుటుంబ సభ్యుల ఆసరాతో ఆసుపత్రికి వస్తున్న వృద్ధుడు

## రబీ ధాన్యం కొనాలి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే పులపర్తి

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** కూటమి అధికారంలోకి వచ్చాక రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. అసెంబ్లీలో ఆయన శుక్రవారం మాట్లాడారు. వైకాపా హయాంలో ధాన్యం విక్రయించిన నాలుగు నెలల తర్వాత గానీ నగదు రైతులకు అందేది కాదన్నారు. ఇప్పుడు 24 గంటల్లోపే చెల్లింపులు జరుగుతున్నాయన్నారు. 2021 నాటి రవాణా ఛార్జీలు ఇప్పటికీ ఇస్తున్నారని, ప్రస్తుతం ధరలు పెరగడంతో రైతులకు అదనంగా ఖర్చు అవుతుందని వివరించారు. రవాణా ఛార్జీలు ఫోర్ట్‌గేట్ నుంచి రైతులకు నేరుగా చెల్లిస్తే ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. సంచులు సరైనవి లేకపోవడంతో ధాన్యం రవాణాలో రైతులకు నష్టం జరుగుతుందని ప్రస్తావించారు. రబీ ధాన్యం మార్చి నెలాఖరుకు చేతికి అందే అవకాశాలున్నాయని, పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు.

మాట్లాడుతున్న రామాంజనేయులు

## ఇప్పుడే ఇలా.. వేసవిలో ఎలా!

### తాగునీటి చెరువులు వెలవెల

పరిశీలన

**నరసాపురం, గ్రామీణ, భీమవరం అర్బన్, మొగల్తూరు, న్యూస్‌టుడే:** వేసవి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ తరుణంలో పంచాయతీల్లో ఎస్ఎస్‌ట్యాంకులు, సమగ్ర రక్షిత మంచినీటి పథకాల వద్ద చెరువుల్లో నీటి మట్టాలు తగ్గిపోయి వెలవెలబోతున్నాయి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉండటంతో.. వేసవి తాగునీటి కష్టాలు తప్పవని గ్రామీణులు ఆందోళన చెందుతున్నారు.

● మొగల్తూరు మండలం కేపీపాలెంలో తాగునీటి పథకం చెరువు ఇది. కేపీపాలెం నార్త్, సౌత్, పేరుపాలెం నార్త్, సౌత్, మోడి, ముత్యాలపల్లి, వారతిప్ప, కొత్తకాయలతిప్ప, పసలదీవి, చామకూరిపాలెం, గ్రామాల్లో సుమారు 30 వేల మంది ప్రజల తాగునీటి అవసరాలకు ఈ చెరువే ఆధారం. దీనిలో నీటిమట్టం తగ్గిపోవడంతో వేసవిలో ఇబ్బందులు తప్పవని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**లోపించిన ప్రణాళిక..** జిల్లాలో రబీ సాగుకు నీటి ఎద్దడి సహజం. దీన్ని ఎదుర్కొనేందుకు జలవనరుల శాఖ వంతుల వారీ విధానాన్ని అమలు చేస్తోంది. ఈ తరుణంలో పంచాయతీలు, పట్టణాల్లో తాగు, ఇతర అవసరాలకు వినియోగించే చెరువులను ముందుగానే పూర్తి స్థాయిలో నింపాల్సి ఉండగా ఆ దిశగా చర్యలు లేవు. ముందస్తు ప్రణాళిక లోపించడంతో చెరువులను వాటి సామర్థ్యానికి అనుగుణంగా నింపలేదు. ప్రస్తుతం సాగు అవసరాలు తీర్చేలా వంతుల వారీ విధానం అమలు చేస్తున్నందున తాగునీటి చెరువులను నింపే అవకాశాలు తక్కువ. మరోపక్క రోజు వారీ నీటి వినియోగం పెరుగుతుండటంతో చెరువుల్లో నీటిమట్టం వేగంగా తగ్గుతోంది.

● భీమవరం మండలం తుందుర్రులోని తాగునీటి చెరువులో నీళ్ల తరహా రంగు మారి పసరు తేలుతున్నాయి. ఈ గ్రామంలో సుమారు అయిదు వేల మంది ఉండగా పంచాయతీ ఆధ్వర్యంలో సెల్ఫ్ సపోర్టు స్కీములో తాగునీటి పథకాన్ని నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఓహెచ్ఆర్ నిర్మించగా చెరువును అభివృద్ధి చేయలేదు.

**ఇదీ పరిస్థితి** ● మొగల్తూరు పంచాయతీలో సమగ్ర రక్షిత మంచినీటి పథకం, కోట వద్ద చెరువుల్లో నీటిమట్టం తక్కువగానే ఉంది. నరసాపురం కాలువకు శివారున ఉండటంతో నీటి లభ్యత తక్కువగా ఉంది. వంతు సమయంలో మినహా మిగిలిన రోజుల్లో కాలువలో కలుషిత, అడుగంటిన నీటినే చెరువుల్లోకి మళ్లించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

● తూర్పుతాళ్లులో తాగునీటి పథకం వద్ద ఉన్న చెరువు నుంచి తూర్పుతాళ్లు, వేములదీవి తూర్పు, వేములదీవి పడమర, బియ్యపుతిప్ప, [illegible] పంచాయతీల్లో సుమారు 50 వేల మందికి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఈ చెరువును కూడా పూర్తిగా నింపలేదు.

**కార్యాచరణ రూపొందించాం..** వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా కార్యాచరణ రూపొందించాం. త్వరలోనే వివిధ శాఖల అధికారులను సమన్వయంతో పంచాయతీ, సమగ్ర రక్షిత మంచినీటి పథకాల వద్ద చెరువులన్నింటిని పూర్తి స్థాయిలో నింపుతాం. **- కడియాల శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ**


## కాపు/తెలగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కాపు/తెలగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ వేడుకల ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారు, సంబంధిత కుటుంబికులు **నేడు (21 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **92475 28829 & 92475 20500** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరులు బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, హోటల్ గ్రాండ్ ఆర్య & మార్గదర్శి రోడ్డు, నరసింహారావు పేట, ఏలూరు


## కరాటే బుడ్డోడు 34 పతకాలు తెచ్చాడు

### ప్రపంచ ఛాంపియన్ పోటీలకు ఎంపిక

అభిలాష్

**విస్సాకోడేరు(పాలకోడేరు), న్యూస్‌టుడే:** జాకీచాన్ నటించిన సాహసోపేతమైన సినిమాలను చూసి కరాటేపై మక్కువ పెంచుకున్న అభిలాష్ అదే రీతిలో పతకాల పంట పండిస్తూ ప్రపంచ ఛాంపియన్ పోటీలకు సిద్ధమవుతున్నాడు. పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవరు కౌరు బాలాజీ, అనంతలక్ష్మి కుమారుడు అభిలాష్ 8వ తరగతి చదువుతున్నాడు. చిన్ననాటి నుంచి కరాటేపై ఉన్న మక్కువను గ్రహించి భీమవరంలోని కరాటే శిక్షణ కేంద్రంలో చేర్పించారు. శిక్షకుడు విజయభాస్కర్ వద్ద పట్టుదలతో శిక్షణ పొంది అనతికాలంలోనే కరాటేలో పట్టు సాధించాడు. దేశంలో ఎక్కడ పోటీలు జరిగినా పాల్గొని సత్తా చాటడంతో పతకాల పంట పండిస్తున్నాడు. ఇప్పటి వరకు అండర్-14 విభాగం పోటీల్లో పాల్గొని 34 పతకాలను సొంతం చేసుకున్నాడు. కోయంబత్తూర్‌లో గత ఏడాది నవంబరులో జరిగిన అండర్-14 విభాగంలో పాల్గొని ద్వితీయ స్థానం సాధించాడు. ఈ నెల 26న శ్రీలంకలో జరిగే అండర్-14 ప్రపంచ కరాటే ఛాంపియన్ పోటీలకు దేశం తరపున ఆడేందుకు అర్హత సాధించాడు. జాతీయ క్రీడాకారుడుగా ఎదగాలనేదే తన లక్ష్యమని ప్రపంచ ఛాంపియన్ పోటీల్లో సైతం సత్తా చాటుతానని ఈ సందర్భంగా అభిలాష్ ధీమా వ్యక్తం చేశాడు.

## తక్కువ జబ్బులు.. రైతుకు డబ్బులు

**మండవల్లి, న్యూస్‌టుడే:** ఫంగస్ రకం చేపల ధరలు ఆశాజనకంగా ఉండటంతో జోరుగా పట్టుబడులు సాగుతున్నాయి. రాష్ట్రంలో రోహూ, కట్ల రకం చేపల సాగుతో వచ్చే ఇబ్బందులను అధిగమించేందుకు తక్కువ జబ్బులు, ఎక్కువ వ్యాధి నిరోధక శక్తి కలిగిన ఫంగస్ (ఫంగేషియస్) రకంపై మక్కువ చూపుతున్నారు. వీటి ధర ఆరు నెలల్లో టన్నుకు రూ.20 వేలు పెరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా కొవ్వు ఎక్కువగా ఉన్న ఫంగస్ జాతి చేపలకు విదేశాల్లో ఎక్కువ గిరాకీ ఉంది. అయితే రాష్ట్రంలో విదేశాలకు ఎగుమతి చేసే స్థాయి సాంకేతిక పరిజ్ఞానం, అవకాశాలు మెరుగు పడకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో చలి ఎక్కువగా ఉండే దిల్లీ, ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి చేసి ఆదాయాన్ని సంపాదిస్తున్నారు.

**ఫంగస్ సైజు (కిల్లోలో)**

| ప్రస్తుతం / 6 నెలల కిందట | ధరలు రూ.లలో | |
|---|---|---|
| 1 | 98 | 72 |
| 1.2 | 100 | 74 |
| 1.5 | 103 | 77 |
| 2 | 105 | 80 |

**దిగుబడి లేకే పెరిగిన గిరాకీ**

రైతులంతా రొయ్యల సాగుపై మక్కువ పెంచుకోవడంతో ఫంగస్ సాగు తగ్గిపోయింది. గతంలో ఉమ్మడి జిల్లాలో 60వేల ఎకరాల వరకు ఉన్న సాగు నేడు 40 వేల ఎకరాలకు పరిమితమయ్యింది. మరోపక్క ఆయా రాష్ట్రాల మార్కెట్లకు స్థానిక రకం చేపల తక్కువగా రావడం ఈ రకం చేపల ధరలకు రెక్కలు వచ్చినట్లు ట్రేడర్స్ తెలుపుతున్నారు.

**ఎగుమతి చేస్తున్న ఫంగస్ చేపలు**

| ఉమ్మడి జిల్లాలో ఆక్వా సాగు (ఎకరాల్లో) | |
|---|---|
| 2.80 లక్షలు | |
| ఫంగస్ | 40 వేలు |
| ఇతర రకాలు | 10 వేలు |

| (లక్షల్లో) | |
|---|---|
| రొయ్యలు | 1.10 |
| తెల్ల చేపలు | 1.20 |

**వేచి చూస్తే మంచిది..** ఫంగస్ ధరలు సంవత్సరంలో రెండు సార్లు తప్పక పెరుగుతున్నాయి. రైతులు ధరలు ఉన్నప్పుడు అమ్ముకుంటే ఫలితం ఉంటుంది. **- రాజ్‌కుమార్, ఏడీ, మత్స్యశాఖ**

## తడి.. చూస్తోంది మడి

**ఉండి, న్యూస్‌టుడే:** డెల్టాలో రబీ వరి చేలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదు. ఈ నెల 18, 19వ తేదీల్లో పశ్చిమ డెల్టాకు 4,700 క్యూసెక్కులే ఇచ్చారు. వాటినే వంతు ఉన్న ప్రాంతాలకు అధికారులు సర్దుబాటు చేస్తున్నారు. ఉండి, నరసాపురం, తణుకు, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ల పరిధిలో శివారు, మెరక ప్రాంతాలకు పూర్తిస్థాయిలో నీరు చేరడం లేదు. చెరుకువాడ, కాళ్ల, కోపల్లె వంటి ప్రాంతాల్లోని చేలకు తడులు చాలడం లేదని రైతులు చెబుతున్నారు. కాలువల్లో పడిపోయిన నీటి మట్టాలు పెంచే పనులు ప్రారంభమయ్యాయి. శుక్రవారం 6,500 క్యూసెక్కులు ఇవ్వడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పంట కీలక సమయంలో ఏడు వేల క్యూసెక్కులకు పెంచాలనే డిమాండ్ వినిపిస్తోంది. ప్రస్తుతం చేలు దుబ్బు చేసే దశ నుంచి చిరు పొట్టకు చేరుకుంటున్నాయి. కాలువలకు ఎగువ ప్రాంతాల్లోని పంటకు నీటి అవసరాలు ఇప్పటికే పెరిగాయి.

చెరుకువాడలో పంట బోదెకు కర్రలు, బరకాలతో వేసుకున్న అడ్డుకట్ట

| డెల్టా సమాచారం (ఎకరాలు) | |
|---|---|
| ఆయకట్టు | 4,60,000 |
| వరి విస్తీర్ణం | సుమారు 3.10 లక్షలు |
| శివారు, మెరక భూములు | 1,37,287 |

## ఆత్మీయ కలయిక.. ఇల్లే వేదిక

**ఈనాడు డిజిటల్, భీమవరం:** ఏం పెద్దన్న ఎలా ఉన్నారు.. దుర్యోధనుల వారే చెప్పాలి... ఒకరిపై ఒకరు చలోక్తులు విసురుకుంటూ.. మాటల్లో వెటకారం... మనసు నిండా మమకారం.. ఆపై యువనేత ఆప్యాయ పలుకరింపులు... వెరసి గోదావరి జిల్లా ఎమ్మెల్యేల సందడితో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ నివాసం కోలాహలంగా మారింది. శుక్రవారం ఉండవల్లిలోని తన నివాసంలో ఆత్మీయ కలయిక - ఇల్లే వేదిక పేరిట ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పార్టీలకతీతంగా పశ్చిమ గోదావరి జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. కుటుంబ సభ్యులతో హాజరైన నాయకులను లోకేశ్ దంపతులు సాదరంగా ఆహ్వానించారు. అంతా ఒకచోట చేరి ఆహ్లాదకరమైన వాతావరణంలో భోజనం చేస్తూ కుశల ప్రశ్నలు, ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకున్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధుల మధ్య స్నేహబంధం మరింత బలోపేతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గాల సమస్యలు, అభివృద్ధి పనులపై కొంతసేపు చర్చించారు. కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఉప సభాపతి రఘురామకృష్ణరాజు, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, పులపర్తి రామాంజనేయులు, ఆరిమిల్లి రాధాకృష్ణ, బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో హాజరు కాగా మహిళలకు మా ఇంటి గౌరవం పేరిట మంగళగిరి పట్టుచీరలను లోకేశ్ దంపతులు అందజేశారు.

లోకేశ్‌తో ప్రజాప్రతినిధులు

## పారిశుద్ధ్యానికి రూ.కోట్లు.. జనానికి పాట్లు

### పురపాలికల్లో కానరాని శుభ్రత

**న్యూస్‌టుడే, ఏలూరు ఆర్ఆర్ పేట, తాడేపల్లిగూడెం పట్టణం:** పురపాలికల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా సరిగా అమలు కావడం లేదని భావించిన కూటమి ప్రభుత్వం ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం (ఐవీఆర్ఎస్) ద్వారా క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై ఆరా తీసింది. ఇంటింటా చెత్త సేకరణ రోజూ జరుగుతుందా లేదా, ఇంటి పరిసరాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా లేదా, మురుగు కాలువలు శుభ్రం చేస్తున్నారా లేదా, ప్రజా మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుతున్నారా లేదా అనే అంశాలపై పురపాలికల పరిధిలోని ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించింది.

తాడేపల్లిగూడెం పట్టణంలో డ్రెయినేజీ దుస్థితి

● ఏలూరు జిల్లాలోని నూజివీడు, జంగారెడ్డిగూడెంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని ఆయా పురపాలికల పరిధిలో ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. సంతృప్తి శాతం అధికంగా ఉన్న మొదటి 20 పురపాలికల్లో చోటు దక్కకపోవడమే దీనికి నిదర్శనం. పశ్చిమలో తాడేపల్లిగూడెం, తణుకు, భీమవరం, నరసాపురం, పాలకొల్లు పురపాలికలు ఉన్నాయి. సంతృప్తి శాతం ఎక్కువ ఉన్న మొదటి 20 పురపాలికల్లో పాలకొల్లు 75.8, తణుకు 75.7, తాడేపల్లిగూడెం 74 శాతంతో చోటు దక్కించుకున్నాయి. సంతృప్తి శాతం తక్కువ ఉన్న పురపాలికల్లో నరసాపురం 46.2 శాతంతో తొమ్మిదో స్థానంలో ఉంది. రాష్ట్ర స్థాయిలో పశ్చిమ గోదావరి జిల్లా తొమ్మిదో స్థానంలో నిలవగా ఏలూరు జిల్లా కింద నుంచి ఆరో స్థానంలో ఉంది. మొత్తంగా మురుగు కాలువలు, ప్రజా మరుగుదొడ్లు శుభ్రం చేయట్లేదని ఎక్కువ మంది ప్రజలు చెప్పారు.

| ప్రశ్న | అవును | కాదు |
|---|---|---|
| ● పారిశుద్ధ్య కార్మికులు రోజూ ఇంటి నుంచి చెత్త సేకరిస్తున్నారా | 79.5 | 20.5 |
| ● మీ ఇంటి పరిసరాల్లో 24 గంటల్లోపు చెత్త కుప్పలు తొలగిస్తున్నారా | 70.9 | 29.1 |
| ● మురుగు కాలువల్లో పూడిక తీస్తున్నారా | 59.8 | 40.2 |
| ప్రజా మరుగుదొడ్లు శుభ్రం చేస్తున్నారు | 66.1 | 33.9 |

## హాల్ టిక్కెట్లు ఇవ్వకపోతే ఫిర్యాదు చేయండి

### 'న్యూస్‌టుడే'తో డీఐఈవో

ప్రభాకరరావు

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** హాల్ టిక్కెట్ల విషయంలో విద్యార్థులను కళాశాలల యాజమాన్యాలు ఎక్కడైనా ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి గొల్ల ప్రభాకరరావు తెలిపారు. ఈ నెల 23 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు.

**53 కేంద్రాలు..** ఈ ఏడాది జిల్లాలో ప్రథమ సంవత్సరం 17,225, ద్వితీయ ఏడాది 16,925, ఒకేషనల్ ప్రథమ సంవత్సరం 1919, ద్వితీయ ఏడాది 1772 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరి కోసం 53 కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నాం. అన్ని కేంద్రాలకు ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లు, పరీక్షల నిర్వహణ రాష్ట్రస్థాయి పర్యవేక్షకులను నియమించాం.

**ముందుగా చేరుకోవాలి ..** ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షకు నిమిషం ఆలస్యం కాకుండా ముందుగానే విద్యార్థులు హాజరుకావాలి. పరీక్ష హాలులోకి వెళ్లిన కొద్దిసేపటి తర్వాత, పరీక్ష ముగిసే ముందు విద్యార్థులను బయటకు పంపించరు.

**నిఘా నీడలో..** అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. నేలపై కూర్చొని రాయకుండా అన్ని చోట్లా బల్లలు ఉన్నాయి. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి నంబరు 9441234240కు సమాచారం ఇవ్వొచ్చు.

## దాటేదెలా..? అప్పటిదాకా ఆగేదెలా..?

భీమవరం కొత్త బస్టాండ్ కూడలి నుంచి పైవంతెనకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న పురపాలక మరుగుదొడ్లకు వెళ్లే మార్గం ఎదుట పైపులైనుకు మరమ్మతులు చేసిన తర్వాత సరి చేయకుండా వదిలేశారు. రాత్రి సమయంలో సుమారు నెల రోజులుగా అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు, చిరు వ్యాపారులు తెలిపారు. పురపాలక నీటి సరఫరా విభాగం ఏఈ టి.సురేంద్ర మాట్లాడుతూ వెంటనే ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసి సిమెంటు దిమ్మెలతో మూసివేస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, భీమవరం గునుపూడి**

## మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

కలెక్టర్ నాగరాణి

**భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై ఒకే రోజు తనిఖీలు నిర్వహించినట్లు కలెక్టర్ నాగరాణి తెలిపారు. ఈ ప్రక్రియలో 916 మంది అధికారులు పాల్గొన్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థికి చక్కటి ఆహారం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ పథకం నిర్వహణ పక్కాగా ఉండాలని, లేకపోతే సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోనే మొదటిసారిగా తనిఖీలు చేశామని, అధిక శాతం పాఠశాలల్లో నిర్వహణ బాగుందన్నారు. కొన్ని చోట్ల చిన్న లోపాలు గుర్తించి వెంటనే వాటిని సరిచేయాలని ఆదేశించినట్లు చెప్పారు. ✦ అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అధ్యక్షతన జరిగిన జనాభా లెక్కల సేకరణ-2027 సమావేశంలో కలెక్టర్ నాగరాణి పాల్గొన్నారు.

## జిల్లా రిజిస్ట్రార్‌గా శివయ్య

**భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:** స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ భీమవరం జిల్లా రిజిస్ట్రార్‌గా జి.శివయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్లు, కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## నానో టెక్నాలజీపై విస్తృత పరిశోధనలు

**ఏపీనిట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే:** నానో టెక్నాలజీ పరిజ్ఞానంపై ప్రపంచ వ్యాప్తంగా విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయని చుంగ్-ఆంగ్ విశ్వవిద్యాలయం (దక్షిణ కొరియా) బ్రెయిన్‌పూల్ శాస్త్రవేత్త గెడ్డా గంగరాజు తెలిపారు. ఏపీ నిట్‌లోని కెమికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గ్రీన్ సింథసిస్ ఆఫ్ నానో మెటీరియల్స్ ఫర్ బయోమెడికల్ అండ్ ఎన్విరాన్మెంటల్ అప్లికేషన్స్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి వినోత్ కుమార్ రాజా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో గంగరాజు మాట్లాడుతూ గ్రీన్ సింథసిస్ ద్వారా తయారైన నానో [illegible] హాని కలిగించవని చెప్పారు. ఈ పద్ధతి పర్యావరణ పరిరక్షణతోపాటు జీవవైద్య పరిష్కారాలను చూపించి భవిష్యత్తు సాంకేతికతగా గుర్తింపు పొందుతుందని వివరించారు. ఆచార్యులు కుల్దీప్‌రాయ్, సుశాంత్ బెహరా తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న గంగరాజు

## జీడీఎస్ సేవలకు కేంద్ర గుర్తింపు

### 22న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మేళనం

**ఆచంట, న్యూస్‌టుడే:** గ్రామీణ తపాలా ఉద్యోగులు (జీడీఎస్‌లు) అందిస్తున్న సేవలు పల్లెల ప్రగతిలో కీలకంగా మారాయి. దీనికి గుర్తింపుగా కూటమి ప్రభుత్వం ఆదివారం గుంటూరులో డాక్ సేవక్‌ల సమ్మేళనాన్ని నిర్వహించనుంది. దీనికి ఉమ్మడి జిల్లాలో గ్రామీణ తపాలా ఉద్యోగులంతా హాజరు కానున్నారు. గతేడాది డిసెంబరులో మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో ఇలాంటి సమ్మేళనం నిర్వహించారు. ఈ నెల 22 గుంటూరు శివారులోని సత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో రాష్ట్ర పరిధిలో ఉద్యోగులతో సమ్మేళనం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని తపాలా ఉద్యోగులతో మమేకం కానున్నారు. ఉమ్మడి జిల్లాలో భీమవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు ప్రధాన కార్యాలయాల పరిధిలో అన్ని గ్రామాలకు చెందిన వెయ్యి మందికి పైగా ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.

## గర్భస్రావాలు చేస్తే చర్యలు

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** అనుమతి లేని ఆసుపత్రుల్లో గర్భస్రావాలు చేయకూడదని, అలా చేస్తే చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో జి.గీతాబాయి హెచ్చరించారు. ఎంటీపీ జిల్లా సమావేశం శుక్రవారం నిర్వహించారు. నిబంధనలు పాటిస్తున్నదీ లేనిదీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు.

## పగలు పల్లెల్లో.. రాత్రి పట్టణాల్లో

**ఆకివీడు, భీమవరం పట్టణం, వీరవాసరం, న్యూస్‌టుడే:** ఉండి, భీమవరం నియోజకవర్గాల పరిధిలోని పలు గ్రామాల్లో మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా లారీలు, ట్రాక్టర్ల ట్రక్కుల్లో పరిమితికి మించి మట్టిని ఎగుమతి చేసి కనీసం బరకం కప్పకుండా రవాణా చేస్తున్నారు. అతివేగంగా రాకపోకలు సాగిస్తుండడంతో మట్టిబెడ్డలు రహదారుల పొడవునా పడిపోతున్నాయి. దీంతో బీటీ, సీసీ రహదారులు ధ్వంసమవుతూ మట్టిరోడ్లుగా మారిపోతున్నాయి.

**గిరాకీ పెరగడంతో..**

భీమవరం పట్టణం విస్తరిస్తున్న క్రమంలో ఇళ్ల స్థలాల క్రయవిక్రయాల వ్యాపారం జోరుగా సాగుతోంది. దానికనుగుణంగా కొత్తగా సిద్ధం చేస్తున్న ప్రైవేటు లేఅవుట్లు, పల్లంగా ఉన్న ఇళ్ల స్థలాల్లో ఎత్తు పెంచే పనుల కోసం మట్టికి గిరాకీ ఏర్పడింది. ఇది మంచి లాభదాయక వ్యాపారంగా మారింది. దీంతో అక్రమార్కులు సిండికేట్‌గా మారి ఇష్టానుసారంగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి భారీ ఎత్తున మట్టి రవాణా చేస్తున్నారు. భీమవరంలో దుర్గాపురం, బైపాస్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో పగలు ఖాళీగా కనిపించే స్థలాలను రాత్రికిరాత్రే మట్టితో పూడ్చేస్తున్నారు. వీరవాసరం మండలంలోని మత్స్యపురి గ్రామ పరిధిలో మట్టిని రాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా లారీల్లో తరలించుకుపోయారని గ్రామస్థులు వాపోతున్నారు. ఇలా ప్రస్తుతం ఆకివీడు మండలం పరిధిలో గుమ్ములూరు, తరటావ, కోళ్లపర్రు, చినకాపవరం, ఆకివీడు తదితర ప్రాంతాల్లో మట్టి రవాణా సాగుతోంది.

బరకం లేకుండా మట్టి రవాణా

**అంతా అడ్డదారిలోనే..**

ట్రాక్టర్లు, లారీల్లో ఇష్టానుసారంగా మట్టి రవాణా చేయడంతో ఆయా ప్రాంతాల్లోని రహదారులు ధ్వంసమవుతున్నా యంత్రాంగం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల మేరకు వాహనానికి సంబంధించిన పత్రాలు ఉంటే ఆ వాహనాలను పట్టణ ప్రాంతాల్లో, లేనివాటిని పల్లెల్లో మట్టి రవాణాకు వినియోగిస్తున్నారు. ఈ విషయాన్ని ఆకివీడు తహసీల్దార్ ఫరూక్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా నిబంధనలకు విరుద్ధంగా మట్టి రవాణా చేసే వాహనాలను గుర్తించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

(c) eenadu

నూతన కమిటీలతో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, ఎంపీ సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఆదిలక్ష్మి

## పదవి ఒక బాధ్యతగా భావించాలి

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భాజపాలో పదవి అలంకారం కాదని, అదొక బాధ్యతగా ప్రజాసేవ చేయాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. భీమవరంలోని భాజపా కార్యాలయంలో కిసాన్, మహిళా, ఎస్సీ మోర్చాల నూతన కమిటీలను పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఐ.శ్రీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రకటించారు. వారసత్వ, కుటుంబ రాజకీయాలకు తావులేకుండా నిస్వార్థ సేవ, కష్టపడేతత్వం గీటురాయిగా కార్యకర్తలను ప్రోత్సహించే ఏకైక పార్టీ భాజపా అని స్పష్టం చేశారు. భాజపా సంస్థాగత నిర్మాణంలో ఏడు అనుబంధ మోర్చాలు వివిధ క్షేత్రాల్లో పనిచేస్తున్నాయని రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి అన్నారు. నాయకులు నార్ని తాతాజీ, కపర్ది, అల్లూరి పద్మ, జి.సత్యవతి, జి.వి.సూర్యనారాయణరాజు, గోపి సుందరరావు పాల్గొన్నారు.

## బతుకు పరంజి విరిగి.. అసువులు బాసి

- ప్లాస్టరింగ్ చేస్తుండగా కింద పడిన కార్మికులు
- ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

**తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే:** అపార్ట్‌మెంట్ 5వ అంతస్తులో ప్లాస్టరింగ్ పనిచేస్తుండగా పరంజి విరిగి ముగ్గురు వ్యక్తులు కింద పడిన ఘటనలో ఒకరు మృతి చెందగా ఇద్దరు గాయపడ్డారు. పట్టణంలోని సత్యవతినగర్‌లో శుక్రవారం ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. శ్రీకాకుళానికి చెందిన చింతాడి రాము, ఏలంగి మోహన్, తాడి సాయి తాడేపల్లిగూడెంలో భవన నిర్మాణ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం ఓ భవనంలోని 5వ అంతస్తులో ముగ్గురు ఒకే పరంజి మీద నిల్చుని ప్లాస్టరింగ్ చేస్తున్నారు. బరువు తాలలేక అది విరిగిపోవడంతో ముగ్గురు కింద పడిపోయారు. ప్రమాదంలో చింతాడి రాము(45)కు తీవ్రగాయాలయ్యాయి. ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు. మోహన్, సాయి గాయాల పాలవ్వగా తొలుత ప్రాంతీయ ఆసుపత్రికి అనంతరం మెరుగైన వైద్యం కోసం ఏలూరు ఆశ్రం ఆసుపత్రికి తరలించారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

**బి.కొండేపాడు (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే:** ఇంట్లో ఉరేసుకుని మహిళ మృతి చెందిన ఘటన పెంటపాడు మండలం బి.కొండేపాడులో చోటు చేసుకుంది. పెంటపాడు ఎస్సై స్వామి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బిట్ర పూజ(21) భర్త వినేష్‌తో కలిసి జీవిస్తోంది. శుక్రవారం గదిలో ఉరేసుకుని మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### కాలువలో జారి పడి యువకుడు..

**కలిదిండి, న్యూస్‌టుడే:** ప్రమాదవశాత్తు కాలువలో పడి యువకుడు మృతి చెందినట్లు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు.. కొరుకొల్లు చెందిన వీరపల్లి ప్రసాద్(28) వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో ఆయన పెద కాలువ గట్టుకు కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు జారి కాలువలో పడిపోయారు. సమీపంలో ఉన్న కొందరు కాలువలోకి దిగి ఆయనను బయటకు తీసి స్థానిక ప్రాథమిక ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీనిపై ప్రసాద్ తండ్రి నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

వీరపల్లి ప్రసాద్ (పాత చిత్రం)

### ప్రమాదవశాత్తు కార్మికుడు..

**విజయరాయి (పెదవేగి), న్యూస్‌టుడే:** పెదవేగి మండలం విజయరాయిలోని నూజివీడు సీడ్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న దుర్గేశ్(32) ఈ నెల 19న విధి నిర్వహణలో ఉండగా ప్రమాదవశాత్తు జారిపడటంతో రక్త గాయాలయ్యాయి. అతడ్ని ఏలూరు ఆశ్రం ఆసుపత్రికి తరలించగా ఐసీయూలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. దీనిపై ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.హరిగోపాల్ తెలిపారు.

## వైకాపా మాజీ ఎమ్మెల్యేతోపాటు 13 మందికి నోటీసులు

**భీమడోలు, న్యూస్‌టుడే:** భార్యాభర్తల గొడవలో జోక్యం చేసుకొని ఓ మహిళపై దాడి చేశారనే ఆరోపణలపై నమోదైన కేసులో వైకాపాకు చెందిన మాజీ ఎమ్మెల్యే (గోపాలపురం) సహా 13 మందికి నోటీసులు జారీ చేయాలని భీమడోలు కోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. ద్వారకాతిరుమల మండలం మలసానికుంట గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి తన ఇంటిపై వైకాపా నాయకులు దాడి చేశాంటూ గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో బాధితురాలు హైకోర్టును ఆశ్రయించింది. దీంతో 2020లో ద్వారకాతిరుమల పోలీసులు మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, వైకాపా నాయకులు పి.శ్రీలక్ష్మితో సహా మరో పదకొండు మందిపై కేసు నమోదు చేశారు. ఇదే విషయమై న్యాయం కోసం బాధితురాలు భీమడోలు కోర్టును ఆశ్రయించింది. దీనిపై వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి మార్చి 16న కోర్టుకు హాజరయ్యేలా బాధ్యులైన 13 మందికి నోటీసులు జారీ చేయాలని ఉత్తర్వులిచ్చారు. దీంతో మాజీ శాసనసభ్యుడు వెంకట్రావు, శ్రీలక్ష్మి, పి.వాసు, మానుకొండ సుబ్బారావు, గురజాల పద్మ, ముమ్మడి సత్యనారాయణ, బత్తుల విజయశేఖర్, ముమ్మడి శివ, సాయిల స్వాతి, బొట్ట దుర్గారావు, బొట్ట లక్ష్మి, మల్లిపూడి నాగమణి, బొట సత్యనారాయణకు నోటీసులు జారీ అయ్యాయి.

## గొల్లగూడెంలో వ్యభిచార ముఠా గుట్టు రట్టు

**ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే:** ద్వారకాతిరుమల మండలం గొల్లగూడెంలో వ్యభిచార గృహంపై పోలీసులు శుక్రవారం దాడి చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. పంచవ నాగమణి, ఆమె భర్త సునీల్ తమ ఇంటికి విటులను రప్పించి గుట్టుగా వ్యభిచారం నిర్వహిస్తున్నారు. సమాచారం అందుకున్న భీమడోలు సీఐ విల్సన్, ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ దాడి చేశారు. నిర్వాహకురాలితో పాటు ఇద్దరు విటులు, ఒక బాధితురాలిని అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకురాలిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధీర్ తెలిపారు. బాధితురాలికి కౌన్సెలింగ్ ఇచ్చి రక్షణ కల్పించినట్లు పేర్కొన్నారు.


ఆంధ్రప్రదేశ్ దేవదాయ ధర్మదాయ శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా పెదకాపవరం గ్రామం, ఆకివీడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా నందు శ్రీ కూర్మనాథ వేణుగోపాల స్వామివారి దేవాలయమునకు అభివృద్ధి పనులు చేయుటకు రూ.30.00 లక్షలకు టెండరు పిలుచుట జరుగుచున్నది. ఇతర వివరములకు వెబ్ సైట్ www.apeprocurement.gov.in నందు చూడగలరు.

కార్యనిర్వహణాధికారి



ఆంధ్రప్రదేశ్ నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్

#55-17-2టు, 4వ అంతస్తు, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆటోనగర్, విజయవాడ-520 007.

Tender No: OPD/FFB AGENTS/TRANSPORT/157/2026 CORRIGENDUM Dated: 21-02-2026

పామాయిల్ గెలల (FFB) సేకరణ మరియు రవాణా కొఱకు e-టెండరు ప్రకటన

ఏ.పి. ఆయిల్ ఫెడ్ వారు నిర్దేశించిన ఏలూరు జిల్లా: 1. తాళ్లగోకవరం, 2. వేగివాడ-1, 3. వేగివాడ-2, 4. ముండూరు, 5. వేములపల్లి, 6. ములగలంపాడు, 7. భోగోలు, 8. ముడిచర్ల. కాకినాడ జిల్లా: 1. ఏలేశ్వరం 2. ప్రత్తిపాడు, 3. ఈస్ట్ లక్ష్మీపురం, 4. గోనాడ, 5. జపురువాక మరియు అదర్ ప్రాసెసింగ్ యూనిట్స్. 1. గోద్రేజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్, చింతంపల్లి, 2. నవభారత్ లిమిటెడ్, జంగారెడ్డిగూడెం-3, 3 ఎఫ్ ఆయిల్ ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎర్రనగూడెం, పామాయిల్ గెలల సేకరణ కేంద్రాలలో పామాయిల్ గెలలు సేకరణ మరియు రవాణా కొఱకు ఆసక్తి మరియు అనుభవం గల వారి నుండి e-టెండర్లను ఆహ్వానించుచున్నాము. ఈ e-టెండరు షెడ్యూళ్ళను https://www.apoilfed. com or www.NeML.in ద్వారా తేది. 23-02-2026 ఉదయం 10.30 నుండి డౌన్లోడ్ చేసుకోగలరు. టెండర్ల దరఖాస్తు విధానం మరియు చివరి తేది వివరాలు టెండరు షెడ్యూళ్ళలో పొందుపరచడమైనది. ఇతర వివరాలకు ఫోన్ నెం.లు 9866550051/9849901554 సంప్రదించగలరు. సం/- ఏ.పి. & మేనేజింగ్ డైరెక్టర్.



వేలము నోటీసు

ది. భీమవరం ఎర్త్‌మూవర్స్ & ఓనర్స్ అసోసియేషన్‌కు చెందిన AP39GU5578 బొలెరో వాహనము 2020 మోడల్ టాప్‌ఎండ్ & 4500KM తిరిగినది. ఈ వాహనాన్ని ఫిబ్రవరి 26వ తారీఖున సాయంత్రము 5గం॥లకి భీమవరంలో బహిరంగ వేలము నిర్వహించబడును. ఆక్షన్ ధర Rs 5,00,000/- మరియు డిపాజిట్ 50,000/-. వివరములకు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

Cell No: 96525 35304


# అక్షర హాలికులు.. భాషకు సేవకులు!

నేడు మాతృభాషా దినోత్సవం

**పాలకొల్లు, భీమవరం అర్బన్, న్యూస్‌టుడే:** మాతృభాష పరిరక్షణే లక్ష్యంగా నిరంతరం పరితపించే అక్షర హాలికులు ఎందరో జిల్లాలో ఉన్నారు. వారికిష్టమైన తెలుగు భవిష్యత్తులోనూ వెలుగు పంచేలా అక్షర దీపాలు వెలిగిస్తున్నారు. నేడు 'మాతృభాషా దినోత్సవం' సందర్భంగా జిల్లాలో తెలుగు వెలుగుకు కొందరు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి, రాణిస్తున్న విద్యార్థులపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

### శతక పద్యాల చక్రవర్తి

పోడూరు మండలం జిన్నూరుకు చెందిన చల్లా అన్నపూర్ణేశ్వర రావు విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుడు. కానీ మాతృభాషపై మమకారంతో ఆ తరగతులు చెప్పడమే కాదు శతక పద్యాలు రాస్తున్నారు. ఈయన రచించిన 'అన్నపూర్ణ శతకం' పుస్తకాన్ని ప్రముఖ రచయిత, నటుడు తనికెళ్ల భరణి ఆవిష్కరించారు. వచ్చే ఉగాది నాటికి 'ఆవకాయ శతకం' పేరిట మరో సంకలనం విడుదల చేయబోతున్నారు. దీనిలో తెలుగువారికి ఆవకాయకు ఉన్న అనుబంధంపై వంద పద్యాలు రాస్తున్నారు.

పద్యాలు బోధిస్తున్న సోమంచి శ్రీనివాసశాస్త్రి

### చిన్నారులను తీర్చిదిద్దుతూ..

పాలకొల్లుకు చెందిన ఉపాధ్యాయుడు సోమంచి శ్రీనివాసశాస్త్రి విద్యార్థులకు తెలుగు పద్యాలు నేర్పించడంలో దిట్ట. ఆయన పనిచేసే పాఠశాలలో విద్యార్థులు ఏకధాటిగా 50 నుంచి 100 పద్యాలు చెప్పగలిగేలా ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. యలమంచిలి మండలం కట్టుకాల్వ, పోడూరు మండలం వద్దిపర్రు ప్రాథమికోన్నత పాఠశాలల్లో పలువురు విద్యార్థులు ఈ ఘనత సాధించారు. జంధ్యాల పాపయ్య శాస్త్రి రచించిన బాల శతకంలో పద్యాలను ఈయన శిష్యులు లయబద్ధంగా చెబుతుంటారు. తెలుగు పద్యాలు, వాటి భావాలు తెలియజేసే వీడియోలను శాస్త్రి యూట్యూబ్‌లో పొందుపరుస్తున్నారు.

### బాల వ్యాకరణంలో భళా

పోడూరు మండలం మినిమించిలిపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ముక్కే హారిక చిన్నయసూరి బాల వ్యాకరణాన్ని పూర్తిగా కంఠస్థం చేసిన ఘనత సాధించింది. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో 12వ ఏట నుంచే బాల వ్యాకరణావధానంలో 465 తెలుగు సూత్రాలను ఏకబికిన అలవోకగా చెబుతూ తెలుగు రాష్ట్రాల్లో అవధానుల ప్రశంసలు అందుకుంటోంది. 2025లో నరసాపురం, వాసవీ పెనుగొండ, ఏలూరు తదితర ప్రాంతాల్లో జరిగిన భాష, సాహితీ కార్యక్రమాల్లో హారిక పాల్గొని బహుమతులు కైవసం చేసుకుంది.

### సులువుగా అర్థమయ్యేలా..

తెలుగు ఉపాధ్యాయుడిగా 2021లో ఉద్యోగ విరమణ పొందిన భీమవరం పట్టణానికి చెందిన కలిగొట్ల గోపాలశర్మ భాషాభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు. 'శర్మ నిర్మిత శతకం' పేరిట ఆటవెలది పద్యాలతో, 'భావ వీచికలు' అనే కవితా సంపుటి, శ్రీరాముడిపై పలు పుస్తకాలను రాశారు. పదో తరగతి విద్యార్థులు తెలుగులో అత్యధిక మార్కులకు సాధించేలా సులువుగా అర్థమయ్యేలా అధ్యయన పుస్తకాలు రూపొందించి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. యూవీ రమణరాజు అంధుల పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా తెలుగు పాఠాలు బోధిస్తున్నారు.

## దివ్యాంగులకు అండగా ప్రభుత్వం: జేసీ

సమస్య అడిగి తెలుసుకుంటున్న రాహుల్‌కుమార్‌రెడ్డి

**భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే:** దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. వివిధ ప్రతిభావంతుల కోసం కలెక్టరేట్‌లో తొలిసారిగా శుక్రవారం నిర్వహించిన పీజీఆర్‌ఎస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వారితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిని సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపడతామని వారికి భరోసా ఇచ్చారు. మొత్తం 40 అర్జీలు రాగా వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే:** నిషేధిత భూముల జాబితా-22 నుంచి తొలగించాలని పాలకోడేరు, మొగల్తూరు, కాళ్ల మండలాల రైతుల సమస్యలను పరిష్కరించనున్నట్లు జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## సార్వత్రిక విద్య హాల్ టికెట్లు సిద్ధం

**ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే:** ఏపీ సార్వత్రిక విద్యా పీఠం ఆధ్వర్యంలో నిర్వహించనున్న పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు హాజరు కావాల్సిన అభ్యర్థుల హాల్ టికెట్లను సంబంధిత అధ్యయన కేంద్రాల నుంచి పొందొచ్చని డీఈవో వెంకట లక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మనమిత్ర వాట్సాప్ నంబరు 95523 00009 ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. https:///www.apopenschool.ap.gov.in వెబ్‌సైట్‌లోనూ హాల్ టికెట్లు పొందుపరిచారని తెలియజేశారు.

## స్త్రీశక్తి పురస్కారానికి ఎంపిక

కనకరత్నమాల

**ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే:** కస్తూరిబా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని భీమలాపురం గ్రామానికి చెందిన కొత్త కనకరత్నమాలకు 2026 సంవత్సరానికి స్త్రీశక్తి పురస్కారానికి ఎంపిక చేసినట్లు సర్వోదయ మండలి ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు ఒక ప్రకటనలో తెలిపారు. గాంధేయ విధానాలు అనుసరిస్తూ మహిళాభ్యుదయానికి విశేష సేవలందించినందుకు ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 18న సర్వోదయ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సర్వోదయ మండలి ఆధ్వర్యంలో ఆమెకు పురస్కారం అందజేయనున్నట్లు తెలియజేశారు.

## అనిశాకు చిక్కిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్, సహాయకుడు

### ఇద్దరిని అరెస్టు చేసిన అధికారులు

సురేశ్‌కుమార్, శివరామకృష్ణ

**జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే:** లంచం తీసుకుంటూ పట్టుబడిన జంగారెడ్డిగూడెం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కంపా సురేశ్‌కుమార్, అతడి సహాయకుడు తడికమళ్ల శివరామకృష్ణను ఏసీబీ అధికారులు శుక్రవారం రాత్రి అరెస్టు చేశారు. ఏసీబీ డీఎస్పీ జీవీ కృష్ణారావు కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ఆవుపాడుకు చెందిన అచ్యుత బాబా వెంకటదుర్గా సాయి జంగారెడ్డిగూడెంలో శ్రీసాయి మెడికల్ ఏజెన్సీ పేరుతో ఓ మందుల దుకాణం పెట్టాలనుకున్నాడు. అందుకు కావాల్సిన అనుమతుల కోసం ఈ నెల 6న ఏలూరు అసిస్టెంట్ డైరెక్టర్‌కు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నాడు. అనంతరం జంగారెడ్డిగూడెం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కంపా సురేశ్‌కుమార్‌ను కలిశారు. ఆయన ద్వారా సంబంధిత పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించారు. కాగా రోజులు గడుస్తున్నా అతనికి లైసెన్సు రాలేదు. దీంతో సురేశ్‌కుమార్‌ను కలవగా.. జంగారెడ్డిగూడెం మెడికల్ షాపుల అసోసియేషన్ కోశాధికారిగా వ్యవహరిస్తున్న తడికమళ్ల శివరామకృష్ణను కలవాలని సూచించాడు. ఈ మేరకు శివరామకృష్ణను బాబా వెంకట దుర్గా సాయి కలవగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేశ్‌కుమార్ సూచనల మేరకు రూ.20 వేలు లంచంగా డిమాండ్ చేశాడు. దీంతో దుర్గా సాయి ఏలూరు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. శుక్రవారం స్థానిక మురళీకృష్ణ మెడికల్ షాపులో బాధితుడి వద్ద రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడిచేసి శివరామకృష్ణను పట్టుకున్నారు. అనంతరం అతడిని జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలోని ఔషధ తనిఖీ అధికారి కార్యాలయానికి తరలించారు.

అధికారులతో వ్యాపారుల వాగ్వాదం

**అడ్డుకున్న వ్యాపారులు**

ఈ క్రమంలో పట్టణంలోని మెడికల్ షాపు యూనియన్ నాయకులు, పలువురు వ్యాపారులు వాహనాన్ని అడ్డుకుని ఏసీబీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఏసీబీ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై వీరప్రసాద్ తన సిబ్బందితో వచ్చి వాహనాన్ని తరలించారు. అనంతరం ఔషధ తనిఖీ అధికారి కార్యాలయంలో సురేశ్‌కుమార్, సహాయకుడు శివరామకృష్ణలను ఏసీబీ అధికారులు విచారించి అనంతరం అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ నివాసంతోపాటు అతని కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదా చేస్తున్నామని, అరెస్టయిన ఇద్దరు నిందితులను రాజమహేంద్రవరం ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని చెప్పారు. దాడుల్లో ఏసీబీ సీఐలు ఎం.బాలకృష్ణ, కె.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

జాగృతితో ఉపాధ్యాయులు

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

**ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే:** రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు, ఏలూరు విజన్ లయన్స్‌క్లబ్, ఆర్యవైశ్య మహిళా మండలి, జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ క్లబ్ సంయుక్త నిర్వహణలో శనివారపుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చిన్నారి నారాయణం జాగృతి ఏడు ప్రత్యేక ప్రేరణాత్మక అంశాలను ప్రదర్శించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించింది. లయన్ నారాయణం శివశంకర్ పర్యవేక్షణలో 77 నామవాచక పదాలకు హిందీలో విశేష రూపాలను మూడు నిమిషాల వ్యవధిలో చెప్పడం, 77 హిందీ పదాలను పదవినోదం ద్వారా ఎనిమిది నిమిషాల్లో గుర్తించడం, 50 హిందీ పదాలకు వర్ణ విచ్ఛేదాలను 13 నిమిషాల కాల వ్యవధిలో రాయడం, వందకు పైగా ఆంగ్ల వాక్యాలను పది నిమిషాల వ్యవధిలో హిందీలో అనువాదం చేసింది. వందకు పైగా చిలిపి ప్రశ్నలకు కొంటె సమాధానాలు 12 నిమిషాల్లో, 77 యక్ష ప్రశ్నలకు ఏడు నిమిషాల్లో సమాధానాలు, హిందీలో 77 వివరణ పదాలకు ఏకపద ప్రత్యామ్నాయాన్ని ఐదు నిమిషాల వ్యవధిలో చెప్పింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చీఫ్ కో ఆర్డినేటర్ సిరిమువ్వ శ్రీనివాస్ ప్రత్యేక పరిశీలకులుగా వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రకాశ్ పర్యవేక్షించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి సూర్యచక్రవేణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఎంఈవో శ్రీనివాస్ తదితరులు

## లద్దాఖ్ హైఆల్టిట్యూడ్ శిక్షణకు ఎంపిక

**పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే:** లద్దాఖ్‌లో హైఆల్టిట్యూడ్ శిక్షణకు పెంటపాడు పోస్టుబేసిక్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న అన్నెంనీడి సత్యనారాయణ ఎంపికయ్యాడని పెంటపాడు ఎంఈవో-1 శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటలు రాని విద్యార్థికి శిక్షణ ఇచ్చి ఇంత స్థాయికి తీసుకు వచ్చిన సాయి స్వరూప, ప్రధానోపాధ్యాయుడు రాజేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ విద్యార్థి తన కృషితో ఎవరెస్టు ఎక్కి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. ఎంఈవో -2 రామకృష్ణ, పేరెంట్ కమిటీ ఛైర్మన్ లక్ష్మణరావు, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

# ఆకాశంలో ఎగిరేలా.. ఆకాశమంత ఎదిగేలా!

వాలీబాల్‌లో యువ మెరికలు

**భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** వాళ్లది గ్రామీణ వాతావరణం. వ్యవసాయం, రోజువారీ కూలి పనులతో జీవనం సాగించే కుటుంబ నేపథ్యం. అమ్మానాన్నలకు తోడుగా ఉంటూ ఉన్నత విద్యనభ్యసిస్తున్నారు. మరోవైపు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడి కన్నవారిని చూసుకోవాలన్నది వాళ్ల సంకల్పం. ఇటీవల భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన పోటీల్లో పాల్గొన్న వీరి ప్రతిభ గురించి తెలుసుకుందాం.

ఆడుతున్న క్రీడాకారులు

### జట్టు విజయంలో కీలకం

ఇంజినీరింగ్ చదువుతున్నా. ఇప్పటివరకు అయిదు బహుమతులు వచ్చాయి. సౌత్‌జోన్ అంతర్ కళాశాలల పోటీల్లో జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించా. నిత్యం సాధనతో పాటు ఆటలో మెలకువలు తెలుసుకుంటున్నా. - సురేష్

### అమ్మానాన్నల కష్టం

నాకు వాలీబాల్ అంటే ఇష్టం. పాఠశాల స్థాయి నుంచి ఆడుతున్నా. జిల్లా, రాష్ట్రస్థాయి, సౌత్ జోన్ తదితర పోటీల్లో 12కు పైగా పతకాలు అందుకున్నా. అమ్మానాన్నలు కష్టపడుతూ నన్ను చదివిస్తున్నారు. - పి.నానిబ్రహ్మారెడ్డి

### జాతీయ స్థాయి నా కల

ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలి. సౌత్‌జోన్ స్థాయిలో ఆడుతున్నా. జాతీయ స్థాయిలో ఆడాలన్నది నా కల. అంతర్ కళాశాలల ఆటల పోటీలు, రాష్ట్ర స్థాయిలో 8 బహుమతులు అందుకున్నా. - ఎం.వంశీ

### ఉపాధి అవకాశాలెన్నో

రాష్ట్ర, జోనల్‌స్థాయి మ్యాచ్‌ల్లో ఆడాను. రెండు పతకాలు వచ్చాయి. జాతీయస్థాయి క్రీడాకారుడిగా గుర్తింపు పొందాలనుకుంటున్నా. క్రీడలతో ఉపాధి అవకాశాలు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా స్థిరపడతా. - తేజ

## పెద్దింట్లమ్మా.. పాహిమాం..

**కైకలూరు, న్యూస్‌టుడే:** భక్తులను కాపాడే కరుణామయిగా విరాజిల్లుతున్న లంక గ్రామాల ఆరాధ్య దైవం పెద్దింట్లమ్మకు భక్తులు విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి జాతర మూడో రోజు శుక్రవారం వైభవంగా చేశారు. దేవస్థాన ప్రధాన అర్చకులు పరమేశ్వరశర్మ ఆధ్వర్యంలో జలదుర్గా సమేత పెద్దింట్లమ్మకు తృతీయావరణ కలశ పూజ, ఖడ్గ నామార్చన, బాల భోగం, ధూప సేవ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి పంచహారతులు సమర్పించారు.

## టోర్నమెంట్ నిర్వహణకు రూ.లక్ష అందజేత

**ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే:** ద్వారకాతిరుమలలో ద్వారకా స్పోర్ట్స్ స్టార్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఏలూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నాన్ మెడలిస్ట్ షటిల్ టోర్నమెంట్ నిర్వహణకు తెదేపాకు చెందిన ఓ యువనేత రూ.లక్ష విరాళంగా ఇచ్చారు. ద్వారకాతిరుమలకు చెందిన మొగతడకల ఓం ప్రకాష్ చౌదరి ఈ నగదును చెక్కు రూపంలో నిర్వాహకులకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రభాకర్, పాకనాటి శేషుబాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అభయారణ్యంలో పులి.. అనుసరించాలి మరి

బోటులో బయలుదేరిన అటవీశాఖ అధికారులు

**పోలవరం, న్యూస్‌టుడే:** పాపికొండల అభయారణ్యంలో వదిలిపెట్టిన పెద్ద పులి కదలికలను పరిశీలించేందుకు వన్యప్రాణి విభాగం అధికారులతోపాటు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పీవీ. చలపతిరావు, రాజమహేంద్రవరం సీసీఎఫ్ శ్రీకాంత్‌రెడ్డి, డీఎఫ్‌వో సందీప్‌రెడ్డి శుక్రవారం పోలవరం వచ్చారు. పోలవరం జిల్లా పరిధిలోని గండిపోశమ్మ ఆలయం వద్దకు చేరుకుని అక్కడ నుంచి బోటుపై బయలుదేరి ఆ జిల్లా పరిధిలోని ఖాళీ చేసిన ముంపు గ్రామాలను సందర్శించారు. పులికి రేడియో కాలర్ అమర్చడంతో అది ప్రయాణం చేస్తున్న దిశను, దాని కదలికలను నిరంతరం గమనించడంతోపాటు రక్షణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం అనుసరిస్తోంది. అటవీ, వన్యప్రాణి విభాగం అధికారులు రాత్రికి మారేడుమిల్లిలో బస చేస్తున్నట్లు తెలిసింది. వారి వెంట జంగారెడ్డిగూడెం సబ్ డీఎఫ్‌వో వెంకట సుబ్బయ్య, రేంజ్ అధికారులు దావీద్‌రాజు, ఎస్కే.వలీ తదితరులు ఉన్నారు.

**బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)** (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

# దారికానక.. పనులు కదలక..

నిరుపయోగంగా దిగవల్లి సబ్‌స్టేషన్

రూ.30 కోట్లకు పైగా ప్రజాధనం వృథా

**ఈనాడు-ఏలూరు, న్యూస్‌టుడే-నూజివీడు**

జిల్లాలో వైకాపా ప్రభుత్వ హయాంలో కమీషన్ల కక్కుర్తితో నాటి యంత్రాంగం.. ఆ పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి కలిసి నూజివీడు మండలం దిగవల్లిలో దారి తెన్ను లేని భూమి కొనుగోలు చేశారు. అందులో రూ.కోట్ల వ్యయంతో 132/33కేవీ విద్యుత్తు ఉపకేంద్రం నిర్మించారు. తీరా దానిలోకి వెళ్లడానికి వీలు లేక అది నిరుపయోగంగా మారింది. ఈ పరిస్థితిపై 'ఈనాడు-ఈటీవీ' పరిశీలన చేసింది.

అసంపూర్తిగా విద్యుత్తు ఉప కేంద్రం

**మంత్రి చొరవతో..** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. అసంపూర్తి నిర్మాణంపై మంత్రి పార్థసారథి దృష్టికి వచ్చింది. దీంతో ఆయన ఇటీవల అధికారులను పిలిచి మాట్లాడారు. అవసరమైన దారి కోసం 30 సెంట్ల భూమిని స్థానిక రైతు నుంచి కొనుగోలు చేయాలని సూచించారు. దీంతో ఆ రైతుకు పరిహారం కోసం ప్రభుత్వానికి లేఖ రాశారు.

**అలా.. ఎలా కొన్నారు..** రూ.30 కోట్లకు పైగా వెచ్చించి సబ్ స్టేషన్ నిర్మించేటప్పుడు దానికి వెళ్లటానికి దారి ఉందా? ఇరుగుపొరుగు నుంచి ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా? అనే అంశాలను ప్రాథమికంగా చూసుకోవాలి. సుమారు రూ.1.5 కోట్లతో 6 ఎకరాల భూమి కొనుగోలు చేసి అందులో హడావుడిగా నిర్మాణం చేపట్టారు. పనులు తుది దశలో ఉండగా లోపలికి వెళ్లటానికి దారి లేదని, తమ పొలాల్లో నుంచి వాహనాలు అనుమతించేది లేదని రైతులు తేల్చి చెప్పడంతో అసంపూర్తిగా వదిలేశారు. సబ్ స్టేషన్ నిర్మాణం కోసం తీసుకొచ్చిన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, కంట్రోల్ కేబుళ్లు, ట్రాన్స్‌ఫార్మర్స్, 33 కేవీబేలను ఆరుబయట వదిలేశారు. సిమెంటు గడ్డలు కట్టింది.

తుప్పల్లో కంట్రోల్ కేబుల్ తీగలు

✪ 'ఇటీవలే దారి సమస్యకు పరిష్కారం లభించింది. 30 సెంట్లు భూమి కొనుగోలు కోసం కలెక్టర్ నుంచి అనుమతి తీసుకున్నాం. త్వరలోనే రైతుకు పరిహారం చెల్లించి పనులు పూర్తి చేస్తాం' ట్రాన్స్‌కో ఏడీఈ వెల్లడించారు.


92.7 FM Rajamahendravaram

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

శనివారం

| కార్యక్రమము | ప్రసార వేళలు |
|---|---|
| ఉషోదయం | ఉ॥ 5 - ఉ॥ 7 |
| ఈ-మార్నింగ్స్ | ఉ॥ 7 - ఉ॥ 11 |
| నువ్వా నేనా | ఉ॥ 11 - మ॥ 2 |
| సత్యభామ | మ॥ 2 - సా॥ 5 |
| కాలేజ్ స్టైల్ | సా॥ 5 - రా॥ 9 |
| EFM సరాగాలు | రా॥ 9 - రా॥ 11 |
| బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్ | రా॥ 11 - ఉ॥ 5 |

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175



EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

JOBS

అబిడ్స్ నందు గల హోటల్ గీతాంజలి కొరకు రూమ్ బాయ్స్ మరియు హౌస్‌కీపింగ్ లేడీస్ కావలెను. సంప్రదించండి: 9908137666.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను/ పేషెంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ:18-20K ✆ 96404 68899, 96402 58899

భీమవరంలోని శ్రీరాంపురం ఏరియాలో ఇన్‌స్టామార్ట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. శాలరీ 18000+ EPFO+ ESI. ✆9885295999, 9885287999.

FACULTY/ TEACHERS

Wanted faculty Urgently Required Maths Faculty for IPE & JEE Mains. Contact: 86390 45758.

REAL ESTATE

HOUSE FOR SALE

తాడేపల్లిగూడెం సుబ్బారావుపేట, D.S. చెర్వు దగ్గర 1000 చ||గ|| స్థలంతో కూడిన ఇల్లు అమ్మబడును. ఉత్తరం, పడమర, తూర్పు రోడ్ కలదు. ✆ 97010 37775, 73966 22137.

LAND FOR SALE

బొమ్మిడి గ్రామం, ఉంగుటూరు మండలం, బాదంపూడి సమీపాన 4.5 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకం. Cont: 97010 37775, 73966 22137.

PROPERTY FOR SALE

FOR SALE

Sale of Commercial Property, on 26-02-2026, having an extent of 2097.49 Sq.Mtrs or 2508.67 Sq.yds along with, buildings there on situate at Railway Station Road, Tadepalligudem, Andhra Pradesh. For further details call Mr. Ramesh Kumar on 888 611 2124 and Mr. Sasikanth on 798 99 25473

TO LET

COMMERCIAL

భీమవరం బైపాస్ రోడ్‌లో SR కాలేజ్ ఎదురుగా ఉన్న బెంగళూరు బేకరి షాపు, గొడౌన్ మరియు ప్రక్క షాపు అద్దెకు కలవు. కాంటాక్ట్: 98495 34774.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry ★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.90 పైII తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS


(c) eenadu

# భీమవరం

• భీమవరం • ఉండి

## క్రమశిక్షణ అవసరం

విద్యార్థులతో డీఈవో నారాయణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో సేవాభావం, క్రమశిక్షణను పెంపొందించుకోవాలని డీఈవో ఇ.నారాయణ సూచించారు. భీమవరంలో అయిదు రోజులు జరిగిన స్కౌట్స్ విద్యార్థుల శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. భవిష్యత్తులో దేశ రక్షణ కోసం సిద్ధంగా ఉండాలన్నారు. స్కౌట్స్ జిల్లా కన్వీనర్ ఉంగరాల నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### మేమున్నాం.. మీకు తోడుగా..

| | | | |
|---|---|---|---|
| భీమవరం పట్టణం: | 80085 74471 | గునుపూడి: | 80085 74474 |
| భీమవరం మండలం: | 80085 74533 | వీరవాసరం: | 80085 74475 |
| పాలకోడేరు: | 80085 74467 | ఉండి: | 80085 74526 |
| ఆకివీడు: | 80085 74525 | కాళ్ల: | 94401 04042 |

ఉండి, న్యూస్‌టుడే ? చెరుకువాడ నుంచి అర్తమూరు వెళ్లే ఆర్అండ్‌బీ రహదారి అధ్వానంగా మారింది. గుంతలు పడిన ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నందున బాగు చేయాలి.
- కె.వెంకటేశ్వరరావు, చెరుకువాడ

✔ రహదారి మరమ్మతులు త్వరలో ప్రారంభం కానున్నాయి. - కె.శ్రీహరిరాజు, ఆర్అండ్‌బీ ఏఈ, ఉండి

## ఆలయ పునర్నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం

పాలకోడేరు, న్యూస్‌టుడే: పెన్నాడ అగ్రహారంలోని కునుకు వీధిలో పునర్నిర్మిస్తున్న సీతారామాలయం పనులకు గ్రామానికి చెందిన ఆడాడ అప్పలస్వామి, దండమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు రూ.5 లక్షల విరాళం శుక్రవారం నిర్మాణ కమిటీకి అందజేశారు. అప్పలస్వామి కుమారులు రామకృష్ణ, శంకర్, మనవడు శివాజీ పాల్గొన్నారు.

లక్ష్మిని సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

## అన్నదానానికి రూ.లక్ష అందజేత

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు దర్భాపురం అగ్రహారం ప్రాంతంలోని శివాలయం వద్ద ఏటా మహాశివరాత్రి రోజున నిర్వహించే అన్నదానానికి ఆకివీడుకు చెందిన పువ్వుల శ్రీలక్ష్మి రూ.1,00,001 విరాళం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు రాము, బాబి, శ్రీను సత్కరించారు.

## అభయాంజనేయస్వామి ఉత్సవాలు ప్రారంభం

ఆరేడు (ఉండి), న్యూస్‌టుడే: ఆరేడు గ్రామంలో అభయాంజనేయస్వామి 55వ వార్షికోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్వామిని ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ఆరేడు శివాలయం ఛైర్మన్ గొట్టం రామకృష్ణ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. 24న స్వామి ఊరేగింపు, 26న అన్నసమారాధన ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

## ఆక్రమణదారుల చేతుల్లో బడి

• వీరవాసరం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధాన ద్వారం 165 జాతీయ రహదారి పక్కన ఉంది. బడి అయిపోయిన తర్వాత ఒక్కసారిగా విద్యార్థులు బయటకు రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాల వెనుక నాలుగేళ్ల కిందట రూ.70 వేలతో గేటు ఏర్పాటు చేశారు. అయితే వెనుక గోడ వెంబడి ఆక్రమణలు తొలగించకపోవడంతో గేటు నిరుపయోగంగా మారింది.

• ఉండి జడ్పీ ఉన్నత పాఠశాల ఆట స్థలాన్ని స్థానికులు కొందరు ఆక్రమించి ఇళ్లు నిర్మించుకున్నారు. వీటిని తొలగించాలని స్థానికులు ఎప్పటి నుంచో కోరుతున్నారు.

• భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో వీరవాసరం, మత్స్యపురి, కొణితివాడ, ఉండి, ఆకివీడు, వేండ్ర, తుందుర్రు తదితర గ్రామాల్లో విలువైన ఉన్నత పాఠశాలల భూములు అన్యాక్రాంతం అయ్యాయి.

వీరవాసరం, ఉండి, భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే

తుందుర్రు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన సుమారు ఎకరం భూమి ఆక్రమణకు గురైంది. దానిని స్వాధీనం చేసుకోవాలని చాలా కాలంగా స్థానికులు కోరుతున్నారు.

రూ.లక్షల విలువ చేసే జడ్పీ భూములు ఆక్రమణల పాలవుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్తున్నా వాటి స్వాధీనానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రధాన రహదారుల పక్కన ఉన్న జడ్పీ పాఠశాల ముందు, వెనుకవైపు స్థలాలను ఆక్రమించి శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో విద్యార్థుల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. ఆ స్థలాల్లో వాణిజ్య సముదాయాలు నిర్మించడం ద్వారా జిల్లా పరిషత్ ఏటా రూ.లక్షల్లో ఆదాయం పొందే వీలున్నా పట్టించుకోక రోజురోజుకూ ఆక్రమణలు పెరుగుతున్నాయి.

**పట్టని జడ్పీ అధికారులు**

కొందరు ఫిర్యాదులు చేస్తున్నా రాజకీయ ఒత్తిళ్లతో పంచాయతీ, రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగా సర్వే చేసి చేతులు దులుపుకొంటున్నారు. ఆక్రమణదారులకు కనీసం నోటీసులు ఇవ్వడానికి కూడా అధికారులు వెనుకంజ వేస్తున్నారు. పైగా.. సమస్య తమ శాఖ పరిధిలో లేదంటూ దాటవేత వైఖరి అవలంబిస్తూ ఆక్రమణదారులను వెనకేసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. వీరవాసరం ఎంఈవో ఎం.శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

| | |
|---|---|
| భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో జడ్పీ పాఠశాలలు | 69 |
| విద్యార్థులు: | 4,670 |

ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి నారా లోకేశ్ నిర్వహించిన 'ఆత్మీయ కలయిక - ఇల్లే వేదిక' కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఉప సభాపతి రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

## నాది కాదు తప్పు.. కలిస్తే పెద్ద ముప్పు

చెరుకువాడ (ఉండి), న్యూస్‌టుడే: చెరుకువాడ నుంచి అర్తమూరు వెళ్లే ఆర్అండ్‌బీ రహదారి అంచుల్లో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. అవి కలిసిపోకుండా వెదురు బొంగుతో తాత్కాలిక చర్యలు చేపట్టారు. ఈదురుగాలులు వీచే సమయంలో ఈ తీగలు కలిసిపోయే ప్రమాదముందని స్థానికులు చెబుతున్నారు. దిగువకు వేలాడుతున్న తీగలను పైకి లాగి కట్టాలని కోరుతున్నారు. ఆ శాఖ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశీలించి సరిచేయిస్తానని చెప్పారు.

## ఆహార పదార్థాల తనిఖీ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని ఓ హోటల్‌ను ఆహార భద్రత అధీకృత సహాయ అధికారి కె.వెంకటరత్నం, జిల్లా ఆహార భద్రతా అధికారి సుందరరామిరెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు నాణ్యత లేవని విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు అందడంతో తయారీలో రంగులేమైనా వాడుతున్నారా, శుభ్రత పాటించారా, సిబ్బంది నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనేది పరిశీలించారు. ఆహార పదార్థాల నమూనాలను పరీక్షలకు తీసుకెళ్తున్నామని అధికారులు తెలిపారు.

## ప్రజలకు అండగా ఉంటాం : తోట

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటామని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరంలోని ఆ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి ఆమె అర్జీలు స్వీకరించి మాట్లాడారు. అవి త్వరగా పరిష్కారమయ్యేలా తమవంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ 97 అర్జీలు రాగా వాటిలో ఎక్కువగా పింఛను, ఇళ్ల స్థలాల గురించి ఉన్నాయన్నారు. ఏఎంసీ ఛైర్మన్ కొలికిలి సుజాత, కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ యుండుకూరి రామలింగరాజు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు ఉప్పులూరి చంద్రశేఖర్, షఫీనా, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ, తెదేపా పట్టణాధ్యక్షుడు మద్దుల రాము, ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్ పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న సీతారామలక్ష్మి

మాట్లాడుతున్న ఎంపీపీ దుర్గాభవాని

## వెలుగు సిబ్బందిపై చర్యలు తీసుకోండి

వీరవాసరం, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల మహిళల నగదును స్వాహా చేస్తున్న వెలుగు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండు చేశారు. వీరవాసరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని అధ్యక్షతన ఎంపీడీవో కేఎం.వైజయంతి శుక్రవారం నిర్వహించారు. గతేడాది నందమూరుగరువులోని రెండు గ్రామ సంఘాలకు చెందిన సుమారు రూ.90 లక్షలను వీవోఏలు స్వాహా చేశారని, దీంతో మండలంలో స్వయం సహాయక సంఘాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు నిలిపివేశారన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జడ్పీటీసీ సభ్యుడు గుండా జయప్రకాశ్‌నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల విషయంలో అధికారులు ప్రొటోకాల్ పాటించాలని సూచించారు. ఉప ఎంపీపీ అల్లూరి శ్రీరామచంద్రమూర్తి, సాగునీటి సంఘాల అధ్యక్షుడు ఆకుల లీలాకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, తహసీల్దార్ రామాంజనేయులు పాల్గొన్నారు. ★ వీరవాసరం మండల పరిషత్ ఆధ్వర్యంలో అందుబాటులోకి తీసుకొచ్చిన స్వచ్ఛ రథాన్ని ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, జడ్పీటీసీ సభ్యుడు గుండా జయప్రకాశ్ నాయుడు ప్రారంభించారు.

## బాల్య వివాహాలు నేరం

బేతపూడి (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే శిక్షలు తప్పవని భీమవరం ఒకటో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.హనీష అన్నారు. సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా బేతపూడిలో బాల్య వివాహాల నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు. వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భీమవరం బార్ అసోషియేషన్ అధ్యక్షుడు న్యూటన్, ప్యానల్ న్యాయవాది భవానీ, సర్పంచి యామినీదేవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు సివిల్ జడ్జి హనీష

## పొరపాట్లకు ఆస్కారం ఇవ్వొద్దు

చినపుల్లేరు (ఉండి), న్యూస్‌టుడే: జాయింట్ ఎల్‌పీఎంలు లేకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. చినపుల్లేరులో శుక్రవారం పర్యటించిన ఆయన పాస్ పుస్తకాల పంపిణీ తీరును పరిశీలించారు. భూముల వివరాల నమోదులో ఏవిధమైన పొరపాట్లకు ఆస్కారం ఇవ్వొద్దన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. ఏప్రిల్‌లో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆర్డీవో కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, తహసీల్దార్ కె.నాగార్జున పాల్గొన్నారు.

## ఇనుము భద్రమేనా?

వీరవాసరం, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో జగనన్న లేఅవుట్లలో ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు అందజేసేందుకు వీరవాసరం పాలిటెక్నిక్ కళాశాలలో 50 టన్నుల ఇనుము నిల్వ చేశారు. అది తుప్పు పట్టి అపహరణకు గురవుతోంది. సుమారు రూ.25 లక్షల విలువ చేసే ఇనుము భద్రతపై ఆందోళనగా ఉందని గృహ నిర్మాణ శాఖ ఏఈ కె.శ్రీనివాస్ తెలిపారు. ఇళ్ల నిర్మాణం ప్రారంభమైతే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని చెప్పారు.

## సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఉద్ధృతం

వీరవాసరంలో సహకార ఉద్యోగుల నిరసన

భీమవరం వన్ టౌన్, న్యూస్‌టుడే: సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం భీమవరం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వాసుదేవరావు పాల్గొని మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు పీవీ.ప్రతాప్, ఎం.ఆంజనేయులు, రంగారావు, రామకృష్ణ, సూరిబాబు పాల్గొన్నారు. ● మూడో రోజు సమ్మెలో భాగంగా భీమవరం, వీరవాసరం డీసీసీబీ బ్రాంచ్‌ల వద్ద ఉద్యోగ సంఘం నాయకులు లింగం శ్రీనివాసరావు, మేడిది గణపతి, అడబాల రామలింగేశ్వరరావు, శ్రీనివాసప్రసాద్‌లు నిరసన తెలిపారు.

## ఆకతాయిలకు అడ్డాగా కళాశాల

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం పాలిటెక్నిక్ కళాశాల ఆకతాయిలకు అడ్డాగా మారింది. కొంత కాలంగా కళాశాల మూతపడి ఉండటంతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఎస్సై ఎం.రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఆకతాయిలపై నిఘా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## మురుగులో దారి.. ఏదీ వెళ్లే దారి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం రెండో పట్టణం డీఎన్నార్ కళాశాల ఎదురుగా ఉండే కొప్పర్తివారి వీధి ఇది. ఒక పక్క ఏడాది కిందట సీసీ రోడ్డు నిర్మించారు. అప్పటి నుంచి దాన్ని ఆనుకుని ఉన్న ఈ వీధి పల్లమైంది. దీంతో మురుగునీరు ముందుకెళ్లడం లేదు. ఇళ్ల ముందు నిలిచిపోతుందని, సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**పాస్‌పోర్ట్ పోయినది**

తంగేల జలదుర్గ D/o. రంగరాజు, డోర్ నెం. 13-23-10/2, అంబేద్కర్ నగర్, 2వ వార్డు, భీమవరం మున్సిపల్ ఏరియా, భీమవరం మండలం, ప.గో.జిల్లా, నేను ది.10.02.2026 తేదిన నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టునెం A2162034 ను ఒక కవరులో పెట్టుకుని మాఇంటి నుంచి ఆకివీడు మెయిన్‌రోడ్డు నందు గల జిరాక్స్ షాపుకు జిరాక్స్ తీయునిమిత్తం వెళ్తుండగా మార్గమధ్యంలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరికైనను దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు.

తంగేల జలదుర్గ D/o. రంగరాజు. సెల్: 99518 19977


## అసెంబ్లీకి విద్యార్థులు

ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆకివీడు, కాళ్ల, న్యూస్‌టుడే: ఆకివీడు బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, కాళ్ల మండలం కోపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు అసెంబ్లీ సమావేశాలు వీక్షించేందుకు శుక్రవారం వెళ్లారు. అక్కడ విద్యార్థులతో ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు పులవర్తి రామాంజనేయులు, కామినేని శ్రీనివాస్ ముచ్చటించారు. ప్రధానోపాధ్యాయురాలు కె నిర్మలాదేవి, ఉప సర్పంచి పర్రాలు ఉన్నారు.

## నేడు సహస్ర దీపాలంకరణ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: జువ్వలపాలెం రోడ్డులోని పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామికి ప్రత్యేక పూజలు, రాత్రి సహస్ర దీపాలంకరణ, సహస్రనామార్చన నిర్వహించనున్నట్లు ఆలయాధికారి ఎం.సత్యనారాయణరాజు తెలిపారు.


**పాస్‌పోర్ట్ పోయినది**

కటారి జ్యోతి, భర్త దుర్గారావు, డోర్ నెం: 6-182 కొణితివాడ గ్రామం, వీరవాసరం మం. అనునాకు చెందిన పాస్‌పోర్ట్ నెం: B8144325 ఇష్యూడేట్: 27-12-2023 ఎక్స్‌పైరి డేట్: 26-12-2033, ఇష్యూ ప్లేస్: విశాఖపట్నం. జిరాక్స్ నిమిత్తం నవుడూరు వెళ్ళుచుండగా పోయినవి. కావున దొరికిన వారు పై అడ్రస్‌లో అందజేయగలరు.


## పార్టీ నుంచి బహిష్కరించాలి

పాలకోడేరు, న్యూస్‌టుడే: ఉండి నియోజకవర్గంలో తెదేపాకు నష్టం కలిగిస్తున్న పొత్తూరి వెంకటేశ్వరరాజును తక్షణమే పార్టీ నుంచి బహిష్కరించాలని పాలకోడేరు మండలం తెలుగు యువత అధ్యక్షుడు వి.వెంకటేశ్ కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజుపై తప్పుడు ఆరోపణలు చేయడం ఆయనకు తగదని అన్నారు.

అభినందిస్తున్న భాజపా నాయకులు

## భారతీయ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా కాశీ

కాళ్ల, న్యూస్‌టుడే: భారతీయ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా కాళ్ల గ్రామానికి చెందిన సుంకర కాశీవిశ్వేశ్వరరావును నియమించారు. భాజపా సిద్ధాంతాలు, ఆశయాలను గౌరవిస్తూ తాను చేసిన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షుడు గాదిరాజు వెంకట సూర్యనారాయణరాజు శుక్రవారం పత్రాన్ని అందజేశారని ఆయన తెలిపారు.


**PUBLIC NOTICE**

Cancellation of General Power of Attorney

Notice is hereby given to the general public that my client Smt. Sujatha Sagiraju, W/o. Aditya Dube, aged: 50 yrs, Occ: Employee, R/o. Presently residing at 17218 NE 22nd CT, Redmond, WA-98052, USA, had executed a Registered General Power of Attorney vide Document No. 1/2003 dated 01.02.2003 in favour of Sri S.V. Satyanarayana Raju, S/o. S.V. Venkatraju, R/o. Bheemavaram, Andhra Pradesh. The said General Power of Attorney has been revoked and cancelled by the Executant withimmediate effect. Therefore, the general public is hereby informed that the above named GPA holder has no right, authority or power whatsoever to act, represent, deal, transact, collect monies, alienate, create any chargeor encumbranceor otherwise deal with any movable or immovable properties or financial matters on behalf of the Executant. Any person dealing with the said Sri S.V. Satyanarayana Raju on the strength of the above said GPA shall be doing so at their own risk and cost, and the executant shall not be responsible for any such transactions.

Y. Shashidhar Reddy
Advocate
#12-13-367/B, Opp: Vinodam Nirupam Apartments, Street No. 19, Tarnaka, Secunderabad, Hyderabad-500017.
Phone: 040-40050799


## శతశాతం ఉత్తీర్ణతకు కృషి

కాళ్ల, న్యూస్‌టుడే: పదో తరగతిలో మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని డీఈవో నారాయణ అన్నారు. కాళ్ల, జువ్వలపాలెం, ఏలూరుపాడు పాఠశాలల్లో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. మార్చి 16 నుంచి జరగనున్న పరీక్షల్లో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. 100 రోజుల ప్రణాళిక అమలు, రోజువారీ ప్రత్యేక తరగతుల నిర్వహణపై హెచ్ఎంలు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. రానున్న 23 రోజులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## లైంగిక వేధింపులకు పాల్పడితే చర్యలు

ఆకివీడు, న్యూస్‌టుడే: బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై నాగరాజు హెచ్చరించారు. శుక్రవారం ఆకివీడు మండల పరిషత్తు కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికలకు పోక్సో తదితర రక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులకు సూచించారు. సదస్సులో వైద్యుడు కృష్ణారెడ్డి, ఎంపీడీవో బాబూరావు, ఎంఈవో రవీంద్ర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై నాగరాజు

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: లోసరిలో నూతన ఉప కేంద్రం పనుల నేపథ్యంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు లోసరి, దెయ్యాలతిప్ప, నాగేంద్రపురం, తోకతిప్ప, బర్రెవానిపేట, గరవల్లదిబ్బతో పాటు ఆక్వా చెరువులకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు.



(c) eenadu

# నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

## అమ్మవార్లకు కుంకుమ పూజలు

**నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే:** నరసాపురం పట్టణంలోని ఆదికేశవ ఎంబెరుమానార్ ఆలయంలో అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయపేటలో కనకదుర్గమ్మ, పుంతలో ముసలమ్మ ఆలయాల్లో కుంకుమ పూజలు చేశారు.

**పెనుమంట్ర, న్యూస్‌టుడే:** మల్లిపూడిలో కొలువైన శ్రీవారాహి మాతకు శుక్రవారం అభిషేకాలు నిర్వహించారు.

**వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే:** వాసవీశాంతిధాం శుక్రవారం కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. అర్చకులు వారితో గోపూజలు, మరకత వాసవీమాత ప్రతిమకు పంచామృతాభిషేకాలు చేయించారు.

నరసాపురంలో లక్ష్మీదేవి

## అప్రమత్తతతో నష్ట నివారణ

అవగాహన ప్రదర్శనలో అగ్నిమాపక సిబ్బంది

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** అగ్ని ప్రమాదాలు, విపత్తులతు సంభవించినప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తే నష్టాలను నివారించవచ్చని అగ్నిమాపక అధికారి కె.భాస్కరరామం తెలిపారు. మొగల్తూరులో రొయ్యల ప్రాసెసింగ్ పరిశ్రమలో కార్మికులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. పని ప్రదేశంలో భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలని యాజమాన్యానికి, కార్మికులకు సూచించారు.

## వైభవంగా ప్రతిష్ఠాపనోత్సవాలు

నూతన ఆలయంలో కొలువైన అమ్మవారు

**యలమంచిలి, న్యూస్‌టుడే:** యలమంచిలి గ్రామ దేవత మూలస్థానేశ్వరి దేవి ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉదయం అమ్మవారి యంత్ర, బింబ, శిఖర ప్రతిష్ఠాపన జరిగింది. ఆచార్య పూజ, అగ్నిప్రదక్షిణ అనంతరం కుంభం పోసి గోదృష్టి, కూష్మాండ ఛేదన జరిపారు. భక్తుల దీక్షవిరమణ అనంతరం వేద పండితులు కాళ్లకూరి దుర్గాప్రసాద్‌శర్మ, యలమంచిలి నరేంద్రశర్మ ఆధ్వర్యంలో మహదాశీర్వచనం ఇచ్చి గ్రామదేవత ప్రథమ దర్శనం కల్పించారు. గ్రామస్థులతో పాటు ఇతర ప్రాంతాలనుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

**ఆగర్తిపాలెంలో.. పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే:** పాలకొల్లు మండలం ఆగర్తిపాలెంలో పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా హోమాలు, విశేష పూజలు చేశారు. ● తిల్లపూడి శెట్టిబలిజపాలెంలో అభయాంజనేయ స్వామి, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా జరిగాయి. ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయ భాస్కరరావు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

పూజలందుకున్న పోలేరమ్మ

## యాగశాల నిర్మాణానికి శంకుస్థాపన

**పోడూరు, న్యూస్‌టుడే:** గుమ్మలూరు శివారు రావిగొప్పులో ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో యాగశాల నిర్మాణానికి శ్రీపాద సుధ (ఎన్ఆర్ఐ), వీఆర్వో ఎస్ఎస్ఎస్‌వీఎస్ కుమార్, సాయిలక్ష్మి దంపతులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం యలమంచిలి కృష్ణమూర్తి, శిష్య బృందం ఆధ్వర్యంలో మహాయాగం నిర్వహించారు. శ్రీపాద సుధ ఆలయానికి 10 సెంట్ల భూమిని గతంలో సమర్పించారు. యాగశాలకు నిర్మాణానికి సుమారు రూ.10 లక్షలు విరాళం అందించనున్నారు.

## వైద్యులు లేక.. సేవలు అందక!

### మూతపడుతున్న ఆయుష్ ఆసుపత్రులు

**ఆచంట, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే:** ఆయుర్వేద వైద్యానికి ప్రజల్లో ఆదరణ పెరుగడంతో 'ఆయుష్' పేరిట వైద్య సేవలను విస్తృతం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కానీ వైద్యులు, సిబ్బంది కొలువులు భర్తీ కాకపోవడంతో పలు ప్రాంతాల్లో ఆసుపత్రులు మూతపడ్డాయి. కొన్ని చోట్ల ఇన్‌ఛార్జులు, కింది స్థాయి సిబ్బందితో నెట్టుకు వస్తున్నారు. దీంతో మందులు అందుబాటులో ఉన్నా అరకొర సేవలకే పరిమితమవుతున్నాయి. వీటికి సంబంధించిన భవనాలు శిథిలమవుతున్నాయి. ప్రభుత్వం కొన్ని కేంద్రాలకు వైద్యులను సర్దుబాటు చేసినా.. పూర్తి స్థాయిలో కొలువుల భర్తీ జరగలేదు.

ఆచంట మండలం వల్లూరులో మూతపడిన ఆయుర్వేద వైద్యశాల ఇది. వైద్యుడి పోస్టు ఆరేళ్లుగా భర్తీ కాకపోవడంతో సేవలు నిలిచిపోయాయి. అంతకు ముందు దూర ప్రాంతాల నుంచి కూడా ఇక్కడికి రోగులు వచ్చి సేవలు పొందేవారు. కొన్నేళ్లుగా పట్టించుకొనే వారు లేకపోవడంతో ఈ భవనం శిథిలావస్థకు చేరింది. చుట్టూ పొదలు పెరిగి ప్రాంగణం చిట్టడివిలా మారిపోయింది.

నరసాపురం మండలం దర్బరేవు, ఎల్బీచర్లలోని ఆయుర్వేద వైద్యశాలల్లో ఏళ్ల తరబడి పూర్తిస్థాయి వైద్యులు లేరు. ఇన్‌ఛార్జి వైద్యులు కొద్ది రోజులు మాత్రమే అందుబాటులో ఉండటంతో అరకొర సేవలు మాత్రమే అందుతున్నాయి. ఆయుర్వేదానికి సంబంధించిన 23 రకాలు పైగా మందులు ఉన్నా.. వైద్యులు లేకపోవడంతో సద్వినియోగం కావడం లేదు.

**ఏళ్ల తరబడి ఇదే తీరు..**

రోగ లక్షణాలను బట్టి కింది స్థాయి సిబ్బందే కొన్ని మందులు ఇస్తున్నారు. ఎల్బీచర్ల ఆయుర్వేద డిస్పెన్సరీని స్థానిక రైతు సేవా కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఈ అంశంపై ఆయుష్ ప్రాంతీయ సంచాలకురాలు పి.కృష్ణవేణిని సంప్రదించగా వైద్యులు, ఇతర సిబ్బంది భర్తీ, వసతుల కల్పనకు సంబంధించిన పనులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

## మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

| | | | |
|---|---|---|---|
| నరసాపురం | : 80085 74504 | ఆచంట: | 90631 44737 |
| పాలకొల్లు | : 80085 74510 | వాసవీ పెనుగొండ: | 80085 74469 |
| పోడూరు | : 90631 44741 | పెనుమంట్ర: | 91212 29087 |

**నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే:** ? ఎన్టీఆర్ కాలనీలో చెత్తను సక్రమంగా తొలగించడం లేదు. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - **జి. నారాయణరావు, నరసాపురం**

✔ పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - **పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

**నరసాపురం, న్యూస్‌టుడే:** ? దర్గా సెంటరు సమీపాన రహదారి పక్కన చెత్త పేరుకుపోయింది. - **ఫణీంద్ర**

✔ చర్యలు చేపడతాం. - **కృష్ణబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** ? పీహెచ్‌సీ వద్ద వీధిదీపం వెలగడం లేదు. - **రమణారావు, మొగల్తూరు**

✔ మరమ్మతులు చేయిస్తాం. - **పరమానందరావు, పంచాయతీ కార్యదర్శి**

**పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే:** ? పాలకొల్లు గ్రామీణ పంచాయతీ పరిధి యాళ్లవాని గరువులో పెట్రోలు బంకు వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. - **బాబి, స్థానికుడు**

✔ మరమ్మతులు చేయిస్తాం. - **శ్రీనివాస్, ఇన్‌ఛార్జి కార్యదర్శి**

**వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే:** ? సంతమార్కెట్ ఆవరణలో చెత్త పేరుకుపోయింది. - **మల్లుల అప్పారావు, చెరుకువాడ**

✔ చెత్తను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకుంటాం. - **టి.కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి**

**వీధిదీపాలకు మరమ్మతులు.. వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే:** చెరుకువాడ పరిధి చిట్టూరి వారి వీధిలో వీధిదీపాల సమస్యపై ఈ నెల 16న 'ఈనాడు- మేమున్నాం.. మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు సర్పంచి శ్యామలాసోని, కార్యదర్శి టి.కృష్ణారెడ్డి స్పందించి సిబ్బందితో మరమ్మతులు చేయించారు.

## ఆధునిక సదుపాయాలతో శ్మశాన వాటిక

**వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే:** సిద్ధాంతంలో గోదావరి తీరాన శ్మశాన వాటికను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నట్లు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలిపారు. శ్మశాన వాటిక ప్రాంగణంలో చేపటిన పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో అధునాతన శ్మశాన వాటిక తరహాలో ఇక్కడ కూడా పలు నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు. 53 సెంట్ల విస్తీర్ణంలో నాలుగు సంప్రదాయ, ఒక గ్యాస్ దహన ప్లాట్‌ఫారాలు, కుటుంబ సభ్యులు, బంధువుల కోసం నాలుగు హాళ్లు నిర్మించనున్నట్లు చెప్పారు. వచ్చే పుష్కరాల నాటికి పనులు పూర్తయ్యేలా గుత్తేదారులు, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. విశ్రాంత ఎస్పీ రుద్రకుమార్, సర్పంచి సీహెచ్ గనిరాజు, పార్టీ మండల అధ్యక్షుడు గుత్తుల లోకేశ్వరరావు, కార్యదర్శి చంటి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పితాని

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

**నరసాపురం, న్యూస్‌టుడే:** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెదేపా నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు పేర్కొన్నారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో 'ప్రజా వినతుల పరిష్కార వేదిక' నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, తెలుగు యువత నియోజకవర్గ ఇన్‌ఛార్జి నాగిడి రాంబాబు, నాయకులు శిరిగినీడి రాజ్యలక్ష్మి, వాతాడి ఉమామహేశ్వరరావు, పడవల సత్యనారాయణ, బాలం ప్రతాప్, భూపతి నరేశ్, జట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న రామరాజు తదితరులు

## సర్వే వేగవంతం చేయండి

**ఆచంట, న్యూస్‌టుడే:** ఏకీకృత కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని ఎంపీడీవో బి.కృష్ణమోహన్ సిబ్బందికి సూచించారు. సర్వే తీరును ఆయన శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భీమలాపురంలో సర్వే 90 శాతం పూర్తి కాగా, ఆచంటలో కేవలం 50 శాతమే అయిందని పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లో సర్వే వేగవంతమయ్యేలా శ్రద్ధ వహించాలన్నారు.

## ఆధార్ కార్డులు ఇప్పించాలంటూ నిరసన

**నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే:** ఆధార్ కార్డులు ఇప్పించాలని, శ్మశానవాటిక ఏర్పాటు చేయాలని కోరుతూ సీతారాంపురం సౌత్ ఎస్టీ కాలనీ వాసులు స్థానిక సామాజిక భవనం వద్ద శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కవురు పెద్దిరాజు మాట్లాడుతూ ఎస్టీ కాలనీలో నివాసముంటున్న యానాదుల్లో చాలా మందికి ఆధార్ కార్డులు లేవన్నారు. దీని వల్ల ప్రభుత్వ పథకాలు వీరికి అందటం లేదన్నారు.

## అసలే మలుపు.. ఆపై గుంత!

**నరసాపురం, న్యూస్‌టుడే:** నరసాపురం పట్టణంలోని జాతీయ రహదారిలో అంబేడ్కర్ కూడలి మలుపు వద్ద గుంత ఏర్పడింది. నిత్యం రద్దీగా ఉండే ఈ కూడలిలో ద్విచక్రవాహన చోదకులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సమస్యను 'న్యూస్‌టుడే' జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ ఏఈ వెంకటరమణ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే మరమ్మతులు చేయిస్తామన్నారు.

## నడక బాటను.. కమ్మేసిన పొదలు!

**నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే:** నరసాపురంలో గోదావరి గట్టు మార్గం వెంబడి ఉన్న నడకదారి(ఫుట్ పాత్)పై ఇలా పొదలు, ముళ్ల చెట్లు పెరిగాయి. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో నడకకు వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పురపాలక డీఈ ఆర్. గంగా వరప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## దారి ఇలా.. ప్రయాణమెలా!

నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో గ్రామాల్లో సీసీ రహదారులు అధ్వానంగా మారుతున్నాయి. మల్లిపూడి పంచాయతీ పరిధిలో తాగు నీటి చెరువు గట్టుకు చేర్చి ఉన్న సీసీ రహదారి ఇలా బీటలు తీసి ప్రమాదకరంగా మారింది. ద్విచక్ర వాహనాల చక్రాలు ఈ ఖాళీల్లో పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారి పరిస్థితిని ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఈ పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ చెప్పారు. **- న్యూస్‌టుడే, పెనుమంట్ర**

## గట్టు కుంగి.. దిమ్మె ఒరిగి

మార్టేరు- ఆచంట రహదారిలో మాచించినాడ కాలువ వంతెన పక్కన పరివర్తకం ఇలా ఓ పక్కకు ఒరిగిపోయి ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. నీటి ప్రవాహ ఉధృతికి ఇక్కడి గట్టు కోతకు గురికావడంతో పరివర్తకం దిమ్మె కుంగిపోవడంతో దిగువన కొన్ని రాళ్లు పెట్టి నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం ఈ పరివర్తకం తీగల ఆధారంగా నిలిచి ఉంది. దీని వల్ల ఎప్పుడు ఏ ముప్పు ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. **- న్యూస్‌టుడే, మార్టేరు**

## బడి చెంత.. శిథిల భవనంతో చింత!

**వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే:** సిద్ధాంతంలో మోడల్ ప్రాథమిక పాఠశాలను అనుకుని ఉన్న పాత భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. విద్యార్థులు విరామ సమయంలో ఈ భవనం సమీపాన ఆటలాడుతున్నారు. భవనం గోడలు బీటలు తీసి, పైకప్పు దెబ్బతినడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఎంఈవో-2 రామకృష్ణ తెలిపారు.

## ముస్లిం సోదరులకు 'హరీస్' పంపిణీ

**నరసాపురం, న్యూస్‌టుడే:** రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు వేకువ జాము నుంచి సాయంత్రం వరకు ఉపవాస దీక్ష చేస్తున్నారు. సాయంత్రం దీక్ష విరమించిన అనంతరం పట్టణంలోని జామియా అజహార్ మసీదు వద్ద అంజుమన్ కార్యదర్శి దావూద్ ఖాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ప్రత్యేక వంటకం 'హరీస్' అందజేస్తున్నారు. రంజాన్ మాసమంతా హరీస్ పంపిణీ కొనసాగుతుందని మసీదు నిర్వాహకులు తెలిపారు.

## చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

**ఆచంట, న్యూస్‌టుడే:** ఆచంటలో చిరు వ్యాపారులు 30 మందికి జనసేన నాయకుడు కొడిదల సత్యనారాయణ ఆర్థిక సాయంతో 30 పెద్ద గొడుగులను శుక్రవారం పంపిణీ చేశారు. తొలుత ఆచంటలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన నిమ్మన శ్రీవల్లికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.

## విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

**ఆచంట, న్యూస్‌టుడే:** విద్యార్థులు నేత్ర సమస్యలు నిర్లక్ష్యం చేస్తే చదువుపై ప్రభావం పడుతుందని జడ్పీటీసీ సభ్యుడు యు.సురేశ్‌బాబు అన్నారు. వల్లూరు జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు ఆయన శుక్రవారం కళ్లజోళ్లు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ టి.శ్రీనివాస్, వల్లూరు పీహెచ్‌సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈ- పంట నమోదుకు 25 వరకు గడువు

**పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే:** పాలకొల్లు సబ్ డివిజన్‌లో రైతులతా ఈ నెల 25వ తేదీ లోపు ఈ- పంట నమోదు, ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయించుకోవాలని ఏడీఏ మురళీకృష్ణ తెలిపారు. మండలాల వారీగా పాలకొల్లు- 90 శాతం, పోడూరు- 80, ఆచంట- 70 శాతం మేర నమోదు పూర్తయిందని ఆయన పేర్కొన్నారు. మిగిలిన వారంతా గ్రామాల్లో రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు.

## క్షయ లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ వద్దు

**పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే:** క్షయ నివారణ వారోత్సవాల్లో భాగంగా పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు ఎం.నవ్యజీవన్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. జిల్లా అదనపు వైద్యాధికారి రవిబాబు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. అనంతరం ల్యాబ్‌లో దస్త్రాలను పరిశీలించారు. వైద్యుడు దినేశ్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళపై దాడి

**పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే:** పాత తగాదాల నేపథ్యంలో పాలకొల్లు మండలం దగ్గులూరుకు చెందిన మహిళపై అదే గ్రామానికి చెందిన కోటిరామలింగేశ్వర ప్రసాద్ గురువారం రాత్రి దాడికి పాల్పడినట్లు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## అసమానతలు అధిగమిస్తే సామాజిక న్యాయం

**నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే:** సమాజాన్ని పట్టి పీడిస్తున్న పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను అధిగమిస్తేనే సామాజిక న్యాయం సాధ్యమని మండల లీగల్ సర్వీసెస్ సభ్యుడు, న్యాయవాది యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్ అన్నారు. సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా ఎల్బీచర్ల గ్రామ సచివాయలం వద్ద శుక్రవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. సామాజిక అసమానతలకు గురైన బాధితులు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం పొందవచ్చని సంస్థ సభ్యురాలు కె.శిరీష తెలిపారు. సోషల్ మీడియా మోసాలకు పిల్లలు గురికాకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.

మాట్లాడుతున్న దేవేంద్రఫణికర్

లోకేశ్‌తో రామానాయుడు, నాయకర్, వారి కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే పితాని

## ఆత్మీయ సమ్మేళనం

**ఈనాడు డిజిటల్, భీమవరం:** పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులతో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మంత్రి నిమ్మల రామానాయుడు కుటుంబ సభ్యులతో కలిసి లోకేశ్‌కు ఆయన పెయింటింగ్‌ను అందజేశారు. నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ దంపతులు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పొరపాట్లకు ఆస్కారం ఇవ్వొద్దు

**చినపుల్లేరు (ఉండి), న్యూస్‌టుడే:** జాయింట్ ఎల్‌పీఎంలు లేకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. చినపుల్లేరులో శుక్రవారం పర్యటించి పాస్ పుస్తకాల పరిశీలన తీరును పరిశీలించారు. భూముల వివరాల నమోదులో ఏవిధమైన పొరపాట్లకు ఆస్కారం ఇవ్వొద్దన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. ఏప్రిల్‌లో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆర్డీవో కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, తహసీల్దార్ కె.నాగార్జున పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

**నరసాపురం, న్యూస్‌టుడే:** నిర్వహణ పనుల నిమిత్తం పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఈఈ కె.మధుకుమార్ తెలిపారు. నరసాపురంలో మొగల్తూరు రోడ్డు, ట్యాక్సీ స్టాండు, బస్ స్టాండు, జెసికిలి స్కూలు ఏరియా, దేవునితోట, సబ్ కలెక్టర్ బంగ్లా, పురపాలక కార్యాలయం రోడ్డు, మూడుబొమ్మల కూడలి, క్రిస్టియన్‌పేట ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదని తెలిపారు.

**నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే:** తుందుర్రు ఫీడర్ పరిధిలో మత్స్యపురి చినపేట, జొన్నలగర్వు, కంసాల బేతపూడి, తుమ్మలపల్లి ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదు.

**వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే:** వాసవీ పెనుగొండ, పెనుమంట్ర, ఆచంట మండలాల్లో అన్ని గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ తెలిపారు.

**ఆచంట, న్యూస్‌టుడే:** ఆచంట, పెనుగొండ, పెనుమంట్ర మండలాల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ తెలిపారు.

**పెనుమంట్ర, న్యూస్‌టుడే:** పెనుమంట్ర, ఆలమూరు, మార్టేరు ఉపకేంద్రాల పరిధిలో అన్ని గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని ఈఈ చెప్పారు.

## 6, 7 తేదీల్లో సాంకేతిక హ్యాకథాన్

**నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే:** సీతారాంపురం సౌత్‌లోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో మార్చి 6, 7 తేదీల్లో జాతీయ స్థాయి 'టెక్నికల్ హ్యాకథాన్- 2026' నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది. దీనికి సంబంధించిన గోడపత్రాలను శుక్రవారం కళాశాల ప్రతినిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా అగ్రిటెక్, హెల్త్‌టెక్, ఫిన్‌టెక్, స్పేస్ టెక్ తదితర అంశాలపై పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. విజేతలకు రూ.లక్ష నగదు బహుమతితో పాటు ప్రముఖ ఐటీ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. కళాశాల పాలకవర్గ ఛైర్మన్ కేవీ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు హ్యాకథాన్ మంచి వేదిక అన్నారు.

గోడ పత్రాలు విడుదల చేస్తున్న కళాశాల ప్రతినిధులు

## అదనపు నైపుణ్యాలు తప్పనిసరి

**నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే:** నరసాపురం వైఎన్ కళాశాల మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో 'క్లాస్ రూమ్ టు కార్పొరేట్' అంశంపై ఒకరోజు కార్యశాలను శుక్రవారం నిర్వహించారు. సంధ్యా మెరైన్స్ సంస్థ హెచ్ఆర్ అధికారి కేవీవీ శ్రవణ్ కుమార్ ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత కాలంలో మంచి అవకాశాలు సొంతం చేసుకోవాలంటే విద్యార్థులు తప్పనిసరిగా అదనపు నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు.

మాట్లాడుతున్న శ్రవణ్‌కుమార్

## మానవ అక్రమరవాణా కట్టడికి కృషి

**మొగల్తూరు, న్యూస్‌టుడే:** మానవ అక్రమ రవాణా కట్టడికి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషిచేయాలని 'ప్రజ్వల' సంస్థ ప్రతినిధి భూపాల్ సూచించారు. జగన్నాథపురం, నీటితిప్ప జడ్పీ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం ఆ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులకు పలు అంశాలను వివరించారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఘటనలు, వ్యక్తులను గుర్తిస్తే 1098, 100, 181 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం ఇస్తే తక్షణం సహాయం అందుతుందని తెలిపారు.

## చక్కని దస్తూరితో సత్ఫలితాలు

**పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే:** పాలకొల్లు రసధుని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎంఎంకేఎన్ పాఠశాల విద్యార్థులకు సుమతీ శతకం, చేతిరాతపై శిక్షణ తరగతులు శుక్రవారం నిర్వహించారు. ఉపాధ్యాయుడు అప్పినీడి పోతురాజు పాల్గొని చేతిరాత మెరుగుకు మెలకువలు తెలిపారు. చక్కని దస్తూరితో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. అనంతరం సంస్థ సభ్యులు ఆయనను సత్కరించారు.

ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న సభ్యులు

## చేనేత గర్జన విజయవంతానికి పిలుపు

**నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే:** మంగళగిరిలో ఈ నెల 22న నిర్వహించే చేనేత గర్జనను విజయవంతం చేయాలని జాతీయ వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అల్లంకి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. నరసాపురం పట్టణంలోని 25వ వార్డు పరిధి వీవర్స్ కాలనీలో శుక్రవారం ఆయన పర్యటించి చేనేత కార్మికులతో మాట్లాడారు. చలో మంగళగిరి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలన్నారు. సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహించాలని.. రూ. 203 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు.

## పోస్టుమాస్టర్‌ను సస్పెండ్ చేయాలంటూ ధర్నా

**నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే:** ఖాతాదారుల సొమ్ము స్వాహా చేసిన పసలదీవి తపాలా కార్యాలయ పోస్టుమాస్టర్‌ను విధుల నుంచి సస్పెండ్ చేసి చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఖాతాదారులు శుక్రవారం ధర్నా చేశారు. సీపీఎం మండల కార్యదర్శి జల్లి రామ్మోహన్ మాట్లాడుతూ బ్యాంకుల్లో, తపాలా కార్యాలయాల్లో ఖాతాదారులు దాచుకున్న సొమ్ముకు రక్షణ కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఎం నాయకులు పెచ్చెట్టి నరసింహారావు, పలువురు బాధితులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు, ఖాతాదారులు

## కొనసాగిన ఉద్యోగుల నిరసన

**నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే:** సమస్యల పరిష్కారం కోరుతూ సహకార సంఘాల ఉద్యోగులు చేపట్టిన నిరసన శుక్రవారం కొనసాగింది. విధులు బహిష్కరించిన ఉద్యోగులు నరసాపురం పట్టణం, మొగల్తూరులలో డీసీసీబీ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన శిబిరాల్లో నిరసన ప్రదర్శనలు చేశారు. మొగల్తూరులో ఉద్యోగులు ప్రదర్శనగా గాంధీబొమ్మ కూడలికి చేరుకుని నినాదాలు చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.

గాంధీ విగ్రహం వద్ద నినదిస్తున్న సిబ్బంది

## గట్టు దారి.. అధ్వానంగా మారి!

**వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే:** నరసాపురం ప్రధాన కాలువ కుడి గట్టు వెంబడి వాసవీ పెనుగొండ- మార్టేరు మధ్య సుమారు 3 కిలోమీటర్ల మేర రహదారి ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ మార్గంలో మార్టేరు, నెగ్గిపూడి, సత్యవరం, వనంపల్లి, వెలగలేరు, కాకిలేరు, కొయ్యేటిపాడు తదితర గ్రామాల ప్రజలు, విద్యార్థులు నిత్యం సైకిళ్లు, ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగిస్తున్నారు. ఈ రహదారి అధ్వానంగా మారి ఇరువైపుల పొదలు పెరగడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. వాసవీ పెనుగొండ-నరసాపురం ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్య వస్తే ఈ మార్గం ప్రత్యామ్నాయ దారిగా ఉపయోగపడుతోంది. వర్షాకాలంలో ఈ మార్గం బురద కయ్యలా మారడంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నామని విద్యార్థులు, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని పంచాయతీరాజ్ డీఈ ఎన్.కృష్ణమూర్తి తెలిపారు.

## దర్యాప్తు వేగవంతం చేయండి

**పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే:** పాలకొల్లు మండలం వెలివెల గ్రామంలో మాల మహానాడు అధ్యక్షుడు గుమ్మాపు రవి ఆధ్వర్యంలో శుక్రవారం ఆ సంఘ సమావేశం నిర్వహించారు. తొలుత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేశ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ లంకలకోడేరుకు చెందిన వి.కిరణ్‌కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెంది నెల రోజులు గడిచినా పోస్టుమార్టం నివేదికలు రాకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసి అతడి మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

(c) eenadu

# తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

## 12వేల ఎకరాల్లో పంట నమోదు

**ఇరగవరం, న్యూస్‌టుడే:** పంట నమోదు కార్యక్రమం ఈనెల 25లోగా పూర్తిచేయాలని మండల వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. మండలంలో 14వేల ఎకరాలకుగానూ ఇప్పటి వరకు 12 వేల ఎకరాల్లో పంట నమోదు పూర్తయినట్లు ఆయన వివరించారు. రేలంగి, తూర్పువిప్పర్రు, తదితర గ్రామాల్లో పంట నమోదు చేయాల్సి ఉందన్నారు.

## సీసీ డ్రెయిన్ పనుల ప్రారంభం

**ఇరగవరం, న్యూస్‌టుడే:** మండల కేంద్రమైన ఇరగవరంలో తహసీల్దారు కార్యాలయం ఎదుట రూ.4లక్షల వ్యయంతో 120 మీటర్ల పొడవు కలిగిన సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులు చేపట్టారు. 15వ ఆర్థిక సంఘ నిధులతో ఈ నిర్మాణం చేపట్టినట్లు కార్యదర్శి జె.విజయకుమార్ శుక్రవారం తెలిపారు.

## రాష్ట్రస్థాయి బూట్ క్యాంపునకు ఎంపిక

విద్యార్థినిని అభినందిస్తున్న ఏడుకొండలు, అధ్యాపకులు

**తణుకు, న్యూస్‌టుడే:** చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని పూడి గీతా నాగేశ్వరి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బూట్ క్యాంపునకు ఎంపికైనట్లు కళాశాల ప్రధానాధ్యాపకుడు సీహెచ్ ఏడుకొండలు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు సాంకేతిక నైపుణ్యాలు, అంకురాలు, సమస్యల పరిష్కార ధోరణిపై గొప్ప అనుభవాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఇందిరాకుమారి, చాముండేశ్వరి, సంధ్యారాణి, కమల తదితరులు పాల్గొన్నారు.

**మేమున్నాం.. మీకు తోడుగా..** 10 AM to 1 PM

| | |
|---|---|
| తాడేపల్లిగూడెం | 99488 53114 |
| తణుకు | 85558 50851 |
| తణుకు గ్రామీణం | 63005 79402 |
| అత్తిలి | 91548 46774 |

**తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే:** ? మహాలక్ష్మీ నగర్ శివారు ప్రాంతాల్లో రహదారులు లేక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు **- రాజేంద్ర, స్థానికుడు**

✔ రహదారులు అభివృద్ధి పరచేలా చర్యలు చేపడతాం. **- ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

? సవితృపేట నుంచి బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌కు వెళ్లే రహదారిలో మురుగు బోదె నిండుకొని భరించలేని దుర్వాసన వస్తోంది. **- వినయ్, స్థానికుడు**

✔ పూడిక తొలగించి నీరు సాఫీగా ముందుకు సాగేలా చర్యలు చేపడతాం. **- సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

## కొన్ని వెలగవు.. ఆరవు

**తణుకు, న్యూస్‌టుడే**

గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. విద్యుత్తును పొదుపుగా వాడాలని ప్రజలకు చెప్పాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చాలా గ్రామాల్లో పగలు, రాత్రి తేడా లేకుండా విద్యుత్తు దీపాలు నిత్యం వెలుగుతూనే ఉండటంతో ఆయా పంచాయతీలకు విద్యుత్తు బిల్లులు భారంగా మారాయి. మరో పక్క పలు గ్రామాల్లో దీపాలు వెలగకపోయినా పట్టించుకోవడం లేదు. ప్రధానంగా పేదల కాలనీలు, శివారు ప్రాంతాల్లో ఇటువంటి పరిస్థితులు నెలకొంటున్నాయి.

### 24 గంటలు అలానే

సాధారణంగా గ్రామాల్లో 25, 50, 75, 100 వాట్ కలిగిన దీపాలు వినియోగిస్తుంటారు. అయితే పంచాయతీకి వీధి దీపాలకు ఒక యూనిట్ ఖరీదు రూ.9 వరకు ఉంటుంది. ఈ లెక్కన సగటున 25 వాట్ల బల్బు 24 గంటలు వెలుగుతుంటే రోజుకు రూ.54లు విద్యుత్తు బిల్లు వస్తుంది. ఈ లెక్కన చూస్తే చాలా గ్రామాల్లో వందలాది దీపాలు 24 గంటలూ వెలుగుతుండటంతో రూ.లక్షల్లో బిల్లులు వస్తున్నాయి.

### గుదిబండలా బకాయిలు..

పంచాయతీలకు విద్యుత్తు బకాయిలు గుదిబండలా మారాయి. గత కొన్నేళ్లుగా పంచాయతీలకు వచ్చే ఆదాయం కంటే వ్యయం అధికంగా ఉండటంతో బిల్లులు సైతం చెల్లించలేని పరిస్థితి నెలకొంది. దీంతో లక్షల రూపాయల బకాయిలు ఉండిపోయాయి. ఇటువంటి పరిస్థితుల్లో విద్యుత్తును పొదుపుగా వాడి సక్రమంగా నిర్వహించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోంది.

పైడిపర్రు పేదల కాలనీలో ఇలా..

## వికసిత భారత్ లక్ష్యంగా బడ్జెట్: బొలిశెట్టి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే:** పేదల అభ్యున్నతితో పాటు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విజన్-2047 వికసిత్ భారత్ లక్ష్యం సాధించే విధంగా ఉందన్నారు. అమరావతిలో శుక్రవారం జరిగిన శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ సోదరులకు బడ్జెట్‌లో రూ.30 వేల కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు. బీసీ సోదరులకు రూ.50 వేల కోట్లు కేటాయించారన్నారు. కాపులకు బడ్జెట్‌లో ఎంతో కొంత నిధులు కేటాయిస్తే బాగుంటుందన్నారు.

## రేపటి నుంచి హ్యాపీ సండే

**తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే:** ప్రతి వ్యక్తి రోజూ తన కుటుంబ శ్రేయస్సుకు ఉదయం నుంచి రాత్రి వరకు ఎంతో ఒత్తిడితో పనిచేస్తూ ఉంటాడు. ఆ ఒత్తిడిని జయించేందుకు అత్యుత్తమమైన మార్గం యోగా. దీనికోసం రాష్ట్రప్రభుత్వం ఒక వినూత్న కార్యక్రమం చేపట్టబోతోంది. ప్రతి నెలా 2,4 ఆదివారాల్లో పట్టణంలో అనువైన చోట ప్రజలు చేరి ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు యోగాభ్యాసం చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తదనుగుణంగా తాడేపల్లిగూడెంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పురపాలక కమిషనర్ ఎం.ఏసుబాబు తెలిపారు. ఈ నెల 22న తాడేపల్లిగూడెం పట్టణంలో ఎస్.వి.ఆర్.సర్కిల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఔరా ఫౌండేషన్ తరపున యోగా గురువు కరిబండి కృష్ణ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించనున్నామని అన్నారు. పట్టణంలోని విద్యార్థులు, పిల్లలు, పెద్దలు అందరూ పాల్గొని మానసిక ఒత్తిడి తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రపతి రహదారి రూపురేఖలు మారుస్తాం

**తణుకు, న్యూస్‌టుడే:** రాష్ట్రపతి రోడ్డును సీసీ రోడ్డుగా మలిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రకటించారు. మహిళా కళాశాల నుంచి తేతలి వైజంక్షన్ వరకు ఈ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. గత నెల నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో చర్చించిన అంశాలపై శుక్రవారం సమీక్షించి మాట్లాడారు. ఆయా వార్డుల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి పనుల తీరును అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో గత 20 నెలలుగా జరిగిన అభివృద్ధి పనులతో పాటు భవిష్యత్తులో చేపట్టనున్న పనులను చర్చించి పట్టణ అధ్యక్షుడు కలగర వెంకటకృష్ణ వినతిపత్రం అందించినట్లు తెలిపారు. కప్పల వెంకటన్న సెంటర్ నుంచి వీరనారాయణ థియేటర్ వరకు సీసీ రోడ్డు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యానాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

## కవి ప్రసాద్‌కు పురస్కారం

**తణుకు, న్యూస్‌టుడే:** శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఇటీవల శ్రీకాకుళం జిల్లా సిక్కోలులో నిర్వహించిన సాహితీ సంబరంలో తణుకు పట్టణానికి చెందిన మీసేవ ప్రసాద్ ఉత్తమ పురస్కారం అందుకున్నారు. 'అక్షరం ఒక వజ్రాయుధం' అనే శీర్షికతో ఆయన రాసి చదివి వినిపించిన కవితకు ఆహూతుల నుంచి విశేష స్పందన లభించింది. కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షుడు జి.ఈశ్వరి భూషణం చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.


మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.పి.నెం.2 / 2026

పిటీషనర్ :
[illegible]

Ph: 98487 56813


## వైభవంగా దానేశ్వరి అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ఠ

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రాధాకృష్ణ దంపతులు

**తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే:** దువ్వ గ్రామంలోని దానేశ్వరి అమ్మవారి ఆలయాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. దానేశ్వరి అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన తన సతీమణి కృష్ణ తులసితో కలిసి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.3 కోట్లు సీజీఎఫ్ నిధులను మంజూరు చేసిందని, దీంతో పాటు గ్రామస్థులు మరో రూ.కోటి నిధులను సేకరించడం అభినందనీయమని తెలిపారు. ఈ నిధులతో ఆలయ గోపురం, ప్రాకారం నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పత్తి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధన ధాన్యలక్ష్మికి పూజలు

**ఇరగవరం, న్యూస్‌టుడే:** రేలంగిలోని ధన ధాన్యలక్ష్మి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు బి.కృష్ణమోహన్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కొండాలమ్మకు విశేష అలంకరణ

**ఏపీనిట్ (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే:** ఏపీనిట్ సమీపంలోని కొండాలమ్మను శుక్రవారం విశేషంగా అలంకరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రతువులో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకుడు అందజేసిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## నేడు కొమ్ముగూడెం సొసైటీ ఛైర్మన్ ప్రమాణ స్వీకారం

**నీలాద్రిపురం (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే:** మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో ఉన్న నియోజకవర్గ పెద్ద సొసైటీకి ఛైర్మన్‌గా నీలాద్రిపురం గ్రామానికి చెందిన అబ్బిన వీర వెంకట్రావు నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సభ్యులుగా పట్టెంపాలేనికి చెందిన కారింకి గంగయ్య, జగ్గన్నపేటకు చెందిన పచ్చా రామకృష్ణ ప్రమాణం చేయనున్నారు. దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏపీ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ తదితరులు పాల్గొంటారు.

## దండగర్ర కోదండ రాముని సేవలో బాబ్జీ

ఉమామహేశ్వరం: కనకదుర్గమ్మ సన్నిధిలో..

దండగర్రలో...

**దండగర్ర, ఉమామహేశ్వరం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే:** మండలంలోని దండగర్రలోని కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. భక్తుల రామనామస్మరణల నడుమ ధ్వజస్తంభాన్ని నిలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ భవన ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ హాజరై స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తితిదే సహకారంతో రూ.90 లక్షలు, గ్రామస్థుల సహకారంతో రూ.10 లక్షల వ్యయంతో గ్రామంలో రామాలయ నిర్మాణం చేపట్టడం శుభ పరిణామమన్నారు. స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు. అంతకు ముందు పెంటపాడు మండలం ఉమా మహేశ్వరం గ్రామంలో కనక దుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి వడ్డి రఘురామ్, భాజపా నియోజకవర్గ బాధ్యుడు ఈతకోట తాతాజీ, గ్రామ సర్పంచి పిల్లా రాంబాబు, ఉప సర్పంచి కాసాని రాంబాబు, నాయకులు శ్రీనివాస్ గౌడ్, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, గంధం సతీష్, పద్మనాభుని మురళి, మైనం నరసయ్య, కర్రి వెంకటేశ్వరరావు తదితరులు వేర్వేరుగా పాల్గొన్నారు.

## సుబ్బారాయుడికి సంకీర్తనల సేవ

**అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే:** బస్టాండు కూడలిలోని సుబ్బారాయుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని కోరుతూ హనుమాన్ శక్తి జాగరణ సమితి సభ్యుల ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సంకీర్తన సేవలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం నగర సంకీర్తనల సేవ 29వ రోజుకి చేరింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


**WANTED STAFF**

**PUBLIC RELATION OFFICERS**

*Young and dynamic candidates with pleasing manners and convincing skills.*

*(Owning a Two wheeler essential)*

RECEPTIONISTS, TELECALLERS, DTP OPERATOR, OFFICE ASSISTANTS, OFFICE SUPERINTENDENTS

ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES

Interested candidates may send their resume to

career@aditya.ac.in

ADITYA DEGREE COLLEGE - BANK COLONY, TANUKU Ph: 9515366698

ADITYA SCHOOL NEAR VARUN BAJAJ SHOW-ROOM, CHIVATAM ROAD, TANUKU Ph: 7893421888

ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి నారా లోకేశ్ నిర్వహించిన 'ఆత్మీయ కలయిక - ఇల్లే వేదిక' కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, ఆరిమిల్లి రాధాకృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. - ఈనాడు, అమరావతి

## గ్రేడ్-4, 5 కార్యదర్శులకు శిక్షణ

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా ఉద్యోగోన్నతి పొందిన గ్రేడ్-4, 5 పంచాయతీ కార్యదర్శులకు జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం (డీపీఆర్సీ) సమన్వయకర్త ప్రసంగిరాజు ఆధ్వర్యంలో నారాయణపురం, ఉంగుటూరులో క్షేత్ర స్థాయిలో శుక్రవారం శిక్షణ ఇచ్చారు. పంచాయతీల పరిధిలో ఆక్రమణలు, కోర్టు కేసులు, చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్స్ జీడీ శ్రీనివాస్, సూర్యకుమార్, విజయ్ భాస్కర్, సుంకర వెంకటేశ్ శిక్షణ ఇచ్చారు. తాడేపల్లిగూడెం, గణపవరం, కుక్కునూరు, ఉండి, దేవరపల్లి, తణుకు, కొవ్వూరు, ఉండ్రాజవరం, నిడదవోలు మండలాలకు చెందిన గ్రేడ్-4, 5 పంచాయతీ కార్యదర్శులు 127 మంది శిక్షణకు హాజరయ్యారు.

## ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా ప్రజలు వ్యవహరించాలి

**గణపవరం, న్యూస్‌టుడే:** కాశిపాడు చెరువు గట్టుపై ఆలయం నిర్మించేందుకు స్థానికులు సిద్ధం కావడంతో రెవెన్యూ, పోలీసు, మండల పరిషత్తు అధికారులు శుక్రవారం వారితో సమావేశం నిర్వహించారు. శుక్రవారం ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారనే సమాచారంతో ఎంపీడీవో సత్యనారాయణ, సీఐ రజనీకుమార్, రెవెన్యూ సిబ్బంది స్థానికులతో మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాలకనుగుణంగా ప్రజలు వ్యహరించాలని అధికారులు సూచించారు.

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

**యాగర్లపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే:** పట్టణంలోని యాగర్లపల్లి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో వార్షిక మరమ్మతుల్లో భాగంగా శనివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి ఉదయం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ కె.నరసింహమూర్తి తెలిపారు. దీనిలో భాగంగా యాగర్లపల్లి ఆరోగ్య కేంద్రం రోడ్డు, కొబ్బరి తోట, రామచంద్రరావు పేట, భాగ్యలక్ష్మీపేట, తాళ్ల ముదునూరుపాడు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

**అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే:** శనివారం విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు అత్తిలి మండలంలో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని తాడేపల్లిగూడెం విద్యుత్తు డీఈ నరసింహమూర్తి తెలిపారు. అత్తిలి మండలంలో కొమ్మర, ఈడూరు, చలివేంద్రచెరువు, కంచుమర్రు, స్కిన్నెరపురం, అత్తిలి, ఎంఎం స్కూల్ రోడ్డు, పెదపేట, సంతమార్కెట్, బల్లిపాడు, గుమ్మంపాడు, శివపురం, తిరుపతిపురం, వరిఘేడు, ఉరదాళ్లపాలెం, మంచిలి, పాలూరు, ఆరవల్లి, దంతుపల్లి, కె.సముద్రపుగట్టు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

## పరిసరాల శుభ్రత ముఖ్యం

**తణుకు, న్యూస్‌టుడే:** పరిసరాల పరిశుభ్రతతో దోమల వ్యాప్తిని నివారించవచ్చని తణుకు సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 5, 6 వార్డుల్లో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు. డ్రెయినేజీల్లో వ్యర్థాలు వేసి మురుగు పారుదలకు ఆటంకం కల్పించడంతో దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. దోమ వికర్షకాలైన బంతి, పుదీనా, లెమన్ గ్రాస్, లావెండర్ వంటి మొక్కలను ఇంటి ఆవరణలో పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫైలేరియా కంట్రోల్ యూనిట్ సూపర్‌వైజర్ కె.సత్యనారాయణ, కృష్ణవేణి, ఆరోగ్య సిబ్బంది మౌనిక, సుసన్నారాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అయిదో రోజుకు చేరిన సమ్మె

**తణుకు, న్యూస్‌టుడే:** సహకార సంఘం ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 5వ రోజుకు చేరుకుంది. సమస్యల పరిష్కారం కోరుతూ కోర్టు సమీపంలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తణుకు డీసీసీబీ బ్రాంచ్ పరిధిలోని 18 సహకార సంఘ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కళాశాలకు వితరణ

**తణుకు, న్యూస్‌టుడే:** మానవత సంస్థ ఆధ్వర్యంలో దాత గోకవరపు కాశీ విశ్వేశ్వరరావు ఆర్థికసాయంతో సహాయంతో స్థానిక ఎస్‌సీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.12వేలు విలువ చేసే బీరువాను శుక్రవారం కళాశాల ప్రధానాధ్యాపకుడు సీహెచ్ ఏడుకొండలకు అందజేశారు.

## కళ్లజోళ్ల పంపిణీ

**అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే:** జిల్లా అంధత్వ నివారణా సంస్థ సౌజన్యంతో పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ వైద్యాధికారులు ప్రధానోపాధ్యాయుడు కె.వెంకట రామారావు ఆధ్వర్యంలో ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. శుక్రవారం మంచిలి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంటి వైద్యులు పరీక్షలు నిర్వహించి 22 మంది విద్యార్థులకు కళ్లజోళ్లను ఉచితంగా అందజేశారు.

ఉపసభాపతి, ఎమ్మెల్యేలతో...

## శాసనసభకు విద్యార్థులు

**ఆకివీడు, కాళ్ల, న్యూస్‌టుడే:** ఆకివీడు బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, కాళ్ల మండలం కోపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు శాసనసభ సమావేశాలు వీక్షించేందుకు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. అక్కడ విద్యార్థులతో ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు రామాంజనేయులు, శ్రీనివాస్ ముచ్చటించారు. ప్రధానోపాధ్యాయురాలు కె నిర్మలాదేవి, ఉప సర్పంచి పర్రాలు ఉన్నారు.

## బస్సు ప్రమాదంపై కేసు

**అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే:** కొబ్బరి ఒలుపు కార్మికుడి కుడి పాదంపై బస్సు వెళ్లడంతో తీవ్ర గాయమైన ఘటన గురువారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం. మండలంలోని మంచిలి గ్రామానికి చెందిన కూర సత్యనారాయణ కొబ్బరికాయలు ఒలుపు కార్మికుడిగా పనిచేస్తున్నారు. గురువారం ఉదయం సైకిల్‌పై వెళ్తుండగా రైల్వే గేటు దగ్గర ఆర్టీసీ బస్సు తాకడంతో అదుపుతప్పి కింద పడిపోయారు. బస్సు అతని కుడిపాదంపై వెళ్లడంతో తీవ్ర గాయమైంది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేశారు.

## పడకేసిన పారిశుద్ధ్యం

**వేల్పూరు (తణుకు గ్రామీణం),న్యూస్‌టుడే:** వేల్పూరు గ్రామంలో పారిశుద్ధ్యం తాండవిస్తోంది. ప్రధానంగా శౌచాలయాల వద్ద అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. పాండురంగడు వీధిలో ఉన్న సామూహిక మరుగు దొడ్ల వద్ద సేకరించిన చెత్తను వేయడంతో మరింత దుర్గంధం వెదజల్లుతోంది. తుప్పలు, పిచ్చి మొక్కలతో అధ్వానంగా తయారైంది. దీంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో పూడికతీత చేపట్టకపోవడంతో మురుగు నిలిచిపోయి కంపు కొడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రత్నమాలిక స్పందిస్తూ పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.

## మీటర్ రీడర్లను రోడ్డున పడేయొద్దు

మాట్లాడుతున్న నాగేశ్వరరావు

**తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే:** స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్తు మీటర్ రీడర్లను రోడ్డున పడేయడం అన్యాయమని విద్యుత్ మీటర్ రీడర్స్ అసోసియేషన్ తాడేపల్లిగూడెం డివిజన్ గౌరవ అధ్యక్షుడు మండలి నాగేశ్వరరావు అన్నారు. ఏ రాష్ట్రంలోనూ అమలులో లేని విద్యుత్ స్మార్ట్ మీటర్లను మన రాష్ట్ర ప్రజలపై రుద్దడం అన్యాయమన్నారు. శుక్రవారం ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పి.జాకబ్ అధ్యక్షతన సీపీఐ కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించారు. స్మార్ట్ మీటర్ల పేరుతో 4,500 కుటుంబాలను రోడ్డున పడేయవద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు విజయానంద్, మల్లేశ్వరరావు, స్వామి, నాగేశ్వరరావు, వై.వి.ఆనంద్, మురళీబాబు, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


**ప్రకటన**

I.A.No. 529/2025 IN O.S.No. 434/2025

[illegible]

//BY THE COURT ORDER//

Sd/- Ungarala Siva Kumar, Advocate for Plaintiff

Tadepalligudem

Dt: 21-02-2026. Mobile No. 9246665718 / 19.

**జనరల్ నోటీస్**

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఐ.పి.నెం 5 ఆఫ్ 2026 (Debtor ఐ.పి.)

పిటీషనర్ దాఖలు చేసిన ప్రకటన

[illegible]

ది. 18-02-2026

ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు

కొమ్ముగూడెం సొసైటీ అధ్యక్షులుగా నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న శ్రీ అబ్బిన వీరవెంకట్రావు గార్కి

కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

నీలాద్రిపురం

ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు

కొమ్ముగూడెం సొసైటీ అధ్యక్షులుగా నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న శ్రీ అబ్బిన వీరవెంకట్రావు గార్కి మా హృదయపూర్వక ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు.

| | |
|---|---|
| నీరుకొండ వెంకట రామారావు | వాకలపూడి రామకృష్ణ, నీలాద్రిపురం |
| నిమ్మగడ్డ శ్రీనివాసరావు, కొమ్ముగూడెం | మేణ్ని ధర్మప్రదీప్, నీలాద్రిపురం |
| నీరుకొండ ఈశ్వరరావు, నీలాద్రిపురం | ఉప్పలపాటి పార్థసారథి కృష్ణ, నీలాద్రిపురం |
| చుండు ఫణికుమార్, నీలాద్రిపురం | నల్లమాటి తేజకుమార్, నీలాద్రిపురం |
| కొడవటి గంగరాజు, నీలాద్రిపురం | తాతిన రాజేష్, నీలాద్రిపురం |
| ఆళ్ళ అమరేంద్ర, నీలాద్రిపురం | కొడవటి వీర నాగవంశీ, నీలాద్రిపురం |
| ఉప్పలపాటి సత్యనారాయణ, కొమ్ముగూడెం | ఉప్పలపాటి అనిల్‌కుమార్, నీలాద్రిపురం |
| మేణ్ని ప్రతాప్, నీలాద్రిపురం | ఉప్పలపాటి పవన్‌కుమార్, నీలాద్రిపురం |

చాపకింద నీరులా విక్రయాలు
మత్తులో గ్యాంగుల మధ్య గొడవలు

# వీధుల్లో గంజాయి భూతాలు

కడప రవీంద్రనగర్‌లో ఓ యువకుడు గంజాయి మత్తులో చికెన్ దుకాణంలో పని చేస్తున్న వ్యక్తిని చితకబాదాడు.

కడప హౌసింగ్ బోర్డు కాలనీలోని ఓ నంలో ఆరుగురు యువకులు గంజాయి తాగి అటు వైపు వెళ్తున్న మహిళలను ప్రశ్నించడంతో వేధింపులకు గురి చేశారు.

కడప అల్మాస్‌పేటలో సర్కిల్ వద్ద గంజాయి మత్తులో ఒకరిపై కొందరు దాడి చేశారు. కాపాడేందుకు వెళ్లిన అతని స్నేహితుడిపై కత్తితో దాడి చేశారు.

**కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే:** గత ప్రభుత్వ పుణ్యమా అని కడప నగరంలో వీధికో గంజాయి గ్యాంగ్‌లు పుట్టుకొచ్చాయి. రోడ్ల మీద వీరంగాలేస్తూ సామాన్యులను హడలెత్తిస్తున్నాయి. ఈ మహమ్మారికి చిక్కి బంగారు భవిష్యత్తు ఉన్న పిల్లలెందరో జీవచ్ఛవాలుగా మారుతున్నారు. కుటుంబాలకు ఆసరా కావాల్సిన యువత ఉన్మాదులుగా తయారవుతున్నారు. పాలనా పగ్గాలు మారినా ఇంకా పూర్తిస్థాయిలో వీటికి ముకుతాడు పడటం లేదు.

జిల్లాలో నమోదైన కేసులు.. స్వాధీన గంజాయి.. అరెస్టుల వివరాలు..

| సంవత్సరం | కేసులు | స్వాధీన గంజాయి (కిలోలు) | నిందితుల సంఖ్య |
|---|---|---|---|
| 2022 | 70 | 121 | 50 |
| 2023 | 26 | 310 | 172 |
| 2024 | 47 | 188 | 140 |
| 2025 | 22 | 56 | 67 |

**ఇవిగో అడ్డాలు**

అల్మాస్‌పేట, రవీంద్రనగర్, మేరీపురం, అంగడి వీధి, నకాష్, ఖలీల్‌నగర్, ఎర్రముక్కపల్లి, మారుతీనగర్, అశోక్‌నగర్, రైల్వేస్టేషన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో కొందరు గంజాయికి అలవాటు పడ్డారు. గుంపులుగా కూర్చుని తాగుతున్నారు. అవసరమైన నగదు కోసం చోరీల బాట పడుతున్నారు. దారి వెంట వెళ్లే వారిపై అనవసరంగా గొడవలకు దిగి దాడులు చేస్తున్నారు. వీటి నిర్మూలనకు ఇప్పటికైనా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టి గంజాయి ముఠాలపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పెన్నాకు పెనుగండం!

పెన్నాలో ఇసుక తోడేళ్లకు అనుమతులు.. నిబంధనలతో పనిలేదు. 'వాల్టా' చట్ట నిబంధనలు ఏమాత్రం పట్టవు. వంతెనలకు సమీపంలోనే తవ్వకాలు సాగిస్తున్నారు. వారధులను ప్రమాదంలోకి నెడుతున్నారు. అందుకు నిదర్శనం ఈ చిత్రం. సిద్దవటం సమీపంలో వంతెన చెంతనే యథేచ్ఛగా ఇసుక తవ్వుతూ ఇతర ప్రాంతాలకు తరలించి కొందరు జేబులు నింపుకొంటున్నారు. ఈ క్రమంలో నదీ సహజ జీవం తీసేలా లోతుగా తవ్వకాలు సాగిస్తుండటంతో భూగర్భ జలమట్టాలు పడిపోతున్నాయి. సమీపంలోని బావులు ఒట్టిపోతున్నాయి. అయినా అధికార యంత్రాంగం స్పందించడం లేదు. ఇసుకాసురులకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేసే దిశగా చర్యలు చేపట్టడం లేదు. - **ఈనాడు, కడప**

# ప్రజారోగ్యానికి భయోత్పాతం

రిమ్స్‌లో మూతబడిన ఈటీపీ కేంద్రం

ఇష్టారీతిన బయో వ్యర్థాల పూడ్చివేత

రిమ్స్‌లో కానరాని శాస్త్రీయ నిర్వహణ

నిర్లక్ష్యంతో పొంచివున్న ముప్పు

**ఈనాడు, కడప, న్యూస్‌టుడే సర్వజన ఆసుపత్రి(కడప)**

ఆసుపత్రుల్లో రక్తం, గాజు, శస్త్రచికిత్స అవశేషాలు, వినియోగించిన సూదులు, సిరంజిలు, ల్యాబ్ నమూనాలు, గడువు ముగిసిన మందులు వంటివి ప్రతిరోజూ కనిపిస్తుంటాయి. వీటిని బయోవేస్ట్‌గా పరిగణిస్తుంటారు. సాధారణ చెత్త, మట్టిలో కలిస్తే ఎంతో ప్రమాదం. తద్వారా హెపటైటిస్, హెచ్‌ఐవీ వంటి వైరస్‌లు వ్యాప్తి, యాంటీ బయోటిక్ రెసిస్టెంట్ బ్యాక్టీరియా పెరుగుదల, భూగర్భ జలాల కాలుష్యం, చెత్త సేకరించే కార్మికులకు గాయాలు, పర్యావరణ కాలుష్యం, దుర్వాసన వెదజల్లడం వంటివి చోటుచేసుకుంటాయి. వీటి నిర్వహణ అనేది ఎంతో కీలకం. ఈ విషయంలో కడపలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(రిమ్స్) నిర్లక్ష్యం ప్రదర్శించింది.

బయో వ్యర్థాల నిర్వహణలో రిమ్స్ కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా ప్రజారోగ్యంతో చెలగాటమాడుతోంది. ఆసుపత్రి మురికి నీటిని ...ల్లోపల్లి చెరువులోకి యథేచ్ఛగా వదిలేస్తోంది. బయోవేస్ట్‌ను ఇది వరకు ప్రాంగణంలోని భూమిలోనే పాతి పెట్టింది. ఇవన్నీ అధికారులకు తెలిసినా పట్టించుకోలేదు. ప్రస్తుతం మూడు రకాల సంచుల్లో వేర్వేరుగా బయో వ్యర్థాలను నింపి అనంతపురంలోని శుద్ధి కేంద్రానికి తరలిస్తున్నా.. గతంలో శాస్త్రీయమైన విధానాలు పాటించకపోవడంతో ప్రజారోగ్యానికి ముప్పు పొంచి ఉన్నట్లైంది.

● **శుద్ధి లేకుండానే చెరువులకు నీరు:** రిమ్స్‌లో మురుగు శుద్ధి కేంద్రం(ఎస్‌టీపీ) పని చేయడం లేదు. దీంతో వ్యర్థ జలాలను నాలాల ద్వారా నేరుగా చెరువులోకి వదిలేస్తున్నారు. ఆసుపత్రి వ్యర్థ జలాల్లో మందుల అవశేషాలు, సూక్ష్మజీవులు ఉండే అవకాశం అధికం. శుద్ధి చేయకుండా విడుదల చేస్తుండటంతో పరిసర ప్రాంతాల్లో యాంటీ రెసిస్టెన్స్ వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. ఇలాంటి బ్యాక్టీరియా శరీరంలోకి చేరితే ఇన్ఫెక్షన్లు తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**నిధులకు విన్నవించాం**

ఆసుపత్రిలోని ఎస్‌టీపీ పని చేయడంలేదు. అందులోని మోటార్లు మరమ్మతులకు గురయ్యాయి. నిర్వహణకు రూ. 32 లక్షల నిధుల అవసరం. ఈ విషయాన్ని తెలుపుతూ నిధుల కోసం ఉన్నతాధికారులకు నివేదిస్తున్నాం.
**- వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్, కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి**

## కడప విమానాశ్రయానికి సొబగులు

**ఈనాడు, కడప, న్యూస్‌టుడే-బిల్టప్(కడప):** దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా కేంద్ర పౌర విమానయాన శాఖ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కడప ఎయిర్ పోర్టులోని 'ఉడాన్ యాత్రి కేఫ్'ను కోయంబత్తూరు నుంచి శుక్రవారం వర్చువల్‌గా ప్రారంభించారు. దీంతో కడప విమానాశ్రయంలో ఉచిత వైఫై సౌకర్యం, డీజీ యాత్ర, చిన్నారుల కోసం ప్రత్యేకంగా కిడ్ జోన్, పుస్తక పఠనానికి అనువుగా గ్రంథాలయం అందుబాటులోకి వచ్చింది. ప్రయాణికులు వేచి ఉండే సమయంలో ఇంటర్నెట్ సౌకర్యాన్ని వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. కిడ్స్ జోన్ ఏర్పాటుతో చిన్నారుల ఆటపాటలకు ప్రత్యేక ప్రదేశం అందుబాటులోకి వచ్చినట్లైంది. గ్రంథాలయం ఏర్పాటుతో పుస్తకాలు, మ్యాగజైన్లు చదివే సౌకర్యం ఒనగూరింది.

గ్రంథాలయం

కిడ్ జోన్

# బాలల ఆరోగ్యానికి పుస్తకం రక్ష

అంగన్‌వాడీలకు ప్రగతి రికార్డు కార్డులు

**ఒంటిమిట్ట, న్యూస్‌టుడే:** ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తున్నా ఎంతోమంది రేపటి పౌరులను రక్తహీనత ఇంకా వేధిస్తోంది. శిశు మరణాలు తగ్గుముఖం పట్టినా పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడలేదు. ఈ సమస్యను అధిగమించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. చిన్నారుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉంటే వీటిని అరికట్టొచ్చని తలచింది. అందులో భాగంగా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. శిశువు వ్యక్తిగత వివరాలను నమోదుకు వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పర్యవేక్షణలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కే) అమలులో భాగంగా విద్యార్థుల ప్రగతి రికార్డు పుస్తకాలను ముద్రించింది. ఇప్పటికే ప్రభుత్వాసుపత్రులకు చేరగా.. అక్కడి నుంచి ఆయా ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్నాయి.

అంగన్‌వాడీ కేంద్రాలకు చేరిన పుస్తకాలు

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు **2,758**
ఆరేళ్లలోపు బాలురు: **66,148**
బాలికలు: **63,307** మంది

**ఏమేం నమోదు చేస్తారంటే!**

● పుస్తకంపై చిన్నారి చిత్రాన్ని అతికిస్తారు. ● అంగన్‌వాడీ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, పీహెచ్‌సీ వైద్యులు(మ్యాప్ చేసిన వారు) పేరు, సంప్రదించాల్సిన చరవాణి సంఖ్య నమోదు చేస్తారు.

● శిశువు పూర్తి పేరు, లింగం, పుట్టిన తేదీ, వయసు, తల్లి కడుపులో ఎన్ని వారాలు పెరిగి జన్మించారు. పుట్టిన సమయంలో బరువు, తల్లిదండ్రుల వివరాలు, ఆధార్ సంఖ్య రక్తం గ్రూప్, ఏదైనా అలర్జీ ఉంటే అందులో పొందుపరుస్తారు.

● కుటుంబ సభ్యుల్లో ఆరోగ్య, ఇతర సమస్యలు, బాలిక/బాలుడి చిరునామా, జిల్లా, మండలం, స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయం, పిన్ కోడ్ సంఖ్య, తల్లి/తండ్రి/సంరక్షకుడు చరవాణి నంబరు నమోదు చేస్తారు.

● ఆరోగ్య సమస్యలు, పుట్టుక లోపాలు, చిరుప్రాయంలో పౌష్టికాహార సమస్యలు, రోగాలు, వయసుకు తగ్గ శారీరక, మానసిక పెరుగుదల లోపం, వైకల్యం వివరాలను పుస్తకంలో సమగ్రంగా నమోదు చేస్తారు.

## జిల్లాకు 1,149 టన్నుల ఎరువులు

**కడప వ్యవసాయం, న్యూస్‌టుడే:** కడప రైల్వే స్టేషన్‌కు ర్యాక్‌లో 1,149 టన్నుల యూరియా శనివారం వచ్చింది. వీటిని ఎరువులను జిల్లా వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించారు. ఇందులో ప్రైవేట్ డీలర్లకు 574, మార్క్‌ఫెడ్‌కు 575 టన్నులు కేటాయించారు.

## సోలార్ సమస్యలకు ఇదిగో టోల్‌ఫ్రీ నంబరు

**కడప గ్రామీణ, న్యూస్‌టుడే:** సోలార్ సమస్యలపై వినియోగదారులు టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి పరిష్కరించుకోవచ్చని ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు టోల్‌ఫ్రీ నంబరు 1912కు ఫోన్ చేసి తమ సమస్యలు విన్నవిస్తే.. ఆయా ప్రాంతాల అధికారులు వచ్చి పరిశీలించి పరిష్కరిస్తారని పేర్కొన్నారు.

**రంజాన్ వేళలు**

| | ఇఫ్తార్ శనివారం (సా) | సహర్ ఆదివారం (ఉ) |
|---|---|---|
| కడప | 6.27 | 5.21 |
| ప్రొద్దుటూరు | 6.28 | 5.24 |

# ప్రతి పప్పు గింజా కొందాం!

జిల్లాలో 21 కేంద్రాల ఏర్పాటు

**కడప వ్యవసాయం, న్యూస్‌టుడే:** అన్నదాతలు ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట దిగుబడుల కొనుగోలుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. రబీలోని పంట దిగుబడులను ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఆదేశాలు ఇచ్చింది. దీంతో సెనగ, కంది, మినుము, పెసర దిగుబడులను రైతుల నుంచి మద్దతు ధరకు సేకరించేలా జిల్లా అధికారులు చర్యలు చేపట్టారు. ముందుగా నాలుగు రకాల పప్పు దినుసుల కొనుగోలుకు లక్ష్యాలు నిర్ణయించుకున్నారు.

శనగలు

● **నిన్న ఆరు.. నేడు మరో 15:** రెండు రోజుల కిందటి వరకు ఆరు కేంద్రాల్లో కొనుగోలుకు నిర్ణయించారు. ఇప్పుడు వాటికి మరో 15 జత చేస్తూ మొత్తం 21 కేంద్రాల ద్వారా కొనుగోలు చేపట్టనున్నారు. పెద్దముడియం, కమలాపురం, జమ్మలమడుగు, వల్లూరు, ఎర్రగుంట్ల, పెండ్లిమర్రి, మైలవరం, సింహాద్రిపురం, ప్రొద్దుటూరు, వీరపునాయునిపల్లె, కొండాపురం, వేముల, ముద్దనూరు-1, 2, తొండూరు, వేంపల్లె, రాజుపాళెం, లింగాల, దువ్వూరు, పులివెందుల, పోరుమామిళ్ల మండలాల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం నుంచే కొనుగోలు ప్రారంభించనున్నారు.

**రైతుల చరవాణికే సందేశాలు**

ఈ- క్రాప్‌లో నమోదు చేసుకున్న రైతులు రైతు సేవాకేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం ఏ కేంద్రానికి ఏ సమయంలో దిగుబడులు తేవాలనేది సెల్‌కు సంక్షిప్త సమాచారం వస్తుంది. రైతులు తమ ఆధార్‌కు అనుసంధానమైన బ్యాంకు పాసుపుస్తకం, ఆధార్ జిరాక్స్‌లు తీసుకురావాల్సి ఉంటుంది. విక్రయించాక రైతుల ఖాతాల్లో నగదు జమవుతుంది.

| పంట (రకం) | ధర (రూ.లలో) | కొనుగోలు లక్ష్యం (టన్నుల్లో) | పంట సాగు (హెక్టార్లలో) |
|---|---|---|---|
| శనగ | 5,875 | 18,532 | 80,103 |
| కంది | 8,000 | 108 | 1,015 |
| మినుము | 7,800 | 21,931 | 16,257 |
| పెసర | 8,768 | 234 | 1,529 |

# రైతులను దళారుల చేతిలో మోసపోనీయం

రాజుపాళెం ఏవో రామకృష్ణారెడ్డి నుంచి వివరాలు తెలుసుకుంటున్న జేసీ నిధి మీనా

**ప్రొద్దుటూరు, రాజుపాళెం, న్యూస్‌టుడే:** ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని రాజుపాళెం, ప్రొద్దుటూరు మార్కెట్ యార్డులో రెండు శనగల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లు సంయుక్త కలెక్టర్ నిధి మీనా తెలిపారు. ప్రొద్దుటూరు, రాజుపాళెంలో ఆమె శుక్రవారం పర్యటించారు. కొనుగోలు కేంద్రాలకు అనువైన గోదాములను పరిశీలించారు. జిల్లాలో ఈ సారి శనగ పంట మంచి దిగుబడి వచ్చిందన్నారు. దళారుల చేతిలో మోసపోకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కనీస మద్దతు ధరను(శనగలు క్వింటా రూ. 5,875) నిర్ణయించి కొనుగోలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జేసీ వెంట మార్క్‌ఫెడ్ జిల్లా అధికారిణి పరిమళజ్యోతి, డీసీఎస్ వ్యాపార మేనేజర్ ఖాదర్‌వలి, జిల్లా ప్రొక్యూర్‌మెంట్ ఇన్‌ఛార్జి రఘురామిరెడ్డి, తహసీల్దార్ గంగయ్య, ఏఎంసీ సిబ్బంది తదితరులున్నారు.

# పకడ్బందీగా పది పరీక్షల నిర్వహణ

**కడప విద్య, న్యూస్‌టుడే:** ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు(ఆర్జేడీ) శామ్యూల్ ఆదేశించారు. జోన్-4 పరిధిలోని ఎనిమిది జిల్లాల విద్యాశాఖాధికారులు, ప్రభుత్వ పరీక్షల విభాగం సహాయ కమిషనర్‌లతో కడప ఆర్జేడీ కార్యాలయంలో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. పదోతరగతి రెగ్యులర్, సార్వత్రిక పాఠశాల పరీక్షలు ఎటువంటి కాపీయింగ్‌కి ఆస్కారం లేకుండా ప్రశాంతంగా సాగేలా చూడాన్నారు. నిర్వహణకు సంబంధించి అవసరమైన అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయాలని తెలిపారు.

విద్యాశాఖాధికారులు, పరీక్షల సహాయ కమిషనర్‌లతో మాట్లాడుతున్న ఆర్జేడీ శామ్యూల్

# మనసు మాట విని గెలిచిన మానస

మానస

**ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే:** 'మాది ఎర్రగుంట్ల. నాన్న మునిస్వామి ఓ సిమెంట్ పరిశ్రమలో పనిచేస్తున్నారు. అమ్మ సువర్ణ గృహిణి, తమ్ముడు భరత్‌కుమార్. స్నేహితురాలి ద్వారా వెయిట్ లిఫ్టింగ్‌పై ఆసక్తి పెంచుకున్నాను. సాధనకు మా ఊరిలో వ్యాయామ శాల లేదు. నిత్యం ప్రొద్దుటూరు రావాల్సి వచ్చేది. కొందరు నిరుత్సాహ పరిచారు. ఆడపిల్లకు ఎందుకన్నారు. ఎముకలు విరిగే ప్రమాదముందని భయపెట్టారు. అయినా మనసు మాట విన్నా. ఇప్పుడు పతకాలు సాధిస్తున్నా'.. అంటారు బోడెద్దుల మానస.

**ఇటు సాధన.. అటు విధులు**

ఓ వైపు స్టాఫ్‌నర్స్‌గా ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో సేవలు అందిస్తూనే.. మరోవైపు అతి కష్టమైన బరువులు ఎత్తడాన్ని సమతుల్యం చేసుకుంటున్నారు మానస. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో మెరిసి విమర్శించిన నోళ్లు మూతపడేలా చేస్తున్నారు. వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ చూపుతూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు.

పతకాలతో మానస

**పవర్‌కు వరించిన పతకాలు**

వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, డెడ్ లిఫ్ట్‌లో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయ స్థాయిలో 52 కిలోల విభాగంలో 2 బంగారు, రాష్ట్ర స్థాయి 2 బంగారు పతకాలతో పాటు వివిధ స్థాయిల్లో 20 వరకు మెడల్స్ సాధించారు. 2024లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో సాగిన 'ఎట్ హోమ్' కార్యక్రమంలో పాల్గొనే గౌరవం దక్కించుకున్నారు. స్ట్రాంగ్ ఉమెన్ ట్రోఫీ అందుకున్నారు.

# చేనేతపై లేదు ప్రేమ

మగ్గాల ఆధునికీకరణ నిధుల మళ్లింపు

ఎనిమిదేళ్లుగా లబ్ధికి నోచని కార్మికులు

**కడప గ్రామీణ, న్యూస్‌టుడే:** జిల్లాలో అనేకమంది నైపుణ్యమున్న చేనేత కార్మికులున్నారు. ఈ రంగంలో నిత్యం నూతన ఒరవడులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వస్త్ర ప్రియుల అభిరుచులకు అనుగుణంగా చేనేతలో మార్పులు చేర్పులు చేసి పోటీ ప్రపంచంలో నేత కార్మికులు నిలిచేలా చేయూతనిచ్చేందుకంటూ గత వైకాపా ప్రభుత్వం కొన్ని పథకాలను రూపొందించింది. వాటిల్లో 'మోడరైజేషన్ ఆఫ్ హ్యాండ్‌లూమ్స్' ఒకటి. పురాతన మగ్గాలతో నెగ్గుకురావడం కష్టమవుతున్న దృష్ట్యా ఆధునికీకరణకు తలపెట్టింది. పాత రకం గుంత మగ్గాల స్థానంలో 'పై'(ప్రేమ్)వి అందించేందుకు జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారులు అప్పట్లో నిర్ణయించారు. ఆ మేరకు నివేదిక పంపగా ప్రభుత్వం స్పందించింది.

● **ఇలా ఇచ్చి.. అలా తీసేసుకున్నారు:** 2018 జులై 17న రూ. 11,71,85,580లను గత ప్రభుత్వం విడుదల చేసింది. 2019లో త్రీమెన్ కమిటీ(రెవెన్యూ అధికారి, వీవర్స్ సర్వీస్ సెంటర్ విజయవాడ, ఆయా సంఘం అధికారి) 154 కమిటీలను పరిశీలించింది. నలుగురు వ్యక్తులతో మగ్గాల కొనుగోలుకు నాడు కమిటీ కూడా ఏర్పాటు చేశారు. పథకం అమలు ఒకడుగు ముందుకు నాలుగడుగులు వెనక్కి అనేలా సాగింది. ఈ తరుణంలో జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి ఖాతాలో ఉన్న రూ. 11,71,85,580లను తన ఖాతాకు మళ్లించాలని సదరు శాఖ రాష్ట్ర కమిషనర్ నుంచి మౌఖికంగా ఆదేశాలొచ్చాయి. దీంతో జిల్లా అధికారులు చేసేదేమీ లేక ఆ నిధులను కమిషనర్ ఖాతాకు 2023 మార్చి 15న బదలాయించారు. నాటి నుంచి నేటి వరకు కమిషనరేట్ నుంచి ఎలాంటి చర్యలు లేకపోయాయి. కార్మికుల కష్టాలను పరిగణనలోకి తీసుకుని కూటమి ప్రభుత్వమైనా నిధులు మంజూరు చేసి ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

ఇలాంటి 'పై' మగ్గాలనే పథకం కింద కార్మికులకు అందించాల్సి ఉంది...

జిల్లాలో చేనేత సహకార సంఘాలు **205**

ప్రత్యక్షంగా ఉపాధి పొందే కార్మికులు **12** వేలు

పరోక్షంగా ఉపాధి పొందుతున్నది **14** వేల మంది

అనింగా మెలనోగాస్టర్(స్థానికంగా నాగ పక్షిగా వ్యవహరిస్తారు) అనే పక్షి ఆకలి తీర్చుకునేందుకు నదికొచ్చింది. ఆహారంగా ఏదేని చేపలు దొరుకుతాయోనని కొద్దిసేపు నీటిలో గాలించింది. చివరికి ఓ పాము చేప చిక్కింది. మింగేద్దామనుకునేలోపు ఆ చేప పక్షి ముక్కును చుట్టేసింది. విదిలించుకునేందుకు ఆ పక్షి కొద్దిసేపు నానా తంటాలు పడాల్సి వచ్చింది. చివరికి అటూఇటు తిరుగుతూ ముక్కును చుట్టుకున్న చేపను విదిలించుకుని గుటుక్కుమనిపించింది. ఈ దృశ్యాలు చెన్నూరు వద్ద పెన్నానదిలో 'ఈనాడు' కెమెరాకు గురువారం చిక్కాయి. **- ఈనాడు, కడప**

# రంజాన్ సేవా మాసం

**జమ్మలమడుగు, న్యూస్‌టుడే**

రంజాన్ నెలను ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఆధ్యాత్మిక చింతనలో నెల రోజులు గడుపుతారు. కఠోర ఉపవాస దీక్షలు పాటిస్తూ, ఖురాన్ పఠనానికి అధిక ప్రాధాన్యమిస్తారు. ఉపవాసం అనేది వేకువజామున సహారీతో మొదలై సాయంత్రం ఇఫ్తార్‌తో ముగుస్తుంది. ఈ కాలంలో ఆకలితో ఎవరూ ఇబ్బంది పడకూడదని ఉదయం, సాయంత్రం ఉచితంగా ఆహారాన్ని సమకూరుస్తున్నారు జమ్మలమడుగుకు చెందిన కొందరు. గత ఇరవై అయిదేళ్లుగా ఈ సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.

జమ్మలమడుగు పలగాడి మసీదులో సహారీ చేసేందుకు వరుసలో ఉన్న యువకులు

● జమ్మలమడుగు పలగాడి వీధిలోని మసీదులో ఆస్థాఏ గౌసియా పీఠాధిపతి సయ్యద్ షా గౌస్‌పీరా ఖాద్రి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని సాగిస్తున్నారు. సహారీలో ప్రతి రోజూ 250 నుంచి 300 మందికి ఆహారాన్ని అందిస్తున్నారు. ఇఫ్తార్‌ను కూడా దాతలు ముందుకొచ్చి సమకూరుస్తున్నారు.

**ఏళ్ల తరబడి అన్నదానం**
**చాటుకుంటున్నారు మానవత్వం**

● జమ్మలమడుగు మెయిన్ బజారులోని జామియా మసీదులో పీఠాధిపతి సాదిక్ పాషా ఖాద్రి ఆధ్వర్యంలో ఇరవై ఏళ్లుగా సహారీ, ఇఫ్తార్ సమయాల్లో ఆహారాన్ని సమకూరుస్తున్నారు. తెల్లవారుజామున 250 మందికి, ఇఫ్తార్‌లో 230 మంది వరకు అందిస్తున్నారు. గూడుమస్తాన్‌వలి దర్గా వద్ద కూడా ఈ క్రతువును మసీదు అభివృద్ధి కమిటీ సభ్యుడు షామీర్ నేతృత్వంలో కొనసాగిస్తున్నారు.

● ప్రయాణికుల సౌకర్యార్థం జమ్మలమడుగు బీసీ కాలనీలోని మస్జిద్ ఏ యాసిన్ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. 75690 97562, 81426 56447 నంబర్లకు ఫోన్ చేస్తే రైల్వే స్టేషన్, బస్టాండ్, వసతి గృహాలు, ఆసుపత్రిలో ఉన్నవారికి అందిస్తున్నట్లు నిర్వాహకులు మగ్బూల్ తెలిపారు. 2011 నుంచి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.




(c) eenadu

# యజమాని ఇంట్లో దోపిడీకి యత్నం

**● ముందుగానే గుర్తించి నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**కడప నేరవార్తలు, న్యూస్‌టుడే:** నమ్మకంగా ఉండి యజమాని ఇంటికే కన్నం వేయడానికి యత్నించారు. . అడ్డు వచ్చిన వారిని అంతమొందించాలని కుట్ర పన్నారు. వారి కుట్రను కడప రెండో పట్టణ పోలీసులు ఛేదించి అరెస్టు చేశారు. కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు తన కార్యాలయంలో శుక్రవారం వివరాలు వెల్లడించారు. కడప ఆయేషా వీధిలో నివాసం ఉంటున్న సయ్యద్ జమీల్ అహ్మద్‌కు హెయిర్ కటింగ్ సెలూన్ ఉంది. నాలుగేళ్ల కిందట ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన షాకిర్ అలీ, సుభాన్ అలీలను రప్పించి వారిని సెలూన్‌లో మాస్టర్లుగా నియమించారు. ఉచిత వసతి సౌకర్యం కల్పించారు. ఈ నేపథ్యంలో సయ్యద్ జమీల్ అహమ్మద్ గతేడాది ఉపాధి కోసమని కువైట్ వెళ్లారు. అప్పటి నుంచి దుకాణంలో వచ్చే ఆదాయాన్ని జమీల్ మేనల్లుడు పఠాన్ నదీమ్‌ఖాన్‌కు ఇచ్చేవారు. ఈ క్రమంలో వీరిద్దరూ కూడా అప్పుడప్పుడు జమీల్ ఇంటికి వెళ్లి వస్తుండేవారు. ఈ క్రమంలో ఇంట్లోని బంగారు నగలు కాజేయాలని పథకం పన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారి స్నేహితులైన యూసుఫ్ అలీ అలియాస్ జావిద్, సులేమాన్‌లను పిలిపించుకుని తమ గదిలో ఉంచుకుని జమీల్ ఇంట్లో దొంగతనం చేసేందుకు ఇటీవల రెక్కీ నిర్వహించారు. వైవీ స్ట్రీట్‌లో రెండు బుర్కాలు, గ్లౌజ్‌లు, రెండు జతల ఆడవారి చెప్పులు, అర కిలో కారం పొడి, నాలుగు కత్తులు, రెండు బ్యాగులు కొని యజమాని ఇంటి వద్దకు వెళ్తుండగా.. అదే సమయలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. పోలీసు జీప్ సైరన్ విని నలుగురు పారిపోతుండగా పోలీసులు వారిని పట్టుకున్నారు. ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన యూసఫ్ అలీ అలియాస్ జావిద్‌పై వారి సొంత జిల్లాలో రెండు హత్య కేసులు, సుభాన్‌పై ఒక హత్యాయత్నం కేసులున్నట్లు తేలిందని డీఎస్పీ వివరించారు. కార్యక్రమంలో అర్బన్ సీఐ ప్రసాద్‌రావు, ఎస్సైలు రామకృష్ణ, మహమ్మద్ రఫీలు ఉన్నారు.

స్వాధీనం చేసుకున్న కత్తులను చూపుతూ వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

## చిన్నారులు.. కిక్ కొడితే పతకాలు

తైక్వాండోలో శిక్షణ తీసుకుంటున్న పిల్లలు

**ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే:** తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువు, ఆటలపై పిల్లలు ఆసక్తి చూపుతున్నారు. తైక్వాండోపై శిక్షణ తీసుకుంటూ వివిధ పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించిన పిల్లలపై 'న్యూస్‌టుడే' కథనం.

### ఏదైనా సాధిస్తాననే నమ్మకం కలిగింది

చదువుతో పాటు తైక్వాండోలో శిక్షణ తీసుకుంటున్నాను. ఎస్‌జీఎఫ్ సబ్ జూనియర్ విభాగంలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో సత్తా చాటి పతకాలు సాధించాను. క్యాడెట్ విభాగంలో జిల్లాస్థాయిలో ప్రథమ, రాష్ట్రస్థాయిలో రెండో స్థానం లభించింది. గతేడాది జనవరిలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో రెండోస్థానం, కాకినాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం, విజయవాడలో జరిగిన నేషనల్ ఓపెన్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించాను. - షేక్ మహమ్మద్ ఖిజర్, పదోతరగతి

### భయాన్ని పాగొట్టుకున్నాను

రెండేళ్ల నుంచి తైక్వాండోలో శిక్షణ తీసుకుంటున్నాను. తైక్వాండోతో భయం తొలగిపోయింది. జూనియర్ విభాగం నుంచి జిల్లా స్థాయిలో ప్రథమస్థానం, రాష్ట్రస్థాయిలో రెండో స్థానం, విజయవాడలో జరిగిన ఓపెన్ నేషనల్ విభాగంలో మూడోస్థానంలో నిలిచాను. కాకినాడ, ఏలూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించాను. - షాకిబ్, ఎనిమిదో తరగతి

### జాతీయ స్థాయిలో సత్తా

మాది వైఎంఆర్ కాలనీ. ఒకటో తరగతి చదువుతోంది. ఏడాదిగా తైక్వాండోలో శిక్షణ తీసుకుంటున్నాను. సబ్ జూనియర్ విభాగంలో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం పొందాను. అనంతపురం జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రథమస్థానం, జాతీయ స్థాయి పోటీల్లోనూ సత్తా చాటి పతకాలు సాధించాను. - జీవీ అల్లియోంకరెడ్డి


## పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

**కమ్మ అవివాహితులకు సువర్ణావకాశం**

**నేడు, రేపు కమ్మ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్**

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' కమ్మ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, ఫిబ్రవరి 21న), రేపు (ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్స్ ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్స్ ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.


## విద్యతోనే సమగ్రాభివృద్ధి

**బద్వేలు, న్యూస్‌టుడే:** విద్యతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని న్యాయమూర్తి వైజే పద్మశ్రీ అన్నారు. బద్వేలులో సోమవారం జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల్లో విద్యపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో బద్వేలు పోరుమామిళ్ల సీఐలు, ఎస్సైలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి వైజే పద్మశ్రీ

## వాహనం ఢీకొని కార్మికుడి దుర్మరణం

మైసూరయ్య (పాత చిత్రం)

**జమ్మలమడుగు, న్యూస్‌టుడే:** జమ్మలమడుగు మండల పరిధిలోని చిటిమిటిచింతల వద్ద రోడ్డు పనులు చేస్తున్న కార్మికుడిని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. నంద్యాల జిల్లా కొవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామానికి చెందిన పూజారి మైసూరయ్య (50) పనులకు ఇక్కడికి వచ్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం టోల్‌గేట్ సమీపంలో పనులు చేస్తుండగా ముద్దనూరు వైపు నుంచి వాహనం వేగంగా వచ్చి ఢీకొంది.

**లారీ కింద పడి విద్యార్థి..**

**ప్రొద్దుటూరు నేరవార్తలు:** లారీ కింద పడి విద్యార్థి మృతి చెందిన ఘటన ప్రొద్దుటూరులో శుక్రవారం చోటు చేసుకుంది. ఖాజీపేట మండలం ఏటూరు గ్రామానికి చెందిన ఇమ్మానుయేల్ బెల్దారి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయన రెండో కుమారుడు పునీత్ (15) పదోతరగతి చదువుతున్నాడు. ప్రొద్దుటూరులో స్నేహితులు ఉండటంతో వారిని కలిసేందుకు పునీత్ ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. ఈ క్రమంలో మైదుకూరు రోడ్డులోని సినీ హబ్ మలుపు వద్ద బొగ్గులోడ్‌తో ఉన్న లారీ కింద పడటంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

**రైల్లో నుంచి కింద పడి..**

**కడప నేరవార్తలు:** కడప రైల్వే స్టేషన్‌లో శుక్రవారం ఓ విద్యార్థి ప్రమాదవశాత్తు రైల్లో నుంచి జారిపడి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. కడపకు చెందిన షేక్ సైఫుల్లా (22) బీటెక్ చదువుతున్నాడు. కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ వెళ్లి తిరిగి కడపకు రైలులో బయలుదేరారు. కడప రైల్వేస్టేషన్‌లో రైలు దిగుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**రోడ్డు ప్రమాదంలో ఒకరు..**

**పాణ్యం గ్రామీణం:** నంద్యాల జిల్లా పాణ్యం మండలంలోని అలమూరు గ్రామం వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో ఆవుల మహేష్(40) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు మండలం దొరసానిపల్లెకు చెందిన మహేష్ ద్విచక్ర వాహనంపై పాణ్యం చెంచుకాలనీలోని సుంకులమ్మ ఆలయంలో పూజలు చేయడానికి వచ్చాడు. అమ్మవారిని దర్శించుకుని తిరిగి ప్రొద్దుటూరుకు వెళ్తుండగా ఆలమూరు వద్ద మలుపులో ప్రైవేటు బస్సు అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో మహేష్ తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు.

## తిరుమలలో ముగ్గురు దళారుల అరెస్ట్

**తిరుమల, న్యూస్‌టుడే:** తిరుమలలో నకిలీ ఆధార్‌కార్డులతో వసతి గదులు పొందుతున్న ముగ్గురు దళారులను తిరుమల టూటౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సీఐ శ్రీరాముడు తెలిపిన వివరాలమేరకు.. మహారాష్ట్రలోనిహింగోలి జిల్లాకు చెందిన గంగాప్రసాద్ కేశవరావ్ ఖరోడే, కడపకు చెందిన వందవాసి దినేష్, తెలంగాణ రాష్ట్రం ఖమ్మానికి చెందిన పత్తిపాటి కిశోర్‌కుమార్‌లు తిరుమలలో భక్తులకు గదులు దొరకకపోవడాన్ని ఆసరాగా చేసుకొనేవారు. నకిలీ ఆధార్‌కార్డులు ఉపయోగించి రూ.50, రూ.100 గదులు పొందుతూ వాటిని తితిదే నిర్ణయించిన ధరలకంటే అధికంగా రూ.1000 నుంచి రూ.3000 వరకు విక్రయించి సొమ్ము చేసుకునేవారు. తితిదే విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది ఫిర్యాదుతో కేసునమోదు చేసిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. రెండు శ్యామ్ సంగ్ ఫోన్లు, ఆరు నకిలీ ఆధార్‌కార్డులు స్వాధీనం చేసుకున్నారు.

## ఆత్మహత్యపై కేసు నమోదు

**సిద్దవటం, న్యూస్‌టుడే:** ఆత్మహత్య ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హారిక శుక్రవారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల మేరకు.. పొన్నవోలుకు చెందిన శివగణేష్(19) గ్రామంలోని ఓ రైతు తోటకు కాపలాగా ఉంటున్నారు. అతను కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో మనస్తాపానికి గురై బుధవారం పొలంలోనే విషద్రావణం తాగాడు. గమనించిన స్థానికులు గణేష్‌ని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారన్నారు.

## వనిపెంట వాసికి నాన్‌బెయిలబుల్ వారెంట్

**మైదుకూరు, న్యూస్‌టుడే :** మైదుకూరు పోలీస్‌స్టేషన్‌లో 2014లో నమోదైన కేసుకు సంబంధించి వనిపెంటకు చెందిన మహ్మద్‌రఫీ ప్రొద్దుటూరులోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు హాజరు కాలేదు. దీంతో న్యాయమూర్తి నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేశారని సీఐ కె.రమణారెడ్డి శుక్రవారం తెలిపారు. నిందితుడు ఈ నెల 26వ తేదీలోగా సీనియర్ సివిల్ జడ్జి కోర్టు లేదా మైదుకూరు పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని సూచించారు.

## పథకాల లక్ష్యం దిశగా పయనిస్తున్నాం

**జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కుసుం, పీఎం సూర్యఘర్ పథకాల లక్ష్యం దిశగా తాము ముందుకెళ్తున్నామని కలెక్టర్ శ్రీధర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ దృశ్య మాధ్యమం ద్వారా శుక్రవారం జిల్లా అధికారులతో సమీక్ష చేయగా అమరావతి నుంచి కలెక్టర్ శ్రీధర్ హాజరవ్వగా కడప కలెక్టరేట్ నుంచి జేసీ నిధిమీనా, ఇతర అధికారులు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం జేసీ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసేలా చూడాలన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణ కట్టుదిట్టంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

దృశ్య మాధ్యమ సమీక్షలో పాల్గొన్న జేసీ నిధిమీనా, అధికారులు

## చోరీల కట్టడికి నిఘా పెంపు తప్పనిసరి

**కడప నేరవార్తలు, న్యూస్‌టుడే:** జిల్లాలో జరుగుతున్న చోరీలపై నిఘా పెంచాలని, రాత్రి వేళల్లో ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పోలీసులను సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జమ్మలమడుగు, పులివెందుల పోలీసు సబ్ డివిజన్ల సంబంధించిన పోలీసులతో ఎస్పీ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలన్నారు. జూదం, క్రికెట్ బెట్టింగ్, మట్కా, జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజాఫిర్యాదుల-పరిష్కార వేదిక నుంచి సంబంధిత ఠాణాలకు బదలాయించే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రకాష్‌బాబు, జమ్మలమడుగు, పులివెందుల డీఎస్పీలు వెంకటేశ్వర రావు, మురళీనాయక్, సీఐలు, ఎస్సైలున్నారు.

## అలగనూరు రిజర్వాయర్ పనులు పూర్తిచేయాలి

**మైదుకూరు, న్యూస్‌టుడే:** జిల్లాలోని కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు ప్రయోజనం చేకూర్చే నంద్యాల జిల్లాలోని అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు మరమ్మతుల అంశంపై ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. రూ.36 కోట్లు ఖర్చు చేసి మరమ్మతులు చేస్తే ఆరు నియోజకవర్గాల పరిధిలోని 92వేల ఎకరాలకు ఒక పంటకు నీరివ్వడం ద్వారా రూ.200 కోట్లు రైతులు రాబడి పొందుతారని పేర్కొన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రిగా ఎన్టీ రామారావు ముందుచూపుతో తాగు, సాగునీటి అవసరాలకు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించగా గత వైకాపా హయాంలో ప్రాజెక్టుకు గండిపడినా పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతులకు అధికారులను ఆదేశించారని వివరించారు. ఈ ఏడాది మరమ్మతులు పూర్తి చేస్తే వచ్చే ఏడాది రెండో పంటకు నీరిచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. రెండో పంటకు నీరిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని రైతులు గుండెల్లో పెట్టుకున్నారని స్పష్టం చేశారు.

అసెంబ్లీలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

## రామయ్య భక్తులకు నిత్యాన్నదానం

**ఒంటిమిట్ట, న్యూస్‌టుడే:** ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని దర్శించే ఆర్య వైశ్యులకు మూడు పూటలా భోజన వసతి కల్పిస్తామని వాసవి కోదండరామస్వామి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బచ్చు రాజా శ్రేష్ఠి, ప్రధాన కార్యదర్శి సుంకు సిద్దయ్య శ్రేష్ఠి, కోశాధికారి దరిశా రామ చంద్రయ్య శ్రేష్ఠి, సంయుక్త కోశాధికారి బింగి సుధాకరు శ్రేష్ఠి అన్నారు. ఒంటిమిట్టలో నూతనంగా నిర్మించిన భవన సముదాయం, గదులను వారితోపాటు దాతలు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భోజనంతో పాటు విడిది చేయడానికి గదులు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ మహత్కారంలో భాగస్వామ్యమైన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాతలను ఘనంగా సత్కరించారు. సుంకు చిన్న సిద్దయ్య, ముత్యాల శేషయ్య, కొత్త కృష్ణమూర్తి, బొగ్గడపు నరసింహులు, మాలేపాటి సాయినాథ్, దొంతు ఓబులేసు, గరిశా ప్రసాద్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానం భవనంలో గదులను ప్రారంభిస్తున్న దాతలు

## బీమా సంకల్ప్‌లో రూ.1.87 కోట్ల ప్రీమియం

**కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే:** బీమా సంకల్ప్ 3.0లో భాగంగా ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో కడప పోస్టల్ డివిజన్ రూ.1.87 కోట్ల ప్రీమియం సాధించిందని కర్నూలు రీజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరెడ్డి, కడప పోస్టల్ సూపరింటెండెంట్ రాజేష్ పేర్కొన్నారు. కడప నగరంలోని ఐఎంఏ హాలులో శుక్రవారం సాయంత్రం బీమా సంకల్ప్ 2.0 (డిసెంబర్-2025) అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. కడప పోస్టల్ డివిజన్ పరిధిలో పీఎల్ఐ, ఆర్‌పీఎల్ఐ పాలసీలపై ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తూ పెద్దసంఖ్యలో పాలసీలను చేపట్టిందన్నారు. అనంతరం బీమా సంకల్ప్ 2.0లో ఎక్కువ పాలసీలు చేసిన తపాలా ఉద్యోగులను ప్రోత్సహిస్తూ అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో పోస్టల్ ఎఎస్‌పీలు రామశంకర్, భాస్కర్‌రెడ్డి, విజయభాస్కర్, పోస్టల్ ఇన్‌స్పెక్టర్లు నాగవేణి, ప్రసాద్, కడప పోస్టుమాస్టర్ సుబ్బరాయుడు, టౌన్ ఇన్‌స్పెక్టరు రఘుపతి, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు మేనేజర్ సందీప్, పీఎల్ఐ డెవలప్‌మెంట్ అధికారి మునాఫ్, సిబ్బంది వీర, చంద్రమౌలి, సుభాష్ పాల్గొన్నారు.

పోస్టల్ ఉన్నతాధికారుల నుంచి అవార్డు అందుకుంటున్న పీఎల్ఐ అభివృద్ధిఅధికారి మునాఫ్

## ఆర్టీసీని రక్షించుకుందాం

**కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే:** ప్రజా రవాణా వ్యవస్థను రక్షించడంతో పాటు ప్రభుత్వమే విద్యుత్తు బస్సులను కొనుగోలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కడప ఆర్టీసీ డిపో ఎదుట ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో 'ప్రైవేట్ వద్దు-ఆర్టీసీనే ముద్దు' అనే నినాదంతో మహాధర్నా చేపట్టారు. ఆర్టీసీని రక్షించుకుందామంటూ నినాదాలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ భాగస్వామ్యంతో విద్యుత్తు బస్సుల కొనుగోలు విధానాన్ని విరమించుకోవాలన్నారు.

## బాధితురాలికి సాయం

**బద్వేలు, గోపవరం, న్యూస్‌టుడే:** గోపవరం మండలం రేకులకుంటకు చెందిన అన్నాచెల్లెళ్లు కొంత కాలంగా పీపీ కుంటలోని చెట్టు కిందనే నివాసం ఉంటున్నారు. వీరి దీన స్థితిని గమనించిన స్థానికులు సామాజిక మాధ్యమం ద్వారా మంత్రి లోకేశ్‌కు చేరవేశారు. స్పందించిన ఆయన కలెక్టర్‌తో మాట్లాడి వారిని ఆదుకోవాలని ఆదేశించారు. ఆర్డీవో చంద్రమోహన్ వారిని కలిసి సచివాలయంలో ఆధార్ కార్డుకు నమోదు చేయించి, నూతన వస్త్రాలు, రూ.5 వేలు నగదు అందించారు. మున్సిపాలిటీ పరిధిలోని 'అనంద నిలయం నిరాశ్రయుల వసతి' గృహానికి తరలించారు. మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, తహసీల్దార్ జీవన్‌చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బాధితురాలికి దుస్తులు అందజేస్తున్న ఆర్డీవో చంద్రమోహన్ పక్కన అధికారులు

## తెదేపా కార్యకర్తపై వైకాపా నేతల దాడి

**● రోడ్డు విస్తరణలో నష్ట పరిహారం వ్యవహారమై వాగ్వాదం**

**పులివెందుల, పులివెందుల గ్రామీణ, న్యూస్‌టుడే:** రోడ్డు విస్తరణలో కోల్పోతున్న బావికి ప్రభుత్వం నష్ట పరిహారం అందించే వ్యవహారంలో తెదేపా కార్యకర్త సంగటి గంగాధరరెడ్డిపై వైకాపా నేతలు ఇనుప రాడ్డు, కొడవలితో దాడి చేశారు. ఈ సంఘటన పులివెందుల మండలం ఆర్.తుమ్మపల్లెలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని ముద్దనూరు నుంచి ఆర్.తుమ్మలపల్లె మీదుగా చేపట్టిన జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కోల్పోతున్న బావికి నష్ట పరిహారం అందలేదని.. అందేలా చూడాలంటూ తెదేపా కార్యకర్త సంగటి గంగాధరరెడ్డి పులివెందుల మండల తహసీల్దార్ నజీర్ అహమ్మద్ దృష్టికి ఇటీవల తీసుకెళ్లారు. ఈ విషయంపై విచారించేందుకు తహసీల్దార్ శుక్రవారం గ్రామానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో తన బావికి పరిహారం అందలేదని తెదేపా కార్యకర్త చెబుతుండగా ఆ బావిలో తనకూ హక్కు ఉందంటూ వైకాపా నాయకుడు తుమ్మల గంగాధరరెడ్డి వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వివాదం చోటుచేసుకోగా తహసీల్దార్ జోక్యం చేసుకుని సర్దిచెప్పి వారిని అక్కడ నుంచి పంపించేశారు. అనంతరం వైకాపా నాయకుడు తుమ్మల గంగాధరరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి తెదేపా కార్యకర్తపై ఇనుప రాడ్డు, కొడవలితో దాడి చేశారు. గాయపడిన అతన్ని స్థానికులు పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అతని బంధువు, ఎంపీటీసీ సభ్యుడు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ.. బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి తెలిపారు.

చికిత్స పొందుతున్న ఎస్.గంగాధర్‌రెడ్డి

## సమానత్వంతోనే సామాజికీకరణ

**చెన్నూరు, న్యూస్‌టుడే:** సమానత్వంతోనే సామాజికీకరణ సాధ్యమవుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి ఎస్ బాబా ఫకృద్దీన్ అన్నారు. స్థానిక ఎంపీడీవో సభా భవనంలో శుక్రవారం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమానత్వమనేది ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన బాధ్యత అని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్‌మోహన్‌రావు, తహసీల్దారు సరస్వతి, ఎంఈవో గంగిరెడ్డి, జిల్లా న్యాయ సేవా విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫకృద్దీన్

## రాజంపేట న్యాయమూర్తికి ఉద్యోగోన్నతి

**కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే:** రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి టి.కేశవ ఉద్యోగోన్నతిపై జిల్లా పోక్సో కోర్ట్ న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. శాఖాపరమైన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ఉద్యోగోన్నతి లభించింది. కడప అదనపు సీనియర్ సివిల్ జడ్జి అసిఫా సుల్తానా రాజంపేట సీనియర్ సివిల్ జడ్జిగా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ మేరకు హైకోర్ట్ నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

## వినియోగదారుల ఫోరం సభ్యురాలిగా చంద్రవదన

**అరవిందనగర్ (కడప), న్యాయ విభాగం, న్యూస్‌టుడే:** జిల్లా వినియోగదారుల ఫోరం మహిళా సభ్యురాలిగా చంద్రవదన కడపలోని పాత కలెక్టర్ కార్యాలయ ఆవరణంలోని జిల్లా వినియోగదారుల ఫోరం కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి వారికి అండగా ఉంటామన్నారు. కాగా చంద్రవదన కడప బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.

## హెచ్‌ఆర్సీ జిల్లా అధ్యక్షుడిగా వనం

**కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే:** కడప జిల్లా మానవ హక్కుల మిషన్ నూతన అధ్యక్షుడిగా వనం దత్తప్రసాద్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు బెల్లం ప్రభాకర్ తెలిపారు. కడప ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నూతన అధ్యక్షుడికి నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ. సమాజంలో ప్రతి ఒక్కరికీ హక్కులు, స్వేచ్ఛ సమానంగా అందాలన్నారు. జిల్లా కమిటీ సభ్యులను త్వరలో నియమిస్తామన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు బాలు తదితరులు ఉన్నారు.

## 23 నుంచి గ్రామీణ మహిళలకు ఉచిత శిక్షణ

**కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే:** కడప నగర శివారులోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఈ నెల 23వ తేదీ నుంచి టైలరింగ్ (31 రోజులు), బ్యూటీ పార్లర్ (35 రోజులు)లలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఆరీఫ్ తెలిపారు. 18 నుంచి 50 ఏళ్ల లోపు వయసు కలిగిన నిరుద్యోగ మహిళలు శిక్షణ పొందేందుకు అర్హులన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 94409 05478, 99856 06866 మొబైల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

## 24న జిల్లా స్థాయి సైక్లింగ్ ఎంపికలు

**కడప క్రీడలు, న్యూస్‌టుడే:** ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాలతో శాప్ లీగ్‌లో భాగంగా ఈ నెల 24న కడప మున్సిపల్ స్టేడియంలో అండర్-18 విభాగానికి సంబంధించి సైక్లింగ్ జిల్లా స్థాయి ఎంపికలను చేపడుతున్నట్లు డీఎస్‌డీవో షేక్ గౌస్‌బాషా తెలిపారు. ఎంపికల్లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ పేర్లను శాప్ వెబ్‌సైట్ www.sports.ap.gov.in లో నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా స్థాయి ఎంపికల్లో పాల్గొనేవారు వారి సొంత సైకిల్‌ను ఎంపికలకు తెచ్చుకోవాల్సి ఉంటుందన్నారు. ఆపై జిల్లా స్థాయిలో ఎంపికైన వారు ఈ నెల 28 నుంచి మార్చి 1వ తేదీ వరకు విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుందన్నారు.

## ఉత్సాహంగా సౌత్ జోన్ క్రికెట్ పోటీలు

**● గెలుపొందిన నెల్లూరు, అనంతపురం జట్లు**

**కడప క్రీడలు, న్యూస్‌టుడే:** వైఎస్సార్‌ఆర్-ఏసీఏ స్టేడియం, కేఎస్‌ఆర్ఎం క్రికెట్ మైదానాల్లో జరుగుతున్న ఏసీఏ సౌత్ జోన్ అండర్-12 అంతర్ జిల్లాల వన్డే క్రికెట్ పోటీలు ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి. శుక్రవారం జరిగిన క్రికెట్ పోటీల్లో కడపపై నెల్లూరు.. చిత్తూరుపై అనంతపురం జట్లు విజయం సాధించాయి.

యోగాంజనేయులు కడప 69 పరుగులు


మౌనేష్ నెల్లూరు 56 పరుగులు

### హ్యాట్రిక్ కొట్టిన నెల్లూరు జట్టు

వైఎస్‌ఆర్‌ఆర్-ఏసీఏ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో నెల్లూరు జట్టు 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన కడప జట్టు నిర్ణీత 35 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 199 పరుగులు చేసింది. జట్టులో యోగాంజనేయులు 69, గురుఈక్షిత్ రెడ్డి 42 పరుగులు చేశారు. నెల్లూరు బౌలర్లు సుచిత్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి చెరో వికెట్ తీసుకున్నారు. 200 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్‌ను ఆరంభించిన నెల్లూరు జట్టు 31.2 ఓవర్లలోనే కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. నెల్లూరు జట్టులో మౌనేష్ 56, జాన్సన్ 56 పరుగులు చేశారు. కడప బౌలర్లు జశ్వంత్‌రెడ్డి, యోగాంజనేయులు చెరో వికెట్ తీసుకున్నారు. మొత్తం మీద నెల్లూరు జట్టు హ్యాట్రిక్ విజయాలను సాధించింది.

### అనంతపురం జట్టుకు తొలి విజయం

కేఎస్‌ఆర్ఎం క్రికెట్ మైదానంలో అనంతపురం-చిత్తూరు జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన అనంతపురం జట్టు నిర్ణీత 35 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 165 పరుగులు చేసింది. 166 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన చిత్తూరు జట్టు 28.1 ఓవర్లలో 140 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఈ మ్యాచ్‌లో అనంతపురం జట్టు 25 పరుగుల తేడాతో గెలుపొందింది. అనంతపురం ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో ఎట్టకేలకు మొదటి విజయాన్ని దక్కించుకుంది.


కెనరా బ్యాంక్ Canara Bank
భారత ప్రభుత్వరంగ సంస్థ A Government of India Undertaking

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501.
ఫోన్ : 7901626759, 9901574353

**వేర్‌హౌస్ నుండి స్టాక్ తొలగించాలని కోరుతూ బహిరంగ ప్రకటన**

O.A. నెం.312/2021 లో RP నెం.328/2024 కేసులో DRT హైదరాబాద్ II జారీ చేసిన ఆదేశాల ప్రకారం వారెంట్‌ను అమలు చేయడం ద్వారా M/s PPS రాజ్‌కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్‌హౌస్ గోడౌన్‌ను బ్యాంక్ వారు తేది.07.02.2026 న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది. గోడౌన్ లోపల వరి నిల్వలు నిల్వ చేయబడ్డాయి.

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా గౌరవనీయులైన జాయింట్ కలెక్టర్ నంద్యాల వారి ఆదేశాల మేరకు, సిరివెల్ల తహశీల్దార్ నంద్యాల జిల్లా సిరివెల్ల మండలం కోటపాడు గ్రామంలోని PPS రాజ్ కమల్ ఫార్మర్స్ రూరల్ వేర్ హౌస్ నందు రైతులు/థర్డ్ పార్టీలు ఉంచిన రైస్ బ్యాగులను విడుదల చేయడానికి సమన్వయం చేస్తున్నాము. సదరు గోడౌన్‌లో స్టాక్ ఉన్న ఎవరైనా వెంటనే చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ డాక్యుమెంట్లతో తహశీల్దార్, సిరివెల్లను సంప్రదించి వెంటనే వారి స్టాక్‌ను తీసివేయాలని కోరుతూ ప్రజలకు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాము.

తేది : 20.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: తిరుపతి కెనరా బ్యాంక్



EENADU Classifieds

**AUTO**

**VEHICLES FOR SALE**

Sundaram Finance Ltd., Sonalika Tiger 50 4wd, Model 2025 AP40JN7772, ఎక్కడ ఎలా ఉన్నా కండిషన్లో ట్రాక్టర్ అమ్మకం కలదు. ✆ 8500667209, 8985966465.

**BUSINESS SERVICES**

**BUSINESS OFFER**

**బంగారం, వెండి,** డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని 7382114647.

**REAL ESTATE**

**HOUSE FOR SALE**

**ప్రొద్దుటూరు వసంతపేట,** టెలిఫోన్ కాలనీలో ఉన్న 4.2 సెంట్లు స్థలంలో ఉన్న 2 ఇళ్ళు అమ్మకానికి కలవు. Cont: 8806514048, 9849824270.

**JOBS**

Pace Engineering College Office Branch Kadapa Wanted Female Employees Q: Any Degree Pass / Fail Cont: 8332925147.

Wanted Teachers L.K.G to V Class & VI to X Class Part time/Full time Hostel Facility for Non Local, Kadapa. ✆ 9866300506.

**ప్రొద్దుటూరు శ్రీ** వాసవి పారా మెడికల్ కాలేజ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qua: డిగ్రీ సెల్: 8341041767, 9885837730.

**హరేకృష్ణ హోంకేర్‌లో** వృద్ధులను/ పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీవసతి, భోజనం జీ:18-20K ✆ 96404 68899, 96402 58899

**పల్లా హాస్పిటల్** 7 రోడ్స్ సర్కిల్ కడప నందు పనిచేయుటకు వార్డు బాయిస్, O.T. టెక్నీషియన్, నర్సింగ్ స్టాఫ్ కావలెను. Cont: 9849040153.

**CCTV షాపులో** పనిచేయుటకు 2 వీలర్ సెల్ ఫోన్ కల్గిన హెల్పర్స్, టెక్నీషియన్స్ కావలెను. Contact: 9010795735, 9652470124.

**SECURITY GUARDS**

Secur Security Services. టంగుటూరు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ SO లు మరియు ASO లు కావలెను. ✆ 9959598279

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి పెట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 330/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

# రాజంపేట

•రాజంపేట •బద్వేలు

## వైభవంగా మాసమ్మ మాత విగ్రహ ప్రతిష్ఠ

**వీరబల్లి, న్యూస్‌టుడే:** మండలంలోని సోమవరం పడ్డపల్లెలో మాసమ్మ మాత ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు కుమార స్వామి ఆధ్వర్యంలో హోమాలు, ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా మాసమ్మమాత విగ్రహాన్ని గ్రామస్థులు గ్రామంలోని పుర వీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆలయంలో ప్రతిష్ఠించారు.

**మడితాడు(సుండుపల్లి):** సుండుపల్లి- సానిపాయి మార్గంలో ఉన్న మాతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

మాసమ్మ మాతను తీసుకెళ్తున్న గ్రామస్థులు

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**రాజంపేట, న్యూస్‌టుడే:** పలు చోట్ల విద్యుత్తు సరఫరాకు నేడు అంతరాయం ఉంటుందని ఆ శాఖ డీఈఈ సురేంద్రనాథ్ శుక్రవారం తెలిపారు. రాజంపేట మండలంలోని ఆకేపాడు, కట్టకింద పల్లి, హెచ్.చెర్లోపల్లి, నందలూరు మండలంలోని పాటూరు, పుల్లంపేట మండలంలోని ఎస్.ఆర్.పాలెం విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్తు లైను పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ మేరకు శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు వివరించారు.

## 22న ఉచిత వైద్య శిబిరం

**రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే:** మండల పరిధి బోయనపల్లిలోని అన్నమయ్య ఇంటర్ నేషనల్ పాఠశాలలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శరత్‌కుమార్‌రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కంటి, బీపీ, షుగర్ వంటి పరీక్షలు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

**వీరబల్లి, న్యూస్‌టుడే:** వర్షాధారిత అభివృద్ధి పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ మసఖ్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలో పర్యటించారు. ఈ పథకం కింద ఎంపికైన గ్రామాల్లోని రైతులు వానపాముల తయారీ, గడ్డి సాగు చేసుకోవాలని తెలియజేశారు. రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్ర పరికరాలు సమీపంలోని యంత్ర సేవా ప్రదాత నుంచి అద్దెకు పొందడానికి వీలు కల్పించిందన్నారు. కార్యక్రమంలో ఏవో స్వాతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రాజకీయ పరిస్థితులపై అవగాహన

**సిద్దవటం, న్యూస్‌టుడే:** కడపలోని హరిత హోటల్లో సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షుడు సమీర్‌బాషా శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. ప్రజాస్వామ్య విలువలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పౌరుల బాధ్యతలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

## తెలుగుగంగ చెంత.. తీరేనా సాగునీటి చింత!

**కలసపాడు, న్యూస్‌టుడే:** మండలంలోని కలసపాడు చెరువుకు తెలుగుగంగ ప్రధాన ఎడమ కాలువ నీరు అందడంలేదు. ఏటా రైతులు సాగు చేసిన పంటలకు నీరు అందక ఎండిపోయి నష్టపోతున్నారు. ఈ చెరువు పరిధిలో 300 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. అక్కివారిపల్లె, కలసపాడు, మహానందిపల్లె, మామిళ్లపల్లె తదితర గ్రామాల రైతులకు ఈ పరిధిలో భూములున్నాయి. గతంలో వర్షాల వేళ పోరుమామిళ్ల సన్నె ట్యాంకు (బీటీఎస్) కాలువ ద్వారా ఈ చెరువుతో పాటు మరికొన్ని టీటీ గుండా చేరేవి. అనంతరం తెలుగుగంగ ప్రధాన కాలువ నిర్మించే సమయంలో చెరువు ఎత్తు కన్న తక్కువ ఎత్తులో నిర్మించారు. దీంతో 10 ఏళ్ల నుంచి చెరువుకు సక్రమంగా నీరు అందక ఏటా రైతులు నష్టపోతున్నారు. దీనికి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేస్తే చెరువును నింపడంతో పాటు పలు గ్రామాల్లో భూగర్భ జలాలు కూడా పెరుగుతాయి.

### చెరువులు నిండక ఎండిపోతున్న పంటలు

కలసపాడు చెరువును ఆనుకుని ఉన్న తెలుగుగంగ ప్రధాన ఎడమ కాలువ

**షట్టరు ఏర్పాటుకు ప్రతిపాదనలు..** కలసపాడు చెరువుకు నీరందించేందుకు బీటీఎస్ కాలువలో నూతన షట్టరు ఏర్పాటుకు రూ.20 లక్షలతో ప్రతిపాదనలు పంపాం. ఏటా మూడు నెలలు వర్షాల సీజన్ ఉంటుంది. ఎత్తిపోతల పథకానికి నిర్వహణ భారం భరించలేం. షట్టరు ఏర్పాటుతో చాలా వరకు సమస్య పరిష్కారమవుతుంది. **- మల్లికార్జున, ఈఈ, తెలుగుగంగ ప్రాజెక్టు**

### శాశ్వత పరిష్కారం చూపండి

కలసపాడు ఆయకట్టు పరిధిలో నాకు 1.30 ఎకరాల భూమి ఉంది. చాలా ఏళ్లుగా చెరువుకు సక్రమంగా నీరందక పంటల్లో దిగుబడులు కోల్పోతున్నాం. గతేడాది తాత్కాలిక చర్యలతో అధికారులు చెరువుకు నీరందించారు. శాశ్వత పరిష్కారం చూపి చెరువుకు నీరందించాలి. **- ఎం.సత్యనారాయణరెడ్డి, రైతు**

### ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయాలి

కలసపాడు చెరువు కింద నాకు ఎకరం పొలం ఉంది. పంటకు సక్రమంగా నీరందక ఏటా ఏదో విధంగా దిగుబడులు కోల్పోతున్నాం. తెలుగుగంగ కాలువ వద్ద చెరువును ఆనుకుని ఉన్నా ప్రయోజనం లేదు. ఎత్తిపోతల పథకంతో పాటు బీటీఎస్ కాలువలో షట్టరు ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారమవుతుంది. **- జి.రమణారెడ్డి, రైతు**

## పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కృషి

**నందలూరు, న్యూస్‌టుడే:** రాజంపేట నియోజకవర్గంలోని పర్యాటక క్షేత్రాల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చినట్లు రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎద్దుల విజయసాగర్ తెలిపారు. శుక్రవారం విజయవాడలోని మంత్రి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు. అనంతరం శ్రీ అహోబిలం నరసింహ స్వామి క్యాలెండర్‌ను మంత్రితో కలిసి ఆవిష్కరించినట్లు చెప్పారు. కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రామచంద్ర రావు, న్యాయవాది నీలి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కందుల దుర్గేష్, నాయకులు

## శిథిలం.. కూలుతుందని భయం

రాచాయపేటలో ప్రజల తాగునీటి అవసరాల కోసం నిర్మించిన ట్యాంకు శిథిలావస్థకు చేరింది. ఈ ట్యాంకు కూలి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ ట్యాంకును శుభ్రం చేయడానికి సిబ్బంది సైతం భయపడుతున్నారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీహరిని వివరణ కోరగా నూతన ట్యాంకు కోసం ప్రభుత్వం రూ. 21లక్షలు విడుదల చేసిందన్నారు. వెంటనే పనులు ప్రారంభించి ట్యాంకును నిర్మిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, గోపవరం**

కడప- రేణిగుంట జాతీయ రహదారిలో గుంతలు వాహనదారులు, ప్రయాణికులను భయపెడుతున్నాయి. కడప నగర శివారు నుంచి భాకరాపేట, మాధవరం-1, కొత్తమాధవరం మీదుగా ఒంటిమిట్ట వరకు ఈ మార్గం అధ్వానంగా ఉంది. రామయ్య క్షేత్రం నుంచి చెరువు తూము వరకు కట్టపైన అడుగడుగునా దెబ్బతింది. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఒంటిమిట్ట కోదండ రామాలయంలో వచ్చే నెల 26 నుంచి ఏప్రిల్ 5 వరకు శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహించాలని తితిదే ఉన్నతాధికారులు ఇప్పటికే కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. రామయ్య దర్శనం కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రతోపాటు మరికొన్ని రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు రానున్నారు. దయనీయంగా ఉన్న ఈ రోడ్డును బాగు చేయాలని యాత్రికులు కోరుతున్నారు. **- ఒంటిమిట్ట, న్యూస్‌టుడే**

## ప్రమాదకరంగా ప్రభుత్వ కార్యాలయం

**బద్వేలు, న్యూస్‌టుడే:** బద్వేలులోని నీటి పారుదలశాఖ కార్యాలయం కూలేందుకు సిద్ధంగా ఉంది. చిన్నపాటి వర్షానికే ఆ గదంతా ఉరుస్తోంది. ఈ భవనం నిర్మించి యాభై ఏళ్లు కావడంతో శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఉద్యోగులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై ఇన్‌ఛార్జి నీటిపారుదల శాఖ డీఈఈ వేణుగోపాల్ రెడ్డిని వివరణ కోరగా ఆ భవనం శిథిలావస్థకు చేరిందన్నారు. నూతన భవనం నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు.

## భూ ఆక్రమణలపై చర్యలకు వినతి

**బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే:** నియోజకవర్గంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ చంద్రశేఖర్ కోరారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గత వైకాపా ప్రభుత్వంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనా చర్యలు లేవన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోతే తాము పోరాటాలకు సిద్ధపడతామన్నారు. రామరాజు, విజయరావు, నారాయణ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థుల సత్తా

**రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే:** అన్నమాచార్య విశ్వవిద్యాలయ విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో పాల్గొని సత్తా చాటారని వీసీ సాయి బాబా రెడ్డి తెలిపారు. స్థానిక అన్నమాచార్య కళాశాలలో ఆ విద్యార్థులను శుక్రవారం ఆయన అభినందించారు. కడప జిల్లాలోని కోరం ఇంజినిరింగ్ కళాశాల వారు నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక విద్యార్థుల సదస్సు కోరం మహోత్సవ 2కే26లో అన్నమాచార్య విద్యార్థులు ప్రతిభ చూపారన్నారు. కల్యాణి, భారతిలు కోడ్ ఓ వార్‌లో ప్రథమ బహుమతి సాధించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంసీఏ హెచ్‌వోడీ మధన కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వెనుక జలాల్లో రాకపోకలు సాగించేదెలా

### సీతారాముల కల్యాణం వేళ వాహనాల మళ్లింపు

**ఒంటిమిట్ట, న్యూస్‌టుడే:** శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఒంటిమిట్టలో ఈ ఏడాది ఏప్రిల్ 1న నిర్వహించే సీతారాముల కల్యాణం వేళ వాహనాలు మళ్లించే ప్రత్యామ్నాయ రహదారిలో సోమశిల వెనుక జలాలు నిలిచి ఉండటంతో ర.భ.శాఖ, తితిదే సాంకేతిక నిపుణులు తర్జనభర్జన పడుతున్నారు. కడప- రేణిగుంట జాతీయ మార్గంలో కడప నుంచి వస్తున్న వాహనాలను సిద్దవటం మండలం సాయినగర్ నుంచి ముమ్మడిగుంటపల్లి- మోహిద్దీన్‌సాహెబ్‌పల్లి మీదుగా గంగపేరూరు, పెన్నపేరూరు, ఇబ్రహీంపేట, రాచగుడిపల్లె దారిలో ఒంటిమిట్ట చెరువు కట్ట వరకు పంపించాలని నిర్ణయించారు. రాజంపేట నుంచి వచ్చే వాటిని తటాకం మలుపు నుంచి సాలాబాదు మార్గంలో పంపించాల్సి ఉంటుంది. ప్రత్యామ్నాయ దారి 16.5 కి.మీ ఉంది. ఇప్పటికే కొన్నిచోట్ల గుంతలు పూడ్చే పనులను చేపట్టారు. సోమశిల జలాశయం నిల్వ సామర్థ్యం 77.988 టీఎంసీలు. ఈ జలవనరులోకి శుక్రవారం ఎగువ నుంచి 1,683 క్యూసెక్కుల నీరు వస్తుండగా దిగువనకు 4,500 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 67.559 టీఎంసీల నీరుంది. వాహనాలు మళ్లించాల్సిన దారిలో మూడు చోట్ల ఇప్పటికీ నీరుంది. జానకిరాముల పరిణయ వేడుకలు జరగడానికి ఇంకా 38 రోజులు ఉంది.

పెన్నపేరూరు-ఇబ్రహీంపేట రహదారిలో నిలిచిన నీరు

అప్పటిలోపు జలాలు తగ్గుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గత పుష్కర కాలం నుంచి రాములోరి పెళ్లి నాడు మధ్యాహ్నం 2-3 గంటల నుంచే వాహనాలను ఒంటిమిట్టలోకి ప్రవేశించకుండా నిలిపివేస్తున్నారు. ఈసారి కూడా మునుపటిలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఒకే వరుస రోడ్డు కావడంతో అటు, ఇటు చివర్లు మట్టి వేయనున్నారు. కంప చెట్లు, ముళ్లపొదలు తొలగించాల్సి ఉంది. సాఫీగా ప్రయాణం సాగడానికి ఉన్న అడ్డంకులను గుర్తించి చకచకా పనులు చేయాల్సి ఉంది. ప్రత్యామ్నాయ రహదారిలో చేపట్టాల్సిన పనులపై ర.భ.శాఖ ఏఈ రామాంజనేయులుతో 'న్యూస్‌టుడే' మాట్లాడగా రోడ్డుపైన నిలిచిన సోమశిల నీరు రెండు వారాల్లో తగ్గిపోయే అవకాశం ఉందని తెలిపారు. వాహనాలు వెళ్లడానికి అనువుగా రోడ్డును సిద్ధం చేస్తామని వివరించారు.

ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు

## 117 మంది ఉద్యోగాలకు ఎంపిక

**బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే:** పురపాలికలోని ఎస్‌బీవీఆర్ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉద్యోగ కల్పన శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉద్యోగమేళా నిర్వహించారు. ఈ మేళాలో 225 మంది అభ్యర్థులు హాజరు కాగా 117 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టరు కె వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యం ఉంటే తప్పక ఉద్యోగం సాధించవచ్చని అన్నారు. కార్యక్రమంలో పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

**సిద్దవటం, న్యూస్‌టుడే:** ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వం తీరుపై ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలని జడ్పీటీసీ సభ్యుడు శ్రీకాంత్ రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ నీలకంఠా రెడ్డి, రచ్చబండ మండల పరిశీలకుడు ఓబుల రెడ్డి పిలుపునిచ్చారు. సిద్దవటంలో శుక్రవారం మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్ ఆధ్వర్యంలో వైకాపా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. వైకాపా గ్రామ కమిటీ, పలు రకాల అనుబంధ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తెదేపా నాయకుడి మృతి

**బద్వేలు, న్యూస్‌టుడే:** బద్వేలు తెదేపా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గాజులపల్లె చంద్రశేఖర్‌రెడ్డి (65) శుక్రవారం గుండెపోటుతో మృతిచెందారు. చింతల చెరువుకు చెందిన ఈయన మాజీ మంత్రి వీరారెడ్డి హయాం నుంచి పార్టీకి సేవలందించారు. ఆయన మృతి పట్ల తెదేపాకు చెందిన పలువురు నాయకులు శ్రద్ధాంజలి ఘటించి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

బద్వేలు గ్రామీణ : ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది, విద్యార్థులు

**కలసపాడు, న్యూస్‌టుడే:** పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్యాధికారి సాయితేజ తెలిపారు. మండలంలోని చెన్నుపల్లెలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మురుగు కాలువలు, గుంతల్లో దోమల నివారణలో భాగంగా బ్లీచింగ్ పౌడర్, రసాయనాలు పిచికారీ చేశారు. హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీవాణి, అంగన్వాడీ కార్యకర్త నాగమణి పాల్గొన్నారు.

**బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే:** దోమల నియంత్రణ ప్రజలందరి భాగస్వామ్యంతో సాధ్యమవుతుందని మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని తిరువెంగళాపురంలో శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బంది పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెరగాలి

**రాజంపేట, న్యూస్‌టుడే:** పట్టణంలోని శ్రీసాయివిద్యాలయ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు తయారు చేసిన ఏఐ, రోబోటిక్స్‌ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈవో-1, 2 రఘునాథ్‌రాజు, సుబ్బరాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుందని, కొత్త విషయాలను నేర్చుకోగలరని చెప్పారు. ప్రిన్సిపల్ పి.వి.రేణుకాదేవి, రమణయ్య, వేణుగోపాల్, చౌదరి పాల్గొన్నారు.

ప్రాజెక్టు గురించి వివరిస్తున్న విద్యార్థినులు

## నిర్వహణ లోపం.. ఆహ్లాదానికి శాపం

**పోరుమామిళ్ల, న్యూస్‌టుడే:** పట్టణంలోని బంగ్లా సమీపంలో కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసిన పార్కు అధ్వానంగా మారింది. నిర్వహణ లేక పార్కులోని మొక్కలు అన్ని ఎండిపోయాయి. కనీసం పిల్లలు ఆడుకునేందుకు ఎలాంటి ఆట పరికరాలు కూడా లేవు. కొంతకాలం పోరుమామిళ్ల పంచాయతీ అధికారులు ఈ పార్కును పర్యవేక్షించారు. అనంతరం పర్యవేక్షణ అధికారులు చేయకపోవడంతో నిరుపయోగంగా మారి ఆకతాయిలకు అడ్డాగా మారింది. పంచాయతీ అధికారులు స్పందించి పార్కును వినియోగంలోకి తీసుకరావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పవర్ బ్యాంకులను అందజేస్తున్న ఆర్టీసీ డీఎం చైతన్య నిరంజన్

## ఆర్టీసీ కండక్టర్లకు పవర్ బ్యాంకుల పంపిణీ

**బద్వేలు, న్యూస్‌టుడే:** టిమ్ములలో ఛార్జింగ్ అయిపోకముందే పవర్ బ్యాంకుల ద్వారా ఛార్జి చేసుకోవాలని ఆర్టీసీ డీఎం చైతన్య నిరంజన్ సూచించారు. స్థానిక బద్వేలు ఆర్టీసీ గ్యారేజీలో శుక్రవారం కండక్టర్లకు పవర్ బ్యాంకులను పంపిణీ చేశారు. స్త్రీశక్తి పథకం అమలులోకి వచ్చాక టికెట్లు ఎక్కువ కొట్టాల్సి వస్తోందని తద్వారా టిమ్ములలో ఛార్జింగ్ సమస్య తలెత్తకుండా ప్రభుత్వం పవర్ బ్యాంకులను సరఫరా చేసిందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రామయ్య క్షేత్రంలో నాదోపాసన కార్యక్రమం నేడు

**ఒంటిమిట్ట, న్యూస్‌టుడే:** ఒంటిమిట్ట కోదండ రామాలయంలో హైదరాబాద్‌కు చెందిన వాగ్దేవి కళా సమితి ఆధ్వర్యంలో శనివారం నాదోపాసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు శాస్త్రీయ సంగీత కచేరీ, హరికథ ఉంటుందని వివరించారు.

## బాల్య వివాహాలు అరికడదాం

ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై హారిక

**సిద్దవటం, న్యూస్‌టుడే:** బాల్య వివాహాలను అరికట్టేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని సిద్దవటం ఎస్సై హారిక, ఎంఈవో-2 అరుణ పిలుపునిచ్చారు. ఆర్‌ఈడీఎస్ సంస్థ ఆధ్వర్యంలో సిద్దవటంలోని పోలీసు స్టేషన్ వద్ద శుక్రవారం బాల్య వివాహాల విముక్తి ప్రచార రథాన్ని వారు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బాల్య వివాహాలు వల్ల వారికి జన్మించే పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. జడ్పీ పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం సునీత, సంస్థ ప్రతినిధులు వాణి, కీర్తివర్ధన్, ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### శిరస్త్రాణం తప్పనిసరి

**సిద్దవటం, న్యూస్‌టుడే:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించి ప్రయాణించాలని సిద్దవటం ఎస్సై హారిక చెప్పారు. మండలంలోని అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద శుక్రవారం ఆమె వాహనాలను తనిఖీ చేశారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి ప్రయాణించిన వారికి జరిమానా విధించారు.

## వంతెన నిర్మాణం.. ప్రతిపాదనలకే పరిమితం

దశాబ్దాలుగా నెరవేరని కల

**సిద్దవటం, న్యూస్‌టుడే:** సిద్దవటం మండలం మాచుపల్లె- ఖాదర్‌బంగ్లా పెన్నానదిపై వంతెన నిర్మాణం కలగానే మారింది. వంతెన ఏర్పాటుకు ఇక్కడి ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. దీనిపై పలువురు నాయకులు, నేతలు హామీ ఇచ్చినా నేటికీ నెరవేరలేదు. కడప నుంచి పోరుమామిళ్లకు వెళ్లే మార్గంలో ఉన్న మాచుపల్లె- ఖాదర్‌బంగ్లా వద్ద పెన్నానది అడ్డుగా ఉంది. ఈ మార్గంలో ఆంగ్లేయుల కాలం నుంచి కాలినడకన సిద్దవటానికి వెళ్లేవారని పెద్దలు చెబుతున్నారు. ఇక్కడ వంతెన నిర్మించాలని 1988లో అప్పటి ముఖ్య మంత్రి ఎన్టీ రామారావు శంకుస్థాపన చేసి రూ.కోటి నిధులతో నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే పెన్నాకు వరదలు రావడంతో నిర్మాణ సామగ్రి కొట్టుకుపోయింది. అనంతరం సంబంధిత గుత్తేదారు నిర్మాణ పనులు నిలిపేశారు. ఏళ్లు గడుస్తున్నా ఆ పనులు ముందుకు సాగలేదు. అనంతరం సిద్దవటం పెన్నానదిపై రూ.12.50 కోట్లతో వంతెన నిర్మించగా 2009 జనవరి 24న అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. అప్పట్లో ఆయనే గుర్తు చేసి మాచుపల్లె- ఖాదర్‌బంగ్లా పెన్నానదిపై రూ. 16 కోట్లతో వంతెన నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. తర్వాత ఆయన మరణించడంతో ప్రతిపాదనలు మరుగున పడ్డాయి. 2019లో ఆయన కుమారుడు వైఎస్ జగన్ సీఎం కావడంతో తన తండ్రి ఇచ్చిన హామీని నెరవేరుస్తారని ప్రజలు ఎన్నో ఆశలు పెంచుకున్నారు. కానీ గత వైకాపా పాలనలో వంతెన నిర్మాణ పనులు మంజూరు చేయకపోవడంతో ప్రజల ఆశలు నీరుగారాయి. ప్రస్తుత మంత్రి లోకేశ్ 2023లో యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు మాచుపల్లె ప్రజలు ఆయన స్వాగతం పలికి వంతెన సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంతెన పనులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అయితే 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు పనులు మంజూరు చేయలేదు. వంతెన నిర్మించక పోవడంపై ఇటీవల ప్రజా సంఘాల నాయకులు మాచుపల్లెలోని శిలాఫలకం వద్ద నిరసన కూడా చేశాయి. ఇప్పటికైనా సంబంధిత నాయకులు, అధికారులు స్పందించి వంతెన నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మాచుపల్లె పెన్నానది ఒడ్డున అప్పటి సీఎం ఎన్టీఆర్ ప్రారంభించిన శిలాఫలకం

### ప్రభుత్వానికి నివేదించాం..

మాచుపల్లె- ఖాదర్‌బంగ్లా పెన్నాపై వంతెన నిర్మాణానికి మూడు నెలల కిందట రూ.68 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు అయిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. **-రామాంజనేయులు, ఏఈఈ, ఆర్‌అండ్‌బీ**

## 22, 23 తేదీల్లో ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు

**కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే:** విజయనగరంలో ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్న ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు విరివిగా హాజరై జయప్రదం చేయాలని ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యుడు గురుమోహన్ యాదవ్ కోరారు. ఈ మేరకు కడప నగరంలోని సాయిరాం కళాశాలలో శుక్రవారం ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురుమోహన్ మాట్లాడుతూ... రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో విద్యార్థుల సమస్యలు-వాటి పరిష్కారానికి తీసుకోనున్న చర్యల గురించి చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌యూ నాయకులు కొండయ్య, కిరణ్, వంశీ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

ప్రొద్దుటూరు
● ప్రొద్దుటూరు ● జమ్మలమడుగు ● మైదుకూరు

## లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో గీత

**జమ్మలమడుగు, న్యూస్‌టుడే:** ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చేసినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ గీత హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పరిపాలనాధికారి అక్బల్ బాషా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆడబిడ్డను రక్షించాలంటే లింగ నిర్ధారణ జరగకుండా చూడాలన్నారు. గర్భస్రావాలు కాకుండా చూసే బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి వెంకటేశ్వర్లు, సీవో శ్రీనివాసులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వక్తృత్వ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**చాపాడు, న్యూస్‌టుడే:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విద్యార్థినులు ప్రతిభ చూపారు. శుక్రవారం చాపాడులోని గూడూరు అప్పయ్యగారి సుబ్బరాయుడు జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథి విరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి, రచయిత మహమ్మద్, జిల్లా అధ్యక్షుడు పల్లవోలు రమణ, మండల కన్వీనర్ కొత్తపల్లి శీను చేతులమీదుగా బహుమతులు అందించారు.

విజేతలతో విరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి, జవివే నాయకులు

## పంచాయతీ బిల్లుల చెల్లింపుపై విచారణ

**మైదుకూరు, న్యూస్‌టుడే :** మైదుకూరు మండలం విశ్వనాథపురం పంచాయతీలో అభివృద్ధి పనులకు బిల్లుల చెల్లింపు అంశంపై శుక్రవారం జమ్మలమడుగు డీఎల్‌పీవో షేక్ నూర్జహాన్ విచారణ చేపట్టారు. విశ్వనాథపురం సచివాలయం చేరుకుని అధికారులను ఆరా తీశారు. పంచాయతీలోని గంగవరం, కొత్త సీతారామపురం, జంగంపల్లెలో పలు అభివృద్ధి పనులు చేపట్టగా మరొకరికి బిల్లులు చెల్లించారని గ్రామానికి చెందిన వెంకటసుబ్బయ్య ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు. గంగవరంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఈసందర్భంగా పరిశీలించారు.

## కాలువలిక్కడ.. విధులక్కడ

● పురపాలక సంఘంలో కార్మికుల తీరిది

**ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే:** పారిశుద్ధ్యం పరిస్థితి మెరుగుపరిచి ప్రజారోగ్యానికి భరోసా కల్పించేందుకు ఓ వైపు ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, కలెక్టర్ శ్రీధర్‌లు సమీక్షా సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేస్తున్నారు. అయినా పురపాలక అధికారులు వీటిని పట్టించుకోవడం లేదు. కార్మికులను పారిశుద్ధ్య పనులకు కాకుండా సొంత పనులకు వినియోగించుకుంటున్నారు. ఫలితంగా పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారుతోంది.

### పుర ఖజానాకు గండి

పురపాలక సంఘం పరిధిలో పారిశుద్ధ్య వాహనాలు 25 ఉండగా 35 మంది డ్రైవర్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు నెలకు జీతం రూ.21,000, డ్రైవర్లకు రూ.24,500 ప్రభుత్వం చెల్లిస్తోంది. ఇందులోనూ కార్మికులు సక్రమంగా పనిచేయడం లేదనే విమర్శలున్నాయి. దీంతో పుర ఖజానాకు గండిపడుతోంది. ఈ విషయమై పురపాలక కమిషనర్ వివరణ తీసుకునేందుకు చరవాణిలో ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

### అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహించినా..

గత కౌన్సిల్ సమావేశంలో కార్మికుల కొరత ఉందని, కొందరు కార్మికులను అధికారులే సొంత పనులకు వినియోగించుకుంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీంతో వరదరాజులు రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి కేటాయించిన విధుల్లో వారే కచ్చితంగా పని చేయాలని స్పష్టం చేశారు. అయినా ఓ కీలక అధికారి సంప్రదాయంగా ఓ కార్మికుడిని ఇంట్లో ఏర్పాటు చేసుకున్నారు. ప్రైవేటు వాహన యజమాని డ్రైవర్‌ను నియమించకపోవడంతో పారిశుద్ధ్య కార్మికుడిని డ్రైవర్‌గా ఉపయోగించుకుంటున్నారు. మరో అధికారి తన సొంత వాహనానికి ఓ కార్మికుడిని డ్రైవర్‌గా, ఇంట్లో పనికి కార్మికురాలిని వినియోగించుకుంటున్నారు. మరి కొంతమంది ఏ పని చేయకున్నా జీతం తీసుకుంటున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం.. సాధనతో సాధ్యం

పోటీ పరీక్షలకు యువత సన్నద్ధం

**ప్రొద్దుటూరు విద్య, మైదుకూరు, ఖాజీపేట, న్యూస్‌టుడే:** నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం వచ్చే ఉగాదికి డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. కొందరు ఇళ్ల వద్ద, మరికొందరు శిక్షణ కేంద్రాలకు వెళ్తూ సాధన చేస్తున్నారు.

### గ్రూప్స్‌నకు సిద్ధమవుతున్నా

మాది ప్రొద్దుటూరు. డిగ్రీ పూర్తి చేశాను. గ్రూప్స్‌లో ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా సన్నద్ధమవుతున్నా. ప్రతిరోజూ 8 గంటలు చదువుతున్నా. కచ్చితంగా ఉద్యోగం సాధిస్తాను. - లావణేశ్వరి

### పోలీస్ అవ్వాలన్నదే లక్ష్యం

మాది ప్రొద్దుటూరు. పోలీస్ అవ్వాలన్న లక్ష్యంతో సాధన చేస్తున్నాను. గతంలో ఎస్ఎస్‌ఈ, ఆర్ఆర్‌బీ పరీక్షలు రాసిన అనుభవం ఉంది. ఈ సారి పోలీస్ జాబ్ ఎలాగైనా సాధించాలన్న పట్టుదలతో చదువుతున్నాను. - అశ్విని

### డీఎస్సీలో సత్తా చాటుతా

మాది ప్రొద్దుటూరు. బీఈడీ, పీజీ పూర్తి చేశాను. డీఎస్సీ కొలువు సాధించాలన్నదే లక్ష్యం. గతంలో ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేశాను. ప్రభుత్వ కొలువు సాధించేలా కృషి చేస్తున్నాను. - జ్యోతి

### నిరుద్యోగుల్లో చిగురించిన ఆశలు

ఈ ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని మంత్రి నారాలోకేష్ ప్రకటన చేయడం నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి. గతేడాది డీఎస్సీ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే డీఎస్సీలో సత్తా చాటేలా సన్నద్ధమవుతున్నాను. - ఉదయగిరి శ్రీనివాసులు, మైదుకూరు

### నాలుగేళ్లుగా శిక్షణ

మాది చాపాడు మండలం నాగాయపల్లె. ఎంబీఏ చదివాను. నాలుగేళ్లుగా పోలీసు శాఖలో కొలువు సాధించడమే లక్ష్యంగా సన్నద్ధమవుతున్నాను. కచ్చితంగా ఉద్యోగం సాధిస్తాను. - గురు ప్రవీణ్

### ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే

మాది ఖాజీపేట మండలం తుడుమలదిన్నె గ్రామం. బీఎస్సీ, బీఈడీ పూర్తి చేశాను. రెండేళ్ల నుంచి డీఎస్సీ కోసం సన్నద్ధమవుతున్నాను. ప్రస్తుతం ప్రైవేటు ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నాను. - గంగాధర్

## మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447

?: స్థానిక మౌలానా ఆజాద్ వీధిలో పట్టణ ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న కాలువల్లో పూడికతీత పనులు చేపట్టలేదు. మురుగు పారడం లేదు. - ఖాజామొహిద్దీన్, స్థానికుడు

✅: పూడికతీత తీయించేలా చర్యలు తీసుకుంటాం.

?: సుందరాచార్యుల వీధి నుంచి మౌలానా ఆజాద్ ఒకటో వీధికి వెళ్లే దారిలో మురుగు నుంచి తీసిన పూడికను రెండు రోజుల నుంచి తొలగించలేదు. - కరీముల్లా, స్థానికుడు

✅: వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

(పై రెండు ప్రశ్నలకు పారిశుద్ధ్య కార్యదర్శి చిన్న చెన్నయ్య సమాధానమిచ్చారు)

?: టీబీరోడ్డులో ఉన్న అప్సరా సర్కిల్ నుంచి సచివాలయానికి వెళ్లేదారిలో వీధి దీపాలు వెలగలేదు. - వెంకట్, స్థానికుడు

✅: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - సురేంద్రనాథరెడ్డి, ఏఈ, పురపాలక సంఘం

- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

### స్పందించారు.. పరిష్కరించారు

● కొండాపురంలోని సీపీఎం కాలనీలో రోడ్డుపై మురుగు పారుతోందని ఈ నెల 8న మేమున్నాం..మీకు తోడుగాలో భాగంగా సమస్య ప్రచురితమైంది. స్పందించిన అధికారులు కాలనీలో పారిశుద్ధ్య పనులు చేయించారు.

● చెన్నమనేనిపల్లెలోని పలు వీధుల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని ఈ నెల 8న మేమున్నాం మీకు తోడుగాలో ప్రచురితమైంది. స్పందించిన సచివాలయ సిబ్బంది గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయించారు. - న్యూస్‌టుడే, కొండాపురం

## సాంకేతిక నైపుణ్యాలతో విస్తృత అవకాశాలు

**చాపాడు, న్యూస్‌టుడే:** సాంకేతిక విద్యనభ్యసిస్తున్న యువత సంకల్పంతో చదివితే త్వరితగతిన లక్ష్యాన్ని సాధించవచ్చని జేఎన్‌టీయూ పులివెందుల కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ తెలిపారు. శుక్రవారం స్థానిక సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం విద్యార్థులకు జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు. విద్యార్థులు మంచి నైపుణ్యాలతో ఇంజినీరింగ్ పూర్తిచేస్తే ఇస్రో, డీఆర్‌డీవో ప్రభుత్వ ఉద్యోగావకాశాలున్నాయని చెప్పారు. వివిధ విభాగాల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కళాశాల ఛైర్మన్ జయచంద్రారెడ్డి, సీఈవో లోహిత్‌రెడ్డి, డైరెక్టర్ అడ్మిన్ శ్రీనివాసులరెడ్డి, ప్రిన్సిపల్ శృతి పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న జేఎన్‌టీయూ ప్రిన్సిపల్ విష్ణువర్ధన్

## భవనం పెచ్చులూడి విద్యుత్తు ఉద్యోగికి గాయాలు

**జమ్మలమడుగు, న్యూస్‌టుడే:** జమ్మలమడుగు విద్యుత్తుశాఖ కార్యాలయ భవనం సిమెంటు పెచ్చులూడిపడటంతో పొరుగుసేవల విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగి గాయపడిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. విద్యుత్తుశాఖ కార్యాలయంలో విధుల్లో ఉండగా ఒక్కసారిగా పైకప్పు నుంచి పెచ్చులు పడ్డాయని తోటి ఉద్యోగులు తెలిపారు. ఈ ఘటనలో ఉద్యోగి తల, భుజం, కాలికి గాయమైంది. ఇక్కడి కార్యాలయం దెబ్బతిందని గతేడాది మే 29న 'ఆదాయం ఘనం.. భవనాలు శిథిలం' శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైంది. అప్పట్లో విద్యుత్తుశాఖ ఉన్నతాధికారులు జమ్మలమడుగుకు వచ్చి ప్రతిపాదనలు పంపినా మరమ్మతులకు నోచుకోలేదు.

## దువ్వూరులో శనగల కొనుగోలు కేంద్రం

**దువ్వూరు, న్యూస్‌టుడే:** ప్రభుత్వం మద్దతు ధరతో శనగలను కొనుగోలు చేసేందుకు దువ్వూరులో కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఏవో అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. రైతు సేవా కేంద్రంలో ఈ-క్రాప్ చేయించుకుని కొనుగోలు కేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు. క్వింటా మద్దతు ధర రూ.5875 ఉందన్నారు. కొనుగోలు చేసిన 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో 15 నగదు జమచేస్తామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పురపాలక అత్యవసర సమావేశం నేడు

**ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే:** ప్రొద్దుటూరు పురపాలక కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని శనివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ రవిచంద్రారెడ్డి తెలిపారు. సమావేశానికి కౌన్సిలర్లు అందరూ హాజరుకావాలని కోరారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**కొండాపురం, న్యూస్‌టుడే:** కొండాపురం మండలం తాళ్లప్రొద్దుటూరు జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎస్సై మంజునాథ గురువారం రాత్రి పట్టుకున్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రి నుంచి సింహాద్రిపురానికి అక్రమంగా తరలిస్తున్న 35 బస్తాల బియ్యాన్ని, వాహనాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

## పట్టు జారితే..తప్పదు ముప్పు

ప్లాస్టిక్ డ్రమ్ములు, ఇనుప పైపులు, తగిలించుకున్న ఎత్తుపేట, వాటిపైన ఓ వ్యక్తి కూర్చుని ప్రమాదకరంగా దూసుకెళ్తున్న ట్రాక్టర్ ప్రొద్దుటూరు కొర్రపాడు రోడ్డులో కనిపించింది. ఈ దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' కెమెరా క్లిక్‌మనిపించింది. ట్రాక్టర్‌లోని ఏ వస్తువు జారినా వెనుక వచ్చే వారికి ప్రమాదం పొంచే అవకాశం ఉంది. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు

## బస్టాండ్‌లో కుర్చీలకు రాళ్లే కాళ్లు

ప్రొద్దుటూరు పాత బస్టాండులో కుర్చీలు విరిగిపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు బస్సులు వెళ్తుంటాయి. ఈ విషయమై ఆర్టీసీ డీఎం మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ పురపాలక కమిషనర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

## కుందూ నది.. పిచ్చిమొక్కలతో నిండి

రాజుపాళెం మండలం పరిధిలోని వెలవలి సమీపంలో కుందూనదిలో పిచ్చి మొక్కలతో నిండి ఉంది. గత ప్రభుత్వంలో నదిలో పూడిక, పిచ్చి మొక్కల తొలగింపు పనులు చేపట్టారు. గుత్తేదారులకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో పనులు ఆపేశారు. దీంతో నదిలో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉంది. - న్యూస్‌టుడే, రాజుపాళెం

## నేటి లేగ దూడలే రేపటి పాడి పశువులు

పాడిరైతుకు బహుమతి అందజేస్తున్న పశువైద్య సహాయ సంచాలకులు శ్రీనివాస్

**కొండాపురం, న్యూస్‌టుడే:** లేగ దూడలే రేపటి పాడి పశువులని పశువైద్య సహాయ సంచాలకులు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎస్.తిమ్మాపురం గ్రామంలో జాతీయ కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన 43 లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. ముర్రా, ఒంగోలు జాతుల దూడలను ప్రదర్శించి, వాటి యజమానులకు బహుమతులు, కాల్షియం టానిక్‌లు అందజేశారు. దూడల పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, నట్టల నివారణ మందులను తాపడం ద్వారా కలిగే ప్రయోజనాలను తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు సుధాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రాజు, గోపాలమిత్రలు, పాడి రైతులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**అతివలు అన్ని రంగాల్లో రాణించాలి: ముద్దనూరు:** మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎస్సై మాధుసూదన్ రెడ్డి అన్నారు. కాండ్లోపల్లెలో శుక్రవారం ఎస్సై పర్యటించారు. మహిళలు ఆపదలో ఉంటే 112కు సమాచారం అందించాలన్నారు.

**పక్కాగా సమగ్ర కుటుంబ సర్వే: ఎర్రగుంట్ల:** ప్రభుత్వం నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే విజయవంతానికి ప్రజలు సహకరించాలని ఎర్రగుంట్ల ఎంపీడీవో వెంకటరమణయ్య తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తున్నట్లు స్పష్టం చేశారు.

**అగ్రిటెక్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి: ఎర్రగుంట:** రైతులు అగ్రిస్టాక్ వెబ్‌సైట్‌లో రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు చంద్రనాయక్ తెలిపారు. శుక్రవారం ఎర్రగుంట్ల మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో వెబ్‌సైట్‌లో రైతుల వివరాలు నమోదు చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హత సాధించాలంటే తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. శనగ పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలంటే క్రాప్ బుకింగ్ చేయాలని వివరించారు.

**చేనేతలకు చేయూతనివ్వాలని వినతి: జమ్మలమడుగు:** ప్రొద్దుటూరు హనుమాన్ నగర్‌లో ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికురాలు లక్ష్మీశాంతి కుటుంబానికి ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని జిల్లా చేనేత కన్వీనరు వెంకటేశ్వర్లు, భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పాములేటి కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పరిపాలనా అధికారి అక్బల్‌బాషాకు వినతిపత్రం అందజేశారు. కొండయ్య, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

**పాఠశాలకు విద్యా సామగ్రి వితరణ: జమ్మలమడుగు:** స్థానిక పతంగే రామన్నరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు విద్యా సామగ్రి వితరణ చేయడంపై హెచ్ఎం శశికళ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. 1975-76 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.30 వేలు విలువైన పెద్ద టేబుల్, 20 కుర్చీలు, గ్రంథాలయానికి పుస్తకాలు ఇచ్చారు.

**చట్టాలపై విద్యార్థులకు అవగాహన: జమ్మలమడుగు:** విద్యార్థులు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని న్యాయవాది అక్షయ్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి భార్గవి ఆదేశాల మేరకు శుక్రవారం జీవనజ్యోతి హైస్కూల్‌లో న్యాయ సదస్సు నిర్వహించారు.

**సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలి: చాపాడు:** ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకుని సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు జనార్దన్ పిలుపునిచ్చారు. శుక్రవారం పల్లవోలులో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. తహసీల్దారు రమాకుమారి, యూనియన్ బ్యాంకు, ఏపీజీబీ చాపాడు శాఖల మేనేజర్లు వెంకటరమణ, మల్లికార్జున పాల్గొన్నారు.

**తాగునీటి పైపులైన్ పనుల అడ్డగింత: ప్రొద్దుటూరు గ్రామీణ:** మడూరు రోడ్డులోని ప్రైవేటు వెంచరులో ఉన్న కట్టడాలకు నీటి సరఫరా చేసే పనులనుశుక్రవారం అధికారులు అడ్డుకున్నారు. దీనిపై ఉన్నతాధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై కొత్తపల్లె పంచాయతీ కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ ఫిర్యాదు రాగానే సిబ్బందిని పంపి తాగునీటి గొట్టాలు ఏర్పాటు కాకుండా అడ్డుకున్నట్లు తెలిపారు.

**ధోబీఘాట్ సమస్యకు పరిష్కారం: ప్రొద్దుటూరు గ్రామీణ:** కొత్తపల్లె పంచాయతీలోని ధోబీఘాట్‌కు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తహసీల్దారు గంగయ్య చర్చించారు. శుక్రవారం సమస్యాత్మకమైన స్థలం వద్దకు ఆయన వెళ్లి పరిశీలించారు. ధోబీఘాట్ చుట్టూ కంచె ఏర్పాటు మినహా ఇతర కట్టడాలు చేపట్టవద్దని సంఘం నాయకులకు స్పష్టం చేశారు. సమీపంలోని అటవీ స్థలం నుంచి వన్యప్రాణులు, పశువులు, కుక్కల నుంచి బెడద లేకుండా రక్షణకు ఫెన్సింగ్ నిర్మించుకోవాలన్నారు.

**బోదకొట్టం దగ్ధం: బ్రహ్మంగారిమఠం:** స్థానిక కక్కయ్యస్వామి మఠం సమీపంలో శుక్రవారం వెంకటేశ్‌కు చెందిన బోదకొట్టం దగ్ధమైంది. బోదకొట్టంలో నిద్రిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మంటలు వచ్చాయి. దీంతో భార్య, పిల్లలతో బయటికి వచ్చామన్నారు. మంటల్లో దుస్తులు, నగదు, వస్తువులు పూర్తిగా కాలిపోయాయి.

## నీటి వృథా.. తప్పని వ్యథ

వేసవి నేపథ్యంలో ఎండలు పెరుగుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటిపోయే అవకాశం ఉంది. నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. అయితే మైదుకూరు పరిధిలోని కూరగాయల నర్సరీ నిర్వాహకుల నిర్లక్ష్యంతో వ్యవసాయ బోర్ల ద్వారా నీటితొట్టెలు నిండిపోతున్నా కట్టడి చేయడం లేదు.

- న్యూస్‌టుడే, మైదుకూరు

## ఎన్జీవో మహిళా కార్యవర్గం నియామకం

**ప్రొద్దుటూరు:** ప్రొద్దుటూరులో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎన్జీవో సంఘం అధ్యక్షుడు రామసుబ్బయ్య యాదవ్ అన్నారు. మహిళా దినోత్సవాన్ని నిర్వహించేందుకు మహిళా విభాగం నూతన కార్యవర్గం సభ్యులను ఏకగ్రీవంగా నియమించారు. ఛైర్మన్‌గా అరుణాదేవి, కన్వీనర్‌గా విజయేశ్వరీ, కోశాధికారిగా దేవమణి, ఉప ఛైర్మన్లుగా దీప్తి, గంగాదేవి, సమన్వయకర్తలుగా విజయ, రాజ్యలక్ష్మి నియమితులయ్యారు.

## కళ్లు పోతున్నాయ్.. బండ్లు అదుపు తప్పుతున్నాయ్

● నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు ఎల్ఈడీ దీపాలు

జమ్మలమడుగులో ఎల్ఈడీ వెలుగులో వెళ్తున్న ద్విచక్ర వాహనం

**జమ్మలమడుగు, న్యూస్‌టుడే:** ఇటీవల రాత్రి ప్రయాణం నరకంగా మారింది. వాహనాలకు ఏర్పాటు చేసుకున్న ఎల్ఈడీ దీపాలతో అధిక కాంతితో ప్రమాదాలు జరుగుతున్నాయి. జమ్మలమడుగు నుంచి ముద్దనూరు వెళ్లే దారిలో వాహనం ఢీకొని ఒకరు ప్రాణాలు వదిలారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనాల హెడ్‌లైట్లకు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలన్న నిబంధనను ఎవరూ పాటించడం లేదు.

● వాహనాలకు కంపెనీ ఇచ్చిన లైట్లను తొలగించి విచ్చలవిడిగా ఎల్ఈడీ లైట్లు అమర్చుస్తున్నారు. ఫ్యాషన్ పేరిట ద్విచక్ర వాహనానికి సైతం రెండు, మూడు ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఆ కాంతికి ఎదురుగా వచ్చే వాహనదారుడికి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలకు వ్యతిరేకంగా కంపెనీ హెడ్‌లైట్లు తొలగించి ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేస్తున్నా ఆర్టీవో కార్యాలయం అధికారులు, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న విమర్శలు వస్తున్నాయి. జమ్మలమడుగు-ప్రొద్దుటూరు, ముద్దనూరు, తాడిపత్రి రోడ్లు వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది

● ఈ విషయమై ప్రొద్దుటూరు ఎంవీఐ రవీంద్రనాయక్ మాట్లాడుతూ ఇటీవల జమ్మలమడుగులో పర్యటించి ఆటోలకు ఉన్న ఎల్ఈడీ బల్బులు తొలగించామన్నారు. వాహనదారులకు అవగాహన కల్పించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

వెంకటలక్షుమ్మ (పాత చిత్రం)

**కొండాపురం, న్యూస్‌టుడే:** మండల పరిధిలోని తాళ్లప్రొద్దుటూరు గ్రామానికి చెందిన మాజీ ఉప మండలాధ్యక్షుడు, ప్రముఖ కాంట్రాక్టర్ దివంగత రెండెద్దుల శ్రీరాముల రెడ్డి సతీమణి, ఆర్ఆర్ ఇన్‌ఫ్రా అధినేత రెండెద్దుల రామాంజులరెడ్డి తల్లి వెంకటలక్షుమ్మ(78) గురువారం కన్నుమూశారు. శుక్రవారం తాళ్లప్రొద్దుటూరులోని ఆమె భౌతికకాయాన్ని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి, ఎన్డీయే మండల ఇన్‌ఛార్జి శివనారాయణరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

**ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే:** పురపాలక, ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎస్పీడీసీఎల్ ఈఈ రమణారెడ్డి, పట్టణ డీఈ రవీంద్ర శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

**బ్రహ్మంగారిమఠం :** మండల పరిధిలోని మల్లెపల్లె, బ్రహ్మంగారిమఠం, చౌదరివారిపల్లె ఉపవిద్యుత్తు ఉపకేంద్రాలలో శనివారం ఉదయం 8:30 గంటల నుంచి 12:30 వరకు అంతరాయం ఉంటుందని ఏఈ రవిశంకర్ చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

## భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**ఖాజీపేట, న్యూస్‌టుడే:** మండల పరిధిలో ల్యాండ్ మాఫియా వందల ఎకరాల భూమిని కబ్జా చేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక సాయిబాబా గుడి ప్రాంగణంలో రైతు సంఘం మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మండలంలోని నాగసానిపల్లె, కొమ్మలూరు, బాలనగర్, నాగపట్నం, పత్తూరు, బుడ్డాయపల్లె, నంద్యాలంపేట గ్రామాల్లో సుమారుగా రెండు వేల ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని వివరించారు. అధికారులు వీటిని స్వాధీనం చేసుకుని భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని కోరారు. అధికార, ప్రతిపక్ష పార్టీల్లోనూ భూకబ్జాదారులు ఉన్నారని ఆరోపించారు.

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

### బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా మా కక్షిదారుడు అయిన ఆరవేటి నాగరాజు, తండ్రి చిన్నసుబ్బరాయుడు, ఫ్లాట్ నెం.101, శ్రీ నిలయ అపార్ట్‌మెంట్స్, ప్రొద్దుటూరు వారు ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు O.S. No.5/2026వ నెంబరు గల దావాను 1) సురవ్వగారి అనుహార, భర్త రాజగోపాల్‌రెడ్డి, ప్రొద్దుటూరు, 2) వెన్నూరు రాధారాణి, భర్త మోహన్‌రెడ్డి, డీ.నెం.10/759, [illegible] దాఖలు చేస్తూ I.A. No.40/2026వ పిటీషన్‌ను మా కక్షిదారుని హక్కుకు భంగం కలిగించకుండా ఇంజంక్షన్ కోరుచూ దాఖలు చేయగా రాజశ్రీ కోర్టు వారు Status quo ఆర్డరు ఇచ్చియున్నారు. మరియు O.S. No.6/2026వ నెంబరు గల దావాను 1) గడ్డమీది ప్రభావతమ్మ, భర్త వెంకటసుబ్బయ్య, కలమల్ల గ్రామం, 2) బండి అనసూయమ్మ, భర్త గురప్ప, జమ్మలమడుగు వారలపై సహా దావా దాఖలు చేస్తూ I.A. No.43/2026వ పిటీషన్‌ను టెంపరరీ ఇంజంక్షన్ కోరుచూ దాఖలు చేయగా Status quo ఆర్డరు ఇచ్చియున్నారు. మరియు రెండు దావాలలో క్రయవిక్రయములు జరుపకుండా నా కక్షిదారునికి అనుకూలంగా Status quo ఆర్డరు సహా ఇచ్చియున్నారు. మరియు రాజశ్రీ రెండవ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందు O.S. No.5/2026వ నెంబరు గల దావాను 1) శావలి క్రిష్ణచైతన్య యాదవ్, 2) శావలి శ్రీనివాస చైతన్య యాదవ్ అనువారలపై హక్కు నిర్ధారణ మరియు టెంపరరీ ఇంజంక్షన్ ఆర్డరు కోరుచూ దాఖలు చేసియున్నారు. కోర్టు వారు Urgent Notice ఆర్డరు వేసి వున్నారు. కావున మా కక్షిదారుని అనుమతి లేకుండా షెడ్యూలు ఆస్తి నందు ఎవరైననూ దౌర్జన్యంగా అక్రమ కట్టడాలు కట్టినను, ఎటువంటి క్రయవిక్రయాలు జరిపిననూ అవి మా కక్షిదారునిపై బైండ్ కాజాలవు మరియు మేము తీసుకొనబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని తెలియజేయడమైనది.

**SCHEDULE**

1) Landed Property Now fit for house sites situated in Kadapa YSR District, Proddatur Reg District, Proddatur Sub Reg District, Proddatur Mandal, Kotthapalli Panchayath in the Village fields of Modampalli allegedly Plot No.105 to 110. In Dry S.No.66/4A Extent Ac.0.20 Cents and 285 Sq links or 0.081 Hec.
**Bounded by:-** On **East:-** Property of Plaintiff but allegedly referred as Land of Araveti Chinna Subba Rayudu in Caveat by the defendants, **West:-** Property of Plaintiff but allegedly referred as 40 links width joint Rastha in Caveat by the defendants, **North:-** Property of Plaintiff but allegedly referred as 20 Feet width joint Rastha in Caveat by the defendants, **South:-** Property of Plaintiff but allegedly referred as Plots No.115 to 120 in Caveat by the defendants with all Easement rights.
**Market Value Rs. 39,77,888/-**

2) Landed Property Now fit for house sites situated in Kadapa YSR District, Proddatur Reg District, Proddatur Sub Reg District, Proddatur Mandal, Kotthapalli Panchayath in the Village fields of Modampalli alleged Plot No.89 to 94. In Dry S.No.66/4A Extent Ac.0.20 Cents and 400 Sq links or 0.082 Hec.
**Bounded by:-** On **East:-** Property of Plaintiff but allegedly referred as Land of Araveti Chinna Subba Rayudu in Caveat by the defendants, **West:-** Property of Plaintiff but allegedly referred as 40 links width joint Rastha in Caveat by the defendants, **North:-** Property of Plaintiff but allegedly referred as 20 Feet width joint Rastha in Caveat by the defendants, **South:-** Property of Plaintiff but allegedly referred as Plots No.99 to 104 in Caveat by the defendants with all Easement rights.
**Market Value Rs. 20,00,220/-**

3) Landed Property Now fit for house sites situated in Kadapa YSR District, Proddatur Reg District, Proddatur Sub Reg District, Proddatur Mandal, Kotthapalli Panchayath in the Village fields of Modampalli marked as ABCDEFGH in the Plaint Plan. In Dry S.No.66/4A Extent Ac.1.63 Cents or 0.659 Hec.
**Bounded by:-** On **East:-** Now Property of Araveti Kalpana and her sons from Araveti Suresh Babu, **West:-** Neighbours Property, **North:-** Sri Devi Kalyana Mandapam, **South:-** Property of Plaintiff in S.No.73 with all Easement rights.
**Market Value Rs.3,19,64,300/-**

ఇట్లు: శ్రీ యన్.వి.వరప్రసాద్, Advocate, Proddatur.

# కడప

• కడప • పులివెందుల • కమలాపురం

## అందరికీ సామాజిక న్యాయం అందాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి మధుసూదనరావు

**కమలాపురం, న్యూస్‌టుడే:** సామాజిక న్యాయం అంటే కేవలం చట్టపరమైన న్యాయం మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, సమాన హక్కులు-సమాన అవకాశాలు కల్పించడమని న్యాయమూర్తి మధుసూదనరావు అన్నారు. సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణంలో శుక్రవారం మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ.. కులం, మతం, లింగం, ఆర్థిక స్థితి, సామాజిక స్థితి ఆధారంగా ఎలాంటి వివక్ష ఉండకూడదన్నారు. ఉచిత న్యాయ సహాయం, మధ్యవర్తిత్వం, లోక్ అదాలత్ వంటి పద్ధతుల ద్వారా త్వరితగతిన న్యాయం అందించడం లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రధాన లక్ష్యమన్నారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

**కడప చిన్నచౌకు:** దేశంలో కొద్ది మంది చేతుల్లో ఉన్న సంపదను అందరికీ పంపిణీ చేస్తేనే ఆర్థిక న్యాయం దక్కుతుందని సీపీఐ నగర కార్యదర్శి వెంకటశివ అన్నారు. సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ నాయకులు సుబ్రహ్మణ్యం, మద్దిలేటి, బ్రహ్మం, మల్లికార్జున్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శక్తి బృందం ఎస్సై శాంతమ్మ, చిత్రంలో విద్యార్థులు

## శక్తి యాప్‌తో విద్యార్థినులకు రక్షణ

**కడప నేరవార్తలు, న్యూస్‌టుడే:** ప్రతి ఒక్క విద్యార్థి, మహిళలకు శక్తి యాప్ రక్షణ కల్పిస్తోందని శక్తి బృందం ఎస్సై శాంతమ్మ అన్నారు. కడప చెమ్ముమియాపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం శక్తియాప్‌పై అవగాహన కల్పించారు. శక్తి యాప్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. హెచ్‌ఎం ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## 21, 22 తేదీల్లో ఆలయ వార్షికోత్సవాలు

**చక్రాయపేట, న్యూస్‌టుడే:** చక్రాయపేట మండలంలోని సురభి గ్రామంలోని శ్రీసిద్ధేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాలు 21, 22 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గోమాతపూజ, చండీహోమం, శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తామని ఆలయ కమిటీ, అర్చకులు లక్ష్మీనరసింహశర్మలు చెప్పారు.

## శివారు కాలనీలు.. సమస్యలకు నిలయాలు

**అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే:** శివారు కాలనీల్లో సమస్యలు తాండవిస్తున్నాయి. కాలువల్లో పేరుకున్న మురుగును తొలగించక పోవడంతో అధ్వానంగా మారాయి. దుర్వాసన వస్తూ దోమలకు ఆవాసాలుగా మారింది. అటుగా రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కడప నగరంలోని పాత కడప, మోడమీదపల్లె తదితర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. రహదారులపైనే మురుగు పారుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో వాహనాలు వెళ్లే సమయంలో ఆ మురుగంతా ఇళ్లలోకి వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పాతకడప వద్ద అధ్వానంగా ఉన్న మురుగు కాలువ

**ఇదీ పరిస్థితి**

● పాతకడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ పక్కనే చెరువును తలపించేలా మురుగు కాలువ ఉంది. ఇందులోనే పందులు స్వైరవిహారం చేస్తూ ఆ ప్రాంతాన్ని అపరిశుభ్రం చేస్తున్నాయి. పాఠశాల నుంచి దేవునికడపకు వెళ్లే మార్గంలో మురుగంతా రోడ్డు పైనే పారుతూ ఉంటుంది. దీనికి తోడు కాలువలు నిర్మించక పోవడంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. పేద పిల్లలు కూడా వీధుల్లోనే ఉండటంతో ఇబ్బందులు తప్పడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

● మోడమీదపల్లె దళితవాడలో మురుగు కాలువలు సక్రమంగా లేక పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. వాటి మధ్యనే తాగునీటి కుళాయి ఉండటంతో అక్కడి నుంచే బిందెలతో నీరు తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని సార్లు నీళ్లు పట్టుకునే సమయంలో విషపురుగులు కూడా వస్తుంటాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో రహదారుల సౌకర్యం కూడా అస్తవ్యస్తంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నేడు విద్యుత్తు సరఫరాలో కోత

**కడప గ్రామీణ:** నగరంలోని 220 కేవీ విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ హరిసేవ్యానాయక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శంకరాపురం 220 కేవీ ఉప కేంద్రంలో పనులు జరుగుతున్నందున ఊటుకూరు 33/11 కేవీ, నానాపల్లె, బిల్టప్ ఉప కేంద్రాల పరిధితో పాటు చెన్నూరు, వల్లూరు, మండలాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు సరఫరా ఉండదన్నారు.

## సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**కమలాపురం, న్యూస్‌టుడే:** సహకార సంఘాల్లో దీర్ఘకాలంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, జీవో నెంబరు 36ను అమలు చేయాలని శుక్రవారం కమలాపురం డీసీసీ బ్యాంకు పరిధిలోని సహకార సంఘాల ఉద్యోగులు సమ్మె చేపట్టారు.

## కార్మిక ప్రదర్శన జయప్రదానికి వినతి

**కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే:** ఏఐటీయూసీ 12వ జిల్లా మహాసభల సందర్భంగా ఫిబ్రవరి 22న కడప నగరంలో నిర్వహించనున్న కార్మిక ప్రదర్శనను జయప్రదం చేయాలని గూడ్స్‌షెడ్ హమాలీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కేసీ బాదుల్లా, మహబూబ్‌బాషా విజ్ఞప్తి చేశారు. కడప రైల్వేస్టేషన్‌లోని గూడ్స్‌షెడ్ హమాలీ యూనియన్ కార్యాలయంలో కార్మిక ప్రదర్శనకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

## ఇఫ్తార్ విందు పుణ్యకార్యం

**కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే:** కడప నగరం పాలెంపల్లి సమీపంలోని బస్రీ మసీదులో ఇఫ్తార్ విందును ఆ మసీదు ఛైర్మన్ నౌషాద్ అలీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇఫ్తార్ విందును ఇవ్వడం పుణ్యకార్యం అని అన్నారు.

## రైతుబజారులో కూరగాయల ధరలు

**కడప వ్యవసాయం, న్యూస్‌టుడే:** రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-40, క్యాబేజి-30, క్యారెట్-40, బీన్స్-60, బీట్‌రూట్-35, కీర-40, దోస-40, దొండకాయలు-45, ముల్లంగి-30, అల్లం-90, కాలీఫ్లవర్-25, క్యాప్సికం-60, టమాట-15, మిరపకాయలు 50, వంకాయలు-20, బెండకాయలు-35, బీర-40, కాకర-40, మటిక్కాయ-40, చిక్కుడు-35, అలసందకాయలు-30, అనపకాయలు-40, ఉల్లిపాయలు-25.

గ్రంథాలయంలో మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు

## సీపీ బ్రౌన్ గ్రంథాలయం సందర్శన

**కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే:** సీపీ బ్రౌన్ గ్రంథాలయ సందర్శన మంచి అనుభూతిని కలిగించిందని సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య పార్వతి అన్నారు. సీపీ బ్రౌన్ గ్రంథాలయాన్ని శుక్రవారం కడప ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు సందర్శించారు. గ్రంథాలయంలోని పుస్తకాలు, తామ్రపత్రాలు, తాళపత్ర గ్రంథాలను, చేతితో తయారు చేసిన రాతపత్రులను చూసి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల అధ్యాపకులు గురుమోహన్‌రెడ్డి, గురివిరెడ్డి, మాల్యాద్రి, మౌనిక, సుమతి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## కాలువ ఇలా.. మురుగు పారేదెలా?

నగరంలోని ప్రకాష్‌నగర్‌లోని ప్రధాన మురుగు కాలువలో జమ్ము పెరిగి కాలువను కప్పేసింది ప్రకాష్‌నగర్, హౌసింగ్ బోర్డు కాలనీల నుంచి వచ్చే మురుగు నీరంతా ఈ కాలువ గుండానే వెళ్లే ప్రధాన కాలువలో కలుస్తోంది. పైనుంచి వచ్చే మురుగు ప్రవాహానికి పచ్చదనం అడ్డుపడుతోంది. దీంతో సమీప కాలనీవాసులు దుర్వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పూడిక తొలగించాల్సి ఉంది. **- ఈనాడు, కడప**

## పులివెందుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

**పులివెందుల, న్యూస్‌టుడే:** పులివెందుల నియోజకవర్గ అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ప్రత్యేక అధికారిణి రాజ్యలక్ష్మి అన్నారు. పులివెందులలోని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పులివెందులలో నిలిచిపోయిన పనులను పూర్తిచేసేందుకు కార్యాచరణ ప్రణాళికను తయారుచేస్తున్నామన్నారు. ప్రణాళికను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు కార్యక్రమంలో ఆర్డీవో చిన్నయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్డీవో చిన్నయ్యతో మాట్లాడుతున్న పులివెందుల ప్రత్యేక అధికారిణి రాజ్యలక్ష్మి

## మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి జరిమానా

**కడప నేరవార్తలు, న్యూస్‌టుడే:** మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి కడప రెండో స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సురేష్‌బాబు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున ఇద్దరికీ జరిమానా విధించినట్లు చిన్నచౌక్ ఎస్సై రాజరాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి వీరిద్దరూ మద్యం తాగి వాహనాలు నడుపుతుండగా అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ జరిమానా విధించినట్లు ఎస్సై చెప్పారు.

## కుటుంబ సర్వేకి సహకరించండి

**సింహాద్రిపురం :** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామాల్లో చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వేకి ప్రజలు సహకరించాలని ఎంపీడీవో శ్రీనివాసులరెడ్డి కోరారు. ప్రభుత్వ సిబ్బంది ప్రజల ఇంటి వద్దకు వచ్చినప్పుడు కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను తెలియపరచాలన్నారు. తద్వారా వారికి సంక్షేమ పథకాలు అర్హులందరికీ మంజూరవుతాయన్నారు.

విద్యార్థులతో వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జస్మిత

## ఆధునిక పద్ధతులతో సాగు మేలు

**చక్రాయపేట, (వేంపల్లె), న్యూస్‌టుడే:** వ్యవసాయ రంగంలో ప్రయోగాత్మక పద్ధతిలో పండ్ల తోటల్లో రైతులు ఆధునిక పద్ధతులు అనుసరించాలని పులివెందుల వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉద్యాన పంటల విభాగ టీచింగ్ అసోసియేట్ డాక్టర్ ఎం.జస్మిత సూచించారు. వేంపల్లె, వీరపునాయునిపల్లె మండలాల్లోని ఇడుపులపాయ, మద్రిపల్లె గ్రామాల్లో శుక్రవారం ఆచార్య ఎన్జీ రంగ విశ్వవిద్యాలయం మొదటి సంవత్సరం విద్యార్థులతో కలిసి ఆమె వ్యవసాయ పంటలను సందర్శించారు. రైతులు క్షేత్రస్థాయిలో వ్యవసాయం అనుసరిస్తున్న విధానాలు, డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## ఎన్‌ఎస్‌ఎస్‌తో నాయకత్వ లక్షణాలు

**కడప విద్య, న్యూస్‌టుడే:** ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చని యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డాక్టర్ వెంకటరామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక శివానందపురంలో ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్) జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సేవలో చురుగ్గా పాల్గొనాలన్నారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అంకాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ వెంకటరామిరెడ్డి

## పక్కాగా పప్పు దినుసుల కొనుగోళ్లు

**కడప గ్రామీణ, న్యూస్‌టుడే:** జిల్లాలో పప్పుదినుసుల కొనుగోలు పక్కాగా జరగాలని జిల్లా సహకారశాఖ అధికారి వెంకటసుబ్బయ్య అన్నారు. డీసీఎంఎస్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం కొనుగోలుదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. శనగలు, కందులు, పెసర, మినుములు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు జరుగుతుందని తెలిపారు. ఎక్కడా ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. సమావేశంలో మార్క్‌ఫెడ్ జిల్లా అధికారి పరిమళజ్యోతి, డీసీఎంఎస్ జిల్లా అధికారి ఖాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీసీవో వెంకటసుబ్బయ్య చిత్రంలో మార్క్‌ఫెడ్ డీఎం పరిమళజ్యోతి

## CHANGE OF NAME

I, Tippala Sunitha (Aadhar No. 7780 1357 3562), W/o Tippala Narayana Reddy, R/o D.No. 00, Upparapalli (V), Siddavatam (M), YSR Kadapa Dist - 516237, declare that my name is recorded as Nagireddy Subba Lakshumma in Postal Book (KVP A/c No. 3514120585) and Ration Card, whereas in Aadhar it is Tippala Sunitha. Both names refer to one and the same person, i.e., myself. Henceforth, I shall be known as Tippala Sunitha for all purposes.

## ప్రభుత్వాలు మారినా మార్పు లేదు

**చక్రాయపేట, (వేంపల్లె), న్యూస్‌టుడే:** రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా ప్రజల జీవితాల్లో మార్పు రావడం లేదని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి ఆరోపించారు. వేంపల్లెలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే ఛార్జీలు, పన్నులు పెంచమని హామీలు ఇచ్చి.. ప్రస్తుతం బాదుడు కార్యక్రమం కొనసాగిస్తోందన్నారు. ఇదే కొనసాగితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం

**పులివెందుల గ్రామీణ, న్యూస్‌టుడే:** కుటుంబంలో ప్రతి మహిళను పారిశ్రామిక వేత్తగా లేదా గొప్ప వ్యాపారవేత్తలుగా తీర్చిద్దాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు. పులివెందుల మండలం ఇ.కొత్తపల్లె, నల్లపురెడ్డిపల్లె గ్రామాల్లో శుక్రవారం స్వయం సహాయ సంఘాలపై సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు సంఘాల సభ్యులతో పలు విషయాలపై చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళ సంఘాల సభ్యులు జీవనోపాధుల రంగంలో ప్రావీణ్యం పెంపొందించుకునేలా శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏపీఎం గురురాజ్ పాల్గొన్నారు.

## బంగారు ఆభరణాలు పోగొట్టుకున్న మహిళ

**పులివెందుల, న్యూస్‌టుడే:** ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ బంగారు ఆభరణాల పెట్టెను పోగొట్టుకున్నారు. ఈ సంఘటన శుక్రవారం పులివెందులలో జరిగింది. వేంపల్లెకు చెందిన భారతి అనే మహిళ శుక్రవారం పులివెందులలోని బంధువుల ఇంట్లో జరిగిన శుభ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం తిరిగి ఆర్టీసీ బస్సులో బయల్దేరారు. కొద్దిసేపటికి తన వద్ద ఉన్న సంచిలో ఉండాల్సిన 15 తులాల బంగారు ఆభరణాలు అదృశ్యమైనట్లు గుర్తించారు. వెంటనే పులివెందుల స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మధుసూదన్‌రెడ్డి తెలిపారు.

## రీ సర్వే పారదర్శకంగా చేపట్టాలి

**లింగాల, న్యూస్‌టుడే:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీసర్వేలో రైతులకు భవిష్యత్తులో సమస్యలు ఉత్పన్నం కాకుండా హద్దులు చూపించి దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపాలని మండల తెదేపా ఇన్‌ఛార్జి దేవిరెడ్డి సంజీవరెడ్డి కోరారు. తొండూరు నుంచి బదిలీపై వచ్చిన తహసీల్దారు రామచంద్రుడును పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ఆయన సత్కరించారు. మురారిచింతల, పల్లుతోట, బోనాల గ్రామాల రైతుల సమస్యలను తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లారు. అర్జు గంగాధరయాదవ్ పాల్గొన్నారు.

తహసీల్దారు రామచంద్రుడికి సమస్యలను వివరిస్తున్న మండల తెదేపా ఇన్‌ఛార్జి దేవిరెడ్డి సంజీవరెడ్డి

## ఏఐటీయూసీ జిల్లా మహాసభలు రేపు

**కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే:** ఈ నెల 22న ఏఐటీయూసీ 12వ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు మెప్మా ఆర్పీల యూనియన్ గౌరవ అధ్యక్షుడు కేసీ బాదుల్లా పిలుపునిచ్చారు. కడపలో శుక్రవారం ఏఐటీయూసీ జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. 22వ తేదీ కోటిరెడ్డి కూడలి నుంచి కళాక్షేత్రం వరకు కార్మిక ప్రదర్శన ఉంటుందని.. అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు.

**అరవిందనగర్ (కడప):** కార్మిక హక్కుల కోసం ఈనెల 22వ తేదీ నుంచి రెండు రోజుల పాటుజరిగే ఏఐటీయూసీజిల్లా మహాసభలను విజయవంతం చేయాలని నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున, మద్దిలేటి పిలుపునిచ్చారు. శుక్రవారం కడప నగరంలోని పాత రిమ్స్ ఆటో స్టాండు వద్ద మహాసభల కరపత్రాలను వారు ఆవిష్కరించారు.

### 22, 23 తేదీల్లో ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు

**కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే:** విజయనగరంలో ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్న ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు విరివిగా హాజరై జయప్రదం చేయాలని ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యుడు గురుమోహన్ యాదవ్ కోరారు. ఈ మేరకు కడప నగరంలోని సాయిరాం కళాశాలలో శుక్రవారం ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌యూ నాయకులు కొండయ్య, కిరణ్, వంశీ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పెన్షనర్లు

## సినీ నటుడు పద్మనాభానికి నివాళి

**కడప గ్రామీణ, న్యూస్‌టుడే:** జిల్లా వాసి, సినీనటుడు పద్మనాభం జయంతి, వర్ధంతి కార్యక్రమాలు ప్రభుత్వమే నిర్వహించాలని విశ్రాంత ఉద్యోగుల (పెన్షనర్ల) సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తినాయుడు అన్నారు. పద్మనాభం వర్ధంతి సందర్భంగా శనివారం పెన్షనర్ల కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సింహాద్రిపురంలో ఆయన జన్మించారన్నారు. సినిమాల్లో రంగప్రవేశం చేసి ఎన్నో చిత్రాల్లో హాస్య నటుడిగా నటించారన్నారు. ఆయన వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో కరీముల్లా, బాల ఓబయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కడపలో ఉయ్యాలవాడ విగ్రహం ఏర్పాటుకు చర్యలు

**కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే:** కడప నగరంలో స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నగరపాలక సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశామని నగర మేయర్ పాకా సురేష్ తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ నిర్వాహకులు ఫణిశేఖర్ రచించిన రేనాటి సూర్యుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ. . స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల జ్ఞాపకార్థం వారి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పార్టీలకు అతీతంగా కలిసి రావాలన్నారు. విగ్రహం ఏర్పాటుకు తమ పాలకవర్గం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కొండారెడ్డి, వెంకటరెడ్డి, బాలస్వామిరెడ్డి, సుబ్బారెడ్డి, బాలకృష్ణారెడ్డి, నగేష్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నగర మేయర్ పాకా సురేష్, చిత్రంలో నాయకులు

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: KADAPA**
**E.P. No.12 of 2016 in O.S. No.152 of 2015**

**Between:** 1. Gutta Chinna Kondaiah, having died his L.Rs, 2. Gutta Sanjeevamma, Wife of G.Chinna Kondaiah, aged about 67 years, Hindu, Household, 3. Gutta Malleswari, Daughter of G.Chinna Kondaiah, aged about 45 years, Hindu, Household, 4. Gutta Tirupathi Babu, Son of G.Chinna Kondaiah, aged about 52 years, Hindu, Contractor, All Are Residents of D.No.37/80-1, Kondayapalli, Chinnachowk, Kadapa District. **...Petitioners/D.Hrs/Plaintiffs**

**And**

Abburi Rajinikanth, Son of Abburi Sriramulu, aged abut 45 years, resident of D.No.37/194, Kondayapalli, Chinnachowk, Kadapa District. **...Respondent/J.Dr/Defendant**

**వేలం ప్రకటన**

పై నెంబరు ఈ.పి.లో ఈ క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తి వేలం వేయుటకు కోర్టు వారు **19.03.2026**వ తేదీన వాయిదా వేసి వున్నారు. సదరు పై కోర్టులో ఉదయం 10.30 గంటలకు వేలం వేయబడును. వేలంలో పాల్గొనదల్చిన వారు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

**SCHEDULE**

R.C.C. Midde House bearing D.No. 2/145 (Old Door Number), 37/145 (New Door Number), situated at Kondayapalli Chinnachowk, Kadapa city Kadapa Municipal Corporation limits, Kadapa District, D. No.155/2 to an extent of 57.2 Sq.Yards within the following boundaries. **EAST:** House belongs to Kondeti Shesarayudu, **WEST:** Road, **NORTH:** Road, **SOUTH:** House bearing No.2/194.
**D.Hr Value (of the property): Rs. 10,00,000/-**
**Government value: Rs. 11,65,000/-**
**Amin Value: Rs. 10,00,000/-**
**M.Suresh Kumar**, M.A., B.L., Advocate, Kadapa.

## స్థలం కబ్జాకు యత్నం

**కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే:** నగరంలోని బిల్టప్ సమీపంలోని తన స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని 49వ డివిజన్ తెదేపా కార్పొరేటర్ ఉమాదేవి అన్నారు. కడప ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆమె మాట్లాడారు.. తన పేరిట ఉన్న 20 సెంట్లలో మూడు సెంట్ల స్థలాన్ని ఆక్రమించారని ఆరోపించారు. కోర్టులో స్టే ఉన్నప్పటికీ ఆ స్థలాన్ని చదును చేసేందుకు యంత్రాలతో రావడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఆమె వెంట తెదేపా నాయకులు లక్ష్మీరెడ్డి ఉన్నారు.

● **సర్వేలో తేలుతుంది..** బిల్టప్ వద్ద ఉన్న స్థలం తమదంటూ పాలెంపల్లె సుబ్బారెడ్డి అనే వ్యక్తి విలేకరులతో చెప్పారు. కొంతమంది ఆ స్థలం తమదంటూ హంగామా చేస్తున్నారని ఆరోపించారు. తమ వద్ద అన్ని రకాల పత్రాలున్నాయని.. శనివారం ఆ స్థలాన్ని సర్వే చేస్తున్నారని అప్పుడు ఎవరి స్థలమనేది తేలుందని స్పష్టం చేశారు.

## బడుగులపై వివక్ష తగదు

**అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే:** స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా ఇంకా దళితులపై వివక్ష కొనసాగుతుండటం బాధాకరమని మాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి భవనాశి శివప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. కడపలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రొద్దుటూరు మోడంపల్లెలో మురుగుకాల్వల నిర్మాణానికి నిధులు మంజూరై పనులు జరుగుతుండటంతో దళిత వాడ నుంచి మురుగు వెళ్లకూడదంటూ కొందరు పనులను అడ్డుకోవడం దుర్మార్గమన్నారు.

## పర్యవేక్షణ కొరవడి.. తాగునీటికి అలజడి

**పులివెందుల గ్రామీణ, న్యూస్‌టుడే:** నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నీటి సమస్య తిష్టవేసింది. సంవృద్ధిగా భూగర్భ జలాలున్నప్పటికీ పైపులు మరమ్మతులకు గురికావడం, సకాలంలో నీటిని సరఫరా చేయక పోవడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గంలోని 102 గ్రామ పంచాయతీల్లో నీటి నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె గ్రామంలో వేసవిరాక మునుపే నీటి కోసం ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. దీనంతటికీ నీటిని సరఫరా చేసేందుకు నియమించిన లైన్‌మెన్ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామాల్లో మూడు నుంచి నాలుగు రోజులకోసారి నీటిని సరఫరా చేస్తున్నారు. అదికూడా రెండు గంటల పాటు మాత్రమే సరఫరా చేయడంతో ఆ మేరకు ప్రజలకు సరిపడటం లేదు. దీంతో ఉన్న నీటితోనే దప్పిక తీర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు వాపోతున్నారు. మరోవైపు నీటిని సరఫరా చేసే నీటి ట్యాంకులు శుభ్రం చేయకపోవడంతో వాటి చుట్టూ పాచి పేరుకుంది. అలాగే పైపుల లీకేజీలతో కూడా కలుషిత నీరు వస్తోంది.



పాచి పేరుకుని అధ్వానంగా ఉన్న నీటి ట్యాంకు

**నిర్వహణ అస్తవ్యస్తం ..** ప్రజల అవసరాలపై దృష్టి సారించాల్సిన అధికారులు పర్యవేక్షణ చేయక పోవడంతోనే నీటి నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో వేసవి రాకముందే నీటి సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారు. తొండూరు మండలం కోరవానిపల్లెలో కూడా 10 రోజుల నుంచి ఇదే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అంజలీదేవిని వివరణ కోరగా ప్రజల అవసరాలకు కావాల్సిన నీటిని సరఫరా చేస్తామని చెప్పారు.

## పరీక్షా కేంద్రం ఏర్పాటుకు అనుమతులు

**లింగాల, న్యూస్‌టుడే:** లింగాల ఉన్నత పాఠశాలలో పది పరీక్షల నిర్వహణకు గదుల కొరత, మౌలిక వసతుల కొరతను గుర్తించిన జిల్లా యంత్రాంగం రెండో పరీక్షా కేంద్రం ఏర్పాటుకు అనుమతులు జారీ చేసింది. మార్చి 16 నుంచి పదో తరగతి పరీక్షల నేపథ్యంలో జనవరి మొదటి వారంలో జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ శ్రీకాంత్ ఇక్కడి వసతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వసతుల లేమిని గుర్తించిన ఆయన రెండో పరీక్షా కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మరో కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

manipalhospitals
LIFE'S ON
మణిపాల్ హాస్పిటల్స్, మిల్లర్స్ రోడ్, బెంగుళూరు
ఏషియన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్‌తో కలిసి ప్రముఖ న్యూరో సర్జన్‌ను ఇప్పుడు మన కడప పట్టణం నందు సంప్రదించగలరు.


మెదడు మరియు వెన్నముక క్లినిక్

Dr Karthik Reddy MNV
Associate Consultant - Neuro Surgery
DrNB-Manipal Hospitals, Bangalore Fellow in Neuroendoscopy
Fellow in Endoscopic Spine Surgery - S Korea
Fellow in Pain Medicine (FIPM) MBBS - Kurnool Medical College, Kurnool
స్థలం: ఏషియన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,
అంధ పాఠశాల ఎదురుగా, శంకరాపురం, కడప - 516002, ఆంధ్రప్రదేశ్
తేదీ: 22nd ఫిబ్రవరి 2026, ఆదివారము సమయం: ఉదయం 11 AM నుండి మధ్యాహ్నం 2 PM వరకు
మీరు క్రింద పేర్కొన్న లక్షణాలతో బాధపడుతున్నారా?
• తీవ్రమైన మెడ మరియు వెన్నునొప్పి • చేతులు మరియు కాళ్ళకు వ్యాపించే నొప్పి • చేతులు మరియు కాళ్ళలో బలహీనత • చేతులు లేదా కాళ్ళలో తిమ్మిరి • నడకలో ఇబ్బంది లేదా అసమతుల్యత • తరచుగా మూత్ర విసర్జన • మూర్ఛ • మెదడులో కణితులు • పక్షవాతం • స్ట్రోక్ • మెదడులో రక్తం గడ్డకట్టడం • మెదడు క్యాన్సర్
అపాయింట్‌మెంట్ కోసం సంప్రదించండి: 8019371784 / 8019371785
నృసింహ శేఖర్ ఎ.వి. - 9980527425